www.Quranpdf.blogspot.in

إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ

إِنَّهُ لَقُرْآنٌ كَرِيمٌ فِي كِتَابٍ مَكْنُونٍ لَا يَمَسُّهُ إِلَّا الْمُطَهَّرُونَ تَنْزِيلٌ مِنْ رَبِّ الْعَالَمِينَ

ఈ దివ్య ఖుర్‌ఆన్ సందేశపు తెలుగు భాషలో ప్రచురణ, రెండు ఆలయాల సేవకులు,
సఊది అరేబియా యొక్క పాలకులు అయిన మహారాజు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్
అజీజ్ ఆల సఊద్ గారి ఆదేశానుసారంగా జరిగింది.

تشرف بالأمر بطباعة هذا المصحف الشريف وترجمة معانيه
خادم الحرمين الشريفين الملك عبدالله بن عبدالعزيز آل سعود
ملك المملكة العربية السعودية

QURAN COLLECTION
Quranpdf.blogspot.in

www.Quranpdf.blogspot.in

القرآن الكريم

وترجمة معانيه إلى

لغة التلغو

مجمع الملك فهد لطباعة المصحف الشريف

www.Quranpdf.blogspot.in

దివ్య ఖుర్ఆన్ సందేశం

తెలుగు భాషలో

మలిక్ ఫహద్ ఖుర్ఆన్ ప్రచురణా కేంద్రము

www.Quranpdf.blogspot.in

وَقفٌ لِلّٰهِ تَعَالَىٰ مِنْ خَادِمِ الحَرَمَيْنِ الشَّرِيفَيْنِ
المَلِكِ عَبْدِ اللّٰهِ بْنِ عَبْدِ العَزِيزِ آلِ سُعُود
ولا يَجُوزُ بَيْعُهُ

تُوَزَّعُ مَجَّانًا

రెండు పవిత్ర ఆలయాల సేవకులైన, మహారాజు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అజీజ్
ఆల సఊద్ గారి తరఫునుండి అల్లాహుతాఆలాకు అంకితం
ఇది అమ్మడానికి కాదు

ఉచితంగా పంచడానికి

www.Quranpdf.blogspot.in

القرآن الكريم

وترجمة معانيه إلى لغة التلغو

దివ్య ఖుర్ఆన్ సందేశం

ترجمة

الدكتور عبد الرحيم بن محمد مولانا

అనువాదం

డాక్టర్ అబ్దుర్-రహీమ్ బిన్ ముహమ్మద్ మౌలానా

మక్కా అల్ -ముకర్రమా

సఊదీ అరేబియా

1431 H

(2010)

www.Quranpdf.blogspot.in

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

مقدمة

بقلم معالي الشيخ: صالح بن عبدالعزيز بن محمد آل الشيخ
وزير الشؤون الإسلامية والأوقاف والدعوة والإرشاد
المشرف العام على المجمع

الحمد لله رب العالمين، القائل في كتابه الكريم:
﴿... قَدۡ جَآءَكُم مِّنَ ٱللَّهِ نُورٞ وَكِتَٰبٞ مُّبِينٞ﴾.
والصلاة والسلام على أشرف الأنبياء والمرسلين، نبينا محمد، القائل:
«خيركم من تعلم القرآن وعلَّمه».
أما بعد:

فإنفاذاً لتوجيهات خادم الحرمين الشريفين، الملك عبدالله بن عبدالعزيز آل سعود، حفظه الله، بالعناية بكتاب الله، والعمل على تيسير نشره، وتوزيعه بين المسلمين، في مشارق الأرض ومغاربها، وتفسيره، وترجمة معانيه إلى مختلف لغات العالم.

وإيماناً من وزارة الشؤون الإسلامية والأوقاف والدعوة والإرشاد بالمملكة العربية السعودية بأهمية ترجمة معاني القرآن الكريم إلى جميع لغات العالم المهمة تسهيلاً لفهمه على المسلمين الناطقين بغير العربية، وتحقيقاً للبلاغ المأمور به في قوله صلى الله عليه وسلم: «بلِّغو عني ولو آية».

وخدمة لإخواننا الناطقين بلغة التلغو يطيب لمجمع الملك فهد لطباعة المصحف الشريف بالمدينة المنورة أن يقدم للقارئ الكريم هذه الترجمة إلى لغة التلغو التي قام بها الدكتور عبدالرحيم بن محمد مولانا؛ وراجعها من قبل المجمع الشيخ محمد نصيرالدين، والشيخ جمال الدين العمري.

ونحمد الله سبحانه وتعالى أن وفق لإنجاز هذا العمل العظيم الذي نرجو أن

www.Quranpdf.blogspot.in

يكون خالصاً لوجهه الكريم، وأن ينفع به الناس.

إننا لندرك أن ترجمة معاني القرآن الكريم -مهما بلغت دقتها- ستكون قاصرة عن أداء المعاني العظيمة التي يدل عليها النص القرآني المعجز، وأن المعاني التي تؤديها الترجمة إنما هي حصيلة ما بلغه علم المترجم في فهم كتاب الله الكريم، وأنه يعتريها ما يعتري عمل البشر كلَّه من خطأ ونقص.

ومن ثم نرجو من كل قارئ لهذه الترجمة أن يوافي مجمع الملك فهد لطباعة المصحف الشريف بالمدينة النبوية بما قد يجده فيها من خطأ أو نقص أو زيادة للإفادة من الاستدراكات في الطبعات القادمة إن شاء الله.

والله الموفق، وهو الهادي إلى سواء السبيل، اللهم تقبل منا إنك أنت السميع العليم.

www.Quranpdf.blogspot.in

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

తొలిపలుకు

ఆదరణీయ షేఖ్ సాలెహ్ బిన్ అబ్దుల్ అజీజ్ బిన్ ముహమ్మద్ ఆలషేఖ్: ఇస్లామీయ వ్యవహారాలు, అవ్ఖాఫ్, దఅవహ్ మరియు మార్గదర్శకత్వపు మంత్రి మరియు ప్రచురణాకేంద్రపు ముఖ్యాధికారి, కలముతో:

సమస్త స్తోత్రాలకు అర్హుడు అల్లాహుతఆలా మాత్రమే! ఆయన తన దివ్యగ్రంథంలో ఇలా అన్నాడు: "వాస్తవానికి అల్లాహ్ తరఫునుండి మీ వద్దకు జ్యోతి మరియు స్పష్టమైన గ్రంథం వచ్చింది."

ఆదరణీయులైన ప్రవక్తల, సందేశహరులపై మరియు మా సందేశహరుడైన ముహమ్మద్పై శాంతి మరియు శుభాలు వర్షించుగాక! మహాప్రవక్త (స'అస) అన్నారు: "మీలో, దివ్యఖుర్ఆన్ నేర్చుకొని, దానిని (ఇతరులకు) నేర్పేవారు ఉత్తములు."

'ఖాదిముల్ 'హరమైన్ అష్షరీఫైన్ (రెండు పవిత్ర ఆలయాల సేవకులు), మహారాజు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్-అజీజ్ ఆల స'ఊద్ ('హఫ''జహు అల్లాహ్), అల్లాహుతఆలా గ్రంథసేవకు ప్రాధాన్యతనిచ్చి, భూమండలపు ప్రతిదిశలోని ముస్లింలకు, వివిధ భాషలలో దివ్యగ్రంథ సారాంశాన్ని మరియు వ్యాఖ్యానాన్ని ప్రచురించి, వ్యాపింపజేయాలని నిర్దేశించారు.

వారి ఆదేశాలను అనుసరిస్తూ, స'ఊదీ 'అరేబియా రాజ్యపు, "ఇస్లామీయ వ్యవహారాలు, అవ్ఖాఫ్, దఅవహ్ మరియు మార్గదర్శకత్వపు" మంత్రి కార్యాలయం మహాప్రవక్త (స'అస) యొక్క: "బల్లిగూ 'అన్ని వలవ్ ఆయహ్." (ఒక్క ఆయత్ అయినా సరే - నా తరఫునుండి వచ్చింది - ప్రజలకు అందజేయండి). అనే ప్రవచనాన్ని అనుసరిస్తూ, ప్రపంచంలోని, అరబీయేతర భాగాలలోని వివిధ భాషలు పలికే ముస్లింలు అర్థం చేసుకోవటానికి, దివ్యఖుర్ఆన్ సందేశాన్ని వారి వారి భాషలలో అందజేయాలని నిర్ణయించింది.

కాబట్టి తెలుగుభాష పలికే సహోదరులకొరకు, మదీనా మునవ్వరా

www.Quranpdf.blogspot.in

లోని ''మహారాజు ఫహద్ ఖుర్ఆన్ ప్రచురణాకేంద్రం' (KFQPC) తెలుగు భాషలో ఈ ''దివ్యఖుర్ఆన్ సందేశం' అందజేస్తోంది. తెలుగుభాషలో ఈ దివ్యఖుర్ఆన్ సందేశాన్ని, డాక్టర్ అబ్దుర్ రహీమ్ బిన్ ముహమ్మద్ మౌలానా, అనువదించారు. ముజమ్మ'అ తరఫునుండి, షేఖ్ ముహమ్మద్ నసీరుద్దీన్ మరియు షేఖ్ జమాలుద్దీన్ 'ఉమ్రీ, దీనిని సరిదిద్దటంలో పాల్గొన్నారు.

కేవలం అల్లాహుతాలా ప్రసన్నత కొరకు చేస్తున్న ఈ కార్యాన్ని మాతో చేయించినందుకు మేము అల్లాహుతాలాకు ఎంతో కృతజ్ఞులము. విశ్వ ప్రజలందరూ మా ఈ కృషి ద్వారా మార్గదర్శకత్వం పొందాలని మేము అల్లాహు తాఆలాను వేడుకుంటున్నాము.

దివ్యఖుర్ఆన్ అర్థాన్ని - ఎంత ప్రయత్నించినా - ఇతర భాషలలో పూర్తిగా సరిగ్గా అందజేయటం సులభమయిన పని కాదని మాకు బాగా తెలుసు. అనువాదకులు తమకు సాధ్యమైనంతవరకు, అల్లాహుతా'ఆలా సందేశాన్ని వివరించటానికి ప్రయత్నిస్తారు. మానవ కృషి లోపాలు, తప్పులు లేకుండా ఉండజాలదు.

కావున మేము, ప్రతి పాఠకునితో, ఈ అనువాదంలో తప్పులు, తగ్గింపులు లేక హెచ్చింపులు ఏమైనా ఉంటే వాటిని మా ప్రచురణా కేంద్రానికి తెలిపితే, ఇన్షాఅల్లాహ్ వాటిని మేము ముందురాబోయే ప్రచురణలలో సరిదిద్దగలమని విన్నవించుకుంటున్నాము.

అల్లాహుతా'ఆలా మాత్రమే సాఫల్యం చేకూర్చేవాడు మరియు సరైన మార్గం చూపేవాడు. ఓ అల్లాహ్ మా (శ్రమను) అంగీకరించు, నిశ్చయంగా నీవే సర్వశ్రవణ సమర్థుడవు, సర్వజ్ఞుడవు!

*****

www.Quranpdf.blogspot.in

www.Quranpdf.blogspot.in

1. సూరహ్ అల్-ఫాతి'హా

سُورَةُ الفَاتِحَة

ఈ సూరహ్‌తో దివ్య ఖుర్‌ఆన్ ప్రారంభమవుతుంది. కావున దీనికి **ఆరంభ సూరహ్** (ఫాతి'హతుల్-కితాబ్) అనే పేరు ఇవ్వబడింది. ఇది మక్కా సూరహ్. ఇందులో **7 ఆయతులు** ఉన్నాయి. నమా'జ్‌లోని ప్రతి రక'అత్ ప్రారంభంలో ఇది విధిగా పఠింపబడుతుంది, కాబట్టి ఇది తరచుగా పఠింపబడే **ఏడు ఆయతులు** (అస్-సబా' అల్-మసా'ని), అని కూడా అనబడుతుంది. దీనికి వేరే పేర్లు కూడా ఉన్నాయి దివ్యగ్రంథ సారం (ఉమ్ముల్-కితాబ్), ప్రశంసల సూరహ్ (సూరతుల్-'హమ్ద్), ఖుర్‌ఆన్ పునాది (అసా'స్' అల్-ఖుర్‌ఆన్), ఉత్తమమైన ఖుర్‌ఆన్ (అల్-ఖుర్‌ఆన్ అల్-'అ"జీమ్), స్వస్థత (అష్షిఫా'), ప్రార్థన (అ'స్సలాహ్) మొదలైనవి. సూరాహ్‌లకు ఇవ్వబడిన పేర్లు దివ్యఖుర్‌ఆన్ యొక్క భాగాలు కావు. ఇవి సూరాహ్‌లను గుర్తించటానికి ఇవ్వబడిన పేర్లు మాత్రమే.

దైవప్రవక్త ('స'అస) ప్రవక్తగా ఎన్నుకోబడిన తరువాత, మదీనా మునవ్వరాకు వలసపోక ముందు 13సంవత్సరాలలో అవతరింపజేయబడిన సూరాహ్‌లన్నీ మక్కా సూరాహ్‌లు మరియు వలస పోయిన తరువాత అవతరింపజేయబడిన సూరాహ్‌లన్నీ మదీనా సూరాహ్‌లు అనబడతాయి. అవి ఏ ప్రాంతంలో అవతరింపజేయబడినా సరే!

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ①

1. అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్[1] పేరుతో.[2]

---

1. అల్లాహ్ సుబ్'హానహు వ తా'ఆలా (సు.తా.): అనేది సర్వసృష్టికర్త, మహోన్నతుడు, సర్వపోషకుడు అయిన విశ్వప్రభువు యొక్క పేరు. ఈ పేరుతో ఆయనను తప్ప మరెవ్వరినీ పిలువరాదు. దీనికి సరిసమానమైన పదం వేరే భాషలలో లేదు, ఫార్సీ భాషలోని 'ఖుదా అనే పదం తప్ప. ఇది ఒక ప్రత్యేకమైన విశేషపదం. ఈ పదానికి బహువచనం గానీ, స్త్రీ లింగం గానీ లేవు. అల్లాహ్ (సు.తా.) యొక్క స్పష్టమైన నిర్వచనం కొరకు చూడండి, సూరహ్ అల్-ఇ'ఖ్లా'స్ (112).

2. చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయంలో, ఈ ఆయత్, సూరహ్ అల్-ఫాతి'హా యొక్క భాగం. సూరహ్ అన్-నమ్ల్(27:30)లో ఇది ఒక ఆయత్ రూపంలో కూడా ఉంది. ప్రతి మంచి పనికి ముందు బిస్మిల్లా హిర్ర'హ్మా నిర్ర'హీమ్, చదవాలి. ఉదా: భోజనానికి ముందు, వు'దూ' చేసేటప్పుడు. ఖుర్‌ఆన్ పఠించటం ప్రారంభించేటప్పుడు బిస్మిల్లా హిర్ర'హ్మా నిర్ర'హీమ్‌కు ముందు అ'ఊజు' బిల్లాహి మినష్షయ్'తా నిర్రజీమ్ - శపించ(బహిష్కరించ)బడిన షైతాన్ నుండి రక్షించబడటానికి నేను అల్లాహ్ (సు.తా.) శరణు వేడుకుంటున్నాను - తప్పక చదవాలి. (చూడండి అల్లాహుతా'ఆలా ఆదేశం, 16:98). దివ్యఖుర్‌ఆన్ మానవులకు మార్గదర్శిని మరియు హృదయాలకు స్వస్థతనిచ్చేది. షై'తాన్ మార్గభ్రష్టత్వానికి మరియు దురాచారాలకు ప్రోత్సహిస్తాడు. కావున శపించ (బహిష్కరించ)బడిన షై'తాన్ మరియు అతడి అనుచర మూకలు రేకెత్తించే కలతల నుండి కాపాడుకోవటానికి అల్లాహుతా'ఆలా శరణు వేడుకోవాలి.

ఈ ఇస్తి'అజ'హ్ దివ్యఖుర్‌ఆన్ యొక్క భాగం కాదనటంలో ఇస్లామీయ శాస్త్రవేత్తలు అందరూ ఏకీభవిస్తున్నారు. కాబట్టి ఇది దివ్యఖుర్‌ఆన్‌లో వ్రాయబడలేదు.

www.Quranpdf.blogspot.in

2. సర్వలోకాలకు ప్రభువైన[1] అల్లాహ్ మాత్రమే సమస్త స్తోత్రాలకు అర్హుడు.[2]

ٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ ۝٢

3. అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత.[3]

ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ۝٣

4. తీర్పు దినానికి[4] స్వామి.[5]

مَٰلِكِ يَوْمِ ٱلدِّينِ ۝٤

5. మేము నిన్నే ఆరాధిస్తున్నాము మరియు నీ సహాయాన్నే అర్థిస్తున్నాము.[6]

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۝٥

---

1. రబ్బున్: ప్రభువు, అనే పదానికి తెలుగులో సరితూగే పదం లేదు. దీనికి సర్వలోకాల ఏకైక ప్రభువు, వాటి సృష్టికర్త, పోషకుడు, సంరక్షకుడు, యజమాని, సర్వవర ప్రదాత అనే అర్థాలున్నాయి. చాలా వరకు తెలుగు అనువాదాలలో వాడినట్లు ఈ అనవాదంలో కూడా ప్రభువు అనే పదమే వాడబడింది.
2. 'హదీస్'లో వచ్చింది: లా ఇలాహ ఇల్లల్లాహ్ - అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక ఆరాధ్యదేవుడు లేడు. అతి ఉత్తమమైన జి'క్ర్ (Meditation), జ్ఞాపిక, స్మరణ, ధ్యానం మరియు అల్-'హమ్దులిల్లాహ్ సమస్త స్తోత్రాలకు అర్హుడు అల్లాహుతా'ఆలా మాత్రమే, అతి ఉత్తమమైన దు'ఆ' - ప్రార్థన (తిర్మి'జీ, నసాయీ' మొదలైన వారు).
3. అర్-ర'హ్మాన్: అనంత కరుణామయుడు, అంటే ఇహలోకంలో భేదభావాలు లేకుండా అందరికీ ఎల్లప్పుడు కరుణను పంచేవాడు. అర్-ర'హీమ్: అంటే పరలోకంలో కేవలం ఆయనను విశ్వసించిన వారికే కరుణాప్రదాత, అని కొందరు వ్యాఖ్యానించారు. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.
4. యౌమద్దీన్: తీర్పుదినం, అంటే పునరుత్థానదినం. ఆ దినపు యజమాని కేవలం ఆ ఒకే ఒక్క ఆరాధ్య దేవుడు అల్లాహ్ (సు.తా.) మాత్రమే. ఆ రోజు ప్రతివానికి, తన కర్మలకు తగిన ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఎవ్వరికీ ఏ విధమైన అన్యాయం జరుగదు. ఆ రోజు, అల్లాహుతా'ఆలా అనుమతించిన వాడు తప్ప మరెవ్వరికీ మాట్లాడే హక్కు ఉండదు. వారు దైవదూతలు గానీ లేక ప్రవక్త ('అలైహిమ్ స.)లు గానీ కావచ్చు. వారు అల్లాహ్ (సు.తా.) అనుమతించిన వారి కొరకు మాత్రమే సిఫారసు చేస్తారు.
5. మాలిక్: Master, Owner, ప్రతిదాని నిజ స్వామి, యజమాని, కర్త, పెద్ద, నాయకుడు అనే అర్థాలున్నాయి. చూడండి, 20:114 వ్యాఖ్యానం 2.
6. 'ఇబాదతున్: ఆరాధన, అంటే ఒకరి ప్రసన్నత కొరకు అత్యంత వినయ విధేయత, నమ్రత, మరియు భీతిని ప్రదర్శించటం. ఇది కేవలం అల్లాహ్ (సు.తా.) కొరకు మాత్రమే తగినది. మానవుడు కేవలం ఆ ఒకే ఒక్క ఆరాధ్య దైవం అయిన అల్లాహుతా'ఆలాను మాత్రమే ఆరాధించాలి. మరియు ప్రతి విషయం, ప్రతి కార్యంలో కేవలం ఆయన సహాయాన్నే అర్థించాలి.

   తౌ'హీద్: మూడు విధాలు.

   (1) తౌ'హీద్ అర్-రుబూబియ్యాహ్: ఏకైక ప్రభువు అల్లాహ్ (సు.తా.) అని విశ్వసించటం. సర్వాన్ని సృష్టించినవాడు, దాని అధిపతి, సర్వ వ్యవహారాలను నడిపించేవాడు మరియు పోషకుడు కేవలం ఆ ఏకైక ప్రభువు అయిన అల్లాహుతా'ఆలా మాత్రమే అని, విశ్వసించడం. కాని బహుదైవారాధకులు (ముష్రికులు) దీనిని నమ్మి కూడా ఆయనకు సాటి కల్పిస్తున్నారు. ఎంత తప్పుడు మార్గంలో పడి ఉన్నారు వారు! చూడండి, 10:31, 39:38, 23:84-89.

   (2) తౌహీద్ అల్-'ఉలూహియ్యాహ్: ప్రతి విధమైన ఆరాధనకు అర్హుడు కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే. ఆరాధన అంటే అల్లాహుతా'ఆలా ప్రీతి లేక భయం కొరకు చేసే ప్రతి కార్యం. కావున,

www.Quranpdf.blogspot.in

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۝

6. మాకు ఋజుమార్గం[1] వైపునకు మార్గదర్శకత్వం చేయి.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۝

7. నీవు అనుగ్రహించిన[2] వారి మార్గం మాత్రమే (చూపు); నీ ఆగ్రహానికి[3] గురి అయిన వారి (మార్గం కానీ) లేక మార్గభ్రష్టులైన వారి (మార్గం కానీ) కాదు.

నమా'జ్, ఉపవాసం, 'జకాత్ మొదలైనవి, ఆ గొప్ప శక్తి (అల్లాహుతా'ఆలా) ప్రీతి కొరకే చేయటం. ఆరాధనలన్నింటికీ అర్హుడు, కేవలం అల్లాహ్ (సు.తా.) అని విశ్వసించటం.

(3) తౌహీద్ అల్-అస్మా' వ స్సిఫాత్: అల్లాహుతా'ఆలా పేర్లు మరియు గుణవిశేషాల ఏకత్వం. ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో వివరించబడిన అల్లాహ్ (సు.తా.) పేర్లు మరియు గుణవిశేషాలను ఏ విధమైన మార్పు చేయకుండా విశ్వసించడం. అల్లాహుతా'ఆలా తప్ప ఇతరులను ఈ గుణవిశేషాలతో సంబోధించరాదు. అల్లాహ్ (సు.తా.) మరియు ఆయన ప్రవక్త ('స'అస) వివరించిన పేర్లు మరియు గుణవిశేషాలతో తప్ప ఇతర పేర్లతో ఆయనను సంబోధించరాదు.

1. ఋజుమార్గం అంటే, అంతులేని సర్వ సుఖసంతోషాలుగల శాశ్వత స్వర్గాన్ని పొందే మార్గం. దానిని పొందటానికి మానవుడు తన ఆరాధనను కేవలం అల్లాహ్(సు.తా.)కే ప్రత్యేకించుకొని, సత్కార్యాలు చేయాలి. అల్లాహుతా'ఆలాను తప్ప మరెవ్వరినీ ఆరాధ్య దైవాలుగా చేసుకోరాదు.

2. అల్లాహ్ (సు.తా.) అనుగ్రహించిన వారి మార్గం అంటే, దైవప్రవక్తల, వారిని అనుసరించిన సత్పురుషుల మరియు పుణ్యపురుషుల మార్గం. వారు సన్మార్గం పొంది, దానిపైననే నడిచారు. అదే అల్లాహుతా'ఆలాకు విధేయులవటం (ఇస్లాం). అదే స్వర్గానికి అర్హులు చేసే మార్గం. అల్లాహ్ (సు.తా.) ఆదేశం: ''*మరియు ఎవరు అల్లాహుతా'ఆలాకు, మరియు ప్రవక్తకు విధేయులై ఉంటారో, అలాంటి వారు అల్లాహ్ (సు.తా.) అనుగ్రహం పొందిన ప్రవక్తలతోనూ, సత్యవంతులతోనూ, అల్లాహుతా'ఆలా ధర్మం కొరకు ప్రాణాలు కోల్పోయిన అమర వీరు(షహీద్)లతోనూ, సద్వర్తనులతోనూ చేరిఉంటారు. మరియు అలాంటి వారి సాంగత్యం ఎంతో మేలైనది.*'' (4:69).

3. మ'గ్దూబి *'అలైహిమ్:* అల్లాహ్ (సు.తా.) ఆగ్రహానికి గురైనవారు అంటే - యూదులు. ఎందుకంటే వారు బుద్ధిపూర్వకంగా సన్మార్గాన్ని త్యజించారు. దివ్యసూచనలను మార్చారు. 'ఉ'జైర్ ('అ.స.)ను, అల్లాహుతా'ఆలా కుమారుడు అన్నారు. తమ విద్వాంసుల (అ'హ్బారు)లకు ధర్మసమ్మతం ('హలాల్) మరియు నిషిద్ధం ('హరామ్) చేసే హక్కు ఉందన్నారు.

'దాల్లీన్: మార్గభ్రష్టులైనవారు - అంటే క్రైస్తవులు. ఎందుకంటే వారు 'ఈసా మసీ'హ్ (ఏసూ క్రీస్తు 'అ.స.)ను అల్లాహ్ (సు.తా.) కుమారుడు అని కొందరు మరియు ముగ్గురు ఆరాధ్యదైవా (Trinity)లలో ఒకరు అని మరికొందరు అన్నారు, (ఫ'త్హ్ అల్-ఖదీర్).

ఆమీన్: ఓ అల్లాహ్ (సు.తా.)! మా దు'ఆ' (ప్రార్థన)ను అంగీకరించు. సూరహ్ అల్-ఫాతి'హా తరువాత ఆమీన్ అనటాన్ని దైవప్రవక్త ('స'అస) ఎంతో ప్రాధాన్యత నిచ్చారు మరియు ఎంతో ఉత్తమమైనదని అన్నారు. దీనిని ముందు నిలిచి నమా'జ్ చేయించే వాడు (ఇమామ్) మరియు ఇమామ్ వెనుక నమా'జ్ చేసేవారు (ముఖ్తదీలు) అందరూ అనాలి. పెద్ద స్వరంతో చదివే నమా'జ్‌లలో పెద్ద స్వరంతో అనాలి (ఇబ్నె-మాజా, ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

2. సూరహ్ అల్-బఖరహ్

سُوۡرَةُ البَقَرَةِ

ఈ సూరహ్‌లో **ఆవు** యొక్క ప్రస్తావన **67-73 ఆయతులలో** వచ్చింది. కావున ఇది, **ఆవు** ప్రస్తావన ఉన్న సూరహ్ అని అనబడుతుంది. ఇది మదీనాలో మొదటి రెండు సంవత్సరాలలో అవతరింపజేయబడింది. ఇందులో **286 ఆయతులున్నాయి.** ఆయత్ 255, ఆయతుల్ కుర్సీ అనబడుతుంది, ఆయత్ 281, చిట్టచివర అవతరింపజేయబడింది. ఆయత్ 282, ఆయత్ అద్దేన్ అనబడుతుంది. ఇది అన్నిటికంటే పెద్ద ఆయత్. ఏ ఇంట్లో ఈ సూరహ్ ప్రతిరోజూ చదువబడుతుందో, ఆ ఇంట్లో నుండి షై'తాన్ పారిపోతాడు. ('స. ముస్లిం). కొందరు ధర్మవేత్తల అభిప్రాయంలో దీనిలో వేయి వార్తలు, వేయి ఆజ్ఞలు మరియు వేయి నిషేధాజ్ఞలు ఉన్నాయి, (ఇబ్నె-కసీ'ర్).

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓمّٓ ۚ

1. అలిఫ్-లామ్-మీమ్.[1]

ذٰلِكَ الۡكِتٰبُ لَا رَيۡبَ ۛۚ فِيۡهِ ۛۚ هُدًى لِّلۡمُتَّقِيۡنَ ۙ

2. ఇది (ఈ ఖుర్ఆన్) ఒక దివ్య గ్రంథం; ఇందులో ఏ మాత్రం సందేహం లేదు. దైవభీతి[2] గలవారికి ఇది మార్గదర్శకత్వము.

الَّذِيۡنَ يُؤۡمِنُوۡنَ بِالۡغَيۡبِ وَ يُقِيۡمُوۡنَ الصَّلٰوةَ وَمِمَّا رَزَقۡنٰهُمۡ يُنۡفِقُوۡنَ ۙ

3. (వారికి) ఎవరైతే అగోచర యథార్థాన్ని[3] విశ్వసిస్తారో, నమా'జ్‌ను[4] స్థాపిస్తారో మరియు మేము ప్రసాదించిన జీవనోపాధి నుండి (మా మార్గంలో) ఖర్చుచేస్తారో;[5]

---

1. ఈ అక్షరాలను 'ముఖత్తఆత్' అంటారు. ఈ అక్షరాల సముదాయం దివ్యఖుర్ఆన్ అద్భుత సూచనలలో ఒకటి. వాటి అర్థం, ఉద్దేశ్యం అల్లాహుతా'ఆలాకు తప్ప మరెవ్వరికీ తెలియదు.

2. అల్-ముత్తఖీను: దైవభీతి గలవారు, అంటే అల్లాహ్ (సు.తా.) యందు భయభక్తులు కలిగి ఆయన (సు.తా.) ఆదేశాలను అనుసరించేవారు.

3. 'గైబున్: అగోచర యథార్థం, అంటే, మానవ ఇంద్రియాలకు మరియు జ్ఞానానికి గోప్యంగా ఉన్న సత్యాలు. అంటే అల్లాహ్ (సు.తా.)ను దైవదూత ('అ.స.)లను ఆయన (సు.తా.) గ్రంథాలను, ఆయన(సు.తా.) ప్రవక్తలను, పునరుత్థానదినాన్ని, స్వర్గనరకాలను మొదలైన వాటిని విశ్వసించటం.

4. నమా'జ్ స్థాపించడం అంటే, ప్రతిదినము ఐదుసార్లు నిర్ణీత సమయాలలో అల్లాహ్ (సు.తా.), దైవప్రవక్త ము'హమ్మద్('స'అస)కు నేర్పిన విధంగా నమా'జ్ చేయడం. ('స'హీ'హ్ బు'ఖారీ, పు-1, 'హదీస్' నం. 702, 703, 704, 723, 786, 787).

5. 'జకాతున్: అంటే, ఒక సంవత్సరం వరకు జమ ఉన్న, ధన సంపత్తుల నుండి ప్రతి సంవత్సరం, ఒక ప్రత్యేక శాతం విధిగా ఇవ్వవలసిన దానం. ఇది ఇస్లాం ధర్మంలోని ఐదు విధులలో ఒకటి. 'జకాత్, ముస్లిం

www.Quranpdf.blogspot.in

وَالَّذِيْنَ يُؤْمِنُوْنَ بِمَآ اُنْزِلَ اِلَيْكَ وَمَآ اُنْزِلَ مِنْ قَبْلِكَ ۚ وَبِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ۝

4. మరియు ఎవరైతే (ఓ ము'హమ్మద్!) నీపై అవతరింపజేయబడిన దానిని (ఈ ఖుర్ఆన్‌ను)[1] మరియు నీకు పూర్వం అవతరింపజేయబడిన వాటినీ (దివ్య గ్రంథాలను) విశ్వసిస్తారో మరియు పరలోక జీవితాన్ని దృఢంగా నమ్ముతారో!

اُولٰٓئِكَ عَلٰى هُدًى مِّنْ رَّبِّهِمْ ۚ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝

5. అలాంటి వారే తమ ప్రభువు (చూపిన) సన్మార్గంలో ఉన్నవారు మరియు అలాంటి వారే సాఫల్యం పొందేవారు.

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا سَوَآءٌ عَلَيْهِمْ ءَاَنْذَرْتَهُمْ اَمْ لَمْ تُنْذِرْهُمْ لَا يُؤْمِنُوْنَ ۝

6. నిశ్చయంగా, సత్యతిరస్కారులను (ఓ ము'హమ్మద్!) నీవు హెచ్చరించినా, హెచ్చరించక పోయినా ఒకటే, వారు విశ్వసించే వారు కారు.

خَتَمَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ وَعَلٰى سَمْعِهِمْ ۗ وَعَلٰٓى اَبْصَارِهِمْ غِشَاوَةٌ ۫ وَّلَهُمْ عَذَابٌ عَظِيْمٌ ۝

7. అల్లాహ్ వారి హృదయాలమీద మరియు వారి చెవులమీద ముద్రవేశాడు.[2] మరియు వారి కన్నులమీద తెరపడి ఉన్నది. మరియు వారి కొరకు ఘోరమైన శిక్ష ఉంది.

وَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ اٰمَنَّا بِاللّٰهِ وَبِالْيَوْمِ الْاٰخِرِ وَمَا هُمْ بِمُؤْمِنِيْنَ ۝

8. మరియు ప్రజలలో కొందరు: "మేము అల్లాహ్‌నూ మరియు అంతిమ దినాన్నీ విశ్వసించాము." అని, అనే వారున్నారు. కానీ (వాస్తవానికి) వారు విశ్వసించేవారు కారు.

يُخٰدِعُوْنَ اللّٰهَ وَالَّذِيْنَ اٰمَنُوْا ۚ وَمَا يَخْدَعُوْنَ

9. వారు తాము అల్లాహ్‌నూ మరియు విశ్వసించిన వారినీ మోసగిస్తున్నారని

సమాజపు ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచటానికి, సమాజంలో ఎవ్వడు కూడా నిరాధారంగా లేకుండా ఉండటానికి నియమించబడిన, ఒక ఉత్తమమైన ధార్మిక మరియు సాంఘిక నియమం, ('స'హీ'హ్ బు'ఖారీ, పు. 2, అధ్యాయం-24).

1. 'అబ్దుల్లాహ్ ఇబ్నె-'ఉమర్ (ర'ది.'అ.) కథనం, మహాప్రవక్త ('స'అస) ప్రవచనం: "ఇస్లాం ఈ ఐదు ప్రధాన సిద్ధాంతాలపై ఆధారపడి ఉంది. అవి: '1. అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు మరియు ము'హమ్మద్ ('స'అస), అల్లాహుతా'ఆలా యొక్క ప్రవక్త అనే దృఢవిశ్వాసం ప్రకటించటం, 2. రోజుకు ఐదుసార్లు విధిగా నమా'జ్ చేయటం, 3. విధిదానం ('జకాత్) చెల్లించటం, 4. రమ'దాన్ నెలలో ఉపవాసముండటం, 5. శారీరక మరియు ఆర్థిక స్తోమత ఉంటే జీవితంలో ఒకసారి 'హజ్జ్ చేయటం.' " ('స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం.7).

2. ఇది వారి సత్యతిరస్కారానికి ఫలితంగా. అల్లాహుతా'ఆలా బలవంతంగా ఎవరిని కూడా తప్పుదారిలో వేయడు, (చూడండి, 2:26 వ్యాఖ్యానం 1).

www.Quranpdf.blogspot.in

إِلَّآ أَنفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ⑨

(అనుకుంటున్నారు); కానీ వారు తమను తాము తప్ప మరెవ్వరినీ మోసగించటం లేదు, కాని వారది గ్రహించటం లేదు!

فِي قُلُوبِهِم مَّرَضٌ فَزَادَهُمُ ٱللَّهُ مَرَضًا ۖ وَلَهُمْ
عَذَابٌ أَلِيمٌۢ بِمَا كَانُوا يَكْذِبُونَ ⑩

10. వారి హృదయాలలో రోగముంది.[1] కాబట్టి అల్లాహ్ వారి రోగాన్ని మరింత అధికం చేశాడు. మరియు వారు అసత్యం పలుకుతూ ఉండటం వలన, వారికి బాధాకరమైన శిక్ష ఉంది.

وَإِذَا قِيلَ لَهُمْ لَا تُفْسِدُوا فِي ٱلْأَرْضِ
قَالُوٓا إِنَّمَا نَحْنُ مُصْلِحُونَ ⑪

11. మరియు: "భువిలో కల్లోలం[2] రేకెత్తించకండి." అని వారితో అన్నప్పుడు, వారు: "మేము సంస్కర్తలము మాత్రమే!" అని అంటారు.

أَلَآ إِنَّهُمْ هُمُ ٱلْمُفْسِدُونَ وَلَٰكِن لَّا يَشْعُرُونَ ⑫

12. జాగ్రత్త! నిశ్చయంగా, (భువిలో) కల్లోలం రేకెత్తిస్తున్న వారు వీరే, కాని వారది గ్రహించటం లేదు.

وَإِذَا قِيلَ لَهُمْ ءَامِنُوا كَمَآ ءَامَنَ ٱلنَّاسُ قَالُوٓا
أَنُؤْمِنُ كَمَآ ءَامَنَ ٱلسُّفَهَآءُ ۗ أَلَآ إِنَّهُمْ هُمُ
ٱلسُّفَهَآءُ وَلَٰكِن لَّا يَعْلَمُونَ ⑬

13. మరియు: "ఇతర జనులు విశ్వసించినట్లు మీరూ విశ్వసించండి." అని, వారితో అన్నప్పుడు, వారు: "మూర్ఖులు విశ్వసించినట్లు మేమూ విశ్వసించాలా?" అని జవాబిస్తారు. జాగ్రత్త! వాస్తవానికి వారే మూర్ఖులు, కాని వారికది తెలియదు.

وَإِذَا لَقُوا ٱلَّذِينَ ءَامَنُوا قَالُوٓا ءَامَنَّا وَإِذَا
خَلَوْا إِلَىٰ شَيَٰطِينِهِمْ قَالُوٓا إِنَّا مَعَكُمْ
إِنَّمَا نَحْنُ مُسْتَهْزِءُونَ ⑭

14. మరియు విశ్వాసులను కలిసినపుడు, వారు: "మేము విశ్వసించాము." అని అంటారు. కానీ, తమ షైతాను (దుష్ట నాయకు)ల దగ్గర ఏకాంతంలో ఉన్నపుడు వారు: "నిశ్చయంగా, మేము మీతోనే ఉన్నాము కేవలం (వారి) ఎగతాళి చేస్తున్నాము." అని అంటారు.

ٱللَّهُ يَسْتَهْزِئُ بِهِمْ وَيَمُدُّهُمْ فِي طُغْيَٰنِهِمْ

15. అల్లాహ్ వారి ఎగతాళి చేస్తున్నాడు మరియు వారి తలబిరుసుతనాన్ని హెచ్చిస్తున్నాడు,

---

1. అంటే సత్యాన్ని నమ్మలేకపోవటం మరియు దుర్బుద్ధి.

2. ఫసాద్: అంటే కల్లోలం, సంక్షోభం, ఉపద్రవం, అశాంతి, కలహాలు అనే అర్థాలున్నాయి.

www.Quranpdf.blogspot.in

يَعْمَهُونَ ﴿١٥﴾

(అందులో వారు) అంధులై తిరుగుతున్నారు;

أُولَٰٓئِكَ الَّذِينَ اشْتَرَوُا الضَّلَٰلَةَ بِالْهُدَىٰ فَمَا رَبِحَت تِّجَٰرَتُهُمْ وَمَا كَانُوا مُهْتَدِينَ ﴿١٦﴾

16. ఇలాంటి వారే, సన్మార్గానికి బదులుగా దుర్మార్గాన్ని కొనుక్కున్న వారు; కాని వారి బేరం వారికి లాభదాయకం కాలేదు మరియు వారికి మార్గదర్శకత్వమూ దొరకలేదు.

مَثَلُهُمْ كَمَثَلِ الَّذِى اسْتَوْقَدَ نَارًا فَلَمَّآ أَضَآءَتْ مَا حَوْلَهُۥ ذَهَبَ اللَّهُ بِنُورِهِمْ وَتَرَكَهُمْ فِى ظُلُمَٰتٍ لَّا يُبْصِرُونَ ﴿١٧﴾

17. వారి ఉపమానం[1] ఇలా ఉంది:[2] ఒక వ్యక్తి అగ్నిని వెలిగించగా, అది పరిసరాలను ప్రకాశింపజేసిన తరువాత అల్లాహ్ వారి వెలుగును తీసుకొని వారిని అంధకారంలో విడిచిపెట్టడం వల్ల వారు ఏమీ చూడలేకపోతున్నారు.

صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا يَرْجِعُونَ ﴿١٨﴾

18. (వారు) చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు, ఇక వారు (ఋజుమార్గానికి) మరలి రాలేరు.

أَوْ كَصَيِّبٍ مِّنَ السَّمَآءِ فِيهِ ظُلُمَٰتٌ وَرَعْدٌ وَبَرْقٌ يَجْعَلُونَ أَصَٰبِعَهُمْ فِىٓ ءَاذَانِهِم مِّنَ الصَّوَٰعِقِ حَذَرَ الْمَوْتِ ۚ وَاللَّهُ مُحِيطٌۢ بِالْكَٰفِرِينَ ﴿١٩﴾

19. లేక, (మరొక ఉపమానం): ఆకాశం నుండి ఘోరంగా వర్షం కురుస్తున్నది; చిమ్మచీకట్లలో ఉరుములు, మెరుపులు మెరుస్తున్నాయి. ఆ ఉరుముల భీకరధ్వని విని, మృత్యు భయంచేత వారు తమ వ్రేళ్ళను చెవులలో దూర్చుకుంటున్నారు. మరియు అల్లాహ్ సత్యతిరస్కారులను అన్నివైపుల నుండి ఆవరించిఉన్నాడు.[3]

---

1. మస'లున్: అంటే ఉపమానం, పోలిక, సాదృశ్యం, దృష్టాంతం అనే అర్థాలున్నాయి.

2. 'అబ్దుల్లాహ్ బిన్-మస్'ఊద్ (ర'ది.'అ.) కథనం (ఫ'త్హ్ అల్-ఖదీర్): మహాప్రవక్త ('స'అస), మదీనాకు వచ్చిన తరువాత విశ్వసించినవారిలో కొందరు కాపట్యానికి లోనవుతారు. అంటే వారు ఇస్లాం వెలుగును పొందిన తరువాత దానిని విడిచి మరల అంధకారంలో చిక్కుకుపోతారు. ఆ విషయం ఈ విధంగా బోధించబడింది. ఒక వ్యక్తి రాత్రిలో ఎడారిలో మంట వెలిగించి కాపుకుంటాడు. అది వారి పరిసరాలను వెలిగిస్తుంది. కాని ఆ అగ్ని ఆరిపోగానే వారు మళ్ళీ అంధకారంలో చిక్కుకుంటారు. ఏమీ చూడలేక పోతారు. అదేవిధంగా బాహ్యంగా మాత్రమే ఇస్లాం స్వీకరించిన వారి హృదయాలు అంధకారంలో ఉండిపోతాయి. వారు ఇస్లాం వెలుగును పొందిన తరువాత కూడా అంధకారంలోనే ఉండిపోతారు.

3. ముహీతున్: One Who Encompasseth, Encloseth, Surroundeth. సర్వాన్ని పరివేష్టించి ఆవరించి, చుట్టుముట్టి ఉన్నవాడు, ఆయన జ్ఞానపరిధికీ శక్తికీ వెలుపల ఏదీలేదు. చూడండి, 85:20.

www.Quranpdf.blogspot.in

يَكَادُ الْبَرْقُ يَخْطَفُ أَبْصَارَهُمْ ۖ كُلَّمَا أَضَاءَ لَهُم مَّشَوْا فِيهِ وَإِذَا أَظْلَمَ عَلَيْهِمْ قَامُوا ۚ وَلَوْ شَاءَ اللَّهُ لَذَهَبَ بِسَمْعِهِمْ وَأَبْصَارِهِمْ ۚ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٢٠﴾

20. ఆ మెరుపు వారి దృష్టిని ఇంచుమించు ఎగురవేసుకు పోయినట్లుంటుంది. ప్రతిసారి అది మెరిసినప్పుడు, వారు ముందుకు నడుస్తారు మరియు వారిపై చీకటి క్రమ్ముకొనగానే వారు ఆగిపోతారు. మరియు అల్లాహ్ కోరితే వారి వినికిడినీ మరియు వారి చూపునూ తొలగించేవాడు.[1] నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.[2]

يَا أَيُّهَا النَّاسُ اعْبُدُوا رَبَّكُمُ الَّذِي خَلَقَكُمْ وَالَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿٢١﴾

21. ఓ మానవులారా! మిమ్మల్ని మరియు మీకు పూర్వం వారిని సృష్టించిన మీ ప్రభువు (అల్లాహ్)నే ఆరాధించండి, తద్వారా మీరు భక్తిపరులు కావచ్చు![3]

الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ فِرَاشًا وَالسَّمَاءَ بِنَاءً وَأَنزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَخْرَجَ بِهِ مِنَ الثَّمَرَاتِ رِزْقًا لَّكُمْ ۖ فَلَا تَجْعَلُوا لِلَّهِ أَندَادًا وَأَنتُمْ تَعْلَمُونَ ﴿٢٢﴾

22. ఆయన (అల్లాహ్)యే మీ కొరకు భూమిని పరుపుగాను మరియు ఆకాశాన్ని కప్పుగాను చేశాడు. మరియు ఆకాశం నుండి వర్షాన్ని కురిపించి, తద్వారా మీకు జీవనోపాధిగా ఫలాలను (పంటలను) ఉత్పత్తిచేశాడు! కావున ఇది తెలుసుకొని కూడా, మీరు ఇతరులను అల్లాహ్‌కు సాటిగా నిలబెట్టకండి.[4]

وَإِن كُنتُمْ فِي رَيْبٍ مِّمَّا نَزَّلْنَا عَلَىٰ عَبْدِنَا فَأْتُوا

23. మరియు మేము మా దాసుడు (ము'హమ్మద్)పై అవతరింపజేసిన దానిని (ఈ

---

1. అల్లాహుతా'ఆలా తలుచుకుంటే ఎప్పుడైనా తాను ప్రసాదించే అనుగ్రహాలను ఆపుకోవచ్చు! కావున మానవులు ఎల్లప్పుడు అల్లాహుతా'ఆలా యందే భయభక్తులు కలిగివుండి, ఆయన శిక్షకూ, ప్రతీకారానికీ భయపడుతూ ఉండాలి.

2. అలా కుల్లి షయ్ఇ'న్ ఖదీర్: ఈ వాక్యాన్ని కొందరు: "అన్నింటిపై అధికారం (ఆధిపత్యం) గలవాడు." అని కూడా అనువదించారు.

3. ల'అల్లకుమ్ తత్తఖూన్: దీనికి ము'హమ్మద్ జూనాగఢీ గారు ఇలా తాత్పర్యమిచ్చారు: "తద్వారా మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు."

4. మిమ్మల్ని మరియు సర్వసృష్టిని సృష్టించినవాడు అల్లాహ్(సు.తా.)యే! మీకు జీవనోపాధిని సమకూర్చేవాడు కూడా ఆయనయే. అలాంటప్పుడు ఆయనను వదలి మీరు ఇతరులను ఎందుకు ఆరాధిస్తున్నారు? ఇతరులను ఆయనకు భాగస్వాములుగా ఎందుకు నిలబెడుతున్నారు? మీరు ఆయన శిక్ష నుండి తప్పించుకోవాలనుకుంటే! కేవలం ఆయననే ఆరాధించండి, ('స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6, 'హ. నం.4).

www.Quranpdf.blogspot.in

بِسُورَةٍ مِّن مِّثْلِهِۦ وَٱدْعُوا۟ شُهَدَآءَكُم مِّن دُونِ ٱللَّهِ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٢٣﴾

ఖుర్ఆన్‌ను) గురించి, మీకు సందేహముంటే; దానివంటి ఒక్క సూరహ్‌నైనా మీరు (రచించి) తీసుకురండి.[1] మరియు అల్లాహ్ తప్ప మీకు ఉన్న సహాయకులను అందరినీ పిలుచుకోండి; మీరు సత్యవంతులే అయితే (ఇది చేసి చూపండి).

فَإِن لَّمْ تَفْعَلُوا۟ وَلَن تَفْعَلُوا۟ فَٱتَّقُوا۟ ٱلنَّارَ ٱلَّتِى وَقُودُهَا ٱلنَّاسُ وَٱلْحِجَارَةُ ۖ أُعِدَّتْ لِلْكَٰفِرِينَ ﴿٢٤﴾

24. కానీ, ఒకవేళ మీరు అలా చేయలేక పోతే - నిశ్చయంగా, మీరు అలాచేయలేరు - మానవులు మరియు రాళ్ళు ఇంధనమయ్యే ఆ నరకాగ్నికి భయపడండి.[2] అది సత్యతిరస్కారుల కొరకే తయారు చేయబడింది.

وَبَشِّرِ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ أَنَّ لَهُمْ جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ ۖ كُلَّمَا رُزِقُوا۟ مِنْهَا مِن ثَمَرَةٍ رِّزْقًا ۙ قَالُوا۟ هَٰذَا ٱلَّذِى رُزِقْنَا مِن قَبْلُ ۖ وَأُتُوا۟ بِهِۦ مُتَشَٰبِهًا ۖ وَلَهُمْ فِيهَآ أَزْوَٰجٌ مُّطَهَّرَةٌ ۖ وَهُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢٥﴾

25. మరియు విశ్వసించి, సత్కార్యాలు చేసేవారి కొరకు నిశ్చయంగా, క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలు ఉంటాయనే శుభ వార్తను వినిపించు. ప్రతిసారి వారికి తినటానికి ఫలాలు ఒసంగబడినపుడల్లా వారు: "ఇవి ఇంతకు ముందు మాకు ఇవ్వబడినవే!" అని అంటారు. ఎందుకంటే, వారికి ఇవ్వబడేవి వాటి పోలిక గలవే. అక్కడ వారికి నిర్మల సహవాసులు (అ'జ్వాజ్) ఉంటారు. మరియు వారందులో శాశ్వతంగా ఉంటారు. (1/8)

إِنَّ ٱللَّهَ لَا يَسْتَحْىِۦٓ أَن يَضْرِبَ مَثَلًا مَّا بَعُوضَةً فَمَا فَوْقَهَا ۚ فَأَمَّا ٱلَّذِينَ ءَامَنُوا۟ فَيَعْلَمُونَ أَنَّهُ ٱلْحَقُّ مِن رَّبِّهِمْ ۖ وَأَمَّا ٱلَّذِينَ كَفَرُوا۟ فَيَقُولُونَ مَاذَآ أَرَادَ ٱللَّهُ بِهَٰذَا مَثَلًا ۘ يُضِلُّ بِهِۦ كَثِيرًا وَيَهْدِى بِهِۦ كَثِيرًا ۚ وَمَا يُضِلُّ بِهِۦٓ إِلَّا ٱلْفَٰسِقِينَ ﴿٢٦﴾

26. * నిశ్చయంగా, అల్లాహ్ దోమ లేక దానికంటే చిన్నదాని దృష్టాంతం ఇవ్వటానికి సంకోచపడడు. కావున విశ్వసించిన వారు, ఇది తమ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యమే అని గ్రహిస్తారు. కాని సత్య తిరస్కారులు, వాటిని విని: "ఈ ఉపమానాల

1. ఈ విధమైన ఒక్క సూరహ్‌నైనా రచించి తెమ్మనే ప్రశ్న రెండు చోట్లలో ఇక్కడ మరియు 10:38లలో ఉంది. 11:13లో పది సూరాహ్‌లు రచించి తెమ్మనీ మరియు 17:88, 52:34లలో ఇట్టి గ్రంథాన్ని రచించి తెమ్మనీ ఉంది. ఈ దివ్యఖుర్ఆన్ అల్లాహుతా'ఆలా దగ్గరినుండి అవతరింప జేయబడింది, కాబట్టి ఎవ్వరుకూడా ఇంతవరకు ఈ ఛాలెంజీని ఎదుర్కోలేక పోయారు.

2. ఇబ్నె 'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం: "మీరు మరియు మీరు ఆరాధించే రాళ్ళదేవతలు నరకాగ్నికి ఇంధనం అవుతారు." చూడండి, 21:98.

www.Quranpdf.blogspot.in

ద్వారా అల్లాహ్ చెప్పదలుచు కున్నది ఏమిటి?'' అని ప్రశ్నిస్తారు. ఈ విధంగా ఆయన ఎంతోమందిని మార్గ భ్రష్టత్వంలో పడవేస్తాడు. మరియు ఎంతోమందికి సన్మార్గం కూడా చూపుతాడు. మరియు ఆయన కేవలం దుష్టులనే[1] మార్గ భ్రష్టత్వంలో పడవేస్తాడు.

27. ఎవరైతే అల్లాహ్‌తో స్థిరమైన ఒడంబడిక[2] చేసుకున్న పిదప దానిని భంగపరుస్తారో మరియు అల్లాహ్ స్థిరపరచమని ఆజ్ఞాపించిన దానిని త్రెంచుతారో మరియు భువిలో కల్లోలం రేకెత్తిస్తారో! ఇలాంటి వారే, వాస్తవంగా నష్టపడే వారు.

الَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْۢ بَعْدِ مِيْثَاقِهٖ ۪ وَيَقْطَعُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَيُفْسِدُوْنَ فِى الْاَرْضِ ؕ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ۝

28. మీరు అల్లాహ్ పట్ల తిరస్కార వైఖరిని ఎలా అవలంబించగలరు? మరియు వాస్తవానికి ఆయనే, నిర్జీవులుగా[3] ఉన్న మిమ్మల్ని

كَيْفَ تَكْفُرُوْنَ بِاللّٰهِ وَكُنْتُمْ اَمْوَاتًا فَاَحْيَاكُمْ ۚ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ثُمَّ

---

1. ఫాసిఖున్: అంటే దైవవిధేయతా హద్దులను అతిక్రమించిన వాడు (అవిధేయుడు), మార్గభ్రష్టుడు, దుష్టుడు, దుర్జనుడు, భక్తిలేనివాడు అనే అర్థాలున్నాయి. ''ఎవడు ఏ వైపునకు పోదలచుకుంటాడో మేము అతనిని ఆ వైపునకే మరల్చుతాము.'' చూడండి, 4:115. అల్లాహ్ (సు.తా.) మానవులకు మరియు జిన్నాతులకు మంచి చెడులను తెలుసుకునే విచక్షణా శక్తీ, బుద్ధీ ఇచ్చాడు. కాబట్టి, వారికి పరలోక జీవితంలో, వారి కర్మల ప్రకారం, స్వర్గ/నరకాలు ఉన్నాయి. అల్లాహుతా'ఆలా ప్రవక్తల మరియు దివ్యగ్రంథాల ద్వారా వారికి సత్యాసత్యాలను, మంచి / చెడులను బోధించాడు. వాటిని అనుసరించటం వల్ల పొందే పరలోక ప్రతిఫలాలను (స్వర్గ / నరకాలను) కూడా విశదంచేశాడు. కావున వారిని మంచి/చెడు మార్గాలను అనుసరించటానికి బలవంతంచేయడు. వారిని వారి మార్గాలలో వదలిపెడతాడు. అల్లాహ్ (సు.తా.)కు జరిగిపోయింది, జరుగుతున్నది మరియు ముందు జరగబోయేది అంతా తెలుసు కాబట్టి ఎవరు నరకవాసులు కానున్నారో మరియు ఎవరు స్వర్గవాసులు కానున్నారో కూడా తెలుసు. ఇదంతా గ్రంథంలో వ్రాయబడి ఉంది. కాబట్టి ఇక్కడ ఈ విధంగా పేర్కొనబడింది. అల్లాహ్ (సు.తా.) ఎవరిని కూడా బలవంతంగా నరకంలోకి త్రోయడు. వారి కర్మలే, వారిని దానికి అర్హులుగా చేస్తాయి. ఇలాంటి వాక్యం ఖుర్ఆన్‌లో అనేక సార్లు వచ్చింది. ప్రతిచోటా దీని తాత్పర్యం ఇదే.

2. 'అహ్‌దుల్లాహి: అంటే ఆదమ్('అ.స.)ను సృష్టించే సమయంలో సమస్త మానవజాతి నుంచి అల్లాహుతా'ఆలా తీసుకొన్న ప్రమాణం. అది ఏమిటంటే: అల్లాహ్ (సు.తా.) దాస్యమే చేయాలనీ, ఆయనకే విధేయులై ఉండాలనీ మరియు కేవలం ఆయననే ఆరాధించాలని.

3. అంటే మీరు ఏమీ లేకున్నపుడు మొదటిసారి సృష్టించబడ్డారు. ఆ తరువాత మీకు ఇవ్వబడిన గడువు పూర్తిఅయిన తరువాత మీరు మరణింపజేయబడి, పునరుత్థాన దినమున మళ్ళీ సజీవులుగా

www.Quranpdf.blogspot.in

اِلَيۡهِ تُرۡجَعُوۡنَ ۝٢٨

సజీవులుగా చేశాడు కదా! తరువాత మీ ప్రాణాన్ని తీసి, తిరిగి మిమ్మల్ని సజీవులుగా చేసేది కూడా ఆయనే; చివరకు మీరంతా ఆయన వద్దకే మరలింపబడతారు.

هُوَ الَّذِىۡ خَلَقَ لَكُمۡ مَّا فِى الۡاَرۡضِ جَمِيۡعًا ثُمَّ اسۡتَوٰۤى اِلَى السَّمَآءِ فَسَوّٰٮهُنَّ سَبۡعَ سَمٰوٰتٍ ‌ؕ وَهُوَ بِكُلِّ شَىۡءٍ عَلِيۡمٌ ۝٢٩

29. ఆయనే భూమిలో నున్న సమస్తాన్నీ మీ కొరకు సృష్టించాడు; తరువాత తన దృష్టిని ఆకాశాలవైపునకు మరల్చి వాటిని సప్త ఆకాశాలుగా ఏర్పరిచాడు. మరియు ఆయనే ప్రతి విషయానికి సంబంధించిన జ్ఞానం గలవాడు.

وَاِذۡ قَالَ رَبُّكَ لِلۡمَلٰٓٮِٕكَةِ اِنِّىۡ جَاعِلٌ فِى الۡاَرۡضِ خَلِيۡفَةً ‌ؕ قَالُوۡۤا اَتَجۡعَلُ فِيۡهَا مَنۡ يُّفۡسِدُ فِيۡهَا وَيَسۡفِكُ الدِّمَآءَ ۚ وَنَحۡنُ نُسَبِّحُ بِحَمۡدِكَ وَنُقَدِّسُ لَكَ ‌ؕ قَالَ اِنِّىۡٓ اَعۡلَمُ مَا لَا تَعۡلَمُوۡنَ ۝٣٠

30. మరియు (జ్ఞాపకం చేసుకో!) నీ ప్రభువు దేవదూతలతో: "వాస్తవంగా నేను భూమిలో ఒక ఉత్తరాధికారిని (ఖలీఫా)[1] సృష్టించబోతున్నాను!" అని చెప్పినపుడు, వారు: "ఏమీ? నీవు భూమిలో కల్లోలం రేకెత్తించే వానిని మరియు నెత్తురు చిందించే వానిని నియమించబోతున్నావా? మేము నీ స్తోత్రం చేస్తూ, నీ పవిత్రతను కొనియాడుతూనే ఉన్నాము కదా!" అని విన్నవించుకున్నారు. దానికి ఆయన: "నిశ్చయంగా, మీకు తెలియనిది నాకు తెలుసు!" అని అన్నాడు.

وَعَلَّمَ اٰدَمَ الۡاَسۡمَآءَ كُلَّهَا ثُمَّ عَرَضَهُمۡ عَلَى الۡمَلٰٓٮِٕكَةِ فَقَالَ اَنۡۢبِـُٔوۡنِىۡ بِاَسۡمَآءِ هٰٓؤُلَآءِ اِنۡ كُنۡتُمۡ صٰدِقِيۡنَ ۝٣١

31. మరియు ఆయన (అల్లాహ్) ఆదమ్‌కు సకల వస్తువుల పేర్లను నేర్పాడు,[2] ఆ పిదప వాటిని దేవదూతల ఎదుట ఉంచి: "మీరు సత్యవంతులే అయితే, వీటి పేర్లను నాకు తెలుపండి." అని అన్నాడు.

قَالُوۡا سُبۡحٰنَكَ لَا عِلۡمَ لَنَآ اِلَّا مَا عَلَّمۡتَنَا ‌ؕ اِنَّكَ اَنۡتَ

32. వారు (దేవదూతలు): "నీవు సర్వ

లేపబడతారు. అది మీ రెండవ జీవితం. దానికి అంతముండదు. అందు మీకు, మీరు భూలోకంలో చేసిన కర్మలకు తగిన ప్రతిఫలమివ్వబడుతుంది.

1. ఖలీఫా: అంటే భూమిలో తరతరాలుగా వచ్చే జనపదం, ఉత్తరాధికారి. చూ.6:165,27:62, 35:39. మానవుడు భూమిలో అల్లాహ్ (సు.తా.) యొక్క ప్రతినిధి అనటం సరైనది కాదు.

2. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6, 'హ.నం. 3.

www.Quranpdf.blogspot.in

الْعَلِيْمُ الْحَكِيْمُ ﴿٣٢﴾

లోపాలకు అతీతుడవు,[1] నీవు తెలిపినదే తప్ప మాకు మరేమీ తెలియదు. నిశ్చయంగా నీవే సర్వజ్ఞుడవు,[2] మహా వివేకవంతుడవు.[3]" అని అన్నారు.

قَالَ يٰٓاٰدَمُ اَنْۢبِئْهُمْ بِاَسْمَآئِهِمْ ۚ فَلَمَّآ اَنْۢبَاَهُمْ بِاَسْمَآئِهِمْ ۙ قَالَ اَلَمْ اَقُلْ لَّكُمْ اِنِّىْٓ اَعْلَمُ غَيْبَ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۙ وَاَعْلَمُ مَا تُبْدُوْنَ وَمَا كُنْتُمْ تَكْتُمُوْنَ ﴿٣٣﴾

33. ఆయన (అల్లాహ్): "ఓ ఆదమ్! వీటి (ఈ వస్తువుల) పేర్లను వీరికి తెలుపు." అని అన్నాడు. ఎప్పుడైతే అతను (ఆదమ్) ఆ వస్తువుల పేర్లను వారికి తెలిపాడో; ఆయన అన్నాడు: "నిశ్చయంగా, నేను మాత్రమే భూమ్యాకాశాల అగోచర విషయాలను ఎరుగుదునని మీతో చెప్పలేదా? మరియు మీరు ఏది బహిర్గతం చేస్తారో మరియు ఏది దాస్తారో కూడా నాకు బాగా తెలుసు!"

وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ۗ اَبٰى وَاسْتَكْبَرَ ۫ وَكَانَ مِنَ الْكٰفِرِيْنَ ﴿٣٤﴾

34. మరియు (జ్ఞాపకం చేసుకోండి) మేము దేవదూతలతో: "మీరందరూ ఆదమ్ ముందు సాష్టాంగం (సజ్దా) చేయండి." అని ఆదేశించినపుడు, ఒక ఇబ్లీస్[4] తప్ప, మిగతావారంతా సాష్టాంగం (సజ్దా) చేశారు;[5] అతడు నిరాకరించాడు

---

1. సుబ్'హానున్: Extolled be His absolute perfection. Hallowed, Exalted, Glorified, సర్వలోపాలకు అతీతుడు, పరిశుద్ధుడు, పరమపవిత్రుడు, పావనుడు, ప్రశంసనీయుడు, శ్లాఘింప, పొగడ, స్తుతింప దగినవాడు. చూడండి, 2:116, 12:108, 59:23.

2. అల్-'అలీము: The All -Knowing, The Omniscient. సర్వజ్ఞుడు, జ్ఞానసంపన్నుడు, సర్వం ఎరిగినవాడు, జ్ఞానంగల, నేర్పుగల, తన దాసుల ప్రతిమాటనూ, ప్రతిపనినీ, భావాన్నీ, అభిప్రాయాన్నీ, ప్రత్యక్షంగా ఎరిగినవాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 2:127.

3. అల్ హకీము: All-Wise, Possessing Knowledge or Science, The Omniscient, మహా వివేకవంతుడు, వివేచనాపరుడు. ఈ పేరు దివ్యఖుర్ఆన్ కొరకుగూడా వాడబడుతుంది. అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 59:24.

4. ఇబ్లీస్: అంటే, He Despaired, ఆశవదలుకొన్న, నిరాశ చెందిన వాడు. ఇది షై'తాన్ పేరు. అతడు జిన్నాతులలోని వాడు.
షై'తాన్: He was, or became, distant or remote (from the mercy of Allah) అంటే, అల్లాహ్ (సు.తా.), సానుభూతి, లేక దయ నుండి దూరమైపోయిన వాడు. Rebellious, తిరగబడిన, అవిధేయుడైన, ఎదురు తిరిగిన వాడు, అధికారాన్ని ప్రతిఘటించిన వాడు.

5. సజ్దా: నుదుటితో సహా ఎనిమిది అంగాలను భూమికి ఆనించటం (సాష్టాంగం చేయటం). దీనిలో నుదురు, ముక్కు, రెండు అరచేతులు, రెండు మోకాళ్ళు మరియు రెండు కాళ్ళ వ్రేళ్ళు భూమికి తగులుతూ ఉండాలి. ఇది కేవలం అల్లాహుతా'ఆలా కొరకే ప్రత్యేకించబడింది. ఇక్కడ

www.Quranpdf.blogspot.in

మరియు దురహంకారానికి గురిఅయ్యాడు మరియు సత్య తిరస్కారులలోని వాడయ్యాడు.

35. మరియు మేము (ఆదమ్‌తో) అన్నాము: "ఓ ఆదమ్! నీవూ మరియు నీ భార్యా ఈ స్వర్గంలో నివసించండి మరియు మీరిద్దరూ మీకు ఇష్టమైనది యథేచ్ఛగా తినండి, కానీ ఈ చెట్టు[1] దరిదాపులకు పోకండి, అలా చేస్తే మీరిద్దరూ దుర్మార్గులలో[2] చేరిన వారవుతారు!"

وَقُلْنَا يَٰٓـَٔادَمُ ٱسْكُنْ أَنتَ وَزَوْجُكَ ٱلْجَنَّةَ وَكُلَا مِنْهَا رَغَدًا حَيْثُ شِئْتُمَا وَلَا تَقْرَبَا هَٰذِهِ ٱلشَّجَرَةَ فَتَكُونَا مِنَ ٱلظَّٰلِمِينَ ﴿٣٥﴾

36. ఆ పిదప షైతాన్ వారిద్దరినీ దాని (స్వర్గం) నుండి తప్పించి, వారిద్దరినీ వారున్న స్థితినుండి బయటికి తీశాడు. మరియు మేము (అల్లాహ్) అన్నాము: "మీరంతా ఇక్కడి నుండి దిగిపొండి; మీరు ఒకరికొకరు విరోధులు అవుతారు.[3] ఒక నియమిత కాలం వరకు మీరు భూమిలో ఉండి, అక్కడే జీవితం గడపవలసి ఉంటుంది."

فَأَزَلَّهُمَا ٱلشَّيْطَٰنُ عَنْهَا فَأَخْرَجَهُمَا مِمَّا كَانَا فِيهِ ۖ وَقُلْنَا ٱهْبِطُوا۟ بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۖ وَلَكُمْ فِى ٱلْأَرْضِ مُسْتَقَرٌّ وَمَتَٰعٌ إِلَىٰ حِينٍ ﴿٣٦﴾

37. తరువాత ఆదమ్, తన ప్రభువు నుండి కొన్ని మాటలు గ్రహించి,[4] (పశ్చాత్తాపపడి క్షమాభిక్ష కోరాడు) మరియు ఆయన (అల్లాహ్) అతని పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. నిశ్చయంగా, ఆయనే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, అపార కరుణాప్రదాత.

فَتَلَقَّىٰٓ ءَادَمُ مِن رَّبِّهِۦ كَلِمَٰتٍ فَتَابَ عَلَيْهِ ۚ إِنَّهُۥ هُوَ ٱلتَّوَّابُ ٱلرَّحِيمُ ﴿٣٧﴾

38. మేము (అల్లాహ్) ఇలా అన్నాము:

قُلْنَا ٱهْبِطُوا۟ مِنْهَا جَمِيعًا ۖ فَإِمَّا يَأْتِيَنَّكُم مِّنِّى هُدًى

దైవదూతలు అల్లాహ్ (సు.తా.) ఆదేశాన్ని శిరసావహించటానికే ఆదమ్('అస)కు సజ్దా చేశారు. ము'హమ్మద్ ('స'అస) షరీయత్‌లో, మానవుడు గౌరవార్థం కూడా ఎవ్వరికీ సజ్దా చేయగూడదు.

1. ఆ చెట్టు ఏ రకమైనదో ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో పేర్కొనబడలేదు. కాబట్టి దానిని గురించి అనుమానాల పాలు కాగూడదు. ఇంకా చూడండి, 20:120.

2. 'జుల్‌మున్: Wrong doing, Injustice, Oppression. ఈ పదానికి దుర్మార్గం, అన్యాయం, అధర్మం, అక్రమం, దోషం, అపచారం మొదలైన అర్థాలు ఉన్నాయి.

3. అంటే ఆదమ్ ('అ.స.) మరియు షైతాన్ కావచ్చు; లేక మానవులు పరస్పరం (ఒకరికొకరు) విరోధులవుతారని అర్థం కావచ్చు!

4. ఆదమ్ ('అ.స.) చేసిన దు'ఆ కొరకు చూడండి, 7:23.

www.Quranpdf.blogspot.in

فَمَن تَبِعَ هُدَايَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٣٨﴾

"మీరంతా ఇక్కడి నుండి దిగిపోండి." ఇక నా తరఫునుండి మీకు మార్గదర్శకత్వం తప్పక వస్తూ ఉంటుంది. అప్పుడు ఎవరైతే నా మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తారో వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٣٩﴾

39. కాని, ఎవరైతే (మార్గదర్శకత్వాన్ని) తిరస్కరిస్తారో మరియు మా సూచన(ఆయాత్)లను అసత్యాలని తిరస్కరిస్తారో, అలాంటి వారు నరకాగ్ని వాసులవుతారు. అందు వారు శాశ్వతంగా ఉంటారు.

يَا بَنِي إِسْرَائِيلَ اذْكُرُوا نِعْمَتِيَ الَّتِي أَنْعَمْتُ عَلَيْكُمْ وَأَوْفُوا بِعَهْدِي أُوفِ بِعَهْدِكُمْ وَإِيَّايَ فَارْهَبُونِ ﴿٤٠﴾

40. ఓ ఇస్రాయీ'ల్ సంతతి వారలారా![1] నేను మీకు చేసిన ఉపకారాన్ని జ్ఞాపకం చేసుకోండి మరియు మీరు నాతో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చండి, నేనూ మీతో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుతాను. మరియు మీరు నాకు మాత్రమే భయపడండి!

وَآمِنُوا بِمَا أَنزَلْتُ مُصَدِّقًا لِّمَا مَعَكُمْ وَلَا تَكُونُوا أَوَّلَ كَافِرٍ بِهِ ۖ وَلَا تَشْتَرُوا بِآيَاتِي ثَمَنًا قَلِيلًا وَإِيَّايَ فَاتَّقُونِ ﴿٤١﴾

41. మరియు మీ వద్దనున్న వాటిని ('తౌరాత్ / ఇంజీల్‌లను) ధృవీకరిస్తూ నేను అవతరింప జేసిన దానిని (ఈ దివ్య ఖుర్ఆన్‌ను) విశ్వసించండి. మరియు దీనిని తిరస్కరించే వారిలో మీరు మొట్టమొదటి వారు కాకండి. మరియు అల్పలాభాలకు నా సూచన (ఆయాత్)లను[2] అమ్మకండి. కేవలం నాయందే భయభక్తులు కలిగి ఉండండి.

---

1. ఇస్రాయీ'ల్: హీబ్రూ భాష పదం. 'అరబ్బీలో దీని అర్థం 'అబ్దుల్లాహ్ (అల్లాహ్ దాసుడు). ఇది య'అఖూబ్ ('అ.స.) యొక్క బిరుదు. అతనికి 12 మంది కుమారులు. వారితో 12 తెగలుగా యూదుల సంతతి పెరిగింది. వారిని బనీ ఇస్రాయీ'ల్ (ఇస్రాయీ'ల్ సంతతి వారు) అని అంటారు. వారిలో చాలామంది ప్రవక్తలు వచ్చారు.

2. ఆయత్: Sign, అంటే సూచన, సూక్తి, చిహ్నం, సంకేతం. కొన్ని చోట్లలో అద్భుత సూచన, అద్భుత సంకేతం, అద్భుత నిదర్శనం అనే అర్థాలు వస్తాయి. ఈ అనువాదంలో చాలావరకు సూచన అనే పదమే వాడబడింది. వీటిని వాక్యాలనటం సరికాదు. ఇవి అల్లాహుతా'ఆలా సూచనలు. ఈ ఖుర్ఆన్‌లోని ఆయతుల సంఖ్య కూఫీ 'ఉలమాలు అనుసరించిన ఇమామ్ అ'ష్షాతబీ యొక్క నా"జిమతు'జ్జుహ్రలో వ్రాసినట్లు ఉంది. అంటే అబీ-'అబ్దుర్ర'హ్మాన్ 'అబ్దుల్లాహ్ ఇబ్నె 'హబీబ్ అస్సులమీ' అనుసరించిన, అలీ ఇబ్నె అబీ-'తాలిబ్ (ర'ది.'అ.) విధానం. దీని ప్రకారం ఈ ఖుర్ఆన్‌లోని ఆయతుల సంఖ్య 6236.

www.Quranpdf.blogspot.in

وَلَا تَلْبِسُوا الْحَقَّ بِالْبَاطِلِ وَتَكْتُمُوا الْحَقَّ وَأَنْتُمْ تَعْلَمُونَ ﴿٤٢﴾

42. మరియు సత్యాన్ని అసత్యంతో కలిపి తారుమారు చేయకండి మరియు మీకు తెలిసి ఉండి కూడా సత్యాన్ని దాచకండి.[1]

وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَارْكَعُوا مَعَ الرَّاكِعِينَ ﴿٤٣﴾

43. మరియు నమా'జ్‌ను స్థాపించండి మరియు విధిదానం ('జకాత్) ఇవ్వండి మరియు (నా సాన్నిధ్యంలో వినమ్రులై) వంగే[2] (రుకూ'ఉ చేసే) వారితో పాటు మీరూ (వినమ్రులై) వంగండి (రుకూ'ఉ చేయండి). (1/4)

أَتَأْمُرُونَ النَّاسَ بِالْبِرِّ وَتَنْسَوْنَ أَنْفُسَكُمْ وَأَنْتُمْ تَتْلُونَ الْكِتَابَ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٤٤﴾

44. * ఏమీ? మీరు ఇతరులనైతే నీతిపరులవమని ఆజ్ఞాపిస్తున్నారు, కాని స్వయంగా మీరే దానిని అవలంబించడం మరచి పోతున్నారెందుకు?[3] మరియు మీరు అయితే గ్రంథాన్ని చదువుతున్నారు కదా! అయితే మీరెందుకు మీ బుద్ధిని ఉపయోగించరు?

وَاسْتَعِينُوا بِالصَّبْرِ وَالصَّلَاةِ ۚ وَإِنَّهَا لَكَبِيرَةٌ إِلَّا عَلَى الْخَاشِعِينَ ﴿٤٥﴾

45. మరియు సహనం మరియు నమా'జ్ ద్వారా (అల్లాహ్) సహాయాన్ని అర్థించండి. నిశ్చయంగా, అది (అల్లాహ్‌కు) వినమ్రులైన వారికి తప్ప, ఇతరులకు ఎంతో కష్టతరమైనది.

الَّذِينَ يَظُنُّونَ أَنَّهُمْ مُلَاقُو رَبِّهِمْ وَأَنَّهُمْ إِلَيْهِ رَاجِعُونَ ﴿٤٦﴾

46. అలాంటి వారు తాము, తమ ప్రభువును నిశ్చయంగా, కలుసుకోవలసి ఉందనీ మరియు ఆయన వైపునకే మరలి పోవలసి ఉందనీ నమ్ముతారు.[4]

يَا بَنِي إِسْرَائِيلَ اذْكُرُوا نِعْمَتِيَ الَّتِي أَنْعَمْتُ

47. ఓ ఇస్రాయీ'ల్ సంతతి వారలారా! నేను మీకు చేసిన మహోపకారాన్ని జ్ఞాపకం

---

1. చూడండి, ఖుర్ఆన్, 2:76, 101. ఇంకా చూడండి: 'అల్లాహ్ (సు.తా.), మీ సహోదరులలో నుండి ఒక ప్రవక్తను, తెస్తాడు, అప్పుడు మీరు అతనిని అనుసరించాలి.' అని పూర్వ గ్రంథాలలో వ్రాయబడిన సత్యానికి, బైబిల్, ద్వితీయోపదేశ కాండము-(Deuteronomy), 18:15, 18.
2. రుకూ'ఉ: అంటే నమాజ్‌లో అరచేతులను మోకాళ్ళపై పెట్టి వంగడం.
3. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-9, 'హ.నం. 218.
4. ''జన్న: అంటే Imagined, thought, భావించాడు, ఊహించాడు, అనే అర్థాలు ఉన్నాయి. కాని కొన్నిసార్లు, believed, sure, నమ్మాడు, విశ్వసించాడు అనే అర్థాలు కూడా వస్తాయి.

www.Quranpdf.blogspot.in

عَلَيْكُمْ وَأَنِّي فَضَّلْتُكُمْ عَلَى الْعٰلَمِينَ ﴿٤٧﴾

చేసుకోండి మరియు నేను నిశ్చయంగా, మిమ్మల్ని (మీ కాలంలో) సర్వలోకాల వారి కంటే అధికంగా ఆదరించాను!

وَاتَّقُوا يَوْمًا لَّا تَجْزِي نَفْسٌ عَن نَّفْسٍ شَيْـًٔا
وَّلَا يُقْبَلُ مِنْهَا شَفَاعَةٌ وَّلَا يُؤْخَذُ مِنْهَا عَدْلٌ
وَّلَا هُمْ يُنصَرُونَ ﴿٤٨﴾

48. మరియు ఆ (తీర్పు) దినమునకు భయపడండి, అప్పుడు ఒక వ్యక్తి మరొక వ్యక్తికి ఏ విధంగానూ ఉపయోగపడలేడు; మరియు అతని నుండి ఎట్టి సిఫారసూ అంగీకరించబడదు మరియు ఎలాంటి పరిహారం కూడా తీసుకోబడదు మరియు వారికెలాంటి సహాయం కూడా చేయబడదు.

وَإِذْ نَجَّيْنٰكُم مِّنْ اٰلِ فِرْعَوْنَ يَسُومُونَكُمْ
سُوٓءَ الْعَذَابِ يُذَبِّحُونَ أَبْنَآءَكُمْ وَيَسْتَحْيُونَ
نِسَآءَكُمْ وَفِي ذٰلِكُم بَلَآءٌ مِّن رَّبِّكُمْ عَظِيمٌ ﴿٤٩﴾

49. మరియు ఫిర్ఔన్ జాతివారి (బానిసత్వం) నుండి మేము మీకు విముక్తి కలిగించిన సందర్భాన్ని (జ్ఞాపకం చేసుకోండి). వారు మిమ్మల్ని ఘోరహింసకు గురిచేస్తూ ఉండే వారు; మీ కుమారులను వధించి, మీ స్త్రీలను సజీవులుగా విడిచి పెట్టే వారు. మరియు ఇందులో మీ ప్రభువు తరఫునుండి మీకు గొప్ప పరీక్ష ఉండింది.

وَإِذْ فَرَقْنَا بِكُمُ الْبَحْرَ فَأَنجَيْنٰكُمْ وَأَغْرَقْنَآ اٰلَ
فِرْعَوْنَ وَأَنتُمْ تَنظُرُونَ ﴿٥٠﴾

50. మరియు మేము మీ కొరకు సముద్రాన్ని చీల్చి మిమ్మల్ని రక్షించినప్పుడు మీరు చూస్తూ ఉండగానే ఫిర్ఔన్ జాతి వారిని ముంచి వేసిన సంఘటనను (గుర్తుకు తెచ్చుకోండి).[1]

وَإِذْ وٰعَدْنَا مُوسَىٰٓ أَرْبَعِينَ لَيْلَةً ثُمَّ اتَّخَذْتُمُ
الْعِجْلَ مِنۢ بَعْدِهٖ وَأَنتُمْ ظٰلِمُونَ ﴿٥١﴾

51. ఇంకా (జ్ఞాపకం చేసుకోండి), మేము మూసాను నలభై రాత్రుల వాగ్దానం చేసి (పిలిచినపుడు), మీరు అతను లేకపోవటం చూసి, ఆవుదూడను (ఆరాధ్య దైవంగా) చేసుకున్నారు.[2] మరియు మీరు దుర్మార్గు లయ్యారు.

---

1. చూడండి, 20:77-78 మరియు 26:63-66.

2. చూడండి, 7:142-148, 20:85.

www.Quranpdf.blogspot.in

52. అయినప్పటికీ మీరు కృతజ్ఞులు అవుతారేమోనని మేము మిమ్మల్ని మన్నించాము.[1]

ثُمَّ عَفَوْنَا عَنكُم مِّن بَعْدِ ذَٰلِكَ لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿٥٢﴾

53. మరియు (జ్ఞాపకం చేసుకోండి)! మీరు సన్మార్గులవుతారేమోనని మేము మూసాకు గ్రంథాన్ని మరియు (సత్యాసత్యాలను వేరుచేసే)[2] గీటురాయిని ప్రసాదించాము.

وَإِذْ آتَيْنَا مُوسَى الْكِتَابَ وَالْفُرْقَانَ لَعَلَّكُمْ تَهْتَدُونَ ﴿٥٣﴾

54. మరియు (జ్ఞాపకం చేసుకోండి!) మూసా తన జాతివారితో ఇలా అన్న విషయాన్ని: "ఓ నా జాతి ప్రజలారా! నిశ్చయంగా, ఆవుదూడను (ఆరాధ్య దైవంగా) చేసుకొని మీకు మీరే అన్యాయం చేసుకున్నారు. కనుక పశ్చాత్తాపంతో క్షమాభిక్ష కొరకు మీ నిర్మాతను[3] (సృష్టికర్తను) వేడుకోండి. మీలోని (ఘోర పాతకులను) సంహరించండి. ఇదే మీ కొరకు - మీ సృష్టికర్త దృష్టిలో - శ్రేష్ఠమైనది." ఆ తరువాత ఆయన (అల్లాహ్) మీ పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. నిశ్చయంగా ఆయనే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, అపార కరుణాప్రదాత.

وَإِذْ قَالَ مُوسَىٰ لِقَوْمِهِ يَا قَوْمِ إِنَّكُمْ ظَلَمْتُمْ أَنفُسَكُم بِاتِّخَاذِكُمُ الْعِجْلَ فَتُوبُوا إِلَىٰ بَارِئِكُمْ فَاقْتُلُوا أَنفُسَكُمْ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ عِندَ بَارِئِكُمْ فَتَابَ عَلَيْكُمْ ۚ إِنَّهُ هُوَ التَّوَّابُ الرَّحِيمُ ﴿٥٤﴾

55. మరియు అప్పుడు మీరు అతని (మూసా)తో అన్న మాటలు (జ్ఞప్తికి తెచ్చుకోండి): "ఓ మూసా! మేము అల్లాహ్‌ను ప్రత్యక్షంగా చూడనంత వరకు నిన్ను ఏమాత్రం విశ్వసించము!" అదే సమయంలో మీరు చూస్తూ ఉండగానే ఒక భయంకరమైన పిడుగు మీపై విరుచుకుపడింది (మీరు చనిపోయారు).

وَإِذْ قُلْتُمْ يَا مُوسَىٰ لَن نُّؤْمِنَ لَكَ حَتَّىٰ نَرَى اللَّهَ جَهْرَةً فَأَخَذَتْكُمُ الصَّاعِقَةُ وَأَنتُمْ تَنظُرُونَ ﴿٥٥﴾

56. ఆ పిమ్మట, మీరు కృతజ్ఞులై

ثُمَّ بَعَثْنَاكُم مِّن بَعْدِ مَوْتِكُمْ لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿٥٦﴾

---

1. 'అఫవ్‌నా (అల్-'అఫువ్వు): Pardoning, Effacing, Erasing, Obliterating, Very Forgiving. మన్నించే, రద్దుచేసే, క్షమించే వాడు. చూడండి, 4:149. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.
2. చూడండి, 8:29, 8:41.
3. అల్-బారిఉ': The Maker, నిర్మాత, ఎట్టి పోలిక, సామ్యం లేకుండా ప్రతి దానిని సృజించే వాడు. లేమి నుండి ఉనికిలోకి తెచ్చే వాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

www.Quranpdf.blogspot.in

ఉంటారేమోనని - మీరు చచ్చిన తరువాత - మిమ్మల్ని తిరిగి బ్రతికించాము.

وَظَلَّلْنَا عَلَيْكُمُ الْغَمَامَ وَأَنزَلْنَا عَلَيْكُمُ الْمَنَّ وَالسَّلْوَىٰ ۖ كُلُوا مِن طَيِّبَاتِ مَا رَزَقْنَاكُمْ ۖ وَمَا ظَلَمُونَا وَلَٰكِن كَانُوا أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٥٧﴾

57. మరియు మేము మీపై మేఘాల ఛాయను కల్పించాము మరియు మన్న మరియు సల్వాలను మీ కొరకు ఆహారంగా దించాము:[1] ''మేము మీకు ప్రసాదించిన శుద్ధమయిన వస్తువులను తినండి.'' అని అన్నాము. (కాని వారు మా ఆజ్ఞలను ఉల్లంఘించారు), అయినా వారు మాకు అపకారమేమీ చేయలేదు, పైగా వారు తమకు తామే అపకారం చేసుకున్నారు.

وَإِذْ قُلْنَا ادْخُلُوا هَٰذِهِ الْقَرْيَةَ فَكُلُوا مِنْهَا حَيْثُ شِئْتُمْ رَغَدًا وَادْخُلُوا الْبَابَ سُجَّدًا وَقُولُوا حِطَّةٌ نَّغْفِرْ لَكُمْ خَطَايَاكُمْ ۚ وَسَنَزِيدُ الْمُحْسِنِينَ ﴿٥٨﴾

58. మరియు మేము మీతో: ''ఈ నగరం (జేరుసలం)లో ప్రవేశించండి మరియు అక్కడున్న వస్తువులను మీ ఇష్టానుసారంగా, కావలసినంత తినండి మరియు నగర ద్వారంలోకి వినమ్రులై తలవంచుతూ: 'మమ్మల్ని క్షమించు ('హి'త్తతున్),' అంటూ ప్రవేశించండి; మేము మీ పాపాలను క్షమిస్తాము. మరియు మేము సజ్జనులను అత్యధికంగా కరుణిస్తాము.'' అని చెప్పిన (మాటలను జ్ఞప్తికి తెచ్చుకోండి)!

فَبَدَّلَ الَّذِينَ ظَلَمُوا قَوْلًا غَيْرَ الَّذِي قِيلَ لَهُمْ فَأَنزَلْنَا عَلَى الَّذِينَ ظَلَمُوا رِجْزًا مِّنَ السَّمَاءِ بِمَا كَانُوا يَفْسُقُونَ ﴿٥٩﴾

59. కాని దుర్మార్గులైన వారు, వారికి చెప్పిన మాటను మరొక మాటతో మార్చారు.[2] కనుక, మేము దుర్మార్గం చేసిన వారిపై, వారి దౌష్ట్యాలకు ఫలితంగా, ఆకాశం నుండి ఆపదను దింపాము.[3] (3/8)

وَإِذِ اسْتَسْقَىٰ مُوسَىٰ لِقَوْمِهِ فَقُلْنَا اضْرِب بِّعَصَاكَ الْحَجَرَ ۖ فَانفَجَرَتْ مِنْهُ اثْنَتَا عَشْرَةَ عَيْنًا ۖ قَدْ عَلِمَ

60. * మరియు (జ్ఞాపకం చేసుకోండి!) మూసా తన ప్రజలకు నీటి కొరకు ప్రార్థించి

---

1. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6, 'హ.నం. 5, మన్న - అనేది ఒక రకమైన జిగురు మిఠాయి (తీపిగల పదార్థము). సల్వా - ఒక రకమైన పక్షి. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

2. వారు 'హి'త్తతున్ అనే మాటకు బదులుగా - 'హబ్బ ఫీ ష'అరతిన్ - అని అన్నారు. ('స'హీ'హ్ బు'ఖారీ మరియు 'స'హీ'హ్ ముస్లిం).

3. 'స'హీ'హ్ ముస్లిం, 'హ.నం. 2218, ఆ శిక్ష ఒక భయంకరమైన ప్లేగురోగం.

www.Quranpdf.blogspot.in

قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ مَّشْرَبَهُمْ ۖ كُلُوْا وَاشْرَبُوْا مِنْ رِّزْقِ اللّٰهِ وَلَا تَعْثَوْا فِی الْاَرْضِ مُفْسِدِیْنَ ۝٦٠

నప్పుడు, మేము: "నీవు ఆ బండను నీ కర్రతో కొట్టు!" అని ఆదేశించాము. అప్పుడు దాని నుండి పన్నెండు ఊటలు ప్రవహించసాగాయి. ప్రతి తెగవారు తమ నీరు త్రాగే స్థలాన్ని కనుగొన్నారు. (అప్పుడు వారితో అన్నాము): "అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారాన్ని తినండి త్రాగండి కానీ, భూమిలో కల్లోలం రేపుతూ దౌర్జన్యపరులుగా తిరగకండి!"

وَاِذْ قُلْتُمْ یٰمُوْسٰی لَنْ نَّصْبِرَ عَلٰی طَعَامٍ وَّاحِدٍ فَادْعُ لَنَا رَبَّكَ یُخْرِجْ لَنَا مِمَّا تُنْۢبِتُ الْاَرْضُ مِنْۢ بَقْلِهَا وَقِثَّآئِهَا وَفُوْمِهَا وَعَدَسِهَا وَبَصَلِهَا ؕ قَالَ اَتَسْتَبْدِلُوْنَ الَّذِیْ هُوَ اَدْنٰی بِالَّذِیْ هُوَ خَیْرٌ ؕ اِهْبِطُوْا مِصْرًا فَاِنَّ لَكُمْ مَّا سَاَلْتُمْ ؕ وَضُرِبَتْ عَلَیْهِمُ الذِّلَّةُ وَالْمَسْكَنَةُ ۗ وَبَآءُوْ بِغَضَبٍ مِّنَ اللّٰهِ ؕ ذٰلِكَ بِاَنَّهُمْ كَانُوْا یَكْفُرُوْنَ بِاٰیٰتِ اللّٰهِ وَیَقْتُلُوْنَ النَّبِیّٖنَ بِغَیْرِ الْحَقِّ ؕ ذٰلِكَ بِمَا عَصَوْا وَّكَانُوْا یَعْتَدُوْنَ ۝٦١

61. మరియు అప్పుడు మీరు: "ఓ మూసా! మేము ఒకే రకమైన ఆహారం తింటూ ఉండలేము. కావున భూమిలో ఉత్పత్తి అయ్యే ఆకుకూరలు, దోసకాయలు (కూరగాయలు), వెల్లుల్లి (గోదుమలు), ఉల్లిగడ్డలు, పప్పు దినుసులు మొదలైనవి మా కొరకు పండించమని నీ ప్రభువును ప్రార్థించు." అని అన్నారు. దానికతను: "ఏమీ? శ్రేష్ఠమైన దానికి బదులుగా అల్పమైన దానిని కోరుకుంటున్నారా? (అలాగయితే) మీరు ఏదైనా నగరానికి తిరిగిపొండి. నిశ్చయంగా, అక్కడ మీకు మీరు కోరేదంతా దొరుకుతుంది!" అని అన్నాడు. మరియు వారు, తీవ్ర అవమానం మరియు దారిద్ర్యానికి గురిఅయ్యారు. మరియు వారు అల్లాహ్ ఆగ్రహానికి గురి అయ్యారు. అదంతా వాస్తవానికి వారు, అల్లాహ్ సూచన(ఆయాత్)లను తిరస్కరించిన దాని మరియు ప్రవక్తలను అన్యాయంగా చంపిన దాని ఫలితం.[1] ఇదంతా వారు చేసిన ఆజ్ఞోల్లంఘన మరియు హద్దులు మీరి ప్రవర్తించిన దాని పర్యవసానం.

اِنَّ الَّذِیْنَ اٰمَنُوْا وَالَّذِیْنَ هَادُوْا وَالنَّصٰرٰی

62. నిశ్చయంగా, విశ్వసించిన వారు (ముస్లింలు) కానీ, (ఇస్లాంకు పూర్వపు)

---

1. బైబిల్‌లో మత్తయి సువార్త-(Mathew), 23:34, 35, 37; లూకా-(Luke),11:51; I థెస్సలోనికయులు-(I Thessalonians), 2:15లు, జకరియ్యా మరియు ఇతర ప్రవక్త(అ.స.)లను చంపిన సంఘటనకు సాక్ష్యమిస్తున్నాయి.

www.Quranpdf.blogspot.in

وَالصّٰبِـِٕيْنَ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَعَمِلَ صَالِحًا فَلَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝٦٢

యూదులు కానీ, క్రైస్తవులు కానీ, సాబీయీలు[1] కానీ (ఎవరైనా సరే)! అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించి, సత్కార్యాలు చేసేవారికి, వారి ప్రభువువద్ద మంచి ప్రతిఫలం ఉంటుంది మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా![2]

وَاِذْ اَخَذْنَا مِيْثَاقَكُمْ وَرَفَعْنَا فَوْقَكُمُ الطُّوْرَ ؕ خُذُوْا مَآ اٰتَيْنٰكُمْ بِقُوَّةٍ وَّاذْكُرُوْا مَا فِيْهِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝٦٣

63. మరియు (ఓ ఇస్రాయీ'ల్ సంతతి వారలారా!) మేము 'తూర్ పర్వతాన్ని ఎత్తి మీపై నిలిపి, మీచేత చేయించిన గట్టి వాగ్దానాన్ని (జ్ఞప్తికి తెచ్చుకోండి!) అప్పుడు మేము: "మీకు ప్రసాదిస్తున్న దానిని (గ్రంథాన్ని) దృఢంగా పట్టుకోండి, అందులో ఉన్నదంతా జ్ఞాపకం ఉంచుకోండి, బహుశా మీరు భయభక్తులు గలవారు కావచ్చు!" అని అన్నాము.

ثُمَّ تَوَلَّيْتُمْ مِّنْۢ بَعْدِ ذٰلِكَ ۚ فَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ لَكُنْتُمْ مِّنَ الْخٰسِرِيْنَ ۝٦٤

64. ఆ పిదప కూడా మీరు వెనుదిరిగి పోయారు. అయినప్పటికీ అల్లాహ్ యొక్క అనుగ్రహం మరియు ఆయన కరుణ మీపై లేకుంటే, మీరు నష్టానికి గురి అయిన వారిలో చేరేవారు.

---

1. 'సాబీయీ'న్: ఒక గతించిన సమాజం. వారు ము'సల్ ('ఇరాఖ్)లో నివసించే వారు. "అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక ఆరాధ్యుడు లేడు." అని నమ్మేవారు. వారు 'జబూర్ గ్రంథాన్ని చదివేవారని కొందరి అభిప్రాయం. వారు యూదులు గానీ, క్రైస్తవులు గానీ కారు. తరువాత వారి ధర్మంలో కూడా మార్పులు వచ్చాయి. వారు దైవదూతలను మరియు నక్షత్రాలను ఆరాధించసాగారు. వారు తరువాత ఏ ధర్మాన్ని కూడా అనుసరించకుండా ఉండసాగారు. వారు నాస్తికులు (Atheists) అయ్యారని కొందరి అభిప్రాయం.

2. చూడండి, 5:69. ఇక్కడ యూదులు, క్రైస్తవులు మరియు 'సాబీయులు, అంటే తమ గ్రంథాలలో ఎట్టి మార్పులు చేయక, వాటి అవతరింపజేయబడిన నిజరూపంలో వాటిని అనుసరించిన వారని అర్థం. మహాప్రవక్త ('స'అస) ప్రవచనం: "ఎవరిచేతిలోనయితే నా ప్రాణం ఉందో ఆ పరమ పవిత్రుని సాక్షి, నా ఈ సమాజంలో నా మాట విన్న వ్యక్తి, వాడు యూదుడు గానీ, క్రైస్తవుడు గానీ నన్ను (నా ధర్మాన్ని) విశ్వసించకపోతే! అతడు నరకవాసి అవుతాడు." ('స'హీ'హ్ ముస్లిం). అంటే ము'హమ్మద్ ('స'అస) తరువాత, ఇస్లాం తప్ప మరొక ధర్మాన్ని అల్లాహ్ (సు.తా.) సమ్మతించడు. ఇక్కడ మరొక విషయం స్పష్టమయ్యేది ఏమిటంటే 'స'హీ'హ్ 'హదీసు'లను విడిచి ఖుర్ఆన్‌ను సరిగ్గా అర్థం చేసుకోవటం అసాధ్యం, ('తబరీ, పు-1, పేజీ-323). చూ. 3:19, 3:85.

www.Quranpdf.blogspot.in

ولقد علمتم الذين اعتدوا منكم في السبت
فقلنا لهم كونوا قردة خاسئين ٦٥

65. మరియు శనివారం (సబ్త్) శాసనం ఉల్లంఘించిన మీ వారి గాథ మీకు బాగా తెలుసు.[1] మేము వారిని: "నీచులైన కోతులు కండి!" అని అన్నాము.

فجعلناها نكالا لما بين يديها وما خلفها
وموعظة للمتقين ٦٦

66. ఈ విధంగా మేము, వారి (ముగింపును) ఆ కాలం వారికీ మరియు భావితరాల వారికీ ఒక గుణపాఠంగానూ, దైవభీతి గలవారికి ఒక హితోపదేశంగానూ చేశాము.

وإذ قال موسى لقومه إن الله يأمركم أن
تذبحوا بقرة قالوا أتتخذنا هزوا قال
أعوذ بالله أن أكون من الجاهلين ٦٧

67. మరియు (జ్ఞాపకం చేసుకోండి) మూసా తన జాతి వారితో: "అల్లాహ్ మిమ్మల్ని: 'ఒక **ఆవు**ను బలి ఇవ్వండి!'[2] అని ఆజ్ఞా పిస్తున్నాడు." అని అన్నప్పుడు వారు: "ఏమీ? నీవు మాతో పరిహాసమాడుతున్నావా?" అని పలికారు. (అప్పుడు మూసా) అన్నాడు: "నేను అవివేకులతో కలిసి పోకుండా ఉండాలని, నేను అల్లాహ్ శరణు వేడుకుంటున్నాను."

قالوا ادع لنا ربك يبين لنا ما هي قال إنه
يقول إنها بقرة لا فارض ولا بكر عوان
بين ذلك فافعلوا ما تؤمرون ٦٨

68. వారు: "అది ఎలాంటిదై ఉండాలో మాకు స్పష్టంగా తెలుపమని నీ ప్రభువును ప్రార్థించు!" అని అన్నారు. (మూసా) అన్నాడు: " 'నిశ్చయంగా, ఆ ఆవు ముసలిది గానీ లేగదూడ గానీ కాకుండా, మధ్య వయస్సుగలదై ఉండాలి.' అని ఆయన అంటున్నాడు. కనుక ఆజ్ఞాపించిన విధంగా చేయండి."

قالوا ادع لنا ربك يبين لنا ما لونها قال

69. వారు: "దాని రంగు ఎలా ఉండాలో

---

1. యూదులకు శనివారం (సబ్త్) రోజున చేపలు పట్టటం నిషేధించబడింది. వారు ఆ శాసనాన్ని ఉల్లంఘించటం వలన: 'నీచులైన కోతులు కండి.' అని శపించబడ్డారు. చూడండి, 5:60, 7:166.

2. ఇస్రాయీ'ల్ సంతతి వారిలో ఒక ధనవంతుడు - ఒకే ఒక్క వారసునిగా ఉన్న - అతని సోదరుని కుమారుణ్ణి హత్యచేసి, శవాన్ని ఇతరుని ఇంటిముందు వేస్తాడు. ఉదయం ఆ యిద్దరి మధ్య వాదులాట జరుగుతుంది. పరిష్కారానికి వారు మూసా ('అ.స.) దగ్గరికి వస్తారు. అతను వారిని ఒక ఆవును బలిఇచ్చి దాని మాంసపు ముక్కతో ఆ మృతుని శరీరాన్ని కొడితే, అతడు తన హతుణ్ణి చూపిస్తాడంటాడు. ఎంతో వాదులాడిన తరువాత వారు ఆ విధంగా చేస్తారు. ఆ మృతుడు లేచి హతుణ్ణి చూపించి తిరిగి మరణిస్తాడు (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

మాకు తెలుపమని నీ ప్రభువును వేడుకో!'' అని అన్నారు. (దానికి అతను) అన్నాడు: '' 'అది మెరిసే పసుపువన్నె కలిగి, చూసేవారికి మనోహరంగా కనిపించాలి.' అని ఆయన ఆజ్ఞ!''

إِنَّهُۥ يَقُولُ إِنَّهَا بَقَرَةٌ صَفْرَآءُ فَاقِعٌ لَّوْنُهَا تَسُرُّ ٱلنَّٰظِرِينَ ٦٩

70. వారు ఇలా అన్నారు: ''అసలు ఏ విధమైన ఆవు కావాలో నీవు నీ ప్రభువును అడిగి మాకు స్పష్టంగా తెలుపు; దానిని నిర్ణయించడంలో మాకు సందేహం కలిగింది మరియు నిశ్చయంగా, అల్లాహ్ కోరితే మేము తప్పక అలాంటి ఆవును కనుగొంటాము (మార్గదర్శకత్వం పొందుతాము).''

قَالُوا۟ ٱدْعُ لَنَا رَبَّكَ يُبَيِّن لَّنَا مَا هِىَ إِنَّ ٱلْبَقَرَ تَشَٰبَهَ عَلَيْنَا وَإِنَّآ إِن شَآءَ ٱللَّهُ لَمُهْتَدُونَ ٧٠

71. అతను (మూసా) అన్నాడు: ''ఆయన (అల్లాహ్) అంటున్నాడు: 'ఆ గోవు భూమిని దున్నటానికి గానీ, పొలాలకు నీళ్ళు తోడటానికి గానీ ఉపయోగించ బడకుండా, ఆరోగ్యంగా ఎలాంటి లోపాలు లేకుండా ఉండాలి.' అని!'' అప్పుడు వారన్నారు: ''ఇప్పుడు నీవు సత్యం తెచ్చావు.'' తరువాత వారు దానిని బలి (జిబ్హ్)చేశారు, లేకపోతే వారు అలా చేసేవారని అనిపించలేదు.[1]

قَالَ إِنَّهُۥ يَقُولُ إِنَّهَا بَقَرَةٌ لَّا ذَلُولٌ تُثِيرُ ٱلْأَرْضَ وَلَا تَسْقِى ٱلْحَرْثَ مُسَلَّمَةٌ لَّا شِيَةَ فِيهَا قَالُوا۟ ٱلْـَٰٔنَ جِئْتَ بِٱلْحَقِّ فَذَبَحُوهَا وَمَا كَادُوا۟ يَفْعَلُونَ ٧١

72. మరియు (జ్ఞాపకం చేసుకోండి), మీరు ఒక వ్యక్తిని చంపి ఆ నిందను ఒకరిపై నొకరు మోపుకోసాగారు. కాని మీరు దాస్తున్న దానిని అల్లాహ్ బయటపెట్టాడు.[2]

وَإِذْ قَتَلْتُمْ نَفْسًا فَٱدَّٰرَْٰٔتُمْ فِيهَا وَٱللَّهُ مُخْرِجٌ مَّا كُنتُمْ تَكْتُمُونَ ٧٢

73. కనుక మేము: ''దానిని (ఆ శవాన్ని), ఆ

فَقُلْنَا ٱضْرِبُوهُ بِبَعْضِهَا كَذَٰلِكَ يُحْىِ ٱللَّهُ ٱلْمَوْتَىٰ

---

1. వారికి మొదట ఒక ఆవును బలి చేయమని మాత్రమే ఆజ్ఞ ఇవ్వబడింది. కాబట్టి వారు ఏదో ఒక ఆవును బలిచేసి ఉంటే, అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞ నెరవేరేది. కానీ వారలా చేయక వివిధరకాల ప్రశ్నలడగసాగారు. కావున అల్లాహుతా'ఆలా వారి సమస్యలను పెంచాడు. దానితో వారికి ఆవును కనుగొనటంలో కష్టం కలిగింది. కావున ధర్మవిషయాలలో కఠిన విధానాన్ని అనుసరించటం నిషేధింపబడింది.

2. పైన పేర్కొన్న ఆవు బలి ఈ వ్యక్తి మరణం వల్లనే సంభవించింది. దీని భావం ఏమిటంటే, మంచీ, చెడూ ఏ కార్యమైనా అది బయట పడక తప్పదు. కావున ప్రతి ఒక్కడు ఎల్లప్పుడు మంచి కార్యాలే చేయాలి. చేసిన చెడు బయటపడితే అవమానం తప్పదు.

www.Quranpdf.blogspot.in

وَيُرِيكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿٧٣﴾

ఆవు (మాంసపు) ఒక ముక్కతో కొట్టండి, (అతడు సజీవుడవుతాడు).'' అని ఆజ్ఞాపించాము. ఈ విధంగా అల్లాహ్ మృతులను బ్రతికించి, తన సూచనలను మీకు చూపుతున్నాడు, బహుశా మీరు అర్థం చేసుకుంటారేమోనని!

ثُمَّ قَسَتْ قُلُوْبُكُمْ مِّنْۢ بَعْدِ ذٰلِكَ فَهِيَ كَالْحِجَارَةِ اَوْ اَشَدُّ قَسْوَةً ۚ وَاِنَّ مِنَ الْحِجَارَةِ لَمَا يَتَفَجَّرُ مِنْهُ الْاَنْهٰرُ ۚ وَاِنَّ مِنْهَا لَمَا يَشَّقَّقُ فَيَخْرُجُ مِنْهُ الْمَآءُ ۚ وَاِنَّ مِنْهَا لَمَا يَهْبِطُ مِنْ خَشْيَةِ اللّٰهِ ۚ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿٧٤﴾

74. కానీ దీని తరువాత కూడా మీ హృదయాలు కఠినమైపోయాయి, అవి రాళ్ళ మాదిరిగా! కాదు, వాటి కంటే కూడా కఠినంగా అయిపోయాయి. ఎందుకంటే వాస్తవానికి రాళ్ళలో కొన్ని బ్రద్దలైనప్పుడు వాటినుండి సెలయేళ్ళు ప్రవహిస్తాయి. మరియు నిశ్చయంగా, వాటిలో కొన్ని చీలిపోయి వాటినుండి నీళ్ళు బయటికివస్తాయి.[1] మరియు వాస్తవానికి వాటిలో మరికొన్ని అల్లాహ్ భయంవల్ల పడిపోతాయి. మరియు అల్లాహ్ మీ కర్మల పట్ల నిర్లక్ష్యంగాలేడు. (1/2)

اَفَتَطْمَعُوْنَ اَنْ يُّؤْمِنُوْا لَكُمْ وَقَدْ كَانَ فَرِيْقٌ مِّنْهُمْ يَسْمَعُوْنَ كَلٰمَ اللّٰهِ ثُمَّ يُحَرِّفُوْنَهٗ مِنْۢ بَعْدِ مَا عَقَلُوْهُ وَهُمْ يَعْلَمُوْنَ ﴿٧٥﴾

75. * (ఓ విశ్వాసులారా!) వారు (యూదులు) మీ సందేశాన్ని విశ్వసిస్తారని ఆశిస్తున్నారా ఏమిటి? మరియు వాస్తవానికి వారిలో ఒకవర్గం వారు (ధర్మవేత్తలు) అల్లాహ్ ప్రవచనం ('తౌరాత్) విని, అర్థంచేసుకొని కూడా, బుద్ధిపూర్వకంగా దానిని తారుమారు చేసేవారు కదా?

وَاِذَا لَقُوا الَّذِيْنَ اٰمَنُوْا قَالُوْٓا اٰمَنَّا ۚ وَاِذَا خَلَا بَعْضُهُمْ اِلٰى بَعْضٍ قَالُوْٓا اَتُحَدِّثُوْنَهُمْ بِمَا فَتَحَ اللّٰهُ عَلَيْكُمْ لِيُحَآجُّوْكُمْ بِهٖ عِنْدَ رَبِّكُمْ ۚ اَفَلَا تَعْقِلُوْنَ ﴿٧٦﴾

76. మరియు వారు (యూదులు), విశ్వాసులను కలిసినప్పుడు: ''మేము విశ్వసించాము!'' అని అంటారు. కాని వారు ఏకాంతంలో (తమ తెగవారితో) ఒకరినొకరు కలుసుకున్నప్పుడు: ''ఏమీ? అల్లాహ్ మీకు తెలిపింది వారికి (ముస్లింలకు) తెలుపుతారా![2] దానితో వారు

---

1. చూడండి, 57:16 మరియు 17:44.

2. 'అబ్దుల్లాహ్ బిన్-'అమ్ర్ బిన్ అల్-'ఆసాస్ (ర'ది.'అ.), కథనం ఆధారంగా - 'అతా బిన్-యాసర్ (ర'ది.'అ.) వివరించిన - వారి గ్రంథం(తౌరాత్)లో రాబోయే ప్రవక్త ము'హమ్మద్('స'అస)ను గురించి ఇవ్వబడిన లక్షణాల వివరాలకు చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-3, 'హ. నం.335). ఇంకా చూడండి, 2:42, 101.

www.Quranpdf.blogspot.in

(ముస్లింలు) మీ ప్రభువు ముందు మీతో, వాదులాడటానికి! మీరిది అర్థం చేసుకోలేరా ఏమిటి?'' అని అంటారు.

أَوَلَا يَعْلَمُونَ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ۝٧٧

77. ఏమీ? వారికి తెలియదా? వారు (యూదులు) దాచేది మరియు వెలిబుచ్చేది, అంతా అల్లాహ్‌కు బాగా తెలుసని?

وَمِنْهُمْ أُمِّيُّونَ لَا يَعْلَمُونَ الْكِتَابَ إِلَّا أَمَانِيَّ وَإِنْ هُمْ إِلَّا يَظُنُّونَ ۝٧٨

78. మరియు వారి (యూదుల)లో కొందరు నిరక్షరాస్యులున్నారు, వారికి గ్రంథజ్ఞానం లేదు, వారు కేవలం మూఢవిశ్వాసాలను (నమ్ముతూ), ఊహలపై మాత్రమే ఆధారపడి ఉన్నారు.

فَوَيْلٌ لِّلَّذِينَ يَكْتُبُونَ الْكِتَابَ بِأَيْدِيهِمْ ثُمَّ يَقُولُونَ هَٰذَا مِنْ عِندِ اللَّهِ لِيَشْتَرُوا بِهِ ثَمَنًا قَلِيلًا ۖ فَوَيْلٌ لَّهُم مِّمَّا كَتَبَتْ أَيْدِيهِمْ وَوَيْلٌ لَّهُم مِّمَّا يَكْسِبُونَ ۝٧٩

79. కావున ఎవరైతే తమ చేతులారా ఒక పుస్తకాన్ని వ్రాసి - దానివల్ల తుచ్ఛమూల్యం పొందే నిమిత్తం - ''ఇది అల్లాహ్ తరఫునుండి వచ్చింది.'' అని (ప్రజలకు) చెబుతారో, వారికి వినాశముంది. వారి చేతులు వ్రాసినందుకు, వారికి వినాశముంది మరియు వారు సంపాదించిన దానికి కూడా వారికి వినాశముంది!

وَقَالُوا لَن تَمَسَّنَا النَّارُ إِلَّا أَيَّامًا مَّعْدُودَةً ۚ قُلْ أَتَّخَذْتُمْ عِندَ اللَّهِ عَهْدًا فَلَن يُخْلِفَ اللَّهُ عَهْدَهُ ۖ أَمْ تَقُولُونَ عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ۝٨٠

80. మరియు వారు (యూదులు) అంటారు: ''మాకు నరకాగ్ని శిక్ష పడినా, అది కొన్ని రోజుల కొరకు మాత్రమే! '' (ఓ ము'హమ్మద్!) నీవు వారిని అడుగు: ''ఏమీ? మీరు అల్లాహ్ నుండి వాగ్దానం పొందారా? ఎందుకంటే, అల్లాహ్ తన వాగ్దానాన్ని ఎన్నడూ భంగం చేయడు. లేదా మీకు తెలియని విషయాన్ని మీరు అల్లాహ్‌కు అంటగడుతున్నారా?''

بَلَىٰ مَن كَسَبَ سَيِّئَةً وَأَحَاطَتْ بِهِ خَطِيئَتُهُ فَأُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ۝٨١

81. వాస్తవానికి, ఎవరు పాపం అర్జించారో మరియు తమ పాపం తమను చుట్టుముట్టి ఉన్నదో, అలాంటి వారు నరకవాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ أُولَٰئِكَ أَصْحَابُ الْجَنَّةِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ۝٨٢

82. మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, అలాంటి వారు స్వర్గవాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

www.Quranpdf.blogspot.in

83. మరియు మేము ఇస్రాయీలు సంతతి వారి నుండి ఇలా తీసుకున్న వాగ్దానం (జ్ఞప్తికి తెచ్చుకోండి): "మీరు అల్లాహ్‌ను తప్ప మరెవ్వరినీ ఆరాధించకూడదు. మరియు తల్లిదండ్రులను, బంధువులను, అనాథులను, యాచించని పేదవారిని[1] ఆదరించాలి. మరియు ప్రజలను సహృదయంతో పలకరించాలి, నమా'జ్‌ను స్థాపించాలి మరియు 'జకాత్ ఇవ్వాలి." అటుపిమ్మట మీలో కొందరు తప్ప, మిగతా వారంతా (తమ వాగ్దానం నుండి) తిరిగి పోయారు. మీరంతా విముఖులై పోయే వారే!

وَاِذْ اَخَذْنَا مِيْثَاقَ بَنِيْٓ اِسْرَآءِيْلَ لَا تَعْبُدُوْنَ اِلَّا اللّٰهَ ۟ وَبِالْوَالِدَيْنِ اِحْسَانًا وَّذِي الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ وَقُوْلُوْا لِلنَّاسِ حُسْنًا وَّاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ ؕ ثُمَّ تَوَلَّيْتُمْ اِلَّا قَلِيْلًا مِّنْكُمْ وَاَنْتُمْ مُّعْرِضُوْنَ ﴿٨٣﴾

84. మరియు మేము మీ నుండి తీసుకున్న మరొక వాగ్దానాన్ని (జ్ఞాపకం చేసుకోండి); మీరు మీ (తోటివారి) రక్తాన్ని చిందించగూడదని మరియు మీ వారిని, వారి ఇండ్ల నుండి పారద్రోలగూడదని! అప్పుడు మీరు దానికి ఒప్పుకున్నారు. మరియు దానికి స్వయంగా మీరే సాక్షులు.

وَاِذْ اَخَذْنَا مِيْثَاقَكُمْ لَا تَسْفِكُوْنَ دِمَآءَكُمْ وَلَا تُخْرِجُوْنَ اَنْفُسَكُمْ مِّنْ دِيَارِكُمْ ثُمَّ اَقْرَرْتُمْ وَاَنْتُمْ تَشْهَدُوْنَ ﴿٨٤﴾

85. ఆ తరువాత మీరే ఒకరినొకరు చంపుకునేవారు. మరియు మీరు మీలోని ఒక వర్గం వారిని వారి ఇండ్లనుండి తరిమే వారు. మరియు వారికి అన్యాయం చేయటంలోనూ మరియు వారిపై దౌర్జన్యం చేయటంలోనూ, (వారి విరోధులకు) తోడ్పడే వారు. మరియు వారు (శత్రువుల చేతిలో) ఖైదీలై మీవద్దకు వచ్చినపుడు మీరు వారిని విమోచనా ధనం ఇచ్చి విడిపించే వారు. మరియు (వాస్తవానికి) వారిని తరమటం మీకు నిషిద్ధం చేయబడింది. ఏమీ? మీరు గ్రంథంలోని కొన్ని విషయాలను

ثُمَّ اَنْتُمْ هٰٓؤُلَآءِ تَقْتُلُوْنَ اَنْفُسَكُمْ وَتُخْرِجُوْنَ فَرِيْقًا مِّنْكُمْ مِّنْ دِيَارِهِمْ ؗ تَظٰهَرُوْنَ عَلَيْهِمْ بِالْاِثْمِ وَالْعُدْوَانِ ؕ وَاِنْ يَّاْتُوْكُمْ اُسٰرٰى تُفٰدُوْهُمْ وَهُوَ مُحَرَّمٌ عَلَيْكُمْ اِخْرَاجُهُمْ ؕ اَفَتُؤْمِنُوْنَ بِبَعْضِ الْكِتٰبِ وَتَكْفُرُوْنَ بِبَعْضٍ ۚ فَمَا جَزَآءُ مَنْ يَّفْعَلُ ذٰلِكَ مِنْكُمْ اِلَّا خِزْيٌ فِي الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَيَوْمَ الْقِيٰمَةِ يُرَدُّوْنَ اِلٰٓى اَشَدِّ الْعَذَابِ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿٨٥﴾

---

1. మిస్కీన్: నిత్యావసరాలకు తగినంత ఆదాయం లేకున్నా యాచించని పేదవాడు.
ఫఖీర్: ఆదాయం లేనందుకు విధిలేక యాచించే నిరుపేదలు.

www.Quranpdf.blogspot.in

విశ్వసించి, మరి కొన్నింటిని తిరస్కరిస్తారా?[1] మీలో ఇలా చేసేవారికి ఇహలోక జీవితంలో అవమానమూ మరియు పునరుత్థానదినమున మిమ్మల్ని కఠిన శిక్షకు గురిచేయటం తప్ప మరెలాంటి ప్రతిఫలం ఉంటుంది? మరియు అల్లాహ్ మీ కర్మల విషయంలో నిర్లక్ష్యంగా లేడు.

أُولَٰٓئِكَ ٱلَّذِينَ ٱشۡتَرَوُاْ ٱلۡحَيَوٰةَ ٱلدُّنۡيَا بِٱلۡأٓخِرَةِۖ فَلَا يُخَفَّفُ عَنۡهُمُ ٱلۡعَذَابُ وَلَا هُمۡ يُنصَرُونَ ٨٦

86. ఇలాంటి వారే పరలోకానికి బదులుగా ఇహలోక జీవితాన్ని కొనే వారు! కావున వీరికి పడే శిక్ష తగ్గించబడదు మరియు వీరికి ఎలాంటి సహాయమూ లభించదు.

وَلَقَدۡ ءَاتَيۡنَا مُوسَى ٱلۡكِتَٰبَ وَقَفَّيۡنَا مِنۢ بَعۡدِهِۦ بِٱلرُّسُلِۖ وَءَاتَيۡنَا عِيسَى ٱبۡنَ مَرۡيَمَ ٱلۡبَيِّنَٰتِ وَأَيَّدۡنَٰهُ بِرُوحِ ٱلۡقُدُسِۗ أَفَكُلَّمَا جَآءَكُمۡ رَسُولُۢ بِمَا لَا تَهۡوَىٰٓ أَنفُسُكُمُ ٱسۡتَكۡبَرۡتُمۡ فَفَرِيقٗا كَذَّبۡتُمۡ وَفَرِيقٗا تَقۡتُلُونَ ٨٧

87. మరియు వాస్తవంగా మేము మూసాకు గ్రంథాన్ని (తౌరాత్‌ను) ప్రసాదించాము మరియు అతని తర్వాత వరుసగా ప్రవక్తలను పంపాము. మరియు మర్యమ్ కుమారుడైన 'ఈసా (ఏసు)కు స్పష్టమైన సూచనలను ఇచ్చాము[2] మరియు పరిశుద్ధాత్మ (రూ'హుల్-ఖుదుస్)తో అతనిని బలపరిచాము.[3] ఏమీ? మీ మనోవాంఛలకు ప్రతికూలంగా ఉన్నదాన్ని తీసుకొని, ఏ ప్రవక్త అయినా మీ వద్దకు వస్తే, మీరు వారిపట్ల దురహంకారంతో ప్రవర్తించ

---

1. ఇస్లాంకు ముందు మదీనాలోని ముష్రిక్ అన్సార్లలో రెండు తెగలుండేవి: 1) 'ఔస్, 2) 'ఖ'జ్రజ్ మరియు యూదులలో మూడు: 1) బనూ-ఖైనుఖా'అ, 2) బనూ-న'దీర్, 3) బనూ-ఖురై''జహ్. 1. బనూ-ఖురై''జహ్ - 'ఔస్ వారి సమర్థీకు('హలీఫ్)లు. 2. బనూ-ఖైనుఖా'అ మరియు బనూ-న'దీర్ - 'ఖ'జ్రజ్ వారి సమర్థీకు('హలీఫ్)లు. వీరి మధ్య శత్రుత్వం వల్ల యుద్ధాలు జరిగినపుడు వీరు (యూదులు) తమ జాతి సోదరులైన యూదులను చంపే వారు. వారిని, వారి ఇండ్ల నుండి వెడల గొట్టేవారు. మరియు వారి సంపదలను దోచుకునే వారు. కాని వారు యుద్ధఖైదీలై, వీరి సమర్థీకు('హలీఫ్)ల దగ్గరికి వచ్చినప్పుడు, విమోచన ధనం ఇచ్చి వారిని విడిపించుకునే వారు. ఈ విధంగా వారు తమ గ్రంథంలోని కొన్ని చట్టాలను పాటించేవారు. మరి కొన్నింటిని ఉల్లంఘించేవారు.

2. 'ఈసా('అ.స.)కు అల్లాహుతా'ఆలా ప్రసాదించిన అద్భుత సూచనలు: చచ్చిన వారిని బ్రతికించటం, కుష్ఠురోగులను బాగుచేయటం మరియు పుట్టుగ్రుడ్డి వారికి చూపునివ్వటం మొదలైనవి. చూడండి, 3:49.

3. పరిశుద్ధాత్మ అంటే జిబ్రీల్ ('అ.స.), (ఫ'త్హ్ అల్-బయాన్, ఇబ్నె-కసీ'ర్ - బు'ఖారీ, ముస్లిం, అబూ-దావూద్, తిర్మిజీ). మహాప్రవక్త ('స'అస): కవి 'హస్సాన్(ర'ది.'అ.)కు రూ'హుల్-ఖుదుస్ (జిబ్రీల్ 'అ.స.) సమర్థన కొరకు అల్లాహ్ (సు.తా.)ను ప్రార్థించారు.

www.Quranpdf.blogspot.in

లేదా? వారిలో కొందరిని అసత్య వాదులన్నారు, మరికొందరిని చంపారు.[1]

وَقَالُوا قُلُوبُنَا غُلْفٌ ۚ بَل لَّعَنَهُمُ اللَّهُ بِكُفْرِهِمْ فَقَلِيلًا مَّا يُؤْمِنُونَ ﴿٨٨﴾

88. మరియు వారు: "మా హృదయాలు మూయబడిఉన్నాయి." అని అంటారు. అలాకాదు (అది నిజం కాదు)! వారి సత్య తిరస్కారం వలన అల్లాహ్ వారిని శపించాడు (బహిష్కరించాడు).[2] ఎందు కంటే వారు విశ్వసించేది చాలా తక్కువ.

وَلَمَّا جَاءَهُمْ كِتَابٌ مِّنْ عِندِ اللَّهِ مُصَدِّقٌ لِّمَا مَعَهُمْ وَكَانُوا مِن قَبْلُ يَسْتَفْتِحُونَ عَلَى الَّذِينَ كَفَرُوا فَلَمَّا جَاءَهُم مَّا عَرَفُوا كَفَرُوا بِهِ ۚ فَلَعْنَةُ اللَّهِ عَلَى الْكَافِرِينَ ﴿٨٩﴾

89. మరియు ఇప్పుడు వారి వద్ద నున్న దానిని (తౌరాత్‌ను) ధృవీకరించే గ్రంథం (ఈ ఖుర్ఆన్) అల్లాహ్ తరఫునుండి వారి వద్దకు వచ్చింది. మరియు దీనికి ముందు వారు సత్యతిరస్కారులపై విజయం కొరకు ప్రార్థించే వారు. ఇప్పుడు సత్యమని గుర్తించబడినది (ఈ గ్రంథం) వచ్చినా, వారు దానిని తిరస్కరించారు. కాబట్టి, సత్య తిరస్కారులపై అల్లాహ్ అభిశాపం (బహిష్కారం) అవతరిస్తుంది.

بِئْسَمَا اشْتَرَوْا بِهِ أَنفُسَهُمْ أَن يَكْفُرُوا بِمَا أَنزَلَ اللَّهُ بَغْيًا أَن يُنَزِّلَ اللَّهُ مِن فَضْلِهِ عَلَىٰ مَن يَشَاءُ مِنْ عِبَادِهِ ۖ فَبَاءُوا بِغَضَبٍ عَلَىٰ غَضَبٍ ۚ وَلِلْكَافِرِينَ عَذَابٌ مُّهِينٌ ﴿٩٠﴾

90. అల్లాహ్ అవతరింపజేసిన సందేశాన్ని (ఖుర్ఆన్‌ను) తిరస్కరించి, వారు ఎంత నీచమైన మూల్యానికి తమను తాము అమ్ముకున్నారు! వారి (తిరస్కారం) అల్లాహ్! తన దాసులలో, తానుకోరినవారిపై, తనఅనుగ్రహం (ఖుర్ఆన్ / ప్రవక్తృత్వం) అవతరింప జేశాడనే కక్ష వల్లనే! కనుక వారు (అల్లాహ్) క్రోధం మీద మరింత క్రోధానికి గురిఅయ్యారు. మరియు ఇలాంటి సత్యతిరస్కారులకు అవమానకరమైన శిక్ష ఉంది.

وَإِذَا قِيلَ لَهُمْ آمِنُوا بِمَا أَنزَلَ اللَّهُ قَالُوا

91. మరియు వారి (యూదుల)తో: "అల్లాహ్

1. 'ఈసా ('అ.స.)ను అబద్ధీకుడన్నారు. 'జకరియ్యా మరియు య'హ్యా ('అలైహిమ్ స.)లను చంపారు, (ము'హమ్మద్ జూనాగఢి). ఇంకా చూడండి, 2:61 వ్యాఖ్యానం 1.

2. ల'అనతున్: Wrath, Banishment, Rejection, Deprivation అంటే అల్లాహ్ (సు.తా.) అనుగ్రహాల నుండి బహిష్కరించ, శపించ, నిషేధించ, త్రోసివేయ, దూషించ బడటం, మరియు అభిశాపం అనే అర్థాలున్నాయి.

www.Quranpdf.blogspot.in

نُؤْمِنُ بِمَآ أُنزِلَ عَلَيْنَا وَيَكْفُرُونَ بِمَا
وَرَآءَهُۥ وَهُوَ الْحَقُّ مُصَدِّقًا لِّمَا مَعَهُمْ ۗ قُلْ
فَلِمَ تَقْتُلُونَ أَنۢبِيَآءَ اللَّهِ مِن قَبْلُ إِن كُنتُم
مُّؤْمِنِينَ ﴿٩١﴾

అవతరింపజేసిన దానిని (ఈ ఖుర్ఆన్‌ను) విశ్వసించండి." అని అన్నప్పుడు, వారు: "మా (ఇస్రాయీ'ల్) వారిపై అవతరింపజేయబడిన దానిని ('తౌరాత్‌ను) మాత్రమే మేము విశ్వసిస్తాము." అని అంటారు. మరియు దాని తరువాత వచ్చినది (ఈ ఖుర్ఆన్) సత్యమైనప్పటికీ మరియు వారివద్ద నున్న దానిని ('తౌరాత్‌ను) ధృవపరుస్తున్నప్పటికీ, దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) తిరస్కరిస్తున్నారు. (ఓ ము'హమ్మద్) వారిని అడుగు: "మీరు (మీ వద్దనున్న గ్రంథాన్ని) విశ్వసించే వారే అయితే ఇంతకు పూర్వం వచ్చిన అల్లాహ్ ప్రవక్తలను ఎందుకు హత్య చేస్తూ వచ్చారు?"[1] (5/8)

وَلَقَدْ جَآءَكُم مُّوسَىٰ بِالْبَيِّنَٰتِ ثُمَّ
اتَّخَذْتُمُ الْعِجْلَ مِنۢ بَعْدِهِۦ وَأَنتُمْ ظَٰلِمُونَ ﴿٩٢﴾

92. * మరియు వాస్తవానికి మూసా స్పష్టమైన సూచనలను తీసుకొని మీ వద్దకు వచ్చాడు. తరువాత అతను పోగానే, మీరు ఆవుదూడ (విగ్రహాన్ని) ఆరాధ్య దైవంగా చేసుకున్నారు. మరియు మీరు ఎంత దుర్మార్గులు!

وَإِذْ أَخَذْنَا مِيثَٰقَكُمْ وَرَفَعْنَا فَوْقَكُمُ
الطُّورَ خُذُوا۟ مَآ ءَاتَيْنَٰكُم بِقُوَّةٍ وَاسْمَعُوا۟ ۖ
قَالُوا۟ سَمِعْنَا وَعَصَيْنَا وَأُشْرِبُوا۟ فِى قُلُوبِهِمُ
الْعِجْلَ بِكُفْرِهِمْ ۚ قُلْ بِئْسَمَا يَأْمُرُكُم بِهِۦٓ
إِيمَٰنُكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٩٣﴾

93. మరియు మేము 'తూర్ పర్వతాన్ని ఎత్తి మీపై నిలిపి మీ నుంచి తీసుకున్న ప్రమాణాన్ని (జ్ఞాపకం చేసుకోండి): "మేము మీకు చేస్తున్న వాటిని (ఉపదేశాలను) స్థిరంగా పాటించండి మరియు జాగ్రత్తగా వినండి." అని చెప్పాము. వారు: "మేము విన్నాము కానీ, అతిక్రమిస్తున్నాము." అని అన్నారు, వారి సత్యతిరస్కారం వలన వారి హృదయాలలో ఆవుదూడ ప్రేమ నిండిపోయింది. వారితో అను: "మీరు విశ్వాసులే అయితే! ఈ చెడు చేష్టలను చేయమని మిమ్మల్ని ఆదేశించే మీ ఈ విశ్వాసం చాలా చెడ్డది."

قُلْ إِن كَانَتْ لَكُمُ الدَّارُ الْءَاخِرَةُ عِندَ اللَّهِ

94. వారితో ఇలా అను: "ఒకవేళ అల్లాహ్ వద్దనున్న పరలోక నివాసం మానవులందరికీ కాక

1. చూడండి, 2:61 మరియు 2:87.

www.Quranpdf.blogspot.in

خَالِصَةً مِّنْ دُوْنِ النَّاسِ فَتَمَنَّوُا الْمَوْتَ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿٩٤﴾

కేవలం, మీకు మాత్రమే ప్రత్యేకించబడి ఉంటే,[1] మీరు మీ ఈ అభిప్రాయంలో సత్యవంతులే అయితే, మీరు మరణాన్ని కోరండి!''

وَلَنْ يَّتَمَنَّوْهُ اَبَدًا ۢ بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌ ۢ بِالظّٰلِمِيْنَ ﴿٩٥﴾

95. కాని వారు ఎన్నటికీ దానిని (మరణాన్ని) కోరరు. ఎందుకంటే, వారు తమ చేతులారా చేసిపంపినవి (తమ కర్మలు) వారికి బాగా తెలుసు. ఈ దుర్మార్గుల విషయం అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَلَتَجِدَنَّهُمْ اَحْرَصَ النَّاسِ عَلٰى حَيٰوةٍ ۚ وَمِنَ الَّذِيْنَ اَشْرَكُوْا ۚ يَوَدُّ اَحَدُهُمْ لَوْ يُعَمَّرُ اَلْفَ سَنَةٍ ۚ وَمَا هُوَ بِمُزَحْزِحِهٖ مِنَ الْعَذَابِ اَنْ يُّعَمَّرَ ۭ وَاللّٰهُ بَصِيْرٌ ۢ بِمَا يَعْمَلُوْنَ ﴿٩٦﴾

96. మరియు నిశ్చయంగా, జీవితం పట్ల సర్వజనుల కంటే ఎక్కువ వ్యామోహం వారి (యూదుల)లోనే ఉందనే విషయం నీవు గ్రహిస్తావు. ఈ విషయంలో వారు ముష్రికులను కూడా మించిపోయారు. వారిలో ప్రతి ఒక్కడూ వేయి సంవత్సరాలు బ్రతకాలని కోరుతుంటాడు. కానీ, దీర్ఘాయుర్దాయం వారిని శిక్ష నుండి తప్పించ లేదు. మరియు వారు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.[2]

قُلْ مَنْ كَانَ عَدُوًّا لِّجِبْرِيْلَ فَاِنَّهٗ نَزَّلَهٗ عَلٰى قَلْبِكَ بِاِذْنِ اللّٰهِ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ وَهُدًى وَّبُشْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿٩٧﴾

97. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: ''జిబ్రీల్ పట్ల విరోధమున్న ప్రతివాడూ ఈ యథార్థాన్ని గ్రహించాలి. అల్లాహ్ ఆజ్ఞతోనే అతను ఈ ఖుర్ఆన్‌ను నీ హృదయంపై అవతరింపజేశాడు. పూర్వం వచ్చిన అన్ని దివ్య గ్రంథాలను ఇది ధృవీకరిస్తున్నది. మరియు విశ్వసించే వారికి ఇది సన్మార్గం చూపుతున్నది మరియు శుభవార్తను ఇస్తున్నది.[3]

---

1. చూడండి, 2:111.

2. అల్-బ'సీరు: The All- Seeing. సర్వదృష్టికర్త, అంతా చూడ, గమనించ గలవాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

3. కొందరు యూద మతాచారులు మహాప్రవక్త ('స'అస) దగ్గరికి వచ్చి అన్నారు: ''మీరు మా కొన్ని ప్రశ్నలకు సరైన జవాబులు ఇస్తే మేము ఇస్లాం స్వీకరిస్తాము. ఎందుకంటే ఒక ప్రవక్త తప్ప మరొకరు వీటికి జవాబివ్వలేరు.'' మహాప్రవక్త ('స'అస) వారి ప్రశ్నలన్నింటికీ జవాబిచ్చారు. వారు ఇలా అన్నారు: ''మీ వద్దకు వ'హీ ఎవరు తెస్తారు?'' అతను జవాబిచ్చారు: ''జిబ్రీల్ ('అ.స.).'' వారన్నారు: ''జిబ్రీల్ ('అ.స.)

مَنْ كَانَ عَدُوًّا لِّلّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَرُسُلِهٖ وَجِبْرِيْلَ
وَمِيْكٰىلَ فَاِنَّ اللّٰهَ عَدُوٌّ لِّلْكٰفِرِيْنَ ۝٩٨

98. "అల్లాహ్‌కు ఆయన దూతలకు, ఆయన ప్రవక్తలకు, జిబ్రీల్‌కు మరియు మీకాయీల్‌కు ఎవరు శత్రువులో, నిశ్చయంగా అలాంటి సత్యతిరస్కారులకు అల్లాహ్ శత్రువు."[1]

وَلَقَدْ اَنْزَلْنَآ اِلَيْكَ اٰيٰتٍۭ بَيِّنٰتٍ ۚ وَمَا
يَكْفُرُ بِهَآ اِلَّا الْفٰسِقُوْنَ ۝٩٩

99. మరియు వాస్తవంగా, మేము నీపై స్పష్టమైన సూచనలు (ఆయాత్) అవతరింపజేశాము. మరియు అవిధేయులు తప్ప మరెవ్వరూ వాటిని తిరస్కరించరు.

اَوَكُلَّمَا عٰهَدُوْا عَهْدًا نَّبَذَهٗ فَرِيْقٌ مِّنْهُمْ ۭ بَلْ
اَكْثَرُهُمْ لَا يُؤْمِنُوْنَ ۝١٠٠

100. ఏమీ? వారు ఒడంబడిక చేసినపుడల్లా, వారిలో ఒక వర్గంవారు దానిని త్రోసిపుచ్చటం జరగలేదా? వాస్తవానికి వారిలో చాలా మంది విశ్వసించని వారున్నారు.

وَلَمَّا جَآءَهُمْ رَسُوْلٌ مِّنْ عِنْدِ اللّٰهِ مُصَدِّقٌ
لِّمَا مَعَهُمْ نَبَذَ فَرِيْقٌ مِّنَ الَّذِيْنَ اُوْتُوا
الْكِتٰبَ ۙ كِتٰبَ اللّٰهِ وَرَآءَ ظُهُوْرِهِمْ كَاَنَّهُمْ
لَا يَعْلَمُوْنَ ۝١٠١

101. మరియు వారి దగ్గర పూర్వం నుంచే ఉన్న దానిని (దివ్య గ్రంథాన్ని) ధృవపరుస్తూ - ఒక ప్రవక్త (ము'హమ్మద్) - అల్లాహ్ తరఫునుండి వారి వద్దకు వచ్చినప్పుడు, గ్రంథ ప్రజలలోని ఒక వర్గం వారు దానిని గురించి ఏమీ తెలియని వారిగా, అల్లాహ్ గ్రంథాన్ని తమ వీపుల వెనుకకు త్రోసివేశారు.[2]

وَاتَّبَعُوْا مَا تَتْلُوا الشَّيٰطِيْنُ عَلٰى مُلْكِ
سُلَيْمٰنَ ۚ وَمَا كَفَرَ سُلَيْمٰنُ وَلٰكِنَّ الشَّيٰطِيْنَ
كَفَرُوْا يُعَلِّمُوْنَ النَّاسَ السِّحْرَ ۤ وَمَآ اُنْزِلَ عَلَى
الْمَلَكَيْنِ بِبَابِلَ هَارُوْتَ وَمَارُوْتَ ۭ وَمَا يُعَلِّمٰنِ

102. మరియు వారు సులైమాన్ రాజ్యకాలమున, షైతానులు పఠించే దానిని (జాలవిద్యను) అనుసరించారు. సులైమాన్ సత్యతిరస్కారి కాలేదు; కానీ నిశ్చయంగా, షైతానులు సత్యాన్ని తిరస్కరించారు. వారు

మా శత్రువు, అతనే మాపై యుద్ధాలను మరియు శిక్షలను అవతరింపజేశాడు, కాబట్టి మేము మిమ్మల్ని ప్రవక్తగా నమ్మము." అని అంటూ వెళ్ళిపోయారు, (ఇబ్నె-కసీ'ర్ మరియు ఫ'త్హ్ అల్-ఖదీర్, ర.'అలైహిమ్).

1. యూదులు అంటారు: "మీకాయీ'ల్ ('అ.స.) మా స్నేహితుడు." అల్లాహ్ (సు.తా.) అంటాడు: "వీరంతా నాకు ప్రియమైన నా దాసులు. కావున ఏ వ్యక్తి అయినా వీరిలో ఏ ఒక్కరికీ శత్రువైనా వాడు నాకూ శత్రువే!'
2. యూదుల దివ్య గ్రంథం ('తౌరాత్)లో: "అరేబియాలో ఒక ప్రవక్త వస్తాడు, మీరు అతనిని అనుసరించాలి." అని, ప్రస్తావన ఉన్నా, వారు లెక్కచేయకుండా దానిని ('తౌరాత్‌ను) తమ వీపులవెనుకకు త్రోసివేశారు. చూడండి, 2:42, 76.

www.Quranpdf.blogspot.in

مِنْ اَحَدٍ حَتّٰى يَقُوْلَآ اِنَّمَا نَحْنُ فِتْنَةٌ فَلَا
تَكْفُرْ ؕ فَيَتَعَلَّمُوْنَ مِنْهُمَا مَا يُفَرِّقُوْنَ بِهٖ بَيْنَ
الْمَرْءِ وَزَوْجِهٖ ؕ وَمَا هُمْ بِضَآرِّيْنَ بِهٖ مِنْ اَحَدٍ
اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ وَيَتَعَلَّمُوْنَ مَا يَضُرُّهُمْ وَلَا
يَنْفَعُهُمْ ؕ وَلَقَدْ عَلِمُوْا لَمَنِ اشْتَرٰىهُ مَا لَهٗ
فِى الْاٰخِرَةِ مِنْ خَلَاقٍ ۫ وَلَبِئْسَ مَا شَرَوْا بِهٖٓ
اَنْفُسَهُمْ ؕ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿۱۰۲﴾

బాబీలోన్ నగరమందు, హారూత్, మారూత్, అనే ఇద్దరు దేవదూతల ద్వారా తేబడిన జాలవిద్యను ప్రజలకు నేర్పుచుండిరి. ఎవరికైనా ఆ విద్యను నేర్పేటప్పుడు, వారిద్దరు (దేవదూతలు) ఇలా చెప్పే వారు: "నిశ్చయంగా, మేము (మానవులకు) ఒక పరీక్ష! కాబట్టి మీరు (ఈ జాలవిద్యను నేర్చుకొని) సత్యతిరస్కారులు కాకండి." అయినప్పటికీ వారు (ప్రజలు), భార్యాభర్తలకు ఎడబాటు కలిగించే (జాలవిద్య) వారిద్దరి దగ్గర నేర్చుకునేవారు. మరియు అల్లాహ్ అనుమతి లేనిదే, దానిద్వారా ఎవరికీ ఏ మాత్రం హాని కలిగించలేరు. మరియు వారు నేర్చుకునేది, వారికి నష్టం కలిగించేదే, కాని లాభం కలిగించేది ఎంతమాత్రం కాదు. మరియు వాస్తవానికి దానిని (జాలవిద్యను) స్వీకరించేవానికి పరలోక సౌఖ్యాలలో ఏ మాత్రమూ భాగం లేదని వారికి బాగా తెలుసు. మరియు వారు ఎంత తుచ్ఛమైన సొమ్ముకు బదులుగా తమను తాము అమ్ముకున్నారు! ఇది వారికి తెలిస్తే ఎంత బాగుండేది!

وَلَوْ اَنَّهُمْ اٰمَنُوْا وَاتَّقَوْا لَمَثُوْبَةٌ مِّنْ عِنْدِ
اللّٰهِ خَيْرٌ ؕ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿۱۰۳﴾

103. మరియు వారు విశ్వసించి, దైవభీతి కలిగిఉండినట్లయితే! నిశ్చయంగా, అల్లాహ్ తరఫునుండి వారికి ఎంతో శ్రేష్ఠమైన ప్రతిఫలం లభించిఉండేది. దీనిని వారు గ్రహిస్తే ఎంత బాగుండేది!

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَقُوْلُوْا رَاعِنَا
وَقُوْلُوا انْظُرْنَا وَاسْمَعُوْا ؕ وَلِلْكٰفِرِيْنَ

104. ఓ విశ్వాసులారా, (మీరు ప్రవక్తతో మాట్లాడేటప్పుడు) రా'ఇనా! అని అనకండి. ఉన్''జుర్నా! అని (గౌరవంతో) అనండి[1] మరియు

1. రా'ఇనా: అంటే, Be careful; Listen to us, we listen to you. ఆగండి! మా మాట వినండి, మేము మీ మాట వింటాము, అని అర్థం. కాని యూదులు ఈ పదాన్ని తమ నాలుకలను త్రిప్పి, హీబ్రూ భాషలో, 'రా'ఈనా' - మా పశువుల కాపరి, లేక మూర్ఖుడు. అనే అర్థం ఇచ్చే దురుద్దేశంతో పలికి తమ కక్ష తీర్చుకునేవారు. కాబట్టి విశ్వాసులతో: మీరు 'ఉన్‌జుర్‌నా' అంటే 'మమ్మల్ని అర్థం చేసుకోనివ్వండి.' అని

www.Quranpdf.blogspot.in

عَذَابٌ اَلِيْمٌ

(అతని మాటలను) శ్రద్ధతో వినండి. మరియు సత్యతిరస్కారులకు బాధాకరమైన శిక్ష గలదు.

مَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ وَلَا الْمُشْرِكِيْنَ اَنْ يُّنَزَّلَ عَلَيْكُمْ مِّنْ خَيْرٍ مِّنْ رَّبِّكُمْ ۭ وَاللّٰهُ يَخْتَصُّ بِرَحْمَتِهٖ مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ

105. సత్యతిరస్కారులైన గ్రంథ ప్రజలకు గానీ మరియు బహుదైవారాధకు (ముష్రికు) లకు గానీ, మీ ప్రభువు నుండి మీకు ఏదైనా మేలు అవతరించడం ఎంత మాత్రం ఇష్టంలేదు. కానీ అల్లాహ్ తాను కోరిన వారినే తన కరుణకు ప్రత్యేకించు కుంటాడు. మరియు అల్లాహ్ అనుగ్రహించ టంలో సర్వోత్తముడు.[1] (3/4)

مَا نَنْسَخْ مِنْ اٰيَةٍ اَوْ نُنْسِهَا نَاْتِ بِخَيْرٍ مِّنْهَآ اَوْ مِثْلِهَا ۭ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ عَلٰي كُلِّ شَيْءٍ قَدِيْرٌ

106. * మేము మా ప్రవచనాలలో (ఆయాత్) ఒక దానిని రద్దుచేసినా లేక మరపింపజేసినా దాని స్థానంలో దాని కంటే శ్రేష్ఠమైన దానిని లేక కనీసం దానితో సమానమైన దానిని తీసుకు వస్తాము. ఏమీ? నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడని నీకు తెలియదా?

اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ

107. ఏమీ? వాస్తవానికి, భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం కేవలం అల్లాహ్‌కే చెందు తుందని, నీకు తెలియదా? మరియు అల్లాహ్ తప్ప మిమ్మల్ని రక్షించేవాడు[2] గానీ, సహాయం చేసేవాడు గానీ మరెవ్వడూ లేడు!

اَمْ تُرِيْدُوْنَ اَنْ تَسْـَٔــلُوْا رَسُوْلَكُمْ كَمَا سُىِٕلَ مُوْسٰى مِنْ قَبْلُ ۭ وَمَنْ يَّتَبَدَّلِ الْكُفْرَ

108. ఏమీ? పూర్వం (యూదులచే) మూసా ప్రశ్నించబడినట్లు, మీరు కూడా మీ ప్రవక్త (ముహమ్మద్)ను ప్రశ్నించ గోరుతున్నారా?

గౌరవంతో, అనమని ఆజ్ఞ ఇవ్వబడుతోంది. ఇదే విధంగా యూదులు 'అస్సలాము అలైకుమ్' (మీకు శాంతి కలుగు గాక)! అనే మాటను నాలుకలు త్రిప్పి 'అస్సాము అలైకుమ్' (మీకు చావు వచ్చు గాక)! అనే అర్థంలో వాడేవారు. ఇంకా చూడండి, ఖు. 4:46.

1. అల్-'అ'జీము: అంటే అల్-కబీరు. The Greatest of all, The Supreme, The Incomparably Great. సర్వోత్తముడు, మహాత్ముడు, పరమశ్రేష్ఠుడు, సర్వోత్కృష్టుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.
2. అల్-వలియ్యు: అంటే అస్-సయ్యద్, Patron, Protector, Owner, Defender, Friend, సంరక్షకుడు, ఆరాధ్యుడు, స్నేహితుడు, సహాయకుడు, రక్షించువాడు, స్వామి, అండగా నిలుచువాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 6:14.

www.Quranpdf.blogspot.in

بِالْإِيمَانِ فَقَدْ ضَلَّ سَوَاءَ السَّبِيلِ ۝١٠٨

మరియు ఎవడైతే, సత్యతిరస్కారాన్ని, విశ్వాసానికి బదులుగా స్వీకరిస్తాడో! నిశ్చయంగా, వాడే సరైనమార్గం నుండి తప్పిపోయిన వాడు.

وَدَّ كَثِيرٌ مِّنْ أَهْلِ الْكِتَابِ لَوْ يَرُدُّونَكُم مِّن
بَعْدِ إِيمَانِكُمْ كُفَّارًا حَسَدًا مِّنْ عِندِ أَنفُسِهِم
مِّن بَعْدِ مَا تَبَيَّنَ لَهُمُ الْحَقُّ ۖ فَاعْفُوا
وَاصْفَحُوا حَتَّىٰ يَأْتِيَ اللَّهُ بِأَمْرِهِ ۗ إِنَّ اللَّهَ عَلَىٰ
كُلِّ شَيْءٍ قَدِيرٌ ۝١٠٩

109. గ్రంథ ప్రజలలోని పలువురు - వారి మనస్సులలో ఉన్న అసూయవల్ల - సత్యం వారికి సుస్పష్టం అయినప్పటికీ, మీరు విశ్వసించిన తరువాత, మిమ్మల్ని ఏదో ఒక విధంగా, దాని (విశ్వాసమార్గం) నుండి మరల్చి, మళ్ళీ సత్యతిరస్కారం వైపునకు తీసుకుపోదామని కోరు తుంటారు. అయితే (వారిపట్ల) అల్లాహ్ తన ఆదేశం ఇచ్చేవరకు, మీరు (వారిని) మన్నించండి, ఉపేక్షించండి. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ ۚ وَمَا
تُقَدِّمُوا لِأَنفُسِكُم مِّنْ خَيْرٍ تَجِدُوهُ عِندَ اللَّهِ ۗ
إِنَّ اللَّهَ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ۝١١٠

110. మరియు నమా'జ్ స్థాపించండి.[1] విధిదానం ('జకాత్) ఇవ్వండి. మీరు ముందు చేసి పంపిన మంచి కార్యాలను మీరు అల్లాహ్ దగ్గర పొందుతారు. నిశ్చయంగా, అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

وَقَالُوا لَن يَدْخُلَ الْجَنَّةَ إِلَّا مَن كَانَ هُودًا
أَوْ نَصَارَىٰ ۗ تِلْكَ أَمَانِيُّهُمْ ۗ قُلْ هَاتُوا
بُرْهَانَكُمْ إِن كُنتُمْ صَادِقِينَ ۝١١١

111. మరియు వారు: "యూదుడు లేదా క్రైస్తవుడు తప్ప, మరెవ్వడూ స్వర్గంలో ప్రవేశించ లేడు!" అని అంటారు. ఇవి వారి అభిలాషలు మాత్రమే. వారిని ఇలా అడుగు: "మీరు సత్యవంతులే అయితే దానికి మీ నిదర్శనాలు చూపండి!"

بَلَىٰ مَنْ أَسْلَمَ وَجْهَهُ لِلَّهِ وَهُوَ مُحْسِنٌ فَلَهُ
أَجْرُهُ عِندَ رَبِّهِ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ
يَحْزَنُونَ ۝١١٢

112. వాస్తవానికి ఎవడైతే అల్లాహ్‌కు విధేయుడై (ఇస్లాం స్వీకరించి) తన ముఖాన్ని (తనను తాను) అల్లాహ్‌కు అంకితం చేసుకొని, సజ్జనుడై ఉంటాడో! దానికి అతడు తన ప్రభువు వద్ద మంచి ప్రతిఫలం పొందుతాడు.[2] మరియు

---

1. అంటే నమా'జ్‌లను వాటి సమయాలలో, సరిగ్గా దినానికి ఐదు సార్లు, పురుషులు జమా'అత్‌తో మరియు స్త్రీలు ఇండ్లలో పాటించాలి, అని అర్థం.

2. "అస్లమ వజ్‌హహు లిల్లాహ్." అంటే, కేవలం అల్లాహ్ (సు.తా.) ప్రసన్నత కొరకే ఏదైనా చేయాలి.

www.Quranpdf.blogspot.in

వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

وَقَالَتِ الْيَهُودُ لَيْسَتِ النَّصٰرٰى عَلٰى شَيْءٍ ۖ وَّقَالَتِ النَّصٰرٰى لَيْسَتِ الْيَهُودُ عَلٰى شَيْءٍ ۙ وَّهُمْ يَتْلُوْنَ الْكِتٰبَ ۗ كَذٰلِكَ قَالَ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ مِثْلَ قَوْلِهِمْ ۚ فَاللّٰهُ يَحْكُمُ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ﴿١١٣﴾

113. మరియు యూదులు: ''క్రైస్తవుల వద్ద (సత్యధర్మమనేది) ఏమీ లేదు.'' అని అంటారు. మరియు క్రైస్తవులు: ''యూదుల వద్ద (సత్య ధర్మమనేది) ఏదీ లేదు.'' అని అంటారు. మరియు వారందరూ చదివేది దివ్యగ్రంథమే. ఇలాగే (దివ్యగ్రంథ) జ్ఞానం లేనివారు (బహుదైవారాధకులు) కూడా ఇదేవిధంగా పలుకుతుంటారు. కావున వారందరిలో ఉన్న అభిప్రాయ భేదాలను గురించి, అల్లాహ్ పునరుత్థాన దినమున వారి మధ్య తీర్పుచేస్తాడు.

وَمَنْ اَظْلَمُ مِمَّنْ مَّنَعَ مَسٰجِدَ اللّٰهِ اَنْ يُّذْكَرَ فِيْهَا اسْمُهٗ وَسَعٰى فِيْ خَرَابِهَا ۗ اُولٰٓئِكَ مَا كَانَ لَهُمْ اَنْ يَّدْخُلُوْهَآ اِلَّا خَآئِفِيْنَ ۬ ۗ لَهُمْ فِي الدُّنْيَا خِزْيٌ وَّلَهُمْ فِي الْاٰخِرَةِ عَذَابٌ عَظِيْمٌ ﴿١١٤﴾

114. మరియు అల్లాహ్ మస్జిద్‌లలో ఆయన నామస్మరణం నిషేధించి వాటిని నాశనం చేయటానికి పాటుపడే వారికంటే ఎక్కువ దుర్మార్గులెవరు? అలాంటి వారు వాటి (మస్జిద్‌ల)లో ప్రవేశించటానికి అర్హులు కారు; వారు (ఒకవేళ ప్రవేశించినా) భయపడుతూ ప్రవేశించాలి. వారికి ఇహలోకంలో పరాభవం ఉంటుంది మరియు పరలోకంలో ఘోర శిక్ష ఉంటుంది.

وَلِلّٰهِ الْمَشْرِقُ وَالْمَغْرِبُ ۚ فَاَيْنَمَا تُوَلُّوْا فَثَمَّ وَجْهُ اللّٰهِ ۗ اِنَّ اللّٰهَ وَاسِعٌ عَلِيْمٌ ﴿١١٥﴾

115. మరియు తూర్పు పడమరలు అల్లాహ్‌కే చెందినవి. కావున మీరు (మీ ముఖాలను) ఏ దిక్కుకు త్రిప్పినా మీకు అల్లాహ్ సముఖమే లభిస్తుంది. నిశ్చయంగా, అల్లాహ్, సర్వవ్యాప్తి,[1] సర్వజ్ఞుడు.

''వహువ ము'హ్సినున్:'' అంటే ఏ పనైనా హృదయపూర్వకంగా, మహాప్రవక్త ('స'అస) ఆదేశాల ప్రకారం చేయాలి. చేసిన కార్యాలకు మంచి ప్రతిఫలం పొందటానికి, ఈ రెండు విషయాలను దృష్టిలో ఉంచుకోవటం ఎంతో అవసరం. (ఇబ్నె-కసీ'ర్).

1. అల్-వాసి'ఉ: *The All-Embracing*, Infinite, Pervading, Bountiful, Comprehending all, *Having ample Power* or *ability*. Has full knowledge of all things, All-Sufficient, సర్వవ్యాప్తి, సర్వోపగతుడు, విస్తారుడు. అంతంలేనివాడు, అపారుడు, అత్యంత ఉదారుడు, సంపదలొసంగు వాడు, అల్లాహ్ జ్ఞానం ప్రతిదానిని ఆవరించు (ఇముడ్చు)కొని ఉంది.

www.Quranpdf.blogspot.in

وَقَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا ۙ سُبْحٰنَهٗ ؕ بَلْ لَّهٗ مَا فِی السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ کُلٌّ لَّهٗ قٰنِتُوْنَ ﴿۱۱۶﴾

116. మరియు వారు: "అల్లాహ్ ఒక కుమారుణ్ణి కలిగిఉన్నాడు (కన్నాడు)." అని అంటారు. ఆయన సర్వలోపాలకు అతీతుడు.[1] వాస్తవానికి భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఆయనకు చెందినవే. అవన్నీ ఆయనకు విధేయులై ఉన్నాయి.[2]

بَدِیْعُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاِذَا قَضٰۤی اَمْرًا فَاِنَّمَا یَقُوْلُ لَهٗ کُنْ فَیَکُوْنُ ﴿۱۱۷﴾

117. ఆయనే ఆకాశాలనూ మరియు భూమినీ ఏ నమూనా లేకుండా ఆరంభించిన (సృష్టించిన)[3] వాడు. మరియు ఆయన ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు దానికి కేవలం: "అయిపో!" అని ఆజ్ఞాపిస్తాడు. అంతే అది అయిపోతుంది.[4]

وَقَالَ الَّذِیْنَ لَا یَعْلَمُوْنَ لَوْلَا یُکَلِّمُنَا اللّٰهُ اَوْ تَاْتِیْنَاۤ اٰیَةٌ ؕ کَذٰلِكَ قَالَ الَّذِیْنَ مِنْ قَبْلِهِمْ مِّثْلَ قَوْلِهِمْ ؕ تَشَابَهَتْ قُلُوْبُهُمْ ؕ قَدْ بَیَّنَّا الْاٰیٰتِ لِقَوْمٍ یُّوْقِنُوْنَ ﴿۱۱۸﴾

118. మరియు అజ్ఞానులు: "అల్లాహ్ మాతో ఎందుకు మాట్లాడడు? లేక మా వద్దకు ఏదైనా సూచన (ఆయత్) ఎందుకు రాదు?" అని అడుగుతారు. వారికి పూర్వం వారు కూడా ఇదే విధంగా అడిగేవారు.[5] వారందరి మనస్తత్వాలు (హృదయాలు) ఒకే విధమైనవి. వాస్తవానికి, దృఢనమ్మకం ఉన్నవారికి మేము మా సూచన (ఆయాత్)లను స్పష్టపరుస్తాము.

దివ్యఖుర్ఆన్‌లో, వాసి'ఉన్ 'అలీమున్ అనే పదాలు ఇంకా 6 చోట్లలో వచ్చాయి, అవి: *2: 247*, 261, 268, 3:73, 5:54, 24:32. ఈ రెండూ అల్లాహుతా'ఆలా అత్యుత్తమ పేర్లు. ఇంకా చూడండి, ఇంకా చూడండి, వాసి'ఉన్ కొరకు, 4:130, *7:156*, *53:32.*

1. సుబ్హాన: సర్వలోపాలకు అతీతుడు, పరిశుద్ధుడు, పరమ పవిత్రుడు. చూడండి, 2:32.

2. ఇబ్నె-'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం. ('స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6, 'హదీస్' నం. 9).

3. బదీ'ఉ (అల్-బదీ'ఉ): Innovator. ఏ నమూనా లేకుండా ఆరంభించినవాడు (ఆరంభకుడు), ప్రారంభకుడు, మొదటిసారి క్రొత్తగా సృష్టించువాడు. ప్రభవింపజేసేవాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 6:101.

4. అల్లాహుతా'ఆలా ఏదైనా చేయదలచుకుంటే దానిని కేవలం: 'అయిపో!' అని ఆజ్ఞాపిస్తాడు. అంతే అది అయిపోతుంది. అలాంటప్పుడు ఆయనకు సంతానం కనే అవసరం ఎందుకుంటుంది. ఈ విధమైన వాక్యం 'కున్ ఫ యకూన్' ఖుర్ఆన్‌లో 8 సార్లు వచ్చింది. చూడండి, 3:47, 59, 6:73, 16:40, 19:35, 36:82, 40:68 మరియు ఇక్కడ.

5. చూడండి, 17: 90-93.

www.Quranpdf.blogspot.in

إِنَّآ أَرْسَلْنَٰكَ بِٱلْحَقِّ بَشِيرًا وَنَذِيرًا ۖ وَلَا تُسْـَٔلُ عَنْ أَصْحَٰبِ ٱلْجَحِيمِ ﴿١١٩﴾

119. నిశ్చయంగా, మేము నిన్ను (ఓ ము'హమ్మద్!) సత్యాన్ని ప్రసాదించి, శుభవార్త నిచ్చేవానిగా మరియు హెచ్చరిక చేసేవానిగా పంపాము. మరియు భగభగ మండే నరకాగ్నికి గురిఅయ్యే వారిని గురించి నీవు ప్రశ్నించబడవు.[1]

وَلَن تَرْضَىٰ عَنكَ ٱلْيَهُودُ وَلَا ٱلنَّصَٰرَىٰ حَتَّىٰ تَتَّبِعَ مِلَّتَهُمْ ۗ قُلْ إِنَّ هُدَى ٱللَّهِ هُوَ ٱلْهُدَىٰ ۗ وَلَئِنِ ٱتَّبَعْتَ أَهْوَآءَهُم بَعْدَ ٱلَّذِى جَآءَكَ مِنَ ٱلْعِلْمِ ۙ مَا لَكَ مِنَ ٱللَّهِ مِن وَلِىٍّ وَلَا نَصِيرٍ ﴿١٢٠﴾

120. మరియు యూదులైనా, క్రైస్తవులైనా నీవు వారి మతమును అనుసరించే వరకూ, వారు నీతో ప్రసన్నులు కారు. నీవు: "నిశ్చయంగా, అల్లాహ్ చూపిన మార్గమే సన్మార్గం." అని చెప్పు. మరియు నీకు జ్ఞానం లభించిన తరువాత కూడా, నీవు వారి కోరికలను అనుసరిస్తే, అల్లాహ్ (శిక్ష) నుండి నిన్ను రక్షించే వాడు గానీ, సహాయపడే వాడు గానీ ఎవ్వడూ ఉండడు.

ٱلَّذِينَ ءَاتَيْنَٰهُمُ ٱلْكِتَٰبَ يَتْلُونَهُۥ حَقَّ تِلَاوَتِهِۦٓ أُو۟لَٰٓئِكَ يُؤْمِنُونَ بِهِۦ ۗ وَمَن يَكْفُرْ بِهِۦ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْخَٰسِرُونَ ﴿١٢١﴾

121. మేము దివ్యగ్రంథాన్ని ప్రసాదించిన వారు (యూదులు మరియు క్రైస్తవులు), దానిని (తమ గ్రంథాన్ని) కర్తవ్యంతో పఠించవలసిన విధంగా పఠిస్తే, అలాంటి వారు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) విశ్వసిస్తారు. మరియు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) తిరస్కరించే వారే నష్టపడు వారు.[2]

يَٰبَنِىٓ إِسْرَٰٓءِيلَ ٱذْكُرُوا۟ نِعْمَتِىَ ٱلَّتِىٓ أَنْعَمْتُ عَلَيْكُمْ وَأَنِّى فَضَّلْتُكُمْ عَلَى ٱلْعَٰلَمِينَ ﴿١٢٢﴾

122. ఓ ఇస్రాయీల్ సంతతివారలారా! నేను మీకు ప్రసాదించిన అనుగ్రహాన్ని జ్ఞాపకం చేసుకోండి మరియు నిశ్చయంగా, నేను మిమ్మల్ని (మీ కాలంలోని) సర్వలోకాల వారికంటే ఎక్కువగా ఆదరించాను.

---

1. చూడండి, 3:85.

2. ఇక్కడ పూర్వ గ్రంథప్రజలు, అంటే యూదులు మరియు క్రైస్తవులలోని కొందరు సత్పురుషుల విషయం తెలుపబడింది. ఉదాహరణకు: 'అబ్దుల్లాహ్ బిన్-సల్లామ్, సల్మాన్ ఫార్సీ (ర'ది.'అన్హుమ్)ల వంటివారు. వారు తమ గ్రంథాలలో పేర్కొనబడిన రాబోయే ప్రవక్త ము'హమ్మద్('స'అస)మే అన్న సత్యాన్ని గ్రహించి, విశ్వసించి సత్యధర్మమైన ఇస్లామ్‌ను స్వీకరించారు. ఏ ధర్మాన్నైతే దైవ ప్రవక్తలు ఆదమ్, నూ'హ్, ఇబ్రాహీమ్, మూసా మరియు 'ఈసా మొదలైనవారు ('అలైహిమ్. స.) ఆచరించి, బోధించారో!

www.Quranpdf.blogspot.in

123. మరియు ఆ (పునరుత్థాన) దినాన్ని గురించి భయభీతి కలిగి ఉండండి, ఆ నాడు ఏ వ్యక్తి కూడా మరొక వ్యక్తికి ఏ మాత్రమూ ఉపయోగపడలేడు. మరియు ఎవడినుండీ ఎలాంటి పరిహారం స్వీకరించబడదు. మరియు ఎవడికీ సిఫారసూ లాభదాయకం కాజాలదు మరియు వారికెలాంటి సహాయమూ లభించదు. (7/8)

وَاتَّقُوْا يَوْمًا لَّا تَجْزِىْ نَفْسٌ عَنْ نَّفْسٍ شَيْـًٔا وَّلَا يُقْبَلُ مِنْهَا عَدْلٌ وَّلَا تَنْفَعُهَا شَفَاعَةٌ وَّلَا هُمْ يُنْصَرُوْنَ ﴿١٢٣﴾

124. * మరియు ఇబ్రాహీమ్‌ను అతని ప్రభువు (కొన్ని) ఉత్తరువులిచ్చి పరీక్షించిన విషయాన్ని (జ్ఞాపకం చేసుకోండి). వాటి అన్నింటిలో అతను నెగ్గాడు. అప్పుడు, ఆయన (అల్లాహ్): "నిశ్చయంగా, నేను నిన్ను మానవ జాతికి నాయకునిగా చేస్తున్నాను." అని అన్నాడు. (దానికి ఇబ్రాహీమ్): "మరి నా సంతతి వారు?" అని అడిగాడు.[1] (దానికి అల్లాహ్): "నా వాగ్దానం దుర్మార్గులైన వారికి వర్తించదు." అని జవాబిచ్చాడు.[2]

وَاِذِ ابْتَلٰٓى اِبْرٰهٖمَ رَبُّهٗ بِكَلِمٰتٍ فَاَتَمَّهُنَّ ۗ قَالَ اِنِّىْ جَاعِلُكَ لِلنَّاسِ اِمَامًا ۗ قَالَ وَمِنْ ذُرِّيَّتِىْ ۗ قَالَ لَا يَنَالُ عَهْدِى الظّٰلِمِيْنَ ﴿١٢٤﴾

125. మరియు ఈ (క'అబహ్) గృహాన్ని మేము మానవులకు తరచుగా సందర్శించే కేంద్రం (పుణ్యస్థలం)గా మరియు శాంతి నిలయంగా చేసి;[3] ఇబ్రాహీమ్ నిలబడిన

وَاِذْ جَعَلْنَا الْبَيْتَ مَثَابَةً لِّلنَّاسِ وَاَمْنًا ۗ وَاتَّخِذُوْا مِنْ مَّقَامِ اِبْرٰهٖمَ مُصَلًّى ۗ وَعَهِدْنَآ اِلٰٓى اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ اَنْ طَهِّرَا بَيْتِىَ لِلطَّآئِفِيْنَ وَالْعٰكِفِيْنَ وَالرُّكَّعِ السُّجُوْدِ ﴿١٢٥﴾

---

1. అల్లాహ్ (సు.తా.) ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క ఈ విన్నపాన్ని పూర్తిచేశాడు. ఇది 29:27లో పేర్కొనబడింది.

2. "నా వాగ్దానం దుర్మార్గులైన వారికి వర్తించదు." అల్లాహ్ (సు.తా.) యొక్క ఈ ప్రవచనం ఎంతో ఆలోచింపదగినది. ఇక్కడ ఆయన విశదపరిచింది ఏమిటంటే: ఒక మంచి సత్పురుషుని లేక ప్రవక్త సంతతికి చెందినంత మాత్రానా - వారు అవిశ్వాసులై, సత్కార్యాలు చేయని వారైతే - వారి వంశకీర్తి, వారి పెద్దల ప్రవక్తృత్వం వారికి ఏ విధంగానూ పనికిరాదు. ప్రతి ఒక్కడూ తన స్వంత విశ్వాసం మరియు సత్కార్యాల ఆధారంగానే ప్రతిఫలం పొందుతాడు. మహా ప్రవక్త ('స'అస) 'హదీస్' ఇలా ఉంది: "ఏ వ్యక్తి వ్యవహారాలైతే అతనిని వెనుక విడిచాయో, అలాంటి వ్యక్తి పుట్టు పూర్వోత్తరాలు, వంశ ప్రతిష్ఠలు అతనిని ఏ మాత్రం ముందుకు తేలేవు." ('స'హీ'హ్ ముస్లిం).

3. మసా'బతల్లిన్నాస్: అంటే, ప్రజల కొరకు పుణ్యస్థలం. దీని మరొక అర్థం, మాటిమాటికీ సందర్శించే కేంద్రం. ఎందుకంటే ఒకసారి అల్లాహ్ (సు.తా.) గృహాన్ని సందర్శించిన వాడు, మళ్ళీ మళ్ళీ దానిని దర్శించాలని కోరుతూ ఉంటాడు. దీని మరొక మహత్త్వమేమిటంటే, ఇది శాంతి కేంద్రం. అంటే ఇక్కడ ఏ శత్రువు భయం ఉండదు. అందుకే అజ్ఞాన కాలంలో కూడా ముష్రిక్‌లు 'హరమ్

www.Quranpdf.blogspot.in

చోటును మీరు నమా'జ్ చేసే స్థలంగా చేసుకోండన్న,[1] విషయాన్ని (జ్ఞాపకం చేసుకోండి). మరియు మేము ఇబ్రాహీమ్ మరియు ఇస్మా'యీల్‌లకు: "నా ఈ గృహాన్ని ప్రదక్షిణ చేసేవారి కొరకూ, ఏకాంత ధ్యానం ('ఏతికాఫ్) పాటించేవారి కొరకూ, వంగే (రుకూ'ఉ చేసే) వారికొరకూ మరియు సజ్దాలు చేసేవారికొరకూ పరిశుద్ధంగా ఉంచండి." అని నిర్దేశించాము.

وَإِذْ قَالَ إِبْرٰهِيمُ رَبِّ اجْعَلْ هٰذَا بَلَدًا اٰمِنًا وَّارْزُقْ أَهْلَهٗ مِنَ الثَّمَرٰتِ مَنْ اٰمَنَ مِنْهُمْ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۖ قَالَ وَمَنْ كَفَرَ فَأُمَتِّعُهٗ قَلِيْلًا ثُمَّ أَضْطَرُّهٗۤ إِلٰى عَذَابِ النَّارِ ۖ وَبِئْسَ الْمَصِيْرُ ﴿١٢٦﴾

126. మరియు (జ్ఞాపకం చేసుకోండి) ఇబ్రాహీమ్: "ఓ నా ప్రభూ! ఈ నగరాన్ని (మక్కాను) శాంతియుతమైన నగరంగా చేసి, ఇందు నివసించే వారిలో, అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని విశ్వసించే వారికి అన్నిరకాల ఫలాలను జీవనోపాధిగా నొసంగు." అని ప్రార్థించినప్పుడు, (అల్లాహ్): "మరియు ఎవడు సత్యతిరస్కారి అవుతాడో అతనికి నేను ఆనందించటానికి కొంతకాలం విడిచిపెడ్తాను. తరువాత అతనిని నరకాగ్నిలోకి బలవంతంగా త్రోసివేస్తాను. అది ఎంత దుర్భరమైన గమ్యస్థానం!" అని అన్నాడు.

وَإِذْ يَرْفَعُ إِبْرٰهِيمُ الْقَوَاعِدَ مِنَ الْبَيْتِ وَإِسْمٰعِيلُ ۖ رَبَّنَا تَقَبَّلْ مِنَّا ۖ إِنَّكَ أَنْتَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿١٢٧﴾

127. మరియు (జ్ఞాపకం చేసుకోండి) ఇబ్రాహీమ్ మరియు ఇస్మా'యీల్ ఈ గృహపు (క'అబహ్) పునాదులను ఎత్తేటప్పుడు (ఈ విధంగా ప్రార్థించారు): "ఓ మా ప్రభూ! మా ఈ సేవను స్వీకరించు. నిశ్చయంగా, నీవు మాత్రమే సర్వం వినేవాడవు,[2]

సరిహద్దులలో తమ శత్రువులతో పోరాడటం గానీ, హత్యలు గానీ చేసేవారు కాదు.

1. మఖామె ఇబ్రాహీమ్: అంటే ఇబ్రాహీమ్ ('అ.స.) నిలబడిన రాయి. అతను దానిపైన నిలబడి క'అబహ్ గృహాన్ని నిర్మించారు. అది 'హరమ్‌లో క'అబహ్‌కు దగ్గరగా ఉంది. 'తవాఫ్ పూర్తిచేసిన వారు ప్రతి ఒక్కరూ, దాని దగ్గరలో రెండు రకా'అతులు నమా'జ్ చేస్తారు.

2. అస్-సమీ'ఉ: The All-Hearing. Who hears every thing. సర్వం వినేవాడు, సర్వశ్రవణ

www.Quranpdf.blogspot.in

సర్వజ్ఞుడవు.[1]

128. "ఓ మా ప్రభూ! మమ్మల్ని నీకు విధేయు(ముస్లిం)లుగా చేయి మరియు మా సంతతి నుండి ఒక సంఘాన్ని నీకు విధేయు(ముస్లిం)లుగా ఉండునట్లు చేయి. మరియు మాకు, మా ఆరాధనా రీతు(మనాసిక్)లను తెలుపు మరియు మా పశ్చాత్తాపాన్ని అంగీకరించు. నిశ్చయంగా నీవే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడవు, అపార కరుణాప్రదాతవు.

رَبَّنَا وَاجْعَلْنَا مُسْلِمَيْنِ لَكَ وَمِن ذُرِّيَّتِنَا أُمَّةً
مُّسْلِمَةً لَّكَ وَأَرِنَا مَنَاسِكَنَا وَتُبْ عَلَيْنَا ۖ إِنَّكَ
أَنتَ التَّوَّابُ الرَّحِيمُ ﴿١٢٨﴾

129. "ఓ మా ప్రభూ! వీరిలో నుండి నీ సందేశాలను చదివి వినిపించుటకునూ, నీ గ్రంథాన్ని నేర్పుటకునూ, దివ్యజ్ఞానాన్ని బోధించుటకునూ మరియు వారిని పరిశుద్ధులుగా మార్చుటకునూ ఒక సందేశహరుణ్ణి పంపు.[2] నిశ్చయంగా, నీవే సర్వశక్తి మంతుడవు,[3] మహా వివేకవంతుడవు."

رَبَّنَا وَابْعَثْ فِيهِمْ رَسُولًا مِّنْهُمْ يَتْلُو
عَلَيْهِمْ آيَاتِكَ وَيُعَلِّمُهُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ
وَيُزَكِّيهِمْ ۚ إِنَّكَ أَنتَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿١٢٩﴾

130. మరియు ఇబ్రాహీమ్ మతం నుండి విముఖుడయ్యే వాడెవడు, తనను తాను అవివేకిగా చేసుకొనువాడు తప్ప? వాస్తవానికి మేము అతనిని (ఇబ్రాహీమ్‌ను) ఈ లోకంలో ఎన్నుకున్నాము. మరియు నిశ్చయంగా అతను పరలోకంలో సద్వ ర్తనులతో పాటు ఉంటాడు.

وَمَن يَرْغَبُ عَن مِّلَّةِ إِبْرَاهِيمَ إِلَّا مَن سَفِهَ
نَفْسَهُ ۚ وَلَقَدِ اصْطَفَيْنَاهُ فِي الدُّنْيَا ۖ وَإِنَّهُ فِي
الْآخِرَةِ لَمِنَ الصَّالِحِينَ ﴿١٣٠﴾

సమర్థుడు. అస్-సమీ'ఉన్ -'అలీము, ఈ ద్వంద పదం ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. 29 సార్లు. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

1. **అల్-'అలీము**: The All-Knowing, సర్వజ్ఞుడు, చూడండి, 2:32.
2. ఇది ఇబ్రాహీమ్ మరియు ఇస్మా'యీల్ ('అలైహిమ్. స.)ల యొక్క చివరి దు'ఆ. అల్లాహ్ (సు.తా.) దీనిని స్వీకరించి ఇస్మా'యీల్ ('అ.స.) సంతతి నుండి ము'హమ్మద్ ('స'అస)ను సందేశహరునిగా పంపాడు. కావున ము'హమ్మద్ ('స'అస) అన్నారు: 'నేను నా తండ్రి ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క దు'ఆను, 'ఈసా ('అ.స.) యొక్క శుభవార్తను మరియు నా తల్లి యొక్క కలను.' (ఫ'త్హ్ రబ్బాని).
3. **అల్-'అ'జీ'జ్**: సర్వశక్తిసంపన్నుడు, సర్వశక్తిమంతుడు, ఆయన అధికారం సర్వాన్ని పరివేష్టించి ఉన్నది, గౌరవానికి మూలాధారి. The Almighty.

www.Quranpdf.blogspot.in

إِذْ قَالَ لَهُۥ رَبُّهُۥٓ أَسْلِمْ ۖ قَالَ أَسْلَمْتُ لِرَبِّ
ٱلْعَٰلَمِينَ ﴿١٣١﴾

131. అతని ప్రభువు అతనితో: "(మాకు) విధేయుడవు (ముస్లిం)గా ఉండు." అని అన్నప్పుడు అతను: "నేను సర్వలోకాల ప్రభువునకు విధేయుడ (ముస్లిం)ను అయిపోయాను." అని జవాబిచ్చాడు.

وَوَصَّىٰ بِهَآ إِبْرَٰهِۦمُ بَنِيهِ وَيَعْقُوبُ يَٰبَنِىَّ إِنَّ
ٱللَّهَ ٱصْطَفَىٰ لَكُمُ ٱلدِّينَ فَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم
مُّسْلِمُونَ ﴿١٣٢﴾

132. మరియు ఇబ్రాహీమ్ తన సంతానాన్ని దీని (ఈ ఇస్లాం మార్గం) లోనే నడవండని బోధించాడు. మరియు య'అఖూబ్ కూడా తన (సంతానంతో అన్నాడు): "నా బిడ్డలారా! నిశ్చయంగా, అల్లాహ్ మీ కొరకు ఈ ధర్మాన్నే నియమించి ఉన్నాడు. కావున మీరు అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) కాకుండా మరణించకండి!"[1]

أَمْ كُنتُمْ شُهَدَآءَ إِذْ حَضَرَ يَعْقُوبَ ٱلْمَوْتُ إِذْ
قَالَ لِبَنِيهِ مَا تَعْبُدُونَ مِنۢ بَعْدِى قَالُوا۟ نَعْبُدُ
إِلَٰهَكَ وَإِلَٰهَ ءَابَآئِكَ إِبْرَٰهِۦمَ وَإِسْمَٰعِيلَ وَإِسْحَٰقَ
إِلَٰهًا وَٰحِدًا وَنَحْنُ لَهُۥ مُسْلِمُونَ ﴿١٣٣﴾

133. ఏమీ? య'అఖూబ్‌కు మరణం సమీపించినప్పుడు, మీరు అక్కడ ఉన్నారా?[2] అప్పుడతను తన కుమారులతో: "నా తరువాత మీరు ఎవరిని ఆరాధిస్తారు?" అని అడిగినప్పుడు. వారన్నారు: "నీ ఆరాధ్య దైవం మరియు నీ పూర్వీకులగు ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్ మరియు ఇస్'హాఖ్‌ల ఆరాధ్య దైవమైన ఆ ఏకైక[3] దేవుణ్ణి (అల్లాహ్‌నే), మేము ఆరాధిస్తాము మరియు మేము ఆయనకే విధేయు (ముస్లిం)లమై ఉంటాము."

---

1. ఇబ్రాహీమ్ మరియు య'అఖూబ్ ('అలైహిమ్ స.)లు కూడా తమ సంతానాన్ని అనుసరించమని బోధించిన ధర్మం ఇస్లామ్ మాత్రమే. ఈ ఇస్లాం ధర్మమే, అంటే అల్లాహ్ (సు.తా.)కు మాత్రమే దాస్యం చేయటమే (విధేయులుగా ఉండటమే) ఆదమ్ ('అ.స.) నుండి చిట్టచివరి ప్రవక్త ము'హమ్మద్ ('స'అస) వరకూ ప్రవక్తలందరూ బోధించిన ధర్మం. (చూడండి, 3:19).

2. ఇక్కడ యూదులు ప్రశ్నింపబడుతున్నారు: "య'అఖూబ్ ('అ.స.) మరణించినప్పుడు మీరైతే అక్కడ లేరు కదా! అలాంటప్పుడు మీకెలాతెలుసు, అతను తన కుమారులకు బోధించిన ధర్మమేమిటో?" అతనే గాక ప్రతి ప్రవక్త బోధించిన ధర్మం ఇస్లాం మాత్రమే. ('స'హీ'హ్ బు'ఖారీ).

3. **అల్-వా'హిద్**: The One, The Sole. **అద్వితీయుడు**, ఒకే ఒక్కడు, ఏకైకడు ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 2:163, 12:39.
అహదున్: The One and Alone, ఏకైకుడు, ఒకే ఒక్కడు. చూడండి, 112:1, 4.

www.Quranpdf.blogspot.in

تِلْكَ أُمَّةٌ قَدْ خَلَتْ لَهَا مَا كَسَبَتْ وَلَكُم مَّا كَسَبْتُمْ وَلَا تُسْأَلُونَ عَمَّا كَانُوا يَعْمَلُونَ ﴿١٣٤﴾

134. అది ఒక గతించిన సమాజం. దాని కర్మల ఫలితం దానికి మరియు మీ కర్మలది మీకు. మరియు వారు చేస్తూ ఉండిన కర్మలను గురించి మీరు ప్రశ్నింపబడరు.

وَقَالُوا كُونُوا هُودًا أَوْ نَصَارَىٰ تَهْتَدُوا ۗ قُلْ بَلْ مِلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا ۖ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٣٥﴾

135. మరియు వారంటారు: "మీరు యూదులుగా లేదా క్రైస్తవులుగా ఉంటేనే మీకు మార్గదర్శకత్వం లభిస్తుంది!" వారితో అను: "వాస్తవానికి, మేము (అనుసరించేది) ఇబ్రాహీమ్ మతం, ఏకైక దైవ సిద్ధాంతం ('హనీఫా). మరియు అతను బహుదైవారాధకుడు కాడు."[1]

قُولُوا آمَنَّا بِاللَّهِ وَمَا أُنزِلَ إِلَيْنَا وَمَا أُنزِلَ إِلَىٰ إِبْرَاهِيمَ وَإِسْمَاعِيلَ وَإِسْحَاقَ وَيَعْقُوبَ وَالْأَسْبَاطِ وَمَا أُوتِيَ مُوسَىٰ وَعِيسَىٰ وَمَا أُوتِيَ النَّبِيُّونَ مِن رَّبِّهِمْ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِّنْهُمْ وَنَحْنُ لَهُ مُسْلِمُونَ ﴿١٣٦﴾

136. (ఓ ముస్లింలారా!) మీరు ఇలా అనండి: "మేము అల్లాహ్‌ను మరియు ఆయన మా కొరకు అవతరింపజేసిన సందేశాలను మరియు ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్, య'అఖూబ్ మరియు అతని సంతతి వారికి ఇవ్వబడిన వాటినీ; మరియు మూసా, 'ఈసా మరియు ఇతర ప్రవక్తలందరికీ వారి ప్రభువు తరఫునుండి ఇవ్వబడిన వాటినీ (సందేశాలను) విశ్వసిస్తాము. వారిలో ఏ ఒక్కరి పట్లా మేము భేదభావం చూపము. మేము ఆయనకు విధేయుల (ముస్లింల) మయ్యాము."

فَإِنْ آمَنُوا بِمِثْلِ مَا آمَنتُم بِهِ فَقَدِ اهْتَدَوا ۖ وَّإِن تَوَلَّوْا فَإِنَّمَا هُمْ فِي شِقَاقٍ ۖ فَسَيَكْفِيكَهُمُ اللَّهُ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿١٣٧﴾

137. వారు కూడా మీరు విశ్వసించినట్లు విశ్వసిస్తే, వారు సన్మార్గం పొందిన వారు అవుతారు. ఒకవేళ వారు తిరిగిపోతే, విరోధం వహించిన వారవుతారు. (వారి నుండి రక్షించటానికి) మీకు అల్లాహ్ చాలు. ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

صِبْغَةَ اللَّهِ ۖ وَمَنْ أَحْسَنُ مِنَ اللَّهِ صِبْغَةً ۖ وَنَحْنُ لَهُ عَابِدُونَ ﴿١٣٨﴾

138. (వారితో ఇలా అను): "(మీరు) అల్లాహ్ రంగును (ధర్మాన్ని) స్వీకరించండి.

1. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-5, 'హదీస్' నం. 169.

www.Quranpdf.blogspot.in

మరియు అల్లాహ్ కంటే మంచి రంగు (ధర్మం) ఎవరిది? మరియు మేము ఆయనను మాత్రమే ఆరాధించేవారము.''[1]

139. (ఓ ము'హమ్మద్) వారితో అను: ''ఏమీ? అల్లాహ్ విషయంలో మీరు మాతో వాదిస్తారా? (వాస్తవానికి) ఆయన మా ప్రభువు మరియు మీ ప్రభువు కూడాను. మా కర్మలు మాకు మరియు మీ కర్మలు మీకు. మరియు మేము ఆయనకు మాత్రమే మనఃపూర్వకంగా (విధేయులమయ్యాము).''

قُلْ أَتُحَاجُّونَنَا فِي اللَّهِ وَهُوَ رَبُّنَا وَرَبُّكُمْ وَلَنَا
أَعْمَالُنَا وَلَكُمْ أَعْمَالُكُمْ وَنَحْنُ لَهُ مُخْلِصُونَ ﴿١٣٩﴾

140. లేక, మీరు: ''నిశ్చయంగా ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్, య'అఖూబ్ మరియు వారి సంతతి వారంతా యూదులు మరియు క్రైస్తవులు.'' అని అంటారా? ఇంకా ఇలా అను: ''ఏమీ మీకు బాగా తెలుసా? లేక అల్లాహ్‌కు (బాగా తెలుసా)? అల్లాహ్ వద్ద నుండి తనవద్దకు వచ్చిన సాక్ష్యాన్ని దాచే వాని కంటే ఎక్కువ దుర్మార్గుడెవడు? మరియు మీ కర్మలనుండి, అల్లాహ్ నిర్లక్ష్యంగా లేడు!

أَمْ تَقُولُونَ إِنَّ إِبْرَاهِيمَ وَإِسْمَاعِيلَ وَإِسْحَاقَ
وَيَعْقُوبَ وَالْأَسْبَاطَ كَانُوا هُودًا أَوْ نَصَارَىٰ ۗ قُلْ
أَأَنتُمْ أَعْلَمُ أَمِ اللَّهُ ۗ وَمَنْ أَظْلَمُ مِمَّن كَتَمَ
شَهَادَةً عِندَهُ مِنَ اللَّهِ ۗ وَمَا اللَّهُ بِغَافِلٍ
عَمَّا تَعْمَلُونَ ﴿١٤٠﴾

141. ''ఇప్పుడు ఆ సంఘం గతించి పోయింది. అది చేసింది దానికి మరియు మీరు చేసింది మీకు. వారు చేస్తూ ఉండిన కర్మలను గురించి మీరు ప్రశ్నించబడరు.''[2]

تِلْكَ أُمَّةٌ قَدْ خَلَتْ ۖ لَهَا مَا كَسَبَتْ وَلَكُم مَّا
كَسَبْتُمْ ۖ وَلَا تُسْأَلُونَ عَمَّا كَانُوا
يَعْمَلُونَ ﴿١٤١﴾

---

1. దీని మరొక తాత్పర్యం ఇలా ఉంది: 'అల్లాహ్ రంగును (ధర్మాన్ని) ఎంచుకోండి. మరియు అల్లాహ్ రంగు (ధర్మం) కంటే ఉత్తమమైన రంగు (ధర్మం) ఎవరిది? మరియు మేము ఆయనను మాత్రమే ఆరాధించే వారము.'

క్రైస్తవులు ఒక పసుపురంగు చేసి ఉంచుతారు. బిడ్డ పుట్టినా లేక ఎవడైనా క్రైస్తవ మతం అవలంబించినా! వారు, అతనిని ఆ రంగులో ముంచి: 'పవిత్రమైన క్రైస్తవుడయ్యాడు.' అని అంటారు. దీనిని బాప్టిసం (Baptism) అంటారు. ఈ ఆచారాన్ని ఖండిస్తూ: అల్లాహ్ (సు.తా.) రంగు (ధర్మం) అంటే ఇస్లాం ధర్మమే, అంటే అల్లాహ్ (సు.తా.) కు విధేయులై కేవలం ఆయననే ఆరాధించడం. ఇదే ప్రవక్తలందరూ బోధించిన ధర్మం, అని విశదపరచబడింది.

2. చూడండి, 35:18 మరియు 53:39.

www.Quranpdf.blogspot.in

سَيَقُولُ السُّفَهَآءُ مِنَ النَّاسِ مَا وَلّٰىهُمْ عَنْ قِبْلَتِهِمُ الَّتِي كَانُوا عَلَيْهَا ۚ قُلْ لِّلّٰهِ الْمَشْرِقُ وَالْمَغْرِبُ ۚ يَهْدِي مَنْ يَّشَآءُ إِلٰى صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿١٤٢﴾

142. (*) ప్రజలలోని కొందరు మూఢ జనులు ఇలా అంటారు: "వీరిని (ముస్లింలను) ఇంతవరకు వీరు అనుసరిస్తూ వచ్చిన, ఖిబ్లా నుండి త్రిప్పింది ఏమిటీ?"[1] వారితో ఇలా అను: "తూర్పు మరియు పడమరలు అల్లాహ్‌కే చెందినవి. ఆయన తాను కోరిన వారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు."

وَكَذٰلِكَ جَعَلْنٰكُمْ أُمَّةً وَّسَطًا لِّتَكُونُوا شُهَدَآءَ عَلَى النَّاسِ وَيَكُونَ الرَّسُولُ عَلَيْكُمْ شَهِيدًا ۗ وَمَا جَعَلْنَا الْقِبْلَةَ الَّتِي كُنْتَ عَلَيْهَآ إِلَّا لِنَعْلَمَ مَنْ يَّتَّبِعُ الرَّسُولَ مِمَّنْ يَّنْقَلِبُ عَلٰى عَقِبَيْهِ ۚ وَإِنْ كَانَتْ لَكَبِيرَةً إِلَّا عَلَى الَّذِينَ هَدَى اللّٰهُ ۗ وَمَا كَانَ اللّٰهُ لِيُضِيعَ إِيمَانَكُمْ ۚ إِنَّ اللّٰهَ بِالنَّاسِ لَرَءُوفٌ رَّحِيمٌ ﴿١٤٣﴾

143. మరియు మీరు ప్రజలకు సాక్షులుగా ఉండటానికి మరియు సందేశహరుడు (ము'హమ్మద్) మీకు సాక్షిగా ఉండటానికి[2] మేము, మిమ్మల్ని ఒక మధ్యస్థ (ఉత్తమ మరియు న్యాయ శీలమైన) సమాజంగా చేశాము. మరియు ఎవరు సందేశహరుణ్ణి అనుసరిస్తారో మరియు ఎవరు తమ మడమల మీద వెనుదిరిగి పోతారో అనేది పరిశీలించడానికి, నీవు పూర్వం అనుసరించే ఖిబ్లా (బైతుల్-మఖ్దిస్)ను, ఖిబ్లాగా చేసిఉన్నాము. మరియు ఇది వాస్తవానికి అల్లాహ్ మార్గదర్శకత్వం చూపిన వారికి తప్ప, ఇతరులకు భారమైనది. మరియు అల్లాహ్ మీ విశ్వాసాన్ని బైతుల్-మఖ్దిస్ వైపునకు చేసిన నమాజులను) ఎన్నడూ వృథాచేయడు.[3] నిశ్చయంగా అల్లాహ్

1. మ'హాప్రవక్త ('స'అస) మదీనాకు వలసపోయిన తరువాత 16,17 నెలలు బైతుల్ మఖ్దిస్ వైపునకు ముఖం చేసి నమా'జ్ చేసేవారు. కాని అతని కోరిక క'అబహ్ (మక్కా) వైపుకు మాత్రమే ముఖం చేసి నమా'జ్ చేయాలని ఉండేది. ఇదే ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క ఖిబ్లా కూడాను. మహాప్రవక్త ('స'అస) దీనికై ఎన్నోసార్లు అల్లాహ్(సు.తా.)ను ప్రార్థించారు. చివరకు అల్లాహుతా'ఆలా ఖిబ్లాను మార్చమని మహాప్రవక్త('స'అస)కు ఆజ్ఞ ఇచ్చాడు. అప్పుడు అవిశ్వాసులు ఈ విధంగా అన్నారు.
2. చూడండి, 22:78 మరియు 'స.బు'ఖారీ, పుస్తకం-6, 'హదీస్' నం.14. మధ్యస్థ సమాజం అంటే, ఇస్లాంకు ముందున్న మతస్థులలో కొందరు ఆత్మశుద్ధిని వదలి దేహాన్నే పోషించుకుంటూ పశుప్రాయులై ఉండేవారు. వారు యూదులు మొదలైన వారు. మరి కొందరు దేహాన్ని హింసించుకుంటూ అనేక బాధలుపడి, సంసారాన్ని వదలి అడవులలో నివసిస్తూ ఆత్మశుద్ధిని గురించి కృషి చేసేవారు. ఈ రెండు మార్గాలకు మధ్య ఇహ-పరాలను, దేహాన్ని-ఆత్మశుద్ధిని అనుసరించేవారు శ్రేష్ఠులు. ఇదే ఇస్లాం బోధన, ఉత్తమమైన మధ్యస్థ మార్గము.
3. ఇక్కడ దీని అర్థం: ఇంతవరకు ము'హమ్మద్ ('స'అస) మరియు అతని అనుచరులు (ర'ది.'అన్హుమ్)

www.Quranpdf.blogspot.in

ప్రజల పట్ల కనికరుడు, అపార కరుణాప్రదాత.

قَدْ نَرَىٰ تَقَلُّبَ وَجْهِكَ فِي السَّمَاءِ ۖ فَلَنُوَلِّيَنَّكَ قِبْلَةً
تَرْضَاهَا ۚ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ۚ وَحَيْثُ مَا
كُنتُمْ فَوَلُّوا وُجُوهَكُمْ شَطْرَهُ ۗ وَإِنَّ الَّذِينَ أُوتُوا الْكِتَابَ
لَيَعْلَمُونَ أَنَّهُ الْحَقُّ مِن رَّبِّهِمْ ۗ وَمَا اللَّهُ بِغَافِلٍ عَمَّا
يَعْمَلُونَ ﴿١٤٤﴾

144. (ఓ ప్రవక్తా!) వాస్తవానికి మేము, నీవు పలుమార్లు నీ ముఖాన్ని ఆకాశం వైపునకు ఎత్తడం చూశాము. కావున మేము నిన్ను నీవుకోరిన ఖిబ్లా వైపునకు త్రిప్పుతున్నాము. కావున, నీవు మస్జిద్ అల్-'హరామ్ వైపునకు నీ ముఖాన్ని త్రిప్పుకో! ఇకపై మీరంతా ఎక్కడ ఉన్నా సరే (నమా'జ్ చేసేటప్పుడు), మీ ముఖాలను ఆ వైపునకే త్రిప్పుకోండి. మరియు నిశ్చయంగా, గ్రంథం గలవారికి ఇది తమ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యమని బాగా తెలుసు.[1] మరియు అల్లాహ్ వారి కర్మల గురించి నిర్లక్ష్యంగా లేడు.

وَلَئِنْ أَتَيْتَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ بِكُلِّ آيَةٍ مَّا تَبِعُوا
قِبْلَتَكَ ۚ وَمَا أَنتَ بِتَابِعٍ قِبْلَتَهُمْ ۚ وَمَا بَعْضُهُم بِتَابِعٍ
قِبْلَةَ بَعْضٍ ۚ وَلَئِنِ اتَّبَعْتَ أَهْوَاءَهُم مِّن بَعْدِ مَا
جَاءَكَ مِنَ الْعِلْمِ ۙ إِنَّكَ إِذًا لَّمِنَ الظَّالِمِينَ ﴿١٤٥﴾

145. మరియు నీవు గ్రంథప్రజలకు ఎన్ని సూచనలు (ఆయాత్) చూపినా, వారు నీ ఖిబ్లాను అనుసరించరు. మరియు నీవు కూడా వారి ఖిబ్లాను అనుసరించలేవు. మరియు వారిలో ఒక వర్గంవారు, మరొక వర్గంవారి ఖిబ్లాను అనుసరించరు.[2] మరియు నీవు ఈ జ్ఞానం పొందిన తరువాత కూడా వారి మనోవాంఛలను అనుసరిస్తే! నిశ్చయంగా, నీవు దుర్మార్గులలో చేరినవాడవవుతావు.

الَّذِينَ آتَيْنَاهُمُ الْكِتَابَ يَعْرِفُونَهُ كَمَا يَعْرِفُونَ أَبْنَاءَهُمْ ۖ
وَإِنَّ فَرِيقًا مِّنْهُمْ لَيَكْتُمُونَ الْحَقَّ وَهُمْ يَعْلَمُونَ ﴿١٤٦﴾

146. మేము గ్రంథాన్ని ప్రసాదించిన వారు తమ కుమారులను ఏ విధంగా గుర్తిస్తారో ఇతనిని (ము'హమ్మద్‌ను) కూడా ఆవిధంగా గుర్తిస్తారు. మరియు వాస్తవానికి వారిలోని ఒక వర్గం వారు

బైతుల్ మఖ్దిస్ వైపునకు ముఖంచేసి, చేసిన నమాజులు వ్యర్థం కావు. వాటి ప్రతిఫలం పూర్తిగా ఇవ్వబడుతుంది.

1. పూర్వ గ్రంథాలలో మక్కాలోని కాబాయే చివరి ప్రవక్త యొక్క ఖిబ్లా కాగలదని పేర్కొనబడింది. వారికిది తెలిసికూడా అసూయవల్ల వారిలా ముస్లింలతో వాదులాడారు.

2. యూదుల ఖిబ్లా బైతుల్ మఖ్దిస్‌కు పడమర దిక్కులో ఉన్న 'బండ' మరియు క్రైస్తవుల ఖిబ్లా బైతుల్ మఖ్దిస్‌కు తూర్పు దిక్కులో ఉంది. చూడండి, 2:115, 142, 177.

www.Quranpdf.blogspot.in

తెలిసి కూడా సత్యాన్ని దాస్తున్నారు.[1]

147. (నిస్సందేహంగా!) ఇది నీ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యం. కావున నీవు సందేహించే వారిలో ఏమాత్రం చేరకు!

ٱلْحَقُّ مِن رَّبِّكَ فَلَا تَكُونَنَّ مِنَ ٱلْمُمْتَرِينَ ١٤٧

148. మరియు ప్రతి ఒక (సంఘం) ఒకదిశ వైపునకు ముఖం త్రిప్పుతుంది.[2] కావున మీరు మంచిపనులు చేయటానికి త్వరపడండి. మీరెక్కడున్నా సరే, అల్లాహ్ మీ అందరినీ (తీర్పుదినంనాడు తన సన్నిధిలోకి) రప్పిస్తాడు. నిశ్చయంగా! అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَلِكُلٍّ وِجْهَةٌ هُوَ مُوَلِّيهَا فَٱسْتَبِقُوا ٱلْخَيْرَٰتِ أَيْنَ مَا تَكُونُوا يَأْتِ بِكُمُ ٱللَّهُ جَمِيعًا إِنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ١٤٨

149. మరియు నీవు ఎక్కడికి బయలు దేరినా సరే! నీ ముఖాన్ని (నమా'జ్‌లో) మస్జిద్ అల్-'హరామ్ వైపునకే త్రిప్పుకో. మరియు నిశ్చయంగా, ఇది నీ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యం. మరియు అల్లాహ్ మీ కర్మల పట్ల నిర్లక్ష్యంగా లేడు.

وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ ٱلْمَسْجِدِ ٱلْحَرَامِ وَإِنَّهُۥ لَلْحَقُّ مِن رَّبِّكَ وَمَا ٱللَّهُ بِغَٰفِلٍ عَمَّا تَعْمَلُونَ ١٤٩

150. మరియు నీవు ఎక్కడికి బయలుదేరినా సరే! నీ ముఖాన్ని (నమా'జ్‌లో) మస్జిద్ అల్-'హరామ్ వైపునకే త్రిప్పుకో. మరియు మీరెక్కడున్నా సరే, మీ ముఖాలను దాని వైపునకే త్రిప్పుకోండి. దీనివల్ల మీకు వ్యతిరేకంగా వాదించటానికి ప్రజలకు అవకాశం దొరుకదు. కాని వారిలో దుర్మార్గులైన వారు (ఎలాంటి పరిస్థితులలోనూ ఊరుకోరు) అందుకని వారికి భయపడకండి, నాకే భయపడండి! మరియు ఈ విధంగా నేను మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేయటానికి. మరియు బహుశా, ఈ

وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ ٱلْمَسْجِدِ ٱلْحَرَامِ وَحَيْثُ مَا كُنتُمْ فَوَلُّوا وُجُوهَكُمْ شَطْرَهُۥ لِئَلَّا يَكُونَ لِلنَّاسِ عَلَيْكُمْ حُجَّةٌ إِلَّا ٱلَّذِينَ ظَلَمُوا مِنْهُمْ فَلَا تَخْشَوْهُمْ وَٱخْشَوْنِى وَلِأُتِمَّ نِعْمَتِى عَلَيْكُمْ وَلَعَلَّكُمْ تَهْتَدُونَ ١٥٠

---

1. మక్కాలోని క'అబహ్, ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క ఖిబ్లాగా ఉండేది. చూడండి, ఖు. 61:6.

2. చూడండి, 5:48. అల్లాహుతా'ఆలా మానవులకు మంచిచెడులను సూచించి, వాటి వ్యత్యాసాన్ని చూపి, వాటి ఫలితాలను కూడా స్పష్టంచేశాడు. కావున ప్రతివాడు తాను ఎన్నుకున్న మార్గానికి బాధ్యత వహించి దానికి తగిన ఫలితాన్ని అనుభవిస్తాడు. వారికి ఎలాంటి అన్యాయం జరగదు.

www.Quranpdf.blogspot.in

విధంగానైనా మీరు మార్గదర్శ కత్వం పొందవచ్చు!

كَمَآ أَرْسَلْنَا فِيكُمْ رَسُولًا مِّنكُمْ يَتْلُوا۟ عَلَيْكُمْ ءَايَٰتِنَا وَيُزَكِّيكُمْ وَيُعَلِّمُكُمُ ٱلْكِتَٰبَ وَٱلْحِكْمَةَ وَيُعَلِّمُكُم مَّا لَمْ تَكُونُوا۟ تَعْلَمُونَ ﴿١٥١﴾

151. ఈ విధంగా మేము మీ వారిలో నుండియే - మా సూచనలను మీ ఎదుట వినిపించటానికి మరియు మిమ్మల్ని సంస్కరించటానికి మరియు మీకు గ్రంథాన్ని మరియు వివేకాన్ని బోధించటానికి మరియు మీకు తెలియని విషయాలు నేర్పటానికి - ఒక ప్రవక్త (ము'హమ్మద్)ను మీ వద్దకు పంపాము.

فَٱذْكُرُونِىٓ أَذْكُرْكُمْ وَٱشْكُرُوا۟ لِى وَلَا تَكْفُرُونِ ﴿١٥٢﴾

152. కావున మీరు నన్నే స్మరించండి, నేను కూడా మిమ్మల్ని జ్ఞాపకం ఉంచుకుంటాను. మరియు నాకు కృతజ్ఞులై ఉండండి మరియు నాకు కృతఘ్నులు కాకండి.[1]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱسْتَعِينُوا۟ بِٱلصَّبْرِ وَٱلصَّلَوٰةِ ۚ إِنَّ ٱللَّهَ مَعَ ٱلصَّٰبِرِينَ ﴿١٥٣﴾

153. ఓ విశ్వాసులారా! సహనం మరియు నమా'జ్ ద్వారా సహాయం అర్థించండి. నిశ్చయంగా అల్లాహ్ సహనం గల వారితో ఉంటాడు.[2]

وَلَا تَقُولُوا۟ لِمَن يُقْتَلُ فِى سَبِيلِ ٱللَّهِ أَمْوَٰتٌۢ ۚ بَلْ أَحْيَآءٌ وَلَٰكِن لَّا تَشْعُرُونَ ﴿١٥٤﴾

154. మరియు అల్లాహ్ మార్గంలో చంప బడిన వారిని 'మృతులు' అనకండి![3] వాస్తవానికి వారు సజీవులు. కాని మీరది గ్రహించజాలరు.

وَلَنَبْلُوَنَّكُم بِشَىْءٍ مِّنَ ٱلْخَوْفِ وَٱلْجُوعِ وَنَقْصٍ مِّنَ ٱلْأَمْوَٰلِ وَٱلْأَنفُسِ وَٱلثَّمَرَٰتِ ۗ وَبَشِّرِ ٱلصَّٰبِرِينَ ﴿١٥٥﴾

155. మరియు నిశ్చయంగా మేము, మిమ్మల్ని భయ ప్రమాదాలకు, ఆకలి బాధలకు, ధన, ప్రాణ, ఫల (ఆదాయాల) నష్టానికీ గురిచేసి పరీక్షిస్తాము. మరియు (ఇలాంటి పరిస్థితులలో) మనఃస్థైర్యంతో ఉండేవారికి శుభవార్త నివ్వు.

ٱلَّذِينَ إِذَآ أَصَٰبَتْهُم مُّصِيبَةٌ قَالُوٓا۟ إِنَّا لِلَّهِ وَإِنَّآ

156. ఎవరైతే విపత్కరమైన పరిస్థితి

---

1. చూడండి, ఖు.14:7. 'స.బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం.415; పుస్తకం-9, 'హదీస్' నం.502.
2. మంచి విశ్వాసి సంతోషం కలిగినపుడు అల్లాహుతా'ఆలాకు కృతజ్ఞుడై ఉంటాడు మరియు బాధలో ఉన్నప్పుడు సహనం వహిస్తాడు. ('స'హీ'హ్ ముస్లిం, 'హ.నం. 2999).
3. అల్లాహ్ (సు.తా.) మార్గంలో జిహాద్ (ధర్మపోరాటం) చేసి చంపబడిన వారు మృతులు కారు. వారు అల్లాహ్ (సు.తా.) సన్నిధిలో సజీవులుగా ఉంటారు. చూడండి, 3:169.

www.Quranpdf.blogspot.in

إِلَيْهِ رَٰجِعُونَ ﴿١٥٦﴾

ఏర్పడినప్పుడు: ''నిశ్చయంగా మేము అల్లాహ్‌కే చెందినవారము! మరియు మేము ఆయన వైపునకే మరలిపోతాము!'' అని అంటారో;

أُولَٰٓئِكَ عَلَيْهِمْ صَلَوَٰتٌ مِّن رَّبِّهِمْ وَرَحْمَةٌ ۖ وَأُولَٰٓئِكَ هُمُ الْمُهْتَدُونَ ﴿١٥٧﴾

157. అలాంటి వారికి వారి ప్రభువునుండి అనుగ్రహాలు [1] మరియు కరుణ ఉంటాయి. మరియు వారే సన్మార్గం పొందినవారు.[2] (1/8)

إِنَّ الصَّفَا وَالْمَرْوَةَ مِن شَعَآئِرِ اللَّهِ ۖ فَمَنْ حَجَّ الْبَيْتَ أَوِ اعْتَمَرَ فَلَا جُنَاحَ عَلَيْهِ أَن يَطَّوَّفَ بِهِمَا ۚ وَمَن تَطَوَّعَ خَيْرًا فَإِنَّ اللَّهَ شَاكِرٌ عَلِيمٌ ﴿١٥٨﴾

158. * నిశ్చయంగా, 'సఫా మరియు మర్వాలు అల్లాహ్ చూపిన చిహ్నాలు.[3] కావున ఎవడు (క'అబహ్) గృహానికి 'హజ్జ్ లేక 'ఉమ్రా కొరకు పోతాడో,[4] అతడు ఈ రెంటి మధ్య పచార్లు (స'యీ) చేస్తే, అతనికి ఎట్టి దోషం లేదు. మరియు ఎవడైనా స్వేచ్ఛాపూర్వకంగా

---

1. 'సలవాతున్: అంటే blessings, benedictions, అనుగ్రహాలు, ఆశీర్వాదాలు, దీవనలు, వరాలు మరియు శుభకాంక్షలు అనే అర్థాలున్నాయి.
2. నష్టం కలిగినపుడు: 'ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజి'ఊన్.' మరియు, 'అల్లాహుమ్మ అజుర్నీ ఫీ ము'సీబతీ, వ అ'ఖ్‌లిఫ్‌లీ ఖైరమ్మిన్‌హా.' చదవాలి, ('స. ముస్లిం, 'హదీస్' నం. 918).
3. 'సఫా-మర్వాలు మక్కాలోకో'అబహ్‌కు కొంతదూరంలో ఉన్న చిన్న గుట్టలు. 'హజ్జ్ లేక 'ఉమ్రా చేసేవారు క'అబహ్ చుట్టు ఏడు ప్రదక్షిణలు ('తవాఫ్) చేసిన తరువాత 'సఫా-మర్వా గుట్టల మధ్య ఏడు సార్లు పచార్లు (స'యీ) చేయాలి. ఇదితప్పకుండా చేయాలి (వాజిబ్). ఇబ్రాహీమ్ ('అ.స.) భార్య - ఇస్మా'యీల్ ('అ.స.) యొక్క తల్లి - అయిన సయ్యిదా హాజర్, ఇస్మా'యీల్ ('అ.స.)ను కాబా దగ్గర పరుండబెట్టి, నీటి కొరకు ఈ రెండు గుట్టల మధ్య పరుగెత్తుతూ, తన కుమారుణ్ణి ఈ గుట్టలెక్కిచూసేది. అదే కార్యాన్ని అల్లాహ్ (సు.తా.) ముస్లింలకు 'హజ్జ్ లేక 'ఉమ్రా చేసేటప్పుడు, ఆచరించమని ఆజ్ఞాపించాడు. ఇవే కాకుండా 'హజ్జ్‌చేసే వారి కొరకు ఇతర ఆచారాలు అంటే బలి (ఖుర్బానీ) ఇవ్వటం, మీనాలోని మూడు జమరాత్‌లమీద ప్రతిదానిపై ఏడేసి గులక రాళ్ళు రువ్వటం, మొదలైనవి ఉన్నాయి. సయ్యిదా హాజర్ యొక్క ప్రార్థనను అంగీకరించి అల్లాహ్ (సు.తా.) ఇస్మా'యీల్ (అ.స.) కాళ్ళ దగ్గర 'జమ్'జమ్ నీటి బుగ్గను పుట్టించాడు. అందులో ఈ నాటి వరకు నీళ్ళు పుష్కలంగా ఉన్నాయి. బైతుల్లాహ్‌ను సందర్శించే వారు ఈ నీటిని త్రాగి, అల్లాహుతా'ఆలాకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఇంకా అక్కడ తమ కోరికల పూర్తికై, పాపవిమోచనకై, ఉత్తమ ప్రతిఫలాలకై అల్లాహ్(సు.తా.)ను ప్రార్థిస్తారు.
4. 'హజ్జ్ అంటే జుల్-'హజ్జ్ నెలలో 8-13 తేదీల వరకు క'అబహ్, మినా, 'అరఫాత్ మరియు ము'జ్దలిఫాలను సందర్శించటం.
   'ఉమ్రా అంటే ఈ తేదీలలో కాక ఇతర కాలంలో ఎప్పుడైనా క'అబహ్‌కు దర్శించటం. (చూడండి, 14:37).
   'ఉమ్రా చేయదలుచుకున్న వారు: 'హరమ్ సరిహద్దుల బయటినుండి (మీఖాత్ బయట ఉండేవారు మీఖాత్ నుండి) 'ఉమ్రా దీక్ష(నియ్యత్)తో, ఇ'హ్రామ్ ధరించి, క'అబహ్ చుట్టు ఏడు ప్రదక్షిణలు చేసి, తరువాత 'సఫా-మర్వాల మధ్య ఏడు సార్లు పచార్లు చేసి, ఆ తరువాత శిరోముండనం చేయించుకొని, ఇ'హ్రామ్ విడుస్తారు. మీఖాత్ మరియు 'హరమ్ సరిహద్దులను మహా ప్రవక్త ('స'అస) సూచించారు.

www.Quranpdf.blogspot.in

మంచి కార్యం చేస్తే! నిశ్చయంగా, అల్లాహ్ కృతజ్ఞతలను ఆమోదించేవాడు,[1] సర్వజ్ఞుడు.

159. నిశ్చయంగా, ఎవరైతే మేము అవతరింపజేసిన స్పష్టమైన బోధనలను, మార్గదర్శకత్వాలను - ప్రజల కొరకు దివ్య గ్రంథంలో స్పష్టపరచిన పిదప కూడా - దాచుతారో! వారిని అల్లాహ్ తప్పక శపిస్తాడు (బహిష్కరిస్తాడు). మరియు శపించగల వారు కూడా వారిని శపిస్తారు.[2]

إِنَّ الَّذِينَ يَكْتُمُونَ مَا أَنزَلْنَا مِنَ الْبَيِّنَاتِ وَالْهُدَىٰ مِن بَعْدِ مَا بَيَّنَّاهُ لِلنَّاسِ فِي الْكِتَابِ ۙ أُولَٰئِكَ يَلْعَنُهُمُ اللَّهُ وَيَلْعَنُهُمُ اللَّاعِنُونَ ﴿١٥٩﴾

160. కాని ఎవరైతే పశ్చాత్తాపపడతారో మరియు తమ నడవడికను సంస్కరించుకుంటారో మరియు సత్యాన్ని వెల్లడిస్తారో, అలాంటి వారి పశ్చాత్తాపాన్ని నేను అంగీకరిస్తాను. మరియు నేను మాత్రమే పశ్చాత్తాపాన్ని స్వీకరించే వాడను,[3] అపార కరుణాప్రదాతను.

إِلَّا الَّذِينَ تَابُوا وَأَصْلَحُوا وَبَيَّنُوا فَأُولَٰئِكَ أَتُوبُ عَلَيْهِمْ ۚ وَأَنَا التَّوَّابُ الرَّحِيمُ ﴿١٦٠﴾

161. నిశ్చయంగా ఎవరైతే సత్య తిరస్కారులై, ఆ తిరస్కారంలోనే మృతిచెందుతారో, అలాంటి వారిపై అల్లాహ్ యొక్క శాపం (బహిష్కారం) ఉంటుంది మరియు దేవదూతల మరియు సర్వ మానవుల యొక్క శాపముంటుంది.

إِنَّ الَّذِينَ كَفَرُوا وَمَاتُوا وَهُمْ كُفَّارٌ أُولَٰئِكَ عَلَيْهِمْ لَعْنَةُ اللَّهِ وَالْمَلَائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ ﴿١٦١﴾

162. అందులో (ఆ శాపగ్రస్త స్థితిలో నరకంలో) వారు శాశ్వతంగా ఉంటారు. వారి శిక్షను తగ్గించటం కానీ మరియు వారికి మళ్ళీ వ్యవధి ఇవ్వటం కానీ జరుగదు.

خَالِدِينَ فِيهَا ۖ لَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ يُنظَرُونَ ﴿١٦٢﴾

---

1. షాకిరున్ (అష్-షకూరు): One who approves or Rewards or Forgives much or largely. అంటే **కృతజ్ఞతలను ఆమోదించే**, అంగీకరించే, ఆదరించే, విలువనిచ్చే వాడు. తన దాసుల మంచి కార్యాలకు అమితంగా ప్రతిఫలమిచ్చే వాడు. All-Appreciative, యోగ్యతను గుర్తించే, పరిగణించే వాడు. **అష్**-షకూరుకు చూడండి, 4:147. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.
2. ఇబ్నె 'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం: ఈ ఆయత్‌లో- తౌరాత్ గ్రంథంలో దైవప్రవక్త ('స'అస) గురించి వచ్చిన స్పష్టమైన సూచనలను - యూదులు మరియు క్రైస్తవులు దాచిన విషయం గురించి చెప్పబడింది. (అబూ-దావూద్, మరియు సునన్ తిర్మిజీ', 'హదీస్' నం. 651).
3. **అత్-తవ్వాబు**: Oft-Returning. తన దాసుని పశ్చాత్తాపాన్ని అంగీకరించే, స్వీకరించే, కటాక్షించే, మన్నించే వాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

www.Quranpdf.blogspot.in

وَإِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ ۖ لَّا إِلَٰهَ إِلَّا هُوَ الرَّحْمَٰنُ الرَّحِيمُ ﴿١٦٣﴾

163. మరియు మీ ఆరాధ్య దైవం కేవలం ఆ అద్వితీయుడు[1] (అల్లాహ్) మాత్రమే. ఆయన తప్ప! మరొక ఆరాధ్య దేవుడు లేడు, అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత.

إِنَّ فِي خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ اللَّيْلِ وَالنَّهَارِ وَالْفُلْكِ الَّتِي تَجْرِي فِي الْبَحْرِ بِمَا يَنفَعُ النَّاسَ وَمَا أَنزَلَ اللَّهُ مِنَ السَّمَاءِ مِن مَّاءٍ فَأَحْيَا بِهِ الْأَرْضَ بَعْدَ مَوْتِهَا وَبَثَّ فِيهَا مِن كُلِّ دَابَّةٍ وَتَصْرِيفِ الرِّيَاحِ وَالسَّحَابِ الْمُسَخَّرِ بَيْنَ السَّمَاءِ وَالْأَرْضِ لَآيَاتٍ لِّقَوْمٍ يَعْقِلُونَ ﴿١٦٤﴾

164. నిశ్చయంగా, భూమ్యాకాశాల సృష్టి లోనూ, రేయింబవళ్ళ మార్పులోనూ, ప్రజలకు ఉపయోగకరమైన వాటిని తీసుకొని, సముద్రంలో పయనించే ఓడలలోనూ మరియు అల్లాహ్ ఆకాశం నుండి వర్షాన్ని కురిపించి దాని ద్వారా నిర్జీవమైన భూమికి ప్రాణం పోసి, అందులో వివిధ రకాల జీవరాసులను వర్ధిల్లజెయటంలోనూ; మరియు వాయువులు మరియు మేఘాలు, భూమ్యాకాశాల మధ్య నియమబద్ధంగా చేసే సంచారాల మార్పులలోనూ, బుద్ధిమంతులకు ఎన్నో సంకేతాలున్నాయి.[2]

وَمِنَ النَّاسِ مَن يَتَّخِذُ مِن دُونِ اللَّهِ أَندَادًا يُحِبُّونَهُمْ كَحُبِّ اللَّهِ ۖ وَالَّذِينَ آمَنُوا أَشَدُّ حُبًّا لِّلَّهِ ۗ وَلَوْ يَرَى الَّذِينَ ظَلَمُوا إِذْ يَرَوْنَ الْعَذَابَ أَنَّ الْقُوَّةَ لِلَّهِ جَمِيعًا وَأَنَّ اللَّهَ شَدِيدُ الْعَذَابِ ﴿١٦٥﴾

165. అయినా ఈ మానవులలో కొందరు ఇతరులను, అల్లాహ్‌కు సాటిగా కల్పించుకుని, అల్లాహ్‌ను ప్రేమించవలసిన విధంగా వారిని ప్రేమిస్తారు. కాని విశ్వాసులు అందరి కంటే అత్యధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు. మరియు ఈ దుర్మార్గం చేస్తున్నవారు ప్రత్యక్షంగా చూడగలిగితే! ఆ శిక్షను చూసినప్పుడు, వారు నిశ్చయంగా, సర్వశక్తి కేవలం అల్లాహ్‌కే చెందుతుంది.

---

1. **అల్-వా'హిద్**: The One, The Sole. **అద్వితీయుడు**, ఒకే ఒక్కడు. చూడండి, 2:133, 12:39.
2. ఈ ఆయత్‌లో అల్లాహ్ (సు.తా.) సృష్టించి, నడిపిస్తున్న ప్రకృతి నియమాలను గురించి వివరించడమైనది. 1) భూమ్యాకాశాల సృష్టి, 2) రాత్రింబవళ్ళు ఒకదాని తరువాత ఒకటి రావటం మరియు వాటి కాలాలలో హెచ్చుతగ్గులు, 3) సముద్రాలలో నావలు ఎంతో భారాన్ని తీసుకొని పయనించటం, 4) వర్షం కురిసి జీవంలేని భూమికి జీవమివ్వటం, 5) వివిధ రకాల జీవరాసుల సృష్టి, 6) చల్లని, వెచ్చని వివిధ దిక్కుల నుండి వీచే గాలి, 7) అల్లాహుతా'ఆలా తాను కోరినచోట వర్షం కురిపించటానికి, తనకు నియమబద్ధులుగా సృష్టించిన మేఘాలు; వీటన్నిటిలో బుద్ధిమంతులకు ఎన్నో సూచనలున్నాయి. ఈ కార్యాలలో ఆయనకు మరెవ్వరూ భాగస్వాములు లేరనేది కూడా వ్యక్తమౌతోంది. ఎందుకంటే ఎవరైనా ఆయనకు భాగస్వాములుంటే ఈ సృష్టిలో అల్లకల్లోలం చెలరేగి ఉండేది.

www.Quranpdf.blogspot.in

మరియు నిశ్చయంగా, అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించే వాడు, (అని తెలుసుకునే వారు).[1]

إِذْ تَبَرَّأَ الَّذِينَ اتُّبِعُوا مِنَ الَّذِينَ اتَّبَعُوا وَرَأَوُا الْعَذَابَ وَتَقَطَّعَتْ بِهِمُ الْأَسْبَابُ ﴿١٦٦﴾

166. అప్పుడు (ఆ రోజు) వారు (ఆ సాటిగా కల్పించబడిన వారు) తమను అనుసరించిన వారితో తమకు ఎలాంటి సంబంధం లేదంటారు. మరియు వారంతా తమ శిక్షను చూసుకుంటారు. మరియు వారి మధ్య ఉన్న సంబంధాలన్నీ తెగిపోతాయి.

وَقَالَ الَّذِينَ اتَّبَعُوا لَوْ أَنَّ لَنَا كَرَّةً فَنَتَبَرَّأَ مِنْهُمْ كَمَا تَبَرَّءُوا مِنَّا ۗ كَذَٰلِكَ يُرِيهِمُ اللَّهُ أَعْمَالَهُمْ حَسَرَاتٍ عَلَيْهِمْ ۖ وَمَا هُمْ بِخَارِجِينَ مِنَ النَّارِ ﴿١٦٧﴾

167. మరియు ఆ అనుసరించినవారు అంటారు: "మాకు ప్రపంచ జీవితంలోకి మళ్ళీ తిరిగిపోయే అవకాశంలభిస్తే - వీరు ఈ రోజు మమ్మల్ని త్యజించినట్లు - మేము కూడా వీరిని త్యజిస్తాము!" ఈ విధంగా (ప్రపంచంలో) వారు చేసిన కర్మలను అల్లాహ్ వారికి చూపించినప్పుడు, అది వారికి ఎంతో బాధాకరంగా ఉంటుంది. కాని వారు నరకాగ్ని నుండి ఏ విధంగానూ బయటపడలేరు.

يَا أَيُّهَا النَّاسُ كُلُوا مِمَّا فِي الْأَرْضِ حَلَالًا طَيِّبًا وَلَا تَتَّبِعُوا خُطُوَاتِ الشَّيْطَانِ ۚ إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُبِينٌ ﴿١٦٨﴾

168. ఓ ప్రజలారా! భూమిలో నున్న ధర్మసమ్మతమైన పరిశుద్ధమైన వాటినే తినండి. మరియు షైతాన్ అడుగు జాడలను అనుసరించకండి. నిశ్చయంగా, అతడు మీకు బహిరంగ శత్రువు.

إِنَّمَا يَأْمُرُكُمْ بِالسُّوءِ وَالْفَحْشَاءِ وَأَنْ تَقُولُوا عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿١٦٩﴾

169. నిశ్చయంగా, అతడు (షైతాన్) మిమ్మల్ని దుష్కార్యాలు మరియు అశ్లీలమైన పనులు చేయటానికి మరియు అల్లాహ్‌ను గురించి మీకు తెలియని మాటలు పలుకటానికి ప్రేరేపిస్తుంటాడు.

وَإِذَا قِيلَ لَهُمُ اتَّبِعُوا مَا أَنْزَلَ اللَّهُ قَالُوا بَلْ

170. మరియు వారితో: "అల్లాహ్ అవతరింపజేసిన వాటిని (ఆదేశాలను)

---

1. చూడండి, 39:45, 29:65, 17:67 మరియు 'స.బు'ఖారీ, పుస్తకం-6, 'హదీస్' నం.24.

www.Quranpdf.blogspot.in

نَتَّبِعُ مَآ أَلْفَيْنَا عَلَيْهِ ءَابَآءَنَآ ۗ أَوَلَوْ كَانَ ءَابَآؤُهُمْ لَا يَعْقِلُونَ شَيْـًٔا وَلَا يَهْتَدُونَ ﴿١٧٠﴾

అనుసరించండి!" అని అన్నప్పుడు. వారు: "అలాకాదు, మేము మా తండ్రితాతలు అవలంబిస్తూ వచ్చిన పద్ధతినే అనుసరిస్తాము." అని సమాధాన మిస్తారు. ఏమీ? వారి తండ్రితాతలు ఎలాంటి జ్ఞానంలేని వారైనప్పటికినీ మరియు సన్మార్గం పొందనివారు అయినప్పటికినీ, (వీరు, వారినే అనుసరిస్తారా)?

وَمَثَلُ الَّذِينَ كَفَرُوا كَمَثَلِ الَّذِي يَنْعِقُ بِمَا لَا يَسْمَعُ إِلَّا دُعَآءً وَنِدَآءً ۚ صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا يَعْقِلُونَ ﴿١٧١﴾

171. మరియు సత్యతిరస్కారుల ఉపమానం, ఆ (పశువుల) వలే ఉంది; అవి అతని (కాపరి) అరుపులు వింటాయే (కానీ ఏమీ అర్థం చేసుకోలేవు), అరుపులు మరియు కేకలు వినడం తప్ప. వారు చెవిటి వారు, మూగ వారు మరియు గ్రుడ్డివారు, కాబట్టి వారు ఏమీ అర్థం చేసుకోలేరు![1]

يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوا كُلُوا مِن طَيِّبَٰتِ مَا رَزَقْنَٰكُمْ وَاشْكُرُوا لِلَّهِ إِن كُنتُمْ إِيَّاهُ تَعْبُدُونَ ﴿١٧٢﴾

172. ఓ విశ్వాసులారా! మీరు నిజంగానే కేవలం ఆయన (అల్లాహ్)నే ఆరాధించేవారు అయితే; మేము మీకు జీవనోపాధిగా ఇచ్చిన పరిశుద్ధ (ధర్మసమ్మత) మైన వస్తువులనే తినండి మరియు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపండి.[2]

إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ الْخِنزِيرِ وَمَآ أُهِلَّ بِهِۦ لِغَيْرِ اللَّهِ ۖ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَلَآ إِثْمَ عَلَيْهِ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٧٣﴾

173. నిశ్చయంగా, ఆయన మీ కొరకు చచ్చిన జంతువు, రక్తం, పందిమాంసం మరియు అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు జి'బ్'హ్ చేయబడిన దానిని (తినటాన్ని) నిషేధించి ఉన్నాడు.[3] కాని ఎవరైనా గత్యంతరంలేక, దుర్నీతితో కాకుండా, హద్దుమీరకుండా (తిన్నట్లైతే) అట్టివానిపై ఎలాంటి దోషంలేదు![4] నిశ్చయంగా, అల్లాహ్

1. అంటే ఈ సత్యతిరస్కారులు, సత్యధర్మం యొక్క పిలుపు విన్నా దానిని అర్థంచేసుకోలేక పోతున్నారు. ఏవిధంగానైతే పశువులు - వాటి కాపరి యొక్క కేకలను - అర్థం చేసుకోలేవో!
2. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం. 49.
3. ఈ 'హరాం చేయబడిన విషయాలు ఇంకా మూడు చోట్లలో పేర్కొనబడ్డాయి. చూడండి, 5:3, 6:145, 16:115.
4. ఈ నాలుగు గాక 'హదీస్'లో 'హరామ్'గా పేర్కొనబడినవి ఇవి: 1) గోళ్ళతో వేటాడి చంపే మృగాలు, 2) తమగోళ్ళతో వేటాడే పక్షులు, 3) గాడిద, కుక్క మొదలైనవి. ఇంకా వివరాలకు చూడండి, 5:3. 'హదీస్'లో మరణించిన చేప 'హలాల్'గా పరిగణించబడింది. అల్లాహుతా'ఆలా తప్ప, ఇతరులను

www.Quranpdf.blogspot.in

క్షమాశీలుడు,[1] అపార కరుణాప్రదాత.

إِنَّ الَّذِينَ يَكْتُمُونَ مَآ أَنزَلَ اللَّهُ مِنَ الْكِتَٰبِ وَ
يَشْتَرُونَ بِهِۦ ثَمَنًا قَلِيلًا ۙ أُولَٰٓئِكَ مَا يَأْكُلُونَ فِى
بُطُونِهِمْ إِلَّا النَّارَ وَلَا يُكَلِّمُهُمُ اللَّهُ يَوْمَ الْقِيَٰمَةِ وَلَا
يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٧٤﴾

174. నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ గ్రంథంలో అవతరింపజేసిన సందేశాలను దాచి, దానికి బదులుగా అల్పలాభం పొందుతారో, అలాంటి వారు తమ కడుపులను కేవలం అగ్నితో నింపుకుంటున్నారు మరియు అల్లాహ్ పునరుత్థాన దినమున వారితో మాట్లాడడు మరియు వారిని శుద్ధపరచడు మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

أُولَٰٓئِكَ الَّذِينَ اشْتَرَوُا الضَّلَٰلَةَ بِالْهُدَىٰ
وَالْعَذَابَ بِالْمَغْفِرَةِ ۚ فَمَآ أَصْبَرَهُمْ عَلَى النَّارِ ﴿١٧٥﴾

175. ఇలాంటి వారే సన్మార్గానికి బదులుగా దుర్మార్గాన్ని మరియు క్షమాపణకు బదులుగా శిక్షను ఎన్నుకున్నవారు. ఎంత సహనముంది వీరికి, నరకాగ్ని శిక్షను భరించటానికి!

ذَٰلِكَ بِأَنَّ اللَّهَ نَزَّلَ الْكِتَٰبَ بِالْحَقِّ ۗ وَإِنَّ
الَّذِينَ اخْتَلَفُوا۟ فِى الْكِتَٰبِ لَفِى شِقَاقٍۭ بَعِيدٍ ﴿١٧٦﴾

176. ఇదంతా ఎందుకంటే! నిశ్చయంగా అల్లాహ్ ఈ గ్రంథాన్ని సత్యంతో అవతరింప జేశాడు. మరియు నిశ్చయంగా, ఈ గ్రంథం (ఖుర్ఆన్) గురించి భిన్నాభిప్రాయాలు గలవారు, ఘోర అంతఃకలహంలో ఉన్నారు![2] (1/4)

لَّيْسَ الْبِرَّ أَن تُوَلُّوا۟ وُجُوهَكُمْ قِبَلَ الْمَشْرِقِ

177. * వినయ విధేయత (ధర్మనిష్ఠా పరత్వం)[3] అంటే మీరు మీ ముఖాలను తూర్పు

సంతృప్తి పరచటానికి వారి పేరున ఒక పశువును జి'బ్'హ్ చేయటం - జి'బ్'హ్ చేసేటప్పుడు అల్లాహ్ (సు.తా.) పేరు తీసుకున్నా - వారి సంకల్పం (నియ్యత్) అల్లాహ్ (సు.తా.) కాక, ప్రత్యేకమైన వేరే ఇతరుణ్ణి సంతోషింపజేయటానికైతే, అలాంటి దానిని తినటం కూడా 'హరామ్. అంతేగాక అల్లాహ్ యేతరులకు అర్పించబడినది. (నజ'ర్, నియా'జ్, చఢావా చేసింది) ఏదైనా తినటం కూడా 'హరామ్. ('స'హీ'హ్ అల్ - జామె, అస్స'గీర్ వ జ్యాదతహు, అల్‌బానీ పుస్తకం-2 పేజీ-1024).

1. అల్-'గఫూరు: Oft-Forgiving, Most Forgiving, క్షమాశీలుడు, పాపాలను ఎక్కువగా క్షమించేవాడు. అల్-'గప్ఫారు: క్షమించేవాడు, చూడండి, 20:82. అల్-'గప్ఫారు మరియు అల్-'గఫూరు అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు. అల్-'గాఫిర్: క్షమాగుణ పరిపూర్ణుడు, చూడండి, 40:3.
2. వంకర అక్షరాలలో ఉన్నదాని తాత్పర్యం ఈ విధంగా కూడా ఉంది: '*తమ విరోధంలో సత్యం నుండి చాలా దూరం వెళ్ళిపోయారు.*'
3. *అల్ బిర్రు*: piety, to act well, virtue, అంటే ధర్మ ఆచరణ, ధర్మనిష్ఠాపరత్వం, దైవభక్తి, నీతిపరత్వం, పుణ్యం అనే అర్థాలున్నాయి.

www.Quranpdf.blogspot.in

وَالْمَغْرِبِ وَلٰكِنَّ الْبِرَّ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ
الْاٰخِرِ وَالْمَلٰٓئِكَةِ وَالْكِتٰبِ وَالنَّبِيّٖنَ ۚ وَاٰتَى الْمَالَ
عَلٰى حُبِّهٖ ذَوِى الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنَ
وَابْنَ السَّبِيْلِ ۙ وَالسَّآئِلِيْنَ وَفِى الرِّقَابِ ۚ
وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَ ۚ وَالْمُوْفُوْنَ بِعَهْدِهِمْ
اِذَا عٰهَدُوْا ۚ وَالصّٰبِرِيْنَ فِى الْبَاْسَآءِ
وَالضَّرَّآءِ وَحِيْنَ الْبَاْسِ ؕ اُولٰٓئِكَ الَّذِيْنَ
صَدَقُوْا ؕ وَاُولٰٓئِكَ هُمُ الْمُتَّقُوْنَ ﴿۱۷۷﴾

దిక్కునకో, లేక పడమర దిక్కునకో చేయటం కాదు;[1] కాని వినయ విధేయత (ధర్మనిష్ఠా పరత్వం) అంటే, అల్లాహ్‌ను, అంతిమదినాన్ని, దేవదూతలను, ప్రతి దివ్యగ్రంథాన్ని మరియు ప్రవక్తలను హృదయపూర్వకంగా విశ్వసించడం; మరియు ధనంపై ప్రేమ కలిగివుండి కూడా, దానిని బంధువుల కొరకు అనాథుల కొరకు, యాచించని పేదల[2] కొరకు, బాటసారుల కొరకు, యాచకుల కొరకు మరియు బానిసలను[3] విడిపించడానికి వ్యయ పరచడం. మరియు నమా'జ్‌ను స్థాపించడం, 'జకాత్ ఇవ్వడం మరియు వాగ్దానం చేసి నప్పుడు తమ వాగ్దానాన్ని పూర్తిచేయడం. మరియు దురవస్థలో మరియు ఆపత్కాలా లలో మరియు యుద్ధ సమయాలలో స్థైర్యం కలిగిఉండటం. ఇలాంటి వారే సత్యవంతులు మరియు ఇలాంటి వారే దైవభీతి గలవారు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الْقِصَاصُ فِى
الْقَتْلٰى ؕ اَلْحُرُّ بِالْحُرِّ وَالْعَبْدُ بِالْعَبْدِ وَالْاُنْثٰى
بِالْاُنْثٰى ؕ فَمَنْ عُفِىَ لَهٗ مِنْ اَخِيْهِ شَىْءٌ فَاتِّبَاعٌ ۢ
بِالْمَعْرُوْفِ وَاَدَآءٌ اِلَيْهِ بِاِحْسَانٍ ؕ ذٰلِكَ تَخْفِيْفٌ مِّنْ
رَّبِّكُمْ وَرَحْمَةٌ ؕ فَمَنِ اعْتَدٰى بَعْدَ ذٰلِكَ فَلَهٗ عَذَابٌ

178. ఓ విశ్వాసులారా! హత్య విషయంలో మీ కొరకు న్యాయ ప్రతీకారం (ఖి'సాస్) నిర్ణయించబడింది. ఆ హత్య చేసిన వాడు, స్వేచ్ఛగల వాడైతే ఆ స్వేచ్ఛాపరుణ్ణి, బానిస అయితే ఆ బానిసను, స్త్రీ అయితే ఆ స్త్రీని (వధించాలి).[4] ఒకవేళ హతుని సోదరులు

---

1. చూడండి, అల్-బఖర 2:145 వ్యాఖ్యానం 2. దీని ఉద్దేశ్యం ఏమిటంటే, అల్లాహ్ (సు.తా.) ఆదేశాన్ని శిరసావహించి, విశ్వాసులందరూ, వారు ప్రపంచంలో ఎక్కడున్నా, ఎల్లప్పుడూ ఒకే ఒక్క ఖిబ్లా (క'అబహ్) అయిన మక్కా ముకర్రమా వైపునకు మాత్రమే అభిముఖులై నమాజ్ చేయాలి.

2. మసాకీన్, మిస్కీన్ (ఏ.వ.): అంటే, ఆదాయం ఉన్నా అది వారి నిత్యావసరాలకు సరిపోనివారు. ఇలాంటి వారు తమ ఆత్మాభిమానంవల్ల యాచించటానికి ఇష్టపడరు. ఫుఖరా - అంటే ఏమీ ఆదాయం లేక గత్యంతరం లేక భిక్షమడిగే వారు.

3. ఖుర్ఆన్ అవతరింపజేయబడే కాలంలో బానిసత్వం, బానిసలను కొనటం, అమ్మటం ఎంతో ఎక్కువగా ఉండేది. ఇస్లాం ధర్మం యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటి ఇలాంటి బానిసత్వాన్ని రూపుమాపటం. కేవలం ధర్మయుద్ధ ఖైదీలను మాత్రమే ఇస్లాం చట్టం ప్రకారం బానిసలుగా ఉంచుకోవచ్చు. చూడండి, 8:67. ఖుర్ఆన్‌లో బానిసలను విడిపించటం పుణ్యకార్యమని ఎన్నోచోట్లలో పేర్కొనబడింది. చూడండి, 4:92, 5:89, 58:3.

4. ఇది ఇస్లాంకు ముందు అరబ్బులలో ఉన్న దురాచారాన్ని ఖండిస్తోంది. వారు ఒక మగ హంతకునికి బదులుగా

www.Quranpdf.blogspot.in

الٓمٓ

(కుటుంబీకులు) హంతకుణ్ణి కనికరించదలిస్తే,[1] ధర్మయుక్తంగా రక్తశుల్కా నిర్ణయం జరగాలి. హంతకుడు రక్తధనాన్ని, ఉత్తమరీతిలో అతనికి చెల్లించాలి. ఇది మీ ప్రభువు తరఫునుండి మీకు లభించే సౌకర్యం, కారుణ్యం. దీని తర్వాత కూడా ఈ హద్దులను అతిక్రమించే వానికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَلَكُمْ فِي الْقِصَاصِ حَيَاةٌ يَا أُولِي الْأَلْبَابِ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٧٩﴾

179. ఓ బుద్ధిమంతులారా! న్యాయ ప్రతీకారం (ఖి'సా'స్)లో మీకు ప్రాణ (రక్షణ) ఉంది, దీనివల్ల మీరు దైవభీతి గలవారు అవుతారు.[2]

كُتِبَ عَلَيْكُمْ إِذَا حَضَرَ أَحَدَكُمُ الْمَوْتُ إِن تَرَكَ خَيْرًا الْوَصِيَّةُ لِلْوَالِدَيْنِ وَالْأَقْرَبِينَ بِالْمَعْرُوفِ ۖ حَقًّا عَلَى الْمُتَّقِينَ ﴿١٨٠﴾

180. మీలో ఎవరికైనా మరణకాలం సమీపించినప్పుడు అతడు, ఆస్తిపాస్తులు గలవాడైతే, అతడు తన తల్లిదండ్రులకొరకు మరియు సమీపబంధువులకొరకు ధర్మ సమ్మతమైన మరణశాసనం (వీలునామా) వ్రాయాలి.[3] ఇది దైవభీతి గలవారి విద్యుక్త ధర్మం.

అతని కుటుంబంలో అనేకమంది మగవారిని, ఒక స్త్రీ హంతకురాలికి బదులుగా ఆమె కుటుంబంలోని పురుషుణ్ణి, లేక ఒక బానిస హంతకునికి బదులుగా ఒక స్వతంత్ర పురుషుణ్ణి హత్యచేసే వారు.

1. చూడండి, 55:60.

2. హత్యచేయగోరేవానికి మొదటినుంచే వాడుకూడా మరణశిక్షకు గురిఅయ్యే శాసనముందని తెలిస్తే! వాడు ఎన్నడూ హత్యకు పూనుకోడు. ఈ విధమైన న్యాయప్రతీకారం వల్ల రాజ్యంలో శాంతి సుఖాలు వర్ధిల్లుతాయి. ఉదా: ఇప్పుడు స'ఊదీ 'అరేబియాలో ఉన్న స్థితి.

3. ఆస్తుల పంపక విషయానికై చూడండి, 4:11-12, ఈ ఆయత్ వాటికంటే ముందు అవతరింపబడింది. వీలునామా కేవలం 1/3 భాగపు ఆస్తికొరకు మాత్రమే చేయవచ్చు. 2/3 భాగపు ఆస్తి మృతుని ప్రథమ శ్రేణి బంధువుల (వారసుల) హక్కు. ఆస్తికి హక్కుదారులైన ప్రథమ శ్రేణి బంధువులు (వారసులు) వీలునామాకు హక్కుదారులు కారు. ఈ 1/3 భాగం ఆస్తిపరుడు తన వీలునామాలో ఆస్తికి హక్కుదారులు కానటువంటి దూరబంధువులకు, స్నేహితులకు లేక ధర్మకార్యాలకు ఇవ్వవచ్చు. 1/3 భాగం కంటే ఎక్కువ భాగానికి వీలునామా వ్రాయటం ధర్మసమ్మతం కాదు. ('స. బు'ఖారీ, కితాబుల్ ఫరాయ'ద్, బాబ్ మీరాస్' అల్-బనాత్). ఆస్తి తక్కువ ఉంటే - కేవలం పేరు ప్రతిష్ఠల కొరకు - హక్కుదారులను పేదరికంలో వదలి, ధర్మకార్యాలకు లేక హక్కులేని వారి కొరకు - 1/3 భాగానికి కూడా - వీలునామా వ్రాయటం సమ్మతించదగినది కాదు. ఒక విశ్వాసి-ఒక అవిశ్వాసి, ఉభయులూ ఒకరికొకరు వారసులు కాలేరు. కాని వీలునామా (వ'సియ్యత్) ద్వారా వారికి ధనసహాయం చేయవచ్చు.

www.Quranpdf.blogspot.in

181. ఇక దానిని (వీలునామాను) విన్నవారు, తరువాత ఒక వేళ దానిని మార్చితే, దాని పాపమంతా నిశ్చయంగా, ఆ మార్చిన వారి పైననే ఉంటుంది. నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.[1]

فَمَنْ بَدَّلَهُ بَعْدَمَا سَمِعَهُ فَإِنَّمَا إِثْمُهُ عَلَى الَّذِينَ يُبَدِّلُونَهُ ۚ إِنَّ اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ﴿١٨١﴾

182. కాని వీలునామా చేసిన వ్యక్తి పక్షపాతమో, లేదా అన్యాయమో చేశాడనే భయం ఎవనికైనా ఉంటే అతడు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారందరి మధ్య రాజీ కుదిరిస్తే అందులోఎలాంటి దోషం లేదు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

فَمَنْ خَافَ مِن مُّوصٍ جَنَفًا أَوْ إِثْمًا فَأَصْلَحَ بَيْنَهُمْ فَلَا إِثْمَ عَلَيْهِ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٨٢﴾

183. ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది[2] - ఏ విధంగానైతే మీ పూర్వీకులకు విధిగా నిర్ణయించబడి ఉండెనో - బహుశా మీరు దైవభీతిపరులై ఉంటారని!

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٨٣﴾

184. ఇది (ఈ ఉపవాసం) నిర్ణయించబడిన రోజులకు మాత్రమే. కానీ, మీలో ఎవరైనా వ్యాధిగ్రస్తులై ఉంటే, లేక ప్రయాణంలో ఉంటే, వేరే దినాలలో (ఆ ఉపవాసాలు) పూర్తిచేయాలి. కాని దానిని పూర్తిచేయటం దుర్భరమైన వారు పరిహారంగా, ఒక పేదవానికి భోజనం పెట్టాలి.[3] కాని ఎవరైనా సహృదయంతో ఇంకా ఎక్కువ మేలు చేయదలిస్తే, అది అతని మేలుకే! కాని

أَيَّامًا مَّعْدُودَاتٍ ۚ فَمَن كَانَ مِنكُم مَّرِيضًا أَوْ عَلَىٰ سَفَرٍ فَعِدَّةٌ مِّنْ أَيَّامٍ أُخَرَ ۚ وَعَلَى الَّذِينَ يُطِيقُونَهُ فِدْيَةٌ طَعَامُ مِسْكِينٍ ۖ فَمَن تَطَوَّعَ خَيْرًا فَهُوَ خَيْرٌ لَّهُ ۚ وَأَن تَصُومُوا خَيْرٌ لَّكُمْ ۖ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿١٨٤﴾

---

1. **సమీ'ఉన్-అలీముల్**: సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు. చూడండి, 2:127.
2. **అ'స్-'సౌమ్**: ఉపవాసం అంటే, మానుకోవటం. ప్రాతఃకాలం నుండి సూర్యాస్తమయం వరకు ఏమీ తినకుండా త్రాగకుండా మరియు భార్యలతో రతిక్రీడలు జరపకుండా ఉండటమే గాక, తమ పంచేంద్రియాలను, చూపులను, నాలుకలను, చెవులను, ఆలోచనలను మరియు చేష్టలను మొదలైన వాటిని కూడా అదుపులో ఉంచుకొని చెడుకు దూరంగా ఉండటం.
3. అతివృద్ధులు, దీర్ఘవ్యాధితో పీడితులైనవారు, గర్భవతులైన స్త్రీలు, బిడ్డలకు పాలిచ్చే స్త్రీలు మొదలైనవారు, ఉపవాసముండటం వారికి అతి కష్టతరమైతే, పరిహారంగా ప్రతిరోజూ ఒకపేదవానికి భోజనం పెట్టాలి. కాని గర్భవతులైన స్త్రీలు, పిల్లలకు పాలిచ్చే స్త్రీలు మరియు కొద్దికాలాని మాత్రమే వ్యాధి గ్రస్థులైనవారు మాత్రం విడిచిన ఉపవాసాలను తరువాత పూర్తి చేసుకోవాలి.

www.Quranpdf.blogspot.in

మీరు తెలుసుకోగలిగితే, ఉపవాసం ఉండటమే, మీకు ఎంతో ఉత్తమమైనది.

شَهْرُ رَمَضَانَ الَّذِيٓ أُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ۖ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ۗ يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ ۖ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿١٨٥﴾

185. రమ'దాన్ నెల! అందులో దివ్య ఖుర్ఆన్ మానవులకు మార్గదర్శకత్వంగా, అవతరింపజేయబడింది![1] మరియు అందులో సన్మార్గం చూపే మరియు సత్యాసత్యాలను వేర్పరచే, స్పష్టమైన ఉపదేశాలున్నాయి. కావున మీలో ఆ నెలను పొందిన వ్యక్తి ఆ నెలంతా (విధిగా) ఉపవాస ముండాలి. కాని వ్యాధిగ్రస్తుడైన వాడు, లేక ప్రయాణంలో ఉన్నవాడు, (ఆ ఉపవాసాలను) వేరే దినాలలో పూర్తిచేయాలి. అల్లాహ్ మీకు సౌలభ్యం చేయగోరుతున్నాడే కానీ, మిమ్మల్ని కష్టపెట్ట దలచుకోలేదు. ఇది మీరు ఉపవాసదినాల సంఖ్యను పూర్తిచేయగలగటానికి మరియు మీకు సన్మార్గం చూపినందుకు, మీరు అల్లాహ్ మహనీయత (ఘనత)ను కొనియాడటానికి మరియు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి!

وَاِذَا سَاَلَكَ عِبَادِيْ عَنِّيْ فَاِنِّيْ قَرِيْبٌ ۖ اُجِيْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلْيَسْتَجِيْبُوْا لِيْ وَلْيُؤْمِنُوْا بِيْ لَعَلَّهُمْ يَرْشُدُوْنَ ﴿١٨٦﴾

186. మరియు నా దాసులు, నన్ను గురించి నిన్ను అడిగితే: ''నేను (వారికి) అతి సమీపంలోనే ఉన్నాను. పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును విని, జవాబిస్తాను.[2] కాబట్టి వారు సరైన మార్గం పొందటానికి, నా ఆజ్ఞలను

---

1. ఖుర్ఆన్, లైలతుల్ ఖద్ర్‌లో లౌ'హె మ'హ్ఫూ''జ్ నుండి ఈ ప్రపంచపు ఆకాశం మీద దింపబడింది. అక్కడ బైతుల్-ఇ'జ్జత్‌లో పెట్టబడింది. అక్కడి నుంచి 23 సంవత్సరాలలో క్రమక్రమంగా అవసరాన్ని బట్టి మహాప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై అవతరింపజేయబడింది, (ఇబ్నె-కసీ'ర్). మొట్టమొదటి వ'హీ 'హిరా గుహలో రమ'దాన్ నెలలో అవతరింపజేయబడింది. మరియు దైవప్రవక్త ('స'అస), తమ మరణానికి ముందు రమ'దాన్ నెలలోనే ఖుర్ఆన్‌ను జిబ్రీల్ ('అ.స.) సమక్షంలో, రెండు సార్లు పూర్తిగా చదివి వినిపించారు. మరియు దైవప్రవక్త ('స'అస), అదే రమ'దాన్ నెలలో 23,25,27రాత్రులలో, స'హాబీలకు తరావీ'హ్ నమా'జ్ (ఖియామ్ అల్లైల్) కూడా జమా'అతో చేయించారు. ('స. తిర్మిజీ', 'స.ఇబ్నె-మాజా, అల్బానీ ప్రమాణీకం). ఆ తరావీ'హ్ నమా'జ్ ఎనిమిది రకాతులు, వి'తర్‌తోపాటు పదకొండు రకాతులు, అని జాబిర్ (ర'ది.'అ.) మరియు సయ్యిదా 'ఆయిషహ్ (ర. 'అన్హా)ల, ఉల్లేఖనా (రివాయతు)లు ఉన్నాయి. ('స. బు'ఖారీ).

2. ఉపవాసం విరమించే వేళలో చేసే ప్రార్థన (దు'ఆ) అంగీకరించబడుతుంది. (ముస్నద్ అ'హ్మద్, తిర్మిజీ', నసాయీ', ఇబ్నె-మాజా - ఇబ్నె-కసీ'ర్ వ్యాఖ్యానం).

www.Quranpdf.blogspot.in

అనుసరించాలి మరియు నాయందు విశ్వాసం కలిగిఉండాలి." అని, చెప్పు.[1]

187. ఉపవాసపు రాత్రులందు మీకు మీ భార్యలతో రతిక్రీడ (రఫస్') ధర్మసమ్మతం చేయబడింది. వారు మీ వస్త్రాలు, మీరు వారి వస్త్రాలు. వాస్తవానికి మీరు రహస్యంగా ఆత్మద్రోహానికి పాల్పడుతున్నారనే విషయం అల్లాహ్‌కు తెలుసు. కావున ఆయన మీ పశ్చాత్తాపాన్ని స్వీకరించాడు మరియు మిమ్మల్ని మన్నించాడు. ఇకనుండి మీరు మీ భార్యలతో సంభోగం (బాషిర్) చేయండి మరియు అల్లాహ్ మీ కొరకు వ్రాసినదానిని కోరండి. మరియు ఉదయకాలపు తెల్లని రేఖలు రాత్రి నల్లచారల నుండి స్పష్టపడే వరకు, మీరు తినండి, త్రాగండి. ఆ తరువాత చీకటి పడే వరకూ మీ ఉపవాసాన్ని పూర్తిచెయ్యండి. కాని మస్జిద్‌లలో ఏ'తెకాఫ్ పాటించేటప్పుడు, మీరు మీ స్త్రీలతో సంభోగించకండి.[2] ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు, కావున ఉల్లంఘించే (ఉద్దేశంతో) వీటిని సమీపించకండి. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టం చేస్తున్నాడు. బహుశా వారు భయభక్తులు కలిగి ఉంటారని!

أُحِلَّ لَكُمْ لَيْلَةَ الصِّيَامِ الرَّفَثُ إِلَىٰ
نِسَائِكُمْ ۚ هُنَّ لِبَاسٌ لَكُمْ وَأَنْتُمْ لِبَاسٌ
لَهُنَّ ۗ عَلِمَ اللَّهُ أَنَّكُمْ كُنْتُمْ تَخْتَانُونَ أَنْفُسَكُمْ
فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنْكُمْ ۖ فَالْآنَ بَاشِرُوهُنَّ
وَابْتَغُوا مَا كَتَبَ اللَّهُ لَكُمْ ۚ وَكُلُوا وَاشْرَبُوا حَتَّىٰ
يَتَبَيَّنَ لَكُمُ الْخَيْطُ الْأَبْيَضُ مِنَ الْخَيْطِ الْأَسْوَدِ
مِنَ الْفَجْرِ ۖ ثُمَّ أَتِمُّوا الصِّيَامَ إِلَى اللَّيْلِ ۚ
وَلَا تُبَاشِرُوهُنَّ وَأَنْتُمْ عَاكِفُونَ فِي الْمَسَاجِدِ ۗ
تِلْكَ حُدُودُ اللَّهِ فَلَا تَقْرَبُوهَا ۗ كَذَٰلِكَ
يُبَيِّنُ اللَّهُ آيَاتِهِ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَّقُونَ ﴿١٨٧﴾

188. మరియు మీరు ఒకరి సొమ్మును మరొకరు అన్యాయంగా కబళించకండి మరియు బుద్ధిపూర్వకంగా, అక్రమమైన రీతిలో, ఇతరుల ఆస్తిలో కొంతభాగం తినే దురుద్దేశంతో, న్యాయాధికారులకు లంచాలు ఇవ్వకండి. (3/8)

وَلَا تَأْكُلُوا أَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ
وَتُدْلُوا بِهَا إِلَى الْحُكَّامِ لِتَأْكُلُوا فَرِيقًا
مِنْ أَمْوَالِ النَّاسِ بِالْإِثْمِ وَأَنْتُمْ
تَعْلَمُونَ ﴿١٨٨﴾

189. * (ఓ ప్రవక్తా!) వారు నిన్ను మారే

يَسْأَلُونَكَ عَنِ الْأَهِلَّةِ ۖ قُلْ هِيَ مَوَاقِيتُ

1. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం. 509.
2. చూడండి, 7:189. ఏ'తెకాఫ్: అంటే మస్జిద్‌లో అల్లాహ్ (సు.తా.)ను ధ్యానిస్తూ ఏకాంతంగా గడపటం. ఏ'తెకాఫ్ పాటించే వారు స్త్రీలతో సంభోగించరాదు. కాలకృత్యాలకు తప్ప, మస్జిద్ విడిచి బయటికి పోరాదు. తోటివారితో అనవసరమైన మాటల్లో పడరాదు.

www.Quranpdf.blogspot.in

لِلنَّاسِ وَالْحَجِّ ۗ وَلَيْسَ الْبِرُّ بِأَنْ تَأْتُوا
الْبُيُوتَ مِنْ ظُهُورِهَا وَلَٰكِنَّ الْبِرَّ مَنِ
اتَّقَىٰ ۗ وَأْتُوا الْبُيُوتَ مِنْ أَبْوَابِهَا ۚ
وَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿١٨٩﴾

చంద్రుని (రూపాలను) గురించి అడుగు తున్నారు. నీవు వారితో ఇలా అను: "అవి ప్రజలకు కాలగణనను మరియు 'హజ్జ్ దినాలను తెలియజేస్తాయి." మీరు మీ ఇళ్ళలోకి వాటి వెనుక భాగంనుండి ప్రవేశించడం ఋజువర్తన (బిర్ర్) కాదు, దైవభీతి కలిగి ఉండటమే ఋజువర్తన (బిర్). కనుక మీరు ఇండ్లలో వాటి ద్వారాల నుండియే ప్రవేశించండి. మరియు మీరు సాఫల్యం పొందటానికి అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి.

وَقَاتِلُوا فِي سَبِيلِ اللَّهِ الَّذِينَ
يُقَاتِلُونَكُمْ وَلَا تَعْتَدُوا ۚ إِنَّ اللَّهَ
لَا يُحِبُّ الْمُعْتَدِينَ ﴿١٩٠﴾

190. మరియు మీతో, పోరాడే వారితో, మీరు అల్లాహ్ మార్గంలో పోరాడండి, కాని హద్దులను అతిక్రమించకండి. నిశ్చయంగా, అల్లాహ్ హద్దులను అతిక్రమించేవారిని ప్రేమించడు.[1]

وَاقْتُلُوهُمْ حَيْثُ ثَقِفْتُمُوهُمْ وَأَخْرِجُوهُمْ مِنْ
حَيْثُ أَخْرَجُوكُمْ ۚ وَالْفِتْنَةُ أَشَدُّ مِنَ الْقَتْلِ ۚ
وَلَا تُقَاتِلُوهُمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ حَتَّىٰ
يُقَاتِلُوكُمْ فِيهِ ۖ فَإِنْ قَاتَلُوكُمْ
فَاقْتُلُوهُمْ ۗ كَذَٰلِكَ جَزَاءُ الْكَافِرِينَ ﴿١٩١﴾

191. వారు, మీకు ఎక్కడ ఎదురైతే అక్కడనే వారిని చంపండి. మరియు వారు మిమ్మల్ని ఎచ్చటినుండి తరిమివేశారో, మీరు కూడా వారిని అచ్చటి నుండి తరిమివేయండి. మరియు సత్యధర్మానికి అడ్డుగా నిలవటం (ఫిత్నా),[2] చంపటం కంటే ఘోరమైనది. మస్జిద్ అల్-'హరామ్ వద్ద వారు మీతో యుద్ధం చేయనంతవరకు మీరు వారితో అక్కడ యుద్ధం

---

1. ఈ ఆయత్‌లో జిహాద్: ధర్మపోరాటం, అంటే ఎవరైతే మీతో పోరాడుతారో, అలాంటి వారితో మీరు పోరాడండని అనుమతి ఇవ్వబడింది. చూడండి 22:39. ఆ ఆయత్ జిహాద్‌ను గురించి మొదటి సారిగా అవతరింపబడిందని చాలా మంది 'హదీస్'వేత్తలు వ్రాశారు, ('తబరీ, ఇబ్నె-కసీ'ర్). హద్దులను అతిక్రమించకూడదు అంటే, స్త్రీల, పిల్లల, వృద్ధుల హత్య చేయకూడదు. ఎవరైతే మీతో పోరాడుతారో, వారినే వధించాలి. ఇదేవిధంగా పంటపొలాలను, చెట్లుచేమలను, పశువులను, అనవసరంగా పాడు చేయరాదు. జిహాద్ గురించి 4:91, 60:8 మరియు 'స. బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 4 చూడండి.

2. ఇక్కడ ఫిత్నా - అంటే సత్యతిరస్కారం, షిర్క్, సత్యధర్మానికి అడ్డుగా నిలవటం. సత్యాన్ని స్వీకరించినవారిని హింసా, దౌర్జన్యాలకు గురిచేయడం. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-2, 'హదీస్' నం.797. ఫిత్నతున్: యొక్క ఇతర అర్థాలు పీడన, ఉపద్రవం, పరీక్ష, ప్రేరేపించటం, కలతలు రేకెత్తించటం, శోధన, పురికొల్పటం మరియు దుష్కృత్యం మొదలైనవి ఉన్నాయి.

www.Quranpdf.blogspot.in

చేయకండి.[1] ఒకవేళ వారే మీతో (ఆ పవిత్ర స్థలంలో) యుద్ధంచేస్తే వారిని వధించండి. ఇదే సత్యతిరస్కారులకు తగిన శిక్ష.

فَإِنِ انْتَهَوْا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٩٢﴾

192. కానీ, వారు (యుద్ధం చేయటం) మానుకుంటే (మీరు కూడా మానుకోండి). ఎందుకంటే నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَقَاتِلُوهُمْ حَتَّىٰ لَا تَكُونَ فِتْنَةٌ وَيَكُونَ الدِّينُ لِلَّهِ ۖ فَإِنِ انْتَهَوْا فَلَا عُدْوَانَ إِلَّا عَلَى الظَّالِمِينَ ﴿١٩٣﴾

193. మరియు ఫిత్నా[2] ముగిసిపోయే వరకు మరియు అల్లాహ్ ధర్మం మాత్రమే స్థాపించబడే వరకు మీరు వారితో యుద్ధం చేస్తూ ఉండండి. ఒకవేళ వారు మానుకుంటే, దుర్మార్గులతో తప్ప ఇతరులతో పోరాడకండి.[3]

الشَّهْرُ الْحَرَامُ بِالشَّهْرِ الْحَرَامِ وَالْحُرُمَاتُ قِصَاصٌ ۚ فَمَنِ اعْتَدَىٰ عَلَيْكُمْ فَاعْتَدُوا عَلَيْهِ بِمِثْلِ مَا اعْتَدَىٰ عَلَيْكُمْ ۚ وَاتَّقُوا اللَّهَ وَاعْلَمُوا أَنَّ اللَّهَ مَعَ الْمُتَّقِينَ ﴿١٩٤﴾

194. నిషిద్ధ మాసానికి బదులు నిషిద్ధ మాసమే మరియు నిషిద్ధ స్థలాలలో న్యాయ ప్రతీకారం (ఖి'సా'స్) తీసుకోవచ్చు.[4] కాబట్టి మీపై ఎవరైనా దాడిచేస్తే, మీరు కూడా వారిపై అదేవిధంగా దాడిచేయండి. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ భయభక్తులు గలవారికి తోడుగా ఉంటాడని తెలుసుకోండి.

وَأَنْفِقُوا فِي سَبِيلِ اللَّهِ وَلَا تُلْقُوا بِأَيْدِيكُمْ إِلَى التَّهْلُكَةِ ۛ وَأَحْسِنُوا ۛ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿١٩٥﴾

195. మరియు అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టండి. మరియు మీ చేతులారా మిమ్మల్ని మీరు వినాశంలో పడవేసుకోకండి; మేలు

---

1. మస్జిద్ అల్-'హరామ్ సరిహద్దులలో యుద్ధం చేయటం నిషేధించబడింది. అది శాంతి నిలయం, కాని ఎవరైనా దానిని లెక్క చేయక మీపై దాడిచేసి మిమ్మల్ని చంపగోరితే, అలాంటి వారితో మీరు అక్కడ యుద్ధంచేసి వారిని చంపవచ్చు!

2. చూడండి, 2:191 వ్యాఖ్యానం 2.

3. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం. 24.

4. నిషిద్ధమాసాలు: జు'ల్-ఖాఇదహ్, జు'ల్-'హిజ్జహ్, ము'హర్రం మరియు రజబ్ (హిజ్రీ శకపు 11,12,1, 7 మాసాలు). ఈ మాసాలలో యుద్ధంచేయటం ఇస్లాంకు పూర్వం నుండి కూడా అరేబియా వాసులలోనిషేధించబడి ఉండింది. చూడండి, 2:217. ఈ నిషేధాలను అందరూ గౌరవించాలి. ఎదుటి వారు వాటిని గౌరవించని పక్షంలో వారితో పోరాడి ప్రతీకారం తీర్చుకోవచ్చు.

www.Quranpdf.blogspot.in

చేయండి. నిశ్చయంగా, అల్లాహ్ మేలు చేసేవారిని ప్రేమిస్తాడు.

196. మరియు అల్లాహ్ (ప్రసన్నత) కొరకు 'హజ్జ్ మరియు 'ఉమ్రా పూర్తిచేయండి.[1] మీకు (అక్కడ చేరటానికి) ఆటంకం కలిగినట్లైతే, మీరు ఇవ్వదలుచుకున్న బలి (ఖుర్బానీ) ఇవ్వండి.[2] బలి జంతువు దాని గమ్యస్థానానికి చేరనంత వరకు మీరు శిరోముండనం చేసుకోకండి.[3] కానీ, మీలో ఎవడైనా వ్యాధిగ్రస్తుడై ఉంటే లేదా అతని తలకు బాధ ఉంటే (శిరోముండనం చేసుకొని) దానికి పరిహారంగా (మూడు రోజులు) ఉపవాసం ఉండాలి. లేదా దానధర్మాలు చేయాలి (ఆరుగురు నిరుపేదలకు భోజనం పెట్టాలి), లేదా బలి ఇవ్వాలి. కాని శాంతి భద్రతలు ఉన్న సమయాలలో ఎవడైనా 'హజ్జె తమత్తు[4] చేయదలచుకుంటే, అతడు తనశక్తి

وَأَتِمُّوا الْحَجَّ وَالْعُمْرَةَ لِلَّهِ ۚ فَإِنْ أُحْصِرْتُمْ فَمَا
اسْتَيْسَرَ مِنَ الْهَدْيِ ۖ وَلَا تَحْلِقُوا رُءُوسَكُمْ حَتَّىٰ
يَبْلُغَ الْهَدْيُ مَحِلَّهُ ۚ فَمَنْ كَانَ مِنْكُمْ مَرِيضًا أَوْ بِهِ
أَذًى مِنْ رَأْسِهِ فَفِدْيَةٌ مِنْ صِيَامٍ أَوْ صَدَقَةٍ
أَوْ نُسُكٍ ۚ فَإِذَا أَمِنْتُمْ فَمَنْ تَمَتَّعَ بِالْعُمْرَةِ إِلَى
الْحَجِّ فَمَا اسْتَيْسَرَ مِنَ الْهَدْيِ ۚ فَمَنْ لَمْ يَجِدْ
فَصِيَامُ ثَلَاثَةِ أَيَّامٍ فِي الْحَجِّ وَسَبْعَةٍ إِذَا رَجَعْتُمْ ۗ
تِلْكَ عَشَرَةٌ كَامِلَةٌ ۗ ذَٰلِكَ لِمَنْ لَمْ يَكُنْ أَهْلُهُ
حَاضِرِي الْمَسْجِدِ الْحَرَامِ ۚ وَاتَّقُوا اللَّهَ وَاعْلَمُوا أَنَّ
اللَّهَ شَدِيدُ الْعِقَابِ ﴿١٩٦﴾

---

1. 'ఉమ్రా: 'హజ్జ్ సమయంలో కాకుండా వేరే దినాలలో కూడా 'ఉమ్రా చేయవచ్చు. 'ఉమ్రా చేయగోరే వారు 'హరమ్ సరిహద్దుల నుండి, (మీఖాత్ సరిహద్దుల బయటనుండి వచ్చే వారు మీఖాత్ నుండి) ఇ'హ్రామ్ ధరించి, (అంటే పురుషులు, ఒక తెల్లని లుంగీ కట్టుకొని మరొక తెల్లని దుప్పటిని శరీరంపై కప్పుకోవటం. స్త్రీలకు, వారు ధరించిన బట్టలే ఇ'హ్రామ్; మగవారివలే వారికి ప్రత్యేకమైన ఇ'హ్రామ్ దుస్తులు లేవు). 'హరమ్‌కు వచ్చి క'అబహ్ చుట్టు ఏడు ప్రదక్షిణలు ('తవాఫ్) చేసి, రెండు రకాతులు నమా'జ్ చేసి, తరువాత 'సఫా, మర్వాల మధ్య ఏడుసార్లు పచార్లు (స'యీ) చేసి ఆ తరువాత (స్త్రీలు) తల వెంట్రుకలను కొంతమట్టుకు కత్తిరించుకోవాలి. పురుషులు శిరోముండనం చేయించుకొని లేక తల వెంట్రుకలను కొంతమట్టుకు కత్తిరించుకొని ఇ'హ్రామ్ విడిచిపెట్టాలి. మీఖాత్ మరియు 'హరమ్ సరిహద్దులను మహా ప్రవక్త ('స'అస) సూచించారు.
2. దైవప్రవక్త ('స'అస) 6వ హిజ్రీలో 'ఉమ్రా కొరకు వచ్చినప్పుడు 'హుదైబియహ్ దగ్గర ఆగారు. అప్పుడు మక్కాలోని ముష్రిక్ ఖురైషులు వారిని మక్కాలో ప్రవేశించి 'ఉమ్రా చేయటానికి అనుమతి ఇవ్వలేదు. వారు ముష్రిక్ ఖురైషులతో సంధి చేసుకున్నారు. 'హుదైబియహ్‌లోనే తమ బలి (ఖుర్బానీ) చేసి తమ శిరోముండనాలు చేయించుకొని ఇ'హ్రాం వదిలారు. తరువాత 7వ హిజ్రీలో వచ్చి 'ఉమ్రా చేశారు.
3. శాంతి సమయాలలో 'హజ్జ్ యొక్క అన్ని మనాసిక్‌లు పూర్తిచేయనంతవరకు శిరోముండనం చేయించుకోగూడదు అంటే, ఇ'హ్రామ్ విడువగూడదు.
4. తమత్తు' - అంటే 'హజ్జ్ కాలంలో 'ఉమ్రా కొరకు ఇ'హ్రామ్ ధరించి 'ఉమ్రా చేసి శిరోముండనం చేసి, ఇ'హ్రామ్ విడవాలి. మరల 8వ జి'ల్-'హజ్జ్ రోజున 'హజ్జ్ కొరకు ఇ'హ్రామ్ ధరించాలి. దీనికి బలి ఇవ్వవలసి ఉంటుంది. బలి ఇవ్వలేని వారు 10 రోజులు ('హజ్జ్ కాలంలో 3 రోజులు 'హజ్జ్ తరువాత 7 రోజులు), ఉపవాసాలుండాలి. 'హజ్జ్ 3 రకాలుగా చేయవచ్చు: అవి 1) ఇఫ్రాద్: అంటే 'హజ్జ్ సంకల్పంతో ఇ'హ్రాం ధరించి కేవలం 'హజ్జ్

www.Quranpdf.blogspot.in

మేరకు బలి[1] ఇవ్వాలి. కాని ఎవడైతే ఖుర్బానీ ఇవ్వలేడో 'హజ్జ్ కాలంలో మూడు దినాలు మరియు (ఇంటికి) తిరిగి వచ్చిన పిమ్మట ఏడు దినాలు ఉపవాసం ఉండాలి, ఈ విధంగా మొత్తం పది దినాలు ఉపవాసాలు ఉండాలి. ఇది మస్జిద్ అల్-'హరామ్ దగ్గర నివసించని వారికి మాత్రమే. మరియు అల్లాహ్ యెడల భయభక్తులు కలిగి ఉండండి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ శిక్ష విధించటంలో చాలా కఠినుడు, అని తెలుసుకోండి.

197. 'హజ్జ్ నియమిత నెలలలోనే జరుగుతుంది. ఈ నిర్ణీత మాసాలలో 'హజ్జ్ చేయటానికి సంకల్పించిన వ్యక్తి 'హజ్జ్ (ఇ'హ్రామ్‌లో వున్న) సమయంలో (భార్యతో) రతిక్రీడ (రఫ'స్)కు, దుష్టకార్యాలకు మరియు కలహాలకు దూరంగా ఉండాలి. మీరు చేసే మంచి పనులన్నీ అల్లాహ్‌కు తెలుసు. ('హజ్జ్ యాత్రకు) కావలసిన వస్తు సామాగ్రిని తీసుకువెళ్ళండి. దైవభీతియే నిశ్చయంగా, అన్నిటి కంటే ఉత్తమమైన సామగ్రి. కనుక ఓ బుద్ధిమంతులారా! కేవలం నాయందే భయభక్తులు కలిగి ఉండండి.

الْحَجُّ أَشْهُرٌ مَّعْلُومَاتٌ ۚ فَمَن فَرَضَ فِيهِنَّ الْحَجَّ
فَلَا رَفَثَ وَلَا فُسُوقَ وَلَا جِدَالَ فِي الْحَجِّ ۗ وَمَا تَفْعَلُوا
مِنْ خَيْرٍ يَعْلَمْهُ اللَّهُ ۗ وَتَزَوَّدُوا فَإِنَّ خَيْرَ الزَّادِ
التَّقْوَىٰ ۚ وَاتَّقُونِ يَا أُولِي الْأَلْبَابِ ﴿١٩٧﴾

198. ('హజ్జ్ యాత్రలో) మీరు మీ ప్రభువు అనుగ్రహాలు అన్వేషిస్తే[2] అందులో దోషం లేదు. 'అరఫాత్[3] నుండి బయలుదేరిన తరువాత

لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَبْتَغُوا فَضْلًا مِّن
رَّبِّكُمْ ۚ فَإِذَا أَفَضْتُم مِّنْ عَرَفَاتٍ فَاذْكُرُوا

మాత్రమే చేయటం. దీనికి బలి అవసరం లేదు. ఇది 'హరమ్ ప్రాంతంలో నివసించే వారు చేసే 'హజ్జ్, 2) తమత్తు': పైన వివరించిన విధం. 'హజ్జె తమత్తు'కు బలి (ఖుర్బానీ) ఇవ్వటం వాజిబ్. 3) ఖిరన్: ఒకే ఇ'హ్రామ్‌తో 'ఉమ్రా మరియు 'హజ్జ్ నెరవేర్చటం. 'ఉమ్రా చేసిన తరువాత తలవెంట్రుకలు కత్తిరించుకోకుండా 'హజ్జ్ వరకు ఇ'హ్రాంలోనే ఉండి 'హజ్జ్ విధులు నెరవేర్చిన పిదప ఇ'హ్రామ్ విడవటం. 'హజ్జె ఖిరన్‌కు కూడా బలి (ఖుర్బానీ) ఇవ్వటం వాజిబ్.

1. హద్‌యున్, బలి (ఖుర్బానీ): ఒక వ్యక్తికి ఒక మేక లేక గొర్రె; లేక ఏడుగురు కలిసి ఒక ఆవు, ఎద్దు, లేక ఒంటె బలి చేయవచ్చు.

2. అనుగ్రహాలు అంటే 'హజ్జ్ యాత్రలో వ్యాపారం మొదలైనవి చేయటం ధర్మసమ్మతమే.

3. 'అరఫాత్: మక్కా నుండి దాదాపు 12 కి.మీ. దూరంలో 'హరమ్ సరిహద్దులకు బయటనున్న ఒక మైదానం.

www.Quranpdf.blogspot.in

اللّٰهَ عِنْدَ الْمَشْعَرِ الْحَرَامِ ۖ وَاذْكُرُوْهُ كَمَا هَدٰىكُمْ ۚ وَاِنْ كُنْتُمْ مِّنْ قَبْلِهٖ لَمِنَ الضَّآلِّيْنَ ﴿١٩٨﴾

మష్అరిల్ 'హరామ్ (ముజ్'దలిఫా)[1] వద్ద (ఆగి) అల్లాహ్‌ను స్మరించండి. మరియు ఆయన మీకు బోధించిన విధంగా ఆయనను స్మరించండి, వాస్తవానికి మీరు పూర్వం మార్గభ్రష్టులుగా ఉండేవారు.

ثُمَّ اَفِيْضُوْا مِنْ حَيْثُ اَفَاضَ النَّاسُ وَاسْتَغْفِرُوا اللّٰهَ ۗ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٩٩﴾

199. తరువాత ప్రజలంతా ఎక్కడినుండి వెళ్తారో అక్కడినుండి మీరూ వెళ్ళండి. అల్లాహ్‌తో క్షమాభిక్ష వేడుకోండి. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

فَاِذَا قَضَيْتُمْ مَّنَاسِكَكُمْ فَاذْكُرُوا اللّٰهَ كَذِكْرِكُمْ اٰبَآءَكُمْ اَوْ اَشَدَّ ذِكْرًا ۗ فَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا وَمَا لَهٗ فِي الْاٰخِرَةِ مِنْ خَلَاقٍ ﴿٢٠٠﴾

200. ఇక మీ ('హజ్జ్) విధులను[2] పూర్తిచేసిన తరువాత, మీరు మీ తండ్రి తాతలను (పూర్వం) స్మరించే విధంగా, ఇంకా దానికంటే అధికంగా అల్లాహ్‌ను స్మరించండి. కాని వారిలో కొందరు: "ఓ మా ప్రభూ! మాకు ఈ లోకంలో (అన్నీ) ప్రసాదించు!" అని ప్రార్థిస్తారు. అలాంటి వారికి

అందులో ఒకచిన్న కొండ ఉంది దాని పేరు జబలె -రహ్మా. దైవప్రవక్త ('స'అస) 'హజ్జ్ చేసినప్పుడు దాని దగ్గర నించొని 'హజ్జ్ ఉపన్యాసం (ఖు'త్బా) ఇచ్చారు. 'హజ్జ్ చేయాలని సంకల్పించిన వారు జు'ల్-'హిజ్జహ్ 9వ తేదీన మధ్యాహ్నం నుండి 10వ తేదీ ఫ'జ్ర్ అ'జాన్ సమయం వరకు 'హజ్జ్ నియ్యత్‌తో ఇ'హ్రాం ధరించి కొంత సమయం ఈ మైదానంలో గడపడం మరియు అల్లాహ్ (సు.తా.)ను ప్రార్థించడం విధి. 'హదీస్' ప్రకారం 'అరఫాత్‌లో ఆగడమే 'హజ్జ్. 'అరఫాత్ మైదానం 'హరం సరిహద్దుల బయట ఉంది.

1. మస్జిద్ మష్అరిల్-'హరామ్ ము'జ్దలిఫాలో ఉంది. జు'ల్-'హిజ్జహ్ 9వ తేదీన 'హాజీలు 'అరఫాత్ మైదానంలో కొంతకాలం గడిపిన తరువాత ఇక్కడకు చేరుకొని, మ'గ్రిబ్ మరియు 'ఇషా నమా'జ్‌లు కలిపి చేయడం మస్నూన్. వారు రాత్రి ఇక్కడ గడిపి,10వ తేదీ ఫ'జ్ర్ నమా'జ్ తరువాత మీనాకు చేరుకుంటారు. ఇక్కడి నుండి జమరాత్‌లపై విసరటానికి, చిన్నచిన్న కంకర రాళ్ళు ఏరుకుంటారు. ము'జ్దలిఫా 'హరమ్ సరిహద్దులలోనే ఉంది.

2. మిగిలిన 'హజ్జ్ విధులు 10.11.12మరియు (13) జిల్'హజ్జ్ తేదీలలో పూర్తిచేయాలి. ఈ రోజులలో ఇ'హ్రామ్ లేకుండానే మక్కాకు పోయి తవాఫె 'జియారహ్ మరియు స'యీ అల్-'హజ్జ్ పూర్తిచేసుకోవాలి. ఈ మూడు రోజులు మీనాలోనే ఉండి, అల్లాహ్(సు.తా.)ను ప్రార్థించాలి. 10వ తేదీన సూర్యోదయం తరువాత కేవలం చివరి (జమరతుల్ - 'అఖబహ్)పై - ఏదైతే మక్కా వైపుకు ఉందో 7 చిన్నచిన్న కంకర రాళ్ళు రువ్వాలి. 11మరియు 12 తేదీలలో "జు'హ్ర్ నమా'జ్ తరువాత మూడు జమరాత్‌ల పైననూ ఒక్కొక్క దానిపై 7 చొప్పున కంకర రాళ్ళు రువ్వాలి.

జమరాత్: అంటే. ఇస్మా'ఈల్ ('అ.స.)ను అతని తండ్రి ఇబ్రాహీమ్ ('అ.స.), అల్లాహుతా'ఆలా ఆజ్ఞతో జి'బ్'హ్ చేయటానికి తీసుకొనిపోయేటప్పుడు, షై'తాన్ వారిని, అల్లాహుతా'ఆలా ఆజ్ఞను ఉల్లంఘించటానికి, ప్రేరేపించిన మూడు చోట్లలో నియమించిన గుర్తులు.

www.Quranpdf.blogspot.in

పరలోకంలో ఎలాంటి భాగం ఉండదు.

201. వారిలో మరికొందరు: "ఓ మా ప్రభూ! మాకు ఇహలోకంలో మంచిని మరియు పరలోకంలో కూడా మంచిని ప్రసాదించు మరియు మమ్మల్ని నరకాగ్ని నుండి కాపాడు!" అని ప్రార్థిస్తారు.

وَمِنْهُم مَّن يَقُولُ رَبَّنَآ ءَاتِنَا فِى ٱلدُّنْيَا
حَسَنَةً وَفِى ٱلْءَاخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ
ٱلنَّارِ ﴿٢٠١﴾

202. అలాంటి వారు తమ సంపాదనకు అనుగుణంగా (ఉభయలోకాలలో) తమ వాటాను పొందుతారు. మరియు అల్లాహ్ లెక్క తీసుకోవటంలో అతి శీఘ్రుడు. (1/2)

أُو۟لَٰٓئِكَ لَهُمْ نَصِيبٌ مِّمَّا كَسَبُوا۟ ۚ وَٱللَّهُ
سَرِيعُ ٱلْحِسَابِ ﴿٢٠٢﴾

203. * మరియు నియమిత రోజులలో అల్లాహ్‌ను స్మరించండి.[1] ఎవడైనా త్వరగా రెండు రోజులలోనే వెళ్ళిపోయినా, అతనిపై ఎలాంటి దోషంలేదు. మరెవడైనా నిదానించి (పదమూడవ తేదీవరకు) నిలిచి పోయినా, అతనిపై ఎలాంటి దోషంలేదు,[2] వాడికి, ఎవడైతే దైవభీతిని కలిగి ఉంటాడో! మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు నిశ్చయంగా, మీరంతా ఆయన సన్నిధిలో హాజరు చేయబడుతారనేది తెలుసుకోండి.

وَٱذْكُرُوا۟ ٱللَّهَ فِىٓ أَيَّامٍ مَّعْدُودَٰتٍ ۚ فَمَن
تَعَجَّلَ فِى يَوْمَيْنِ فَلَآ إِثْمَ عَلَيْهِ وَمَن
تَأَخَّرَ فَلَآ إِثْمَ عَلَيْهِ ۚ لِمَنِ ٱتَّقَىٰ ۗ
وَٱتَّقُوا۟ ٱللَّهَ وَٱعْلَمُوٓا۟ أَنَّكُمْ إِلَيْهِ تُحْشَرُونَ ﴿٢٠٣﴾

204. మరియు ప్రజలలోనుండి ఒక వ్యక్తి మాటలు ఇహలోక జీవితంలో నీకు సంతోషం కలుగజేయవచ్చు; మరియు తన సంకల్పశుద్ధిని తెలుపడానికి అతడు అల్లాహ్‌ను సాక్షిగా నిలబెట్టవచ్చు! కాని, వాస్తవానికి అతడు

وَمِنَ ٱلنَّاسِ مَن يُعْجِبُكَ قَوْلُهُۥ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا
وَيُشْهِدُ ٱللَّهَ عَلَىٰ مَا فِى قَلْبِهِۦ وَهُوَ أَلَدُّ ٱلْخِصَامِ ﴿٢٠٤﴾

---

1. తష్రీఖ్ దినాలలో అంటే జు'ల్-'హిజ్జహ్ 11,12,13 తేదీలలో ఫ'ర్ద్ నమా'జ్‌ల తరువాత తక్బీర్ చదవాలి: "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్, వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వ లిల్లాహిల్ హమ్ద్." కంకర రాళ్ళు విసురునపుడు ప్రతి కంకరరాయి విసిరిన తర్వాత ఈ తక్బీర్ చదవటం సున్నత్. (నీల్ అల్ అవ్‌తార్ పుస్తకం-5, పేజీ-86).

2. మూడు జమరాత్‌లపై 11 మరియు 12 జు'ల్-'హిజ్జహ్ తేదీలలో కంకర రాళ్ళను రువ్వాలి. 12వ తేదీన మ'గ్రిబ్‌కు ముందు మీనా విడువలేక పోతే,13వ తేదీన కూడా 'జుహ్ర్ నమా'జ్ తరువాత మూడు జమరాత్‌లపై కంకరరాళ్ళను విసిరి మునాను విడవాలి.

www.Quranpdf.blogspot.in

ఘోరమైన జగడాలమారి కావచ్చు![1]

وإذا تولى سعى في الأرض ليفسد فيها ويهلك
الحرث والنسل والله لا يحب الفساد ﴿٢٠٥﴾

205. మరియు (ఓ ము'హమ్మద్) అతడు (నీ వద్దనుండి) తిరిగిపోయి లోకంలో కల్లోలం రేకెత్తించటానికి, పంటపొలాలను మరియు పశువులను నాశనం చేయటానికి పాటుపడవచ్చు. మరియు అల్లాహ్ కల్లోలాన్ని ఏ మాత్రం ప్రేమించడు.

وإذا قيل له اتق الله أخذته العزة
بالإثم فحسبه جهنم ولبئس المهاد ﴿٢٠٦﴾

206. మరియు: "అల్లాహ్ యందు భయ భక్తులు కలిగి ఉండు." అని అతనితో అన్నప్పుడు, అహంభావం అతనిని మరింత పాపానికే ప్రేరేపిస్తుంది. కావున నరకమే అలాంటి వానికి తగిన స్థలం. మరియు అది ఎంత చెడ్డ విరామస్థలం!

ومن الناس من يشري نفسه ابتغاء
مرضات الله والله رءوف بالعباد ﴿٢٠٧﴾

207. మరియు మానవులలోనే, అల్లాహ్ సంతోషం పొందటానికి తనపూర్తి జీవితాన్ని అంకితం చేసేవాడూ ఉన్నాడు. మరియు అల్లాహ్ తన దాసుల యెడల చాల కనికరుడు.[2]

يا أيها الذين آمنوا ادخلوا في
السلم كافة ولا تتبعوا خطوات
الشيطان إنه لكم عدو مبين ﴿٢٠٨﴾

208. ఓ విశ్వాసులారా! అల్లాహ్ విధేయత (ఇస్లాం)లో సంపూర్ణంగా ప్రవేశించండి. మరియు షై'తాను అడుగుజాడలను అనుసరించకండి. నిశ్చయంగా, అతడు మీకు బహిరంగ శత్రువు!

فإن زللتم من بعد ما جاءتكم
البينات فاعلموا أن الله عزيز حكيم ﴿٢٠٩﴾

209. మీ వద్దకు స్పష్టమైన హితోపదేశాలు వచ్చిన పిదప కూడా, మీరు తప్పటడుగు వేస్తే! నిశ్చయంగా, అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు అని తెలుసుకోండి.

هل ينظرون إلا أن يأتيهم الله في
ظلل من الغمام والملائكة وقضي

210. ఏమీ? అల్లాహ్ స్వయంగా దేవ దూతలతో పాటు, మేఘాల ఛాయలలో ప్రత్యక్షం కావాలని వారు నిరీక్షిస్తున్నారా? కానీ,

---

1. 'స. బు'ఖారీ, పుస్తకం-3, 'హదీస్' నం. 637. ఇలాంటి వారి ఉదాహరణకు చూడండి, 2:8-12.

2. అర్-రవూ'ఫు: = అర్-ర'హీము, Compassionate, Kind, Merciful. చాల కనికరుడు. ఇవి రెండూ అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

www.Quranpdf.blogspot.in

الْاَمْرُ ۚ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ﴿٢١٠﴾

అప్పటికే ప్రతి విషయపు తీర్పు జరిగి ఉంటుంది. మరియు సమస్త విషయాలు (తీర్పు కొరకు) అల్లాహ్ దగ్గరికే మరలింపబడతాయి!

سَلْ بَنِيْٓ اِسْرَآءِيْلَ كَمْ اٰتَيْنٰهُمْ مِّنْ اٰيَةٍۢ بَيِّنَةٍ ؕ وَمَنْ يُّبَدِّلْ نِعْمَةَ اللّٰهِ مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُ فَاِنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ﴿٢١١﴾

211. మేము ఎన్ని స్పష్టమైన సూచన (ఆయతు)లను వారికి చూపించామో ఇస్రాయీ'ల్ సంతతివారిని అడగండి![1] మరియు ఎవడు అల్లాహ్ యొక్క అనుగ్రహాలను పొందిన తరువాత, వాటిని తారు మారు చేస్తాడో! నిశ్చయంగా, అల్లాహ్ అలాంటి వారిని శిక్షించటంలో ఎంతో కఠినుడు.

زُيِّنَ لِلَّذِيْنَ كَفَرُوا الْحَيٰوةُ الدُّنْيَا وَيَسْخَرُوْنَ مِنَ الَّذِيْنَ اٰمَنُوْا ۘ وَالَّذِيْنَ اتَّقَوْا فَوْقَهُمْ يَوْمَ الْقِيٰمَةِ ؕ وَاللّٰهُ يَرْزُقُ مَنْ يَّشَآءُ بِغَيْرِ حِسَابٍ ﴿٢١٢﴾

212. సత్యతిరస్కారులకు ఇహలోక జీవితం మనోహరమైనదిగా చేయబడింది. కావున వారు విశ్వాసులతో పరిహాసాలాడుతుంటారు, కానీ పునరుత్థానదినమున, దైవభీతి గలవారే వారికంటే ఉన్నతస్థానంలో ఉంటారు. మరియు అల్లాహ్ తానుకోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తాడు.

كَانَ النَّاسُ اُمَّةً وَّاحِدَةً ۫ فَبَعَثَ اللّٰهُ النَّبِيّٖنَ مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ ۪ وَاَنْزَلَ مَعَهُمُ الْكِتٰبَ بِالْحَقِّ لِيَحْكُمَ بَيْنَ النَّاسِ فِيْمَا اخْتَلَفُوْا فِيْهِ ؕ وَمَا اخْتَلَفَ فِيْهِ اِلَّا الَّذِيْنَ اُوْتُوْهُ مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُمُ الْبَيِّنٰتُ بَغْيًاۢ بَيْنَهُمْ ۚ فَهَدَى اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا لِمَا اخْتَلَفُوْا

213. పూర్వం, మానవులంతా ఒకే ఒక సమాజంగా ఉండేవారు.[2] అప్పుడు అల్లాహ్ వారికి శుభవార్తలు ఇవ్వటానికి మరియు హెచ్చరికలు చేయటానికి ప్రవక్తలను పంపాడు. మరియు మానవులలో ఏర్పడిన భేదాలను పరిష్కరించటానికి, ఆయన గ్రంథాన్ని సత్యంతో వారి ద్వారా అవతరింపజేశాడు. మరియు అది

---

1. ఈ సూచనలు ఉదాహరణకు: కర్ర, మాంత్రికులను ఓడించింది, సముద్రంలో త్రోవచేసింది, బండ నుండి 12 ఊటలను ప్రవహింపజేసింది, మేఘాల ఛాయలు ఏర్పరచింది, మన్న మరియు సల్వాలను దింపింది మొదలైనవి. ఇవన్నీ అల్లాహుతా'ఆలా మహిమను మరియు దైవప్రవక్త నిజాయితీలను తెలుపుతున్నాయి. అయినా సత్యతిరస్కారులు విశ్వసించలేదు.

2. అంటే తౌహీద్: ఏకదైవ సిద్ధాంతంపై ఉండటం. ఆదమ్ ('అ.స.) నుండి నూ'హ్ ('అ.స.) వరకు ప్రజలంతా ఏకదైవ సిద్ధాంతంపై, తమ ప్రవక్తలను అనుసరిస్తూ వచ్చారు. నూ'హ్ ('అ.స.) కాలంలో షైతాన్ కలతలు రేకెత్తించటంవలన వారిమధ్య భేదాభిప్రాయాలు వచ్చాయి. సత్యతిరస్కారం మరియు షిర్క్ వ్యాపించాయి. ఆ తరువాత అల్లాహ్ (సు.తా.) ప్రవక్తలను దివ్యగ్రంథాలతో - వారి భేదాభిప్రాయాలను దూరంచేయటానికి - పంపాడు (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

فِيهِ مِنَ الْحَقِّ بِإِذْنِهِ ۗ وَاللَّهُ يَهْدِي مَن يَشَاءُ
إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٢١٣﴾

(దివ్యగ్రంథం) ఇవ్వబడిన వారు, స్పష్టమైన హితోపదేశాలు పొందిన తరువాత కూడా, పరస్పర ద్వేషాల వల్ల భేదాభిప్రాయాలు పుట్టించుకున్నారు. కాని అల్లాహ్ తన ఆజ్ఞతో, విశ్వాసులకు వారు వివాదాలాడుతున్న విషయంలో సత్యమార్గాన్ని చూపాడు. మరియు అల్లాహ్ తాను కోరినవారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

أَمْ حَسِبْتُمْ أَن تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا يَأْتِكُم
مَّثَلُ الَّذِينَ خَلَوْا مِن قَبْلِكُم ۖ مَّسَّتْهُمُ
الْبَأْسَاءُ وَالضَّرَّاءُ وَزُلْزِلُوا حَتَّىٰ يَقُولَ
الرَّسُولُ وَالَّذِينَ آمَنُوا مَعَهُ مَتَىٰ نَصْرُ
اللَّهِ ۗ أَلَا إِنَّ نَصْرَ اللَّهِ قَرِيبٌ ﴿٢١٤﴾

214. ఏమీ? మీరు (సులభంగా) స్వర్గంలో ప్రవేశించగలమని భావిస్తున్నారా? మీ పూర్వీకులు సహించినటువంటి (కష్టాలు) మీరూ సహించనిదే! వారిపై దురవస్థలు, రోగ బాధలు విరుచుకుపడ్డాయి మరియు వారు కుదిపివేయబడ్డారు, చివరకు అప్పటి సందేశహరుడు మరియు విశ్వాసులైన అతని సహచరులు: "అల్లాహ్ సహాయం ఇంకా ఎప్పుడొస్తుంది?" అని వాపోయారు. అదిగో! నిశ్చయంగా, అల్లాహ్ సహాయం సమీపంలోనే ఉంది![1]

يَسْأَلُونَكَ مَاذَا يُنفِقُونَ ۖ قُلْ مَا أَنفَقْتُم مِّنْ
خَيْرٍ فَلِلْوَالِدَيْنِ وَالْأَقْرَبِينَ وَالْيَتَامَىٰ
وَالْمَسَاكِينِ وَابْنِ السَّبِيلِ ۗ وَمَا تَفْعَلُوا مِنْ خَيْرٍ
فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ ﴿٢١٥﴾

215. (ఓ ము'హమ్మద్!) వారు (ప్రజలు) నిన్ను అడుగుతున్నారు: "మేము ఏమి ఖర్చుచేయాలి?" అని. వారితో అను: "మీరు మంచిది ఏది ఖర్చుచేసినా సరే, అది మీ తల్లిదండ్రుల, బంధువుల, అనాథుల, యాచించని పేదల (మసాకీన్) మరియు బాటసారుల కొరకు ఖర్చుచేయాలి. మరియు మీరు ఏ మంచిపని చేసినా అది అల్లాహ్‌కు తప్పక తెలుస్తుంది."[2]

1. విశ్వాసులకు అల్లాహ్ (సు.తా.) సహాయం తప్పక లభిస్తుంది.

2. ఈ ఖర్చు, నఫ్ల్ 'సదఖాత్ గురించి ఉంది. విధిగా ఇవ్వవలసిన 'జకాత్ కాదు. ఎందుకంటే, తల్లిదండ్రులకు 'జకాత్ చెల్లదు. వారిని పోషించటం కుమారుల బాధ్యత. మైమూన్ బిన్ మహ్రాన్ అన్నారు: 'గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ ఖర్చు చేయటంలో, ఇంట్లో పెట్టే డ్రాయింగ్స్ గానీ, లేక సంగీత సాధనాలు గానీ, లేక ఇంటి అలంకరణకు వేసే పర్దాలు గానీ లేవు.' అంటే ఇలాంటి వస్తువుల మీద ఖర్చు చేయటం అవాంఛనీయమైన వ్యర్థపు ఖర్చే.

www.Quranpdf.blogspot.in

كُتِبَ عَلَيْكُمُ الْقِتَالُ وَهُوَ كُرْهٌ لَّكُمْ ۖ وَعَسَىٰ أَن تَكْرَهُوا شَيْئًا وَهُوَ خَيْرٌ لَّكُمْ ۖ وَعَسَىٰ أَن تُحِبُّوا شَيْئًا وَهُوَ شَرٌّ لَّكُمْ ۗ وَاللَّهُ يَعْلَمُ وَأَنتُمْ لَا تَعْلَمُونَ ﴿٢١٦﴾

216. మీకు అసహ్యాకరమైనా! (ధర్మ) యుద్ధం చేయటం మీకు విధిగా నిర్ణయించబడింది.[1] మరియు మీకు నచ్చని విషయమే మీకు మేలైనది కావచ్చు మరియు మీకు నచ్చే విషయమే మీకు హానికరమైనది కావచ్చు! మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కాని మీకు ఏమీ తెలియదు.

يَسْأَلُونَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ قِتَالٍ فِيهِ ۖ قُلْ قِتَالٌ فِيهِ كَبِيرٌ ۖ وَصَدٌّ عَن سَبِيلِ اللَّهِ وَكُفْرٌ بِهِ وَالْمَسْجِدِ الْحَرَامِ وَإِخْرَاجُ أَهْلِهِ مِنْهُ أَكْبَرُ عِندَ اللَّهِ ۚ وَالْفِتْنَةُ أَكْبَرُ مِنَ الْقَتْلِ ۗ وَلَا يَزَالُونَ يُقَاتِلُونَكُمْ حَتَّىٰ يَرُدُّوكُمْ عَن دِينِكُمْ إِنِ اسْتَطَاعُوا ۚ وَمَن يَرْتَدِدْ مِنكُمْ عَن دِينِهِ فَيَمُتْ وَهُوَ كَافِرٌ فَأُولَٰئِكَ حَبِطَتْ أَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَالْآخِرَةِ ۖ وَأُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢١٧﴾

217. వారు నిషిద్ధ మాసాలలో యుద్ధం చేయటాన్ని గురించి నిన్ను అడుగుతున్నారు.[2] వారితో ఇలా అను: "వాటిలో యుద్ధం చేయటం మహా అపరాధం. కానీ (ప్రజలను) అల్లాహ్ మార్గాన్ని అవలంబించటం నుండి అవరోధాలు కలిగించటం మరియు ఆయన (అల్లాహ్)ను తిరస్కరించటం మరియు (ప్రజలను) మస్జిద్ అల్-'హరామ్‌ను దర్శించకుండా ఆటంకపరచటం మరియు అక్కడి వారిని దానినుండి వెడలగొట్టటం అల్లాహ్ దృష్టిలో అంత కంటే మహా అపరాధం. పీడన (ఫిత్నా), రక్తపాతం కంటే ఘోరమైనది.[3] వారికి సాధ్యమే అయితే మిమ్మల్ని మీ ధర్మం నుండి మళ్ళించగలిగే వరకూ వారు మీతో యుద్ధం చేయడం మానరు. మరియు మీలో ఎవరైనా మతభ్రష్టులై సత్యతిరస్కారులుగా మరణిస్తే, అలాంటి వారి మంచిపనులన్నీ ఇహపర లోకాలలో రెండింటిలోనూ వృథా అవుతాయి. మరియు అలాంటి వారు నరకాగ్ని వాసులవుతారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు."

---

1. చూడండి, 2:190-193, 22:39.

2. నిషిద్ధ మాసాలు హిజ్రీ శకపు 1,7,11 మరియు 12వ నెలలు, వివరాలకు చూడండి, 2:194 మరియు దాని వ్యాఖ్యానం 1. పైన పేర్కొన్న నిషిద్ధ మాసాలలో యుద్ధం చేయటం ఇస్లాంకు ముందు కూడా అరేబియాలో నిషిద్ధంగా ఉండేది. ఈ ఆయత్ అవతరణను గురించి ఇలా ఉంది: ఒక 'స'హాబీల దళం రజబ్ నెలలో ఒక సత్యతిరస్కారిని చంపి మరి కొందరిని ఖైదీలుగా తీసుకుంటారు. అప్పుడు ఆ 'స'హాబీలకు రజబ్ నెల ప్రారంభమైనది తెలియదు. అప్పుడు సత్యతిరస్కారులు: "ఈ ముస్లింలు నిషిద్ధ మాసాలను కూడా లెక్కచేయడం లేదు." అని నిందిస్తారు. ఆ సందర్భంలో ఈ ఆయత్ అవతరింపజేయబడింది.

3. చూడండి, 2:191 వ్యాఖ్యానం 2.

www.Quranpdf.blogspot.in

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَاجَرُوا وَجَاهَدُوا فِي سَبِيلِ اللَّهِ أُولَٰئِكَ يَرْجُونَ رَحْمَتَ اللَّهِ ۚ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢١٨﴾

218. నిశ్చయంగా, విశ్వసించిన వారు మరియు (అల్లాహ్ మార్గంలో తమ జన్మభూమిని విడిచి) వలస పోయేవారు మరియు అల్లాహ్ మార్గంలో ధర్మపోరాటం చేసేవారు; ఇలాంటి వారే! అల్లాహ్ కారుణ్యం ఆశించటానికి అర్హులు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (5/8)

يَسْأَلُونَكَ عَنِ الْخَمْرِ وَالْمَيْسِرِ ۖ قُلْ فِيهِمَا إِثْمٌ كَبِيرٌ وَمَنَافِعُ لِلنَّاسِ وَإِثْمُهُمَا أَكْبَرُ مِن نَّفْعِهِمَا ۗ وَيَسْأَلُونَكَ مَاذَا يُنفِقُونَ قُلِ الْعَفْوَ ۗ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمُ الْآيَاتِ لَعَلَّكُمْ تَتَفَكَّرُونَ ﴿٢١٩﴾

219. * (ఓ ప్రవక్తా!) వారు, మద్యపానాన్ని మరియు జూదాన్ని గురించి నిన్ను ప్రశ్నిస్తున్నారు.[1] నీవు ఈ విధంగా సమాధానం ఇవ్వు: "ఈ రెండింటిలోనూ ఎంతో హాని (పాపం) ఉంది. వాటిలో ప్రజలకు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి, కాని వాటి హాని (పాపం) వాటి లాభాల కంటే ఎంతో అధిక మైనది." మరియు వారిలా అడుగుతున్నారు: "మేము (అల్లాహ్ మార్గంలో) ఏమి ఖర్చు పెట్టాలి?" నీవు ఇలా సమాధానం ఇవ్వు: "మీ (నిత్యావసరాలకు పోగా) మిగిలేది."[2] మీరు ఆలోచించటానికి, అల్లాహ్ ఈ విధంగా తన సూచన (ఆయతు)లను మీకు విశదీకరిస్తున్నాడు -

فِي الدُّنْيَا وَالْآخِرَةِ ۗ وَيَسْأَلُونَكَ عَنِ الْيَتَامَىٰ ۖ قُلْ إِصْلَاحٌ لَّهُمْ خَيْرٌ ۖ وَإِن تُخَالِطُوهُمْ فَإِخْوَانُكُمْ ۚ وَاللَّهُ يَعْلَمُ الْمُفْسِدَ مِنَ الْمُصْلِحِ ۚ وَلَوْ شَاءَ اللَّهُ لَأَعْنَتَكُمْ ۚ إِنَّ اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ﴿٢٢٠﴾

220. ఇహలోకంలోనూ మరియు పరలోకం లోనూ. మరియు అనాథులను గురించి వారు నిన్ను అడుగుతున్నారు. నీవు ఇలా సమాధానం ఇవ్వు: "వారి సంక్షేమానికి తోడ్పడటమే మేలైనది." మరియు మీరు వారితో కలిసి మెలిసి[3]

1. చూడండి, 4: 43, 5:90-91. 'స. బు'ఖారీ, పుస్తకం-6, 'హదీస్' నం. 383, 'స. బు'ఖారీ, పుస్తకం-7, 'హదీస్' నం. 481, 483, 484.

2. అంటే తమ పోషణలో ఉన్నవారి అవసరాలను పూర్తిచేసిన తరువాత. ఉన్నదంతా ఖర్చుపెట్టి, తరువాత అవసరం పడితే ఇతరుల ముందు చేయి చాపవలసిన పరిస్థితి కూడా తెచ్చుకోరాదు.

3. తు'ఖాలి'తూహుమ్: వారితో కలిసి మెలిసి ఉండండి. అంటే ఆదాయాలు మరియు ఖర్చులలో, వ్యాపారంలో మొదలైన వాటిలో కలిసి మెలిసి ఉంటే, ఫర్వాలేదు, కాని వారి సంపదలను కబళించుకోవటానికి ప్రయత్నించరాదు. వారి మేలును మీ మేలుగా పరిగణించాలి.

www.Quranpdf.blogspot.in

ఉంటే (తప్పులేదు), వారు మీ సోదరులే! మరియు చెరచేవాడెవడో, సవరించేవాడెవడో అల్లాహ్‌కు బాగా తెలుసు. మరియు అల్లాహ్ కోరితే మిమ్మల్ని కష్టపెట్టి ఉండేవాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَلَا تَنكِحُوا الْمُشْرِكَاتِ حَتَّىٰ يُؤْمِنَّ ۚ وَلَأَمَةٌ مُّؤْمِنَةٌ
خَيْرٌ مِّن مُّشْرِكَةٍ وَلَوْ أَعْجَبَتْكُمْ ۗ وَلَا تُنكِحُوا
الْمُشْرِكِينَ حَتَّىٰ يُؤْمِنُوا ۚ وَلَعَبْدٌ مُّؤْمِنٌ خَيْرٌ
مِّن مُّشْرِكٍ وَلَوْ أَعْجَبَكُمْ ۗ أُولَٰئِكَ يَدْعُونَ إِلَى
النَّارِ ۖ وَاللَّهُ يَدْعُو إِلَى الْجَنَّةِ وَالْمَغْفِرَةِ
بِإِذْنِهِ ۖ وَيُبَيِّنُ آيَاتِهِ لِلنَّاسِ لَعَلَّهُمْ
يَتَذَكَّرُونَ ﴿٢٢١﴾

221. మరియు ముష్రిక్ స్త్రీలు, విశ్వసించనంతవరకు, మీరు వారిని వివాహమాడకండి, ముష్రిక్ స్త్రీ మీకు ఎంతనచ్చినా, ఆమె కంటే విశ్వాసురాలైన ఒక బానిస స్త్రీ ఎంతో మేలైనది.[1] మరియు ముష్రిక్ పురుషులు విశ్వసించనంతవరకు మీ స్త్రీలతో వారి వివాహం చేయించకండి. మరియు ముష్రిక్ పురుషుడు మీకు ఎంతనచ్చినా, అతడి కంటే విశ్వాసి అయిన ఒక బానిస ఎంతో మేలైనవాడు. ఇలాంటి వారు (ముష్రికీన్) మిమ్మల్ని అగ్ని వైపునకు ఆహ్వానిస్తున్నారు. కాని అల్లాహ్! తన అనుమతితో, మిమ్మల్ని స్వర్గం వైపునకు మరియు క్షమాభిక్ష పొందటానికి పిలుస్తున్నాడు. మరియు ఈ విధంగా ఆయన తన సూచనలను ప్రజలకు - బహుశా వారు గుణపాఠం నేర్చుకుంటారని - స్పష్టంగా తెలుపుతున్నాడు.

وَيَسْأَلُونَكَ عَنِ الْمَحِيضِ ۖ قُلْ هُوَ أَذًى
فَاعْتَزِلُوا النِّسَاءَ فِي الْمَحِيضِ ۖ وَلَا تَقْرَبُوهُنَّ حَتَّىٰ
يَطْهُرْنَ ۖ فَإِذَا تَطَهَّرْنَ فَأْتُوهُنَّ مِنْ حَيْثُ أَمَرَكُمُ
اللَّهُ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ التَّوَّابِينَ وَيُحِبُّ

222. మరియు వారు నిన్ను స్త్రీల ఋతు కాలం గురించి అడుగుతున్నారు. నీవు వారికి ఇలా తెలుపు: "అదొక అపరిశుద్ధ (హానికరమైన) స్థితి. కనుక ఋతుకాలంలో స్త్రీలతో (సంభోగానికి) దూరంగా ఉండండి.[2] వారు పరిశుద్ధులు కానంతవరకు

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "స్త్రీని వివాహమాడటానికి నాలుగు విషయాలను గమనించాలి. అవి: 1) ఆస్తిపాస్తులు, 2) పుట్టుపూర్వోత్తరాలు, వంశం, 3) అందం, ఆకర్షణీయత మరియు 4) ధర్మపరాయణత." మీరు ధర్మపరాయణురాలైన స్త్రీనే ఎంచుకోండి. ('స. బు'ఖారీ, కితాబ్ అన్నికా'హ్, 'స. ముస్లిం, కితాబ్ అర్ర'దా'అ).

2. స్త్రీల ఋతుకాలం: ప్రతి చంద్ర మాసంలో 4-5 రోజుల వరకు రక్తం ప్రసరించే కాలం. యూదులు మరియు ఇతర జాతుల వారు ఋతుకాలంలో స్త్రీలను వేరే గదులలో దూరంగా

www.Quranpdf.blogspot.in

الْمُتَطَهِّرِينَ ﴿٢٢٢﴾

వారివద్దకు పోకండి. వారు పరిశుద్ధులు అయిన తరువాత అల్లాహ్ ఆదేశించిన చోటునుండి మీరు వారివద్దకు పోవచ్చు.[1] నిశ్చయంగా అల్లాహ్ పశ్చాత్తాపపడేవారిని ప్రేమిస్తాడు మరియు పరిశుద్ధులుగా ఉండేవారిని ప్రేమిస్తాడు.

نِسَآؤُكُمْ حَرْثٌ لَّكُمْ فَأْتُوا حَرْثَكُمْ أَنَّىٰ شِئْتُمْ ۖ وَقَدِّمُوا لِأَنفُسِكُمْ ۚ وَاتَّقُوا اللَّهَ وَاعْلَمُوا أَنَّكُم مُّلَاقُوهُ ۗ وَبَشِّرِ الْمُؤْمِنِينَ ﴿٢٢٣﴾

223. మీ భార్యలు మీకు పంటపొలాల వంటివారు, కావున మీ పొలాలకు మీరు కోరిన విధంగా పోవచ్చు.[2] మరియు మీ స్వయం కొరకు (సత్కార్యాలు) చేసి పంపండి (మీకు మంచి సంతానం కొరకు ప్రార్థించండి). మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు మీరు నిశ్చయంగా, ఆయనను కలుసుకోవలసి ఉందని తెలుసుకోండి. మరియు విశ్వాసులకు శుభవార్తలను వినిపించు.

وَلَا تَجْعَلُوا اللَّهَ عُرْضَةً لِّأَيْمَانِكُمْ أَن تَبَرُّوا وَتَتَّقُوا وَتُصْلِحُوا بَيْنَ النَّاسِ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢٢٤﴾

224. మరియు మీరు అల్లాహ్ (పేరుతో) చేసే ప్రమాణాలు మిమ్మల్ని సన్మార్గం నుండి, దైవభీతి నుండి మరియు ప్రజలలో శాంతి స్థాపించటం నుండి ఆటంకపరిచేవిగా కానివ్వకండి.[3] మరియు అల్లాహ్ సర్వం

ఉంచేవారు. వారిని వంటింటిలోకి కూడా పోనిచ్చేవారు కాదు. కావున ఈ విషయం గురించి, 'స'హాబీలు ప్రవక్త ('స'అస) గారిని ప్రశ్నించగా, ఈ ఆయత్ అవతరింపజేయబడింది. ఇందులో స్త్రీలతో ఋతుకాలంలో సంభోగం మాత్రమే నిషేధించబడింది. వారు వంటచేయటం, ఒకే గదిలో భర్తతో కలిసి ఒకే మంచంపై పరుండటం నిషేధించబడలేదు.

1. అల్లాహ్ (సు.తా.) ఆదేశించిన చోటునుండి అంటే సంతానం పుట్టే చోటు నుండి మాత్రమే. ఇతర ఏ చోట్ల నుండి కూడా కాదు. దీనితో విశదమయ్యేది ఏమిటంటే, భార్యతో కూడా మలమార్గం ద్వారా సంభోగం చేయటం నిషిద్ధం ('హరాం).

2. ఇక్కడ పంటపొలం అంటే సంతానం ఇచ్చేవారు, ఏ విధంగానైతే పొలం నుండి ఫలం లభిస్తుందో అదేవిధంగా స్త్రీలనుండి సంతతి ఫలిస్తుంది. ఇక్కడ కూడా మీరు కోరిన పద్ధతిలో పంటపొలంలోకి మాత్రమే పొండి, కాని ఇతర చోట్లనుండి పోకండి అంటే స్త్రీ మర్మాంగం నుండే సంభోగం చేయండి. ఇతర మార్గాల ద్వారా చేయకండి అని భావం. (ఇబ్నె-కసీ'ర్).

3. మీరు కోపంలో ఉన్నప్పుడు కూడా ఫలానా వ్యక్తికి ఉపకారం చేయనని అల్లాహుతా'ఆలా పేరుతో ప్రమాణం చేయకండి. దీని కఫ్ఫారా 5:89లో విశదీకరించబడింది. చూడండి, 'స.బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం. 621.

www.Quranpdf.blogspot.in

వినేవాడు, సర్వజ్ఞుడు.

225. మీరు అనాలోచితంగా చేసే ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని మీరు హృదయపూర్వకంగా చేసే ప్రమాణాలను గురించి ఆయన తప్పకుండా మిమ్మల్ని పట్టుకుంటాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, సహనశీలుడు.[1]

لَا يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيْٓ اَيْمَانِكُمْ وَلٰكِنْ يُّؤَاخِذُكُمْ بِمَا كَسَبَتْ قُلُوْبُكُمْ ۗ وَاللّٰهُ غَفُوْرٌ حَلِيْمٌ ﴿٢٢٥﴾

226. ఎవరైతే తమ భార్యలతో (సంభోగించమని) ప్రమాణంచేస్తారో, వారికి నాలుగు నెలల వ్యవధి ఉంది.[2] కాని వారు తమ దాంపత్య జీవితాన్ని మళ్ళీ ప్రారంభిస్తే! నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لِلَّذِيْنَ يُؤْلُوْنَ مِنْ نِّسَآئِهِمْ تَرَبُّصُ اَرْبَعَةِ اَشْهُرٍ ۚ فَاِنْ فَآءُوْ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٢٢٦﴾

227. కాని వారు విడాకులకే నిర్ణయించు కుంటే! నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినే వాడు, సర్వజ్ఞుడు.[3]

وَاِنْ عَزَمُوا الطَّلَاقَ فَاِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ﴿٢٢٧﴾

228. మరియు విడాకులివ్వబడిన స్త్రీలు మూడు ఋతువుల వరకు (మరొకనితో పెండ్లి చేసుకోకుండా) వేచి ఉండాలి.[4] మరియు వారు

وَالْمُطَلَّقٰتُ يَتَرَبَّصْنَ بِاَنْفُسِهِنَّ ثَلٰثَةَ قُرُوْٓءٍ ۗ وَلَا يَحِلُّ لَهُنَّ اَنْ يَّكْتُمْنَ مَا خَلَقَ اللّٰهُ فِيْٓ اَرْحَامِهِنَّ

---

1. 'హలీమున్: The Fore-Bearing, Clement. సహనశీలుడు, ఓర్పు గలవాడు, సామ్యుడు, విశాలహృదయుడు, శిక్షించటంలో తొందరపడనివాడు. అల్-'హలీము, అర్-రషీదు. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు. చూడండి, 11:87.

2. ఈలా: అంటే శపథం. ఏ వ్యక్తి అయినా తన భార్యతో ఇన్ని నెలలు కలువనని శపథంచేసి ఆ గడువు పూర్తి కాకముందే ఆమెతో కలిస్తే కఫ్ఫారా చేయాలి. ఒకవేళ ఆ గడువు 4 నెలలకంటే ఎక్కువ ఉంటే - అతడు ఆమెను 4 నెలల కంటే ఎక్కువ కాలం వ్రేలాడ నివ్వలేడు కావున - నాలుగు నెలల తరువాత ఆమెతో ఆదరంగా దాంపత్య జీవితం సాగించాలి. లేదా ఆదరంగా సాగనంపాలి, (ఇబ్నె-కసీ'ర్).

3. నాలుగు నెలల గడువు తరువాత పై విషయంలో విడాకులు దానంతట అవే పూర్తికావు. ఆ వ్యక్తి ఆమెను స్వీకరించాలి, లేదా విడాకులివ్వాలి. లేనిచో న్యాయస్థానం వారికి విడాకులైనా ఇప్పించాలి, లేదా వారిరువురిని కలపాలి (ఇబ్నె-కసీ'ర్).

4. ఈ శాసనం గర్భవతి అయిన స్త్రీకి వర్తించదు. వారి వేచియుండే సమయం ('ఇద్దత్) కాన్పు వరకు ఉంటుంది. మరియు నికా'హ్ తరువాత సంభోగం కాని స్త్రీకి కూడా వర్తించదు. ఆమెకు 'ఇద్దత్ గడువు ఉండదు. మరియు ఋతుస్రావం ప్రారంభం కాని స్త్రీ మరియు ఋతుస్రావం ఆగిన స్త్రీకి

www.Quranpdf.blogspot.in

إِن كُنَّ يُؤْمِنَّ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْـَٔاخِرِ ۚ وَبُعُولَتُهُنَّ أَحَقُّ بِرَدِّهِنَّ فِى ذَٰلِكَ إِنْ أَرَادُوٓا۟ إِصْلَٰحًا ۚ وَلَهُنَّ مِثْلُ ٱلَّذِى عَلَيْهِنَّ بِٱلْمَعْرُوفِ ۚ وَلِلرِّجَالِ عَلَيْهِنَّ دَرَجَةٌ ۗ وَٱللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٢٢٨﴾

అల్లాహ్ యందు మరియు అంతిమ దినమునందు విశ్వాసమున్నవారే అయితే, అల్లాహ్ వారి గర్భాలలో సృష్టించిన దానిని దాచటం వారికి ధర్మసమ్మతం కాదు.[1] మరియు వారి భర్తలు దాంపత్య సంబంధాలను సరిదిద్దుకోవటానికి సిద్ధంగా ఉంటే! ఈ నిరీక్షణ కాలంలో వారిని తమ భార్యలుగా తిరిగి స్వీకరించే హక్కు వారికి ఉంది. మరియు వారికి (స్త్రీలకు) వారి (భర్తల)పై ధర్మసమ్మతమైన హక్కులున్నాయి, ఏ విధంగానైతే వారి (భర్తలకు) వారిపై ఉన్నాయో. కాని పురుషులకు స్త్రీలపై (కర్తవ్య) అధిక్యత ఉంది.[2] మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

ٱلطَّلَٰقُ مَرَّتَانِ ۖ فَإِمْسَاكٌۢ بِمَعْرُوفٍ أَوْ تَسْرِيحٌۢ بِإِحْسَٰنٍ ۗ وَلَا يَحِلُّ لَكُمْ أَن تَأْخُذُوا۟ مِمَّآ ءَاتَيْتُمُوهُنَّ شَيْـًٔا إِلَّآ أَن يَخَافَآ أَلَّا يُقِيمَا حُدُودَ ٱللَّهِ ۖ فَإِنْ خِفْتُمْ أَلَّا يُقِيمَا حُدُودَ ٱللَّهِ فَلَا جُنَاحَ عَلَيْهِمَا فِيمَا ٱفْتَدَتْ بِهِۦ ۗ تِلْكَ حُدُودُ ٱللَّهِ فَلَا تَعْتَدُوهَا ۚ وَمَن يَتَعَدَّ حُدُودَ ٱللَّهِ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلظَّٰلِمُونَ ﴿٢٢٩﴾

229. విడాకులు రెండు సార్లే! ఆ తర్వాత (భార్యను) సహృదయంతో తమవద్ద ఉండ నివ్వాలి, లేదా ఆమెను మంచి తనంతో సాగ నంపాలి.[3] మరియు సాగనంపేటప్పుడు మీరు వారికి ఇచ్చిన వాటినుండి ఏమైనా తిరిగి తీసుకోవడం ధర్మసమ్మతం కాదు. అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేము అనే భయం ఆ ఇద్దరికీ ఉంటే తప్ప! కాని అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేమనే భయం ఆ దంపతులకు ఉంటే స్త్రీ పరిహారమిచ్చి

కూడా వర్తించదు. వారి గడువు మూడు మాసాలు, (ఇబ్నె-కసీ'ర్). చూడండి, 65:1-7. ఇతర స్త్రీలు భర్త మరణించిన తరువాత నాలుగు మాసాల పదిరోజులు వేచి ఉండాలి (2:234).

1. ఇక్కడ గర్భం మరియు ఋతుస్రావం రెండింటిని కూడా దాచవద్దని అర్థం.

2. మగ వారికి ఉన్న అధిక్యత, వారి శారీరక బలం, వారికున్న జిహాద్ అనుమతి, వారసత్వంలో అధిక్యత మరియు భార్యాపిల్లలను మరియు కుటుంబం వారిని పోషించే బాధ్యత మొదలైనవి.

3. భర్త తన భార్యను 'ఇద్దత్ గడువులోపల కేవలం రెండుసార్లు మాత్రమే తిరిగి స్వీకరించవచ్చు. అంటే మొదటిసారి ఇచ్చిన విడాకుల తరువాత మరియు రెండవసారి ఇచ్చిన విడాకుల తరువాత. మూడవసారి విడాకులిచ్చిన తరువాత 'ఇద్దత్ గడువులోపల భార్యను తిరిగిస్వీకరించే అనుమతి లేదు. 'అత్తలాఖు మర్రతాన్' దీనిఅర్థం ఏమిటంటే ఒకేసారి మూడు విడాకులు పూర్తికావు. అంటే ఒకే సమయంలో 'తలాఖ్ అని ఎన్నిసార్లు పలికినా అది ఒకే 'తలాఖ్‌గా పరిగణించబడాలి.

www.Quranpdf.blogspot.in

(విడాకులు / ఖులా' తీసుకుంటే) అందులో వారికి ఎలాంటి దోషంలేదు.[1] ఇవి అల్లాహ్ విధించిన హద్దులు, కావున వీటిని అతిక్రమించకండి. మరియు ఎవరైతే అల్లాహ్ విధించిన హద్దులను అతిక్రమిస్తారో, అలాంటి వారే దుర్మార్గులు.[2]

فَإِنْ طَلَّقَهَا فَلَا تَحِلُّ لَهُ مِنْ بَعْدُ حَتَّىٰ تَنْكِحَ زَوْجًا غَيْرَهُ ۗ فَإِنْ طَلَّقَهَا فَلَا جُنَاحَ عَلَيْهِمَا أَنْ يَتَرَاجَعَا إِنْ ظَنَّا أَنْ يُقِيمَا حُدُودَ اللَّهِ ۗ وَتِلْكَ حُدُودُ اللَّهِ يُبَيِّنُهَا لِقَوْمٍ يَعْلَمُونَ ﴿٢٣٠﴾

230. ఒకవేళ అతడు (మూడవ సారి) విడాకులిస్తే, ఆ తర్వాత ఆ స్త్రీ అతనికి ధర్మసమ్మతం కాదు, ఆమె వివాహం వేరే పురుషుని తో జరిగితే తప్ప! ఒకవేళ అతడు (రెండవ భర్త) ఆమెకు విడాకులిస్తే! అప్పుడు ఉభయులూ (మొదటి భర్త, ఈ స్త్రీ) తాము అల్లాహ్ హద్దులకు లోబడి ఉండగలమని భావిస్తే వారు పునర్వివాహం చేసుకోవటంలో దోషంలేదు. మరియు ఇవి అల్లాహ్ నియమించిన హద్దులు, వీటిని ఆయన గ్రహించే వారికి స్పష్టపరుస్తున్నాడు.

وَإِذَا طَلَّقْتُمُ النِّسَاءَ فَبَلَغْنَ أَجَلَهُنَّ فَأَمْسِكُوهُنَّ بِمَعْرُوفٍ أَوْ سَرِّحُوهُنَّ بِمَعْرُوفٍ ۚ وَلَا تُمْسِكُوهُنَّ ضِرَارًا لِتَعْتَدُوا ۚ وَمَنْ يَفْعَلْ ذَٰلِكَ فَقَدْ ظَلَمَ نَفْسَهُ ۚ وَلَا تَتَّخِذُوا آيَاتِ اللَّهِ هُزُوًا ۚ وَاذْكُرُوا نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ وَمَا أَنْزَلَ عَلَيْكُمْ مِنَ الْكِتَابِ وَالْحِكْمَةِ يَعِظُكُمْ بِهِ ۚ وَاتَّقُوا اللَّهَ وَاعْلَمُوا أَنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٢٣١﴾

231. మరియు మీరు స్త్రీలకు విడాకులిచ్చినప్పుడు, వారి కొరకు నిర్ణయింపబడిన గడువు ('ఇద్దత్) సమీపిస్తే వారిని సహృదయంతో మీ వద్ద ఉంచుకోండి, లేదా సహృదయంతో విడిచి పెట్టండి. కేవలం వారికి బాధ కలిగించే మరియు పీడించే ఉద్దేశ్యంతో వారిని ఉంచుకోకండి. మరియు ఆ విధంగా చేసేవాడు వాస్తవానికి తనకు తానే అన్యాయం చేసుకున్నట్లు. మరియు అల్లాహ్ ఆదేశా(ఆయాత్)లను పరిహాసంగా తీసుకోకండి. మరియు అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాన్ని మరియు మీపై అవతరింపజేసిన గ్రంథాన్ని మరియు వివేకాన్ని జ్ఞాపకం

---

1. స్త్రీ విడాకులు కోరితే, సమంజసమైన కారణం చూపి, పరిహారమిచ్చి లేక మహ్ర్ వాపసు ఇచ్చి, ఖుల'అ తీసుకోవచ్చు. న్యాయస్థానం ఈ విషయంలో ఆమెకు తోడ్పడుతుంది. పురుషుడు అంగీకరించని పక్షంలో న్యాయాధికారి స్త్రీ చూపిన కారణాలతో ఏకీభవిస్తే, వారి వివాహబంధాన్ని రద్దు చేయవచ్చు (అబూ-దావూద్, తిర్మిజీ', నసాయీ' - ఫ'త్హ్ అల్-ఖదీర్).

2. 'స. బు'ఖారీ, పుస్తకం-7, 'హదీస్' నం.197.

www.Quranpdf.blogspot.in

చేసుకోండి. ఆయన (అల్లాహ్) మీకు ఈవిధంగా బోధిస్తున్నాడు. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నిశ్చయంగా, అల్లాహ్‌కు ప్రతివిషయం గురించి బాగా తెలుసని తెలుసుకోండి.

وَإِذَا طَلَّقْتُمُ النِّسَاءَ فَبَلَغْنَ أَجَلَهُنَّ
فَلَا تَعْضُلُوهُنَّ أَن يَنكِحْنَ أَزْوَاجَهُنَّ إِذَا
تَرَاضَوْا بَيْنَهُم بِالْمَعْرُوفِ ۗ ذَٰلِكَ
يُوعَظُ بِهِ مَن كَانَ مِنكُمْ يُؤْمِنُ بِاللَّهِ
وَالْيَوْمِ الْآخِرِ ۗ ذَٰلِكُمْ أَزْكَىٰ لَكُمْ وَأَطْهَرُ ۗ
وَاللَّهُ يَعْلَمُ وَأَنتُمْ لَا تَعْلَمُونَ ﴿٢٣٢﴾

232. మరియు మీరు మీ స్త్రీలకు (మొదటి సారి లేక రెండవసారి) విడాకులిస్తే, వారు తమ నిరీక్షణా వ్యవధిని ('ఇద్దత్‌ను) పూర్తిచేసిన తరువాత, తమ (మొదటి) భర్తలను ధర్మ సమ్మతంగా పరస్పర అంగీకారంతో వివాహం చేసుకోదలిస్తే, మీరు వారిని ఆటంకపరచకండి. మీలో ఎవరికి అల్లాహ్ యందు మరియు అంతిమ దినము నందు విశ్వాసం గలదో, వారికి ఈ బోధన చేయబడుతోంది. ఇది మీకు నిష్కళంకమైనది మరియు నిర్మలమైనది. మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కాని మీకు ఏమీ తెలియదు. (3/4)

وَالْوَالِدَاتُ يُرْضِعْنَ أَوْلَادَهُنَّ حَوْلَيْنِ كَامِلَيْنِ
لِمَنْ أَرَادَ أَن يُتِمَّ الرَّضَاعَةَ ۚ وَعَلَى الْمَوْلُودِ لَهُ
رِزْقُهُنَّ وَكِسْوَتُهُنَّ بِالْمَعْرُوفِ ۚ لَا تُكَلَّفُ نَفْسٌ إِلَّا
وُسْعَهَا ۚ لَا تُضَارَّ وَالِدَةٌ بِوَلَدِهَا وَلَا مَوْلُودٌ لَّهُ
بِوَلَدِهِ ۚ وَعَلَى الْوَارِثِ مِثْلُ ذَٰلِكَ ۗ فَإِنْ أَرَادَا
فِصَالًا عَن تَرَاضٍ مِّنْهُمَا وَتَشَاوُرٍ فَلَا جُنَاحَ
عَلَيْهِمَا ۗ وَإِنْ أَرَدتُّمْ أَن تَسْتَرْضِعُوا أَوْلَادَكُمْ فَلَا
جُنَاحَ عَلَيْكُمْ إِذَا سَلَّمْتُم مَّا آتَيْتُم بِالْمَعْرُوفِ ۗ
وَاتَّقُوا اللَّهَ وَاعْلَمُوا أَنَّ اللَّهَ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٢٣٣﴾

233. * (విడాకుల తరువాత) పూర్తి రెండు సంవత్సరాల పాల గడువు పూర్తి చేయవలెనని (తల్లిదండ్రులు) కోరినట్లయితే, తల్లులు తమ పిల్లలకు పాలివ్వాలి. మరియు బిడ్డ తండ్రిపై, వారికి తగురీతిగా భోజనం మరియు వస్త్రాలిచ్చి పోషించవలసిన బాధ్యత ఉంటుంది. శక్తికి మించిన భారం ఏ వ్యక్తిపై కూడా మోపబడదు. తల్లి తన బిడ్డ వలన కష్టాలకు గురికాకూడదు. మరియు తండ్రి కూడా తన బిడ్డవలన (కష్టాలకు గురి కాకూడదు). మరియు (పాలిచ్చే తల్లిని పోషించే బాధ్యత తండ్రిపై ఉన్నట్లు తండ్రి చనిపోతే) అతని వారసులపై కూడా ఉంటుంది. మరియు (తల్లిదండ్రులు) ఇరువురు సంప్రదించుకొని పరస్పర అంగీకారంతో (రెండు సంవత్సరాలు పూర్తికాక ముందే) బిడ్డచేత పాలు విడిపిస్తే, వారిరువురికి ఎలాంటి దోషంలేదు. మరియు మీరు మీ బిడ్డలకు

www.Quranpdf.blogspot.in

వేరే స్త్రీ ద్వారా పాలు ఇప్పించే ఏర్పాటు చేయదలిస్తే, మీపై ఎలాంటి దోషంలేదు. కాని మీరు ఆమెకు (తల్లికి) ఇవ్వవలసింది ధర్మ సమ్మతంగా చెల్లించాలి. అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు మీరు చేసేదంతా నిశ్చయంగా, అల్లాహ్ చూస్తున్నాడని తెలుసుకోండి.

وَالَّذِينَ يُتَوَفَّوْنَ مِنكُمْ وَيَذَرُونَ أَزْوَاجًا يَتَرَبَّصْنَ
بِأَنفُسِهِنَّ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْرًا ۖ فَإِذَا بَلَغْنَ
أَجَلَهُنَّ فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيمَا فَعَلْنَ فِي أَنفُسِهِنَّ
بِالْمَعْرُوفِ ۗ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ٢٣٤

234. మరియు మీలో ఎవరైనా మరణించి, భార్యలను వదలిపోయినట్లైతే! (అలాంటి విధవలు) నాలుగునెలల పదిరోజులు (రెండవ పెండ్లి చేసుకోకుండా) వేచిఉండాలి.[1] వారి గడువు పూర్తిఅయిన తరువాత వారు తమకు ఉచితమైనది, ధర్మసమ్మతంగా చేసుకుంటే మీపై దోషంలేదు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

وَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيمَا عَرَّضْتُم بِهِ مِنْ خِطْبَةِ
النِّسَاءِ أَوْ أَكْنَنتُمْ فِي أَنفُسِكُمْ ۚ عَلِمَ اللَّهُ أَنَّكُمْ
سَتَذْكُرُونَهُنَّ وَلَٰكِن لَّا تُوَاعِدُوهُنَّ سِرًّا إِلَّا أَن
تَقُولُوا قَوْلًا مَّعْرُوفًا ۚ وَلَا تَعْزِمُوا عُقْدَةَ النِّكَاحِ
حَتَّىٰ يَبْلُغَ الْكِتَابُ أَجَلَهُ ۚ وَاعْلَمُوا أَنَّ اللَّهَ
يَعْلَمُ مَا فِي أَنفُسِكُمْ فَاحْذَرُوهُ ۚ وَاعْلَمُوا أَنَّ
اللَّهَ غَفُورٌ حَلِيمٌ ٢٣٥

235. మరియు మీరు (వితంతువు లేక మూడు విడాకులు పొందిన స్త్రీలతో) వివాహం చేసుకోవాలనే సంకల్పాన్ని (వారి నిరీక్షణా కాలంలో) పరోక్షంగా తెలిపినా లేక దానిని మీ మనస్సులలో గోప్యంగా ఉంచినా మీపై దోషంలేదు. మీరు వారితో (వివాహమాడటం గురించి) ఆలోచిస్తున్నారని అల్లాహ్‌కు తెలుసు, కానీ వారితో రహస్యంగా ఎలాంటి ఒప్పందం చేసుకోకండి. అయితే మీరేదైనా మాట్లాడ దలచుకుంటే, ధర్మసమ్మతమైన రీతిలో మాట్లాడుకోండి. మరియు నిరీక్షణా వ్యవధి పూర్తి అయ్యేంత వరకు వివాహం చేసుకోకండి. నిశ్చయంగా మీ మనస్సులలో ఉన్నదంతా అల్లాహ్‌కు తెలుసని తెలుసుకొని, ఆయనకు భయపడండి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, సహనశీలుడు (శాంతస్వభావుడు)

---

1. ఈ 'ఇద్దత్ గడువు ప్రతి స్త్రీకి వర్తిస్తుంది. సంభోగం కాని స్త్రీ అయినా లేక ముసలిది అయినా సరే! కాని గర్భవతి అయిన స్త్రీ మాత్రం కాన్పువరకు వేచిఉండాలి, (65:4). ఈ గడువు కాలంలో వారు తమ మృత భర్త ఇంటిలోనే ఉండాలి. (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

అని తెలుసుకోండి.

236. మీరు మీ స్త్రీలను ముట్టుకోక ముందే, లేక వారి మహ్ర్ నిర్ణయం కాక పూర్వమే, వారికి విడాకులిస్తే, అది పాపం కాదు. మరియు వారికి కొంత పారితోషికంగా తప్పకుండా ఇవ్వండి. మరియు ధనవంతుడు తన శక్తి మేరకు, పేదవాడు తన స్థితిని బట్టి ధర్మసమ్మతమైన విధంగా పారితోషికం ఇవ్వాలి. ఇది సజ్జనులైన వారి విధ్యుక్త ధర్మం.

لَا جُنَاحَ عَلَيْكُمْ إِن طَلَّقْتُمُ النِّسَآءَ مَا لَمْ
تَمَسُّوهُنَّ أَوْ تَفْرِضُوا لَهُنَّ فَرِيضَةً ۚ وَمَتِّعُوهُنَّ
عَلَى الْمُوسِعِ قَدَرُهُۥ وَعَلَى الْمُقْتِرِ قَدَرُهُۥ مَتَاعًا
بِالْمَعْرُوفِ ۖ حَقًّا عَلَى الْمُحْسِنِينَ ﴿٢٣٦﴾

237. మరియు మీరు తాకక పూర్వమే మీ స్త్రీలకు విడాకులిస్తే మరియు వాస్తవానికి అప్పటికే వారి కన్యాశుల్కం (మహ్ర్) నిర్ణయింపబడి ఉంటే, సగం మహ్ర్ చెల్లించండి, కానీ స్త్రీ క్షమించి విడిచిపెడ్తే, లేదా వివాహసంబంధ అధికారం ఎవని చేతిలో ఉందో అతడు (భర్త) గానీ క్షమించి విడిచిపెట్టగోరితే తప్ప![1] మరియు క్షమించటమే దైవభీతికి సన్నిహితమైనది. మరియు మీరు పరస్పర వ్యవహారాలలో ఔదార్యం చూపటం మరచిపోవద్దు. నిశ్చయంగా, అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

وَإِن طَلَّقْتُمُوهُنَّ مِن قَبْلِ أَن تَمَسُّوهُنَّ وَقَدْ
فَرَضْتُمْ لَهُنَّ فَرِيضَةً فَنِصْفُ مَا فَرَضْتُمْ إِلَّآ
أَن يَعْفُونَ أَوْ يَعْفُوَا الَّذِى بِيَدِهِۦ عُقْدَةُ
النِّكَاحِ ۚ وَأَن تَعْفُوٓا أَقْرَبُ لِلتَّقْوَىٰ ۚ وَلَا تَنسَوُا
الْفَضْلَ بَيْنَكُمْ ۚ إِنَّ اللَّهَ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٢٣٧﴾

238. మీరు మీ నమా'జ్‌లను కాపాడుకోండి మరియు (ముఖ్యంగా) మధ్య నమా'జ్‌ను[2] మరియు అల్లాహ్ సన్నిధానంలో వినయ విధేయతలతో నిలబడండి.

حَٰفِظُوا عَلَى الصَّلَوَٰتِ وَالصَّلَوٰةِ الْوُسْطَىٰ
وَقُومُوا لِلَّهِ قَٰنِتِينَ ﴿٢٣٨﴾

239. మీరు ప్రమాదస్థితిలో ఉన్నప్పుడు నడుస్తూ గానీ, స్వారీ చేస్తూ గానీ, నమా'జ్

فَإِنْ خِفْتُمْ فَرِجَالًا أَوْ رُكْبَانًا ۖ فَإِذَآ أَمِنتُمْ فَاذْكُرُوا

1. అంటే భర్త, ఎందుకంటే వివాహబంధాన్ని త్రెంచటం అతని అధికారంలో ఉంది. కావున అతడు స్త్రీకి మహ్ర్ చెల్లించి ఉంటే, ఆమెను తాకక పూర్వమే విడాకులిస్తే అందులో నుండి ధర్మసమ్మతంగా సగం తీసుకోవచ్చు, లేదా పూర్తిగా విడిచిపెట్టవచ్చు.

2. అంటే 'అ'స్ర్ నమా'జ్, దైవప్రవక్త ('స'అస) కందక యుద్ధ దినమున 'అ'స్ర్ నమా'జ్‌ను మధ్య నమా'జ్‌గా పేర్కొన్నారు. 'స. బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం. 527, 528.

www.Quranpdf.blogspot.in

اللَّهَ كَمَا عَلَّمَكُم مَّا لَمْ تَكُونُوا تَعْلَمُونَ ﴿٢٣٩﴾

చేయవచ్చు.[1] కాని మీకు శాంతిభద్రతలు లభించినప్పుడు, ఆయన మీకు నేర్పినట్లు అల్లాహ్‌ను స్మరించండి. ఎందుకంటే ఈ పద్ధతి ఇంతకు పూర్వం మీకు తెలియదు.

وَالَّذِينَ يُتَوَفَّوْنَ مِنكُمْ وَيَذَرُونَ أَزْوَاجًا وَصِيَّةً لِّأَزْوَاجِهِم مَّتَاعًا إِلَى الْحَوْلِ غَيْرَ إِخْرَاجٍ ۚ فَإِنْ خَرَجْنَ فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِي مَا فَعَلْنَ فِي أَنفُسِهِنَّ مِن مَّعْرُوفٍ ۗ وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٢٤٠﴾

240. మరియు మీలో మరణించిన వారు భార్యలను వదలి పోతే, వారు తమ భార్యలకు ఒక సంవత్సరపు భరణపు ఖర్చులు ఇవ్వాలనీ, వారిని ఇంటినుండి వెడలగొట్టవద్దనీ వీలునామా వ్రాయాలి.[2] కానీ వారు తమంతట తామే వెళ్ళిపోయి, తమ విషయంలో ధర్మ సమ్మతంగా ఏమి చేసినా మీపై పాపం లేదు. మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَلِلْمُطَلَّقَاتِ مَتَاعٌ بِالْمَعْرُوفِ ۖ حَقًّا عَلَى الْمُتَّقِينَ ﴿٢٤١﴾

241. మరియు విడాకులివ్వబడిన స్త్రీలకు ధర్మ ప్రకారంగా భరణపు ఖర్చులు ఇవ్వాలి. ఇది దైవభీతి గలవారి విధి.

كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمْ آيَاتِهِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿٢٤٢﴾

242. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞ (ఆయత్)లను మీకు స్పష్టంగా తెలుపు తున్నాడు. బహుశా మీరు అర్థం చేసుకుంటారని. (7/8)

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ خَرَجُوا مِن دِيَارِهِمْ وَهُمْ أُلُوفٌ حَذَرَ الْمَوْتِ فَقَالَ لَهُمُ اللَّهُ مُوتُوا ثُمَّ أَحْيَاهُمْ ۚ إِنَّ اللَّهَ لَذُو فَضْلٍ عَلَى النَّاسِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُونَ ﴿٢٤٣﴾

243. * ఏమీ? మృత్యుభయంతో, వేలసంఖ్యలో ప్రజలు తమ ఇండ్లను వదలి పోయింది నీకు తెలియదా? అప్పుడు అల్లాహ్ వారితో: "మరణించండి!" అని అన్నాడు కాని, తరువాత వారిని బ్రతికించాడు.[3] నిశ్చయంగా, అల్లాహ్ మానవుల పట్ల అత్యంత అనుగ్రహం గలవాడు, కాని చాలామంది కృతజ్ఞతలు చూపరు.

---

1. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-5, 'హదీస్' నం. 451. అంటే శత్రుభయం ఉంటే.

2. భర్త మరణిస్తే 'ఇద్దత్ గడువు 4 నెలల 10 రోజులు. చూడండి. 4:12వ ఆయత్‌లో భర్త ఆస్తిలో భార్యకు విధిగా భాగం నిర్ణయించబడి ఉంది. కాబట్టి వీలునామా వ్రాసే అవసరం లేదు.

3. ఇది ఒక ప్రాచీన సమాజపు కథ, దీనిని గురించి ఏ 'హదీస్' లేదు. కొందరు దీనిని ఇస్రాయీ'ల్ సంతతి వారిలోని ఒక ప్రవక్త కాలపు కథ, కావచ్చని అంటారు. బహుశా, హిజ్కీల్ ('అ.స.) కాలపు విషయమై ఉండవచ్చు.

www.Quranpdf.blogspot.in

244. మరియు మీరు అల్లాహ్ మార్గంలో యుద్ధం చేయండి మరియు నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు, అని తెలుసుకోండి.

وَقَاتِلُوا فِي سَبِيلِ اللَّهِ وَاعْلَمُوا أَنَّ اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ﴿٢٤٤﴾

245. అల్లాహ్‌కు మంచి రుణం ఇచ్చేవాడు, మీలో ఎవడు?[1] ఎందుకంటే ఆయన దానిని ఎన్నోరెట్లు అధికంచేసి తిరిగి ఇస్తాడు. అల్లాహ్ మాత్రమే (సంపదలను) తగ్గించేవాడూ మరియు హెచ్చించేవాడునూ మరియు మీరంతా ఆయన వైపునకే మరలి పోవలసి ఉంది.

مَّن ذَا الَّذِي يُقْرِضُ اللَّهَ قَرْضًا حَسَنًا فَيُضَاعِفَهُ لَهُ أَضْعَافًا كَثِيرَةً ۚ وَاللَّهُ يَقْبِضُ وَيَبْسُطُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٢٤٥﴾

246. ఏమీ? మూసా (నిర్యాణం) తరువాత ఇస్రాయీ'లు సంతతి నాయకులు, తమ ఒక ప్రవక్తతో: "నీవు మాకొరకు ఒక రాజును నియమించు, మేము అల్లాహ్ మార్గంలో యుద్ధం (జిహాద్) చేస్తాము." అని పలికిన సంగతి నీకు తెలియదా?[2] దానికి అతను: "ఒకవేళ యుద్ధం చేయమని ఆదేశిస్తే, మీరు యుద్ధం చేయటానికి నిరాకరించరు కదా?" అని అన్నాడు. దానికి వారు: "మేము, మరియు మా సంతానం, మా ఇండ్ల నుండి గెంటివేయబడ్డాము కదా! అలాంటప్పుడు మేము అల్లాహ్ మార్గంలో ఎందుకు యుద్ధం చేయము?" అని జవాబిచ్చారు. కాని యుద్ధం చేయండని ఆజ్ఞాపించగానే, వారిలో కొందరు తప్ప, అందరూ వెన్నుచూపారు. మరియు అల్లాహ్‌కు ఈ దుర్మార్గులను గురించి బాగా తెలుసు.

أَلَمْ تَرَ إِلَى الْمَلَإِ مِن بَنِي إِسْرَائِيلَ مِن بَعْدِ مُوسَىٰ إِذْ قَالُوا لِنَبِيٍّ لَّهُمُ ابْعَثْ لَنَا مَلِكًا نُّقَاتِلْ فِي سَبِيلِ اللَّهِ ۖ قَالَ هَلْ عَسَيْتُمْ إِن كُتِبَ عَلَيْكُمُ الْقِتَالُ أَلَّا تُقَاتِلُوا ۖ قَالُوا وَمَا لَنَا أَلَّا نُقَاتِلَ فِي سَبِيلِ اللَّهِ وَقَدْ أُخْرِجْنَا مِن دِيَارِنَا وَأَبْنَائِنَا ۖ فَلَمَّا كُتِبَ عَلَيْهِمُ الْقِتَالُ تَوَلَّوْا إِلَّا قَلِيلًا مِّنْهُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ بِالظَّالِمِينَ ﴿٢٤٦﴾

247. మరియు వారి ప్రవక్త (సామ్యూల్)

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ إِنَّ اللَّهَ قَدْ بَعَثَ لَكُمْ طَالُوتَ

---

1. అంటే అల్లాహ్ (సు.తా.) మార్గంలో మరియు జిహాద్ కొరకు ధనాన్ని ఖర్చుచేయడం.

2. ఇక్కడ ప్రవక్త ఉండగా; బనీ ఇస్రాయీ'ల్ వారు, తమ ప్రవక్త సామ్యూల్ (అ.స.) తో: "మాకొక రాజును నియమించు." అని అడగటం, అల్లాహుతా'ఆలాకు అంగీకారమైనదే కాబట్టి ఖుర్ఆన్‌లో పేర్కొనబడింది. కాని అట్టి రాజు దైవభీతి గలవాడు, న్యాయవంతుడు అయితే, అది ధర్మసమ్మతమే కాక, వాంఛనీయం కూడాను. చూడండి, 5:20.

www.Quranpdf.blogspot.in

వారితో: "నిశ్చయంగా, అల్లాహ్ మీ కొరకు 'తాలూత్ (సౌల్)ను రాజుగా నియమించాడు." అని అన్నాడు. దానికి వారు అన్నారు: "మాపై రాజ్యంచేసే హక్కు అతనికి ఎలా సంక్రమిస్తుంది? వాస్తవానికి, రాజ్యం చేసే హక్కు, అతని కంటే ఎక్కువ, మాకే ఉంది. మరియు అతను అత్యధిక ధనసంపత్తులున్న వాడునూ కాడు." (దానికి వారి ప్రవక్త) అన్నాడు: "నిశ్చయంగా, అల్లాహ్ మీలో అతనిని ఎన్నుకొని అతనికి బుద్ధిబలాన్నీ, శారీరక బలాన్నీ సమృద్ధిగా ప్రసాదించాడు. మరియు అల్లాహ్ తాను కోరిన వారికి తన రాజ్యాన్ని ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి,[1] సర్వజ్ఞుడు."

مَلِكًا ۚ قَالُوٓا أَنّٰى يَكُونُ لَهُ الْمُلْكُ عَلَيْنَا وَنَحْنُ
أَحَقُّ بِالْمُلْكِ مِنْهُ وَلَمْ يُؤْتَ سَعَةً مِّنَ الْمَالِ ۚ
قَالَ إِنَّ اللّٰهَ اصْطَفٰىهُ عَلَيْكُمْ وَزَادَهُ بَسْطَةً فِي
الْعِلْمِ وَالْجِسْمِ ۖ وَاللّٰهُ يُؤْتِي مُلْكَهُ مَنْ يَّشَآءُ ۚ وَاللّٰهُ
وَاسِعٌ عَلِيمٌ ﴿٢٤٧﴾

248. మరియు వారితో వారి ప్రవక్త (సామ్యూల్) ఇలా అన్నాడు: "నిశ్చయంగా, అతని ఆధిపత్యానికి లక్షణం ఏమిటంటే, అతని ప్రభుత్వకాలంలో ఆ పెట్టె (తాబూత్) మీకు తిరిగి లభిస్తుంది. అందులో మీకు మీ ప్రభువు తరఫునుండి, మనశ్శాంతి లభిస్తుంది. మరియు అందులో మూసా సంతతి మరియు హారూన్ సంతతి వారు వదలి వెళ్ళిన పవిత్ర అవశేషాలు, దేవదూతల ద్వారా మీకు లభిస్తాయి. మీరు విశ్వసించిన వారే అయితే! నిశ్చయంగా, ఇందులో మీకు ఒక గొప్ప సూచన ఉంది."

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ إِنَّ اٰيَةَ مُلْكِهِ أَنْ يَّأْتِيَكُمُ
التَّابُوتُ فِيهِ سَكِينَةٌ مِّنْ رَّبِّكُمْ وَبَقِيَّةٌ مِّمَّا تَرَكَ
اٰلُ مُوسٰى وَاٰلُ هٰرُونَ تَحْمِلُهُ الْمَلٰٓئِكَةُ ۚ إِنَّ فِي
ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ إِنْ كُنْتُمْ مُّؤْمِنِينَ ﴿٢٤٨﴾

249. ఆ పిదప 'తాలూత్ (సౌల్) తన సైన్యంతో బయలుదేరుతూ అన్నాడు: "నిశ్చయంగా, అల్లాహ్ ఒక నది[2] ద్వారా మిమ్మల్ని పరీక్షించబోతున్నాడు. దాని నుండి నీరు త్రాగినవాడు నావాడు కాడు. మరియు నది నీటిని రుచిచూడని వాడు నిశ్చయంగా, నావాడు, కాని చేతితో గుక్కెడు త్రాగితే ఫర్వా లేదు."

فَلَمَّا فَصَلَ طَالُوتُ بِالْجُنُودِ قَالَ إِنَّ اللّٰهَ
مُبْتَلِيكُمْ بِنَهَرٍ ۚ فَمَنْ شَرِبَ مِنْهُ فَلَيْسَ مِنِّي ۚ
وَمَنْ لَّمْ يَطْعَمْهُ فَإِنَّهُ مِنِّيٓ إِلَّا مَنِ اغْتَرَفَ غُرْفَةًۢ بِيَدِهِ ۚ
فَشَرِبُوا مِنْهُ إِلَّا قَلِيلًا مِّنْهُمْ ۚ فَلَمَّا جَاوَزَهُ هُوَ
وَالَّذِينَ اٰمَنُوا مَعَهُ قَالُوا لَا طَاقَةَ لَنَا الْيَوْمَ بِجَالُوتَ
وَجُنُودِهِ ۚ قَالَ الَّذِينَ يَظُنُّونَ أَنَّهُمْ مُّلٰقُوا اللّٰهِ كَمْ

---

1. చూడండి 2:115 వ్యాఖ్యానం 1.

2. ఈ నది జొర్డాన్ మరియు ఫల'స్తీన్‌ల మధ్య ఉంది.

www.Quranpdf.blogspot.in

مِّن فِئَةٍ قَلِيلَةٍ غَلَبَتْ فِئَةً كَثِيرَةً بِإِذْنِ اللَّهِ ۗ وَاللَّهُ مَعَ الصَّابِرِينَ ﴿٢٤٩﴾

అయితే వారిలో కొందరు తప్ప అందరూ దాని నుండి (కడుపునిండా నీరు) త్రాగారు. అతను మరియు అతని వెంట విశ్వాసులు ఆ నదిని దాటిన తరువాత వారన్నారు: "జాలూత్‌తో మరియు అతని సైన్యంతో పోరాడే శక్తి ఈ రోజు మాలో లేదు." (కానీ ఒక రోజున) అల్లాహ్‌ను కలవడం తప్పదని భావించిన వారన్నారు: "అల్లాహ్ అనుమతితో, ఒక చిన్న వర్గం ఒక పెద్ద వర్గాన్ని జయించటం ఎన్నోసార్లు జరిగింది. మరియు అల్లాహ్ స్థైర్యం గలవారితోనే ఉంటాడు."

وَلَمَّا بَرَزُوا لِجَالُوتَ وَجُنُودِهِ قَالُوا رَبَّنَا أَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَثَبِّتْ أَقْدَامَنَا وَانصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ ﴿٢٥٠﴾

250. జాలూత్ (గోలియత్) మరియు అతని సైన్యాన్ని ఎదుర్కోవటానికి బయలుదేరి వారు: "ఓ మా ప్రభూ! మాకు (ధైర్య) స్థైర్యాలను ప్రసాదించు, మా పాదాలను స్థిరంగా నిలుపు. మరియు సత్యతిరస్కారులకు విరుద్ధంగా (పోరాడటానికి) మాకు సహాయపడు." అని ప్రార్థించారు.

فَهَزَمُوهُم بِإِذْنِ اللَّهِ وَقَتَلَ دَاوُودُ جَالُوتَ وَآتَاهُ اللَّهُ الْمُلْكَ وَالْحِكْمَةَ وَعَلَّمَهُ مِمَّا يَشَاءُ ۗ وَلَوْلَا دَفْعُ اللَّهِ النَّاسَ بَعْضَهُم بِبَعْضٍ لَّفَسَدَتِ الْأَرْضُ وَلَٰكِنَّ اللَّهَ ذُو فَضْلٍ عَلَى الْعَالَمِينَ ﴿٢٥١﴾

251. ఆ తరువాత వారు, అల్లాహ్ అనుమతితో వారిని (సత్యతిరస్కారులను) ఓడించారు, మరియు దావూద్, జాలూతును సంహరించాడు.[1] మరియు అల్లాహ్ అతనికి (దావూద్‌కు) రాజ్యాధికారం మరియు జ్ఞానం ప్రసాదించి, తాను కోరిన విషయాలను అతనికి బోధించాడు. ఈ విధంగా అల్లాహ్ ప్రజలను, ఒకరి నుండి మరొకరిని కాపాడకుంటే, భూమిలో కల్లోలం వ్యాపించి ఉండేది, కానీ అల్లాహ్ సమస్తలోకాల మీద ఎంతో అనుగ్రహం గలవాడు.[2]

---

1. దావూద్ ('అ.స.) 'తాలూత్ సైన్యంలో ఒక సిపాయి. అతను జాలూత్‌ను సంహరించారు.

2. ఇందులో అల్లాహ్ (సు.తా.) యొక్క ఒక సంప్రదాయం (సున్నత్) ఉన్నది. ఆయన మానవులలోని ఒక వర్గం ద్వారా, అధికారం మరియు దుర్మార్గం మీద ఉన్న, మరొక వర్గాన్ని అంతమొందిస్తాడు. చూడండి, 22:38-40.

www.Quranpdf.blogspot.in

تِلْكَ ءَايَٰتُ ٱللَّهِ نَتْلُوهَا عَلَيْكَ بِٱلْحَقِّ ۚ
وَإِنَّكَ لَمِنَ ٱلْمُرْسَلِينَ ﴿٢٥٢﴾

252. ఇవన్నీ అల్లాహ్ సందేశాలు వాటిని మేము యథాతథంగా నీకు వినిపిస్తున్నాము. మరియు (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, నీవు (మా) సందేశహరులలో ఒకడవు.[1]

تِلْكَ ٱلرُّسُلُ فَضَّلْنَا بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ ۘ
مِّنْهُم مَّن كَلَّمَ ٱللَّهُ ۖ وَرَفَعَ بَعْضَهُمْ دَرَجَٰتٍ ۚ
وَءَاتَيْنَا عِيسَى ٱبْنَ مَرْيَمَ ٱلْبَيِّنَٰتِ وَأَيَّدْنَٰهُ بِرُوحِ
ٱلْقُدُسِ ۗ وَلَوْ شَآءَ ٱللَّهُ مَا ٱقْتَتَلَ ٱلَّذِينَ مِنۢ بَعْدِهِم
مِّنۢ بَعْدِ مَا جَآءَتْهُمُ ٱلْبَيِّنَٰتُ وَلَٰكِنِ ٱخْتَلَفُوا۟ فَمِنْهُم مَّنْ
ءَامَنَ وَمِنْهُم مَّن كَفَرَ ۚ وَلَوْ شَآءَ ٱللَّهُ مَا ٱقْتَتَلُوا۟
وَلَٰكِنَّ ٱللَّهَ يَفْعَلُ مَا يُرِيدُ ﴿٢٥٣﴾

253. (*) ఆ సందేశహరులు! మేము వారిలో కొందరికి మరికొందరిపై అధిక్యత నిచ్చాము.[2] వారిలో కొందరితో అల్లాహ్ (నేరుగా) మాట్లాడాడు.[3] మరికొందరిని (గౌరవనీయమైన) ఉన్నత స్థానాలకు ఎత్తాడు. మరియు మర్యమ్ కుమారుడు 'ఈసా (ఏసు)కు మేము స్పష్టమైన సూచనలు ప్రసాదించి, అతనిని పరిశుద్ధాత్మ (జిబ్రీల్) సహాయంతో బలపరిచాము. మరియు అల్లాహ్ తలుచుకుంటే ఈ ప్రవక్తల తరువాత వచ్చిన ప్రజలు వారికి స్పష్టమైన సూచనలు వచ్చిన తరువాత కూడా పరస్పరం కలహించుకునే వారు కాదు. కానీ, వారు పరస్పర విభేదాలకు లోనయ్యారు, కావున వారిలో కొందరు విశ్వాసులు అయ్యారు మరికొందరు సత్యతిరస్కారులు అయ్యారు. మరియు అల్లాహ్ తలుచుకుంటే వారు పరస్పరం కలహించుకునేవారు కాదు, కాని అల్లాహ్ తానుకోరిందే చేస్తాడు.[4]

---

1. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం. 331; 'స. బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 735.

2. చూడండి, 17:55.

3. మూసా ('అ.స.)తో అల్లాహ్ (సు.తా.) మాట్లాడిన దానికి చూడండి, 4:164. 'ఈసా ('అ.స.) సూచనల కొరకు చూడండి, 3:46,49.

4. ఈ విధమైన ఆయత్ ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. అల్లాహ్ (సు.తా.)కు తాను అవతరింపజేసిన ధర్మంలో భేదాభిప్రాయాలు కల్పించటం ఏ మాత్రం నచ్చదు. ప్రజలంతా ఆయన అవతరింపజేసిన ధర్మాన్నే అనుసరించి నరకాగ్ని నుండి రక్షించబడాలనే అల్లాహుతా'ఆలా కోరిక. కావున ఆయన ప్రవక్తలను మానవుల నుండి ఎన్నుకొని వారిపై దివ్యగ్రంథాలను అవతరింపజేస్తాడు మరియు ము'హమ్మద్ ('స'అస)ను చివరి ప్రవక్తగా ఎన్నుకున్నాడు. అతని తరువాత ఖలీఫాలు మరియు ధర్మశాస్త్రవేత్తలు, ద'అవహ్‌తో అల్లాహ్ (సు.తా.) ధర్మం (ఇస్లాం)ను వ్యాపింపజేస్తున్నారు.

www.Quranpdf.blogspot.in

254. ఓ విశ్వాసులారా! ఏ బేరం గానీ, స్నేహం గానీ, సిఫారసు గానీ పనికిరాని దినం రాకముందే,[1] మేము మీకు ప్రసాదించిన జీవనోపాధినుండి (మా మార్గంలో) ఖర్చుపెట్టండి. మరియు సత్యతిరస్కారులు, వారే! దుర్మార్గులు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَنفِقُوا۟ مِمَّا رَزَقْنَٰكُم مِّن
قَبْلِ أَن يَأْتِىَ يَوْمٌ لَّا بَيْعٌ فِيهِ وَلَا خُلَّةٌ وَلَا
شَفَٰعَةٌ ۗ وَٱلْكَٰفِرُونَ هُمُ ٱلظَّٰلِمُونَ ﴿٢٥٤﴾

255. అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు.[2] ఆయన సజీవుడు,[3] విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు.[4] ఆయనకు కునుకురాదు మరియు నిదురరాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనకు చెందినదే. ఆయన సమ్ముఖంలో - ఆయన అనుజ్ఞ లేకుండా - సిఫారసు చేయగల వాడెవడు? వారి ముందున్నదీ మరియు వారి వెనుక నున్నదీ అన్నీ ఆయనకు బాగా తెలుసు.[5] మరియు ఆయన కోరితే తప్ప, ఆయన జ్ఞానవిశేషాలలో ఏ విషయమునూ వారు గ్రహించజాలరు. ఆయన కుర్సీ[6] ఆకాశాలనూ మరియు భూమినీ

ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ
وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا
ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ
أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ
إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ ۖ
وَلَا يَـُٔودُهُۥ حِفْظُهُمَا ۚ وَهُوَ ٱلْعَلِىُّ ٱلْعَظِيمُ ﴿٢٥٥﴾

---

1. చూడండి, 21:28.

2. ఈ ఆయత్ ఆయతల్-కుర్సీ అనబడుతుంది. 'హదీస్'లలో దీని యొక్క ఎన్నో శుభాలు పేర్కొనబడ్డాయి. దీనిని రాత్రి నిద్రపోవటానికి ముందు చదువటం వలన రాత్రంతా షై'తాన్ నుండి రక్షణ దొరుకుతుంది. ప్రతి నమా'జ్ తర్వాత కూడా చదివితే ఎన్నో పుణ్యఫలాలు ఉన్నాయి. ఇందులో అల్లాహుతా'ఆలా యొక్క ఏకత్వం మరియు ఆయన మహిమలు చెప్పబడ్డాయి.

3. అల్-'హయ్యు: The Ever-Living. సజీవుడు, నిత్యుడు, నిత్యజీవుడు.

4. అల్-ఖయ్యూమ్: By whom all things subsist. విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు, శాశ్వితుడు.

5. తఫ్సీర్ అల్-ముయస్సర్‌లో దీని తాత్పర్యం ఈ విధంగా ఇవ్వబడింది: ''వారికి ముందు సంభవించనున్నది మరియు ఇంతకు ముందు సంభవించిందీ అన్నీ అల్లాహ్ (సు.తా.)కు బాగా తెలుసు.'' దీని మరొక తాత్పర్యం ఇలా ఉంది: ''వారికి ముందు (పరలోకంలో) సంభవించనున్నది మరియు వెనక (ఇహలోకంలో) సంభవించిందీ, అన్నీ అల్లాహుతా'ఆలాకు బాగా తెలుసు.''

6. కుర్సీ: కొందరు వ్యాఖ్యాతలు దీనిని, పాదాలుపెట్టే చోటన్నారు. కొందరు జ్ఞానం, మరికొందరు విశ్వసామ్రాజ్యాధిపత్యం, మరి కొందరు సింహాసనం ('అర్ష్) అన్నారు. కాని అల్లాహ్ (సు.తా.) యొక్క 'సిఫాత్‌లను దివ్యఖుర్ఆన్ మరియు 'స'హీ'హ్ 'హదీస్'లలో బోధించినట్లుగా, వాటికి ఏవిధమైన తాత్పర్యాలు ఇవ్వకుండా వాటిని విశ్వసించాలి. అంటే ఇది ఒక కుర్సీ, 'అర్ష్ కాదు, మరొకటి. అది ఎలా ఉంటుంది, దానిపై అల్లాహుతా'ఆలా ఎలా కూర్చుంటాడు మేము వివరించలేము, ఎందుకంటే ఆ వాస్తవం మనకు తెలియదు.

www.Quranpdf.blogspot.in

పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఏ మాత్రం అలసట కలిగించదు. మరియు ఆయన మహోన్నతుడు,[1] సర్వోత్తముడు.

256. ధర్మం విషయంలో బలవంతం లేదు.[2] వాస్తవానికి సన్మార్గం (రుష్ద్), దుర్మార్గం నుండి సుస్పష్టం చేయబడింది. కావున కల్పితదైవాన్ని ('తా'గూత్‌ను)[3] తిరస్కరించి, అల్లాహ్‌ను విశ్వసించినవాడు, సుస్థిరమైన, ఎన్నటికీ విడిపోని ఆధారాన్ని పట్టుకున్నట్లే. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

لَآ إِكْرَاهَ فِى ٱلدِّينِ ۖ قَد تَّبَيَّنَ ٱلرُّشْدُ مِنَ ٱلْغَىِّ ۚ فَمَن يَكْفُرْ بِٱلطَّٰغُوتِ وَيُؤْمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسْتَمْسَكَ بِٱلْعُرْوَةِ ٱلْوُثْقَىٰ لَا ٱنفِصَامَ لَهَا ۗ وَٱللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢٥٦﴾

257. అల్లాహ్ విశ్వసించిన వారి సంరక్షకుడు, ఆయన వారిని చీకటి నుండి తీసి వెలుగులోకి తెస్తాడు. మరియు సత్యాన్ని తిరస్కరించిన వారి రక్షకులు కల్పిత దైవాలు ('తా'గూత్); అవి వారిని వెలుగునుండి తీసి చీకటిలోనికి తీసుకొని పోతాయి. అలాంటి వారు నరకాగ్నివాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

ٱللَّهُ وَلِىُّ ٱلَّذِينَ ءَامَنُوا۟ يُخْرِجُهُم مِّنَ ٱلظُّلُمَٰتِ إِلَى ٱلنُّورِ ۖ وَٱلَّذِينَ كَفَرُوٓا۟ أَوْلِيَآؤُهُمُ ٱلطَّٰغُوتُ يُخْرِجُونَهُم مِّنَ ٱلنُّورِ إِلَى ٱلظُّلُمَٰتِ ۗ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢٥٧﴾

258. ఏమీ? అల్లాహ్ (తన అనుగ్రహంతో) సామ్రాజ్యం ఇచ్చిన తరువాత, ఇబ్రాహీమ్‌తో అతని ప్రభువు (అల్లాహ్)ను గురించి వాదించిన వ్యక్తి (నమ్‌రూద్) విషయం నీకు తెలియదా?

أَلَمْ تَرَ إِلَى ٱلَّذِى حَآجَّ إِبْرَٰهِۦمَ فِى رَبِّهِۦٓ أَنْ ءَاتَىٰهُ ٱللَّهُ ٱلْمُلْكَ إِذْ قَالَ إِبْرَٰهِۦمُ رَبِّىَ ٱلَّذِى يُحْىِۦ وَيُمِيتُ قَالَ أَنَا۠ أُحْىِۦ وَأُمِيتُ ۖ قَالَ

---

1. **అల్-'అలియ్యు:** The Most High, He above whom is nothing. మహోన్నతుడు, అత్యున్నతుడు. చూడండి, 6:100. ఇంకా చూడండి, **అల్-ముత'ఆలి**,13:9, సర్వోన్నతుడు, ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు. ఇంకా చూడండి, అల్-అ'అలా, 87:1.
2. ఇస్లాం ధర్మం స్వీకరించమని ఎవ్వరినీ బలవంతం చేయరాదు. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) మంచీ-చెడూ, అనే రెండు మార్గాలను చూపి, వాటిని అనుసరించటం వల్ల లభించే ప్రతిఫలాలను కూడా స్పష్టపరచాడు. కాని అల్లాహ్ (సు.తా.) మార్గాన్ని అనుసరిస్తూ దానిని ఇతరులకు బోధించటాన్ని విరోధించే వారి, అత్యాచారాన్ని నిర్మూలించటానికి ధర్మ పోరాటం (జిహాద్) చేయాలి. ఎందుకంటే ప్రతి వ్యక్తికి తనకు ఇష్టమైన ధర్మాన్ని అనుసరించే స్వాతంత్ర్యం ఉంది.
3. 'తా'గూత్‌కు ఎన్నో అర్థాలున్నాయి. ముఖ్యంగా అల్లాహుతా'ఆలాకు బదులుగా ఆరాధించే ప్రతి వస్తువు, అంటే షై'తాన్, విగ్రహం, రాయి, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, దైవదూతలు, మానవులు, జిన్నాతులు, గోరీలు, సాధు సన్యాసులు, సత్పురుషులు, మొదలైనవి.

www.Quranpdf.blogspot.in

إِبْرَٰهِـۧمُ فَإِنَّ ٱللَّهَ يَأْتِى بِٱلشَّمْسِ مِنَ ٱلْمَشْرِقِ فَأْتِ بِهَا مِنَ ٱلْمَغْرِبِ فَبُهِتَ ٱلَّذِى كَفَرَ ۗ وَٱللَّهُ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّـٰلِمِينَ ۝٢٥٨

ఇబ్రాహీమ్: "జీవన్మరణాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయో! ఆయనే నా ప్రభువు." అని అన్నప్పుడు. అతడు: "చావు బ్రతుకులు రెండూ నా అధీనంలోనే ఉన్నాయి." అని అన్నాడు. అప్పుడు ఇబ్రాహీమ్: "సరే! అల్లాహ్ సూర్యుణ్ణి తూర్పునుండి ఉదయింపజేస్తాడు; అయితే నీవు (సూర్యుణ్ణి) పడమరనుండి ఉదయింపజెయ్యి." అని అన్నాడు. దానితో ఆ సత్యతిరస్కారి చికాకుపడ్డాడు. మరియు అల్లాహ్ దుర్మార్గం అవలంబించిన ప్రజలకు సన్మార్గం చూపడు.

أَوْ كَٱلَّذِى مَرَّ عَلَىٰ قَرْيَةٍ وَهِىَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا قَالَ أَنَّىٰ يُحْىِۦ هَـٰذِهِ ٱللَّهُ بَعْدَ مَوْتِهَا ۖ فَأَمَاتَهُ ٱللَّهُ مِا۟ئَةَ عَامٍ ثُمَّ بَعَثَهُۥ ۖ قَالَ كَمْ لَبِثْتَ ۖ قَالَ لَبِثْتُ يَوْمًا أَوْ بَعْضَ يَوْمٍ ۖ قَالَ بَل لَّبِثْتَ مِا۟ئَةَ عَامٍ فَٱنظُرْ إِلَىٰ طَعَامِكَ وَشَرَابِكَ لَمْ يَتَسَنَّهْ ۖ وَٱنظُرْ إِلَىٰ حِمَارِكَ وَلِنَجْعَلَكَ ءَايَةً لِّلنَّاسِ ۖ وَٱنظُرْ إِلَى ٱلْعِظَامِ كَيْفَ نُنشِزُهَا ثُمَّ نَكْسُوهَا لَحْمًا ۚ فَلَمَّا تَبَيَّنَ لَهُۥ قَالَ أَعْلَمُ أَنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ۝٢٥٩

259. లేక! ఒక వ్యక్తి[1] ఇండ్ల కప్పులన్నీ కూలిపోయి, పాడు (తలక్రిందులై బోర్లా) పడిన నగరం మీదుగా పోతూ: "వాస్తవానికి! నశించిపోయిన ఈ నగరానికి అల్లాహ్ తిరిగి ఏ విధంగా జీవంపోయగలడు?" అని అన్నాడు. అప్పుడు అల్లాహ్ అతనిని మరణింపజేసి నూరు సంవత్సరాల తరువాత తిరిగి బ్రతికింపజేసి: "ఈ స్థితిలో నీవు ఎంతకాలం ఉంటివి?" అని అడిగాడు. అతడు: "ఒక దినమో, లేక ఒక దినములో కొంత భాగమో!" అని అన్నాడు. దానికి ఆయన: "కాదు, నీవు ఇక్కడ, ఈ (మరణించిన) స్థితిలో, నూరు సంవత్సరాలు ఉంటివి. ఇక నీ అన్నపానీయాల వైపు చూడు, వాటిలో ఏ మార్పూ లేదు. ఇంకా నీవు నీ గాడిదను కూడా చూడు! మేము ప్రజల కొరకు నిన్ను దృష్టాంతంగా చేయదలిచాము. ఇక ఆ (గాడిద) ఎముకలను చూడు, ఏ విధంగా వాటిని ఉద్ధరించి తిరిగి వాటిపై మాంసం కప్పుతామో!" అని అన్నాడు. ఇవి అతనికి స్పష్టంగా తెలిసిన తరువాత అతడు: "నిశ్చయంగా, అల్లాహ్

---

1. ఈ వ్యక్తి 'ఉజైర్ ('అ.స.) అని కొందరు స'హాబీల మరియు తాబయీన్‌ల అభిప్రాయం. నిజం అల్లాహ్ (సు.తా.)కే తెలుసు.

www.Quranpdf.blogspot.in

ప్రతిదీ చేయగల సమర్థుడని నాకు (ఇప్పుడు) తెలిసింది!'' అని అన్నాడు.

وَإِذْ قَالَ إِبْرَٰهِـۧمُ رَبِّ أَرِنِى كَيْفَ تُحْىِ ٱلْمَوْتَىٰ
قَالَ أَوَلَمْ تُؤْمِن قَالَ بَلَىٰ وَلَـٰكِن لِّيَطْمَئِنَّ قَلْبِى
قَالَ فَخُذْ أَرْبَعَةً مِّنَ ٱلطَّيْرِ فَصُرْهُنَّ إِلَيْكَ ثُمَّ
ٱجْعَلْ عَلَىٰ كُلِّ جَبَلٍ مِّنْهُنَّ جُزْءًا ثُمَّ ٱدْعُهُنَّ
يَأْتِينَكَ سَعْيًا وَٱعْلَمْ أَنَّ ٱللَّهَ عَزِيزٌ حَكِيمٌ ٢٦٠

260. మరియు (జ్ఞాపకం చేసుకోండి) ఇబ్రాహీమ్: ''ఓ నా ప్రభూ! నీవు మృతులను ఎలా సజీవులుగా చేస్తావో నాకు చూపు!'' అని అన్నప్పుడు. (అల్లాహ్) అన్నాడు: ''ఏమీ? నీకు విశ్వాసంలేదా?'' దానికి (ఇబ్రాహీమ్): ''ఉంది, కానీ నా మనస్సు తృప్తికొరకు అడుగుతున్నాను!'' అని అన్నాడు. అపుడు (అల్లాహ్): ''నాలుగు పక్షులను తీసుకో, వాటిని బాగా మచ్చిక చేసుకో! తరువాత (వాటిని కోసి) ఒక్కొక్క దాని ఒక్కొక్క భాగాన్ని, ఒక్కొక్క కొండపై పెట్టిరా, మళ్ళీ వాటిని రమ్మని పిలువు, అవి నీ వద్దకు ఎగురుకుంటూ వస్తాయి. కాబట్టి నిశ్చయంగా, అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు అని తెలుసుకో!'' అని అన్నాడు.

مَّثَلُ ٱلَّذِينَ يُنفِقُونَ أَمْوَٰلَهُمْ فِى سَبِيلِ ٱللَّهِ
كَمَثَلِ حَبَّةٍ أَنۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِى كُلِّ سُنۢبُلَةٍ
مِّائَةُ حَبَّةٍ وَٱللَّهُ يُضَـٰعِفُ لِمَن يَشَآءُ وَٱللَّهُ
وَٰسِعٌ عَلِيمٌ ٢٦١

261. అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని ఖర్చు చేసేవారి ఉపమానం: ఆ విత్తనంవలే ఉంటుంది, దేనినుండి అయితే ఏడు వెన్నులు పుట్టి ప్రతి వెన్నులో నూరేసి గింజలు ఉంటాయో! మరియు అల్లాహ్ తాను కోరిన వారికి హెచ్చుగా నొసంగుతాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.

ٱلَّذِينَ يُنفِقُونَ أَمْوَٰلَهُمْ فِى سَبِيلِ ٱللَّهِ ثُمَّ
لَا يُتْبِعُونَ مَآ أَنفَقُوا۟ مَنًّا وَلَآ أَذًى لَّهُمْ أَجْرُهُمْ
عِندَ رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ٢٦٢

262. ఎవరైతే, అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని వ్యయంచేసి, ఆ తరువాత తాము చేసిన ఉపకారాన్ని చెప్పుకుంటూ మరియు వారిని బాధిస్తూ ఉండరో, అలాంటి వారి ప్రతిఫలం, వారి ప్రభువు వద్ద ఉంది.[1] మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ''పునరుత్థానదినమున అల్లాహ్ (సు.తా.) మూడు రకాల వ్యక్తులతో మాట్లాడడు. వారిలో ఒకడు, తాను చేసిన మేలును మాటిమాటికి చెప్పుకునేవాడు.'' ('స. ముస్లిం).

www.Quranpdf.blogspot.in

దుఃఖపడరు కూడా! (1/8)

263. * మనస్సును గాయపరిచే దానంకంటే, మృదుభాషణ మరియు క్షమాగుణం ఎంతో మేలైనవి.[1] మరియు అల్లాహ్ స్వయంసమృద్ధుడు,[2] సహనశీలుడు.

قَوْلٌ مَّعْرُوفٌ وَمَغْفِرَةٌ خَيْرٌ مِّن صَدَقَةٍ يَتْبَعُهَآ أَذًى ۗ وَٱللَّهُ غَنِىٌّ حَلِيمٌ ﴿٢٦٣﴾

264. ఓ విశ్వాసులారా! (కేవలం) పరులకు చూపటానికి, తన ధనం ఖర్చుచేస్తూ అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించని వాని మాదిరిగా! మీరూ చేసిన మేలును చెప్పుకొని (ఉపకారం పొందిన వారిని) కష్టపెట్టి, మీ దానధర్మాలను వ్యర్థపరచుకోకండి. ఇలాంటి వాని పోలిక మట్టి కప్పుకున్న ఒక నున్నని బండపై భారీ వర్షం కురిసి (మట్టి కొట్టుకుపోగా) అది ఉత్తగా మిగిలిపోయినట్లుగా ఉంటుంది.[3] ఇలాంటి వారు తాము సంపాదించిన దానినుండి ఏమీ చేయలేరు. మరియు అల్లాహ్ సత్యతిరస్కారులకు సన్మార్గం చూపడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُبْطِلُوا۟ صَدَقَٰتِكُم بِٱلْمَنِّ وَٱلْأَذَىٰ كَٱلَّذِى يُنفِقُ مَالَهُۥ رِئَآءَ ٱلنَّاسِ وَلَا يُؤْمِنُ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ ۖ فَمَثَلُهُۥ كَمَثَلِ صَفْوَانٍ عَلَيْهِ تُرَابٌ فَأَصَابَهُۥ وَابِلٌ فَتَرَكَهُۥ صَلْدًا ۖ لَّا يَقْدِرُونَ عَلَىٰ شَىْءٍ مِّمَّا كَسَبُوا۟ ۗ وَٱللَّهُ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلْكَٰفِرِينَ ﴿٢٦٤﴾

265. మరియు అల్లాహ్ ప్రీతిపొందే ఉద్దేశంతో మరియు ఆత్మ స్థిరత్వంతో ధనాన్ని ఖర్చు చేసే వారి పోలిక: మెట్టభూమిపై నున్న ఒక తోటవలె ఉంటుంది. దానిపై భారీ వర్షం కురిసినపుడు అది రెండింతల ఫలమునిస్తుంది. భారీ వర్షం కాక చినుకులు (కురిసినా దానికి చాలు). మరియు అల్లాహ్, మీరు చేసేదంతా చూస్తున్నాడు.

وَمَثَلُ ٱلَّذِينَ يُنفِقُونَ أَمْوَٰلَهُمُ ٱبْتِغَآءَ مَرْضَاتِ ٱللَّهِ وَتَثْبِيتًا مِّنْ أَنفُسِهِمْ كَمَثَلِ جَنَّةٍۭ بِرَبْوَةٍ أَصَابَهَا وَابِلٌ فَـَٔاتَتْ أُكُلَهَا ضِعْفَيْنِ فَإِن لَّمْ يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ۗ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٢٦٥﴾

---

1. మహా ప్రవక్త ('స'అస) ప్రవచనం: "*అల్ కలిమతు తయ్యిబ్ సదఖా!*" మంచి మాట పలుకటం కూడా దానమే, ('స. ముస్లిం, కితాబ్ అ'జ్'జకాత్).

2. 'గనియ్యున్ (అల్-'గనియ్యు): Self- Sufficient, Free from Want. స్వయంసమృద్ధుడు, నిరపేక్షాపరుడు, సర్వసంపన్నుడు. 6:133. అల్-ముగ్ని: (సేకరించబడిన పదం), భాగ్యదాత. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

3. దీని అర్థం: ఒకడు బండ మీద ఉన్న మట్టిలో విత్తనం నాటిన తరువాత పెద్ద వర్షం కురిసి ఆ మట్టి అంతా కొట్టుకొని పోతే, ఆ విత్తనం ఏ విధంగా ఫలించగలదు? అదే విధంగా దానధర్మాలు చేసేవారు తాముచేసిన మేలు పదేపదే చెప్పి, ఉపకారం పొందిన వ్యక్తిని బాధపెడితే వారికెట్టి ప్రతిఫలం దొరుకదు.

www.Quranpdf.blogspot.in

اَيَوَدُّ اَحَدُكُمْ اَنْ تَكُوْنَ لَهٗ جَنَّةٌ مِّنْ نَّخِيْلٍ
وَّاَعْنَابٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ لَهٗ فِيْهَا مِنْ
كُلِّ الثَّمَرٰتِ وَاَصَابَهُ الْكِبَرُ وَلَهٗ ذُرِّيَّةٌ ضُعَفَآءُ
فَاَصَابَهَآ اِعْصَارٌ فِيْهِ نَارٌ فَاحْتَرَقَتْ كَذٰلِكَ
يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ تَتَفَكَّرُوْنَ ﴿٢٦٦﴾

266. ఏమీ? మీలో ఎవరికైనా ఖర్జూరపు మరియు ద్రాక్ష వనాలుండి, వాటిక్రింది నుండి సెలయేళ్ళు ప్రవహిస్తూ, సర్వవిధాల ఫలాలు లభిస్తూవుండి, అతనికి ముసలితనం వచ్చి, బలహీనులైన పిల్లలున్న సంకటసమయంలో, ఆ తోట మంటలుగల సుడిగాలివీచి కాలిపోవటం, ఎవరికైనా సమ్మతమేనా? మీరు ఆలోచించటానికి, ఈ విధంగా అల్లాహ్ తన సూచన (ఆయాత్)లను మీకు విశదీకరిస్తున్నాడు.[1]

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَنْفِقُوْا مِنْ طَيِّبٰتِ مَا
كَسَبْتُمْ وَمِمَّآ اَخْرَجْنَا لَكُمْ مِّنَ الْاَرْضِ وَلَا
تَيَمَّمُوا الْخَبِيْثَ مِنْهُ تُنْفِقُوْنَ وَلَسْتُمْ
بِاٰخِذِيْهِ اِلَّآ اَنْ تُغْمِضُوْا فِيْهِ وَاعْلَمُوْٓا اَنَّ
اللّٰهَ غَنِيٌّ حَمِيْدٌ ﴿٢٦٧﴾

267. ఓ విశ్వాసులారా! మీరు సంపాదించిన దాని నుండి మరియు మేము మీ కొరకు భూమినుండి ఉత్పత్తిచేసిన వాటినుండి, మేలైన వాటినే (అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టండి. ఏ వస్తువులనైతే మీరు కండ్లు మూసుకునే గానీ తీసుకోరో, అలాంటి చెడ్డ వస్తువులను (ఇతరులపై) ఖర్చు చేయటానికి ఉద్దేశించకండి. మరియు అల్లాహ్ స్వయంసమృద్ధుడు, ప్రశంసనీయుడని[2] తెలుసుకోండి.

اَلشَّيْطٰنُ يَعِدُكُمُ الْفَقْرَ وَيَاْمُرُكُمْ
بِالْفَحْشَآءِ وَاللّٰهُ يَعِدُكُمْ مَّغْفِرَةً مِّنْهُ
وَفَضْلًا وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿٢٦٨﴾

268. షై'తాన్ దారిద్ర్య ప్రమాదం చూపి (భయపెట్టి), మిమ్మల్ని నీచకార్యాలు చేయటానికి ప్రేరేపిస్తుంటాడు. కాని అల్లాహ్ తనవైపు నుండి మిమ్మల్ని క్షమిస్తానని, అనుగ్రహిస్తానని వాగ్దానం చేస్తున్నాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి,[3] సర్వజ్ఞుడు.

---

1. ఇబ్నె - 'అబ్బాస్ మరియు 'ఉమర్ (ర'ది.'అన్హుమ్)ల కథనం: "ఇది ఆ వ్యక్తి ఉదాహరణ, ఎవడైతే తన జీవితమంతా మంచికార్యాలు చేసి చివరి రోజులలో షైతాన్ వలలో చిక్కుకొని అల్లాహ్(సు.తా.)కు అవిధేయుడై పోతాడో! అలాంటి వాడు చేసిన పుణ్యకార్యాలన్నీ వ్యర్థమైపోతాయి." ('స. బు'ఖారీ, కితాబ్ అత్-తఫ్సీర్).

2. 'హమీదున్ (అల్-'హమీదు): చూడండి, 14:1. Praiseworthy. He who is Praised, in every case. ప్రశంసనీయుడు, ప్రశంసార్హుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

3. వాసి'ఉన్: సర్వవ్యాప్తి, సర్వోపగతుడు, సర్వం తెలిసినవాడు, అపారుడు, ఉదారుడు. విస్తారుడు. చూడండి, 2:115.

www.Quranpdf.blogspot.in

يُؤْتِي الْحِكْمَةَ مَن يَشَاءُ ۚ وَمَن يُؤْتَ الْحِكْمَةَ فَقَدْ أُوتِيَ خَيْرًا كَثِيرًا ۗ وَمَا يَذَّكَّرُ إِلَّا أُولُو الْأَلْبَابِ ﴿٢٦٩﴾

269. ఆయన తాను కోరిన వారికి వివేకాన్ని ప్రసాదిస్తాడు.[1] మరియు వివేకం పొందిన వాడు, వాస్తవంగా సర్వసంపదలను పొందినవాడే! కాని బుద్ధిమంతులు తప్ప వేరేవారు దీనిని గ్రహించలేరు.

وَمَا أَنفَقْتُم مِّن نَّفَقَةٍ أَوْ نَذَرْتُم مِّن نَّذْرٍ فَإِنَّ اللَّهَ يَعْلَمُهُ ۗ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ ﴿٢٧٠﴾

270. మరియు, మీరు (ఇతరులపై) ఏమి ఖర్చుచేసినా, లేక ఏ మొక్కుబడి చేసుకున్నా,[2] నిశ్చయంగా అల్లాహ్‌కు అంతా తెలుస్తుంది. మరియు దుర్మార్గులకు సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు.

إِن تُبْدُوا الصَّدَقَاتِ فَنِعِمَّا هِيَ ۖ وَإِن تُخْفُوهَا وَتُؤْتُوهَا الْفُقَرَاءَ فَهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَيُكَفِّرُ عَنكُم مِّن سَيِّئَاتِكُمْ ۗ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿٢٧١﴾

271. మీరు బహిరంగంగా దానాలు చేయటం మంచిదే! కాని, గుప్తంగా నిరుపేదలకు ఇస్తే! అది మీకు అంత కంటే మేలైనది. మరియు ఆయన మీ ఎన్నో పాపాలను (దీని వల్ల) రద్దుచేస్తాడు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (1/4)

لَّيْسَ عَلَيْكَ هُدَاهُمْ وَلَٰكِنَّ اللَّهَ يَهْدِي مَن يَشَاءُ ۗ وَمَا تُنفِقُوا مِنْ خَيْرٍ فَلِأَنفُسِكُمْ ۚ وَمَا تُنفِقُونَ إِلَّا ابْتِغَاءَ وَجْهِ اللَّهِ ۚ وَمَا تُنفِقُوا مِنْ خَيْرٍ يُوَفَّ إِلَيْكُمْ وَأَنتُمْ لَا تُظْلَمُونَ ﴿٢٧٢﴾

272. * (ఓ ప్రవక్తా!) వారిని సన్మార్గాన్ని అవలంబించేటట్లు చేయటం నీ బాధ్యత కాదు. కాని, అల్లాహ్ తానుకోరిన వారికి సన్మార్గం చూపుతాడు. మరియు మీరు మంచి మార్గంలో ఖర్చుచేసేది మీ (మేలు) కొరకే. మీరు ఖర్చుచేసేది అల్లాహ్ ప్రీతిని పొందటానికే అయి ఉండాలి. మీరు మంచి మార్గంలో ఏమి

---

1. 'హిక్మతున్: అంటే, వివేకం, తెలివి, జ్ఞానం, సూక్ష్మబుద్ధి, నేర్పు, ప్రపంచజ్ఞానం మొదలైనవి అని అర్థం. ఇక్కడ ఖుర్ఆన్‌ను మరియు దైవప్రవక్త ('స'అస) సంప్రదాయాలను అర్థం చేసుకొని, వాటి ప్రకారం నడచుకోవటం అని అర్థం. ఇద్దరు వ్యక్తులతో ఈర్ష్యపడవచ్చు. 1) అల్లాహ్ (సు.తా.) ధనం ప్రసాదించగా, అతడు దానిని అల్లాహుతా'ఆలా మార్గంలో ఖర్చుచేసే వాడు. 2) అల్లాహ్ (సు.తా.) వివేకం ప్రసాదించగా, అతడు దానితో న్యాయమైన తీర్పుచేసే వాడు మరియు ఇతరులకు దానిని బోధించే వాడు, ('స. బు'ఖారీ. కితాబ్ అల్ 'ఇల్మ్ వల్ 'హిక్మహ్).

2. ఏదైనా మంచి పనికి పూనుకొని అది పూర్తిఅయితే నేను అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఇంత ఖర్చుచేస్తాను, లేక సత్కార్యం చేస్తాను, అని మొక్కుబడి చేసుకుంటే! దానిని పూర్తిచేయాలి. అల్లాహ్ (సు.తా.) పేరట చేసే మొక్కుబడి కూడా, నమా'జ్ మరియు ఉపవాసం మాదిరిగా అల్లాహ్ (సు.తా.) ఆరాధనయే. కాబట్టి అల్లాహ్ (సు.తా.)తప్ప ఇతరులపేరట మొక్కుబడిచేయటం షిర్క్ అంటే అల్లాహ్ (సు.తా.) క్షమించని మహాపాపం.

www.Quranpdf.blogspot.in

ఖర్చుచేసినా, దాని ఫలితం మీకు పూర్తిగా లభిస్తుంది మరియు మీకు ఎలాంటి అన్యాయం జరుగదు.

لِلْفُقَرَآءِ الَّذِيْنَ اُحْصِرُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ لَا يَسْتَطِيْعُوْنَ ضَرْبًا فِي الْاَرْضِ يَحْسَبُهُمُ الْجَاهِلُ اَغْنِيَآءَ مِنَ التَّعَفُّفِ تَعْرِفُهُمْ بِسِيْمٰهُمْ لَا يَسْـَٔلُوْنَ النَّاسَ اِلْحَافًا وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ﴿٢٧٣﴾

273. అల్లాహ్ మార్గంలో నిమగ్నులైన కారణంగా (తమ జీవనోపాధి కొరకు) భూమిలో తిరిగే అవకాశం లేక లేమికి గురిఅయ్యే పేదవారు (ధన సహాయానికి అర్హులు). ఎరుగని మనిషి వారి అడగక పోవటాన్ని చూసి, వారు ధనవంతులని భావించవచ్చు! (కాని) వారి ముఖ చిహ్నాలు చూసి నీవు వారిని గుర్తించగలవు. వారు ప్రజలను పట్టుబట్టి అడిగేవారు కారు. మరియు మీరు మంచి కొరకు ఏమి ఖర్చుచేసినా అది అల్లాహ్‌కు తప్పక తెలుస్తుంది.

اَلَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ بِالَّيْلِ وَالنَّهَارِ سِرًّا وَّعَلَانِيَةً فَلَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿٢٧٤﴾

274. ఎవరైతే తమ సంపదను (అల్లాహ్ మార్గంలో) రేయింబవళ్ళు బహిరంగం గానూ మరియు రహస్యంగానూ ఖర్చుచేస్తారో, వారు తమ ప్రతిఫలాన్ని తమ ప్రభువువద్ద పొందుతారు. మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా![1]

اَلَّذِيْنَ يَاْكُلُوْنَ الرِّبٰوا لَا يَقُوْمُوْنَ اِلَّا كَمَا يَقُوْمُ الَّذِيْ يَتَخَبَّطُهُ الشَّيْطٰنُ مِنَ الْمَسِّ ذٰلِكَ بِاَنَّهُمْ قَالُوْٓا اِنَّمَا الْبَيْعُ مِثْلُ الرِّبٰوا وَاَحَلَّ اللّٰهُ الْبَيْعَ وَحَرَّمَ الرِّبٰوا فَمَنْ جَآءَهٗ مَوْعِظَةٌ مِّنْ رَّبِّهٖ فَانْتَهٰى فَلَهٗ مَا سَلَفَ وَاَمْرُهٗٓ اِلَى اللّٰهِ وَمَنْ عَادَ فَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿٢٧٥﴾

275. ఎవరైతే వడ్డీ తింటారో![2] వారి స్థితి (పునరుత్థాన దినమున) షైతాన్ తాకడం వల్ల భ్రమపరచబడిన వ్యక్తి స్థితివలె ఉంటుంది. ఇది ఎందుకంటే! వారు: "వ్యాపారం కూడా వడ్డీలాంటిదే!" అని చెప్పడం. కాని అల్లాహ్ వ్యాపారాన్ని ధర్మ సమ్మతం ('హలాల్) చేశాడు మరియు వడ్డీని నిషిద్ధం ('హరామ్) చేశాడు. కనుక తన ప్రభువు చేసిన ఈ హితబోధ అందిన వ్యక్తి

---

1. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-2, 'హదీస్' నం. 504.

2. రిబా': వడ్డీ, అంటే ఎక్కువ తీసుకోవటం. ఒకనికి అప్పు ఇచ్చి, స్వంత ఉపయోగానికైనా సరే లేక వ్యాపారానికైనా సరే - ఇచ్చిన దానికంటే ఎక్కువ తీసుకోవటమే - వడ్డీ. అది 'హరామ్. అది డబ్బు అయినా సరే, లేక ఏ వస్తువు అయినా సరే. చూడండి, 30:39.

www.Quranpdf.blogspot.in

మున్ముందు వడ్డీ తినటం త్యజిస్తే, అతను పూర్వం తిన్నదేదో తిన్నాడు. అతని వ్యవహారమంతా అల్లాహ్‌కే చెందుతుంది. (ఈ ఆదేశం తరువాత ఈ దుర్వ్యవహారానికి) పాల్పడే వారు నరక వాసులవుతారు, అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు.

يَمْحَقُ اللّٰهُ الرِّبٰوا وَيُرْبِي الصَّدَقٰتِ ۗ وَاللّٰهُ
لَا يُحِبُّ كُلَّ كَفَّارٍ اَثِيْمٍ ﴿٢٧٦﴾

276. అల్లాహ్ వడ్డీ (ఆదాయాన్ని) నశింపజేస్తాడు మరియు దానధర్మాలు (చేసేవారికి) వృద్ధినొసంగుతాడు. మరియు సత్యతిరస్కారుడు (కృతఘ్నుడు), పాపిష్ఠుడు అయిన వ్యక్తిని అల్లాహ్ ప్రేమించడు.

اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَاَقَامُوا
الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ لَهُمْ اَجْرُهُمْ عِنْدَ
رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿٢٧٧﴾

277. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసేవారికీ మరియు నమా'జ్ స్థాపించే వారికీ, 'జకాత్ ఇచ్చేవారికీ, తమ ప్రభువువద్ద తగిన ప్రతిఫలం లభిస్తుంది మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَذَرُوْا مَا بَقِيَ
مِنَ الرِّبٰوٓا اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿٢٧٨﴾

278. ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు మీరు (నిజంగా) విశ్వాసులే అయితే, మీకు రావలసిన వడ్డీని విడిచిపెట్టండి.[1]

فَاِنْ لَّمْ تَفْعَلُوْا فَاْذَنُوْا بِحَرْبٍ مِّنَ اللّٰهِ
وَرَسُوْلِهٖ ۚ وَاِنْ تُبْتُمْ فَلَكُمْ رُءُوْسُ اَمْوَالِكُمْ ۚ
لَا تَظْلِمُوْنَ وَلَا تُظْلَمُوْنَ ﴿٢٧٩﴾

279. కాని, ఒకవేళ మీరు అలా చేయకపోతే! అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని తరఫునుండి యుద్ధప్రకటన ఉందని తెలుసుకోండి.[2] కాని మీరు పశ్చాత్తాపపడితే (వడ్డీ వదలుకుంటే), మీ అసలు సొమ్ము మీకు లభిస్తుంది. మీరు (ఇతరులకు) అన్యాయం చేయకండి మరియు మీకూ అన్యాయం జరుగదు.

وَاِنْ كَانَ ذُوْ عُسْرَةٍ فَنَظِرَةٌ اِلٰى مَيْسَرَةٍ ۗ وَاَنْ
تَصَدَّقُوْا خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿٢٨٠﴾

280. మరియు (మీ బాకీదారుడు ఆర్థిక) ఇబ్బందులలో ఉంటే, అతని పరిస్థితి,

1. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-3, 'హదీస్' నం. 299. మరియు 'స. బు'ఖారీ పుస్తకం-7, 'హ. నం. 845.
2. 'స. బు'ఖారీ, పుస్తకం-3, 'హదీస్' నం. 506 మరియు 'స. బు'ఖారీ, పుస్తకం-9, 'హదీస్' నం.171.

www.Quranpdf.blogspot.in

కుదిరేవరకూ గడువునివ్వండి. ఒకవేళ మీరు దానమని వదిలిపెడితే అది మీకు ఎంతో మేలైనది, ఇది మీకు తెలిస్తే (ఎంత బాగుండేది)![1]

وَاتَّقُوا يَوْمًا تُرْجَعُونَ فِيهِ إِلَى اللَّهِ ثُمَّ تُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٨١﴾

281. మరియు మీరు తిరిగి అల్లాహ్ సమక్షానికి చేరుకోబోయే ఆ దినానికి భయపడండి. అప్పుడు ప్రతి వ్యక్తికి తన కర్మల ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారికెలాంటి అన్యాయం జరుగదు.[2]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا تَدَايَنتُم بِدَيْنٍ إِلَىٰ أَجَلٍ مُّسَمًّى فَاكْتُبُوهُ ۚ وَلْيَكْتُب بَّيْنَكُمْ كَاتِبٌ بِالْعَدْلِ ۚ وَلَا يَأْبَ كَاتِبٌ أَن يَكْتُبَ كَمَا عَلَّمَهُ اللَّهُ ۚ فَلْيَكْتُبْ وَلْيُمْلِلِ الَّذِي عَلَيْهِ الْحَقُّ وَلْيَتَّقِ اللَّهَ رَبَّهُ وَلَا يَبْخَسْ مِنْهُ شَيْئًا ۚ فَإِن كَانَ الَّذِي عَلَيْهِ الْحَقُّ سَفِيهًا أَوْ ضَعِيفًا أَوْ لَا يَسْتَطِيعُ أَن يُمِلَّ هُوَ فَلْيُمْلِلْ وَلِيُّهُ بِالْعَدْلِ ۚ وَاسْتَشْهِدُوا شَهِيدَيْنِ مِن رِّجَالِكُمْ ۖ فَإِن لَّمْ يَكُونَا رَجُلَيْنِ فَرَجُلٌ وَامْرَأَتَانِ مِمَّن تَرْضَوْنَ مِنَ الشُّهَدَاءِ أَن تَضِلَّ إِحْدَاهُمَا فَتُذَكِّرَ إِحْدَاهُمَا الْأُخْرَىٰ ۚ وَلَا يَأْبَ الشُّهَدَاءُ إِذَا مَا دُعُوا ۚ وَلَا تَسْأَمُوا أَن تَكْتُبُوهُ صَغِيرًا أَوْ كَبِيرًا إِلَىٰ أَجَلِهِ ۚ ذَٰلِكُمْ أَقْسَطُ عِندَ اللَّهِ وَأَقْوَمُ لِلشَّهَادَةِ وَأَدْنَىٰ أَلَّا تَرْتَابُوا

282. ఓ విశ్వాసులారా! మీరు పరస్పరం ఒక నిర్ణీతకాలం కొరకు అప్పు తీసుకున్నప్పుడు, దానిని వ్రాసిపెట్టుకోండి.[3] మరియు మీలో పత్రం వ్రాసేవాడు, న్యాయంగా వ్రాయాలి. మరియు వ్రాసేవాడు నిరాకరించకుండా, అల్లాహ్ నేర్పినట్లు వ్రాయాలి. ఋణగ్రహీత అల్లాహ్‌కు భయపడి, నిర్ణీత షరతులను తగ్గించకుండా, చెప్పి వ్రాయించాలి. ఋణగ్రహీత అల్పజ్ఞాని లేక సామర్థ్యం లేనివాడు లేక బలహీనుడు మరియు తాను చెప్పి వ్రాయించలేనివాడైతే, అతని సంరక్షకుడు న్యాయంగా వ్రాయించాలి. మరియు మీలో ఇద్దరు మగవారిని సాక్ష్యమివ్వటానికి సాక్షులుగా ఉంచుకోండి. ఇద్దరు పురుషులు దొరకని పక్షమున ఒక పురుషుడు మరియు మీకు సమ్మతమైన ఇద్దరు స్త్రీలను సాక్షులుగా

---

1. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 687.
2. ఇబ్నె 'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం: 'ఇది దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై అవతరింపజేయబడిన చివరి ఆయత్ ('స. బు'ఖారీ మరియు ఫ'త్'హ్ అల్-బారీ).
3. ఈ ఆయత్ ఖుర్ఆన్‌లోని అన్ని ఆయత్‌ల కంటే పెద్దది. దీనిని ఆయతే దైన్ అంటారు. అప్పు ఇచ్చి పుచ్చుకోవడం ఎంతో ముఖ్య విషయం. 'హదీస్'లలో: వడ్డీ దొరకదని అప్పు ఇవ్వడం మానుకోకూడదని మరియు అప్పు ఇచ్చేవానికి ఎంతో పుణ్యముందని పేర్కొనబడింది. కాని, ఇచ్చేవానికి అతని సొమ్ము తిరిగి రాగలదనే నమ్మకం కూడా ఉండాలి. దానికి మూడు విషయాలు సూచించబడ్డాయి. 1) దాని గడువు నిర్ణయించుకోవాలి. 2) దానిని వ్రాయించుకోవాలి. 3) ఇద్దరు ముస్లిం పురుషులు లేక ఒక ముస్లిం పురుషుడు మరియు ఇద్దరు ముస్లిం స్త్రీలను సాక్షులుగా పెట్టుకోవాలి.

www.Quranpdf.blogspot.in

إِلَّا أَن تَكُونَ تِجَارَةً حَاضِرَةً تُدِيرُونَهَا بَيْنَكُمْ فَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَلَّا تَكْتُبُوهَا ۗ وَأَشْهِدُوا إِذَا تَبَايَعْتُمْ ۚ وَلَا يُضَارَّ كَاتِبٌ وَلَا شَهِيدٌ ۚ وَإِن تَفْعَلُوا فَإِنَّهُ فُسُوقٌ بِكُمْ ۗ وَاتَّقُوا اللَّهَ ۖ وَيُعَلِّمُكُمُ اللَّهُ ۗ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٢٨٢﴾

తీసుకోండి. (ఎందుకంటే) వారిలో ఒకామె మరచిపోతే, రెండవ స్త్రీ ఆమెకు జ్ఞాపకం చేయించవచ్చు. మరియు పిలువబడి నప్పుడు సాక్షులు, సాక్ష్య మివ్వటానికి నిరాకరించకూడదు. మరియు వ్యవహారం చిన్నదైనా పెద్దదైనా దానిని గడువు నిర్ణయంతోపాటు వ్రాసిపెట్ట టానికి అశ్రద్ధచూపకూడదు. అల్లాహ్ దృష్టిలో ఇది న్యాయసమ్మతమైనది మరియు స్థిరమైన సాక్ష్యంగా తోడ్పడుతుంది మరియు ఏ విధమైన సందేహాలకు అవకాశం లేకుండా చేస్తుంది. కాని, మీరు అప్పటికప్పుడు ఇచ్చి పుచ్చుకొనే (సాధారణ) లావాదేవీలు చేస్తున్నపుడు వ్రాయకున్నా దోషంలేదు. కాని, వ్యాపార వ్యవహారాలు నిర్ణయించేటప్పుడు సాక్షులను పెట్టుకోండి. కాని వ్రాసేవానికి గానీ, సాక్షులకు గానీ ఏ విధమైన హాని జరుగకూడదు. ఒకవేళ అలా జరిగితే! నిశ్చయంగా, అది మీకు పాపం. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు ఇది అల్లాహ్ మీకు నేర్పుతున్నాడు. మరియు అల్లాహ్‌కు ప్రతిదాని జ్ఞానం ఉంది. (3/8)

وَإِن كُنتُمْ عَلَىٰ سَفَرٍ وَلَمْ تَجِدُوا كَاتِبًا فَرِهَانٌ مَّقْبُوضَةٌ ۖ فَإِنْ أَمِنَ بَعْضُكُم بَعْضًا فَلْيُؤَدِّ الَّذِي اؤْتُمِنَ أَمَانَتَهُ وَلْيَتَّقِ اللَّهَ رَبَّهُ ۗ وَلَا تَكْتُمُوا الشَّهَادَةَ ۚ وَمَن يَكْتُمْهَا فَإِنَّهُ آثِمٌ قَلْبُهُ ۗ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ عَلِيمٌ ﴿٢٨٣﴾

283. * మరియు మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు, (పత్రం) వ్రాసే వాడు దొరకని పక్షంలో సొమ్మును కుదువ పెట్టుకోవచ్చు.[1] మీకు ఒకరిపై ఒకరికి నమ్మకం ఉంటే నమ్మకంగా ఇచ్చిన దానిని (అప్పును) తిరిగి అతడు వాపసుచేయాలి. మరియు తన ప్రభువైన అల్లాహ్ యందు భయభక్తులు కలిగి

1. తాకట్టు యొక్క ఉద్దేశం, కేవలం అప్పు ఇచ్చేవాడి సొమ్ము తిరిగి అతనికి దొరుకు తుందనే యథార్థానికే! అతనికి తాకట్టు పెట్టుకొన్న వస్తువును ఉపయోగించుకునే హక్కు లేదు. అది వడ్డీ అవుతుంది. కాని తాకట్టు పెట్టుకున్న వస్తువుపై ఆదాయం వస్తే దానినుండి దాని ఖర్చుతీసి మిగిలింది దాని యజమానికి ఇవ్వాలి. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-3, 'హ. నం. 685.

www.Quranpdf.blogspot.in

ఉండాలి. మరియు మీరు సాక్ష్యాన్ని (ఎన్నడూ) దాచకండి. మరియు (సాక్ష్యాన్ని) దాచేవాని హృదయం పాపభరితమైనది. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَاِنْ تُبْدُوْا مَا فِيْٓ اَنْفُسِكُمْ اَوْ تُخْفُوْهُ يُحَاسِبْكُمْ بِهِ اللّٰهُ ؕ فَيَغْفِرُ لِمَنْ يَّشَآءُ وَيُعَذِّبُ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٢٨٤﴾

284. ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌దే! మీరు మీ మనస్సులలో ఉన్నది, వెలుబుచ్చినా లేక దాచినా అల్లాహ్ మీ నుంచి దాని లెక్క తీసుకుంటాడు.[1] మరియు ఆయన తాను కోరినవానిని క్షమిస్తాడు మరియు తాను కోరినవానిని శిక్షిస్తాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

اٰمَنَ الرَّسُوْلُ بِمَآ اُنْزِلَ اِلَيْهِ مِنْ رَّبِّهٖ وَالْمُؤْمِنُوْنَ ؕ كُلٌّ اٰمَنَ بِاللّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَكُتُبِهٖ وَرُسُلِهٖ ۟ لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ مِّنْ رُّسُلِهٖ ۟ وَقَالُوْا سَمِعْنَا وَاَطَعْنَا غُفْرَانَكَ رَبَّنَا وَاِلَيْكَ الْمَصِيْرُ ﴿٢٨٥﴾

285. ఈ ప్రవక్త తన ప్రభువు తరఫునుండి, తనపై అవతరింపజేయబడిన దానిని విశ్వసించాడు[2] మరియు (అదేవిధంగా) విశ్వాసులు కూడా (విశ్వసించారు). వారంతా అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించారు. వారంటారు:

---

1. ఈ ఆయత్ అవతరింపజేయబడినపుడు స'హాబీలు దైవప్రవక్త ('స'అస) దగ్గర హాజరై ఇలా విన్నవించుకున్నారు: ''ఓ ప్రవక్తా ('స'అస)! నమా'జ్ ఉపవాసం, 'జకాత్ మరియు జిహాద్ మా శక్తికి మించినవి కావు. కాని మనస్సులో పుట్టే ఆలోచనలపై మాకు అదుపులేదు కదా! అయినా అల్లాహుతా'ఆలా వాటి లెక్క తీసుకుంటానని అంటున్నాడు కదా!'' అప్పుడు దైవప్రవక్త ('స'అస) ఇలా సెలవిచ్చారు: ''మీరిప్పుడు కేవలం విన్నాము మరియు విధేయుల మయ్యాము.'' అని మాత్రమే అనండి. అప్పుడు అల్లాహ్ (సు.తా.) ఈ ఆయత్ అవతరింపజేశాడు: ''అల్లాహ్ ఏ ప్రాణిపైననూ దానిశక్తికి మించిన భారంవేయడు.'' (ఇబ్నె-కసీ'ర్, ఫ'త్హ్ అల్-ఖదీర్). దీనిని గురించి ఇంకా ఈ 'హదీస్' కూడా ఉంది: ''అల్లాహుతా'ఆలా నా ఉమ్మత్ వారి మనస్సులలో వచ్చిన విషయాలను క్షమిస్తాడు. కాని నాలుకతో పలికిన దానిని మరియు అమలుపరచిన దానిని లెక్కలోకి తీసుకుంటాడు.'' (బు'ఖారీ, ముస్లిం).

ఇమామ్ ఇబ్నె-జరీర్ 'తబరీ (ర'హ్మ) ఈ విధంగా అన్నారు: ''అల్లాహ్ (సు.తా.) లెక్క పెట్టిన ప్రతి దానికి శిక్షించనవసరంలేదు. ఆయన తానుకోరిన వారిని క్షమిస్తాడు కూడాను.''

2. ఈ చివరి రెండు ఆయత్‌లు ఎంతో ఘనత గలవి. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ఎవరైనా రాత్రి ఈ రెండు ఆయత్‌లను చదివితే చాలు. ('స. బు'ఖారీ, పుస్తకం-5, 'హదీస్' నం. 345). అంటే అల్లాహ్ (సు.తా.) అతనిని రక్షిస్తాడు. మరొక 'హదీస్'లో మేరాజ్ రాత్రిలో దైవప్రవక్త ('స'అస)కు దొరికిన మూడు విషయాలలో ఒకటి, ఈ రెండు ఆయతులు. ('స.ముస్లిం).

www.Quranpdf.blogspot.in

''మేము ఆయన ప్రవక్తల మధ్య ఎలాంటి భేదభావాలను చూపము. మరియు మేము (ఆదేశం) విన్నాము మరియు దానిని శిరసావహించాము, నీ క్షమాభిక్షను అర్థిస్తున్నాము, ఓ మా ప్రభూ! మా గమ్యస్థానం నీ వైపుకే ఉంది.

لَا يُكَلِّفُ اللّٰهُ نَفْسًا اِلَّا وُسْعَهَا ؕ لَهَا مَا كَسَبَتْ
وَعَلَيْهَا مَا اكْتَسَبَتْ ؕ رَبَّنَا لَا تُؤَاخِذْنَآ اِنْ
نَّسِيْنَآ اَوْ اَخْطَاْنَا ۚ رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَآ اِصْرًا
كَمَا حَمَلْتَهٗ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِنَا ۚ رَبَّنَا وَلَا
تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهٖ ۚ وَاعْفُ عَنَّا
وَاغْفِرْ لَنَا وَارْحَمْنَا اَنْتَ مَوْلٰىنَا فَانْصُرْنَا
عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ ۝

286. ''అల్లాహ్, ఏ ప్రాణి పైననూ దాని శక్తికి మించిన భారం వేయడు. తాను సంపాదించిన (పుణ్యఫలితం) దానికి లభిస్తుంది మరియు తాను చేసిన దుష్కర్మల శిక్ష అది అనుభవిస్తుంది. ఓ మా ప్రభూ! మేము మరచినా లేక తప్పు చేసినా మమ్మల్ని పట్టకు! ఓ మా ప్రభూ! పూర్వం వారిపై మోపినట్టి భారం మాపై మోపకు. ఓ మా ప్రభూ! మేము సహించలేని భారం మాపై వేయకు. మమ్మల్ని మన్నించు, మమ్మల్ని క్షమించు మరియు మమ్మల్ని కరుణించు. నీవే మా సంరక్షకుడవు, కావున సత్యతిరస్కారులకు విరుద్ధంగా మాకు విజయం (సహాయం) నొసంగు.''

www.Quranpdf.blogspot.in

3. సూరహ్ ఆల 'ఇమ్రాన్

سُورَةُ آلِ عِمْرَان

ఆల 'ఇమ్రాన్: ఇమ్రాన్ పరివారం. ఈ విషయాలు (**33-35**) ఆయత్‌లలో ఉన్నాయి. ఇది మదీనాలో అవతరింపజేయబడిన రెండవ లేక మూడవ సూరహ్. ఇందులో **200** ఆయతులున్నాయి. దీని మొదటి 83 ఆయత్‌లలో నజ్రాన్ నుండి 9వ హిజ్రీలో వచ్చిన క్రైస్తవ రాయబారులతో జరిగిన వాదోపవాదాల వివరాలున్నాయి. ఇందులో 2వ హి. రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధం (121-148) మరియు 3వ హి. షవ్వాల్ నెలలో జరిగిన ఉ'హుద్ యుద్ధం యొక్క విషయాలు (149-180), కూడా ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓمّٓ ۝١

1. అలిఫ్-లామ్-మీమ్.

اللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ الْحَيُّ الْقَيُّوْمُ ۝٢

2. అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు. ఆయన నిత్యుడు, విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు.[1]

نَزَّلَ عَلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ وَاَنْزَلَ التَّوْرٰىةَ وَالْاِنْجِيْلَ ۝٣

3. ఆయన, సత్యమైన ఈ దివ్యగ్రంథాన్ని (ఓ ము'హమ్మద్!) నీపై అవతరింపజేశాడు. ఇది పూర్వం అవతరింపజేయబడిన గ్రంథాలలో నుండి (మిగిలివున్న సత్యాన్ని) ధృవపరుస్తోంది.[2] మరియు ఆయనే తౌరాత్‌ను మరియు ఇంజీలును[3]

---

1. చూడండి, 2:255.

2. చూడండి, 5:46, 48. 61:6.

3. ఇక్కడ (ఖుర్ఆన్‌లో) పేర్కొనబడిన ఇంజీల్ మరియు తౌరాత్ గ్రంథాలు అంటే 'ఈసా ('అ.స.) మరియు మూసా ('అ.స.)లపై అవతరింపజేయబడిన దివ్యగ్రంథాలు అని అర్థం. ఆ అసలు దివ్యగ్రంథాలు ఇప్పుడు ప్రపంచంలో లేవు. ఇప్పుడు ప్రపంచంలో ఉన్న అత్యంత ప్రాచీన బైబిల్‌గ్రంథాలు, గ్రీక్‌భాషలో ఉన్న బ్రిటిష్ మ్యూజియంలోని Codex Sinaiticus, Codex Alexandrinus మరియు రోమ్‌లోని వాటికాన్ లైబ్రరీలో ఉన్న Codex Vaticanus. ఇవి 'ఈసా ('అ.స.) పైకి సజీవులుగా ఎత్తుకోబడిన దాదాపు నాలుగు వందల సంవత్సరాల తరువాత, గ్రీక్ భాషలో వ్రాయబడ్డాయి. మూసా మరియు 'ఈసా ('అలైహిమ్.స.)లపై అవతరింపజేయబడిన తౌరాత్ మరియు ఇంజీల్ గ్రంథాల భాష గ్రీకు కాదు. వారి మతాచారులు / విద్వాంసులు, వాటిలో ఇంత వరకు, ఎన్నో సార్లు, ఎన్నో మార్పులు చేస్తూ వచ్చారు. ఈ రోజు వాడుకలో ఉన్న బైబిల్‌లలో, ఆ ప్రవక్తల కొన్ని ప్రవచనాలు మరియు అసలు దివ్య ఆవిష్కృతులైన కొన్ని అంశాలు - వారి మతాచారులు / విద్వాంసులు వ్రాసిన రూపంలో - ఉన్నాయి. కాబట్టి దివ్య ఖుర్ఆన్ సూచించేది ఆ ప్రవకలపై అవతరింపజేయబడిన ప్రవచనాలను మాత్రమే కానీ ఈ రోజు వాడుకలో ఉన్న

www.Quranpdf.blogspot.in

అవతరింపజేశాడు -

مِن قَبْلُ هُدًى لِّلنَّاسِ وَأَنزَلَ الْفُرْقَانَ ۗ إِنَّ الَّذِينَ كَفَرُوا بِآيَاتِ اللَّهِ لَهُمْ عَذَابٌ شَدِيدٌ ۗ وَاللَّهُ عَزِيزٌ ذُو انتِقَامٍ ④

4. దీనికి ముందు - ప్రజలకు సన్మార్గం చూపటానికి. మరియు (సత్యాసత్యాలను విశదీకరించే) ఈ గీటురాయిని కూడా అవతరింపజేశాడు.[1] నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ ఆజ్ఞలను తిరస్కరిస్తారో వారికి కఠిన శిక్ష ఉంటుంది. మరియు అల్లాహ్ సర్వశక్తి మంతుడు, ప్రతీకారం తీర్చుకోగల వాడు.

إِنَّ اللَّهَ لَا يَخْفَىٰ عَلَيْهِ شَيْءٌ فِي الْأَرْضِ وَلَا فِي السَّمَاءِ ⑤

5. నిశ్చయంగా, భూమిలో గానీ మరియు ఆకాశాలలో గానీ, అల్లాహ్‌కు గోప్యంగా ఉన్నది ఏదీలేదు.

هُوَ الَّذِي يُصَوِّرُكُمْ فِي الْأَرْحَامِ كَيْفَ يَشَاءُ ۚ لَا إِلَٰهَ إِلَّا هُوَ الْعَزِيزُ الْحَكِيمُ ⑥

6. ఆయన తన ఇష్టానుసారంగా మిమ్మల్ని (మాతృ) గర్భాలలో తీర్చిదిద్దుతాడు.[2] ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

هُوَ الَّذِي أَنزَلَ عَلَيْكَ الْكِتَابَ مِنْهُ آيَاتٌ مُّحْكَمَاتٌ هُنَّ أُمُّ الْكِتَابِ وَأُخَرُ مُتَشَابِهَاتٌ ۖ فَأَمَّا الَّذِينَ فِي قُلُوبِهِمْ زَيْغٌ فَيَتَّبِعُونَ مَا تَشَابَهَ مِنْهُ ابْتِغَاءَ الْفِتْنَةِ وَابْتِغَاءَ تَأْوِيلِهِ ۗ وَمَا يَعْلَمُ تَأْوِيلَهُ إِلَّا اللَّهُ ۗ وَالرَّاسِخُونَ فِي الْعِلْمِ

7. ఆయన (అల్లాహ్)యే నీపై (ఓ ము'హమ్మద్!) ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) అవతరింపజేశాడు, ఇందులో కొన్ని స్పష్టమైన అర్థమిచ్చే ఆయతులు (ము'హ్‌కమాత్) ఉన్నాయి. అవి ఈ గ్రంథానికి మూలాలు. మరికొన్ని అస్పష్టమైనవి (ముతషాబిహాత్) ఉన్నాయి.[3] కావున తమ హృదయాలలో వక్రత

బైబిల్ (Revised) Authorized King James Versionను కాదు. చూడండి, 4:136, 5:47.

1. చూడండి, 2:53.

2. ము'సవ్విరు (అల్-ము'సవ్విరు): The Fashioner. రూపమిచ్చేవాడు. తాను కోరిన విధంగా తన సృష్టి రూపాన్ని తీర్చిదిద్దేవాడు. చూడండి, 59:24. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

3. ము'హ్‌కమాతున్: అంటే,అల్లాహుతా'ఆలా ఆజ్ఞలను, ఆయన నిషేధించిన వాటిని, 'హలాల్ చేసిన వాటిని, కథలను మొదలైనవాటిని స్పష్టంగా తెలియజేసే ఆయతులు. ఈ ఆయతుల భావం స్పష్టంగా ఉంటుంది. ఇవి దివ్యగ్రంథ పునాదులు. వీటిని ఉమ్ముల్-కితాబ్ అని అంటారు. ఏ ఆయతుల అర్థంలో సంశయానికి తావుఉంటుందో వాటిని ముతషాబిహాతున్ అంటారు. ఏ విషయాలైతే మానవ ఇంద్రియాలకు అతీతంగా ఉన్నాయో వాటిని వివరించటానికి, వాటికి దగ్గరగా పోలికవున్న, గోచర విషయాలకు మానవభాషలో లభించే పదాలు ఉపయోగించబడిన

www.Quranpdf.blogspot.in

يَقُولُونَ اٰمَنَّا بِهٖۙ كُلٌّ مِّنْ عِنْدِ رَبِّنَاۚ وَمَا يَذَّكَّرُ اِلَّاۤ اُولُوا الْاَلْبَابِ ۝

ఉన్నవారు, సంక్షోభాన్ని రేకెత్తించటానికి మరియు గూఢార్థాలను అపేక్షించి ఎల్లప్పుడూ అస్పష్టమైన వాటి వెంటపడతారు. వాటి అసలు అర్థం అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ తెలియదు. కానీ, పరిపక్వ జ్ఞానం గలవారు: "మేము దీనిని విశ్వసించాము, ప్రతి ఒక్కటీ మా ప్రభువువద్ద నుండి వచ్చినదే!" అని అంటారు. జ్ఞాన వంతులు తప్ప ఇతరులు వీటిని గ్రహించలేరు.

رَبَّنَا لَا تُزِغْ قُلُوْبَنَا بَعْدَ اِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِنْ لَّدُنْكَ رَحْمَةًۚ اِنَّكَ اَنْتَ الْوَهَّابُ ۝

8. (వారు ఇలా అంటారు): "ఓ మా ప్రభూ! మాకు సన్మార్గం చూపిన తరువాత మా హృదయాలను వక్రమార్గం వైపునకు పో నివ్వకు. మరియు మాపై నీ కారుణ్యాన్ని ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వవర ప్రదాతవు (సర్వప్రదుడవు).[1]

رَبَّنَاۤ اِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَّا رَيْبَ فِيْهِؕ اِنَّ اللّٰهَ لَا يُخْلِفُ الْمِيْعَادَ ۝

9. "ఓ మా ప్రభూ! నిశ్చయంగా నీవే మానవులందరినీ, నిస్సందేహంగా రాబోయే, ఆ దినమున సమావేశపరచేవాడవు.[2] నిశ్చయంగా, అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగంచేయడు."

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا لَنْ تُغْنِيَ عَنْهُمْ اَمْوَالُهُمْ وَلَاۤ اَوْلَادُهُمْ مِّنَ اللّٰهِ شَيْـًٔاؕ وَاُولٰٓئِكَ هُمْ وَقُوْدُ النَّارِۙ ۝

10. నిశ్చయంగా, సత్యతిరస్కారులైన వారికి వారి ధనం గానీ, వారి సంతానం గానీ, అల్లాహ్‌కు ప్రతికూలంగా ఏ మాత్రం పనికి రావు. మరియు ఇలాంటి వారే నరకాగ్నికి ఇంధనమయ్యేవారు.

كَدَاْبِ اٰلِ فِرْعَوْنَۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْؕ كَذَّبُوْا

11. వారి ముగింపు ఫిర్'ఔను జాతి మరియు వారికి ముందున్న వారివలే ఉంటుంది. వారు మా

ఆయతులు. ఉదా: స్వర్గం, నరకం మొదలైనవి. కావున మానవుడు ముతషాబిహాత్‌లను చదివేటప్పుడు వాటిని ము'హ్కమాత్‌ల వెలుగులో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి. ఎందుకంటే ఖుర్ఆన్ వాటిని ఉమ్ముల్ కితాబ్ - గ్రంథమూలాలు, అన్నది.

1. అల్-వహ్హాబ్: Bestower. సర్వవర ప్రదాత, సర్వప్రదుడు, పరమదాత, ఉదారంగా దానంచేసేవాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. ఇంకా చూడండి, 38:35, 38:9.
2. జామి'ఉ (అల్-జామి'ఉ): The collector of the created beings for the Day of Reckoning. సమావేశపరచేవాడు, ప్రోగుచేసేవాడు, కూడబెట్టేవాడు. పై రెండు అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు. ఇంకా చూడండి, 4:140, 77:38.

www.Quranpdf.blogspot.in

بِاٰيٰتِنَا ۚ فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ۗ وَاللّٰهُ شَدِيْدُ
الْعِقَابِ ﴿١١﴾

సూచన (ఆజ్ఞ)లను తిరస్కరించారు, కాబట్టి అల్లాహ్ వారి పాపాల ఫలితంగా, వారిని పట్టుకున్నాడు. మరియు అల్లాహ్ శిక్ష విధించటంలో చాలా కఠినుడు.

قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْا سَتُغْلَبُوْنَ وَتُحْشَرُوْنَ اِلٰى
جَهَنَّمَ ۗ وَبِئْسَ الْمِهَادُ ﴿١٢﴾

12. (ఓ ప్రవక్తా!) సత్యాన్ని తిరస్కరించిన వారితో అను: "మీరు త్వరలోనే లొంగదీయ బడి నరకంలో జమచేయబడతారు. మరియు అది అతిచెడ్డ విరామస్థలము!"

قَدْ كَانَ لَكُمْ اٰيَةٌ فِيْ فِئَتَيْنِ الْتَقَتَا ۗ فِئَةٌ تُقَاتِلُ
فِيْ سَبِيْلِ اللّٰهِ وَاُخْرٰى كَافِرَةٌ يَّرَوْنَهُمْ مِّثْلَيْهِمْ رَاْيَ
الْعَيْنِ ۗ وَاللّٰهُ يُؤَيِّدُ بِنَصْرِهٖ مَنْ يَّشَاۤءُ ۗ اِنَّ فِيْ
ذٰلِكَ لَعِبْرَةً لِّاُولِى الْاَبْصَارِ ﴿١٣﴾

13. వాస్తవానికి (బద్ర్ యుద్ధరంగంలో) మార్కొనిన ఆ రెండు వర్గాలలో మీకు ఒక సూచన ఉంది. ఒక వర్గం అల్లాహ్ మార్గంలో పోరాడేది మరియు రెండవది సత్య తిరస్కారులది. వారు (విశ్వాసులు) వారిని (సత్య తిరస్కారులను) రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు తమ కళ్ళారా చూశారు. మరియు అల్లాహ్ తాను కోరిన వారిని తన సహాయం (విజయం)తో బలపరుస్తాడు. నిశ్చయంగా, దూరదృష్టి గలవారికి ఇందులో ఒక గుణపాఠ ముంది.[1]

زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ مِنَ النِّسَاۤءِ
وَالْبَنِيْنَ وَالْقَنَاطِيْرِ الْمُقَنْطَرَةِ مِنَ الذَّهَبِ
وَالْفِضَّةِ وَالْخَيْلِ الْمُسَوَّمَةِ وَالْاَنْعَامِ وَالْحَرْثِ ۗ
ذٰلِكَ مَتَاعُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَاللّٰهُ عِنْدَهٗ حُسْنُ
الْمَاٰبِ ﴿١٤﴾

14. స్త్రీలు, సంతానం మరియు కూర్చి పెట్టిన వెండి బంగారు రాసులు, మేలు జాతి గుర్రాలు, పశువులు, పొలాలు మొదలైన మనోహరమైన వస్తువుల ప్రేమ ప్రజలకు ఆకర్షణీయంగా చేయబడింది.[2] ఇదంతా ఇహలోక జీవనభోగం. కానీ, అసలైన గమ్యస్థానం అల్లాహ్ వద్దనే ఉంది. (1/2)

قُلْ اَؤُنَبِّئُكُمْ بِخَيْرٍ مِّنْ ذٰلِكُمْ ۗ لِلَّذِيْنَ اتَّقَوْا عِنْدَ

15. * ఇలా చెప్పు: "ఏమీ? వాటి

---

1. చూడండి, 8:44. ఇది 2వ హిజ్రీ శకంలో రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధ విషయం. ఆ యుద్ధంలో ముస్లింలు దాదాపు 313 మంది ఉన్నారు. మరియు మక్కా ముష్రికులు వేయి మంది ఉన్నారు. ఇది ముస్లింల మరియు ముష్రిక్ ఖురైషుల మధ్య జరిగిన మొదటి యుద్ధం. ఖురైషులు ఎంతో యుద్ధ సామగ్రి తీసుకొని వచ్చారు. ముస్లింలు పోరాటకు సిద్ధపడి రాకపోయినప్పటికీ, వారికి అల్లాహ్ (సు.తా.) సహాయం లభించి, గెలుపొందారు.

2. చూడండి, 18:7.

www.Quranpdf.blogspot.in

رَبِّهِمْ جَنّٰتٌ تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَاَزْوَاجٌ مُّطَهَّرَةٌ وَّرِضْوَانٌ مِّنَ اللّٰهِ ۗ وَاللّٰهُ بَصِيْرٌۢ بِالْعِبَادِ ۚ﴿١٥﴾

కంటే ఉత్తమమైన వాటిని నేను మీకు తెలుపనా? దైవభీతి గలవారికి, వారి ప్రభువు వద్ద స్వర్గ వనాలున్నాయి. వాటి క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి, అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు మరియు వారికి అక్కడ పవిత్ర సహవాసులు (అ'జ్వాజ్) ఉంటారు మరియు వారికి అల్లాహ్ ప్రసన్నత లభిస్తుంది." మరియు అల్లాహ్ తన దాసులను కనిపెట్టుకొని ఉంటాడు.

اَلَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَآ اِنَّنَآ اٰمَنَّا فَاغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَقِنَا عَذَابَ النَّارِ ﴿١٦﴾

16. ఎవరైతే: "ఓ మా ప్రభూ! మేము నిశ్చయంగా విశ్వసించాము, కావున మా తప్పులను క్షమించు మరియు నరకాగ్ని నుండి మమ్మల్ని తప్పించు." అని పలుకుతారో!

اَلصّٰبِرِيْنَ وَالصّٰدِقِيْنَ وَالْقٰنِتِيْنَ وَالْمُنْفِقِيْنَ وَالْمُسْتَغْفِرِيْنَ بِالْاَسْحَارِ ﴿١٧﴾

17. (అలాంటి వారే!) సహనశీలురు, సత్యవంతులు మరియు వినయవిధేయతలు గలవారు, దానపరులు మరియు వేకువ జామున[1] తమ పాపాలకు క్షమాపణ వేడుకునే వారు.

شَهِدَ اللّٰهُ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۙ وَالْمَلٰٓئِكَةُ وَاُولُوا الْعِلْمِ قَآئِمًاۢ بِالْقِسْطِ ۗ لَآ اِلٰهَ اِلَّا هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿١٨﴾

18. నిశ్చయంగా, ఆయన తప్ప మరొక ఆరాధ్యనీయుడు లేడని, అల్లాహ్, దేవదూతలు మరియు జ్ఞానవంతులు సాక్ష్యమిచ్చారు; ఆయనే న్యాయ పరిరక్షకుడు.[2] ఆయన తప్ప మరొక ఆరాధ్యనీయుడు లేడు! ఆయన సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

اِنَّ الدِّيْنَ عِنْدَ اللّٰهِ الْاِسْلَامُ ۗ وَمَا اخْتَلَفَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ اِلَّا مِنْۢ بَعْدِ مَا جَآءَهُمُ الْعِلْمُ بَغْيًاۢ بَيْنَهُمْ ۗ وَمَنْ يَّكْفُرْ بِاٰيٰتِ اللّٰهِ فَاِنَّ

19. నిశ్చయంగా, అల్లాహ్‌కు సమ్మతమైన ధర్మం కేవలం అల్లాహ్‌కు విధేయులవటం (ఇస్లాం) మాత్రమే.[3] కాని పూర్వ గ్రంథప్రజలు పరస్పర ఈర్ష్యతో, వారికి జ్ఞానం లభించిన

---

1. చూడండి, 51:18.

2. ఖాయిమన్ బిల్‌ఖి'స్త్: Maintains His creation in justice. న్యాయ పరిరక్షకుడు, అల్-ముఖ్సి'త్: (సేకరించబడిన పదం) The Equitable, Justly. నిష్పక్షపాతుడు, న్యాయవంతుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

3. చూడండి, 3:85 మరియు 7:158, 25:1.

www.Quranpdf.blogspot.in

اللّٰهَ سَرِيعُ الْحِسَابِ ﴿١٩﴾

తరువాతనే భేదాభిప్రాయాలకు లోనయ్యారు. మరియు ఎవరైతే అల్లాహ్ సూచనలను తిరస్కరిస్తారో! వారు నిశ్చయంగా, అల్లాహ్ లెక్కతీసుకోవటంలో అతి శీఘ్రుడు (అని తెలుసుకోవాలి).

فَإِنْ حَاجُّوكَ فَقُلْ أَسْلَمْتُ وَجْهِيَ لِلّٰهِ وَمَنِ
اتَّبَعَنِ ۗ وَقُلْ لِلَّذِينَ أُوتُوا الْكِتَابَ
وَالْأُمِّيِّينَ أَأَسْلَمْتُمْ ۚ فَإِنْ أَسْلَمُوا فَقَدِ
اهْتَدَوْا ۖ وَإِنْ تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْكَ الْبَلَاغُ ۗ وَاللّٰهُ
بَصِيرٌ بِالْعِبَادِ ﴿٢٠﴾

20. (ఓ ప్రవక్తా!) వారు నీతో వివాదమాడితే ఇట్లను: "నేనూ మరియు నా అనుచరులు అల్లాహ్ ప్రీతి పొందటానికి ఆయనకు సంపూర్ణంగా విధేయు (ముస్లిము)ల మయ్యాము." మరియు గ్రంథ ప్రజలతో మరియు నిరక్షర్యరాస్యులతో (చదువు రాని అరబ్బులతో): "ఏమీ? మీరు కూడా విధేయులయ్యారా?" అని అడుగు. వారు విధేయు లైతే సన్మార్గం పొందిన వారవుతారు. కాని ఒకవేళ వారు వెనుదిరిగితే, నీ బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయటం మాత్రమే! మరియు అల్లాహ్ తన దాసులను కనిపెట్టుకొని ఉంటాడు.[1]

إِنَّ الَّذِينَ يَكْفُرُونَ بِآيَاتِ اللّٰهِ وَيَقْتُلُونَ
النَّبِيِّينَ بِغَيْرِ حَقٍّ وَيَقْتُلُونَ الَّذِينَ
يَأْمُرُونَ بِالْقِسْطِ مِنَ النَّاسِ فَبَشِّرْهُمْ
بِعَذَابٍ أَلِيمٍ ﴿٢١﴾

21. నిశ్చయంగా, అల్లాహ్ ఆదేశా (ఆయాత్)లను తిరస్కరించే వారికి మరియు ఆయన ప్రవక్తలను అన్యాయంగా చంపేవారికి మరియు న్యాయసమ్మతంగా వ్యవహరించమని బోధించే ప్రజలను చంపేవారికి, బాధాకరమైన శిక్ష ఉన్నదని తెలియజెయ్యి.

أُولَٰئِكَ الَّذِينَ حَبِطَتْ أَعْمَالُهُمْ فِي
الدُّنْيَا وَالْآخِرَةِ وَمَا لَهُمْ مِنْ نَاصِرِينَ ﴿٢٢﴾

22. అలాంటి వారి కర్మలు ఇహలోక మందును మరియు పరలోకమందును వృథా అవుతాయి. మరియు వారికి సహాయకులు ఎవ్వరూ ఉండరు.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِنَ الْكِتَابِ
يُدْعَوْنَ إِلَىٰ كِتَابِ اللّٰهِ لِيَحْكُمَ بَيْنَهُمْ ثُمَّ يَتَوَلَّىٰ
فَرِيقٌ مِنْهُمْ وَهُمْ مُعْرِضُونَ ﴿٢٣﴾

23. ఏమీ? గ్రంథంలోని కొంతభాగం పొందినవారి పరిస్థితి ఎలాఉందో నీవు గమనించలేదా? వారి మధ్య తీర్పు చేయటానికి, అల్లాహ్ గ్రంథం వైపునకు రండి అని, వారిని

1. చూడండి, 2:96, 3:85.

www.Quranpdf.blogspot.in

ఆహ్వానించినపుడు, వారిలోని ఒక వర్గంవారు విముఖులై, వెనుదిరిగిపోతారు.

ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا لَن تَمَسَّنَا النَّارُ إِلَّا أَيَّامًا مَّعْدُودَاتٍ ۖ وَغَرَّهُمْ فِي دِينِهِم مَّا كَانُوا يَفْتَرُونَ ﴿٢٤﴾

24. వారు అలా చేయటానికి కారణం వారు: ''నరకాగ్ని కొన్ని దినాలు మాత్రమే మమ్మల్ని తాకుతుంది.'' అని అనటం. మరియు వారు కల్పించుకున్న అపోహాయే వారిని తమ ధర్మ విషయంలో మోసపుచ్చింది.[1]

فَكَيْفَ إِذَا جَمَعْنَاهُمْ لِيَوْمٍ لَّا رَيْبَ فِيهِ وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٥﴾

25. నిస్సందేహంగా, రాబోయే ఆ (పునరుత్థాన) దినమున, మేము వారిని సమావేశపరిచినప్పుడు, వారిస్థితి ఎలా ఉంటుందో (ఆలోచించారా?) మరియు ప్రతి జీవికి తానుచేసిన కర్మల ఫలితం పూర్తిగా నొసంగబడుతుంది. మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.

قُلِ اللَّهُمَّ مَالِكَ الْمُلْكِ تُؤْتِي الْمُلْكَ مَن تَشَاءُ وَتَنزِعُ الْمُلْكَ مِمَّن تَشَاءُ وَتُعِزُّ مَن تَشَاءُ وَتُذِلُّ مَن تَشَاءُ ۖ بِيَدِكَ الْخَيْرُ ۖ إِنَّكَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٢٦﴾

26. ఇలా అను: ''ఓ అల్లాహ్, విశ్వ సామ్రాజ్యాధిపతి![2] నీవు ఇష్టపడిన వారికి రాజ్యాధికారాన్ని ప్రసాదిస్తావు మరియు నీవు కోరిన వారిని రాజ్యాధికారం నుండి తొలగిస్తావు మరియు నీవు ఇష్టపడిన వారికి గౌరవాన్ని (శక్తిని) ప్రసాదిస్తావు మరియు నీవు కోరిన వారిని పరాభవం పాలు చేస్తావు. నీ చేతిలోనే[3] మేలున్నది. నిశ్చయంగా, నీవు ప్రతిదీ చేయగల సమర్థుడవు.

تُولِجُ اللَّيْلَ فِي النَّهَارِ وَتُولِجُ النَّهَارَ فِي اللَّيْلِ ۖ وَتُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَتُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ ۖ وَتَرْزُقُ مَن تَشَاءُ بِغَيْرِ حِسَابٍ ﴿٢٧﴾

27. ''నీవు రాత్రిని పగటిలోకి ప్రవేశింప జేస్తావు మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింప జేస్తావు. మరియు నీవు సజీవులను నిర్జీవుల నుండి తీస్తావు మరియు నిర్జీవులను సజీవుల

---

1. చూడండి, 2:80.

2. మాలిక్ అల్-ముల్క్: Sovereign of the Universe, విశ్వ సామ్రాట్టు, విశ్వసామ్రాజ్యాధిపతి. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 20:114 వ్యాఖ్యానం 2.

3. చూడండి, 3:73.

www.Quranpdf.blogspot.in

నుండి తీస్తావు. మరియు నీవు కోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తావు.''

لَا يَتَّخِذِ الْمُؤْمِنُوْنَ الْكٰفِرِيْنَ اَوْلِيَآءَ مِنْ
دُوْنِ الْمُؤْمِنِيْنَ ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ فَلَيْسَ
مِنَ اللّٰهِ فِيْ شَيْءٍ اِلَّآ اَنْ تَتَّقُوْا مِنْهُمْ تُقٰىةً ۗ
وَيُحَذِّرُكُمُ اللّٰهُ نَفْسَهٗ ۗ وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ﴿٢٨﴾

28. విశ్వాసులు - తమ తోటి విశ్వాసులను విడిచి - సత్యతిరస్కారులను స్నేహితులుగా చేసుకోరాదు. అలా చేసే వారికి అల్లాహ్‌తో ఏ విధమైన సంబంధంలేదు. కాని, వారి దౌర్జన్యానికి భీతిపరులైతే తప్ప! అల్లాహ్ (ఆయనకే భీతిపరులై ఉండమని) మిమ్మల్ని స్వయంగా హెచ్చరిస్తున్నాడు.[1] మరియు అల్లాహ్ వైపుకే మీ మరలింపు ఉంది.

قُلْ اِنْ تُخْفُوْا مَا فِيْ صُدُوْرِكُمْ اَوْ تُبْدُوْهُ
يَعْلَمْهُ اللّٰهُ ۗ وَيَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٢٩﴾

29. వారితో ఇలా అను: ''మీరు మీ హృదయాలలో ఉన్నది దాచినా వెలిబుచ్చినా, అది అల్లాహ్‌కు తెలుస్తుంది. మరియు భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనకు తెలుసు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.''

يَوْمَ تَجِدُ كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ مِنْ خَيْرٍ مُّحْضَرًا ۖۚ وَّمَا
عَمِلَتْ مِنْ سُوْٓءٍ ۚ تَوَدُّ لَوْ اَنَّ بَيْنَهَا وَبَيْنَهٗٓ اَمَدًۢا
بَعِيْدًا ۗ وَيُحَذِّرُكُمُ اللّٰهُ نَفْسَهٗ ۗ وَاللّٰهُ رَءُوْفٌۢ
بِالْعِبَادِ ﴿٣٠﴾

30. ఆ రోజు ప్రతి ప్రాణి తాను చేసిన మంచిని మరియు తాను చేసిన చెడును ప్రత్యక్షంగా చూసుకున్నప్పుడు, తనకు మరియు దానికి మధ్య దూరం ఉంటే, ఎంత బాగుండేదని ఆశిస్తుంది. మరియు అల్లాహ్ (తనకే భీతిపరులై ఉండమని) మిమ్మల్ని స్వయంగా హెచ్చరిస్తున్నాడు. మరియు అల్లాహ్ తన దాసుల ఎడల ఎంతో కనికరుడు.

قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ اللّٰهُ وَيَغْفِرْ
لَكُمْ ذُنُوْبَكُمْ ۗ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٣١﴾

31. (ఓ ప్రవక్తా!) ఇలా అను: ''మీకు (నిజంగా) అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (అప్పుడు) అల్లాహ్ మిమ్మల్ని

1. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-9, 'హదీస్' నం. 500. ఇంకా చూడండి, 2:257, 54:139. అల్లాహ్ (సు.తా.) విశ్వాసుల ఆప్తస్నేహితుడు. ఈ ఆయత్ యొక్క ఉద్దేశం, వారితో స్నేహభావంతో కలిసి మెలసి ఉండగూడదని కాదు. ఎవరైతే మీతో మంచిగా ఉంటారో వారితో సహృదయంతో మెలుగుతూ వారితో ఇచ్చిపుచ్చుకోవడాలు, వ్యాపారాలు కూడా చేయవచ్చు.

www.Quranpdf.blogspot.in

ప్రేమిస్తాడు మరియు మీ పాపాలను క్షమిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.''

32. (ఇంకా) ఇలా అను: ''అల్లాహ్‌కు మరియు సందేశహరునికి విధేయులై ఉండండి.'' వారు కాదంటే! నిశ్చయంగా, అల్లాహ్ సత్యతిరస్కారులను ప్రేమించడు, (అని తెలుసుకోవాలి).[1] (5/8)

قُلْ أَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ ۖ فَإِن تَوَلَّوْا فَإِنَّ اللَّهَ لَا يُحِبُّ الْكَافِرِينَ ﴿٣٢﴾

33. * నిశ్చయంగా, అల్లాహ్ ఆదమ్‌ను, నూ'హ్‌ను, ఇబ్రాహీమ్ సంతతి వారిని మరియు 'ఇమ్రాన్ సంతతివారిని, (ఆ కాలపు) సర్వలోకాల (ప్రజలపై ప్రాధాన్యతనిచ్చి) ఎన్నుకున్నాడు.[2]

إِنَّ اللَّهَ اصْطَفَىٰ آدَمَ وَنُوحًا وَآلَ إِبْرَاهِيمَ وَآلَ عِمْرَانَ عَلَى الْعَالَمِينَ ﴿٣٣﴾

34. వారంతా ఒకే పరంపరకు చెందిన వారు. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

ذُرِّيَّةً بَعْضُهَا مِن بَعْضٍ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٣٤﴾

35. 'ఇమ్రాన్ భార్య ప్రార్థించింది (జ్ఞాపకం చేసుకోండి): ''ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నేను నా గర్భమునందున్న శిశువును నీ సేవకు[3] అంకితం చేయటానికి మొక్కుకున్నాను, కావున నా నుండి దీనిని తప్పక స్వీకరించు. నిశ్చయంగా, నీవే సర్వం వినేవాడవు, సర్వజ్ఞుడవు.''

إِذْ قَالَتِ امْرَأَتُ عِمْرَانَ رَبِّ إِنِّي نَذَرْتُ لَكَ مَا فِي بَطْنِي مُحَرَّرًا فَتَقَبَّلْ مِنِّي ۖ إِنَّكَ أَنتَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٣٥﴾

36. తరువాత ఆమె ఆడ శిశువు (మర్యమ్)ను ప్రసవించినప్పుడు, ఆమె ఇలా విన్నవించుకున్నది:

فَلَمَّا وَضَعَتْهَا قَالَتْ رَبِّ إِنِّي وَضَعْتُهَا أُنثَىٰ وَاللَّهُ

1. పై ఆయత్‌లో మరియు ఈ ఆయత్‌లో అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞాపాలనతో బాటు ము'హమ్మద్ ('స'అస)ను అనుసరించటం వల్లనే మోక్షం దొరుకుతుందని వ్యక్తపరచబడింది. దీనిని తిరస్కరించేవారిని అల్లాహుతా'ఆలా ఎన్నడూ ప్రేమించడు. చూడండి, 3:85.

2. ప్రవక్తల సంతతిలో ఇద్దరు 'ఇమ్రాన్‌లు పేర్కొనబడ్డారు: 1) మూసా మరియు హారూన్ ('అలైహిమ్ స.)ల తండ్రి 'ఇమ్రాన్ మరియు 2) మర్యమ్ తండ్రి 'ఇమ్రాన్. ఇక్కడ పేర్కొనబడ్డ 'ఇమ్రాన్ గారు, మర్యమ్ ('అ.స.) తండ్రి అని, వ్యాఖ్యాతల అభిప్రాయం. (ఖు'ర్తుబీ, ఇబ్నె-కసీ'ర్).

3. ము'హర్రరన్: అంటే నీ ఆలయసేవకు అంకితం చేస్తున్నాను అని అర్థం.

www.Quranpdf.blogspot.in

أَعْلَمُ بِمَا وَضَعَتْ وَلَيْسَ الذَّكَرُ كَالْأُنثَىٰ وَإِنِّي سَمَّيْتُهَا مَرْيَمَ وَإِنِّي أُعِيذُهَا بِكَ وَذُرِّيَّتَهَا مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ ﴿٣٦﴾

"ఓ నా ప్రభూ! నేను ఆడశిశువును ప్రసవించాను" - ఆమె ప్రసవించినదేమిటో అల్లాహ్‌కు బాగా తెలుసు మరియు బాలుడు బాలికవంటి వాడు కాడు - "మరియు నేను ఈమెకు మర్యమ్ అని పేరు పెట్టాను.[1] మరియు నేను ఈమెను మరియు ఈమె సంతానాన్ని శపించ (బహిష్కరించ) బడిన షై'తాన్ నుండి రక్షించటానికి, నీ శరణు వేడుకుంటున్నాను!"[2]

فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُولٍ حَسَنٍ وَأَنبَتَهَا نَبَاتًا حَسَنًا وَكَفَّلَهَا زَكَرِيَّا كُلَّمَا دَخَلَ عَلَيْهَا زَكَرِيَّا الْمِحْرَابَ وَجَدَ عِندَهَا رِزْقًا قَالَ يَا مَرْيَمُ أَنَّىٰ لَكِ هَٰذَا قَالَتْ هُوَ مِنْ عِندِ اللَّهِ إِنَّ اللَّهَ يَرْزُقُ مَن يَشَاءُ بِغَيْرِ حِسَابٍ ﴿٣٧﴾

37. ఆ తరువాత ఆ బాలికను, ఆమె ప్రభువు ఆదరంతో స్వీకరించి, ఆమెను ఒక మంచి స్త్రీగా పెంచాడు మరియు ఆమెను 'జకరియ్యా సంరక్షణలో ఉంచాడు.[3] 'జకరియ్యా ఆమె గదికి పోయినప్పుడల్లా, ఆమెవద్ద (ఏవో కొన్ని) భోజన పదార్థాలను చూసి, ఆమెను ఇలా అడిగేవాడు: "ఓ మర్యమ్, ఇది నీ వద్దకు ఎక్కడి నుండి వచ్చింది?" ఆమె ఇలా జవాబిచ్చేది: "ఇది అల్లాహ్‌వద్దనుండి వచ్చింది." నిశ్చయంగా, అల్లాహ్ తానుకోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తాడు.

هُنَالِكَ دَعَا زَكَرِيَّا رَبَّهُ قَالَ رَبِّ هَبْ لِي مِن لَّدُنكَ ذُرِّيَّةً طَيِّبَةً إِنَّكَ سَمِيعُ الدُّعَاءِ ﴿٣٨﴾

38. అప్పుడు 'జకరియ్యా తన ప్రభువును ప్రార్థించాడు. అతను ఇలా విన్నవించు

---

1. 'హాఫి"జ్ ఇబ్నె ఖయ్యిమ్, ఎన్నో హదీసులను పరిశీలించి క్రొత్తగా పుట్టిన బిడ్డపేరు మొదటిరోజు, లేక మూడవరోజు లేక ఏడవరోజు పెట్టటం మంచిదని అన్నారు.

2. క్రొత్తగా పుట్టిన ప్రతి బిడ్డను షై'తాన్ తాకుతాడు దానితో ఆ బిడ్డ ఏడుస్తోంది. కాని అల్లాహ్ (సు.తా.) ఈ షై'తాన్ తాకటం నుండి మర్యమ్ మరియు 'ఈసా('అ.స.)లను ఇద్దరినీ రక్షించాడు. ('స.బు'ఖారీ, కితాబ్ అత్ తఫ్సీర్; ముస్లిం, కితాబ్ అల్ ఫ'దాయిల్).

3. 'జకరియ్యా ('అ.స.) మర్యమ్ తల్లి సోదరి అయిన ఎలిసబెత్ భర్త. వారి తండ్రి పేరు హారూన్. కావున ఆమె (మర్యమ్)ను హారూన్ సోదరీ అని ఖుర్ఆన్(19:28)లో పేర్కొనబడింది. మర్యమ్ మరియు యహ్యా ('అలైహిమ్ స.లు) ఇద్దరూ అక్కా, చెల్లెళ్ళ బిడ్డలు అని కొందరు వ్యాఖ్యాతలు అంటారు. చూడండి,19:8 వ్యాఖ్యానం 2.
మర్యమ్ ('అ.స.) తండ్రి పేరు 'ఇమ్రాన్. మూసా మరియు హారూన్('అలైహిమ్ స.)ల తండ్రి పేరు కూడా 'ఇమ్రాన్ (Amran). హారూన్ ('అ.స.) సంతతిలో చాలామంది మతగురువులు (Priests) వచ్చారు. చూడండి,19:28 వ్యాఖ్యానం 1.

www.Quranpdf.blogspot.in

కున్నాడు: "ఓ నా ప్రభూ! నీ కనికరంతో నాకు కూడా ఒక మంచి సంతానాన్ని ప్రసాదించు. నిశ్చయంగా నీవే ప్రార్థనలను వినేవాడవు."

فَنَادَتْهُ الْمَلٰٓئِكَةُ وَهُوَ قَآئِمٌ يُّصَلِّيْ فِي الْمِحْرَابِ ۙ اَنَّ اللّٰهَ يُبَشِّرُكَ بِيَحْيٰى مُصَدِّقًۢا بِكَلِمَةٍ مِّنَ اللّٰهِ وَسَيِّدًا وَّحَصُوْرًا وَّنَبِيًّا مِّنَ الصّٰلِحِيْنَ ۝

39. తరువాత అతను (జకరియ్యా) తన గదిలో నిలబడి నమా'జ్ చేస్తున్నప్పుడు దేవదూతలు: "నిశ్చయంగా, అల్లాహ్ నీకు య'హ్యా యొక్క శుభవార్తను ఇస్తున్నాడు. అతను, అల్లాహ్ వాక్కును ధృవపరుస్తాడు.[1] అతను మంచి నాయకుడు మరియు మనోనిగ్రహంగల ప్రవక్త అయి సద్వర్తనులలో చేరిన వాడవుతాడు." అని వినిపించారు.

قَالَ رَبِّ اَنّٰى يَكُوْنُ لِيْ غُلٰمٌ وَّقَدْ بَلَغَنِيَ الْكِبَرُ وَامْرَاَتِيْ عَاقِرٌ ۭ قَالَ كَذٰلِكَ اللّٰهُ يَفْعَلُ مَا يَشَآءُ ۝

40. అతను (జకరియ్యా) ఇలా అన్నాడు: "ఓ నా ప్రభూ! నాకు కుమారుడు ఎలా కలుగు తాడు, నాకు ముసలితనం వచ్చింది మరియు నా భార్యనేమో గొడ్రాలు!" ఆయన అన్నాడు: "అలాగే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరింది చేస్తాడు."[2]

قَالَ رَبِّ اجْعَلْ لِّيْٓ اٰيَةً ۭ قَالَ اٰيَتُكَ اَلَّا تُكَلِّمَ النَّاسَ ثَلٰثَةَ اَيَّامٍ اِلَّا رَمْزًا ۭ وَاذْكُرْ رَّبَّكَ كَثِيْرًا وَّسَبِّحْ بِالْعَشِيِّ وَالْاِبْكَارِ ۝

41. అతను (జకరియ్యా) ఇలా మనవి చేసుకున్నాడు: "ఓ నా ప్రభూ! నా కొరకు ఏదైనా సూచన నియమించు." ఆయన జవాబిచ్చాడు: "నీకు సూచన ఏమిటంటే, నీవు మూడురోజుల వరకు సైగలతో తప్ప ప్రజలతో మాట్లాడలేవు. నీవు ఎక్కువగా నీ ప్రభువును స్మరించు. మరియు సాయంకాలము నందును మరియు ఉదయము నందును ఆయన పవిత్రతను కొనియాడు."

وَاِذْ قَالَتِ الْمَلٰٓئِكَةُ يٰمَرْيَمُ اِنَّ اللّٰهَ

42. మరియు దేవదూతలు: "ఓ మర్యమ్!

---

1. అల్లాహ్ (సు.తా.) వాక్కును ధృవపరుస్తాడు - అంటే 'ఈసా ('అ.స.)ను, ప్రవక్త అని మరియు అతనిపై ఇంజీల్ అవతరింపజేయబడిందని ధృవపరుస్తాడు అని అర్థం. య'హ్యా' అ.స.-(John), 'ఈసా ('అ. స.) కంటే పెద్దవారు. వీరిద్దరు ఒకరినొకరు బలపరచుకున్నారు.

2. య'హ్యా ('అ.స.), 'ఈసా ('అ.స.) కంటే పెద్దవారని ఈ ఆయత్ వల్ల స్పష్టమౌతోంది. 'ఈసా ('అ.స.) ప్రస్తావన ముందు వస్తుంది.

www.Quranpdf.blogspot.in

اصْطَفٰكِ وَطَهَّرَكِ وَاصْطَفٰكِ عَلٰى نِسَآءِ الْعٰلَمِيْنَ ﴿٤٢﴾

నిశ్చయంగా, అల్లాహ్ నిన్ను ఎన్నుకున్నాడు. మరియు నిన్ను పరిశుద్ధపరిచాడు. మరియు (నీ కాలపు) సర్వలోకాలలోని స్త్రీలలో నిన్ను ఎన్నుకున్నాడు.'' అని అన్న విషయం (జ్ఞాపకం చేసుకోండి).

يٰمَرْيَمُ اقْنُتِيْ لِرَبِّكِ وَاسْجُدِيْ وَارْكَعِيْ مَعَ الرّٰكِعِيْنَ ﴿٤٣﴾

43. (వారింకా ఇలా అన్నారు): ''ఓ మర్యమ్! నీవు నీ ప్రభువుకు విధేయురాలుగా ఉండు. (ఆయన సాన్నిధ్యంలో) సాష్టాంగం (సజ్దా) చెయ్యి. మరియు వంగే (రుకూ'ఉ చేసే)[1] వారితో కలిసి వంగు (రుకూ'ఉ చెయ్యి).''

ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهِ اِلَيْكَ ۭ وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ يُلْقُوْنَ اَقْلَامَهُمْ اَيُّهُمْ يَكْفُلُ مَرْيَمَ ۠ وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ يَخْتَصِمُوْنَ ﴿٤٤﴾

44. (ఓ ప్రవక్తా!) ఇవన్నీ అగోచరమైన వార్తలు. వాటిని మేము నీకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా తెలుపుతున్నాము. మర్యమ్ సంరక్షకుడు ఎవరు కావాలని, వారు (ఆలయ సేవకులు) తమ కలములను విసిరినపుడు, నీవు వారిదగ్గర లేవు మరియు వారు వాదించుకున్నపుడు కూడా నీవు వారిదగ్గర లేవు.[2]

اِذْ قَالَتِ الْمَلٰۗىِٕكَةُ يٰمَرْيَمُ اِنَّ اللّٰهَ يُبَشِّرُكِ بِكَلِمَةٍ مِّنْهُ ۖ اسْمُهُ الْمَسِيْحُ عِيْسَى ابْنُ مَرْيَمَ وَجِيْهًا فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ وَمِنَ الْمُقَرَّبِيْنَ ﴿٤٥﴾

45. దేవదూతలు ఇలా అన్నది (జ్ఞాపకం చేసుకోండి): ''ఓ మర్యమ్! నిశ్చయంగా, అల్లాహ్! నీకు తన వాక్కును గురించి శుభ వార్తను ఇస్తున్నాడు.[3] అతని పేరు: ''మసీ'హ్ 'ఈసా ఇబ్నె మర్యమ్.' అతను ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ గౌరవనీయుడైన వాడై మరియు (అల్లాహ్) సామీప్యం పొందిన వారిలో ఒకడై ఉంటాడు.

---

1. చూడండి, 2:43 వ్యాఖ్యానం 2.

2. ము'హమ్మద్('స'అస)కు అగోచరజ్ఞానం లేదు, అని ఈ ఆయత్ ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. ఏ ప్రవక్తకు కూడా అల్లాహ్ (సు.తా.) అన్ని విషయాల అగోచర జ్ఞానం ఇవ్వలేదు. అల్లాహుతా'ఆలా తెలపాలనుకున్నంత మట్టుకే వారికి తెలిపాడు.

3. ఈ ఆయత్‌లో కలిమతుల్లాహ్, అల్లాహ్ (సు.తా.) వాక్కు అని 'ఈసా ('అ.స.) సంబోధించబడ్డారు. అంటే అతను తండ్రి లేకుండా కేవలం అల్లాహుతా'ఆలా వాక్కు ద్వారా: ''అయిపో.'' అని అనగానే, (తన తల్లి - మర్యమ్ గర్భంలో) అయిపోయారు; ఏ విధంగానైతే ఆదమ్('అ.స.)ను అల్లాహ్ (సు.తా.) తల్లి - దండ్రి లేనిదే మరియు 'హవ్వాను తల్లి లేనిదే సృష్టించాడో! చూడండి, 3:59.

www.Quranpdf.blogspot.in

46. ''మరియు అతను ప్రజలతో ఉయ్యాలలో ఉండగానే మాట్లాడుతాడు మరియు పెద్దవాడైన తరువాత కూడా (మాట్లాడుతాడు) మరియు సత్పురుషులలో ఒకడై ఉంటాడు.''[1]

وَيُكَلِّمُ النَّاسَ فِي الْمَهْدِ وَكَهْلًا وَّمِنَ الصّٰلِحِيْنَ ﴿٤٦﴾

47. ఆమె (మర్యమ్) ఇలా అన్నది: ''ఓ నా ప్రభూ! నాకు కుమారుడు ఎలా కలుగుతాడు? ఏ పురుషుడు కూడా నన్ను ముట్టలేదే?'' ఆయన ఇలా సమాధానమిచ్చాడు: ''అల్లాహ్ తాను కోరింది ఇదేవిధంగా సృష్టిస్తాడు. ఆయన ఒకపని చేయాలని నిర్ణయించినపుడు కేవలం దానిని: 'అయిపో!' అని అంటాడు, అంతే అది అయిపోతుంది.''

قَالَتْ رَبِّ اَنّٰى يَكُوْنُ لِيْ وَلَدٌ وَّلَمْ يَمْسَسْنِيْ بَشَرٌ ؕ
قَالَ كَذٰلِكِ اللّٰهُ يَخْلُقُ مَا يَشَآءُ ؕ اِذَا قَضٰٓى اَمْرًا
فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿٤٧﴾

48. మరియు ఆయన (అల్లాహ్) అతనికి గ్రంథాన్ని మరియు వివేకాన్ని మరియు తౌరాతును మరియు ఇంజీలును నేర్పుతాడు.

وَيُعَلِّمُهُ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَالتَّوْرٰىةَ وَالْاِنْجِيْلَ ﴿٤٨﴾

49. మరియు అతనిని ఇస్రాయీ'ల్ సంతతి వారి వైపుకు సందేశహరునిగా పంపుతాడు. (అతను ఇలా అంటాడు): ''నిశ్చయంగా, నేను మీ ప్రభువు తరఫునుండి మీ వద్దకు సూచన (ఆయత్) తీసుకొని వచ్చాను. నిశ్చయంగా, నేను మీ కొరకు మట్టితో పక్షి ఆకారంలో ఒక బొమ్మను తయారుచేసి దానిలో శ్వాసను ఊదుతాను! అప్పుడది అల్లాహ్ ఆజ్ఞతో పక్షి అవుతుంది. మరియు నేను అల్లాహ్ ఆజ్ఞతో పుట్టుగ్రుడ్డిని,[2] కుష్ఠురోగిని బాగు చేస్తాను మరియు మృతుణ్ణి బ్రతికిస్తాను. మరియు మీరు తినేది, ఇండ్లలో కూడబెట్టేది మీకు తెలుపుతాను. మీరు విశ్వాసులే అయితే! నిశ్చయంగా, ఇందులో

وَرَسُوْلًا اِلٰى بَنِيْٓ اِسْرَآءِيْلَ ۙ اَنِّيْ قَدْ جِئْتُكُمْ بِاٰيَةٍ
مِّنْ رَّبِّكُمْ ۙ اَنِّيْٓ اَخْلُقُ لَكُمْ مِّنَ الطِّيْنِ كَهَيْـَٔةِ
الطَّيْرِ فَاَنْفُخُ فِيْهِ فَيَكُوْنُ طَيْرًاۢ بِاِذْنِ اللّٰهِ ۚ وَاُبْرِئُ
الْاَكْمَهَ وَالْاَبْرَصَ وَاُحْيِ الْمَوْتٰى بِاِذْنِ اللّٰهِ ۚ وَ
اُنَبِّئُكُمْ بِمَا تَاْكُلُوْنَ وَمَا تَدَّخِرُوْنَ فِيْ بُيُوْتِكُمْ ؕ اِنَّ
فِيْ ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿٤٩﴾

---

1. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 645.

2. ఇక్కడ ''అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో'' అని రెండుసార్లు పలకడంతో, 'ఈసా ('అ.స.) తనకు స్వయంగా ఏ విధమైన దివ్యశక్తులు లేవనీ మరియు అతను ఏది చేసినా అల్లాహుతా'ఆలా ఆజ్ఞతో మాత్రమే చేశారనీ, స్పష్టమవుతోంది.

www.Quranpdf.blogspot.in

మీకు ఒక గొప్ప సూచన (ఆయత్) ఉంది.

50. ''మరియు నేను, ప్రస్తుతం 'తౌరాత్‌లో (మిగిలి ఉన్న సత్యాన్ని) ధృవ పరచటానికి మరియు పూర్వం మీకు నిషేధింప ('హరామ్ చేయ)బడిన కొన్ని వస్తువులను ధర్మసమ్మతం (హలాల్) చేయటానికి (వచ్చాను).[1] మరియు నేను మీ ప్రభువు తరఫునుండి మీ వద్దకు అద్భుత సూచనలు (ఆయాత్) తీసుకొని వచ్చాను, కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి!

وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَلِأُحِلَّ لَكُم بَعْضَ الَّذِي حُرِّمَ عَلَيْكُمْ ۚ وَجِئْتُكُم بِآيَةٍ مِّن رَّبِّكُمْ فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿٥٠﴾

51. ''నిశ్చయంగా, అల్లాహ్ నా ప్రభువు మరియు మీ ప్రభువు కూడాను, కావున మీరు ఆయననే ఆరాధించండి. ఇదే ఋజు మార్గము.'' (3/4)

إِنَّ اللَّهَ رَبِّي وَرَبُّكُمْ فَاعْبُدُوهُ ۗ هٰذَا صِرَاطٌ مُّسْتَقِيمٌ ﴿٥١﴾

52. * 'ఈసా వారిలో సత్యతిరస్కారాన్ని కనుగొని ఇలా ప్రశ్నించాడు: ''అల్లాహ్ మార్గంలో నాకు సహాయకులుగా ఎవరు ఉంటారు?'' (అప్పుడతని) శిష్యులు[2] ఇలా జవాబిచ్చారు: ''మేము నీకు అల్లాహ్ మార్గంలో సహాయకులముగా ఉంటాము. మేము అల్లాహ్‌ను విశ్వసించాము మరియు మేము అల్లాహ్‌కు విధేయులము (ముస్లింలము) అయ్యామని, నీవు మాకు సాక్షిగా ఉండు.

فَلَمَّا أَحَسَّ عِيسَىٰ مِنْهُمُ الْكُفْرَ قَالَ مَنْ أَنصَارِي إِلَى اللَّهِ ۖ قَالَ الْحَوَارِيُّونَ نَحْنُ أَنصَارُ اللَّهِ آمَنَّا بِاللَّهِ وَاشْهَدْ بِأَنَّا مُسْلِمُونَ ﴿٥٢﴾

53. ''ఓ మా ప్రభూ! నీవు అవతరింపజేసిన సందేశాన్ని మేము విశ్వసించాము మరియు మేము ఈ సందేశహరుణ్ణి అనుసరించాము. కావున మమ్మల్ని సాక్షులలో వ్రాసుకో!''

رَبَّنَا آمَنَّا بِمَا أَنزَلْتَ وَاتَّبَعْنَا الرَّسُولَ فَاكْتُبْنَا مَعَ الشَّاهِدِينَ ﴿٥٣﴾

---

1. ఇవి అల్లాహ్ (సు.తా.) శిక్షగా ఇస్రాయీ'లు సంతతి వారికి 'హరామ్ చేసినవి కావచ్చు. లేక వారి మతగురువులు 'హరామ్ చేసినవి కావచ్చు.

2. 'హవారియ్యూన్: 'హవారి యొక్క బహువచనం. అంటే సహాయకులు అని అర్థం. ('స. బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

وَمَكَرُوْا وَمَكَرَ اللّٰهُ ۗ وَاللّٰهُ خَيْرُ الْمٰكِرِيْنَ ﴿٥٤﴾

54. మరియు వారు (ఇస్రాయీ'ల్ సంతతిలోని అవిశ్వాసులు, ఈసాకు విరుద్ధంగా) కుట్రలు చేశారు. మరియు అల్లాహ్ (వారి కుట్రలకు విరుద్ధంగా) పన్నాగాలు పన్నాడు. ఎత్తులు వేయటంలో అల్లాహ్ అత్యుత్తముడు!

اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسٰٓى اِنِّىْ مُتَوَفِّيْكَ وَرَافِعُكَ اِلَىَّ وَمُطَهِّرُكَ مِنَ الَّذِيْنَ كَفَرُوْا وَجَاعِلُ الَّذِيْنَ اتَّبَعُوْكَ فَوْقَ الَّذِيْنَ كَفَرُوْٓا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۚ ثُمَّ اِلَىَّ مَرْجِعُكُمْ فَاَحْكُمُ بَيْنَكُمْ فِيْمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿٥٥﴾

55. (జ్ఞాపకం చేసుకోండి) అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు: "ఓ 'ఈసా! నేను నిన్ను తీసుకుంటాను మరియు నిన్ను నావైపునకు ఎత్తుకుంటాను మరియు సత్యతిరస్కారుల నుండి నిన్ను శుద్ధపరుస్తాను మరియు నిన్ను అనుసరించిన వారిని, పునరుత్థానదినం వరకు సత్యతిరస్కారులకు పైచేయిగా ఉండేట్లు చేస్తాను.[1] చివరకు మీరంతా నా వద్దకే మరలి రావలసి ఉంది. అప్పుడు నేను మీ మధ్య తలెత్తిన విబేధాలను గురించి తీర్పు చేస్తాను.

فَاَمَّا الَّذِيْنَ كَفَرُوْا فَاُعَذِّبُهُمْ عَذَابًا شَدِيْدًا فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ۖ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ ﴿٥٦﴾

56. "ఇక సత్యతిరస్కారులకు ఇహలోకంలో మరియు పరలోకంలోనూ కఠినమైన శిక్ష విధిస్తాను. మరియు వారికి సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు."

وَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ اُجُوْرَهُمْ ۗ وَاللّٰهُ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ﴿٥٧﴾

57. మరియు విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి (అల్లాహ్) పరిపూర్ణ ప్రతిఫలం ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ దుర్మార్గులు అంటే ఇష్టపడడు.

ذٰلِكَ نَتْلُوْهُ عَلَيْكَ مِنَ الْاٰيٰتِ وَالذِّكْرِ الْحَكِيْمِ ﴿٥٨﴾

58. (ఓ ము'హమ్మద్!) మేము నీకు ఈ సూచన(ఆయాత్)లను వినిపిస్తున్నాము. మరియు ఇవి వివేకంతో నిండిన ఉపదేశాలు.

اِنَّ مَثَلَ عِيْسٰى عِنْدَ اللّٰهِ كَمَثَلِ اٰدَمَ ۗ خَلَقَهٗ مِنْ تُرَابٍ ثُمَّ قَالَ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿٥٩﴾

59. నిశ్చయంగా, అల్లాహ్ దృష్టిలో 'ఈసా ఉపమానం, ఆదమ్ ఉపమానం, వంటిదే. ఆయన

---

1. చూడండి, 4:159 మరియు 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 657 మరియు 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, అధ్యాయం-21.

www.Quranpdf.blogspot.in

(ఆదమ్‌ను) మట్టితో సృజించి: "అయిపో!" అని అన్నాడు. అంతే అతను అయిపోయాడు.[1]

60. ఈ సత్యం నీ ప్రభువు తరఫునుండి వచ్చింది, కావున నీవు శంకించేవారిలో చేరిన వాడవు కావద్దు.

اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُنْ مِّنَ الْمُمْتَرِيْنَ ۝٦٠

61. ఈ జ్ఞానం నీకు అందిన తర్వాత కూడా ఎవడైనా నీతో అతనిని ('ఈసాను) గురించి వివాదానికి దిగితే ఇలా అను: "రండి! మేము మరియు మీరు కలిసి, మా కుమారులను మరియు మీ కుమారులను, మా స్త్రీలను మరియు మీ స్త్రీలను పిలుచుకొని, అందరమూ కలిసి: 'అసత్యం పలికే వారిపై అల్లాహ్ శాపం (బహిష్కారం) పడుగాక!' అని హృదయ పూర్వకంగా ప్రార్థిద్దాము."[2]

فَمَنْ حَآجَّكَ فِيْهِ مِنْۢ بَعْدِ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ فَقُلْ تَعَالَوْا نَدْعُ اَبْنَآءَنَا وَاَبْنَآءَكُمْ وَنِسَآءَنَا وَنِسَآءَكُمْ وَاَنْفُسَنَا وَاَنْفُسَكُمْ ثُمَّ نَبْتَهِلْ فَنَجْعَلْ لَّعْنَتَ اللّٰهِ عَلَى الْكٰذِبِيْنَ ۝٦١

62. నిశ్చయంగా, ఇదే ('ఈసాను గురించిన) సత్యగాథ. మరియు అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్య దైవం లేదు. మరియు నిశ్చయంగా అల్లాహ్ మాత్రమే సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

اِنَّ هٰذَا لَهُوَ الْقَصَصُ الْحَقُّ ۚ وَمَا مِنْ اِلٰهٍ اِلَّا اللّٰهُ ۚ وَاِنَّ اللّٰهَ لَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٦٢

63. ఒకవేళ వారు వెనుదిరిగితే! నిశ్చయంగా, అల్లాహ్‌కు కల్లోలం రేకెత్తించే వారిని గురించి బాగా తెలుసు.

فَاِنْ تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِالْمُفْسِدِيْنَ ۝٦٣

64. ఇలా అను: "ఓ గ్రంథప్రజలారా! మాకూ మరియు మీకూ మధ్య ఉమ్మడిగా ఉన్న ధర్మ విషయం (ఉత్తరువు) వైపునకు రండి, అది

قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَآءٍۢ بَيْنَنَا وَبَيْنَكُمْ اَلَّا نَعْبُدَ اِلَّا اللّٰهَ وَلَا نُشْرِكَ بِهٖ

---

1. ఆదం ('అ.స.) మట్టితో సృష్టించబడ్డారు. చూడండి, 18:37, 22:5, 30:20, 35:11, 40:67.

2. ఇది 9వ హిజ్రీ విషయం. నజ్రాన్ నుండి క్రైస్తవ బృందం ఒకటి దైవప్రవక్త ('స'అస)తో కలవటానికి మదీనాకు వస్తుంది. వారికి 'ఈసా ('అ.స.) గురించి ఉన్న మూఢ విశ్వాసాలను గురించి వాదవివాదాలు జరిగిన తరువాత, దైవప్రవక్త ('స'అస) శపథం (ముబాహలహ్) కొరకు సిద్ధపడ్డారు. ముబాహలహ్ అంటే, తమ తమ కుమారులను మరియు స్త్రీలను ఒకచోట చేర్చి: "ఎవరు అసత్యం పలుకుతున్నారో వారు అల్లాహ్ (సు.తా.) శాపానికి పాత్రులై నశించిపోవు గాక!" అని అల్లాహుతా'ఆలా పేరుతో శపథం చేయటం. శపథం చేయటానికి భయపడి, ఆ క్రైస్తవ నాయకులు జి'జ్‌యా ఇవ్వటానికి అంగీకరిస్తారు.

www.Quranpdf.blogspot.in

شَيْـًٔا وَّلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ ؕ فَاِنْ تَوَلَّوْا فَقُوْلُوا اشْهَدُوْا بِاَنَّا مُسْلِمُوْنَ ﴿۶۴﴾

ఏమిటంటే: మనం అల్లాహ్ తప్ప మరెవ్వరినీ ఆరాధించరాదు, ఆయనకు భాగస్వాములను ఎవ్వరినీ నిలబెట్టరాదు మరియు అల్లాహ్ తప్ప, మన వారిలో నుండి ఎవ్వరినీ ప్రభువులుగా చేసుకోరాదు.''[1] వారు (సమ్మతించక) తిరిగి పోతే: ''మేము నిశ్చయంగా అల్లాహ్‌కు విధేయులము (ముస్లింలము), దీనికి మీరు సాక్షులుగా ఉండండి.'' అని పలుకు.[2]

يٰۤاَهْلَ الْكِتٰبِ لِمَ تُحَآجُّوْنَ فِیْۤ اِبْرٰهِیْمَ وَمَاۤ اُنْزِلَتِ التَّوْرٰىةُ وَالْاِنْجِیْلُ اِلَّا مِنْۢ بَعْدِهٖ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿۶۵﴾

65. ఓ గ్రంథప్రజలారా! ఇబ్రాహీమ్ (ధర్మాన్ని) గురించి మీరు ఎందుకు వాదులాడుతున్నారు? తౌరాతు మరియు ఇంజీలు అతని తరువాతనే అవతరించాయి కదా! ఇది మీరు అర్థం చేసుకోలేరా?

هٰۤاَنْتُمْ هٰۤؤُلَآءِ حَاجَجْتُمْ فِیْمَا لَكُمْ بِهٖ عِلْمٌ فَلِمَ تُحَآجُّوْنَ فِیْمَا لَیْسَ لَكُمْ بِهٖ عِلْمٌ ؕ وَاللّٰهُ یَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿۶۶﴾

66. అవును, మీరే వారు! తెలిసివున్న విషయాలను గురించి వాదులాడినవారు. అయితే మీకేమీ తెలియని విషయాలను గురించి ఎందుకు వాదులాడుతున్నారు? మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కానీ మీకు ఏమీ తెలియదు.

مَا كَانَ اِبْرٰهِیْمُ یَهُوْدِیًّا وَّلَا نَصْرَانِیًّا وَّلٰكِنْ كَانَ حَنِیْفًا مُّسْلِمًا ؕ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِیْنَ ﴿۶۷﴾

67. ఇబ్రాహీమ్ యూదుడూ కాడు మరియు క్రైస్తవుడూ కాడు! కాని అతను ఏకదైవ సిద్ధాంతంపై ఉన్నవాడు ('హనీఫ్), అల్లాహ్‌కు విధేయుడు (ముస్లిం) మరియు అతడు ఏ మాత్రం (అల్లాహ్‌కు) సాటి కల్పించేవాడు (ముష్రిక్) కాడు.[3]

اِنَّ اَوْلَى النَّاسِ بِاِبْرٰهِیْمَ لَلَّذِیْنَ

68. నిశ్చయంగా, ఇబ్రాహీమ్‌తో దగ్గరి సంబంధం గలవారంటే, అతనిని అనుసరించే

---

1. యూదులు 'ఉ'జైర్ ('అ.స.)ను అల్లాహ్ (సు.తా.) కుమారుడని మరియు క్రైస్తవులు 'ఈసా ('అ.స.)ను అల్లాహుతా'ఆలా కుమారుడని అంటారు. ఇలాంటి వాదాలతో ప్రవక్తలను అల్లాహ్ (సు.తా.)కు భాగస్వాములుగా చేస్తున్నారు. చూడండి, 9:30-31.

2. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6, 'హదీస్' నం. 75.

3. చూడండి, 2:135.

www.Quranpdf.blogspot.in

ٱتَّبَعُوهُ وَهَٰذَا ٱلنَّبِىُّ وَٱلَّذِينَ ءَامَنُوا۟ ۗ
وَٱللَّهُ وَلِىُّ ٱلْمُؤْمِنِينَ ٦٨

వారు మరియు ఈ ప్రవక్త (ము'హమ్మద్) మరియు (ఇతనిని) విశ్వసించిన వారు. మరియు అల్లాహ్ యే విశ్వాసుల సంరక్షకుడు.[1]

وَدَّت طَّآئِفَةٌ مِّنْ أَهْلِ ٱلْكِتَٰبِ لَوْ
يُضِلُّونَكُمْ وَمَا يُضِلُّونَ إِلَّآ أَنفُسَهُمْ وَمَا
يَشْعُرُونَ ٦٩

69. గ్రంథ ప్రజలలోని ఒక వర్గంవారు, మిమ్మల్ని మార్గభ్రష్టులు చేయాలని కోరుతున్నారు. కాని వారు తమను తాము తప్ప మరెవ్వరినీ మార్గభ్రష్టులు చేయటంలేదు, కాని వారది గ్రహించటం లేదు.

يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لِمَ تَكْفُرُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ
وَأَنتُمْ تَشْهَدُونَ ٧٠

70. "ఓ గ్రంథ ప్రజలారా! మీరు అల్లాహ్ సూచన(ఆయాత్)లను ఎందుకు తిరస్కరిస్తున్నారు? మరియు వాటికి మీరే సాక్షులుగా ఉన్నారు కదా!"

يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لِمَ تَلْبِسُونَ ٱلْحَقَّ بِٱلْبَٰطِلِ
وَتَكْتُمُونَ ٱلْحَقَّ وَأَنتُمْ تَعْلَمُونَ ٧١

71. "ఓ గ్రంథ ప్రజలారా! తెలిసి ఉండి కూడా మీరు సత్యాన్ని అసత్యంతో ఎందుకు కప్పిపుచ్చుతున్నారు? మరియు మీకు తెలిసిఉండి కూడా సత్యాన్ని ఎందుకు దాస్తున్నారు?"[2]

وَقَالَت طَّآئِفَةٌ مِّنْ أَهْلِ ٱلْكِتَٰبِ ءَامِنُوا۟ بِٱلَّذِىٓ أُنزِلَ
عَلَى ٱلَّذِينَ ءَامَنُوا۟ وَجْهَ ٱلنَّهَارِ وَٱكْفُرُوٓا۟ ءَاخِرَهُۥ
لَعَلَّهُمْ يَرْجِعُونَ ٧٢

72. మరియు గ్రంథ ప్రజలలోని కొందరు (పరస్పరం ఇలా చెప్పుకుంటారు): "(ఈ ప్రవక్తను) విశ్వసించిన వారి (ముస్లింల)పై అవతరింపజేయబడిన దానిని ఉదయం విశ్వసించండి మరియు సాయంత్రం తిరస్కరించండి. (ఇలా చేస్తే) బహుశా, వారు కూడా (తమ విశ్వాసం నుండి) తిరిగి పోతారేమో!"

وَلَا تُؤْمِنُوٓا۟ إِلَّا لِمَن تَبِعَ دِينَكُمْ قُلْ إِنَّ ٱلْهُدَىٰ
هُدَى ٱللَّهِ أَن يُؤْتَىٰٓ أَحَدٌ مِّثْلَ مَآ أُوتِيتُمْ أَوْ
يُحَآجُّوكُمْ عِندَ رَبِّكُمْ ۗ قُلْ إِنَّ ٱلْفَضْلَ بِيَدِ ٱللَّهِ
يُؤْتِيهِ مَن يَشَآءُ ۗ وَٱللَّهُ وَٰسِعٌ عَلِيمٌ ٧٣

73. మరియు (పరస్పరం ఇలా చెప్పుకుంటారు): "మీ ధర్మాన్ని అనుసరించే వారిని తప్ప మరెవ్వరినీ నమ్మకండి." (ఓ ప్రవక్తా!) నీవు వారితో అను: "నిశ్చయంగా, అల్లాహ్ మార్గదర్శకత్వమే సరైన మార్గదర్శకత్వం." (వారు ఇంకా ఇలా అంటారు): "మీకు ఇవ్వబడి

---

1. చూడండి, 16:123.

2. చూడండి, 2:42.

www.Quranpdf.blogspot.in

నటువంటిది ఇంకెవరికైనా ఇవ్వబడు తుందని, లేక వారు మీ ప్రభువు సమక్షంలో మీతో వాది స్తారని, (నమ్మకండి).'' వారితో అను: ''నిశ్చయంగా, అనుగ్రహం అల్లాహ్ చేతిలోనే ఉంది; ఆయన దానిని తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.''[1]

يَخْتَصُّ بِرَحْمَتِهِۦ مَن يَشَآءُ ۗ وَٱللَّهُ ذُو ٱلْفَضْلِ ٱلْعَظِيمِ ﴿٧٤﴾

74. ఆయన తానుకోరిన వారిని తన కారుణ్యం కొరకు ప్రత్యేకించుకుంటాడు. మరియు అల్లాహ్ దాతృత్వంలో, సర్వోత్తముడు. (7/8)

وَمِنْ أَهْلِ ٱلْكِتَٰبِ مَنْ إِن تَأْمَنْهُ بِقِنطَارٍ يُؤَدِّهِۦٓ إِلَيْكَ وَمِنْهُم مَّنْ إِن تَأْمَنْهُ بِدِينَارٍ لَّا يُؤَدِّهِۦٓ إِلَيْكَ إِلَّا مَا دُمْتَ عَلَيْهِ قَآئِمًا ۗ ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا۟ لَيْسَ عَلَيْنَا فِى ٱلْأُمِّيِّـۧنَ سَبِيلٌ وَيَقُولُونَ عَلَى ٱللَّهِ ٱلْكَذِبَ وَهُمْ يَعْلَمُونَ ﴿٧٥﴾

75. * మరియు గ్రంథప్రజలలో ఎలాంటి వాడున్నాడంటే: నీవు అతనికి ధనరాసులు ఇచ్చినా అతడు వాటిని నమ్మకంగా నీకు తిరిగి అప్పగిస్తాడు. మరొకడు వారిలో ఎలాంటి వాడంటే: నీవతన్ని నమ్మి ఒక్క దీనారు ఇచ్చినా అతడు దానిని - నీవతని వెంటబడితేనే కానీ - నీకు తిరిగి ఇవ్వడు. ఇలాంటి వారు ఏమంటారంటే: ''నిరక్షరాస్యుల (యూదులు కానివారి) పట్ల ఎలా వ్యవహరించినా మాపై ఎలాంటి దోషంలేదు.'' మరియు వారు తెలిసిఉండి కూడా అల్లాహ్‌ను గురించి అబద్ధాలాడుతున్నారు.[2]

بَلَىٰ مَنْ أَوْفَىٰ بِعَهْدِهِۦ وَٱتَّقَىٰ فَإِنَّ ٱللَّهَ يُحِبُّ ٱلْمُتَّقِينَ ﴿٧٦﴾

76. వాస్తవానికి, ఎవడు తన ఒప్పందాన్ని పూర్తిచేసి దైవభీతి కలిగి ఉంటాడో; అలాంటి దైవభీతి గలవారిని నిశ్చయంగా, అల్లాహ్ ప్రేమిస్తాడు.

---

1. ఈ వాక్యపు తాత్పర్యం ఈ విధంగా కూడా ఉంది: ''ఆయన మీకు (ఒకప్పుడు) ఇచ్చినట్టి దానిని (దివ్య జ్ఞానాన్ని) మరొకనికి కూడా ఇచ్చారని (భయపడుతున్నారా?) లేదా వారు మీ ప్రభువు సమక్షంలో మీతో వాదిస్తారని (భయపడుతున్నారా)?'' వారితో అను: ''నిశ్చయంగా, అనుగ్రహం అల్లాహ్ చేతిలోనే ఉంది; ఆయన దానిని తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.''

2. ఉమ్మియ్యీన్: నిరక్షరాస్యులు, అవివేకులు. అంటే 'అరబ్బులు. ''యూదులు కాని వారంతా నిరక్షరాస్యులు, అవివేకులు, కావున వారి పట్ల ఎలావ్యవహరించినా పాపం కాదు.'' అని యూదులు అంటారు. అల్లాహ్ (సు.తా.) వారి ఈ వాదాన్ని ఖండిస్తున్నాడు.

www.Quranpdf.blogspot.in

إِنَّ الَّذِينَ يَشْتَرُونَ بِعَهْدِ اللَّهِ وَأَيْمَانِهِمْ ثَمَنًا قَلِيلًا أُولَٰئِكَ لَا خَلَاقَ لَهُمْ فِي الْآخِرَةِ وَلَا يُكَلِّمُهُمُ اللَّهُ وَلَا يَنظُرُ إِلَيْهِمْ يَوْمَ الْقِيَامَةِ وَلَا يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٧﴾

77. నిశ్చయంగా, ఎవరైతే తాము అల్లాహ్‌తో చేసిన ఒప్పందాన్ని మరియు తమ ప్రమాణాలను స్వల్ప లాభాలకు అమ్ము కుంటారో, అలాంటి వారికి పరలోక జీవితంలో ఎలాంటి భాగం ఉండదు మరియు పునరుత్థాన దినమున అల్లాహ్ వారితో మాట్లాడడు మరియు వారివైపు కూడా చూడడు మరియు వారిని పరిశుద్ధులుగా చేయడు మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَإِنَّ مِنْهُمْ لَفَرِيقًا يَلْوُونَ أَلْسِنَتَهُم بِالْكِتَابِ لِتَحْسَبُوهُ مِنَ الْكِتَابِ وَمَا هُوَ مِنَ الْكِتَابِ وَيَقُولُونَ هُوَ مِنْ عِندِ اللَّهِ وَمَا هُوَ مِنْ عِندِ اللَّهِ وَيَقُولُونَ عَلَى اللَّهِ الْكَذِبَ وَهُمْ يَعْلَمُونَ ﴿٧٨﴾

78. మరియు మీరు అది గ్రంథంలోనిదని భావించాలని, వాస్తవానికి వారిలో కొందరు తమ నాలుకలను త్రిప్పి గ్రంథాన్ని చదువుతారు, కాని (నిజానికి) అది గ్రంథంలోనిది కాదు; మరియు వారు: "అది అల్లాహ్ దగ్గర నుండి వచ్చింది." అని అంటారు, కాని అది (నిజానికి) అల్లాహ్ దగ్గర నుండి వచ్చింది కాదు, మరియు వారు తెలిసి కూడా అల్లాహ్‌పై అబద్ధాలు పలుకుతున్నారు.

مَا كَانَ لِبَشَرٍ أَن يُؤْتِيَهُ اللَّهُ الْكِتَابَ وَالْحُكْمَ وَالنُّبُوَّةَ ثُمَّ يَقُولَ لِلنَّاسِ كُونُوا عِبَادًا لِّي مِن دُونِ اللَّهِ وَلَٰكِن كُونُوا رَبَّانِيِّينَ بِمَا كُنتُمْ تُعَلِّمُونَ الْكِتَابَ وَبِمَا كُنتُمْ تَدْرُسُونَ ﴿٧٩﴾

79. ఏ మానవునికైనా అల్లాహ్ అతనికి గ్రంథాన్ని, వివేకాన్ని మరియు ప్రవక్త పదవిని ప్రసాదించిన తర్వాత అతడు ప్రజలతో: "మీరు అల్లాహ్ కు బదులుగా నన్ను ప్రార్థించండి."[1] అని అనటం తగినది కాదు, కాని వారితో: "మీరు ఇతరులకు బోధించే మరియు మీరు చదివే గ్రంథాల అనుసారంగా ధర్మవేత్తలు (రబ్బానియ్యూన్) కండి." అని అనటం (భావింపదగినది);

وَلَا يَأْمُرَكُمْ أَن تَتَّخِذُوا الْمَلَائِكَةَ وَالنَّبِيِّينَ أَرْبَابًا ۗ أَيَأْمُرُكُم بِالْكُفْرِ بَعْدَ إِذْ أَنتُم مُّسْلِمُونَ ﴿٨٠﴾

80. మరియు మీరు దేవదూతలనో, లేదా ప్రవక్తలనో ప్రభువులుగా చేసుకోండని అతను మిమ్మల్ని ఎన్నడూ ఆజ్ఞాపించడు. అయితే! అలాంటప్పుడు మీరు అల్లాహ్‌కు విధేయులు

---

1. ఇక్కడ 'ఈసా('అ.స.)ను గురించి చెప్పబడింది.

www.Quranpdf.blogspot.in

(ముస్లింలు) అయిన తరువాత మిమ్మల్ని సత్యతిరస్కారులు కమ్మని ఆదేశించగలడా?[1]

وَإِذْ أَخَذَ اللَّهُ مِيثَاقَ النَّبِيِّينَ لَمَا آتَيْتُكُم مِّن كِتَابٍ وَحِكْمَةٍ ثُمَّ جَاءَكُمْ رَسُولٌ مُّصَدِّقٌ لِّمَا مَعَكُمْ لَتُؤْمِنُنَّ بِهِ وَلَتَنصُرُنَّهُ ۚ قَالَ أَأَقْرَرْتُمْ وَأَخَذْتُمْ عَلَىٰ ذَٰلِكُمْ إِصْرِي ۖ قَالُوا أَقْرَرْنَا ۚ قَالَ فَاشْهَدُوا وَأَنَا مَعَكُم مِّنَ الشَّاهِدِينَ ﴿٨١﴾

81. మరియు అల్లాహ్ ప్రవక్తల నుండి తీసుకున్న గట్టి ప్రమాణాన్ని[2] (జ్ఞాపకం చేసుకోండి): "నేను మీకు ఒక గ్రంథాన్ని మరియు వివేకాన్ని ప్రసాదించిన తరువాత, ఒక సందేశహరుడు (ము'హమ్మద్) వచ్చి (మీ గ్రంథాలలో నుండి మిగిలివున్న) సత్యాన్ని ధృవపరిస్తే, మీరు అతని (ధర్మాన్ని) విశ్వసించి, అతనికి సహాయం చేయవలసి ఉంటుంది." అని చెప్పి ఇలా ప్రశ్నించాడు: "ఏమి? మీరు దీనికి అంగీకరిస్తారా? మరియు నా ఈ ప్రమాణాన్ని స్వీకరిస్తారా?" వారన్నారు: "మేము అంగీకరిస్తాము." అప్పుడు ఆయన అన్నాడు: "అయితే, మీరు దీనికి సాక్షులుగా ఉండండి. మరియు నేను కూడా మీతో పాటు సాక్షిగా ఉంటాను.

فَمَن تَوَلَّىٰ بَعْدَ ذَٰلِكَ فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٨٢﴾

82. "ఇకపై ఎవరు తమ వాగ్దానం నుండి మరలుతారో, వారే దుష్టులు (ఫాసిఖూన్)."

أَفَغَيْرَ دِينِ اللَّهِ يَبْغُونَ وَلَهُ أَسْلَمَ مَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ طَوْعًا وَكَرْهًا وَإِلَيْهِ يُرْجَعُونَ ﴿٨٣﴾

83. ఏమీ? వీరు అల్లాహ్ ధర్మం కాక వేరే ధర్మాన్ని అవలంబించ గోరుతున్నారా? మరియు భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఇష్టం ఉన్నా, ఇష్టం లేకున్నా ఆయనకే విధేయులై (ముస్లింలై) ఉన్నాయి కదా! మరియు ఆయన వైపునకే అందరూ మరలింపబడతారు.[3]

---

1. సయ్యిద్‌నా 'ఉమర్ (ర'ది.'అ.) కథనం నేను దైవప్రవక్త('స'అస)ను, ఇలా అంటూ ఉండగా విన్నాను: "క్రైస్తవులు మర్యమ్ కుమారుడు 'ఈసా('అ.స.)ను పొగడినట్లు, మీరు నన్ను పొగడకండి. నేను కేవలం అల్లాహ్ (సు.తా.) దాసుణ్ణి, కావున నన్ను అల్లాహుతా'ఆలా దాసుడు మరియు ఆయన సందేశహరుడు." అని మాత్రమే అనండి. ('స.బు'ఖారీ, పుస్తకం-4, 'హ. సం. 654).

2. దీని అర్థమేమిటంటే, ప్రతి ప్రవక్త తన తరువాత వచ్చేవ సందేశహరుణ్ణి అనుసరించాలి. ఒకవేళ వారిద్దరూ ఒకేసారి సజీవులై ఉన్నా సరే! ఉదాహరణకు యహ్యా ('అ.స.) తన తరువాత వచ్చిన 'ఈసా('అ.స.)ను అనుసరించారు. ప్రవక్తలు ప్రమాణం చేశారంటే వారిని అనుసరించే ప్రజలు కూడా తమ ప్రవక్తల ప్రమాణాన్ని శిరసావహించాలి.

3. చూడండి, 13:15.

www.Quranpdf.blogspot.in

قُلْ آمَنَّا بِاللَّهِ وَمَا أُنْزِلَ عَلَيْنَا وَمَا أُنْزِلَ عَلَىٰ
إِبْرَاهِيمَ وَإِسْمَاعِيلَ وَإِسْحَاقَ وَيَعْقُوبَ
وَالْأَسْبَاطِ وَمَا أُوتِيَ مُوسَىٰ وَعِيسَىٰ وَالنَّبِيُّونَ مِنْ
رَبِّهِمْ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِنْهُمْ وَنَحْنُ لَهُ
مُسْلِمُونَ ﴿٨٤﴾

84. (ఓ ప్రవక్తా!) ఇలా అను: "మేము అల్లాహ్‌ను విశ్వసించాము; మరియు మాపై అవతరింపజేయబడిన దానిని మరియు ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్, య'అఖూబ్‌లపై మరియు అతని సంతానంపై అవతరింపజేయబడిన వాటిని కూడా (విశ్వసించాము). ఇంకా మూసా, 'ఈసా మరియు ఇతర ప్రవక్తలపై వారి ప్రభువు తరఫునుండి (అవతరింపజేయబడిన వాటిని కూడా విశ్వసించాము). మేము వారి మధ్య ఎలాంటి విచక్షణ చేయము. మరియు మేము ఆయనకే విధేయులమై (ముస్లింలమై) ఉన్నాము."

وَمَنْ يَبْتَغِ غَيْرَ الْإِسْلَامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ وَهُوَ
فِي الْآخِرَةِ مِنَ الْخَاسِرِينَ ﴿٨٥﴾

85. మరియు ఎవడైనా అల్లాహ్‌కు విధేయత (ఇస్లాం) తప్ప ఇతర ధర్మాన్ని అవలంబించ గోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపడేవారిలో చేరుతాడు.[1]

كَيْفَ يَهْدِي اللَّهُ قَوْمًا كَفَرُوا بَعْدَ إِيمَانِهِمْ
وَشَهِدُوا أَنَّ الرَّسُولَ حَقٌّ وَجَاءَهُمُ الْبَيِّنَاتُ
وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ﴿٨٦﴾

86. అల్లాహ్ వారికి ఎలా సన్మార్గం చూపగలడు? ఏ జాతివారైతే, విశ్వాసం పొందిన తరువాత - మరియు నిశ్చయంగా, సందేశహరుడు సత్యవంతుడే, అని సాక్ష్యమిచ్చిన తరువాత మరియు వారి వద్దకు స్పష్టమైన సూచనలు వచ్చిన తరువాత కూడా - సత్యతిరస్కారం అవలంబించారో! మరియు అల్లాహ్ దుర్మార్గులైన వారికి సన్మార్గం చూపడు.

أُولَٰئِكَ جَزَاؤُهُمْ أَنَّ عَلَيْهِمْ لَعْنَةَ اللَّهِ وَالْمَلَائِكَةِ
وَالنَّاسِ أَجْمَعِينَ ﴿٨٧﴾

87. అలాంటి వారి శిక్ష: నిశ్చయంగా, అల్లాహ్ మరియు దేవదూతల మరియు సర్వమానవుల శాపం వారిపై పడటమే!

خَالِدِينَ فِيهَا لَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ
يُنْظَرُونَ ﴿٨٨﴾

88. అందు (నరకం)లో వారు శాశ్వతంగా ఉంటారు. వారి శిక్ష ఏమాత్రం తగ్గించబడదు మరియు వారికి వ్యవధి కూడా ఇవ్వబడదు.

---

1. చూ. 'స.ముస్లిం, పుస్తకం-1, అధ్యాయం-240, 'స.బు'ఖారీ, పుస్తకం-1, 'హ.నం.47,50, 87.

www.Quranpdf.blogspot.in

إِلَّا الَّذِينَ تَابُوا مِن بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا
فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٨٩﴾

89. కానీ, ఇక మీదట ఎవరైతే పశ్చాత్తాపపడి, తమ నడవడికను సరిదిద్దుకుంటారో! అలాంటి వారి యెడల నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.[1]

إِنَّ الَّذِينَ كَفَرُوا بَعْدَ إِيمَانِهِمْ ثُمَّ ازْدَادُوا
كُفْرًا لَّن تُقْبَلَ تَوْبَتُهُمْ وَأُولَٰئِكَ هُمُ الضَّالُّونَ ﴿٩٠﴾

90. (అయితే) నిశ్చయంగా, విశ్వసించిన తరువాత ఎవరు సత్యతిరస్కార వైఖరిని అవలంబిస్తారో మరియు తమ సత్యతిరస్కార వైఖరిని పెంచుకుంటారో, వారి పశ్చాత్తాపం ఏ మాత్రం అంగీకరించబడదు మరియు అలాంటి వారే మార్గభ్రష్టులైన వారు.[2]

إِنَّ الَّذِينَ كَفَرُوا وَمَاتُوا وَهُمْ كُفَّارٌ فَلَن
يُقْبَلَ مِنْ أَحَدِهِم مِّلْءُ الْأَرْضِ ذَهَبًا
وَلَوِ افْتَدَىٰ بِهِ ۗ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ
أَلِيمٌ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٩١﴾

91. నిశ్చయంగా, ఎవరైతే సత్య తిరస్కారులై, ఆ సత్య తిరస్కార స్థితిలోనే మృతి చెందుతారో! వారు భూగోళమంత బంగారం నింపి పాప పరిహారంగా ఇవ్వదలచినా అది అంగీకరించబడదు. అలాంటి వారికి బాధా కరమైన శిక్ష ఉంటుంది. మరియు వారికి సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు.[3]

لَن تَنَالُوا الْبِرَّ حَتَّىٰ تُنفِقُوا مِمَّا تُحِبُّونَ ۚ
وَمَا تُنفِقُوا مِن شَيْءٍ فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ ﴿٩٢﴾

92. మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టనంత వరకు మీరు పుణ్యాత్ములు (ధర్మనిష్ఠాపరులు) కాలేరు.[4] మరియు మీరు ఏమి ఖర్చుపెట్టినా అది అల్లాహ్‌కు తప్పక తెలుస్తుంది.

---

1. అన్సార్‌లలో నుండి ఒకడు ఇస్లాం స్వీకరించిన తరువాత 'ముర్తద్' అంటే ఇస్లాంను విడిచిపెట్టి, మళ్ళీ ముష్రిక్ అవుతాడు. కాని అతి త్వరలోనే అతనికి తన తప్పు అర్థమవుతుంది. అతడు ఇతరుల ద్వారా దైవప్రవక్త (సఅస) దగ్గరికి: "ఏమీ? నా పశ్చాత్తాపం అంగీకరించబడునా?" అనే విన్నపం పంపిస్తాడు. అప్పుడు ఈ ఆయత్‌లు అవతరింపజేయబడ్డాయి.

2. ఇక్కడి పశ్చాత్తాపం, మరణసమయం ఆసన్నమైనప్పుడు చేసే పశ్చాత్తాపం, అని అర్థం. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) తనదాసుల పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తానని దివ్యఖుర్‌ఆన్‌లో ఎన్నోసార్లు అన్నాడు. ఉదాహరణకు 42:25, 9:104. కాని జీవితమంతా పాపాలు చేసి, మరణసమయం ఆసన్నమైనప్పుడు పశ్చాత్తాపపడితే వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించనని 4:18లో వ్యక్తంచేశాడు.

3. చూడండి, 'స.బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం. 546. ఇంకా చూడండి, 2:123, 14:31.

4. ఏ వస్తువు దానం చేసినా పుణ్యం దొరుకుతుంది. కాని తనకు నచ్చిన వస్తువులలో నుండి దానం చేస్తే దానికి ఎంతో గొప్పపుణ్యం లభిస్తుంది. దానానికి పేదవారైన దగ్గరి బంధువులు ఎవరినైతే పోషించడం విధికాదో వారు ఎక్కువ హక్కుదారులు. ఇంకా చూడండి, 2:177.

www.Quranpdf.blogspot.in

كُلُّ الطَّعَامِ كَانَ حِلًّا لِّبَنِيٓ إِسۡرَٰٓءِيلَ إِلَّا مَا حَرَّمَ إِسۡرَٰٓءِيلُ عَلَىٰ نَفۡسِهِۦ مِن قَبۡلِ أَن تُنَزَّلَ ٱلتَّوۡرَىٰةُۚ قُلۡ فَأۡتُواْ بِٱلتَّوۡرَىٰةِ فَٱتۡلُوهَآ إِن كُنتُمۡ صَٰدِقِينَ ٩٣

93. (*)ఆహార పదార్థాలన్నీ ఇస్రాయీ'ల్ సంతతివారికి ధర్మ సమ్మతమైనవి గానే ఉండేవి. కాని, 'తౌరాతు అవతరణకు పూర్వం ఇస్రాయీ'ల్ (య'అఖూబ్) తనకు తాను కొన్ని వస్తువులను నిషేధించుకున్నాడు. వారితో ఇట్లను: "మీరు సత్యవంతులే అయితే, 'తౌరాత్‌ను తీసుకొనిరండి మరియు దానిని చదవండి."[1]

فَمَنِ ٱفۡتَرَىٰ عَلَى ٱللَّهِ ٱلۡكَذِبَ مِنۢ بَعۡدِ ذَٰلِكَ فَأُوْلَٰٓئِكَ هُمُ ٱلظَّٰلِمُونَ ٩٤

94. కావున దీని తర్వాత కూడా ఎవడైనా అబద్ధాన్ని కల్పించి దానిని అల్లాహ్‌కు ఆపాదిస్తే, అలాంటి వారు, వారే దుర్మార్గులు.

قُلۡ صَدَقَ ٱللَّهُۗ فَٱتَّبِعُواْ مِلَّةَ إِبۡرَٰهِيمَ حَنِيفٗاۖ وَمَا كَانَ مِنَ ٱلۡمُشۡرِكِينَ ٩٥

95. ఇలా అను: "అల్లాహ్ సత్యం పలికాడు. కనుక మీరు ఏకైక దైవసిద్ధాంతం (సత్య ధర్మం) అయిన ఇబ్రాహీమ్ ధర్మాన్నే అనుసరించండి. మరియు అతను అల్లాహ్‌కు సాటి కల్పించే వాడు (ముష్రిక్) కాడు."

إِنَّ أَوَّلَ بَيۡتٖ وُضِعَ لِلنَّاسِ لَلَّذِي بِبَكَّةَ مُبَارَكٗا وَهُدٗى لِّلۡعَٰلَمِينَ ٩٦

96. నిశ్చయంగా, మానవజాతి కొరకు మొట్ట మొదట నియమించబడిన (ఆరాధనా) గృహం బక్కా (మక్కా)లో ఉన్నదే, శుభాలతో నిండినది సమస్త లోకాల ప్రజలకు మార్గదర్శకత్వాన్ని ప్రసాదించేది.[2]

---

1. ఇబ్రాహీమ్ ('అ.స.) ధర్మంలో ఒంటె మాంసం మరియు దాని పాలు 'హరాం కావు. కాని ఇస్రాయీ'ల్(య'అఖూబ్ 'అ.స.) తానే స్వయంగా వీటిని 'హరాం చేసుకున్నాడు. తౌరాత్ మూసా('అ.స.)పై అవతరింపజేయబడింది. అది య'అఖూబ్('అ.స.) గతించిన ఎన్నో సంవత్సరాల తర్వాత అవతరింపజేయబడింది. కావున ఇక్కడ అల్లాహ్ (సు.తా.) ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాడు. మరియు తౌరాత్‌లో 'హరాం చేయబడిన వస్తువులు, యూదులు చేసిన దుర్మార్గాలకు ఫలితంగా 'హరాం చేయబడ్డాయి. అవి ఇబ్రాహీం ('అ.స.) కాలంలో 'హరాం చేయబడలేదు. చూడండి, 4:160 మరియు 6:146, (అయ్‌సర్ అత్-తఫాసీర్).

2. చూడండి, 2:125. మక్కాలోని క'అబహ్ పవిత్ర గృహాన్ని ఇబ్రాహీమ్ ('అ.స.) - ఇస్మా'యీల్ ('అ.స.) సహాయంతో - అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞానుసారంగా నిర్మించారు. ఇది జెరూసలంలోని - సులైమాన్ ('అ.స.) నిర్మించిన - బైతుల్ మ'ఖ్దిస్ (పవిత్ర గృహం) కంటే ఎంతో ప్రాచీనమైన ఆరాధనా గృహం. కావున ము'హమ్మద్ ('స'అస) - అల్లాహుతా'ఆలా ఆజ్ఞతో - నమా'జ్ చేసేటప్పుడు తమ ముఖాన్ని క'అబహ్ ('హరమ్) వైపునకు చేయగోరారు. ఇది మానవజాతి కొరకు నిర్మించబడిన మొట్టమొదటి ఆరాధనాలయం.

www.Quranpdf.blogspot.in

فِيهِ ءَايَٰتٌۢ بَيِّنَٰتٌ مَّقَامُ إِبْرَٰهِيمَ ۖ وَمَن دَخَلَهُۥ كَانَ ءَامِنًا ۗ وَلِلَّهِ عَلَى ٱلنَّاسِ حِجُّ ٱلْبَيْتِ مَنِ ٱسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا ۚ وَمَن كَفَرَ فَإِنَّ ٱللَّهَ غَنِىٌّ عَنِ ٱلْعَٰلَمِينَ ﴿٩٧﴾

97. అందులో స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి. ఇబ్రాహీమ్ నిలిచిన స్థలం ఉంది. మరియు దానిలో ప్రవేశించినవాడు అభయం (రక్షణ) పొందుతాడు.[1] మరియు అక్కడికి పోవటానికి, శక్తిగల వారికి ఆ గృహయాత్ర ('హిజ్జుల్ బైత్) అల్లాహ్ (ప్రసన్నత) కొరకు చేయటం, విధిగా చేయబడింది.[2] ఎవరు దీనిని తిరస్కరిస్తారో! వారు నిశ్చయంగా, అల్లాహ్‌సమస్త లోకాల వారి అవసరంలేని స్వయంసమృద్ధుడు (అని తెలుసుకోవాలి).

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لِمَ تَكْفُرُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ وَٱللَّهُ شَهِيدٌ عَلَىٰ مَا تَعْمَلُونَ ﴿٩٨﴾

98. ఇలా అను: "ఓ గ్రంథప్రజలారా! మీరు అల్లాహ్ సందేశాలను ఎందుకు తిరస్కరిస్తున్నారు? మరియు మీరు చేసే కర్మలన్నింటికీ అల్లాహ్ సాక్షిగా[3] ఉన్నాడు!"

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لِمَ تَصُدُّونَ عَن سَبِيلِ ٱللَّهِ مَنْ ءَامَنَ تَبْغُونَهَا عِوَجًا وَأَنتُمْ شُهَدَآءُ ۗ وَمَا ٱللَّهُ بِغَٰفِلٍ عَمَّا تَعْمَلُونَ ﴿٩٩﴾

99. ఇంకా ఇలా అను: "ఓ గ్రంథప్రజలారా! మీరు దానికి (సత్యమార్గానికి) సాక్ష్యులుగా ఉండి కూడా అది వక్రమార్గమని చూపదలచి, విశ్వసించిన వారిని అల్లాహ్ మార్గంపై నడవకుండా ఎందుకు ఆటంకపరుస్తున్నారు?[4] మరియు అల్లాహ్ మీ కర్మలపట్ల నిర్లక్ష్యంగా లేడు."

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِن تُطِيعُوا۟ فَرِيقًا مِّنَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ يَرُدُّوكُم بَعْدَ إِيمَٰنِكُمْ كَٰفِرِينَ ﴿١٠٠﴾

100. ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు గ్రంథప్రజలలో కొందరి (మాటలు విని) వారిని

---

1. 'హరమ్ సరిహద్దులలో యుద్ధం, హత్య, వేటాడటం మరియు చెట్లను కోయటం కూడా నిషేధింపబడ్డాయి. (స'హీ'హ్ బు'ఖారీ మరియు స'హీ'హ్ ముస్లిం).

2. ముస్లింలకు ఎవరైతే ఆరోగ్యవంతులైఉండి 'హజ్జ్ చేయటానికి కావలసిన ఖర్చులు భరించగలిగి వుండి, శాంతియుతంగా ఎలాంటి ధన, ప్రాణ హాని లేకుండా 'హజ్జ్ కు పోగలరో, వారి కొరకు వారి జీవితంలో ఒక్కసారి 'హజ్జ్‌యాత్రకు పోవటం విధిగా చేయబడింది, (ఇబ్నె-కసీ'ర్). చూడండి, 'స.బు'ఖారీ, పుస్తకం-2, అధ్యాయం-1; 'స. ముస్లిం పుస్తకం-1, అధ్యాయం-52.

3. షహీదున్ (అష్-షహీదు): All-Witness, The Omniscient. He from whose knowledge nothing is hidden. సర్వసాక్షి, అన్నీ ఎరిగిన, తన జ్ఞానంతో ప్రతిచోట ఉండేవాడు. చూడండి, 5:117, 58:6.

4. చూడండి, 2:42.

www.Quranpdf.blogspot.in

అనుసరిస్తే! వారు మిమ్మల్ని, విశ్వసించిన తరువాత కూడా సత్యతిరస్కారులుగా మార్చివేస్తారు.

وَكَيْفَ تَكْفُرُونَ وَأَنتُمْ تُتْلَىٰ عَلَيْكُمْ آيَاتُ اللَّهِ
وَفِيكُمْ رَسُولُهُ ۗ وَمَن يَعْتَصِم بِاللَّهِ فَقَدْ هُدِيَ إِلَىٰ
صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿١٠١﴾

101. మరియు అల్లాహ్ సందేశాలు మీకు చదివి వినిపించబడుతూ ఉన్నప్పుడు, మరియు ఆయన సందేశహరుడు మీలో ఉన్నప్పుడు; మీరు ఎలా సత్య తిరస్కారులు కాగలరు? మరియు మీలో ఎవడు స్థిరంగా అల్లాహ్‌ను ఆశ్రయిస్తాడో, అతడు నిశ్చయంగా, ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం పొందినవాడే!

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ حَقَّ تُقَاتِهِ
وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسْلِمُونَ ﴿١٠٢﴾

102. ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు కర్తవ్యపాలనగా అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు మీరు అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు)గా ఉన్న స్థితిలో తప్ప మరణించకండి!

وَاعْتَصِمُوا بِحَبْلِ اللَّهِ جَمِيعًا وَلَا تَفَرَّقُوا ۚ وَاذْكُرُوا
نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ إِذْ كُنتُمْ أَعْدَاءً فَأَلَّفَ بَيْنَ
قُلُوبِكُمْ فَأَصْبَحْتُم بِنِعْمَتِهِ إِخْوَانًا وَكُنتُمْ عَلَىٰ شَفَا
حُفْرَةٍ مِّنَ النَّارِ فَأَنقَذَكُم مِّنْهَا ۗ كَذَٰلِكَ يُبَيِّنُ
اللَّهُ لَكُمْ آيَاتِهِ لَعَلَّكُمْ تَهْتَدُونَ ﴿١٠٣﴾

103. మీరందరూ కలసి అల్లాహ్ త్రాడు (ఖుర్ఆన్)ను గట్టిగా పట్టుకోండి. మరియు విభేదాలలో పడకండి.[1] అల్లాహ్ మీ యెడల చూపిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి; మీరు ఒకరికొకరు శత్రువులుగా ఉండేవారు, ఆయన మీ హృదయాలను కలిపాడు. ఆయన అనుగ్రహం వల్లనే మీరు పరస్పరం సోదరులయ్యారు. మరియు మీరు అగ్ని గుండం ఒడ్డున నిలబడినప్పుడు ఆయన మిమ్మల్ని దానినుండి రక్షించాడు. ఈ విధంగా అల్లాహ్ తన సూచనలను మీకు స్పష్టం చేస్తున్నాడు, బహుశా మీరు మార్గదర్శకత్వం పొందుతారని!

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "యూదులు 71 తెగలుగా, క్రైస్తవులు 72 తెగలుగా విభజింపబడ్డారు. కాని నా సమాజం వారు 73 తెగలుగా విభజింపబడతారు. వారిలో ఒక్క తెగ తప్ప అందరూ నరకంలో పడవేయబడతారు. ఆ ఒక్క తెగ ఎవరంటే, ఏ విధానంపై నేను మరియు నా 'స'హాబా (ర'ది.'అన్హుమ్) ఉన్నామో దానిని అనుసరించేవారు. అంటే ఖుర్ఆన్ మరియు దైవప్రవక్త ('స'అస) యొక్క సున్నత్‌పై అమలు చేసేవారు." (తిర్మిజీ', ఇబ్నె-మాజా, అబూ-దావూద్).

www.Quranpdf.blogspot.in

104. మీలో ఒక వర్గం, (ప్రజలను) మంచి మార్గం వైపునకు పిలిచేదిగా, ధర్మాన్ని (మంచిని) ఆదేశించే (బోధించే)దిగా మరియు అధర్మాన్ని (చెడును) నిషేధించే (నిరోధించే) దిగా ఉండాలి.[1] మరియు అలాంటి వారు, వారే సాఫల్యం పొందేవారు.

وَلۡتَكُن مِّنكُمۡ أُمَّةٌ يَدۡعُونَ إِلَى ٱلۡخَيۡرِ وَيَأۡمُرُونَ
بِٱلۡمَعۡرُوفِ وَيَنۡهَوۡنَ عَنِ ٱلۡمُنكَرِۚ وَأُوْلَٰٓئِكَ هُمُ
ٱلۡمُفۡلِحُونَ ١٠٤

105. స్పష్టమైన ఉపదేశాలను పొందిన తరువాత కూడా ఎవరైతే, (వేర్వేరు తెగలుగా) చీలిపోయారో మరియు విభేదాలకు గురి అయ్యారో, వారి మాదిరిగా మీరూ కావద్దు.[2] మరియు అలాంటి వారికి ఘోరశిక్ష ఉంటుంది.

وَلَا تَكُونُواْ كَٱلَّذِينَ تَفَرَّقُواْ وَٱخۡتَلَفُواْ مِنۢ بَعۡدِ
مَا جَآءَهُمُ ٱلۡبَيِّنَٰتُۚ وَأُوْلَٰٓئِكَ لَهُمۡ عَذَابٌ عَظِيمٞ ١٠٥

106. ఆ (తీర్పు) దినమున కొందరి ముఖాలు (సంతోషంతో) ప్రకాశిస్తూ ఉంటాయి. మరికొందరి ముఖాలు (దుఃఖంతో) నల్లబడి ఉంటాయి. ఇక ఎవరి ముఖాలు నల్లబడి ఉంటాయో వారితో: "మీరు విశ్వసించిన తరువాత సత్యతిరస్కారులు అయ్యారు కదా? కాబట్టి మీరు సత్యాన్ని తిరస్కరించినందుకు ఈ శిక్షను అనుభవించండి." (అని అనబడుతుంది).

يَوۡمَ تَبۡيَضُّ وُجُوهٞ وَتَسۡوَدُّ وُجُوهٞۚ فَأَمَّا ٱلَّذِينَ
ٱسۡوَدَّتۡ وُجُوهُهُمۡ أَكَفَرۡتُم بَعۡدَ إِيمَٰنِكُمۡ
فَذُوقُواْ ٱلۡعَذَابَ بِمَا كُنتُمۡ تَكۡفُرُونَ ١٠٦

107. ఇక ఎవరి ముఖాలు ప్రకాశిస్తూ ఉంటాయో, వారు అల్లాహ్ కారుణ్యం (స్వర్గం)లో ఉంటారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

وَأَمَّا ٱلَّذِينَ ٱبۡيَضَّتۡ وُجُوهُهُمۡ فَفِي رَحۡمَةِ ٱللَّهِۖ هُمۡ
فِيهَا خَٰلِدُونَ ١٠٧

108. (ఓ ప్రవక్తా!) ఇవి అల్లాహ్ సూక్తులు (ఆయాత్) మేము వాటిని యథాతథంగా నీకు వినిపిస్తున్నాము. మరియు అల్లాహ్ సర్వ లోకాల వారికి అన్యాయం చేయగోరడు.

تِلۡكَ ءَايَٰتُ ٱللَّهِ نَتۡلُوهَا عَلَيۡكَ بِٱلۡحَقِّۗ وَمَا
ٱللَّهُ يُرِيدُ ظُلۡمٗا لِّلۡعَٰلَمِينَ ١٠٨

109. మరియు ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్ కే

وَلِلَّهِ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلۡأَرۡضِۚ وَإِلَى ٱللَّهِ
تُرۡجَعُ ٱلۡأُمُورُ ١٠٩

---

1. ఇటువంటి వాక్యానికి చూడండి, 3:110, 114, 9:71, 112 మరియు 22:41.

2. యూదులు మరియు క్రైస్తవుల మాదిరిగా చూడండి, 6:159.

www.Quranpdf.blogspot.in

చెందుతుంది. మరియు వ్యవహారాలన్నీ (తీర్పుకొరకు) అల్లాహ్ వైపునకే మరలింపబడతాయి.

كُنْتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ تَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَتُؤْمِنُونَ بِاللَّهِ ۗ وَلَوْ آمَنَ أَهْلُ الْكِتَابِ لَكَانَ خَيْرًا لَهُمْ ۚ مِنْهُمُ الْمُؤْمِنُونَ وَأَكْثَرُهُمُ الْفَاسِقُونَ ﴿١١٠﴾

110. మీరే (విశ్వాసులే) మానవజాతి (హితం) కొరకు నిలబెట్టబడిన ఉత్తమ సమాజంవారు. మీరు ధర్మాన్ని ఆదేశించే (బోధించే) వారు మరియు అధర్మాన్ని నిషేధించే (నిరోధించే) వారు మరియు మీరు అల్లాహ్ యందు విశ్వాసం కలిగి ఉన్నవారు.[1] మరియు ఒకవేళ గ్రంథ ప్రజలు విశ్వసిస్తే, వారికే మేలైఉండేది. వారిలో కొందరు విశ్వాసులు కూడా ఉన్నారు.[2] కాని అత్యధికులు అవిధేయులే (ఫాసిఖూన్).

لَنْ يَضُرُّوكُمْ إِلَّا أَذًى ۖ وَإِنْ يُقَاتِلُوكُمْ يُوَلُّوكُمُ الْأَدْبَارَ ثُمَّ لَا يُنْصَرُونَ ﴿١١١﴾

111. వారు మిమ్మల్ని కొంత వరకు బాధించటం తప్ప, మీకు ఏ విధమైన హాని కలిగించజాలరు. మరియు వారు మీతో యుద్ధం చేసినట్లయితే, మీకు వీపు చూపించి పారి పోతారు, తరువాత వారికెలాంటి సహాయం లభించదు.

ضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ أَيْنَ مَا ثُقِفُوا إِلَّا بِحَبْلٍ مِنَ اللَّهِ وَحَبْلٍ مِنَ النَّاسِ وَبَاءُوا بِغَضَبٍ مِنَ اللَّهِ وَضُرِبَتْ عَلَيْهِمُ الْمَسْكَنَةُ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ كَانُوا يَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ وَيَقْتُلُونَ الْأَنْبِيَاءَ بِغَيْرِ حَقٍّ ۚ ذَٰلِكَ بِمَا عَصَوْا وَكَانُوا يَعْتَدُونَ ﴿١١٢﴾

112. వారు ఎక్కడున్నా, అవమానానికే గురి చేయబడతారు, అల్లాహ్ శరణులోనో లేక మానవుల అభయం లోనో ఉంటేనే తప్ప; వారు అల్లాహ్ ఆగ్రహానికి గురిఅయ్యారు మరియు వారు అధోగతికి చేరారు. ఇది వారు అల్లాహ్ సూచనలను తిరస్కరించినందుకు మరియు అన్యాయంగా ప్రవక్తలను చంపినందుకు. ఇది వారి ఆజ్ఞోల్లంఘున మరియు హద్దులు మీరి ప్రవర్తించిన దాని పర్యవసానం.[3] (1/8)

---

1. అబూహురైరా కథనం: ''మీరే (సత్యధర్మ మైన ఇస్లాంను మరియు దైవప్రవక్త 'స'అస సున్నతులను అనుసరించే వారే), ఉత్తమమైన మానవసమాజానికి చెందినవారు.'' ('స.బు'ఖారీ పుస్తకం-6, 'హదీస్' నం. 80).

2. 'అబ్దుల్లాహ్ బిన్-సల్లాం (ర'ది.'అ.) వంటి వారు.

3. ఇది యూదులను గురించి చెప్పబడింది.

www.Quranpdf.blogspot.in

لَيْسُوا سَوَاءً ۗ مِنْ أَهْلِ الْكِتَابِ أُمَّةٌ قَائِمَةٌ يَتْلُونَ آيَاتِ اللَّهِ آنَاءَ اللَّيْلِ وَهُمْ يَسْجُدُونَ ﴿١١٣﴾

113. * వారందరూ ఒకేరకమైన వారు కారు. గ్రంథ ప్రజలలో కొందరు సరైన మార్గంలో ఉన్నవారున్నారు; వారు రాత్రి వేళలందు అల్లాహ్ సూక్తులను(ఆయాత్) పఠిస్తుంటారు మరియు సాష్టాంగం (సజ్దా) చేస్తుంటారు.

يُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَيَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُسَارِعُونَ فِي الْخَيْرَاتِ ۖ وَأُولَٰئِكَ مِنَ الصَّالِحِينَ ﴿١١٤﴾

114. వారు అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని విశ్వసిస్తారు. మరియు ధర్మాన్ని ఆదేశిస్తారు (బోధిస్తారు) మరియు అధర్మాన్ని నిషేధిస్తారు (నిరోధిస్తారు) మరియు మంచి పనులు చేయటంలో పోటీపడతారు మరియు ఇలాంటి వారే సత్పురుషులలోని వారు.

وَمَا يَفْعَلُوا مِنْ خَيْرٍ فَلَنْ يُكْفَرُوهُ ۗ وَاللَّهُ عَلِيمٌ بِالْمُتَّقِينَ ﴿١١٥﴾

115. మరియు వారు ఏ మంచిపని చేసినా అది వృథాచేయబడదు. మరియు దైవభీతి గలవారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు.[1]

إِنَّ الَّذِينَ كَفَرُوا لَنْ تُغْنِيَ عَنْهُمْ أَمْوَالُهُمْ وَلَا أَوْلَادُهُمْ مِنَ اللَّهِ شَيْئًا ۖ وَأُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۚ هُمْ فِيهَا خَالِدُونَ ﴿١١٦﴾

116. నిశ్చయంగా, సత్యతిరస్కారానికి పాల్పడిన వారికి, వారి సంపద గానీ, వారి సంతానం గానీ, అల్లాహ్ ముందు ఏమీ పనికిరావు. మరియు అలాంటి వారు నరకాగ్ని వాసులే. అందు వారు శాశ్వతంగా ఉంటారు.

مَثَلُ مَا يُنْفِقُونَ فِي هَٰذِهِ الْحَيَاةِ الدُّنْيَا كَمَثَلِ رِيحٍ فِيهَا صِرٌّ أَصَابَتْ حَرْثَ قَوْمٍ ظَلَمُوا أَنْفُسَهُمْ فَأَهْلَكَتْهُ ۚ وَمَا ظَلَمَهُمُ اللَّهُ وَلَٰكِنْ أَنْفُسَهُمْ يَظْلِمُونَ ﴿١١٧﴾

117. వారు ఈ ఇహలోక జీవితంలో చేస్తున్న ధనవ్యయాన్ని, తమకు తాము అన్యాయం చేసుకున్న వారి పొలాలపై వీచి, వాటిని సమూలంగా నాశనం చేసే, మంచు గాలితో పోల్చవచ్చు. మరియు అల్లాహ్ వారి కెలాంటి అన్యాయం చేయలేదు. కానీ వారే తమకుతాము అన్యాయం చేసుకున్నారు.[2]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا بِطَانَةً مِنْ

118. ఓ విశ్వాసులారా! మీరు మీ వారిని

---

1. చూడండి, 3:199.

2. సత్యతిరస్కారుల దానధర్మాలుగానీ, పుణ్యకార్యాలుగానీ వారికి పరలోక జీవితంలో ఏ విధంగాను పనికిరావు ఎందుకంటే విశ్వాసంలేని దానాలు ఫలించవు. మోక్షానికి మూలం విశ్వాసమే. చూడండి, 3:85.

www.Quranpdf.blogspot.in

دُونِكُمْ لَا يَأْلُونَكُمْ خَبَالًا وَدُّوا مَا عَنِتُّمْ قَدْ
بَدَتِ الْبَغْضَاءُ مِنْ أَفْوَاهِهِمْ وَمَا تُخْفِي صُدُورُهُمْ
أَكْبَرُ قَدْ بَيَّنَّا لَكُمُ الْآيَاتِ إِنْ كُنْتُمْ تَعْقِلُونَ ۝١١٨

(విశ్వాసులను) తప్ప ఇతరులను మీ సన్నిహిత స్నేహితులుగా చేసుకోకండి. వారు మీకు హానికలిగించే ఏ అవకాశాన్నైనా ఉపయోగించుకోవటానికి వెనుకాడరు. వారు మిమ్మల్ని ఇబ్బందిలో చూడగోరుతున్నారు. మరియు వారి ఈర్ష్య వారి నోళ్ళనుండి బయటపడుతున్నది, కాని వారి హృదయాలలో దాచుకున్నది దానికంటే తీవ్ర మైనది. వాస్తవానికి మేము ఈ సూచనలను మీకు స్పష్టంచేశాము. మీరు అర్థం చేసు కోగలిగితే (ఎంత బాగుండేది)![1]

هَا أَنْتُمْ أُولَاءِ تُحِبُّونَهُمْ وَلَا يُحِبُّونَكُمْ وَتُؤْمِنُونَ
بِالْكِتَابِ كُلِّهِ وَإِذَا لَقُوكُمْ قَالُوا آمَنَّا وَإِذَا خَلَوْا
عَضُّوا عَلَيْكُمُ الْأَنَامِلَ مِنَ الْغَيْظِ قُلْ مُوتُوا
بِغَيْظِكُمْ إِنَّ اللَّهَ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ۝١١٩

119. అవును! మీరైతే వారిని ప్రేమి స్తున్నారు. కాని వారు మిమ్మల్ని ప్రేమించటం లేదు. మరియు మీరు దివ్య గ్రంథాలన్నింటినీ విశ్వసిస్తున్నారు. వారు మీతో కలసినపుడు: ''మేము విశ్వసించాము.'' అని అంటారు. కాని వేరుగా ఉన్నప్పుడు, మీ ఎడల ఉన్న క్రోధా వేశం వల్ల తమ వ్రేళ్ళను కొరుక్కుంటారు. వారితో: ''మీ క్రోధావేశంలో మీరే మాడి చావండి, నిశ్చయంగా, హృదయాలలో దాగి ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.'' అని అను.

إِنْ تَمْسَسْكُمْ حَسَنَةٌ تَسُؤْهُمْ وَإِنْ تُصِبْكُمْ
سَيِّئَةٌ يَفْرَحُوا بِهَا وَإِنْ تَصْبِرُوا وَتَتَّقُوا
لَا يَضُرُّكُمْ كَيْدُهُمْ شَيْئًا إِنَّ اللَّهَ بِمَا
يَعْمَلُونَ مُحِيطٌ ۝١٢٠

120. మీకేదైనా మేలు కలిగితే వారికది దుఃఖం కలిగిస్తుంది మరియు మీకేదైనా కీడు కలిగితే వారికది సంతోషం కలిగిస్తుంది. మరియు మీరు సహనం వహించి దైవభీతి కలిగిఉంటే, వారికుట్ర మీకెలాంటి నష్టం కలిగించజాలదు. నిశ్చయంగా, అల్లాహ్ వారు చేసేదానినంతా పరివేష్టించి ఉన్నాడు.

1. చూడండి, 60:8-9 ఎవరైతే మీ ధర్మం కారణంగా మిమ్మల్ని విరోధించక మీకు హానిచేయక, మిమ్మల్ని మీ ఇండ్లనుండి వెళ్ళగొట్టరో, అట్టివారితో మీరు కరుణతో న్యాయంతో వ్యవహరించండి. కాని ఎవరైతే మీ ధర్మం కారణంగా మీతో పోరాడి మిమ్మల్ని మీ ఇండ్లనుండి వెళ్ళగొడతారో, అలాంటి వారు మీ స్నేహితులు కారు, వారితో ధర్మయుద్ధం (జిహాద్) చేయండి.

www.Quranpdf.blogspot.in

وَإِذْ غَدَوْتَ مِنْ أَهْلِكَ تُبَوِّئُ الْمُؤْمِنِينَ مَقَاعِدَ لِلْقِتَالِ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿١٢١﴾

121. మరియు (ఓ ప్రవక్తా! ఆ దినాన్ని జ్ఞాపకంచేసుకో) నీవు వేకువజామున నీ ఇంటి నుండి బయలుదేరి (ఉ'హుద్ క్షేత్రంలో) విశ్వాసులను వారి వారి యుద్ధ స్థానాలలో నియమించటానికి వెళ్ళావు. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.[1]

إِذْ هَمَّت طَّائِفَتَانِ مِنكُمْ أَن تَفْشَلَا وَاللَّهُ وَلِيُّهُمَا ۗ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٢٢﴾

122. అప్పుడు మీలోని రెండువర్గాల వారు పిరికితనం చూపబోయారు; మరియు

---

1. ఈ ఆయత్ ఉ'హుద్ యుద్ధం గురించి తెలియజేస్తుందని ధర్మవేత్తలందరి అభిప్రాయం. అది 3వ హిజ్రీ, షవ్వాల్ నెలలో జరిగింది. 2వ హిజ్రీ రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధంలో మక్కా ముష్రికుల సంఖ్య దాదాపు 1000 ఉండెను. వారివద్ద మంచి యుద్ధ సామగ్రి ఉండెను. ముస్లింలు కేవలం 313 మంది మాత్రమే ఉన్నప్పటికీ, వారివద్ద సరియైన యుద్ధ సామగ్రి లేకపోయినప్పటికీ అల్లాహుతా'ఆలా సహాయంతో వారు ముష్రిక్కులను ఓడించి వారిలో 70 మందిని సంహరించి, 70 మందిని బందీలుగా చేసుకుంటారు. దాని ప్రతీకారం తీర్చుకొనేందుకు మక్కా ఖురైషులు 3వ హిజ్రీ షవ్వాల్ నెలలో దాదాపు 3000 మంది యుద్ధ వీరులతో మదీనాకు 3 మైళ్ళ దూరంలో ఉన్న ఉ'హుద్ పర్వతం వద్దకు చేరుకుంటారు. దైవప్రవక్త ('స'అస) ఇది తెలుసుకొని తమ సహాబీలతో సంప్రదిస్తారు. దైవప్రవక్త ('స'అస) ఉద్దేశం, మరికొందరి నాయకుల ఉద్దేశం, మదీనా నగరం లోపలనే ఉండి యుద్ధం చేయాలని. కపటవిశ్వాసుల నాయకుడు, 'అబ్దుల్లాహ్ బిన్-ఉబై కూడా అదే కోరుతాడు. కాని అనేక మంది ముస్లింలు మదీనా నుండి బయటికి పోయి పోరాడాలని కోరుతారు. దైవప్రవక్త ('స'అస) వారి కోరికపై యుద్ధసామగ్రి ధరించి తన ఇంటినుండి బయటికివస్తారు. ఈ విధంగా దాదాపు 1000 మంది ముస్లింలతో యుద్ధానికి సిద్ధమై ఉ'హుద్ వైపుకు పోతూ ఉండగా, కపటవిశ్వాసుల నాయకుడు 'అబ్దుల్లాహ్ బిన్-ఉబై - తన మాటను గౌరవించలేదనే సాకుతో - తన 300 మంది అనుచరులతో యుద్ధంలో పాల్గొనకుండా, వెనుదిరిగి పోతాడు. 700 మంది విశ్వాసులు మాత్రమే దైవప్రవక్త('స'అస)తో పాటు ఉహుద్‌కు చేరుతారు. అక్కడ 50 మంది బాణాలను బాగా ప్రయోగించగలిగే, విలుకాండ్రను ఒక చిన్న కొండమీద ఉంచి మీరు ఎట్టి పరిస్థితిలోను మీ చోటు విడిచి యుద్ధమైదానంలోకి రావద్దని ఆజ్ఞాపిస్తారు. యుద్ధం ప్రారంభమై ముస్లిములు విజయం పొందుతారు, ముష్రిక్కులు పారిపోసాగుతారు. అది చూసి ఆ విలుకాండ్రు విజయ ధనం దోచుకోవటానికి తమ స్థానాలను విడిచి కొండదిగి వస్తారు. అది చూసి (అప్పుడు ముష్రిక్‌గా ఉన్న) 'ఖాలిద్ బిన్-వలీద్ ఒక బృందాన్ని తీసుకొని వెనుక నుండి ముస్లింలపై దాడి చేస్తాడు. అకస్మాత్తుగా సంభవించిన ఈ పరిణామంతో ముస్లింలు కలవరపడతారు, ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోతారు. మరియు దైవప్రవక్త ('స'అస) కూడా గాయపడి, క్రింద పడిపోతారు. దానితో ఆయన మరణించారని తలచి ముస్లింలు అటూ ఇటూ పారిపోసాగుతారు. కాని 'ఉమర్ మరియు తల్హా (ర'ది.'అన్హుమ్‌లు) ఇక దైవప్రవక్తయే లేకుంటే మనము బ్రతికి ప్రయోజనమేమిటని ప్రేరేపించటం వల్ల ముస్లింలు తిరిగి ఐకమత్యంతో పోరాడుతారు. దానితో ఖురైషీలు వెనుదిరిగి పారిపోతారు.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ వారికి సంరక్షకుడుగా ఉన్నాడు.[1] మరియు విశ్వసించిన వారు అల్లాహ్ యందే నమ్మకం ఉంచుకోవాలి.

وَلَقَدْ نَصَرَكُمُ اللَّهُ بِبَدْرٍ وَأَنتُمْ أَذِلَّةٌ ۖ فَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ تَشْكُرُونَ ١٢٣

123. బద్ర్ (యుద్ధం) నందు మీరు బలహీనులుగా ఉన్నప్పుడు అల్లాహ్ మీకు సహాయం (మిమ్మల్ని విజేతలుగా) చేశాడు. కాబట్టి మీరు కృతజ్ఞతాపరులై అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి!

إِذْ تَقُولُ لِلْمُؤْمِنِينَ أَلَن يَكْفِيَكُمْ أَن يُمِدَّكُمْ رَبُّكُم بِثَلَاثَةِ آلَافٍ مِّنَ الْمَلَائِكَةِ مُنزَلِينَ ١٢٤

124. (ఓ ప్రవక్తా!) నీవు విశ్వాసులతో: "ఏమీ? మీ ప్రభువు, ఆకాశం నుండి మూడువేల దేవదూతలను దింపి మీకు సహాయం చేస్తున్నది చాలదా?" అని అడిగిన సందర్భాన్ని (జ్ఞాపకం చేసుకోండి!)

بَلَىٰ ۚ إِن تَصْبِرُوا وَتَتَّقُوا وَيَأْتُوكُم مِّن فَوْرِهِمْ هَٰذَا يُمْدِدْكُمْ رَبُّكُم بِخَمْسَةِ آلَافٍ مِّنَ الْمَلَائِكَةِ مُسَوِّمِينَ ١٢٥

125. అవును! ఒకవేళ మీరు సహనం వహించి దైవభీతి కలిగివుంటే, శత్రువు వచ్చి అకస్మాత్తుగా మీ పై పడినా, మీ ప్రభువు ఐదు వేల ప్రత్యేక చిహ్నాలుగల దేవదూతలను పంపి మీకు సహాయం చేయవచ్చు![2]

وَمَا جَعَلَهُ اللَّهُ إِلَّا بُشْرَىٰ لَكُمْ وَلِتَطْمَئِنَّ قُلُوبُكُم بِهِ ۗ وَمَا النَّصْرُ إِلَّا مِنْ عِندِ اللَّهِ الْعَزِيزِ الْحَكِيمِ ١٢٦

126. అల్లాహ్ మీకు ఈ విషయాన్ని తెలిపింది మీకు శుభవార్త ఇవ్వటానికి మరియు మీ హృదయాలకు తృప్తి కలుగజేయటానికి మాత్రమే. మరియు సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడైన అల్లాహ్ తప్ప, ఇతరుల నుండి సహాయం (విజయం) రాజాలదు కదా!

لِيَقْطَعَ طَرَفًا مِّنَ الَّذِينَ كَفَرُوا أَوْ يَكْبِتَهُمْ فَيَنقَلِبُوا خَائِبِينَ ١٢٧

127. ఆయన ఇదంతా సత్యతిరస్కారంపై నడిచే వారిని కొందరిని నశింపజేయటానికి, లేదా వారు ఘోర పరాజయం పొంది ఆశాభంగంతో

---

1. ఈ రెండు తెగలవారు 'ఔస్ మరియు 'ఖ'జ్రజ్ అనే అన్సార్ తెగలకు చెందిన, బనూ 'హారిసా' మరియూ బనూ-సల్మా వర్గాలకు చెందిన వారు. కాని అల్లాహ్ (సు.తా.) అనుగ్రహం వలన వారి హృదయాలు దృఢపడతాయి.

2. చూడండి, 8:9-10.

www.Quranpdf.blogspot.in

వెనుదిరిగి పోవటానికి (చేశాడు).

لَيْسَ لَكَ مِنَ الْأَمْرِ شَيْءٌ أَوْ يَتُوبَ عَلَيْهِمْ أَوْ يُعَذِّبَهُمْ فَإِنَّهُمْ ظَالِمُونَ ﴿١٢٨﴾

128. (ఓ ప్రవక్తా!) ఈ విషయమునందు నీకెలాంటి అధికారంలేదు.[1] ఆయన (అల్లాహ్) వారిని క్షమించవచ్చు, లేదా వారిని శిక్షించ వచ్చు. ఎందుకంటే నిశ్చయంగా, వారు దుర్మార్గులు.

وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ يَغْفِرُ لِمَنْ يَشَاءُ وَيُعَذِّبُ مَنْ يَشَاءُ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ ﴿١٢٩﴾

129. మరియు ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌కే చెందుతుంది. ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు మరియు తాను కోరిన వారిని శిక్షిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَأْكُلُوا الرِّبَا أَضْعَافًا مُضَاعَفَةً وَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿١٣٠﴾

130. ఓ విశ్వాసులారా! ఇబ్బడి ముబ్బడిగా పెరిగే ఈ వడ్డీని తినకండి. మరియు మీరు సాఫల్యం పొందటానికి అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి.[2]

وَاتَّقُوا النَّارَ الَّتِي أُعِدَّتْ لِلْكَافِرِينَ ﴿١٣١﴾

131. మరియు సత్యతిరస్కారుల కొరకు సిద్ధంచేయబడిన నరకాగ్నికి భీతిపరులై ఉండండి.

وَأَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿١٣٢﴾

132. మరియు మీరు కరుణింపబడటానికి అల్లాహ్‌కు మరియు సందేశహరునికి విధేయులై ఉండండి.[3] (1/4)

وَسَارِعُوا إِلَىٰ مَغْفِرَةٍ مِنْ رَبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا

133. * మరియు మీ ప్రభువు క్షమాభిక్ష

---

1. అంటే ఈ సత్యతిరస్కారులను విశ్వాసం వైపునకు మరల్చటం గానీ, లేక వారి విషయంలోఎలాంటి నిర్ణయం తీసుకోవటం గానీ కేవలం అల్లాహుతా'ఆలా అధికారంలోనే ఉంది.

2. చూడండి, 2:278, అబూహురైరా (ర'ది.'అ.) కథనం, దైవప్రవక్త ('స'అస) ఇలా సెలవిచ్చారు: "ఏడు మహా పాపాలనుండి దూరంగా ఉండండి." 'స'హాబా (ర'ది.'అన్హుమ్) అడిగారు: "ఓ ప్రవక్తా ('స'అస)! అవి ఏమిటి?" దైవప్రవక్త ('స'అస) ఇలా సమాధానమిచ్చారు: "అవి 1) ఆరాధనలో అల్లాహ్(సు.తా.)కు భాగస్వాములను కల్పించటం, 2) మంత్ర తంత్రాలు చేయటం, 3) అల్లాహుతా'ఆలా నిషేధించిన ప్రాణిని అన్యాయంగా చంపటం, 4) వడ్డీ తినటం, 5) అనాథుల ఆస్తిని కబళించటం, 6) యుద్ధరంగంలో పిరికితనంతో శత్రువుకు వెన్నుచూపి పారిపోవటం, 7) పతివ్రత స్త్రీలపై నిందలు మోపటం." ('స'హీహ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 28).

3. చూడండి, 3:85.

www.Quranpdf.blogspot.in

السَّمٰوٰتُ وَالْاَرْضُ ۙ اُعِدَّتْ لِلْمُتَّقِيْنَ ۝١٣٣

కొరకు మరియు స్వర్గవాసం కొరకు ఒకరితోనొకరు పోటీపడండి; అది భూమ్యాకాశాలంత విశాలమైనది; అది దైవభీతి గలవారికై సిద్ధపరచబడింది.

الَّذِيْنَ يُنْفِقُوْنَ فِي السَّرَّآءِ وَالضَّرَّآءِ وَالْكٰظِمِيْنَ الْغَيْظَ وَالْعَافِيْنَ عَنِ النَّاسِ ۗ وَاللّٰهُ يُحِبُّ الْمُحْسِنِيْنَ ۝١٣٤

134. (వారి కొరకు) ఎవరైతే కలిమిలోనూ మరియు లేమిలోనూ (అల్లాహ్ మార్గంలో) ఖర్చుచేస్తారో మరియు తమ కోపాన్ని నిగ్రహించుకుంటారో మరియు ప్రజలను క్షమిస్తారో! అల్లాహ్ సజ్జనులను ప్రేమిస్తాడు.[1]

وَالَّذِيْنَ اِذَا فَعَلُوْا فَاحِشَةً اَوْ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ ذَكَرُوا اللّٰهَ فَاسْتَغْفَرُوْا لِذُنُوْبِهِمْ ۠ وَمَنْ يَّغْفِرُ الذُّنُوْبَ اِلَّا اللّٰهُ ۠ وَلَمْ يُصِرُّوْا عَلٰى مَا فَعَلُوْا وَهُمْ يَعْلَمُوْنَ ۝١٣٥

135. మరియు వారు, ఎవరైతే, అశ్లీల పనులు చేసినా, లేదా తమకు తాము అన్యాయం చేసుకున్నా, అల్లాహ్‌ను స్మరించి తమ పాపాలకు క్షమాపణ వేడుకుంటారో! మరియు అల్లాహ్ తప్ప, పాపాలను క్షమించ గలవారు ఇతరులు ఎవరున్నారు? మరియు వారు తాము చేసిన (తప్పులను), బుద్ధిపూర్వకంగా మూర్ఖపు పట్టుతో మళ్ళీ చేయరు![2]

اُولٰٓئِكَ جَزَآؤُهُمْ مَّغْفِرَةٌ مِّنْ رَّبِّهِمْ وَجَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ۗ وَنِعْمَ اَجْرُ الْعٰمِلِيْنَ ۝١٣٦

136. ఇలాంటి వారి ప్రతిఫలం, వారి ప్రభువు నుండి క్షమాభిక్ష మరియు క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలు. వారక్కడ శాశ్వతంగా ఉంటారు. సత్కార్యాలు చేసే వారికి ఎంతశ్రేష్ఠమైన ప్రతిఫలం ఉంది!

قَدْ خَلَتْ مِنْ قَبْلِكُمْ سُنَنٌ ۙ فَسِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِيْنَ ۝١٣٧

137. మీకు పూర్వం ఇలాంటి ఎన్నో సంప్రదాయాలు (తరాలు) గడిచిపోయాయి. సత్యాన్ని తిరస్కరించిన వారి గతి ఏమయిందో మీరు భూమిలో సంచారం చేసి చూడండి.

هٰذَا بَيَانٌ لِّلنَّاسِ وَهُدًى وَّمَوْعِظَةٌ لِّلْمُتَّقِيْنَ ۝١٣٨

138. ఇది (ఈ ఖుర్ఆన్) ప్రజల కొరకు ఒక స్పష్టమైన వ్యాఖ్యానం మరియు దైవభీతి గలవారికి మార్గదర్శకత్వం మరియు హితోపదేశం.

---

1. 'స.బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం.141 మరియు 'స.బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం.135.
2. చూడండి, 42:25.

www.Quranpdf.blogspot.in

وَلَا تَهِنُوا وَلَا تَحْزَنُوا وَأَنتُمُ الْأَعْلَوْنَ إِن كُنتُم مُّؤْمِنِينَ ۝١٣٩

139. కాబట్టి మీరు బలహీనత కనబరచ కండి మరియు దుఃఖపడకండి మరియు మీరు విశ్వాసులే అయితే, మీరే తప్పక ప్రాబల్యం పొందుతారు.

إِن يَمْسَسْكُمْ قَرْحٌ فَقَدْ مَسَّ الْقَوْمَ قَرْحٌ مِّثْلُهُ ۚ وَتِلْكَ الْأَيَّامُ نُدَاوِلُهَا بَيْنَ النَّاسِ وَلِيَعْلَمَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَيَتَّخِذَ مِنكُمْ شُهَدَاءَ ۗ وَاللَّهُ لَا يُحِبُّ الظَّالِمِينَ ۝١٤٠

140. ఒకవేళ ఇపుడు మీరు గాయపడితే, వాస్తవానికి ఆ జాతివారు (మీ విరోధులు) కూడా ఇదేవిధంగా గాయపడ్డారు.[1] మరియు మేము ఇలాంటి దినాలను ప్రజల మధ్య త్రిప్పుతూ ఉంటాము. మరియు అల్లాహ్, మీలో నిజమైన విశ్వాసులెవ్వరో తెలుసుకోవటానికీ మరియు (సత్యస్థాపనకు) తమ ప్రాణాలను త్యాగం చేయగల వారిని ఎన్నుకోవటానికీ ఇలా చేస్తూ ఉంటాడు. మరియు అల్లాహ్ దుర్మార్గులను ప్రేమించడు.

وَلِيُمَحِّصَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَيَمْحَقَ الْكَافِرِينَ ۝١٤١

141. మరియు అల్లాహ్ విశ్వాసులను పరిశుద్ధులుగా[2] చేయటానికీ మరియు సత్యతిరస్కారులను నామరూపాలు లేకుండా చేయటానికీ (ఈ విధంగా చేస్తాడు).

أَمْ حَسِبْتُمْ أَن تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا يَعْلَمِ اللَّهُ الَّذِينَ جَاهَدُوا مِنكُمْ وَيَعْلَمَ الصَّابِرِينَ ۝١٤٢

142. ఏమీ? మీలో ఆయన మార్గంలో ప్రాణాలు తెగించి పోరాడేవారు (ధర్మ యోధులు) ఎవరో అల్లాహ్‌కు తెలియక ముందే మరియు సహనం చూపేవారు ఎవరో తెలియక ముందే, మీరు స్వర్గంలో ప్రవేశించగలరని భావిస్తున్నారా?[3]

وَلَقَدْ كُنتُمْ تَمَنَّوْنَ الْمَوْتَ مِن قَبْلِ أَن تَلْقَوْهُ فَقَدْ رَأَيْتُمُوهُ وَأَنتُمْ تَنظُرُونَ ۝١٤٣

143. మరియు వాస్తవానికి, మీరు (అల్లాహ్ మార్గంలో) మరణించాలని కోరుచుంటిరి![4] అది, మీరు దానిని ప్రత్యక్షంగా చూడక ముందటి విషయం; కాని, మీరు దానిని

1. ఇది ఉ'హుద్ యుద్ధాన్ని సూచిస్తుంది.

2. *లియుమ'హ్హి'స*: ఈ పదానికి మూడు అర్థాలున్నాయి, 1) to test, పరీక్షించుటకు, 2) to purify, పరిశుద్ధపరచుటకు, 3) to get rid off , రద్దు చేయుటకు లేక తీసివేయుటకు. (తఫ్సీర్ అల్-ఖు'ర్తుబీ).

3. చూడండి, 2:214 మరియు 29:2.

4. మీరు మీ శత్రువులతో పోరాడటానికి ఆశించకండి. అల్లాహ్ (సు.తా.) శరణుకోరండి. కాని పరిస్థితులవల్ల యుద్ధం ఆవశ్యకమైతే ధైర్యస్థైర్యాలతో పోరాడండి. స్వర్గం కత్తుల ఛాయలో ఉందని తెలుసుకోండి. ('స'హీ'హైన్, ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

ఎదురుచూస్తుండగానే, వాస్తవానికి ఇప్పుడు అది మీ ముందుకు వచ్చేసింది.

144. మరియు ము'హమ్మద్[1] కేవలం ఒక సందేశహరుడు మాత్రమే! వాస్తవానికి అతనికి పూర్వం అనేక సందేశహరులు గడచి పోయారు.[2] ఏమీ? ఒకవేళ అతను మరణిస్తే, లేక హత్యచేయబడితే, మీరు వెనుకంజవేసి మరలిపోతారా? మరియు వెనుకంజవేసి మరలిపోయేవాడు అల్లాహ్‌కు ఏ మాత్రం నష్టం కలిగించలేడు. మరియు కృతజ్ఞతాపరులైన వారికి అల్లాహ్ తగిన ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

وَمَا مُحَمَّدٌ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ مِن قَبْلِهِ الرُّسُلُ ۚ أَفَإِين مَّاتَ أَوْ قُتِلَ انقَلَبْتُمْ عَلَىٰ أَعْقَابِكُمْ ۚ وَمَن يَنقَلِبْ عَلَىٰ عَقِبَيْهِ فَلَن يَضُرَّ اللَّهَ شَيْئًا ۗ وَسَيَجْزِي اللَّهُ الشَّاكِرِينَ ﴿١٤٤﴾

145. అల్లాహ్ అనుమతిలేనిదే, ఏ ప్రాణి కూడా మరణించజాలదు, దానికి ఒక నియమిత కాలం వ్రాయబడిఉంది. మరియు ఎవడైతే ఈ ప్రపంచ సుఖాన్ని కోరుకుంటాడో, మేము అతనికది నొసంగుతాము మరియు ఎవడు పరలోకసుఖాన్ని కోరుకుంటాడో అతనికది నొసంగుతాము. మరియు మేము కృతజ్ఞులైన వారికి తగిన ప్రతిఫలాన్ని ప్రసాదించగలము.

وَمَا كَانَ لِنَفْسٍ أَن تَمُوتَ إِلَّا بِإِذْنِ اللَّهِ كِتَابًا مُّؤَجَّلًا ۗ وَمَن يُرِدْ ثَوَابَ الدُّنْيَا نُؤْتِهِ مِنْهَا وَمَن يُرِدْ ثَوَابَ الْآخِرَةِ نُؤْتِهِ مِنْهَا ۚ وَسَنَجْزِي الشَّاكِرِينَ ﴿١٤٥﴾

146. మరియు ఎందరో ప్రవక్తలు మరియు వారితో కలిసి ఎంతోమంది ధర్మవేత్తలు /దైవభక్తులు

وَكَأَيِّن مِّن نَّبِيٍّ قَاتَلَ مَعَهُ رِبِّيُّونَ

1. ము'హమ్మద్ ('స'అస) పేరు ఖుర్ఆన్‌లో 4 సార్లు వచ్చింది. ఇంకా చూడండి, 33:40, 47:2 మరియు 48:29. అ'హ్మద్ ('స'అస) అని 61:6 లో వచ్చింది.
2. ఉ'హుద్ యుద్ధంలో ము'హమ్మద్ ('స'అస) మరణించారనే వార్త వ్యాపించగానే ముస్లింలు ధైర్యాన్ని కోల్పోయి, యుద్ధరంగం నుండి వెనుకంజ వేయసాగుతారు. అప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడింది. ఇంతకు ముందు కూడా సందేశహరులు హత్యచేయబడ్డారు. మరి దైవప్రవక్త ('స'అస) హత్యచేయబడితే మీరెందుకు వెనుకంజవేయాలి? మీరు కూడా ధైర్యంతో, శత్రువులతో పోరాడి మరణిస్తే, స్వర్గానికి అర్హులవుతారు, విజయం పొందితే విజయధనానికి. కాని వెనుకంజ వేసి, మరణిస్తే, నరకం పాలవుతారు, లేదా యుద్ధఖైదీలై, బానిసలై మీ ఆత్మాభిమానాన్ని కోల్పోతారు. ఒక 'హదీస్': ము'హమ్మద్ ('స'అస) మరణించిన రోజు అబూబక్ర్ (ర'ది.'అ.) ఇలా అన్నారు: "ఎవరైతే ము'హమ్మద్ ('స'అస)ను ఆరాధిస్తారో, వారు ము'హమ్మద్ ('స'అస) గతించిపోయారని తెలుసుకోవాలి. కాని ఎవరైతే కేవలం అల్లాహ్ (సు.తా.)ను ఆరాధిస్తారో, ఆయన నిత్యుడు, సజీవుడు అని తెలుసుకోవాలి." ('స. బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

(రిబ్బీయ్యూన్) ధర్మయుద్ధాలు చేశారు, అల్లాహ్ మార్గంలో ఎదురైన కష్టాలకు వారు ధైర్యం విడువలేదు మరియు బలహీనత కనబరచలేదు మరియు వారికి (శత్రువులకు) లోబడనూ లేదు. మరియు అల్లాహ్ ఆపదలలో సహనం వహించే వారిని ప్రేమిస్తాడు.

كَثِيرٌ فَمَا وَهَنُوا لِمَا أَصَابَهُمْ فِي سَبِيلِ اللَّهِ وَمَا ضَعُفُوا وَمَا اسْتَكَانُوا وَاللَّهُ يُحِبُّ الصَّابِرِينَ ﴿١٤٦﴾

147. మరియు వారి ప్రార్థన కేవలం: ''ఓ మా ప్రభూ! మా పాపాలను, మా వ్యవహారాలలో మేము మితిమీరి పోయిన వాటిని క్షమించు మరియు మా పాదాలకు స్థైర్యాన్ని ప్రసాదించు మరియు సత్యతిరస్కారులకు ప్రతికూలంగా మాకు విజయాన్ని ప్రసాదించు.'' అని పలకటం మాత్రమే!

وَمَا كَانَ قَوْلَهُمْ إِلَّا أَنْ قَالُوا رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوبَنَا وَإِسْرَافَنَا فِي أَمْرِنَا وَثَبِّتْ أَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ ﴿١٤٧﴾

148. కావున అల్లాహ్ వారికి ఇహ లోకంలో తగిన ఫలితాన్ని మరియు పర లోకంలో ఉత్తమ ప్రతిఫలాన్ని ప్రసాదించాడు. మరియు అల్లాహ్ సజ్జనులను ప్రేమిస్తాడు.

فَآتَاهُمُ اللَّهُ ثَوَابَ الدُّنْيَا وَحُسْنَ ثَوَابِ الْآخِرَةِ وَاللَّهُ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿١٤٨﴾

149. ఓ విశ్వాసులారా! మీరు సత్య తిరస్కారుల సలహాలను పాటిస్తే, వారు మిమ్మల్ని వెనుకకు (అవిశ్వాసం వైపునకు) మరలిస్తారు. అప్పుడు మీరే నష్టపడిన వారవుతారు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنْ تُطِيعُوا الَّذِينَ كَفَرُوا يَرُدُّوكُمْ عَلَىٰ أَعْقَابِكُمْ فَتَنْقَلِبُوا خَاسِرِينَ ﴿١٤٩﴾

150. వాస్తవానికి! అల్లాహ్‌యే మీ సంరక్షకుడు. మరియు ఆయనే అత్యుత్తమ సహాయకుడు.

بَلِ اللَّهُ مَوْلَاكُمْ وَهُوَ خَيْرُ النَّاصِرِينَ ﴿١٥٠﴾

151. ఆయన ఏ విధమైన ప్రమాణం అవతరింపజేయనిదే, అల్లాహ్‌కు సాటి కల్పించినందుకు, మేము సత్యతిరస్కారుల హృదయాలలో ఘోర భయాన్ని కల్పిస్తాము. వారి ఆశ్రయం నరకాగ్నియే! అది దుర్మార్గులకు లభించే, అతిచెడ్డ నివాసం.

سَنُلْقِي فِي قُلُوبِ الَّذِينَ كَفَرُوا الرُّعْبَ بِمَا أَشْرَكُوا بِاللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِ سُلْطَانًا وَمَأْوَاهُمُ النَّارُ وَبِئْسَ مَثْوَى الظَّالِمِينَ ﴿١٥١﴾

152. మరియు వాస్తవానికి అల్లాహ్ మీకు

وَلَقَدْ صَدَقَكُمُ اللَّهُ وَعْدَهُ إِذْ تَحُسُّونَهُمْ

www.Quranpdf.blogspot.in

بِإِذْنِهِ حَتَّىٰ إِذَا فَشِلْتُمْ وَتَنَازَعْتُمْ فِي
الْأَمْرِ وَعَصَيْتُم مِّن بَعْدِ مَا أَرَاكُم مَّا
تُحِبُّونَ مِنكُم مَّن يُرِيدُ الدُّنْيَا وَمِنكُم مَّن
يُرِيدُ الْآخِرَةَ ثُمَّ صَرَفَكُمْ عَنْهُمْ
لِيَبْتَلِيَكُمْ وَلَقَدْ عَفَا عَنكُمْ وَاللَّهُ ذُو
فَضْلٍ عَلَى الْمُؤْمِنِينَ ﴿١٥٢﴾

చేసిన, తన వాగ్దానాన్ని సత్యపరచాడు, ఎప్పుడైతే మీరు ఆయన అనుమతితో, వారిని (సత్యతిరస్కారులను) చంపుతూఉన్నారో![1] తరువాత మీరు పిరికితనాన్ని ప్రదర్శించి, మీ కర్తవ్య విషయంలో పరస్పర విబేధాలకు గురిఅయ్యి - ఆయన (అల్లాహ్) మీకు, మీరు వ్యామోహపడుతున్న దానిని చూపగానే - (మీ నాయకుని) ఆజ్ఞలను ఉల్లంఘించారు.[2] (ఎందుకంటే) మీలో కొందరు ఇహలోకాన్ని కోరేవారున్నారు మరియు మీలో కొందరు పరలోకాన్ని కోరేవారున్నారు. తరువాత మిమ్మల్ని పరీక్షించటానికి ఆయన (అల్లాహ్) మీరు మీ విరోధులను ఓడించకుండా చేశాడు.[3] మరియు వాస్తవానికి ఇపుడు ఆయన మిమ్మల్ని క్షమించాడు. మరియు అల్లాహ్ విశ్వాసులపట్ల ఎంతో ఎంతో అనుగ్రహుడు. (3/8)

إِذْ تُصْعِدُونَ وَلَا تَلْوُونَ عَلَىٰ أَحَدٍ
وَالرَّسُولُ يَدْعُوكُمْ فِي أُخْرَاكُمْ فَأَثَابَكُمْ
غَمًّا بِغَمٍّ لِّكَيْلَا تَحْزَنُوا عَلَىٰ مَا فَاتَكُمْ
وَلَا مَا أَصَابَكُمْ وَاللَّهُ خَبِيرٌ بِمَا
تَعْمَلُونَ ﴿١٥٣﴾

153. * (జ్ఞాపకం చేసుకోండి!) ఎప్పుడు అయితే మీరు పారిపోతూ ఉన్నారో మరియు వెనుకకు కూడా తిరిగి ఎవరినీ చూడకుండా ఉన్నారో మరియు ప్రవక్త మీ వెనుకనుండి, మిమ్మల్ని పిలుస్తూ ఉన్నాడో! అప్పుడు (మీ ఈ వైఖరికి) ప్రతిఫలంగా (అల్లాహ్) మీకు దుఃఖం మీద దుఃఖం కలుగజేశాడు; మీరు ఏదైనా పోగొట్టుకున్నా, లేదా మీకు ఏదైనా ఆపద కలిగినా మీరు చింతించకుండా ఉండేందుకు. మరియు మీ కర్మలన్నింటినీ అల్లాహ్ బాగా ఎరుగును.

ثُمَّ أَنزَلَ عَلَيْكُم مِّن بَعْدِ الْغَمِّ أَمَنَةً نُّعَاسًا يَغْشَىٰ
طَائِفَةً مِّنكُمْ وَطَائِفَةٌ قَدْ أَهَمَّتْهُمْ أَنفُسُهُمْ

154. అప్పుడు ఈ దుఃఖం తరువాత ఆయన (అల్లాహ్) మీపై శాంతిభద్రతలను అవతరింపజేశాడు; దానివల్ల మీలో కొందరికి

1. ఇది విశ్వాసులకు మొదట లభించిన విజయం.

2. ఇది ఉ'హుద్ యుద్ధంలో గుట్టమీద ఉంచబడిన 50 మంది విలుకాండ్ర విషయం.

3. శబ్దార్థ ప్రకారం: మీ విరోధుల యెదుట మిమ్మల్ని పారిపోయేటట్లు చేశాడు.

www.Quranpdf.blogspot.in

يَظُنُّونَ بِاللَّهِ غَيْرَ الْحَقِّ ظَنَّ الْجَاهِلِيَّةِ ۖ يَقُولُونَ
هَل لَّنَا مِنَ الْأَمْرِ مِن شَيْءٍ ۗ قُلْ إِنَّ الْأَمْرَ كُلَّهُ لِلَّهِ ۗ
يُخْفُونَ فِي أَنفُسِهِم مَّا لَا يُبْدُونَ لَكَ ۖ يَقُولُونَ لَوْ
كَانَ لَنَا مِنَ الْأَمْرِ شَيْءٌ مَّا قُتِلْنَا هَاهُنَا ۗ قُل لَّوْ كُنتُمْ فِي
بُيُوتِكُمْ لَبَرَزَ الَّذِينَ كُتِبَ عَلَيْهِمُ الْقَتْلُ إِلَىٰ
مَضَاجِعِهِمْ ۖ وَلِيَبْتَلِيَ اللَّهُ مَا فِي صُدُورِكُمْ
وَلِيُمَحِّصَ مَا فِي قُلُوبِكُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ بِذَاتِ
الصُّدُورِ ﴿١٥٤﴾

కునుకుపాటు ఆవరించింది. కాని మరికొందరు - కేవలం స్వంత ప్రాణాలకు ప్రాముఖ్యత నిచ్చేవారు, అల్లాహ్‌ను గురించి పామరుల వంటి తప్పుడు ఊహలు చేసేవారు - ఇలా అన్నారు: "ఏమి? ఈ వ్యవహారంలో మాకు ఏమైనా భాగముందా?" వారితో ఇలా అను: "నిశ్చయంగా, సమస్త వ్యవహారాలపై సర్వాధికారం అల్లాహ్‌దే!" వారు తమ హృదయాలలో దాచుకున్న దానిని నీకు వ్యక్తంచేయటం లేదు. వారు ఇంకా ఇలా అంటారు: "మాకు అధికారమే ఉండివుంటే, మేము ఇక్కడ చంపబడి ఉండేవారం కాదు." వారికి ఇలా జవాబివ్వు: "ఒకవేళ మీరు మీ ఇళ్ళలోనే ఉండి వున్నప్పటికీ, మరణం వ్రాయబడి ఉన్నవారు స్వయంగా తమ వధ్య స్థానాలకు తరలివచ్చేవారు." మరియు అల్లాహ్ మీ గుండెలలో దాగివున్న దానిని పరీక్షించటానికి మరియు మీ హృదయాలను పరిశుద్ధ పరచటానికి ఇలా చేశాడు. మరియు హృదయాలలో (దాగి) ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

إِنَّ الَّذِينَ تَوَلَّوْا مِنكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ إِنَّمَا
اسْتَزَلَّهُمُ الشَّيْطَانُ بِبَعْضِ مَا كَسَبُوا ۖ وَلَقَدْ عَفَا
اللَّهُ عَنْهُمْ ۗ إِنَّ اللَّهَ غَفُورٌ حَلِيمٌ ﴿١٥٥﴾

155. రెండు సైన్యాలు ('ఉహుద్ యుద్ధానికి) తలబడిన దినమున, వాస్తవానికి మీలో వెన్నుచూపిన వారిని - వారు చేసుకున్న వాటికి (కర్మలకు) ఫలితంగా - షై'తాను వారి పాదాలను జార్చాడు. అయినా, వాస్తవానికి అల్లాహ్ వారిని క్షమించాడు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, సహనశీలుడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَكُونُوا كَالَّذِينَ كَفَرُوا
وَقَالُوا لِإِخْوَانِهِمْ إِذَا ضَرَبُوا فِي الْأَرْضِ أَوْ كَانُوا
غُزًّى لَّوْ كَانُوا عِندَنَا مَا مَاتُوا وَمَا قُتِلُوا لِيَجْعَلَ
اللَّهُ ذَٰلِكَ حَسْرَةً فِي قُلُوبِهِمْ ۗ وَاللَّهُ يُحْيِي
وَيُمِيتُ ۗ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿١٥٦﴾

156. ఓ విశ్వాసులారా! మీరు సత్య తిరస్కారుల మాదిరిగా ప్రవర్తించకండి; వారు తమ సోదరులు ఎప్పుడైనా ప్రయాణంలో ఉంటే, లేదా యుద్ధంలో ఉంటే, (అక్కడ వారు ఏదైనా ప్రమాదానికి గురిఅయితే) వారిని గురించి ఇలా అనేవారు: "ఒకవేళ వారు మాతోపాటు ఉండి

www.Quranpdf.blogspot.in

వుంటే చనిపోయేవారు కాదు మరియు చంపబడే వారునూ కాదు!" వాటిని (ఈ విధమైన మాటలను) అల్లాహ్ వారి హృదయ ఆవేదనకు కారణాలుగా చేస్తాడు. మరియు అల్లాహ్‌యే జీవనమిచ్చేవాడు. మరియు మరణమిచ్చేవాడు మరియు మీరు చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తున్నాడు.[1]

157. మరియు మీరు అల్లాహ్ మార్గంలో చంపబడినా లేదా మరణించినా మీకు లభించే అల్లాహ్ క్షమాభిక్ష మరియు కారుణ్యం, నిశ్చయంగా మీరు కూడబెట్టే వాటి అన్నిటి కంటే ఎంతో ఉత్తమమైనవి.

وَلَئِن قُتِلْتُمْ فِي سَبِيلِ اللَّهِ أَوْ مُتُّمْ لَمَغْفِرَةٌ مِّنَ اللَّهِ وَرَحْمَةٌ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ﴿١٥٧﴾

158. మరియు మీరు మరణించినా లేదా చంపబడినా, మీరందరూ అల్లాహ్ సమక్షంలో సమావేశపరచబడతారు.

وَلَئِن مُّتُّمْ أَوْ قُتِلْتُمْ لَإِلَى اللَّهِ تُحْشَرُونَ ﴿١٥٨﴾

159. (ఓ ప్రవక్తా!) అల్లాహ్ యొక్క అపార కారుణ్యం వల్లనే నీవు వారిపట్ల మృదు హృదయుడవయ్యావు. నీవే గనక క్రూరుడవు, కఠినహృదయుడవు అయివుంటే, వారందరూ నీ చుట్టుప్రక్కల నుండి దూరంగా పారిపోయే వారు. కావున నీవు వారిని మన్నించు, వారి క్షమాపణ కొరకు (అల్లాహ్‌ను) ప్రార్థించు మరియు వ్యవహారాలలో వారిని సంప్రదించు.[2] ఆ పిదప నీవు కార్యానికి సిద్ధమైనపుడు అల్లాహ్‌పై ఆధారపడు. నిశ్చయంగా, అల్లాహ్ తనపై ఆధారపడేవారిని ప్రేమిస్తాడు.

فَبِمَا رَحْمَةٍ مِّنَ اللَّهِ لِنتَ لَهُمْ ۖ وَلَوْ كُنتَ فَظًّا غَلِيظَ الْقَلْبِ لَانفَضُّوا مِنْ حَوْلِكَ ۖ فَاعْفُ عَنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمْ وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ ۖ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللَّهِ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُتَوَكِّلِينَ ﴿١٥٩﴾

160. ఒకవేళ మీకు అల్లాహ్ సహాయమే

إِن يَنصُرْكُمُ اللَّهُ فَلَا غَالِبَ لَكُمْ ۖ وَإِن يَخْذُلْكُمْ فَمَن

---

1. చూడండి, 4:78.

2. మీరు మీ వ్యవహారాలలో మీ తోటివారితో, మీ బంధువులతో, స్నేహితులతో సంప్రదింపులు చేయండి. కాని చివరకు నిర్ణయం తీసుకునేటప్పుడు అల్లాహ్ (సు.తా.)పై ఆధారపడండి. మీకు మంచిది అనిపించిన నిర్ణయం తీసుకోండి.

www.Quranpdf.blogspot.in

ذَا الَّذِي يَنْصُرُكُمْ مِّنْ بَعْدِهِ ۗ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٦٠﴾

ఉంటే, మరెవ్వరూ మీపై ఆధిక్యాన్ని పొందజాలరు. మరియు ఆయనే మిమ్మల్ని త్యజిస్తే, ఆయన తప్ప మీకు సహాయం చేయగలవాడెవడు? మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్ పైననే నమ్మకం ఉంచుకుంటారు!

وَمَا كَانَ لِنَبِيٍّ أَنْ يَغُلَّ ۚ وَمَنْ يَغْلُلْ يَأْتِ بِمَا غَلَّ يَوْمَ الْقِيَامَةِ ۚ ثُمَّ تُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦١﴾

161. మరియు ఏ ప్రవక్త కూడా విజయధనం (బూటీ) కొరకు నమ్మకద్రోహానికి పాల్పడడు. మరియు నమ్మకద్రోహానికి పాల్పడినవాడు పునరుత్థాన దినమున తన నమ్మకద్రోహంతోపాటు హాజరవుతాడు. అప్పుడు ప్రతి ప్రాణికి తాను అర్జించిన దానికి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.[1]

أَفَمَنِ اتَّبَعَ رِضْوَانَ اللَّهِ كَمَنْ بَاءَ بِسَخَطٍ مِّنَ اللَّهِ وَمَأْوَاهُ جَهَنَّمُ ۚ وَبِئْسَ الْمَصِيرُ ﴿١٦٢﴾

162. ఏమీ? అల్లాహ్ అభీష్టం ప్రకారం నడిచేవ్యక్తి, అల్లాహ్ ఆగ్రహానికి గురిఅయ్యే వాడితో సమానుడవుతాడా? మరియు నరకమే వాని ఆశ్రయము. మరియు అది అతిచెడ్డ గమ్యస్థానం![2]

هُمْ دَرَجَاتٌ عِنْدَ اللَّهِ ۗ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ﴿١٦٣﴾

163. అల్లాహ్ దృష్టిలో వారు వేర్వేరు స్థానాలలో ఉన్నారు. మరియు వారు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.

لَقَدْ مَنَّ اللَّهُ عَلَى الْمُؤْمِنِينَ إِذْ بَعَثَ فِيهِمْ رَسُولًا مِّنْ أَنْفُسِهِمْ يَتْلُو عَلَيْهِمْ آيَاتِهِ وَيُزَكِّيهِمْ

164. వాస్తవానికి అల్లాహ్ విశ్వాసులకు మహోపకారం చేశాడు; వారినుండియే వారి మధ్య ఒక ప్రవక్త (ము'హమ్మద్)ను లేపాడు;

---

1. ఉ'హుద్ యుద్ధం రోజు దైవప్రవక్త ('స'అస) విలుకాండ్రను: ఎట్టి పరిస్థితిలో కూడా వారు తమ స్థలాలను వదలరాదని, ఆదేశిస్తారు. కాని వారు యుద్ధబూటీ వ్యామోహంలో తమ స్థానాలను వదలి యుద్ధబూటీ ప్రోగుచేయటానికి వెళ్తారు. ఈ కార్యాన్నే ఖండిస్తూ, అల్లాహ్ (సు.తా.) అన్నాడు: "ఏ ప్రవక్త కూడా తన తోటివారికి అన్యాయం చేయడు." కాబట్టి వారు తమ ప్రవక్తయందు విశ్వాసముంచుకొని, బూటీలోని తమ హక్కు తమకు తప్పక దొరుకుతుందని, తమ చోట్లలో స్థిరంగా ఉండటమే వారి కర్తవ్యము. ఈ ఆయత్ ప్రతివ్యవహారానికి వర్తిస్తుంది.

2. చూడండి, 2:79 మరియు 3:78.

www.Quranpdf.blogspot.in

وَيُعَلِّمُهُمُ الْكِتَٰبَ وَالْحِكْمَةَ وَإِن كَانُوا مِن
قَبْلُ لَفِي ضَلَٰلٍ مُّبِينٍ ﴿١٦٤﴾

అతను, ఆయన (అల్లాహ్) సందేశాలను (ఆయాత్) వారికి వినిపిస్తున్నాడు.[1] మరియు వారి జీవితాలను సంస్కరించి పావనం చేస్తున్నాడు; మరియు వారికి గ్రంథాన్ని మరియు వివేకాన్ని బోధిస్తున్నాడు;[2] మరియు వాస్తవానికి వారు ఇంతకు ముందు స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో పడివున్నారు.

أَوَلَمَّا أَصَٰبَتْكُم مُّصِيبَةٌ قَدْ أَصَبْتُم مِّثْلَيْهَا
قُلْتُمْ أَنَّىٰ هَٰذَا ۖ قُلْ هُوَ مِنْ عِندِ أَنفُسِكُمْ ۗ إِنَّ
اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٦٥﴾

165. ఏమయింది? మీ కొక చిన్న ఆపదే కదా కలిగింది! వాస్తవానికి మీరు, వారికి (మీ శత్రువులకు బద్ర్‌లో) ఇంతకు రెట్టింపు ఆపద కలిగించారు కదా![3] అయితే ఇప్పుడు: "ఇది ఎక్కడినుంచి వచ్చిందీ?" అని అంటున్నారా? వారితో ఇలా అను: "ఇది మీరు స్వయంగా తెచ్చుకున్నదే!"[4] నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَمَا أَصَٰبَكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ فَبِإِذْنِ اللَّهِ
وَلِيَعْلَمَ الْمُؤْمِنِينَ ﴿١٦٦﴾

166. మరియు (ఉ'హుద్ యుద్ధరంగంలో) రెండు సైన్యాలు ఎదుర్కొన్నప్పుడు, మీకు కలిగిన కష్టం, అల్లాహ్ అనుమతితోనే కలిగింది మరియు అది నిజమైన విశ్వాసులెవరో తెలుసుకోవటానికి -

وَلِيَعْلَمَ الَّذِينَ نَافَقُوا ۚ وَقِيلَ لَهُمْ تَعَالَوْا قَٰتِلُوا فِي
سَبِيلِ اللَّهِ أَوِ ادْفَعُوا ۖ قَالُوا لَوْ نَعْلَمُ قِتَالًا
لَّاتَّبَعْنَٰكُمْ ۗ هُمْ لِلْكُفْرِ يَوْمَئِذٍ أَقْرَبُ مِنْهُمْ

167. మరియు కపట విశ్వాసులు ఎవరో తెలుసుకోవటానికి. మరియు వారితో (కపట విశ్వాసులతో): "రండి అల్లాహ్ మార్గంలో యుద్ధం చేయండి, లేదా కనీసం మిమ్మల్ని మీరు

---

1. చూడండి, 12:109, 25:20 మరియు 41:6.

2. ఇక్కడ ప్రవక్త('అలైహిమ్ స.)ల మూడు ముఖ్య లక్ష్యాలు వివరించబడ్డాయి: 1) ఆయత్‌లను చదువటం మరియు వినిపించటం, 2) త'జ్కియా: అంటే మానవుల కర్మలను, విశ్వాసా ('అఖాయద్)లను మరియు నడవడిక (అ'ఖ్లాఖ్)లను సరిదిద్దటం మరియు 3) గ్రంథాన్ని మరియు వివేకాన్ని బోధించటం.

3. ఉ'హుద్‌లో 70 మంది ముస్లింలు మరణించారు, కానీ బద్ర్‌లో 70 మంది ముష్రికులు మరణించారు, మరియు 70 మంది బందీలయ్యారు కదా!

4. అంటే దైవప్రవక్త ('స'అస) యొక్క ఆజ్ఞను పాలించక 'స'హాబా (ర'ది. అన్హుమ్)లు బూటీ కొరకు గుట్టపై నుండి తమ స్థానాలు వదలిపోయినందుకు ఈ ఆపదకు గురిఅయ్యారు.

www.Quranpdf.blogspot.in

لِلْإِيمَانِ ۚ يَقُولُونَ بِأَفْوَاهِهِم مَّا لَيْسَ فِي قُلُوبِهِمْ ۗ وَاللَّهُ أَعْلَمُ بِمَا يَكْتُمُونَ ﴿١٦٧﴾

రక్షించుకోండి!'' [1] అని అన్నప్పుడు, వారు: ''ఒకవేళ మాకు యుద్ధం జరుగుతుందని తెలిసివుంటే, మేము తప్పకుండా మీతోపాటు వచ్చి ఉండేవారం.'' అని జవాబిచ్చారు. ఆ రోజు వారు విశ్వాసాని కంటే అవిశ్వాసానికి దగ్గరగా ఉన్నారు.[2] మరియు వారు తమ హృదయాలలో లేని మాటలను తమ నోళ్ళతో పలుకుతూ ఉన్నారు. మరియు వారు దాస్తున్నది అల్లాహ్‌కు బాగా తెలుసు.

الَّذِينَ قَالُوا لِإِخْوَانِهِمْ وَقَعَدُوا لَوْ أَطَاعُونَا مَا قُتِلُوا ۗ قُلْ فَادْرَءُوا عَنْ أَنفُسِكُمُ الْمَوْتَ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٦٨﴾

168. అలాంటి వారు తమ ఇండ్లలో కూర్చొని ఉండి (చంపబడిన) తమ సోదరులను గురించి ఇలా అన్నారు: ''వారు గనక మా మాట విని ఉంటే చంపబడి ఉండేవారు కాదు!'' నీవు వారితో: ''మీరు సత్యవంతులే అయితే, మీకు మరణం రాకుండా మిమ్మల్ని మీరు తప్పించుకోండి!'' అని చెప్పు.

وَلَا تَحْسَبَنَّ الَّذِينَ قُتِلُوا فِي سَبِيلِ اللَّهِ أَمْوَاتًا ۚ بَلْ أَحْيَاءٌ عِندَ رَبِّهِمْ يُرْزَقُونَ ﴿١٦٩﴾

169. మరియు అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని మృతులుగా భావించకండి. వాస్తవానికి వారు సజీవులై, తమ ప్రభువువద్ద జీవనోపాధి పొందుతున్నారు.[3]

فَرِحِينَ بِمَا آتَاهُمُ اللَّهُ مِن فَضْلِهِ وَيَسْتَبْشِرُونَ بِالَّذِينَ لَمْ يَلْحَقُوا بِهِم مِّنْ خَلْفِهِمْ أَلَّا خَوْفٌ

170. అల్లాహ్ తన అనుగ్రహంతో ప్రసాదించిన దాని (ప్రాణత్యాగం)తో వారు సంతోషంతో ఉప్పొంగి పోతారు.[4] మరియు వారిని కలువక, వెనుక (బ్రతికి)

---

1. చూడండి, 2:190-194.

2. వారు 'అబ్దుల్లాహ్ ఇబ్నె-ఉబయ్ తోటివారైన దాదాపు 300 మంది మునాఫిఖులు. వారు ఉ'హుద్ యుద్ధానికి సిద్ధపడిన తరువాత శత్రువులు 3000 మంది ఉన్నారని తెలుసుకొని భయపడి వెనుదిరిగిపోతారు.

3. చూడండి, 2:154.

4. మరణించిన ఏ ప్రాణి కూడా అల్లాహ్ (సు.తా.) దగ్గర మంచిచోటు దొరికిన తరువాత భూలోకానికి తిరిగి రావటానికి ఇష్టపడడు. కానీ షహీద్ (అల్లాహుతా'ఆలా మార్గంలో చంపబడినవాడు) భూలోకానికి తిరిగిరావటానికి ఇష్టపడతాడు. ఎందుకంటే అతడు షహాదత్ యొక్క గొప్ప ప్రతిఫలాన్ని చూసిఉంటాడు. (ముస్నద్ అ'హ్మద్-3/126, 'స.ముస్లిం). కాని అది అసంభవం.

www.Quranpdf.blogspot.in

عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿١٧٠﴾

ఉన్నవారి కొరకు (ఇవ్వబడిన శుభవార్తతో) వారు సంతోషపడుతూ ఉంటారు. ఎందుకంటే వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా! (1/2)

يَسْتَبْشِرُونَ بِنِعْمَةٍ مِّنَ اللَّهِ وَفَضْلٍ وَأَنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ الْمُؤْمِنِينَ ﴿١٧١﴾

171. * వారు అల్లాహ్ అనుగ్రహానికి, దాతృత్వానికి సంతోషపడుతూ ఉంటారు. మరియు నిశ్చయంగా, అల్లాహ్ విశ్వాసుల ప్రతిఫలాన్ని వ్యర్థం కానివ్వడు.

الَّذِينَ اسْتَجَابُوا لِلَّهِ وَالرَّسُولِ مِن بَعْدِ مَا أَصَابَهُمُ الْقَرْحُ ۚ لِلَّذِينَ أَحْسَنُوا مِنْهُمْ وَاتَّقَوْا أَجْرٌ عَظِيمٌ ﴿١٧٢﴾

172. ఎవరైతే గాయపడిన తరువాత కూడా అల్లాహ్ మరియు సందేశహరుని (ఆజ్ఞలను) పాటించారో;[1] వారిలో ఎవరైతే, సత్కార్యాలు చేశారో, మరియు దైవభీతి గలిగిఉన్నారో, వారికి గొప్ప ప్రతిఫలం ఉంది.

الَّذِينَ قَالَ لَهُمُ النَّاسُ إِنَّ النَّاسَ قَدْ جَمَعُوا لَكُمْ فَاخْشَوْهُمْ فَزَادَهُمْ إِيمَانًا وَقَالُوا حَسْبُنَا اللَّهُ وَنِعْمَ الْوَكِيلُ ﴿١٧٣﴾

173. వారి (విశ్వాసుల)తో ప్రజలు: "వాస్తవానికి, మీకు వ్యతిరేకంగా పెద్ద జనసమూహాలు కూర్చబడి ఉన్నాయి, కావున మీరు వారికి భయపడండి." అని అన్నప్పుడు, వారి విశ్వాసం మరింత అధికమే అయింది. మరియు వారు: "మాకు అల్లాహ్ యే చాలు మరియు ఆయనే సర్వోత్తమమైన కార్యసాధకుడు."[2] అని

---

1. మక్కా ముష్రికులు ఉ'హుద్ యుద్ధరంగం నుండి వెనుదిరిగి కొంతదూరం పోయిన తరువాత: "మేము భీతిపరులైన ముస్లిములను, పూర్తిగా అణచకుండానే తిరిగివచ్చి తప్పుచేశాము. 300 మైళ్ళ నుండి వచ్చికూడా యుద్ధఖైదీలను గానీ, విజయధనం గానీ, పొందకుండా తిరిగిపోతున్నాము. కావున తిరిగి మదీనాపై దాడి చేద్దామని, సమాలోచనలు చేస్తారు. కాని వారికి ధైర్యం చాలదు. దైవప్రవక్త ('స'అస) కూడా పారిపోయే శత్రువును వెంబడించి నశింపజేయాలని, 70 మంది వీరులను తీసుకొని - వారు గాయపడి ఉన్నా తయారయ్యి - వారిని వెంబడిస్తారు. వారు మదీనా నుండి 8 మైళ్ళ దూరంలో ఉన్న 'హ'మ్రా' అల్-అసద్ అనే ప్రాంతం వరకు పోతారు. శత్రువులను పొందక, వారిక మరలిరారని నిశ్చితులైనతరువాత తిరిగి వస్తారు.

2. **అల్-వకీలు:** అంటే Trustee, Overseer, Guardian, Disposer of affairs, కార్యకర్త, సంరక్షకుడు, కార్యనిర్వాహకుడు, కార్యసాధకుడు, సాక్షి, బాధ్యుడు, ధర్మకర్త, మొదలైన అర్థాలున్నాయి. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 4:109, 6:102, 11:12, 17:2.

www.Quranpdf.blogspot.in

అన్నారు.[1]

174. ఈ విధంగా వారు అల్లాహ్ ఉపకారాలు మరియు అనుగ్రహాలతో (యుద్ధ రంగం నుండి) తిరిగి వచ్చారు, వారికెలాంటి హాని కలుగలేదు మరియు వారు అల్లాహ్ అభీష్టాన్నీ అనుసరించారు. మరియు అల్లాహ్ ఎంతో అనుగ్రహుడు, సర్వోత్తముడు.

فَانْقَلَبُوا بِنِعْمَةٍ مِّنَ اللَّهِ وَفَضْلٍ لَّمْ يَمْسَسْهُمْ
سُوءٌ وَاتَّبَعُوا رِضْوَانَ اللَّهِ وَاللَّهُ ذُو فَضْلٍ عَظِيمٍ ﴿١٧٤﴾

175. నిశ్చయంగా షైతానే తన మిత్రుల గురించి మీలో భయం పుట్టిస్తాడు. కావున మీరు వారికి భయపడకండి. మరియు మీరు విశ్వాసులే అయితే, కేవలం నాకే భయపడండి.

إِنَّمَا ذَٰلِكُمُ الشَّيْطَانُ يُخَوِّفُ أَوْلِيَاءَهُ فَلَا
تَخَافُوهُمْ وَخَافُونِ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿١٧٥﴾

176. మరియు సత్యతిరస్కారం కొరకు పోటీ చేసేవారు నిన్ను ఖేదానికి గురిచేయ నివ్వరాదు. నిశ్చయంగా, వారు అల్లాహ్‌కు ఎలాంటి నష్టం కలిగించలేరు. పరలోక సుఖంలో అల్లాహ్, వారికెలాంటి భాగం ఇవ్వదలచు కోలేదు. మరియు వారికి ఘోరమైన శిక్ష ఉంటుంది.

وَلَا يَحْزُنكَ الَّذِينَ يُسَارِعُونَ فِي الْكُفْرِ إِنَّهُمْ لَن
يَضُرُّوا اللَّهَ شَيْئًا يُرِيدُ اللَّهُ أَلَّا يَجْعَلَ لَهُمْ حَظًّا فِي
الْآخِرَةِ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿١٧٦﴾

177. నిశ్చయంగా, విశ్వాసానికి బదులుగా సత్యతిరస్కారాన్ని కొనేవారు అల్లాహ్‌కు ఎలాంటి నష్టం కలిగించలేరు. మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

إِنَّ الَّذِينَ اشْتَرَوُا الْكُفْرَ بِالْإِيمَانِ لَن يَضُرُّوا اللَّهَ
شَيْئًا وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٧٧﴾

178. మరియు వాస్తవానికి మేము ఇస్తున్న ఈ వ్యవధిని సత్యతిరస్కారులు తమకు మేలైనదిగా భావించకూడదు. మరియు వాస్తవానికి, మేము ఇస్తున్న ఈ వ్యవధి వారి పాపాలు అధికమవటానికే![2] మరియు వారికి అవమానకరమైన శిక్ష ఉంటుంది.

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ كَفَرُوا أَنَّمَا نُمْلِي لَهُمْ خَيْرٌ
لِّأَنفُسِهِمْ إِنَّمَا نُمْلِي لَهُمْ لِيَزْدَادُوا إِثْمًا وَلَهُمْ
عَذَابٌ مُّهِينٌ ﴿١٧٨﴾

179. అల్లాహ్ విశ్వాసులను, మీరు

مَّا كَانَ اللَّهُ لِيَذَرَ الْمُؤْمِنِينَ عَلَىٰ مَا أَنتُمْ عَلَيْهِ

---

1. చూడండి, 'స.బు'ఖారీ, పు. 6, 'హదీస్' నం. 86, 87.

2. చూడండి, 23:55, 56.

www.Quranpdf.blogspot.in

حَتّٰى يَمِيْزَ الْخَبِيْثَ مِنَ الطَّيِّبِ ۗ وَمَا كَانَ اللّٰهُ لِيُطْلِعَكُمْ عَلَى الْغَيْبِ وَلٰكِنَّ اللّٰهَ يَجْتَبِيْ مِنْ رُّسُلِهٖ مَنْ يَّشَآءُ ۖ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ۚ وَاِنْ تُؤْمِنُوْا وَتَتَّقُوْا فَلَكُمْ اَجْرٌ عَظِيْمٌ ﴿۱۷۹﴾

(సత్యతిరస్కారులు) ఇప్పుడు ఉన్నస్థితిలో, ఏ మాత్రమూ ఉండనివ్వడు. చివరకు ఆయన దుష్టులను సత్పురుషుల నుండి తప్పకుండా వేరుచేస్తాడు. మరియు అగోచర విషయాలను మీకు తెలపడం అల్లాహ్ విధానం కాదు, కాని అల్లాహ్ తన ప్రవక్తలలో నుండి తానుకోరిన వారిని ఎన్నుకుంటాడు.[1] కావున మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించండి. మరియు ఒకవేళ మీరు విశ్వసించి, దైవభీతి గలిగి ఉంటే, మీకు గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

وَلَا يَحْسَبَنَّ الَّذِيْنَ يَبْخَلُوْنَ بِمَآ اٰتٰىهُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ هُوَ خَيْرًا لَّهُمْ ۗ بَلْ هُوَ شَرٌّ لَّهُمْ ۗ سَيُطَوَّقُوْنَ مَا بَخِلُوْا بِهٖ يَوْمَ الْقِيٰمَةِ ۗ وَلِلّٰهِ مِيْرَاثُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿۱۸۰﴾

180. అల్లాహ్ తన అనుగ్రహంతో ప్రసాదించిన దానిలో లోభం వహించే వారు, తమకది (లోభమే) మేలైనదని భావించరాదు, వాస్తవానికి అది వారికొరకు ఎంతో హానికరమైనది. వారు తమ లోభత్వంతో కూడబెట్టినదంతా, తీర్పు దినమున వారి మెడల చుట్టు కట్టబడుతుంది.[2] మరియు భూమ్యాకాశాల వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది. మరియు మీరు చేస్తున్నదంతా అల్లాహ్ ఎరుగును.

لَقَدْ سَمِعَ اللّٰهُ قَوْلَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ فَقِيْرٌ وَّنَحْنُ اَغْنِيَآءُ ۘ سَنَكْتُبُ مَا قَالُوْا وَقَتْلَهُمُ الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ ۙ وَّنَقُوْلُ ذُوْقُوْا عَذَابَ الْحَرِيْقِ ﴿۱۸۱﴾

181. "నిశ్చయంగా, అల్లాహ్ పేదవాడు మరియు మేము ధనవంతులము."[3] అని చెప్పే, వారి మాటలను వాస్తవంగా అల్లాహ్ విన్నాడు. వారు పలుకుతున్నది మరియు అన్యాయంగా ప్రవక్తలను వధించినది మేము వ్రాసిపెడుతున్నాము. మరియు (పునరుత్థాన దినమున) వారితో మేము ఇలా అంటాము: "దహించే అగ్ని శిక్షను రుచిచూడండి!"

ذٰلِكَ بِمَا قَدَّمَتْ اَيْدِيْكُمْ وَاَنَّ اللّٰهَ لَيْسَ

182. ఇది మీ చేతులారా మీరు చేసి

---

1. చూడండి, 9:26,27, 101.

2. చూడండి, 'స.బు'ఖారీ, 'హ.నం. 4565.

3. చూడండి, 2:245.

www.Quranpdf.blogspot.in

بِظَلَّامٍ لِّلْعَبِيدِ ﴿١٨٢﴾

పంపుకున్న కర్మల ఫలితం. నిశ్చయంగా, అల్లాహ్ తన దాసులకు ఎలాంటి అన్యాయం చేసేవాడు కాడు!

الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ عَهِدَ إِلَيْنَا أَلَّا نُؤْمِنَ
لِرَسُولٍ حَتَّىٰ يَأْتِيَنَا بِقُرْبَانٍ تَأْكُلُهُ النَّارُ ۗ
قُلْ قَدْ جَاءَكُمْ رُسُلٌ مِّن قَبْلِي بِالْبَيِّنَاتِ وَبِالَّذِي
قُلْتُمْ فَلِمَ قَتَلْتُمُوهُمْ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٨٣﴾

183. "అగ్ని (ఆకాశం నుండి దిగివచ్చి) బలి (ఖుర్బానీ)ని మా సమక్షంలో తినసంత వరకు మేము ఎవరినీ ప్రవక్తగా స్వీకరించగూడదని అల్లాహ్ మాతో వాగ్దానం తీసు కున్నాడు." అని పలికేవారి (యూదుల)తో ఇలా అను: "వాస్తవానికి నాకు పూర్వం మీవద్దకు చాలామంది ప్రవక్తలు స్పష్టమైన ఎన్నో నిదర్శనాలను తీసుకు వచ్చారు; మరియు మీరు ప్రస్తావించే ఈ నిదర్శనాన్ని కూడా! మీరు సత్య వంతులే అయితే, మీరు వారిని ఎందుకు హత్యచేశారు?"[1]

فَإِن كَذَّبُوكَ فَقَدْ كُذِّبَ رُسُلٌ مِّن قَبْلِكَ
جَاءُوا بِالْبَيِّنَاتِ وَالزُّبُرِ وَالْكِتَابِ الْمُنِيرِ ﴿١٨٤﴾

184. (ఓ ప్రవక్తా!) ఒకవేళ వారు నిన్ను అసత్యవాదుడవని అంటే, నీవు (ఆశ్చర్య పడకు); వాస్తవానికి నీకు ముందు ప్రత్యక్ష నిదర్శనాలను, 'స'హీఫా ('జుబుర్)లను మరియు జ్యోతిని ప్రసాదించే గ్రంథాన్ని తీసుకువచ్చిన చాలా మంది ప్రవక్తలు కూడా అసత్యవాదులని తిరస్కరించబడ్డారు.

كُلُّ نَفْسٍ ذَائِقَةُ الْمَوْتِ ۗ وَإِنَّمَا تُوَفَّوْنَ
أُجُورَكُمْ يَوْمَ الْقِيَامَةِ ۖ فَمَن زُحْزِحَ عَنِ
النَّارِ وَأُدْخِلَ الْجَنَّةَ فَقَدْ فَازَ ۗ وَمَا
الْحَيَاةُ الدُّنْيَا إِلَّا مَتَاعُ الْغُرُورِ ﴿١٨٥﴾

185. ప్రతి ప్రాణి చావును చవిచూస్తుంది. మరియు నిశ్చయంగా, తీర్పుదినమున మీ కర్మల ఫలితం మీకు పూర్తిగా ఇవ్వబడుతుంది. కావున ఎవడు నరకాగ్ని నుండి తప్పించబడి స్వర్గంలో ప్రవేశపెట్టబడతాడో! వాస్తవానికి, వాడే సఫలీకృతుడు. మరియు ఇహలోక జీవితం కేవలం మోసపుచ్చే సుఖానుభవం మాత్రమే! (5/8)

لَتُبْلَوُنَّ فِي أَمْوَالِكُمْ وَأَنفُسِكُمْ
وَلَتَسْمَعُنَّ مِنَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن
قَبْلِكُمْ وَمِنَ الَّذِينَ أَشْرَكُوا أَذًى كَثِيرًا ۚ

186. * నిశ్చయంగా మీరు, మీ ధన ప్రాణాలతో పరీక్షింపబడతారు; మరియు నిశ్చయంగా, మీకు పూర్వం గ్రంథం ప్రసాదించబడిన వారి నుండి మరియు

---

1. చూడండి, 2:61.

www.Quranpdf.blogspot.in

وَإِن تَصْبِرُوا وَتَتَّقُوا فَإِنَّ ذَٰلِكَ مِنْ عَزْمِ
الْأُمُورِ ﴿١٨٦﴾

అల్లాహ్‌కు భాగస్వాములు (సాటి) కల్పించిన వారి నుండి, మీరు అనేక వేదన కలిగించే మాటలు వింటుంటారు. కానీ, ఒకవేళ మీరు ఓర్పు వహించి, దైవభీతి కలిగి ఉంటే! నిశ్చయంగా, అది ఎంతో సాహసంతో కూడిన కార్యం.[1]

وَإِذْ أَخَذَ اللَّهُ مِيثَاقَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ
لَتُبَيِّنُنَّهُ لِلنَّاسِ وَلَا تَكْتُمُونَهُ فَنَبَذُوهُ
وَرَاءَ ظُهُورِهِمْ وَاشْتَرَوْا بِهِ ثَمَنًا قَلِيلًا ۖ
فَبِئْسَ مَا يَشْتَرُونَ ﴿١٨٧﴾

187. మరియు అల్లాహ్, గ్రంథప్రజలతో: ''దీనిని (దైవప్రవక్త ము'హమ్మద్ రానున్నాడు అనే సత్యాన్ని) ప్రజలకు తెలియజేయండి మరియు దానిని దాచకండి.'' అని, చేయించిన ప్రమాణాన్ని, (జ్ఞాపకం చేసుకోండి). కాని వారు దానిని తమ వీపుల వెనుక పడవేసి దానికి బదులుగా స్వల్ప మూల్యాన్ని పొందారు, వారి ఈ వ్యాపారం ఎంత నీచమైనది!

لَا تَحْسَبَنَّ الَّذِينَ يَفْرَحُونَ بِمَا أَتَوا وَّيُحِبُّونَ
أَن يُحْمَدُوا بِمَا لَمْ يَفْعَلُوا فَلَا تَحْسَبَنَّهُم
بِمَفَازَةٍ مِّنَ الْعَذَابِ ۖ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٨٨﴾

188. ఎవరైతే తాము చేసిన పనికి సంతోషపడుతూ, తాము చేయని పనికి ప్రశంసలు లభిస్తాయని కోరుతారో, వారు శిక్ష నుండి తప్పించుకోగలరని నీవు భావించకు. మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَلِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۗ وَاللَّهُ عَلَىٰ
كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٨٩﴾

189. మరియు భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం కేవలం అల్లాహ్‌కే చెందినది. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

إِنَّ فِي خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ
اللَّيْلِ وَالنَّهَارِ لَآيَاتٍ لِّأُولِي الْأَلْبَابِ ﴿١٩٠﴾

190. నిశ్చయంగా, భూమ్యాకాశాల సృష్టిలో మరియు రేయింబవళ్ళ అనుక్రమం (ఒకదాని తరువాత ఒకటి రావడం మరియు వాటి హెచ్చుతగ్గుల)లో, బుద్ధిమంతుల కొరకు ఎన్నో సూచనలు (ఆయాత్) ఉన్నాయి;

الَّذِينَ يَذْكُرُونَ اللَّهَ قِيَامًا وَقُعُودًا وَعَلَىٰ
جُنُوبِهِمْ وَيَتَفَكَّرُونَ فِي خَلْقِ السَّمَاوَاتِ

191. ఎవరైతే నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా, అన్నివేళలా అల్లాహ్‌ను స్మరిస్తారో, భూమ్యాకాశాల నిర్మాణాన్ని గురించి ఆలోచిస్తారో!

---

1. చూడండి, 2:155 మరియు 'స.బు'ఖారీ - కితాబ్ అత్-తఫ్సీర్.

www.Quranpdf.blogspot.in

(వారు ఇలా ప్రార్థిస్తారు): "ఓ మా ప్రభూ! నీవు ఈ (విశ్వాన్ని) వ్యర్థంగా సృష్టించలేదు, నీవు సర్వలోపాలకు అతీతుడవు, మమ్మల్ని నరకాగ్ని శిక్షనుండి కాపాడు.[1]

وَالْأَرْضِ رَبَّنَا مَا خَلَقْتَ هَٰذَا بَاطِلًا
سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ ﴿١٩١﴾

192. "ఓ మా ప్రభూ! నీవు ఎవడిని నరకాగ్నిలో పడవేస్తావో వాస్తవంగా వానిని నీవు అవమానపరిచావు. మరియు దుర్మార్గులకు సహాయకులు ఎవ్వరూ ఉండరు.

رَبَّنَا إِنَّكَ مَن تُدْخِلِ النَّارَ فَقَدْ أَخْزَيْتَهُ ۖ
وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ ﴿١٩٢﴾

193. "ఓ మా ప్రభూ! నిశ్చయంగా, మేము: 'మీ ప్రభువును విశ్వసించండి.' అని విశ్వాసం వైపుకు పిలిచే అతని (ముʻహమ్మద్) యొక్క పిలుపు విని, విశ్వసించాము. ఓ మా ప్రభూ! మా పాపాలను క్షమించు మరియు మాలో ఉన్న చెడులను మానుండి తొలగించు మరియు పుణ్యాత్ములతో (ధర్మనిష్ఠాపరులతో) మమ్మల్ని మరణింపజెయ్యి!

رَبَّنَا إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُنَادِي
لِلْإِيمَانِ أَنْ آمِنُوا بِرَبِّكُمْ فَآمَنَّا ۚ رَبَّنَا
فَاغْفِرْ لَنَا ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّئَاتِنَا
وَتَوَفَّنَا مَعَ الْأَبْرَارِ ﴿١٩٣﴾

194. "ఓ మా ప్రభూ! మరియు నీ ప్రవక్తల ద్వారా నీవు మాకు చేసిన వాగ్దానాలను పూర్తిచేయి మరియు తీర్పుదినమున మమ్మల్ని అవమానపరచకు. నిశ్చయంగా, నీవు నీ వాగ్దానాలను భంగంచేయవు."

رَبَّنَا وَآتِنَا مَا وَعَدتَّنَا عَلَىٰ رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ
الْقِيَامَةِ ۗ إِنَّكَ لَا تُخْلِفُ الْمِيعَادَ ﴿١٩٤﴾

195. అప్పుడు సమాధానంగా వారి ప్రభువు, వారితో ఇలా అంటాడు: "మీలో పురుషులు గానీ, స్త్రీలు గానీ చేసిన కర్మలను నేను వ్యర్థం కానివ్వను. మీరందరూ ఒకరికొకరు (సమానులు).[2] కనుక నా కొరకు, తమ దేశాన్ని విడిచిపెట్టి వలసపోయిన వారు, తమ గృహాలనుండి తరిమివేయబడి (నిరాశ్రయులై, దేశదిమ్మరులై),

فَاسْتَجَابَ لَهُمْ رَبُّهُمْ أَنِّي لَا أُضِيعُ عَمَلَ عَامِلٍ
مِّنكُم مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ ۖ بَعْضُكُم مِّن بَعْضٍ ۖ
فَالَّذِينَ هَاجَرُوا وَأُخْرِجُوا مِن دِيَارِهِمْ وَأُوذُوا
فِي سَبِيلِي وَقَاتَلُوا وَقُتِلُوا لَأُكَفِّرَنَّ عَنْهُمْ
سَيِّئَاتِهِمْ وَلَأُدْخِلَنَّهُمْ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا
الْأَنْهَارُ ثَوَابًا مِّنْ عِندِ اللَّهِ ۗ وَاللَّهُ عِندَهُ

---

1. చూడండి, 10:5.

2. అంటే కర్మలకు ఫలితాలిచ్చే విషయంలో స్త్రీ పురుషుల మధ్య ఎలాంటి భేదభావం ఉండదు. ప్రతి ఒక్కరికి వారి కర్మలకు తగిన ప్రతిఫలమివ్వబడుతుంది. ఎవ్వరికీ రవ్వంత అన్యాయం కూడా జరుగదు.

www.Quranpdf.blogspot.in

حُسْنُ الثَّوَابِ ﴿١٩٥﴾

నా మార్గంలో పలుకష్టాలు పడినవారు మరియు నా కొరకు పోరాడినవారు మరియు చంపబడిన వారు; నిశ్చయంగా, ఇలాంటి వారందరి చెడులను వారినుండి తుడిచివేస్తాను. మరియు నిశ్చయంగా, వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాను; ఇది అల్లాహ్ వద్ద వారికి లభించే ప్రతిఫలం. మరియు అల్లాహ్! ఆయన వద్దనే ఉత్తమ ప్రతిఫలం ఉంది.''

لَا يَغُرَّنَّكَ تَقَلُّبُ الَّذِينَ كَفَرُوا فِي الْبِلَادِ ﴿١٩٦﴾

196. (ఓ ప్రవక్తా!) దేశాలలో సత్య తిరస్కారుల సంచారం, నిన్ను మోసంలో పడ వేయకూడదు![1]

مَتَاعٌ قَلِيلٌ ثُمَّ مَأْوَاهُمْ جَهَنَّمُ وَبِئْسَ الْمِهَادُ ﴿١٩٧﴾

197. ఇది వారికి కొద్దిపాటి సుఖం మాత్రమే! తరువాత వారి ఆశ్రయం నరకమే. మరియు అది అతి అధ్వాన్నమైన నివాసస్థలము.

لَٰكِنِ الَّذِينَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ جَنَّاتٌ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا نُزُلًا مِنْ عِنْدِ اللَّهِ ۗ وَمَا عِنْدَ اللَّهِ خَيْرٌ لِلْأَبْرَارِ ﴿١٩٨﴾

198. కాని ఎవరైతే తమ ప్రభువునందు భయభక్తులు కలిగిఉంటారో, వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలుంటాయి. అందులో వారు అల్లాహ్ ఆతిథ్యం పొందుతూ శాశ్వతంగా ఉంటారు. మరియు పుణ్యాత్ములకు (ధర్మనిష్ఠాపరులకు) అల్లాహ్ దగ్గర ఉన్నదే ఎంతో శ్రేష్ఠమైనది!

وَإِنَّ مِنْ أَهْلِ الْكِتَابِ لَمَنْ يُؤْمِنُ بِاللَّهِ وَمَا أُنْزِلَ إِلَيْكُمْ وَمَا أُنْزِلَ إِلَيْهِمْ خَاشِعِينَ لِلَّهِ لَا يَشْتَرُونَ بِآيَاتِ اللَّهِ ثَمَنًا قَلِيلًا ۗ أُولَٰئِكَ لَهُمْ أَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۗ إِنَّ اللَّهَ سَرِيعُ الْحِسَابِ ﴿١٩٩﴾

199. మరియు నిశ్చయంగా, గ్రంథ ప్రజలలో, కొందరు అల్లాహ్ ను విశ్వసిస్తారు. మరియు వారు మీకు అవతరింపజేయబడిన దానిని మరియు వారికి అవతరింపజేయబడిన దానిని (సందేశాన్ని) విశ్వసించి, అల్లాహ్ కు వినమ్రులై, అల్లాహ్ సూక్తులను స్వల్పమైన మూల్యానికి అమ్ముకోరు.[2] అలాంటి వారికి వారి

---

1. చూడండి, 40:4, 10:69, 70 మరియు 31:24.

2. ఈ ఆయతోలో దైవప్రవక్త ముహమ్మద్('స'అస)ను విశ్వసించిన పూర్వగ్రంథ ప్రజలను గురించి చెప్పబడింది. ఉదా: 'అబ్దుల్లాహ్ బిన్-సల్లామ్, మరియు సల్మాన్ ఫార్సీ మొదలైనవారు (ర'ది.'అన్హుమ్). వారిలో దాదాపు 10 మంది మాత్రమే యూదులు, కాని క్రైస్తవులు అధిక సంఖ్యలో ఉండిరి. (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

ప్రభువు వద్ద ప్రతిఫలం ఉంది. నిశ్చయంగా, అల్లాహ్ లెక్క తీసుకోవటంలో అతి శీఘ్రుడు.

200. ఓ విశ్వాసులారా! సహనం వహించండి, మరియు (మిథ్యావాదుల ముందు) స్థైర్యాన్ని చూపండి. మరియు (మాటువేసి ఉండవలసినచోట) స్థిరంగా ఉండండి. మరియు అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి, అప్పుడే మీరు సాఫల్యం పొందగలరని ఆశించవచ్చు![1] (3/4)

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱصْبِرُوا۟ وَصَابِرُوا۟ وَرَابِطُوا۟ وَٱتَّقُوا۟ ٱللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ۝٢٠٠

1. ఈ ఆయత్ తాత్పర్యం ఈ విధంగా కూడా చేయబడింది: "ఓ విశ్వాసులారా (మీ శత్రువుల కంటే ఎక్కువ) సహనం వహించండి మరియు సాహసం చూపించండి మరియు యుద్ధ రంగంలో దృఢచిత్తులై (మీ సరిహద్దులను కాపాడుతూ) ఉండండి. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, అప్పుడే మీరు సాఫల్యం పొందగలరని ఆశించవచ్చు!"
ఈ ఆయత్ తాత్పర్యం ము'హమ్మద్ జూనాగఢి (ర'హ్మ) గారు, ఈ విధంగా కూడా చేశారు: "ఓ విశ్వాసులారా! మీ పాదాలను తడబడనివ్వకండి మరియు ఒకరికొకరు సహాయపడండి. జిహాద్ కొరకు సిద్ధంగా ఉండండి మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, అప్పుడే మీరు సాఫల్యం పొందగలరని ఆశించవచ్చు!"

www.Quranpdf.blogspot.in

4. సూరహ్ అన్-నిసా'

سُورَةُ النِّسَاءِ

నిసాఉ'న్: స్త్రీలు. ఈ సూరహ్‌లో ఎన్నో ఆయతులు స్త్రీల హక్కులు, వారసత్వం, వివాహ సంబంధాలు మొదలైన వాటిని గురించి ఉన్నాయి. ఇది పూర్తిగా మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో **176** ఆయతులున్నాయి. దీని పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది ఉ'హుద్ యుద్ధం తరువాత అవతరింపజేయబడింది, బహుశా 4వ హిజ్రీలో, అల్-అ'హ్'జాబ్ (33) మరియు అల్-ముమ్‌త'హినహ్ (60) సూరాహ్‌ల తరువాత. ఇందులో ఐదు ఆయతులు ఎంతో ఘనత గలవి ఉన్నాయి. అవి 31, 40, 48, 64 మరియు 110.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يٰۤاَيُّهَا النَّاسُ اتَّقُوْا رَبَّكُمُ الَّذِيْ خَلَقَكُمْ مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ وَّخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ مِنْهُمَا رِجَالًا كَثِيْرًا وَّنِسَآءً ۚ وَاتَّقُوا اللّٰهَ الَّذِيْ تَسَآءَلُوْنَ بِهٖ وَالْاَرْحَامَ ۗ اِنَّ اللّٰهَ كَانَ عَلَيْكُمْ رَقِيْبًا ①

1. * ఓ మానవులారా! మీ ప్రభువు పట్ల భయభక్తులు కలిగి ఉండండి; ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి (ఆదమ్) నుండి సృష్టించాడు; మరియు ఆయనే దాని (ఆ ప్రాణి) నుండి దాని జంట(హవ్వా)ను సృష్టించాడు మరియు వారిద్దరి నుండి అనేక పురుషులను మరియు స్త్రీలను వ్యాపింపజేశాడు. మరియు ఆ అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, ఎవరిద్వారా (పేరుతో)నైతే మీరు మీ పరస్పర (హక్కులను) కోరుతారో; మరియు మీ బంధుత్వాలను (త్రెంచకండి).[1] నిశ్చయంగా, అల్లాహ్ మిమ్మల్ని సదా కనిపెట్టుకొని[2] ఉన్నాడు.

وَاٰتُوا الْيَتٰمٰۤى اَمْوَالَهُمْ وَلَا تَتَبَدَّلُوا الْخَبِيْثَ بِالطَّيِّبِ ۖ وَلَا تَاْكُلُوْۤا اَمْوَالَهُمْ اِلٰۤى اَمْوَالِكُمْ ۗ اِنَّهٗ كَانَ حُوْبًا كَبِيْرًا ②

2. మరియు అనాథుల ఆస్తిపాస్తులను వారికి తిరిగి ఇవ్వండి. మరియు (మీ) చెడ్డ వస్తువులను (వారి) మంచి వస్తువులతో మార్చకండి. మరియు వారి ఆస్తులను మీ ఆస్తులతో కలిపి తినివేయకండి.

---

1. అల్-అర్'హాము, ర'హిమున్ యొక్క బహువచనం: అంటే గర్భకోశం. దాని నుండియే బంధుత్వాలు ఏర్పడుతాయి. కాబట్టి: ''బంధుత్వాలను గౌరవించండి (త్రెంచకండి) మరియు వారి (బంధువుల) హక్కులను చెల్లించండి.'' అని ఎన్నో హదీసులు ఉన్నాయి.

2. రఖీబున్ (అర్-రఖీబు): చూడండి, 5:117. The Watcher, Observer, Guardian, Keeper from whom nothing is hidden. పరిశీలకుడు, కనిపెట్టుకొని ఉండేవాడు, గమనించే వాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

www.Quranpdf.blogspot.in

నిశ్చయంగా, ఇది గొప్పనేరం (పాపం).

3. మరియు అనాథ బాలికలకు న్యాయం చేయలేమనే భయం మీకు ఉంటే, మీకు నచ్చిన (ఇతర) స్త్రీలను ఇద్దరిని గానీ, ముగ్గురిని గానీ, నలుగురిని గానీ వివాహం చేసుకోండి. అయితే వారితో న్యాయంగా వ్యవహరించలేమనే భయం మీకు ఉంటే, ఒకామెను మాత్రమే;[1] లేదా మీ స్వాధీనంలోనున్న వారిని (బానిస స్త్రీలను దాంపత్యంలోకి) తీసుకోండి.[2] ఒకే వైపునకు మొగ్గకుండా (అన్యాయవర్తన నుండి దూరంగా ఉండటానికి) ఇదే సముచిత మైన మార్గం.

وَإِنْ خِفْتُمْ أَلَّا تُقْسِطُوا فِي الْيَتَامَىٰ فَانكِحُوا مَا طَابَ لَكُم مِّنَ النِّسَاءِ مَثْنَىٰ وَثُلَاثَ وَرُبَاعَ ۖ فَإِنْ خِفْتُمْ أَلَّا تَعْدِلُوا فَوَاحِدَةً أَوْ مَا مَلَكَتْ أَيْمَانُكُمْ ۚ ذَٰلِكَ أَدْنَىٰ أَلَّا تَعُولُوا ۝٣

4. మరియు స్త్రీలకు వారి స్త్రీశుల్కం (మహ్ర్) సహృదయంతో ఇవ్వండి. కాని వారు తమంతటతామే సంతోషంగా కొంత భాగాన్ని మీకు విడిచిపెడితే, దానిని సంతోషంగా, స్వేచ్ఛగా అనుభవించండి (తినండి).

وَآتُوا النِّسَاءَ صَدُقَاتِهِنَّ نِحْلَةً ۚ فَإِن طِبْنَ لَكُمْ عَن شَيْءٍ مِّنْهُ نَفْسًا فَكُلُوهُ هَنِيئًا مَّرِيئًا ۝٤

5. మరియు అల్లాహ్ మీకు నిర్వహించటానికి అప్పగించిన ఆస్తులను, అవివేకులుగా ఉన్నప్పుడు (అనాథులకు) అప్పగించకండి.[3] దానినుండి

وَلَا تُؤْتُوا السُّفَهَاءَ أَمْوَالَكُمُ الَّتِي جَعَلَ اللَّهُ لَكُمْ قِيَامًا وَارْزُقُوهُمْ فِيهَا وَاكْسُوهُمْ

1. ఇక్కడ స్పష్టంగా చెప్పబడింది: ''మీరు వారి (స్త్రీల) మధ్య న్యాయం చేయలేమనే భయం ఉంటే ఒకామెను మాత్రమే వివాహమాడండి.'' అని. నలుగురికంటే ఎక్కువ వివాహమాడ కండని మరియు అంతకంటే ఎక్కువ భార్యలను ఏక కాలంలో ఉంచుకోరాదని, దివ్య ఖుర్ఆన్ తప్ప, ఇతర ఏ మత గ్రంథంలో కూడా వ్రాయబడ లేదు. అందుకే పూర్వకాలంలో చాలామంది భార్యలు ఉండటం అన్నిధర్మాల వారి ఆచారమై ఉండెను. ఇంకా ముందు దివ్య ఖుర్ఆన్‌లో ఇలా చెప్పబడింది: ''మీరు ఎంత ప్రయత్నంచేసినా వారి (భార్యల) మధ్య న్యాయం చేయటం చాలా కష్టం అట్టి సమయంలో ఒకామెను పూర్తిగా ఉపేక్షించకండి.'' (చూడండి 4:129). ఈ విధంగా ఖుర్ఆన్‌లో స్త్రీలకు ఇవ్వబడినంత గౌరవం, రక్షణ, హక్కులు ఇతర మత గ్రంథాలలో పేర్కొనబడ లేదు. బానిసత్వాన్ని, బానిసత్వ వ్యాపారాన్ని నిర్మూలిస్తూ, కేవలం యుద్ధఖైదీలను తప్ప ఇతరులను బానిసలుగా ఉంచగూడదని కూడా ఖుర్ఆన్ 1400 సంవత్సరాల ముందు ఆదేశించింది. ముస్లింలు అయిన బానిస స్త్రీలతో వివాహమాడటాన్ని కూడా ప్రోత్సహించింది. చూడండి, 1400 సంవత్సరాలముందు ఇస్లాంలో మానవహక్కులు (Human Rights) మరియు స్త్రీల హక్కులు ఏవిధంగా రక్షింపబడ్డాయో!

2. చూడండి, 24:32.

3. చూడండి, 'స. బు'ఖారీ, పు-3, 'హ. నం. 591.

www.Quranpdf.blogspot.in

وَقُولُوا لَهُمْ قَوْلًا مَّعْرُوفًا ۝

వారికి అన్నవస్త్రాలు ఇస్తూ ఉండండి. మరియు వారితో వాత్సల్యంతో మాట్లాడండి.

وَابْتَلُوا الْيَتٰمٰى حَتّٰىٓ إِذَا بَلَغُوا النِّكَاحَ ۚ فَإِنْ
ءَانَسْتُمْ مِّنْهُمْ رُشْدًا فَادْفَعُوٓا إِلَيْهِمْ
أَمْوٰلَهُمْ ۖ وَلَا تَأْكُلُوهَآ إِسْرَافًا وَبِدَارًا
أَنْ يَكْبَرُوا ۚ وَمَنْ كَانَ غَنِيًّا
فَلْيَسْتَعْفِفْ ۖ وَمَنْ كَانَ فَقِيرًا فَلْيَأْكُلْ
بِالْمَعْرُوفِ ۚ فَإِذَا دَفَعْتُمْ إِلَيْهِمْ أَمْوٰلَهُمْ
فَأَشْهِدُوا عَلَيْهِمْ ۚ وَكَفٰى بِاللَّهِ حَسِيبًا ۝

6. మరియు వివాహయోగ్యమైన వయస్సు వచ్చేవరకూ మీరు అనాథులను పరీక్షించండి, ఇక వారిలో మీకు యోగ్యత కనిపించినప్పుడు, వారి ఆస్తులను వారికి అప్పగించండి. మరియు వారు పెరిగి పెద్దవారు అవుతారనే తలంపుతో దానిని (వారి ఆస్తిని) త్వరపడి అపరిమితంగా తినకండి. మరియు అతడు (సంరక్షకుడు) సంపన్నుడైతే, వారి సొమ్ముకు దూరంగా ఉండాలి. కాని అతడు పేదవాడైతే, దాని నుండి ధర్మ సమ్మతంగా తినాలి. ఇక వారి ఆస్తిని వారికి అప్పగించేటప్పుడు దానికి సాక్షులను పెట్టుకోండి. మరియు లెక్క తీసుకోవటానికి[1] అల్లాహ్ చాలు!

لِلرِّجَالِ نَصِيبٌ مِّمَّا تَرَكَ الْوٰلِدٰنِ
وَالْأَقْرَبُونَ وَلِلنِّسَآءِ نَصِيبٌ مِّمَّا
تَرَكَ الْوٰلِدٰنِ وَالْأَقْرَبُونَ مِمَّا قَلَّ مِنْهُ
أَوْ كَثُرَ ۚ نَصِيبًا مَّفْرُوضًا ۝

7. పురుషులకు వారి తల్లిదండ్రులు మరియు దగ్గరి బంధువులు విడిచిపోయిన దాని(ఆస్తి)లో భాగం ఉంది మరియు స్త్రీలకు కూడా వారి తల్లిదండ్రులు మరియు దగ్గరి బంధువులు విడిచిపోయిన దానిలో భాగం ఉంది;[2] అది తక్కువైనా సరే, లేదా ఎక్కువైనా సరే. అది (అల్లాహ్) విధిగా నియమించిన భాగం.

وَإِذَا حَضَرَ الْقِسْمَةَ أُولُوا الْقُرْبٰى
وَالْيَتٰمٰى وَالْمَسٰكِينُ فَارْزُقُوهُمْ مِّنْهُ

8. మరియు (ఆస్తి) పంపకం జరిగేటప్పుడు ఇతర బంధువులు గానీ, అనాథులు గానీ, పేదవారు గానీ ఉంటే దాని నుండి వారికి కూడా కొంత

---

1. అల్-'హసీబు: Reckoner, Taker of Accounts, Sufficer, or giver of what is sufficient. లెక్కతీసుకునే, పరిగణించే వాడు. అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, 4:86.

2. ముందు వస్తుంది. స్త్రీలకు, పురుషులకు దొరికే బాగంలో సగంఆస్తి దొరుకుతుందని. దీనికి కారణం స్త్రీలపై ఎవ్వరినీ పెంచే బాధ్యతలేదు. ఆమె పోషణ, రక్షణ బాద్యత, ఆమె తండ్రి, భర్త, సోదరుని లేక కుమారునిపై ఉంది. చివరకు వీరంతా ఎవ్వరూ లేనపుడు ఇస్లామీయ ప్రభుత్వంపై ఉంటుంది. కాబట్టి ఖుర్ఆన్ చేసిన ఈపంపకంలో స్త్రీలకు ఎలాంటి అన్యాయం జరుగలేదు. మరొక విషయమేమిటంటే, దగ్గరి బంధువులు ఉన్నప్పుడు, దూరపు బంధువులు వారసత్వపు ఆస్తికి హక్కుదారులు కారు. దగ్గరి బంధువులు అంటే ప్రథమ శ్రేణికి చెందిన బంధువులు. 1. సంతానం, 2. తల్లిదండ్రులు, 3. భర్త లేక భార్యలు.

www.Quranpdf.blogspot.in

وَقُوْلُوْا لَهُمْ قَوْلًا مَّعْرُوْفًا ۝

ఇవ్వండి [1] మరియు వారితో వాత్సల్యంగా మాట్లాడండి.

وَلْيَخْشَ الَّذِيْنَ لَوْ تَرَكُوْا مِنْ خَلْفِهِمْ
ذُرِّيَّةً ضِعٰفًا خَافُوْا عَلَيْهِمْ ۠
فَلْيَتَّقُوا اللّٰهَ وَلْيَقُوْلُوْا قَوْلًا سَدِيْدًا ۝

9. మరియు (పంపకం చేసేటప్పుడు, పంపకం చేసేవారు), ఒకవేళ తామే తమ పిల్లలను నిస్సహాయులుగా విడిచిపోతే, ఏవిధంగా వారిని గురించి భయపడతారో, అదేవిధంగా భయపడాలి. వారు అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండి, యుక్తమైన మాటలనే పలకాలి.

اِنَّ الَّذِيْنَ يَاْكُلُوْنَ اَمْوَالَ الْيَتٰمٰى
ظُلْمًا اِنَّمَا يَاْكُلُوْنَ فِيْ بُطُوْنِهِمْ نَارًا ۭ
وَسَيَصْلَوْنَ سَعِيْرًا ۝

10. నిశ్చయంగా, అన్యాయంగా అనాథుల ఆస్తులను, తినేవారు వాస్తవానికి తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. మరియు వారు సమీపంలోనే భగభగమండే నరకాగ్నిలోకాల్చ బడతారు.

يُوْصِيْكُمُ اللّٰهُ فِيْٓ اَوْلَادِكُمْ ۤ لِلذَّكَرِ مِثْلُ حَظِّ
الْاُنْثَيَيْنِ ۚ فَاِنْ كُنَّ نِسَاۗءً فَوْقَ اثْنَتَيْنِ فَلَهُنَّ ثُلُثَا
مَا تَرَكَ ۚ وَاِنْ كَانَتْ وَاحِدَةً فَلَهَا النِّصْفُ ۭ وَلِاَبَوَيْهِ
لِكُلِّ وَاحِدٍ مِّنْهُمَا السُّدُسُ مِمَّا تَرَكَ اِنْ كَانَ لَهٗ
وَلَدٌ ۚ فَاِنْ لَّمْ يَكُنْ لَّهٗ وَلَدٌ وَّوَرِثَهٗٓ اَبَوٰهُ فَلِاُمِّهِ
الثُّلُثُ ۚ فَاِنْ كَانَ لَهٗٓ اِخْوَةٌ فَلِاُمِّهِ السُّدُسُ مِنْ
بَعْدِ وَصِيَّةٍ يُّوْصِيْ بِهَآ اَوْ دَيْنٍ ۭ اٰبَاۗؤُكُمْ وَاَبْنَاۗؤُكُمْ

11. మీ సంతాన వారసత్వాన్ని గురించి అల్లాహ్ మీకు ఈ విధంగా ఆదేశిస్తున్నాడు: ఒక పురుషుని (భాగం) ఇద్దరు స్త్రీల భాగాలకు సమానంగా ఉండాలి.[2] ఒకవేళ ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ స్త్రీ (సంతానం మాత్రమే) ఉంటే, వారికి విడిచిన ఆస్తిలో మూడింట రెండు భాగాలు ఉంటాయి. మరియు ఒకవేళ ఒకే ఆడపిల్ల ఉంటే అర్ధ భాగానికి ఆమె హక్కుదారురాలు.[3]

---

1. ఇక్కడ ఇతర బంధువులు అంటే వారసత్వానికి హక్కుదారులు కాని వారు. వారికి కూడా కొంత ఇవ్వాలి. ఆస్తిపరుడు తలుచుకుంటే, తన జీవితకాలంలో, తన ఆస్తిలో మూడోభాగం, వీలు ద్వారా అతని ఆస్తికి హక్కుదారులు కాని, ఇతర బంధువులకు గానీ, పేదలకు గానీ, పుణ్యకార్యాలకు గానీ ఇవ్వవచ్చు. మూడో భాగం కంటే, ఎక్కువ వీలు ద్వారా ఇచ్చే హక్కు ఆస్తిపరునికి లేదు. ఆస్తికి హక్కుదారులైన వారికి ఆస్తి ఇవ్వకూడదని వీలు వ్రాసే అధికారం కూడా అతనికి షరీయత్‌లో లేదు. మూడవ భాగం ఆస్తి చాలా తక్కువ ఉంటే, ఇతరులకు ఇచ్చే అవసరం లేదు. తన ఆస్తిని పేరు కొరకు ఇతరులకు పంచి, హక్కుదారులైన తన దగ్గరి బంధువులను, పేదరికంలో ముంచటం తగినది కాదు (ఫత్హ్ అల్-ఖదీర్).

2. చిన్నవారైనా పెద్దవారైనా సంతానం అంతా వారసత్వానికి హక్కుదారులు. గర్భంలో ఉన్న సంతానం కూడా వారసత్వానికి హక్కుదారులు. అవిశ్వాసులైన సంతానం వారసత్వానికి హక్కు దారులు కారు. ఆడ మగ సంతానం ఉన్న పక్షంలో తల్లి దండ్రులకు ప్రతి ఒక్కరికి 1/6 . మిగతా 2/3 సంతానం కొరకు. భార్య లేక భర్త ఉంటే వారి హక్కు వారికిచ్చిన తరువాత మిగతాది సంతానం కొరకు.

3. ఒకవేళ ఒకే ఒక్క కుమారుడు ఉంటే, మొత్తం ఆస్తికి వారసుడు అవుతాడు. ఇతర వారసులు, అంటే తల్లి,

www.Quranpdf.blogspot.in

لَا تَدْرُوْنَ اَيُّهُمْ اَقْرَبُ لَكُمْ نَفْعًا ۚ فَرِيْضَةً مِّنَ اللّٰهِ ۗ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا حَكِيْمًا ﴿١١﴾

మరియు (మృతుడు) సంతానం కలవాడైతే, అతని తల్లిదండ్రులలో ప్రతి ఒక్కరికీ విడిచిన ఆస్తిలో ఆరోభాగం లభిస్తుంది. ఒకవేళ అతనికి సంతానంలేకుంటే, అతని తల్లిదండ్రులు మాత్రమే వారసులుగా ఉంటే, అప్పుడు తల్లికి మూడో భాగం.[1] మృతునికి సోదర సోదరీమణులు ఉంటే, తల్లికి ఆరోభాగం.[2] (ఈ పంపకమంతా) మృతుని అప్పులు తీర్చి, అతని వీలునామాపై అమలు జరిపిన తరువాతనే జరగాలి. మీ తల్లిదండ్రులు మరియు మీ సంతానంలో ప్రయోజనం రీత్యా మీకు ఎవరు ఎక్కువ సన్నిహితులో, మీకు తెలియదు. ఇది అల్లాహ్ నియమించిన విధానం. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు. (7/8)

وَلَكُمْ نِصْفُ مَا تَرَكَ اَزْوَاجُكُمْ اِنْ لَّمْ يَكُنْ لَّهُنَّ وَلَدٌ ۚ فَاِنْ كَانَ لَهُنَّ وَلَدٌ فَلَكُمُ الرُّبُعُ مِمَّا تَرَكْنَ مِنْۢ بَعْدِ وَصِيَّةٍ يُّوْصِيْنَ بِهَآ اَوْ دَيْنٍ ۚ وَلَهُنَّ الرُّبُعُ مِمَّا تَرَكْتُمْ اِنْ لَّمْ يَكُنْ لَّكُمْ وَلَدٌ ۚ فَاِنْ كَانَ لَكُمْ وَلَدٌ فَلَهُنَّ الثُّمُنُ مِمَّا تَرَكْتُمْ مِّنْۢ بَعْدِ وَصِيَّةٍ

12. * మరియు మీ భార్యలకు సంతానం లేనిపక్షంలో,[3] వారు విడిచిపోయినదానిలో మీకు అర్ధ భాగం. కాని ఒకవేళ వారికి సంతానం ఉంటే, వారు విడిచిపోయిన దానిలో నాలుగో భాగం మీది. (ఇదంతా) వారు వ్రాసిపోయిన వీలునామాపై అమలు జరిపి, వారి అప్పులుతీర్చిన తరువాత.[4]

తండ్రి, భార్య లేక భర్త ఉంటే, వారి హక్కు వారికిచ్చిన తరువాత మిగతా ఆస్తికి అతడు హక్కుదారుడు. మృతునికి ఒకే కుమార్తె ఉంటే, ఆమెకు 1/2 ఆస్తి, తల్లికి 1/6, తండ్రికి 2/6.

1. మృతునికి సంతానం లేకుండా మరియు కుమారుని(ల) ఆడమగ సంతానం కూడా లేకుండా తల్లిదండ్రులు తప్ప మరొక వారసుడు లేని పక్షంలో మూడింట రెండు వంతుల ఆస్తి (2/3) తండ్రికి లభిస్తుంది మరియు తల్లికి 1/3 భాగం. మృత స్త్రీకి భర్త ఉంటే, లేక మృత పురుషునికి భార్య ఉంటే వారి హక్కు వారికి ఇచ్చిన తరువాత మిగతా ఆస్తిలో తండ్రి 2/3 భాగానికి మరియు తల్లి 1/3 భాగానికి హక్కుదారులు.

2. మృతునికి తల్లి తండ్రి మరియు సోదర సోదరీలు, ఉన్న పక్షంలో తల్లికి 1/6 భాగం, తండ్రికి 5/6 భాగం ఇవ్వబడుతోంది ఎందుకంటే అతని భాధ్యతలు అధికమౌతాయి. మృతుని తండ్రి బ్రతికి ఉంటే అతని సోదర సోదరీమణులకు అతని ఆస్తిలో భాగంలేదు. సోదర సోదరీలు ఏ రకపు వారైనా సరే, అంటే: 1.సొంత - 'ఐని (ఒకే తండ్రి-తల్లి), 2. సవతి లేక మారు - 'అల్లాతి, (ఒకే తండ్రి, తల్లులు వేరు), 3. అర్ధ - అ'ఖ్యాఫీ (ఒకే తల్లి, తండ్రులు వేరు). సంతానం మరియు తండ్రి లేని పక్షంలో, ఒకే సోదరుడు లేక ఒకే సోదరి మాత్రమే ఉంటే తల్లి భాగం 1/3. (ఇబ్నె-కసీ'ర్).

3. మృతుని కొడుకు(లు) చనిపోయిన పక్షంలో, కొడుకు(ల)-సంతానం (మనుమళ్ళు, మనుమరాళ్ళు) వారసులుగా పరిగణించబడాలి, (ఇజ్మా'అ, ఇబ్నె-కసీ'ర్ మరియు ఫ'త్హ్ అల్-ఖదీర్).

4. మొదట అప్పులు తీర్చి, తరువాత వీలునామాపై అమలు పరచాలి. ఆ తరువాత మిగిలిన ఆస్తిని

www.Quranpdf.blogspot.in

تُوصُونَ بِهَآ أَوْ دَيْنٍ ۗ وَإِن كَانَ رَجُلٌ يُورَثُ كَلَٰلَةً
أَوِ امْرَأَةٌ وَلَهُۥٓ أَخٌ أَوْ أُخْتٌ فَلِكُلِّ وَٰحِدٍ مِّنْهُمَا
السُّدُسُ ۚ فَإِن كَانُوٓا۟ أَكْثَرَ مِن ذَٰلِكَ فَهُمْ شُرَكَآءُ فِى
الثُّلُثِ ۚ مِنۢ بَعْدِ وَصِيَّةٍ يُوصَىٰ بِهَآ أَوْ دَيْنٍ غَيْرَ
مُضَآرٍّ ۚ وَصِيَّةً مِّنَ ٱللَّهِ ۗ وَٱللَّهُ عَلِيمٌ حَلِيمٌ ﴿١٢﴾

మరియు మీకు సంతానం లేనిపక్షంలో మీరు విడిచి పోయిన దానిలో వారికి (మీ భార్యలకు) నాలుగో భాగం. కాని ఒకవేళ మీకు సంతానం ఉంటే, మీరు విడిచినదానిలో వారికి ఎనిమిదో భాగం.[1] ఇదంతా మీరు వ్రాసిన వీలునామాపై అమలు జరిగి, మీ అప్పులు తీర్చిన తరువాత. మరియు ఒకవేళ మరణించిన పురుషుడు లేక స్త్రీ కలాల అయి (తండ్రి, కొడుకు లేక మనమడు లేకుండా) ఒక సోదరుడు మరియు ఒక సోదరి మాత్రమే ఉంటే, వారిలో ప్రతి ఒక్కరికీ ఆరోభాగం. కాని ఒకవేళ వారు (సోదర - సోదరీమణులు) ఇద్దరి కంటే ఎక్కువ ఉంటే, వారంతా మూడో భాగానికి వారసులవుతారు.[2] ఇదంతా మృతుడు వ్రాసిన వీలునామాపై అమలు జరిగి అప్పులు తీర్చిన తరువాత, ఎవ్వరికీ నష్టం కలుగజేయకుండా జరగాలి.[3] ఇది అల్లాహ్ నుండి వచ్చిన ఆదేశం. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, సహనశీలుడు (శాంతస్వభావుడు).

تِلْكَ حُدُودُ ٱللَّهِ ۚ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ

13. ఇవి అల్లాహ్ (విధించిన) హద్దులు.

వారసులలో పంచాలి. వీలునామా మూడవవంతు కంటే ఎక్కువ ఆస్తికి చేయగూడదు. ('స. బు'ఖారీ మరియు 'స. ముస్లిం).

1. భార్య ఒక్కతే ఉన్నా! లేక ఒకరికంటే ఎక్కువమంది భార్యలు ఉన్నా, సంతానం ఉంటే, వారంతా కలిసి ఎనిమిదవ భాగానికి భాగస్వాములు. సంతానం లేకుంటే నాలుగవ భాగానికి. ఈ ఎనిమిదో భాగాన్ని లేక నాలుగవ భాగాన్ని భార్యలందరికీ సమానంగా పంచాలి. (ఇజ్మా'అ, ఫ'త్హ్ అల్-ఖదీర్).

2. ఇక్కడ ఇజ్మా'అ (ధర్మవేత్తల ఏకాభిప్రాయం) ఏమిటంటే, ఈ పంపకం కేవలం అర్ధ సోదర సోదరీమణులు అంటే, కేవలం తల్లి తరఫునుండి మృతునికి బంధువులైన అర్థ సోదర సోదరీమణులకు - అంటే, ఒకేతల్లి వేర్వేరు తండ్రులున్న వారికి - వర్తిస్తుంది. ఇక సొంత సోదర సోదరీ మణులు మరియు సవతి సోదర సోదరీ మణులకు వర్తించే ఆజ్ఞ ఇదే సూరహ్‌లో చివరి ఆయత్ 4:176లో ఉంది. అంటే అక్కడ సోదరుని భాగం ఇద్దరు సోదరీమణుల భాగానికి సమానంగా ఉండాలి. తండ్రి బ్రతికి ఉంటే మృతుని సోదర సోదరీలు అతని ఆస్తికి హక్కుదారులు కారు. మరోవిశేషం ఏమిటంటే, అర్ధ సోదర సోదరీమణులు నస్ల్ కారు (అంటే ఒకే తల్లి, కానీ వేర్వేరు తండ్రులున్నవారు). కాబట్టి వారికి ఆడమగ అందరికీ సమాన భాగం ఇవ్వబడుతోంది. వివరాలకు ధర్మవేత్తలను సంప్రదించండి.

3. ఒకవేళ మృతుడు తన భార్యకు మహ్ర్ చెల్లించకుండానే మరణిస్తే, ఆ మహ్ర్ కూడా అప్పుగా భావించి చెల్లించాలి. భార్య, ఆస్తి హక్కు ఈ మహ్ర్, చెల్లించిన తర్వాతనే ఉంటుంది.

www.Quranpdf.blogspot.in

يُدْخِلْهُ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَا ۭ وَذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ⑬

ఎవరైతే అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారో, వారిని ఆయన క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గ వనాలలో ప్రవేశింపజేస్తాడు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. మరియు ఇదే గొప్ప సాఫల్యం (విజయం).

وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَتَعَدَّ حُدُوْدَهٗ
يُدْخِلْهُ نَارًا خَالِدًا فِيْهَا ۠ وَلَهٗ عَذَابٌ
مُّهِيْنٌ ⑭

14. మరియు ఎవడైతే, అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయుడై, ఆయన నియమాలను ఉల్లంఘిస్తాడో! అలాంటి వాడు నరకాగ్నిలోకి త్రోయబడతాడు, అందులో అతడు శాశ్వతంగా ఉంటాడు. మరియు అతడికి అవమానకరమైన శిక్ష ఉంటుంది.

وَالّٰتِيْ يَاْتِيْنَ الْفَاحِشَةَ مِنْ نِّسَاۗىِٕكُمْ
فَاسْتَشْهِدُوْا عَلَيْهِنَّ اَرْبَعَةً مِّنْكُمْ ۚ فَاِنْ
شَهِدُوْا فَاَمْسِكُوْهُنَّ فِي الْبُيُوْتِ حَتّٰى
يَتَوَفّٰىهُنَّ الْمَوْتُ اَوْ يَجْعَلَ اللّٰهُ لَهُنَّ سَبِيْلًا ⑮

15. మరియు మీ స్త్రీలలో ఎవరైనా వ్యభిచారానికి పాల్పడితే, వారికి వ్యతిరేకంగా, మీలోనుండి నలుగురి సాక్ష్యం తీసుకోండి. వారు (నలుగురు) సాక్ష్యమిస్తే, వారు మరణించేవరకైనా, లేదా వారి కొరకు అల్లాహ్ ఏదైనా మార్గం చూపించేవరకైనా, వారిని ఇండ్లలో నిర్బంధించండి.[1]

وَالَّذٰنِ يَاْتِيٰنِهَا مِنْكُمْ فَاٰذُوْهُمَا ۚ فَاِنْ تَابَا
وَاَصْلَحَا فَاَعْرِضُوْا عَنْهُمَا ۭ اِنَّ اللّٰهَ كَانَ تَوَّابًا
رَّحِيْمًا ⑯

16. మరియు మీలో ఏ ఇద్దరూ (స్త్రీలు గానీ, పురుషులు గానీ) దీనికి (వ్యభిచారానికి) పాల్పడితే వారిద్దరినీ శిక్షించండి. వారు పశ్చాత్తాపపడి తమ ప్రవర్తనను సవరించుకుంటే వారిని విడిచిపెట్టండి. నిశ్చయంగా, అల్లాహ్ యే పశ్చాత్తాపాన్ని అంగీకరించే వాడు, అపార కరుణాప్రదాత.[2]

اِنَّمَا التَّوْبَةُ عَلَي اللّٰهِ لِلَّذِيْنَ يَعْمَلُوْنَ السُّوْۗءَ
بِجَهَالَةٍ ثُمَّ يَتُوْبُوْنَ مِنْ قَرِيْبٍ
فَاُولٰۗىِٕكَ يَتُوْبُ اللّٰهُ عَلَيْهِمْ ۭ وَكَانَ

17. నిశ్చయంగా పశ్చాత్తాపాన్ని అంగీకరించటం అల్లాహ్‌కే చెందినది. ఎవరైతే అజ్ఞానం వల్ల పాపంచేసి, వెను వెంటనే పశ్చాత్తాపపడతారో! అలాంటి వారి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ స్వీకరిస్తాడు.

---

1. ఇది ము'హమ్మద్ ('స'అస), ప్రవక్తగా ఎన్నుకోబడిన మొదటి రోజులలో ఇవ్వబడిన అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞ. ఆ తరువాత సూరహ్ అన్నూర్ (24:2)లో, అల్లాహుతా'ఆలా తన ఆదేశాన్ని వివరంగా అవతరింపజేశాడు. ఇంకా చూడండి, 4:25.

2. ఇది వ్యభిచార నేరానికి సంబంధించిన తొలి ఆదేశం. చూడండి, 24:2 మరియు 4:25. స్త్రీ-పురుషుల లైంగిక సంబంధాలే కాక, స్త్రీ-స్త్రీ, లేక పురుష-పురుష లైంగిక సంబంధాలు కూడా శిక్షింపదగినవే!

www.Quranpdf.blogspot.in

اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿١٧﴾

మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

وَلَيْسَتِ التَّوْبَةُ لِلَّذِيْنَ يَعْمَلُوْنَ السَّيِّاٰتِ ۚ حَتّٰۤى اِذَا حَضَرَ اَحَدَهُمُ الْمَوْتُ قَالَ اِنِّیْ تُبْتُ الْـٰٔنَ وَلَا الَّذِيْنَ يَمُوْتُوْنَ وَهُمْ كُفَّارٌ ؕ اُولٰٓٮِٕكَ اَعْتَدْنَا لَهُمْ عَذَابًا اَلِيْمًا ﴿١٨﴾

18. మరియు వారిలో ఒకడు, మరణం ఆసన్నమయ్యే వరకూ పాపకార్యాలు చేస్తూవుండి: "ఇప్పుడు నేను పశ్చాత్తాపపడుతున్నాను!" అని అంటే అలాంటి వారి పశ్చాత్తాపం మరియు మరణించేవరకు సత్యతిరస్కారులుగా ఉన్న వారి (పశ్చాత్తాపం) స్వీకరించబడవు.[1] అలాంటి వారి కొరకు మేము బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا يَحِلُّ لَـكُمْ اَنْ تَرِثُوا النِّسَآءَ كَرْهًا ؕ وَلَا تَعْضُلُوْهُنَّ لِتَذْهَبُوْا بِبَعْضِ مَاۤ اٰتَيْتُمُوْهُنَّ اِلَّاۤ اَنْ يَّاْتِيْنَ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ ۚ وَعَاشِرُوْهُنَّ بِالْمَعْرُوْفِ ۚ فَاِنْ كَرِهْتُمُوْهُنَّ فَعَسٰۤى اَنْ تَكْرَهُوْا شَيْــًٔا وَّيَجْعَلَ اللّٰهُ فِيْهِ خَيْرًا كَثِيْرًا ﴿١٩﴾

19. ఓ విశ్వాసులారా! మీరు బలవంతంగా స్త్రీలకు వారసులు కావటం మీకు ధర్మ సమ్మతం కాదు. మరియు మీరు వారికిచ్చిన దాని (మహ్ర్) నుండి కొంత తీసుకోవటానికి వారిని ఇబ్బందిలో పెట్టకండి, వారు నిస్సందేహంగా వ్యభిచారానికి పాల్పడితే తప్ప.[2] మరియు మీరు వారితో గౌరవంతో సహవాసం చేయండి. ఒకవేళ మీకు వారు నచ్చకపోతే! బహుశా మీకు ఒక విషయం నచ్చకపోవచ్చు, కాని అందులోనే అల్లాహ్ ఎంతో మేలు ఉంచి ఉండవచ్చు!

وَاِنْ اَرَدْتُّمُ اسْتِبْدَالَ زَوْجٍ مَّكَانَ زَوْجٍ ۙ وَّاٰتَيْتُمْ اِحْدٰٮهُنَّ قِنْطَارًا فَلَا تَاْخُذُوْا مِنْهُ شَيْــًٔا ؕ اَتَاْخُذُوْنَهٗ بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ﴿٢٠﴾

20. మరియు ఒకవేళ మీరు ఒక భార్యను విడనాడి వేరొకామెను పెండ్లి చేసుకోవాలని సంకల్పించుకుంటే! మరియు మీరు ఆమెకు ఒక పెద్ద ధనరాశిని ఇచ్చిఉన్నా సరే, దానినుండి ఏ మాత్రం తిరిగి తీసుకోకండి. ఏమీ? ఆమెపై అపనింద మోపి, ఘోర పాపానికి పాల్పడి, దాన్ని తిరిగి తీసుకుంటారా?

وَكَيْفَ تَاْخُذُوْنَهٗ وَقَدْ اَفْضٰى بَعْضُكُمْ اِلٰى بَعْضٍ

21. మరియు మీరు పరస్పరం దాంపత్య సుఖం అనుభవించిన తరువాత, వారు మీ నుండి

1. దీని అర్థం ఏమిటంటే, మరణసమయం ఆసన్నమైనప్పుడు చేసే పశ్చాత్తాపం మరియు అవిశ్వాసుని విశ్వాసం అంగీకరించబడవు. చూడండి, 3:90-91.

2. చూడండి, 2:229.

www.Quranpdf.blogspot.in

وَّاَخَذْنَ مِنْكُمْ مِّيْثَاقًا غَلِيْظًا ﴿٢١﴾

గట్టి వాగ్దానం తీసుకున్న తరువాత, మీరు దానిని (మహ్రును) ఎలా తిరిగి తీసుకోగలరు?

وَلَا تَنْكِحُوْا مَا نَكَحَ اٰبَآؤُكُمْ مِّنَ النِّسَآءِ اِلَّا مَا قَدْ سَلَفَ ۚ اِنَّهٗ كَانَ فَاحِشَةً وَّمَقْتًا ۚ وَسَآءَ سَبِيْلًا ﴿٢٢﴾

22. మీ తండ్రులు వివాహమాడిన స్త్రీలను మీరు వివాహమాడకండి. ఇంతకు పూర్వం జరిగిందేదో జరిగిపోయింది. నిశ్చయంగా, ఇది అసభ్యకరమైనది (సిగ్గుమాలినది), జుగుప్సా కరమైనది మరియు చెడు మార్గము.

حُرِّمَتْ عَلَيْكُمْ اُمَّهٰتُكُمْ وَبَنٰتُكُمْ وَاَخَوٰتُكُمْ وَعَمّٰتُكُمْ

23. మీకు ఈ స్త్రీలు నిషేధింపబడ్డారు.[1] మీ

---

1. ఏ స్త్రీలతో వివాహం నిషిద్ధం ('హరామ్) ఉందో, వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి: అందులో ఏడుగురు రక్త సంబంధీకులు (నసబ్), ఏడుగురు పాలసంబంధీకులు (రదా'ఈ), మరియు నలుగురు వివాహ సంబంధీకులు. వీరే గాక, ఒక స్త్రీ మరియు ఆమె తండ్రి సోదరిని లేక ఆమె తల్లి సోదరిని ఒకే సారి నికాహ్‌లో ఉంచుకోరాదు.

1) రక్త సంబంధీకులు - 7: తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు, తండ్రి సోదరీమణులు, తల్లి సోదరీమణులు, సోదరుల కుమార్తెలు మరియు సోదరీమణుల కుమార్తెలు.

2) పాల సంబంధీకులు - 7: పాలు త్రాగిన తల్లులు, పాల కుమార్తెలు, తోటిపాలు త్రాగిన సోదరీమణులు, పాలతండ్రి సోదరీమణులు, పాలతల్లి సోదరీమణులు, పాలసోదరుల కుమార్తెలు, పాలసోదరీమణుల కుమార్తెలు.

3) వివాహ సంబంధీకులు - 4: భార్యతల్లి, సహవాసంచేసిన భార్య మునుపటి భర్తల కుమార్తెలు (రబాయిబ్), మునుపటి భర్తల కుమారుల భార్యలు మరియు ఇద్దరు సోదరీ మణులను ఒకేసారి వివాహబంధంలో తీసుకోవటం. ఇంతే గాక తండ్రి భార్యలు. 'హదీస్' ప్రకారం భార్య వివాహబంధంలో ఉన్నంత వరకు ఆమె తండ్రి సోదరీమణులు, ఆమె తల్లి సోదరీమణులు. సోదరుల కుమార్తెలు మరియు సోదరీమణుల కుమార్తెలు.

I. మొదటి విభాగపు వివరాలు / రక్త సంబంధీకుల నిషేధాలు:

(1) తల్లులు అంటే: తల్లులే గాక, తల్లుల తల్లులు (అమ్మమ్మలు), తల్లి నాయనమ్మలు మరియు తండ్రి తల్లులు, తాతతల్లులు, ముత్తాతతల్లులు మరియు వారి పూర్వీకులు.

(2) కుమార్తెలు అంటే: కుమార్తెలే గాక, కుమారులకుమార్తెలు, కుమార్తెలకుమార్తెలు మరియు వారి (కుమారుల మరియు కుమార్తెల) కుమార్తెలకుమార్తెలు మరియు వారి సంతానపుసంతానం కూడా. వ్యభిచారం ('జినా) వల్ల (వివాహబంధం లేకుండా) పుట్టిన ఆడపిల్ల "కూతురు" అని ఇమామ్ షాఫయి (ర'హ్మ.) తప్ప, ఇతర ముగ్గురు ఇమాములూ (ర.'అలైహిమ్) అంగీకరించారు కాబట్టి ఆమెతో వివాహం హరాం అన్నారు. "అతనికి - ఆమె షర'ఈ కూతురు కాదు కాబట్టి ఆస్తికి వారసురాలు కాజాలదు," అని ఇమామ్ షాఫ'ఈ (ర'హ్మ.) అంటారు, (ఇబ్నె-కసీ'ర్).

(3) సోదరీమణులు: అంటే , 1. సొంత (ఒకే తండ్రి-తల్లి), 2. సవతి (ఒకే తండ్రి), 3. అర్ధ (ఒకే తల్లి) నుండి గానీ కావచ్చు.

(4) తండ్రి సోదరీమణులు: తండ్రి యొక్క స్త్రీ సంబంధీకులు అంటే, తండ్రితండ్రి (తాత), మరియు తల్లితండ్రు (తాత)ల యొక్క మూడురకాల సోదరీమణులు కూడా అన్నమాట. మూడురకాలు అంటే - సొంత (ఒకే తండ్రి-తల్లి), సవతి (ఒకే తండ్రి), లేక అర్ధ (ఒకే తల్లి).

www.Quranpdf.blogspot.in

وَخَٰلَٰتُكُمْ وَبَنَاتُ الْأَخِ وَبَنَاتُ الْأُخْتِ وَأُمَّهَاتُكُمُ اللَّاتِي
أَرْضَعْنَكُمْ وَأَخَوَاتُكُم مِّنَ الرَّضَاعَةِ وَأُمَّهَاتُ
نِسَائِكُمْ وَرَبَائِبُكُمُ اللَّاتِي فِي حُجُورِكُم مِّن نِّسَائِكُمُ
اللَّاتِي دَخَلْتُم بِهِنَّ فَإِن لَّمْ تَكُونُوا دَخَلْتُم بِهِنَّ
فَلَا جُنَاحَ عَلَيْكُمْ وَحَلَائِلُ أَبْنَائِكُمُ الَّذِينَ مِنْ
أَصْلَابِكُمْ وَأَن تَجْمَعُوا بَيْنَ الْأُخْتَيْنِ إِلَّا مَا قَدْ
سَلَفَ ۗ إِنَّ اللَّهَ كَانَ غَفُورًا رَّحِيمًا ﴿٢٣﴾

తల్లులు, మీ కుమార్తెలు, మీ సోదరీమణులు, మీ మేనత్తలు, మీ తల్లి సోదరీమణులు (పినతల్లులు), మీ సోదరుల కుమార్తెలు, మీ సోదరీమణుల కుమార్తెలు, మీకు పాలిచ్చిన తల్లులు (దాదులు), మీతోపాటు పాలు త్రాగిన సోదరీమణులు, మీ భార్యల తల్లులు; మీ సంరక్షణలో ఉన్న మీ భార్యల కుమార్తెలు - ఏ భార్యలతోనైతే మీరు సంభోగించారో - కాని మీరు వారితో సంభోగించక ముందు (వారికి విడాకులిచ్చి వారి కూతుళ్ళను పెండ్లాడితే) తప్పులేదు; మీ వెన్నునుండి పుట్టిన మీ కుమారుల భార్యలు మరియు ఏక కాలంలో అక్కా చెల్లెళ్ళను ఇద్దరినీ చేర్చటం (భార్యలుగా చేసుకోవటం నిషిద్ధం); కాని ఇంతకు పూర్వం జరిగిందేదో జరిగి పోయింది. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

(5) తల్లి సోదరీమణులు: తల్లి యొక్క స్త్రీ సంబంధీకులు అంటే ఆమె తల్లితల్లి, ఆమె తండ్రితల్లి మరియు వారి మూడురకాల సోదరీమణులు అన్నమాట.

(6) సోదరుల కుమార్తెలలో - కూడా మూడు రకాల సోదరుల కుమార్తెలున్నారు.

(7) సోదరీమణుల కుమార్తెలలో - కూడ మూడు రకాల సోదరీమణుల కుమార్తెలున్నారు.

II. **రెండవ విభాగపు వివరాలు** /పాల సంబంధీకుల నిషేధాలు:

* పాలతల్లి - అంటే రెండు సంవత్సరాల వయస్సు లోపల నీవు పాలు త్రాగిన స్త్రీ.

* పాల సోదరి - అంటే ఆ స్త్రీ, ఎవరికైతే నీ స్వంతతల్లి, లేక పాలతల్లి, పాలు త్రాపిందో - పాలు త్రాపింది నీతోపాటు గానీ, నీకు ముందు గానీ, లేక తరువాత గానీ కావచ్చు! లేక ఏ స్త్రీయొక్క స్వంత లేక పాల తల్లి నీకు పాలిచ్చిందో, అది ఒకే సమయంలో కానీ లేక వేరే సమయాలలోగానీ కావచ్చు!

* పాలు త్రాగటం వలన కూడా రక్త సంబంధీకులలో ఏ ఏ సంబంధీకులు హరామ్ అవుతారో అలాంటి వారంతా హరాం. వివరాలు ఈ విధంగా ఉన్నాయి: పాలిచ్చిన తల్లియొక్క సొంత మరియు పాలుత్రాగిన పిల్లలందరూ పాలుత్రాగిన వాడియొక్క సోదరసోదరీలు. ఆమెభర్త వాడి తండ్రిలాంటివాడు, ఆమెభర్తసోదరీమణులు, ఆమె చెల్లెళ్ళు, ఆమెభర్తసోదరులు మొదలైనవారందరితో వాడి సంబంధం - వివాహ విషయంలో - రక్త సంబంధీకులతో మాదిరిగానే పరిగణించబడాలి.

* కానీ పాలు త్రాగిన శిశువు యొక్క రక్త సంబంధీకులైన సోదర సోదరీమణులు, పాలుత్రాపిన తల్లి రక్తసంబంధీకులకు - ఆ శిశువుకు పాలు త్రాపిసందువల్ల - హరాం కారు.

III. **మూడవ విభాగపు వివరాలు** (వివాహ సంబంధీకులు): భార్య తల్లి, భార్య అమ్మమ్మ, భార్య నాయనమ్మ. ఒక స్త్రీతో నికాహ్ చేసుకొని, సంభోగించకుండా విడాకులిచ్చినా కూడా ఆమె తల్లితో వివాహం నిషిద్ధం. కాని ఒక స్త్రీతో వివాహం చేసుకొని, ఆమెతో సంభోగం చేయకముందే విడాకులిస్తే, ఆమె కుమార్తెతో నికాహ్ చేసుకోవడం ధర్మసమ్మతమే, (ఫత్హ్ అల్-ఖదీర్).

ఇంకా వివరాలకు చూడండి, ఫత్హ్ అల్-ఖదీర్, లేదా షరీ'అత్ వేత్తలను సంప్రదించండి.

www.Quranpdf.blogspot.in

24. (*) మరియు ఇతరుల వివాహ బంధంలో ఉన్న స్త్రీలు - (ధర్మయుద్ధంలో) మీ చేతికిచిక్కిన బానిసస్త్రీలు తప్ప - (మీరు వివాహమాడటానికి నిషేధించబడ్డారు). ఇది అల్లాహ్ మీకు విధించిన అనుశాసనం. మరియు వీరు తప్ప మిగతా స్త్రీలంతా మీకు వివాహ మాడటానికి ధర్మసమ్మతం చేయబడ్డారు. మీరు వారికి తగిన స్త్రీశుల్కం (మహ్ర్) ఇచ్చి వ్యభిచారంగా గాకుండా వివాహ బంధంలో తీసుకోవటానికి కోరవచ్చు. కావున మీరు దాంపత్య సుఖాన్ని అనుభవించా లనుకున్నవారికి, వారి స్త్రీశుల్కం (మహ్ర్) విధిగా చెల్లించండి. కాని స్త్రీశుల్కం (మహ్ర్) ఒప్పందం జరిగిన తరువాత పరస్పర అంగీకారంతో మీ మధ్య ఏమైనా రాజీ కుదిరితే, అందులో దోషంలేదు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَالْمُحْصَنَاتُ مِنَ النِّسَاءِ إِلَّا مَا مَلَكَتْ
أَيْمَانُكُمْ ۖ كِتَابَ اللَّهِ عَلَيْكُمْ ۚ وَأُحِلَّ لَكُم مَّا وَرَاءَ
ذَٰلِكُمْ أَن تَبْتَغُوا بِأَمْوَالِكُم مُّحْصِنِينَ غَيْرَ
مُسَافِحِينَ ۚ فَمَا اسْتَمْتَعْتُم بِهِ مِنْهُنَّ فَآتُوهُنَّ
أُجُورَهُنَّ فَرِيضَةً ۚ وَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيمَا تَرَاضَيْتُم
بِهِ مِن بَعْدِ الْفَرِيضَةِ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا حَكِيمًا ﴿٢٤﴾

25. మరియు మీలో ఎవరికైనా స్వతంత్రులైన ముస్లిం స్త్రీలను, వివాహం చేసుకునే స్తోమత లేకుంటే, అప్పుడు మీ స్వాధీనంలో ఉన్న ముస్లింలైనటువంటి బానిస స్త్రీలను వివాహమాడవచ్చు. మరియు అల్లాహ్‌కు మీ విశ్వాసం గురించి తెలుసు. మీరంతా ఒకే ఒక వర్గానికి చెందిన వారు[1] (ఒకరికొకరు సంబంధించిన వారు), అందువల్ల వారి సంరక్షకుల అనుమతితో వారితో వివాహం చేసుకొని, ధర్మప్రకారంగా వారి స్త్రీశుల్కం (మహ్ర్) ఇవ్వండి. ఇది వారిని వివాహబంధంలో సురక్షితంగా ఉంచటానికి, స్వేచ్ఛా కామక్రీడలకు దిగకుండా ఉంచటానికి మరియు దొంగచాటు సంబంధాలు ఏర్పరచుకోకుండా ఉంచటానికి (ఆదేశించబడింది). వారు (ఆ బానిస స్త్రీలు) వివాహబంధంలో రక్షణ పొందిన

وَمَن لَّمْ يَسْتَطِعْ مِنكُمْ طَوْلًا أَن يَنكِحَ الْمُحْصَنَاتِ
الْمُؤْمِنَاتِ فَمِن مَّا مَلَكَتْ أَيْمَانُكُم مِّن فَتَيَاتِكُمُ
الْمُؤْمِنَاتِ ۚ وَاللَّهُ أَعْلَمُ بِإِيمَانِكُم ۚ بَعْضُكُم مِّن
بَعْضٍ ۚ فَانكِحُوهُنَّ بِإِذْنِ أَهْلِهِنَّ وَآتُوهُنَّ
أُجُورَهُنَّ بِالْمَعْرُوفِ مُحْصَنَاتٍ غَيْرَ مُسَافِحَاتٍ وَلَا
مُتَّخِذَاتِ أَخْدَانٍ ۚ فَإِذَا أُحْصِنَّ فَإِنْ أَتَيْنَ
بِفَاحِشَةٍ فَعَلَيْهِنَّ نِصْفُ مَا عَلَى الْمُحْصَنَاتِ مِنَ
الْعَذَابِ ۚ ذَٰلِكَ لِمَنْ خَشِيَ الْعَنَتَ مِنكُمْ ۚ وَأَن تَصْبِرُوا
خَيْرٌ لَّكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢٥﴾

---

1. చూడండి, 3:195.

www.Quranpdf.blogspot.in

తరువాత కూడా వ్యభిచారానికి పాల్పడితే, స్వతంత్రులైన స్త్రీలకు విధించే శిక్షలోని సగం శిక్ష వారికి విధించండి.[1] ఇది మీలో పాపభీతి గలవారికి వర్తిస్తుంది. ఒకవేళ మీరు నిగ్రహం పాటిస్తే అది మీకే మంచిది. మరియు అల్లాహ్ క్షమాశీలుడు. అపార కరుణాప్రదాత.

يُرِيدُ اللَّهُ لِيُبَيِّنَ لَكُمْ وَيَهْدِيَكُمْ سُنَنَ الَّذِينَ مِنْ
قَبْلِكُمْ وَيَتُوبَ عَلَيْكُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٢٦﴾

26. అల్లాహ్ మీకు (ధర్మ-అధర్మాలను) స్పష్టంచేయాలనీ మరియు మీ కంటే పూర్వం ఉన్న (సత్పురుషుల) మార్గం వైపునకు, మీకు మార్గదర్శకత్వం చేయాలనీ మరియు మీ పశ్చాత్తాపాన్ని అంగీకరించాలనీ కోరుతున్నాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَاللَّهُ يُرِيدُ أَنْ يَتُوبَ عَلَيْكُمْ وَيُرِيدُ الَّذِينَ
يَتَّبِعُونَ الشَّهَوَاتِ أَنْ تَمِيلُوا مَيْلًا عَظِيمًا ﴿٢٧﴾

27. మరియు అల్లాహ్ మీ పశ్చాత్తాపాన్ని అంగీకరించగోరుతున్నాడు. కాని తమ మనోవాంఛలను అనుసరిస్తున్నవారు, మీరు (సన్మార్గం నుండి) చాలా దూరంగా వైదొలగాలని కోరుతున్నారు.

يُرِيدُ اللَّهُ أَنْ يُخَفِّفَ عَنْكُمْ ۚ وَخُلِقَ الْإِنْسَانُ
ضَعِيفًا ﴿٢٨﴾

28. అల్లాహ్ మీ భారాన్ని తగ్గించ గోరుతున్నాడు. మరియు (ఎందుకంటే) మానవుడు బలహీనుడిగా సృష్టించబడ్డాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَأْكُلُوا أَمْوَالَكُمْ بَيْنَكُمْ
بِالْبَاطِلِ إِلَّا أَنْ تَكُونَ تِجَارَةً عَنْ تَرَاضٍ
مِنْكُمْ ۚ وَلَا تَقْتُلُوا أَنْفُسَكُمْ ۚ إِنَّ اللَّهَ كَانَ بِكُمْ
رَحِيمًا ﴿٢٩﴾

29. ఓ విశ్వాసులారా! మీరు ఒకరి సొమ్ము నొకరు అన్యాయంగా తినకండి, పరస్పర అంగీకారంతో చేసే వ్యాపారం వల్ల వచ్చేది (లాభం) తప్ప.[2] మరియు మీరు ఒకరినొకరు చంపుకోకండి.[3] నిశ్చయంగా, అల్లాహ్ మీ యెడల అపార కరుణాప్రదాత.

وَمَنْ يَفْعَلْ ذَٰلِكَ عُدْوَانًا وَظُلْمًا فَسَوْفَ نُصْلِيهِ
نَارًا ۚ وَكَانَ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرًا ﴿٣٠﴾

30. మరియు ఎవడు ద్వేషంతో మరియు దుర్మార్గంతో అలా చేస్తాడో, వానిని మేము

---

1. అంటే, 50 కొరడా దెబ్బలు.

2. నిషిద్ధ (హరాం) వస్తువుల వ్యాపారం కూడా నిషిద్ధమే.

3. ఇందులో ఆత్మహత్య కూడా ఉంది. అది మహాపాపం.

www.Quranpdf.blogspot.in

నరకాగ్నిలో పడవేస్తాము. మరియు అది అల్లాహ్‌కు ఎంతో సులభం.

إِن تَجْتَنِبُوا كَبَائِرَ مَا تُنْهَوْنَ عَنْهُ نُكَفِّرْ عَنكُمْ سَيِّئَاتِكُمْ وَنُدْخِلْكُم مُّدْخَلًا كَرِيمًا ﴿٣١﴾

31. ఒకవేళ మీకు నిషేధించబడి నటువంటి మహా పాపాలకు మీరు దూరంగా ఉంటే, మేము మీ చిన్నచిన్న దోషాలను మన్నించి, మిమ్మల్ని గౌరవస్థానాల్లోకి ప్రవేశింపజేస్తాము.[1]

وَلَا تَتَمَنَّوْا مَا فَضَّلَ اللَّهُ بِهِ بَعْضَكُمْ عَلَىٰ بَعْضٍ ۚ لِّلرِّجَالِ نَصِيبٌ مِّمَّا اكْتَسَبُوا ۖ وَلِلنِّسَاءِ نَصِيبٌ مِّمَّا اكْتَسَبْنَ ۚ وَاسْأَلُوا اللَّهَ مِن فَضْلِهِ ۗ إِنَّ اللَّهَ كَانَ بِكُلِّ شَيْءٍ عَلِيمًا ﴿٣٢﴾

32. మరియు అల్లాహ్ మీలో కొందరికి మరికొందరిపై ఇచ్చిన ఘనతను మీరు ఆశించకండి. పురుషులకు తాము సంపాదించిన దానికి తగినట్లుగా ఫలితం ఉంటుంది. మరియు స్త్రీలకు తాము సంపాదించిన దానికి తగినట్లుగా ఫలితం ఉంటుంది. మరియు అల్లాహ్ అనుగ్రహం కొరకు ప్రార్థిస్తూ ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్‌కు ప్రతిదాని పరిజ్ఞానం ఉంది.

وَلِكُلٍّ جَعَلْنَا مَوَالِيَ مِمَّا تَرَكَ الْوَالِدَانِ وَالْأَقْرَبُونَ ۚ وَالَّذِينَ عَقَدَتْ أَيْمَانُكُمْ فَآتُوهُمْ نَصِيبَهُمْ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدًا ﴿٣٣﴾

33. మరియు తల్లిదండ్రులు మరియు దగ్గరి బంధువులు, వదలిపోయిన ప్రతివ్యక్తి (ఆస్తి)కి మేము వారసులను నియమించి ఉన్నాము. మరియు మీరు ఎవరితో ప్రమాణ పూర్వక ఒప్పందాలు చేసుకొని ఉన్నారో! వారి భాగాన్ని వారికి ఇచ్చివేయండి. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదానికి సాక్షిగా ఉంటాడు.[2]

الرِّجَالُ قَوَّامُونَ عَلَى النِّسَاءِ بِمَا فَضَّلَ اللَّهُ

34. పురుషులు స్త్రీలపై నిర్వాహకులు (ఖవ్వామూన్),[3] ఎందుకంటే అల్లాహ్ కొందరికి

---

1. అబూ హురైరా (ర'ది.'అ.) కథనం, దైవప్రవక్త ('స'అస) అన్నారు: ''ఏడు మహా పాపాల నుండి దూరంగా ఉండండి. అవి: 1) ఆరాధనలో అల్లాహ్ (సు.తా.)కు సాటి కల్పించటం, 2) మంత్ర జాలం పాటించటం, 3) ఎవరినైనా హత్య చేయటం (న్యాయానికి తప్ప), 4) వడ్డీ తినటం, 5) అనాథుల ఆస్తిని కబళించటం, 6) యుద్ధరంగం నుండి వెన్నుచూపి పారిపోవటం మరియు 7) పతివ్రత స్త్రీలపై అపనింద మోపటం.'' ('స.బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం. 840).

2. చూడండి, 'స.బు'ఖారీ, పుస్తకం-3, 'హదీస్' నం. 489.

3. *ఖవ్వామూన్:* ఖామా నుండి. అంటే నిలబడు, ఆధారమిచ్చే వారు, బాధ్యులు, అధికారులు, పోషకులు, రక్షకులు, నిర్వాహకులు, వ్యవహారకర్తలు అనే అర్థాలున్నాయి. ఇస్లాంలో స్త్రీల బాధ్యత ప్రతిదశలో పురుషులపై ఉంది. బాల్యం నుండి వివాహమయ్యే వరకు, తండ్రిపై, తరువాత భర్తపై,

www.Quranpdf.blogspot.in

بَعْضَهُمْ عَلٰى بَعْضٍ وَّبِمَآ اَنْفَقُوْا مِنْ اَمْوَالِهِمْ ۚ فَالصّٰلِحٰتُ قٰنِتٰتٌ حٰفِظٰتٌ لِّلْغَيْبِ بِمَا حَفِظَ اللّٰهُ ۚ وَالّٰتِيْ تَخَافُوْنَ نُشُوْزَهُنَّ فَعِظُوْهُنَّ وَاهْجُرُوْهُنَّ فِى الْمَضَاجِعِ وَاضْرِبُوْهُنَّ ۚ فَاِنْ اَطَعْنَكُمْ فَلَا تَبْغُوْا عَلَيْهِنَّ سَبِيْلًا ۗ اِنَّ اللّٰهَ كَانَ عَلِيًّا كَبِيْرًا ۝

మరికొందరిపై ఘనతనిచ్చాడు మరియు వారు (పురుషులు) తమ సంపదలో నుండి వారి (స్త్రీల)పై ఖర్చుచేస్తారు. కావున సుగుణవంతులైన స్త్రీలు విధేయవతులై ఉండి, భర్తలు లేనప్పుడు, అల్లాహ్ కాపాడమని ఆజ్ఞాపించిన దానిని (శీలమును) కాపాడుకుంటారు. కానీ అవిధేయత చూపుతారని మీకు భయముంటే, వారికి (మొదట) నచ్చజెప్పండి, (తరువాత) పడకలో వేరుగా ఉంచండి, (ఆ తరువాత కూడా వారు విధేయులు కాకపోతే) వారిని (మెల్లగా) కొట్టండి.[1] కాని వారు మీకు విధేయులై ఉంటే! వారిని నిందించటానికి మార్గం వెతకకండి. నిశ్చయంగా, అల్లాహ్ మహోన్నతుడు, మహనీయుడు.[2]

وَاِنْ خِفْتُمْ شِقَاقَ بَيْنِهِمَا فَابْعَثُوْا حَكَمًا مِّنْ اَهْلِهٖ وَحَكَمًا مِّنْ اَهْلِهَا ۚ اِنْ يُّرِيْدَآ اِصْلَاحًا يُّوَفِّقِ اللّٰهُ بَيْنَهُمَا ۗ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا خَبِيْرًا ۝

35. మరియు వారిద్దరి (భార్యా-భర్తల) మధ్య సంబంధాలు తెగిపోతాయనే భయం మీకు కలిగితే, అతని (భర్త) బంధువులనుండి ఒక మధ్యవర్తిని మరియు ఆమె (భార్య) బంధువుల నుండి ఒక మధ్యవర్తిని నియమించండి. వారిద్దరూ సంధి చేసుకోగోరితే అల్లాహ్ వారి మధ్య ఐకమత్యం చేకూర్చవచ్చు! నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, సర్వం తెలిసినవాడు. (1/8)

وَاعْبُدُوا اللّٰهَ وَلَا تُشْرِكُوْا بِهٖ شَيْـًٔا وَّبِالْوَالِدَيْنِ اِحْسَانًا وَّبِذِى الْقُرْبٰى وَالْيَتٰمٰى

36. * మరియు మీరు అల్లాహ్‌నే ఆరాధించండి మరియు ఎవ్వరినీ ఆయనకు భాగస్వాములుగా సాటి కల్పించకండి. మరియు

భర్త లేకుంటే సోదరునిపై, లేక కుమారునిపై, చివరకు దగ్గరి బంధువులు ఎవ్వరూ లేకుంటే, ఇస్లామియా ప్రభుత్వంపై ఉంటుంది.

1. ఎన్నో 'స'హీ'హ్ 'హదీస్'ల ప్రకారం, ఒకవేళ స్త్రీ అశ్లీలానికి పాల్పడితేనే, అది కూడా ఆమెకు ఎక్కువ బాధ కలిగించకుండా మెల్లగా మాత్రమే కొట్టాలని బోధింపబడింది. ('స'హా సిత్తా, అ'హ్మద్, ఇబ్నె-'హిబ్బాన్, 'హాకిం 'అబ్దుల్లాహ్-ఇబ్నె 'అబ్బాస్ ర'ది.'అ. కథనం; బైహఖీ, ఉమ్మె-కుల్‌సూ'మ్ ర.'అన్హా కథనం).

2. కబీరున్ (అల్-కబీరు): = అల్-'అ''జీము, The Greatest, The most Magnified, మహనీయుడు, మహత్వం, ప్రభావం, ప్రతాపం గలవాడు, సర్వాధికుడు. చూడండి, 22:62, 31:30, 34:23, 40:12. అల్-ముతకబ్బిరు: The Incomparably Great, గొప్పవాడు, గొప్పదనానికి సరోవరం, 59:23. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

www.Quranpdf.blogspot.in

وَالْمَسٰكِيْنِ وَالْجَارِ ذِي الْقُرْبٰى وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنْۢبِ وَابْنِ السَّبِيْلِ ۙ وَمَا مَلَكَتْ اَيْمَانُكُمْ ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ مَنْ كَانَ مُخْتَالًا فَخُوْرَا ۙ﴿۳۶﴾

తల్లిదండ్రులతో, దగ్గరి బంధువులతో, అనాథులతో నిరుపేదలతో, బంధువులైన పొరుగువారితో, అపరిచితులైన పొరుగువారితో,[1] ప్రక్కనున్న మిత్రులతో, బాటసారులతో మరియు మీ అధీనంలో ఉన్న బానిసలతో అందరితోనూ ఉదార స్వభావంతో వ్యవహరించండి.[2] నిశ్చయంగా, అల్లాహ్ గర్వితుణ్ణి, బడాయీలు చెప్పుకునే వాణ్ణి ప్రేమించడు.[3]

الَّذِيْنَ يَبْخَلُوْنَ وَيَاْمُرُوْنَ النَّاسَ بِالْبُخْلِ وَيَكْتُمُوْنَ مَاۤ اٰتٰهُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ ؕ وَاَعْتَدْنَا لِلْكٰفِرِيْنَ عَذَابًا مُّهِيْنًا ۚ﴿۳۷﴾

37. ఎవరైతే తాము లోభులై, ఇతరులకు లోభం నేర్పుతారో వారినీ మరియు అల్లాహ్ తన అనుగ్రహంతో ఇచ్చిన దానిని దాచి పెట్టే వారినీ (అల్లాహ్ ప్రేమించడు).[4] మరియు మేము సత్యతిరస్కారుల కొరకు అవమాన కరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

وَالَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ رِئَآءَ النَّاسِ وَلَا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَلَا بِالْيَوْمِ الْاٰخِرِ ؕ وَمَنْ يَّكُنِ الشَّيْطٰنُ لَهٗ قَرِيْنًا فَسَآءَ قَرِيْنًا ﴿۳۸﴾

38. మరియు వారికి, ఎవరైతే ప్రజలకు చూపటానికి తమ సంపదను ఖర్చుపెడతారో మరియు అల్లాహ్ ను మరియు అంతిమదినాన్ని విశ్వసించరో! మరియు ఎవడైతే షై'తాన్‌ను తన స్నేహితునిగా (ఖరీనున్) చేసుకుంటాడో![5] అతడు ఎంత నీచమైన స్నేహితుడు.

وَمَا ذَا عَلَيْهِمْ لَوْ اٰمَنُوْا بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَاَنْفَقُوْا مِمَّا رَزَقَهُمُ اللّٰهُ ؕ وَكَانَ اللّٰهُ بِهِمْ عَلِيْمًا ﴿۳۹﴾

39. మరియు వారు ఒకవేళ అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని విశ్వసించి అల్లాహ్ వారికి ప్రసాదించిన జీవనోపాధి నుండి ఇతరులపై ఖర్చుచేసి ఉంటే వారికేమయ్యేది? మరియు అల్లాహ్‌కు, వారిని గురించి బాగా తెలుసు.

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "అల్లాహ్ (సు.తా.) మరియు అంతిమదినాన్ని విశ్వసించేవాడు, తన పొరుగువాడికి మేలుచేయాలి." ('స'హీ'హ్ బు'ఖారీ, 'స. ముస్లిం).

2. బానిసలను విడిపించటం ఎంతో ఉత్తమమైన కార్యం చూడండి, 9:60 మరియు 2:177.

3. చూడండి, 'స'హీ'హ్ ముస్లిం కితాబుల్ ఈమాన్, బాబె త'హ్రీమ్, 'హదీస్' నం. 91.

4. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-2, 'హదీస్' నం. 522.

5. చూడండి, 2:268 మరియు 41:25.

www.Quranpdf.blogspot.in

إِنَّ اللَّهَ لَا يَظْلِمُ مِثْقَالَ ذَرَّةٍ ۖ وَإِن تَكُ حَسَنَةً
يُضَاعِفْهَا وَيُؤْتِ مِن لَّدُنْهُ أَجْرًا عَظِيمًا ﴿٤٠﴾

40. నిశ్చయంగా, అల్లాహ్ ఎవరికీ రవ్వంత (పరమాణువంత) అన్యాయం కూడా చేయడు.[1] ఒక సత్కార్యముంటే ఆయన దానిని రెండింతలు చేస్తాడు; మరియు తన తరఫునుండి గొప్ప ప్రతిఫలాన్ని కూడా ప్రసాదిస్తాడు.

فَكَيْفَ إِذَا جِئْنَا مِن كُلِّ أُمَّةٍ بِشَهِيدٍ وَجِئْنَا بِكَ
عَلَىٰ هَٰؤُلَاءِ شَهِيدًا ﴿٤١﴾

41. మేము (ప్రతిఫలదినమున) ప్రతి సమాజం నుండి ఒక సాక్షిని తెచ్చి మరియు (ఓ ప్రవక్తా!) నిన్ను వీరికి సాక్షిగా నిలబెట్టినప్పుడు ఎలా ఉంటుంది?

يَوْمَئِذٍ يَوَدُّ الَّذِينَ كَفَرُوا وَعَصَوُا الرَّسُولَ
لَوْ تُسَوَّىٰ بِهِمُ الْأَرْضُ وَلَا يَكْتُمُونَ اللَّهَ
حَدِيثًا ﴿٤٢﴾

42. ఆ (ప్రతిఫల) దినమున, ప్రవక్త మాటను తిరస్కరించి, అతనికి అవిధేయత చూపిన వారంతా; తాము భూమిలో పూడ్చబడితే ఎంత బాగుండేదని కోరుతారు! కానీ, వారు అల్లాహ్ ముందు ఏ విషయాన్ని దాచలేరు.[2]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَقْرَبُوا الصَّلَاةَ وَأَنتُمْ
سُكَارَىٰ حَتَّىٰ تَعْلَمُوا مَا تَقُولُونَ وَلَا جُنُبًا
إِلَّا عَابِرِي سَبِيلٍ حَتَّىٰ تَغْتَسِلُوا ۚ وَإِن كُنتُم
مَّرْضَىٰ أَوْ عَلَىٰ سَفَرٍ أَوْ جَاءَ أَحَدٌ مِّنكُم مِّنَ
الْغَائِطِ أَوْ لَامَسْتُمُ النِّسَاءَ فَلَمْ تَجِدُوا مَاءً
فَتَيَمَّمُوا صَعِيدًا طَيِّبًا فَامْسَحُوا
بِوُجُوهِكُمْ وَأَيْدِيكُمْ ۗ إِنَّ اللَّهَ كَانَ عَفُوًّا غَفُورًا ﴿٤٣﴾

43. ఓ విశ్వాసులారా! మీరు మత్తులో ఉంటే,[3] మీరు పలికేది గ్రహించనంత వరకు మరియు మీకు ఇంద్రియ స్ఖలనం (జునుబున్) అయి ఉంటే - స్నానం చేయనంతవరకు - నమా'జ్ సమీపానికి వెళ్ళకండి; కాని నడుస్తూ (మస్జిద్) నుండి దాటవలసివస్తే తప్ప.[4] కాని ఒకవేళ మీరు రోగపీడితులై ఉంటే, లేదా ప్రయాణంలో ఉంటే, లేక మలమూత్ర విసర్జన చేసి ఉంటే, లేక స్త్రీలతో సంభోగంచేసి ఉంటే - మీకు నీళ్ళు దొరక్కపోతే - పరిశుద్ధమైన మట్టిని చేతులతో స్పర్శించి ఆ చేతులతో మీ ముఖాలను మరియు మీ చేతులను, తుడుచుకోండి (తయమ్మమ్

---

1. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6, 'హదీస్' సం.105.

2. చూడండి, 3:85.

3. ఇది మద్యపానానికి సంబంధించిన రెండవ ఆజ్ఞ. మొదటి ఆజ్ఞ 2:219 లో వచ్చింది. ఈ ఆజ్ఞ వచ్చినప్పుడు, ఇంకా మద్యపానాన్ని హరాం చేసిన ఆయతు (5:90) అవతరించబడలేదు.

4. అంటే మస్జిద్ నుండి దాటిపోతే ఎలాంటి పాపం లేదు. (ఇబ్నె-కసీ'ర్). ప్రయాణీకులను గురించిన ఆజ్ఞ ముందు వస్తోంది.

www.Quranpdf.blogspot.in

చేయండి).[1] నిశ్చయంగా అల్లాహ్ తప్పులను మన్నించే వాడు, క్షమించే వాడు.

اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ اُوْتُوْا نَصِيْبًا مِّنَ الْكِتٰبِ يَشْتَرُوْنَ الضَّلٰلَةَ وَيُرِيْدُوْنَ اَنْ تَضِلُّوا السَّبِيْلَ ﴿٤٤﴾

44. ఏమీ? గ్రంథజ్ఞానంలో కొంతభాగం ఇవ్వబడిన వారిని గురించి నీకు తెలియదా (చూడలేదా)? వారు మార్గభ్రష్టత్వాన్ని కొనుక్కుంటున్నారు మరియు మీరు కూడా సన్మార్గం నుండి తప్పిపోవాలని కోరుతున్నారు.

وَاللّٰهُ اَعْلَمُ بِاَعْدَآئِكُمْ ؕ وَكَفٰى بِاللّٰهِ وَلِيًّا ۙ وَّكَفٰى بِاللّٰهِ نَصِيْرًا ﴿٤٥﴾

45. మరియు అల్లాహ్ మీ శత్రువులను బాగా ఎరుగును. కావున మీ రక్షకుడుగా అల్లాహ్‌యే చాలు మరియు మీకు సహాయకుడుగా కూడా అల్లాహ్‌యే చాలు!

مِنَ الَّذِيْنَ هَادُوْا يُحَرِّفُوْنَ الْكَلِمَ عَنْ مَّوَاضِعِهٖ وَيَقُوْلُوْنَ سَمِعْنَا وَعَصَيْنَا وَاسْمَعْ غَيْرَ مُسْمَعٍ وَّرَاعِنَا لَيًّا بِاَلْسِنَتِهِمْ وَطَعْنًا فِى الدِّيْنِ ؕ وَلَوْ اَنَّهُمْ قَالُوْا سَمِعْنَا وَاَطَعْنَا وَاسْمَعْ وَانْظُرْنَا لَكَانَ خَيْرًا لَّهُمْ وَاَقْوَمَ ۙ وَلٰكِنْ لَّعَنَهُمُ اللّٰهُ بِكُفْرِهِمْ فَلَا يُؤْمِنُوْنَ اِلَّا قَلِيْلًا ﴿٤٦﴾

46. యూదులలో కొందరు పదాలను వాటి సందర్భాలనుండి తారుమారు చేసి అంటారు: ''మేము (నీ మాటలను) విన్నాము మరియు ఉల్లంఘించాము (సమి'అనా వ 'అ'సయ్‌నా).'' అనీ; మరియు: ''విను! నీ మాట వినకబోవు గాక! (వస్‌మ'అ 'గైర ముస్‌మ'ఇన్).''[2] అనీ; మరియు (ఓ ము'హమ్మద్!) నీవు మా మాట విను. (రా'ఇనా) అనీ;[3] తమ నాలుకలను మెలిత్రిప్పి సత్యధర్మాన్ని ఎగతాళి చేసే ఉద్దేశ్యంతో అంటారు. కాని అలా కాకుండా: ''విన్నాము, విధేయులమయ్యాము. (సమి'అనా

---

1. తయమ్మమ్ విధానం: ఒకసారి మీ అరచేతులతో పరిశుద్ధ భూమి (మట్టి)ని తాకండి. వాటితో ముఖాన్ని తుడుచుకోండి, తరువాత మీ రెండుచేతులవెనుక భాగాలను మణికట్ల వరకు తుడుచుకోండి. (ముస్నద్ అ'హ్మద్ పుస్తకం-4, పేజీ-263. ఇంకా చూడండి, 5:6).

2. యూదులు దైవప్రవక్త ('స'అస)ను వినినప్పుడు, ఎగతాళి చేస్తూ ఇలా అనేవారు: సమి'అనా వ 'అ'సయ్‌నా. ''మేము నీ మాటను విన్నాము.'' అని బిగ్గరగా అని తరువాత ముఖం త్రిప్పుకొని గాని, లేక మెల్లగా గాని కొన్నిసార్లు ఎగతాళిగా గానీ అతని ('స'అస) ముఖం మీద కూడా ''ఉల్లంఘించాము,'' అని అనేవారు. అదే విధంగా: వస్‌మ'అ 'గైర ముస్‌మ'ఇన్. అంటే - ''విను! నీ మాట వినకుండాబోవు గాక!'' లేక ''నీ మాట అంగీకరించబడక పోవు గాక!'' అని శపించేవారు. ఇంకా చూడండి, 2:93.

3. రా'ఇనా: కొరకు చూడండి 2:104.

www.Quranpdf.blogspot.in

వ ఆ'త'అనా).'' అనీ; మరియు: ''మమ్మల్ని విను మరియు మా దిక్కు చూడు / మాకు వ్యవధినివ్వు (వస్'మ'అ వన్''జుర్'నా),'' అనీ, అనిఉంటే వారికే మేలైఉండేది మరియు ఉత్తమమైన పద్ధతిగా ఉండేది. కాని వారి సత్య తిరస్కార వైఖరివల్ల అల్లాహ్ వారిని శపించాడు (బహిష్కరించాడు). కావున వారిలో కొందరు మాత్రమే విశ్వసించేవారు ఉన్నారు.

47. ఓ గ్రంథప్రజలారా! మీ వద్ద ఉన్న గ్రంథాన్ని ధృవపరుస్తూ, మేము అవతరింప జేసిన (ఈ ఖుర్ఆన్‌ను) విశ్వసించండి, మేము మీ ముఖాలను వికృతంచేసి వాటిని వెనక్కి త్రిప్పక ముందే (నాశనం చేయకముందే). లేక మేము సబ్త్ వారిని శపించి (బహిష్కరించి) నట్లుగా మిమ్మల్ని కూడా శపించక (బహిష్కరించక) ముందే (దీనిని విశ్వసించండి).[1] ఎందుకంటే! అల్లాహ్ ఆజ్ఞ తప్పకుండా నిర్వహించబడుతుంది.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ أُوتُواْ ٱلْكِتَٰبَ ءَامِنُواْ بِمَا نَزَّلْنَا
مُصَدِّقًا لِّمَا مَعَكُم مِّن قَبْلِ أَن نَّطْمِسَ
وُجُوهًا فَنَرُدَّهَا عَلَىٰٓ أَدْبَارِهَآ أَوْ نَلْعَنَهُمْ كَمَا لَعَنَّآ
أَصْحَٰبَ ٱلسَّبْتِ ۚ وَكَانَ أَمْرُ ٱللَّهِ مَفْعُولًا ﴿٤٧﴾

48. నిశ్చయంగా, అల్లాహ్ తనకు భాగస్వామిని (సాటి) కల్పించటాన్ని ఏ మాత్రమూ క్షమించడు.[2] మరియు అది తప్ప దేనిని (ఏ పాపాన్ని) అయినా, ఆయన తానుకోరిన వారిని క్షమిస్తాడు. మరియు అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించిన వాడే, వాస్తవానికి మహాపాపం చేసినవాడు!

إِنَّ ٱللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِۦ وَيَغْفِرُ مَا دُونَ
ذَٰلِكَ لِمَن يَشَآءُ ۚ وَمَن يُشْرِكْ بِٱللَّهِ فَقَدِ
ٱفْتَرَىٰٓ إِثْمًا عَظِيمًا ﴿٤٨﴾

49. ఏమీ? తమను తాము పవిత్రులమని చెప్పుకునే వారిని (యూదులు మరియు క్రైస్తవులను) గురించి నీకు తెలియదా (చూడ

أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ يُزَكُّونَ أَنفُسَهُم ۚ بَلِ ٱللَّهُ
يُزَكِّى مَن يَشَآءُ وَلَا يُظْلَمُونَ فَتِيلًا ﴿٤٩﴾

---

1. చూడండి, 2:65, 7:163- 166. ఇంకా చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-1, అధ్యాయం - 240.

2. అల్లాహ్(సు.తా.)కు సాటి (భాగస్వాములను) కల్పించటం మహా దుర్మార్గం మరియు క్షమించరాని పాపం. కావున ఇది ఎంత మాత్రం క్షమించబడదు. ముష్రికులకు స్వర్గం నిషేధించబడింది. ఇంకా చూడండి, 31:13. నిశ్చయంగా, బహుదైవారాధన (షిర్క్) గొప్ప దుర్మార్గం, ('స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్', 551).

www.Quranpdf.blogspot.in

లేదా?[1] వాస్తవానికి, అల్లాహ్ తాను కోరిన వారికి మాత్రమే పవిత్రతను ప్రసాదిస్తాడు.[2] మరియు వారికి ఖర్జూరబీజపు చీలికలోని పొర అంత అన్యాయం కూడా చేయబడదు.[3]

اُنْظُرْ كَيْفَ يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ ؕ وَكَفٰى بِهٖۤ اِثْمًا مُّبِيْنًا ۝

50. చూడండి! వారు అల్లాహ్‌ను గురించి ఏ విధమైన అబద్ధాన్ని కల్పిస్తున్నారో? మరియు స్పష్టమైన పాపం, అని చెప్పటానికి ఇది చాలు.

اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ اُوْتُوْا نَصِيْبًا مِّنَ الْكِتٰبِ يُؤْمِنُوْنَ بِالْجِبْتِ وَالطَّاغُوْتِ وَيَقُوْلُوْنَ لِلَّذِيْنَ كَفَرُوْا هٰۤؤُلَآءِ اَهْدٰى مِنَ الَّذِيْنَ اٰمَنُوْا سَبِيْلًا ۝

51. ఏమీ? గ్రంథజ్ఞానంలో కొంతభాగం ఇవ్వబడిన వారిని గురించి నీకు తెలియదా? వారు జిబ్త్[4] మరియు 'తా'గూత్‌లలో[5] విశ్వాసముంచుతున్నారు. వారు సత్య తిరస్కారులను గురించి: "విశ్వాసుల కంటే, వీరే సరైన మార్గంలో ఉన్నారు." అని అంటారు.

اُولٰٓئِكَ الَّذِيْنَ لَعَنَهُمُ اللّٰهُ ؕ وَمَنْ يَّلْعَنِ اللّٰهُ فَلَنْ تَجِدَ لَهٗ نَصِيْرًا ۝

52. ఇలాంటి వారే, అల్లాహ్ శాపానికి (బహిష్కారానికి) గురిఅయిన వారు. మరియు అల్లాహ్ శపించినవాడికి సహాయపడే వాడిని ఎవ్వడినీ నీవు పొందలేవు.

اَمْ لَهُمْ نَصِيْبٌ مِّنَ الْمُلْكِ فَاِذًا لَّا يُؤْتُوْنَ النَّاسَ نَقِيْرًا ۝

53. లేదా వారికి రాజ్యపాలనలో భాగం ఉందా? ఒకవేళ ఉండి ఉంటే, వారు ప్రజలకు ఖర్జూర బీజపు చీలిక[6] అంత భాగం కూడా ఇచ్చేవారు కాదు.

اَمْ يَحْسُدُوْنَ النَّاسَ عَلٰى مَاۤ اٰتٰهُمُ اللّٰهُ

54. లేదా! అల్లాహ్ తన అనుగ్రహంతో

---

1. చూడండి, 9:31.

2. చూడండి, 53:32.

3. ఫతీల: ఖర్జూర బీజపు చీలికలోని పొర. సన్నని దారమంత లేక రవ్వంత అని అర్థం.

4. జిబ్త్: అంటే అసలు అర్థం అసత్యమైనది, ఆధారం లేనిది, నిరుపయోగమైనది. ఇస్లాం పరిభాషలో మంత్ర తంత్రాలు, జ్యోతిషం, భూతవైద్యం, శకునాలు, ముహూర్తాలు మరియు ఊహాపోహాలకు సంబంధించిన అన్ని విషయాలను జిబ్త్‌తో పోల్చవచ్చు.

5. 'తా'గూత్: చూడండి, 2:256 వ్యాఖ్యానం 3. 'తా'గూత్ అంటే షై'తాన్ అనికూడ అర్థం. ఎందుకంటే కల్పిత దైవాలను ఆరాధించటం షై'తాన్‌ను అనుసరించటమే. కావున షై'తాన్ కూడా 'తా'గూత్‌లలో చేరుతాడు.

6. నఖీరా: ఖర్జూర బీజపు చీలిక.

www.Quranpdf.blogspot.in

مِنْ فَضْلِهِۦ ۖ فَقَدْ ءَاتَيْنَآ ءَالَ إِبْرَٰهِيمَ
ٱلْكِتَٰبَ وَٱلْحِكْمَةَ وَءَاتَيْنَٰهُم مُّلْكًا عَظِيمًا ﴿٥٤﴾

ప్రజలకు ప్రసాదించిన (సౌభాగ్యాన్ని) చూసి వారు ఈర్ష్యపడుతున్నారా? వాస్తవానికి (ఇంతకు ముందు) మేము ఇబ్రాహీమ్ కుటుంబంవారికి, గ్రంథాన్ని మరియు వివేకాన్ని ప్రసాదించాము. మరియు వారికి గొప్ప సామ్రాజ్యాన్ని కూడా ప్రదానం చేశాము.

فَمِنْهُم مَّنْ ءَامَنَ بِهِۦ وَمِنْهُم مَّن صَدَّ عَنْهُ ۚ
وَكَفَىٰ بِجَهَنَّمَ سَعِيرًا ﴿٥٥﴾

55. కాని వారిలో కొందరు అతనిని (ప్రవక్తను) విశ్వసించిన వారున్నారు, మరి కొందరు అతని నుండి విముఖులైన వారూ ఉన్నారు. మరియు వారికి దహించే నరకాగ్నియే చాలు![1]

إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ بِـَٔايَٰتِنَا سَوْفَ نُصْلِيهِمْ نَارًا كُلَّمَا
نَضِجَتْ جُلُودُهُم بَدَّلْنَٰهُمْ جُلُودًا غَيْرَهَا لِيَذُوقُوا۟
ٱلْعَذَابَ ۗ إِنَّ ٱللَّهَ كَانَ عَزِيزًا حَكِيمًا ﴿٥٦﴾

56. నిశ్చయంగా, ఎవరు మా సూచనలను తిరస్కరించారో! వారిని మేము మున్ముందు నరకాగ్నిలో పడవేస్తాము. ప్రతిసారి వారి చర్మాలు కాలిపోయి నపుడల్లా వాటికి బదులుగా - వారు బాధను బాగా రుచిచూడటానికి - వేరే చర్మాలతో మార్చుతాము. నిశ్చయంగా, అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

وَٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ سَنُدْخِلُهُمْ جَنَّٰتٍ
تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۖ لَّهُمْ
فِيهَآ أَزْوَٰجٌ مُّطَهَّرَةٌ ۖ وَنُدْخِلُهُمْ ظِلًّا ظَلِيلًا ﴿٥٧﴾

57. మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, వారిని మేము క్రింద కాలువలు ప్రవహించే వనాలలో ప్రవేశింపజేస్తాము; వారందులో, శాశ్వతంగా కలకాలం ఉంటారు. అందు వారికి పవిత్ర సహవాసులు (అ'జ్వాజ్) ఉంటారు. మరియు మేము వారిని దట్టమైన నీడలలో ప్రవేశింపజేస్తాము.[2] (1/4)

إِنَّ ٱللَّهَ يَأْمُرُكُمْ أَن تُؤَدُّوا۟ ٱلْأَمَٰنَٰتِ إِلَىٰٓ أَهْلِهَا وَإِذَا
حَكَمْتُم بَيْنَ ٱلنَّاسِ أَن تَحْكُمُوا۟ بِٱلْعَدْلِ ۚ إِنَّ ٱللَّهَ
نِعِمَّا يَعِظُكُم بِهِۦٓ ۗ إِنَّ ٱللَّهَ كَانَ سَمِيعًۢا بَصِيرًا ﴿٥٨﴾

58. * పూచీ (అమానాత్)లను తప్పక వాటికి అర్హులైనవారికి అప్పగించండనీ మరియు ప్రజల మధ్య తీర్పుచేసేటప్పుడు న్యాయంగా తీర్పుచేయండనీ, అల్లాహ్ మిమ్మల్ని ఆజ్ఞాపిస్తున్నాడు. నిశ్చయంగా, అల్లాహ్ ఎంత

1. చూడండి, 3:85.

2. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 474.

www.Quranpdf.blogspot.in

ఉత్తమమైన హితబోధ చేస్తున్నాడు! నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟
ٱلرَّسُولَ وَأُو۟لِى ٱلْأَمْرِ مِنكُمْ ۖ فَإِن تَنَٰزَعْتُمْ فِى
شَىْءٍ فَرُدُّوهُ إِلَى ٱللَّهِ وَٱلرَّسُولِ إِن كُنتُمْ
تُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ ۚ ذَٰلِكَ خَيْرٌ وَأَحْسَنُ
تَأْوِيلًا ﴿٥٩﴾

59. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు విధేయులై ఉండండి; మరియు ఆయన సందేశహరునికి విధేయులై ఉండండి మరియు మీలో అధికారం అప్పగించబడిన వారికి కూడా! మీ మధ్య ఏ విషయంలోనైనా అభిప్రాయభేదం కలిగితే - మీరు అల్లాహ్‌ను అంతిమదినాన్ని విశ్వసించే వారే అయితే - ఆ విషయాన్ని అల్లాహ్‌కు మరియు ప్రవక్తకు నివేదించండి.[1] ఇదే సరైన పద్ధతి మరియు ఫలితాన్ని బట్టి కూడా ఉత్తమమైనది.

أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ يَزْعُمُونَ أَنَّهُمْ ءَامَنُوا۟ بِمَآ
أُنزِلَ إِلَيْكَ وَمَآ أُنزِلَ مِن قَبْلِكَ يُرِيدُونَ أَن
يَتَحَاكَمُوٓا۟ إِلَى ٱلطَّٰغُوتِ وَقَدْ أُمِرُوٓا۟ أَن
يَكْفُرُوا۟ بِهِۦ وَيُرِيدُ ٱلشَّيْطَٰنُ أَن يُضِلَّهُمْ
ضَلَٰلًۢا بَعِيدًا ﴿٦٠﴾

60. (ఓ ప్రవక్తా!) ఏమీ? నీ వద్దకు పంపబడిన దానిని మరియు నీ కంటే పూర్వం పంపబడిన దానిని మేము విశ్వసించామని పలికే వారిని (కపట విశ్వాసులను) నీవు ఎరుగవా (చూడలేదా)? తిరస్కరించండని ఆదేశింపబడినా, వారు తమ (వ్యవహారాల) పరిష్కారాలకు 'తా'గూత్[2] వద్దకే పోవాలని కోరుతూ ఉంటారు. మరియు షై'తాన్ వారిని, త్రోవ తప్పించి, దుర్మార్గంలో అతి దూరంగా తీసుకొని పోవాలని కోరుతుంటాడు.

وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا۟ إِلَىٰ مَآ أَنزَلَ ٱللَّهُ وَإِلَى
ٱلرَّسُولِ رَأَيْتَ ٱلْمُنَٰفِقِينَ يَصُدُّونَ عَنكَ
صُدُودًا ﴿٦١﴾

61. మరియు వారితో: "అల్లాహ్ అవతరింపజేసిన (ఆదేశాల వైపునకు) మరియు ప్రవక్త వైపునకు రండి." అని చెప్పినపుడు, నీవు ఆ కపటవిశ్వాసులను విముఖులై (నీ వైపునకు రాకుండా) తొలిగిపోవటాన్ని చూస్తావు!

فَكَيْفَ إِذَآ أَصَٰبَتْهُم مُّصِيبَةٌۢ بِمَا قَدَّمَتْ
أَيْدِيهِمْ ثُمَّ جَآءُوكَ يَحْلِفُونَ بِٱللَّهِ إِنْ أَرَدْنَآ

62. అయితే వారు తమ చేతులారా చేసుకున్న (దుష్కార్యాల) ఫలితంగా వారికి బాధ కలిగినపుడు, వారు నీ దగ్గరకు వచ్చి అల్లాహ్ పేర ప్రమాణాలు

---

1. అంటే ఖుర్ఆన్ మరియు ప్రవక్త సంప్రదాయా(సున్నత్)లు.చూడండి, 4:65, 7:54, 12:40, 4:80.

2. 'తా'గూత్‌కు చూడండి, 2:256 వ్యాఖ్యానం 3.

www.Quranpdf.blogspot.in

إِلَّآ إِحْسَٰنًا وَتَوْفِيقًا ٦٢

చేస్తూ: "మేము మేలు చేయాలనీ మరియు ఐకమత్యం చేకూర్చాలనీ మాత్రమే ప్రయత్నించాము." అని అంటారు.[1]

أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ يَعْلَمُ ٱللَّهُ مَا فِى قُلُوبِهِمْ
فَأَعْرِضْ عَنْهُمْ وَعِظْهُمْ وَقُل لَّهُمْ فِىٓ أَنفُسِهِمْ
قَوْلًۢا بَلِيغًا ٦٣

63. అలాంటి వారినీ (కపట విశ్వాసులనూ)! వారి హృదయాలలో ఉన్నదీ అల్లాహ్ ఎరుగును, కావున వారినుండి ముఖం త్రిప్పుకో, వారికి ఉపదేశం చెయ్యి మరియు వారిని గురించి వారి హృదయాలు ప్రభావితమయ్యే మాట పలుకు.

وَمَآ أَرْسَلْنَا مِن رَّسُولٍ إِلَّا لِيُطَاعَ بِإِذْنِ
ٱللَّهِ ۚ وَلَوْ أَنَّهُمْ إِذ ظَّلَمُوٓا۟ أَنفُسَهُمْ جَآءُوكَ
فَٱسْتَغْفَرُوا۟ ٱللَّهَ وَٱسْتَغْفَرَ لَهُمُ ٱلرَّسُولُ
لَوَجَدُوا۟ ٱللَّهَ تَوَّابًا رَّحِيمًا ٦٤

64. మరియు మేము ఏ ప్రవక్తను పంపినా - అల్లాహ్ అనుజ్ఞతో - (ప్రజలు) అతనిని అనుసరించాలనే పంపాము. మరియు ఒకవేళ వారు తమకు తాము అన్యాయం చేసుకున్నప్పుడు, నీ వద్దకు వచ్చి వారు అల్లాహ్ యొక్క క్షమాభిక్ష కోరినప్పుడు - ప్రవక్త కూడా వారికై అల్లాహ్ యొక్క క్షమాభిక్ష కొరకు వేడుకొన్నప్పుడు - వారు అల్లాహ్ ను నిశ్చయంగా, క్షమించేవాడు గానూ మరియు కరుణాప్రదాత గానూ పొందుతారు.

فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا
شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا۟ فِىٓ أَنفُسِهِمْ حَرَجًا مِّمَّا
قَضَيْتَ وَيُسَلِّمُوا۟ تَسْلِيمًا ٦٥

65. అలాకాదు, నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయనిర్ణేతగా స్వీకరించనంత వరకు మరియు (ఓ ప్రవక్తా!) నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనస్సులలో ఏమాత్రం సంకోచం లేకుండా దానికి (యథాతథంగా) శిరసావహించనంత వరకు, వారు (నిజమైన) విశ్వాసులు కాలేరు![2]

---

1. చూడండి, 2:10-11.

2. 'జుబైర్ (ర'ది.'అ.), దైవప్రవక్త ('స'అస) యొక్క తండ్రి సోదరీమణి (మేనత్త) కుమారులు. అతను ఒకసారి చేనుకు నీరు ప్రవహించే కాలువ గురించి ఒక విశ్వాసితో పోట్లాడుతారు. వారిద్దరూ దైవప్రవక్త ('స'అస) దగ్గరకు తీర్పుకోసం వస్తారు. అతను న్యాయంగా 'జుబైర్ (ర'ది.'అ.) పక్షాన తీర్పుచేయగా, ఆ రెండో వ్యక్తి అంగీకరించడు. పైగా అతడు: 'జుబైర్ (ర'ది.'అ.) మీ బంధువు కాబట్టి, అతని పక్షాన తీర్పుచేశారు. అని అంటాడు. ఆ సందర్భంలో ఈ ఆయత్ అవతరింపజేయబడింది. 'స. బు'ఖారీ, సూరహ్ అన్-నిసాఅ' (4), వ్యాఖ్యానం.

www.Quranpdf.blogspot.in

وَلَوْ أَنَّا كَتَبْنَا عَلَيْهِمْ أَنِ اقْتُلُوا أَنفُسَكُمْ أَوِ
اخْرُجُوا مِن دِيَارِكُم مَّا فَعَلُوهُ إِلَّا قَلِيلٌ
مِّنْهُمْ ۖ وَلَوْ أَنَّهُمْ فَعَلُوا مَا يُوعَظُونَ بِهِ لَكَانَ
خَيْرًا لَّهُمْ وَأَشَدَّ تَثْبِيتًا ﴿٦٦﴾

66. మరియు ఒకవేళ వాస్తవానికి మేము వారిని: "మీ ప్రాణాల బలి ఇవ్వండి లేదా మీ ఇల్లూ వాకిళ్ళను విడిచి వెళ్ళండి!" అని ఆజ్ఞాపించి (విధిగా చేసి) ఉంటే, వారిలో కొందరు మాత్రమే అలా చేసి ఉండే వారు. ఒకవేళ వారికి ఉపదేశించినట్లు వారు చేసి ఉంటే, నిశ్చయంగా, అది వారికే శ్రేయస్కరమైనదిగా మరియు వారి (విశ్వాసాన్ని) దృఢపరిచేదిగా ఉండేది.

وَإِذًا لَّآتَيْنَاهُم مِّن لَّدُنَّا أَجْرًا عَظِيمًا ﴿٦٧﴾

67. మరియు అప్పుడు వారికి మేము, మా వైపునుండి గొప్ప ప్రతిఫలం ఇచ్చి ఉండేవారం.

وَلَهَدَيْنَاهُمْ صِرَاطًا مُّسْتَقِيمًا ﴿٦٨﴾

68. మరియు మేము వారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేసి ఉండేవారం.

وَمَن يُطِعِ اللَّهَ وَالرَّسُولَ فَأُولَٰئِكَ مَعَ الَّذِينَ
أَنْعَمَ اللَّهُ عَلَيْهِم مِّنَ النَّبِيِّينَ وَالصِّدِّيقِينَ
وَالشُّهَدَاءِ وَالصَّالِحِينَ ۚ وَحَسُنَ أُولَٰئِكَ رَفِيقًا ﴿٦٩﴾

69. మరియు ఎవరు అల్లాహ్‌కు మరియు ప్రవక్తకు విధేయులై ఉంటారో, అలాంటి వారు అల్లాహ్ అనుగ్రహం పొందిన ప్రవక్తలతోనూ, సత్యవంతులతోనూ, (అల్లాహ్) ధర్మం కొరకు ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల (షహీదుల) తోనూ, సద్వ్రతులతోనూ చేరిఉంటారు. మరియు అలాంటి వారి సాంగత్యం ఎంతో మేలైనది![1]

ذَٰلِكَ الْفَضْلُ مِنَ اللَّهِ ۚ وَكَفَىٰ بِاللَّهِ عَلِيمًا ﴿٧٠﴾

70. అల్లాహ్ నుండి లభించే అనుగ్రహం ఇలాంటిదే. మరియు (యథార్థం) తెలుసుకోవటానికి అల్లాహ్ చాలు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا خُذُوا حِذْرَكُمْ فَانفِرُوا
ثُبَاتٍ أَوِ انفِرُوا جَمِيعًا ﴿٧١﴾

71. ఓ విశ్వాసులారా! మీరు (అన్ని విధాలుగా యుద్ధానికి సిద్ధమై) తగిన జాగ్రత్తలు వహించండి![2] మీరు (యుద్ధానికి) జట్లుగానో, లేదా అందరూ కలిసియో బయలుదేరండి.

---

1. మానవుడు ఎవరినైతే ప్రేమిస్తాడో వారితోబాటు ఉంటాడు. ('స.బు'ఖారీ, కితాబుల్ ఆదాబ్, బాబ్ 97, ముస్లిం 'హదీస్' నెం.1640) మరొక 'హదీస్'లో ఇలా ఉంది: "అత్యధికంగా నఫిల్ నమా'జ్‌లు చేయటం వల్ల స్వర్గంలో దైవప్రవక్త ('స'అస) సాంగత్యం లభిస్తుంది." ('స. ముస్లిం కితాబ్ అ'స్సలాహ్, బాబ్ ఫ'ద్ల్ అస్సుజూద్, 'హదీస్' నం. 488).
2. 'హిజ్‌రకుమ్: అంటే మీ రక్షణ కొరకు మీ ఆయుధాలతో యుద్ధానికి సన్నద్ధులై ఉండండి.

www.Quranpdf.blogspot.in

وَإِنَّ مِنكُمْ لَمَن لَّيُبَطِّئَنَّ فَإِنْ أَصَابَتْكُم
مُّصِيبَةٌ قَالَ قَدْ أَنْعَمَ اللَّهُ عَلَيَّ إِذْ لَمْ أَكُن مَّعَهُمْ
شَهِيدًا ٧٢

72. మరియు వాస్తవానికి మీలో వెనుక ఉండిపోయేవాడు ఉన్నాడు, ఒకవేళ మీకు ఏమైనా ఆపదవస్తే అప్పుడు వాడు: ''వాస్తవానికి అల్లాహ్ నన్ను అనుగ్రహించాడు, అందుకే నేను కూడా వారితో పాటు లేను!'' అని అంటాడు.

وَلَئِنْ أَصَابَكُمْ فَضْلٌ مِّنَ اللَّهِ لَيَقُولَنَّ كَأَن لَّمْ
تَكُن بَيْنَكُمْ وَبَيْنَهُ مَوَدَّةٌ يَا لَيْتَنِي كُنتُ مَعَهُمْ
فَأَفُوزَ فَوْزًا عَظِيمًا ٧٣

73. మరియు ఒకవేళ మీకు అల్లాహ్ తరఫు నుండి అనుగ్రహమే లభిస్తే![1] మీకూ అతనికి మధ్య ఏ విధమైన అనురాగ బంధమే లేనట్లుగా: ''అయ్యో! నేను కూడా వారితో పాటు ఉండి ఉంటే నాకుగూడా గొప్ప విజయఫలితం లభించి ఉండేది కదా!'' అని తప్పక అంటాడు. (3/8)

فَلْيُقَاتِلْ فِي سَبِيلِ اللَّهِ الَّذِينَ يَشْرُونَ الْحَيَاةَ
الدُّنْيَا بِالْآخِرَةِ وَمَن يُقَاتِلْ فِي سَبِيلِ اللَّهِ
فَيُقْتَلْ أَوْ يَغْلِبْ فَسَوْفَ نُؤْتِيهِ أَجْرًا عَظِيمًا ٧٤

74. * కావున ఇహలోక జీవితాన్ని పరలోక జీవిత (సుఖానికి) బదులుగా అమ్మినవారు (విశ్వాసులు), అల్లాహ్ మార్గంలో పోరాడాలి. మరియు అల్లాహ్ మార్గంలో పోరాడిన వాడు, చంపబడినా, లేదా విజేయుడైనా, మేము తప్పకుండా అతనికి గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించగలము.

وَمَا لَكُمْ لَا تُقَاتِلُونَ فِي سَبِيلِ اللَّهِ
وَالْمُسْتَضْعَفِينَ مِنَ الرِّجَالِ وَالنِّسَاءِ
وَالْوِلْدَانِ الَّذِينَ يَقُولُونَ رَبَّنَا أَخْرِجْنَا
مِنْ هَٰذِهِ الْقَرْيَةِ الظَّالِمِ أَهْلُهَا وَاجْعَل
لَّنَا مِن لَّدُنكَ وَلِيًّا وَاجْعَل لَّنَا مِن
لَّدُنكَ نَصِيرًا ٧٥

75. మరియు మీకేమయింది, మీరెందుకు అల్లాహ్ మార్గంలో మరియు నిస్సహాయులై అణచివేయబడిన పురుషుల, స్త్రీల మరియు పిల్లల కొరకు, పోరాడటం లేదు?[2] వారు: ''మా ప్రభూ! దౌర్జన్యపరులైన ఈ నగరవాసుల నుండి మాకు విమోచనం కలిగించు. నీవద్ద నుండి మా కొరకు సంరక్షకుణ్ణి నియమించు. మరియు నీవద్ద నుండి మా కొరకు ఒక సహాయకుణ్ణి ఏర్పాటు చేయి!'' అని వేడుకొంటున్నారు.

---

1. అంటే యుద్ధంలో మీకు విజయం మరియు విజయధనం లభిస్తే!

2. ఇక్కడ దైవప్రవక్త (స'అస) మదీనాకు వలస పోయిన తరువాత చాలామంది యువకులు కూడా వలస పోయారు. వృద్ధులు స్త్రీలు మరియు పిల్లలు అక్కడే ఉండిపోయారు. మక్కా ముష్రిక్ ఖురైషులు వారిపై అన్యాయాలు, దౌర్జన్యాలు చేయసాగారు. అప్పుడు వారు (ముస్లింలు) పైవిధంగా వేడుకొన్నారు. ఇట్టి పరిస్థితులలో ముస్లింలపై జిహాద్ అత్యవసర మవుతుంది.

www.Quranpdf.blogspot.in

الَّذِينَ آمَنُوا يُقَاتِلُونَ فِي سَبِيلِ اللَّهِ ۖ
وَالَّذِينَ كَفَرُوا يُقَاتِلُونَ فِي سَبِيلِ الطَّاغُوتِ
فَقَاتِلُوا أَوْلِيَاءَ الشَّيْطَانِ ۖ إِنَّ كَيْدَ الشَّيْطَانِ
كَانَ ضَعِيفًا ﴿٧٦﴾

76. విశ్వసించిన వారు, అల్లాహ్ మార్గంలో పోరాడుతారు. మరియు సత్యతిరస్కారులు 'తా'గూత్ మార్గంలో పోరాడుతారు;[1] కావున మీరు (ఓ విశ్వాసులారా!) షైతాను అనుచరులకు విరుద్ధంగా పోరాడండి. నిశ్చయంగా, షైతాను కుట్ర బలహీనమైనదే!

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ قِيلَ لَهُمْ كُفُّوا أَيْدِيَكُمْ
وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ فَلَمَّا كُتِبَ عَلَيْهِمُ
الْقِتَالُ إِذَا فَرِيقٌ مِّنْهُمْ يَخْشَوْنَ النَّاسَ
كَخَشْيَةِ اللَّهِ أَوْ أَشَدَّ خَشْيَةً ۚ وَقَالُوا رَبَّنَا لِمَ
كَتَبْتَ عَلَيْنَا الْقِتَالَ لَوْلَا أَخَّرْتَنَا إِلَىٰ أَجَلٍ
قَرِيبٍ ۗ قُلْ مَتَاعُ الدُّنْيَا قَلِيلٌ وَالْآخِرَةُ خَيْرٌ لِّمَنِ
اتَّقَىٰ وَلَا تُظْلَمُونَ فَتِيلًا ﴿٧٧﴾

77. "మీ చేతులను ఆపుకోండి, నమా'జ్‌ను స్థాపించండి, విధిదానం ('జకాత్) ఇవ్వండి." అని చెప్పబడిన వారిని నీవు చూడలేదా? యుద్ధం చేయమని వారిని ఆదేశించినప్పుడు, వారిలో కొందరు అల్లాహ్‌కు భయపడవలసిన విధంగా మానవులకు భయపడుతున్నారు. కాదు! అంతకంటే ఎక్కువగానే భయపడుతున్నారు. వారు: "ఓ మా ప్రభూ! యుద్ధం చేయమని ఈ ఆజ్ఞను మా కొరకు ఎందుకు విధించావు? మాకు ఇంకా కొంత వ్యవధి ఎందుకివ్వలేదు?" అని అంటారు.[2] వారితో ఇలా అను: "ఇహలోక సుఖం తుచ్ఛమైనది మరియు దైవభీతి గలవారికి పరలోక సుఖమే ఉత్తమమైనది. మరియు మీకు ఖర్జూర బీజపు చీలికలోని పొర (ఫతీల) అంత అన్యాయం కూడా జరుగదు.

أَيْنَمَا تَكُونُوا يُدْرِككُّمُ الْمَوْتُ وَلَوْ كُنتُمْ
فِي بُرُوجٍ مُّشَيَّدَةٍ ۗ وَإِن تُصِبْهُمْ حَسَنَةٌ يَقُولُوا
هَٰذِهِ مِنْ عِندِ اللَّهِ ۖ وَإِن تُصِبْهُمْ سَيِّئَةٌ
يَقُولُوا هَٰذِهِ مِنْ عِندِكَ ۚ قُلْ كُلٌّ مِّنْ عِندِ اللَّهِ ۖ

78. "మీరు ఎక్కడున్నాసరే! మీకు చావు వచ్చి తీరుతుంది మరియు మీరు గొప్ప కోట బురుజులలో ఉన్నా చావు రాక తప్పదు." (అని పలుకు). మరియు వారికి ఏమైనా మేలు కలిగితే: "ఇది అల్లాహ్ తరఫు నుండి వచ్చింది." అని

1. 'తా'గూత్: అంటే షైతాన్. చూడండి, 2:256 వ్యాఖ్యానం 3.

2. ఇస్లాం ఆరంభ దినాలలో మొట్టమొదట, మక్కా ముస్లింలకు సహనం వహించండి, నమా'జ్ చేయండి మరియు 'జకాత్ ఇవ్వండి, అని ఆదేశాలు ఇవ్వబడ్డాయి. ఎందుకంటే అప్పుడు వారి ఆర్థిక మరియు భౌతిక పరిస్థితులు జిహాద్‌కు అనుకూలంగా లేకుండెను. అయినా వారు, జిహాద్ కొరకు తొందర పెట్టే వారు. కాని ఇప్పుడు మదీనా మునవ్వరాకు వచ్చిన తరువాత వారి పరిస్థితులు మెరుగైన తరువాత వారిని జిహాద్ చేయమని ఆజ్ఞాపిస్తే వారెందుకు వెనుకంజ వేస్తున్నారని, ఈ ఆయత్ ప్రశ్నిస్తున్నది.

www.Quranpdf.blogspot.in

فَمَالِ هٰٓؤُلَآءِ الْقَوْمِ لَا يَكَادُوْنَ يَفْقَهُوْنَ حَدِيْثًا ﴿٧٨﴾

అంటారు, కాని వారికేదైనా కీడు గలిగితే: ''(ఓ ము'హమ్మద్!) ఇది నీ వల్ల జరిగింది.'' అని అంటారు. వారితో అను: ''అంతా అల్లాహ్ తరఫునుండే (వస్తుంది)!'' ఈ జనులకు ఏమయింది? వారు ఏ విషయాన్ని కూడా ఎందుకు అర్థంచేసుకోలేక పోతున్నారు?

مَآ اَصَابَكَ مِنْ حَسَنَةٍ فَمِنَ اللّٰهِ ۫ وَمَآ اَصَابَكَ مِنْ سَيِّئَةٍ فَمِنْ نَّفْسِكَ ؕ وَاَرْسَلْنٰكَ لِلنَّاسِ رَسُوْلًا ؕ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ﴿٧٩﴾

79. (ఓ మానవుడా!) నీకు ఏ మేలు జరిగినా అది అల్లాహ్ అనుగ్రహం వల్లనే[1] మరియు నీకు ఏ కీడు జరిగినా అది నీ స్వంత (కర్మల) ఫలితమే![2] మరియు (ఓ ము'హమ్మద్!) మేము నిన్ను మానవులకు సందేశహరునిగా చేసి పంపాము. మరియు దీనికి అల్లాహ్ సాక్ష్యమే చాలు.

مَنْ يُّطِعِ الرَّسُوْلَ فَقَدْ اَطَاعَ اللّٰهَ ۚ وَمَنْ تَوَلّٰى فَمَآ اَرْسَلْنٰكَ عَلَيْهِمْ حَفِيْظًا ﴿٨٠﴾

80. ఎవడు ప్రవక్తకు విధేయత చూపుతాడో వాస్తవంగా అతడు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే.[3] మరియు కాదని వెనుదిరిగి పోతే వారిని అదుపులో ఉంచటానికి (కావలివానిగా) మేము నిన్ను పంపలేదు.

وَيَقُوْلُوْنَ طَاعَةٌ ۫ فَاِذَا بَرَزُوْا مِنْ عِنْدِكَ بَيَّتَ طَآئِفَةٌ مِّنْهُمْ غَيْرَ الَّذِيْ تَقُوْلُ ؕ وَاللّٰهُ يَكْتُبُ مَا يُبَيِّتُوْنَ ۚ فَاَعْرِضْ عَنْهُمْ وَتَوَكَّلْ عَلَى اللّٰهِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿٨١﴾

81. మరియు వారు (నీ సమక్షంలో): ''మేము విధేయులమయ్యాము.'' అని పలుకుతారు. కాని నీవద్ద నుండి వెళ్ళిపోయిన తరువాత వారిలో కొందరు రాత్రివేళలో నీవు చెప్పినదానికి విరుద్ధంగా సంప్రదింపులు జరుపుతారు. మరియు వారి రహస్య సంప్రదింపులన్నీ అల్లాహ్ వ్రాస్తున్నాడు. కనుక నీవు వారినుండి ముఖము త్రిప్పుకో మరియు అల్లాహ్ పై ఆధారపడి ఉండు. మరియు

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ''స్వర్గంలోకి ప్రవేశించే ప్రతివ్యక్తి కూడా అల్లాహ్ (సు.తా.) కారుణ్యం వల్లనే ప్రవేశిస్తాడు. (కేవలం తన కర్మల వల్ల కాదు).'' అప్పుడు 'స'హాబా (ర'ది.'అన్హుమ్)లు అన్నారు: ''ఓ ప్రవక్తా! ('స'అస) మీరు కూడానా?'' అతను జవాబిచ్చారు: ''అవును, అల్లాహుతా'ఆలా యొక్క కారుణ్యం నాపై లేకుంటే నేను కూడా స్వర్గంలో ప్రవేశించలేను.'' ('స. బు'ఖారీ).

2. చూడండి, 42:30.

3. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం-9, 'హదీస్' నం. 251, 384.

www.Quranpdf.blogspot.in

కార్యసాధకుడిగా అల్లాహ్ చాలు!

أَفَلَا يَتَدَبَّرُونَ الْقُرْآنَ ۚ وَلَوْ كَانَ مِنْ عِنْدِ غَيْرِ
اللَّهِ لَوَجَدُوا فِيهِ اخْتِلَافًا كَثِيرًا ﴿٨٢﴾

82. ఏమీ? వారు ఖుర్ఆన్‌ను గురించి ఆలోచించరా? ఒకవేళ ఇది అల్లాహ్ తరఫు నుండి గాక ఇతరుల తరఫు నుండి వచ్చివుంటే, అందులో ఎన్నో పరస్పర విరుద్ధమైన విషయాలను చూసేవారు కదా![1]

وَإِذَا جَاءَهُمْ أَمْرٌ مِنَ الْأَمْنِ أَوِ الْخَوْفِ أَذَاعُوا بِهِ ۖ
وَلَوْ رَدُّوهُ إِلَى الرَّسُولِ وَإِلَىٰ أُولِي الْأَمْرِ مِنْهُمْ
لَعَلِمَهُ الَّذِينَ يَسْتَنْبِطُونَهُ مِنْهُمْ ۗ وَلَوْلَا فَضْلُ اللَّهِ
عَلَيْكُمْ وَرَحْمَتُهُ لَاتَّبَعْتُمُ الشَّيْطَانَ إِلَّا قَلِيلًا ﴿٨٣﴾

83. మరియు వారు (ప్రజల గురించి) ఏదైనా శాంతివార్త గానీ లేదా భయవార్త గానీ వినినప్పుడు, దానిని వ్యాపింపజేస్తారు. అలా చేయకుండా వారు దానిని సందేశహరునికో, లేదా వారిలో నిర్ణయాధికారం గలవారికో తెలియజేసి ఉంటే! దానిని విచారించ గలవారు, వారి నుండి దానిని విని అర్థంచేసుకునే వారు. మరియు ఒకవేళ మీపై అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కారుణ్యమే లేకుంటే మీలో కొందరు తప్ప మిగతా వారందరూ షైతాన్‌ను అనుసరించి ఉండేవారు.

فَقَاتِلْ فِي سَبِيلِ اللَّهِ لَا تُكَلَّفُ إِلَّا نَفْسَكَ ۚ
وَحَرِّضِ الْمُؤْمِنِينَ ۖ عَسَى اللَّهُ أَنْ يَكُفَّ بَأْسَ

84. కావున నీవు అల్లాహ్ మార్గంలో యుద్ధం చెయ్యి. నీవు నీ మట్టుకే బాధ్యుడవు. మరియు విశ్వాసులను (యుద్ధానికి) ప్రోత్సహించు.

---

1. ఖుర్ఆన్ 23 సంవత్సరాలలో అవతరింపజేయబడింది. అయినా అందులో ఏ విధమైన పరస్పర విరుద్ధమైన విషయాలు లేవు. ఇదే దాని దివ్యావతరణకు సాక్ష్యం. ఇంకా ఇందులో చెప్పబడిన పూర్వకాల చరిత్రలు కేవలం అగోచర జ్ఞానసంపన్నుడు ('అల్లాముల్ 'గుయూబ్) అయిన అల్లాహ్(సు.తా.)యే తెలుపగలడు. మరియు ఇందులో దాదాపు వేయి వైజ్ఞానశాస్త్రానికి (Science) చెందిన విషయాలు 1400 సంవత్సరాల ముందు చెప్పబడ్డాయి. వాటిలో కొన్ని ఇప్పుడిప్పుడే ఆవిష్కరించబడ్డాయి. ఉదాహరణకు: భూమ్యాకాశాల సృష్టి ఒకపెద్ద ప్రేలుడుతో సంభవించింది. ప్రతి జీవరాశి నీటితో సృష్టించబడింది. మానవుడు మట్టితో, అంటే మట్టిలో ఉన్న మూలపదార్థా (Elements)లతో సృష్టించబడింది, సూర్యచంద్రుల సంచారం, రాత్రింబవళ్ళ మార్పులు మొదలైనవి. ఇంకా ఎన్నో ఇంత వరకు ఆవిష్కరించబడలేదు. వీటన్నింటినీ గురించి ఆలోచిస్తే, తెలివిగలవారు, ఈ విషయాలు 1400 సంవత్సరాలకు పూర్వం మానవునికి తెలియవు, కాబట్టి ఇవి అగోచరాల జ్ఞానం గల ఏకైక ప్రభువు, సర్వశక్తి శాలి, సర్వసృష్టికి మూలాధారి, మాత్రమే తెలుపగలడని, తెలుసుకుంటారు. అంటే ఈ విషయాలన్నీ వ్రాయబడిన, ఈ ఖుర్ఆన్ మానవుని చేతిపని కాజాలదు. అదికేవలం దివ్య ఆవిష్కృతియే అని నమ్ముతారు.

www.Quranpdf.blogspot.in

الَّذِينَ كَفَرُوا ۚ وَاللَّهُ أَشَدُّ بَأْسًا وَأَشَدُّ تَنكِيلًا ﴿٨٤﴾

అల్లాహ్ సత్యతిరస్కారుల శక్తిని అణచవచ్చు! మరియు అల్లాహ్ అంతులేని శక్తిగలవాడు మరియు శిక్షించటంలో చాలా కఠినుడు!

مَّن يَشْفَعْ شَفَاعَةً حَسَنَةً يَكُن لَّهُ نَصِيبٌ مِّنْهَا ۖ وَمَن يَشْفَعْ شَفَاعَةً سَيِّئَةً يَكُن لَّهُ كِفْلٌ مِّنْهَا ۗ وَكَانَ اللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ مُّقِيتًا ﴿٨٥﴾

85. మంచి విషయం కొరకు సిపారసు చేసేవానికి అందులో భాగం లభిస్తుంది. మరియు చెడు విషయం కొరకు సిఫారసు చేసేవాడు దానికి బాధ్యత వహిస్తాడు. మరియు అల్లాహ్ ప్రతి దానిపై అధికారం గలవాడు.[1]

وَإِذَا حُيِّيتُم بِتَحِيَّةٍ فَحَيُّوا بِأَحْسَنَ مِنْهَا أَوْ رُدُّوهَا ۗ إِنَّ اللَّهَ كَانَ عَلَىٰ كُلِّ شَيْءٍ حَسِيبًا ﴿٨٦﴾

86. మరియు మీకు ఎవరైనా సలాం చేస్తే, దానికి మీరు అంతకంటే ఉత్తమమైన రీతిలో ప్రతి సలాం చెయ్యండి, లేదా కనీసం అవే పదాలు తిరిగి పలకండి (అదే విధంగానైనా చెయ్యండి).[2] నిశ్చయంగా, అల్లాహ్ ప్రతి దానిని పరిగణించగలవాడు.[3]

اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۚ لَيَجْمَعَنَّكُمْ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ لَا رَيْبَ فِيهِ ۗ وَمَنْ أَصْدَقُ مِنَ اللَّهِ حَدِيثًا ﴿٨٧﴾

87. అల్లాహ్! ఆయన తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. ఆయన మిమ్మల్ని అందరినీ పునరుత్థానదినమున సమావేశ పరుస్తాడు. అది (రావటంలో) ఏ మాత్రం సందేహం లేదు. మరియు అల్లాహ్ వాక్కు కంటే మరెవరి (వాక్కు) సత్యమైనది? (1/2)

فَمَا لَكُمْ فِي الْمُنَافِقِينَ فِئَتَيْنِ وَاللَّهُ أَرْكَسَهُم بِمَا كَسَبُوا ۚ أَتُرِيدُونَ أَن تَهْدُوا مَنْ أَضَلَّ

88. * (ఓ విశ్వాసులారా!) మీకేమయింది, కపటవిశ్వాసుల విషయంలో మీరు రెండు వర్గాలుగా చీలిపోయారు.[4] అల్లాహ్ వారి కర్మల

---

1. ముఖీతన్ (అల్-ముఖీతు): =అల్-'హాఫి'జు. కాపాడు, కావలిఉండు, ఆధారం, శరణం, రక్షణ ఇచ్చేవాడు, విశ్వాధికారి, Protector, Watcher, Preserver, Observer, Controller, All-Witness, అదుపులో ఉంచు, అణచు, క్రమబద్ధంచేయు, అధికారంగల, కనిపెట్టుకొని ఉండు, గమనించు, ప్రతిదానిపై తన దృష్టిని ఉంచివున్నవాడు, పరిశీలకుడు అనే అర్థాలున్నాయి. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. (ఇది సేకరించబడిన పదం) ఇక్కడ ఒకేసారి వచ్చింది.

2. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం. 246.

3. అల్-'హసీబు: Reckoner, Taker of Accounts, Sufficer, or giver of what is sufficient. లెక్కతీసుకునే, పరిగణించే వాడు. చూడండి, 4:6.

4. ఇక్కడ ఉ'హుద్ యుద్ధానికి బయలుదేరి కొంతదూరం పోయిన తరువాత వెనుదిరిగి పోయిన 300

www.Quranpdf.blogspot.in

ٱللَّهُ ۚ وَمَن يُضْلِلِ ٱللَّهُ فَلَن تَجِدَ لَهُۥ سَبِيلًا ﴿٨٨﴾

ఫలితంగా, వారిని వారి పూర్వ (అవిశ్వాస) స్థితికి మరలించాడు. ఏమీ? అల్లాహ్ మార్గభ్రష్టులుగా చేసిన వారికి మీరు సన్మార్గం చూపదలచారా? వాస్తవానికి, అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో పడవేసిన వానికి నీవు (ఋజు) మార్గం చూపలేవు.[1]

وَدُّوا۟ لَوْ تَكْفُرُونَ كَمَا كَفَرُوا۟ فَتَكُونُونَ سَوَآءً ۖ
فَلَا تَتَّخِذُوا۟ مِنْهُمْ أَوْلِيَآءَ حَتَّىٰ يُهَاجِرُوا۟ فِى
سَبِيلِ ٱللَّهِ ۚ فَإِن تَوَلَّوْا۟ فَخُذُوهُمْ وَٱقْتُلُوهُمْ
حَيْثُ وَجَدتُّمُوهُمْ ۖ وَلَا تَتَّخِذُوا۟ مِنْهُمْ وَلِيًّا
وَلَا نَصِيرًا ﴿٨٩﴾

89. మరియు వారు సత్యతిరస్కారులైనట్లే మీరు కూడా సత్యతిరస్కారులై, వారితో సమానులై పోవాలని వారు కోరుతున్నారు. కావున అల్లాహ్ మార్గంలో వారు వలసపోనంత (హిజ్రత్ చేయనంత) వరకు, వారిలో ఎవ్వరినీ మీరు స్నేహితులుగా చేసుకోకండి. ఒకవేళ వారు వెనుదిరిగితే, మీరు వారిని ఎక్కడ దొరికితే అక్కడే పట్టుకొని వధించండి. మరియు వారిలో ఎవ్వరినీ మీ స్నేహితులుగా, సహాయకులుగా చేసుకోకండి.

إِلَّا ٱلَّذِينَ يَصِلُونَ إِلَىٰ قَوْمٍۭ بَيْنَكُمْ وَبَيْنَهُم
مِّيثَٰقٌ أَوْ جَآءُوكُمْ حَصِرَتْ صُدُورُهُمْ أَن
يُقَٰتِلُوكُمْ أَوْ يُقَٰتِلُوا۟ قَوْمَهُمْ ۚ وَلَوْ شَآءَ ٱللَّهُ
لَسَلَّطَهُمْ عَلَيْكُمْ فَلَقَٰتَلُوكُمْ ۚ فَإِنِ ٱعْتَزَلُوكُمْ فَلَمْ
يُقَٰتِلُوكُمْ وَأَلْقَوْا۟ إِلَيْكُمُ ٱلسَّلَمَ فَمَا جَعَلَ
ٱللَّهُ لَكُمْ عَلَيْهِمْ سَبِيلًا ﴿٩٠﴾

90. కాని, మీరు ఎవరితోనైతే ఒడంబడిక చేసుకొని ఉన్నారో, అలాంటి వారితో కలసి పోయిన వారు గానీ, లేదా ఎవరైతే తమ హృదయాలలో మీతో గానీ, లేక తమ జాతివారితో గానీ యుద్ధం చేయటానికి సంకటపడుతూ మీ వద్దకు వస్తారో అలాంటి వారిని గానీ, (మీరు వధించకండి). మరియు ఒకవేళ అల్లాహ్ కోరితే వారికి మీపై ఆధిక్యత ఇచ్చి ఉండేవాడు మరియు వారు మీతో యుద్ధంచేసి ఉండేవారు. కావున వారు మీ నుండి మరలిపోతే,

---

మంది కపటవిశ్వాసుల విషయం చెప్పబడింది. వారి నాయకుడు 'అబ్దుల్లాహ్ బిన్-ఉబై.

1. ఎవరైతే తమ సత్యతిరస్కారం మరియు మూఢనమ్మకం వలన మార్గభ్రష్టత్వంలో పడి పోయారో మరియు అల్లాహుతా'ఆలా ప్రసాదించిన వివేకాన్ని ఉపయోగించుకొని, సత్యాన్ని సన్మార్గాన్ని, అనుసరించగోరరో! అలాంటి వారినే అల్లాహ్ (సు.తా.) మార్గభ్రష్టత్వంలో పడనిస్తాడు. ఎందుకంటే, అల్లాహుతా'ఆలాకు గడచిందీ మరియు ముందు జరుగబోయేదీ, అంతా తెలుసు. అల్లాహ్ (సు.తా.) ఎవ్వరినీ బలవంతంగా మార్గభ్రష్టత్వంలో పడవేయడు. అలాంటివారికి ఎవ్వరూ, సన్మార్గం చూపలేరు. ఈ విధమైన అయత్ ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. వ్యాఖ్యాతలందరూ దీనికి ఇదేవిధంగా తాత్పర్యమిచ్చారు.

www.Quranpdf.blogspot.in

మీతో యుద్ధం చేయక, మీతో సంధి చేసుకోవటానికి అంగీకరిస్తే (వారిపై దాడి చేయటానికి) అల్లాహ్ మీకు దారి చూపలేదు.

سَتَجِدُونَ آخَرِينَ يُرِيدُونَ أَن يَأْمَنُوكُمْ وَيَأْمَنُوا قَوْمَهُمْ كُلَّمَا رُدُّوا إِلَى الْفِتْنَةِ أُرْكِسُوا فِيهَا ۚ فَإِن لَّمْ يَعْتَزِلُوكُمْ وَيُلْقُوا إِلَيْكُمُ السَّلَمَ وَيَكُفُّوا أَيْدِيَهُمْ فَخُذُوهُمْ وَاقْتُلُوهُمْ حَيْثُ ثَقِفْتُمُوهُمْ ۚ وَأُولَٰئِكُمْ جَعَلْنَا لَكُمْ عَلَيْهِمْ سُلْطَانًا مُّبِينًا ﴿٩١﴾

91. మరొక రకమైన వారిని మీరు చూస్తారు; వారు మీ నుండి శాంతి పొందాలని మరియు తమజాతి వారితో కూడా శాంతి పొందాలని కోరుతుంటారు. కాని, సమయం దొరికినప్పుడల్లా వారు (తమ మాట నుండి) మరలిపోయి ఉపద్రవానికి పూనుకుంటారు. అలాంటి వారు మీతో (పోరాడటం) మానుకోక పోతే, మీతో సంధి చేసుకోవటానికి అంగీకరించక పోతే, తమ చేతులను (మీతో యుద్ధంచేయటం నుండి) ఆపుకోకపోతే! వారెక్కడ దొరికితే అక్కడ పట్టుకోండి మరియు సంహరించండి. మరియు ఇలా ప్రవర్తించ టానికి మేము మీకు స్పష్టమైన అధికారం ఇస్తున్నాము.

وَمَا كَانَ لِمُؤْمِنٍ أَن يَقْتُلَ مُؤْمِنًا إِلَّا خَطَأً ۚ وَمَن قَتَلَ مُؤْمِنًا خَطَأً فَتَحْرِيرُ رَقَبَةٍ مُّؤْمِنَةٍ وَدِيَةٌ مُّسَلَّمَةٌ إِلَىٰ أَهْلِهِ إِلَّا أَن يَصَّدَّقُوا ۚ فَإِن كَانَ مِن قَوْمٍ عَدُوٍّ لَّكُمْ وَهُوَ مُؤْمِنٌ فَتَحْرِيرُ رَقَبَةٍ مُّؤْمِنَةٍ ۖ وَإِن كَانَ مِن قَوْمٍ بَيْنَكُمْ وَبَيْنَهُم مِّيثَاقٌ فَدِيَةٌ مُّسَلَّمَةٌ إِلَىٰ أَهْلِهِ وَتَحْرِيرُ رَقَبَةٍ مُّؤْمِنَةٍ ۖ فَمَن لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ تَوْبَةً مِّنَ اللَّهِ ۗ وَكَانَ اللَّهُ عَلِيمًا حَكِيمًا ﴿٩٢﴾

92. మరియు - పొరపాటుగా తప్ప - ఒక విశ్వాసి మరొక విశ్వాసిని చంపటం తగనిపని (నిషిద్ధం). మరియు ఒక విశ్వాసిని పొరపాటుగా చంపినవాడు (దానికి పరిహారంగా) ఆతడు ఒక విశ్వాసి బానిసకు విముక్తి కలిగించాలి మరియు హతుని వారసులకు రక్తపరిహారం (దియత్) కూడా చెల్లించాలి. వారు క్షమిస్తే అది వారికి దానం (సదఖ) అవుతుంది![1] కాని ఒకవేళ వధింపబడిన వాడు విశ్వాసి అయి, మీ శత్రువులలో చేరినవాడై ఉంటే, ఒక విశ్వాస బానిసకు విముక్తి కలిగించాలి. ఒకవేళ (వధింపబడిన వాడు) - మీరు ఒడంబడిక చేసుకొనివున్న జనులకు చెందిన వాడైతే - రక్తపరిహారం అతని వారసులకు ఇవ్వాలి. మరియు ఒక విశ్వాస (ముస్లిం) బానిసకు విముక్తి

1. రక్తపరిహారపు పరిమాణం దైవప్రవక్త ('స'అస) కాలంలో, 100 ఒంటెలుగా నిర్ణయించడం జరిగింది. ఇది పొరపాటుగా జరిగిన హత్యకు మాత్రమే వర్తిస్తుంది.

www.Quranpdf.blogspot.in

కలిగించాలి. (బానిసకు విముక్తి కలిగించే) శక్తి లేనివాడు, వరుసగా రెండు నెలలు ఉపవాసాలుండాలి. అల్లాహ్ ముందు పశ్చాత్తాపపడటానికి (ఇదే సరైన పద్ధతి). అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

وَمَن يَقْتُلْ مُؤْمِنًا مُّتَعَمِّدًا فَجَزَآؤُهُۥ جَهَنَّمُ خَـٰلِدًا فِيهَا
وَغَضِبَ ٱللَّهُ عَلَيْهِ وَلَعَنَهُۥ وَأَعَدَّ لَهُۥ عَذَابًا عَظِيمًا ﴿٩٣﴾

93. మరియు ఎవడైతే ఒక విశ్వాసిని బుద్ధిపూర్వకంగా చంపుతాడో అతని ప్రతీకారం నరకమే! అందులో అతడు శాశ్వతంగా ఉంటాడు[1] మరియు అతనిపై అల్లాహ్ ఆగ్రహం మరియు శాపం (బహిష్కారం) ఉంటుంది మరియు ఆయన (అల్లాహ్) అతని కొరకు ఘోరమైన శిక్షను సిద్ధపరిచాడు.

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا ضَرَبْتُمْ فِى سَبِيلِ ٱللَّهِ
فَتَبَيَّنُوا۟ وَلَا تَقُولُوا۟ لِمَنْ أَلْقَىٰٓ إِلَيْكُمُ ٱلسَّلَـٰمَ لَسْتَ مُؤْمِنًا
تَبْتَغُونَ عَرَضَ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا فَعِندَ ٱللَّهِ مَغَانِمُ
كَثِيرَةٌ ۚ كَذَٰلِكَ كُنتُم مِّن قَبْلُ فَمَنَّ ٱللَّهُ عَلَيْكُمْ
فَتَبَيَّنُوٓا۟ ۚ إِنَّ ٱللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿٩٤﴾

94. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ మార్గంలో (జిహాద్‌కు) బయలుదేరినప్పుడు వివేచనతో వ్యవహరించండి. (శాంతిని ఆశించి మీ వైపునకు) సలాం చేస్తూ వచ్చేవానిని - ప్రాపంచిక ప్రయోజనాలను పొందగోరి - "నీవు విశ్వాసివి (ముస్లింవు)కావు."[2] అని (త్వరపడి) అనకండి. అల్లాహ్ దగ్గర మీ కొరకు విజయధనాలు అత్యధికంగా ఉన్నాయి. దీనికి పూర్వం మీరు కూడా ఇదే స్థితిలో ఉండేవారు కదా! ఆ తరువాత అల్లాహ్ మిమ్మల్ని అనుగ్రహించాడు, కావున సముచితమైన పరిశీలన చేయండి. నిశ్చయంగా, అల్లాహ్! మీరు చేసేదంతా బాగా ఎరుగును.

---

1. హత్య మూడు రకాలు: 1) ఖత్లె-'అమద్: అంటే బుద్ధిపూర్వకంగా హత్యచేయడం. దాని శిక్ష ఇక్కడ చెప్పబడింది. ఇహలోకంలో మరణశాసనం, మరియు పరలోకంలో నరకం.

2) ఖత్లె-ఖ'తా: పొరపాటు వల్ల, అనుకోని విధంగా జరిగిన హత్య. దీని విషయం ఇంతకుముందు 92 ఆయత్‌లో వచ్చింది.

3) ఖత్లె-షుబ్హ్ 'అమద్: దీని వివరాలు 'హదీస్'లలో పేర్కొనబడ్డాయి.

2. ఒకసారి కొందరు స'హాబీలు జిహాద్ కొరకు పోతుంటారు. దారిలో ఒక పశువుల కాపరి వారిని చూసి సలామ్ చేస్తాడు. వారు అతడు విశ్వాసికాడు, కేవలం తన ప్రాణాలను కాపాడుకోవటానికే - తాను ముస్లింనని తెలుపటానికి - సలాం చేశాడని భావించి, అతనిని చంపి, అతని పశువులను, మాలె 'గనీమత్‌గా దైవ ప్రవక్త (స'అస) దగ్గరికి తెస్తారు. అప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడింది, ('స. బు'ఖారీ, తిర్మి'జీ').

www.Quranpdf.blogspot.in

لَا يَسْتَوِي الْقٰعِدُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ غَيْرُ اُولِي الضَّرَرِ وَالْمُجٰهِدُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ۚ فَضَّلَ اللّٰهُ الْمُجٰهِدِيْنَ بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ عَلَى الْقٰعِدِيْنَ دَرَجَةً ۚ وَكُلًّا وَّعَدَ اللّٰهُ الْحُسْنٰى ۚ وَفَضَّلَ اللّٰهُ الْمُجٰهِدِيْنَ عَلَى الْقٰعِدِيْنَ اَجْرًا عَظِيْمًا ﴿٩٥﴾

95. ఎలాంటి కారణం లేకుండా, ఇంటివద్ద కూర్చుండి పోయే విశ్వాసులు మరియు అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని మరియు తమ ప్రాణాన్ని వినియోగించి ధర్మయుద్ధం (జిహాద్) చేసే విశ్వాసులతో సరిసమానులు కాజాలరు. తమ ధనాన్ని, ప్రాణాన్ని వినియోగించి ధర్మయుద్ధం (జిహాద్) చేసేవారి స్థానాన్ని అల్లాహ్! ఇంట్లో కూర్చుండిపోయే వారి స్థానంకంటే, ఉన్నతం చేశాడు. మరియు అల్లాహ్ ప్రతి ఒక్కరికి ఉత్తమ ఫలితపు వాగ్దానం చేశాడు. కానీ, అల్లాహ్ ధర్మయుద్ధం (జిహాద్) చేసిన వారికి ఇంట్లో కూర్చున్న వారికంటే ఎంతో గొప్ప ప్రతిఫలమిచ్చి, ఆధిక్యతనిచ్చాడు.

دَرَجٰتٍ مِّنْهُ وَمَغْفِرَةً وَّرَحْمَةً ۚ وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ﴿٩٦﴾

96. వారి కొరకు, ఆయన తరఫునుండి ఉన్నత స్థానాలు, క్షమాభిక్ష మరియు కారుణ్యాలు కూడా ఉంటాయి. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

اِنَّ الَّذِيْنَ تَوَفّٰىهُمُ الْمَلٰٓئِكَةُ ظَالِمِيْٓ اَنْفُسِهِمْ قَالُوْا فِيْمَ كُنْتُمْ ۚ قَالُوْا كُنَّا مُسْتَضْعَفِيْنَ فِي الْاَرْضِ ۚ قَالُوْٓا اَلَمْ تَكُنْ اَرْضُ اللّٰهِ وَاسِعَةً فَتُهَاجِرُوْا فِيْهَا ۚ فَاُولٰٓئِكَ مَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ وَسَآءَتْ مَصِيْرًا ﴿٩٧﴾

97. నిశ్చయంగా, తమకు తాము (తమ ఆత్మలకు) అన్యాయం చేసుకుంటూ ఉండేవారి ప్రాణాలను తీసే దేవదూతలు వారితో: "మీరు ఏస్థితిలోఉండేవారు?" అని అడిగితే, వారు: "మేము భూమిలో బలహీనులముగా, నిస్సహాయులముగా ఉండేవారము!" అని జవాబిస్తారు. దానికి (దేవదూతలు): "ఏమీ? మీరు వలస పోవటానికి అల్లాహ్ భూమి విశాలంగా లేకుండెనా?" అని అడుగుతారు. ఇలాంటి వారి శరణం నరకమే. మరియు అది ఎంత చెడ్డ గమ్యస్థానం![1]

اِلَّا الْمُسْتَضْعَفِيْنَ مِنَ الرِّجَالِ وَالنِّسَآءِ وَالْوِلْدَانِ لَا يَسْتَطِيْعُوْنَ حِيْلَةً وَّلَا يَهْتَدُوْنَ سَبِيْلًا ﴿٩٨﴾

98. కాని, నిజంగానే నిస్సహాయులై, వలస పోవటానికి ఏ సాధనా సంపత్తీ, ఎలాంటి మార్గం లేని పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు తప్ప!

1. చూడండి, 3:141.

www.Quranpdf.blogspot.in

فَأُولَٰئِكَ عَسَى اللَّهُ أَن يَعْفُوَ عَنْهُمْ ۚ وَكَانَ اللَّهُ عَفُوًّا غَفُورًا ﴿٩٩﴾

99. కావున ఇటువంటి వారిని, అల్లాహ్ మన్నించవచ్చు! ఎందుకంటే, అల్లాహ్ మన్నించేవాడు, క్షమాశీలుడు. (5/8)

وَمَن يُهَاجِرْ فِي سَبِيلِ اللَّهِ يَجِدْ فِي الْأَرْضِ مُرَاغَمًا كَثِيرًا وَسَعَةً ۚ وَمَن يَخْرُجْ مِن بَيْتِهِ مُهَاجِرًا إِلَى اللَّهِ وَرَسُولِهِ ثُمَّ يُدْرِكْهُ الْمَوْتُ فَقَدْ وَقَعَ أَجْرُهُ عَلَى اللَّهِ ۗ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿١٠٠﴾

100. * మరియు అల్లాహ్ మార్గంలో వలస పోయే వాడు భూమిలో కావలసినంత స్థలాన్ని, సౌకర్యాలను పొందుతాడు. మరియు ఎవడు తన ఇంటిని వదలి, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త కొరకు, వలస పోవటానికి బయలుదేరిన తరువాత అతనికి చావువస్తే! నిశ్చయంగా, అతని ప్రతిఫలం అల్లాహ్ వద్ద స్థిరంగా ఉంటుంది. ఎందుకంటే, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَإِذَا ضَرَبْتُمْ فِي الْأَرْضِ فَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَقْصُرُوا مِنَ الصَّلَاةِ إِنْ خِفْتُمْ أَن يَفْتِنَكُمُ الَّذِينَ كَفَرُوا ۚ إِنَّ الْكَافِرِينَ كَانُوا لَكُمْ عَدُوًّا مُّبِينًا ﴿١٠١﴾

101. మరియు మీరు భూమిలో ప్రయాణం చేసేటపుడు నమాజులను సంక్షిప్తం (ఖ'స్ర్) చేస్తే, అది పాపం కాదు.[1] (అంతేగాక) సత్యతిరస్కారులు మిమ్మల్ని వేధిస్తారు అనే భయం మీకు కలిగినపుడు కూడా! ఎందుకంటే, సత్యతిరస్కారులు నిశ్చయంగా, మీకు బహిరంగ శత్రువులు.

وَإِذَا كُنتَ فِيهِمْ فَأَقَمْتَ لَهُمُ الصَّلَاةَ فَلْتَقُمْ طَائِفَةٌ مِّنْهُم مَّعَكَ وَلْيَأْخُذُوا أَسْلِحَتَهُمْ فَإِذَا سَجَدُوا فَلْيَكُونُوا مِن وَرَائِكُمْ وَلْتَأْتِ طَائِفَةٌ أُخْرَىٰ لَمْ يُصَلُّوا فَلْيُصَلُّوا مَعَكَ وَلْيَأْخُذُوا حِذْرَهُمْ وَأَسْلِحَتَهُمْ ۗ وَدَّ الَّذِينَ كَفَرُوا لَوْ تَغْفُلُونَ عَنْ أَسْلِحَتِكُمْ وَأَمْتِعَتِكُمْ فَيَمِيلُونَ عَلَيْكُم مَّيْلَةً وَاحِدَةً ۚ وَلَا جُنَاحَ عَلَيْكُمْ إِن كَانَ بِكُمْ أَذًى مِّن مَّطَرٍ

102. మరియు నీవు (ఓ ప్రవక్తా!), వారి (ముస్లింల) మధ్య ఉండి (పోరాటం జరుగుతూ ఉండగా) నమా'జ్ చేయించడానికి వారితో నిలబడితే, వారిలోని ఒకవర్గం నీతోపాటు నిలబడాలి. మరియు వారు అస్త్రధారులై ఉండాలి. వారు తమ సజ్దాను పూర్తిచేసుకొని వెనక్కి వెళ్ళిపోవాలి. అప్పుడు ఇంకా నమా'జ్ చేయని రెండో వర్గం వచ్చి నీతోపాటు నమా'జ్ చేయాలి. వారు కూడా జాగరూకులై ఉండి, తమ ఆయుధాలను ధరించి ఉండాలి. ఎందుకంటే, మీరు మీ ఆయుధాలపట్ల,

1. ఖ'స్ర్: సంక్షిప్తం, అంటే 'జుహ్ర్‌లో రెండు, 'అస్ర్‌లో రెండు మరియు 'ఇషాలో రెండు రకాతులు మాత్రమే విధి (ఫ'ర్ద్) నమా'జ్‌లు చేయాలి. ఫజ్ర్ మరియు మ'గ్రిబ్ నమా'జ్‌లలో సంక్షిప్తం (ఖ'స్ర్) లేదు. ప్రయాణంలో సున్నత్ నమా'జ్‌లు విడిచిపెట్టవచ్చు. వి'త్ర్ పూర్తి చేయాలి.

www.Quranpdf.blogspot.in

أَوْ كُنتُم مَّرْضَىٰٓ أَن تَضَعُوٓا۟ أَسْلِحَتَكُمْ ۖ وَخُذُوا۟ حِذْرَكُمْ ۗ إِنَّ ٱللَّهَ أَعَدَّ لِلْكَٰفِرِينَ عَذَابًا مُّهِينًا ﴿١٠٢﴾

మరియు మీ సామగ్రి పట్ల, ఏ కొద్ది అజాగ్రత్త వహించినా మీపై ఒక్కసారిగా విరుచుకుపడాలని సత్య తిరస్కారులు కాచుకొని ఉంటారు. అయితే, వర్షం వల్ల మీకు ఇబ్బందిగా ఉంటే! లేదా మీరు అస్వస్థులైతే, మీరు మీ ఆయుధాలను దించిపెట్టడం పాపం కాదు. అయినా మీ జాగ్రత్తలో మీరు ఉండాలి. నిశ్చయంగా, అల్లాహ్ సత్యతిరస్కారుల కొరకు అవమానకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు.[1]

فَإِذَا قَضَيْتُمُ ٱلصَّلَوٰةَ فَٱذْكُرُوا۟ ٱللَّهَ قِيَٰمًا وَقُعُودًا وَعَلَىٰ جُنُوبِكُمْ ۚ فَإِذَا ٱطْمَأْنَنتُمْ فَأَقِيمُوا۟ ٱلصَّلَوٰةَ ۚ إِنَّ ٱلصَّلَوٰةَ كَانَتْ عَلَى ٱلْمُؤْمِنِينَ كِتَٰبًا مَّوْقُوتًا ﴿١٠٣﴾

103. ఇక నమా'జ్‌ను పూర్తిచేసిన తరువాత నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా, అల్లాహ్‌ను స్మరిస్తూ ఉండండి. కాని శాంతి భద్రతలు నెలకొన్న తరువాత నమా'జ్‌ను స్థాపించండి. నిశ్చయంగా, నమా'జ్ విశ్వాసులకు నియమిత సమయాలలో పాటించ టానికి విధిగా నియమించబడింది.

وَلَا تَهِنُوا۟ فِى ٱبْتِغَآءِ ٱلْقَوْمِ ۖ إِن تَكُونُوا۟ تَأْلَمُونَ فَإِنَّهُمْ يَأْلَمُونَ كَمَا تَأْلَمُونَ ۖ وَتَرْجُونَ مِنَ ٱللَّهِ مَا لَا يَرْجُونَ ۗ وَكَانَ ٱللَّهُ عَلِيمًا حَكِيمًا ﴿١٠٤﴾

104. మరియు శత్రువులను వెంబడించ టంలో బలహీనతను ప్రదర్శించకండి. ఒకవేళ మీరు బాధ పడుతున్నట్లయితే, నిశ్చయంగా వారుకూడా - మీరు బాధపడు తున్నట్లే - బాధపడుతున్నారు. మరియు మీరు అల్లాహ్ నుండి వారు ఆశించలేని దానిని ఆశిస్తున్నారు. మరియు వాస్తవానికి, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

إِنَّآ أَنزَلْنَآ إِلَيْكَ ٱلْكِتَٰبَ بِٱلْحَقِّ لِتَحْكُمَ بَيْنَ ٱلنَّاسِ بِمَآ أَرَىٰكَ ٱللَّهُ ۚ وَلَا تَكُن لِّلْخَآئِنِينَ خَصِيمًا ﴿١٠٥﴾

105. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, మేము ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను), సత్యంతో, నీపై అవతరింపజేశాము - అల్లాహ్ నీకు తెలిపిన ప్రకారం - నీవు ప్రజల మధ్య తీర్పుచేయటానికి. మరియు నీవు విశ్వాస ఘాతకుల పక్షమున వాదించేవాడవు కావద్దు.

---

1. చూడండి, 2:239.

www.Quranpdf.blogspot.in

وَّاسْتَغْفِرِ اللّٰهَ ۭ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ١٠٦

106. మరియు అల్లాహ్‌ను క్షమాభిక్ష కొరకు ప్రార్థించు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.[1]

وَلَا تُجَادِلْ عَنِ الَّذِيْنَ يَخْتَانُوْنَ اَنْفُسَھُمْ ۭ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ مَنْ كَانَ خَوَّانًا اَثِـيْمًا ١٠٧

107. మరియు ఆత్మద్రోహం చేసుకునేవారి పక్షమున నీవు వాదించకు. నిశ్చయంగా, అల్లాహ్ విశ్వాసఘాతకుణ్ణి, పాపిని ప్రేమించడు.

يَّسْتَخْفُوْنَ مِنَ النَّاسِ وَلَا يَسْتَخْفُوْنَ مِنَ اللّٰهِ وَھُوَ مَعَھُمْ اِذْ يُبَيِّتُوْنَ مَا لَا يَرْضٰى مِنَ الْقَوْلِ ۭ وَكَانَ اللّٰهُ بِمَا يَعْمَلُوْنَ مُحِيْطًا ١٠٨

108. వారు (తమ దుష్కర్మలను) మానవుల నుండి దాచగలరు, కాని అల్లాహ్ నుండి దాచలేరు. ఎందుకంటే ఆయన (అల్లాహ్)కు సమ్మతం లేని విషయాలను గురించి వారు రాత్రులలో రహస్య సమాలోచనలు చేసేటపుడు కూడా ఆయన వారితో ఉంటాడు. మరియు వారి సకల చర్యలను అల్లాహ్ పరివేష్టించి ఉన్నాడు.

ھٰٓاَنْتُمْ ھٰٓؤُلَاۗءِ جٰدَلْتُمْ عَنْھُمْ فِي الْحَيٰوةِ الدُّنْيَا ۣ فَمَنْ يُّجَادِلُ اللّٰهَ عَنْھُمْ يَوْمَ الْقِيٰمَةِ اَمْ مَّنْ يَّكُوْنُ عَلَيْهِمْ وَكِيْلًا ١٠٩

109. అవును, మీరే! ఈ (అపరాధుల) పక్షమున ఇహలోక జీవితంలోనైతే వాదించారు. అయితే! తీర్పుదినమున వారి పక్షమున అల్లాహ్‌తో ఎవడు వాదించగలడు? లేదా వారికి ఎవడు రక్షకుడు కాగలడు?

وَمَنْ يَّعْمَلْ سُوْۗءًا اَوْ يَظْلِمْ نَفْسَهٗ ثُمَّ يَسْتَغْفِرِ اللّٰهَ يَجِدِ اللّٰهَ غَفُوْرًا رَّحِيْمًا ١١٠

110. మరియు పాపం చేసినవాడు, లేదా తనకుతాను అన్యాయం చేసుకున్నవాడు,[2] తరువాత అల్లాహ్‌ను క్షమాభిక్షకై వేడుకుంటే అలాంటి వాడు, అల్లాహ్‌ను క్షమాశీలుడుగా, అపార కరుణాప్రదాతగా పొందగలడు!

وَمَنْ يَّكْسِبْ اِثْمًا فَاِنَّمَا يَكْسِبُهٗ عَلٰي نَفْسِهٖ ۭ وَكَانَ اللّٰهُ عَلِــيْمًا حَكِـيْمًا ١١١

111. కాని ఎవడైనా పాపాన్ని అర్జిస్తే , దాని (ఫలితం) అతడే స్వయంగా భరిస్తాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

---

1. అబూ హురైరా (ర'ది.'అ.) కథనం: ''నేను దైవప్రవక్త('స'అస)ను, ఇలా అనగా విన్నాను: 'అల్లాహ్ సాక్షిగా! నేను ప్రతిరోజు 70 సార్ల కంటే ఎక్కువ అల్లాహ్(సు.తా.)ను క్షమాభిక్ష కొరకు వేడుకుంటాను మరియు అల్లాహ్‌తా'ఆలా వైపునకు పశ్చాత్తాపంతో మరలుతాను.''' ('స'హీ'హ్ బు'ఖారీ, పు.-8, 'హ. నం. 319).

2. చూడండి, 17:15.

www.Quranpdf.blogspot.in

وَمَنْ يَكْسِبْ خَطِيْٓـَٔةً اَوْ اِثْمًا ثُمَّ يَرْمِ بِهٖ بَرِيْٓـًٔا
فَقَدِ احْتَمَلَ بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ﴿١١٢﴾

112. మరియు ఎవడు అపరాధం గానీ, లేదా పాపం గానీ చేసి, తరువాత దానిని ఒక అమాయకునిపై మోపుతాడో! వాస్తవానికి, అలాంటి వాడు తీవ్రమైన అపనిందను మరియు ఘోర పాపాన్ని తనమీద మోపుకున్న వాడే!

وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكَ وَرَحْمَتُهٗ لَهَمَّتْ
طَّآئِفَةٌ مِّنْهُمْ اَنْ يُّضِلُّوْكَ ؕ وَمَا يُضِلُّوْنَ اِلَّآ
اَنْفُسَهُمْ وَمَا يَضُرُّوْنَكَ مِنْ شَيْءٍ ؕ وَاَنْزَلَ اللّٰهُ
عَلَيْكَ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَعَلَّمَكَ مَا لَمْ
تَكُنْ تَعْلَمُ ؕ وَكَانَ فَضْلُ اللّٰهِ عَلَيْكَ عَظِيْمًا ﴿١١٣﴾

113. మరియు (ఓ ప్రవక్తా!) అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కారుణ్యమే నీపై లేకుంటే, వారిలోని ఒక వర్గం వారు నిన్ను మార్గభ్రష్టత్వానికి గురిచేయగోరారు. కాని వారు తమను తాము తప్ప మరెవ్వరినీ మార్గభ్రష్టులుగా చేయలేరు. మరియు వారు నీకెలాంటి హానీ చేయలేరు. మరియు అల్లాహ్ నీపై ఈ గ్రంథాన్ని మరియు వివేకాన్ని అవతరింపజేశాడు. మరియు నీకు తెలియని విషయాలను నీకు నేర్పాడు.[1] మరియు నీపై ఉన్న అల్లాహ్ అనుగ్రహం చాలా గొప్పది. (3/4)

لَا خَيْرَ فِيْ كَثِيْرٍ مِّنْ نَّجْوٰىهُمْ اِلَّا مَنْ اَمَرَ
بِصَدَقَةٍ اَوْ مَعْرُوْفٍ اَوْ اِصْلَاحٍۭ بَيْنَ النَّاسِ ؕ
وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ
فَسَوْفَ نُؤْتِيْهِ اَجْرًا عَظِيْمًا ﴿١١٤﴾

114. * వారు చేసే రహస్యసమావేశాలలో, చాలామట్టుకు ఏ మేలు లేదు. కాని ఎవరైనా దానధర్మాలు చేయటానికి, సత్కార్యాలు (మ'అరూఫ్) చేయటానికి లేదా ప్రజలమధ్య సంధి చేకూర్చటానికి (సమాలోచనలు) చేస్తే తప్ప! ఎవడు అల్లాహ్ ప్రీతికొరకు ఇలాంటి పనులు చేస్తాడో, అతనికి మేము గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాము.

وَمَنْ يُّشَاقِقِ الرَّسُوْلَ مِنْۢ بَعْدِ مَا تَبَيَّنَ
لَهُ الْهُدٰى وَيَتَّبِعْ غَيْرَ سَبِيْلِ الْمُؤْمِنِيْنَ
نُوَلِّهٖ مَا تَوَلّٰى وَنُصْلِهٖ جَهَنَّمَ ؕ وَسَآءَتْ
مَصِيْرًا ﴿١١٥﴾

115. మరియు తనకు సన్మార్గం స్పష్టంగా తెలిసిన పిదప కూడా, ఎవడు ప్రవక్తకు వ్యతిరేకంగా పోయి విశ్వాసుల మార్గం గాక వేరే మార్గాన్ని అనుసరిస్తాడో! అతడు అవలంబించిన త్రోవ వైపునకే, అతనిని మరల్చుతాము మరియు వానిని నరకంలో కాల్చుతాము. మరియు అది ఎంత చెడ్డ

1. చూడండి, 42:52 మరియు 28:86.

www.Quranpdf.blogspot.in

గమ్యస్థానం.[1]

إِنَّ ٱللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِۦ وَيَغْفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَآءُ ۚ وَمَن يُشْرِكْ بِٱللَّهِ فَقَدْ ضَلَّ ضَلَٰلًۢا بَعِيدًا ﴿١١٦﴾

116. నిశ్చయంగా, అల్లాహ్ తనకు సాటి కల్పించటాన్ని (షిర్క్) ఏమాత్రం క్షమించడు, కాని ఆయన దానిని విడిచి (ఇతర ఏ పాపాన్నైనా) తాను కోరిన వానికి క్షమిస్తాడు! అల్లాహ్‌తో భాగస్వాములను కల్పించే వాడు, వాస్తవానికి మార్గభ్రష్టుడై, మార్గ భ్రష్టత్వంలో చాలా దూరం పోయినట్లే!

إِن يَدْعُونَ مِن دُونِهِۦٓ إِلَّآ إِنَٰثًا وَإِن يَدْعُونَ إِلَّا شَيْطَٰنًا مَّرِيدًا ﴿١١٧﴾

117. ఆయన (అల్లాహ్)ను వదలి, వారు స్త్రీ (దేవత)లను ప్రార్థిస్తున్నారు.[2] మరియు వారు కేవలం తిరుగుబాటు దారుడైన షైతాన్‌నే ప్రార్థిస్తున్నారు.[3]

لَّعَنَهُ ٱللَّهُ ۘ وَقَالَ لَأَتَّخِذَنَّ مِنْ عِبَادِكَ نَصِيبًا مَّفْرُوضًا ﴿١١٨﴾

118. అల్లాహ్ అతన్ని శపించాడు (బహిష్కరించాడు). మరియు అతడు (షైతాన్) ఇలా అన్నాడు: "నేను నిశ్చయంగా, నీ దాసులలోనుండి ఒక నియమిత భాగాన్ని తీసుకుంటాను.

وَلَأُضِلَّنَّهُمْ وَلَأُمَنِّيَنَّهُمْ وَلَءَامُرَنَّهُمْ فَلَيُبَتِّكُنَّ ءَاذَانَ ٱلْأَنْعَٰمِ وَلَءَامُرَنَّهُمْ فَلَيُغَيِّرُنَّ خَلْقَ ٱللَّهِ ۚ وَمَن يَتَّخِذِ ٱلشَّيْطَٰنَ وَلِيًّا مِّن دُونِ ٱللَّهِ فَقَدْ خَسِرَ خُسْرَانًا مُّبِينًا ﴿١١٩﴾

119. "మరియు నిశ్చయంగా, నేను వారిని మార్గభ్రష్టులుగా చేస్తాను; మరియు వారికి తప్పక, తప్పుడు ఆశలు కలిగిస్తాను; మరియు నేను వారిని ఆజ్ఞాపిస్తాను; దాని ప్రకారం వారు తప్పక పశువుల చెవులను చీల్చుతారు; మరియు నేను వారిని ఆజ్ఞాపిస్తాను; దాని ప్రకారం వారు తప్పక అల్లాహ్ సృష్టిలో మార్పులు చేస్తారు."[4]

---

1. చూడండి, 3:85.

2. స్త్రీ దేవతలు అంటే, ఇక్కడ ముష్రిక్ ఖురైషులు పూజించే స్త్రీ విగ్రహాలు ఉదా: "లాత్, 'ఉ'జ్జా, మనాత్ మరియు నాఇ'ల" మొదలైనవి. లేక దైవదూతలు. ఎందుకంటే వారు దైవదూతలను అల్లాహ్ (సు.తా.) యొక్క కుమార్తెలుగా భావించి, వారి ఆరాధన చేసేవారు.

3. పైన పేర్కొన్న వాటి ఆరాధన కేవలం షైతాన్ ఆరాధనయే. ఎందుకంటే షైతానే మానవుణ్ణి అల్లాహ్(సు.తా.) మార్గంనుండిమళ్ళించి బూటకదైవాలనుఆరాధించటాన్ని ప్రోత్సహిస్తాడు.

4. ఇక్కడ అల్లాహ్ (సు.తా.) సృష్టిలో మార్పులు అంటే; పశువుల చెవులను ప్రత్యేక దైవాలపేర, ప్రత్యేక రకంగా కోసి విడవడమే కాక. మానవులు కూడా అందాన్ని హెచ్చించటానికి పచ్చబొట్టు వేయించుకోవటం, మరియు కనుబొమ్మల వెంట్రుకలను కత్తిరించుకోవటం, ప్లాస్టిక్ సర్జరీ చేయించుకోవటం, మరియు

www.Quranpdf.blogspot.in

మరియు ఎవడు అల్లాహ్‌కు బదులుగా షై'తాన్‌ను తన రక్షకునిగా చేసుకుంటాడో! వాస్తవానికి వాడే స్పష్టమైన నష్టానికి గురిఅయిన వాడు!

يَعِدُهُمْ وَيُمَنِّيهِمْ ۖ وَمَا يَعِدُهُمُ الشَّيْطَانُ
إِلَّا غُرُورًا ﴿١٢٠﴾

120. అతడు (షై'తాన్) వారికి వాగ్దానం చేస్తాడు మరియు వారిలో విపరీత కోరికలను రేపుతాడు. కాని, షై'తాన్ వారికి చేసే వాగ్దానాలు మోసపుచ్చేవి మాత్రమే!

أُولَٰئِكَ مَأْوَاهُمْ جَهَنَّمُ وَلَا يَجِدُونَ عَنْهَا
مَحِيصًا ﴿١٢١﴾

121. అలాంటి వారి ఆశ్రయం నరకమే; మరియు వారికి దాని నుండి తప్పించుకునే మార్గమే ఉండదు.

وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
سَنُدْخِلُهُمْ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ
خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ وَعْدَ اللَّهِ حَقًّا ۚ وَمَنْ
أَصْدَقُ مِنَ اللَّهِ قِيلًا ﴿١٢٢﴾

122. మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో! మేము వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనాలలో ప్రవేశింపజేస్తాము; అందులో వారు శాశ్వతంగా కలకాలముంటారు. అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. మరియు పలుకులలో అల్లాహ్ కంటే ఎక్కువ సత్యవంతుడెవడు?

لَيْسَ بِأَمَانِيِّكُمْ وَلَا أَمَانِيِّ أَهْلِ الْكِتَابِ ۗ
مَنْ يَعْمَلْ سُوءًا يُجْزَ بِهِ وَلَا يَجِدْ لَهُ مِنْ
دُونِ اللَّهِ وَلِيًّا وَلَا نَصِيرًا ﴿١٢٣﴾

123. మీ కోరికల ప్రకారంగా గానీ, లేదా గ్రంథప్రజల కోరికల ప్రకారంగా గానీ (మోక్షం) లేదు! పాపం చేసిన వానికి దానికి తగిన శిక్ష ఇవ్వబడుతుంది; మరియు వాడు, అల్లాహ్ తప్ప మరొక రక్షకుడిని గానీ, సహాయకుడిని గానీ పొందలేడు!

وَمَنْ يَعْمَلْ مِنَ الصَّالِحَاتِ مِنْ ذَكَرٍ أَوْ أُنْثَىٰ
وَهُوَ مُؤْمِنٌ فَأُولَٰئِكَ يَدْخُلُونَ الْجَنَّةَ وَلَا
يُظْلَمُونَ نَقِيرًا ﴿١٢٤﴾

124. మరియు సత్కార్యాలు చేసేవాడు పురుషుడైనా, లేక స్త్రీ అయినా, ఆ వ్యక్తి విశ్వాసి అయి ఉంటే, అలాంటి వారు స్వర్గంలో ప్రవేశిస్తారు మరియు వారికి ఖర్జూర బీజపు చీలిక (నఖీరా) అంత అన్యాయం కూడా జరుగదు.

ట్యూబెక్టమీ మరియు వాసెక్టమీ చేయించుకొని అల్లాహుతా'ఆలా సృష్టిలో మార్పులు తెచ్చుటకు ప్రయత్నించడం కూడాను. దైవప్రవక్త ('స'అస) సంప్రదాయం వల్ల తెలిసిందేమిటంటే పశువులకు ఖస్సీ చేయటం ధర్మసమ్మతమే. ఎందుకంటే, దైవప్రవక్త ('స'అస) ఖస్సీ చేసిన పశువుల బలి (ఖుర్బానీ) చేశారు.

www.Quranpdf.blogspot.in

وَمَنْ أَحْسَنُ دِينًا مِّمَّنْ أَسْلَمَ وَجْهَهُ لِلَّهِ
وَهُوَ مُحْسِنٌ وَاتَّبَعَ مِلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا ۗ
وَاتَّخَذَ اللَّهُ إِبْرَاهِيمَ خَلِيلًا ﴿١٢٥﴾

125. మరియు తన ముఖాన్ని (తనను తాను) అల్లాహ్‌కు సమర్పించుకొని (ముస్లిం అయి), సజ్జనుడై, ఇబ్రాహీమ్ అనుసరించిన, ఏకదైవ సిద్ధాంతాన్ని (సత్యధర్మాన్ని) అనుసరించే వాని కంటే ఉత్తముడైన విశ్వాసి (ధార్మికుడు) ఎవడు?[1] మరియు అల్లాహ్! ఇబ్రాహీమ్‌ను తన స్నేహితునిగా చేసుకున్నాడు.

وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ وَكَانَ
اللَّهُ بِكُلِّ شَيْءٍ مُّحِيطًا ﴿١٢٦﴾

126. మరియు ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌కు చెందినదే. మరియు వాస్తవానికి అల్లాహ్ ప్రతిదానిని పరివేష్టించి ఉన్నాడు.

وَيَسْتَفْتُونَكَ فِي النِّسَاءِ ۖ قُلِ اللَّهُ يُفْتِيكُمْ
فِيهِنَّ وَمَا يُتْلَىٰ عَلَيْكُمْ فِي الْكِتَابِ فِي يَتَامَى
النِّسَاءِ اللَّاتِي لَا تُؤْتُونَهُنَّ مَا كُتِبَ لَهُنَّ
وَتَرْغَبُونَ أَن تَنكِحُوهُنَّ وَالْمُسْتَضْعَفِينَ
مِنَ الْوِلْدَانِ وَأَن تَقُومُوا لِلْيَتَامَىٰ بِالْقِسْطِ ۚ
وَمَا تَفْعَلُوا مِنْ خَيْرٍ فَإِنَّ اللَّهَ كَانَ بِهِ عَلِيمًا ﴿١٢٧﴾

127. మరియు వారు నిన్ను స్త్రీల వ్యవహారంలో గల ధార్మిక తీర్పు (ఫత్వా)ను గురించి అడుగుతున్నారు. వారితో ఇలా అను: ''అల్లాహ్ వారిని (స్త్రీలను) గురించి ధార్మిక తీర్పు ఇస్తున్నాడు: 'అనాథ స్త్రీలను, వారి కొరకు నిర్ణయించబడిన హక్కు (మహ్ర్)ను మీరు వారికివ్వక, వారిని పెండ్లాడ గోరుతున్న విషయాన్ని గురించీ మరియు బలహీనులైన బిడ్డలను గురించీ మరియు అనాథ పిల్లల విషయంలోనూ న్యాయంగా వ్యవహరించాలని, ఈ గ్రంథంలో మీకు తెలుపబడుతోంది.'[2] మరియు మీరు ఏ మంచిపని చేసినా అది అల్లాహ్‌కు తప్పకుండా తెలుస్తుంది.''

وَإِنِ امْرَأَةٌ خَافَتْ مِن بَعْلِهَا نُشُوزًا أَوْ
إِعْرَاضًا فَلَا جُنَاحَ عَلَيْهِمَا أَن يُصْلِحَا بَيْنَهُمَا
صُلْحًا ۚ وَالصُّلْحُ خَيْرٌ ۗ وَأُحْضِرَتِ الْأَنفُسُ
الشُّحَّ ۚ وَإِن تُحْسِنُوا وَتَتَّقُوا فَإِنَّ اللَّهَ كَانَ بِمَا

128. మరియు ఒకవేళ స్త్రీ తనభర్త, అనాదరణతో ప్రవర్తిస్తాడేమోనని, లేదా విముఖుడవుతాడేమోనని, భయపడితే! వారిద్దరూ తమ మధ్య రాజీ చేసుకుంటే! వారిపై ఎలాంటి దోషంలేదు. రాజీపడటం ఎంతో ఉత్తమమైనది.

---

1. చూడండి, 2:135.

2. చూడండి, 4:3.

www.Quranpdf.blogspot.in

تَعْمَلُونَ خَبِيرًا ﴿١٢٨﴾

మరియు మానవుల మనస్సులలో పేరాస ఇమిడివున్నది. మీరు సజ్జనులై, దైవభీతి కలిగి ఉండండి! ఎందుకంటే! నిశ్చయంగా, అల్లాహ్ మీ కర్మలన్నింటినీ బాగా ఎరుగును.

وَلَن تَسْتَطِيعُوا أَن تَعْدِلُوا بَيْنَ النِّسَاءِ وَلَوْ حَرَصْتُمْ فَلَا تَمِيلُوا كُلَّ الْمَيْلِ فَتَذَرُوهَا كَالْمُعَلَّقَةِ ۚ وَإِن تُصْلِحُوا وَتَتَّقُوا فَإِنَّ اللَّهَ كَانَ غَفُورًا رَّحِيمًا ﴿١٢٩﴾

129. మరియు మీరు ఎంత కోరినా, మీ భార్యల మధ్య పూర్తి న్యాయం చేయటం మీ చేతకాని పని. కనుక ఒక భార్య వైపునకు ఎక్కువగా మొగ్గి, మరొకామెను డోలాయమాన స్థితిలో వదలకండి. మీరు మీ ప్రవర్తనను సరిజేసుకొని దైవభీతి కలిగి ఉండండి! ఎందుకంటే నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَإِن يَتَفَرَّقَا يُغْنِ اللَّهُ كُلًّا مِّن سَعَتِهِ ۚ وَكَانَ اللَّهُ وَاسِعًا حَكِيمًا ﴿١٣٠﴾

130. కాని ఒకవేళ వారు (దంపతులు) విడిపోతే! అల్లాహ్ తన దాతృత్వంతో వారిలో ప్రతి ఒక్కరినీ, స్వయం సమృద్ధులుగా చేయవచ్చు! మరియు అల్లాహ్! సర్వవ్యాప్తి, మహా వివేచనాపరుడు.

وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۗ وَلَقَدْ وَصَّيْنَا الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ اتَّقُوا اللَّهَ ۚ وَإِن تَكْفُرُوا فَإِنَّ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ وَكَانَ اللَّهُ غَنِيًّا حَمِيدًا ﴿١٣١﴾

131. మరియు ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా, అల్లాహ్‌కు చెందినదే. మరియు వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము. మరియు ఒకవేళ మీరు తిరస్కరిస్తే భూమ్యాకాశాలలో ఉన్నదంతా నిశ్చయంగా, అల్లాహ్‌కే చెందినది. మరియు అల్లాహ్ స్వయం సమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు.

وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ﴿١٣٢﴾

132. మరియు ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ ఉన్నదంతా అల్లాహ్‌కే చెందు తుంది. మరియు కార్యసాధకుడిగా అల్లాహ్ చాలు!

إِن يَشَأْ يُذْهِبْكُمْ أَيُّهَا النَّاسُ وَيَأْتِ

133. ఓ మానవులారా! ఆయన కోరితే, మిమ్మల్ని అంతంచేసి ఇతరులను తేగలడు.

www.Quranpdf.blogspot.in

بِاٰخَرِيْنَ ؕ وَكَانَ اللّٰهُ عَلٰى ذٰلِكَ قَدِيْرًا ﴿١٣٣﴾

మరియు వాస్తవానికి, అల్లాహ్ ఇలా చేయగల సమర్థుడు.[1]

مَنْ كَانَ يُرِيْدُ ثَوَابَ الدُّنْيَا فَعِنْدَ اللّٰهِ ثَوَابُ الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَكَانَ اللّٰهُ سَمِيْعًاۢ بَصِيْرًا ﴿١٣٤﴾

134. ఎవడు ఇహలోక ఫలితాన్ని కోరుతాడో, (వానికదే దొరుకుతుంది). కాని (కేవలం) అల్లాహ్ వద్దనే, ఇహలోక మరియు పరలోక ఫలితాలున్నాయి. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు. (7/8)

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ بِالْقِسْطِ شُهَدَآءَ لِلّٰهِ وَلَوْ عَلٰۤى اَنْفُسِكُمْ اَوِ الْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ ۚ اِنْ يَّكُنْ غَنِيًّا اَوْ فَقِيْرًا فَاللّٰهُ اَوْلٰى بِهِمَا ۫ فَلَا تَتَّبِعُوا الْهَوٰۤى اَنْ تَعْدِلُوْا ۚ وَاِنْ تَلْوٗۤا اَوْ تُعْرِضُوْا فَاِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا ﴿١٣٥﴾

135. * ఓ విశ్వాసులారా! మీరు న్యాయంకొరకు స్థిరంగా నిలబడి, అల్లాహ్ కొరకే సాక్ష్య మివ్వండి. మరియు మీ సాక్ష్యం మీకు గానీ, మీ తల్లిదండ్రులకు గానీ, మీ బంధువులకు గానీ, విరుద్ధంగా ఉన్నాసరే. వాడు ధనవంతుడైనా లేక పేదవాడైనా సరే! (మీ కంటే ఎక్కువ) అల్లాహ్ వారిద్దరి మేలు కోరేవాడు. కావున మీరు మీ మనోవాంఛలను అనుసరిస్తే న్యాయం చేయకపోవచ్చు.[2] మీరు మీ సాక్ష్యాన్ని వక్రీకరించినా, లేక దానిని నిరాకరించినా! నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَالْكِتٰبِ الَّذِيْ نَزَّلَ عَلٰى رَسُوْلِهٖ وَالْكِتٰبِ الَّذِيْۤ اَنْزَلَ مِنْ قَبْلُ ؕ وَمَنْ يَّكْفُرْ بِاللّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَكُتُبِهٖ وَرُسُلِهٖ وَالْيَوْمِ الْاٰخِرِ فَقَدْ ضَلَّ ضَلٰلًاۢ بَعِيْدًا ﴿١٣٦﴾

136. ఓ విశ్వాసులారా! అల్లాహ్‌ను, ఆయన సందేశహరుణ్ణి, ఆయన తన సందేశహరుని (ము'హమ్మద్)పై అవతరింపజేసిన గ్రంథాన్ని మరియు ఆయన ఇంతకు పూర్వం అవతరింపజేసిన గ్రంథాలన్నింటినీ విశ్వసించండి.[3] అల్లాహ్‌ను,

---

1. చూడండి, 47:38.

2. చూడండి. 5:8.

3. ఇంతకుపూర్వం అవతరింపజేయబడిన దివ్య గ్రంథాలను విశ్వసించడం అంటే, అల్లాహ్ (సు.తా.) తరఫునుండి అవతరింపజేయబడిన, తౌరాత్ మరియు ఇంజీల్ మొదలైన దివ్య గ్రంథాలలో మిగిలి ఉన్న సత్యాలను అన్నమాట. అంటే అల్లాహుతా'ఆలా తరఫునుండి అవతరింపజేయబడిఉన్న విషయాలను విశ్వసించడం. ఈ రోజు కేవలం ఈ దివ్యఖుర్ఆన్ తప్ప ఏ ఇతర దివ్యగ్రథం కూడా, అవతరింపజేయబడిన నిజరూపంలో లేదు. ఎందుకంటే ఆ మతపు ధర్మ వేత్తలు కాలక్రమేణా వాటిలో ఎన్నో హెచ్చుతగ్గులు చేస్తూ వచ్చారు. ఉదాహరణకు ఇప్పుడు వాడుకలో నున్న బైబిల్‌లో ఎన్నోసార్లు మార్పులు

www.Quranpdf.blogspot.in

ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, అంతిమదినాన్ని తిరస్కరించిన వాడు, వాస్తవానికి మార్గభ్రష్టుడై, మార్గ భ్రష్టత్వంలో చాలాదూరం పోయినట్లే!

إِنَّ الَّذِينَ آمَنُوا ثُمَّ كَفَرُوا ثُمَّ آمَنُوا ثُمَّ كَفَرُوا ثُمَّ ازْدَادُوا كُفْرًا لَّمْ يَكُنِ اللَّهُ لِيَغْفِرَ لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ سَبِيلًا ﴿١٣٧﴾

137. నిశ్చయంగా, ఎవరైతే విశ్వసించిన తరువాత తిరస్కరించి, మళ్ళీ విశ్వసించి, ఆ తరువాత తిరస్కరించి; ఆ తిరస్కారం లోనే పురోగమిస్తారో! అలాంటి వారిని అల్లాహ్ ఎన్నటికీ క్షమించడు. మరియు వారికి సన్మార్గం వైపునకు దారిచూపడు!

بَشِّرِ الْمُنَافِقِينَ بِأَنَّ لَهُمْ عَذَابًا أَلِيمًا ﴿١٣٨﴾

138. కపటవిశ్వాసులకు, నిశ్చయంగా! బాధాకరమైన శిక్షఉందని తెలుపు.

الَّذِينَ يَتَّخِذُونَ الْكَافِرِينَ أَوْلِيَاءَ مِن دُونِ الْمُؤْمِنِينَ ۚ أَيَبْتَغُونَ عِندَهُمُ الْعِزَّةَ فَإِنَّ الْعِزَّةَ لِلَّهِ جَمِيعًا ﴿١٣٩﴾

139. ఎవరైతే విశ్వాసులను వదలి సత్య తిరస్కారులను తమ స్నేహితులుగా చేసుకుంటున్నారో! అలాంటి వారు, వారి (అవిశ్వాసుల) నుండి, గౌరవాన్ని పొందగోరుతున్నారా? కానీ నిశ్చయంగా, గౌరవమంతా కేవలం అల్లాహ్‌కే చెందినది.[1]

وَقَدْ نَزَّلَ عَلَيْكُمْ فِي الْكِتَابِ أَنْ إِذَا سَمِعْتُمْ آيَاتِ اللَّهِ يُكْفَرُ بِهَا وَيُسْتَهْزَأُ بِهَا فَلَا تَقْعُدُوا مَعَهُمْ حَتَّىٰ يَخُوضُوا فِي حَدِيثٍ غَيْرِهِ ۚ إِنَّكُمْ إِذًا مِّثْلُهُمْ ۗ إِنَّ اللَّهَ جَامِعُ الْمُنَافِقِينَ وَالْكَافِرِينَ فِي جَهَنَّمَ جَمِيعًا ﴿١٤٠﴾

140. మరియు వాస్తవానికి, (అల్లాహ్) మీ కొరకు ఈ గ్రంథంలో (ఈ విధమైన ఆజ్ఞ) అవతరింపజేశాడు: "ఒకవేళ మీరు అల్లాహ్ సూక్తులను గురించి తిరస్కారాన్ని మరియు పరిహాసాన్ని వింటే! అలా చేసేవారు, (ఆ సంభాషణ వదలి) ఇతర సంభాషణ ప్రారంభించనంతవరకు మీరు వారితో కలిసి కూర్చోకండి!" అలా చేస్తే నిశ్చయంగా, మీరు కూడా వారిలాంటి వారే! నిశ్చయంగా,

చేశారు. ఇప్పుడు వాడకలో ఉన్న ఆధునిక బైబిల్‌లో చివరి మార్పు 1977 క్రీ.శకంలో చేశారు. అది (Revised) Authorized KJV అనబడుతుంది. ఇక్కడ సంబోధన, ఇప్పుడు వాడుకలో ఉన్న ఆ దివ్య గ్రంథాలలో మిగిలి ఉన్న సత్యాలను మాత్రమే సూచిస్తుంది. చూడండి, 3:3.

1. చూడండి, 35:10 మరియు 63:8.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ కపట విశ్వాసులను మరియు సత్య తిరస్కారులను, అందరినీ నరకంలో జమ చేస్తాడు.

الَّذِينَ يَتَرَبَّصُونَ بِكُمْ فَإِن كَانَ لَكُمْ فَتْحٌ مِّنَ
اللَّهِ قَالُوا أَلَمْ نَكُن مَّعَكُمْ وَإِن كَانَ لِلْكَافِرِينَ
نَصِيبٌ قَالُوا أَلَمْ نَسْتَحْوِذْ عَلَيْكُمْ وَنَمْنَعْكُم
مِّنَ الْمُؤْمِنِينَ فَاللَّهُ يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ الْقِيَامَةِ وَلَن
يَجْعَلَ اللَّهُ لِلْكَافِرِينَ عَلَى الْمُؤْمِنِينَ سَبِيلًا ﴿١٤١﴾

141. వారు (కపటవిశ్వాసులు) మీ విషయంలో నిరీక్షిస్తున్నారు. ఒకవేళ మీకు అల్లాహ్ తరఫునుండి. విజయం లభిస్తే! వారు (మీతో) అంటారు: "ఏమీ? మేము మీతో కలిసి లేమా?" కాని ఒకవేళ సత్యతిరస్కారులదే పైచేయి అయితే (వారితో) అంటారు: "ఏమీ? మీతో గెలిచే శక్తి మాకు లేక పోయిందా? అయినా మేము మిమ్మల్ని విశ్వాసుల నుండి కాపాడ లేదా?" కాని అల్లాహ్ పునరుత్థాన దినమున మీ మధ్య తీర్పుచేస్తాడు. మరియు అల్లాహ్! ఎన్నటికీ సత్య తిరస్కారులకు విశ్వాసులపై (విజయం పొందే) మార్గం చూపడు.[1]

إِنَّ الْمُنَافِقِينَ يُخَادِعُونَ اللَّهَ وَهُوَ خَادِعُهُمْ
وَإِذَا قَامُوا إِلَى الصَّلَاةِ قَامُوا كُسَالَىٰ يُرَاءُونَ
النَّاسَ وَلَا يَذْكُرُونَ اللَّهَ إِلَّا قَلِيلًا ﴿١٤٢﴾

142. నిశ్చయంగా, ఈ కపటవిశ్వాసులు అల్లాహ్‌ను మోసగించగోరుతున్నారు. కాని ఆయనే వారిని మోసంలో పడవేశాడు.[2] మరియు ఒకవేళ వారు నమా'జ్ కొరకు నిలిచినా శ్రద్ధాహీనులై కేవలం ప్రజలకు చూపటానికే నిలుస్తారు.[3] మరియు వారు అల్లాహ్‌ను స్మరించేది చాల తక్కువ!

مُّذَبْذَبِينَ بَيْنَ ذَٰلِكَ لَا إِلَىٰ هَٰؤُلَاءِ وَلَا إِلَىٰ
هَٰؤُلَاءِ وَمَن يُضْلِلِ اللَّهُ فَلَن تَجِدَ لَهُ سَبِيلًا ﴿١٤٣﴾

143. వారు (విశ్వాస-అవిశ్వాసాల) మధ్య ఊగిసలాడుతున్నారు. వారు పూర్తిగా ఇటు (విశ్వాసులు) కాకుండా, పూర్తిగా అటు (సత్యతిరస్కారులు) కాకుండా ఉన్నారు. మరియు ఎవడినైతే అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో పడవేస్తాడో అలాంటి వాడికి నీవు (సరైన) మార్గం చూపలేవు.[4]

---

1. చూడండి, 42:30.

2. చూడండి, 57:12-15.

3. కపటవిశ్వాసులకు 'ఇషా మరియు ఫజ్ర్ నమా'జ్‌లు చేయటం చాలా కఠినంగా ఉంటుంది, ('స'హీ'హ్ బు'ఖారీ). వారు ఇతరులకు చూపటానికి మరియు ముస్లింలను తమను గురించి అంధకారం (అయోమయం)లో ఉంచటానికే నమా'జ్‌లు చేస్తారు. వారు చేసే నమా'జ్‌లలో భయభక్తులు ఉండవు.

4. ఎవరైతే బుద్ధిపూర్వకంగా మార్గభ్రష్టత్వాన్ని, కుఫ్ర్ మరియు షిర్క్‌ను ఎన్నుకుంటారో! వారికి అల్లాహ్(సు.తా.)

www.Quranpdf.blogspot.in

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَتَّخِذُواْ ٱلْكَٰفِرِينَ أَوْلِيَآءَ مِن دُونِ ٱلْمُؤْمِنِينَ ۚ أَتُرِيدُونَ أَن تَجْعَلُواْ لِلَّهِ عَلَيْكُمْ سُلْطَٰنًا مُّبِينًا ﴿١٤٤﴾

144. ఓ విశ్వాసులారా! మీరు విశ్వాసులను వదలి సత్యతిరస్కారులను, మీ స్నేహితులుగా చేసుకోకండి. ఏమీ? మీరు, మీకే వ్యతిరేకంగా, అల్లాహ్‌కు స్పష్టమైన ప్రమాణం ఇవ్వదలచు కున్నారా?

إِنَّ ٱلْمُنَٰفِقِينَ فِى ٱلدَّرْكِ ٱلْأَسْفَلِ مِنَ ٱلنَّارِ وَلَن تَجِدَ لَهُمْ نَصِيرًا ﴿١٤٥﴾

145. నిశ్చయంగా, కపటవిశ్వాసులు నరకంలో అట్టడుగు అంతస్తులో పడి ఉంటారు.[1] మరియు వారికి సహాయంచేయగల వాడిని ఎవ్వడినీ నీవు పొందజాలవు.

إِلَّا ٱلَّذِينَ تَابُواْ وَأَصْلَحُواْ وَٱعْتَصَمُواْ بِٱللَّهِ وَأَخْلَصُواْ دِينَهُمْ لِلَّهِ فَأُوْلَٰٓئِكَ مَعَ ٱلْمُؤْمِنِينَ ۖ وَسَوْفَ يُؤْتِ ٱللَّهُ ٱلْمُؤْمِنِينَ أَجْرًا عَظِيمًا ﴿١٤٦﴾

146. కాని ఎవరైతే, పశ్చాత్తాపపడి, తమను తాము సంస్కరించుకొని, అల్లాహ్‌ను గట్టిగా నమ్ముకొని తమ ధర్మాన్ని (భక్తిని) కేవలం అల్లాహ్ కొరకే ప్రత్యేకించు కుంటారో, అలాంటి వారే విశ్వాసులతో కలిసిమెలసి ఉంటారు.[2] మరియు త్వరలోనే అల్లాహ్ విశ్వాసులందరికీ గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించగలడు.

مَّا يَفْعَلُ ٱللَّهُ بِعَذَابِكُمْ إِن شَكَرْتُمْ وَءَامَنتُمْ ۚ وَكَانَ ٱللَّهُ شَاكِرًا عَلِيمًا ﴿١٤٧﴾

147. మీరు కృతజ్ఞులై, విశ్వాసులై ఉంటే అల్లాహ్ మిమ్మల్ని నిష్కారణంగా ఎందుకు శిక్షిస్తాడు? మరియు అల్లాహ్ కృతజ్ఞతలను ఆమోదించేవాడు,[3] సర్వజ్ఞుడు.

సన్మార్గం వైపుకు మార్గదర్శకత్వం చేయడు. ఎందు కంటే అల్లాహుతా'ఆలా మానవులకు మరియు జిన్నాతులకు విచక్షణా బుద్ధినిచ్చాడు. ప్రవక్తల ద్వారా మరియు దివ్యగ్రంథాల ద్వారా వారి వద్దకు మార్గదర్శకత్వాన్ని పంపాడు. అయినా వారు తమ తలబిరుసుతనంతో షై'తాన్ వలలో పడిపోయి, షై'తాన్ అడుగు జాడలలో నడుస్తున్నారు. అల్లాహ్ (సు.తా.)కు జరిగిపోయింది, జరగనున్నది అంతాతెలుసు. అల్లాహుతా'ఆలా 'ఆలిముల్ 'గైబ్. దుష్టులు సన్మార్గం వైపునకు రారని అల్లాహ్(సు.తా.)కు తెలుసు కాబట్టి, వారిని మార్గభ్రష్టత్వంలో పడిఉండనిస్తాడే కానీ, వారిని బలవంతంగా మార్గభ్రష్టత్వంలోకి త్రోయడు.

1. నరకంలో అన్నిటికంటే క్రింది అంతస్తు అల్-హావియహ్ అనబడుతుంది.

2. మరియు ఏ కపటవిశ్వాసి అయితే పశ్చాత్తాపపడి తనను తాను సవరించుకొని అల్లాహ్ (సు.తా.)నే గట్టిగా విశ్వసించి తన భక్తిని కేవలం అల్లాహ్ (సు.తా.)కే ప్రత్యేకించుకుంటాడో అట్టివాడు స్వర్గంలో విశ్వాసులతో కలసి ఉంటాడు.

3. షాకిరన్ (అష్-షకూరు): Approving or Rewarding or Forgiving much or largely. అంటే **కృతజ్ఞతలను ఆమోదించే**, అంగీకరించే, ఆదరించే, విలువనిచ్చే వాడు. తన దాసుల మంచి కార్యాలకు అమితంగా ప్రతిఫలమిచ్చే వాడు. All-Appreciative, యోగ్యతను గుర్తించే వాడు. చూడండి, 2:158.

www.Quranpdf.blogspot.in

لَا يُحِبُّ اللّٰهُ الْجَهْرَ بِالسُّوْٓءِ مِنَ الْقَوْلِ اِلَّا
مَنْ ظُلِمَ ۭ وَكَانَ اللّٰهُ سَمِيْعًا عَلِيْمًا ١٤٨

148. (*) అన్యాయానికి గురిఅయిన వాడు తప్ప! చెడును బహిరంగంగా పలుకటాన్ని అల్లాహ్ ఇష్టపడడు.[1] మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

اِنْ تُبْدُوْا خَيْرًا اَوْ تُخْفُوْهُ اَوْ تَعْفُوْا عَنْ سُوْۗءٍ فَاِنَّ
اللّٰهَ كَانَ عَفُوًّا قَدِيْرًا ١٤٩

149. మీరు మేలును బహిరంగంగా చెప్పినా లేక దానిని దాచినా![2] లేక చెడును క్షమించినా! నిశ్చయంగా, అల్లాహ్ మన్నించే వాడు,[3] సర్వసమర్థుడు.

اِنَّ الَّذِيْنَ يَكْفُرُوْنَ بِاللّٰهِ وَرُسُلِهٖ وَيُرِيْدُوْنَ
اَنْ يُّفَرِّقُوْا بَيْنَ اللّٰهِ وَرُسُلِهٖ وَيَقُوْلُوْنَ نُؤْمِنُ
بِبَعْضٍ وَّنَكْفُرُ بِبَعْضٍ ۙ وَّيُرِيْدُوْنَ اَنْ
يَّتَّخِذُوْا بَيْنَ ذٰلِكَ سَبِيْلًا ١٥٠

150. నిశ్చయంగా, అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను తిరస్కరించే వారూ మరియు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తల మధ్య భేదభావం చూపగోరే వారూ (అంటే అల్లాహ్‌ను విశ్వసించి, ప్రవక్తలను తిరస్కరించేవారూ) మరియు: ''మేము కొందరు ప్రవక్తలను విశ్వసిస్తాము, మరి కొందరిని తిరస్కరిస్తాము.'' అని అనే వారూ మరియు (విశ్వాస-అవిశ్వాసాలకు) మధ్య మార్గాన్ని కల్పించగోరే వారూ -

اُولٰۗىِٕكَ هُمُ الْكٰفِرُوْنَ حَقًّا ۚ وَاَعْتَدْنَا لِلْكٰفِرِيْنَ
عَذَابًا مُّهِيْنًا ١٥١

151. ఇలాంటి వారే - నిస్సందేహంగా సత్య తిరస్కారులు. మరియు సత్య తిరస్కారుల కొరకు మేము అవమానకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

وَالَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ وَلَمْ يُفَرِّقُوْا بَيْنَ اَحَدٍ
مِّنْهُمْ اُولٰۗىِٕكَ سَوْفَ يُؤْتِيْهِمْ اُجُوْرَهُمْ ۭ وَكَانَ اللّٰهُ
غَفُوْرًا رَّحِيْمًا ١٥٢

152. మరియు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలందరినీ విశ్వసిస్తూ, వారి (ప్రవక్తల) మధ్య భేదభావాలు చూపని వారికి ఆయన (అల్లాహ్) వారి ప్రతిఫలాన్ని తప్పక

---

1. మీరు మానవులలో ఏదైనా చెడును చూస్తే దానిని ఇతరులకు ప్రకటించకండి. కాని ఏకాంతంలో వారిని బోధించటానికి ప్రయత్నించండి.

2. ఒకడు చేసిన చెడు లేక కీడుకు - తనకు జరిగిన దానికి - సరిసమానంగా ప్రతీకారం తీసుకోవటానికి షరీయత్‌లో అనుమతి ఉంది. కానీ తనకు జరిగిన చెడు లేక కీడును క్షమించటం ఎక్కువగా ఆమోదించబడింది. (స. ముస్లిం, హ.నం. 4587). చూడండి, 42:40.

3. అఫువ్వున్ (అల్-అఫువ్వు): Pardoning, మన్నించే, క్షమించేవాడు. చూడండి, 2:52. వ్యాఖ్యానం 1.

www.Quranpdf.blogspot.in

ప్రసాదించగలడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يَسْـَٔلُكَ أَهْلُ الْكِتٰبِ أَنْ تُنَزِّلَ عَلَيْهِمْ كِتٰبًا مِّنَ
السَّمَآءِ فَقَدْ سَأَلُوا مُوسٰىٓ أَكْبَرَ مِنْ ذٰلِكَ فَقَالُوٓا
أَرِنَا اللّٰهَ جَهْرَةً فَأَخَذَتْهُمُ الصّٰعِقَةُ بِظُلْمِهِمْ ۚ
ثُمَّ اتَّخَذُوا الْعِجْلَ مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُمُ
الْبَيِّنٰتُ فَعَفَوْنَا عَنْ ذٰلِكَ ۚ وَءَاتَيْنَا مُوسٰى
سُلْطٰنًا مُّبِينًا ﴿١٥٣﴾

153. (ఓ ప్రవక్తా!) గ్రంథప్రజలు నిన్ను ఆకాశం నుండి వారిపై ఒక గ్రంథాన్ని అవతరింపజేయమని, అడుగుతున్నారని (ఆశ్చర్యపడకు). వాస్తవానికి, వారు మూసాను ఇంతకంటే దారుణమైన దానిని కోరుతూ: ''అల్లాహ్‌ను మాకు ప్రత్యక్షంగా చూపించు!'' అని అడిగారు. అప్పుడు వారి దుర్మార్గానికి ఫలితంగా వారిపై పిడుగు విరుచుకుపడింది.[1] స్పష్టమైన సూచనలు లభించిన తరువాతనే వారు ఆవుదూడను (ఆరాధ్య దైవంగా) చేసుకున్నారు. అయినా దానికి మేము వారిని క్షమించాము. మరియు మూసాకు మేము స్పష్టమైన అధికారమిచ్చాము.

وَرَفَعْنَا فَوْقَهُمُ الطُّورَ بِمِيثٰقِهِمْ وَقُلْنَا لَهُمُ
ادْخُلُوا الْبَابَ سُجَّدًا وَقُلْنَا لَهُمْ لَا تَعْدُوا فِى
السَّبْتِ وَأَخَذْنَا مِنْهُمْ مِّيثٰقًا غَلِيظًا ﴿١٥٤﴾

154. మరియు మేము వారిపై 'తూర్ పర్వతాన్ని ఎత్తి ప్రమాణం తీసుకున్నాము. మేము వారితో: ''సాష్టాంగపడుతూ (వంగుతూ) ద్వారంలో ప్రవేశించండి.'' అని అన్నాము.[2] మరియు: ''శనివారపు (సబ్త్) శాసనాన్ని ఉల్లంఘించకండి.'' అని కూడా వారితో అన్నాము. మరియు మేము వారితో దృఢమైన ప్రమాణం కూడా తీసుకున్నాము.[3]

فَبِمَا نَقْضِهِمْ مِّيثٰقَهُمْ وَكُفْرِهِمْ بِـَٔايٰتِ اللّٰهِ
وَقَتْلِهِمُ الْأَنۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ وَقَوْلِهِمْ قُلُوبُنَا غُلْفٌ ۚ
بَلْ طَبَعَ اللّٰهُ عَلَيْهَا بِكُفْرِهِمْ فَلَا يُؤْمِنُونَ
إِلَّا قَلِيلًا ﴿١٥٥﴾

155. కాని వారు తాము చేసిన ప్రమాణాలను భంగంచేయటం వలన మరియు అల్లాహ్ సూక్తులను తిరస్కరించటం వలన మరియు ప్రవక్తలను అన్యాయంగా చంపటం వలన! మరియు: ''మా హృదయాలు పొరలతో

---

1. చూడండి, 2:55.

2. చూడండి, 2:58-59.

3. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 615.

www.Quranpdf.blogspot.in

కప్పబడి ఉన్నాయి.''[1] అని అనటం వలన (మేము వారిని శిక్షించాము). అంతేకాదు, వారి సత్యతిరస్కారం వలన, అల్లాహ్ వారి హృదయాలపై ముద్రవేసి ఉన్నాడు; కాబట్టి వారు విశ్వసించినా కొంత మాత్రమే!

وَبِكُفْرِهِمْ وَقَوْلِهِمْ عَلَىٰ مَرْيَمَ بُهْتَانًا عَظِيمًا ﴿١٥٦﴾

156. మరియు వారి సత్యతిరస్కారం వలన మరియు వారు మర్యమ్‌పై మోపిన మహా అపనిందవలన;[2]

وَقَوْلِهِمْ إِنَّا قَتَلْنَا الْمَسِيحَ عِيسَى ابْنَ مَرْيَمَ رَسُولَ اللَّهِ وَمَا قَتَلُوهُ وَمَا صَلَبُوهُ وَلَٰكِن شُبِّهَ لَهُمْ ۚ وَإِنَّ الَّذِينَ اخْتَلَفُوا فِيهِ لَفِي شَكٍّ مِّنْهُ ۚ مَا لَهُم بِهِ مِنْ عِلْمٍ إِلَّا اتِّبَاعَ الظَّنِّ ۚ وَمَا قَتَلُوهُ يَقِينًا ﴿١٥٧﴾

157. మరియు వారు: ''నిశ్చయంగా, మేము అల్లాహ్ యొక్క సందేశహరుడు, మర్యమ్ కుమారుడైన, 'ఈసా మసీ'హ్ (ఏసు క్రీస్తు)ను చంపాము.'' అని అన్నందుకు.[3] మరియు వారు అతనిని చంపనూ లేదు మరియు శిలువపై ఎక్కించనూ లేదు, కాని, వారు భ్రమకు గురిచేయబడ్డారు.[4] నిశ్చయంగా, ఈ విషయాన్ని గురించి అభిప్రాయభేదం ఉన్నవారు దీనిని గురించి సంశయగ్రస్తులై ఉన్నారు. ఈ విషయం గురించి వారికి నిశ్చితజ్ఞానం లేదు. వారు కేవలం ఊహనే అనుసరిస్తున్నారు. నిశ్చయంగా, వారు అతనిని చంపలేదు.

بَل رَّفَعَهُ اللَّهُ إِلَيْهِ ۚ وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا ﴿١٥٨﴾

158. వాస్తవానికి, అల్లాహ్ అతనిని ('ఈసాను) తన వైపునకు ఎత్తుకున్నాడు.[5] మరియు అల్లాహ్

---

1. చూడండి, 2:88.

2. అంటే యూసుఫ్ సజ్జార్ అనే వ్యక్తితో ఆమె (మర్యమ్) సంబంధముందని యూదులు మోపిన అపనింద.

3. చూడండి, 3:55.

4. అంటే 'ఈసా మసీ'హ్(ఏసు క్రీస్తు)వలే కనిపించిన మరొక వ్యక్తిని సిలువపై ఎక్కించారు. (నోబుల్ ఖుర్ఆన్)

5. చూడండి, 3:55. అల్లాహ్ (సు.తా.), 'ఈసా('అ.స.)ను సజీవునిగా, అతని శరీరంతో సహా, పైకి లేపుకున్నాడు. పునరుత్థానదినానికి దగ్గరి రోజులలో, 'ఈసా('అ.స.) దమిష్క్ (Damascus)లో తూర్పుదిక్కు మనారహ్ దగ్గర ఫజ్ర్ నమా'జ్ అఖామత్ సమయంలో ఆకాశం నుండి భూమిపైకి పంపబడుతారు. అతను పందిని చంపుతారు, సిలువను విరిచేస్తారు, జి'జ్‌యాను తొలగిస్తారు. ప్రజలందరూ ముస్లింలవుతారు. దజ్జాల్‌ను అతనే సంహరిస్తారు. యఅ'జూజ్, మఅ'జూజ్‌లు కూడా అతని ప్రార్థన వలననే చంపబడుతారు. ఈ పై విషయాలన్నీ ప్రముఖ 'హదీస్' ఉల్లేఖకులు

www.Quranpdf.blogspot.in

సర్వశక్తి సంపన్నుడు, మహా వివేకవంతుడు.

159. మరియు గ్రంథ ప్రజల్లో ఎవడు కూడా అతనిని ('ఈసాను), అతని మరణానికి పూర్వం[1] (అతను, అల్లాహ్ యొక్క సందేశహరుడు మరియు ఒక మానవుడని), విశ్వసించకుండా ఉండడు. మరియు పునరుత్థానదినమున అతను ('ఈసా) వారిపై సాక్షిగా ఉంటాడు.[2]

وَإِن مِّنْ أَهْلِ ٱلْكِتَٰبِ إِلَّا لَيُؤْمِنَنَّ بِهِۦ قَبْلَ مَوْتِهِۦ ۖ وَيَوْمَ ٱلْقِيَٰمَةِ يَكُونُ عَلَيْهِمْ شَهِيدًا ﴿١٥٩﴾

160. యూదులకు వారు చేసిన ఘోర దుర్మార్గాలకు ఫలితంగానూ మరియు వారు, అనేకులను అల్లాహ్ మార్గంపై నడువకుండా ఆటంకపరుస్తూ ఉన్నందువలననూ, మేము ధర్మసమ్మతమైన అనేక పరిశుద్ధ వస్తువులను వారికి నిషేధించాము;[3]

فَبِظُلْمٍ مِّنَ ٱلَّذِينَ هَادُوا۟ حَرَّمْنَا عَلَيْهِمْ طَيِّبَٰتٍ أُحِلَّتْ لَهُمْ وَبِصَدِّهِمْ عَن سَبِيلِ ٱللَّهِ كَثِيرًا ﴿١٦٠﴾

161. మరియు వాస్తవానికి, వారికి నిషేధింపబడినా; వారు వడ్డీని తీసుకోవటం వలననూ మరియు వారు అధర్మంగా ఇతరుల సొమ్మును తినటం వలననూ. మరియు వారిలో అవిశ్వాసులైన వారికొరకు మేము బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

وَأَخْذِهِمُ ٱلرِّبَوٰا۟ وَقَدْ نُهُوا۟ عَنْهُ وَأَكْلِهِمْ أَمْوَٰلَ ٱلنَّاسِ بِٱلْبَٰطِلِ ۚ وَأَعْتَدْنَا لِلْكَٰفِرِينَ مِنْهُمْ عَذَابًا أَلِيمًا ﴿١٦١﴾

చెప్పినవే. వారిలో అబూహురైరా, 'అబ్దుల్లాహ్ బిన్-మస్'ఊద్, 'ఉస్మాన్ బిన్-అబీ అల్-'ఆస్, అబూ ఉమామ, నవ్వాస్ బిన్-సమ్'ఆన్ మరియు అబ్దుల్లాహ్ బిన్-'ఉమ్రూ బిన్ అల్-'ఆస్ (ర'ది.'అన్హుమ్) మొదలైన వారున్నారు. వీటిని లిఖించినవారిలో బు'ఖారి, ముస్లిం మరియు ఇతర ఎంతో మంది 'హదీస్'వేత్తలు ఉన్నారు. (ఇబ్నె-కసీ'ర్).

1. ఇక్కడ 'ఈసా ('అ.స.) యొక్క మరణం అంటే, అతను మరల భూమి మీదికి పునరుత్థానదినానికి దగ్గరి రోజులలో పంపబడి, పైన వివరించిన విషయాలన్నీ జరిగి, అతని సహజ మరణానికి ముందు, అని అర్థం. (ము'హమ్మద్ జూనాగఢి)

దీని మరొక తాత్పర్యంలో: "ఆ యూదుని లేక క్రైస్తవుని మరణసమయంలో అంటే, ఆత్మ (ప్రాణం) తీసే దైవదూత వచ్చినప్పుడు అతడు (ఆ యూదుడు లేక క్రైస్తవుడు): 'ఈసా ('అ.స.), అల్లాహ్ (సు.తా.) యొక్క దాసుడు మరియు ఆయన సందేశహరుడు అని విశ్వసిస్తాడు. కానీ ఆ విశ్వాసం అతనికి ప్రయోజనకరం కాజాలదు." అని, వ్యాఖ్యానించారు.

2. ఈ సాక్ష్యం 'ఈసా ('అ.స.)ను, అల్లాహ్ (సు.తా.) సజీవునిగా తనవైపునకు లేపుకొనక ముందటి విషయాలగురించి ఉంటుంది. చూడండి, 5:117, (ము'హమ్మద్ జూనాగఢి).

3. చూడండి, 6:146 మరియు 3: 93.

www.Quranpdf.blogspot.in

162. కాని వారిలో పరిపూర్ణమైన జ్ఞానం గలవారు మరియు విశ్వాసులైన వారు,[1] నీపై అవతరింపజేయబడిన దానిని మరియు నీకు పూర్వం అవతరింపజేయబడిన వాటిని విశ్వసిస్తారు. వారు నమా'జ్ విధిగా సలుపుతారు మరియు విధిదానం ('జకాత్) చెల్లిస్తారు మరియు అల్లాహ్ యందు మరియు అంతిమ దినమునందు విశ్వాసం కలిగి ఉంటారు; ఇలాంటి వారికి మేము గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాము. (1/8)

لَٰكِنِ الرَّٰسِخُونَ فِي الْعِلْمِ مِنْهُمْ وَالْمُؤْمِنُونَ يُؤْمِنُونَ بِمَا أُنزِلَ إِلَيْكَ وَمَا أُنزِلَ مِن قَبْلِكَ وَالْمُقِيمِينَ الصَّلَوٰةَ وَالْمُؤْتُونَ الزَّكَوٰةَ وَالْمُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ أُولَٰٓئِكَ سَنُؤْتِيهِمْ أَجْرًا عَظِيمًا ﴿١٦٢﴾

163. * (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా, మేము నూ'హ్‌కు మరియు అతని తర్వాత వచ్చిన ప్రవక్తలకు సందేశం (వ'హీ) పంపినట్లు, నీకు కూడా సందేశం పంపాము. మరియు మేము ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్, య'అఖూబ్‌లకు మరియు అతని సంతతివారికి మరియు 'ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్ మరియు సులైమాన్‌లకు కూడా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము.[2] మరియు మేము దావూద్‌కు 'జబూర్[3] గ్రంథాన్ని ప్రసాదించాము.

إِنَّآ أَوْحَيْنَآ إِلَيْكَ كَمَآ أَوْحَيْنَآ إِلَىٰ نُوحٍ وَالنَّبِيِّـۧنَ مِنۢ بَعْدِهِۦ ۚ وَأَوْحَيْنَآ إِلَىٰٓ إِبْرَٰهِيمَ وَإِسْمَٰعِيلَ وَإِسْحَٰقَ وَيَعْقُوبَ وَالْأَسْبَاطِ وَعِيسَىٰ وَأَيُّوبَ وَيُونُسَ وَهَٰرُونَ وَسُلَيْمَٰنَ ۚ وَءَاتَيْنَا دَاوُۥدَ زَبُورًا ﴿١٦٣﴾

164. మరియు వాస్తవంగా, మేము పంపిన ప్రవక్తలలో కొందరి గాథలను నీకు తెలిపాము మరియు ఇతర ప్రవక్తలను గురించి మేము నీకు తెలుపలేదు.[4] మరియు అల్లాహ్ మూసాతో

وَرُسُلًا قَدْ قَصَصْنَٰهُمْ عَلَيْكَ مِن قَبْلُ وَرُسُلًا لَّمْ نَقْصُصْهُمْ عَلَيْكَ ۚ وَكَلَّمَ اللَّهُ مُوسَىٰ تَكْلِيمًا ﴿١٦٤﴾

1. ఇక్కడ సూచించబడిన వారు 'అబ్దుల్లాహ్ బిన్-సల్లామ్ మరియు ఇతర యూదులు (ర'ది.'అన్హుమ్), ఎవరైతే ఇస్లాం స్వీకరించారో!
2. ఇబ్నె 'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం: ''కొందరు (యూదులు) మూసా ('అ.స.) తరువాత ఎవరిపై కూడా దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడలేదు.'' అని అన్నారు. దానికి సమాధానంగా ఈ ఆయత్ అవతరింపజేయబడింది. (ఇబ్నె-కసీ'ర్)
3. 'జబూర్ (కీర్తనలు / Psalms): దావూద్ ('అ.స.)కు ఇవ్వబడిన గ్రంథం.
4. ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన ప్రవక్తలు కేవలం 25 మంది మాత్రమే. వారు:1) ఆదమ్, 2) ఇద్రీస్, 3) నూ'హ్, 4) హూద్, 5) 'సాలి'హ్, 6) ఇబ్రాహీమ్, 7) లూ'త్, 8) ఇస్మా'ఈల్, 9) ఇస్'హాఖ్, 10) య'అఖూబ్, 11) యూసుఫ్, 12) అయూబ్, 13) యూనుస్, 14) షు'ఐబ్, 15) మూసా, 16) హారూన్, 17) ఇల్యాస్, 18) అల్-యస'అ, 19) జు'ల్-కిఫ్ల్, 20) దావూద్,

www.Quranpdf.blogspot.in

నేరుగా మాట్లాడాడు.

رُسُلًا مُّبَشِّرِينَ وَمُنذِرِينَ لِئَلَّا يَكُونَ لِلنَّاسِ عَلَى اللَّهِ حُجَّةٌۢ بَعْدَ الرُّسُلِ ۚ وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا ١٦٥

165. (మేము) ప్రవక్తలను శుభవార్తలు ఇచ్చేవారిగా మరియు హెచ్చరికలు చేసే వారిగా పంపాము.[1] ప్రవక్తల (ఆగమనం) తరువాత, అల్లాహ్‌కు ప్రతికూలంగా వాదించటానికి, ప్రజలకు ఏ సాకూ మిగలకూడదని![2] మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

لَّٰكِنِ اللَّهُ يَشْهَدُ بِمَا أَنزَلَ إِلَيْكَ ۖ أَنزَلَهُۥ بِعِلْمِهِۦ ۖ وَالْمَلَٰٓئِكَةُ يَشْهَدُونَ ۚ وَكَفَىٰ بِاللَّهِ شَهِيدًا ١٦٦

166. కాని (ఓ ప్రవక్తా!) అల్లాహ్ నీపై అవతరింపజేసిన దానికి (ఖుర్ఆనుకు) సాక్ష్యమిస్తున్నాడు. ఆయన దానిని తన జ్ఞానంతో అవతరింపజేశాడు. మరియు దేవదూతలు కూడా దీనికి సాక్ష్యమిస్తున్నారు. మరియు ఉత్తమ సాక్షిగా అల్లాహ్‌యే చాలు.

إِنَّ الَّذِينَ كَفَرُوا وَصَدُّوا عَن سَبِيلِ اللَّهِ قَدْ ضَلُّوا ضَلَٰلًۢا بَعِيدًا ١٦٧

167. నిశ్చయంగా, ఎవరైతే సత్య తిరస్కారులై, ఇతరులను అల్లాహ్ మార్గం వైపుకు రాకుండా నిరోధిస్తున్నారో వాస్తవానికి వారు మార్గభ్రష్టులై, మార్గ భ్రష్టత్వంలో చాలాదూరం వెళ్ళిపోయారు!

إِنَّ الَّذِينَ كَفَرُوا وَظَلَمُوا لَمْ يَكُنِ اللَّهُ لِيَغْفِرَ لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ طَرِيقًا ١٦٨

168. నిశ్చయంగా ఎవరైతే సత్య తిరస్కారులై, అక్రమానికి పాల్పడతారో, వారిని అల్లాహ్ ఏ మాత్రమూ క్షమించడూ మరియు వారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వమూ చేయడు.

إِلَّا طَرِيقَ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۚ وَكَانَ ذَٰلِكَ

169. వారికి కేవలం నరక మార్గం మాత్రమే

21) సులైమాన్, 22) జ'కరియ్యా, 23) య'హ్యా, 24) 'ఈసా మరియు 25) ము'హమ్మద్ 'సలవాతుల్లాహి వ సలాముహు 'అలైహి వ 'అలైహిమ్ అజ్మ'ఈన్. ఇక మొత్తం ఎంతమంది ప్రవక్తలు వచ్చారో అల్లాహుతా'ఆలాకే తెలుసు. ము'హమ్మద్ ('స'అస) తరువాత మాత్రం ఏ ప్రవక్త రాడు. ఎవడైనా తాను ప్రవక్తనని ప్రకటించుకున్నా, అతడూ, అతనిని అనుసరించే వారూ మరియు అలాంటి వానిని ప్రవక్త అని నమ్మేవారూ అందరూ అసత్యవాదులే! అలాంటి వారు ముస్లింలు కారు. ఉదా: బహాయీలు, మీర్జాయీలు, ఖాదియానీలు మొదలైనవారు.

1. విశ్వాసులకు స్వర్గపు శుభవార్తనివ్వటానికి మరియు అవిశ్వాసులకు నరకాన్ని గురించి హెచ్చరించటానికి.

2. చూడండి, 20:134.

www.Quranpdf.blogspot.in

عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿١٦٩﴾

చూపుతాడు. అందులో వారు శాశ్వతంగా కలకాలం ఉంటారు. మరియు ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.

يٰۤاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الرَّسُوْلُ بِالْحَقِّ مِنْ رَّبِّكُمْ فَاٰمِنُوْا خَيْرًا لَّكُمْ ؕ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿١٧٠﴾

170. ఓ మానవులారా! వాస్తవంగా మీ ప్రభువు తరఫునుండి, సత్యాన్ని తీసుకొని మీ వద్దకు ఈ సందేశహరుడు వచ్చివున్నాడు, కావున అతని మీద విశ్వాసం కలిగి ఉండండి, ఇదే మీకు మేలైనది. మరియు మీరు గనక తిరస్కరిస్తే! నిశ్చయంగా భూమ్యాకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌కే చెందినదని తెలుసుకోండి.[1] మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

يٰۤاَهْلَ الْكِتٰبِ لَا تَغْلُوْا فِىْ دِيْنِكُمْ وَلَا تَقُوْلُوْا عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ؕ اِنَّمَا الْمَسِيْحُ عِيْسَى ابْنُ مَرْيَمَ رَسُوْلُ اللّٰهِ وَكَلِمَتُهٗ ۚ اَلْقٰهَاۤ اِلٰى مَرْيَمَ وَرُوْحٌ مِّنْهُ ؗ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ۚ وَلَا تَقُوْلُوْا ثَلٰثَةٌ ؕ اِنْتَهُوْا خَيْرًا لَّكُمْ ؕ اِنَّمَا اللّٰهُ اِلٰهٌ وَّاحِدٌ ؕ سُبْحٰنَهٗۤ اَنْ يَّكُوْنَ لَهٗ وَلَدٌ ۘ لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿١٧١﴾

171. ఓ గ్రంథప్రజలారా! మీరు మీ ధర్మవిషయంలో హద్దులు మీరి ప్రవర్తించ కండి.[2] మరియు అల్లాహ్‌ను గురించి సత్యం తప్ప వేరేమాట పలుకకండి. నిశ్చయంగా మర్యమ్ కుమారుడైన 'ఈసా మసీ'హ్ (ఏసు క్రీస్తు), అల్లాహ్ యొక్క సందేశహరుడు మరియు ఆయన (అల్లాహ్) మర్యమ్ వైపునకు పంపిన, ఆయన (అల్లాహ్) యొక్క ఆజ్ఞ (కలిమ)[3] మరియు ఆయన (అల్లాహ్) తరఫునుండి వచ్చిన ఒక ఆత్మ (రూ'హ్). కావున మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించండి. మరియు (ఆరాధ్య దైవాలు): "ముగ్గురు!" అని అనకండి.[4]

---

1. చూడండి, 14:8.

2. 'గులువ్వున్: అంటే అతిగా ప్రవర్తించటం. అంటే ఇక్కడ క్రైస్తవులు 'ఈసా('అ.స.)కు మరియు అతని తల్లికి అంటగట్టిన స్థానం. వారు ఆ ఇద్దరికి దైవత్వపు స్థానం అంటగట్టి వారిని ఆరాధించసాగారు. చూడండి, 9:31.

3. కలిమతుల్లాహ్: అల్లాహ్ (సు.తా.) యొక్క మాట, పదం, సంకేతం, ఉత్తరువు లేక ఆజ్ఞ. అంటే అల్లాహుతా'ఆలా ఏదైనా చేయదలుచుకుంటే దానిని: "అయిపో" (కున్)! అని ఆజ్ఞ ఇస్తాడు. అంతే అది అయిపోతుంది (ఫ యకూన్). చూడండి, 3:45.

4. క్రైస్తవులలో కొందరు 'ఈసా('అ.స.) స్వయంగా దేవుడే అంటారు. మరికొందరు అతనిని దేవుని కుమారుడు అంటారు. ఇంకా కొందరు ముగ్గురు దైవాలున్నారంటారు. ఆ ముగ్గురు అల్లాహ్ (సు.తా.), జిబ్రీల్ మరియు 'ఈసా ('అలైహిస్ స.) అని అంటారు. ఇది మానుకొనండని అల్లాహుతా'ఆలా ఆజ్ఞాపిస్తున్నాడు.

www.Quranpdf.blogspot.in

అది మానుకోండి, మీకే మేలైనది! నిశ్చయంగా, అల్లాహ్ ఒక్కడే ఆరాధ్య దైవం. ఆయనకు కొడుకు ఉన్నాడనే విషయానికి ఆయన అతీతుడు. ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకే చెందుతుంది. మరియు కార్య కర్తగా అల్లాహ్ మాత్రమే చాలు.

172. తాను, అల్లాహ్‌కు దాసుడననే విషయాన్ని మసీ'హ్ (క్రీస్తు) ఎన్నడూ ఉపేక్షించ లేదు. మరియు ఆయన (అల్లాహ్)కు సన్నిహితంగా ఉండే దేవదూతలు కూడాను. మరియు ఎవరు ఆయన (అల్లాహ్) దాస్యాన్ని ఉపేక్షించి, గర్వం ప్రదర్శిస్తారో వారందరినీ ఆయన తనముందు సమావేశపరుస్తాడు.

لَنْ يَّسْتَنْكِفَ الْمَسِيْحُ اَنْ يَّكُوْنَ عَبْدًا لِّلّٰهِ وَلَا الْمَلٰٓئِكَةُ الْمُقَرَّبُوْنَ ؕ وَمَنْ يَّسْتَنْكِفْ عَنْ عِبَادَتِهٖ وَيَسْتَكْبِرْ فَسَيَحْشُرُهُمْ اِلَيْهِ جَمِيْعًا ﴿۱۷۲﴾

173. కానీ, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, వారికి ఆయన వారి ప్రతిఫలాన్ని పూర్తిగా ప్రసాదిస్తాడు మరియు తన అనుగ్రహంతో మరింత అధికంగా ఇస్తాడు. ఇక ఆయనను నిరాకరించి, గర్వం వహించే వారికి బాధాకరమైన శిక్ష విధిస్తాడు;[1] మరియు వారు తమకొరకు - అల్లాహ్ తప్ప - ఇతర రక్షించేవాడిని గానీ, సహాయపడే వాడిని గానీ పొందలేరు.

فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ اُجُوْرَهُمْ وَيَزِيْدُهُمْ مِّنْ فَضْلِهٖ ۚ وَاَمَّا الَّذِيْنَ اسْتَنْكَفُوْا وَاسْتَكْبَرُوْا فَيُعَذِّبُهُمْ عَذَابًا اَلِيْمًا ۙ وَّلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ﴿۱۷۳﴾

174. ఓ మానవులారా! మీ ప్రభువు నుండి మీకు స్పష్టమైన నిదర్శనం వచ్చింది. మరియు మేము మీపై స్పష్టమైన జ్యోతిని (ఈ ఖుర్ఆన్‌ను) అవతరింపజేశాము.

يٰۤاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمْ بُرْهَانٌ مِّنْ رَّبِّكُمْ وَاَنْزَلْنَاۤ اِلَيْكُمْ نُوْرًا مُّبِيْنًا ﴿۱۷۴﴾

175. కావున ఎవరు అల్లాహ్‌ను విశ్వసించి, ఆయననే దృఢంగా నమ్ముకుంటారో, వారిని ఆయన తన కారుణ్యానికి మరియు అనుగ్రహానికి పాత్రులుగా చేసుకొని తనవద్దకు చేరే ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَاعْتَصَمُوْا بِهٖ فَسَيُدْخِلُهُمْ فِىْ رَحْمَةٍ مِّنْهُ وَفَضْلٍ ۙ وَّيَهْدِيْهِمْ اِلَيْهِ صِرَاطًا مُّسْتَقِيْمًا ﴿۱۷۵﴾

---

1. చూడండి, 40:60.

www.Quranpdf.blogspot.in

يَسْتَفْتُونَكَ قُلِ اللَّهُ يُفْتِيكُمْ فِي الْكَلَالَةِ ۚ إِنِ
امْرُؤٌا هَلَكَ لَيْسَ لَهُ وَلَدٌ وَلَهُ أُخْتٌ فَلَهَا
نِصْفُ مَا تَرَكَ ۚ وَهُوَ يَرِثُهَا إِن لَّمْ يَكُن لَّهَا وَلَدٌ ۚ
فَإِن كَانَتَا اثْنَتَيْنِ فَلَهُمَا الثُّلُثَانِ مِمَّا تَرَكَ ۚ وَإِن
كَانُوا إِخْوَةً رِّجَالًا وَنِسَاءً فَلِلذَّكَرِ مِثْلُ حَظِّ
الْأُنثَيَيْنِ ۗ يُبَيِّنُ اللَّهُ لَكُمْ أَن تَضِلُّوا ۗ وَاللَّهُ بِكُلِّ
شَيْءٍ عَلِيمٌ ﴿١٧٦﴾

176. వారు నిన్ను, (కలాలను) గురించి ధార్మిక శాసనం (ఫత్వా) అడుగుతున్నారు. అల్లాహ్ మీకు, కలాలను[1] గురించి, ఈ విధంగా ధార్మిక శాసనం ఇస్తున్నాడని చెప్పు: "ఒక పురుషుడు మరణించి, అతనికి సంతానం లేకుండా ఒక సోదరి[2] మాత్రమే ఉంటే, అతడు విడిచిన ఆస్తిలో ఆమెకు సగం వాటా లభిస్తుంది. పిల్లలు లేక చని పోయిన సోదరి మొత్తం ఆస్తికి, అతడు (ఆమె నిజ సోదరుడు) వారసుడవుతాడు. అతనికి (మృతునికి) ఇద్దరు సోదరీమణులు ఉంటే, వారిద్దరికీ అతడు వదలిన ఆస్తిలో మూడింట రెండు వంతుల భాగం లభిస్తుంది. ఒకవేళ సోదర సోదరీమణులు (అనేకులుంటే) ప్రతి పురుషునికి ఇద్దరు స్త్రీల భాగానికి సమానంగా వాటా లభిస్తుంది. మీరు దారి తప్పకుండా ఉండటానికి అల్లాహ్ మీకు అంతా స్పష్టంగా తెలుపుతున్నాడు. మరియు అల్లాహ్‌కు ప్రతి విషయం గురించి బాగా తెలుసు."(1/4)

1. కలాల అంటే సూటి (రక్త) సంబంధీకులు లేని మృతుడు అంటే తండ్రి గానీ, కుమారుడు గానీ లేని మృతుడు. కొడుకు లేని పక్షంలో కొడుకు కొడుకు(లు) సూటి వారసులుగా పరిగణింపబడతారు. (ఇజ్మా'అ, ఇబ్నె-కసీ'ర్).
కుమారుడు ఒక్కడే ఉన్నా పూర్తి ఆస్తికి వారసుడు. మరియు తండ్రి ఒక్కడే ఉన్నా అతను కూడా పూర్తి ఆస్తికి వారసుడు. అప్పుడు మృతుని సోదర సోదరీమణులకు హక్కు ఉండదు. కాని భార్య లేక భర్త మరియు తల్లి ఉంటే వారి భాగం వారికి ఇచ్చిన తరువాత.
కుమార్తె మరియు సోదరీ ఉంటే, కుమార్తెకు సగం, సోదరికి సగం.
సోదరుడు ఒక్కడే ఉంటే అతడు తన సోదరి పూర్తి ఆస్తికి వారసుడౌతాడు. కాని మృతురాలు భర్త ఉంటే అతని భాగం ఇచ్చి మిగతా ఆస్తికి సోదరుడు వారసుడౌతాడు.

2. సోదరీ అంటే ఇక్కడ సొంత అనగా, తల్లి-తండ్రి ఇరువురి నుండి, లేక కేవలం తండ్రి నుండి గానీ ఉంటే ఆమెకు అతను వదిలిన ఆస్తిలో సగం భాగం ఉంటుంది. ఇంకా చూడండి, 4:12, అక్కడ ఇజ్మా'అ, అభిప్రాయం ఏమిటంటే, అక్కడ కేవలం తల్లి వైపు నుండి (అర్థ) సోదర సోదరీమణుల విషయం చెప్పబడింది. ఎక్కువ వివరాలకొరకు ధర్మవేత్త(ఫుఖహా')లను సంప్రదించండి.

www.Quranpdf.blogspot.in

5. సూరహ్ అల్-మాఇ'దహ్

سُوْرَةُ الْمَآئِدَة

ఇది చివర అవతరింపజేయబడిన మదనీ సూరాహ్‌లలో ఒకటి. ఇందులో **120** ఆయతులు ఉన్నాయి. ఈ సూరహ్ అల్-మాఇ'దహ్ మూడవ ఆయత్‌లోని: "ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసి, మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను మరియు మీ కొరకు అల్లాహ్‌కు విధేయులుగా ఉండటాన్నే (ఇస్లాంనే) ధర్మంగా సమ్మతించాను." అనే భాగం10వ హిజ్రీలో 'హజ్జ్ రోజు అవతరింపజేయబడింది. ఇది ఈ సూరహ్‌లోని అతి ముఖ్య అంశం. హాబిల్(Abel)ను ఖాబిల్ (Cain) హత్యచేసింది, 27-43 ఆయత్‌లలో వివరించబడింది. 'ఈసా ('అ.స.) యొక్క అద్భుత క్రియలు 109-120 ఆయత్‌లలో ఉన్నాయి. దీనిపేరు అల్-మాఇ'దహ్ అంటే 'ఆహారంతో నిండిన పళ్ళెం,' ఉర్దూలో 'దస్తర్‌ఖాన్' అనబడుతోంది. ఇది **112**వ ఆయత్‌లో నుండి తీసుకోబడింది.

బِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَوْفُوْا بِالْعُقُوْدِ ۬ اُحِلَّتْ لَكُمْ بَهِيْمَةُ الْاَنْعَامِ اِلَّا مَا يُتْلٰى عَلَيْكُمْ غَيْرَ مُحِلِّي الصَّيْدِ وَاَنْتُمْ حُرُمٌ ۭ اِنَّ اللّٰهَ يَحْكُمُ مَا يُرِيْدُ ①

1. * ఓ విశ్వాసులారా! ఒప్పందాలను పాటించండి.[1] మీ కొరకు పచ్చిక మేసే చతుష్పాద పశువులన్నీ[2] (తినటానికి) ధర్మ సమ్మతం ('హలాల్) చేయబడ్డాయి; మీకు తెలుపబడిన పశువులు తప్ప! మీరు ఇ'హ్రామ్ స్థితిలో ఉన్నప్పుడు వేటాడటం మీకు ధర్మ సమ్మతం కాదు.[3] నిశ్చయంగా, అల్లాహ్ తాను కోరింది శాసిస్తాడు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُحِلُّوْا شَعَاۗىِٕرَ اللّٰهِ وَلَا

2. ఓ విశ్వాసులారా! అల్లాహ్ (నియమించిన)

---

1. 'అఖ్ద్: 'ఉఖూద్ (బ.వ), అంటే ముడి అని అర్థం. ఇవి ధర్మాచరణలో మూడురకాలు: 1) అల్లాహ్-మానవుని మధ్య, 2) మానవుడు-తన ఆత్మతో, 3) మానవుడు-తన తోటివారితో చేసేవి. (రా'గిబ్).

2. బహీమ: అంటే మేసేపశువు. అన్'ఆమున్: అంటే ఒంటెలు, ఆవులు, ఎడ్లు, గొర్రెలు, మేకల వంటి సాధు జంతువులు. చూడండి, 6:124. ఇవేకాక అడవి పశువులు, ఉదా: అడవి ఆవులు, జింకలు మొదలైనవి. ఇవి గడ్డి, చెట్లు తినేవి. వేటాడి ఇతర జంతువులను తిననివి. జూ'-నాబిన్: అంటే కోరపళ్ళుగల క్రూర మృగాలు మాంసాహారులైనవి. ఉదా: కుక్క, పులి. జూ'-మిఖ్లబిన్: అంటే, గోళ్ళుగల వేటాడే పక్షులు. ఏవైతే తమ వేట జంతువును తమ గోళ్ళతో పట్టుకుంటాయో, ఉదా: డేగ.

3. ఇ'హ్రామ్ స్థితిలో వేటాడే నిషిద్ధాలను గురించి చూడండి, 5:94-96.

www.Quranpdf.blogspot.in

الشَّهْرَ الْحَرَامَ وَلَا الْهَدْيَ وَلَا الْقَلَائِدَ وَلَا آمِّينَ
الْبَيْتَ الْحَرَامَ يَبْتَغُونَ فَضْلًا مِّن رَّبِّهِمْ وَرِضْوَانًا ۚ
وَإِذَا حَلَلْتُمْ فَاصْطَادُوا ۚ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ
أَن صَدُّوكُمْ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ أَن تَعْتَدُوا ۘ
وَتَعَاوَنُوا عَلَى الْبِرِّ وَالتَّقْوَىٰ ۖ وَلَا تَعَاوَنُوا عَلَى
الْإِثْمِ وَالْعُدْوَانِ ۚ وَاتَّقُوا اللَّهَ ۖ إِنَّ اللَّهَ
شَدِيدُ الْعِقَابِ ﴿٢﴾

చిహ్నాలను[1] మరియు నిషిద్ధ మాసాన్ని[2] ఉల్లంఘించకండి. మరియు బలి పశువులకు మరియు మెడలలో పట్టీలు ఉన్న పశువులకు (హానిచేయకండి).[3] మరియు తమ ప్రభువు అనుగ్రహాన్ని మరియు ప్రీతిని కోరుతూ పవిత్ర గృహానికి (క'అబహ్‌కు) పోయే వారిని (ఆటంకపరచకండి). కానీ ఇ'హ్రామ్ స్థితి ముగిసిన తరువాత మీరు వేటాడవచ్చు. మిమ్మల్ని పవిత్ర మస్జిద్ (మస్జిద్ అల్-'హరామ్)ను సందర్శించకుండా నిరోధించిన వారిపట్ల గల విరోధం వలన వారితో హద్దులు మీరి ప్రవర్తించకండి. మరియు పుణ్యకార్యాలు మరియు దైవభీతి విషయాలలో, ఒకరికొకరు తోడ్పడండి. మరియు పాపకార్యాలలో గానీ, దౌర్జన్యాలలో గానీ తోడ్పడకండి. అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ శిక్ష విధించటంలో చాల కఠినుడు.

حُرِّمَتْ عَلَيْكُمُ الْمَيْتَةُ وَالدَّمُ وَلَحْمُ الْخِنزِيرِ وَمَا
أُهِلَّ لِغَيْرِ اللَّهِ بِهِ وَالْمُنْخَنِقَةُ وَالْمَوْقُوذَةُ
وَالْمُتَرَدِّيَةُ وَالنَّطِيحَةُ وَمَا أَكَلَ السَّبُعُ إِلَّا
مَا ذَكَّيْتُمْ وَمَا ذُبِحَ عَلَى النُّصُبِ وَأَن تَسْتَقْسِمُوا
بِالْأَزْلَامِ ۚ ذَٰلِكُمْ فِسْقٌ ۗ الْيَوْمَ يَئِسَ الَّذِينَ كَفَرُوا
مِن دِينِكُمْ فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِ ۚ الْيَوْمَ أَكْمَلْتُ

3. (సహజంగా) మరణించింది, రక్తం, పంది మాంసం మరియు అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు (ఇతరుల పేరుతో) వధింప (జి'బ్‌హ్ చేయ)బడినది, గొంతుపిసికి ఊపిరాడక, దెబ్బతగిలి, ఎత్తునుండి పడి, కొమ్ముతగిలి మరియు క్రూరమృగం నోటపడి చచ్చిన (పశువు/పక్షి) అన్నీ, మీకు తినటానికి నిషిద్ధం

---

1. ష'ఆయి'రల్లాహ్: అల్లాహ్ చిహ్నాలు. అంటే పవిత్రమైనవని సూచించిన నిదర్శనాలు, సంకేతాలు, ప్రత్యేక ధర్మవిధులను నిర్వహించటానికి చూపబడిన స్థానాలు. ఉదా: క'అబహ్, 'సఫా-మర్వాలు, మరియు ధర్మ ఆచారాలు, 'తవాఫ్, స'యీ మొదలైనవి.

2. నిషిద్ధ మాసాలు: రజబ్, జు'ల్-ఖాయిదహ్, జు'ల్-'హిజ్జహ్ మరియు ము'హర్రమ్ ('అరబ్బీ 7,11,12 మరియు 1వ నెలలు) ఈ మాసాలలో యుద్ధం చేయటం నిషిద్ధం.

3. 1) హద్‌యున్: అంటే 'హాజీ, 'హజ్జ్ కొరకు, 'హరంలో బలి (ఖుర్బాని) చేయటానికి తెచ్చే పశువు. 2) ఖలాయి'దతున్: 'హరమ్‌కు తీసుకునిపోవుటకు నిశ్చయించి, వాటి మెడలలో పట్టీలు వేసిన పశువు. 3) ఫిద్‌యతున్: ధర్మఆచారంలో అయిన తప్పులకు పరిహారంగా ఇచ్చే బలి (ఖుర్బాని). దీని మాంసం పూర్తిగా పేదవారిలో పంచాలి.

www.Quranpdf.blogspot.in

لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ
الْإِسْلَامَ دِينًا فَمَنِ اضْطُرَّ فِي مَخْمَصَةٍ غَيْرَ
مُتَجَانِفٍ لِّإِثْمٍ فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ③

('హరామ్) చేయబడ్డాయి. కాని (క్రూరమృగం నోటపడిన దానిని) చావకముందే మీరు జి'బ్'హ్ చేసినట్లైతే అది నిషిద్ధంకాదు. మరియు బలిపీఠంమీద వధించబడినది,[1] మరియు బాణాల ద్వారా శకునం చూడటం నిషేధింపబడ్డాయి. ఇవన్నీ ఘోర పాపాలు (ఫిస్ఖున్). ఈనాడు సత్యతిరస్కారులు, మీ ధర్మం గురించి పూర్తిగా ఆశలు వదలుకున్నారు. కనుక మీరు వారికి భయపడకండి, నాకే భయపడండి. ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసి, మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను మరియు మీ కొరకు అల్లాహ్‌కు విధేయులుగా ఉండటాన్నే (ఇస్లాంనే) ధర్మంగా సమ్మతించాను.[2] ఎవడైనా ఆకలికి ఓర్చుకోలేక, పాపానికి పూనుకోక,[3] (నిషిద్ధమైన వస్తువులను తిన్నట్లైతే)! నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يَسْأَلُونَكَ مَاذَا أُحِلَّ لَهُمْ قُلْ أُحِلَّ لَكُمُ الطَّيِّبَاتُ وَمَا
عَلَّمْتُم مِّنَ الْجَوَارِحِ مُكَلِّبِينَ تُعَلِّمُونَهُنَّ مِمَّا عَلَّمَكُمُ
اللَّهُ فَكُلُوا مِمَّا أَمْسَكْنَ عَلَيْكُمْ وَاذْكُرُوا اسْمَ اللَّهِ
عَلَيْهِ وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ سَرِيعُ الْحِسَابِ ④

4. వారు (ప్రజలు) తమ కొరకు ఏది ధర్మసమ్మతం ('హలాల్) అని నిన్ను అడుగుతున్నారు. నీవు ఇలా అను: "పరిశుద్ధ వస్తువులన్నీ మీ కొరకు ధర్మసమ్మతం ('హలాల్) చేయబడ్డాయి. మరియు మీకు, అల్లాహ్ నేర్పిన విధంగా మీరు వేట శిక్షణ ఇచ్చిన జంతువులు[4] మీ కొరకు పట్టినవి

1. ను'సుబున్: అంటే ముష్రికులు తమ దేవతలకు, దైవదూతలకు జిన్నాతులకు, లేక తమ పూర్వీకులైన పుణ్యపురుషులకు, మొదలైన వారి కొరకు బలి ఇవ్వటానికి నియమించిన ప్రత్యేక ఆస్థానాలు. వాటిపై అల్లాహ్(సు.తా.) పేరుతో కూడా బలిచేసినా అది 'హరాం. అక్కడ బలి చేయబడిన పశు మాంసాన్ని తినటం కూడా 'హరాం (నిషిద్ధం).

2. ఈ భాగం 10వ హిజ్రీలో 9వ జి'ల్-హజ్జ్ రోజు, 'హజ్జ్ సమయంలో, 'అరఫాత్ మైదానంలో అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) అంతిమ కాలానికి దాదాపు 82 రోజులకు ముందు. దీని తరువాత న్యాయానికి సంబంధించిన ఏ ఆయత్ కూడా అవతరింపజేయబడలేదు.

3. చూడండి, 2:173.

4. వేట నేర్పి, వేటాడటానికి ఉపయోగపడే జంతువులు పక్షులు మొదలైనవి ఉదా: కుక్క, చిరుతపులి, డేగ మొదలైనవి.

www.Quranpdf.blogspot.in

కూడా! కావున అవి మీ కొరకు పట్టుకున్న వాటిని మీరు తినండి కాని దానిపై అల్లాహ్ పేరును ఉచ్ఛరించండి.[1] అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ లెక్కతీసుకోవటంలో అతి శీఘ్రుడు.

ٱلْيَوْمَ أُحِلَّ لَكُمُ ٱلطَّيِّبَٰتُ ۖ وَطَعَامُ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ حِلٌّ لَّكُمْ وَطَعَامُكُمْ حِلٌّ لَّهُمْ ۖ وَٱلْمُحْصَنَٰتُ مِنَ ٱلْمُؤْمِنَٰتِ وَٱلْمُحْصَنَٰتُ مِنَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ مِن قَبْلِكُمْ إِذَآ ءَاتَيْتُمُوهُنَّ أُجُورَهُنَّ مُحْصِنِينَ غَيْرَ مُسَٰفِحِينَ وَلَا مُتَّخِذِىٓ أَخْدَانٍ ۗ وَمَن يَكْفُرْ بِٱلْإِيمَٰنِ فَقَدْ حَبِطَ عَمَلُهُۥ وَهُوَ فِى ٱلْءَاخِرَةِ مِنَ ٱلْخَٰسِرِينَ ٥

5. ఈ నాడు మీ కొరకు పరిశుద్ధమైన వస్తువులన్నీ ధర్మసమ్మతం ('హలాల్) చేయబడ్డాయి. మరియు గ్రంథ ప్రజల ఆహారం[2] మీకు ధర్మసమ్మతమైనది. మరియు మీ ఆహారం వారికి ధర్మసమ్మత మైనది. మరియు సుశీలురు అయిన విశ్వాస (ముస్లిం) స్త్రీలు గానీ మరియు సుశీలురు అయిన పూర్వ గ్రంథ ప్రజల స్త్రీలు గానీ,[3] మీరు వారికి వారి

---

1. ఇక్కడ రెండు షరతులున్నాయి. 1) వేట జంతువును విడుచునప్పుడు బిస్మిల్లా హిర్ర'హ్మా నిర్ర'హీమ్. అనాలి. 2) ఆ వేట జంతువు పట్టిన దానిని తన యజమాని కొరకు వదలాలి, దానిని అది తినగూడదు. అట్టి జంతువు పట్టిన దానిని చంపినా తన యజమాని వచ్చేవరకు దానిని తినగూడదు. అట్టి జంతువు చనిపోయినా, అది 'హలాల్. వేటలో యజమాని విడిచిన వేటజంతువు తప్ప, మరొక జంతువు పాల్గొనరాదు. ఇదే ఆజ్ఞ బాణానికి కూడా వర్తిస్తుంది. ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

2. గ్రంథప్రజల ఆహారం అంటే, ఏదైతే అల్లాహ్ పేరుతో జ'బ్'హ్ చేయబడి రక్తం ప్రవహింపజేయబడిందో అదే. కాని మొదట మత్తుచేయబడి తరువాత గొంతు కోయబడినది కాదు. ఏ ఆహారపదార్థాలైతే ఇస్లాం ధర్మశాసనం ప్రకారం హరాం చేయబడ్డాయో వాటిని విడిచి.

3. పూర్వగ్రంథప్రజల స్త్రీల విషయం: వారు ఆధునిక భావాలవారై, ఇప్పుడు పశ్చిమ దేశాలలో, నడుస్తున్న సాంఘిక విచారాలను సమర్థించేవారైతే గ్రంథ ప్రజలతో వివాహం ధర్మసమ్మతమైనా వారి నడకలు 'హరాం అయితే, అట్టి స్త్రీలతో వివాహం చేసుకోవటం ఏవిధంగా ధర్మసమ్మతం కాగలదో ఆలోచించవలసిన విషయం. ప్రస్తుత కాలంలో చాలామంది గ్రంథప్రజలు వారి ధర్మం క్రైస్తవధర్మం గానీ, యూదధర్మం గానీ, వారు దానినుండి చాలా దూరంలో ఉన్నారు. కావున మీరు ఏ స్త్రీతోనైనా వివాహమాడదలచుకున్నపుడు ఆమె సుశీలవతి అయిఉండి, విచ్ఛలవిడిగా తిరిగే స్త్రీ కాకుండా ఉండటం ఎంతో ముఖ్యం. ఇంకా మీరు మీ స్త్రీలకు గ్రంథప్రజలతో పెండ్లి చేయించకండి. ఎందుకంటే మీరు ముస్లింలు దైవప్రవక్తలను అందరినీ సమ్మతారు, ఆదరిస్తారు. కాని వారు, ఉదాహరణకు యూదులు, 'ఈసా ('అ.స.)ను మరియు ము'హమ్మద్('స'అస)ను, ఇద్దరినీ దైవప్రవక్తలని సమ్మరు. మరియు క్రైస్తవులు ము'హమ్మద్('స'అస)ను దైవప్రవక్తని సమ్మరు. కాబట్టి ఒక ముస్లిం స్త్రీ యూదుణ్ణి, లేక క్రైస్తవుణ్ణి పెండ్లి చేసుకుంటే, ఆమె వారింట్లో ము'హమ్మద్ ('స'అస) పట్ల దూషణలు ఎలా వినగలదు?

www.Quranpdf.blogspot.in

మహ్రానుచెల్లించి, న్యాయబద్ధంగా వారితో వివాహజీవితం గడపండి. కాని వారితో స్వేచ్ఛా కామక్రీడలు గానీ, లేదా దొంగచాటు సంబంధాలు గానీ ఉంచుకోకండి. ఎవడు విశ్వాసమార్గాన్ని తిరస్కరిస్తాడో అతని కర్మలు వ్యర్థమవుతాయి. మరియు అతడు పరలోకంలో నష్టం పొందేవారిలో చేరుతాడు.

6. ఓ విశ్వాసులారా! మీరు నమా'జ్‌కు లేచినప్పుడు, మీ ముఖాలను, మరియు మీ చేతులను మోచేతులవరకు కడుక్కోండి. మరియు మీ తలలను (తడిచేతులతో) తుడుచుకోండి. మరియు మీ కాళ్ళను చీలమండల వరకు కడుక్కోండి.[1] మరియు మీకు ఇంద్రియ స్ఖలనం (జునుబ్) అయి ఉంటే, స్నానం ('గుస్ల్) చేయండి. మరియు మీరు అస్వస్థులై ఉన్నా, లేక ప్రయాణంలో ఉన్నా, లేక మీలో ఎవరైనా కాలకృత్యాలు తీర్చుకొని ఉన్నా, లేక మీరు స్త్రీలతో కలిసి (సంభోగంచేసి) ఉన్నా, అప్పుడు మీకు నీరు లభించని పక్షంలో పరిశుభ్రమైన మట్టితో తయమ్మమ్ చేయండి. అంటే, మీ ముఖాలను మరియు మీ చేతులను, దానితో (పరిశుభ్రమైన మట్టిపై స్పర్శించిన చేతులతో), రుద్దుకోండి.[2] మిమ్మల్ని కష్టపెట్టాలనేది అల్లాహ్ అభిమతం కాదు. మీరు కృతజ్ఞులు కావాలని ఆయన, మిమ్మల్ని శుద్ధపరచి మీపై తన అనుగ్రహాన్ని పూర్తిచేయ గోరుతున్నాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا قُمْتُمْ إِلَى ٱلصَّلَوٰةِ فَٱغْسِلُواْ وُجُوهَكُمْ وَأَيْدِيَكُمْ إِلَى ٱلْمَرَافِقِ وَٱمْسَحُواْ بِرُءُوسِكُمْ وَأَرْجُلَكُمْ إِلَى ٱلْكَعْبَيْنِ ۚ وَإِن كُنتُمْ جُنُبًا فَٱطَّهَّرُواْ ۚ وَإِن كُنتُم مَّرْضَىٰٓ أَوْ عَلَىٰ سَفَرٍ أَوْ جَآءَ أَحَدٌ مِّنكُم مِّنَ ٱلْغَآئِطِ أَوْ لَٰمَسْتُمُ ٱلنِّسَآءَ فَلَمْ تَجِدُواْ مَآءً فَتَيَمَّمُواْ صَعِيدًا طَيِّبًا فَٱمْسَحُواْ بِوُجُوهِكُمْ وَأَيْدِيكُم مِّنْهُ ۚ مَا يُرِيدُ ٱللَّهُ لِيَجْعَلَ عَلَيْكُم مِّنْ حَرَجٍ وَلَٰكِن يُرِيدُ لِيُطَهِّرَكُمْ وَلِيُتِمَّ نِعْمَتَهُۥ عَلَيْكُمْ لَعَلَّكُمْ تَشْكُرُونَ ⊙

7. మరియు మీకు అల్లాహ్ చేసిన అనుగ్రహాన్ని మరియు ఆయన మీ నుండి తీసుకున్న దృఢమైన ప్రమాణాన్ని జ్ఞాపకం

وَٱذْكُرُواْ نِعْمَةَ ٱللَّهِ عَلَيْكُمْ وَمِيثَٰقَهُ ٱلَّذِى وَاثَقَكُم بِهِۦٓ إِذْ قُلْتُمْ سَمِعْنَا وَأَطَعْنَا ۖ

1. చూడండి, 'స. బు'ఖారీ, పు-1, 'హ. నం. 138.
2. చూడండి, 4:43.

www.Quranpdf.blogspot.in

చేసుకోండి. అప్పుడు మీరు: "మేము విన్నాము మరియు విధేయులమయ్యాము." అని అన్నారు. మరియు అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, హృదయాలలో ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ۝

8. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ కొరకు న్యాయంగా సాక్ష్యమివ్వటానికి స్థిరంగా నిలబడండి.[1] ఇతరుల పట్ల మీకున్న ద్వేషానికిలోనై, మీరు న్యాయాన్ని త్యజించకండి. న్యాయం చేయండి, అది దైవభక్తికి సమీపమైనది. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్ ఎరుగును.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ لِلّٰهِ شُهَدَآءَ بِالْقِسْطِ ۫ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ عَلٰۤى اَلَّا تَعْدِلُوْا ؕ اِعْدِلُوْا ۫ هُوَ اَقْرَبُ لِلتَّقْوٰى ۫ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ۝

9. మరియు విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతిఫలం ఉన్నాయని అల్లాహ్ వాగ్దానం చేశాడు.

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۙ لَهُمْ مَّغْفِرَةٌ وَّاَجْرٌ عَظِيْمٌ ۝

10. మరియు ఎవరైతే సత్యతిరస్కారానికి పాల్పడి, మా సూచనలను అబద్ధాలని తిరస్కరిస్తారో! అలాంటి వారు భగభగమండే నరకాగ్ని వాసులవుతారు.

وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَاۤ اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَحِيْمِ ۝

11. ఓ విశ్వాసులారా! ఒక జాతి వారు (మీకు హాని చేయసంకల్పించి) తమ చేతులను మీ వైపునకు చాచినపుడు, అల్లాహ్ వారి చేతులను మీనుండి తొలగించి మీకు చేసిన అనుగ్రహాన్ని జ్ఞప్తికితెచ్చుకోండి. అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు విశ్వాసులు అల్లాహ్ పైననే నమ్మకముంచుకుంటారు. (3/8)

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اذْكُرُوْا نِعْمَتَ اللّٰهِ عَلَيْكُمْ اِذْ هَمَّ قَوْمٌ اَنْ يَّبْسُطُوْۤا اِلَيْكُمْ اَيْدِيَهُمْ فَكَفَّ اَيْدِيَهُمْ عَنْكُمْ ۚ وَاتَّقُوا اللّٰهَ ؕ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ۝

12. * మరియు వాస్తవానికి అల్లాహ్

وَلَقَدْ اَخَذَ اللّٰهُ مِيْثَاقَ بَنِيْۤ اِسْرَآءِيْلَ ۚ

1. చూడండి, 4:135.

www.Quranpdf.blogspot.in

وَبَعَثْنَا مِنْهُمُ اثْنَيْ عَشَرَ نَقِيبًا ۖ وَقَالَ اللَّهُ إِنِّي مَعَكُمْ ۖ لَئِنْ أَقَمْتُمُ الصَّلَاةَ وَآتَيْتُمُ الزَّكَاةَ وَآمَنْتُمْ بِرُسُلِي وَعَزَّرْتُمُوهُمْ وَأَقْرَضْتُمُ اللَّهَ قَرْضًا حَسَنًا لَأُكَفِّرَنَّ عَنْكُمْ سَيِّئَاتِكُمْ وَلَأُدْخِلَنَّكُمْ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ ۚ فَمَنْ كَفَرَ بَعْدَ ذَٰلِكَ مِنْكُمْ فَقَدْ ضَلَّ سَوَاءَ السَّبِيلِ ﴿١٢﴾

ఇస్రా'యీలు సంతతివారి నుండి దృఢమైన ప్రమాణాన్ని తీసుకున్నాడు. మరియు మేము వారిలో నుండి పన్నెండు మందిని (కనాన్‌కు) పోవటానికి నాయకులుగా నియమించాము.[1] మరియు అల్లాహ్ వారితో ఇలా అన్నాడు: "ఒకవేళ మీరు నమా'జ్ స్థిరంగా సలుపుతూ, విధి దానం ('జకాత్) చెల్లిస్తూ మరియు నా ప్రవక్తలను విశ్వసించి వారికి తోడ్పడుతూ, అల్లాహ్‌కు మంచి రుణాన్ని ఇస్తూవుంటే! నిశ్చయంగా, నేను మీకు తోడుగా ఉంటాను. మరియు నిశ్చయంగా, నేను మీ నుండి మీ పాపాలను తొలగిస్తాను మరియు నిశ్చయంగా మిమ్మల్ని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాను. కానీ, దీని తరువాత మీలో ఎవడు సత్యతిరస్కార వైఖరిని అవలంబిస్తాడో! అతడు వాస్తవంగా, సరైనమార్గం నుండి తప్పిపోయిన వాడే!"

فَبِمَا نَقْضِهِمْ مِيثَاقَهُمْ لَعَنَّاهُمْ وَجَعَلْنَا قُلُوبَهُمْ قَاسِيَةً ۖ يُحَرِّفُونَ الْكَلِمَ عَنْ مَوَاضِعِهِ ۙ وَنَسُوا حَظًّا مِمَّا ذُكِّرُوا بِهِ ۚ وَلَا تَزَالُ تَطَّلِعُ عَلَىٰ خَائِنَةٍ مِنْهُمْ إِلَّا قَلِيلًا مِنْهُمْ ۖ فَاعْفُ عَنْهُمْ وَاصْفَحْ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿١٣﴾

13. ఆ పిదప వారు తాము చేసిన ఒడంబడికను భంగం చేసినందుకు, మేము వారిని శపించాము (బహిష్కరించాము) మరియు వారి హృదయాలను కఠినంచేశాము. వారు పదాలను తారుమారు చేసి వాటి అర్థాన్ని, సందర్భాన్ని పూర్తిగా మార్చి వేసేవారు.[2] వారికి ఇవ్వబడిన బోధనలలో అధిక భాగాన్ని మరచిపోయారు. అనుదినం వారిలో ఏకొందరో తప్ప, పలువురు చేసే ద్రోహాన్ని గురించి నీకు తెలుస్తూనే ఉంది. కనుక వారిని మన్నించు మరియు వారి చేష్టలను ఉపేక్షించు. నిశ్చయంగా, అల్లాహ్ సజ్జనులను ప్రేమిస్తాడు.

وَمِنَ الَّذِينَ قَالُوا إِنَّا نَصَارَىٰ أَخَذْنَا

14. "మేము క్రైస్తవులము." అని అనే

1. చూడండి, 5:20-26.

2. చూడండి, 4:46.

www.Quranpdf.blogspot.in

مِيْثَاقَهُمْ فَنَسُوْا حَظًّا مِّمَّا ذُكِّرُوْا بِهٖ ۚ فَاَغْرَيْنَا بَيْنَهُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَآءَ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۗ وَسَوْفَ يُنَبِّئُهُمُ اللّٰهُ بِمَا كَانُوْا يَصْنَعُوْنَ ﴿١٤﴾

వారి నుంచి కూడా మేము దృఢమైన ప్రమాణం తీసుకున్నాము; కాని వారు తమకు ఇవ్వబడిన బోధనలలో అధిక భాగాన్ని మరచిపోయారు; కావున తీర్పుదినం వరకు వారిమధ్య విరోధాన్ని మరియు ద్వేషాన్ని కల్గించాము. మరియు త్వరలోనే అల్లాహ్ వారు చేస్తూవచ్చిన కర్మలను గురించి వారికి తెలియజేస్తాడు.

يٰۤاَهْلَ الْكِتٰبِ قَدْ جَآءَكُمْ رَسُوْلُنَا يُبَيِّنُ لَكُمْ كَثِيْرًا مِّمَّا كُنْتُمْ تُخْفُوْنَ مِنَ الْكِتٰبِ وَيَعْفُوْا عَنْ كَثِيْرٍ ۬ؕ قَدْ جَآءَكُمْ مِّنَ اللّٰهِ نُوْرٌ وَّكِتٰبٌ مُّبِيْنٌ ۙ﴿١٥﴾

15. ఓ గ్రంథప్రజలారా! వాస్తవంగా మా ప్రవక్త (ము'హమ్మద్) మీ వద్దకు వచ్చివున్నాడు; మీరు కప్పిపుచ్చుతూ ఉండిన గ్రంథం (బైబిల్) లోని ఎన్నో విషయాలను అతను మీకు బహిర్గతం చేస్తున్నాడు; మరియు ఎన్నో విషయాలను ఉపేక్షిస్తున్నాడు. వాస్తవంగా మీకొరకు అల్లాహ్ తరఫునుండి ఒక జ్యోతి మరియు ఒక స్పష్టమైన గ్రంథం (ఈ ఖుర్ఆన్) వచ్చివున్నది.[1]

يَّهْدِيْ بِهِ اللّٰهُ مَنِ اتَّبَعَ رِضْوَانَهٗ سُبُلَ السَّلٰمِ وَيُخْرِجُهُمْ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ بِاِذْنِهٖ وَيَهْدِيْهِمْ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿١٦﴾

16. దాని ద్వారా అల్లాహ్! తన ప్రీతిని పొందగోరే వారికి శాంతి పథాలను చూపుతాడు మరియు తన ఆజ్ఞతో వారిని అంధకారం నుండి వెలుగులోకి తెచ్చి వారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

لَقَدْ كَفَرَ الَّذِيْنَ قَالُوْۤا اِنَّ اللّٰهَ هُوَ الْمَسِيْحُ ابْنُ مَرْيَمَ ؕ قُلْ فَمَنْ يَّمْلِكُ مِنَ اللّٰهِ شَيْئًا اِنْ اَرَادَ اَنْ يُّهْلِكَ الْمَسِيْحَ ابْنَ مَرْيَمَ وَاُمَّهٗ وَمَنْ فِى الْاَرْضِ جَمِيْعًا ؕ وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ؕ يَخْلُقُ مَا يَشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿١٧﴾

17. "నిశ్చయంగా, మర్యమ్ కుమారుడైన మసీ'హ్ (క్రీస్తు)యే అల్లాహ్!" అని అనేవారు నిస్సందేహంగా! సత్యతిరస్కారులు. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "అల్లాహ్ గనక మర్యమ్ కుమారుడైన మసీ'హ్ (క్రీస్తు)ను అతని తల్లిని మరియు భూమిపై ఉన్న వారినందరినీ, నాశనం చేయగోరితే, ఆయనను ఆపగల శక్తి ఎవరికి ఉంది? మరియు ఆకాశాలలోను, భూమిలోను మరియు వాటి మధ్య ఉన్న

---

1. నూరున్ వ కితాబుమ్ముబీన్: ఇక్కడ ఈ రెండు పదాలు దివ్యఖుర్ఆన్‌ను సంబోధిస్తున్నాయి, అనే విషయం తరువాత వచ్చే 16వ ఆయత్ నుండి విషదమవుతోంది.

www.Quranpdf.blogspot.in

సమస్తం మీద ఆధిపత్యం అల్లాహ్‌దే. ఆయన తాను కోరినది సృష్టిస్తాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు."[1]

وَقَالَتِ الْيَهُودُ وَالنَّصٰرٰى نَحْنُ أَبْنٰٓؤُا اللّٰهِ
وَأَحِبّٰٓؤُهُ ۚ قُلْ فَلِمَ يُعَذِّبُكُمْ بِذُنُوبِكُمْ ۖ بَلْ أَنْتُمْ
بَشَرٌ مِّمَّنْ خَلَقَ ۚ يَغْفِرُ لِمَنْ يَّشَآءُ وَيُعَذِّبُ مَنْ
يَّشَآءُ ۚ وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَمَا
بَيْنَهُمَا ۖ وَإِلَيْهِ الْمَصِيرُ ﴿١٨﴾

18. మరియు యూదులు మరియు క్రైస్తవులు ఇలా అంటారు: "మేము అల్లాహ్ సంతానం మరియు ఆయనకు ప్రియమైన వారము."[2] (వారితో) ఇలా అను: "అయితే, ఆయన మీ పాపాలకు మిమ్మల్ని ఎందుకు శిక్షిస్తున్నాడు? అలాకాదు, మీరు కూడ ఆయన పుట్టించిన మానవులలో ఒకరు మాత్రమే! ఆయన తాను కోరినవారిని క్షమిస్తాడు మరియు తాను కోరినవారిని శిక్షిస్తాడు. మరియు ఆకాశాలలో, భూమిలో మరియు వాటి మధ్య ఉన్న సమస్తం మీద సామ్రాజ్యాధిపత్యం అల్లాహ్‌దే. మరియు ఆయన వైపునకే (అందరికీ) మరలి పోవలసి ఉంది."

يٰٓأَهْلَ الْكِتٰبِ قَدْ جَآءَكُمْ رَسُولُنَا يُبَيِّنُ لَكُمْ عَلٰى
فَتْرَةٍ مِّنَ الرُّسُلِ أَنْ تَقُولُوا مَا جَآءَنَا مِنْ بَشِيرٍ
وَّلَا نَذِيرٍ ۖ فَقَدْ جَآءَكُمْ بَشِيرٌ وَّنَذِيرٌ ۗ وَاللّٰهُ عَلٰى
كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٩﴾

19. ఓ గ్రంథప్రజలారా! ప్రవక్తలు రావటం, ఆగిపోయిన కొంతకాలం తరువాత, మీకు అంతా స్పష్టంగా తెలుపటానికి, వాస్తవంగా మా సందేశహరుడు (ము'హమ్మద్) మీ వద్దకు వచ్చాడు. మీరు: "మావద్దకు శుభవార్త వినిపించేవాడు మరియు హెచ్చరికలు చేసేవాడు ఎవ్వడూ రాలేదు." అని అనకూడదని. నిస్సందేహంగా ఇప్పుడు మీకు శుభవార్త వినిపించేవాడు మరియు హెచ్చరికలు చేసేవాడు వచ్చివున్నాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَإِذْ قَالَ مُوسٰى لِقَوْمِهِ يٰقَوْمِ اذْكُرُوا نِعْمَةَ اللّٰهِ

20. మరియు మూసా తన జాతి ప్రజలతో

---

1. చూడండి, 4:171.

2. యూదులు 'ఉజైర్ ('అ.స.)ను మరియు క్రైస్తవులు 'ఈసా ('అ.స.)ను అల్లాహ్; లేక అల్లాహుతా'ఆలా కుమారులు అంటారు. మరియు యూదులు తమనుతాము అల్లాహుతా'ఆలా సంతానంగా చెప్పుకుంటారు. ఈ ఆయత్ వారి ఈ వాదాన్ని ఖండిస్తోంది.

www.Quranpdf.blogspot.in

عَلَيْكُمْ إِذْ جَعَلَ فِيكُمْ أَنبِيَاءَ وَجَعَلَكُم مُّلُوكًا
وَآتَاكُم مَّا لَمْ يُؤْتِ أَحَدًا مِّنَ الْعَالَمِينَ ﴿٢٠﴾

ఇలా అన్నది (జ్ఞాపకం చేసు కోండి): "నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి; ఆయన మీలోనుండి ప్రవక్తలను ఆవిర్భవింపజేశాడు మరియు మిమ్మల్ని సార్వభౌములుగా చేశాడు.[1] మరియు (ఆ కాలంలో) ప్రపంచంలో ఎవ్వరికీ ప్రసాదించని వాటిని (అనుగ్రహాలను) మీకు ప్రసాదించాడు.

يَا قَوْمِ ادْخُلُوا الْأَرْضَ الْمُقَدَّسَةَ الَّتِي كَتَبَ
اللَّهُ لَكُمْ وَلَا تَرْتَدُّوا عَلَىٰ أَدْبَارِكُمْ فَتَنقَلِبُوا
خَاسِرِينَ ﴿٢١﴾

21. "నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీ కొరకు వ్రాసి ఉంచిన పవిత్ర భూమి (ఫలస్తీన్)లో ప్రవేశించండి. వెనుకకు మరలి రాకండి, అలా చేస్తే నష్టపడి తిరిగి రాగలరు."

قَالُوا يَا مُوسَىٰ إِنَّ فِيهَا قَوْمًا جَبَّارِينَ وَإِنَّا لَن
نَّدْخُلَهَا حَتَّىٰ يَخْرُجُوا مِنْهَا فَإِن يَخْرُجُوا مِنْهَا
فَإِنَّا دَاخِلُونَ ﴿٢٢﴾

22. (అప్పుడు) వారన్నారు: "ఓ మూసా! నిశ్చయంగా, అందులో బలిష్ఠులైన ప్రజలు (అమాలేకీయులు) ఉన్నారు. మరియు వారు అక్కడి నుండి వెళ్ళిపోనంత వరకు, మేము అందులో ఏ మాత్రమూ ప్రవేశించము; ఒకవేళ వారు వెళ్ళిపోతే మేము తప్పక ప్రవేశిస్తాము."

قَالَ رَجُلَانِ مِنَ الَّذِينَ يَخَافُونَ أَنْعَمَ اللَّهُ
عَلَيْهِمَا ادْخُلُوا عَلَيْهِمُ الْبَابَ فَإِذَا دَخَلْتُمُوهُ
فَإِنَّكُمْ غَالِبُونَ ۚ وَعَلَى اللَّهِ فَتَوَكَّلُوا إِن
كُنتُم مُّؤْمِنِينَ ﴿٢٣﴾

23. (అప్పుడు) భయపడేవారిలో నుండి అల్లాహ్ అనుగ్రహం పొందిన ఇద్దరు వ్యక్తులు అన్నారు: "ద్వారంనుండి పోయి వారిపై దాడిచేయండి.[2] మీరు లోనికి ప్రవేశించారంటే నిశ్చయంగా, విజయం మీదే! మీరు వాస్తవానికి విశ్వసించిన వారే అయితే! అల్లాహ్ పైననే నమ్మకం ఉంచుకోండి."

قَالُوا يَا مُوسَىٰ إِنَّا لَن نَّدْخُلَهَا أَبَدًا مَّا دَامُوا فِيهَا
فَاذْهَبْ أَنتَ وَرَبُّكَ فَقَاتِلَا إِنَّا هَاهُنَا

24. వారన్నారు: "ఓ మూసా! వారు అందు ఉన్నంతవరకు మేము అందులో ఎన్నటికీ ప్రవేశించము. కావున నీవు మరియు నీ

---

1. ఉదాహరణకు సులైమాన్ ('అ.స.) ప్రవక్త మరియు సార్వభౌముడు (రాజు) కూడా దీనితో విశదమయ్యేదేమిటంటే అల్లాహ్ (సు.తా.)యే రాజులను కూడా ఎన్నుకుంటాడు.

2. ఆ ఇద్దరువ్యక్తులు యూషా బిన్-నూన్ మరియు కాలిబ్ బిన్-యూ'హన్నా (Joshua & Caleb). వీరు కాననను పరిశీలించటానికి ఎన్నుకోబడిన పన్నెండు మందిలో నుండి ఇద్దరు.

www.Quranpdf.blogspot.in

ప్రభువు పోయి పోరాడండి, మేము నిశ్చయంగా, ఇక్కడే కూర్చుని ఉంటాము.''

قٰعِدُوْنَ ۝٢٤

25. (దానికి మూసా) అన్నాడు: ''ఓ నా ప్రభూ! నాకు నాపై మరియు నా సోదరునిపై మాత్రమే అధికారం గలదు. కావున నీవు మా మధ్య మరియు ఈ అవిధేయుల మధ్య తీర్పుచేయి (మమ్మల్ని ఈ అవిధేయుల నుండి దూరం చేయి).''

قَالَ رَبِّ اِنِّیْ لَاۤ اَمْلِكُ اِلَّا نَفْسِیْ وَاَخِیْ فَافْرُقْ بَیْنَنَا وَبَیْنَ الْقَوْمِ الْفٰسِقِیْنَ ۝٢٥

26. (అల్లాహ్) అన్నాడు: ''ఇక నిశ్చయంగా ఆ భూమి వారి కొరకు నలభైసంవత్సరాల వరకు నిషేధింపబడింది. వారు దేశదిమ్మరులై ఈ భూమిలో తిరుగుతూ ఉంటారు.[1] కావున అవిధేయులైన జనులను గురించి నీవు చింతించకు.'' (1/2)

قَالَ فَاِنَّهَا مُحَرَّمَةٌ عَلَیْهِمْ اَرْبَعِیْنَ سَنَةً ۚ یَتِیْهُوْنَ فِی الْاَرْضِ ؕ فَلَا تَاْسَ عَلَی الْقَوْمِ الْفٰسِقِیْنَ ۝٢٦ ع

27. * మరియు వారికి ఆదమ్ యొక్క ఇద్దరు కుమారులు[2] (హాబిల్ మరియు ఖాబిల్‌ల) యథార్థ కథను వినిపించు. వారిద్దరు (అల్లాహ్‌కు) బలి (ఖుర్బాని) ఇచ్చినప్పుడు ఒకని (హాబీల్) బలి స్వీకరించబడింది మరియు రెండవ వాని (ఖాబీల్) బలి స్వీకరించబడలేదు. (ఖాబీల్) అన్నాడు: ''నిశ్చయంగా నేను నిన్ను చంపుతాను.'' (దానికి హాబీల్) అన్నాడు: ''నిశ్చయంగా, అల్లాహ్ భయభక్తులు గలవారి (బలినే) స్వీకరిస్తాడు.

وَاتْلُ عَلَیْهِمْ نَبَاَ ابْنَیْ اٰدَمَ بِالْحَقِّ ۘ اِذْ قَرَّبَا قُرْبَانًا فَتُقُبِّلَ مِنْ اَحَدِهِمَا وَلَمْ یُتَقَبَّلْ مِنَ الْاٰخَرِ ؕ قَالَ لَاَقْتُلَنَّكَ ؕ قَالَ اِنَّمَا یَتَقَبَّلُ اللّٰهُ مِنَ الْمُتَّقِیْنَ ۝٢٧

28. ఒకవేళ నీవు నన్ను చంపటానికి నీ

لَىِٕنْۢ بَسَطْتَّ اِلَیَّ یَدَكَ لِتَقْتُلَنِیْ مَاۤ اَنَا بِبَاسِطٍ

1. ఆ భూమి పేరు 'తై' మైదానం. నలభై సంవత్సరాల వరకు యూదులు ఆ మైదానంలో తిరుగుతూ ఉండి, చివరకు ఫలస్తీన్‌లోకి ప్రవేశించినప్పుడు మూసా ('అ.స.) అనుచరులలో కేవలం ఈ ఇద్దరు పెద్దలే మిగిలారు. యూషా బిన్-నూన్, మూసా ('అ.స.) తరువాత, అతని స్థానంలో 'ఖలీఫా అయ్యారు. కాలిబ్ బిన్-యూ'హన్నా అతనికి కుడిభుజం అయ్యారు.

2. హాబిల్ మరియు ఖాబిల్ ఆదమ్ ('అ.స.) యొక్క ఇద్దరు కుమారులు. బైబిల్‌లో వీరు ఏబిల్ (Abel) మరియు కేన్ (Cain)గా పేర్కొనబడ్డారు. హాబిల్ (Abel)ను ఖాబిల్ (Cain) చంపాడు.

www.Quranpdf.blogspot.in

يَدِيَ إِلَيْكَ لِأَقْتُلَكَ ۖ إِنِّي أَخَافُ اللَّهَ رَبَّ الْعَالَمِينَ ﴿٢٨﴾

చేయి నా వైపుకు ఎత్తినా! నేను నిన్ను చంపటానికి నాచేయి నీ వైపుకు ఎత్తను. (ఎందుకంటే) వాస్తవానికి, నేను సర్వలోకాలకు పోషకుడైన అల్లాహ్‌కు భయపడుతున్నాను.

إِنِّي أُرِيدُ أَن تَبُوءَ بِإِثْمِي وَإِثْمِكَ فَتَكُونَ مِنْ أَصْحَابِ النَّارِ ۚ وَذَٰلِكَ جَزَاءُ الظَّالِمِينَ ﴿٢٩﴾

29. నీవు నీ పాపంతో సహా, నా పాపాన్ని కూడా భరించి నరకవాసులలో ఒకడవు కావాలని నాకోరిక. మరియు ఇదే దుర్మార్గుల ప్రతిఫలం.''

فَطَوَّعَتْ لَهُ نَفْسُهُ قَتْلَ أَخِيهِ فَقَتَلَهُ فَأَصْبَحَ مِنَ الْخَاسِرِينَ ﴿٣٠﴾

30. చివరికి అతడి మనస్సు అతడిని (తన సోదరుని) హత్యకు పురికొల్పింది, కావున అతడు తన సోదరుణ్ణి (హాబిల్‌ను) చంపి నష్టం పొందిన వారిలో చేరిపోయాడు.

فَبَعَثَ اللَّهُ غُرَابًا يَبْحَثُ فِي الْأَرْضِ لِيُرِيَهُ كَيْفَ يُوَارِي سَوْءَةَ أَخِيهِ ۚ قَالَ يَا وَيْلَتَىٰ أَعَجَزْتُ أَنْ أَكُونَ مِثْلَ هَٰذَا الْغُرَابِ فَأُوَارِيَ سَوْءَةَ أَخِي ۖ فَأَصْبَحَ مِنَ النَّادِمِينَ ﴿٣١﴾

31. అప్పుడు అల్లాహ్ ఒక కాకిని పంపాడు; అది నేలను త్రవ్వి అతని సోదరుని శవాన్ని ఎలా దాచాలో చూపించింది. అతడు (ఖాబిల్): ''అయ్యో, నా పాడుగాను! నేను ఈ కాకి పాటి వాణ్ణి కూడా కాలేక పోయాను! నా సోదరుని శవాన్ని దాచే (ఉపాయం) వెతకలేక పోయాను కదా!'' అని వాపోయాడు. అప్పుడతడు పశ్చాత్తాపపడే వారిలో చేరిపోయాడు.

مِنْ أَجْلِ ذَٰلِكَ كَتَبْنَا عَلَىٰ بَنِي إِسْرَائِيلَ أَنَّهُ مَن قَتَلَ نَفْسًا بِغَيْرِ نَفْسٍ أَوْ فَسَادٍ فِي الْأَرْضِ فَكَأَنَّمَا قَتَلَ النَّاسَ جَمِيعًا وَمَنْ أَحْيَاهَا فَكَأَنَّمَا أَحْيَا النَّاسَ جَمِيعًا ۚ وَلَقَدْ جَاءَتْهُمْ رُسُلُنَا بِالْبَيِّنَاتِ ثُمَّ إِنَّ كَثِيرًا مِّنْهُم بَعْدَ ذَٰلِكَ فِي الْأَرْضِ لَمُسْرِفُونَ ﴿٣٢﴾

32. ఈ కారణం వల్లనే మేము ఇస్రాయీ'ల్ సంతతి వారికి ఈ ఉత్తరువు ఇచ్చాము: ''నిశ్చయంగా - ఒక వ్యక్తి (హత్యకు) బదులుగా గానీ లేదా భూమిలో కల్లోలం వ్యాపింపజేసినందుకు గానీ, గాక - ఎవడైనా ఒక వ్యక్తిని (అన్యాయంగా) చంపితే, అతడు సర్వ మానవజాతిని చంపినట్లే. మరియు ఎవడైనా ఒక మానవుని ప్రాణాన్ని కాపాడితే, అతడు సర్వ మానవజాతి ప్రాణాలను కాపాడినట్లే!'' మరియు వాస్తవానికి వారి వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని మా ప్రవక్తలు వచ్చారు, అయినా వాస్తవానికి వారిలో పలువురు

www.Quranpdf.blogspot.in

భూమిలో అక్రమాలు చేసేవారు.

إِنَّمَا جَزَٰٓؤُاْ ٱلَّذِينَ يُحَارِبُونَ ٱللَّهَ وَرَسُولَهُۥ وَيَسْعَوْنَ فِى ٱلْأَرْضِ فَسَادًا أَن يُقَتَّلُوٓاْ أَوْ يُصَلَّبُوٓاْ أَوْ تُقَطَّعَ أَيْدِيهِمْ وَأَرْجُلُهُم مِّنْ خِلَٰفٍ أَوْ يُنفَوْاْ مِنَ ٱلْأَرْضِ ۚ ذَٰلِكَ لَهُمْ خِزْىٌ فِى ٱلدُّنْيَا ۖ وَلَهُمْ فِى ٱلْءَاخِرَةِ عَذَابٌ عَظِيمٌ ﴿٣٣﴾

33. నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్‌తో మరియు ఆయన ప్రవక్తతో పోరాడుతారో మరియు ధరణిలో కల్లోలం రేకెత్తించటానికి ప్రయత్నిస్తారో, అలాంటి వారికి మరణ శిక్ష విధించాలి; లేదా శిలువపై ఎక్కించాలి; లేదా వారి అభిముఖపక్షాల కాళ్ళు-చేతులను నరికించాలి; లేదా వారిని దేశ బహిష్కృతుల్ని చేయాలి. ఇది వారికి ఇహ లోకంలోగల అవమానం. మరియు వారికి పరలోకంలో కూడా ఘోరశిక్ష ఉంటుంది -

إِلَّا ٱلَّذِينَ تَابُواْ مِن قَبْلِ أَن تَقْدِرُواْ عَلَيْهِمْ ۖ فَٱعْلَمُوٓاْ أَنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٣٤﴾

34. మీరు స్వాధీనపరచుకోక ముందు పశ్చాత్తాపపడేవారు తప్ప! కావున మీరు నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత అని తెలుసుకోండి.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَٱبْتَغُوٓاْ إِلَيْهِ ٱلْوَسِيلَةَ وَجَٰهِدُواْ فِى سَبِيلِهِۦ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٣٥﴾

35. ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు ఆయన సాన్నిధ్యానికి చేరే మార్గాన్ని అన్వేషించండి.[1] మరియు ఆయన మార్గంలో నిరంతరం కృషి చెయ్యండి, అప్పుడు మీరు సాఫల్యం పొందవచ్చు![2]

---

1. వసీల: మార్గం, అంటే తాను కోరిన దానిని పొందటానికి లేక దానికి సన్నిహితు లవటానికి సహాయపడేది. అంటే దైవభీతి మరియు సద్వర్తన మరియు అల్లాహ్ (సు.తా.) 'హరాం చేసిన వాటినుండి దూరంగా ఉండటం. కాని మూర్ఖులు ఈ సత్యాన్ని విడిచి గోరీలలో ఉన్న వారిని తమకు వసీలాగా భావిస్తున్నారు. షరీ'అత్‌లో ఇలాంటి అపోహలకు ఎలాంటి స్థానంలేదు. ('స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ అల్-అ'జాన్ మరియు 'స'హీ'హ్ ముస్లిం, కితాబ్ అ'స్సలాహ్). అ'జాన్ తరువాత చదువవలసిన దు'ఆయే వసీలా అది: "అల్లాహుమ్మ రబ్బ హాజి హిద్ద'అవతి త్తామ్మతి, వ'స్సలాతిల్ ఖాయి'మతి, ఆతి ము'హమ్మదన్ వసీలత వల్-ఫ'దీలత, వబ్'అస్‌హు మఖామమ్ మ'హ్మూ దల్లజీ వఅద్‌తహు." స్వర్గంలో నబీ ('స'అస)కు ప్రసాదింపబడిన మఖామె మ'హమూద్ కూడా వసీల అనబడుతుంది. కావున ఎవడైతే అ'జాన్ తరువాత పై దు'ఆ చేస్తాడో అతడు నా సిఫారస్‌కు యోగ్యుడవుతాడు అని మహాప్రవక్త ('స'అస) అన్నారు.

2. చూడండి, 2:186.

www.Quranpdf.blogspot.in

إِنَّ الَّذِينَ كَفَرُوا لَوْ أَنَّ لَهُم مَّا فِي الْأَرْضِ جَمِيعًا وَمِثْلَهُ مَعَهُ لِيَفْتَدُوا بِهِ مِنْ عَذَابِ يَوْمِ الْقِيَامَةِ مَا تُقُبِّلَ مِنْهُمْ ۖ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٣٦﴾

36. నిశ్చయంగా, సత్యతిరస్కారులైన వారు తీర్పుదినాన గల శిక్ష నుండి తప్పించుకోవటానికి - వారివద్ద ఉంటే - భూమిలో ఉన్న సమస్తాన్ని దానితో పాటు మరిఅంత (ధనాన్ని) కూడా, విమోచనా ధనంగా ఇవ్వగోరుతారు కాని అది స్వీకరించబడదు. మరియు వారికి అతి బాధాకరమైన శిక్ష ఉంటుంది.[1]

يُرِيدُونَ أَن يَخْرُجُوا مِنَ النَّارِ وَمَا هُم بِخَارِجِينَ مِنْهَا ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ﴿٣٧﴾

37. వారు నరకాగ్నినుండి బయటికి రాగోరుతారు, కాని వారు దానినుండి బయటికి రాజాలరు. మరియు వారికి ఎడతెగని శిక్ష ఉంటుంది.[2]

وَالسَّارِقُ وَالسَّارِقَةُ فَاقْطَعُوا أَيْدِيَهُمَا جَزَاءً بِمَا كَسَبَا نَكَالًا مِّنَ اللَّهِ ۗ وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٣٨﴾

38. మరియు పురుషుడు దొంగ అయినా, లేదా స్త్రీ దొంగ అయినా, వారి చేతులను నరికివేయండి. ఇది వారి కర్మలకు గుణపాఠంగా, అల్లాహ్ నిర్ణయించిన ప్రతిఫలం (శిక్ష).[3] మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

فَمَن تَابَ مِن بَعْدِ ظُلْمِهِ وَأَصْلَحَ فَإِنَّ اللَّهَ يَتُوبُ عَلَيْهِ ۗ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٣٩﴾

39. ఎవడు నేరం చేసిన తరువాత పశ్చాత్తాపపడి తనను తాను సవరించు కుంటాడో! నిశ్చయంగా అల్లాహ్ అలాంటి వాని పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

أَلَمْ تَعْلَمْ أَنَّ اللَّهَ لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ

40. ఏమీ? నిశ్చయంగా, భూమ్యా కాశాలపై ఆధిపత్యం అల్లాహ్‌దేనని నీకు తెలియదా?

---

1. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం. 546.

2. ఈ ఆయత్ సత్యతిరస్కారులను గురించి ఉంది. ఎందుకంటే ముఅ'మిన్‌లను చివరకు నరకాగ్ని నుండి బయటకు తీయటం జరుగుతుంది. ఇది 'హదీస్'లలో పేర్కొనబడింది.

3. ఈ శిక్ష వివరాలను గురించి 'హదీస్', ఫిఖ్ మరియు తఫాసీర్ పుస్తకాలను చదవాలి. ఇస్లాంలో ఈ విధంగా కఠిన శిక్షలు ఉండటంవల్లనే ఇస్లామియా శాసనం పాటించే దేశాలలో - ఎక్కడైతే ఇంతవరకు షరీ'అత్ శాసనమే అమలులో ఉందో - ఉన్నంత శాంతి భద్రతలు, సుఖసంతోషాలు మరే ఇతర 'గైరు షరీ'అత్ శాసనాలు పాటించే దేశాలలో లేవు. ఉదా: స'ఊదీ 'అరేబియా.

www.Quranpdf.blogspot.in

يُعَذِّبُ مَنْ يَّشَآءُ وَيَغْفِرُ لِمَنْ يَّشَآءُ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٤٠﴾

మరియు ఆయన తాను కోరిన వారిని శిక్షిస్తాడు మరియు తాను కోరిన వారిని క్షమిస్తాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. (5/8)

يٰٓاَيُّهَا الرَّسُوْلُ لَا يَحْزُنْكَ الَّذِيْنَ يُسَارِعُوْنَ فِي الْكُفْرِ مِنَ الَّذِيْنَ قَالُوْٓا اٰمَنَّا بِاَفْوَاهِهِمْ وَلَمْ تُؤْمِنْ قُلُوْبُهُمْ ۛ وَمِنَ الَّذِيْنَ هَادُوْا ۛ سَمّٰعُوْنَ لِلْكَذِبِ سَمّٰعُوْنَ لِقَوْمٍ اٰخَرِيْنَ ۙ لَمْ يَاْتُوْكَ ۗ يُحَرِّفُوْنَ الْكَلِمَ مِنْۢ بَعْدِ مَوَاضِعِهٖ ۚ يَقُوْلُوْنَ اِنْ اُوْتِيْتُمْ هٰذَا فَخُذُوْهُ وَاِنْ لَّمْ تُؤْتَوْهُ فَاحْذَرُوْا ۗ وَمَنْ يُّرِدِ اللّٰهُ فِتْنَتَهٗ فَلَنْ تَمْلِكَ لَهٗ مِنَ اللّٰهِ شَيْـًٔا ۗ اُولٰٓئِكَ الَّذِيْنَ لَمْ يُرِدِ اللّٰهُ اَنْ يُّطَهِّرَ قُلُوْبَهُمْ ۗ لَهُمْ فِي الدُّنْيَا خِزْيٌ ۖ وَّلَهُمْ فِي الْاٰخِرَةِ عَذَابٌ عَظِيْمٌ ﴿٤١﴾

41. * ఓ ప్రవక్తా! సత్యతిరస్కారంలోకి పరుగులు తీసేవారివల్ల నీవు దుఃఖపడకు. అలాంటి వారు: ''మేము విశ్వసించాము.'' అని తమ నోటితో మాత్రమే అంటారు, కాని వారి హృదయాలు విశ్వసించలేదు. మరియు యూదులలో కొందరు అసత్యాలను కుతూహలంతో వినేవారున్నారు మరియు నీ వద్దకు ఎన్నడూ రాని ఇతర ప్రజలకు (అంద జేయటానికి) మీ మాటలు వినే వారున్నారు. వారు పదాల అర్థాలను మార్చి, వాటి సందర్భాలకు భిన్నంగా తీసుకుని ఇలా అంటారు: ''మీకు ఈ విధమైన (సందేశం) ఇస్తేనే స్వీకరించండి మరియు ఇలాంటిది ఇవ్వకపోతే, జాగ్రత్త పడండి!'' మరియు అల్లాహ్ ఎవరిని పరీక్షించ (తప్పుదారిలో వదల) దలచాడో వారిని అల్లాహ్ నుండి తప్పించటానికి నీవు ఏమీ చేయలేవు. ఎవరి హృదయాలను అల్లాహ్ పరిశుద్ధపరచ గోరలేదో అలాంటి వారు వీరే. వారికి ఇహలోకంలో అవమానం ఉంటుంది. మరియు వారికి పరలోకంలో ఘోర శిక్ష ఉంటుంది.

سَمّٰعُوْنَ لِلْكَذِبِ اَكّٰلُوْنَ لِلسُّحْتِ ۗ فَاِنْ جَآءُوْكَ فَاحْكُمْ بَيْنَهُمْ اَوْ اَعْرِضْ عَنْهُمْ ۚ وَاِنْ تُعْرِضْ عَنْهُمْ فَلَنْ يَّضُرُّوْكَ شَيْـًٔا ۗ وَاِنْ حَكَمْتَ فَاحْكُمْ بَيْنَهُمْ بِالْقِسْطِ ۗ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُقْسِطِيْنَ ﴿٤٢﴾

42. వారు అబద్ధాన్ని వినేవారు మరియు నిషిద్ధమైన దానిని తినేవారు. కావున వారు నీ వద్దకు (న్యాయానికి) వస్తే, నీవు (ఇష్టపడితే) వారిమధ్య తీర్పుచేయి, లేదా ముఖం త్రిప్పుకో. నీవు వారి నుండి విముఖుడవైతే వారు నీకేమీ హాని చేయలేరు. నీవు వారిమధ్య తీర్పుచేస్తే, న్యాయంగా మాత్రమే తీర్పుచేయి. నిశ్చయంగా, అల్లాహ్ న్యాయబద్ధులైన వారిని ప్రేమిస్తాడు.

www.Quranpdf.blogspot.in

وَكَيْفَ يُحَكِّمُوْنَكَ وَعِنْدَهُمُ التَّوْرٰىةُ فِيْهَا
حُكْمُ اللّٰهِ ثُمَّ يَتَوَلَّوْنَ مِنْ بَعْدِ ذٰلِكَ ۚ وَمَآ
اُولٰٓئِكَ بِالْمُؤْمِنِيْنَ ﴿٤٣﴾

43. మరియు - అల్లాహ్ ఉత్తరువులున్న 'తౌరాత్ గ్రంథం వారివద్ద ఉన్నప్పటికీ - వారు తీర్పుకొరకు, నీ వద్దకు ఎందుకు వస్తున్నారు? ఆ తరువాత కూడా వారు దాని నుండి తిరిగిపోతున్నారు. మరియు ఇలాంటి వారు (నిజానికి) విశ్వసించిన వారు కారు.

اِنَّآ اَنْزَلْنَا التَّوْرٰىةَ فِيْهَا هُدًى وَّنُوْرٌ ۚ يَحْكُمُ
بِهَا النَّبِيُّوْنَ الَّذِيْنَ اَسْلَمُوْا لِلَّذِيْنَ
هَادُوْا وَالرَّبّٰنِيُّوْنَ وَالْاَحْبَارُ بِمَا
اسْتُحْفِظُوْا مِنْ كِتٰبِ اللّٰهِ وَكَانُوْا عَلَيْهِ
شُهَدَآءَ ۚ فَلَا تَخْشَوُا النَّاسَ وَاخْشَوْنِ وَلَا
تَشْتَرُوْا بِاٰيٰتِيْ ثَمَنًا قَلِيْلًا ۚ وَمَنْ لَّمْ يَحْكُمْ
بِمَآ اَنْزَلَ اللّٰهُ فَاُولٰٓئِكَ هُمُ الْكٰفِرُوْنَ ﴿٤٤﴾

44. నిశ్చయంగా, మేము తౌరాత్‌ను (మూసాపై) అవతరింపజేశాము. అందులో మార్గదర్శకత్వం మరియు జ్యోతి ఉన్నాయి. అల్లాహ్‌కు విధేయులైన (ముస్లింలైన) ప్రవక్తలు దానిని అనుసరించి, యూదుల మధ్య తీర్పు చేస్తూ ఉండేవారు.[1] అదేవిధంగా ధర్మవేత్తలు (రబ్బానియ్యూన్) మరియు యూద మతాచారులు (అ'హ్బార్) కూడా (తీర్పు చేస్తూ ఉండేవారు). ఎందుకంటే వారు అల్లాహ్ గ్రంథానికి రక్షకులుగా మరియు దానికి సాక్షులుగా నియమింపబడి ఉండే వారు. కావున మీరు (యూదులారా) మానవులకు భయపడకండి. నాకే భయపడండి. నా సూక్తులను(ఆయాత్) స్వల్పలాభాలకు అమ్ముకోకండి. మరియు ఎవరు అల్లాహ్ అవతరింపజేసిన (శాసనం) ప్రకారం తీర్పుచేయరో, అలాంటి వారే సత్యతిరస్కారులు.

وَكَتَبْنَا عَلَيْهِمْ فِيْهَآ اَنَّ النَّفْسَ بِالنَّفْسِ

45. మరియు ఆ గ్రంథం (తౌరాత్)లో వారికి మేము: "ప్రాణానికి బదులు ప్రాణం,

1. యూదుల ప్రవక్తలందరూ అల్లాహ్ (సు.తా.)కు విధేయులైన వారే అంటే ముస్లింలే. ఆ ఇస్లాం వైపునకే దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) పిలుస్తున్నారు. ఈ ఇస్లాం ధర్మమే ఆదమ్ ('అ.స.) నుండి ప్రతి ప్రవక్త బోధించిన ధర్మం. ఇక హిందూ ధర్మానికి మూలమైన వేదాలు మరియు భగవద్గీత కూడా ఏకైక పరమేశ్వరునికి అంటే అల్లాహుతా'ఆలాకు మాత్రమే విధేయులై ఉండి, కేవలం ఆయననే ఆరాధించాలని బోధిస్తున్నాయి. ఆ పరమేశ్వరుడు, సంతానం లేనివాడు అని కూడా వివరిస్తున్నాయి. అంతేగాక పామరులే కల్పిత దైవాలను, సృష్టించబడిన వాటిని ఆరాధిస్తారని కూడా బోధిస్తున్నాయి.

www.Quranpdf.blogspot.in

وَالْعَيْنَ بِالْعَيْنِ وَالْأَنفَ بِالْأَنفِ وَالْأُذُنَ
بِالْأُذُنِ وَالسِّنَّ بِالسِّنِّ وَالْجُرُوحَ قِصَاصٌ ۚ
فَمَن تَصَدَّقَ بِهِ فَهُوَ كَفَّارَةٌ لَّهُ ۚ وَمَن
لَّمْ يَحْكُم بِمَا أَنزَلَ اللَّهُ فَأُولَٰئِكَ هُمُ
الظَّالِمُونَ ﴿٤٥﴾

కన్నుకు బదులు కన్ను, ముక్కుకు బదులు ముక్కు, చెవికి బదులు చెవి, పన్నుకు బదులు పన్ను మరియు గాయాలకు బదులుగా సరిసమానమైన ప్రతీకారం వ్రాశాము.''[1] కాని ఎవరైనా దానిని క్షమిస్తే, అది అతనికి పాపపరిహారం (కఫ్ఫారా)! మరియు ఎవరు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పుచేయరో అలాంటి వారు! వారే దుర్మార్గులు.[2]

وَقَفَّيْنَا عَلَىٰ آثَارِهِم بِعِيسَى ابْنِ مَرْيَمَ مُصَدِّقًا
لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ التَّوْرَاةِ ۖ وَآتَيْنَاهُ الْإِنجِيلَ
فِيهِ هُدًى وَنُورٌ وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ
التَّوْرَاةِ وَهُدًى وَمَوْعِظَةً لِّلْمُتَّقِينَ ﴿٤٦﴾

46. మరియు మేము వారి (ఆ ప్రవక్తల) అడుగుజాడలను (ఆసా'రిహిమ్) అనుసరించే వాడు మరియు 'తౌరాత్‌లో మిగిలి ఉన్న సత్యాన్ని ధృవపరచే వాడయిన, మర్యమ్ కుమారుడు 'ఈసా (ఏసు)ను పంపాము.[3] మేము అతనికి ఇంజీల్ గ్రంథాన్ని ప్రసాదించాము. అందులో మార్గదర్శకత్వం మరియు జ్యోతి ఉన్నాయి

---

1. ఈ శిక్షలకు చూడండి బైబిల్ (Old Testament), నిర్గమకాండం- (Exodus), 21:23-36.

2. పూర్వ గ్రంథప్రజలు తమ ధర్మగ్రంథానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అంటే అల్లాహ్ (సు.తా.) శాసనాన్ని అనుసరించటం లేదు. ఎవరైతే అల్లాహుతా'ఆలా శాసనాన్ని అనుసరించరో అలాంటి వారే ''జాలిమూన్ - దుర్మార్గులు, ఫాసిఖూన్ - అవిధేయులు (దుష్టులు) మరియు కాఫిరూన్ - సత్యతిరస్కారులు అనబడతారు. అలాంటి వారే అల్లాహుతా'ఆలా ఆగ్రహానికి గురిఅయ్యే వారు.

3. మూసా ('అ.స.)పై అవతరింపజేయబడిన తౌరాత్ గ్రంథం తరువాత అల్లాహ్ (సు.తా.) 'ఈసా ('అ.స.)పై ఇంజీల్‌ను అవతరింపజేశాడు. అతను తౌరాత్‌లో మిగిలి ఉన్న సత్యాన్ని ధృవపరిచారు. 'ఈసా ('అ.స.): ''ఇస్రాయీ'ల్ సంతతిలోని దారితప్పిన గొర్రెల వద్దకే తప్ప ఇతరులవద్దకు నేను పంపబడలేదు.'' అని అన్నారు. మత్తయి-(Mathew), 15:24. ఇక ము'హమ్మద్ ('స'అస) వచ్చారు. అతనిపై ఖుర్ఆన్ అవతరింపజేయబడింది. ఇది పూర్వగ్రంథాలలో మిగిలిఉన్న సత్యాన్ని ధృవీకరిస్తుంది. ఈ ఖుర్ఆన్ 1400 సంవత్సరాలలో, దానిలోని ఒక్క అక్షరమైనా మార్చబడకుండా, దాని అసలు రూపంలో భద్రపరచబడి ఉన్న ఏకైక, దివ్యగ్రంథం. ఎందుకంటే పునరుత్థానదినం వరకు నేను ఈ ఖుర్ఆన్‌ను దాని అసలు రూపంలో భద్రపరుస్తానని అల్లాహ్ (సు.తా.) వాగ్దానం చేశాడు. చూడండి, 15:9. ఇది ర'హ్మతుల్లిల్ 'ఆలమీన్ - అంటే సర్వలోకాల వారికి కారుణ్యం. ఇది సర్వలోకాల వారికొరకు అవతరింపజేయబడింది. ము'హమ్మద్ ('స'అస) చిట్ట చివరి ప్రవక్త. అతనిపై అవతరింపజేయబడిన ఈ దివ్యఖుర్ఆన్ చిట్ట చివరి దివ్యగ్రంథం.

www.Quranpdf.blogspot.in

మరియు అది 'తౌరాత్‌లో మిగిలిఉన్న సత్యాన్ని ధృవీకరిస్తుంది మరియు దైవభీతి గలవారికి మార్గ దర్శకత్వం మరియు హితోపదేశం కూడా!

وَلْيَحْكُمْ اَهْلُ الْاِنْجِيْلِ بِمَآ اَنْزَلَ اللّٰهُ فِيْهِ ۭ وَمَنْ لَّمْ يَحْكُمْ بِمَآ اَنْزَلَ اللّٰهُ فَاُولٰۗىِٕكَ هُمُ الْفٰسِقُوْنَ ۝

47. మరియు ఇంజీల్ గ్రంథప్రజలను, అల్లాహ్! ఆ గ్రంథంలో అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పుచేయమను. మరియు ఎవరు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పుచేయరో అలాంటి వారు, వారే అవిధేయులు (దుష్టులు).[1]

وَاَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ الْكِتٰبِ وَمُهَيْمِنًا عَلَيْهِ فَاحْكُمْ بَيْنَهُمْ بِمَآ اَنْزَلَ اللّٰهُ وَلَا تَتَّبِعْ اَهْوَاۗءَهُمْ عَمَّا جَاۗءَكَ مِنَ الْحَقِّ ۭ لِكُلٍّ جَعَلْنَا مِنْكُمْ شِرْعَةً وَّمِنْهَاجًا ۭ وَلَوْ شَاۗءَ اللّٰهُ لَجَعَلَكُمْ اُمَّةً وَّاحِدَةً وَّلٰكِنْ لِّيَبْلُوَكُمْ فِيْ مَآ اٰتٰىكُمْ فَاسْتَبِقُوا الْخَيْرٰتِ ۭ اِلَى اللّٰهِ مَرْجِعُكُمْ جَمِيْعًا فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ۝

48. మరియు (ఓ ప్రవక్తా!) మేము ఈ గ్రంథాన్ని నీ పై సత్యంతో అవతరింప జేశాము. ఇది పూర్వగ్రంథాలలో మిగిలిఉన్న సత్యాన్ని ధృవపరుస్తుంది. మరియు వాటిలో ఉన్న సత్యాసత్యాలను పరిష్కరిస్తుంది.[2] కావున నీవు, అల్లాహ్ అవతరింపజేసిన ఈ శాసనం ప్రకారం వారిమధ్య తీర్పు చెయ్యి. మరియు నీ వద్దకు వచ్చిన సత్యాన్ని విడిచి వారి కోరికలను అనుసరించకు.[3] మీలో ప్రతి ఒక్క సంఘానికి ఒక ధర్మశాసనాన్ని మరియు ఒక జీవనమార్గాన్ని

---

1. ఎంతవరకైతే ఖుర్ఆన్ అవతరింపజేయబడలేదో, అంతవరకు బైబిల్ శాసనం అమలులో ఉండెను. కాని దైవప్రవక్త('స'అస)కు దివ్యఖుర్ఆన్ ప్రసాదింపబడిన తరువాత ఇది ఇంతకు ముందు అవతరింపజేయబడిన దివ్య గ్రంథాలను రద్దుచేస్తుంది. ఇది అల్లాహ్ (సు.తా.) శాసనం. మరొక విశేషం ఏమిటంటే అవి వాటి అసలు రూపంలో లేవు. వాటిని అనుసరించే వారు వాటిలో తమ ఇష్టానుసారంగా ఎన్నో సార్లు, ఎన్నో మార్పులు చేశారు. వాటిలో చివరి మార్పుగలది 1977 క్రీస్తు శకపు (Revised) Authorized KJV. అంతేగాక ఇప్పుడు ప్రపంచంలో ఎన్నో రకాలైన బైబిల్స్ చెలామణిలో ఉన్నాయి. చూడండి, 3:3 వ్యాఖ్యానం 2. కాని ఖుర్ఆన్ మాత్రమే, 1400 సంవత్సరాలలో ఏ విధమైన మార్పులు లేకుండా, దాని అసలు రూపంలో సురక్షితంగా ఉన్న ఏకైక దివ్య గ్రంథం.

2. ముహైమినన్ 'అలైహి: అంటే అది వాటిలో ఉన్న సత్యాన్ని ధృవపరుస్తుంది, వాటిలో చేర్చబడిన అసత్యాన్ని అసత్యమని నిరూపిస్తుంది మరియు స్పష్టపరుస్తుంది.

3. అంటే ముస్లిమేతరులు కూడా తీర్పుకొరకు వస్తే వారిమధ్య దివ్యఖుర్ఆన్ (అల్లాహుతా'ఆలా) ఆదేశాను సారంగా మాత్రమే తీర్పు చేయాలి; కానీ వారి ధర్మాన్ని అనుసరిస్తూ గానీ, లేక వారి కోరికలను అనుసరిస్తూ గానీ, తీర్పుచేయరాదు.

www.Quranpdf.blogspot.in

నియమించి ఉన్నాము. ఒకవేళ అల్లాహ్ తలుచుకుంటే, మిమ్మల్ని అంతా ఒకే ఒక సంఘంగా రూపొందించి ఉండేవాడు. కాని మీకు ఇచ్చిన దానితో (ధర్మంతో) మిమ్మల్ని పరీక్షించటానికి (ఇలా చేశాడు). కావున మీరు మంచిపనులు చేయటంలో ఒకరితో నొకరు పోటీపడండి. అల్లాహ్ వద్దకే మీరందరూ మరలిపోవలసి వుంది అప్పుడు ఆయన మీకున్న భేదాభిప్రాయాలను గురించి మీకు తెలియజేస్తాడు.

وَاَنِ احۡكُمۡ بَيۡنَهُمۡ بِمَاۤ اَنۡزَلَ اللّٰهُ وَلَا تَتَّبِعۡ اَهۡوَآءَهُمۡ وَاحۡذَرۡهُمۡ اَنۡ يَّفۡتِنُوۡكَ عَنۡۢ بَعۡضِ مَاۤ اَنۡزَلَ اللّٰهُ اِلَيۡكَ‌ؕ فَاِنۡ تَوَلَّوۡا فَاعۡلَمۡ اَنَّمَا يُرِيۡدُ اللّٰهُ اَنۡ يُّصِيۡبَهُمۡ بِبَعۡضِ ذُنُوۡبِهِمۡ‌ؕ وَاِنَّ كَثِيۡرًا مِّنَ النَّاسِ لَفٰسِقُوۡنَ ﴿۴۹﴾

49. మరియు (ఓ ప్రవక్తా!) నీవు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం వారి మధ్య తీర్పుచెయ్యి మరియు వారి వ్యర్థ కోరికలను అనుసరించకు. అల్లాహ్ నీపై అవతరింపజేసిన కొన్ని శాసనాల నుండి వారు నిన్ను తప్పించకుండా జాగ్రత్తగా ఉండు. ఒకవేళ వారు వెనుదిరిగిపోతే, అల్లాహ్ వారిని, వారి కొన్ని పాపాలకు శిక్షించదలచాడని తెలుసుకో. మరియు నిశ్చయంగా, ప్రజలలో అనేకులు అవిధేయతకు పాల్పడే వారున్నారు.

اَفَحُكۡمَ الۡجَاهِلِيَّةِ يَبۡغُوۡنَ‌ؕ وَمَنۡ اَحۡسَنُ مِنَ اللّٰهِ حُكۡمًا لِّقَوۡمٍ يُّوۡقِنُوۡنَ ﴿۵۰﴾

50. ఏమీ? వారు అజ్ఞానకాలపు తీర్పును కోరుతున్నారా? కాని ఆయన (అల్లాహ్) పై నమ్మకం గలవారికి అల్లాహ్ కంటే మంచి తీర్పు చేయగల వాడెవడు?[1] (3/4)

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا لَا تَتَّخِذُوا الۡيَهُوۡدَ وَالنَّصٰرٰۤى اَوۡلِيَآءَ ‌ؔ‌ۘ بَعۡضُهُمۡ اَوۡلِيَآءُ بَعۡضٍ‌ؕ وَمَنۡ يَّتَوَلَّهُمۡ مِّنۡكُمۡ فَاِنَّهٗ مِنۡهُمۡ‌ؕ اِنَّ اللّٰهَ لَا يَهۡدِى

51. * ఓ విశ్వాసులారా! యూదులను మరియు క్రైస్తవులను మిత్రులుగా చేసుకోకండి. వారు ఒకరికొకరు స్నేహితులు.[2] మీలో ఎవడు వారితో స్నేహం చేస్తాడో వాస్తవానికి

1. ఇస్లాం: అంటే అల్లాహ్ (సు.తా.)కు విధేయత, జాహిలియ్యాహ్ - అంటే అజ్ఞానం. ఈ రెండు పదాలు ఒకదాని కొకటి వ్యతిరేకంగా వాడబడతాయి. ఎందుకంటే సర్వ జ్ఞానాలకు మూలాధారి అల్లాహ్ (సు.తా.) కావున అల్లాహుతా'ఆలాను విశ్వసించని వారు అజ్ఞానులే! (ఫ'త్హ్ అల్-ఖదీర్). ఇంకా చూడండి. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-9, 'హదీస్' నం. 21.

2. చూడండి, 3:28, 118. 4:139, 5:57, 8:73 మరియు 60:7-9.

www.Quranpdf.blogspot.in

الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿٥١﴾

అతడు వారిలో చేరిన వాడవుతాడు. నిశ్చయంగా, అల్లాహ్ దుర్మార్గులకు మార్గదర్శకత్వం చేయడు.

فَتَرَى الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ يُّسَارِعُوْنَ فِيْهِمْ يَقُوْلُوْنَ نَخْشٰٓى اَنْ تُصِيْبَنَا دَآئِرَةٌ ؕ فَعَسَى اللّٰهُ اَنْ يَّاْتِيَ بِالْفَتْحِ اَوْ اَمْرٍ مِّنْ عِنْدِهٖ فَيُصْبِحُوْا عَلٰى مَآ اَسَرُّوْا فِيْٓ اَنْفُسِهِمْ نٰدِمِيْنَ ﴿٥٢﴾

52. కావున ఎవరి హృదయాలలో రోగం (కాపట్యం) ఉందో వారు, వారి సాంగత్యం కొరకు పోటీపడుతున్నది నీవు చూస్తున్నావు. వారు: "మాపై ఏదైనా ఆపద రాగలదని మేము భయపడుతున్నాము." అని అంటారు. బహుశా అల్లాహ్ (విశ్వాసులకు) విజయాన్ని గానీ, లేదా తనదిక్కు నుండి ఏదైనా అవకాశాన్ని గానీ కలిగించవచ్చు! అప్పుడు వారు తమ మనస్సులలో దాచి ఉంచిన దానికి పశ్చాత్తాపపడతారు.

وَيَقُوْلُ الَّذِيْنَ اٰمَنُوْٓا اَهٰٓؤُلَآءِ الَّذِيْنَ اَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ ۙ اِنَّهُمْ لَمَعَكُمْ ؕ حَبِطَتْ اَعْمَالُهُمْ فَاَصْبَحُوْا خٰسِرِيْنَ ﴿٥٣﴾

53. మరియు విశ్వాసులు (పరస్పరం ఇలా అనుకుంటారు): "ఏమీ? వాస్తవానికి మేము మీతోనే ఉన్నామని, అల్లాహ్ పేరుతో కఠోర ప్రమాణాలుచేసి, నమ్మకం కలిగించే వారు వీరేనా?" వారి (కపట విశ్వాసుల) కర్మలన్నీ వ్యర్థమై, వారు నష్టపడిన వారవుతారు!

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا مَنْ يَّرْتَدَّ مِنْكُمْ عَنْ دِيْنِهٖ فَسَوْفَ يَاْتِي اللّٰهُ بِقَوْمٍ يُّحِبُّهُمْ وَيُحِبُّوْنَهٗٓ ۙ اَذِلَّةٍ عَلَى الْمُؤْمِنِيْنَ اَعِزَّةٍ عَلَى الْكٰفِرِيْنَ ۫ يُجَاهِدُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ وَلَا يَخَافُوْنَ لَوْمَةَ لَآئِمٍ ؕ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿٥٤﴾

54. ఓ విశ్వాసులారా! మీలో ఎవడైనా తన ధర్మం (ఇస్లాం) నుండి వైదొలగితే, అల్లాహ్ త్వరలోనే ఇతర ప్రజలను తేగలడు. ఆయన వారిని ప్రేమిస్తాడు[1] మరియు వారు ఆయన (అల్లాహ్)ను ప్రేమిస్తారు. వారు విశ్వాసులపట్ల మృదువుగా, సత్య తిరస్కారులపట్ల కఠినంగా ప్రవర్తించే వారునూ, అల్లాహ్ మార్గంలో ధర్మపోరాటం చేసేవారునూ మరియు నిందించే వారి నిందలకు

1. అల్లాహ్ (సు.తా.)కు ప్రియులైన వారి నాలుగు లక్షణాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి. 1) వారు అల్లాహ్‌కు ప్రియులై, అల్లాహ్ (సు.తా.)ను ప్రేమించే వారూ, 2) విశ్వాసులపట్ల మృదువుగానూ మరియు అవిశ్వాసులపట్ల కఠినంగానూ ఉండే వారూ, 3) అల్లాహ్ (సు.తా.) మార్గంలో ధర్మపోరాటం (జిహాద్) చేసేవారూ మరియు 4) నిందించేవారి నిందలకు భయపడని వారునూ, అయి ఉంటారు.

www.Quranpdf.blogspot.in

భయపడనివారునూ, అయి ఉంటారు. ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన దానిని తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ సర్వోపగతుడు (సర్వవ్యాప్తి), సర్వజ్ఞుడు.

إِنَّمَا وَلِيُّكُمُ ٱللَّهُ وَرَسُولُهُۥ وَٱلَّذِينَ ءَامَنُواْ ٱلَّذِينَ يُقِيمُونَ ٱلصَّلَوٰةَ وَيُؤۡتُونَ ٱلزَّكَوٰةَ وَهُمۡ رَٰكِعُونَ ٥٥

55. నిశ్చయంగా, మీ స్నేహితులు, అల్లాహ్! ఆయన ప్రవక్త మరియు విశ్వసించిన వారు: ఎవరైతే నమా'జ్ స్థాపిస్తారో, విధిదానం ('జకాత్) ఇస్తూ ఉంటారో మరియు వారు వంగుతూ (రుకూ'ఉ చేస్తూ) ఉంటారో;

وَمَن يَتَوَلَّ ٱللَّهَ وَرَسُولَهُۥ وَٱلَّذِينَ ءَامَنُواْ فَإِنَّ حِزۡبَ ٱللَّهِ هُمُ ٱلۡغَٰلِبُونَ ٥٦

56. మరియు ఎవరు, అల్లాహ్ ఆయన ప్రవక్త మరియు విశ్వసించిన వారి వైపునకు మరలుతారో! నిశ్చయంగా, వారే అల్లాహ్ పక్షానికి చెందినవారు, వారే విజయం సాధించేవారు.[1]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَتَّخِذُواْ ٱلَّذِينَ ٱتَّخَذُواْ دِينَكُمۡ هُزُوٗا وَلَعِبٗا مِّنَ ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ مِن قَبۡلِكُمۡ وَٱلۡكُفَّارَ أَوۡلِيَآءَۚ وَٱتَّقُواْ ٱللَّهَ إِن كُنتُم مُّؤۡمِنِينَ ٥٧

57. ఓ విశ్వాసులారా! మీ ధర్మాన్ని ఎగతాళిగా నవ్వులాటగా పరిగణించే వారు పూర్వగ్రంథ ప్రజలైనా, లేదా సత్య తిరస్కారులైనా, వారిని మీ స్నేహితులుగా చేసుకోకండి. మరియు మీరు విశ్వాసులే అయితే అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి.

وَإِذَا نَادَيۡتُمۡ إِلَى ٱلصَّلَوٰةِ ٱتَّخَذُوهَا هُزُوٗا وَلَعِبٗاۚ ذَٰلِكَ بِأَنَّهُمۡ قَوۡمٞ لَّا يَعۡقِلُونَ ٥٨

58. మరియు మీరు నమా'జ్ కొరకు పిలుపు (అజా'న్) ఇస్తే, వారు దానిని ఎగతాళిగా నవ్వులాటగా తీసుకుంటారు. అది ఎందుకంటే వాస్తవానికి వారు బుద్ధిహీనులైన జనులు![2]

قُلۡ يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ هَلۡ تَنقِمُونَ مِنَّآ إِلَّآ أَنۡ ءَامَنَّا بِٱللَّهِ وَمَآ أُنزِلَ إِلَيۡنَا وَمَآ أُنزِلَ مِن قَبۡلُ وَأَنَّ أَكۡثَرَكُمۡ فَٰسِقُونَ ٥٩

59. వారితో ఇలా అను: "ఓ గ్రంథ ప్రజలారా![3] ఏమీ? మేము అల్లాహ్‌ను మరియు ఆయన మాపై అవతరింపజేసిన మరియు మాకు పూర్వం అవతరింపజేసిన (గ్రంథాలను)

1. చూడండి, 58:22, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం.15, 25.

2. చూడండి, 62:9 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం. 577.

3. గ్రంథప్రజలు అంటే యూదులు మరియు క్రైస్తవులు.

www.Quranpdf.blogspot.in

విశ్వసించామనే, మీరు మమ్మల్ని పీడిస్తున్నారా? మరియు నిశ్చయంగా, మీలో చాలామంది అవిధేయులు (దుష్టులు) ఉన్నారు!''

قُلْ هَلْ أُنَبِّئُكُم بِشَرٍّ مِّن ذَٰلِكَ مَثُوبَةً عِندَ اللَّهِ
مَن لَّعَنَهُ اللَّهُ وَغَضِبَ عَلَيْهِ وَجَعَلَ مِنْهُمُ
الْقِرَدَةَ وَالْخَنَازِيرَ وَعَبَدَ الطَّاغُوتَ أُولَٰئِكَ
شَرٌّ مَّكَانًا وَأَضَلُّ عَن سَوَاءِ السَّبِيلِ ٦٠

60. ఇలా అను: ''ఏమీ? అల్లాహ్ తరఫు నుండి ఎవరికి, దీని కంటే, హీనకరమైన ప్రతిఫలం దొరుకుతుందో మీకు తెలుపనా? వారే, ఎవరినైతే అల్లాహ్ శపించాడో (బహిష్కరించాడో) మరియు ఎవరైతే ఆయన ఆగ్రహానికి గురిఅయ్యారో! మరియు వారిలో కొందరు, ఎవరినైతే ఆయన కోతులుగా మరియు పందులుగా మార్చాడో![1] మరియు వారు ఎవరైతే కల్పిత దైవాల (తాగూత్‌ల) దాస్యం చేస్తారో.[2] అలాంటి వారు (పునరుత్థాన దినమున) ఎంతో హీనస్థితిలో ఉంటారు మరియు వారు ఋజుమార్గం నుండి చాలా దూరం వెళ్ళి పోయిన వారే!''

وَإِذَا جَاءُوكُمْ قَالُوا آمَنَّا وَقَد دَّخَلُوا بِالْكُفْرِ
وَهُمْ قَدْ خَرَجُوا بِهِ ۚ وَاللَّهُ أَعْلَمُ بِمَا كَانُوا
يَكْتُمُونَ ٦١

61. మరియు వారు (కపట విశ్వాసులు) నీ వద్దకు వచ్చినపుడు: ''మేము విశ్వసించాము.'' అని అంటారు. కాని వాస్తవానికి వారు సత్యతిరస్కారంతోనే వస్తారు మరియు దాని (సత్యతిరస్కారం) తోనే తిరిగిపోతారు కూడాను. మరియు వారు ఏమి దాస్తున్నారో అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَتَرَىٰ كَثِيرًا مِّنْهُمْ يُسَارِعُونَ فِي الْإِثْمِ
وَالْعُدْوَانِ وَأَكْلِهِمُ السُّحْتَ ۚ لَبِئْسَ مَا كَانُوا
يَعْمَلُونَ ٦٢

62. మరియు వారిలో అనేకులను పాపం మరియు దౌర్జన్యం చేయటానికి మరియు నిషిద్ధమైనవి తినటానికి చురుకుగా పాల్గొనటాన్ని నీవు చూస్తావు. వారు చేస్తున్న పనులు ఎంత నీచమైనవి!

لَوْلَا يَنْهَاهُمُ الرَّبَّانِيُّونَ وَالْأَحْبَارُ عَن

63. వారి ధర్మవేత్తలు (రబ్బానియ్యూన్)

---

1. చూడండి, 2:65, 7:166.

2. చూడండి, 2:256.

www.Quranpdf.blogspot.in

قَوْلِهِمُ الْإِثْمَ وَأَكْلِهِمُ السُّحْتَ ۚ لَبِئْسَ مَا كَانُوا يَصْنَعُونَ ﴿٦٣﴾

మరియు మతాచారులు (అ'హ్బార్) వారిని, పాపపు మాటలు పలకటం నుండి మరియు నిషిద్ధమైన వాటిని తినటం నుండి ఎందుకు వారించరు? వారు చేసే కార్యాలు ఎంత నీచమైనవి!

وَقَالَتِ الْيَهُودُ يَدُ اللَّهِ مَغْلُولَةٌ ۚ غُلَّتْ أَيْدِيهِمْ وَلُعِنُوا بِمَا قَالُوا ۘ بَلْ يَدَاهُ مَبْسُوطَتَانِ يُنفِقُ كَيْفَ يَشَاءُ ۚ وَلَيَزِيدَنَّ كَثِيرًا مِّنْهُم مَّا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ طُغْيَانًا وَكُفْرًا ۚ وَأَلْقَيْنَا بَيْنَهُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ۚ كُلَّمَا أَوْقَدُوا نَارًا لِّلْحَرْبِ أَطْفَأَهَا اللَّهُ ۚ وَيَسْعَوْنَ فِي الْأَرْضِ فَسَادًا ۚ وَاللَّهُ لَا يُحِبُّ الْمُفْسِدِينَ ﴿٦٤﴾

64. మరియు యూదులు: "అల్లాహ్ చేతులకు సంకెళ్ళు పడిఉన్నాయి." అని అంటారు.[1] వారి చేతులకే సంకెళ్ళు వేయబడు గాక! మరియు వారు పలికిన దానికి వారు శపించబడు గాక! వాస్తవానికి ఆయన (అల్లాహ్) రెండు చేతులు విస్తరింపబడి ఉన్నాయి; ఆయన (తన అనుగ్రహాలను) తాను కోరినట్లు ఖర్చుచేస్తాడు. మరియు (ఓ ప్రవక్తా!) నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయబడిన (ఈ గ్రంథం) నిశ్చయంగా, వారిలో చాలామందికి తలబిరుసుతనం మరియు సత్యతిరస్కారాన్ని మాత్రమే పెంచుతున్నది. మరియు మేము వారిమధ్య విరోధాన్ని మరియు ద్వేషాన్ని, తీర్పుదినం వరకు ఉండేటట్లు చేశాము. వారు యుద్ధజ్వాలలను ప్రజ్వలింప జేసినపుడల్లా, అల్లాహ్ దానిని చల్లార్చాడు. మరియు వారు భూమిలో కల్లోలం రేకెత్తించటానికి పాటుపడుతున్నారు. మరియు అల్లాహ్ కల్లోలం రేకెత్తించేవారిని ప్రేమించడు.

وَلَوْ أَنَّ أَهْلَ الْكِتَابِ آمَنُوا وَاتَّقَوْا لَكَفَّرْنَا عَنْهُمْ سَيِّئَاتِهِمْ وَلَأَدْخَلْنَاهُمْ جَنَّاتِ النَّعِيمِ ﴿٦٥﴾

65. మరియు వాస్తవానికి గ్రంథప్రజలు విశ్వసించి, దైవభీతి కలిగివుంటే! నిశ్చయంగా, మేము వారి పాపాలను తొలగించి, వారిని శ్రేష్ఠమైన స్వర్గవనాలలో ప్రవేశింపజేసి ఉండేవారము.

وَلَوْ أَنَّهُمْ أَقَامُوا التَّوْرَاةَ وَالْإِنجِيلَ وَمَا أُنزِلَ

66. మరియు వాస్తవానికి వారు 'తౌరాత్‌ను,

---

1. చూడండి, 3:181 మరియు 14:34.

www.Quranpdf.blogspot.in

إِلَيْهِم مِّن رَّبِّهِمْ لَأَكَلُوا مِن فَوْقِهِمْ وَمِن تَحْتِ
أَرْجُلِهِم ۚ مِّنْهُمْ أُمَّةٌ مُّقْتَصِدَةٌ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ
سَاءَ مَا يَعْمَلُونَ ﴿٦٦﴾

ఇంజీల్‌ను మరియు వారి ప్రభువు తరఫునుండి వారిపై (ఇప్పుడు) అవతరింపజేయబడిన దానిని (ఈ ఖుర్‌ఆన్‌ను) ఆచరించి ఉండినట్లైతే, వారి కొరకు వారిపై (ఆకాశం) నుండి మరియు కాళ్ళక్రింది (భూమి) నుండి జీవనోపాధి పొందేవారు.[1] వారిలో కొందరు సరైనమార్గాన్ని అవలంబించే వారున్నారు.[2] కాని వారిలో అనేకులు చేసేవి చెడు (పాప) కార్యాలే! (7/8)

يَا أَيُّهَا الرَّسُولُ بَلِّغْ مَا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ
وَإِن لَّمْ تَفْعَلْ فَمَا بَلَّغْتَ رِسَالَتَهُ ۚ وَاللَّهُ يَعْصِمُكَ
مِنَ النَّاسِ ۗ إِنَّ اللَّهَ لَا يَهْدِي الْقَوْمَ الْكَافِرِينَ ﴿٦٧﴾

67. * ఓ ప్రవక్తా! నీవు నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయబడిన దానిని తెలియజేయి.[3] మరియు నీవట్లు చేయకపోతే, ఆయన సందేశాన్ని పూర్తిగా తెలియజేయని వాడవవుతావు. మరియు అల్లాహ్ మానవుల నుండి నిన్ను కాపాడుతాడు. నిశ్చయంగా, అల్లాహ్ సత్య తిరస్కారులైన ప్రజలకు మార్గదర్శకత్వం చేయడు.

قُلْ يَا أَهْلَ الْكِتَابِ لَسْتُمْ عَلَىٰ شَيْءٍ حَتَّىٰ تُقِيمُوا
التَّوْرَاةَ وَالْإِنجِيلَ وَمَا أُنزِلَ إِلَيْكُم مِّن رَّبِّكُمْ ۗ
وَلَيَزِيدَنَّ كَثِيرًا مِّنْهُم مَّا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ
طُغْيَانًا وَكُفْرًا ۖ فَلَا تَأْسَ عَلَى الْقَوْمِ الْكَافِرِينَ ﴿٦٨﴾

68. ఇలా అను: "ఓ గ్రంథప్రజలారా! మీరు 'తౌరాత్‌ను, ఇంజీల్‌ను మరియు మీ ప్రభువు తరఫునుండి మీ పై అవతరింపజేయబడిన దానిని (ఈ ఖుర్‌ఆన్‌ను) ఆచరించనంత వరకు మీరు అసలు దేని (ఏ సత్యమార్గం) మీద కూడా ఉండనట్లే!" మరియు నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయ బడిన (ఈ గ్రంథం) వాస్తవానికి వారిలోని అనేకుల తలబిరుసుతనాన్ని మరియు సత్య తిరస్కారాన్ని మాత్రమే పెంచుతుంది.[4] కావున నీవు సత్యతిరస్కార

---

1. చూడండి, 7:96.

2. 'అబ్దుల్లాహ్ బిన్-సల్లాం మరికొందరు 8-9 మంది మదీనాలోని యూదులు మాత్రమే విశ్వసించారు.

3. 'ఆయి'షహ్ (ర. 'అన్హా) కథనం: "ఏ వ్యక్తి అయినా ము'హమ్మద్ ('స'అస) వ'హీ నుండి ఏమైనా దాచారు." అని సందేహపడితే ఆ వ్యక్తి నిశ్చయంగా, అసత్యం పలికాడు. ('స'హీ'హ్ బు'ఖారీ, 'హ. నం. 4855).

4. చూడండి, 41:44 మరియు 17:82.

www.Quranpdf.blogspot.in

ప్రజలను గురించి విచారించకు.

69. నిశ్చయంగా, ఈ (గ్రంథాన్ని) విశ్వసించినవారు (ముస్లింలు) మరియు యూదులు మరియు 'సాబియూ'లు మరియు క్రైస్తవులు, ఎవరైనా సరే అల్లాహ్‌ను మరియు అంతిమదినాన్ని విశ్వసించి, సత్కార్యాలు చేస్తే వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా.[1]

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَادُوا وَالصَّابِئُونَ وَالنَّصَارَىٰ مَنْ آمَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَعَمِلَ صَالِحًا فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٦٩﴾

70. వాస్తవానికి మేము ఇస్రాయీ'ల్ సంతతి వారినుండి ఒక గట్టి ప్రమాణాన్ని తీసుకున్నాము మరియు వారి వద్దకు ప్రవక్తలను పంపాము. కాని ఏ ప్రవక్త అయినా వారి మనోవాంఛలకు వ్యతిరేకమైన దానిని తెచ్చినపుడల్లా, వారు కొందరిని అసత్యవాదులని తిరస్కరించారు, మరి కొందరిని హత్యచేశారు.

لَقَدْ أَخَذْنَا مِيثَاقَ بَنِي إِسْرَائِيلَ وَأَرْسَلْنَا إِلَيْهِمْ رُسُلًا ۖ كُلَّمَا جَاءَهُمْ رَسُولٌ بِمَا لَا تَهْوَىٰ أَنْفُسُهُمْ فَرِيقًا كَذَّبُوا وَفَرِيقًا يَقْتُلُونَ ﴿٧٠﴾

71. మరియు తమకెలాంటి శిక్ష (ఫిత్నా) పడదని తలచి, వారు గ్రుడ్డి వారుగా, చెవిటి వారుగా అయిపోయారు. ఆ పిదప అల్లాహ్ వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. ఆ తరువాత కూడ వారిలో అనేకులు తిరిగి గ్రుడ్డివారుగా, చెవిటివారుగా అయిపోయారు. మరియు వారు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.

وَحَسِبُوا أَلَّا تَكُونَ فِتْنَةٌ فَعَمُوا وَصَمُّوا ثُمَّ تَابَ اللَّهُ عَلَيْهِمْ ثُمَّ عَمُوا وَصَمُّوا كَثِيرٌ مِنْهُمْ ۚ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ﴿٧١﴾

72. "నిశ్చయంగా, మర్యమ్ కుమారుడు మసీ'హ్ (క్రీస్తు)యే అల్లాహ్!" అని పలికే వారు వాస్తవంగా సత్యతిరస్కారులు! మరియు మసీ'హ్ (క్రీస్తు) ఇలా అన్నాడు: "ఓ ఇస్రాయీ'ల్ సంతతివారలారా! నా ప్రభువు మరియు మీ ప్రభువైన అల్లాహ్‌నే ఆరాధించండి."[2] వాస్తవానికి,

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ هُوَ الْمَسِيحُ ابْنُ مَرْيَمَ ۖ وَقَالَ الْمَسِيحُ يَا بَنِي إِسْرَائِيلَ اعْبُدُوا اللَّهَ رَبِّي وَرَبَّكُمْ ۖ إِنَّهُ مَنْ يُشْرِكْ بِاللَّهِ فَقَدْ حَرَّمَ اللَّهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَأْوَاهُ النَّارُ ۖ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنْصَارٍ ﴿٧٢﴾

---

1. చూడండి, 2:62 మరియు 3:85.
2. ఇట్టి ఆజ్ఞలకు చూడండి, మత్తయి-(Mathew), 4:10; లూకా-(Luke), 4:8. ఇంకా ఖుర్ఆన్‌లో చూడండి,19:30, 36 మరియు 3:51.

www.Quranpdf.blogspot.in

ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా చేసేవారికి, నిశ్చయంగా, అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడు. మరియు వారి ఆశ్రయం నరకాగ్నియే! మరియు దుర్మార్గులకు సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు.

73. "నిశ్చయంగా, అల్లాహ్ ముగ్గురిలో మూడవ వాడు!" అని అనేవారు వాస్తవానికి సత్యతిరస్కారులే.[1] మరియు ఒకే ఒక్క ఆరాధ్య దేవుడు (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. మరియు వారు తమ ఈ మాటలను మానుకోకపోతే, వారిలో సత్య తిరస్కారులైన వారికి బాధాకరమైన శిక్ష పడుతుంది.

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ ثَالِثُ ثَلَاثَةٍ ۘ وَمَا مِنْ
إِلَٰهٍ إِلَّا إِلَٰهٌ وَاحِدٌ ۚ وَإِن لَّمْ يَنتَهُوا عَمَّا يَقُولُونَ
لَيَمَسَّنَّ الَّذِينَ كَفَرُوا مِنْهُمْ عَذَابٌ أَلِيمٌ ٧٣

74. వారెందుకు అల్లాహ్ వైపునకు పశ్చాత్తాపంతో మరలి ఆయనను క్షమాభిక్ష కొరకు వేడుకోరు? మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

أَفَلَا يَتُوبُونَ إِلَى اللَّهِ وَيَسْتَغْفِرُونَهُ ۚ وَاللَّهُ غَفُورٌ
رَّحِيمٌ ٧٤

75. మర్యమ్ కుమారుడు మసీ'హ్ (క్రీస్తు) కేవలం ఒక ప్రవక్త మాత్రమే. అతనికి పూర్వం కూడా అనేక ప్రవక్తలు గతించారు. మరియు అతని తల్లి సత్యవతి ('సిద్దీఖహ్). వారిద్దరూ ఆహారం తినేవారు.[2] చూడండి! మేము వారికి ఈ సూచనలను ఏ విధంగా స్పష్టపరిచామో! అయినా చూడండి![3] ఏ విధంగా వారు మోసగింపు (సత్యం నుండిమరలింప) బడుతున్నారో!

مَّا الْمَسِيحُ ابْنُ مَرْيَمَ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ مِن قَبْلِهِ
الرُّسُلُ وَأُمُّهُ صِدِّيقَةٌ ۖ كَانَا يَأْكُلَانِ الطَّعَامَ ۗ انظُرْ
كَيْفَ نُبَيِّنُ لَهُمُ الْآيَاتِ ثُمَّ انظُرْ أَنَّىٰ يُؤْفَكُونَ ٧٥

---

1. ఇది క్రైస్తవులలో ఒక తెగ వారి ప్రస్తావన. వారు అల్లాహ్ (సు.తా.), జిబ్రీల్ మరియు 'ఈసా('అలైహిమ్ స.) ముగ్గురు, దైవాలున్నారు అంటారు. చూ. 5:116 మరియు 5:75.

2. మర్యమ్ తాను అల్లాహ్ తల్లినని ఎన్నడూ అనలేదు. 'ఈసా ('అ.స.) కేవలం ఒక ప్రవక్త మాత్రమే. అల్లాహుతా'ఆలా కుమారుడు గానీ, అల్లాహ్ గానీ కారు. చూడండి, 5:73.

3. మేము పంపిన ప్రవక్తలందరూ పురుషులే. 12:109.

www.Quranpdf.blogspot.in

قُلْ اَتَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَمْلِكُ لَكُمْ ضَرًّا وَّلَا نَفْعًا ۭ وَاللّٰهُ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝

76. ఇలా అను: "ఏమీ? మీరు అల్లాహ్‌ను వదిలి, మీకు నష్టం గానీ, లాభం గానీ చేసే అధికారంలేని దానిని ఆరాధిస్తారా? మరియు కేవలం అల్లాహ్ మాత్రమే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు."

قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ لَا تَغْلُوْا فِيْ دِيْنِكُمْ غَيْرَ الْحَقِّ وَلَا تَتَّبِعُوْٓا اَهْوَاۗءَ قَوْمٍ قَدْ ضَلُّوْا مِنْ قَبْلُ وَاَضَلُّوْا كَثِيْرًا وَّضَلُّوْا عَنْ سَوَاۗءِ السَّبِيْلِ ۝

77. (ఇంకా) ఇలా అను: "ఓ గ్రంథ ప్రజలారా! మీ ధర్మం విషయంలో మీరు అధర్మంగా హద్దులు మీరి ప్రవర్తించకండి.[1] మరియు ఇంతకు పూర్వం మార్గభ్రష్టులైన వారి కోరికలను అనుసరించకండి. వారు అనేక ఇతరులను కూడా మార్గభ్రష్టులుగా చేశారు మరియు వారు కూడ ఋజుమార్గం నుండి తప్పిపోయారు."

لُعِنَ الَّذِيْنَ كَفَرُوْا مِنْۢ بَنِيْٓ اِسْرَاۗءِيْلَ عَلٰي لِسَانِ دَاوٗدَ وَعِيْسَى ابْنِ مَرْيَمَ ۭ ذٰلِكَ بِمَا عَصَوْا وَّكَانُوْا يَعْتَدُوْنَ ۝

78. ఇస్రాయీ'ల్ సంతతి వారిలో అవిశ్వాసమార్గం అవలంబించిన వారు, దావూద్ మరియు మర్యమ్ కుమారుడు 'ఈసా (ఏసు) నాలుకతో (నోటితో) శపించ బడ్డారు.[2] ఇది వారు అవిధేయులై, హద్దులు మీరి ప్రవర్తించిన దాని ఫలితం.

كَانُوْا لَا يَتَنَاهَوْنَ عَنْ مُّنْكَرٍ فَعَلُوْهُ ۭ لَبِئْسَ مَا كَانُوْا يَفْعَلُوْنَ ۝

79. వారు, తాము చేసే, అసభ్యకరమైన కార్యాల నుండి ఒకరినొకరు నిరోధించుకో లేదు. వారు చేసే పనులన్నీ ఎంతో నీచమైనవి.

تَرٰي كَثِيْرًا مِّنْهُمْ يَتَوَلَّوْنَ الَّذِيْنَ كَفَرُوْا ۭ لَبِئْسَ مَا قَدَّمَتْ لَهُمْ اَنْفُسُهُمْ اَنْ سَخِطَ اللّٰهُ عَلَيْهِمْ وَفِي الْعَذَابِ هُمْ خٰلِدُوْنَ ۝

80. వారిలో అనేకులు సత్యతిరస్కారులతో మైత్రి చేసుకోవటాన్ని, నీవు చూస్తున్నావు. వారు తమకొరకు ముందుగా చేసిపంపుకున్న నీచకర్మల వలన అల్లాహ్‌కు వారిపై కోపం కలిగింది మరియు వారు నరకబాధలో శాశ్వతంగా ఉంటారు.

---

1. చూడండి, 4:171, ఈ ఆయత్ క్రైస్తవులను సంబోధిస్తున్నది.

2. వారు శపించబడిన వాక్యాలకు చూడండి, కీర్తనలు-(Psalms), 78:21-22, 31-33. మత్తయి-(Mathew), 12:34, 23:33-35.

www.Quranpdf.blogspot.in

وَلَوْ كَانُوا يُؤْمِنُونَ بِاللَّهِ وَالنَّبِيِّ وَمَا أُنزِلَ
إِلَيْهِ مَا اتَّخَذُوهُمْ أَوْلِيَاءَ وَلَٰكِنَّ
كَثِيرًا مِّنْهُمْ فَاسِقُونَ ﴿٨١﴾

81. ఒకవేళ వారు అల్లాహ్‌నూ, ప్రవక్తనూ మరియు అతనిపై అవతరింపజేయబడిన దానిని (నిజంగానే) విశ్వసించి ఉంటే! వారిని (సత్యతిరస్కారులను) తమ మిత్రులుగా చేసుకొని ఉండేవారు కాదు, కాని వారిలో అనేకులు అవిధేయులున్నారు.

لَتَجِدَنَّ أَشَدَّ النَّاسِ عَدَاوَةً لِّلَّذِينَ آمَنُوا
الْيَهُودَ وَالَّذِينَ أَشْرَكُوا ۖ وَلَتَجِدَنَّ أَقْرَبَهُم
مَّوَدَّةً لِّلَّذِينَ آمَنُوا الَّذِينَ قَالُوا إِنَّا
نَصَارَىٰ ۚ ذَٰلِكَ بِأَنَّ مِنْهُمْ قِسِّيسِينَ
وَرُهْبَانًا وَأَنَّهُمْ لَا يَسْتَكْبِرُونَ ﴿٨٢﴾

82. (*) నిశ్చయంగా విశ్వాసుల (ముస్లింల) పట్ల విరోధ విషయంలో నీవు యూదులను మరియు బహుదైవారాధకులను (ముష్రికీన్), అందరికంటే కఠినులుగా కనుగొంటావు. మరియు విశ్వాసుల పట్ల మైత్రి విషయంలో: "నిశ్చయంగా, మేము క్రైస్తవులము." అని అన్నవారిని అత్యంత సన్నిహితులుగా పొందుతావు. ఇది ఎందుకంటే వారిలో మత గురువులు/విద్వాంసులు (ఖిస్సీసీన్) మరియు మునులు (రుహ్బాన్) ఉన్నారు మరియు నిశ్చయంగా, వారు గర్వించరు.

وَإِذَا سَمِعُوا مَا أُنزِلَ إِلَى الرَّسُولِ تَرَىٰ
أَعْيُنَهُمْ تَفِيضُ مِنَ الدَّمْعِ مِمَّا عَرَفُوا مِنَ
الْحَقِّ ۖ يَقُولُونَ رَبَّنَا آمَنَّا فَاكْتُبْنَا مَعَ الشَّاهِدِينَ ﴿٨٣﴾

83. మరియు వారు (కొందరు క్రైస్తవులు) ప్రవక్తపై అవతరింపజేయబడిన దానిని (ఈ గ్రంథాన్ని) విన్నప్పుడు, సత్యాన్ని తెలుసు కున్నందుకు, వారి కళ్ళనుండి కన్నీళ్ళు కారటం నీవు చూస్తావు.[1] వారు ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మేము విశ్వసించాము. కావున మమ్మల్ని సాక్ష్యం ఇచ్చేవారిలో వ్రాసుకో!

وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللَّهِ وَمَا جَاءَنَا مِنَ الْحَقِّ وَنَطْمَعُ
أَن يُدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصَّالِحِينَ ﴿٨٤﴾

84. "మరియు మేము అల్లాహ్‌ను మరియు మా వద్దకు వచ్చిన సత్యాన్ని విశ్వసించకుండా ఉండటానికి మాకేమైంది? మా ప్రభువు

---

1. చూడండి, 3:199. ఇథియోపియా ('హబష) రాజు - జాఫర్ (ర'ది.'అ.) నుండి - సూరహ్ మర్యమ్ (19), విని కన్నీళ్ళుకార్చాడు. అతడు (ర'ది.'అ.) ఇస్లాం స్వీకరించాడు. దానికి ఈ 'హదీస్' సాక్ష్యం: 'హబష రాజు మరణించినపుడు దైవప్రవక్త ('స'అస) స'హాబాలతో తమ అనుచరులతో సహా 'గాయబానా నమా'జే-జనా'జా చేశారు. ('స. బు'ఖారీ, 'స. ముస్లిం).

www.Quranpdf.blogspot.in

మమ్మల్ని సద్వర్తనులతో చేర్చాలని మేము కోరుకుంటున్నాము.''

فَأَثَٰبَهُمُ ٱللَّهُ بِمَا قَالُواْ جَنَّٰتٖ تَجۡرِي مِن تَحۡتِهَا
ٱلۡأَنۡهَٰرُ خَٰلِدِينَ فِيهَاۚ وَذَٰلِكَ جَزَآءُ ٱلۡمُحۡسِنِينَ ٨٥

85. కావున వారు పలికిన దానికి ఫలితంగా, అల్లాహ్ వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలను ప్రసాదించాడు. వారందులో శాశ్వతంగా ఉంటారు. మరియు సజ్జనులకు లభించే ప్రతిఫలం ఇదే!

وَٱلَّذِينَ كَفَرُواْ وَكَذَّبُواْ بِـَٔايَٰتِنَآ أُوْلَٰٓئِكَ
أَصۡحَٰبُ ٱلۡجَحِيمِ ٨٦

86. మరియు ఎవరైతే సత్యతిరస్కారులై మా సూచన(ఆయాత్)లను అబద్ధాలన్నారో, అలాంటి వారు భగభగ మండే నరకాగ్ని వాసులవుతారు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تُحَرِّمُواْ طَيِّبَٰتِ مَآ
أَحَلَّ ٱللَّهُ لَكُمۡ وَلَا تَعۡتَدُوٓاْۚ إِنَّ ٱللَّهَ لَا يُحِبُّ
ٱلۡمُعۡتَدِينَ ٨٧

87. ఓ విశ్వాసులారా! అల్లాహ్ మీకు ధర్మసమ్మతం చేసిన పరిశుద్ధ వస్తువులను నిషిద్ధం చేసుకోకండి మరియు హద్దులు మీరకండి. నిశ్చయంగా, అల్లాహ్ హద్దులు మీరిపోయే వారిని ప్రేమించడు.[1]

وَكُلُواْ مِمَّا رَزَقَكُمُ ٱللَّهُ حَلَٰلٗا طَيِّبٗاۚ وَٱتَّقُواْ ٱللَّهَ
ٱلَّذِيٓ أَنتُم بِهِۦ مُؤۡمِنُونَ ٨٨

88. మరియు అల్లాహ్ మీకు జీవనోపాధిగా ప్రసాదించిన వాటిలో ధర్మసమ్మతమైన, పరిశుద్ధమైన పదార్థాలను తినండి. మీరు విశ్వసించిన అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి.

لَا يُؤَاخِذُكُمُ ٱللَّهُ بِٱللَّغۡوِ فِيٓ أَيۡمَٰنِكُمۡ وَلَٰكِن
يُؤَاخِذُكُم بِمَا عَقَّدتُّمُ ٱلۡأَيۡمَٰنَۖ فَكَفَّٰرَتُهُۥٓ
إِطۡعَامُ عَشَرَةِ مَسَٰكِينَ مِنۡ أَوۡسَطِ مَا تُطۡعِمُونَ
أَهۡلِيكُمۡ أَوۡ كِسۡوَتُهُمۡ أَوۡ تَحۡرِيرُ رَقَبَةٖۖ فَمَن لَّمۡ
يَجِدۡ فَصِيَامُ ثَلَٰثَةِ أَيَّامٖۚ ذَٰلِكَ كَفَّٰرَةُ أَيۡمَٰنِكُمۡ

89. మీరు ఉద్దేశం లేకుండానే చేసిన ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని మీరు బుద్ధిపూర్వకంగా చేసే ప్రమాణాలను గురించి ఆయన మిమ్మల్ని (తప్పకుండా) పట్టుకుంటాడు. కావున దానికి (ఇలాంటి ప్రమాణ భంగానికి) పరిహారంగా

---

1. ఒక 'స'హాబీ దైవప్రవక్త ('స'అస) దగ్గరికి హాజరై అన్నాడు: ''ఓ దైవప్రవక్తా! నేను మాంసం తినటం వలన నా కామవాంఛలు పెరుగుతున్నాయి. కావున నేను మాంసాహారాన్ని నాపై నిషేధించుకున్నాను.'' అట్టి సందర్భంలో ఈ ఆయత్ అవతరింపజేయబడింది. (తిర్మిజీ').

www.Quranpdf.blogspot.in

إِذَا حَلَفْتُمْ وَاحْفَظُوٓا أَيْمَٰنَكُمْ كَذَٰلِكَ يُبَيِّنُ
ٱللَّهُ لَكُمْ ءَايَٰتِهِۦ لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿٨٩﴾

మీరు మీ ఇంటి వారికి పెట్టే, మధ్య రకమైన ఆహారం పదిమంది పేదలకు పెట్టాలి. లేదా వారికి వస్త్రాలు ఇవ్వాలి. లేదా ఒక బానిసకు స్వాతంత్ర్యం ఇప్పించాలి. ఎవడికి ఈ శక్తి లేదో! అతడు మూడు దినాలు ఉపవాసం ఉండాలి. మీరు ప్రమాణం చేసి భంగపరిస్తే, ఇది దానికి పరిహారం (కఫ్ఫారా).[1] మీ ప్రమాణాలను కాపాడుకోండి. మీరు కృతజ్ఞులై ఉండటానికి అల్లాహ్ తన ఆజ్ఞలను ఈ విధంగా మీకు విశదపరుస్తున్నాడు.[2]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا إِنَّمَا ٱلْخَمْرُ وَٱلْمَيْسِرُ وَٱلْأَنصَابُ
وَٱلْأَزْلَٰمُ رِجْسٌ مِّنْ عَمَلِ ٱلشَّيْطَٰنِ فَٱجْتَنِبُوهُ
لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٩٠﴾

90. ఓ విశ్వాసులారా! నిశ్చయంగా మద్యపానం,[3] జూదం, బలిపీఠం మీద బలి ఇవ్వటం (అ'న్సాబ్)[4] మరియు శకునానికై బాణాల ప్రయోగం (అ'జ్లామ్) ఇవన్నీ కేవలం అసహ్యాకరమైన షై'తాన్ చేష్టలు, కావున మీరు సాఫల్యం పొందాలంటే వీటిని త్యజించండి.

إِنَّمَا يُرِيدُ ٱلشَّيْطَٰنُ أَن يُوقِعَ بَيْنَكُمُ ٱلْعَدَٰوَةَ
وَٱلْبَغْضَآءَ فِى ٱلْخَمْرِ وَٱلْمَيْسِرِ وَيَصُدَّكُمْ عَن ذِكْرِ ٱللَّهِ
وَعَنِ ٱلصَّلَوٰةِ فَهَلْ أَنتُم مُّنتَهُونَ ﴿٩١﴾

91. నిశ్చయంగా, షై'తాన్ మద్యపానం మరియు జూదం ద్వారా మీమధ్య విరోధాలు మరియు విద్వేషాలు రేకెత్తించాలని మరియు మిమ్మల్ని అల్లాహ్ ధ్యానంనుండి మరియు నమా'జ్‌నుండి తొలగించాలని కోరుతున్నాడు. అయితే మీరిప్పుడైనా మానుకోరా?

---

1. ప్రమాణం: ఇది 'అరబ్బీలో 'హలఫ్ లేక అయ్‌మాన్ అనబడుతుంది. ఇవి మూడు రకాలు: 1) ల'గ్వున్: ఇది మానవుడు మాటి మాటికి ఆలోచించకుండా చేసే ప్రమాణం. దీనికెట్టి పరిహారం (కఫ్ఫారా) లేదు. 2) 'గమూసున్: మానవుడు ఇతరులను మోసపుచ్చ టానికి చేసే బూటక ప్రమాణం. ఇది మహాపాపం. దీనికెట్టి పరిహారం (కఫ్ఫారా) ఉపయోగకరం కాదు. 3) ము'అఖ్ఖదతున్: మానవుడు సహృదయంతో పూర్తి నిశ్చయంతో చేసే ప్రమాణం. దీనిని భంగపరిస్తే పరిహారం (కఫ్ఫారా) ఇవ్వాలి. అది ఈ ఆయత్‌లో పేర్కొనబడింది.

2. చూడండి, 2:224-225; 38:44.

3. మద్యపానం (సారాయి మొదలైన మత్తు పదార్థాలను తినటం, త్రాగటం, పీల్చుకోవటం) గురించి ఇది మూడవ ఆజ్ఞ. ఇక్కడ వీటిని గురించి నిషేధం వచ్చింది. ఇంతకు ముందు 2:219, 4:43లలో వీటిని గురించి ఆజ్ఞలు వచ్చాయి.

4. చూడండి, 5:3 వ్యాఖ్యానం 1.

www.Quranpdf.blogspot.in

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَاحْذَرُوا ۚ فَإِن تَوَلَّيْتُمْ
فَاعْلَمُوا أَنَّمَا عَلَىٰ رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ ﴿٩٢﴾

92. మరియు మీరు అల్లాహ్‌కు విధేయులై ఉండండి మరియు ప్రవక్తను అనుసరించండి. జాగ్రత్త! మీరు ఒకవేళ తిరిగిపోతే! నిశ్చయంగా, మా ప్రవక్త బాధ్యత కేవలం (మా ఆజ్ఞలను) మీకు స్పష్టంగా అందజేయటం మాత్రమే అని తెలుసుకోండి.

لَيْسَ عَلَى الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ جُنَاحٌ
فِيمَا طَعِمُوا إِذَا مَا اتَّقَوا وَّآمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ثُمَّ اتَّقَوا
وَّآمَنُوا ثُمَّ اتَّقَوا وَّأَحْسَنُوا ۗ وَاللَّهُ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿٩٣﴾

93. విశ్వసించి సత్కార్యాలు చేసేవారిపై, (ఇంతకు ముందు) వారు తిన్న (త్రాగిన) దాన్ని గురించి దోషంలేదు; ఒకవేళ వారు దైవభీతి కలిగిఉండి, విశ్వసించి, సత్కార్యాలు చేస్తూఉంటే, ఇంకా దైవభీతి కలిగిఉండి విశ్వాసులైతే, ఇంకా దైవభీతి కలిగిఉండి సజ్జనులైతే! మరియు అల్లాహ్ సజ్జనులను ప్రేమిస్తాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَيَبْلُوَنَّكُمُ اللَّهُ بِشَيْءٍ مِّنَ الصَّيْدِ
تَنَالُهُ أَيْدِيكُمْ وَرِمَاحُكُمْ لِيَعْلَمَ اللَّهُ مَن يَخَافُهُ
بِالْغَيْبِ ۚ فَمَنِ اعْتَدَىٰ بَعْدَ ذَٰلِكَ فَلَهُ عَذَابٌ
أَلِيمٌ ﴿٩٤﴾

94. ఓ విశ్వాసులారా! (మీరు ఇ'హ్రామ్ స్థితిలో ఉన్నప్పుడు) - మీ ఇంద్రియాలకు అగోచరమైన అల్లాహ్‌కు ఎవరు భయపడతారో చూడటానికి - అల్లాహ్ మీ చేతులకు మరియు మీ బల్లెములకు అందుబాటులో ఉన్న కొన్ని వేట (జంతువుల)ద్వారా మిమ్మల్ని పరీక్షకు గురి చేస్తాడు. కావున ఈ (హెచ్చరిక) తరువాత కూడా ఎవడు హద్దులను అతిక్రమిస్తాడో, వాడికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَقْتُلُوا الصَّيْدَ وَأَنتُمْ حُرُمٌ ۚ وَمَن
قَتَلَهُ مِنكُم مُّتَعَمِّدًا فَجَزَاءٌ مِّثْلُ مَا قَتَلَ مِنَ النَّعَمِ
يَحْكُمُ بِهِ ذَوَا عَدْلٍ مِّنكُمْ هَدْيًا بَالِغَ الْكَعْبَةِ أَوْ
كَفَّارَةٌ طَعَامُ مَسَاكِينَ أَوْ عَدْلُ ذَٰلِكَ صِيَامًا

95. ఓ విశ్వాసులారా! మీరు ఇ'హ్రామ్ స్థితిలో ఉన్నప్పుడు వేటాడకండి.[1] మీలో ఎవరైనా బుద్ధిపూర్వకంగా వేటచేస్తే, అతడు చంపిన జంతువుతో సరితూగే ఒక పశువును పరిహారంగా సమర్పించుకోవాలి. దానిని (ఆ

---

1. మీకు హానికలిగించగల జంతువులను, ఇ'హ్రామ్‌స్థితిలో చంపవచ్చు. ఉదా: పాము, తేలు, పిచ్చికుక్క మొదలైనవి. పేదలకు భోజనంపెట్టడం మరియు ఉపవాస విషయాలలో ధర్మవేత్తలను సంప్రదించండి. ఇవి చంపబడిన జంతువును బట్టి వివిధ రకాలు ఉంటాయి.

www.Quranpdf.blogspot.in

لِّيَذُوقَ وَبَالَ أَمْرِهِۦ ۗ عَفَا ٱللَّهُ عَمَّا سَلَفَ ۚ وَمَنْ عَادَ فَيَنتَقِمُ ٱللَّهُ مِنْهُ ۗ وَٱللَّهُ عَزِيزٌ ذُو ٱنتِقَامٍ ﴿٩٥﴾

పశువును) మీలో న్యాయవర్తులైన ఇద్దరు వ్యక్తులు నిర్ణయించాలి. పశువును ఖుర్బానీ కొరకు క'అబహ్ వద్దకు చేర్చాలి. లేదా దానికి పరిహారంగా కొందరు పేదలకు భోజనం పెట్టాలి, లేదా దానికి పరిహారంగా - తాను చేసిన దాని ప్రతిఫలాన్ని చవిచూడటానికి - ఉపవాసముండాలి. గడిచిపోయిన దానిని అల్లాహ్ మన్నించాడు. కాని ఇక ముందు ఎవరైనా మళ్ళీ అలాచేస్తే అల్లాహ్ అతనికి ప్రతీకారం చేస్తాడు. మరియు అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు, ప్రతీకారం చేయగల వాడు.

أُحِلَّ لَكُمْ صَيْدُ ٱلْبَحْرِ وَطَعَامُهُۥ مَتَٰعًا لَّكُمْ وَلِلسَّيَّارَةِ ۖ وَحُرِّمَ عَلَيْكُمْ صَيْدُ ٱلْبَرِّ مَا دُمْتُمْ حُرُمًا ۗ وَٱتَّقُوا۟ ٱللَّهَ ٱلَّذِىٓ إِلَيْهِ تُحْشَرُونَ ﴿٩٦﴾

96. సముద్ర జంతువులను వేటాడటం మరియు వాటిని తినటం,[1] జీవనోపాధిగా మీకూ (స్థిరనివాసులకూ) మరియు ప్రయాణీకులకూ ధర్మసమ్మతం చేయబడింది. కానీ, మీరు ఇ'హ్రామ్ స్థితిలో ఉన్నంత వరకూ భూమిపై వేటాడటం మీకు నిషేధింపబడింది. కావున మీరు (పునరుత్థాన దినమున) ఎవరి ముందు అయితే సమావేశపరచబడతారో ఆ అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. (1/8)

جَعَلَ ٱللَّهُ ٱلْكَعْبَةَ ٱلْبَيْتَ ٱلْحَرَامَ قِيَٰمًا لِّلنَّاسِ وَٱلشَّهْرَ ٱلْحَرَامَ وَٱلْهَدْىَ وَٱلْقَلَٰٓئِدَ ۚ ذَٰلِكَ لِتَعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ يَعْلَمُ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ وَأَنَّ ٱللَّهَ بِكُلِّ شَىْءٍ عَلِيمٌ ﴿٩٧﴾

97. * అల్లాహ్ పవిత్ర గృహం అయిన క'అబహ్‌ను మానవజాతి కొరకు, సురక్షితమైన శాంతినిలయంగా (బైతుల్ 'హరామ్) చేశాడు.[2] మరియు పవిత్రమాసాన్ని మరియు బలి (హద్య) పశువులను మరియు (మెడలలో పట్టాలు వేసి క'అబహ్‌కు ఖుర్బానీ కొరకు తేబడే పశువులు (ఖలాఇ'దలను కూడా నియమించాడు). ఇది ఆకాశాలలోను మరియు భూమిలోను ఉన్నదంతా నిశ్చయంగా అల్లాహ్ ఎరుగునని,

1. నీటి జంతువు మరణించినది కూడా 'హలాలే. చూడండి, ఇబ్నె-కసీ'ర్.

2. క'అబహ్ ('హరమ్) సరిహద్దులలో - ఇ'హ్రాంలో ఉన్నా, లేకున్నా - వేటాడటం, జంతువులను చంపటం, చెట్లను నరుకటం నిషేధింపబడ్డాయి. చూడండి, 2:125.

www.Quranpdf.blogspot.in

మీరు తెలుసుకోవాలని! మరియు నిశ్చయంగా అల్లాహ్‌కు ప్రతి ఒక్క విషయం గురించి బాగా తెలుసు.

اِعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ وَاَنَّ اللّٰهَ
غَفُوْرٌ رَّحِيْمٌ ۝٩٨

98. నిశ్చయంగా, అల్లాహ్ శిక్ష విధించటంలో కఠినుడని తెలుసుకోండి మరియు నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

مَا عَلَى الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ ۗ وَاللّٰهُ يَعْلَمُ مَا تُبْدُوْنَ
وَمَا تَكْتُمُوْنَ ۝٩٩

99. సందేశహరుని బాధ్యత కేవలం (అల్లాహ్ సందేశాలను) మీకు అందజేయటమే! మరియు మీరు వెలిబుచ్చేది మరియు దాచేది అంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

قُلْ لَّا يَسْتَوِي الْخَبِيْثُ وَالطَّيِّبُ وَلَوْ اَعْجَبَكَ
كَثْرَةُ الْخَبِيْثِ ۚ فَاتَّقُوا اللّٰهَ يٰٓاُولِي الْاَلْبَابِ
لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝١٠٠

100. (ఓ ప్రవక్తా!) ఇలా అను: "చెడు వస్తువుల ఆధిక్యత నీకు ఎంత నచ్చినా! చెడు మరియు మంచి వస్తువులు సరిసమానం కాజాలవు.[1] కావున ఓ బుద్ధిమంతులారా! మీరు సాఫల్యం పొందాలంటే అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి."

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَسْـَٔلُوْا عَنْ اَشْيَاۗءَ اِنْ
تُبْدَ لَكُمْ تَسُؤْكُمْ ۚ وَاِنْ تَسْـَٔلُوْا عَنْهَا حِيْنَ يُنَزَّلُ
الْقُرْاٰنُ تُبْدَ لَكُمْ ۭ عَفَا اللّٰهُ عَنْهَا ۭ وَاللّٰهُ غَفُوْرٌ
حَلِيْمٌ ۝١٠١

101. ఓ విశ్వాసులారా! వ్యక్తపరిస్తే మీకు బాధకలిగించెడు విషయాలను గురించి, మీరు ప్రశ్నించకండి; ఖుర్ఆన్ అవతరింపజేయ బడేటప్పుడు, మీరు వాటిని గురించి ప్రశ్నిస్తే! అవి మీకు విశదపరచబడవచ్చు! వాటి (ఇంతవరకు మీరు చేసిన ప్రశ్నల) కొరకు అల్లాహ్ మిమ్మల్ని మన్నించాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, సహనశీలుడు.

قَدْ سَاَلَهَا قَوْمٌ مِّنْ قَبْلِكُمْ ثُمَّ اَصْبَحُوْا
بِهَا كٰفِرِيْنَ ۝١٠٢

102. వాస్తవానికి మీకు పూర్వం ఒక జాతి వారు ఇటువంటి ప్రశ్నలనే అడిగారు. తరువాత వాటి (ఆ ప్రశ్నల) కారణంగానే వారు

---

1. 'ఖబీస్': అంటే, అధర్మ, అపవిత్ర, చెడ్డ, నికృష్ట, అపరిశుద్ధ వస్తువులు, చేష్టలు, మాటలు, విషయాలు మొదలైనవి. 'తయ్యిబ్: అంటే ధర్మ, మంచి, పవిత్ర, ఉత్కృష్ట, శ్రేష్ఠ, పరిశుద్ధ వస్తువులు, చేష్టలు, మాటలు విషయాలు మొదలైనవి.

www.Quranpdf.blogspot.in

సత్యతిరస్కారానికి గురిఅయ్యారు.[1]

مَا جَعَلَ اللَّهُ مِن بَحِيرَةٍ وَلَا سَائِبَةٍ وَلَا وَصِيلَةٍ وَلَا حَامٍ ۙ وَلَٰكِنَّ الَّذِينَ كَفَرُوا يَفْتَرُونَ عَلَى اللَّهِ الْكَذِبَ ۖ وَأَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿١٠٣﴾

103. అల్లాహ్ బ'హీరహ్‌ను గానీ, సాయి'బహ్‌ను గానీ, వ'సీలహ్‌ను గ్గానీ లేక 'హామ్‌ను గానీ నియమించలేదు.[2] కాని సత్యతిరస్కారులు అల్లాహ్‌పై అబద్ధాలు కల్పిస్తున్నారు. మరియు వారిలో చాలా మంది బుద్ధిహీనులే!

وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا إِلَىٰ مَا أَنزَلَ اللَّهُ وَإِلَى الرَّسُولِ قَالُوا حَسْبُنَا مَا وَجَدْنَا عَلَيْهِ آبَاءَنَا ۚ أَوَلَوْ كَانَ آبَاؤُهُمْ لَا يَعْلَمُونَ شَيْئًا وَلَا يَهْتَدُونَ ﴿١٠٤﴾

104. మరియు వారితో: "అల్లాహ్ అవతరింపజేసినదాని (సందేశం) వైపునకు మరియు ప్రవక్త వైపునకు రండి." అని పిలిచినప్పుడు! వారు: "మా తండ్రితాతలు అవలంబిస్తూ ఉండగా మేము చూసిన (మార్గమే) మాకు చాలు!" అని జవాబిస్తారు. ఏమీ? వారి తండ్రితాతలకు ఏమీ తెలియకున్నా మరియు వారు సన్మార్గం మీద లేకున్నా (వారి మార్గాన్నే వీరు అనుసరిస్తారా)?

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا عَلَيْكُمْ أَنفُسَكُمْ ۖ لَا يَضُرُّكُم مَّن ضَلَّ إِذَا اهْتَدَيْتُمْ ۚ إِلَى اللَّهِ مَرْجِعُكُمْ جَمِيعًا فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿١٠٥﴾

105. ఓ విశ్వాసులారా! మీ స్వయానికి మీరు బాధ్యత వహించండి. మీరు సన్మార్గంలో ఉంటే, మార్గభ్రష్టులైనవారు మీకు ఎలాంటి హాని చేయలేరు.[3] మీరంతా

---

1. అబూ హురైరా (ర'ది.'అ.) కథనం: దైవప్రవక్త ('స'అస) తమ ప్రవచనంలో ఇలా అన్నారు: "'హజ్జ్ మీ కొరకు విధిగా నియమించబడింది." అపుడు ఒకతను (ర'ది.'అ.) ప్రశ్నించాడు: "ప్రతి సంవత్సరమా?" దైవప్రవక్త ('స'అస) మౌనం వహించారు. ఆవ్యక్తి మరీ రెండు సార్లు అదే ప్రశ్న అడిగాడు. దానికతను: "నేను అవును అంటే అది మీకు విధి అయ్యేది మరియు అది మీకు చేతనయ్యేది కాదు." ('స.ముస్లిం కితాబుల్ 'హజ్జ్ 'హదీస్' నం. 412, దీనినే అ'హ్మద్, అబూ-దావూద్, నసాయిూ' మరియు ఇబ్నె-మాజా ఉల్లేఖించారు). కావున ఖుర్ఆన్‌లో ఉన్న ఆజ్ఞలను, ఉన్నవి ఉన్నట్లే పాటించాలి. ఏ విషయమైతే దానిలో పేర్కొనబడలేదో వాటిని గురించి మౌనం వహించటమే మేలు.

2. ఇవి ముష్రిక్ ఖురైషులు తమ ఆడ ఒంటెలకు ఇచ్చిన పేర్లు. వాటిని వారు తమ దేవతలకు అర్పితంచేసి, వాటిని పనులకు, సవారీలకు ఉపయోగించకుండా, విచ్చలవిడిగా మేస్తూ తిరుగటానికి వదిలేవారు. ఇంకా చూడండి, 6:138-139, 143-144.

3. ప్రజలు ఈ ఆయత్‌ను సరిగ్గా అర్థం చేసుకోలేనందువలన అబూబక్ర్ సిద్దీఖ్ (ర'ది.'అ.) వారితో ఇలా అన్నారు: "ప్రజలారా! నేను దైవప్రవక్త('స'అస)ను ఇలా అంటుండగా విన్నాను: 'ప్రజలు

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ వైపునకే మరలి పోవలసి వుంది. అప్పుడు ఆయన మీరేమేమి చేస్తూ ఉండే వారో మీకు తెలియజేస్తాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ شَهَٰدَةُ بَيْنِكُمْ إِذَا حَضَرَ
أَحَدَكُمُ ٱلْمَوْتُ حِينَ ٱلْوَصِيَّةِ ٱثْنَانِ ذَوَا عَدْلٍ
مِّنكُمْ أَوْ ءَاخَرَانِ مِنْ غَيْرِكُمْ إِنْ أَنتُمْ ضَرَبْتُمْ فِى
ٱلْأَرْضِ فَأَصَٰبَتْكُم مُّصِيبَةُ ٱلْمَوْتِ تَحْبِسُونَهُمَا
مِنۢ بَعْدِ ٱلصَّلَوٰةِ فَيُقْسِمَانِ بِٱللَّهِ إِنِ ٱرْتَبْتُمْ لَا
نَشْتَرِى بِهِۦ ثَمَنًا وَلَوْ كَانَ ذَا قُرْبَىٰ وَلَا نَكْتُمُ
شَهَٰدَةَ ٱللَّهِ إِنَّآ إِذًا لَّمِنَ ٱلْءَاثِمِينَ ﴿١٠٦﴾

106. ఓ విశ్వాసులారా! మీలో ఎవరికైనా మరణసమయం ఆసన్నమైతే, మీరు వీలునామా వ్రాసేటప్పుడు, మీలో న్యాయవర్తులైన ఇద్దరు వ్యక్తులను సాక్షులుగా తీసుకోండి. ఒకవేళ మీరు ప్రయాణస్థితిలో ఉండి, అక్కడ మీకు మరణఆపద సంభవిస్తే, మీ వారు (ముస్లింలు లేకుంటే) ఇతరులను ఎవరినైనా ఇద్దరిని (సాక్షులుగా) తీసుకోవచ్చు. ఆ ఇద్దరినీ నమా'జ్ తరువాత ఆపుకోండి. మీకు సందేహముంటే, వారిద్దరూ అల్లాహ్‌పై ప్రమాణం చేసి ఇలా అనాలి: "మా దగ్గరి బంధువుకొరకైనా సరే మేము స్వార్థం కొరకు మా సాక్ష్యాన్ని అమ్మము. మేము అల్లాహ్ కొరకు ఇచ్చే సాక్ష్యాన్ని దాచము. మేము ఆ విధంగా చేస్తే నిశ్చయంగా, పాపాత్ములలో లెక్కింప బడుదుము గాక!"

فَإِنْ عُثِرَ عَلَىٰٓ أَنَّهُمَا ٱسْتَحَقَّآ إِثْمًا فَـَٔاخَرَانِ يَقُومَانِ
مَقَامَهُمَا مِنَ ٱلَّذِينَ ٱسْتَحَقَّ عَلَيْهِمُ ٱلْأَوْلَيَٰنِ
فَيُقْسِمَانِ بِٱللَّهِ لَشَهَٰدَتُنَآ أَحَقُّ مِن شَهَٰدَتِهِمَا
وَمَا ٱعْتَدَيْنَآ إِنَّآ إِذًا لَّمِنَ ٱلظَّٰلِمِينَ ﴿١٠٧﴾

107. కాని, ఆ తరువాత ఆ ఇద్దరు (సాక్షులు) పాపంచేశారని తెలిస్తే! అప్పుడు మొదటి ఇద్దరి (సాక్ష్యం) వలన హక్కునుకోల్పోయిన వారి (బంధువుల)లో నుండి ఇద్దరు, మొదటి వారిద్దరికి బదులుగా నిలబడి అల్లాహ్‌పై శపథంచేసి ఇలాఅనాలి: "మా సాక్ష్యం వీరిరువురి సాక్ష్యం కంటే ఎక్కువ హక్కు గలది (సత్యమైనది).

చెడు జరుగుతుండగా చూసి, దానిని మార్చటానికి ప్రయత్నం చేయకుంటే త్వరలోనే అల్లాహ్ (సు.తా.) వారిని తన శిక్షకు గురిచేయవచ్చు!' " (ముస్నద్ అ'హ్మద్ పుస్తకము -1, పేజి-5. తిర్మిజీ', 'హదీస్' నం. 2178; అబూ-దావూద్, 'హదీస్' నం. 4338). ఈ ఆయత్ అర్థం ఏమిటంటే: మీరు సన్మార్గం మీద ఉండి, చెడు నుండి దూరంగా ఉంటూ, ప్రజలకు సన్మార్గం చూపుతూ దుర్మార్గం నుండి ఆపుతూ ఉంటే, వారు మీ మాటను లక్ష్యపెట్టనిచో మీ పని మీరు చేశారు. దానికి ప్రతిఫలం పొందుతారు. కాని మీ ప్రాణానికి హాని కలిగే భయం ఉంటే! మీరు: 'అమ్ర్ బిల్ మ'అరూఫ్ వ నహా 'అనిల్ మున్కర్.'ను ఉపేక్షించవచ్చు!

www.Quranpdf.blogspot.in

మరియు మేము ఏ విధమైన అక్రమానికి పాల్పడ లేదు. మేము ఆవిధంగా చేస్తే నిశ్చయంగా, అన్యాయపరులలో చేరిపోదుము గాక!"

ذَٰلِكَ أَدْنَىٰ أَن يَأْتُوا بِالشَّهَادَةِ عَلَىٰ وَجْهِهَا
أَوْ يَخَافُوا أَن تُرَدَّ أَيْمَانٌ بَعْدَ أَيْمَانِهِمْ ۗ وَاتَّقُوا اللَّهَ
وَاسْمَعُوا ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الْفَاسِقِينَ ﴿١٠٨﴾

108. ఇది (ఈ పద్ధతి) ప్రజలు నిజమైన సాక్ష్యం ఇవ్వటానికి లేదా వారి ప్రమాణాలను, తరువాత తీసుకొనబడే ప్రమాణాలు ఖండిస్తాయని వారిని భయపెట్టటానికి ఉత్తమమైనది. అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండి, (ఆయన ఆదేశాలను) వినండి. మరియు అల్లాహ్ అవిధేయులకు సన్మార్గం చూపడు. (1/4)

يَوْمَ يَجْمَعُ اللَّهُ الرُّسُلَ فَيَقُولُ مَاذَا أُجِبْتُمْ ۖ قَالُوا
لَا عِلْمَ لَنَا ۖ إِنَّكَ أَنتَ عَلَّامُ الْغُيُوبِ ﴿١٠٩﴾

109. * ఆ రోజు అల్లాహ్ ప్రవక్తలందరిని సమావేశపరచి: "మీకేమి జవాబు ఇవ్వబడింది?" అని అడిగితే! వారు: "మాకు యథార్థ జ్ఞానంలేదు! నిశ్చయంగా, నీవు మాత్రమే సర్వ అగోచర విషయాల జ్ఞానం గలవాడవు." అని పలుకుతారు.[1]

إِذْ قَالَ اللَّهُ يَا عِيسَى ابْنَ مَرْيَمَ اذْكُرْ نِعْمَتِي عَلَيْكَ
وَعَلَىٰ وَالِدَتِكَ إِذْ أَيَّدتُّكَ بِرُوحِ الْقُدُسِ
تُكَلِّمُ النَّاسَ فِي الْمَهْدِ وَكَهْلًا ۖ وَإِذْ عَلَّمْتُكَ الْكِتَابَ
وَالْحِكْمَةَ وَالتَّوْرَاةَ وَالْإِنجِيلَ ۖ وَإِذْ تَخْلُقُ مِنَ
الطِّينِ كَهَيْئَةِ الطَّيْرِ بِإِذْنِي فَتَنفُخُ فِيهَا فَتَكُونُ
طَيْرًا بِإِذْنِي ۖ وَتُبْرِئُ الْأَكْمَهَ وَالْأَبْرَصَ بِإِذْنِي ۖ
وَإِذْ تُخْرِجُ الْمَوْتَىٰ بِإِذْنِي ۖ وَإِذْ كَفَفْتُ بَنِي
إِسْرَائِيلَ عَنكَ إِذْ جِئْتَهُم بِالْبَيِّنَاتِ فَقَالَ
الَّذِينَ كَفَرُوا مِنْهُمْ إِنْ هَٰذَا إِلَّا سِحْرٌ مُّبِينٌ ﴿١١٠﴾

110. (జ్ఞాపకముంచుకోండి!) అప్పుడు (పునరుత్థాన దినమున), అల్లాహ్ : "ఓ మర్యమ్ కుమారుడా! 'ఈసా (ఏసు) నేను నీకు మరియు నీ తల్లికి ప్రసాదించిన అనుగ్రహాన్ని జ్ఞాపకంచేసుకో! నేను పరిశుద్ధాత్మ (రూ'హుల్ ఖుదుస్)[2] ద్వారా నిన్ను బలపరిచాను, నీవు ఉయ్యాలలోనూ మరియు యుక్త వయస్సులోనూ ప్రజలతో మాట్లాడేవాడివి. మరియు నేను గ్రంథాన్ని మరియు వివేకాన్ని, తౌరాతును మరియు ఇంజీలును నీకు నేర్పాను.[3] మరియు నీవు నా ఆజ్ఞతో పక్షి ఆకారంగల మట్టిబొమ్మను

---

1. ఇక్కడ ప్రవక్త ('అలైహిమ్ స.)లందరూ అంటున్నారు: "మాకు అగోచర జ్ఞానంలేదు. అది కేవలం అల్లాహ్ (సు.తా.)కు మాత్రమే ఉంది!"

2. చూడండి, 2:87.

3. చూడండి, 3:48.

www.Quranpdf.blogspot.in

తయారుచేసి, దానిలో ఊదినపుడు, నా ఆజ్ఞతో అది పక్షిగా మారిపోయేది. మరియు నీవు పుట్టుగ్రుడ్డిని మరియు కుష్ఠురోగిని నా ఆజ్ఞతో బాగుచేసేవాడివి. మరియు నీవు నా ఆజ్ఞతో మృతులను లేపేవాడివి.[1] మరియు నీవు స్పష్టమైన సూచనలతో ఇస్రాయీ'లు సంతతి వారి వద్దకు వచ్చినపుడు,[2] వారిలోని సత్య తిరస్కారులు: 'ఇది స్పష్టమైన మాయాజాలం తప్ప మరేమీకాదు!' " అని అన్నారు; అప్పుడు నేను వారి కుట్రనుండి నిన్ను కాపాడాను!

وَإِذْ أَوْحَيْتُ إِلَى الْحَوَارِيِّينَ أَنْ آمِنُوا بِي وَبِرَسُولِي قَالُوا آمَنَّا وَاشْهَدْ بِأَنَّنَا مُسْلِمُونَ ﴿١١١﴾

111. మరియు నేను, ('ఈసా) శిష్యుల (హ'వారియ్యూన్) మనస్సులలో ఇలా మాట వేసినప్పుడు:[3] "నన్ను మరియు నా ప్రవక్తను విశ్వసించండి." వారన్నారు: "మేము విశ్వసించాము మరియు మేము ముస్లింలము అయ్యాము అనే మాటకు సాక్షిగా ఉండు!"

إِذْ قَالَ الْحَوَارِيُّونَ يَا عِيسَى ابْنَ مَرْيَمَ هَلْ يَسْتَطِيعُ رَبُّكَ أَنْ يُنَزِّلَ عَلَيْنَا مَائِدَةً مِنَ السَّمَاءِ ۖ قَالَ اتَّقُوا اللَّهَ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ ﴿١١٢﴾

112. (జ్ఞాపకం చేసుకోండి!) ఆ శిష్యులు (హ'వారియ్యూన్): "ఓ మర్యమ్ కుమారుడవైన 'ఈసా (ఏసూ) ఏమీ? నీ ప్రభువు మా కొరకు ఆకాశం నుండి ఆహారంతో నిండిన ఒకపళ్ళెం దింపగలడా?" అని అడిగారు![4] దానికి ('ఈసా): "మీరు వాస్తవానికి విశ్వాసులే అయితే, అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి!" అని అన్నాడు.

---

1. చూడండి, 3:49.

2. చూడండి, 3:54.

3. ఇక్కడ అవ్'హయ్'త అంటే వ'హీ. కాని ఈ పదానికి ఇక్కడ శిష్యుల మనస్సులలో ఆలోచన వేయబడిందని అర్థం. ఇదే విధంగా 'ఈసా ('అ.స.) తల్లి మర్యమ్ ('అ.స.) మనస్సులో మరియు మూసా ('అ.స.) తల్లి మనస్సులో మాట వేయబడివుండెను. వ'హీ కేవలం ప్రవక్తల పైననే అవతరింపజేయబడుతుంది.

4. మాఇ'దతున్: అంటే ఆహారంతో నిండిన ఒక పళ్ళెం. దీనిని ఉర్దూలో దస్తర్'ఖాన్ అని అంటారు. ఎందుకంటే దస్తర్'ఖాన్ మీద కూడా ఆహారం పెట్టబడుతుంది.

www.Quranpdf.blogspot.in

قَالُوْا نُرِيْدُ اَنْ نَّاْكُلَ مِنْهَا وَتَطْمَئِنَّ قُلُوْبُنَا وَنَعْلَمَ اَنْ قَدْ صَدَقْتَنَا وَنَكُوْنَ عَلَيْهَا مِنَ الشّٰهِدِيْنَ ﴿١١٣﴾

113. వారు: "వాస్తవానికి, మేము దాని నుండి తిని, మా హృదయాలను తృప్తిపరచు కోవటానికి మరియు నీవు మాతో సత్యం పలికావని తెలుసుకోవటానికి మరియు దానిని గురించి మేము సాక్షులుగా ఉండటానికి, మేమిలా కోరుతున్నాము!" అని అన్నారు.

قَالَ عِيْسَى ابْنُ مَرْيَمَ اللّٰهُمَّ رَبَّنَآ اَنْزِلْ عَلَيْنَا مَآئِدَةً مِّنَ السَّمَآءِ تَكُوْنُ لَنَا عِيْدًا لِّاَوَّلِنَا وَاٰخِرِنَا وَاٰيَةً مِّنْكَ وَارْزُقْنَا وَاَنْتَ خَيْرُ الرّٰزِقِيْنَ ﴿١١٤﴾

114. దానికి మర్యమ్ కుమారుడు 'ఈసా (ఏసు): "ఓ అల్లాహ్! మా ప్రభూ! ఆకాశం నుండి ఆహారంతో నిండిన ఒక పళ్ళాన్ని మా కొరకు అవతరింపజేయి (దింపు); అది మాకు మొదటివాని నుండి చివరివాని వరకు పండుగగా ఉండాలి; అది నీ తరఫునుండి ఒక సూచనగా ఉండాలి. మాకు ఆహారాన్ని ప్రసాదించు; నీవే అత్యుత్తమమైన ఉపాధిప్రదాతవు!" అని ప్రార్థించాడు.

قَالَ اللّٰهُ اِنِّيْ مُنَزِّلُهَا عَلَيْكُمْ ۚ فَمَنْ يَّكْفُرْ بَعْدُ مِنْكُمْ فَاِنِّيْٓ اُعَذِّبُهٗ عَذَابًا لَّآ اُعَذِّبُهٗٓ اَحَدًا مِّنَ الْعٰلَمِيْنَ ﴿١١٥﴾

115. (అప్పుడు) అల్లాహ్: "నిశ్చయంగా, నేను దానిని మీపై అవతరింపజేస్తాను (దింపుతాను). కాని, దాని తరువాత కూడా మీలో ఎవడైనా సత్యతిరస్కారానికి పాల్పడితే! నిశ్చయంగా, వానికి నేను ఇంతవరకు సర్వలోకాలలో ఎవ్వడికీ విధించని శిక్షను విధిస్తాను!" అని అన్నాడు.

وَاِذْ قَالَ اللّٰهُ يٰعِيْسَى ابْنَ مَرْيَمَ ءَاَنْتَ قُلْتَ لِلنَّاسِ اتَّخِذُوْنِيْ وَاُمِّيَ اِلٰهَيْنِ مِنْ دُوْنِ اللّٰهِ ۗ قَالَ سُبْحٰنَكَ مَا يَكُوْنُ لِيْٓ اَنْ اَقُوْلَ مَا لَيْسَ لِيْ ۗ بِحَقٍّ ۗ اِنْ كُنْتُ قُلْتُهٗ فَقَدْ عَلِمْتَهٗ ۗ تَعْلَمُ مَا فِيْ نَفْسِيْ وَلَآ اَعْلَمُ مَا فِيْ نَفْسِكَ ۗ اِنَّكَ اَنْتَ عَلَّامُ الْغُيُوْبِ ﴿١١٦﴾

116. మరియు (జ్ఞాపకముంచుకోండి!) అప్పుడు (పునరుత్థాన దినమున), అల్లాహ్: "ఓ మర్యమ్ కుమారుడా! 'ఈసా (ఏసు) ఏమీ? నీవు ప్రజలతో: 'అల్లాహ్‌కు బదులుగా నన్నూ మరియు నా తల్లినీ ఆరాధ్యులుగా చేసుకోండి!' అని చెప్పావా?" అని ప్రశ్నించగా! దానికి అతను ('ఈసా) అంటాడు: "నీవు సర్వలోపాలకు అతీతుడవు. నాకు పలకటానికి అర్హతలేని మాటను నేను పలకటం తగినవని కాదు. ఒకవేళ నేను అలా చెప్పిఉంటే నీకు తప్పక తెలిసి ఉండేది. నా మనస్సులో ఉన్నది

www.Quranpdf.blogspot.in

నీకు తెలుసు, కాని నీ మనస్సులో ఉన్నది నాకు తెలియదు. నిశ్చయంగా, నీవే సర్వఅగోచర విషయాలు తెలిసినవాడవు!

117. "నీవు ఆదేశించింది తప్ప, నేను మరేమీ వారికి చెప్పలేదు, అంటే: 'నా ప్రభువు మరియు మీ ప్రభువు అయిన అల్లాహ్‌నే ఆరాధించండి.' అని. నేను వారిమధ్య ఉన్నంత వరకు వారికి సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను పైకి లేపుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టుకుని ఉన్నావు.[1] మరియు నీవే ప్రతి దానికి సాక్షివి![2]

مَا قُلْتُ لَهُمْ إِلَّا مَا أَمَرْتَنِي بِهِۦٓ أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ رَبِّى وَرَبَّكُمْ ۚ وَكُنتُ عَلَيْهِمْ شَهِيدًا مَّا دُمْتُ فِيهِمْ ۖ فَلَمَّا تَوَفَّيْتَنِى كُنتَ أَنتَ ٱلرَّقِيبَ عَلَيْهِمْ ۚ وَأَنتَ عَلَىٰ كُلِّ شَىْءٍ شَهِيدٌ ﴿١١٧﴾

118. "ఒకవేళ నీవు వారిని శిక్షించదలిస్తే వారు నీ దాసులే! మరియు నీవు వారిని క్షమించదలిస్తే! నీవు సర్వశక్తిమంతుడవు మహా వివేచనాపరుడవు!"

إِن تُعَذِّبْهُمْ فَإِنَّهُمْ عِبَادُكَ ۖ وَإِن تَغْفِرْ لَهُمْ فَإِنَّكَ أَنتَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ﴿١١٨﴾

119. అప్పుడు అల్లాహ్ ఇలా సెలవిస్తాడు: "ఈ రోజు సత్యవంతులకు వారి సత్యం లాభదాయకమవుతుంది. వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలు లభిస్తాయి. అక్కడ వారు శాశ్వతంగా కలకాలం ఉంటారు. అల్లాహ్ వారిపట్ల ప్రసన్నుడవుతాడు మరియు వారు ఆయనతో ప్రసన్నులవుతారు. ఇదే గొప్ప విజయం (సాఫల్యం)!"

قَالَ ٱللَّهُ هَٰذَا يَوْمُ يَنفَعُ ٱلصَّٰدِقِينَ صِدْقُهُمْ ۚ لَهُمْ جَنَّٰتٌ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۚ رَّضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُ ۚ ذَٰلِكَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ﴿١١٩﴾

120. ఆకాశాలపైననూ, భూమిపైననూ మరియు వాటిలో నున్న సమస్తం పైననూ, సామ్రాజ్యాధిపత్యం అల్లాహ్‌దే! మరియు ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు (అన్నింటిపై అధికారం గలవాడు).

لِلَّهِ مُلْكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَمَا فِيهِنَّ ۚ وَهُوَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌۢ ﴿١٢٠﴾

---

1. చూడండి, 3:55.

2. షహీదున్ (అష్-షహీదు): All-Witness, The Omniscient. సర్వసాక్షి, తన జ్ఞానంతో ప్రతిచోట ఉండేవాడు. చూడండి, 3:98, 58:6.

www.Quranpdf.blogspot.in

6. సూరహ్ అల్-అన్'ఆమ్

سُورَةُ الأَنْعَامِ

ఈ సూరహ్ చివరి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. ఇందులో **165** ఆయతులున్నాయి. దీని పేరు **136** ఆయతునుండి తీసుకోబడింది. అన్'ఆమున్: పశువులు. 162-163వ ఆయతులలో ఉన్న ప్రార్థన ఎంతో మహత్త్వమైనది. 50వ ఆయత్ ఎంతో ముఖ్యమైనది: "(ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: 'నా వద్ద అల్లాహ్ కోశాగారాలు ఉన్నాయని గానీ, లేదా నాకు అగోచరజ్ఞానమున్నదని గానీ, నేను మీతో అనడంలేదు. లేదా నేను దేవదూతనని కూడా అనడం లేదు. కాని నేను కేవలం నాపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానాన్ని (వహీని) మాత్రమే అనుసరిస్తున్నాను.' "

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

ٱلْحَمْدُ لِلَّهِ ٱلَّذِى خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ وَجَعَلَ ٱلظُّلُمَٰتِ وَٱلنُّورَ ۖ ثُمَّ ٱلَّذِينَ كَفَرُوا۟ بِرَبِّهِمْ يَعْدِلُونَ ①

1. ఆకాశాలను మరియు భూమిని సృష్టించి, చీకట్లను మరియు వెలుగును నెలకొలిపిన అల్లాహ్ మాత్రమే సర్వస్తోత్రాలకు అర్హుడు. అయినా సత్యతిరస్కారులు (ఇతరులను) తమ ప్రభువుకు సమానులుగా పరిగణిస్తున్నారు.

هُوَ ٱلَّذِى خَلَقَكُم مِّن طِينٍ ثُمَّ قَضَىٰٓ أَجَلًا ۖ وَأَجَلٌ مُّسَمًّى عِندَهُۥ ۖ ثُمَّ أَنتُمْ تَمْتَرُونَ ②

2. ఆయనే మిమ్మల్ని మట్టితో సృష్టించి, ఆ తరువాత మీకు ఒక గడువు నియమించాడు.[1] ఆయన దగ్గర మరొక నిర్ణీత గడువు కూడా ఉంది.[2] అయినా మీరు సంశయంలో పడిఉన్నారు.

وَهُوَ ٱللَّهُ فِى ٱلسَّمَٰوَٰتِ وَفِى ٱلْأَرْضِ ۖ يَعْلَمُ سِرَّكُمْ وَجَهْرَكُمْ وَيَعْلَمُ مَا تَكْسِبُونَ ③

3. మరియు ఆయన! అల్లాహ్ యే, ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ (ఆరాధ్యుడు). మీరు దాచేది మరియు వెలిబుచ్చేది, అంతా ఆయనకు తెలుసు మరియు మీరు అర్జించేది (మంచి-చెడు) అంతా ఆయనకు బాగా తెలుసు.[3]

---

1. అంటే మరణసమయం.

2. అంటే పునరుత్థానదినం.

3. అల్లాహ్ (సు.తా.) 'అర్ష్ పై ఉంటాడు, ఆయన ఔన్నత్యానికి తగినట్లుగా. కానీ అల్లాహుతా'ఆలా తన జ్ఞానంతో ప్రతిచోట ఉంటాడు. అంటే ఏ విషయం కూడా అల్లాహ్ (సు.తా.) జ్ఞానపరిధి

www.Quranpdf.blogspot.in

4. అయినా వారి ప్రభువు సూచనల నుండి వారి వద్దకు ఏ సూచన వచ్చినా దానికి వారు విముఖతే చూపేవారు!

وَمَا تَأْتِيهِم مِّنْ آيَةٍ مِّنْ آيَاتِ رَبِّهِمْ إِلَّا كَانُوا عَنْهَا
مُعْرِضِينَ ﴿٤﴾

5. వాస్తవానికి, ఇప్పుడు వారు తమ వద్దకు వచ్చిన సత్యాన్ని (ఈ దివ్య గ్రంథాన్ని) కూడా అసత్యమని తిరస్కరించారు.[1] కాబట్టి వారు పరిహసించేదాని (ప్రతిఫలాన్ని) గురించిన వార్త వారికి త్వరలోనే రానున్నది.

فَقَدْ كَذَّبُوا بِالْحَقِّ لَمَّا جَاءَهُمْ ۖ فَسَوْفَ يَأْتِيهِمْ أَنبَاءُ
مَا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٥﴾

6. ఏమీ? వారు చూడలేదా (వారికి తెలియదా)? వారికి పూర్వం ఎన్నోతరాలను మేము నాశనం చేశాము. మేము మీకు ఇవ్వని ఎన్నో బలసంపదలనిచ్చి వారిని భువిలో స్థిరపరిచాము; మరియు వారిపై మేము ఆకాశం నుండి ధారాపాతంగా వర్షాలు కురిపించాము; మరియు క్రింద నదులను ప్రవహింపజేశాము; చివరకు వారు చేసిన పాపాలకు ఫలితంగా వారిని నాశనంచేశాము; మరియు వారి స్థానంలో ఇతర తరాలవారిని లేపాము.

أَلَمْ يَرَوْا كَمْ أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّن قَرْنٍ مَّكَّنَّاهُمْ
فِي الْأَرْضِ مَا لَمْ نُمَكِّن لَّكُمْ وَأَرْسَلْنَا السَّمَاءَ عَلَيْهِم
مِّدْرَارًا وَجَعَلْنَا الْأَنْهَارَ تَجْرِي مِن تَحْتِهِمْ
فَأَهْلَكْنَاهُم بِذُنُوبِهِمْ وَأَنشَأْنَا مِن بَعْدِهِمْ قَرْنًا
آخَرِينَ ﴿٦﴾

7. మరియు (ఓ ప్రవక్తా!) ఒకవేళ మేము చర్మపత్రం[2] పైన వ్రాయబడిన గ్రంథాన్ని నీపై అవతరింపజేసినా, అప్పుడు వారు దానిని తమ చేతులతో తాకి చూసినా! సత్యతిరస్కారులు: "ఇది స్పష్టమైన మాయా జాలం మాత్రమే!" అని అనే వారు.[3]

وَلَوْ نَزَّلْنَا عَلَيْكَ كِتَابًا فِي قِرْطَاسٍ فَلَمَسُوهُ
بِأَيْدِيهِمْ لَقَالَ الَّذِينَ كَفَرُوا إِنْ هَٰذَا إِلَّا
سِحْرٌ مُّبِينٌ ﴿٧﴾

8. మరియు వారు: "ఇతని (ప్రవక్త) వద్దకు

وَقَالُوا لَوْلَا أُنزِلَ عَلَيْهِ مَلَكٌ ۖ وَلَوْ أَنزَلْنَا مَلَكًا

నుండి అగోచరంగాలేదు. ఇది అహ్లెసున్నత్, సలఫుల విశ్వాసం (అఖీదహ్). వివరాలకు చూడండి, 'తబరీ, ఇబ్నె-కసీ'ర్.

1. చూడండి, 'స. ముస్లిం, పుస్తకము-1, అధ్యాయం-240.

2. ఖిర్'తాసున్ (ఖరా'తీసు బ.వ.): Parchment, అంటే వ్రాయడానికి అనువయ్యేటట్లు పదునుచేసిన తోలు, చర్మపత్రం, చర్మపత్ర రాతప్రతి.

3. చూడండి, 15:14-15 మరియు 52:44.

www.Quranpdf.blogspot.in

لَقُضِيَ الْأَمْرُ ثُمَّ لَا يُنظَرُونَ ⑧

ఒక దైవదూత ఎందుకు దింపబడలేదు?'' అని అడుగుతారు. మరియు ఒకవేళ మేము దైవదూతనే పంపిఉంటే! వారి తీర్పు వెంటనే జరిగి ఉండేది. ఆ తరువాత వారికి ఎలాంటి వ్యవధి కూడా ఇవ్వబడి ఉండేది కాదు.[1]

وَلَوْ جَعَلْنَاهُ مَلَكًا لَّجَعَلْنَاهُ رَجُلًا وَلَلَبَسْنَا عَلَيْهِم مَّا يَلْبِسُونَ ⑨

9. మరియు ఒకవేళ మేము దైవదూతను అవతరింపజేసినా, అతనిని మేము మానవ రూపంలోనే అవతరింపజేసి ఉండేవారం. మరియు వారు ఇపుడు ఏ సంశయంలో పడిఉన్నారో! వారిని ఆ సంశయానికే గురిచేసి ఉండేవారం.

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّن قَبْلِكَ فَحَاقَ بِالَّذِينَ سَخِرُوا مِنْهُم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ⑩

10. మరియు వాస్తవానికి నీకు పూర్వం కూడా చాలామంది ప్రవక్తలను ఎగతాళి చేయటం జరిగింది, కావున పరిహసించే వారు దేనిని గురించి ఎగతాళి చేసేవారో అదే వారిని చుట్టుకున్నది.

قُلْ سِيرُوا فِي الْأَرْضِ ثُمَّ انظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ⑪

11. ఇలా అను: "మీరు భూమిలో సంచారం చేసి, సత్యతిరస్కారుల ముగింపు ఎలా జరిగిందో చూడండి!''

قُل لِّمَن مَّا فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ قُل لِّلَّهِ كَتَبَ عَلَىٰ نَفْسِهِ الرَّحْمَةَ لَيَجْمَعَنَّكُمْ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ لَا رَيْبَ فِيهِ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ فَهُمْ لَا يُؤْمِنُونَ ⑫

12. వారిని అడుగు: "ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా ఎవరికి చెందినది?'' అని. (నీవే) జవాబివ్వు: "(అంతా) అల్లాహ్‌దే!'' ఆయన కరుణించటాన్ని, తనపై తాను (కర్తవ్యంగా) విధించుకున్నాడు.[2] నిశ్చయంగా, ఆయన పునరుత్థాన దినమున మీ అందరినీ సమావేశపరుస్తాడు. అందులో ఎలాంటి సందేహంలేదు. ఎవరైతే తమను తాము నష్టానికి గురిచేసుకున్నారో, అలాంటి వారే

---

1. చూడండి, 3:164.

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "అల్లాహ్ (సు.తా.) సందేశం: 'నిశ్చయంగా, నా కారుణ్యం నా ఆగ్రహానికంటే మించింది.' '' ('స.బు'ఖారీ, మరియు 'స.ముస్లిం). చూడండి, 6:54, 7:156.

www.Quranpdf.blogspot.in

విశ్వసించరు! (3/8)

13. * మరియు రేయింబవళ్ళలో ఉన్నదంతా ఆయనకు చెందినదే. మరియు ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَلَهُۥ مَا سَكَنَ فِي ٱلَّيۡلِ وَٱلنَّهَارِۚ وَهُوَ ٱلسَّمِيعُ ٱلۡعَلِيمُ ١٣

14. (ఓ ము'హమ్మద్!) ఇలా అను: "ఏమీ? ఆకాశాల మరియు భూమి సృష్టికి మూలాధారుడు[1] అయిన అల్లాహ్‌ను కాదని నేను మరెవరినైనా ఆరాధ్యునిగా[2] చేసుకోవాలా? మరియు ఆయనే అందరికి ఆహారమిస్తున్నాడు మరియు ఆయనకెవ్వడూ ఆహారమివ్వడు." (ఇంకా) ఇలా అను: "నిశ్చయంగా, అందరికంటే ముందు నేను ఆయన (అల్లాహ్)కు విధేయుడను (ముస్లిం) కావాలని మరియు ఆయన (అల్లాహ్)కు సాటి కల్పించేవారిలో చేరకూడదనీ ఆదేశించబడ్డాను!"

قُلۡ أَغَيۡرَ ٱللَّهِ أَتَّخِذُ وَلِيّٗا فَاطِرِ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ وَهُوَ يُطۡعِمُ وَلَا يُطۡعَمُۗ قُلۡ إِنِّيٓ أُمِرۡتُ أَنۡ أَكُونَ أَوَّلَ مَنۡ أَسۡلَمَۖ وَلَا تَكُونَنَّ مِنَ ٱلۡمُشۡرِكِينَ ١٤

15. (ఇంకా) ఇలా అను: "నిశ్చయంగా, నేను నా ప్రభువుకు అవిధేయుడనైతే నిశ్చయంగా, రాబోయే ఆ గొప్పదినపు శిక్షనుండి భయపడుతున్నాను!"

قُلۡ إِنِّيٓ أَخَافُ إِنۡ عَصَيۡتُ رَبِّي عَذَابَ يَوۡمٍ عَظِيمٖ ١٥

16. ఆ రోజు దాని (ఆ శిక్ష నుండి) తప్పించుకున్న వాడిని, వాస్తవంగా! ఆయన (అల్లాహ్) కరుణించినట్లే. మరియు అదే స్పష్టమైన విజయం.[3]

مَّن يُصۡرَفۡ عَنۡهُ يَوۡمَئِذٖ فَقَدۡ رَحِمَهُۥۚ وَذَٰلِكَ ٱلۡفَوۡزُ ٱلۡمُبِينُ ١٦

17. మరియు అల్లాహ్ నీకు ఏదైనా హాని కలిగిస్తే! ఆయన తప్ప మరెవ్వరూ దానిని తొలగించలేరు. మరియు ఆయన నీకు మేలు

وَإِن يَمۡسَسۡكَ ٱللَّهُ بِضُرّٖ فَلَا كَاشِفَ لَهُۥٓ إِلَّا هُوَۖ وَإِن يَمۡسَسۡكَ بِخَيۡرٖ فَهُوَ عَلَىٰ كُلِّ شَيۡءٖ قَدِيرٞ ١٧

1. ఫాతిరు: Originator. సృష్టికి మూలాధారుడు, ఉత్పత్తికి కారకుడు. సృష్టించేవాడు.

2. వలియ్యున్: అంటే ఇక్కడ ఆరాధ్యుడు అని అర్థం. సాధారణంగా దీని అర్థం: స్నేహితుడు, సహాయకుడు, రక్షించువాడు. Friend, Patron, Protector, Owner, Defender. అల్-వలియ్యు: సంరక్షకుడు, స్వామి. చూడండి, 2:107.

3. చూడండి, 3:185.

www.Quranpdf.blogspot.in

చేస్తే! ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు.

18. మరియు ఆయన తన దాసులపై సంపూర్ణ అధికారం (ప్రాబల్యం)[1] గలవాడు. మరియు ఆయన మహా వివేచనాపరుడు, సర్వం తెలిసినవాడు.[2]

وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهِ ۚ وَهُوَ الْحَكِيمُ الْخَبِيرُ ﴿١٨﴾

19. (ఓ ము'హమ్మద్! వారిని) అడుగు: "అన్నిటికంటే గొప్పసాక్ష్యం ఏది?" ఇలా అను: "నాకూ మరియు మీకూ మధ్య అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు. మరియు మిమ్మల్ని మరియు ఇది (ఈ సందేశం) అందిన వారిని అందరినీ హెచ్చరించటానికి, ఈ ఖుర్ఆన్ నాపై అవతరింపజేయబడింది." ఏమీ? వాస్తవానికి అల్లాహ్‌తో పాటు ఇంకా ఇతర ఆరాధ్యదైవాలు ఉన్నారని మీరు నిశ్చయంగా సాక్ష్యమివ్వగలరా? ఇలా అను: "నేనైతే అలాంటి సాక్ష్యమివ్వను!" ఇంకా ఇలా అను: "నిశ్చయంగా, ఆయన (అల్లాహ్) ఒక్కడే ఆరాధ్యదేవుడు. మరియు నిశ్చయంగా, మీరు ఆయనకు సాటి కల్పిస్తున్న దాని నుండి నాకు ఎలాంటి సంబంధం లేదు!"

قُلْ أَيُّ شَيْءٍ أَكْبَرُ شَهَادَةً ۖ قُلِ اللَّهُ ۖ شَهِيدٌ بَيْنِي وَبَيْنَكُمْ ۚ وَأُوحِيَ إِلَيَّ هَٰذَا الْقُرْآنُ لِأُنذِرَكُم بِهِ وَمَن بَلَغَ ۚ أَئِنَّكُمْ لَتَشْهَدُونَ أَنَّ مَعَ اللَّهِ آلِهَةً أُخْرَىٰ ۚ قُل لَّا أَشْهَدُ ۚ قُلْ إِنَّمَا هُوَ إِلَٰهٌ وَاحِدٌ وَإِنَّنِي بَرِيءٌ مِّمَّا تُشْرِكُونَ ﴿١٩﴾

20. ఎవరికైతే మేము గ్రంథాన్ని ప్రసాదించామో! వారు తమ పుత్రులను గుర్తించినట్లు, ఇతనిని (ము'హమ్మదును) కూడా గుర్తిస్తారు. ఎవరైతే, తమను తాము నష్టానికి గురిచేసుకుంటారో అలాంటి వారే విశ్వసించరు.

الَّذِينَ آتَيْنَاهُمُ الْكِتَابَ يَعْرِفُونَهُ كَمَا يَعْرِفُونَ أَبْنَاءَهُمُ ۘ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ فَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٢٠﴾

21. మరియు అల్లాహ్‌పై అసత్యం కల్పించే

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ

---

1. అల్-ఖాహిరు: Subduer, Irresistible, Overcomer, Overpowerer, తన సృష్టిపై సంపూర్ణ అధికారం, ఆధిపత్యం, ఆధిక్యత, లోబరచుకో గలవాడు, స్వాధీనంలోకి తెచ్చుకోగల, వశంచేసు కోగల, జయించగల వాడు, ప్రబలుడు. చూడండి, 6:61.
అల్-వాహిద్ అల్-ఖహ్హార్లకు చూడండి.12:39. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

2. **అల్-ఖబీరు**: All-Aware, Well-Acquainted with all things. సర్వపరిచితుడు, అంతా ఎరిగినవాడు, అంతా తెలిసినవాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి, చూడండి, 6:103, 34:1, 67:14.

www.Quranpdf.blogspot.in

بِـَٔايَٰتِهِۦٓۚ إِنَّهُۥ لَا يُفۡلِحُ ٱلظَّٰلِمُونَ ٢١

వానికంటే! లేదా, అల్లాహ్ సూచనలను తిరస్కరించే వానికంటే, ఎక్కువ దుర్మార్గుడు ఎవడు? నిశ్చయంగా, దుర్మార్గులు ఎన్నటికీ సాఫల్యం పొందరు.

وَيَوۡمَ نَحۡشُرُهُمۡ جَمِيعٗا ثُمَّ نَقُولُ لِلَّذِينَ أَشۡرَكُوٓاْ
أَيۡنَ شُرَكَآؤُكُمُ ٱلَّذِينَ كُنتُمۡ تَزۡعُمُونَ ٢٢

22. మరియు ఆ రోజు మేము వారందరినీ సమావేశ పరుస్తాము. ఆ తరువాత (అల్లాహ్‌కు) సాటికల్పించే (షిర్కుచేసే) వారితో: "మీరు (దైవాలుగా) భావించి (అల్లాహ్‌కు సాటి కల్పించి)న ఆ భాగస్వాములు ఇప్పుడు ఎక్కడున్నారు?" అని అడుగుతాము.

ثُمَّ لَمۡ تَكُن فِتۡنَتُهُمۡ إِلَّآ أَن قَالُواْ وَٱللَّهِ رَبِّنَا مَا كُنَّا
مُشۡرِكِينَ ٢٣

23. అప్పుడు వారికి: "మా ప్రభువైన అల్లాహ్ సాక్షిగా! మేము ఆయన (అల్లాహ్)కు సాటి కల్పించేవారము (ముష్రికీన్) కాదు!" అని చెప్పడం తప్ప మరొక సాకు దొరకదు.

ٱنظُرۡ كَيۡفَ كَذَبُواْ عَلَىٰٓ أَنفُسِهِمۡۚ وَضَلَّ عَنۡهُم مَّا
كَانُواْ يَفۡتَرُونَ ٢٤

24. చూడండి! వారు తమను గురించి తామే ఏవిధంగా అబద్ధాలు కల్పించుకున్నారో! మరియు ఏ విధంగా వారు కల్పించుకున్నవి (బూటక దైవాలు) మాయమైపోయాయో!

وَمِنۡهُم مَّن يَسۡتَمِعُ إِلَيۡكَۖ وَجَعَلۡنَا عَلَىٰ قُلُوبِهِمۡ
أَكِنَّةً أَن يَفۡقَهُوهُ وَفِيٓ ءَاذَانِهِمۡ وَقۡرٗاۚ وَإِن يَرَوۡاْ كُلَّ
ءَايَةٖ لَّا يُؤۡمِنُواْ بِهَاۚ حَتَّىٰٓ إِذَا جَآءُوكَ يُجَٰدِلُونَكَ
يَقُولُ ٱلَّذِينَ كَفَرُوٓاْ إِنۡ هَٰذَآ إِلَّآ أَسَٰطِيرُ
ٱلۡأَوَّلِينَ ٢٥

25. మరియు (ఓ ప్రవక్తా!) వారిలో కొందరు నీ (మాటలు) వింటున్నట్లు (నటించే) వారున్నారు. మరియు వారు దానిని అర్థం చేసుకోకుండా మేము వారి హృదయాలపై తెరలు వేసివున్నాము మరియు వారి చెవులకు చెవుడు పట్టించివున్నాము.[1] మరియు వారు ఏ అద్భుత సంకేతాన్ని చూసినా దానిని విశ్వసించరు. చివరకు వారు నీ వద్దకు వచ్చి నీతో వాదులాడేటప్పుడు, వారిలో సత్యాన్ని తిరస్కరించే వారు: "ఇవి కేవలం పూర్వీకుల కట్టుకథలు మాత్రమే!" అని అంటారు.

---

1. చూడండి, 2:7.

www.Quranpdf.blogspot.in

وَهُمْ يَنْهَوْنَ عَنْهُ وَيَنْـَٔوْنَ عَنْهُ ۖ وَإِن يُهْلِكُونَ
إِلَّآ أَنفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ﴿٢٦﴾

26. మరియు వారు ఇతరులను అతని (ప్రవక్త) నుండి ఆపుతారు. మరియు స్వయంగా తాము కూడా అతనికి దూరంగా ఉంటారు. మరియు ఈ విధంగా వారు తమకు తామే నాశనం చేసుకుంటున్నారు. కాని వారది గ్రహించటం లేదు!

وَلَوْ تَرَىٰٓ إِذْ وُقِفُوا۟ عَلَى ٱلنَّارِ فَقَالُوا۟ يَـٰلَيْتَنَا نُرَدُّ وَلَا
نُكَذِّبَ بِـَٔايَـٰتِ رَبِّنَا وَنَكُونَ مِنَ ٱلْمُؤْمِنِينَ ﴿٢٧﴾

27. మరియు వారిని నరకం ముందు నిలబెట్టబడినపుడు, నీవు చూడగలిగితే (ఎంత బాగుండేది)! వారు ఇలా అంటారు: "అయ్యో! మా పాడుగాను! మేము తిరిగి (పూర్వ జీవితంలోకి) పంపబడితే, మా ప్రభువు సూచనలను, అసత్యాలని తిరస్కరించకుండా విశ్వాసులలో చేరిపోయే వారం కదా!"[1]

بَلْ بَدَا لَهُم مَّا كَانُوا۟ يُخْفُونَ مِن قَبْلُ ۖ وَلَوْ رُدُّوا۟
لَعَادُوا۟ لِمَا نُهُوا۟ عَنْهُ وَإِنَّهُمْ لَكَـٰذِبُونَ ﴿٢٨﴾

28. (వారు ఇలా అనటానికి కారణం), వాస్తవానికి వారు ఇంతవరకు దాచినదంతా వారికి బహిర్గతం కావటమే! మరియు ఒకవేళ వారిని (గత జీవితంలోకి) తిరిగి పంపినా, వారికి నిషేధించబడిన వాటినే వారు తిరిగి చేస్తారు. నిశ్చయంగా, వారు అసత్యవాదులు!

وَقَالُوٓا۟ إِنْ هِىَ إِلَّا حَيَاتُنَا ٱلدُّنْيَا وَمَا نَحْنُ
بِمَبْعُوثِينَ ﴿٢٩﴾

29. మరియు వారు: "మాకు ఇహలోక జీవితం తప్ప మరొక (జీవితం) లేదు మరియు మేము తిరిగి లేపబడము (మాకు పునరుత్థానం లేదు)!" అని అంటారు.

وَلَوْ تَرَىٰٓ إِذْ وُقِفُوا۟ عَلَىٰ رَبِّهِمْ ۚ قَالَ أَلَيْسَ هَـٰذَا
بِٱلْحَقِّ ۚ قَالُوا۟ بَلَىٰ وَرَبِّنَا ۚ قَالَ فَذُوقُوا۟ ٱلْعَذَابَ
بِمَا كُنتُمْ تَكْفُرُونَ ﴿٣٠﴾

30. మరియు ఒకవేళ వారిని, తమ ప్రభువుముందు నిలబెట్టబడినప్పుడు, నీవు చూడగలిగితే (ఎంతబాగుండేది)! ఆయన (అల్లాహ్) అంటాడు: "ఏమీ? ఇది (పునరుత్థానం) నిజంకాదా?" వారు జవాబిస్తారు: "అవును (నిజమే) మా ప్రభువు సాక్షిగా!" అప్పుడు ఆయన: "అయితే మీరు మీ సత్యతిరస్కారానికి

---

1. చూడండి, 23:107-108 మరియు 32:12.

www.Quranpdf.blogspot.in

ఫలితంగా శిక్షను అనుభవించండి!'' అని అంటాడు.

31. వాస్తవంగా, అల్లాహ్‌ను కలుసు కోవటాన్ని అబద్ధంగా పరిగణించేవారే నష్టానికి గురిఅయినవారు![1] చివరకు అకస్మాత్తుగా అంతిమఘడియ వారిపైకి వచ్చినపుడు వారు: "అయ్యో! మా దౌర్భాగ్యం! దీని విషయంలో మేమెంత అశ్రద్ధవహించాము కదా! అని వాపోతారు. (ఎందుకంటే) వారు తమ (పాపాల) బరువును తమ వీపులపై మోసుకొని ఉంటారు. అయ్యో! వారు మోసే భారం ఎంత దుర్భరమైనది కదా!

قَدْ خَسِرَ الَّذِينَ كَذَّبُوا بِلِقَاءِ اللَّهِ ۖ حَتَّىٰ إِذَا
جَاءَتْهُمُ السَّاعَةُ بَغْتَةً قَالُوا يَا حَسْرَتَنَا عَلَىٰ مَا
فَرَّطْنَا فِيهَا وَهُمْ يَحْمِلُونَ أَوْزَارَهُمْ عَلَىٰ ظُهُورِهِمْ ۚ
أَلَا سَاءَ مَا يَزِرُونَ ﴿٣١﴾

32. మరియు ఇహలోకజీవితం ఒక ఆట మరియు ఒక కాలక్షేపము మాత్రమే! మరియు దైవభీతి గలవారికి పరలోకవాసమే అత్యంత శ్రేష్ఠమైనది. ఏమీ? మీరు అర్థం చేసుకోలేరా?

وَمَا الْحَيَاةُ الدُّنْيَا إِلَّا لَعِبٌ وَلَهْوٌ ۖ وَلَلدَّارُ الْآخِرَةُ
خَيْرٌ لِّلَّذِينَ يَتَّقُونَ ۗ أَفَلَا تَعْقِلُونَ ﴿٣٢﴾

33. (ఓ ప్రవక్తా!) వాస్తవానికి వారు పలుకుతున్న మాటలవలన నీకు దుఃఖము కలుగుతున్నదని మాకు బాగాతెలుసు. కానీ నిశ్చయంగా, వారు అసత్యుడవని తిరస్కరించేది నిన్నుకాదు! వాస్తవానికి ఆ దుర్మార్గులు అల్లాహ్ సూచన(ఆయాత్)లను తిరస్కరిస్తున్నారు.[2]

قَدْ نَعْلَمُ إِنَّهُ لَيَحْزُنُكَ الَّذِي يَقُولُونَ ۖ فَإِنَّهُمْ
لَا يُكَذِّبُونَكَ وَلَٰكِنَّ الظَّالِمِينَ بِآيَاتِ اللَّهِ
يَجْحَدُونَ ﴿٣٣﴾

34. మరియు వాస్తవంగా, నీకు పూర్వం చాలామంది ప్రవక్తలు, అసత్యవాదులని తిరస్కరించబడ్డారు. కాని వారు ఆ తిరస్కారాన్ని మరియు తమకు కలిగిన హింసలను, వారికి మా సహాయం అందేవరకూ సహనం

وَلَقَدْ كُذِّبَتْ رُسُلٌ مِّن قَبْلِكَ فَصَبَرُوا عَلَىٰ مَا
كُذِّبُوا وَأُوذُوا حَتَّىٰ أَتَاهُمْ نَصْرُنَا ۚ
وَلَا مُبَدِّلَ لِكَلِمَاتِ اللَّهِ ۚ وَلَقَدْ جَاءَكَ مِن
نَّبَإِي الْمُرْسَلِينَ ﴿٣٤﴾

---

1. చూడండి, 'స.బు'ఖారీ, పుస్తకము-8, 'హదీస్' నం. 515.

2. 'అలీ (ర'ది.'అ.) కథనం: "ఒకసారి అబూ-జహల్ (దైవప్రవక్త 'స'అస. యొక్క శత్రువు) ఇలా అన్నాడు: 'ఓ ము'హమ్మద్! ('స'అస) నేను, నిన్ను అసత్యుడవని అనటం లేదు. కాని నీవు వినిపించే వాటిని మటుకు సత్యాలని నమ్మలేను.' " (తిర్మి'జీ).

www.Quranpdf.blogspot.in

వహించారు.[1] మరియు అల్లాహ్ మాటలను ఎవ్వరూ మార్చలేరు. మరియు వాస్తవానికి, పూర్వపు ప్రవక్తల కొన్ని సమాచారాలు ఇదివరకే నీకు అందాయి.

وَإِنْ كَانَ كَبُرَ عَلَيْكَ إِعْرَاضُهُمْ فَإِنِ اسْتَطَعْتَ أَنْ تَبْتَغِيَ نَفَقًا فِي الْأَرْضِ أَوْ سُلَّمًا فِي السَّمَاءِ فَتَأْتِيَهُمْ بِآيَةٍ ۚ وَلَوْ شَاءَ اللَّهُ لَجَمَعَهُمْ عَلَى الْهُدَىٰ ۚ فَلَا تَكُونَنَّ مِنَ الْجَاهِلِينَ ﴿٣٥﴾

35. మరియు (ఓ ము'హమ్మద్!) వారి విముఖత నీకు భరించనిదైతే నీలో శక్తిఉంటే, భూమిలో ఒక సొరంగం వెదకి, లేదా ఆకాశంలో ఒక నిచ్చెన వేసి, వారి కొరకు ఏదైనా అద్భుత సూచన తీసుకురా! మరియు అల్లాహ్ కోరితే వారందరినీ సన్మార్గం వైపునకు తెచ్చి ఉండేవాడు! కావున నీవు అజ్ఞానులలో చేరకు. (1/2)

۞ إِنَّمَا يَسْتَجِيبُ الَّذِينَ يَسْمَعُونَ ۘ وَالْمَوْتَىٰ يَبْعَثُهُمُ اللَّهُ ثُمَّ إِلَيْهِ يُرْجَعُونَ ﴿٣٦﴾

36. * నిశ్చయంగా, ఎవరైతే (శ్రద్ధతో) వింటారో, వారే (సత్యసందేశాన్ని) స్వీకరిస్తారు. ఇక మృతులు (సత్యతిరస్కారులు) - అల్లాహ్ వారిని పునరుత్థరింపజేసినప్పుడు - (ప్రతిఫలం కొరకు) ఆయనవద్దకే రప్పింపబడతారు.

وَقَالُوا لَوْلَا نُزِّلَ عَلَيْهِ آيَةٌ مِنْ رَبِّهِ ۚ قُلْ إِنَّ اللَّهَ قَادِرٌ عَلَىٰ أَنْ يُنَزِّلَ آيَةً وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٣٧﴾

37. మరియు వారు: "ఇతని(ప్రవక్త)పై ఇతని ప్రభువు తరఫునుండి ఏదైనా అద్భుత సూచన ఎందుకు అవతరింపజేయబడలేదు?" అని అంటారు. ఇలా అను: "నిశ్చయంగా, అల్లాహ్! ఎలాంటి అద్భుత సూచననైనా అవతరింపజేయగల శక్తి కలిగి ఉన్నాడు, కాని వారిలో అనేకులకు ఇది తెలియదు."

وَمَا مِنْ دَابَّةٍ فِي الْأَرْضِ وَلَا طَائِرٍ يَطِيرُ بِجَنَاحَيْهِ إِلَّا أُمَمٌ أَمْثَالُكُمْ ۚ مَا فَرَّطْنَا فِي الْكِتَابِ مِنْ شَيْءٍ ۚ ثُمَّ إِلَىٰ رَبِّهِمْ يُحْشَرُونَ ﴿٣٨﴾

38. మరియు భూమిపై సంచరించే ఏ జంతువు గానీ, లేక తన రెండు రెక్కలతో ఎగిరే ఏ పక్షి గానీ, మీలాంటి సంఘ జీవులుగా లేకుండా లేవు! మేము గ్రంథంలో ఏ కొరతా చేయలేదు.[2] తరువాత వారందరూ

---

1. చూడండి, 40:51, 58:21 మరియు 37:171-172.
2. చూడండి, 16:89.

www.Quranpdf.blogspot.in

తమ ప్రభువు వద్దకు మరలింపబడతారు.

39. మా సూచనలను అబద్ధాలని తిరస్కరించే వారు, చెవిటి వారు మరియు మూగవారు, అంధకారంలో పడిపోయిన వారు! అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టులుగా చేస్తాడు మరియు తాను కోరిన వారిని ఋజుమార్గంలో ఉంచుతాడు.[1]

وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا صُمٌّ وَبُكْمٌ فِي الظُّلُمَاتِ ۗ مَن
يَشَإِ اللَّهُ يُضْلِلْهُ وَمَن يَشَأْ يَجْعَلْهُ عَلَىٰ صِرَاطٍ
مُّسْتَقِيمٍ ﴿٣٩﴾

40. వారితో అను: "ఏమీ? మీరు సత్యవంతులే అయితే ఆలోచించి (చెప్పండి!) ఒకవేళ మీపై అల్లాహ్ శిక్ష వచ్చిపడినా, లేదా అంతిమఘడియ వచ్చినా! మీరు అల్లాహ్‌ను తప్ప ఇతరులను ఎవరినైనా పిలుస్తారా?

قُلْ أَرَأَيْتَكُمْ إِنْ أَتَاكُمْ عَذَابُ اللَّهِ أَوْ أَتَتْكُمُ
السَّاعَةُ أَغَيْرَ اللَّهِ تَدْعُونَ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٤٠﴾

41. "అలా కానేరదు! మీరు ఆయన (అల్లాహ్)నే పిలుస్తారు. ఆయన కోరితే ఆ ఆపదను మీ పైనుండి తొలగిస్తాడు. అప్పుడు మీరు ఆయనకు సాటి కల్పించే వారిని మరచిపోతారు!"

بَلْ إِيَّاهُ تَدْعُونَ فَيَكْشِفُ مَا تَدْعُونَ إِلَيْهِ إِن
شَاءَ وَتَنسَوْنَ مَا تُشْرِكُونَ ﴿٤١﴾

42. మరియు వాస్తవానికి మేము, నీకు పూర్వం (ఓ ము'హమ్మద్!) అనేక జాతుల వారి వద్దకు ప్రవక్తలను పంపాము. ఆ పిదప వారు వినమ్రులవటానికి, మేము వారిపై ఇబ్బందులను మరియు కష్టాలను కలుగజేశాము.

وَلَقَدْ أَرْسَلْنَا إِلَىٰ أُمَمٍ مِّن قَبْلِكَ فَأَخَذْنَاهُم بِالْبَأْسَاءِ
وَالضَّرَّاءِ لَعَلَّهُمْ يَتَضَرَّعُونَ ﴿٤٢﴾

43. పిదప మా తరఫునుండి వారిపై ఆపద వచ్చినపుడు కూడా వారెందుకు వినమ్రులు కాలేదు? కాని వారి హృదయాలు మరింత కఠినమయ్యాయి మరియు షై'తాన్

فَلَوْلَا إِذْ جَاءَهُم بَأْسُنَا تَضَرَّعُوا وَلَٰكِن قَسَتْ
قُلُوبُهُمْ وَزَيَّنَ لَهُمُ الشَّيْطَانُ مَا كَانُوا يَعْمَلُونَ ﴿٤٣﴾

---

1. చూడండి, 2:26, 4:88,143 అల్లాహుతా'ఆలా వారినే మార్గభ్రష్టులు చేస్తాడు, ఎవరైతే - విచక్షణా శక్తి మరియు తెలివి ఉండి కూడా - సత్యాన్ని తెలుసుకుని దానిపై అమలు పరచటానికి ప్రయత్నం చేయరో! సత్యం తెలిసినా దానిని నమ్మరో! అల్లాహ్ (సు.తా.) ఎవ్వరినీ కూడా బలవంతంగా మార్గభ్రష్టత్వంలో పడవేయడు. కాని షైతాన్ ఎల్లప్పుడూ మానవుణ్ణి మార్గభ్రష్టత్వం వైపుకు ఆహ్వానిస్తుంటాడు.

www.Quranpdf.blogspot.in

వారు చేసే కర్మలన్నింటినీ వారికి మంచివిగా కనబడేటట్లు చేశాడు.

44. ఆ పిదప వారికి చేయబడిన బోధనను వారు మరచిపోగా, మేము వారికొరకు సకల (భోగభాగ్యాల) ద్వారాలను తెరిచాము, చివరకు వారు తమకు ప్రసాదించబడిన ఆనందాలలో నిమగ్నులైఉండగా, మేము వారిని అకస్మాత్తుగా (శిక్షించటానికి) పట్టుకున్నాము, అప్పుడు వారు నిరాశులయ్యారు.

فَلَمَّا نَسُوا مَا ذُكِّرُوا بِهِ فَتَحْنَا عَلَيْهِمْ أَبْوَابَ
كُلِّ شَيْءٍ حَتَّىٰ إِذَا فَرِحُوا بِمَا أُوتُوا
أَخَذْنَاهُم بَغْتَةً فَإِذَا هُم مُّبْلِسُونَ ﴿٤٤﴾

45. ఈ విధంగా దుర్మార్గానికి పాల్పడిన వారు సమూలంగా నిర్మూలించబడ్డారు. మరియు సర్వలోకాలకు పోషకుడైన అల్లాహ్ మాత్రమే సర్వస్తోత్రాలకు అర్హుడు.

فَقُطِعَ دَابِرُ الْقَوْمِ الَّذِينَ ظَلَمُوا ۚ وَالْحَمْدُ لِلَّهِ
رَبِّ الْعَالَمِينَ ﴿٤٥﴾

46. ఇలా అను: "ఏమీ? మీరు ఆలోచించారా (చెప్పండి)? అల్లాహ్ మీ వినికిడినీ మరియు మీ చూపునూ పోగొట్టి, మీ హృదయాలపై ముద్రవేస్తే! అల్లాహ్ తప్ప ఏ దేవుడైనా వాటిని మీకు తిరిగి ఇవ్వగలడా?" చూడు! మేము ఏ విధంగా మా సూచనలను వారికి తెలుపుతున్నామో! అయినా వారు (వాటి నుండి) తప్పించుకొని పోతున్నారు.

قُلْ أَرَأَيْتُمْ إِنْ أَخَذَ اللَّهُ سَمْعَكُمْ وَأَبْصَارَكُمْ
وَخَتَمَ عَلَىٰ قُلُوبِكُم مَّنْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ يَأْتِيكُم بِهِ ۗ انظُرْ
كَيْفَ نُصَرِّفُ الْآيَاتِ ثُمَّ هُمْ يَصْدِفُونَ ﴿٤٦﴾

47. ఇలా అను: "ఏమీ? మీరు ఆలోచించారా (చెప్పండి)? అల్లాహ్ శిక్ష మీపై (రాత్రివేళ) అకస్మాత్తుగా గానీ, లేక (పగటివేళ) బహిరంగంగా గానీ వచ్చిపడితే, దుర్మార్గులు తప్ప ఇతరులు నాశనం చేయబడతారా?"[1]

قُلْ أَرَأَيْتَكُمْ إِنْ أَتَاكُمْ عَذَابُ اللَّهِ بَغْتَةً
أَوْ جَهْرَةً هَلْ يُهْلَكُ إِلَّا الْقَوْمُ الظَّالِمُونَ ﴿٤٧﴾

48. మరియు మేము ప్రవక్తలను కేవలం శుభవార్తలు ఇచ్చేవారుగా మరియు హెచ్చరికలు చేసేవారుగా మాత్రమే పంపుతాము. కావున

وَمَا نُرْسِلُ الْمُرْسَلِينَ إِلَّا مُبَشِّرِينَ وَمُنذِرِينَ ۖ
فَمَنْ آمَنَ وَأَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ

---

1. చూడండి, 10:50.

www.Quranpdf.blogspot.in

يَحْزَنُونَ ﴿٤٨﴾

ఎవరైతే విశ్వసించి (తమ నడవడికను) సరిదిద్దుకుంటారో, అట్టి వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా.

وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا يَمَسُّهُمُ الْعَذَابُ
بِمَا كَانُوا يَفْسُقُونَ ﴿٤٩﴾

49. కాని మా సూచనలను అబద్ధాలని తిరస్కరించే వారికి, తమ అవిధేయతకు ఫలితంగా తప్పకుండా శిక్ష పడుతుంది.[1]

قُل لَّا أَقُولُ لَكُمْ عِندِي خَزَائِنُ اللَّهِ وَلَا أَعْلَمُ
الْغَيْبَ وَلَا أَقُولُ لَكُمْ إِنِّي مَلَكٌ ۖ إِنْ أَتَّبِعُ إِلَّا مَا
يُوحَىٰ إِلَيَّ ۚ قُلْ هَلْ يَسْتَوِي الْأَعْمَىٰ وَالْبَصِيرُ ۚ
أَفَلَا تَتَفَكَّرُونَ ﴿٥٠﴾

50. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "నా వద్ద అల్లాహ్ కోశాగారాలు ఉన్నాయని గానీ, లేదా నాకు అగోచర జ్ఞానమున్నదని గానీ, నేను మీతో అనడంలేదు. లేదా నేను దేవదూతనని కూడా అనడం లేదు. కాని నేను కేవలం నాపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానాన్ని (వ'హీని) మాత్రమే అనుసరిస్తున్నాను."[2] వారిని ఇలా అడుగు: "ఏమీ? అంధుడూ మరియు దృష్టిగల వాడు సమానులా? అయితే మీరెందుకు ఆలోచించరు?"

وَأَنذِرْ بِهِ الَّذِينَ يَخَافُونَ أَن يُحْشَرُوا إِلَىٰ
رَبِّهِمْ ۙ لَيْسَ لَهُم مِّن دُونِهِ وَلِيٌّ وَلَا
شَفِيعٌ لَّعَلَّهُمْ يَتَّقُونَ ﴿٥١﴾

51. మరియు తమ ప్రభువు సన్నిధిలో సమావేశపరచబడతారని భయపడేవారికి ఆయన తప్ప వేరే రక్షించేవాడు గానీ, సిఫారసు చేసేవాడు గానీ ఉండడని, దీని (ఈ ఖుర్ఆన్) ద్వారా హెచ్చరించు, బహుశా వారు దైవభీతి గలవారు అవుతారేమో!

وَلَا تَطْرُدِ الَّذِينَ يَدْعُونَ رَبَّهُم بِالْغَدَاةِ
وَالْعَشِيِّ يُرِيدُونَ وَجْهَهُ ۖ مَا عَلَيْكَ مِنْ

52. మరియు ఎవరైతే తమ ప్రభువును ఉదయం మరియు సాయంత్రం ప్రార్థిస్తూ, ఆయన ముఖాన్ని[3] (చూడ)గోరుతున్నారో,

---

1. చూడండి 'స.ముస్లిం, పు.1, అధ్యాయం-240. అబూ-హురైరా (ర'ది.'అ.) కథనం: "దైవప్రవక్త ('స'అస) అన్నారు: 'ఎవరిచేతిలోనైతే నా ప్రాణముందో ఆ అల్లాహ్ (సు.తా.) సాక్షిగా! ఈ కాలపు యూదులు మరియు క్రైస్తవులలో ఎవరేగానీ నా గురించి విని నా సందేశాన్ని విశ్వసించకుండా మరణిస్తారో వారు నరకవాసులవుతారు.' "

2. చూడండి, 7:188.

3. ప్రళయదినాన విశ్వాసులకు లభించే అతి గొప్ప వరం అల్లాహ్ (సు.తా.) దర్శనం. అందుకే

www.Quranpdf.blogspot.in

حِسَابِهِم مِّن شَيْءٍ وَمَا مِنْ حِسَابِكَ عَلَيْهِم مِّن شَيْءٍ فَتَطْرُدَهُمْ فَتَكُونَ مِنَ الظَّالِمِينَ ﴿٥٢﴾

వారిని నీవు దూరంచేయకు. వారిలెక్క కొరకు నీవు ఎంత మాత్రమూ జవాబుదారుడవు కావు. మరియు నీ లెక్కకొరకు వారూ జవాబుదారులు కారు. కావున నీవు వారిని దూరంచేస్తే నీవు దుర్మార్గులలో చేరినవాడవవుతావు.

وَكَذَٰلِكَ فَتَنَّا بَعْضَهُم بِبَعْضٍ لِّيَقُولُوا أَهَٰؤُلَاءِ مَنَّ اللَّهُ عَلَيْهِم مِّن بَيْنِنَا ۗ أَلَيْسَ اللَّهُ بِأَعْلَمَ بِالشَّاكِرِينَ ﴿٥٣﴾

53. మరియు ఈ విధంగా, మేము వారిలోని కొందరిని మరికొందరి ద్వారా పరీక్షకు గురిచేశాము. వారు (విశ్వాసులను చూసి): "ఏమీ? మా అందరిలో, వీరినేనా అల్లాహ్ అనుగ్రహించింది?"[1] అని అంటారు. ఏమీ? ఎవరు కృతజ్ఞులో అల్లాహ్‌కు తెలియదా?[2]

وَإِذَا جَاءَكَ الَّذِينَ يُؤْمِنُونَ بِآيَاتِنَا فَقُلْ سَلَامٌ عَلَيْكُمْ ۖ كَتَبَ رَبُّكُمْ عَلَىٰ نَفْسِهِ الرَّحْمَةَ ۖ أَنَّهُ مَنْ عَمِلَ مِنكُمْ سُوءًا بِجَهَالَةٍ ثُمَّ تَابَ مِن بَعْدِهِ وَأَصْلَحَ فَأَنَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٥٤﴾

54. మరియు మా సూచనలను విశ్వసించిన వారు నీ వద్దకు వచ్చినపుడు నీవు వారితో ఇలా అను: "మీకు శాంతి కలుగు గాక (సలాం)! మీ ప్రభువు కరుణించటమే తనపై విధిగా నిర్ణయించుకున్నాడు. నిశ్చయంగా, మీలో ఎవరైనా అజ్ఞానం వల్ల తప్పుచేసి, ఆ తరువాత పశ్చాత్తాపపడి సరిదిద్దుకుంటే! నిశ్చయంగా, ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

وَكَذَٰلِكَ نُفَصِّلُ الْآيَاتِ وَلِتَسْتَبِينَ سَبِيلُ الْمُجْرِمِينَ ﴿٥٥﴾

55. మరియు పాపుల మార్గం స్పష్టపడటానికి, మేము ఈ విధంగా మా సూచనలను వివరంగా తెలుపుతున్నాము.

ఖుర్ఆన్‌లో అనేకచోట్లలో: "అల్లాహ్ ముఖాన్ని చూడగోరేవారు..." అని చెప్పబడింది: "ఓ ప్రవక్తా: 'ధనవంతులు, పేరు ప్రఖ్యాతులు గల అవిశ్వాసులైన ముష్రిక్‌ల మాటలలో పడి - ఇస్లాం స్వీకరించి తమ ప్రభువైన అల్లాహ్ (సు.తా.)ను ప్రార్థించే - పేదవారిని, బానిసలను దూరంచేయకు.' "

1. చూడండి, 46:11, ఈ మాటలు ధనవంతులు మరియు పేరు ప్రఖ్యాతులు గల అవిశ్వాసులైన ముష్రికులు మొట్టమొదటి కాలంలో ఇస్లాం స్వీకరించిన పేదవారినీ, బానిసలనూ చూసి అన్నారు.
2. "అల్లాహ్ (సు.తా.) మీ రూపురేఖలు చూడడు. ఆయన కేవలం మీ హృదయాలు మరియు మీ కర్మలు మాత్రమే చూస్తాడు." ('స. ముస్లిం, కితాబ్ అల్-బిర్ర్, బాబ్ అత్-త'హ్రీమ్).

www.Quranpdf.blogspot.in

قُلْ إِنِّي نُهِيتُ أَنْ أَعْبُدَ الَّذِينَ تَدْعُونَ مِنْ
دُونِ اللَّهِ ۚ قُلْ لَا أَتَّبِعُ أَهْوَاءَكُمْ ۙ قَدْ ضَلَلْتُ إِذًا
وَمَا أَنَا مِنَ الْمُهْتَدِينَ ﴿٥٦﴾

56. ఇలా అను: ''నిశ్చయంగా అల్లాహ్‌ను వదిలి, మీరు ప్రార్థించే ఈ ఇతరులను (కల్పితదైవాలను) ఆరాధించటం నుండి నేను వారించబడ్డాను.'' మరియు ఇలా అను: ''నేను మీ కోరికలను అనుసరించను. (అలా చేస్తే!) వాస్తవానికి నేనూ మార్గభ్రష్టుడను అవుతాను. మరియు నేను సన్మార్గం చూపబడిన వారిలో ఉండను.''

قُلْ إِنِّي عَلَىٰ بَيِّنَةٍ مِنْ رَبِّي وَكَذَّبْتُمْ بِهِ ۚ مَا
عِنْدِي مَا تَسْتَعْجِلُونَ بِهِ ۚ إِنِ الْحُكْمُ إِلَّا لِلَّهِ ۖ
يَقُصُّ الْحَقَّ ۖ وَهُوَ خَيْرُ الْفَاصِلِينَ ﴿٥٧﴾

57. ఇలా అను: ''నిశ్చయంగా, నేను నా ప్రభువు తరఫునుండి లభించిన స్పష్టమైన ప్రమాణంపై ఉన్నాను. మీరు దానిని అబద్ధమని నిరాకరించారు. మీరు తొందర పెట్టే విషయం నా దగ్గరలేదు. నిర్ణయాధికారం కేవలం అల్లాహ్‌కే ఉంది. ఆయన సత్యాన్ని తెలుపుతున్నాడు. మరియు ఆయనే సర్వోత్తమమైన న్యాయాధికారి!''[1]

قُلْ لَوْ أَنَّ عِنْدِي مَا تَسْتَعْجِلُونَ بِهِ لَقُضِيَ
الْأَمْرُ بَيْنِي وَبَيْنَكُمْ ۗ وَاللَّهُ أَعْلَمُ بِالظَّالِمِينَ ﴿٥٨﴾

58. ఇలా అను: ''ఒకవేళ వాస్తవానికి మీరు తొందరపెట్టే విషయం (శిక్ష) నా అధీనంలో ఉండినట్లయితే, నాకూ మీకూ మధ్య తీర్పు ఎప్పుడో జరిగిపోయిఉండేది. మరియు అల్లాహ్‌కు దుర్మార్గులను గురించి బాగా తెలుసు.'' (5/8)

وَعِنْدَهُ مَفَاتِحُ الْغَيْبِ لَا يَعْلَمُهَا إِلَّا هُوَ ۚ وَيَعْلَمُ مَا فِي
الْبَرِّ وَالْبَحْرِ ۚ وَمَا تَسْقُطُ مِنْ وَرَقَةٍ إِلَّا يَعْلَمُهَا وَلَا حَبَّةٍ فِي
ظُلُمَاتِ الْأَرْضِ وَلَا رَطْبٍ وَلَا يَابِسٍ إِلَّا فِي كِتَابٍ
مُبِينٍ ﴿٥٩﴾

59. * మరియు అగోచర విషయాల తాళపు చెవులు ఆయన (అల్లాహ్) వద్దనే ఉన్నాయి. వాటిని, ఆయన తప్ప మరెవ్వరూ ఎరుగరు. మరియు భూమిలోనూ, సముద్రంలోనూ ఉన్నదంతా ఆయనకు తెలుసు. మరియు ఆయనకు తెలియకుండా ఏ చెట్టు ఆకు కూడా రాలదు. మరియు భూమిలోని చీకటి పొరలలో ఉన్న ప్రతి గింజ, అది పచ్చిది కానీ, ఎండినది

1. చూడండి, 8:32-33.

www.Quranpdf.blogspot.in

కానీ, అంతా స్పష్టంగా ఒక గ్రంథంలో (వ్రాయబడి) ఉంది.[1]

60. మరియు ఆయనే రాత్రివేళ (మీరు నిద్రపోయినపుడు) మీ ఆత్మలను తీసు (స్వాధీనపరచు)కుంటాడు[2] మరియు పగటివేళ మీరు చేసేదంతా ఆయనకు తెలుసు. ఆ పిదప నిర్ణీతగడువు, పూర్తి అయ్యేవరకు దాని (పగటివేళ)లో మిమ్మల్ని తిరిగి లేపుతాడు. ఆ తరువాత ఆయన వైపునకే మీ మరలింపు ఉంది, అప్పుడు (పునరుత్థానదినమున) ఆయన మీరు చేస్తూ ఉన్న కర్మలన్నీ మీకు తెలుపుతాడు.[3]

وَهُوَ الَّذِي يَتَوَفَّاكُم بِاللَّيْلِ وَيَعْلَمُ مَا جَرَحْتُم بِالنَّهَارِ ثُمَّ يَبْعَثُكُمْ فِيهِ لِيُقْضَىٰ أَجَلٌ مُّسَمًّى ثُمَّ إِلَيْهِ مَرْجِعُكُمْ ثُمَّ يُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٦٠﴾

61. ఆయన తన దాసులపై సంపూర్ణ అధికారం (ప్రాబల్యం)[4] కలిగి ఉన్నాడు. మరియు ఆయన మీపై కనిపెట్టుకొని ఉండేవారిని పంపుతాడు. చివరకు మీలో ఒకరికి చావు సమయం వచ్చినపుడు, మేము పంపిన దూతలు అతనిని మరణింపజేస్తారు మరియు వారెప్పుడూ అశ్రద్ధ చూపరు.[5]

وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهِ وَيُرْسِلُ عَلَيْكُمْ حَفَظَةً حَتَّىٰ إِذَا جَاءَ أَحَدَكُمُ الْمَوْتُ تَوَفَّتْهُ رُسُلُنَا وَهُمْ لَا يُفَرِّطُونَ ﴿٦١﴾

62. తరువాత వారు, వారి నిజమైన[6] సంరక్షకుడు, అల్లాహ్ సన్నిధిలోకి చేర్చ

ثُمَّ رُدُّوا إِلَى اللَّهِ مَوْلَاهُمُ الْحَقِّ أَلَا لَهُ الْحُكْمُ وَهُوَ

---

1. అగోచర విషయాల తాళపుచెవులు ఐదు ఉన్నాయి. 1) పునరుత్థాన దినపు జ్ఞానం, 2) వర్షం వచ్చే సమయం 3) తల్లి గర్భాశయంలో ఉన్న బిడ్డ విషయం, 4) రేపు సంభవించబోయే విషయం, 5) మరణం సంభవించే చోటు. ('స'హీ'హ్ బు'ఖారీ, తఫ్సీర్ సూరహ్ అల్-అన్'ఆమ్).

2. చూడండి, 39:42. చావును గురించి అవతరింపజేయబడిన మొదటి ఆయత్.

3. చూడండి, 78:9-11.

4. చూడండి అల్-ఖాహిరు, 6:18.

5. చూడండి, 32:11లో ఒక మరణదైవదూత పేర్కొనబడ్డాడు. కానీ, ఈ ఆయత్‌లో దైవదూతలు, అనిఉంది. ఇదేవిధంగా 4:97మరియు6:93లలో కూడా దైవదూతలు, అని ఉంది. దీనివల్ల స్పష్టమయ్యేదేమిటంటే మరణింపజేసేదైవదూత ఒక్కడే, కాని ఇతరులు అతని సహాయకులు. ఆ మరణింపజేసే దైవదూత పేరు 'ఇ'జ్రాయీ'ల్. (ఇబ్నె-కసీ'ర్).

6. అల్-'హఖ్ఖు: The Truth, The Really Existing, whose existence and divinity are proved to be True. పరమ సత్యం, నిజం, యథార్థం. చూడండి, 2:119.

www.Quranpdf.blogspot.in

أَسْرَعُ الْحَاسِبِينَ ﴿٦٢﴾

బడతారు. తెలుసుకోండి! సర్వ న్యాయాధికారం ఆయనదే! మరియు లెక్కతీసుకోవటంలో ఆయన అతి శీఘ్రుడు!

قُلْ مَن يُنَجِّيكُم مِّن ظُلُمَاتِ الْبَرِّ وَالْبَحْرِ تَدْعُونَهُ تَضَرُّعًا وَخُفْيَةً لَّئِنْ أَنجَانَا مِنْ هَٰذِهِ لَنَكُونَنَّ مِنَ الشَّاكِرِينَ ﴿٦٣﴾

63. " 'మమ్మల్ని ఈ ఆపదనుండి కాపాడితే మేమెంతో కృతజ్ఞులమవుతాము.' అని మీరు వినమ్రులై రహస్యంగా వేడుకున్నపుడు! భూమి మరియు సముద్రాల చీకట్లనుండి మిమ్మల్ని కాపాడేది ఎవరు?" అని వారిని అడుగు.

قُلِ اللَّهُ يُنَجِّيكُم مِّنْهَا وَمِن كُلِّ كَرْبٍ ثُمَّ أَنتُمْ تُشْرِكُونَ ﴿٦٤﴾

64. "అల్లాహ్ మాత్రమే మిమ్మల్ని దాని నుండి మరియు ప్రతి విపత్తునుండి కాపాడు తున్నాడు. అయినా మీరు ఆయనకు సాటి (భాగస్వాములు) కల్పిస్తున్నారు!" అని వారికి చెప్పు.

قُلْ هُوَ الْقَادِرُ عَلَىٰ أَن يَبْعَثَ عَلَيْكُمْ عَذَابًا مِّن فَوْقِكُمْ أَوْ مِن تَحْتِ أَرْجُلِكُمْ أَوْ يَلْبِسَكُمْ شِيَعًا وَيُذِيقَ بَعْضَكُم بَأْسَ بَعْضٍ ۗ انظُرْ كَيْفَ نُصَرِّفُ الْآيَاتِ لَعَلَّهُمْ يَفْقَهُونَ ﴿٦٥﴾

65. ఇలా అను: "ఆయన మీ పైనుండి గానీ, లేదా మీ పాదాల క్రిందినుండి గానీ, మీపై ఆపద అవతరింపజేయగల సామర్థ్యం కలిగి ఉన్నాడు; మరియు మిమ్మల్ని తెగలుతెగలుగా చేసి, పరస్పర కలహాల రుచిచూపగలిగే (శక్తి కూడా) కలిగిఉన్నాడు."[1] చూడు! బహుశా వారు (సత్యాన్ని) గ్రహిస్తారేమోనని, మేము ఏ విధంగా మా సూచనలను వివిధ రూపాలలో వివరిస్తున్నామో!

وَكَذَّبَ بِهِ قَوْمُكَ وَهُوَ الْحَقُّ ۚ قُل لَّسْتُ عَلَيْكُم بِوَكِيلٍ ﴿٦٦﴾

66. మరియు ఇది (ఈ ఖుర్ఆన్) సత్యమైనది అయినా నీ జాతివారు దీనిని అబద్ధమని నిరాకరించారు. వారితో ఇలా అను: "నేను మీ కొరకు బాధ్యుడను

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'నేను మూడు దువాలు చేశాను: 1) నా ఉమ్మత్ నీటిలో ముంచబడి నాశనంచేయబడగూడదని, 2) కరువుకు గురిఅయి నాశనం చేయబడగూడదని, 3) వారు పరస్పరం యుద్ధాలు చేసుకొనగూడదని. అల్లాహ్ (సు.తా.) మొదటి రెండు దువాలు అంగీకరించాడు. కాని మూడవ దువానుండి నన్ను ఆపాడు. ('స'హీహ్ ముస్లిం. 2216) ఇంకా చూడండి, 35:43.

www.Quranpdf.blogspot.in

(కార్యసాధకుడను) కాను!"[1]

لِكُلِّ نَبَإٍ مُّسْتَقَرٌّ ۚ وَسَوْفَ تَعْلَمُونَ ﴿٦٧﴾

67. ప్రతి వార్తకు (విషయానికి) ఒక గడువు నియమింపబడిఉంది. మరియు త్వరలోనే మీరిది తెలుసుకోగలరు.

وَإِذَا رَأَيْتَ الَّذِينَ يَخُوضُونَ فِي آيَاتِنَا فَأَعْرِضْ عَنْهُمْ حَتَّىٰ يَخُوضُوا فِي حَدِيثٍ غَيْرِهِ ۚ وَإِمَّا يُنسِيَنَّكَ الشَّيْطَانُ فَلَا تَقْعُدْ بَعْدَ الذِّكْرَىٰ مَعَ الْقَوْمِ الظَّالِمِينَ ﴿٦٨﴾

68. మరియు మా సూచన (ఆయాత్)లను గురించి వారు వృథామాటలు (దూషణలు) చేస్తూఉండటం నీవు చూస్తే, వారు తమ ప్రసంగం మార్చేవరకు నీవు వారినుండి దూరంగానే ఉండు. మరియు ఒకవేళ షై'తాన్ నిన్ను మరపింపజేస్తే! జ్ఞప్తికివచ్చిన తరువాత అలాంటి దుర్మార్గులైన వారితో కలసి కూర్చోకు.[2]

وَمَا عَلَى الَّذِينَ يَتَّقُونَ مِنْ حِسَابِهِم مِّن شَيْءٍ وَلَٰكِن ذِكْرَىٰ لَعَلَّهُمْ يَتَّقُونَ ﴿٦٩﴾

69. మరియు దైవభీతి గలవారు, వారి (అవిశ్వాసుల) లెక్కకు ఏ మాత్రం బాధ్యులు కారు. కాని వారికి హితోపదేశం చేయటం, విశ్వాసుల (ధర్మం). బహుశా, వారు కూడా దైవభీతి గలవారు కావచ్చు!

وَذَرِ الَّذِينَ اتَّخَذُوا دِينَهُمْ لَعِبًا وَلَهْوًا وَغَرَّتْهُمُ الْحَيَاةُ الدُّنْيَا ۚ وَذَكِّرْ بِهِ أَن تُبْسَلَ نَفْسٌ بِمَا كَسَبَتْ لَيْسَ لَهَا مِن دُونِ اللَّهِ وَلِيٌّ وَلَا شَفِيعٌ وَإِن تَعْدِلْ كُلَّ عَدْلٍ لَّا يُؤْخَذْ مِنْهَا ۗ أُولَٰئِكَ الَّذِينَ أُبْسِلُوا بِمَا كَسَبُوا ۖ لَهُمْ شَرَابٌ مِّنْ حَمِيمٍ وَعَذَابٌ أَلِيمٌ بِمَا كَانُوا يَكْفُرُونَ ﴿٧٠﴾

70. మరియు తమ ధర్మాన్ని ఒక ఆటగా మరియు కాలక్షేపంగా భావించేవారిని నీవు వదలిపెట్టు. మరియు ఇహలోక జీవితం వారిని మోసపుచ్చింది. ఏ వ్యక్తి గానీ తన కర్మల ఫలితంగా నాశనం చేయబడకుండా ఉండటానికి దీని (ఈ ఖుర్ఆన్) ద్వారా హితోపదేశం చెయ్యి. అల్లాహ్ తప్ప, అతనికి రక్షించేవాడు గానీ, సిఫారసు చేసేవాడు గానీ, ఎవ్వడూ ఉండడు. మరియు అతడు ఎలాంటి పరిహారం ఇవ్వదలచుకున్నా అది అంగీకరించబడదు. ఇలాంటి వారే తమ కర్మల ఫలితంగా నాశనం చేయబడే వారు. వారికి తమ సత్యతిరస్కారానికి

---

1. అంటే అల్లాహ్ (సు.తా.) సందేశాన్ని మీకు యావత్తు అందజేయుటమే నాపని. కాని మిమ్మల్ని దానిపై అమలుచేసేటట్లు చేయడం నా('స'అస) పని కాదు. చూడండి. 18:29.

2. చూడండి, 4:140.

www.Quranpdf.blogspot.in

ఫలితంగా, త్రాగటానికి సలసలకాగే నీరు మరియు బాధాకరమైన శిక్ష గలవు.

قُلْ أَنَدْعُوا۟ مِن دُونِ ٱللَّهِ مَا لَا يَنفَعُنَا وَلَا يَضُرُّنَا وَنُرَدُّ عَلَىٰٓ أَعْقَابِنَا بَعْدَ إِذْ هَدَىٰنَا ٱللَّهُ كَٱلَّذِى ٱسْتَهْوَتْهُ ٱلشَّيَٰطِينُ فِى ٱلْأَرْضِ حَيْرَانَ لَهُۥٓ أَصْحَٰبٌ يَدْعُونَهُۥٓ إِلَى ٱلْهُدَى ٱئْتِنَا ۗ قُلْ إِنَّ هُدَى ٱللَّهِ هُوَ ٱلْهُدَىٰ ۖ وَأُمِرْنَا لِنُسْلِمَ لِرَبِّ ٱلْعَٰلَمِينَ ﴿٧١﴾

71. (ఓ ము'హమ్మద్!) వారితో అను: "ఏమీ? అల్లాహ్‌ను వదలి మాకు లాభం గానీ, నష్టం గానీ కలిగించలేని వారిని మేము ప్రార్థించాలా? మరియు అల్లాహ్ మార్గ దర్శకత్వం దొరికిన తరువాత కూడా మా మడమలపై వెనుదిరిగి పోవాలా? అతనివలే ఎవడైతే తన సహచరులు సన్మార్గం వైపుకు పిలుస్తూ, 'మా వైపుకురా!' అంటున్నా - షై'తాన్ మోసపుచ్చటం వలన - భూమిలో ఏమీ తోచకుండా, తిరిగుతాడో?"[1] వారితో అను: "నిశ్చయంగా, అల్లాహ్ మార్గ దర్శకత్వమే నిజమైన మార్గదర్శకత్వము.[2] మరియు మేము సర్వలోకాల ప్రభువునకు విధేయులం (ముస్లింల)గా ఉండాలని ఆజ్ఞాపించబడ్డాము;

وَأَنْ أَقِيمُوا۟ ٱلصَّلَوٰةَ وَٱتَّقُوهُ ۚ وَهُوَ ٱلَّذِىٓ إِلَيْهِ تُحْشَرُونَ ﴿٧٢﴾

72. "మరియు నమా'జ్‌ను స్థాపించమని మరియు ఆయన యందు భయభక్తులు కలిగి ఉండమని కూడా.[3] మరియు మీరంతా ఆయన (అల్లాహ్) సమక్షంలో జమచేయబడతారు."

وَهُوَ ٱلَّذِى خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ بِٱلْحَقِّ ۖ وَيَوْمَ يَقُولُ كُن فَيَكُونُ ۚ قَوْلُهُ ٱلْحَقُّ ۚ وَلَهُ ٱلْمُلْكُ يَوْمَ يُنفَخُ فِى ٱلصُّورِ ۚ عَٰلِمُ ٱلْغَيْبِ وَٱلشَّهَٰدَةِ ۚ وَهُوَ ٱلْحَكِيمُ ٱلْخَبِيرُ ﴿٧٣﴾

73. మరియు ఆకాశాలను మరియు భూమిని నిజానికి[4] సృష్టించింది ఆయనే! మరియు ఆ రోజు ఆయన: "అయిపో!" అని అనగానే, అది అయిపోతుంది. ఆయన మాటే సత్యం! మరియు బాకా ('సూర్) ఊదబడే రోజు,[5]

1. చూడండి, 2:14, 14:22 మరియు 15:17.

2. చూడండి, 16:37.

3. చూడండి, 2: 45.

4. అంటే ఒక ఉద్దేశంతో.

5. 'హదీస్'లో ఇలా ఉంది: ఇస్రాఫీల్ ('అ.స.) కొమ్ము (బాకా)ను తన నోటిలో పెట్టుకొని, తలవంచి, దానిని ఊదటానికి అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞ కొరకు వేచి ఉంటారు. (ఇబ్నె-కసీ'ర్, అబూ-దావూద్, తిర్మిజీ', 'హదీస్' నం. 4742, 4030, 3244). 'సూరున్: Trumpet, బాకా, కొమ్ము, తుత్తార, శంఖం.

www.Quranpdf.blogspot.in

సార్వభౌమాధికారం ఆయనదే. ఆయనే అగోచర మరియు గోచర విషయాలన్నీ తెలిసినవాడు. మరియు ఆయన మహా వివేచనాపరుడు, సర్వం తెలిసినవాడు. (3/4)

وَإِذْ قَالَ إِبْرَٰهِيمُ لِأَبِيهِ ءَازَرَ أَتَتَّخِذُ أَصْنَامًا ءَالِهَةً ۖ إِنِّىٓ أَرَىٰكَ وَقَوْمَكَ فِى ضَلَٰلٍ مُّبِينٍ ﴿٧٤﴾

74. * (జ్ఞాపకం చేసుకోండి!) ఇబ్రాహీమ్ తన తండ్రి ఆజర్‌తో ఇలా అన్న విషయం: "ఏమీ? నీవు విగ్రహాలను ఆరాధ్య దైవాలుగా చేసుకుంటున్నావా? నిశ్చయంగా నేను, నిన్ను మరియు నీ జాతి వారిని స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో ఉన్నవారిగా చూస్తున్నాను!"[1]

وَكَذَٰلِكَ نُرِىٓ إِبْرَٰهِيمَ مَلَكُوتَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَلِيَكُونَ مِنَ ٱلْمُوقِنِينَ ﴿٧٥﴾

75. మరియు ఈ విధంగా దృఢనమ్మకం ఉన్నవారిలో చేరాలని, మేము ఇబ్రాహీమ్‌కు భూమ్యాకాశాలపై ఉన్న మా సామ్రాజ్య వ్యవస్థను చూపించాము.

فَلَمَّا جَنَّ عَلَيْهِ ٱلَّيْلُ رَءَا كَوْكَبًا ۖ قَالَ هَٰذَا رَبِّى ۖ فَلَمَّآ أَفَلَ قَالَ لَآ أُحِبُّ ٱلْءَافِلِينَ ﴿٧٦﴾

76. ఆ పిదప రాత్రి చీకటి అతనిపై క్రమ్ముకున్నప్పుడు, అతను ఒక నక్షత్రాన్ని చూసి: "ఇది నా ప్రభువు!" అని అన్నాడు. కాని, అది అస్తమించగానే: "అస్తమించే వాటిని నేను ప్రేమించను!" అని అన్నాడు.

فَلَمَّا رَءَا ٱلْقَمَرَ بَازِغًا قَالَ هَٰذَا رَبِّى ۖ فَلَمَّآ أَفَلَ قَالَ لَئِن لَّمْ يَهْدِنِى رَبِّى لَأَكُونَنَّ مِنَ ٱلْقَوْمِ ٱلضَّآلِّينَ ﴿٧٧﴾

77. ఆ తరువాత ఉదయించే చంద్రుణ్ణి చూసి: "ఇది నా ప్రభువు!" అని అన్నాడు. కాని అది అస్తమించగానే, ఒకవేళ నా ప్రభువు నాకు సన్మార్గం చూపకపోతే నేను నిశ్చయంగా, మార్గభ్రష్టులైన వారిలో చేరిపోయేవాడను!" అని అన్నాడు.

فَلَمَّا رَءَا ٱلشَّمْسَ بَازِغَةً قَالَ هَٰذَا رَبِّى هَٰذَآ أَكْبَرُ ۖ فَلَمَّآ أَفَلَتْ قَالَ يَٰقَوْمِ إِنِّى بَرِىٓءٌ مِّمَّا تُشْرِكُونَ ﴿٧٨﴾

78. ఆ తరువాత ఉదయించే సూర్యుణ్ణి చూసి: "ఇది నా ప్రభువు, ఇది అన్నిటికంటే పెద్దగా ఉంది!" అని అన్నాడు. కాని అది కూడా అస్తమించగానే: "ఓ నాజాతి ప్రజలారా

---

1. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నం. 569.

www.Quranpdf.blogspot.in

మీరు అల్లాహ్‌కు సాటి (భాగస్వామ్యము) కల్పించే దానితో వాస్తవంగా నాకెలాంటి సంబంధం లేదు!" అని అన్నాడు.

إِنِّي وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضَ
حَنِيفًا ۖ وَمَا أَنَا مِنَ الْمُشْرِكِينَ ٧٩

79. (ఇంకా ఇలా అన్నాడు): "నిశ్చయంగా నేను ఏక దైవసిద్ధాంతం (సత్యధర్మం) పాటించేవాడనై, నాముఖాన్ని భూమ్యాకాశాల సృష్టికి మూలాధారి అయిన ఆయన (అల్లాహ్) వైపునకే త్రిప్పుకుంటున్నాను. మరియు నేను అల్లాహ్‌కు సాటి (భాగస్వాములు) కల్పించేవారిలో చేరినవాడను కాను."

وَحَاجَّهُ قَوْمُهُ ۚ قَالَ أَتُحَاجُّونِّي فِي اللَّهِ وَقَدْ
هَدَانِ ۚ وَلَا أَخَافُ مَا تُشْرِكُونَ بِهِ إِلَّا أَن يَشَاءَ رَبِّي
شَيْئًا ۗ وَسِعَ رَبِّي كُلَّ شَيْءٍ عِلْمًا ۗ أَفَلَا تَتَذَكَّرُونَ ٨٠

80. మరియు అతని జాతివారు అతనితో వాదులాటకు దిగగా! అతను వారితో అన్నాడు: "ఏమీ? మీరు నాతో అల్లాహ్ విషయంలో వాదిస్తున్నారా? వాస్తవానికి ఆయనే నాకు సన్మార్గం చూపించాడు. మరియు మీరు ఆయనకు సాటి (భాగస్వాములుగా) కల్పించిన వాటికి నేను భయపడను. నా ప్రభువు ఇచ్ఛలేనిది, ఏదీ సంభవించదు). నా ప్రభువు సకల వస్తువులను (తన) జ్ఞానంతో ఆవరించి వున్నాడు. ఏమీ? మీరిది గ్రహించలేరా?

وَكَيْفَ أَخَافُ مَا أَشْرَكْتُمْ وَلَا تَخَافُونَ أَنَّكُمْ
أَشْرَكْتُم بِاللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِ عَلَيْكُمْ سُلْطَانًا ۚ فَأَيُّ
الْفَرِيقَيْنِ أَحَقُّ بِالْأَمْنِ ۖ إِن كُنتُمْ تَعْلَمُونَ ٨١

81. "మరియు మీరు అల్లాహ్‌కు సాటిగా (భాగస్వాములుగా) కల్పించిన వాటికి నేనెలా భయపడాలి? వాస్తవానికి, ఆయన మీకు ఏ విధమైన ప్రమాణం ఇవ్వనిదే, మీరు అల్లాహ్‌కు సాటి (భాగస్వాములను) కల్పించి కూడా భయపడటం లేదే? కావున ఈ రెండు పక్షాల వారిలో ఎవరు శాంతి పొందటానికి అర్హులో! మీకు తెలిస్తే చెప్పండి?"

الَّذِينَ آمَنُوا وَلَمْ يَلْبِسُوا إِيمَانَهُم بِظُلْمٍ أُولَٰئِكَ
لَهُمُ الْأَمْنُ وَهُم مُّهْتَدُونَ ٨٢

82. ఎవరైతే విశ్వసించి, తమ విశ్వాసాన్ని షిర్క్‌తో[1] కలుషితంచేయరో! అలాంటి వారికే

1. ఇక్కడ "జుల్మ్ - అంటే షిర్క్ అని అర్థం. చూడండి, 31:13 "నిశ్చయంగా, షిర్క్

www.Quranpdf.blogspot.in

శాంతి ఉంది. మరియు వారే సన్మార్గంలో ఉన్నవారు.

وَتِلْكَ حُجَّتُنَآ ءَاتَيْنَٰهَآ إِبْرَٰهِيمَ عَلَىٰ قَوْمِهِۦ ۚ نَرْفَعُ دَرَجَٰتٍ مَّن نَّشَآءُ ۗ إِنَّ رَبَّكَ حَكِيمٌ عَلِيمٌ ﴿٨٣﴾

83. మరియు ఇదే మా వాదన, దానిని మేము ఇబ్రాహీమ్‌కు, తన జాతివారికి వ్యతిరేకంగా ఇచ్చాము. మేము కోరినవారికి ఉన్నతస్థానాలను ప్రసాదిస్తాము.[1] నిశ్చయంగా నీ ప్రభువు మహా వివేచనాపరుడు, సర్వజ్ఞుడు (జ్ఞానసంపన్నుడు).

وَوَهَبْنَا لَهُۥٓ إِسْحَٰقَ وَيَعْقُوبَ ۚ كُلًّا هَدَيْنَا ۚ وَنُوحًا هَدَيْنَا مِن قَبْلُ ۖ وَمِن ذُرِّيَّتِهِۦ دَاوُۥدَ وَسُلَيْمَٰنَ وَأَيُّوبَ وَيُوسُفَ وَمُوسَىٰ وَهَٰرُونَ ۚ وَكَذَٰلِكَ نَجْزِى ٱلْمُحْسِنِينَ ﴿٨٤﴾

84. మరియు మేము అతనికి (ఇబ్రాహీమ్‌కు) ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్‌లను ప్రసాదించాము.[2] ప్రతి ఒక్కరికీ సన్మార్గం చూపాము. అంతకు పూర్వం నూ'హ్‌కు సన్మార్గం చూపాము. మరియు అతని సంతతిలోనివారైన దావూద్, సులైమాన్, అయ్యూబ్, యూసుఫ్, మూసా మరియు హారూన్‌లకు మేము (సన్మార్గం చూపాము). మరియు ఈ విధంగా మేము సజ్జనులకు తగిన ప్రతిఫలం ఇస్తాము.

وَزَكَرِيَّا وَيَحْيَىٰ وَعِيسَىٰ وَإِلْيَاسَ ۖ كُلٌّ مِّنَ ٱلصَّٰلِحِينَ ﴿٨٥﴾

85. మరియు 'జకరియ్యా, య'హ్యా, 'ఈసా మరియు ఇల్యాస్‌లకు[3] కూడా (సన్మార్గం చూపాము). వారిలో ప్రతి ఒక్కరూ సద్వర్తనులే!

وَإِسْمَٰعِيلَ وَٱلْيَسَعَ وَيُونُسَ وَلُوطًا ۚ وَكُلًّا فَضَّلْنَا عَلَى ٱلْعَٰلَمِينَ ﴿٨٦﴾

86. మరియు ఇస్మా'యీల్, అల్-యస'అ యూనుస్ మరియు లూ'త్‌లకు[4] కూడా (సన్మార్గం

(బహుదైవారాధన) గొప్ప దుర్మార్గం.'' ('స.బు'ఖారీ, తఫ్సీర్ సూరతుల్-అన్'ఆమ్).

1. చూడండి, 4:125.

2. చూడండి, 11:71.

3. చూడండి, 37:123. ఇల్యాస్ (Elijah) ('అ.స.), హారూన్ ('అ.స.) సంతతికి చెందిన వారు. అతని నివాసం బఅల్‌బక్ నగరం. ఇల్యాస్ (ఏలియా) హిబ్రూ (యూదుల) ప్రవక్త. ఇతను ఫలస్తీన్ ఉత్తర భాగంలో అహబ్ మరియు అహాజియా రాజుల కాలంలో ఉన్నారు, (దాదాపు 9వ క్రీ. శకానికి ముందు). ఇతనితరువాత అల్-యస'అ (Elisha, 'అ.స.) ప్రవక్తగా వచ్చారు.

4. లూ'త్ ('అ.స.) ఇబ్రాహీమ్ ('అ.స.) సోదరుడైన హారాన బిన్-అజర్ కుమారుడు. ఇబ్రాహీం ('అ.స.), లూ'త్ ('అ.స.) యొక్క చిన్నాన్న. కాని అతను కూడా ఇబ్రాహీం ('అ.స.) యొక్క సంతతిలోని వారిగా పరిగణించబడ్డారు. ఖుర్ఆన్‌లో ఇటువంటి ఉదాహరణ మరొకటి ఉంది.

www.Quranpdf.blogspot.in

చూపాము). ప్రతి ఒక్కరికీ (వారి కాలపు) సర్వలోకాల వాసులపై ఘనతను ప్రసాదించాము.

وَمِنۡ ءَابَآئِهِمۡ وَذُرِّيَّٰتِهِمۡ وَإِخۡوَٰنِهِمۡۖ وَٱجۡتَبَيۡنَٰهُمۡ
وَهَدَيۡنَٰهُمۡ إِلَىٰ صِرَٰطٖ مُّسۡتَقِيمٖ ۝٨٧

87. మరియు వారిలోనుండి కొందరి తండ్రి తాతలకు, వారి సంతానానికి మరియు వారి సోదరులకు కూడా మేము (సన్మార్గం చూపాము). మేము వారిని (మా సేవకొరకు) ఎన్నుకొని, వారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేశాము.

ذَٰلِكَ هُدَى ٱللَّهِ يَهۡدِي بِهِۦ مَن يَشَآءُ مِنۡ
عِبَادِهِۦۚ وَلَوۡ أَشۡرَكُواْ لَحَبِطَ عَنۡهُم مَّا كَانُواْ
يَعۡمَلُونَ ۝٨٨

88. ఇదే అల్లాహ్ మార్గదర్శకత్వం. దీని ద్వారా ఆయన తన దాసులలో తానుకోరిన వారికి సన్మార్గం చూపుతాడు. ఒకవేళ వారు అల్లాహ్‌కు సాటి (భాగస్వాములను) కల్పిస్తే, వారు చేసిన సత్కార్యాలన్నీ వృథాఅయిపోయేవి![1]

أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ ءَاتَيۡنَٰهُمُ ٱلۡكِتَٰبَ وَٱلۡحُكۡمَ
وَٱلنُّبُوَّةَۚ فَإِن يَكۡفُرۡ بِهَا هَٰٓؤُلَآءِ فَقَدۡ وَكَّلۡنَا
بِهَا قَوۡمٗا لَّيۡسُواْ بِهَا بِكَٰفِرِينَ ۝٨٩

89. వీరే, మేము గ్రంథాన్ని, వివేకాన్ని మరియు ప్రవక్త పదవిని ప్రసాదించిన వారు. కాని వారు దీనిని (ఈ గ్రంథాన్ని / ప్రవక్తపదవిని) తిరస్కరించినందుకు! వాస్తవానికి మేము, దీనిని ఎన్నడూ తిరస్కరించని ఇతర ప్రజలను దీనికి కార్యకర్తలుగా నియమించాము.[2]

أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ هَدَى ٱللَّهُۖ فَبِهُدَىٰهُمُ
ٱقۡتَدِهۡۗ قُل لَّآ أَسۡـَٔلُكُمۡ عَلَيۡهِ أَجۡرًاۖ إِنۡ
هُوَ إِلَّا ذِكۡرَىٰ لِلۡعَٰلَمِينَ ۝٩٠

90. ఇలాంటి వారే అల్లాహ్ మార్గదర్శకత్వం పొందినవారు. కావున నీవు వారి మార్గాన్నే అనుసరించు. వారితో ఇలా అను: "నేను దీనికి బదులుగా మీనుంచి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగను. ఇది కేవలం సర్వ లోకాల

ఇస్మా'యీల్ ('అ.స.) య'అఖూబ్ ('అ.స.) యొక్క తండ్రిగా పరిగణించబడ్డారు. వాస్తవానికి అతను, య'అఖూబ్ ('అ.స.) యొక్క పెద్దనాన్న (Uncle). ఇంకా చూడండి, 2:133.

1. ఇక్కడ అల్లాహ్ (సు.తా.), 18 మంది ప్రవక్తలను పేర్కొని: "వారు షిర్క్‌చేసి ఉంటే వారి సత్కార్యాలు వృథాఅయిపోయేవి." అని అన్నాడు. ఇదేవిధంగా అల్లాహుతా'ఆలా ము'హమ్మద్('స'అస)ను సంబోధించి అన్నదానికి చూడండి, 39:65.
2. ఈ కార్యకర్తలు అంటే దైవప్రవక్త ('స'అస) యొక్క అనుచరు(ర'ది.'అన్హుమ్)లు మరియు తరువాత వచ్చే విశ్వాసులు అని వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు.

www.Quranpdf.blogspot.in

(వారి) కొరకు ఒక హితోపదేశం మాత్రమే."

وَمَا قَدَرُوا اللَّهَ حَقَّ قَدْرِهِ إِذْ قَالُوا مَا أَنزَلَ اللَّهُ عَلَىٰ بَشَرٍ مِّن شَيْءٍ ۗ قُلْ مَنْ أَنزَلَ الْكِتَابَ الَّذِي جَاءَ بِهِ مُوسَىٰ نُورًا وَهُدًى لِّلنَّاسِ ۖ تَجْعَلُونَهُ قَرَاطِيسَ تُبْدُونَهَا وَتُخْفُونَ كَثِيرًا ۖ وَعُلِّمْتُم مَّا لَمْ تَعْلَمُوا أَنتُمْ وَلَا آبَاؤُكُمْ ۖ قُلِ اللَّهُ ۖ ثُمَّ ذَرْهُمْ فِي خَوْضِهِمْ يَلْعَبُونَ ﴿٩١﴾

91. మరియు వారు: "అల్లాహ్, ఏ మానవుని పైననూ ఏమీ అవతరింపజేయలేదు."[1] అని పలికినప్పుడు, వారు (అవిశ్వాసులు) అల్లాహ్‌ను గురించి తగురీతిలో అంచనావేయలేదు. వారితో ఇలా అను: "అయితే! మానవులకు జ్యోతి మరియు మార్గదర్శిని అయిన గ్రంథాన్ని, మూసాపై ఎవరు అవతరింపజేశారు? దానిని మీరు (యూదులు) విడిపత్రాలుగా చేసి (దానిలోని కొంతభాగాన్ని) చూపుతున్నారు మరియు చాలా భాగాన్ని దాస్తున్నారు. మరియు దానినుండి మీకూ మరియు మీ తండ్రితాతలకూ తెలియని విషయాల జ్ఞానం ఇవ్వబడింది కదా?" ఇంకా ఇలా అను: "అల్లాహ్‌యే (దానిని అవతరింపజేశాడు)." ఆ పిదప వారిని, వారి పనికిమాలిన వివాదంలో పడి ఆడుకోనివ్వు!

وَهَٰذَا كِتَابٌ أَنزَلْنَاهُ مُبَارَكٌ مُّصَدِّقُ الَّذِي بَيْنَ يَدَيْهِ وَلِتُنذِرَ أُمَّ الْقُرَىٰ وَمَنْ حَوْلَهَا ۚ وَالَّذِينَ يُؤْمِنُونَ بِالْآخِرَةِ يُؤْمِنُونَ بِهِ ۖ وَهُمْ عَلَىٰ صَلَاتِهِمْ يُحَافِظُونَ ﴿٩٢﴾

92. మరియు మేము అవతరింపజేసిన ఈ గ్రంథం (ఖుర్ఆన్) ఎన్నో శుభాలు గలది. ఇది ఇంతకు పూర్వం వచ్చిన గ్రంథాలలో మిగిలి ఉన్న సత్యాలను ధృవపరుస్తోంది. మరియు ఇది ఉమ్ముల్ ఖురా (మక్కా)[2] మరియు దాని చుట్టుప్రక్కలలో ఉన్నవారిని హెచ్చరించటానికి అవతరింపజేయబడింది. మరియు పరలోకము నందు విశ్వాసమున్న వారు దీనిని (ఈ గ్రంథాన్ని) విశ్వసిస్తారు. మరియు వారు తమ నమా'జ్‌లను క్రమబద్ధంగా పాటిస్తారు.

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ قَالَ

93. మరియు అల్లాహ్‌పై అబద్ధపు నింద మోపేవానికంటే, లేదా తనపై ఏ దివ్య

1. చూడండి, 10:2 మరియు 17:94.

2. అదే అల్లాహ్ (సు.తా.) ఆరాధన కొరకు మొట్టమొదట నిర్మించబడిన ఆలయం క'అబహ్. అదే ఖిబ్లా, అదే మక్కా. ('తబరీ - ఇబ్నె-'అబ్బాస్ ర'ది.'అ. కథనం ఆధారంగా). చూడండి, 3:96.

www.Quranpdf.blogspot.in

أُوحِيَ إِلَيَّ وَلَمْ يُوحَ إِلَيْهِ شَيْءٌ وَمَن قَالَ سَأُنزِلُ
مِثْلَ مَا أَنزَلَ اللَّهُ ۗ وَلَوْ تَرَىٰ إِذِ الظَّالِمُونَ فِي غَمَرَاتِ
الْمَوْتِ وَالْمَلَائِكَةُ بَاسِطُو أَيْدِيهِمْ أَخْرِجُوا أَنفُسَكُمُ ۖ
الْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ الْهُونِ بِمَا كُنتُمْ تَقُولُونَ عَلَى
اللَّهِ غَيْرَ الْحَقِّ وَكُنتُمْ عَنْ آيَاتِهِ تَسْتَكْبِرُونَ ﴿٩٣﴾

జ్ఞానం (వ'హీ) అవతరించక పోయినప్పటికీ: "నాపై దివ్యజ్ఞానం అవతరింపజేయబడింది." అని చెప్పే వానికంటే, లేదా: "అల్లాహ్ అవతరింపజేసినటువంటి విషయాలను నేను కూడా అవతరింపజేయగలను." అని పలికే వానికంటే, మించిన దుర్మార్గుడు ఎవడు? దుర్మార్గులు మరణవేదనలో ఉన్నప్పుడు దేవదూతలు తమ చేతులుచాచి: "మీ ప్రాణాలను వదలండి! అల్లాహ్‌పై అసత్యాలు పలుకుతూ ఉన్నందు వలన మరియు ఆయన సూచనల పట్ల అనాదరణ చూపటం వలన, ఈ రోజు మీకు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది!"[1] అని అంటూ ఉండే దృశ్యాన్ని నీవు చూడ గలిగితే ఎంత బాగుండేది![2]

وَلَقَدْ جِئْتُمُونَا فُرَادَىٰ كَمَا خَلَقْنَاكُمْ أَوَّلَ مَرَّةٍ
وَتَرَكْتُم مَّا خَوَّلْنَاكُمْ وَرَاءَ ظُهُورِكُمْ ۖ وَمَا نَرَىٰ مَعَكُمْ
شُفَعَاءَكُمُ الَّذِينَ زَعَمْتُمْ أَنَّهُمْ فِيكُمْ شُرَكَاءُ ۚ لَقَد
تَّقَطَّعَ بَيْنَكُمْ وَضَلَّ عَنكُم مَّا كُنتُمْ
تَزْعُمُونَ ﴿٩٤﴾

94. మరియు వాస్తవంగా, మేము మొదటి సారి మిమ్మల్ని పుట్టించినట్లే, మీరిప్పుడు మా వద్దకు ఒంటరిగా వచ్చారు. మరియు మేము ఇచ్చినదంతా, మీరు మీ వీపులవెనుక వదలివచ్చారు. మరియు మీరు అల్లాహ్‌కు సాటిగా (భాగస్వాములుగా) కల్పించిన మీ సిఫారసుదారులను, మేము మీతో పాటు చూడటంలేదే! వాస్తవంగా ఇప్పుడు మీ మధ్య ఉన్న సంబంధాలన్నీ తెగిపోయాయి మరియు మీ భ్రమలన్నీ మిమ్మల్ని త్యజించాయి. (7/8)

إِنَّ اللَّهَ فَالِقُ الْحَبِّ وَالنَّوَىٰ ۖ يُخْرِجُ الْحَيَّ مِنَ
الْمَيِّتِ وَمُخْرِجُ الْمَيِّتِ مِنَ الْحَيِّ ۚ ذَٰلِكُمُ اللَّهُ ۖ فَأَنَّىٰ
تُؤْفَكُونَ ﴿٩٥﴾

95. * నిశ్చయంగా, ధాన్యమును మరియు ఖర్జూరపు బీజాన్ని చీల్చి (మొలకెత్తజేసేవాడు) అల్లాహ్ మాత్రమే. ఆయనే సజీవమైన దానిని, నిర్జీవమైనదాని నుండి తీస్తాడు, మరియు

---

1. ఇక్కడ పేర్కొన్న శిక్ష చనిపోయిన తరువాత మరియు పునరుత్థాన దినానికి ముందు ఉండే బ'ర్జఖ్ కాలంలో ఇవ్వబడే శిక్ష.

2. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-2, 'హదీస్' నం. 450 మరియు 422.

www.Quranpdf.blogspot.in

నిర్జీవమైన దానిని సజీవమైనదాని నుండి తీస్తాడు. ఆయనే, అల్లాహ్! అయితే మీరు ఎందుకు మోసగింప (సత్యం నుండి మరలింప) బడుతున్నారు?

فَالِقُ الْإِصْبَاحِ وَجَعَلَ اللَّيْلَ سَكَنًا وَالشَّمْسَ وَالْقَمَرَ حُسْبَانًا ذَٰلِكَ تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ٩٦

96. ఆయనే (రాత్రి చీకటిని) చీల్చి ఉదయాన్ని తెచ్చేవాడు. మరియు రాత్రిని విశ్రాంతి కొరకు చేసినవాడు మరియు సూర్యుణ్ణి మరియు చంద్రుణ్ణి (కాల) గణన కొరకు నియమించిన వాడు.[1] ఇవన్నీ ఆ సర్వశక్తిమంతుని, సర్వజ్ఞుని, నియామకాలే!

وَهُوَ الَّذِي جَعَلَ لَكُمُ النُّجُومَ لِتَهْتَدُوا بِهَا فِي ظُلُمَاتِ الْبَرِّ وَالْبَحْرِ قَدْ فَصَّلْنَا الْآيَاتِ لِقَوْمٍ يَعْلَمُونَ ٩٧

97. మరియు ఆయనే మీ కొరకు చీకట్లలో - భూమి మీద మరియు సముద్రంలో - మార్గాలను తెలుసుకోవటానికి, నక్షత్రాలను పుట్టించాడు.[2] వాస్తవానికి, ఈ విధంగా మేము జ్ఞానవంతులకొరకు మా సూచనలను వివరించి తెలిపాము.

وَهُوَ الَّذِي أَنْشَأَكُمْ مِنْ نَفْسٍ وَاحِدَةٍ فَمُسْتَقَرٌّ وَمُسْتَوْدَعٌ قَدْ فَصَّلْنَا الْآيَاتِ لِقَوْمٍ يَفْقَهُونَ ٩٨

98. మరియు ఆయనే మిమ్మల్ని ఒకేవ్యక్తి (ప్రాణి) నుండి పుట్టించి, తరువాత నివాసం మరియు సేకరించబడే స్థలం[3] నియమించాడు. వాస్తవంగా, అర్థంచేసుకునే వారికి ఈ విధంగా మేము మా సూచనలను వివరించాము.

---

1. చూడండి, 7:54, 10:5, 36:40.

2. నక్షత్రాలను గురించి అల్లాహ్ (సు.తా.) యొక్క మూడు ఆదేశాలను అబూ-ఖతాదా (ర'ది.'అ.) ఇలా వివరించారు: 1) దగ్గరి ఆకాశాన్ని మేము నక్షత్రాలతో అలంక రించాము (67:5), 2) షై'తానులను తరిమే కొరవిగా మరియు 3) ఈ ఆయత్‌లో చెప్పింది - చీకట్లలో మార్గాలు తెలుసుకోవటానికి. కావున నక్షత్రాలలో ఎవరైనా ఈ మూడు తప్ప ఇతర ఉపయోగాలను వెతికితే! వారు తప్పుదారిలో పడ్డవారే. ('స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4). ఇంకా చూడండి, అబూ-దావూద్ 'హదీస్' నం. 3905. కాబట్టి నక్షత్రాల ద్వారా భవిష్యత్తు చెప్పడం మొదలైనవి ఊహాగానాలే! అవి షరీయత్‌కు విరుద్ధమైనవి. కావున వీటిని మంత్రజాలపు ఒక భాగంగా పేర్కొనబడింది.

3. ముస్తఖర్రున్: నివాసం. మున్‌తౌద'ఉన్: కూడబెట్టబడే స్థలం,కొట్టు,గిడ్డంగి లేక సేకరించబడే స్థలం. వ్యాఖ్యాతలు ముస్తఖర్రున్ అంటే తల్లి గర్భకోశం, లేక భూమి, అని మరియు మున్‌తౌద'ఉన్ అంటే తండ్రి నడుము/రొండి, లేక గోరి/సమాధి. అని అభిప్రాయపడ్డారు.

www.Quranpdf.blogspot.in

وَهُوَ الَّذِيٓ أَنزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَأَخْرَجْنَا بِهِۦ نَبَاتَ كُلِّ شَيْءٍ فَأَخْرَجْنَا مِنْهُ خَضِرًا نُّخْرِجُ مِنْهُ حَبًّا مُّتَرَاكِبًا وَمِنَ النَّخْلِ مِن طَلْعِهَا قِنْوَانٌ دَانِيَةٌ وَجَنَّٰتٍ مِّنْ أَعْنَابٍ وَالزَّيْتُونَ وَالرُّمَّانَ مُشْتَبِهًا وَغَيْرَ مُتَشَٰبِهٍ ۗ انظُرُوٓا۟ إِلَىٰ ثَمَرِهِۦٓ إِذَآ أَثْمَرَ وَيَنْعِهِۦٓ ۚ إِنَّ فِي ذَٰلِكُمْ لَءَايَٰتٍ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٩٩﴾

99. మరియు ఆయనే ఆకాశం నుండి వర్షాన్ని కురిపించాడు. తరువాత దాని ద్వారా మేము సర్వరకాల వృక్షకోటిని ఉద్భవింపజేశాము.[1] మరియు దానినుండి మేము పచ్చని పైరును పండించాము. వాటిలో దట్టమైన గింజలను పుట్టించాము. మరియు ఖర్జూరపుచెట్ల గెలలనుండి క్రిందికి వ్రేలాడుతున్న పండ్లగుత్తులను, ద్రాక్ష, జైతూన్ మరియు దానిమ్మ తోటలను (పుట్టించాము). వాటిలో కొన్ని ఒకదానినొకటి పోలిఉంటాయి, మరికొన్ని ఒకదానినొకటి పోలిఉండవు.[2] ఫలించినప్పుడు వాటి ఫలాలను మరియు వాటి పరిపక్వాన్ని గమనించండి. నిశ్చయంగా, వీటిలో విశ్వసించే వారికి సూచనలున్నాయి.

وَجَعَلُوا۟ لِلَّهِ شُرَكَآءَ الْجِنَّ وَخَلَقَهُمْ ۖ وَخَرَقُوا۟ لَهُۥ بَنِينَ وَبَنَٰتٍۭ بِغَيْرِ عِلْمٍ ۚ سُبْحَٰنَهُۥ وَتَعَٰلَىٰ عَمَّا يَصِفُونَ ﴿١٠٠﴾

100. మరియు వారు, ఆయన (అల్లాహ్) సృష్టించిన జిన్నాతులను, అల్లాహ్‌కే సాటిగా (భాగస్వాములుగా) కల్పిస్తున్నారు. మూఢత్వంతో ఆయనకు కుమారులు, కుమార్తెలు ఉన్నారని ఆరోపిస్తున్నారు.[3] ఆయన సర్వలోపాలకు అతీతుడు, వారి ఈ కల్పనలకు మహోన్నతుడు.[4]

بَدِيعُ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ ۖ أَنَّىٰ يَكُونُ لَهُۥ وَلَدٌ وَلَمْ تَكُن لَّهُۥ صَٰحِبَةٌ ۖ وَخَلَقَ كُلَّ شَيْءٍ ۖ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١٠١﴾

101. ఆయనే ఆకాశాలను మరియు భూమిని ఏ నమూనా లేకుండా ఆరంభించిన వాడు.[5] నిశ్చయంగా, ఆయనకు జీవన సహవాసి (భార్య)యే లేనప్పుడు ఆయనకు కొడుకు

1. ప్రతి జీవిని అల్లాహ్ (సు.తా.) నీటినుండి పుట్టించాడు. చూడండి, 21:30.
2. అంటే కొన్ని విషయాలలో అవి ఒకదానినొకటి పోలి ఉన్నా, ఇతర విషయాలలో వారి మధ్య పోలికలు ఉండవు. అంటే వారి ఆకులు పోలి ఉండవచ్చు, కాని వాటి ఫలాల, రుచి, రంగు మరియు వాసన పరిమాణాల విషయంలో వేరుగా ఉండవచ్చు. ఉదా: వేర్వేరు రకాల మామిడి పండ్లు.
3. చూడండి, 19:92.
4. సుబ్'హాన: సర్వలోపాలకు అతీతుడు, చూడండి, 2:32, 42:11 మరియు 112:4.
5. బదీ'ఉ (అల్-బదీ'ఉ): ఆరంభకుడు, చూడండి, 2:117.

www.Quranpdf.blogspot.in

ఎలా ఉండగలడు?[1] మరియు ప్రతిదానిని ఆయనే సృష్టించాడు.[2] మరియు ఆయనే ప్రతి విషయం గురించి బాగా తెలిసినవాడు.

ذَٰلِكُمُ ٱللَّهُ رَبُّكُمْ ۖ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۖ خَٰلِقُ كُلِّ شَىْءٍ فَٱعْبُدُوهُ ۚ وَهُوَ عَلَىٰ كُلِّ شَىْءٍ وَكِيلٌ ﴿١٠٢﴾

102. ఆయనే, అల్లాహ్! మీ ప్రభువు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయనే సర్వానికి సృష్టికర్త,[3] కావున మీరు ఆయననే ఆరాధించండి. మరియు ఆయనే ప్రతిదాని కార్యకర్త.[4]

لَّا تُدْرِكُهُ ٱلْأَبْصَٰرُ وَهُوَ يُدْرِكُ ٱلْأَبْصَٰرَ ۖ وَهُوَ ٱللَّطِيفُ ٱلْخَبِيرُ ﴿١٠٣﴾

103. ఏ చూపులు కూడా ఆయనను అందుకోలేవు,[5] కాని ఆయన (అన్ని) చూపులను పరివేష్టించిఉన్నాడు. మరియు ఆయన సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసిన వాడు.[6]

قَدْ جَآءَكُم بَصَآئِرُ مِن رَّبِّكُمْ ۖ فَمَنْ أَبْصَرَ فَلِنَفْسِهِۦ ۖ وَمَنْ عَمِىَ فَعَلَيْهَا ۚ وَمَآ أَنَا۠ عَلَيْكُم بِحَفِيظٍ ﴿١٠٤﴾

104. వాస్తవానికి ఇప్పుడు మీ ప్రభువు తరఫునుండి నిదర్శనాలు వచ్చాయి. కావున వాటిని ఎవడు గ్రహిస్తాడో తనమేలుకే గ్రహిస్తాడు! మరియు ఎవడు అంధుడిగా ఉంటాడో అతడే నష్టపోతాడు:[7] ''మరియు

---

1. చూడండి, 2:116, మరియు 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6, 'హదీస్' నం. 9.

2. చూడండి, 4:117, 19:44, 34:41, 36:60.

3. 'ఖాలిఖ్ (అల్-'ఖాలిఖు): The Greatest Creator, The Creater of all things. సృష్టికర్త. చూడండి, 59:24. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. అల్-'ఖల్లాఖ్, సృష్టిక్రియలో పరిపూర్ణుడు, సముచిత రూపం శక్తిసామర్థ్యాలను ఇచ్చి తీర్చిదిద్ది అత్యుత్తమంగా సృష్టించేవాడు. చూడండి, 15:86.

4. వకీలున్ (అల్-వకీలు): కార్యకర్త, కార్యనిర్వాహకుడు, కార్యసాధకుడు, Trustee, Overseer, Guardian, సాక్షి, బాధ్యుడు, సంరక్షకుడు, ధర్మకర్త. చూడండి, 3:173.

5. ఇహలోకజీవితంలో ఎవ్వరూ కూడా ఆయనను చూడలేరు. కాని పునరుత్థానదినమున సత్పురుషుల ముఖాలు అల్లాహ్ (సు.తా.)ను చూసి కళకళలాడుతుంటాయి, (75:22-23).

6. అల్-ల'తీఫు: Un-Fathomable, Subtle, Gentle. సూక్ష్మగ్రాహి, అతి సూక్ష్మ గ్రహణ శక్తిగల, సూక్ష్మబుద్ధిగల, విస్తారమైన తెలివి యుక్తిగల వాడు, అంటే అల్లాహ్ (సు.తా.) ప్రతి చిన్నదానిని తెలుసుకోగలడు. కాని ఆయనను ఎవ్వరూ తెలుసుకోలేరు.
అల్-'ఖబీరు: సర్వపరిచితుడు, అంతా ఎరిగినవాడు, All-Aware, చూడండి, 6:18.
అల్-ల'తీఫు, అల్-'ఖబీరు: ఈ రెండుపదాలు ఖుర్ఆన్‌లో చాలామట్టుకు కలసి వచ్చాయి. ఇవి అల్లాహ్(సు.తా.) అత్యుత్తమ పేర్లు. ఇంకా చూడండి, 22:63, 31:16, 33:34 మరియు 67:14.

7. చూడండి, 17:15.

www.Quranpdf.blogspot.in

నేను మీ రక్షకుడను కాను." (అని అను).

105. మరియు వారు (అవిశ్వాసులు): "నీవు ఎవరివద్దనో నేర్చుకున్నావు." అని అనాలనీ మరియు తెలివిగలవారికి (సత్యాన్ని) స్పష్టపరచుటకూను, మేము మా సూచనలను ఈ విధంగా వివరిస్తూ ఉంటాము.[1]

وَكَذَٰلِكَ نُصَرِّفُ الْآيَاتِ وَلِيَقُولُوا دَرَسْتَ
وَلِنُبَيِّنَهُ لِقَوْمٍ يَعْلَمُونَ ﴿١٠٥﴾

106. నీవు నీ ప్రభువు తరఫునుండి అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీ)ని అనుసరించు. ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు. మరియు అల్లాహ్‌కు సాటి (భాగస్వాములను) కల్పించే వారినుండి విముఖుడవగు.

اتَّبِعْ مَا أُوحِيَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ
وَأَعْرِضْ عَنِ الْمُشْرِكِينَ ﴿١٠٦﴾

107. మరియు అల్లాహ్ సంకల్పించి ఉంటే! వారు అల్లాహ్‌కు సాటికల్పించి ఉండేవారు కాదు.[2] మరియు మేము నిన్ను వారిపై రక్షకునిగా నియమించలేదు. నీవు వారి కొరకు బాధ్యుడ (కార్యకర్త)వు కావు.[3]

وَلَوْ شَاءَ اللَّهُ مَا أَشْرَكُوا ۗ وَمَا جَعَلْنَاكَ
عَلَيْهِمْ حَفِيظًا ۖ وَمَا أَنتَ عَلَيْهِم بِوَكِيلٍ ﴿١٠٧﴾

108. మరియు - అల్లాహ్‌ను వదలి వారు ప్రార్థిస్తున్న ఇతరులను (వారి దైవాలను) - మీరు దూషించకండి. ఎందుకంటే, వారు ద్వేషంతో, అజ్ఞానంతో అల్లాహ్‌ను దూషించ వచ్చు! ఈ విధంగా మేము ప్రతి జాతికి, వారి కర్మలు (ఆచారాలు) వారికి ఆకర్షణీయంగా కనబడేటట్లు చేశాము. తరువాత వారి ప్రభువు వైపునకు వారి మరలింపు ఉంటుంది; అప్పుడు వారికి వారి చేష్టలు తెలుపబడతాయి.

وَلَا تَسُبُّوا الَّذِينَ يَدْعُونَ مِن دُونِ اللَّهِ فَيَسُبُّوا
اللَّهَ عَدْوًا بِغَيْرِ عِلْمٍ ۗ كَذَٰلِكَ زَيَّنَّا لِكُلِّ أُمَّةٍ
عَمَلَهُمْ ثُمَّ إِلَىٰ رَبِّهِم مَّرْجِعُهُمْ فَيُنَبِّئُهُم بِمَا
كَانُوا يَعْمَلُونَ ﴿١٠٨﴾

---

1. చూడండి, 25:4-5. ఇంకా చూడండి ఈ ఆయత్‌యొక్క తాత్పర్యం కొరకు, నోబుల్ ఖుర్ఆన్ మరియు ము'హమ్మద్ జూనాగఢీ, (మదీనహ్ మునవ్వరహ్ ప్రచురణలు).

2. చూడండి, 2:253 మరియు 6:35.

3. అంటే నీకు వారిపై ఎట్టి అధికారం లేదు. ఒకవేళ దైవప్రవక్త ('స'అస)కు అల్లాహ్ (సు.తా.) ఇతరులపై అధికారం ఇచ్చి ఉంటే, అతను తన పినతండ్రి అబూ-'తాలిబ్‌ను బలవంతంగా ముస్లిం చేసి ఉండేవారు. ఎందుకంటే దైవప్రవక్త ('స'అస) తండ్రి వంటి తన పోషకుణ్ణి తెలిసిఉండి కూడా నరకాగ్నిలోకి ఎలా పోనివ్వగలరు.

www.Quranpdf.blogspot.in

109. మరియు వారు: "ఒకవేళ మావద్దకు అద్భుత సూచన (మహిమ) వస్తే, మేము తప్పక విశ్వసిస్తాము." అని అల్లాహ్ పేరుతో గట్టి ప్రమాణాలు చేస్తారు. వారితో అను: "నిశ్చయంగా, అద్భుత సూచనలు (మహిమలు) అల్లాహ్ వశంలోనే ఉన్నాయి.[1] ఒకవేళ అవి (అద్భుత సూచనలు) వచ్చినా, వారు విశ్వసించరని (ఓ ముస్లింలారా!) మీకు ఏవిధంగా గ్రహింపజేయాలి?"

وَأَقْسَمُوا بِاللَّهِ جَهْدَ أَيْمَانِهِمْ لَئِن جَاءَتْهُمْ آيَةٌ
لَّيُؤْمِنُنَّ بِهَا ۚ قُلْ إِنَّمَا الْآيَاتُ عِندَ اللَّهِ ۖ وَمَا
يُشْعِرُكُمْ أَنَّهَا إِذَا جَاءَتْ لَا يُؤْمِنُونَ ﴿١٠٩﴾

110. మరియు వారు మొదటి సారి దీనిని ఎలా విశ్వసించలేదో, అదే విధంగా వారి హృదయాలను మరియు వారి కన్నులను మేము త్రిప్పివేస్తాము. మరియు మేము వారిని వారి తలబిరుసుతనంలో అంధులై తిరుగటానికి వదలిపెడతాము.

وَنُقَلِّبُ أَفْئِدَتَهُمْ وَأَبْصَارَهُمْ كَمَا لَمْ يُؤْمِنُوا
بِهِ أَوَّلَ مَرَّةٍ وَنَذَرُهُمْ فِي طُغْيَانِهِمْ
يَعْمَهُونَ ﴿١١٠﴾

111. (*) మరియు ఒకవేళ మేము వారి వైపుకు దైవదూతలను దింపినా మరియు మరణించినవారు వారితో మాట్లాడినా మరియు మేము ప్రతివస్తువును వారి కళ్ళముందు సమీకరించినా[2] - అల్లాహ్ సంకల్పంలేనిదే - వారు విశ్వసించే వారు కారు. ఎందుకంటే, వాస్తవానికి వారిలో అనేకులు అజ్ఞానులున్నారు.

وَلَوْ أَنَّنَا نَزَّلْنَا إِلَيْهِمُ الْمَلَائِكَةَ وَكَلَّمَهُمُ
الْمَوْتَىٰ وَحَشَرْنَا عَلَيْهِمْ كُلَّ شَيْءٍ قُبُلًا مَّا كَانُوا
لِيُؤْمِنُوا إِلَّا أَن يَشَاءَ اللَّهُ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ
يَجْهَلُونَ ﴿١١١﴾

112. మరియు ఈ విధంగా మేము మానవుల నుండి మరియు జిన్నాతుల నుండి, షైతానులను ప్రతి ప్రవక్తకు శత్రువులుగా చేశాము. వారు ఒకరినొకరు మోసపుచ్చుకోవటానికి ఇంపైన మాటలు చెప్పుకుంటారు. మరియు నీ ప్రభువు తలచుకుంటే వారిలా చేసేవారు కాదు. కావున వారిని వారి కల్పనలలో వదలిపెట్టు.[3]

وَكَذَٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ عَدُوًّا شَيَاطِينَ
الْإِنسِ وَالْجِنِّ يُوحِي بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ
زُخْرُفَ الْقَوْلِ غُرُورًا ۚ وَلَوْ شَاءَ رَبُّكَ مَا فَعَلُوهُ ۖ
فَذَرْهُمْ وَمَا يَفْتَرُونَ ﴿١١٢﴾

---

1. చూడండి, 17:59.

2. చూడండి, 10:96-97.

3. 'తబరీ (ర'హ్మా) వ్రాశారు ఎన్నో 'స'హీ'హ్ 'హదీస్'లు ఉన్నాయని. కొందరు దైవప్రవక్త ('స'అస)ను

www.Quranpdf.blogspot.in

وَلِتَصْغٰۤى اِلَيْهِ اَفْـِٕدَةُ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ وَلِيَرْضَوْهُ وَلِيَقْتَرِفُوْا مَا هُمْ مُّقْتَرِفُوْنَ﴿١١٣﴾

113. మరియు పరలోక జీవితాన్ని విశ్వసించని వారి హృదయాలు ఇలాంటి (మోసం) వైపుకు మొగ్గాలని మరియు వారు దానితో సంతోషపడుతూ ఉండాలని మరియు వారు అర్జించేవి (దుష్టఫలితాలు) అర్జిస్తూ ఉండాలనీను.

اَفَغَيْرَ اللّٰهِ اَبْتَغِيْ حَكَمًا وَّهُوَ الَّذِيْۤ اَنْزَلَ اِلَيْكُمُ الْكِتٰبَ مُفَصَّلًا ؕ وَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَعْلَمُوْنَ اَنَّهٗ مُنَزَّلٌ مِّنْ رَّبِّكَ بِالْحَقِّ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ﴿١١٤﴾

114. (వారితో ఇలా అను): "ఏమీ? నేను అల్లాహ్‌ను వదలి వేరే న్యాయాధిపతిని అన్వేషించాలా? మరియు ఆయనే మీపై స్పష్టమైన గ్రంథాన్ని అవతరింపజేశాడు కదా?" మరియు నిశ్చయంగా, ఇది (ఈ గ్రంథం) నీ ప్రభువు తరఫునుండి సత్యాధారంగా అవతరింపజేయబడిందని, పూర్వం గ్రంథమొసంగబడిన ప్రజలకు బాగా తెలుసు![1] కావున నీవు సందేహించేవారిలో చేరకు.

وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ صِدْقًا وَّعَدْلًا ؕ لَا مُبَدِّلَ لِكَلِمٰتِهٖ ۚ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ﴿١١٥﴾

115. మరియు సత్యంరీత్యా మరియు న్యాయంరీత్యా నీ ప్రభువు వాక్కు పూర్తి అయ్యింది.[2] ఆయన వాక్కులను మార్చే వాడు ఎవ్వడూ లేడు. మరియు ఆయన సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَاِنْ تُطِعْ اَكْثَرَ مَنْ فِى الْاَرْضِ يُضِلُّوْكَ عَنْ سَبِيْلِ اللّٰهِ ؕ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَاِنْ هُمْ اِلَّا يَخْرُصُوْنَ﴿١١٦﴾

116. మరియు భూమిలోని అధిక సంఖ్యాకులను నీవు అనుసరిస్తే వారు నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తారు. వారు కేవలం ఊహలనే అనుసరిస్తున్నారు మరియు వారు కేవలం ఊహాగానాలు మాత్రమే చేస్తున్నారు.[3]

ఆడిగారు: "ఏమీ? మానవులలో కూడా షైతానులు ఉన్నారా?" అతను జవాబిచ్చారు: "అవును మరియు వారు జిన్నాతులలోని షైతానుల కంటే ఎక్కువ దుష్టులు." ఇంకా చూడండి, 25:30-31.

1. చూడండి, 2:146.

2. కలిమ: అంటే వాగ్దానం. అల్లాహ్ (సు.తా.) చేసిన వాగ్దానం. "మూసా ('అ.స.) వంటి ఒక ప్రవక్తను అల్లాహుతా'ఆలా 'అరబ్బులలోనుండి లేపుతాడు." చూడండి ఖు. 2:42.

3. అధిక సంఖ్యాకులు అనుసరించే మార్గం సరైనమార్గం కాకపోవచ్చు! దీనికి ఈ 'హదీస్' ఒక నిదర్శనం. దైవప్రవక్త ప్రవచనం: "నా అనుచరులు 73 శాఖలలో విభజింపబడతారు. వారిలో

www.Quranpdf.blogspot.in

إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ مَن يَضِلُّ عَن سَبِيلِهِۦ وَهُوَ أَعْلَمُ بِٱلْمُهْتَدِينَ ﴿١١٧﴾

117. నిశ్చయంగా, నీ ప్రభువు! ఆయనకు ఎవడు ఆయన మార్గంనుండి వైదొలగి ఉన్నాడో తెలుసు. మరియు ఎవడు సన్మార్గంలో ఉన్నాడనేది కూడా ఆయనకు బాగా తెలుసు.

فَكُلُوا۟ مِمَّا ذُكِرَ ٱسْمُ ٱللَّهِ عَلَيْهِ إِن كُنتُم بِـَٔايَٰتِهِۦ مُؤْمِنِينَ ﴿١١٨﴾

118. కావున మీరు ఆయన సూచన (ఆయాత్)లను విశ్వసించే వారే అయితే, అల్లాహ్ పేరు స్మరించబడిన దానినే తినండి.

وَمَا لَكُمْ أَلَّا تَأْكُلُوا۟ مِمَّا ذُكِرَ ٱسْمُ ٱللَّهِ عَلَيْهِ وَقَدْ فَصَّلَ لَكُم مَّا حَرَّمَ عَلَيْكُمْ إِلَّا مَا ٱضْطُرِرْتُمْ إِلَيْهِ ۗ وَإِنَّ كَثِيرًا لَّيُضِلُّونَ بِأَهْوَآئِهِم بِغَيْرِ عِلْمٍ ۗ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِٱلْمُعْتَدِينَ ﴿١١٩﴾

119. మరియు మీకేమయింది? అల్లాహ్ పేరు స్మరించబడిన దానిని మీరెందుకు తినకూడదు? వాస్తవానికి - గత్యంతరం లేని సంకట పరిస్థితులలో తప్ప - ఏవేవి మీకు (తినటానికి) నిషేధింపబడ్డాయో, మీకు విశదీకరించబడింది కదా? మరియు నిశ్చయంగా, చాలామంది అజ్ఞానంతో (ఇతరులను) తమ ఇష్టానుసారంగా మార్గభ్రష్టత్వానికి గురిచేస్తున్నారు. నిశ్చయంగా, నీ ప్రభువు, ఆయనకు హద్దులు మీరి ప్రవర్తించేవారి గురించి బాగా తెలుసు.

وَذَرُوا۟ ظَٰهِرَ ٱلْإِثْمِ وَبَاطِنَهُۥٓ ۚ إِنَّ ٱلَّذِينَ يَكْسِبُونَ ٱلْإِثْمَ سَيُجْزَوْنَ بِمَا كَانُوا۟ يَقْتَرِفُونَ ﴿١٢٠﴾

120. మరియు పాపాన్ని - బహిరంగంగా గానీ, రహస్యంగా గానీ - చేయటాన్ని మానుకోండి. నిశ్చయంగా, పాపం అర్జించిన వారు తాము చేసిన దుష్కృత్యాలకు తగిన ప్రతిఫలం పొందగలరు.

وَلَا تَأْكُلُوا۟ مِمَّا لَمْ يُذْكَرِ ٱسْمُ ٱللَّهِ عَلَيْهِ وَإِنَّهُۥ لَفِسْقٌ ۗ وَإِنَّ ٱلشَّيَٰطِينَ لَيُوحُونَ إِلَىٰٓ أَوْلِيَآئِهِمْ لِيُجَٰدِلُوكُمْ ۖ وَإِنْ أَطَعْتُمُوهُمْ إِنَّكُمْ لَمُشْرِكُونَ ﴿١٢١﴾

121. మరియు అల్లాహ్ పేరు స్మరించబడని దానిని తినకండి. మరియు అది (తినటం) నిశ్చయంగా పాపం. మరియు నిశ్చయంగా, మీతో వాదులాడటానికి షైతానులు తమ స్నేహితు(అవ్లియా')లను ప్రేరేపింపజేస్తారు.[1]

కేవలం ఒక శాఖవారు మాత్రమే స్వర్గానికిపోతారు, మిగిలిన వారంతా నరకానికిపోతారు. స్వర్గానికి పోయేవారి గుర్తు ఏమిటంటే వారు నేనూ మరియు నా అనుచరులు అనుసరించిన మార్గాన్నే అనుసరిస్తారు.'' (సునన్ అబూ-దావూద్, 'హదీస్' నం. 4596, తిర్మిజీ').

1. చూడండి, 2:14 మరియు 14:22.

www.Quranpdf.blogspot.in

ఒకవేళ మీరు వారిని అనుసరిస్తే! నిశ్చయంగా, మీరు కూడా అల్లాహ్‌కు సాటి (భాగస్వాములు) కల్పించిన వారవుతారు.

أَوَمَن كَانَ مَيْتًا فَأَحْيَيْنَاهُ وَجَعَلْنَا لَهُ نُورًا
يَمْشِي بِهِ فِي النَّاسِ كَمَن مَّثَلُهُ فِي الظُّلُمَاتِ
لَيْسَ بِخَارِجٍ مِّنْهَا ۚ كَذَٰلِكَ زُيِّنَ لِلْكَافِرِينَ مَا
كَانُوا يَعْمَلُونَ ١٢٢

122. మరియు ఏమీ? ఒక మరణించిన వ్యక్తిని (అవిశ్వాసిని), మేము సజీవుని (విశ్వాసి)గా చేసి జ్యోతిని ప్రసాదించగా! దానితో ప్రజల మధ్య సంచరిస్తున్నవాడూ మరియు అంధకారంలో (అవిశ్వాసంలో) చిక్కుకొని, వాటి నుండి బయటకు రాజాలని వాడూ ఇద్దరూ సమానులా?[1] ఇదేవిధంగా సత్యతిరస్కారులకు, వారు చేస్తున్న కర్మలు, మనోహరమైనవిగా చేయబడ్డాయి.

وَكَذَٰلِكَ جَعَلْنَا فِي كُلِّ قَرْيَةٍ أَكَابِرَ مُجْرِمِيهَا
لِيَمْكُرُوا فِيهَا ۖ وَمَا يَمْكُرُونَ إِلَّا بِأَنفُسِهِمْ
وَمَا يَشْعُرُونَ ١٢٣

123. మరియు ఇదే విధంగా మేము ప్రతి నగరంలో, దానిలోని నేరస్థులైన పెద్దవారిని, కుట్రలు పన్నేవారిగా చేశాము.[2] మరియు వారు చేసేకుట్రలు కేవలం వారికే ప్రతికూలమైనవి, కాని వారది గ్రహించడం లేదు.[3]

وَإِذَا جَاءَتْهُمْ آيَةٌ قَالُوا لَن نُّؤْمِنَ حَتَّىٰ نُؤْتَىٰ
مِثْلَ مَا أُوتِيَ رُسُلُ اللَّهِ ۘ اللَّهُ أَعْلَمُ حَيْثُ يَجْعَلُ
رِسَالَتَهُ ۗ سَيُصِيبُ الَّذِينَ أَجْرَمُوا صَغَارٌ عِندَ
اللَّهِ وَعَذَابٌ شَدِيدٌ بِمَا كَانُوا يَمْكُرُونَ ١٢٤

124. మరియు వారి వద్దకు ఏదైనా సూచన వచ్చినప్పుడు వారు: "అల్లాహ్ యొక్క సందేశహరులకు ఇవ్వబడినట్లు, మాకు కూడా (దివ్యజ్ఞానం)[4] ఇవ్వబడనంత వరకు మేము విశ్వసించము." అని అంటారు. తన సందేశాన్ని ఎవరిపై అవతరింపజేయాలో అల్లాహ్‌కు బాగా తెలుసు. త్వరలోనే అపరాధులు అల్లాహ్ దగ్గర అవమానింపబడగలరు. మరియు వారి కుట్రల ఫలితంగా వారికి తీవ్రమైన శిక్ష విధించబడగలదు.

---

1. ఈ ఆయత్‌లో అల్లాహ్ (సు.తా.) సత్యతిరస్కారులను మృతులతో మరియు విశ్వాసులను సజీవులతో పోల్చాడు. చూడండి, 2:257, 11:24 మరియు 35:19-22.

2. చూడండి, 34:31-33, 43:23 మరియు 71:22.

3. చూడండి, 16:25 మరియు 29:13.

4. అంటే ప్రవక్తృత్వం మరియు దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడటం.

www.Quranpdf.blogspot.in

125. కావున అల్లాహ్ సన్మార్గం చూపదలచిన వ్యక్తి హృదయాన్ని ఇస్లాం కొరకు తెరుస్తాడు. మరియు ఎవరిని ఆయన మార్గభ్రష్టత్వంలో వదలగోరుతాడో అతని హృదయాన్ని (ఇస్లాం కొరకు) - ఆకాశంపైకి ఎక్కేవానివలే - బిగుతుగా అణచివేయ బడినట్లు చేస్తాడు. ఈ విధంగా, అల్లాహ్! విశ్వసించని వారిపై మాలిన్యాన్ని రుద్దుతాడు.

فَمَنْ يُّرِدِ اللّٰهُ اَنْ يَّهْدِيَهٗ يَشْرَحْ صَدْرَهٗ لِلْاِسْلَامِ ۚ وَمَنْ يُّرِدْ اَنْ يُّضِلَّهٗ يَجْعَلْ صَدْرَهٗ ضَيِّقًا حَرَجًا كَاَنَّمَا يَصَّعَّدُ فِى السَّمَآءِ ۚ كَذٰلِكَ يَجْعَلُ اللّٰهُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ ﴿١٢٥﴾

126. మరియు ఇది నీ ప్రభువు యొక్క ఋజుమార్గం. వాస్తవానికి యోచించే వారికి, మేము ఈ సూచనలను వివరించాము. (1/8)

وَهٰذَا صِرَاطُ رَبِّكَ مُسْتَقِيْمًا ۗ قَدْ فَصَّلْنَا الْاٰيٰتِ لِقَوْمٍ يَّذَّكَّرُوْنَ ﴿١٢٦﴾

127. * వారి కొరకు వారి ప్రభువు వద్ద శాంతినిలయం (స్వర్గం) ఉంటుంది. మరియు వారు (మంచి) కర్మలు చేస్తున్నందుకు ఆయన వారి సంరక్షకునిగా ఉంటాడు.

لَهُمْ دَارُ السَّلٰمِ عِنْدَ رَبِّهِمْ وَهُوَ وَلِيُّهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٢٧﴾

128. మరియు ఆయన వారందరినీ జమచేసిన రోజు వారితో ఇలా అంటాడు: "ఓ జిన్నాతుల వంశీయులారా! వాస్తవంగా మీరు మానవులలో నుండి చాలామందిని వలలో వేసుకున్నారు."[1] అప్పుడు మానవులలోని వారి స్నేహితులు (అవ్లియా') అంటారు: "ఓ మా ప్రభూ! మేము పరస్పరం బాగా సుఖసంతోషాలు పొందాము. మరియు నీవు మా కొరకు నియమించిన గడువుకు మేమిప్పుడు చేరుకున్నాము." అప్పుడు అల్లాహ్ వారితో అంటాడు: "మీ నివాసం నరకాగ్నియే - అల్లాహ్ కోరితే తప్ప - మీరందు శాశ్వతంగా ఉంటారు![2] నిశ్చయంగా, నీ ప్రభువు మహా వివేచనాపరుడు, సర్వజ్ఞుడు."

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيْعًا ۚ يٰمَعْشَرَ الْجِنِّ قَدِ اسْتَكْثَرْتُمْ مِّنَ الْاِنْسِ ۚ وَقَالَ اَوْلِيٰٓؤُهُمْ مِّنَ الْاِنْسِ رَبَّنَا اسْتَمْتَعَ بَعْضُنَا بِبَعْضٍ وَّبَلَغْنَآ اَجَلَنَا الَّذِيْٓ اَجَّلْتَ لَنَا ۗ قَالَ النَّارُ مَثْوٰىكُمْ خٰلِدِيْنَ فِيْهَآ اِلَّا مَا شَآءَ اللّٰهُ ۗ اِنَّ رَبَّكَ حَكِيْمٌ عَلِيْمٌ ﴿١٢٨﴾

1. చూడండి, 36:60-62.
2. చూడండి, 40:12.

www.Quranpdf.blogspot.in

وَكَذٰلِكَ نُوَلِّيْ بَعْضَ الظّٰلِمِيْنَ بَعْضًۢا بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿١٢٩﴾

129. ఈ విధంగా మేము దుర్మార్గులను - వారు అర్జించిన దానికి ఫలితంగా - పరస్పరం స్నేహితులు (అవ్‌లియా')గా ఉంచుతాము.

يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ اَلَمْ يَاْتِكُمْ رُسُلٌ مِّنْكُمْ يَقُصُّوْنَ عَلَيْكُمْ اٰيٰتِيْ وَيُنْذِرُوْنَكُمْ لِقَآءَ يَوْمِكُمْ هٰذَا ؕ قَالُوْا شَهِدْنَا عَلٰٓى اَنْفُسِنَا وَغَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا وَشَهِدُوْا عَلٰٓى اَنْفُسِهِمْ اَنَّهُمْ كَانُوْا كٰفِرِيْنَ ﴿١٣٠﴾

130. "ఓ జిన్నాతుల మరియు మానవుల వంశీయులారా! ఏమీ? నా సూచనలను మీకు వినిపించి, మీరు (నన్ను) కలుసుకునే ఈ దినమును గురించి హెచ్చరించే ప్రవక్తలు మీలోనుంచే మీ వద్దకు రాలేదా?" (అని అల్లాహ్ వారిని అడుగుతాడు). దానికి వారు: "(వచ్చారని!) మాకు వ్యతిరేకంగా స్వయంగా మేమే సాక్షులం." అని జవాబిస్తారు. మరియు వారిని ఈ ప్రాపంచిక జీవితం మోసపుచ్చింది. మరియు వారు వాస్తవానికి సత్యతిరస్కారులుగా ఉండేవారని స్వయంగా తమకు వ్యతిరేకంగా తామే సాక్ష్యమిస్తారు.

ذٰلِكَ اَنْ لَّمْ يَكُنْ رَّبُّكَ مُهْلِكَ الْقُرٰى بِظُلْمٍ وَّاَهْلُهَا غٰفِلُوْنَ ﴿١٣١﴾

131. ఇదంతా ఎందుకంటే! నీ ప్రభువు నగరాలను - వాటిలోని ప్రజలు సత్యాన్ని ఎరుగకుండా ఉన్నప్పుడు - అన్యాయంగా నాశనం చేయడు.[1]

وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا عَمِلُوْا ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿١٣٢﴾

132. మరియు ప్రతి ఒక్కరికీ వారి కర్మల ప్రకారం స్థానాలు ఉంటాయి. మరియు నీ ప్రభువు వారి కర్మలపట్ల నిర్లక్ష్యంగా లేడు.

وَرَبُّكَ الْغَنِيُّ ذُو الرَّحْمَةِ ؕ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَيَسْتَخْلِفْ مِنْۢ بَعْدِكُمْ مَّا يَشَآءُ كَمَآ اَنْشَاَكُمْ مِّنْ ذُرِّيَّةِ قَوْمٍ اٰخَرِيْنَ ﴿١٣٣﴾

133. మరియు నీ ప్రభువు స్వయం సమృద్ధుడు,[2] కరుణించే స్వభావం గలవాడు. ఆయన కోరితే, ఇతర జాతివారి తరువాత మిమ్మల్ని పుట్టించినట్లు, మిమ్మల్ని తొలగించి మీకు బదులుగా మీ తర్వాత తాను కోరిన వారిని పుట్టించగలడు.[3]

---

1. చూడండి, 16:26, 17:15, 35:24 మరియు 67:8-9.

2. అల్-'గనియ్యు: Self-Sufficient, స్వయంసమృద్ధుడు, సర్వసంపన్నుడు, Free of Want, నిరపేక్షాపరుడు, ఏ అక్కరా లేనివాడు. చూడండి, 2:263.

3. చూడండి, 4:133, 14:19-20, 35:15-17 మరియు 47:38.

www.Quranpdf.blogspot.in

إِنَّ مَا تُوعَدُونَ لَآتٍ ۖ وَمَا أَنتُم بِمُعْجِزِينَ ﴿١٣٤﴾

134. మీకు చేయబడిన వాగ్దానం తప్పక పూర్తిఅయి తీరుతుంది. మీరు దాని (శిక్ష) నుండి తప్పించుకోలేరు.

قُلْ يَا قَوْمِ اعْمَلُوا عَلَىٰ مَكَانَتِكُمْ إِنِّي عَامِلٌ ۖ فَسَوْفَ تَعْلَمُونَ مَن تَكُونُ لَهُ عَاقِبَةُ الدَّارِ ۗ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ ﴿١٣٥﴾

135. ఇలా అను: "ఓ నాజాతి (విశ్వసించని) ప్రజలారా! మీరు (సరిఅనుకున్నది) మీ శక్తి మేరకు చేయండి. మరియు నిశ్చయంగా (నేను సరిఅనుకున్నది) నేనూ చేస్తాను.[1] ఎవరి పరిణామం సఫలీకృతం కాగలదో! మీరు త్వరలోనే తెలుసుకుంటారు. నిశ్చయంగా, దుర్మార్గులు ఎన్నడూ సాఫల్యం పొందరు."

وَجَعَلُوا لِلَّهِ مِمَّا ذَرَأَ مِنَ الْحَرْثِ وَالْأَنْعَامِ نَصِيبًا فَقَالُوا هَٰذَا لِلَّهِ بِزَعْمِهِمْ وَهَٰذَا لِشُرَكَائِنَا ۖ فَمَا كَانَ لِشُرَكَائِهِمْ فَلَا يَصِلُ إِلَى اللَّهِ ۖ وَمَا كَانَ لِلَّهِ فَهُوَ يَصِلُ إِلَىٰ شُرَكَائِهِمْ ۗ سَاءَ مَا يَحْكُمُونَ ﴿١٣٦﴾

136. మరియు ఆయన (అల్లాహ్) పుట్టించిన పంటలనుండి మరియు పశువుల నుండి, వారు అల్లాహ్ కొరకు కొంతభాగాన్ని నియమించి: "ఇది అల్లాహ్ కొరకు మరియు ఇది మా దేవతల (అల్లాహ్‌కు వారు సాటి కల్పించిన వారి) కొరకు." అని తమఊహలో చెబుతారు. వారి దేవతలకు చెందిన భాగం అల్లాహ్‌కు చేరదు. మరియు అల్లాహ్‌కు చెందిన భాగం వారి దేవతలకు చేరుతుంది. ఎలాంటి చెడు నిర్ణయాలు చేస్తున్నారు వీరు![2]

وَكَذَٰلِكَ زَيَّنَ لِكَثِيرٍ مِّنَ الْمُشْرِكِينَ قَتْلَ أَوْلَادِهِمْ شُرَكَاؤُهُمْ لِيُرْدُوهُمْ وَلِيَلْبِسُوا عَلَيْهِمْ دِينَهُمْ ۖ وَلَوْ شَاءَ اللَّهُ

137. మరియు ఇదే విధంగా చాలామంది బహుదైవారాధకు(ముష్రికీన్)లకు తమ సంతాన హత్యను - వారు (అల్లాహ్‌కు సాటి కల్పించిన) భాగస్వాములు - సరైనవిగా కనిపించేటట్లు

1. చూడండి, 11:121-122.

2. ముష్రిక్ ఖురైషులు తమ సేద్యపు పంటలలో మరియు ఇతర ఆదాయాలలో కొంతభాగం అల్లాహ్ (సు.తా.) పేర, మరికొంత తమ కల్పిత దైవాల పేర నిర్ణయించే వారు. అల్లాహుతా'ఆలా పేర ఉన్నదానిని తమ దగ్గరి బంధువులపై, పేదవారిపై మరియు అతిథులపై ఖర్చుచేసేవారు. కల్పిత దైవాల పేర ఉన్న దానిని, వారి పూజారుల మీద. కల్పిత దైవాలపేర ఉన్నదానిలో పంట సరిగ్గా పండకుంటే అల్లాహ్ (సు.తా.) పేర ఉన్నదాని నుండి తీసుకొని పూజారులకు ఇచ్చేవారు, కాని అల్లాహుతా'ఆలా పేర ఉన్నదానిలో తగ్గింపు అయితే అల్లాహ్ (సు.తా.) స్వయంసమృద్ధుడు, ఏమీ అక్కర లేనివాడనేవారు. అంటే తమ దగ్గరిబంధువులకు, పేదవారికి మరియు అతిథులకు ఇచ్చేవారు కాదు.

www.Quranpdf.blogspot.in

مَا فَعَلُوهُ فَذَرْهُمْ وَمَا يَفْتَرُونَ ۝

చేశారు. ఇది వారిని నాశనానికి గురిచేయటానికి మరియు వారి ధర్మం వారికి సంశయాస్పద మైనదిగా చేయటానికి! అల్లాహ్ కోరితే వారు అలా చేసి ఉండేవారు కాదు. కావున నీవు వారిని వారి కల్పనలోనే వదలిపెట్టు.[1]

وَقَالُوا هَٰذِهِ أَنْعَامٌ وَحَرْثٌ حِجْرٌ لَا يَطْعَمُهَا إِلَّا مَنْ نَشَاءُ بِزَعْمِهِمْ وَأَنْعَامٌ حُرِّمَتْ ظُهُورُهَا وَأَنْعَامٌ لَا يَذْكُرُونَ اسْمَ اللَّهِ عَلَيْهَا افْتِرَاءً عَلَيْهِ سَيَجْزِيهِمْ بِمَا كَانُوا يَفْتَرُونَ ۝

138. మరియు వారు: "ఈ పశువులు మరియు ఈ పంటలు నిషిద్ధం చేయబడ్డాయి. మేము కోరినవారు తప్ప ఇతరులు వీటిని తినరాదు." అని అంటారు. కొన్ని జంతువుల వీపులపై బరువు వేయటాన్ని (స్వారీ చేయటాన్ని) నిషేధిస్తారు. మరికొన్ని జంతువులను (వధించేటప్పుడు) వాటి మీద అల్లాహ్ పేరు ఉచ్చరించరు.[2] ఇవన్నీ వారు ఆయనపై కల్పించిన (అబద్ధాలు) మాత్రమే. ఆయన త్వరలోనే వారికి, వారి (అసత్య) కల్పనలకు తగిన ప్రతిఫలం ఇవ్వగలడు.

وَقَالُوا مَا فِي بُطُونِ هَٰذِهِ الْأَنْعَامِ خَالِصَةٌ لِذُكُورِنَا وَمُحَرَّمٌ عَلَىٰ أَزْوَاجِنَا وَإِنْ يَكُنْ مَيْتَةً فَهُمْ فِيهِ شُرَكَاءُ سَيَجْزِيهِمْ وَصْفَهُمْ إِنَّهُ حَكِيمٌ عَلِيمٌ ۝

139. ఇంకా వారు ఇలా అంటారు: "ఈ పశువుల గర్భాలలో ఉన్నది కేవలం మా పురుషులకే ప్రత్యేకించబడింది మరియు ఇది మా స్త్రీలకు నిషేధించబడింది. కాని ఒకవేళ అది మరణించినది అయితే వారు (స్త్రీలు)

---

1. అల్లాహ్ (సు.తా.) కోరితే, తాను కోరినట్లు చేయటానికి వారికి మార్గం చూపేవాడు. కాని అల్లాహుతా'ఆలా వారికి తెలివినిచ్చి, మంచి-చెడుల విచక్షణా శక్తినిచ్చి, వారికి తాము కోరిన మార్గాన్ని ఎన్నుకోవటానికి స్వాతంత్ర్యం ఇచ్చి, వారి కర్మల ప్రకారం వారి కొరకు స్వర్గ-నరకాలను, ఏర్పాటు చేశాడు మరియు తన ప్రవక్తల మరియు దివ్యగ్రంథాల ద్వారా, ఈ విషయం మానవులకు విశదం కూడా చేశాడు.

2. చూడండి, 5:103. దీని అర్థమేమిటంటే ముష్రిక్ 'అరబ్బులు అల్లాహ్ (సు.తా.)ను ఏకైక అత్యున్నత దైవంగా విశ్వసించి, కొన్ని పశువులను వధించేటప్పుడు అల్లాహుతా'ఆలా పేరు తీసుకునేవారు. కాని తాము కల్పించిన దైవాలకు బలిఇచ్చేటప్పుడు, ఆ దైవాల పేర్లే తీసుకునేవారు. ఇదే విధంగా ఈ నాటి హిందువు (ముష్రికు)లు, కూడా పరమేశ్వరుణ్ణి ఏకైక అత్యున్నత దైవంగా విశ్వసిస్తున్నారు. కాని అల్లాహ్ (సు.తా.)కు భాగస్వాములను, ప్రతి కార్యనిర్వాహణకు ఒక దైవాన్ని కల్పించుకున్నారు. అల్లాహుతా'ఆలా అన్నాడు: "నేను ప్రతి పాపాన్ని - నేను తలచుకుంటే - క్షమిస్తాను! ఒక్క షిర్కు తప్ప."

www.Quranpdf.blogspot.in

దానిలో భాగస్థులు.'' ఆయన వారి ఈ ఆరోపణలకు త్వరలోనే వారికి ప్రతీకారం చేస్తాడు. నిశ్చయంగా, ఆయన మహా వివేచనాపరుడు, సర్వజ్ఞుడు.

قَدْ خَسِرَ الَّذِينَ قَتَلُوٓا أَوْلَادَهُمْ سَفَهًا بِغَيْرِ عِلْمٍ وَحَرَّمُوا مَا رَزَقَهُمُ اللَّهُ افْتِرَآءً عَلَى اللَّهِ ۚ قَدْ ضَلُّوا وَمَا كَانُوا مُهْتَدِينَ ﴿١٤٠﴾

140. మూఢత్వం మరియు అజ్ఞానం వల్ల తమ సంతానాన్ని హత్యచేసే వారునూ మరియు అల్లాహ్‌పై అసత్యాలు కల్పిస్తూ, తమకు అల్లాహ్ ఇచ్చిన జీవనోపాధిని నిషేధించుకున్నవారునూ, వాస్తవంగా నష్టానికి గురిఅయిన వారే! నిశ్చయంగా, వారు మార్గం తప్పారు. వారెన్నటికీ మార్గదర్శకత్వం పొందేవారు కారు. (1/4)

وَهُوَ الَّذِىٓ أَنشَأَ جَنَّٰتٍ مَّعْرُوشَٰتٍ وَغَيْرَ مَعْرُوشَٰتٍ وَالنَّخْلَ وَالزَّرْعَ مُخْتَلِفًا أُكُلُهُۥ وَالزَّيْتُونَ وَالرُّمَّانَ مُتَشَٰبِهًا وَغَيْرَ مُتَشَٰبِهٍ ۚ كُلُوا مِن ثَمَرِهِۦٓ إِذَآ أَثْمَرَ وَءَاتُوا حَقَّهُۥ يَوْمَ حَصَادِهِۦ ۖ وَلَا تُسْرِفُوٓا ۚ إِنَّهُۥ لَا يُحِبُّ الْمُسْرِفِينَ ﴿١٤١﴾

141. * మరియు ఆయనే పందిళ్ళమీద ప్రాకే తీగలు మరియు పందిళ్ళమీద ప్రాకని చెట్ల తోటలు మరియు ఖర్జూరపుచెట్లు మరియు వివిధరకాల రుచిగల పంటలు మరియు 'జైతూన్ (ఆలివ్), దానిమ్మ చెట్లను పుట్టించాడు. అవి కొన్నివిషయాలలో ఒక దానితో ఒకటి పోలి ఉంటాయి, మరికొన్ని విషయాలలో ఒక దానితో ఒకటి పోలి ఉండవు.[1] వాటికి ఫలాలు వచ్చినపుడు వాటి ఫలాలను తినండి. కానీ వాటి కోతదినమున (ఫలకాలంలో) వాటి హక్కు ('జకాత్) చెల్లించండి.[2] మరియు వృథాగా ఖర్చు చేయకండి. నిశ్చయంగా, ఆయన వృథా ఖర్చుచేసే వారంటే ఇష్టపడడు.

وَمِنَ الْأَنْعَٰمِ حَمُولَةً وَفَرْشًا ۚ كُلُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ وَلَا تَتَّبِعُوا خُطُوَٰتِ الشَّيْطَٰنِ ۚ

142. మరియు పశువులలో కొన్ని బరువు మోయటానికి, మరికొన్ని చిన్నవి (భారం మోయలేనివి) ఉన్నాయి. అల్లాహ్ మీకు

---

1. చూడండి, 6:99 వ్యాఖ్యానం 2.

2. ఈ 'జకాత్ కొందరు ధర్మవేత్తల ప్రకారం 1/10. ఒకవేళ నీటిని కుంటల నుండి లేక నదులనుండి తీసుకుంటే! కాని ఒకవేళ బావినీరు, బోర్‌వెల్ నీరు తీసుకుంటే 1/20 వంతు.

www.Quranpdf.blogspot.in

إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُّبِينٌ ﴿١٤٢﴾

జీవనోపాధికి ఇచ్చిన వాటిని తినండి. మరియు షైతాన్ అడుగుజాడలలో నడవకండి. నిశ్చయంగా, వాడు మీకు బహిరంగ శత్రువు!

ثَمَٰنِيَةَ أَزْوَٰجٍ ۖ مِّنَ ٱلضَّأْنِ ٱثْنَيْنِ وَمِنَ
ٱلْمَعْزِ ٱثْنَيْنِ ۗ قُلْ ءَآلذَّكَرَيْنِ حَرَّمَ أَمِ
ٱلْأُنثَيَيْنِ أَمَّا ٱشْتَمَلَتْ عَلَيْهِ أَرْحَامُ
ٱلْأُنثَيَيْنِ ۖ نَبِّـُٔونِى بِعِلْمٍ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿١٤٣﴾

143. (పెంటి-పోతు కలిసి) ఎనిమిది రకాలు (జతలు).[1] అందులో గొర్రెలలో నుండి రెండు (పెంటి-పోతు) మరియు మేకలలో నుండి రెండు (పెంటి-పోతు). వారిని అడుగు: "ఏమీ? ఆయన నిషేధించింది, రెండు మగవాటినా? లేక రెండు ఆడవాటినా? లేక ఆ రెండు ఆడవాటి గర్భాలలో ఉన్నవాటినా?[2] మీరు సత్యవంతులే అయితే, నాకు సరైన జ్ఞానంతో తెలుపండి."

وَمِنَ ٱلْإِبِلِ ٱثْنَيْنِ وَمِنَ ٱلْبَقَرِ ٱثْنَيْنِ ۗ قُلْ
ءَآلذَّكَرَيْنِ حَرَّمَ أَمِ ٱلْأُنثَيَيْنِ أَمَّا ٱشْتَمَلَتْ
عَلَيْهِ أَرْحَامُ ٱلْأُنثَيَيْنِ ۖ أَمْ كُنتُمْ شُهَدَآءَ إِذْ
وَصَّىٰكُمُ ٱللَّهُ بِهَٰذَا ۚ فَمَنْ أَظْلَمُ مِمَّنِ ٱفْتَرَىٰ عَلَى
ٱللَّهِ كَذِبًا لِّيُضِلَّ ٱلنَّاسَ بِغَيْرِ عِلْمٍ ۗ إِنَّ ٱللَّهَ لَا
يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ﴿١٤٤﴾

144. "మరియు ఒంటెలలో రెండు (పెంటి-పోతు) మరియు ఆవులలో రెండు (పెంటి-పోతు)."[3] వారిని అడుగు: "ఏమీ? ఆయన నిషేధించింది, రెండు మగ వాటినా లేక రెండు ఆడవాటినా? లేక ఆ రెండింటి గర్భాలలో ఉన్నవాటినా? అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించినపుడు, మీరు సాక్షులుగా ఉంటిరా? లేకపోతే! జ్ఞానం లేకుండా ప్రజలను పెడమార్గం పట్టించటానికి అల్లాహ్ పేరుతో అబద్ధాన్ని కల్పించే వ్యక్తి కంటే మించిన దుర్మార్గుడెవడు? నిశ్చయంగా, అల్లాహ్ దుర్మార్గులకు సన్మార్గం చూపడు."

قُل لَّآ أَجِدُ فِى مَآ أُوحِىَ إِلَىَّ مُحَرَّمًا عَلَىٰ

145. (ఓ ప్రవక్తా!) వారికి తెలుపు: "నాపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీ)లో:

---

1. అరబ్బీ భాషలో ఒకే రకమైన ఆడ-మగలను కలిపి జత ('జౌజ్), అంటారు. ఆ రెండింటిలోని, ప్రతి ఒక్క దానిని కూడా 'జౌజ్, అని అంటారు. అంటే జతలో నుండి ఒకటి. ఎందుకంటే, ఒకటి మరొకదాని జతకారి. ఇక్కడ ఆ జతలో ప్రతి ఒక్కటి అనే అర్థంలో ఉపయోగించబడింది.

2. ముష్రికులు కొన్ని పశువులను తమంతట తామే నిషిద్ధం ('హరాం) చేసుకొని ఉండిరి. కావున ఇక్కడ వారితో ఈ ప్రశ్న అడుగబడుతోంది. ఎందుకంటే, అల్లాహ్ (సు.తా.) వీటిలో దేనిని కూడా 'హరామ్ చేయలేదు.

3. ఈ నాలుగు జతలు కలిసి మొత్తం ఎనిమిది పశువులు అవుతాయి.

www.Quranpdf.blogspot.in

طَاعِمٍ يَطْعَمُهُۥٓ إِلَّآ أَن يَكُونَ مَيْتَةً أَوْ دَمًا مَّسْفُوحًا أَوْ لَحْمَ خِنزِيرٍ فَإِنَّهُۥ رِجْسٌ أَوْ فِسْقًا أُهِلَّ لِغَيْرِ ٱللَّهِ بِهِۦ ۚ فَمَنِ ٱضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَإِنَّ رَبَّكَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٤٥﴾

ఆహార పదార్థాలలో చచ్చిన జంతువు, కారిన రక్తం, పంది మాంసం - ఎందుకంటే అది అపరిశుద్ధమైనది (రిజ్స్); లేక అల్లాహ్‌కు అవిధేయతకు పాల్పడి - ఆయన పేరుతో గాక - ఇతరుల పేరుతో కోయబడిన జంతువు తప్ప, ఇతరవాటిని తినటాన్ని నిషేధించబడినట్లు నేను చూడలేదు. కాని ఎవడైనా గత్యంతరంలేని పరిస్థితులలో దుర్నీతికి ఒడిగట్టకుండా, ఆవశ్యకత వలన, హద్దులు మీరకుండా (తింటే) నీ ప్రభువు నిశ్చయంగా, క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.[1]

وَعَلَى ٱلَّذِينَ هَادُوا۟ حَرَّمْنَا كُلَّ ذِى ظُفُرٍ ۖ وَمِنَ ٱلْبَقَرِ وَٱلْغَنَمِ حَرَّمْنَا عَلَيْهِمْ شُحُومَهُمَآ إِلَّا مَا حَمَلَتْ ظُهُورُهُمَآ أَوِ ٱلْحَوَايَآ أَوْ مَا ٱخْتَلَطَ بِعَظْمٍ ۚ ذَٰلِكَ جَزَيْنَٰهُم بِبَغْيِهِمْ ۖ وَإِنَّا لَصَٰدِقُونَ ﴿١٤٦﴾

146. మరియు యూదమతం అవలంబించిన వారికి మేము గోళ్ళు ఉన్న అన్ని జంతువులను నిషేధించాము.[2] మరియు వారికి ఆవు మరియు మేకలలో, వాటి వీపులకు లేదా ప్రేగులకు తగిలివున్న మరియు ఎముకలలో మిశ్రమమై ఉన్న క్రొవ్వు తప్ప, మిగతా (క్రొవ్వును) నిషేధించాము. ఇది వారి అక్రమాలకు విధించిన శిక్ష. మరియు నిశ్చయంగా, మేము సత్యవంతులము!"

فَإِن كَذَّبُوكَ فَقُل رَّبُّكُمْ ذُو رَحْمَةٍ وَٰسِعَةٍ وَلَا يُرَدُّ بَأْسُهُۥ عَنِ ٱلْقَوْمِ ٱلْمُجْرِمِينَ ﴿١٤٧﴾

147. (ఓ ము'హమ్మద్!) ఒకవేళ వారు నిన్ను అసత్యుడవని తిరస్కరిస్తే![3] నీవు వారితో ఇలా అను: "మీ ప్రభువు కారుణ్యపరిధి సువిశాలమైనది, కాని ఆయన శిక్ష పాపిష్ఠి ప్రజలపై పడకుండా నివారించబడదు."

سَيَقُولُ ٱلَّذِينَ أَشْرَكُوا۟ لَوْ شَآءَ ٱللَّهُ مَآ أَشْرَكْنَا

148. అల్లాహ్‌కు సాటి (భాగస్వాములు)

1. చూడండి, 2:173 మరియు 5:3.
2. గోళ్ళు ఉన్న జంతువులు అంటే, వాటి వ్రేళ్ళు విడివిడిగా లేని జంతువులు ఉదా. ఒంటెలు, బాతులు, నిప్పుకోడి (ఉష్ట్రపక్షి), ఆవులు, మరియు మేకలు మొదలైనవి, యూదుల కొరకు 'హరామ్ చేయబడ్డాయి. కేవలం వ్రేళ్ళు విడిగా ఉన్న పశు పక్షులు మాత్రమే వారికి 'హలాల్ చేయబడ్డాయి.
3. చూడండి, 3:93.

www.Quranpdf.blogspot.in

وَلَآ ءَابَآؤُنَا وَلَا حَرَّمْنَا مِن شَيْءٍ ۚ كَذَٰلِكَ كَذَّبَ
الَّذِينَ مِن قَبْلِهِمْ حَتَّىٰ ذَاقُوا بَأْسَنَا ۗ قُلْ
هَلْ عِندَكُم مِّنْ عِلْمٍ فَتُخْرِجُوهُ لَنَا ۖ إِن
تَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَإِنْ أَنتُمْ إِلَّا تَخْرُصُونَ ﴿١٤٨﴾

కల్పించే వారు అంటారు: "ఒకవేళ అల్లాహ్ కోరితే మేము గానీ, మా తండ్రితాతలు గానీ ఆయనకు సాటి కల్పించే వారమూ కాము మరియు దేనినీ నిషేధించి ఉండేవారమూ కాము." వారికి పూర్వం వారు కూడా మా శిక్షను రుచిచూడనంత వరకు ఇదేవిధంగా తిరస్కరించారు. వారిని అడుగు: "మీ వద్ద ఏదైనా (రూఢిఅయిన) జ్ఞానం ఉందా! ఉంటే మా ముందు పెట్టండి. మీరు కేవలం కల్పనలను అనుసరిస్తున్నారు. మరియు మీరు కేవలం ఊహాగానాలే చేస్తున్నారు."

قُلْ فَلِلَّهِ الْحُجَّةُ الْبَالِغَةُ ۖ فَلَوْ شَاءَ لَهَدَاكُمْ
أَجْمَعِينَ ﴿١٤٩﴾

149. ఇలా అను: "రూఢి అయిన ప్రమాణం అల్లాహ్ వద్దనే ఉంది. ఆయన గనక తలచుకుని ఉంటే మీ అందరికీ సన్మార్గం చూపి ఉండేవాడు."

قُلْ هَلُمَّ شُهَدَاءَكُمُ الَّذِينَ يَشْهَدُونَ
أَنَّ اللَّهَ حَرَّمَ هَٰذَا ۖ فَإِن شَهِدُوا فَلَا تَشْهَدْ
مَعَهُمْ ۚ وَلَا تَتَّبِعْ أَهْوَاءَ الَّذِينَ كَذَّبُوا
بِآيَاتِنَا وَالَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ
وَهُم بِرَبِّهِمْ يَعْدِلُونَ ﴿١٥٠﴾

150. (ఇంకా) ఇలాఅను: " 'నిశ్చయంగా, అల్లాహ్ ఈ వస్తువులను నిషేధించాడు.' అని సాక్ష్యమిచ్చే మీ సాక్షులను తీసుకొనిరండి." ఒకవేళ వారు అలా సాక్ష్యమిస్తే, నీవు వారితో కలిసి సాక్ష్యమివ్వకు. మరియు మా సూచనలను అసత్యాలని తిరస్కరించే వారి మరియు పరలోకమునందు విశ్వాసంలేని వారి మరియు ఇతరులను తమ ప్రభువుకు సమానులుగా నిలబెట్టే వారి మనోవాంఛలను నీవు ఏ మాత్రం అనుసరించకు!" (3/8)

قُلْ تَعَالَوْا أَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ ۖ أَلَّا
تُشْرِكُوا بِهِ شَيْئًا ۖ وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا ۖ وَلَا
تَقْتُلُوا أَوْلَادَكُم مِّنْ إِمْلَاقٍ ۖ نَّحْنُ نَرْزُقُكُمْ

151. * ఇలా అను: "రండి మీ ప్రభువు మీకు నిషేధించివున్న వాటిని మీకు వినిపిస్తాను: మీరు ఆయనకు ఎలాంటి సాటి (భాగస్వాములను) కల్పించకండి.[1] మరియు తల్లిదండ్రులతో

1. షిర్క్: ఇతరులను అల్లాహ్ (సు.తా.)కు సాటి (భాగస్వాములుగా) కల్పించటం. అది మహా పాపం. దాని కెట్టి పరిహారం లేదు. అది క్షమించబడని పాపం. షిర్కుచేసే వారికి స్వర్గం 'హరాం మరియు నరకం అనివార్యం చేయబడ్డాయి. ఈ విషయం దివ్యఖుర్ఆన్‌లో మాటిమాటికీ ఎన్నోసార్లు విశదీకరించబడింది.

www.Quranpdf.blogspot.in

وَإِيَّاهُمْ ۖ وَلَا تَقْرَبُوا الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا
وَمَا بَطَنَ ۖ وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ اللَّهُ إِلَّا
بِالْحَقِّ ۚ ذَٰلِكُمْ وَصَّاكُم بِهِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿١٥١﴾

మంచిగా ప్రవర్తించండి. మరియు పేదరికానికి భయపడి మీ సంతానాన్ని చంపకండి.[1] మేమే మీకూ మరియు వారికి కూడా జీవనోపాధిని ఇచ్చేవారము. మరియు బహిరంగంగా గానీ, లేదా దొంగచాటుగా గానీ అశ్లీలమైన (సిగ్గుమాలిన) పనులను సమీపించకండి. అల్లాహ్ నిషేధించిన ప్రాణిని, న్యాయం కొరకు తప్ప చంపకండి.[2] మీరు అర్థం చేసుకోవాలని, ఈ విషయాలను ఆయన మీకు ఆజ్ఞాపిస్తున్నాడు.

وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ
أَحْسَنُ حَتَّىٰ يَبْلُغَ أَشُدَّهُ ۖ وَأَوْفُوا الْكَيْلَ
وَالْمِيزَانَ بِالْقِسْطِ ۖ لَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا ۖ
وَإِذَا قُلْتُمْ فَاعْدِلُوا وَلَوْ كَانَ ذَا قُرْبَىٰ ۖ وَبِعَهْدِ
اللَّهِ أَوْفُوا ۚ ذَٰلِكُمْ وَصَّاكُم بِهِ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿١٥٢﴾

152. మరియు అనాథుడు తన యుక్త వయస్సుకు చేరనంతవరకు అతని ఆస్తిని, బాగుపరచటానికి తప్ప ఇతర ఉద్దేశ్యంతో సమీపించకండి. కొలవటంలో మరియు తూచటంలో న్యాయాన్ని పాటించండి. ఏ ప్రాణిపై గూడా మేము దాని శక్తికి మించిన భారాన్ని మోపము. పలికితే న్యాయమే పలకండి, అది మీ దగ్గరి బంధువుకు (ప్రతి కూలమైనది) అయినా సరే! అల్లాహ్‌తో చేసిన ఒడంబడికను పూర్తిచేయండి. మీరు హితోపదేశం స్వీకరించాలని ఆయన మీకు ఈ విషయాలను ఆజ్ఞాపిస్తున్నాడు.

وَأَنَّ هَٰذَا صِرَاطِي مُسْتَقِيمًا فَاتَّبِعُوهُ ۖ وَلَا تَتَّبِعُوا
السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَن سَبِيلِهِ ۚ ذَٰلِكُمْ وَصَّاكُم بِهِ
لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٥٣﴾

153. "మరియు నిశ్చయంగా, ఇదే ఋజుమార్గం, కావున మీరు దీనినే అనుసరించండి. ఇతర మార్గాలను అనుసరించకండి. అవి మిమ్మల్ని ఆయన మార్గంనుండి తప్పిస్తాయి. మీరు భయభక్తులు కలిగి ఉండాలని ఆయన మిమ్మల్ని ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు."

ثُمَّ آتَيْنَا مُوسَى الْكِتَابَ تَمَامًا عَلَى الَّذِي أَحْسَنَ
وَتَفْصِيلًا لِّكُلِّ شَيْءٍ وَهُدًى وَرَحْمَةً لَّعَلَّهُم

154. తరువాత మేము మూసాకు - సజ్జనులపై మా అనుగ్రహాన్ని పూర్తి చేయటానికి, ప్రతి విషయాన్ని వివరించటానికి మరియు

---

1. అంటే ఫామిలీ ప్లానింగ్ కొరకు చేసే అబార్షన్లు మొదలైనవి.

2. చూడండి, 2:179.

www.Quranpdf.blogspot.in

بِلِقَآءِ رَبِّهِمْ يُؤْمِنُونَ ﴿١٥٤﴾

మార్గదర్శకత్వం మరియు కరుణను చూపటానికి మరియు వారు తమ ప్రభువును దర్శించవలసి ఉన్న దానిని విశ్వసించటానికి - గ్రంథాన్ని ప్రసాదించాము.

وَهَٰذَا كِتَٰبٌ أَنزَلْنَٰهُ مُبَارَكٌ فَٱتَّبِعُوهُ وَٱتَّقُوا۟
لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿١٥٥﴾

155. మరియు ఇదే విధంగా శుభప్రదమైన ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) అవతరింపజేశాము. కావున దీనిని అనుసరించి, భయభక్తులు కలిగి ఉంటే, మీరు కరుణింపబడవచ్చు!

أَن تَقُولُوٓا۟ إِنَّمَآ أُنزِلَ ٱلْكِتَٰبُ عَلَىٰ طَآئِفَتَيْنِ
مِن قَبْلِنَا وَإِن كُنَّا عَن دِرَاسَتِهِمْ لَغَٰفِلِينَ ﴿١٥٦﴾

156. లేకుంటే మీరు (అరబ్బులు): "వాస్తవానికి మాకు పూర్వం ఉన్న రెండువర్గాల వారికి (యూదులకు మరియు క్రైస్తవులకు) గ్రంథం అవతరింపజేయబడింది, కాని వారు చదివేదేమిటో మేము ఎరుగము." అని అంటారని!

أَوْ تَقُولُوا۟ لَوْ أَنَّآ أُنزِلَ عَلَيْنَا ٱلْكِتَٰبُ لَكُنَّآ أَهْدَىٰ
مِنْهُمْ ۚ فَقَدْ جَآءَكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ
وَهُدًى وَرَحْمَةٌ ۚ فَمَنْ أَظْلَمُ مِمَّن كَذَّبَ
بِـَٔايَٰتِ ٱللَّهِ وَصَدَفَ عَنْهَا ۗ سَنَجْزِى ٱلَّذِينَ
يَصْدِفُونَ عَنْ ءَايَٰتِنَا سُوٓءَ ٱلْعَذَابِ بِمَا كَانُوا۟
يَصْدِفُونَ ﴿١٥٧﴾

157. లేదా మీరు: "ఒకవేళ నిశ్చయంగా, మాపై గ్రంథం అవతరింపజేయబడి ఉంటే మేమూ వారికంటే ఉత్తమరీతిలో సన్మార్గం మీద నడిచి ఉండేవారము." అని అంటారని. కాబట్టి వాస్తవానికి ఇప్పుడు మీ ప్రభువు తరఫునుండి మీ వద్దకు ఒక స్పష్టమైన ప్రమాణం, మార్గదర్శకత్వం మరియు కారుణ్యం (ఈ ఖుర్ఆన్) వచ్చింది. ఇక అల్లాహ్ సూచనలను అసత్యాలని పలికేవాడికంటే, వాటిపట్ల వైముఖ్యం ప్రదర్శించేవాడికంటే, మించిన దుర్మార్గుడెవడు? కాబట్టి మా సూచనలపట్ల విముఖత చూపేవారికి, వారి ఈ వైముఖ్యానికి ఫలితంగా భయంకరమైన శిక్ష విధిస్తాము.

هَلْ يَنظُرُونَ إِلَّآ أَن تَأْتِيَهُمُ ٱلْمَلَٰٓئِكَةُ أَوْ يَأْتِىَ رَبُّكَ
أَوْ يَأْتِىَ بَعْضُ ءَايَٰتِ رَبِّكَ ۗ يَوْمَ يَأْتِى بَعْضُ ءَايَٰتِ

158. ఏమీ? వారు తమ వద్దకు దేవదూతలు రావాలని గానీ, లేక నీ ప్రభువు రావాలని గానీ, లేదా నీ ప్రభువు యొక్క కొన్ని (బహిరంగ)

www.Quranpdf.blogspot.in

رَبِّكَ لَا يَنفَعُ نَفْسًا إِيمَانُهَا لَمْ تَكُنْ آمَنَتْ مِن قَبْلُ أَوْ كَسَبَتْ فِي إِيمَانِهَا خَيْرًا ۗ قُلِ انتَظِرُوا إِنَّا مُنتَظِرُونَ ﴿١٥٨﴾

నిదర్శనాలు రావాలని గానీ ఎదురుచూస్తున్నారా? నీ ప్రభువు యొక్క కొన్ని (బహిరంగ) నిదర్శనాలు వచ్చేరోజున, పూర్వం విశ్వసించకుండా ఆ రోజున విశ్వసించిన వ్యక్తికీ, లేదా విశ్వసించి కూడా ఏ మంచినీ సంపాదించుకోని వ్యక్తికీ, తన విశ్వాసంవల్ల (ఆ రోజు) ఏ ప్రయోజనం చేకూరదు. వారితో ఇలాఅను: "మీరు నిరీక్షించండి. నిశ్చయంగా, మేము కూడా నిరీక్షిస్తాము."[1]

إِنَّ الَّذِينَ فَرَّقُوا دِينَهُمْ وَكَانُوا شِيَعًا لَّسْتَ مِنْهُمْ فِي شَيْءٍ ۚ إِنَّمَا أَمْرُهُمْ إِلَى اللَّهِ ثُمَّ يُنَبِّئُهُم بِمَا كَانُوا يَفْعَلُونَ ﴿١٥٩﴾

159. నిశ్చయంగా, ఎవరైతే తమ ధర్మంలో విభేదాలు కల్పించుకొని, వేర్వేరు తెగలుగా చీలిపోయారో, వారితో నీకు ఎలాంటి సంబంధం లేదు. నిశ్చయంగా, వారి వ్యవహారం అల్లాహ్ అధీనంలో ఉంది. తరువాత ఆయనే వారు చేస్తూవున్న కర్మలను గురించి వారికి తెలుపుతాడు.[2]

مَن جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ عَشْرُ أَمْثَالِهَا ۖ وَمَن جَاءَ بِالسَّيِّئَةِ فَلَا يُجْزَىٰ إِلَّا مِثْلَهَا وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦٠﴾

160. ఎవడు ఒక సత్కార్యం చేస్తాడో, అతనికి దానికి పదిరెట్లు ప్రతిఫలం ఉంటుంది. మరియు ఎవడు ఒక పాపకార్యం చేస్తాడో, అతనికి దానంతటి శిక్షయే ఉంటుంది.[3] మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.

قُلْ إِنَّنِي هَدَانِي رَبِّي إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ دِينًا قِيَمًا مِّلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا ۚ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٦١﴾

161. వారితో ఇలా అను: "నిశ్చయంగా, నా ప్రభువు నాకు ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేశాడు. అదే సరైన ధర్మం. ఏక దైవసిద్ధాంతమైన ఇబ్రాహీమ్ ధర్మం. అతను అల్లాహ్‌కు సాటికల్పించే వారిలో చేరినవాడు కాడు!"

---

1. చూడండి, 40:84-85 మరియు 47:18. ఇంకా చూడండి, 'స.బు'ఖారీ, పు. 6 'హ.నం.159 మరియు పు. 9 'హ.నం. 245.

2. చూడండి, 3:105.

3. చూడండి, 6:12. ఇంకా చూడండి, 'స.బు'ఖారీ, పు.8, 'హ.నం. 498.

www.Quranpdf.blogspot.in

قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿١٦٢﴾

162. (ఇంకా) ఇలా అను: "నిశ్చయంగా, నా నమా'జ్, నా బలి (ఖుర్బానీ),[1] నా జీవితం మరియు నా మరణం, సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ కొరకే!

لَا شَرِيكَ لَهُ ۖ وَبِذَٰلِكَ أُمِرْتُ وَأَنَا أَوَّلُ الْمُسْلِمِينَ ﴿١٦٣﴾

163. "ఆయనకు ఎలాంటి భాగస్వామి (సాటి) లేడు. మరియు నేను ఇదేవిధంగా ఆదేశించబడ్డాను మరియు నేను అల్లాహ్‌కు విధేయుడ (ముస్లిం)ను అయిన వారిలో మొట్టమొదటి వాడను!"[2]

قُلْ أَغَيْرَ اللَّهِ أَبْغِي رَبًّا وَهُوَ رَبُّ كُلِّ شَيْءٍ ۚ وَلَا تَكْسِبُ كُلُّ نَفْسٍ إِلَّا عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۚ ثُمَّ إِلَىٰ رَبِّكُمْ مَرْجِعُكُمْ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ فِيهِ تَخْتَلِفُونَ ﴿١٦٤﴾

164. ఇలా అను: "ఏమీ? నేను అల్లాహ్‌ను వదలి ఇతరులను ప్రభువులుగా అర్థించాలా? ఆయనే ప్రతి దానికీ ప్రభువు! ప్రతివ్యక్తి తాను సంపాదించిందే అనుభవిస్తాడు. మరియు బరువు మోసేవాడు ఎవ్వడూ ఇతరుల బరువును మోయడు.[3] చివరకు మీరంతా మీ ప్రభువు వైపునకే మరలి పోవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు ఏ విషయాలను గురించి భేదాభిప్రాయాలు కలిగి ఉండేవారో వాటిని మీకు తెలియజేస్తాడు."

---

1. నుసుకున్: Ritual, బలి, ఉపహారం, అర్పణ, భక్తి మరియు ఆరాధన యొక్క ఇతర అన్నీ రూపాలకు కూడా వర్తిస్తుంది.

2. ఈ విధంగా ఎంతో మంది ప్రవక్తలు అన్నారు. "మేము ఇలాంటి వ'హీ ప్రవక్తలందరికీ పంపాము." అని అల్లాహ్ (సు.తా.) అన్నాడు. చూడండి, 21:25; నూ'హ్ ('అ.స.) ఇదే ప్రకటించారు,10:72; ఇబ్రాహీమ్ ('అ.స.) కూడా ఇలాగే అన్నారు, 2:131; ఇబ్రాహీమ్ మరియు య'అఖూబ్ 'అలైహిముస్సలాములు కూడా తమ సంతానంతో ఇదే విధంగా అన్నారు, 2:132; యూసుఫ్ ('అ.స.) ఇలాగే ప్రార్థించారు, 12:101; మూసా ('అ.స.) ఇలాగే తన జాతి వారితో అన్నారు, 10:84; మరియు 'ఈసా ('అ.స.) కూడా 'హవారియ్యూలతో ఇలాగే అన్నారు, 5:111.

3. అల్లాహ్ (సు.తా.) ప్రతి ఒక్కనికి అతని కర్మలకు తగిన ప్రతిఫలమిస్తాడు. మంచి చేసిన వానికి మంచి ఫలితం మరియు చెడు చేసిన వానికి దానికి తగిన శిక్ష. అల్లాహుతా'ఆలా ఒకని పాపభారాన్ని మరొకనిపై మోపడు. ఏ వ్యక్తి కూడా ఇతరుల పాపభారాన్ని మోయడు. ఏవ్యక్తిపై కూడా - అతడు ప్రవక్త అయినా సరే - ఇతరుల పాపభారం మోపబడదని అల్లాహ్ (సు.తా.) ఈ ఆయత్‌లో స్పష్టంగా తెలుపుతున్నాడు. అంటే మానవుల పాప భారాలను మోయటానికి 'ఈసా ('అ.స.) సిలువపై ఎక్కారనే క్రైస్తవుల అపోహను ఈ ఆయత్ ఖండిస్తోంది.

www.Quranpdf.blogspot.in

وَهُوَ ٱلَّذِى جَعَلَكُمْ خَلَٰٓئِفَ ٱلْأَرْضِ وَرَفَعَ بَعْضَكُمْ
فَوْقَ بَعْضٍ دَرَجَٰتٍ لِّيَبْلُوَكُمْ فِى مَآ ءَاتَىٰكُمْ إِنَّ رَبَّكَ
سَرِيعُ ٱلْعِقَابِ وَإِنَّهُۥ لَغَفُورٌ رَّحِيمٌۢ ١٦٥

165. మరియు ఆయనే మిమ్మల్ని భూమిమీద ఉత్తరాధికారులుగా నియమించి[1] - మీకిచ్చిన దానితో మిమ్మల్ని పరీక్షించటానికి - మీలో కొందరికి మరికొందరిపై ఉన్నత స్థానాన్ని ఇచ్చాడు. నిశ్చయంగా, నీ ప్రభువు శిక్షవిధించటంలో అతిశీఘ్రుడు, మరియు నిశ్చయంగా, ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (1/2)

1. చూడండి, 2:30 వ్యాఖ్యానం 1.

www.Quranpdf.blogspot.in

7. సూరహ్ అల్-అ'అరాఫ్

سُورَةُ الأَعْرَافِ

ఈ సూరహ్ మక్కా చివరి సంవత్సరంలో, సూరహ్ అల్-అన్'ఆమ్ (6) కంటే ముందు అవతరింపజేయబడింది. ఇందులో **206 ఆయతులున్నాయి.** దీనిపేరు **46, 48 ఆయత్**ల నుండి తీసుకోబడింది. అల్-అ'అరాఫ్ఫు, అంటే ఎత్తైన ప్రదేశాలు అని అర్థం. స్వర్గ-నరకాల మధ్య ఉన్న గోడ మీది స్థలాన్ని అల్-అ'అరాఫు అంటారు. ఈ సూరహ్‌లో ఆదమ్ మరియు అతని భార్య 'హవ్వా ('అలైహిమ్ స.)ల గాథ ఉంది (ఆయత్‌లు 19-25). నూ'హ్, హూద్, 'సాలి'హ్, లూ'త్ షు'ఐబ్ మరియు మూసా ('అలైహిమ్ స.)ల గాథలు కూడా ఉన్నాయి. మరియు చివరి ప్రవక్త ము'హమ్మద్ ('స'అస), కేవలం శుభవార్తలు ఇచ్చేవారు, హెచ్చరిక చేసేవారు, అల్లాహ్ (సు.తా.) యొక్క దాసులు మరియు అతనికి ('స'అస) ఏ విధమైన అగోచర జ్ఞానం గానీ, అప్రకృతిక, అద్భుత శక్తులు గానీ లేవు, అని ఆయత్ 188లో వివరించబడింది. ము'హమ్మద్ ('స'అస), అల్లాహుతా'ఆలాను మాత్రమే ఆరాధించటానికి ఎన్నడూ అహంభావం చూపలేదు, (ఆయత్ 206).

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓمٓصٓ ①

1. * అలిఫ్-లామ్-మీమ్-'సాద్!

كِتَٰبٌ أُنزِلَ إِلَيْكَ فَلَا يَكُن فِي صَدْرِكَ حَرَجٌ مِّنْهُ لِتُنذِرَ بِهِۦ وَذِكْرَىٰ لِلْمُؤْمِنِينَ ②

2. (ఓ ము'హమ్మద్!) ఈ గ్రంథం నీపై అవతరింపజేయబడింది. కావున దీనిని గురించి నీ హృదయంలో ఏవిధమైన సంకోచం ఉండనివ్వకు; ఇది నీవు (సన్మార్గం నుండి తప్పేవారికి) హెచ్చరిక చేయటానికి (అవతరింప జేయబడింది); మరియు ఇది విశ్వాసులకొక హితోపదేశం.

ٱتَّبِعُوا۟ مَآ أُنزِلَ إِلَيْكُم مِّن رَّبِّكُمْ وَلَا تَتَّبِعُوا۟ مِن دُونِهِۦٓ أَوْلِيَآءَ قَلِيلًا مَّا تَذَكَّرُونَ ③

3. (ప్రజలారా!) మీ ప్రభువు తరఫునుండి మీ కొరకు అవతరింపజేయబడిన దానిని (ఈ ఖుర్ఆన్‌ను) అనుసరించండి. మరియు ఆయన (అల్లాహ్)ను కాదని ఇతర స్నేహితులను (సహాయకులను) అనుసరించకండి. మీరు ఎంతో తక్కువగా ఈ హితబోధను స్వీకరిస్తున్నారు!

وَكَم مِّن قَرْيَةٍ أَهْلَكْنَٰهَا فَجَآءَهَا بَأْسُنَا بَيَٰتًا

4. మరియు మేము ఎన్నో నగరాలను (వాటి నేరాలకు గాను) నాశనం చేశాము. వారిపై,

www.Quranpdf.blogspot.in

أَوۡ هُمۡ قَآئِلُونَ ۝

మా శిక్ష (అకస్మాత్తుగా రాత్రివేళలో గానీ, లేదా మధ్యాహ్నం వారు విశ్రాంతి తీసుకునే సమయంలో గానీ వచ్చిపడింది.

فَمَا كَانَ دَعۡوَىٰهُمۡ إِذۡ جَآءَهُم بَأۡسُنَآ إِلَّآ أَن قَالُوٓاْ إِنَّا كُنَّا ظَٰلِمِينَ ۝

5. వారిపై మా శిక్ష పడినప్పుడు వారి రోదన: "నిశ్చయంగా, మేము అపరాధులుగా ఉండేవారం!" అని అనడం తప్ప మరేమీ లేకుండింది.[1]

فَلَنَسۡـَٔلَنَّ ٱلَّذِينَ أُرۡسِلَ إِلَيۡهِمۡ وَلَنَسۡـَٔلَنَّ ٱلۡمُرۡسَلِينَ ۝

6. కావున మేము ఎవరివద్దకు మా సందేశాన్ని (ప్రవక్తను) పంపామో, వారిని తప్పక ప్రశ్నిస్తాము. మరియు నిశ్చయంగా, ప్రవక్తలను కూడా ప్రశ్నిస్తాము.[2]

فَلَنَقُصَّنَّ عَلَيۡهِم بِعِلۡمٖۖ وَمَا كُنَّا غَآئِبِينَ ۝

7. అప్పుడు (జరిగిందంతా) వారికి పూర్తి జ్ఞానంతో వివరిస్తాము. ఎందుకంటే మేము (ఎక్కడనూ, ఎప్పుడునూ) లేకుండాలేము.[3]

وَٱلۡوَزۡنُ يَوۡمَئِذٍ ٱلۡحَقُّۚ فَمَن ثَقُلَتۡ مَوَٰزِينُهُۥ فَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡمُفۡلِحُونَ ۝

8. మరియు ఆ రోజు (కర్మల) తూకం న్యాయంగా జరుగుతుంది. కావున ఎవరి తూనికలు బరువుగా ఉంటాయో అలాంటి వారే సఫలీకృతులు.[4]

وَمَنۡ خَفَّتۡ مَوَٰزِينُهُۥ فَأُوْلَٰٓئِكَ ٱلَّذِينَ خَسِرُوٓاْ أَنفُسَهُم بِمَا كَانُواْ بِـَٔايَٰتِنَا يَظۡلِمُونَ ۝

9. మరియు ఎవరి తూనికలు తేలికగా ఉంటాయో, అలాంటి వారే తమను తాము నష్టానికి గురిచేసుకున్నవారు.[5] ఎందుకంటే, వారు మా సూచనలను దుర్మార్గంతో తిరస్కరిస్తూ ఉండేవారు.

وَلَقَدۡ مَكَّنَّٰكُمۡ فِي ٱلۡأَرۡضِ وَجَعَلۡنَا لَكُمۡ فِيهَا

10. మరియు వాస్తవానికి మేము మిమ్మల్ని భూమిలో స్థిరపరచాము మరియు అందులో

1. కాని అప్పుడది వారికి ఏ విధంగాను పనికిరాదు. చూడండి, 40:85.

2. చూడండి, 5:109.

3. అంటే అల్లాహ్ (సు.తా.)కు ప్రతి ప్రత్యక్ష-పరోక్ష, గోచర-అగోచర, విషయాల జ్ఞానం ఉంది. అల్లాహుతా'ఆలా తన జ్ఞానంతో ప్రతిచోట ఉంటాడు.

4. చూడండి, 101:6-7 మరియు 'స. బు'ఖారీ, పు. 9, 'హ. 652.

5. చూడండి, 101:8-11.

www.Quranpdf.blogspot.in

مَعَايِشَ قَلِيلًا مَّا تَشْكُرُونَ ﴿١٠﴾

మీకు జీవన వసతులను కల్పించాము. (అయినా) మీరు కృతజ్ఞత చూపేది చాలా తక్కువ.

وَلَقَدْ خَلَقْنَاكُمْ ثُمَّ صَوَّرْنَاكُمْ ثُمَّ قُلْنَا لِلْمَلَائِكَةِ اسْجُدُوا لِآدَمَ فَسَجَدُوا إِلَّا إِبْلِيسَ لَمْ يَكُن مِّنَ السَّاجِدِينَ ﴿١١﴾

11. మరియు వాస్తవానికి మేము మిమ్మల్ని సృష్టించాము, పిదప మీ రూపాన్ని తీర్చిదిద్దాము. ఆ పిదప దైవదూతలను: "మీరు ఆదమ్‌కు సాష్టాంగం (సజ్దా) చేయండి!" అని ఆదేశించగా, ఒక్క ఇబ్లీస్ తప్ప అందరూ సాష్టాంగం (సజ్దా) చేశారు, అతడు సాష్టాంగం చేసేవారిలో చేరలేదు.[1]

قَالَ مَا مَنَعَكَ أَلَّا تَسْجُدَ إِذْ أَمَرْتُكَ ۖ قَالَ أَنَا خَيْرٌ مِّنْهُ خَلَقْتَنِي مِن نَّارٍ وَخَلَقْتَهُ مِن طِينٍ ﴿١٢﴾

12. (అప్పుడు అల్లాహ్) అన్నాడు: "(ఓ ఇబ్లీస్!) నేను ఆజ్ఞాపించినప్పటికీ, సాష్టాంగం చేయకుండా నిన్ను ఆపింది ఏమిటీ?" దానికి (ఇబ్లీస్): "నేను అతనికంటే శ్రేష్ఠుడను. నీవు నన్ను అగ్నితో సృష్టించావు మరియు అతనిని నీవు మట్టితో సృష్టించావు." అని జవాబిచ్చాడు.[2]

قَالَ فَاهْبِطْ مِنْهَا فَمَا يَكُونُ لَكَ أَن تَتَكَبَّرَ فِيهَا فَاخْرُجْ إِنَّكَ مِنَ الصَّاغِرِينَ ﴿١٣﴾

13. (అప్పుడు అల్లాహ్) ఆజ్ఞాపించాడు: "నీవిక్కడినుండి దిగిపో! ఇక్కడ గర్వపడటం నీకు తగదు, కావున వెళ్ళిపో! నిశ్చయంగా, నీవు నీచులలో చేరావు!"

قَالَ أَنظِرْنِي إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿١٤﴾

14. (ఇబ్లీస్) ఇలా వేడుకున్నాడు: "వారు తిరిగిలేపబడే (పునరుత్థాన) దినంవరకు నాకు వ్యవధినివ్వు!"

قَالَ إِنَّكَ مِنَ الْمُنظَرِينَ ﴿١٥﴾

15. (అల్లాహ్) సెలవిచ్చాడు: "నిశ్చయంగా నీకు వ్యవధి ఇవ్వబడుతోంది!"

قَالَ فَبِمَا أَغْوَيْتَنِي لَأَقْعُدَنَّ لَهُمْ صِرَاطَكَ الْمُسْتَقِيمَ ﴿١٦﴾

16. (దానికి ఇబ్లీస్) అన్నాడు: "నీవు నన్ను మార్గభ్రష్టత్వంలో వేసినట్లు, నేను కూడా వారికొరకు నీ ఋజుమార్గంపై మాటువేసి కూర్చుంటాను!

---

1. చూడండి, 2:30-34.

2. చూడండి, 18:50, 38:76. అతడు (ఇబ్లీస్) జిన్నాతులలోని వాడు.

www.Quranpdf.blogspot.in

ثُمَّ لَآتِيَنَّهُم مِّنْ بَيْنِ أَيْدِيهِمْ وَمِنْ خَلْفِهِمْ وَعَنْ أَيْمَانِهِمْ وَعَن شَمَآئِلِهِمْ ۖ وَلَا تَجِدُ أَكْثَرَهُمْ شَاكِرِينَ ﴿١٧﴾

17. "తరువాత నేను వారి ముందునుండి, వారి వెనుకనుండి వారి కుడివైపునుండి మరియు వారి ఎడమ వైపునుండి, వారి వైపుకు వస్తూ ఉంటాను. మరియు వారిలో అనేకులను నీవు కృతజ్ఞులుగా పొందవు!"[1]

قَالَ اخْرُجْ مِنْهَا مَذْءُومًا مَّدْحُورًا ۖ لَّمَن تَبِعَكَ مِنْهُمْ لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنكُمْ أَجْمَعِينَ ﴿١٨﴾

18. (అల్లాహ్) జవాబిచ్చాడు: "నీవిక్కడి నుండి అవమానింపబడి, బహిష్కృతుడవై వెళ్ళిపో! వారిలో ఎవరైతే నిన్ను అనుసరిస్తారో! అలాంటి మీ వారి అందరితో నిశ్చయంగా, నేను నరకాన్ని నింపుతాను."

وَيَا آدَمُ اسْكُنْ أَنتَ وَزَوْجُكَ الْجَنَّةَ فَكُلَا مِنْ حَيْثُ شِئْتُمَا وَلَا تَقْرَبَا هَٰذِهِ الشَّجَرَةَ فَتَكُونَا مِنَ الظَّالِمِينَ ﴿١٩﴾

19. మరియు: "ఓ ఆదమ్! నీవు మరియు నీ భార్య ఈ స్వర్గంలో ఉండండి. మరియు మీరిద్దరూ మీ ఇచ్ఛానుసారంగా దీనిలోని (ఫలాలను) తినండి, కాని ఈ వృక్షాన్ని సమీపించకండి![2] అలా చేస్తే మీరు దుర్మార్గులలో చేరిపోతారు."

فَوَسْوَسَ لَهُمَا الشَّيْطَانُ لِيُبْدِيَ لَهُمَا مَا وُورِيَ عَنْهُمَا مِن سَوْآتِهِمَا وَقَالَ مَا نَهَاكُمَا رَبُّكُمَا عَنْ هَٰذِهِ الشَّجَرَةِ إِلَّا أَن تَكُونَا مَلَكَيْنِ أَوْ تَكُونَا مِنَ الْخَالِدِينَ ﴿٢٠﴾

20. ఆ పిదప షైతాన్ వారిద్దరి చూపులకు మరుగుగా ఉన్న వారిద్దరి మర్మాంగాలను వారికి బహిర్గతం చేయటానికి, రహస్యంగా వారి చెవులలో అన్నాడు: "మీరిద్దరూ దైవదూతలు అయిపోతారని, లేదా మీరిద్దరూ శాశ్వత జీవితాన్ని పొందుతారని మీ ప్రభువు, మీ ఇద్దరినీ ఈ వృక్షం నుండి నివారించాడు!"[3]

وَقَاسَمَهُمَا إِنِّي لَكُمَا لَمِنَ النَّاصِحِينَ ﴿٢١﴾

21. మరియు (షైతాన్) వారిద్దరితో ప్రమాణం చేస్తూ పలికాడు: "నిశ్చయంగా, నేను మీ ఇద్దరి శ్రేయోభిలాషిని!"

فَدَلَّاهُمَا بِغُرُورٍ ۚ فَلَمَّا ذَاقَا الشَّجَرَةَ بَدَتْ لَهُمَا سَوْآتُهُمَا

22. ఈ విధంగా వారిద్దరిని మోసపుచ్చి, తన (పన్నుగడ) వైపునకు త్రిప్పుకున్నాడు.

---

1. చూడండి, 34:20.
2. చూడండి, 2:35-36.
3. చూడండి, 20:120.

www.Quranpdf.blogspot.in

وَطَفِقَا يَخْصِفَانِ عَلَيْهِمَا مِن وَرَقِ الْجَنَّةِ ۖ وَنَادَاهُمَا رَبُّهُمَا أَلَمْ أَنْهَكُمَا عَن تِلْكُمَا الشَّجَرَةِ وَأَقُل لَّكُمَا إِنَّ الشَّيْطَانَ لَكُمَا عَدُوٌّ مُّبِينٌ ﴿٢٢﴾

వారిద్దరూ ఆ వృక్ష(ఫల)మును రుచిచూడగానే వారిద్దరి మర్మాంగాలు వారికి బహిర్గతమయ్యాయి. అప్పుడు వారు తమ (శరీరాల)పై స్వర్గపు ఆకులను కప్పుకో సాగారు. మరియు వారి ప్రభువు వారిద్దరినీ పిలిచి అన్నాడు: "ఏమి? నేను మీ ఇద్దరినీ ఈ చెట్టువద్దకు పోవద్దని నివారించలేదా? మరియు నిశ్చయంగా, షైతాన్ మీ ఇద్దరి యొక్క బహిరంగ శత్రువని చెప్పలేదా?"

قَالَا رَبَّنَا ظَلَمْنَا أَنفُسَنَا وَإِن لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُونَنَّ مِنَ الْخَاسِرِينَ ﴿٢٣﴾

23. వారిద్దరూ ఇలా విన్నవించుకున్నారు: "ఓ మా ప్రభూ! మాకు మేము అన్యాయం చేసుకున్నాము. మరియు నీవు మమ్మల్ని కరుణించకపోతే! మమ్మల్ని క్షమించకపోతే! నిశ్చయంగా, మేము నాశనమైపోయే వారమవుతాము."[1]

قَالَ اهْبِطُوا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۖ وَلَكُمْ فِي الْأَرْضِ مُسْتَقَرٌّ وَمَتَاعٌ إِلَىٰ حِينٍ ﴿٢٤﴾

24. (అల్లాహ్) అన్నాడు: "మీరందరు దిగిపొండి! మీరు ఒకరికొకరు శత్రువులు అవుతారు. మరియు మీరందరికీ ఒక నిర్ణీతకాలం వరకు భూమిలో నివాసం మరియు జీవనోపాధి ఉంటాయి."

قَالَ فِيهَا تَحْيَوْنَ وَفِيهَا تَمُوتُونَ وَمِنْهَا تُخْرَجُونَ ﴿٢٥﴾

25. ఇంకా ఇలా అన్నాడు: "మీరందరూ అందులోనే జీవిస్తారు మరియు అందులోనే మరణిస్తారు మరియు దానినుండే మరల లేప(పునరుత్థరింప)బడతారు."

يَا بَنِي آدَمَ قَدْ أَنزَلْنَا عَلَيْكُمْ لِبَاسًا يُوَارِي سَوْآتِكُمْ وَرِيشًا ۖ وَلِبَاسُ التَّقْوَىٰ ذَٰلِكَ خَيْرٌ ۚ ذَٰلِكَ مِنْ آيَاتِ اللَّهِ لَعَلَّهُمْ يَذَّكَّرُونَ ﴿٢٦﴾

26. ఓ ఆదమ్ సంతానమా! వాస్తవానికి మేము మీ కొరకు వస్త్రాలను కల్పించాము, అవి మీ మర్మాంగాలను కప్పుతాయి మరియు మీకు అలంకారమిస్తాయి. మరియు దైవభీతియే అన్నిటికంటే శ్రేష్ఠమైన వస్త్రం. ఇవి అల్లాహ్ సూచనలలో కొన్ని; బహుశా వారు గుణపాఠం

1. చూడండి, 2:37.

www.Quranpdf.blogspot.in

నేర్చుకుంటారేమోనని, (వీటిని వినిపిస్తున్నాము).

يَٰبَنِيٓ ءَادَمَ لَا يَفْتِنَنَّكُمُ ٱلشَّيْطَٰنُ كَمَآ أَخْرَجَ أَبَوَيْكُم مِّنَ ٱلْجَنَّةِ يَنزِعُ عَنْهُمَا لِبَاسَهُمَا لِيُرِيَهُمَا سَوْءَٰتِهِمَآ ۗ إِنَّهُۥ يَرَىٰكُمْ هُوَ وَقَبِيلُهُۥ مِنْ حَيْثُ لَا تَرَوْنَهُمْ ۗ إِنَّا جَعَلْنَا ٱلشَّيَٰطِينَ أَوْلِيَآءَ لِلَّذِينَ لَا يُؤْمِنُونَ ﴿٢٧﴾

27. ఓ ఆదమ్ సంతానమా! షైతాను మీ తల్లిదండ్రుల నుండి (స్వర్గ) వస్త్రాలను తొలగించి, వారి మర్మాంగాలను వారికి కనబడేటట్లు చేసి, వారిని స్వర్గంనుండి వెడలగొట్టినట్లు మిమ్మల్ని కూడా ఆపద (ఫిత్న)కు గురిచేయకూడదు. నిశ్చయంగా, వాడు మరియు వాని సంతతివారు మిమ్మల్ని కనిపెట్టుకొని ఉన్నారు. కాని, మీరు వారిని చూడలేరు. నిశ్చయంగా, మేము షై'తానులను, విశ్వసించని వారికి స్నేహితులుగా చేశాము.

وَإِذَا فَعَلُوا۟ فَٰحِشَةً قَالُوا۟ وَجَدْنَا عَلَيْهَآ ءَابَآءَنَا وَٱللَّهُ أَمَرَنَا بِهَا ۗ قُلْ إِنَّ ٱللَّهَ لَا يَأْمُرُ بِٱلْفَحْشَآءِ ۖ أَتَقُولُونَ عَلَى ٱللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٢٨﴾

28. మరియు వారు (అవిశ్వాసులు), ఏదైనా అశ్లీలమైన పని చేసినపుడు ఇలా అంటారు: "మేము మా తండ్రితాతలను ఈ పద్ధతినే అవలంబిస్తూ ఉండగా చూశాము. మరియు అలా చేయమని అల్లాహ్‌యే మమ్మల్ని ఆదేశించాడు." వారితో అను: "నిశ్చయంగా, అల్లాహ్ అశ్లీలమైన పనులు చేయమని ఎన్నడూ ఆదేశించడు. ఏమీ? మీకు తెలియని విషయాన్ని గురించి అల్లాహ్‌పై నిందలు వేస్తున్నారా?"

قُلْ أَمَرَ رَبِّى بِٱلْقِسْطِ ۖ وَأَقِيمُوا۟ وُجُوهَكُمْ عِندَ كُلِّ مَسْجِدٍ وَٱدْعُوهُ مُخْلِصِينَ لَهُ ٱلدِّينَ ۚ كَمَا بَدَأَكُمْ تَعُودُونَ ﴿٢٩﴾

29. (ఓ ము'హమ్మద్! వారితో) ఇలాఅను: "నా ప్రభువు న్యాయాన్ని పాటించమని ఆదేశించాడు. మరియు మీరు ప్రతి మస్జిద్ (నమా'జ్)లో మీ ముఖాలను సరిగ్గా (ఆయన వైపునకే)[1] మరల్చుకొని నమా'జ్‌ను పూర్తి శ్రద్ధతో నిర్వహించండి మరియు ధర్మాన్ని/ఆరాధనను (దీన్‌ను) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకొని ఆయనను మాత్రమే ప్రార్థించండి." ఆయన మిమ్మల్ని మొదట

---

1. అంటే మీరు మీ ముఖాలను ఖిబ్లా వైపునకే మరల్చి మీ ఆరాధనను కేవలం అల్లాహ్ (సు.తా.) కొరకే ప్రత్యేకించుకోండి.

www.Quranpdf.blogspot.in

సృష్టించినట్లు మీరు తిరిగి సృష్టించబడతారు.

فَرِيقًا هَدَىٰ وَفَرِيقًا حَقَّ عَلَيْهِمُ الضَّلَٰلَةُ ۗ إِنَّهُمُ اتَّخَذُوا الشَّيَٰطِينَ أَوْلِيَآءَ مِن دُونِ اللَّهِ وَيَحْسَبُونَ أَنَّهُم مُّهْتَدُونَ ۝٣٠

30. మీలో కొందరికి ఆయన సన్మార్గం చూపించాడు. మరికొందరు మార్గ భ్రష్టత్వానికి గురయ్యారు. ఎందుకంటే వాస్తవానికి వారు అల్లాహ్‌ను వదలి షై'తానులను తమ స్నేహితులుగా చేసుకున్నారు మరియు నిశ్చయంగా, తామే సన్మార్గంపై ఉన్నామని భ్రమలో ఉన్నారు.(5/8)

يَٰبَنِىٓ ءَادَمَ خُذُوا زِينَتَكُمْ عِندَ كُلِّ مَسْجِدٍ وَكُلُوا وَاشْرَبُوا وَلَا تُسْرِفُوٓا ۚ إِنَّهُۥ لَا يُحِبُّ الْمُسْرِفِينَ ۝٣١

31. * ఓ ఆదమ్ సంతానమా ప్రతి మస్జిద్ (నమా'జ్)లో మీ వస్త్రాలంకరణ పట్ల శ్రద్ధవహించండి.[1] తినండి త్రాగండి, కాని మితిమీరకండి. నిశ్చయంగా, ఆయన (అల్లాహ్) మితిమీరేవారిని ప్రేమించడు.

قُلْ مَنْ حَرَّمَ زِينَةَ اللَّهِ الَّتِىٓ أَخْرَجَ لِعِبَادِهِۦ وَالطَّيِّبَٰتِ مِنَ الرِّزْقِ ۚ قُلْ هِىَ لِلَّذِينَ ءَامَنُوا فِى الْحَيَوٰةِ الدُّنْيَا خَالِصَةً يَوْمَ الْقِيَٰمَةِ ۗ كَذَٰلِكَ نُفَصِّلُ الْءَايَٰتِ لِقَوْمٍ يَعْلَمُونَ ۝٣٢

32. ఇలా అను: "అల్లాహ్ తనదాసుల కొరకు సృష్టించిన వస్త్రాలంకరణను మరియు మంచి జీవనోపాధిని నిషేధించేవాడెవడు?" (ఇంకా) ఇలా అను: "ఇవి ఇహలోక జీవితంలో విశ్వాసుల కొరకే; పునరుత్థాన దినమున ప్రత్యేకంగా వారి కొరకు మాత్రమే గలవు.[2] ఈ విధంగా మేము మా సూచనలను జ్ఞానం గలవారికి స్పష్టంగా వివరిస్తున్నాము."

قُلْ إِنَّمَا حَرَّمَ رَبِّىَ الْفَوَٰحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ وَالْإِثْمَ وَالْبَغْىَ بِغَيْرِ الْحَقِّ وَأَن تُشْرِكُوا بِاللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِۦ سُلْطَٰنًا وَأَن تَقُولُوا عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ۝٣٣

33. ఇలా అను: "నా ప్రభువు బహిరంగంగా గానీ, లేదా రహస్యంగా గానీ, అశ్లీల (అసహ్యాకర)మైన కార్యాలను, పాప కార్యాలను చేయటాన్ని మరియు అన్యాయం దౌర్జన్యం చేయటాన్ని మరియు ఆయన (అల్లాహ్) అవతరింపజేసిన ప్రమాణం ఏదీ లేనిదే

---

1. నమా'జ్, 'తవాఫ్, చేసేటప్పుడు బట్టలు ధరించటం విధి. ఇంకా (చూడండి, స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం.1, 'హదీస్' నెం. 368) ఇస్లాంకు ముందు ముష్రికులు, క'అబహ్ 'తవాఫ్ బట్టలు ధరించకుండా చేసేవారు. ఇస్లాం దానిని నిషేధించింది. చూడండి, 'స.బు'ఖారీ, పు.1, 'హ.368.

2. చూడండి, 7:50-51.

www.Quranpdf.blogspot.in

ఇతరులను అల్లాహ్‌కు సాటి (భాగ స్వాములుగా) కల్పించటాన్ని మరియు మీకు జ్ఞానం లేనిదే ఏ విషయాన్ని అయినా అల్లాహ్‌పై మోపటాన్ని నిషేధించివున్నాడు.''

وَلِكُلِّ أُمَّةٍ أَجَلٌ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لَا يَسْتَأْخِرُونَ سَاعَةً وَلَا يَسْتَقْدِمُونَ ﴿٣٤﴾

34. మరియు ప్రతి సమాజానికి ఒక గడువు నియమింపబడి ఉంది. కావున ఆ గడువు వచ్చినపుడు, వారు ఒక ఘడియ వెనుక గానీ మరియు ముందు గానీ కాలేరు.

يَا بَنِي آدَمَ إِمَّا يَأْتِيَنَّكُمْ رُسُلٌ مِنْكُمْ يَقُصُّونَ عَلَيْكُمْ آيَاتِي فَمَنِ اتَّقَى وَأَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٣٥﴾

35. ఓ ఆదమ్ సంతానమా! మీలోనుంచే మీ వద్దకు నా సూచనలను వినిపించే ప్రవక్తలు వచ్చినపుడు, ఎవరైతే దైవభీతి కలిగివుండి తమను తాము సరిదిద్దుకుంటారో, అలాంటి వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَاسْتَكْبَرُوا عَنْهَا أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٣٦﴾

36. కాని ఎవరైతే మా సూచనలను అసత్యాలని నిరాకరించి, వాటియెడల దురహంకారం చూపుతారో, అలాంటి వారు నరకాగ్ని వాసులవుతారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

فَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ بِآيَاتِهِ ۚ أُولَٰئِكَ يَنَالُهُمْ نَصِيبُهُمْ مِنَ الْكِتَابِ ۖ حَتَّىٰ إِذَا جَاءَتْهُمْ رُسُلُنَا يَتَوَفَّوْنَهُمْ قَالُوا أَيْنَ مَا كُنْتُمْ تَدْعُونَ مِنْ دُونِ اللَّهِ ۖ قَالُوا ضَلُّوا عَنَّا وَشَهِدُوا عَلَىٰ أَنْفُسِهِمْ أَنَّهُمْ كَانُوا كَافِرِينَ ﴿٣٧﴾

37. ఇక అల్లాహ్‌పై అసత్యాలు కల్పించే వానికంటే; లేదా ఆయన సూచనలను అసత్యాలని తిరస్కరించే వానికంటే మించిన దుర్మార్గుడెవడు? అలాంటి వారు తమ విధివ్రాత ప్రకారం తమ భాగ్యాన్ని పొందుతారు.[1] తుదకు మేము పంపే దైవదూతలు వారి ప్రాణాలు తీయటానికి వారి వద్దకు వచ్చి: ''మీరు అల్లాహ్‌ను వదలి ప్రార్థించే ఆ (దైవాలు) ఇపుడు ఎక్కడ ఉన్నారు?'' అని అడుగుతారు. వారిలా జవాబిస్తారు: ''వారు మమ్మల్ని వదిలి

---

1. దీనిని వివిధరకాలుగా బోధించారు. ఒక అర్థం వయస్సు మరియు జీవనోపాధి ఉన్నాయి. దీనికి సంబంధించిన ఆయత్‌కు చూడండి, 10:69-70.

www.Quranpdf.blogspot.in

"పోయారు." మరియు ఈ విధంగా వారు: "మేము నిజంగానే సత్యతిరస్కారులమై ఉండేవారము." అని, తమకు వ్యతిరేకంగా తామే సాక్ష్యమిచ్చుకుంటారు.

قَالَ ادْخُلُوا فِي أُمَمٍ قَدْ خَلَتْ مِن قَبْلِكُم مِّنَ الْجِنِّ
وَالْإِنسِ فِي النَّارِ ۖ كُلَّمَا دَخَلَتْ أُمَّةٌ لَّعَنَتْ أُخْتَهَا ۖ
حَتَّىٰ إِذَا ادَّارَكُوا فِيهَا جَمِيعًا قَالَتْ أُخْرَاهُمْ
لِأُولَاهُمْ رَبَّنَا هَٰؤُلَاءِ أَضَلُّونَا فَآتِهِمْ عَذَابًا ضِعْفًا
مِّنَ النَّارِ ۖ قَالَ لِكُلٍّ ضِعْفٌ وَلَٰكِن لَّا تَعْلَمُونَ ﴿٣٨﴾

38. (అల్లాహ్) అంటాడు: "మీకు పూర్వం గతించిన జిన్నాతుల మరియు మానవుల సమాజాలు పోయి చేరిన ఆ నరకాగ్నిలోకి ప్రవేశించండి." ప్రతిసమాజం (నరకంలో) ప్రవేశించినపుడు తన పూర్వపు (సమాజాన్ని) శపిస్తుంది. తుదకు వారంతా అక్కడ చేరిన పిదప, తరువాత వచ్చిన వారు తమకంటే ముందు వచ్చిన వారిని గురించి: "ఓ మా ప్రభూ! వీరే మమ్మల్ని మార్గభ్రష్టులుగా చేసినవారు, కావున వీరికి రెట్టింపు నరకాగ్ని శిక్ష విధించు!" అని అంటారు.[1] దానికి (అల్లాహ్): "ప్రతి వాడికి రెట్టింపు (శిక్ష) విధించబడుతుంది,[2] కాని మీరది తెలుసు కోలేరు!" అని అంటాడు.

وَقَالَتْ أُولَاهُمْ لِأُخْرَاهُمْ فَمَا كَانَ لَكُمْ عَلَيْنَا
مِن فَضْلٍ فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنتُمْ
تَكْسِبُونَ ﴿٣٩﴾

39. మరియు అప్పుడు మొదటి వారు తరువాత వచ్చిన వారితో: "మీకు మాపై ఎలాంటి ఆధిక్యత లేదు కావున మీరు కూడా మీ కర్మలకు బదులుగా శిక్షను చవిచూడండి!" అని అంటారు.

إِنَّ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَاسْتَكْبَرُوا عَنْهَا لَا
تُفَتَّحُ لَهُمْ أَبْوَابُ السَّمَاءِ وَلَا يَدْخُلُونَ الْجَنَّةَ
حَتَّىٰ يَلِجَ الْجَمَلُ فِي سَمِّ الْخِيَاطِ ۚ وَكَذَٰلِكَ نَجْزِي
الْمُجْرِمِينَ ﴿٤٠﴾

40. నిశ్చయంగా, మా సూచనలను అబద్ధాలని తిరస్కరించినవారి కొరకు మరియు వాటిపట్ల దురహంకారం చూపిన వారికొరకు, ఆకాశద్వారాలు ఏ మాత్రం తెరువబడవు. మరియు ఒంటె సూదిబెజ్జంలో నుండి దూరిపోగలిగే వరకు వారు స్వర్గంలో

---

1. చూడండి, 33:67-68 మరియు 16:25.

2. చూడండి, 34:31-32.

www.Quranpdf.blogspot.in

ప్రవేశించజాలరు. మరియు ఈ విధంగా మేము అపరాధులకు ప్రతిఫలమిస్తాము.

لَهُم مِّن جَهَنَّمَ مِهَادٌ وَمِن فَوْقِهِمْ غَوَاشٍ ۚ وَكَذَٰلِكَ نَجْزِي الظَّالِمِينَ ﴿٤١﴾

41. నరకమే వారి పాన్పు మరియు వారి దుప్పటి అవుతుంది. మరియు ఈ విధంగా మేము దుర్మార్గులకు ప్రతిఫలమిస్తాము.

وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا أُولَٰئِكَ أَصْحَابُ الْجَنَّةِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٤٢﴾

42. కాని, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో! అలాంటి వ్యక్తికి, మేము అతని శక్తికి మించిన భారంవేయము. ఇటువంటి వారే స్వర్గవాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

وَنَزَعْنَا مَا فِي صُدُورِهِم مِّنْ غِلٍّ تَجْرِي مِن تَحْتِهِمُ الْأَنْهَارُ ۖ وَقَالُوا الْحَمْدُ لِلَّهِ الَّذِي هَدَانَا لِهَٰذَا وَمَا كُنَّا لِنَهْتَدِيَ لَوْلَا أَنْ هَدَانَا اللَّهُ ۖ لَقَدْ جَاءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ ۖ وَنُودُوا أَن تِلْكُمُ الْجَنَّةُ أُورِثْتُمُوهَا بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٤٣﴾

43. మరియు మేము వారి హృదయాల నుండి పరస్పర ద్వేషభావాలను తొలగిస్తాము. వారి క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. మరియు వారు ఇలా అంటారు: "మాకు ఇక్కడికి చేరటానికి సన్మార్గం చూపిన అల్లాహ్ యే సర్వస్తోత్రాలకు అర్హుడు. అల్లాహ్ మాకు ఈ సన్మార్గం చూపకపోతే మేము సన్మార్గం పొంది ఉండేవారం కాదు. మా ప్రభువు పంపిన ప్రవక్తలు వాస్తవంగా సత్యాన్నే తీసుకువచ్చారు!" అపుడు వారికి ఒక వాణి వినబడుతుంది: "మీరు చేస్తూ ఉండిన సత్కార్యాలకు ఫలితంగా, మీరు వారసులుగా చేయబడిన స్వర్గం ఇదే!"

وَنَادَىٰ أَصْحَابُ الْجَنَّةِ أَصْحَابَ النَّارِ أَن قَدْ وَجَدْنَا مَا وَعَدَنَا رَبُّنَا حَقًّا فَهَلْ وَجَدتُّم مَّا وَعَدَ رَبُّكُمْ حَقًّا ۖ قَالُوا نَعَمْ ۚ فَأَذَّنَ مُؤَذِّنٌ بَيْنَهُمْ أَن لَّعْنَةُ اللَّهِ عَلَى الظَّالِمِينَ ﴿٤٤﴾

44. మరియు స్వర్గవాసులు, నరక వాసులను ఉద్దేశించి ఇలా అంటారు: "మా ప్రభువు మాకు చేసిన వాగ్దానాన్ని మేము వాస్తవంగా, సత్యమైనదిగా పొందాము. ఏమీ? మీరు కూడా మీ ప్రభువు చేసిన వాగ్దానాన్ని సత్యమైనదిగా పొందారా?" వారు జవాబిస్తారు: "అవును!" అప్పుడు ప్రకటించే వాడొకడు వారి మధ్య ఇలా ప్రకటిస్తాడు: "దుర్మార్గులపై అల్లాహ్ శాపం (బహిష్కారం) ఉంది!"

www.Quranpdf.blogspot.in

45. ఎవరైతే (ప్రజలను) అల్లాహ్ మార్గం నుండి నిరోధిస్తారో మరియు అది తప్పు మార్గమని చూపగోరుతారో! అలాంటి వారే పరలోక జీవితాన్ని తిరస్కరించిన వారు.

ٱلَّذِينَ يَصُدُّونَ عَن سَبِيلِ ٱللَّهِ وَيَبْغُونَهَا عِوَجًا وَهُم بِٱلْءَاخِرَةِ كَٰفِرُونَ ﴿٤٥﴾

46. మరియు ఆ ఉభయవర్గాల మధ్య ఒక అడ్డుతెర ఉంటుంది.[1] దాని ఎత్తైన ప్రదేశాల మీద కొందరు ప్రజలుంటారు.[2] వారు ప్రతి ఒక్కరినీ వారి గుర్తులను బట్టి తెలుసుకుంటారు. వారు స్వర్గవాసులను పిలిచి: "మీకు శాంతి కలుగు గాక (సలాం)!" అని అంటారు. వారు ఇంకా స్వర్గంలో ప్రవేశించ లేదు, కాని దానిని ఆశిస్తున్నారు. (3/4)

وَبَيْنَهُمَا حِجَابٌ وَعَلَى ٱلْأَعْرَافِ رِجَالٌ يَعْرِفُونَ كُلًّا بِسِيمَىٰهُمْ وَنَادَوْا۟ أَصْحَٰبَ ٱلْجَنَّةِ أَن سَلَٰمٌ عَلَيْكُمْ لَمْ يَدْخُلُوهَا وَهُمْ يَطْمَعُونَ ﴿٤٦﴾

47. * మరియు వారి దృష్టి నరకవాసుల వైపునకు మళ్ళించబడినపుడు వారు ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మమ్మల్ని ఈ దుర్మార్గులతో చేర్చకు!"

وَإِذَا صُرِفَتْ أَبْصَٰرُهُمْ تِلْقَآءَ أَصْحَٰبِ ٱلنَّارِ قَالُوا۟ رَبَّنَا لَا تَجْعَلْنَا مَعَ ٱلْقَوْمِ ٱلظَّٰلِمِينَ ﴿٤٧﴾

48. మరియు ఎత్తైన ప్రదేశాలపై ఉన్న వారు వారిని (నరకవాసులను) వారి గుర్తుల ద్వారా గుర్తించి వారితో అంటారు: "మీరు కూడబెట్టిన ఆస్తిపాస్తులు మరియు మీ దురహంకారాలు, మీకు ఏమైనా లాభం చేకూర్చాయా?

وَنَادَىٰٓ أَصْحَٰبُ ٱلْأَعْرَافِ رِجَالًا يَعْرِفُونَهُم بِسِيمَىٰهُمْ قَالُوا۟ مَآ أَغْنَىٰ عَنكُمْ جَمْعُكُمْ وَمَا كُنتُمْ تَسْتَكْبِرُونَ ﴿٤٨﴾

49. " 'వీరికి, అల్లాహ్ తన కారుణ్యాన్ని ఏమాత్రం ప్రసాదించడు.' అని మీరు ప్రమాణాలు చేసి చెబుతూఉండేవారు, వీరే కదా? (చూడండి వారితో ఇలా అనబడింది): 'మీరు స్వర్గంలో ప్రవేశించండి, మీకు ఎలాంటి భయమూ ఉండదు మరియు మీరు దుఃఖపడరు కూడా!' "

أَهَٰٓؤُلَآءِ ٱلَّذِينَ أَقْسَمْتُمْ لَا يَنَالُهُمُ ٱللَّهُ بِرَحْمَةٍ ٱدْخُلُوا۟ ٱلْجَنَّةَ لَا خَوْفٌ عَلَيْكُمْ وَلَآ أَنتُمْ تَحْزَنُونَ ﴿٤٩﴾

---

1. చూడండి, 57:13.

2. అల్-అ'అరాఫ్: ('అరఫున్, ఏ.వ.) ఇవి స్వర్గ నరకాల మధ్య ఉన్న గోడపైనున్న ఎత్తైన ప్రదేశాలు. అక్కడ కొందరు తమ గమ్యస్థానం (స్వర్గం/నరకం) కొరకు వేచి ఉంటారు.

www.Quranpdf.blogspot.in

وَنَادَىٰٓ أَصۡحَٰبُ ٱلنَّارِ أَصۡحَٰبَ ٱلۡجَنَّةِ أَنۡ أَفِيضُواْ
عَلَيۡنَا مِنَ ٱلۡمَآءِ أَوۡ مِمَّا رَزَقَكُمُ ٱللَّهُۚ قَالُوٓاْ إِنَّ ٱللَّهَ
حَرَّمَهُمَا عَلَى ٱلۡكَٰفِرِينَ ٥٠

50. మరియు నరకవాసులు స్వర్గవాసులతో: "కొద్దినీళ్ళో లేక అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారంలో నుండైనా కొంత మా వైపుకు విసరండి." అని అంటారు. (దానికి స్వర్గ వాసులు): "నిశ్చయంగా అల్లాహ్! ఈ రెండింటినీ సత్యతిరస్కారులకు నిషేధించివున్నాడు."[1] అని అంటారు.

ٱلَّذِينَ ٱتَّخَذُواْ دِينَهُمۡ لَهۡوٗا وَلَعِبٗا وَغَرَّتۡهُمُ
ٱلۡحَيَوٰةُ ٱلدُّنۡيَاۚ فَٱلۡيَوۡمَ نَنسَىٰهُمۡ كَمَا نَسُواْ لِقَآءَ يَوۡمِهِمۡ
هَٰذَا وَمَا كَانُواْ بِـَٔايَٰتِنَا يَجۡحَدُونَ ٥١

51. వీరే, వారు; ఎవరైతే తమ ధర్మాన్ని ఒక ఆటగా మరియు కాలక్షేపంగా చేసుకున్నారో. మరియు ఇహలోక జీవితం వారిని మోసానికి గురిచేసింది. (అల్లాహ్ ఇలా సెలవిస్తాడు): "వారు ఈ నాటి సమావేశాన్ని మరచి, మా సూచనలను తిరస్కరించినట్లు, ఈ నాడు మేమూ వారిని మరచిపోతాము!"

وَلَقَدۡ جِئۡنَٰهُم بِكِتَٰبٖ فَصَّلۡنَٰهُ عَلَىٰ عِلۡمٍ هُدٗى
وَرَحۡمَةٗ لِّقَوۡمٖ يُؤۡمِنُونَ ٥٢

52. మరియు వాస్తవానికి మేము వారికి గ్రంథాన్ని ప్రసాదించి, దానిని జ్ఞానపూర్వకంగా స్పష్టంగా వివరించిఉన్నాము.[2] అది విశ్వసించే వారికి ఒక మార్గదర్శిని, మరియు కారుణ్యం.

هَلۡ يَنظُرُونَ إِلَّا تَأۡوِيلَهُۥۚ يَوۡمَ يَأۡتِي تَأۡوِيلُهُۥ
يَقُولُ ٱلَّذِينَ نَسُوهُ مِن قَبۡلُ قَدۡ جَآءَتۡ رُسُلُ
رَبِّنَا بِٱلۡحَقِّ فَهَل لَّنَا مِن شُفَعَآءَ فَيَشۡفَعُواْ لَنَآ
أَوۡ نُرَدُّ فَنَعۡمَلَ غَيۡرَ ٱلَّذِي كُنَّا نَعۡمَلُۚ قَدۡ خَسِرُوٓاْ
أَنفُسَهُمۡ وَضَلَّ عَنۡهُم مَّا كَانُواْ يَفۡتَرُونَ ٥٣

53. ఏమీ? వారు (అవిశ్వాసులు) దాని తుదిఫలితం సంభవించాలని నిరీక్షిస్తున్నారా? దాని తుదిఫలితం సంభవించే దినమున, దానిని నిర్లక్ష్యం చేసిన వారు: "వాస్తవానికి మా ప్రభువు పంపిన ప్రవక్తలు సత్యం తెచ్చారు. అయితే ఏమీ? మా కొరకు సిఫారసు చేయటానికి, సిఫారసుదారులు ఎవరైనా ఉన్నారా? లేదా మేము మళ్ళీ తిరిగి (భూలోకంలోకి) పంపబడితే మేమింతవరకు చేసిన కర్మలకు విరుద్ధంగా చేసేవారం కదా?" అని పలుకుతారు. వాస్తవానికి వారు

---

1. చూడండి, 7:32.

2. చూడండి, 17:15.

www.Quranpdf.blogspot.in

తమకు తాము నష్టం కలిగించుకున్నారు మరియు వారు కల్పించుకున్న (దైవాలన్నీ) వారిని త్యజించి ఉంటాయి.

إِنَّ رَبَّكُمُ اللَّهُ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوَىٰ عَلَى الْعَرْشِ يُغْشِي اللَّيْلَ النَّهَارَ يَطْلُبُهُ حَثِيثًا وَالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُومَ مُسَخَّرَاتٍ بِأَمْرِهِ ۗ أَلَا لَهُ الْخَلْقُ وَالْأَمْرُ ۗ تَبَارَكَ اللَّهُ رَبُّ الْعَالَمِينَ ﴿٥٤﴾

54. నిశ్చయంగా, మీ ప్రభువైన అల్లాహ్‌యే ఆకాశాలను మరియు భూమిని ఆరుదినము (అయ్యామ్)లలో సృష్టించాడు.[1] ఆ పిదప తన సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు.[2] ఆయన రాత్రిని పగటివెంట ఎడతెగకుండా అనుసరింపజేసి, దాని(పగటి)పై కప్పుతూ ఉంటాడు. మరియు సూర్యచంద్ర నక్షత్రాలు ఆయన ఆజ్ఞకు కట్టుబడిఉన్నాయి. నిశ్చయంగా, సర్వసృష్టి ఆయనదే! మరియు ఆజ్ఞ నడిచేది ఆయనదే. అల్లాహ్ ఎంతో శుభదాయకుడు,[3] సర్వలోకాలకు పోషకుడు!

ادْعُوا رَبَّكُمْ تَضَرُّعًا وَخُفْيَةً ۚ إِنَّهُ لَا يُحِبُّ الْمُعْتَدِينَ ﴿٥٥﴾

55. మీ ప్రభువును వినయంతో మరియు రహస్యంగా (మౌనంగా) ప్రార్థించండి. నిశ్చయంగా, ఆయన హద్దులు మీరే వారిని ప్రేమించడు.

وَلَا تُفْسِدُوا فِي الْأَرْضِ بَعْدَ إِصْلَاحِهَا وَادْعُوهُ

56. మరియు భూమిలో సంస్కరణ జరిగిన పిదప దానిలో కల్లోలాన్ని రేకెత్తించకండి

---

1. యౌముస్: దినం, మనం లెక్కిస్తున్న దినం (ఒక పగలు-రాత్రితో కూడుకున్నది), ఈ భూలోకానికే పరిమితమైనది. ఇది మన భూలోక వాసుల అనుకూలం కొరకు అల్లాహ్ (సు.తా.) నిర్ణయించిన దినం. దీని సంబంధం భూమి సంచారంతో ఉంది. అల్లాహుతా'ఆలా ఇక్కడ: "ఆకాశాలు మరియు భూమిని ఆరుదినాలలో సృష్టించాను." అని అంటున్నాడు. ఈ యౌమున్, అంటే యుగం, దశ లేక కాలం (Aeon, Epoch) కావచ్చు! నిజం అల్లాహ్‌కే తెలుసు.

2. అల్లాహ్ (సు.తా.) ఏవిధంగా తన 'అర్ష్‌ను (సింహాసనాన్ని/విశ్వాధికారపీఠాన్ని) అధిష్ఠించి ఉన్నాడో మనకు తెలియదు. మనం దానిని మానవ జ్ఞానపరిధి ప్రకారం ఉదాహరణలతో వివరించటం తగినదికాదు. మనము ఇలాంటి విషయాలను ఉన్నవి ఉన్నట్లుగా విశ్వసించటమే నిజమైన విశ్వాసం (ఇబ్నె-కసీ'ర్). ఇది ముతషాబిహాత్ - అస్పష్టమైన విషయాలలోనిది. ఈ శబ్దం ఖుర్ఆన్‌లోచాలా చోట్లలో వచ్చింది. చూడండి, 7:54, 9:129, 10:3, 11:7, 13:2, 20:5, 25:59, 32:4 మరియు 57:4.

3. తబారక్: Blessed, Exalted, శుభదాయకుడు, శుభప్రదుడు, శుభకరుడు, అనుగ్రహించు, ఆశీర్వదించు, వరాలను, శుభాలను ప్రసాదించు, ఘనతగల, మహిమగల వాడు.

www.Quranpdf.blogspot.in

خَوۡفًا وَّطَمَعًا ؕ اِنَّ رَحۡمَتَ اللّٰهِ قَرِيۡبٌ مِّنَ
الۡمُحۡسِنِيۡنَ ﴿۵۶﴾

మరియు భయంతో మరియు ఆశతో ఆయనను ప్రార్థించండి. నిశ్చయంగా, అల్లాహ్ కారుణ్యం సజ్జనులకు సమీపంలోనే ఉంది.[1]

وَهُوَ الَّذِىۡ يُرۡسِلُ الرِّيٰحَ بُشۡرًاۢ بَيۡنَ يَدَىۡ
رَحۡمَتِهٖ ؕ حَتّٰۤى اِذَاۤ اَقَلَّتۡ سَحَابًا ثِقَالًا سُقۡنٰهُ
لِبَلَدٍ مَّيِّتٍ فَاَنۡزَلۡنَا بِهِ الۡمَآءَ فَاَخۡرَجۡنَا بِهٖ
مِنۡ كُلِّ الثَّمَرٰتِ ؕ كَذٰلِكَ نُخۡرِجُ الۡمَوۡتٰى
لَعَلَّكُمۡ تَذَكَّرُوۡنَ ﴿۵۷﴾

57. మరియు ఆయనే తన కారుణ్యానికి ముందు శుభవార్తలు తెచ్చే వాయువులను పంపేవాడు. ఎప్పుడైతే అవి బరువైన మేఘాలను ఎత్తుకొనివస్తాయో మేము వాటిని నిర్జీవమైన నగరాల వైపునకు తీసుకొనిపోయి వాటినుండి నీటిని కురిపిస్తాము. ఆ నీటి వలన పలువిధాలైన ఫలాలను ఉత్పత్తిచేస్తాము. ఇదేవిధంగా మేము మృతులను కూడా లేపుతాము; ఈ విధంగానైనా మీరు హితబోధ స్వీకరిస్తారని![2]

وَالۡبَلَدُ الطَّيِّبُ يَخۡرُجُ نَبَاتُهٗ بِاِذۡنِ رَبِّهٖ ۚ
وَالَّذِىۡ خَبُثَ لَا يَخۡرُجُ اِلَّا نَكِدًا ؕ كَذٰلِكَ
نُصَرِّفُ الۡاٰيٰتِ لِقَوۡمٍ يَّشۡكُرُوۡنَ ﴿۵۸﴾

58. మరియు సారవంతమైన నేల తన ప్రభువు ఆదేశంతో పుష్కలంగా పంటనిస్తుంది. మరియు నిస్సారమైన దాని (నేల) నుండి నాసిరకం పంట తప్ప మరేమీ రాదు. ఈ విధంగా మేము కృతజ్ఞతలు చూపేవారికి మా సూచనలను వివరిస్తాము.[3]

---

1. ఈ రెండు ఆయత్‌లలో నాలుగు విషయాలు వివరించబడ్డాయి.
1) అల్లాహ్ (సు.తా.)ను వినయంతో, రహస్యంగా (మౌనంగా) ప్రార్థించాలి.
2) ప్రార్థనలో మన కోరికలు హద్దులు మీరి ఉండకూడదు.
3) సంస్కరణ తరువాత భూమిలో సంక్షోభాన్ని రేకెత్తించకూడదు.
4) హృదయాలలో అల్లాహ్ (సు.తా.) శిక్ష-భీతితో పాటూ, ఆయన (సు.తా.) కారుణ్యంపై ఆశ కూడా ఉండాలి.

2. ఏ విధంగానైతే అల్లాహుతా'ఆలా వర్షం కురిపించి మృత భూమి నుండి పంట, ఫలాలను ఉత్పత్తి చేస్తాడో! అదేవిధంగా, పునరుత్థాన దినమున మృతులను కూడా సజీవులుగా చేసి లేపుతాడు. అల్లాహుతా'ఆలా ప్రతిదీ చేయగల సమర్థుడు.

3. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "అల్లాహ్ (సు.తా.) నాకు ఇచ్చి పంపిన జ్ఞానం మరియు మార్గదర్శకత్వపు ఉదాహరణ, ధారాళంగాకురిసే వర్షంలాంటిది. దానిని కొన్ని ప్రాంతాలలోని నేల పీల్చుకొని మంచి పంటలు, ఫలాలు పుష్కలంగా ఇస్తుంది. మరికొన్ని గట్టి ప్రాంతాలు నీటిని నిలబెట్టి తరవాత పండే పంటలకు, నీరు పారటానికి ఉపయోగపడతాయి. కాని ఏ రాళ్ళ నేల అయితే నీటిని పీల్చుకోలేదో, లేక దానిని ఆపలేదో, అది దానిని ఏ విధంగాను వినియోగించుకోలేదు. ఈ ఉదాహరణలు ఆ మానవుని వంటివి ఎవడైతే అల్లాహ్ ధర్మాన్ని అర్థం చేసుకుంటాడో మరియు

www.Quranpdf.blogspot.in

لَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ فَقَالَ يَٰقَوْمِ
اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥٓ إِنِّيٓ أَخَافُ
عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيمٍ ٥٩

59. వాస్తవంగా, మేము నూ'హ్‌ను అతని జాతివారి వద్దకు పంపాము.[1] అతను వారితో: "ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్యదైవం లేడు. వాస్తవానికి నేను మీపై రాబోయే ఆ గొప్ప దినపు శిక్షను గురించి భయపడుతున్నాను." అని అన్నాడు.

قَالَ الْمَلَأُ مِن قَوْمِهِۦٓ إِنَّا لَنَرَىٰكَ فِي ضَلَٰلٍ
مُّبِينٍ ٦٠

60. అతని జాతి నాయకులు అన్నారు: "నిశ్చయంగా, మేము నిన్ను స్పష్టమైన తప్పుదారిలో చూస్తున్నాము!"

قَالَ يَٰقَوْمِ لَيْسَ بِي ضَلَٰلَةٌ وَلَٰكِنِّي رَسُولٌ مِّن
رَّبِّ الْعَٰلَمِينَ ٦١

61. దానికి (నూ'హ్) అన్నాడు: "నా జాతి ప్రజలారా! నాలో ఏ తప్పిదంలేదు. మరియు వాస్తవానికి నేను సర్వలోకాల ప్రభువు యొక్క సందేశహరుడను.

أُبَلِّغُكُمْ رِسَٰلَٰتِ رَبِّي وَأَنصَحُ لَكُمْ وَأَعْلَمُ مِنَ اللَّهِ
مَا لَا تَعْلَمُونَ ٦٢

62. "నా ప్రభువు సందేశాలను మీకు అందజేస్తున్నాను మరియు (ధర్మ) బోధ చేస్తున్నాను. ఎందుకంటే! మీకు తెలియని విషయాలు అల్లాహ్ తరఫునుండి నాకు తెలుస్తున్నాయి.

أَوَعَجِبْتُمْ أَن جَآءَكُمْ ذِكْرٌ مِّن رَّبِّكُمْ عَلَىٰ رَجُلٍ
مِّنكُمْ لِيُنذِرَكُمْ وَلِتَتَّقُوا وَلَعَلَّكُمْ
تُرْحَمُونَ ٦٣

63. "మీలోని ఒక పురుషుని ద్వారా - దైవభీతి కలిగిఉంటే, మీరు కరుణింప బడతారని - మిమ్మల్ని హెచ్చరించటానికి, మీ ప్రభువు తరఫునుండి మీవద్దకు జ్ఞాపిక వచ్చిందని మీరు ఆశ్చర్యపడుతున్నారా?"

فَكَذَّبُوهُ فَأَنجَيْنَٰهُ وَالَّذِينَ مَعَهُۥ فِي الْفُلْكِ

64. అయినా, వారు అతనిని అసత్య వాదుడని తిరస్కరించారు. కావున మేము

అల్లాహుతా'ఆలా నాకు ఇచ్చి పంపిన దానితో మంచి ఫలితం పొందుతాడో! అతడు తాను కూడా జ్ఞానం పొందుతాడు మరియు ఇతరులకు కూడా బోధిస్తాడు. మరొక వ్యక్తి ఉదాహరణ కూడా ఇలా ఉంది: ఎవడైతే తాను స్వయంగా కూడా జ్ఞానం మరియు హితబోధ పొందడు, దేనితోనైతే నేను పంపబడ్డానో. (స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ అల్-'ఇల్మ్, బాబ్ ఫ'ద్ల్ మినల్-'ఇల్మ్).

1. ఈ సూరహ్‌లోని 7:59-93 ఆయత్‌లలో ప్రవక్తల గాథలున్నాయి.

www.Quranpdf.blogspot.in

وَاَغْرَقْنَا الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمًا عَمِيْنَ ۟

అతనిని మరియు అతనితో బాటు ఓడలో ఉన్నవారిని కాపాడాము. మరియు మా సూచనలను అసత్యాలని తిరస్కరించిన వారిని ముంచివేశాము. నిశ్చయంగా, వారు గుడ్డిగా ప్రవర్తించిన జనం. (7/8)

وَاِلٰى عَادٍ اَخَاهُمْ هُوْدًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اَفَلَا تَتَّقُوْنَ ۟

65. * ఇంకా మేము 'ఆద్ (జాతి) వద్దకు వారి సోదరుడైన హూద్‌ను పంపాము.[1] అతను: "ఓ నా జాతి సోదరులారా! మీరు అల్లాహ్‌నే ఆరాధించండి, ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్యదేవుడు లేడు. ఏమీ? మీకు దైవభీతి లేదా?" అని అన్నాడు.

قَالَ الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰىكَ فِيْ سَفَاهَةٍ وَّاِنَّا لَنَظُنُّكَ مِنَ الْكٰذِبِيْنَ ۟

66. అతని జాతివారిలో సత్యతిరస్కారులైన నాయకులు ఇలా అన్నారు: "మేము, నిశ్చయంగా నిన్ను మూఢత్వంలో చూస్తున్నాము మరియు నిశ్చయంగా, నిన్ను అసత్యవాదిగా భావిస్తున్నాము!"

قَالَ يٰقَوْمِ لَيْسَ بِيْ سَفَاهَةٌ وَّلٰكِنِّيْ رَسُوْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۟

67. (హూద్) అన్నాడు: "నాజాతి వారలారా! నాలో ఏ మూఢత్వంలేదు. మరియు నిశ్చయంగా, నేను సర్వలోకాల ప్రభువు యొక్క సందేశహరుడను!

اُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّيْ وَاَنَا لَكُمْ نَاصِحٌ اَمِيْنٌ ۟

68. "నేను మీకు నా ప్రభువు సందేశాలను అందజేస్తున్నాను మరియు నిశ్చయంగా, నేను మీకు నమ్మదగిన ఉపదేశకుడను.

اَوَعَجِبْتُمْ اَنْ جَآءَكُمْ ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلٰى رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ ؕ وَاذْكُرُوْۤا اِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنْۢ بَعْدِ قَوْمِ نُوْحٍ وَّزَادَكُمْ فِي الْخَلْقِ بَصْۜطَةً ۚ فَاذْكُرُوْۤا اٰلَآءَ اللّٰهِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۟

69. "లేదా! మిమ్మల్ని హెచ్చరించటానికి - మీ ప్రభువు తరఫునుండి హితోపదేశం - మీలోని ఒక పురుషుని ద్వారా వచ్చిందని మీరు ఆశ్చర్యపడుతున్నారా? నూ'హ్ జాతి పిదప మిమ్మల్ని వారసులుగా చేసి, మీకు

---

1. ఈ జాతివారు యమన్ ప్రాంతంలో ఇసుక పర్వతాలలో ఉండేవారు. ఈ ప్రాంతపు పేరు అహ్'ఖాఫ్ అని పేర్కొనబడింది. ఈ ఎడారి 'ఉమాన్ మరియు హ'దరమౌత్ మధ్య ఉంది. హూద్ ('అ.స.) బహుశా మొదటి 'అరబ్బు ప్రవక్త. ఇంకా చూడండి, 89:8.

www.Quranpdf.blogspot.in

అపార బలాధిక్యతను ఇచ్చిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోండి.[1] ఈ విధంగా, అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకుంటే మీరు సాఫల్యం పొందగలరని ఆశించవచ్చు!''

قَالُوٓا أَجِئْتَنَا لِنَعْبُدَ ٱللَّهَ وَحْدَهُۥ وَنَذَرَ مَا كَانَ
يَعْبُدُ ءَابَآؤُنَا ۖ فَأْتِنَا بِمَا تَعِدُنَآ إِن كُنتَ
مِنَ ٱلصَّٰدِقِينَ ۝

70. వారన్నారు: ''మేము అల్లాహ్‌ను ఒక్కణ్ణి మాత్రమే ఆరాధించి, మా తండ్రితాతలు ఆరాధించేవాటిని వదలిపెట్టమని (చెప్పటానికి) నీవు మా వద్దకు వచ్చావా? ఒకవేళ నీవు సత్యవంతుడవే అయితే మమ్మల్ని భయపెట్టే దానిని (శిక్షను) తీసుకొనిరా!''[2]

قَالَ قَدْ وَقَعَ عَلَيْكُم مِّن رَّبِّكُمْ رِجْسٌ
وَغَضَبٌ ۖ أَتُجَٰدِلُونَنِى فِىٓ أَسْمَآءٍ سَمَّيْتُمُوهَآ
أَنتُمْ وَءَابَآؤُكُم مَّا نَزَّلَ ٱللَّهُ بِهَا مِن سُلْطَٰنٍ ۚ
فَٱنتَظِرُوٓا إِنِّى مَعَكُم مِّنَ ٱلْمُنتَظِرِينَ ۝

71. (హూద్) అన్నాడు: ''వాస్తవానికి, మీపై మీ ప్రభువుయొక్క ఆగ్రహం మరియు శిక్ష విరుచుకుపడ్డాయి. అల్లాహ్ ఏ ప్రమాణం ఇవ్వకున్నా, మీరు మరియు మీ తండ్రితాతలు పెట్టుకున్న (కల్పిత) పేర్ల విషయంలో, నాతో వాదులాడుతున్నారా? సరే, అయితే మీరు నిరీక్షించండి, మీతో పాటు నేనూ నిరీక్షిస్తాను!''

فَأَنجَيْنَٰهُ وَٱلَّذِينَ مَعَهُۥ بِرَحْمَةٍ مِّنَّا
وَقَطَعْنَا دَابِرَ ٱلَّذِينَ كَذَّبُوا بِـَٔايَٰتِنَا ۖ وَمَا كَانُوا
مُؤْمِنِينَ ۝

72. కావున తుదకు మేము అతనిని (హూద్‌ను) మరియు అతని తోటివారిని మా అనుగ్రహంతో రక్షించాము. మరియు మా సూచనలను అసత్యాలని తిరస్కరించిన వారిని నిర్మూలించాము.[3] ఎందుకంటే వారు విశ్వసించకుండా ఉన్నారు.

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَٰلِحًا ۗ قَالَ يَٰقَوْمِ

73. ఇక స'మూద్ జాతి వారి వద్దకు వారి సోదరుడైన, 'సాలి'హ్‌ను పంపాము.[4] అతను

---

1. చూడండి 89:8 మరియు 41:15.

2. చూడండి 8:32. ఇది ముష్రిక్ ఖురైషులు ము'హమ్మద్ ('స'అస) యొక్క ఇస్లాం ఆహ్వానానికి ఇచ్చిన జవాబు.

3. వారిపై ఎనిమిది రోజులు, ఏడు రాత్రులు భయంకరమైన తుఫాను గాలి. విరుచుకు పడింది. వారు కోసిన ఖర్జూర చెట్లవలె పడిపోయారు. చూడండి, 69:6-8, 11:53-56, 46:24-25.

4. సబాతియన్ - తెగకు చెందిన స'మూద్ జాతివారు, 'ఆద్ జాతికి చెందిన వారు. కావున వారు

www.Quranpdf.blogspot.in

اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ قَدْ جَاءَتْكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ ۖ هَٰذِهِ نَاقَةُ اللَّهِ لَكُمْ آيَةً ۖ فَذَرُوهَا تَأْكُلْ فِي أَرْضِ اللَّهِ ۖ وَلَا تَمَسُّوهَا بِسُوءٍ فَيَأْخُذَكُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٣﴾

వారితో: ''నా జాతి సోదరులారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్యదైవం లేడు. వాస్తవానికి, మీ వద్దకు మీ ప్రభువు తరఫునుండి ఒక స్పష్టమైన సూచన వచ్చింది. ఇది అల్లాహ్ మీకు ఒక అద్భుత సూచనగా పంపిన ఆడఒంటె కావున దీనిని అల్లాహ్ భూమిపై మేయటానికి వదలిపెట్టండి. మరియు హాని కలిగించే ఉద్దేశంతో దీనిని ముట్టుకోకండి. అలా చేస్తే మిమ్మల్ని బాధాకరమైన శిక్ష పట్టుకుంటుంది.[1]

وَاذْكُرُوا إِذْ جَعَلَكُمْ خُلَفَاءَ مِن بَعْدِ عَادٍ وَبَوَّأَكُمْ فِي الْأَرْضِ تَتَّخِذُونَ مِن سُهُولِهَا قُصُورًا وَتَنْحِتُونَ الْجِبَالَ بُيُوتًا ۖ فَاذْكُرُوا آلَاءَ اللَّهِ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ مُفْسِدِينَ ﴿٧٤﴾

74. ''మరియు ఆయన, 'ఆద్ జాతి వారి పిదప మిమ్మల్ని వారసులుగా చేసి మిమ్మల్ని భూమిపై స్థిరపరచిన విషయం జ్ఞాపకం చేసుకోండి. మీరు దాని మైదానాలలో కోటలను నిర్మించుకుంటున్నారు. మరియు కొండలను తొలచి గృహాలు నిర్మించుకుంటున్నారు. కావున అల్లాహ్ అనుగ్రహాన్ని జ్ఞాపకంచేసుకోండి. మరియు భూమిపై అనర్థాన్ని, కల్లోలాన్ని రేకెత్తించకండి!'' అని అన్నాడు.

قَالَ الْمَلَأُ الَّذِينَ اسْتَكْبَرُوا مِن قَوْمِهِ لِلَّذِينَ اسْتُضْعِفُوا لِمَنْ آمَنَ مِنْهُمْ أَتَعْلَمُونَ أَنَّ صَالِحًا مُّرْسَلٌ مِّن رَّبِّهِ ۚ قَالُوا إِنَّا بِمَا أُرْسِلَ بِهِ مُؤْمِنُونَ ﴿٧٥﴾

75. ('సాలి'హ్) జాతి వారిలోని అహంకారులైన నాయకులు విశ్వసించిన బలహీనవర్గంవారితో అన్నారు: ''సాలిహ్ తన ప్రభువు పంపిన ప్రవక్త అని మీకు నిశ్చయంగా తెలుసా?'' దానికి వారు: ''మేము నిశ్చయంగా, అతని ద్వారా పంపబడిన సందేశాన్ని విశ్వసిస్తున్నాము.'' అని జవాబిచ్చారు.

రెండవ 'ఆద్‌జాతి వారిగా పిలువబడ్డారు. వారు 'హిజా'జ్ ఉత్తరభాగంలో ఉండే వారు. ఆ ప్రాంతం, వాది అల్-ఖురా అనబడుతోంది. వారు ఆ 'హి'జ్ ప్రాంతంలో గుట్టలను తొలిచి గృహాలను నిర్మించారు. వాటి పేరు మదాయన్ 'సాలి'హ్. ఈ రోజు కూడా అవి ఈ పేరుతోనే పిలువబడతాయి. మదాయన్ 'సాలి'హ్ మదీనా మునవ్వరా మరియు తబూక్‌ల మధ్య ఉన్నాయి. ఇప్పటికి కూడా అక్కడ స'మూద్ జాతివారు కొండలను తొలిచి నిర్మించిన కట్టడాలు ఉన్నాయి.

1. చూడండి, 54:27.

www.Quranpdf.blogspot.in

قَالَ الَّذِينَ اسْتَكْبَرُوا إِنَّا بِالَّذِي آمَنتُم بِهِ كَافِرُونَ ﴿٧٦﴾

76. ఆ అహంకారులన్నారు: "మీరు విశ్వసించిన దానిని మేము నిశ్చయంగా, తిరస్కరిస్తున్నాము!"

فَعَقَرُوا النَّاقَةَ وَعَتَوْا عَنْ أَمْرِ رَبِّهِمْ وَقَالُوا يَا صَالِحُ ائْتِنَا بِمَا تَعِدُنَا إِن كُنتَ مِنَ الْمُرْسَلِينَ ﴿٧٧﴾

77. ఆ తరువాత వారు ఆ ఆడఒంటె వెనుకకాలి మోకాలి పెద్దనరం కోసి (చంపి), తమ ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించి, అతనితో అన్నారు: "ఓ 'సాలి'హ్! నీవు నిజంగానే సందేశహరుడవైతే నీవు మమ్మల్ని బెదిరించే, ఆ శిక్షను తీసుకురా!"

فَأَخَذَتْهُمُ الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ جَاثِمِينَ ﴿٧٨﴾

78. అప్పుడు వారిని భూకంపం పట్టుకున్నది.[1] వారు తమ ఇండ్లలోనే బోర్లా (శవాలుగా మారి) పడిపోయారు.

فَتَوَلَّىٰ عَنْهُمْ وَقَالَ يَا قَوْمِ لَقَدْ أَبْلَغْتُكُمْ رِسَالَةَ رَبِّي وَنَصَحْتُ لَكُمْ وَلَٰكِن لَّا تُحِبُّونَ النَّاصِحِينَ ﴿٧٩﴾

79. పిదప అతను ('సాలి'హ్) వారినుండి తిరిగి పోతూ అన్నాడు: "ఓ నా జాతి ప్రజలారా! వాస్తవంగా, నేను నా ప్రభువు సందేశాన్ని మీకు అందజేశాను. మరియు మీకు మంచి సలహాలను ఇచ్చాను, కానీ మీరు మంచి సలహాలు ఇచ్చేవారంటే ఇష్టపడలేదు!"

وَلُوطًا إِذْ قَالَ لِقَوْمِهِ أَتَأْتُونَ الْفَاحِشَةَ مَا سَبَقَكُم بِهَا مِنْ أَحَدٍ مِّنَ الْعَالَمِينَ ﴿٨٠﴾

80. ఇక లూ'త్![2] అతను తన జాతి వారితో: "ఏమీ? మీరు ఇంతకుపూర్వం ప్రపంచంలో ఎవ్వరూ చేయని అసహ్యాకరమైన పనులుచేస్తారా?" అని అడిగిన విషయం జ్ఞప్తికితెచ్చుకోండి.

---

1. ఇక్కడ రజ్ఫతున్: భూకంపం, అని ఉంది. మరొకచోట 54:31లో, 'సై'హతున్: భయంకర అరుపు (ధ్వని), అని వ్రాయబడి ఉంది. బహుశా ఈ రెండు ఒకేసారి వచ్చిఉంటాయి.

2. లూ'త్ ('అ.స.), ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క సోదరుని కుమారులు. అతని వృత్తాంతం, 11:69-83లలో వివరంగా ఉంది. ఇతను ఇబ్రాహీమ్ (అ.స.)ను విశ్వసించారు. ఈయన నివసించిన నగరం, 'సోడోమ్', జోర్డన్ మరియు బైతుల్ మఖ్దిస్ మధ్య మృత సముద్రం ప్రాంతంలో ఉంది. ఇతని జాతివారు చరిత్రలో మొదటిసారి పురుషులు-పురుషులతో లైంగిక క్రియ (Sodomy) చేయసాగారు. స్త్రీలను వదలి, పురుషులు-పురుషులతో తమ కామఇచ్ఛను పూర్తి చేసుకొనేవారు. ఇది మహాపాపం. కాని ఈ రోజు కొన్ని పశ్చిమ దేశాలలో ఇది నేరమూ కాదు, పాపమూ కాదు. ఇది వారి దగ్గర చట్టం రీత్యా ఆమోదించబడింది. షరీయత్‌లో దీని శిక్ష వ్యభిచారానికి ఇవ్వవలసిన శిక్షయే!

www.Quranpdf.blogspot.in

إِنَّكُمْ لَتَأْتُونَ الرِّجَالَ شَهْوَةً مِّن دُونِ النِّسَاءِ ۚ بَلْ أَنتُمْ قَوْمٌ مُّسْرِفُونَ ﴿٨١﴾

81. ''వాస్తవానికి, మీరు స్త్రీలను వదలి కామంతో పురుషుల వద్దకు పోతున్నారు. వాస్తవంగా, మీరు మితిమీరి ప్రవర్తిస్తున్నారు.

وَمَا كَانَ جَوَابَ قَوْمِهِ إِلَّا أَن قَالُوا أَخْرِجُوهُم مِّن قَرْيَتِكُمْ ۖ إِنَّهُمْ أُنَاسٌ يَتَطَهَّرُونَ ﴿٨٢﴾

82. కాని అతని జాతివారి జవాబు కేవలం ఇలాగే ఉండింది:[1] ''వీరిని మీ నగరం నుండి వెళ్ళగొట్టండి. వాస్తవానికి వీరు తమను తాము మహా పవిత్రులని అనుకుంటున్నారు!''

فَأَنجَيْنَاهُ وَأَهْلَهُ إِلَّا امْرَأَتَهُ كَانَتْ مِنَ الْغَابِرِينَ ﴿٨٣﴾

83. ఆ పిదప మేము అతనినీ మరియు అతని ఇంటివారినీ - అతని భార్యను తప్ప - రక్షించాము. ఆమె వెనుక ఉండిపోయిన వారిలో చేరిపోయింది.[2]

وَأَمْطَرْنَا عَلَيْهِم مَّطَرًا ۖ فَانظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُجْرِمِينَ ﴿٨٤﴾

84. మరియు మేము వారిపై (రాళ్ళ) వర్షాన్ని కురిపించాము.[3] చూడండి! ఆ అపరాధుల ముగింపు ఏలా జరిగిందో!

وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا ۗ قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ قَدْ جَاءَتْكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ ۖ فَأَوْفُوا الْكَيْلَ وَالْمِيزَانَ وَلَا تَبْخَسُوا النَّاسَ أَشْيَاءَهُمْ وَلَا تُفْسِدُوا فِي الْأَرْضِ بَعْدَ إِصْلَاحِهَا ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٨٥﴾

85. మరియు మేము మద్‌యన్ జాతివారి వద్దకు వారి సహోదరుడు షు'ఐబ్‌ను (పంపాము).[4] అతను వారితో అన్నాడు: ''నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి, మీకు ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు. వాస్తవంగా, మీ వద్దకు, మీ ప్రభువు దగ్గర నుండి స్పష్టమైన (మార్గదర్శకత్వం) వచ్చివున్నది. కొలిచేటప్పుడు మరియు

---

1. చూడండి, 27:56.

2. చూడండి, 11:81 మరియు 66:10.

3. చూడండి, 11:82.

4. మద్‌యన్: ఒక తెగ మరియు నగరపు పేరు. వారి వద్దకు షు'ఐబ్ ('అ.స.) ప్రవక్తగా పంపబడ్డారు. దీని మరొక పేరు అయ్‌కహ్. అది ఇప్పటి 'అఖబా అగాధం (Gulf of Aqaba) నుండి పడమటివైపుకు సినాయి ద్వీపకల్పం (Sinai Peninsula) మరియు మో'ఆబ్ (Moab) పర్వతాల వరకు మరియు మృత సముద్రాని (Dead Sea)కి తూర్పు దిక్కున ఉంది. అక్కడ నివసించే వారు అమోరైట్ (Amorite) తెగకు చెందిన 'అరబ్బులు. షు'ఐబ్ ('అ.స.) మరొక పేరు ఎత్రో (Jethro), ఇతనే మూసా ('అ.స.) యొక్క భార్య తండ్రి అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇంకా చూడండి, 26:176.

www.Quranpdf.blogspot.in

తూచేటప్పుడు పూర్తిగా ఇవ్వండి. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భూమి పై సంస్కరణ జరిగిన తరువాత కల్లోలాన్ని రేకెత్తించకండి. మీరు విశ్వాసులే అయితే, ఇదే మీకు మేలైనది.

وَلَا تَقْعُدُوا بِكُلِّ صِرَاطٍ تُوعِدُونَ وَتَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ مَنْ آمَنَ بِهِ وَتَبْغُونَهَا عِوَجًا ۚ وَاذْكُرُوا إِذْ كُنتُمْ قَلِيلًا فَكَثَّرَكُمْ ۖ وَانظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِينَ ﴿٨٦﴾

86. ''మరియు ఆయనను విశ్వసించిన వారిని, అల్లాహ్ మార్గంనుండి నిరోధించటానికి వారిని బెదరిస్తూ, అది వక్రమైనదని చూపగోరి ప్రతి మార్గంలో కూర్చోకండి. మీరు అల్పసంఖ్యలో ఉన్నప్పుడు ఆయన మీ సంఖ్యను అధికంచేసిన విషయాన్ని జ్ఞాపకం చేసుకోండి. మరియు కల్లోలం రేకెత్తించినవారి గతి ఏమయిందో చూడండి.

وَإِن كَانَ طَائِفَةٌ مِّنكُمْ آمَنُوا بِالَّذِي أُرْسِلْتُ بِهِ وَطَائِفَةٌ لَّمْ يُؤْمِنُوا فَاصْبِرُوا حَتَّىٰ يَحْكُمَ اللَّهُ بَيْنَنَا ۚ وَهُوَ خَيْرُ الْحَاكِمِينَ ﴿٨٧﴾

87. ''మరియు నా ద్వారా పంపబడిన దానిని (సందేశాన్ని) మీలో ఒక వర్గం వారు విశ్వసించి, మరొక వర్గం వారు విశ్వసించక పోతే! అల్లాహ్ మన మధ్య తీర్పు చేసే వరకూ సహనం వహించండి. మరియు ఆయనే అత్యుత్తమమైన న్యాయాధిపతి!''[1]

قَالَ الْمَلَأُ الَّذِينَ اسْتَكْبَرُوا مِن قَوْمِهِ لَنُخْرِجَنَّكَ يَا شُعَيْبُ وَالَّذِينَ آمَنُوا مَعَكَ مِن قَرْيَتِنَا أَوْ لَتَعُودُنَّ فِي مِلَّتِنَا ۚ قَالَ أَوَلَوْ كُنَّا كَارِهِينَ ﴿٨٨﴾

88. (*) దురహంకారులైన అతని జాతి నాయకులు అన్నారు: ''ఓ షు'ఐబ్! మేము నిన్నూ మరియు నీతోబాటు విశ్వసించిన వారినీ, మా నగరం నుండి తప్పక వెడలగొడ్తాము. లేదా మీరు తిరిగి మా ధర్మంలోకి రండి!'' అతను అన్నాడు: ''మేము దానిని అసహ్యించుకున్నప్పటికీ (మీ ధర్మంలోకి చేరాలా)?''

قَدِ افْتَرَيْنَا عَلَى اللَّهِ كَذِبًا إِنْ عُدْنَا فِي مِلَّتِكُم بَعْدَ إِذْ نَجَّانَا اللَّهُ مِنْهَا ۚ وَمَا يَكُونُ لَنَا أَن نَّعُودَ فِيهَا إِلَّا

89. (ఇంకా ఇలా అన్నాడు): ''వాస్తవంగా, అల్లాహ్ మాకు (మీ ధర్మం నుండి) విముక్తి కలిగించిన తరువాత కూడా మేము తిరిగి మీ

1. చూడండి, 9:52. స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-9, 'హదీస్' సం. 252, 266, 267,పు.-2, 'హ. 539.

www.Quranpdf.blogspot.in

أَن يَشَاءَ اللَّهُ رَبُّنَا ۚ وَسِعَ رَبُّنَا كُلَّ شَيْءٍ عِلْمًا ۚ عَلَى اللَّهِ تَوَكَّلْنَا ۚ رَبَّنَا افْتَحْ بَيْنَنَا وَبَيْنَ قَوْمِنَا بِالْحَقِّ وَأَنتَ خَيْرُ الْفَاتِحِينَ ﴿٨٩﴾

ధర్మంలోకి చేరితే! మేము అల్లాహ్‌పై అబద్ధం కల్పించిన వారమవుతాము. మా ప్రభువైన అల్లాహ్ కోరితే తప్ప! మేము తిరిగి దానిలో చేరలేము. మా ప్రభువు జ్ఞానం ప్రతివస్తువునూ ఆవరించి ఉంది. మేము అల్లాహ్‌పైననే ఆధారపడి ఉన్నాము. 'ఓ మా ప్రభూ! మా మధ్య మరియు మా జాతివారి మధ్య న్యాయంగా తీర్పుచేయి. మరియు నీవే సర్వోత్తమమైన తీర్పు చేసేవాడవు!' "

وَقَالَ الْمَلَأُ الَّذِينَ كَفَرُوا مِن قَوْمِهِ لَئِنِ اتَّبَعْتُمْ شُعَيْبًا إِنَّكُمْ إِذًا لَّخَاسِرُونَ ﴿٩٠﴾

90. మరియు అతని జాతిలోని సత్య తిరస్కారులైన నాయకులు అన్నారు: "ఒకవేళ మీరు షు'ఐబ్‌ను అనుసరిస్తే! నిశ్చయంగా, మీరు నష్టంపొందిన వారవుతారు."

فَأَخَذَتْهُمُ الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ جَاثِمِينَ ﴿٩١﴾

91. అప్పుడు వారిని ఒక భూకంపం పట్టుకున్నది[1] మరియు వారు తమ ఇండ్లలోనే బోర్లా (శవాలై) పడిపోయారు.

الَّذِينَ كَذَّبُوا شُعَيْبًا كَأَن لَّمْ يَغْنَوْا فِيهَا ۚ الَّذِينَ كَذَّبُوا شُعَيْبًا كَانُوا هُمُ الْخَاسِرِينَ ﴿٩٢﴾

92. షు'ఐబ్‌ను అబద్ధమాడుతున్నాడని తిరస్కరించిన వారు అక్కడ ఎన్నడూ నివసించి ఉండనేలేదన్నట్లుగా నశించి పోయారు. షు'ఐబ్‌ను అబద్ధమాడుతున్నాడని తిరస్కరించిన వారే వాస్తవానికి నష్టం పొందిన వారయ్యారు.

فَتَوَلَّىٰ عَنْهُمْ وَقَالَ يَا قَوْمِ لَقَدْ أَبْلَغْتُكُمْ رِسَالَاتِ رَبِّي وَنَصَحْتُ لَكُمْ ۖ فَكَيْفَ آسَىٰ عَلَىٰ قَوْمٍ كَافِرِينَ ﴿٩٣﴾

93. (షు'ఐబ్) ఇలా అంటూ వారినుండి మరలిపోయాడు: "నా జాతి ప్రజలారా! వాస్తవంగా నేను నా ప్రభువు సందేశాలను మీకు అందజేశాను మరియు మీకు హితోపదేశం చేశాను. కావున ఇపుడు సత్యతిరస్కారులైన జాతివారి కొరకు నేనెందుకు దుఃఖించాలి?"

وَمَا أَرْسَلْنَا فِي قَرْيَةٍ مِّن نَّبِيٍّ إِلَّا أَخَذْنَا أَهْلَهَا

94. మరియు మేము ఏ నగరానికి ప్రవక్తను

---

1. ఇక్కడ రజ్ఫతున్ - భూకంపం అని, 11:94లో 'సై'హతున్ - భయంకరమైన అరుపు (ధ్వని) అని, మరియు 26:189లో "జుల్లతున్ - మేఘాలఛాయ అని ఉంది. అన్నీ ఒక దాని వెంట ఒకటి, ఒకేసారి వచ్చాయన్నమాట, (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

بِالْبَأْسَاءِ وَالضَّرَّاءِ لَعَلَّهُمْ يَضَّرَّعُونَ ﴿٩٤﴾

పంపినా! దాని ప్రజలను ఆపదలకు మరియు దౌర్భాగ్యానికి గురిచేయకుండా ఉండలేదు, వారు ఇలాగైనా వినమ్రులు అవుతారేమోనని!

ثُمَّ بَدَّلْنَا مَكَانَ السَّيِّئَةِ الْحَسَنَةَ حَتَّىٰ عَفَوا
وَّقَالُوا قَدْ مَسَّ آبَاءَنَا الضَّرَّاءُ وَالسَّرَّاءُ فَأَخَذْنَاهُم
بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿٩٥﴾

95. ఆ తరువాత వారి దుస్థితిని, సుస్థితిగా మార్చిన పిదప వారు హాయిగాఉంటూ ఇలా అన్నారు: "వాస్తవానికి కష్టసుఖాలు మా తండ్రితాతలకు కూడా సంభవించాయి." కావున మేము వారిని అకస్మాత్తుగా పట్టుకున్నాము మరియు వారు దానిని గ్రహించలేకపోయారు.[1]

وَلَوْ أَنَّ أَهْلَ الْقُرَىٰ آمَنُوا وَاتَّقَوْا لَفَتَحْنَا
عَلَيْهِم بَرَكَاتٍ مِّنَ السَّمَاءِ وَالْأَرْضِ وَلَٰكِن
كَذَّبُوا فَأَخَذْنَاهُم بِمَا كَانُوا يَكْسِبُونَ ﴿٩٦﴾

96. మరియు ఒకవేళ ఆ నగరవాసులు విశ్వసించి, దైవభీతి కలిగిఉంటే, మేము వారిపై ఆకాశంనుండి మరియు భూమినుండి, సర్వశుభాలను ఒసంగి ఉండేవారం. కాని వారు (ప్రవక్తలను) అసత్యవాదులని తిరస్కరించారు, కనుక వారు చేసిన కర్మలకు ఫలితంగా మేము వారిని శిక్షించాము.

أَفَأَمِنَ أَهْلُ الْقُرَىٰ أَن يَأْتِيَهُم بَأْسُنَا
بَيَاتًا وَهُمْ نَائِمُونَ ﴿٩٧﴾

97. ఏమీ? ఈ నగరాలవాసులు, తాము నిద్ర పోయేటప్పుడు రాత్రి సమయమున వచ్చే మా శిక్షనుండి సురక్షితంగా ఉన్నారా?

أَوَأَمِنَ أَهْلُ الْقُرَىٰ أَن يَأْتِيَهُم بَأْسُنَا ضُحًى
وَهُمْ يَلْعَبُونَ ﴿٩٨﴾

98. లేదా ఈ నగరాలవాసులు, పట్టపగలు తాము కాలక్షేపంలో ఉన్నప్పుడు వచ్చే మా శిక్షనుండి సురక్షితంగా ఉన్నారా?

أَفَأَمِنُوا مَكْرَ اللَّهِ ۚ فَلَا يَأْمَنُ مَكْرَ اللَّهِ إِلَّا
الْقَوْمُ الْخَاسِرُونَ ﴿٩٩﴾

99. ఏమీ? వారు అల్లాహ్ యుక్తి (శిక్ష) అంటే నిర్భయంగా ఉన్నారా? నాశనం కాబోయే వారు తప్ప, ఇతర జాతి వారెవ్వరూ అల్లాహ్ యుక్తి నుండి నిర్భయంగా ఉండజాలరు.[2]

أَوَلَمْ يَهْدِ لِلَّذِينَ يَرِثُونَ الْأَرْضَ مِن بَعْدِ

100. ఏమీ? పూర్వపు భూలోకవాసుల తరువాత, భూమికి వారసులయిన వారికి, మేము

---

1. చూడండి, 6:42-45.

2. చూడండి, 3:54, 33:62 మరియు 35:43.

www.Quranpdf.blogspot.in

أَهْلِهَا أَن لَّوْ نَشَاءُ أَصَبْنَاهُم بِذُنُوبِهِمْ ۚ
وَنَطْبَعُ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَسْمَعُونَ ﴿١٠٠﴾

కోరితే వారి పాపాల వలన వారికి కూడా శిక్ష విధించగలమని ఉపదేశం అందలేదా? మరియు మేము, వారి హృదయాలమీద ముద్రవేసి ఉన్నాము, దానివల్ల వారు (మా హితోపదేశాన్ని) వినలేకున్నారు.

تِلْكَ الْقُرَىٰ نَقُصُّ عَلَيْكَ مِنْ أَنبَائِهَا ۚ وَلَقَدْ
جَاءَتْهُمْ رُسُلُهُم بِالْبَيِّنَاتِ فَمَا كَانُوا لِيُؤْمِنُوا
بِمَا كَذَّبُوا مِن قَبْلُ ۚ كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ عَلَىٰ
قُلُوبِ الْكَافِرِينَ ﴿١٠١﴾

101. ఈ నగరాల వృత్తాంతాలను కొన్నింటిని మేము నీకు వినిపిస్తున్నాము. మరియు వాస్తవానికి వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన (నిదర్శనాలు) తీసుకొనివచ్చారు.[1] కాని వారు ముందు తిరస్కరించిన దానిని మరల విశ్వసించలేదు. ఈ విధంగా అల్లాహ్ సత్యతిరస్కారుల హృదయాలపై ముద్రవేస్తాడు.[2]

وَمَا وَجَدْنَا لِأَكْثَرِهِم مِّنْ عَهْدٍ ۖ وَإِن
وَجَدْنَا أَكْثَرَهُمْ لَفَاسِقِينَ ﴿١٠٢﴾

102. మరియు మేము వారిలో చాలా మందిని తమ వాగ్దానాన్ని పాటించేవారిగా చూడలేదు. మరియు వాస్తవానికి వారిలో చాలా మందిని దుష్టులుగానే (ఫాసిఖీన్) పొందాము (చూశాము).

ثُمَّ بَعَثْنَا مِن بَعْدِهِم مُّوسَىٰ بِآيَاتِنَا إِلَىٰ
فِرْعَوْنَ وَمَلَئِهِ فَظَلَمُوا بِهَا ۖ فَانظُرْ كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُفْسِدِينَ ﴿١٠٣﴾

103. ఆ తరువాత మేము మూసాను మా సూచనలతో ఫిర్'ఔన్ మరియు అతని నాయకుల వద్దకు పంపాము. వారు, వాటి (మా సూచనల) పట్ల దుర్మార్గంతో ప్రవర్తించారు. కావున చూడండి దౌర్జన్యపరుల గతి ఏమయిందో!

وَقَالَ مُوسَىٰ يَا فِرْعَوْنُ إِنِّي رَسُولٌ مِّن رَّبِّ
الْعَالَمِينَ ﴿١٠٤﴾

104. మరియు మూసా అన్నాడు: "ఓ ఫిర్'ఔన్! నేను నిశ్చయంగా, సర్వలోకాల ప్రభువు యొక్క సందేశహరుడను!

حَقِيقٌ عَلَىٰ أَن لَّا أَقُولَ عَلَى اللَّهِ إِلَّا الْحَقَّ ۚ قَدْ
جِئْتُكُم بِبَيِّنَةٍ مِّن رَّبِّكُمْ فَأَرْسِلْ مَعِيَ بَنِي

105. "అల్లాహ్‌ను గురించి సత్యం తప్ప మరే విషయాన్ని పలకని బాధ్యత గలవాడను. వాస్తవానికి, నేను మీ వద్దకు, మీ ప్రభువు

1. చూడండి, 17:15.

2. అల్లాహ్ (సు.తా.)కు ప్రతిదానిని గురించి, దాని భూతకాలపు, వర్తమానకాలపు మరియు భవిష్యత్తుకాలపు విషయాలన్నీ తెలుసు. ఇదంతా ఒక గ్రంథంలో వ్రాయబడి ఉంది. అల్లాహుతా'ఆలా సర్వవ్యాప్తి, సర్వపరిచితుడు. కాబట్టి, ఇక్కడ: "సత్యతిరస్కారుల హృదయాలమీద ముద్రవేయబడి ఉంది." అని చెప్పబడింది.('స.బు'ఖారీ, తఫ్సీర్ సూ. అల్లైల్).

www.Quranpdf.blogspot.in

إِسْرَٰٓءِيلَ ﴿١٠٥﴾

తరఫునుండి స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చాను, కావున ఇస్రాయీ'ల్ సంతతివారిని నావెంట పోనివ్వు."[1]

قَالَ إِن كُنتَ جِئْتَ بِـَٔايَةٍ فَأْتِ بِهَآ إِن كُنتَ مِنَ ٱلصَّٰدِقِينَ ﴿١٠٦﴾

106. (ఫిర్'ఔన్) అన్నాడు: "నీవు ఏదైనా సూచనను తీసుకొనివచ్చిఉంటే - నీవు సత్య వంతుడవే అయితే - దానిని తీసుకొనిరా!"

فَأَلْقَىٰ عَصَاهُ فَإِذَا هِىَ ثُعْبَانٌ مُّبِينٌ ﴿١٠٧﴾

107. అప్పుడు (మూసా) తన చేతికర్రను విసిరాడు, అకస్మాత్తుగా అది ఒక స్పష్టమైన పెద్ద సర్పం (సు''అబాన్)గా మారిపోయింది.

وَنَزَعَ يَدَهُۥ فَإِذَا هِىَ بَيْضَآءُ لِلنَّٰظِرِينَ ﴿١٠٨﴾

108. మరియు అతడు తనచేతిని బయటికి తీశాడు. ఇక అది చూసే వారికి తెల్లగా మెరుస్తూ కనిపించింది.

قَالَ ٱلْمَلَأُ مِن قَوْمِ فِرْعَوْنَ إِنَّ هَٰذَا لَسَٰحِرٌ عَلِيمٌ ﴿١٠٩﴾

109. (ఇది చూసి), ఫిర్'ఔన్ జాతి నాయకులు అన్నారు: "నిశ్చయంగా, ఇతడు నేర్పుగల ఒక గొప్ప మాంత్రికుడు!"

يُرِيدُ أَن يُخْرِجَكُم مِّنْ أَرْضِكُمْ فَمَاذَا تَأْمُرُونَ ﴿١١٠﴾

110. (ఫిర్'ఔన్ అన్నాడు): "ఇతడు మిమ్మల్ని మీ భూమి నుండి వెడలగొట్టగోరు తున్నాడు. అయితే! మీ సలహా ఏమిటి?"

قَالُوٓا۟ أَرْجِهْ وَأَخَاهُ وَأَرْسِلْ فِى ٱلْمَدَآئِنِ حَٰشِرِينَ ﴿١١١﴾

111. వారన్నారు: "అతనికి (మూసాకు) మరియు అతని సోదరునికి కొంత వ్యవధి నిచ్చి, అన్ని నగరాలకు బంటులను పంపు.

يَأْتُوكَ بِكُلِّ سَٰحِرٍ عَلِيمٍ ﴿١١٢﴾

112. "వారు నిపుణులైన ప్రతిమాంత్రికుణ్ణి నీవద్దకు తీసుకొని వస్తారు."[2]

وَجَآءَ ٱلسَّحَرَةُ فِرْعَوْنَ قَالُوٓا۟ إِنَّ لَنَا لَأَجْرًا إِن كُنَّا

113. మరియు మాంత్రికులందరూ ఫిర్'ఔన్

---

1. ఇస్రాయీ'ల్ సంతతి వారు అసలు సిరియా (షామ్) ప్రాంతపు వాసులు. యూసుఫ్ ('అ.స.) కాలంలో వారు ఈజిప్టులో స్థిరపడ్డారు. కాలచక్రంలో ఈజిప్టురాజులు మారిపోయారు. వారి ప్రాధాన్యత తగ్గి, వారు ఫిర్'ఔనుల రాజరికంలో బానిసలుగా మారిపోయారు. మరియు ఎన్నో కష్టాలకు అవమానాలకు గురిచేయబడ్డారు. వారికి స్వాతంత్ర్యం ఇప్పించటానికి అల్లాహ్ (సు.తా.) మూసా ('అ.స.)ను ప్రవక్తగా చేసి పంపాడు.

2. చూడండి, 20:57-59.

www.Quranpdf.blogspot.in

نَحۡنُ ٱلۡغَٰلِبِينَ ١١٣

వద్దకు వచ్చి: "ఒక వేళ మేము గెలిస్తే మాకు ప్రతిఫలం తప్పకుండా ఉంటుంది కదా!" అని అన్నారు.

قَالَ نَعَمۡ وَإِنَّكُمۡ لَمِنَ ٱلۡمُقَرَّبِينَ ١١٤

114. (ఫిర్'ఔన్) అన్నాడు: "అవును, నిశ్చయంగా, మీరు నా సాన్నిధ్యాన్ని కూడా పొందుతారు."

قَالُواْ يَٰمُوسَىٰٓ إِمَّآ أَن تُلۡقِيَ وَإِمَّآ أَن نَّكُونَ نَحۡنُ ٱلۡمُلۡقِينَ ١١٥

115. వారన్నారు: "ఓ మూసా! నీవు (ముందు) విసురుతావా? లేక మేము విసరాలా?"

قَالَ أَلۡقُواْۖ فَلَمَّآ أَلۡقَوۡاْ سَحَرُوٓاْ أَعۡيُنَ ٱلنَّاسِ وَٱسۡتَرۡهَبُوهُمۡ وَجَآءُو بِسِحۡرٍ عَظِيمٖ ١١٦

116. (మూసా) అన్నాడు: "మీరే (ముందు) విసరండి!" వారు (తమ కర్రలను) విసిరి, ప్రజల చూపులను మంత్రముగ్ధం చేస్తూ వారికి భయం కలిగించే ఒక అద్భుతమైన మాయాజాలాన్ని ప్రదర్శించారు. (1/8)

وَأَوۡحَيۡنَآ إِلَىٰ مُوسَىٰٓ أَنۡ أَلۡقِ عَصَاكَۖ فَإِذَا هِيَ تَلۡقَفُ مَا يَأۡفِكُونَ ١١٧

117. * మేము మూసాకు: "నీ చేతి కర్రను విసురు." అని ఆదేశమిచ్చాము. అప్పుడది వారి (మాంత్రికుల) బూటక (మాయాజాలాన్ని) మ్రింగివేసింది.

فَوَقَعَ ٱلۡحَقُّ وَبَطَلَ مَا كَانُواْ يَعۡمَلُونَ ١١٨

118. ఈ విధంగా సత్యం స్థాపితమయ్యింది మరియు వారు (మాంత్రికులు) చేసిందంతా విఫలమయ్యింది.

فَغُلِبُواْ هُنَالِكَ وَٱنقَلَبُواْ صَٰغِرِينَ ١١٩

119. ఈ విధంగా వారక్కడ అపజయం పొంది అవమానంతో కృంగిపోయారు.

وَأُلۡقِيَ ٱلسَّحَرَةُ سَٰجِدِينَ ١٢٠

120. మరియు మాంత్రికులు సాష్టాంగ పడ్డారు.

قَالُوٓاْ ءَامَنَّا بِرَبِّ ٱلۡعَٰلَمِينَ ١٢١

121. (మాంత్రికులు) అన్నారు: "మేము సర్వలోకాల ప్రభువును విశ్వసించాము.

رَبِّ مُوسَىٰ وَهَٰرُونَ ١٢٢

122. "మూసా మరియు హారూన్‌ల ప్రభువును."

قَالَ فِرۡعَوۡنُ ءَامَنتُم بِهِۦ قَبۡلَ أَنۡ ءَاذَنَ لَكُمۡۖ إِنَّ

123. ఫిర్'ఔన్ అన్నాడు: "నేను అనుమతి

www.Quranpdf.blogspot.in

هَٰذَا لَمَكْرٌ مَّكَرْتُمُوهُ فِي الْمَدِينَةِ لِتُخْرِجُوا مِنْهَا
أَهْلَهَا ۖ فَسَوْفَ تَعْلَمُونَ ﴿١٢٣﴾

ఇవ్వకముందే మీరు అతనిని విశ్వసించారా? నిశ్చయంగా, మీరందరూ కలిసి ఈ నగరం నుండి దాని వాసులను వెడలగొట్టటానికి పన్నిన పన్నాగమిది, (దీని పరిణామం) మీరిప్పుడే తెలుసుకోగలరు.

لَأُقَطِّعَنَّ أَيْدِيَكُمْ وَأَرْجُلَكُم مِّنْ خِلَافٍ ثُمَّ
لَأُصَلِّبَنَّكُمْ أَجْمَعِينَ ﴿١٢٤﴾

124. "నేను తప్పక మీ ఒక ప్రక్క చేతులను మరొక ప్రక్క కాళ్ళను నరికిస్తాను. ఆ తరువాత మీరందరినీ సిలువపై ఎక్కిస్తాను."

قَالُوا إِنَّا إِلَىٰ رَبِّنَا مُنقَلِبُونَ ﴿١٢٥﴾

125. వారు ఇలా జవాబు ఇచ్చారు: "నిశ్చయంగా, మేము మా ప్రభువు వద్దకే కదా మరలిపోయేది!

وَمَا تَنقِمُ مِنَّا إِلَّا أَنْ آمَنَّا بِآيَاتِ رَبِّنَا لَمَّا
جَاءَتْنَا ۚ رَبَّنَا أَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَتَوَفَّنَا
مُسْلِمِينَ ﴿١٢٦﴾

126. "మరియు మా ప్రభువు తరఫు నుండి మావద్దకు వచ్చిన సూచనలను, మేము విశ్వసించామనే కదా! నీవు మాతో పగతీర్చుకోదలచావు." (ఇలా ప్రార్థించారు): "ఓ మా ప్రభూ! మాకు సహనమొసంగు. మేము నీకు విధేయులముగా (ముస్లింలముగా) మృతి నొందేటట్లు చేయి!"

وَقَالَ الْمَلَأُ مِن قَوْمِ فِرْعَوْنَ أَتَذَرُ مُوسَىٰ
وَقَوْمَهُ لِيُفْسِدُوا فِي الْأَرْضِ وَيَذَرَكَ
وَآلِهَتَكَ ۚ قَالَ سَنُقَتِّلُ أَبْنَاءَهُمْ وَنَسْتَحْيِي
نِسَاءَهُمْ وَإِنَّا فَوْقَهُمْ قَاهِرُونَ ﴿١٢٧﴾

127. మరియు ఫిర్'ఔన్ జాతి నాయకులు అతనితో అన్నారు: "ఏమీ? భూమిలో కల్లోలం రేకెత్తించటానికి మరియు నిన్నూ నీ దేవతలను విడిచిపోవటానికి, నీవు మూసాను మరియు అతని జాతి వారిని వదలు తున్నావా?" అతడు (ఫిర్'ఔన్) జవాబిచ్చాడు: "మేము తప్పక వారి కుమారులను చంపి వారి కుమార్తెలను బ్రతకనిస్తాము. మరియు నిశ్చయంగా, మేము వారిపై ప్రాబల్యం కలిగిఉన్నాము."

قَالَ مُوسَىٰ لِقَوْمِهِ اسْتَعِينُوا بِاللَّهِ وَاصْبِرُوا ۖ
إِنَّ الْأَرْضَ لِلَّهِ يُورِثُهَا مَن يَشَاءُ مِنْ
عِبَادِهِ ۖ وَالْعَاقِبَةُ لِلْمُتَّقِينَ ﴿١٢٨﴾

128. మూసా తనజాతి వారితో అన్నాడు: "అల్లాహ్ సహాయం కోరండి మరియు సహనం వహించండి. నిశ్చయంగా ఈ భూమి అల్లాహ్‌దే! ఆయన తనదాసులలో, తాను కోరిన వారిని

www.Quranpdf.blogspot.in

దానికి వారసులుగా చేస్తాడు. మరియు అంతిమ (సాఫల్యం) దైవభీతి గలవారిదే!"

129. (మూసా జాతివారు) అన్నారు: "నీవు రాక పూర్వమూ మరియు నీవు వచ్చిన తర్వాతనూ మేము బాధించబడ్డాము!" (మూసా) జవాబిచ్చాడు: "మీ ప్రభువు త్వరలోనే మీ శత్రువులను నాశనం చేసి మిమ్మల్ని భూమిలో 'ఖలీఫాలుగా[1] చేసినప్పుడు మీరు ఎలా ప్రవర్తిస్తారో ఆయన చూస్తాడు?"

قَالُوٓا أُوذِينَا مِن قَبْلِ أَن تَأْتِيَنَا وَمِنۢ بَعْدِ مَا جِئْتَنَا ۚ قَالَ عَسَىٰ رَبُّكُمْ أَن يُهْلِكَ عَدُوَّكُمْ وَيَسْتَخْلِفَكُمْ فِى ٱلْأَرْضِ فَيَنظُرَ كَيْفَ تَعْمَلُونَ ﴿١٢٩﴾

130. మరియు వాస్తవానికి, మేము ఫిర్'ఔన్ జాతి వారిని - బహుశా వారికి తెలివి వస్తుందేమోనని - ఎన్నో సంవత్సరాల వరకు కరువుకు, ఫలాల నష్టానికి గురిచేశాము.

وَلَقَدْ أَخَذْنَآ ءَالَ فِرْعَوْنَ بِٱلسِّنِينَ وَنَقْصٍ مِّنَ ٱلثَّمَرَٰتِ لَعَلَّهُمْ يَذَّكَّرُونَ ﴿١٣٠﴾

131. ఆ పిదప వారికి మంచికాలం వచ్చినపుడు వారు: "మేము దీనికే అర్హులం!" అని అనేవారు. కాని వారికి కష్టకాలం దాపురించినపుడు, వారు మూసా మరియు అతనితో పాటు ఉన్నవారిని తమకు అపశకునంగా పరిగణించేవారు.[2] వాస్తవానికి వారి అపశకునాలన్నీ అల్లాహ్ చేతులలోనే ఉన్నాయి, కాని వారిలో చాలా మందికి తెలియదు.

فَإِذَا جَآءَتْهُمُ ٱلْحَسَنَةُ قَالُوا لَنَا هَٰذِهِۦ ۖ وَإِن تُصِبْهُمْ سَيِّئَةٌ يَطَّيَّرُوا بِمُوسَىٰ وَمَن مَّعَهُۥٓ ۗ أَلَآ إِنَّمَا طَٰٓئِرُهُمْ عِندَ ٱللَّهِ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿١٣١﴾

132. మరియు వారు (మూసాతో) అన్నారు: "నీవు మమ్మల్ని భ్రమింపజేయటానికి ఏ సూచనను తెచ్చినా మేము నిన్ను నమ్మేవారం కాము!"

وَقَالُوا مَهْمَا تَأْتِنَا بِهِۦ مِنْ ءَايَةٍ لِّتَسْحَرَنَا بِهَا فَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِينَ ﴿١٣٢﴾

133. కావున మేము వారిపై జల ప్రళయం ('తూఫాన్), మిడుతలదండు, పేనులు, కప్పలు మరియు రక్తం మొదలైన

فَأَرْسَلْنَا عَلَيْهِمُ ٱلطُّوفَانَ وَٱلْجَرَادَ وَٱلْقُمَّلَ وَٱلضَّفَادِعَ وَٱلدَّمَ ءَايَٰتٍ مُّفَصَّلَٰتٍ فَٱسْتَكْبَرُوا

---

1. యస్త'ఖ్లిఫకుమ్: అంటే మిమ్మల్ని ఉత్తరాధికారులుగా, వారసులుగా లేక నాయకులుగా చేస్తాడు.

2. 'తాఇ'రున్: ఎగురుట. 'తాఇ'రుహుమ్: అపశకునం. ప్రాచీన కాలంలో శుభ-అశుభ శకునాలను పక్షులను ఎగురవేసి అంచనా వేసేవారు. శకునాలు చూడటం ఇస్లాంలో 'హరాం. శకునాలను గురించి ఇంకా చూడండి, 3:49, 5:110, 17:13, 27:47 మరియు 36:18-19.

www.Quranpdf.blogspot.in

స్పష్టమైన సూచనలను పంపాము.[1] అయినా వారు దురహంకారం చూపారు మరియు వారసలు మహా అపరాధులు.

وَكَانُوا قَوْمًا مُّجْرِمِينَ ﴿١٣٣﴾

134. మరియు వారిపైకి ఆపద వచ్చినపుడు వారనేవారు: "ఓ మూసా! నీ ప్రభువు నీకిచ్చిన వాగ్దానం ఆధారంగా నీవు మా కొరకు ప్రార్థించు! ఒకవేళ నీవు మా నుండి ఈ ఆపదను తొలగిస్తే మేము నిన్ను విశ్వసిస్తాము; మరియు ఇస్రాయీ'ల్ సంతతి వారిని తప్పక నీవెంట పంపుతాము."

وَلَمَّا وَقَعَ عَلَيْهِمُ الرِّجْزُ قَالُوا يَا مُوسَى ادْعُ لَنَا
رَبَّكَ بِمَا عَهِدَ عِندَكَ ۖ لَئِن كَشَفْتَ عَنَّا
الرِّجْزَ لَنُؤْمِنَنَّ لَكَ وَلَنُرْسِلَنَّ مَعَكَ بَنِي
إِسْرَائِيلَ ﴿١٣٤﴾

135. కానీ, ఒక నిర్ణీతకాలం వరకు వారి నుండి ఆపదను తొలగించగానే - ఆ కాలానికి వారు చేరుకోవలసినవారే కాబట్టి - వారు తమ వాగ్దానాన్ని భంగపరిచే వారు!

فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ الرِّجْزَ إِلَىٰ أَجَلٍ هُم
بَالِغُوهُ إِذَا هُمْ يَنكُثُونَ ﴿١٣٥﴾

136. కావున మేము వారికి ప్రతీకారం చేశాము మరియు వారిని సముద్రంలో ముంచివేశాము, ఎందుకంటే! వాస్తవానికి వారు మా సూచనలను అసత్యాలని తిరస్కరించేవారు మరియు వాటిని లక్ష్యపెట్టకుండా ఉన్నారు.

فَانتَقَمْنَا مِنْهُمْ فَأَغْرَقْنَاهُمْ فِي الْيَمِّ بِأَنَّهُمْ
كَذَّبُوا بِآيَاتِنَا وَكَانُوا عَنْهَا غَافِلِينَ ﴿١٣٦﴾

137. మరియు వారి స్థానంలో బలహీనులుగా ఎంచబడేవారిని మేము శుభాలతో నింపిన, ఆ దేశపు తూర్పు భాగాలకు మరియు పశ్చిమ భాగాలకు వారసులుగా చేశాము.[2] ఈ విధంగా నీ ప్రభువు ఇస్రాయీ'ల్ సంతతి వారికి చేసిన ఉత్తమమైన వాగ్దానం, వారు ఓర్పువహించి నందుకు పూర్తి అయింది.[3] మరియు ఫిర్'ఔన్

وَأَوْرَثْنَا الْقَوْمَ الَّذِينَ كَانُوا يُسْتَضْعَفُونَ
مَشَارِقَ الْأَرْضِ وَمَغَارِبَهَا الَّتِي بَارَكْنَا فِيهَا ۖ
وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ الْحُسْنَىٰ عَلَىٰ بَنِي إِسْرَائِيلَ
بِمَا صَبَرُوا ۖ وَدَمَّرْنَا مَا كَانَ يَصْنَعُ فِرْعَوْنُ
وَقَوْمُهُ وَمَا كَانُوا يَعْرِشُونَ ﴿١٣٧﴾

---

1. ఈ తొమ్మిది అద్భుత సూచనలు: 1) కర్ర, 2) చేయి తెల్లగా మారుట, 3) కరువు (ఫల, పంటల నష్టం), 4) జల ప్రళయం (తుఫాను), 5) మిడుతల దండు, 6) పేనులు, 7) కప్పలు, 8) రక్తం, 9) సముద్రంలో త్రోవ.

2. చూడండి, 3:26.

3. ఈ వాగ్దానం కొరకు చూడండి, 7:128-129 మరియు 28:5-6.

www.Quranpdf.blogspot.in

మరియు అతని జాతివారు ఉత్పత్తి చేసిన వాటిని మరియు ఎత్తిన (నిర్మించిన) కట్టడాలను నాశనంచేశాము.[1]

138. మరియు మేము ఇస్రాయీ'ల్ సంతతివారిని సముద్రం దాటించిన తరువాత వారు (నడుస్తూ) తమ విగ్రహాలను ఆరాధించే ఒక జాతివారి వద్దకు చేరారు.[2] వారన్నారు: "ఓ మూసా! వీరి ఆరాధ్య దైవాలవలే మాకు కూడ ఒక ఆరాధ్య దైవాన్ని నియమించు." (దానికి మూసా) జవాబిచ్చాడు: "నిశ్చయంగా, మీరు జ్ఞానహీనులైన జాతికి చెందినవారు."

وَجَٰوَزۡنَا بِبَنِيٓ إِسۡرَٰٓءِيلَ ٱلۡبَحۡرَ فَأَتَوۡاْ عَلَىٰ قَوۡمٖ يَعۡكُفُونَ عَلَىٰٓ أَصۡنَامٖ لَّهُمۡۚ قَالُواْ يَٰمُوسَى ٱجۡعَل لَّنَآ إِلَٰهٗا كَمَا لَهُمۡ ءَالِهَةٞۚ قَالَ إِنَّكُمۡ قَوۡمٞ تَجۡهَلُونَ ١٣٨

139. "నిశ్చయంగా వీరు ఆచరిస్తున్నందుకు (విగ్రహారాధన చేస్తున్నందుకు) నాశనం చేయబడతారు. వీరు చేస్తున్నదంతా నిరర్థకమైనదే."

إِنَّ هَٰٓؤُلَآءِ مُتَبَّرٞ مَّا هُمۡ فِيهِ وَبَٰطِلٞ مَّا كَانُواْ يَعۡمَلُونَ ١٣٩

140. (మూసా ఇంకా) ఇలా అన్నాడు: "ఏమీ? నేను అల్లాహ్‌ను వదలి మరొక ఆరాధ్య దైవాన్ని మీకొరకు అన్వేషించాలా? వాస్తవానికి ఆయనే (మీ కాలపు) సర్వలోకాల వారిపై మీకు ఘనతను ప్రసాదించాడు కదా!"

قَالَ أَغَيۡرَ ٱللَّهِ أَبۡغِيكُمۡ إِلَٰهٗا وَهُوَ فَضَّلَكُمۡ عَلَى ٱلۡعَٰلَمِينَ ١٤٠

141. మరియు మేము మిమ్మల్ని ఫిర్'ఔన్ జాతివారి నుండి విముక్తి కలిగించిన సందర్భాన్ని (జ్ఞాపకం చేసుకోండి). వారు మిమ్మల్ని ఘోర బాధకు గురిచేస్తూ ఉన్నారు. మీ కుమారులను చంపి, మీ స్త్రీలను సజీవులుగా వదులుతూ ఉన్నారు. మరియు ఇందు మీ ప్రభువు తరఫునుండి మీకొక గొప్ప పరీక్ష ఉండింది. (1/4)

وَإِذۡ أَنجَيۡنَٰكُم مِّنۡ ءَالِ فِرۡعَوۡنَ يَسُومُونَكُمۡ سُوٓءَ ٱلۡعَذَابِ يُقَتِّلُونَ أَبۡنَآءَكُمۡ وَيَسۡتَحۡيُونَ نِسَآءَكُمۡۚ وَفِي ذَٰلِكُم بَلَآءٞ مِّن رَّبِّكُمۡ عَظِيمٞ ١٤١

---

1. ఇస్రాయీ'ల్ సంతతివారు, బహుశా సూయుజ్ అగాధం (Gulf of Suez)ను దాటి సినాయి వైపుకు వెళ్ళారు. మరియు ఫిర్'ఔను మరియు అతని సైన్యం అందులో మునిగిపోయారు.
2. ఈ ప్రజలు ఎవరో ఖుర్ఆన్‌లో లేదు. వారు అమాలేకీయ (Amalekites) తెగకు చెందిన 'అరబ్బులు కావచ్చు! వీరు దక్షిణ ఫలస్తీన్‌లో మరియు సినాయి ద్వీపకల్పం (Peninsula)లో నివసించేవారు.

www.Quranpdf.blogspot.in

وَوٰعَدْنَا مُوسٰى ثَلٰثِينَ لَيْلَةً وَأَتْمَمْنٰهَا
بِعَشْرٍ فَتَمَّ مِيقٰتُ رَبِّهِۦٓ أَرْبَعِينَ لَيْلَةً ۚ
وَقَالَ مُوسٰى لِأَخِيهِ هٰرُونَ اخْلُفْنِى فِى
قَوْمِى وَأَصْلِحْ وَلَا تَتَّبِعْ سَبِيلَ
الْمُفْسِدِينَ ﴿١٤٢﴾

142. * మరియు మేము మూసా కొరకు (సినాయి కొండపై) ముప్ఫైరాత్రుల (గడువు) నిర్ణయించాము. తరువాత పది (రాత్రులు) పొడిగించాము. ఈ విధంగా అతని ప్రభువు నిర్ణయించిన నలభైరాత్రుల గడువు పూర్తి అయ్యింది. మూసా తన సోదరుడగు హారూన్‌తో అన్నాడు: "నీవు నా జాతి ప్రజలలో నాకు ప్రాతినిధ్యంవహించు మరియు సంస్కరణకు పాటుపడు మరియు అరాచకాలు చేసేవారి మార్గాన్ని అనుసరించకు."

وَلَمَّا جَآءَ مُوسٰى لِمِيقٰتِنَا وَكَلَّمَهُۥ رَبُّهُۥ قَالَ رَبِّ
أَرِنِىٓ أَنظُرْ إِلَيْكَ ۚ قَالَ لَن تَرٰىنِى وَلٰكِنِ انظُرْ
إِلَى الْجَبَلِ فَإِنِ اسْتَقَرَّ مَكَانَهُۥ فَسَوْفَ تَرٰىنِى ۚ
فَلَمَّا تَجَلّٰى رَبُّهُۥ لِلْجَبَلِ جَعَلَهُۥ دَكًّا وَخَرَّ
مُوسٰى صَعِقًا ۚ فَلَمَّآ أَفَاقَ قَالَ سُبْحٰنَكَ تُبْتُ
إِلَيْكَ وَأَنَا۠ أَوَّلُ الْمُؤْمِنِينَ ﴿١٤٣﴾

143. మరియు మూసా మేము నిర్ణయించిన సమయానికి (మా నిర్ణీత చోటుకు) వచ్చినపుడు, అతని ప్రభువు అతనితో మాట్లాడాడు. (మూసా) అన్నాడు: "ఓ నా ప్రభూ! నాకు నీ దర్శన భాగ్యమివ్వు (కనిపించు). నేను నిన్ను చూడదలచాను!" (అల్లాహ్) అన్నాడు: "నీవు నన్ను (ఏ మాత్రం) చూడ లేవు! కాని ఈ పర్వతంవైపుకు చూడు! ఒకవేళ అది తన స్థానంలో స్థిరంగా ఉండగలిగితే, అప్పుడు నీవు నన్ను చూడగలవనుకో!"[1] అతని ప్రభువు ఆ కొండపై తన తేజస్సును ప్రసరింపజేయగా అది భస్మమై పోయింది మరియు మూసా స్పృహతప్పి పడిపోయాడు. తెలివి వచ్చిన తరువాత (మూసా) అన్నాడు: "నీవు సర్వలోపాలకు అతీతుడవు, నేను పశ్చాత్తాపంతో నీ వైపుకు మరలుతున్నాను మరియు నేను విశ్వసించేవారిలో మొట్టమొదటి వాడను."[2]

---

1. 'స'హీ'హ్ 'హదీస్'ల ద్వారా విశదమయ్యేది ఏమిటంటే, ఇహలోక జీవితంలో ఏ మానవుడు కూడా అల్లాహ్ (సు.తా.)ను చూడలేడు. అహ్లె-సున్నత్ వారి అఖీదహ్ ఏమిటంటే పునరుత్థాన దినమున అహ్లె- ఈమాన్ (విశ్వాసు)లకు అల్లాహుతా'ఆలా దర్శనభాగ్యం లభిస్తుంది మరియు స్వర్గంలో కూడా వారికి అల్లాహ్ (సు.తా.) దర్శనం లభిస్తుంది.

2. ఇది రెండవసారి మూసా ('అ.స.) అల్లాహ్ (సు.తా.)తో మాట్లాడింది. మొదటి సారి అతను 'తువా

www.Quranpdf.blogspot.in

قَالَ يٰمُوْسٰٓى اِنِّى اصْطَفَيْتُكَ عَلَى النَّاسِ بِرِسٰلٰتِىْ وَبِكَلَامِىْ ۖ فَخُذْ مَآ اٰتَيْتُكَ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ﴿١٤٤﴾

144. (అల్లాహ్) అన్నాడు: "ఓ మూసా - ప్రవక్త పదవికి మరియు సంభాషించటానికి - నిశ్చయంగా, నేను ప్రజలందరిలో, నిన్ను ఎన్నుకున్నాను. కావున నేను నీకిచ్చిన దానిని తీసుకొని, కృతజ్ఞులలో చేరు."

وَكَتَبْنَا لَهٗ فِى الْاَلْوَاحِ مِنْ كُلِّ شَىْءٍ مَّوْعِظَةً وَّتَفْصِيْلًا لِّكُلِّ شَىْءٍ ۚ فَخُذْهَا بِقُوَّةٍ وَّاْمُرْ قَوْمَكَ يَاْخُذُوْا بِاَحْسَنِهَا ۗ سَاُورِيْكُمْ دَارَ الْفٰسِقِيْنَ ﴿١٤٥﴾

145. మరియు మేము అతని కొరకు, ఫలకాల మీద ప్రతి విధమైన ఉపదేశాన్ని ప్రతి వ్యవహారానికి సంబంధించిన వివరాలను వ్రాసిఇచ్చి, అతని (మూసా)తో అన్నాము: "వీటిని గట్టిగాపట్టుకో! మరియు వీటి ఉత్తమ ఉపదేశాలను అనుసరించమని నీ జాతివారిని ఆజ్ఞాపించు. త్వరలోనే నేను అవిధేయుల (ఫాసిఖూన్‌ల) నివాసాన్ని మీకు చూపుతాను."[1]

سَاَصْرِفُ عَنْ اٰيٰتِىَ الَّذِيْنَ يَتَكَبَّرُوْنَ فِى الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ۗ وَاِنْ يَّرَوْا كُلَّ اٰيَةٍ لَّا يُؤْمِنُوْا بِهَا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ الرُّشْدِ لَا يَتَّخِذُوْهُ سَبِيْلًا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ الْغَىِّ يَتَّخِذُوْهُ سَبِيْلًا ۗ ذٰلِكَ بِاَنَّهُمْ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَكَانُوْا عَنْهَا غٰفِلِيْنَ ﴿١٤٦﴾

146. ఏ హక్కూ లేకుండా భూమిపై దురహంకారంతో వ్యవహరించే వారిని నేను నా సూచన(ఆయాత్)ల నుండి దూరంచేస్తాను. మరియు వారు ఏ సూచన (ఆయత్)ను చూసినా దానిని విశ్వసించరు.[2] ఒకవేళ సన్మార్గమైన మార్గం వారిముందుకు వచ్చినా, వారు దానిని అవలంబించరు. కాని వారు తప్పుదారిని చూస్తే దానిని అవలంబిస్తారు.[3] ఎందుకంటే వాస్తవానికి, వారు మా సూచన (ఆయాత్)లను అబద్ధాలని తిరస్కరించారు మరియు వాటి నుండి నిర్లక్ష్యులై ఉన్నారు.[4]

వాదిలో వెలుగు చూసి దానినుండి కొరివి తీసుకురావటానికి పోయినప్పుడు, అల్లాహుతా'ఆలా అతనిని ప్రవక్తగా ఎన్నుకొని ఫిర్'ఔను జాతివారి వద్దకు అద్భుత చిహ్నాలతో పంపాడు.

1. ఇది అమాలేకీయుల షామ్ రాజ్యం కావచ్చు. వారు అల్లాహుతా'ఆలాకు అవిధేయులై ఉండిరి, (ఇబ్నె-కసీ'ర్).

2. చూడండి, 10:96-97.

3. ఈ విషయం ఈ కాలంలో గూడ జరుగుతోంది. ఈ కాలపు చాలామంది ముస్లింలు కూడా మంచినుండి దూరమైపోతున్నారు మరియు చెడును అవలంబిస్తున్నారు.

4. చూడండి, 96:67.

www.Quranpdf.blogspot.in

وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَلِقَاءِ الْآخِرَةِ حَبِطَتْ أَعْمَالُهُمْ ۚ هَلْ يُجْزَوْنَ إِلَّا مَا كَانُوا يَعْمَلُونَ ﴿١٤٧﴾

147. మరియు మా సూచన (ఆయాత్)లను మరియు పరలోక దర్శనాన్ని (పునరుత్థాన దినాన్ని) అబద్ధాలని తిరస్కరించినవారు చేసిన కర్మలన్నీ వ్యర్థమవుతాయి. ఏమీ? వారు కేవలం తమ కర్మలకు తగిన ప్రతిఫలం తప్ప మరేమైనా పొందగలరా?

وَاتَّخَذَ قَوْمُ مُوسَىٰ مِن بَعْدِهِ مِنْ حُلِيِّهِمْ عِجْلًا جَسَدًا لَّهُ خُوَارٌ ۚ أَلَمْ يَرَوْا أَنَّهُ لَا يُكَلِّمُهُمْ وَلَا يَهْدِيهِمْ سَبِيلًا ۘ اتَّخَذُوهُ وَكَانُوا ظَالِمِينَ ﴿١٤٨﴾

148. మరియు మూసా జాతివారు, అతను పోయిన పిదప తమ ఆభరణాలతో ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారుచేశారు. దానిలోనుండి (ఆవు అరుపువంటి) ధ్వని వచ్చేది. ఏమీ? అది వారితో మాట్లాడ జాలదని మరియు వారికి ఏవిధమైన మార్గదర్శకత్వం చేయజాలదని వారికి తెలియదా? అయినా వారు దానిని (దైవంగా) చేసుకొని పరమ దుర్మార్గులయ్యారు.[1]

وَلَمَّا سُقِطَ فِي أَيْدِيهِمْ وَرَأَوْا أَنَّهُمْ قَدْ ضَلُّوا قَالُوا لَئِن لَّمْ يَرْحَمْنَا رَبُّنَا وَيَغْفِرْ لَنَا لَنَكُونَنَّ مِنَ الْخَاسِرِينَ ﴿١٤٩﴾

149. మరియు వారు మార్గం తప్పారని తెలుసుకున్నప్పుడు పశ్చాత్తాపంతో మొత్తుకుంటూ అనేవారు: "మా ప్రభువు మమ్మల్ని కరుణించి, మమ్మల్ని క్షమించకపోతే మేము తప్పక నాశనం అయ్యేవారమే!"

وَلَمَّا رَجَعَ مُوسَىٰ إِلَىٰ قَوْمِهِ غَضْبَانَ أَسِفًا قَالَ بِئْسَمَا خَلَفْتُمُونِي مِن بَعْدِي ۖ أَعَجِلْتُمْ أَمْرَ رَبِّكُمْ ۖ وَأَلْقَى الْأَلْوَاحَ وَأَخَذَ بِرَأْسِ أَخِيهِ يَجُرُّهُ إِلَيْهِ ۚ قَالَ ابْنَ أُمَّ إِنَّ الْقَوْمَ اسْتَضْعَفُونِي

150. మరియు మూసా తన జాతివారి వద్దకు తిరిగివచ్చి క్రోధంతో విచారంతో అన్నాడు: "నేను వెళ్ళిన పిదప మీరు ఆచరించింది ఎంతచెడ్డది! ఏమీ? మీ ప్రభువు ఆజ్ఞ (రాకముందే) తొందరపడి (ఆయన ఆరాధనను

---

1. మూసా ('అ.స.) 'తూర్ పర్వతంపైకి నలభై రాత్రుల కొరకు వెళ్ళినప్పుడు సామిరి ప్రజల ఆభరణాలతో ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారుచేస్తాడు. అందులోనుండి గాలి దూరినప్పుడు ఆవు అరుపువంటి అరుపు వచ్చేది. దానిని అతడు ఇదే మీ ఆరాధ్య దైవం అని అంటాడు. ప్రజలు మూఢత్వంలో అతనిని అనుసరించి దానిని పూజించ సాగుతారు. ఏ విధంగానైతే ఈ నాడు కూడా, ఈ విధమైన మూఢనమ్మకాలు గలవారి కొరత లేదో! అది వారికి లాభం గానీ, నష్టం గానీ చేయలేదని తెలిసి కూడా, ప్రజలు ఇటువంటి వాటిని ఆరాధించడం, ప్రాచీనకాలం నుండి వస్తున్న తప్పుడు ఆచారమే!

www.Quranpdf.blogspot.in

وَكَادُوا يَقْتُلُونَنِي فَلَا تُشْمِتْ بِيَ الْأَعْدَاءَ وَلَا
تَجْعَلْنِي مَعَ الْقَوْمِ الظَّالِمِينَ ﴿١٥٠﴾

వదిలారా)?'' తరువాత ఫలకాలను పడవేసి,[1] తన సోదరుని తల వెంట్రుకలను పట్టుకొని తనవైపునకు లాగాడు. (హారూన్) అన్నాడు: ''నా సోదరుడా (తల్లి కుమారుడా)! వాస్తవానికి ఈ ప్రజలు బలహీనునిగా చూసి నన్ను చంపేవారే,[2] కావున నీవు (మన) శత్రువులకు, నన్ను చూసి సంతోషించే అవకాశం ఇవ్వకు మరియు నన్ను దుర్మార్గులలో లెక్కించకు!''

قَالَ رَبِّ اغْفِرْ لِي وَلِأَخِي وَأَدْخِلْنَا فِي رَحْمَتِكَ ۖ
وَأَنْتَ أَرْحَمُ الرَّاحِمِينَ ﴿١٥١﴾

151. (మూసా) అన్నాడు: ''ఓ నా ప్రభూ! నన్నూ మరియు నా సోదరుణ్ణి క్షమించు. మరియు మా ఇద్దరినీ నీ కారుణ్యంలోకి చేర్చుకో. మరియు నీవే కరుణించేవారిలో అందరికంటే అధికంగా కరుణించేవాడవు!''

إِنَّ الَّذِينَ اتَّخَذُوا الْعِجْلَ سَيَنَالُهُمْ غَضَبٌ مِنْ
رَبِّهِمْ وَذِلَّةٌ فِي الْحَيَاةِ الدُّنْيَا ۚ وَكَذَٰلِكَ نَجْزِي
الْمُفْتَرِينَ ﴿١٥٢﴾

152. ఆవుదూడను (దైవంగా) చేసుకున్న వారు తప్పకుండా తమ ప్రభువు ఆగ్రహానికి గురిఅవుతారు మరియు వారు ఇహలోక జీవితంలో అవమానం పాలవుతారు. మరియు అసత్యాలు కల్పించే వారిని మేము ఇదే విధంగా శిక్షిస్తాము.

وَالَّذِينَ عَمِلُوا السَّيِّئَاتِ ثُمَّ تَابُوا مِنْ بَعْدِهَا
وَآمَنُوا إِنَّ رَبَّكَ مِنْ بَعْدِهَا لَغَفُورٌ رَحِيمٌ ﴿١٥٣﴾

153. మరియు ఎవరు దుష్కార్యాలు చేసినపిదప, పశ్చాత్తాపపడతారో మరియు విశ్వసిస్తారో! అలాంటి వారు నిశ్చయంగా, ఆ తరువాత నీ ప్రభువును క్షమించేవాడుగా, కరుణించేవాడుగా పొందుతారు.

وَلَمَّا سَكَتَ عَنْ مُوسَى الْغَضَبُ أَخَذَ الْأَلْوَاحَ ۖ

154. మరియు మూసా కోపం చల్లారిన

---

1. మూసా ('అ.స.), తన జాతివారు అల్లాహ్ (సు.తా.)ను వదలి ఆవుదూడ విగ్రహాన్ని ఆరాధించటాన్ని చూసి, క్రోధావేశంలో ఏమీ తోచక - తన సోదరుణ్ణి పట్టుకొని శిక్షించటానికి, తన చేతులలో ఉన్న ఫలకాలను క్రిందపెట్టి - తన సోదరుని తలవెంట్రుకలను పట్టుకున్నారే గానీ, ఫలకాలకు అనాదరణ చేయటం అతని ఉద్దేశం కాదు. కోపం చల్లారిన తరువాత అతను వాటిని ఎత్తుకున్నారు. చూడండి ఆయత్, 154.

2. చూడండి, 20:92-94.

www.Quranpdf.blogspot.in

وَفِي نُسْخَتِهَا هُدًى وَرَحْمَةٌ لِّلَّذِينَ هُمْ لِرَبِّهِمْ يَرْهَبُونَ ﴿١٥٤﴾

తరువాత ఆ ఫలకాలను ఎత్తుకున్నాడు.[1] మరియు తమ ప్రభువుకు భయపడే వారికి, వాటి వ్రాతలలో మార్గదర్శకత్వం మరియు కారుణ్యం ఉన్నాయి.

وَاخْتَارَ مُوسَىٰ قَوْمَهُ سَبْعِينَ رَجُلًا لِّمِيقَاتِنَا ۖ فَلَمَّا أَخَذَتْهُمُ الرَّجْفَةُ قَالَ رَبِّ لَوْ شِئْتَ أَهْلَكْتَهُم مِّن قَبْلُ وَإِيَّايَ ۖ أَتُهْلِكُنَا بِمَا فَعَلَ السُّفَهَاءُ مِنَّا ۖ إِنْ هِيَ إِلَّا فِتْنَتُكَ تُضِلُّ بِهَا مَن تَشَاءُ وَتَهْدِي مَن تَشَاءُ ۖ أَنتَ وَلِيُّنَا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا ۖ وَأَنتَ خَيْرُ الْغَافِرِينَ ﴿١٥٥﴾

155. మరియు మేము నిర్ణయించిన గడువు కొరకు, మూసా తనజాతి వారిలో నుండి డెబ్భై మందిని ఎన్నుకున్నాడు. ఆ పిదప వారిని భూకంపం ఆవరించగా[2] (మూసా) ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నీవు కోరితే, వీరిని మరియు నన్ను కూడా ఇంతకు పూర్వమే సంహరించి ఉండేవాడవు. ఏమీ? మాలో కొందరు మూఢులు చేసిన పనికి నీవు మమ్మల్ని నశింపజేస్తావా? ఇదంతా నీ పరీక్షయే! దీని ద్వారా నీవు కోరిన వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తావు మరియు నీవు కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తావు. మా సంరక్షకుడవు నీవే, కావున మమ్మల్ని క్షమించు, మమ్మల్ని కరుణించు. మరియు క్షమించే వారందరిలో నీవే అత్యుత్తముడవు! (3/8)

وَاكْتُبْ لَنَا فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ ۚ قَالَ عَذَابِي أُصِيبُ بِهِ مَنْ أَشَاءُ ۖ وَرَحْمَتِي وَسِعَتْ كُلَّ شَيْءٍ ۚ فَسَأَكْتُبُهَا لِلَّذِينَ يَتَّقُونَ وَيُؤْتُونَ الزَّكَاةَ وَالَّذِينَ هُم بِآيَاتِنَا يُؤْمِنُونَ ﴿١٥٦﴾

156. * "మాకు ఇహలోకంలో మరియు పరలోకంలో కూడా మంచిస్థితినే వ్రాయి. నిశ్చయంగా, మేము నీ వైపునకే మరలాము." (అల్లాహ్) సమాధానం ఇచ్చాడు: "నేను కోరిన వారికి నా శిక్షను విధిస్తాను. నా కారుణ్యం ప్రతిదానిని ఆవరించి ఉన్నది.[3] కనుక నేను దానిని దైవభీతి గలవారికీ, విధిదానం ('జకాత్) ఇచ్చేవారికీ మరియు నా సూచనలను

---

1. మూసా ('అ.స.) ఫలకాలను క్రింద పెట్టారు. అవి ముక్కలు కాలేదు. కావున కోపం చల్లారిన తరువాత మూసా ('అ.స.) ఆ ఫలకాలను తిరిగి తీసుకున్నారు.

2. చూడండి, 2:55 అక్కడ పిడుగు('సా'యిఖతున్)పడి ఆ 70 మంది చనిపోయినట్లు ఉంది. బహుశా ఈ రెండు శిక్షలు వచ్చి ఉండవచ్చు. మూసా ('అ.స.) ప్రార్థనవల్ల ఆ 70 మంది మళ్ళీ సజీవులయ్యారు.

3. చూడండి, 6:12 మరియు 54.

www.Quranpdf.blogspot.in

విశ్వసించే వారికీ వ్రాస్తాను!

ٱلَّذِينَ يَتَّبِعُونَ ٱلرَّسُولَ ٱلنَّبِيَّ ٱلْأُمِّيَّ ٱلَّذِى يَجِدُونَهُۥ مَكْتُوبًا عِندَهُمْ فِى ٱلتَّوْرَىٰةِ وَٱلْإِنجِيلِ يَأْمُرُهُم بِٱلْمَعْرُوفِ وَيَنْهَىٰهُمْ عَنِ ٱلْمُنكَرِ وَيُحِلُّ لَهُمُ ٱلطَّيِّبَٰتِ وَيُحَرِّمُ عَلَيْهِمُ ٱلْخَبَٰٓئِثَ وَيَضَعُ عَنْهُمْ إِصْرَهُمْ وَٱلْأَغْلَٰلَ ٱلَّتِى كَانَتْ عَلَيْهِمْ ۚ فَٱلَّذِينَ ءَامَنُوا۟ بِهِۦ وَعَزَّرُوهُ وَنَصَرُوهُ وَٱتَّبَعُوا۟ ٱلنُّورَ ٱلَّذِىٓ أُنزِلَ مَعَهُۥٓ ۙ أُو۟لَٰٓئِكَ هُمُ ٱلْمُفْلِحُونَ ﴿١٥٧﴾

157. "ఎవరైతే ఈ సందేశహరుణ్ణి నిరక్ష్యరాస్యుడైన[1] ఈ ప్రవక్తను అనుసరిస్తారో! ఎవరి ప్రస్తావన వారి వద్దవున్న 'తౌరాత్ మరియు ఇంజీల్ గ్రంథాలలో వ్రాయబడి ఉన్నదో,[2] అతను వారికి ధర్మమును ఆదేశిస్తాడు మరియు అధర్మము నుండి నిషేధిస్తాడు మరియు వారికొరకు పరిశుద్ధమైన వస్తువులను ధర్మసమ్మతంచేసి అపరిశుద్ధమైన వాటిని నిషేధిస్తాడు. వారిపై మోపబడిన భారాలను మరియు వారి నిర్బంధాలను తొలగిస్తాడు. కావున అతనిని సమర్థించి, అతనితో సహకరించి, అతనిపై అవతరింపజేయబడిన జ్యోతిని అనుసరించే వారు మాత్రమే సాఫల్యం పొందేవారు."

قُلْ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنِّى رَسُولُ ٱللَّهِ إِلَيْكُمْ جَمِيعًا ٱلَّذِى لَهُۥ مُلْكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۖ لَآ إِلَٰهَ إِلَّا هُوَ يُحْىِۦ وَيُمِيتُ ۖ فَـَٔامِنُوا۟

158. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "మానవులారా! నిశ్చయంగా, నేను మీ అందరి వైపునకు (పంపబడిన) అల్లాహ్ యొక్క సందేశహరుడను.[3] భూమ్యాకాశాల

---

1. అల్లాహ్ (సు.తా.) ఇక్కడ ము'హమ్మద్ ('స'అస)ను నిరక్షరాస్యుడైన ప్రవక్త అని విశదం చేస్తున్నాడు. అంటే అతను ఏమీ చదువనూ లేరు మరియు వ్రాయనూ లేరు. కాబట్టి అతను చెప్పే మాటలు ప్రాచీన గ్రంథాలలో నుండి చదివినవి కావు, అవి దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా అతనిపై అవతరింజేయబడినవి. కావున అతను వాటిని ప్రాచీన గ్రంథాలలో వ్రాయబడిన విధంగా గాకుండా నిజమైన వృత్తాంతాలను బోధించారు. ఎందుకంటే కొన్ని విషయాలు, ఈ నాటి తౌరాత్ మరియు ఇంజీల్‌లలో మార్చబడ్డాయి. వాటి నిజ వృత్తాంతం కేవలం అల్లాహుతా'ఆలాకే తెలుసు కాబట్టి 1400 సంవత్సరాలలో ఒక్కఅక్షరపు మార్పు కూడా చెందని ఈ ఖుర్ఆన్‌లో, వచ్చిన అల్లాహుతా'ఆలా వ'హీయే పరమసత్యం. అల్లాహ్ (సు.తా.) స్వయంగా తీర్పుదినం వరకు ఈ ఖుర్ఆన్‌ను, అది ఉన్నది ఉన్నట్లుగా భద్రంగా ఉంచుతానని తన గ్రంథంలో విశదంచేశాడు. చూడండి, ఖుర్ఆన్, 2:42, 4:47, 57:28, 61:6, 15:9.

2. ము'హమ్మద్ ('స'అస) అరబ్బులలో నుండి దైవప్రవక్తగా రాబోతున్నాడనే ప్రస్తావన కొరకు చూడండి, బైబిల్, ద్వితీయోపదేశ కాండము-(Deuteronomy), 18:15,18; కీర్తనలు-(Psalms), 118:22-23; యెషయా-(Isaiah), 42:1-13; హబక్కూకు-(Habakkuk), 3:3-4; మత్తయి-(Mathew), 21:42-43; యోహాను-(John), 14:16-17, 26-28, 16:7-14.

3. పూర్వ ప్రవక్తలు ('అలైహిమ్ స.) తమ తమ జాతులవారి వద్దకే పంపబడివుండిరి. మూసా

www.Quranpdf.blogspot.in

بِاللّٰهِ وَرَسُوْلِهِ النَّبِيِّ الْاُمِّيِّ الَّذِيْ يُؤْمِنُ بِاللّٰهِ وَكَلِمٰتِهٖ وَاتَّبِعُوْهُ لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ۝

సామ్రాజ్యాధిపత్యం ఆయనదే. ఆయన తప్ప మరొక ఆరాధ్యదేవుడు లేడు; ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు. కావున అల్లాహ్‌ను మరియు ఆయన సందేశహరుడు నిరక్షరాస్యుడైన ఈ ప్రవక్తను విశ్వసించండి. అతను అల్లాహ్‌ను మరియు ఆయన సందేశాలను విశ్వసిస్తాడు. అతనినే అనుసరించండి, అప్పుడే మీరు మార్గదర్శకత్వం పొందుతారు!"[1]

وَمِنْ قَوْمِ مُوْسٰٓى اُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ يَعْدِلُوْنَ ۝

159. మరియు మూసా జాతివారిలో సత్యం ప్రకారమే మార్గదర్శకత్వం చూపుతూ మరియు దాని(సత్యం) ప్రకారమే న్యాయం చేసే ఒక వర్గంవారు ఉన్నారు.[2]

وَقَطَّعْنٰهُمُ اثْنَتَيْ عَشْرَةَ اَسْبَاطًا اُمَمًا ؕ وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اِذِ اسْتَسْقٰىهُ قَوْمُهٗٓ اَنِ اضْرِبْ بِّعَصَاكَ الْحَجَرَ ۚ فَانْۢبَجَسَتْ مِنْهُ اثْنَتَا عَشْرَةَ عَيْنًا ؕ قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ مَّشْرَبَهُمْ ؕ وَظَلَّلْنَا عَلَيْهِمُ الْغَمَامَ وَاَنْزَلْنَا عَلَيْهِمُ الْمَنَّ وَالسَّلْوٰى ؕ كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا

160. మరియు మేము వారిని[3] పన్నెండు తెగలు (వర్గాలు)గా విభజించాము. మరియు మూసా జాతివారు అతనిని నీటి కొరకు అడిగినపుడు. మేము అతనిని: "నీ చేతి కర్రతో రాయిపైకొట్టు!" అని ఆజ్ఞాపించాము. అపుడు దానినుండి పన్నెండు ఊటలు ప్రవహించ సాగాయి. అపుడు ప్రతి తెగవారు, తాము నీళ్ళు

('అ.స.) ఇస్రాయీ'ల్ సంతతివారి కొరకు వచ్చారని తౌరాత్ అంటుంది. 'ఈసా ('అ.స.): "నేను దారి తప్పిన ఇస్రాయీ'ల్ సంతతి వారి కొరకు పంపబడ్డాను." అని అన్నారు. చూడండి, 5:46 వ్యాఖ్యానం 1. కాని ఇక్కడ అల్లాహ్ (సు.తా.) అంటున్నాడు: "(ఓ ము'హమ్మద్!) వారితో అను: 'మానవులారా! నిశ్చయంగా నేను మీ అందరివైపుకు పంపబడిన సందేశహరుడను, (ర'హ్మతల్ లిల్'ఆలమీన్, 21:107),' మరియు: 'ప్రవక్తలందరి ముద్రను ('ఖాతమన్నబియ్యీన్, 33:40).' "

1. ఇక్కడ మరొకసారి నిరక్షరాస్యుడుగా, దైవప్రవక్తగా, ము'హమ్మద్ ('స'అస) పేర్కొనబడ్డారు. అంటే అతనికి ఏ మానవగురువు లేడు. అతను నేర్చుకున్నది, దైవదూత జిబ్రీల్ ('అ.స.) తెచ్చిన, అల్లాహ్ (సు.తా.) దివ్యజ్ఞానం (వ'హీ), ద్వారా మాత్రమే. చూశారా! అది ఎంత మహత్త్యమైనదో! ఈ నాటికి కూడా దానివంటి ఒక్క సూరహ్ కూడా ఎవ్వరూ రచించి తేలేకపోయారు. ఎందుకంటే ఇది (దివ్యఖుర్ఆన్) మానవరచన కాదు, అల్లాహుతా'ఆలా తరఫునుండి అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం. ఇది అల్లాహ్ (సు.తా.) ద్వారానే పునరుత్థానదినం వరకు భద్రంగా ఉంచబడుతుందని అల్లాహుతా'ఆలా వ్యక్తం కూడా చేశాడు. చూడండి, 15:9.
2. చూడండి, 3:113-115. ఉదాహరణకు 'అబ్దుల్లాహ్ బిన్-సల్లామ్.
3. చూడండి, 5:12.

www.Quranpdf.blogspot.in

رَزَقْنٰكُمْ ؕ وَمَا ظَلَمُوْنَا وَلٰكِنْ كَانُوْۤا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿۱۶۰﴾

తీసుకునే స్థలాన్ని తెలుసుకున్నారు. మరియు మేము వారిపై మేఘాలఛాయను కల్పించాము. మరియు వారి కొరకు మన్న మరియు సల్వాలను దింపాము:[1] "మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన పదార్థాలను తినండి." అని అన్నాము. మరియు వారు మాకు అన్యాయం చేయలేదు, కాని తమకు తామే అన్యాయం చేసుకున్నారు.

وَاِذْ قِيْلَ لَهُمُ اسْكُنُوْا هٰذِهِ الْقَرْيَةَ وَكُلُوْا مِنْهَا حَيْثُ شِئْتُمْ وَقُوْلُوْا حِطَّةٌ وَّادْخُلُوا الْبَابَ سُجَّدًا نَّغْفِرْ لَكُمْ خَطِيْٓـٰٔتِكُمْ ؕ سَنَزِيْدُ الْمُحْسِنِيْنَ ﴿۱۶۱﴾

161. మరియు వారికి ఇలా ఆజ్ఞ ఇవ్వబడిన సందర్భాన్ని (జ్ఞాపకం చేసుకోండి!): "ఈ నగరంలో నివసించి, అందులో మీ ఇష్ట ప్రకారం తినండి మరియు: 'మా పాపాలను క్షమించు ('హి'త్తతున్),' అని అంటూ ఉండండి. మరియు సాష్టాంగపడుతూ దాని ద్వారంలో ప్రవేశించండి, మేము మీ పాపాలను క్షమిస్తాము. మేము సజ్జనులను అధికంగా (అనుగ్రహిస్తాము)."

فَبَدَّلَ الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ قَوْلًا غَيْرَ الَّذِيْ قِيْلَ لَهُمْ فَاَرْسَلْنَا عَلَيْهِمْ رِجْزًا مِّنَ السَّمَآءِ بِمَا كَانُوْا يَظْلِمُوْنَ ﴿۱۶۲﴾

162. కాని వారిలో దుర్మార్గులైన వారు తమకు చెప్పబడిన మాటను మార్చి మరొక మాటను ఉచ్చరించారు; కావున వారు చేస్తున్న దుర్మార్గానికి ఫలితంగా మేము వారిపై ఆకాశం నుండి ఆపదను పంపాము.[2]

وَسْـَٔلْهُمْ عَنِ الْقَرْيَةِ الَّتِيْ كَانَتْ حَاضِرَةَ الْبَحْرِ ۘ اِذْ يَعْدُوْنَ فِي السَّبْتِ اِذْ تَاْتِيْهِمْ حِيْتَانُهُمْ يَوْمَ سَبْتِهِمْ شُرَّعًا وَّيَوْمَ لَا يَسْبِتُوْنَ ۙ لَا تَاْتِيْهِمْ ۚ كَذٰلِكَ ۚ نَبْلُوْهُمْ بِمَا كَانُوْا يَفْسُقُوْنَ ﴿۱۶۳﴾

163. మరియు సముద్ర తీరమునందున్న ఆ నగర (వాసులను) గురించి వారిని అడుగు; వారు శనివారపు (సబ్త్) ధర్మాన్ని ఉల్లంఘించేవారు! ఆ శనివారం (సబ్త్) రోజుననే చేపలు వారి ముందుకు ఎగిరెగిరి నీటిపైకి వచ్చేవి. మరియు శనివారపు (సబ్త్)

---

1. చూడండి, 2:57.

2. ఆయత్‌లు 160-162లలో వివరించబడిన విషయాలు సూరహ్ అల్-బఖరహ్ మొదటి భాగంలో కూడా ఉన్నాయి. (2:58-59).

www.Quranpdf.blogspot.in

ధర్మం పాటించని రోజు (చేపలు) వచ్చేవి కావు. వారి అవిధేయతకు కారణంగా మేము వారిని ఈ విధంగా పరీక్షకు గురిచేశాము.[1]

164. వారిలోని ఒకవర్గం వారు: ''అల్లాహ్ ఎవరిని నశింపజేయనున్నాడో లేదా ఎవరికి కఠినశిక్ష విధించనున్నాడో! అలాంటివారికి, మీరెందుకు ఉపదేశం చేస్తున్నారు?'' అని అంటే అతను (ఉపదేశం చేసేవ్యక్తి) అన్నాడు: ''మీ ప్రభువు ముందు, (హితబోధ ఎందుకు చేయలేదని), నాపై నింద ఉండ కుండా మరియు వారు దైవభీతి గలవారు అవుతారేమోనని!''

وَإِذْ قَالَتْ أُمَّةٌ مِّنْهُمْ لِمَ تَعِظُونَ قَوْمًا ۙ اللَّهُ
مُهْلِكُهُمْ أَوْ مُعَذِّبُهُمْ عَذَابًا شَدِيدًا ۖ قَالُوا
مَعْذِرَةً إِلَىٰ رَبِّكُمْ وَلَعَلَّهُمْ يَتَّقُونَ ﴿١٦٤﴾

165. తరువాత వారికి చేయబడిన హిత బోధను వారు మరచినప్పుడు! దుష్కార్యాల నుంచి వారిస్తూ ఉన్న వారిని మేము రక్షించాము. మరియు దుర్మార్గులైన ఇతరులను, అవిధేయత చూపినందుకు కఠిన శిక్షకు గురిచేశాము.

فَلَمَّا نَسُوا مَا ذُكِّرُوا بِهِ أَنجَيْنَا الَّذِينَ يَنْهَوْنَ عَنِ
السُّوءِ وَأَخَذْنَا الَّذِينَ ظَلَمُوا بِعَذَابٍ بَئِيسٍ
بِمَا كَانُوا يَفْسُقُونَ ﴿١٦٥﴾

166. కాని నిషేధించబడిన వాటినే వారు హద్దులుమీరి చేసినప్పుడు మేము వారితో: ''మీరు నీచమైన కోతులుగా మారండి.'' అని అన్నాము.[2]

فَلَمَّا عَتَوْا عَن مَّا نُهُوا عَنْهُ قُلْنَا لَهُمْ كُونُوا
قِرَدَةً خَاسِئِينَ ﴿١٦٦﴾

167. మరియు నీ ప్రభువు వారి (యూదుల)పై అంతిమ దినం వరకు దుఃఖ కరమైన శిక్ష విధించే వారిని పంపుతూ ఉంటానని ప్రకటించిన విషయాన్ని (జ్ఞప్తికి తెచ్చుకోండి).[3] నిశ్చయంగా, నీ ప్రభువు శిక్ష విధించటంలో శీఘ్రుడు. మరియు నిశ్చయంగా ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَإِذْ تَأَذَّنَ رَبُّكَ لَيَبْعَثَنَّ عَلَيْهِمْ إِلَىٰ يَوْمِ
الْقِيَامَةِ مَن يَسُومُهُمْ سُوءَ الْعَذَابِ ۗ إِنَّ رَبَّكَ
لَسَرِيعُ الْعِقَابِ ۖ وَإِنَّهُ لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٦٧﴾

---

1. చూడండి, బైబిల్ యిర్మియా-(Jeremia),17:21-27

2. చూడండి స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-8, 'హదీస్' నం. 481. ఇంకా చూడండి, 2:65, 5:60.

3. చూడండి, 3:112.

www.Quranpdf.blogspot.in

168. మరియు మేము వారిని భువిలో వేర్వేరు తెగలుగా జేసి వ్యాపింపజేశాము. వారిలో కొందరు సన్మార్గులున్నారు, మరికొందరు దానికి దూరమైన వారున్నారు. బహుశా వారు (సన్మార్గానికి) మరలి వస్తారేమోనని, మేము వారిని మంచి చెడు స్థితుల ద్వారా పరీక్షించాము.

وَقَطَّعْنَٰهُمْ فِى ٱلْأَرْضِ أُمَمًا ۖ مِّنْهُمُ ٱلصَّٰلِحُونَ
وَمِنْهُمْ دُونَ ذَٰلِكَ ۖ وَبَلَوْنَٰهُم بِٱلْحَسَنَٰتِ
وَٱلسَّيِّـَٔاتِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿١٦٨﴾

169. ఆ పిదప వారి తరువాత దుష్టులైన వారు వారి స్థానంలో గ్రంథానికి వారసులై, తుచ్ఛమైన ప్రాపంచిక వస్తువుల లోభంలో పడుతూ: ''మేము క్షమింపబడతాము.'' అని పలుకుతున్నారు. అయినా ఇటువంటి సొత్తు తిరిగి వారికి లభిస్తే దానిని తీసుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ''అల్లాహ్ విషయంలో సత్యం తప్ప మరేమీ పలుకరాదు.'' అని గ్రంథంలో వారితో వాగ్దానం తీసుకోబడ లేదా? ఏమిటి? అందులో (గ్రంథంలో) ఉన్నదంతా వారు చదివారు కదా! మరియు దైవభీతి గలవారి కొరకు పరలోక నివాసమే ఉత్తమమైనది. ఏమీ? మీరిది గ్రహించలేరా?

فَخَلَفَ مِنۢ بَعْدِهِمْ خَلْفٌ وَرِثُوا۟ ٱلْكِتَٰبَ يَأْخُذُونَ
عَرَضَ هَٰذَا ٱلْأَدْنَىٰ وَيَقُولُونَ سَيُغْفَرُ لَنَا وَإِن
يَأْتِهِمْ عَرَضٌ مِّثْلُهُۥ يَأْخُذُوهُ ۚ أَلَمْ يُؤْخَذْ عَلَيْهِم
مِّيثَٰقُ ٱلْكِتَٰبِ أَن لَّا يَقُولُوا۟ عَلَى ٱللَّهِ إِلَّا ٱلْحَقَّ
وَدَرَسُوا۟ مَا فِيهِ ۗ وَٱلدَّارُ ٱلْءَاخِرَةُ خَيْرٌ لِّلَّذِينَ يَتَّقُونَ ۗ
أَفَلَا تَعْقِلُونَ ﴿١٦٩﴾

170. మరియు ఎవరైతే గ్రంథాన్ని స్థిరంగా అనుసరిస్తారో మరియు నమా'జ్ స్థాపిస్తారో, అలాంటి సద్వర్తనుల ప్రతి ఫలాన్ని నిశ్చయంగా, మేము వ్యర్థంచేయము. (1/2)

وَٱلَّذِينَ يُمَسِّكُونَ بِٱلْكِتَٰبِ وَأَقَامُوا۟ ٱلصَّلَوٰةَ إِنَّا لَا
نُضِيعُ أَجْرَ ٱلْمُصْلِحِينَ ﴿١٧٠﴾

171. * మరియు (జ్ఞాపకం చేసుకోండి!) మేము ('తూర్) పర్వతాన్ని పైకెత్తి వారిపై కప్పుగా ఉంచితే! వాస్తవానికి, వారు అది తమపై పడుతుందేమోనని భావించినప్పుడు మేము వారితో అన్నాము: ''మేము మీకు ఇచ్చిన దానిని (గ్రంథాన్ని) దృఢంగా పట్టుకోండి మరియు అందులో ఉన్న దానిని జ్ఞాపకం ఉంచుకోండి, దానితో మీరు దైవభీతి పరులు కావచ్చు!''

وَإِذْ نَتَقْنَا ٱلْجَبَلَ فَوْقَهُمْ كَأَنَّهُۥ ظُلَّةٌ وَظَنُّوٓا۟ أَنَّهُۥ
وَاقِعٌۢ بِهِمْ خُذُوا۟ مَآ ءَاتَيْنَٰكُم بِقُوَّةٍ وَٱذْكُرُوا۟ مَا
فِيهِ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٧١﴾

www.Quranpdf.blogspot.in

وَإِذْ أَخَذَ رَبُّكَ مِنْ بَنِيٓ ءَادَمَ مِن ظُهُورِهِمْ ذُرِّيَّتَهُمْ وَأَشْهَدَهُمْ عَلَىٰٓ أَنفُسِهِمْ أَلَسْتُ بِرَبِّكُمْ ۖ قَالُوا۟ بَلَىٰ ۛ شَهِدْنَآ ۛ أَن تَقُولُوا۟ يَوْمَ ٱلْقِيَٰمَةِ إِنَّا كُنَّا عَنْ هَٰذَا غَٰفِلِينَ ﴿١٧٢﴾

172. మరియు (జ్ఞాపకం చేసుకోండి!) నీ ప్రభువు ఆదమ్ సంతతివారి వీపులనుండి వారి సంతానాన్ని తీసి, వారికి వారినే సాక్షులుగా నిలబెట్టి: "ఏమీ? నేను మీ ప్రభువును కానా?" అని అడుగగా! వారు: "అవును! (నీవే మా ప్రభువని) మేము సాక్ష్యమిస్తున్నాము." అని జవాబిచ్చారు.[1] తీర్పుదినమున మీరు: "నిశ్చయంగా, మేము దీనిని ఎరుగము." అని అనగూడదని.

أَوْ تَقُولُوٓا۟ إِنَّمَآ أَشْرَكَ ءَابَآؤُنَا مِن قَبْلُ وَكُنَّا ذُرِّيَّةً مِّنۢ بَعْدِهِمْ ۖ أَفَتُهْلِكُنَا بِمَا فَعَلَ ٱلْمُبْطِلُونَ ﴿١٧٣﴾

173. లేక: "వాస్తవానికి ఇంతకు పూర్వం మా తాతముత్తాతలు అల్లాహ్‌కు సాటి (భాగ స్వాములు) కల్పించారు. మేము వారి తరువాత వచ్చిన, వారి సంతతివారం (కాబట్టి వారిని అనుసరించాము). అయితే? ఆ అసత్యవాదులు చేసిన కర్మలకు నీవు మమ్మల్ని నశింపజేస్తావా?" అని అనగూడదని.

وَكَذَٰلِكَ نُفَصِّلُ ٱلْءَايَٰتِ وَلَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿١٧٤﴾

174. మరియు ఈ విధంగానైనా వారు సన్మార్గానికి మరలుతారేమోనని మేము ఈ సూచనలను స్పష్టంగా తెలుపుతున్నాము.

وَٱتْلُ عَلَيْهِمْ نَبَأَ ٱلَّذِيٓ ءَاتَيْنَٰهُ ءَايَٰتِنَا فَٱنسَلَخَ مِنْهَا فَأَتْبَعَهُ ٱلشَّيْطَٰنُ فَكَانَ مِنَ ٱلْغَاوِينَ ﴿١٧٥﴾

175. మరియు మేము, మా సూచనలు (ఆయాత్) ప్రసాదించిన ఆ వ్యక్తి గాథ వారికి వినిపించు. అతడు వాటినుండి విముఖుడై నందుకు షైతాన్ అతనిని వెంబడించాడు, కావున అతడు మార్గ భ్రష్టులలో చేరిపోయాడు.

وَلَوْ شِئْنَا لَرَفَعْنَٰهُ بِهَا وَلَٰكِنَّهُۥٓ أَخْلَدَ إِلَى ٱلْأَرْضِ وَٱتَّبَعَ هَوَىٰهُ ۚ فَمَثَلُهُۥ كَمَثَلِ ٱلْكَلْبِ إِن تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ أَوْ تَتْرُكْهُ يَلْهَث ۚ ذَّٰلِكَ

176. మరియు మేము కోరుకుంటే వాటి (ఆ సూచనల) ద్వారా అతనికి ఔన్నత్యాన్ని ప్రసాదించేవారము. కాని అతడు భూమి వైపునకు వంగాడు, మరియు తన కోరికలను

---

1. చూడండి, స'హీ'హ్ బు'ఖారీ, కితాబుల్ జనాయ''జ్, మరియు ముస్లిం, కితాబుల్ ఖద్ర్: "ప్రతి బిడ్డ సహజ స్వభావంతో పుడ్తాడు, అంటే అల్లాహ్ (సు.తా.)కు విధేయత (ఇస్లాం)తో. కానీ, అతని తల్లిదండ్రులు అతనిని యూదుడు, క్రైస్తవుడు మజూసి లేక ఇతర ధర్మంవాడిగా మార్చుతారు."

www.Quranpdf.blogspot.in

مَثَلُ الْقَوْمِ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا ۚ فَاقْصُصِ الْقَصَصَ لَعَلَّهُمْ يَتَفَكَّرُونَ ﴿١٧٦﴾

అనుసరించాడు. అతని దృష్టాంతం ఆ కుక్కవలె ఉంది: నీవు దానిని బెదిరించినా అది నాలుకను బయటికి వ్రేలాడదీస్తుంది, లేక వదలిపెట్టినా అది నాలుకను బయటికి వ్రేలాడదీస్తుంది. మా సూచన (ఆయాత్)లను అబద్ధాలని నిరాకరించే వారి దృష్టాంతం కూడా ఇదే! నీవు వారికి ఈ గాథలను వినిపిస్తూ ఉంటే, బహుశా వారు ఆలోచించవచ్చు!

سَاءَ مَثَلًا الْقَوْمُ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَأَنفُسَهُمْ كَانُوا يَظْلِمُونَ ﴿١٧٧﴾

177. మా సూచనలను అబద్ధాలని తిరస్కరించే వారి దృష్టాంతం చాలా చెడ్డది. ఎందుకంటే వారు తమకు తాము అన్యాయం చేసుకుంటున్నారు.

مَن يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِي ۖ وَمَن يُضْلِلْ فَأُولَٰئِكَ هُمُ الْخَاسِرُونَ ﴿١٧٨﴾

178. అల్లాహ్ మార్గదర్శకత్వం చేసిన వాడే సన్మార్గం పొందుతాడు. ఆయన మార్గభ్రష్టత్వంలో పడనిచ్చిన వారు! వారే నష్టపోయే వారు.

وَلَقَدْ ذَرَأْنَا لِجَهَنَّمَ كَثِيرًا مِّنَ الْجِنِّ وَالْإِنسِ ۖ لَهُمْ قُلُوبٌ لَّا يَفْقَهُونَ بِهَا وَلَهُمْ أَعْيُنٌ لَّا يُبْصِرُونَ بِهَا وَلَهُمْ آذَانٌ لَّا يَسْمَعُونَ بِهَا ۚ أُولَٰئِكَ كَالْأَنْعَامِ بَلْ هُمْ أَضَلُّ ۚ أُولَٰئِكَ هُمُ الْغَافِلُونَ ﴿١٧٩﴾

179. మరియు వాస్తవానికి మేము చాలా మంది జిన్నాతులను మరియు మానవులను నరకం కొరకు సృజించాము. ఎందుకంటే! వారికి హృదయాలున్నాయి కాని వాటితో వారు అర్థం చేసుకోలేరు మరియు వారికి కళ్ళున్నాయి కాని వాటితో వారు చూడలేరు మరియు వారికి చెవులున్నాయి కాని వాటితో వారు వినలేరు. ఇలాంటి వారు పశువుల వంటి వారు; కాదు! వాటి కంటే అధములు. ఇలాంటివారే నిర్లక్ష్యంలో మునిగి ఉన్నవారు.

وَلِلَّهِ الْأَسْمَاءُ الْحُسْنَىٰ فَادْعُوهُ بِهَا ۖ وَذَرُوا الَّذِينَ يُلْحِدُونَ فِي أَسْمَائِهِ ۚ سَيُجْزَوْنَ مَا كَانُوا

180. మరియు అల్లాహ్ పేర్లు! అన్నీ అత్యుత్తమమైనవే; కావున మీరు వాటితో ఆయనను ప్రార్థించండి.[1] మరియు ఆయన

1. 'హదీస్'లలో అల్లాహ్ (సు.తా.) ఉత్తమ పేర్లు 99 ఉన్నాయని ఉంది. కాని ఇబ్నె-కసీ'ర్ మరియు ఫ'త్హ్ అల్-ఖదీర్‌లలో, ఇవి 99 కంటే ఎక్కువ ఉన్నాయని ఉంది. ఈ శబ్దం అల్-అస్మాఉ'ల్'హుస్నా

www.Quranpdf.blogspot.in

يَعْمَلُونَ ﴿١٨٠﴾

పేర్ల విషయంలో సత్యం నుండి వైదొలగిన వారిని విసర్జించండి. వారు తమ కర్మలకు ప్రతిఫలం పొందగలరు.

وَمِمَّنْ خَلَقْنَا أُمَّةٌ يَهْدُونَ بِالْحَقِّ وَبِهِ
يَعْدِلُونَ ﴿١٨١﴾

181. మరియు మేము సృష్టించిన వారిలో ఒక వర్గంవారు సత్యం ప్రకారం మార్గదర్శకత్వం చేసేవారునూ మరియు దానిని అనుసరించే న్యాయం చేసేవారునూ ఉన్నారు.

وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا سَنَسْتَدْرِجُهُم مِّنْ
حَيْثُ لَا يَعْلَمُونَ ﴿١٨٢﴾

182. మరియు మా సూచనలను అబద్ధాలని తిరస్కరించే వారిని, మేము వారికి తెలియకుండానే క్రమక్రమంగా (నాశనం వైపునకు) తీసుకుపోతాము.

وَأُمْلِي لَهُمْ ۚ إِنَّ كَيْدِي مَتِينٌ ﴿١٨٣﴾

183. మరియు నేను వారికి వ్యవధి నిస్తున్నాను. నిశ్చయంగా, నా వ్యూహం బలమైనది.[1]

أَوَلَمْ يَتَفَكَّرُوا ۗ مَا بِصَاحِبِهِم مِّن جِنَّةٍ ۚ إِنْ هُوَ إِلَّا
نَذِيرٌ مُّبِينٌ ﴿١٨٤﴾

184. ఏమీ? తమ సహచరుడు పిచ్చి పట్టిన వాడు కాదని వారు గమనించలేదా? అతను కేవలం స్పష్టమైన హెచ్చరిక చేసేవాడు మాత్రమే!

أَوَلَمْ يَنظُرُوا فِي مَلَكُوتِ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا
خَلَقَ اللَّهُ مِن شَيْءٍ وَأَنْ عَسَىٰ أَن يَكُونَ قَدِ
اقْتَرَبَ أَجَلُهُمْ ۖ فَبِأَيِّ حَدِيثٍ بَعْدَهُ يُؤْمِنُونَ ﴿١٨٥﴾

185. ఏమీ? వారు భూమ్యాకాశాలపై గల (అల్లాహ్) ఆధిపత్యాన్ని మరియు అల్లాహ్ సృష్టించిన ప్రతివస్తువును గమనించి చూసి, బహుశా తమ గడువు కూడా సమీపించిందేమోనని

ఖుర్ఆన్‌లో నాల్గుసార్లు వచ్చింది. ఈ ఆయత్‌లో మరియు 17:110, 20:8 మరియు 59:24. ఈ శబ్దం అల్-అస్మాఉ'ల్'హుస్నా ఖుర్ఆన్‌లో కేవలం అల్లాహ్ (సు.తా.) కొరకే వాడబడింది.
యు'ల్హిదూన: అంటే ఒకవైపుకు మొగ్గటం. వ్యంగార్థం తీయటం, మార్గభ్రష్టత్వంలో పడిపోవటం. Profanity, భక్తిహీనంగా ప్రవర్తించటం, అగౌరవపరచటం. అల్లాహ్ (సు.తా.) పేర్ల విషయంలో తప్పు త్రోవలో పోవుటలో మూడు రకాలు ఉన్నాయి: 1) అల్లాహుతా'ఆలా పేర్లలో మార్పులు చేయటం. ఉదా: మక్కా ముష్రికులు 'అ'జీ'జ్‌ను 'ఉ'జ్జాగా మార్చింది. 2) అల్లాహుతా'ఆలా పేర్లను హెచ్చించటం. 3) అల్లాహుతా'ఆలా పేర్లను తగ్గించటం. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

1. చూడండి, 68:45. ఆ ఆయత్‌లో ఖుర్ఆన్ అవతరణలో మొదటిసారి 'కైద్' పదం వాడబడింది.

www.Quranpdf.blogspot.in

అనుకోలేరా? దీని తరువాత వారు మరే విధమైన సందేశాన్ని విశ్వసిస్తారు?

186. అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదలిన వానికి[1] మార్గదర్శకుడెవ్వడూ లేడు! మరియు ఆయన వారిని తమ తలబిరుసుతనంలో త్రోవతప్పి తిరుగటానికి వదలిపెడుతున్నాడు.

مَن يُضْلِلِ اللَّهُ فَلَا هَادِيَ لَهُ ۚ وَيَذَرُهُمْ فِي طُغْيَانِهِمْ يَعْمَهُونَ ﴿١٨٦﴾

187. (ఓ ప్రవక్తా!) వారు నిన్ను ఆ అంతిమ ఘడియను గురించి: "అది ఎప్పుడురానున్నది?" అని అడుగుతున్నారు. వారితో ఇలా అను: "నిస్సందేహంగా, దాని జ్ఞానం నా ప్రభువుకు మాత్రమే ఉంది.[2] కేవలం ఆయన స్వయంగా దానిని, దాని సమయంలో తెలియజేస్తాడు. అది భూమ్యాకాశాలకు ఎంతో దుర్భరమైనదిగా ఉంటుంది. అది మీపై అకస్మాత్తుగానే వచ్చిపడుతుంది." దానిని గురించి నీకు బాగా తెలిసిఉన్నట్లు భావించి, వారు నిన్ను దానిని గురించి అడుగుతున్నారు. నీవు ఇలా సమాధానం ఇవ్వు: "నిస్సందేహంగా, దాని జ్ఞానం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. కాని చాలామంది ఇది తెలుసుకోలేరు."[3]

يَسْأَلُونَكَ عَنِ السَّاعَةِ أَيَّانَ مُرْسَاهَا ۖ قُلْ إِنَّمَا عِلْمُهَا عِندَ رَبِّي ۖ لَا يُجَلِّيهَا لِوَقْتِهَا إِلَّا هُوَ ۚ ثَقُلَتْ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ لَا تَأْتِيكُمْ إِلَّا بَغْتَةً ۗ يَسْأَلُونَكَ كَأَنَّكَ حَفِيٌّ عَنْهَا ۖ قُلْ إِنَّمَا عِلْمُهَا عِندَ اللَّهِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿١٨٧﴾

188. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "అల్లాహ్ కోరితే తప్ప నా స్వయానికి నేను,

قُل لَّا أَمْلِكُ لِنَفْسِي نَفْعًا وَلَا ضَرًّا إِلَّا مَا شَاءَ

---

1. ఇక్కడ మరియు 178వ ఆయత్‌లో మరియు ఇంకా ఎన్నోచోట్లలో ఖుర్ఆన్‌లో చెప్పబడిన విధంగా ఇది సున్నతుల్లాహ్ అంటే ఎవడైతే తనను తాను సవరించుకో గోరక అల్లాహ్ (సు.తా.) ఆదేశాలను అసత్యాలని మరియు ఆయన ప్రవక్తలను అసత్యవాదులని తిరస్కరించి, మూఢత్వంతో మార్గభ్రష్టత్వంలో పడిపోతాడో, అలాంటి వానిని అల్లాహుతా'ఆలా మార్గభ్రష్టత్వంలో వదలుతాడు. అలాంటి వానికి మార్గదర్శకత్వం చేయడు, కానీ అల్లాహ్ (సు.తా.) అతనిని బలవంతంగా మార్గభ్రష్టత్వంలో పడవేయడు.

2. అంతిమ ఘడియ ఎప్పుడు రానున్నదో అల్లాహ్ (సు.తా.)కు తప్ప మరెవ్వరికీ తెలియదు. ఏ ప్రవక్తకు గానీ లేక దైవదూతకు గానీ అది వచ్చే సమయం గురించి తెలియదనే విషయం ఈ ఆయత్ ద్వారా స్పష్టమవుతోంది.

3. చూడండి, 31:34.

www.Quranpdf.blogspot.in

اللهُ وَلَوْ كُنْتُ أَعْلَمُ الْغَيْبَ لَاسْتَكْثَرْتُ مِنَ الْخَيْرِ وَمَا مَسَّنِيَ السُّوءُ إِنْ أَنَا إِلَّا نَذِيرٌ وَبَشِيرٌ لِقَوْمٍ يُؤْمِنُونَ ﴿١٨٨﴾

లాభం[1] గానీ, నష్టం[2] గానీ చేసుకునే అధికారం నాకు లేదు. నాకు అగోచర విషయ జ్ఞానం ఉండి ఉన్నట్లైతే నేను లాభం కలిగించే విషయాలను నా కొరకు అధికంగా సమకూర్చుకునే వాడిని. మరియు నాకు ఎన్నడూ ఏ నష్టం కలిగేది కాదు. నేను విశ్వసించే వారికి కేవలం హెచ్చరిక చేసేవాడను మరియు శుభవార్త నిచ్చేవాడను మాత్రమే!"[3] (5/8)

هُوَ الَّذِي خَلَقَكُمْ مِنْ نَفْسٍ وَاحِدَةٍ وَجَعَلَ مِنْهَا زَوْجَهَا لِيَسْكُنَ إِلَيْهَا فَلَمَّا تَغَشَّاهَا حَمَلَتْ حَمْلًا خَفِيفًا فَمَرَّتْ بِهِ فَلَمَّا أَثْقَلَتْ دَعَوَا اللَّهَ رَبَّهُمَا لَئِنْ آتَيْتَنَا صَالِحًا لَنَكُونَنَّ مِنَ الشَّاكِرِينَ ﴿١٨٩﴾

189. * ఆయనే, మిమ్మల్ని ఒకే వ్యక్తి నుండి సృష్టించాడు మరియు అతని నుండియే జీవిత సౌఖ్యం పొందటానికి అతని భార్య ('జౌజ)ను పుట్టించాడు.[4] అతను ఆమెను కలుసుకున్నపుడు, ఆమె ఒక తేలికైన భారాన్ని ధరించి దానిని మోస్తూ తిరుగుతూ ఉంటుంది. పిదప ఆమె గర్భభారం అధికమైనప్పుడు, వారు ఉభయులూ కలిసి వారి ప్రభువైన అల్లాహ్‌ను ఇలా వేడుకుంటారు: "నీవు మాకు మంచి బిడ్డను ప్రసాదిస్తే మేము తప్పక నీకు కృతజ్ఞతలు తెలిపే వారమవుతాము!"

فَلَمَّا آتَاهُمَا صَالِحًا جَعَلَا لَهُ شُرَكَاءَ فِيمَا آتَاهُمَا فَتَعَالَى اللَّهُ عَمَّا يُشْرِكُونَ ﴿١٩٠﴾

190. ఆయన వారికి ఒక మంచి బిడ్డను ప్రసాదించిన పిదప వారు, ఆయన ప్రసాదించిన దాని విషయంలో ఆయనకు సాటి

---

1. నఫ్'అన్: అంటే లాభం, మేలు, ప్రయోజనం, ఉపయోగం అనే అర్థాలున్నాయి.

2. 'ద్వర్రన్: అంటే నష్టం, కీడు, హాని, చెరుపు, అపాయం, దోషం, ఆపద, బాధ అనే అర్థాలున్నాయి.

3. దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)కు ఎట్టి అగోచరజ్ఞానం లేదు. అని ఇక్కడ స్పష్టంగా విశదమవుతుంది. అగోచర జ్ఞానం గలవాడు కేవలం అల్లాహ్ (సు.తా.) ఒక్కడు మాత్రమే! దీనికి నిదర్శనాలు: 1) ము'హమ్మద్ ('స'అస) యొక్క పన్ను 'ఉహుద్ యుద్ధరంగంలో విరిగి పోయింది. అతను గాయాలతో స్పృహతప్పి పడిపోయారు. ఏ విధంగానైతే ఒక సాధారణ మానవుడు బాధపడుతాడో అదే విధంగా అతను బాధపడ్డారు. 2) 'ఆయి'షహ్ (ర.'అన్హా)పై నింద మోపబడినప్పుడు, అల్లాహుతా'ఆలా వ'హీ వచ్చేంతవరకు, అతను సాధారణ వ్యక్తిగానే వ్యవహరించారు. ఒకవేళ అతనికి అగోచర జ్ఞానమే ఉంటే ఇదంతా అతనికి ముందుగా తెలిసి, బాధపడేవారు కాదు.

4. చూడండి, 4:1 మరియు 30:21.

www.Quranpdf.blogspot.in

(భాగస్వాములను) కల్పించసాగుతారు. కాని వారు కల్పించే భాగస్వాముల కంటే అల్లాహ్ మహోన్నతుడు.

أَيُشْرِكُونَ مَا لَا يَخْلُقُ شَيْـًٔا وَهُمْ يُخْلَقُونَ ﴿١٩١﴾

191. ఏమీ? దేనినీ కూడ సృష్టించలేని మరియు (స్వయంగా) తామే సృష్టించబడిన వారిని, వారు ఆయనకు సాటిగా (భాగస్వాములుగా) కల్పిస్తారా?

وَلَا يَسْتَطِيعُونَ لَهُمْ نَصْرًا وَلَآ أَنفُسَهُمْ يَنصُرُونَ ﴿١٩٢﴾

192. మరియు వారు, వారికి ఎలాంటి సహాయం చేయలేరు. మరియు తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు.

وَإِن تَدْعُوهُمْ إِلَى ٱلْهُدَىٰ لَا يَتَّبِعُوكُمْ ۚ سَوَآءٌ عَلَيْكُمْ أَدَعَوْتُمُوهُمْ أَمْ أَنتُمْ صَٰمِتُونَ ﴿١٩٣﴾

193. మరియు మీరు వారిని సన్మార్గానికి పిలిచినా, వారు మిమ్మల్ని అనుసరించలేరు. మీరు వారిని పిలిచినా, లేక మౌనం వహించినా మీకు సమానమే!

إِنَّ ٱلَّذِينَ تَدْعُونَ مِن دُونِ ٱللَّهِ عِبَادٌ أَمْثَالُكُمْ ۖ فَٱدْعُوهُمْ فَلْيَسْتَجِيبُوا۟ لَكُمْ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿١٩٤﴾

194. నిశ్చయంగా, మీరు అల్లాహ్‌ను విడిచి ఎవరినైతే పిలుస్తున్నారో, వారు కూడా మీలాంటి దాసులే! మీరు వారిని పిలువండి, మీరు సత్యవంతులే అయితే మీ పిలుపుకు వారు సమాధానమివ్వాలి.[1]

أَلَهُمْ أَرْجُلٌ يَمْشُونَ بِهَآ ۖ أَمْ لَهُمْ أَيْدٍ يَبْطِشُونَ بِهَآ ۖ أَمْ لَهُمْ أَعْيُنٌ يُبْصِرُونَ بِهَآ ۖ أَمْ لَهُمْ ءَاذَانٌ يَسْمَعُونَ بِهَا ۗ قُلِ ٱدْعُوا۟ شُرَكَآءَكُمْ ثُمَّ كِيدُونِ فَلَا تُنظِرُونِ ﴿١٩٥﴾

195. ఏమీ? వారికి కాళ్ళున్నాయా, వాటితో నడవటానికి? లేదా వారికి చేతులున్నాయా, వాటితో పట్టుకోవటానికి? లేదా వారికి కళ్ళున్నాయా, వాటితో చూడటానికి? లేదా వారికి చెవులున్నాయా, వాటితో వినటానికి? వారితో అను: "మీరు సాటి కల్పించిన వారిని (భాగస్వాములను) పిలువండి. తరువాత మీరంతా

---

1. ఇక్కడ ప్రజలు అల్లాహ్ (సు.తా.)ను వదలి ఇతరుల దగ్గరకు తమకు సహాయపడమని, ఆరోగ్యం చేకూర్చమని, పిల్లల నివ్వమని, బిడ్డల పెళ్ళిళ్ళు చేయించమని, ఉద్యోగాలు ఇప్పించమని లేక పరలోక జీవితంలో సిఫారసు చేయమని, వగైరా వగైరా కొరకు, దర్గాల దగ్గర, సన్యాసుల దగ్గర, బాబాల దగ్గర లేక మూర్తుల దగ్గరకు పోయి వేడుకోవటం గురించి విమర్శించబడింది. ఇంకా వారేమి చేయలేరని కూడా విశదపరచబడింది.

www.Quranpdf.blogspot.in

కలిసి నాకు వ్యతిరేకంగా కుట్రలు (వ్యూహాలు) పన్నండి, నాకు గడువు కూడా ఇవ్వకండి.

إِنَّ وَلِـِّۧيَ ٱللَّهُ ٱلَّذِي نَزَّلَ ٱلۡكِتَٰبَۖ وَهُوَ يَتَوَلَّى ٱلصَّٰلِحِينَ ١٩٦

196. “నిశ్చయంగా, ఈ గ్రంథాన్ని అవతరింపజేసిన అల్లాహ్‌యే నా సంరక్షకుడు, ఆయన సద్వర్తనులనే మిత్రులుగా చేసుకుంటాడు.

وَٱلَّذِينَ تَدۡعُونَ مِن دُونِهِۦ لَا يَسۡتَطِيعُونَ نَصۡرَكُمۡ وَلَآ أَنفُسَهُمۡ يَنصُرُونَ ١٩٧

197. “మరియు ఆయనను విడిచి మీరు వేడుకునే వారు మీకు ఏ విధమైన సహాయం చేయలేరు. మరియు వారు తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు.

وَإِن تَدۡعُوهُمۡ إِلَى ٱلۡهُدَىٰ لَا يَسۡمَعُواْۖ وَتَرَىٰهُمۡ يَنظُرُونَ إِلَيۡكَ وَهُمۡ لَا يُبۡصِرُونَ ١٩٨

198. “మరియు మీరు వారిని సన్మార్గానికి పిలిచినా వారు వినలేరు. మరియు వారు నీ వైపుకు చూస్తున్నట్లు నీవు భావిస్తావు, కాని వారు చూడలేరు.”

خُذِ ٱلۡعَفۡوَ وَأۡمُرۡ بِٱلۡعُرۡفِ وَأَعۡرِضۡ عَنِ ٱلۡجَٰهِلِينَ ١٩٩

199. మన్నింపు వైఖరిని అవలంబించు, ధర్మమును బోధించు మరియు మూర్ఖుల నుండి విముఖుడవగు.[1]

وَإِمَّا يَنزَغَنَّكَ مِنَ ٱلشَّيۡطَٰنِ نَزۡغٞ فَٱسۡتَعِذۡ بِٱللَّهِۚ إِنَّهُۥ سَمِيعٌ عَلِيمٌ ٢٠٠

200. మరియు ఒకవేళ షైతాన్ నుండి నీకు ప్రేరేపణ కలిగితే! నీవు అల్లాహ్ శరణువేడుకో! నిశ్చయంగా, ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

إِنَّ ٱلَّذِينَ ٱتَّقَوۡاْ إِذَا مَسَّهُمۡ طَٰٓئِفٞ مِّنَ ٱلشَّيۡطَٰنِ تَذَكَّرُواْ فَإِذَا هُم مُّبۡصِرُونَ ٢٠١

201. వాస్తవానికి, దైవభీతి గలవారు తమకు షైతాన్ నుండి కలత గలిగితే! వారు (అల్లాహ్‌ను) స్మరిస్తారు, అప్పుడు వారు అంతా సరిగ్గా చూస్తారు.

وَإِخۡوَٰنُهُمۡ يَمُدُّونَهُمۡ فِي ٱلۡغَيِّ ثُمَّ لَا يُقۡصِرُونَ ٢٠٢

202. మరియు వారి (షైతాన్) సహోదరులు వారిని తప్పుదారి వైపుకు లాక్కొని పోగోరుతారు మరియు వారు ఏ మాత్రం పట్టు వదలరు.

---

1. ఎందుకంటే మానవుడు బలహీనుడిగా పుట్టించబడ్డాడు. (చూడండి, 4:28). అల్లాహ్ (సు.తా.) ఏ మానవుడి పైననూ అతని శక్తికి మించిన భారం వేయడు. (చూడండి, 2:286, 6:152, 7:42, మరియు 23:62).

www.Quranpdf.blogspot.in

وَإِذَا لَمْ تَأْتِهِم بِآيَةٍ قَالُوا لَوْلَا اجْتَبَيْتَهَا قُلْ إِنَّمَا أَتَّبِعُ مَا يُوحَىٰ إِلَيَّ مِن رَّبِّي هَٰذَا بَصَائِرُ مِن رَّبِّكُمْ وَهُدًى وَرَحْمَةٌ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٢٠٣﴾

203. మరియు (ఓ ప్రవక్తా!) నీవు వారికి ఏదైనా సూచనను తేలేక పోయినప్పుడు వారు: "నీవే స్వయంగా దానిని ఎందుకు (కల్పించుకొని) తేలేదు?" అని అంటారు. వారితో ఇలా అను: "నేను కేవలం నా ప్రభువు తరఫు నుండి నాకు పంపబడే సందేశాన్ని (వహీని) మాత్రమే అనుసరించేవాడను.[1] ఇందు (ఈ ఖుర్ఆన్)లో విశ్వసించే వారికొరకు, మీ ప్రభువు తరఫు నుండి అనేక బోధనలు, మార్గదర్శకత్వం మరియు కారుణ్యమున్నాయి."[2]

وَإِذَا قُرِئَ الْقُرْآنُ فَاسْتَمِعُوا لَهُ وَأَنصِتُوا لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٢٠٤﴾

204. మరియు ఖుర్ఆన్ పారాయణం జరిగేటప్పుడు దానిని శ్రద్ధగా వినండి మరియు నిశ్శబ్దంగా ఉండండి, అప్పుడు మీరు కరుణింపబడవచ్చు![3]

وَاذْكُر رَّبَّكَ فِي نَفْسِكَ تَضَرُّعًا وَخِيفَةً وَدُونَ الْجَهْرِ مِنَ الْقَوْلِ بِالْغُدُوِّ وَالْآصَالِ وَلَا تَكُن مِّنَ الْغَافِلِينَ ﴿٢٠٥﴾

205. మరియు నీవు నీ మనస్సులో వినయంతో, భయంతో మరియు ఎక్కువ శబ్దంతో గాక (తగ్గు స్వరంతో) ఉదయం మరియు సాయంత్రం నీ ప్రభువును స్మరించు. మరియు నిర్లక్ష్యం చేసేవారిలో చేరకు.[4]

إِنَّ الَّذِينَ عِندَ رَبِّكَ لَا يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِهِ وَيُسَبِّحُونَهُ وَلَهُ يَسْجُدُونَ ۩ ﴿٢٠٦﴾

206. నిశ్చయంగా, నీ ప్రభువుకు దగ్గరగా ఉన్నవారు (దైవదూతలు) తమ ప్రభువును ఆరాధించటానికి అహంభావం చూపరు. మరియు ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటారు. మరియు ఆయనకే సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉంటారు. ۩ (3/4)

---

1. చూడండి, 6:37 మరియు 109.

2. చూడండి, 'స. బు'ఖారీ, పు. 4, 'హ. 831.

3. చూడండి, 41:26.

4. చూడండి, 13:28.

www.Quranpdf.blogspot.in

8. సూరహ్ అల్-అన్ఫాల్

سُورَةُ الأَنفَال

అల్-అన్ఫాలు, నఫ్లున్ యొక్క బహువచనం. అంటే అధికం. ఇక్కడ ధర్మయుద్ధంలో దొరికే విజయధనం, లేక యుద్ధబూటి అని అర్థం. ఈ శబ్దం మొదటి ఆయతులోనే ఉంది. ఇది బద్ర్‌యుద్ధం (2వ హి.జ్రీలో, 17వ రమ'దాన్), తరువాత అవతరింపజేయబడిన మదనీ సూరహ్. ఇందులో 75 ఆయతులున్నాయి. మొదటి ఏడు సూరాహ్‌లు కలసి ఖుర్ఆన్ యొక్క మూడవ (1/3) భాగం కంటే కొంత తక్కువ ఉన్నాయి. వీటిలో ప్రాచీనగాథలు మరియు మొట్టమొదటి ఇస్లామియా సమాజమును (ఉమ్మత్‌ను) గురించిన విషయాలు ఉన్నాయి. ఈ సూరహ్‌లో బద్ర్ యుద్ధం మరియు విజయధనం మొదలైన విషయాల ప్రస్తావన ఉంది. బూటీ నుండి ఐదవ (1/5) భాగం నాయకునకు మిగిలింది ఇతర యుద్ధానికి పోయినవారికి - నాయకుని ఆజ్ఞానుసారంగా - పంచబడతుంది. ఇందులో విశ్వాసులకు, ధర్మయుద్ధంలో అల్లాహ్ (సు.తా.) తరఫునుండి వచ్చిన సహాయం కూడా పేర్కొనబడింది.

ము్రిక్ ఖురైషుల బాధలకు తాళలేక, వారి హత్యాపన్నుగడ నుండి తప్పించుకొని; ము'హమ్మద్ ('స'అస) మరియు ఆ తరువాత ఇతర ముస్లింలూ - శాంతి, భద్రతలు కోరుతూ - మదీనాకు వలసపోతారు. వారికి ముష్రికులు దాడిచేయవచ్చనే భయం ఉంటుంది. కాబట్టి వారు ముష్రికులకు గుణపాఠం నేర్పటానికి - 313మంది, వీరులతో, 70 ఒంటెలతో, మరియు 2 గుఱ్ఱాలతో మాత్రమే - సిరియా నుండి మక్కాకు తిరిగి వచ్చే వాణిజ్య బిడారం (కార్‌వాన్) మీద దాడి చేయటానికి వెళ్ళుతారు. ఈ విషయం కార్‌వాన్ నాయకుడైన అబూ-సుఫియాన్‌కు తెలుస్తుంది, (అంతవరకు అతడు ఇంకా ముష్రిక్ గానే ఉంటాడు). అతడు సహాయం కొరకు మక్కాకు వార్తాహరుణ్ణి పంపుతాడు. అబూ-సుఫియాన్ కార్‌వాన్‌లో, 1000 ఒంటెలు, 40 యుద్ధవీరులు మాత్రమే ఉంటారు. అతడు తన దారి మార్చి సముద్ర తట్టునుండి తన ప్రయాణం సాగిస్తాడు. మక్కా ముష్రిక్ ఖురైషులు 1000 మంది అస్త్రధారులు, యుద్ధనిపుణులు అయిన వీరులను, 700 ఒంటెలను మరియు 100 గుర్రాలను తీసుకుని బయలుదేరి, బద్ర్ ప్రాంతంలో చేరుకుంటారు. కేవలం వ్యాపార బిడారం మీదపడి వారికి గుణపాఠం నేర్పాలని, మంచి యుద్ధసామగ్రి లేకుండానే బయలుదేరిన, 313 మంది ముస్లింలకు, 1000 మంది నిపుణులైన అబూ-జహల్ సైన్యంతో పోరాడవలసి వస్తుంది. ము'హమ్మద్ ('స'అస), తమ అనుచరు(ర'ది.'అన్హుమ్)లతో సమాలోచనలు చేస్తారు. అందులో ఏ కొందరో తప్పా, అందరూ యుద్ధానికి సిద్ధమవుతారు.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَسْـَٔلُونَكَ عَنِ الْأَنفَالِ ۖ قُلِ الْأَنفَالُ لِلَّهِ وَالرَّسُولِ ۖ فَاتَّقُوا اللَّهَ وَأَصْلِحُوا ذَاتَ بَيْنِكُمْ ۖ

1. * (ఓ ప్రవక్తా!) వారు నిన్ను విజయధనం (అన్ఫాల్)ను గురించి అడుగుతున్నారు. వారితో ఇలా అను: "విజయధనం అల్లాహ్‌ది

www.Quranpdf.blogspot.in

وَاَطِيۡعُوا اللّٰهَ وَرَسُوۡلَهٗۤ اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ ①

మరియు ఆయన సందేశహరునిది." కనుక మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండండి. మరియు మీ పరస్పర సంబంధాలను సరిదిద్దుకోండి. మీరు విశ్వాసులే అయితే, అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉండండి.

اِنَّمَا الۡمُؤۡمِنُوۡنَ الَّذِيۡنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتۡ قُلُوۡبُهُمۡ وَاِذَا تُلِيَتۡ عَلَيۡهِمۡ اٰيٰتُهٗ زَادَتۡهُمۡ اِيۡمَانًا وَّعَلٰى رَبِّهِمۡ يَتَوَكَّلُوۡنَ ②

2. నిశ్చయంగా, విశ్వాసులైన వారి హృదయాలు అల్లాహ్ ప్రస్తావన వచ్చినపుడు భయంతో వణకుతాయి. మరియు వారి ముందు ఆయన సూచనలు (ఖుర్ఆన్) పఠింపబడినప్పుడు వారి విశ్వాసం మరింత అధికమే అవుతుంది. మరియు వారు తమ ప్రభువుమీదే దృఢనమ్మకం కలిగిఉంటారు.

الَّذِيۡنَ يُقِيۡمُوۡنَ الصَّلٰوةَ وَمِمَّا رَزَقۡنٰهُمۡ يُنۡفِقُوۡنَ ③

3. వారే నమా'జ్‌ను స్థాపిస్తారు మరియు మేము వారికి ప్రసాదించిన జీవనోపాధి నుండి (ఇతరులపై) ఖర్చుచేస్తారు.

اُولٰٓئِكَ هُمُ الۡمُؤۡمِنُوۡنَ حَقًّا ؕ لَهُمۡ دَرَجٰتٌ عِنۡدَ رَبِّهِمۡ وَمَغۡفِرَةٌ وَّرِزۡقٌ كَرِيۡمٌ ④

4. అలాంటి వారు, వారే! నిజమైన విశ్వాసులు. వారి ప్రభువువద్ద వారికి ఉన్నత స్థానాలు, క్షమాపణ మరియు గౌరవనీయమైన జీవనోపాధి ఉంటాయి.

كَمَاۤ اَخۡرَجَكَ رَبُّكَ مِنۡۢ بَيۡتِكَ بِالۡحَـقِّ وَاِنَّ فَرِيۡقًا مِّنَ الۡمُؤۡمِنِيۡنَ لَكٰرِهُوۡنَ ⑤

5. (ఓ ప్రవక్తా) ఎప్పుడైతే! నీ ప్రభువు నిన్ను సత్యస్థాపన కొరకు నీ గృహంనుండి (యుద్ధానికి) బయటకు తీసుకొని వచ్చాడో! అప్పుడు నిశ్చయంగా, విశ్వాసులలో ఒక పక్షంవారు దానికి ఇష్టపడలేదు;

يُجَادِلُوۡنَكَ فِى الۡحَـقِّ بَعۡدَمَا تَبَيَّنَ كَاَنَّمَا يُسَاقُوۡنَ اِلَى الۡمَوۡتِ وَهُمۡ يَنۡظُرُوۡنَ ⑥

6. సత్యం బహిర్గతమైన తరువాత కూడా, వారు దానిని గురించి నీతో వాదులాడుతున్నారు. అప్పుడు (వారిస్థితి) వారు చావును కళ్ళారా చూస్తూఉండగా! దాని వైపునకు లాగబడే వారివలే ఉండింది.

وَاِذۡ يَعِدُكُمُ اللّٰهُ اِحۡدَى الطَّآئِفَتَيۡنِ اَنَّهَا

7. మరియు (జ్ఞాపకం చేసుకోండి) ఆ రెండు పక్షాలలో, ఒక పక్షం మీ చేతికి తప్పక

www.Quranpdf.blogspot.in

لَكُمْ وَتَوَدُّونَ أَنَّ غَيْرَ ذَاتِ الشَّوْكَةِ تَكُونُ لَكُمْ وَيُرِيدُ اللَّهُ أَن يُحِقَّ الْحَقَّ بِكَلِمَاتِهِ وَيَقْطَعَ دَابِرَ الْكَافِرِينَ ⑦

చిక్కుతుందని అల్లాహ్ మీతో వాగ్దానం చేసినప్పుడు; ఆయుధాలు లేని పక్షం మీకు దొరకాలని మీరు కోరుతూఉన్నారు. కాని అల్లాహ్ తాను ఇచ్చిన మాట ప్రకారం సత్యాన్ని సత్యంగా నిరూపించాలనీ మరియు అవిశ్వాసులను సమూలంగా నాశనం చేయాలనీ కోరాడు.

لِيُحِقَّ الْحَقَّ وَيُبْطِلَ الْبَاطِلَ وَلَوْ كَرِهَ الْمُجْرِمُونَ ⑧

8. అపరాధులు ఎంత అసహ్యించుకున్నా, సత్యాన్ని, సత్యంగా నిరూపించాలని (నెగ్గించాలని) మరియు అసత్యాన్ని అసత్యంగా నిరూపించాలని (విఫలం చేయాలని) ఆయన (ఇచ్ఛ).[1]

إِذْ تَسْتَغِيثُونَ رَبَّكُمْ فَاسْتَجَابَ لَكُمْ أَنِّي مُمِدُّكُم بِأَلْفٍ مِّنَ الْمَلَائِكَةِ مُرْدِفِينَ ⑨

9. (జ్ఞాపకం చేసుకోండి!) మీరు మీ ప్రభువును సహాయం కొరకు ప్రార్థించినపుడు ఆయన ఇలా జవాబిచ్చాడు: "నిశ్చయంగా, నేను వేయి దైవదూతలను ఒకరి తరువాత ఒకరిని పంపి మిమ్మల్ని బలపరుస్తాను."[2]

وَمَا جَعَلَهُ اللَّهُ إِلَّا بُشْرَىٰ وَلِتَطْمَئِنَّ بِهِ قُلُوبُكُمْ ۚ وَمَا النَّصْرُ إِلَّا مِنْ عِندِ اللَّهِ ۚ إِنَّ اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ⑩

10. మరియు మీకు శుభవార్తనిచ్చి, మీ హృదయాలకు శాంతి కలుగజేయటానికే, ఈ విషయాన్ని అల్లాహ్ మీకు తెలిపాడు. మరియు వాస్తవానికి సహాయం (విజయం) కేవలం అల్లాహ్ నుంచే వస్తుంది. నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.[3]

إِذْ يُغَشِّيكُمُ النُّعَاسَ أَمَنَةً مِّنْهُ وَيُنَزِّلُ عَلَيْكُم مِّنَ السَّمَاءِ مَاءً لِّيُطَهِّرَكُم بِهِ وَيُذْهِبَ

11. (జ్ఞాపకం చేసుకోండి!) ఆయన (అల్లాహ్), తన తరఫునుండి మీకు మనశ్శాంతి కలుగజేయటానికి మీకు నిద్ర మత్తును

---

1. ముస్లింలు, మక్కా ముష్రికుల సైన్యంతో పోరాడి, వారిని ఓడించి, వారి హృదయాలలో భయభీతులు కలిగించాలని మరియు ముస్లింలకు ధైర్యస్థైర్యాలు ప్రసాదించాలని అల్లాహుతా'ఆలా కోరిక.

2. చూడండి, 3:124-125 అక్కడ ఉ'హుద్ యుద్ధంలో అల్లాహ్ (సు.తా.)3000 దైవదూతలను పంపి సహాయపడ్డాడు, అని ఉంది.

3. ము'హమ్మద్ ('స'అస) ఇలా ప్రార్థించారు: "ఓ అల్లాహ్ (సు.తా.)! నీవు నాకు చేసిన వాగ్దానం పూర్తిచేయి. ఓ అల్లాహ్ (సు.తా.)! ఒకవేళ ఈ నాడు నీకు విధేయు (ముస్లిం)లు అయిన ఈ చిన్న సమూహం, నిర్మూలించబడితే! నిన్ను ప్రార్థించేవారు భూమిలో ఎవ్వరూ ఉండరు!" ('స. బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం, తిర్మిజీ', అబూ-దావూద్, అ'హ్మద్ మరియు ఇబ్నె-'హంబల్).

www.Quranpdf.blogspot.in

عَنكُمْ رِجْزَ الشَّيْطَٰنِ وَلِيَرْبِطَ عَلَىٰ قُلُوبِكُمْ
وَيُثَبِّتَ بِهِ الْأَقْدَامَ ﴿١١﴾

కలిగించాడు మరియు మీపై ఆకాశం నుండి నీటిని కురిపించాడు, దాని ద్వారా మిమ్మల్ని పరిశుద్ధపరచటానికి మీ నుండి షైతాన్ మాలిన్యాన్ని దూరం చేయటానికి మరియు మీ హృదయాలను బలపరచటానికి మరియు మీ పాదాలను స్థిరపరచటానికీని!

إِذْ يُوحِي رَبُّكَ إِلَى الْمَلَٰٓئِكَةِ أَنِّي مَعَكُمْ فَثَبِّتُوا
الَّذِينَ ءَامَنُوا ۚ سَأُلْقِي فِي قُلُوبِ الَّذِينَ كَفَرُوا
الرُّعْبَ فَاضْرِبُوا فَوْقَ الْأَعْنَاقِ وَاضْرِبُوا
مِنْهُمْ كُلَّ بَنَانٍ ﴿١٢﴾

12. నీ ప్రభువు దైవదూతలకు ఇచ్చిన దివ్యజ్ఞానాన్ని (జ్ఞాపకం చేసుకోండి): "నేను నిశ్చయంగా, మీతో ఉన్నాను. కావున మీరు విశ్వాసులకు ఈ విధంగా ధైర్యస్థైర్యాలను కలిగించండి: 'నేను సత్యతిరస్కారులైన వారి హృదయాలలో భయాన్ని కలిగిస్తాను, అప్పుడు మీరు వారి మెడలపై కొట్టండి మరియు వారి వ్రేళ్ళ కొనలను నరికివేయండి.' "

ذَٰلِكَ بِأَنَّهُمْ شَآقُّوا اللَّهَ وَرَسُولَهُ ۚ وَمَن
يُشَاقِقِ اللَّهَ وَرَسُولَهُ فَإِنَّ اللَّهَ شَدِيدُ
الْعِقَابِ ﴿١٣﴾

13. ఇది ఎందుకంటే! వాస్తవానికి వారు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను వ్యతిరేకించారు. కాబట్టి ఎవడైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను వ్యతిరేకిస్తాడో! నిశ్చయంగా, అల్లాహ్ (అలాంటి వానికి) శిక్ష విధించటంలో ఎంతో కఠినుడు.

ذَٰلِكُمْ فَذُوقُوهُ وَأَنَّ لِلْكَٰفِرِينَ عَذَابَ النَّارِ ﴿١٤﴾

14. (ఓ సత్యతిరస్కారులారా!): "ఇదే (మీ శిక్ష), దీనిని మీరు చవిచూడండి! నిశ్చయంగా సత్యతిరస్కారులకు నరకాగ్ని శిక్ష ఉంటుంది."

يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوٓا إِذَا لَقِيتُمُ الَّذِينَ كَفَرُوا
زَحْفًا فَلَا تُوَلُّوهُمُ الْأَدْبَارَ ﴿١٥﴾

15. ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు సత్యతిరస్కారుల సైన్యాలను యుద్ధరంగంలో ఎదుర్కొన్నప్పుడు, వారికి మీ వీపులు చూపకండి (పారిపోకండి)!

وَمَن يُوَلِّهِمْ يَوْمَئِذٍ دُبُرَهُۥٓ إِلَّا مُتَحَرِّفًا لِّقِتَالٍ
أَوْ مُتَحَيِّزًا إِلَىٰ فِئَةٍ فَقَدْ بَآءَ بِغَضَبٍ مِّنَ
اللَّهِ وَمَأْوَىٰهُ جَهَنَّمُ ۖ وَبِئْسَ الْمَصِيرُ ﴿١٦﴾

16. మరియు ఆ దినమున వారికి వీపు చూపినవాడు - యుద్ధతంత్రం కోసమో, లేక (తమవారి) మరొక సమూహంలో చేరటానికో (వెనుదిరిగితే తప్ప) - తప్పక అల్లాహ్

www.Quranpdf.blogspot.in

ఆగ్రహానికి పాత్రుడవుతాడు మరియు అతని ఆశ్రయం నరకమే. అది ఎంత చెడ్డ గమ్యస్థానం!

17. మీరు వారిని చంపలేదు, కాని అల్లాహ్ వారిని చంపాడు. (ఓ ప్రవక్తా!) నీవు (దుమ్ము) విసిరినపుడు, నీవుకాదు విసిరింది,[1] కాని అల్లాహ్ విసిరాడు. మరియు విశ్వాసులను దీనితో పరీక్షించి, వారికి మంచి ఫలితాన్ని ఇవ్వటానికి ఆయన ఇలా చేశాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

فَلَمْ تَقْتُلُوهُمْ وَلَٰكِنَّ اللَّهَ قَتَلَهُمْ ۚ وَمَا رَمَيْتَ إِذْ رَمَيْتَ وَلَٰكِنَّ اللَّهَ رَمَىٰ ۚ وَلِيُبْلِيَ الْمُؤْمِنِينَ مِنْهُ بَلَاءً حَسَنًا ۚ إِنَّ اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ﴿١٧﴾

18. ఇదే (ఆయన ఇచ్ఛ!) మరియు నిశ్చయంగా, అల్లాహ్ సత్యతిరస్కారుల ఎత్తుగడలను బలహీనపరుస్తాడు.

ذَٰلِكُمْ وَأَنَّ اللَّهَ مُوهِنُ كَيْدِ الْكَافِرِينَ ﴿١٨﴾

19. (ఓ అవిశ్వాసులారా!) మీరు తీర్పు కోరితే, వాస్తవానికి మీకు తీర్పు లభించింది. ఇక మీద మీరు (దుర్మార్గాన్ని) మానుకుంటే అది మీకే మేలైనది. ఒకవేళ మీరు తిరిగి ఇలా చేస్తే మేము కూడా తిరిగి చేస్తాము. అప్పుడు మీ సైనికదళం ఎంత హెచ్చుగా ఉన్నా మీకెలాంటి లాభం చేకూర్చదు. మరియు నిశ్చయంగా, అల్లాహ్ విశ్వాసులతో ఉంటాడు.

إِن تَسْتَفْتِحُوا فَقَدْ جَاءَكُمُ الْفَتْحُ ۖ وَإِن تَنتَهُوا فَهُوَ خَيْرٌ لَّكُمْ ۖ وَإِن تَعُودُوا نَعُدْ وَلَن تُغْنِيَ عَنكُمْ فِئَتُكُمْ شَيْئًا وَلَوْ كَثُرَتْ وَأَنَّ اللَّهَ مَعَ الْمُؤْمِنِينَ ﴿١٩﴾

20. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులుగా ఉండండి. మరియు మీరు (అతని సందేశాలను) వింటూ కూడా, అతని (ప్రవక్త) నుండి మరలిపోకండి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَرَسُولَهُ وَلَا تَوَلَّوْا عَنْهُ وَأَنتُمْ تَسْمَعُونَ ﴿٢٠﴾

21. మరియు వాస్తవానికి వినకుండానే: "మేము విన్నాము!" అని అనేవారివలే కాకండి.[2] (7/8)

وَلَا تَكُونُوا كَالَّذِينَ قَالُوا سَمِعْنَا وَهُمْ لَا يَسْمَعُونَ ﴿٢١﴾

22. * తమ బుద్ధిని ఉపయోగించని చెవిటి

إِنَّ شَرَّ الدَّوَابِّ عِندَ اللَّهِ الصُّمُّ الْبُكْمُ

---

1. బద్ర్ యుద్ధ రంగంలో దైవప్రవక్త ('స'అస) పిడికెడు దుమ్ము, అల్లాహ్ (సు.తా.) పేరుతో సత్య తిరస్కారులపై విసిరారు.
2. చూడండి, 2:93 మరియు 4:46.

www.Quranpdf.blogspot.in

الَّذِيْنَ لَا يَعْقِلُوْنَ ۝٢٢

వారు, మూగవారు మాత్రమే, నిశ్చయంగా అల్లాహ్ దృష్టిలో నీచాతి నీచమైన పశుజాతికి చెందినవారు.[1]

وَلَوْ عَلِمَ اللّٰهُ فِيْهِمْ خَيْرًا لَّاَسْمَعَهُمْ ۭ وَلَوْ اَسْمَعَهُمْ لَتَوَلَّوْا وَّهُمْ مُّعْرِضُوْنَ ۝٢٣

23. మరియు అల్లాహ్ వారిలో కొంతైనా మంచితనాన్ని చూసిఉంటే, వారిని వినేటట్లు చేసిఉండేవాడు. (కాని వారిలో మంచితనం లేదు కాబట్టి), ఆయన వారిని వినేటట్లు చేసినా, వారు (తమ మూర్ఖత్వంలో) ముఖాలు త్రిప్పుకొని వెనుదిరిగి పోయేవారు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اسْتَجِيْبُوْا لِلّٰهِ وَلِلرَّسُوْلِ اِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيْكُمْ ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَحُوْلُ بَيْنَ الْمَرْءِ وَقَلْبِهٖ وَاَنَّهٗٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ۝٢٤

24. ఓ విశ్వాసులారా! అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు మీకు జీవనమిచ్చే దానివైపునకు, మిమ్మల్ని పిలిచినప్పుడు దానికి జవాబుఇవ్వండి.[2] మరియు నిశ్చయంగా అల్లాహ్ మానవునికి మరియు అతని హృదయకాంక్షలకు మధ్య ఉన్నాడనీ మరియు నిశ్చయంగా, మీరంతా ఆయన వద్దనే సమీకరించబడతారని తెలుసుకోండి.

وَاتَّقُوْا فِتْنَةً لَّا تُصِيْبَنَّ الَّذِيْنَ ظَلَمُوْا مِنْكُمْ خَاۗصَّةً ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ۝٢٥

25. మరియు మీలోని దుర్మార్గులకు మాత్రమే గాక (అందరికీ) సంభవించబోయే ఆ విపత్తు గురించి భీతిపరులై ఉండండి. మరియు అల్లాహ్ శిక్ష విధించటంలో చాలా కఠినుడని తెలుసుకోండి.

وَاذْكُرُوْٓا اِذْ اَنْتُمْ قَلِيْلٌ مُّسْتَضْعَفُوْنَ فِي الْاَرْضِ تَخَافُوْنَ اَنْ يَّتَخَطَّفَكُمُ النَّاسُ فَاٰوٰىكُمْ وَاَيَّدَكُمْ بِنَصْرِهٖ وَرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝٢٦

26. మరియు ఆ సమయాన్ని జ్ఞాపకం చేసుకోండి: అప్పుడు మీరు అల్పసంఖ్యలో ఉన్నారు. భూమిపై మీరు బలహీనులుగా పరిగణించబడేవారు. ప్రజలు మిమ్మల్ని పారద్రోలుతారని (హింసిస్తారని) భయపడే వారు. అప్పుడు ఆయన మీకు ఆశ్రయమిచ్చి తన సహాయంతో మిమ్మల్ని బలపరచి, మీకు

1. చూడండి, 7:179.

2. అంటే ఖుర్ఆన్ మరియు షరీ'అత్ వైపుకు మరియు జిహాద్‌కు. అంటే కేవలం అల్లాహ్ (సు.తా.) మరియు ఆయన ప్రవక్త ('స'అస) ఆజ్ఞలనే అనుసరించండి, అని అర్థం.

www.Quranpdf.blogspot.in

మంచి జీవనోపాధిని సమకూర్చాడు, బహుశా మీరు కృతజ్ఞులవుతారని.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَخُونُوا اللَّهَ وَالرَّسُولَ
وَتَخُونُوا أَمَانَاتِكُمْ وَأَنتُمْ تَعْلَمُونَ ﴿٢٧﴾

27. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు నమ్మకద్రోహం చేయకండి మరియు తెలిసిఉండి కూడా మీ (పరస్పర) అమానతుల[1] విషయంలో నమ్మకద్రోహం చేయకండి.

وَاعْلَمُوا أَنَّمَا أَمْوَالُكُمْ وَأَوْلَادُكُمْ فِتْنَةٌ
وَأَنَّ اللَّهَ عِندَهُ أَجْرٌ عَظِيمٌ ﴿٢٨﴾

28. మరియు వాస్తవానికి మీ ఆస్తిపాస్తులు, మీ సంతానం, పరీక్షాసాధనాలనీ మరియు నిశ్చయంగా, అల్లాహ్ వద్ద గొప్ప ప్రతిఫలం ఉన్నదనీ తెలుసుకోండి!

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن تَتَّقُوا اللَّهَ يَجْعَل لَّكُمْ
فُرْقَانًا وَيُكَفِّرْ عَنكُمْ سَيِّئَاتِكُمْ وَيَغْفِرْ لَكُمْ
وَاللَّهُ ذُو الْفَضْلِ الْعَظِيمِ ﴿٢٩﴾

29. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉంటే, ఆయన మీకు (మంచి చెడులను గుర్తించే) విచక్షణా శక్తిని ప్రసాదించి, మీ నుండి మీ పాపాలను తొలగించి, మిమ్మల్ని క్షమిస్తాడు. మరియు అల్లాహ్ దాతృత్వంలో సర్వోత్తముడు.

وَإِذْ يَمْكُرُ بِكَ الَّذِينَ كَفَرُوا لِيُثْبِتُوكَ أَوْ
يَقْتُلُوكَ أَوْ يُخْرِجُوكَ وَيَمْكُرُونَ وَيَمْكُرُ اللَّهُ
وَاللَّهُ خَيْرُ الْمَاكِرِينَ ﴿٣٠﴾

30. మరియు (ఓ ప్రవక్తా!) సత్య తిరస్కారులు, నిన్ను బంధించటానికి నిన్ను హతమార్చటానికి, లేదా నిన్ను వెడలగొట్టటానికి కుట్రలు పన్నుతున్న విషయాన్ని (జ్ఞప్తికితెచ్చుకో)! వారు కుట్రలు పన్నుతూ ఉన్నారు మరియు అల్లాహ్ కూడా కుట్రలు పన్నుతూ ఉన్నాడు. మరియు వాస్తవానికి అల్లాహ్‌యే కుట్రలు పన్నటంలో అందరి కంటే ఉత్తముడు.[2]

---

1. అమానతుల కొరకు చూడండి, 33:72.

2. ఇది మక్కా ముష్రిక్‌లు దారున్నద్వాలో ము'హమ్మద్ ('స'అస)ను హత్యచేయటానికి; ప్రతి తెగనుండి ఒక యువకుణ్ణి తయారుచేసిన కుట్ర. వారంతా దైవప్రవక్త ('స'అస), ఇంటిచుట్టు రాత్రివేళ గుమిగూడి, అతని రాకకు ఎదురు చూస్తూ ఉంటారు. అల్లాహ్ (సు.తా.), ఈ విషయం దైవప్రవక్త ('స'అస)కు తెలుపుతాడు. మరియు అతను ('స'అస) పిడికెడు దుమ్ము తీసుకొని, అల్లాహ్ (సు.తా.)ను ప్రార్థించి, వారిపై చల్లుతారు. దానితో వారు అతని వెళ్ళిపోవటాన్ని గమనించలేకపోతారు. అతను ('స'అస) అబూబక్ర్ (ర'ది. 'అ.)తో సహా 'గారెసూ'ర్‌లో చేరుకుంటారు.

www.Quranpdf.blogspot.in

31. మరియు మా సూచనలు (ఆయాత్) వారికి వినిపించబడినప్పుడు వారు: "వాస్తవానికి, మేము విన్నాము మేము కోరితే మేము కూడా ఇటువంటివి రచించగలము (చెప్పగలము). ఇవి కేవలం పూర్వీకుల గాథలు మాత్రమే!" అని అంటారు.

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا قَالُوا قَدْ سَمِعْنَا لَوْ
نَشَاءُ لَقُلْنَا مِثْلَ هَٰذَا إِنْ هَٰذَا إِلَّا
أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٣١﴾

32. మరియు వారు: "ఓ అల్లాహ్! ఇది (ఈ ఖుర్ఆన్) నిజంగా నీ తరఫునుండి వచ్చిన సత్యమే అయితే! మాపై ఆకాశం నుండి రాళ్ళవర్షం కురిపించు! లేదా ఏదైనా బాధాకరమైన శిక్షను మా పైకి తీసుకొనిరా!" అని పలికిన మాట (జ్ఞాపకం చేసుకోండి).

وَإِذْ قَالُوا اللَّهُمَّ إِنْ كَانَ هَٰذَا هُوَ الْحَقَّ مِنْ
عِنْدِكَ فَأَمْطِرْ عَلَيْنَا حِجَارَةً مِنَ السَّمَاءِ أَوِ
ائْتِنَا بِعَذَابٍ أَلِيمٍ ﴿٣٢﴾

33. కాని (ఓ ము'హమ్మద్!) నీవు వారి మధ్య ఉన్నంతవరకు అల్లాహ్ వారిని ఏ మాత్రం శిక్షించడు. మరియు వారు క్షమాభిక్ష కోరుతూ ఉన్నంతవరకు కూడా! అల్లాహ్ వారిని ఏమాత్రం శిక్షించడు.

وَمَا كَانَ اللَّهُ لِيُعَذِّبَهُمْ وَأَنْتَ فِيهِمْ ۚ وَمَا كَانَ
اللَّهُ مُعَذِّبَهُمْ وَهُمْ يَسْتَغْفِرُونَ ﴿٣٣﴾

34. వారి వాదమేమిటీ? అల్లాహ్ వారిని ఎందుకు శిక్షించకూడదు? వారు దాని ధర్మకర్తలు కాకున్నా, వారు ప్రజలను మస్జిద్ అల్-'హరామ్ నుండి ఆపుతున్నారు.[1] దాని ధర్మకర్తలు కేవలం దైవభీతి గలవారే కాగలరు. కాని వాస్తవానికి చాలామంది ఇది తెలుసుకోలేరు.

وَمَا لَهُمْ أَلَّا يُعَذِّبَهُمُ اللَّهُ وَهُمْ يَصُدُّونَ عَنِ
الْمَسْجِدِ الْحَرَامِ وَمَا كَانُوا أَوْلِيَاءَهُ ۚ إِنْ
أَوْلِيَاؤُهُ إِلَّا الْمُتَّقُونَ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا
يَعْلَمُونَ ﴿٣٤﴾

35. మరియు (అల్లాహ్) గృహం (క'అబహ్) వద్ద వారి ప్రార్థనలు, కేవలం ఈలలు వేయటం (ముకాఅ') మరియు చప్పట్లు కొట్టడం (త'స్దియహ్) తప్ప మరేమీ లేవు. కావున మీ సత్యతిరస్కారానికి బదులుగా ఈ శిక్షను రుచిచూడండి.[2]

وَمَا كَانَ صَلَاتُهُمْ عِنْدَ الْبَيْتِ إِلَّا مُكَاءً
وَتَصْدِيَةً ۚ فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ
تَكْفُرُونَ ﴿٣٥﴾

---

1. ముష్రిక్ ఖురైషులు, ముస్లింలు అయిన వారిని క'అబహ్‌లోకి ప్రవేశించకుండా ఆపేవారు.

2. ఇదే విధంగా ఈ కాలంలో కూడా మూఢులైన 'సూఫీలు, మస్జిద్‌లలో మరియు ఆస్థానాలలో డోలు కొట్టుతూ నాట్యంచేస్తూ కాలక్షేపం చేస్తూ ఉంటారు. ఈ విధంగానే మేము అల్లాహ్‌తా'ఆలాను సంతోషపరుస్తాము, అని అంటారు. అల్లాహ్ (సు.తా.) విశ్వాసులను ఇలాంటి విషయాల నుండి కాపాడు గాక!

www.Quranpdf.blogspot.in

إِنَّ الَّذِينَ كَفَرُوا يُنفِقُونَ أَمْوَالَهُمْ لِيَصُدُّوا عَن سَبِيلِ اللَّهِ ۚ فَسَيُنفِقُونَهَا ثُمَّ تَكُونُ عَلَيْهِمْ حَسْرَةً ثُمَّ يُغْلَبُونَ ۗ وَالَّذِينَ كَفَرُوا إِلَىٰ جَهَنَّمَ يُحْشَرُونَ ﴿٣٦﴾

36. నిశ్చయంగా, సత్యతిరస్కారులు, ప్రజలను అల్లాహ్ మార్గం వైపునకు రాకుండా ఆపటానికి, తమ ధనం ఖర్చుచేస్తారు. వారు ఇలాగే ఖర్చుచేస్తూ ఉంటారు; చివరకు అది వారి వ్యసనానికి (దుఃఖానికి) కారణమవుతుంది. తరువాత వారు పరాధీనులవుతారు. మరియు సత్యతిరస్కారులైన వారు నరకంవైపుకు సమీకరించబడతారు.

لِيَمِيزَ اللَّهُ الْخَبِيثَ مِنَ الطَّيِّبِ وَيَجْعَلَ الْخَبِيثَ بَعْضَهُ عَلَىٰ بَعْضٍ فَيَرْكُمَهُ جَمِيعًا فَيَجْعَلَهُ فِي جَهَنَّمَ ۚ أُولَٰئِكَ هُمُ الْخَاسِرُونَ ﴿٣٧﴾

37. ఇదంతా అల్లాహ్, చెడును (దుష్టులను), మంచి (సత్పురుషుల) నుండి వేరుచేసి, దుష్టులందరినీ ఒకరితోపాటు మరొకరిని చేకూర్చి, ఒక గుంపుగా చేసి వారందరినీ నరకంలో పడవేయటానికి. ఇలాంటి వారు! వారే నష్టపోయే వారు.

قُل لِّلَّذِينَ كَفَرُوا إِن يَنتَهُوا يُغْفَرْ لَهُم مَّا قَدْ سَلَفَ وَإِن يَعُودُوا فَقَدْ مَضَتْ سُنَّتُ الْأَوَّلِينَ ﴿٣٨﴾

38. సత్యతిరస్కారులతో ఇలా అను: ఒకవేళ వారు మానుకుంటే గడిచిపోయింది క్షమించబడుతుంది, కాని వారు (పూర్వ వైఖరినే) మళ్ళీ అవలంబిస్తే! వాస్తవానికి, (దుష్టులైన) పూర్వీకుల విషయంలో జరిగిందే, మరల వారికి సంభవిస్తుంది![1]

وَقَاتِلُوهُمْ حَتَّىٰ لَا تَكُونَ فِتْنَةٌ وَيَكُونَ الدِّينُ كُلُّهُ لِلَّهِ ۚ فَإِنِ انتَهَوْا فَإِنَّ اللَّهَ بِمَا يَعْمَلُونَ بَصِيرٌ ﴿٣٩﴾

39. మరియు అధర్మం (ఫిత్న)[2] ఏ మాత్రం మిగలకుండా పోయేవరకు మరియు ఆరాధన (ధర్మం) కేవలం అల్లాహ్‌కొరకే ప్రత్యేకించ బడనంతవరకు వారితో (సత్యతిరస్కారులతో) పోరాడుతూ ఉండండి. కాని వారు (పోరాడటం) మానుకుంటే! నిశ్చయంగా అల్లాహ్ వారి కర్మలను గమనిస్తున్నాడు.

---

1. అంటే వారు సత్యతిరస్కారం మరియు దుష్ట కర్మలలో మునిగి ఉంటే, వారిపై అల్లాహుతా'ఆలా శిక్ష తప్పక పడుతుందని తెలుసుకోవాలి.

2. ఫిత్నతున్: అంటే ఇక్కడ సత్యతిరస్కారం మరియు అధర్మం అని అర్థం. చూడండి, 2:193. ఈ విధమైన ఆయతే అక్కడ కూడా ఉంది. ఇంకా చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-1, 'హదీస్' నం. 24 మరియు పుస్తకం-3, 'హదీస్' నం. 425.

www.Quranpdf.blogspot.in

وَإِن تَوَلَّوْا فَاعْلَمُوا أَنَّ اللَّهَ مَوْلَاكُمْ ۚ نِعْمَ الْمَوْلَىٰ وَنِعْمَ النَّصِيرُ ﴿٤٠﴾

40. మరియు ఒకవేళ వారు తిరిగిపోతే! నిశ్చయంగా, అల్లాహ్ మీ స్నేహితుడు (సంరక్షకుడు) అని తెలుసుకోండి. ఆయనే ఉత్తమ స్నేహితుడు (సంరక్షకుడు) మరియు ఉత్తమ సహాయకుడూను!

وَاعْلَمُوا أَنَّمَا غَنِمْتُم مِّن شَيْءٍ فَأَنَّ لِلَّهِ خُمُسَهُ وَلِلرَّسُولِ وَلِذِي الْقُرْبَىٰ وَالْيَتَامَىٰ وَالْمَسَاكِينِ وَابْنِ السَّبِيلِ إِن كُنتُمْ آمَنتُم بِاللَّهِ وَمَا أَنزَلْنَا عَلَىٰ عَبْدِنَا يَوْمَ الْفُرْقَانِ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ ۗ وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٤١﴾

41. (*) మరియు మీ విజయధనంలో [1] నిశ్చయంగా, అయిదవ భాగం, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు మరియు (అతని) దగ్గరి బంధువులకు మరియు అనాథులకు మరియు యాచించని పేదవారికి [2] మరియు ప్రయాణీకులకు ఉందని తెలుసుకోండి, ఒకవేళ మీరు - అల్లాహ్‌ను మరియు మేము సత్యా సత్యాల అంతరాన్ని విశదంచేసే దినమున, ఆ రెండు సైన్యాలు మార్కొనిన (బద్ర్‌యుద్ధ) దినమున, మా దాసునిపై అవతరింపజేసిన దానిని - విశ్వసించేవారే అయితే! మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.[3]

إِذْ أَنتُم بِالْعُدْوَةِ الدُّنْيَا وَهُم بِالْعُدْوَةِ الْقُصْوَىٰ وَالرَّكْبُ أَسْفَلَ مِنكُمْ ۚ وَلَوْ

42. (ఆ దినాన్ని గుర్తుకు తెచ్చుకోండి!) అప్పుడు మీరు లోయలో (మదీనాకు) సమీపంగా ఉన్న స్థలంలో ఉన్నారు మరియు వారు

---

1. 'గనీమతున్: విజయధనం, అంటే సత్యతిరస్కారులతో జరిగిన ధర్మయుద్ధంలో గెలుపు పొందిన తరువాత ముస్లింలకు దొరికేదంతా.

2. ఇక్కడ అల్-మిస్కీనున్, అనే శబ్దం ఉంది. ఇది అల్-ఫుఖరా కంటే భిన్నమైనది. ఫఖీరున్ - అంటే ఏమీ లేనందుకు ఇతరులనుండి యాచించే వాడు. మిస్కీన్ అంటే అతని దగ్గర కొంత ఆదాయం ఉంది, కాని అది అతని నిత్యావసరాలకు పూర్తికాదు. ఇట్టివారు తమస్వాభిమానం వల్ల ఇతరులను సహాయానికై యాచించరు.

3. బద్ర్ యుద్ధం - యుద్ధ సామాగ్రి తక్కువ తీసుకొని కేవలం వాణిజ్య బిడారాన్ని దోచుకోవటానికి వచ్చిన 313 ముస్లింలు మరియు వారిని పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో! అత్యధిక యుద్ధసామాగ్రితో వచ్చిన ముష్రిక్ ఖురైషుల మధ్య జరిగింది. అల్లాహ్ (సు.తా.) తాను పంపిన ప్రవక్త ము'హమ్మద్ ('స'అస) సత్యవంతుడు, సన్మార్గం పై ఉన్నాడు మరియు తాను పంపిన, జీవన మార్గమే (ఇస్లామే), మోక్షం (స్వర్గం) పొందటానికి సరైన మార్గమని నిరూపించదలచి, ఈ యుద్ధాన్ని చేయించి, ముస్లింలకు విజయాన్ని చేకూర్చి, సత్యాసత్యాల మధ్య భేదాన్ని నిరూపించాడు. చివరకు సత్యమే వర్ధిల్లుతుందని చూపాడు.

www.Quranpdf.blogspot.in

تَوَاعَدتُّمْ لَاخْتَلَفْتُمْ فِي الْمِيعَادِ ۙ وَلَٰكِن
لِّيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ مَفْعُولًا لِّيَهْلِكَ مَنْ
هَلَكَ عَن بَيِّنَةٍ وَيَحْيَىٰ مَنْ حَيَّ عَن بَيِّنَةٍ ۗ
وَإِنَّ اللَّهَ لَسَمِيعٌ عَلِيمٌ ﴿٤٢﴾

(ముష్రికులు) దూరంగా ఉన్న స్థలంలో ఉన్నారు.[1] మరియు బిడారం మీకు క్రింది (ఒడ్డు) వైపునకు. ఒకవేళ మీరు (ఇరువురు) యుద్ధం చేయాలని నిర్ణయించుకొని ఉంటే! మీరు మీ నిర్ణయాన్ని పాటించకుండా ఉండేవారు. కాని అల్లాహ్ తాను నిర్ణయించిన కార్యాన్ని పూర్తిచేయటానికి, నశించేవాడు స్పష్టమైన నిదర్శనం పొందిన తరువాత నశించాలని మరియు జీవించేవాడు స్పష్టమైన నిదర్శనం పొందిన తరువాత జీవించాలని అలా చేశాడు. మరియు నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

إِذْ يُرِيكَهُمُ اللَّهُ فِي مَنَامِكَ قَلِيلًا ۖ وَلَوْ
أَرَاكَهُمْ كَثِيرًا لَّفَشِلْتُمْ وَلَتَنَازَعْتُمْ فِي
الْأَمْرِ وَلَٰكِنَّ اللَّهَ سَلَّمَ ۗ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ
الصُّدُورِ ﴿٤٣﴾

43. (ఓ ప్రవక్తా!) అల్లాహ్ నీకు, నీ స్వప్నంలో వారిని కొద్దిమందిగా చూపింది (జ్ఞాపకం చేసుకో)! వారిని ఎక్కువ మందిగా నీకు చూపిఉంటే, మీరు తప్పక ధైర్యాన్ని కోల్పోయి (యుద్ధ) విషయంలో వాదులాడే వారు. కాని వాస్తవానికి, అల్లాహ్ మిమ్మల్ని రక్షించాడు. నిశ్చయంగా, ఆయనకు హృదయాలలో ఉన్న విషయాలన్నీ బాగా తెలుసు.

وَإِذْ يُرِيكُمُوهُمْ إِذِ الْتَقَيْتُمْ فِي أَعْيُنِكُمْ قَلِيلًا
وَيُقَلِّلُكُمْ فِي أَعْيُنِهِمْ لِيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ
مَفْعُولًا ۗ وَإِلَى اللَّهِ تُرْجَعُ الْأُمُورُ ﴿٤٤﴾

44. మరియు (జ్ఞాపకం చేసుకోండి) అల్లాహ్ నెరవేర్చవలసిన పనిని నెరవేర్చటానికి, మీరు (బద్ర్ యుద్ధరంగంలో) మార్కొనినపుడు, వారి (అవిశ్వాసుల) సైన్యాన్ని మీ కన్నులకు కొద్దిగా చూపాడు మరియు మిమ్మల్ని కొద్దిమందిగా వారికి చూపాడు. మరియు అన్ని వ్యవహారాలూ (నిర్ణయానికి) అల్లాహ్ వైపునకే మరలింప బడతాయి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا لَقِيتُمْ فِئَةً فَاثْبُتُوا

45. ఓ విశ్వాసులారా! మీరు ఏ సైన్యాన్నైనా ఎదుర్కొనేటప్పుడు, స్థైర్యంతో ఉండండి. మరియు

1. 'ఉద్‌వతిద్దునియా:' సమీప స్థలం. అంటే బద్ర్ లోయలో, మదీనా నుండి సమీపంలోనున్న స్థలం. మరియు 'ఉద్‌వతిల్ ఖు'స్వా:' అంటే, బద్ర్ లోయలో, మొదటి స్థలంతో పోల్చితే మదీనా నుండి దూరంగా ఉన్న స్థలం.

www.Quranpdf.blogspot.in

وَاذْكُرُوا اللّٰهَ كَثِيْرًا لَّعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝٤٥

అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తే, మీరు సాఫల్యం పొందవచ్చు!

وَاَطِيْعُوا اللّٰهَ وَرَسُوْلَهٗ وَلَا تَنَازَعُوْا فَتَفْشَلُوْا وَتَذْهَبَ رِيْحُكُمْ وَاصْبِرُوْا ؕ اِنَّ اللّٰهَ مَعَ الصّٰبِرِيْنَ ۝٤٦

46. మరియు అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉండండి మరియు పరస్పర కలహాలకు గురికాకండి, అట్లు చేస్తే మీరు బలహీనులవుతారు మరియు మీ బల సాహసాలు తగ్గిపోతాయి. మరియు సహనం వహించండి. నిశ్చయంగా, అల్లాహ్ సహనం వహించే వారితో ఉంటాడు.

وَلَا تَكُوْنُوْا كَالَّذِيْنَ خَرَجُوْا مِنْ دِيَارِهِمْ بَطَرًا وَّرِئَآءَ النَّاسِ وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ ؕ وَاللّٰهُ بِمَا يَعْمَلُوْنَ مُحِيْطٌ ۝٤٧

47. మరియు తమ గృహాలనుండి, ప్రజలకు చూపటానికి దురాభిమానంతో బయలుదేరి ఇతరులను అల్లాహ్ మార్గంనుండి ఆపేవారివలే కాకండి. మరియు వారు చేసే క్రియ లన్నింటినీ అల్లాహ్ పరివేష్టించిఉన్నాడు.

وَاِذْ زَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ اَعْمَالَهُمْ وَقَالَ لَا غَالِبَ لَكُمُ الْيَوْمَ مِنَ النَّاسِ وَاِنِّيْ جَارٌ لَّكُمْ ۚ فَلَمَّا تَرَآءَتِ الْفِئَتٰنِ نَكَصَ عَلٰى عَقِبَيْهِ وَقَالَ اِنِّيْ بَرِيْٓءٌ مِّنْكُمْ اِنِّيْٓ اَرٰى مَا لَا تَرَوْنَ اِنِّيْٓ اَخَافُ اللّٰهَ ؕ وَاللّٰهُ شَدِيْدُ الْعِقَابِ ۝٤٨

48. మరియు (జ్ఞాపకం చేసుకోండి అవిశ్వాసులకు) వారి కర్మలు ఉత్తమమైనవిగా చూపించి షైతాన్ వారితో అన్నాడు: "ఈ రోజు ప్రజలలో ఎవ్వడునూ మిమ్మల్ని జయించలేడు, (ఎందుకంటే) నేను మీకు తోడుగాఉన్నాను." కాని ఆ రెండుపక్షాలు పరస్పరం ఎదురుపడినపుడు, అతడు తన మడమలపై వెనకకుమరలి అన్నాడు: "వాస్తవంగా, నాకు మీతో ఎలాంటి సంబంధం లేదు, మీరు చూడనిది నేను చూస్తున్నాను. నిశ్చయంగా, నేను అల్లాహ్‌కు భయపడుతున్నాను.[1] మరియు అల్లాహ్ శిక్ష విధించటంలో చాలా కఠినుడు."

اِذْ يَقُوْلُ الْمُنٰفِقُوْنَ وَالَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ غَرَّ هٰٓؤُلَآءِ دِيْنُهُمْ ؕ وَمَنْ يَّتَوَكَّلْ عَلَى اللّٰهِ فَاِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ۝٤٩

49. కపటవిశ్వాసులు మరియు ఎవరి హృదయాలలో రోగముందో వారు: "వీరిని (ఈ విశ్వాసులను) వారి ధర్మం మోసపుచ్చింది." అని అంటారు, కాని అల్లాహ్ యందు నమ్మకం

---

1. చూడండి, 59:16.

www.Quranpdf.blogspot.in

గలవాని కొరకు, నిశ్చయంగా అల్లాహ్ సర్వ శక్తిమంతుడు మహా వివేచనాపరుడు.

وَلَوْ تَرَىٰٓ إِذْ يَتَوَفَّى ٱلَّذِينَ كَفَرُوا۟ ٱلْمَلَـٰٓئِكَةُ
يَضْرِبُونَ وُجُوهَهُمْ وَأَدْبَـٰرَهُمْ وَذُوقُوا۟
عَذَابَ ٱلْحَرِيقِ ﴿٥٠﴾

50. మరియు సత్యతిరస్కారుల ప్రాణాలను దైవదూతలు తీసే దృశ్యాన్ని నీవు చూడ గలిగితే (ఎంత బాగుండేది). వారు (దేవ దూతలు) వారి ముఖాలపైనను మరియు వారి పిరుదులపైనను కొడుతూ ఇలా అంటారు: "భగభగ మండే ఈ నరకాగ్నిశిక్షను చవిచూడండి.[1]

ذَٰلِكَ بِمَا قَدَّمَتْ أَيْدِيكُمْ وَأَنَّ ٱللَّهَ لَيْسَ
بِظَلَّـٰمٍ لِّلْعَبِيدِ ﴿٥١﴾

51. "ఇది మీరు స్వయంగా మీ చేతులారా చేసి పంపిన కర్మల ఫలితమే! మరియు నిశ్చయంగా, అల్లాహ్ తన దాసులకు ఏ మాత్రం అన్యాయం చేయడు."

كَدَأْبِ ءَالِ فِرْعَوْنَ وَٱلَّذِينَ مِن قَبْلِهِمْ كَفَرُوا۟
بِـَٔايَـٰتِ ٱللَّهِ فَأَخَذَهُمُ ٱللَّهُ بِذُنُوبِهِمْ إِنَّ ٱللَّهَ
قَوِىٌّ شَدِيدُ ٱلْعِقَابِ ﴿٥٢﴾

52. ఫిర్'ఔన్ జాతి వారి మరియు వారికి పూర్వం వారి మాదిరిగా, వీరు కూడా అల్లాహ్ సూచన(ఆయాత్)లను తిరస్కరించారు, కాబట్టి అల్లాహ్ వారి పాపాల ఫలితంగా వారిని శిక్షించాడు. నిశ్చయంగా అల్లాహ్ మహా బలవంతుడు, శిక్ష విధించటంలో చాలా కఠినుడు.[2]

ذَٰلِكَ بِأَنَّ ٱللَّهَ لَمْ يَكُ مُغَيِّرًا نِّعْمَةً أَنْعَمَهَا عَلَىٰ
قَوْمٍ حَتَّىٰ يُغَيِّرُوا۟ مَا بِأَنفُسِهِمْ وَأَنَّ ٱللَّهَ سَمِيعٌ
عَلِيمٌ ﴿٥٣﴾

53. ఇది ఎందుకంటే! వాస్తవానికి, ఒక జాతివారు, తమ నడవడికను తాము మార్చు కోనంత వరకు, అల్లాహ్ వారికి ప్రసాదించిన తన అనుగ్రహాన్ని ఉపసంహరించుకోడు.[3] మరియు నిశ్చయంగా అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

كَدَأْبِ ءَالِ فِرْعَوْنَ وَٱلَّذِينَ مِن قَبْلِهِمْ
كَذَّبُوا۟ بِـَٔايَـٰتِ رَبِّهِمْ فَأَهْلَكْنَـٰهُم بِذُنُوبِهِمْ
وَأَغْرَقْنَآ ءَالَ فِرْعَوْنَ وَكُلٌّ كَانُوا۟ ظَـٰلِمِينَ ﴿٥٤﴾

54. ఫిర్'ఔను జాతి వారు మరియు వారికి పూర్వం వారి మాదిరిగా! వీరు కూడా తమ ప్రభువు సూచన(ఆయాత్)లను అబద్ధాలని నిరాకరించారు. కాబట్టి వారి పాపాలకు ఫలితంగా

---

1. చూడండి, 6:93.

2. షదీద్ అల్-'ఇఖాబ్: Severe in Chastising కఠినంగా శిక్షించేవాడు, పటిష్ఠంగా పట్టుకునేవాడు.

3. చూడండి, 13:11.

www.Quranpdf.blogspot.in

వారిని నాశనంచేశాము. మరియు ఫిర్'ఔను జాతివారిని ముంచివేశాము. మరియు వారందరూ దుర్మార్గులు.[1]

إِنَّ شَرَّ الدَّوَابِّ عِندَ اللَّهِ الَّذِينَ كَفَرُوا فَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٥٥﴾

55. నిశ్చయంగా అల్లాహ్ దృష్టిలో సత్యాన్ని తిరస్కరించే వారు నీచాతినీచమైన జీవులు, కావున వారు విశ్వసించరు.[2]

الَّذِينَ عَاهَدتَّ مِنْهُمْ ثُمَّ يَنقُضُونَ عَهْدَهُمْ فِي كُلِّ مَرَّةٍ وَهُمْ لَا يَتَّقُونَ ﴿٥٦﴾

56. వారిలో ఎవరితోనైతే నీవు ఒడంబడిక చేసుకున్నావో! వారు ప్రతిసారీ తమ ఒడంబడికను భంగపరుస్తున్నారు. మరియు వారికి దైవభీతిలేదు.[3]

فَإِمَّا تَثْقَفَنَّهُمْ فِي الْحَرْبِ فَشَرِّدْ بِهِم مَّنْ خَلْفَهُمْ لَعَلَّهُمْ يَذَّكَّرُونَ ﴿٥٧﴾

57. ఒకవేళ నీవు యుద్ధరంగంలో వారిపై ప్రాబల్యం పొందితే - వారి వెనుక ఉన్న వారు చెల్లాచెదరై పోయేటట్లుగా - వారిని శిక్షించు. బహుశా వారు గుణపాఠం నేర్చుకోవచ్చు!

وَإِمَّا تَخَافَنَّ مِن قَوْمٍ خِيَانَةً فَانبِذْ إِلَيْهِمْ عَلَىٰ سَوَاءٍ ۚ إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْخَائِنِينَ ﴿٥٨﴾

58. మరియు ఒకవేళ నీకు ఏ జాతి వారి వల్లనైనా నమ్మకద్రోహం జరుగుతుందనే భయమే ఉంటే - మీరు ఇరుపక్షం వారు సరిసమానులని తెలుపటానికి[4] - (వారి ఒప్పందాన్ని) వారివైపుకు విసరివేయి. నిశ్చయంగా, అల్లాహ్ నమ్మకద్రోహులు అంటే ఇష్టపడడు.

---

1. అల్లాహ్ (సు.తా.) ఎవరికీ అన్యాయం చేయడు. చూడండి, 41:46.

2. సత్యతిరస్కారులు అల్లాహ్ (సు.తా.) దృష్టిలో మానవులలోనే కాదు, జంతువులలో కూడా నీచాతినీచ జాతికిచెందిన వారు అని అర్థం.

3. కొందరు వ్యాఖ్యాతలు, వీరు బనూ-ఖురైజ''హ్ అనే యూదు తెగవారు అని అంటారు. కందక యుద్ధ కాలంలో వీరు సత్యతిరస్కారులకు సహాయపడమని దైవప్రవక్త ('స'అస)తో ఒడంబడిక చేసుకుంటారు. కాని వారు తమ ఒడంబడికకు కట్టుబడి ఉండరు. దీని మరొక భావం ఏమిటంటే ముస్లింలు, ఇతర ధర్మాల వారితో ఒప్పందాలు చేసుకొని వారితో శాంతియుతంగా నివసించడం, ధర్మ సమ్మతం మరియు యుక్తమైనది కూడాను. కాని వారు బహిరంగంగా విశ్వాసఘాతకానికి పూనుకుంటే వారితో పోరాడాలి.

4. 'అలా సవాఇన్: అంటే సరిసమానులని తెలుపటానికి. అంటే మీరు ఒడంబడికను త్రెంపి నందుకు మేము కూడా ఆ ఒడంబడికను త్రెంపుతున్నాము. ఇక మీదట ప్రతి ఒక్కరు తమ రక్షణకు తామే బాధ్యులని, స్పష్టం చేయటం.

www.Quranpdf.blogspot.in

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ كَفَرُوا سَبَقُوا ۚ إِنَّهُمْ لَا يُعْجِزُونَ ﴿٥٩﴾

59. మరియు సత్యతిరస్కారులు, తాము తప్పించుకున్నామని భావించనవసరంలేదు. నిశ్చయంగా, వారు (అల్లాహ్ శిక్షనుండి) తప్పించుకోలేరు.

وَأَعِدُّوا لَهُم مَّا اسْتَطَعْتُم مِّن قُوَّةٍ وَمِن رِّبَاطِ الْخَيْلِ تُرْهِبُونَ بِهِ عَدُوَّ اللَّهِ وَعَدُوَّكُمْ وَآخَرِينَ مِن دُونِهِمْ لَا تَعْلَمُونَهُمُ اللَّهُ يَعْلَمُهُمْ ۚ وَمَا تُنفِقُوا مِن شَيْءٍ فِي سَبِيلِ اللَّهِ يُوَفَّ إِلَيْكُمْ وَأَنتُمْ لَا تُظْلَمُونَ ﴿٦٠﴾

60. మరియు మీరు మీ శక్తిమేరకు బలసామాగ్రిని, యుద్ధపు గుర్రాలను సిద్ధపరచుకొని, దాని ద్వారా అల్లాహ్‌కు శత్రువులైన మీ శత్రువులను మరియు అల్లాహ్‌కు తెలిసి, మీకు తెలియని ఇతరులను కూడా భయకంపితులుగా చేయండి. మరియు అల్లాహ్ మార్గంలో మీరు ఏమి ఖర్చుచేసినా దాని ఫలితం మీకు పూర్తిగా చెల్లించబడుతుంది. మరియు మీకెలాంటి అన్యాయం జరుగదు. (1/8)

وَإِن جَنَحُوا لِلسَّلْمِ فَاجْنَحْ لَهَا وَتَوَكَّلْ عَلَى اللَّهِ ۚ إِنَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٦١﴾

61. * కాని ఒకవేళ వారు శాంతివైపుకు మొగ్గితే నీవు కూడా దానికి దిగు మరియు అల్లాహ్‌పై ఆధారపడు.[1] నిశ్చయంగా ఆయన సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَإِن يُرِيدُوا أَن يَخْدَعُوكَ فَإِنَّ حَسْبَكَ اللَّهُ ۚ هُوَ الَّذِي أَيَّدَكَ بِنَصْرِهِ وَبِالْمُؤْمِنِينَ ﴿٦٢﴾

62. కాని ఒకవేళ వారు నిన్ను మోసగించాలని సంకల్పిస్తే! నిశ్చయంగా, నీకు అల్లాహ్‌యే చాలు. ఆయనే తన సహాయం ద్వారా మరియు విశ్వాసుల ద్వారా నిన్ను బలపరుస్తాడు.

وَأَلَّفَ بَيْنَ قُلُوبِهِمْ ۚ لَوْ أَنفَقْتَ مَا فِي الْأَرْضِ جَمِيعًا مَّا أَلَّفْتَ بَيْنَ قُلُوبِهِمْ وَلَٰكِنَّ اللَّهَ أَلَّفَ بَيْنَهُمْ ۚ إِنَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٦٣﴾

63. మరియు ఆయనే వారి (విశ్వాసుల) హృదయాలను కలిపాడు. ఒకవేళ నీవు భూమిలో ఉన్న సమస్తాన్ని ఖర్చుచేసినా, వారి హృదయాలను కలుపజాలవు. కాని అల్లాహ్‌యే వారిమధ్య ప్రేమను కలిగించాడు.[2] నిశ్చయంగా

---

1. చూడండి, 47:35 మరియు 8:39.

2. చూడండి, 3:103. 'హునైన్ విజయధనం పంచేటప్పుడు ము'హమ్మద్ ('స'అస) మదీనా అన్సార్‌లను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి చూడండి, ('స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ అల్-మ'గా'జీ, బాబ్ 'గ'జ్వత్ అ'త్తాయ'ఫ్, 'స. ముస్లిం కితాబ్ అ'జ్జకాత్, బాబ్ ఇ'అతా' అల్-ముఅ'ల్లఫత్ ఖులూబుహుమ్ 'అలా అల్-ఇస్లాం).

www.Quranpdf.blogspot.in

ఆయన సర్వశక్తి సంపన్నుడు, మహా వివేచనాపరుడు.

يَٰٓأَيُّهَا ٱلنَّبِىُّ حَسْبُكَ ٱللَّهُ وَمَنِ ٱتَّبَعَكَ مِنَ ٱلْمُؤْمِنِينَ ﴿٦٤﴾

64. ఓ ప్రవక్తా! నీకూ మరియు నిన్ను అనుసరించే విశ్వాసులకు అల్లాహ్‌యే చాలు!

يَٰٓأَيُّهَا ٱلنَّبِىُّ حَرِّضِ ٱلْمُؤْمِنِينَ عَلَى ٱلْقِتَالِ ۚ إِن يَكُن مِّنكُمْ عِشْرُونَ صَٰبِرُونَ يَغْلِبُوا۟ مِا۟ئَتَيْنِ ۚ وَإِن يَكُن مِّنكُم مِّا۟ئَةٌ يَغْلِبُوٓا۟ أَلْفًا مِّنَ ٱلَّذِينَ كَفَرُوا۟ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ﴿٦٥﴾

65. ఓ ప్రవక్తా! విశ్వాసులను యుద్ధానికి ప్రోత్సహించు. మీలో ఇరవైమంది స్థైర్యం గలవారుంటే, వారు రెండువందల మందిని జయించగలరు. మరియు మీరు వందమంది ఉంటే వేయిమంది సత్యతిరస్కారులను జయించగలరు. ఎందుకంటే వారు (సత్యాన్ని) గ్రహించలేని జాతికి చెందినవారు.[1]

ٱلْـَٔـٰنَ خَفَّفَ ٱللَّهُ عَنكُمْ وَعَلِمَ أَنَّ فِيكُمْ ضَعْفًا ۚ فَإِن يَكُن مِّنكُم مِّا۟ئَةٌ صَابِرَةٌ يَغْلِبُوا۟ مِا۟ئَتَيْنِ ۚ وَإِن يَكُن مِّنكُمْ أَلْفٌ يَغْلِبُوٓا۟ أَلْفَيْنِ بِإِذْنِ ٱللَّهِ ۗ وَٱللَّهُ مَعَ ٱلصَّٰبِرِينَ ﴿٦٦﴾

66. ఇప్పుడు అల్లాహ్ మీ భారాన్ని తగ్గించాడు, ఎందుకంటే వాస్తవానికి, మీలో బలహీనత ఉన్నదని ఆయనకు తెలుసు. కాబట్టి మీలో వందమంది స్థైర్యం గలవారు ఉంటే వారు రెండువందల మందిని జయించగలరు. మరియు మీరు వేయిమంది ఉంటే, అల్లాహ్ సెలవుతో రెండువేల మందిని జయించగలరు. మరియు అల్లాహ్ సహనం గలవారితో ఉంటాడు.

مَا كَانَ لِنَبِىٍّ أَن يَكُونَ لَهُۥٓ أَسْرَىٰ حَتَّىٰ يُثْخِنَ فِى ٱلْأَرْضِ ۚ تُرِيدُونَ عَرَضَ ٱلدُّنْيَا وَٱللَّهُ يُرِيدُ ٱلْـَٔاخِرَةَ ۗ وَٱللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٦٧﴾

67. (శత్రువులతో తీవ్రంగా పోరాడి, వారిని) పూర్తిగా అణచనంతవరకు, తనవద్ద యుద్ధ ఖైదీలను ఉంచుకోవటం ధరణిలో, ఏ ప్రవక్తకూ తగదు.[2] మీరు ప్రాపంచిక సామగ్రి కోరుతున్నారు. కాని అల్లాహ్ (మీ కొరకు) పరలోక (సుఖాన్ని) కోరుతున్నాడు. మరియు అల్లాహ్

---

1. చూడండి, 6:25, 7:179, 9:87.

2. చూడండి, 47:4. ఈ ఆయత్ సారాంశం ఏమిటంటే: ఎంతవరకైతే శత్రువులను హతమార్చి, వారిపై పూర్తిగా ప్రాబల్యాన్ని పొందరో, జయించరో! అంతవరకు, వారితో పోరాడి వారిని హతమార్చాలి వారి యుద్ధం చేయగల శక్తిని పూర్తిగా అంతమొందించాలి. ఆ తరువాతనే వారి యుద్ధఖైదీలను విమోచనాధనం తీసుకొని విడిచే విషయం గురించి ఆలోచించాలి, లేనిచో అవకాశం దొరకగానే వారు మిమ్మల్ని, నిర్మూలించటానికి ప్రయత్నించవచ్చు!

www.Quranpdf.blogspot.in

సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

لَوْلَا كِتٰبٌ مِّنَ اللّٰهِ سَبَقَ لَمَسَّكُمْ فِيْمَآ اَخَذْتُمْ عَذَابٌ عَظِيْمٌ ۝

68. ఒకవేళ అల్లాహ్ (ఫర్మానా) ముందే వ్రాయబడి ఉండకపోతే, మీరు తీసుకున్నదానికి (నిర్ణయానికి) మీకు ఘోరశిక్ష విధించబడి ఉండేది.[1]

فَكُلُوْا مِمَّا غَنِمْتُمْ حَلٰلًا طَيِّبًا ۖ وَّاتَّقُوا اللّٰهَ ۭ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝

69. కావున మీకు ధర్మసమ్మతంగా లభించిన ఉత్తమమైన విజయధనాన్ని అనుభవించండి. అల్లాహ్‌యందు భయభక్తులు కలిగిఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يٰٓاَيُّهَا النَّبِيُّ قُلْ لِّمَنْ فِيْٓ اَيْدِيْكُمْ مِّنَ الْاَسْرٰٓى ۙ اِنْ يَّعْلَمِ اللّٰهُ فِيْ قُلُوْبِكُمْ خَيْرًا يُّؤْتِكُمْ خَيْرًا مِّمَّآ اُخِذَ مِنْكُمْ وَيَغْفِرْ لَكُمْ ۭ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝

70. ఓ ప్రవక్తా! నీ ఆధీనంలో ఉన్న యుద్ధ ఖైదీలతో ఇలా అను: "ఒకవేళ అల్లాహ్ మీ హృదయాలలో మంచితనం చూస్తే ఆయన మీ వద్దనుండి తీసుకున్న దానికంటే ఎంతో ఉత్తమమైన దానిని మీకు ప్రసాదించి ఉంటాడు. మరియు మిమ్మల్ని క్షమించి ఉంటాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."[2]

وَاِنْ يُّرِيْدُوْا خِيَانَتَكَ فَقَدْ خَانُوا اللّٰهَ مِنْ قَبْلُ فَاَمْكَنَ مِنْهُمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝

71. కాని ఒకవేళ వారు నీకు నమ్మకద్రోహం చేయాలని తలచుకుంటే, వారు ఇంతకు పూర్వం అల్లాహ్‌కు నమ్మకద్రోహం చేశారు, కావున వారిపై నీకు శక్తినిచ్చాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

---

1. ఈ ఆయత్ 67వ ఆయత్ తరువాత అవతరింపజేయబడింది. 'వ్రాయబడినమాట'ను గురించి వ్యాఖ్యాతలలో భేదాభిప్రాయాలున్నాయి. కొందరు ఇది విజయధనం అంటారు. అందుకే ఫిద్య తీసుకున్నా క్షమించబడ్డారు అంటారు. మరి కొందరు బద్ర్ యుద్ధంలో పాల్గొన్నవారి 'పాపాలన్నీ క్షమించబడిన' విషయం అంటారు. మరికొందరు, దైవప్రవక్త వారిమధ్య ఉండటమే క్షమాపణకు కారణం అంటారు. బద్ర్‌యుద్ధంలో ఖైదీలైన 70 మంది ముష్రిక్ ఖురైషులను విమోచనాధనం (ఫిద్య) తీసుకుని విడిచిన తరువాత ఈ ఆయత్ మరియు దీని మునుపటి మరియు దీని తరువాత ఆయత్‌లు అవతరింపజేయబడ్డాయి. వివరాలకు చూడండి, ఫత్హ్ అల్-ఖదీర్.

2. చూడండి, 47:4.

www.Quranpdf.blogspot.in

إِنَّ الَّذِينَ آمَنُوا وَهَاجَرُوا وَجَاهَدُوا بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ فِي سَبِيلِ اللَّهِ وَالَّذِينَ آوَوا وَّنَصَرُوا أُولَٰئِكَ بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ وَالَّذِينَ آمَنُوا وَلَمْ يُهَاجِرُوا مَا لَكُم مِّن وَلَايَتِهِم مِّن شَيْءٍ حَتَّىٰ يُهَاجِرُوا ۚ وَإِنِ اسْتَنصَرُوكُمْ فِي الدِّينِ فَعَلَيْكُمُ النَّصْرُ إِلَّا عَلَىٰ قَوْمٍ بَيْنَكُمْ وَبَيْنَهُم مِّيثَاقٌ ۗ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٧٢﴾

72. నిశ్చయంగా, విశ్వసించి వలసపోయే వారూ మరియు తమ సంపద మరియు ప్రాణాలతో అల్లాహ్ మార్గంలో పోరాడేవారూ,[1] వారికి ఆశ్రయమిచ్చేవారూ మరియు సహాయం చేసేవారూ,[2] అందరూ ఒకరికొకరు మిత్రులు.[3] మరియు ఎవరైతే విశ్వసించి వలసపోలేదో వారు, వలసపోనంతవరకు వారి మైత్రిత్వంతో మీకు ఎలాంటి సంబంధం లేదు. కాని వారు ధర్మం విషయంలో మీతో సహాయంకోరితే, వారికి సహాయంచేయటం మీ కర్తవ్యం; కాని మీతో ఒడంబడిక ఉన్న జాతి వారికి వ్యతిరేకంగా మాత్రం కాదు. మరియు అల్లాహ్ మీరు చేస్తున్నదంతా చూస్తున్నాడు.

وَالَّذِينَ كَفَرُوا بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ إِلَّا تَفْعَلُوهُ تَكُن فِتْنَةٌ فِي الْأَرْضِ وَفَسَادٌ كَبِيرٌ ﴿٧٣﴾

73. మరియు సత్యతిరస్కారులు ఒకరి కొకరు స్నేహితులు. కావున (ఓ విశ్వాసులారా!) మీరు కూడా అలా చేయక (విశ్వాసుల మధ్య పరస్పర మైత్రిత్వాన్ని పెంచక) పోతే, భూమిలో ఉపద్రవం మరియు కల్లోలం చెలరేగుతాయి.

وَالَّذِينَ آمَنُوا وَهَاجَرُوا وَجَاهَدُوا فِي سَبِيلِ اللَّهِ وَالَّذِينَ آوَوا وَّنَصَرُوا أُولَٰئِكَ هُمُ الْمُؤْمِنُونَ حَقًّا ۚ لَّهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٧٤﴾

74. మరియు ఎవరైతే విశ్వసించి వలస పోయి అల్లాహ్ మార్గంలో పోరాడారో వారూ మరియు ఎవరైతే వారికి ఆశ్రయమిచ్చి సహాయ పడ్డారో వారూ; ఇలాంటి వారే నిజమైన విశ్వాసులు. వారికి వారి (పాపాల) క్షమాపణ మరియు గౌరవప్రదమైన జీవనోపాధి ఉంటాయి.

وَالَّذِينَ آمَنُوا مِن بَعْدُ وَهَاجَرُوا وَجَاهَدُوا مَعَكُمْ فَأُولَٰئِكَ مِنكُمْ ۚ وَأُولُو الْأَرْحَامِ بَعْضُهُمْ

75. మరియు ఎవరైతే తరువాత విశ్వసించి మరియు వలసపోయి మరియు మీతోబాటు (అల్లాహ్ మార్గంలో) పోరాడారో, వారు కూడా

---

1. వీరు వలసపోయిన 'స'హాబీలు, మొదటి శ్రేణివారు.

2. వీరు మదీనా ముస్లింలు (అన్సారులు), రెండవ శ్రేణివారు.

3. మౌలా: అంటే మిత్రుడు, స్నేహితుడు, సమర్థుడు, సహాయకుడు, సహకారుడు, ఆశ్రయమిచ్చేవాడు, సన్నిహితుడు, సంరక్షకుడు, స్వామి, బంధువు, కార్యకర్త, వారసుడు.

www.Quranpdf.blogspot.in

أَوْلَىٰ بِبَعْضٍ فِي كِتَٰبِ ٱللَّهِ ۗ إِنَّ ٱللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌۢ ٧٥

మీ వారే! కాని అల్లాహ్ గ్రంథం ప్రకారం, రక్తసంబంధం గలవారు (వారసత్వ విషయంలో) ఒకరిపైనొకరు ఎక్కువ హక్కుదారులు.[1] నిశ్చయంగా అల్లాహ్‌కు ప్రతి విషయం గురించి బాగాతెలుసు. (1/4)

1. విశ్వాసులు (ముస్లింలందరు) ఒకరికొకరు సహోదరులు, 49:10. కాని వారసత్వపు విషయంలో ముస్లిం బంధువులే ఒకరికొకరు వారసులవుతారు. ఒక ముస్లిం అవిశ్వాసికి గానీ, లేక ఒక అవిశ్వాసి ముస్లింనకు గానీ వారసులు కాలేరు.

9. సూరహ్ అత్-తౌబహ్

سُوْرَةُ التَّوْبَةِ

ఈ సూరహ్ ప్రారంభంలో, బిస్మిల్లా హిర్ర'హ్మా నిర్ర'హీం, లేదు. కొందరు దీనిని సూరహ్ అల్-అన్ఫాల్ యొక్క మిగతా భాగమని భావిస్తారు. ఇది మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో **129 ఆయతులు** ఉన్నాయి. ఖుర్ఆన్‌లోని సబ్'అ 'తవాలు, ఏడు పెద్ద సూరాలలో ఇది ఏడవది. ఈ రెండు సూరాహ్‌లలో కూడా సత్యతిరస్కారులతో జరిగిన యుద్ధాల వివరాలు ఉన్నాయి. ఈ సూరహ్ 9వ హిజ్రీ తబూక్ దండయాత్ర కాలపు విషయాలను వివరిస్తోంది. దీని పేరు, తబూక్ దండయాత్రకు వెళ్ళని కొందరు సహాబీల పశ్చాత్తాపం (తౌబహ్) మరియు దాని అంగీకారాన్ని సంబోధించి ఇవ్వబడింది. ఈ పదం **104 వ ఆయత్**‌లో ఉంది. ఇది సూరహ్ అల్-అన్ఫాల్ (8) అవతరణకు 7 సంవత్సరాల తరువాత అవతరింపజేయబడింది. ఇది సూరహ్ **అల్-బరాఅ'**, అని కూడా అనబడుతుంది. ఈ పదం మొదటి ఆయత్‌లోనే ఉంది. బరాఅ'తున్ - అంటే విముక్తి, రాహిత్యం, సంబంధం లేకపోవటం. తబూక్ మదీనా నుండి 350 మైళ్ళ దూరంలో పశ్చిమోత్తర దిశలో ఉంది. బైజాన్‌టైన్ (Byzantine), క్రైస్తవ చక్రవర్తి హిరాక్లియస్ (Hiraclius), అబూ 'ఆమిర్, ప్రోత్సాహంవల్ల అరేబియాపై దాడి చేయటానికి సన్నాహాలు చేస్తున్నాడని తెలిసి, దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) వారిని తబూక్ దగ్గర ఎదుర్కోవాలని యుద్ధసన్నాహాల చాటింపుచేయించి, అక్కడికి వెళ్ళుతారు.

بَرَآءَةٌ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖٓ اِلَى الَّذِيْنَ عٰهَدْتُّمْ مِّنَ الْمُشْرِكِيْنَ ۝١

1. * అల్లాహ్ తరఫు నుండి మరియు ఆయన ప్రవక్త తరఫునుండి (ఓ విశ్వాసులారా!) మీరు ఒడంబడికచేసుకున్న బహుదైవారాధకు (ముష్రికీన్)లతో ఎలాంటి సంబంధం లేదని ప్రకటించబడుతోంది.[1]

فَسِيْحُوْا فِى الْاَرْضِ اَرْبَعَةَ اَشْهُرٍ وَّاعْلَمُوْٓا اَنَّكُمْ غَيْرُ مُعْجِزِى اللّٰهِ ۙ وَاَنَّ اللّٰهَ مُخْزِى الْكٰفِرِيْنَ ۝٢

2. కావున (ఓ ముష్రికులారా!) మీరు నాలుగు నెలల వరకు ఈ దేశంలో స్వేచ్ఛగా తిరగండి.[2] కాని మీరు అల్లాహ్ (శిక్ష) నుండి

---

1. బరాఅ'తున్: అంటే ఎట్టి సంబంధం లేదనటం. ఈ ఆయత్‌లు అవతరింపజేయబడినప్పుడు దైవప్రవక్త ('స'అస) 'అలీ (ర'ది.అ.ను) 9వ హిజ్రీ 'హజ్జ్ జనసమూహంలో ఈ విషయాలు ప్రకటించమని పంపారు: 1) ప్రజలు క'అబహ్ (బైతుల్లాహ్) చుట్టూ దింగబరులై ప్రదక్షిణ ('తవాఫ్) చేయకూడదు. 2) ఈ సంవత్సరం (9 హిజ్రీ) తరువాత ఏ ముష్రిక్ కూడా బైతుల్లాహ్ ('హజ్జ్)కు రాకూడదు, 3) ఏ అవిశ్వాసులతోనైతే ఒడంబడిక ఉందో, వారి యెడల గడువు పూర్తి అయ్యేవరకు విశ్వాసపాత్రంతో వ్యవహరించడం జరుగుతుంది. ('స.బు'ఖారీ మరియు 'స.ముస్లిం). ఆ 9వ హిజ్రీ 'హజ్జ్‌కు అబూబక్ర్ 'సిద్దీఖ్ (ర'ది.అ.) అమీర్‌గా ఉన్నారు.

2. చూడండి, 8:58. ఈ ఆయత్, ముస్లింలతో చేసిన ఒడంబడికను, త్రెంపిన ముష్రికులను ఉద్దేశించి ఉంది.

www.Quranpdf.blogspot.in

తప్పించుకోలేరని తెలుసుకోండి. మరియు నిశ్చయంగా, అల్లాహ్! సత్యతిరస్కారులను అవమానంపాలు చేస్తాడు.

وَأَذَانٌ مِّنَ اللَّهِ وَرَسُولِهِ إِلَى النَّاسِ يَوْمَ الْحَجِّ الْأَكْبَرِ أَنَّ اللَّهَ بَرِيءٌ مِّنَ الْمُشْرِكِينَ ۙ وَرَسُولُهُ ۚ فَإِن تُبْتُمْ فَهُوَ خَيْرٌ لَّكُمْ ۖ وَإِن تَوَلَّيْتُمْ فَاعْلَمُوا أَنَّكُمْ غَيْرُ مُعْجِزِي اللَّهِ ۗ وَبَشِّرِ الَّذِينَ كَفَرُوا بِعَذَابٍ أَلِيمٍ ﴿٣﴾

3. మరియు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త తరఫునుండి పెద్ద 'హజ్జ్[1] రోజున సర్వ మానవజాతికి ప్రకటన చేయబడుతోంది: "నిశ్చయంగా, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు, బహుదైవారాధకులతో, ఎలాంటి సంబంధం లేదు. కావున మీరు (ఓ ముష్రికులారా!) పశ్చాత్తాపపడితే, అది మీ మేలుకే. కాని మీరు విముఖులైతే, మీరు అల్లాహ్ (శిక్ష) నుండి తప్పించుకోలేరని తెలుసుకోండి." మరియు సత్య తిరస్కారులకు బాధాకరమైన శిక్ష (విధించబడ) నున్నదనే వార్తను వినిపించు.

إِلَّا الَّذِينَ عَاهَدتُّم مِّنَ الْمُشْرِكِينَ ثُمَّ لَمْ يَنقُصُوكُمْ شَيْئًا وَلَمْ يُظَاهِرُوا عَلَيْكُمْ أَحَدًا فَأَتِمُّوا إِلَيْهِمْ عَهْدَهُمْ إِلَىٰ مُدَّتِهِمْ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُتَّقِينَ ﴿٤﴾

4. కాని ఏ బహుదైవారాధకులతోనైతే మీరు ఒడంబడికలు చేసుకొని ఉన్నారో, వారు మీకు ఏ విషయంలోను లోపంచేయక, మీకు వ్యతిరేకంగా ఎవరికీ సహాయం చేయకుండా ఉంటే! వారి ఒడంబడికను దాని గడువువరకు పూర్తిచెయ్యండి. నిశ్చయంగా, అల్లాహ్ దైవభీతి గలవారిని ప్రేమిస్తాడు.

فَإِذَا انسَلَخَ الْأَشْهُرُ الْحُرُمُ فَاقْتُلُوا الْمُشْرِكِينَ

5. ఇక నిషిద్ధమాసాలు[2] గడిచిపోయిన

---

1. యౌమల్ 'హజ్జిల్-అక్బర్: అంటే 10వ జు'ల్-'హజ్జ్ దినమని 'స'హీ'హ్ 'హదీస్'ల ద్వారా తెలుస్తుంది. ఎందుకంటే ఆ రోజు 'హాజీలకు చాలా మనాసిక్‌లను పూర్తిచేయవలసి ఉంటుంది. అది 'హజ్జె అ'స్గర్‌కు భిన్నపదం. అరేబియా వాసులు, 'ఉమ్రాను చిన్న హజ్జ్ ('హజ్జె అ'స్గర్) అనేవారు. దీనికి భిన్నంగా జు'ల్-'హజ్జ్ మాసంలో జరిగేది పెద్ద హజ్జ్ (హ'జ్జె అక్బర్). 9వ జు'ల్ 'హజ్జ్ శుక్రవారం రోజు వస్తే 'హజ్జె అక్బర్ అనే దానికి ఎలాంటి ఆధారం లేదు. ('స.బు'ఖారీ, నం. 4655, 'స.ముస్లిం, నం. 982 మరియు తిర్మిజీ', నం. 957.

2. హిజ్రీ శకంలోని రజబ్, జు'ల్-ఖాయిదహ్, జు'ల్-'హిజ్జహ్ మరియు ము'హర్రమ్ నెలలు నిషిద్ధమాసాలు. ఈ మాసాలలో యుద్ధం నిషిద్ధం. ఇది 'అరబ్బులలో ఇస్లాంకు ముందునుండి వస్తూఉన్న ఆచారం. చూడండి, 2:194, 217. ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మా) ఇక్కడ (ఈ ఆయత్‌లో) నిషిద్ధమాసాలు అంటే ఈ ప్రకటనతరువాత నాలుగు నెలలు అంటే 10వ జు'ల్-'హిజ్జహ్ నుండి 10వ రబీ'అ-అత్తాని వరకు, అని అన్నారు.

www.Quranpdf.blogspot.in

తరువాత బహుదైవారాధకులను, ఎక్కడ దొరికితే అక్కడ వధించండి.[1] మరియు వారిని పట్టుకోండి[2] మరియు చుట్టుముట్టండి మరియు ప్రతి మాటువద్ద వారికై పొంచిఉండండి.[3] కాని వారు పశ్చాత్తాపపడి, నమా'జ్ స్థాపించి, 'జకాత్ ఇస్తే, వారిని వారి మార్గాన వదిలిపెట్టండి.[4] నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

حَيْثُ وَجَدْتُّمُوهُمْ وَخُذُوهُمْ وَاحْصُرُوهُمْ وَاقْعُدُوا لَهُمْ كُلَّ مَرْصَدٍ ۚ فَإِن تَابُوا وَأَقَامُوا الصَّلَاةَ وَآتَوُا الزَّكَاةَ فَخَلُّوا سَبِيلَهُمْ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٥﴾

6. మరియు బహుదైవారాధకులలో (ముష్రికీన్ లలో) ఎవడైనా నీ శరణుకోరితే, అతడు అల్లాహ్ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) వినటానికి అతనికి శరణు ఇవ్వు. తరువాత అతనిని, అతని కొరకు సురక్షితమైన స్థలానికి చేర్చు. ఇది ఎందుకంటే! వాస్తవానికి, వారు (సత్యం) తెలియని ప్రజలు.[5]

وَإِنْ أَحَدٌ مِّنَ الْمُشْرِكِينَ اسْتَجَارَكَ فَأَجِرْهُ حَتَّىٰ يَسْمَعَ كَلَامَ اللَّهِ ثُمَّ أَبْلِغْهُ مَأْمَنَهُ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَعْلَمُونَ ﴿٦﴾

7. బహుదైవారాధకులకు ((ముష్రికీన్‌లకు) అల్లాహ్‌తో మరియు ఆయన ప్రవక్తతో ఒడంబడిక

كَيْفَ يَكُونُ لِلْمُشْرِكِينَ عَهْدٌ عِندَ اللَّهِ وَعِندَ

---

1. 'హరమ్ సరిహద్దులలో కేవలం వారితోనే పోరాడాలి ఎవరైతే మీపై దాడిచేస్తారో! చూడండి, 2:190-194, (ఇబ్నె-కసీ'ర్). మీతో యుద్ధం చేసేవారితో అల్లాహ్ (సు.తా.) మార్గంలో పోరాడండి. ఎవరైతే మీతో విరోధాలు చేయరో, వారితో పోరాడవద్దు. జిహాద్ అంటే, మీరు ముస్లింలు అయిఉండి, ఇతరులకు శాంతియుతంగా ఏక దైవసిద్ధాంతం, సత్యధర్మం అయిన ఇస్లాంను బోధిస్తూ ఉంటే, మీ మార్గంలో ఆటంకాలు పెడుతూ, మీ ధన, మాన, ప్రాణాలకు హాని గలిగించగోరేవారితో, వారు మానుకునే వరకు, లేదా నిర్మూలించబడే వరకు చేసే ధర్మయుద్ధం. చూడండి, 4:91. అంటే ఆత్మ సంరక్షణ కొరకు చేసే పోరాటం జిహాద్. చూడండి, 60:8-9.

2. ఖైదీలుగా చేసుకొనండి.

3. వారి రాకపోకడలపై కాపలా పెట్టండి. మీ అనుమతి లేనిదే వారిని కదలనివ్వకండి. వారి నివాస స్థలాలను కాపెట్టుకొని ఉండండి.

4. చూడండి, 2:256. 'ధర్మ విషయంలో బలవంతం లేదు.' అంటే ఎవ్వరినీ కూడా ఇస్లాం స్వీకరించటానికి బలవంతం చేయకూడదు.

5. పై ఆయత్ మీతో యుద్ధం చేస్తున్న సత్యతిరస్కారుల విషయంలో అవతరింపజేయబడింది. ఈ విరోధులైన సత్యతిరస్కారులలో ఎవడైనా మీ శరణు కోరితే అతనికి శరణు ఇవ్వండి. అతడు మీతో ఉండి మీ మంచితనాన్ని మరియు ఇస్లాంను దగ్గరనుండి చూసి ఖుర్ఆన్‌ను విని ముస్లిం కావచ్చు. అతడు ఖుర్ఆన్‌ను విన్నతరువాత కూడా ఇస్లాం స్వీకరించకుంటే అతనిని, అతనికి భద్రతనిచ్చే స్థలానికి పంపండి. అతడు ముస్లిం కాకున్నా సరే. మీరిచ్చిన శరణపు ప్రతిజ్ఞను పూర్తిచేసుకోండి. అతడు తన భద్రతాస్థలానికి చేరేంతవరకు వాని ప్రాణరక్షణ మీ బాధ్యత.

www.Quranpdf.blogspot.in

رَسُولِهِۦٓ إِلَّا ٱلَّذِينَ عَٰهَدتُّمْ عِندَ ٱلْمَسْجِدِ
ٱلْحَرَامِ ۖ فَمَا ٱسْتَقَٰمُوا۟ لَكُمْ فَٱسْتَقِيمُوا۟ لَهُمْ ۚ إِنَّ
ٱللَّهَ يُحِبُّ ٱلْمُتَّقِينَ ٧

ఎలా సాధ్యం కాగలదు? మస్జిద్ అల్-'హరామ్ వద్ద మీరు ఒడంబడిక చేసుకున్న వారితో తప్ప! వారు తమ (ఒడంబడికపై) స్థిరంగా ఉన్నంత వరకు మీరు కూడా దానిపై స్థిరంగా ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ దైవభీతి గలవారిని ప్రేమిస్తాడు.

كَيْفَ وَإِن يَظْهَرُوا۟ عَلَيْكُمْ لَا يَرْقُبُوا۟ فِيكُمْ إِلًّا
وَلَا ذِمَّةً ۚ يُرْضُونَكُم بِأَفْوَٰهِهِمْ وَتَأْبَىٰ
قُلُوبُهُمْ وَأَكْثَرُهُمْ فَٰسِقُونَ ٨

8. (వారితో ఒడంబడిక) ఎలా సాధ్యం కాగలదు? ఎందుకంటే వారు మీపై ప్రాబల్యం వహిస్తే, వారు మీ బంధుత్వాన్ని గానీ, ఒడంబడికను గానీ పాటించరు. వారు కేవలం నోటి మాటలతోనే మిమ్మల్ని సంతోష పరుస్తున్నారు, కాని వారి హృదయాలు మాత్రం మిమ్మల్ని అసహ్యించుకుంటున్నాయి మరియు వారిలో అనేకులు అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.

ٱشْتَرَوْا۟ بِـَٔايَٰتِ ٱللَّهِ ثَمَنًا قَلِيلًا فَصَدُّوا۟ عَن
سَبِيلِهِۦٓ ۚ إِنَّهُمْ سَآءَ مَا كَانُوا۟ يَعْمَلُونَ ٩

9. వారు అల్లాహ్ సూక్తు(ఆయాత్)లను అల్పధరకు విక్రయించి, ప్రజలను ఆయన మార్గం నుండి ఆటంకపరుస్తున్నారు. నిశ్చయంగా వారు చేసే పనులు ఎంతో నీచమైనవి!

لَا يَرْقُبُونَ فِى مُؤْمِنٍ إِلًّا وَلَا ذِمَّةً ۚ وَأُو۟لَٰٓئِكَ
هُمُ ٱلْمُعْتَدُونَ ١٠

10. వారు ఏ విశ్వాసి విషయంలో కూడా బంధుత్వాన్ని గానీ, ఒడంబడికను గానీ పాటించరు! ఇటువంటి వారే, హద్దులను అతిక్రమించిన వారు.

فَإِن تَابُوا۟ وَأَقَامُوا۟ ٱلصَّلَوٰةَ وَءَاتَوُا۟ ٱلزَّكَوٰةَ
فَإِخْوَٰنُكُمْ فِى ٱلدِّينِ ۗ وَنُفَصِّلُ ٱلْءَايَٰتِ
لِقَوْمٍ يَعْلَمُونَ ١١

11. కావున వారు పశ్చాత్తాపపడి, నమా'జ్ స్థాపించి, 'జకాత్ ఇస్తే! వారు మీ ధార్మిక సోదరులు. మరియు తెలుసుకోగల వారికి, మేము మా సూచనలను, ఈ విధంగా స్పష్టపరుస్తున్నాము.

وَإِن نَّكَثُوٓا۟ أَيْمَٰنَهُم مِّنۢ بَعْدِ
عَهْدِهِمْ وَطَعَنُوا۟ فِى دِينِكُمْ فَقَٰتِلُوٓا۟
أَئِمَّةَ ٱلْكُفْرِ ۙ إِنَّهُمْ لَآ أَيْمَٰنَ لَهُمْ
لَعَلَّهُمْ يَنتَهُونَ ١٢

12. మరియు వారు ఒడంబడిక చేసిన తరువాత మళ్ళీ తమ ప్రమాణాలను భంగం చేస్తే! మరియు మీ ధర్మాన్ని అవమానపరిస్తే, అలాంటి సత్యతిరస్కారుల నాయకులతో మీరు యుద్ధం చేయండి. నిశ్చయంగా, వారి

www.Quranpdf.blogspot.in

ప్రమాణాలు నమ్మదగినవి కావు. బహుశా ఈ విధంగానైనా వారు మానుకోవచ్చు![1]

أَلَا تُقَاتِلُونَ قَوْمًا نَّكَثُوٓا۟ أَيْمَٰنَهُمْ وَهَمُّوا۟ بِإِخْرَاجِ ٱلرَّسُولِ وَهُم بَدَءُوكُمْ أَوَّلَ مَرَّةٍ ۚ أَتَخْشَوْنَهُمْ ۚ فَٱللَّهُ أَحَقُّ أَن تَخْشَوْهُ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿١٣﴾

13. ఏమీ? ఎవరైతే తమ ప్రమాణాలను భంగంచేసి, సందేశహరుణ్ణి (మక్కా నుండి) వెడలగొట్టాలని నిర్ణయించారో! మరియు మొదట వారే, మీతో తగవు ఆరంభించారో,[2] అలాంటి వారితో మీరు యుద్ధంచేయరా? ఏమీ? మీరు వారికి భయపడుతున్నారా? వాస్తవానికి మీరు విశ్వాసులే అయితే, కేవలం అల్లాహ్‌కు మాత్రమే భయపడటం మీకర్తవ్యం.

قَٰتِلُوهُمْ يُعَذِّبْهُمُ ٱللَّهُ بِأَيْدِيكُمْ وَيُخْزِهِمْ وَيَنصُرْكُمْ عَلَيْهِمْ وَيَشْفِ صُدُورَ قَوْمٍ مُّؤْمِنِينَ ﴿١٤﴾

14. వారితో యుద్ధం చేయండి. అల్లాహ్ మీ చేతులద్వారా వారిని శిక్షిస్తాడు మరియు వారిని అవమానంపాలు చేస్తాడు. మరియు వారికి ప్రతికూలంగా మీకు సహాయం చేస్తాడు. మరియు విశ్వసించిన ప్రజల హృదయాలను చల్లబరుస్తాడు;

وَيُذْهِبْ غَيْظَ قُلُوبِهِمْ ۗ وَيَتُوبُ ٱللَّهُ عَلَىٰ مَن يَشَآءُ ۗ وَٱللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١٥﴾

15. మరియు వారి హృదయాలలోని క్రోధాన్ని దూరంచేస్తాడు. మరియు అల్లాహ్! తాను కోరిన వారి పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

أَمْ حَسِبْتُمْ أَن تُتْرَكُوا۟ وَلَمَّا يَعْلَمِ ٱللَّهُ ٱلَّذِينَ جَٰهَدُوا۟ مِنكُمْ وَلَمْ يَتَّخِذُوا۟ مِن دُونِ ٱللَّهِ وَلَا رَسُولِهِۦ وَلَا ٱلْمُؤْمِنِينَ وَلِيجَةً ۚ وَٱللَّهُ خَبِيرٌۢ بِمَا

16. ఏమీ? అల్లాహ్ మీలోనుండి (తన మార్గంలో) పోరాడే వారెవరో మరియు - అల్లాహ్, ఆయన ప్రవక్త మరియు విశ్వాసులు తప్ప - ఇతరుల నెవ్వరినీ తమ ఆప్త మిత్రులుగా

---

1. ఎవరైతే ఒడంబడిక చేసిన తరువాత తమ ఒడంబడికలను భంగం చేస్తారో మరియు మీ ధర్మాన్ని అవమానపరుస్తారో, అలాంటి సత్యతిరస్కారులతో యుద్ధం చేయండి.

2. బహుశా ఇక్కడ ఖురైషులు తమ ఒడంబడికకు విరుద్ధంగా బనీ-'ఖు'జా'అ వారిని చంపటానికి, బనీ-బక్ర్ వారికి తోడ్పడిన విషయం పేర్కొనబడింది. బనీ-'ఖు'జా'అ - ముస్లింల హలీఫ్‌లు, మరియు బనీ-బక్ర్ - ఖురైషుల హలీఫ్‌లు. దైవప్రవక్త ('స'అస) మరియు మక్కా ముష్రిక్ ఖురైషుల మధ్య: 'పది సంవత్సరాల వరకు - వారి మధ్య మరియు వారి హలీఫ్‌లతో కూడా - యుద్ధం చేయకూడదు మరియు వారితో పోరాడే వారికి సహాయం కూడా చేయరాదు.' అనే, ఒడంబడిక ఉండెను. ఇది 6వ హిజ్రీలో హుదైబియాలోజరిగిన ఒడంబడిక.

www.Quranpdf.blogspot.in

تَعْمَلُونَ ١٦

చేసుకోని వారెవరో, తెలుసుకోనిదే మిమ్మల్ని వదలి పెడతాడని అనుకుంటున్నారా? మరియు అల్లాహ్ మీరు చేస్తున్నదంతా బాగా ఎరుగును.

مَا كَانَ لِلْمُشْرِكِينَ أَنْ يَعْمُرُوا مَسَاجِدَ اللَّهِ شَاهِدِينَ عَلَىٰ أَنْفُسِهِمْ بِالْكُفْرِ ۚ أُولَٰئِكَ حَبِطَتْ أَعْمَالُهُمْ وَفِي النَّارِ هُمْ خَالِدُونَ ١٧

17. బహుదైవారాధకులు (ముష్రికీన్), తాము సత్యతిరస్కారులమని సాక్ష్యమిస్తూ, అల్లాహ్ మస్జిదులను నిర్వహించటానికి (సేవచేయటానికి) అర్హులుకారు. అలాంటి వారి కర్మలు వ్యర్థమైపోతాయి మరియు వారు నరకాగ్నిలో శాశ్వతంగా ఉంటారు.

إِنَّمَا يَعْمُرُ مَسَاجِدَ اللَّهِ مَنْ آمَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَأَقَامَ الصَّلَاةَ وَآتَى الزَّكَاةَ وَلَمْ يَخْشَ إِلَّا اللَّهَ ۖ فَعَسَىٰ أُولَٰئِكَ أَنْ يَكُونُوا مِنَ الْمُهْتَدِينَ ١٨

18. నిశ్చయంగా అల్లాహ్‌ను అంతిమ దినాన్ని విశ్వసించేవారు, నమా'జ్‌ను స్థాపించే వారు, 'జకాత్ ఇచ్చే వారు, అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ భయపడని వారు మాత్రమే అల్లాహ్ మస్జిద్‌లను నిర్వహించాలి. ఇలాంటి వారే మార్గదర్శకత్వం పొందినవారని ఆశించవచ్చు![1] (3/8)

أَجَعَلْتُمْ سِقَايَةَ الْحَاجِّ وَعِمَارَةَ الْمَسْجِدِ الْحَرَامِ كَمَنْ آمَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَجَاهَدَ فِي سَبِيلِ اللَّهِ ۚ لَا يَسْتَوُونَ عِنْدَ اللَّهِ ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ١٩

19. * ఏమీ? 'హజ్జ్ మరియు 'ఉమ్రా కొరకు వచ్చే వారికి నీరు త్రాపటాన్ని మరియు మస్జిద్ అల్-'హరామ్‌ను నిర్వహించటాన్ని, మీరు అల్లాహ్‌ను మరియు అంతిమదినాన్ని విశ్వసించి, అల్లాహ్ మార్గంలో పోరాడే దానికి సమానంగా భావిస్తున్నారా? అల్లాహ్ దగ్గర, వారు (ఈ రెండు పక్షాల వారు) సరిసమానులు కారు.[2] మరియు

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఒకవేళ మీరు ఒక వ్యక్తిని సక్రమంగా మస్జిద్‌కు వస్తూ ఉండేది చూస్తే, అతని విశ్వాసానికి సాక్ష్యం ఇవ్వండి.' (తిర్మి'జీ, తఫ్సీర్ 'సూ. అత్-తౌబహ్). ఖుర్ఆన్‌లో ఇక్కడ కూడా అల్లాహ్(సు.తా.)ను అంతిమదినాన్ని విశ్వసించిన తరువాత చేయ వలసిన పనులలో నమా'జ్, దాని తరువాత 'జకాత్ అని పేర్కొనబడ్డాయి. మరొక 'హదీస్' ముత్తఫిఖ్ అలైహి ఉంది. అబూ-బక్ర్ 'సిద్దీఖ్ (ర'ది. 'అ.) అన్నారు: 'అల్లాహ్ తోడు, నేను అలాంటి వారితో తప్పక పోరాడుతాను, ఎవరైతే నమా'జ్ మరియు 'జకాత్‌ల మధ్య భేదం చూపుతారో!' అంటే నమా'జ్ చేస్తారు కాని 'జకాత్ ఇవ్వడానికి వెనుకంజవేస్తారో! (చూడండి, 9:5).

2. ఈ ఆయత్ అవతరింపజేయబడిన సందర్భాన్ని గురించి, 'స'హాబా (ర'ది.'అన్హుమ్)ల మధ్య మస్జిదె నబవీలో శుక్రవారం మింబర్ దగ్గర జరిగిన ఈ సంభాషణ కారణం అంటారు. ఒక 'సహాబీ (ర'ది.'అ.) అంటారు: "నేను ఇస్లాం స్వీకరించిన తరువాత నా దృష్టిలో అన్నిటి కంటే ఉత్తమమైన కార్యం 'హాజీలకు

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ దుర్మార్గులైన ప్రజలకు సన్మార్గం చూపడు.

الَّذِينَ آمَنُوا وَهَاجَرُوا وَجَاهَدُوا فِي
سَبِيلِ اللَّهِ بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ أَعْظَمُ دَرَجَةً
عِندَ اللَّهِ ۚ وَأُولَٰئِكَ هُمُ الْفَائِزُونَ ﴿٢٠﴾

20. విశ్వసించి, అల్లాహ్ మార్గంలో వలస పోయిన వారికీ మరియు తమ ధనసంపత్తులను ప్రాణాలను వినియోగించి పోరాడిన వారికీ, అల్లాహ్ దగ్గర అత్యున్నత స్థానముంది. మరియు అలాంటి వారే సాఫల్యం (విజయం) పొందేవారు.[1]

يُبَشِّرُهُمْ رَبُّهُم بِرَحْمَةٍ مِّنْهُ وَرِضْوَانٍ وَجَنَّاتٍ
لَّهُمْ فِيهَا نَعِيمٌ مُّقِيمٌ ﴿٢١﴾

21. వారి ప్రభువు వారికి, తన తరఫునుండి కారుణ్యాన్ని మరియు ప్రసన్నతను మరియు శాశ్వత సౌఖ్యాలుగల స్వర్గవనాల శుభవార్తను ఇస్తున్నాడు.

خَالِدِينَ فِيهَا أَبَدًا ۚ إِنَّ اللَّهَ عِندَهُ أَجْرٌ
عَظِيمٌ ﴿٢٢﴾

22. వారందులో శాశ్వతంగా కలకాలం ఉంటారు. నిశ్చయంగా అల్లాహ్ దగ్గర గొప్ప ప్రతిఫలముంది.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا آبَاءَكُمْ
وَإِخْوَانَكُمْ أَوْلِيَاءَ إِنِ اسْتَحَبُّوا الْكُفْرَ عَلَى
الْإِيمَانِ ۚ وَمَن يَتَوَلَّهُم مِّنكُمْ فَأُولَٰئِكَ هُمُ
الظَّالِمُونَ ﴿٢٣﴾

23. ఓ విశ్వాసులారా! మీ తండ్రితాతలు మరియు మీ సోదరులు సత్యతిరస్కారానికి విశ్వాసంపై ప్రాధాన్యతనిస్తే, మీరు వారిని స్నేహితులుగా చేసుకోకండి. మీలో వారివైపు మొగ్గేవారే (వారిని మీ స్నేహితులుగా చేసుకునే వారే) దుర్మార్గులు.[2]

'జమ్'జమ్ త్రావడం.'' రెండో అతను అంటారు: ''నా దగ్గర మస్జిద్ అల్-'హరాం సేవచేయడం.'' మూడవ అతను అంటారు: ''అల్లాహ్ (సు.తా.) మార్గంలో జిహాద్ చేయడం.'' ఈ 'హదీస్' కథకుడు నూమాన్ బిన్-బషీర్ (ర'ది.'అ.) నేను ఆరోజు జుమ'అహ్ నమా'జ్ తరువాత వెళ్ళి దైవప్రవక్త ('స'అస)కు ఈ విషయం తెలిపాను. అప్పుడు ఈ ఆయత్ అవతరింప జేయబడింది, ('స'హీ'హ్ ముస్లిం, కితాబ్ అల్ ఇమారహ్, బాబ్ ఫ'జ్లుష్షహాదహ్ ఫీ సబీలిల్లాహ్). అల్లాహ్ (సు.తా.)ను అంతిమదినాన్ని విశ్వసించిన తరువాతనే అల్లాహ్ (సు.తా.) మార్గంలో జిహాద్ స్వీకరించబడుతుంది. ఈమాన్ లేనిదే ఎంత గొప్ప కార్యం చేసినా దాని ఫలితం శూన్యమే. విశ్వాసుని జిహాద్ సర్వకార్యాలలో గొప్పది. ఈ విషయం దీని తరువాత ఉన్న ఆయత్‌లో స్పష్టంగా ఉంది.

1. చూడండి, 'స. బు'ఖారీ, పు-4, 'హ. 48, 54.
2. హిజ్రత్ మరియు జిహాద్ విషయంలో మీరు, మీ సోదరుల మరియు తండ్రుల ప్రేమను రానివ్వకండి. వారు మీ స్నేహితులు కాలేరు. వారు మీతో మంచిగా వ్యవహరిస్తే, మిమ్మల్ని మీ ఇస్లాం ధర్మాన్ని పాటించటంనుండి ఆపకుంటే, వారితో మంచిగా వ్యవహరించండి. కాని వారు మిమ్మల్ని ఇస్లాం కొరకే బాధిస్తే, వారిని మీ స్నేహితులుగా భావించకండి. (చూ. 3:28, 60:89).

www.Quranpdf.blogspot.in

قُلْ إِن كَانَ آبَاؤُكُمْ وَأَبْنَاؤُكُمْ وَإِخْوَانُكُمْ وَأَزْوَاجُكُمْ وَعَشِيرَتُكُمْ وَأَمْوَالٌ اقْتَرَفْتُمُوهَا وَتِجَارَةٌ تَخْشَوْنَ كَسَادَهَا وَمَسَاكِنُ تَرْضَوْنَهَا أَحَبَّ إِلَيْكُم مِّنَ اللَّهِ وَرَسُولِهِ وَجِهَادٍ فِي سَبِيلِهِ فَتَرَبَّصُوا حَتَّىٰ يَأْتِيَ اللَّهُ بِأَمْرِهِ ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الْفَاسِقِينَ ﴿٢٤﴾

24. వారితో ఇలా అను: "మీ తండ్రితాతలు, మీ కుమారులు, మీ సోదరులు, మీ సహవాసులు (అ'జ్వాజ్), మీ బంధువులు, మీరు సంపాదించిన ఆస్తిపాస్తులు, మందగిస్తాయేమోనని భయపడే మీ వ్యాపారాలు, మీకు ప్రీతికరమైన మీ భవనాలు, - అల్లాహ్ కంటే, ఆయన ప్రవక్త కంటే మరియు ఆయన మార్గంలో పోరాడటం కంటే - మీకు ఎక్కువ ప్రియమైనవైతే, అల్లాహ్ తన తీర్పును బహిర్గతం చేసేవరకు నిరీక్షించండి. మరియు అల్లాహ్ అవిధేయులైన జాతి వారికి సన్మార్గం చూపడు."[1]

لَقَدْ نَصَرَكُمُ اللَّهُ فِي مَوَاطِنَ كَثِيرَةٍ ۙ وَيَوْمَ حُنَيْنٍ ۙ إِذْ أَعْجَبَتْكُمْ كَثْرَتُكُمْ فَلَمْ تُغْنِ عَنكُمْ شَيْئًا وَضَاقَتْ عَلَيْكُمُ الْأَرْضُ بِمَا رَحُبَتْ ثُمَّ وَلَّيْتُم مُّدْبِرِينَ ﴿٢٥﴾

25. వాస్తవానికి ఇదివరకు చాలా యుద్ధ రంగాలలో (మీరు కొద్దిమంది ఉన్నా) అల్లాహ్ మీకు విజయం చేకూర్చాడు. మరియు 'హునైన్ (యుద్ధం) రోజు మీ సంఖ్యాబలం మీకు గర్వ కారణమయింది. కాని, అది మీకు ఏ విధంగానూ పనికి రాలేదు. మరియు భూమి విశాలమైనది అయినప్పటికీ మీకు ఇరుకైపోయింది. తరువాత మీరు వెన్నుచూపి పారిపోయారు.[2]

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "ఎవరిచేతిలోనైతే నా ప్రాణాలున్నాయో ఆ అల్లాహ్ (సు.తా.) తోడు. మీలో ఏ ఒక్కడు కూడా ముఅ'మిన్ కాజాలడు, ఎంత వరకైతే అతడు తన తండ్రి, తన సంతానం మరియు ఇతరులందరికంటే, నన్ను ('స'అస) ఎక్కువగా ప్రేమించడో!" ('స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ అల్ ఈమాన్, బాబ్ 'హుబ్బె రసూల్ ('స'అస) మినల్ ఈమాన్; 'స'హీ'హ్ ముస్లిం, కితాబ్ అల్-ఈమాన్).

2. 'హునైన్, మక్కా మరియు 'తాయఫ్‌ల మధ్య పర్వతాలలో ఉన్న ఒక లోయ (వాది). అక్కడ హవా'జిన్ మరియు స'ఖీఫ్ అనే రెండు తెగలవారు ఉండేవారు. వారు విలువిద్యలో నిపుణులు. వారు ముస్లింలకు విరుద్ధంగా పోరాడటానికి, యుద్ధ తయారీలు చేస్తున్నారని తెలుసుకొని దైవప్రవక్త ('స'అస), 12,000 సైనికులతో, మక్కా విజయపు 18-19 దినాల తరువాత 8వ హిజ్రీ, షవ్వాల్ నెలలో వారిపై దాడిచేయడానికి వెళ్ళారు. ముస్లింలకు తమ సంఖ్యాబలం కొంతవరకు గర్వానికి కారణమవుతుంది. ఇది అల్లాహ్(సు.తా.)కు నచ్చదు. శత్రువులు దాదాపు 4,000 మంది ఉంటారు. శత్రువుల బాణాల దెబ్బలకు తాళుకోలేక ముస్లిం సైనికులు వెనుదిరిగి పారిపోసాగుతారు. కేవలం దైవప్రవక్త ('స'అస), కొందరు ముస్లింలతో బాటు మిగిలిపోతారు. దైవప్రవక్త ('స'అస) పారిపోయే వారిని ఆపటానికి కేకలువేస్తారు. తరువాత అతను ('స'అస) 'అబ్బాస్ (ర'ది.'అ.)తో వారిని పిలవమని అంటారు. అతను పెద్దపెద్ద కేకలు వేయుటంవల్ల, సిగ్గుపడి కొందరు తిరిగి వస్తారు. ఆ ఉన్న వారే ధైర్యస్థైర్యాలతో యుద్ధంచేసి అల్లాహ్ (సు.తా.) అనుగ్రహంతో విజయం పొందుతారు. శత్రువులు తమ ఆస్తిపాస్తులన్నీ విడిచి పారిపోతారు.

www.Quranpdf.blogspot.in

26. తరువాత అల్లాహ్ తన ప్రవక్తపై మరియు విశ్వాసులపై ప్రశాంత స్థితిని అవతరింపజేశాడు. మరియు మీకు కనిపించని (దైవదూతల) దళాలను దింపి సత్య తిరస్కారులను శిక్షించాడు.[1] మరియు ఇదే సత్యతిరస్కారులకు లభించే ప్రతిఫలం.

ثُمَّ أَنزَلَ اللَّهُ سَكِينَتَهُ عَلَىٰ رَسُولِهِ وَعَلَى
الْمُؤْمِنِينَ وَأَنزَلَ جُنُودًا لَّمْ تَرَوْهَا وَعَذَّبَ
الَّذِينَ كَفَرُوا ۚ وَذَٰلِكَ جَزَاءُ الْكَافِرِينَ ﴿٢٦﴾

27. ఆ తరువాత కూడా అల్లాహ్ తాను కోరినవారి పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

ثُمَّ يَتُوبُ اللَّهُ مِن بَعْدِ ذَٰلِكَ عَلَىٰ مَن
يَشَاءُ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢٧﴾

28. ఓ విశ్వాసులారా! నిశ్చయంగా, బహుదైవారాధకులు (ముష్రికీన్) అపరిశుద్ధులు (నజ్స్).[2] కనుక ఈ సంవత్సరం తరువాత వారు మస్జిద్ అల్-'హరామ్ సమీపానికి రాకూడదు.[3] మరియు ఒకవేళ మీరు లేమికి భయపడితే! అల్లాహ్ కోరితే, తన అనుగ్రహంతో మిమ్మల్ని సంపన్నులుగా చేయగలడు! నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّمَا الْمُشْرِكُونَ نَجَسٌ
فَلَا يَقْرَبُوا الْمَسْجِدَ الْحَرَامَ بَعْدَ عَامِهِمْ
هَٰذَا ۚ وَإِنْ خِفْتُمْ عَيْلَةً فَسَوْفَ يُغْنِيكُمُ اللَّهُ
مِن فَضْلِهِ إِن شَاءَ ۚ إِنَّ اللَّهَ عَلِيمٌ حَكِيمٌ ﴿٢٨﴾

29. అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని విశ్వసించని; అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త నిషేధించినవి, నిషిద్ధమని భావించని; సత్య ధర్మాన్ని తమ ధర్మంగా స్వీకరించని గ్రంథ ప్రజలతో - వారు స్వయంగా తమ చేతులతో

قَاتِلُوا الَّذِينَ لَا يُؤْمِنُونَ بِاللَّهِ وَلَا بِالْيَوْمِ
الْآخِرِ وَلَا يُحَرِّمُونَ مَا حَرَّمَ اللَّهُ
وَرَسُولُهُ وَلَا يَدِينُونَ دِينَ الْحَقِّ مِنَ
الَّذِينَ أُوتُوا الْكِتَابَ حَتَّىٰ يُعْطُوا

---

1. కనిపించనిదళాలను అంటే దైవదూతలను, అల్లాహ్ (సు.తా.) పంపాడు. ఏ విధంగానైతే ఉ'హుద్ యుద్ధంలో, (చూడండి, 3:124-125) మరియు బద్ర్ యుద్ధంలో (చూడండి, 8:9), పంపాడో!

2. నజసున్: అంటే అవిశ్వాసులు, అశుచులు, అశుభ్రులు, అపరిశుద్ధులు, మురికివారు, మాలిన్యులు, కల్మషులు అనే అర్థాలున్నాయి. ఈ అపరిశుద్ధత శారీరకంగా గానీ, లేక మానసికంగా గానీ, లేక రెండూ గానీ కావచ్చు. శారీరకంగా ఎందుకంటే వారు లైంగిక లేక కాలకృత్యాల అపరిశుద్ధత తరువాత విధిగా పరిశుద్ధత అవలంబిచక పోవడం. మానసికంగా, ఎందుకంటే వారు ఏకైక ఆరాధ్యుడు, సర్వసృష్టికర్త, సర్వపోషకుడు అయిన అల్లాహ్ (సు.తా.)ను వదలి ఇతరులను ఏమీ చేయలేని వారిని అల్లాహ్ (సు.తా.)కు సాటి కల్పించడం. ఈ శబ్దం ఖుర్ఆన్‌లో ఈ ఆయత్‌లోనే ఒకేసారి వచ్చింది.

3. ముస్లిమేతరులు 'హరమ్ సరిహద్దులలోకి రాకూడదు. ఈ ఆజ్ఞ 9వ హిజ్రీలో వచ్చింది. కాని వారు ఇతర మస్జిద్‌లలో ప్రవేశించవచ్చు. ఉదాహరణకు దైవప్రవక్త ('స'అస) స'మామ బిన్-ఆసా'ల్ (ర'ది.'అ.)ను, అతడు ఇస్లాం స్వీకరించక ముందు మస్జిద్ అన్-నబవీలో ఒక స్తంభానికి ఖైదీగా కట్టిఉంచారు.

www.Quranpdf.blogspot.in

الْجِزْيَةَ عَنْ يَدٍ وَهُمْ صٰغِرُوْنَ ۝٢٩

జి'జ్‌యా[1] ఇచ్చి లోబడి ఉండే వరకూ - పోరాడండి.[2]

وَقَالَتِ الْيَهُوْدُ عُزَيْرُ ابْنُ اللّٰهِ وَقَالَتِ
النَّصٰرَى الْمَسِيْحُ ابْنُ اللّٰهِ ۭ ذٰلِكَ قَوْلُهُمْ
بِاَفْوَاهِهِمْ ۚ يُضَاهِـُٔوْنَ قَوْلَ الَّذِيْنَ
كَفَرُوْا مِنْ قَبْلُ ۭ قٰتَلَهُمُ اللّٰهُ ۚ اَنّٰى
يُؤْفَكُوْنَ ۝٣٠

30. మరియు యూదులు 'ఉ'జైర్ అల్లాహ్ కుమారుడని అంటారు.[3] మరియు క్రైస్తవులు మసీ'హ్ (క్రీస్తు) అల్లాహ్ కుమారుడని. ఇవి వారు తమ నోటితో అనే మాటలే. ఇంతకు పూర్వపు సత్యతిరస్కారులు పలికిన మాటలనే వారు అనుకరిస్తున్నారు. అల్లాహ్ వారిని నశింపజేయుగాక! వారెంత మోసగింప (సత్యంనుండి మరలింప) బడుతున్నారు!

اِتَّخَذُوْٓا اَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ اَرْبَابًا
مِّنْ دُوْنِ اللّٰهِ وَالْمَسِيْحَ ابْنَ مَرْيَمَ ۚ
وَمَآ اُمِرُوْٓا اِلَّا لِيَعْبُدُوْٓا اِلٰهًا وَّاحِدًا ۚ لَآ
اِلٰهَ اِلَّا هُوَ ۭ سُبْحٰنَهٗ عَمَّا
يُشْرِكُوْنَ ۝٣١

31. వారు (యూదులు మరియు క్రైస్తవులు) అల్లాహ్‌ను వదలి తమ యూద మతాచారు (అ'హ్‌బార్)లను మరియు (క్రైస్తవ) సన్యాసు (రుహ్‌బాన్)లను మరియు మర్యమ్ కుమారుడైన మసీ'హ్ (క్రీస్తు)ను తమ ప్రభువులుగా చేసుకున్నారు.[4] వాస్తవానికి, వారు ఒకే ఒక్క దైవాన్ని మాత్రమే ఆరాధించాలని ఆజ్ఞాపించబడ్డారు. ఆయన (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్యదైవం లేడు.

---

1. జి'జ్‌యతున్: ఖుర్ఆన్‌లో ఇచ్చట ఒకేసారి వచ్చింది. జి'జ్‌యా అంటే, ముస్లిమేతరులతో ఇస్లామీయ ప్రభుత్వం వసూలుచేసే పన్ను. దీనికి కారణాలు: 1) వారు విధిగా 'జకాత్ చెల్లించరు, 2) వారికి ఇస్లామియా ప్రభుత్వంలో జిహాద్, అంటే ఇస్లాం ధర్మ రక్షణకొరకు పోరాడటం విధికాదు, 3) వారి ఆత్మరక్షణ ఖర్చుకొరకు.

ఈ క్రింద పేర్కొన్న వారికి జి'జ్‌యాలేదు. 1) స్త్రీలు, 2) యుక్తవయస్సుకు రాని పురుషులు, 3) వృద్ధులు, 4) వ్యాధిగ్రస్తులు మరియు వికలాంగులు, 5) ధర్మవేత్తలు, గురువులు, మునులు, 6) ఎవరైతే జిహాద్ (మిలటరీ డ్యూటీ) కొరకు సిద్ధపడతారో వారు.

2. జిహాద్‌ను ఈ విధంగా కూడా వివరించారు: అల్లాహ్ (సు.తా.) మార్గంలో పోరాడటం, అంటే సత్యాన్ని మరియు దానిని అనుసరించే వారిని (ముస్లింలను) రక్షించటానికి చేసే ధర్మయుద్ధం. ఇది ప్రతి ముస్లిం యొక్క విధి. (చూడండి, 2:190-194).

3. బాబిలోనియన్‌లు (Babylonians) యూదులను, వెడలగొట్టిన తరువాత వారు (యూదులు) తౌరాత్‌ను కోల్పోయారు. అది ఈ రోజు ఉన్న స్థితిలోకి, దానిని తిరిగి తెచ్చినవారు 'ఉ'జైర్ 'అ.స. (Ezra). అతనే ఈ రోజు ఆచారంలో ఉన్న యూదమతాన్ని స్థాపించారు, (Encyclopedia Brittanica, 1963, vol-9, p.15). అతనినే యూదులు అల్లాహుతా'ఆలా కుమారుడంటారు.

4. చూడండి, 3:64.

www.Quranpdf.blogspot.in

ఆయన వారు సాటికల్పించే వాటికి అతీతుడు.

32. వారు అల్లాహ్ జ్యోతిని (ఇస్లాంను) తమ నోటితో (ఊది) ఆర్పగోరుతున్నారు, కాని అల్లాహ్ అలా కానివ్వడు; సత్యతిరస్కారులకు అది ఎంత అసహ్యాకరమైనా, ఆయన తన జ్యోతిని పూర్తిచేసితీరుతాడు.

يُرِيدُونَ أَن يُطْفِـُٔوا نُورَ اللَّهِ بِأَفْوَاهِهِمْ
وَيَأْبَى اللَّهُ إِلَّا أَن يُتِمَّ نُورَهُ وَلَوْ كَرِهَ
الْكَافِرُونَ ٣٢

33. బహుదైవారాధకు(ముష్రికీన్)లకు అది ఎంత అసహ్యాకరమైనా, తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్నీ మరియు సత్యధర్మాన్నీ ఇచ్చి పంపి, దానిని సకల ధర్మాల మీద ప్రబలింపజేసి (ఆధిక్యత నిచ్చి)నవాడు ఆయన (అల్లాహ్)యే![1] (1/2)

هُوَ الَّذِي أَرْسَلَ رَسُولَهُ بِالْهُدَىٰ وَدِينِ
الْحَقِّ لِيُظْهِرَهُ عَلَى الدِّينِ كُلِّهِ وَلَوْ كَرِهَ
الْمُشْرِكُونَ ٣٣

34. * ఓ విశ్వాసులారా! నిశ్చయంగా, చాలామంది యూద మతాచారులు (అ'హ్బార్) మరియు క్రైస్తవ సన్యాసులు (రుహ్బాన్) ప్రజల సొత్తును అక్రమ పద్ధతుల ద్వారా తినివేస్తున్నారు మరియు వారిని అల్లాహ్ మార్గం నుండి ఆటంకపరుస్తున్నారు. మరియు ఎవరైతే వెండి బంగారాన్ని కూడబెట్టి, దానిని అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టరో వారికి బాధాకరమైన శిక్ష గలదనే వార్తను వినిపించు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّ كَثِيرًا مِّنَ الْأَحْبَارِ
وَالرُّهْبَانِ لَيَأْكُلُونَ أَمْوَالَ النَّاسِ
بِالْبَاطِلِ وَيَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ
وَالَّذِينَ يَكْنِزُونَ الذَّهَبَ وَالْفِضَّةَ وَلَا
يُنفِقُونَهَا فِي سَبِيلِ اللَّهِ فَبَشِّرْهُم بِعَذَابٍ
أَلِيمٍ ٣٤

35. ఆ దినమున దానిని ('జకాత్ ఇవ్వని ధనాన్ని) నరకాగ్నిలో కాల్చి దానితో వారి నుదురులమీద, ప్రక్కలమీద మరియు వీపులమీద వాతలు వేయబడతాయి.[2] (అప్పుడు వారితో ఇలా అనబడుతుంది): "ఇదంతా మీరు మీ కొరకు కూడబెట్టుకున్నదే, కావున మీరు కూడబెట్టుకున్న దానిని మీరు రుచిచూడండి."

يَوْمَ يُحْمَىٰ عَلَيْهَا فِي نَارِ جَهَنَّمَ فَتُكْوَىٰ بِهَا
جِبَاهُهُمْ وَجُنُوبُهُمْ وَظُهُورُهُمْ هَٰذَا مَا
كَنَزْتُمْ لِأَنفُسِكُمْ فَذُوقُوا مَا كُنتُمْ تَكْنِزُونَ ٣٥

36. నిశ్చయంగా, నెలల సంఖ్య అల్లాహ్

إِنَّ عِدَّةَ الشُّهُورِ عِندَ اللَّهِ اثْنَا عَشَرَ

---

1. చూడండి, 3:19 మరియు 61:8-9.

2. చూడండి, 3:180 ఇంకా చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-2, 'హదీస్' నెం. 486.

www.Quranpdf.blogspot.in

شَهۡرًا فِي كِتَٰبِ ٱللَّهِ يَوۡمَ خَلَقَ ٱلسَّمَٰوَٰتِ
وَٱلۡأَرۡضَ مِنۡهَآ أَرۡبَعَةٌ حُرُمٌۚ ذَٰلِكَ
ٱلدِّينُ ٱلۡقَيِّمُۚ فَلَا تَظۡلِمُواْ فِيهِنَّ
أَنفُسَكُمۡۚ وَقَٰتِلُواْ ٱلۡمُشۡرِكِينَ كَآفَّةً
كَمَا يُقَٰتِلُونَكُمۡ كَآفَّةًۚ وَٱعۡلَمُوٓاْ أَنَّ ٱللَّهَ
مَعَ ٱلۡمُتَّقِينَ ٣٦

దగ్గర పన్నెండు నెలలు మాత్రమే. ఇది భూమ్యాకాశాలు సృష్టించిన దినంనుండి అల్లాహ్ గ్రంథంలో వ్రాయబడిఉంది. వాటిలో నాలుగు నిషిద్ధ (మాసాలు).[1] ఇదే సరైన ధర్మం. కావున వాటిలో (ఆ నాలుగు హి'జ్రీ మాసాలలో) మీకు మీరు అన్యాయం చేసుకోకండి.[2] బహుదైవారాధకు (ముష్రికీన్)లతో అందరూ కలిసి పోరాడండి. ఏ విధంగా అయితే వారందరూ కలిసి మీతో పోరాడు తున్నారో! మరియు నిశ్చయంగా, అల్లాహ్ దైవభీతి గలవారితోనే ఉంటాడని తెలుసుకోండి.[3]

إِنَّمَا ٱلنَّسِيٓءُ زِيَادَةٌ فِي ٱلۡكُفۡرِۖ يُضَلُّ بِهِ
ٱلَّذِينَ كَفَرُواْ يُحِلُّونَهُۥ عَامًا وَيُحَرِّمُونَهُۥ عَامًا
لِّيُوَاطِـُٔواْ عِدَّةَ مَا حَرَّمَ ٱللَّهُ فَيُحِلُّواْ مَا حَرَّمَ
ٱللَّهُۚ زُيِّنَ لَهُمۡ سُوٓءُ أَعۡمَٰلِهِمۡۗ وَٱللَّهُ لَا يَهۡدِي
ٱلۡقَوۡمَ ٱلۡكَٰفِرِينَ ٣٧

37. నిశ్చయంగా, నెలలను వెనుక ముందు చేయటం (నసీఉ') సత్యతిరస్కారంలో అదనపు చేష్టయే! దానివల్ల సత్యతిరస్కారులు మార్గ భ్రష్టత్వానికి గురిచేయబడుతున్నారు. వారు దానిని ఒక సంవత్సరం ధర్మసమ్మతం చేసు కుంటారు, మరొక సంవత్సరం నిషేధించు కుంటారు. ఈ విధంగా వారు అల్లాహ్ నిషేధించిన (నెలల) సంఖ్యను తమకు అనుగుణంగా మార్చుకొని అల్లాహ్ నిషేధించిన దానిని ధర్మసమ్మతం చేసుకుంటున్నారు. వారి దుష్కార్యాలు వారికి మనోహరమైనవిగా కనిపిస్తున్నాయి. మరియు అల్లాహ్ సత్య తిరస్కారులకు సన్మార్గం చూపడు.

---

1. నిషిద్ధమాసాలు హి'జ్రీ శకపు రజబ్, జు'ల్-ఖాయిదహ్, జు'ల్-'హిజ్జహ్ మరియు ము'హ'ర్రమ్ (7,11,12 మరియు 1వ నెలలు).

2. హి'జ్రీ నెలల లెక్క చంద్రుని నెలప్రకారం ఉంది. అంటే హి'జ్రీ సంవత్సరం చాంద్రమాన సంవత్సరం. ఇవి ప్రకృతిసిద్ధమైన నెలలు మరియు సంవత్సరాలు. వీటిని అనుసరించటానికి లెక్కలు పెట్టే అవసరం లేదు. దీనివల్ల రమ'దాన్ ఉపవాసాలు మరియు 'హజ్జ్ వేరువేరు ఋతువులలో వస్తాయి. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా, ప్రజలు ప్రతి ఋతువులో ఉపవాసాలు, పండుగలు చేసుకుంటారు. చాంద్రనెల 29.5 రోజులది మరియు చాంద్ర సంవత్సరం 354 రోజులది. సూర్యమాన సంవత్సరంతో ఇది 11.25 రోజులు తక్కువ. దీని వల్ల ప్రతి 34 చాంద్రమాన సంవత్సరాలకు అంటే 12,036 దినాలకు ఒకసారి 'హజ్జ్ అదే దినమున మళ్ళీ వస్తుంది. ముష్రిక్ అరబ్బులు, చాంద్రమాన సంవత్సరాన్ని సూర్యమాన సంవత్సరంతో సరిపెట్టటానికి అధికమాసాన్ని చేర్చేవారు. ఈ ఆయత్ తరువాత ఇస్లాం షరీయత్‌లో సూర్యమాన సంవత్సరం మరియు అలా సరిపెట్టటం రద్దు చేయబడ్డాయి.

3. చూడండి, 2:193, 8:73.

www.Quranpdf.blogspot.in

38. ఓ విశ్వాసులారా! మీకేమయింది? మీతో: "అల్లాహ్ మార్గంలో బయలుదేరండి." అని చెప్పినపుడు మీరు భూమికి అతుక్కొని పోతున్నారేమిటి? ఏమీ? మీరు పరలోకాన్ని వదలి, ఇహలోక జీవితంతోనే తృప్తి పడదలచు కున్నారా? కాని ఇహలోక జీవిత సుఖం, పరలోక (జీవిత సుఖాల ముందు) ఎంతో అల్పమైనది![1]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ مَا لَكُمْ إِذَا قِيلَ لَكُمُ ٱنفِرُواْ فِي سَبِيلِ ٱللَّهِ ٱثَّاقَلْتُمْ إِلَى ٱلْأَرْضِ أَرَضِيتُم بِٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا مِنَ ٱلْءَاخِرَةِ فَمَا مَتَٰعُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا فِي ٱلْءَاخِرَةِ إِلَّا قَلِيلٌ ۝٣٨

39. మీరు బయలుదేరకపోతే, ఆయన మీకు బాధాకరమైన శిక్షను విధిస్తాడు. మరియు మీకు బదులుగా మరొక జాతిని మీ స్థానంలో తెస్తాడు. మరియు మీరు ఆయనకు ఎలాంటి నష్టం కలిగించ లేరు.[2] మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

إِلَّا تَنفِرُواْ يُعَذِّبْكُمْ عَذَابًا أَلِيمًا وَيَسْتَبْدِلْ قَوْمًا غَيْرَكُمْ وَلَا تَضُرُّوهُ شَيْـًٔا وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ۝٣٩

40. ఒకవేళ మీరు అతనికి (ప్రవక్తకు) సహాయం చేయకపోతే ఏం ఫర్వాలేదు! (అల్లాహ్ అతనికి తప్పక సహాయం చేస్తాడు). ఏ విధంగానైతే, సత్యతిరస్కారులు అతనిని పారద్రోలినపుడు, అల్లాహ్ అతనికి సహాయం చేశాడో! అప్పుడు అతను ఇద్దరిలో రెండవ వాడిగా (సౌ'ర్) గుహలో ఉన్నప్పుడు అతను తన తోటివాని (అబూ-బక్ర్)తో: "నీవు దుఃఖపడకు, నిశ్చయంగా, అల్లాహ్ మనతో ఉన్నాడు!" అని అన్నాడు.[3] అప్పుడు అల్లాహ్! అతనిపై తన

إِلَّا تَنصُرُوهُ فَقَدْ نَصَرَهُ ٱللَّهُ إِذْ أَخْرَجَهُ ٱلَّذِينَ كَفَرُواْ ثَانِيَ ٱثْنَيْنِ إِذْ هُمَا فِي ٱلْغَارِ إِذْ يَقُولُ لِصَٰحِبِهِۦ لَا تَحْزَنْ إِنَّ ٱللَّهَ مَعَنَا فَأَنزَلَ ٱللَّهُ سَكِينَتَهُۥ عَلَيْهِ وَأَيَّدَهُۥ بِجُنُودٍ لَّمْ تَرَوْهَا وَجَعَلَ كَلِمَةَ ٱلَّذِينَ كَفَرُواْ ٱلسُّفْلَىٰ وَكَلِمَةُ ٱللَّهِ هِيَ ٱلْعُلْيَا وَٱللَّهُ عَزِيزٌ حَكِيمٌ ۝٤٠

---

1. చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-4, 'హదీస్' నెం. 53.

2. ఇక్కడ 9వ హిజ్రీ షవ్వాల్ నెలలో జరిగిన తబూక్ దండయాత్ర ప్రస్తావన ఉంది. బెజాంటైన్ (Byzantine) చక్రవర్తి, క్రైస్తవుడైన, హిరాక్లియస్, ముస్లింలకు విరుద్ధంగా యుద్ధసన్నాహాలు మొదలు పెట్టాడు. కావున ము'హమ్మద్ ('స'అస) కూడా యుద్ధసన్నాహాలు మొదలు పెట్టారు. అది కపటవిశ్వాసులకు ఎంతో బాధకరంగా ఉంటుంది. అప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) ముస్లింలతో, క్రైస్తవులను ఎదుర్కోవటానికి తబూక్ వెళ్ళి, అక్కడ 20 రోజులుండి, క్రైస్తవులు యుద్ధానికి రానందుకు తిరిగి వచ్చేస్తారు.

3. క్రీ. శకం 622, (ప్రవక్త పదవి ప్రసాదించబడిన దాదాపు 13వ సంవత్సరం)లో, ము'హమ్మద్ ('స'అస)ను చంపటానికి, మక్కా ముష్రికులు అతని ఇంటి మీదికి, రాత్రివేళ ప్రతి తెగనుండి ఒక యువకుణ్ణి తయారుచేసి పంపుతారు. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో, దైవప్రవక్త ('స'అస) వారి మీద దుమ్ము విసరగా, వారికి కునుకు

www.Quranpdf.blogspot.in

తరఫు నుండి మనశ్శాంతిని అవతరింపజేశాడు. అతనిని మీకు కనిపించని (దైవదూతల) దళాలతో సహాయం చేసి సత్యతిరస్కారుల మాటను కించపరచాడు. మరియు అల్లాహ్ మాట సదా సర్వోన్నతమైనదే. మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

انْفِرُوا خِفَافًا وَثِقَالًا وَجَاهِدُوا بِأَمْوَالِكُمْ
وَأَنفُسِكُمْ فِي سَبِيلِ اللَّهِ ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن
كُنتُمْ تَعْلَمُونَ ﴿٤١﴾

41. తేలికగానైనా సరే, లేక బరువుగానైనా సరే బయలుదేరండి. మరియు మీ సంపదలతో మరియు మీ ప్రాణాలతో అల్లాహ్ మార్గంలో పోరాడండి. ఒకవేళ మీరిది తెలుసుకోగలిగితే, ఇది మీకెంతో ఉత్తమమైనది.

لَوْ كَانَ عَرَضًا قَرِيبًا وَسَفَرًا قَاصِدًا
لَّاتَّبَعُوكَ وَلَٰكِن بَعُدَتْ عَلَيْهِمُ الشُّقَّةُ ۚ
وَسَيَحْلِفُونَ بِاللَّهِ لَوِ اسْتَطَعْنَا لَخَرَجْنَا
مَعَكُمْ يُهْلِكُونَ أَنفُسَهُمْ وَاللَّهُ يَعْلَمُ
إِنَّهُمْ لَكَاذِبُونَ ﴿٤٢﴾

42. అది తొందరగా దొరికే లాభం మరియు సులభమైన ప్రయాణం అయితే వారు తప్పక నీవెంట వెళ్ళేవారు. కాని వారికది (తబూక్) ప్రయాణం చాలా కష్టమైనదిగా (దూరమైనదిగా) అనిపించింది. కావున వారు అల్లాహ్‌పై ప్రమాణం చేస్తూ అంటున్నారు: "మేము రాగలస్థితిలో ఉంటే తప్పక మీవెంట వచ్చిఉండేవారము." (ఈ విధంగా అబద్ధ మాడి) వారు తమను తాము నాశనం చేసుకుంటున్నారు. మరియు వారు అబద్ధ మాడుతున్నారని అల్లాహ్‌కు బాగా తెలుసు.[1]

عَفَا اللَّهُ عَنكَ لِمَ أَذِنتَ لَهُمْ حَتَّىٰ
يَتَبَيَّنَ لَكَ الَّذِينَ صَدَقُوا وَتَعْلَمَ

43. (ఓ ప్రవక్తా!) అల్లాహ్ నిన్ను మన్నించు గాక! సత్యవంతులెవరో నీకు స్పష్టం కాక ముందే మరియు అబద్ధమాడే వారెవరో నీకు

వస్తుంది. ఆ తరువాత అతను ('స'అస), అబూబక్ర్ (ర'ది.'అ.)తో సహా బయలుదేరి, సౌ'ర్ కొండ గుహలో మూడురోజులు దాగుతారు. ముష్రికులు వారిని వెతుక్కుంటూ గుహపై వరకు చేరుతారు. కాని ముష్రికులు వారిద్దరిని కనుగొనలేక పోతారు. అది వారిద్దరు గమనిస్తారు. ఆసందర్భంలో దైవప్రవక్త ('స'అస) అబూబక్ర్ (ర'ది.'అ.)తో ఈ మాటలు అంటారు, ('స'హీ'హ్ బు'ఖారీ).

1. ఎండకాలం, ఖర్జూర పంటకాలం, చాలా దూరపు ప్రయాణం కావటం వల్ల కపటవిశ్వాసులు, బలహీన విశ్వాసం గలవారు, మరికొందరు ఎడారి వాసు(బద్దూ)లు, ఎన్నో బూటక సాకులు చెప్పి దైవప్రవక్త ('స'అస)ను, వెనుక ఉండి పోవటానికి అనుమతి అడుగుతారు. దైవప్రవక్త ('స'అస) అనుమతి కూడా ఇస్తారు. ఆ సందర్భంలో ఇది మరియు దీని తరువాత ఆయతులు అవతరింపజేయబడ్డాయి.

www.Quranpdf.blogspot.in

الْكٰذِبِيْنَ ۝٤٣

తెలియక ముందే, వారిని (వెనుక ఉండటానికి) ఎందుకు అనుమతినిచ్చావు?[1]

لَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِاللّٰهِ
وَالْيَوْمِ الْاٰخِرِ اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ
وَاَنْفُسِهِمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ ۝٤٤

44. అల్లాహ్‌ను మరియు అంతిమదినాన్ని విశ్వసించేవారు, తమ సంపత్తి మరియు తమ ప్రాణాలను వినియోగించి (అల్లాహ్ మార్గంలో) పోరాడటం నుండి తప్పించుకోవటానికి ఎన్నడూ అనుమతి అడగరు. మరియు దైవభీతి గలవారు ఎవరో అల్లాహ్‌కు బాగా తెలుసు.

اِنَّمَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِاللّٰهِ
وَالْيَوْمِ الْاٰخِرِ وَارْتَابَتْ قُلُوْبُهُمْ فَهُمْ فِيْ
رَيْبِهِمْ يَتَرَدَّدُوْنَ ۝٤٥

45. నిస్సందేహంగా, అల్లాహ్‌ను మరియు అంతిమదినాన్ని విశ్వసించని వారే, వెనుక ఉండటానికి అనుమతి అడుగుతారు. మరియు వారి హృదయాలు సందేహంలో మునిగి ఉన్నాయి. కావున వారు తమ సందేహాలలో పడి ఊగిసలాడుతున్నారు.[2] (5/8)

وَلَوْ اَرَادُوا الْخُرُوْجَ لَاَعَدُّوْا لَهٗ عُدَّةً
وَّلٰكِنْ كَرِهَ اللّٰهُ انْۢبِعَاثَهُمْ فَثَبَّطَهُمْ
وَقِيْلَ اقْعُدُوْا مَعَ الْقٰعِدِيْنَ ۝٤٦

46. * మరియు ఒకవేళ వారు బయలు దేరాలని కోరిఉంటే తప్పక దానికై వారు యుద్ధసామగ్రిని సిద్ధపరచుకొని ఉండేవారు, కాని వారు బయలుదేరటం అల్లాహ్‌కు ఇష్టం లేదు, కావున వారిని నిలిపివేశాడు. మరియు వారితో: "కూర్చొని ఉన్నవారితో మీరు కూడా కూర్చొనిఉండండి!" అని చెప్పబడింది.

لَوْ خَرَجُوْا فِيْكُمْ مَّا زَادُوْكُمْ اِلَّا
خَبَالًا وَّلَاَاوْضَعُوْا خِلٰلَكُمْ
يَبْغُوْنَكُمُ الْفِتْنَةَ وَفِيْكُمْ

47. ఒకవేళ వారు మీతో కలిసి వెళ్ళినా మీలో కలతలు తప్ప మరేమీ అధికం చేసేవారు కాదు. మరియు మీ మధ్య ఉపద్రవం (ఫిత్న) రేకెత్తించటానికి తీవ్ర ప్రయత్నాలు చేసేవారు.

---

1. చూడండి, 24:62.

2. ఈ జిహాద్‌లో పాల్గొనే విషయంలో ముస్లింల నాలుగు వర్గాలు ఏర్పడ్డాయి: 1) సహృదయంతో వెంటనే జిహాద్‌కు సిద్ధపడ్డ వారు; 2) మొదట సంకోచించి వెంటనే సిద్ధపడ్డవారు; 3) వృద్ధులు, రోగులు మరియు ప్రయాణపు ఖర్చులు లేనివారు - వీరిని అల్లాహ్ (సు.తా.) క్షమించాడు - చూడండి, 9:91-92; 4) కేవలం సోమరితనం వల్ల పాల్గొననివారు. వీరు పశ్చాత్తాపపడి క్షమాపణ కోరగా వారి క్షమాపణ తరువాత అంగీకరించబడుతుంది. వీరుగాక బూటక సాకులు చెప్పి వెనుకఉండిపోయిన కపట విశ్వాసులు కూడా ఉన్నారు.

www.Quranpdf.blogspot.in

سَمّٰعُونَ لَهُمْ ۗ وَاللّٰهُ عَلِيمٌۢ بِالظّٰلِمِينَ ﴿٤٧﴾

మరియు మీలో కొందరు వారి (కపటవిశ్వాసుల) కొరకు, మాటలు వినేవారు (వారి గూఢాచారులు) ఉన్నారు. మరియు అల్లాహ్‌కు దుర్మార్గుల గురించి బాగా తెలుసు.

لَقَدِ ابْتَغَوُا الْفِتْنَةَ مِنْ قَبْلُ وَقَلَّبُوا لَكَ
الْأُمُورَ حَتّٰى جَآءَ الْحَقُّ وَظَهَرَ أَمْرُ اللّٰهِ
وَهُمْ كٰرِهُونَ ﴿٤٨﴾

48. (ఓ ప్రవక్తా!) వాస్తవానికి వారు ఇంతకు ముందు కూడా కల్లోలాన్ని (ఫిత్నను) పుట్టించి, నీ కార్యాలను తలక్రిందులు చేయగోరారు. చివరకు సత్యం బహిర్గతమయింది. మరియు అల్లాహ్ నిర్ణయం స్పష్టమయ్యింది. మరియు వారు దీన్ని అసహ్యించుకున్నారు!

وَمِنْهُمْ مَنْ يَقُولُ ائْذَنْ لِي وَلَا تَفْتِنِّي ۚ
أَلَا فِي الْفِتْنَةِ سَقَطُوا ۗ وَإِنَّ جَهَنَّمَ
لَمُحِيطَةٌۢ بِالْكٰفِرِينَ ﴿٤٩﴾

49. మరియు వారిలో: "నాకు (వెనుక ఉండటానికి) అనుమతినివ్వు! నన్ను ఏ మాత్రం పరీక్షకు గురిచేయకు!" అని అనే వారు కూడా ఉన్నారు. వాస్తవానికి, వారు (ఇలా అనుమతి కోరి) పరీక్షకు గురిఅయ్యారు! మరియు నిశ్చయంగా, సత్యతిరస్కారులను నరకాగ్ని చుట్టుకోనున్నది.

إِنْ تُصِبْكَ حَسَنَةٌ تَسُؤْهُمْ ۖ وَإِنْ تُصِبْكَ
مُصِيبَةٌ يَقُولُوا قَدْ أَخَذْنَا أَمْرَنَا مِنْ
قَبْلُ وَيَتَوَلَّوْا وَهُمْ فَرِحُونَ ﴿٥٠﴾

50. (ఓ ప్రవక్తా!) ఒకవేళ నీకు మేలు కలిగితే వారికి బాధ కలుగుతుంది. మరియు నీపై ఆపద వస్తే వారు: "మేము ముందుగానే జాగ్రత్త పడ్డాము!" అని అంటూ సంతోషపడుతూ మరలిపోతారు.

قُلْ لَنْ يُصِيبَنَا إِلَّا مَا كَتَبَ اللّٰهُ لَنَا هُوَ
مَوْلٰىنَا ۚ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُونَ ﴿٥١﴾

51. వారితో ఇలా అను: "అల్లాహ్ మా కొరకు వ్రాసింది తప్ప మరేమీ మాకు సంభవించదు. ఆయనే మా సంరక్షకుడు. మరియు విశ్వాసులు అల్లాహ్‌మీదే నమ్మకం ఉంచుకోవాలి!"

قُلْ هَلْ تَرَبَّصُونَ بِنَا إِلَّا إِحْدَى
الْحُسْنَيَيْنِ ۖ وَنَحْنُ نَتَرَبَّصُ بِكُمْ أَنْ
يُصِيبَكُمُ اللّٰهُ بِعَذَابٍ مِنْ عِنْدِهِ أَوْ
بِأَيْدِينَا ۖ فَتَرَبَّصُوا إِنَّا مَعَكُمْ مُتَرَبِّصُونَ ﴿٥٢﴾

52. ఇలా అను: "మీరు మా విషయంలో నిరీక్షిస్తున్నది రెండు మేలైన వాటిలో ఒకటి. అల్లాహ్ స్వయంగా మీకు శిక్ష విధిస్తాడా, లేదా మా చేతుల ద్వారానా? అని మేము నిరీక్షిస్తున్నాము. కావున మీరూ నిరీక్షించండి, నిశ్చయంగా మేము కూడా మీతోపాటు నిరీక్షిస్తున్నాము!"

www.Quranpdf.blogspot.in

قُلْ اَنْفِقُوْا طَوْعًا اَوْ كَرْهًا لَّنْ يُّتَقَبَّلَ مِنْكُمْ ۗ اِنَّكُمْ كُنْتُمْ قَوْمًا فٰسِقِيْنَ ﴿٥٣﴾

53. ఇలా అను: "మీరు మీ (సంపదను) ఇష్టపూర్వకంగా ఖర్చుచేసినా, లేదా ఇష్టం లేకుండా ఖర్చుచేసినా అది మీ నుండి స్వీకరించబడదు.[1] నిశ్చయంగా, మీరు అవిధేయులు (ఫాసిఖూన్)."

وَمَا مَنَعَهُمْ اَنْ تُقْبَلَ مِنْهُمْ نَفَقٰتُهُمْ اِلَّاۤ اَنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَبِرَسُوْلِهٖ وَلَا يَاْتُوْنَ الصَّلٰوةَ اِلَّا وَهُمْ كُسَالٰى وَلَا يُنْفِقُوْنَ اِلَّا وَهُمْ كٰرِهُوْنَ ﴿٥٤﴾

54. మరియు వారి విరాళం (చందా) స్వీకరించబడకుండా పోవటానికి కారణం, వాస్తవానికి వారు అల్లాహ్‌ను మరియు ఆయన సందేశహరుణ్ణి తిరస్కరించడం మరియు నమా'జ్ కొరకు ఎంతో సోమరితనంతో తప్ప రాకపోవడం మరియు అయిష్టంతో (అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టడమే![2]

فَلَا تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَلَاۤ اَوْلَادُهُمْ ؕ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ لِيُعَذِّبَهُمْ بِهَا فِى الْحَيٰوةِ الدُّنْيَا وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ﴿٥٥﴾

55. కావున వారి సిరిసంపదలు గానీ, వారి సంతానం గానీ, నిన్ను ఆశ్చర్యంలో పడనివ్వ కూడదు![3] నిశ్చయంగా, అల్లాహ్ వాటివలన వారిని ఇహలోక జీవితంలో శిక్షించగోరుతున్నాడు. మరియు వారు సత్యతిరస్కార స్థితిలోనే తమ ప్రాణాలను కోల్పోతారు.

وَيَحْلِفُوْنَ بِاللّٰهِ اِنَّهُمْ لَمِنْكُمْ ؕ وَمَا هُمْ مِّنْكُمْ وَلٰكِنَّهُمْ قَوْمٌ يَّفْرَقُوْنَ ﴿٥٦﴾

56. మరియు వారు నిశ్చయంగా, మేము మీతోనే ఉన్నామని అల్లాహ్‌పై ప్రమాణం చేస్తున్నారు. కాని వారు మీతో లేరు. వాస్తవానికి వారు మీకు భయపడుతున్నారు.

لَوْ يَجِدُوْنَ مَلْجَاً اَوْ مَغٰرٰتٍ اَوْ مُدَّخَلًا لَّوَلَّوْا اِلَيْهِ وَهُمْ يَجْمَحُوْنَ ﴿٥٧﴾

57. ఒకవేళ వారికి ఏదైనా ఆశ్రయంగానీ, గుహగానీ లేదా తలదాచుకోవటానికి ఏకాంత స్థలంగానీ దొరికితే, వారు తొందరగా పరుగెత్తి అందులో దాక్కుంటారు.[4]

---

1. చూడండి, 2:264, 4:38.

2. చూడండి, 'స.బు'ఖారీ, పు-1, 'హ. 626.

3. చూడండి, 20:131 మరియు 23:55-56. ఇంకా చూడండి, 3:178 మరియు 8:28.

4. ఈ ఆయత్ కపట విశ్వాసులను గురించి ఉంది. వారిని గురించి ఇంకా చూడండి, 4:142, 9:67 మరియు 29:11. (ఖుర్ఆన్ అవతరణాక్రమంలో ఇది బహుశా కపటవిశ్వాసులను గురించి వచ్చిన మొట్టమొదటి ఆయత్).

www.Quranpdf.blogspot.in

وَمِنْهُمْ مَّنْ يَّلْمِزُكَ فِي الصَّدَقٰتِ ۚ فَإِنْ أُعْطُوا مِنْهَا رَضُوا وَإِنْ لَّمْ يُعْطَوْا مِنْهَا إِذَا هُمْ يَسْخَطُونَ ﴿٥٨﴾

58. మరియు (ఓ ప్రవక్తా!) వారిలో కొందరు దానాలు (సదఖాత్) పంచే విషయంలో నీపై అపనిందలు మోపుతున్నారు.[1] దాని నుండి వారికి కొంత ఇవ్వబడితే సంతోషిస్తారు. కాని దానినుండి వారికి ఇవ్వబడకపోతే కోపగించుకుంటారు!

وَلَوْ أَنَّهُمْ رَضُوا مَا آتٰهُمُ اللّٰهُ وَرَسُولُهُ وَقَالُوا حَسْبُنَا اللّٰهُ سَيُؤْتِينَا اللّٰهُ مِنْ فَضْلِهِ وَرَسُولُهُ إِنَّا إِلَى اللّٰهِ رٰغِبُونَ ﴿٥٩﴾

59. మరియు ఒకవేళ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త వారికి ఇచ్చిన దానితో వారు తృప్తిపడి: "అల్లాహ్‌యే మాకు చాలు! అల్లాహ్ తన అనుగ్రహంతో మాకు ఇంకా చాలా ఇస్తాడు మరియు ఆయన ప్రవక్త కూడా (ఇస్తాడు). నిశ్చయంగా, మేము అల్లాహ్‌నే వేడుకుంటాము!" అని పలికి ఉంటే (అది వారికే బాగుండేది!) (3/4)

إِنَّمَا الصَّدَقٰتُ لِلْفُقَرَاءِ وَالْمَسٰكِينِ وَالْعٰمِلِينَ عَلَيْهَا وَالْمُؤَلَّفَةِ قُلُوبُهُمْ وَفِي الرِّقَابِ وَالْغٰرِمِينَ وَفِي سَبِيلِ اللّٰهِ وَابْنِ السَّبِيلِ ۖ فَرِيضَةً مِّنَ اللّٰهِ ۗ وَاللّٰهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٦٠﴾

60. * నిశ్చయంగా, దానాలు (సదఖాత్)[2] కేవలం యాచించు నిరుపేదలకు మరియు యాచించని పేదవారికి,[3] (జకాత్) వ్యవహారాలపై నియుక్తులైన వారికి మరియు ఎవరి హృదయాలనైతే (ఇస్లాం వైపుకు) ఆకర్షించవలసి ఉందో వారికి, బానిసల విముక్తి కొరకు, ఋణగ్రస్తులైనవారి కొరకు, అల్లాహ్ మార్గంలో (పోయేవారి) కొరకు మరియు బాటసారుల కొరకు. ఇది అల్లాహ్ నిర్ణయించిన ఒక విధి. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

---

1. చూడండి, 2:263-264.

2. ఇక్కడ సదఖాత్ అంటే జకాత్ అని అర్థం. ఎనిమిది (8) రకాల వారు వీటికి హక్కుదారులు: 1) ఫుఖరాకు; 2) మసాకీన్‌లకు; 3) జకాత్ ప్రోగుచేయటానికి నియుక్తులైన వారికి; 4) ఎవరి హృదయాలను ఇస్లాం వైపునకు ఆకర్షించవలసిఉందో వారికి; 5) ముస్లిం బానిసల విముక్తికి; 6) ఋణగ్రస్తులైన వారికి; 7) అల్లాహ్ మార్గంలో మరియు 8) బాటసారులకు - వారు పేదవారు కాకున్నా - ప్రయాణంలో ఉన్నప్పుడు లేమికి గురిఅయితే వారికి ఇవ్వాలి.

3. ఫఖీరున్: అంటే ఏమీ ఆదాయం లేనందుకు తన నిత్యావసరాలకు ఇతరులపై ఆధారపడి ఉండేవాడు. ఇట్టివారు విధిలేక యాచించవచ్చు.
మిస్కీనున్: కొంత ఆదాయం గలవాడు కాని అది అతని నిత్యావసరాలకు సరిపోదు. అతడు ఇతరులతో యాచించుటకు వెనుకంజవేస్తాడు. తన స్వాభిమానంలో ఉంటాడు. ఇట్టివాడికి వాడి లక్షణాలు చూసి ఇవ్వాలి. (సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం).

www.Quranpdf.blogspot.in

وَمِنْهُمُ الَّذِيْنَ يُؤْذُوْنَ النَّبِيَّ وَيَقُوْلُوْنَ هُوَ اُذُنٌ ؕ قُلْ اُذُنُ خَيْرٍ لَّكُمْ يُؤْمِنُ بِاللّٰهِ وَيُؤْمِنُ لِلْمُؤْمِنِيْنَ وَرَحْمَةٌ لِّلَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ ؕ وَالَّذِيْنَ يُؤْذُوْنَ رَسُوْلَ اللّٰهِ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٦١﴾

61. మరియు వారిలో కొందరు ప్రవక్తను తమ మాటలతో బాధ కలిగించే వారున్నారు. వారంటారు: "ఇతను (చెప్పుడుమాటలు) వినేవాడు."[1] ఇలా అను: "అతను వినేది మీ మేలుకే! అతను అల్లాహ్‌ను విశ్వసిస్తాడు మరియు విశ్వాసులను నమ్ముతాడు మరియు మీలో విశ్వసించిన వారికి అతను కారుణ్యమూర్తి." మరియు అల్లాహ్ సందేశహరునికి బాధ కలిగించే వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

يَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ لِيُرْضُوْكُمْ ۚ وَاللّٰهُ وَرَسُوْلُهٗۤ اَحَقُّ اَنْ يُّرْضُوْهُ اِنْ كَانُوْا مُؤْمِنِيْنَ ﴿٦٢﴾

62. (ఓ విశ్వాసులారా!) మిమ్మల్ని సంతోషపెట్టటానికి వారు మీ ముందు అల్లాహ్‌పై ప్రమాణాలు చేస్తున్నారు. వాస్తవానికి వారు విశ్వాసులే అయితే, అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను సంతోషపెట్టటమే వారి బాధ్యత.[2]

اَلَمْ يَعْلَمُوْۤا اَنَّهٗ مَنْ يُّحَادِدِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَاَنَّ لَهٗ نَارَ جَهَنَّمَ خَالِدًا فِيْهَا ؕ ذٰلِكَ الْخِزْيُ الْعَظِيْمُ ﴿٦٣﴾

63. ఏమీ? అల్లాహ్‌ను మరియు ఆయన సందేశహరుణ్ణి విరోధించేవానికి, నిశ్చయంగా! భగభగ మండే నరకాగ్ని శిక్ష ఉందనీ, అదే అతని శాశ్వత నివాసమనీ, వారికి తెలియదా? ఇది ఎంత గొప్ప అవమానం!

يَحْذَرُ الْمُنٰفِقُوْنَ اَنْ تُنَزَّلَ عَلَيْهِمْ سُوْرَةٌ تُنَبِّئُهُمْ بِمَا فِيْ قُلُوْبِهِمْ ؕ قُلِ اسْتَهْزِءُوْا ۚ اِنَّ اللّٰهَ مُخْرِجٌ مَّا تَحْذَرُوْنَ ﴿٦٤﴾

64. తమ హృదయాలలో ఉన్న (రహస్యాలను) స్పష్టంగా తెలియజేసేటటు వంటి సూరహ్ వారికి విరుద్ధంగా అవతరింపజేయబడుతుందేమోనని, ఈ కపటవిశ్వాసులు భయపడుతున్నారు. వారితో అను: "మీరు ఎగతాళి చెయ్యండి, మీరు (బయటపడుతుందని) భయపడుతున్న విషయాన్ని, అల్లాహ్ తప్పక బయటపెడ్తాడు."

وَلَئِنْ سَاَلْتَهُمْ لَيَقُوْلُنَّ اِنَّمَا كُنَّا نَخُوْضُ

65. నీవు వారిని అడిగితే వారు తప్పక: "మేము కేవలం కాలక్షేపానికి మరియు పరిహాసానికి

---

1. చూడండి, 9:74.

2. చూడండి, 4:80 మరియు 3:31.

www.Quranpdf.blogspot.in

وَنَلْعَبُ ۚ قُلْ أَبِاللَّهِ وَآيَاتِهِ وَرَسُولِهِ كُنتُمْ
تَسْتَهْزِئُونَ ﴿٦٥﴾

మాత్రమే ఇలా మాట్లాడుతున్నాము.'' అని సమాధానమిస్తారు. వారితో అను: ''ఏమీ మీరు అల్లాహ్‌తో మరియు ఆయన సూచన (ఆయాత్)లతో మరియు ఆయన ప్రవక్తతో వేళాకోళం చేస్తున్నారా?

لَا تَعْتَذِرُوا قَدْ كَفَرْتُم بَعْدَ إِيمَانِكُمْ ۚ إِن نَّعْفُ
عَن طَائِفَةٍ مِّنكُمْ نُعَذِّبْ طَائِفَةً
بِأَنَّهُمْ كَانُوا مُجْرِمِينَ ﴿٦٦﴾

66. ''ఇక మీరు సాకులు చెప్పకండి, వాస్తవానికి మీరు విశ్వసించిన తరువాత సత్యాన్ని తిరస్కరించారు.'' మీలో కొందరిని మేము క్షమించినా ఇతరులను తప్పకుండా శిక్షిస్తాము, ఎందుకంటే వాస్తవానికి వారు అపరాధులు.[1]

الْمُنَافِقُونَ وَالْمُنَافِقَاتُ بَعْضُهُم مِّن بَعْضٍ ۚ
يَأْمُرُونَ بِالْمُنكَرِ وَيَنْهَوْنَ عَنِ الْمَعْرُوفِ
وَيَقْبِضُونَ أَيْدِيَهُمْ ۚ نَسُوا اللَّهَ فَنَسِيَهُمْ ۗ إِنَّ
الْمُنَافِقِينَ هُمُ الْفَاسِقُونَ ﴿٦٧﴾

67. కపట విశ్వాసులైన పురుషులు మరియు కపటవిశ్వాసులైన స్త్రీలు అందరూ ఒకే కోవకు చెందినవారు! వారు అధర్మాన్ని ఆదేశిస్తారు. మరియు ధర్మాన్ని నిషేధిస్తారు.[2] మరియు తమ చేతులను (మేలునుండి) ఆపుకుంటారు. వారు అల్లాహ్‌ను మరచిపోయారు, కావున ఆయన కూడా వారిని మరచిపోయాడు.[3] నిశ్చయంగా, ఈ కపటవిశ్వాసులే అవిధేయులు (ఫాసిఖూన్).

وَعَدَ اللَّهُ الْمُنَافِقِينَ وَالْمُنَافِقَاتِ وَالْكُفَّارَ نَارَ
جَهَنَّمَ خَالِدِينَ فِيهَا ۚ هِيَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ
اللَّهُ ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ﴿٦٨﴾

68. మరియు కపటవిశ్వాసులైన పురుషులకు మరియు కపటవిశ్వాసులైన స్త్రీలకు మరియు సత్యతిరస్కారులకు, అల్లాహ్ నరకాగ్ని వాగ్దానం చేశాడు. వారందులో శాశ్వతంగా ఉంటారు. అదే వారికి తగినది. మరియు అల్లాహ్ వారిని శపించాడు (బహిష్కరించాడు). మరియు వారికి ఎడతెగని శిక్ష ఉంటుంది.

كَالَّذِينَ مِن قَبْلِكُمْ كَانُوا أَشَدَّ مِنكُمْ قُوَّةً

69. (మీరు కూడా) గతించిన మీ పూర్వీకుల వంటివారు. వారు మీకంటే ఎక్కువ బలవంతులు,

---

1. చూడండి, 4:98.

2. చూడండి, 3:104, 110, 114; 9:71, 112 మరియు 22:41.

3. చూడండి, 45:34.

www.Quranpdf.blogspot.in

وَأَكْثَرَ أَمْوَالًا وَأَوْلَادًا فَاسْتَمْتَعُوا بِخَلَاقِهِمْ
فَاسْتَمْتَعْتُمْ بِخَلَاقِكُمْ كَمَا اسْتَمْتَعَ الَّذِينَ
مِنْ قَبْلِكُمْ بِخَلَاقِهِمْ وَخُضْتُمْ كَالَّذِي
خَاضُوا أُولَٰئِكَ حَبِطَتْ أَعْمَالُهُمْ فِي الدُّنْيَا
وَالْآخِرَةِ وَأُولَٰئِكَ هُمُ الْخَاسِرُونَ ٦٩

ధనవంతులు మరియు అధిక సంతానం గలవారు. వారు తమ భాగపు ఐహిక సుఖాలను అనుభవించారు. మీరు కూడా మీ పూర్వీకులు అనుభవించినట్లు మీ భాగపు ఐహికసుఖాలను అనుభవించారు. వారు పడినటువంటి వ్యర్థ వాదోపవాదాలలో మీరు కూడా పడ్డారు. ఇలాంటి వారి కర్మలు ఇహలోకంలోనూ మరియు పరలోకం లోనూ వ్యర్థమవుతాయి. మరియు ఇలాంటి వారు! వీరే నష్టానికి గురిఅయ్యే వారు.

أَلَمْ يَأْتِهِمْ نَبَأُ الَّذِينَ مِنْ قَبْلِهِمْ قَوْمِ نُوحٍ
وَعَادٍ وَثَمُودَ وَقَوْمِ إِبْرَاهِيمَ وَأَصْحَابِ
مَدْيَنَ وَالْمُؤْتَفِكَاتِ أَتَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنَاتِ
فَمَا كَانَ اللَّهُ لِيَظْلِمَهُمْ وَلَٰكِنْ كَانُوا أَنْفُسَهُمْ
يَظْلِمُونَ ٧٠

70. ఏమీ? వారి పూర్వీకుల గాథ వారికి అందలేదా? నూ'హ్ జాతివారి, 'ఆద్, స'మూద్,[1] ఇబ్రాహీమ్ జాతివారి,[2] మద్‌యన్ (షు'ఐబ్) ప్రజల[3] మరియు తలక్రిందులు చేయబడిన పట్టణాల (లూ'త్) వారి (గాథలు అందలేదా)?[4] వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన (సూచనలు) తీసుకొనివచ్చారు. అల్లాహ్ వారికి అన్యాయం చేయదలచుకోలేదు కాని, వారే తమకు తాము అన్యాయం చేసుకుంటూ ఉన్నారు.

وَالْمُؤْمِنُونَ وَالْمُؤْمِنَاتُ بَعْضُهُمْ أَوْلِيَاءُ
بَعْضٍ يَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ
الْمُنْكَرِ وَيُقِيمُونَ الصَّلَاةَ وَيُؤْتُونَ الزَّكَاةَ
وَيُطِيعُونَ اللَّهَ وَرَسُولَهُ أُولَٰئِكَ سَيَرْحَمُهُمُ
اللَّهُ إِنَّ اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ٧١

71. మరియు విశ్వాసులైన పురుషులు మరియు విశ్వాసులైన స్త్రీలు ఒకరికొకరు స్నేహితులు. వారు ధర్మాన్ని ఆదేశిస్తారు (బోధిస్తారు) మరియు అధర్మం నుండి నిషేధిస్తారు (వారిస్తారు) మరియు నమా'జ్‌ను స్థాపిస్తారు మరియు విధిదానం ('జకాత్) చెల్లిస్తారు మరియు అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. ఇలాంటి వారినే అల్లాహ్ కరుణిస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

---

1. నూ'హ్, హూద్ మరియు 'సాలి'హ్ ('అలైహిమ్ స.)ల గాథల కొరకు చూడండి, 7:59-79.

2. ఇబ్రాహీమ్ ('అ.స.) జాతివారు, బాబిలోనియనులు.1100 సంవత్సరాలు క్రీస్తు శకానికి ముందు వారు అస్సీరియన్‌ల ద్వారా అపజయం పొంది నాశనం చేయబడ్డారు.

3. మద్‌యన్ ప్రజలగాథలకు చూడండి, 7:85-93.

4. సోదోమ్ మరియు గొమొర్రాహ్‌లు, లూ'త్ ('అ.స.) ప్రజల నగరాలు. చూడండి, 7:80-84, 11:69-83.

www.Quranpdf.blogspot.in

72. మరియు అల్లాహ్ విశ్వాసులైన పురుషులకు మరియు విశ్వాసులైన స్త్రీలకు క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాల వాగ్దానం చేశాడు. అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు. మరియు శాశ్వతమైన సుఖాలున్న ఆ స్వర్గ వనాలలో, వారి కొరకు పరిశుద్ధ నివాసాలు ఉంటాయి.[1] వాటన్నిటి కంటే మించింది వారికి లభించే అల్లాహ్ ప్రసన్నత. అదే ఆ గొప్ప సాఫల్యం (విజయం).	وَعَدَ اللّٰهُ الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَمَسٰكِنَ طَيِّبَةً فِيْ جَنّٰتِ عَدْنٍ ۗ وَرِضْوَانٌ مِّنَ اللّٰهِ اَكْبَرُ ۗ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿٧٢﴾
73. ఓ ప్రవక్తా! సత్యతిరస్కారులతో మరియు కపటవిశ్వాసులతో పోరాడు మరియు వారి పట్ల కఠినంగా వ్యవహరించు. మరియు వారి ఆశ్రయం నరకమే. మరియు అది అతిచెడ్డ గమ్యస్థానం.	يٰۤاَيُّهَا النَّبِيُّ جَاهِدِ الْكُفَّارَ وَالْمُنٰفِقِيْنَ وَاغْلُظْ عَلَيْهِمْ ۗ وَمَاْوٰىهُمْ جَهَنَّمُ ۗ وَبِئْسَ الْمَصِيْرُ ﴿٧٣﴾
74. ''మేము ఏమీ (చెడు మాట) అనలేదు!'' అని వారు అల్లాహ్‌పై ప్రమాణంచేసి అంటున్నారు. కాని వాస్తవానికి వారు సత్యతిరస్కారపు మాట అన్నారు. మరియు ఇస్లాంను స్వీకరించిన తరువాత దానిని తిరస్కరించారు. మరియు వారికి అసాధ్యమైన దానిని చేయదలచుకున్నారు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త, (అల్లాహ్) అనుగ్రహంతో వారిని సంపన్నులుగా చేశారనే కదా! వారు ఈ విధంగా ప్రతీకారం చేస్తున్నారు. ఇప్పుడైనా వారు పశ్చాత్తాపపడితే అది వారికే మేలు. మరియు వారు మరలిపోతే, అల్లాహ్ వారికి ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ, బాధాకరమైన శిక్షవిధిస్తాడు. మరియు భూమిలో వారికి ఏ రక్షకుడు గానీ సహాయకుడు గానీ ఉండడు.(7/8)	يَحْلِفُوْنَ بِاللّٰهِ مَا قَالُوْا ۗ وَلَقَدْ قَالُوْا كَلِمَةَ الْكُفْرِ وَكَفَرُوْا بَعْدَ اِسْلَامِهِمْ وَهَمُّوْا بِمَا لَمْ يَنَالُوْا ۚ وَمَا نَقَمُوْۤا اِلَّاۤ اَنْ اَغْنٰىهُمُ اللّٰهُ وَرَسُوْلُهٗ مِنْ فَضْلِهٖ ۚ فَاِنْ يَّتُوْبُوْا يَكُ خَيْرًا لَّهُمْ ۚ وَاِنْ يَّتَوَلَّوْا يُعَذِّبْهُمُ اللّٰهُ عَذَابًا اَلِيْمًا فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ وَمَا لَهُمْ فِي الْاَرْضِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿٧٤﴾
75. * మరియు వారిలో(కొందరు) ఈ విధంగా అల్లాహ్‌పై ప్రమాణం చేసేవారు కూడా	وَمِنْهُمْ مَّنْ عٰهَدَ اللّٰهَ لَئِنْ اٰتٰىنَا مِنْ فَضْلِهٖ

---

1. చూడండి, 38:50. 'అద్న్: అవతరణ ప్రకారం ఈ శబ్దం మొట్టమొదట పై ఆయత్‌లో వచ్చింది. 'అద్న్, అంటే శాశ్వతమైన అని అర్థం.

www.Quranpdf.blogspot.in

لَنَصَّدَّقَنَّ وَلَنَكُوْنَنَّ مِنَ الصّٰلِحِيْنَ ۝٧٥

ఉన్నారు: "ఆయన (అల్లాహ్) తన అనుగ్రహంతో మాకేమి ప్రసాదించినా మేము తప్పక దానం చేస్తాము మరియు సద్వర్తనులమై ఉంటాము."

فَلَمَّآ اٰتٰىهُمْ مِّنْ فَضْلِهٖ بَخِلُوْا بِهٖ وَتَوَلَّوْا وَّهُمْ
مُّعْرِضُوْنَ ۝٧٦

76. కాని అల్లాహ్ తన అనుగ్రహం వల్ల వారికి (ధనం) ప్రసాదించినప్పుడు, వారు పిసినారితనం ప్రదర్శించి, తమ (వాగ్దానం) నుండి విముఖులై మరలిపోతారు.

فَاَعْقَبَهُمْ نِفَاقًا فِيْ قُلُوْبِهِمْ اِلٰى يَوْمِ يَلْقَوْنَهٗ
بِمَآ اَخْلَفُوا اللّٰهَ مَا وَعَدُوْهُ وَبِمَا كَانُوْا
يَكْذِبُوْنَ ۝٧٧

77. ఆ పిదప వారు అల్లాహ్‌తో చేసిన వాగ్దానం పూర్తిచేయనందుకు, అసత్యం పలికినందుకు, ఆయన్ను కలుసుకునే (పునరుత్థాన) దినంవరకు, ఆయన వారి హృదయాలలో కాపట్యం నాటుకునేటట్లు చేశాడు.

اَلَمْ يَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَعْلَمُ سِرَّهُمْ
وَنَجْوٰىهُمْ وَاَنَّ اللّٰهَ عَلَّامُ الْغُيُوْبِ ۝٧٨

78. ఏమీ? వారి గుప్త రహస్యాలు మరియు వారి రహస్య సమాలోచనలు, అల్లాహ్‌కు తెలుసని వారికి తెలియదా? మరియు నిశ్చయంగా, అల్లాహ్ అగోచర విషయాలన్నీ తెలిసివున్నవాడు.

اَلَّذِيْنَ يَلْمِزُوْنَ الْمُطَّوِّعِيْنَ مِنَ الْمُؤْمِنِيْنَ
فِي الصَّدَقٰتِ وَالَّذِيْنَ لَا يَجِدُوْنَ اِلَّا
جُهْدَهُمْ فَيَسْخَرُوْنَ مِنْهُمْ ۭ سَخِرَ اللّٰهُ
مِنْهُمْ ۡ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝٧٩

79. మనస్ఫూర్తిగా సంతోషంతో (అల్లాహ్ మార్గంలో) దానంచేసే విశ్వాసులను నిందించే వారినీ మరియు తమశ్రమ తప్ప మరేమి ఇవ్వటానికి లేనివారిని ఎగతాళి చేసేవారినీ, అల్లాహ్ ఎగతాళికి గురి చేస్తాడు. మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

اِسْتَغْفِرْ لَهُمْ اَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ ۭ اِنْ تَسْتَغْفِرْ لَهُمْ
سَبْعِيْنَ مَرَّةً فَلَنْ يَّغْفِرَ اللّٰهُ لَهُمْ ۭ ذٰلِكَ بِاَنَّهُمْ
كَفَرُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ ۭ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ
الْفٰسِقِيْنَ ۝٨٠

80. (ఓ ప్రవక్తా!) నీవు వారి (కపట విశ్వాసుల) క్షమాపణకొరకు వేడుకున్నా, లేదా వారి క్షమాపణకొరకు వేడుకోక పోయినా ఒక్కటే - ఇంకా నీవు డెబ్భైసార్లు వారి క్షమాపణ కొరకు వేడుకున్నా - అల్లాహ్ వారిని క్షమించడు.[1] ఎందుకంటే వాస్తవానికి వారు

1. దైవ ప్రవక్త ముహమ్మద్ ('స'అస) తన శత్రువులను క్షమించమని అల్లాహ్ (సు.తా.)ను ప్రార్థించినట్లు బు'ఖారీ, ముస్లిం మరియు ఇతరుల 'స'హీహ్ 'హదీస్'లద్వారా తెలుస్తుంది.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను తిరస్కరించారు. మరియు అల్లాహ్ అవిధేయులైన ప్రజలకు సన్మార్గం చూపడు.[1]

81. (తబూక్ దండయాత్రకు పోకుండా) వెనుక ఆగిపోయిన వారు, తాము అల్లాహ్ సందేశహరుని వెంట వెళ్ళటాన్ని నిరోధించి (తమఇండ్లలో) కూర్చుండినందుకు సంతోష పడ్డారు. మరియు వారు తమ ధన సంపత్తులతో మరియు తమప్రాణాలతో అల్లాహ్ మార్గంలో పోరాడటాన్ని అసహ్యించుకున్నారు. మరియు వారు ఇతరులతో: "ఈ తీవ్రమైనవేడిలో వెళ్ళకండి!" అని అన్నారు. వారితో అను: "భగభగ మండే నరకాగ్ని దీనికంటే ఎక్కువ వేడిగా ఉంటుంది." అది వారు అర్థంచేసుకుంటే ఎంత బాగుండేది!

فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ رَسُوْلِ اللّٰهِ وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَالُوْا لَا تَنْفِرُوْا فِي الْحَرِّ ؕ قُلْ نَارُ جَهَنَّمَ اَشَدُّ حَرًّا ؕ لَوْ كَانُوْا يَفْقَهُوْنَ ۝٨١

82. కావున ఇప్పుడు వారిని కొంత నవ్వ నివ్వు మరియు వారి కర్మలకు ప్రతి ఫలంగా (మున్ముందు) వారికి ఎంతో ఏడ్వ వలసి ఉంది.

فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝٨٢

83. కావున (ఓ ప్రవక్తా!) ఒకవేళ అల్లాహ్ నిన్ను తిరిగి వారిలో (కపటవిశ్వాసులలో) ఒక వర్గం వారి వద్దకు తీసుకొనిపోతే! మరియు వారు నిన్ను (మరొక దండయాత్రకు) పోవటానికి అనుమతి అడిగితే! వారితో అను: "మీరు నాతో ఏ మాత్రం బయలుదేరవద్దు! మరియు నా పక్షమున శత్రువులతో పోరాడనూ వద్దు! వాస్తవానికి మీరు మొదట కూర్చొని ఉండటానికి ఇష్టపడ్డారు, కాబట్టి మీరు వెనుక ఉండిపోయిన వారితో (ఇండ్లలోనే) కూర్చొని ఉండండి."

فَاِنْ رَّجَعَكَ اللّٰهُ اِلٰى طَآئِفَةٍ مِّنْهُمْ فَاسْتَاْذَنُوْكَ لِلْخُرُوْجِ فَقُلْ لَّنْ تَخْرُجُوْا مَعِيَ اَبَدًا وَّلَنْ تُقَاتِلُوْا مَعِيَ عَدُوًّا ؕ اِنَّكُمْ رَضِيْتُمْ بِالْقُعُوْدِ اَوَّلَ مَرَّةٍ فَاقْعُدُوْا مَعَ الْخٰلِفِيْنَ ۝٨٣

84. మరియు వారిలో (కపటవిశ్వాసులలో) ఎవరైనా మరణిస్తే, అతడి నమా'జే జనా'జహ్

وَلَا تُصَلِّ عَلٰٓى اَحَدٍ مِّنْهُمْ مَّاتَ اَبَدًا وَّلَا تَقُمْ

---

1. చూడండి, 76:3.

www.Quranpdf.blogspot.in

عَلَىٰ قَبْرِهِۦٓ ۖ إِنَّهُمْ كَفَرُوا۟ بِٱللَّهِ وَرَسُولِهِۦ وَمَاتُوا۟ وَهُمْ فَٰسِقُونَ ﴿٨٤﴾

కూడా నీవు ఏ మాత్రం చేయకు మరియు అతని గోరీవద్ద కూడా నిలబడకు.[1] నిశ్చయంగా, వారు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను తిరస్కరించారు. మరియు వారు అవిధేయులు (ఫాసిఖూన్)గా ఉన్న స్థితిలోనే మరణించారు.

وَلَا تُعْجِبْكَ أَمْوَٰلُهُمْ وَأَوْلَٰدُهُمْ ۚ إِنَّمَا يُرِيدُ ٱللَّهُ أَن يُعَذِّبَهُم بِهَا فِى ٱلدُّنْيَا وَتَزْهَقَ أَنفُسُهُمْ وَهُمْ كَٰفِرُونَ ﴿٨٥﴾

85. మరియు వారి సిరిసంపదలు మరియు వారి సంతానం నిన్ను ఆశ్చర్యానికి గురిచేయ నివ్వకూడదు. నిశ్చయంగా, అల్లాహ్! వాటితో ఈ ప్రపంచంలో వారిని శిక్షించాలనీ మరియు వారు సత్యతిరస్కారులుగా ఉన్న స్థితిలోనే వారి ప్రాణాలను కోల్పోవాలనీ సంకల్పించాడు.[2]

وَإِذَآ أُنزِلَتْ سُورَةٌ أَنْ ءَامِنُوا۟ بِٱللَّهِ وَجَٰهِدُوا۟ مَعَ رَسُولِهِ ٱسْتَـْٔذَنَكَ أُو۟لُوا۟ ٱلطَّوْلِ مِنْهُمْ وَقَالُوا۟ ذَرْنَا نَكُن مَّعَ ٱلْقَٰعِدِينَ ﴿٨٦﴾

86. మరియు: "అల్లాహ్‌ను విశ్వసించండి. మరియు ఆయన ప్రవక్తతో కలసి (అల్లాహ్ మార్గంలో) పోరాడండి!" అని సూరహ్ అవతరింపజేయబడినపుడు,[3] వారిలోని ధనవంతులు నీతో: "వెనుక ఉండే వారితో కూర్చోవటానికి మమ్మల్ని విడిచిపెట్టు." అని అనుమతి కోరారు.

رَضُوا۟ بِأَن يَكُونُوا۟ مَعَ ٱلْخَوَالِفِ وَطُبِعَ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَفْقَهُونَ ﴿٨٧﴾

87. వారు, వెనక ఉండిపోయే వారితో ఉండటానికి ఇష్టపడ్డారు. వారి హృదయాల మీద ముద్ర వేయబడివుంది, కావున వారు అర్థం చేసుకోలేరు.[4]

---

1. ఈ ఆయత్ కపట విశ్వాసుల నాయకుడు 'అబ్దుల్లాహ్ బిన్-ఉబైను గురించి అవతరింపజేయ బడింది. కాని ఈ ఆజ్ఞ కపటవిశ్వాసులందరికీ వర్తిస్తుంది. 'అబ్దుల్లాహ్ బిన్-ఉబై మరణించినపుడు అతని కుమారుడు 'అబ్దుల్లాహ్ (ర'ది.'అ.) దైవప్రవక్త ('స'అస) దగ్గరికి వచ్చి, అతని ('స'అస) అంగీని, తన తండ్రికి కఫన్‌గా తొడిగించటానికి అడుగుతారు మరియు అతని ('స'అస)తో, తన తండ్రి సమా'జే జనా'జహ్ చేయమని కూడా కోరుతారు. దైవప్రవక్త ('స'అస) తన అంగీని, ఇస్తారు. 'ఉమర్ (ర'ది.'అ.) ఆపినా, వినకుండా సమా'జే జనా'జహ్‌కూడా చేస్తారు. ఆ తరువాత ఈ ఆయత్ అవతరింపజేయబడింది. ('స'హీ'హ్ బు'ఖారీ, తఫ్సీర్ సూరహ్ అత్-తౌబహ్ మరియు 'స'హీ'హ్ ముస్లిం, కితాబ్ సిఫాత్ అల్-మునాఫిఖీన్ వ అ'హ్కామహుమ్). ఇక్కడ మరొక విషయం విశదమయ్యే దేమిటంటే: ఎవడైతే నిజమైన విశ్వాసుడు కాడో అతని మోక్షం కొరకు ఎంత పెద్దవారు ప్రార్థన చేసినా అది అంగీకరించబడదు.

2. చూడండి, 9:55, 3:178 మరియు 8:28; ఈ ఆయత్ దాదాపు 9:55 మాదిరిగానే ఉంది.

3. చూడండి, 47:20.

4. చూడండి, 7:100-101.

88. కాని, ప్రవక్త మరియు అతనితో పాటు విశ్వసించిన వారు తమ సిరిసంపదలతో మరియు తమ ప్రాణాలతో (అల్లాహ్ మార్గంలో) పోరాడారు. మరియు అలాంటి వారికి అన్ని మేళ్ళూ ఉన్నాయి. మరియు అలాంటి వారే సాఫల్యం పొందేవారు.

لٰكِنِ الرَّسُوْلُ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ جٰهَدُوْا
بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ؕ وَاُولٰٓئِكَ لَهُمُ الْخَيْرٰتُ ؗ
وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿۸۸﴾

89. అల్లాహ్ వారికొరకు క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలు సిద్ధంచేసి ఉంచాడు, వారందులో శాశ్వతంగా ఉంటారు. అదే గొప్ప విజయం.

اَعَدَّ اللّٰهُ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَا ؕ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿۸۹﴾

90. మరియు సాకులు చెప్పే ఎడారి వాసులు (బద్దూలు)[1] కూడా వచ్చి వెనుక ఉండిపోవటానికి అనుమతి అడిగారు. మరియు ఈ విధంగా అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు అబద్ధాలు చెప్పినవారు కూర్చుండిపోయారు. త్వరలో సత్యతిరస్కారులకు బాధాకరమైన శిక్ష ఉండగలదు.

وَجَآءَ الْمُعَذِّرُوْنَ مِنَ الْاَعْرَابِ لِيُؤْذَنَ لَهُمْ
وَقَعَدَ الَّذِيْنَ كَذَبُوا اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ سَيُصِيْبُ
الَّذِيْنَ كَفَرُوْا مِنْهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿۹۰﴾

91. బలహీనులు మరియు వ్యాధిగ్రస్తులు మరియు ప్రయాణపుఖర్చులు లేనివారు, ఒకవేళ అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు వాస్తవానికి విశ్వాసపాత్రులై ఉంటే వారిపై (జిహాద్‌కు వెళ్ళకుంటే)ఎలాంటి నిందలేదు. సజ్జనులపై కూడా ఎలాంటి నిందలేదు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لَيْسَ عَلَى الضُّعَفَآءِ وَلَا عَلَى الْمَرْضٰى وَلَا عَلَى
الَّذِيْنَ لَا يَجِدُوْنَ مَا يُنْفِقُوْنَ حَرَجٌ اِذَا نَصَحُوْا
لِلّٰهِ وَرَسُوْلِهٖ ؕ مَا عَلَى الْمُحْسِنِيْنَ مِنْ سَبِيْلٍ ؕ
وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۹۱﴾

92. మరియు ఎవరైతే నీవద్దకు వచ్చి వాహనాలు కోరినప్పుడు నీవు వారితో: "నా దగ్గర మీకివ్వటానికి ఏ వాహనం లేదు." అని పలికినప్పుడు, ఖర్చు చేయటానికి తమ దగ్గర ఏమీ లేదు కదా అనే చింతతో కన్నీరు కార్చుతూ

وَّلَا عَلَى الَّذِيْنَ اِذَا مَاۤ اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ
لَاۤ اَجِدُ مَاۤ اَحْمِلُكُمْ عَلَيْهِ ۪ تَوَلَّوْا وَّاَعْيُنُهُمْ
تَفِيْضُ مِنَ الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا مَا
يُنْفِقُوْنَ ﴿۹۲﴾

---

1. అల్-అ'అరాబు అంటే, ఎడారి వాసు(బద్దూ)లు. ఈ పదానికి ఇంకా చూడండి, 9:97, 98, 99, 101,120, 33:20, 48:11,16 మరియు 49:14.

www.Quranpdf.blogspot.in

తిరిగిపోయారో, అలాంటి వారిపై కూడా ఎలాంటి నిందలేదు.

إِنَّمَا السَّبِيلُ عَلَى الَّذِينَ يَسْتَأْذِنُونَكَ وَهُمْ أَغْنِيَاءُ ۚ رَضُوا بِأَن يَكُونُوا مَعَ الْخَوَالِفِ وَطَبَعَ اللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَعْلَمُونَ ﴿٩٣﴾

93. (*) కాని వాస్తవానికి ధనవంతులై కూడా, వెనుక కూర్చున్నవారితో ఉండటానికి ఇష్టపడి, నిన్ను అనుమతి అడిగేవారిపై తప్పక నిందగలదు. అల్లాహ్ వారి హృదయాల మీద ముద్ర వేసిఉన్నాడు, కావున (తాము పోగొట్టు కొనేదేమిటో) వారికి తెలియదు.[1]

يَعْتَذِرُونَ إِلَيْكُمْ إِذَا رَجَعْتُمْ إِلَيْهِمْ ۚ قُل لَّا تَعْتَذِرُوا لَن نُّؤْمِنَ لَكُمْ قَدْ نَبَّأَنَا اللَّهُ مِنْ أَخْبَارِكُمْ ۚ وَسَيَرَى اللَّهُ عَمَلَكُمْ وَرَسُولُهُ ثُمَّ تُرَدُّونَ إِلَىٰ عَالِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٩٤﴾

94. మీరు (తబూక్ దండయాత్ర నుండి) మరలి వారి వద్దకు వచ్చిన తరువాత కూడా వారు (కపటవిశ్వాసులు) మీతో తమ సాకులు చెబుతున్నారు. వారితో అను: "మీరు సాకులు చెప్పకండి, మేము మీ మాటలను నమ్మము. అల్లాహ్ మాకు మీ వృత్తాంతం తెలిపివున్నాడు. మరియు అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు మీ ప్రవర్తనను కనిపెట్టగలరు, తరువాత మీరు అగోచర మరియు గోచర విషయాలు ఎరుగునట్టి ఆయన (అల్లాహ్) వైపునకు మరలింపబడతారు, అప్పుడాయన మీరు చేస్తూఉన్న వాటిని గురించి మీకు తెలుపుతాడు."

سَيَحْلِفُونَ بِاللَّهِ لَكُمْ إِذَا انقَلَبْتُمْ إِلَيْهِمْ لِتُعْرِضُوا عَنْهُمْ ۖ فَأَعْرِضُوا عَنْهُمْ ۖ إِنَّهُمْ رِجْسٌ ۖ وَمَأْوَاهُمْ جَهَنَّمُ جَزَاءً بِمَا كَانُوا يَكْسِبُونَ ﴿٩٥﴾

95. (ఓ విశ్వాసులారా!) మీరు వారి వద్దకు మరలి వచ్చిన తరువాత వారిని వదలి పెట్టాలని (మీరు వారిపై చర్య తీసుకోగూడదని), వారు మీ ముందు అల్లాహ్ పేరుతో ప్రమాణాలు చేస్తారు. కావున మీరు వారి నుండి విముఖులు కండి. నిశ్చయంగా, వారు అశుచులు (మాలిన్యం వంటి వారు). వారి నివాసం నరకమే. అదే వారు ఆర్జించిన దాని ఫలితం.

يَحْلِفُونَ لَكُمْ لِتَرْضَوْا عَنْهُمْ ۖ فَإِن تَرْضَوْا عَنْهُمْ

96. మీరు వారితో రాజీపడాలని, వారు (కపట విశ్వాసులు) మీ ముందు ప్రమాణాలు

---

1. వీరు ఆయత్ 86,87లలో పేర్కొనబడ్డ కపటవిశ్వాసులు.

www.Quranpdf.blogspot.in

فَإِنَّ اللّٰهَ لَا يَرْضٰى عَنِ الْقَوْمِ الْفٰسِقِيْنَ ﴿٩٦﴾

చేస్తున్నారు. ఒకవేళ మీరు వారితో రాజీపడినా, నిశ్చయంగా, అల్లాహ్ అవిధేయులు (ఫాసిఖీన్) అయిన ప్రజలతో రాజీపడడు.[1]

اَلْاَعْرَابُ اَشَدُّ كُفْرًا وَّنِفَاقًا وَّاَجْدَرُ اَلَّا يَعْلَمُوْا حُدُوْدَ مَآ اَنْزَلَ اللّٰهُ عَلٰى رَسُوْلِهٖ ۗ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿٩٧﴾

97. ఎడారివాసు (బద్దూ)లు సత్య తిరస్కార మరియు కపటవిశ్వాస విషయాలలో అతి కఠినులు. వారు అల్లాహ్ తన ప్రవక్తపై అవతరింపజేసిన (ధర్మ) నియమాలు అర్థం చేసుకునే యోగ్యత లేనివారు.[2] మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَمِنَ الْاَعْرَابِ مَنْ يَّتَّخِذُ مَا يُنْفِقُ مَغْرَمًا وَّيَتَرَبَّصُ بِكُمُ الدَّوَآئِرَ ۗ عَلَيْهِمْ دَآئِرَةُ السَّوْءِ ۗ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿٩٨﴾

98. మరియు ఎడారివాసు (బద్దూ)లలో కొందరు తాము (అల్లాహ్ మార్గంలో) ఖర్చుచేసిన దానిని దండుగగా భావించేవారున్నారు. (ఓ విశ్వాసులారా!) మీరు ఆపదలలో చిక్కుకోవాలని వారు ఎదురుచూస్తున్నారు. (కాని) వారినే ఆపద చుట్టుకుంటుంది. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.[3]

وَمِنَ الْاَعْرَابِ مَنْ يُّؤْمِنُ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَيَتَّخِذُ مَا يُنْفِقُ قُرُبٰتٍ عِنْدَ اللّٰهِ وَصَلَوٰتِ الرَّسُوْلِ ۗ اَلَآ اِنَّهَا قُرْبَةٌ لَّهُمْ ۗ سَيُدْخِلُهُمُ اللّٰهُ فِيْ رَحْمَتِهٖ ۗ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٩٩﴾

99. మరియు ఎడారివాసు (బద్దూ)లలో కొందరు అల్లాహ్‌ను అంతిమదినాన్ని విశ్వసించే వారు ఉన్నారు.[4] వారు తాము (అల్లాహ్ మార్గంలో) ఖర్చుచేసేది, తమకు అల్లాహ్ సాన్నిధ్యాన్ని మరియు ప్రవక్త ప్రార్థనలను చేకూర్చటానికి సాధనంగా చేసుకుంటున్నారు. వాస్తవానికి అది వారికి తప్పక సాన్నిధ్యాన్ని చేకూర్చుతుంది. అల్లాహ్ వారిని తన కారుణ్యంలోకి చేర్చుకోగలడు. నిశ్చయంగా!

---

1. దైవప్రవక్త ('స'అస) తబూక్ దండయాత్ర నుండి తిరిగి వచ్చిన తరువాత, వారంతా క్షేమంగా తిరిగి వచ్చింది చూసి కపటవిశ్వాసులు, తాము సమ్మకస్తులమని నిరూపించగోరారు. ఆ సమయంలో పై మూడు ఆయతులు (94-96) అవతరింపజేయబడ్డాయి.

2. ఎందుకంటే వారు నగరాల నుండి దూరప్రాంతాలలో ఉండటం వలన అల్లాహ్ (సు.తా.) మరియు ఆయన (సు.తా.), ప్రవక్త ('స'అస) మాటలు వినలేరు.

3. వీరు మొదటి రకానికి చెందిన బద్దూలు.

4. వీరు రెండో రకానికి చెందిన మంచి విశ్వాసులు.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَالسّٰبِقُوْنَ الْاَوَّلُوْنَ مِنَ الْمُهٰجِرِيْنَ وَالْاَنْصَارِ وَالَّذِيْنَ اتَّبَعُوْهُمْ بِاِحْسَانٍ ۙ رَّضِيَ اللّٰهُ عَنْهُمْ وَرَضُوْا عَنْهُ وَاَعَدَّ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ تَحْتَهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ۗ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿١٠٠﴾

100. మరియు వలస వచ్చిన ముహాజిర్‌లలో నుండి మరియు అన్సారులలో (మదీనావాసులలో) నుండి, ప్రప్రథమంగా ముందంజవేసి (ఇస్లాంను స్వీకరించిన) వారితోనూ మరియు సహృదయంతో వారిని అనుసరించిన వారితోనూ, అల్లాహ్ సంతోషపడ్డాడు. మరియు వారుకూడా ఆయనతో సంతోషపడ్డారు. మరియు వారి కొరకు క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గ వనాలను సిద్ధపరిచిఉంచాడు. వారు వాటిలో శాశ్వతంగా కలకాలం ఉంటారు. అదే గొప్ప సాఫల్యం (విజయం).

وَمِمَّنْ حَوْلَكُمْ مِّنَ الْاَعْرَابِ مُنٰفِقُوْنَ ۛؕ وَمِنْ اَهْلِ الْمَدِيْنَةِ ۛؔ مَرَدُوْا عَلَى النِّفَاقِ ۫ لَا تَعْلَمُهُمْ ؕ نَحْنُ نَعْلَمُهُمْ ؕ سَنُعَذِّبُهُمْ مَّرَّتَيْنِ ثُمَّ يُرَدُّوْنَ اِلٰى عَذَابٍ عَظِيْمٍ ﴿١٠١﴾

101. మరియు మీ చుట్టు ప్రక్కల ఉండే ఎడారివాసులలో (బద్దూలలో) కొందరు కపటవిశ్వాసులు ఉన్నారు. మరియు (ప్రవక్త) నగరం (మదీనా మునవ్వరా)లో కూడా (కపట విశ్వాసులు) ఉన్నారు.[1] వారు తమ కాపట్యంలో నాటుకొని ఉన్నారు. కాని (ఓ ప్రవక్తా!) నీవు వారిని ఎరుగవు.[2] మేము వారిని ఎరుగుతాము. మేము వారికి రెట్టింపుశిక్షను విధించగలము. తరువాత వారు ఘోరశిక్ష వైపుకు మరలింపబడతారు.

وَاٰخَرُوْنَ اعْتَرَفُوْا بِذُنُوْبِهِمْ خَلَطُوْا عَمَلًا صَالِحًا وَّاٰخَرَ سَيِّئًا ؕ عَسَى اللّٰهُ اَنْ يَّتُوْبَ عَلَيْهِمْ ؕ

102. మరియు ఇతరులు, తమ పాపాలను ఒప్పుకున్న వారున్నారు. వారు తమ సత్కార్యాన్ని ఇతర పాపకార్యంతో కలిపారు.[3] అల్లాహ్ వారిని

1. మదీనా మునవ్వరా మొదటి పేరు యస్‌'రిబ్. 622 క్రీస్తుశకంలో ము'హమ్మద్ ('స'అస) వలస వచ్చిన తరువాత అది మదీనతున్నబీ - ప్రవక్త నగరంగా, ఆ తరువాత మదీనా మునవ్వరాగా కూడా పిలువబడుతోంది.

2. ఇక్కడ స్పష్టమైన శబ్దాలతో దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)కు అగోచర జ్ఞానం లేదని విశదపరచబడింది.

3. వీరు ఉచితమైన కారణం లేకుండానే వెనుక ఉండిపోయిన విశ్వాసులు. వీరు పోనందుకు తమవల్ల జరిగిన పాపాన్ని ఒప్పుకున్నారు. వీరి సత్కార్యాలంటే ఇంతకు ముందు జరిగిన యుద్ధాలలో పాల్గొనటం. వీరి పాప కార్యం అంటే తబూక్ యుద్ధానికి పోకుండా ఉండటం. ఇంకా చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పు.6, 'హ.196.

www.Quranpdf.blogspot.in

إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٠٢﴾

తప్పక [1] క్షమిస్తాడు! నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

خُذْ مِنْ أَمْوَالِهِمْ صَدَقَةً تُطَهِّرُهُمْ وَتُزَكِّيهِم بِهَا
وَصَلِّ عَلَيْهِمْ ۖ إِنَّ صَلَاتَكَ سَكَنٌ لَّهُمْ ۗ وَاللَّهُ
سَمِيعٌ عَلِيمٌ ﴿١٠٣﴾

103. (కావున ఓ ప్రవక్తా!) నీవు వారి సంపదల నుండి దానం (సదఖహ్) తీసుకొని, దానితో వారి పాపవిమోచనం చెయ్యి మరియు వారిని సంస్కరించు. మరియు వారి కొరకు (అల్లాహ్‌ను) ప్రార్థించు. మరియు నిశ్చయంగా, నీ ప్రార్థనలు వారికి మనశ్శాంతిని కలిగిస్తాయి. అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

أَلَمْ يَعْلَمُوا أَنَّ اللَّهَ هُوَ يَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهِ
وَيَأْخُذُ الصَّدَقَاتِ وَأَنَّ اللَّهَ هُوَ التَّوَّابُ
الرَّحِيمُ ﴿١٠٤﴾

104. ఏమీ? వాస్తవానికి అల్లాహ్ తనదాసుల పశ్చాత్తాపాన్ని (తౌబహ్‌ను) అంగీకరిస్తాడని మరియు వారి దానాలను ('సదఖాత్‌లను) స్వీకరిస్తాడని వారికి తెలియదా? నిశ్చయంగా, అల్లాహ్! ఆయన మాత్రమే, పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, అపార కరుణాప్రదాత.

وَقُلِ اعْمَلُوا فَسَيَرَى اللَّهُ عَمَلَكُمْ وَرَسُولُهُ
وَالْمُؤْمِنُونَ ۖ وَسَتُرَدُّونَ إِلَىٰ عَالِمِ الْغَيْبِ
وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿١٠٥﴾

105. మరియు (ఓ ప్రవక్తా!) వారితో అను: "మీరు (మీపని) చేస్తూ ఉండండి, అల్లాహ్ ఆయన ప్రవక్త మరియు విశ్వాసులు మీరు చేస్తున్న పనులు చూస్తున్నారు. తరువాత మీరు తప్పక అగోచర మరియు గోచర విషయాలను ఎరుగు ఆయన (అల్లాహ్) వద్దకు తిరిగి పంపబడగలరు. అప్పుడాయన మీరు చేస్తూ వున్న కర్మలను గురించి మీకు తెలియజేస్తాడు."

وَآخَرُونَ مُرْجَوْنَ لِأَمْرِ اللَّهِ إِمَّا يُعَذِّبُهُمْ وَإِمَّا
يَتُوبُ عَلَيْهِمْ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١٠٦﴾

106. మరికొందరు అల్లాహ్ ఆజ్ఞ (తీర్పు) కొరకు వేచిఉన్నారు. ఆయన వారిని శిక్షించనూవచ్చు, లేదా క్షమించనూవచ్చు! మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَالَّذِينَ اتَّخَذُوا مَسْجِدًا ضِرَارًا وَكُفْرًا

107. మరియు (కపట విశ్వాసులలో) కొందరు

---

1. 'అసా: అన్న పదం అల్లాహ్ (సు.తా.)కు సంబంధించి వస్తే, Be hopeful with Allah, నమ్మ్కు, ఆశించు అనే భావం ఇస్తుంది. ఒకవేళ మానవునికి సంబంధించి ఉంటే Be conscious or Be afraid, జాగ్రత్త, ఏమో, బహుశా అనే భావం ఇస్తుంది.

www.Quranpdf.blogspot.in

وَتَفْرِيقًا بَيْنَ الْمُؤْمِنِينَ وَإِرْصَادًا لِمَنْ حَارَبَ اللَّهَ وَرَسُولَهُ مِنْ قَبْلُ وَلَيَحْلِفُنَّ إِنْ أَرَدْنَا إِلَّا الْحُسْنَىٰ وَاللَّهُ يَشْهَدُ إِنَّهُمْ لَكَاذِبُونَ ﴿١٠٧﴾

(విశ్వాసులకు) హాని కలిగించటానికి, సత్యతిరస్కార వైఖరిని (బలపరచటానికి) మరియు విశ్వాసులను విడదీయటానికి, అల్లాహ్ మరియు ఆయన సందేశహరునితో ఇంతకు ముందు పోరాడిన వారు పొంచిఉండటానికి, ఒక మస్జిద్ నిర్మించారు. మరియు వారు: "మా ఉద్దేశం మేలుచేయటం తప్ప మరేమీ కాదు!" అని గట్టి ప్రమాణాలు కూడా చేస్తున్నారు.[1] కాని వారు వాస్తవంగా అసత్యవాదులని అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు.

لَا تَقُمْ فِيهِ أَبَدًا لَمَسْجِدٌ أُسِّسَ عَلَى التَّقْوَىٰ مِنْ أَوَّلِ يَوْمٍ أَحَقُّ أَنْ تَقُومَ فِيهِ فِيهِ رِجَالٌ يُحِبُّونَ أَنْ يَتَطَهَّرُوا وَاللَّهُ يُحِبُّ الْمُطَّهِّرِينَ ﴿١٠٨﴾

108. నీ వెన్నడూ దానిలో (నమా'జ్‌కు) నిలబడకు. మొదటిరోజు నుండియే దైవభీతి ఆధారంగా స్థాపించబడిన మస్జిదే నీకు (నమా'జ్‌కు) నిలబడటానికి తగినది. అందులో పరిశుద్ధులు కాగోరే వారున్నారు. మరియు అల్లాహ్ పరిశుద్ధులు కాగోరే వారిని ప్రేమిస్తాడు.

أَفَمَنْ أَسَّسَ بُنْيَانَهُ عَلَىٰ تَقْوَىٰ مِنَ اللَّهِ وَرِضْوَانٍ خَيْرٌ أَمْ مَنْ أَسَّسَ بُنْيَانَهُ عَلَىٰ شَفَا جُرُفٍ هَارٍ فَانْهَارَ بِهِ فِي نَارِ جَهَنَّمَ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ﴿١٠٩﴾

109. ఏమీ? ఎవడైతే అల్లాహ్‌యందు గల భయభక్తులు మరియు ఆయన ప్రీతి, పునాదుల మీద తన (మస్జిద్) కట్టడాన్ని కట్టాడో, అతడు శ్రేష్ఠుడా? లేక, తన కట్టడపు పునాదులను, వరదలకు కూలిపోయి దాని క్రింది భాగం ఖాళీగా ఉన్న నది ఒడ్డున కట్టేవాడా? అది వానితో సహా నరకాగ్నిలోకి కొట్టుకొని పోతుంది. మరియు అల్లాహ్ దుర్మార్గులకు సన్మార్గంచూపడు.

---

1. 'ఖ'జరజ్ తెగకు చెందిన ఒక మదీనా వాసుడు అబూ 'ఆమిర్ క్రైస్తవుడవుతాడు. అతడు 3వ హిజ్రీలో జరిగిన ఉహుద్ యుద్ధంలో మక్కా ఖురైషులకు సహాయపడి, ఆ యుద్ధం తరువాత సిరియాకు పారిపోతాడు. అతడు బైజాన్‌టైన్ చక్రవర్తి హిరాక్లియస్‌ను మదీనాపై దండయాత్ర చేయటానికి ప్రోత్సహిస్తాడు. మదీనాపై వారు రాకూడదని దైవప్రవక్త ('స'అస), వారిని ఎదుర్కోవటానికి తబూక్‌కు బయలుదేరే సమయంలో అతడి అనుచరులు వచ్చి: "మేము మదీనా-ఖుబాల మధ్య ఒక మస్జిద్ నిర్మించాము. మీరు వచ్చి అందులో నమా'జ్ చేయించండి." అని కోరుతారు. దైవప్రవక్త ('స'అస): "తబూక్ నుండి వచ్చిన తరువాత వస్తాను." అని అంటారు. ఆ సందర్భంలో తబూక్ నుండి తిరిగి వచ్చిన తరువాత ఈ ఆయత్‌లు అవతరింపజేయబడ్డాయి. దైవప్రవక్త ('స'అస) తరువాత దానిని పడగొట్టిస్తారు. ఎందుకంటే ఆ మస్జిద్ నిర్మాణ లక్ష్యం విశ్వాసుల మధ్య భేదభావాలు పుట్టించడమే ఉండెను.

www.Quranpdf.blogspot.in

لَا يَزَالُ بُنْيَانُهُمُ الَّذِي بَنَوْا رِيبَةً فِي قُلُوبِهِمْ إِلَّا أَن تَقَطَّعَ قُلُوبُهُمْ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١١٠﴾

110. వారి హృదయాలు ముక్కలైపోయి (వారు చనిపోయి) నంతవరకు, వారు కట్టిన కట్టడం వారి హృదయాలలో కలతలు పుట్టిస్తూ ఉంటుంది. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు. (1/8)

إِنَّ اللَّهَ اشْتَرَىٰ مِنَ الْمُؤْمِنِينَ أَنفُسَهُمْ وَأَمْوَالَهُم بِأَنَّ لَهُمُ الْجَنَّةَ يُقَاتِلُونَ فِي سَبِيلِ اللَّهِ فَيَقْتُلُونَ وَيُقْتَلُونَ وَعْدًا عَلَيْهِ حَقًّا فِي التَّوْرَاةِ وَالْإِنجِيلِ وَالْقُرْآنِ وَمَنْ أَوْفَىٰ بِعَهْدِهِ مِنَ اللَّهِ فَاسْتَبْشِرُوا بِبَيْعِكُمُ الَّذِي بَايَعْتُم بِهِ وَذَٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١١١﴾

111. * నిశ్చయంగా, అల్లాహ్ విశ్వాసుల నుండి వారి ప్రాణాలను వారిసంపదలను కొన్నాడు. కాబట్టి నిశ్చయంగా, వారికొరకు స్వర్గముంది. వారు అల్లాహ్ మార్గంలో పోరాడి (తమ శత్రువులను) చంపుతారు మరియు చంపబడతారు. మరియు ఇది 'తౌరాత్, ఇంజీల్ మరియు ఖుర్ఆన్‌లలో, ఆయన (అల్లాహ్) చేసిన వాగ్దానం, సత్యమైనది. మరియు తన వాగ్దానాన్ని నెరవేర్చటంలో అల్లాహ్‌ను మించినవాడు ఎవడు? కావున మీరు ఆయనతో చేసిన వ్యాపారానికి సంతోష పడండి. మరియు ఇదే ఆ గొప్ప విజయం.[1]

التَّائِبُونَ الْعَابِدُونَ الْحَامِدُونَ السَّائِحُونَ الرَّاكِعُونَ السَّاجِدُونَ الْآمِرُونَ بِالْمَعْرُوفِ وَالنَّاهُونَ عَنِ الْمُنكَرِ وَالْحَافِظُونَ لِحُدُودِ اللَّهِ وَبَشِّرِ الْمُؤْمِنِينَ ﴿١١٢﴾

112. (వీరే అల్లాహ్ ముందు) పశ్చాత్తాప పడేవారు, ఆయనను ఆరాధించే వారు, స్తుతించే వారు, (అల్లాహ్ మార్గంలో) సంచరించే వారు (ఉపవాసాలు చేసే వారు).[2] ఆయన సన్నిధిలో వంగే (రుకూ'ఉ చేసే) వారు, సాష్టాంగం (సజ్దా) చేసే వారు, ధర్మమును ఆదేశించే వారు మరియు అధర్మమును నిషేధించే వారు [3] మరియు అల్లాహ్ విధించిన హద్దులను పాటించే వారు కూడాను. మరియు విశ్వాసులకు శుభవార్త తెలుపు.

مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِينَ آمَنُوا أَن يَسْتَغْفِرُوا

113. అల్లహ్‌కు సాటికల్పించే వారు (ముష్రికులు), దగ్గరి బంధువులైనా, వారు

---

1. చూడండి, 'స.బు'ఖారీ, పు.-4, 'హ. 352, పు-5, 'హ.377, మరియు పు-3, 'హ. 3462.

2. చాలామంది వ్యాఖ్యాతలు ఈ శబ్దం 'సాయి'హూన్'ను 'సాయిమూన్'గా బోధించారు. అంటే ఉపవాసాలు చేసేవారు అని.

3. ఇటువంటి వాక్యానికి చూడండి, 3:104, 110, 114; 9:71 మరియు 22:41.

www.Quranpdf.blogspot.in

لِلْمُشْرِكِيْنَ وَلَوْ كَانُوْٓا اُولِيْ قُرْبٰى مِنْۢ
بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ اَنَّهُمْ اَصْحٰبُ الْجَحِيْمِ ﴿١١٣﴾

నరకవాసులని వ్యక్తమైన తరువాత కూడా, ప్రవక్తకు మరియు విశ్వాసులకు వారి క్షమాపణకై ప్రార్థించటం తగదు.[1]

وَمَا كَانَ اسْتِغْفَارُ اِبْرٰهِيْمَ لِاَبِيْهِ اِلَّا عَنْ
مَّوْعِدَةٍ وَّعَدَهَآ اِيَّاهُ ۚ فَلَمَّا تَبَيَّنَ لَهٗٓ اَنَّهٗ
عَدُوٌّ لِّلّٰهِ تَبَرَّاَ مِنْهُ ۗ اِنَّ اِبْرٰهِيْمَ لَاَوَّاهٌ حَلِيْمٌ ﴿١١٤﴾

114. మరియు ఇబ్రాహీమ్ తన తండ్రి క్షమాపణ కొరకు ప్రార్థించింది కేవలం అతను తన (తండ్రి)తో చేసిన వాగ్దానం వల్లనే.[2] కాని అతనికి, తన (తండ్రి) నిశ్చయంగా, అల్లాహ్‌కు శత్రువని స్పష్టమైనప్పుడు, అతను (ఇబ్రాహీమ్) అతనిని విడనాడాడు. వాస్తవానికి ఇబ్రాహీమ్ వినయవిధేయతలతో (అల్లాహ్‌ను) అర్థించేవాడు,[3] సహనశీలుడు.

وَمَا كَانَ اللّٰهُ لِيُضِلَّ قَوْمًاۢ بَعْدَ اِذْ هَدٰىهُمْ
حَتّٰى يُبَيِّنَ لَهُمْ مَّا يَتَّقُوْنَ ۗ اِنَّ اللّٰهَ
بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿١١٥﴾

115. మరియు ఒక జాతికి సన్మార్గం చూపిన తరువాత వారు దూరంగా ఉండవలసిన విషయాలను గురించి వారికి స్పష్టంగా తెలుపనంతవరకు, అల్లాహ్ వారిని మార్గభ్రష్టత్వంలో పడవేయడు. నిశ్చయంగా, అల్లాహ్‌కు ప్రతి విషయం గురించి బాగా తెలుసు.[4]

اِنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ يُحْيٖ
وَيُمِيْتُ ۗ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ
وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿١١٦﴾

116. నిశ్చయంగా, భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం అల్లాహ్‌కే చెందుతుంది. ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు. మరియు అల్లాహ్ తప్ప మీకు వేరే రక్షకుడు గానీ సహాయకుడు గానీ ఎవ్వడూ లేడు.

لَقَدْ تَّابَ اللّٰهُ عَلَى النَّبِيِّ وَالْمُهٰجِرِيْنَ
وَالْاَنْصَارِ الَّذِيْنَ اتَّبَعُوْهُ فِيْ سَاعَةِ
الْعُسْرَةِ مِنْۢ بَعْدِ مَا كَادَ يَزِيْغُ قُلُوْبُ

117. వాస్తవానికి అల్లాహ్ ప్రవక్తను మరియు వలస వచ్చిన వారిని (ముహాజిర్‌లను) మరియు అన్సార్‌లను, ఎవరైతే బహు కష్ట కాలంలో ప్రవక్త వెంట ఉన్నారో! అలాంటి వారి నందరినీ

---

1. చూడండి, 28:56.

2. ఇబ్రహీమ్ ('అ.స.) యొక్క ఈ వాగ్దానం కొరకు చూడండి, 19:47-48 మరియు 60:4. అతని ప్రార్థన కొరకు చూడండి, 26:86-87. ఇంకా చూడండి 'స'హీ'హ్ బు'ఖారీ, పు-4, 'హ. 565.

3. అవ్వాహున్: మృదుహృదయుడు, వినయవిధేయతలతో (అల్లాహుతా'ఆలా ను) అర్థించేవాడు.

4. చూడండి, 6:131-132. ఇంకా చూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పు-9, 'హ.66.

www.Quranpdf.blogspot.in

క్షమించాడు.[1] వారిలో ఒకపక్షం వారి హృదయాలు, దాదాపు వక్రత్వం వైపునకు మరలినప్పటికీ (ప్రవక్త వెంట వెళ్ళారు), అప్పుడు ఆయన వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు. నిశ్చయంగా, ఆయన వారిపట్ల ఎంతో కనికరుడు, అపార కరుణాప్రదాత.

فَرِيقٍ مِّنْهُمْ ثُمَّ تَابَ عَلَيْهِمْ ۚ إِنَّهُ بِهِمْ
رَءُوفٌ رَّحِيمٌ ﴿١١٧﴾

118. మరియు వెనుక ఉండిపోయిన ఆ ముగ్గురుని కూడా (ఆయన క్షమించాడు).[2] చివరకు విశాలంగా ఉన్న భూమికూడా వారికి ఇరుకైపోయింది. మరియు వారి ప్రాణాలు కూడా వారికి భారమయ్యాయి. అల్లాహ్ నుండి (తమను కాపాడుకోవటానికి) ఆయన శరణం తప్ప మరొకటి లేదని వారు తెలుసుకున్నారు. అప్పుడు ఆయన వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించాడు - వారు పశ్చాత్తాపపడాలని. నిశ్చయంగా, అల్లాహ్ మాత్రమే పశ్చాత్తాపాన్ని అంగీకరించే వాడు, అపార కరుణాప్రదాత.

وَعَلَى الثَّلَاثَةِ الَّذِينَ خُلِّفُوا حَتَّىٰ إِذَا ضَاقَتْ
عَلَيْهِمُ الْأَرْضُ بِمَا رَحُبَتْ وَضَاقَتْ عَلَيْهِمْ
أَنفُسُهُمْ وَظَنُّوا أَن لَّا مَلْجَأَ مِنَ اللَّهِ إِلَّا إِلَيْهِ
ثُمَّ تَابَ عَلَيْهِمْ لِيَتُوبُوا ۚ إِنَّ اللَّهَ هُوَ التَّوَّابُ
الرَّحِيمُ ﴿١١٨﴾

119. ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు సత్యవంతులతో ఉండండి.[3]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَكُونُوا مَعَ
الصَّادِقِينَ ﴿١١٩﴾

120. మదీనా పురవాసులకు మరియు

مَا كَانَ لِأَهْلِ الْمَدِينَةِ وَمَنْ حَوْلَهُم مِّنَ

1. తబూక్ దండయాత్ర కాలం బహు కష్టకాలంగా పేర్కొనబడింది. ఎందుకంటే అది తీవ్రమైన ఎండకాలం. ఖర్జూర ఫలాలు సిద్ధమయ్యేన కాలం. ఆ ప్రయాణం చాలా దూరప్రదేశానిది. మరియు ప్రయాణ సౌకర్యాలు కూడా చాలా తక్కువ ఉండేవి.

2. తబూక్ దండయాత్రలో పాల్గొనని ఆ ముగ్గురు, క'అబ్ ఇబ్నెమాలిక్, మరారా ఇబ్నె రబీ మరియు హిలాల్ ఇబ్నె 'ఉమయ్యా (ర'ది. 'అన్హుమ్) అనే అన్సారులు. వీరు, పై ఆయత్ అవతరింపజేయబడేవరకు దైవప్రవక్త ('స'అస) మరియు అతని అనుచరులతో బహిష్కరింపబడి ఉండిరి. వీరి పశ్చాత్తాపం యాభై రోజుల తరువాత అంగీకరించ బడింది. వీరు విధేయులైన ముస్లింలు. ఇంతకు ముందు ప్రతి యుద్ధంలో పాల్గొన్నారు. తబూక్ దండయాత్రలో కేవలం సోమరితనం వల్లనే పాల్గొన లేక పోయారు. వారు కపటవిశ్వాసులవలే బూటక సాకులు చెప్పలేదు. (చూడండి 'స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ అల్ మ'గాజీ, బాబ్ 'గజ్వత్ అత్-తబూక్. ముస్లిం కితాబ్ అత్-తౌబాహ్, బాబ్ 'హదీస్ తౌబతు క'అబ్ బిన్ మాలిక్).

3. చూడండి, 'స. బు'ఖారీ, పు-8, 'హ. 116, 117, 118.

www.Quranpdf.blogspot.in

الْأَعْرَابِ أَن يَتَخَلَّفُوا عَن رَّسُولِ اللَّهِ وَلَا
يَرْغَبُوا بِأَنفُسِهِمْ عَن نَّفْسِهِ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ
لَا يُصِيبُهُمْ ظَمَأٌ وَلَا نَصَبٌ وَلَا مَخْمَصَةٌ فِي
سَبِيلِ اللَّهِ وَلَا يَطَئُونَ مَوْطِئًا يَغِيظُ الْكُفَّارَ
وَلَا يَنَالُونَ مِنْ عَدُوٍّ نَّيْلًا إِلَّا كُتِبَ لَهُم بِهِ
عَمَلٌ صَالِحٌ ۚ إِنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ الْمُحْسِنِينَ ﴿١٢٠﴾

చుట్టుప్రక్కలలో ఉండే ఎడారివాసు(బద్దూ)లకు అల్లాహ్ ప్రవక్తను వదలి వెనుక ఉండిపోవటం మరియు తమ ప్రాణాలకు అతని (దైవప్రక్త) ప్రాణాలపై ఆధిక్యతనివ్వటం తగిన పని కాదు. ఎందుకంటే అల్లాహ్ మార్గంలో వారు ఆకలి దప్పులు, (శారీరక) కష్టాలు సహిస్తే, శత్రువుల భూమిలోకి దూరి సత్యతిరస్కారుల కోపాన్ని రేకెత్తిస్తే మరియు శత్రువులనుండి ఏదైనా సాధిస్తే,[1] దానికి బదులుగా వారికి ఒక సత్కార్యం వ్రాయబడకుండా ఉండదు. నిశ్చయంగా అల్లాహ్ సజ్జనుల ఫలితాన్ని వ్యర్థపరచడు.

وَلَا يُنفِقُونَ نَفَقَةً صَغِيرَةً وَلَا كَبِيرَةً
وَلَا يَقْطَعُونَ وَادِيًا إِلَّا كُتِبَ لَهُمْ لِيَجْزِيَهُمُ
اللَّهُ أَحْسَنَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿١٢١﴾

121. మరియు (అల్లాహ్ మార్గంలో) వారు ఖర్చుచేసే ధనం కొంచెమైనా లేదా అధికమైనా, లేక వారు (శ్రమపడి) కొండ లోయలను దాటే విషయమూ, అంతా వారి కొరకు వ్రాయబడకుండా ఉండదు - వారు చేస్తూ ఉండిన ఈ సత్కార్యాల కొరకు - అల్లాహ్ వారికి ప్రతిఫలాన్ని ప్రసాదించటానికి. (1/4)

وَمَا كَانَ الْمُؤْمِنُونَ لِيَنفِرُوا كَافَّةً ۚ فَلَوْلَا نَفَرَ
مِن كُلِّ فِرْقَةٍ مِّنْهُمْ طَائِفَةٌ لِّيَتَفَقَّهُوا فِي
الدِّينِ وَلِيُنذِرُوا قَوْمَهُمْ إِذَا رَجَعُوا إِلَيْهِمْ
لَعَلَّهُمْ يَحْذَرُونَ ﴿١٢٢﴾

122. * మరియు విశ్వాసులందరూ (పోరాటానికి) బయలుదేరటం సరికాదు. కావున వారిలో ప్రతితెగ నుండి కొందరు ధర్మజ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి పోయి వారు వారి వద్దకు తిరిగివచ్చినప్పుడు తమ జాతి (ప్రాంత) ప్రజలను హెచ్చరిస్తే! బహుశా వారు కూడా తమను తాము (దుర్మార్గం నుండి) కాపాడుకోగలరు.[2]

---

1. నైలన్: attainment, సిద్ధి లేక సాధించడం. ఇక్కడ ఈ వాక్యపు అర్థం, శత్రువుల నుండి ఏదైనా తీసుకోవటం, లేక వారికి హాని కలిగించటం అంటే వారిని సంహరించటం లేదా ఖైదీలుగా చేసుకోవటం లేదా ఓడించి విజయధనం పొందటం, లేక అమరగతి పొందటం.

2. తబూక్ దండయాత్ర కొరకు, ఆర్థిక మరియు భౌతిక స్తోమత గలవారంతా బయలుదేరాలని ప్రకటన చేయబడి ఉండెను. ఎందుకంటే అప్పుడు వారికి ఒక గొప్ప సామ్రాజ్యపు సేనతో యుద్ధం చేయవలసి ఉండెను, లేనిచో వారు మదీనాపై దాడి చేయటానికి యత్నాలు చేయుచుండిరి. కాని

www.Quranpdf.blogspot.in

123. ఓ విశ్వాసులారా! మీ దగ్గరనున్న సత్య తిరస్కారులతో పోరాడి, వారిని మీలోనున్న కాఠిన్యాన్ని గ్రహించనివ్వండి.[1] మరియు నిశ్చయంగా అల్లాహ్ దైవభీతి గలవారితో ఉంటాడని తెలుసుకోండి.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ قَٰتِلُوا۟ ٱلَّذِينَ
يَلُونَكُم مِّنَ ٱلْكُفَّارِ وَلْيَجِدُوا۟ فِيكُمْ
غِلْظَةً ۚ وَٱعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ مَعَ ٱلْمُتَّقِينَ ﴿١٢٣﴾

124. మరియు ఒక సూరహ్ అవతరింప జేయబడినప్పుడల్లా వారి (కపటవిశ్వాసుల)లో కొందరు: "ఇది మీలో ఎవరి విశ్వాసాన్ని అధికంచేసింది?" అని అడుగుతారు. కాని వాస్తవానికి అది విశ్వసించిన వారందరి విశ్వాసాన్ని అధికంచేస్తుంది. మరియు వారు దానితో సంతోషపడతారు.[2]

وَإِذَا مَآ أُنزِلَتْ سُورَةٌ فَمِنْهُم مَّن يَقُولُ
أَيُّكُمْ زَادَتْهُ هَٰذِهِۦٓ إِيمَٰنًا ۚ فَأَمَّا ٱلَّذِينَ
ءَامَنُوا۟ فَزَادَتْهُمْ إِيمَٰنًا وَهُمْ
يَسْتَبْشِرُونَ ﴿١٢٤﴾

125. కాని ఎవరి హృదయాలలో రోగ ముందో, ఇది వారి మాలిన్యంలో మరింత మాలిన్యాన్ని అధికంచేస్తుంది. మరియు వారు సత్యతిరస్కారులుగానే మరణిస్తారు.[3]

وَأَمَّا ٱلَّذِينَ فِى قُلُوبِهِم مَّرَضٌ
فَزَادَتْهُمْ رِجْسًا إِلَىٰ رِجْسِهِمْ وَمَاتُوا۟
وَهُمْ كَٰفِرُونَ ﴿١٢٥﴾

126. ఏమీ? వారు ప్రతి సంవత్సరం ఒకసారి లేక రెండుసార్లు (బాధలతో) పరీక్షింప బడటాన్ని గమనించటం లేదా? అయినా వారు పశ్చాత్తాపపడటం లేదు మరియు గుణపాఠం కూడా నేర్చుకోవటం లేదు.

أَوَلَا يَرَوْنَ أَنَّهُمْ يُفْتَنُونَ فِى كُلِّ عَامٍ
مَّرَّةً أَوْ مَرَّتَيْنِ ثُمَّ لَا يَتُوبُونَ وَلَا هُمْ
يَذَّكَّرُونَ ﴿١٢٦﴾

127. మరియు ఏదైనా సూరహ్ అవతరించి

وَإِذَا مَآ أُنزِلَتْ سُورَةٌ نَّظَرَ بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ

అన్ని యుద్ధాలలో, అందరూ పాల్గొనే అవసరముండదు. అలాంటప్పుడు కొందరు యుద్ధానికి పోకుండా ధర్మజ్ఞానం పెంపొందించుకోవటానికి పోయి, తిరిగి వచ్చి తమ ప్రాంతంలోని ప్రజలకు ధర్మజ్ఞానం బోధించాలి. దీనివల్ల ప్రజలలో దైవభీతి పెరుగుతుంది.

1. ఎందుకు జిహాద్ చేయాలో 2:190-194, 22:39, 60:8-9 ఆయత్‌లలో వచ్చింది. ఇక్కడ: 'మీ ఇరుగు పొరుగులో ఉన్నవారు మీకు హాని చేకూర్చదలిస్తే, మిమ్మల్ని, మీ ధర్మం అనుసరించటంలో ఆటంకపరిస్తే, అట్టివారితో మీరు కఠినత్వాన్ని వ్యక్తపరుస్తూ పోరాడండి.' అని ఆదేశమివ్వబడుతోంది. ఇంకా చూడండి, 48:29 మరియు 5:54.

2. చూడండి, 8:2.

3. చూడండి, 17:82.

هَلْ يَرَىٰكُم مِّنْ أَحَدٍ ثُمَّ ٱنصَرَفُوا۟ ۚ صَرَفَ
ٱللَّهُ قُلُوبَهُم بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ﴿١٢٧﴾

సపుడల్లా వారు ఒకరినొకరు చూసుకుంటూ (అంటారు): "ఎవడైనా మిమ్మల్ని చూస్తున్నాడా?" ఆ తరువాత అక్కడినుండి మెల్లగా జారు కుంటారు. అల్లాహ్ వారి హృదయాలను (సన్మార్గం నుండి) మళ్ళించాడు. ఎందుకంటే నిశ్చయముగా, వారు అర్థం చేసుకోలేని జనులు.[1]

لَقَدْ جَآءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ عَزِيزٌ
عَلَيْهِ مَا عَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُم بِٱلْمُؤْمِنِينَ
رَءُوفٌ رَّحِيمٌ ﴿١٢٨﴾

128. (ఓ ప్రజలారా!) వాస్తవానికి, మీ వద్దకు మీలోనుంచే ఒక సందేశహరుడు (ము'హమ్మద్) వచ్చి ఉన్నాడు;[2] మీరు ఆపదకు గురికావటం అతనికి కష్టం కలిగిస్తుంది; అతను మీ మేలు కోరేవాడు, విశ్వాసుల ఎడల కనికరుడు కరుణామయుడు.

فَإِن تَوَلَّوْا۟ فَقُلْ حَسْبِىَ ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۖ
عَلَيْهِ تَوَكَّلْتُ ۖ وَهُوَ رَبُّ ٱلْعَرْشِ
ٱلْعَظِيمِ ﴿١٢٩﴾

129. అయినా వారు విముఖులైతే, వారితో అను: "నాకు అల్లాహ్ చాలు! ఆయన తప్ప వేరే ఆరాధ్యనీయుడు లేడు! నేను ఆయననే నమ్ముకున్నాను. మరియు ఆయనే సర్వోత్తమ సింహాసనానికి ('అర్ష్‌కు) ప్రభువు."[3]

---

1. చూడండి, 8:55.

2. చూడండి, 50:2.

3. చూడండి, ఖుర్ఆన్ 7:54 మరియు 'స'హీ'హ్ బు'ఖారీ, పు-9, 'హ. 86 మరియు పు-6, 'హ. 87.

www.Quranpdf.blogspot.in

10. సూరహ్ యూనుస్

سُوْرَةُ يُوْنُسَ

ఇది మక్కా సూరహ్. ఇందులో **109** ఆయత్‌లున్నాయి. కొందరు దీనిలోని రెండు, మూడు ఆయతులు మదీనాలో అవతరింపజేయబడ్డాయని అభిప్రాయపడ్డారు. ఇది మరియు దీని తరువాత వచ్చే **5** సూరాహ్‌లు అవతరణలో ఒకదానితో ఒకటి సంబంధించి ఉన్నాయి. ఇవి ఆఖరు మక్కా కాలంలో అవతరింపజేయబడ్డాయి.10-15 సూరాహ్‌లు ప్రతి ఒక్కటి అలిఫ్-లామ్-రా అక్షరాలతో ప్రారంభమవుతాయి. కాని 13వ సూరహ్ మాత్రం అలిఫ్-లామ్-మీమ్-రా అక్షరాలతో ప్రారంభమవుతోంది. దీని పేరు **98**వ ఆయత్‌లో ఉన్న దైవప్రవక్త యూనుస్ ('అ.స.) పేరుతో పెట్టబడింది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత
అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

1. అలిఫ్-లామ్-రా. ఇవి వివేకంతో నిండి వున్న దివ్యగ్రంథం యొక్క ఆయతులు.

الٓرٰ ۣ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْحَكِيْمِ ۝١

2. "ఏమీ? మానవులను హెచ్చరించటానికి మరియు విశ్వసించిన వారికి నిశ్చయంగా, తమ ప్రభువువద్ద, వారు చేసిపంపిన మంచి పనులకు తగిన స్థానం ఉంది." అనే శుభవార్త వినిపించటానికి, మేము వారిలోని ఒక మనిషి (ము'హమ్మద్)పై మా సందేశాన్ని అవతరింపజేయటం ప్రజలకు ఆశ్చర్యకరమైన విషయంగా ఉందా?[1] (ఎందుకంటే) సత్య తిరస్కారులు ఇలా అన్నారు: "నిశ్చయంగా ఇతను పచ్చి మాంత్రికుడు!"

اَكَانَ لِلنَّاسِ عَجَبًا اَنْ اَوْحَيْنَآ اِلٰى رَجُلٍ مِّنْهُمْ اَنْ اَنْذِرِ النَّاسَ وَبَشِّرِ الَّذِيْنَ اٰمَنُوْٓا اَنَّ لَهُمْ قَدَمَ صِدْقٍ عِنْدَ رَبِّهِمْ ۣؔ قَالَ الْكٰفِرُوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ مُّبِيْنٌ ۝٢

3. నిశ్చయంగా, మీ పోషకుడూ, ప్రభువూ అయిన అల్లాహ్, ఆకాశాలను మరియు భూమిని ఆరు దినము(అయ్యామ్)లలో సృష్టించి, తర్వాత తన సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు.[2] ఆయనే (సర్వసృష్టి) వ్యవహారాలను నడుపుతున్నాడు. ఆయన అనుమతి లేకుండా సిఫారసు చేయగలవాడు ఎవ్వడూ లేడు.[3]

اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ يُدَبِّرُ الْاَمْرَ ۭ مَا مِنْ شَفِيْعٍ اِلَّا مِنْۢ بَعْدِ اِذْنِهٖ ۭ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ فَاعْبُدُوْهُ ۭ اَفَلَا تَذَكَّرُوْنَ ۝٣

---

1. చూడండి, 9:128.

2. చూడండి, 7:54.

3. అల్లాహ్ (సు.తా.) అనుమతి లేకుండా సిఫారసు చేయగలవాడు ఎవ్వడూ లేడు. అల్లాహ్ (సు.తా.) వారి

www.Quranpdf.blogspot.in

ఆయనే అల్లాహ్! మీ పోషకుడు (ప్రభువు), కావున మీరు ఆయననే ఆరాధించండి. ఏమీ? మీరు హితోపదేశం స్వీకరించరా?

4. ఆయన వైపునకే మీరందరూ మరలి పోవలసి ఉంది. అల్లాహ్ వాగ్దానం నిజమైనది. నిశ్చయంగా, ఆయనే సృష్టిని మొదట సరిక్రొత్తగా ప్రారంభించాడు, మరల ఆయనే దానిని ఉనికిలోకితెస్తాడు. ఇది విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి న్యాయమైన ప్రతిఫలమివ్వటానికి. మరియు సత్యాన్ని తిరస్కరించిన వారికి - వారు సత్యాన్ని తిరస్కరిస్తూ ఉండినందుకు - త్రాగటానికి సలసల కాగేనీళ్ళు మరియు బాధాకరమైన శిక్ష ఉంటాయి.

إِلَيْهِ مَرْجِعُكُمْ جَمِيعًا وَعْدَ اللَّهِ حَقًّا إِنَّهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ لِيَجْزِيَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ بِالْقِسْطِ وَالَّذِينَ كَفَرُوا لَهُمْ شَرَابٌ مِنْ حَمِيمٍ وَعَذَابٌ أَلِيمٌ بِمَا كَانُوا يَكْفُرُونَ ۝

5. ఆయనే, సూర్యుణ్ణి (ప్రకాశించే) దీపంగానూ మరియు చంద్రుణ్ణి వెలుగును (ప్రతిబింబింపజేసే) దానిగానూ చేసి, దానికి (పెరిగే-తరిగే) దశలు నియమించాడు,[1] దాని ద్వారా మీరు సంవత్సరాల మరియు (కాలపు) గణనను తెలుసుకోవాలని.[2] అల్లాహ్ ఇదంతా సత్యాధారంగా తప్ప సృష్టించలేదు. జ్ఞానంగల వారికి ఆయన తన

هُوَ الَّذِي جَعَلَ الشَّمْسَ ضِيَاءً وَالْقَمَرَ نُورًا وَقَدَّرَهُ مَنَازِلَ لِتَعْلَمُوا عَدَدَ السِّنِينَ وَالْحِسَابَ مَا خَلَقَ اللَّهُ ذَٰلِكَ إِلَّا بِالْحَقِّ يُفَصِّلُ الْآيَاتِ لِقَوْمٍ يَعْلَمُونَ ۝

కొరకే సిఫారసు చేయటానికి అనుమతినిస్తాడు, ఎవరికొరకైతే ఆయన (సు.తా.) ఇష్టపడతాడో; అంటే షిర్క్ చేయకుండా, విశ్వాసులై, అల్లాహ్ విధులను పాటిస్తూ అనుకోకుండా పాపాలు చేసిన వారి కొరకు మాత్రమే. ముష్రికీన్‌లు భావించినట్లు: 'వారు ఆరాధించేవి, తమను అల్లాహ్ (సు.తా.) శిక్ష నుండి తప్పించటానికి, అల్లాహ్ (సు.తా.) వద్ద, తమ సిఫారసు చేస్తాయి.' అనే తప్పుడు ఊహలను ఈ ఆయత్ మరియు ఇలాంటి ఎన్నో ఆయతులు ఖండిస్తున్నాయి. షిర్క్ (అల్లాహుతా'లాకు సాటి కల్పించడం) ఎన్నటికీ క్షమించబడని మహా పాపం. ముష్రికీన్‌ల గమ్యస్థానం - వారెన్ని పుణ్యకార్యాలు చేసినా - నరకం మాత్రమే. చూడండి, 2:255, 19:87, 20:109, 21:28, 34:23 మరియు 53:26.

1. సూర్యుని ప్రకాశం స్వంతమైనది, ఏ విధంగానైతే దీపపు వెలుగో. చంద్రుని వెలుగు ప్రతిబింబింపజేయబడిన సూర్యుని వెలుగు. చంద్రునిలో తన స్వంతవెలుగు లేదు.

2. చంద్రునికి 28 దశలున్నాయి. వాటిలో చంద్రుడు చిన్నరేఖనుండి పూర్ణిమ రోజు పూర్తి చంద్రునిగా 14 రోజులలో మారుతాడు. ఆ తరువాత తిరిగి తగ్గుతూ 14 రోజులలో చిన్న రేఖగా మారుతాడు. తరువాత ఒకటి రెండు రోజులు కానరాకుండా పోతాడు. మళ్ళీ చిన్నరేఖగా మొదలవు తాడు. ఈ విధంగా చంద్రుని దిశలవల్ల దినాల, నెలల మరియు సంవత్సరాల గణనలు తెలుస్తాయి.

www.Quranpdf.blogspot.in

సూచన (ఈ విధంగా) విశదీకరిస్తున్నాడు.

إِنَّ فِي اخْتِلَافِ اللَّيْلِ وَالنَّهَارِ وَمَا خَلَقَ اللَّهُ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ لَآيَاتٍ لِّقَوْمٍ يَتَّقُونَ ⑥

6. నిశ్చయంగా, రేయింబవళ్ళ నిరంతర మార్పులలోనూ మరియు భూమ్యాకాశాలలో, అల్లాహ్ సృష్టించిన ప్రతిదానిలోనూ, దైవభీతిగల ప్రజలకు సూచనలు ఉన్నాయి.

إِنَّ الَّذِينَ لَا يَرْجُونَ لِقَاءَنَا وَرَضُوا بِالْحَيَاةِ الدُّنْيَا وَاطْمَأَنُّوا بِهَا وَالَّذِينَ هُمْ عَنْ آيَاتِنَا غَافِلُونَ ⑦

7. నిశ్చయంగా, ఎవరైతే మమ్మల్ని కలుసుకోవటాన్ని ఆశించక, ఇహలోక జీవితంతోనే సంతసించి, దానితోనే తృప్తిచెందుతారో మరియు మా సూచన(ఆయాత్)లను గురించి నిర్లక్ష్యభావం కలిగిఉంటారో!

أُولَٰئِكَ مَأْوَاهُمُ النَّارُ بِمَا كَانُوا يَكْسِبُونَ ⑧

8. అలాంటి వారి ఆశ్రయం - తమ కర్మలకు ఫలితంగా - నరకాగ్నియే!

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ يَهْدِيهِمْ رَبُّهُم بِإِيمَانِهِمْ ۖ تَجْرِي مِن تَحْتِهِمُ الْأَنْهَارُ فِي جَنَّاتِ النَّعِيمِ ⑨

9. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసినవారిని, వారి విశ్వాసఫలితంగా, వారి ప్రభువు వారిని సన్మార్గంమీద నడిపిస్తాడు. వారిక్రింద పరమసుఖాలతో నిండిఉన్న స్వర్గవనాలలో, సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి.

دَعْوَاهُمْ فِيهَا سُبْحَانَكَ اللَّهُمَّ وَتَحِيَّتُهُمْ فِيهَا سَلَامٌ ۚ وَآخِرُ دَعْوَاهُمْ أَنِ الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ⑩

10. అందులో వారి ప్రార్థన: "ఓ అల్లాహ్! నీవు సర్వలోపాలకు అతీతుడవు." అని మరియు వారి అభివందనం: "అస్సలాము అలైకుమ్ (మీకు శాంతి కలుగుగాక)!" అని, మాత్రమే ఉంటాయి. మరియు వారు తమ ప్రార్థనలను: "సర్వస్తోత్రాలకు అర్హుడు, సమస్తలోకాల పోషకుడైన అల్లాహ్ మాత్రమే!" అని ముగించుకుంటారు. (3/8)

وَلَوْ يُعَجِّلُ اللَّهُ لِلنَّاسِ الشَّرَّ اسْتِعْجَالَهُم بِالْخَيْرِ لَقُضِيَ إِلَيْهِمْ أَجَلُهُمْ ۖ فَنَذَرُ الَّذِينَ لَا يَرْجُونَ لِقَاءَنَا فِي طُغْيَانِهِمْ يَعْمَهُونَ ⑪

11. * మరియు ప్రజలు తమ మేలుకొరకు తొందరపడినట్లు అల్లాహ్ వారిపై (వారి చేష్టలకు) కీడును పంపటంలో తొందరపడిఉంటే, వారి వ్యవధి ఎప్పుడో పూర్తిఅయి ఉండేది. అందువలన మేము, మమ్మల్ని కలుసుకునే నమ్మకంలేని వారిని, తమ తలబిరుసుతనంలో భ్రష్టులై

www.Quranpdf.blogspot.in

తిరగటానికి వదలిపెడుతున్నాము.[1]

12. మరియు మానవునికి కష్టకాలం వచ్చినప్పుడు: అతడు పరుండినా, కూర్చుండినా లేక నిలుచుండినా, మమ్మల్ని ప్రార్థిస్తాడు. కాని మేము అతని ఆపదను తొలగించిన వెంటనే, అతడు తనకు కలిగిన కష్టానికి, ఎన్నడూ మమ్మల్ని ప్రార్థించనేలేదు అన్నట్లు ప్రవర్తిస్తాడు. ఈ విధంగా మితిమీరి ప్రవర్తించే వారికి, వారి చేష్టలు ఆకర్షణీయమైనవిగా చూపబడతాయి.

وَإِذَا مَسَّ الْإِنْسَانَ الضُّرُّ دَعَانَا لِجَنْبِهِ
أَوْ قَاعِدًا أَوْ قَائِمًا فَلَمَّا كَشَفْنَا عَنْهُ ضُرَّهُ
مَرَّ كَأَنْ لَمْ يَدْعُنَا إِلَىٰ ضُرٍّ مَسَّهُ ۚ كَذَٰلِكَ
زُيِّنَ لِلْمُسْرِفِينَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿١٢﴾

13. మరియు వాస్తవంగా మీకు పూర్వం ఎన్నో తరాలను మేము నాశనంచేశాము,[2] ఎందుకంటే వారు దుర్మార్గపు వైఖరిని అవలంబించారు; మరియు వారి ప్రవక్తలు వారివద్దకు స్పష్టమైన నిదర్శనాలు తీసుకొని వచ్చినా, వారు విశ్వసించలేదు. ఈ విధంగా మేము అపరాధులకు ప్రతీకారం చేస్తాము.

وَلَقَدْ أَهْلَكْنَا الْقُرُونَ مِنْ قَبْلِكُمْ لَمَّا ظَلَمُوا ۙ
وَجَاءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنَاتِ وَمَا كَانُوا
لِيُؤْمِنُوا ۚ كَذَٰلِكَ نَجْزِي الْقَوْمَ الْمُجْرِمِينَ ﴿١٣﴾

14. వారి తరువాత - మీరు ఏ విధంగా ప్రవర్తిస్తారో చూడటానికి - మేము మిమ్మల్ని భూమికి వారసులుగా చేశాము.

ثُمَّ جَعَلْنَاكُمْ خَلَائِفَ فِي الْأَرْضِ مِنْ بَعْدِهِمْ
لِنَنْظُرَ كَيْفَ تَعْمَلُونَ ﴿١٤﴾

15. మరియు మా స్పష్టమైన ఆయతులను వారికి చదివి వినిపించినప్పుడు - మమ్మల్ని కలుసుకునే నమ్మకం లేనివారు - అంటారు: "దీనికి బదులుగా మరొక ఖుర్ఆన్ తీసుకురా లేదా ఇందులో సవరణలు చెయ్యి." (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "ఇందులో నా అంతట నేను మార్పులు చేయటం నాపని కాదు. నా వద్దకు పంపబడే దివ్యజ్ఞానాన్ని (వ'హీని) మాత్రమే నేను అనుసరిస్తాను. నిశ్చయంగా, నేను నా ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘిస్తే, ఆ గొప్ప దినమున శిక్ష పడుతుందని భయపడుతున్నాను!"

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا بَيِّنَاتٍ ۙ قَالَ الَّذِينَ
لَا يَرْجُونَ لِقَاءَنَا ائْتِ بِقُرْآنٍ غَيْرِ هَٰذَا أَوْ
بَدِّلْهُ ۚ قُلْ مَا يَكُونُ لِي أَنْ أُبَدِّلَهُ مِنْ تِلْقَاءِ
نَفْسِي ۖ إِنْ أَتَّبِعُ إِلَّا مَا يُوحَىٰ إِلَيَّ ۖ إِنِّي أَخَافُ
إِنْ عَصَيْتُ رَبِّي عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٥﴾

---

1. చూడండి, 6:12.

2. చూడండి, 6:131-132 ఖర్నున్: అంటే, ఒకే కాలానికి, లేక తరానికి చెందిన ప్రజలు.

www.Quranpdf.blogspot.in

قُلْ لَّوْ شَآءَ اللّٰهُ مَا تَلَوْتُهٗ عَلَيْكُمْ وَلَآ اَدْرٰىكُمْ بِهٖ ۖ فَقَدْ لَبِثْتُ فِيْكُمْ عُمُرًا مِّنْ قَبْلِهٖ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿١٦﴾

16. (ఇంకా ఇలా) అను: "ఒకవేళ అల్లాహ్ కోరితే నేను దీనిని మీకు వినిపించి ఉండేవాడిని కాదు; మరియు ఆయన కూడా దీనిని మీకు తెలిపి ఉండేవాడు కాదు. వాస్తవంగా నేను దీనికి (ఈగ్రంథ అవతరణకు) పూర్వం మీతో నా వయస్సులోని దీర్ఘకాలాన్ని గడిపాను కదా?[1] ఏమీ? మీరిది గ్రహించలేరా?"

فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الْمُجْرِمُوْنَ ﴿١٧﴾

17. ఇక అబద్ధాన్ని కల్పించి, దానిని అల్లాహ్‌కు ఆపాదించే వాడికంటే, లేక ఆయన సూచన (ఆయాత్)లను అబద్ధాలని తిరస్కరించే వాడి కంటే, మహా దుర్మార్గుడెవడు? నిశ్చయంగా, పాపులు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు!

وَيَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَضُرُّهُمْ وَلَا يَنْفَعُهُمْ وَيَقُوْلُوْنَ هٰٓؤُلَآءِ شُفَعَآؤُنَا عِنْدَ اللّٰهِ ؕ قُلْ اَتُنَبِّـُٔوْنَ اللّٰهَ بِمَا لَا يَعْلَمُ فِى السَّمٰوٰتِ وَلَا فِى الْاَرْضِ ؕ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ﴿١٨﴾

18. మరియు వారు అల్లాహ్‌ను కాదని తమకు నష్టం గానీ, లాభం గానీ కలిగించలేని వాటిని ఆరాధిస్తున్నారు. మరియు వారు ఇలా అంటున్నారు: "వీరు మాకు అల్లాహ్ వద్ద సిఫారసు చేసేవారు." వారిని అడుగు: "ఏమీ? ఆకాశాలలో గానీ, భూమిలో గానీ, అల్లాహ్ ఎరుగని విషయాన్ని, మీరు ఆయనకు తెలుపగోరుతున్నారా?" ఆయన సర్వలోపాలకు అతీతుడు, మీరు సాటి కల్పించే వాటి కంటే ఆయన అత్యున్నతుడు.[2]

---

1. దైవప్రవక్తగా ఎన్నుకొనబడక ముందు ము'హమ్మద్ (స'అస) 40 సంవత్సరాలు మక్కా వారితో నివసించారు. మరియు వారు అతనిని నమ్మకస్తునిగా (అల్-అమీన్) మరియు ఎన్నడూ అబద్ధమాడని వారి (అ'స్సాదిఖ్)గా సాక్ష్యమిచ్చేవారు. అతనికి ('స'అస) ఏ గురువు లేడు. అతను చదువటం వ్రాయటం ఎరుగరు. ఇది కూడా వారికి బాగా తెలుసు. అలాంటప్పుడు ఈ ఖుర్ఆన్ ఏదైతే ఎన్నో అద్భుత విషయాలను, విజ్ఞాన విషయాలను, నక్షత్రాల విషయాలను ప్రాచీన ప్రవక్తల గాథలను వివరిస్తుందో, అల్లాహ్ (సు.తా.) తరఫునుండి గాక మరెవరి తరఫునుండి రాగలదు. ఎందుకంటే ఇందులో వేయి కంటే ఎక్కువ విజ్ఞాన (Science) విషయాలు ఉన్నాయి. వాటిలో కొన్ని ఇప్పుడిప్పుడే వైజ్ఞానిక ప్రయోగాలద్వారా సత్యమని నిరూపించబడ్డాయి. ఇంకా ఎన్నో నిరూపించబడనున్నాయి. ఇంకొక విశేషమేమిటంటే దివ్య ఖుర్ఆన్‌లో సూచించబడిన వైజ్ఞానిక విషయాలలో ఇంతవరకు ఒక్కటి కూడా తప్పని నిరూపించబడలేదు మరియు దివ్యఖుర్ఆన్‌లో సూచించబడిన ఇంకా ఎన్నో వైజ్ఞానిక విషయాలను మానవుడు ఇంతవరకు కూడా అర్థం చేసుకోలేకపోయాడు.

2. విశ్వంలో అల్లాహ్ (సు.తా.)కు తెలియనిది ఏదీలేదు, అలాంటప్పుడు అల్లాహ్ (సు.తా.)కు తెలియని,

www.Quranpdf.blogspot.in

وَمَا كَانَ النَّاسُ إِلَّا أُمَّةً وَاحِدَةً فَاخْتَلَفُوا ۚ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ فِيمَا فِيهِ يَخْتَلِفُونَ ﴿١٩﴾

19. మరియు మానవులందరూ మొదట ఒకే సంఘంగా (ఒకే ధర్మం మీద) ఉండేవారు. కానీ, వారు తరువాత భిన్నాభిప్రాయాలకు లోనయ్యారు. మరియు నీ ప్రభువు తరఫు నుండి ముందుగానే ఈ విషయం నిర్ణయించబడకుండా ఉండి ఉన్నట్లయితే, వారిమధ్య ఉన్న ఈ విభేదాల తీర్పు ఎప్పుడో జరిగివుండేది.[1]

وَيَقُولُونَ لَوْلَا أُنزِلَ عَلَيْهِ آيَةٌ مِّن رَّبِّهِ ۖ فَقُلْ إِنَّمَا الْغَيْبُ لِلَّهِ فَانتَظِرُوا إِنِّي مَعَكُم مِّنَ الْمُنتَظِرِينَ ﴿٢٠﴾

20. మరియు వారంటున్నారు: "అతనిపై, అతని ప్రభువు తరఫునుండి ఏదైనా (అద్భుత) సంకేతం ఎందుకు అవతరింపజేయబడలేదు?" నీవిలా జవాబివ్వు: "నిశ్చయంగా అగోచర విషయ జ్ఞానం కేవలం అల్లాహ్ కే చెందుతుంది,[2] కావున వేచిఉండండి! నిశ్చయంగా, నేను కూడా మీతోబాటు వేచిఉంటాను."

وَإِذَا أَذَقْنَا النَّاسَ رَحْمَةً مِّن بَعْدِ ضَرَّاءَ مَسَّتْهُمْ إِذَا لَهُم مَّكْرٌ فِي آيَاتِنَا ۚ قُلِ اللَّهُ أَسْرَعُ مَكْرًا ۚ إِنَّ رُسُلَنَا يَكْتُبُونَ مَا تَمْكُرُونَ ﴿٢١﴾

21. మరియు మానవులకు ఆపద కలిగిన పిదప, మేము వారికి కారుణ్యం రుచిచూపిస్తే, వెంటనే వారు మా సూచనలకు విరుద్ధంగా ఎత్తుగడలు వేయటం ప్రారంభిస్తారు.[3] వారితో అను: "ఎత్తుగడలు వేయటంలో అల్లాహ్ అతి శీఘ్రుడు!" నిశ్చయంగా, మా దూతలు మీరు చేసే ఎత్తుగడలన్నింటినీ వ్రాస్తున్నారు.

هُوَ الَّذِي يُسَيِّرُكُمْ فِي الْبَرِّ وَالْبَحْرِ ۖ حَتَّىٰ إِذَا كُنتُمْ فِي الْفُلْكِ وَجَرَيْنَ بِهِم بِرِيحٍ طَيِّبَةٍ وَفَرِحُوا بِهَا جَاءَتْهَا رِيحٌ عَاصِفٌ وَجَاءَهُمُ الْمَوْجُ مِن كُلِّ مَكَانٍ وَظَنُّوا أَنَّهُمْ أُحِيطَ بِهِمْ ۙ دَعَوُا اللَّهَ مُخْلِصِينَ لَهُ

22. ఆయన (అల్లాహ్) యే! మిమ్మల్ని భూమిలోనూ మరియు సముద్రంలోనూ ప్రయాణింపజేయగలవాడు. ఇక మీరు ఓడలలో ఉన్నప్పుడు: అవి వారితో సహా, అనుకూలమైన గాలి వీస్తూ ఉండగా పోతూఉంటాయి మరియు

ఈ సిఫారసుదారులను వీరు ఎక్కడినుండి కల్పించి తెచ్చారు?

1. చూడండి, 2:213, 253. అల్లాహ్ (సు.తా.), పునరుత్థాన దినమున తీర్పు చేయాలనీ - మానవులకూ మరియు జిన్నాతులకూ - అంతవరకు వ్యవధినివ్వాలని నిర్ణయించి ఉండకపోతే! వీరి తీర్పు అప్పటికప్పుడే జరిగిఉండేది.

2. చూడండి, 2:105 మరియు 3:73-74.

3. వీరు ఆయత్ లు 7,11,12,15,18 మరియు 20లలో పేర్కొనబడిన రెండురకాల మానవులు.

www.Quranpdf.blogspot.in

الدِّيْنَ ۚ لَئِنْ أَنْجَيْتَنَا مِنْ هَٰذِهِ لَنَكُونَنَّ مِنَ الشَّاكِرِينَ ﴿٢٢﴾

దానితో వారు ఆనందిస్తూ ఉంటారు. (అకస్మాత్తుగా) వారిపైకి తీవ్రమైన తుఫానుగాలి వస్తుంది మరియు ప్రతి దిక్కునుండి వారిమీదికి పెద్దపెద్ద అలలు వస్తాయి మరియు వారు వాటివల్ల నిశ్చయంగా, చుట్టుకోబడ్డామని భావించి, అల్లాహ్‌ను వేడుకుంటారు. తమ ధర్మం (ప్రార్థన)లో కేవలం ఆయననే ప్రత్యేకించుకొని ఇలా ప్రార్థిస్తారు: "ఒకవేళ నీవు మమ్మల్ని ఈ ఆపదనుండి కాపాడితే మేము నిశ్చయంగా కృతజ్ఞతలు చూపేవారమై ఉంటాము!"[1]

فَلَمَّا أَنْجَاهُمْ إِذَا هُمْ يَبْغُونَ فِي الْأَرْضِ بِغَيْرِ الْحَقِّ ۗ يَا أَيُّهَا النَّاسُ إِنَّمَا بَغْيُكُمْ عَلَىٰ أَنْفُسِكُمْ ۖ مَتَاعَ الْحَيَاةِ الدُّنْيَا ۖ ثُمَّ إِلَيْنَا مَرْجِعُكُمْ فَنُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿٢٣﴾

23. కాని ఆయన వారిని కాపాడిన వెంటనే, వారు భూమిలో అన్యాయంగా దౌర్జన్యం చేయసాగుతారు.[2] ఓ మానవులారా! నిశ్చయంగా, మీ దౌర్జన్యాలు మీకే హాని కలిగిస్తాయి. ఇహలోక జీవితం తాత్కాలిక ఆనందమే. చివరకు మీకు మా వైపునకే మరలి రావలసిఉన్నది, అప్పుడు మేము, మీరు చేస్తూ ఉండిన కర్మలన్నీ మీకు తెలియజేస్తాము.

إِنَّمَا مَثَلُ الْحَيَاةِ الدُّنْيَا كَمَاءٍ أَنْزَلْنَاهُ مِنَ السَّمَاءِ فَاخْتَلَطَ بِهِ نَبَاتُ الْأَرْضِ مِمَّا يَأْكُلُ النَّاسُ وَالْأَنْعَامُ حَتَّىٰ إِذَا أَخَذَتِ الْأَرْضُ زُخْرُفَهَا وَازَّيَّنَتْ وَظَنَّ أَهْلُهَا أَنَّهُمْ قَادِرُونَ عَلَيْهَا أَتَاهَا أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا فَجَعَلْنَاهَا حَصِيدًا كَأَنْ لَمْ

24. వాస్తవానికి ఈ ప్రాపంచిక జీవితాన్ని ఇలా పోల్చవచ్చు: మేము ఆకాశంనుండి నీటిని కురిపించగా దాని నుండి భూమిలో మానవులకు మరియు పశువులకు తినటానికి, వివిధరకాల చెట్లూ చేమలూ పెరుగుతాయి. అప్పుడు భూమి తన అలంకారంతో వర్ధిల్లుతూ ఉండగా, దాని

---

1. ఇక్రిమా బిన్-అబూ జహల్ (ర'ది.'అ.) మక్కా విజయం తరువాత మక్కాను విడిచి, ఒక నావలో కూర్చొని పోతూవుండగా, ఆ నావ తుఫానులో చిక్కుకుంటుంది. నావ నడిపించే వాడు: "ఇప్పుడు మమ్మల్ని రక్షించగలవాడు కేవలం ఆ ఏకైక ఆరాధ్యుడు అల్లాహ్ (సు.తా.) మాత్రమే! కావున మీరు ఆయనను ప్రార్థించండి." అని అంటాడు. అప్పుడు - ము'హమ్మద్ ('స'అస) అనే మాటలు నిజమేనని - ఇక్రిమా అర్థం చేసుకుంటాడు. "ఒకవేళ ఈ తుఫాను నుండి బ్రతికి బయటపడితే ఇస్లాం స్వీకరిస్తాను." అని అతడు నిర్ణయించుకుంటాడు. ఆ ఆపద దాటిన తరువాత అతడు దైవప్రవక్త ('స'అస) దగ్గరికివచ్చి ఇస్లాం స్వీకరిస్తాడు. (సునన్ నసాయీ', అబూ-దావూద్ నం. 2683, అల్బానీ ప్రమాణీకం నం.1723).
2. ఇదే మానవుడి కృతఘ్నతా బుద్ధి. ఇది ఈ సూరహ్ 12వ ఆయత్‌లో మరియు ఖుర్ఆన్‌లో ఇతర ఎన్నోచోట్లలో పేర్కొనబడింది.

www.Quranpdf.blogspot.in

تَغْنَ بِالْأَمْسِ ۚ كَذَٰلِكَ نُفَصِّلُ الْآيَاتِ لِقَوْمٍ
يَتَفَكَّرُونَ ﴿٢٤﴾

యజమానులు నిశ్చయంగా, అది తమ వశంలో ఉందనుకుంటారు; అలాంటి సమయంలో అకస్మాత్తుగా రాత్రి పూటనో లేక పగటిపూటనో మా తీర్పు వస్తుంది. అప్పుడు మేము దానిని - నిన్నటి వరకు ఏమీ లేని - కోసివేసిన పంటపొలంగా మార్చివేస్తాము. ఈ విధంగా మేము మా సూచనలను ఆలోచించే ప్రజలకొరకు స్పష్టంగా వివరిస్తాము.

وَاللَّهُ يَدْعُو إِلَىٰ دَارِ السَّلَامِ وَيَهْدِي مَن يَشَاءُ
إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٢٥﴾

25. మరియు అల్లాహ్ మిమ్మల్ని శాంతి నిలయం (దారుస్సలాం) వైపునకు ఆహ్వానిస్తున్నాడు. మరియు ఆయన తాను కోరినవానికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు. (1/2)

لِّلَّذِينَ أَحْسَنُوا الْحُسْنَىٰ وَزِيَادَةٌ ۖ وَلَا يَرْهَقُ
وُجُوهَهُمْ قَتَرٌ وَلَا ذِلَّةٌ ۚ أُولَٰئِكَ أَصْحَابُ الْجَنَّةِ ۖ هُمْ
فِيهَا خَالِدُونَ ﴿٢٦﴾

26. * మంచి పనులు చేసిన వారికి, మంచి ఫలితం దొరుకుతుంది. మరియు ఇంకా ఎక్కువ లభిస్తుంది.[1] మరియు వారి ముఖాలు నల్లబడవు మరియు వారికి అవమానమూ జరుగదు. అలాంటి వారు స్వర్గవాసులు. వారందు శాశ్వతంగా ఉంటారు.

وَالَّذِينَ كَسَبُوا السَّيِّئَاتِ جَزَاءُ سَيِّئَةٍ بِمِثْلِهَا
وَتَرْهَقُهُمْ ذِلَّةٌ ۖ مَّا لَهُم مِّنَ اللَّهِ مِنْ عَاصِمٍ ۖ كَأَنَّمَا
أُغْشِيَتْ وُجُوهُهُمْ قِطَعًا مِّنَ اللَّيْلِ مُظْلِمًا ۚ أُولَٰئِكَ
أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٧﴾

27. మరియు పాపకార్యాలు చేసినవారికి, వారి పాపాలకు తగినట్టి ప్రతిఫలం లభిస్తుంది మరియు వారిని అవమానం క్రమ్ముకుంటుంది. అల్లాహ్ నుండి వారిని రక్షించేవాడెవ్వడూ ఉండడు. వారి ముఖాలు చీకటిరాత్రి యొక్క నల్లని తెరల వంటి వాటితో కప్పబడిఉంటాయి.[2] అలాంటి వారు నరకాగ్నివాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

وَيَوْمَ نَحْشُرُهُمْ جَمِيعًا ثُمَّ نَقُولُ لِلَّذِينَ أَشْرَكُوا
مَكَانَكُمْ أَنتُمْ وَشُرَكَاؤُكُمْ ۚ فَزَيَّلْنَا بَيْنَهُمْ ۖ وَقَالَ
شُرَكَاؤُهُم مَّا كُنتُمْ إِيَّانَا تَعْبُدُونَ ﴿٢٨﴾

28. మరియు మేము వారందరినీ సమావేశ పరచిన రోజు,[3] సాటికల్పించిన (షిర్కు చేసిన) వారితో ఇలా అంటాము: "మీరునూ మరియు మీరు అల్లాహ్‌కు సాటికల్పించిన వారునూ, మీ

---

1. చూడండి, 6:160 మరియు 27:89.

2. చూడండి, 3:106 మరియు 80:38-41.

3. చూడండి, 18:47.

www.Quranpdf.blogspot.in

స్థానాలలోనే ఆగండి!'' ఆ పిదప మేము వారిని వేరుచేస్తాము.[1] వారు అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించిన, వారి (దైవాలు) ఇలా అంటారు: ''మీరు ఆరాధిస్తూ ఉండేది మమ్మల్ని కాదు;[2]

29. ''ఇక మీకూ మరియు మాకూ మధ్య అల్లాహ్ సాక్ష్యంచాలు. నిశ్చయంగా, మీరు (చేస్తూవున్న) ఆరాధన గురించి మాకు ఏ మాత్రం తెలియదు!''[3]

فَكَفَىٰ بِاللَّهِ شَهِيدًا بَيْنَنَا وَبَيْنَكُمْ إِن كُنَّا عَنْ عِبَادَتِكُمْ لَغَافِلِينَ ﴿٢٩﴾

30. అక్కడ ప్రతివ్యక్తి తాను ముందుగా చేసి పంపుకున్న కర్మలను తెలుసుకుంటాడు. అందరూ తమ వాస్తవయజమాని అయిన అల్లాహ్ వైపునకు మరలింపబడతారు. మరియు వారు కల్పించుకున్న (బూటక దైవాలన్నీ) వారిని వీడిపోతాయి.[4]

هُنَالِكَ تَبْلُو كُلُّ نَفْسٍ مَّا أَسْلَفَتْ ۚ وَرُدُّوا إِلَى اللَّهِ مَوْلَاهُمُ الْحَقِّ ۖ وَضَلَّ عَنْهُم مَّا كَانُوا يَفْتَرُونَ ﴿٣٠﴾

31. వారిని అడుగు: ''ఆకాశం నుండి మరియు భూమి నుండి మీకు జీవనోపాధిని ఇచ్చేవాడు ఎవడు? వినేశక్తీ, చూసేశక్తీ ఎవడి ఆధీనంలో ఉన్నాయి? మరియు ప్రాణంలేని దాని నుండి ప్రాణమున్న దానిని మరియు ప్రాణమున్న దానినుండి ప్రాణంలేని దానిని తీసేవాడు ఎవడు? మరియు ఈ విశ్వ వ్యవస్థను నడుపుతున్నవాడు ఎవడు?'' వారు: ''అల్లాహ్!'' అని తప్పకుండా అంటారు. అప్పుడను: ''అయితే మీరు దైవభీతి కలిగిఉండరా?''

قُلْ مَن يَرْزُقُكُم مِّنَ السَّمَاءِ وَالْأَرْضِ أَمَّن يَمْلِكُ السَّمْعَ وَالْأَبْصَارَ وَمَن يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَمَن يُدَبِّرُ الْأَمْرَ ۚ فَسَيَقُولُونَ اللَّهُ ۚ فَقُلْ أَفَلَا تَتَّقُونَ ﴿٣١﴾

32. ఆయనే అల్లాహ్! మీ నిజమైన ప్రభువు.

فَذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمُ الْحَقُّ ۖ فَمَاذَا بَعْدَ الْحَقِّ إِلَّا الضَّلَالُ ۖ

1. చూడండి, 36:59 మరియు 30:43.

2. చూడండి, 34:41.

3. చూడండి, 46:5-6 ఇక్కడ విశదపరచబడుతున్నది ఏమిటంటే, ఏ సాధూ సన్యాసులను, దర్గాలను, వలీలను, ప్రవక్తలను వీరు ఆరాధించేవారో వారు: ''మాకు వీరితో ఎలాంటి సంబంధం లేదు, వీరి ఆరాధన గురించి మాకు ఏమీ తెలియదు.'' అని అంటారు. ఇంకా చూడండి, 5:116-117, 10:30, 11:21, 16:87 మరియు 28:75.

4. అంటే వారికి అక్కడ అల్లాహ్ (సు.తా.) తప్ప వారి ఏ కల్పిత దైవం కూడా పనికిరాదు.

www.Quranpdf.blogspot.in

فَاَنّٰى تُصْرَفُوْنَ ۝

అయితే సత్యం తరువాత, మార్గభ్రష్టత్వం తప్ప మిగిలేదేమిటి? అయితే మీరు ఎందుకు (సత్యంనుండి) తప్పించబడుతున్నారు?

كَذٰلِكَ حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِيْنَ فَسَقُوْٓا اَنَّهُمْ لَا يُؤْمِنُوْنَ ۝

33. ఈ విధంగా దుష్టులైన వారి విషయంలో వారెన్నడూ విశ్వసించరని, నీ ప్రభువు అన్నమాట నిజమయింది.[1]

قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ ؕ قُلِ اللّٰهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ فَاَنّٰى تُؤْفَكُوْنَ ۝

34. వారిని అడుగు: "మీరు అల్లాహ్‌కు సాటిగా కల్పించుకున్న వారిలో సృష్టిని మొదటిసారి ఆరంభించేవాడు, తరువాత దానిని తిరిగి ఉనికిలోకి తెచ్చేవాడు ఎవడైనాడున్నాడా?" ఇలా అను: "సృష్టిని ఆరంభించేవాడు, దానిని తిరిగి ఉనికిలోకి తెచ్చేవాడూ కేవలం అల్లాహ్ మాత్రమే! అయితే మీరు ఎందుకు మోసగింప (సత్యం నుండి మరలింప) బడుతున్నారు?"

قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّهْدِيْٓ اِلَى الْحَقِّ ؕ قُلِ اللّٰهُ يَهْدِيْ لِلْحَقِّ ؕ اَفَمَنْ يَّهْدِيْٓ اِلَى الْحَقِّ اَحَقُّ اَنْ يُّتَّبَعَ اَمَّنْ لَّا يَهِدِّيْٓ اِلَّآ اَنْ يُّهْدٰى ۚ فَمَا لَكُمْ ۗ كَيْفَ تَحْكُمُوْنَ ۝

35. వారిని అడుగు: "మీరు అల్లాహ్‌కు సాటి కల్పించుకున్న వారిలో సత్యం వైపునకు మార్గదర్శకత్వం చేసేవాడు, ఎవడైనా ఉన్నాడా?" ఇంకా ఇలా అను: "కేవలం అల్లాహ్‌యే సత్యం వైపునకు మార్గదర్శకత్వం చేసేవాడు. ఏమీ? సత్యం వైపునకు మార్గదర్శకత్వం చేసేవాడు విధేయతకు ఎక్కువ అర్హుడా? లేక మార్గదర్శకత్వం చేయబడితేనే తప్ప స్వయంగా సన్మార్గం పొందలేని వాడా? అయితే మీ కేమయింది? మీరెలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు?"

وَمَا يَتَّبِعُ اَكْثَرُهُمْ اِلَّا ظَنًّا ؕ اِنَّ الظَّنَّ لَا يُغْنِيْ مِنَ الْحَقِّ شَيْـًٔا ؕ اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِمَا يَفْعَلُوْنَ ۝

36. మరియు వారిలో చాలా మంది తమ ఊహలను మాత్రమే అనుసరించేవారున్నారు. నిశ్చయంగా ఊహ, సత్య (అవగాహనకు) ఏ మాత్రం పనికిరాదు.[2] నిశ్చయంగా, వారు

---

1. చూడండి, 39:71.

2. చాలామంది ఊహలను, అంటే తమ కల్పనలను లేక భావనలను అనుసరించే వారున్నారు. కాని సత్యం ముందు ఊహలకు, భావనలకు, కల్పనలకు ఎలాంటి స్థానం లేదు. ఖుర్ఆన్‌లో 'జన్న'

www.Quranpdf.blogspot.in

చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

37. మరియు అల్లాహ్ తప్ప మరొకరి ద్వారా ఈ ఖుర్ఆన్ కల్పించబడటం సంభవంకాదు; వాస్తవానికి ఇది (పూర్వ గ్రంథాలలో) మిగిలి ఉన్న దానిని (సత్యాన్ని) ధృవపరుస్తోంది మరియు ఇది (ముఖ్య సూచనలను) వివరించే గ్రంథం; ఇది సమస్తలోకాల పోషకుడైన (అల్లాహ్) తరఫునుండి వచ్చిందనటంలో ఎలాంటి సందేహం లేదు!

وَمَا كَانَ هَٰذَا الْقُرْآنُ أَن يُفْتَرَىٰ مِن دُونِ اللَّهِ
وَلَٰكِن تَصْدِيقَ الَّذِي بَيْنَ يَدَيْهِ وَتَفْصِيلَ
الْكِتَابِ لَا رَيْبَ فِيهِ مِن رَّبِّ الْعَالَمِينَ ﴿٣٧﴾

38. అయినా వారు: "అతనే (ము'హమ్మదే) దీనిని కల్పించాడు." అని అంటున్నారా? వారితో అను: "మీరు సత్యవంతులే అయితే - అల్లాహ్‌ను విడిచి మీరు పిలువగలిగే వారి నందరినీ (మీ సహాయానికి) పిలుచుకొని - దీనివంటి ఒక్క సూరహ్‌నైనా (రచించి) తీసుకురండి!"[1]

أَمْ يَقُولُونَ افْتَرَاهُ ۖ قُلْ فَأْتُوا بِسُورَةٍ مِّثْلِهِ
وَادْعُوا مَنِ اسْتَطَعْتُم مِّن دُونِ اللَّهِ إِن كُنتُمْ
صَادِقِينَ ﴿٣٨﴾

39. కాని వారు - దాని జ్ఞానాన్ని ఇముడ్చు కొనక ముందే మరియు దాని వ్యాఖ్యానం వారివద్దకు రాకముందే - దానిని అబద్ధమని తిరస్కరించారు. వీరికి పూర్వమున్న వారు కూడా ఈ విధంగానే అబద్ధమని తిరస్కరించారు. కావున, చూశారా! ఆ దుర్మార్గుల ముగింపు ఎలా జరిగిందో!

بَلْ كَذَّبُوا بِمَا لَمْ يُحِيطُوا بِعِلْمِهِ وَلَمَّا يَأْتِهِمْ
تَأْوِيلُهُ ۚ كَذَٰلِكَ كَذَّبَ الَّذِينَ مِن قَبْلِهِمْ ۖ فَانظُرْ
كَيْفَ كَانَ عَاقِبَةُ الظَّالِمِينَ ﴿٣٩﴾

40. మరియు వారిలో కొందరు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) నమ్మేవారున్నారు మరికొందరు దీనిని నమ్మని వారున్నారు. మరియు దౌర్జన్య పరులు ఎవరో నీ ప్రభువుకు బాగా తెలుసు.

وَمِنْهُم مَّن يُؤْمِنُ بِهِ وَمِنْهُم مَّن لَّا يُؤْمِنُ بِهِ ۚ
وَرَبُّكَ أَعْلَمُ بِالْمُفْسِدِينَ ﴿٤٠﴾

41. మరియు ఒకవేళ వారు నిన్ను అసత్యుడవని తిరస్కరిస్తే, వారితో అను: "నా కర్మలు నాకు మరియు మీ కర్మలు మీకు. నా

وَإِن كَذَّبُوكَ فَقُل لِّي عَمَلِي وَلَكُمْ عَمَلُكُمْ ۖ أَنتُم
بَرِيئُونَ مِمَّا أَعْمَلُ وَأَنَا بَرِيءٌ مِّمَّا

అనే పదం ఊహ మరియు నిశ్చయం రెండూ అర్థాలలో వాడబడింది. ఈ సందర్భంలో ఊహ లేక కల్పన అనే అర్థంలో వాడబడింది, (ము'హమ్మద్ జూనాగఢి).

1. చూడండి, 2:23 వ్యాఖ్యానం 1; 11:13, 17:88 మరియు 52:34.

www.Quranpdf.blogspot.in

تَعْمَلُونَ ﴿٤١﴾

కర్మలకు మీరు బాధ్యులు కారు మరియు మీ కర్మలకు నేను బాధ్యుడను కాను."

وَمِنْهُم مَّن يَسْتَمِعُونَ إِلَيْكَ ۚ أَفَأَنتَ تُسْمِعُ
الصُّمَّ وَلَوْ كَانُوا لَا يَعْقِلُونَ ﴿٤٢﴾

42. మరియు వారిలో కొందరు నీ మాటలను వింటూఉంటారు! ఏమీ? నీవు చెవిటివారికి వినిపించగలవా? మరియు వారు ఏమీ అర్థంచేసుకోలేక పోయిప్పటికీ (వారికి వినిపించగలవా)?

وَمِنْهُم مَّن يَنظُرُ إِلَيْكَ ۚ أَفَأَنتَ تَهْدِي الْعُمْيَ وَ
لَوْ كَانُوا لَا يُبْصِرُونَ ﴿٤٣﴾

43. మరియు వారిలో కొందరు నీవైపుకు చూస్తూఉంటారు. ఏమీ? నీవు గ్రుడ్డివారికి సరైనమార్గం చూపించగలవా? మరియు వారికి ఏమీ కనిపించనప్పటికి కూడానా?

إِنَّ اللَّهَ لَا يَظْلِمُ النَّاسَ شَيْئًا وَلَٰكِنَّ النَّاسَ
أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٤٤﴾

44. నిశ్చయంగా, అల్లాహ్ మానవులకు ఎలాంటి అన్యాయం చేయడు, కాని మానవులే తమకుతాము అన్యాయం చేసుకుంటారు.

وَيَوْمَ يَحْشُرُهُمْ كَأَن لَّمْ يَلْبَثُوا إِلَّا سَاعَةً مِّنَ النَّهَارِ
يَتَعَارَفُونَ بَيْنَهُمْ ۚ قَدْ خَسِرَ الَّذِينَ كَذَّبُوا بِلِقَاءِ
اللَّهِ وَمَا كَانُوا مُهْتَدِينَ ﴿٤٥﴾

45. మరియు ఆయన (అల్లాహ్) వారిని సమావేశపరచే రోజు, ఒకదినపు ఒక ఘడియ కంటే ఎక్కువ కాలం (ఇహలోకంలో) గడపలేదని వారు భావిస్తారు.[1] వారు ఒకరినొకరు గుర్తుపడతారు.[2] వాస్తవానికి అల్లాహ్‌ను దర్శించవలసివున్న సత్యాన్ని నిరాకరించిన వారు, తీవ్రమైన నష్టానికి గురిఅవుతారు మరియు వారు మార్గదర్శకత్వాన్ని పొందలేకపోయారు.

وَإِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِي نَعِدُهُمْ أَوْ نَتَوَفَّيَنَّكَ
فَإِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ اللَّهُ شَهِيدٌ عَلَىٰ مَا يَفْعَلُونَ ﴿٤٦﴾

46. మరియు (ఓ ముహమ్మద్!) మేము వాస్తవానికి వారికి వాగ్దానం చేసిన (శిక్షలలో) కొన్నింటిని నీకు చూపినా, లేక (అంతకు ముందే) నిన్ను మరణింపజేసినా, వారు మా వైపుకే కదా మరలి రావలసివున్నది. చివరకు వారి కర్మలన్నింటికీ అల్లాహ్‌యే సాక్షి!

---

1. చూడండి, 79:46.

2. చూడండి, 23:101.

www.Quranpdf.blogspot.in

وَلِكُلِّ أُمَّةٍ رَّسُولٌ ۖ فَإِذَا جَاءَ رَسُولُهُمْ قُضِيَ بَيْنَهُم بِالْقِسْطِ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٤٧﴾

47. మరియు ప్రతి సమాజానికీ ఒక ప్రవక్త (పంపబడ్డాడు). ఎప్పుడైతే వారి ప్రవక్త వస్తాడో అప్పుడు వారిమధ్య (వ్యవహారాల) తీర్పు న్యాయంగా చేయబడుతుంది. మరియు వారి కెలాంటి అన్యాయం జరుగదు.[1]

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٤٨﴾

48. మరియు వారిలా అడుగుతున్నారు: "మీరు సత్యవంతులే అయితే ఈ వాగ్దానం ఎప్పుడు పూర్తి కానున్నది?"

قُل لَّا أَمْلِكُ لِنَفْسِي ضَرًّا وَلَا نَفْعًا إِلَّا مَا شَاءَ اللَّهُ ۗ لِكُلِّ أُمَّةٍ أَجَلٌ ۚ إِذَا جَاءَ أَجَلُهُمْ فَلَا يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا يَسْتَقْدِمُونَ ﴿٤٩﴾

49. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "అల్లాహ్ కోరితే తప్ప! నా కొరకు నేను కీడుగానీ, మేలుగానీ చేసుకోగలిగే శక్తి నాకు లేదు.[2] ప్రతి సమాజానికి ఒక గడువు నియమింపబడి ఉంది. వారి గడువు వచ్చినపుడు వారు ఒకఘడియ వెనక గానీ లేక ముందు గానీ కాలేరు."[3]

قُلْ أَرَأَيْتُمْ إِنْ أَتَاكُمْ عَذَابُهُ بَيَاتًا أَوْ نَهَارًا مَّاذَا يَسْتَعْجِلُ مِنْهُ الْمُجْرِمُونَ ﴿٥٠﴾

50. వారితో అను: "ఏమీ? మీరు ఆలోచించారా (చూశారా)! ఒకవేళ ఆయన శిక్ష మీపై రాత్రి గానీ, లేక పగలు గానీ వచ్చిపడితే (మీరేంచేయగలరు)? అయితే దేనికొరకు ఈ అపరాధులు తొందరపెడుతున్నారు?"[4]

أَثُمَّ إِذَا مَا وَقَعَ آمَنتُم بِهِ ۚ آلْآنَ وَقَدْ كُنتُم بِهِ تَسْتَعْجِلُونَ ﴿٥١﴾

51. ఏమి? అది (ఆ శిక్ష) మీపై వచ్చిపడిన తరువాతనే మీరు దానిని నమ్ముతారా? (ఆ రోజు మీరిలా అడగబడతారు): "ఇప్పుడా, (మీరు దానిని నమ్మేది)? వాస్తవానికి మీరు దానికొరకు తొందరపెడ్తూ ఉండేవారు కదా!"

---

1. చూడండి, 6:131-132, 17:15.

2. ఇక్కడ అల్లాహుతా'ఆలా దైవప్రవక్త ('స'అస)తో: "అల్లాహ్ కోరనిదే నాకు నేను, కీడు గానీ, మేలు గానీ, చేసుకోలేను." అని చెప్పమంటున్నాడు. దైవప్రవక్త('స'అస)కే తన స్వంతానికి కీడుగానీ మేలుగానీ చేసుకునే శక్తి లేనప్పుడు, ఇతర వలీలకుగానీ లేక సద్పురుషులకు గానీ - జీవించి ఉన్నా లేక మరణించినా - ఇతరులకు కీడు గానీ మేలు గానీ చేయగల శక్తి ఎలా ఉండగలదు? వారిని అర్థించేవారు ఇది ఎందుకు అర్థంచేసుకోలేరు?

3. చూడండి, 7:34.

4. చూడండి, 6:57-58, 48:32.

www.Quranpdf.blogspot.in

52. అప్పుడు దుర్మార్గులతో ఇలా అనబడుతుంది: "మీరు శాశ్వతమైన శిక్షను అనుభవించండి! మీకు, మీరు చేస్తూ ఉండిన కర్మల ప్రతిఫలం తప్ప వేరే (శిక్ష) విధించబడునా?" (5/8)

ثُمَّ قِيلَ لِلَّذِينَ ظَلَمُوا ذُوقُوا عَذَابَ الْخُلْدِ هَلْ تُجْزَوْنَ إِلَّا بِمَا كُنتُمْ تَكْسِبُونَ ﴿٥٢﴾

53. * మరియు (ఓ ము'హమ్మద్!) వారు ఇంకా ఇలా అడుగుతున్నారు: "ఏమీ? ఇదంతా సత్యమేనా?"[1] వారితో అను: "అవును, నా ప్రభువు సాక్షిగా! ఇదంతా నిశ్చయంగా, జరగబోయే సత్యమే! మరియు మీరు దానినుండి తప్పించుకోలేరు!"

وَيَسْتَنبِئُونَكَ أَحَقٌّ هُوَ ۖ قُلْ إِي وَرَبِّي إِنَّهُ لَحَقٌّ ۖ وَمَا أَنتُم بِمُعْجِزِينَ ﴿٥٣﴾

54. మరియు దుర్మార్గం చేసిన ప్రతివ్యక్తి వద్ద ఒకవేళ వాస్తవానికి భూమిలో ఉన్న ధన మంతా ఉన్నా, దానిని అంతా పరిహారంగా ఇవ్వటానికి సిద్ధపడతాడు,[2] (కాని అది స్వీకరించబడదు). మరియు వారు ఆ శిక్షను చూసినప్పుడు లోలోపల పశ్చాత్తాపపడతారు. మరియు వారి మధ్య తీర్పు న్యాయంగా జరుగుతుంది, మరియు వారి కెలాంటి అన్యాయం జరుగదు.

وَلَوْ أَنَّ لِكُلِّ نَفْسٍ ظَلَمَتْ مَا فِي الْأَرْضِ لَافْتَدَتْ بِهِ ۗ وَأَسَرُّوا النَّدَامَةَ لَمَّا رَأَوُا الْعَذَابَ ۖ وَقُضِيَ بَيْنَهُم بِالْقِسْطِ ۚ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٥٤﴾

55. వినండి! నిశ్చయంగా, ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ ఉన్న సమస్తమూ, అల్లాహ్‌కే చెందినది. తెలుసుకోండి! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం, కాని చాలామందికి ఇది తెలియదు.

أَلَا إِنَّ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۗ أَلَا إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٥٥﴾

56. ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు మరియు ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు.[3]

هُوَ يُحْيِي وَيُمِيتُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٥٦﴾

1. "మరణించి మట్టిగా మారిపోయిన తరువాత కూడా మళ్ళీ సజీవులుగా మునుపటి ఆకారంలో లేపబడతామా?" ఇలాంటి ప్రశ్నలు ఖుర్ఆన్‌లో ఇంకా రెండు చోట్లలో ఉన్నాయి. 34:3, 64:7.

2. చూడండి, 3:91 మరియు 5:36.

3. చూడండి, 11:123.

www.Quranpdf.blogspot.in

57. ఓ మానవులారా! వాస్తవంగా మీ ప్రభువు తరఫునుండి మీ వద్దకు హితోపదేశం (ఈ ఖుర్ఆన్) వచ్చింది మరియు ఇది మీ హృదయాల (రోగాల)కు స్వస్థత నిస్తుంది. మరియు విశ్వసించిన వారికి మార్గదర్శకత్వం మరియు కారుణ్యం (ప్రసాదిస్తుంది).[1]

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ قَدۡ جَآءَتۡكُم مَّوۡعِظَةٞ مِّن رَّبِّكُمۡ وَشِفَآءٞ
لِّمَا فِي ٱلصُّدُورِ وَهُدٗى وَرَحۡمَةٞ لِّلۡمُؤۡمِنِينَ ٥٧

58. ఇలా అను: "ఇది అల్లాహ్ అనుగ్రహం వల్ల మరియు ఆయన కారుణ్యంవల్ల, కావున దీనితో వారిని ఆనందించమను, ఇది వారు కూడబెట్టే దానికంటే ఎంతో మేలైనది."

قُلۡ بِفَضۡلِ ٱللَّهِ وَبِرَحۡمَتِهِۦ فَبِذَٰلِكَ فَلۡيَفۡرَحُواْ
هُوَ خَيۡرٞ مِّمَّا يَجۡمَعُونَ ٥٨

59. ఇలా అను: "మీరు ఆలోచించారా! అల్లాహ్ మీ కొరకు అవతరింపజేసిన జీవనోపాధిలో నుండి మీరు స్వయంగానే కొన్నింటిని ధర్మసమ్మతం, మరికొన్నింటిని నిషేధం చేసుకున్నారు."[2] ఇలా అడుగు: "ఏమీ అల్లాహ్ దీనికి అనుమతి ఇచ్చాడా? లేదా మీ బూటక కల్పనలను అల్లాహ్‌కు అంటగట్టుతున్నారా?"

قُلۡ أَرَءَيۡتُم مَّآ أَنزَلَ ٱللَّهُ لَكُم مِّن رِّزۡقٖ فَجَعَلۡتُم مِّنۡهُ
حَرَامٗا وَحَلَٰلٗا قُلۡ ءَآللَّهُ أَذِنَ لَكُمۡۖ أَمۡ عَلَى ٱللَّهِ
تَفۡتَرُونَ ٥٩

60. మరియు అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించేవారు, తీర్పుదినమును గురించి ఏమనుకుంటున్నారు? నిశ్చయంగా, అల్లాహ్ మానవులయెడల అత్యంత అనుగ్రహం కలవాడు, కాని చాలామంది కృతజ్ఞతలు చూపరు.

وَمَا ظَنُّ ٱلَّذِينَ يَفۡتَرُونَ عَلَى ٱللَّهِ ٱلۡكَذِبَ يَوۡمَ
ٱلۡقِيَٰمَةِۗ إِنَّ ٱللَّهَ لَذُو فَضۡلٍ عَلَى ٱلنَّاسِ وَلَٰكِنَّ
أَكۡثَرَهُمۡ لَا يَشۡكُرُونَ ٦٠

61. మరియు (ఓ ప్రవక్తా!) నీవు ఏ కార్యంలో ఉన్నా మరియు ఖుర్ఆన్ నుండి నీవు దేనిని పఠిస్తూ ఉన్నా మరియు (ఓ మానవులారా!) మీరు ఏమి చేస్తూ ఉన్నా! మీరు మీ పనులలో నిమగ్నులై ఉన్నప్పుడు, మేము మిమ్మల్ని కనిపెట్టుకునే ఉంటాము. భూమ్యాకాశాలలో ఉన్నటువంటి ఒక రవంత (పరమాణువంత) వస్తువైనా, దాని

وَمَا تَكُونُ فِي شَأۡنٖ وَمَا تَتۡلُواْ مِنۡهُ مِن قُرۡءَانٖ
وَلَا تَعۡمَلُونَ مِنۡ عَمَلٍ إِلَّا كُنَّا عَلَيۡكُمۡ شُهُودًا إِذۡ
تُفِيضُونَ فِيهِۚ وَمَا يَعۡزُبُ عَن رَّبِّكَ مِن
مِّثۡقَالِ ذَرَّةٖ فِي ٱلۡأَرۡضِ وَلَا فِي ٱلسَّمَآءِ وَلَآ أَصۡغَرَ
مِن ذَٰلِكَ وَلَآ أَكۡبَرَ إِلَّا فِي كِتَٰبٖ مُّبِينٍ ٦١

---

1. చూడండి, 17:82 మరియు 41:44.

2. చూడండి, 5:101-102.

www.Quranpdf.blogspot.in

కంటే చిన్నదైనా లేదా పెద్దదైనా, నీ ప్రభువు దృష్టినుండి మరుగుగా లేదు. అదంతా ఒక స్పష్టమైన గ్రంథంలో వ్రాయబడి ఉంది.[1]

62. వినండి! నిశ్చయంగా, అల్లాహ్‌కు ప్రియులైన వారికి[2] ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

أَلَآ إِنَّ أَوْلِيَآءَ ٱللَّهِ لَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ
يَحْزَنُونَ ٦٢

63. ఎవరైతే విశ్వసించారో మరియు దైవభీతి కలిగి ఉంటారో!

ٱلَّذِينَ ءَامَنُوا۟ وَكَانُوا۟ يَتَّقُونَ ٦٣

64. వారికి ఇహలోక జీవితంలోనూ మరియు పరలోకంలోనూ శుభవార్త ఉంటుంది. అల్లాహ్ పలుకులలో ఎలాంటి మార్పు ఉండదు. ఇదే ఆ గొప్ప సాఫల్యం (విజయం).

لَهُمُ ٱلْبُشْرَىٰ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَفِى ٱلْـَٔاخِرَةِ ۚ
لَا تَبْدِيلَ لِكَلِمَٰتِ ٱللَّهِ ۚ ذَٰلِكَ هُوَ ٱلْفَوْزُ
ٱلْعَظِيمُ ٦٤

65. మరియు (ఓ ము'హమ్మద్!) వారి మాటలు నిన్ను దుఃఖింపజేయకూడదు. నిశ్చయంగా, శక్తి (గౌరవం)[3] అంతా అల్లాహ్‌కే చెందుతుంది. ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَلَا يَحْزُنكَ قَوْلُهُمْ ۘ إِنَّ ٱلْعِزَّةَ لِلَّهِ جَمِيعًا ۚ
هُوَ ٱلسَّمِيعُ ٱلْعَلِيمُ ٦٥

66. వినండి! నిశ్చయంగా, ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌కే చెందుతుంది. మరియు అల్లాహ్‌ను కాదని ఆయనకు భాగస్వాములను కల్పించి వారిని ప్రార్థించేవారు, ఎవరిని అనుసరిస్తున్నారు? వారు అనుసరిస్తున్నది కేవలం తమ భ్రమలనే. మరియు వారు కేవలం ఊహాగానాలు మాత్రమే చేస్తున్నారు.

أَلَآ إِنَّ لِلَّهِ مَن فِى ٱلسَّمَٰوَٰتِ وَمَن فِى ٱلْأَرْضِ ۗ
وَمَا يَتَّبِعُ ٱلَّذِينَ يَدْعُونَ مِن دُونِ ٱللَّهِ
شُرَكَآءَ ۚ إِن يَتَّبِعُونَ إِلَّا ٱلظَّنَّ وَإِنْ هُمْ إِلَّا
يَخْرُصُونَ ٦٦

67. ఆయనే మీ కొరకు రాత్రిని విశ్రాంతి పొందటానికి మరియు పగటిని (సంపాదించ

هُوَ ٱلَّذِى جَعَلَ لَكُمُ ٱلَّيْلَ لِتَسْكُنُوا۟ فِيهِ

---

1. చూడండి, 6:59, 38, 11:6.

2. *అవ్‌లియా', వలియ్యున్:* (ఏక వ.) ఈ పదానికి, సహాయకుడు, రక్షించే వాడు, పోషించే వాడు, బంధువు, సన్నిహితుడు, ప్రియుడు, యజమాని, స్వామి, కర్త, స్నేహితుడు మొదలైన అర్థాలున్నాయి. చూడండి, 2:257 మరియు 3:68.

3. *'ఇ'జ్జతున్:* అనేపదానికి శక్తి, గౌరవం, ఆదరం అనే అర్థాలున్నాయి.

www.Quranpdf.blogspot.in

وَالنَّهَارَ مُبْصِرًا ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ
لِقَوْمٍ يَسْمَعُونَ ٦٧

టానికి) ప్రకాశవంతంగా చేశాడు. నిశ్చయంగా శ్రద్ధగా వినేవారికి ఇందులో సూచనలున్నాయి.

قَالُوا اتَّخَذَ اللَّهُ وَلَدًا ۗ سُبْحَانَهُ ۖ هُوَ الْغَنِيُّ ۖ لَهُ
مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ إِنْ عِنْدَكُمْ
مِنْ سُلْطَانٍ بِهَٰذَا ۚ أَتَقُولُونَ عَلَى اللَّهِ
مَا لَا تَعْلَمُونَ ٦٨

68. "అల్లాహ్ (ఒకడ్ని) కొడుకుగా చేసుకున్నాడు."[1] అని వారు (యూదులు మరియు క్రైస్తవులు) అంటారు. ఆయన సర్వలోపాలకు అతీతుడు. ఆయన స్వయంసమృద్ధుడు. ఆకాశాలలోను మరియు భూమిలోనూ ఉన్నదంతా ఆయనకే చెందుతుంది! ఇలా అనటానికి మీ దగ్గర ఏదైనా నిదర్శనం ఉందా? ఏమీ? అల్లాహ్‌ను గురించి మీకు తెలియని మాటలు అంటారా?

قُلْ إِنَّ الَّذِينَ يَفْتَرُونَ عَلَى اللَّهِ
الْكَذِبَ لَا يُفْلِحُونَ ٦٩

69. ఇలా అను: "నిశ్చయంగా, అల్లాహ్‌కు అబద్ధం అంటగట్టే వారు ఎన్నటికీ సాఫల్యం పొందరు."

مَتَاعٌ فِي الدُّنْيَا ثُمَّ إِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ
نُذِيقُهُمُ الْعَذَابَ الشَّدِيدَ بِمَا كَانُوا
يَكْفُرُونَ ٧٠

70. ఇహలోకంలో వారు కొంతకాలం సుఖాలు అనుభవించవచ్చు! కాని తరువాత మా వైపునకే, వారికి మరలి రావలసి ఉంది. అప్పుడు మేము వారి సత్యతిరస్కారానికి ఫలితంగా, వారికి కఠిన శిక్షను రుచి చూపుతాము. (3/4)

وَاتْلُ عَلَيْهِمْ نَبَأَ نُوحٍ إِذْ قَالَ لِقَوْمِهِ يَا قَوْمِ إِنْ
كَانَ كَبُرَ عَلَيْكُمْ مَقَامِي وَتَذْكِيرِي بِآيَاتِ اللَّهِ فَعَلَى
اللَّهِ تَوَكَّلْتُ فَأَجْمِعُوا أَمْرَكُمْ وَشُرَكَاءَكُمْ ثُمَّ
لَا يَكُنْ أَمْرُكُمْ عَلَيْكُمْ غُمَّةً ثُمَّ اقْضُوا إِلَيَّ
وَلَا تُنْظِرُونِ ٧١

71. * మరియు వారికి నూ'హ్ గాథను వినిపించు.[2] అతను తన జాతివారితో ఇలా అన్నప్పుడు: "నా జాతి సోదరులారా! నేను మీతో ఉండటం మరియు అల్లాహ్ సూచన (ఆయాత్)లను బోధించటం, మీకు బాధా కరమైనదిగా ఉంటే! నేను మాత్రం అల్లాహ్‌నే నమ్ముకున్నాను. మీరూ మరియు మీరు

---

1. యూదులు అంటారు: " 'ఉ'జైర్ ('అ.స.) అల్లాహ్ కొడుకు." అని. క్రైస్తవులు అంటారు: "ఏసు క్రీస్తు అల్లాహ్ కొడుకు." అని. కుమారుడు ఉండాలని, వారే కోరుతారు, ఎవరైతే తమ మరణం తరువాత తమ ఆస్తిపాస్తులకు వారసుడు ఉండాలని కోరుతారో! అల్లాహ్ (సు.తా.) నిత్యుడు, సజీవుడు, అంతా నశించిన తరువాత కూడా మిగిలి ఉండేవాడు. విశ్వంలో ఉన్న సమస్తమూ ఆయనకే చెందినది. ఆయనే సర్వానికి వారసుడు. అలాంటప్పుడు, ఆయనకు కొడుకు అవసరం ఎందుకుంటుంది. చూడండి, 2:116, 19:90-92 మరియు 6:100.

2. నూ'హ్ ('అ.స.) వివరాలకు చూడండి, 11:36-48 మరియు 7:59-64.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్‌కు సాటి కల్పించిన వారూ, అందరూ కలిసి ఒక (పన్నాగపు) నిర్ణయం తీసుకోండి, తరువాత మీ నిర్ణయంలో మీ కెలాంటి సందేహం లేకుండా చూసుకోండి. ఆ పిదప ఆ పన్నాగాన్ని నాకు వ్యతిరేకంగా ప్రయోగించండి; నాకు ఏమాత్రం వ్యవధి నివ్వకండి.

فَإِن تَوَلَّيْتُمْ فَمَا سَأَلْتُكُم مِّنْ أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا
عَلَى اللَّهِ وَأُمِرْتُ أَنْ أَكُونَ مِنَ الْمُسْلِمِينَ ﴿٧٢﴾

72. "కాని, ఒకవేళ మీరు వెనుదిరిగితే, నేను మాత్రం మీనుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు! నా ప్రతిఫలం కేవలం అల్లాహ్ దగ్గర ఉంది. మరియు నేను కేవలం అల్లాహ్‌కే విధేయుడ (ముస్లిం)నై ఉండాలని ఆజ్ఞాపించబడ్డాను."[1]

فَكَذَّبُوهُ فَنَجَّيْنَاهُ وَمَن مَّعَهُ فِي الْفُلْكِ
وَجَعَلْنَاهُمْ خَلَائِفَ وَأَغْرَقْنَا الَّذِينَ كَذَّبُوا
بِآيَاتِنَا فَانظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُنذَرِينَ ﴿٧٣﴾

73. కాని, వారు అతనిని అబద్ధీకుడని తిరస్కరించారు. కావున మేము అతనిని మరియు అతనితో పాటు ఓడలో ఉన్నవారిని రక్షించి, వారిని భూమికి వారసులుగా చేశాము. మరియు మా సూచనలను అబద్ధాలని తిరస్కరించిన వారిని ముంచివేశాము. కావున చూడండి, హెచ్చరిక చేయబడినా (విశ్వసించని) వారి గతి ఏమయిందో!

ثُمَّ بَعَثْنَا مِن بَعْدِهِ رُسُلًا إِلَىٰ قَوْمِهِمْ فَجَاءُوهُم
بِالْبَيِّنَاتِ فَمَا كَانُوا لِيُؤْمِنُوا بِمَا كَذَّبُوا بِهِ مِن
قَبْلُ كَذَٰلِكَ نَطْبَعُ عَلَىٰ قُلُوبِ الْمُعْتَدِينَ ﴿٧٤﴾

74. అతని (నూ'హ్) తరువాత ప్రవక్తలను వారి వారి జాతుల వారివద్దకు పంపాము. వారు, వారివద్దకు స్పష్టమైన నిదర్శనాలు తీసుకొని వచ్చినా! వారు మొదట అబద్ధమని తిరస్కరించిన విషయాన్ని మళ్ళీ విశ్వసించ లేకపోయారు. ఈ విధంగా మేము హద్దులు మీరి ప్రవర్తించే వారి హృదయాల మీద ముద్రవేస్తాము.

ثُمَّ بَعَثْنَا مِن بَعْدِهِم مُّوسَىٰ وَهَارُونَ إِلَىٰ فِرْعَوْنَ

75. ఇక వారి తరువాత, మూసా మరియు

---

1. నూ'హ్ ('అ.స.) యొక్క ఈ మాటల నుండి తెలిసేదేమిటంటే ప్రవక్తలందరూ, ఇస్లాం - అంటే, ఏకైక ఆరాధ్యుడు అల్లాహ్ (సు.తా.)కే విధేయులై ఉండాలని - బోధించారు. చూడండి, 27:91, 2:131-132, 12:101, 10:84, 7:126, 27:44, 5:111 మరియు 6:162-163.

www.Quranpdf.blogspot.in

وَمَلَإِيْهٖ بِاٰيٰتِنَا فَاسْتَكْبَرُوْا وَكَانُوْا قَوْمًا مُّجْرِمِيْنَ ۝٧٥

హారూన్‌లను మా సూచనలతో ఫిర్‌'ఔన్ మరియు అతని నాయకులవద్దకు పంపితే, వారు దురహంకారం చూపారు. వారు అపరాధులైన జనులు.

فَلَمَّا جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوْٓا اِنَّ هٰذَا لَسِحْرٌ مُّبِيْنٌ ۝٧٦

76. కావున మా వద్దనుండి సత్యం వారి ముందుకు వచ్చినపుడు వారు: "నిశ్చయంగా, ఇది స్పష్టమైన మంత్రజాలమే!" అని అన్నారు.

قَالَ مُوْسٰٓى اَتَقُوْلُوْنَ لِلْحَقِّ لَمَّا جَآءَكُمْ ۭ اَسِحْرٌ هٰذَا ۭ وَلَا يُفْلِحُ السّٰحِرُوْنَ ۝٧٧

77. మూసా అన్నాడు: "ఏమీ? సత్యం మీ ముందుకు వచ్చిన తరువాత కూడా ఇలా అంటారా? ఏమీ? ఇది మంత్రజాలమా? మరియు మాంత్రికులు ఎన్నడూ సాఫల్యం పొందరు కదా!"

قَالُوْٓا اَجِئْتَنَا لِتَلْفِتَنَا عَمَّا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا وَتَكُوْنَ لَكُمَا الْكِبْرِيَآءُ فِي الْاَرْضِ ۭ وَمَا نَحْنُ لَكُمَا بِمُؤْمِنِيْنَ ۝٧٨

78. వారన్నారు: "మా తండ్రితాతలు నడిచిన మార్గం నుండి మమ్మల్ని మళ్ళించాలని మరియు మీ ఇద్దరి పెద్దరికాన్ని భూమిలో స్థాపించాలనా, మీరిద్దరూ వచ్చింది? మరియు మేము మీ ఇద్దరినీ ఏ మాత్రం విశ్వసించము!"

وَقَالَ فِرْعَوْنُ ائْتُوْنِيْ بِكُلِّ سٰحِرٍ عَلِيْمٍ ۝٧٩

79. మరియు ఫిర్‌'ఔన్ (తన వారితో) అన్నాడు: "నేర్పుగల ప్రతి మాంత్రికుణ్ణి నా వద్దకు తీసుకురండి!"

فَلَمَّا جَآءَ السَّحَرَةُ قَالَ لَهُمْ مُّوْسٰٓى اَلْقُوْا مَآ اَنْتُمْ مُّلْقُوْنَ ۝٨٠

80. మాంత్రికులు వచ్చిన తరువాత మూసా వారితో: "మీరు విసరదలచుకున్న వాటిని విసరండి!" అని అన్నాడు.

فَلَمَّآ اَلْقَوْا قَالَ مُوْسٰى مَا جِئْتُمْ بِهِ ۙ السِّحْرُ ۭ اِنَّ اللّٰهَ سَيُبْطِلُهٗ ۭ اِنَّ اللّٰهَ لَا يُصْلِحُ عَمَلَ الْمُفْسِدِيْنَ ۝٨١

81. వారు విసరగానే మూసా: "మీరు విసిరింది మంత్రజాలం. నిశ్చయంగా, అల్లాహ్ దానిని భంగపరుస్తాడు.[1] నిశ్చయంగా అల్లాహ్ దౌర్జన్యపరుల కార్యాలను చక్కబడనివ్వడు.

وَيُحِقُّ اللّٰهُ الْحَقَّ بِكَلِمٰتِهٖ وَلَوْ كَرِهَ الْمُجْرِمُوْنَ ۝٨٢

82. మరియు అల్లాహ్ తన ఆజ్ఞతో సత్యాన్ని సత్యంగా నిరూపిస్తాడు,[2] అది అపరాధులకు

---

1. చూడండి, 7:116 మరియు 20:66.

2. చూడండి, 8:7 మరియు 42:24.

www.Quranpdf.blogspot.in

ఎంత అసహ్యాకరమైనా సరే!''

فَمَآ اٰمَنَ لِمُوْسٰٓى اِلَّا ذُرِّيَّةٌ مِّنْ قَوْمِهٖ عَلٰى خَوْفٍ مِّنْ فِرْعَوْنَ وَمَلَا۟ىٕهِمْ اَنْ يَّفْتِنَهُمْ ۗ وَاِنَّ فِرْعَوْنَ لَعَالٍ فِى الْاَرْضِ ۚ وَاِنَّهٗ لَمِنَ الْمُسْرِفِيْنَ ۝٨٣

83. కాని ఫిర్'ఔన్ మరియు అతని నాయకులు తమను హింసిస్తారేమో అనే భయంతో! అతని జాతివారిలోని కొందరు ప్రజలు తప్ప ఇతరులు మూసాను విశ్వసించలేదు.[1] మరియు వాస్తవానికి, ఫిర్'ఔన్ దేశంలో ప్రాబల్యం వహించి ఉండేవాడు. మరియు నిశ్చయంగా, అతడు మితి మీరి ప్రవర్తించేవారిలో ఒకడుగా ఉండేవాడు.

وَقَالَ مُوْسٰى يٰقَوْمِ اِنْ كُنْتُمْ اٰمَنْتُمْ بِاللّٰهِ فَعَلَيْهِ تَوَكَّلُوْٓا اِنْ كُنْتُمْ مُّسْلِمِيْنَ ۝٨٤

84. మరియు మూసా అన్నాడు: ''నా జాతి ప్రజలారా! మీకు నిజంగానే అల్లాహ్ మీద విశ్వాసం ఉంటే మరియు మీరు నిజంగానే అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) అయితే, మీరు ఆయన (అల్లాహ్) పైననే నమ్మకం ఉంచుకోండి.''[2]

فَقَالُوْا عَلَى اللّٰهِ تَوَكَّلْنَا ۚ رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ۝٨٥

85. అప్పుడు వారిలా జవాబిచ్చారు: ''మేము అల్లాహ్‌నే నమ్ముకున్నాము. ఓ మా ప్రభూ! మమ్మల్ని దుర్మార్గులకు పరీక్షా సాధనంగా చేయకు;

وَنَجِّنَا بِرَحْمَتِكَ مِنَ الْقَوْمِ الْكٰفِرِيْنَ ۝٨٦

86. ''మరియు నీ కారుణ్యంతో మమ్మల్ని సత్యతిరస్కార ప్రజలనుండి కాపాడు.''

وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰى وَاَخِيْهِ اَنْ تَبَوَّاٰ لِقَوْمِكُمَا بِمِصْرَ بُيُوْتًا وَّاجْعَلُوْا بُيُوْتَكُمْ قِبْلَةً وَّاَقِيْمُوا الصَّلٰوةَ ۗ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ۝٨٧

87. మరియు మేము మూసాకు మరియు అతని సోదరునికి ఇలా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము: ''మీరు, మీ జాతి వారి కొరకు ఈజిప్టులో గృహాలను సమకూర్చుకోండి. మరియు మీ గృహాలను, ప్రార్థనా స్థలాలుగా చేసుకొని నమా'జ్‌లను స్థాపించండి.[3] మరియు

---

1. చూడండి, 7:120-126.

2. చూడండి, 7:128-129.

3. దీని అర్థం ఏమిటంటే ఫిర్'ఔన్ జాతివారి దౌర్జన్యాల నుండి తప్పించుకోవటానికి వారితో: ''మీరు మీ ఇండ్లలోనే ప్రార్థనాస్థలాలు ఏర్పాటు చేసుకొని, బైతుల్ మఖ్దిస్ వైపునకు మరలి ప్రార్థనలు చేయండి.'' అని, ఆదేశమివ్వబడింది.

www.Quranpdf.blogspot.in

విశ్వాసులకు శుభవార్తలు ఇవ్వు."

88. మూసా ఇలా ప్రార్థించాడు: "ఓ మా ప్రభూ! నిశ్చయంగా, నీవు ఫిర్'ఔన్‌కు మరియు అతని నాయకులకు ఇహలోక జీవితంలో వైభవం మరియు సంపదలను ప్రసాదించావు. ఓ మా ప్రభూ! వారిని (ప్రజలను) నీ మార్గం నుండి తప్పించటానికా ఇవి? ఓ మా ప్రభూ! వారి సంపదలను ధ్వంసం చేయి, వారి హృదయాలపై కఠినావస్థను కలుగజేయి, ఎందుకంటే వారు కఠిన శిక్షను చూసేంతవరకు విశ్వసించరు!"[1]

وَقَالَ مُوسَىٰ رَبَّنَآ إِنَّكَ ءَاتَيْتَ فِرْعَوْنَ
وَمَلَأَهُۥ زِينَةً وَأَمْوَٰلًا فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا رَبَّنَا
لِيُضِلُّوا۟ عَن سَبِيلِكَ رَبَّنَا ٱطْمِسْ عَلَىٰٓ أَمْوَٰلِهِمْ
وَٱشْدُدْ عَلَىٰ قُلُوبِهِمْ فَلَا يُؤْمِنُوا۟ حَتَّىٰ يَرَوُا۟
ٱلْعَذَابَ ٱلْأَلِيمَ ﴿٨٨﴾

89. (అల్లాహ్) సెలవిచ్చాడు: "మీ ఉభయుల ప్రార్థన అంగీకరించబడింది. మీరిద్దరూ (ఋజుమార్గంపై) స్థిరంగా ఉండండి. మీరిద్దరూ తెలివిలేని వారి మార్గాన్ని అనుసరించకండి." (7/8)

قَالَ قَدْ أُجِيبَت دَّعْوَتُكُمَا فَٱسْتَقِيمَا وَلَا
تَتَّبِعَآنِّ سَبِيلَ ٱلَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٨٩﴾

90. * మరియు మేము ఇస్రాయీ'ల్ సంతతి వారిని సముద్రం దాటించాము. ఆ పిదప ఫిర్'ఔన్ మరియు అతని సైనికులు దౌర్జన్యంతో మరియు శత్రుత్వంతో వారిని వెంబడించారు. చివరకు (ఫిర్'ఔన్) మునిగి పోతూ అన్నాడు:[2] "నిశ్చయంగా, ఇస్రాయీ'ల్ సంతతివారు విశ్వసించిన దేవుడు తప్ప మరొక దేవుడు లేడని నేను విశ్వసించాను. నేను విధేయుల (ముస్లింల)లో చేరాను!"

وَجَٰوَزْنَا بِبَنِىٓ إِسْرَٰٓءِيلَ ٱلْبَحْرَ فَأَتْبَعَهُمْ فِرْعَوْنُ
وَجُنُودُهُۥ بَغْيًا وَعَدْوًا حَتَّىٰٓ إِذَآ أَدْرَكَهُ ٱلْغَرَقُ قَالَ
ءَامَنتُ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّا ٱلَّذِىٓ ءَامَنَتْ بِهِۦ بَنُوٓا۟
إِسْرَٰٓءِيلَ وَأَنَا۠ مِنَ ٱلْمُسْلِمِينَ ﴿٩٠﴾

91. (అతనికి ఇలా జవాబు ఇవ్వబడింది):

ءَآلْـَٰٔنَ وَقَدْ عَصَيْتَ قَبْلُ وَكُنتَ مِنَ

---

1. నూ'హ్ ('అ.స.) 950 సంవత్సరాల వరకు ధర్మ ప్రచారం చేసినా కూడా అతని జాతివారు, ఇస్లాం వైపుకు రాలేదు, వారు అతని ఆహ్వానాన్ని తిరస్కరించారు. ఆ తరువాత అతను సహించలేక చేసిన శాపాన్ని గురించి చూడండి, 71:26. అదేవిధంగా మూసా ('అ.స.) కూడా సహించుకోలేక వారి మీదకు ఆపదలను పంపమని అల్లాహ్ (సు.తా.)ను ప్రార్థించారు.

2. ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన కథలు గుణపాఠం నేర్చుకోవటానికే ఉన్నాయి కానీ కథలు చెప్పాలనే ఉద్దేశ్యంతో కాదు. చూడండి ఖుర్ఆన్, 2:50 మరియు సూరహ్ అష్-షు'అరా.

الْمُفْسِدِينَ ﴿٩١﴾

''ఇప్పుడా,[1] (నీవు విశ్వసించేది)? మరియు వాస్తవానికి నీవు, ఇంతవరకు ఆజ్ఞోల్లంఘన చేస్తూ ఉన్నావు మరియు దౌర్జన్యపరులలో చేరి ఉన్నావు కదా!

فَالْيَوْمَ نُنَجِّيكَ بِبَدَنِكَ لِتَكُونَ لِمَنْ خَلْفَكَ آيَةً ۚ
وَإِنَّ كَثِيرًا مِّنَ النَّاسِ عَنْ آيَاتِنَا لَغَافِلُونَ ﴿٩٢﴾

92. ''ఇక నీ తరువాత వచ్చేవారికి ఒక సూచనగా ఉండటానికి ఈ నాడు నీ శవాన్ని కాపాడుతాము.'' మరియు నిశ్చయంగా, చాలామంది ప్రజలు మా సూచనల పట్ల నిర్లక్ష్యులై ఉన్నారు.

وَلَقَدْ بَوَّأْنَا بَنِي إِسْرَائِيلَ مُبَوَّأَ صِدْقٍ
وَرَزَقْنَاهُم مِّنَ الطَّيِّبَاتِ فَمَا اخْتَلَفُوا حَتَّىٰ
جَاءَهُمُ الْعِلْمُ ۚ إِنَّ رَبَّكَ يَقْضِي بَيْنَهُمْ يَوْمَ
الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٩٣﴾

93. మరియు వాస్తవానికి మేము ఇస్రాయీ'ల్ సంతతి వారికి ఉండటానికి మంచి స్థానాన్ని ఇచ్చి, వారికి ఉత్తమ జీవనోపాధిని ప్రసాదించాము. మరియు వారివద్దకు దివ్య జ్ఞానం వచ్చినంతవరకు వారిమధ్య భేదాభిప్రాయాలు రాలేదు. నిశ్చయంగా, నీ ప్రభువు పునరుత్థానదినమున వారిమధ్య ఉన్న భేదాభిప్రాయాలను గురించి తీర్పుచేస్తాడు.

فَإِن كُنتَ فِي شَكٍّ مِّمَّا أَنزَلْنَا إِلَيْكَ فَاسْأَلِ
الَّذِينَ يَقْرَءُونَ الْكِتَابَ مِن قَبْلِكَ ۚ لَقَدْ
جَاءَكَ الْحَقُّ مِن رَّبِّكَ فَلَا تَكُونَنَّ مِنَ الْمُمْتَرِينَ ﴿٩٤﴾

94. (ఓ ము'హమ్మద్!) ఒకవేళ నీ వైపునకు అవతరింపజేయబడిన విషయాలను గురించి నీకేమైనా సందేహంఉంటే నీకు పూర్వం వచ్చిన గ్రంథాన్ని చదువుతున్న వారిని అడుగు! వాస్తవంగా, నీ ప్రభువు తరఫునుండి నీ వద్దకు సత్యం వచ్చింది. కావున నీవు సందేహించే వారిలో చేరకు;

وَلَا تَكُونَنَّ مِنَ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِ اللَّهِ
فَتَكُونَ مِنَ الْخَاسِرِينَ ﴿٩٥﴾

95. మరియు అల్లాహ్ సూచనలను అబద్ధాలని నిరాకరించినవారిలో చేరకు. అలాచేస్తే నీవు కూడా తప్పక నష్టం పొందేవారిలో చేరిపోతావు.

إِنَّ الَّذِينَ حَقَّتْ عَلَيْهِمْ كَلِمَتُ رَبِّكَ لَا
يُؤْمِنُونَ ﴿٩٦﴾

96. నిశ్చయంగా, ఎవరి విషయంలోనైతే నీ ప్రభువు వాక్కు సత్యమని నిరూపించబడిందో, వారు ఎన్నటికీ విశ్వసించరు.

---

1. చూడండి, 4:18.

www.Quranpdf.blogspot.in

وَلَوْ جَآءَتْهُمْ كُلُّ اٰيَةٍ حَتّٰى يَرَوُا الْعَذَابَ الْاَلِيْمَ ﴿٩٧﴾

97. మరియు ఒకవేళ వారి వద్దకు ఏ విధమైన అద్భుతసూచన వచ్చినా! వారు బాధాకరమైన శిక్షను చూడనంత వరకు (విశ్వసించరు).[1]

فَلَوْلَا كَانَتْ قَرْيَةٌ اٰمَنَتْ فَنَفَعَهَآ اِيْمَانُهَآ اِلَّا قَوْمَ يُوْنُسَ ۚ لَمَّآ اٰمَنُوْا كَشَفْنَا عَنْهُمْ عَذَابَ الْخِزْيِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَمَتَّعْنٰهُمْ اِلٰى حِيْنٍ ﴿٩٨﴾

98. యూనుస్ జాతివారు తప్ప! ఇతర ఏ పురవాసులకు కూడా, (శిక్షను చూసిన తరువాత) విశ్వసించగా, వారి విశ్వాసం వారికి లాభదాయకం కాలేకపోయింది! (యూనుస్ జాతి) వారు విశ్వసించిన పిదప మేము వారి నుండి ఇహలోక జీవితపు అవమానకరమైన శిక్షను తొలగించాము. మరియు వారిని కొంతకాలం వరకు వారి (ఇహలోక జీవితాన్ని) అనుభవించే అవకాశాన్ని ఇచ్చాము.[2]

وَلَوْ شَآءَ رَبُّكَ لَاٰمَنَ مَنْ فِي الْاَرْضِ كُلُّهُمْ جَمِيْعًا ۭ اَفَاَنْتَ تُكْرِهُ النَّاسَ حَتّٰى يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿٩٩﴾

99. మరియు నీ ప్రభువు కోరితే, భూమిలో ఉన్న వారందరూ విశ్వసించేవారు. ఏమీ? నీవు మానవులందరినీ విశ్వాసులయ్యే వరకు, వారిని బలవంతంచేస్తూ ఉంటావా?

وَمَا كَانَ لِنَفْسٍ اَنْ تُؤْمِنَ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۭ وَيَجْعَلُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا يَعْقِلُوْنَ ﴿١٠٠﴾

100. మరియు ఏ వ్యక్తి అయినాసరే అల్లాహ్ అనుమతి లేనిదే విశ్వసించజాలడు. జ్ఞానాన్ని ఉపయోగించనివారిపై ఆయన (అవిశ్వాసపు) మాలిన్యాన్ని రుద్దుతాడు.

قُلِ انْظُرُوْا مَاذَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ وَمَا تُغْنِي الْاٰيٰتُ وَالنُّذُرُ عَنْ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ ﴿١٠١﴾

101. ఇలా అను: "ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ, ఏమేమున్నాయో చూడండి!" మరియు విశ్వసించని ప్రజలకు సూచనలు గానీ, హెచ్చరికలు గానీ ఏవిధంగానూ పనికిరావు!

---

1. మా శిక్ష చూసిన తరువాత విశ్వసిస్తే అది వారికి లాభదాయకం కాజాలదు. చూడండి, 40:85.
2. యూనుస్ ('అ.స.), 'నైనవా' (Nineveh) వాసులకు ధర్మప్రచారం చేశారు. కాని వారతనిని తిరస్కరించారు. దానికి అతను కోపపడి ఉద్రేకంతో వారిని శపించి వెళ్ళిపోయారు. వారిపైకి శిక్షరావడం చూసి ప్రజలందరూ ఒక మైదానంలో చేరుకొని అల్లాహ్(సు.తా.)ను మన్నించమని ప్రార్థించారు. వారి క్షమాపణను అంగీకరించి అల్లాహ్ (సు.తా.) వారి శిక్షను తొలగించాడు. ఆ తరువాత వారు అల్లాహ్(సు.తా.)కు విధేయు(ముస్లిము)లు అయ్యారు. ఈ విధంగా శిక్షను చూసిన తరువాత క్షమాపణ అంగీకరించబడిన వారు కేవలం యూనుస్ ('అ.స.) జాతి ప్రజలు మాత్రమే. ఇంకా చూడండి, 21:87-88, 37:139-148, (ఫ'త్హ్ అల్-'ఖదీర్).

www.Quranpdf.blogspot.in

102. ఇప్పుడు వారు, తమకు పూర్వం గతించిన వారికి సంభవించిన దినాల కోసం తప్ప మరి దేనికోసం నిరీక్షిస్తున్నారు? వారితో అను: "మీరూ నిరీక్షించండి! నిశ్చయంగా, నేను కూడా మీతోపాటు నిరీక్షిస్తాను!"

فَهَلْ يَنْتَظِرُوْنَ اِلَّا مِثْلَ اَيَّامِ الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلِهِمْ ۭ قُلْ فَانْتَظِرُوْٓا اِنِّىْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ﴿١٠٢﴾

103. తరువాత (చివరకు) మేము మా ప్రవక్తలను మరియు విశ్వసించిన వారిని కాపాడుతూ ఉంటాము. ఈ విధంగా విశ్వాసులను కాపాడటం మా విధి.

ثُمَّ نُنَجِّيْ رُسُلَنَا وَالَّذِيْنَ اٰمَنُوْا كَذٰلِكَ ۚ حَقًّا عَلَيْنَا نُنْجِ الْمُؤْمِنِيْنَ ﴿١٠٣﴾

104. (ఓ ప్రవక్తా!) ఇలా అను: "ఓ మానవులారా! నా ధర్మాన్ని గురించి మీకు ఎలాంటి సందేహం ఉన్నా అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించే వారిని నేనెన్నడూ ఆరాధించను. అంతేకాదు, నేను అల్లాహ్‌నే ఆరాధిస్తాను. ఆయనే మిమ్మల్ని మరణింపజేస్తాడు. మరియు నేను విశ్వాసులలో ఒకడిగా ఉండాలని ఆదేశించబడ్డాను."

قُلْ يٰٓاَيُّهَا النَّاسُ اِنْ كُنْتُمْ فِيْ شَكٍّ مِّنْ دِيْنِيْ فَلَآ اَعْبُدُ الَّذِيْنَ تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ وَلٰكِنْ اَعْبُدُ اللّٰهَ الَّذِيْ يَتَوَفّٰىكُمْ ښ وَاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ﴿١٠٤﴾

105. (నేను ఇలా ఆజ్ఞాపించబడ్డాను): "నీవు మాత్రం సత్యధర్మమైన ఏకదైవ సిద్ధాంతాన్నే అనుసరించు. మరియు ఎన్నటికీ అల్లాహ్‌కు సాటి కల్పించే (షిర్క్ చేసే) వారిలో చేరకు.

وَاَنْ اَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ حَنِيْفًا ۚ وَلَا تَكُوْنَنَّ مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٠٥﴾

106. "మరియు అల్లాహ్‌ను వదలి నీకు లాభం గానీ మరియు నష్టం గానీ కలిగించలేని దానిని నీవు ప్రార్థించకు. ఒకవేళ నీవు అలాచేస్తే! నిశ్చయంగా, నీవు దుర్మార్గులలో చేరిన వాడవు అవుతావు."

وَلَا تَدْعُ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُكَ وَلَا يَضُرُّكَ ۚ فَاِنْ فَعَلْتَ فَاِنَّكَ اِذًا مِّنَ الظّٰلِمِيْنَ ﴿١٠٦﴾

107. ఒకవేళ అల్లాహ్ నీకు ఏదైనా ఆపద కలిగించదలిస్తే ఆయన తప్ప మరెవ్వరూ దానిని తొలగించలేరు. మరియు ఆయన నీకు మేలు చేయదలిస్తే, ఆయన అనుగ్రహాన్ని ఎవ్వడూ మళ్ళించలేడు. ఆయన తన

وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗٓ اِلَّا هُوَ ۚ وَاِنْ يُّرِدْكَ بِخَيْرٍ فَلَا رَآدَّ لِفَضْلِهٖ ۭ يُصِيْبُ بِهٖ مَنْ يَّشَاۗءُ مِنْ عِبَادِهٖ ۭ وَهُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ﴿١٠٧﴾

www.Quranpdf.blogspot.in

దాసులలో తాను కోరిన వారికి తన అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడు. మరియు ఆయనే క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

قُلْ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ قَدْ جَآءَكُمُ ٱلْحَقُّ مِن رَّبِّكُمْ ۖ
فَمَنِ ٱهْتَدَىٰ فَإِنَّمَا يَهْتَدِى لِنَفْسِهِۦ ۖ وَمَن ضَلَّ
فَإِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۖ وَمَآ أَنَا۠ عَلَيْكُم بِوَكِيلٍ ١٠٨

108. (ఓ ప్రవక్తా!) ఇలా అను: "ఓ మానవులారా! వాస్తవంగా, మీ ప్రభువు తరఫు నుండి మీ వద్దకు సత్యం వచ్చి ఉన్నది. ఇక ఎవడు సన్మార్గాన్ని అనుసరిస్తాడో! నిశ్చయంగా, అతడు తనమేలుకే సన్మార్గాన్ని అనుసరిస్తాడు. ఇక ఎవడు మార్గభ్రష్టుడవుతాడో నిశ్చయంగా తనకే నష్టం కలిగించుకుంటాడు. నేను మీ బాధ్యత వహించేవాడను కాను!"

وَٱتَّبِعْ مَا يُوحَىٰٓ إِلَيْكَ وَٱصْبِرْ حَتَّىٰ يَحْكُمَ ٱللَّهُ ۚ
وَهُوَ خَيْرُ ٱلْحَٰكِمِينَ ١٠٩

109. మరియు (ఓ ప్రవక్తా!) నీపై అవతరింపజేయబడిన సందేశాన్ని (వ'హీని) అనుసరించు. మరియు అల్లాహ్ తీర్పుచేసే వరకు నీవు ఓర్పువహించు. మరియు న్యాయాధిపతులలో ఆయనే అత్యుత్తముడు.

www.Quranpdf.blogspot.in

11. సూరహ్ హూద్

سُورَةُ هُودٍ

ఈ సూరహ్, సూరహ్ యూనుస్ తరువాత, అంతిమ మక్కా కాలంలో అవతరింప జేయబడింది. ఇందులో **123** ఆయతులున్నాయి. ఇందులో మానవుల పరస్పర వ్యవహారాలను గురించి చర్చఉంది. ముఖ్యంగా ఆయత్ 117: "మరియు వాటిలో నివసించే ప్రజలు సద్వర్తనులై ఉన్నంతవరకు, అలాంటి నగరాలను నీ ప్రభువు అన్యాయంగా నాశనం చేసేవాడు కాడు!" దీనిపేరు **50**వ **ఆయత్** నుండి గ్రహింపబడింది. హూద్ ('అ.స.) 'అరబ్బు ప్రవక్త. ఈ సూరహ్‌లో ఇంకా ఇద్దరు 'అరబ్బు ప్రవక్తల ప్రస్తావన ఉంది. వారు స'మూద్ జాతికి చెందిన 'సాలి'హ్ ('అ.స.) మరియు మద్‌యన్ ప్రాంతానికి చెందిన షు'ఐబ్ ('అ.స.).

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. అలిఫ్-లామ్-రా. (ఇది) ఒక దివ్య గ్రంథం, దీని సూక్తులు (ఆయాత్) నిర్దుష్టమైనవి మరియు మహా వివేచనాపరుడు, సర్వం తెలిసినవాడు అయిన (అల్లాహ్) తరఫునుండి వివరించబడ్డాయి;

الٓرٰ كِتٰبٌ اُحْكِمَتْ اٰيٰتُهٗ ثُمَّ فُصِّلَتْ مِنْ لَّدُنْ حَكِيْمٍ خَبِيْرٍ ﴿١﴾

2. మీరు అల్లాహ్‌ను తప్ప ఇతరులను ఆరాధించకూడదని. (ఓ ము'హమ్మద్ ఇలా అను): "నిశ్చయంగా నేను, ఆయన (అల్లాహ్) తరఫునుండి మీకు హెచ్చరిక చేసేవాడిని మరియు శుభవార్తలు ఇచ్చేవాడిని మాత్రమే!

اَلَّا تَعْبُدُوْٓا اِلَّا اللّٰهَ ۗ اِنَّنِيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ وَّبَشِيْرٌ ﴿٢﴾

3. "మరియు మీరు మీ ప్రభువును క్షమాభిక్ష వేడుకుంటే, తరువాత ఆయన వైపుకు పశ్చాత్తాపంతో మరలితే, ఆయన మీకు నిర్ణయించిన గడువువరకు మంచి సుఖసంతోషాలను ప్రసాదిస్తాడు. మరియు అనుగ్రహాలకు అర్హుడైన ప్రతి ఒక్కనికీ ఆయన తన అనుగ్రహాలను ప్రసాదిస్తాడు. కానీ మీరు వెనుదిరిగితే! నిశ్చయంగా, ఆ గొప్ప దినమున మీపై రాబోయే శిక్షకు నేను భయపడుతున్నాను!

وَّاَنِ اسْتَغْفِرُوْا رَبَّكُمْ ثُمَّ تُوْبُوْٓا اِلَيْهِ يُمَتِّعْكُمْ مَّتَاعًا حَسَنًا اِلٰٓى اَجَلٍ مُّسَمًّى وَّيُؤْتِ كُلَّ ذِيْ فَضْلٍ فَضْلَهٗ ۗ وَاِنْ تَوَلَّوْا فَاِنِّيْٓ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ كَبِيْرٍ ﴿٣﴾

www.Quranpdf.blogspot.in

إِلَى ٱللَّهِ مَرْجِعُكُمْ ۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٤﴾

4. ''అల్లాహ్ వైపునకే మీ మరలింపు ఉంది. మరియు ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు.''

أَلَآ إِنَّهُمْ يَثْنُونَ صُدُورَهُمْ لِيَسْتَخْفُوا۟ مِنْهُ ۚ أَلَا حِينَ يَسْتَغْشُونَ ثِيَابَهُمْ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ۚ إِنَّهُۥ عَلِيمٌۢ بِذَاتِ ٱلصُّدُورِ ﴿٥﴾

5. వినండి! వాస్తవానికి వారు ఆయననుండి దాక్కోవటానికి తమ వక్షాలను త్రిప్పు కుంటున్నారు. జాగ్రత్త! వారు తమ వస్త్రాలలో తమను తాము కప్పుకున్నప్పటికీ, ఆయన (అల్లాహ్)కు వారు దాచే విషయాలూ మరియు వెలిబుచ్చే విషయాలూ అన్నీ బాగా తెలుసు. నిశ్చయంగా, ఆయనకు హృదయాలలో ఉన్నవి (రహస్యాలు) కూడా బాగా తెలుసు.[1]

وَمَا مِن دَآبَّةٍ فِى ٱلْأَرْضِ إِلَّا عَلَى ٱللَّهِ رِزْقُهَا وَيَعْلَمُ مُسْتَقَرَّهَا وَمُسْتَوْدَعَهَا ۚ كُلٌّ فِى كِتَٰبٍ مُّبِينٍ ﴿٦﴾

6. (*) మరియు భూమిపై సంచరించే ప్రతి ప్రాణి జీవనోపాధి (బాధ్యత) అల్లాహ్ పైననే ఉంది. ఆయనకు దాని నివాసం, నివాసకాలం మరియు దాని అంతిమ నివాసస్థలమూ తెలుసు.[2] అంతా ఒక స్పష్టమైన గ్రంథంలో (వ్రాయబడి) ఉంది.

وَهُوَ ٱلَّذِى خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ فِى سِتَّةِ أَيَّامٍ وَكَانَ عَرْشُهُۥ عَلَى ٱلْمَآءِ لِيَبْلُوَكُمْ أَيُّكُمْ أَحْسَنُ عَمَلًا ۗ وَلَئِن قُلْتَ إِنَّكُم مَّبْعُوثُونَ مِنۢ بَعْدِ ٱلْمَوْتِ لَيَقُولَنَّ ٱلَّذِينَ كَفَرُوٓا۟ إِنْ هَٰذَآ إِلَّا سِحْرٌ مُّبِينٌ ﴿٧﴾

7. మరియు ఆయనే ఆకాశాలను మరియు భూమిని ఆరుదినము (అయ్యామ్)లలో సృష్టించాడు. మరియు ఆయన సింహాసనం (అర్ష్) నీటిమీద ఉండెను. మీలో ఎవడు మంచి పనులు చేసే వాడో పరీక్షించటానికి (ఇదంతా సృష్టించాడు). నీవు వారితో: ''నిశ్చయంగా, మీరు మరణించిన తరువాత మరల లేపబడతారు.'' అని అన్నప్పుడు, సత్యతిరస్కారులు తప్పక అంటారు: ''ఇది ఒక స్పష్టమైన మాయాజాలం మాత్రమే.''

وَلَئِنْ أَخَّرْنَا عَنْهُمُ ٱلْعَذَابَ إِلَىٰٓ أُمَّةٍ مَّعْدُودَةٍ

8. మరియు ఒకవేళ మేము వారి శిక్షను ఒక నిర్ణీతకాలం[3] వరకు ఆపి ఉంచితే, వారు

---

1. చూడండి, 8:55.

2. చూడండి, 6:98.

3. ఉమ్మతున్: ఇక్కడ కాలం, అనే అర్థంలో వాడబడింది. (ఫత్హ్ అల్-'ఖదీర్). ఏ విధంగానైతే 12:45లో వాడబడిందో. 16:120లో ఈ పదం ఇమామ్, నాయకుడనే అర్థంలో మరియు

www.Quranpdf.blogspot.in

తప్పకుండా అంటారు: "దానిని ఆపుతున్నది ఏమిటీ?" వాస్తవానికి అది వచ్చిన రోజు, దానిని వారినుండి తొలగించగల వారెవ్వరూ ఉండరు. మరియు వారు ఎగతాళి చేస్తూ ఉన్నదే, వారిని క్రమ్ముకుంటుంది.

لَيَقُولُنَّ مَا يَحْبِسُهُۥٓ ۗ أَلَا يَوْمَ يَأْتِيهِمْ لَيْسَ مَصْرُوفًا عَنْهُمْ وَحَاقَ بِهِم مَّا كَانُوا۟ بِهِۦ يَسْتَهْزِءُونَ ⑧

9. మరియు ఒకవేళ మేము మానవునికి మా కారుణ్యాన్ని రుచిచూపించి, తరువాత అతని నుండి దానిని లాక్కుంటే! నిశ్చయంగా, అతడు నిరాశచెంది, కృతఘ్నుడవుతాడు.

وَلَئِنْ أَذَقْنَا ٱلْإِنسَٰنَ مِنَّا رَحْمَةً ثُمَّ نَزَعْنَٰهَا مِنْهُ إِنَّهُۥ لَيَـُٔوسٌ كَفُورٌ ⑨

10. కాని ఒకవేళ మేము అతనికి ఆపద తరువాత, అనుగ్రహాన్ని రుచిచూపిస్తే: "నా ఆపదలన్నీ నా నుండి తొలగిపోయాయి!" అని అంటాడు. నిశ్చయంగా, అతడు ఆనందంతో, విర్రవీగుతాడు.

وَلَئِنْ أَذَقْنَٰهُ نَعْمَآءَ بَعْدَ ضَرَّآءَ مَسَّتْهُ لَيَقُولَنَّ ذَهَبَ ٱلسَّيِّـَٔاتُ عَنِّىٓ ۚ إِنَّهُۥ لَفَرِحٌ فَخُورٌ ⑩

11. కాని ఎవరైతే సహనం వహించి, సత్కార్యాలు చేస్తూ ఉంటారో, అలాంటి వారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతిఫలం ఉంటాయి.[1]

إِلَّا ٱلَّذِينَ صَبَرُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ أُو۟لَٰٓئِكَ لَهُم مَّغْفِرَةٌ وَأَجْرٌ كَبِيرٌ ⑪

12. (ఓ ప్రవక్తా!) బహుశా నీవు, నీపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీ)లోని కొంతభాగాన్ని విడిచిపెట్ట నున్నావేమో! మరియు దానితో నీ హృదయానికి ఇబ్బంది కలుగు తుందేమో! ఎందుకంటే, (సత్యతిరస్కారులు): "ఇతనిపై ఒక నిధి ఎందుకు దింపబడలేదు? లేదా ఇతనితో బాటు ఒక దేవదూత ఎందుకు రాలేదు?" అని అంటున్నారని. నిశ్చయంగా, నీవైతే కేవలం హెచ్చరిక చేసేవాడవు మాత్రమే. మరియు అల్లాహ్‌యే ప్రతిదాని కార్యసాధకుడు.[2]

فَلَعَلَّكَ تَارِكٌۢ بَعْضَ مَا يُوحَىٰٓ إِلَيْكَ وَضَآئِقٌۢ بِهِۦ صَدْرُكَ أَن يَقُولُوا۟ لَوْلَآ أُنزِلَ عَلَيْهِ كَنزٌ أَوْ جَآءَ مَعَهُۥ مَلَكٌ ۚ إِنَّمَآ أَنتَ نَذِيرٌ ۚ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ وَكِيلٌ ⑫

43:23లో ధర్మం అనే అర్థంలో మరియు 28:23, 7:159, 10:47లలో సమాజం, సంఘం, తెగ అనే అర్థాలలో వాడబడింది (ఇబ్నె-కసీ'ర్).

1. చూడండి, 70:19-22 మరియు ముస్నద్ అ'హ్మద్, పు-3, పే. 4.

2. చూడండి, 25:8, 6:8,17:90-93, 6:50.

www.Quranpdf.blogspot.in

أَمْ يَقُولُونَ افْتَرَاهُ ۖ قُلْ فَأْتُوا بِعَشْرِ سُوَرٍ مِّثْلِهِ مُفْتَرَيَاتٍ وَادْعُوا مَنِ اسْتَطَعْتُم مِّن دُونِ اللَّهِ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٣﴾

13. లేదా వారు: "అతనే (ప్రవక్తయే) దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) కల్పించాడు." అని అంటున్నారా? వారితో అను: "మీరు సత్యవంతులే అయితే - అల్లాహ్ తప్ప, మీరు పిలుచుకోగల వారినందరినీ పిలుచుకొని - దీనివంటి పది సూరాహ్‌లను కల్పించి తీసుకురండి!"[1]

فَإِلَّمْ يَسْتَجِيبُوا لَكُمْ فَاعْلَمُوا أَنَّمَا أُنزِلَ بِعِلْمِ اللَّهِ وَأَن لَّا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَهَلْ أَنتُم مُّسْلِمُونَ ﴿١٤﴾

14. ఒకవేళ (మీరు సాటి కల్పించిన) వారు మీకు సహాయం చేయలేకపోతే (సమాధాన మివ్వకపోతే) నిశ్చయంగా ఇది అల్లాహ్ జ్ఞానంతోనే అవతరింపజేయబడిందని తెలుసు కోండి. మరియు ఆయనతప్ప మరొక ఆరాధ్యుడు లేడు. అయితే ఇప్పుడైనా మీరు అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) అవుతారా?

مَن كَانَ يُرِيدُ الْحَيَاةَ الدُّنْيَا وَزِينَتَهَا نُوَفِّ إِلَيْهِمْ أَعْمَالَهُمْ فِيهَا وَهُمْ فِيهَا لَا يُبْخَسُونَ ﴿١٥﴾

15. ఎవరు ప్రాపంచిక జీవిత సౌకర్యాలు మరియు దాని అలంకరణ కోరుకుంటారో మేము వారి కర్మల ఫలితాన్ని, ఈ జీవితంలోనే పూర్తిగా చెల్లిస్తాము. మరియు అందులో వారికెలాంటి లోపం జరుగదు.

أُولَٰئِكَ الَّذِينَ لَيْسَ لَهُمْ فِي الْآخِرَةِ إِلَّا النَّارُ ۖ وَحَبِطَ مَا صَنَعُوا فِيهَا وَبَاطِلٌ مَّا كَانُوا يَعْمَلُونَ ﴿١٦﴾

16. అలాంటి వారికి పరలోకంలో నరకాగ్ని తప్ప మరేమీ ఉండదు. వారందులో (ఈ లోకంలో) పాటుపడిందంతా వ్యర్థమయిపోతుంది మరియు వారు చేసిన కర్మలన్నీ విఫలమవుతాయి.[2]

أَفَمَن كَانَ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّهِ وَيَتْلُوهُ شَاهِدٌ مِّنْهُ وَمِن قَبْلِهِ كِتَابُ مُوسَىٰ إِمَامًا وَرَحْمَةً ۚ أُولَٰئِكَ يُؤْمِنُونَ بِهِ ۚ وَمَن يَكْفُرْ بِهِ مِنَ الْأَحْزَابِ

17. ఏ వ్యక్తి అయితే తన ప్రభువు తరఫు నుండి వచ్చిన స్పష్టమైన నిదర్శనంపై ఉన్నాడో! మరియు దానికి తోడుగా ఆయన (అల్లాహ్) సాక్ష్యం ఉందో![3] మరియు దీనికి

---

1. చూడండి, 17:88, 52:34లలో:మీరు సత్యవంతులే అయితే ఈ ఖుర్ఆన్ వంటి ఒక గ్రంథం రచించి తీసుకురండి, అని; ఇక్కడ దీనివంటి పది సూరహ్‌లనైనా అని, మరియు 2:23, 10:38 లలో ఒక్క సూరహ్‌నైనా రచించి తీసుకురండి అని సవాల్ చేయబడింది, కానీ ఈరోజు వరకు, ఖుర్ఆన్ విరోధులు, ఆ చాలెంజును పూర్తిచేయలేకపోయారు.

2. చూడండి, 17:18,21, 42:20.

3. ఇక్కడ సాక్షి అంటే జిబ్రీల్ ('అ.స.)!

www.Quranpdf.blogspot.in

فَالنَّارُ مَوْعِدُهُ ۚ فَلَا تَكُ فِي مِرْيَةٍ مِّنْهُ ۚ إِنَّهُ الْحَقُّ
مِن رَّبِّكَ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُونَ ﴿١٧﴾

ముందు మార్గదర్శిని మరియు కారుణ్యంగా వచ్చిన, మూసా గ్రంథం కూడా సాక్షిగా ఉందో! (అలాంటి వాడు సత్యతిరస్కారులతో సమానుడా)? అలాంటి వారు దీనిని (ఖుర్ఆన్‌ను) విశ్వసిస్తారు. మరియు దీనిని (ఖుర్ఆన్‌ను) తిరస్కరించే తెగలవారి[1] వాగ్దానస్థలం నరకాగ్నియే! కావున దీనిని గురించి నీవు ఎలాంటి సందేహంలోపడకు. నిశ్చయంగా, ఇది నీ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యం. కాని చాలామంది ప్రజలు విశ్వసించరు.[2]

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا ۚ أُولَٰئِكَ
يُعْرَضُونَ عَلَىٰ رَبِّهِمْ وَيَقُولُ الْأَشْهَادُ هَٰؤُلَاءِ
الَّذِينَ كَذَبُوا عَلَىٰ رَبِّهِمْ ۚ أَلَا لَعْنَةُ اللَّهِ
عَلَى الظَّالِمِينَ ﴿١٨﴾

18. మరియు అల్లాహ్‌కు అబద్ధం అంటగట్టే వాడికంటే ఎక్కువదుర్మార్గుడు ఎవడు? అలాంటివారు తమ ప్రభువుముందు ప్రవేశపెట్టబడతారు. అప్పుడు: "వీరే, తమ ప్రభువుకు అబద్ధాన్ని అంటగట్టినవారు." అని సాక్షులు పలుకుతారు. నిస్సందేహంగా, అల్లాహ్ శాపం (బహిష్కారం) దుర్మార్గులపై ఉంటుంది.[3]

الَّذِينَ يَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ وَيَبْغُونَهَا
عِوَجًا وَهُم بِالْآخِرَةِ هُمْ كَافِرُونَ ﴿١٩﴾

19. ఎవరు అల్లాహ్ మార్గం నుండి (ప్రజలను) అడ్డగిస్తారో మరియు దానిని వక్రమైనదిగా చూపుతారో అలాంటి వారు, వారే! పరలోక జీవితం ఉన్నదనే సత్యాన్ని తిరస్కరించే వారు.[4]

أُولَٰئِكَ لَمْ يَكُونُوا مُعْجِزِينَ فِي الْأَرْضِ وَمَا
كَانَ لَهُم مِّن دُونِ اللَّهِ مِنْ أَوْلِيَاءَ ۘ يُضَاعَفُ

20. అలాంటి వారు భూమిలో (అల్లాహ్ శిక్షనుండి) తప్పించుకోలేరు. మరియు వారికి అల్లాహ్ తప్ప ఇతర సంరక్షకులు లేరు. వారి శిక్ష

---

1. ఇక్కడ తెగలు అంటే అల్లాహుతా'ఆలాకు విధేయులు (ముస్లింలు) కాని జాతుల వారందరూ. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "ఎవరి చేతిలో నా ప్రాణముందో ఆ పరమ పవిత్రుని సాక్షి, ఈ సమాజపు ఏ మతస్థుడైనా సరే, అతడు యూదుడు గానీ, క్రైస్తవుడు గానీ, లేక ఇతర మతస్థుడు గానీ, నేను ప్రవక్తనని విన్న తరువాత నన్ను విశ్వసించడో! అతడు నరకాగ్ని వాసి." ('స'హీ'హ్ ముస్లిం). ఇంకా చూడండి, 2:62, 4:150-152.

2. చూడండి, 12:103, 34:20.

3. చూడండి, 16:84.

4. ఇదేవిధమైన ఆయత్‌కు చూడండి, 7:45.

రెట్టింపు చేయబడుతుంది. (ఇహలోకంలో వారు సత్యాన్ని) వినలేక పోయే వారు మరియు చూడలేక పోయేవారు.[1]

لَهُمُ الْعَذَابُ ۚ مَا كَانُوا يَسْتَطِيعُونَ السَّمْعَ
وَمَا كَانُوا يُبْصِرُونَ ﴿٢٠﴾

21. అలాంటి వారే తమను తాము నష్టానికి గురిచేసుకున్న వారు మరియు వారు కల్పించుకున్న (దైవాలన్నీ) వారిని వీడిపోతాయి.[2]

أُولَٰئِكَ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ وَضَلَّ عَنْهُم
مَّا كَانُوا يَفْتَرُونَ ﴿٢١﴾

22. నిస్సందేహంగా పరలోక జీవితంలో వీరే అత్యధికంగా నష్టపోయేవారు.

لَا جَرَمَ أَنَّهُمْ فِي الْآخِرَةِ هُمُ الْأَخْسَرُونَ ﴿٢٢﴾

23. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసి తమ ప్రభువుకే అంకితమై పోయే టటువంటి వారే స్వర్గవాసులవుతారు. వారు దానిలోనే శాశ్వతంగా ఉంటారు. (1/8)

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَأَخْبَتُوا إِلَىٰ
رَبِّهِمْ أُولَٰئِكَ أَصْحَابُ الْجَنَّةِ ۖ هُمْ فِيهَا
خَالِدُونَ ﴿٢٣﴾

24. * ఈ ఉభయపక్షాల వారిని, ఒక గ్రుడ్డి మరియు చెవిటి, మరొక చూడగల మరియు వినగల వారితో పోల్చవచ్చు! ఏమీ? పోలికలో వీరిరువురూ సమానులా? మీరు ఇకనైనా గుణపాఠం నేర్చుకోరా?[3]

مَثَلُ الْفَرِيقَيْنِ كَالْأَعْمَىٰ وَالْأَصَمِّ وَالْبَصِيرِ
وَالسَّمِيعِ ۚ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا ۚ أَفَلَا تَذَكَّرُونَ ﴿٢٤﴾

25. మరియు వాస్తవానికి మేము నూహ్‌ను అతని జాతివారి వద్దకు పంపాము. (అతను వారితో అన్నాడు): "నిశ్చయంగా, నేను మీకు స్పష్టమైన హెచ్చరిక చేసేవాడిని మాత్రమే -

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ إِنِّي لَكُمْ نَذِيرٌ
مُّبِينٌ ﴿٢٥﴾

26. "మీరు అల్లాహ్‌ను తప్ప మరెవ్వరినీ ఆరాధించకూడదని.[4] అలా చేస్తే నిశ్చయంగా ఆ బాధాకరమైన దినమున మీకు పడబోయే శిక్షకు నేను భయపడుతున్నాను."

أَن لَّا تَعْبُدُوا إِلَّا اللَّهَ ۖ إِنِّي أَخَافُ عَلَيْكُمْ
عَذَابَ يَوْمٍ أَلِيمٍ ﴿٢٦﴾

---

1. చూడండి, 2:7, 7:179, 46:26, 67:10.

2. చూడండి, 6:112, అంటే వారు కల్పించుకున్న బూటక దైవాలు, వారు ఆరాధించే పీర్లు, సన్యాసులు మొదలైనవారు.

3. చూడండి, 59:20, 35:19-20.

4. చూడండి, 21:25.

www.Quranpdf.blogspot.in

فَقَالَ الْمَلَأُ الَّذِينَ كَفَرُوا مِن قَوْمِهِ مَا نَرَاكَ
إِلَّا بَشَرًا مِّثْلَنَا وَمَا نَرَاكَ اتَّبَعَكَ إِلَّا الَّذِينَ
هُمْ أَرَاذِلُنَا بَادِيَ الرَّأْيِ وَمَا نَرَىٰ لَكُمْ عَلَيْنَا
مِن فَضْلٍ بَلْ نَظُنُّكُمْ كَاذِبِينَ ﴿٢٧﴾

27. అప్పుడు అతని జాతివారిలో సత్య తిరస్కారులైన నాయకులు: "నీవు కూడా మా మాదిరిగా ఒక సాధారణ మానవుడవే తప్ప, (నీలో మరే ప్రత్యేకతను మేము చూడటం లేదు).[1] మరియు వివేకంలేని నీచమైన వారు తప్ప ఇతరులు నిన్ను అనుసరిస్తున్నట్లు కూడా మేము చూడటం లేదు.[2] మరియు మీలో మా కంటే ఎక్కువ ఘనత కూడా మాకు కనపడటం లేదు. అంతేగాక మీరు అసత్యవాదులని మేము భావిస్తున్నాము." అని అన్నారు.

قَالَ يَا قَوْمِ أَرَأَيْتُمْ إِن كُنتُ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّي
وَآتَانِي رَحْمَةً مِّنْ عِندِهِ فَعُمِّيَتْ عَلَيْكُمْ
أَنُلْزِمُكُمُوهَا وَأَنتُمْ لَهَا كَارِهُونَ ﴿٢٨﴾

28. అతను (నూ'హ్) అన్నాడు: "ఓ నాజాతి ప్రజలారా! మీరు చూస్తున్నారు కదా? నేను నా ప్రభువు తరఫునుండి వచ్చిన స్పష్టమైన సూచనను అనుసరిస్తున్నాను. ఆయన తన కారుణ్యాన్ని నాపై ప్రసాదించాడు, కాని అది మీకు కనబడటంలేదు. అలాంటప్పుడు మీరు దానిని అసహ్యించుకుంటున్నా, దానిని స్వీకరించమని మేము మిమ్మల్ని బలవంతం చేయగలమా?[3]

وَيَا قَوْمِ لَا أَسْأَلُكُمْ عَلَيْهِ مَالًا إِنْ أَجْرِيَ إِلَّا عَلَى
اللَّهِ وَمَا أَنَا بِطَارِدِ الَّذِينَ آمَنُوا إِنَّهُم مُّلَاقُو رَبِّهِمْ
وَلَٰكِنِّي أَرَاكُمْ قَوْمًا تَجْهَلُونَ ﴿٢٩﴾

29. "మరియు ఓ నాజాతి ప్రజలారా! నేను దాని కోసం మీ నుండి ధనాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం అల్లాహ్ దగ్గరనే ఉంది. మరియు నేను విశ్వసించిన వారిని త్రోసి వేయలేను.[4] నిశ్చయంగా, వారైతే తమ ప్రభువును కలుసుకుంటారు, కాని నిశ్చయంగా నేను మిమ్మల్ని మూఢజనులుగా చూస్తున్నాను.

---

1. ఈ విషయం ఇంతకు ముందు కూడా విశదీకరించబడింది. సత్యతిరస్కారులకు మానవుడు దైవప్రవక్తగా పంపబడటం ఆశ్చర్యకరంగా ఉంది. ఈ రోజులలో కొందరు బిద్'అత్ చేసేవారికి కూడా ఈ విషయం ఆశ్చర్యకరంగా ఉంది, కావున వారు ము'హమ్మద్ ('స'అస)ను మానవునిగా అంగీకరించరు.

2. చూడండి, 43:23.

3. చూడండి, 2:256.

4. చూడండి, 26:111 మరియు 6:52.

www.Quranpdf.blogspot.in

وَيٰقَوۡمِ مَنۡ يَّنۡصُرُنِىۡ مِنَ اللّٰهِ اِنۡ طَرَدْتُّهُمۡ‌ؕ اَفَلَا تَذَكَّرُوۡنَ‏ ﴿۳۰﴾

30. "మరియు ఓ నాజాతి ప్రజలారా! ఒకవేళ నేను వారిని (విశ్వాసులను) గెంటివేస్తే నన్ను అల్లాహ్ (శిక్ష) నుండి, ఎవడు కాపాడ గలడు? ఏమీ? మీరిది గ్రహించలేరా?

وَلَاۤ اَقُوۡلُ لَـكُمۡ عِنۡدِىۡ خَزَآئِنُ اللّٰهِ وَلَاۤ اَعۡلَمُ الۡغَيۡبَ وَلَاۤ اَقُوۡلُ اِنِّىۡ مَلَكٌ وَّلَاۤ اَقُوۡلُ لِلَّذِيۡنَ تَزۡدَرِىۡۤ اَعۡيُنُكُمۡ لَنۡ يُّؤۡتِيَهُمُ اللّٰهُ خَيۡرًا‌ ؕ اَللّٰهُ اَعۡلَمُ بِمَا فِىۡۤ اَنۡفُسِهِمۡ‌ ‌ۖۚ اِنِّىۡۤ اِذًا لَّمِنَ الظّٰلِمِيۡنَ‏ ﴿۳۱﴾

31. "మరియు నా వద్ద అల్లాహ్ నిధులు ఉన్నాయని గానీ మరియు నాకు అగోచర జ్ఞానమున్నదని గానీ నేను మీతో అనటంలేదు; మరియు నేను దైవదూతనని కూడా అనటం లేదు[1] మరియు మీరు హీనంగా చూసే వారికి అల్లాహ్ మేలుచేయలేడని కూడా అనటం లేదు. వారి మనస్సులలో ఉన్నది అల్లాహ్‌కు బాగా తెలుసు. అలా అయితే! నిశ్చయంగా, నేను దుర్మార్గులలో చేరినవాడనే!"

قَالُوۡا يٰـنُوۡحُ قَدۡ جَادَلۡتَنَا فَاَكۡثَرۡتَ جِدَالَـنَا فَاۡتِنَا بِمَا تَعِدُنَاۤ اِنۡ كُنۡتَ مِنَ الصّٰدِقِيۡنَ‏ ﴿۳۲﴾

32. వారు అన్నారు: "ఓ నూ'హ్! నీవు మాతో వాదించావు, చాలా వాదించావు.[2] ఇక నీవు సత్యవంతుడవే అయితే, నీవు భయపెట్టే దానిని (ఆ శిక్షను) మాపై దింపు!"

قَالَ اِنَّمَا يَاۡتِيۡكُمۡ بِهِ اللّٰهُ اِنۡ شَآءَ وَمَاۤ اَنۡتُمۡ بِمُعۡجِزِيۡنَ‏ ﴿۳۳﴾

33. అతను (నూ'హ్) అన్నాడు: "అల్లాహ్ కోరితే నిశ్చయంగా, దానిని (ఆ శిక్షను) మీపైకి తెస్తాడు మరియు మీరు దాని నుండి తప్పించుకోలేరు!

وَلَا يَنۡفَعُكُمۡ نُصۡحِىۡۤ اِنۡ اَرَدْتُّ اَنۡ اَنۡصَحَ لَـكُمۡ اِنۡ كَانَ اللّٰهُ يُرِيۡدُ اَنۡ يُّغۡوِيَكُمۡ‌ ؕ هُوَ رَبُّكُمۡ وَاِلَيۡهِ تُرۡجَعُوۡنَ ؕ‏ ﴿۳۴﴾

34. "ఒకవేళ అల్లాహ్ మిమ్మల్నితప్పు దారిలో విడిచిపెట్టాలని కోరితే, నేను మీకు మంచి సలహా ఇవ్వాలని ఎంత కోరినా, నా సలహా మీకు లాభదాయకం కాజాలదు. ఆయనే మీ ప్రభువు మరియు ఆయన వైపునకే మీరంతా మరలి పోవలసి ఉన్నది."

اَمۡ يَقُوۡلُوۡنَ افۡتَرٰٮهُ‌ ؕ قُلۡ اِنِ افۡتَرَيۡتُهٗ فَعَلَىَّ

35. ఏమీ? వారు: "అతనే (ము'హమ్మదే) దీనిని కల్పించాడు." అని అంటున్నారా?

---

1. చూడండి, 6:50 మరియు 7:188.
2. చూడండి, 71:5-6 మరియు 10:71.

www.Quranpdf.blogspot.in

إِجْرَامِي وَأَنَا بَرِيءٌ مِّمَّا تُجْرِمُونَ ﴿٣٥﴾

వారితో ఇలా అను: "నేను దీనిని కల్పిస్తే దాని పాపం నాపై ఉంటుంది మరియు మీరు చేసే పాపాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు."

وَأُوحِيَ إِلَىٰ نُوحٍ أَنَّهُ لَن يُؤْمِنَ مِن قَوْمِكَ إِلَّا مَن قَدْ آمَنَ فَلَا تَبْتَئِسْ بِمَا كَانُوا يَفْعَلُونَ ﴿٣٦﴾

36. మరియు నూ'హ్‌కు ఇలా సందేశం (వ'హీ) పంపబడింది: "నిశ్చయంగా, నీ జాతి వారిలో ఇంతవరకు విశ్వసించిన వారు తప్ప ఇతరులెవ్వరూ విశ్వసించరు, కావున వారు చేసే కార్యాలకు నీవు చింతించకు!

وَاصْنَعِ الْفُلْكَ بِأَعْيُنِنَا وَوَحْيِنَا وَلَا تُخَاطِبْنِي فِي الَّذِينَ ظَلَمُوا ۚ إِنَّهُم مُّغْرَقُونَ ﴿٣٧﴾

37. "మరియు నీవు మా సమక్షంలో,మా సందేశానుసారంగా, ఒక ఓడను నిర్మించు మరియు దుర్మార్గులను గురించి నన్ను అడుగకు. నిశ్చయంగా, వారు ముంచివేయబడతారు."

وَيَصْنَعُ الْفُلْكَ وَكُلَّمَا مَرَّ عَلَيْهِ مَلَأٌ مِّن قَوْمِهِ سَخِرُوا مِنْهُ ۚ قَالَ إِن تَسْخَرُوا مِنَّا فَإِنَّا نَسْخَرُ مِنكُمْ كَمَا تَسْخَرُونَ ﴿٣٨﴾

38. మరియు నూ'హ్ ఓడ నిర్మిస్తూ ఉన్నప్పుడు, ప్రతిసారి అతనిజాతి నాయకులు అతని ఎదుట నుండి పోయేటప్పుడు అతనితో పరిహాసాలాడే వారు. అతను (నూ'హ్) వారితో అనేవాడు: "ఇప్పుడు మీరు మాతో పరిహాసాలాడుతున్నారు, నిశ్చయంగా మీరు పరిహాసాలాడినట్లే, మేము కూడా మీతో పరిహాసాలాడుతాము.

فَسَوْفَ تَعْلَمُونَ مَن يَأْتِيهِ عَذَابٌ يُخْزِيهِ وَيَحِلُّ عَلَيْهِ عَذَابٌ مُّقِيمٌ ﴿٣٩﴾

39. "అవమానకరమైన శిక్ష ఎవరిపైకి వస్తుందో మరియు శాశ్వతమైన శిక్ష ఎవరిపై పడుతుందో త్వరలోనే మీరు తెలుసుకుంటారు."

حَتَّىٰ إِذَا جَاءَ أَمْرُنَا وَفَارَ التَّنُّورُ قُلْنَا احْمِلْ فِيهَا مِن كُلٍّ زَوْجَيْنِ اثْنَيْنِ وَأَهْلَكَ إِلَّا مَن سَبَقَ

40. చివరకు మా ఆజ్ఞ వచ్చింది మరియు పొయ్యి పొంగింది (జల ప్రవాహాలు భూమిని చీల్చుకొని రాసాగాయి).[1] అప్పుడు మేము

---

1. ఇది ఇబ్నె-కసీ'ర్ తాత్పర్యం. చూడండి, 54:11-12. నూ'హ్ తుఫాన్ వచ్చినప్పుడే ఆఫ్రికా మరియు యూరోప్‌ల మధ్య ఉన్న కొండలోయలో నీరు వచ్చి మెడిటరేనియన్ సముద్రం ఏర్పడి ఉండవచ్చని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. నూ'హ్ కుటుంబంవారిలో అతని ముగ్గురు కుమారులు సామ్, హామ్, మరియు యాఫస్ మరియు వారి భార్యలుండిరి. (ఇబ్నె-కసీ'ర్). వారి ప్రార్థనల కొరకు చూడండి, 23:28-29.

www.Quranpdf.blogspot.in

عَلَيْهِ الْقَوْلُ وَمَنْ آمَنَ ۚ وَمَا آمَنَ مَعَهُ إِلَّا قَلِيلٌ ﴿٤٠﴾

(నూ'హ్‌తో) అన్నాము: "ప్రతిజాతి (పశువుల) నుండి రెండు (ఆడ-మగ) జంటలను మరియు నీ కుటుంబం వారిని - ఇది వరకే సూచించ బడిన వాడు తప్ప - మరియు విశ్వసించిన వారిని, అందరినీ దాని (నావ) లోకి ఎక్కించుకో!" అతనిని విశ్వసించినవారు కొందరు మాత్రమే. (1/4)

وَقَالَ ارْكَبُوا فِيهَا بِسْمِ اللَّهِ مَجْرَاهَا وَمُرْسَاهَا ۚ إِنَّ رَبِّي لَغَفُورٌ رَّحِيمٌ ﴿٤١﴾

41. * మరియు (నూ'హ్) అన్నాడు: "ఇందు లోకి ఎక్కండి, అల్లాహ్ పేరుతో దీని పయనం మరియు దీని ఆగటం. నిశ్చయంగా నా ప్రభువు క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

وَهِيَ تَجْرِي بِهِمْ فِي مَوْجٍ كَالْجِبَالِ وَنَادَىٰ نُوحٌ ابْنَهُ وَكَانَ فِي مَعْزِلٍ يَا بُنَيَّ ارْكَب مَّعَنَا وَلَا تَكُن مَّعَ الْكَافِرِينَ ﴿٤٢﴾

42. మరియు అది వారిని పర్వతాల వలే ఎత్తైన అలలలోనికి తీసుకొని పోసాగింది. అప్పుడు నూ'హ్ (పడవనుండి) దూరంగా ఉన్న తన కుమారుణ్ణి పిలుస్తూ (అన్నాడు): "ఓ నా కుమారా! మాతోపాటు (ఓడలోకి) ఎక్కు అవిశ్వాసులలో కలిసిపోకు!"[1]

قَالَ سَآوِي إِلَىٰ جَبَلٍ يَعْصِمُنِي مِنَ الْمَاءِ ۚ قَالَ لَا عَاصِمَ الْيَوْمَ مِنْ أَمْرِ اللَّهِ إِلَّا مَن رَّحِمَ ۚ وَحَالَ بَيْنَهُمَا الْمَوْجُ فَكَانَ مِنَ الْمُغْرَقِينَ ﴿٤٣﴾

43. మరియు (అతని కుమారుడు) అన్నాడు: "నేను ఒక కొండపైకి ఎక్కి శరణు పొందుతాను, అది నన్ను నీళ్లనుండి కాపాడుతుంది." (నూ'హ్) అన్నాడు: "ఈ రోజు అల్లాహ్ తీర్పుకు విరుద్ధంగా కాపాడే వాడు ఎవ్వడూ లేడు, ఆయన (అల్లాహ్)యే కరుణిస్తే తప్ప!" అప్పుడే వారి మధ్య ఒకకెరటం రాగా అతడు కూడా మునిగిపోయే వారిలో కలిసిపోయాడు.

وَقِيلَ يَا أَرْضُ ابْلَعِي مَاءَكِ وَيَا سَمَاءُ أَقْلِعِي وَغِيضَ الْمَاءُ وَقُضِيَ الْأَمْرُ وَاسْتَوَتْ عَلَى الْجُودِيِّ ۖ وَقِيلَ بُعْدًا لِّلْقَوْمِ الظَّالِمِينَ ﴿٤٤﴾

44. ఆ తరువాత ఆజ్ఞ వచ్చింది: "ఓ భూమీ! నీ నీళ్ళను మ్రింగివేయి. ఓ ఆకాశమా! (కురవటం) ఆపివేయి!" అప్పుడు నీరు (భూమిలోకి) ఇంకిపోయింది. (అల్లాహ్) తీర్పు నెరవేరింది.

---

1. అతడు నూ'హ్ యొక్క నాలుగవ కుమారుడు. అతని పేరు యామ్ మరియు అతని ఇంటి (వంశం) పేరు కనాన్‌గా పేర్కొనబడింది. అతడు సత్యతిరస్కారి కాబట్టి ఓడలో ఎక్కలేదు. కాని ముస్లిమైన అతని భార్య తన పిల్లలతో ఎక్కింది.

www.Quranpdf.blogspot.in

ఓడ జూదీ కొండ మీద ఆగింది.[1] మరియు అప్పుడు: "దుర్మార్గుల జాతివారు దూర (నాశన)మై పోయారు!" అని అనబడింది.

وَنَادَىٰ نُوحٌ رَّبَّهُ فَقَالَ رَبِّ إِنَّ ابْنِي مِنْ أَهْلِي وَإِنَّ وَعْدَكَ الْحَقُّ وَأَنتَ أَحْكَمُ الْحَاكِمِينَ ﴿٤٥﴾

45. మరియు నూ'హ్ తన ప్రభువును వేడుకుంటూ అన్నాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నా కుమారుడు నా కుటుంబం లోని వాడు! నీ వాగ్దానం సత్యమైనది, మరియు నీవే సర్వోత్తమ న్యాయాధికారివి."

قَالَ يَا نُوحُ إِنَّهُ لَيْسَ مِنْ أَهْلِكَ ۖ إِنَّهُ عَمَلٌ غَيْرُ صَالِحٍ ۖ فَلَا تَسْأَلْنِ مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ ۖ إِنِّي أَعِظُكَ أَن تَكُونَ مِنَ الْجَاهِلِينَ ﴿٤٦﴾

46. ఆయన (అల్లాహ్) జవాబిచ్చాడు: "ఓ నూ'హ్! అతడు నిశ్చయంగా, నీ కుటుంబం లోనివాడు కాడు.[2] నిశ్చయంగా, అతని పనులు మంచివి కావు.[3] కావున నీకు తెలియని విషయం గురించి నన్ను అడగకు. నీవు కూడా మూఢులలో చేరినవాడవు కావద్దు.[4] అని నేను నిన్ను ఉపదేశిస్తున్నాను."

قَالَ رَبِّ إِنِّي أَعُوذُ بِكَ أَنْ أَسْأَلَكَ مَا لَيْسَ لِي بِهِ عِلْمٌ ۖ وَإِلَّا تَغْفِرْ لِي وَتَرْحَمْنِي أَكُن مِّنَ الْخَاسِرِينَ ﴿٤٧﴾

47. (నూ'హ్) ఇలా విన్నవించుకున్నాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నాకు తెలియని విషయాన్ని గురించి నిన్ను అడిగినందుకు, నేను నీ శరణు వేడుకుంటున్నాను. మరియు నీవు నన్ను క్షమించకపోతే, నన్ను కరుణించక పోతే, నేను నష్టపోయిన వారిలో చేరుతాను."

قِيلَ يَا نُوحُ اهْبِطْ بِسَلَامٍ مِّنَّا وَبَرَكَاتٍ عَلَيْكَ

48. ఇలా ఆజ్ఞ ఇవ్వబడింది: "ఓ నూ'హ్!

---

1. జూదీ కొండ కుర్దిస్తాన్‌లో, ఇబ్నె 'ఉమర్ ద్వీపానికి ఈశాన్య భాగంలో దాదాపు 25 మైళ్ళ దూరంలో ఉంది.

2. ఎవరైతే విశ్వసించరో వారు ఒక ప్రవక్త ('అ.స.) యొక్క తండ్రి గానీ, కుమారుడు గానీ, లేక భార్య గానీ, అతని కుటుంబానికి చెందిన వారు కాజాలరు.

3. ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలు చేయరో వారిని అల్లాహ్ (సు.తా.) శిక్షనుండి, దైవప్రవక్త ('అ.స.) కూడా రక్షించలేడు. అలాంటప్పుడు ఈ కాలంలో కొందరు ఏవిధంగానైతే అపోహలలో పడి ఉన్నారో వారిని, వారి పీర్లు, సజ్జాదాలు, వలీలు రక్షిస్తారని అనేది ఎలా సంభవం కాగలదు?

4. దీనితో స్పష్టమయ్యేది ఏమిటంటే దైవప్రవక్తలకు అగోచరజ్ఞానం ఉండదు. అగోచరజ్ఞానం కేవలం అల్లాహుతా'ఆలాకు మాత్రమే ఉంది. ప్రవక్తలకు కేవలం అల్లాహుతా'ఆలా వ'హీ ద్వారా తెలపిన జ్ఞానం మాత్రమే ఉంటుంది.

www.Quranpdf.blogspot.in

وَعَلَىٰٓ أُمَمٍ مِّمَّن مَّعَكَ ۚ وَأُمَمٌ سَنُمَتِّعُهُمْ ثُمَّ
يَمَسُّهُم مِّنَّا عَذَابٌ أَلِيمٌ ﴿٤٨﴾

నీవు మరియు నీతో ఉన్న నీజాతి వారు శాంతి మరియు మా ఆశీర్వాదాలతో (ఓడ / జూదీ పర్వతం నుండి) దిగండి. వారిలోని కొన్ని సంఘాలకు మేము కొంతకాలం వరకు సుఖసంతోషాలను ప్రసాదించగలము. ఆ తరువాత మా వద్దనుండి బాధాకరమైన శిక్ష వారిపై పడుతుంది.''

تِلْكَ مِنْ أَنۢبَآءِ ٱلْغَيْبِ نُوحِيهَآ إِلَيْكَ ۖ مَا كُنتَ
تَعْلَمُهَآ أَنتَ وَلَا قَوْمُكَ مِن قَبْلِ هَٰذَا ۖ فَٱصْبِرْ ۖ
إِنَّ ٱلْعَٰقِبَةَ لِلْمُتَّقِينَ ﴿٤٩﴾

49. (ఓ ప్రవక్తా!) ఇవి అగోచర విషయాలు. వాటిని మేము నీకు మా సందేశం (వ'హీ) ద్వారా తెలుపుతున్నాము. వాటిని నీవు గానీ, నీ జాతివారు గానీ ఇంతకుపూర్వం ఎరుగరు. కనుక సహనంవహించు! నిశ్చయంగా, మంచి ఫలితం దైవభీతి గలవారికే లభిస్తుంది.[1]

وَإِلَىٰ عَادٍ أَخَاهُمْ هُودًا ۚ قَالَ يَٰقَوْمِ ٱعْبُدُوا۟ ٱللَّهَ
مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥٓ ۖ إِنْ أَنتُمْ إِلَّا مُفْتَرُونَ ﴿٥٠﴾

50. మరియు 'ఆద్ జాతివారి దగ్గరికి వారి సహోదరుడు హూద్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు: ''నా జాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్యుడు లేడు. మీరు కేవలం అబద్ధాలు కల్పిస్తున్నారు!

يَٰقَوْمِ لَآ أَسْـَٔلُكُمْ عَلَيْهِ أَجْرًا ۖ إِنْ أَجْرِىَ إِلَّا عَلَى
ٱلَّذِى فَطَرَنِىٓ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٥١﴾

51. ''ఓ నాజాతి ప్రజలారా! (ఈ పనికి) నేను మీ నుంచి ఎలాంటి ప్రతిఫలం అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం నన్ను సృజించిన ఆయన వద్దనే ఉంది. ఏమీ? మీరు బుద్ధిని ఉపయోగించరా (అర్థంచేసుకోలేరా)?

وَيَٰقَوْمِ ٱسْتَغْفِرُوا۟ رَبَّكُمْ ثُمَّ تُوبُوٓا۟ إِلَيْهِ يُرْسِلِ
ٱلسَّمَآءَ عَلَيْكُم مِّدْرَارًا وَيَزِدْكُمْ قُوَّةً إِلَىٰ
قُوَّتِكُمْ وَلَا تَتَوَلَّوْا۟ مُجْرِمِينَ ﴿٥٢﴾

52. ''మరియు ఓ నాజాతి ప్రజలారా! మీ ప్రభువు క్షమాభిక్షను వేడుకోండి, తరువాత ఆయన వైపుకు పశ్చాత్తాపంతో మరలండి, ఆయన మీ కొరకు ఆకాశం నుండి భారీవర్షాలు కురిపిస్తాడు మరియు మీకు, మీ శక్తిపై మరింత శక్తిని ఇస్తాడు,[2] కావున మీరు నేరస్థులై

---

1. చూడండి, 40:51 మరియు 37:171-173.

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ''ఎవడైతే విధేయతతో క్షమాభిక్ష వేడుకుంటాడో, అల్లాహుతా'ఆలా అతని

www.Quranpdf.blogspot.in

వెనుదిరగకండి!"

53. వారు అన్నారు: "ఓ హూద్! నీవు మా వద్దకు స్పష్టమైన సూచనను తీసుకొనిరాలేదు మరియు మేము కేవలం నీ మాటలు విని మా దేవతలను వదలిపెట్టలేము మరియు మేము నిన్ను విశ్వసించలేము.

قَالُوْا يٰهُوْدُ مَا جِئْتَنَا بِبَيِّنَةٍ وَّمَا نَحْنُ بِتَارِكِيْٓ اٰلِهَتِنَا عَنْ قَوْلِكَ وَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِيْنَ ۝٥٣

54. "మా దైవాలలో నుండి కొందరు నీకు కీడు కలిగించారు (నిన్ను పిచ్చికి గురిచేశారు) అని మాత్రమే మేము అనగలము!" అతను (హూద్) జవాబిచ్చాడు: "ఆయన (అల్లాహ్) తప్ప![1] మీరు ఆయనకు సాటి కల్పించే వాటితో నిశ్చయంగా, నాకు ఎలాంటి సంబంధం లేదని, నేను అల్లాహ్‌ను సాక్షిగా పెడుతున్నాను మరియు మీరు కూడా సాక్షులుగా ఉండండి;

اِنْ نَّقُوْلُ اِلَّا اعْتَرٰىكَ بَعْضُ اٰلِهَتِنَا بِسُوْٓءٍ ۭ قَالَ اِنِّىْٓ اُشْهِدُ اللّٰهَ وَاشْهَدُوْٓا اَنِّىْ بَرِيْٓءٌ مِّمَّا تُشْرِكُوْنَ ۝٥٤

55. "ఇక మీరంతా కలసి నాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నండి. నాకెలాంటి వ్యవధి ఇవ్వకండి.[2]

مِنْ دُوْنِهٖ فَكِيْدُوْنِيْ جَمِيْعًا ثُمَّ لَا تُنْظِرُوْنِ ۝٥٥

56. "నిశ్చయంగా, నాకూ మరియు మీకూ ప్రభువైన అల్లాహ్‌నే నేను నమ్ముకున్నాను! ఏ ప్రాణి జుట్టు కూడా ఆయన చేతిలో లేకుండా లేదు.[3] నిశ్చయంగా, నా ప్రభువే ఋజుమార్గం (సత్యం)పై ఉన్నాడు.

اِنِّىْ تَوَكَّلْتُ عَلَى اللّٰهِ رَبِّيْ وَرَبِّكُمْ ۭ مَا مِنْ دَاۗبَّةٍ اِلَّا هُوَ اٰخِذٌۢ بِنَاصِيَتِهَا ۭ اِنَّ رَبِّيْ عَلٰي صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝٥٦

57. "ఒకవేళ మీరు వెనుదిరిగితే (మీ ఇష్టం), వాస్తవానికి నేనైతే, నాకివ్వబడిన సందేశాన్ని మీకు అందజేశాను. మరియు నా ప్రభువు మీ స్థానంలో మరొక జాతిని మీకు వారసులుగా

فَاِنْ تَوَلَّوْا فَقَدْ اَبْلَغْتُكُمْ مَّآ اُرْسِلْتُ بِهٖٓ اِلَيْكُمْ ۭ وَيَسْتَخْلِفُ رَبِّيْ قَوْمًا غَيْرَكُمْ ۚ وَلَا تَضُرُّوْنَهٗ شَـيْـــًٔا ۭ اِنَّ رَبِّيْ عَلٰي كُلِّ شَيْءٍ حَفِيْظٌ ۝٥٧

ప్రతి కష్టాన్ని దూరంచేసి, అతనికి, అతడు ఊహించని వైపునుండి జీవనోపాధిని సమకూర్చుతాడు." (అబూ-దావూద్ కితాబ్ అల్-విత్ర్, బాబ్ ఫిల్-ఇస్తి'గ్ఫార్ నం. 1518; ఇబ్నె-మాజా నం. 3819).

1. ఈ ఆయతులో వంకర అక్షరా (ఇటాలిక్స్)లలో ఉన్న ఈ భాగం, 55వ ఆయతు మొదటి వాక్యం. ఈ వాక్యాన్ని పూర్తిచేయటానికి ఇక్కడ కలుపబడింది.

2. చూడండి, 7:195.

3. చూడండి, 96:15-16.

www.Quranpdf.blogspot.in

చేయగలడు మరియు మీరు ఆయనకు ఏ మాత్రం హాని చేయలేరు. నిశ్చయంగా నాప్రభువే ప్రతిదానికీ రక్షకుడు."[1]

وَلَمَّا جَآءَ أَمْرُنَا نَجَّيْنَا هُودًا وَالَّذِينَ ءَامَنُوا مَعَهُۥ بِرَحْمَةٍ مِّنَّا وَنَجَّيْنَٰهُم مِّنْ عَذَابٍ غَلِيظٍ ﴿٥٨﴾

58. మరియు మా ఆదేశం జారీ అయి నప్పుడు, మా కారుణ్యంతో హూద్‌ను మరియు అతనితో పాటు విశ్వసించిన వారిని రక్షించాము మరియు వారిని ఘోర శిక్షనుండి కాపాడాము![2]

وَتِلْكَ عَادٌ جَحَدُوا بِـَٔايَٰتِ رَبِّهِمْ وَعَصَوْا رُسُلَهُۥ وَاتَّبَعُوٓا أَمْرَ كُلِّ جَبَّارٍ عَنِيدٍ ﴿٥٩﴾

59. మరియు వీరే 'ఆద్ జాతి వారు! వారు తమ ప్రభువు సూచన(ఆయాత్)లను తిరస్కరించారు మరియు ఆయన ప్రవక్తలకు అవిధేయులయ్యారు మరియు క్రూరుడైన ప్రతి (సత్య) విరోధి ఆజ్ఞలను అనుసరించారు![3]

وَأُتْبِعُوا فِى هَٰذِهِ الدُّنْيَا لَعْنَةً وَيَوْمَ الْقِيَٰمَةِ أَلَآ إِنَّ عَادًا كَفَرُوا رَبَّهُمْ أَلَا بُعْدًا لِّعَادٍ قَوْمِ هُودٍ ﴿٦٠﴾

60. మరియు ఇహలోకంలో (అల్లాహ్) శాపం (బహిష్కారం) వారిని వెంబడింపజేయ బడింది మరియు పునరుత్థానదినమున కూడా (అల్లాహ్ శాపం వారిని వెంబడించగలదు).[4] వినండి! నిస్సందేహంగా, 'ఆద్ జాతివారు తమ ప్రభువును తిరస్కరించారు. కావున చూశారా! హూద్ జాతి వారైన 'ఆద్‌లు ఎలా (అల్లాహ్ కారుణ్యానికి) దూరమైపోయారో![5] (3/8)

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَٰلِحًا قَالَ يَٰقَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥ هُوَ أَنشَأَكُم مِّنَ الْأَرْضِ

61. * ఇక స'మూద్ వారి వద్దకు వారి సహోదరుడు 'సాలి'హ్‌ను పంపాము. అతను అన్నాడు: "నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే

---

1. అల్-'హఫీ''జు: Protector, Keeper, Defender, Preserver, రక్షకుడు, పర్యవేక్షకుడు, కనిపెట్టుకొని, కాచుకొని, కావలి ఉండేవాడు. కాపాడే వాడు. చూడండి, 25:45. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

2. ఆదొక తీవ్రమైన తుఫాను గాలి. వివరాలకు చూడండి, 54:19-21, 69:6-8, 7:71-72.

3. చూడండి, 7:66.

4. ల'అనతున్: Wrath, Curse, Banishment, అల్లాహ్ (సు.తా.) అనుగ్రహం నుండి దూరం చేయబడటం, ప్రజల నుండి శపించబడటం, బహిష్కారం, దూషించ, గర్హించ, విసర్జించ బడటం పునరుత్థాన దినమున అవమానానికి మరియు అల్లాహ్ (సు.తా.) శిక్షకు గురిఅవటం.

5. బు'ఉద: అల్లాహ్ అనుగ్రహాన్ని కోల్పోవటం.

www.Quranpdf.blogspot.in

وَاسْتَعْمَرَكُمْ فِيهَا فَاسْتَغْفِرُوهُ ثُمَّ تُوبُوا إِلَيْهِ إِنَّ رَبِّي قَرِيبٌ مُجِيبٌ ﴿٦١﴾

ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్యుడు లేడు. ఆయనే మిమ్మల్ని భూమినుండి పుట్టించి,[1] దానిలో మిమ్మల్ని నివసింపజేశాడు.[2] కనుక మీరు ఆయన క్షమాభిక్ష వేడుకోండి, తరువాత ఆయన వైపునకే పశ్చాత్తాపంతో మరలండి. నిశ్చయంగా నా ప్రభువు దగ్గరలోనే ఉన్నాడు. (మీ ప్రార్థనలకు) జవాబిస్తాడు.''[3]

قَالُوا يَا صَالِحُ قَدْ كُنتَ فِينَا مَرْجُوًّا قَبْلَ هَٰذَا أَتَنْهَانَا أَن نَّعْبُدَ مَا يَعْبُدُ آبَاؤُنَا وَإِنَّنَا لَفِي شَكٍّ مِّمَّا تَدْعُونَا إِلَيْهِ مُرِيبٍ ﴿٦٢﴾

62. వారన్నారు: ''ఓ 'సాలి'హ్! ఇంతకు ముందు మేము నీపై ఆశలు పెట్టుకొని ఉన్నాము. ఏమీ? మా తండ్రితాతలు ఆరాధిస్తూ వచ్చిన వాటిని (దైవాలను) ఆరాధించకుండా, మమ్మల్ని ఆపదలచుకున్నావా? నీవు మాకు బోధించే (ధర్మం) విషయం గురించి వాస్తవంగా మాకు చాలా సందేహం ఉంది.''

قَالَ يَا قَوْمِ أَرَأَيْتُمْ إِن كُنتُ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّي وَآتَانِي مِنْهُ رَحْمَةً فَمَن يَنصُرُنِي مِنَ اللَّهِ إِنْ عَصَيْتُهُ فَمَا تَزِيدُونَنِي غَيْرَ تَخْسِيرٍ ﴿٦٣﴾

63. ('సాలి'హ్) అన్నాడు: ''ఓ నా జాతి సోదరులారా! ఏమీ? మీరు చూడరా (ఆలోచించరా?) నేను నా ప్రభువు యొక్క స్పష్టమైన (నిదర్శనంపై) ఉన్నాను. మరియు ఆయన నాకు తన కారుణ్యాన్ని ప్రసాదించాడు. ఇక నేను ఆయన (అల్లాహ్) ఆజ్ఞను ఉల్లంఘిస్తే,[4] అల్లాహ్‌కు విరుద్ధంగా నాకు ఎవడు సహాయపడ గలడు? మీరు నాకు నష్టం తప్ప మరేమి అధికం చేయటం లేదు.

وَيَا قَوْمِ هَٰذِهِ نَاقَةُ اللَّهِ لَكُمْ آيَةً فَذَرُوهَا تَأْكُلْ فِي

64. ''మరియు నాజాతి ప్రజలారా! అల్లాహ్

1. మానవుడిని భూమినుండి - మట్టినుండి - అంటే ఈ భూమిలో దొరికే మూలపదార్థా (Elements)లతో సృష్టించాడు. ఇంకా చూడండి, 3:59, 18:37, 22:5 మరియు 30:20.
2. చూడండి, 7:74.
3. **అల్-ముజీబు**: The Answerer of prayers, Responding, Replying. తన దాసుల ప్రార్థనలకు ప్రత్యుత్తరమిచ్చు, **జవాబిచ్చు**, సమాధానమిచ్చు, అంగీకరించు వాడు. చూడండి, 2:186.
4. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను ఉల్లంఘించటం, అంటే ఇక్కడ: ''సత్యం వైపునకు మరియు ఏకైక ఆరాధ్యుడు, అల్లాహుతా'ఆలా వైపునకు పిలవటాన్ని మానుకోవటం.'' ఇదే కదా! సత్యతిరస్కారులు కోరుతున్నది. ఇంకా చూడండి, 4:48.

www.Quranpdf.blogspot.in

أَرْضِ اللَّهِ وَلَا تَمَسُّوهَا بِسُوءٍ فَيَأْخُذَكُمْ عَذَابٌ قَرِيبٌ ﴿٦٤﴾

యొక్క ఈ ఆడ ఒంటె మీ కొరకు ఒక అద్భుత సూచన! కావున దీనిని అల్లాహ్ భూమిలో స్వేచ్ఛగా మేయటానికి వదలిపెట్టండి. దానికి ఎలాంటి కీడు కలిగించకండి, లేదా త్వరలోనే మిమ్మల్ని శిక్ష పట్టుకోగలదు."[1]

فَعَقَرُوهَا فَقَالَ تَمَتَّعُوا فِي دَارِكُمْ ثَلَاثَةَ أَيَّامٍ ۖ ذَٰلِكَ وَعْدٌ غَيْرُ مَكْذُوبٍ ﴿٦٥﴾

65. అయినా వారు దానిని, వెనుక కాలి మోకాలిసరం కోసి చంపారు. అప్పుడు అతను ('సాలి'హ్) వారితో అన్నాడు: "మీరు మీ ఇండ్లలో మూడు రోజులు మాత్రమే హాయిగా గడపండి. ఇదొక వాగ్దానం, ఇది అబద్ధం కాబోదు."

فَلَمَّا جَاءَ أَمْرُنَا نَجَّيْنَا صَالِحًا وَالَّذِينَ آمَنُوا مَعَهُ بِرَحْمَةٍ مِّنَّا وَمِنْ خِزْيِ يَوْمِئِذٍ ۗ إِنَّ رَبَّكَ هُوَ الْقَوِيُّ الْعَزِيزُ ﴿٦٦﴾

66. ఆ తరువాత మా ఆదేశం జారీ అయినప్పుడు, మేము 'సాలి'హ్‌ను మరియు అతనితోపాటు విశ్వసించిన వారిని మా కారుణ్యంతో రక్షించాము. వారిని ఆ దినపు అవమానం నుండి కాపాడాము. నిశ్చయంగా, నీ ప్రభువు! ఆయన మాత్రమే, మహా బలవంతుడు, సర్వశక్తి సంపన్నుడు.

وَأَخَذَ الَّذِينَ ظَلَمُوا الصَّيْحَةُ فَأَصْبَحُوا فِي دِيَارِهِمْ جَاثِمِينَ ﴿٦٧﴾

67. మరియు దుర్మార్గానికి పాల్పడిన వారిపై ఒక పెద్ద అరుపు (ప్రేలుడు) పడి, వారు తమ ఇండ్లలోనే చలనంలేకుండా (చచ్చి) పడిపోయారు;[2]

كَأَن لَّمْ يَغْنَوْا فِيهَا ۗ أَلَا إِنَّ ثَمُودَ كَفَرُوا رَبَّهُمْ ۗ أَلَا بُعْدًا لِّثَمُودَ ﴿٦٨﴾

68. వారెన్నడూ అక్కడ నివసించనే లేదు అన్నట్లుగా. చూడండి! వాస్తవానికి, స'మూద్ జాతివారు తమ ప్రభువును తిరస్కరించారు. కాబట్టి చూశారా! స'మూద్ వారెలా దూరమై (నశించి) పోయారో!

---

1. స'మూద్ జాతి ప్రజలు తమ ప్రవక్త 'సాలి'హ్ ('అ.స.)తో: "నీవు దైవప్రవక్తవే అయితే మాకొక అద్భుత సూచనగా ఈ బండరాయినుండి ఒక ఆడఒంటెను తీసుకురా?" అని గట్టిగా పట్టుపట్టి అడగ్గా వచ్చిన ఆడఒంటె అది.

2. ఇక్కడ అరుపు (సై'హతున్) అని ఉంది మరియు 7:78 లో భూకంపం (రజ్ఫతున్) అని ఉంది. రెండూ వచ్చాయన్నమాట.

www.Quranpdf.blogspot.in

وَلَقَدْ جَاءَتْ رُسُلُنَا إِبْرَٰهِيمَ بِالْبُشْرَىٰ قَالُوا سَلَٰمًا قَالَ سَلَٰمٌ فَمَا لَبِثَ أَن جَاءَ بِعِجْلٍ حَنِيذٍ ﴿٦٩﴾

69. మరియు వాస్తవానికి మా దూతలు శుభవార్త తీసుకొని ఇబ్రాహీమ్ వద్దకువచ్చారు. వారు అన్నారు: "నీకు శాంతి కలుగు గాక (సలాం)!" అతను: "మీకూ శాంతి కలుగు గాక (సలాం)!" అని జవాబిచ్చాడు. తరువాత అతను అతి త్వరగా, వేపిన దూడను (వారి ఆతిథ్యానికి) తీసుకొనివచ్చాడు.

فَلَمَّا رَءَآ أَيْدِيَهُمْ لَا تَصِلُ إِلَيْهِ نَكِرَهُمْ وَأَوْجَسَ مِنْهُمْ خِيفَةً قَالُوا لَا تَخَفْ إِنَّا أُرْسِلْنَا إِلَىٰ قَوْمِ لُوطٍ ﴿٧٠﴾

70. కానీ వారి చేతులు దానివైపు పోక పోవటం చూసి[1] వారిని గురించి అనుమానంలో పడ్డాడు మరియు వారినుండి అపాయం కలుగుతుందేమోనని భయపడ్డాడు! వారన్నారు: "భయపడకు! వాస్తవానికి మేము లూ'త్ జాతి వైపునకు పంపబడినవారము (దూతలము)."[2]

وَامْرَأَتُهُ قَائِمَةٌ فَضَحِكَتْ فَبَشَّرْنَٰهَا بِإِسْحَٰقَ وَمِن وَرَاءِ إِسْحَٰقَ يَعْقُوبَ ﴿٧١﴾

71. అతని (ఇబ్రాహీమ్) భార్య (అక్కడే) నిలబడి ఉండెను; అప్పుడామె నవ్వింది; పిదప మేము ఆమెకు ఇస్'హాఖ్ యొక్క మరియు ఇస్'హాఖ్ తరువాత య'అఖూబ్ యొక్క శుభవార్తను ఇచ్చాము.[3]

قَالَتْ يَٰوَيْلَتَىٰٓ ءَأَلِدُ وَأَنَا۠ عَجُوزٌ وَهَٰذَا بَعْلِى

72. ఆమె (ఆశ్చర్యంతో) అన్నది: "నా దౌర్భాగ్యం! నాకిప్పుడు బిడ్డ పుడుతాడా? నేను

1. ఇబ్రాహీం ('అ.స.) అతిథులు అతను తెచ్చిన, వేచిన ఆవుదూడ మాంసం తిననందుకు, అతను వారు తనతో శత్రుత్వం వహిస్తారేమోనని భయపడ్డారు. దీనితో విశదమయ్యే మరొక విషయమేమిటంటే ప్రవక్తలకు అగోచరజ్ఞానముండదు. అతనికి అగోచరజ్ఞానముంటే వారు దైవదూతలని అతనికి తెలిసిఉండేది. అతను వారికొరకు వేపిన ఆవుదూడ తెచ్చేవారు కాదు.
2. లూ'త్ ('అ.స.) ఇబ్రహీమ్ ('అ.స.) సోదరుని కుమారులు. అతను జోర్డాన్‌కు తూర్పుదిక్కు ఈనాటి లూ'త్ సముద్రం (Dead sea) అనే ప్రాంతంలో నివసించే వారు. ఇబ్రాహీం ('అ.స.) వలే, లూ'త్ ('అ.స.) కూడా, దక్షిణ బాబిలోనియా (Babylonia) లోని 'ఊర్' అనే ప్రాంతవాసులు. తన పిన్నాన్నతో సహా ఇక్కడికి వలసవచ్చారు. కావున లూ'త్ ('అ.స.) ప్రజలు అంటే అతని జాతివారు కాదు, కాని పైన పేర్కొన్న ప్రాంతంలోని సోదోమ్ మరియు గొమొర్రాహ్ అనే నగరాల వాసులు.
3. ఇబ్రాహీం ('అ.స.) భార్య సారహ్ ('అలైహా స.) నవ్వటానికి వ్యాఖ్యాతలు విభిన్న కారణాలు పేర్కొన్నారు: 1) ఆమెకు లూ'త్ ('అ.స.) జాతివారి దుష్చేష్టలు తెలుసు కావున వారి నాశనాన్ని గురించి విని, సంతోషంతో నవ్విందని. 2) వృద్ధాప్యంలో తనకు ఇవ్వబడిన సంతానపు వార్తవిని ఆశ్చర్యంతో నవ్విందని.

www.Quranpdf.blogspot.in

شَيْخًا ۖ إِنَّ هَٰذَا لَشَيْءٌ عَجِيبٌ ﴿٧٢﴾

ముసలిదానిని మరియు నా ఈ భర్త కూడా వృద్ధుడు. (అలా అయితే) నిశ్చయంగా, ఇది చాలా విచిత్రమైన విషయమే!"

قَالُوا أَتَعْجَبِينَ مِنْ أَمْرِ اللَّهِ ۖ رَحْمَتُ اللَّهِ وَبَرَكَاتُهُ عَلَيْكُمْ أَهْلَ الْبَيْتِ ۚ إِنَّهُ حَمِيدٌ مَّجِيدٌ ﴿٧٣﴾

73. వారన్నారు: "అల్లాహ్ ఉత్తరువు విషయంలో మీరు ఆశ్చర్యపడుతున్నారా? ఓ (ఇబ్రాహీమ్) గృహస్థులారా![1] మీపై అల్లాహ్ కారుణ్యం మరియు ఆయన శుభాశీస్సులు ఉన్నాయి! నిశ్చయంగా, ఆయనే సర్వ స్తోత్రాలకు అర్హుడు, మహత్త్వపూర్ణుడు.[2]

فَلَمَّا ذَهَبَ عَنْ إِبْرَاهِيمَ الرَّوْعُ وَجَاءَتْهُ الْبُشْرَىٰ يُجَادِلُنَا فِي قَوْمِ لُوطٍ ﴿٧٤﴾

74. అప్పుడు ఇబ్రాహీమ్ భయం దూరమై, అతనికి (సంతానపు) శుభవార్త అందిన తరువాత, అతను లూత్ జాతివారి కొరకు మాతో వాదించసాగాడు.[3]

إِنَّ إِبْرَاهِيمَ لَحَلِيمٌ أَوَّاهٌ مُّنِيبٌ ﴿٧٥﴾

75. (ఎందుకంటే) వాస్తవానికి, ఇబ్రాహీమ్ సహనశీలుడు, మృదుహృదయుడు (నమ్రతతో అల్లాహ్‌ను అర్థించేవాడు) మరియు పశ్చాత్తాపంతో (అల్లాహ్ వైపుకు) మరలేవాడు!

يَا إِبْرَاهِيمُ أَعْرِضْ عَنْ هَٰذَا ۖ إِنَّهُ قَدْ جَاءَ أَمْرُ رَبِّكَ ۖ وَإِنَّهُمْ آتِيهِمْ عَذَابٌ غَيْرُ مَرْدُودٍ ﴿٧٦﴾

76. (వారన్నారు): "ఓ ఇబ్రాహీమ్! దీనిని (నీ మధ్యవర్తిత్వాన్ని) మానుకో! నిశ్చయంగా, నీ ప్రభువు ఆజ్ఞ వచ్చివున్నది. మరియు నిశ్చయంగా, వారిపై ఆ శిక్ష పడటం తప్పదు; అది

---

1. అహ్‌లున్: Family ఒక కుటుంబం / సంసారం / తెగ / వంశం వారు, ఒక (House) గృహ వాసులు, ఒక నగర వాసులు లేక ఒక దేశ వాసులు.

2. **అల్-మజీదు**: The Glorious, Great in Dignity, who gives liberally or bountifully. The Bountiful, Benificient, Exalted, Noble, Sublime. మహత్త్వపూర్ణుడు. **అల్-మాజిదు** (సేకరించబడిన పదం): వీటికి వైభవం గలవాడు, ప్రభావం, ప్రతాపం విశిష్టత, ఘనత గలవాడు, దివ్యుడు, మహిమాన్వితుడు, ఉత్కృష్టుడు, శ్రేష్ఠుడు, ఔదార్యుడు, ప్రశంసనీయుడు అనే అర్థాలున్నాయి. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.చూడండి, 85:15. ఈ పదం దివ్యఖుర్ఆన్ కొరకు గూడా వాడబడింది, Glorious, Noble, దివ్యమైన, ఉత్కృష్టమైన అనే అర్థాలలో, **అల్-కరీము** మాదిరిగా చూడండి, 50:1, 85:21.

3. ఇబ్రాహీం ('అ.స.) అన్నారు: "మీరు నాశనం చేయబోయే నగరంలో లూత్ ('అ.స.) కూడా ఉన్నాడు." దానికి దైవదూతలు జవాబిచ్చారు: "మాకు తెలుసు, మేము అతనిని మరియు అతనితోబాటు విశ్వసించినవారిని కాపాడుతాము. అతని భార్యతప్ప." చూడండి, 29:32.

www.Quranpdf.blogspot.in

నివారించబడదు.''

وَلَمَّا جَآءَتْ رُسُلُنَا لُوطًا سِيٓءَ بِهِمْ وَضَاقَ بِهِمْ ذَرْعًا وَقَالَ هَٰذَا يَوْمٌ عَصِيبٌ ۝

77. మరియు మా దూతలు లూ'త్ వద్దకు వచ్చినపుడు, వారి రాకకు అతను, (వారిని కాపాడలేనని) దుఃఖితుడయ్యాడు. అతని హృదయం కృంగిపోయింది. అతను: ''ఈ దినం చాలా ఆందోళనకరమైనది.'' అని వాపోయాడు.

وَجَآءَهُۥ قَوْمُهُۥ يُهْرَعُونَ إِلَيْهِ وَمِن قَبْلُ كَانُوا۟ يَعْمَلُونَ ٱلسَّيِّـَٔاتِ ۚ قَالَ يَٰقَوْمِ هَٰٓؤُلَآءِ بَنَاتِى هُنَّ أَطْهَرُ لَكُمْ ۖ فَٱتَّقُوا۟ ٱللَّهَ وَلَا تُخْزُونِ فِى ضَيْفِىٓ ۖ أَلَيْسَ مِنكُمْ رَجُلٌ رَّشِيدٌ ۝

78. మరియు అతని జాతి ప్రజలు అతని వైపు పరిగెత్తుకుంటూవచ్చారు. వారు మొదటి నుండి నీచపు పనులు చేస్తూ ఉండేవారు. అతను (లూ'త్) అన్నాడు: ''నాజాతి ప్రజలారా! ఇదిగో నా ఈ కుమార్తెలు (నా జాతి స్త్రీలు) ఉన్నారు,[1] వీరు మీ కొరకు చాలా శ్రేష్ఠమైన వారు. అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండండి, నా అతిథుల విషయంలో నన్ను అవమానంపాలు చేయకండి. ఏమీ? మీలో ఒక్కడైనా నీతిపరుడు లేడా?''[2]

قَالُوا۟ لَقَدْ عَلِمْتَ مَا لَنَا فِى بَنَاتِكَ مِنْ حَقٍّ وَإِنَّكَ لَتَعْلَمُ مَا نُرِيدُ ۝

79. వారన్నారు: ''నీ కూతుళ్ళు మాకు అవసరం లేదని నీకు బాగా తెలుసు కదా! మరియు నిశ్చయంగా, మేము కోరేది ఏమిటో కూడా నీకు బాగా తెలుసు!''

قَالَ لَوْ أَنَّ لِى بِكُمْ قُوَّةً أَوْ ءَاوِىٓ إِلَىٰ رُكْنٍ شَدِيدٍ ۝

80. అతను (లూ'త్) అన్నాడు: ''మిమ్మల్ని ఎదుర్కొనే బలం నాకుంటే, లేక శరణు పొందటానికి పటిష్ఠమైన ఆధారమైనా ఉండి ఉంటే ఎంత బాగుండేది?''[3]

---

1. నా కుమార్తెలు, అంటే నా జాతి కుమార్తెలు (ఇబ్నె-కసీ'ర్).

2. లూ'త్ ('అ.స.) ఒక దైవప్రవక్త అయినప్పటికీ వచ్చిన అతిథులు దైవదూతలని గుర్తించలేక పోయారు. అంటే దైవప్రవక్తలకు అగోచరజ్ఞానం ఉండదని విశదమౌతోంది.

3. దీనితో అర్థమయ్యేదేమిటంటే దైవప్రవక్తలకు అగోచరజ్ఞానం ఉండదు. వారికి ప్రతిదీ చేయగల సామర్థ్యం కూడా ఉండదు. మరొక విషయం ఏమిటంటే దైవప్రవక్తలు కూడా, అల్లాహ్ (సు.తా.) కోరితే అంతా చేస్తాడని కూర్చోక తమకు సాధ్యమైనంతవరకు సమస్యలను తామే పరిష్కరించుకోడానికి ప్రయత్నిస్తారు.

www.Quranpdf.blogspot.in

قَالُوۡا يٰلُوۡطُ اِنَّا رُسُلُ رَبِّكَ لَنۡ يَّصِلُوۡۤا اِلَيۡكَ فَاَسۡرِ بِاَهۡلِكَ بِقِطۡعٍ مِّنَ الَّيۡلِ وَلَا يَلۡتَفِتۡ مِنۡكُمۡ اَحَدٌ اِلَّا امۡرَاَتَكَ ؕ اِنَّهٗ مُصِيۡبُهَا مَاۤ اَصَابَهُمۡ ؕ اِنَّ مَوۡعِدَهُمُ الصُّبۡحُ ؕ اَلَيۡسَ الصُّبۡحُ بِقَرِيۡبٍ ﴿۸۱﴾

81. వారు (దైవదూతలు) అన్నారు: "ఓ లూ'త్! నిశ్చయంగా, మేము నీ ప్రభువు తరఫునుండి వచ్చిన దూతలము! వారు ఏ మాత్రం నీ వద్దకు చేరలేరు. కావున కొంత రాత్రి మిగిలి ఉండగానే నీవు నీ ఇంటి వారిని తీసుకొని బయలుదేరు - నీ భార్య తప్ప - మీలో ఎవ్వరూ వెనుకకు తిరిగి చూడగూడదు. నిశ్చయంగా, వారికి ఏ ఆపద సంభవించనున్నదో అదే ఆమె (నీ భార్య)కూ సంభవిస్తుంది.[1] నిశ్చయంగా, వారి నిర్ణీతకాలం ఉదయపు సమయం. ఏమీ? ఉదయం సమీపంలోనే లేదా?"

فَلَمَّا جَآءَ اَمۡرُنَا جَعَلۡنَا عَالِيَهَا سَافِلَهَا وَاَمۡطَرۡنَا عَلَيۡهَا حِجَارَةً مِّنۡ سِجِّيۡلٍ ۙ مَّنۡضُوۡدٍ ﴿۸۲﴾

82. మా తీర్పుసమయం వచ్చినపుడు మేము దానిని (సోడోంను) తలక్రిందులుగా జేసి, దాని మీద మట్టితోచేసి కాల్చిన గులక రాళ్ళను ఎడతెగకుండా కురిపించాము.[2]

مُّسَوَّمَةً عِنۡدَ رَبِّكَ ؕ وَمَا هِىَ مِنَ الظّٰلِمِيۡنَ بِبَعِيۡدٍ ﴿۸۳﴾

83. అవి నీ ప్రభువు తరఫునుండి గుర్తువేయబడినవి. అది (ఆ శిక్ష) ఈ దుర్మార్గులకు ఎంతో దూరంలో లేదు. (1/2)

وَاِلٰى مَدۡيَنَ اَخَاهُمۡ شُعَيۡبًا ؕ قَالَ يٰقَوۡمِ اعۡبُدُوا اللّٰهَ مَا لَـكُمۡ مِّنۡ اِلٰهٍ غَيۡرُهٗ ؕ وَلَا تَنۡقُصُوا الۡمِكۡيَالَ وَالۡمِيۡزَانَ اِنِّىۡۤ اَرٰٮكُمۡ بِخَيۡرٍ وَّاِنِّىۡۤ اَخَافُ عَلَيۡكُمۡ عَذَابَ يَوۡمٍ مُّحِيۡطٍ ﴿۸۴﴾

84. * ఇక మద్‌యన్ వారి వద్దకు వారి సహోదరుడైన షు'ఐబ్‌ను పంపాము.[3] అతను అన్నాడు: "ఓ నాజాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్య దైవం లేడు. కొలతల్లో మరియు తూనికల్లో తగ్గించి ఇవ్వకండి. నేను నిశ్చయంగా, మిమ్మల్ని (ఇప్పుడు) మంచి స్థితిలో చూస్తున్నాను; కాని వాస్తవానికి మీ పై శిక్ష చుట్టుముట్టబోయే ఆ రోజును గురించి నేను భయపడుతున్నాను.

---

1. చూడండి, 7:83 మరియు 66:10 లూ'త్ భార్య అవిశ్వాసి. ఆమె సోడోమ్ వాసి.

2. ఇటువంటి గులకరాళ్ళు 7:84 మరియు 105:4లలో కూడా పేర్కొనబడ్డాయి.

3. మద్‌యన్ వారి గాథ కొరకు చూడండి, 7:85.

www.Quranpdf.blogspot.in

85. ''మరియు ఓ నా జాతి ప్రజలారా! మీరు న్యాయంగా మరియు సరిగ్గా కొలవండి మరియు తూకంచేయండి. మరియు ప్రజలకు వారి వస్తువులను తక్కువచేసి ఇవ్వకండి.[1] మరియు భూమిలో అనర్థాన్ని, కల్లోలాన్ని వ్యాపింపజేయకండి.

وَيٰقَوۡمِ اَوۡفُوا الۡمِكۡيَالَ وَالۡمِيۡزَانَ بِالۡقِسۡطِ
وَلَا تَبۡخَسُوا النَّاسَ اَشۡيَآءَهُمۡ وَلَا تَعۡثَوۡا فِى
الۡاَرۡضِ مُفۡسِدِيۡنَ ۝

86. ''మీరు విశ్వాసులే అయితే, (ప్రజలకు వారి హక్కు ఇచ్చిన తరువాత) అల్లాహ్ మీ కొరకు మిగిల్చినదే మీకు మేలైనది.[2] మరియు నేను మీ రక్షకుడను కాను.''[3]

بَقِيَّتُ اللّٰهِ خَيۡرٌ لَّكُمۡ اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ ۚ وَمَاۤ اَنَا
عَلَيۡكُمۡ بِحَفِيۡظٍ ۝

87. వారు (వ్యంగంగా) అన్నారు: ''ఓ షు'ఐబ్! ఏమీ? మా తండ్రితాతలు ఆరాధించే దేవతలను మేము వదలిపెట్టాలని, లేదా మా ధనాన్ని నీ ఇష్టప్రకారం ఖర్చు చేయాలని, నీకు నీ నమా'జ్ నేర్పుతుందా?[4] (అయితే) నిశ్చయంగా, ఇక నీవే చాలా సహనశీలుడవు, ఉదాత్తుడవు!''[5]

قَالُوۡا يٰشُعَيۡبُ اَصَلٰوتُكَ تَاۡمُرُكَ اَنۡ نَّتۡرُكَ
مَا يَعۡبُدُ اٰبَآؤُنَاۤ اَوۡ اَنۡ نَّفۡعَلَ فِىۡۤ اَمۡوَالِنَا مَا نَشٰٓؤُا ؕ
اِنَّكَ لَاَنۡتَ الۡحَلِيۡمُ الرَّشِيۡدُ ۝

88. అప్పుడు అతను (షు'ఐబ్) అన్నాడు: ''ఓ నా జాతి ప్రజలారా! ఏమీ? మీరు చూశారా (ఆలోచించారా)? ఒకవేళ నేను నా ప్రభువు తరఫునుండి స్పష్టమైన నిదర్శనాన్ని కలిగిఉండి మరియు ఆయన నాకు తన తరఫునుండి మంచి జీవనోపాధిని కూడా ప్రసాదించినపుడు (నేను ఇలా కాకుండా మరేమి అనగలను)? నేను మిమ్మల్ని నిషేధించిన దానికి వ్యతిరేకంగా

قَالَ يٰقَوۡمِ اَرَءَيۡتُمۡ اِنۡ كُنۡتُ عَلٰى بَيِّنَةٍ مِّنۡ رَّبِّىۡ
وَرَزَقَنِىۡ مِنۡهُ رِزۡقًا حَسَنًا ؕ وَمَاۤ اُرِيۡدُ اَنۡ
اُخَالِفَكُمۡ اِلٰى مَاۤ اَنۡهٰٮكُمۡ عَنۡهُ ؕ اِنۡ اُرِيۡدُ اِلَّا
الۡاِصۡلَاحَ مَا اسۡتَطَعۡتُ ؕ وَمَا تَوۡفِيۡقِىۡۤ
اِلَّا بِاللّٰهِ ؕ عَلَيۡهِ تَوَكَّلۡتُ وَاِلَيۡهِ اُنِيۡبُ ۝

---

1. చూడండి, 83:1-3.

2. చూడండి, 18:46 మరియు 19:76 'అల్లాహ్ (సు.తా.) మీ కొరకు మిగిల్చేది,' అంటే మీరు న్యాయంగా నడుచుకొని మీ వ్యాపారాలలో సరిగ్గా కొలిచి, తూచి ఇచ్చిన తరువాత మీకు మిగిలే లాభం, అని అర్థం.

3. నేను మీకు చేసే ఉపదేశం కేవలం అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞప్రకారం చేస్తున్నాను. మిమ్మల్ని దుష్టకార్యాలనుండి ఆపటంగానీ లేక శిక్షించటంగానీ నాపని కాదు. అది కేవలం అల్లాహ్ (సు.తా.) పని మాత్రమే.

4. సలాతున్: అంటే ఇక్కడ ధర్మం, ఆరాధన అని అర్థం.

5. అర్-రషీద్: The Director to the Right Path, Leader. సన్మార్గం చూపువాడు. నీతిపరుడు, సన్మార్గగామిని, ఋజువర్తనుడు.

www.Quranpdf.blogspot.in

చేయదలచు కోలేదు. నేను మాత్రం మిమ్మల్ని నాశక్తి మేరకు సంస్కరించదలచుకున్నాను. నా కార్యసిద్ధి కేవలం అల్లాహ్ పైననే ఆధారపడివుంది. నేను ఆయననే నమ్ముకున్నాను మరియు నేను ఆయన వైపునకే పశ్చాత్తాపంతో మరలుతాను.

وَيَٰقَوۡمِ لَا يَجۡرِمَنَّكُمۡ شِقَاقِيٓ أَن يُصِيبَكُم مِّثۡلُ مَآ أَصَابَ قَوۡمَ نُوحٍ أَوۡ قَوۡمَ هُودٍ أَوۡ قَوۡمَ صَٰلِحٖۚ وَمَا قَوۡمُ لُوطٖ مِّنكُم بِبَعِيدٖ ٨٩

89. "మరియు ఓ నాజాతి ప్రజలారా! నాతో ఉన్న భేదాభిప్రాయం మిమ్మల్ని నూ'హ్ జాతి వారిపై, హూద్ జాతి వారిపై లేక 'సాలి'హ్ జాతి వారిపై పడినటువంటి శిక్షకు గురిచేయకూడదు సుమా! మరియు లూ'త్ జాతివారు మీకు ఎంతో దూరంవారు కారుకదా![1]

وَٱسۡتَغۡفِرُواْ رَبَّكُمۡ ثُمَّ تُوبُوٓاْ إِلَيۡهِۚ إِنَّ رَبِّي رَحِيمٞ وَدُودٞ ٩٠

90. "మరియు మీరు మీ ప్రభువు క్షమాభిక్షను కోరుకోండి. మరియు ఆయన వైపునకు పశ్చాత్తాపంతో మరలండి. నిశ్చయంగా, నా ప్రభువు అపార కరుణాప్రదాత, వాత్సల్యుడు."[2]

قَالُواْ يَٰشُعَيۡبُ مَا نَفۡقَهُ كَثِيرٗا مِّمَّا تَقُولُ وَإِنَّا لَنَرَىٰكَ فِينَا ضَعِيفٗاۖ وَلَوۡلَا رَهۡطُكَ لَرَجَمۡنَٰكَۖ وَمَآ أَنتَ عَلَيۡنَا بِعَزِيزٖ ٩١

91. వారన్నారు: "ఓ షు'ఐబ్! నీవు చెప్పే మాటలు చాలావరకు మేము గ్రహించలేక పోతున్నాము.[3] మరియు నిశ్చయంగా, నీవు మాలో బలహీనుడివిగా పరిగణించబడు తున్నావు. మరియు నీ కుటుంబంవారే గనక లేకుంటే! మేము నిశ్చయంగా, నిన్ను రాళ్ళు రువ్వి చంపేవారం. మరియు నీవు మా కంటే శక్తిశాలివి కావు."

---

1. చూడండి, 7:85 షు'ఐబ్ ('అ.స.) మూసా ('అ.స.) యొక్క భార్య తండ్రి అని కొందరు వ్యాఖ్యాతలు అంటారు. మరికొందరు, ఇతను ఆ షు'ఐబ్ కారు అంటారు. అతడు ఉన్న ప్రాంతం ఈ నాటి అఖబా అఖాతం (Gulf of Aqabah) నుండి పడమటి వైపునకు సినాయి ద్వీపకల్పంలో మోబ్ (Moab) పర్వతం వరకు మరియు తూర్పు దిశలో మృత సముద్రం (Dead sea) వరకు ఉంది. దాని వాసులు అమోరైట్ తెగకు చెందిన అరబ్బులు. మృత సముద్రం (Dead sea) దగ్గరలోనే సోడోమ్ మరియు గొమర్రాహ్ నగరాలు కూడా ఉండేవి.
2. **అల్-వదూదు:** Affectionate, The Loving towards His servants. Or towards those who obey. తన దాసుల పట్ల వాత్సల్యం, ప్రేమ, ప్రీతి గలవాడు. చూడండి, 85:14. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.
3. చూడండి, 6:25.

www.Quranpdf.blogspot.in

قَالَ يٰقَوْمِ اَرَهْطِيْٓ اَعَزُّ عَلَيْكُمْ مِّنَ اللّٰهِ ۭ وَاتَّخَذْتُمُوْهُ وَرَاۗءَكُمْ ظِهْرِيًّا ۭ اِنَّ رَبِّيْ بِمَا تَعْمَلُوْنَ مُحِيْطٌ ۝٩٢

92. అతడు అన్నాడు: "ఓ నాజాతి ప్రజలారా! ఏమీ? నా కుటుంబం మీకు అల్లాహ్ కంటే, ఎక్కువ గౌరవనీయమైనదా? మరియు మీరు ఆయన (అల్లాహ్)ను మీ వీపుల వెనుకకు నెట్టుతారా? నిశ్చయంగా, నా ప్రభువు మీరు చేసే పనులను ఆవరించిఉన్నాడు.

وَيٰقَوْمِ اعْمَلُوْا عَلٰي مَكَانَتِكُمْ اِنِّىْ عَامِلٌ ۭ سَوْفَ تَعْلَمُوْنَ ۙ مَنْ يَّاْتِيْهِ عَذَابٌ يُّخْزِيْهِ وَمَنْ هُوَ كَاذِبٌ ۭ وَارْتَقِبُوْٓا اِنِّىْ مَعَكُمْ رَقِيْبٌ ۝٩٣

93. "మరియు ఓ నాజాతి ప్రజలారా! మీ శక్తి మేరకు మీరు చేసేది చేయండి, నిశ్చయంగా, (నాశక్తి మేరకు) నేను కూడా చేస్తాను. అవమానకరమైన శిక్ష ఎవరికి పడుతుందో, అసత్యవాది ఎవడో, మీరు ముస్ముందు తెలుసుకోగలరు. మరియు మీరు నిరీక్షించండి, నిశ్చయంగా, మీతోబాటు నేనుకూడా నిరీక్షిస్తాను."

وَلَمَّا جَاۗءَ اَمْرُنَا نَجَّيْنَا شُعَيْبًا وَّالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَاَخَذَتِ الَّذِيْنَ ظَلَمُوا الصَّيْحَةُ فَاَصْبَحُوْا فِيْ دِيَارِهِمْ جٰثِمِيْنَ ۝٩٤ۙ

94. చివరకు మా ఆదేశం వచ్చినప్పుడు, మేము షు'ఐబ్‌ను మరియు అతనితో పాటు విశ్వసించినవారిని మా కారుణ్యంతో రక్షించాము. మరియు దుర్మార్గులైన వారిపై ఒక తీవ్రమైన అరుపు (ధ్వని) విరుచుకుపడింది. కాబట్టి వారు తమ ఇండ్లలోనే చలనం లేకుండా (చచ్చి) పడిపోయారు -

كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ۭ اَلَا بُعْدًا لِّمَدْيَنَ كَمَا بَعِدَتْ ثَمُوْدُ ۝٩٥ۧ

95. వారక్కడ ఎన్నడూ నివసించనే లేదు అన్నట్లుగా! ఈ విధంగా స'మూద్ జాతివారు లేకుండా పోయినట్లు, మద్‌యన్ జాతివారు కూడా లేకుండా (నశించి) పోయారు![1]

وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰي بِاٰيٰتِنَا وَسُلْطٰنٍ مُّبِيْنٍ ۝٩٦ۙ

96. మరియు నిశ్చయంగా, మేము మూసాను కూడా మా సూచనలతో మరియు స్పష్టమైన ప్రమాణంతో పంపాము;

اِلٰى فِرْعَوْنَ وَمَلَا۟ىِٕهٖ فَاتَّبَعُوْٓا اَمْرَ

97. ఫిర్'ఔన్ మరియు అతని నాయకుల వద్దకు; కానీ వారు ఫిర్'ఔన్ ఆజ్ఞలనే అనుస

1. అల్లాహుతా'ఆలా అనుగ్రహానికి దూరమై పోయారు.

www.Quranpdf.blogspot.in

فِرْعَوْنَ ۚ وَمَآ أَمْرُ فِرْعَوْنَ بِرَشِيدٍ ﴿٩٧﴾

రించారు. మరియు ఫిర్'ఔన్ ఆజ్ఞ సరైనది కాదు.

يَقْدُمُ قَوْمَهُۥ يَوْمَ ٱلْقِيَٰمَةِ فَأَوْرَدَهُمُ ٱلنَّارَ ۖ
وَبِئْسَ ٱلْوِرْدُ ٱلْمَوْرُودُ ﴿٩٨﴾

98. పునరుత్థానదినమున అతడు (ఫిర్'ఔన్) తన జాతివారికి ముస్ముందుగా ఉండి, వారిని నరకాగ్నిలోకి తీసుకొనిపోతాడు మరియు అది ప్రవేశించే వారికి ఎంతచెడ్డ గమ్యస్థానం.

وَأُتْبِعُوا۟ فِى هَٰذِهِۦ لَعْنَةً وَيَوْمَ ٱلْقِيَٰمَةِ ۚ بِئْسَ
ٱلرِّفْدُ ٱلْمَرْفُودُ ﴿٩٩﴾

99. మరియు వారు ఈ లోకంలో శాపంతో వెంబడించబడ్డారు మరియు పునరుత్థాన దినమున కూడా (బహిష్కరించబడతారు). ఎంత చెడ్డ బహుమానం (వారికి) బహూకరించ బడుతుంది.

ذَٰلِكَ مِنْ أَنۢبَآءِ ٱلْقُرَىٰ نَقُصُّهُۥ عَلَيْكَ ۖ مِنْهَا قَآئِمٌ
وَحَصِيدٌ ﴿١٠٠﴾

100. ఇవి కొన్ని (ప్రాచీన) పట్టణాల గాథలు వీటిని మేము నీకు వినిపిస్తున్నాము. వాటిలో కొన్ని నిలిచి (మిగిలి) ఉన్నాయి. మరి కొన్ని పంటపొలాల మాదిరిగా కోయబడ్డాయి (నిర్మూలించబడ్డాయి).

وَمَا ظَلَمْنَٰهُمْ وَلَٰكِن ظَلَمُوٓا۟ أَنفُسَهُمْ ۖ فَمَآ أَغْنَتْ
عَنْهُمْ ءَالِهَتُهُمُ ٱلَّتِى يَدْعُونَ مِن دُونِ ٱللَّهِ
مِن شَىْءٍ لَّمَّا جَآءَ أَمْرُ رَبِّكَ ۖ وَمَا زَادُوهُمْ غَيْرَ
تَتْبِيبٍ ﴿١٠١﴾

101. మరియు మేము వారికెలాంటి అన్యాయం చేయలేదు. కాని వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు. నీ ప్రభువు ఆజ్ఞ వచ్చినప్పుడు - అల్లాహ్‌ను వదలి - వారు ఏ దేవతలనైతే ప్రార్థించేవారో! వారు, వారికి ఏ విధంగానూ సహాయపడలేక పోయారు. మరియు వారు, వారి వినాశం తప్ప మరేమీ అధికం చేయలేదు.

وَكَذَٰلِكَ أَخْذُ رَبِّكَ إِذَآ أَخَذَ ٱلْقُرَىٰ وَهِىَ
ظَٰلِمَةٌ ۚ إِنَّ أَخْذَهُۥٓ أَلِيمٌ شَدِيدٌ ﴿١٠٢﴾

102. మరియు ఈ విధంగా నీ ప్రభువు దుర్మార్గులైన నగర (వాసులను), పట్టుకొని (శిక్షించ) దలచితే, ఇలాగే పట్టుకొని (శిక్షిస్తాడు). నిశ్చయంగా ఆయన పట్టు చాలా బాధాకర మైనది, ఎంతో తీవ్రమైనది.

إِنَّ فِى ذَٰلِكَ لَءَايَةً لِّمَنْ خَافَ عَذَابَ ٱلْءَاخِرَةِ ۚ
ذَٰلِكَ يَوْمٌ مَّجْمُوعٌ لَّهُ ٱلنَّاسُ وَذَٰلِكَ يَوْمٌ

103. నిశ్చయంగా, ఇందులో పరలోక శిక్షకు భయపడే వారికి ఒక సూచనఉంది. అది సర్వమానవులను సమావేశపరిచే రోజు! ఆ

www.Quranpdf.blogspot.in

مَّشْهُودٌ ﴿١٠٣﴾

దినమున అందరూ హా'జరవుతారు.

وَمَا نُؤَخِّرُهُۥٓ إِلَّا لِأَجَلٍ مَّعْدُودٍ ﴿١٠٤﴾

104. మరియు మేము దానిని కేవలం ఒక నియమితకాలం వరకు మాత్రమే ఆపిఉన్నాము.

يَوْمَ يَأْتِ لَا تَكَلَّمُ نَفْسٌ إِلَّا بِإِذْنِهِۦ ۚ فَمِنْهُمْ شَقِىٌّ وَسَعِيدٌ ﴿١٠٥﴾

105. ఆ దినం వచ్చినప్పుడు, ఆయన (అల్లాహ్) సెలవు లేనిదే, ఏ ప్రాణి కూడా మాట్లాడజాలదు. వారిలో కొందరు దౌర్భాగ్యులుంటారు మరికొందరు భాగ్యవంతులుంటారు.

فَأَمَّا ٱلَّذِينَ شَقُوا۟ فَفِى ٱلنَّارِ لَهُمْ فِيهَا زَفِيرٌ وَشَهِيقٌ ﴿١٠٦﴾

106. దౌర్భాగ్యులైన వారు నరకాగ్నిలో చేరుతారు, అక్కడ వారు దుఃఖం వల్ల మూలుగుతూ ఉంటారు మరియు వెక్కివెక్కి ఏడుస్తూ ఉంటారు;

خَٰلِدِينَ فِيهَا مَا دَامَتِ ٱلسَّمَٰوَٰتُ وَٱلْأَرْضُ إِلَّا مَا شَآءَ رَبُّكَ ۚ إِنَّ رَبَّكَ فَعَّالٌ لِّمَا يُرِيدُ ﴿١٠٧﴾

107. వారందులో శాశ్వతంగా, భూమ్యాకాశాలు ఉన్నంతవరకు ఉంటారు.[1] నీ ప్రభువు (మరొకటి) కోరితే తప్ప! నిశ్చయంగా, నీ ప్రభువు తానుకోరిందే చేసే వాడు. (5/8)

۞ وَأَمَّا ٱلَّذِينَ سُعِدُوا۟ فَفِى ٱلْجَنَّةِ خَٰلِدِينَ فِيهَا مَا دَامَتِ ٱلسَّمَٰوَٰتُ وَٱلْأَرْضُ إِلَّا مَا شَآءَ رَبُّكَ ۖ عَطَآءً غَيْرَ مَجْذُوذٍ ﴿١٠٨﴾

108. * ఇక భాగ్యవంతులైన వారు, భూమ్యాకాశాలు ఉన్నంతవరకు స్వర్గంలో శాశ్వతంగా ఉంటారు. నీ ప్రభువు (మరొకటి) కోరితే తప్ప! ఇదొక ఎడతెగని బహుమానం.[2]

فَلَا تَكُ فِى مِرْيَةٍ مِّمَّا يَعْبُدُ هَٰٓؤُلَآءِ ۚ مَا يَعْبُدُونَ إِلَّا كَمَا يَعْبُدُ ءَابَآؤُهُم مِّن قَبْلُ ۚ وَإِنَّا لَمُوَفُّوهُمْ نَصِيبَهُمْ غَيْرَ مَنقُوصٍ ﴿١٠٩﴾

109. కావున (ఓ ప్రవక్తా!) వారు ఆరాధించే వాటిని గురించి నీవు సందేహంలో పడకు. పూర్వంనుండి వారి తాతముత్తాతలు ఆరాధించి నట్లుగానే వారు కూడా (అంధులై) ఆరాధిస్తున్నారు. మరియు మేము నిశ్చయంగా, వారి భాగపు (శిక్షను) ఏ మాత్రం తగ్గించకుండా వారికి పూర్తిగా నొసంగుతాము.

---

1. చూడండి, 6:128, 14:48. 'ఈ భూమి మరొక భూమిగా మరియు ఆకాశాలు (మరొక ఆకాశాలుగా) మారే రోజు.' ఇక్కడ దీని అర్థం వారు శాశ్వతంగా ఎల్లప్పుడు నరకంలో ఉంటారని అర్థం (ఇబ్నె-కసీ'ర్).

2. చూడండి, పై ఆయత్ 11:107 వ్యాఖ్యానం 1.

www.Quranpdf.blogspot.in

وَلَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ فَاخْتُلِفَ فِيهِ ۚ وَلَوْلَا
كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ ۚ وَإِنَّهُمْ
لَفِي شَكٍّ مِّنْهُ مُرِيبٍ ﴿١١٠﴾

110. మరియు వాస్తవంగా, మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము. పిదప అందులో అభిప్రాయభేదాలు వచ్చాయి. నీ ప్రభువు మాట (ఆజ్ఞ) ముందుగానే నిర్ణయించబడి ఉండకుంటే, వారి తీర్పు ఎప్పుడో జరిగిఉండేది. మరియు నిశ్చయంగా, వారు దీనిని గురించి సంశయంలో, సందేహంలో పడివున్నారు.

وَإِنَّ كُلًّا لَّمَّا لَيُوَفِّيَنَّهُمْ رَبُّكَ أَعْمَالَهُمْ ۚ إِنَّهُ بِمَا
يَعْمَلُونَ خَبِيرٌ ﴿١١١﴾

111. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు ప్రతి ఒక్కరి కర్మల ప్రతిఫలాన్ని వారికి తప్ప కుండా పూర్తిగా ఇచ్చివేస్తాడు. నిశ్చయంగా, ఆయన వారి కర్మలను బాగా ఎరుగును.

فَاسْتَقِمْ كَمَا أُمِرْتَ وَمَن تَابَ مَعَكَ
وَلَا تَطْغَوْا ۚ إِنَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿١١٢﴾

112. కనుక (ఓ ప్రవక్తా!) నీవూ మరియు పశ్చాత్తాపపడి (ఆయన వైపుకు మరలిన) నీ సహచరులూ, నీకు ఆజ్ఞ ఇవ్వబడిన విధంగా ఋజుమార్గంపై స్థిరంగా ఉండండి, హద్దులు మీరకండి. నిశ్చయంగా, ఆయన మీ కర్మలన్నీ చూస్తున్నాడు.

وَلَا تَرْكَنُوا إِلَى الَّذِينَ ظَلَمُوا فَتَمَسَّكُمُ النَّارُ وَمَا
لَكُم مِّن دُونِ اللَّهِ مِنْ أَوْلِيَاءَ ثُمَّ لَا تُنصَرُونَ ﴿١١٣﴾

113. దుర్మార్గుల వైపునకు మీరు మొగ్గకండి, నరకాగ్నిలో చిక్కుకుంటారు. ఆ తరువాత అల్లాహ్ తప్ప మరెవ్వరూ మీకు సంరక్షకులూ ఉండరు. అప్పుడు మీకెవ్వరి సహాయమూ లభించదు.

وَأَقِمِ الصَّلَاةَ طَرَفَيِ النَّهَارِ وَزُلَفًا مِّنَ اللَّيْلِ ۚ
إِنَّ الْحَسَنَاتِ يُذْهِبْنَ السَّيِّئَاتِ ۚ ذَٰلِكَ ذِكْرَىٰ
لِلذَّاكِرِينَ ﴿١١٤﴾

114. మరియు దినపు చివరి రెండు భాగాల్లోనూ మరియు రాత్రిపూట కొంత భాగంలో కూడా నమా'జ్ సలపండి.[1] నిశ్చయంగా సత్కార్యాలు దుష్కార్యాలను దూరంచేస్తాయి.

---

1. దైవప్రవక్త ('స'అస) తమ అనుచరు(ర'ది. 'అన్హుమ్)లతో ప్రశ్నిస్తారు. ''మీలో ఒకరి ఇంటి ముందు ఒక పెద్దనది ప్రవహిస్తూ ఉండి, అతడు అందులో ప్రతిరోజు ఐదుసార్లు స్నానం చేస్తూ ఉంటే, అతని శరీరం మీద ఏమైన మలినం ఉండగలదా?'' అనుచరులు అంటారు: ''ఉండదు!'' దైవప్రవక్త ('స'అస) అంటారు: ''ఇదే విధంగా ఐదుసార్లు నమా'జ్ చేసేవారి, తప్పులు, పాపాలు కూడా అల్లాహ్ (సు.తా.) తుడిచివేస్తాడు.'' ('స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ మౌ'ఖీయత్, బాబ్ 'సలాత్ అల్-'ఖమ్స్).

www.Quranpdf.blogspot.in

జ్ఞాపకంఉంచుకునే వారికి ఇది ఒక ఉపదేశం (జ్ఞాపిక).

وَاصْبِرْ فَإِنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ الْمُحْسِنِينَ ﴿١١٥﴾

115. మరియు సహనంవహించు; నిశ్చయంగా అల్లాహ్ సజ్జనుల ప్రతిఫలాన్ని వ్యర్థంచేయడు.

فَلَوْلَا كَانَ مِنَ الْقُرُونِ مِن قَبْلِكُمْ أُولُوا بَقِيَّةٍ يَنْهَوْنَ عَنِ الْفَسَادِ فِي الْأَرْضِ إِلَّا قَلِيلًا مِّمَّنْ أَنجَيْنَا مِنْهُمْ ۗ وَاتَّبَعَ الَّذِينَ ظَلَمُوا مَا أُتْرِفُوا فِيهِ وَكَانُوا مُجْرِمِينَ ﴿١١٦﴾

116. మీకు పూర్వం గతించిన తరాలవారిలో, భూమిలో కల్లోలం రేకెత్తించకుండా నిషేధించే సజ్జనులు ఎందుకు లేరు? కాని అలాంటి వారు కొందరు మాత్రమే ఉండే వారు! వారిని మేము అలాంటి (దుర్మార్గుల) నుండి కాపాడాము. మరియు దుర్మార్గులైన వారు ఐహిక సుఖాలకులోనయ్యారు మరియు వారు అపరాధులు.

وَمَا كَانَ رَبُّكَ لِيُهْلِكَ الْقُرَىٰ بِظُلْمٍ وَأَهْلُهَا مُصْلِحُونَ ﴿١١٧﴾

117. మరియు వాటిలో నివసించే ప్రజలు సద్వర్తనులై ఉన్నంతవరకు, అలాంటి నగరాలను నీ ప్రభువు అన్యాయంగా నాశనం చేసేవాడు కాడు.

وَلَوْ شَاءَ رَبُّكَ لَجَعَلَ النَّاسَ أُمَّةً وَاحِدَةً ۖ وَلَا يَزَالُونَ مُخْتَلِفِينَ ﴿١١٨﴾

118. మరియు నీ ప్రభువు సంకల్పిస్తే, సర్వమానవులను (ఒకే ధర్మాన్ని అవలంబించే) ఒకే ఒక్క సంఘంగా చేసేవాడు. అయినా వారు అభిప్రాయబేధాలు లేకుండా ఉండలేక పోయేవారు[1] -

إِلَّا مَن رَّحِمَ رَبُّكَ ۚ وَلِذَٰلِكَ خَلَقَهُمْ ۗ وَتَمَّتْ كَلِمَةُ رَبِّكَ لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ أَجْمَعِينَ ﴿١١٩﴾

119. నీ ప్రభువు కరుణించినవాడు తప్ప![2] మరియు దానికొరకే ఆయన వారిని సృష్టించాడు.[3] మరియు నీ ప్రభువు: "నేను జిన్నాతులు మరియు మానవులు అందరితో నరకాన్ని నింపుతాను!" అని అన్నమాట నెరవేరుతుంది.[4]

وَكُلًّا نَّقُصُّ عَلَيْكَ مِنْ أَنبَاءِ الرُّسُلِ مَا نُثَبِّتُ بِهِ

120. మరియు (ఓ ప్రవక్తా!) నీ హృదయాన్ని స్థిరపరచటానికి, మేము ప్రవక్తల గాథలను నీకు

---

1. చూడండి, 2:253 మరియు 5:48.
2. చూడండి, 7:172.
3. చూడండి, 2:30-34.
4. చూడండి, 7:18, 32:13.

www.Quranpdf.blogspot.in

فُؤَادَكَ وَجَآءَكَ فِي هٰذِهِ الْحَقُّ وَمَوْعِظَةٌ وَّذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿١٢٠﴾

వినిపిస్తున్నాము. మరియు ఇందు (ఈ సూరహ్)లో నీకు సత్యం వచ్చింది మరియు విశ్వాసులకు హితబోధ మరియు జ్ఞాపిక.

وَقُلْ لِّلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ ۭ اِنَّا عٰمِلُوْنَ ﴿١٢١﴾

121. మరియు విశ్వసించని వారితో ఇలా అను: "మీరు మీ శక్తిమేరకు మీ పనులు చేయండి. నిశ్చయంగా, మేము కూడా మా శక్తిమేరకు మా పనులు చేస్తాము.

وَانْتَظِرُوْا ۚ اِنَّا مُنْتَظِرُوْنَ ﴿١٢٢﴾

122. "మరియు మీరు వేచి ఉండండి; మేము కూడా వేచి ఉంటాము."

وَلِلّٰهِ غَيْبُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاِلَيْهِ يُرْجَعُ الْاَمْرُ كُلُّهٗ فَاعْبُدْهُ وَتَوَكَّلْ عَلَيْهِ ۭ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿١٢٣﴾

123. మరియు ఆకాశాల యొక్క మరియు భూమియొక్క సర్వ అగోచర విషయాలు కేవలం అల్లాహ్‌కే తెలుసు.[1] మరియు సర్వ విషయాలు ఆయన వద్దకే మరలింపబడతాయి కావున మీరు ఆయననే ఆరాధించండి మరియు ఆయననే నమ్ముకోండి. మరియు మీరు చేసే కర్మలు నీ ప్రభువు ఎరుగకుండా లేడు.

1. చూడండి, 2:3.

www.Quranpdf.blogspot.in

12. సూరహ్ యూసుఫ్

سُورَةُ يُوسُفَ

ఈ సూరహ్, 10 నుండి 15వ సూరాహ్‌ల సమూహంలో మూడవది. ఇది చివరి మక్కా కాలపు సూరహ్. ఇందులో **111** ఆయతులున్నాయి. ఇది ఒక ప్రవక్త యొక్క పూర్తి గాథను ఒకే చోట వివరించిన ఒకే ఒక్క సూరహ్. దీని ద్వారా కష్టాలలో సహనంవహించాలి, అల్లాహ్ (సు.తా.) కోరినదే జరుగుతుంది, సత్యానిదే అంతిమ విజయం మరియు ప్రవక్తల కలలు నిజమవుతాయి అనే విషయాలు తెలుస్తున్నాయి. ఇబ్రాహీం, ఇస్'హాఖ్, య'అఖూబ్ (ఇస్రాయీ'ల్) 'అలైహిమ్ అస్సలామ్‌ల తరువాత వచ్చిన ప్రవక్త **యూసుఫ్** ('అ.స.). ఇతని తరువాత కూడా ఇస్రాయీ'ల్ సంతతిలో చాలా మంది ప్రవక్తలు వచ్చారు. ఇది సూరహ్ హూద్ (11) తరువాత అవతరింపజేయబడింది. ఈ పేరు **4**వ ఆయత్‌లో మొదటిసారి వచ్చింది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. అలిఫ్-లామ్-రా. ఇవి స్పష్టమైన గ్రంథ ఆయతులు.

الٓرٰ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ۟ ①

2. వాస్తవంగా, మీరు బాగా అర్థం చేసుకోవాలని, మేము ఈ ఖుర్ఆన్‌ను అరబ్బీ భాషలో అవతరింపజేశాము.[1]

اِنَّاۤ اَنْزَلْنٰهُ قُرْءٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمْ تَعْقِلُوْنَ ②

3. (ఓ ప్రవక్తా!) మేము ఈ ఖుర్ఆన్ ద్వారా అవతరింపజేసిన కథలలో ఉత్తమమైన గాథను నీకు వినిపించబోతున్నాము మరియు ఇంతకు ముందు నీవు దీనిని ఎరుగవు.[2]

نَحْنُ نَقُصُّ عَلَيْكَ اَحْسَنَ الْقَصَصِ بِمَاۤ اَوْحَيْنَاۤ اِلَيْكَ هٰذَا الْقُرْاٰنَ ۖۗ وَاِنْ كُنْتَ مِنْ قَبْلِهٖ لَمِنَ الْغٰفِلِيْنَ ③

4. (జ్ఞాపకం చేసుకోండి) **యూసుఫ్** తన తండ్రితో: "ఓ నాన్నా! నేను వాస్తవంగా (కలలో)

اِذْ قَالَ يُوْسُفُ لِاَبِيْهِ يٰۤاَبَتِ اِنِّيْ رَاَيْتُ اَحَدَ

1. ప్రతి దివ్యగ్రంథం ఆ ప్రాంతపు ప్రజల భాషలోనే అవతరింపజేయబడింది. దివ్యగ్రంథాలు ప్రజల మార్గదర్శకత్వం కొరకే అవతరింపజేయబడతాయి. కావున అల్లాహ్ (సు.తా) ఈ ఉత్తమ దివ్యగ్రంథం (ఖుర్ఆన్), ఉత్తమ భాష 'అరబ్బీలో, ఉత్తమ ప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై, ఉత్తమమైన దైవదూత జిబ్రీల్ ('అ.స.) ద్వారా, ఉత్తమమైన నగరం మక్కాలో, ఉత్తమమైన నెల రమ'దాన్‌లో అవతరింపజేశాడు. చూడండి, 13:37, 14:4.

2. ప్రవక్తలకు అగోచరజ్ఞానం ఉండదని ఇక్కడ మరొకసారి విశదీకరించబడింది. చూడండి, 4:113 మరియు 43:52.

www.Quranpdf.blogspot.in

عَشَرَ كَوْكَبًا وَّالشَّمْسَ وَالْقَمَرَ رَاَيْتُهُمْ لِيْ
سٰجِدِيْنَ ۝

పదకొండు నక్షత్రాలను, సూర్యుణ్ణి మరియు చంద్రుణ్ణి చూశాను; వాటిని నా ముందు సాష్టాంగపడుతున్నట్లు చూశాను.'' అని అన్నప్పుడు!

قَالَ يٰبُنَيَّ لَا تَقْصُصْ رُءْيَاكَ عَلٰٓى اِخْوَتِكَ
فَيَكِيْدُوْا لَكَ كَيْدًا ۭ اِنَّ الشَّيْطٰنَ لِلْاِنْسَانِ
عَدُوٌّ مُّبِيْنٌ ۝

5. (అతని తండ్రి) అన్నాడు: ''ఓ నా చిన్న ప్రియ కుమారుడా! నీ స్వప్నాన్ని నీ సోదరులకు తెలుపకు. ఎందుకంటే వారు నీకు విరుద్ధంగా కుట్ర పన్నవచ్చు![1] నిశ్చయంగా, షైతాన్ మానవునికి బహిరంగ శత్రువు.

وَكَذٰلِكَ يَجْتَبِيْكَ رَبُّكَ وَيُعَلِّمُكَ مِنْ
تَاْوِيْلِ الْاَحَادِيْثِ وَيُتِمُّ نِعْمَتَهٗ عَلَيْكَ وَعَلٰٓى اٰلِ
يَعْقُوْبَ كَمَآ اَتَمَّهَا عَلٰٓى اَبَوَيْكَ مِنْ قَبْلُ
اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ ۭ اِنَّ رَبَّكَ عَلِيْمٌ حَكِيْمٌ ۝

6. ''మరియు ఆ విధంగానే జరుగుతుంది! నీ ప్రభువు నిన్ను ఎన్నుకుంటాడు మరియు నీకు సంఘటనల (స్వప్నాల) గూడార్థ వివరణ కూడా నేర్పుతాడు మరియు నీ పూర్వీకులైన (తాత ముత్తాతలైన), ఇబ్రాహీమ్ మరియు ఇస్'హాఖ్‌లకు ప్రసాదించినట్లు నీకూ మరియు య'అఖూబ్ సంతతి వారికి సంపూర్ణంగా తన అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడు. నిశ్చయంగా, నీ ప్రభువు సర్వజ్ఞుడు, మహావివేకవంతుడు.'' (3/4)

لَقَدْ كَانَ فِيْ يُوْسُفَ وَاِخْوَتِهٖٓ اٰيٰتٌ لِّلسَّاۗىِٕلِيْنَ ۝

7. * వాస్తవానికి, యూసుఫ్ మరియు అతని సోదరుల (గాథలో) అడిగే వారికి ఎన్నో సూచనలు ఉన్నాయి.

اِذْ قَالُوْا لَيُوْسُفُ وَاَخُوْهُ اَحَبُّ اِلٰٓى اَبِيْنَا مِنَّا
وَنَحْنُ عُصْبَةٌ ۭ اِنَّ اَبَانَا لَفِيْ ضَلٰلٍ مُّبِيْنِۨ ۝

8. అప్పుడు వారు (యూసుఫ్ సోదరులు పరస్పరం) ఇలా అనుకున్నారు: ''మనది ఒక బలమైన వర్గం, అయినప్పటికీ యూసుఫ్ మరియు అతని సోదరుడు (బెన్యామీన్) అంటే మన తండ్రికి మనకంటే ఎక్కువ ప్రేమ.[2] నిశ్చయంగా మనతండ్రి స్పష్టమైన తప్పుడు అభిప్రాయంలో ఉన్నాడు.''

---

1. య'అఖూబ్ ('అ.స.) ఒక ప్రవక్త, కాబట్టి తన కుమారుని స్వప్నాన్ని వెంటనే అర్థంచేసుకున్నారు.

2. బెన్యామీన్ మరియు యూసుఫ్ ('అలైహిమ్ స.లు); య'అఖూబ్ ('అ.స.) మరియు రాచెల్ (Rachel) కుమారులు. మిగతా 10 మంది సోదరుల తండ్రి య'అఖూబ్ ('అ.స.)కాని తల్లులు వేరు.

www.Quranpdf.blogspot.in

اقْتُلُوا يُوسُفَ أَوِ اطْرَحُوهُ أَرْضًا يَخْلُ لَكُمْ وَجْهُ
أَبِيكُمْ وَتَكُونُوا مِن بَعْدِهِ قَوْمًا صَالِحِينَ ٩

9. (వారిలో ఒకడు ఇలా అన్నాడు): "యూసుఫ్‌ను చంపండి, లేదా అతణ్ణి ఎక్కడైనా ఒంటరిగా వదలిపెట్టండి. ఇలా చేసినట్లయితే మీ తండ్రి ధ్యాస (ప్రేమ) కేవలం మీ వైపునకే మరలుతుంది. ఆ తరువాత మీరు (ప్రాయశ్చిత్తం చేసి) సద్వర్తనులుగా ప్రవర్తించండి."

قَالَ قَائِلٌ مِّنْهُمْ لَا تَقْتُلُوا يُوسُفَ وَأَلْقُوهُ فِي
غَيَابَتِ الْجُبِّ يَلْتَقِطْهُ بَعْضُ السَّيَّارَةِ إِن كُنتُمْ
فَاعِلِينَ ١٠

10. వారిలో మరొకడు అన్నాడు: "యూసుఫ్‌ను చంపకండి. మీరు (ఏదైనా) చేయాలనే అనుకుంటే! అతనిని ఒకలోతైన బావిలో పడవేయండి,[1] ఎవరైనా బాటసారులు అతనిని తీసుకొని పోవచ్చు!"

قَالُوا يَا أَبَانَا مَا لَكَ لَا تَأْمَنَّا عَلَىٰ يُوسُفَ وَإِنَّا لَهُ
لَنَاصِحُونَ ١١

11. వారు అన్నారు: "నాన్నా నీవు యూసుఫ్ విషయంలో మమ్మల్ని ఎందుకు నమ్మవు? వాస్తవానికి మేము అతని శ్రేయోభిలాషులము!

أَرْسِلْهُ مَعَنَا غَدًا يَرْتَعْ وَيَلْعَبْ وَإِنَّا لَهُ
لَحَافِظُونَ ١٢

12. "రేపు అతనిని మావెంట పంపండి, అతడు అక్కడ ఆడుకొని సంతోషపడతాడు. మరియు మేము తప్పక అతనికి రక్షకులముగా ఉంటాము."

قَالَ إِنِّي لَيَحْزُنُنِي أَن تَذْهَبُوا بِهِ وَأَخَافُ أَن
يَأْكُلَهُ الذِّئْبُ وَأَنتُمْ عَنْهُ غَافِلُونَ ١٣

13. (వారి తండ్రి య'అఖూబ్) అన్నాడు: 'మీరు అతనిని తీసుకొనిపోవటం నిశ్చయంగా, నన్ను చింతాక్రాంతునిగా చేస్తోంది. మీరు అతని విషయంలో ఏమరుపాటులో ఉన్నప్పుడు, అతనిని ఏదైనా తోడేలు తిని వేస్తుందేమోనని నేను భయపడుతున్నాను."

قَالُوا لَئِنْ أَكَلَهُ الذِّئْبُ وَنَحْنُ عُصْبَةٌ
إِنَّا إِذًا لَّخَاسِرُونَ ١٤

14. వారన్నారు: "మేము ఇంత పెద్దబలగం ఉన్నప్పటికీ అతనిని తోడేలు తినివేస్తే! నిశ్చయంగా, మేము పనికిరాని (చేతగాని) వారమే కదా!"

---

1. అల్-జుబ్బు: అంటే ఒక లోతైన బావి. దాని చుట్టు గోడ ఉండదు. మరియు నీళ్ళు కూడా చాలా లోతుగా ఉండవు.

www.Quranpdf.blogspot.in

فَلَمَّا ذَهَبُوا بِهِ وَأَجْمَعُوا أَن يَجْعَلُوهُ فِي غَيَٰبَتِ ٱلْجُبِّ ۚ وَأَوْحَيْنَا إِلَيْهِ لَتُنَبِّئَنَّهُم بِأَمْرِهِمْ هَٰذَا وَهُمْ لَا يَشْعُرُونَ ﴿١٥﴾

15. ఆ పిదప వారు అతనిని తీసుకొనిపోయి ఒక లోతుబావిలో పడవేద్దామని నిర్ణయించు కున్నారు. అప్పుడు మేము అతనికి దివ్య జ్ఞానం (వ'హీ) ద్వారా ఇలా తెలిపాము: ''నీవు (ఒక రోజు) వారికి ఈ కార్యాన్ని జ్ఞప్తికితెచ్చే సమయం వస్తుంది, మరియు వారు నిన్ను గుర్తుపట్టలేరు.''[1]

وَجَآءُوٓ أَبَاهُمْ عِشَآءً يَبْكُونَ ﴿١٦﴾

16. మరియు 'ఇషా సమయంలో (చీకటి పడ్డ తరువాత) వారు తమ తండ్రి వద్దకు ఏడ్చుకుంటూ వచ్చారు.

قَالُوا۟ يَٰٓأَبَانَآ إِنَّا ذَهَبْنَا نَسْتَبِقُ وَتَرَكْنَا يُوسُفَ عِندَ مَتَٰعِنَا فَأَكَلَهُ ٱلذِّئْبُ ۖ وَمَآ أَنتَ بِمُؤْمِنٍ لَّنَا وَلَوْ كُنَّا صَٰدِقِينَ ﴿١٧﴾

17. వారన్నారు: ''ఓ నాన్నా! మేము పరుగు పందాలలో మునిగిపోయాము. మరియు యూసుఫ్‌ను మేము మా సామాగ్రి వద్ద విడిచివెళ్ళాము; అపుడు ఒకతోడేలు అతనిని తినిపోయింది. మరియు మేము సత్యం పలికినా నీవు మా మాట నమ్మకపోవచ్చు!''

وَجَآءُو عَلَىٰ قَمِيصِهِۦ بِدَمٍ كَذِبٍ ۚ قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ أَنفُسُكُمْ أَمْرًا ۖ فَصَبْرٌ جَمِيلٌ ۖ وَٱللَّهُ ٱلْمُسْتَعَانُ عَلَىٰ مَا تَصِفُونَ ﴿١٨﴾

18. వారు అతని అంగికి బూటకపు రక్తాన్ని పూసి తెచ్చారు. (వారి తండ్రి) అన్నాడు: ''మీ ఆత్మ మిమ్మల్ని (ఒక ఘోర) కార్యాన్ని (విషయాన్ని), తేలికైనదిగా అనిపించేటట్లు చేసింది. ఇక (నా కొరకు) సహనమే మేలైనది. మరియు మీరు చెప్పే విషయంలో అల్లాహ్ సహాయమే నేను కోరేది!''

وَجَآءَتْ سَيَّارَةٌ فَأَرْسَلُوا۟ وَارِدَهُمْ فَأَدْلَىٰ دَلْوَهُۥ ۖ قَالَ يَٰبُشْرَىٰ هَٰذَا غُلَٰمٌ ۚ وَأَسَرُّوهُ بِضَٰعَةً ۚ وَٱللَّهُ عَلِيمٌۢ بِمَا يَعْمَلُونَ ﴿١٩﴾

19. మరియు అటువైపునకు ఒక బాట సారుల బృందం వచ్చింది. వారు తమ నీరు తెచ్చే మనిషిని పంపారు, అతడు (బావిలో) బొక్కెనను దింపాడు. (అతనికి బావిలో ఒక బాలుడు కనిపించగా) అన్నాడు: ''ఇదిగో శుభ వార్త! ఇక్కడ ఒక బాలుడున్నాడు.'' వారు అతనిని ఒక వ్యాపార సరుకుగా (బానిసగా)

---

1. చూడండి, ఈ సూరహ్ యొక్క ఆయత్‌లు 89-90.

www.Quranpdf.blogspot.in

భావించి దాచుకున్నారు. మరియు వారు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَشَرَوْهُ بِثَمَنٍ بَخْسٍ دَرَاهِمَ مَعْدُودَةٍ ۚ وَكَانُوا فِيهِ مِنَ الزَّاهِدِينَ ﴿٢٠﴾

20. మరియు వారు స్వల్పధరకు, కొన్ని దిర్హములకు మాత్రమే అతనిని అమ్ముకున్నారు.[1] మరియు అసలు వారు అతనికి ఎలాంటి ప్రాధాన్యత నివ్వలేదు.

وَقَالَ الَّذِي اشْتَرَاهُ مِن مِّصْرَ لِامْرَأَتِهِ أَكْرِمِي مَثْوَاهُ عَسَىٰ أَن يَنفَعَنَا أَوْ نَتَّخِذَهُ وَلَدًا ۚ وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِي الْأَرْضِ وَلِنُعَلِّمَهُ مِن تَأْوِيلِ الْأَحَادِيثِ ۚ وَاللَّهُ غَالِبٌ عَلَىٰ أَمْرِهِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٢١﴾

21. మరియు అతనిని కొన్న ఈజిప్టు (మిస్ర్)వాసి తనభార్యతో[2] అన్నాడు: "ఇతనిని గౌరవంగాఉంచుకో! బహుశా ఇతను మనకు లాభదాయకుడుకావచ్చు! లేదా మనం ఇతనిని కొడుకుగా చేసుకోవచ్చు!" మరియు ఈ విధంగా మేము యూసుఫ్‌ను భూమిపై స్థానమిచ్చి అతనికి సంఘటనల గూఢార్థాన్ని (స్వప్నాలభావాన్ని) తెలియజేసే (విద్యను) నేర్పాము. అల్లాహ్ తన కార్యాన్ని పూర్తిచేయగల శక్తి కలిగి ఉన్నాడు, కాని చాలా మందికి ఇది తెలియదు.

وَلَمَّا بَلَغَ أَشُدَّهُ آتَيْنَاهُ حُكْمًا وَعِلْمًا ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿٢٢﴾

22. మరియు అతను తన నిండుయవ్వనానికి చేరుకున్నపుడు, మేము అతనికి వివేకాన్ని మరియు జ్ఞానాన్ని ప్రసాదించాము. మరియు ఈ విధంగా మేము సజ్జనులకు ప్రతిఫలము నొసంగుతాము.

وَرَاوَدَتْهُ الَّتِي هُوَ فِي بَيْتِهَا عَن نَّفْسِهِ وَغَلَّقَتِ الْأَبْوَابَ وَقَالَتْ هَيْتَ لَكَ ۚ قَالَ مَعَاذَ اللَّهِ ۖ إِنَّهُ رَبِّي أَحْسَنَ مَثْوَايَ ۖ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ ﴿٢٣﴾

23. మరియు అతను నివసించే ఇంటి స్త్రీ అతనిని మోహించి అతని మనస్సును చలింపజేయగోరి తలుపులు మూసి, అతనితో: "(నా వద్దకు) రా!" అని పిలిచింది. అతను: "నేను అల్లాహ్ శరణుగోరుతున్నాను! నిశ్చయంగా, ఆయన! నా ప్రభువు, నాకు

---

1. ఈ అమ్ముకున్నవారు యూసుఫ్ ('అ.స.) సోదరులని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇతరులు ఆ వ్యాపార బృందంవారని అంటారు.

2. ఆమె పేరు జులేఖా లేక రాయీల్. ఆమె భర్త ఆ దేశపు విత్తమంత్రి.

www.Quranpdf.blogspot.in

మంచి స్థానాన్ని ప్రసాదించాడు. నిశ్చయంగా, దుర్మార్గులు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు.'' అని పలికాడు.

وَلَقَدْ هَمَّتْ بِهِۦ ۖ وَهَمَّ بِهَا لَوْلَآ أَن رَّءَا بُرْهَـٰنَ
رَبِّهِۦ ۚ كَذَٰلِكَ لِنَصْرِفَ عَنْهُ ٱلسُّوٓءَ وَٱلْفَحْشَآءَ ۚ
إِنَّهُۥ مِنْ عِبَادِنَا ٱلْمُخْلَصِينَ ﴿٢٤﴾

24. మరియు వాస్తవానికి, ఆమె అతనిని ఆశించింది. మరియు అతను కూడా ఆమె కోరికకు మొగ్గిఉండేవాడే! ఒకవేళ అతను తన ప్రభువు యొక్క నిదర్శనాన్ని చూసి ఉండక పోతే! ఈ విధంగా జరిగింది! మేము పాపం మరియు అశ్లీలతను అతని నుండి దూరంగా ఉంచటానికి. నిశ్చయంగా, అతను మేము ఎన్నుకున్న దాసులలో ఒకడు.

وَٱسْتَبَقَا ٱلْبَابَ وَقَدَّتْ قَمِيصَهُۥ مِن دُبُرٍ
وَأَلْفَيَا سَيِّدَهَا لَدَا ٱلْبَابِ ۚ قَالَتْ مَا جَزَآءُ مَنْ
أَرَادَ بِأَهْلِكَ سُوٓءًا إِلَّآ أَن يُسْجَنَ أَوْ عَذَابٌ
أَلِيمٌ ﴿٢٥﴾

25. మరియు వారిద్దరు (ఒకరి వెనుక ఒకరు) తలుపువైపుకు పరుగెత్తారు. ఆమె అతని అంగిని వెనుకనుండిలాగి చించింది. వారిద్దరు తలుపువద్ద ఆమె భర్తను చూశారు. ఆమె (తన భర్తతో) అన్నది: ''నీ భార్యను చెరుపాలని తలచిన వానికి చెరసాలలో ఉంచటం, లేదా బాధాకరమైన శిక్ష విధించటం తప్ప, మరొక శిక్ష ఏముంటుంది?''

قَالَ هِىَ رَٰوَدَتْنِى عَن نَّفْسِى ۚ وَشَهِدَ شَاهِدٌ
مِّنْ أَهْلِهَآ إِن كَانَ قَمِيصُهُۥ قُدَّ مِن قُبُلٍ
فَصَدَقَتْ وَهُوَ مِنَ ٱلْكَـٰذِبِينَ ﴿٢٦﴾

26. (యూసుఫ్) అన్నాడు: ''ఈమెనే, నన్ను మోహింపజేయగోరింది!'' ఆమె కుటుంబం వారిలోనుండి అక్కడ ఉన్న ఒకడు ఇలా సాక్ష్యమిచ్చాడు: ''ఒకవేళ అతని అంగి, ముందు నుండి చినిగిఉంటే ఆమె పలికేది సత్యం మరియు అతను అసత్యుడు!

وَإِن كَانَ قَمِيصُهُۥ قُدَّ مِن دُبُرٍ فَكَذَبَتْ
وَهُوَ مِنَ ٱلصَّـٰدِقِينَ ﴿٢٧﴾

27. ''కాని ఒకవేళ అతని అంగి వెనుక నుండి చినిగిఉంటే! ఆమె పలికేది అబద్ధం మరియు అతను సత్యవంతుడు!''

فَلَمَّا رَءَا قَمِيصَهُۥ قُدَّ مِن دُبُرٍ قَالَ إِنَّهُۥ مِن
كَيْدِكُنَّ ۖ إِنَّ كَيْدَكُنَّ عَظِيمٌ ﴿٢٨﴾

28. అతని అంగి వెనుక నుండి చినిగి ఉండటాన్ని చూసి (ఆమె భర్త) ఇలా అన్నాడు: ''నిశ్చయంగా, ఇది మీ స్త్రీల పన్నాగం.

www.Quranpdf.blogspot.in

నిశ్చయంగా మీ పన్నాగం ఎంతో భయంకరమైనది!

يُوسُفُ أَعْرِضْ عَنْ هَٰذَا ۚ وَاسْتَغْفِرِي
لِذَنبِكِ ۖ إِنَّكِ كُنتِ مِنَ الْخَاطِئِينَ ﴿٢٩﴾

29. “ఓ యూసుఫ్! ఈ విషయాన్ని పోనివ్వు!” (తన భార్యతో అన్నాడు): “నీవు నీ పాపానికి క్షమాపణకోరుకో, నిశ్చయంగా, నీవే తప్పుచేసిన దానవు.” (7/8)

وَقَالَ نِسْوَةٌ فِي الْمَدِينَةِ امْرَأَتُ الْعَزِيزِ
تُرَاوِدُ فَتَاهَا عَن نَّفْسِهِ ۖ قَدْ شَغَفَهَا حُبًّا ۖ
إِنَّا لَنَرَاهَا فِي ضَلَالٍ مُّبِينٍ ﴿٣٠﴾

30. * మరియు నగర స్త్రీలు పరస్పరం ఇలా చర్చించు కోసాగారు: “'అ'జీ'జ్ భార్య తన యువ బానిసను మోహింపగోరింది. నిశ్చయంగా, ఆమె గాఢమైన ప్రేమలో పడిఉంది. నిశ్చయంగా, ఆమె స్పష్టమైన పొరపాటులో ఉన్నట్లు మేము చూస్తున్నాము.”

فَلَمَّا سَمِعَتْ بِمَكْرِهِنَّ أَرْسَلَتْ إِلَيْهِنَّ وَأَعْتَدَتْ
لَهُنَّ مُتَّكَأً وَآتَتْ كُلَّ وَاحِدَةٍ مِّنْهُنَّ سِكِّينًا
وَقَالَتِ اخْرُجْ عَلَيْهِنَّ ۖ فَلَمَّا رَأَيْنَهُ أَكْبَرْنَهُ وَقَطَّعْنَ
أَيْدِيَهُنَّ وَقُلْنَ حَاشَ لِلَّهِ مَا هَٰذَا بَشَرًا إِنْ هَٰذَا
إِلَّا مَلَكٌ كَرِيمٌ ﴿٣١﴾

31. ఆమె వారి నిందారోపణలు విని, వారికి ఆహ్వానం పంపింది. వారికి ఒక మంచి విందు ఏర్పాటుచేసి, ఒక్కొక్క స్త్రీకి ఒక్కొక్క కత్తిఇచ్చి, (యూసుఫ్‌తో): “వారి ముందుకురా!” అని అన్నది. ఆ స్త్రీలు అతనిని చూడగానే నివ్వెరపోయారు మరియు (ఆశ్చర్యంతో చేతులలో ఉన్న కత్తులతో) తమ చేతులను కోసుకున్నారు. (అప్రయత్నంగా) అన్నారు: “అల్లాహ్ మహిమ! ('హాష లిల్లాహ్) ఇతను మానవుడు మాత్రం కాడు! ఇతను గొప్ప దేవదూతయే కాగలడు!”

قَالَتْ فَذَٰلِكُنَّ الَّذِي لُمْتُنَّنِي فِيهِ ۖ وَلَقَدْ رَاوَدتُّهُ
عَن نَّفْسِهِ فَاسْتَعْصَمَ ۖ وَلَئِن لَّمْ يَفْعَلْ مَا آمُرُهُ
لَيُسْجَنَنَّ وَلَيَكُونًا مِّنَ الصَّاغِرِينَ ﴿٣٢﴾

32. ఆమె అన్నది: “ఇతనే ఆ మనిషి! ఇతనిని గురించే మీరు నాపై నిందలు మోపింది. వాస్తవానికి నేనే ఇతనిని మోహింపజేయటానికి ప్రయత్నించాను, కాని ఇతను తప్పించుకున్నాడు. కాని ఇతను ఇక నేను చెప్పింది చేయకుంటే తప్పక చెరసాలపాలు కాగలడు, లేదా తీవ్ర అవమానానికి గురికాగలడు!”

قَالَ رَبِّ السِّجْنُ أَحَبُّ إِلَيَّ مِمَّا يَدْعُونَنِي إِلَيْهِ ۖ

33. (యూసుఫ్) అన్నాడు: “ఓ నా ప్రభూ! ఈ స్త్రీలు నన్నుపిలిచే విషయాని

www.Quranpdf.blogspot.in

وَإِلَّا تَصْرِفْ عَنِّي كَيْدَهُنَّ أَصْبُ إِلَيْهِنَّ وَأَكُن
مِّنَ الْجَاهِلِينَ ۝٣٣

కంటే నాకు చెరసాలయే ప్రియమైనది. నీవు వారి ఎత్తుగడల నుండి నన్ను తప్పించకపోతే, నేను వారి వలలో చిక్కిపోయే వాడిని మరియు అజ్ఞానులలో చేరిపోయేవాడిని.''

فَاسْتَجَابَ لَهُ رَبُّهُ فَصَرَفَ عَنْهُ كَيْدَهُنَّ ۚ إِنَّهُ هُوَ
السَّمِيعُ الْعَلِيمُ ۝٣٤

34. అప్పుడు అతని ప్రభువు అతని ప్రార్థనను అంగీకరించి, అతనిని ఆ స్త్రీల పన్నాగాలనుండి తప్పించాడు. నిశ్చయంగా, ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

ثُمَّ بَدَا لَهُم مِّن بَعْدِ مَا رَأَوُا الْآيَاتِ لَيَسْجُنُنَّهُ حَتَّىٰ
حِينٍ ۝٣٥

35. ఆ తరువాత వారికి - (అతను నిర్దోషి అనే) సూచనలు కనిపించినా - అతనిని కొంత కాలం చెరసాలలో ఉంచాలని అనిపించింది.

وَدَخَلَ مَعَهُ السِّجْنَ فَتَيَانِ ۖ قَالَ أَحَدُهُمَا إِنِّي أَرَانِي
أَعْصِرُ خَمْرًا ۖ وَقَالَ الْآخَرُ إِنِّي أَرَانِي أَحْمِلُ فَوْقَ رَأْسِي
خُبْزًا تَأْكُلُ الطَّيْرُ مِنْهُ ۖ نَبِّئْنَا بِتَأْوِيلِهِ ۖ إِنَّا نَرَاكَ
مِنَ الْمُحْسِنِينَ ۝٣٦

36. మరియు అతనితోబాటు ఇద్దరు యువకులు కూడా చెరసాలలో ప్రవేశించారు. వారిలో ఒకడు అన్నాడు: ''నేను సారాయి పిండుతూ ఉన్నట్లు కల చూశాను!'' రెండోవాడు అన్నాడు: ''నేను నా తలపై రొట్టెలు మోస్తున్నట్లు, వాటిని పక్షులు తింటున్నట్లు కల చూశాను.'' (ఇద్దరూ కలిసి అన్నారు): ''మాకు దీని భావాన్ని తెలుపు. నిశ్చయంగా, మేము నిన్ను సజ్జనునిగా చూస్తున్నాము.''

قَالَ لَا يَأْتِيكُمَا طَعَامٌ تُرْزَقَانِهِ إِلَّا نَبَّأْتُكُمَا
بِتَأْوِيلِهِ قَبْلَ أَن يَأْتِيَكُمَا ۚ ذَٰلِكُمَا مِمَّا عَلَّمَنِي
رَبِّي ۚ إِنِّي تَرَكْتُ مِلَّةَ قَوْمٍ لَّا يُؤْمِنُونَ بِاللَّهِ وَهُم
بِالْآخِرَةِ هُمْ كَافِرُونَ ۝٣٧

37. (యూసుఫ్) అన్నాడు: ''మీరిద్దరికి తినటానికి ఇవ్వబడే భోజనం వస్తుంది కదా! అది రాకముందే నేను వీటి (మీ కలల) భావాన్ని మీ ఇద్దరికి తెలుపుతాను. ఇది నా ప్రభువు నేర్పిన విద్యలలోనిదే. నిశ్చయంగా నేను, అల్లాహ్‌ను విశ్వసించని వారి మరియు పరలోకాన్ని తిరస్కరించే వారి ధర్మాన్ని వదలిపెట్టాను.

وَاتَّبَعْتُ مِلَّةَ آبَائِي إِبْرَاهِيمَ وَإِسْحَاقَ
وَيَعْقُوبَ ۚ مَا كَانَ لَنَا أَن نُّشْرِكَ بِاللَّهِ مِن شَيْءٍ ۚ
ذَٰلِكَ مِن فَضْلِ اللَّهِ عَلَيْنَا وَعَلَى النَّاسِ وَلَٰكِنَّ

38. ''మరియు నేను నా తండ్రితాతలైన ఇబ్రాహీమ్, ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్‌ల యొక్క ధర్మాన్ని అవలంబించాను. అల్లాహ్‌కు ఎవడినైనా సాటి కల్పించటం మా విధానం కాదు.

www.Quranpdf.blogspot.in

أَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُونَ ۝

వాస్తవానికి ఇది మాపై మరియు సర్వమానవులపై ఉన్న అల్లాహ్ యొక్క అనుగ్రహం. కాని చాలామంది ప్రజలు కృతజ్ఞతలు చూపరు.

يَٰصَٰحِبَيِ السِّجْنِ ءَأَرْبَابٌ مُّتَفَرِّقُونَ خَيْرٌ أَمِ
اللَّهُ الْوَٰحِدُ الْقَهَّارُ ۝

39. "ఓ నా ఇద్దరు చెరసాల సహచరులారా! ఏమీ? చాలామంది విభిన్న ప్రభువులు మేలా? లేక, తన సృష్టిపై సంపూర్ణాధికారంగల అద్వితీయుడైన[1] అల్లాహ్ మేలా?

مَا تَعْبُدُونَ مِن دُونِهِۦٓ إِلَّآ أَسْمَآءً سَمَّيْتُمُوهَآ
أَنتُمْ وَءَابَآؤُكُم مَّآ أَنزَلَ اللَّهُ بِهَا مِن سُلْطَٰنٍ
إِنِ الْحُكْمُ إِلَّا لِلَّهِ أَمَرَ أَلَّا تَعْبُدُوٓا۟ إِلَّآ إِيَّاهُ
ذَٰلِكَ الدِّينُ الْقَيِّمُ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ
لَا يَعْلَمُونَ ۝

40. "ఆయన(అల్లాహ్)ను వదలి మీరు ఆరాధిస్తున్నవి - మీరు మరియు మీ తండ్రి తాతలు కల్పించుకున్న - పేర్లు మాత్రమే! దాని కొరకు అల్లాహ్ ఎలాంటి ప్రమాణాన్ని అవతరింపజేయలేదు. నిశ్చయంగా, ఆజ్ఞాపించే అధికారం కేవలం అల్లాహ్‌కే చెందుతుంది. ఆయనను తప్ప మరొకరిని ఆరాధించరాదని ఆయన ఆజ్ఞాపించాడు. ఇదే సరైన ధర్మం, కానీ చాలామందికి ఇది తెలియదు.[2]

يَٰصَٰحِبَيِ السِّجْنِ أَمَّآ أَحَدُكُمَا فَيَسْقِى رَبَّهُۥ
خَمْرًا وَأَمَّا الْءَاخَرُ فَيُصْلَبُ فَتَأْكُلُ الطَّيْرُ
مِن رَّأْسِهِۦ قُضِىَ الْأَمْرُ الَّذِى فِيهِ تَسْتَفْتِيَانِ ۝

41. "ఓ నా ఇద్దరు, చెరసాల సహచరులారా! మీలో ఒకడు తన యజమానికి మద్యపానం (సారాయి) త్రాగిస్తూ ఉంటాడు. ఇక రెండవవాడు సిలువపై ఎక్కించబడతాడు మరియు అతడి నెత్తిపై నుండి పక్షులు తింటూఉంటాయి. మీరు అడుగుతున్న (కలల) విషయం గురించి ఈ విధమైన తీర్పు ఇవ్వబడుతోంది!"

وَقَالَ لِلَّذِى ظَنَّ أَنَّهُۥ نَاجٍ مِّنْهُمَا اذْكُرْنِى

42. మరియు వారిద్దరిలో విడుదల పొందు

---

1. **అల్-వాహిద్:** The One, The Sole. **అద్వితీయుడు**, ఒకే ఒక్కడు. చూడండి, 2:163.
అల్-ఖహ్హారు: Subduer, Irrestible, Overpowerer, తన సృష్టిమీద సంపూర్ణ అధికారం, ఆధిపత్యం, ఆధిక్యత గలవాడు, లోబరచుకొను, స్వాధీనంలోకి తెచ్చుకొను, వశంచేసుకొను, జయించ గలవాడు. తన సృష్టిమీద ప్రబలుడు. అల్-ఖాహిరుకు చూడండి, 6:18, 61.
అల్ వాహిద్, అల్ ఖహ్హార్లకు చూడండి,13:16, 14:48, 38:65, 39:4, 40:16. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

2. చూడండి, 30:30, 12:103 మరియు 106.

www.Quranpdf.blogspot.in

عِندَ رَبِّكَ فَأَنسَىٰهُ ٱلشَّيْطَٰنُ ذِكْرَ رَبِّهِۦ فَلَبِثَ
فِى ٱلسِّجْنِ بِضْعَ سِنِينَ ﴿٤٢﴾

తాడని భావించిన వాడితో (యూసుఫ్) అన్నాడు: "నీ స్వామి దగ్గర నా ప్రస్తావన చెయ్యి." కాని అతనిని తన స్వామి దగ్గర ప్రస్తావన చేయటాన్ని షైతాన్ మరపింపజేశాడు, కావున (యూసుఫ్) చెరసాలలో మరి కొన్ని సంవత్సరాలు ఉండిపోయాడు.[1]

وَقَالَ ٱلْمَلِكُ إِنِّىٓ أَرَىٰ سَبْعَ بَقَرَٰتٍ سِمَانٍ
يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَسَبْعَ سُنۢبُلَٰتٍ خُضْرٍ
وَأُخَرَ يَابِسَٰتٍ ۖ يَٰٓأَيُّهَا ٱلْمَلَأُ أَفْتُونِى فِى رُءْيَٰىَ
إِن كُنتُمْ لِلرُّءْيَا تَعْبُرُونَ ﴿٤٣﴾

43. (ఒక రోజు) రాజు అన్నాడు:[2] "వాస్తవానికి నేను (కలలో) ఏడు బలిసిన ఆవులను, ఏడు బక్కచిక్కిన (ఆవులు) తినివేస్తున్నట్లు మరియు ఏడు పచ్చి వెన్నులను మరొక ఏడు ఎండిపోయిన వాటిని చూశాను. ఓ సభాసదులారా! మీకు స్వప్నాల భావం తెలిస్తే నా స్వప్నపు భావాన్ని తెలుపండి!"

قَالُوٓا۟ أَضْغَٰثُ أَحْلَٰمٍ ۖ وَمَا نَحْنُ بِتَأْوِيلِ ٱلْأَحْلَٰمِ
بِعَٰلِمِينَ ﴿٤٤﴾

44. వారన్నారు: "ఇవి పీడకలలు. మరియు మాకు కలల గూఢార్థం తెలుసుకునే నైపుణ్యం లేదు!"

وَقَالَ ٱلَّذِى نَجَا مِنْهُمَا وَٱدَّكَرَ بَعْدَ أُمَّةٍ أَنَا۠
أُنَبِّئُكُم بِتَأْوِيلِهِۦ فَأَرْسِلُونِ ﴿٤٥﴾

45. ఆ ఇద్దరు బందీలలో నుండి విడుదల పొందిన వ్యక్తికి చాలకాలం తరువాత ఇప్పుడా విషయం గుర్తుకువచ్చింది.[3] అతడు అన్నాడు: "నేను దీని గూఢార్థాన్ని మీకు తెలుపుతాను, దానికి నన్ను (యూసుఫ్ వద్దకు) పంపండి."

يُوسُفُ أَيُّهَا ٱلصِّدِّيقُ أَفْتِنَا فِى سَبْعِ بَقَرَٰتٍ
سِمَانٍ يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَسَبْعِ سُنۢبُلَٰتٍ

46. (అతడు అన్నాడు): "యూసుఫ్! సత్యవంతుడా! నాకు - ఏడు బలిసిన ఆవులను, ఏడు బక్కచిక్కిన ఆవులు తినివేయటాన్ని;

---

1. *బిద్'ఉన్:* అనే పదం, 3నుండి 9 సంఖ్యల కొరకు వాడబడుతోంది.

2. ఈ రాజు హిక్సోస్ (Hyksos) జాతికి చెందిన ఆరుగురు రాజులలో ఒకడు కావచ్చు. వారు 1700-1580 క్రీ. శ. ముందు కాలంలో ఈజిప్టు పరిపాలకులు. వారు అరబ్బులు. వారు గొల్లవారు (గొర్ల కాపరులు). తరువాత పాలకులయ్యారు. వారు సిరియాలో స్థిరపడివుండిరి. సినాయి ద్వారా ఈజిప్ట్‌లోకి ప్రవేశించారు. వీరు అరేబియా నుండి మెసోపొటామియాకు పోయి తరువాత సిరియాకు వచ్చారు. వారి భాష హీబ్రూ భాషవంటిదే. అది ప్రాచీనఅరబ్బుల భాష.

3. *ఉమ్మతున్:* అనే శబ్దానికి విద్వాంసులందరీ ఏకైక అభిప్రాయం ఇక్కడ 'కాలం' అనే ఉంది.

www.Quranpdf.blogspot.in

خُضْرٍ وَأُخَرَ يَابِسَاتٍ لَّعَلِّي أَرْجِعُ إِلَى النَّاسِ
لَعَلَّهُمْ يَعْلَمُونَ ﴿٤٦﴾

మరియు ఏడు పచ్చివెన్నుల మరి ఏడు ఎండిపోయిన (వెన్నుల) - గూఢార్థ మేమిటో చెప్పు. నేను (రాజ సభలోని) ప్రజల వద్దకుపోయి (చెబుతాను), వారు దానిని తెలుసుకుంటారు."

قَالَ تَزْرَعُونَ سَبْعَ سِنِينَ دَأَبًا فَمَا حَصَدتُّمْ
فَذَرُوهُ فِي سُنبُلِهِ إِلَّا قَلِيلًا مِّمَّا تَأْكُلُونَ ﴿٤٧﴾

47. (యూసుఫ్) అన్నాడు: "మీరు యథా ప్రకారంగా ఏడు సంవత్సరాలు సేద్యం చేస్తూ ఉంటారు, కాని మీరు కోసిన పంటలో కొంత భాగాన్ని మాత్రమే తినటానికి ఉపయోగించు కొని, మిగిలిందంతా, వెన్నులతోనే కొట్లలో ఉంచి (భద్రపరచండి).

ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ سَبْعٌ شِدَادٌ يَأْكُلْنَ مَا
قَدَّمْتُمْ لَهُنَّ إِلَّا قَلِيلًا مِّمَّا تُحْصِنُونَ ﴿٤٨﴾

48. "ఆ తరువాత చాలా కఠినమైన ఏడు సంవత్సరాలు వస్తాయి, వాటిలో మీరు ముందే నిలువచేసి ఉంచిన దానిని తింటారు. మీరు (విత్తనానికోసం) భద్రంగా ఉంచుకున్న కొంత భాగం తప్ప![1]

ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ عَامٌ فِيهِ يُغَاثُ النَّاسُ
وَفِيهِ يَعْصِرُونَ ﴿٤٩﴾

49. "ఆ తరువాత ఒక సంవత్సరం వస్తుంది. అందులో ప్రజలకు పుష్కలమైన వర్షాలు కురుస్తాయి. అందులో వారు (రసం / నూనె) తీస్తారు (పిండుతారు)."

وَقَالَ الْمَلِكُ ائْتُونِي بِهِ ۖ فَلَمَّا جَاءَهُ الرَّسُولُ قَالَ
ارْجِعْ إِلَىٰ رَبِّكَ فَاسْأَلْهُ مَا بَالُ النِّسْوَةِ اللَّاتِي
قَطَّعْنَ أَيْدِيَهُنَّ ۚ إِنَّ رَبِّي بِكَيْدِهِنَّ عَلِيمٌ ﴿٥٠﴾

50. రాజు ఇలా అన్నాడు: "అతనిని నావద్దకు తీసుకురండి!" రాజదూత అతని వద్దకు వచ్చినపుడు (యూసుఫ్) అన్నాడు: "నీవు తిరిగిపోయి నీ స్వామిని అడుగు: 'తమ చేతులు కోసుకున్న స్త్రీల వాస్తవవిషయం ఏమిటి?'[2] నిశ్చయంగా, నా ప్రభువుకు వారి కుట్ర గురించి బాగా తెలుసు."

---

1. మిమ్మా తు'హ్'సినూన్: అంటే విత్తనాల కొరకు భద్రపరచిన ధాన్యం.

2. యూసుఫ్ ('అ.స.) నిందితుడిగానే, కేవలం రాజు కనికరం వల్లనే కారాగారం నుండి విముక్తి పొందదలచుకోలేదు. అతను తనపై మోపబడిన నిందలనుండి పవిత్రుడనని, నిరూపించదలచు కున్నారు. కాబట్టి జవాబిచ్చారు: "అయితే తమ చేతులు కోసుకున్న స్త్రీల వాస్తవ విషయమేమిటి." అని. ఇదే సత్యవంతులు పవిత్రులు అయిన అల్లాహ్ (సు.తా.) దా'ఈల విధానం.

www.Quranpdf.blogspot.in

قَالَ مَا خَطْبُكُنَّ إِذْ رَٰوَدتُّنَّ يُوسُفَ عَن نَّفْسِهِۦ ۚ قُلْنَ حَٰشَ لِلَّهِ مَا عَلِمْنَا عَلَيْهِ مِن سُوٓءٍ ۚ قَالَتِ ٱمْرَأَتُ ٱلْعَزِيزِ ٱلْـَٰٔنَ حَصْحَصَ ٱلْحَقُّ أَنَا۠ رَٰوَدتُّهُۥ عَن نَّفْسِهِۦ وَإِنَّهُۥ لَمِنَ ٱلصَّٰدِقِينَ ۝٥١

51. (రాజు స్త్రీలను) విచారించాడు: "మీరు యూసుఫ్‌ను మోహింపజేయటానికి ప్రయత్నించిన విషయమేమిటి?" వారందరూ (ఒకేసారిగా) అన్నారు: "అల్లాహ్ రక్షించుగాక! మేము అతనిలో ఏ పాపాన్ని చూడలేదు! 'అ'జీ'జ్ భార్య ఇలా అన్నది: "ఇప్పుడు సత్యం బయటపడింది. నేనే అతనిని మోహింపజేయటానికి ప్రయత్నించాను. మరియు నిశ్చయంగా, అతను సత్యవంతుడు."

ذَٰلِكَ لِيَعْلَمَ أَنِّى لَمْ أَخُنْهُ بِٱلْغَيْبِ وَأَنَّ ٱللَّهَ لَا يَهْدِى كَيْدَ ٱلْخَآئِنِينَ ۝٥٢

52. (అప్పుడు యూసుఫ్) అన్నాడు: "నేను ఇదంతా చేసింది నిశ్చయంగా, నేను ('అ'జీ'జ్‌కు) గోప్యంగా ఎలాంటి నమ్మకద్రోహం చేయలేదని తెలుపటానికే మరియు నిశ్చయంగా, అల్లాహ్ నమ్మకద్రోహుల కుట్రలను సాగనివ్వడు.

وَمَآ أُبَرِّئُ نَفْسِىٓ ۚ إِنَّ ٱلنَّفْسَ لَأَمَّارَةٌۢ بِٱلسُّوٓءِ إِلَّا مَا رَحِمَ رَبِّىٓ ۚ إِنَّ رَبِّى غَفُورٌ رَّحِيمٌ ۝٥٣

53. (*)"మరియు నన్ను నేను (ఈ నింద నుండి) విముక్తి చేసుకోవడం లేదు.[1] వాస్తవానికి మానవఆత్మ చెడు (పాపం) చేయటానికి పురికొల్పుతూ ఉంటుంది - నా ప్రభువు కరుణించినవాడు తప్ప - నిశ్చయంగా, నా ప్రభువు క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

وَقَالَ ٱلْمَلِكُ ٱئْتُونِى بِهِۦٓ أَسْتَخْلِصْهُ لِنَفْسِى ۖ فَلَمَّا كَلَّمَهُۥ قَالَ إِنَّكَ ٱلْيَوْمَ لَدَيْنَا مَكِينٌ أَمِينٌ ۝٥٤

54. మరియు రాజు[2] అన్నాడు: "అతనిని నా వద్దకు తీసుకొనిరండి నేను అతనిని ప్రత్యేకంగా నా కొరకు నియమించుకుంటాను." (యూసుఫ్) అతనితో మాట్లాడినప్పుడు (రాజు) అన్నాడు: "నిశ్చయంగా, నీవు ఈనాటినుండి మా వద్ద ఉన్నత స్థానంలో నమ్మకంగల వ్యక్తిగా పరిగణింపబడతావు."

قَالَ ٱجْعَلْنِى عَلَىٰ خَزَآئِنِ ٱلْأَرْضِ ۖ إِنِّى حَفِيظٌ عَلِيمٌ ۝٥٥

55. (యూసుఫ్) అన్నాడు: "నన్ను దేశపు

---

1. ఈ వాక్యాన్ని కొందరు వ్యాఖ్యాతలు యూసుఫ్ ('అ.స.) ఉచ్చరించారని మరికొందరు (ఇబ్నె-కసీ'ర్) ఇది 'అ'జీ'జ్ యొక్క ప్రవచనమని అంటారు.

2. ఆ రాజు పేరు రయ్యాన్ బిన్-వలీద్ అంటారు.

www.Quranpdf.blogspot.in

కోశాగారాధికారిగా నియమించండి. నిశ్చయంగా నేను తెలివిగల మంచి రక్షకుడను."

56. మరియు ఈ విధంగా మేము యూసుఫ్‌కు భూమిపై అధికారమొసంగాము. దానితో అతను తన ఇష్టప్రకారం వ్యవహరించ గలిగాడు. మేము కోరిన వారిమీద మా కారుణ్యాన్ని ధారపోస్తాము. మరియు మేము సజ్జనుల ప్రతిఫలాన్ని వ్యర్థంచేయము.

وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِي الْأَرْضِ يَتَبَوَّأُ مِنْهَا
حَيْثُ يَشَاءُ ۚ نُصِيبُ بِرَحْمَتِنَا مَنْ نَشَاءُ ۖ وَلَا نُضِيعُ
أَجْرَ الْمُحْسِنِينَ ﴿٥٦﴾

57. మరియు విశ్వసించి భయభక్తులు గల వారికి, పరలోక ప్రతిఫలమే ఎంతో ఉత్తమ మైనది.

وَلَأَجْرُ الْآخِرَةِ خَيْرٌ لِلَّذِينَ آمَنُوا وَكَانُوا يَتَّقُونَ ﴿٥٧﴾

58. మరియు యూసుఫ్ (జోసెఫ్) సోదరులు వచ్చి అతని ముందు ప్రవేశించారు. అతను వారిని గుర్తించాడు కాని, వారు అతనిని గుర్తించలేక పోయారు.

وَجَاءَ إِخْوَةُ يُوسُفَ فَدَخَلُوا عَلَيْهِ فَعَرَفَهُمْ
وَهُمْ لَهُ مُنْكِرُونَ ﴿٥٨﴾

59. మరియు అతను వారి సామాగ్రిని సిద్ధపరచిన తరువాత వారితో అన్నాడు: "మీ నాన్న కుమారుడైన మీ సోదరుణ్ణి[1] మీరు (మళ్ళీ వచ్చేటప్పుడు) నా వద్దకు తీసుకొని రండి. ఏమీ? నేను ఏ విధంగా నిండుగా కొలిచి ఇస్తున్నానో మీరు చూడటంలేదా? నిశ్చయంగా ఆతిథ్యం చేసే వారిలో నేను ఉత్తముడను.

وَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ قَالَ ائْتُونِي بِأَخٍ لَكُمْ مِنْ
أَبِيكُمْ ۚ أَلَا تَرَوْنَ أَنِّي أُوفِي الْكَيْلَ وَأَنَا خَيْرُ
الْمُنْزِلِينَ ﴿٥٩﴾

60. "కాని మీరు అతనిని నావద్దకు తీసుకొని రాకపోతే నావద్ద మీకు ఎలాంటి (ధాన్యం) దొరకదు, అలాంటప్పుడు మీరు నా దరిదాపులకు కూడా రాకండి!"

فَإِنْ لَمْ تَأْتُونِي بِهِ فَلَا كَيْلَ لَكُمْ عِنْدِي
وَلَا تَقْرَبُونِ ﴿٦٠﴾

61. వారు ఇలా అన్నారు: "మేము అతనిని గురించి అతని తండ్రిని ఒప్పించటానికి

قَالُوا سَنُرَاوِدُ عَنْهُ أَبَاهُ وَإِنَّا لَفَاعِلُونَ ﴿٦١﴾

---

1. బెన్యామీన్ మరియు యూసుఫ్ ('అ.స.) ఇద్దరూ య'అఖూబ్ ('అ.స.) భార్య రాచెల్ (Rachel) కుమారులు. మిగతా పదిమంది యూసుఫ్ ('అ.స.) యొక్క సవతి సోదరులు.

www.Quranpdf.blogspot.in

ప్రయత్నిస్తాము. మేము అలా తప్పకుండా చేస్తాము.''

وَقَالَ لِفِتْيٰنِهِ اجْعَلُوْا بِضَاعَتَهُمْ فِيْ رِحَالِهِمْ
لَعَلَّهُمْ يَعْرِفُوْنَهَآ اِذَا انْقَلَبُوْٓا اِلٰٓى اَهْلِهِمْ لَعَلَّهُمْ
يَرْجِعُوْنَ ﴿٦٢﴾

62. మరియు (యూసుఫ్) తన సేవకులతో: ''వారు (ధాన్యాన్ని కొనటానికి) తెచ్చిన సామగ్రిని (తిరిగి) వారి సంచులలో పెట్టండి. వారు తిరిగి తమకుటుంబం వారివద్దకు పోయిన తరువాత అది తెలుసుకొని బహుశా తిరిగి రావచ్చు!'' అని అన్నాడు.

فَلَمَّا رَجَعُوْٓا اِلٰٓى اَبِيْهِمْ قَالُوْا يٰٓاَبَانَا مُنِعَ مِنَّا
الْكَيْلُ فَاَرْسِلْ مَعَنَآ اَخَانَا نَكْتَلْ وَاِنَّا لَهٗ
لَحٰفِظُوْنَ ﴿٦٣﴾

63. వారు తమ తండ్రి దగ్గరకు తిరిగి వచ్చిన తరువాత అన్నారు: ''నాన్నా! ఇక ముందు మనకు ధాన్యం ఇవ్వడానికి తిరస్కరించారు, కావున ధాన్యం తేవాలంటే! నీవు మా తమ్ముణ్ణి (బెన్యామీన్‌ను) మాతోబాటు పంపు మరియు నిశ్చయంగా, మేము అతనిని కాపాడుతాము.''

قَالَ هَلْ اٰمَنُكُمْ عَلَيْهِ اِلَّا كَمَآ اَمِنْتُكُمْ عَلٰٓى اَخِيْهِ
مِنْ قَبْلُ ۭ فَاللّٰهُ خَيْرٌ حٰفِظًا ۠ وَّهُوَ اَرْحَمُ
الرّٰحِمِيْنَ ﴿٦٤﴾

64. (య'అఖూబ్) అన్నాడు: ''ఏమీ? నేను మిమ్మల్ని అతని విషయంలో - ఇదివరకు అతని సోదరుని విషయంలో నమ్మినట్లు - నమ్మాలా? వాస్తవానికి, అల్లాహ్‌యే ఉత్తమరక్షకుడు. ఆయనే కరుణించేవారిలో అందరికంటే ఉత్తమమైన కారుణ్యమూర్తి.''

وَلَمَّا فَتَحُوْا مَتَاعَهُمْ وَجَدُوْا بِضَاعَتَهُمْ رُدَّتْ
اِلَيْهِمْ ۭ قَالُوْا يٰٓاَبَانَا مَا نَبْغِيْ ۭ هٰذِهٖ بِضَاعَتُنَا
رُدَّتْ اِلَيْنَا ۚ وَنَمِيْرُ اَهْلَنَا وَنَحْفَظُ اَخَانَا وَنَزْدَادُ
كَيْلَ بَعِيْرٍ ۭ ذٰلِكَ كَيْلٌ يَّسِيْرٌ ﴿٦٥﴾

65. మరియు వారు తమ మూటలను విప్పగా తమ సొమ్ము కూడా తమకు తిరిగి ఇవ్వబడటాన్ని చూసి తమ తండ్రితో అన్నారు: ''నాన్నా! (చూడండి) ఇంకేంకావాలి? మన సొమ్ము కూడా మనకు తిరిగి ఇవ్వబడింది. మరియు మేము మన ఇంటివారి కొరకు మరింత ఎక్కువ ధాన్యం తేగలము. మేము మా తమ్ముణ్ణి కాపాడగలము. ఇంకా ఒక ఒంటె మోసేబరువు (ధాన్యం) కూడా ఎక్కువగా తీసుకొనిరాగలము. ఇక అంత ధాన్యం కూడా (అదనంగా) సులభంగా లభిస్తుంది కదా!''

www.Quranpdf.blogspot.in

قَالَ لَنْ أُرْسِلَهُ مَعَكُمْ حَتَّىٰ تُؤْتُونِ مَوْثِقًا مِّنَ اللَّهِ لَتَأْتُنَّنِي بِهِ إِلَّا أَن يُحَاطَ بِكُمْ فَلَمَّا آتَوْهُ مَوْثِقَهُمْ قَالَ اللَّهُ عَلَىٰ مَا نَقُولُ وَكِيلٌ ﴿٦٦﴾

66. (య'అఖూబ్) అన్నాడు: "మీరు ముట్టడికిగురిఅయితే తప్ప, అతనిని నా వద్దకు తప్పక తీసుకురాగలమని అల్లాహ్ పేరుతో నా ముందు ప్రమాణంచేస్తేనే గానీ, నేను అతనిని మీవెంటపంపను." వారు ప్రమాణం చేసిన తరువాత, అతను అన్నాడు: "మన ఈ మాటలకు అల్లాహ్‌యే సాక్షి!"

وَقَالَ يَا بَنِيَّ لَا تَدْخُلُوا مِن بَابٍ وَاحِدٍ وَادْخُلُوا مِنْ أَبْوَابٍ مُّتَفَرِّقَةٍ وَمَا أُغْنِي عَنكُم مِّنَ اللَّهِ مِن شَيْءٍ إِنِ الْحُكْمُ إِلَّا لِلَّهِ عَلَيْهِ تَوَكَّلْتُ وَعَلَيْهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُونَ ﴿٦٧﴾

67. (ఇంకా) ఇలా అన్నాడు: "ఓ నా కుమారులారా! మీరందరూ ఒకేద్వారం గుండా ప్రవేశించకండి, మీరు వేర్వేరుద్వారాల గుండా ప్రవేశించండి.[1] నేను మిమ్మల్ని అల్లాహ్ (సంకల్పం) నుండి ఏ విధంగానూ తప్పించలేను. అంతిమ తీర్పు కేవలం అల్లాహ్‌కే చెందుతుంది. నేను ఆయనను మాత్రమే నమ్ముకున్నాను. మరియు ఆయనను నమ్ముకున్నవారు కేవలం ఆయన పైననే ఆధారపడి ఉంటారు."

وَلَمَّا دَخَلُوا مِنْ حَيْثُ أَمَرَهُمْ أَبُوهُم مَّا كَانَ يُغْنِي عَنْهُم مِّنَ اللَّهِ مِن شَيْءٍ إِلَّا حَاجَةً فِي نَفْسِ يَعْقُوبَ قَضَاهَا وَإِنَّهُ لَذُو عِلْمٍ لِّمَا عَلَّمْنَاهُ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٦٨﴾

68. మరియు వారు తమ తండ్రి ఆజ్ఞ ప్రకారం (ఆ నగరంలో వేర్వేరు ద్వారాలగుండా) ప్రవేశించారు. అది కేవలం య'అఖూబ్ మనస్సులోని కోరికను పూర్తిచేయటానికి మాత్రమే, కాని అల్లాహ్ సంకల్పం నుండి తప్పించుకోవటానికి, వారికి ఏమాత్రమూ పనికిరాలేదు. మేము అతనికి నేర్పిన జ్ఞానం ప్రకారం అతను జ్ఞానవంతుడే, కాని చాలా

---

1. ఒకవేళ వారు 11 మంది ఒకే ద్వారంనుండి ప్రవేశిస్తే, బహుశా వారికి దిష్టి తగులవచ్చుని వారి తండ్రి భావించారు. దైవప్రవక్త ('స'అస) ప్రవచించారు: 'అల్ 'ఐను 'హఖ్ఖ్' అంటే దిష్టి తగలటం నిజమే! ('స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ తిబ్బ్, బాబ్ అల్-'ఐను 'హఖ్ఖ్ , మరియు 'స'హీ'హ్ ముస్లిం, కితాబ్ అస్-సలాం, బాబ్ అత్-'తిబ్బ్). అతను దానికి తోడుగా ఈ దువాలు కూడా తెలిపారు. మీకు ఏదైన వస్తువు నచ్చితే 'బారకల్లాహ్' అనండి. (ముఅ'త్తఅ' ఇమామ్ మాలిక్. అల్బానీ ప్రమాణీకం నం.1286) మాషా' అల్లాహ్ లా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ (18:39) చదవండి. సూరహ్ అల్-ఫలఖ్ (113), సూరహ్ అన్-నాస్ (114) చదవండి. (జామె తిర్మిజీ', అబ్వాబ్ అ'త్-'తిబ్బ్).

www.Quranpdf.blogspot.in

మందికి తెలియదు.[1]

69. మరియు వారు యూసుఫ్ వద్ద ప్రవేశించగా అతను తన సోదరుణ్ణి (బెన్యామీన్‌ను) తన దగ్గరికి తీసుకున్నాడు. అతనితో అన్నాడు: "వాస్తవానికి! నేనే నీ (తప్పిపోయిన) సోదరుడను, కావున వారు ఇంతవరకు చేస్తూవచ్చిన పనులకు నీవు దుఃఖపడకు."

وَلَمَّا دَخَلُوا عَلَىٰ يُوسُفَ آوَىٰ إِلَيْهِ أَخَاهُ قَالَ
إِنِّي أَنَا أَخُوكَ فَلَا تَبْتَئِسْ بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٦٩﴾

70. వారికి వారి సామగ్రి సిద్ధపరచిన తరువాత తన సోదరుని జీనుసంచిలో ఒక నీరుత్రాగే పాత్రను[2] పెట్టాడు. ఆ పిదప ఒక ప్రకటించేవాడు ఇలా ప్రకటించాడు: "ఓ బిడారువారలారా! మీరు నిశ్చయంగా దొంగలు!"

فَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ جَعَلَ السِّقَايَةَ فِي
رَحْلِ أَخِيهِ ثُمَّ أَذَّنَ مُؤَذِّنٌ أَيَّتُهَا الْعِيرُ
إِنَّكُمْ لَسَارِقُونَ ﴿٧٠﴾

71. వారు (యూసుఫ్ సోదరులు) వారివైపు తిరిగి ఇలా అన్నారు: "మీ వస్తువు ఏదైనా పోయిందా?"

قَالُوا وَأَقْبَلُوا عَلَيْهِمْ مَاذَا تَفْقِدُونَ ﴿٧١﴾

72. (కార్యకర్తలు) అన్నారు: "రాజుగారి పాత్ర పోయింది! మరియు ఎవడు దానిని తీసుకొనివస్తాడో అతనికి ఒక ఒంటె బరువు ధాన్యం (బహుమానంగా) ఇవ్వబడుతుంది మరియు నేను దానికి బాధ్యుణ్ణి."

قَالُوا نَفْقِدُ صُوَاعَ الْمَلِكِ وَلِمَنْ جَاءَ بِهِ
حِمْلُ بَعِيرٍ وَأَنَا بِهِ زَعِيمٌ ﴿٧٢﴾

73. (యూసుఫ్ సోదరులు) అన్నారు: "అల్లాహ్ సాక్షి! మీకు బాగా తెలుసు. మేము మీ దేశంలో కల్లోలం రేకెత్తించటానికి రాలేదు మరియు మేము దొంగలముకాము!"

قَالُوا تَاللَّهِ لَقَدْ عَلِمْتُمْ مَا جِئْنَا لِنُفْسِدَ فِي
الْأَرْضِ وَمَا كُنَّا سَارِقِينَ ﴿٧٣﴾

74. (కార్యకర్తలు) అన్నారు: "మీరు అబద్ధమాడుతున్నారని తెలిస్తే దానికి శిక్ష ఏమిటి?"

قَالُوا فَمَا جَزَاؤُهُ إِنْ كُنْتُمْ كَاذِبِينَ ﴿٧٤﴾

---

1. ఆపదలనుండి తప్పించుకోవటానికి ప్రయత్నించటం మంచిదే, కాని ఎంత ప్రయత్నించినా విధివ్రాత నుండి తప్పించుకోవటం సాధ్యంకాని పని.

2. ఆ నీరుత్రాగే కప్పు వెండిది లేక బంగారుది.

www.Quranpdf.blogspot.in

قَالُوا جَزَاؤُهُ مَنْ وُجِدَ فِي رَحْلِهِ فَهُوَ جَزَاؤُهُ
كَذَٰلِكَ نَجْزِي الظَّالِمِينَ ﴿٧٥﴾

75. వారు (యూసుఫ్ సోదరులు) జవాబిచ్చారు: "ఎవడి సంచిలో ఆ పాత్ర దొరుకుతుందో అతడు దానికి పరిహారంగా (బానిసగా) ఉండాలి. మేము ఇదే విధంగా దుర్మార్గులను శిక్షిస్తాము."[1]

فَبَدَأَ بِأَوْعِيَتِهِمْ قَبْلَ وِعَاءِ أَخِيهِ ثُمَّ
اسْتَخْرَجَهَا مِنْ وِعَاءِ أَخِيهِ كَذَٰلِكَ كِدْنَا
لِيُوسُفَ مَا كَانَ لِيَأْخُذَ أَخَاهُ فِي دِينِ
الْمَلِكِ إِلَّا أَنْ يَشَاءَ اللَّهُ نَرْفَعُ دَرَجَاتٍ مَنْ نَشَاءُ
وَفَوْقَ كُلِّ ذِي عِلْمٍ عَلِيمٌ ﴿٧٦﴾

76. అప్పుడతడు తన సోదరుని మూట వెదికే ముందు, వారి (సవతి సోదరుల) మూటలను వెతకటం ప్రారంభించాడు. చివరకు తనసోదరుని మూటనుండి దానిని (పాత్రను) బయటికితీశాడు. ఈ విధంగా మేము యూసుఫ్ కొరకు యుక్తిచూపాము. ఈ విధంగా - అల్లాహ్ ఇచ్ఛయే లేకుంటే - అతను తన సోదరుణ్ణి, రాజధర్మం ప్రకారం పొందలేక పోయేవాడు.[2] మేము కోరిన వారి స్థానాలను పెంచుతాము. మరియు జ్ఞానులందరినీ మించిన జ్ఞాని ఒకడు (అల్లాహ్) ఉన్నాడు. (1/8)

قَالُوا إِنْ يَسْرِقْ فَقَدْ سَرَقَ أَخٌ لَهُ مِنْ قَبْلُ
فَأَسَرَّهَا يُوسُفُ فِي نَفْسِهِ وَلَمْ يُبْدِهَا لَهُمْ
قَالَ أَنْتُمْ شَرٌّ مَكَانًا وَاللَّهُ أَعْلَمُ بِمَا تَصِفُونَ ﴿٧٧﴾

77. * (అతని సోదరులు అన్నారు): "ఇతడు దొంగతనం చేసినా (ఆశ్చర్యంలేదు)! వాస్తవానికి ఇతని సోదరుడు కూడా ఇంతకుముందు దొంగతనం చేశాడు." ఇది విని యూసుఫ్ (కోపాన్ని) తన హృదయం లోనే దాచుకున్నాడు మరియు దానిని వారిపై వ్యక్తపరచలేదు. (తన మనస్సులో) అను కున్నాడు: "మీరు చాల నీచమైన వారు మరియు మీరు పలికేది అల్లాహ్‌కు బాగా తెలుసు!"

قَالُوا يَا أَيُّهَا الْعَزِيزُ إِنَّ لَهُ أَبًا شَيْخًا كَبِيرًا

78. వారన్నారు: "ఓ సర్దార్ ('అ'జీ'జ్)!

---

1. య'అఖూబ్ ('అ.స.) షరీయత్‌లో, దొంగతనం చేసినవాడు, పట్టుబడిన తరువాత దొంగిలింపబడిన సరకు యజమాని దగ్గర బానిసగా ఉండాలి. కావున వారు కూడా ఆ శిక్షనే ప్రతిపాదించారు.

2. ఈజిప్టు రాజ్యధర్మం ప్రకారం యూసుఫ్ ('అ.స.) దొంగగా నిరూపించబడినా (బెన్యామీన్‌ను) పొందలేక పోయేవారు. కావున అతను, తన మారు సోదరులను మొదటనే ప్రశ్నించి దొంగతనం చేసినవారి విషయంలో వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు.

www.Quranpdf.blogspot.in

فَخُذْ أَحَدَنَا مَكَانَهُ ۖ إِنَّا نَرَاكَ مِنَ
الْمُحْسِنِينَ ﴿٧٨﴾

వాస్తవానికి, ఇతని తండ్రి చాలా ముసలివాడు, కావున ఇతనికి బదులుగా నీవు మాలో ఒకనిని ఉంచుకో. వాస్తవానికి, మేము నిన్ను మేలు చేసేవానిగా చూస్తున్నాము.''

قَالَ مَعَاذَ اللَّهِ أَن نَّأْخُذَ إِلَّا مَن وَجَدْنَا
مَتَاعَنَا عِندَهُ إِنَّا إِذًا لَّظَالِمُونَ ﴿٧٩﴾

79. అతను అన్నాడు: ''అల్లాహ్ నన్ను రక్షించుగాక! మా సొమ్ము ఎవరివద్ద దొరికిందో అతనిని విడిచి, మరొకనిని మేమెలా పట్టుకోగలము. ఒకవేళ అలాచేస్తే నిశ్చయంగా మేము దుర్మార్గులం అవుతాము.''

فَلَمَّا اسْتَيْأَسُوا مِنْهُ خَلَصُوا نَجِيًّا ۖ قَالَ
كَبِيرُهُمْ أَلَمْ تَعْلَمُوا أَنَّ أَبَاكُمْ قَدْ أَخَذَ
عَلَيْكُم مَّوْثِقًا مِّنَ اللَّهِ وَمِن قَبْلُ مَا فَرَّطتُمْ
فِي يُوسُفَ ۖ فَلَنْ أَبْرَحَ الْأَرْضَ حَتَّىٰ يَأْذَنَ لِي
أَبِي أَوْ يَحْكُمَ اللَّهُ لِي ۖ وَهُوَ خَيْرُ الْحَاكِمِينَ ﴿٨٠﴾

80. తరువాత వారు అతని పట్ల నిరాశులై, ఆలోచించటానికి ఏకాంతంలో చేరారు! వారిలో పెద్దవాడు అన్నాడు: ''ఏమీ? మీ తండ్రి వాస్తవానికి మీతో అల్లాహ్‌పై ప్రమాణం తీసుకున్న విషయం మీకు గుర్తులేదా? మరియు ఇంతకు పూర్వం మీరు యూసుఫ్ విషయంలో కూడా మాటతప్పారు కదా? కావున నేను నా తండ్రి నాకు అనుమతి ఇవ్వనంతవరకు, లేదా అల్లాహ్ నా గురించి తీర్పు చెయ్యనంత వరకు, నేను ఈ దేశాన్ని వదలను. మరియు ఆయనే తీర్పుచేసేవారిలో అత్యుత్తముడు.''

ارْجِعُوا إِلَىٰ أَبِيكُمْ فَقُولُوا يَا أَبَانَا إِنَّ ابْنَكَ
سَرَقَ وَمَا شَهِدْنَا إِلَّا بِمَا عَلِمْنَا وَمَا كُنَّا
لِلْغَيْبِ حَافِظِينَ ﴿٨١﴾

81. (ఇంకా ఇలా అన్నాడు): ''మీరు మీ నాన్న దగ్గరికి పోయి అతనితో ఇలా చెప్పండి: 'నాన్నా! వాస్తవానికి నీ కుమారుడు దొంగతనం చేశాడు. మేము అతనిని (దొంగతనం చేస్తూ ఉండగా) చూడలేదు! మాకు తెలిసిందే (మేము చెబుతున్నాము). మరియు వాస్తవానికి రహస్యంగా జరిగే దానిని మేము చూడలేము కదా!

وَاسْأَلِ الْقَرْيَةَ الَّتِي كُنَّا فِيهَا وَالْعِيرَ الَّتِي
أَقْبَلْنَا فِيهَا ۖ وَإِنَّا لَصَادِقُونَ ﴿٨٢﴾

82. '' 'మరియు మేము ఉన్న నగరవాసులను మరియు మేము కలిసి తిరిగివచ్చిన బిడారు వారిని కూడా అడగండి. మరియు మేము నిశ్చయంగా, సత్యం పలుకుతున్నాము.' ''

www.Quranpdf.blogspot.in

قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ أَنفُسُكُمْ أَمْرًا ۖ فَصَبْرٌ جَمِيلٌ ۖ عَسَى اللَّهُ أَن يَأْتِيَنِي بِهِمْ جَمِيعًا ۚ إِنَّهُ هُوَ الْعَلِيمُ الْحَكِيمُ ﴿٨٣﴾

83. (య'అఖూబ్) అన్నాడు: "కానీ, మీ (దుష్ట) మనస్సులు మీ చేత మరొక ఘోర కార్యాన్ని తేలికగా చేయించాయి. ఇక నా కొరకు సహనమే మేలైనది. ఇక అల్లాహ్‌యే! వారందరినీ నా వద్దకు తీసుకురావచ్చు! నిశ్చయంగా, ఆయనే సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు."

وَتَوَلَّىٰ عَنْهُمْ وَقَالَ يَا أَسَفَىٰ عَلَىٰ يُوسُفَ وَابْيَضَّتْ عَيْنَاهُ مِنَ الْحُزْنِ فَهُوَ كَظِيمٌ ﴿٨٤﴾

84. మరియు అతను వారినుండి ముఖం త్రిప్పుకొని అన్నాడు: "అయ్యో! యూసుఫ్." అతని కన్నులు, దుఃఖంవలన తెల్లబడ్డాయి (చూపు పోయింది). అయినా అతను దానిని (వెలిబుచ్చకుండా) అణచుకున్నాడు.

قَالُوا تَاللَّهِ تَفْتَأُ تَذْكُرُ يُوسُفَ حَتَّىٰ تَكُونَ حَرَضًا أَوْ تَكُونَ مِنَ الْهَالِكِينَ ﴿٨٥﴾

85. అతని (కుమారులు) అన్నారు: "అల్లాహ్ తోడు! నీవు వ్యాధితో కృశించి పోయేవరకో, లేదా నశించిపోయేవరకో యూసుఫ్‌ను జ్ఞాపకం చేసుకోవటం మానవు."

قَالَ إِنَّمَا أَشْكُو بَثِّي وَحُزْنِي إِلَى اللَّهِ وَأَعْلَمُ مِنَ اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٨٦﴾

86. (య'అఖూబ్) అన్నాడు: "వాస్తవానికి నా ఆవేదనను మరియు నా దుఃఖాన్ని నేను కేవలం అల్లాహ్‌తో మాత్రమే మొర పెట్టుకోగలను మరియు మీకు తెలియనిది నాకు అల్లాహ్ ద్వారా తెస్తుంది.

يَا بَنِيَّ اذْهَبُوا فَتَحَسَّسُوا مِن يُوسُفَ وَأَخِيهِ وَلَا تَيْأَسُوا مِن رَّوْحِ اللَّهِ ۖ إِنَّهُ لَا يَيْأَسُ مِن رَّوْحِ اللَّهِ إِلَّا الْقَوْمُ الْكَافِرُونَ ﴿٨٧﴾

87. నా కుమారులారా! మీరు పోయి యూసుఫ్‌ను మరియు అతని సోదరుణ్ణి గురించి దర్యాప్తు చేయండి మరియు అల్లాహ్ అనుగ్రహం పట్ల నిరాశచెందకండి. నిశ్చయంగా, సత్యతిరస్కార జాతికి చెందిన వారు తప్ప, ఇతరులు అల్లాహ్ అనుగ్రహం పట్ల నిరాశచెందరు."[1]

فَلَمَّا دَخَلُوا عَلَيْهِ قَالُوا يَا أَيُّهَا الْعَزِيزُ مَسَّنَا

88. వారు అతని (యూసుఫ్) దగ్గరకు

1. చూడండి, 15:56.

www.Quranpdf.blogspot.in

وَأَهْلَنَا الضُّرُّ وَجِئْنَا بِبِضَاعَةٍ مُّزْجَاةٍ فَأَوْفِ لَنَا الْكَيْلَ وَتَصَدَّقْ عَلَيْنَا ۖ إِنَّ اللَّهَ يَجْزِي الْمُتَصَدِّقِينَ ﴿٨٨﴾

(మరల) వచ్చి[1] అన్నారు: "ఓ సర్దార్ ('అ'జీ'జ్)! మేము మా కుటుంబంవారు చాలా ఇబ్బందులకు గురిఅయ్యాము. మరియు మేము చాలా తక్కువ సామాగ్రి తెచ్చాము, కాని మాకు పూర్తి సామగ్రిని (ధాన్యాన్ని) దానధర్మ రూపంలోనైనా సరే ఇవ్వండి. నిశ్చయంగా, అల్లాహ్ దానధర్మాలు చేసేవారికి మంచి ప్రతిఫలం ఇస్తాడు."

قَالَ هَلْ عَلِمْتُم مَّا فَعَلْتُم بِيُوسُفَ وَأَخِيهِ إِذْ أَنتُمْ جَاهِلُونَ ﴿٨٩﴾

89. (యూసుఫ్) అడిగాడు: "అజ్ఞానం లోపడి మీరు యూసుఫ్ మరియు అతని సోదరునితో ఎలా వ్యవహరించారో మీకు గుర్తుందా?"

قَالُوا أَإِنَّكَ لَأَنتَ يُوسُفُ ۖ قَالَ أَنَا يُوسُفُ وَهَٰذَا أَخِي ۖ قَدْ مَنَّ اللَّهُ عَلَيْنَا ۖ إِنَّهُ مَن يَتَّقِ وَيَصْبِرْ فَإِنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ الْمُحْسِنِينَ ﴿٩٠﴾

90. వారన్నారు: "ఏమిటి? వాస్తవానికి నీవే యూసుఫ్‌వా?" అతను జవాబిచ్చాడు: "నేనే యూసుఫ్‌ను మరియు ఇతడు (బెన్యామీన్) నా సోదరుడు. నిశ్చయంగా, అల్లాహ్ మమ్మల్ని అనుగ్రహించాడు. నిశ్చయంగా, ఎవరైతే దైవభీతి కలిగివుండి, సహనంతో ఉంటారో, అలాంటి సజ్జనుల ప్రతిఫలాన్ని అల్లాహ్ ఎన్నడూ వృథా చేయడు."

قَالُوا تَاللَّهِ لَقَدْ آثَرَكَ اللَّهُ عَلَيْنَا وَإِن كُنَّا لَخَاطِئِينَ ﴿٩١﴾

91. వారన్నారు: "అల్లాహ్ తోడు! వాస్తవంగా, అల్లాహ్ నీకు మాపై ఔన్నత్యాన్ని ప్రసాదించాడు. మరియు నిశ్చయంగా, మేము అపరాధులము!"

قَالَ لَا تَثْرِيبَ عَلَيْكُمُ الْيَوْمَ ۖ يَغْفِرُ اللَّهُ لَكُمْ ۖ وَهُوَ أَرْحَمُ الرَّاحِمِينَ ﴿٩٢﴾

92. (యూసుఫ్) అన్నాడు: "ఈ రోజు మీపై ఎలాంటి నిందలేదు.[2] అల్లాహ్ మిమ్మల్ని క్షమించుగాక! ఆయన కరుణించే వారిలో అందరికంటే ఉత్తమమైన కారుణ్యమూర్తి!

اذْهَبُوا بِقَمِيصِي هَٰذَا فَأَلْقُوهُ عَلَىٰ وَجْهِ

93. "మీరు నా ఈ చొక్కా తీసుకొనిపోయి

---

1. ధాన్యం కొరకు, ఇది వారి మూడవ ఈజిప్టు ప్రయాణం.

2. ఏవిధంగానైతే యూసుఫ్ ('అ.స.) తనను చంపగోరి బావిలో పడవేసిన తన సోదరులను క్షమించారో! అదే విధంగా మక్కా విజయం రోజు దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) తనను చంపగోరిన, తన తెగవారైన, మక్కా ఖురైషులను క్షమించారు.

www.Quranpdf.blogspot.in

يَأْتِ بَصِيرًا ۚ وَأْتُونِي بِأَهْلِكُمْ أَجْمَعِينَ ﴿٩٣﴾

దానిని నాతండ్రి ముఖంమీద వేయండి. అతనికి దృష్టివస్తుంది. మరియు మీరు మీ కుటుంబం వారినందరినీ నా వద్దకు తీసుకొనిరండి.''

وَلَمَّا فَصَلَتِ الْعِيرُ قَالَ أَبُوهُمْ إِنِّي لَأَجِدُ رِيحَ يُوسُفَ ۖ لَوْلَا أَن تُفَنِّدُونِ ﴿٩٤﴾

94. ఆ బిడారం (ఈజిప్టు నుండి) బయలు దేరగానే వారి తండ్రి అన్నాడు: ''మీరు నన్ను బుద్ధినశించిన ముసలివాడు అన్నా! నిశ్చయంగా, నాకు యూసుఫ్ సువాసన వస్తోంది.''

قَالُوا تَاللَّهِ إِنَّكَ لَفِي ضَلَالِكَ الْقَدِيمِ ﴿٩٥﴾

95. (అతడి దగ్గర ఉన్నవారు) అన్నారు: ''అల్లాహ్ తోడు! నిశ్చయంగా, నీవు నీ పూర్వపు పొరపాటులోనే పడిఉన్నావు.''

فَلَمَّا أَن جَاءَ الْبَشِيرُ أَلْقَاهُ عَلَىٰ وَجْهِهِ فَارْتَدَّ بَصِيرًا ۖ قَالَ أَلَمْ أَقُل لَّكُمْ إِنِّي أَعْلَمُ مِنَ اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٩٦﴾

96. ఆ తరువాత శుభవార్త తెలిపేవాడు వచ్చి, (యూసుఫ్ చొక్కాను) అతని ముఖం మీద వేయగానే అతని దృష్టి తిరిగి వచ్చేసింది. (అప్పుడు) అతను అన్నాడు: ''ఏమీ నేను మీతో అనలేదా? 'మీకు తెలియనిది నాకు అల్లాహ్ ద్వారా తెలుస్తుందని?' ''

قَالُوا يَا أَبَانَا اسْتَغْفِرْ لَنَا ذُنُوبَنَا إِنَّا كُنَّا خَاطِئِينَ ﴿٩٧﴾

97. వారన్నారు: ''ఓ మా నాన్నా! మా పాపాల క్షమాపణకై (అల్లాహ్‌ను) ప్రార్థించు. నిశ్చయంగా, మేము అపరాధులము.''

قَالَ سَوْفَ أَسْتَغْفِرُ لَكُمْ رَبِّي ۖ إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ ﴿٩٨﴾

98. అతను అన్నాడు: ''మిమ్మల్ని క్షమించమని నేను నా ప్రభువును ప్రార్థించగలను. నిశ్చయంగా, ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత!''

فَلَمَّا دَخَلُوا عَلَىٰ يُوسُفَ آوَىٰ إِلَيْهِ أَبَوَيْهِ

99. తరువాత వారందరూ యూసుఫ్ వద్దకు వెళ్ళినప్పుడు, అతను తన తల్లిదండ్రులకు[1]

---

1. యూసుఫ్ ('అ.స.) మరియు బెన్యామీన్ తల్లి రాచెల్ (Rachel), బెన్యామీన్ పుట్టిన తరువాత మరణించింది. కావున ఇక్కడ అతని తండ్రితో పాటు వచ్చిన ఆమె అతని తల్లి చెల్లెలు. తల్లి మరణించిన తరువాత య'అఖూబ్ ('అ.స.) ఆమె చెల్లెలును వివాహమాడారని, కొందరు వ్యాఖ్యాతలు అంటారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్). కాని ఇమామ్ ఇబ్నె-జరీర్ 'తబరీ (ర'హ్మ) అభిప్రాయమేమిటంటే, యూసుఫ్ ('అ.స.) తల్లి బ్రతికి ఉండెను. ఆమె తన భర్త వెంట వచ్చింది, (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

وَقَالَ ادْخُلُوا مِصْرَ إِن شَاءَ اللَّهُ آمِنِينَ ﴿٩٩﴾

స్థానమిచ్చి అన్నాడు: "ఈజిప్టులో ప్రవేశించండి. అల్లాహ్ కోరితే, మీకు సుఖశాంతులు దొరుకుతాయి."

وَرَفَعَ أَبَوَيْهِ عَلَى الْعَرْشِ وَخَرُّوا لَهُ سُجَّدًا ۖ وَقَالَ يَا أَبَتِ هَٰذَا تَأْوِيلُ رُؤْيَايَ مِن قَبْلُ قَدْ جَعَلَهَا رَبِّي حَقًّا ۖ وَقَدْ أَحْسَنَ بِي إِذْ أَخْرَجَنِي مِنَ السِّجْنِ وَجَاءَ بِكُم مِّنَ الْبَدْوِ مِن بَعْدِ أَن نَّزَغَ الشَّيْطَانُ بَيْنِي وَبَيْنَ إِخْوَتِي ۚ إِنَّ رَبِّي لَطِيفٌ لِّمَا يَشَاءُ ۚ إِنَّهُ هُوَ الْعَلِيمُ الْحَكِيمُ ﴿١٠٠﴾

100. మరియు అతను తన తల్లిదండ్రులను సింహాసనం మీద కూర్చోబెట్టుకున్నాడు. మరియు వారందరూ అతని ముందు సాష్టాంగపడ్డారు.[1] మరియు (యూసుఫ్) అన్నాడు: "ఓ నా తండ్రీ! నేను పూర్వంకన్న కలయొక్క భావం ఇదే కదా! నా ప్రభువు వాస్తవంగా దానిని సత్యంచేసి చూపాడు. మరియు వాస్తవంగా నన్ను చెరసాల నుండి బయటికితీసి కూడా నాకు ఎంతో మేలుచేశాడు; నాకూ మరియు నా సోదరుల మధ్య షై'తాను విరోధం కలిగించిన తరువాత (ఇప్పుడు) మిమ్మల్ని ఎడారి నుండి (ఇక్కడకు) తెచ్చాడు.[2] నిశ్చయంగా, నా ప్రభువు సూక్ష్మగ్రాహి, తాను కోరినది యుక్తితో నెరవేర్చుతాడు. నిశ్చయంగా, ఆయన సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు. (1/4)

رَبِّ قَدْ آتَيْتَنِي مِنَ الْمُلْكِ وَعَلَّمْتَنِي مِن تَأْوِيلِ الْأَحَادِيثِ ۚ فَاطِرَ السَّمَاوَاتِ وَالْأَرْضِ أَنتَ وَلِيِّي فِي الدُّنْيَا وَالْآخِرَةِ ۖ تَوَفَّنِي مُسْلِمًا وَأَلْحِقْنِي بِالصَّالِحِينَ ﴿١٠١﴾

101. * "ఓ నా ప్రభూ! నీవు నాకు వాస్తవంగా రాజ్యాధికారాన్ని ప్రసాదించావు మరియు నాకు స్వప్ననిర్వచన జ్ఞానాన్ని కూడా ప్రసాదించావు. నీవే భూమ్యాకాశాలకు మూలాధారుడవు. మరియు ఇహపర లోకాలలో నీవే నా సంరక్షకుడవు. నీకు విధేయుని (ముస్లిం)గా ఉన్న స్థితిలోనే నన్ను మరణింపజేయి. మరియు నన్ను

---

1. ఈ సాష్టాంగం కేవలం ఒకరి పట్ల ఉన్న గౌరవాన్ని చూపటానికి చేసింది. ఈ విధంగా గౌరవం చూపడం య'అఖూబ్ ('అ.స.) షరీయత్‌లో అనుమతింపబడివుండెను. కాని ము'హమ్మద్ ('స'అస) షరీయత్‌లో గౌరవార్థం కూడా ఎవరిముందైనా సాష్టాంగం చేయటం ధర్మసమ్మతం కాదు.

2. ఈజిప్టుతో పోల్చితే ఆకాలంలో కానాన్ ఒక ఎడారి మాదిరిగానే ఉండెను.
అల్-బద్వు: ఎడారి, (చూ.12:100); అల్-బాదు: ఎడారి వాసుడు, (చూ.22:25); బాదూన్ బ.వ.: ఎడారి వాసులు (చూ.33:20). అల్ అ'అరాబ్, అంటే, కూడా ఎడారివాసులు (బద్దూలు, చూ. 9:90).

www.Quranpdf.blogspot.in

సద్వర్తనులలో కలుపు."

ذَٰلِكَ مِنْ أَنۢبَآءِ ٱلْغَيْبِ نُوحِيهِ إِلَيْكَ ۖ وَمَا كُنتَ لَدَيْهِمْ إِذْ أَجْمَعُوٓا۟ أَمْرَهُمْ وَهُمْ يَمْكُرُونَ ﴿١٠٢﴾

102. (ఓ ప్రవక్తా!) మేము నీకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా అవతరింపజేసిన ఈ గాథ అగోచర విషయాలలో ఒకటి. ఎందుకంటే, వారందరూ కలసి కుట్రలుపన్ని, నిర్ణయాలు చేసినప్పుడు, నీవు అక్కడ వారితోబాటు లేవు.[1]

وَمَآ أَكْثَرُ ٱلنَّاسِ وَلَوْ حَرَصْتَ بِمُؤْمِنِينَ ﴿١٠٣﴾

103. మరియు నీవు ఎంత కోరినా, వీరిలో చాలామంది విశ్వసించేవారు కారు.[2]

وَمَا تَسْـَٔلُهُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ ۚ إِنْ هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَٰلَمِينَ ﴿١٠٤﴾

104. మరియు నీవు వారిని దీని (హితబోధ) కొరకు ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. ఇది సర్వలోకాలవారికి కేవలం ఒక హితబోధ మాత్రమే.

وَكَأَيِّن مِّنْ ءَايَةٍ فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ يَمُرُّونَ عَلَيْهَا وَهُمْ عَنْهَا مُعْرِضُونَ ﴿١٠٥﴾

105. మరియు ఆకాశాలలో మరియు భూమిలో ఎన్ని సూచనలను వారు చూస్తూ ఉన్నారు. అయినా వారు (వాటిని గమనించలేక) వాటి నుండి ముఖం త్రిప్పుకుంటున్నారు.

وَمَا يُؤْمِنُ أَكْثَرُهُم بِٱللَّهِ إِلَّا وَهُم مُّشْرِكُونَ ﴿١٠٦﴾

106. మరియు వారిలో చాలా మంది అల్లాహ్‌ను విశ్వసించి కూడా, ఆయనకు సాటి కల్పించే వారున్నారు.[3]

---

1. ఇక్కడ అల్లాహ్ (సు.తా.) విశదీకరించేది ఏమిటంటే, కొందరు సత్యతిరస్కారులు నిందమోపినట్లు ఈ విషయాలు ము'హమ్మద్ ('స'అస) ఎవరితోనో విని నేర్చుకున్నవి కావు. ఎందుకంటే ఇవి క్రైస్తవుల మరియు యూదుల కథలకు భిన్నంగా ఉన్నాయి. ఇంకా అల్లాహ్ (సు.తా.) ఇక్కడ సాక్ష్యమిస్తున్నాడు: "ఇవి దైవప్రవక్త ('స'అస)కు వ'హీద్వారా తెలుపుతున్నాను," అని. మరొక విషయం ఏమిటంటే ప్రవక్తలకు అల్లాహ్ (సు.తా.) తెలిపినది తప్ప, అగోచర విషయాల జ్ఞానం ఉండదు. ఇంకా ఇతర చోట్లలో కూడా అల్లాహ్ (సు.తా.) అన్నాడు: "మేము తెలిపినది తప్ప ఓ ము'హమ్మద్('స'అస)! నీకు అగోచర విషయాల జ్ఞానం లేదు." (చూడండి, 3:17, 44; 28:45-46; 38:69-70).

2. అల్లాహ్ (సు.తా.) తన ప్రవక్తల ద్వారా, ప్రజలకు గడిచినవారి వృత్తాంతాలు తెలిపి గుణపాఠం నేర్చుకొని, సత్యధర్మం (ఇస్లాం) మీద ఉండాలని బోధించాడు. అయినా ప్రజలు వాటిని కేవలం కాలక్షేపానికి మాత్రమే విన్నట్లు వింటున్నారు. గుణపాఠం నేర్చుకొని సత్యధర్మాన్ని అవలంబించే వారు తక్కువే!

3. చాలామంది ముష్రిక్‌లు భూమ్యాకాశాల సృష్టికర్త మరియు పోషకుడు, అయిన అల్లాహ్

www.Quranpdf.blogspot.in

107. ఏమిటి? అల్లాహ్ శిక్ష తమను క్రమ్ముకోకుండా, వారు సురక్షితంగా ఉండగలరని, వారు భావిస్తున్నారా? లేదా వారికి తెలియకుండానే అకస్మాత్తుగా (అంతిమ) ఘడియ రాదని వారు భావిస్తున్నారా?

اَفَاَمِنُوْٓا اَنْ تَاْتِيَهُمْ غَاشِيَةٌ مِّنْ عَذَابِ اللّٰهِ اَوْ تَاْتِيَهُمُ السَّاعَةُ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿١٠٧﴾

108. (వారితో) అను: "ఇదే నా మార్గం. నేనూ మరియు నన్ను అనుసరించే వారూ, నిశ్చిత జ్ఞానంతో మిమ్మల్ని అల్లాహ్ వైపునకు పిలుస్తున్నాము. మరియు అల్లాహ్ సర్వ లోపాలకు అతీతుడు మరియు నేను ఆయనకు సాటికల్పించే వారిలోని వాడను కాను!"

قُلْ هٰذِهٖ سَبِيْلِيْٓ اَدْعُوْٓا اِلَى اللّٰهِ ۗ عَلٰى بَصِيْرَةٍ اَنَا وَمَنِ اتَّبَعَنِيْ ۗ وَسُبْحٰنَ اللّٰهِ وَمَآ اَنَا مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٠٨﴾

109. మరియు మేము నీ కంటే పూర్వం దివ్యజ్ఞానం (వ'హీ) ఇచ్చి పంపిన వారందరూ పురుషులే,[1] వారూ నగరవాసులలోని వారే. ఏమీ? వీరు భూమిలో సంచారం చేయలేదా, తమ పూర్వీకుల గతి ఏమయిందో చూడటానికి? దైవభీతి గలవారికి పరలోకవాసమే ఎంతో మేలైనది. ఏమీ? మీరిది అర్థంచేసుకోలేరా?

وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ اِلَّا رِجَالًا نُّوْحِيْٓ اِلَيْهِمْ مِّنْ اَهْلِ الْقُرٰى ۗ اَفَلَمْ يَسِيْرُوْا فِى الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۗ وَلَدَارُ الْاٰخِرَةِ خَيْرٌ لِّلَّذِيْنَ اتَّقَوْا ۗ اَفَلَا تَعْقِلُوْنَ ﴿١٠٩﴾

110. తుదకు ప్రవక్తలు నిరాశచెందారు, వారు అబద్ధాలాడే వారని (ప్రజలు) భావించి నపుడు, వారికి మా సహాయం లభించింది. మరియు మేము కోరినవాడు రక్షించబడ్డాడు. మరియు మా శిక్ష అపరాధులైన జాతి వారిపై నుండి తొలగింపబడదు.

حَتّٰٓى اِذَا اسْتَيْـَٔسَ الرُّسُلُ وَظَنُّوْٓا اَنَّهُمْ قَدْ كُذِبُوْا جَآءَهُمْ نَصْرُنَا ۙ فَنُجِّيَ مَنْ نَّشَآءُ ۗ وَلَا يُرَدُّ بَاْسُنَا عَنِ الْقَوْمِ الْمُجْرِمِيْنَ ﴿١١٠﴾

111. వాస్తవానికి వారి గాథలలో బుద్ధి మంతులకు గుణపాఠం ఉంది. ఇది (ఈ

لَقَدْ كَانَ فِيْ قَصَصِهِمْ عِبْرَةٌ لِّاُولِى الْاَلْبَابِ ۭ

(సు.తా.)ను మాత్రమే నమ్ముతారు. అయినా తమ ఆరాధనలలో ఆయనకు సాటి కల్పిస్తారు. దర్గాలకు పోయి మన్నతులు చేసేవారి విషయం కూడా ఇలాంటిదే.

1. ఇక్కడ, ప్రవక్తలందరూ పురుషులే, అని విశదీకరించబడింది. స్త్రీలకు ప్రవక్త పదవి ఇవ్వబడలేదు. మరొక విషయం విశదమయ్యేదేమిటంటే, ప్రవక్తలందరూ అహ్లల్ ఖురా' పురవాసులే కానీ అహ్లల్ బాదియహ్ సహరా వాసులు (పల్లెటూరు వాసులు) కారు.

www.Quranpdf.blogspot.in

مَا كَانَ حَدِيثًا يُفْتَرَىٰ وَلَٰكِن تَصْدِيقَ
الَّذِي بَيْنَ يَدَيْهِ وَتَفْصِيلَ كُلِّ شَيْءٍ
وَهُدًى وَرَحْمَةً لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿١١١﴾

ఖుర్ఆన్) కల్పితగాథ కాదు. కాని ఇది ఇంతవరకు వచ్చిన గ్రంథాలలో మిగిలివున్న సత్యాన్ని ధృవీకరిస్తుంది మరియు ప్రతి విషయాన్ని వివరిస్తుంది. మరియు ఇది విశ్వసించే వారికి మార్గదర్శిని మరియు కారుణ్యంకూడాను.

www.Quranpdf.blogspot.in

13. సూరహ్ అర్-ర'అద్

سُوْرَةُ الرَّعْدِ

ఈ సూరహ్ మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో **43** ఆయతులు ఉన్నాయి. దీనిపేరు **13**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ర'అదున్: అంటే ఉరుము, మేఘగర్జన, లేక పిడుగు. అల్లాహ్ (సు.తా.) ఆదేశం: "నిశ్చయంగా, ఒక జాతి వారు తమ స్థితిని తాము మార్చుకోనంత వరకు, అల్లాహ్ వారి స్థితిని మార్చడు!" (ఆయత్-11).

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓمّٓرٰ ۚ تِلْكَ آيَاتُ الْكِتَابِ ۗ وَالَّذِي أُنْزِلَ إِلَيْكَ مِنْ
رَبِّكَ الْحَقُّ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُونَ ۝١

1. అలిఫ్-లామ్-మీమ్-రా. ఇవి ఈ గ్రంథ (ఖుర్ఆన్) ఆయతులు. మరియు ఇది నీ ప్రభువు తరఫునుండి, నీపై అవతరింపజేయబడిన సత్యం! అయినా చాలా మంది, విశ్వసించటం లేదు.

اللَّهُ الَّذِي رَفَعَ السَّمَاوَاتِ بِغَيْرِ عَمَدٍ تَرَوْنَهَا ۖ ثُمَّ
اسْتَوَىٰ عَلَى الْعَرْشِ ۖ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ۖ كُلٌّ
يَجْرِي لِأَجَلٍ مُسَمًّى ۚ يُدَبِّرُ الْأَمْرَ يُفَصِّلُ الْآيَاتِ
لَعَلَّكُمْ بِلِقَاءِ رَبِّكُمْ تُوقِنُونَ ۝٢

2. మీరు చూస్తున్నారు కదా! ఆకాశాలను స్తంభాలు లేకుండా నిలిపిన ఆయన, అల్లాహ్‌యే! ఆ తరువాత ఆయన, తన సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు. మరియు ఆయన సూర్యచంద్రులను తన నియమానికి బద్ధులుగా చేశాడు. ప్రతి ఒక్కటీ తన నిర్ణీత కాలంలో (తన పరిధిలో) పయనిస్తూ ఉంటుంది.[1] ఆయన అన్ని వ్యవహారాలను నడిపిస్తూ, తన సూచనలను వివరిస్తున్నాడు; బహుశా! (ఈ విధంగానైనా) మీరు మీ ప్రభువును కలుసుకోవలసి ఉందనే విషయాన్ని నమ్ముతారేమోనని.

وَهُوَ الَّذِي مَدَّ الْأَرْضَ وَجَعَلَ فِيهَا رَوَاسِيَ
وَأَنْهَارًا ۖ وَمِنْ كُلِّ الثَّمَرَاتِ جَعَلَ فِيهَا زَوْجَيْنِ
اثْنَيْنِ ۖ يُغْشِي اللَّيْلَ النَّهَارَ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ

3. మరియు ఆయనే భూమిని విశాలంగా చేసి దానిలో స్థిరమైన పర్వతాలను మరియు నదులను నెలకొల్పాడు. అందులో ప్రతి రకమైన ఫలాన్ని, రెండేసి (ఆడ-మగ) జతలుగా చేశాడు.[2]

1. చూడండి, 36:38, 39 మరియు 7:54.

2. వృక్షకోటిలో కూడా ఆడ-మగ అంతరం ఉంది. సాధారణంగా ఆడ-మగ అంగాలు ఒకే పువ్వులో ఉంటాయి. ఉదా: మామిడి. కొన్ని ఒకే వృక్షం మీద వేర్వేరు పువ్వులలో ఉంటాయి. ఉదా: దోసతీగ. మరికొన్ని వేర్వేరు వృక్షాలపై ఉంటాయి. ఉదా: ఖర్జూరపుచెట్లు

www.Quranpdf.blogspot.in

لِّقَوۡمٍ يَتَفَكَّرُونَ ۝٣

ఆయనే రాత్రిని పగటి మీద కప్పుతాడు. నిశ్చయంగా, వీటి అన్నింటిలో ఆలోచించే వారి కొరకు సూచనలు ఉన్నాయి.

وَفِي ٱلۡأَرۡضِ قِطَعٞ مُّتَجَٰوِرَٰتٞ وَجَنَّٰتٞ مِّنۡ أَعۡنَٰبٖ وَزَرۡعٞ وَنَخِيلٞ صِنۡوَانٞ وَغَيۡرُ صِنۡوَانٖ يُسۡقَىٰ بِمَآءٖ وَٰحِدٖ وَنُفَضِّلُ بَعۡضَهَا عَلَىٰ بَعۡضٖ فِي ٱلۡأُكُلِۚ إِنَّ فِي ذَٰلِكَ لَأٓيَٰتٖ لِّقَوۡمٖ يَعۡقِلُونَ ۝٤

4. మరియు భూమిలో వేర్వేరు రకాల (నేలలు) ఒకదాని కొకటి ప్రక్కప్రక్కన ఉన్నాయి మరియు ద్రాక్ష తోటలు, పంట పొలాలు మరియు ఖర్జూరపు చెట్లు, కొన్ని ఒక్కొక్కటిగానూ, మరికొన్ని గుచ్ఛలుగుచ్ఛలు(జతలు)గానూ ఉన్నాయి.[1] వాటన్నిటికీ ఒకే నీరు పారుతుంది, కాని తినటానికి వాటి రుచులు, ఒకటి మరొక దాని కంటే ఉత్తమ మైనవదిగా ఉన్నట్లు చేశాము. నిశ్చయంగా వీటన్నింటిలో అర్థం చేసుకోగల వారికొరకు ఎన్నో సూచనలు ఉన్నాయి.[2] (3/8)

۞وَإِن تَعۡجَبۡ فَعَجَبٞ قَوۡلُهُمۡ أَءِذَا كُنَّا تُرَٰبًا أَءِنَّا لَفِي خَلۡقٖ جَدِيدٍۗ أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ كَفَرُواْ بِرَبِّهِمۡۖ وَأُوْلَٰٓئِكَ ٱلۡأَغۡلَٰلُ فِيٓ أَعۡنَاقِهِمۡۖ وَأُوْلَٰٓئِكَ أَصۡحَٰبُ ٱلنَّارِۖ هُمۡ فِيهَا خَٰلِدُونَ ۝٥

5. * ఇది నీకు ఆశ్చర్యకరంగా ఉంటే, వారి ఈ మాట అంతకంటే ఆశ్చర్యకరమైనది: "ఏమీ? మేము మట్టిగా మారిపోయిన తరువాత కూడా వాస్తవంగా మరల క్రొత్తగా సృష్టించ బడతామా?" అలాంటి వారే తమ ప్రభువును తిరస్కరించిన వారు. అలాంటి వారి మెడలలో సంకెళ్ళు వేయబడిఉంటాయి.[3] మరియు అలాంటి వారే నరకవాసులు. అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు.

وَيَسۡتَعۡجِلُونَكَ بِٱلسَّيِّئَةِ قَبۡلَ ٱلۡحَسَنَةِ وَقَدۡ خَلَتۡ مِن قَبۡلِهِمُ ٱلۡمَثُلَٰتُۗ وَإِنَّ رَبَّكَ لَذُو مَغۡفِرَةٖ لِّلنَّاسِ عَلَىٰ ظُلۡمِهِمۡۖ وَإِنَّ رَبَّكَ لَشَدِيدُ ٱلۡعِقَابِ ۝٦

6. మరియు వారు మేలుకు ముందు కీడును (తెమ్మని) నిన్ను తొందరపెడుతున్నారు.[4] మరియు వారికి పూర్వం అనేక ఉదాహరణలు గడిచాయి. మరియు వారు దుర్మార్గం చేసినప్పటికీ![5] నిశ్చయంగా, నీ ప్రభువు ప్రజల

---

1. కొన్నిచెట్లు ఒకే కాండం గలవి. మరికొన్ని శాఖలు గలవి ఉన్నాయి.

2. చూడండి, 6:99 మరియు 141.

3. చూడండి, 34:33, 36:8.

4. చూడండి, 6:57-58; 8:32.

5. చూడండి, 35:45.

www.Quranpdf.blogspot.in

యెడల క్షమాశీలుడు. మరియు నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించటంలో కూడా చాలా కఠినుడు.[1]

وَيَقُولُ الَّذِينَ كَفَرُوا لَوْلَا أُنزِلَ عَلَيْهِ آيَةٌ مِّن
رَّبِّهِ ۗ إِنَّمَا أَنتَ مُنذِرٌ ۖ وَلِكُلِّ قَوْمٍ هَادٍ ⑦

7. మరియు సత్యతిరస్కారులు అంటున్నారు: "అతనిపై అతని ప్రభువు తరఫునుండి ఏదైనా ఒక అద్భుత సంకేతం ఎందుకు అవతరింప జేయబడలేదు?"[2] వాస్తవానికి నీవు కేవలం హెచ్చరిక చేసేవాడవు మాత్రమే! మరియు ప్రతి జాతికి ఒక మార్గదర్శకుడు వచ్చి ఉన్నాడు.[3]

اللَّهُ يَعْلَمُ مَا تَحْمِلُ كُلُّ أُنثَىٰ وَمَا تَغِيضُ
الْأَرْحَامُ وَمَا تَزْدَادُ ۖ وَكُلُّ شَيْءٍ عِندَهُ بِمِقْدَارٍ ⑧

8. అల్లాహ్‌కు, ప్రతి స్త్రీ తన గర్భంలో దాల్చేది[4] మరియు గర్భకాలపు హెచ్చుతగ్గులు[5] కూడా బాగా తెలుసు. ప్రతిదానికి ఆయన దగ్గర ఒక పరిమాణం (నిర్ణయింపబడి) ఉంది.

عَالِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ الْكَبِيرُ الْمُتَعَالِ ⑨

9. ఆయన అగోచర మరియు గోచర విషయాలన్నింటినీ ఎరిగిన వాడు. మహనీయుడు,[6] సర్వోన్నతుడు.[7]

سَوَاءٌ مِّنكُم مَّنْ أَسَرَّ الْقَوْلَ وَمَن جَهَرَ بِهِ وَمَنْ
هُوَ مُسْتَخْفٍ بِاللَّيْلِ وَسَارِبٌ بِالنَّهَارِ ⑩

10. మీలో ఒకడు తన మాటను రహస్యంగా చెప్పినా, లేక దానిని బహిరంగంగా చెప్పినా; మరియు ఒకడు రాత్రి చీకటిలో దాగి ఉన్నా లేక పగటి వెలుగులో తిరుగుతూ ఉన్నా, (అల్లాహ్ దృష్టిలో) అంతా సమానమే (ఒకటే)![8]

---

1. చూడండి, 6:47; 7:167; 15:49-50, 10:11.

2. చూడండి, 6:7,111; 10:96-97 మరియు 13:31.

3. చూడండి, 35:24, 6:131.

4. త'హ్మిలు: Bear, Carry, అంటే కలిగి ఉండు, సహించు, మోయు, వహించు, భరించు, పెట్టుకొను. ఇక్కడ స్త్రీ గర్భంలో ఉన్న శిశువు యొక్క స్వభావం, లక్షణాలు, అదృష్టం, వయస్సు అని అర్థం.

5. త'గీదుల్ అర్'హామ్: Fall short, Absorb, అంటే గర్భకాలపు హెచ్చుతగ్గులు.

6. **అల్-కబీర్**: = **అల్-అజీమ్** The Incomparably Great, The Greatest, మహనీయుడు, గొప్పవాడు, మహత్త్వం, ప్రభావం, ప్రతాపం గలవాడు, గొప్పదనానికి సరోవరం. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు. చూడండి, 22:62, 31:30, మొదలైనవి.

7. **అల్-ముత'ఆలి**: Most High, He who is higher than every (other) high one. సర్వోన్నతుడు, అందరికంటే అత్యున్నతుడు. ఖుర్ఆన్‌లో ఇక్కడ మాత్రమే ఒకేసారి వచ్చింది. **అల్-అలియ్యు**: మహోన్నతుడు, చూడండి, 2:255. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

8. ఈ తాత్పర్యం ము'హమ్మద్ జూనాగఢీ గారి అనువాదాన్ని అనుసరించి ఉంది. అంటే అల్లాహ్

www.Quranpdf.blogspot.in

11. ప్రతి వాని ముందూ వెనుకా ఆయన నియమించిన, ఒకరి వెంట ఒకరు వచ్చే[1] కావలివారు (దైవదూతలు) ఉన్నారు. వారు అల్లాహ్ ఆజ్ఞానుసారం అతనిని (మనిషిని) కాపాడుతూ ఉంటారు. నిశ్చయంగా, ఒక జాతివారు తమస్థితిని తాము మార్చుకోనంతవరకు, అల్లాహ్ వారిస్థితిని మార్చడు.[2] అల్లాహ్ ఒక జాతివారికి కీడు చేయదలిస్తే దానిని ఎవ్వరూ తొలగించలేరు. మరియు వారికి ఆయన తప్ప మరొక స్నేహితుడు (ఆదుకునే వాడు) లేడు.

لَهُ مُعَقِّبَٰتٌ مِّنۢ بَيۡنِ يَدَيۡهِ وَمِنۡ خَلۡفِهِۦ
يَحۡفَظُونَهُۥ مِنۡ أَمۡرِ ٱللَّهِۗ إِنَّ ٱللَّهَ لَا يُغَيِّرُ
مَا بِقَوۡمٍ حَتَّىٰ يُغَيِّرُواْ مَا بِأَنفُسِهِمۡۗ وَإِذَآ أَرَادَ
ٱللَّهُ بِقَوۡمٖ سُوٓءٗا فَلَا مَرَدَّ لَهُۥۚ وَمَا لَهُم مِّن دُونِهِۦ
مِن وَالٍ ﴿١١﴾

12. ఆయనే! మీకు భయం మరియు ఆశ కలిగించే మెరుపులను చూపుతున్నాడు. మరియు ఆయనే నీళ్ళతో బరువెక్కిన మేఘాలను పుట్టిస్తున్నాడు.

هُوَ ٱلَّذِي يُرِيكُمُ ٱلۡبَرۡقَ خَوۡفٗا وَطَمَعٗا وَيُنشِئُ
ٱلسَّحَابَ ٱلثِّقَالَ ﴿١٢﴾

13. మరియు ఉరుము ఆయన పవిత్రతను కొనియాడుతుంది, ఆయన స్తోత్రం చేస్తుంది; మరియు దైవదూతలు కూడా ఆయన భయంతో (ఆయన స్తోత్రం చేస్తూ ఉంటారు)![3] మరియు ఆయన ఫెళఫెళమనే ఉరుములను పంపి, వాటిద్వారా తాను కోరినవారిని శిక్షిస్తాడు. అయినా వీరు (సత్యతిరస్కారులు) అల్లాహ్‌ను గురించి వాదులాడుతున్నారు. మరియు ఆయన అద్భుత యుక్తిపరుడు.[4]

وَيُسَبِّحُ ٱلرَّعۡدُ بِحَمۡدِهِۦ وَٱلۡمَلَٰٓئِكَةُ مِنۡ خِيفَتِهِۦ
وَيُرۡسِلُ ٱلصَّوَٰعِقَ فَيُصِيبُ بِهَا مَن
يَشَآءُ وَهُمۡ يُجَٰدِلُونَ فِي ٱللَّهِ وَهُوَ شَدِيدُ
ٱلۡمِحَالِ ﴿١٣﴾

14. ఆయనను ప్రార్థించటమే విద్యుక్త ధర్మం. ఆయనను వదలి వారు ప్రార్థించేవి

لَهُۥ دَعۡوَةُ ٱلۡحَقِّۚ وَٱلَّذِينَ يَدۡعُونَ مِن دُونِهِۦ

(సు.తా.)కు అంతా తెలుస్తుంది. ఆయన నుండి దాగింది ఏదీ లేదు.

1. అంటే ఎడతెగకుండా ఒకరి తరువాత ఒకరు రాత్రింబవళ్ళు కాపలా ఉంటారు.

2. చూడండి, 8:53.

3. చూడండి, 17:44.

4. షదీదుల్-మి'హాల్: ఖుర్ఆన్‌లో ఈ వాక్యం కేవలం ఇక్కడే ఒకేసారి వచ్చింది. మి'హాల్: Contrivance, అంటే యుక్తి, కల్పన, తంత్రం, పన్నుగడ, కుట్ర, ఉపాయం మొదలైనవి. షదీద్: Severe, Strong, కఠిన, తీవ్ర, దృఢ, బల, అద్భుత, ఘన మైనది.

www.Quranpdf.blogspot.in

لَا يَسْتَجِيبُونَ لَهُم بِشَيْءٍ إِلَّا كَبَاسِطِ كَفَّيْهِ إِلَى
الْمَاءِ لِيَبْلُغَ فَاهُ وَمَا هُوَ بِبَالِغِهِ ۚ وَمَا دُعَاءُ
الْكَافِرِينَ إِلَّا فِي ضَلَالٍ ﴿١٤﴾

(ఇతర శక్తులు) వారికి ఏ విధమైన సమాధాన మివ్వ లేవు. అది (వాటిని వేడుకోవడం): ఒకడు తన రెండు చేతులు నీటి వైపుకు చాచి, అది (నీరు) నోటిదాకా రావాలని ఆశించటమే! కాని అది అతని (నోటివరకు) చేరదుకదా! (అలాగే) సత్యతిరస్కారుల ప్రార్థనలన్నీ వ్యర్థమైపోతాయి.

وَلِلَّهِ يَسْجُدُ مَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ طَوْعًا
وَكَرْهًا وَظِلَالُهُم بِالْغُدُوِّ وَالْآصَالِ ۩ ﴿١٥﴾

15. మరియు భూమ్యాకాశాలలో ఉన్న ప్రతి వస్తువు ఇష్టంగానో అయిష్టంగానో అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉంటుంది. మరియు వాటి నీడలు కూడా ఉదయం మరియు సాయంత్రం (సాష్టాంగం చేస్తూ ఉంటాయి).[1] ۩

قُلْ مَن رَّبُّ السَّمَاوَاتِ وَالْأَرْضِ قُلِ اللَّهُ ۚ قُلْ
أَفَاتَّخَذْتُم مِّن دُونِهِ أَوْلِيَاءَ لَا يَمْلِكُونَ
لِأَنفُسِهِمْ نَفْعًا وَلَا ضَرًّا ۚ قُلْ هَلْ يَسْتَوِي
الْأَعْمَىٰ وَالْبَصِيرُ أَمْ هَلْ تَسْتَوِي الظُّلُمَاتُ
وَالنُّورُ ۗ أَمْ جَعَلُوا لِلَّهِ شُرَكَاءَ خَلَقُوا كَخَلْقِهِ
فَتَشَابَهَ الْخَلْقُ عَلَيْهِمْ ۚ قُلِ اللَّهُ خَالِقُ كُلِّ شَيْءٍ
وَهُوَ الْوَاحِدُ الْقَهَّارُ ﴿١٦﴾

16. ఇలా అడుగు: "భూమ్యాకాశాలకు ప్రభువు ఎవరు?" నీవే ఇలా జవాబివ్వు: "అల్లాహ్!" తరువాత ఇలా అను: "అయితే మీరు ఆయనను వదలి తమకు తాము మేలుగానీ, కీడుగానీ చేసుకోలేని వారిని, మీకు సహాయకులుగా (సంరక్షకులుగా) ఎన్నుకుంటారా?" ఇంకా ఇలా అడుగు: "ఏమీ? గ్రుడ్డివాడు మరియు చూడగలిగేవాడూ సమానులుకాగలరా? లేక అంధకారాలు మరియు వెలుగు సమానమేనా? లేక వారు (అల్లాహ్‌కు) సాటికల్పించిన వారు కూడా అల్లాహ్ సృష్టించినట్లు ఏమైనా సృష్టించారా, అందువలన సృష్టి విషయంలో వారికి సందేహం కలిగిందా?" వారితో అను: "అల్లాహ్‌యే ప్రతి దానికి సృష్టికర్త.[2] మరియు ఆయన అద్వితీయుడు,

---

1. చూడండి, 16:48-49 మరియు 22:18. భూమి తన చుట్టూ తాను తిరిగటం వల్ల రాత్రింబవళ్ళు వస్తాయి. సూర్యచంద్రులు కూడా గమనంలో ఉన్నాయి. ఇదంతా అల్లాహ్ (సు.తా.) ఆదేశంతో జరుగు తోంది. కాబట్టి నీడలు కూడా ఉదయం మరియు సాయంత్రం పొడుగ్గా ఉండి మధ్యాహ్నం చిన్నదవటం కూడా అల్లాహ్ (సు.తా.) ఆదేశాలను అనుసరించటమే!

2. **అల్-ఖాలిఖు:** సృష్టికర, అల్లాహ్ (సు.తా.)యే ఏ నమూనా లేకుండా క్రొత్తగా సృష్టించే వాడు. ఆయన (సు.తా.) ఏదైనా చేయటానికి పూనుకున్నప్పుడు దానిని: 'అయిపో' అని ఆజ్ఞాపిస్తాడు. అంతే అది

www.Quranpdf.blogspot.in

ప్రబలుడు (తన సృష్టిపై సంపూర్ణ అధికారం గలవాడు).[1]

أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَسَالَتْ أَوْدِيَةٌ
بِقَدَرِهَا فَاحْتَمَلَ السَّيْلُ زَبَدًا رَابِيًا ۚ
وَمِمَّا يُوقِدُونَ عَلَيْهِ فِي النَّارِ ابْتِغَاءَ حِلْيَةٍ
أَوْ مَتَاعٍ زَبَدٌ مِثْلُهُ ۚ كَذَٰلِكَ يَضْرِبُ اللَّهُ
الْحَقَّ وَالْبَاطِلَ ۚ فَأَمَّا الزَّبَدُ فَيَذْهَبُ
جُفَاءً ۖ وَأَمَّا مَا يَنْفَعُ النَّاسَ فَيَمْكُثُ
فِي الْأَرْضِ ۚ كَذَٰلِكَ يَضْرِبُ اللَّهُ الْأَمْثَالَ ﴿١٧﴾

17. ఆయన (అల్లాహ్) ఆకాశం నుండి నీరు కురిపించగా (ఎండిపోయిన) సెలయేళ్ళు తమతమ పరిమాణాలకు సరిపడేలా[2] ప్రవహింప సాగుతాయి. అప్పుడు వరద (ఉపరితలం మీద) నురుగులు ఉబ్బివస్తాయి. మరియు అగ్నిని రగిలించి నగలు, పాత్రలు చేసేటప్పుడు కూడా కరిగించే లోహాలమీద కూడా అదేవిధంగా నురుగులు వస్తాయి.[3] ఈ విధంగా అల్లాహ్ సత్యమేదో అసత్యమేదో పోల్చి వివరిస్తున్నాడు. ఎందుకంటే నురుగంతా ఎగిరిపోతుంది, కాని మానవులకు లాభదాయకమైనది భూమిలో మిగులుతుంది. ఈ విధంగా అల్లాహ్ ఉదాహరణలను వివరిస్తున్నాడు.[4]

لِلَّذِينَ اسْتَجَابُوا لِرَبِّهِمُ الْحُسْنَىٰ ۚ وَالَّذِينَ لَمْ
يَسْتَجِيبُوا لَهُ لَوْ أَنَّ لَهُمْ مَا فِي الْأَرْضِ جَمِيعًا وَمِثْلَهُ
مَعَهُ لَافْتَدَوْا بِهِ ۚ أُولَٰئِكَ لَهُمْ سُوءُ الْحِسَابِ ۚ
وَمَأْوَاهُمْ جَهَنَّمُ ۖ وَبِئْسَ الْمِهَادُ ﴿١٨﴾

18. తమ ప్రభువు సందేశాన్ని స్వీకరించిన వారికి మంచి ప్రతిఫలం ఉంటుంది. మరియు ఆయన సందేశాన్ని స్వీకరించనివారి దగ్గర భూమిలో ఉన్నదంతా, మరియు దానితో పాటు దానికి సమానంగా ఉన్నా, వారు అదంతా పరిహారంగా ఇవ్వదలచుకున్నా (అది స్వీకరించబడదు).[5] అలాంటి వారి లెక్క దారుణంగా ఉంటుంది. మరియు వారి ఆశ్రయం నరకమే. మరియు అది ఎంతో దుర్భరమైన విరామస్థలము. (1/2)

అయిపోతుంది. చూడండి, 6:102 మరియు 2:117.

1. అల్-వాహిద్, అల్-ఖహ్హార్‌లకు చూడండి, 12:39.

2. బి ఖద్‌రిహా: తమతమ పరిమాణాన్నిబట్టి పూర్తిగానిండి.

3. పారే నీటిపై వచ్చే నురుగు గానీ, వెండి, బంగారు కరిగించినపుడు వచ్చే నురుగు గానీ, మాలిన్యాలే. అవి ఎగిరిపోతాయి. మరియు అసలే క్రింద మిగిలిపోతుంది.

4. చూడండి, 24:39-40.

5. చూడండి, 3:91; 10:54.

www.Quranpdf.blogspot.in

19. * ఏమీ? నీ ప్రభువు నుండి నీపై అవతరింపజేయబడిన (సందేశం) సత్యమని తెలుసుకున్నవాడు, గ్రుడ్డివానితో సమానుడా? నిశ్చయంగా, బుద్ధిమంతులే ఈ విషయం గ్రహించగలరు.

أَفَمَن يَعْلَمُ أَنَّمَآ أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ ٱلْحَقُّ كَمَنْ هُوَ أَعْمَىٰٓ ۚ إِنَّمَا يَتَذَكَّرُ أُو۟لُوا۟ ٱلْأَلْبَٰبِ ﴿١٩﴾

20. వారే, ఎవరైతే అల్లాహ్‌తో చేసిన వాగ్దానం పూర్తిచేస్తారో మరియు తమ వాగ్దానాన్ని భంగపరచరో![1]

ٱلَّذِينَ يُوفُونَ بِعَهْدِ ٱللَّهِ وَلَا يَنقُضُونَ ٱلْمِيثَٰقَ ﴿٢٠﴾

21. మరియు ఎవరైతే అల్లాహ్ కలుపమని ఆజ్ఞాపించిన వాటిని కలుపుతారో![2] మరియు తమ ప్రభువుకు భయపడుతారో మరియు దారుణంగా తీసుకోబడే లెక్కకు భయపడుతారో!

وَٱلَّذِينَ يَصِلُونَ مَآ أَمَرَ ٱللَّهُ بِهِۦٓ أَن يُوصَلَ وَيَخْشَوْنَ رَبَّهُمْ وَيَخَافُونَ سُوٓءَ ٱلْحِسَابِ ﴿٢١﴾

22. మరియు ఎవరైతే తమ ప్రభువు ప్రీతికొరకు సహనంవహించి[3] మరియు నమా'జ్ స్థాపించి[4] మరియు మేము ప్రసాదించిన ఉపాధినుండి రహస్యంగా మరియు బహిరంగంగా (అల్లాహ్ మార్గంలో) ఖర్చుచేస్తూ, చెడును మంచి ద్వారా పారద్రోలుతూ ఉంటారో;[5] అలాంటి వారికే ఉత్తమ పరలోక గృహం ప్రతిఫలంగా ఉంటుంది.

وَٱلَّذِينَ صَبَرُوا۟ ٱبْتِغَآءَ وَجْهِ رَبِّهِمْ وَأَقَامُوا۟ ٱلصَّلَوٰةَ وَأَنفَقُوا۟ مِمَّا رَزَقْنَٰهُمْ سِرًّا وَعَلَانِيَةً وَيَدْرَءُونَ بِٱلْحَسَنَةِ ٱلسَّيِّئَةَ أُو۟لَٰٓئِكَ لَهُمْ عُقْبَى ٱلدَّارِ ﴿٢٢﴾

23. శాశ్వతంగా ఉండే ఉద్యానవనాలలో[6] వారు మరియు వారితో పాటు సద్వర్తనులైన వారి తండ్రితాతలు, వారి సహవాసులు (అ'జ్వాజ్)

جَنَّٰتُ عَدْنٍ يَدْخُلُونَهَا وَمَن صَلَحَ مِنْ ءَابَآئِهِمْ وَأَزْوَٰجِهِمْ وَذُرِّيَّٰتِهِمْ ۖ وَٱلْمَلَٰٓئِكَةُ يَدْخُلُونَ عَلَيْهِم مِّن

1. చూడండి, 5:1.
2. చూడండి, 8:75.
3. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలను పాటించటం మరియు పాపాలనుండి తప్పించుకోవటం ఒక సహనం. మరియు బాధలలో, ఆపదలలో సహనం వహించటం రెండవది. సత్పురుషులు ఈ రెండు రకాల సహనాన్ని వహిస్తారు.
4. నమా'జ్ స్థాపించటం అంటే నమా'జ్‌ను దాని సమయంలో,భయభక్తులతో సరిగ్గా సలపటం.
5. వారు, ఎవరికైతే చెడు సంభవిస్తే దానికి బదులుగా మంచి చేస్తారో లేక మన్నించి సహనం వహిస్తారో. చూడండి, 41:34.
6. 'అద్నిన్: అంటే శాశ్వతమైన స్వర్గవనాలు.

www.Quranpdf.blogspot.in

كُلِّ بَابٍ ﴿٢٣﴾

మరియు వారి సంతానం కూడా ప్రవేశిస్తారు.[1] మరియు ప్రతి ద్వారం నుండి దేవదూతలు వారి (స్వాగతం) కొరకు వస్తారు.

سَلٰمٌ عَلَيْكُمْ بِمَا صَبَرْتُمْ فَنِعْمَ عُقْبَى الدَّارِ ﴿٢٤﴾

24. (దేవదూతలు అంటారు): "మీ సహనానికి, ఫలితంగా ఇప్పుడు మీకు శాంతి కలుగు గాక (సలాం)! ఇక ఈ అంతిమ (పరలోక) గృహం ఎంతో సౌఖ్యదాయకమైనది!"

وَالَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْ بَعْدِ مِيْثَاقِهٖ وَيَقْطَعُوْنَ مَا اَمَرَ اللّٰهُ بِهٖۤ اَنْ يُّوْصَلَ وَيُفْسِدُوْنَ فِي الْاَرْضِ ۙ اُولٰٓئِكَ لَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوْٓءُ الدَّارِ ﴿٢٥﴾

25. మరియు అల్లాహ్‌తో ఒడంబడిక చేసుకున్న తరువాత తమ వాగ్దానాన్ని భంగం చేసేవారు మరియు అల్లాహ్ కలపండి అని ఆదేశించిన వాటిని త్రెంచేవారు మరియు భూమిలో కల్లోలం రేకెత్తించేవారు! ఇలాంటి వారందరికీ ఆయన శాపం (బహిష్కారం) ఉంటుంది మరియు వారికి (పరలోకంలో) బహుచెడ్డ నివాసముంటుంది.

اَللّٰهُ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَيَقْدِرُ ۚ وَفَرِحُوْا بِالْحَيٰوةِ الدُّنْيَا ؕ وَمَا الْحَيٰوةُ الدُّنْيَا فِي الْاٰخِرَةِ اِلَّا مَتَاعٌ ﴿٢٦﴾

26. అల్లాహ్ తాను కోరిన వారికి జీవనోపాధి పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు (తాను కోరిన వారికి) పరిమితం చేస్తాడు.[2] మరియు వారు ఇహలోక జీవితంలో సంతోషంగా ఉన్నారు, కాని పరలోక జీవితం ముందు ఇహలోక జీవిత సుఖసంతోషాలు తాత్కాలిక (తుచ్ఛ) మైనవే!

وَيَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ؕ قُلْ اِنَّ اللّٰهَ يُضِلُّ مَنْ يَّشَآءُ وَيَهْدِيْٓ اِلَيْهِ مَنْ اَنَابَ ﴿٢٧﴾

27. మరియు సత్యతిరస్కారులు: "అతని (ము'హమ్మద్)పై, అతని ప్రభువు తరఫునుండి ఏదైనా ఒక అద్భుత సంకేతం ఎందుకు అవతరింపజేయబడలేదు?"[3] అని అంటున్నారు.

---

1. చూడండి, 52:21.

2. అల్లాహ్ (సు.తా.) తాను కోరింది చేస్తాడు. ఇహలోకంలో పుష్కలంగా జీవనోపాధి ఉన్నవాడితో అల్లాహ్ (సు.తా.) సంతోషపడ్డాడని మరియు ఇహలోక జీవితంలో కష్టాలలో ఉన్న వాడితో అల్లాహ్ (సు.తా.) సంతోషపడలేదని, దీని అర్థం కాదు. ఎవరికైనా అత్యధికంగా ధనసంపత్తులు ఇవ్వటం కేవలం అతనిని పరీక్షించటానికే! సత్యధర్మం మీద ఉండి సత్కార్యాలు చేసేవారే సాఫల్యం పొందుతారు.

3. చూడండి, 6:109.

www.Quranpdf.blogspot.in

వారితో అను: "నిశ్చయంగా, అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టులుగా వదలుతాడు మరియు పశ్చాత్తాపపడి ఆయన వైపునకు తిరిగే వారికి సన్మార్గం చూపుతాడు."

الذين آمنوا وتطمئن قلوبهم بذكر الله ألا بذكر الله تطمئن القلوب ﴿٢٨﴾

28. ఎవరైతే విశ్వసించారో, వారి హృదయాలు అల్లాహ్ ధ్యానం వలన తృప్తిపొందుతాయి. జాగ్రత్తగా వినండి! కేవలం అల్లాహ్ ధ్యానమే హృదయాలకు తృప్తినిస్తుంది.

الذين آمنوا وعملوا الصالحات طوبى لهم وحسن مآب ﴿٢٩﴾

29. విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి (ఇహలోకంలో) ఆనందం, సర్వసుఖాలు[1] మరియు (పరలోకంలో) మంచి గమ్యస్థానం ఉంటాయి.

كذلك أرسلناك في أمة قد خلت من قبلها أمم لتتلو عليهم الذي أوحينا إليك وهم يكفرون بالرحمن قل هو ربي لا إله إلا هو عليه توكلت وإليه متاب ﴿٣٠﴾

30. అందుకే (ఓ ము'హమ్మద్!) మేము నిన్ను ఒక సమాజం వారి వద్దకు పంపాము - వాస్తవానికి వారికి పూర్వం ఎన్నో సమాజాలు గతించాయి - నీవు నీపై మేము అవతరింప జేసిన దివ్యజ్ఞానం వారికి వినిపించటానికి! ఎందుకంటే వారు తమ కరుణామయుణ్ణి తిరస్కరిస్తున్నారు.[2] వారితో అను: "ఆయనే నా ప్రభువు! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు! నేను ఆయననే నమ్ముకున్నాను. మరియు ఆయన వైపునకే నేను పశ్చాత్తాపంతో మరలి పోవలసి ఉన్నది."

ولو أن قرآنا سيرت به الجبال أو قطعت به الأرض

31. మరియు నిశ్చయంగా, (ఖుర్ఆన్‌ను) పఠించటం వలన కొండలు కదలింపబడినా,

---

1. 'తూబా: అంటే స్వర్గంలో మంచి స్థానం మరియు దాని భోగభాగ్యాలు.

2. మక్కాముష్రిక్‌లు రహ్మాన్ శబ్దాన్ని తిరస్కరించే వారు. కావున హుదైబియా ఒప్పందం రోజు దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస): "బిస్మిల్లా హి'ర్రహ్మా ని'ర్రహీమ్." అని ఒప్పందం వ్రాయించడం ప్రారంభించినప్పుడు, ఒప్పందం చేసుకోవడానికి వచ్చిన రాయబారి: "అర్-రహ్మాన్ అర్-రహీమ్‌ను" మేము ఎరుగము "బిస్మిక అల్లాహుమ్మ" అని వ్రాయాలి." అని పట్టుపట్టాడు. ఖతదా (ర'ది.'అ.) కథనం, 'స. బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

أَوْ كُلِّمَ بِهِ الْمَوْتَىٰ ۗ بَل لِّلَّهِ الْأَمْرُ جَمِيعًا ۗ أَفَلَمْ يَيْأَسِ الَّذِينَ آمَنُوا أَن لَّوْ يَشَاءُ اللَّهُ لَهَدَى النَّاسَ جَمِيعًا ۗ وَلَا يَزَالُ الَّذِينَ كَفَرُوا تُصِيبُهُم بِمَا صَنَعُوا قَارِعَةٌ أَوْ تَحُلُّ قَرِيبًا مِّن دَارِهِمْ حَتَّىٰ يَأْتِيَ وَعْدُ اللَّهِ ۚ إِنَّ اللَّهَ لَا يُخْلِفُ الْمِيعَادَ ﴿٣١﴾

లేదా దానివల్ల భూమి చీల్చబడినా, లేదా దానివల్ల మృతులు మాట్లాడేటట్లు చేయబడినా! (అవిశ్వాసులు దానిని విశ్వసించరు). వాస్తవానికి సర్వనిర్ణయాల అధికారం కేవలం అల్లాహ్ కే చెందుతుంది.[1] ఏమీ? ఒకవేళ అల్లాహ్ కోరితే సర్వ మానవులకు సన్మార్గం చూపేవాడని తెలిసి కూడా విశ్వాసులు ఎందుకు ఆశ వదులుకుంటున్నారు?[2] మరియు అల్లాహ్ వాగ్దానం పూర్తిఅయ్యే వరకు సత్యతిరస్కారంలో మునిగిఉన్న వారిపై, వారికర్మల ఫలితంగా, ఏదో ఒక ఆపద కలుగుతూనే ఉంటుంది. లేదా అది వారి ఇండ్ల సమీపంలో పడుతూ ఉంటుంది.[3] నిశ్చయంగా అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు.

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّن قَبْلِكَ فَأَمْلَيْتُ لِلَّذِينَ كَفَرُوا ثُمَّ أَخَذْتُهُمْ ۖ فَكَيْفَ كَانَ عِقَابِ ﴿٣٢﴾

32. మరియు (ఓ ము'హమ్మద్!) వాస్తవానికి నీకు పూర్వం కూడా చాలా మంది ప్రవక్తలు పరిహసించబడ్డారు, కాని సత్యతిరస్కారులకు నేను వ్యవధినిచ్చిన పిదప నేను వారిని పట్టుకుంటాను. (చూశారా!) నా ప్రతీకారం (శిక్ష) ఎలా ఉండిందో![4]

---

1. ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మ) అంటారు: 'ప్రతి దివ్యగ్రంథం ఖుర్ఆన్ అనబడుతోంది.' ఒక 'హదీస్'లో ఉంది: 'దావూద్ (అ.స.) పశువులను సిద్ధపరచమని ఆజ్ఞాపించి ఆ సమయంలో ఖుర్ఆన్ పఠనం పూర్తి చేసుకునేవారు.' ('స.బు'ఖారీ, కితాబ్ అల్-అంబియా, బాబె ఖౌల్ అల్లాహుతా'లా: 'వ ఆతైనా దావూద జబూరా.') ఇక్కడ ఖుర్ఆన్ అంటే జబూర్ అని అర్థం. ఈ వాక్యపు అర్థం ఏమిటంటే ఒకవేళ ఇంతకు పూర్వం దివ్యగ్రంథం చదువటం వలన కొండలు కదిలింపబడితే (పొడిపొడిగా మారిపోతే), లేక మృతులు మాట్లాడ గలిగితే, ఈ ఖుర్ఆన్‌లో కూడా అటువంటి లక్షణాలు ఉండేవి. మరికొందరి అభిప్రాయం ఏమిటంటే, ఈ ఖుర్ఆన్‌లో ఇటువంటి విశేషలక్షణాలు ఉండినా, ఈ సత్యతిరస్కారులు దీనిని ఏ మాత్రమూ విశ్వసించేవారు కారు. ఎందుకంటే వారిని విశ్వాసులుగా చేయటం అల్లాహ్ (సు.తా.) పనే. అల్లాహ్ (సు.తా.) ఎవ్వరినీ కూడా మార్చడు ఎంతవరకైతే వారు తమను తాము మార్చు కోవటానికి ప్రయత్నించరో!

2. చూడండి, 2:26-27 మరియు 6:149.

3. చూడండి, 5:33.

4. 'హదీస్'లో కూడా ఉంది: 'అల్లాహ్ (సు.తా.) దుర్మార్గులకు వ్యవధినిస్తూ పోతాడు, చివరకు వారిని శిక్షించటానికి పట్టుకున్నప్పుడు ఏ మాత్రమూ వదలడు.' దైవప్రవక్త ('స'అస), ఇది వినిపించిన తరువాత, ఆయత్ 11:102ను చదివి వినిపించారు. ('స'హీ'హ్ బు'ఖారీ, 'స. ముస్లిం).

www.Quranpdf.blogspot.in

أَفَمَنْ هُوَ قَآئِمٌ عَلَىٰ كُلِّ نَفْسٍۭ بِمَا كَسَبَتْ ۗ وَجَعَلُوا۟ لِلَّهِ شُرَكَآءَ قُلْ سَمُّوهُمْ ۚ أَمْ تُنَبِّـُٔونَهُۥ بِمَا لَا يَعْلَمُ فِى ٱلْأَرْضِ أَم بِظَٰهِرٍ مِّنَ ٱلْقَوْلِ ۗ بَلْ زُيِّنَ لِلَّذِينَ كَفَرُوا۟ مَكْرُهُمْ وَصُدُّوا۟ عَنِ ٱلسَّبِيلِ ۗ وَمَن يُضْلِلِ ٱللَّهُ فَمَا لَهُۥ مِنْ هَادٍ ﴿٣٣﴾

33. ఏమీ? ఆయన (అల్లాహ్), ప్రతి వ్యక్తి అర్జించే దానిని కనిపెట్టుకుని ఉండేవాడు (మరియు లాభనష్టాలు కలుగజేయలేని మీ బూటకపు దైవాలు సరిసమానులా)? అయినా వారు అల్లాహ్‌కు భాగస్వాములు (సాటి) కల్పిస్తారు. వారితో ఇలా అను: "(నిజంగానే వారు అల్లాహ్ స్వయంగా నియమించుకున్న భాగస్వాములే అయితే) వారి పేర్లను తెలుపండి! లేక భూమిలో ఉన్నట్లు ఆయనకు తెలియని విషయాన్ని మీరు ఆయనకు తెలుపుతున్నారా? లేక మీరు ఇట్లే నోటికి వచ్చినట్లు వాగుతున్నారా?"[1] వాస్తవానికి సత్యాన్ని తిరస్కరించిన వారికి, వారి కుట్ర ఆకర్షణీయంగా చేయబడుతోంది మరియు వారు ఋజుమార్గం నుండి నిరోధించబడ్డారు. మరియు అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదలిన వానికి సన్మార్గం చూపేవాడు ఎవ్వడూ ఉండడు.[2]

لَّهُمْ عَذَابٌ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ وَلَعَذَابُ ٱلْءَاخِرَةِ أَشَقُّ ۖ وَمَا لَهُم مِّنَ ٱللَّهِ مِن وَاقٍ ﴿٣٤﴾

34. వారికి ఇహలోక జీవితంలో శిక్ష వుంది. మరియు వారి పరలోక జీవిత శిక్ష ఎంతో కఠిన మైనది. మరియు వారిని అల్లాహ్ (శిక్ష) నుండి రక్షించేవాడు ఎవ్వడూ ఉండడు.[3] (5/8)

مَّثَلُ ٱلْجَنَّةِ ٱلَّتِى وُعِدَ ٱلْمُتَّقُونَ ۖ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ ۖ أُكُلُهَا دَآئِمٌ وَظِلُّهَا ۚ تِلْكَ عُقْبَى ٱلَّذِينَ ٱتَّقَوا۟ ۖ وَّعُقْبَى ٱلْكَٰفِرِينَ ٱلنَّارُ ﴿٣٥﴾

35. * దైవభీతి గలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గపు ఉదాహరణ ఇదే! దాని క్రింద సెలయేళ్ళు పారుతూ ఉంటాయి.[4] దాని ఫలాలు మరియు నీడ సదా ఉంటాయి.[5] దైవభీతి గలవారి అంతిమ

---

1. మీరు కేవలం ఊహాగానాలే చేస్తున్నారు. మీరు ఏ దేవతలనైతే ఆరాధిస్తున్నారో అవి మీకు కీడు గానీ, మేలు గానీ చేయలేవు. మీరు పిలిచేవి - వాటి పేర్లే. అవి మీరో లేక మీ తండ్రితాతలో ఇచ్చినవే. అవి మీ కల్పిత దైవాలే. చూడండి, 53:23, 7:71 మరియు12:40.
2. చూడండి, 5:41 మరియు 16:37.
3. ఈ ప్రపంచ శిక్ష (అ'జాబ్) పరలోక శిక్ష కంటే చాలా తేలికైనది. ఈ ప్రపంచ శిక్ష తాత్కాలికమైనది. పరలోక శిక్ష శాశ్వతమైనది. నరకాగ్ని భూలోక అగ్నికంటే 69 రెట్లు అధిక తీవ్రత గలది. ('స'హీ'హ్ ముస్లిం).
4. స్వర్గనరకాలు మానవుల జ్ఞానపరిధికి అగోచర విషయాలు. కావున వాటిని మానవులకు తెలిసిన ఉద్యానవనాలు మరియు అగ్నితో పోల్చి చెప్పబడుతోంది. చూడండి, 47:15.
5. 'జిల్లున్: అర్థం కొరకు చూడండి, 4:57 చివరి భాగం.

www.Quranpdf.blogspot.in

ఫలితం ఇదే. మరియు సత్యతిరస్కారుల అంతిమ ఫలితం నరకాగ్నియే!

وَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَفْرَحُوْنَ بِمَآ اُنْزِلَ اِلَيْكَ وَمِنَ الْاَحْزَابِ مَنْ يُّنْكِرُ بَعْضَهٗ ؕ قُلْ اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ اللّٰهَ وَلَاۤ اُشْرِكَ بِهٖ ؕ اِلَيْهِ اَدْعُوْا وَاِلَيْهِ مَاٰبِ ۝٣٦

36. మరియు (ఓ ప్రవక్తా!) ఎవరికైతే మేము (ముందు) గ్రంథాన్ని ఇచ్చామో! వారు నీపై అవతరింపజేయబడినదాని (ఈ గ్రంథం) వలన సంతోషపడుతున్నారు.[1] మరియు వారిలోని కొన్ని వర్గాలవారు దానిలోని కొన్ని విషయాలను తిరస్కరించే వారు కూడా ఉన్నారు.[2] వారితో ఇలా అను: "నిశ్చయంగా, నేను అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని మరియు ఆయనకు సాటి (భాగస్వాములను) కల్పించరాదని ఆజ్ఞాపించబడ్డాను. నేను మిమ్మల్ని ఆయన వైపునకే ఆహ్వానిస్తున్నాను మరియు గమ్యస్థానంకూడా ఆయన వద్దనే ఉంది!"

وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ حُكْمًا عَرَبِيًّا ؕ وَلَئِنِ اتَّبَعْتَ اَهْوَآءَهُمْ بَعْدَ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ مَا لَكَ مِنَ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا وَاقٍ ۝٣٧

37. మరియు ఈ విధంగా మేము అరబ్బీ భాషలో మా శాసనాన్ని అవతరింపజేశాము.[3] ఇక నీవు ఈ జ్ఞానం వచ్చిన తరువాత కూడా వారి కోరికలను అనుసరిస్తే, అల్లాహ్ నుండి నిన్ను రక్షించేవాడు గానీ, కాపాడేవాడు గానీ ఎవ్వడూ ఉండడు.

وَلَقَدْ اَرْسَلْنَا رُسُلًا مِّنْ قَبْلِكَ وَجَعَلْنَا لَهُمْ اَزْوَاجًا وَّذُرِّيَّةً ؕ وَمَا كَانَ لِرَسُوْلٍ اَنْ يَّاْتِيَ

38. మరియు (ఓ ము'హమ్మద్!) వాస్తవానికి మేము నీకు పూర్వం అనేక ప్రవక్తలను పంపాము మరియు వారికి భార్యా పిల్లలను ప్రసాదించాము.[4]

---

1. వీరు ముస్లింలు.
2. వీరు క్రైస్తవులు, యూదులు మరియు ముష్రిక్‌లు.
3. చూడండి, 14:4 మరియు 12:2 ప్రతి ప్రవక్తపై అతని ప్రజల కొరకు ఆ ప్రాంతపు భాషలోనే దివ్యగ్రంథం అవతరింపజేయబడింది, వారు దానిని సులభంగా అర్థం చేసుకోవాలని. ఈ ఖుర్ఆన్ దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై సర్వలోకాల వారి కొరకు, అవతరింపజేయబడిన అంతిమ దివ్యగ్రంథం. చూడండి, 7:158.
4. చూడండి, 25:7 దైవ ప్రవక్తలు అందరూ మానవులే. వారికి కుటుంబం ఉండేది. వారికి భార్యాబిడ్డలుండిరి. వారు సాధారణ మానవులవలే తినేవారు, త్రాగేవారు, ప్రజలతో కలిసిమెలిసి తిరిగే వారు. కాని వారిపై దివ్యజ్ఞానం (వ'హీ) వస్తూ ఉండేది. దానిని వారు ఉన్నది ఉన్నట్టుగా పూర్తిగా ప్రజలకు వినిపించి సత్యధర్మం వైపునకు ఆహ్వానించేవారు. ఒకవేళ వారు

www.Quranpdf.blogspot.in

بِاٰيَةٍ اِلَّا بِاِذۡنِ اللّٰهِ ؕ لِكُلِّ اَجَلٍ كِتَابٌ ۝

అల్లాహ్ అనుమతి లేకుండా, ఏ అద్భుత సంకేతాన్ని (స్వయంగా) తెచ్చి చూపే శక్తి ఏ ప్రవక్తకూ లేదు.[1] ప్రతి వాగ్దానా (విషయా)నికి వ్రాయబడిన ఒక ఆదేశం (శాసనం) ఉంది.[2]

يَمۡحُوا اللّٰهُ مَا يَشَآءُ وَيُثۡبِتُ ۖۚ وَعِنۡدَهٗۤ اُمُّ الۡكِتٰبِ ۝

39. అల్లాహ్ తాను కోరిన దానిని రద్దు చేస్తాడు మరియు (తాను కోరిన దానిని) స్థిరపరుస్తాడు.[3] మరియు మాతృగ్రంథం (ఉమ్ముల్ కితాబ్)[4] ఆయన దగ్గరే ఉంది.

وَاِنۡ مَّا نُرِيَنَّكَ بَعۡضَ الَّذِىۡ نَعِدُهُمۡ اَوۡ نَتَوَفَّيَنَّكَ فَاِنَّمَا عَلَيۡكَ الۡبَلٰغُ وَعَلَيۡنَا الۡحِسَابُ ۝

40. మరియు (ఓ ప్రవక్తా!) మేము వారికి చేసిన వాగ్దానాలలో కొన్నింటిని నీకు చూపినా, లేదా (వాటిని చూపకముందు) నిన్ను మరణింపజేసినా, నీ బాధ్యత కేవలం (మా సందేశాన్ని) అందజేయటమే! మరియు లెక్క తీసుకోవటం కేవలం మాపని.

اَوَلَمۡ يَرَوۡا اَنَّا نَاۡتِى الۡاَرۡضَ نَـنۡقُصُهَا مِنۡ اَطۡرَافِهَا ؕ وَاللّٰهُ يَحۡكُمُ لَا مُعَقِّبَ لِحُكۡمِهٖ ؕ وَهُوَ سَرِيۡعُ الۡحِسَابِ ۝

41. ఏమీ? వాస్తవానికి మేము భూమిని అన్ని వైపులనుండి తగ్గిస్తూ వస్తున్నామనేది వారు చూడటం లేదా?[5] మరియు అల్లాహ్ యే ఆజ్ఞ ఇస్తాడు! ఆయన ఆజ్ఞను మార్చేవాడు ఎవ్వడూ లేడు. మరియు ఆయన లెక్క తీసుకోవటంలో అతి శీఘ్రుడు.

దైవదూతలైతే వారికెలా సంతానం మరియు కుటుంబం ఉంటాయి?

1. అద్భుత సంకేతాల శక్తి కేవలం అల్లాహ్ (సు.తా.)కే ఉంది. ఆయన అనుమతి లేనిదే ఏ ప్రవక్త కూడా వాటిని చూపలేడు. అల్లాహ్ (సు.తా.) తన ఇష్ట ప్రకారం తాను అవసరం అనుకున్నప్పుడు వాటిని చూపుతాడు. చూడండి, 6:109.
2. అల్లాహ్ (సు.తా.) యొక్క ప్రతి వాగ్దానానికి ఒక సమయం నియమింపబడి ఉంది. అల్లాహుతా'ఆలా ఆ సమయం వచ్చేవరకు ప్రజలకు వ్యవధినిస్తాడు. అది వచ్చిన తరువాత దానిని ఎవ్వరూ ఆపలేరు. అల్లాహ్ (సు.తా.) తన వాగ్దానం పూర్తిచేసి తీరుతాడు.
   దీని మరొక తాత్పర్యం: '*ప్రతి యుగానికి ఒక గ్రంథం ఉంది.*'
3. చూడండి, 2:106.
4. చూడండి, 43:4 మరియు 85:22. ఉమ్ముల్ కితాబ్, అంటేలౌ'హె మ'హ్ఫూ''జ్. సురక్షితమైన ఫలకం, మూల గ్రంథం. అంటే యథాస్థితిలో, భద్రంగా ఉంచబడిన గ్రంథం.
5. అంటే,'అరేబియా భూభాగం, రోజు రోజుకు ముష్రికుల కొరకు తగ్గుతూ పోవడం మరియు ముస్లింలు దానిని ఆక్రమించుకోవడం వారు (ముష్రికులు) చూడటంలేదా?

www.Quranpdf.blogspot.in

وَقَدْ مَكَرَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَلِلّٰهِ الْمَكْرُ جَمِيْعًا ۭ يَعْلَمُ مَا تَكْسِبُ كُلُّ نَفْسٍ ۭ وَسَيَعْلَمُ الْكُفّٰرُ لِمَنْ عُقْبَى الدَّارِ ۝

42. మరియు వాస్తవానికి వారికి పూర్వం ఉన్నవారు కూడా కుట్రలుపన్నారు. కాని, కుట్రలన్నీ అల్లాహ్‌కే చెందినవి. ప్రతిప్రాణి సంపాదించేది ఆయనకు తెలుసు. మరియు (మేలైన) అంతిమ (పరలోక) నివాసం ఎవరిదో సత్యతిరస్కారులు తెలుసుకుంటారు.

وَيَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْا لَسْتَ مُرْسَلًا ۭ قُلْ كَفٰى بِاللّٰهِ شَهِيْدًۢا بَيْنِيْ وَبَيْنَكُمْ ۙ وَمَنْ عِنْدَهٗ عِلْمُ الْكِتٰبِ ۝

43. మరియు (ఓ ప్రవక్తా!) సత్య తిరస్కారులు నీతో అంటున్నారు: "నీవు సందేశహరుడవు కావు!" వారితో అను: "నాకూ-మీకూ మధ్య అల్లాహ్ సాక్ష్యమే చాలు! మరియు వారి (సాక్ష్యం), ఎవరికైతే గ్రంథ జ్ఞానం ఉందో!"[1]

---

1. అంటే, ఇస్లాం స్వీకరించిన 'అబ్దుల్లాహ్ బిన్-సల్లాం మరియు సల్మాన్ ఫారసీ (ర'ది.'అన్హుమ్)ల వంటి యూదుల మరియు క్రైస్తవుల సాక్ష్యం అన్నమాట!

www.Quranpdf.blogspot.in

14. సూరహ్ ఇబ్రాహీమ్

سُوْرَةُ اِبْرٰهِيْمَ

ఇబ్రాహీమ్ ('అ.స.) మక్కా ముకర్రమా కొరకు చేసిన ప్రార్థన (ఆయత్‌లు 35-41), ఈ సూరహ్ యొక్క మూలభాగం. ఇది చివరి మక్కా కాలపు సూరాహ్‌లలో (10-15) ఐదవది. ఇందులో **52 ఆయతులున్నాయి**. ఇ'త్ఖాన్ ప్రకారం ఇది సూరహ్ నూ'హ్ (71) తరువాత అవతరింపజేయబడింది. దివ్యసందేశాలు ప్రజలను అంధకారాలనుండి వెలుగులోకి తీసుకురావటానికి అవతరింప జేయబడ్డాయి. ఇతర దివ్యగ్రంథాలు తమప్రవక్తలపై తమకాలపు ప్రజలకొరకు వచ్చాయి, కాని దివ్యఖుర్ఆన్ సర్వలోకాల వారికొరకు అవతరింపజేయబడిందని, అల్లాహ్ (సు.తా.) మొదటి మరియు 52వ ఆయత్‌లలో వ్యక్తంచేశాడు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓرٰ ۚ كِتٰبٌ اَنْزَلْنٰهُ اِلَيْكَ لِتُخْرِجَ النَّاسَ مِنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ۙ بِاِذْنِ رَبِّهِمْ اِلٰى صِرَاطِ الْعَزِيْزِ الْحَمِيْدِ ۙ﴿١﴾

1. అలిఫ్-లామ్-రా. (ఇది) ఒక దివ్యగ్రంథం. దీనిని మేము, ప్రజలను - వారి ప్రభువు అనుమతితో - అంధకారాలనుండి వెలుతురులోకి,[1] సర్వశక్తిమంతుడు, సర్వస్తోత్రాలకు అర్హుడైన (అల్లాహ్) మార్గం వైపునకు తీసుకురావటానికి, (ఓ ము'హమ్మద్!) నీపై అవతరింపజేశాము.

اللّٰهِ الَّذِيْ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ وَوَيْلٌ لِّلْكٰفِرِيْنَ مِنْ عَذَابٍ شَدِيْدِ ۙ﴿٢﴾

2. ఆయనే అల్లాహ్! ఆకాశాలలో ఉన్నదీ మరియు భూమిలో ఉన్నదీ సర్వమూ ఆయనకే చెందుతుంది! మరియు సత్యతిరస్కారులకు కఠినశిక్ష వల్ల తీవ్రమైన దుఃఖం (వ్యథ) కలుగుతుంది.

الَّذِيْنَ يَسْتَحِبُّوْنَ الْحَيٰوةَ الدُّنْيَا عَلَى الْاٰخِرَةِ وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا عِوَجًا ۭ اُولٰۗىِٕكَ فِيْ ضَلٰلٍۢ بَعِيْدٍ ﴿٣﴾

3. ఎవరైతే పరలోక జీవితంకంటే, ఇహలోక జీవితానికి అధిక ప్రాధాన్యతనిచ్చి, (ప్రజలను) అల్లాహ్ మార్గం నుండి ఆటంకపరుస్తూ, దానిని వక్రమైనదిగా చూపగోరుతారో! అలాంటి వారే మార్గభ్రష్టత్వంలో చాలాదూరం వెళ్ళిపోయిన వారు.

وَمَآ اَرْسَلْنَا مِنْ رَّسُوْلٍ اِلَّا بِلِسَانِ قَوْمِهٖ لِيُبَيِّنَ

4. మరియు మేము ప్రతి ప్రవక్తను, అతని జాతివారి భాషతోనే పంపాము; అతను వారికి

1. చూడండి, 57:9 మరియు 2:257.

www.Quranpdf.blogspot.in

لَهُمْ ۖ فَيُضِلُّ ٱللَّهُ مَن يَشَآءُ وَيَهْدِى مَن يَشَآءُ ۚ وَهُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ④

స్పష్టంగా బోధించటానికి. మరియు అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టత్వంలో వదలుతాడు. మరియు తాను కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు.[1] మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَلَقَدْ أَرْسَلْنَا مُوسَىٰ بِـَٔايَٰتِنَآ أَنْ أَخْرِجْ قَوْمَكَ مِنَ ٱلظُّلُمَٰتِ إِلَى ٱلنُّورِ وَذَكِّرْهُم بِأَيَّىٰمِ ٱللَّهِ ۚ إِنَّ فِى ذَٰلِكَ لَءَايَٰتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُورٍ ⑤

5. మరియు వాస్తవానికి మేము మూసాను, మా సూచన(ఆయాత్)లతో పంపి: "నీ జాతి వారిని అంధకారాల నుండి వెలుతురు వైపునకు తెచ్చి, వారికి అల్లాహ్ దినాలను[2] జ్ఞాపకం చేయించు." అని అన్నాము. నిశ్చయంగా, ఇందులో సహనశీలురకు, కృతజ్ఞులకు ఎన్నో సూచనలున్నాయి.[3]

وَإِذْ قَالَ مُوسَىٰ لِقَوْمِهِ ٱذْكُرُوا۟ نِعْمَةَ ٱللَّهِ عَلَيْكُمْ إِذْ أَنجَىٰكُم مِّنْ ءَالِ فِرْعَوْنَ يَسُومُونَكُمْ سُوٓءَ ٱلْعَذَابِ وَيُذَبِّحُونَ أَبْنَآءَكُمْ وَيَسْتَحْيُونَ نِسَآءَكُمْ ۚ وَفِى ذَٰلِكُم بَلَآءٌ مِّن رَّبِّكُمْ عَظِيمٌ ⑥

6. మూసా తన జాతి వారితో ఇలా అన్నాడు: "అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి. ఆయన మీకు ఫిర్'ఔన్ జాతి వారి నుండి విముక్తి కలిగించాడు. వారు మిమ్మల్ని తీవ్రమైన శిక్షలకు గురిచేస్తూ ఉండేవారు, మీ కుమారులను వధించి, మీ కుమార్తె (స్త్రీ)లను బ్రతుకనిచ్చే వారు.[4] మరియు అందులో మీకు, మీ ప్రభువు తరఫునుండి ఒక గొప్ప పరీక్ష ఉండింది."

وَإِذْ تَأَذَّنَ رَبُّكُمْ لَئِن شَكَرْتُمْ لَأَزِيدَنَّكُمْ

7. మరియు మీ ప్రభువు ప్రకటించింది

---

1. ఎవడు మార్గభ్రష్టుడవుతాడో మరియు ఎవడు సన్మార్గంపై ఉంటాడో అల్లాహ్ (సు.తా.)కు తెలుసు. కాబట్టి ఆయన వారిని వారి పరిస్థితులలో వదలుతాడు. అల్లాహ్ (సు.తా.) బలవంతంగా ఎవరినీ కూడా మార్గభ్రష్టులుగా గానీ, సన్మార్గులుగా గానీ చేయడు. ఇంకా చూడండి, 16:93.

2. అయ్యామిల్లాహ్: అంటే ఇస్రాయీ'ల్ సంతతివారిపై అల్లాహుతా'ఆలా చేసిన అనుగ్రహాలు మరియు వారిపై పడ్డ శిక్షలు.

3. సహనంవహించి కృతజ్ఞతలు తెలిపే వారికి చాలా లాభాలుంటాయి. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'అల్లాహ్ (సు.తా.) తన దాసుని కొరకు ఎట్టి పరిస్థితిని ఏర్పరచినా అది అతని మేలుకే! అతనికి కష్టాలు కలిగిస్తే, వాటిని అతడు సహించితే అతని మేలుకే! లేక అతనికి సుఖసంతోషాలు ప్రసాదిస్తే అతడు దానికి తన ప్రభువుకు కృతజ్ఞతలు చూపాలి.' ('స'హీ'హ్ ముస్లిం).

4. చూడండి, 2:49.

www.Quranpdf.blogspot.in

وَلَئِن كَفَرْتُمْ إِنَّ عَذَابِي لَشَدِيدٌ ⑦

(జ్ఞాపకం చేసుకోండి): ''మీరు కృతజ్ఞులైతే! నేను మిమ్మల్ని ఎంతో అధికంగా అనుగ్రహిస్తాను.[1] కాని ఒకవేళ మీరు కృతఘ్నులైతే! నిశ్చయంగా, నా శిక్ష ఎంతో కఠినమైనది.''[2]

وَقَالَ مُوسَىٰ إِن تَكْفُرُوا أَنتُمْ وَمَن فِي
الْأَرْضِ جَمِيعًا فَإِنَّ اللَّهَ لَغَنِيٌّ حَمِيدٌ ⑧

8. మరియు మూసా ఇలా అన్నాడు: ''ఒకవేళ మీరు మరియు భూమిలోనున్న వారందరూ సత్యతిరస్కారానికి పాల్పడితే! తెలుసుకోండి నిశ్చయంగా, అల్లాహ్ స్వయంసమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు.''

أَلَمْ يَأْتِكُمْ نَبَؤُا الَّذِينَ مِن قَبْلِكُمْ قَوْمِ نُوحٍ
وَعَادٍ وَثَمُودَ ۛ وَالَّذِينَ مِن بَعْدِهِمْ ۛ لَا
يَعْلَمُهُمْ إِلَّا اللَّهُ ۚ جَاءَتْهُمْ رُسُلُهُم
بِالْبَيِّنَاتِ فَرَدُّوا أَيْدِيَهُمْ فِي أَفْوَاهِهِمْ وَقَالُوا
إِنَّا كَفَرْنَا بِمَا أُرْسِلْتُم بِهِ وَإِنَّا لَفِي شَكٍّ مِّمَّا
تَدْعُونَنَا إِلَيْهِ مُرِيبٍ ⑨

9. ఏమీ? పూర్వం గతించిన, ప్రజల గాథలు మీకు చేరలేదా? నూ'హ్, 'ఆద్ మరియు స'మూద్ జాతివారి మరియు వారి తరువాత వచ్చిన వారి (గాథలు)? వారిని గురించి అల్లాహ్ తప్ప మరెవ్వరూ ఎరుగరు! వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చినపుడు, వారు తమ నోళ్ళలో తమ చేతులు పెట్టుకొని[3] ఇలా అన్నారు: ''నిశ్చయంగా, మేము మీతో పంపబడిన సందేశాన్ని తిరస్కరిస్తున్నాము. మరియు నిశ్చయంగా, మీరు దేని వైపునకైతే మమ్మల్ని ఆహ్వానిస్తున్నారో, దానిని గురించి మేము ఆందోళన కలిగించేటంత సందేహంలో పడి వున్నాము.''[4] (3/4)

قَالَتْ رُسُلُهُمْ أَفِي اللَّهِ شَكٌّ فَاطِرِ السَّمَاوَاتِ
وَالْأَرْضِ ۖ يَدْعُوكُمْ لِيَغْفِرَ لَكُم مِّن
ذُنُوبِكُمْ وَيُؤَخِّرَكُمْ إِلَىٰ أَجَلٍ مُّسَمًّى ۚ قَالُوا

10. * వారి ప్రవక్తలు (వారితో) ఇలా అన్నారు: ''ఏమీ? ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించిన, అల్లాహ్‌ను గురించి (మీకు) సందేహం ఉందా? ఆయన మీ పాపాలను క్షమించటానికి మరియు

---

1. అల్లాహ్‌తా'ఆలా మీకు ప్రసాదించిన దానికి మీరు కృతజ్ఞులైతే ఆయన మరింత ప్రసాదిస్తాడు.

2. కృతఘ్నులను అల్లాహ్‌తా'ఆలా కఠినంగా శిక్షిస్తాడు.

3. చూడండి, 3:119, కోపంతో తమ చేతులను కొరుక్కుంటూ అన్నారు. (షౌకాని, 'తబరీ, ర.'అలైహిమ్).

4. చూడండి, 11:62 ఇదే విధమైన ఆశ్చర్యం, 'సాలి'హ్ ('అ.స.) యొక్క ప్రజలు సూచించారు. ప్రతి కాలపు ప్రజలు అల్లాహ్ (సు.తా.)ను నిరాకరించారు లేదా ఆయనకు సిఫారసుదారులను లేక భాగస్వాములను కల్పించారు.

www.Quranpdf.blogspot.in

إِنْ أَنتُمْ إِلَّا بَشَرٌ مِّثْلُنَا تُرِيدُونَ أَن تَصُدُّونَا عَمَّا كَانَ يَعْبُدُ آبَاؤُنَا فَأْتُونَا بِسُلْطَانٍ مُّبِينٍ ﴿١٠﴾

మీకు ఒక నిర్ణీతకాలం వరకు వ్యవధి నివ్వటానికి మిమ్మల్ని పిలుస్తున్నాడు!"[1] వారన్నారు: "మీరు కూడా మా వంటి మానవులే, మీరు మా తండ్రితాతలు ఆరాధిస్తూ వచ్చిన (దైవాల ఆరాధన నుండి) మమ్మల్ని ఆపాలనుకుంటున్నారా? అయితే స్పష్టమైన ప్రమాణం ఏదైనా తీసుకురండి."[2]

قَالَتْ لَهُمْ رُسُلُهُمْ إِن نَّحْنُ إِلَّا بَشَرٌ مِّثْلُكُمْ وَلَٰكِنَّ اللَّهَ يَمُنُّ عَلَىٰ مَن يَشَاءُ مِنْ عِبَادِهِ ۖ وَمَا كَانَ لَنَا أَن نَّأْتِيَكُم بِسُلْطَانٍ إِلَّا بِإِذْنِ اللَّهِ ۚ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١١﴾

11. వారి ప్రవక్తలు వారితో (ఇంకా) ఇలా అన్నారు: "నిశ్చయంగా, మేము మీ వంటి మానవులం మాత్రమే! కాని అల్లాహ్ తన దాసులలో తాను కోరిన వారిని అనుగ్రహిస్తాడు. మరియు - అల్లాహ్ అనుమతిస్తేనే తప్ప - మీ కొరకు ప్రమాణం తీసుకురావటమనేది మా వశంలో లేదు. మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్ మీదనే దృఢనమ్మకం ఉంచుకోవాలి.[3]

وَمَا لَنَا أَلَّا نَتَوَكَّلَ عَلَى اللَّهِ وَقَدْ هَدَانَا سُبُلَنَا ۚ وَلَنَصْبِرَنَّ عَلَىٰ مَا آذَيْتُمُونَا ۚ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُونَ ﴿١٢﴾

12. "మరియు మేము అల్లాహ్ మీద నమ్మకం ఎందుకు ఉంచుకోరాదు? వాస్తవానికి ఆయనే మాకు సన్మార్గపు దారులను చూపాడు. మరియు మేము నిశ్చయంగా, మీరు పెట్టే బాధలను సహనంతో భరిస్తాము. మరియు నమ్మకం గలవారు, కేవలం అల్లాహ్ మీదే దృఢనమ్మకం ఉంచుకోవాలి!"

وَقَالَ الَّذِينَ كَفَرُوا لِرُسُلِهِمْ لَنُخْرِجَنَّكُم مِّنْ أَرْضِنَا أَوْ لَتَعُودُنَّ فِي مِلَّتِنَا ۖ فَأَوْحَىٰ إِلَيْهِمْ رَبُّهُمْ لَنُهْلِكَنَّ الظَّالِمِينَ ﴿١٣﴾

13. మరియు సత్యతిరస్కారులు తమ ప్రవక్తలతో అన్నారు: "మీరు మా మతంలోకి తిరిగిరాకపోతే మేము తప్పకుండా మిమ్మల్ని మా దేశంనుండి వెళ్ళగొడ్తాము."[4] అప్పుడు వారి ప్రభువు వారికి ఇలా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాడు: "మేము ఈ దుర్మార్గులను తప్పక

---

1. అద్భుత సూచనలైతే ప్రవక్తలద్వారా చూపబడతాయి. కాని వారు, తాము కోరిన అద్భుత సూచనలు చూపమని కోరారు.

2. చూడండి, 13:31 చివరి భాగం.

3. చూడండి, 7:75 మరియు 13:43.

4. చూడండి, 7:88-89 అక్కడ ఇదే ప్రశ్న షు'ఐబ్ ('అ.స.) ముందు పెట్టబడింది.

www.Quranpdf.blogspot.in

నాశనం చేస్తాము.[1]

وَلَنُسْكِنَنَّكُمُ الْأَرْضَ مِنْ بَعْدِهِمْ ذَٰلِكَ لِمَنْ خَافَ مَقَامِي وَخَافَ وَعِيدِ ﴿١٤﴾

14. "మరియు వారి తరువాత ఆ భూమి మీద మిమ్మల్ని నివసింపజేస్తాము.[2] ఇది నా సాన్నిధ్యంలో నిలువటానికి (లెక్క చెప్పటానికి) భయపడేవానికి మరియు నా హెచ్చరికకు (శిక్షకు) భయపడేవానికి (నా వాగ్దానం)."[3]

وَاسْتَفْتَحُوا وَخَابَ كُلُّ جَبَّارٍ عَنِيدٍ ﴿١٥﴾

15. మరియు వారు తీర్పుకోరారు[4] మరియు నిర్దయుడూ,[5] (సత్య) విరోధి అయిన ప్రతివాడూ నాశనమయ్యాడు.

مِّن وَرَائِهِ جَهَنَّمُ وَيُسْقَىٰ مِن مَّاءٍ صَدِيدٍ ﴿١٦﴾

16. అతని ముందు నరకం అతనికై వేచిఉంటుంది మరియు అక్కడ సలసలకాగే చిక్కని చీములాంటి నీరు త్రాగటానికి ఇవ్వబడుతుంది.[6]

يَتَجَرَّعُهُ وَلَا يَكَادُ يُسِيغُهُ وَيَأْتِيهِ الْمَوْتُ مِن كُلِّ مَكَانٍ وَمَا هُوَ بِمَيِّتٍ ۖ وَمِن وَرَائِهِ عَذَابٌ غَلِيظٌ ﴿١٧﴾

17. దానిని అతడు గుటకలు గుటకలుగా బలవంతంగా గొంతులోకి దింపటానికి ప్రయత్నిస్తాడు, కాని దానిని మ్రింగలేడు. అతనికి ప్రతివైపు నుండి మరణం ఆసన్నమవుతుంది, కాని అతడు మరణించలేడు. మరియు అతని ముందు భయంకరమైన శిక్ష వేచిఉంటుంది.

مَّثَلُ الَّذِينَ كَفَرُوا بِرَبِّهِمْ ۖ أَعْمَالُهُمْ كَرَمَادٍ اشْتَدَّتْ بِهِ الرِّيحُ فِي يَوْمٍ عَاصِفٍ ۖ لَّا يَقْدِرُونَ مِمَّا كَسَبُوا عَلَىٰ

18. తమ ప్రభువును తిరస్కరించిన వారి కర్మలను, తుఫాను దినమున పెనుగాలి ఎగురవేసే బూడిదతో పోల్చవచ్చు.[7] వారు

---

1. చూడండి, 37:171-173.
2. చూడండి, 21:105.
3. చూడండి, 79:40-41; మరియు 55:46.
4. ఈ కోరిక సత్యతిరస్కారులది కూడా కావచ్చు. చూడండి, 8:19,32. లేదా ప్రవక్తలది కూడా కావచ్చు. ఒకవేళ ఈ కోరిక ప్రవక్తలది అయితే: 'మరియు వారు (ప్రవక్తలు తమ ప్రభువు) సహాయాన్ని (జయాన్ని) కోరారు. మరియు నిర్దయుడు....నాశనమయ్యాడు.' అని చదవబడుతుంది.
5. జబ్బారున్: Insolent, Compeller, Ferocious, Irresistible, బలవంతం, లేక నిర్బంధం చేసేవాడు, నిరంకుశుడు, నిర్దయుడు, క్రూరుడు.
6. చూడండి, 6:70.
7. సత్యతిరస్కారుల కర్మలు పునరుత్థానదినమున ఈ విధంగానే ఎగిరిపోతాయి వారికెలాంటి

www.Quranpdf.blogspot.in

شَيْءٍ ۚ ذَٰلِكَ هُوَ الضَّلَالُ الْبَعِيدُ ١٨

తమ కర్మలకు ఎలాంటి ప్రతిఫలం పొందలేరు. ఇదే మార్గభ్రష్టత్వంలో చాలా దూరం పోవటం.[1]

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ بِالْحَقِّ ۚ
إِن يَشَأْ يُذْهِبْكُمْ وَيَأْتِ بِخَلْقٍ جَدِيدٍ ١٩

19. ఏమీ? నిశ్చయంగా, అల్లాహ్ భూమ్యాకాశాలను సత్యంతో సృష్టించాడని నీకు తెలియదా?[2] ఆయన కోరితే మిమ్మల్ని నశింపజేసి, మరొక క్రొత్త సృష్టిని తేగలడు![3]

وَمَا ذَٰلِكَ عَلَى اللَّهِ بِعَزِيزٍ ٢٠

20. మరియు అలాచేయటం అల్లాహ్‌కు కష్టమైనపని కాదు.

وَبَرَزُوا لِلَّهِ جَمِيعًا فَقَالَ الضُّعَفَاءُ لِلَّذِينَ
اسْتَكْبَرُوا إِنَّا كُنَّا لَكُمْ تَبَعًا فَهَلْ أَنتُم مُّغْنُونَ
عَنَّا مِنْ عَذَابِ اللَّهِ مِن شَيْءٍ ۚ قَالُوا لَوْ هَدَانَا
اللَّهُ لَهَدَيْنَاكُمْ ۖ سَوَاءٌ عَلَيْنَا أَجَزِعْنَا أَمْ صَبَرْنَا
مَا لَنَا مِن مَّحِيصٍ ٢١

21. మరియు వారందరూ అల్లాహ్ ముందు హాజరుపరచబడినప్పుడు, (ఇహలోకంలో) బలహీనులుగా ఉన్నవారు గొప్పవారిగా ఉన్నవారితో అంటారు: "వాస్తవానికి ప్రపంచంలో మేము మిమ్మల్ని అనుసరించాము, ఇపుడు మీరు మమ్మల్ని అల్లాహ్ శిక్షనుండి కాపాడటానికి ఏమైనా చేయగలరా?" వారంటారు: "అల్లాహ్ మాకు సన్మార్గం చూపిఉంటే మేము మీకు కూడా (సన్మార్గం) చూపి ఉండేవారం. ఇపుడు మనం దుఃఖపడినా లేదా సహనం వహించినా అంతా ఒక్కటే! మనకిప్పుడు తప్పించుకునే మార్గం ఏదీ లేదు."[4]

وَقَالَ الشَّيْطَانُ لَمَّا قُضِيَ الْأَمْرُ إِنَّ اللَّهَ وَعَدَكُمْ
وَعْدَ الْحَقِّ وَوَعَدتُّكُمْ فَأَخْلَفْتُكُمْ ۖ وَمَا كَانَ لِيَ
عَلَيْكُم مِّن سُلْطَانٍ إِلَّا أَن دَعَوْتُكُمْ فَاسْتَجَبْتُمْ
لِي ۖ فَلَا تَلُومُونِي وَلُومُوا أَنفُسَكُم ۖ مَّا أَنَا

22. మరియు తీర్పు జరిగిన తరువాత షైతాను (వారితో) అంటాడు: "నిశ్చయంగా, అల్లాహ్ మీకు చేసిన వాగ్దానమే సత్యమైన వాగ్దానం. మరియు నేను మీకు వాగ్దానం చేసి దానిని భంగంచేశాను. మరియు నాకు మీపై

పుణ్యఫలితం దొరకదు.

1. చూడండి, 22:12 చివరి భాగంలో కూడా ఈ పలుకులే ఉన్నాయి.

2. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 10:5.

3. ఈ విషయమే ఎన్నోసార్లు విశదీకరించబడింది. చూడండి, 35:16-17, 47:38, 5:54, 4:133.

4. ఈ విధమైన ఆయతులకు చూడండి, 40:47-48, 7:38-39, 33:66, 68. నరకవాసులు ఒకరితోనొకరు వాదులాడుకునేదానికి, చూడండి, 34:31-33.

www.Quranpdf.blogspot.in

بِمُصْرِخِكُمْ وَمَآ أَنتُم بِمُصْرِخِىَّ ۖ إِنِّى كَفَرْتُ بِمَآ أَشْرَكْتُمُونِ مِن قَبْلُ ۗ إِنَّ ٱلظَّٰلِمِينَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٢٢﴾

ఎలాంటి అధికారం ఉండేది కాదు; నేను కేవలం మిమ్మల్ని ఆహ్వానించాను, మీరు స్వీకరించారు.[1] కావున మీరు నన్ను నిందించకండి, మిమ్మల్ని మీరే నిందించుకోండి. నేను మీకు సహాయం చేయలేను మరియు మీరూ నాకు సహాయం చేయలేరు. ఇంతకు ముందు మీరు నన్ను (అల్లాహ్‌కు) సాటిగా కల్పించినదాన్ని నిశ్చయంగా, నేను తిరస్కరిస్తున్నాను."[2] నిశ్చయంగా, దుర్మార్గులకు బాధాకరమైన శిక్ష ఉంది.

وَأُدْخِلَ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَا بِإِذْنِ رَبِّهِمْ ۖ تَحِيَّتُهُمْ فِيهَا سَلَٰمٌ ﴿٢٣﴾

23. మరియు విశ్వసించి, సత్కార్యాలు చేసేవారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనాలలో ప్రవేశింపజేయబడుతుంది. వారి ప్రభువు అనుమతితో వారక్కడ శాశ్వతంగా ఉంటారు. వారితో అక్కడ: "మీకు శాంతి కలుగు గాక (సలాం)!" అని అనబడుతుంది.[3]

أَلَمْ تَرَ كَيْفَ ضَرَبَ ٱللَّهُ مَثَلًا كَلِمَةً طَيِّبَةً كَشَجَرَةٍ طَيِّبَةٍ أَصْلُهَا ثَابِتٌ وَفَرْعُهَا فِى ٱلسَّمَآءِ ﴿٢٤﴾

24. మంచి మాట (కలిమయె 'తయ్యిబ్)ను, అల్లాహ్ దేనితో పోల్చాడో మీకు తెలియదా? ఒక మేలుజాతి చెట్టుతో! దాని వ్రేళ్ళు (భూమిలో) స్థిరంగా నాటుకొని ఉంటాయి మరియు దాని శాఖలు ఆకాశాన్ని (అంటుకొంటున్నట్లు) ఉంటాయి.

تُؤْتِىٓ أُكُلَهَا كُلَّ حِينٍۭ بِإِذْنِ رَبِّهَا ۗ وَيَضْرِبُ ٱللَّهُ ٱلْأَمْثَالَ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٢٥﴾

25. తనప్రభువు ఆజ్ఞతో, అది ఎల్లప్పుడూ ఫలాలను ఇస్తూ ఉంటుంది. మరియు ప్రజలు జ్ఞాపకముంచుకోవాలని అల్లాహ్ ఈ విధమైన

---

1. చూడండి, 4:120. షై'తాన్ అంటాడు నేను మిమ్మల్ని బలవంతం చేయలేదు. కేవలం వాగ్దానం చేశాను.

2. షై'తాను ఎన్నడూ తాను అల్లాహ్ (సు.తా.)కు సాటి అని అనలేదు. చూడండి, 7:20 మరియు 15:36, 39లలో షైతాన్ అన్నాడు: 'ఓ నా ప్రభూ!....' అని మరియు 8:48, 59:16లలో: 'నేను అల్లాహ్‌కు భయపడతాను....' అని. కాని ప్రజలకు వారి పాపకార్యాలను మంచివిగా కనిపించేటట్లు చేస్తాడు. చూడండి, 6:43, 8:48, 16:63, 27:24, 29:38 షైతాన్ ఎన్నడూ తనను తాను అల్లాహ్ (సు.తా.)కు సమానుడిగా చెప్పుకోలేదు.

3. చూడండి, 10:10.

www.Quranpdf.blogspot.in

ఉపమానాలు ఇస్తూ ఉంటాడు.[1]

وَمَثَلُ كَلِمَةٍ خَبِيثَةٍ كَشَجَرَةٍ خَبِيثَةٍ اجْتُثَّتْ مِن فَوْقِ الْأَرْضِ مَا لَهَا مِن قَرَارٍ ﴿٢٦﴾

26. మరియు చెడ్డ మాటను, భూమి నుండి పెల్లగింపబడిన, స్థిరత్వంలేని, ఒక చెడ్డజాతి చెట్టుతో పోల్చవచ్చు!

يُثَبِّتُ اللَّهُ الَّذِينَ آمَنُوا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيَاةِ الدُّنْيَا وَفِي الْآخِرَةِ ۖ وَيُضِلُّ اللَّهُ الظَّالِمِينَ ۚ وَيَفْعَلُ اللَّهُ مَا يَشَاءُ ﴿٢٧﴾

27. విశ్వసించి తమ మాటపై స్థిరంగా ఉన్న వారిని అల్లాహ్ ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ స్థిరపరుస్తాడు. మరియు అల్లాహ్ దుర్మార్గులను మార్గభ్రష్టులుగా చేస్తాడు. మరియు అల్లాహ్ తానుకోరినది చేస్తాడు. (7/8)

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ بَدَّلُوا نِعْمَتَ اللَّهِ كُفْرًا وَأَحَلُّوا قَوْمَهُمْ دَارَ الْبَوَارِ ﴿٢٨﴾

28. * ఏమీ? నీవు చూడలేదా (ఎరుగవా)? అల్లాహ్ అనుగ్రహాలను సత్యతిరస్కారంగా మార్చిన వారిని మరియు తమ జాతి వారిని వినాశ గృహంలోకి త్రోసినవారిని -

جَهَنَّمَ يَصْلَوْنَهَا ۖ وَبِئْسَ الْقَرَارُ ﴿٢٩﴾

29. (అంటే) నరకం! వారంతా అందులో ప్రవేశిస్తారు. మరియు అది ఎంత దుర్భరమైన నివాసము.

وَجَعَلُوا لِلَّهِ أَندَادًا لِّيُضِلُّوا عَن سَبِيلِهِ ۗ قُلْ تَمَتَّعُوا فَإِنَّ مَصِيرَكُمْ إِلَى النَّارِ ﴿٣٠﴾

30. మరియు (ప్రజలను) ఆయన మార్గం నుండి తప్పించటానికి వారు అల్లాహ్‌కు సమాను(అందాదు)లను కల్పించారు. వారితో అను: "మీరు (తాత్కాలికంగా) సుఖ సంతోషాలను అనుభవించండి. ఎందుకంటే! నిశ్చయంగా, మీ గమ్యస్థానం నరకాగ్నియే!"

قُل لِّعِبَادِيَ الَّذِينَ آمَنُوا يُقِيمُوا الصَّلَاةَ وَيُنفِقُوا مِمَّا رَزَقْنَاهُمْ سِرًّا وَعَلَانِيَةً مِّن قَبْلِ أَن يَأْتِيَ يَوْمٌ لَّا بَيْعٌ فِيهِ وَلَا خِلَالٌ ﴿٣١﴾

31. నా దాసులలో విశ్వసించిన వారితో నమా'జ్ స్థాపించమని మరియు మేము వారికిచ్చిన ఉపాధి నుండి రహస్యంగానో, బహిరంగంగానో - బేరం జరుగటం గానీ, మిత్రుల సహాయం పొందటం గానీ సాధ్యం కాని దినం రాకపూర్వమే - ఖర్చుపెట్టమని చెప్పు.[2]

---

1. చూడండి, 39:29.

2. ఈ విధమైన ఆయత్‌లకొరకు చూడండి, 3:91,5:36,10:54,13:18, 39:47, 70:11-15.

www.Quranpdf.blogspot.in

اَللّٰهُ الَّذِىۡ خَلَقَ السَّمٰوٰتِ وَالۡاَرۡضَ وَاَنۡزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَاَخۡرَجَ بِهٖ مِنَ الثَّمَرٰتِ رِزۡقًا لَّـكُمۡ‌ۚ وَسَخَّرَ لَـكُمُ الۡـفُلۡكَ لِتَجۡرِىَ فِى الۡبَحۡرِ بِاَمۡرِهٖ‌ۚ وَسَخَّرَ لَـكُمُ الۡاَنۡهٰرَ‌ ۝٣٢

32. అల్లాహ్! ఆయనే, భూమ్యాకాశాలను సృష్టించాడు. మరియు ఆకాశంనుండి నీటిని కురిపించి, దానినుండి మీకొరకు ఆహారంగా ఫలాలను పుట్టించాడు. మరియు తన ఆజ్ఞతో, ఓడలను మీకు ఉపయుక్తంగా చేసి సముద్రంలో నడిపించాడు. మరియు నదులను కూడా మీకు ఉపయుక్తంగా చేశాడు.

وَسَخَّرَ لَـكُمُ الشَّمۡسَ وَالۡقَمَرَ دَآٮِٕبَيۡنِ‌ۚ وَسَخَّرَ لَـكُمُ الَّيۡلَ وَالنَّهَارَ‌ ۝٣٣

33. మరియు ఎడతెగకుండా, నిరంతరం పయనించే, సూర్యచంద్రులను మీకు ఉపయుక్తంగా, చేశాడు. మరియు రాత్రింబవళ్ళను కూడా మీకు ఉపయుక్తంగా ఉండేటట్లు చేశాడు.[1]

وَاٰتٰٮكُمۡ مِّنۡ كُلِّ مَا سَاَ لۡـتُمُوۡهُ‌ ؕ وَاِنۡ تَعُدُّوۡا نِعۡمَتَ اللّٰهِ لَا تُحۡصُوۡهَا ؕ اِنَّ الۡاِنۡسَانَ لَـظَلُوۡمٌ كَفَّارٌ ۝٣٤

34. మరియు మీరు అడిగినదంతా మీకు ఇచ్చాడు. మీరు అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించదలచినా లెక్కించజాలరు. నిశ్చయంగా మానవుడు దుర్మార్గుడు, కృతఘ్నుడు.

وَاِذۡ قَالَ اِبۡرٰهِيۡمُ رَبِّ اجۡعَلۡ هٰذَا الۡبَلَدَ اٰمِنًا وَّاجۡنُبۡنِىۡ وَبَنِىَّ اَنۡ نَّـعۡبُدَ الۡاَصۡنَامَ ؕ‏ ۝٣٥

35. మరియు ఇబ్రాహీమ్ ఇలా ప్రార్థించిన విషయం (జ్ఞాపకం చేసుకోండి)[2]: "ఓ నా ప్రభూ! ఈ నగరాన్ని (మక్కాను) శాంతి నిలయంగా ఉంచు! మరియు నన్నూ నా సంతానాన్నీ విగ్రహారాధన నుండి తప్పించు!

رَبِّ اِنَّهُنَّ اَضۡلَلۡنَ كَثِيۡرًا مِّنَ النَّاسِ‌ۚ فَمَنۡ تَبِعَنِىۡ فَاِنَّهٗ مِنِّىۡ‌ۚ وَمَنۡ عَصَانِىۡ فَاِنَّكَ غَفُوۡرٌ رَّحِيۡمٌ‏ ۝٣٦

36. "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, అవి అనేక మానవులను మార్గభ్రష్టులుగా చేశాయి. ఇక నా విధానాన్ని అనుసరించేవాడు, నిశ్చయంగా, నా వాడు. మరియు ఎవడైనా నా విధానాన్ని ఉల్లంఘిస్తే! నిశ్చయంగా, నీవు క్షమాశీలుడవు, అపార కరుణాప్రదాతవు.

رَبَّنَاۤ اِنِّىۡۤ اَسۡكَنۡتُ مِنۡ ذُرِّيَّتِىۡ بِوَادٍ غَيۡرِ

37. "ఓ మా ప్రభూ! వాస్తవానికి నేను నా

---

1. రాత్రింబవళ్ళను గురించి చూడండి, 10:67, 27:86 మరియు 40:61.

2. ఆయత్‌లు 35-41 ఈ సూరహ్ పేరును సూచిస్తున్నాయి. మరియు ఇబ్రాహీం ('అ.స.) ప్రార్థనను జ్ఞాపకం చేయిస్తున్నాయి.

www.Quranpdf.blogspot.in

ذِيْ زَرْعٍ عِنْدَ بَيْتِكَ الْمُحَرَّمِ ۙ رَبَّنَا لِيُقِيْمُوا الصَّلٰوةَ فَاجْعَلْ اَفْئِدَةً مِّنَ النَّاسِ تَهْوِيْٓ اِلَيْهِمْ وَارْزُقْهُمْ مِّنَ الثَّمَرٰتِ لَعَلَّهُمْ يَشْكُرُوْنَ ۝٣٧

సంతానంలో కొందరిని నీ పవిత్రగృహం (క'అబహ్) దగ్గర పైరుపండని, ఎండిపోయిన కొండలోయలో నివసింపజేశాను.[1] ఓ మా ప్రభూ! వారిని ఇక్కడ నమా'జ్ స్థాపించటానికి ఉంచాను. కనుక నీవు ప్రజల హృదయాలను, వారివైపుకు ఆకర్షింపజేయి మరియు వారు కృతజ్ఞులై ఉండటానికి వారికి జీవనోపాధిగా ఫలాలను సమకూర్చు.

رَبَّنَآ اِنَّكَ تَعْلَمُ مَا نُخْفِيْ وَمَا نُعْلِنُ ۗ وَمَا يَخْفٰى عَلَى اللّٰهِ مِنْ شَيْءٍ فِي الْاَرْضِ وَلَا فِي السَّمَآءِ ۝٣٨

38. ''ఓ మా ప్రభూ! నిశ్చయంగా, మేము దాచేదంతా మరియు వ్యక్తపరచేదంతా నీకు తెలుసు. మరియు భూమిలోగానీ, ఆకాశంలో గానీ అల్లాహ్‌నుండి దాగిఉన్నది ఏదీలేదు.

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ وَهَبَ لِيْ عَلَى الْكِبَرِ اِسْمٰعِيْلَ وَاِسْحٰقَ ۚ اِنَّ رَبِّيْ لَسَمِيْعُ الدُّعَآءِ ۝٣٩

39. ''సర్వస్తోత్రాలకు అర్హుడైన అల్లాహ్ నాకు వృద్ధాప్యంలో కూడా ఇస్మా'యీల్ మరియు ఇస్'హాఖ్‌లను ప్రసాదించాడు. నిశ్చయంగా, నా ప్రభువు ప్రార్థనలను వినేవాడు.

رَبِّ اجْعَلْنِيْ مُقِيْمَ الصَّلٰوةِ وَمِنْ ذُرِّيَّتِيْ ۖ رَبَّنَا وَتَقَبَّلْ دُعَآءِ ۝٤٠

40. ''ఓ నా ప్రభూ! నన్ను మరియు నా సంతతి వారిని నమా'జ్ స్థాపించే వారిగా చేయి.[2] ఓ మా ప్రభూ! నా ప్రార్థనను స్వీకరించు.

رَبَّنَا اغْفِرْ لِيْ وَلِوَالِدَيَّ وَلِلْمُؤْمِنِيْنَ يَوْمَ يَقُوْمُ الْحِسَابُ ۝٤١

41. ''ఓ మా ప్రభూ! నన్నూ నా తల్లిదండ్రులను మరియు సమస్త విశ్వాసులను లెక్కల పరిష్కారంరోజు క్షమించు.''

وَلَا تَحْسَبَنَّ اللّٰهَ غَافِلًا عَمَّا يَعْمَلُ الظّٰلِمُوْنَ ۗ اِنَّمَا يُؤَخِّرُهُمْ لِيَوْمٍ تَشْخَصُ فِيْهِ الْاَبْصَارُ ۝٤٢

42. మరియు ఈ దుర్మార్గుల చేష్టల నుండి అల్లాహ్ నిర్లక్ష్యంగా ఉన్నాడని నీవు భావించకు.[3] నిశ్చయంగా, ఆయన వారిని - వారి కళ్ళు, రెప్పవేయకుండా ఉండిపోయే - ఆ

---

1. ఇస్మా'యీల్ ('అ.స.), అతని తల్లి హాజర్ ('అ.స.)లు మరియు వారి సంతతివారు.

2. ఇస్'హాఖ్ ('అ.స.) సంతతి వారిలో నుండి ఇస్రాయీ'ల్ సంతతి (బనీ-ఇస్రాయీ'ల్) వారు వచ్చారు. మరియు ఇస్మా'యీల్ ('అ.స.) సంతతి వారిలో నుండి ఖురైషులు వచ్చారు. వారందరిలో కూడా అల్లాహ్ (సు.తా.)కు అవిధేయులైన వారుండిరి.

3. దుర్మార్గులంటే ఇక్కడ అల్లాహుతా'ఆలాకు సాటి కల్పించిన వారు.

www.Quranpdf.blogspot.in

రోజువరకు వ్యవధినిస్తున్నాడు.

مُهْطِعِينَ مُقْنِعِي رُءُوسِهِمْ لَا يَرْتَدُّ
إِلَيْهِمْ طَرْفُهُمْ وَأَفْئِدَتُهُمْ هَوَاءٌ ﴿٤٣﴾

43. (ఆ రోజు) వారు తలలు పైకెత్తి, పరిగెత్తుతూ ఉంటారు, పైచూపులు పైనే నిలిచి ఉంటాయి. మరియు వారు శూన్యహృదయులై ఉంటారు.

وَأَنذِرِ النَّاسَ يَوْمَ يَأْتِيهِمُ الْعَذَابُ فَيَقُولُ
الَّذِينَ ظَلَمُوا رَبَّنَا أَخِّرْنَا إِلَىٰ أَجَلٍ قَرِيبٍ
نُّجِبْ دَعْوَتَكَ وَنَتَّبِعِ الرُّسُلَ أَوَلَمْ تَكُونُوا
أَقْسَمْتُم مِّن قَبْلُ مَا لَكُم مِّن زَوَالٍ ﴿٤٤﴾

44. మరియు (ఓ ము'హమ్మద్!) శిక్షపడే ఆ రోజు గురించి ప్రజలను నీవు హెచ్చరించు. ఆ రోజు దుర్మార్గం చేసిన వారు అంటారు: "ఓ మా ప్రభూ! నీ సందేశాన్ని స్వీకరించటానికి, ప్రవక్తలను అనుసరించటానికి, మాకు మరి కొంత వ్యవధి నివ్వు!"[1] (వారికి ఇలాంటి సమాధాన మివ్వబడుతుంది): "ఏమీ? ఇంతకు ముందు 'మాకు వినాశం లేదు.' అని ప్రమాణం చేసి చెప్పినవారు మీరే కాదా?

وَسَكَنتُمْ فِي مَسَاكِنِ الَّذِينَ ظَلَمُوا أَنفُسَهُمْ وَتَبَيَّنَ
لَكُمْ كَيْفَ فَعَلْنَا بِهِمْ وَضَرَبْنَا لَكُمُ الْأَمْثَالَ ﴿٤٥﴾

45. "మరియు తమకు తాము అన్యాయం చేసుకున్న వారి స్థలాలలో మీరు నివసించారు. మరియు వారితో ఎలా వ్యవహరించామో మీకు బాగా తెలుసు. మరియు మేము మీకు ఎన్నో ఉపమానాలు కూడా ఇచ్చాము."

وَقَدْ مَكَرُوا مَكْرَهُمْ وَعِندَ اللَّهِ مَكْرُهُمْ وَإِن كَانَ
مَكْرُهُمْ لِتَزُولَ مِنْهُ الْجِبَالُ ﴿٤٦﴾

46. మరియు వాస్తవానికి వారు తమ కుట్ర పన్నారు మరియు వారి కుట్ర అల్లాహ్‌కు బాగా తెలుసు. కాని వారి కుట్ర కొండలను తమ చోటునుండి కదిలింపగలిగేది కాదు.[2]

فَلَا تَحْسَبَنَّ اللَّهَ مُخْلِفَ وَعْدِهِ رُسُلَهُ إِنَّ اللَّهَ عَزِيزٌ
ذُو انتِقَامٍ ﴿٤٧﴾

47. కనుక అల్లాహ్ తన ప్రవక్తలకు చేసిన వాగ్దానాన్ని భంగపరుస్తాడని భావించకు. నిశ్చయంగా, అల్లాహ్! సర్వశక్తిమంతుడు, ప్రతీకారం తీర్చుకోగలవాడు.

---

1. చూడండి, 6:27.

2. చూడండి, 19:90-91. పై తాత్పర్యం ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మా.)గారిది. కొందరు వ్యాఖ్యాతలు ఈ విధంగా కూడా బోధించారు: 'ముష్రిక్ ఖురైషులు దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)ను చంపటానికి పన్నాగాలు పన్నారు. కాని వారు తమ పన్నాగాలలో నెగ్గలేకపోయారు, విఫలులయ్యారు.'

www.Quranpdf.blogspot.in

يَوۡمَ تُبَدَّلُ الۡاَرۡضُ غَيۡرَ الۡاَرۡضِ وَالسَّمٰوٰتُ وَبَرَزُوۡا لِلّٰهِ الۡوَاحِدِ الۡقَهَّارِ ﴿٤٨﴾

48. ఈ భూమి మరొక భూమిగా మరియు ఆకాశాలు (వేరే ఆకాశాలుగా) మారే రోజు;[1] ఆ అద్వితీయుడు, ప్రబలుడు అయిన అల్లాహ్ ముందు అందరూ హాజరుచేయబడతారు.

وَتَرَى الۡمُجۡرِمِيۡنَ يَوۡمَئِذٍ مُّقَرَّنِيۡنَ فِى الۡاَصۡفَادِ‌ۚ ﴿٤٩﴾

49. మరియు ఆ రోజు అపరాధులను సంకెళ్ళలో, కూడబెట్టి, బంధించి ఉంచటాన్ని నీవు చూస్తావు.

سَرَابِيۡلُهُمۡ مِّنۡ قَطِرَانٍ وَّتَغۡشٰى وُجُوۡهَهُمُ النَّارُ ۙ ﴿٥٠﴾

50. వారి వస్త్రాలు 'తారు' (నల్లని జిడ్డు ద్రవం)తో చేయబడిఉంటాయి మరియు అగ్ని జ్వాలలు వారి ముఖాలను క్రమ్ముకొని ఉంటాయి;

لِيَجۡزِىَ اللّٰهُ كُلَّ نَفۡسٍ مَّا كَسَبَتۡ‌ؕ اِنَّ اللّٰهَ سَرِيۡعُ الۡحِسَابِ ﴿٥١﴾

51. అల్లాహ్ ప్రతిప్రాణికి దాని కర్మల ప్రతిఫలం ఇవ్వటానికి. నిశ్చయంగా, అల్లాహ్ లెక్కతీసుకోవటంలో అతిశీఘ్రుడు.

هٰذَا بَلٰغٌ لِّلنَّاسِ وَلِيُنۡذَرُوۡا بِهٖ وَلِيَعۡلَمُوۡۤا اَنَّمَا هُوَ اِلٰـهٌ وَّاحِدٌ وَّلِيَذَّكَّرَ اُولُوا الۡاَلۡبَابِ ﴿٥٢﴾

52. ఇది (ఈ ఖుర్ఆన్) మానవులకు ఒక సందేశం. వారు దీనితో హెచ్చరించబడటానికి మరియు నిశ్చయంగా, ఆయన (అల్లాహ్) ఒక్కడే ఆరాధ్య దైవమని వారు తెలుసుకోవడానికి మరియు బుద్ధిమంతులు గ్రహించడానికి ఇది పంపబడింది.

---

1. చూడండి, 20:105-107.

www.Quranpdf.blogspot.in

15. సూరహ్ అల్-'హిజ్ర్

سُوْرَةُ الْحِجْرِ

ఇది, సూరహ్ యూసుఫ్ (12) తరువాత అవతరింపజేయబడిందని సుయూతిగారు అభిప్రాయపడ్డారు. "నిశ్చయంగా, మేమే ఈ జ్ఞాపిక(ఖుర్ఆన్)ను అవతరింపజేశాము మరియు నిశ్చయంగా మేమే దీనిని కాపాడేవారము." (9వ ఆయత్). దీనిపేరు **80**వ **ఆయత్** నుండి తీసుకొనబడింది. ఇందులో **99 ఆయతులు** ఉన్నాయి. అల్-'హిజ్ర్ (Rocky Tract), **గుట్టల ప్రాంతం.** ఇది ఒక ప్రాంతం పేరు. స'మూద్ జాతివారు ఇక్కడ నివసించారు. ఇది మక్కా-సిరియా మార్గంలో ఉంది. అక్కడ చాలా గుట్టలున్నాయి. ఇది చివరి 6 మక్కా సూరాహ్‌ల(10-15) సమూహంలో చివరిది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. (*) అలిఫ్-లామ్-రా. ఇవి దివ్యగ్రంథ ఆయత్‌లు మరియు (ఇది) ఒక స్పష్టమైన ఖుర్ఆన్.[1]

الٓرٰ ۚ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ وَقُرْاٰنٍ مُّبِيْنٍ ①

2. సత్యతిరస్కారులు: "మేము అల్లాహ్‌కు విధేయు (ముస్లిము)లమైతే ఎంత బాగుండేది!" అని (పునరుత్థాన దినమున), పలుమార్లు కోరుకుంటారు.

رُبَمَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا لَوْ كَانُوْا مُسْلِمِيْنَ ②

3. వారిని తింటూ (త్రాగుతూ) సుఖ సంతోషాలను అనుభవిస్తూ, (వృథా) ఆశలలో ఉండటానికి విడిచిపెట్టు. తరువాత వారు (సత్యాన్ని) తెలుసుకుంటారు.

ذَرْهُمْ يَاْكُلُوْا وَيَتَمَتَّعُوْا وَيُلْهِهِمُ الْاَمَلُ فَسَوْفَ يَعْلَمُوْنَ ③

4. మరియు (దాని వ్యవధి) నిర్ణయించి వ్రాయబడి ఉండనిదే, మేము ఏ నగరాన్నీ కూడా నాశనం చేయలేదు.[2]

وَمَآ اَهْلَكْنَا مِنْ قَرْيَةٍ اِلَّا وَلَهَا كِتَابٌ مَّعْلُوْمٌ ④

5. ఏ సమాజం కూడా తన నిర్ణీత గడువుకు, ముందు గానీ మరియు వెనక గానీ కాజాలదు.[3]

مَا تَسْبِقُ مِنْ اُمَّةٍ اَجَلَهَا وَمَا يَسْتَاْخِرُوْنَ ⑤

---

1. చూడండి, 5:15.

2. ఇంకా చూడండి, 26:208 మరియు 6:131.

3. చూడండి, 7:34. ఏ నగరం కూడా దాని సత్యతిరస్కారం మరియు అత్యాచారాలకు వెంటనే

www.Quranpdf.blogspot.in

وَقَالُوا يَا أَيُّهَا الَّذِي نُزِّلَ عَلَيْهِ الذِّكْرُ إِنَّكَ لَمَجْنُونٌ ⑥

6. మరియు (సత్యతిరస్కారులు) అంటారు: "ఓ హితబోధ (ఖుర్ఆన్) అవతరింప జేయబడిన వాడా (ము'హమ్మద్)! నిశ్చయంగా నీవు పిచ్చివాడవు.

لَوْ مَا تَأْتِينَا بِالْمَلَائِكَةِ إِنْ كُنْتَ مِنَ الصَّادِقِينَ ⑦

7. "నీవు సత్యవంతుడవే అయితే, మా వద్దకు దేవదూతలను ఎందుకు తీసుకొని రావు?"

مَا نُنَزِّلُ الْمَلَائِكَةَ إِلَّا بِالْحَقِّ وَمَا كَانُوا إِذًا مُنْظَرِينَ ⑧

8. మేము దేవదూతలను, సత్యంతో తప్ప పంపము మరియు వారు వచ్చినప్పుడు వీరికి ఏ మాత్రం వ్యవధి ఇవ్వబడదు.[1]

إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ⑨

9. నిశ్చయంగా, మేమే ఈ జ్ఞాపిక (ఖుర్ఆన్)ను అవతరింపజేశాము మరియు నిశ్చయంగా మేమే దీనిని కాపాడేవారము.[2]

وَلَقَدْ أَرْسَلْنَا مِنْ قَبْلِكَ فِي شِيَعِ الْأَوَّلِينَ ⑩

10. మరియు (ఓ ము'హమ్మద్!) వాస్తవానికి మేము, నీకు పూర్వం గతించిన తెగల వారి వద్దకు కూడా (ప్రవక్తలను) పంపాము.

وَمَا يَأْتِيهِمْ مِنْ رَسُولٍ إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ⑪

11. మరియు వారి వద్దకు వచ్చిన ఏ ప్రవక్తను కూడా, వారు పరిహసించకుండా ఉండలేదు.[3]

كَذَٰلِكَ نَسْلُكُهُ فِي قُلُوبِ الْمُجْرِمِينَ ⑫

12. ఈ విధంగా మేము దీనిని (సత్య తిరస్కారాన్ని) అపరాధుల హృదయాలలో ప్రవేశపెడ్తున్నాము.

لَا يُؤْمِنُونَ بِهِ وَقَدْ خَلَتْ سُنَّةُ الْأَوَّلِينَ ⑬

13. వారు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) విశ్వసించడం లేదు. మరియు వాస్తవానికి

నాశనం చేయబడదు. దానికి ఒక వ్యవధి, నియమితకాలం అల్లాహుతా'ఆలా తరఫు నుండి ఇవ్వబడుతోంది. ఇక ఆ నియమితకాలం వచ్చిన తరువాత వారు దాని నుండి వెనుకా ముందు కాలేరు అంటే ఒక్కక్షణం కూడా వ్యవధి పొందలేరు.

1. చూడండి, 6:8-9.

2. 1400 సంవత్సరాలలో ఒక అక్షరంలో కూడా మార్పులేకుండా భద్రపరచబడిన దివ్యగ్రంథం కేవలం ఈ ఖుర్ఆన్ మాత్రమే. ఎందుకంటే అల్లాహుతా'ఆలా: "*నిశ్చయంగా, మేమే ఈ జ్ఞాపిక(ఖుర్ఆన్)ను అవతరింపజేశాము మరియు నిశ్చయంగా మేమే దీనిని కాపాడేవారము.*" అని అన్నాడు. ఇంకా చూడండి, 2:23 మరియు 85:22.

3. చూడండి, 6:10.

www.Quranpdf.blogspot.in

(సత్యతిరస్కారులైన) వారి పూర్వీకుల విధానం కూడా ఇలాగే ఉండేది.

وَلَوْ فَتَحْنَا عَلَيْهِم بَابًا مِّنَ السَّمَاءِ فَظَلُّوا فِيهِ
يَعْرُجُونَ ﴿١٤﴾

14. మరియు ఒకవేళ మేము వారి కొరకు ఆకాశపు ఒక ద్వారాన్ని తెరిచినా, వారు దానిపైకి ఎక్కుతూ పోతూ!

لَقَالُوا إِنَّمَا سُكِّرَتْ أَبْصَارُنَا بَلْ نَحْنُ قَوْمٌ
مَّسْحُورُونَ ﴿١٥﴾

15. ఇలా అనే వారు: "నిశ్చయంగా, మా చూపులు భ్రమింపజేయబడ్డాయి. అలాకాదు, మాపై మంత్రజాలం చేయబడింది."[1]

وَلَقَدْ جَعَلْنَا فِي السَّمَاءِ بُرُوجًا وَزَيَّنَّاهَا لِلنَّاظِرِينَ ﴿١٦﴾

16. మరియు వాస్తవానికి, మేము ఆకాశంలో తారాగణాన్ని (నక్షత్రరాశులను) సృష్టించి, దానిని చూపరులకు అలంకార మైనదిగా చేశాము.

وَحَفِظْنَاهَا مِن كُلِّ شَيْطَانٍ رَّجِيمٍ ﴿١٧﴾

17. మరియు శపించ (బహిష్కరించ)బడిన ప్రతి షై'తానునుండి దానిని (ఆకాశాన్ని) సురక్షితంగా ఉంచాము.[2]

إِلَّا مَنِ اسْتَرَقَ السَّمْعَ فَأَتْبَعَهُ شِهَابٌ مُّبِينٌ ﴿١٨﴾

18. కాని, ఎవడైనా (ఏ షై'తానైనా) దొంగచాటుగా వినటానికి ప్రయత్నిస్తే, స్పష్టమైన కొరవి (అగ్నిజ్వాల) అతనిని వెంబడిస్తుంది.[3]

وَالْأَرْضَ مَدَدْنَاهَا وَأَلْقَيْنَا فِيهَا رَوَاسِيَ
وَأَنبَتْنَا فِيهَا مِن كُلِّ شَيْءٍ مَّوْزُونٍ ﴿١٩﴾

19. మరియు మేము భూమిని వ్యాపింపజేశాము మరియు దానిలో స్థిరమైన పర్వతాలను నాటాము మరియు దానిలో ప్రతి వస్తువును తగిన పరిమాణంలో ఉత్పత్తిచేశాము.

وَجَعَلْنَا لَكُمْ فِيهَا مَعَايِشَ وَمَن لَّسْتُمْ لَهُ
بِرَازِقِينَ ﴿٢٠﴾

20. మరియు అందులో మీకూ - మరియు మీరు పోషించని - వాటి (జీవరాసుల) కొరకూ, మేము జీవనోపాధిని కల్పించాము.[4]

وَإِن مِّن شَيْءٍ إِلَّا عِندَنَا خَزَائِنُهُ وَمَا نُنَزِّلُهُ

21. మరియు మా దగ్గర పుష్కలంగా నిలువలేని వస్తువు అంటూ ఏదీలేదు మరియు

---

1. చూడండి, 6:7 మరియు 10:2
2. చూడండి, 2:14 మరియు 37:7.
3. చూడండి, 37:10.
4. చూడండి, 11:6.

www.Quranpdf.blogspot.in

إِلَّا بِقَدَرٍ مَّعْلُومٍ ۝٢١

దానిని మేము ఒకనిర్ణీత పరిమాణంలో మాత్రమే పంపుతూ ఉంటాము.

وَأَرْسَلْنَا الرِّيَاحَ لَوَاقِحَ فَأَنزَلْنَا مِنَ السَّمَاءِ مَاءً فَأَسْقَيْنَاكُمُوهُ وَمَا أَنتُمْ لَهُ بِخَازِنِينَ ۝٢٢

22. మరియు మేము (వృక్షకోటిని) ఫలవంతం చేయటానికి గాలులను పంపుతాము! తరువాత మేము ఆకాశంనుండి నీటిని కురిపించి, దానిని మీకు త్రాగటానికి సమకూర్చుతాము మరియు దాని కోశాధికారులు మీరు మాత్రం కారు!

وَإِنَّا لَنَحْنُ نُحْيِي وَنُمِيتُ وَنَحْنُ الْوَارِثُونَ ۝٢٣

23. మరియు నిశ్చయంగా, మేమే జీవన్మరణాలను ఇచ్చేవారము; మరియు చివరకు మేమే వారసులుగా మిగిలేవారము.[1]

وَلَقَدْ عَلِمْنَا الْمُسْتَقْدِمِينَ مِنكُمْ وَلَقَدْ عَلِمْنَا الْمُسْتَأْخِرِينَ ۝٢٤

24. మరియు వాస్తవానికి, మీకు ముందు గడిచిపోయిన వారిని గురించి మాకు తెలుసు మరియు వాస్తవంగా మీ తరువాత వచ్చే వారిని గురించి కూడా మాకు బాగా తెలుసు.[2]

وَإِنَّ رَبَّكَ هُوَ يَحْشُرُهُمْ إِنَّهُ حَكِيمٌ عَلِيمٌ ۝٢٥

25. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు, ఆయనే! వారందరినీ సమావేశపరుస్తాడు. నిశ్చయంగా, ఆయన మహా వివేకవంతుడు, సర్వజ్ఞుడు.

وَلَقَدْ خَلَقْنَا الْإِنسَانَ مِن صَلْصَالٍ مِّنْ حَمَإٍ مَّسْنُونٍ ۝٢٦

26. మరియు వాస్తవంగా మేము మానవుణ్ణి మ్రోగే (ధ్వనిచేసే) మట్టి, రూపాంతరం చెందిన జిగట బురద (బంకమట్టి)తో సృష్టించాము.[3]

---

1. చూడండి, 3:180 మరియు 57:10.

2. 'ఎవరైతే ముందుగా (మావద్దకు) వస్తారో మరియు ఎవరు వెనుక ఉండిపోతారో...తెలుసు.' ఈ రెండురకాల వ్యాఖ్యానాలు కూడా సరైనవే అని వ్యాఖ్యాతలు అంగీకరించారు.
మరొక వ్యాఖ్యానం: 'మరియు వాస్తవానికి, మీలో ముందుకు సాగిపోయే వారెవరో మాకు తెలుసు మరియు వాస్తవానికి, వెనుకంజ వేసేవారెవరో కూడా మాకు తెలుసు.' అని కూడా ఇవ్వబడింది.

3. మానవుడు మట్టితో సృష్టించబడ్డాడు. వేర్వేరు చోట్లలో ఆ మట్టి స్థితిని బట్టి వేర్వేరు పేర్లు ఇవ్వబడ్డాయి. 1) సాధారణంగా ఎండిపోయిన (తడి లేని) మట్టిని తురాబ్ - దుమ్ము అని, 2) దానిని నీళ్ళువేసి కలిపితే 'తీన్ - మట్టి అని, 3) అది చాలా నీళ్ళతో కలిపి వాసన వచ్చే బురదగా ఉంటే, 'హమఇన్ మస్నూన్ - జిగట బురద అని, 4) అది ఎండిపోయి శబ్దం చేస్తే,-'స'ల్సాల్ - అని, 5) దానిని కాల్చితే, ఫ'ఖ్ఖార్ - పెంకు, అని పేర్లు ఇవ్వబడ్డాయి. (చూడండి, 55:14).

www.Quranpdf.blogspot.in

27. మరియు దీనికి పూర్వం మేము జిన్నాతులను (పొగలేని) మండే అగ్ని జ్వాలతో సృష్టించాము.[1]

وَالْجَانَّ خَلَقْنَاهُ مِن قَبْلُ مِن نَّارِ السَّمُومِ ﴿٢٧﴾

28. మరియు నీ ప్రభువు దేవదూతలతో ఇలా అన్న విషయం (జ్ఞాపకం చేసుకో!): "నిశ్చయంగా నేను మ్రోగే మట్టి, రూపాంతరం చెందిన జిగట బురదతో మానవుణ్ణి సృష్టించబోతున్నాను.

وَإِذْ قَالَ رَبُّكَ لِلْمَلَائِكَةِ إِنِّي خَالِقٌ بَشَرًا مِّن صَلْصَالٍ مِّنْ حَمَإٍ مَّسْنُونٍ ﴿٢٨﴾

29. "ఇక నేను అతనికి పూర్తిగా ఆకారమిచ్చి (రూపమిచ్చి), అతని (ఆదమ్)లో నా తరఫు నుండి ప్రాణం (రూ'హ్) ఊదిన తరువాత, మీరంతా అతని ముందు సాష్టాంగం (సజ్దా) చేయాలి."[2]

فَإِذَا سَوَّيْتُهُ وَنَفَخْتُ فِيهِ مِن رُّوحِي فَقَعُوا لَهُ سَاجِدِينَ ﴿٢٩﴾

30. అప్పుడు దేవదూతలు, అందరూ కలిసి సాష్టాంగం (సజ్దా) చేశారు -

فَسَجَدَ الْمَلَائِكَةُ كُلُّهُمْ أَجْمَعُونَ ﴿٣٠﴾

31. ఒక్క ఇబ్లీస్ తప్ప! అతడు సాష్టాంగం (సజ్దా) చేసేవారిలో చేరనని మొండికేశాడు.[3]

إِلَّا إِبْلِيسَ أَبَىٰ أَن يَكُونَ مَعَ السَّاجِدِينَ ﴿٣١﴾

32. (అల్లాహ్) ఇలా ప్రశ్నించాడు: "ఓ ఇబ్లీస్! నీకేమయింది, నీవు సాష్టాంగం (సజ్దా)

قَالَ يَا إِبْلِيسُ مَا لَكَ أَلَّا تَكُونَ مَعَ السَّاجِدِينَ ﴿٣٢﴾

---

1. అల్-జిన్ను, జిన్నతున్ (బ.వ.): అంటే మానవుల కండ్లకు కనబడనిది అని అర్థము. అందుకే వారిని ఈ పేరుతో పిలుస్తారు. వారికి తెలివి ఉంది, మంచి చెడుల విచక్షణా శక్తి ఉంది. పొగలేని అగ్నిజ్వాలతో సృష్టించబడ్డారు. వారు తింటారు, త్రాగుతారు. వారి సంతతి పెరుగుతుంది. వారికి మరణం ఉంది. వారి కర్మలను బట్టి వారికి, మానవులవలే స్వర్గ నరకాల ప్రతిఫలాలు కూడా ఉన్నాయి. ('అబ్దుల్-మజీద్ దర్యాబాదీ, ర'హ్మ.) చూడండి, 55:15 మరియు 6:100.

2. ఈ సాష్టాంగం కేవలం అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను శిరసావహించటానికి చేయబడిన గౌరవ ప్రదమైన సాష్టాంగం. ఇది ఆరాధనార్థం చేసింది కాదు. ము'హమ్మద్ ('స'అస) షరీఅత్‌లో గౌరవార్థం కూడా ఎవ్వరికైనను సాష్టాంగం చేయటం ధర్మసమ్మతం కాదు. ఇంకా చూడండి, 2:30-34 మరియు 7:11-18.

3. 'మానవుడు మట్టితో సృష్టించబడ్డాడు, కాని నేనైతే అగ్నితో సృష్టించబడ్డాను, కాబట్టి నేను మానవుని కంటే ఉత్తముడను, నేనెందుకు అతనికి సజ్దా చేయాలి.' అని ఇబ్లీస్ అన్నాడు. దైవప్రవక్తలందరూ మట్టితోనే సృష్టించబడ్డ మానవులేనని ఖుర్ఆన్ విశదీకరించింది. దీనిని విశ్వసించక పోవడం మరియు మట్టితో సృష్టించబడ్డవారు అధములని భావించడం షై'తాన్‌ను అనుసరించడమే! ఇంకా చూడండి, 7:11.

www.Quranpdf.blogspot.in

చేసేవారిలో ఎందుకు చేరలేదు?"

قَالَ لَمْ أَكُن لِّأَسْجُدَ لِبَشَرٍ خَلَقْتَهُ مِن صَلْصَالٍ مِّنْ حَمَإٍ مَّسْنُونٍ ﴿٣٣﴾

33. (ఇబ్లీస్) ఇలా జవాబిచ్చాడు: "మ్రోగే మట్టి, రూపాంతరం చెందిన జిగట బురదతో నీవు సృష్టించిన మానవునికి నేను సాష్టాంగం (సజ్దా) చేసేవాడను కాను."

قَالَ فَاخْرُجْ مِنْهَا فَإِنَّكَ رَجِيمٌ ﴿٣٤﴾

34. (అల్లాహ్) అన్నాడు: "అయితే నీవు ఇక్కడినుండి వెళ్ళిపో! ఇక, నిశ్చయంగా, నీవు శపించ (బహిష్కరించ)బడ్డవాడవు!

وَإِنَّ عَلَيْكَ اللَّعْنَةَ إِلَىٰ يَوْمِ الدِّينِ ﴿٣٥﴾

35. "మరియు నిశ్చయంగా, తీర్పుదినము వరకు నీపై శాపం (బహిష్కారం) ఉంటుంది."

قَالَ رَبِّ فَأَنظِرْنِي إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿٣٦﴾

36. (ఇబ్లీస్) వేడుకున్నాడు: "ఓ నా ప్రభూ! పునరుత్థానదినం వరకు నాకు వ్యవధి నివ్వు!"

قَالَ فَإِنَّكَ مِنَ الْمُنظَرِينَ ﴿٣٧﴾

37. (అల్లాహ్) జవాబిచ్చాడు: "ఇక నిశ్చయంగా, నీవు వ్యవధి ఇవ్వబడిన వారిలోని వాడవు!

إِلَىٰ يَوْمِ الْوَقْتِ الْمَعْلُومِ ﴿٣٨﴾

38. "(నాకు మాత్రమే) తెలిసివున్న ఆ దినపు, ఆ సమయం వరకు!"

قَالَ رَبِّ بِمَا أَغْوَيْتَنِي لَأُزَيِّنَنَّ لَهُمْ فِي الْأَرْضِ وَلَأُغْوِيَنَّهُمْ أَجْمَعِينَ ﴿٣٩﴾

39. (ఇబ్లీస్) అన్నాడు: "ఓ నా ప్రభూ! నీవు నన్ను అపమార్గం పట్టించావు, కావున నేను వారికి, భూమిలో(వారి దుష్కర్మలన్నీ) మంచివిగా కనబడేటట్లు చేస్తాను మరియు నిశ్చయంగా, వారందరినీ అపమార్గంలో పడవేస్తాను.

إِلَّا عِبَادَكَ مِنْهُمُ الْمُخْلَصِينَ ﴿٤٠﴾

40. "వారిలో నీవు ఎన్నుకున్న (నీ ఆజ్ఞాను వర్తనులైన) నీ దాసులు తప్ప!"

قَالَ هَٰذَا صِرَاطٌ عَلَيَّ مُسْتَقِيمٌ ﴿٤١﴾

41. (అల్లాహ్) అన్నాడు: "ఇదే నా దగ్గరకు తెచ్చే ఋజుమార్గం.[1]

---

1. బహిష్కరించబడిన ఇబ్లీస్, అల్లాహుతా'ఆలా ఇచ్ఛనే నెరవేరుస్తున్నాడు. అల్లాహ్ (సు.తా.) మానవునికి మంచి చెడును అర్థంచేసుకునే జ్ఞానాన్ని ప్రసాదించి, ఎవడు చెడు (షై'తాన్ ప్రేరణ)లో పడిపోతాడో చూస్తాడు. ఈ విధంగా షై'తాన్ అల్లాహ్ (సు.తా.) ఇచ్ఛ నిర్వహణలో ఒక

www.Quranpdf.blogspot.in

إِنَّ عِبَادِي لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطَانٌ إِلَّا مَنِ اتَّبَعَكَ مِنَ الْغَاوِينَ ﴿٤٢﴾

42. "నిశ్చయంగా, నా దాసులపై నీ అధికారం సాగదు! కేవలం మార్గభ్రష్టులై నిన్ను అనుసరించే వారిమీద తప్ప![1]

وَإِنَّ جَهَنَّمَ لَمَوْعِدُهُمْ أَجْمَعِينَ ﴿٤٣﴾

43. "మరియు నిశ్చయంగా, వారందరి కొరకు వాగ్దానం చేయబడిన (నివాసం) నరకమే!

لَهَا سَبْعَةُ أَبْوَابٍ لِكُلِّ بَابٍ مِنْهُمْ جُزْءٌ مَقْسُومٌ ﴿٤٤﴾

44. "దానికి (నరకానికి) ఏడు ద్వారాలు ఉన్నాయి.[2] వాటిలో ఒక్కొక్క ద్వారానికి ఒక్కొక్క వర్గం వారు ప్రత్యేకించబడి ఉన్నారు.

إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿٤٥﴾

45. "నిశ్చయంగా, దైవభీతి గలవారు స్వర్గవనాలలో చెలమల మధ్య ఉంటారు.

ادْخُلُوهَا بِسَلَامٍ آمِنِينَ ﴿٤٦﴾

46. " (వారు): 'శాంతితో సురక్షితంగా ప్రవేశించండి!' అని ఆహ్వానించబడతారు.

وَنَزَعْنَا مَا فِي صُدُورِهِمْ مِنْ غِلٍّ إِخْوَانًا عَلَىٰ سُرُرٍ مُتَقَابِلِينَ ﴿٤٧﴾

47. "వారి హృదయాలలో మిగిలివున్న కాపట్యాన్ని (మాలిన్యాన్ని) మేము తొలగిస్తాము. వారు సోదరులవలే ఎదురెదురుగా పీఠాలపై కూర్చొని ఉంటారు.[3]

لَا يَمَسُّهُمْ فِيهَا نَصَبٌ وَمَا هُمْ مِنْهَا بِمُخْرَجِينَ ﴿٤٨﴾

48. "అక్కడ వారికి అలసట ఉండదు. మరియు అక్కడినుండి వారు ఎన్నడూ వెడలగొట్టబడరు." (1/8)

۞ نَبِّئْ عِبَادِي أَنِّي أَنَا الْغَفُورُ الرَّحِيمُ ﴿٤٩﴾

49. * నా దాసులకు ఇలా తెలియజెయ్యి: నిశ్చయంగా నేను, కేవలం నేనే! క్షమించే వాడను, కరుణించేవాడను.[4]

పాత్ర నిర్వహిస్తున్నాడు. కావున షై'తాన్ వలనుండి తప్పించుకునే వాడు ఋజుమార్గం మీద ఉండగలడు. ఇంకా చూడండి, 19:83 మరియు 7:24.

1. చూడండి, 14:22 మరియు 7:11-18.

2. నరకానికి ఏడు అంతస్తులు లేక శ్రేణులున్నాయి. 1) జహన్నమ్, 2) ల'జ్జా, 3) 'హు'తమ, 4) స'యీర్, 5) సఖర్, 6) జ'హీమ్, 7) హావియహ్. ఇది అన్నిటి కంటే క్రింది అంతస్తు, ఇందులో మునాఫిఖులు (కపటవిశ్వాసులు) ఉంటారు. (ఫ'త్హ అల్-ఖదీర్). చూడండి, 74:27 వ్యాఖ్యానం 2.

3. చూడండి, 56:15 మరియు 88:13.

4. చూడండి, 6:12 మరియు 6:54.

www.Quranpdf.blogspot.in

وَأَنَّ عَذَابِي هُوَ الْعَذَابُ الْأَلِيمُ ﴿٥٠﴾

50. మరియు నిశ్చయంగా, నా శిక్షయే అతి బాధాకరమైన శిక్ష!

وَنَبِّئْهُمْ عَنْ ضَيْفِ إِبْرَاهِيمَ ﴿٥١﴾

51. మరియు వారికి ఇబ్రాహీమ్ అతిథులను గురించి తెలుపు.[1]

إِذْ دَخَلُوا عَلَيْهِ فَقَالُوا سَلَامًا قَالَ إِنَّا مِنْكُمْ وَجِلُونَ ﴿٥٢﴾

52. వారు అతని వద్దకు వచ్చి: ‘‘నీకు శాంతి కలుగు గాక (సలాం)!’’ అని అన్నారు. అతను అన్నాడు: ‘‘నిశ్చయంగా, మాకు మీ వలన భయం కలుగుతున్నది.’’[2]

قَالُوا لَا تَوْجَلْ إِنَّا نُبَشِّرُكَ بِغُلَامٍ عَلِيمٍ ﴿٥٣﴾

53. వారు జవాబిచ్చారు: ‘‘నీవు భయపడకు! నిశ్చయంగా, మేము జ్ఞానవంతుడైన ఒక కుమారుని శుభవార్తను నీకు ఇస్తున్నాము.’’

قَالَ أَبَشَّرْتُمُونِي عَلَىٰ أَنْ مَسَّنِيَ الْكِبَرُ فَبِمَ تُبَشِّرُونَ ﴿٥٤﴾

54. (ఇబ్రాహీమ్) అన్నాడు: ‘‘మీరు ఈ ముసలితనంలో నాకు (కుమారుడు కలుగుననే) శుభవార్తను ఇస్తున్నారా? మీరు ఎలాంటి (అసాధ్యమైన) శుభవార్తను ఇస్తున్నారు?’’

قَالُوا بَشَّرْنَاكَ بِالْحَقِّ فَلَا تَكُنْ مِنَ الْقَانِطِينَ ﴿٥٥﴾

55. వారన్నారు: ‘‘మేము నీకు సత్యమైన శుభవార్తను ఇచ్చాము. కనుక నీవు నిరాశచెందకు.’’

قَالَ وَمَنْ يَقْنَطُ مِنْ رَحْمَةِ رَبِّهِ إِلَّا الضَّالُّونَ ﴿٥٦﴾

56. (ఇబ్రాహీమ్) అన్నాడు: ‘‘తన ప్రభువు కారుణ్యంపట్ల నిరాశచెందేవారు మార్గభ్రష్టులు తప్ప మరెవరు?’’

قَالَ فَمَا خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿٥٧﴾

57. (ఇంకా) ఇలా అన్నాడు: ‘‘ఓ దైవదూతలారా! మరి మీరు వచ్చిన కారణమేమిటి?’’

قَالُوا إِنَّا أُرْسِلْنَا إِلَىٰ قَوْمٍ مُجْرِمِينَ ﴿٥٨﴾

58. వారన్నారు: ‘‘వాస్తవానికి మేము

---

1. ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క వివరమైన గాథ కొరకు చూడండి, 11:69-76 దీనికి కొంత కాలం ముందే అవతరింపజేయబడిన సూరహ్.

2. వారి భయానికి కారణం కొరకు చూడండి, 11:70 దీని ద్వారా తెలిసేదేమిటంటే ఇబ్రాహీమ్ ('అ.స.) ఒక దైవప్రవక్త అయినా, వచ్చిన అతిథులు దైవదూతలని వారు చెప్పేంతవరకు తెలుసుకోలేక పోయారు. అంటే దైవప్రవక్తలకు అగోచరజ్ఞానం ఉండదు. అల్లాహ్ (సు.తా.) వారికి తెలిపినది మాత్రమే వారికి తెలుస్తుంది.

www.Quranpdf.blogspot.in

అపరాధులైన జాతివారి వైపునకు పంపబడ్డాము,[1]

59. "లూ'త్ ఇంటి వారు[2] తప్ప; నిశ్చయంగా వారందరినీ రక్షిస్తాము -

إِلَّآ ءَالَ لُوطٍ إِنَّا لَمُنَجُّوهُمْ أَجْمَعِينَ ﴿٥٩﴾

60. "అతని భార్య తప్ప! (ఆమెను గురించి అల్లాహ్ అన్నాడు): 'నిశ్చయంగా, ఆమె వెనుక ఉండిపోయేవారిలో చేరాలని మేము నిర్ణయించాము.' "[3]

إِلَّا ٱمْرَأَتَهُۥ قَدَّرْنَآ إِنَّهَا لَمِنَ ٱلْغَٰبِرِينَ ﴿٦٠﴾

61. తరువాత ఆ దేవదూతలు లూ'త్ ఇంటి వారి వద్దకు వచ్చినపుడు;

فَلَمَّا جَآءَ ءَالَ لُوطٍ ٱلْمُرْسَلُونَ ﴿٦١﴾

62. (లూ'త్) అన్నాడు: "నిశ్చయంగా, మీరు (నాకు) పరాయివారిగా కన్పిస్తున్నారు."[4]

قَالَ إِنَّكُمْ قَوْمٌ مُّنكَرُونَ ﴿٦٢﴾

63. వారన్నారు: "కాదు! వాస్తవానికి వారు (దుర్మార్గులు) దేనిని గురించిసందేహంలో పడి ఉన్నారో, దానిని (ఆ శిక్షను) తీసుకొని నీవద్దకు వచ్చాము.[5]

قَالُوا۟ بَلْ جِئْنَٰكَ بِمَا كَانُوا۟ فِيهِ يَمْتَرُونَ ﴿٦٣﴾

64. "మరియు మేము నీవద్దకు సత్యాన్ని తెచ్చాము. మరియు మేము నిశ్చయంగా, సత్యం పలుకుతున్నాము.

وَأَتَيْنَٰكَ بِٱلْحَقِّ وَإِنَّا لَصَٰدِقُونَ ﴿٦٤﴾

65. "కావున నీవు కొంత రాత్రి మిగిలి ఉండగానే, నీ ఇంటి వారిని తీసుకొని బయలుదేరు, నీవు వారి వెనుక పో! మీలో ఎవ్వరూ కూడా వెనుదిరిగి చూడరాదు; మరియు మీరు, మీకు ఆజ్ఞాపించిన వైపునకే, పోతూ ఉండండి."

فَأَسْرِ بِأَهْلِكَ بِقِطْعٍ مِّنَ ٱلَّيْلِ وَٱتَّبِعْ أَدْبَٰرَهُمْ وَلَا يَلْتَفِتْ مِنكُمْ أَحَدٌ وَٱمْضُوا۟ حَيْثُ تُؤْمَرُونَ ﴿٦٥﴾

66. మరియు (మా దూతల ద్వారా) మా ఆదేశాన్ని అతనికి ఇలా తెలియజేశాము:

وَقَضَيْنَآ إِلَيْهِ ذَٰلِكَ ٱلْأَمْرَ أَنَّ دَابِرَ هَٰٓؤُلَآءِ مَقْطُوعٌ مُّصْبِحِينَ ﴿٦٦﴾

1. సొడోమ్ మరియు గొమొర్రాహ్ ప్రజల గాథ కొరకు చూడండి, 7:80-84 మరియు 11:77-83.

2. అల: అంటే ఇంటివారే కాక అనుచరులందరూ కూడా అన్నమాట.

3. చూడండి, 7:83, 11:81 మరియు 66:10.

4. ఆ దేవదూతలు యువకుల ఆకారంలో వచ్చారు. చూడండి, 11:77.

5. చూడండి, 6:57-58, 8:32, 11:8.

www.Quranpdf.blogspot.in

"నిశ్చయంగా, తెల్లవారే సరికి వారందరూ సమూలంగా నిర్మూలించబడతారు."

وَجَآءَ اَهۡلُ الۡمَدِيۡنَةِ يَسۡتَبۡشِرُوۡنَ ۝٦٧

67. మరియు నగరవాసులు ఉల్లాసంతో అక్కడికి వచ్చారు.

قَالَ اِنَّ هٰٓؤُلَآءِ ضَيۡفِىۡ فَلَا تَفۡضَحُوۡنِۙ ۝٦٨

68. (లూ'త్) అన్నాడు: "వాస్తవానికి, వీరు నా అతిథులు, కావున నన్ను అవమానంపాలు చేయకండి.[1]

وَاتَّقُوا اللّٰهَ وَلَا تُخۡزُوۡنِ ۝٦٩

69. "మరియు అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి మరియు నా గౌరవాన్ని పోగొట్టకండి."

قَالُوۡۤا اَوَلَمۡ نَنۡهَكَ عَنِ الۡعٰلَمِيۡنَ ۝٧٠

70. వారన్నారు: "'ప్రపంచంలోని (ప్రతివాణ్ణి) వెనకేసుకోకు!' అని మేము నిన్ను వారించలేదా?"[2]

قَالَ هٰٓؤُلَآءِ بَنٰتِىۡۤ اِنۡ كُنۡتُمۡ فٰعِلِيۡنَؕ ۝٧١

71. (లూ'త్) అన్నాడు: "మీకు (ఏమైనా) చేయాలనే ఉంటే, నా కుమార్తెలు (జాతి స్త్రీలు) ఉన్నారు."[3]

لَعَمۡرُكَ اِنَّهُمۡ لَفِىۡ سَكۡرَتِهِمۡ يَعۡمَهُوۡنَ ۝٧٢

72. "నీ ప్రాణం సాక్షి! నిశ్చయంగా, వారు తమ (కామ) మత్తులో త్రోవతప్పి తిరుగుతున్నారు."[4] (అని దేవదూతలు అన్నారు).

فَاَخَذَتۡهُمُ الصَّيۡحَةُ مُشۡرِقِيۡنَۙ ۝٧٣

73. ఆ పిదప సూర్యోదయ సమయమున ఒక భయంకరమైన గర్జన (సయ్'హా) వారిని పట్టుకున్నది.

فَجَعَلۡنَا عَالِيَهَا سَافِلَهَا وَاَمۡطَرۡنَا عَلَيۡهِمۡ حِجَارَةً

74. తరువాత మేము ఆ నగరాన్ని

---

1. చూడండి, 7:80-81, 11:77-79.
2. లూ'త్ ('అ.స.) సొడోమ్ ప్రాంతంలో విదేశీయుడు. ఎందుకంటే అతను మెసపొటోమియా నుండి వచ్చినవాడు. చూడండి, 7:80-82.
3. లూ'త్ ('అ.స.) తన జాతి స్త్రీలను తన కుమార్తెలని సంబోధించారు.
4. కొందరు వ్యాఖ్యాతలు ఈ ఆయత్ లూ'త్ ('అ.స.)ను సంబోధిస్తున్నదని అంటారు. మరికొందరు దైవప్రవక్త ('స'అస)ను సంబోధిస్తున్నదని. అల్లాహుతా'ఆలా ఇక్కడ ము'హమ్మద్ ('స'అస) యొక్క ప్రాణ సాక్ష్యం ఇస్తున్నాడు. ఆయన (సు.తా.) తాను కోరిన దాని ప్రమాణం చేస్తాడు. కాని మానవులకు అల్లాహుతా'ఆలా తప్ప మరెవ్వరి ప్రమాణం చేయటం ధర్మసమ్మతం కాదు.

www.Quranpdf.blogspot.in

مِّن سِجِّيلٍ ﴿٧٤﴾

తలక్రిందులుగా చేశాము మరియు వారిపై కాల్చినమట్టి గులకరాళ్ళను కురిపించాము.

إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّلْمُتَوَسِّمِينَ ﴿٧٥﴾

75. నిశ్చయంగా, ఇందులో దూరదృష్టి గలవారికి ఎన్నో సూచనలున్నాయి.

وَإِنَّهَا لَبِسَبِيلٍ مُّقِيمٍ ﴿٧٦﴾

76. మరియు వాస్తవానికి ఆ ప్రాంతం ఒక రహదారిపైననే ఉన్నది.

إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لِّلْمُؤْمِنِينَ ﴿٧٧﴾

77. నిశ్చయంగా, ఇందులో విశ్వసించిన వారికి ఒక సూచన ఉంది.

وَإِن كَانَ أَصْحَابُ الْأَيْكَةِ لَظَالِمِينَ ﴿٧٨﴾

78. మరియు అయ్‌కహ్ (మద్‌యన్) వాసులు కూడా దుర్మార్గులుగానే ఉండే వారు.[1]

فَانتَقَمْنَا مِنْهُمْ وَإِنَّهُمَا لَبِإِمَامٍ مُّبِينٍ ﴿٧٩﴾

79. కావున మేము వారి మీద కూడా ప్రతీకారం తీర్చుకున్నాము. మరియు ఆ రెండు (శిథిలాలు) కూడా ఒక స్పష్టమైన మార్గం మీద ఉన్నాయి.[2]

وَلَقَدْ كَذَّبَ أَصْحَابُ الْحِجْرِ الْمُرْسَلِينَ ﴿٨٠﴾

80. మరియు వాస్తవానికి 'హిజ్ర్ వాసులు కూడా ప్రవక్తలను అసత్యవాదులన్నారు.[3]

وَآتَيْنَاهُمْ آيَاتِنَا فَكَانُوا عَنْهَا مُعْرِضِينَ ﴿٨١﴾

81. మరియు వారికి కూడా మేము అద్భుత సూచన(ఆయాత్)లను ఇచ్చి ఉంటిమి. కాని వారు వాటినుండి విముఖులై ప్రవర్తించారు.[4]

وَكَانُوا يَنْحِتُونَ مِنَ الْجِبَالِ بُيُوتًا آمِنِينَ ﴿٨٢﴾

82. మరియు వారు కొండలను తొలచి గృహాలను నిర్మించుకునేవారు,[5] సురక్షితంగా

---

1. అయ్‌కహ్ వాసులు (దట్టమైన వనవాసులు) మద్‌యన్ ప్రజలు. వారు తమ ప్రవక్త షు'ఐబ్‌ను తిరస్కరించారు. వారు ఒక భూకంపం మరియు జ్వాలాముఖి సంభవించి నాశనమయ్యారు. చూడండి, 7:85-93 మరియు 11:84-95.

2. లూ'త్ ('అ.స.) ప్రజలు మరియు షు'ఐబ్ ('అ.స.) ప్రజలు దగ్గరి దగ్గరి ప్రాంతాలలో నివసించారు. వారు లూ'త్ ('అ.స.) మరణించిన కొన్ని సంవత్సరాల తరువాత వచ్చారు.

3. స'మూద్ జాతి మరియు వారి ప్రవక్త 'సాలి'హ్ ('అ.స.) నివసించే ప్రాంతం పేరు 'హిజ్ర్, కావున వారిని అస్'హాబ్ అల్-'హిజ్ర్ అంటారు. ఈ ప్రాంతం మదీనా-తబూక్‌ల మధ్య ఉంది. చూడండి, 7:73-79.

4. ఆ అద్భుత సూచనలలో ఆ ఆడఒంటె ఒకటి. కాని వారు దానిని చంపేశారు.

5. చూడండి, 7:74. 9వ హిజ్రీలో దైవప్రవక్త ('స'అస) తబూక్ దండయాత్రకు పోయేటప్పుడు, ఈ

www.Quranpdf.blogspot.in

ఉండగలమని (భావిస్తూ)!

فَأَخَذَتْهُمُ الصَّيْحَةُ مُصْبِحِينَ ۝٨٣

83. చివరకు ఒక ఉదయమున ఒక తీవ్రమైన గర్జన (సయ్'హా) వారిపై కూడా వచ్చిపడింది.

فَمَا أَغْنَىٰ عَنْهُم مَّا كَانُوا يَكْسِبُونَ ۝٨٤

84. అప్పుడు వారు సంపాదించింది వారికి ఏ మాత్రం పనికిరాలేక పోయింది.

وَمَا خَلَقْنَا السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا إِلَّا بِالْحَقِّ ۗ وَإِنَّ السَّاعَةَ لَآتِيَةٌ ۖ فَاصْفَحِ الصَّفْحَ الْجَمِيلَ ۝٨٥

85. మరియు మేము ఆకాశాలనూ, భూమినీ మరియు వాటి మధ్యనున్న సర్వాన్ని కేవలం సత్యంతోనే [1] సృష్టించాము. మరియు నిశ్చయంగా, తీర్పుగడియ రానున్నది. కావున నీవు ఉదారభావంతో వారిని ఉపేక్షించు!

إِنَّ رَبَّكَ هُوَ الْخَلَّاقُ الْعَلِيمُ ۝٨٦

86. నిశ్చయంగా, నీ ప్రభువు సర్వ సృష్టికర్త,[2] సర్వజ్ఞుడు.[3]

وَلَقَدْ آتَيْنَاكَ سَبْعًا مِّنَ الْمَثَانِي وَالْقُرْآنَ الْعَظِيمَ ۝٨٧

87. మరియు మేము నిశ్చయంగా, నీకు తరచుగాపఠింపబడే ఏడు (సూక్తులను)[4] మరియు సర్వోత్తమ ఖుర్ఆన్‌ను ప్రసాదించాము.

لَا تَمُدَّنَّ عَيْنَيْكَ إِلَىٰ مَا مَتَّعْنَا بِهِ أَزْوَاجًا مِّنْهُمْ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَاخْفِضْ جَنَاحَكَ لِلْمُؤْمِنِينَ ۝٨٨

88. వారిలో (అవిశ్వాసులలో) కొందరికి మేము ఒసంగిన ఐహిక సంపదలను నీవు కన్నెత్తి కూడా చూడకు. మరియు వారి (అవిశ్వాస) వైఖరికి బాధపడకు. మరియు

నగరం దారిలో వచ్చింది. అతను ('స'అస) తమ నెత్తిమీద బట్ట చుట్టుకున్నారు మరియు తమ ఒంటె గమనాన్ని తీవ్రం చేశారు. మరియు తమ సహాబీలతో ఇలా అన్నారు: 'ఏడుస్తూ, అల్లాహ్ (సు.తా.) శిక్షకు భయపడుతూ ఈ నగరం నుండి ప్రయాణించండి.' ('స'హీ'హ్ బు'ఖారీ, 433; 'స. ముస్లిం, 2285. ఇబ్నె-కసీ'ర్ వ్యాఖ్యానం).

1. చూడండి, 53:31.
2. అల్-'ఖల్లాఖ్: The Greatest Creator, The Creator of all things. సృష్టి క్రియలో పరిపూర్ణుడు, సృష్టికర్త. సముచిత రూపం శక్తిసామర్థ్యాలను ఇచ్చి తీర్చిదిద్ది అత్యుత్తమంగా సృష్టించేవాడు. చూడండి, అల్-'ఖాలిఖు: 7:102.
3. చూడండి, 7:199.
4. సబ్ 'అమ్మినల్ మసా'ని. ఈ పేరు సురాహ్ అల్-ఫాతి'హాకు దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) స్వయంగా ఇచ్చారు. అది దివ్య ఖుర్ఆన్ సారం (ఉమ్ముల్-కితాబ్) అని కూడా అనబడుతుంది. ('స'హీ'హ్ బు'ఖారీ, కితాబ్ అత్తఫ్సీర్ సూరాహ్ అల్-'హిజ్ర్). చూడండి, సూరహ్ అల్-ఫాతి'హా (1).

www.Quranpdf.blogspot.in

విశ్వసించిన వారికి (ఛాయ నివ్వటానికి) నీ రెక్కలను విప్పు.[1]

وَقُلْ إِنِّيٓ أَنَا ٱلنَّذِيرُ ٱلْمُبِينُ ﴿٨٩﴾

89. మరియు (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "నిశ్చయంగా, నేను స్పష్టమైన హెచ్చరిక చేసేవాడను మాత్రమే!"

كَمَآ أَنزَلْنَا عَلَى ٱلْمُقْتَسِمِينَ ﴿٩٠﴾

90. ఏ విధంగానైతే మేము, (గ్రంథాన్ని) విభజించే వారిపై అవతరింపజేశామో![2]

ٱلَّذِينَ جَعَلُوا۟ ٱلْقُرْءَانَ عِضِينَ ﴿٩١﴾

91. ఎవరైతే ఈ ఖుర్ఆన్‌ను (తమ తిరస్కారంతో) ముక్కలుముక్కలుగా చేశారో!

فَوَرَبِّكَ لَنَسْـَٔلَنَّهُمْ أَجْمَعِينَ ﴿٩٢﴾

92. నీ ప్రభువు సాక్షిగా! నిశ్చయంగా, మేము వారందరినీ ప్రశ్నిస్తాము;

عَمَّا كَانُوا۟ يَعْمَلُونَ ﴿٩٣﴾

93. వారు చేస్తూ ఉండిన కర్మలను గురించి.

فَٱصْدَعْ بِمَا تُؤْمَرُ وَأَعْرِضْ عَنِ ٱلْمُشْرِكِينَ ﴿٩٤﴾

94. కావున నీకు ఆజ్ఞాపించబడిన దానిని బహిరంగంగా చాటించు.[3] మరియు అల్లాహ్‌కు సాటి కల్పించే వారి (ముష్రికీన్) నుండి

---

1. విశ్వసించినవారితో సానుభూతితో, ప్రేమతో, కనికరంతో వ్యవహరించు. చూడండి, 17:24.
2. 1)కొందరు వ్యాఖ్యాతలు అన్'జల్‌నా అవతరింపజేశాము. అంటే 'అజా'బ్ - శిక్ష అనే అర్థంలో తీసుకున్నారు. ఆ శిక్ష వారి (ఖురైషుల) కొరకు ఎవరైతే దివ్యగ్రంథాన్ని (ఈ ఖుర్ఆన్‌ను) వేర్వేరు ముక్కలుగా చేసి, కొంత భాగాన్ని కవిత అని, కొంత భాగాన్ని మంత్రజాలమని, మరికొంత భాగాన్ని ప్రాచీన గాథలని, పేర్లు పెట్టారో.
   2) మరికొందరు వ్యాఖ్యాతలు ముఖ్తసిమీన్ - అంటే పూర్వ గ్రంథ ప్రజలు (యూదులు, క్రైస్తవులు) అని అంటారు. మరియు ఖుర్ఆన్ అంటే తౌరాత్ / ఇంజీల్ అంటారు. వారు వీటిని విభిన్న భాగాలలోకి ముక్కలు ముక్కలుగా చేశారు.
   3) ఇంకా కొందరు వ్యాఖ్యాతలు వీరు 'సాలి'హ్ ('అ.స.) యొక్క జాతివారు అంటారు. వారు 'సాలి'హ్ మరియు అతని కుటుంబం వారిని చంపి ముక్కలు చేయాలని కుట్రలు పన్నారు. చూడండి, 27:49.
   4) మరొక వ్యాఖ్యానం ఏమిటంటే దివ్యగ్రంథపు కొంత భాగాన్ని నమ్మి ఇతరభాగాన్ని తిరస్కరించటం.
3. ఈ ఆయత్ అవతరించక ముందు దైవప్రవక్త ('స'అస) రహస్యంగా ప్రజలకు ధర్మబోధన (తబ్లీగ్ / ద'అవహ్) చేసేవారు. ఇది అవతరింపజేయబడిన తరువాత బహిరంగంగా ధర్మబోధన (ద'అవహ్) చేయటం ప్రారంభించారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

విముఖుడవగు.

95. నిశ్చయంగా, నీతో పరిహాసాలాడే వారి నుండి నిన్ను రక్షించటానికి మేమే చాలు!

إِنَّا كَفَيْنَاكَ الْمُسْتَهْزِئِينَ ﴿٩٥﴾

96. ఎవరైతే అల్లాహ్‌తో పాటు ఇతర దైవాలను కూడా (ఆరాధనకు) నియమించు కుంటున్నారో, వారు త్వరలోనే (సత్యాన్ని) తెలుసుకుంటారు.

الَّذِينَ يَجْعَلُونَ مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ ۚ فَسَوْفَ يَعْلَمُونَ ﴿٩٦﴾

97. మరియు వాస్తవానికి వారు పలికే మాటల వలన నీ హృదయానికి తప్పక కష్టం కలుగుతుందని మాకు బాగా తెలుసు.

وَلَقَدْ نَعْلَمُ أَنَّكَ يَضِيقُ صَدْرُكَ بِمَا يَقُولُونَ ﴿٩٧﴾

98. కావున నీవు నీ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ స్తోత్రం చేస్తూ ఉండు. మరియు సాష్టాంగం (సజ్దా) చేసేవారిలో చేరు.

فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَكُن مِّنَ السَّاجِدِينَ ﴿٩٨﴾

99. మరియు తప్పక రాబోయే ఆ అంతిమ ఘడియ (మరణం) వచ్చేవరకు, నీ ప్రభువును ఆరాధిస్తూ ఉండు.[1] (1/4)

وَاعْبُدْ رَبَّكَ حَتَّىٰ يَأْتِيَكَ الْيَقِينُ ﴿٩٩﴾

---

1. అల్-యఖీను: అంటే మరణం. ('స.బు'ఖారీ, కితాబ్ అత్తఫ్సీర్). ఇంకా చూడండి, 74:47.

www.Quranpdf.blogspot.in

16. సూరహ్ అన్-న'హ్ల్

سُورَةُ النَّحْلِ

ఈ సూరహ్ చివరి మక్కాకాలంలో అవతరింపజేయబడింది. ఇందులో **128** ఆయతులు ఉన్నాయి. అన్-న'హ్లు, అంటే తేనెటీగ. విశ్వంలో ఉన్న ప్రతిదీ అల్లాహ్ (సు.తా.)ను స్తుతిస్తుంది. మానవునికి ప్రకృతి మీద ఆధిక్యత ఇవ్వబడింది. అతడు, అల్లాహ్ (సు.తా.) అద్వితీయతను మరియు సత్యాన్ని గుర్తించాలని దీని సారాంశం. దీని పేరు **68**వ ఆయత్ నుండి తీసుకోబడింది. అల్లాహ్ (సు.తా.) ప్రతి దానిని ఒక ఉద్దేశ్యంతో ఒక ప్రయోజనం కొరకు పుట్టించాడు. విశ్వసించి సత్కార్యాలు చేస్తూ ఉండాలి. తోటి వారితో న్యాయం మరియు ఉదారస్వభావంతో వర్తించాలి. అల్లాహ్ (సు.తా.) నిషేధించిన పాపం, చెడు, అసహ్యాకరమైన, అశ్లీలకరమైన పనులనుండి దూరంగా ఉండాలి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اَتٰۤى اَمْرُ اللّٰهِ فَلَا تَسْتَعْجِلُوْهُ ؕ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝١

1. * అల్లాహ్ ఆజ్ఞ (తీర్పు) వచ్చింది! కావున మీరు దాని కొరకు తొందరపెట్టకండి. ఆయన సర్వలోపాలకు అతీతుడు మరియు వారు సాటి కల్పించే భాగస్వాములకు అత్యున్నతుడు.

يُنَزِّلُ الْمَلٰٓئِكَةَ بِالرُّوْحِ مِنْ اَمْرِهٖ عَلٰى مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖۤ اَنْ اَنْذِرُوْۤا اَنَّهٗ لَاۤ اِلٰهَ اِلَّاۤ اَنَا فَاتَّقُوْنِ ۝٢

2. ఆయనే తన ఆజ్ఞతో, దేవదూతల ద్వారా, దివ్యజ్ఞానాన్ని (రూ'హ్ను)[1] తానుకోరిన, తన దాసులపై అవతరింపజేస్తాడు,[2] వారిని (ప్రజలను) ఇలా హెచ్చరించటానికి: "నిశ్చయంగా, నేను తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు! కావున మీరు నా యందే భయభక్తులు కలిగి ఉండండి!"

خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ ؕ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝٣

3. ఆయన ఆకాశాలను మరియు భూమిని సత్యంతో సృష్టించాడు. వారు, ఆయనకు సాటి కల్పించే భాగస్వాము (షరీక్)ల కంటే ఆయన

1. అర్-రూ'హు: అంటే ఇక్కడ దివ్య జ్ఞానం (వ'హీ) అని అర్థం. చూడండి, 40:15, 42:52 అక్కడ కూడా రూ'హ్ అర్థం వ'హీ అని ఉంది. మూడు చోట్లలో ఖుర్ఆన్లో రూ'హ్, జిబ్రీల్ ('అ.స.) అనే అర్థంతో కూడా వాడబడింది,19:17, 78:38, 97:4. వివరాలకు చూడండి, 19:17 వ్యాఖ్యానం 3.

2. తన సందేశాన్ని ఎవరిపై అవతరింపజేయాలో అల్లాహ్ (సు.తా.)కు బాగా తెలుసు. చూడండి, 6:124 మరియు 40:15.

www.Quranpdf.blogspot.in

అత్యున్నతుడు.[1]

4. ఆయన మానవుణ్ణి ఇంద్రియ బిందువుతో సృష్టించాడు, తరువాత ఆ వ్యక్తియే ఒక బహిరంగ వివాదిగా మారిపోతాడు.

خَلَقَ الْإِنسَانَ مِن نُّطْفَةٍ فَإِذَا هُوَ خَصِيمٌ مُّبِينٌ ﴿٤﴾

5. మరియు ఆయన పశువులను సృష్టించాడు. వాటిలో మీ కొరకు వెచ్చని దుస్తులు మరియు అనేక లాభాలు కూడా ఉన్నాయి. మరియు వాటిలో (కొన్నిటి మాంసం) మీరు తింటారు.

وَالْأَنْعَامَ خَلَقَهَا ۗ لَكُمْ فِيهَا دِفْءٌ وَمَنَافِعُ وَمِنْهَا تَأْكُلُونَ ﴿٥﴾

6. మరియు వాటిని మీరు సాయంత్రం ఇండ్లకు తోలుకొని వచ్చేటప్పుడు మరియు ఉదయం మేపటానికి తోలుకొని పోయేటప్పుడు, వాటిలో మీకొక మనోహరమైన (దృశ్యం) ఉంది.

وَلَكُمْ فِيهَا جَمَالٌ حِينَ تُرِيحُونَ وَحِينَ تَسْرَحُونَ ﴿٦﴾

7. మరియు అవి మీ బరువును మోసుకొని - మీరు ఎంతో శ్రమపడనిదే చేరుకోలేని ప్రాంతాలకు - తీసుకుపోతాయి. నిశ్చయంగా, మీ ప్రభువు మహా కనికరుడు, అపార కరుణాప్రదాత.

وَتَحْمِلُ أَثْقَالَكُمْ إِلَىٰ بَلَدٍ لَّمْ تَكُونُوا بَالِغِيهِ إِلَّا بِشِقِّ الْأَنفُسِ ۚ إِنَّ رَبَّكُمْ لَرَءُوفٌ رَّحِيمٌ ﴿٧﴾

8. మరియు ఆయన గుర్రాలను,[2] కంచర గాడిదలను మరియు గాడిదలను, మీరు స్వారీ చేయటానికి మరియు మీ శోభను పెంచటానికి సృష్టించాడు. మరియు ఆయన, మీకు తెలియనివి (ఇతర అనేక సాధనాలను కూడా) సృష్టిస్తాడు.[3]

وَالْخَيْلَ وَالْبِغَالَ وَالْحَمِيرَ لِتَرْكَبُوهَا وَزِينَةً ۚ وَيَخْلُقُ مَا لَا تَعْلَمُونَ ﴿٨﴾

---

1. చూడండి, 10:5.

2. ఇక్కడ గుర్రాల విషయం స్వారీ చేయటానికి అని వచ్చింది. అవి స్వారీ కొరకు చాలా విలువైనవి కాబట్టి సాధారణంగా వాటిని, వాటి మాంసాన్ని తినటానికి ఉపయోగించరు. 'స.బు'ఖారీ, కితాబ్ అల్-'హజ్జ్ , జ'బాయ'హ్, బాబ్ ల'హూమ్ అల్-'ఖైల్; మరియు స'హీ'హ్ ముస్లిం, కితాబ్ అ'స్సైద్, బాబ్ ఫి అక్ల్ ల'హూమ్ అల్-'ఖైల్. జాబిర్ (ర'ది.'అ.) ఉల్లేఖనం ప్రకారం పై ఇద్దరు 'హదీస్'వేత్తలు పేర్కొన్నట్లు గుర్రాల మాంసము తినటానికి 'హలాలే. ఇంతేగాక దైవప్రవక్త ('స'అస) సమక్షంలో 'ఖైబర్ మరియు మదీనాలలో గుర్రాలను కోసి తిన్నట్లు ఉల్లేఖనా(రివాయత్)లు ఉన్నాయి. దైవప్రవక్త ('స'అస) వారిని నివారించలేదు. ('స.ముస్లిం, ముస్నద్ అ'హ్మద్, అబూ-దావూద్, ఇబ్నె-కసీ'ర్ వ్యాఖ్యానం).

3. వెంటనే అల్లాహ్ (సు.తా.) అంటున్నాడు: 'మీకు తెలియని ఇంకా ఎన్నో సాధనాలను కూడా సృష్టిస్తాను.' కాబట్టి ఈ ఆయత్ ఎల్లప్పటికి నిజమే. ఈ నాడు విమానాలు, రాకెట్లు వచ్చాయి. ఇంకా ముమ్ముందు ఏమేమి వస్తాయో

www.Quranpdf.blogspot.in

وَعَلَى اللّٰهِ قَصْدُ السَّبِيْلِ وَمِنْهَا جَآئِرٌ ۭ وَلَوْ شَاۗءَ لَهَدٰىكُمْ اَجْمَعِيْنَ ۝

9. మరియు సన్మార్గం చూపటమే అల్లాహ్ విధానం[1] మరియు అందు (లోకం)లో తప్పుడు (వక్ర) మార్గాలు కూడా ఉన్నాయి. ఆయన తలచుకొని ఉంటే మీరందరికీ సన్మార్గం చూపి ఉండేవాడు.[2]

هُوَ الَّذِيْٓ اَنْزَلَ مِنَ السَّمَاۗءِ مَاۗءً لَّكُمْ مِّنْهُ شَرَابٌ وَّمِنْهُ شَجَرٌ فِيْهِ تُسِيْمُوْنَ ۝

10. ఆయనే, ఆకాశం నుండి మీ కొరకు నీళ్ళను కురిపిస్తాడు. దానినుండి మీకు త్రాగటానికి నీరు దొరుకుతుంది మరియు మీ పశువులను మేపటానికి పచ్చిక పెరుగుతుంది.

يُنْۢبِتُ لَكُمْ بِهِ الزَّرْعَ وَالزَّيْتُوْنَ وَالنَّخِيْلَ وَالْاَعْنَابَ وَمِنْ كُلِّ الثَّمَرٰتِ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝

11. ఆయన దీని (నీటి) ద్వారా మీ కొరకు పంటలను, 'జైతూన్ మరియు ఖర్జూరపు వృక్షాలను, ద్రాక్ష మరియు ఇతర రకాల ఫలాలను పండింపజేస్తున్నాడు. నిశ్చయంగా, ఆలోచించే వారికి ఇందులో ఒక సూచన (నిదర్శనం) ఉంది.

وَسَخَّرَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ ۙ وَالشَّمْسَ وَالْقَمَرَ ۭ وَالنُّجُوْمُ مُسَخَّرٰتٌۢ بِاَمْرِهٖ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝

12. మరియు ఆయనే రేయింబవళ్ళను మరియు సూర్యచంద్రులను, మీకు ఉపయుక్తమైనవిగా చేశాడు. మరియు నక్షత్రాలు కూడా ఆయన ఆజ్ఞతోనే మీకు ఉపయుక్తమైనవిగా చేయబడ్డాయి.[3] నిశ్చయంగా, బుద్ధిని ఉపయోగించే వారికి వీటిలో సూచనలు (నిదర్శనాలు) ఉన్నాయి.

అల్లాహుతా'ఆలాకే తెలుసు. చూడండి, 36:42.

1. అల్లాహ్ (సు.తా.) ప్రతిఒక్కరికీ ఎవరైతే వినగోరుతారో ఋజుమార్గం వైపునకే మార్గ దర్శకత్వం చేస్తాడు. చూడండి, 6:12, 54. అల్లాహ్ (సు.తా.) కరుణిస్తానని పూనుకున్నాడు.

2. అల్లాహుతా'ఆలా మానవునికి తెలివి, విచక్షణా శక్తిని ఇచ్చి, మంచి చెడులను తెలుపుతున్నాడు. మరియు మానవునికి వీటి మధ్య ఎన్నుకోవటానికి స్వాతంత్ర్యం ఇస్తున్నాడు. ఎవరిని కూడా సన్మార్గం మీద నడివటానికి గానీ, లేదా మార్గభ్రష్టత్వాన్ని అవలంబించటానికి గానీ బలవంతం చేయడు. చివరకు వారి విశ్వాసం మరియు కర్మలకు తగిన ప్రతిఫలం స్వర్గమో లేక నరకమో ఇస్తాడు. అల్లాహుతా'ఆలా తనకు సాటికల్పించిన వారిని ఎన్నటికీ క్షమించడు. ఆయన (సు.తా.)కు ఆరాధనలో సాటి కల్పించటం (షిర్క్) తప్ప మరే ఇతర పాపమైనా ఆయన (సు.తా.) తాను కోరిన వారిని క్షమిస్తానన్నాడు.

3. చూడండి, 14:33.

www.Quranpdf.blogspot.in

13. మరియు ఆయన మీ కొరకు భూమిలో వివిధరంగుల వస్తువులను ఉత్పత్తి (వ్యాపింప) జేశాడు. నిశ్చయంగా, హితబోధ స్వీకరించే వారికి వీటిలో సూచన ఉంది.

وَمَا ذَرَأَ لَكُمْ فِي الْأَرْضِ مُخْتَلِفًا أَلْوَانُهُ ۗ
إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لِّقَوْمٍ يَذَّكَّرُونَ ﴿١٣﴾

14. మరియు ఆయన సముద్రాన్ని తాజా మాంసము తినటానికి మరియు మీరు ధరించే ఆభరణాలు తీయటానికి మీకు ఉపయుక్తమైనదిగా చేశాడు. ఆయన అనుగ్రహాన్ని అన్వేషించటానికి (ప్రజలు), అందులో ఓడలమీద దాని నీటిని చీల్చుకొని పోవటాన్ని నీవు చూస్తున్నావు. మరియు బహుశా మీరు కృతజ్ఞులు అవుతారని ఆయన మీకు (ఇవన్నీ ప్రసాదించాడు).

وَهُوَ الَّذِي سَخَّرَ الْبَحْرَ لِتَأْكُلُوا مِنْهُ
لَحْمًا طَرِيًّا وَتَسْتَخْرِجُوا مِنْهُ حِلْيَةً
تَلْبَسُونَهَا وَتَرَى الْفُلْكَ مَوَاخِرَ فِيهِ
وَلِتَبْتَغُوا مِن فَضْلِهِ وَلَعَلَّكُمْ
تَشْكُرُونَ ﴿١٤﴾

15. మరియు భూమి మీతో పాటు చలించకుండా ఉండటానికి, ఆయన దానిలో స్థిరమైన పర్వతాలను నాటాడు[1] మరియు అందులో నదులను ప్రవహింపజేశాడు. మరియు రహదారులను నిర్మించాడు, బహుశా మీరు మార్గం పొందుతారని!

وَأَلْقَىٰ فِي الْأَرْضِ رَوَاسِيَ أَن تَمِيدَ بِكُمْ وَأَنْهَارًا
وَسُبُلًا لَّعَلَّكُمْ تَهْتَدُونَ ﴿١٥﴾

16. మరియు (భూమిలో మార్గం చూపే) సంకేతాలను పెట్టాడు. మరియు వారు (ప్రజలు) నక్షత్రాల ద్వారా కూడా తమ మార్గాలు తెలుసుకుంటారు.

وَعَلَامَاتٍ ۚ وَبِالنَّجْمِ هُمْ يَهْتَدُونَ ﴿١٦﴾

17. సృష్టించేవాడూ, అసలు ఏమీ సృష్టించలేనివాడూ సమానులా? ఇది మీరెందుకు గమనించరు?

أَفَمَن يَخْلُقُ كَمَن لَّا يَخْلُقُ ۗ أَفَلَا تَذَكَّرُونَ ﴿١٧﴾

18. మరియు మీరు అల్లాహ్ అనుగ్రహాలను లెక్కపెట్టదలచినా, మీరు వాటిని లెక్కపెట్టలేరు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَإِن تَعُدُّوا نِعْمَةَ اللَّهِ لَا تُحْصُوهَا ۗ إِنَّ اللَّهَ
لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٨﴾

1. చూడండి, 78:7, 21:31 మరియు 31:10.

www.Quranpdf.blogspot.in

19. మరియు అల్లాహ్‌కు మీరు దాచేవి మరియు మీరు వెలిబుచ్చేవి అన్నీ తెలుసు.	وَاللَّهُ يَعْلَمُ مَا تُسِرُّونَ وَمَا تُعْلِنُونَ ﴿١٩﴾
20. మరియు ఎవరినైతే వారు (ప్రజలు), అల్లాహ్‌ను వదలి ప్రార్థిస్తున్నారో, వారు ఏమీ సృష్టించలేరు మరియు స్వయంగా వారే సృష్టించబడి ఉన్నారు.	وَالَّذِينَ يَدْعُونَ مِن دُونِ اللَّهِ لَا يَخْلُقُونَ شَيْئًا وَهُمْ يُخْلَقُونَ ﴿٢٠﴾
21. వారు (ఆ దైవాలు) మృతులు, ప్రాణంలేని వారు.[1] మరియు వారికి, తాము తిరిగి ఎప్పుడు లేపబడతారో కూడా తెలియదు.	أَمْوَاتٌ غَيْرُ أَحْيَاءٍ وَمَا يَشْعُرُونَ أَيَّانَ يُبْعَثُونَ ﴿٢١﴾
22. మీ ఆరాధ్యదైవం కేవలం (అల్లాహ్) ఒక్కడే! పరలోక జీవితాన్ని విశ్వసించని వారి హృదయాలు (ఈ సత్యాన్ని) తిరస్కరిస్తున్నాయి మరియు వారు దురహంకారంలో పడిఉన్నారు.[2]	إِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ فَالَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ قُلُوبُهُم مُّنكِرَةٌ وَهُم مُّسْتَكْبِرُونَ ﴿٢٢﴾
23. నిస్సందేహంగా, వారి రహస్యవిషయాలు మరియు వారి బహిరంగ విషయాలు అన్నీ, నిశ్చయంగా అల్లాహ్‌కు తెలుసు. నిశ్చయంగా, దురహంకారులంటే[3] ఆయన ఇష్టపడడు.	لَا جَرَمَ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ إِنَّهُ لَا يُحِبُّ الْمُسْتَكْبِرِينَ ﴿٢٣﴾
24. మరియు: "మీ ప్రభువు ఏమి అవతరింపజేశాడు?" అని వారిని అడిగినప్పుడు, వారు: "అవి పూర్వకాలపు కల్పితగాథలు మాత్రమే!" అని జవాబిస్తారు.	وَإِذَا قِيلَ لَهُم مَّاذَا أَنزَلَ رَبُّكُمْ قَالُوا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٢٤﴾

---

1. ఈ 'మృతులు' అంటే కేవలం విగ్రహాలు మాత్రమే కాదు. మరణించిన సాధువులు మరియు వలీలు కూడా! తరువాత ప్రాణంలేని వారు అని మళ్ళీ నొక్కి చెప్పబడుతోంది. దీనితో దర్గాలను ఆరాధించే వారు చెప్పేమాటలు: 'మేము మృతులను కాదు ప్రార్థించేది, వారు తమ గోరీలలో సజీవులై ఉన్నారు.' అనేది తప్పని విశదమౌతోంది. అంటే మరణించిన తరువాత వారికి ఈ లోకంతో ఎట్టి సంబంధం ఉండదు. వారు ఏమీ చేయలేరు. అయితే వారెలా మేలు గానీ, కీడు గానీ చేయగలరు? చూడండి, 7:191-194.

2. అంటే మీ ఆరాధ్య దైవం ఒక్కడే (అల్లాహ్)! అనే మాటను నమ్మటం సత్యతిరస్కారులకు ఆశ్చర్యదాయక మౌతోంది. చూడండి, 38:5 మరియు 39:45.

3. ఇస్తెక్బారున్: అంటే తనను తాను పెద్ద వాడిగా భావించి, సత్యాన్ని కూడా తిరస్కరించడం మరియు ముందు వారిని నీచులుగా, చిన్నవారిగా భావించడం. ఈ విధమైన గర్విష్ఠులు దురహంకారులంటే అల్లాహ్ (సు.తా.) ఇష్టపడడు. (సహీహ్ ముస్లిం, కితాబ్ అల్ ఈమాన్, బాబ్ త'హ్రీమ్ కిబ్ర్).

www.Quranpdf.blogspot.in

لِيَحْمِلُوٓا۟ أَوْزَارَهُمْ كَامِلَةً يَوْمَ ٱلْقِيَٰمَةِ ۙ
وَمِنْ أَوْزَارِ ٱلَّذِينَ يُضِلُّونَهُم بِغَيْرِ عِلْمٍ ۗ
أَلَا سَآءَ مَا يَزِرُونَ ٢٥

25. కావున పునరుత్థానదినమున వారు తమ (పాపాల) భారాలను పూర్తిగా మరియు వారు మార్గం తప్పించిన అజ్ఞానుల భారాలలోని కొంతభాగాన్ని మోస్తారు.[1] వారు మోసే భారం ఎంత దుర్భరమైనదో చూడండి!

قَدْ مَكَرَ ٱلَّذِينَ مِن قَبْلِهِمْ فَأَتَى ٱللَّهُ
بُنْيَٰنَهُم مِّنَ ٱلْقَوَاعِدِ فَخَرَّ عَلَيْهِمُ ٱلسَّقْفُ
مِن فَوْقِهِمْ وَأَتَىٰهُمُ ٱلْعَذَابُ مِنْ حَيْثُ
لَا يَشْعُرُونَ ٢٦

26. వాస్తవానికి, వారికంటే పూర్వం గతించిన వారు కూడా (అల్లాహ్ సందేశాలకు వ్యతిరేకంగా) కుట్రలు పన్నారు. కాని అల్లాహ్ వారి (పన్నాగపు) కట్టడాలను వాటి పునాదులతో సహా పెకలించాడు. దానితో వాటి కప్పులు వారిమీద పడ్డాయి మరియు వారిపై, వారు ఊహించని వైపునుండి శిక్ష వచ్చి పడింది.

ثُمَّ يَوْمَ ٱلْقِيَٰمَةِ يُخْزِيهِمْ وَيَقُولُ أَيْنَ
شُرَكَآءِىَ ٱلَّذِينَ كُنتُمْ تُشَٰٓقُّونَ فِيهِمْ ۚ قَالَ
ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْعِلْمَ إِنَّ ٱلْخِزْىَ ٱلْيَوْمَ وَٱلسُّوٓءَ
عَلَى ٱلْكَٰفِرِينَ ٢٧

27. తరువాత పునరుత్థానదినమున ఆయన వారిని అవమానపరుస్తాడు మరియు వారిని అడుగుతాడు: "మీరు నాకు సాటికల్పించిన వారు - ఎవరిని గురించి అయితే మీరు (విశ్వాసులతో) వాదులాడేవారో - ఇప్పుడు ఎక్కడున్నారు?" జ్ఞానం ప్రసాదించబడిన వారు అంటారు: "నిశ్చయంగా, ఈ రోజు అవమానం మరియు దుర్దశ సత్యతిరస్కారుల కొరకే.

ٱلَّذِينَ تَتَوَفَّىٰهُمُ ٱلْمَلَٰٓئِكَةُ ظَالِمِىٓ أَنفُسِهِمْ ۖ
فَأَلْقَوُا۟ ٱلسَّلَمَ مَا كُنَّا نَعْمَلُ مِن سُوٓءٍۭ ۚ بَلَىٰٓ إِنَّ ٱللَّهَ
عَلِيمٌۢ بِمَا كُنتُمْ تَعْمَلُونَ ٢٨

28. "వారిపై, ఎవరైతే తమను తాము దుర్మార్గంలో ముంచుకొని ఉన్నప్పుడు, దేవదూతలు వారి ప్రాణాలు తీస్తారో!" అప్పుడు వారు (సత్యతిరస్కారులు) లొంగిపోయి: "మేము ఎలాంటి పాపం చేయలేదు."[2] అని అంటారు. (దేవదూతలు వారితో ఇలా అంటారు): "అలాకాదు! నిశ్చయంగా, మీరు చేసేదంతా

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఎవరైతే ప్రజలను సన్మార్గం వైపునకు పిలుస్తారో, వారికి, వారందరి పుణ్యఫలితంలభిస్తుంది. ఎవరైతే ప్రజలను దుర్మార్గం వైపునకు పిలుస్తారో, వారు వారందరి పాపభారాలను కూడా మోస్తారు.' (అబూ-దావూద్, కితాబ్ సున్నహ్, బాబ్ ల'జూమ్ అస్సున్నహ్).

2. చూడండి, 6:23 మరియు 2:11.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్‌కు బాగా తెలుసు.

فَادْخُلُوا أَبْوَابَ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا ۖ فَلَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِينَ ﴿٢٩﴾

29. ''కావున నరక ద్వారాలలో ప్రవేశించండి. అక్కడ శాశ్వతంగా ఉండటానికి! గర్విష్ఠులకు లభించే నివాసం ఎంత చెడ్డది!'' (3/8)

وَقِيلَ لِلَّذِينَ اتَّقَوْا مَاذَا أَنزَلَ رَبُّكُمْ ۚ قَالُوا خَيْرًا ۗ لِّلَّذِينَ أَحْسَنُوا فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةٌ ۚ وَلَدَارُ الْآخِرَةِ خَيْرٌ ۚ وَلَنِعْمَ دَارُ الْمُتَّقِينَ ﴿٣٠﴾

30. * మరియు దైవభీతి గలవారితో: ''మీ ప్రభువు ఏమి అవతరింపజేశాడు?'' అని అడిగినప్పుడు, వారు: ''అత్యుత్తమమైనది.'' అని జవాబిస్తారు. ఎవరైతే ఈ లోకంలో మేలు చేస్తారో వారికి మేలుంటుంది మరియు పరలోక గృహం దీనికంటే ఉత్తమమైనది. మరియు దైవభీతి గలవారి గృహం పరమానంద కరమైనది.

جَنَّاتُ عَدْنٍ يَدْخُلُونَهَا تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۖ لَهُمْ فِيهَا مَا يَشَاءُونَ ۚ كَذَٰلِكَ يَجْزِي اللَّهُ الْمُتَّقِينَ ﴿٣١﴾

31. వారు ప్రవేశించే శాశ్వత స్వర్గ వనాలలో క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ వారికి వారుకోరేది దొరుకుతుంది. దైవభీతి గలవారికి అల్లాహ్ ఈ విధంగా ప్రతిఫలమిస్తాడు.

الَّذِينَ تَتَوَفَّاهُمُ الْمَلَائِكَةُ طَيِّبِينَ ۙ يَقُولُونَ سَلَامٌ عَلَيْكُمُ ادْخُلُوا الْجَنَّةَ بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٣٢﴾

32. ఎవరైతే, పరిశుద్ధులుగా ఉండగా దైవదూతలు వారి ప్రాణాలుతీస్తారో, వారితో: ''మీకు శాంతి కలుగు గాక (సలాం)! మీరు చేసిన మంచి పనులకు ప్రతిఫలంగా స్వర్గంలో ప్రవేశించండి!'' అని అంటారు.[1]

هَلْ يَنظُرُونَ إِلَّا أَن تَأْتِيَهُمُ الْمَلَائِكَةُ أَوْ يَأْتِيَ أَمْرُ رَبِّكَ ۚ كَذَٰلِكَ فَعَلَ الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ وَمَا ظَلَمَهُمُ اللَّهُ وَلَٰكِن كَانُوا أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٣٣﴾

33. ఏమీ? వారు (సత్యతిరస్కారులు), తమ వద్దకు దేవదూతల రాకకోసం ఎదురు చూస్తున్నారా? లేక నీ ప్రభువు ఆజ్ఞ (తీర్పు) కొరకా?[2] వారికి పూర్వం ఉన్నవారు కూడా ఈ విధంగానే ప్రవర్తించారు. మరియు అల్లాహ్ వారికి ఎలంటి అన్యాయం చేయలేదు, కాని వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు.

---

1. అల్లాహ్ (సు.తా.) మీ సౌందర్యాన్ని చూడడూ మరియు మీ ధనసంపత్తులను చూడడూ, కాని మీ హృదయాలను మరియు మీ కర్మలను చూస్తాడు. (స'హీహ్' ముస్లిం, కితాబ్ అల్-బిర్ర్, బాబ్ తహ్రీమ్ 'జుల్మ్ అల్-ముస్లిం).

2. చూడండి, 6:158.

www.Quranpdf.blogspot.in

فَأَصَابَهُمْ سَيِّئَاتُ مَا عَمِلُوا وَحَاقَ بِهِم
مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٣٤﴾

34. అప్పుడు వారి దుష్కర్మల ఫలితాలు వారిపై పడ్డాయి మరియు వారు దేనిని గురించి పరిహాసమాడుతూ ఉన్నారో, ఆదే వారిని క్రమ్ముకుంది.[1]

وَقَالَ الَّذِينَ أَشْرَكُوا لَوْ شَاءَ اللَّهُ مَا عَبَدْنَا
مِن دُونِهِ مِن شَيْءٍ نَّحْنُ وَلَا آبَاؤُنَا وَلَا حَرَّمْنَا
مِن دُونِهِ مِن شَيْءٍ ۚ كَذَٰلِكَ فَعَلَ الَّذِينَ مِن
قَبْلِهِمْ ۚ فَهَلْ عَلَى الرُّسُلِ إِلَّا الْبَلَاغُ الْمُبِينُ ﴿٣٥﴾

35. మరియు (అల్లాహ్‌కు) సాటి కల్పించే వారు అంటారు: "ఒకవేళ అల్లాహ్ కోరిఉంటే! మేము గానీ మా తండ్రితాతలు గానీ, ఆయన్ని తప్ప మరెవ్వరినీ ఆరాధించేవారం కాదు. మరియు ఆయన ఆజ్ఞ లేనిదే మేము దేన్నీ కూడా నిషేధించే వారం కాదు."[2] వారికి పూర్వం వారు కూడా ఇలాగే చేశారు. అయితే ప్రవక్తల బాధ్యత (అల్లాహ్) సందేశాన్ని స్పష్టంగా అందజేయటం తప్ప ఇంకేమిటి?

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ اعْبُدُوا
اللَّهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ ۖ فَمِنْهُم مَّنْ هَدَى اللَّهُ
وَمِنْهُم مَّنْ حَقَّتْ عَلَيْهِ الضَّلَالَةُ ۚ فَسِيرُوا فِي
الْأَرْضِ فَانظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ﴿٣٦﴾

36. మరియు వాస్తవానికి, మేము ప్రతి సమాజం వారి వద్దకు ఒక ప్రవక్తను పంపాము. (అతడన్నాడు): "మీరు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి. మరియు మిథ్య దైవాల ('తాగూత్) ఆరాధనను త్యజించండి." వారిలో కొందరికి అల్లాహ్ సన్మార్గం చూపాడు, మరికొందరి కొరకు మార్గభ్రష్టత్వం నిశ్చిత మైపోయింది. కావున మీరు భూమిలో సంచారం చేసి చూడండి, ఆ సత్యతిరస్కారుల గతి ఏమయిందో!

إِن تَحْرِصْ عَلَىٰ هُدَاهُمْ فَإِنَّ اللَّهَ لَا يَهْدِي مَن
يُضِلُّ ۖ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٣٧﴾

37. ఇక (ఓ ము'హమ్మద్!) నీవు వారిని సన్మార్గానికి తేవాలని ఎంత కోరుకున్నా! నిశ్చయంగా, అల్లాహ్ మార్గభ్రష్టతకు గురిచేసిన వానికి సన్మార్గం చూపడు.[3] వారికి సహాయపడే వారు ఎవ్వరూ ఉండరు.

وَأَقْسَمُوا بِاللَّهِ جَهْدَ أَيْمَانِهِمْ ۙ لَا يَبْعَثُ اللَّهُ مَن

38. మరియు వారు అల్లాహ్ పేరుతో దృఢమైన

---

1. చూడండి, 6:10.

2. చూడండి, 6:148 మరియు 6:136-153.

3. చూడండి, 8:55.

www.Quranpdf.blogspot.in

يَّمُوْتُ ؕ بَلٰى وَعْدًا عَلَيْهِ حَقًّا وَّلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۟ۙ

శపథంచేసి ఇలా అంటారు: "మరణించిన వానిని అల్లాహ్ తిరిగి బ్రతికించి లేపడు!" ఎందుకు లేపడు! ఆయన చేసిన వాగ్దానం సత్యం! అయినా చాలా మంది ప్రజలకు ఇది తెలియదు (కాని అది జరిగి తీరుతుంది);

لِيُبَيِّنَ لَهُمُ الَّذِيْ يَخْتَلِفُوْنَ فِيْهِ وَلِيَعْلَمَ الَّذِيْنَ كَفَرُوْۤا اَنَّهُمْ كَانُوْا كٰذِبِيْنَ ۟

39. వారు వాదిస్తూ ఉండిన దానిని గురించి వారికి తెలుపటానికి మరియు సత్యతిరస్కారులు తాము నిశ్చయంగా, అబద్ధమాడుతున్నారని తెలుసుకోవటానికి.

اِنَّمَا قَوْلُنَا لِشَيْءٍ اِذَاۤ اَرَدْنٰهُ اَنْ نَّقُوْلَ لَهٗ كُنْ فَيَكُوْنُ ۟۠

40. నిశ్చయంగా, మేము ఏదైనా వస్తువును ఉనికిలోనికి తీసుకురాదలచినపుడు దానిని మేము: "అయిపో!" అని ఆజ్ఞాపిస్తాము. అంతే! అది అయిపోతుంది.[1]

وَالَّذِيْنَ هَاجَرُوْا فِي اللّٰهِ مِنْ بَعْدِ مَا ظُلِمُوْا لَنُبَوِّئَنَّهُمْ فِي الدُّنْيَا حَسَنَةً ؕ وَلَاَجْرُ الْاٰخِرَةِ اَكْبَرُ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ۟ۙ

41. మరియు దౌర్జన్యాన్ని సహించిన తరువాత, ఎవరైతే అల్లాహ్ కొరకు వలసపోతారో;[2] అలాంటి వారికి మేము ప్రపంచంలో తప్పకుండా మంచి స్థానాన్ని నొసంగుతాము. మరియు వారి పరలోక ప్రతిఫలం దానికంటే గొప్పగా ఉంటుంది. ఇది వారు తెలుసుకొని ఉంటే ఎంత బాగుండేది!

الَّذِيْنَ صَبَرُوْا وَعَلٰى رَبِّهِمْ يَتَوَكَّلُوْنَ ۟

42. అలాంటి వారే సహనం వహించినవారు మరియు తమ ప్రభువును నమ్ముకున్న వారు.

وَمَاۤ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ اِلَّا رِجَالًا نُّوْحِيْۤ اِلَيْهِمْ

43. మరియు (ఓ ము'హమ్మద్!) నీకు

---

1. ఈ విధమైన వాక్యం 'కున్ ఫ యకూన్' ఖుర్ఆన్‌లో 8 సార్లు వచ్చింది. చూడండి, 2:117 వ్యాఖ్యానం4. పునరుత్థానదినం కొరకు చూడండి, 16:77.

2. హిజ్రతున్: Migration, Exodus, వలసపోవటం, ప్రస్థానం, అంటే అల్లాహ్ ధర్మం కొరకు, అల్లాహ్ ప్రీతి కొరకు, తన దేశాన్ని బంధు స్నేహితులను విడిచి - అల్లాహ్ ధర్మం మీద ఉండటానికి ఆటంకాలు లేని - ఇతర దేశానికి వెళ్ళిపోవటం. ఈ ఆయత్‌లో ఇలాంటి ముహాజిర్‌ల ప్రస్తావన వచ్చింది. బహుశా ఈ ఆయత్ ఆ ముహాజిర్‌లను గురించి అవతరింపజేయబడి ఉండవచ్చు, ఎవరైతే మక్కా ముష్రికుల బాధలను సహించలేక 'హబషా (అబిసీనియా)కు వలసపోయారో! వారిలో 'ఉస్మాన్ (ర'ది.'అ.) మరియు అతని భార్య దైవప్రవక్త ('స'అస) కూతురు, రుఖయ్యా (ర. 'అన్హా) కూడా - ఇతర దాదాపు నూరుమంది వలసపోయిన వారితో సహా - ఉన్నారు.

www.Quranpdf.blogspot.in

فَسۡـَٔلُوٓاْ أَهۡلَ ٱلذِّكۡرِ إِن كُنتُمۡ لَا تَعۡلَمُونَ ٤٣

పూర్వం కూడా మేము పంపిన ప్రవక్తలందరూ పురుషులే (మానవులే)! [1] మేము వారిపై దివ్యజ్ఞానాన్ని (వ'హీని) అవతరింపజేశాము. కావున ఇది మీకు తెలియకపోతే పూర్వగ్రంథ ప్రజలను అడగండి.

بِٱلۡبَيِّنَٰتِ وَٱلزُّبُرِۗ وَأَنزَلۡنَآ إِلَيۡكَ ٱلذِّكۡرَ لِتُبَيِّنَ لِلنَّاسِ مَا نُزِّلَ إِلَيۡهِمۡ وَلَعَلَّهُمۡ يَتَفَكَّرُونَ ٤٤

44. (పూర్వపు ప్రవక్తలను) మేము స్పష్టమైన నిదర్శనాలతో మరియు గ్రంథాలు ('జబూర్) లతో పంపాము. మరియు (ఓ ప్రవక్తా!) ఇప్పుడు ఈ జ్ఞాపికను (గ్రంథాన్ని) నీపై అవతరింపజేసింది, వారివద్దకు అవతరింపజేయబడిన దానిని వారికి నీవు స్పష్టంగా వివరించటానికి మరియు బహుశా వారు ఆలోచిస్తారేమోనని!

أَفَأَمِنَ ٱلَّذِينَ مَكَرُواْ ٱلسَّيِّـَٔاتِ أَن يَخۡسِفَ ٱللَّهُ بِهِمُ ٱلۡأَرۡضَ أَوۡ يَأۡتِيَهُمُ ٱلۡعَذَابُ مِنۡ حَيۡثُ لَا يَشۡعُرُونَ ٤٥

45. దుష్టపన్నాగాలు చేస్తున్నవారు - అల్లాహ్ తమను భూమిలోనికి దిగిపోయినట్లు చేయకుండా, లేదా తాము ఊహించని వైపు నుండి తమపై శిక్ష అవతరింపజేయకుండా - తాము సురక్షితంగా ఉన్నారనుకొంటున్నారా ఏమిటి?

أَوۡ يَأۡخُذَهُمۡ فِي تَقَلُّبِهِمۡ فَمَا هُم بِمُعۡجِزِينَ ٤٦

46. లేదా వారు తిరుగాడుతున్నపుడు, అకస్మాత్తుగా ఆయన వారిని పట్టుకుంటే, వారు ఆయన (పట్టు)నుండి తప్పించుకోగలరా?

أَوۡ يَأۡخُذَهُمۡ عَلَىٰ تَخَوُّفٖ فَإِنَّ رَبَّكُمۡ لَرَءُوفٞ رَّحِيمٌ ٤٧

47. లేదా, వారిని భయకంపితులుజేసి పట్టుకోవచ్చు కదా! కాని నిశ్చయంగా, నీ ప్రభువు మహా కనికరుడు, అపార కరుణాప్రదాత.

أَوَلَمۡ يَرَوۡاْ إِلَىٰ مَا خَلَقَ ٱللَّهُ مِن شَيۡءٖ يَتَفَيَّؤُاْ ظِلَٰلُهُۥ عَنِ ٱلۡيَمِينِ وَٱلشَّمَآئِلِ سُجَّدٗا لِّلَّهِ وَهُمۡ دَٰخِرُونَ ٤٨

48. ఏమీ? వారు అల్లాహ్ సృష్టించిన ప్రతి వస్తువునూ గమనించటం (చూడటం) లేదా? వాటి నీడలు కుడివైపుకూ, ఎడమవైపుకూ వంగుతూ ఉండి, అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేస్తూ,

---

1. ఇక్కడ విశదమయ్యేదేమిటంటే ప్రతి సమాజంలో దైవప్రవక్త ('అ.స.)లు పంపబడ్డారు. వారందరూ మానవులే. అయితే ము'హమ్మద్ ('స'అస) మానవుడైతే ఇందులో ఆశ్చర్యమేముంది. ఏ ప్రవక్తకు కూడా అగోచర జ్ఞానం లేదు. మీకు తెలియనిచో పూర్వగ్రంథ ప్రజలను అడగండి. వారి ప్రవక్తలు కూడా మానవులే. ఇంకా చూడండి, 6:50, 7:188, 11:31.

www.Quranpdf.blogspot.in

ఎలా వినమ్రత చూపుతున్నాయో?[1]

49. మరియు ఆకాశాలలోను మరియు భూమిలోను ఉన్న సమస్త ప్రాణులు మరియు దేవదూతలు అందరూ అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉంటారు. వారెన్నడూ (తమ ప్రభువు సన్నిధిలో) గర్వపడరు.

وَلِلّٰهِ يَسْجُدُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ مِنْ
دَآبَّةٍ وَّالْمَلٰٓئِكَةُ وَهُمْ لَا يَسْتَكْبِرُوْنَ ﴿٤٩﴾

50. వారు తమపై నున్న ప్రభువునకు భయపడుతూ, తమకు ఆజ్ఞాపించిన విధంగా నడుచుకుంటారు. (1/2)

يَخَافُوْنَ رَبَّهُمْ مِّنْ فَوْقِهِمْ وَيَفْعَلُوْنَ مَا يُؤْمَرُوْنَ ﴿٥٠﴾

51. * మరియు అల్లాహ్ ఇలా ఆజ్ఞాపించాడు: "(ఓ మానవులారా!) ఇద్దరిని ఆరాధ్యదైవాలుగా చేసుకోకండి. నిశ్చయంగా, ఆరాధ్యదైవం ఆయన (అల్లాహ్) ఒక్కడే! కావున నాకే భీతిపరులై ఉండండి."[2]

وَقَالَ اللّٰهُ لَا تَتَّخِذُوْٓا اِلٰهَيْنِ اثْنَيْنِ ۚ اِنَّمَا هُوَ اِلٰهٌ
وَّاحِدٌ ۚ فَاِيَّايَ فَارْهَبُوْنِ ﴿٥١﴾

52. మరియు ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకు చెందినదే! మరియు నిరంతర విధేయతకు కేవలం ఆయనే అర్హుడు.[3] ఏమీ? మీరు అల్లాహ్‌ను కాదని ఇతరులకు భయభక్తులు చూపుతారా?

وَلَهٗ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلَهُ الدِّيْنُ
وَاصِبًا ۭ اَفَغَيْرَ اللّٰهِ تَتَّقُوْنَ ﴿٥٢﴾

53. మరియు మీకు లభించిన అనుగ్రహాలన్నీ కేవలం అల్లాహ్ నుండి వచ్చినవే. అంతే గాక మీకు ఆపదలు వచ్చినపుడు కూడా మీరు సహాయం కొరకు ఆయననే మొరపెట్టుకుంటారు కదా![4]

وَمَا بِكُمْ مِّنْ نِّعْمَةٍ فَمِنَ اللّٰهِ ثُمَّ اِذَا مَسَّكُمُ الضُّرُّ
فَاِلَيْهِ تَجْـَٔرُوْنَ ﴿٥٣﴾

---

1. చూడండి, 13:15.

2. ఏకైక ఆరాధ్యుడు అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. అలా ఉంటే విశ్వవ్యవస్థ ఈ విధంగా శాంతియుతంగా నడిచేదికాదు. అప్పుడు విశ్వంలో అల్లకల్లోలం రేకెత్తి ఉండేది. చూడండి, 21:22.

3. చూడండి, 39:2-3.

4. అలాంటప్పుడు మీరు ఇతరులను అల్లాహ్ (సు.తా.)కు సాటిగా నిలబెట్టి, వారిని ఎందుకు ఆరాధిస్తున్నారు? చూడండి, 6:40-44.

www.Quranpdf.blogspot.in

ثُمَّ إِذَا كَشَفَ الضُّرَّ عَنكُمْ إِذَا فَرِيقٌ مِّنكُم بِرَبِّهِمْ يُشْرِكُونَ ﴿٥٤﴾

54. తరువాత ఆయన మీ ఆపదలు తొలగించినపుడు; మీలో కొందరు మీ ప్రభువుకు సాటి (షరీక్‌లను) కల్పించసాగుతారు;

لِيَكْفُرُوا بِمَا آتَيْنَاهُمْ ۚ فَتَمَتَّعُوا ۖ فَسَوْفَ تَعْلَمُونَ ﴿٥٥﴾

55. మేము చేసిన ఉపకారానికి కృతఘ్నతగా. సరే (కొంతకాలం) సుఖాలను అనుభవించండి. తరువాత మీరు తెలుసుకుంటారు.[1]

وَيَجْعَلُونَ لِمَا لَا يَعْلَمُونَ نَصِيبًا مِّمَّا رَزَقْنَاهُمْ ۗ تَاللَّهِ لَتُسْأَلُنَّ عَمَّا كُنتُمْ تَفْتَرُونَ ﴿٥٦﴾

56. మరియు మేము వారికి ఇచ్చిన జీవనోపాధినుండి కొంత భాగాన్ని, తాము ఏమాత్రం ఎరుగని తమ (బూటక దైవాల) కొరకు నిర్ణయించుకుంటారు వారు.[2] అల్లాహ్‌తోడు! మీరు కల్పిస్తున్న ఈ బూటక (కల్పిత) దైవాలను గురించి మీరు తప్పక ప్రశ్నించబడతారు.

وَيَجْعَلُونَ لِلَّهِ الْبَنَاتِ سُبْحَانَهُ ۙ وَلَهُم مَّا يَشْتَهُونَ ﴿٥٧﴾

57. మరియు వారు అల్లాహ్‌కేమో కుమార్తెలను అంటగడుతున్నారు - ఆయన సర్వలోపాలకు అతీతుడు - మరియు తమకేమో తాముకోరేది[3] (నియమించుకుంటున్నారు).

وَإِذَا بُشِّرَ أَحَدُهُم بِالْأُنثَىٰ ظَلَّ وَجْهُهُ مُسْوَدًّا وَهُوَ كَظِيمٌ ﴿٥٨﴾

58. మరియు వారిలో ఎవడికైనా బాలిక (పుట్టిందనే) శుభవార్త అందజేస్తే; అతని ముఖం నల్లబడిపోతుంది. అతడు తన క్రోధావేశాన్ని అణచుకోవటానికి ప్రయత్నిస్తాడు.

يَتَوَارَىٰ مِنَ الْقَوْمِ مِن سُوءِ مَا بُشِّرَ بِهِ ۚ أَيُمْسِكُهُ عَلَىٰ هُونٍ أَمْ يَدُسُّهُ فِي التُّرَابِ ۗ أَلَا سَاءَ مَا يَحْكُمُونَ ﴿٥٩﴾

59. తనకు ఇవ్వబడిన శుభవార్తను (అతడు) దుర్వార్తగా భావించి, తనజాతి వారి నుండి దాక్కుంటూ తిరుగుతాడు. అవమానాన్ని భరించి దానిని (ఆ బాలికను) ఉంచుకోవాలా? లేక, దానిని మట్టిలో పూడ్చివేయాలా? అని ఆలోచిస్తాడు. చూడండి! వారి నిర్ణయం ఎంత దారుణమైనదో![4]

---

1. చూడండి, 14:30.

2. చూడండి, 6:136.

3. చూడండి, 53:19-22, ముష్రిక్ 'అరబ్బులు లాత్, 'ఉ'జ్జా, మనాత్ అనే ఆడ దేవతలను పూజించేవారు. వారు వారిని దైవదూతలుగా అల్లాహుతా'ఆలా కుమార్తెలుగా పరిగణించేవారు.

4. ముష్రిక్ 'అరబ్బులు, ఇస్లాంకు పూర్వం ఆడబిడ్డ పుట్టుకను ఎంతో అవమానంగా భావించే వారు,

www.Quranpdf.blogspot.in

لِلَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ مَثَلُ السَّوْءِ ۖ وَلِلَّهِ الْمَثَلُ الْأَعْلَىٰ ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ٦٠

60. ఎవరైతే పరలోకాన్ని విశ్వసించరో వారే దుష్టులుగా పరిగణింపబడే వారు. మరియు అల్లాహ్ మాత్రమే సర్వోన్నతుడిగా పరిగణింప బడేవాడు. మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَلَوْ يُؤَاخِذُ اللَّهُ النَّاسَ بِظُلْمِهِمْ مَا تَرَكَ عَلَيْهَا مِنْ دَابَّةٍ وَلَٰكِنْ يُؤَخِّرُهُمْ إِلَىٰ أَجَلٍ مُسَمًّى ۖ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لَا يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا يَسْتَقْدِمُونَ ٦١

61. మరియు ఒకవేళ అల్లాహ్ మానవులను - వారు చేసే దుర్మార్గానికి - పట్టుకోదలిస్తే, భూమిపై ఒక్క ప్రాణిని కూడ వదిలేవాడు కాదు.[1] కాని, ఆయన ఒక నిర్ణీత కాలంవరకు వారికి వ్యవధినిస్తున్నాడు. ఇక, వారి కాలం వచ్చినప్పుడు వారు, ఒక ఘడియ వెనుక గానీ మరియు ముందు గానీ కాలేరు.[2]

وَيَجْعَلُونَ لِلَّهِ مَا يَكْرَهُونَ وَتَصِفُ أَلْسِنَتُهُمُ الْكَذِبَ أَنَّ لَهُمُ الْحُسْنَىٰ ۖ لَا جَرَمَ أَنَّ لَهُمُ النَّارَ وَأَنَّهُمْ مُفْرَطُونَ ٦٢

62. మరియు వారు తమకు ఇష్టంలేని దానిని అల్లాహ్ కొరకు నియమిస్తారు. "నిశ్చయంగా, వారికి ఉన్నదంతా శుభమే (మేలైనదే)." అని వారి నాలుకలు అబద్ధం పలుకుతున్నాయి. నిస్సందేహంగా, వారు నరకాగ్ని పాలవుతారు. మరియు నిశ్చయంగా, వారందులోకి త్రోయబడి, వదలబడతారు.

تَاللَّهِ لَقَدْ أَرْسَلْنَا إِلَىٰ أُمَمٍ مِنْ قَبْلِكَ فَزَيَّنَ لَهُمُ الشَّيْطَانُ أَعْمَالَهُمْ فَهُوَ وَلِيُّهُمُ الْيَوْمَ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ٦٣

63. అల్లాహ్‌తోడు, (ఓ ప్రవక్తా!) వాస్తవానికి, నీకు పూర్వమున్న సమాజాల వారివద్దకు, మేము ప్రవక్తలను పంపాము! కాని షై'తాన్ వారి (దుష్ట) కర్మలను వారికి మంచివిగా కనిపించేటట్లు చేశాడు. అదేవిధంగా ఈనాడు కూడా వాడు వారి స్నేహితుడిగా ఉన్నాడు.[3] మరియు వారికి

కొందరు ఆ ఆడబిడ్డను సజీవంగా భూమిలో పాతేవారు. చూడండి, 81:8.

1. అల్లాహుతా'ఆలా ప్రజలను ప్రతి పాపానికి పట్టి శిక్షించడు. కాని పాపాత్ముల పాపాలు చాలా అయినప్పుడు అల్లాహ్ (సు.తా.) శిక్ష వచ్చి పడుతోంది. ఆ సమయంలో పుణ్యాత్ములు కూడా దాని నుండి తప్పించు కోలేరు. కాని వారు (పుణ్యాత్ములు) పరలోకంలో అల్లాహ్ (సు.తా.) సన్నిహితులలో ఉంటారు. ('స.బు'ఖారీ, 2118, 'స. ముస్లిం, 2206 మరియు 2210).

2. దీని మరొక తాత్పర్యం ఈ విధంగా ఉంది: 'ఇక వారి కాలం వచ్చినపుడు, వారు దానిని ఒక్కఘడియ ఆలస్యం చేయలేరు, లేక ఒక్కఘడియ ముందుగానూ తేలేరు.'

3. వలి, వలియ - నుండి వచ్చింది. వలియ దగ్గరివాడు, స్నేహితుడు, ప్రియుడు, మిత్రుడు,

www.Quranpdf.blogspot.in

బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَمَآ أَنزَلۡنَا عَلَيۡكَ ٱلۡكِتَٰبَ إِلَّا لِتُبَيِّنَ لَهُمُ
ٱلَّذِي ٱخۡتَلَفُواْ فِيهِ وَهُدٗى وَرَحۡمَةٗ
لِّقَوۡمٖ يُؤۡمِنُونَ ٦٤

64. మరియు మేము ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) నీపై అవతరింపజేసింది, వారు విభేదాలకు గురిఅయిన విషయాన్ని వారికి నీవు స్పష్టం చేయటానికీ మరియు విశ్వసించే జనుల కొరకు మార్గదర్శకత్వంగా మరియు కారుణ్యంగానూ ఉంచటానికి!

وَٱللَّهُ أَنزَلَ مِنَ ٱلسَّمَآءِ مَآءٗ فَأَحۡيَا بِهِ ٱلۡأَرۡضَ بَعۡدَ
مَوۡتِهَآۚ إِنَّ فِي ذَٰلِكَ لَأٓيَةٗ لِّقَوۡمٖ يَسۡمَعُونَ ٦٥

65. మరియు అల్లాహ్ ఆకాశం నుండి నీటిని కురిపించి, దానిద్వారా నిర్జీవంగాఉన్న భూమిలో జీవంపోశాడు. నిశ్చయంగా, ఇందులో వినేవారికి సూచన ఉంది.

وَإِنَّ لَكُمۡ فِي ٱلۡأَنۡعَٰمِ لَعِبۡرَةٗۖ نُّسۡقِيكُم مِّمَّا فِي بُطُونِهِۦ مِنۢ
بَيۡنِ فَرۡثٖ وَدَمٖ لَّبَنًا خَالِصٗا سَآئِغٗا لِّلشَّٰرِبِينَ ٦٦

66. మరియు నిశ్చయంగా, మీకు పశువులలో ఒక గుణపాఠం ఉంది. వాటి కడుపులలో ఉన్న దానిని (పాలను) మేము మీకు త్రాగటానికి ఇస్తున్నాము. అది మలం మరియు రక్తముల మధ్యనున్న నిర్మల(స్వచ్ఛ)మైన పాలు, త్రాగేవారికి ఎంతో రుచికరమైనది.

وَمِن ثَمَرَٰتِ ٱلنَّخِيلِ وَٱلۡأَعۡنَٰبِ تَتَّخِذُونَ مِنۡهُ سَكَرٗا
وَرِزۡقًا حَسَنًاۚ إِنَّ فِي ذَٰلِكَ لَأٓيَةٗ لِّقَوۡمٖ يَعۡقِلُونَ ٦٧

67. మరియు ఖర్జూరపు మరియు ద్రాక్ష ఫలాలనుండి మీరు మత్తుపానీయం మరియు మంచి ఆహారం కూడా పొందుతారు.[1] నిశ్చయంగా, ఇందులో బుద్ధిమంతులకు సూచన ఉంది.

وَأَوۡحَىٰ رَبُّكَ إِلَى ٱلنَّحۡلِ أَنِ ٱتَّخِذِي مِنَ ٱلۡجِبَالِ
بُيُوتٗا وَمِنَ ٱلشَّجَرِ وَمِمَّا يَعۡرِشُونَ ٦٨

68. మరియు నీ ప్రభువు తేనెటీగకు ఈ విధంగా ఆదేశమిచ్చాడు:[2] "నీవు కొండలలో, చెట్లలో మరియు మానవుల కట్టడాలలో నీ

స'హాయకుడు, ఆధారమిచ్చే, కాపాడే, ఆశ్రయమిచ్చే, పోషించే వాడు. అల్లాహ్ (సు.తా.) విశ్వాసుల వలి, అని 2:257 మరియు 3:68 లో పేర్కొనబడింది. ఆదేవిధంగా విశ్వాసులు అల్లాహ్ (సు.తా.)కు వలి అని 10:62లో ఉంది. మరియు తాగూత్ సత్యతిరస్కారుల అవ్‌లియా అని 2:257లో పేర్కొనబడింది.

1. ఈ ఆయత్ అవతరింపజేయబడిన 10 సంవత్సరాల తరువాత మద్యపానాన్ని నిషిద్ధం ('హరామ్)చేసే ఆయత్‌లు (5:90-91) అవతరింపజేయబడ్డాయి. ఇక్కడ మద్యపానాన్ని గురించి అయిష్టత పేర్కొనబడింది.

2. ఇక్కడ వ'హీ అంటే అల్లాహ్ (సు.తా.) దానికి ఇచ్చిన జ్ఞానం అని అర్థం.

www.Quranpdf.blogspot.in

తెట్టెలను కట్టుకో!

ثُمَّ كُلِي مِن كُلِّ الثَّمَرَاتِ فَاسْلُكِي سُبُلَ رَبِّكِ ذُلُلًا ۚ
يَخْرُجُ مِن بُطُونِهَا شَرَابٌ مُّخْتَلِفٌ أَلْوَانُهُ فِيهِ
شِفَاءٌ لِّلنَّاسِ ۗ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لِّقَوْمٍ يَتَفَكَّرُونَ ٦٩

69. "తరువాత అన్నిరకాల ఫలాలను తిను. ఇలా నీ ప్రభువు మార్గాలపై సమ్రతతో నడువు." దాని కడుపునుండి. రంగురంగుల పానకం (తేనే) ప్రసవిస్తుంది; అందులో మానవులకు వ్యాధినివారణ ఉంది. నిశ్చయంగా, ఇందులో ఆలోచించే వారికి సూచన ఉంది.

وَاللَّهُ خَلَقَكُمْ ثُمَّ يَتَوَفَّاكُمْ ۚ وَمِنكُم مَّن يُرَدُّ إِلَىٰ أَرْذَلِ
الْعُمُرِ لِكَيْ لَا يَعْلَمَ بَعْدَ عِلْمٍ شَيْئًا ۚ إِنَّ اللَّهَ عَلِيمٌ
قَدِيرٌ ٧٠

70. మరియు అల్లాహ్ యే మిమ్మల్ని సృష్టించాడు, తరువాత మిమ్మల్ని మరణింపజేస్తాడు. మరియు మీలోకొందరు అతి నికృష్టమైన (ముసలి) వయస్సుకు చేరుతారు. అప్పుడు అతడు అంతా తెలిసినా, ఏమీ తెలియని వాడిగా అయిపోతాడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు.

وَاللَّهُ فَضَّلَ بَعْضَكُمْ عَلَىٰ بَعْضٍ فِي الرِّزْقِ ۚ فَمَا
الَّذِينَ فُضِّلُوا بِرَادِّي رِزْقِهِمْ عَلَىٰ مَا مَلَكَتْ أَيْمَانُهُمْ فَهُمْ
فِيهِ سَوَاءٌ ۚ أَفَبِنِعْمَةِ اللَّهِ يَجْحَدُونَ ٧١

71. మరియు అల్లాహ్ జీవనోపాధి విషయంలో మీలో కొందరికి మరికొందరిపై ఆధిక్యతను ప్రసాదించాడు. కాని ఈ ఆధిక్యత ఇవ్వబడినవారు తమ జీవనోపాధిని తమ అధీనంలో ఉన్నవారికి (బానిసలకు) ఇవ్వటానికి ఇష్టపడరు. ఎందుకంటే వారు తమతో సమానులు అవుతారేమోనని! ఏమీ? వారు అల్లాహ్ అనుగ్రహాన్ని తిరస్కరిస్తున్నారా?

وَاللَّهُ جَعَلَ لَكُم مِّنْ أَنفُسِكُمْ أَزْوَاجًا وَجَعَلَ
لَكُم مِّنْ أَزْوَاجِكُم بَنِينَ وَحَفَدَةً وَرَزَقَكُم
مِّنَ الطَّيِّبَاتِ ۚ أَفَبِالْبَاطِلِ يُؤْمِنُونَ وَبِنِعْمَتِ
اللَّهِ هُمْ يَكْفُرُونَ ٧٢

72. మరియు అల్లాహ్ మీవంటి వారి నుండియే మీ సహవాసు(అ'జ్వాజ్)లను పుట్టించాడు. మరియు మీ సహవాసుల నుండి మీకు పిల్లలను మరియు మనమళ్ళను ప్రసాదించి, మీకు ఉత్తమమైన జీవనోపాధులను కూడా సమకూర్చాడు. అయినా వారు (మానవులు) అసత్యమైన వాటిని (దైవాలుగా) విశ్వసించి, అల్లాహ్ అనుగ్రహాలను తిరస్కరిస్తారా?

وَيَعْبُدُونَ مِن دُونِ اللَّهِ مَا لَا يَمْلِكُ لَهُمْ

73. మరియు వారు అల్లాహ్‌ను వదలి, ఆకాశాలనుండి గానీ, భూమినుండి గానీ వారికి

www.Quranpdf.blogspot.in

رِزْقًا مِّنَ السَّمٰوٰتِ وَالْاَرْضِ شَيْـًٔا وَّلَا يَسْتَطِيْعُوْنَ ۝٧٣

ఎలాంటి జీవనోపాధిని సమకూర్చలేని మరియు కనీసం (సమకూర్చే) సామర్థ్యం కూడా లేనివారిని ఆరాధిస్తున్నారు.

فَلَا تَضْرِبُوْا لِلّٰهِ الْاَمْثَالَ ۭ اِنَّ اللّٰهَ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ۝٧٤

74. కావున అల్లాహ్‌కు పోలికలు కల్పించకండి.[1] నిశ్చయంగా, అల్లాహ్‌కు అంతా తెలుసు మరియు మీకేమీ తెలియదు. (5/8)

ضَرَبَ اللّٰهُ مَثَلًا عَبْدًا مَّمْلُوْكًا لَّا يَقْدِرُ عَلٰي شَيْءٍ وَّمَنْ رَّزَقْنٰهُ مِنَّا رِزْقًا حَسَنًا فَهُوَ يُنْفِقُ مِنْهُ سِرًّا وَّجَهْرًا ۭ هَلْ يَسْتَوٗنَ ۭ اَلْحَمْدُ لِلّٰهِ ۭ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝٧٥

75. * అల్లాహ్ ఒక ఉపమానం ఇచ్చాడు: ఒకడు బానిసగా ఇతరుని యజమాన్యంలో ఉన్న వాడు. అతడు ఏ విధమైన అధికారం లేని వాడు, మరొకడు మా నుండి మంచి జీవనోపాధి పొందిన వాడు. అతడు దానిలో నుండి రహస్యంగాను మరియు బహిరంగంగాను ఖర్చు చేయగలవాడు. ఏమీ? వీరిద్దరు సమానులవుతారా? సర్వస్తోత్రాలకు అర్హుడు కేవలం అల్లాహ్ మాత్రమే! కానీ, చాలా మందికి ఇది తెలియదు.

وَضَرَبَ اللّٰهُ مَثَلًا رَّجُلَيْنِ اَحَدُهُمَآ اَبْكَمُ لَا يَقْدِرُ عَلٰي شَيْءٍ وَّهُوَ كَلٌّ عَلٰي مَوْلٰىهُ ۙ اَيْنَمَا يُوَجِّهْهُّ لَا يَاْتِ بِخَيْرٍ ۭ هَلْ يَسْتَوِيْ هُوَ ۙ وَمَنْ يَّاْمُرُ بِالْعَدْلِ ۙ وَهُوَ عَلٰي صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝٧٦

76. అల్లాహ్ ఇద్దరు పురుషుల, మరొక ఉపమానం ఇచ్చాడు: వారిలో ఒకడు మూగ వాడు, అతడు ఏమీ చేయలేడు, అతడు తన యజమానికి భారమై ఉన్నాడు. అతనిని ఎక్కడికి పంపినా మేలైనపని చేయలేడు. ఏమీ? ఇటువంటి వాడు మరొకనితో - ఎవడైతే న్యాయాన్ని పాటిస్తూ, ఋజుమార్గంపై నడుస్తున్నాడో - సమానుడు కాగలడా?[2]

---

1. 'మీరు ఒకపెద్ద ఉద్యోగి దగ్గరికి పోవాలంటే మొదట అతని సెక్రేటరీ ద్వారా సమయం తీసుకోవలసి ఉంటుంది. అదేవిధంగా అల్లాహుతా'ఆలా వద్దకు చేరటానికి సిఫారసు కావాలి.' అని కొందరు, అల్లాహ్(సు.తా)కు బదులుగా ఇతరులను వేడుకునేవారు వాదిస్తారు. వారు తప్పుదారిలో ఉన్నారు. ఇక్కడ అల్లాహ్ (సు.తా) అంటున్నాడు: 'మీరు ఆయనను ఇతరులతో పోల్చకండి. ఆయనతో పోల్చదగినది ఏదీ లేదు,' అని. అల్లాహుతా'ఆలా ఏకైకుడు, సర్వసమర్థుడు అంతా ఎరుగువాడు. ఆయన ప్రసన్నతను పొందటానికి, ఆయన (సు.తా.) ప్రవక్తల ద్వారా చూపిన మార్గం (సత్యధర్మమైన ఇస్లాం) మీద నడిచి, సత్కార్యాలు చేయటమే చాలు. చూడండి,10:3.

2. సమానుడు కాజాలడు అని అర్థం.

www.Quranpdf.blogspot.in

وَلِلّٰهِ غَيْبُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَاۤ اَمْرُ السَّاعَةِ اِلَّا كَلَمْحِ الْبَصَرِ اَوْ هُوَ اَقْرَبُ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَیْءٍ قَدِیْرٌ ۝٧٧

77. మరియు ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ ఉన్న అగోచర విషయాల జ్ఞానం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. అంతిమ గడియ కేవలం రెప్పపాటు కాలంలో లేదా అంతకు ముందే సంభవించవచ్చు! నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَاللّٰهُ اَخْرَجَكُمْ مِّنْۢ بُطُوْنِ اُمَّهٰتِكُمْ لَا تَعْلَمُوْنَ شَیْـًٔا ۙ وَّجَعَلَ لَكُمُ السَّمْعَ وَالْاَبْصَارَ وَالْاَفْـِٕدَةَ ۙ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝٧٨

78. మరియు అల్లాహ్, మిమ్మల్ని మీ తల్లుల గర్భాలనుండి, బయటికి తీశాడు (పుట్టించాడు) అప్పుడు మీకేమీ తెలియదు. మరియు మీకు వినికిడినీ, దృష్టినీ మరియు హృదయాలను ప్రసాదించాడు. బహుశా మీరు కృతజ్ఞులై ఉంటారని.[1]

اَلَمْ يَرَوْا اِلَى الطَّيْرِ مُسَخَّرٰتٍ فِیْ جَوِّ السَّمَآءِ ؕ مَا یُمْسِكُهُنَّ اِلَّا اللّٰهُ ؕ اِنَّ فِیْ ذٰلِكَ لَاٰیٰتٍ لِّقَوْمٍ یُّؤْمِنُوْنَ ۝٧٩

79. ఏమీ? వారు పక్షులను ఆకాశం మధ్యలో తాటస్థ్యస్థితిలో (పడిపోకుండా) ఎగురుతూఉండేది, గమనించడం లేదా? వాటిని అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ (ఆకాశంలో) నిలుపలేరు. నిశ్చయంగా, ఇందులో విశ్వసించే వారికి సూచనలు ఉన్నాయి.

وَاللّٰهُ جَعَلَ لَكُمْ مِّنْۢ بُیُوْتِكُمْ سَكَنًا وَّجَعَلَ لَكُمْ مِّنْ جُلُوْدِ الْاَنْعَامِ بُیُوْتًا تَسْتَخِفُّوْنَهَا یَوْمَ ظَعْنِكُمْ وَیَوْمَ اِقَامَتِكُمْ ۙ وَمِنْ اَصْوَافِهَا

80. మరియు అల్లాహ్ మీకు, మీ గృహాలలో నివాసం ఏర్పరిచాడు. మరియు పశువుల చర్మాలతో మీకు ఇండ్లు (గుడారాలు) నిర్మించాడు. అవి మీకు ప్రయాణం లో ఉన్నప్పుడు మరియు

---

1. నా దాసుడు నా సాన్నిహిత్యాన్ని పొందటానికి నేను అతనికి విధి ఫ'ర్ద్‌గా చేసిన వాటిపై అమలు చేస్తాడు. ఆ తరువాత నవాఫిల్ ద్వారా కూడా మరింత నా సాన్నిహిత్యాన్ని పొందటానికి ప్రయత్నిస్తాడు. మరియు నేను అతనిని ప్రేమిస్తాను. నేను అతనిని ప్రేమించినపుడు నేను అతని చెవి అవుతాను దానితో అతడు వింటాడు. అతని కన్ను అవుతాను దానితో అతడు చూస్తాడు, అతని చేయి అవుతాను దానితో అతడు పట్టుకుంటాడు, కాలు అవుతాను దానితో అతడు నడుస్తాడు మరియు అతడు నన్ను అడిగిన దానిని నేను అతనికి ఇస్తాను. నన్ను శరణు వేడుకుంటే, నేను శరణు ఇస్తాను. ('స.బు'ఖారీ, కితాబ్ అర్రిఖాఖ్). దీనిని తప్పుగా అర్థం చేసుకోరాదు. ఏ మానవుడైతే తన ఆరాధన మరియు విధేయతలో కేవలం అల్లాహ్(సు.తా.)నే ప్రత్యేకించుకుంటాడో అతడు అల్లాహ్ (సు.తా.)కు ఇష్టం లేనటువంటిది ఏదీ వినడు, చూడడు, చేయడు మరియు పలకడు. అతడు చేసే ప్రతికార్యం కేవలం అల్లాహ్ (సు.తా.) సంతుష్టి పొందడానికే ఉంటుంది.

www.Quranpdf.blogspot.in

وَأَوْبَارِهَا وَأَشْعَارِهَا أَثَاثًا وَمَتَاعًا
إِلَىٰ حِينٍ ۝٨٠

మీరు బసచేసినప్పుడు, చాలా తేలికగా ఉంటాయి. వాటి ఉన్నితో, బొచ్చుగల చర్మాలతో మరియు వెంట్రుకలతో గృహోపకరణ సామగ్రి మరియు కొంతకాలం సుఖంగా గడుపుకునే వస్తువులను (మీ కొరకు సృష్టించాడు).

وَاللَّهُ جَعَلَ لَكُم مِّمَّا خَلَقَ ظِلَالًا وَجَعَلَ لَكُم
مِّنَ الْجِبَالِ أَكْنَانًا وَجَعَلَ لَكُمْ سَرَابِيلَ
تَقِيكُمُ الْحَرَّ وَسَرَابِيلَ تَقِيكُم بَأْسَكُمْ كَذَٰلِكَ
يُتِمُّ نِعْمَتَهُ عَلَيْكُمْ لَعَلَّكُمْ تُسْلِمُونَ ۝٨١

81. మరియు అల్లాహ్ తాను సృష్టించిన వస్తువులలో కొన్నింటిని నీడకొరకు నియమించాడు మరియు పర్వతాలలో మీకు రక్షణాస్థలాలను ఏర్పరచాడు. మరియు మీరు వేడినుండి కాపాడుకోవటానికి వస్త్రాలను మరియు యుద్ధం నుండి కాపాడుకోవటానికి కవచాలను ఇచ్చాడు. మీరు ఆయనకు విధేయులై ఉండాలని, ఈ విధంగా ఆయన మీపై తన అనుగ్రహాలను పూర్తిచేస్తున్నాడు.

فَإِن تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْكَ الْبَلَاغُ الْمُبِينُ ۝٨٢

82. (ఓ ప్రవక్తా!) ఒకవేళ వారు వెనుదిరిగితే, నీ కర్తవ్యం కేవలం సందేశాన్ని స్పష్టంగా అందజేయటం మాత్రమే!

يَعْرِفُونَ نِعْمَتَ اللَّهِ ثُمَّ يُنكِرُونَهَا وَأَكْثَرُهُمُ
الْكَافِرُونَ ۝٨٣

83. వారు అల్లాహ్ ఉపకారాన్ని గుర్తించిన తరువాత దానిని నిరాకరిస్తున్నారు మరియు వారిలో చాలా మంది సత్యతిరస్కారులే!

وَيَوْمَ نَبْعَثُ مِن كُلِّ أُمَّةٍ شَهِيدًا ثُمَّ لَا
يُؤْذَنُ لِلَّذِينَ كَفَرُوا وَلَا هُمْ يُسْتَعْتَبُونَ ۝٨٤

84. మరియు (జ్ఞాపకం ఉంచుకోండి), ఆ రోజు మేము ప్రతిసమాజం నుండి ఒక సాక్షిని లేపినిలబెడ్తాము. అప్పుడు సత్య తిరస్కారులకు ఏ విధమైన (సాకులు చెప్ప టానికి) అనుమతి ఇవ్వబడదు[1] మరియు వారికి పశ్చాత్తాపపడే అవకాశం కూడా ఇవ్వబడదు.

وَإِذَا رَأَى الَّذِينَ ظَلَمُوا الْعَذَابَ فَلَا يُخَفَّفُ
عَنْهُمْ وَلَا هُمْ يُنظَرُونَ ۝٨٥

85. మరియు దుర్మార్గులు ఆ శిక్షను చూసినప్పుడు, అది వారి కొరకు తగ్గించడం జరుగదు మరియు వారికి ఎలాంటి వ్యవధి కూడా ఇవ్వబడదు.[2]

---

1. చూడండి, 77:35-36 మరియు 89 వ్యాఖ్యానం.

2. పరలోక జీవితం ప్రతిఫల జీవితం. అక్కడ మంచి కర్మలు చేయటానికి గానీ లేక పశ్చాత్తాపపడటానికి గానీ వ్యవధి ఇవ్వబడదు.

www.Quranpdf.blogspot.in

وَإِذَا رَءَا ٱلَّذِينَ أَشْرَكُوا۟ شُرَكَآءَهُمْ قَالُوا۟ رَبَّنَا هَٰٓؤُلَآءِ شُرَكَآؤُنَا ٱلَّذِينَ كُنَّا نَدْعُوا۟ مِن دُونِكَ ۖ فَأَلْقَوْا۟ إِلَيْهِمُ ٱلْقَوْلَ إِنَّكُمْ لَكَٰذِبُونَ ﴿٨٦﴾

86. మరియు (అల్లాహ్‌కు) సాటి కల్పించిన వారు, తాము సాటిగా నిలిపిన వారిని చూసి అంటారు: ''ఓ మా ప్రభూ! వీరే మేము నీకు సాటి కల్పించి, నీకు బదులుగా ఆరాధించిన వారు.'' కాని (సాటిగా నిలుపబడిన) వారు, సాటి కల్పించినవి వారి మాటలను వారి వైపుకే విసురుతూ అంటారు: ''నిశ్చయంగా, మీరు అసత్యవాదులు.''[1]

وَأَلْقَوْا۟ إِلَى ٱللَّهِ يَوْمَئِذٍ ٱلسَّلَمَ ۖ وَضَلَّ عَنْهُم مَّا كَانُوا۟ يَفْتَرُونَ ﴿٨٧﴾

87. మరియు ఆరోజు (అందరూ) వినమ్రులై తమను తాము అల్లాహ్‌కు అప్పగించుకుంటారు. వారు కల్పించినవి (దైవాలు) వారిని త్యజించి ఉంటాయి.

ٱلَّذِينَ كَفَرُوا۟ وَصَدُّوا۟ عَن سَبِيلِ ٱللَّهِ زِدْنَٰهُمْ عَذَابًا فَوْقَ ٱلْعَذَابِ بِمَا كَانُوا۟ يُفْسِدُونَ ﴿٨٨﴾

88. ఎవరైతే సత్యాన్ని తిరస్కరించి (ప్రజలను) అల్లాహ్ మార్గంనుండి నిరోధించారో వారికి, మేము వారు చేస్తూఉండిన దౌర్జన్యాలకు శిక్ష మీద శిక్ష విధిస్తాము.[2]

وَيَوْمَ نَبْعَثُ فِى كُلِّ أُمَّةٍ شَهِيدًا عَلَيْهِم مِّنْ أَنفُسِهِمْ ۖ وَجِئْنَا بِكَ شَهِيدًا عَلَىٰ هَٰٓؤُلَآءِ ۚ وَنَزَّلْنَا عَلَيْكَ ٱلْكِتَٰبَ تِبْيَٰنًا لِّكُلِّ شَىْءٍ وَهُدًى وَرَحْمَةً وَبُشْرَىٰ لِلْمُسْلِمِينَ ﴿٨٩﴾

89. మరియు (జ్ఞాపకముంచుకోండి) ఆ రోజు మేము ప్రతి సమాజంలో నుండి వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చే వానిని (ప్రవక్తను) లేపి నిలబెడ్తాము. మరియు (ఓ ప్రవక్తా!) మేము నిన్ను వీరికి వ్యతిరేకంగా సాక్ష్యమివ్వటానికి తీసుకువస్తాము.[3] ప్రతివిషయాన్ని స్పష్టపరచటానికి నీపై ఈ దివ్యగ్రంథాన్ని అవతరింపజేశాము. మరియు ఇందులో అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) అయిన వారికి మార్గదర్శకత్వం, కారుణ్యం మరియు

---

1. సాటిగా నిలుపబడిన వారి జవాబుకు చూడండి, 10:29, 46:56, 19:81-82, 29:25, 18:52.

2. తాము స్వయంగా మార్గభ్రష్టులైనదే కాక ఇతరులను, అల్లాహ్ (సు.తా.) మార్గం నుండి ఆపేవారికి రెట్టింపు శిక్ష విధించబడుతుంది.

3. ప్రతి ప్రవక్త తన జాతివారిలో సత్యాన్ని తిరస్కరించిన వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాడు. మరియు ము'హమ్మద్ ('స'అస) మరియు అతని అనుచరు(ర'ది.'అన్హుమ్)లు ప్రవక్త ('అలైహిమ్ స.)ల విషయంలో, వారు సత్యవాదులు మరియు వారు అల్లాహ్ (సు.తా.) సందేశాన్ని ప్రచారం చేశారని సాక్ష్యమిస్తారు. ('స.బు'ఖారీ, తఫ్సీర్ సూరహ్ అన్- నిసా').

www.Quranpdf.blogspot.in

శుభవార్తలూ ఉన్నాయి. (3/4)

إِنَّ اللَّهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْإِحْسَانِ وَإِيتَائِ
ذِي الْقُرْبَىٰ وَيَنْهَىٰ عَنِ الْفَحْشَاءِ وَالْمُنكَرِ
وَالْبَغْيِ ۚ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿٩٠﴾

90. * నిశ్చయంగా, అల్లాహ్ న్యాయం చేయమని మరియు (ఇతరులకు) మేలు చేయమని మరియు దగ్గరి బంధువులకు సహాయం చేయమని మరియు అశ్లీలత, అధర్మం మరియు దౌర్జన్యాలకు దూరంగా ఉండమని ఆజ్ఞాపిస్తున్నాడు.[1] ఆయన ఈ విధంగా మీకు బోధిస్తున్నాడు, బహుశా మీరు హితబోధ గ్రహిస్తారని.

وَأَوْفُوا بِعَهْدِ اللَّهِ إِذَا عَاهَدتُّمْ وَلَا تَنقُضُوا
الْأَيْمَانَ بَعْدَ تَوْكِيدِهَا وَقَدْ جَعَلْتُمُ اللَّهَ
عَلَيْكُمْ كَفِيلًا ۚ إِنَّ اللَّهَ يَعْلَمُ مَا تَفْعَلُونَ ﴿٩١﴾

91. మరియు మీరు అల్లాహ్ పేరుతో వాగ్దానం చేస్తే మీ వాగ్దానాలను తప్పక నెరవేర్చండి. మరియు మీరు ప్రమాణాలను దృఢపరచిన తర్వాత భంగపరచకండి.[2] (ఎందుకంటే) వాస్తవానికి, మీరు అల్లాహ్‌ను మీకు జామీనుదారుగా[3] చేసుకున్నారు. నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَلَا تَكُونُوا كَالَّتِي نَقَضَتْ غَزْلَهَا مِن بَعْدِ

92. మరియు మీరు ఆ స్త్రీవలె కాకండి, ఏ స్త్రీ అయితే స్వయంగా కష్టపడి నూలువడికి గట్టి

---

1. అల్-'అద్లు: తనవారితోనే కాక ఇతరులతో కూడా న్యాయం చేయటం. ఎవరితోనైనా ఉన్న ప్రేమ లేక శత్రుత్వం, న్యాయానికి అడ్డు రాకూడదు. మరొక అర్థం న్యాయంలో హెచ్చుతగ్గులు చేయగూడదు. ధర్మవిషయంలో కూడా ఏ విధమైన అన్యాయం జరుగకూడదు.
అల్-ఇ'హ్సాను: అంటే, ఒకటి: మంచినడవడిక మరియు క్షమాగుణం. రెండోది: న్యాయంగా ఇవ్వవలసిన దానికంటే ఎక్కువ ఇవ్వటం. ఉదా: నూరు రూపాయలు కూలి మాట్లాడుకున్న వానికి పని ముగిసిన తరువాత 110 రూపాయలు ఇవ్వటం. మూడవది: ఏ పని చేసినా కర్తవ్యంగా హృదయపూర్వకంగా చేయటం మరియు ఏకాగ్రచిత్తంతో అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించటం. (అన్‌త'అబుదుల్లాహ క అన్నక తరాహు).
అల్-ఫ'హ్షాఉ': అశ్లీలత, చెడునడత, అసభ్యకరమైన పని, సిగ్గుమాలిన నడవడిక. ఈ కాలంలో ఫ్యాషన్ పేరు మీద జరిగేవి. స్త్రీ పురుషులు సిగ్గు విడిచి, కలసిమెలసి తిరుగటం, డాన్సులు చేయటం, మొదలైనవి. అల్-మున్కరు: షరీయత్ నిషేధించిన పని.
అల్-బ'గీ: అందోళన, అక్రమము, దౌర్జన్యం.

2. దృఢంగా చేసిన ప్రమాణాలు. ఆలోచించకుండా చేసిన ప్రమాణాలకు చూడండి, 2:225. 'ఒకవ్యక్తి ప్రమాణం చేసిన తరువాత తాను చేసిన ప్రమాణం తప్పు అని తెలుసుకుంటే, తన ప్రమాణాన్ని తెంపి పరిహారం (కఫ్ఫార) ఇవ్వాలి.' ('స.ముస్లిం, నం.1272).

3. కఫీలున్: అంటే జామీనుదారు, లేక హామీ ఇచ్చేవాడు అని అర్థం.

www.Quranpdf.blogspot.in

تُوَرُّوا أَنْكَاثًا تَتَّخِذُونَ أَيْمَانَكُمْ دَخَلًا بَيْنَكُمْ أَن تَكُونَ أُمَّةٌ هِيَ أَرْبَىٰ مِنْ أُمَّةٍ إِنَّمَا يَبْلُوكُمُ اللَّهُ بِهِ وَلَيُبَيِّنَنَّ لَكُمْ يَوْمَ الْقِيَامَةِ مَا كُنتُمْ فِيهِ تَخْتَلِفُونَ ﴿٩٢﴾

దారాన్ని చేసిన తరువాత దాన్ని ముక్కలు ముక్కలుగా త్రెంచివేసిందో! ఒక వర్గం వారు మరొక వర్గం వారి కంటే అధికంగా ఉన్నారని, పరస్పరం మోసగించుకోవటానికి, మీ ప్రమాణాలను ఉపయోగించుకోకండి. నిశ్చయంగా, అల్లాహ్ మిమ్మల్ని వీటి (ఈ ప్రమాణాల) ద్వారా పరీక్షిస్తున్నాడు. మరియు నిశ్చయంగా, పునరుత్థానదినమున ఆయన మీకు, మీరు వాదులాడే విషయాలను గురించి స్పష్టంగా తెలియజేస్తాడు.

وَلَوْ شَاءَ اللَّهُ لَجَعَلَكُمْ أُمَّةً وَاحِدَةً وَلَٰكِن يُضِلُّ مَن يَشَاءُ وَيَهْدِي مَن يَشَاءُ وَلَتُسْأَلُنَّ عَمَّا كُنتُمْ تَعْمَلُونَ ﴿٩٣﴾

93. ఒకవేళ అల్లాహ్ కోరితే మిమ్మల్ని అందరినీ ఒకే సమాజంగా చేసి ఉండేవాడు. కాని ఆయన తాను కోరిన వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు. మరియు తాను కోరిన వారికి సన్మార్గం చూపుతాడు.[1] మరియు నిశ్చయంగా, మీరు చేస్తున్న కర్మలను గురించి మీరు తప్పక ప్రశ్నించబడతారు.

وَلَا تَتَّخِذُوا أَيْمَانَكُمْ دَخَلًا بَيْنَكُمْ فَتَزِلَّ قَدَمٌ بَعْدَ ثُبُوتِهَا وَتَذُوقُوا السُّوءَ بِمَا صَدَدتُّمْ عَن سَبِيلِ اللَّهِ وَلَكُمْ عَذَابٌ عَظِيمٌ ﴿٩٤﴾

94. మరియు మీ ప్రమాణాలను పరస్పరం మోసగించుకోవటానికి ఉపయోగించుకోకండి. అలా చేస్తే స్థిరపడిన పాదాలు జారిపోవచ్చు మరియు మీరు అల్లాహ్ మార్గంనుండి ప్రజలను నిరోధించిన పాప ఫలితాన్ని రుచిచూడ గలరు.[2] మరియు మీకు ఘోరమైన శిక్ష పడగలదు.

وَلَا تَشْتَرُوا بِعَهْدِ اللَّهِ ثَمَنًا قَلِيلًا إِنَّمَا عِندَ اللَّهِ هُوَ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٩٥﴾

95. మరియు మీరు అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని స్వల్పలాభానికి అమ్ముకోకండి. మీరు తెలుసుకోగలిగితే, నిశ్చయంగా, అల్లాహ్

---

1. చూడండి,14:4 మరియు 2:26-27. అల్లాహుతా'ఆలాకు ప్రతివాని భవిష్యత్తు తెలుసు. కాబట్టి ఎవడైతే సన్మార్గానికి రాడని ఆయనకు తెలుసో అలాంటి వాడిని, మార్గభ్రష్టత్వంలో వదలిపెడతాడే కానీ, ఎవ్వడిని కూడా బలవంతంగా తప్పుదారిలో వేయడని దీని అర్థం.

2. ఈ విధంగా ప్రజలు తమ ప్రమాణాలను తెంపుకొని, ఇతరులను మోసగించటానికి పాల్పడితే సమాజంలో ఒకరిపై ఒకరికి ఏ విధమైన విశ్వాసం ఉండదు, అన్యాయం మరియు దౌర్జన్యం నెలకొంటాయి.

www.Quranpdf.blogspot.in

వద్ద ఉన్నదే మీకు ఎంతో మేలైనది.

مَا عِنْدَكُمْ يَنْفَدُ وَمَا عِنْدَ اللّٰهِ بَاقٍ وَلَنَجْزِيَنَّ الَّذِيْنَ صَبَرُوْٓا اَجْرَهُمْ بِاَحْسَنِ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٩٦﴾

96. మీ దగ్గర ఉన్నదంతా నశించేదే. మరియు అల్లాహ్ వద్ద ఉన్నదే (శాశ్వతంగా) మిగిలేది! మరియు మేము సహనం వహించేవారికి, వారు చేసిన సత్కార్యాలకు ఉత్తమ ప్రతిఫలం తప్పక ప్రసాదిస్తాము.

مَنْ عَمِلَ صَالِحًا مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَلَنُحْيِيَنَّهٗ حَيٰوةً طَيِّبَةً ۚ وَلَنَجْزِيَنَّهُمْ اَجْرَهُمْ بِاَحْسَنِ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٩٧﴾

97. ఏ పురుషుడూ గానీ, లేక స్త్రీ గానీ విశ్వాసులై, సత్కార్యాలు చేస్తే, అలాంటి వారిని మేము తప్పక (ఇహలోకంలో) మంచి జీవితం గడిపేలా చేస్తాము.[1] మరియు వారికి (పరలోకంలో) వారు చేసిన సత్కార్యాలకు ఉత్తమ ప్రతిఫలం తప్పక ప్రసాదిస్తాము.

فَاِذَا قَرَاْتَ الْقُرْاٰنَ فَاسْتَعِذْ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ﴿٩٨﴾

98. కావున నీవు ఖుర్ఆన్ పఠించబోయే టప్పుడు శపించ(బహిష్కరించ)బడిన షైతాన్‌నుండి (రక్షణ పొందటానికి) అల్లాహ్ శరణు వేడుకో![2]

اِنَّهٗ لَيْسَ لَهٗ سُلْطٰنٌ عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَعَلٰى رَبِّهِمْ يَتَوَكَّلُوْنَ ﴿٩٩﴾

99. విశ్వసించి, తమ ప్రభువును నమ్ముకున్న వారిపై నిశ్చయంగా, వాడికి ఎలాంటి అధికారం ఉండదు.

اِنَّمَا سُلْطٰنُهٗ عَلَى الَّذِيْنَ يَتَوَلَّوْنَهٗ وَالَّذِيْنَ هُمْ بِهٖ مُشْرِكُوْنَ ﴿١٠٠﴾

100. కాని! నిశ్చయంగా, వాడి (షైతాన్) వైపుకు మరలి వాడిని అనుసరించే (స్నేహం చేసుకునే) వారిపై[3] మరియు ఆయన (అల్లాహ్)కు సాటికల్పించే వారిపై, వాడికి అధికారం ఉంటుంది.

وَاِذَا بَدَّلْنَآ اٰيَةً مَّكَانَ اٰيَةٍ ۙ وَّاللّٰهُ اَعْلَمُ

101. మరియు మేము ఒక సందేశాన్ని (ఆయత్‌ను) మార్చి దాని స్థానంలో మరొక

---

1. చూడండి, 20:124.

2. ఈ ఆయత్ దైవప్రవక్త (స'అస)ను సంబోధిస్తుంది. కాని ఇది విశ్వాసులందరి కొరకు ఉంది. కావున ప్రతివాడు ఖుర్ఆన్ చదవటం ప్రారంభించేటప్పుడు: 'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్'కు ముందు, 'అ'ఊజుబిల్లాహి మినష్షైతా నిర్రజీమ్.' తప్పక చదవాలి.

3. చూడండి, 14:22.

www.Quranpdf.blogspot.in

بِمَا يُنَزِّلُ قَالُوٓا إِنَّمَآ أَنتَ مُفْتَرٍۭ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿١٠١﴾

సందేశాన్ని అవతరింపజేసినప్పుడు;[1] తాను దేన్ని ఎప్పుడు అవతరింపజేశాడో అల్లాహ్‌కు బాగా తెలుసు. (అయినా) వారు (సత్యతిరస్కారులు) ఇలా అంటారు: "నిశ్చయంగా, నీవే (ఓ ము'హమ్మద్!) దీనిని కల్పించే వాడవు." అసలు వారిలో చాలా మంది (యథార్థం) తెలుసుకోలేరు.

قُلْ نَزَّلَهُۥ رُوحُ ٱلْقُدُسِ مِن رَّبِّكَ بِٱلْحَقِّ لِيُثَبِّتَ ٱلَّذِينَ ءَامَنُوا وَهُدًى وَبُشْرَىٰ لِلْمُسْلِمِينَ ﴿١٠٢﴾

102. వారితో అను: "దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) నీ ప్రభువు వద్దనుండి సత్యంతో, విశ్వాసులను (విశ్వాసంలో) పటిష్ఠం చేయటానికి మరియు (అల్లాహ్‌కు) సంపూర్ణంగా విధేయులుగా ఉన్న వారికి (ముస్లింలకు) సన్మార్గం చూపటానికి మరియు శుభవార్త అందజేయటానికి, పరిశుద్ధాత్మ (జిబ్రీల్)[2] క్రమక్రమంగా ఉన్నది ఉన్నట్లుగా తీసుకొని వచ్చాడు."

وَلَقَدْ نَعْلَمُ أَنَّهُمْ يَقُولُونَ إِنَّمَا يُعَلِّمُهُۥ بَشَرٌ ۗ لِّسَانُ ٱلَّذِى يُلْحِدُونَ إِلَيْهِ أَعْجَمِىٌّ وَهَٰذَا لِسَانٌ عَرَبِىٌّ مُّبِينٌ ﴿١٠٣﴾

103. మరియు: "నిశ్చయంగా, ఇతనికి ఒక మనిషి నేర్పుతున్నాడు."[3] అని, వారు అనే విషయం మాకు బాగా తెలుసు. వారు సూచించే (అపార్థం చేసే) వ్యక్తి భాష పరాయిభాష. కాని ఈ (ఖుర్ఆన్)భాష స్వచ్ఛమైన 'అరబ్బీభాష.[4]

إِنَّ ٱلَّذِينَ لَا يُؤْمِنُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ لَا يَهْدِيهِمُ ٱللَّهُ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٠٤﴾

104. నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ సందేశా (ఆయాత్)లను, విశ్వసించరో! వారికి అల్లాహ్

---

1. చూడండి, 2:106, 13:39, 41:42.
2. జిబ్రీల్ ('అ.స.)ను సంబోధిస్తూ, రూ'హుల్ ఖుద్స్, అని, ఖుర్ఆన్‌లో నాలుగు సార్లు వచ్చింది, ఇక్కడ మరియు 2:87, 253; 5:110లలో. రూ'హుల్ అమీన్, అని 26:193లో వచ్చింది. రూ'హ్, అని మూడు సార్లు, 78:38, 19:17, 97:4లలో వచ్చింది. కాని 16:2, 42:52లలో మాత్రం రూ'హ్, దివ్యజ్ఞానం అనే అర్థం ఇస్తుంది.
3. కొందరు బానిస యూదులు మరియు క్రైస్తవులు ముస్లింలు అయ్యారు. వారికి కొంత బైబిల్ జ్ఞానముండెను. మక్కా ముష్రిక్‌లు అనే వారు: 'వారి నుండియే ము'హమ్మద్ ('స'అస) ఖుర్ఆన్ నేర్చుకున్నారు.' అని.
4. దానికి అల్లాహ్ (సు.తా.) అంటున్నాడు: 'వారి 'అరబ్బీ భాషైతే స్వచ్ఛమైనది కాదు మరియు ఈ ఖుర్ఆన్ స్వచ్ఛమైన 'అరబ్బీ భాషలో ఉంది.' అని.

www.Quranpdf.blogspot.in

సన్మార్గం చూపడు మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

إِنَّمَا يَفْتَرِي ٱلْكَذِبَ ٱلَّذِينَ لَا يُؤْمِنُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ ۖ وَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْكَٰذِبُونَ ﴿١٠٥﴾

105. నిశ్చయంగా, అల్లాహ్ సూచన (ఆయాత్)లను విశ్వసించని వారు, అబద్ధాలను కల్పిస్తున్నారు. మరియు అలాంటి వారు! వారే, అసత్యవాదులు.

مَن كَفَرَ بِٱللَّهِ مِنۢ بَعْدِ إِيمَٰنِهِۦٓ إِلَّا مَنْ أُكْرِهَ وَقَلْبُهُۥ مُطْمَئِنٌّۢ بِٱلْإِيمَٰنِ وَلَٰكِن مَّن شَرَحَ بِٱلْكُفْرِ صَدْرًا فَعَلَيْهِمْ غَضَبٌ مِّنَ ٱللَّهِ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿١٠٦﴾

106. ఎవడైతే విశ్వసించిన తరువాత, అల్లాహ్‌ను తిరస్కరిస్తాడో - తన హృదయం సంతృప్తికరమైన విశ్వాసంతో నిండిఉండి, బలవంతంగా తిరస్కరించేవాడు తప్ప![1] మరియు ఎవరైతే హృదయపూర్వకంగా సత్యతిరస్కారానికి పాల్పడుతారో, అలాంటి వారిపై అల్లాహ్ ఆగ్రహం (దూషణ) విరుచుకుపడుతుంది. మరియు వారి కొరకు ఘోరమైన శిక్ష ఉంటుంది.

ذَٰلِكَ بِأَنَّهُمُ ٱسْتَحَبُّوا۟ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَا عَلَى ٱلْءَاخِرَةِ وَأَنَّ ٱللَّهَ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلْكَٰفِرِينَ ﴿١٠٧﴾

107. ఇది ఎందుకంటే! నిశ్చయంగా, వారు పరలోకజీవితం కంటే ఇహలోక జీవితాన్నే ఎక్కువగా ప్రేమించటం మరియు నిశ్చయంగా, అల్లాహ్ సత్యతిరస్కారులకు సన్మార్గం చూపడు.

أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ طَبَعَ ٱللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ وَسَمْعِهِمْ وَأَبْصَٰرِهِمْ ۖ وَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْغَٰفِلُونَ ﴿١٠٨﴾

108. ఇలాంటి వారి హృదయాల మీదా, చెవుల మీదా మరియు కన్నుల మీదా అల్లాహ్ ముద్రవేసి ఉన్నాడు.[2] మరియు ఇలాంటి వారే నిర్లక్ష్యంలో మునిగి ఉన్నవారు!

لَا جَرَمَ أَنَّهُمْ فِى ٱلْءَاخِرَةِ هُمُ ٱلْخَٰسِرُونَ ﴿١٠٩﴾

109. నిశ్చయంగా, పరలోకంలో నష్టానికి గురికాగల వారు వీరే, అని అనటంలో ఎలాంటి సందేహం లేదు.

---

1. తన హృదయంలో దృఢవిశ్వాసం ఉండి - కేవలం సత్యతిరస్కారుల శిక్షకు తాళలేక - తనను తాను సత్యతిరస్కారిగా చెప్పుకునే వాడిపై ఎట్టి నిందలేదు. ఇస్లాం కొరకు చంపబడటం ఎంతో గొప్ప పుణ్యకార్యం. అయినా ఖుర్ఆన్‌లో అనేక చోట్లలో: 'అల్లాహ్ (సు.తా.) మానవునిపై అతని శక్తికి మించిన భారం వేయడు.' అని చెప్పబడింది. చూడండి, 2:233, 286; 6:152, 7:42, 23:62 వగైరా. కావున ఈ విడుదల ఇవ్వబడింది.

2. చూడండి, 2:7, 6:25.

www.Quranpdf.blogspot.in

ثُمَّ إِنَّ رَبَّكَ لِلَّذِينَ هَاجَرُوا مِنْ بَعْدِ مَا فُتِنُوا ثُمَّ جَاهَدُوا وَصَبَرُوا إِنَّ رَبَّكَ مِنْ بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ﴿١١٠﴾

110. ఇక నిశ్చయంగా, నీ ప్రభువు! వారి కొరకు, ఎవరైతే మొదట పరీక్షకు గురి చేయబడి, పిదప (తమ ఇల్లూవాకిలి విడిచి) వలసపోయి, తరువాత ధర్మపోరాటంలో పాల్గొంటారో మరియు సహనంవహిస్తారో![1] దాని తరువాత నిశ్చయంగా, అలాంటి వారి కొరకు నీ ప్రభువు! ఎంతో క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (7/8)

يَوْمَ تَأْتِي كُلُّ نَفْسٍ تُجَادِلُ عَنْ نَفْسِهَا وَتُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَا عَمِلَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١١١﴾

111. * ఆ దినమును (జ్ఞాపకముంచుకోండి), ఎప్పుడైతే ప్రతి ప్రాణి కేవలం తన స్వంతం కొరకే బ్రతిమాలుకుంటుందో![2] ప్రతిప్రాణికి దాని కర్మలకు తగిన ప్రతిఫలం ఇవ్వబడుతుంది మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.[3]

وَضَرَبَ اللَّهُ مَثَلًا قَرْيَةً كَانَتْ آمِنَةً مُطْمَئِنَّةً يَأْتِيهَا رِزْقُهَا رَغَدًا مِنْ كُلِّ مَكَانٍ فَكَفَرَتْ بِأَنْعُمِ اللَّهِ فَأَذَاقَهَا اللَّهُ لِبَاسَ الْجُوعِ وَالْخَوْفِ بِمَا كَانُوا يَصْنَعُونَ ﴿١١٢﴾

112. మరియు అల్లాహ్ ఒక నగరపు ఉపమానం ఇస్తున్నాడు: మొదట అది (ఆ నగరం) శాంతి భద్రతలతో నిండి ఉండేది. దానికి (దాని ప్రజలకు) ప్రతి దిక్కునుండి జీవనోపాధి పుష్కలంగా లభిస్తూఉండేది. తరువాత (ఆ నగరం) వారు అల్లాహ్ అనుగ్రహాలను తిరస్కరించారు (కృతఘ్నులయ్యారు), కావున అల్లాహ్ వారి చర్యలకు బదులుగా వారికి ఆకలీ, భయమూ వంటి ఆపదల రుచి చూపించాడు.

وَلَقَدْ جَاءَهُمْ رَسُولٌ مِنْهُمْ فَكَذَّبُوهُ فَأَخَذَهُمُ الْعَذَابُ وَهُمْ ظَالِمُونَ ﴿١١٣﴾

113. మరియు వాస్తవంగా వారివద్దకు వారి (జాతి) నుండి ఒక ప్రవక్త వచ్చి ఉన్నాడు, కాని వారు అతనిని అబద్ధీకుడని తిరస్కరించారు.

---

1. ఇది మక్కాలో మున్ముందు ఇస్లాం స్వీకరించిన తరువాత, ముష్రికీన్ మక్కా యొక్క దౌర్జన్యాలను సహించలేక 'హబషా మరియు మదీనాకు వలసపోయిన వారి విషయం.

2. పునరుత్థాన దినమున, ఒకరు మరొకరిని గురించి పట్టించుకోరు. తల్లిదండ్రులు తమ సంతానాన్ని లెక్కచేయరు. మరియు సంతానం తమ తోబుట్టిన వారిని గానీ, తల్లిదండ్రులను గానీ పట్టించుకోరు. ఇంకా చూడండి, 80:37.

3. పుణ్యం చేసినవారికి, అల్లాహ్ (సు.తా.) కరుణిస్తే ఎన్నోరెట్లు అధికంగా పుణ్యఫలితం ప్రసాదిస్తాడు. కాని పాపం చేసిన వారికి దానంతట శిక్ష మాత్రమే విధిస్తాడు. శిక్షించుటలో ఎలాంటి అన్యాయం జరుగదు.

www.Quranpdf.blogspot.in

కావున వారు దుర్మార్గంలో మునిగి ఉన్నప్పుడు వారిని శిక్ష పట్టుకున్నది.

فَكُلُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ حَلَالًا طَيِّبًا
وَاشْكُرُوا نِعْمَتَ اللَّهِ إِن كُنتُمْ إِيَّاهُ
تَعْبُدُونَ ﴿١١٤﴾

114. కావున మీరు అల్లాహ్‌నే ఆరాధించే వారైతే, ఆయన మీ కొరకు ప్రసాదించిన ధర్మసమ్మతమైన, పరిశుద్ధమైన ఆహారాలనే తినండి మరియు అల్లాహ్ అనుగ్రహాలకు కృతజ్ఞతలు చూపండి.

إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ
الْخِنزِيرِ وَمَا أُهِلَّ لِغَيْرِ اللَّهِ بِهِ ۖ فَمَنِ
اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَإِنَّ اللَّهَ غَفُورٌ
رَّحِيمٌ ﴿١١٥﴾

115. నిశ్చయంగా, ఆయన మీ కొరకు (దానంతట అది) చచ్చిన పశువు, రక్తం, పందిమాంసం, అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు జిబహ్ చేయబడిన జంతువు (మాంసాన్ని) నిషేధించి ఉన్నాడు. కాని ఎవడైనా (అల్లాహ్) నియమాలను ఉల్లంఘించే ఉద్దేశంతో కాక, (ఆకలికి) తాళలేక, గత్యంతరంలేని పరిస్థితిలో (తింటే); నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.[1]

وَلَا تَقُولُوا لِمَا تَصِفُ أَلْسِنَتُكُمُ
الْكَذِبَ هَٰذَا حَلَالٌ وَهَٰذَا حَرَامٌ
لِّتَفْتَرُوا عَلَى اللَّهِ الْكَذِبَ ۚ إِنَّ الَّذِينَ
يَفْتَرُونَ عَلَى اللَّهِ الْكَذِبَ لَا يُفْلِحُونَ ﴿١١٦﴾

116. అల్లాహ్ మీద అబద్ధాలు కల్పిస్తూ: "ఇది ధర్మసమ్మతం, ఇది నిషిద్ధం." అని మీ నోటికొచ్చినట్లు (మనస్సులకు తోచినట్లు) అబద్ధాలు పలకకండి. నిశ్చయంగా, అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించే వారు ఎన్నడూ సాఫల్యం పొందరు.

مَتَاعٌ قَلِيلٌ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١١٧﴾

117. దీనితో కొంతవరకు సుఖసంతోషాలు కలుగవచ్చు, కాని వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَعَلَى الَّذِينَ هَادُوا حَرَّمْنَا مَا قَصَصْنَا
عَلَيْكَ مِن قَبْلُ ۖ وَمَا ظَلَمْنَاهُمْ وَلَٰكِن
كَانُوا أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿١١٨﴾

118. మరియు మేము నీకు ప్రస్తావించిన వాటిని, ఇంతకు ముందు యూదులకు నిషేధించాము. మరియు మేము వారికి అన్యాయం చేయలేదు, కాని వారు తమకు తామే అన్యాయం చేసుకుంటూ ఉండేవారు.[2]

---

1. ఈ రెండూ 114,115 ఆయతులు, 2:172,173 ఆయతులను పోలిఉన్నాయి. చూడండి, 6:145.

2. యూదులకు విధించిన ఆహారపదార్థాల నిషేధాలు వారి అన్యాయ ప్రవర్తన కారణంగా ఉండెను.

www.Quranpdf.blogspot.in

ثُمَّ إِنَّ رَبَّكَ لِلَّذِينَ عَمِلُوا السُّوٓءَ بِجَهَالَةٍ ثُمَّ تَابُوا مِنْ بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوٓا إِنَّ رَبَّكَ مِنْ بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ﴿١١٩﴾

119. అయితే నిశ్చయంగా, నీ ప్రభువు - ఎవరైతే అజ్ఞానంలో పాపాలు చేసి, ఆ పిదప పశ్చాత్తాపపడి, సరిదిద్దుకుంటారో - దాని (ఆ పశ్చాత్తాపం) తరువాత (వారిని క్షమిస్తాడు); నిశ్చయంగా, నీ ప్రభువు క్షమించేవాడు, అపార కరుణాప్రదాత.

إِنَّ إِبْرَٰهِيمَ كَانَ أُمَّةً قَانِتًا لِّلَّهِ حَنِيفًا وَلَمْ يَكُ مِنَ الْمُشْرِكِينَ ﴿١٢٠﴾

120. నిశ్చయంగా, ఇబ్రాహీమ్ (ఒక్కడే) అల్లాహ్‌కు భక్తిపరుడై, ఏకదైవ సిద్ధాంతాన్ని (సత్యధర్మాన్ని) స్థాపించటంలో తనకు తానే ఒక సమాజమై ఉండెను.[1] అతను అల్లాహ్‌కు సాటి కల్పించేవారిలో ఎన్నడూ చేరలేదు.

شَاكِرًا لِّأَنْعُمِهِ ۚ اجْتَبَٰهُ وَهَدَىٰهُ إِلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ ﴿١٢١﴾

121. ఆయన (అల్లాహ్) యొక్క అనుగ్రహాలకు కృతజ్ఞుడై ఉండేవాడు. ఆయన (అల్లాహ్) అతనిని (తన స్నేహితునిగా) ఎన్నుకొని, అతనికి ఋజుమార్గం వైపుకు మార్గదర్శకత్వం చేశాడు.

وَءَاتَيْنَٰهُ فِى الدُّنْيَا حَسَنَةً ۖ وَإِنَّهُ فِى الْءَاخِرَةِ لَمِنَ الصَّٰلِحِينَ ﴿١٢٢﴾

122. మేము అతనికి ఇహలోకంలో మంచి స్థితిని ప్రసాదించాము. మరియు నిశ్చయంగా, అతను పరలోకంలో సద్వర్తనులతోపాటు ఉంటాడు.

ثُمَّ أَوْحَيْنَآ إِلَيْكَ أَنِ اتَّبِعْ مِلَّةَ إِبْرَٰهِيمَ حَنِيفًا ۖ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٢٣﴾

123. తరువాత మేము నీకు (ఓ ముహమ్మద్!) ఈ సందేశాన్ని పంపాము: "నీవు ఇబ్రాహీమ్ అనుసరించిన, ఏకదైవసిద్ధాంతాన్ని (సత్య ధర్మాన్ని) అనుసరించు. అతను (ఇబ్రాహీమ్) అల్లాహ్‌కు సాటి కల్పించే వారిలోనివాడు కాడు."

إِنَّمَا جُعِلَ السَّبْتُ عَلَى الَّذِينَ اخْتَلَفُوا فِيهِ ۚ وَإِنَّ رَبَّكَ لَيَحْكُمُ بَيْنَهُمْ يَوْمَ الْقِيَٰمَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿١٢٤﴾

124. వాస్తవానికి, శనివారశాసనం (సబ్త్) విషయంలో అభిప్రాయభేదాలు కలిగిఉన్న వారికే అది విధించబడింది. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు! పునరుత్థాన దినమున వారి మధ్య

చూడండి, 3:93, 6:146, 4:160.

1. లేక ఒక నాయకుడై ఉండెను. ఇంకా చూడండి, 4:125.

www.Quranpdf.blogspot.in

ఉన్న భిన్నాభిప్రాయాలను గురించి తీర్పుచేస్తాడు.

125. (ప్రజలను) వివేకంతోనూ, మంచి ఉపదేశం(ప్రచారం)తోనూ నీ ప్రభువు మార్గం వైపునకు ఆహ్వానించు. మరియు వారితో ఉత్తమ రీతిలో వాదించు.[1] నిశ్చయంగా నీ ప్రభువుకు తన మార్గంనుండి భ్రష్టుడైనవాడెవడో తెలుసు. మరియు మార్గదర్శకత్వం పొందినవాడెవడో కూడా ఆయనకు బాగా తెలుసు.

ادْعُ إِلَىٰ سَبِيلِ رَبِّكَ بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ
الْحَسَنَةِ ۖ وَجَادِلْهُم بِالَّتِي هِيَ أَحْسَنُ ۚ إِنَّ
رَبَّكَ هُوَ أَعْلَمُ بِمَن ضَلَّ عَن سَبِيلِهِ ۖ وَهُوَ أَعْلَمُ
بِالْمُهْتَدِينَ ﴿١٢٥﴾

126. మరియు మీరు (మీ ప్రత్యర్థులను) శిక్షించదలచుకుంటే, మీకు జరిగిన దానికి (అన్యాయానికి) సమానమైన శిక్ష మాత్రమే ఇవ్వండి. కాని మీరు సహనం వహిస్తే నిశ్చయంగా, సహనం వహించేవారికి ఎంతో మేలు కలుగుతుంది.

وَإِنْ عَاقَبْتُمْ فَعَاقِبُوا بِمِثْلِ مَا عُوقِبْتُم بِهِ ۖ
وَلَئِن صَبَرْتُمْ لَهُوَ خَيْرٌ لِّلصَّابِرِينَ ﴿١٢٦﴾

127. (ఓ ము'హమ్మద్!) నీవు సహనం వహించు మరియు నీకు సహనమిచ్చేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే. మరియు వారిని గురించి దుఃఖపడకు మరియు వారు పన్నే కుట్రలకు నీవు వ్యాకులపడకు.

وَاصْبِرْ وَمَا صَبْرُكَ إِلَّا بِاللَّهِ ۚ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ
وَلَا تَكُ فِي ضَيْقٍ مِّمَّا يَمْكُرُونَ ﴿١٢٧﴾

128. నిశ్చయంగా, అల్లాహ్ భయభక్తులు గలవారితో మరియు సజ్జనులైన వారితో ఉంటాడు.

إِنَّ اللَّهَ مَعَ الَّذِينَ اتَّقَوا وَّالَّذِينَ هُم
مُّحْسِنُونَ ﴿١٢٨﴾

---

1. ఇదే విధమైన ఆయత్‌కు చూడండి, 29:46.'ధర్మం విషయంలో బలవంతం లేదు.' 2:256.

www.Quranpdf.blogspot.in

17. సూరహ్ బనీ ఇస్రాయీ'ల్

سُورَةُ بَنِيٓ إِسۡرَآءِيلَ

ఇస్రాయీల్ సంతతివారి విషయం 2-8 మరియు 101-104 ఆయత్‌లలో వచ్చినందుకు కొందరు దీనిని సూరహ్ బనీ-ఇస్రాయీ'ల్ అని కూడా అంటారు. ఇస్రా' - రాత్రి ప్రయాణం, అంటే దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)ను మక్కా ముకర్రమా నుండి బైతుల్-మఖ్దిస్‌కు తీసుకుపోబడిన రాత్రి ప్రయాణం. ఈ పదం మొదటి ఆయత్‌లో ఉంది. 'స'హీ'హ్ బు'ఖారీలో, 'అబ్దుల్లాహ్ బిన్-మస్'ఊద్ (ర'ది.'అ.) కథనం ప్రకారం సూరాహ్‌లు అల్-కహఫ్ (18), మర్యమ్ (19) మరియు ఇస్రా'(17) మొట్టమొదట అవతరింపజేయబడిన మక్కా సూరాహ్‌లలోనివి. ఇందులో **111 ఆయతులు** ఉన్నాయి. 'ఆయి'షహ్ (ర.అన్హా) కథనం: 'దైవప్రవక్త ('స'అస) ఈ సూరహ్ మరియు సూరహ్ అ'జ్-'జుమర్(39)లను ప్రతిరాత్రి నమా'జ్‌లో చదివేవారు.' (తిర్మి'జీ', 292, 3405; నసాయీ', ఇబ్నె-'హంబల్; అల్బానీ ప్రమాణీకం, పు. 2, 'హ. నం. 641).

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

سُبۡحَٰنَ ٱلَّذِيٓ أَسۡرَىٰ بِعَبۡدِهِۦ لَيۡلٗا مِّنَ ٱلۡمَسۡجِدِ ٱلۡحَرَامِ إِلَى ٱلۡمَسۡجِدِ ٱلۡأَقۡصَا ٱلَّذِي بَٰرَكۡنَا حَوۡلَهُۥ لِنُرِيَهُۥ مِنۡ ءَايَٰتِنَآۚ إِنَّهُۥ هُوَ ٱلسَّمِيعُ ٱلۡبَصِيرُ ١

1. (*) తన దాసుణ్ణి (ము'హమ్మద్‌ను), మస్జిద్ అల్-'హరామ్ (మక్కా ముకర్రమా) నుండి పరిసరాలను శుభవంతంచేసిన మస్జిద్ అల్-అ'ఖ్సా (బైతుల్-మఖ్దిస్) వరకు రాత్రివేళ తీసుకొనిపోయిన ఆయన (అల్లాహ్) సర్వలోపాలకు అతీతుడు. ఇది మేము అతనికి మా కొన్ని నిదర్శనా(ఆయాత్)లను చూపటానికి చేశాము.[1]

---

1. 'ఈ ప్రయాణాన్ని మేము మా దాసునికి కొన్ని అద్భుత నిదర్శనాలు, సంకేతాలను చూపటానికి చేయించాము.' ఇంత దూరప్రయాణం రాత్రిపూట స్వల్పకాలంలో పూర్తి చేయించడం కూడా ఒక అద్భుత సూచనయే. ఈ ప్రయాణం రెండు భాగాలలో ఉంది.

(1) మొదటి భాగం: ఇస్రా': జిబ్రీల్ ('అ.స.) తెచ్చిన బు'రాఖ్ పై ఎక్కిఅతనితో బాటు, మక్కా ముకర్రమా నుండి బైతుల్-మఖ్దిస్‌కు రాత్రి పూట పయనించడం. అక్కడ మహాప్రవక్త ('స'అస) సర్వ దైవప్రవక్త ('అలైహిమ్ స.)లకు ఇమాముగా నిలిచి) నమా'జ్ చేయించడం.

(2) రెండోభాగం, మే'రాజ్: అంటే పైకి ఎక్కించబడటం, లేక పైకి తీసుకుని పోబడటం. బైతుల్-మఖ్దిస్ నుండి ఆకాశాలలోనికి, చివరకు సిద్రతుల్-మున్‌తహా వరకు పోయిన ప్రయాణం. అది 'అర్ష్ క్రింద ఏడవ ఆకాశంపై ఉంది. అక్కడ అతనికి ('స'అస) అల్లాహుతా'ఆలా వ'హీ ద్వారా నమా'జ్ మరియు ఇతర ఆదేశాలు ఇచ్చాడు. ఆ విషయాలు 'స'హీ'హ్ 'హదీస్'లలో పేర్కొనబడ్డాయి. మే'రాజ్‌ను గురించి కొంతవరకు సూరహ్ అన్-నజ్మ్(53)లో కూడ ఉంది. మే'రాజ్ సమయంలో దైవప్రవక్త ('స'అస), ఆకాశాలలో ఇతర ప్రవక్తలతో కలుసుకున్నారు. ఈ ప్రయాణం దైవప్రవక్త పూర్తిచేసింది కలలో కాదు. అతను శారీరకంగా మేల్కొని ఉండి, పూర్తి

www.Quranpdf.blogspot.in

నిశ్చయంగా, ఆయన సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు.

وَآتَيْنَا مُوسَى الْكِتَابَ وَجَعَلْنَاهُ هُدًى لِّبَنِي
إِسْرَائِيلَ أَلَّا تَتَّخِذُوا مِن دُونِي وَكِيلًا ②

2. మరియు మేము మూసాకు గ్రంథాన్ని ఇచ్చాము.[1] మరియు దానిని ఇస్రాయీ'ల్ సంతతివారికి మార్గదర్శినిగా చేసి, దాని ద్వారా ఇలా ఆజ్ఞాపించాము: "నన్ను (అల్లాహ్‌ను) తప్ప మరెవ్వరినీ సంరక్షకునిగా (కార్యసాధకునిగా) చేసుకోవద్దు.

ذُرِّيَّةَ مَنْ حَمَلْنَا مَعَ نُوحٍ ۚ إِنَّهُ كَانَ عَبْدًا
شَكُورًا ③

3. "మేము నూ'హ్‌తోబాటు ఓడలో ఎక్కించిన వారి సంతతి వారలారా! నిశ్చయంగా, అతను (నూ'హ్) కృతజ్ఞుడైన దాసుడు."

وَقَضَيْنَا إِلَىٰ بَنِي إِسْرَائِيلَ فِي الْكِتَابِ لَتُفْسِدُنَّ فِي
الْأَرْضِ مَرَّتَيْنِ وَلَتَعْلُنَّ عُلُوًّا كَبِيرًا ④

4. మరియు మేము గ్రంథంలో ఇస్రాయీ'ల్ సంతతి వారిని ఇలా హెచ్చరించాము: "మీరు భువిలో రెండుసార్లు సంక్షోభాన్ని రేకెత్తిస్తారు, మరియు గొప్ప అహంకారాన్ని ప్రదర్శిస్తారు!"

فَإِذَا جَاءَ وَعْدُ أُولَاهُمَا بَعَثْنَا عَلَيْكُمْ عِبَادًا لَّنَا أُولِي
بَأْسٍ شَدِيدٍ فَجَاسُوا خِلَالَ الدِّيَارِ ۚ وَكَانَ
وَعْدًا مَّفْعُولًا ⑤

5. ఇక ఆ రెంటిలో మొదటి వాగ్దానం రాగా మేము మీపై ఘోర యుద్ధనిపుణులైన మా దాసులను పంపాము.[2] వారు మీ గృహాలలోకి దూసుకెళ్ళారు. మరియు ఈ విధంగా మా వాగ్దానం నెరవేర్చబడింది.

స్పృహలో ఉన్న స్థితిలో (Bodily, Fully awake and with Full Consciousness and orientation of Mind) చేశారు. ఈ ప్రయాణం అల్లాహుతా'ఆలా ఆజ్ఞతో జరిగింది. అల్లాహ్ (సు.తా.) తానుకోరినది చేస్తాడు. ఇది జరిగిన కాలం మరియు తేదీలలో భిన్నాభిప్రాయా లున్నాయి. కొందరు రబీ'అ అల్-అవ్వల్ 17 లేక 27వ తేదీలలో అని, మరికొందరు రజబ్ 27అని, మరి కొందరు ఇతర నెలలని కూడా అంటారు (ఫ'త్హ్ అల్-ఖదీర్).

1. అల్లాహుతా'ఆలా మూసా ('అ.స.)తో సూటిగా మాట్లాడినదానికి చూడండి, 4:164, 7:144.

2. మొదటి శిక్ష దాదాపు క్రీస్తు శక ఆరంభానికి 600 సంవత్సరాలకు ముందు వచ్చింది. ఇది బాబిలోనియన్ పాలకుడు బ'ఖ్త్ న'స్ర్ ఇస్రాయీ'ల్ సంతతివారిపై జెరూసలంలో చేసిన దౌర్జన్యం. అతడు ఎంతో మంది యూదులను చంపి మిగిలిన వారిని ఖైదీలుగా, బానిసలుగా చేసుకున్నాడు. ఈ శిక్ష వారు దైవప్రవక్తలను చంపినందుకు మరియు తౌరాత్ ఆజ్ఞలను ఉల్లంఘించినందుకు పడింది. కొందరి అభిప్రాయంలో ఈ రాజు జాలూత్. ఆ తరువాత 'తాలూత్ సైన్యాధిపత్యంలో ఉన్న దావూద్ ('అ.స.) జాలూత్‌ను సంహరించి వారికి విముక్తి కలిగించారు.

www.Quranpdf.blogspot.in

ثُمَّ رَدَدْنَا لَكُمُ الْكَرَّةَ عَلَيْهِمْ وَأَمْدَدْنَٰكُم بِأَمْوَٰلٍ وَبَنِينَ وَجَعَلْنَٰكُمْ أَكْثَرَ نَفِيرًا ۝٦

6. ఆ తరువాత మేము మీకు వారిపై మరల ప్రాబల్యం వహించే అవకాశం కలిగించాము. మరియు సంపదతోనూ మరియు సంతానంతోనూ మీకు సహాయంచేశాము మరియు మీ సంఖ్యా బలాన్నికూడా పెంచాము.

إِنْ أَحْسَنتُمْ أَحْسَنتُمْ لِأَنفُسِكُمْ ۖ وَإِنْ أَسَأْتُمْ فَلَهَا ۚ فَإِذَا جَآءَ وَعْدُ الْآخِرَةِ لِيَسُـۥٓـُٔوا۟ وُجُوهَكُمْ وَلِيَدْخُلُوا۟ الْمَسْجِدَ كَمَا دَخَلُوهُ أَوَّلَ مَرَّةٍ وَلِيُتَبِّرُوا۟ مَا عَلَوْا۟ تَتْبِيرًا ۝٧

7. (మరియు మేము అన్నాము): "ఒకవేళ మీరు మేలుచేస్తే అది మీ స్వయంకొరకే మేలుచేసుకొన్నట్లు. మరియు ఒకవేళ మీరు కీడుచేస్తే అది మీకొరకే!" పిదప రెండవ వాగ్దానం రాగా మీ ముఖాలను (మిమ్మల్ని) అవమానపరచటానికి, మొదటిసారి వారు మస్జిద్ అల్-అ'ఖ్సాలో దూరినట్లు, మరల దూరటానికి మరియు వారికి అందిన ప్రతి దానిని నాశనం చేయటానికి (మీ శత్రువులను మీపైకి పంపాము).[1]

عَسَىٰ رَبُّكُمْ أَن يَرْحَمَكُمْ ۚ وَإِنْ عُدتُّمْ عُدْنَا ۘ وَجَعَلْنَا جَهَنَّمَ لِلْكَٰفِرِينَ حَصِيرًا ۝٨

8. (మరియు తౌరాత్‌లో ఇలా అన్నాము): "బహుశా మీ ప్రభువు ఇప్పుడు మిమ్మల్ని కరుణించవచ్చు! కాని ఒకవేళ మీరు అలాగే ప్రవర్తిస్తే, మేము కూడా తిరిగి అలాగే చేస్తాము. మేము నరకాగ్నిని, సత్యతిరస్కారుల కొరకు చెరసాలగా చేసి ఉంచాము."

إِنَّ هَٰذَا الْقُرْءَانَ يَهْدِى لِلَّتِى هِىَ أَقْوَمُ وَيُبَشِّرُ الْمُؤْمِنِينَ الَّذِينَ يَعْمَلُونَ الصَّٰلِحَٰتِ أَنَّ لَهُمْ أَجْرًا كَبِيرًا ۝٩

9. నిశ్చయంగా, ఈ ఖుర్ఆన్ పూర్తిగా, సరిఅయిన (సవ్యమైన) మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తుంది. మరియు సత్కార్యాలు చేస్తూఉండే విశ్వాసులకు తప్పక గొప్ప ప్రతిఫలం ఉందని శుభవార్తనూ అందజేస్తుంది;

1. రెండవసారి యూదులు అత్యాచారాలు చేశారు. జ'కరియ్యా ('అ.స.)ను చంపారు. ఏసు క్రీస్తును సిలువపై ఎక్కించగోరారు కాని అల్లాహుతా'ఆలా అతనిని సజీవునిగా ఆకాశాలలోకి ఎత్తుకున్నాడు. అప్పుడు అల్లాహుతా'ఆలా రోమన్ పాలకుడు టైటస్‌ను వారిపైకి పంపాడు. అతడు జేరూసలంపై దండయాత్ర చేసి యూదులను నాశనం చేశాడు. వారిని ఖైదీలుగా, బానిసలుగా చేసుకున్నాడు. హైకిలె సులేమాన్‌ను నాశనం చేశాడు. యూదులను బైతుల్ మ'ఖ్దిస్ నుండి వెళ్ళగొట్టాడు. ఇది దాదాపు క్రీ.శ. 70వ సంవత్సరంలో జరిగింది.

www.Quranpdf.blogspot.in

وَّأَنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ أَعْتَدْنَا لَهُمْ عَذَابًا أَلِيمًا ﴿١٠﴾

10. మరియు నిశ్చయంగా, పరలోకాన్ని విశ్వసించని వారికి మేము బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచామని (తెలియజేస్తుంది).

وَيَدْعُ الْإِنسَانُ بِالشَّرِّ دُعَاءَهُ بِالْخَيْرِ ۖ وَكَانَ الْإِنسَانُ عَجُولًا ﴿١١﴾

11. మరియు మానవుడు (తెలియక తరచుగా) మేలుకొరకు ఎలా అర్థించాలో, కీడుకొరకు గూడా అలాగే అర్థిస్తాడు. మరియు మానవుడు చాలా తొందరపాటు గలవాడు (ఆత్రగాడు).

وَجَعَلْنَا اللَّيْلَ وَالنَّهَارَ آيَتَيْنِ ۖ فَمَحَوْنَا آيَةَ اللَّيْلِ وَجَعَلْنَا آيَةَ النَّهَارِ مُبْصِرَةً لِّتَبْتَغُوا فَضْلًا مِّن رَّبِّكُمْ وَلِتَعْلَمُوا عَدَدَ السِّنِينَ وَالْحِسَابَ ۚ وَكُلَّ شَيْءٍ فَصَّلْنَاهُ تَفْصِيلًا ﴿١٢﴾

12. మరియు మేము రాత్రింబవళ్ళను రెండు సూచనలుగా చేశాము. రాత్రి సూచనను మేము కాంతిహీనంచేశాము. మరియు పగటి సూచనను - మీరు మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించటానికి మరియు సంవత్సరాల లెక్కపెట్టటానికి మరియు (కాలాన్ని) గణించటానికి - ప్రకాశవంతమైనదిగా చేశాము. మరియు మేము ప్రతివిషయాన్ని వివరించి స్పష్టంగా తెలిపాము.

وَكُلَّ إِنسَانٍ أَلْزَمْنَاهُ طَائِرَهُ فِي عُنُقِهِ ۖ وَنُخْرِجُ لَهُ يَوْمَ الْقِيَامَةِ كِتَابًا يَلْقَاهُ مَنشُورًا ﴿١٣﴾

13. మరియు మేము ప్రతి మానవుని మెడలో అతని కర్మలను[1] కట్టిఉంచాము. మరియు పునరుత్థానదినమున అతని (కర్మ) గ్రంథాన్ని అతని ముందుపెడ్తాము, దానిని అతడు స్పష్టమైనదిగా గ్రహిస్తాడు.

اقْرَأْ كِتَابَكَ كَفَىٰ بِنَفْسِكَ الْيَوْمَ عَلَيْكَ حَسِيبًا ﴿١٤﴾

14. (అతనితో ఇలా అనబడుతుంది): "నీవు నీ కర్మపత్రాన్ని చదువుకో! ఈ రోజు నీ (కర్మల) లెక్క చూసుకోవటానికి స్వయంగా నీవే చాలు."[2]

---

1. చూడండి, 'స. బు'ఖారీ, పు. 9, 'హ. నం. 625. ఇమామ్ షౌకాని 'తాయిరతున్ - అంటే, మానవుని అదృష్టం లేక భవిష్యత్తు, అని అన్నారు. అల్లాహుతా'ఆలాకు జరుగబోయేది అంతా తెలుసు కాబట్టి ఆయన ప్రతివాని అదృష్టం వ్రాసి అతని వెంట ఉంచుతాడు. అందుకొరకే దాని ప్రకారం అతని కర్మలు (మంచి-చెడులు) ఉంటాయి. పునరుత్థాన దినమున వాటికి తగినట్టి ప్రతిఫలమే దొరుకుతుంది.

2. చూడండి, 50:22.

www.Quranpdf.blogspot.in

مَنِ اهْتَدَىٰ فَإِنَّمَا يَهْتَدِي لِنَفْسِهِ ۖ وَمَن ضَلَّ فَإِنَّمَا
يَضِلُّ عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۗ وَمَا كُنَّا
مُعَذِّبِينَ حَتَّىٰ نَبْعَثَ رَسُولًا ﴿١٥﴾

15. ఎవడు సన్మార్గాన్ని అవలంబిస్తాడో, అతడు నిశ్చయంగా, తన మేలుకే సన్మార్గాన్ని అవలంబిస్తాడు. మరియు ఎవడు మార్గభ్రష్టుడవుతాడో, అతడు నిశ్చయంగా, తన నష్టానికే మార్గభ్రష్టుడవుతాడు. మరియు బరువు మోసేవాడెవ్వడూ మరొకని బరువును మోయడు.[1] మరియు మేము ఒక ప్రవక్తను పంపనంతవరకు (ప్రజలకు) శిక్ష విధించే వారం కాము.

وَإِذَا أَرَدْنَا أَن نُّهْلِكَ قَرْيَةً أَمَرْنَا مُتْرَفِيهَا فَفَسَقُوا
فِيهَا فَحَقَّ عَلَيْهَا الْقَوْلُ فَدَمَّرْنَاهَا تَدْمِيرًا ﴿١٦﴾

16. మరియు మేము ఒక నగరాన్ని నాశనం చేయదలచుకున్నప్పుడు (మొదట) అందులో ఉన్న స్థితిమంతులకు ఆజ్ఞ పంపుతాము; ఆ పిదప కూడా వారు భ్రష్టాచారానికి పాల్పడితే! అప్పుడు దానిపై (మా) ఆదేశం జారీ చేయబడుతుంది, అప్పుడు మేము దానిని నాశనం చేస్తాము.

وَكَمْ أَهْلَكْنَا مِنَ الْقُرُونِ مِن بَعْدِ نُوحٍ ۗ وَكَفَىٰ
بِرَبِّكَ بِذُنُوبِ عِبَادِهِ خَبِيرًا بَصِيرًا ﴿١٧﴾

17. మరియు మేము నూ'హ్ తర్వాత ఎన్నో తరాలవారిని ఈ విధంగా నాశనం చేశాము. మరియు తన దాసుల పాపాలను తెలుసుకోవటానికి, చూడటానికి నీ ప్రభువే చాలు!

مَّن كَانَ يُرِيدُ الْعَاجِلَةَ عَجَّلْنَا لَهُ فِيهَا مَا نَشَاءُ لِمَن
نُّرِيدُ ثُمَّ جَعَلْنَا لَهُ جَهَنَّمَ يَصْلَاهَا مَذْمُومًا مَّدْحُورًا ﴿١٨﴾

18. ఎవడు (ఇహలోక) తాత్కాలిక సుఖాలు కోరుకుంటాడో - మేము కోరిన వానికి - దానిలో మాకు ఇష్టంవచ్చినంత, ఒసంగుతాము. తరువాత అతని కొరకు నరకాన్ని నియమిస్తాము, దానిలో అతడు అవమానంతో బహిష్కరించబడినవాడై దహింపబడతాడు.

وَمَنْ أَرَادَ الْآخِرَةَ وَسَعَىٰ لَهَا سَعْيَهَا وَهُوَ مُؤْمِنٌ فَأُولَٰئِكَ

19. మరియు ఎవడు విశ్వాసిఅయి, పరలోక (సుఖాన్ని) కోరి దానికై కృషి చేయవలసిన

---

1. ఇలాంటి సందేశానికి చూడండి, 6:164, 35:18, 39:7 మరియు 53:38. దీని మరొక తాత్పర్యం: 'భారం మోసేవానిపై మరొకని భారం మోపబడదు.'

www.Quranpdf.blogspot.in

كَانَ سَعْيُهُم مَّشْكُورًا ﴿١٩﴾

విధంగా కృషిచేస్తాడో, అలాంటి వారి కృషి స్వీకరించబడుతుంది.

كُلًّا نُّمِدُّ هَٰؤُلَاءِ وَهَٰؤُلَاءِ مِنْ عَطَاءِ رَبِّكَ ۚ وَمَا كَانَ عَطَاءُ
رَبِّكَ مَحْظُورًا ﴿٢٠﴾

20. నీ ప్రభువు యొక్క బహుమానాలు వీరికీ మరియు వారికీ అందరికీ స్వేచ్ఛగా ప్రసాదించబడతాయి. మరియు నీ ప్రభువు యొక్క బహుమానాలు (ఎవ్వరికీ) నిషేధించబడలేదు.

انظُرْ كَيْفَ فَضَّلْنَا بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ ۚ وَلَلْآخِرَةُ أَكْبَرُ
دَرَجَاتٍ وَأَكْبَرُ تَفْضِيلًا ﴿٢١﴾

21. చూడండి! మేము కొందరికి మరి కొందరిపై ఏవిధంగా ఘనత నొసంగామో! కాని పరలోక (జీవిత సుఖ)మే గొప్పస్థానాలు గలది మరియు గొప్పఘనత గలది.

لَّا تَجْعَلْ مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ فَتَقْعُدَ مَذْمُومًا مَّخْذُولًا ﴿٢٢﴾

22. (ఓ మానవుడా!) అల్లాహ్‌కు తోడుగా మరొక ఆరాధ్య దైవాన్ని కల్పించకు, అలా చేస్తే నీవు అవమానించబడి సహకారాలు పొందని (త్యజించబడిన) వాడవవుతావు. (1/8)

وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعْبُدُوا إِلَّا إِيَّاهُ وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا ۚ
إِمَّا يَبْلُغَنَّ عِندَكَ الْكِبَرَ أَحَدُهُمَا أَوْ كِلَاهُمَا فَلَا تَقُل لَّهُمَا
أُفٍّ وَلَا تَنْهَرْهُمَا وَقُل لَّهُمَا قَوْلًا كَرِيمًا ﴿٢٣﴾

23. * మరియు నీ ప్రభువు: తనను తప్ప ఇతరులను ఆరాధించకూడదనీ మరియు తల్లిదండ్రులతో మంచితనంతో వ్యవహరించాలనీ, ఆజ్ఞాపించి ఉన్నాడు.[1] ఒకవేళ వారిలో ఏ ఒక్కరు గానీ, లేదా వారిరువురు గానీ, ముసలి వారైతే, వారితో విసుక్కుంటూ: "ఛీ! (ఉఫ్)" అని కూడా అనకు మరియు వారిని గద్దించకు మరియు వారితో మర్యాదగా మాట్లాడు.

وَاخْفِضْ لَهُمَا جَنَاحَ الذُّلِّ مِنَ الرَّحْمَةِ وَقُل رَّبِّ
ارْحَمْهُمَا كَمَا رَبَّيَانِي صَغِيرًا ﴿٢٤﴾

24. మరియు వారి మీద కరుణ మరియు వినయ విధేయతల రెక్కలను చాపు. మరియు వారికొరకు ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! వారు ఏ విధంగా నన్ను బాల్యంలో పెంచారో అదే విధంగా నీవు వారియెడల కరుణను చూపు!"

---

1. అల్లాహుతా'ఆలా ఈ ఆయత్‌లో తన ఆరాధన తరువాత, రెండో స్థానంలో, తమ తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించాలని ఆజ్ఞాపించాడు. దీనితో వారి ఆదరణ, ఆజ్ఞాపాలన మరియు వారికి వినయవిధేయతలు చూపటం ఎంత ముఖ్యమో తెలుస్తోంది.

www.Quranpdf.blogspot.in

رَبُّكُمْ أَعْلَمُ بِمَا فِي نُفُوسِكُمْ إِن تَكُونُوا صَالِحِينَ فَإِنَّهُ كَانَ لِلْأَوَّابِينَ غَفُورًا ﴿٢٥﴾

25. మీ మనస్సులలో ఉన్నది మీ ప్రభువుకు బాగా తెలుసు. మీరు సన్మార్గులు అయితే, నిశ్చయంగా ఆయన వైపునకు (పశ్చాత్తాపంతో) పలుమార్లు మరలే వారిని ఆయన క్షమిస్తాడు.

وَآتِ ذَا الْقُرْبَىٰ حَقَّهُ وَالْمِسْكِينَ وَابْنَ السَّبِيلِ وَلَا تُبَذِّرْ تَبْذِيرًا ﴿٢٦﴾

26. మరియు బంధువులకు, పేదలకు మరియు బాటసారులకు, వారి హక్కు ఇవ్వు.[1] మరియు (నీ ధనాన్ని) వృథాఖర్చులలో వ్యర్థంచేయకు.

إِنَّ الْمُبَذِّرِينَ كَانُوا إِخْوَانَ الشَّيَاطِينِ ۖ وَكَانَ الشَّيْطَانُ لِرَبِّهِ كَفُورًا ﴿٢٧﴾

27. నిశ్చయంగా, వ్యర్థమైన ఖర్చులు చేసేవారు షై'తానుల సోదరులు. మరియు షై'తాన్ తన ప్రభువు పట్ల కృతఘ్నుడైన వాడు.

وَإِمَّا تُعْرِضَنَّ عَنْهُمُ ابْتِغَاءَ رَحْمَةٍ مِّن رَّبِّكَ تَرْجُوهَا فَقُل لَّهُمْ قَوْلًا مَّيْسُورًا ﴿٢٨﴾

28. మరియు నీవు ఆశించే, నీ ప్రభువు కారుణ్యాన్ని పొందటానికి - నీకు వారి నుండి ముఖం త్రిప్పుకోవలసి వచ్చినా - వారితో మృదువుగా మాట్లాడు.[2]

وَلَا تَجْعَلْ يَدَكَ مَغْلُولَةً إِلَىٰ عُنُقِكَ وَلَا تَبْسُطْهَا كُلَّ الْبَسْطِ فَتَقْعُدَ مَلُومًا مَّحْسُورًا ﴿٢٩﴾

29. మరియు నీవు (పిసినారితనంతో) నీ చేతిని నీ మెడకు కట్టుకోకు[3] మరియు దానిని పూర్తిగా స్వేచ్ఛగా కూడా వదలిపెట్టకు. అలా చేస్తే నిందలకు గురిఅవుతావు, దిక్కులేని వాడవై కూర్చుంటావు (విచారిస్తావు).

إِنَّ رَبَّكَ يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَاءُ وَيَقْدِرُ ۚ إِنَّهُ كَانَ بِعِبَادِهِ خَبِيرًا بَصِيرًا ﴿٣٠﴾

30. నిశ్చయంగా, నీ ప్రభువు తాను కోరిన వారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు తానుకోరిన వారికి తగ్గిస్తాడు.

---

1. ఇక్కడ విశదమయ్యేది ఏమిటంటే మన సంపత్తిలో దగ్గరిబంధువులకు, పేదలకు మరియు బాటసారులకు హక్కు ఉంది. కావున వారికి ఇవ్వటం, వారిని కనికరించటమని భావించరాదు. వారికి, వారి హక్కు ఇవ్వని వారు అల్లాహ్ తా'ఆలా దృష్టిలో నిందార్హులు. ఈ ఆయత్ లో పేర్కొన్నట్లు ధన సహాయానికి మొట్టమొదటి హక్కుదార్లు, దగ్గరి బంధువులు, ఎవరి పోషణైతే విధి కాదో వారు, తరువాత పేద వారు ఆ తరువాత బాటసార్లు అని తెలుస్తోంది.

2. ఒకవేళ నీవు బంధువులకు, పేదలకు ఇవ్వలేని స్థితిలో ఉంటే, వారిని కసిరికొట్టే బదులు, నమ్రతతో, మృదువుగా నిరాకరించు.

3. ఇదే విధమైన వాక్యానికి చూడండి, 5:64.

www.Quranpdf.blogspot.in

నిశ్చయంగా, ఆయనే తనదాసుల (స్థితుల)ను బాగా ఎరిగేవాడూ, చూసేవాడూ!

وَلَا تَقْتُلُوٓا أَوْلَادَكُمْ خَشْيَةَ إِمْلَاقٍ نَّحْنُ نَرْزُقُهُمْ
وَإِيَّاكُمْ إِنَّ قَتْلَهُمْ كَانَ خِطْـًٔا كَبِيرًا ﴿٣١﴾

31. మరియు పేదరికానికి భయపడి మీరు మీ సంతానాన్ని చంపకండి. మేమే వారికీ మరియు మీకు కూడా జీవనోపాధిని సమకూర్చేవారము. నిశ్చయంగా, వారిని చంపటం గొప్ప నేరం.[1]

وَلَا تَقْرَبُوا الزِّنَىٰٓ إِنَّهُۥ كَانَ فَاحِشَةً وَسَآءَ سَبِيلًا ﴿٣٢﴾

32. మరియు వ్యభిచారాన్ని సమీపించకండి. అది నిశ్చయంగా, అశ్లీలమైనది మరియు బహుచెడ్డ మార్గము.[2]

وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ اللَّهُ إِلَّا بِالْحَقِّ وَمَن
قُتِلَ مَظْلُومًا فَقَدْ جَعَلْنَا لِوَلِيِّهِۦ سُلْطَانًا فَلَا يُسْرِف
فِّي الْقَتْلِ إِنَّهُۥ كَانَ مَنصُورًا ﴿٣٣﴾

33. న్యాయానికి తప్ప, అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణిని కూడా చంపకండి.[3] ఎవడు అన్యాయంగా చంపబడతాడో, మేము అతని వారసునికి (ప్రతీకార) హక్కు ఇచ్చి ఉన్నాము.[4] కాని అతడు హత్య (ప్రతీకార) విషయంలో హద్దులను మీరకూడదు. నిశ్చయంగా, అతనికి (ధర్మ ప్రకారం) సహాయ మొసంగబడుతుంది.

وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ أَحْسَنُ حَتَّىٰ
يَبْلُغَ أَشُدَّهُۥ وَأَوْفُوا بِالْعَهْدِ إِنَّ الْعَهْدَ كَانَ
مَسْـُٔولًا ﴿٣٤﴾

34. మరియు అతడు యుక్త వయస్సుకు చేరనంతవరకు - సక్రమమైన పద్ధతిలో తప్ప - అనాథుని ఆస్తిని సమీపించకండి. మరియు చేసిన వాగ్దానాన్ని పూర్తి చేయండి. నిశ్చయంగా, వాగ్దానం గురించి ప్రశ్నించడం జరుగుతుంది.[5]

---

1. చూడండి, 6:137, 6:151, 81:8-9లలో మరియు 'స'హీహ్ బు'ఖారీలో: 'షిర్క్ తరువాత ఘోర పాపం, పేదరికానికి భయపడి తన సంతానాన్ని హత్యచేయటం.' అని ఉంది. అంటే, ఫేమిలీ ప్లానింగ్ చేయటం, అబార్షన్ చేయించుకోవటం.

2. వ్యభిచారం అంటే భార్యా-భర్త కాకుండా, ఏ ఇతర ఆడ-మగ, మగ-మగ లేక ఆడ-ఆడ వారి మధ్యఉండే లైంగికసంబంధం. వారిలో ఏ ఒక్కరూ లేక ఇద్దరూ వివాహితులైనా కాకపోయినా.

3. చూడండి, 2:190. అంటే, ధర్మయుద్ధంలో గానీ లేక న్యాయ ప్రతీకారానికి గానీ, లేక ఆత్మరక్షణకు గానీ కాకుండా, అన్యాయంగా ఏ ప్రాణిని కూడా చంపరాదు.

4. అల్-ఖి'సా'సు: న్యాయ ప్రతీకారం. చూడండి, 2:178. ఇక్కడ వలీ అంటే రక్తసంబంధీకుడైన దగ్గరి బంధువు అని అర్థం.

5. మానవుడు అల్లాహ్ (సు.తా.)తో చేసుకున్న వాగ్దానమైనా, లేక తనతోటి మానవునితో చేసిన

www.Quranpdf.blogspot.in

وَاَوۡفُوا الۡكَيۡلَ اِذَا كِلۡتُمۡ وَزِنُوۡا بِالۡقِسۡطَاسِ الۡمُسۡتَقِيۡمِ ؕ ذٰ لِكَ خَيۡرٌ وَّاَحۡسَنُ تَاۡوِيۡلًا ۝

35. మరియు మీరు కొలిచి ఇచ్చేటప్పుడు కొలతపాత్ర నిండుగా కొలిచిఇవ్వండి. మరియు (తూచిఇచ్చేటప్పుడు) త్రాసుతో సమానంగా తూకంచేయండి. ఇదే మంచిపద్ధతి మరియు (ఇదే) చివరకు మంచిఫలితం ఇస్తుంది.

وَلَا تَقۡفُ مَا لَـيۡسَ لَـكَ بِهٖ عِلۡمٌ ؕ اِنَّ السَّمۡعَ وَالۡبَصَرَ وَالۡفُؤَادَ كُلُّ اُولٰۤـئِكَ كَانَ عَنۡهُ مَسۡـئُوۡلًا ۝

36. మరియు (ఓ మానవుడా!) నీకు తెలియని విషయం వెంటపడకు.[1] నిశ్చయంగా చూపులూ, వినికిడీ, హృదయమూ వీటన్నింటినీ గురించీ, (తీర్పుదినమున) ప్రశ్నించడం జరుగుతుంది.

وَلَا تَمۡشِ فِى الۡاَرۡضِ مَرَحًا ۚ اِنَّكَ لَنۡ تَخۡرِقَ الۡاَرۡضَ وَلَنۡ تَبۡلُغَ الۡجِبَالَ طُوۡلًا ۝

37. మరియు భూమిపై విర్రవీగుతూ నడవకు.[2] నిశ్చయంగా నీవు భూమిని చీల్చనూ లేవు మరియు పర్వతాలఎత్తుకు చేరనూలేవు!

كُلُّ ذٰ لِكَ كَانَ سَيِّئُهٗ عِنۡدَ رَبِّكَ مَكۡرُوۡهًا ۝

38. ఇవన్నీ దుష్కార్యాలే, నీ ప్రభువు దృష్టిలో ఎంతో అసహ్యాకరమైనవి.

ذٰ لِكَ مِمَّاۤ اَوۡحٰۤى اِلَيۡكَ رَبُّكَ مِنَ الۡحِكۡمَةِ ؕ وَلَا تَجۡعَلۡ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَتُلۡقٰى فِىۡ جَهَنَّمَ مَلُوۡمًا مَّدۡحُوۡرًا ۝

39. ఇవి వివేకంతో నిండివున్న విషయాలు వాటిని నీ ప్రభువు నీకు దివ్య జ్ఞానం (వ'హీ) ద్వారా తెలియజేశాడు. మరియు అల్లాహ్‌తో పాటు మరొకరిని ఆరాధ్యదైవంగా చేసుకోకు. అలా చేస్తే అవమానానికి గురిఅయి, బహిష్కరించబడి, నరకంలో త్రోయబడతావు.

اَفَاَصۡفٰٮكُمۡ رَبُّكُمۡ بِالۡبَنِيۡنَ وَاتَّخَذَ مِنَ الۡمَلٰۤـئِكَةِ اِنَاثًا ؕ اِنَّكُمۡ لَتَقُوۡلُوۡنَ قَوۡلًا عَظِيۡمًا ۝

40. ఏమీ? మీ ప్రభువు, మీకు ప్రత్యేకంగా కుమారులను ప్రసాదించి తనకొరకు దేవ దూతలను కుమార్తెలుగా చేసుకున్నాడా? నిశ్చయంగా, మీరు పలికేది చాలా ఘోరమైన

వాగ్దానమైనా దానిని తప్పక పూర్తిచేయాలి, లేకుంటే పునరుత్థానదినమున దానిని గురించి ప్రశ్నించడం జరుగుతుంది.

1. అంటే నీకు తెలియని దానిని గురించి ఇతరులపై అనుమానపడకు. మరియు నీకు తెలియని దానిని అనుసరించకు.

2. విర్రవీగటం అల్లాహుతా'ఆలాకు ఎంతో అసహ్యాకరమైనది. ఖారూన్ విర్రవీగటం వల్లనే, తన ధనసంపత్తులతో సహా భూమిలోకి త్రొక్కివేయబడ్డాడు. చూడండి, 28:81.

www.Quranpdf.blogspot.in

మాట.[1]

41. మరియు వారు వాస్తవానికి హితబోధ పొందుతారని, మేము ఈ ఖుర్ఆన్‌లో అనేక విధాలుగా బోధించాము.[2] కాని అది వారి వ్యతిరేకతను మాత్రమే అధికంచేస్తుంది.

وَلَقَدْ صَرَّفْنَا فِي هَٰذَا الْقُرْآنِ لِيَذَّكَّرُوا وَمَا يَزِيدُهُمْ إِلَّا نُفُورًا ﴿٤١﴾

42. వారితో అను: "ఒకవేళ వారు అనే విధంగా అల్లాహ్‌తో పాటు ఇతర ఆరాధ్య దైవాలే ఉన్నట్లైతే, వారు కూడా (అల్లాహ్) సింహాసనానికి ('అర్షుకు) చేరే మార్గాన్ని వెతికే వారు కదా!"[3]

قُل لَّوْ كَانَ مَعَهُ آلِهَةٌ كَمَا يَقُولُونَ إِذًا لَّابْتَغَوْا إِلَىٰ ذِي الْعَرْشِ سَبِيلًا ﴿٤٢﴾

43. ఆయన సర్వలోపాలకు అతీతుడు మరియు అత్యున్నతుడు, వారు ఆపాదించే మాటల కంటే మహోన్నతుడు మహానీయుడు (గొప్పవాడు).

سُبْحَانَهُ وَتَعَالَىٰ عَمَّا يَقُولُونَ عُلُوًّا كَبِيرًا ﴿٤٣﴾

44. సప్తాకాశాలు, భూమి మరియు వాటిలో ఉన్న సమస్తమూ ఆయన పవిత్రతను

تُسَبِّحُ لَهُ السَّمَاوَاتُ السَّبْعُ وَالْأَرْضُ وَمَن فِيهِنَّ

---

1. వారు అల్లాహ్ (సు.తా.)కు కుమార్తెలను మరియు తమకేమో కుమారులను ఎన్ను కుంటున్నారు. చూడండి, 16:57-59.

2. ప్రతివిధంగా బోధించాము: అంటే పూర్వకాలపు ప్రజల కథలు చెప్పి, ఉదాహరణాలు, ఉపమానాలు ఇచ్చి, హితబోధలు చేసి, పర్యవసానాలు చూపి, అనేకవిధాలుగా అల్లాహ్ (సు.తా.) ఖుర్ఆన్‌లో బోధించాడు, భయపెట్టాడు. బహుశా మానవులు గుణపాఠం నేర్చుకొని, అతి స్వల్పకాలపు ఈ జీవితంలో విశ్వసించి, సత్కార్యాలు చేసి, రాబోయే శాశ్వత జీవితంలో ఎడతెగని సుఖసంతోషాలు పొందాలని. కాని చాలామంది దానిని అర్థం చేసుకోలేకపోతున్నారు. తమ భ్రష్టాచారాలను మరింత అధికం చేసుకుంటున్నారు.

3. ఈ ఆయత్‌ను వ్యాఖ్యాతలు రెండు విధాలుగా బోధించారు:
(1) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది రాజులు ఉంటే, వారిలో ప్రతి ఒక్కడు భూమిలో ప్రతిచోటా తన అధికారాన్నే నెలకొల్పటానికి పాటుపడతాడు. అదేవిధంగా ఈ ఇతర దేవతలు కూడా ప్రయత్నించేవారు, ఒకవేళ వారు ఉండి ఉంటే! అది ఇంతవరకు జరుగలేదు. అంటే అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక విశ్వసామ్రాజ్యాధిపతి లేడు.
(2) ఏవిధంగానైతే ముష్రికులు భావిస్తున్నారో: వారు ఆరాధించే వారు ఇంతవరకు అల్లాహ్ (సు.తా.) సాన్నిహిత్యాన్ని పొంది ఉన్నారు మరియు తమను ఆరాధించే వారిని కూడా అల్లాహ్ (సు.తా.) దగ్గరకు తీసుకుపోవటానికి ప్రయత్నిస్తారు. ఇది సత్యం కాదు. ఈ విషయం అల్లాహుతా'ఆలా తన గ్రంథం (ఖుర్ఆన్)లో ఎన్నో సార్లు విశదం చేశాడు. చూడండి,17:57.

وَإِن مِّن شَيْءٍ إِلَّا يُسَبِّحُ بِحَمْدِهِ وَلَٰكِن لَّا تَفْقَهُونَ تَسْبِيحَهُمْ ۗ إِنَّهُ كَانَ حَلِيمًا غَفُورًا ﴿٤٤﴾

కొనియాడుతూ ఉంటాయి. మరియు ఆయన పవిత్రతను కొనియాడనిది, ఆయన స్తోత్రం చేయనటువంటిది ఏదీ లేదు, కాని మీరు వాటి స్తుతిని అర్థం చేసుకోలేరు. నిశ్చయంగా, ఆయన ఎంతో సహనశీలుడు, క్షమాశీలుడు.

وَإِذَا قَرَأْتَ الْقُرْآنَ جَعَلْنَا بَيْنَكَ وَبَيْنَ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ حِجَابًا مَّسْتُورًا ﴿٤٥﴾

45. మరియు నీవు ఖుర్ఆన్‌ను పఠించేటప్పుడు, నీకూ మరియు పరలోక జీవితాన్ని విశ్వసించని వారికీ, మధ్య కనబడని తెర వేసి ఉన్నాము.

وَجَعَلْنَا عَلَىٰ قُلُوبِهِمْ أَكِنَّةً أَن يَفْقَهُوهُ وَفِي آذَانِهِمْ وَقْرًا ۚ وَإِذَا ذَكَرْتَ رَبَّكَ فِي الْقُرْآنِ وَحْدَهُ وَلَّوْا عَلَىٰ أَدْبَارِهِمْ نُفُورًا ﴿٤٦﴾

46. మరియు వారు గ్రహించకుండా, వారి హృదయాలమీద తెరలు మరియు వారి చెవులలోచెవుడు వేసిఉన్నాము.[1] ఒకవేళ నీవు ఖుర్ఆన్ (పారాయణం)తో నీ ప్రభువు యొక్క ఏకత్వాన్ని ప్రస్తావిస్తే వారు అసహ్యంతో వెనుదిరిగి మరలిపోతారు.

نَّحْنُ أَعْلَمُ بِمَا يَسْتَمِعُونَ بِهِ إِذْ يَسْتَمِعُونَ إِلَيْكَ وَإِذْ هُمْ نَجْوَىٰ إِذْ يَقُولُ الظَّالِمُونَ إِن تَتَّبِعُونَ إِلَّا رَجُلًا مَّسْحُورًا ﴿٤٧﴾

47. వారు నీ మాటలను వింటున్నప్పుడు, వారు ఏమి వింటున్నారో మాకు బాగా తెలుసు. ఈ దుర్మార్గులు ఏకాంతంలో ఉన్నప్పుడు పరస్పరం గుసగుసలాడుతూ ఇలా చెప్పుకుంటారు: "మీరు అనుసరిస్తున్న ఈ మనిషి కేవలం మంత్రజాలానికి గురి అయిన వాడు మాత్రమే."

انظُرْ كَيْفَ ضَرَبُوا لَكَ الْأَمْثَالَ فَضَلُّوا فَلَا يَسْتَطِيعُونَ سَبِيلًا ﴿٤٨﴾

48. (ఓ ము'హమ్మద్!) చూడు! వారు నిన్ను ఎలాంటి ఉదాహరణలతో పోల్చుతున్నారో, ఎందుకంటే వారు మార్గం తప్పారు, కావున వారు (సరైన) మార్గం పొందలేరు.[2]

---

1. చూడండి, 6:25 మరియు 2:7.

2. వారు దైవప్రవక్త ('స'అస)ను మాంత్రికుడు, మంత్రజాలానికి గురిఅయినవాడు, పిచ్చివాడు, జ్యోతిష్యుడు అని తమ నోటికి వచ్చినట్లు ఆరోపించారు. ఎందుకంటే వారు మార్గభ్రష్టులైన వారు కాబట్టి వారెన్నడూ మార్గదర్శకత్వం పొందలేరు.

www.Quranpdf.blogspot.in

وَقَالُوٓا۟ أَءِذَا كُنَّا عِظَـٰمًا وَرُفَـٰتًا أَءِنَّا لَمَبْعُوثُونَ خَلْقًا جَدِيدًا ﴿٤٩﴾

49. మరియు వారు ఇలా అంటారు: "ఏమీ? మేము ఎముకలుగా మరియు దుమ్ముగా (పొడిగా) మారిపోయిన తరువాత కూడా తిరిగి క్రొత్తసృష్టిగా లేపబడతామా?" (1/4)

قُلْ كُونُوا۟ حِجَارَةً أَوْ حَدِيدًا ﴿٥٠﴾

50. * వారితో అను: "మీరు రాళ్ళుగా గానీ, లేదా ఇనుముగా గానీ మారిపోయి ఉండినా సరే!"

أَوْ خَلْقًا مِّمَّا يَكْبُرُ فِى صُدُورِكُمْ ۚ فَسَيَقُولُونَ مَن يُعِيدُنَا ۖ قُلِ ٱلَّذِى فَطَرَكُمْ أَوَّلَ مَرَّةٍ ۚ فَسَيُنْغِضُونَ إِلَيْكَ رُءُوسَهُمْ وَيَقُولُونَ مَتَىٰ هُوَ ۖ قُلْ عَسَىٰٓ أَن يَكُونَ قَرِيبًا ﴿٥١﴾

51. "లేదా, తిరిగి సృష్టింపబడటానికి అసాధ్యమైనదని మీ హృదయాలు భావించే దానిగా ఉన్నాసరే! (తిరిగి లేపబడతారు)." వారు మళ్ళీ ఇలా అడుగుతారు: "మమ్మల్ని తిరిగి బ్రతికించి లేపగలవాడు ఎవడు?" వారితో అను: "ఆయనే, మిమ్మల్ని మొదటి సారి పుట్టించిన వాడు!" వారు ఎగతాళిగా తలలు ఊపుతూ అంటారు: "అయితే! అది ఎప్పుడు సంభవించనున్నది?" వారితో అను: "బహుశా ఆ సమయం సమీపంలోనే ఉండవచ్చు!"

يَوْمَ يَدْعُوكُمْ فَتَسْتَجِيبُونَ بِحَمْدِهِۦ وَتَظُنُّونَ إِن لَّبِثْتُمْ إِلَّا قَلِيلًا ﴿٥٢﴾

52. ఆ దినమున ఆయన మిమ్మల్ని పిలిచినపుడు! మీరు ఆయన పిలుపుకు సమాధానంగా ఆయనను స్తుతిస్తూవస్తారు. మరియు మీరు కేవలం కొంతకాలం మాత్రమే (భూమిలో) ఉండివున్నట్లు భావిస్తారు.[1]

وَقُل لِّعِبَادِى يَقُولُوا۟ ٱلَّتِى هِىَ أَحْسَنُ ۚ إِنَّ ٱلشَّيْطَـٰنَ يَنزَغُ بَيْنَهُمْ ۚ إِنَّ ٱلشَّيْطَـٰنَ كَانَ لِلْإِنسَـٰنِ عَدُوًّا مُّبِينًا ﴿٥٣﴾

53. మరియు నా దాసులతో, వారు మాట్లాడేటప్పుడు మంచి మాటలనే పలకమని చెప్పు. (ఎందుకంటే) షై'తాన్ నిశ్చయంగా, వారి మధ్య విరోధాన్ని రేకెత్తించడానికి

---

1. పరలోకజీవితంతో పోల్చితే ఇహలోక జీవితకాలం ఎంతో చిన్నది. పరలోక జీవితం అంతంలేనిది. మానవుని కాలగణనం ఈ భూలోకానికి మాత్రమే వర్తిస్తుంది. ఎందుకంటే దాని గణన భూగోళపు తన చుట్టూ తాను మరియు సూర్యుని చుట్టూ చేసే పర్యటనకు బద్ధమై ఉంది. చూడండి, 79:46, 20:102, 104, 30:55, 23:112, 114.

www.Quranpdf.blogspot.in

ప్రయత్నిస్తుంటాడు. నిశ్చయంగా, షై'తాన్ మానవుడికి బహిరంగ శత్రువు.[1]

54. మీ ప్రభువుకు మిమ్మల్ని గురించి బాగా తెలుసు. ఆయన కోరితే మిమ్మల్ని కరుణించవచ్చు, లేదా ఆయన కోరితే మిమ్మల్ని శిక్షించవచ్చు! మరియు (ఓ ము'హమ్మద్!) మేము నిన్ను వారి కార్యకర్తగా (రక్షకునిగా) నియమించి పంపలేదు.

رَبُّكُمْ أَعْلَمُ بِكُمْ إِن يَشَأْ يَرْحَمْكُمْ أَوْ إِن يَشَأْ يُعَذِّبْكُمْ
وَمَا أَرْسَلْنَاكَ عَلَيْهِمْ وَكِيلًا ﴿٥٤﴾

55. మరియు భూమ్యాకాశాలలో ఉన్నవారి నందరిని గురించి నీ ప్రభువుకు బాగా తెలుసు. మరియు వాస్తవానికి మేము కొందరు ప్రవక్తలకు మరికొందరిపై ఘనతనొసంగాము. మరియు మేము దావూద్‌కు 'జబూర్[2] ఇచ్చాము.

وَرَبُّكَ أَعْلَمُ بِمَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ وَلَقَدْ
فَضَّلْنَا بَعْضَ النَّبِيِّينَ عَلَىٰ بَعْضٍ وَآتَيْنَا دَاوُودَ زَبُورًا ﴿٥٥﴾

56. వారితో ఇట్లను: "ఆయన(అల్లాహ్)ను కాదని మీరెవరినైతే (ఆరాధ్యదైవాలుగా) భావించారో, వారిని అర్థించి చూడండి; మీ ఆపదను తొలగించటానికిగానీ, దానిని మార్చటానికిగానీ వారికిఎలాంటి శక్తిలేదు."

قُلِ ادْعُوا الَّذِينَ زَعَمْتُم مِّن دُونِهِ فَلَا يَمْلِكُونَ
كَشْفَ الضُّرِّ عَنكُمْ وَلَا تَحْوِيلًا ﴿٥٦﴾

57. వారు, ఎవరినైతే వీరు ప్రార్థిస్తూ ఉన్నారో, వారే తమ ప్రభువు సాన్నిధ్యాన్ని పొందటానికి మార్గాన్ని వెతుకుతున్నారు. మరియు వారిలో ఆయనకు ఎవరు ఎక్కువ సాన్నిధ్యం పొందుతారో అని ప్రయత్నిస్తున్నారు. మరియు ఆయన కారుణ్యాన్ని ఆశిస్తున్నారు మరియు ఆయన శిక్షకు భయపడుతున్నారు.[3] నిశ్చయంగా

أُولَٰئِكَ الَّذِينَ يَدْعُونَ يَبْتَغُونَ إِلَىٰ رَبِّهِمُ الْوَسِيلَةَ
أَيُّهُمْ أَقْرَبُ وَيَرْجُونَ رَحْمَتَهُ وَيَخَافُونَ عَذَابَهُ
إِنَّ عَذَابَ رَبِّكَ كَانَ مَحْذُورًا ﴿٥٧﴾

---

1. ఇది ప్రతి ఒక్కడు ఇతరులతో మాట్లాడేటప్పుడు జ్ఞాపకముంచుకోవలసిన ఆయత్. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'మీలో ఎవ్వరు కూడా తన సోదరుని (ముస్లిం) వైపునకు ఆయుధాన్ని చూపకండి. ఎందుకంటే మీకు తెలియకుండానే షై'తాన్ ఆ ఆయుధాన్ని నడిపించి అతన్ని చంపించవచ్చు మరియు మీరు నరకాగ్నిలో పడిపోవచ్చు.' ('స.బు'ఖారీ, ముస్లిం). ఇంకా చూడండి, 16:125 మరియు 29:46.

2. దావూద్ ('అ.స.)పై అవతరింపజేయబడిన దివ్యగ్రంథం 'జబూర్ (కీర్తనలు / Psalms).

3. వారు ఆ దైవాలు: అంటే, యూదులూ మరియు క్రైస్తవులు, దేవుళ్ళని భావించే 'ఉ'జైర్ ('అ.స.), లేక 'ఈసా ('అ.స.) గానీ; లేక ముష్రికులు ఆరాధించే జిన్నాతులు గానీ, దైవదూతలు

www.Quranpdf.blogspot.in

నీ ప్రభువు శిక్ష, దానికి భయపడ వలసిందే!

وَإِن مِّن قَرْيَةٍ إِلَّا نَحْنُ مُهْلِكُوهَا قَبْلَ يَوْمِ الْقِيَامَةِ أَوْ مُعَذِّبُوهَا عَذَابًا شَدِيدًا ۚ كَانَ ذَٰلِكَ فِي الْكِتَابِ مَسْطُورًا ﴿٥٨﴾

58. మరియు పునరుత్థానదినానికి ముందు మేము నాశనంచేయని, లేదా కఠినశిక్షకు గురిచేయని, నగరమనేది ఉండదు. ఈ విషయం గ్రంథంలో వ్రాయబడివుంది.

وَمَا مَنَعَنَا أَن نُّرْسِلَ بِالْآيَاتِ إِلَّا أَن كَذَّبَ بِهَا الْأَوَّلُونَ ۚ وَآتَيْنَا ثَمُودَ النَّاقَةَ مُبْصِرَةً فَظَلَمُوا بِهَا ۚ وَمَا نُرْسِلُ بِالْآيَاتِ إِلَّا تَخْوِيفًا ﴿٥٩﴾

59. మరియు నిదర్శనా(ఆయాత్)లను పంపకుండా మమ్మల్ని ఏదీ ఆపలేదు. కాని పూర్వకాలపు ప్రజలు వాటిని తిరస్కరించడమే తప్ప![1] మరియు మేము స'మూదు జాతి వారికి ప్రత్యక్ష నిదర్శనంగా ఒక ఆడ ఒంటెను పంపాము, కాని వారు దానిపట్ల క్రూరంగా ప్రవర్తించారు.[2] మరియు మేము నిదర్శనా (ఆయాత్)లను పంపుతున్నది, కేవలం ప్రజలు వాటిని చూసి భయపడటానికే!

وَإِذْ قُلْنَا لَكَ إِنَّ رَبَّكَ أَحَاطَ بِالنَّاسِ ۚ وَمَا جَعَلْنَا الرُّؤْيَا الَّتِي أَرَيْنَاكَ إِلَّا فِتْنَةً لِّلنَّاسِ وَالشَّجَرَةَ الْمَلْعُونَةَ فِي الْقُرْآنِ ۚ وَنُخَوِّفُهُمْ فَمَا يَزِيدُهُمْ إِلَّا طُغْيَانًا كَبِيرًا ﴿٦٠﴾

60. ''నిశ్చయంగా, నీ ప్రభువు ప్రజలను పరివేష్టించి ఉన్నాడు.'' అని మేము నీతో చెప్పిన విషయం (జ్ఞాపకంచేసుకో)! మేము నీకు (ఇస్రా' రాత్రిలో) చూపిన దృశ్యం[3] -

---

గానీ, కల్పిత దైవాలుగానీ, విగ్రహాలు గానీ లేక పుణ్యవంతులైన ముస్లింలు గానీ, లేక ఇతర వలీలు గానీ కావచ్చు. వీరంతా తమ ప్రభువు సాన్నిధ్యాన్ని పొందే మార్గాన్ని వెతుకుతున్నారు. అలాంటప్పుడు వారు ఇతరులకు ఏవిధంగా సహాయపడగలరు. వీరిని ఆరాధించటం మరియు వీరి సహాయం కోరటం షిర్క్. అల్లాహ్ (సు.తా.) షిర్క్‌ను ఎన్నడూ క్షమించడు.

1. పూర్వకాలపు ప్రజలు తమ ప్రవక్తల నుండి నిదర్శనాలు (ఆయాత్) కోరారు. ఆ నిదర్శనాలు వచ్చిన తరువాత కూడా వారు విశ్వాసులు కాలేదు. దాని ఫలితంగా వారిపై అల్లాహ్ (సు.తా.) శిక్షపడి వారు నాశనం చేయబడ్డారు. ఇదే విధంగా మక్కా ముష్రిక్‌లు కూడా దైవప్రవక్త ('స'అస) నుండి నిదర్శనాలు కోరారు. మక్కా పర్వతాలను బంగారంగా మార్చమన్నారు. పూర్వ జాతివారివలే వీరూ నిదర్శనాలు వచ్చిన తరువాత కూడా విశ్వసించరని మరియు వారంతా నాశనం చేయబడతారని అతను ('స'అస) నిదర్శనాలను కోరలేదు. (వివరాలకు చూడండి, ముస్నద్ అ'హ్మద్, పుస్తకం-1, పేజీ-258).

2. ఆ ఆడ ఒంటె నిదర్శనం కొరకు చూడండి, 7:73 మరియు 54:27.

3. దైవప్రవక్త ('స'అస) యొక్క రాత్రివేళ మస్జిద్ అల్-'హరాం నుండి మస్జిద్ అల్-అ'ఖ్సా మరియు అక్కడ నుండి సప్తాకాశాలలోనికి పోవటం మరియు తమ ప్రయాణాలలో సాక్షాత్తుగా చూసిన దృశ్యాల వివరణ విశ్వాసులకు వారి విశ్వాసాన్ని అధికం చేసింది మరియు సత్యతిరస్కారులకు వారి తలబిరుసుతనాన్ని.

www.Quranpdf.blogspot.in

మరియు ఖుర్ఆన్‌లో శపించబడిన (నరక) వృక్షం[1] - మేము వారికి ఒక పరీక్షగా చేశాము. కాని మా భయపెట్టడం, వారి తలబిరుసుతనాన్ని మాత్రమే మరింత అధికంచేస్తున్నది.

وَإِذْ قُلْنَا لِلْمَلَٰٓئِكَةِ ٱسْجُدُوا۟ لِءَادَمَ فَسَجَدُوٓا۟ إِلَّآ إِبْلِيسَ قَالَ ءَأَسْجُدُ لِمَنْ خَلَقْتَ طِينًا ﴿٦١﴾

61. మరియు (జ్ఞాపకం చేసుకోండి!) మేము దేవదూతలతో: "ఆదమ్‌కు సాష్టాంగం (సజ్దా) చేయండి." అని చెప్పినపుడు; ఒక్క ఇబ్లీస్ తప్ప, అందరూ సాష్టాంగపడ్డారు.[2] అతడు అన్నాడు: "ఏమీ? నీవు మట్టితో సృష్టించిన వానికి నేను సాష్టాంగం (సజ్దా) చేయాలా?"

قَالَ أَرَءَيْتَكَ هَٰذَا ٱلَّذِى كَرَّمْتَ عَلَىَّ لَئِنْ أَخَّرْتَنِ إِلَىٰ يَوْمِ ٱلْقِيَٰمَةِ لَأَحْتَنِكَنَّ ذُرِّيَّتَهُۥٓ إِلَّا قَلِيلًا ﴿٦٢﴾

62. ఇంకా ఇలా అన్నాడు: "ఏమీ? నేను చూడటం లేదా? నీవు ఇతనికి నాపై ఆధిక్యతనిచ్చావు. కానీ ఒకవేళ నీవు నాకు పునరుత్థానదినం వరకు వ్యవధినిస్తే, నేను ఇతని సంతతివారిలో కొందరిని తప్ప అందరినీ వశపరచుకొని తప్పుదారి పట్టిస్తాను."[3]

قَالَ ٱذْهَبْ فَمَن تَبِعَكَ مِنْهُمْ فَإِنَّ جَهَنَّمَ جَزَآؤُكُمْ جَزَآءً مَّوْفُورًا ﴿٦٣﴾

63. ఆయన (అల్లాహ్) అన్నాడు: "సరే పో! వారిలో నిన్ను ఎవరు అనుసరిస్తారో! నిశ్చయంగా, మీరందరికీ నరకమే ప్రతిఫల మవుతుంది, పరిపూర్ణ ప్రతిఫలం!

وَٱسْتَفْزِزْ مَنِ ٱسْتَطَعْتَ مِنْهُم بِصَوْتِكَ وَأَجْلِبْ عَلَيْهِم بِخَيْلِكَ وَرَجِلِكَ وَشَارِكْهُمْ فِى ٱلْأَمْوَٰلِ وَٱلْأَوْلَٰدِ وَعِدْهُمْ ۚ وَمَا يَعِدُهُمُ ٱلشَّيْطَٰنُ

64. "మరియు నీవు నీ ధ్వని (మాటల)తో వారిలో ఎవరెవరిని ఆశచూపి (ఆకర్షించగలవో) ఆకర్షించు.[4] మరియు నీ అశ్విక దళాలతో మరియు నీ పదాతి దళాలతో వారిమీదపడు.[5]

---

1. ఆ నరకవృక్షఫలాలు, నరకవాసులకు ఆహారంగా ఇవ్వబడతాయి. దానిపేరు 'జఖ్ఖూమ్ (జెముడు వృక్షం). దాని వివరాలకు చూడండి, 37:62-66 మరియు 44:43-44.
2. ఆదమ్ ('అ.స.) వివరాల కొరకు చూడండి, 2:30-34, 7:11-18, 15:26-41 మరియు సూరాహ్‌లు 18, 20, 38 కూడా.
3. ఇబ్లీస్ మాటల కొరకు చూడండి, 7:16-17.
4. 'సౌతిక: నీ ధ్వని అంటే-పాటలు, వాద్యాలు మరియు ఇతర మోసపుచ్చే మాటలు, అని అర్థం. వీటితో షైతాన్ మానవులను మోసపుచ్చుతాడు.
5. దళాలు అంటే - షైతాను అడుగు జాడలను అనుసరించే మానవులు, జిన్నాతులు.

www.Quranpdf.blogspot.in

إِلَّا غُرُورًا ﴿٦٤﴾

మరియు వారికి సంపదలో, సంతానంలో భాగస్వామివికా[1] మరియు వారితో వాగ్దానాలు చెయ్యి.[2] మరియు షై'తాన్ చేసే వాగ్దానాలు మోసపుచ్చటం తప్ప ఇంకేముంటాయి.[3]

إِنَّ عِبَادِي لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطَانٌ ۚ وَكَفَىٰ بِرَبِّكَ وَكِيلًا ﴿٦٥﴾

65. "నిశ్చయంగా, నా దాసులు! వారిపై నీకు ఏ విధమైన అధికారం లేదు.[4] మరియు వారికి సంరక్షకునిగా (కార్యకర్తగా) నీ ప్రభువే చాలు!"

رَّبُّكُمُ الَّذِي يُزْجِي لَكُمُ الْفُلْكَ فِي الْبَحْرِ لِتَبْتَغُوا مِن فَضْلِهِ ۚ إِنَّهُ كَانَ بِكُمْ رَحِيمًا ﴿٦٦﴾

66. మీ ప్రభువు, ఆయనే - ఆయన అనుగ్రహాన్ని అన్వేషించటానికి - మీ కొరకు సముద్రంలో నావలను నడిపింపజేసేవాడు. నిశ్చయంగా, ఆయన మీపట్ల అపార కరుణాప్రదాత.

وَإِذَا مَسَّكُمُ الضُّرُّ فِي الْبَحْرِ ضَلَّ مَن تَدْعُونَ إِلَّا إِيَّاهُ ۖ فَلَمَّا نَجَّاكُمْ إِلَى الْبَرِّ أَعْرَضْتُمْ ۚ وَكَانَ الْإِنسَانُ كَفُورًا ﴿٦٧﴾

67. మరియు ఒకవేళ సముద్రంలో మీకు ఆపద వస్తే ఆయన (అల్లాహ్) తప్ప, మీరు పిలిచే వారందరూ మిమ్మల్ని త్యజిస్తారు. కాని, ఆయన మిమ్మల్ని రక్షించి, ఒడ్డుకు చేర్చినపుడు, మీరు ఆయన నుండి ముఖం త్రిప్పుకుంటారు. వాస్తవానికి మానవుడు ఎంతో కృతఘ్నుడు.

أَفَأَمِنتُمْ أَن يَخْسِفَ بِكُمْ جَانِبَ الْبَرِّ أَوْ يُرْسِلَ عَلَيْكُمْ حَاصِبًا ثُمَّ لَا تَجِدُوا لَكُمْ وَكِيلًا ﴿٦٨﴾

68. ఏమీ? ఆయన! నేల చీలిపోయి మిమ్మల్ని మ్రింగకుండా; లేదా తుఫాను

---

1. అమ్వాల్ వ అవ్‌లాద్: అంటే సంపదలు మరియు సంతానం. అంటే నిషిద్ధ ('హరామ్) మార్గాలతో సంపాదించి, 'హరామ్ చేష్టలలో ఖర్చుచేసే ధనసంపత్తులు మరియు వ్యభిచారం వల్ల వచ్చే సంతానం.

2. షై'తాన్ వాగ్దానాలు అంటే స్వర్గనరకాలు అనేవి ఏమీలేవు, మరణించిన తరువాత పునరుత్థానం అనేది లేదు. మన జీవితం ఈ భూలోక జీవితం మాత్రమే. కావున వీలైనంత వరకు దీని సుఖసంతోషాలను మీకు తోచినట్లు అనుభవించండి, అని ప్రజలను మోసపుచ్చటం.

3. చూడండి, 4:120.

4. నా దాసులు: అంటే అల్లాహ్(సు.తా.)ను నమ్ముకొని ఆయనపై ఆధారపడి, ఆయనచూపిన మార్గం మీదనే నడిచే సత్పురుషులు. అల్లాహ్ (సు.తా.) అలాంటి వారి, రక్షకుడు మరియు కార్యకర్త. షై'తాన్‌కు అలాంటి వారిపై ఎలాంటి అధికారం ఉండదు. చూడండి, 14:22 మరియు 15:42.

www.Quranpdf.blogspot.in

మీపై రాకుండా; మిమ్మల్ని సురక్షితంగా ఉండనివ్వగలడని మీరు భావిస్తున్నారా?[1] అప్పుడు మీరు ఏ రక్షకుడినీ పొందలేరు.

أَمْ أَمِنتُمْ أَن يُعِيدَكُمْ فِيهِ تَارَةً أُخْرَىٰ فَيُرْسِلَ عَلَيْكُمْ قَاصِفًا مِّنَ الرِّيحِ فَيُغْرِقَكُم بِمَا كَفَرْتُمْ ثُمَّ لَا تَجِدُوا لَكُمْ عَلَيْنَا بِهِ تَبِيعًا ﴿٦٩﴾

69. లేదా! మరొకసారి ఆయన మిమ్మల్ని సముద్రంలోకి తీసుకొనిపోయి - మీ కృతఘ్నతకు ఫలితంగా - మీ మీద తీవ్రమైన తుఫానుగాలిని పంపి, మిమ్మల్ని ముంచివేయకుండా సురక్షితంగా ఉండనివ్వగలడని భావిస్తున్నారా? అప్పుడు మాకు విరుద్ధంగా[2] సహాయపడే వారినెవ్వరినీ మీరు పొందలేరు. (3/8)

وَلَقَدْ كَرَّمْنَا بَنِي آدَمَ وَحَمَلْنَاهُمْ فِي الْبَرِّ وَالْبَحْرِ وَرَزَقْنَاهُم مِّنَ الطَّيِّبَاتِ وَفَضَّلْنَاهُمْ عَلَىٰ كَثِيرٍ مِّمَّنْ خَلَقْنَا تَفْضِيلًا ﴿٧٠﴾

70. * మరియు వాస్తవానికి మేము ఆదమ్ సంతతికి గౌరవము నొసంగాము.[3] మరియు వారికి నేలమీదనూ, సముద్రంలోనూ, ప్రయాణం కొరకు వాహనాలను ప్రసాదించాము. మరియు మేము వారికి పరిశుద్ధమైన వస్తువులను జీవనోపాధిగా సమకూర్చాము. మరియు మేము సృష్టించిన ఎన్నో ప్రాణులపై వారికి ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చాము.

يَوْمَ نَدْعُو كُلَّ أُنَاسٍ بِإِمَامِهِمْ ۖ فَمَنْ أُوتِيَ كِتَابَهُ بِيَمِينِهِ فَأُولَٰئِكَ يَقْرَءُونَ كِتَابَهُمْ وَلَا يُظْلَمُونَ

71. (జ్ఞాపకముంచుకోండి!) ఒక రోజు మేము మానవులందరినీ వారి వారి నాయకు (ఇమామ్)లతో సహా పిలుస్తాము.[4] అప్పుడు

1. ఏ విధంగానైతే అల్లాహ్ (సు.తా.)కు అవిధేయులైన, పూర్వ తరాలవారు శిక్షింపబడ్డారో, అలా మీరు కూడా శిక్షింపబడరని భావిస్తున్నారా?

2. తబీ'అన్: పగతీర్చుకునేవాడు, కక్ష తీర్చుకునేవాడు. అంటే ఒకసారి మిమ్మల్ని సముద్రంలో తుఫాన్ నుండి క్షేమంగా బయటపెట్టిన తర్వాత ఆయన (అల్లాహుతా'ఆలాయే) మీ అవిధేయతకు కారణంగా మీరు మరల సముద్రంలోకి పోయినపుడు మిమ్మల్ని ముంచివేయ వచ్చని మీరు భయపడరా? అప్పుడు ఆయన (సు.తా.)కు విరుద్ధంగా మీకు, మీ కల్పితదైవాలు ఎవ్వరూ సహాయపడలేరు.

3. చూడండి 2:31, వారికి మంచిచెడును అర్థంచేసుకునే విచక్షణా శక్తినీ, బుద్ధినీ ప్రసాదించాము.

4. ఇమామ్: అంటే నాయకుడు ఇక్కడ వ్యాఖ్యాతలు దీనికి మూడు అర్థాలిచ్చారు. 1) దైవప్రవక్తలు, 2) దివ్యగ్రంథాలు, 3) కర్మపత్రాలు. ప్రతి ఒక్కరు తమ కాలపు దైవప్రవక్త లేక దివ్యగ్రంథం లేక కర్మపత్రంతో పిలువబడతారు. ఇబ్నె-కసీర్ మరియు షౌకాని ఈ మూడవది అంటే కర్మపత్రమని భావిస్తున్నారు. చూడండి, 53:39.

www.Quranpdf.blogspot.in

فَتِيلًا ﴿٧١﴾

వారి కర్మపత్రాలు కుడిచేతిలో ఇవ్వబడిన వారు,[1] తమ కర్మపత్రాలను చదువుకుంటారు మరియు వారికి రవ్వంత (ఖర్జూర బీజపు చీలికలోని పొరంత) అన్యాయం కూడా జరుగదు.

وَمَنْ كَانَ فِي هَٰذِهِ أَعْمَىٰ فَهُوَ فِي الْآخِرَةِ أَعْمَىٰ وَأَضَلُّ سَبِيلًا ﴿٧٢﴾

72. మరియు ఎవడు ఇహలోకంలో అంధుడై మెలగుతాడో, అతడు పరలోకంలో కూడా అంధుడుగానే ఉంటాడు[2] మరియు సన్మార్గం నుండి భ్రష్టుడవుతాడు.

وَإِنْ كَادُوا لَيَفْتِنُونَكَ عَنِ الَّذِي أَوْحَيْنَا إِلَيْكَ لِتَفْتَرِيَ عَلَيْنَا غَيْرَهُ ۖ وَإِذًا لَاتَّخَذُوكَ خَلِيلًا ﴿٧٣﴾

73. మరియు (ఓ ప్రవక్తా!) మేము నీపై అవతరింపజేసిన దివ్యజ్ఞానం (వ'హీ) నుండి నిన్ను మరలించి, నీవు అదికాక మా పేరుతో మరొక దానిని (సందేశాన్ని) కల్పించాలని నిన్ను పురికొల్పటానికి వారు ప్రయత్నిస్తున్నారు.[3] నీవు అలా చేసిఉంటే వారు తప్పకుండా నిన్ను తమ ఆప్త మిత్రునిగా చేసుకునేవారు.

وَلَوْلَا أَنْ ثَبَّتْنَاكَ لَقَدْ كِدْتَ تَرْكَنُ إِلَيْهِمْ شَيْئًا قَلِيلًا ﴿٧٤﴾

74. మరియు ఒకవేళ మేము నిన్ను స్థిరంగా ఉంచకపోతే నీవు వారి వైపుకు కొంతైనా మొగ్గి ఉండేవాడవు.

إِذًا لَأَذَقْنَاكَ ضِعْفَ الْحَيَاةِ وَضِعْفَ الْمَمَاتِ ثُمَّ لَا تَجِدُ لَكَ عَلَيْنَا نَصِيرًا ﴿٧٥﴾

75. అలాగైతే, మేము నీకు ఈ జీవితంలో రెట్టింపు శిక్షను మరియు చనిపోయిన తరువాత కూడా రెట్టింపు శిక్షను రుచిచూపి ఉండేవారం. అప్పుడు మాకు వ్యతిరేకంగా నీకు సహాయపడే వాడిని ఎవ్వడినీ నీవు పొందివుండే వాడవు కాదు.

وَإِنْ كَادُوا لَيَسْتَفِزُّونَكَ مِنَ الْأَرْضِ لِيُخْرِجُوكَ

76. మరియు వారు (అవిశ్వాసులు) నిన్ను

---

1. చూడండి, 69:19 మరియు 84:7.

2. అంధుడు అంటే హృదయంతో అంధుడు లేక సత్యాసత్యాలను అర్థంచేసుకోలేని వాడు. ఇంకా చూడండి, 20:124-125.

3. ఇది ముష్రిక్ ఖురైషులు దైవప్రవక్త ('స'అస) ముందు పెట్టిన మరొక ప్రస్తావన. అంటే అతను వారి కల్పిత దైవాలను నిజమైన దైవాలని గుర్తిస్తే వారు కూడా అతనిని దైవప్రవక్తగా గుర్తిస్తామని పెట్టిన షరతు. దానిని అతను ('స'అస) నిరాకరించారు.

www.Quranpdf.blogspot.in

مِنْهَا وَإِذًا لَّا يَلْبَثُونَ خِلَٰفَكَ إِلَّا قَلِيلًا ﴿٧٦﴾

ఈ భూమి నుండి వెడలగొట్టటానికి, నిన్ను కలవరపెట్టి గోరుచుండిరి. కాని అలాంటప్పుడు, నీవు వెళ్ళిపోయిన తరువాత, వారుకూడా కొద్దికాలం మాత్రమే ఉండగలిగే వారు.[1]

سُنَّةَ مَن قَدْ أَرْسَلْنَا قَبْلَكَ مِن رُّسُلِنَا وَلَا تَجِدُ لِسُنَّتِنَا تَحْوِيلًا ﴿٧٧﴾

77. (ఓ ము'హమ్మద్) ఇది వాస్తవానికి! మేము, నీకు పూర్వం పంపిన ప్రవక్తలందరికీ వర్తించినసంప్రదాయమే! నీవు మా సాంప్రదాయంలో ఎలాంటిమార్పును పొందలేవు.

أَقِمِ الصَّلَوٰةَ لِدُلُوكِ الشَّمْسِ إِلَىٰ غَسَقِ الَّيْلِ وَقُرْءَانَ الْفَجْرِ ۖ إِنَّ قُرْءَانَ الْفَجْرِ كَانَ مَشْهُودًا ﴿٧٨﴾

78. మధ్యాహ్నం సూర్యుడు వాలినప్పటి నుండి, రాత్రిఅయి చీకటి పడేవరకూ నమాజ్‌లను సలుపు. మరియు ప్రాతఃకాలపు (నమా'జ్‌లో ఖుర్ఆన్) పఠించు.[2] నిశ్చయంగా ప్రాతఃకాలపు (ఖుర్ఆన్) పఠనం (దేవదూతల ద్వారా) వీక్షింప బడుతుంది.[3]

وَمِنَ الَّيْلِ فَتَهَجَّدْ بِهِۦ نَافِلَةً لَّكَ عَسَىٰٓ أَن يَبْعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحْمُودًا ﴿٧٩﴾

79. మరియు రాత్రివేళలో జాగరణ (తహజ్జుద్) నమా'జ్‌చెయ్యి;[4] ఇది నీకొరకు అదనపు(నఫిల్)నమా'జ్. దీనితో నీ ప్రభువు నిన్ను (పునరుత్థాన దినమున) ప్రశంసనీయమైన స్థానము (మఖామమ్ మ'హమూద్) నొసంగవచ్చు!

---

1. కావున కొద్దికాలం తరువాత 2 హి.శ.లో బద్ర్‌లో మక్కా ఖురైషుల పలువురు నాయకులు చంపబడ్డారు. మరియు 8వ హిజ్రీలో ముస్లింలు మక్కాను జయించారు.

2. ఈ ఆయత్‌లో ఐదు విధి (ఫ'ర్ద్)గా సలుపవలసిన నమా'జ్‌ల ప్రస్తావన వచ్చింది. సూర్యుడు వాలిన తరువాత జుహ్ర్, సూర్యాస్తమయానికి కొంత కాలం ముందు 'అ'స్ర్, సూర్యాస్తమయం కాగానే మ'గ్‌రిబ్, కొంత చీకటి పడ్డ తరువాత 'ఇషా మరియు ప్రాతఃకాలమున సూర్యోదయాని ముందు ఫజ్ర్ చేయాలని. ఫజ్ర్ నమాజ్‌లో ఖుర్ఆన్ పఠనం ఎక్కువగా చేయాలి. ఈ నమా'జ్‌లను గురించిన వివరాలు 'స'హీ'హ్ 'హదీస్'లలో ఉన్నాయి.

3. ప్రాతఃకాలపు ఫజ్ర్ నమా'జ్ సమయంలో పగటి మరియు రాత్రి దైవదూతలు కలుస్తారు. వారంతా ప్రజల నమా'జ్‌లను చూస్తారు. మరియు దానిని గురించి అల్లాహ్‌తా'ఆలాకు తెలుపుతారు. అది అల్లాహ్(సు.తా.)కు అగోచరమైనది కాదు, కానీ ఆయన (సు.తా.) వారినుండి తనప్రజల ప్రశంసలు వినగోరుతాడు. ('స. బు'ఖారీ మరియు ముస్లిం).

4. తహజ్జుద్: అంటే నిద్రాభంగం. ఇది నఫీల్‌నమా'జ్, అంటే అదనంగా చేసే నమా'జ్. దైవప్రవక్త ('స'అస) రాత్రి మొదటి భాగంలో నిద్ర తీసుకొని, చివరి భాగంలో నిద్రనుండి లేచి నమా'జ్ చేసేవారు, అదే తహజ్జుద్ నమా'జ్. 'స'హీ'హ్ 'హదీస్'లలో దీని వివరాలున్నాయి. ఇంకా చూడండి, 76:26.

www.Quranpdf.blogspot.in

وَقُلْ رَّبِّ اَدْخِلْنِيْ مُدْخَلَ صِدْقٍ وَّاَخْرِجْنِيْ مُخْرَجَ صِدْقٍ وَّاجْعَلْ لِّيْ مِنْ لَّدُنْكَ سُلْطٰنًا نَّصِيْرًا ۝

80. మరియు ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! నీవు నా ప్రతి ప్రవేశాన్ని, సత్య ప్రవేశంగా చేయి మరియు నా బహిర్గమనాన్ని కూడా సత్య బహిర్గమనంగా చేయి మరియు నీవైపునుండి నాకు అధికారశక్తిని, సహాయాన్నీ ప్రసాదించు."[1]

وَقُلْ جَآءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ ۚ اِنَّ الْبَاطِلَ كَانَ زَهُوْقًا ۝

81. మరియు ఇలా అను: "సత్యం వచ్చింది మరియు అసత్యం అంతరించింది. నిశ్చయంగా, అసత్యం అంతరించక తప్పదు."[2]

وَنُنَزِّلُ مِنَ الْقُرْاٰنِ مَا هُوَ شِفَآءٌ وَّرَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ ۙ وَلَا يَزِيْدُ الظّٰلِمِيْنَ اِلَّا خَسَارًا ۝

82. మరియు మేము ఈ ఖుర్ఆన్ ద్వారా విశ్వాసులకు స్వస్థతను మరియు కారుణ్యాన్ని క్రమక్రమంగా అవతరింపజేస్తాము. కాని దుర్మార్గులకు ఇది నష్టం తప్ప మరేమీ అధికం చేయదు.[3]

وَاِذَآ اَنْعَمْنَا عَلَى الْاِنْسَانِ اَعْرَضَ وَنَاٰ بِجَانِبِهٖ ۚ وَاِذَا مَسَّهُ الشَّرُّ كَانَ يَـُٔوْسًا ۝

83. మరియు ఒకవేళ మేము మానవుణ్ణి అనుగ్రహిస్తే, అతడు ముఖం త్రిప్పుకొని (మానుండి) మరలిపోతాడు. కాని అతనికి కీడుకలిగితే నిరాశచెందుతాడు.[4]

قُلْ كُلٌّ يَّعْمَلُ عَلٰى شَاكِلَتِهٖ ۗ فَرَبُّكُمْ اَعْلَمُ بِمَنْ

84. వారితో ఇలా అను: "ప్రతి ఒక్కడు తనకు తోచినట్లే పనులుచేస్తాడు, కాని మీ

1. కొందరు వ్యాఖ్యాతలు ఈ ఆయత్ ప్రస్థానం (హి'జ్రత్) సమయంలో అవతరింపజేయ బడిందని అంటారు. అంటే యస్'రిబ్ (మదీనా మునవ్వరా) ప్రవేశాన్ని మరియు మక్కా ముకర్రమా బహిర్గమనాన్ని సత్యమైనవి చేయమని దైవప్రవక్త ('స'అస) ప్రార్థిస్తున్నారు. మరికొందరు అంటారు: నన్ను సత్యం మీద మరణింపజేయి మరియు సత్యంతో పునరుత్థరింపజేయి. ఇమామ్ షౌకాని అంటారు: ఈ అన్నీ అర్థాలు కూడా సమంజసమైనవే, ఎందుకంటే ఇది ఒక దు'ఆ.
2. మక్కా ముకర్రమా విజయం తరువాత, దైవప్రవక్త ('స'అస) కాబాలో ప్రవేశిస్తారు. అక్కడ 360 విగ్రహాలు ఉంటాయి. వాటిని ఒక చిన్న కట్టెతో కొట్టుతూ ఈ ఆయత్ చదువుతారు. ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).
3. ఇటువంటి ఆయత్‌కు చూడండి,10:57.
4. మానవుడు సుఖసంతోషాలలో ఉన్నప్పుడు అల్లాహ్ (సు.తా.)ను మరచిపోతాడు మరియు కష్ట కాలంలో నిరాశచెందుతాడు. కాని ఒక విశ్వాసి రెండు పరిస్థితులలోనూ తనప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయన స్తోత్రం చేస్తూఉంటాడు. చూడండి, 11:9-11.

www.Quranpdf.blogspot.in

هُوَ أَهْدَىٰ سَبِيلًا ﴿٨٤﴾

ప్రభువుకు మాత్రం ఎవడు సన్మార్గం పొందేవాడో బాగా తెలుసు."[1]

وَيَسْأَلُونَكَ عَنِ الرُّوحِ ۖ قُلِ الرُّوحُ مِنْ أَمْرِ رَبِّي
وَمَا أُوتِيتُمْ مِنَ الْعِلْمِ إِلَّا قَلِيلًا ﴿٨٥﴾

85. మరియు వారు నిన్ను ఆత్మ (రూ'హ్)ను గురించి ప్రశ్నిస్తున్నారు. వారితో ఇలా అను: "ఆత్మ! నా ప్రభువు ఆజ్ఞతో వస్తుంది. మరియు (దానిని గురించి) మీకు ఇవ్వబడిన జ్ఞానం అతి స్వల్పమైనది."[2]

وَلَئِنْ شِئْنَا لَنَذْهَبَنَّ بِالَّذِي أَوْحَيْنَا إِلَيْكَ ثُمَّ
لَا تَجِدُ لَكَ بِهِ عَلَيْنَا وَكِيلًا ﴿٨٦﴾

86. మరియు ఒకవేళ మేము కోరినట్లయితే నీపై అవతరింపజేయబడిన సందేశాన్ని (ఖుర్ఆన్‌ను) లాగు (స్వాధీన పరచు)కోగలము. అప్పుడు దానిని గురించి, మాకు వ్యతిరేకంగా, నీవు ఏ సహాయకుడినీ పొందలేవు -

إِلَّا رَحْمَةً مِنْ رَبِّكَ ۚ إِنَّ فَضْلَهُ كَانَ عَلَيْكَ
كَبِيرًا ﴿٨٧﴾

87. కేవలం నీ ప్రభువు కారుణ్యం తప్ప! నిశ్చయంగా, నీపై ఉన్న ఆయన (నీ ప్రభువు) అనుగ్రహం ఎంతో గొప్పది.

قُلْ لَئِنِ اجْتَمَعَتِ الْإِنْسُ وَالْجِنُّ عَلَىٰ أَنْ يَأْتُوا
بِمِثْلِ هَٰذَا الْقُرْآنِ لَا يَأْتُونَ بِمِثْلِهِ وَلَوْ كَانَ بَعْضُهُمْ
لِبَعْضٍ ظَهِيرًا ﴿٨٨﴾

88. ఇలా అను: "ఒకవేళ మానవులు మరియు జిన్నాతులు అందరూ కలిసి, ఈ ఖుర్ఆన్ వంటి దానిని కల్పించి తీసుకు రావటానికి ప్రయత్నించినా - వారు ఒకరినొకరు తోడ్పడినప్పటికీ - ఇటువంటి దానిని కల్పించి తేలేరు."[3]

وَلَقَدْ صَرَّفْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ مِنْ كُلِّ
مَثَلٍ فَأَبَىٰ أَكْثَرُ النَّاسِ إِلَّا كُفُورًا ﴿٨٩﴾

89. మరియు వాస్తవానికి, మేము ఈ ఖుర్ఆన్‌లో ప్రజలకు ప్రతివిధమైన ఉపమానాన్ని వివరించి బోధించి ఉన్నాము. అయినా చాలామంది ప్రజలు సత్య తిరస్కారులుగానే ఉండిపోయారు.

---

1. దీని సారాంశము, 11:121-122 ఆయత్‌ల మాదిరిగానే ఉంది.

2. అర్-రూ'హు: ఆత్మను గురించి కేవలం అల్లాహ్ (సు.తా.)కు మాత్రమే తెలుసు. దాని జ్ఞానం కేవలం నా ప్రభువు (సు.తా.)కు మాత్రమే ఉంది. దాని జ్ఞానం ఆయన (సు.తా.) ప్రవక్తల (అ.స.)కు కూడా ఇవ్వలేదు. అది ఆయన (సు.తా.) ఆజ్ఞతో వస్తుంది: 'కున్ ఫ యకూన్.'

3. చూడండి, 52:34.

www.Quranpdf.blogspot.in

90. మరియు వారు ఇలా అంటారు: "(ఓ ము'హమ్మద్!) నీవు భూమినుండి మా కొరకు ఒక చెలమను ఝల్లున ప్రవహింపజేయనంత వరకు మేము నిన్ను విశ్వసించము;[1]

وَقَالُوا لَن نُّؤْمِنَ لَكَ حَتَّىٰ تَفْجُرَ لَنَا مِنَ الْأَرْضِ
يَنبُوعًا ﴿٩٠﴾

91. "లేదా! నీ కొరకు ఖర్జూరపు మరియు ద్రాక్షతోట ఏర్పడి, దానిమధ్య నుండి సెలయేళ్ళు పొంగి ప్రవహింపజేయనంత వరకు;

أَوْ تَكُونَ لَكَ جَنَّةٌ مِّن نَّخِيلٍ وَعِنَبٍ فَتُفَجِّرَ
الْأَنْهَارَ خِلَالَهَا تَفْجِيرًا ﴿٩١﴾

92. "లేదా, నీవు మమ్మల్ని భయపెట్టినట్లు,[2] ఆకాశం ముక్కలై మాపై పడవేయబడనంత వరకు; లేదా అల్లాహ్‌ను మరియు దేవదూతలను మా ముందు ప్రత్యక్ష పరచనంత వరకు;

أَوْ تُسْقِطَ السَّمَاءَ كَمَا زَعَمْتَ عَلَيْنَا كِسَفًا أَوْ تَأْتِيَ بِاللَّهِ
وَالْمَلَائِكَةِ قَبِيلًا ﴿٩٢﴾

93. "లేదా నీ కొరకు స్వర్ణగృహం ఏర్పడనంత వరకు; లేదా నీవు ఆకాశంలోకి ఎక్కిపోయినా నీవు, మేము చదువగలిగే ఒక గ్రంథాన్ని అవతరింపజేయనంతవరకు; నీవు ఆకాశంలోకి ఎక్కటాన్ని మేము నమ్మము." వారితో అను: "నా ప్రభువు సర్వలోపాలకు అతీతుడు, నేను కేవలం సందేశహరునిగా పంపబడిన మానవుడను మాత్రమే?"[3]

أَوْ يَكُونَ لَكَ بَيْتٌ مِّن زُخْرُفٍ أَوْ تَرْقَىٰ فِي السَّمَاءِ
وَلَن نُّؤْمِنَ لِرُقِيِّكَ حَتَّىٰ تُنَزِّلَ عَلَيْنَا كِتَابًا نَّقْرَؤُهُ
قُلْ سُبْحَانَ رَبِّي هَلْ كُنتُ إِلَّا بَشَرًا رَّسُولًا ﴿٩٣﴾

94. మరియు ప్రజల ముందుకు మార్గదర్శకత్వం వచ్చినపుడు, దానిని విశ్వసించకుండా వారిని ఆపిందేమిటి? వారు (మూఢ విశ్వాసంలో మునిగి): "ఏమీ? అల్లాహ్ మానవుణ్ణి తన సందేశహరునిగా పంపాడా?" అని పలకడం తప్ప!

وَمَا مَنَعَ النَّاسَ أَن يُؤْمِنُوا إِذْ جَاءَهُمُ الْهُدَىٰ
إِلَّا أَن قَالُوا أَبَعَثَ اللَّهُ بَشَرًا رَّسُولًا ﴿٩٤﴾

---

1. ఇది ముష్రిక్ ఖురైషులు ఇస్లాం స్వీకరించటానికి - మూసా ('అ.స.) బండనుండి పన్నెండు ఊటలను ప్రవహింపజేసినట్లు, మీరు కూడా ప్రవహింపజేయండని - పెట్టిన షర్తు. చూ. 2:60.

2. భయపెట్టుటకు - ఇలాంటి ఆయత్‌కు చూడండి, 34:9.

3. అద్భుత సూచనలు కేవలం అల్లాహ్ (సు.తా.) చేతిలోనే ఉన్నాయి. ఆయన (సు.తా.) కోరితేనే వాటిని చూపుతాడు. చూడండి, 6:109.

www.Quranpdf.blogspot.in

95. ఇలా అను: "ఒకవేళ భూమి మీద దేవదూతలు నివసిస్తూ నిశ్చింతగా తిరుగుతూ ఉండినట్లయితే, మేము వారి కొరకు దేవదూతనే సందేశహరునిగా పంపిఉండే వారము."

قُلْ لَّوْ كَانَ فِي الْأَرْضِ مَلَائِكَةٌ يَمْشُونَ مُطْمَئِنِّينَ
لَنَزَّلْنَا عَلَيْهِم مِّنَ السَّمَاءِ مَلَكًا رَّسُولًا ٩٥

96. ఇలా అను: "నాకూ మరియు మీకూ మధ్య అల్లాహ్‌యే సాక్షిగా చాలు. నిశ్చయంగా ఆయన తన దాసులను బాగా ఎరుగువాడు, సర్వదృష్టికర్త."

قُلْ كَفَىٰ بِاللَّهِ شَهِيدًا بَيْنِي وَبَيْنَكُمْ ۚ إِنَّهُ كَانَ
بِعِبَادِهِ خَبِيرًا بَصِيرًا ٩٦

97. మరియు ఎవడికి అల్లాహ్ మార్గ దర్శకత్వం చేస్తాడో అతడే సన్మార్గం పొందుతాడు. మరియు ఎవడిని ఆయన మార్గభ్రష్టత్వంలో పడనిస్తాడో వాడికి, ఆయన తప్ప, ఇతరుల నెవ్వరినీ నీవు సంరక్షకులుగా పొందలేవు. మరియు వారిని మేము పునరుత్థానదినమున గ్రుడ్డివారుగా, మూగవారుగా మరియు చెవిటివారుగా చేసి, వారి ముఖాల మీద బోర్లాపడవేసి లాగుతూ ప్రోగుచేస్తాము. వారి ఆశ్రయం నరకమే! అది చల్లారినప్పుడల్లా మేము వారికై అగ్ని జ్వాలను తీవ్రంచేస్తాము.

وَمَن يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِ ۖ وَمَن يُضْلِلْ فَلَن
تَجِدَ لَهُمْ أَوْلِيَاءَ مِن دُونِهِ ۖ وَنَحْشُرُهُمْ يَوْمَ الْقِيَامَةِ
عَلَىٰ وُجُوهِهِمْ عُمْيًا وَبُكْمًا وَصُمًّا ۖ مَّأْوَاهُمْ جَهَنَّمُ ۖ
كُلَّمَا خَبَتْ زِدْنَاهُمْ سَعِيرًا ٩٧

98. అదే వారి ప్రతిఫలం ఎందుకంటే వాస్తవానికి వారు మా సూచనలను తిరస్కరిస్తూ: "ఏమీ? మేము ఎముకలుగా, పొడిగా మారిపోయిన తరువాత కూడా, సరి క్రొత్త సృష్టిగా మళ్ళీ లేపబడతామా?" అని అంటారు.[1] (1/2)

ذَٰلِكَ جَزَاؤُهُم بِأَنَّهُمْ كَفَرُوا بِآيَاتِنَا وَقَالُوا أَإِذَا
كُنَّا عِظَامًا وَرُفَاتًا أَإِنَّا لَمَبْعُوثُونَ خَلْقًا
جَدِيدًا ٩٨

99. * ఏమీ? వారు చూడటం లేదా (ఎరుగరా)? నిశ్చయంగా, అల్లాహ్‌యే ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించిన వాడనీ[2] మరియు వారివంటి వారినీ సృష్టించగల

أَوَلَمْ يَرَوْا أَنَّ اللَّهَ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ
قَادِرٌ عَلَىٰ أَن يَخْلُقَ مِثْلَهُمْ وَجَعَلَ لَهُمْ أَجَلًا
لَّا رَيْبَ فِيهِ فَأَبَى الظَّالِمُونَ إِلَّا كُفُورًا ٩٩

---

1. ఇటువంటి వాక్యానికి చూడండి, 17:49.

2. చూడండి, 40:57, 46:33 మరియు 36:81-82.

www.Quranpdf.blogspot.in

సమర్థుడనీ మరియు ఆయనే వారికొరకు ఒక నిర్ణీత సమయాన్ని నియమించాడనీ,[1] దానిని (ఆ సమయాన్ని) గురించి ఎలాంటి సందేహం లేదనీ; అయినా ఈ దుర్మార్గులు మొండిగా సత్యాన్ని తిరస్కరించటానికే పూనుకున్నారు.

100. వారితో అను: "ఒకవేళ మీరు నా ప్రభువు యొక్క అనుగ్రహపు నిధులను పొందివున్నా, అవి ఖర్చయిపోతాయే ఏమోననే భయంతో, వాటిని మీరు పట్టుకొని (ఖర్చుచేయకుండా) ఉండేవారు.[2] మరియు వాస్తవానికి మానవుడు ఎంతోలోభి!"

قُلْ لَّوْ اَنْتُمْ تَمْلِكُوْنَ خَزَآئِنَ رَحْمَةِ رَبِّيْٓ اِذًا لَّاَمْسَكْتُمْ خَشْيَةَ الْاِنْفَاقِ ۭ وَكَانَ الْاِنْسَانُ قَتُوْرًا ۝

101. మరియు మేము వాస్తవానికి, మూసాకు స్పష్టమైన తొమ్మిది అద్భుత సూచనలను ప్రసాదించాము.[3] ఇస్రాయీ'ల్ సంతతివారిని అడుగు, అతను (మూసా) వారి వద్దకు వచ్చినపుడు ఫిర్'ఔన్ అతనితో అన్నాడు: "ఓ మూసా! నిశ్చయంగా, నీవు మంత్రజాలానికి గురి అయ్యావని నేను భావిస్తున్నాను."

وَلَقَدْ اٰتَيْنَا مُوْسٰى تِسْعَ اٰيٰتٍۭ بَيِّنٰتٍ فَسْـَٔلْ بَنِيْٓ اِسْرَآءِيْلَ اِذْ جَاۗءَهُمْ فَقَالَ لَهٗ فِرْعَوْنُ اِنِّىْ لَاَظُنُّكَ يٰمُوْسٰى مَسْحُوْرًا ۝

102. (మూసా) అన్నాడు: "నీకు బాగా తెలుసు, జ్ఞానవృద్ధి కలుగజేసే వాటిని (సూచనలను) భూమ్యాకాశాల ప్రభువు తప్ప మరెవ్వరూ అవతరింపజేయలేదని! ఓ ఫిర్'ఔన్ నీవు నిశ్చయంగా, నశింపనున్నావని

قَالَ لَقَدْ عَلِمْتَ مَآ اَنْزَلَ هٰٓؤُلَاۗءِ اِلَّا رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ بَصَاۗىِٕرَ ۚ وَاِنِّىْ لَاَظُنُّكَ يٰفِرْعَوْنُ مَثْبُوْرًا ۝

---

1. నిర్ణీత సమయం అంటే పునరుత్థాన దినం.

2. ఇటువంటి వాక్యానికి చూడండి, 4:53.

3. మూసా ('అ.స.)కు ఇవ్వబడిన (ఫిర్'ఔన్ జాతి వారికి చూపిన) తొమ్మిది అద్భుత సూచనలు: 1) ప్రకాశించే చేయి, 2) సర్పంగా మారే చేతి కర్ర, 3) దుష్టులకు కలిగిన కరువు మరియు ఫల నష్టము, 4) 'తుఫాను, 5) మిడుతల దండు, 6) పేనులు, 7) కప్పలు, 8) రక్తం మరియు 9) సముద్రంలో ఏర్పడిన బాట. ఇవి సూరహ్ అల్-అ'అరాఫ్ (7)లో కూడా వివరించబడ్డాయి. ఇబ్నె 'అబ్బాస్, ముజాహిద్, ఇక్రిమా, షాబీ, ఖతద ర'ది.'అన్హుమ్‌ల వ్యాఖ్యానం, (ఇబ్నె-కసీ'ర్). ఇవేగాక బండనుండి తీసిన 12 ఊటలూ, మన్న మరియు సల్వాలు కూడా అద్భుత సూచనలే, కాని వీటిని ఫిర్'ఔన్ జాతివారు చూడలేదు.

www.Quranpdf.blogspot.in

నేను భావిస్తున్నాను."[1]

103. అప్పుడు అతడు (ఫిర్'ఔన్) వారిని భూమి (ఈజిప్ట్) నుండి వెడలగొట్టాలని సంకల్పించుకున్నాడు. కావున మేము అతనిని (ఫిర్'ఔన్‌ను) మరియు అతనితో పాటు ఉన్న వారందరినీ ముంచివేశాము.

فَأَرَادَ أَن يَسْتَفِزَّهُم مِّنَ الْأَرْضِ فَأَغْرَقْنَاهُ وَمَن مَّعَهُ جَمِيعًا ﴿١٠٣﴾

104. మరియు ఆ తరువాత, ఇస్రాయీ'ల్ సంతతివారితో మేము ఇలా అన్నాము: "మీరు ఈ భూమిలో స్వేచ్ఛగా నివసించండి. కానీ అంతిమ వాగ్దానం ఆసన్నమైనప్పుడు, మేము మీరందరినీ ఒకేచోట చేర్చుతాము."

وَقُلْنَا مِن بَعْدِهِ لِبَنِي إِسْرَائِيلَ اسْكُنُوا الْأَرْضَ فَإِذَا جَاءَ وَعْدُ الْآخِرَةِ جِئْنَا بِكُمْ لَفِيفًا ﴿١٠٤﴾

105. మరియు మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) సత్యంతో అవతరింపజేశాము మరియు ఇది సత్యంతోనే అవతరించింది. (ఓ ప్రవక్తా!) మేము నిన్ను కేవలం శుభవార్త అందజేసేవానిగా మరియు హెచ్చరిక చేసేవానిగా మాత్రమే పంపాము!

وَبِالْحَقِّ أَنزَلْنَاهُ وَبِالْحَقِّ نَزَلَ ۗ وَمَا أَرْسَلْنَاكَ إِلَّا مُبَشِّرًا وَنَذِيرًا ﴿١٠٥﴾

106. మరియు నీవు ప్రజలకు నెమ్మది నెమ్మదిగా చదివి వినిపించాలని, మేము ఖుర్ఆన్‌ను విభజించి, క్రమక్రమంగా అవతరింపజేశాము.

وَقُرْآنًا فَرَقْنَاهُ لِتَقْرَأَهُ عَلَى النَّاسِ عَلَىٰ مُكْثٍ وَنَزَّلْنَاهُ تَنزِيلًا ﴿١٠٦﴾

107. వారితో అను: "మీరు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) నమ్మినా నమ్మకపోయినా; నిశ్చయంగా, ఇదివరకు జ్ఞానమొసంగబడిన వారికి దీనిని వినిపించినప్పుడు, వారు తమ ముఖాలమీదపడి సాష్టాంగం (సజ్దా) చేస్తారు."

قُلْ آمِنُوا بِهِ أَوْ لَا تُؤْمِنُوا ۚ إِنَّ الَّذِينَ أُوتُوا الْعِلْمَ مِن قَبْلِهِ إِذَا يُتْلَىٰ عَلَيْهِمْ يَخِرُّونَ لِلْأَذْقَانِ سُجَّدًا ﴿١٠٧﴾

108. మరియు ఇలా అంటారు: "మా ప్రభువు సర్వలోపాలకు అతీతుడు, మా ప్రభువు వాగ్దానం పూర్తిఅయి తీరుతుంది."

وَيَقُولُونَ سُبْحَانَ رَبِّنَا إِن كَانَ وَعْدُ رَبِّنَا لَمَفْعُولًا ﴿١٠٨﴾

109. మరియు వారు ఏడుస్తూ, తమ

وَيَخِرُّونَ لِلْأَذْقَانِ يَبْكُونَ وَيَزِيدُهُمْ خُشُوعًا ۩ ﴿١٠٩﴾

---

1. మూసా ('అ.స.) యొక్క వివరాలకు చూడండి, 7:103-137 మరియు 20:49-79.

www.Quranpdf.blogspot.in

ముఖాలమీద పడిపోతారు. మరియు వారి వినమ్రత మరింత అధికమవుతుంది. ۩

قُلِ ادْعُوا اللَّهَ أَوِ ادْعُوا الرَّحْمَٰنَ ۖ أَيًّا مَّا تَدْعُوا فَلَهُ الْأَسْمَاءُ
الْحُسْنَىٰ ۚ وَلَا تَجْهَرْ بِصَلَاتِكَ وَلَا تُخَافِتْ بِهَا وَابْتَغِ
بَيْنَ ذَٰلِكَ سَبِيلًا ١١٠

110. వారితో అను: "మీరు ఆయనను, అల్లాహ్! అని పిలవండీ, లేదా అనంత కరుణామయుడు (అర్-రహ్మాన్)! అని పిలువండీ, మీరు ఆయనను ఏ పేరుతోనైనా పిలవండీ, ఆయనకున్న పేర్లన్నీ అత్యుత్తమ మైనవే! నీ నమా'జ్‌లో నీవు చాలా గట్టిగా గానీ, చాలా మెల్లగా గానీ పఠించక, వాటి మధ్య మార్గాన్ని అవలంబించు."

وَقُلِ الْحَمْدُ لِلَّهِ الَّذِي لَمْ يَتَّخِذْ وَلَدًا وَلَمْ يَكُن لَّهُ
شَرِيكٌ فِي الْمُلْكِ وَلَمْ يَكُن لَّهُ وَلِيٌّ مِّنَ الذُّلِّ ۖ
وَكَبِّرْهُ تَكْبِيرًا ١١١

111. ఇంకా ఇలా అను: "సంతానం లేనటువంటి మరియు తన రాజరికంలో భాగస్వాములు లేనటువంటి మరియు తనలో ఎలాంటి లోపం లేనటువంటి మరియు సహాయకుడి అవసరం లేనటువంటి అల్లాహ్‌యే సర్వస్తోత్రాలకు అర్హుడు. మరియు మీరు ఆయన మహనీయతను గొప్పగా కొనియాడండి!"

www.Quranpdf.blogspot.in

18. సూరహ్ అల్-కహఫ్

سُوْرَةُ الْكَهْفِ

ఈ సూరహ్ మొదటి మరియు చివరి 10 ఆయతులు చదువటం వల్ల దజ్జాల్ ఫిత్న నుండి ముక్తి దొరకుతుంది. ('స. ముస్లిం). జుమ'అహ్ రోజు దీనిని చదివితే వచ్చే జుమ'అహ్ వరకు, అతని కొరకు ఒక ప్రత్యేక వెలుగు ఉంటుంది. (ముస్తద్రిక్ 'హాకిమ్-2/368, అల్బానీ ప్రమాణీకం-6470) ఇది సూరహ్ అన్-న'హ్ల్ (16) కంటే ముందు అవతరింపజేయబడింది. అంటే చివరి మక్కా కాలంలో. ఇందులో **110** ఆయతులు ఉన్నాయి. దీనిపేరు **10**వ ఆయత్ నుండి తీసుకోబడింది. *కహఫున్*: అంటే గుహ. ఇందులో గుహవారు ఎంతో కాలం అందు ఉన్నా ఒక్క రోజు మాత్రమే ఉంటిమి అని భావించిన కథ (10-27) ఆయత్‌లలో; అల్లాహ్ (సు.తా.) ప్రసాదించిన ధనసంపత్తులకు గర్వితుడై, తన తోటి వానిని హేళనచేసి అంతా పోగొట్టుకున్న వాని కథ (32-44) ఆయత్‌లలో; మూసా ('అ.స.), అల్-'ఖి'ద్ర్ ('అ.స.) నుండి నేర్చుకున్న విషయాల గాథ (60-82) ఆయత్‌లలో మరియు జుల్-ఖర్‌నైన్ తూర్పు పడమరలకు ప్రయాణించి యా'జూజ్-మా'జూజ్‌లు రాకుండా లోహాలతో గోడ నిర్మించి అక్కడి ప్రజలను కాపాడిన కథ (83-98) ఆయత్‌లలో ఉన్నాయి. ఈ సూరహ్ సారాంశం **7**వ **ఆయత్‌**లో ఉంది: '*నిశ్చయంగా - ప్రజలలో మంచి పనులు చేసేవారు ఎవరో పరీక్షించటానికి - మేము భూమిపై ఉన్న వస్తువులను దానికి అలంకారంగా (ఆకర్షణీయమైనవిగా) చేశాము.*'

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْٓ اَنْزَلَ عَلٰى عَبْدِهِ الْكِتٰبَ وَلَمْ يَجْعَلْ لَّهٗ عِوَجًا ۜ ①

1. తన దాసుని (ము'హమ్మద్)పై ఈ గ్రంథాన్ని (ఖుర్‌ఆన్‌ను) అవతరింపజేసిన అల్లాహ్‌యే సర్వ స్తోత్రాలకు అర్హుడు. మరియు ఆయన ఇందులో ఏ విధమైన వక్రత్వాన్ని ఉంచలేదు.[1]

قَيِّمًا لِّيُنْذِرَ بَاْسًا شَدِيْدًا مِّنْ لَّدُنْهُ وَيُبَشِّرَ الْمُؤْمِنِيْنَ الَّذِيْنَ يَعْمَلُوْنَ الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ اَجْرًا حَسَنًا ۙ ②

2. ఇది సక్రమంగా స్థిరంగా ఉండి, ఆయన నుండి వచ్చే కఠినశిక్షను గురించి హెచ్చరిస్తుంది మరియు విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి మంచి ప్రతిఫలం (స్వర్గం) తప్పక ఉంటుందనే శుభవార్తనూ ఇస్తుంది.

مّٰكِثِيْنَ فِيْهِ اَبَدًا ۙ ③

3. అందులో వారు నిరంతరంగా కలకాలం ఉంటారు.

---

1. చూడండి, 4:82, ఈ గ్రంథం అల్లాహ్ (సు.తా.) తరఫునుండి కాక ఇతరుల దగ్గర నుండి వచ్చిఉంటే అందులో ఎన్నో లోపాలు ఉండేవి.

www.Quranpdf.blogspot.in

وَيُنذِرَ الَّذِينَ قَالُوا اتَّخَذَ اللَّهُ وَلَدًا ④

4. ఇంకా ఇది: "అల్లాహ్‌కు సంతాన ముంది!" అని, అనే వారిని హెచ్చరిస్తుంది.

مَّا لَهُم بِهِ مِنْ عِلْمٍ وَلَا لِآبَائِهِمْ كَبُرَتْ كَلِمَةً
تَخْرُجُ مِنْ أَفْوَاهِهِمْ إِن يَقُولُونَ إِلَّا كَذِبًا ⑤

5. ఈ విషయాన్ని గురించి వారికి గానీ, వారి తండ్రి తాతలకు గానీ ఎలాంటి జ్ఞానంలేదు. వారి నోటినుండి వచ్చే ఈ మాట ఎంతో దారుణమైనది. వారు పలికేదంతా కేవలం అసత్యమే.

فَلَعَلَّكَ بَاخِعٌ نَّفْسَكَ عَلَىٰ آثَارِهِمْ إِن لَّمْ يُؤْمِنُوا
بِهَٰذَا الْحَدِيثِ أَسَفًا ⑥

6. ఈ సందేశాన్ని విశ్వసించని వారి వైఖరి వల్ల దుఃఖపడి బహుశా నీవు నీ ప్రాణాన్నే కోల్పోతావేమో!

إِنَّا جَعَلْنَا مَا عَلَى الْأَرْضِ زِينَةً لَّهَا لِنَبْلُوَهُمْ
أَيُّهُمْ أَحْسَنُ عَمَلًا ⑦

7. నిశ్చయంగా - ప్రజలలో మంచి పనులు చేసేవారు ఎవరో పరీక్షించటానికి - మేము భూమిపై ఉన్న వస్తువులను దానికి అలంకారంగా (ఆకర్షణీయమైనవిగా) చేశాము.

وَإِنَّا لَجَاعِلُونَ مَا عَلَيْهَا صَعِيدًا جُرُزًا ⑧

8. మరియు నిశ్చయంగా, మేమే దానిపై ఉన్నదాన్నంతటినీ చదునైన మైదానం (బంజరు నేల)గా మార్చగలము.

أَمْ حَسِبْتَ أَنَّ أَصْحَابَ الْكَهْفِ وَالرَّقِيمِ
كَانُوا مِنْ آيَاتِنَا عَجَبًا ⑨

9. ఏమీ? నిశ్చయంగా, ఆ గుహవాసులు మరియు ఆ శిలాఫలకం వారు, మా (ఇతర) సూచనలన్నిటిలో అద్భుతమైనవని నీవు భావించావా?[1]

إِذْ أَوَى الْفِتْيَةُ إِلَى الْكَهْفِ فَقَالُوا رَبَّنَا آتِنَا
مِن لَّدُنكَ رَحْمَةً وَهَيِّئْ لَنَا مِنْ أَمْرِنَا
رَشَدًا ⑩

10. (జ్ఞాపకం చేసుకోండి) ఎప్పుడైతే ఆ యువకులు ఆ గుహలో ఆశ్రయంపొందారో, ఇలా ప్రార్థించారు: "ఓ మా ప్రభూ! మాపై నీ కారుణ్యాన్ని ప్రసాదించు. మరియు మా వ్యవహారంలో మేము నీతిపరులమై ఉండేటట్లు మమ్మల్ని సరిదిద్దు!"

---

1. అంటే ఇదొక్కటే అద్భుత సూచన కాదు. దీనికంటే అద్భుత సూచనలు ఇంకా ఎన్నో ఉన్నాయి. సూర్య-చంద్రుల, నక్షత్రాల మరియు రేయింబవళ్ళ సృష్టి మొదలైనవి.
అర్-రఖీము: కొందరు వ్యాఖ్యాతలు దీనిని ఆ గుహవాసుల నగరపు పేరని మరి కొందరు గుహ ఉన్న ఆ కొండపేరని ఇంకా కొందరు ఆ సీసపు పలక దేనిపైనైతే వారి పేర్లు వ్రాయబడి ఉండెనో అది, అని అంటారు.

www.Quranpdf.blogspot.in

11. కావున ఆ గుహలో, కొన్ని సంవత్సరాల వరకు వారి చెవులను మూసివేశాము.[1]

فَضَرَبْنَا عَلَىٰٓ ءَاذَانِهِمْ فِى ٱلْكَهْفِ سِنِينَ
عَدَدًا ﴿١١﴾

12. ఆ తరువాత, ఆ రెండు పక్షాల వారిలో,[2] ఎవరు వారి (గుహలో) నివసించిన కాలాన్ని సరిగ్గా లెక్క పెడతారో చూద్దామని వారిని లేపాము.

ثُمَّ بَعَثْنَٰهُمْ لِنَعْلَمَ أَىُّ ٱلْحِزْبَيْنِ أَحْصَىٰ لِمَا لَبِثُوٓا۟
أَمَدًا ﴿١٢﴾

13. మేము వారి యథార్థగాథ నీకు వినిపిస్తున్నాము. నిశ్చయంగా, వారు తమ ప్రభువును విశ్వసించిన కొందరు యువకులు;[3] మేము వారి మార్గదర్శకత్వాన్ని అధికంచేశాము.

نَّحْنُ نَقُصُّ عَلَيْكَ نَبَأَهُم بِٱلْحَقِّ ۚ إِنَّهُمْ فِتْيَةٌ
ءَامَنُوا۟ بِرَبِّهِمْ وَزِدْنَٰهُمْ هُدًى ﴿١٣﴾

14. మరియు మేము వారి హృదయాలకు దృఢత్వాన్ని ప్రసాదించాము. వారు లేచి నిలబడినప్పుడు ఇలా అన్నారు: "భూమ్యాకాశాల ప్రభువే మా ప్రభువు! ఆయనను వదలి మేము వేరే దైవాన్ని ఎలాంటి స్థితిలోనూ ప్రార్థించము. వాస్తవానికి అలా చేస్తే దారుణంచేసిన వారమవుతాము!

وَرَبَطْنَا عَلَىٰ قُلُوبِهِمْ إِذْ قَامُوا۟ فَقَالُوا۟ رَبُّنَا رَبُّ
ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ لَن نَّدْعُوَا۟ مِن دُونِهِۦٓ إِلَٰهًا ۖ لَّقَدْ
قُلْنَآ إِذًا شَطَطًا ﴿١٤﴾

15. "ఈ, మా జాతివారు ఆయనను విడిచి ఇతర దైవాలను నియమించుకున్నారు. అయితే, వారిని (ఆ దైవాలను) గురించి వారు స్పష్టమైన ప్రమాణాన్ని ఎందుకు తీసుకురారు? ఇక అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించే వానికంటే మించిన దుర్మార్గుడు ఎవడు?"

هَٰٓؤُلَآءِ قَوْمُنَا ٱتَّخَذُوا۟ مِن دُونِهِۦٓ ءَالِهَةً ۖ لَّوْلَا يَأْتُونَ
عَلَيْهِم بِسُلْطَٰنٍۭ بَيِّنٍ ۖ فَمَنْ أَظْلَمُ مِمَّنِ ٱفْتَرَىٰ
عَلَى ٱللَّهِ كَذِبًا ﴿١٥﴾

16. (వారు పరస్పరం ఇలా అను కున్నారు):

وَإِذِ ٱعْتَزَلْتُمُوهُمْ وَمَا يَعْبُدُونَ إِلَّا ٱللَّهَ فَأْوُۥٓا۟ إِلَى

---

1. వారికి గాఢ నిద్రను కలిగించాము.

2. గుహలోనున్న వారిలోని రెండు పక్షాలు.

3. ఫిత్‌యతున్: అంటే 9 లేక దానికంటే తక్కువ అని అర్థం. ఆ యువకులు 'ఈసా ('అ.స.) కంటే ముందువారు కావచ్చని ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మ) అభిప్రాయం. మరికొందరు వారు క్రైస్తవులని అంటారు. వారు ఎవరైనాసరే, ఏకదైవ సిద్ధాంతంపై ఉన్నవారూ మరియు కేవలం అల్లాహ్(సు.తా.)ను మాత్రమే ఆరాధించేవారై ఉండిరి. వారికాలపు నాయకులు మరియు ఇతర ప్రజలవలే అల్లాహ్(సు.తా.)ను విడిచి ఇతరులను ఆరాధించేవారు కారు. కాబట్టి ఆ సత్యతిరస్కారుల శిక్షకు భయపడి ఏకాంతపు కొండగుహలో శరణం తీసుకొని ఉండిరి.

www.Quranpdf.blogspot.in

الْكَهْفِ يَنْشُرْ لَكُمْ رَبُّكُمْ مِنْ رَحْمَتِهِ وَيُهَيِّئْ لَكُمْ
مِنْ أَمْرِكُمْ مِرْفَقًا ﴿١٦﴾

"ఇపుడు మీరు వారిని మరియు అల్లాహ్‌ను కాదని వారు ఆరాధించే దైవాలను విడిచి, గుహలో శరణుతీసుకోండి. మీ ప్రభువు తన కారుణ్యాన్ని మీపై విస్తరింపజేస్తాడు మరియు మీ కార్యాలను సరిదిద్ది వాటిని మీకు సులభమైనట్లుగా చేస్తాడు." (5/8)

وَتَرَى الشَّمْسَ إِذَا طَلَعَتْ تَزَاوَرُ عَنْ كَهْفِهِمْ
ذَاتَ الْيَمِينِ وَإِذَا غَرَبَتْ تَقْرِضُهُمْ ذَاتَ الشِّمَالِ
وَهُمْ فِي فَجْوَةٍ مِنْهُ ذَلِكَ مِنْ آيَاتِ اللَّهِ مَنْ
يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِ وَمَنْ يُضْلِلْ فَلَنْ تَجِدَ لَهُ
وَلِيًّا مُرْشِدًا ﴿١٧﴾

17. * మరియు వారు (ఆ గుహలోని) ఒక విశాలమైన భాగంలో (నిద్రిస్తూ) ఉన్నప్పుడు; సూర్యుడు ఉదయించేటప్పుడు, (ఎండ) వారి గుహనుండి కుడిప్రక్కకువాలిపోవటాన్ని మరియు అస్తమించేటప్పుడు (ఎండ) ఎడమప్రక్కకు తొలగిపోవటాన్ని నీవు చూసిఉంటావు. ఇది అల్లాహ్ సూచనలలో ఒకటి. అల్లాహ్ మార్గ దర్శకత్వం చేసినవాడే సన్మార్గం పొందుతాడు. ఆయన మార్గ భ్రష్టత్వంలో వదలిన వాడికి సరైనమార్గం చూపే సంరక్షకుణ్ణి నీవు పొందలేవు.

وَتَحْسَبُهُمْ أَيْقَاظًا وَهُمْ رُقُودٌ وَنُقَلِّبُهُمْ ذَاتَ
الْيَمِينِ وَذَاتَ الشِّمَالِ وَكَلْبُهُمْ بَاسِطٌ
ذِرَاعَيْهِ بِالْوَصِيدِ لَوِ اطَّلَعْتَ عَلَيْهِمْ لَوَلَّيْتَ مِنْهُمْ
فِرَارًا وَلَمُلِئْتَ مِنْهُمْ رُعْبًا ﴿١٨﴾

18. మరియు వారు నిద్ర పోతున్నప్పటికీ, నీవు వారిని మేల్కొనిఉన్నారనే భావించి ఉంటావు! మరియు మేము వారిని కుడిప్రక్కకు మరియు ఎడమప్రక్కకు మరలించేవారము. మరియు వారి కుక్క గుహద్వారం వద్ద తన ముందు కాళ్ళను చాచి పడిఉండింది. ఒకవేళ నీవు వారిని తొంగి చూసి ఉంటే, నీవు తప్పక వెనుదిరిగి పారిపోయే వాడవు మరియు వారిని గురించి భయ కంపితుడవై పోయేవాడవు.

وَكَذَلِكَ بَعَثْنَاهُمْ لِيَتَسَاءَلُوا بَيْنَهُمْ قَالَ قَائِلٌ
مِنْهُمْ كَمْ لَبِثْتُمْ قَالُوا لَبِثْنَا يَوْمًا أَوْ بَعْضَ
يَوْمٍ قَالُوا رَبُّكُمْ أَعْلَمُ بِمَا لَبِثْتُمْ فَابْعَثُوا
أَحَدَكُمْ بِوَرِقِكُمْ هَذِهِ إِلَى الْمَدِينَةِ
فَلْيَنْظُرْ أَيُّهَا أَزْكَى طَعَامًا فَلْيَأْتِكُمْ بِرِزْقٍ مِنْهُ

19. మరియు ఈ విధంగా (ఉన్న తరువాత), వారు ఒకరినొకరు ప్రశ్నించు కోవటానికి మేము వారిని (నిద్ర నుండి) లేపాము. వారిలో నుండి ఒకడు మాట్లాడుతూ ఇలా అన్నాడు: "మీరు ఈ స్థితిలో ఎంతకాలమున్నారు?" వారన్నారు: "మేము ఒక దినమో లేదా అంత కంటే తక్కువనో ఈ

www.Quranpdf.blogspot.in

وَلْيَتَلَطَّفْ وَلَا يُشْعِرَنَّ بِكُمْ
أَحَدًا ﴿١٩﴾

స్థితిలో ఉన్నాము."[1] (మరి కొందరు) ఇలా అన్నారు: "మీరెంత కాల మున్నారో మీ ప్రభువుకే తెలుసు! మీలో ఒకనికి నాణ్యం (డబ్బు) ఇచ్చి పట్టణానికి పంపండి. అతడు అక్కడ శ్రేష్ఠమైన ఆహారాన్ని వెతికి, దానినే మీ కొరకు తినటానికి తెస్తాడు. అతడు జాగ్రత్తగా వ్యవహరించాలి మరియు మీ గురించి ఎవ్వడికీ తెలియనివ్వగూడదు.

إِنَّهُمْ إِن يَظْهَرُوا عَلَيْكُمْ يَرْجُمُوكُمْ أَوْ
يُعِيدُوكُمْ فِي مِلَّتِهِمْ وَلَن تُفْلِحُوا إِذًا
أَبَدًا ﴿٢٠﴾

20. "ఒకవేళ వారు మిమ్మల్ని గుర్తుపడితే, వారు తప్పక మిమ్మల్ని రాళ్ళురువ్వి చంపుతారు, లేదా (బలవంతంగా) మిమ్మల్ని వారి మతంలోకి త్రిప్పుకుంటారు, అలాంటప్పుడు మీరు ఎలాంటి సాఫల్యం పొందలేరు."

وَكَذَٰلِكَ أَعْثَرْنَا عَلَيْهِمْ لِيَعْلَمُوا أَنَّ وَعْدَ اللَّهِ
حَقٌّ وَأَنَّ السَّاعَةَ لَا رَيْبَ فِيهَا
إِذْ يَتَنَازَعُونَ بَيْنَهُمْ أَمْرَهُمْ فَقَالُوا ابْنُوا
عَلَيْهِم بُنْيَانًا رَّبُّهُمْ أَعْلَمُ بِهِمْ قَالَ
الَّذِينَ غَلَبُوا عَلَىٰ أَمْرِهِمْ لَنَتَّخِذَنَّ
عَلَيْهِم مَّسْجِدًا ﴿٢١﴾

21. మరియు ఈ విధంగా అల్లాహ్ వాగ్దానం సత్యమని చివరిగడియ నిశ్చయమని, అది రావటంలో ఎలాంటి సందేహం లేదని తెలుసుకోవటానికి, ఆ యువకుల విషయం ప్రజలకు తెలియజేశాము. అప్పుడు వారు (ప్రజలు) వారి (గుహవాసుల) విషయాన్ని తీసుకొని పరస్పరం వాదులాడుకున్న విషయం (జ్ఞాపకం చేసుకోండి!) వారిలో కొందరు అన్నారు: "వారి కొరకు ఒక స్మారక భవనం నిర్మించాలి." వారి విషయం వారి ప్రభువుకే తెలుసు. ఆ వ్యవహారంలో పైచేయి (ప్రాబల్యం) ఉన్న వారు: "వారి స్మారకంగా ఒక మస్జిద్‌ను నిర్మించాలి." అని అన్నారు.

سَيَقُولُونَ ثَلَاثَةٌ رَّابِعُهُمْ كَلْبُهُمْ وَيَقُولُونَ

22. (వారి సంఖ్యను గురించి) కొంద రంటారు: "వారు ముగ్గురు, నాలుగవది

---

1. చూడండి, 2:259. అక్కడ ఒకడు, మరణించి నూరు సంవత్సరాలు పడి ఉన్న తరువాత, అల్లాహ్ (సు.తా.) అతడిని మరల సజీవునిగా చేసినప్పుడు ఇలాగే భావిస్తాడు. అల్లాహుతా'ఆలా నిర్జీవుల నుండి సజీవులను మరియు సజీవుల నుండి నిర్జీవులను తేగలడు, అనే సత్యానికి ఇది ఉదాహరణం. ఇంకా చూడండి, 3:27, 6:95, 10:31, 30:19.

www.Quranpdf.blogspot.in

خَمْسَةٌ سَادِسُهُمْ كَلْبُهُمْ رَجْمًا بِالْغَيْبِ ۚ وَيَقُولُونَ
سَبْعَةٌ وَثَامِنُهُمْ كَلْبُهُمْ ۚ قُل رَّبِّي أَعْلَمُ
بِعِدَّتِهِم مَّا يَعْلَمُهُمْ إِلَّا قَلِيلٌ ۗ فَلَا تُمَارِ فِيهِمْ
إِلَّا مِرَاءً ظَاهِرًا وَلَا تَسْتَفْتِ فِيهِم مِّنْهُمْ
أَحَدًا ﴿٢٢﴾

వారికుక్క.'' మరి కొందరంటారు: ''వారు అయిదుగురు, ఆరవది వారికుక్క.'' ఇవి వారి ఊహాగానాలే. ఇంకా కొందరంటారు: ''వారు ఏడుగురు, ఎనిమిదవది వారి కుక్క.'' వారితో అను: ''వారి సంఖ్య కేవలం నా ప్రభువుకే తెలుసు. వారిని గురించి కొందరికి మాత్రమే తెలుసు.'' కావున నిదర్శనం లేనిదే వారిని గురించి వాదించకు. మరియు (గుహ) వారిని గురించి వీరిలో ఎవ్వరితోనూ విచారణచేయకు.

وَلَا تَقُولَنَّ لِشَيْءٍ إِنِّي فَاعِلٌ ذَٰلِكَ غَدًا ﴿٢٣﴾

23. మరియు ఏ విషయాన్ని గురించి అయినా: ''నేను ఈ పనిని రేపుచేస్తాను.'' అని అనకు -

إِلَّا أَن يَشَاءَ اللَّهُ ۚ وَاذْكُر رَّبَّكَ إِذَا نَسِيتَ
وَقُلْ عَسَىٰ أَن يَهْدِيَنِ رَبِّي لِأَقْرَبَ مِنْ
هَٰذَا رَشَدًا ﴿٢٤﴾

24. ''అల్లాహ్ కోరితే తప్ప (ఇన్షా' అల్లాహ్)!'' అని, అననిదే.[1] మరియు నీ ప్రభువును స్మరించు, ఒకవేళ నీవు మరచిపోతే! ఇలాప్రార్థించు: ''బహుశా నా ప్రభువు నాకు సన్మార్గం వైపునకు దీనికంటే దగ్గరి త్రోవచూపుతాడేమో!''

وَلَبِثُوا فِي كَهْفِهِمْ ثَلَاثَ مِائَةٍ سِنِينَ
وَازْدَادُوا تِسْعًا ﴿٢٥﴾

25. మరియు వారు తమ గుహలో మూడు వందల సంవత్సరాలు ఉండిరి మరియు వాటిమీద తొమ్మిది సంవత్సరాలు అధికం.[2]

قُلِ اللَّهُ أَعْلَمُ بِمَا لَبِثُوا ۖ لَهُ غَيْبُ السَّمَاوَاتِ
وَالْأَرْضِ ۖ أَبْصِرْ بِهِ وَأَسْمِعْ ۚ مَا لَهُم مِّن دُونِهِ
مِن وَلِيٍّ وَلَا يُشْرِكُ فِي حُكْمِهِ أَحَدًا ﴿٢٦﴾

26. వారితో అను: ''వారెంతకాలం (గుహలో) ఉన్నారో అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఆకాశాలలోను మరియు భూమి లోను ఉన్న సమస్త అగోచర విషయాలు కేవలం ఆయనకే

---

1. యూదులు దైవప్రవక్త ('స'అస)తో మూడు ప్రశ్నలు అడిగారు: 1) రూ'హ్-ఆత్మ అంటే ఏమిటి? 2) గుహవారి విషయం ఏమిటి? 3) జు'ల్-ఖర్నైన్ ఎవడు? దైవప్రవక్త ('స'అస) అన్నారు: 'నేను రేపు మీకు జవాబిస్తాను.' కాని అతను ('స'అస): ''అల్లాహ్ కోరితే,'' (ఇన్షా' అల్లాహ్)! అని అనలేదు. కావున 15 రోజుల వరకు ఏ వ'హీ రాలేదు. ఆ తరువాత వ'హీ వచ్చినపుడు: ''ఇన్షా' అల్లాహ్,'' అని తప్పక అనాలని ఆజ్ఞ వచ్చింది.

2. చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం ప్రకారం ఇది అల్లాహ్ (సు.తా.) ప్రవచనం. అంటే వారు గుహలో 300 సూర్యమాన సంవత్సరాలు లేక 309 చాంద్రమాన సంవత్సరాలు ఉన్నారు.

www.Quranpdf.blogspot.in

తెలుసు. ఆయన అంతా చూడగలడు మరియు వినగలడు. వారికి ఆయన తప్ప మరొక సంరక్షకుడు లేడు మరియు ఆయన తన ఆధిపత్యంలో ఎవ్వడినీ భాగస్వామిగా చేర్చుకోడు."

وَاتْلُ مَآ أُوحِىَ إِلَيْكَ مِن كِتَابِ رَبِّكَ ۖ لَا مُبَدِّلَ لِكَلِمَٰتِهِۦ وَلَن تَجِدَ مِن دُونِهِۦ مُلْتَحَدًا ﴿٢٧﴾

27. మరియు (ఓ ప్రవక్తా!) నీ ప్రభువు గ్రంథం నుండి నీపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానాన్ని (వ'హీని) చదివి వినిపించు.[1] ఆయన ప్రవచనాలను ఎవ్వడూ మార్చలేడు. మరియు ఆయనవద్ద తప్ప నీవు మరెక్కడా శరణు పొందలేవు.[2]

وَاصْبِرْ نَفْسَكَ مَعَ الَّذِينَ يَدْعُونَ رَبَّهُم بِالْغَدَوٰةِ وَالْعَشِىِّ يُرِيدُونَ وَجْهَهُۥ ۖ وَلَا تَعْدُ عَيْنَاكَ عَنْهُمْ تُرِيدُ زِينَةَ الْحَيَوٰةِ الدُّنْيَا ۖ وَلَا تُطِعْ مَنْ أَغْفَلْنَا قَلْبَهُۥ عَن ذِكْرِنَا وَاتَّبَعَ هَوَىٰهُ وَكَانَ أَمْرُهُۥ فُرُطًا ﴿٢٨﴾

28. మరియు (ఓ ప్రవక్తా!) ఎవరు ఆయన ముఖదర్శనం (ప్రసన్నతను) కోరుతూ, ఉదయం మరియు సాయంత్రం తమ ప్రభువును ప్రార్థిస్తున్నారో, వారి సహచర్యంలోనే, సహనం వహించి ఉండు. ఇహలోక ఆడంబరాలను అపేక్షించి నీ దృష్టిని వారి నుండి దాటనివ్వకు (వారిని ఉపేక్షించకు).[3] మరియు అలాంటి వానిని అనుసరించకు (మాటవినకు), ఎవడి హృదయాన్ని మా ధ్యానంనుండి తొలగించామో మరియు ఎవడు తన మనోవాంఛలను

---

1. గుహవారి కథ వినిపిస్తూ అల్లాహుతా'ఆలా అంటున్నాడు: 'ఇప్పుడు నిన్ను ప్రశ్నించేవారికి ఇది వినిపించు.' వాస్తవానికి దైవప్రవక్త ('స'అస) ఎల్లప్పుడు తనపై అవతరింపజేయబడిన దివ్య జ్ఞానాన్నంతా ప్రజలకు వినిపించారు. మరియు వారిని సన్మార్గంవైపునకు పిలిచారు. అది అతని ('స'అస) విద్యుక్త ధర్మం. అల్లాహ్ (సు.తా.) దానికొరకే ప్రవక్తలను ఎన్నుకుంటాడు.

2. అల్లాహ్ (సు.తా) ప్రవచనాలను ఉన్నవి ఉన్నట్లుగా ఎట్టి మార్పులు చేయకుండా వినిపించాలని ఆజ్ఞ ఇవ్వబడుతోంది, లేనిచో అల్లాహ్ (సు.తా.) శిక్షనుండి తప్పించేవాడు ఎవ్వడూ లేడు. ఈ ప్రవచనం దైవప్రవక్త('స'అస)తో చెప్పబడినా అది సర్వసమాజం వారికొరకు వర్తిస్తుంది.

3. ఈ వాక్యం 6:52లో కూడా ఉంది. స'అద్ బిన్ అబీ-వఖ్ఖాస్ కథనం: ఒకసారి దైవప్రవక్త ('స'అస) స'అద్ బిన్ అబీ-వఖ్ఖా'స్, బిలాల్, ఇబ్నె-మసూ'ద్, ఒక 'హుజ'లీ మరి ఇద్దరు 'స'హాబీ (ర'ది.'అన్హుమ్)లతో కలిసి కూర్చొనిఉంటారు. అప్పుడు కొందరు ఖురైష్ నాయకులు వచ్చి, దైవప్రవక్త ('స'అస)తో: 'వీరిని మీ దగ్గరనుండి పంపండి. మేము మీతో మాట్లాడదలచాము.' అని అంటారు. అప్పుడు దైవప్రవక్త ('స'అస)కు తట్టుతుంది: 'బహుశా వీరు నా మాట వింటారేమో.' అని, కాని అల్లాహుతా'ఆలా అతనిని ('స'అస) నివారించాడు.' ('స.ముస్లిం).

www.Quranpdf.blogspot.in

అనుసరిస్తున్నాడో మరియు ఎవడి వ్యవహారాలు (కర్మలు) వ్యర్థ మయ్యాయో!

وَقُلِ الْحَقُّ مِن رَّبِّكُمْ فَمَن شَاءَ فَلْيُؤْمِن وَمَن شَاءَ فَلْيَكْفُرْ إِنَّا أَعْتَدْنَا لِلظَّالِمِينَ نَارًا أَحَاطَ بِهِمْ سُرَادِقُهَا وَإِن يَسْتَغِيثُوا يُغَاثُوا بِمَاءٍ كَالْمُهْلِ يَشْوِي الْوُجُوهَ بِئْسَ الشَّرَابُ وَسَاءَتْ مُرْتَفَقًا ﴿٢٩﴾

29. మరియు వారితో అను: "ఇది మీ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యం. కావున ఇష్టపడినవారు దీనిని విశ్వసించవచ్చు మరియు ఇష్టపడనివారు దీనిని తిరస్కరించవచ్చు!" నిశ్చయంగా, మేము దుర్మార్గులకొరకు నరకాగ్నిని సిద్ధపరచి ఉంచాము, దాని జ్వాలలు వారిని చుట్టుకుంటాయి. అక్కడ వారు నీటికొరకు మొరపెట్టుకున్నప్పుడు, వారికి ముఖాలను మాడ్చే (మరిగే) నూనెవంటి నీరు (అల్-ముహ్లు) ఇవ్వబడుతుంది. అది ఎంత చెడ్డ పానీయం మరియు ఎంత చెడ్డ (దుర్భరమైన) విరామస్థలం!

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ إِنَّا لَا نُضِيعُ أَجْرَ مَنْ أَحْسَنَ عَمَلًا ﴿٣٠﴾

30. నిశ్చయంగా, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేశారో, నిశ్చయంగా మేము అలాంటి వారి మంచిపనుల ప్రతిఫలాన్ని వృథా కానివ్వము.[1]

أُولَٰئِكَ لَهُمْ جَنَّاتُ عَدْنٍ تَجْرِي مِن تَحْتِهِمُ الْأَنْهَارُ يُحَلَّوْنَ فِيهَا مِنْ أَسَاوِرَ مِن ذَهَبٍ وَيَلْبَسُونَ ثِيَابًا خُضْرًا مِّن سُندُسٍ وَإِسْتَبْرَقٍ مُّتَّكِئِينَ فِيهَا عَلَى الْأَرَائِكِ نِعْمَ الثَّوَابُ وَحَسُنَتْ مُرْتَفَقًا ﴿٣١﴾

31. అలాంటి వారు! వారికొరకు క్రింద సెలయేళ్ళు ప్రవహించే శాశ్వత స్వర్గవనాలు ఉంటాయి. అందువారు బంగారు కంకణాలను మరియు ఆకుపచ్చని బంగారు జలతారుగల పట్టువస్త్రాలను ధరించి, ఎత్తైన ఆసనాలపై దిండ్లకు ఆనుకొని కూర్చొనిఉంటారు.[2] ఎంత మంచి ప్రతిఫలం మరియు ఎంత శ్రేష్ఠమైన విరామస్థలం! (3/4)

---

1. ప్రజలలో స్వర్గాన్ని పొందే అభిలాష అధికం కావాలని ఇక్కడ నరకం తర్వాత స్వర్గపు సౌఖ్యాల ప్రస్తావన ఇవ్వబడింది.

2. రాజులు బంగారు కంకణాలు, ఆభరణాలు మరియు పట్టు వస్త్రాలు ధరిస్తారు. స్వర్గవాసులకు రాజులకు ఉండేటటువంటి సుఖసంతోషాలు ఉంటాయని చెప్పడానికి ఈ వివరాలు ఇవ్వబడ్డాయి. మరియు పురుషులకు ఇహలోకంలో హరాం చేయబడిన, బంగారు ఆభరణాలు మరియు పట్టు వస్త్రాలను వారు త్యజించుకుంటే వారికి స్వర్గంలో అవన్నీ లభిస్తాయి. అంతేగాక వారు కోరేవన్నీ దొరుకుతాయి. చూడండి, 22:23, 35:33, 76:21.

www.Quranpdf.blogspot.in

وَاضْرِبْ لَهُمْ مَثَلًا رَجُلَيْنِ جَعَلْنَا لِأَحَدِهِمَا
جَنَّتَيْنِ مِنْ أَعْنَابٍ وَحَفَفْنَاهُمَا بِنَخْلٍ وَجَعَلْنَا
بَيْنَهُمَا زَرْعًا ﴿٣٢﴾

32. * మరియు వారికి ఆ ఇద్దరు మనుష్యుల ఉదాహరణ తెలుపు: వారిద్దరిలో ఒకనికి మేము రెండు ద్రాక్షతోటలను ప్రసాదించి, వాటి చుట్టు ఖర్జూరపు చెట్లను మరియు వాటి మధ్య పంట పొలాన్ని ఏర్పరిచాము.

كِلْتَا الْجَنَّتَيْنِ آتَتْ أُكُلَهَا وَلَمْ تَظْلِمْ مِنْهُ شَيْئًا ۚ
وَفَجَّرْنَا خِلَالَهُمَا نَهَرًا ﴿٣٣﴾

33. ఆ రెండు తోటలు, ఏ కొరతా లేకుండా (పుష్కలంగా) పంటలిచ్చేవి. మరియు వాటి మధ్య మేము ఒక సెలయేరును ప్రవహింపజేశాము.

وَكَانَ لَهُ ثَمَرٌ فَقَالَ لِصَاحِبِهِ وَهُوَ
يُحَاوِرُهُ أَنَا أَكْثَرُ مِنْكَ مَالًا وَأَعَزُّ نَفَرًا ﴿٣٤﴾

34. మరియు అతనికి పుష్కలమైన ఫలాలు పండేవి (లాభాలు వచ్చేవి). మరియు అతడు తన పొరుగువాడితో మాట్లాడుతూ అన్నాడు: "నేను నీ కంటే ఎక్కువ ధనవంతుణ్ణి మరియు నా వద్ద బలవంతులైన మనుషులు కూడా ఉన్నారు."

وَدَخَلَ جَنَّتَهُ وَهُوَ ظَالِمٌ لِنَفْسِهِ قَالَ
مَا أَظُنُّ أَنْ تَبِيدَ هَٰذِهِ أَبَدًا ﴿٣٥﴾

35. మరియు ఈ విధంగా అతడు తనకు తాను అన్యాయం చేసుకునేవాడవుతూ, తన తోటలో ప్రవేశించి ఇలా అన్నాడు: "ఇది ఎన్నటికైనా నాశనమవుతుందని నేను భావించను!

وَمَا أَظُنُّ السَّاعَةَ قَائِمَةً وَلَئِنْ رُدِدْتُ إِلَىٰ رَبِّي
لَأَجِدَنَّ خَيْرًا مِنْهَا مُنْقَلَبًا ﴿٣٦﴾

36. "మరియు అంతిమగడియ కూడా వస్తుందని నేను భావించను, ఒకవేళ నా ప్రభువు వద్దకు నేను తిరిగి మరలింపబడినా, అచ్చట నేను దీనికంటే మేలైన స్థానాన్నే పొందగలను."[1]

قَالَ لَهُ صَاحِبُهُ وَهُوَ يُحَاوِرُهُ أَكَفَرْتَ
بِالَّذِي خَلَقَكَ مِنْ تُرَابٍ ثُمَّ مِنْ نُطْفَةٍ ثُمَّ
سَوَّاكَ رَجُلًا ﴿٣٧﴾

37. అతని పొరుగువాడు అతనితో మాట్లాడుతూ అన్నాడు: "నిన్ను మట్టితో,[2] తరువాత ఇంద్రియ బిందువుతో సృష్టించి, ఆ తరువాత నిన్ను (సంపూర్ణ) మానవునిగా తీర్చిదిద్దిన ఆయన (అల్లాహ్)ను నీవు తిరస్కరిస్తున్నావా?

لَٰكِنَّا هُوَ اللَّهُ رَبِّي وَلَا أُشْرِكُ بِرَبِّي أَحَدًا ﴿٣٨﴾

38. "కాని నిశ్చయంగా, నా మట్టుకు మాత్రం, ఆయన! అల్లాహ్‌యే నా ప్రభువు

---

1. ఇటువంటి వాక్యానికి చూడండి, 41:50 మరియు 19:77.

2. ఆదమ్ ('అ.స.)ను మట్టితో సృష్టించిన వివరాలకు చూడండి, 3:59, 23:12,11:61, 22:5 మరియు 30:20.

www.Quranpdf.blogspot.in

మరియు నేను ఎవ్వడినీ నా ప్రభువుకు భాగస్వామి (సాటి)గా కల్పించను.

وَلَوْلَآ إِذْ دَخَلْتَ جَنَّتَكَ قُلْتَ مَا شَآءَ ٱللَّهُ لَا قُوَّةَ إِلَّا بِٱللَّهِ ۚ إِن تَرَنِ أَنَا۠ أَقَلَّ مِنكَ مَالًا وَوَلَدًا ﴿٣٩﴾

39. "మరియు ఒకవేళ నీవు, నన్ను సంపదలో మరియు సంతానంలో నీ కంటే తక్కువగా తలచినప్పటికీ, నీవు నీ తోటలో ప్రవేశించినపుడు: 'అల్లాహ్ కోరిందే అవుతుంది (మాషా' అల్లాహ్), సర్వశక్తికి ఆధారభూతుడు కేవలం అల్లాహ్‌యే (లా ఖువ్వత ఇల్లా బిల్లాహ్)!' అని, అనివుంటే ఎంత బాగుండేది.

فَعَسَىٰ رَبِّىٓ أَن يُؤْتِيَنِ خَيْرًا مِّن جَنَّتِكَ وَيُرْسِلَ عَلَيْهَا حُسْبَانًا مِّنَ ٱلسَّمَآءِ فَتُصْبِحَ صَعِيدًا زَلَقًا ﴿٤٠﴾

40. "వాస్తవానికి నా ప్రభువు, నీ తోట కంటే ఉత్తమమైన దానిని నాకు ప్రసాదించి, దాని (నీ తోట) పైకి ఆకాశం నుండి ఒక పెద్ద ఆపదను పంపి, దానిని చదునైన మైదానంగా చేయవచ్చు!

أَوْ يُصْبِحَ مَآؤُهَا غَوْرًا فَلَن تَسْتَطِيعَ لَهُۥ طَلَبًا ﴿٤١﴾

41. "లేదా! దాని నీటిని భూమిలో ఇంకి పోయినట్లు చేస్తే, నీవు దానిని ఏ విధంగానూ, తిరిగి పొందలేవు!"

وَأُحِيطَ بِثَمَرِهِۦ فَأَصْبَحَ يُقَلِّبُ كَفَّيْهِ عَلَىٰ مَآ أَنفَقَ فِيهَا وَهِىَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا وَيَقُولُ يَٰلَيْتَنِى لَمْ أُشْرِكْ بِرَبِّىٓ أَحَدًا ﴿٤٢﴾

42. మరియు అతని పంటను (వినాశం) చుట్టుముట్టింది, అతడు తాను ఖర్చు చేసినదంతా నాశనమైనదని చేతులు నలుపుకుంటూ ఉండిపోయాడు. మరియు అది దాని పందిరితో సహా నాశనమైపోయింది. అతడు ఇలా వాపోయాడు: "అయ్యో నాదౌర్భాగ్యం! నేను నా ప్రభువుకు భాగస్వాము (షరీక్)లను కల్పించకుండా ఉంటే ఎంత బాగుండేది!"

وَلَمْ تَكُن لَّهُۥ فِئَةٌ يَنصُرُونَهُۥ مِن دُونِ ٱللَّهِ وَمَا كَانَ مُنتَصِرًا ﴿٤٣﴾

43. మరియు అల్లాహ్‌కు విరుద్ధంగా అతనికి సహాయపడే వారెవ్వరూ లేకపోయారు. మరియు అతడు కూడా తనకుతాను సహాయం చేసుకోలేకపోయాడు.

هُنَالِكَ ٱلْوَلَٰيَةُ لِلَّهِ ٱلْحَقِّ ۚ هُوَ خَيْرٌ ثَوَابًا

44. అక్కడ (ఆ తీర్పు దినంనాడు)[1] శరణు

1. ఈ బ్రాకెట్ ఇబ్నె-కసీ'ర్‌లో ఇవ్వబడిఉంది.

www.Quranpdf.blogspot.in

وَّخَيْرٌ عُقْبًا ﴿٤٤﴾

(రక్షణ) కేవలం అల్లాహ్, ఆ సత్యవంతునిదే! ఆయనే ప్రతిఫలం ఇవ్వటంలో ఉత్తముడు మరియు అత్యుత్తమ అంతిమ ఫలితం ఇచ్చేవాడు.

وَاضْرِبْ لَهُمْ مَّثَلَ الْحَيٰوةِ الدُّنْيَا كَمَآءٍ اَنْزَلْنٰهُ مِنَ السَّمَآءِ فَاخْتَلَطَ بِهٖ نَبَاتُ الْاَرْضِ فَاَصْبَحَ هَشِيْمًا تَذْرُوْهُ الرِّيٰحُ ؕ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ مُّقْتَدِرًا ﴿٤٥﴾

45. మరియు వారికి ఇహలోక జీవితాన్ని[1] ఈ ఉపమానం ద్వారా బోధించు: మేము ఆకాశంనుండి నీటిని కురిపించినపుడు, దానిని భూమిలోని చెట్టూచేమలు పీల్చుకొని (పచ్చగా పెరుగుతాయి). ఆ తరువాత అవి ఎండి పొట్టుగా మారిపోయినపుడు, గాలి వాటిని చెల్లాచెదురు చేస్తుంది. మరియు వాస్తవానికి అల్లాహ్‌యే ప్రతిదీ చేయగల సమర్థుడు.

اَلْمَالُ وَالْبَنُوْنَ زِيْنَةُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَالْبٰقِيٰتُ الصّٰلِحٰتُ خَيْرٌ عِنْدَ رَبِّكَ ثَوَابًا وَّخَيْرٌ اَمَلًا ﴿٤٦﴾

46. ఈ సంపదా మరియు ఈ సంతానం, కేవలం ఐహిక జీవితపు అలంకారాలు మాత్రమే. కాని శాశ్వతంగా నిలిచేవి సత్కార్యాలే! అవే నీ ప్రభువు దృష్టిలో ప్రతిఫలానికి ఉత్తమమైనవి మరియు దానిని ఆశించటానికి కూడా ఉత్తమమైనవి.[2]

وَيَوْمَ نُسَيِّرُ الْجِبَالَ وَتَرَى الْاَرْضَ بَارِزَةً ۙ وَّحَشَرْنٰهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ اَحَدًا ﴿٤٧﴾

47. మరియు (జ్ఞాపకముంచుకోండి!) ఆ రోజున మేము పర్వతాలను చలింపజేస్తాము.[3] మరియు నీవు భూమిని చదునైన మైదానంగా చూస్తావు. మరియు మేము ఒక్కడిని కూడా

---

1. ఇహలోక జీవితం ఈ విధంగా బోధింపబడుతోంది: అల్లాహుతా'ఆలా! ఆ ఏకైక ఆరాధ్యుడు, సర్వశక్తిమంతుడు, కోరితే మనజీవితాలను, వర్షం కురిసినపుడు కళకళలాడే పంటపొలాల మాదిరిగా చేయగలడు. లేదా ఎండినపొట్టుగా మార్చి గాలికి ఎగురవేయగలడు. కేవలం అల్లాహ్ (సు.తా.)యే ప్రతిదీ చేయగల సమర్థుడు. ఇటువంటి వాక్యాలకు చూడండి, 10:24, 39:21, 57:20 మొదలైనవి.

2. సత్కార్యాలంటే మంచిపనులు; అల్లాహ్ (సు.తా.) నియమించిన విధు (ఫ'ర్ద్)లు వాజిబాత్‌లు, దైవప్రవక్త సంప్రదాయాలు (సునన్), అదనంగా చేసే మంచిపనులు (నవాఫిల్). ఇంతే గాకుండా నిషేదింపబడిన వాటి నుండి దూరంగా ఉండటం కూడా సత్కార్యాలలోనే లెక్కించబడుతుంది. ఇంకా ఇటువంటి వాక్యానికి చూడండి, 19:76.

3. పర్వతాలు ఏకిన దూదివలె మారి ఎగిరిపోతూ ఉంటాయి. చూడండి, 101:5, 52:9-10, 27:88, 20:105-107 మరియు భూమిపై ఉన్న భవనాలూ, చెట్టుచేమలూ అన్నీ నాశనమై పోయి భూమి ఒక చదునైన మైదానంగా మారిపోతుంది.

www.Quranpdf.blogspot.in

విడువకుండా అందరినీ సమావేశపరుస్తాము.

وَعُرِضُوا عَلَىٰ رَبِّكَ صَفًّا لَّقَدْ جِئْتُمُونَا كَمَا خَلَقْنَاكُمْ أَوَّلَ مَرَّةٍ ۚ بَلْ زَعَمْتُمْ أَلَّن نَّجْعَلَ لَكُم مَّوْعِدًا ﴿٤٨﴾

48. మరియు వారందరు నీ ప్రభువు సన్నిధిలో వరుసలలో ప్రవేశపెట్టబడతారు, (నీ ప్రభువు వారితో): "వాస్తవానికి మేము మొదటిసారి మిమ్మల్ని పుట్టించిన స్థితిలోనే[1] మీరు మా వద్దకు వచ్చారు! కాని మా ముందు హాజరయ్యే ఘడియను మేము నియమించలేదని మీరు భావించేవారు కదా!" అని పలుకుతాడు.

وَوُضِعَ الْكِتَابُ فَتَرَى الْمُجْرِمِينَ مُشْفِقِينَ مِمَّا فِيهِ وَيَقُولُونَ يَا وَيْلَتَنَا مَالِ هَٰذَا الْكِتَابِ لَا يُغَادِرُ صَغِيرَةً وَلَا كَبِيرَةً إِلَّا أَحْصَاهَا ۚ وَوَجَدُوا مَا عَمِلُوا حَاضِرًا ۗ وَلَا يَظْلِمُ رَبُّكَ أَحَدًا ﴿٤٩﴾

49. మరియు కర్మపత్రం వారి ముందు ఉంచబడినపుడు, ఆ అపరాధులు, అందులో ఉన్నదానిని చూసి భయపడటాన్ని నీవు చూస్తావు. వారు ఇలా అంటారు: "అయ్యో! మా దౌర్భాగ్యం ఇదేమి గ్రంథం! ఏ చిన్న విషయాన్ని గానీ, ఏ పెద్ద విషయాన్ని గానీ ఇది లెక్క పెట్టకుండా విడువలేదే!" తాము చేసిందంతా వారు తమ ఎదుట పొందుతారు. నీ ప్రభువు ఎవ్వరికీ అన్యాయం చేయడు.

وَإِذْ قُلْنَا لِلْمَلَائِكَةِ اسْجُدُوا لِآدَمَ فَسَجَدُوا إِلَّا إِبْلِيسَ كَانَ مِنَ الْجِنِّ فَفَسَقَ عَنْ أَمْرِ رَبِّهِ ۗ أَفَتَتَّخِذُونَهُ وَذُرِّيَّتَهُ أَوْلِيَاءَ مِن دُونِي وَهُمْ لَكُمْ عَدُوٌّ ۚ بِئْسَ لِلظَّالِمِينَ بَدَلًا ﴿٥٠﴾

50. మరియు (జ్ఞాపకం చేసుకోండి) మేము దేవదూతలతో: "ఆదమ్‌కు సాష్టాంగ పడండి." అని చెప్పినపుడు, ఒక్క ఇబ్లీస్ తప్ప మిగతా వారందరూ సాష్టాంగపడ్డారు. అతడు జిన్నాతులలోని వాడు.[2] అప్పుడు అతడు తన ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించాడు. ఏమీ? మీరు నన్ను కాదని అతనిని మరియు అతని సంతానాన్ని స్నేహితు (సంరక్షకు)లుగా చేసుకుంటారా? మరియు వారు మీ శత్రువులు కదా! దుర్మార్గులకు ఎంత చెడ్డ ఫలితముంది. (7/8)

مَّا أَشْهَدتُّهُمْ خَلْقَ السَّمَاوَاتِ وَالْأَرْضِ

51. * నేను ఆకాశాలను మరియు భూమిని సృష్టించినప్పుడు గానీ, లేదా స్వయంగా వారిని

---

1. ఇట్టి వాక్యానికి చూడండి, 6:94.

2. ఇబ్లీస్ దైవదూత కాదు జిన్నాతుడు అని ఇక్కడ విశదమౌతోంది. ఇంకా చూడండి, 2:31-34.

www.Quranpdf.blogspot.in

وَلَا خَلْقَ أَنْفُسِهِمْ ۖ وَمَا كُنْتُ مُتَّخِذَ الْمُضِلِّينَ عَضُدًا ﴿٥١﴾

(షైతానులను) సృష్టించినప్పుడు గానీ వారిని సాక్షులుగా పెట్టలేదు.[1] మార్గం తప్పించే వారిని నేను (అల్లాహ్) సహాయకులుగా చేసుకునేవాడను కాను.

وَيَوْمَ يَقُولُ نَادُوا شُرَكَائِيَ الَّذِينَ زَعَمْتُمْ فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيبُوا لَهُمْ وَجَعَلْنَا بَيْنَهُمْ مَوْبِقًا ﴿٥٢﴾

52. మరియు (జ్ఞాపకం ఉంచుకోండి!) ఆ దినమున ఆయన (అల్లాహ్) వారితో: "మీరు నా భాగస్వాములని భావించిన వారిని పిలవండి!" అని అన్నప్పుడు, వారు (భాగస్వాములుగా భావించిన) వారిని పిలుస్తారు, కాని వారు వారికి జవాబివ్వరు. మరియు మేము వారిమధ్య ఒక పెద్దలోతైన వినాశగుండాన్ని నియమించి ఉంటాము.

وَرَأَى الْمُجْرِمُونَ النَّارَ فَظَنُّوا أَنَّهُمْ مُوَاقِعُوهَا وَلَمْ يَجِدُوا عَنْهَا مَصْرِفًا ﴿٥٣﴾

53. మరియు ఆ అపరాధులు నరకాగ్నిని చూసి వారు తప్పక అందులో పడవలసి ఉన్నదని తెలుసుకుంటారు. మరియు వారు దానినుండి తప్పించుకోవటానికి ఎలాంటి ఉపాయం పొందరు.

وَلَقَدْ صَرَّفْنَا فِي هَٰذَا الْقُرْآنِ لِلنَّاسِ مِنْ كُلِّ مَثَلٍ ۚ وَكَانَ الْإِنْسَانُ أَكْثَرَ شَيْءٍ جَدَلًا ﴿٥٤﴾

54. మరియు నిశ్చయంగా, మేము ఈ ఖుర్ఆన్‌లో, మానవులకు, ప్రతివిధమైన ఉపమానాన్ని వివరించాము. కాని మానవుడు పరమ జగడాలమారి!

وَمَا مَنَعَ النَّاسَ أَنْ يُؤْمِنُوا إِذْ جَاءَهُمُ الْهُدَىٰ وَيَسْتَغْفِرُوا رَبَّهُمْ إِلَّا أَنْ تَأْتِيَهُمْ سُنَّةُ الْأَوَّلِينَ أَوْ يَأْتِيَهُمُ الْعَذَابُ قُبُلًا ﴿٥٥﴾

55. మరియు వారి ముందుకు మార్గదర్శకత్వం వచ్చినప్పుడు, దానిని విశ్వసించకుండా మరియు తమ ప్రభువు సన్నిధిలో క్షమాభిక్ష కోరకుండా ఉండటానికి వారిని ఆటంకపరిచిందేమిటి? వారి పూర్వికుల మీద పడిన (ఆపద) వారి మీద కూడా పడాలనో, లేదా ఆ శిక్ష ప్రత్యక్షంగా వారిపైకి రావాలనో వేచి ఉండటం తప్ప?

وَمَا نُرْسِلُ الْمُرْسَلِينَ إِلَّا مُبَشِّرِينَ

56. మరియు మేము సందేశహరులను కేవలం శుభవార్తలు అందజేసే వారిగా మరియు

---

1. అంటే భూమ్యాకాశాలను మరియు (వారిని) షైతానులను సృష్టించినప్పుడు, వారు (షైతానులు) ఉనికిలో లేరు. అల్లాహ్ (సు.తా.)యే వారిని సృష్టించాడు.

www.Quranpdf.blogspot.in

وَمُنذِرِينَ ۚ وَيُجَادِلُ الَّذِينَ كَفَرُوا بِالْبَاطِلِ لِيُدْحِضُوا بِهِ الْحَقَّ ۖ وَاتَّخَذُوا آيَاتِي وَمَا أُنذِرُوا هُزُوًا ﴿٥٦﴾

హెచ్చరికలు చేసే వారిగా మాత్రమే పంపుతాము. మరియు సత్యతిరస్కారులు, సత్యాన్ని ఖండించటానికి నిరర్థకమైన మాటలతో వాదులాడుతారు. మరియు నా సూచనలను మరియు హెచ్చరికలను హాస్యంగా తీసుకుంటారు.

وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِآيَاتِ رَبِّهِ فَأَعْرَضَ عَنْهَا وَنَسِيَ مَا قَدَّمَتْ يَدَاهُ ۚ إِنَّا جَعَلْنَا عَلَىٰ قُلُوبِهِمْ أَكِنَّةً أَن يَفْقَهُوهُ وَفِي آذَانِهِمْ وَقْرًا ۖ وَإِن تَدْعُهُمْ إِلَى الْهُدَىٰ فَلَن يَهْتَدُوا إِذًا أَبَدًا ﴿٥٧﴾

57. మరియు తన ప్రభువు సూచనలతో హితబోధ చేయబడినపుడు, వాటికి విముఖుడై తనచేతులారా చేసుకొని పంపినదాన్ని (దుష్పరిణామాన్ని) మరచిపోయే వ్యక్తికంటే, పరమ దుర్మార్గుడెవడు? వారు దానిని (ఖుర్ఆన్‌ను) అర్థంచేసుకోకుండా మేము వారి హృదయాల మీద తెరలువేసిఉన్నాము మరియు వారి చెవులకు చెవుడుకలిగించాము. కావున, నీవు వారిని సన్మార్గం వైపునకు పిలిచినా వారెన్నటికీ సన్మార్గం వైపునకు రాలేరు.

وَرَبُّكَ الْغَفُورُ ذُو الرَّحْمَةِ ۖ لَوْ يُؤَاخِذُهُم بِمَا كَسَبُوا لَعَجَّلَ لَهُمُ الْعَذَابَ ۚ بَل لَّهُم مَّوْعِدٌ لَّن يَجِدُوا مِن دُونِهِ مَوْئِلًا ﴿٥٨﴾

58. మరియు నీ ప్రభువు క్షమాశీలుడు, కారుణ్యమూర్తి. ఆయన వారి దుష్కర్మల ఫలితంగా వారిని పట్టుకోదలిస్తే, వారిపై తొందరగానే శిక్ష పంపిఉండేవాడు. కాని వారికొక నిర్ణీత సమయం నిర్ణయించబడి ఉంది, దానినుండి వారు ఏ విధంగానూ తప్పించుకోలేరు.[1]

وَتِلْكَ الْقُرَىٰ أَهْلَكْنَاهُمْ لَمَّا ظَلَمُوا وَجَعَلْنَا لِمَهْلِكِهِم مَّوْعِدًا ﴿٥٩﴾

59. మరియు (ఆ నగరాల వారు) దుర్మార్గం చేసినందుకు మేము నాశనం చేసిన నగరాలు ఇవే! మరియు వారి నాశనం కొరకు కూడా మేము ఒక సమయాన్ని నిర్ణయించిఉన్నాము.

وَإِذْ قَالَ مُوسَىٰ لِفَتَاهُ لَا أَبْرَحُ حَتَّىٰ أَبْلُغَ مَجْمَعَ الْبَحْرَيْنِ أَوْ أَمْضِيَ حُقُبًا ﴿٦٠﴾

60. మరియు (జ్ఞాపకం చేసుకోండి) మూసా తన సేవకునితో[2] ఇలా అన్నాది: "రెండు సముద్రాల సంగమ స్థలానికి చేరనంత వరకు

---

1. ఇటువంటి ఆయతులకు చూడండి, 16:61 మరియు 35:45.

2. ఈ యువకుడే యూషాఅ' బిన్-నూన్. మూసా (అ.స.) తరువాత, అతను తనజాతి వారికి నాయకత్వాన్ని వహించారు.

www.Quranpdf.blogspot.in

నేను నా ప్రయాణాన్ని ఆపను.[1] నేను సంవత్సరాల తరబడి సంచరిస్తూ ఉండవలసినా సరే!''[2]

فَلَمَّا بَلَغَا مَجْمَعَ بَيْنِهِمَا نَسِيَا حُوتَهُمَا فَاتَّخَذَ
سَبِيلَهُۥ فِى ٱلْبَحْرِ سَرَبًا ٦١

61. ఆ పిదప వారిద్దరు ఆ (రెండు సముద్రాల) సంగమ స్థలానికి చేరినప్పుడు, వారి చేపను గురించి మరిచిపోయారు. అది వారినుండి తప్పించుకొని వేగంగా సముద్రం లోకి - *సొరంగం గుండా పోయినట్లు*[3] - దూసుకుపోయింది.

فَلَمَّا جَاوَزَا قَالَ لِفَتَىٰهُ ءَاتِنَا غَدَآءَنَا لَقَدْ لَقِينَا مِن
سَفَرِنَا هَٰذَا نَصَبًا ٦٢

62. ఆ పిదప వారు మరికొంత ముందుకు పోయిన తరువాత, అతను (మూసా) తన సేవకునితో ఇలా అన్నాడు: ''మన భోజనం తీసుకురా! వాస్తవానికి మనం ఈ ప్రయాణంలో చాలా అలసిపోయాము.''

قَالَ أَرَءَيْتَ إِذْ أَوَيْنَآ إِلَى ٱلصَّخْرَةِ فَإِنِّى نَسِيتُ
ٱلْحُوتَ وَمَآ أَنسَىٰنِيهُ إِلَّا ٱلشَّيْطَٰنُ أَنْ أَذْكُرَهُۥ ۚ
وَٱتَّخَذَ سَبِيلَهُۥ فِى ٱلْبَحْرِ عَجَبًا ٦٣

63. (సేవకుడు) ఇలా అన్నాడు: ''చూశారా! మనం ఆ బండ మీద విశ్రాంతి తీసుకోవటానికి ఆగినపుడు వాస్తవానికి నేను చేపను గురించి పూర్తిగా మరచిపోయాను. షై'తాను తప్ప మరెవ్వడూ నన్ను దానిని గురించి మరపింపజేయలేదు. అది విచిత్రంగా సముద్రంలోకి దూసుకొని పోయింది!''

قَالَ ذَٰلِكَ مَا كُنَّا نَبْغِ ۚ فَٱرْتَدَّا عَلَىٰٓ ءَاثَارِهِمَا
قَصَصًا ٦٤

64. (మూసా) అన్నాడు: ''అదే కదా, మనం కోరుతున్నది (వెతుకుతున్న స్థానం)!'' ఆ పిదప వారిరువురు తమ అడుగుజాడలను అనుసరిస్తూ వెనుకకు మరలిపోయారు.

فَوَجَدَا عَبْدًا مِّنْ عِبَادِنَآ ءَاتَيْنَٰهُ رَحْمَةً مِّنْ عِندِنَا

65. అప్పుడు వారు మా దాసులలో ఒక

---

1. ఈ సంగమ స్థానం అఖ్బా ఆఖాతం మరియు సూయిజ్ ఆఖాతం రెండు వచ్చి ఎర్ర సముద్రం (రెడ్‌సీ)లో కలిసే సంగమం కావచ్చని వ్యాఖ్యాతల అభిప్రాయం.

2. మూసా ('అ.స.) ఒకనితో ఒకసారి: 'నాకు మించిన జ్ఞానవంతుడు ఇప్పుడు ఎవ్వడూ లేడు!' అని అంటారు. అది అల్లాహ్(సు.తా.)కు నచ్చదు. అప్పుడు అల్లాహుతా'ఆలా అతనితో రెండు సముద్రాల సంగమంలో నీవు: 'నిన్ను మించిన జ్ఞానిని పొందగలవు.' అని దివ్యజ్ఞానం ద్వారా తెలుపుతాడు. అప్పుడతను ('అ.స.) ఆ జ్ఞాని అన్వేషణలో బయలుదేరుతారు.

3. ''*తన త్రోవను సొరంగంగా* చేసుకుంటూ.'' (ఇది ము'హమ్మద్ జూనాగఢీ గారి తాత్పర్యం). పైన ఉన్నది నోబుల్ ఖుర్ఆన్ తాత్పర్యము.

www.Quranpdf.blogspot.in

وَعَلَّمْنٰهُ مِنْ لَّدُنَّا عِلْمًا ۝٦٥

దాసుణ్ణి (అచ్చట) చూశారు. మేము అతనికి మా అనుగ్రహాన్ని ప్రసాదించి,[1] అతనికి మా తరఫునుండి విశిష్ట జ్ఞానం నేర్పిఉన్నాము.[2]

قَالَ لَهٗ مُوْسٰى هَلْ اَتَّبِعُكَ عَلٰٓى اَنْ تُعَلِّمَنِ مِمَّا عُلِّمْتَ رُشْدًا ۝٦٦

66. మూసా అతని (ఖి'ద్‌)తో అన్నాడు: "నీకు నేర్పబడిన జ్ఞానాన్ని నీవు నాకు నేర్పుటకై నేను నిన్ను అనుసరించవచ్చునా?"

قَالَ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ۝٦٧

67. అతను జవాబిచ్చాడు: "నీవు నాతోపాటు ఏ మాత్రం సహనం వహించలేవు!

وَكَيْفَ تَصْبِرُ عَلٰى مَا لَمْ تُحِطْ بِهٖ خُبْرًا ۝٦٨

68. "అసలు నీకు తెలియని విషయాన్ని గురించి నీవెట్లు సహనం వహించగలవు?"

قَالَ سَتَجِدُنِيْٓ اِنْ شَآءَ اللّٰهُ صَابِرًا وَّلَآ اَعْصِيْ لَكَ اَمْرًا ۝٦٩

69. (మూసా) అన్నాడు: "అల్లాహ్ కోరితే! నీవు నన్ను సహనశీలునిగా పొందగలవు. నేను నీ యొక్క ఏ ఆజ్ఞనూ ఉల్లంఘించను!"

قَالَ فَاِنِ اتَّبَعْتَنِيْ فَلَا تَسْـَٔلْنِيْ عَنْ شَيْءٍ حَتّٰٓى اُحْدِثَ لَكَ مِنْهُ ذِكْرًا ۝٧٠

70. అతను అన్నాడు: "ఒకవేళ నీవు నన్ను అనుసరించటానికే నిశ్చయించుకుంటే, స్వయంగా నేనే నీతో ప్రస్తావించనంతవరకు నీవు నన్ను, ఏ విషయాన్ని గురించి కూడా ప్రశ్నించకూడదు."

فَانْطَلَقَا ۗ حَتّٰٓى اِذَا رَكِبَا فِي السَّفِيْنَةِ خَرَقَهَا ۗ قَالَ اَخَرَقْتَهَا لِتُغْرِقَ اَهْلَهَا ۚ لَقَدْ جِئْتَ شَيْـًٔا اِمْرًا ۝٧١

71. ఆ పిదప వారిద్దరూ బయలుదేరారు. చివరికి వారిద్దరు పడవలో ఎక్కినపుడు అతను పడవకు రంధ్రంచేశాడు. (మూసా) అతనితో అన్నాడు: "ఏమీ? పడవలో ఉన్న వారిని ముంచి వేయటానికా, నీవు దానిలో రంధ్రంచేశావు? వాస్తవానికి, నీవు ఒక దారుణమైన పని చేశావు!"

قَالَ اَلَمْ اَقُلْ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ۝٧٢

72. అతను అన్నాడు: "నేను నీతో అనలేదా? నీవు నాతోపాటు ఏ మాత్రం సహనం వహించలేవని?"

---

1. ర'హ్మతున్: అంటే ఇక్కడ ప్రత్యేక అనుగ్రహాలు అని కొందరు వ్యాఖ్యాతలు అన్నారు. మరియు చాలా మంది వ్యాఖ్యాతలు దీనిని ప్రవక్త పదవిగా వ్యాఖ్యానించారు.

2. అల్లాహుతా'ఆలా 'ఖి'ద్ ('అ.స.)కు ప్రవక్తపదవినే గాక, తన వైపు నుండి విశిష్ట జ్ఞానం కూడా ప్రసాదించాడు.

www.Quranpdf.blogspot.in

قَالَ لَا تُؤَاخِذْنِي بِمَا نَسِيتُ وَلَا تُرْهِقْنِي
مِنْ أَمْرِي عُسْرًا ٧٣

73. (మూసా) అన్నాడు: "మరచిపోయి చేసిన దానికి నన్ను తప్పుపట్టకు. నేను చేసినదానికి నా పట్ల కఠినంగా వ్యవహరించకు!"

فَانطَلَقَا حَتَّىٰ إِذَا لَقِيَا غُلَامًا فَقَتَلَهُ قَالَ
أَقَتَلْتَ نَفْسًا زَكِيَّةً بِغَيْرِ نَفْسٍ لَّقَدْ
جِئْتَ شَيْئًا نُّكْرًا ٧٤

74. ఆ పిదప వారు తమ ప్రయాణం సాగించగా వారికి ఒక బాలుడు కలిశాడు. అతను వానిని (ఆ బాలుణ్ణి) చంపాడు. (అది చూసి) మూసా అన్నాడు: "ఏమీ? ఒక అమాయకుడిని చంపావా? అతడు ఎవ్వడినీ (చంపలేదే)! వాస్తవానికి నీవు ఒక ఘోరమైన పని చేశావు!"

قَالَ أَلَمْ أَقُل لَّكَ إِنَّكَ لَن تَسْتَطِيعَ مَعِيَ
صَبْرًا ٧٥

75. (*) అతను (ఖి'ద్ర్) అన్నాడు: "నేను నీతో అనలేదా, నిశ్చయంగా, నీవు నాతోపాటు ఏ మాత్రం సహనం వహించలేవని?"

قَالَ إِن سَأَلْتُكَ عَن شَيْءٍ بَعْدَهَا فَلَا تُصَاحِبْنِي
قَدْ بَلَغْتَ مِن لَّدُنِّي عُذْرًا ٧٦

76. (మూసా) అన్నాడు: "ఇక ముందు దేన్ని గురించి అయినా నిన్ను అడిగితే నన్ను నీతోపాటు ఉండనివ్వకు. వాస్తవానికి నీవు, నా తరఫునుండి ఇంతవరకు చాలినన్ని సాకులు స్వీకరించావు."

فَانطَلَقَا حَتَّىٰ إِذَا أَتَيَا أَهْلَ قَرْيَةٍ اسْتَطْعَمَا أَهْلَهَا
فَأَبَوْا أَن يُضَيِّفُوهُمَا فَوَجَدَا فِيهَا جِدَارًا يُرِيدُ
أَن يَنقَضَّ فَأَقَامَهُ قَالَ لَوْ شِئْتَ لَاتَّخَذْتَ
عَلَيْهِ أَجْرًا ٧٧

77. ఆపిదప వారిద్దరూ ముందుకు సాగిపోయి ఒక నగరం చేరుకొని ఆ నగరవాసులను భోజనమడిగారు. కాని వారు (ఆ నగరవాసులు) వారిద్దరికి ఆతిథ్యమివ్వటానికి నిరాకరించారు.[1] అప్పుడు వారక్కడ కూలిపోనున్న ఒక గోడను చూశారు. అతను (ఖి'ద్ర్) దానిని మళ్ళీ నిలబెట్టాడు. (మూసా) అన్నాడు: "నీవు కోరితే దానికి (ఆ శ్రమకు) ప్రతిఫలం (వేతనం) తీసుకొని ఉండవచ్చు కదా!"

قَالَ هَٰذَا فِرَاقُ بَيْنِي وَبَيْنِكَ سَأُنَبِّئُكَ بِتَأْوِيلِ

78. అతను (ఖి'ద్ర్) అన్నాడు: "ఇక నేనూ-నీవూ విడిపోవలసిన (సమయం) వచ్చింది. ఇక నీవు

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'అల్లాహుతా'ఆలాను మరియు పరలోకాన్ని విశ్వసించే వాడు, తన అతిథిని ఆదరించాలి, ఆతిథ్యమివ్వాలి.' (ఫై'ద్ అల్-ఖదీర్, ష'ర్హ్ అల్-జామె' అ'స్స'గీర్-5/209).

www.Quranpdf.blogspot.in

مَا لَمْ تَسْتَطِعْ عَّلَيْهِ صَبْرًا ﴿٧٨﴾

సహనం వహించలేకపోయిన విషయాల వాస్తవాలను (తత్త్వాలను) గురించి నీకు తెలుపుతాను.

أَمَّا السَّفِينَةُ فَكَانَتْ لِمَسٰكِينَ يَعْمَلُونَ فِى
الْبَحْرِ فَأَرَدتُّ أَنْ أَعِيبَهَا وَكَانَ وَرَآءَهُم مَّلِكٌ
يَأْخُذُ كُلَّ سَفِينَةٍ غَصْبًا ﴿٧٩﴾

79. ''ఇక ఆ నావ విషయం: అది సముద్రంలో పనిచేసుకునే కొందరు పేదవారిది. కావున దానిలో లోపం కలిగించగోరాను; ఎందుకంటే వారి వెనుక ఒక క్రూరుడైన రాజు ఉన్నాడు. అతడు (లోపంలేని) ప్రతి నావను బలవంతంగా తీసుకుంటాడు.

وَأَمَّا الْغُلٰمُ فَكَانَ أَبَوَاهُ مُؤْمِنَيْنِ فَخَشِينَآ أَن
يُرْهِقَهُمَا طُغْيٰنًا وَكُفْرًا ﴿٨٠﴾

80. ''ఇక ఆ బాలుని విషయం: అతని తల్లిదండ్రులు విశ్వాసులు. అతడు తన సత్య తిరస్కారం మరియు తలబిరుసుతనం వలన వారిని బాధిస్తాడని భయపడ్డాము.

فَأَرَدْنَآ أَن يُبْدِلَهُمَا رَبُّهُمَا خَيْرًا مِّنْهُ زَكٰوةً
وَأَقْرَبَ رُحْمًا ﴿٨١﴾

81. ''కావున వారిద్దరి ప్రభువు వారికి అతనికి బదులుగా అతనికంటే ఎక్కువ నీతిమంతుడు మరియు కారుణ్యం గలవాడిని ఇవ్వాలని కోరాము.

وَأَمَّا الْجِدَارُ فَكَانَ لِغُلٰمَيْنِ يَتِيمَيْنِ فِى
الْمَدِينَةِ وَكَانَ تَحْتَهُۥ كَنزٌ لَّهُمَا وَكَانَ أَبُوهُمَا
صٰلِحًا فَأَرَادَ رَبُّكَ أَن يَبْلُغَآ أَشُدَّهُمَا وَيَسْتَخْرِجَا
كَنزَهُمَا رَحْمَةً مِّن رَّبِّكَ ۚ وَمَا فَعَلْتُهُۥ عَنْ أَمْرِى ۚ
ذٰلِكَ تَأْوِيلُ مَا لَمْ تَسْطِع عَّلَيْهِ صَبْرًا ﴿٨٢﴾

82. ''ఇక ఆ గోడ విషయం: అది ఈ పట్టణంలోని ఇద్దరు అనాథ బాలురకు చెందినది. దానిక్రింద వారి ఒక నిధి (పాతబడి) ఉంది. మరియు వారి తండ్రి పుణ్యపురుషుడు. ఆ ఇద్దరు బాలురు యుక్తవయస్కులైన పిదప - నీ ప్రభువు కారుణ్యంగా - తమ నిధిని, వారు త్రవ్వి తీసుకోవాలని, నీ ప్రభువు సంకల్పం. ఇదంతా నా అంతట నేను చేయలేదు. నీవు సహనం వహించలేని విషయాల వాస్తవం (తత్త్వం) ఇదే!''

وَيَسْـَٔلُونَكَ عَن ذِى الْقَرْنَيْنِ ۖ قُلْ سَأَتْلُوا۟ عَلَيْكُم
مِّنْهُ ذِكْرًا ﴿٨٣﴾

83. మరియు వారు నిన్ను జు'ల్- ఖర్నైన్‌ను[1] గురించి అడుగుతున్నారు. వారితో అను: ''అతనిని గురించి జ్ఞాపకముంచుకోదగిన విషయాన్ని నేను మీకు వినిపిస్తాను.''

إِنَّا مَكَّنَّا لَهُۥ فِى الْأَرْضِ وَءَاتَيْنٰهُ مِن كُلِّ شَىْءٍ

84. నిశ్చయంగా మేము అతని (అధికారాన్ని)

---

1. జు'ల్- ఖర్నైన్ అంటే రెండు కొమ్ములున్నవాడు.

www.Quranpdf.blogspot.in

سَبَبًا ﴿٨٤﴾

భూమిలో స్థాపించాము. మరియు అతనికి ప్రతి దానిని పొందే మార్గాన్ని చూపాము.[1]

فَأَتْبَعَ سَبَبًا ﴿٨٥﴾

85. అతను ఒక మార్గం మీద పోయాడు.

حَتَّىٰٓ إِذَا بَلَغَ مَغْرِبَ ٱلشَّمْسِ وَجَدَهَا تَغْرُبُ فِى
عَيْنٍ حَمِئَةٍ وَوَجَدَ عِندَهَا قَوْمًا ۗ قُلْنَا يَٰذَا
ٱلْقَرْنَيْنِ إِمَّآ أَن تُعَذِّبَ وَإِمَّآ أَن تَتَّخِذَ
فِيهِمْ حُسْنًا ﴿٨٦﴾

86. చివరకు సూర్యుడు అస్తమించు (నట్లు కనబడే) స్థలానికి చేరాడు. దానిని (సూర్యుణ్ణి) నల్లటి బురదవంటి నీటిచెలిమలో మునుగుతున్నట్లు చూశాడు.[2] మరియు అక్కడొక జాతివారిని చూశాడు. మేము అతనితో అన్నాము:[3] "ఓ జు'ల్-ఖర్నైన్! నీవు వారిని శిక్షించవచ్చు, లేదా, వారియెడల ఉదారవైఖరిని అవలంబించవచ్చు!"

قَالَ أَمَّا مَن ظَلَمَ فَسَوْفَ نُعَذِّبُهُۥ ثُمَّ يُرَدُّ إِلَىٰ
رَبِّهِۦ فَيُعَذِّبُهُۥ عَذَابًا نُّكْرًا ﴿٨٧﴾

87. అతను అన్నాడు: "ఎవడైతే దుర్మార్గం చేస్తాడో మేము అతనిని శిక్షిస్తాము. ఆ పిదప అతడు తన ప్రభువు వైపునకు మరలింప బడతాడు. అప్పుడు ఆయన అతనికి ఘోరమైన శిక్ష విధిస్తాడు.

وَأَمَّا مَنْ ءَامَنَ وَعَمِلَ صَٰلِحًا فَلَهُۥ جَزَآءً ٱلْحُسْنَىٰ ۖ
وَسَنَقُولُ لَهُۥ مِنْ أَمْرِنَا يُسْرًا ﴿٨٨﴾

88. "ఇక ఎవడైతే! విశ్వసించి సత్కార్యాలు చేస్తాడో అతనికి మంచి ప్రతిఫలముంటుంది. మేము అతనిని ఆజ్ఞాపించినపుడు, సులభతరమైన ఆజ్ఞనే ఇస్తాము."

ثُمَّ أَتْبَعَ سَبَبًا ﴿٨٩﴾

89. తరువాత అతను మరొక మార్గం మీద పోయాడు.

---

1. అస్-సబబు: అంటే త్రాడు. ఇక్కడ తాను కోరిన దానిని పొందే మార్గాన్ని అన్వేషించడమని అర్థం.

2. 'ఐనున్: సముద్రం లేక చెలిమ. 'హమిఅతిన్: బురద.
వజద: పొందాడు, చూశాడు, కనుగొన్నాడు. అతడు పూర్తి పశ్చిమ దిశకు పోయిన తరువాత అక్కడ ఒక సముద్రం లేక చెలిమను చూశాడు. దాని నీరు నల్లని బురదగా కనిపించింది, దాని తరువాత అతనికి ఏమీ కనిపించక అస్తమయ్యే సూర్యుడు మాత్రమే కనిపించాడు. సముద్రపు ఒడ్డున నిలబడి అస్తమించే సూర్యుణ్ణి చూస్తే, సూర్యుడు ఆ సముద్రంలో మునిగిపోతున్నట్లు కనబడటం మనం చూస్తున్న విషయమే! భూమి గుండ్రంగా ఉన్నదనటానికి ఇదొక నిదర్శనం.

3. ఖుల్నా: మేమన్నాము, అంటే అల్లాహుతా'ఆలా అతనికి వ'హీ ద్వారా తెలిపాడు. అంటే, అతడు ప్రవక్త కావచ్చని కొందరు భావిస్తారు. అతనిని ప్రవక్తగా పరిగణించని వారు; ఆ కాలపు ప్రవక్త ద్వారా అతనికి సందేశం ఇవ్వబడిందని అంటారు.

www.Quranpdf.blogspot.in

حَتَّىٰٓ إِذَا بَلَغَ مَطۡلِعَ ٱلشَّمۡسِ وَجَدَهَا تَطۡلُعُ عَلَىٰ قَوۡمٖ لَّمۡ نَجۡعَل لَّهُم مِّن دُونِهَا سِتۡرٗا ﴿٩٠﴾

90. చివరకు సూర్యుడు ఉదయించు (నట్లు కనపడే) స్థలానికి చేరాడు. అక్కడ అతను దానిని (సూర్యుణ్ణి) ఒక జాతిపై ఉదయించడం చూశాడు. వారికి మేము దాని (సూర్యుని) నుండి కాపాడు కోవటానికి ఎలాంటి చాటు(రక్షణ) నివ్వలేదు.[1]

كَذَٰلِكَۖ وَقَدۡ أَحَطۡنَا بِمَا لَدَيۡهِ خُبۡرٗا ﴿٩١﴾

91. ఈ విధంగా! వాస్తవానికి, అతనికి (జు'ల్-ఖర్నైన్‌కు) తెలిసిఉన్న విషయాలను గురించి మాకు బాగా తెలుసు.

ثُمَّ أَتۡبَعَ سَبَبًا ﴿٩٢﴾

92. ఆ తరువాత అతను మరొక మార్గం మీద పోయాడు.

حَتَّىٰٓ إِذَا بَلَغَ بَيۡنَ ٱلسَّدَّيۡنِ وَجَدَ مِن دُونِهِمَا قَوۡمٗا لَّا يَكَادُونَ يَفۡقَهُونَ قَوۡلٗا ﴿٩٣﴾

93. చివరకు అతను రెండు పర్వతాల మధ్య చేరాడు. వాటి మధ్య ఒక జాతి వారిని చూశాడు. వారు అతని మాటలను అతి కష్టంతో అర్థం చేసుకోగలిగారు.[2]

قَالُواْ يَٰذَا ٱلۡقَرۡنَيۡنِ إِنَّ يَأۡجُوجَ وَمَأۡجُوجَ مُفۡسِدُونَ فِي ٱلۡأَرۡضِ فَهَلۡ نَجۡعَلُ لَكَ خَرۡجًا عَلَىٰٓ أَن تَجۡعَلَ بَيۡنَنَا وَبَيۡنَهُمۡ سَدّٗا ﴿٩٤﴾

94. వారన్నారు: "ఓ జు'ల్-ఖర్నైన్! వాస్తవానికి యా'జూజ్ మరియు మా'జూజ్‌లు,[3] ఈ భూభాగంలో కల్లోలం రేకెత్తిస్తున్నారు. అయితే నీవు మాకూ మరియు వారికీ మధ్య ఒక

---

1. ఆ జాతివారు ఇండ్లలో నివసించేవారు కాదు. మైదానాలలో నివసించేవారు. మరియు వారు బట్టలు కూడా ధరించకుండా నివసించే ఆదివాసులు.

2. ఆ జాతి వారు తమ భాష తప్ప ఇతరుల భాషను అర్థంచేసుకోలేరు. కావున వారు అతని మాటలను అర్థం చేసుకోలేక పోయారు.

3. వీరి గాథ బైబిల్‌లో కూడా పేర్కొనబడింది. చూడండి, యెహెజ్కేలు-(Ezekiel), 38:2 మరియు 39:6. ఇంకా ఇతర చోట్లలోకూడా వీర్ని విషయం పేర్కొనబడింది. చూడండి, యోహాను ప్రకటన-(Revelation of St. John), 20:8.

చాలా మంది వ్యాఖ్యాతలు వీరిని మంగోలులు లేక టాటార్‌లు (Mongols or Tatars) కావచ్చని అంటారు. వీరు అసత్యవాదులు మరియు అంతిమ గడియకు ముందు భూమిలో కల్లోలం రేకెత్తించి మానవ నాగరికతను నాశనం చేస్తారు. ఇంకా చూడండి, 21:96-97. వాస్తవం అల్లాహ్(సు.తా.)కే తెలుసు. 'స'హీ'హ్ బు'ఖారీ మరియు ముస్లింలలో ఇలా ఉంది: 'యా'జూజ్ మా'జూజ్‌లు,' రెండు మానవ జాతులు. వారి సంఖ్య ఇతర మానవుల కంటే అధికముగా ఉంటుంది. మరియు వారితోనే నరకం అత్యధికంగా నిండుతుంది.

www.Quranpdf.blogspot.in

అడ్డుగోడను నిర్మించటానికి, మేము నీకేమైనా శుల్కం చెల్లించాలా?"

95. అతను అన్నాడు: "నా ప్రభువు ఇచ్చిందే నాకు ఉత్తమమైనది. ఇక మీరు మీ శ్రమ ద్వారా మాత్రమే నాకు సహాయపడితే, నేను మీకూ మరియు వారికీ మధ్య అడ్డుగోడను నిర్మిస్తాను.

قَالَ مَا مَكَّنِّي فِيهِ رَبِّي خَيْرٌ فَأَعِينُونِي بِقُوَّةٍ أَجْعَلْ بَيْنَكُمْ وَبَيْنَهُمْ رَدْمًا ﴿٩٥﴾

96. "మీరు నాకు ఇనుపముద్దలు తెచ్చి ఇవ్వండి." అతను ఆ రెండు కొండల మధ్య ఉన్న సందును మూసిన తరువాత వారితో అన్నాడు: "అగ్ని రగిలించండి." దానిని ఎర్రని నిప్పుగా మార్చిన తరువాత, అన్నాడు: "ఇక కరిగిన రాగిని తీసుకురండి, దీనిమీద పోయటానికి."

آتُونِي زُبَرَ الْحَدِيدِ حَتَّىٰ إِذَا سَاوَىٰ بَيْنَ الصَّدَفَيْنِ قَالَ انفُخُوا حَتَّىٰ إِذَا جَعَلَهُ نَارًا قَالَ آتُونِي أُفْرِغْ عَلَيْهِ قِطْرًا ﴿٩٦﴾

97. ఈ విధంగా వారు (యా'జూజ్ మరియు మా'జూజ్‌లు) దానిపై నుండి ఎక్కి రాలేక పోయారు. మరియు దానిలో కన్నం కూడా చేయలేక పోయారు.

فَمَا اسْطَاعُوا أَن يَظْهَرُوهُ وَمَا اسْتَطَاعُوا لَهُ نَقْبًا ﴿٩٧﴾

98. అతను (జు'ల్-ఖర్‌నైన్) అన్నాడు: "ఇది నా ప్రభువు యొక్క కారుణ్యం. కాని నా ప్రభువు వాగ్దానపు ఘడియ వచ్చినపుడు ఆయన దీనిని బూడిదగా మార్చివేస్తాడు. మరియు నా ప్రభువు వాగ్దానం నిజమైతీరుతుంది." (1/8)

قَالَ هَٰذَا رَحْمَةٌ مِّن رَّبِّي فَإِذَا جَاءَ وَعْدُ رَبِّي جَعَلَهُ دَكَّاءَ وَكَانَ وَعْدُ رَبِّي حَقًّا ﴿٩٨﴾

99. * మరియు ఆ (యా'జూజ్ మరియు మా'జూజ్‌లు బయటికి వచ్చిన) రోజు, మేము వారిని అలలవలే ఒకరిమీద ఒకరు పడటానికి వదిలివేస్తాము. మరియు బాకా ('సూర్) ఊదబడి నప్పుడు, వారందరినీ ఒకచోట సమావేశ పరుస్తాము.

وَتَرَكْنَا بَعْضَهُمْ يَوْمَئِذٍ يَمُوجُ فِي بَعْضٍ وَنُفِخَ فِي الصُّورِ فَجَمَعْنَاهُمْ جَمْعًا ﴿٩٩﴾

100. మరియు ఆ రోజున మేము సత్యతిరస్కారులకు నరకాన్ని స్పష్టంగా చూసేందుకు వారి ముందుకు తెస్తాము.

وَعَرَضْنَا جَهَنَّمَ يَوْمَئِذٍ لِّلْكَافِرِينَ عَرْضًا ﴿١٠٠﴾

101. అలాంటి వారికి, ఎవరి కన్నులైతే,

الَّذِينَ كَانَتْ أَعْيُنُهُمْ فِي غِطَاءٍ عَن ذِكْرِي

www.Quranpdf.blogspot.in

وَكَانُوا لَا يَسْتَطِيعُونَ سَمْعًا ﴿١٠١﴾

మా హితోపదేశం పట్ల కప్పబడిఉండెనో మరియు వారికి, ఎవరైతే (దానిని) ఏ మాత్రమూ వినటానికి కూడా ఇష్టపడలేదో!

أَفَحَسِبَ الَّذِينَ كَفَرُوا أَن يَتَّخِذُوا عِبَادِي مِن دُونِي أَوْلِيَاءَ ۚ إِنَّا أَعْتَدْنَا جَهَنَّمَ لِلْكَافِرِينَ نُزُلًا ﴿١٠٢﴾

102. ఏమీ? ఈ సత్యతిరస్కారులు నన్ను వదలి, నా దాసులను తమ స్నేహితులుగా (సంరక్షకులుగా) చేసుకోనగలరని భావించారా? నిశ్చయంగా, మేము సత్యతిరస్కారుల ఆతిథ్యం కొరకు నరకాన్ని సిద్ధపరచిఉంచాము.

قُلْ هَلْ نُنَبِّئُكُم بِالْأَخْسَرِينَ أَعْمَالًا ﴿١٠٣﴾

103. వారితో అను: "కర్మలను బట్టి అందరికంటే ఎక్కువ నష్టపడే వారు ఎవరో మీకు తెలుపాలా?

الَّذِينَ ضَلَّ سَعْيُهُمْ فِي الْحَيَاةِ الدُّنْيَا وَهُمْ يَحْسَبُونَ أَنَّهُمْ يُحْسِنُونَ صُنْعًا ﴿١٠٤﴾

104. "ఎవరైతే ఇహలోక జీవితంలో చేసే కర్మలన్నీ వ్యర్థమైనా, తాము చేసేవన్నీ సత్కార్యాలే అని భావిస్తారో!

أُولَٰئِكَ الَّذِينَ كَفَرُوا بِآيَاتِ رَبِّهِمْ وَلِقَائِهِ فَحَبِطَتْ أَعْمَالُهُمْ فَلَا نُقِيمُ لَهُمْ يَوْمَ الْقِيَامَةِ وَزْنًا ﴿١٠٥﴾

105. "వీరే తమ ప్రభువు సూచనలను మరియు ఆయనను కలుసుకోవలసి వున్నదనే విషయాన్ని తిరస్కరించిన వారు. కావున వారి కర్మలన్నీ వ్యర్థమయ్యాయి. కాబట్టి మేము పునరుత్థానదినమున వారి కర్మలకు ఎలాంటి విలువ (తూకము) నివ్వము.

ذَٰلِكَ جَزَاؤُهُمْ جَهَنَّمُ بِمَا كَفَرُوا وَاتَّخَذُوا آيَاتِي وَرُسُلِي هُزُوًا ﴿١٠٦﴾

106. "అదే వారి ప్రతిఫలం, నరకం! ఎందుకంటే వారు సత్యాన్ని తిరస్కరించారు మరియు నా సూచనలను మరియు నా సందేశహరులను పరిహసించారు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ كَانَتْ لَهُمْ جَنَّاتُ الْفِرْدَوْسِ نُزُلًا ﴿١٠٧﴾

107. "నిశ్చయంగా, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో! వారి ఆతిథ్యం కొరకు ఫిర్దౌస్ స్వర్గవనాలు ఉంటాయి.[1]

خَالِدِينَ فِيهَا لَا يَبْغُونَ عَنْهَا حِوَلًا ﴿١٠٨﴾

108. "వారందులో శాశ్వతంగా ఉంటారు,

1. జన్నతుల్-ఫిర్దౌస్: ఇది అన్నిటి కంటే ఉత్తమమైన స్వర్గం. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'మీరు ఎల్లప్పుడు జన్నతుల్-ఫిర్దౌస్ కొరకే ప్రార్థించండి.' ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

వారు అక్కడి నుండి వేరగుటకు ఇష్టపడరు.''

قُلْ لَّوْ كَانَ الْبَحْرُ مِدَادًا لِّكَلِمٰتِ رَبِّيْ لَنَفِدَ الْبَحْرُ
قَبْلَ اَنْ تَنْفَدَ كَلِمٰتُ رَبِّيْ وَلَوْ جِئْنَا بِمِثْلِهٖ مَدَدًا ﴿١٠٩﴾

109. వారితో అను: ''నా ప్రభువు మాటలను వ్రాయటానికి, సముద్రమంతా సిరాగా మారి పోయినా - నా ప్రభువు మాటలు పూర్తికాక ముందే - దానికి తోడుగా దానివంటి మరొక సముద్రాన్ని తెచ్చినా, అది కూడా తరిగి పోతుంది.''[1]

قُلْ اِنَّمَآ اَنَا بَشَرٌ مِّثْلُكُمْ يُوْحٰٓى اِلَيَّ اَنَّمَآ اِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ
فَمَنْ كَانَ يَرْجُوْا لِقَآءَ رَبِّهٖ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا وَّلَا يُشْرِكْ
بِعِبَادَةِ رَبِّهٖٓ اَحَدًا ﴿١١٠﴾

110. (ఓ ప్రవక్తా!) ఇంకా ఇలా అను: ''నిశ్చయంగా, నేను కూడా మీలాంటి ఒక మానవుడనే! నాపై దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడింది. నిశ్చయంగా, మీ ఆరాధ్య దేవుడు ఆ ఏకైక దైవం (అల్లాహ్) మాత్రమే! కావున తన ప్రభువును కలుసుకోవాలని ఆశించేవాడు సత్కార్యాలు చేయాలి. మరియు ఆరాధనలో తన ప్రభువుతో పాటు మరెవ్వరినీ భాగస్వాము (షరీక్)లుగా కల్పించుకోరాదు.''

---

1. చూడండి, 31:27.

www.Quranpdf.blogspot.in

19. సూరహ్ మర్యమ్

سُورَةُ مَرْيَمَ

జ'అఫర్ బిన్ అబీ-'తాలిబ్ (ర'ది.'అ.) 'హబషా (Abyssinia)కు వలస పోయినప్పుడు, 'హబషా రాజు నజాషీ (Negus) సభలో సూరహ్ మర్యం మొదటి భాగం చదివి వినిపిస్తారు. అప్పుడు వారందరి గడ్డాలు కన్నీరుతో నిండుతాయి. అప్పుడతడు అంటాడు: 'ఖుర్ఆన్ మరియు 'ఈసా ('అ.స.) తెచ్చిన గ్రంథం రెండూ ఒకే జ్యోతి యొక్క కిరణాలు.' (ఫ'త్హ్ అల్-ఖదీర్). దీని పేరు **16**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ హిజ్రత్‌కు దాదాపు 7-8 సంవత్సరాలకు ముందు మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో **98** ఆయతులు ఉన్నాయి. ఇందులో సయ్యిదా మర్యం ('అ.స.) ఆమె కుమారులు 'ఈసా ('అ.స.) ఆమె పోషకులు 'జకరియ్యా ('అ.స.) మరియు అతని కుమారులు య'హ్యా ('అ.స.)ల గాథలు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

كٓهٰيٰعٓصٓ ①

1. కాఫ్-హా-యా-ఐన్-సాద్.

ذِكْرُ رَحْمَتِ رَبِّكَ عَبْدَهٗ زَكَرِيَّا ②

2. ఇది నీ ప్రభువు తన దాసుడు 'జకరియ్యాపై చూపిన కారుణ్యప్రస్తావన.

اِذْ نَادٰى رَبَّهٗ نِدَآءً خَفِيًّا ③

3. అతను తన ప్రభువును రహస్యంగా (ఏకాంతంలో) మొరపెట్టుకుంటూ,

قَالَ رَبِّ اِنِّيْ وَهَنَ الْعَظْمُ مِنِّيْ وَاشْتَعَلَ الرَّاْسُ شَيْبًا وَّلَمْ اَكُنْۢ بِدُعَآئِكَ رَبِّ شَقِيًّا ④

4. ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నా ఎముకలు బలహీనమైపోయాయి మరియు నా తల (వెంట్రుకలు) ముసలితనంవల్ల తెల్లబడి మెరిసిపోతున్నాయి. మరియు ఓ నా ప్రభూ! నిన్ను వేడుకొని నేను ఎన్నడూ నిష్ఫలుడను కాలేదు!

وَاِنِّيْ خِفْتُ الْمَوَالِيَ مِنْ وَّرَآءِيْ وَكَانَتِ امْرَاَتِيْ عَاقِرًا فَهَبْ لِيْ مِنْ لَّدُنْكَ وَلِيًّا ⑤

5. "మరియు వాస్తవానికి నా తరువాత నా బంధువులు (ఏమిచేస్తారో అని) నేను భయపడుతున్నాను. నా భార్య గొడ్రాలు. కావున (నీ అనుగ్రహంతో) నాకు ఒక వారసుణ్ణి ప్రసాదించు.

يَّرِثُنِيْ وَيَرِثُ مِنْ اٰلِ يَعْقُوْبَ وَاجْعَلْهُ رَبِّ رَضِيًّا ⑥

6. "అతడు నాకు మరియు య'అఖూబ్ సంతతి వారికి వారసుడవుతాడు. మరియు ఓ నా ప్రభూ! అతనిని నీకు ప్రీతిపాత్రునిగా చేసుకో!"

www.Quranpdf.blogspot.in

يَٰزَكَرِيَّآ إِنَّا نُبَشِّرُكَ بِغُلَٰمٍ ٱسْمُهُۥ يَحْيَىٰ لَمْ نَجْعَل لَّهُۥ مِن
قَبْلُ سَمِيًّا ⑦

7. (అతనికి ఇలా జవాబివ్వబడింది): "ఓ 'జకరియ్యా! నిశ్చయంగా, మేము నీకు య'హ్యా అనే పేరుగల ఒక కుమారుని శుభవార్తను ఇస్తున్నాము.[1] ఇంతకు పూర్వం మేము ఈ పేరు ఎవ్వరికీ ఇవ్వలేదు."

قَالَ رَبِّ أَنَّىٰ يَكُونُ لِى غُلَٰمٌ وَكَانَتِ ٱمْرَأَتِى عَاقِرًا
وَقَدْ بَلَغْتُ مِنَ ٱلْكِبَرِ عِتِيًّا ⑧

8. ('జకరియ్యా) అన్నాడు: "ఓ నా ప్రభూ! నాకు కుమారుడు ఎలా కలుగుతాడు? నా భార్యనేమో గొడ్రాలు,[2] మరియు నే నేమో వృద్ధాప్యంతో క్షీణించి (దుర్బలుడనై) పోయాను?"

قَالَ كَذَٰلِكَ قَالَ رَبُّكَ هُوَ عَلَىَّ هَيِّنٌ وَقَدْ
خَلَقْتُكَ مِن قَبْلُ وَلَمْ تَكُ شَيْـًٔا ⑨

9. ఇలా జవాబిచ్చాడు: "అలాగే అవుతుంది నీ ప్రభువు ఇలా అంటున్నాడు: 'ఇది నాకు సులభం మరియు వాస్తవానికి ఇంతకు ముందు నీవు ఏమీ లేనప్పుడు, నేను నిన్ను సృష్టించాను కదా!' "

قَالَ رَبِّ ٱجْعَل لِّىٓ ءَايَةً قَالَ ءَايَتُكَ أَلَّا تُكَلِّمَ
ٱلنَّاسَ ثَلَٰثَ لَيَالٍ سَوِيًّا ⑩

10. ('జకరియ్యా) అన్నాడు: "ఓ నా ప్రభూ! నాకొక గుర్తును నియమించు." ఇలా జవాబు ఇవ్వబడింది: "నీ గుర్తు ఏమిటంటే! నీవు స్వస్థతతో ఉండికూడా వరుసగా మూడు రాత్రులు (దినములు) ప్రజలతో మాట్లాడలేవు."[3]

فَخَرَجَ عَلَىٰ قَوْمِهِۦ مِنَ ٱلْمِحْرَابِ فَأَوْحَىٰٓ إِلَيْهِمْ
أَن سَبِّحُوا۟ بُكْرَةً وَعَشِيًّا ⑪

11. ఆ పిదప అతను ('జకరియ్యా) తన ప్రార్థనాలయం నుండి బయటికి వచ్చి తన జాతి వారికి, సైగలతో ఉదయమూ మరియు సాయంత్రమూ, ఆయన (ప్రభువు) పవిత్రతను కొనియాడండని సూచించాడు.

يَٰيَحْيَىٰ خُذِ ٱلْكِتَٰبَ بِقُوَّةٍ وَءَاتَيْنَٰهُ ٱلْحُكْمَ صَبِيًّا ⑫

12. (అతని కుమారునితో ఇలా అనబడింది): "ఓ య'హ్యా! ఈ దివ్యగ్రంథాన్ని గట్టిగా పట్టుకో."

---

1. చూడండి, 3:39.

2. 'జకరియ్యా ('అ.స.) భార్య, మర్యమ్ ('అ.స.) తల్లి యొక్క సోదరీమణి అని కొందరంటారు. చూడండి, 3:37 వ్యాఖ్యానం 3. మరికొందరు ఆమె మర్యమ్ ('అ.స.) తండ్రి 'ఇమ్రాన్ కూతురని అంటారు. అంటే య'హ్యా ('అ.స.) మరియు 'ఈసా ('అ.స.) అక్కాచెల్లెళ్ళ కుమారులు, అంటే కజిన్‌లు. ('స'హీ'హ్ అ'హాదీస్‌ల ఆధారంగా, ఫ'త్హ్ అల్-ఖదీర్).

3. చూడండి, 3:41.

www.Quranpdf.blogspot.in

మరియు మేము అతనికి బాల్యంలోనే వివేకాన్ని[1] ప్రసాదించాము.

وَحَنَانًا مِّن لَّدُنَّا وَزَكَوٰةً ۖ وَكَانَ تَقِيًّا ﴿١٣﴾

13. మరియు మా తరఫునుండి కనికరాన్ని, పరిశుద్ధతను ఒసంగాము మరియు అతను దైవభీతి గలవాడు.

وَبَرًّا بِوَالِدَيْهِ وَلَمْ يَكُن جَبَّارًا عَصِيًّا ﴿١٤﴾

14. మరియు తన తల్లిదండ్రుల పట్ల కర్తవ్య పాలకుడు. మరియు అతను హింసాపరుడు గానీ మరియు అవిధేయుడు గానీ కాడు.

وَسَلَٰمٌ عَلَيْهِ يَوْمَ وُلِدَ وَيَوْمَ يَمُوتُ وَيَوْمَ
يُبْعَثُ حَيًّا ﴿١٥﴾

15. మరియు అతను పుట్టినరోజూ మరియు అతను మరణించేరోజూ మరియు అతను బ్రతికించి మరల లేపబడేరోజూ అతనికి శాంతి కలుగు గాక![2]

وَاذْكُرْ فِي الْكِتَٰبِ مَرْيَمَ إِذِ انتَبَذَتْ مِنْ أَهْلِهَا
مَكَانًا شَرْقِيًّا ﴿١٦﴾

16. మరియు ఈ గ్రంథం (ఖుర్ఆన్)లో ఉన్న మర్యమ్ (గాథను) ప్రస్తావించు. ఆమె తన కుటుంబంవారిని విడిచి తూర్పుదిశలో ఒక స్థలానికి వెళ్ళిపోయింది.

فَاتَّخَذَتْ مِن دُونِهِمْ حِجَابًا فَأَرْسَلْنَا إِلَيْهَا
رُوحَنَا فَتَمَثَّلَ لَهَا بَشَرًا سَوِيًّا ﴿١٧﴾

17. అక్కడ ఆమె వారి నుండి ఏకాంతంలో ఒక అడ్డుతెర కట్టుకొని ఉండసాగింది. అప్పుడు మేము ఆమె వద్దకు మా దూత (జిబ్రీల్)ను పంపాము.[3] అతను ఆమె ముందు సంపూర్ణ మానవ ఆకారం (రూపం)లో ప్రత్యక్ష మయ్యాడు.

---

1. అల్-'హుక్మ్: అంటే జ్ఞానం, తెలివి, నిర్ణయసామర్థ్యం, గ్రంథాన్ని అర్థంచేసుకునే శక్తి, మొదలైనవన్నీ అని ఇమామ్ షౌకాని అభిప్రాయం.

2. ఎందుకంటే ఈ మూడుదినాలు మానవుని కొరకు ఎంతో కష్టదాయకమైనవి మరియు భయంకరమైనవి.

3. రూ'హున్: దివ్యజ్ఞానం (వ'హీ)గా లేక దానిని తెచ్చే దేవదూత జిబ్రీల్ ('అ.స.)గా ఉపయోగించబడింది. ఇక్కడ దేవదూత జిబ్రీల్ ('అ.స.)గా ఉపయోగించబడింది.
రూ'హుల్ ఖుదు్స్: అని, 2:87, 253, 5:110 మరియు 16:102లలో జిబ్రీల్ ('అ.స.) కొరకు నాలుగు చోట్లలో వాడబడింది.
రూ'హుల్ అమీన్: అని 26:193లో జిబ్రీల్ ('అ.స.) కొరకు వాడబడింది.
అర్-రూ'హు: అని ఇక్కడ, 78:38 మరియు 97:4లలో జిబ్రీల్ ('అ.స.) కొరకు మూడు చోట్లలో వాడబడింది, అవతరణలో మొదటిసారిగా 97:4లో వచ్చింది.
అర్-రూ'హు: అంటే దివ్యజ్ఞానం అని, 16:2, 40:15 మరియు 42:52లలో మూడు చోట్లలో వాడబడింది.

www.Quranpdf.blogspot.in

قَالَتۡ إِنِّيٓ أَعُوذُ بِٱلرَّحۡمَٰنِ مِنكَ إِن كُنتَ تَقِيّٗا ١٨

18. (మర్యమ్) ఇలా అన్నది: "ఒకవేళ నీవు దైవభీతి గలవాడవే అయితే! నిశ్చయంగా నేను నీ నుండి (రక్షింపబడటానికి) అనంత కరుణామయుని శరణు వేడుకుంటున్నాను."

قَالَ إِنَّمَآ أَنَا۠ رَسُولُ رَبِّكِ لِأَهَبَ لَكِ غُلَٰمٗا زَكِيّٗا ١٩

19. (దేవదూత ఇలా) జవాబిచ్చాడు: "నిశ్చయంగా నేను నీ ప్రభువు యొక్క సందేశహరుడను! నీకు ఒక నీతిమంతుడైన కుమారుని (సందేశాన్ని) ఇవ్వటానికి పంపబడ్డాను."

قَالَتۡ أَنَّىٰ يَكُونُ لِي غُلَٰمٞ وَلَمۡ يَمۡسَسۡنِي بَشَرٞ وَلَمۡ أَكُ بَغِيّٗا ٢٠

20. ఆమె ఇలా ప్రశ్నించింది: "నాకు కుమారుడు ఎలా కలుగుతాడు? నన్ను ఏ మానవుడునూ ముట్టుకోలేదే! మరియు నేను చెడు నడవడిక గలదానిని కూడా కాను!"

قَالَ كَذَٰلِكِ قَالَ رَبُّكِ هُوَ عَلَيَّ هَيِّنٞۖ وَلِنَجۡعَلَهُۥٓ ءَايَةٗ لِّلنَّاسِ وَرَحۡمَةٗ مِّنَّاۚ وَكَانَ أَمۡرٗا مَّقۡضِيّٗا ٢١

21. అతను అన్నాడు: "అలాగే అవుతుంది! నీ ప్రభువు అంటున్నాడు: 'అది నాకు సులభం! మేము అతనిని, మా నుండి ప్రజలకు ఒక సూచనగా మరియు కారుణ్యంగా పంపుతున్నాము.' మరియు (నీ ప్రభువు) ఆజ్ఞ నెరవేరి తీరుతుంది." (1/4)

۞فَحَمَلَتۡهُ فَٱنتَبَذَتۡ بِهِۦ مَكَانٗا قَصِيّٗا ٢٢

22. * తరువాత మర్యమ్ ఆ బాలుణ్ణి గర్భంలో భరించి, అతనితో ఒక దూరమైన స్థలానికి వెళ్ళిపోయింది.

فَأَجَآءَهَا ٱلۡمَخَاضُ إِلَىٰ جِذۡعِ ٱلنَّخۡلَةِ قَالَتۡ يَٰلَيۡتَنِي مِتُّ قَبۡلَ هَٰذَا وَكُنتُ نَسۡيٗا مَّنسِيّٗا ٢٣

23. తరువాత ప్రసవ వేదనతో ఆమె ఒక ఖర్జూరపుచెట్టు మొదలు దగ్గరికి చేరుకొని ఇలా వాపోయింది: "అయ్యో! నా దౌర్భాగ్యం, దీనికి ముందే నేను చనిపోయివుంటే! మరియు నామరూపాలు లేకుండా నశించిపోతే ఎంత బాగుండేది!"

فَنَادَىٰهَا مِن تَحۡتِهَآ أَلَّا تَحۡزَنِي قَدۡ جَعَلَ رَبُّكِ تَحۡتَكِ سَرِيّٗا ٢٤

24. అప్పుడు క్రింది నుండి ఒక ధ్వని వినిపించింది: "నీవు దుఃఖించకు! వాస్తవంగా, నీ ప్రభువు, నీ క్రింద (దగ్గరగా) ఒక సెలయేరు సృష్టించాడు;

www.Quranpdf.blogspot.in

وَهُزِّيْٓ اِلَيْكِ بِجِذْعِ النَّخْلَةِ تُسٰقِطْ عَلَيْكِ رُطَبًا جَنِيًّا ﴿٢٥﴾

25. "మరియు నీవు ఈ చెట్టు మొదలు పట్టి ఊపితే నీపై తాజా ఖర్జూరపండ్లు రాలుతాయి.

فَكُلِيْ وَاشْرَبِيْ وَقَرِّيْ عَيْنًا ۚ فَاِمَّا تَرَيِنَّ مِنَ الْبَشَرِ اَحَدًا ۙ فَقُوْلِيْٓ اِنِّيْ نَذَرْتُ لِلرَّحْمٰنِ صَوْمًا فَلَنْ اُكَلِّمَ الْيَوْمَ اِنْسِيًّا ﴿٢٦﴾

26. "కావున నీవు తిను త్రాగు, నీ కళ్ళను చల్లబరచుకో! ఇక ఏ మానవుణ్ణి చూసినా అతనితో (సైగలతో): 'నేను నా కరుణామయుని కొరకు ఉపవాసం ఉన్నాను, కావున ఈ రోజు నేను ఏ మానవునితో మాట్లాడను.' అని చెప్పు."

فَاَتَتْ بِهٖ قَوْمَهَا تَحْمِلُهٗ ۗ قَالُوْا يٰمَرْيَمُ لَقَدْ جِئْتِ شَيْـًٔا فَرِيًّا ﴿٢٧﴾

27. తరువాత ఆమె ఆ బాలుణ్ణి తీసుకొని తన జాతివారి వద్దకు రాగా! వారన్నారు: "ఓ మర్యమ్! వాస్తవానికి నీవు ఊహించరాని (నింద్యమైన) పని చేశావు!

يٰٓاُخْتَ هٰرُوْنَ مَا كَانَ اَبُوْكِ امْرَاَ سَوْءٍ وَّمَا كَانَتْ اُمُّكِ بَغِيًّا ﴿٢٨﴾

28. "ఓ హారూన్ సోదరీ! [1] నీ తండ్రీ చెడ్డవాడు కాదు మరియు నీ తల్లి కూడా చెడునడత గలది కాదే!"

فَاَشَارَتْ اِلَيْهِ ۗ قَالُوْا كَيْفَ نُكَلِّمُ مَنْ كَانَ فِي الْمَهْدِ صَبِيًّا ﴿٢٩﴾

29. అప్పుడామె అతని (ఆ బాలుని) వైపు సైగచేసింది. వారన్నారు: "తొట్టెలో వున్న ఈ బాలునితో మేమెలా మాట్లాడగలము?"

قَالَ اِنِّيْ عَبْدُ اللّٰهِ ۗ اٰتٰىنِيَ الْكِتٰبَ وَجَعَلَنِيْ نَبِيًّا ﴿٣٠﴾

30. (ఆ బాలుడు) అన్నాడు: "నిశ్చయంగా, నేను అల్లాహ్ దాసుణ్ణి. ఆయన నాకు దివ్య గ్రంథాన్నిచ్చి, నన్ను ప్రవక్తగా నియమించాడు.

وَّجَعَلَنِيْ مُبٰرَكًا اَيْنَ مَا كُنْتُ ۪ وَاَوْصٰنِيْ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ مَا دُمْتُ حَيًّا ﴿٣١﴾

31. "మరియు నేనెక్కడ ఉన్నా సరే ఆయన నన్ను శుభవంతునిగా చేశాడు, నేను బ్రతికివున్నంత కాలం నమా'జ్ చేయమని మరియు విధిదానం ('జకాత్) ఇవ్వమని నన్ను ఆదేశించాడు.

وَّبَرًّاۢ بِوَالِدَتِيْ ۫ وَلَمْ يَجْعَلْنِيْ جَبَّارًا شَقِيًّا ﴿٣٢﴾

32. "మరియు నన్ను నా తల్లి యెడల కర్తవ్యపాలకునిగా చేశాడు. నన్ను దౌర్జన్యపరునిగా,

---

1. హారూన్ సోదరీ! అంటే ఆమెకు హారూన్ అనే సవతి (అర్థ) సోదరుడు ఉండవచ్చు, లేదా మూసా ('అ.స.) సోదరుడు హారూన్‌తో సంబంధం ఉన్నందున అలా పిలువబడి ఉండవచ్చు! తమ వంశంలోని పెద్దవాని పేరుతో పిలువబడటం ఆచారమే. (ఇబ్నె-కసీ'ర్ మరియు ఐసర్ అత్-తఫాసీర్). చూడండి, 3:37 వ్యాఖ్యానం 3.

www.Quranpdf.blogspot.in

దౌర్భాగ్యునిగా చేయలేదు.

وَالسَّلٰمُ عَلَیَّ یَوۡمَ وُلِدۡتُّ وَیَوۡمَ اَمُوۡتُ وَیَوۡمَ اُبۡعَثُ حَیًّا ۝٣٣

33. "మరియు నేను పుట్టిన రోజూ మరియు నేను మరణించేరోజూ మరియు నేను సజీవుడనై మరల లేచేరోజూ, నాకు శాంతి కలుగు గాక!"

ذٰلِكَ عِیۡسَی ابۡنُ مَرۡیَمَ ۚ قَوۡلَ الۡحَقِّ الَّذِیۡ فِیۡهِ یَمۡتَرُوۡنَ ۝٣٤

34. ఇతనే మర్యమ్ కుమారుడు ఈసా! ఇదే సత్యమైన మాట, దీనిని గురించే వారు వాదులాడుతున్నారు (సందేహంలో పడి ఉన్నారు).

مَا كَانَ لِلّٰهِ اَنۡ یَّتَّخِذَ مِنۡ وَّلَدٍ ۙ سُبۡحٰنَهٗ ؕ اِذَا قَضٰۤی اَمۡرًا فَاِنَّمَا یَقُوۡلُ لَهٗ كُنۡ فَیَكُوۡنُ ۝٣٥

35. ఎవరినైనా కుమారునిగా చేసుకోవటం అల్లాహ్‌కు తగినపని కాదు. ఆయన సర్వలోపాలకు అతీతుడు, ఆయన ఏదైనా చేయదలుచుకుంటే, దానిని కేవలం: "అయిపో!" అని అంటాడు, అంతే అది అయిపోతుంది.[1]

وَاِنَّ اللّٰهَ رَبِّیۡ وَرَبُّكُمۡ فَاعۡبُدُوۡهُ ؕ هٰذَا صِرَاطٌ مُّسۡتَقِیۡمٌ ۝٣٦

36. ('ఈసా అన్నాడు): "నిశ్చయంగా అల్లాహ్‌యే నా ప్రభువు మరియు మీ ప్రభువు, కావున మీరు ఆయననే ఆరాధించండి. ఇదే ఋజుమార్గము."

فَاخۡتَلَفَ الۡاَحۡزَابُ مِنۡۢ بَیۡنِهِمۡ ۚ فَوَیۡلٌ لِّلَّذِیۡنَ كَفَرُوۡا مِنۡ مَّشۡهَدِ یَوۡمٍ عَظِیۡمٍ ۝٣٧

37. తరువాత విభిన్న (క్రైస్తవ) వర్గాల వారు ('ఈసాను గురించి) పరస్పర అభిప్రాయ బేధాలు నెలకొల్పుకున్నారు. కావున ఈ సత్యతిరస్కారులకు ఆ మహాదినపు దర్శనం వినాశాత్మకంగా ఉంటుంది.[2]

---

1. అల్లాహుతా'ఆలా ప్రతిదీ చేయగల సమర్థుడు. తాను చేయదలచుకున్న దానిని: 'అయిపో!' అని అనగానే, అది అయిపోతుంది. అలాంటప్పుడు ఆయన (సు.తా.)కు సంతానపు ఆవశ్యకత ఎలా ఉంటుంది. అల్లాహుతా'ఆలాకు సంతానముందని భావించేవారు ఆయన (సు.తా.) శక్తి సామర్థ్యాలను విశ్వసించనట్లే! అది సత్యతిరస్కారం.

2. యూదులు 'ఈసా ('అ.స.)ను మాంత్రికుడు, యూసుఫ్ నజ్జార్ కుమారుడు అన్నారు. ప్రొటెస్టెంట్ క్రైస్తవులు అతనిని అల్లాహ్ (సు.తా.) కుమారుడు అన్నారు. కేథోలిక్ తెగవారు అతను ముగ్గురు దైవాలలో, అంటే అల్లాహ్ (సు.తా.), జిబ్రీల్ ('అ.స.) మరియు 'ఈసా ('అ.స.) ముగ్గురిలో మూడవవారు అన్నారు. ఆర్థోడాక్స్ తెగవారు అతనిని స్వయం దేవుడు (God అల్లాహ్) అన్నారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్ మరియు అయ్‌సర్ అత్-తఫాసీర్).

www.Quranpdf.blogspot.in

أَسْمِعْ بِهِمْ وَأَبْصِرْ يَوْمَ يَأْتُونَنَا لَٰكِنِ
الظَّٰلِمُونَ الْيَوْمَ فِي ضَلَٰلٍ مُّبِينٍ ﴿٣٨﴾

38. వారు మాముందు హాజరయ్యే రోజున వారి చెవులు బాగానే వింటాయి మరియు వారి కండ్లు కూడా బాగానే చూస్తాయి. కాని ఈ నాడు ఈ దుర్మార్గులు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నారు.[1]

وَأَنذِرْهُمْ يَوْمَ الْحَسْرَةِ إِذْ قُضِيَ الْأَمْرُ وَهُمْ فِي
غَفْلَةٍ وَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٣٩﴾

39. మరియు వారిని (రాబోయే) ఆ పశ్చాత్తాపపడవలసిన దినాన్ని[2] గురించి హెచ్చరించు. అప్పుడు పరిణామం నిర్ణయించబడి ఉంటుంది.[3] (ఇప్పుడైతే) వారు ఏమరుపాటులో పడి ఉన్నారు, కావున వారు విశ్వసించడం లేదు.

إِنَّا نَحْنُ نَرِثُ الْأَرْضَ وَمَنْ عَلَيْهَا وَإِلَيْنَا
يُرْجَعُونَ ﴿٤٠﴾

40. నిశ్చయంగా! భూమికి మరియు దానిపై వున్న వారికి వారసులం మేమే! వారందరూ మా వైపునకే మరలింపబడతారు.

وَاذْكُرْ فِي الْكِتَٰبِ إِبْرَٰهِيمَ ۚ إِنَّهُۥ كَانَ صِدِّيقًا
نَّبِيًّا ﴿٤١﴾

41. మరియు ఈ గ్రంథం (ఖుర్ఆన్)లో వున్న ఇబ్రాహీమ్ గాథను ప్రస్తావించు. నిశ్చయంగా అతను సత్యవంతుడైన దైవప్రవక్త.

إِذْ قَالَ لِأَبِيهِ يَٰٓأَبَتِ لِمَ تَعْبُدُ مَا لَا يَسْمَعُ
وَلَا يُبْصِرُ وَلَا يُغْنِي عَنكَ شَيْـًٔا ﴿٤٢﴾

42. అతను తన తండ్రితో ఇలా అన్నప్పుడు: "ఓ నాన్నా! వినలేని మరియు చూడలేని మరియు నీకు ఏ విధంగానూ సహాయపడలేని వాటిని, నీ వెందుకు ఆరాధిస్తున్నావు?

يَٰٓأَبَتِ إِنِّي قَدْ جَآءَنِي مِنَ الْعِلْمِ مَا لَمْ يَأْتِكَ
فَاتَّبِعْنِيٓ أَهْدِكَ صِرَٰطًا سَوِيًّا ﴿٤٣﴾

43. "ఓ నాన్నా! వాస్తవానికి, నా వద్దకు వచ్చిన జ్ఞానం నీ వద్దకు రాలేదు, కావున నీవు నన్ను

---

1. కాని వారి వినడం మరియు చూడడం పునరుత్థాన దినమున వారికి ఏమీ పనికి రావు.

2. యౌమల్-'హస్‌రతి: పశ్చాత్తాపపడే దినం అంటే పునరుత్థానదినము.

3. పునరుత్థానదినమున స్వర్గానికి అర్హులైనవారిని స్వర్గానికి మరియు నరకానికి అర్హులైన వారిని నరకానికి పంపిన తరువాత మరణం ఒక గొర్రె ఆకారంలో తేబడుతుంది. దానిని స్వర్గనరకాల మధ్య నిలబెట్టబడి, స్వర్గ-నరక వాసులతో: 'దీనిని ఎరుగుదురా?' అని ప్రశ్నించగా వారు: 'అవును, ఇది మరణం.' అని అంటారు. వారి సమక్షంలో అది వధింపబడుతుంది. అప్పుడు స్వర్గవాసులతో ఇలా అనబడుతుంది: 'స్వర్గవాసులారా! మీ కొరకు స్వర్గజీవితం కలకాలం ఉంటుంది.' మరియు నరకవాసులతో అనబడుతుంది: 'మీకు ఈ నరకశిక్ష ఎల్లప్పుడూ ఉంటుంది.' మరియు మీ కెవ్వరికీ ఇక చావురాదు. ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

అనుసరిస్తే, నేను నీకు సరైనమార్గం చూపుతాను.

44. "ఓ నాన్నా! నీవు షైతాన్‌ను ఆరాధించకు, నిశ్చయంగా షైతాన్ అనంత కరుణామయుణ్ణి ఉల్లంఘించాడు.

يَٰٓأَبَتِ لَا تَعۡبُدِ ٱلشَّيۡطَٰنَۖ إِنَّ ٱلشَّيۡطَٰنَ كَانَ لِلرَّحۡمَٰنِ
عَصِيّٗا ﴿٤٤﴾

45. "ఓ నాన్నా! నిశ్చయంగా, నీవు అనంత కరుణామయుని శిక్షకు గురిఅయ్యి, షైతాను యొక్క సహచరుడవు (వలి) అయిపోతా వేమోనని నేను భయపడుతున్నాను!"

يَٰٓأَبَتِ إِنِّيٓ أَخَافُ أَن يَمَسَّكَ عَذَابٞ مِّنَ ٱلرَّحۡمَٰنِ
فَتَكُونَ لِلشَّيۡطَٰنِ وَلِيّٗا ﴿٤٥﴾

46. (అతని తండ్రి) అన్నాడు: "ఓ ఇబ్రాహీమ్! ఏమీ? నీవు నా దేవుళ్ళకు విముఖత చూపుతున్నావా? ఒకవేళ నీవిది మానుకోకపోతే నేను నిన్ను రాళ్ళురువ్వి చంపివేస్తాను. కావున నీవు నానుండి చాలా దూరమైపో!"

قَالَ أَرَاغِبٌ أَنتَ عَنۡ ءَالِهَتِي يَٰٓإِبۡرَٰهِيمُۖ لَئِن لَّمۡ تَنتَهِ
لَأَرۡجُمَنَّكَۖ وَٱهۡجُرۡنِي مَلِيّٗا ﴿٤٦﴾

47. (ఇబ్రాహీమ్) అన్నాడు: "నీకు సలాం![1] నీ కొరకు నా ప్రభువు క్షమాపణను వేడుకుంటాను.[2] నిశ్చయంగా, ఆయన నా యెడల ఎంతో దయాళువు.

قَالَ سَلَٰمٌ عَلَيۡكَۖ سَأَسۡتَغۡفِرُ لَكَ رَبِّيٓۖ
إِنَّهُۥ كَانَ بِي حَفِيّٗا ﴿٤٧﴾

48. "మరియు నేను మిమ్మల్ని - మరియు అల్లాహ్‌కు బదులుగా మీరు ప్రార్థిస్తున్న వాటిని - అందరినీ వదలిపోతున్నాను. మరియు నేను నా ప్రభువును ప్రార్థిస్తాను. నేను నా ప్రభువును ప్రార్థించి విఫలుడనుకానని, నమ్ముతున్నాను!"

وَأَعۡتَزِلُكُمۡ وَمَا تَدۡعُونَ مِن دُونِ ٱللَّهِ وَأَدۡعُواْ
رَبِّي عَسَىٰٓ أَلَّآ أَكُونَ بِدُعَآءِ رَبِّي شَقِيّٗا ﴿٤٨﴾

49. అతను (ఇబ్రాహీమ్) వారిని - మరియు అల్లాహ్‌ను వదలి వారు ఆరాధించే వాటిని - వదలిపోయిన తరువాత మేము అతనికి ఇస్‌హాఖ్

فَلَمَّا ٱعۡتَزَلَهُمۡ وَمَا يَعۡبُدُونَ مِن دُونِ ٱللَّهِ
وَهَبۡنَا لَهُۥٓ إِسۡحَٰقَ وَيَعۡقُوبَۖ وَكُلّٗا جَعَلۡنَا نَبِيّٗا ﴿٤٩﴾

---

1. ఈ సలాం ఇక నా సంభాషణ ముగిస్తాను, అనే భావంలో ఉంది. ఎందుకంటే దీని ముందు 'అల్' లేదు. ఇంకా ఇటువంటి సందర్భానికి చూడండి, 25:63.

2. ఈ దు'ఆ - ముష్రిక్‌ల కొరకు క్షమాపణ వేడుకోరాదని తెలియక - అల్లాహ్ (సు.తా.)ను, తన తండ్రిని క్షమించమని వేడుకున్నది. కాని ముష్రిక్ కొరకు క్షమాపణ వేడుకోరాదని, తెలిసిన తరువాత, అతని తండ్రి అల్లాహ్ (సు.తా.)కు విరోధుడని స్పష్టమైనప్పుడు, అతను ('అ.స.) తన తండ్రి నుండి దూరమయ్యాడు. అంటే అతని క్షమాపణ కొరకు ప్రార్థించడం మానుకున్నాడు. చూడండి, 9:114.

www.Quranpdf.blogspot.in

మరియు య'అఖూబ్‌లను ప్రసాదించాము. మరియు ప్రతి ఒక్కరినీ ప్రవక్తలుగా చేశాము.

50. మరియు వారికి మా కారుణ్యాన్ని ప్రసాదించాము. వారికి నిజమైన, ఉన్నతమైన కీర్తిప్రతిష్ఠలను కలుగజేశాము.

وَوَهَبْنَا لَهُم مِّن رَّحْمَتِنَا وَجَعَلْنَا لَهُمْ لِسَانَ صِدْقٍ عَلِيًّا ﴿٥٠﴾

51. మరియు ఈ గ్రంథం (ఖుర్ఆన్)లో వచ్చిన మూసా గాథను ప్రస్తావించు. నిశ్చయంగా, అతను (అల్లాహ్) ఎన్నుకున్న ఒక సందేశహరుడు మరియు ఒక ప్రవక్త.[1]

وَاذْكُرْ فِي الْكِتَٰبِ مُوسَىٰٓ إِنَّهُۥ كَانَ مُخْلَصًا وَكَانَ رَسُولًا نَّبِيًّا ﴿٥١﴾

52. మరియు మేము 'తూర్ కొండ కుడివైపు నుండి అతనిని (మూసాను) పిలిచి,[2] అతనితో ఏకాంతంలో మాట్లాడటానికి మమ్మల్ని సమీపింపజేశాము.

وَنَٰدَيْنَٰهُ مِن جَانِبِ الطُّورِ الْأَيْمَنِ وَقَرَّبْنَٰهُ نَجِيًّا ﴿٥٢﴾

53. మరియు మా కారుణ్యంతో, అతనికి తోడుగా అతని సోదరుడైన, హారూన్‌ను కూడా ప్రవక్తగా నియమించాము.

وَوَهَبْنَا لَهُۥ مِن رَّحْمَتِنَآ أَخَاهُ هَٰرُونَ نَبِيًّا ﴿٥٣﴾

54. మరియు ఈ గ్రంథం (ఖుర్ఆన్)లో వచ్చిన ఇస్మా'యీల్ గాథను ప్రస్తావించు. నిశ్చయంగా, అతను వాగ్దానాలను సత్యం చేసే (నెరవేర్చే) వాడు మరియు ఒక సందేశహరుడు మరియు ఒక ప్రవక్త.

وَاذْكُرْ فِي الْكِتَٰبِ إِسْمَٰعِيلَ إِنَّهُۥ كَانَ صَادِقَ الْوَعْدِ وَكَانَ رَسُولًا نَّبِيًّا ﴿٥٤﴾

55. మరియు అతను తన కుటుంబం వారిని నమా'జ్ మరియు విధిదానం ('జకాత్)లను పాటించమని ఆజ్ఞాపించేవాడు. మరియు తన ప్రభువుకు ప్రీతిపాత్రుడుగా ఉండేవాడు.

وَكَانَ يَأْمُرُ أَهْلَهُۥ بِالصَّلَوٰةِ وَالزَّكَوٰةِ وَكَانَ عِندَ رَبِّهِۦ مَرْضِيًّا ﴿٥٥﴾

---

1. చూడండి, 22:52. రసూలున్: సందేశహరుడు - అంటే అల్లాహ్ (సు.తా.) తన సందేశం అవతరింపజేయటానికి ఎన్నుకున్న ప్రవక్త. సందేశహరునిపై దివ్యగ్రంథం అవతరింపజేయ బడుతుంది, ఉదా. మూసా ('అ.స.). నబియ్యున్: ప్రవక్త - అంటే దివ్యగ్రంథ మివ్వబడక అతనికంటే ముందు వచ్చిఉన్న దివ్యగ్రంథపు సందేశాన్నే ప్రజలకు బోధించేవాడు. ఉదా. హారూన్ ('అ.స.) చూడండి, 19:53. సందేశహరులందరూ ప్రవక్తలే కాని ప్రవక్తలందరూ సందేశహరులు కారు.

2. వివరాల కొరకు చూడండి, 20:9 మరియు దాని తరువాత ఉన్న ఆయతులు.

www.Quranpdf.blogspot.in

وَاذْكُرْ فِى الْكِتٰبِ اِدْرِيْسَ ؗ اِنَّهٗ كَانَ صِدِّيْقًا نَّبِيًّا ﴿٥٦﴾

56. మరియు ఈ గ్రంథం (ఖుర్ఆన్)లో వచ్చిన ఇద్రీస్ గాథను ప్రస్తావించు. నిశ్చయంగా, అతను సత్యవంతుడైన ప్రవక్త.

وَّرَفَعْنٰهُ مَكَانًا عَلِيًّا ﴿٥٧﴾

57. మరియు మేము అతనిని ఉన్నత స్థానానికి ఎత్తాము.[1]

اُولٰٓئِكَ الَّذِيْنَ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ مِنْ ذُرِّيَّةِ اٰدَمَ ۗ وَمِمَّنْ حَمَلْنَا مَعَ نُوْحٍ ۘ وَّمِنْ ذُرِّيَّةِ اِبْرٰهِيْمَ وَاِسْرَآءِيْلَ ۘ وَمِمَّنْ هَدَيْنَا وَاجْتَبَيْنَا ؕ اِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُ الرَّحْمٰنِ خَرُّوْا سُجَّدًا وَّبُكِيًّا ﴿٥٨﴾

58. వారందరూ, అల్లాహ్ అనుగ్రహించిన ఆదమ్ సంతతి వారిలోని దైవప్రవక్తలలో కొందరు. మరియు వారిలో కొందరు మేము నూ'హ్ ఓడలో ఎక్కింపజేసిన వారు, మరికొందరు ఇబ్రాహీమ్ మరియు ఇస్రాయీ'ల్ (య'అఖూబ్) సంతానానికి చెందిన వారున్నారు. మరియు వారిలో మేము ఎన్నుకొని సన్మార్గం చూపిన వారున్నారు. ఒకవేళ వారికి కరుణామయుని సూచన (ఆయాత్)లు చదివి వినిపించినప్పుడు, వారు విలపిస్తూ సాష్టాంగం (సజ్దా)లో పడి పోయేవారు. ۩ (3/8)

فَخَلَفَ مِنْۢ بَعْدِهِمْ خَلْفٌ اَضَاعُوا الصَّلٰوةَ وَاتَّبَعُوا الشَّهَوٰتِ فَسَوْفَ يَلْقَوْنَ غَيًّا ﴿٥٩﴾

59. * కాని వారి తరువాత వచ్చిన, వారి సంతతి వారు కొందరు, నమా'జ్‌లను విడిచి పెట్టి, తమ (దుష్ట) మనోవాంఛలను అనుసరించారు. కావున త్వరలోనే వారు అధోగతికి (నరకంలోకి) చేరగలరు.

اِلَّا مَنْ تَابَ وَاٰمَنَ وَعَمِلَ صَالِحًا فَاُولٰٓئِكَ يَدْخُلُوْنَ الْجَنَّةَ وَلَا يُظْلَمُوْنَ شَيْـًٔا ﴿٦٠﴾

60. కాని ఎవరైతే, పశ్చాత్తాపపడి మరియు విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, అలాంటి వారు స్వర్గంలో ప్రవేశిస్తారు మరియు వారి కెలాంటి అన్యాయం జరుగదు.

جَنّٰتِ عَدْنِ ۨالَّتِىْ وَعَدَ الرَّحْمٰنُ عِبَادَهٗ

61. అనంత కరుణామయుడు, తన దాసులకు వాగ్దానం చేసిన, అగోచర జగత్తులోని శాశ్వతమైన

---

1. ఇద్రీస్ ('అ.స.) ఆదమ్ ('అ.స.) తరువాత వచ్చిన మొదటి ప్రవక్త. ఇతను నూ'హ్ ('అ.స.) లేక అతని తండ్రి యొక్క తాత. ఇస్రాయీ'లీ గాథలలో అతను ఆకాశంలోకి లేపుకోబడ్డారు, అని ఉంది. కాని ఖుర్ఆన్ మరియు 'స'హీ'హ్ 'హదీస్'లు ఈ విషయాన్ని ధృవపరచలేదు. వాస్తవం అల్లాహ్(సు.తా.)కే తెలుసు. ఇంకా చూడండి, 21:85. ఇతను బైబిల్‌లో E'nochగా పేర్కొనబడ్డారు. చూడండి, ఆదికాండము - (Genesis), 5:18-19 మరియు 21-24.

www.Quranpdf.blogspot.in

بِالْغَيْبِ ۚ إِنَّهُ كَانَ وَعْدُهُ مَأْتِيًّا ٦١

స్వర్గవనాలు. నిశ్చయంగా, ఆయన వాగ్దానం పూర్తిఅయి తీరుతుంది.

لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا إِلَّا سَلَامًا ۖ وَلَهُمْ رِزْقُهُمْ
فِيهَا بُكْرَةً وَعَشِيًّا ٦٢

62. వారందులో మీకు శాంతి కలుగు గాక (సలాం)! అనడం తప్ప ఇతర ఏ విధమైన వ్యర్థపు మాటలు వినరు. మరియు అందులో వారికి ఉదయం మరియు సాయంత్రం జీవనోపాధి లభిస్తూ ఉంటుంది.

تِلْكَ الْجَنَّةُ الَّتِي نُورِثُ مِنْ عِبَادِنَا مَنْ كَانَ
تَقِيًّا ٦٣

63. మా దాసులలో దైవభీతి గలవారిని వారసులుగా చేసే స్వర్గం ఇదే!

وَمَا نَتَنَزَّلُ إِلَّا بِأَمْرِ رَبِّكَ ۖ لَهُ مَا بَيْنَ أَيْدِينَا
وَمَا خَلْفَنَا وَمَا بَيْنَ ذَٰلِكَ ۚ وَمَا كَانَ رَبُّكَ نَسِيًّا ٦٤

64. (దేవదూతలు అంటారు): "మరియు మేము కేవలం నీ ప్రభువు ఆజ్ఞతో తప్ప క్రిందికి దిగిరాము. మా ముందున్నది, మా వెనుకనున్నది మరియు వాటి మధ్య నున్నదీ, సర్వం ఆయనకు చెందినదే![1] నీ ప్రభువు మరచిపోయేవాడు కాడు.

رَبُّ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا فَاعْبُدْهُ
وَاصْطَبِرْ لِعِبَادَتِهِ ۚ هَلْ تَعْلَمُ لَهُ سَمِيًّا ٦٥

65. "ఆకాశాలకూ, భూమికీ మరియు వాటి మధ్యనున్న సమస్తానికీ ఆయనే ప్రభువు, కావున మీరు ఆయననే ఆరాధించండి మరియు ఆయన ఆరాధనలోనే స్థిరంగా వుండండి. ఆయనతో సమానమైన స్థాయిగల వానిని ఎవడినైనా మీరెరుగుదురా?"

وَيَقُولُ الْإِنْسَانُ أَإِذَا مَا مِتُّ لَسَوْفَ أُخْرَجُ حَيًّا ٦٦

66. మరియు మానవుడు[2] ఇలా అంటూ ఉంటాడు: "ఏమీ? నేను చనిపోయిన తరువాత మళ్ళీ బ్రతికించబడి లేపబడతానా?"

أَوَلَا يَذْكُرُ الْإِنْسَانُ أَنَّا خَلَقْنَاهُ مِنْ قَبْلُ وَلَمْ يَكُ
شَيْئًا ٦٧

67. ఏమీ? మునుపు, అతడి ఉనికే లేనప్పుడు, మేము అతనిని సృష్టించిన విషయం అతనికి జ్ఞాపకం రావటం లేదా?

---

1. ఇటువంటి వాక్యం కొరకు చూడండి, 2:255.

2. ఇక్కడ మానవుడు అంటే సత్యతిరస్కారుడు, చనిపోయిన తరువాత పునరుత్థానాన్ని మరియు పరలోక ప్రతిఫలాన్ని నమ్మని వాడు.

www.Quranpdf.blogspot.in

فَوَرَبِّكَ لَنَحْشُرَنَّهُمْ وَالشَّيٰطِيْنَ ثُمَّ لَنُحْضِرَنَّهُمْ حَوْلَ جَهَنَّمَ جِثِيًّا ﴿٦٨﴾

68. కావున నీ ప్రభువు సాక్షిగా! నిశ్చయంగా మేము వారందరినీ మరియు (వారితో పాటు) షైతానులను కూడా ప్రోగుచేసి, ఆ తరువాత నిశ్చయంగా, వారందరినీ నరకం చుట్టు మోకాళ్ళ మీద సమావేశపరుస్తాము.

ثُمَّ لَنَنْزِعَنَّ مِنْ كُلِّ شِيْعَةٍ اَيُّهُمْ اَشَدُّ عَلَى الرَّحْمٰنِ عِتِيًّا ﴿٦٩﴾

69. ఆ తరువాత నిశ్చయంగా, ప్రతి తెగవారిలోనుండి అనంత కరుణామయునికి ఎవరు ఎక్కువ అవిధేయులుగా ఉండేవారో, వారిని వేరుచేస్తాము.[1]

ثُمَّ لَنَحْنُ اَعْلَمُ بِالَّذِيْنَ هُمْ اَوْلٰى بِهَا صِلِيًّا ﴿٧٠﴾

70. అప్పుడు వారిలో (నరకాగ్నిలో) కాలటానికి ఎక్కువ అర్హులెవరో, మాకు బాగా తెలుసు.

وَاِنْ مِّنْكُمْ اِلَّا وَارِدُهَا ۚ كَانَ عَلٰى رَبِّكَ حَتْمًا مَّقْضِيًّا ﴿٧١﴾

71. మరియు మీలో ఎవ్వడునూ దాని (నరకంపై గల వంతెన) మీద నుండి దాటకుండా ఉండలేడు. ఇది తప్పించుకోలేని, నీ ప్రభువు యొక్క నిర్ణయం.[2]

ثُمَّ نُنَجِّى الَّذِيْنَ اتَّقَوْا وَّنَذَرُ الظّٰلِمِيْنَ فِيْهَا جِثِيًّا ﴿٧٢﴾

72. ఆ పిదప మేము దైవభీతి గలవారిని రక్షిస్తాము. మరియు దుర్మార్గులను అందులో మోకాళ్ళ మీద పడి ఉండటానికి వదులుతాము.

وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ قَالَ الَّذِيْنَ كَفَرُوْا لِلَّذِيْنَ اٰمَنُوْٓا ۙ اَيُّ الْفَرِيْقَيْنِ خَيْرٌ مَّقَامًا

73. మరియు స్పష్టమైన మా సూచనలను వారికి చదివి వినిపించినపుడు, సత్యతిరస్కారులు విశ్వాసులతో అంటారు: ''మన రెండు వర్గాల

---

1. అంటే సత్యతిరస్కారుల నాయకులు, ఎవరైతే దురహంకారంతో సత్యాన్ని తిరస్కరించే వారో వారికి అధిక శిక్ష విధించబడుతుంది.

2. 'స'హీ'హ్ 'హదీస్'లో ఈ ఆయత్ వివరాలు ఈ విధంగా వచ్చాయి: నరకం మీద ఒక వంతెన ఉంది. ప్రతిఒక్కనికి దానిపై నుండి దాటవలసి ఉంటుంది. విశ్వాసులు తమతమ సత్కార్యాలను బట్టి త్వరత్వరగా లేక నెమ్మదిగా దానిపై నుండి దాటిపోతారు. కొందరు ఏ హాని కలుగకుండా దాటుతారు. మరికొందరు గాయాలు తగిలి చివరకు దానిని దాటుకుంటారు. మరికొందరు నరకంలో పడిపోతారు. కాని తరువాత సిఫారసు వల్ల దాని నుండి బయటపడి స్వర్గం చేరుకుంటారు. కాని సత్యతిరస్కారులు ఆ వంతెనను దాటలేరు. వారు నరకాగ్నిలో పడిపోతారు. మరొక హదీసు ఇలా ఉంది: 'ఏ విశ్వాసుల ముగ్గురు పిల్లలు యౌవ్వనానికి చేరకముందే మరణిస్తారో వారిని నరకాగ్ని కేవలం వారి ప్రమాణాలను పూర్తిచేయటానికే తాకుతుంది.' ('స'హీ'హ్ బు'ఖారీ) చూడండి, ఇబ్నె-కసీ'ర్.

وَأَحْسَنُ نَدِيًّا ﴿٧٣﴾

వారిలో ఎవరివర్గం మంచిస్థితిలో ఉంది మరియు ఎవరి సభ ఉత్తమమైనది?'' [1]

وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّن قَرْنٍ هُمْ أَحْسَنُ أَثَاثًا
وَرِئْيًا ﴿٧٤﴾

74. మరియు వారికి ముందు మేము ఎన్నో తరాలను (వంశాలను) నాశనం చేశాము; వారు వీరి కంటే ఎక్కువ సిరిసంపదలు మరియు బాహ్య ఆడంబరాలు గలవారై ఉండిరి?

قُلْ مَن كَانَ فِي الضَّلَالَةِ فَلْيَمْدُدْ لَهُ الرَّحْمَٰنُ
مَدًّا ۚ حَتَّىٰ إِذَا رَأَوْا مَا يُوعَدُونَ إِمَّا الْعَذَابَ وَإِمَّا
السَّاعَةَ فَسَيَعْلَمُونَ مَنْ هُوَ شَرٌّ مَّكَانًا وَأَضْعَفُ
جُندًا ﴿٧٥﴾

75. వారితో అను: ''మార్గభ్రష్టత్వంలో పడివున్న వానికి, అనంత కరుణామయుడు, ఒక సమయం వరకు వ్యవధినిస్తూ ఉంటాడు. తుదకు వారు తమకు వాగ్దానం చేయబడిన దానిని చూసినపుడు, అది (కఠినమైన) శిక్షనో కావచ్చు లేదా అంతిమగడియనో కావచ్చు! హీనస్థితిలో ఉన్న వాడెవడో మరియు బలహీన వర్గం (సేన) ఎవరిదో వారికి తెలియగలదు!

وَيَزِيدُ اللَّهُ الَّذِينَ اهْتَدَوْا هُدًى ۗ وَالْبَاقِيَاتُ
الصَّالِحَاتُ خَيْرٌ عِندَ رَبِّكَ ثَوَابًا وَخَيْرٌ مَّرَدًّا ﴿٧٦﴾

76. ''మరియు (దానికి ప్రతిగా) మార్గదర్శకత్వం పొందిన వారికి, అల్లాహ్ మార్గదర్శకత్వంలో వృద్ధిని ప్రసాదిస్తాడు. చిరస్థాయిగా ఉండిపోయే సత్కార్యాలే, నీ ప్రభువు దగ్గర ప్రతిఫలం రీత్యా ఉత్తమమైనవి మరియు పర్యవసానం దృష్ట్యా కూడా ఉత్తమమైనవి.'' [2]

أَفَرَأَيْتَ الَّذِي كَفَرَ بِآيَاتِنَا وَقَالَ لَأُوتَيَنَّ
مَالًا وَوَلَدًا ﴿٧٧﴾

77. ఏమీ? మా సూచనలను తిరస్కరించి: ''నిశ్చయంగా, నాకు ధనసంపదలూ మరియు సంతానం ఇవ్వబడుతూనే ఉంటాయి.'' అని పలికే వానిని నీవు చూశావా?

---

1. సత్యతిరస్కారులైన ఖురైషులు - పేద ముస్లింలు అయిన 'అమ్మార్, బిలాల్, 'సుహైబ్ (ర'ది.'అ.)లను మరియు వారి సమావేశ స్థలాలైన దారుష్షూరా' మరియు దారుల్-అ'ర్ఖమ్‌లను - అబూ-జహల్, న'దర్ బిన్ 'హారిస్, 'ఉత్బా, షైబా, వంటి ధనవంతుల మరియు వారి పెద్ద పెద్ద భవనాల మరియు వారు సమావేశాలు చేసే దారున్నద్వాలతో పోల్చి తమ భౌతిక ఉన్నతస్థాయికి గర్వించే వారు మరియు పునరుత్థానాన్ని తిరస్కరించే వారు. మనం జీవించేది ఈ భూలోక జీవితం మాత్రమేనని వాదులాడే వారు. కాని వారికి ముందున్నవారు, వారికంటే ఎక్కువ సిరిసంపదలున్నా నాశనంచేయబడ్డారనే విషయాన్ని మరచిపోయే వారు. చూడండి, 19:74.

2. చూడండి, 18:46.

www.Quranpdf.blogspot.in

أَطَّلَعَ الْغَيْبَ أَمِ اتَّخَذَ عِندَ الرَّحْمَٰنِ عَهْدًا ﴿٧٨﴾

78. ఏమీ? అతడు అగోచరాన్ని చూశాడా? లేదా అనంత కరుణామయుని వాగ్దానం పొందాడా?

كَلَّا ۚ سَنَكْتُبُ مَا يَقُولُ وَنَمُدُّ لَهُ مِنَ الْعَذَابِ مَدًّا ﴿٧٩﴾

79. అలాకాదు! అతడు చెప్పేది, మేము వ్రాసి పెట్టగలము. మరియు అతడి శిక్షను మరింత పెంచగలము.

وَنَرِثُهُ مَا يَقُولُ وَيَأْتِينَا فَرْدًا ﴿٨٠﴾

80. మరియు అతడు చెప్పే వస్తువులకు మేమే వారసులమవుతాము మరియు అతడు ఒంటరిగానే మావద్దకు వస్తాడు.

وَاتَّخَذُوا مِن دُونِ اللَّهِ آلِهَةً لِّيَكُونُوا لَهُمْ عِزًّا ﴿٨١﴾

81. మరియు వారు అల్లాహ్‌ను వదిలి ఆరాధ్యదైవాలుగా చేసుకున్నారు, వారు వీరికి అండగా ఉంటారనుకొని!

كَلَّا ۚ سَيَكْفُرُونَ بِعِبَادَتِهِمْ وَيَكُونُونَ عَلَيْهِمْ ضِدًّا ﴿٨٢﴾

82. అలాకాదు! వారు (ఆ దైవాలు) వీరి ఆరాధనను నిరాకరించటమే గాక, వీరికి విరోధులుగా ఉంటారు.

أَلَمْ تَرَ أَنَّا أَرْسَلْنَا الشَّيَاطِينَ عَلَى الْكَافِرِينَ تَؤُزُّهُمْ أَزًّا ﴿٨٣﴾

83. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, మేము సత్యతిరస్కారులపై షైతానులను వదిలామని? అవి వారిని (సత్యాన్ని తిరస్కరించమని) అత్యధికంగా ప్రేరేపిస్తూ ఉంటాయని?[1]

فَلَا تَعْجَلْ عَلَيْهِمْ ۖ إِنَّمَا نَعُدُّ لَهُمْ عَدًّا ﴿٨٤﴾

84. కావున వారి మీద (శిక్షను) అవతరింపజేయమని నీవు తొందరపెట్టకు. నిశ్చయంగా, మేము (వారి దినాలను) ఖచ్చితంగా లెక్కపెడుతున్నాము.

يَوْمَ نَحْشُرُ الْمُتَّقِينَ إِلَى الرَّحْمَٰنِ وَفْدًا ﴿٨٥﴾

85. ఆ రోజు మేము దైవభీతి గలవారిని అనంత కరుణామయుని సన్నిధిలో అతిథులుగా ప్రవేశపెడతాము.

وَنَسُوقُ الْمُجْرِمِينَ إِلَىٰ جَهَنَّمَ وِرْدًا ﴿٨٦﴾

86. మరియు అపరాధులను దప్పికగొన్న వాటి (జంతువుల) వలే, నరకం వైపునకు తోలుకొని పోతాము.

---

1. షైతాన్ చివరకు ఎలాంటి బాధ్యత వహించడు. దానికి చూడండి, 14:22.

www.Quranpdf.blogspot.in

لَا يَمْلِكُونَ الشَّفَاعَةَ إِلَّا مَنِ اتَّخَذَ عِنْدَ الرَّحْمَٰنِ عَهْدًا ۝٨٧

87. (ఆనాడు) అనంత కరుణామయుని అనుమతి పొందినవాడు తప్ప మరెవ్వరికీ సిఫారసుచేసే అధికారం ఉండదు.[1]

وَقَالُوا اتَّخَذَ الرَّحْمَٰنُ وَلَدًا ۝٨٨

88. వారిలా అన్నారు: "అనంత కరుణామయునికి కొడుకున్నాడు."[2]

لَقَدْ جِئْتُمْ شَيْئًا إِدًّا ۝٨٩

89. వాస్తవానికి, మీరు ఎంత పాపిష్ఠికరమైన విషయాన్ని కల్పించారు.

تَكَادُ السَّمَاوَاتُ يَتَفَطَّرْنَ مِنْهُ وَتَنْشَقُّ الْأَرْضُ وَتَخِرُّ الْجِبَالُ هَدًّا ۝٩٠

90. దాని వలన ఆకాశాలు ప్రేలిపోవచ్చు! భూమి చీలిపోవచ్చు! మరియు పర్వతాలు ధ్వంసమై పోవచ్చు!

أَنْ دَعَوْا لِلرَّحْمَٰنِ وَلَدًا ۝٩١

91. ఎందుకంటే వారు అనంత కరుణా మయునికి కొడుకు ఉన్నాడని ఆరోపించారు.

وَمَا يَنْبَغِي لِلرَّحْمَٰنِ أَنْ يَتَّخِذَ وَلَدًا ۝٩٢

92. ఎవరినైనా కొడుకుగా చేసుకోవటం అనంత కరుణామయునికి తగినది కాదు.[3]

إِنْ كُلُّ مَنْ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ إِلَّا آتِي الرَّحْمَٰنِ عَبْدًا ۝٩٣

93. ఎందుకంటే! భూమ్యాకాశాలలో నున్న వారందరూ కేవలం అనంత కరుణామయుని దాసులుగా మాత్రమే హాజరు కానున్నారు.[4]

لَقَدْ أَحْصَاهُمْ وَعَدَّهُمْ عَدًّا ۝٩٤

94. వాస్తవానికి, ఆయన అందరినీ పరివేష్టించి ఉన్నాడు మరియు వారిని సరిగ్గా లెక్కపెట్టి ఉన్నాడు.

---

1. సిఫారసు చేసే అనుమతి అల్లాహుతా'లా తాను కోరిన వారికే ఇస్తాడు. చూడండి, 10:3, 21:28, 53:26.

2. ప్రవక్తలకు దైవత్వం అంటగట్టడం అల్లాహ్(సు.తా.)తో సంబంధం తెంపుకోవటమే. మరియు ఇది క్షమింపబడని మహా పాపం. చూడండి, 4:48.

3. చూడండి, 42:11: 'ఆయనను పోలిన వస్తువు ఏదీలేదు.' అనే ఖుర్ఆన్ ఆయత్ అల్లాహ్ (సు.తా.)కు సంతానం లేదు అనే విషయాన్ని స్పష్టపరుస్తోంది. ఇంకా చూడండి, 112:4 మరియు 6:100: 'మరియు ఆయన(సు.తా.)తో పోల్చదగినది ఏదియూ లేదు.' సంతానమనేది ఇంద్రియ సంబంధమైనది. కావున దీనిని అల్లాహ్(సు.తా.)కు అంటగట్టడం ఘోరపాపం.

4. మానవులు కానీ, దేవదూతలు కానీ, జిన్నాతులు కానీ, అందరూ ఆయన (సు.తా.) సృష్టించిన వారే, కావున వారికి ఆయన దైవత్వంలో ఎలాంటి భాగం లేదు. వారంతా ఇష్టంతో గానీ అయిష్టంతో గానీ ఆయన ఇచ్ఛను శిరసావహించవలసిందే. చూడండి,13:15,16:48-49.

www.Quranpdf.blogspot.in

95. మరియు పునరుత్థానదినమున వారందరూ, ఒంటరిగానే ఆయన ముందు హాజరవుతారు.[1]

وَكُلُّهُمْ اٰتِيْهِ يَوْمَ الْقِيٰمَةِ فَرْدًا ۝٩٥

96. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసేవారి పట్ల అనంత కరుణామయుడు (ప్రజల హృదయాలలో) ప్రేమను (వాత్సల్యాన్ని) కలుగజేయగలడు.

اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَيَجْعَلُ لَهُمُ الرَّحْمٰنُ وُدًّا ۝٩٦

97. కావున నీవు (ఓ ప్రవక్తా!) దైవభీతి గలవారికి శుభవార్తనివ్వటానికీ మరియు వాదులాడే జాతివారిని హెచ్చరించటానికీ, మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) సులభతరం చేసి, నీ భాషలో అవతరింపజేశాము.[2]

فَاِنَّمَا يَسَّرْنٰهُ بِلِسَانِكَ لِتُبَشِّرَ بِهِ الْمُتَّقِيْنَ وَتُنْذِرَ بِهٖ قَوْمًا لُّدًّا ۝٩٧

98. మరియు వీరికి పూర్వం మేము ఎన్నితరాల వారిని నాశనం చేయలేదు! ఏమీ? నీవు ఇప్పుడు వారిలో ఏ ఒక్కరినైనా చూస్తున్నావా? లేక వారి మెల్లని శబ్దమైనా వింటున్నావా? (1/2)

وَكَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنْ قَرْنٍ ۭ هَلْ تُحِسُّ مِنْهُمْ مِّنْ اَحَدٍ اَوْ تَسْمَعُ لَهُمْ رِكْزًا ۝٩٨

1. అక్కడ ధన సంపత్తులు గానీ, సంతానం గానీ ఏ విధంగానూ పనికిరావు. చూడండి, 26:88.

2. మానవుడు అల్లాహ్ (సు.తా.) మాటలను అర్థం చేసుకోవటానికి ఆయన దివ్యగ్రంథాలను ఆ ప్రాంతపు ప్రజల భాషలోనే అవతరింపజేశాడు, చూడండి, 14:4 మరియు ముహమ్మద్ (స'అస)పై ఈ ఖుర్ఆన్ అవతరణ కొరకు చూడండి, 2:97 మరియు 26:193-194.

www.Quranpdf.blogspot.in

20. సూరహ్ తా-హా

سُوۡرَةُ طٰهٰ

ʻఉమర్ (ర'ది.'అ.) ఇస్లాం స్వీకరించిన విధానాలు ఎన్నోవివరించబడ్డాయి. కొన్ని ఉల్లేఖనాలలో (రివాయాత్) ఇలా ఉంది: అతడు తన చెల్లెలు మరియు ఆమె భర్త ఇంట్లో - ఎవరైతే అతని కంటే ముందే ఇస్లాం స్వీకరించి ఉన్నారో - ఈ సూరహ్‌ను విని ప్రభావితుడై ఇస్లాం స్వీకరించారు. ఇది హిజ్రత్‌కు దాదాపు 7 సంవత్సరాలకు ముందు - అబీసీనియాకు ముస్లింలు వెళ్ళక ముందు - మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో **135** ఆయతులు ఉన్నాయి. ఈ సూరహ్‌లో మూసా ('అ.స.) వృత్తాంతం 9-98 ఆయత్‌లలో వివరంగా ఉంది.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

طٰهٰ ۝١

1. * తా-హా!

مَاۤ اَنۡزَلۡنَا عَلَيۡكَ الۡقُرۡاٰنَ لِتَشۡقٰٓى ۝٢

2. మేము ఈ ఖుర్ఆన్‌ను నీపై అవతరింప జేసింది నిన్ను కష్టానికి గురిచేయటానికి కాదు.[1]

اِلَّا تَذۡكِرَةً لِّمَنۡ يَّخۡشٰى ۝٣

3. కేవలం (అల్లాహ్‌కు) భయపడే వారికి హితబోధచేయటానికే!

تَنۡزِيۡلًا مِّمَّنۡ خَلَقَ الۡاَرۡضَ وَالسَّمٰوٰتِ الۡعُلَى ۝٤

4. ఇది (ఈ ఖుర్ఆన్) భూమినీ మరియు అత్యున్నతమైన ఆకాశాలనూ సృష్టించిన ఆయన (అల్లాహ్) తరఫునుండి క్రమక్రమంగా అవతరింపజేయబడింది.

اَلرَّحۡمٰنُ عَلَى الۡعَرۡشِ اسۡتَوٰى ۝٥

5. ఆ కరుణామయుడు, సింహాసనం ('అర్ష్)పై ఆసీనుడై ఉన్నాడు.[2]

لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الۡاَرۡضِ وَمَا بَيۡنَهُمَا وَمَا تَحۡتَ الثَّرٰى ۝٦

6. ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ మరియు ఆరెండింటి మధ్యనూ, ఇంకా నేల క్రిందనూ ఉన్న,[3] సమస్తమూ ఆయనకు చెందినదే.

وَاِنۡ تَجۡهَرۡ بِالۡقَوۡلِ فَاِنَّهٗ يَعۡلَمُ السِّرَّ وَاَخۡفٰى ۝٧

7. మరియు నీవు బిగ్గరగా మాట్లాడితే (ఆయన

---

1. చూడండి, 18:6.

2. తన గొప్పతనానికి అనుగుణంగా అల్లాహ్ (సు.తా.) 'అర్ష్ (విశ్వసామ్రాజ్యాధిపత్య పీఠం)పై అధిష్ఠుడై ఉన్నాడు. కాని ఎట్లు, ఏ విధంగా ఎవ్వరికీ తెలియదు.

3. అస్-స'రా: అంటే భూమిలోని లోతైన భాగంలో. అంటే సర్వం ఆయనకు చెందిందే!

www.Quranpdf.blogspot.in

వినవే వింటాడు); వాస్తవానికి, ఆయనకు రహస్యంగా (చెప్పుకునే మాటలే గాక) అతి గోప్యమైన మాటలు కూడా, తెలుస్తాయి.[1]

اَللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۭ لَهُ الْاَسْمَاۗءُ الْحُسْنٰى ۝

8. అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయనకు అత్యుత్తమమైన పేర్లు ఉన్నాయి.[2]

وَهَلْ اَتٰىكَ حَدِيْثُ مُوْسٰى ۝

9. ఇక మూసా వృత్తాంతం నీకు అందిందా?[3]

اِذْ رَاٰ نَارًا فَقَالَ لِاَهْلِهِ امْكُثُوْٓا اِنِّىْٓ اٰنَسْتُ نَارًا لَّعَلِّيْٓ اٰتِيْكُمْ مِّنْهَا بِقَبَسٍ اَوْ اَجِدُ عَلَي النَّارِ هُدًى ۝

10. అతను ఒక మంటను చూసినపుడు తన ఇంటి వారితో ఇలా అన్నాడు:[4] "ఆగండి! నిశ్చయంగా, నాకొక మంట కనబడుతోంది; బహుశా నేను దానినుండి మీ కొరకు ఒక కొరివిని తీసుకొనివస్తాను లేదా ఆ మంట దగ్గర, నాకేదైనా మార్గదర్శకత్వం లభించవచ్చు!"

فَلَمَّآ اَتٰىهَا نُوْدِيَ يٰمُوْسٰى ۝

11. అతను దాని దగ్గరకు చేరినప్పుడు ఇలా పిలువబడ్డాడు:[5] "ఓ మూసా!

اِنِّىْٓ اَنَا رَبُّكَ فَاخْلَعْ نَعْلَيْكَ ۚ اِنَّكَ بِالْوَادِ

12. "నిశ్చయంగా, నేనే నీ ప్రభువును,

---

1. అల్లాహ్ (సు.తా.)ను పెద్ద స్వరంతో అర్థించే అవసరం లేదు. ఎందుకంటే ఆయన అతిరహస్య విషయాలను కూడా తెలుసుకుంటాడు. ఆయనకు మానవుల భవిష్యత్తు కూడా తెలుసు, అది ఆయన దగ్గర వ్రాయబడి ఉంది! ఆయనకు జరిగిపోయిందే గాక, జరుగుతున్నది మరియు ముందు జరగబోయేది అన్నీ తెలుసు. అంటే పునరుత్థానదినం వరకు మరియు ఆ తరువాతకూడా ఎల్లప్పుడూ జరుగబోయే అన్ని విషయాల జ్ఞానం కేవలం అల్లాహ్(సు.తా.)కే ఉంది మరియు ఇతరులకు ఎవ్వరికీ లేదు. అంటే దైవప్రవక్తలు, దైవదూత('అలైహిమ్.స.)లకు మరియు జిన్నాతులకు కూడా లేదు.

2. "అల్లాహ్ (సు.తా.) యొక్క అత్యుత్తమ పేర్లు" (అల్-అస్మా ఉ'ల్-'హుస్నా). ఈ శబ్దం ఖుర్ఆన్‌లో నాల్గుసార్లు వచ్చింది. 7:180,17:110, 59:24 మరియు ఇక్కడ.

3. మూసా (అ.స.) వృత్తాంతం, 7, 17, 18 మరియు 28 సూరాహ్‌లలో వచ్చింది. ఈ సూరహ్‌లో 9-98 ఆయత్‌లలో కొన్ని వివరాలున్నాయి.

4. మూసా ('అ.స.) కొన్ని సంవత్సరాలు అయ్‌కహ్‌లో గడిపిన తరువాత - తన భార్యా పిల్లలతో సహా - తన తల్లి, సోదరుడు హారూన్ ('అ.స.) మరియు తనజాతి వారి వద్దకు వెళ్ళటానికి బయలుదేరుతారు. సినాయి ద్వీపకల్పం దక్షిణ ప్రాంతం గుండా ప్రయాణం చేస్తున్నప్పుడు ఈ విషయం సంభవిస్తుంది. ఇంకా చూడండి, 27:78 మరియు 28:29.

5. మూసా ('అ.స.) అక్కడికి చేరుకున్న తరువాత ఒక వృక్షం వెలుగుతో నిండి ఉంటుంది. దాని నుండి ఈ విధంగా పిలువబడతారు. చూడండి, 28:30.

www.Quranpdf.blogspot.in

الْمُقَدَّسِ طُوًى ﴿١٢﴾

కావున నీవు నీ చెప్పులను విడువు. వాస్తవానికి, నీవు పవిత్రమైన 'తువా[1] లోయలో ఉన్నావు.

وَأَنَا اخْتَرْتُكَ فَاسْتَمِعْ لِمَا يُوحَىٰ ﴿١٣﴾

13. "మరియు నేను నిన్ను (ప్రవక్తగా) ఎన్నుకున్నాను. నేను నీ పై అవతరింపజేసే దివ్యజ్ఞానాన్ని (వ'హీని) జాగ్రత్తగా విను.

إِنَّنِي أَنَا اللَّهُ لَا إِلَٰهَ إِلَّا أَنَا فَاعْبُدْنِي وَأَقِمِ الصَّلَاةَ لِذِكْرِي ﴿١٤﴾

14. "నిశ్చయంగా, నేనే అల్లాహ్‌ను! నేను తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, కావున నన్నే ఆరాధించు మరియు నన్ను స్మరించడానికి నమా'జ్‌ను స్థాపించు.

إِنَّ السَّاعَةَ آتِيَةٌ أَكَادُ أُخْفِيهَا لِتُجْزَىٰ كُلُّ نَفْسٍ بِمَا تَسْعَىٰ ﴿١٥﴾

15. "నిశ్చయంగా, తీర్పుఘడియ రానున్నది, ప్రతివ్యక్తి తాను చేసిన కర్మల ప్రకారం ప్రతిఫలం పొందటానికి; నేను దానిని గోప్యంగా ఉంచాలని నిర్ణయించాను.[2]

فَلَا يَصُدَّنَّكَ عَنْهَا مَنْ لَا يُؤْمِنُ بِهَا وَاتَّبَعَ هَوَاهُ فَتَرْدَىٰ ﴿١٦﴾

16. "కావున దానిని విశ్వసించకుండా, తన మనోవాంఛలను అనుసరించే వాడు, నిన్ను దాని (ఆ ఘడియ చింత) నుండి మరలింపనివ్వరాదు; అలాఅయితే నీవు నాశనానికి గురికాగలవు.

وَمَا تِلْكَ بِيَمِينِكَ يَا مُوسَىٰ ﴿١٧﴾

17. "మరియు ఓ మూసా! నీ కుడి చేతిలో ఉన్నది ఏమిటి?"

قَالَ هِيَ عَصَايَ أَتَوَكَّأُ عَلَيْهَا وَأَهُشُّ بِهَا عَلَىٰ غَنَمِي وَلِيَ فِيهَا مَآرِبُ أُخْرَىٰ ﴿١٨﴾

18. (మూసా) అన్నాడు: "ఇది నా చేతి కర్ర, దీనిని ఆనుకొని నిలబడతాను మరియు దీనితో నా మేకలకొరకు ఆకులురాల్చుతాను. మరియు దీని నుండి నాకు ఇంకా ఇతర ఉపయోగాలు కూడా ఉన్నాయి."

قَالَ أَلْقِهَا يَا مُوسَىٰ ﴿١٩﴾

19. (అల్లాహ్) అన్నాడు: "ఓ మూసా! దానిని భూమిమీద పడవేయి."

فَأَلْقَاهَا فَإِذَا هِيَ حَيَّةٌ تَسْعَىٰ ﴿٢٠﴾

20. అప్పుడు అతను దానిని పడవేశాడు.

---

1. 'తువా - ఆ లోయ పేరు.

2. చూడండి, 53:39.

www.Quranpdf.blogspot.in

వెంటనే అది పాముగా[1] మారిపోయి చురుకుగా చలించసాగింది.

21. (అల్లాహ్) ఆజ్ఞాపించాడు: ''దానిని పట్టుకో, భయపడకు. మేము దానిని దాని పూర్వస్థితిలోకి మార్చుతాము.

قَالَ خُذْهَا وَلَا تَخَفْ سَنُعِيدُهَا سِيرَتَهَا الْأُولَىٰ ﴿٢١﴾

22. ''మరియు నీ చేతిని చంకలో హత్తుకో, దానికెలాంటి బాధలేకుండా, అది తెల్లగా మెరుస్తూ బయటికివస్తుంది,[2] ఇది రెండవ అద్భుత సూచన!

وَاضْمُمْ يَدَكَ إِلَىٰ جَنَاحِكَ تَخْرُجْ بَيْضَاءَ مِنْ غَيْرِ سُوءٍ آيَةً أُخْرَىٰ ﴿٢٢﴾

23. ''ఇదంతా మేము నీకు మా గొప్ప సూచనలను చూపటానికి!

لِنُرِيَكَ مِنْ آيَاتِنَا الْكُبْرَى ﴿٢٣﴾

24. ''నీవు ఫిర్'ఔన్ వద్దకుపో! నిశ్చయంగా, అతడు మితిమీరిపోయాడు.''[3]

اذْهَبْ إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُ طَغَىٰ ﴿٢٤﴾

25. (మూసా) ఇలా మనవి చేసుకున్నాడు: ''ఓ నా ప్రభూ! నా హృదయాన్ని వికసింపజేయి.

قَالَ رَبِّ اشْرَحْ لِي صَدْرِي ﴿٢٥﴾

26. ''మరియు నా వ్యవహారాన్ని నా కొరకు సులభంచేయి.

وَيَسِّرْ لِي أَمْرِي ﴿٢٦﴾

27. ''నా నాలుకలోని ముడిని (ఆటంకాన్ని) తొలగించు.

وَاحْلُلْ عُقْدَةً مِّن لِّسَانِي ﴿٢٧﴾

28. ''(దానితో) వారు నా మాటలను సులభంగా అర్థం చేసుకోవటానికి.

يَفْقَهُوا قَوْلِي ﴿٢٨﴾

29. ''మరియు నా కొరకు నా కుటుంబం నుండి ఒక సహాయకుణ్ణి నియమించు.[4]

وَاجْعَل لِّي وَزِيرًا مِّنْ أَهْلِي ﴿٢٩﴾

---

1. ఇక్కడ (20:20లో) 'హయ్యతున్ అని, 27:10, 28:31లలో జాన్నున్ అని, 7:107లో సు''అబానున్ అని ఉంది. సందర్భాన్ని బట్టి దానిని మార్చబడింది.

2. చూడండి, 7:108, 28:32.

3. ఫిర్'ఔన్ తనను తాను ఆరాధ్య దైవంగా చేసుకున్నాడు. చూడండి, 28:38 మరియు 79:24, 'నేనే మీ ప్రభువును.' అని అనేవాడు.

4. వ'జీరున్: భారం మోసేవాడు, మంత్రి, రాజు యొక్క రాజకీయ భారాన్ని పంచుకునేవాడు.

www.Quranpdf.blogspot.in

30. "నా సోదరుడైన హారూన్‌ను.

هٰرُوْنَ اَخِي ۝٣٠

31. "అతని ద్వారా నా బలాన్ని దృఢపరచు.

اشْدُدْ بِهٖۤ اَزْرِيْ ۝٣١

32. "మరియు అతనిని నా వ్యవహారంలో సహాయకారిగా (భాగస్వామిగా) చేయి.

وَاَشْرِكْهُ فِيْۤ اَمْرِيْ ۝٣٢

33. "మేము నీ పవిత్రతను బాగా కొనియాడటానికి;

كَيْ نُسَبِّحَكَ كَثِيْرًا ۝٣٣

34. "మరియు నిన్ను అత్యధికంగా స్మరించటానికి;

وَّنَذْكُرَكَ كَثِيْرًا ۝٣٤

35. "నిశ్చయంగా, నీవు మమ్మల్ని ఎల్లప్పుడూ కనిపెట్టుకునే ఉంటావు!"

اِنَّكَ كُنْتَ بِنَا بَصِيْرًا ۝٣٥

36. (అల్లాహ్) సెలవిచ్చాడు: "ఓ మూసా! వాస్తవంగా, నీవు కోరినదంతా నీకు ఇవ్వబడింది.

قَالَ قَدْ اُوْتِيْتَ سُؤْلَكَ يٰمُوْسٰى ۝٣٦

37. "మరియు వాస్తవానికి మేము నీకు మరొకసారి ఉపకారం చేశాము.[1]

وَلَقَدْ مَنَنَّا عَلَيْكَ مَرَّةً اُخْرٰۤى ۝٣٧

38. "అప్పుడు మేము నీ తల్లికి ఇవ్వవలసిన ఆ సూచనను ఈ విధంగా సూచించాము:

اِذْ اَوْحَيْنَاۤ اِلٰۤى اُمِّكَ مَا يُوْحٰۤى ۝٣٨

39. 'ఇతనిని (ఈ బాలుణ్ణి) ఒక పెట్టెలో పెట్టి దానిని (ఆ పెట్టెను) నదిలో విడువు. నది దానిని ఒక ఒడ్డుకు చేర్చుతుంది, దానిని నాకు మరియు అతనికి శత్రువు అయినవాడు తీసుకుంటాడు.' మరియు నేను నా తరఫు నుండి నీ మీద ప్రేమను కురిపించాను మరియు నిన్ను నా కంటి ముందు పోషింపబడేటట్లు చేశాను.[2]

اَنِ اقْذِفِيْهِ فِي التَّابُوْتِ فَاقْذِفِيْهِ فِي الْيَمِّ فَلْيُلْقِهِ الْيَمُّ بِالسَّاحِلِ يَاْخُذْهُ عَدُوٌّ لِّيْ وَعَدُوٌّ لَّهٗ ؕ وَاَلْقَيْتُ عَلَيْكَ مَحَبَّةً مِّنِّيْ ۚ۬ وَلِتُصْنَعَ عَلٰى عَيْنِيْ ۝٣٩

40. "అప్పుడు నీ సోదరి (నిన్ను) అనుసరిస్తూ పోయి, వారితో ఇలా అన్నది: 'ఇతనిని పెంచి పోషించగల ఒకామెను నేను

اِذْ تَمْشِيْۤ اُخْتُكَ فَتَقُوْلُ هَلْ اَدُلُّكُمْ عَلٰى مَنْ يَّكْفُلُهٗ ؕ فَرَجَعْنٰكَ اِلٰۤى اُمِّكَ كَيْ تَقَرَّ عَيْنُهَا

---

1. ఈ వివరాలకు చూడండి, 28:3-21.
2. చూడండి, 79:24 మరియు 28:9.

www.Quranpdf.blogspot.in

وَلَا تَحْزَنَ ۥ وَقَتَلْتَ نَفْسًا فَنَجَّيْنَٰكَ مِنَ ٱلْغَمِّ وَفَتَنَّٰكَ فُتُونًا ۚ فَلَبِثْتَ سِنِينَ فِىٓ أَهْلِ مَدْيَنَ ثُمَّ جِئْتَ عَلَىٰ قَدَرٍ يَٰمُوسَىٰ ۝

మీకు చూపనా?'[1] ఈ విధంగా మేము నిన్ను మళ్ళీ నీతల్లి దగ్గరకు చేర్చాము, ఆమె కళ్ళకు చల్లదనమివ్వటానికి, ఆమెను దుఃఖపడకుండా ఉంచటానికి.[2] మరియు నీవొక వ్యక్తిని చంపావు,[3] మేము ఆ ఆపద నుండి నీకు విముక్తి కలిగించాము. మేము నిన్ను అనేక విధాలుగా పరీక్షించాము.[4] ఆ తరువాత నీవు ఎన్నో సంవత్సరాలు మద్‌యన్ వారితో ఉంటివి.[5] ఓ మూసా! ఇప్పుడు నీవు (మా) నిర్ణయాను సారంగా (ఇక్కడికి) వచ్చావు.

وَٱصْطَنَعْتُكَ لِنَفْسِى ۝

41. "మరియు నేను నిన్ను నా (సేవ) కొరకు ఎన్నుకున్నాను.

ٱذْهَبْ أَنتَ وَأَخُوكَ بِـَٔايَٰتِى وَلَا تَنِيَا فِى ذِكْرِى ۝

42. "నీవు మరియు నీ సోదరుడు నా సూచనలతో వెళ్ళండి. నన్ను స్మరించటంలో అశ్రద్ధవహించకండి.[6]

ٱذْهَبَآ إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُۥ طَغَىٰ ۝

43. "మీరిద్దరు ఫిర్'ఔన్ దగ్గరకు వెళ్ళండి. అతడు మితిమీరి ప్రవర్తిస్తున్నాడు.

فَقُولَا لَهُۥ قَوْلًا لَّيِّنًا لَّعَلَّهُۥ يَتَذَكَّرُ أَوْ يَخْشَىٰ ۝

44. "కాని అతనితో మృదువుగా మాట్లాడండి. బహుశా అతడు హితబోధ స్వీకరిస్తాడేమో, లేదా భయపడతాడేమో!"[7]

---

1. వివరాలకు చూడండి, 28:12.

2. చూడండి, 28:12-13.

3. చూడండి, 28:14.

4. చూడండి, 28:15-21.

5. చూడండి, 28:22-28.

6. ఇక్కడ అల్లాహ్ (సు.తా.) వైపుకు ఆహ్వానించే దా'ఈలకు, ఎల్లప్పుడూ అల్లాహ్ (సు.తా.)ను స్మరిస్తూ ఉండాలనే సూచన ఉంది.

7. అల్లాహ్ (సు.తా.)కు తెలుసు అతడు హితబోధ స్వీకరించడని, కాని మూసా (అ.స.)కు ఏమీ తెలియదు. ఎందుకంటే ప్రవక్తలు కూడా మానవులే. వారికి అల్లాహ్ (సు.తా.) తెలిపేది తప్ప ఇతర అగోచర విషయాల జ్ఞానం ఉండదు. ఇదే అల్లాహ్ (సు.తా.) ఇచ్ఛ. దీనివల్ల ప్రవక్త ప్రతి వానిని: 'అల్లాహ్ (సు.తా.) మార్గం వైపునకు, సత్యమార్గం వైపునకు, మోక్షం పొందటానికి రండి.' అని ఆహ్వానిస్తుంటాడు. అదే ప్రవక్త బాధ్యత. ఇందులో దా'ఈలు మృదువుగా వ్యవహరించాలనే సూచన కూడా ఉంది.

www.Quranpdf.blogspot.in

45. (మూసా మరియు హారూన్) ఇద్దరూ ఇలా అన్నారు: "ఓ మా ప్రభూ! వాస్తవానికి, అతడు మమ్మల్ని శిక్షిస్తాడేమోనని, లేదా తలబిరుసుతనంతో ప్రవర్తిస్తాడేమోనని మేము భయపడుతున్నాము!"

قَالَا رَبَّنَآ إِنَّنَا نَخَافُ أَن يَفْرُطَ عَلَيْنَآ أَوْ أَن يَطْغَىٰ ۝٤٥

46. (అల్లాహ్) సెలవిచ్చాడు: "మీరిద్దరు భయపడకండి, నిశ్చయంగా, మీరిద్దరితో పాటు నేనూ ఉన్నాను. నేను అంతా వింటూ ఉంటాను మరియు అంతా చూస్తూ ఉంటాను.

قَالَ لَا تَخَافَآ ۖ إِنَّنِى مَعَكُمَآ أَسْمَعُ وَأَرَىٰ ۝٤٦

47. "కావున మీరిద్దరు అతనివద్దకు పోయి ఇలా అనండి: 'నిశ్చయంగా, మేమిద్దరం నీ ప్రభువు యొక్క సందేశహరులము. కావున ఇస్రాయీ'ల్ సంతతివారిని మా వెంట పోనివ్వు.[1] మరియు వారిని బాధపెట్టకు. వాస్తవానికి మేము నీ వద్దకు నీ ప్రభువు తరఫునుండి సూచనలు తీసుకొనివచ్చాము. మరియు సన్మార్గాన్ని అనుసరించేవానిపై (అల్లాహ్ తరఫునుండి) శాంతి వర్ధిల్లుతుంది![2]

فَأْتِيَاهُ فَقُولَآ إِنَّا رَسُولَا رَبِّكَ فَأَرْسِلْ مَعَنَا بَنِىٓ إِسْرَٰٓءِيلَ وَلَا تُعَذِّبْهُمْ ۖ قَدْ جِئْنَٰكَ بِـَٔايَةٍ مِّن رَّبِّكَ ۖ وَٱلسَّلَٰمُ عَلَىٰ مَنِ ٱتَّبَعَ ٱلْهُدَىٰٓ ۝٤٧

48. " 'నిశ్చయంగా, ఎవడైతే సత్యాన్ని తిరస్కరించి వెనుదిరిగి పోతాడో అతనికి కఠిన శిక్ష తప్పక ఉంటుంది.' అని వాస్తవానికి మాకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా తెలుపబడింది."

إِنَّا قَدْ أُوحِىَ إِلَيْنَآ أَنَّ ٱلْعَذَابَ عَلَىٰ مَن كَذَّبَ وَتَوَلَّىٰ ۝٤٨

49. (ఫిర్'ఔన్) అన్నాడు: "ఓ మూసా! మీ ఇరువురి ప్రభువు ఎవరు?"

قَالَ فَمَن رَّبُّكُمَا يَٰمُوسَىٰ ۝٤٩

50. (మూసా) జవాబిచ్చాడు: "ప్రతిదానికి దాని రూపాన్నిచ్చి, తరువాత దానికి మార్గదర్శకత్వం చేసేవాడే మా ప్రభువు."

قَالَ رَبُّنَا ٱلَّذِىٓ أَعْطَىٰ كُلَّ شَىْءٍ خَلْقَهُۥ ثُمَّ هَدَىٰ ۝٥٠

---

1. వివరాలకు చూడండి, 2:49, 7:141,14:6.

2. వస్సలాము 'అలా మనిత్తబ'అల్‌హుదా! దైవప్రవక్త ('స'అస) రోమన్ చక్రవర్తికి వ్రాసిన ఉత్తరాన్ని ఈ పై వాక్యంతో ప్రారంభించారు, (ఇబ్నె-కసీ'ర్). దీనితో స్పష్టమయ్యేది ఏమిటంటే ముస్లిమేతరుల సభలో లేక ఉత్తరం ద్వారా సంభాషణ ప్రారంభించునప్పుడు ఈ శబ్దాలను వాడాలి.

www.Quranpdf.blogspot.in

51. (ఫిర్'ఔన్) అన్నాడు: "అయితే, పూర్వం గతించిన తరాలవారి సంగతి ఏమిటి?"

قَالَ فَمَا بَالُ الْقُرُونِ الْأُولَىٰ ﴿٥١﴾

52. (మూసా) జవాబిచ్చాడు: "వాటి జ్ఞానం నా ప్రభువు వద్ద ఒక గ్రంథంలో (వ్రాయబడి) వుంది. నా ప్రభువు పొరపాటు చేయడు మరియు మరువడు కూడాను."

قَالَ عِلْمُهَا عِندَ رَبِّي فِي كِتَابٍ ۖ لَّا يَضِلُّ رَبِّي وَلَا يَنسَى ﴿٥٢﴾

53. ఆయనే మీ కొరకు భూమిని చదును (పరుపు)గా జేసి, అందులో మీరు (నడవటానికి) త్రోవలను ఏర్పరిచాడు. మరియు ఆకాశం నుండి నీటిని కురిపించి, మేము దాని ద్వారా రకరకాల వృక్షకోటిని పుట్టించాము.[1]

الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ مَهْدًا وَسَلَكَ لَكُمْ فِيهَا سُبُلًا وَأَنزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَخْرَجْنَا بِهِ أَزْوَاجًا مِّن نَّبَاتٍ شَتَّىٰ ﴿٥٣﴾

54. మీరు వాటిని తినండి మరియు మీ పశువులకు మేపండి. నిశ్చయంగా, అర్థం చేసుకోగల వారికి ఇందులో అనేక సూచనలున్నాయి. (5/8)

كُلُوا وَارْعَوْا أَنْعَامَكُمْ ۗ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّأُولِي النُّهَىٰ ﴿٥٤﴾

55. * దాని (ఆ మట్టి) నుంచే మిమ్మల్ని సృష్టించాము, మరల మిమ్మల్ని దానిలోకే చేర్చుతాము మరియు దాని నుంచే మిమ్మల్ని మరొకసారి లేపుతాము.[2]

مِنْهَا خَلَقْنَاكُمْ وَفِيهَا نُعِيدُكُمْ وَمِنْهَا نُخْرِجُكُمْ تَارَةً أُخْرَىٰ ﴿٥٥﴾

56. మరియు వాస్తవానికి, మేము అతనికి (ఫిర్'ఔన్‌కు) మా సూచనలన్నీ చూపాము, కాని అతడు వాటిని అబద్ధాలన్నాడు మరియు తిరస్కరించాడు.

وَلَقَدْ أَرَيْنَاهُ آيَاتِنَا كُلَّهَا فَكَذَّبَ وَأَبَىٰ ﴿٥٦﴾

57. (ఫిర్'ఔన్) ఇలా అన్నాడు: "ఓ మూసా! నీవు నీ మంత్రజాలంతో మమ్మల్ని మా దేశంనుండి వెడలగొట్టటానికి మా వద్దకు వచ్చావా?"[3]

قَالَ أَجِئْتَنَا لِتُخْرِجَنَا مِنْ أَرْضِنَا بِسِحْرِكَ يَا مُوسَىٰ ﴿٥٧﴾

---

1. అ'జ్వాజున్: ఇక్కడ దీని అర్థం వివిధరకాలు. ఇదే అర్థం13:3లో కూడా ఉంది.

2. మానవుణ్ణి మట్టినుండి సృష్టించాము. వివరాలకు చూడండి 3:59లో తురాబ్ మరియు 15:26లో 'స'ల్సాలిన్ 'హమఇన్ మస్నూన్. ఇబ్నెమాజా ఉల్లేఖనం: ఒక మృతుణ్ణి సమాధిలో పెట్టిన తరువాత రెండు చేతులతో మూడుసార్లు మట్టిపోయడం అభిలషణీయం (ముస్త'హబ్).

3. చూడండి, 7:110.

www.Quranpdf.blogspot.in

فَلَنَأْتِيَنَّكَ بِسِحْرٍ مِّثْلِهِۦ فَٱجْعَلْ بَيْنَنَا وَبَيْنَكَ مَوْعِدًا لَّا نُخْلِفُهُۥ نَحْنُ وَلَآ أَنتَ مَكَانًا سُوًى ٥٨

58. "సరే! మేము కూడా దానివంటి మంత్రజాలాన్ని నీకు పోటిగా తెస్తాము; కావున మా మధ్య నీ మధ్య (సమావేశానికి) ఒక సమయం మరియు స్థలాన్ని నిర్ణయించు, దాని నుండి మేము కానీ నీవు కానీ, వెనుకాడకూడదు. మరియు అదొక యుక్తమైనస్థలమై ఉండాలి."

قَالَ مَوْعِدُكُمْ يَوْمُ ٱلزِّينَةِ وَأَن يُحْشَرَ ٱلنَّاسُ ضُحًى ٥٩

59. (మూసా) అన్నాడు: "మీతో సమావేశం ఉత్సవదినమున నియమించుకుందాము. ప్రొద్దెక్కేవరకు ప్రజలందరూ సమావేశమై ఉండాలి."

فَتَوَلَّىٰ فِرْعَوْنُ فَجَمَعَ كَيْدَهُۥ ثُمَّ أَتَىٰ ٦٠

60. ఆ పిదప ఫిర్'ఔన్ వెళ్ళిపోయి తన తంత్ర సామాగ్రిని సమీకరించుకొని తిరిగి వచ్చాడు.[1]

قَالَ لَهُم مُّوسَىٰ وَيْلَكُمْ لَا تَفْتَرُوا۟ عَلَى ٱللَّهِ كَذِبًا فَيُسْحِتَكُم بِعَذَابٍ ۖ وَقَدْ خَابَ مَنِ ٱفْتَرَىٰ ٦١

61. మూసా వారితో అన్నాడు: "మీరు నాశనమవు గాక! అల్లాహ్‌పై అబద్దాలు కల్పించకండి! అలాచేస్తే ఆయన కఠిన శిక్షతో మిమ్మల్ని నిర్మూలించవచ్చు! (అల్లాహ్‌పై) అబద్ధాలు కల్పించేవాడు తప్పక విఫలుడవుతాడు."

فَتَنَٰزَعُوٓا۟ أَمْرَهُم بَيْنَهُمْ وَأَسَرُّوا۟ ٱلنَّجْوَىٰ ٦٢

62. (ఇది విన్న) తరువాత వారు ఆ విషయాన్ని గురించి తర్కించుకున్నారు, కాని తమ చర్చను రహస్యంగానే సాగించారు.

قَالُوٓا۟ إِنْ هَٰذَٰنِ لَسَٰحِرَٰنِ يُرِيدَانِ أَن يُخْرِجَاكُم مِّنْ أَرْضِكُم بِسِحْرِهِمَا وَيَذْهَبَا بِطَرِيقَتِكُمُ ٱلْمُثْلَىٰ ٦٣

63. (వారు పరస్పరం ఈ విధంగా) మాట్లాడుకున్నారు: "వాస్తవానికి వీరిద్దరూ మాంత్రికులే! వీరిద్దరు తమ మంత్ర జాలంతో మిమ్మల్ని మీ దేశంనుండి వెడలగొట్టి, మీ ఆదరణీయమైన విధానాన్ని అంతమొందించ గోరుతున్నారు.[2]

---

1. చూడండి, 7:111-114.

2. ఏ విధంగానైతే ఈ రోజు కూడా అసత్యమార్గం మీద, షిర్కులో మునిగి ఉన్నవారు కూడా తామే

www.Quranpdf.blogspot.in

فَأَجْمِعُوا كَيْدَكُمْ ثُمَّ ائْتُوا صَفًّا ۚ وَقَدْ أَفْلَحَ الْيَوْمَ مَنِ اسْتَعْلَىٰ ﴿٦٤﴾

64. "కావున మీరు మీ యుక్తులను సమీకరించుకొని సమైక్యంగా (రంగంలోకి) దిగండి. ఈనాడు ప్రాబల్యం పొందినవాడే, వాస్తవానికి సాఫల్యం (గెలుపు) పొందినవాడు."[1]

قَالُوا يَا مُوسَىٰ إِمَّا أَن تُلْقِيَ وَإِمَّا أَن نَّكُونَ أَوَّلَ مَنْ أَلْقَىٰ ﴿٦٥﴾

65. వారు (మాంత్రికులు) ఇలా అన్నారు: "ఓ మూసా! నీవు విసురుతావా, లేదా మేము మొదట విసరాలా?"

قَالَ بَلْ أَلْقُوا ۖ فَإِذَا حِبَالُهُمْ وَعِصِيُّهُمْ يُخَيَّلُ إِلَيْهِ مِن سِحْرِهِمْ أَنَّهَا تَسْعَىٰ ﴿٦٦﴾

66. (మూసా) అన్నాడు: "లేదు! మీరే (ముందు) విసరండి!" అప్పుడు అకస్మాత్తుగా వారి త్రాళ్ళు మరియు వారి కర్రలూ - వారి మంత్రజాలం వల్ల - అతనికి (మూసాకు) చలిస్తూ ఉన్నట్లు కనిపించాయి.[2]

فَأَوْجَسَ فِي نَفْسِهِ خِيفَةً مُّوسَىٰ ﴿٦٧﴾

67. దానితో మూసాకు, తన మనస్సులో కొంత భయంకలిగింది.[3]

قُلْنَا لَا تَخَفْ إِنَّكَ أَنتَ الْأَعْلَىٰ ﴿٦٨﴾

68. మేము (అల్లాహ్) అన్నాము: "భయపడకు! నిశ్చయంగా, నీవే ప్రాబల్యం పొందుతావు.[4]

وَأَلْقِ مَا فِي يَمِينِكَ تَلْقَفْ مَا صَنَعُوا ۖ إِنَّمَا صَنَعُوا كَيْدُ سَاحِرٍ ۖ وَلَا يُفْلِحُ السَّاحِرُ حَيْثُ أَتَىٰ ﴿٦٩﴾

69. "నీ కుడిచేతిలో ఉన్నదానిని విసురు! అది వారు కల్పించిన వాటిని మ్రింగివేస్తుంది. వారు కల్పించింది నిశ్చయంగా, మాంత్రికుని

సరైన మార్గం మీద ఉన్నామని గర్విస్తారో అదేవిధంగా వారూ గర్వించారు. చూడండి, 30:32.

1. చూడండి, 7:113-114.

2. ఇక్కడ: 'వారి త్రాళ్ళు మంత్రజాలం వల్ల చలిస్తున్నట్లు,' అని ఉంది. అంటే అవి పాములుగా కనిపించాయే, గానీ వాస్తవానికి పాములుగా మారలేదు. దీనితో విశదమయ్యేది ఏమిటంటే మంత్ర జాలం (మిస్మరిస్మ్), మంత్ర ప్రభావం వల్ల తాత్కాలికంగా ప్రజలకు అలా కనిపిస్తుందే కానీ నిజానికి ఏ మార్పూ రాదు.

3. చూడండి, 7:116.

4. మూసా ('అ.స.) భయపడటానికి కారణం అతను కూడా ఒక మానవుడే. ప్రవక్త ('అలైహిమ్ స.)లు అందరూ మానవులే కాని వారిపై దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడుతుంది. అల్లాహ్ (సు.తా.) తెలిపినది తప్ప, వేరే అగోచరజ్ఞానం గానీ, భవిష్యత్తులో జరుగబోయే వాటి జ్ఞానం గానీ వారికి ఉండదు. అల్లాహ్ (సు.తా.): 'భయపడకు నీవే ఆధిక్యత వహిస్తావు.' అని అన్నప్పుడు అతనికి ధైర్యం వచ్చింది. అంటే అద్భుత సూచనలు చూపటం కూడా అల్లాహ్ (సు.తా.) చేతిలోనే ఉంది. ప్రవక్తలు ఏదైనా అద్భుత విషయం జరిగేవరకు, అది జరగనున్నదని ఎరగరు. అంటే వారికెలాంటి అగోచరజ్ఞానం ఉండదు.

www.Quranpdf.blogspot.in

తంత్రమే! మరియు మాంత్రికుడు ఎన్నడూ సఫలుడు కానేరడు. వాడు ఎటునుంచి, ఎలా వచ్చినా సరే!''

فَأُلْقِيَ السَّحَرَةُ سُجَّدًا قَالُوٓا۟ ءَامَنَّا بِرَبِّ هَـٰرُونَ
وَمُوسَىٰ ﴿٧٠﴾

70. అప్పుడు ఆ మాంత్రికులు సాష్టాంగం (సజ్దా)లో పడుతూ అన్నారు: ''మేము హారూన్ మరియు మూసాల ప్రభువును విశ్వసించాము.''[1]

قَالَ ءَامَنتُمْ لَهُۥ قَبْلَ أَنْ ءَاذَنَ لَكُمْ ۖ إِنَّهُۥ لَكَبِيرُكُمُ
ٱلَّذِى عَلَّمَكُمُ ٱلسِّحْرَ ۖ فَلَأُقَطِّعَنَّ أَيْدِيَكُمْ
وَأَرْجُلَكُم مِّنْ خِلَـٰفٍ وَلَأُصَلِّبَنَّكُمْ فِى جُذُوعِ
ٱلنَّخْلِ وَلَتَعْلَمُنَّ أَيُّنَآ أَشَدُّ عَذَابًا وَأَبْقَىٰ ﴿٧١﴾

71. (ఫిర్'ఔన్) అన్నాడు: ''నేను అనుమతించకముందే, మీరు ఇతనిని విశ్వసించారా?[2] నిశ్చయంగా, ఇతనే మీకు మంత్రజాలం నేర్పిన గురువు! కావున ఇప్పుడు నేను మీ అందరి చేతులను మరియు కాళ్ళను, వ్యతిరేక పక్షాలనుండి నరికిస్తాను[3] మరియు మిమ్మల్ని అందరినీ, ఖర్జూరపు దూలాల మీద సిలువ (శూలారోహణ) చేయిస్తాను. అప్పుడు మా ఇద్దరిలో ఎవరి శిక్ష ఎక్కువ కఠినమైనదో మరియు దీర్ఘకాలికమైనదో మీకు తప్పక తెలియగలదు.''

قَالُوا۟ لَن نُّؤْثِرَكَ عَلَىٰ مَا جَآءَنَا مِنَ ٱلْبَيِّنَـٰتِ
وَٱلَّذِى فَطَرَنَا ۖ فَٱقْضِ مَآ أَنتَ قَاضٍ ۖ إِنَّمَا
تَقْضِى هَـٰذِهِ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَآ ﴿٧٢﴾

72. వారు (మాంత్రికులు) అన్నారు: ''మావద్దకు వచ్చిన స్పష్టమైన సూచనలను మరియు మమ్మల్ని సృజించిన ప్రభువు (అల్లాహ్)ను వదలి, మేము నీకు ప్రాధాన్యత నివ్వము. నీవు చేయదలచుకున్నది చేసుకో! నీవు కేవలం ఐహిక జీవితాన్ని మాత్రమే అంతమొందించగలవు.[4]

---

1. చూడండి, 7:117-120.

2. చూడండి, 71:23.

3. అంటే కుడిచేయి ఎడమకాలు.

4. ఇక్కడ మాంత్రికులు అవిశ్వాసులుగా ఉన్నప్పుడు ఫిర్'ఔన్‌ను సంతోషపరచటంలో నిమగ్నులై ఉండిరి. ప్రాపంచిక వ్యామోహంలో పడి ఉండిరి, కాబట్టి: 'మేము గెలిస్తే మాకు బహుమానం దొరుకుతుంది కదా?' అని అడిగారు. కాని వారికి మార్గ దర్శకత్వం దొరికి మూసా ('అ.స.) ఆరాధించే ప్రభువే నిజమైన ప్రభువు అని తెలిసినపుడు, వారు అల్లాహ్ (సు.తా.) సాన్నిధ్యాన్ని పొందటానికి ఇహలోక భోగభాగ్యాలనే కాదు, తమ జీవితాలను కూడా కోల్పోవటానికి సిద్ధపడ్డారు. ఎంత గొప్ప దైవభీతిని (తఖ్వా) కనబరచారో చూడండి.

www.Quranpdf.blogspot.in

73. “నిశ్చయంగా, మేము మా ప్రభువునందే విశ్వాసముంచాము, ఆయన (అల్లాహ్)యే మా తప్పులను మరియు నీవు బలవంతంగా మా చేత చేయించిన మంత్ర తంత్రాలను క్షమించేవాడు. (ప్రతిఫల మివ్వటంలో) అల్లాహ్‌యే సర్వశ్రేష్ఠుడు మరియు శాశ్వతంగా ఉండేవాడు (నిత్యుడు).”[1]

إِنَّآ ءَامَنَّا بِرَبِّنَا لِيَغْفِرَ لَنَا خَطَٰيَٰنَا وَمَآ أَكْرَهْتَنَا
عَلَيْهِ مِنَ ٱلسِّحْرِ ۗ وَٱللَّهُ خَيْرٌ وَأَبْقَىٰٓ ٧٣

74. నిశ్చయంగా, తన ప్రభువు ముందు పాపాత్ముడిగా హాజరయ్యేవాడికి తప్పక నరకం గలదు. అందులో వాడు చావనూ లేడు బ్రతకనూ లేడు!

إِنَّهُۥ مَن يَأْتِ رَبَّهُۥ مُجْرِمًا فَإِنَّ لَهُۥ جَهَنَّمَ
لَا يَمُوتُ فِيهَا وَلَا يَحْيَىٰ ٧٤

75. ఎవడైతే విశ్వాసిగా హాజరవుతాడో మరియు సత్కార్యాలు చేసి ఉంటాడో,[2] అలాంటి వారికి ఉన్నత స్థానాలుంటాయి -

وَمَن يَأْتِهِۦ مُؤْمِنًا قَدْ عَمِلَ ٱلصَّٰلِحَٰتِ فَأُو۟لَٰٓئِكَ
لَهُمُ ٱلدَّرَجَٰتُ ٱلْعُلَىٰ ٧٥

76. శాశ్వతమైన స్వర్గవనాలు! వాటి క్రింద సెలయేళ్ళు పారుతూ ఉంటాయి. వారందులో శాశ్వతంగా ఉంటారు. మరియు ఇదే పుణ్యవంతులకు దొరికే ప్రతిఫలం.

جَنَّٰتُ عَدْنٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ
خَٰلِدِينَ فِيهَا ۚ وَذَٰلِكَ جَزَآءُ مَن تَزَكَّىٰ ٧٦

77. మరియు వాస్తవానికి, మేము మూసాకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా ఇలా తెలిపాము[3]: “నా దాసులను రాత్రివేళ తీసుకొని బయలుదేరు మరియు వారికొరకు సముద్రం నుండి తడిలేని మార్గాన్ని ఏర్పరచు; వెంబడించి పట్టుబడతావేమోనని భయపడకు, (సముద్రంలో మునిగి పోతావేమోనని కూడా) భీతిచెందకు.”[4]

وَلَقَدْ أَوْحَيْنَآ إِلَىٰ مُوسَىٰٓ أَنْ أَسْرِ بِعِبَادِى
فَٱضْرِبْ لَهُمْ طَرِيقًا فِى ٱلْبَحْرِ يَبَسًا لَّا تَخَٰفُ
دَرَكًا وَلَا تَخْشَىٰ ٧٧

78. ఆ పిదప ఫిర్'ఔన్ తన సేనలతో వారిని

فَأَتْبَعَهُمْ فِرْعَوْنُ بِجُنُودِهِۦ فَغَشِيَهُم مِّنَ ٱلْيَمِّ

---

1. అబ్'ఖా, అల్-బా'ఖి: The Ever-Lasting. He whose existence will have no end. నిత్యుడు, శాశ్వితుడు, చిరస్థాయిగా ఉండేవాడు. చూడండి, 55:26-27, (సేకరించబడిన పదం). ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

2. సత్కార్యాలు చేయకుండా కేవలం విశ్వసించటం మాత్రమే పునరుత్థాన దినమున ఏ విధంగాను ఉపయోగకరం కాదు. చూడండి, 6:158.

3. చూడండి, 7:130.

4. చూడండి, 26:63-66.

www.Quranpdf.blogspot.in

مَا غَشِيَهُمْ ٧٨

వెంబడించి (అక్కడికి) చేరగానే, సముద్రం వారిని హఠాత్తుగా అలుముకొని క్రమ్ముకున్నది.

وَأَضَلَّ فِرْعَوْنُ قَوْمَهُ وَمَا هَدَىٰ ٧٩

79. మరియు ఫిర్'ఔన్ తనజాతి ప్రజలను మార్గభ్రష్టులుగా చేశాడు మరియు వారికి సన్మార్గం చూపలేదు.

يَا بَنِي إِسْرَائِيلَ قَدْ أَنجَيْنَاكُم مِّنْ عَدُوِّكُمْ وَوَاعَدْنَاكُمْ جَانِبَ الطُّورِ الْأَيْمَنَ وَنَزَّلْنَا عَلَيْكُمُ الْمَنَّ وَالسَّلْوَىٰ ٨٠

80. ఓ ఇస్రాయీ'ల్ సంతతివారలారా! వాస్తవానికి మేము, మిమ్మల్ని మీ శత్రువు నుండి విముక్తి కలిగించి, 'తూర్ పర్వతపు కుడివైపున మీతో వాగ్దానంచేసి, మీపై మన్న మరియు సల్వాలను అవతరింపజేశాము.[1]

كُلُوا مِن طَيِّبَاتِ مَا رَزَقْنَاكُمْ وَلَا تَطْغَوْا فِيهِ فَيَحِلَّ عَلَيْكُمْ غَضَبِي ۖ وَمَن يَحْلِلْ عَلَيْهِ غَضَبِي فَقَدْ هَوَىٰ ٨١

81. (ఇంకా ఇలా అన్నాము): "మేము మీకు ప్రసాదించిన మంచి ఆహారపదార్థాలను తినండి,[2] అందు తలబిరుసుతనం చేయకండి, అలా చేస్తే నా ఆగ్రహానికి గురికాగలరు. నా ఆగ్రహానికి గురిఅయిన వాడు తప్పక నాశనమవుతాడు.

وَإِنِّي لَغَفَّارٌ لِّمَن تَابَ وَآمَنَ وَعَمِلَ صَالِحًا ثُمَّ اهْتَدَىٰ ٨٢

82. అయితే, ఎవడైతే పశ్చాత్తాపపడి విశ్వసించి మరియు సత్కార్యాలు చేసి సన్మార్గంలో ఉంటాడో, అలాంటి వాని పట్ల నేను క్షమించేవాడను."[3] (3/4)

وَمَا أَعْجَلَكَ عَن قَوْمِكَ يَا مُوسَىٰ ٨٣

83. * మరియు (మూసా 'తూర్ పర్వతం మీద ఉన్నప్పుడు[4] అల్లాహ్ అన్నాడు): "ఓ మూసా! నీవు నీ జాతి వారిని విడిచి శీఘ్రంగా (ఇక్కడికి) వచ్చిన కారణమేమిటి?"

قَالَ هُمْ أُولَاءِ عَلَىٰ أَثَرِي وَعَجِلْتُ إِلَيْكَ

84. (మూసా) జవాబిచ్చాడు: "అదిగో! వారు

---

1. చూడండి, 19:52 మరియు 2:63.

2. మన్న మరియు సల్వాలను గురించి చూడండి, 2:57, 7:160. మన్న ఒక తియ్యని ఆహారపదార్థం. సల్వా ఒక రకమైన పక్షి (బుర్రపిట్ట, పూరెడుపిట్ట, కోలంకిపిట్ట లాంటిది).

3. అల్-'గప్ఫారు: Oft-Forgiving, Most Forgiving. క్షమించేవాడు, పాపాలను క్షమించేవాడు, ఎక్కువగా క్షమించేవాడు. ఇంకా చూడండి. అల్-గాఫిర్: క్షమాగుణ పరిపూర్ణుడు, 40:3. అల్-'గఫూరు: క్షమాశీలుడు, 2:173, అల్-'గప్ఫారు మరియు అల్-'గఫూరు అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

4. చూడండి, 2:51 మరియు 7:142.

www.Quranpdf.blogspot.in

رَبِّ لِتَرْضَىٰ ﴿٨٤﴾

నా వెనుక నా అడుగు జాడలలో వస్తూనే ఉన్నారు; నీవు నా పట్ల ప్రసన్నుడవు కావాలని, ఓ నా ప్రభూ! నేను త్వరత్వరగా నీ సాన్నిధ్యానికి వచ్చాను." [1]

قَالَ فَإِنَّا قَدْ فَتَنَّا قَوْمَكَ مِنْ بَعْدِكَ وَأَضَلَّهُمُ السَّامِرِيُّ ﴿٨٥﴾

85. (అల్లాహ్) అన్నాడు: "వాస్తవానికి! నీ వెనుక మేము, నీ జాతివారిని పరీక్షకు గురిచేశాము మరియు సామిరి వారిని మార్గభ్రష్టులుగా చేశాడు."

فَرَجَعَ مُوسَىٰ إِلَىٰ قَوْمِهِ غَضْبَانَ أَسِفًا ۚ قَالَ يَا قَوْمِ أَلَمْ يَعِدْكُمْ رَبُّكُمْ وَعْدًا حَسَنًا ۚ أَفَطَالَ عَلَيْكُمُ الْعَهْدُ أَمْ أَرَدْتُمْ أَنْ يَحِلَّ عَلَيْكُمْ غَضَبٌ مِنْ رَبِّكُمْ فَأَخْلَفْتُمْ مَوْعِدِي ﴿٨٦﴾

86. ఆ తరువాత మూసా కోపంతోనూ, విచారంతోనూ, తన జాతివారి వద్దకు తిరిగి వచ్చి అన్నాడు: "ఓ నాజాతి ప్రజలారా! ఏమీ? మీ ప్రభువు మీకు మంచి వాగ్దానం చేయలేదా? ఏమీ? ఒడంబడిక పూర్తికావటంలో ఏమైనా ఆలస్యమయిందా? లేదా! మీ ప్రభువు యొక్క ఆగ్రహం మీపై విరుచుకుపడాలని కోరుతున్నారా? అందుకేనా మీరు నాకు చేసిన వాగ్దానాన్ని భంగపరచారు?"

قَالُوا مَا أَخْلَفْنَا مَوْعِدَكَ بِمَلْكِنَا وَلَٰكِنَّا حُمِّلْنَا أَوْزَارًا مِنْ زِينَةِ الْقَوْمِ فَقَذَفْنَاهَا فَكَذَٰلِكَ أَلْقَى السَّامِرِيُّ ﴿٨٧﴾

87. వారు అన్నారు: "మేము నీకు చేసిన వాగ్దానాన్ని మాకు మేమై భంగపరచలేదు. కాని మాపై ప్రజల ఆభరణాల భారం మోపబడి ఉండెను, దానిని (అగ్నిలోకి) విసిరాము, ఇదేవిధంగా సామిరి కూడా వేశాడు."

فَأَخْرَجَ لَهُمْ عِجْلًا جَسَدًا لَهُ خُوَارٌ فَقَالُوا هَٰذَا إِلَٰهُكُمْ وَإِلَٰهُ مُوسَىٰ فَنَسِيَ ﴿٨٨﴾

88. తరువాత అతడు (సామిరి) వారికొక ఆవుదూడ విగ్రహాన్ని తయారుచేశాడు. దాని నుండి ఆవుదూడ అరుపువంటి శబ్దం వచ్చేది.[2] పిదప వారన్నారు: "ఇదే మీ ఆరాధ్య దైవం

---

1. ఇక్కడ స్పష్టమయ్యేది ఏమిటంటే ఒకజాతి చాలా కాలంవరకు దాస్యంలో ఉండి అకస్మాత్తుగా దానికి స్వాతంత్ర్యం దొరికితే, అది తన భూతకాలపు క్రమశిక్షణ లేని స్వభావాన్ని ఒకేసారి మార్చుకోలేదు. కాబట్టి ముందు తెలుపబడినట్లు, మూసా ('అ.స.) వెళ్ళిపోగానే, అతని జాతివారు, ఆవుదూడను ఆరాధ్యదైవంగా చేసుకున్నారు. ఎందుకంటే, అంతకు ముందు వారు ఈజిప్టులో విగ్రహారాధనకు అలవాటుపడి ఉండేవారు.

2. చూడండి, 7:148.

www.Quranpdf.blogspot.in

మరియు మూసా యొక్క ఆరాధ్య దైవం కూడాను, కాని అతను దానిని మరచిపోయాడు.''

أَفَلَا يَرَوْنَ أَلَّا يَرْجِعُ إِلَيْهِمْ قَوْلًا وَلَا يَمْلِكُ لَهُمْ ضَرًّا وَلَا نَفْعًا ﴿٨٩﴾

89. ఏమీ? అది వారికెలాంటి సమాధాన మివ్వజాలదనీ మరియు వారికెలాంటి కీడుగానీ, మేలుగానీ చేయజాలదని వారు చూడటం లేదా?[1]

وَلَقَدْ قَالَ لَهُمْ هَارُونُ مِن قَبْلُ يَٰقَوْمِ إِنَّمَا فُتِنتُم بِهِۦ ۖ وَإِنَّ رَبَّكُمُ ٱلرَّحْمَٰنُ فَٱتَّبِعُونِى وَأَطِيعُوٓا۟ أَمْرِى ﴿٩٠﴾

90. మరియు వాస్తవానికి హారూన్ ఇంతకు ముందు వారితో చెప్పి ఉన్నాడు: ''ఓ నాజాతి ప్రజలారా! దీని (ఈవిగ్రహం)తో మీరు పరీక్షింపబడుతున్నారు. మరియు నిశ్చయంగా ఆ అనంత కరుణామయుడే మీ ప్రభువు! కావున మీరు నన్నే అనుసరించండి మరియు నా ఆజ్ఞనే పాలించండి.''

قَالُوا۟ لَن نَّبْرَحَ عَلَيْهِ عَٰكِفِينَ حَتَّىٰ يَرْجِعَ إِلَيْنَا مُوسَىٰ ﴿٩١﴾

91. వారన్నారు: ''మూసా తిరిగి మావద్దకు వచ్చేవరకు, మేము దీనిని ఆరాధించకుండా ఉండలేము.''

قَالَ يَٰهَٰرُونُ مَا مَنَعَكَ إِذْ رَأَيْتَهُمْ ضَلُّوٓا۟ ﴿٩٢﴾

92. (మూసా, హారూన్‌తో) అన్నాడు: ''ఓ హారూన్! నీవు వారిని మార్గ భ్రష్టత్వంలో పడటం చూసినప్పుడు (వారిని వారించకుండా) నిన్ను ఎవరు ఆపారు?

أَلَّا تَتَّبِعَنِ ۖ أَفَعَصَيْتَ أَمْرِى ﴿٩٣﴾

93. ''నీ వెందుకు నన్ను అనుసరించలేదు? నీవు కూడా నా ఆజ్ఞను ఉల్లంఘించావా?''[2]

قَالَ يَبْنَؤُمَّ لَا تَأْخُذْ بِلِحْيَتِى وَلَا بِرَأْسِىٓ ۖ إِنِّى خَشِيتُ أَن تَقُولَ فَرَّقْتَ بَيْنَ بَنِىٓ إِسْرَٰٓءِيلَ

94. (హారూన్) అన్నాడు: ''నా తల్లి కుమారుడా (సోదరుడా)! నా గడ్డాన్ని గానీ, నా తల వెంట్రుకలను గానీ పట్టిలాగకు. 'వాస్తవానికి ఇస్రాయీల్ సంతతి

---

1. అల్లాహ్ (సు.తా.) వారి బుద్ధిహీనతను స్పష్టంచేస్తున్నాడు. ఆ ఆవుదూడ వారి ప్రశ్నకు సమాధాన మివ్వజాలదూ మరియు వారికెలాంటి లాభం గానీ నష్టం గానీ చేయజాలదూ, అని తెలిసికూడా వారు దానిని ఆరాధించడం, బుద్ధిహీనత కాక మరేమిటి? ఆరాధ్య దేవుడు అల్లాహ్ (సు.తా.) మాత్రమే, ఆయనే తన దాసుల మొర వింటాడు మరియు వారికి లాభం గానీ, నష్టం గానీ చేయగల శక్తిసామర్థ్యాలు కలిగి ఉన్నాడు.

2. చూడండి, 7:142.

www.Quranpdf.blogspot.in

وَلَمۡ تَرۡقُبۡ قَوۡلِيۡ ﴿٩٤﴾

వారిలో విభేదాలు కల్పించావు, నీవు నా మాటను లక్ష్యపెట్ట లేదు.' అని, నీవు అంటావేమోనని నేను భయపడ్డాను."[1]

قَالَ فَمَا خَطۡبُكَ يٰسَامِرِيُّ ﴿٩٥﴾

95. (మూసా) అన్నాడు: "ఓ సామిరీ! ఇక నీ సంగతేమిటీ?"

قَالَ بَصُرۡتُ بِمَا لَمۡ يَبۡصُرُوۡا بِهٖ فَقَبَضۡتُ قَبۡضَةً مِّنۡ اَثَرِ الرَّسُوۡلِ فَنَبَذۡتُهَا وَكَذٰلِكَ سَوَّلَتۡ لِيۡ نَفۡسِيۡ ﴿٩٦﴾

96. (సామిరీ) అన్నాడు: "వారు చూడని దానిని నేను చూశాను. ఆ తరువాత నేను సందేశహరుని (జిబ్రీల్)[2] పాదగుర్తుల నుండి ఒక పిడికెడు (మట్టిని) తీసుకొని దాని (ఆవుదూడ విగ్రహం) మీద వేశాను మరియు నా ఆత్మ నన్ను ఈ విధంగా ప్రేరేపించింది."

قَالَ فَاذۡهَبۡ فَاِنَّ لَكَ فِي الۡحَيٰوةِ اَنۡ تَقُوۡلَ لَا مِسَاسَ وَاِنَّ لَكَ مَوۡعِدًا لَّنۡ تُخۡلَفَهٗ وَانۡظُرۡ اِلٰٓى اِلٰهِكَ الَّذِيۡ ظَلۡتَ عَلَيۡهِ عَاكِفًا لَنُحَرِّقَنَّهٗ ثُمَّ لَنَنۡسِفَنَّهٗ فِي الۡيَمِّ نَسۡفًا ﴿٩٧﴾

97. (మూసా) అన్నాడు: "సరే వెళ్ళిపో! నిశ్చయంగా, నీ శిక్ష ఏమిటంటే, నీవు జీవితాంతం 'నన్ను ముట్టవద్దు' (లా మిసాస) అని, అంటూఉంటావు. మరియు నిశ్చయంగా, నీకు (వచ్చే జీవితంలో శిక్ష) నిర్ణయించబడిఉంది, దానినుండి నీవు తప్పించుకోలేవు. ఇక నీవు, భక్తుడవైన నీ ఆరాధ్య దైవాన్ని చూడు! మేము దానిని నిశ్చయంగా, కాల్చుతాము తరువాత దానిని భస్మంచేసి సముద్రంలో విసిరివేస్తాము."[3]

اِنَّمَاۤ اِلٰهُكُمُ اللّٰهُ الَّذِيۡ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ؕ وَسِعَ كُلَّ شَيۡءٍ عِلۡمًا ﴿٩٨﴾

98. నిశ్చయంగా, మీ ఆరాధ్య దైవం అల్లాహ్ మాత్రమే. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన జ్ఞానం ప్రతిదానిని ఆవరించి ఉంది.

كَذٰلِكَ نَقُصُّ عَلَيۡكَ مِنۡ اَنۡۢبَآءِ مَا قَدۡ سَبَقَ ۚ وَقَدۡ اٰتَيۡنٰكَ مِنۡ لَّدُنَّا ذِكۡرًا ۖۚ ﴿٩٩﴾

99. (ఓ ము'హమ్మద్!) ఈ విధంగా మేము పూర్వం జరిగిన గాథలను నీకు వినిపిస్తున్నాము. మరియు వాస్తవంగా మేము, మా తరఫునుండి నీకు

---

1. దీని వివరాలకు చూడండి, 7:150.

2. చాలామంది వ్యాఖ్యాతలు రసూల్ అంటే ఇక్కడ జిబ్రీల్ ('అ.స.) అనే వ్యాఖ్యానించారు.

3. దీనితో విశదమయ్యేదేమిటంటే, షిర్క్ వైపుకు మరల్చే ప్రతిదానిని నాశనం చేయాలి. అది జిబ్రీల్ ('అ.స.) పాదగుర్తుల మట్టి అయినా సరే! దానిని ప్రసాదంగా బావించి ఆరాధిస్తే, అదికూడా షిర్కే.

www.Quranpdf.blogspot.in

హితోపదేశాన్ని (ఈ ఖుర్ఆన్‌ను) ప్రసాదించాము.

مَنْ أَعْرَضَ عَنْهُ فَإِنَّهُ يَحْمِلُ يَوْمَ الْقِيَامَةِ وِزْرًا ﴿١٠٠﴾

100. దీని నుండి ముఖం త్రిప్పుకునే వాడు పునరుత్థాన దినమున (గొప్ప పాప) భారాన్ని భరిస్తాడు.

خَالِدِينَ فِيهِ ۖ وَسَاءَ لَهُمْ يَوْمَ الْقِيَامَةِ حِمْلًا ﴿١٠١﴾

101. అదే స్థితిలో వారు శాశ్వతంగా ఉంటారు. పునరుత్థానదినమున వారికాభారం ఎంతో దుర్భరమైనదిగా ఉంటుంది.

يَوْمَ يُنْفَخُ فِي الصُّورِ ۚ وَنَحْشُرُ الْمُجْرِمِينَ يَوْمَئِذٍ زُرْقًا ﴿١٠٢﴾

102. ఆ దినమున బాకా ('సూర్) ఊదబడు తుంది.[1] మరియు మేము అపరాధులను ఒక చోట జమచేస్తాము. ఆ రోజు వారి కళ్ళు (భయంతో) నీలమైపోతాయి.

يَتَخَافَتُونَ بَيْنَهُمْ إِنْ لَبِثْتُمْ إِلَّا عَشْرًا ﴿١٠٣﴾

103. వారు ఒకరితోనొకరు ఇలా గుసగుస లాడుకుంటారు: "మీరు (భూమిలో) పది (రోజుల) కంటే ఎక్కువ ఉండలేదు."[2]

نَحْنُ أَعْلَمُ بِمَا يَقُولُونَ إِذْ يَقُولُ أَمْثَلُهُمْ طَرِيقَةً إِنْ لَبِثْتُمْ إِلَّا يَوْمًا ﴿١٠٤﴾

104. వారు ఏమి మాట్లాడుకుంటున్నారో మాకు బాగా తెలుసు. వారిలో మంచి తెలివి గలవారు: "మీరు కేవలం ఒక్కదినం మాత్రమే ఉన్నారు!" అని అంటారు.

وَيَسْأَلُونَكَ عَنِ الْجِبَالِ فَقُلْ يَنْسِفُهَا رَبِّي نَسْفًا ﴿١٠٥﴾

105. మరియు వారు నిన్ను పర్వతాలను గురించి అడుగుతున్నారు. వారితో అను: "నా ప్రభువు వాటిని ధూళిగా మార్చి ఎగురవేస్తాడు.

فَيَذَرُهَا قَاعًا صَفْصَفًا ﴿١٠٦﴾

106. "ఆ తరువాత దానిని (భూమిని) చదునైన మైదానంగా చేసివేస్తాడు.

لَا تَرَىٰ فِيهَا عِوَجًا وَلَا أَمْتًا ﴿١٠٧﴾

107. "నీవు దానిలో ఎలాంటి పల్లం గానీ, మిట్ట గానీ చూడలేవు."[3]

---

1. 'సూర్: అంటే ఖర్న్, బాకా. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో ఇస్రాఫీల్ ('అ.స.) దానిని ఊదుతారు. అప్పుడు పునరుత్థానం ఆవరిస్తుంది. (ముస్నద్ అ'హ్మద్, 2/191) దాదాపు ఇలాంటి 'హదీసే' తిర్మిజీ'లో కూడా ఉంది. మొదటి శబ్దంతో అందరూ మరణిస్తారు. రెండవసారి బాకా ఊదగానే అందరూ తిరిగి సజీవులుగా లేచి వస్తారు.

2. ఈ విధమైన ఆయత్‌ల కొరకు చూడండి, 2:259, 17:52, 18:19, 23:112-113, 30:55, 79:46.

3. చూడండి, 14:48.

www.Quranpdf.blogspot.in

يَوْمَئِذٍ يَتَّبِعُونَ الدَّاعِيَ لَا عِوَجَ لَهُ ۖ وَخَشَعَتِ
الْأَصْوَاتُ لِلرَّحْمَٰنِ فَلَا تَسْمَعُ إِلَّا هَمْسًا ﴿١٠٨﴾

108. ఆ రోజు అందరూ పిలిచే వానిని వెంబడిస్తారు, అతని నుండి తొలగిపోరు.[1] అనంత కరుణామయుని ముందు వారి కంఠస్వరాలన్నీ అణిగిపోయి ఉంటాయి, కావున నీవు గొణుగులు తప్పమరేమీ వినలేవు.

يَوْمَئِذٍ لَّا تَنفَعُ الشَّفَاعَةُ إِلَّا مَنْ أَذِنَ لَهُ الرَّحْمَٰنُ
وَرَضِيَ لَهُ قَوْلًا ﴿١٠٩﴾

109. ఆ రోజు సిఫారసు ఏ మాత్రం పనికిరాదు. కానీ! అనంత కరుణామయుడు ఎవరికైనా అనుమతినిచ్చి, అతని మాట ఆయనకు సమ్మతమైనదైతేనే తప్ప![2]

يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا يُحِيطُونَ
بِهِ عِلْمًا ﴿١١٠﴾

110. (ఎందుకంటే!) ఆయనకు - వారికి ప్రత్యక్షంగా నున్నది మరియు పరోక్షంగా నున్నది - అంతా తెలుసు, కాని వారు తమ జ్ఞానంతో ఆయనను గ్రహించజాలరు.[3] (7/8)

وَعَنَتِ الْوُجُوهُ لِلْحَيِّ الْقَيُّومِ ۖ وَقَدْ خَابَ مَنْ
حَمَلَ ظُلْمًا ﴿١١١﴾

111. * మరియు సజీవుడు, విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు అయిన, ఆయన (అల్లాహ్) ముందు అందరి ముఖాలు నమ్రతతో వంగి ఉంటాయి. మరియు దుర్మార్గాన్ని అవలంబించిన వాడు, నిశ్చయంగా విఫలుడవుతాడు.[4]

وَمَن يَعْمَلْ مِنَ الصَّالِحَاتِ وَهُوَ مُؤْمِنٌ فَلَا يَخَافُ
ظُلْمًا وَلَا هَضْمًا ﴿١١٢﴾

112. మరియు సత్కార్యాలు చేస్తూ, విశ్వాసియై ఉన్నవానికి ఎలాంటి అన్యాయం గానీ, నష్టంగానీ జరుగునేమోనని భయపడే అవసరం ఉండదు.[5]

---

1. ఆపిలిచే వాని నుండి తప్పించుకొని అటూ ఇటూ పోకుండా అతనివెంబడే పోతారు.

2. ఈ విధమైన ఆయత్ ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. చూడండి, 53:26, 21:28, 34:23, 10:3, 78:38, 2:255, 19:87 మొదలైనవి.

3. అల్లాహ్ (సు.తా.)కు ప్రతి ఒక్కరి విషయం తెలుసు, కాబట్టి ఎవరు ఎక్కువ సత్పురుషులో ఆయనకు బాగా తెలుసు. అల్లాహ్ (సు.తా.) తప్ప మరెవ్వరూ అది ఎరుగరు. కావున సిఫారసు చేసే అర్హతగల వానిని ఆయనే ఎన్నుకుంటాడు.

4. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ప్రతివానికి అతని హక్కు చెల్లించండి. లేకుంటే పునరుత్థాన దినమున ఇవ్వవలసి ఉంటుంది.' మరొక 'హదీస్'లో ఉంది: 'దుర్మార్గం నుండి దూరంగా ఉండండి, షిర్క్ మహా దుర్మార్గం (''జుల్మెఆ''జీమ్), అది క్షమించబడదు.' ('స. ముస్లిం).

5. చూడండి, 16:96-97.

www.Quranpdf.blogspot.in

وَكَذٰلِكَ اَنۡزَلۡنٰهُ قُرۡاٰنًا عَرَبِيًّا وَّصَرَّفۡنَا فِيۡهِ مِنَ الۡوَعِيۡدِ لَعَلَّهُمۡ يَتَّقُوۡنَ اَوۡ يُحۡدِثُ لَهُمۡ ذِكۡرًا ﴿۱۱۳﴾

113. మరియు ఈ విధంగా, మేము ఈ ఖుర్ఆన్‌ను 'అరబ్బీ భాషలో క్రమక్రమంగా అవతరింపజేశాము. మరియు ఇందులో పలు రకాల హెచ్చరికలుచేశాము. బహుశా వారు దైవభీతి కలిగిఉంటారేమోనని; లేదా! వారు ఉపదేశం గ్రహిస్తారేమోనని.[1]

فَتَعٰلَى اللّٰهُ الۡمَلِكُ الۡحَقُّ ۚ وَلَا تَعۡجَلۡ بِالۡقُرۡاٰنِ مِنۡ قَبۡلِ اَنۡ يُّقۡضٰٓى اِلَيۡكَ وَحۡيُهٗ ۚ وَقُلۡ رَّبِّ زِدۡنِىۡ عِلۡمًا ﴿۱۱۴﴾

114. అల్లాహ్ అత్యున్నతుడు, విశ్వ సార్వభౌముడు,[2] పరమసత్యుడు. (ఓ ము'హమ్మద్!) నీకు ఖుర్ఆన్ సందేశం (వ'హీ) పూర్తిగా అవతరింపజేయబడేవరకు దానిని గురించి తొందరపడకు. మరియు ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! నా జ్ఞానాన్ని వృద్ధిపరచు!"[3]

وَلَقَدۡ عَهِدۡنَاۤ اِلٰۤى اٰدَمَ مِنۡ قَبۡلُ فَنَسِىَ وَلَمۡ نَجِدۡ لَهٗ عَزۡمًا ﴿۱۱۵﴾

115. మరియు వాస్తవానికి, మేము ఇంతకు పూర్వం ఆదమ్‌తో ఒక వాగ్దానం చేయంచి ఉన్నాము, కాని అతడు దానిని మరచిపోయాడు మరియు మేము అతనిలో స్థిరత్వాన్ని చూడలేదు.[4]

وَاِذۡ قُلۡنَا لِلۡمَلٰٓئِكَةِ اسۡجُدُوۡا لِاٰدَمَ فَسَجَدُوۡۤا اِلَّاۤ اِبۡلِيۡسَ ؕ اَبٰى ﴿۱۱۶﴾

116. మరియు మేము దేవదూతలతో: "ఆదమ్‌కు[5] సాష్టాంగం (సజ్దా) చేయండి." అని ఆజ్ఞాపించినపుడు ఒక్క ఇబ్లీస్ తప్ప అందరూ సాష్టాంగం (సజ్దా) చేశారు. అతడు నిరాకరించాడు.

---

1. చూడండి, 12:2, 13:37, 14:4, 19:97.

2. అల్-మలికు: చూడండి, 23:116, 59:23, 62:1, Sovereign, సార్వభౌముడు, విశ్వాధిపతి. అల్-మలీక్: Mighty Emperor, చక్రవర్తి, సర్వాధికారి, 54:55. మాలికు: Master, Owner, ప్రతిదాని నిజ స్వామి, చూడండి, 1:4. మాలికుల్-ముల్క్: Sovereign, of the Universe, విశ్వ సామ్రాట్టు, విశ్వసామ్రాజ్యాధిపతి, చూడండి, 3:26.

3. ఖుర్ఆన్ అవతరణకు చూడండి, 75:16-19 మరియు 25:32.

4. ఆ వాగ్దానం ఏమిటంటే ఒక ప్రత్యేక వృక్షపు దరిదాపులకు పోగూడదని, అంటే ఆ వృక్షపు ఫలాలు తినకూడదని. కాని షైతాన్ అతనిని('అ.స.) మరియు అతని ('అ.స.) భార్యను తన వలలోకి తీసుకొని: 'ఆ వృక్షపు ఫలాలను తినటంవల్ల మీరు చిరంజీవులవుతారు.' అని చెప్పి, వారిచేత ఆ ఫలాన్ని తినిపించి, అల్లాహ్ (సు.తా.)తో చేసిన వాగ్దానాన్ని భంగం చేయించాడు.

5. ఆదమ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 2:30-34, 15:28-34.

www.Quranpdf.blogspot.in

فَقُلْنَا يَٰٓـَٔادَمُ إِنَّ هَٰذَا عَدُوٌّ لَّكَ وَلِزَوْجِكَ فَلَا يُخْرِجَنَّكُمَا مِنَ ٱلْجَنَّةِ فَتَشْقَىٰٓ ﴿١١٧﴾

117. అప్పుడు అన్నాము: "ఓ ఆదమ్! నిశ్చయంగా, ఇతడు నీకు మరియు నీ భార్యకు శత్రువు, కాబట్టి ఇతడిని, మీ ఇద్దరిని స్వర్గం నుండి వెడలగొట్టనివ్వకండి అలా అయితే మీరు దురవస్థకు గురి కాగలరు.[1]

إِنَّ لَكَ أَلَّا تَجُوعَ فِيهَا وَلَا تَعْرَىٰ ﴿١١٨﴾

118. "నిశ్చయంగా, ఇక్కడ నీవు ఆకలి గొనవూ మరియు వస్త్రహీనుడవూ (దిగంబరుడవూ) కావు.[2]

وَأَنَّكَ لَا تَظْمَؤُا۟ فِيهَا وَلَا تَضْحَىٰ ﴿١١٩﴾

119. "మరియు నిశ్చయంగా ఇందులో నీకు దాహమూ కలుగదు మరియు ఎండకూడా తగలదు."

فَوَسْوَسَ إِلَيْهِ ٱلشَّيْطَٰنُ قَالَ يَٰٓـَٔادَمُ هَلْ أَدُلُّكَ عَلَىٰ شَجَرَةِ ٱلْخُلْدِ وَمُلْكٍ لَّا يَبْلَىٰ ﴿١٢٠﴾

120. అప్పుడు షైతాన్ అతని మనస్సులో కలతలు రేకెత్తిస్తూ అన్నాడు: "ఓ ఆదమ్! శాశ్వతజీవితాన్ని మరియు అంతంకాని సామ్రాజ్యాన్ని, ఇచ్చే వృక్షాన్ని నీకు చూపనా?"

فَأَكَلَا مِنْهَا فَبَدَتْ لَهُمَا سَوْءَٰتُهُمَا وَطَفِقَا يَخْصِفَانِ عَلَيْهِمَا مِن وَرَقِ ٱلْجَنَّةِ ۚ وَعَصَىٰٓ ءَادَمُ رَبَّهُۥ فَغَوَىٰ ﴿١٢١﴾

121. ఆ పిదప వారిద్దరు దాని నుండి (ఫలాన్ని) తినగానే వారిద్దరికి, వారి దిగంబరత్వం వ్యక్తం కాసాగింది.[3] మరియు వారిద్దరు స్వర్గపు ఆకులను తమమీద కప్పుకోసాగారు. (ఈ విధంగా) ఆదమ్ తన ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించి, సన్మార్గం నుండి తప్పిపోయాడు.

ثُمَّ ٱجْتَبَٰهُ رَبُّهُۥ فَتَابَ عَلَيْهِ وَهَدَىٰ ﴿١٢٢﴾

122. ఆ తరువాత అతని ప్రభువు, అతనిని (తన కారుణ్యానికి) ఎన్నుకొని, అతని పశ్చాత్తాపాన్ని స్వీకరించి, అతనికి మార్గదర్శకత్వం చేశాడు.

قَالَ ٱهْبِطَا مِنْهَا جَمِيعًۢا ۖ بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ

123. (అల్లాహ్) అన్నాడు: "మీరిద్దరూ కలసి ఇక్కడినుండి దిగిపోండి. మీరు ఒకరికొకరు

---

1. తష్ఖా: అంటే ప్రయాస, కష్టం, కఠినం. ఏమిటంటే, స్వర్గంలో మానవుని అత్యవసర వసతులు అంటే ఆహారపానీయాలు, వస్త్రాలు మరియు నివాసం అన్నీ కోరినవెంటనే లభిస్తాయి. వాటికొరకు కష్టపడే అవసరం వుండదు. కాని, ఇహలోకంలో వాటి కొరకు మానవుడు ప్రయాసపడుతూ వుంటాడు. అదే దీని అర్థం.

2. చూడండి, 7:20-22.

3. వారి దిగంబరత్వం వ్యక్తం కాసాగింది. చూడండి, 7:26-27.

www.Quranpdf.blogspot.in

فَإِمَّا يَأْتِيَنَّكُم مِّنِّي هُدًى فَمَنِ اتَّبَعَ هُدَايَ
فَلَا يَضِلُّ وَلَا يَشْقَىٰ ﴿١٢٣﴾

శత్రువులై[1] ఉంటారు. కాని నా తరఫునుండి మీకు మార్గదర్శకత్వం తప్పక వస్తూ ఉంటుంది, కావున నా మార్గదర్శకత్వాన్ని అనుసరించే వాడు, మార్గభ్రష్టుడూ కాడు మరియు దురవస్థకూ గురికాడు.

وَمَنْ أَعْرَضَ عَن ذِكْرِي فَإِنَّ لَهُ مَعِيشَةً
ضَنكًا وَنَحْشُرُهُ يَوْمَ الْقِيَامَةِ أَعْمَىٰ ﴿١٢٤﴾

124. "మరియు ఎవడైతే నా సందేశం నుండి విముఖుడవుతాడో నిశ్చయంగా, అతని జీవితం ఇరుకైపోతుంది మరియు పునరుత్థాన దినమున అతనిని అంధునిగా లేపుతాము."

قَالَ رَبِّ لِمَ حَشَرْتَنِي أَعْمَىٰ وَقَدْ كُنتُ بَصِيرًا ﴿١٢٥﴾

125. అప్పుడతడు అంటాడు: "ఓ నా ప్రభూ! నన్నెందుకు గ్రుడ్డివానిగా లేపావు, వాస్తవానికి నేను (ప్రపంచంలో) చూడగలిగేవాణ్ణి కదా?"

قَالَ كَذَٰلِكَ أَتَتْكَ آيَاتُنَا فَنَسِيتَهَا ۖ وَكَذَٰلِكَ الْيَوْمَ
تُنسَىٰ ﴿١٢٦﴾

126. అప్పుడు (అల్లాహ్) అంటాడు: "మా సూచనలు నీ వద్దకు వచ్చినపుడు, నీవు వాటిని విస్మరించావు. మరియు అదేవిధంగా ఈ రోజు నీవు విస్మరించబడుతున్నావు."

وَكَذَٰلِكَ نَجْزِي مَنْ أَسْرَفَ وَلَمْ يُؤْمِن بِآيَاتِ رَبِّهِ ۚ
وَلَعَذَابُ الْآخِرَةِ أَشَدُّ وَأَبْقَىٰ ﴿١٢٧﴾

127. మరియు ఈ విధంగా, మేము మితిమీరి ప్రవర్తిస్తూ తనప్రభువు సూచనలను విశ్వసించని వానికి ప్రతీకారంచేస్తాము. మరియు పరలోక శిక్ష ఎంతో కఠినమైనది మరియు శాశ్వతమైనది.

أَفَلَمْ يَهْدِ لَهُمْ كَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّنَ الْقُرُونِ
يَمْشُونَ فِي مَسَاكِنِهِمْ ۗ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّأُولِي النُّهَىٰ ﴿١٢٨﴾

128. వీరికి పూర్వం గడిచిన ఎన్నోతరాలను మేము నాశనంచేసిఉన్నాము. వీరు వారి నివాసస్థలాలలో తిరుగుతున్నారు. ఏమీ? దీని వలన కూడా వీరికి మార్గదర్శకత్వం లభించలేదా? నిశ్చయంగా, ఇందులో అర్థం చేసుకొనేవారికి ఎన్నో సూచనలున్నాయి.

وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ لَكَانَ لِزَامًا وَأَجَلٌ
مُّسَمًّى ﴿١٢٩﴾

129. మరియు నీ ప్రభువు నుండి మొదట్లోనే ఒక గడువు కాలం నిర్ణయించబడి ఉండకపోతే, వీరికి ఈ పాటికే (శిక్ష) తప్పక

1. అంటే మానవుడు మరియు షై'తాన్ చూడండి, 7:24 మరియు 2:36.

www.Quranpdf.blogspot.in

విధించబడి ఉండేది. కాని (వీరి) గడువు కాలం నిర్ణయించబడి ఉంది.[1]

فَاصْبِرْ عَلَىٰ مَا يَقُولُونَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوعِ
الشَّمْسِ وَقَبْلَ غُرُوبِهَا ۖ وَمِنْ آنَاءِ اللَّيْلِ فَسَبِّحْ
وَأَطْرَافَ النَّهَارِ لَعَلَّكَ تَرْضَىٰ ﴿١٣٠﴾

130. కావున (ఓ ము'హమ్మద్!) వారు పలికే మాటలకు నీవు ఓర్పు వహించు. సూర్యుడు ఉదయించక ముందు మరియు అస్తమించక ముందు నీ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయన స్తోత్రం చెయ్యి. మరియు రాత్రి సమయాలలో మరియు పగటి వేళలలో కూడా ఆయన పవిత్రతను కొనియాడు.[2] అప్పుడు నీవు సంతుష్టుడవవుతావు!

وَلَا تَمُدَّنَّ عَيْنَيْكَ إِلَىٰ مَا مَتَّعْنَا بِهِ أَزْوَاجًا
مِّنْهُمْ زَهْرَةَ الْحَيَاةِ الدُّنْيَا لِنَفْتِنَهُمْ فِيهِ ۚ
وَرِزْقُ رَبِّكَ خَيْرٌ وَأَبْقَىٰ ﴿١٣١﴾

131. మేము వారిలో చాలా మందికి - వాటితో వారిని పరీక్షించటానికి - వారు అనుభవించటానికి, ఇచ్చిన ఇహలోక జీవిత శోభను నీవు కళ్ళెత్తి చూడకు.[3] నీ ప్రభువు ఇచ్చే జీవనోపాధియే అత్యుత్తమమైనది మరియు చిరకాలముండేది.[4]

وَأْمُرْ أَهْلَكَ بِالصَّلَاةِ وَاصْطَبِرْ عَلَيْهَا ۖ لَا
نَسْأَلُكَ رِزْقًا ۖ نَّحْنُ نَرْزُقُكَ ۗ وَالْعَاقِبَةُ

132. మరియు నీ కుటుంబం వారిని నమా'జ్ చేయమని ఆజ్ఞాపించు; మరియు స్వయంగా నీవు కూడా దానిని సహనంతో పాటించు. మేము

---

1. అల్లాహ్ (సు.తా.) పాపం చేసేవారిని వెనువెంటనే శిక్షిస్తే ప్రపంచంలో ఒక్కడు కూడా శిక్షించబడకుండా ఉండడు. ఇది అల్లాహ్(సు.తా.)కు తెలుసు, కాబట్టి ఆయన (సు.తా.) ప్రతి ఒక్కరికి పశ్చాత్తాపపడటానికి గడువు ఇస్తాడు. ఇదే అల్లాహ్ (సు.తా.) విధానం (సాంప్రదాయం). ఇక ఆ సమయం వచ్చిన తరువాత ఆయన శిక్షనుండి తప్పించేవారు ఎవ్వరూ ఉండరు. అందుకే నీవు సత్యతిరస్కారులను భోగభాగ్యాలతో విర్రవీగుతూ ఉండటాన్ని చూస్తున్నావు. చూడండి,10:11,16:61,18:58.

2. చూడండి, 11:114.

3. ఇలాంటి సందేశానికి చూడండి, 3:196-197,15:88 మరియు 18:7 మొదలైనవి.

4. ఒకసారి 'ఉమర్ (ర'ది.'అ.) దైవప్రవక్త ('స'అస) దగ్గరికి వచ్చారు. అతను ఒక చాపమీద పండుకొని ఉన్నది చూసి ఏడ్వసాగారు. అతని ఇంట్లో రెండు చర్మాల కంటే ఎక్కువ ఏమీ లేవు. దైవప్రవక్త ('స'అస) అతని ఏడ్పుకు కారణమడగగా, 'ఉమర్ (ర'ది.'అ.) ఇలా జవాబిచ్చారు: ' 'ఖైసర్ మరియు కిస్రాలు ఎన్నో భోగభాగ్యాలలో మునిగిఉన్నారు. మీరేమో అత్యుత్తమ సృష్టి అయికూడా ఈ స్థితిలో ఉన్నారు.' దానికి దైవప్రవక్త ('స'అస) అన్నారు: '' 'ఉమర్ (ర'ది.'అ.) నీకు ఇంకా సందేహముందా? ఎవరికైతే కేవలం ఇహలోకంలోనే భోగభాగ్యాలు ఇవ్వబడ్డాయో వారే వీరు. వీరికి పరలోకంలో ఏమీ మిగలదు.'' ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

www.Quranpdf.blogspot.in

لِلتَّقْوٰى ﴿١٣٢﴾

నీ నుండి జీవనోపాధిని ఆశించము. మేమే నీకు జీవనోపాధిని ఇచ్చేవారము. చివరకు దైవభీతి గలవారిదే ఉత్తమ ముగింపు.

وَقَالُوْا لَوْلَا يَاْتِيْنَا بِاٰيَةٍ مِّنْ رَّبِّهٖ ۭ اَوَلَمْ تَاْتِهِمْ بَيِّنَةُ مَا فِي الصُّحُفِ الْاُوْلٰى ﴿١٣٣﴾

133. మరియు వారంటారు: ''ఇతను (ఈ ప్రవక్త) తన ప్రభువునుండి ఏదైనా ఒక అద్భుత సూచన (మహిమ) ఎందుకు తీసుకురాడు?'' ఏమీ? పూర్వపు గ్రంథాలలో పేర్కొనబడిన స్పష్టమైన నిదర్శనం వారివద్దకు రాలేదా?[1]

وَلَوْ اَنَّآ اَهْلَكْنٰهُمْ بِعَذَابٍ مِّنْ قَبْلِهٖ لَقَالُوْا رَبَّنَا لَوْلَآ اَرْسَلْتَ اِلَيْنَا رَسُوْلًا فَنَتَّبِعَ اٰيٰتِكَ مِنْ قَبْلِ اَنْ نَّذِلَّ وَنَخْزٰى ﴿١٣٤﴾

134. ఒకవేళ మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను / ము'హమ్మద్‌ను) పంపక ముందే వారిని శిక్షించి ఉంటే! వారు అనేవారు: ''ఓ మా ప్రభూ! నీవు మా వద్దకు ఒక సందేశహరుణ్ణి ఎందుకు పంపలేదు? (అలా చేస్తే) నిశ్చయంగా, మేము - అవమానం పొంది, అగౌరవంపాలు కాక ముందే - నీ సూచనలను పాటించేవారం కదా?''[2]

قُلْ كُلٌّ مُّتَرَبِّصٌ فَتَرَبَّصُوْا ۚ فَسَتَعْلَمُوْنَ مَنْ اَصْحٰبُ الصِّرَاطِ السَّوِيِّ وَمَنِ اهْتَدٰى ﴿١٣٥﴾

135. వారితో ఇలా అను: ''ప్రతి ఒక్కడు (తన అంతిమ ఫలితం కొరకు) వేచి ఉన్నాడు. కావున మీరు కూడా వేచిఉండండి. సరైన మార్గంలో ఉన్న వారెవరో మరియు మార్గదర్శకత్వం పొందినవారెవరో, మీరు త్వరలోనే తెలుసుకుంటారు.''

---

1. ఇంకా చూడండి, 2:42 మరియు 61:6.

2. అల్లాహ్ (సు.తా.) ఎవరిని కూడా అజ్ఞానంతో చేసే తప్పుల కొరకు - వారికి మార్గదర్శకత్వం చూపనంతవరకు - శిక్షించడు. అంటే సన్మార్గాన్ని చూపిన తరువాత కూడా దాన్ని తిరస్కరించి మార్గభ్రష్టులైన వారిని శిక్షిస్తాడు. ఇంకా చూడండి, 6:131,15:4 మరియు 26:208-209.

www.Quranpdf.blogspot.in

21. సూరహ్ అల్-అంబియా'

سُورَةُ الأَنبِيَاءِ

ఈ సూరహ్‌లో చాలామంది ప్రవక్తల వృత్తాంతాలున్నాయి కావున దీనికి సూరతుల్ అంబియా' అనే పేరు ఇవ్వబడింది. ఇది మక్కాలో అతరింపజేయబడింది. ఇందులో **112** ఆయతులు ఉన్నాయి. విగ్రహారాధనకు విరుద్ధంగా ఇబ్రాహీం ('అ.స.) పాటుపడింది; అన్యాయానికి విరుద్ధంగా లూ'త్ ('అ.స.) పోరాటం; సహనం వహించిన అయ్యూబ్ ('అ.స.); ఇస్మా'యీల్, ఇద్రీస్ మరియు జు'ల్‌కిఫ్ల్ ('అలైహిమ్ స. ల) గాథలు ఉన్నాయి. క్రోధానికి విరుద్ధంగా యూనుస్ ('అ.స.) పడిన పాట్లు; 'జకరియ్యా ('అ.స.) మరియు సయ్యిదా మర్యమ్ ('అలైహా స.) మొదలైన వారి విషయాలూ కూడా ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. (*) మానవులతో లెక్క (తీసుకునే) సమయం సమీపించింది, అయినా వారు ఏమరుపాటులో పడి విముఖులై ఉన్నారు.[1]

اقْتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمْ وَهُمْ فِي غَفْلَةٍ مُّعْرِضُونَ ①

2. (కావున) వారి ప్రభువు తరఫునుండి వారి వద్దకు ఏ క్రొత్త సందేశం వచ్చినా, వారు దానిని పరిహసించకుండా వినలేరు.

مَا يَأْتِيهِم مِّن ذِكْرٍ مِّن رَّبِّهِم مُّحْدَثٍ إِلَّا اسْتَمَعُوهُ وَهُمْ يَلْعَبُونَ ②

3. వారి హృదయాలు వినోద క్రీడలలో (అశ్రద్ధలో) మునిగిఉన్నాయి. మరియు వారిలో దుర్మార్గానికి పాల్పడిన వారు రహస్య సంప్రదింపులు చేసుకొని (ఇలా అంటారు): "ఏమీ? ఇతను (ము'హమ్మద్) మీలాంటి ఒక సాధారణ మానవుడు కాడా?[2] అయినా మీరు చూస్తూవుండి కూడా, ఇతని మంత్రజాలంలో[3] చిక్కుకుపోతారా?"

لَاهِيَةً قُلُوبُهُمْ ۗ وَأَسَرُّوا النَّجْوَى الَّذِينَ ظَلَمُوا هَلْ هَٰذَا إِلَّا بَشَرٌ مِّثْلُكُمْ ۖ أَفَتَأْتُونَ السِّحْرَ وَأَنتُمْ تُبْصِرُونَ ③

4. (ము'హమ్మద్) ఇలా అన్నాడు: "నా ప్రభువుకు ఆకాశంలోనూ మరియు భూమిలోనూ

قُلْ رَبِّي يَعْلَمُ الْقَوْلَ فِي السَّمَاءِ وَالْأَرْضِ

---

1. అంటే పునరుత్థాన దినం.

2. అంటే ఆ కాలపు మక్కా ముష్రికులు, వారి తోటి మానవుడు ప్రవక్త కావడం నమ్మలేక పోయారు. కాని ఈ కాలంలో కొందరు ప్రవక్తలను దైవాలుగా చేసుకుంటున్నారు.

3. అస్-సి'హ్రు: మంత్రజాలం, జాలవిద్య, మాయాజాలం. ఈపదం ఖుర్ఆన్ అవతరణ క్రమంలో మొదటి సారి 74:24లో వచ్చింది.

www.Quranpdf.blogspot.in

وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٤﴾

పలుకబడే ప్రతిమాట తెలుసు. మరియు ఆయన సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు."

بَلْ قَالُوٓا أَضْغَاثُ أَحْلَامٍ بَلِ افْتَرَاهُ بَلْ هُوَ شَاعِرٌ فَلْيَأْتِنَا بِآيَةٍ كَمَآ أُرْسِلَ الْأَوَّلُونَ ﴿٥﴾

5. అలాకాదు! వారన్నారు: "ఇవి (ఈ సందేశాలు) కేవలం పీడకలలు మాత్రమే; కాదుకాదు! ఇతడే దీనిని కల్పించాడు; అలాకాదు! ఇతడొక కవి! (ఇతడు ప్రవక్తయే అయితే) పూర్వం పంపబడిన సందేశహరుల మాదిరిగా, ఇతనిని కూడా మా కొరకు ఒక అద్భుత సూచన (ఆయత్)ను తెమ్మను!"

مَآ آمَنَتْ قَبْلَهُم مِّن قَرْيَةٍ أَهْلَكْنَاهَآ أَفَهُمْ يُؤْمِنُونَ ﴿٦﴾

6. మరియు వీరికి పూర్వం మేము నాశనం చేసిన ఏ పురవాసులు కూడా విశ్వసించి ఉండలేదు. అయితే! వీరు మాత్రం విశ్వసిస్తారా?

وَمَآ أَرْسَلْنَا قَبْلَكَ إِلَّا رِجَالًا نُّوحِيٓ إِلَيْهِمْ فَسْأَلُوٓا أَهْلَ الذِّكْرِ إِن كُنتُمْ لَا تَعْلَمُونَ ﴿٧﴾

7. మరియు నీకు పూర్వం కూడా (ఓ ము'హమ్మద్!) మేము పురుషులను మాత్రమే ప్రవక్తలుగాచేసి పంపి, వారిపై దివ్యజ్ఞానాన్ని (వ'హీని) అవతరింపజేశాము. కావున మీకిది తెలియకుంటే హితబోధ గలవారిని (గ్రంథ ప్రజలను) అడగండి.

وَمَا جَعَلْنَاهُمْ جَسَدًا لَّا يَأْكُلُونَ الطَّعَامَ وَمَا كَانُوا خَالِدِينَ ﴿٨﴾

8. మరియు మేము వారికి (ఆ ప్రవక్తలకు) ఆహారం తినే అవసరంలేని శరీరాలను ఇవ్వలేదు. మరియు వారు చిరంజీవులు కూడా కాలేదు.[1]

ثُمَّ صَدَقْنَاهُمُ الْوَعْدَ فَأَنجَيْنَاهُمْ وَمَن نَّشَآءُ وَأَهْلَكْنَا الْمُسْرِفِينَ ﴿٩﴾

9. ఆ పిదప మేము వారికి చేసిన వాగ్దానాలు పూర్తిచేశాము. కావున వారిని మరియు మేము కోరిన వారిని రక్షించాము. మరియు మితిమీరి ప్రవర్తించిన వారిని నాశనం చేశాము.

لَقَدْ أَنزَلْنَآ إِلَيْكُمْ كِتَابًا فِيهِ ذِكْرُكُمْ أَفَلَا تَعْقِلُونَ ﴿١٠﴾

10. (ఓ మానవులారా!) వాస్తవంగా, మేము

---

1. అంటే ఏ ప్రవక్తకు కూడా అమానుషమైన యోగ్యతలు ప్రసాదించబడలేదు. వారు ('అలైహిమ్. స.) సాధారణ మానవుల్లాగానే ఉండేవారు, కాని వారిపై అల్లాహ్ (సు.తా.) దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడుతూ ఉండేది. వారికి అల్లాహ్ (సు.తా.) తెలిపినది తప్ప మరే అగోచరజ్ఞానం లేదు. ఇంకా చూడండి, 5:75, 3:164, 13:38, 25:20.

www.Quranpdf.blogspot.in

మీ కొరకు ఒక గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) అవతరింపజేశాము. అందులో మీ కొరకు ఉపదేశముంది. ఏమీ? మీరిది అర్థం చేసుకోలేరా?

وَكَمْ قَصَمْنَا مِن قَرْيَةٍ كَانَتْ ظَالِمَةً وَأَنشَأْنَا بَعْدَهَا قَوْمًا آخَرِينَ ﴿١١﴾

11. మరియు దుర్మార్గానికి పాల్పడిన ఎన్ని నగరాలను మేము నిర్మూలించలేదు! మరియు వారి తరువాత మరొక జాతి వారిని పుట్టించాము![1]

فَلَمَّا أَحَسُّوا بَأْسَنَا إِذَا هُم مِّنْهَا يَرْكُضُونَ ﴿١٢﴾

12. మా శిక్ష (రావటం) తెలుసుకున్నప్పుడు వారు దాని నుండి పారిపోవటానికి ప్రయత్నించే వారు.

لَا تَرْكُضُوا وَارْجِعُوا إِلَىٰ مَا أُتْرِفْتُمْ فِيهِ وَمَسَاكِنِكُمْ لَعَلَّكُمْ تُسْأَلُونَ ﴿١٣﴾

13. (అప్పుడు వారితో ఇలా చెప్పబడింది): "పారిపోకండి! మరలిరండి - మీరు అనుభవిస్తున్న, మీ సుఖసంపదల వైపుకు మరియు మీ ఇళ్ళ వైపుకు- ఎందుకంటే! మిమ్మల్ని ప్రశ్నించవలసి ఉంది!"

قَالُوا يَا وَيْلَنَا إِنَّا كُنَّا ظَالِمِينَ ﴿١٤﴾

14. వారన్నారు: "అయ్యో మా దౌర్భాగ్యం! నిస్సందేహంగా మేము దుర్మార్గులము."

فَمَا زَالَت تِّلْكَ دَعْوَاهُمْ حَتَّىٰ جَعَلْنَاهُمْ حَصِيدًا خَامِدِينَ ﴿١٥﴾

15. ఆ పిదప మేము వారిని కోయబడిన పైరువలే, చల్లారిన అగ్నివలే, చేసినంత వరకు వారి అరుపు ఆగలేదు.

وَمَا خَلَقْنَا السَّمَاءَ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا لَاعِبِينَ ﴿١٦﴾

16. మరియు మేము ఈ ఆకాశాన్ని, భూమిని మరియు వాటి మధ్య ఉన్నదంతా కేవలం వినోదం కొరకు సృష్టించలేదు.[2]

لَوْ أَرَدْنَا أَن نَّتَّخِذَ لَهْوًا لَّاتَّخَذْنَاهُ مِن لَّدُنَّا إِن كُنَّا فَاعِلِينَ ﴿١٧﴾

17. ఒకవేళ మేము కాలక్షేపమే చేయదలచుకుంటే, మేము మా వద్ద ఉన్న దానితోనే చేసుకునే వారం; వాస్తవానికి, ఇలా చేయడమే, మా ఉద్దేశ్యమై ఉంటే!

بَلْ نَقْذِفُ بِالْحَقِّ عَلَى الْبَاطِلِ فَيَدْمَغُهُ فَإِذَا

18. అలా కాదు! మేము సత్యాన్ని అసత్యం పై విసురుతాము. అది దాని తలను పగుల

1. చూడండి, 17:17.

2. చూడండి, 10:5.

www.Quranpdf.blogspot.in

هُوَ زَاهِقٌ ۚ وَلَكُمُ الْوَيْلُ مِمَّا تَصِفُونَ ١٨

గొడుతుంది, అప్పుడు అది (అసత్యం) నశించి పోతుంది. మరియు మీరు కల్పించే కల్పనలకు, మీకు వినాశం తప్పదు.

وَلَهُ مَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ وَمَنْ عِندَهُ لَا يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِهِ وَلَا يَسْتَحْسِرُونَ ١٩

19. మరియు ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న సమస్తమూ ఆయనకు చెందినదే. మరియు ఆయనకు దగ్గరగా ఉన్నవారు, ఆయనను ఆరాధిస్తూ ఉన్నామని గర్వించరు మరియు (ఆయన ఆరాధనలో) అలసట కూడా చూపరు.[1]

يُسَبِّحُونَ اللَّيْلَ وَالنَّهَارَ لَا يَفْتُرُونَ ٢٠

20. వారు రేయింబవళ్ళు ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటారు, వారు ఎన్నడూ బలహీనత చూపరు.

أَمِ اتَّخَذُوا آلِهَةً مِّنَ الْأَرْضِ هُمْ يُنشِرُونَ ٢١

21. ఏమీ? వారు భూలోకంనుండి ఆరాధ్య దైవాలను నియమించుకున్నారా? అవి (చనిపోయిన వారిని) మరల బ్రతికించిలేపగలవా?[2]

لَوْ كَانَ فِيهِمَا آلِهَةٌ إِلَّا اللَّهُ لَفَسَدَتَا ۚ فَسُبْحَانَ اللَّهِ رَبِّ الْعَرْشِ عَمَّا يَصِفُونَ ٢٢

22. వాటి (భూమ్యాకాశాల)లో అల్లాహ్ తప్ప ఇతర ఆరాధ్య దైవాలు ఉంటే అవి రెండూ నాశనమైపోయేవే కదా! కావున సింహాసనానికి ('అర్ష్‌కు) ప్రభువైన అల్లాహ్! వారు కల్పించే కల్పనలకు అతీతుడు.[3]

لَا يُسْأَلُ عَمَّا يَفْعَلُ وَهُمْ يُسْأَلُونَ ٢٣

23. తాను చేసేదానిని గురించి ఆయన (అల్లాహ్) ప్రశ్నించబడడు, కాని వారు ప్రశ్నించబడతారు.

---

1. చాలామంది వ్యాఖ్యాతలు వీరిని దైవదూతలుగా పరిగణిస్తారు.
2. అంటే అవి చనిపోయిన వారిని మరల బ్రతికించి లేపలేవు, అని అర్థం. అంటే వారికి ఎలాంటి శక్తిలేదు. అలాంటప్పుడు వారు ఆ కల్పిత దైవాలను ఎందుకు ఆరాధించాలి?
3. ఒకవేళ అల్లాహ్ (సు.తా.)కు సాటిగా మరొక దైవం ఉండి ఉంటే, ఇద్దరి ఆధిపత్యం నడిచేది. ప్రతి ఒక్కరూ తమ ఇచ్ఛానుసారంగా ప్రపంచాన్ని నడపగోరేవారు. దానివల్ల విశ్వంలో ఇంత శాంతి ఉండకపోయేది. అల్లకల్లోలం చెలరేగిపోయేది. మానవుల రాజ్యపాలన ఏదైతే భూమిలోని ఒక్క చిన్న భాగంమీద ఉందో, దానికి ఒకే ఒక్క ఉన్నత పాలకుడిని ప్రసిడెంట్, లేక రాజు, లేక ప్రైమ్ మినిస్టర్‌ను నియమించుకుంటాము. అలాంటప్పుడు విశ్వసామ్రాజ్య వ్యవస్థలో ఒకని కంటే ఎక్కువ పాలకులు ఉండి ఉంటే, అల్లాకల్లోలం చెలరేగదా? ఇంకా చూడండి, 6:100.

www.Quranpdf.blogspot.in

أَمِ ٱتَّخَذُوا۟ مِن دُونِهِۦٓ ءَالِهَةً ۖ قُلْ هَاتُوا۟ بُرْهَـٰنَكُمْ ۖ هَـٰذَا ذِكْرُ مَن مَّعِىَ وَذِكْرُ مَن قَبْلِى ۗ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ٱلْحَقَّ ۖ فَهُم مُّعْرِضُونَ ﴿٢٤﴾

24. ఏమీ? వారు ఆయనను వదలి ఇతర ఆరాధ్య దైవాలను నియమించుకున్నారా? వారితో అను: "మీ నిదర్శనాన్ని తీసుకురండి!" ఇది (ఈ ఖుర్ఆన్) నాతోపాటు ఉన్నవారికి హితబోధ; మరియు నా పూర్వీకుల కూడా (ఇలాంటి) హితబోధలువచ్చాయి." కాని వారిలో చాలామంది సత్యాన్ని గ్రహించలేదు, కావున వారు విముఖులై పోతున్నారు.

وَمَآ أَرْسَلْنَا مِن قَبْلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِىٓ إِلَيْهِ أَنَّهُۥ لَآ إِلَـٰهَ إِلَّآ أَنَا۠ فَٱعْبُدُونِ ﴿٢٥﴾

25. మరియు మేము, నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా: "నిశ్చయంగా, నేను (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్యుడు లేడు! కావున మీరు నన్నే ఆరాధించండి." అని దివ్యజ్ఞానం (వ'హీ) ఇచ్చి పంపాము.

وَقَالُوا۟ ٱتَّخَذَ ٱلرَّحْمَـٰنُ وَلَدًا ۗ سُبْحَـٰنَهُۥ ۚ بَلْ عِبَادٌ مُّكْرَمُونَ ﴿٢٦﴾

26. వారంటున్నారు: "అనంత కరుణామయునికి సంతానముంది!" అని. ఆయన సర్వలోపాలకు అతీతుడు, (అల్లాహ్ సంతానంగా పరిగణించబడే) వారు కేవలం గౌరవనీయులైన (ఆయన) దాసులు మాత్రమే![1]

لَا يَسْبِقُونَهُۥ بِٱلْقَوْلِ وَهُم بِأَمْرِهِۦ يَعْمَلُونَ ﴿٢٧﴾

27. వారు ఆయన (అనుమతించక) ముందు మాట్లాడలేరు. మరియు వారు (దేవదూతలు) ఆయన ఆజ్ఞలనే పాటిస్తూ ఉంటారు.[2]

يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا يَشْفَعُونَ إِلَّا لِمَنِ ٱرْتَضَىٰ وَهُم مِّنْ خَشْيَتِهِۦ مُشْفِقُونَ ﴿٢٨﴾

28. ఆయనకు, వారికి ప్రత్యక్షంగా (ముందు) ఉన్నదీ మరియు వారికి పరోక్షంగా (గోప్యంగా) ఉన్నదీ, అంతా తెలుసు. వారు, ఆయన సమ్మతించిన వారికి తప్ప ఇతరుల కొరకు సిఫారసు చేయలేరు.[3] వారు, ఆయన భీతివలన

---

1. చూడండి, 19:92.

2. ఈ ఆయత్ ముష్రికీన్‌లు దేవదూత('అ.స.)లను అల్లాహ్ (సు.తా.) బిడ్డలుగా పరిగణించే విషయాన్ని ఖండిస్తుంది. దేవదూత('అలైహిమ్ స.)లు అల్లాహ్ (సు.తా.) సృష్టించిన దాసులు మరియు ఆయన ఆజ్ఞలను పాటిస్తూ ఉంటారు.

3. చూడండి, 2:255 దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే ప్రవక్తలు మరియు 'సాలెహీన్‌లే గాక దైవదూతలు కూడా, అల్లాహ్ (సు.తా.) అనుమతించిన వారికి మాత్రమే సిఫారసు చేయగలరు. ఇంకా చూడండి, 10:3 19:87, 20:109, 53:26.

www.Quranpdf.blogspot.in

భయకంపితులై ఉంటారు. (1/8)

29. * వారి (దేవదూతల)లో ఎవరైనా: "నిశ్చయంగా, ఆయనే కాక, నేను కూడా ఒక ఆరాధ్య దైవాన్ని." అని అంటే, అలాంటి వానికి మేము నరకశిక్ష విధిస్తాము.[1] మేము దుర్మార్గులను ఇదేవిధంగా శిక్షిస్తాము.

وَمَن يَقُلْ مِنْهُمْ إِنِّىٓ إِلَٰهٌ مِّن دُونِهِۦ فَذَٰلِكَ نَجْزِيهِ جَهَنَّمَ ۚ كَذَٰلِكَ نَجْزِى ٱلظَّٰلِمِينَ ﴿٢٩﴾

30. ఏమీ? ఈ సత్యతిరస్కారులకు తెలియదా (చూడలేదా)? వాస్తవానికి భూమ్యాకాశాలు (ఒకే ఒక్క భౌతికాంశంగా) కలుసుకొని ఉండేవనీ; అయితే! మేమే వాటిని పగులగొట్టి వేరు చేశామని?[2] మరియు మేము ప్రతి ప్రాణిని నీటినుండి పుట్టించాము.[3] ఇకనైనా వారు విశ్వసించరా?

أَوَلَمْ يَرَ ٱلَّذِينَ كَفَرُوٓا۟ أَنَّ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ كَانَتَا رَتْقًا فَفَتَقْنَٰهُمَا ۖ وَجَعَلْنَا مِنَ ٱلْمَآءِ كُلَّ شَىْءٍ حَىٍّ ۖ أَفَلَا يُؤْمِنُونَ ﴿٣٠﴾

---

1. ఇది ఒక ఉదాహరణమే. ఇలా సంభవించనవసరం లేదు. అంటే దైవదూతలు ఎన్నడూ అలా చేయరు. ఒకవేళ వారు అలాచేస్తే, వారు ('అలైహిమ్. స.) కూడా శిక్షించబడతారు. ఈ విధమైన ఉదాహరణలకు చూడండి, 43:81 మరియు 39:65.

2. ఇదే సైంటిస్టులు పలికే Big Bang Theory. ఈ ఆయత్ అవతరింపజేయబడినప్పుడు అరేబియా వాసులకు ఏ విధమైన సైన్సు జ్ఞానం లేదు. ఈ Big Bang Theory ఇప్పుడిప్పుడే ఆవిష్కరించబడింది. ఈ ఖుర్ఆన్‌ను దైవప్రవక్త (స'అస) వ్రాయలేదు, ఎందు కంటే అతను నిరక్షరాస్యుడని మక్కా ప్రజలందరికీ తెలుసు. ఆ కాలపు విద్వాంసులకు కూడా ఇలాంటి సైన్సు విషయాల జ్ఞానం ఉండేది కాదు. దీనితో ఈ ఖుర్ఆన్ దివ్యావిష్కృతి అని నిరూపించబడుతోంది. దాదాపు వేయి కంటే ఎక్కువ ఆయతులలో ఈ విధమైన సైన్సు విషయాలు పేర్కొనబడ్డాయి. వాటిలో కొన్ని ఇప్పుడిప్పుడే పరిశోధించబడి నిరూపించబడ్డాయి. వాటిలో ఏ ఒక్క ఆవిష్కారం కూడా ఖుర్ఆన్‌లో పేర్కొనబడ్డ విషయం తప్పని నిరూపించలేదు. ఇంకా ఎన్నో నిరూపించబడనున్నాయి.
ఈ కాలపు Modern Astrophysicists లందరి అభిప్రాయం ఏమిటంటే: ఈ విశ్వమంతా ఒకే ఒక మూల ద్రవ్యం హైడ్రోజన్ పరమాణువు నుండి సృష్టించబడింది. తరువాత ఆ హైడ్రోజన్ పరమాణువులు గురుత్వాకర్షణశక్తి వల్ల కలుపబడి అనేక పదార్థాల సముదాయం ఏర్పడి, తరువాత అది పగలగొట్టబడటం వల్ల Galaxies, Nebulae and Solar systems, అంటే నక్షత్ర సముదాయం ఏర్పడింది. ఇదంతా జరగటానికి ఎంతో శక్తి (Energy) కావాలి. కాబట్టి, ఇదంతా చేసే శక్తి గలవాడు, సర్వసృష్టికి ఆధారభూతుడైన అల్లాహ్ (సు.తా.) మాత్రమే. ఇంకా చూడండి, 51:47.

3. ఈ విషయం కూడా ఇప్పటి సైంటిస్టులందరూ అంగీకరిస్తారు. అంటే ప్రతిజీవి నీటినుండి పుట్టించబడిందని. జీవకణం(Cell)లోని అత్యధిక భాగం Protoplasm అందులో కూడా అత్యధికభాగం (దాదాపు 72%) నీరే.

www.Quranpdf.blogspot.in

وَجَعَلْنَا فِي الْأَرْضِ رَوَاسِيَ أَن تَمِيدَ بِهِمْ وَجَعَلْنَا فِيهَا فِجَاجًا سُبُلًا لَّعَلَّهُمْ يَهْتَدُونَ ﴿٣١﴾

31. మరియు భూమి వారితో పాటు కదలకుండా ఉండాలని మేము దానిలో స్థిరమైన పర్వతాలను (మేకులవలే) నాటాము.[1] మరియు వారు (ప్రజలు) మార్గదర్శకత్వం పొందాలని మేము దానిలో విశాలమైన మార్గాలను కూడా ఏర్పాటుచేశాము.

وَجَعَلْنَا السَّمَاءَ سَقْفًا مَّحْفُوظًا ۖ وَهُمْ عَنْ آيَاتِهَا مُعْرِضُونَ ﴿٣٢﴾

32. మరియు మేము ఆకాశాన్ని సురక్షితమైన కప్పుగాచేశాము.[2] అయినా వారు అందులోని సూచన(ఆయాత్)ల నుండి విముఖులవుతున్నారు.

وَهُوَ الَّذِي خَلَقَ اللَّيْلَ وَالنَّهَارَ وَالشَّمْسَ وَالْقَمَرَ ۖ كُلٌّ فِي فَلَكٍ يَسْبَحُونَ ﴿٣٣﴾

33. మరియు రేయింబవళ్ళను మరియు సూర్యచంద్రులను సృష్టించినవాడు ఆయనే. అవి తమతమ కక్ష్యలలో తేలియాడుతూ (తిరుగుతూ) ఉన్నాయి.

وَمَا جَعَلْنَا لِبَشَرٍ مِّن قَبْلِكَ الْخُلْدَ ۖ أَفَإِن مِّتَّ فَهُمُ الْخَالِدُونَ ﴿٣٤﴾

34. మరియు (ఓ ప్రవక్తా!) నీకు పూర్వం మేము ఏ మానవునికి కూడా శాశ్వత జీవితాన్ని ప్రసాదించలేదు.[3] ఏమీ? ఒకవేళ నీవు మరణిస్తే! వారు మాత్రం శాశ్వతంగా సజీవులుగా (చిరంజీవులుగా) ఉంటారా?[4]

كُلُّ نَفْسٍ ذَائِقَةُ الْمَوْتِ ۗ وَنَبْلُوكُم بِالشَّرِّ وَالْخَيْرِ فِتْنَةً ۖ وَإِلَيْنَا تُرْجَعُونَ ﴿٣٥﴾

35. ప్రతి ప్రాణి మృత్యువును చవిచూస్తుంది. మరియు మేము మీ అందరినీ, మంచి మరియు చెడు స్థితులకు గురిచేసి పరీక్షిస్తాము.[5] మరియు మీరందరూ మా వైపునకే మరలింపబడతారు.

وَإِذَا رَآكَ الَّذِينَ كَفَرُوا إِن يَتَّخِذُونَكَ

36. మరియు ఈ సత్యతిరస్కారులు నిన్ను చూసినప్పుడల్లా నీతో పరిహాసమాడే వైఖరిని

---

1. చూడండి, 16:15.

2. చూడండి, 13:2.

3. చూడండి, 3:144.

4. చూడండి, 39:30.

5. మీలో ఎవరు కృతజ్ఞులో మరియు ఎవరు సహనం వహించని కృతఘ్నులో చూడటానికి. మంచి స్థితిలో అల్లాహ్(సు.తా.)కు కృతజ్ఞులవటం మరియు దురావస్థలో సహనం వహించటమే విశ్వాసుల లక్షణాలు.

www.Quranpdf.blogspot.in

إِلَّا هُزُوًا أَهَٰذَا الَّذِي يَذْكُرُ آلِهَتَكُمْ وَهُم بِذِكْرِ الرَّحْمَٰنِ هُمْ كَافِرُونَ ﴿٣٦﴾

మాత్రమే అవలంబిస్తూ (అంటారు):[1] "ఏమీ? మీ ఆరాధ్య దైవాలను గురించి (నిర్లక్ష్యంగా) మాట్లాడే వ్యక్తి ఇతనేనా?" ఇక వారేమో అనంత కరుణామయుని ప్రస్తావన వచ్చి నపుడు! వారే, సత్యాన్ని తిరస్కరిస్తున్నారు.

خُلِقَ الْإِنسَانُ مِنْ عَجَلٍ ۚ سَأُورِيكُمْ آيَاتِي فَلَا تَسْتَعْجِلُونِ ﴿٣٧﴾

37. మానవుడు ఆత్రగాడుగా (తొందరపాటు జీవిగా) పుట్టించబడ్డాడు.[2] త్వరలోనే నేను మీకు నా సూచనలు చూపుతాను, కావున నన్ను తొందరపెట్టకండి.[3]

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٣٨﴾

38. మరియు వారంటున్నారు: "మీరు సత్యవంతులే అయితే ఈ వాగ్దానం (బెదిరింపు) ఎప్పుడు నెరవేరనున్నది?"[4]

لَوْ يَعْلَمُ الَّذِينَ كَفَرُوا حِينَ لَا يَكُفُّونَ عَن وُجُوهِهِمُ النَّارَ وَلَا عَن ظُهُورِهِمْ وَلَا هُمْ يُنصَرُونَ ﴿٣٩﴾

39. ఒకవేళ, ఈ సత్యతిరస్కారులు, ఆ సమయాన్ని గురించి తెలుసుకొని ఉంటే ఎంత బాగుండేది! అప్పుడు వారు ఆ అగ్నినుండి తమ ముఖాలను గానీ, తమ వీపులను గానీ కాపాడు కోలేరు. మరియు వారికెలాంటి సహాయం కూడా లభించదు.

بَلْ تَأْتِيهِم بَغْتَةً فَتَبْهَتُهُمْ فَلَا يَسْتَطِيعُونَ رَدَّهَا وَلَا هُمْ يُنظَرُونَ ﴿٤٠﴾

40. వాస్తవంగా, అది వారిపై అకస్మాత్తుగా వచ్చిపడి వారిని కలవరపెడుతుంది.[5] వారు దానిని నివారించనూ లేరు మరియు వారి కెలాంటి వ్యవధికూడా ఇవ్వబడదు.

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّن قَبْلِكَ فَحَاقَ بِالَّذِينَ سَخِرُوا مِنْهُم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٤١﴾

41. మరియు (ఓ ము'హమ్మద్!) వాస్తవానికి, నీకు పూర్వం కూడా ప్రవక్తలు ఎగతాళి చేయ బడ్డారు, కానీ ఆ వెక్కిరించిన వారిని, వారి ఎగతాళియే చుట్టుకున్నది.[6]

---

1. చూడండి, 25:41.

2. మానవునికి సహనం లేదు. చూడండి, 17:11.

3. చూడండి, 16:1, అంటే తీర్పుదినం రానున్నది.

4. దీని జవాబుకై చూడండి, 7:187.

5. తబ్'హతు: perplex, stupify, కలవరపెట్టు, చికాకుపరచు, తెలివితేటలను పోగొట్టు.

6. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 6:10.

www.Quranpdf.blogspot.in

قُلْ مَنْ يَكْلَؤُكُمْ بِالَّيْلِ وَالنَّهَارِ مِنَ الرَّحْمٰنِ ۗ بَلْ هُمْ عَنْ ذِكْرِ رَبِّهِمْ مُّعْرِضُوْنَ ﴿٤٢﴾

42. ఇలా అను: "రేయింబవళ్ళు మిమ్మల్ని అనంత కరుణామయుని (శిక్ష) నుండి ఎవడు కాపాడగలడు?" అయినా వారు తమ ప్రభువు స్మరణనుండి విముఖులవుతున్నారు.

اَمْ لَهُمْ اٰلِهَةٌ تَمْنَعُهُمْ مِّنْ دُوْنِنَا ۚ لَا يَسْتَطِيْعُوْنَ نَصْرَ اَنْفُسِهِمْ وَلَا هُمْ مِّنَّا يُصْحَبُوْنَ ﴿٤٣﴾

43. లేక! వారిని మా (శిక్ష) నుండి కాపాడటానికి మేము తప్ప వేరే దైవాలు ఎవరైనా ఉన్నారా? వారు (ఆ దైవాలు) తమకు తామే సహాయం చేసుకోలేరు మరియు వారు మా నుండి కాపాడుకోనూ లేరు.

بَلْ مَتَّعْنَا هٰٓؤُلَآءِ وَاٰبَآءَهُمْ حَتّٰى طَالَ عَلَيْهِمُ الْعُمُرُ ۗ اَفَلَا يَرَوْنَ اَنَّا نَاْتِى الْاَرْضَ نَنْقُصُهَا مِنْ اَطْرَافِهَا ۗ اَفَهُمُ الْغٰلِبُوْنَ ﴿٤٤﴾

44. అయినా! మేము వారికి మరియు వారి తండ్రితాతలకు చాలాకాలం వరకు సుఖ సంతోషాలను ఇస్తూ వచ్చాము. అయితే! వారు చూడటం లేదా వాస్తవానికి, మేము భూమిని, దాని అన్ని వైపులనుండి తగ్గిస్తున్నామని?[1] అయినా! వారు ఆధిక్యత వహించగలరని భావిస్తున్నారా?

قُلْ اِنَّمَآ اُنْذِرُكُمْ بِالْوَحْيِ ۖ وَلَا يَسْمَعُ الصُّمُّ الدُّعَآءَ اِذَا مَا يُنْذَرُوْنَ ﴿٤٥﴾

45. (ఓ ము'హమ్మద్!) వారితో అను: "నేను కేవలం దివ్యజ్ఞానం (వ'హీ) ఆధారంగానే మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను." కాని చెవిటివారిని, ఎంత హెచ్చరించినా, వారు పిలుపును వినలేరు కదా!

وَلَئِنْ مَّسَّتْهُمْ نَفْحَةٌ مِّنْ عَذَابِ رَبِّكَ لَيَقُوْلُنَّ يٰوَيْلَنَآ اِنَّا كُنَّا ظٰلِمِيْنَ ﴿٤٦﴾

46. మరియు ఒకవేళ నీ ప్రభువు శిక్ష, కొంత వారికి పడితే వారు: "అయ్యో మా పాడుగాను! వాస్తవానికి, మేము దుర్మార్గులుగా ఉండేవారం." అని అంటారు.

وَنَضَعُ الْمَوَازِيْنَ الْقِسْطَ لِيَوْمِ الْقِيٰمَةِ فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا ۗ وَاِنْ كَانَ مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ اَتَيْنَا بِهَا ۗ وَكَفٰى بِنَا حٰسِبِيْنَ ﴿٤٧﴾

47. మరియు పునరుత్థానదినమున మేము సరిగ్గా తూచే త్రాసులను ఏర్పాటుచేస్తాము, కావున ఏ వ్యక్తికి కూడా ఏ మాత్రం అన్యాయం జరుగదు. ఒకవేళ ఆవగింజంత కర్మ ఉన్నా

1. చూడండి, 13:41, అంటే విశ్వాసుల సంఖ్య క్రమక్రమంగా పెరగటం మరియు వారు 'అరబ్ దేశాన్ని ఆక్రమించటం మరియు ముష్రికుల సంఖ్య తగ్గిపోవటం మరియు వారి అధికారంలో నున్న భూమి దినదినానికి తగ్గిపోవటం.

www.Quranpdf.blogspot.in

మేము దానిని ముందుకు తెస్తాము. మరియు లెక్కచూడటానికి మేమే చాలు!

48. మరియు వాస్తవానికి మేము, మూసా మరియు హారూన్‌లకు ఒక గీటురాయిని మరియు దివ్యజ్యోతిని ('తౌరాత్‌ను) ప్రసాదించి ఉన్నాము మరియు దైవభీతిగల వారికి ఒక హితబోధను.[1]

وَلَقَدْ اٰتَيْنَا مُوْسٰى وَهٰرُوْنَ الْفُرْقَانَ وَضِيَآءً وَّذِكْرًا لِّلْمُتَّقِيْنَ ﴿٤٨﴾

49. వారికొరకు ఎవరైతే అగోచరుడైన తమ ప్రభువుకు భయపడతారో![2] మరియు అంతిమ ఘడియను గురించి భీతిపరులై ఉంటారో!

الَّذِيْنَ يَخْشَوْنَ رَبَّهُمْ بِالْغَيْبِ وَهُمْ مِّنَ السَّاعَةِ مُشْفِقُوْنَ ﴿٤٩﴾

50. మరియు ఈ శుభప్రదమైన జ్ఞాపిక (ఖుర్ఆన్)ను మేము అవతరింపజేశాము. ఏమీ? మీరు దీనిని నిరాకరిస్తారా? (1/4)

وَهٰذَا ذِكْرٌ مُّبٰرَكٌ اَنْزَلْنٰهُ ۚ اَفَاَنْتُمْ لَهٗ مُنْكِرُوْنَ ﴿٥٠﴾

51. * మరియు వాస్తవానికి, మేము ఇంతకు పూర్వం ఇబ్రాహీమ్‌కు కూడా మార్గదర్శకత్వం చేశాము మరియు అతనిని గురించి మాకు బాగా తెలుసు.[3]

وَلَقَدْ اٰتَيْنَآ اِبْرٰهِيْمَ رُشْدَهٗ مِنْ قَبْلُ وَكُنَّا بِهٖ عٰلِمِيْنَ ﴿٥١﴾

52. అతను తన తండ్రి మరియు తన జాతి ప్రజలతో ఇలా అన్నప్పుడు: "మీరు భక్తితో ఆరాధిస్తున్న ఈ విగ్రహాలు ఏమిటి?"

اِذْ قَالَ لِاَبِيْهِ وَقَوْمِهٖ مَا هٰذِهِ التَّمَاثِيْلُ الَّتِيْٓ اَنْتُمْ لَهَا عٰكِفُوْنَ ﴿٥٢﴾

53. వారన్నారు: "మేము మా తండ్రితాతలను, వీటిని ఆరాధిస్తూ ఉండగా చూశాము."

قَالُوْا وَجَدْنَآ اٰبَآءَنَا لَهَا عٰبِدِيْنَ ﴿٥٣﴾

54. (ఇబ్రాహీమ్) అన్నాడు: "వాస్తవానికి, మీరు మరియు మీ తండ్రితాతలు స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో పడిఉన్నారు."

قَالَ لَقَدْ كُنْتُمْ اَنْتُمْ وَاٰبَآؤُكُمْ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿٥٤﴾

55. వారన్నారు: "ఏమీ? నీవు మా వద్దకు ఏదైనా సత్యాన్ని తెచ్చావా? లేదా నీవు

قَالُوْٓا اَجِئْتَنَا بِالْحَقِّ اَمْ اَنْتَ مِنَ اللّٰعِبِيْنَ ﴿٥٥﴾

1. అంటే దివ్యజ్ఞానమే నీతి నిజాయితీలను పరీక్షించే గీటురాయి. కావున అల్లాహ్ (సు.తా) వరుసగా దివ్యగ్రంథాలను అవతరింపజేశాడు. చూడండి, 2:44 మరియు 2:53.

2. చూడండి, 2:3.

3. ఇబ్రాహీమ్ గాథకు చూడండి, 6:74-79 మరియు 83.

www.Quranpdf.blogspot.in

మాతో పరిహాసమాడుతున్నావా?"

56. (ఇబ్రాహీమ్) అన్నాడు: "అలాకాదు! భూమ్యాకాశాల ప్రభువే మీ ప్రభువు! ఆయనే వాటన్నింటినీ సృజించాడు. మరియు నేను ఈ విషయంగురించి మీ ముందు సాక్ష్యమిస్తున్నాను.

قَالَ بَلْ رَّبُّكُمْ رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ الَّذِيْ فَطَرَهُنَّ ۖ وَاَنَا عَلٰى ذٰلِكُمْ مِّنَ الشّٰهِدِيْنَ ۝٥٦

57. "మరియు నేను అల్లాహ్‌పై ప్రమాణం చేసి చెబుతున్నాను. మీరు వెళ్ళిపోయిన తరువాత మీ విగ్రహాలకు విరుద్ధంగా తప్పక యుక్తి పన్నుతాను."

وَتَاللّٰهِ لَاَكِيْدَنَّ اَصْنَامَكُمْ بَعْدَ اَنْ تُوَلُّوْا مُدْبِرِيْنَ ۝٥٧

58. తరువాత అతను ఒక పెద్ద దానిని (విగ్రహాన్ని) తప్ప అన్నింటినీ ముక్కలు ముక్కలుగా చేశాడు, బహుశా వారు దాని వైపునకు మరలుతారని!

فَجَعَلَهُمْ جُذٰذًا اِلَّا كَبِيْرًا لَّهُمْ لَعَلَّهُمْ اِلَيْهِ يَرْجِعُوْنَ ۝٥٨

59. వారన్నారు: "మా ఆరాధ్యదైవాలతో ఈ విధంగా ప్రవర్తించిన వాడెవడు? నిశ్చయంగా, వాడు దుర్మార్గుడు."

قَالُوْا مَنْ فَعَلَ هٰذَا بِاٰلِهَتِنَآ اِنَّهٗ لَمِنَ الظّٰلِمِيْنَ ۝٥٩

60. (కొందరు) ఇలా అన్నారు: "ఇబ్రాహీమ్ అనే ఒక యువకుడు, వీటిని గురించి ప్రస్తావిస్తూ ఉండగా మేము విన్నాము."

قَالُوْا سَمِعْنَا فَتًى يَّذْكُرُهُمْ يُقَالُ لَهٗٓ اِبْرٰهِيْمُ ۝٦٠

61. (ఇతరులు) అన్నారు: "అయితే, అతనిని ప్రజల కళ్ళముందుకు తీసుకురండి, బహుశా వారు సాక్ష్యమిస్తారేమో!"

قَالُوْا فَاْتُوْا بِهٖ عَلٰٓى اَعْيُنِ النَّاسِ لَعَلَّهُمْ يَشْهَدُوْنَ ۝٦١

62. (అతనిని తెచ్చిన తరువాత) వారు అడిగారు: "ఓ ఇబ్రాహీమ్! ఏమీ? నీవేనా మా ఆరాధ్య దైవాలతో ఇలా వ్యవహరించిన వాడవు?"

قَالُوْٓا ءَاَنْتَ فَعَلْتَ هٰذَا بِاٰلِهَتِنَا يٰٓاِبْرٰهِيْمُ ۝٦٢

63. (ఇబ్రాహీమ్) జవాబిచ్చాడు: "కాదు కాదు! వారిలోని ఈ పెద్దవాడే ఇలా చేశాడు! అవి మాట్లాడగలిగితే వాటినే అడగండి!"

قَالَ بَلْ فَعَلَهٗ ۖ كَبِيْرُهُمْ هٰذَا فَسْـَٔلُوْهُمْ اِنْ كَانُوْا يَنْطِقُوْنَ ۝٦٣

64. వారు తమలో తాము సమాలోచనలు చేసుకుంటూ ఇలా అనుకున్నారు: "నిశ్చయంగా స్వయంగా మీరే దుర్మార్గులు!"

فَرَجَعُوْٓا اِلٰٓى اَنْفُسِهِمْ فَقَالُوْٓا اِنَّكُمْ اَنْتُمُ الظّٰلِمُوْنَ ۝٦٤

www.Quranpdf.blogspot.in

ثُمَّ نُكِسُوا عَلَىٰ رُءُوسِهِمْ لَقَدْ عَلِمْتَ مَا هَٰؤُلَاءِ يَنطِقُونَ ﴿٦٥﴾

65. కాని తరువాత వారి బుద్ధి తలక్రిందులై వారు ఇలా అన్నారు: "వాస్తవానికి, నీకు తెలుసు కదా, ఇవి మాట్లాడలేవని!"

قَالَ أَفَتَعْبُدُونَ مِن دُونِ اللَّهِ مَا لَا يَنفَعُكُمْ شَيْئًا وَلَا يَضُرُّكُمْ ﴿٦٦﴾

66. (ఇబ్రాహీమ్) ఇలా అన్నాడు: "అలా అయితే! మీరు అల్లాహ్‌ను వదలి, మీకెలాంటి లాభంగానీ, నష్టంగానీ చేకూర్చలేని వాటిని ఆరాధిస్తారా?

أُفٍّ لَّكُمْ وَلِمَا تَعْبُدُونَ مِن دُونِ اللَّهِ ۖ أَفَلَا تَعْقِلُونَ ﴿٦٧﴾

67. "ధిక్కారం! మీపై మరియు అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించే వాటి (దైవాల)పై! ఏమీ? మీరు ఏ మాత్రమూ తెలివిని ఉపయోగించరా?"

قَالُوا حَرِّقُوهُ وَانصُرُوا آلِهَتَكُمْ إِن كُنتُمْ فَاعِلِينَ ﴿٦٨﴾

68. వారన్నారు: "మీరేమైనా చేయదలుచు కుంటే! ఇతనిని కాల్చివేయండి, మీ ఆరాధ్య దైవాలకు తోడ్పడండి."

قُلْنَا يَا نَارُ كُونِي بَرْدًا وَسَلَامًا عَلَىٰ إِبْرَاهِيمَ ﴿٦٩﴾

69. మేము (అల్లాహ్) ఆజ్ఞాపించాము: "ఓ అగ్నీ! నీవు ఇబ్రాహీమ్ కొరకు చల్లగా సురక్షితంగా అయిపో!"[1]

وَأَرَادُوا بِهِ كَيْدًا فَجَعَلْنَاهُمُ الْأَخْسَرِينَ ﴿٧٠﴾

70. మరియు వారు ఇబ్రాహీమ్‌కు కీడు తలపెట్టగోరారు కాని మేము వారినే నష్టంలో పడవేశాము.

وَنَجَّيْنَاهُ وَلُوطًا إِلَى الْأَرْضِ الَّتِي بَارَكْنَا فِيهَا لِلْعَالَمِينَ ﴿٧١﴾

71. మరియు మేము అతనిని (ఇబ్రాహీమ్‌ను) మరియు లూ'త్‌ను రక్షించి, సర్వజనుల కొరకు శుభప్రదం చేసిన భూమి వైపునకు పంపాము.[2]

وَوَهَبْنَا لَهُ إِسْحَاقَ وَيَعْقُوبَ نَافِلَةً ۖ

72. మరియు అతనికి (ఇబ్రాహీమ్‌కు), ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్‌లను అదనపు

1. చూడండి, 29:24 మరియు 37:97.

2. లూ'త్ ('అ.స.), ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క సోదరుని కుమారులు. అతను ఇస్లాం స్వీకరించి ఇబ్రాహీమ్ ('అ.స.)తో సహా తమ నగరం 'ఊర్ - ఏదైతే Mesopotamia (ఇరాఖ్)లో ఉందో - విడిచి ఫల'స్తీన్(సిరియా)కు వెళ్ళారు. అల్లాహ్ (సు.తా.) అతనిని కూడా ప్రవక్తగా ఎన్నుకున్నాడు. లూ'త్ ('అ.స.) సోదోమ్ మరియు గొమొర్రాహ్ ('సద్దూమ్, 'అమూరహ్) ప్రాంతంలో నివసించారు. అవి ఈ నాటి మృత సముద్రం (Dead Sea) దగ్గర ఉండేవి.

www.Quranpdf.blogspot.in

وَكُلًّا جَعَلْنَا صٰلِحِيْنَ ﴿٧٢﴾

కానుకగా ప్రసాదించాము.[1] మరియు మేము ప్రతిఒక్కరినీ సద్వర్తనులుగా చేశాము.

وَجَعَلْنٰهُمْ اَىِٕمَّةً يَّهْدُوْنَ بِاَمْرِنَا وَاَوْحَيْنَاۤ اِلَيْهِمْ فِعْلَ الْخَيْرٰتِ وَاِقَامَ الصَّلٰوةِ وَاِيْتَاۤءَ الزَّكٰوةِ ۚ وَكَانُوْا لَنَا عٰبِدِيْنَ ﴿٧٣﴾

73. మరియు మేము వారిని నాయకులుగా చేశాము. వారు ప్రజలకు మా ఆజ్ఞ ప్రకారం మార్గదర్శకత్వం చేస్తూ ఉండేవారు. మరియు మేము వారిపై - సత్కార్యాలు చేయాలని, నమా'జ్ స్థాపించాలని, విధిదానం ('జకాత్) ఇవ్వాలని దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము. మరియు వారు (కేవలం) మమ్మల్నే ఆరాధించే వారు.

وَلُوْطًا اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا وَّنَجَّيْنٰهُ مِنَ الْقَرْيَةِ الَّتِىْ كَانَتْ تَّعْمَلُ الْخَبٰۤىِٕثَ ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فٰسِقِيْنَ ﴿٧٤﴾

74. మరియు (జ్ఞాపకం చేసుకోండి) మేము లూ'త్‌కు[2] వివేకాన్ని మరియు జ్ఞానాన్ని ప్రసాదించాము మరియు మేము అతనిని అసహ్యకరమైన పనులు చేస్తున్న వారి నగరం నుండి కాపాడాము. నిశ్చయంగా వారు నీచులు, అవిధేయులు (ఫాసిఖీన్) అయిన ప్రజలు.

وَاَدْخَلْنٰهُ فِىْ رَحْمَتِنَا ؕ اِنَّهٗ مِنَ الصّٰلِحِيْنَ ﴿٧٥﴾

75. మరియు మేము అతనిని మా కారుణ్యంలోకి ప్రవేశింపజేసుకున్నాము. నిశ్చయంగా, అతను సద్వర్తనులలోనివాడు.

وَنُوْحًا اِذْ نَادٰى مِنْ قَبْلُ فَاسْتَجَبْنَا لَهٗ فَنَجَّيْنٰهُ وَاَهْلَهٗ مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ﴿٧٦﴾

76. మరియు (జ్ఞాపకం చేసుకోండి) నూ'హ్[3] అంతకు ముందు, మమ్మల్ని వేడుకొనగా మేము అతని (ప్రార్థనను) అంగీకరించాము. కావున అతనికి మరియు అతనితో బాటు ఉన్నవారికి ఆ మహా విపత్తునుండి విముక్తి కలిగించాము.

وَنَصَرْنٰهُ مِنَ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فَاَغْرَقْنٰهُمْ اَجْمَعِيْنَ ﴿٧٧﴾

77. మరియు మా సూచనలను అబద్ధాలని నిరాకరించిన వారికి వ్యతిరేకంగా మేము అతనికి సహాయంచేశాము. నిశ్చయంగా, వారు దుష్ట ప్రజలు. కావున మేము వారందరినీ ముంచివేశాము.

---

1. మొదటి కుమారుడు ఇస్మా'యీలు ('అ.స.) కావున ఇస్హా'ఖ్ ('అ.స.) 'అదనపు కానుకగా' అని ఇక్కడ పేర్కొనబడ్డారు.

2. లూ'త్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 7:80-84; 11:77-83, 15:58-76.

3. నూ'హ్ ('అ.స.) గాథ ఖుర్ఆన్‌లోఎన్నోసార్లు వచ్చింది. ముఖ్యంగా చూడండి,11:25-48.

www.Quranpdf.blogspot.in

وَدَاوُدَ وَسُلَيْمَٰنَ إِذْ يَحْكُمَانِ فِي ٱلْحَرْثِ إِذْ نَفَشَتْ فِيهِ غَنَمُ ٱلْقَوْمِ وَكُنَّا لِحُكْمِهِمْ شَٰهِدِينَ ﴿٧٨﴾

78. మరియు దావూద్ మరియు సులైమాన్ ఇద్దరూ ఒక చేను గురించి తీర్పుచేసిన విషయం (జ్ఞాపకం చేసుకోండి):[1] ఒక తెగవారి మేకలు (మరొక తెగవారి చేను) మేశాయి. అప్పుడు వాస్తవానికి, మేము వారి తీర్పుకు సాక్షులుగా ఉన్నాము.

فَفَهَّمْنَٰهَا سُلَيْمَٰنَ ۚ وَكُلًّا ءَاتَيْنَا حُكْمًا وَعِلْمًا ۚ وَسَخَّرْنَا مَعَ دَاوُدَ ٱلْجِبَالَ يُسَبِّحْنَ وَٱلطَّيْرَ ۚ وَكُنَّا فَٰعِلِينَ ﴿٧٩﴾

79. అసలు సులైమాన్‌కు మేము (వాస్తవ విషయం) తెలియజేశాము. మరియు వారిద్దరికీ మేము వివేకాన్ని మరియు జ్ఞానాన్ని ప్రసాదించాము. మరియు మేము పర్వతాలను మరియు పక్షులను దావూద్‌తో బాటు మా స్తోత్రం చేయటానికి లోబరచాము.[2] మరియు నిశ్చయంగా, మేమే (ప్రతిదీ) చేయగలవారము.

وَعَلَّمْنَٰهُ صَنْعَةَ لَبُوسٍ لَّكُمْ لِتُحْصِنَكُم مِّنۢ بَأْسِكُمْ ۖ فَهَلْ أَنتُمْ شَٰكِرُونَ ﴿٨٠﴾

80. మరియు మేము అతనికి, మీ యుద్ధాలలో, మీ రక్షణ కొరకు కవచాలు తయారుచేయడం నేర్పాము. అయితే! (ఇప్పుడైనా) మీరు కృతజ్ఞులవుతారా?

وَلِسُلَيْمَٰنَ ٱلرِّيحَ عَاصِفَةً تَجْرِي بِأَمْرِهِۦٓ إِلَى ٱلْأَرْضِ ٱلَّتِي بَٰرَكْنَا فِيهَا ۚ وَكُنَّا بِكُلِّ شَيْءٍ عَٰلِمِينَ ﴿٨١﴾

81. మరియు మేము తీవ్రంగా వీచేగాలిని సులైమాన్‌కు (వశపరిచాము). అది, అతని ఆజ్ఞతో మేము శుభాలను ప్రసాదించిన (అనుగ్రహించిన) భూమి మీద వీచేది.[3] మరియు నిశ్చయంగా, మాకు ప్రతి విషయం

---

1. ఒకవ్యక్తి మేకలు ఒకరాత్రి మరొకవ్యక్తి పంటపొలాన్ని మేస్తాయి. అతడు, దావూద్ ('అ.స.) దగ్గరకు తీర్పుకొరకు వస్తాడు. ఆతను ('అ.స.) పంట నష్టానికి సమానమైన విలువగల మేకలను, పొలం వానికి ఇవ్వాలని తీర్పుచేస్తారు. ఇది విని అక్కడే ఉన్న అతని ('అ.స.) కుమారులు సులైమాన్ ('అ.స.) అంటారు: 'అలా కాదు! చేను మేకలవానికి ఇవ్వాలి అతడు సేద్యంచేసి దానిని మేకలు మేయక ముందు ఉన్న స్థితిలోకి పెంచి తీసుకురావాలి. ఈ కాలమంతా మేకలు చేనువాని దగ్గర ఉండాలి. అతడు వాటిపాలు, ఉన్ని మరియు పిల్లలతో లాభం పొందవచ్చు. ఎప్పుడైతే చేను మొదటి స్థితిలోకి వస్తుందో అప్పుడు చేనూ, మేకలూ, తమతమ యజమానులకు తిరిగి ఇవ్వాలి.' ఈ తీర్పు ఎక్కువ ఉచితమైనదై నందుకు, దానినే అమలుపరుస్తారు.

2. చూడండి, 17:44, 57:1 మరియు 13:13.

3. ఈ భూమి ఆ కాలపు షామ్, అంటే ఈ కాలపు ఫలస్తీన్, జోర్డాన్ మరియు సిరియాలు.

www.Quranpdf.blogspot.in

గురించి బాగా తెలుసు.

وَمِنَ الشَّيَاطِينِ مَن يَغُوصُونَ لَهُ وَيَعْمَلُونَ عَمَلًا دُونَ ذَٰلِكَ ۖ وَكُنَّا لَهُمْ حَافِظِينَ ﴿٨٢﴾

82. మరియు షై'తానులలో కొందరు అతని (సులైమాన్) కొరకు (సముద్రంలో) మునిగే వారు మరియు ఇతర పనులు కూడా చేసేవారు. మరియు నిశ్చయంగా, మేమే వారిని కనిపెట్టుకొని ఉండేవారము. (3/8)

وَأَيُّوبَ إِذْ نَادَىٰ رَبَّهُ أَنِّي مَسَّنِيَ الضُّرُّ وَأَنتَ أَرْحَمُ الرَّاحِمِينَ ﴿٨٣﴾

83. * మరియు (జ్ఞాపకం చేసుకోండి), అయ్యూబ్ తన ప్రభువును వేడుకున్నప్పుడు (ఇలా అన్నాడు): "నిశ్చయంగా, నన్ను బాధ (వ్యాధి) చుట్టుకున్నది. మరియు నీవే కరుణామయులలో కెల్లా గొప్ప కరుణామయుడవు!"[1]

فَاسْتَجَبْنَا لَهُ فَكَشَفْنَا مَا بِهِ مِن ضُرٍّ ۖ وَآتَيْنَاهُ أَهْلَهُ وَمِثْلَهُم مَّعَهُمْ رَحْمَةً مِّنْ عِندِنَا وَذِكْرَىٰ لِلْعَابِدِينَ ﴿٨٤﴾

84. అప్పుడు మేము అతని (ప్రార్థనను) అంగీకరించి, అతని బాధనుండి అతనికి విముక్తి కలిగించాము. మరియు అతనికి, అతని కుటుంబవాసులను తిరిగి ఇవ్వటమే గాక వారితోబాటు ఇంకా అంతమందిని ఎక్కువగా ఇచ్చి, దానిని మా నుండి ఒక ప్రత్యేక కరుణగా మరియు మమ్మల్ని ఆరాధించే వారికి ఒక జ్ఞాపికగా చేశాము.

وَإِسْمَاعِيلَ وَإِدْرِيسَ وَذَا الْكِفْلِ ۖ كُلٌّ مِّنَ الصَّابِرِينَ ﴿٨٥﴾

85. మరియు (జ్ఞాపకం చేసుకోండి), ఇస్మా'యీల్, ఇద్రీస్ మరియు జు'ల్-కిఫ్ల్.[2] వీరందరు కూడా సహనశీలురైన వారే!

وَأَدْخَلْنَاهُمْ فِي رَحْمَتِنَا ۖ إِنَّهُم مِّنَ الصَّالِحِينَ ﴿٨٦﴾

86. మరియు మేము వారందరినీ మా కారుణ్యంలోకి తీసుకున్నాము. నిశ్చయంగా, వారందరూ సద్వర్తనులు.

---

1. అయ్యూబ్ ('అ.స.) మొదట, సుఖసంతోషాలలో జీవితం గడిపారు. తరువాత అల్లాహ్ (సు.తా.) అతనిని తీవ్రమైన కష్టాలతో, వ్యాధితో పరీక్షించాడు. అతను, ఆ కష్ట కాలంలో కూడా సహనం వహించారు. ఆ తరువాత అల్లాహ్ (సు.తా.) అతనిని అనుగ్రహించి మరల మొదటి కంటే మంచి స్థితికి తెచ్చాడు. చూడండి, 38:44.

2. జు'ల్-కిఫ్ల్ ('అ.స.): ప్రవక్తేనా కాదా అనే విషయం గురించి వ్యాఖ్యాతలలో భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మ) అంటారు: అతని పేరు ఇతర ప్రవక్త ('అలైహిమ్ స.)ల పేర్లతో పాటు వచ్చింది కాబట్టి అతను కూడా ప్రవక్తయే!

www.Quranpdf.blogspot.in

87. మరియు (జ్ఞాపకం చేసుకోండి) చేపవాడు (యూనుస్)[1] - ఉద్రేకంతో వెళ్ళిపోతూ - మేము అతనిని పట్టుకోలేమని అనుకున్నాడు! కాని ఆ తరువాత, అంధకారాలలో చిక్కుకొని పోయినప్పుడు, ఇలా మొరపెట్టుకున్నాడు: "వాస్తవానికి నీవు (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు, నీవు సర్వలోపాలకు అతీతుడవు, నిశ్చయంగా, నేనే అపరాధులలోని వాడను."

وَذَا النُّونِ إِذ ذَّهَبَ مُغَاضِبًا فَظَنَّ أَن لَّن نَّقْدِرَ عَلَيْهِ فَنَادَىٰ فِي الظُّلُمَاتِ أَن لَّا إِلَٰهَ إِلَّا أَنتَ سُبْحَانَكَ إِنِّي كُنتُ مِنَ الظَّالِمِينَ ﴿٨٧﴾

88. అప్పుడు మేము అతని (ప్రార్థనను) అంగీకరించి, అతనిని ఆ దుఃఖమునుండి విముక్తి కలిగించాము. మరియు విశ్వసించిన వారిని మేము ఇదేవిధంగా కాపాడుతూ ఉంటాము.

فَاسْتَجَبْنَا لَهُ وَنَجَّيْنَاهُ مِنَ الْغَمِّ ۚ وَكَذَٰلِكَ نُنجِي الْمُؤْمِنِينَ ﴿٨٨﴾

89. మరియు (జ్ఞాపకం చేసుకోండి), 'జకరియ్యా[2] తన ప్రభువును వేడుకున్నపుడు ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నన్ను ఒంటరివానిగా (సంతానహీనునిగా) వదలకు. నీవే సర్వశ్రేష్ఠమైన వారసుడవు!"

وَزَكَرِيَّا إِذْ نَادَىٰ رَبَّهُ رَبِّ لَا تَذَرْنِي فَرْدًا وَأَنتَ خَيْرُ الْوَارِثِينَ ﴿٨٩﴾

90. అప్పుడు మేము అతని ప్రార్థనను అంగీకరించి, అతని కొరకు అతని భార్యను (సంతానానికి) యోగ్యురాలుగా జేసి, అతనికి య'హ్యాను ప్రసాదించాము. వాస్తవానికి వారు సత్కార్యాలు చేయటానికి పోటీ పడేవారు. మరియు శ్రద్ధతో మరియు భీతితో మమ్మల్ని ఆరాధించేవారు. మరియు మా సమక్షంలో వినమ్రులై ఉండేవారు.

فَاسْتَجَبْنَا لَهُ وَوَهَبْنَا لَهُ يَحْيَىٰ وَأَصْلَحْنَا لَهُ زَوْجَهُ ۚ إِنَّهُمْ كَانُوا يُسَارِعُونَ فِي الْخَيْرَاتِ وَيَدْعُونَنَا رَغَبًا وَرَهَبًا ۖ وَكَانُوا لَنَا خَاشِعِينَ ﴿٩٠﴾

---

1. యూనుస్ ('అ.స.) తన ప్రజల సత్యతిరస్కారాన్ని ఓర్చుకోలేక అల్లాహ్ (సు.తా.) అనుమతించక ముందే వారిని విడిచి పారిపోయి పడవనెక్కారు. అతను చీటీలలో ఓడిపోయి, పడవను మునిగిపోకుండా కాపాడటానికి, సముద్రంలోకి దూకారు. అల్లాహ్ (సు.తా) ఆజ్ఞతో అతనిని ఒక పెద్ద చేప మ్రింగింది. అతను('అ.స.) ఆ చేప కడుపులో తమ ప్రభువు (అల్లాహుతా'లా)ను వేడుకున్నారు. అప్పుడు అల్లాహ్ (సు.తా) అతనిని తిరగి ఒడ్డు మీదికి చేర్చాడు. అతను('అ.స.) తిరిగి వెళ్ళి తన ప్రజలకు హితబోధ చేశారు. వివరాలకు చూడండి, 37:139-148 మరియు 10:98.
2. 'జకరియ్యా ('అ.స.) గాథకు చూడండి, 3:37, 19:2 మరియు సూరహ్ 'తా-హా (20).

www.Quranpdf.blogspot.in

وَالَّتِيٓ أَحۡصَنَتۡ فَرۡجَهَا فَنَفَخۡنَا فِيهَا مِن رُّوحِنَا وَجَعَلۡنَٰهَا وَٱبۡنَهَآ ءَايَةٗ لِّلۡعَٰلَمِينَ ٩١

91. మరియు (జ్ఞాపకం చేసుకోండి), తన శీలాన్ని కాపాడుకున్న ఆ మహిళ (మర్యమ్)లో మా నుండి ప్రాణం (రూ'హ్) ఊది, ఆమెను మరియు ఆమె కొడుకును, సర్వలోకాల వారికి ఒక సూచనగా చేశాము.[1]

إِنَّ هَٰذِهِۦٓ أُمَّتُكُمۡ أُمَّةٗ وَٰحِدَةٗ وَأَنَا۠ رَبُّكُمۡ فَٱعۡبُدُونِ ٩٢

92. నిశ్చయంగా, మీ ఈ సమాజం ఒకే ఒక్క సమాజం[2] మరియు కేవలం నేనే మీ ప్రభువును, కావున మీరు నన్ను మాత్రమే ఆరాధించండి.

وَتَقَطَّعُوٓاْ أَمۡرَهُم بَيۡنَهُمۡۖ كُلٌّ إِلَيۡنَا رَٰجِعُونَ ٩٣

93. కాని, వారు (ప్రజలు) తమ ధర్మ విషయంలో తెగలుతెగలుగా చీలిపోయారు. వారందరికీ మావైపునకే మరలి రావలసి వున్నది.

فَمَن يَعۡمَلۡ مِنَ ٱلصَّٰلِحَٰتِ وَهُوَ مُؤۡمِنٞ فَلَا كُفۡرَانَ لِسَعۡيِهِۦ وَإِنَّا لَهُۥ كَٰتِبُونَ ٩٤

94. సత్కార్యాలు చేసేవాడు విశ్వసించే వాడై ఉంటే, అతని శ్రమ నిరాదరించబడదు మరియు నిశ్చయంగా, మేము దానిని వ్రాసిపెడతాము.

وَحَرَٰمٌ عَلَىٰ قَرۡيَةٍ أَهۡلَكۡنَٰهَآ أَنَّهُمۡ لَا يَرۡجِعُونَ ٩٥

95. మరియు మేము నాశనంచేసిన ప్రతి నగరం (వారి)పై, వారు మరలి రావటం నిషేధించబడింది.

حَتَّىٰٓ إِذَا فُتِحَتۡ يَأۡجُوجُ وَمَأۡجُوجُ وَهُم مِّن كُلِّ حَدَبٖ يَنسِلُونَ ٩٦

96. ఎంతవరకైతే యా'జూజ్ మరియు మా'జూజ్‌లు వదలిపెట్టబడి ప్రతి మిట్టనుండి పరుగెడుతూరారో![3]

---

1. చూడండి, 15:29, 38:72 మరియు 32:9.

2. ఉమ్మతున్: అంటే ధర్మం లేక సమాజం. ఇక్కడ ఇస్లాం ధర్మం మరియు సమాజం. దీని వైపునకే ప్రవక్తలందరూ తమ ప్రజలను ఆహ్వానించారు. ప్రవక్తలందరి ధర్మం ఇస్లామే! దైవప్రవక్త ప్రవచనం: 'ప్రవక్తలందరి కుటుంబం ఒక్కటే, మా తండ్రి ఒక్కడు మరియు మా తల్లులు వేరువేరు. మా అందరి ధర్మం ఒక్కటే, ఇస్లాం.' (ఇబ్నె-కసీ'ర్).

3. చూడండి, 18:94-98. తీర్పుదినం దగ్గరికి వచ్చి 'ఈసా ('అ.స.) తిరిగి భూలోకంలోకి వచ్చినపుడు యా'జూజ్ మరియు మా'జూజ్‌లు ప్రపంచంలో ప్రతిచోట వ్యాపించి ఉంటారు. వారి హింసలు మరియు దౌర్జన్యాలకు విశ్వాసులు తాళలేకపోతారు. చివరకు 'ఈసా ('అ.స.) విశ్వాసులను తీసుకొని

www.Quranpdf.blogspot.in

وَاقْتَرَبَ الْوَعْدُ الْحَقُّ فَإِذَا هِيَ شَاخِصَةٌ أَبْصَارُ الَّذِينَ كَفَرُوا يَا وَيْلَنَا قَدْ كُنَّا فِي غَفْلَةٍ مِّنْ هَٰذَا بَلْ كُنَّا ظَالِمِينَ ﴿٩٧﴾

97. మరియు సత్య వాగ్దానం నెరవేరే సమయం దగ్గర పడినప్పుడు సత్యతిరస్కారుల కళ్ళు విచ్చుకుపోయి: "అయ్యో మా దౌర్భాగ్యం! వాస్తవానికి మేము దీనినుండి అశ్రద్ధకు గురిఅయ్యాము. కాదుకాదు! మేము దుర్మార్గులుగా ఉండేవారము." అని అంటారు.

إِنَّكُمْ وَمَا تَعْبُدُونَ مِن دُونِ اللَّهِ حَصَبُ جَهَنَّمَ أَنتُمْ لَهَا وَارِدُونَ ﴿٩٨﴾

98. (వారితో ఇంకా ఇలా అనబడుతుంది): "నిశ్చయంగా, మీరూ మరియు అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించే వారూ, నరకాగ్నికి ఇంధనమవుతారు! (ఎందుకంటే) మీకు అక్కడికే పోవలసి ఉన్నది.[1]

لَوْ كَانَ هَٰؤُلَاءِ آلِهَةً مَّا وَرَدُوهَا وَكُلٌّ فِيهَا خَالِدُونَ ﴿٩٩﴾

99. ఒకవేళ ఇవన్నీ ఆరాధ్యదైవాలే అయి వుంటే, ఇవి అందులో (నరకంలో) ప్రవేశించి ఉండేవి కావు! ఇక మీరంతా అందులోనే శాశ్వతంగా ఉంటారు!"

لَهُمْ فِيهَا زَفِيرٌ وَهُمْ فِيهَا لَا يَسْمَعُونَ ﴿١٠٠﴾

100. అందులో వారు (దుఃఖంచేత) మూలుగుతూ ఉంటారు. అందులో వారేమీ వినలేరు.[2]

إِنَّ الَّذِينَ سَبَقَتْ لَهُم مِّنَّا الْحُسْنَىٰ أُولَٰئِكَ عَنْهَا مُبْعَدُونَ ﴿١٠١﴾

101. నిశ్చయంగా, ఎవరికొరకైతే, మా తరఫునుండి మేలు (స్వర్గం) నిర్ణయింపబడి ఉందో, అలాంటి వారు దాని (నరకం) నుండి

'తూర్ పర్వతంపైకి ఎక్కుతారు. అతను యా'జూజ్ మరియు మా'జూజ్‌లను శిక్షించటానికి. అల్లాహ్ (సు.తా.)ను ప్రార్థిస్తారు. అప్పుడు వారంతా వధింపబడతారు. వారి శవాల దుర్వాసన అంతటా వ్యాపించిపోతుంది. అప్పుడు అల్లాహ్ (సు.తా.) పక్షులను పంపుతాడు. అవి ఆ శవాలను సముద్రంలోకి విసరుతాయి. ఆ తరువాత ఒక పెద్ద వర్షం కురుస్తుంది. దానితో భూమి శుభ్రపరచబడుతుంది. ('స'హీ'హ్ 'హదీస్'ల ఆధారంగా, ఇబ్నె-కసీ'ర్).

1. ఒక 'హదీస్' ప్రకారం ఈ ఆయత్ విని ఒక ముష్రికుల నాయకుడు అన్నాడు: 'యూదులు మరియు క్రైస్తవులు ఆరాధించే 'ఉ'జైర్ ('అ.స.) మరియు 'ఈసా ('అ.స.)లు కూడా నరకానికి పోతారా?' దానికి దైవప్రవక్త ('స'అస) అన్నారు: 'అల్లాహ్ (సు.తా)కు బదులుగా తనను ఆరాధించటాన్ని సమ్మతించిన ప్రతివ్యక్తి, తనను ఆరాధించిన వారితోపాటు నరకానికి పోతాడు.'

2. నరకంలో వారంతా బాధలవల్ల ఏడుస్తూ ఉంటారు. వారి రోధనల ధ్వనివల్ల వారందు ఏమీ వినలేక పోతారు.

www.Quranpdf.blogspot.in

దూరంగా ఉంచబడతారు.

لَا يَسْمَعُونَ حَسِيسَهَا ۖ وَهُمْ فِي مَا اشْتَهَتْ أَنفُسُهُمْ خَالِدُونَ ﴿١٠٢﴾

102. వారు దాని మెల్లని శబ్దం కూడా వినరు. వారు తాముకోరిన వాటిలో శాశ్వతంగా ఉంటారు.

لَا يَحْزُنُهُمُ الْفَزَعُ الْأَكْبَرُ وَتَتَلَقَّاهُمُ الْمَلَائِكَةُ هَٰذَا يَوْمُكُمُ الَّذِي كُنتُمْ تُوعَدُونَ ﴿١٠٣﴾

103. ఆ గొప్ప భీతి కూడా వారికి దుఃఖం కలిగించదు;[1] మరియు దేవదూతలు వారిని ఆహ్వానిస్తూ వచ్చి: "మీకు వాగ్దానం చేయబడిన మీ దినం ఇదే!" అని అంటారు.

يَوْمَ نَطْوِي السَّمَاءَ كَطَيِّ السِّجِلِّ لِلْكُتُبِ ۚ كَمَا بَدَأْنَا أَوَّلَ خَلْقٍ نُّعِيدُهُ ۚ وَعْدًا عَلَيْنَا ۚ إِنَّا كُنَّا فَاعِلِينَ ﴿١٠٤﴾

104. (జ్ఞాపకముంచుకోండి)! ఆ రోజు మేము ఆకాశాన్ని, ఖాతాగ్రంథాలను చుట్టినట్లు చుట్టివేస్తాము.[2] మేము ఏవిధంగా సృష్టిని మొదట ఆరంభించామో! అదేవిధంగా దానిని మరల ఉనికిలోకితెస్తాము. ఇది (మాపై బాధ్యతగా) నున్న మా వాగ్దానం. మేము దానిని తప్పక పూర్తిచేస్తాము.

وَلَقَدْ كَتَبْنَا فِي الزَّبُورِ مِن بَعْدِ الذِّكْرِ أَنَّ الْأَرْضَ يَرِثُهَا عِبَادِيَ الصَّالِحُونَ ﴿١٠٥﴾

105. వాస్తవానికి మేము 'జబూర్‌లో - మా హితబోధ తరువాత - నిశ్చయంగా ఈ భూమికి[3] సద్వర్తనులైన నా దాసులు వారసులవుతారని వ్రాసిఉన్నాము.

إِنَّ فِي هَٰذَا لَبَلَاغًا لِّقَوْمٍ عَابِدِينَ ﴿١٠٦﴾

106. నిశ్చయంగా, ఇందులో భక్తిపరులైన ప్రజలకు సందేశం ఉంది.[4]

---

1. ఆ గొప్ప భీతి అంటే ఇస్రాఫీల్ ('అ.స.) యొక్క 'సూర్, లేక స్వర్గ-నరకాలమధ్య 'చావు'ను వధించటం. అంటే స్వర్గానికి మరియు నరకానికి పోయే వారి తీర్పు ముగిసిన తరువాత 'చావు' ఒకగొర్రె ఆకారంలో తెచ్చి జి''బ్హ్ చేయడం. ఆ తరువాత ఎవ్వరికీ చావుఉండదు. చూడండి. 19:39.

2. చూడండి, 39:67.

3. ఇక్కడ భూమి అంటే స్వర్గమని అనేక వ్యాఖ్యాతల అభిప్రాయం.

4. దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై అవతరింపజేయబడిన ఈ ఖుర్ఆన్ సర్వమానవాళి కొరకు అవతరింపజేయబడిన దివ్యగ్రంథం. అల్లాహ్ (సు.తా) దీనిని తీర్పుదినం వరకు భద్రంగా ఉంచుతానని, అన్నాడు. (చూడండి, 15:9) ఇది రంగు రూపాల, పుట్టుపూర్వోత్తరాల, భేదభావాలు లేకుండా సర్వమానవులను ఆకర్షిస్తుంది. ఇది మానవుని హేతువాదానికి జవాబునిస్తుంది. మరొక విశేషమేమిటంటే 1400 సంవత్సరాలలో ఒక్క అక్షరం కూడా మార్చబడకుండా ఉన్న ఒకే ఒక్క దివ్యగ్రంథం, ఈ ఖుర్ఆన్ మాత్రమే మరియు ఇది అవతరింపజేయబడిన ప్రవక్త ము'హమ్మద్ ('స'అస) చివరి ప్రవక్త. చూడండి, 33:40.

www.Quranpdf.blogspot.in

وَمَآ أَرْسَلْنَٰكَ إِلَّا رَحْمَةً لِّلْعَٰلَمِينَ ﴿١٠٧﴾

107. మరియు మేము నిన్ను (ఓ ప్రవక్తా!) సర్వలోకాల వారి కొరకు కారుణ్యంగా మాత్రమే పంపాము.[1]

قُلْ إِنَّمَا يُوحَىٰٓ إِلَىَّ أَنَّمَآ إِلَٰهُكُمْ إِلَٰهٌ وَٰحِدٌ ۖ فَهَلْ أَنتُم مُّسْلِمُونَ ﴿١٠٨﴾

108. (ఓ ము'హమ్మద్) ఇలా అను: ''నిశ్చయంగా, నాపై దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడింది. వాస్తవంగా, మీ ఆరాధ్యదైవం ఆ అద్వితీయ ఆరాధ్యుడే (అల్లాహ్‌యే)! ఇకనైనా మీరు అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) అవుతారా?''

فَإِن تَوَلَّوْا۟ فَقُلْ ءَاذَنتُكُمْ عَلَىٰ سَوَآءٍ ۖ وَإِنْ أَدْرِىٓ أَقَرِيبٌ أَم بَعِيدٌ مَّا تُوعَدُونَ ﴿١٠٩﴾

109. ఒకవేళ వారు వెను దిరిగితే వారితో ఇలా అను: ''నేను మీకు అందరికీ బహిరంగంగా ప్రకటిస్తున్నాను. మరియు మీతో చేయబడిన వాగ్దానం సమీపంలో ఉందో లేదా బహుదూరం ఉందో నాకు తెలియదు.''

إِنَّهُۥ يَعْلَمُ ٱلْجَهْرَ مِنَ ٱلْقَوْلِ وَيَعْلَمُ مَا تَكْتُمُونَ ﴿١١٠﴾

110. నిశ్చయంగా, ఆయన (అల్లాహ్)కు, మీరు బహిరంగంగా వ్యక్తపరిచేది మరియు దాచేది అంతా తెలుసు.

وَإِنْ أَدْرِى لَعَلَّهُۥ فِتْنَةٌ لَّكُمْ وَمَتَٰعٌ إِلَىٰ حِينٍ ﴿١١١﴾

111. మరియు బహుశా ఇది (ఈ ఆలస్యం) మీకు పరీక్ష కావచ్చు, లేదా, మీకు కొంతకాలం సుఖసంతోషాలు అనుభవించుటకు ఇవ్వబడిన వ్యవధి కావచ్చు, అది నాకు తెలియదు!

قَٰلَ رَبِّ ٱحْكُم بِٱلْحَقِّ ۗ وَرَبُّنَا ٱلرَّحْمَٰنُ ٱلْمُسْتَعَانُ عَلَىٰ مَا تَصِفُونَ ﴿١١٢﴾

112. అతను (ము'హమ్మద్) ఇలా అన్నాడు: ''ఓ నా ప్రభూ! నీవు సత్యంతో తీర్పుచేయి! మరియు మీరు కల్పించే వాటికి (ఆరోపణలకు), ఆ అపార కరుణా మయుడైన మా ప్రభువు సహాయమే కోరబడుతోంది!''(1/2)

---

1. దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) సర్వమానవజాతి కొరకు పంపబడిన దైవప్రవక్త చూడండి, 7:158. దైవప్రవక్త ('స'అస) ముష్రికులను శపించలేదు. ('స'హీ'హ్ ముస్లిం, 2006).

www.Quranpdf.blogspot.in

22. సూరహ్ అల్-హజ్జ్

سُوْرَةُ الحَجّ

ఈ సూరహ్ మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో **78** ఆయతులున్నాయి. దీని పేరు **27-38** ఆయత్‌ల నుండి తీసుకోబడింది. దీనికంటే ముందున్న ఐదు (17-21) సూరాహ్‌లు ప్రవక్తల గాథలు తెలిపాయి. ఇది మరియు దీని తరువాత వచ్చే మూడు (22-25) సూరాహ్‌లు ధర్మ విషయాలను బోధిస్తున్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణా ప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. * ఓ మానవులారా! మీ ప్రభువునందు భయభక్తులు కలిగి ఉండండి! నిశ్చయంగా, ఆ అంతిమఘడియ యొక్క భూకంపం ఎంతో భయంకరమైనది.

يٰٓاَيُّهَا النَّاسُ اتَّقُوْا رَبَّكُمْ ۚ اِنَّ زَلْزَلَةَ السَّاعَةِ شَيْءٌ عَظِيْمٌ ①

2. ఆ రోజు ఆవరించినప్పుడు, పాలిచ్చే ప్రతి స్త్రీ తన చంటిబిడ్డను మరచిపోవటాన్ని, గర్భవతి అయిన ప్రతి స్త్రీ తన గర్భాన్ని కోల్పోవటాన్ని నీవు చూస్తావు. మరియు మానవులందరినీ మత్తులో ఉన్నట్లు నీవు చూస్తావు, కానీ (వాస్తవానికి) వారు త్రాగి (మత్తులో) ఉండరు. కాని అల్లాహ్ శిక్షయే అంత తీవ్రంగా ఉంటుంది.

يَوْمَ تَرَوْنَهَا تَذْهَلُ كُلُّ مُرْضِعَةٍ عَمَّآ اَرْضَعَتْ وَتَضَعُ كُلُّ ذَاتِ حَمْلٍ حَمْلَهَا وَتَرَى النَّاسَ سُكٰرٰى وَمَا هُمْ بِسُكٰرٰى وَلٰكِنَّ عَذَابَ اللهِ شَدِيْدٌ ②

3. మరియు ప్రజలలో ఒకడుంటాడు, జ్ఞానం లేనిదే, అల్లాహ్‌ను గురించి వాదులాడే వాడు మరియు ధిక్కారి అయిన ప్రతి షైతాన్‌ను అనుసరించేవాడు.

وَمِنَ النَّاسِ مَنْ يُّجَادِلُ فِى اللهِ بِغَيْرِ عِلْمٍ وَّيَتَّبِعُ كُلَّ شَيْطٰنٍ مَّرِيْدٍ ③

4. అతడిని (షైతాన్‌ను) గురించి వ్రాయబడిన దేమిటంటే, వాస్తవానికి ఎవడైతే అతడి వైపునకు మరలుతాడో, వాడిని నిశ్చయంగా, అతడు మార్గభ్రష్టునిగా చేస్తాడు మరియు వాడికి మండే నరకాగ్ని వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

كُتِبَ عَلَيْهِ اَنَّهٗ مَنْ تَوَلَّاهُ فَاَنَّهٗ يُضِلُّهٗ وَيَهْدِيْهِ اِلٰى عَذَابِ السَّعِيْرِ ④

5. ఓ మానవులారా! ఒకవేళ (మరణించిన తరువాత) మరల సజీవులుగా లేపబడటాన్ని

يٰٓاَيُّهَا النَّاسُ اِنْ كُنْتُمْ فِىْ رَيْبٍ مِّنَ الْبَعْثِ فَاِنَّا

www.Quranpdf.blogspot.in

خَلَقْنٰكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ مِنْ
عَلَقَةٍ ثُمَّ مِنْ مُّضْغَةٍ مُّخَلَّقَةٍ وَّغَيْرِ
مُخَلَّقَةٍ لِّنُبَيِّنَ لَكُمْ ۚ وَنُقِرُّ فِي الْاَرْحَامِ مَا
نَشَآءُ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ثُمَّ نُخْرِجُكُمْ طِفْلًا
ثُمَّ لِتَبْلُغُوْٓا اَشُدَّكُمْ ۚ وَمِنْكُمْ مَّنْ يُّتَوَفّٰى
وَمِنْكُمْ مَّنْ يُّرَدُّ اِلٰٓى اَرْذَلِ الْعُمُرِ لِكَيْلَا
يَعْلَمَ مِنْۢ بَعْدِ عِلْمٍ شَيْـًٔا ۚ وَتَرَى الْاَرْضَ
هَامِدَةً فَاِذَآ اَنْزَلْنَا عَلَيْهَا الْمَآءَ اهْتَزَّتْ
وَرَبَتْ وَاَنْۢبَتَتْ مِنْ كُلِّ زَوْجٍ ۢ بَهِيْجٍ ۝٥

గురించి మీకు ఏదైనా సందేహముంటే! (జ్ఞాపకముంచుకోండి) నిశ్చయంగా, మేము మిమ్మల్ని మట్టితో[1] సృష్టించాము, తరువాత వీర్యబిందువుతో, ఆ తరువాత నెత్తురుగడ్డతో, ఆ పైన మాంసపుకండతో; అది పూర్తిగా రూపం పొందవచ్చు, లేక పూర్తిగా రూపం పొందక పోవచ్చు, ఇదంతా మేము మీకు (మా శక్తిని తెలుసుకోవటానికి) స్పష్టం చేస్తున్నాము. ఆ తరువాత మేము కోరిన వారిని ఒక నిర్ణీత కాలం వరకు గర్భకోశాలలో ఉంచుతాము. పిదప మిమ్మల్ని శిశువుల రూపంలో బయటికితీస్తాము. ఆ తరువాత మిమ్మల్ని యవ్వనదశకు చేరనిస్తాము. మీలో ఒకడు (వృద్ధుడు కాకముందే) చనిపోతాడు, మరొకడు నికృష్టమైన వృద్ధాప్యం వరకు చేర్చబడతాడు;[2] అప్పుడతడు, మొదట అంతా తెలిసినవాడైనా ఏమీ తెలియని వాడిగా అయిపోతాడు. నీవు భూమిని ఫలింపలేనిదానిగా చూస్తావు. కాని ఒకవేళ మేము దానిపై నీటిని (వర్షాన్ని) కురిపిస్తే, అది పులకరించి పొంగిపోయి అన్ని రకాల మనోహరమైన వృక్షకోటిని ఉత్పన్నం చేస్తుంది.

ذٰلِكَ بِاَنَّ اللّٰهَ هُوَ الْحَقُّ وَاَنَّهٗ يُحْيِ
الْمَوْتٰى وَاَنَّهٗ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝٦

6. ఇదంతా ఎందుకంటే! నిశ్చయంగా, అల్లాహ్! ఆయనే సత్యం. మరియు నిశ్చయంగా ఆయన మాత్రమే చచ్చిన వారిని తిరిగి బ్రతికించగలవాడు మరియు నిశ్చయంగా ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَّاَنَّ السَّاعَةَ اٰتِيَةٌ لَّا رَيْبَ فِيْهَا ۙ وَاَنَّ اللّٰهَ
يَبْعَثُ مَنْ فِي الْقُبُوْرِ ۝٧

7. మరియు అంతిమ ఘడియ నిశ్చయంగా రానున్నది. అందులోఎలాంటి సందేహం లేదు మరియు నిశ్చయంగా అల్లాహ్ గోరీలలోనున్న వారిని మరల బ్రతికించి లేపుతాడు.

---

1. 'మట్టితో సృష్టించాము.' ఇటువంటి ఇతర ఆయతులకు చూడండి, 3:59, 11:61, 18:37, 30:20, 23:12.
2. చూడండి, 16:70.

www.Quranpdf.blogspot.in

وَمِنَ النَّاسِ مَنْ يُّجَادِلُ فِي اللّٰهِ بِغَيْرِ عِلْمٍ
وَّلَا هُدًى وَّلَا كِتٰبٍ مُّنِيْرٍ ۝٨

8. అయినా మానవులలో - జ్ఞానంలేనిదే మరియు మార్గదర్శకత్వంలేనిదే మరియు ప్రకాశవంతమైన గ్రంథంలేనిదే - అల్లాహ్‌ను గురించి వాదులాడేవాడు ఉన్నాడు.

ثَانِيَ عِطْفِهٖ لِيُضِلَّ عَنْ سَبِيْلِ اللّٰهِ ۗ لَهٗ فِي
الدُّنْيَا خِزْيٌ وَّنُذِيْقُهٗ يَوْمَ الْقِيٰمَةِ عَذَابَ
الْحَرِيْقِ ۝٩

9. (అలాంటి వాడు) గర్వంతో తన మెడను త్రిప్పుకుంటాడు. ఇతరులను అల్లాహ్ మార్గం నుండి తప్పింపజూస్తాడు.[1] వానికి ఈ లోకంలో అవమానముంటుంది. మరియు పునరుత్థానదినమున అతనికి మేము దహించే అగ్నిశిక్షను రుచిచూపుతాము.

ذٰلِكَ بِمَا قَدَّمَتْ يَدٰكَ وَاَنَّ اللّٰهَ لَيْسَ بِظَلَّامٍ
لِّلْعَبِيْدِ ۝١٠

10. (అతనితో): "ఇది నీవు నీ చేతులారా చేసిపంపిన దాని (ఫలితం) మరియు నిశ్చయంగా, అల్లాహ్ తన దాసులకు ఎలాంటి అన్యాయం చేయడు!" (అని అనబడుతుంది).

وَمِنَ النَّاسِ مَنْ يَّعْبُدُ اللّٰهَ عَلٰى حَرْفٍ ۚ فَاِنْ
اَصَابَهٗ خَيْرُ ِۨاطْمَاَنَّ بِهٖ ۚ وَاِنْ اَصَابَتْهُ
فِتْنَةُ ِۨانْقَلَبَ عَلٰى وَجْهِهٖ ۚ خَسِرَ الدُّنْيَا وَالْاٰخِرَةَ ۗ
ذٰلِكَ هُوَ الْخُسْرَانُ الْمُبِيْنُ ۝١١

11. మరియు ప్రజలలో కొందరు అంచున[2] నిలచి (సందేహంతో) అల్లాహ్‌ను ఆరాధించే వారున్నారు. (అలాంటివాడు) తనకు లాభం కలిగితే, ఎంతో తృప్తిపొందుతాడు. కాని ఆపదకు గురిఅయితే ముఖం త్రిప్పుకొని, ఇహమును మరియు పరమును కూడా కోల్పోతాడు. స్పష్టమైన నష్టమంటే ఇదే!

يَدْعُوْا مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَضُرُّهٗ وَمَا لَا يَنْفَعُهٗ ۗ
ذٰلِكَ هُوَ الضَّلٰلُ الْبَعِيْدُ ۝١٢

12. అతడు అల్లాహ్‌ను వదలి తనకు నష్టం గానీ, లాభం గానీ చేకూర్చలేని వారిని ప్రార్థిస్తున్నాడు. ఇదే మార్గభ్రష్టత్వంలో చాలా దూరం పోవటం.[3]

---

1. ఇక్కడ ఆ వ్యక్తిని గురించి చెప్పబడింది. ఎవనికైతే అల్లాహ్ (సు.తా.)ను గురించి ఎలాంటి జ్ఞానంలేదో! ఈ విధమైన వివరాలకు చూడండి, 31:7, 63:5 మరియు 17:83.

2. హర్ఫున్: అంచున నిలబడినవాడు. అంటే హృదయపూర్వకంగా పూర్తిగా ఇస్లాంలో చేరనివాడు. ఇస్లాం స్వీకరించిన తరువాత లాభం కనిపిస్తే మంచి ధర్మం అంటాడు, లేకుంటే మంచిది కాదు అంటాడు. కొందరు ఎడారి వాసులు (బద్దూలు) మొదట ఇస్లాం స్వీకరించినప్పుడు ఈ విధంగానే వ్యవహరించారు.

3. చూడండి, 14:18.

www.Quranpdf.blogspot.in

يَدْعُوا لَمَن ضَرُّهُ أَقْرَبُ مِن نَّفْعِهِ لَبِئْسَ الْمَوْلَىٰ وَلَبِئْسَ الْعَشِيرُ ﴿١٣﴾

13. ఎవరివల్ల లాభం కంటే, నష్టమే ఎక్కువ రానున్నదో వారినే అతడు ప్రార్థిస్తున్నాడు. ఎంత నికృష్టుడైన సంరక్షకుడు మరియు ఎంత నికృష్టుడైన అనుచరుడు ('అషీరు).

إِنَّ اللَّهَ يُدْخِلُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ إِنَّ اللَّهَ يَفْعَلُ مَا يُرِيدُ ﴿١٤﴾

14. విశ్వసించి సత్కార్యాలు చేసేవారిని, అల్లాహ్ నిశ్చయంగా, క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ తానుకోరింది చేస్తాడు.

مَن كَانَ يَظُنُّ أَن لَّن يَنصُرَهُ اللَّهُ فِي الدُّنْيَا وَالْآخِرَةِ فَلْيَمْدُدْ بِسَبَبٍ إِلَى السَّمَاءِ ثُمَّ لْيَقْطَعْ فَلْيَنظُرْ هَلْ يُذْهِبَنَّ كَيْدُهُ مَا يَغِيظُ ﴿١٥﴾

15. ఎవడైతే - ఇహలోకంలో మరియు పరలోకంలో కూడా - అల్లాహ్, అతనికి (ప్రవక్తకు) సహాయపడడని భావిస్తాడో! (వాడికి సాధ్యమైతే) వాడిని ఒక త్రాడు సహాయంతో ఆకాశంపైకి పోయి, తరువాత వాటిని (అంటే ప్రవక్తపై అవతరింపజేయబడే వ'హీ మరియు ఇతర సహాయాలను) త్రెంపిచూడమను, అతడి ఈ యుక్తి అతడి క్రోధావేశాన్ని దూరం చేయగలదేమో![1]

وَكَذَٰلِكَ أَنزَلْنَاهُ آيَاتٍ بَيِّنَاتٍ وَأَنَّ اللَّهَ يَهْدِي مَن يُرِيدُ ﴿١٦﴾

16. మరియు ఈ విధంగా మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) స్పష్టమైన సందేశాలతో అవతరింపజేశాము. మరియు నిశ్చయంగా, అల్లాహ్ తానుకోరిన వారికి సన్మార్గం చూపుతాడు.[2]

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَادُوا وَالصَّابِئِينَ وَالنَّصَارَىٰ وَالْمَجُوسَ وَالَّذِينَ أَشْرَكُوا إِنَّ اللَّهَ

17. నిశ్చయంగా, (ఈ ఖుర్ఆన్‌ను) విశ్వసించిన వారి మరియు యూదులు, సాబీయులు, క్రైస్తవులు, మజూసీలు[3] మరియు బహుదైవారాధకులు

---

1. పైది ఇమామ్ అష్-షౌకాని (ర'హ్మ.) గారి తాత్పర్యం. ఇమామ్ ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మ.) గారి తాత్పర్యం ఇలా ఉంది: *'ఎవడైతే ఇహలోకంలో మరియు పరలోకంలో కూడా అల్లాహ్, దైవప్రవక్తకు సహాయపడడని భావిస్తాడో! వాడిని (తన ఇంటి) కప్పుకు ఒక త్రాడు వేసి దానితో ఉరివేసుకొని చూడమను. అతడి ఈ యుక్తి అతడి క్రోధావేశాన్ని దూరం చేయగలదేమో!'*

2. చూడండి,14:4.

3. అల్-మజూసు: (Magians / Zoroastrians) అంటే మజూసీలు. వారు Zerdusht అనే ఈరాన్ ప్రవక్తను అనుసరిస్తారు. వారి గ్రంథం పేరు, Zend - Avesta, వీరు రెండు ఆరాధ్య దైవాలున్నాయి అంటారు. ఒకటి చీకటి, రెండోది వెలుగు. వీరు ఈరాన్‌లో మరియు ఇండియా పాకిస్తాన్‌లలో ఉన్న పార్సీలు. వీరు అగ్నిని పూజిస్తారు. కాని అల్లాహ్ (సు.తా.) సర్వసృష్టికి మూలాధారుడు అని కూడా విశ్వసిస్తారు.

www.Quranpdf.blogspot.in

يَفۡصِلُ بَيۡنَهُمۡ يَوۡمَ الۡقِيٰمَةِ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىۡءٍ شَهِيۡدٌ ۝١٧

అయిన వారి మధ్య పునరుత్థానదినమున అల్లాహ్ తప్పక తీర్పుచేస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతి దానికి సాక్షిగా ఉంటాడు.

اَلَمۡ تَرَ اَنَّ اللّٰهَ يَسۡجُدُ لَهٗ مَنۡ فِى السَّمٰوٰتِ وَمَنۡ فِى الۡاَرۡضِ وَالشَّمۡسُ وَالۡقَمَرُ وَالنُّجُوۡمُ وَالۡجِبَالُ وَالشَّجَرُ وَالدَّوَآبُّ وَكَثِيۡرٌ مِّنَ النَّاسِ ؕ وَكَثِيۡرٌ حَقَّ عَلَيۡهِ الۡعَذَابُ ؕ وَمَنۡ يُّهِنِ اللّٰهُ فَمَا لَهٗ مِنۡ مُّكۡرِمٍ ؕ اِنَّ اللّٰهَ يَفۡعَلُ مَا يَشَآءُ ۝١٨

18. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, ఆకాశాలలో ఉన్నవన్నీ మరియు భూమిలో ఉన్నవన్నీ మరియు సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, పర్వతాలు, సర్వవృక్షరాశి, సర్వజీవరాశి మరియు ప్రజలలో చాలామంది, అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉంటారని?[1] మరియు చాలా మంది శిక్షకు కూడా గురిఅవుతారు. మరియు అల్లాహ్ ఎవడి నైతే అవమానంపాలు చేస్తాడో, అతడికి గౌరవమిప్పించ గలవాడు ఎవ్వడూ లేడు. నిశ్చయంగా అల్లాహ్ తాను కోరిందే చేస్తాడు. ۩ (5/8)

هٰذٰنِ خَصۡمٰنِ اخۡتَصَمُوۡا فِىۡ رَبِّهِمۡ ۖ فَالَّذِيۡنَ كَفَرُوۡا قُطِّعَتۡ لَهُمۡ ثِيَابٌ مِّنۡ نَّارٍ ؕ يُصَبُّ مِنۡ فَوۡقِ رُءُوۡسِهِمُ الۡحَمِيۡمُ ۝١٩

19. * ఆ రెండు విపక్ష తెగలవారు తమ ప్రభువును గురించి వాదులాడారు, కావున వారిలో సత్యతిరస్కారులకు అగ్ని వస్త్రాలు కత్తిరించబడి (కుట్టించబడి) ఉంటాయి, వారి తలలమీద సలసలకాగే నీరు పోయబడుతుంది.[2]

يُصۡهَرُ بِهٖ مَا فِىۡ بُطُوۡنِهِمۡ وَالۡجُلُوۡدُ ۝٢٠

20. దానితో వారి కడుపులలో ఉన్నది మరియు వారి చర్మాలు కరిగిపోతాయి.

وَلَهُمۡ مَّقَامِعُ مِنۡ حَدِيۡدٍ ۝٢١

21. మరియు వారిని (శిక్షించటానికి) ఇనుపగదలు ఉంటాయి.

كُلَّمَاۤ اَرَادُوۡۤا اَنۡ يَّخۡرُجُوۡا مِنۡهَا مِنۡ غَمٍّ اُعِيۡدُوۡا فِيۡهَا ۖ وَذُوۡقُوۡا عَذَابَ الۡحَرِيۡقِ ۝٢٢

22. ప్రతిసారి వారు దాని (ఆ నరకం) నుండి దాని బాధనుండి బయటపడటానికి ప్రయత్నించినప్పుడల్లా తిరిగి అందులోకే

---

1. చూడండి,13:15, 16:48-49.

2. కొందరు వ్యాఖ్యాతలు వీరిని, విశ్వాసులు మరియు సత్యతిరస్కారులతో పోల్చారు. ఇతరులు బద్ర్ యుద్ధంలో పోరాడిన విశ్వాసులు మరియు ముష్రిక్‌లైన మక్కా ఖురైషులతో పోల్చారు. ఇబ్నె-కసీ'ర్ (ర'హ్మ) ఈ రెండు వ్యాఖ్యానాలు సరైనవే అంటారు.

www.Quranpdf.blogspot.in

నెట్టబడతారు. మరియు వారితో: "నరకాగ్నిని చవిచూడండి!" (అని అనబడుతుంది).

إِنَّ اللَّهَ يُدْخِلُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ يُحَلَّوْنَ فِيهَا مِنْ أَسَاوِرَ مِن ذَهَبٍ وَلُؤْلُؤًا وَلِبَاسُهُمْ فِيهَا حَرِيرٌ ﴿٢٣﴾

23. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసేవారిని అల్లాహ్ క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. అందులో వారికి బంగారం మరియు ముత్యాలతో చేయబడిన కంకణాలు తొడిగింపబడతాయి. అక్కడ వారికొరకు పట్టువస్త్రాలు ఉంటాయి.[1]

وَهُدُوا إِلَى الطَّيِّبِ مِنَ الْقَوْلِ وَهُدُوا إِلَىٰ صِرَاطِ الْحَمِيدِ ﴿٢٤﴾

24. ఎందుకంటే వారికి మంచి మాటల వైపునకు మార్గదర్శకత్వం చూపబడింది. మరియు వారు సర్వస్తోత్రాలకు అర్హుడైన (అల్లాహ్) యొక్క మార్గం వైపునకు మార్గదర్శకత్వం పొందారు.

إِنَّ الَّذِينَ كَفَرُوا وَيَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ وَالْمَسْجِدِ الْحَرَامِ الَّذِي جَعَلْنَاهُ لِلنَّاسِ سَوَاءً الْعَاكِفُ فِيهِ وَالْبَادِ وَمَن يُرِدْ فِيهِ بِإِلْحَادٍ بِظُلْمٍ نُّذِقْهُ مِنْ عَذَابٍ أَلِيمٍ ﴿٢٥﴾

25. నిశ్చయంగా, ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తూ (ప్రజలను) అల్లాహ్ మార్గంనుండి మరియు మస్జిద్ అల్-'హరామ్ నుండి ఆటంకపరుస్తారో[2] - దేనినైతే మేము అందరి కొరకు సమానంగా చేసిఉన్నామో - వారు అక్కడ నివసించేవారైనా సరే, లేదా బయటనుండి వచ్చిన వారైనాసరే.[3] మరియు ఎవరైనా అందులో అపవిత్రత మరియు అన్యాయం చేయగోరుతారో, అలాంటి వారికి

---

1. చూడండి, 18:31.

2. ఈ ఆటంకపరచే వారు, మక్కా ముష్రికులు. వీరు 6వ హిజ్రీలో దైవప్రవక్త ('స'అస) మరియు అతని అనుచరు(ర'ది.'అన్హుమ్)లను మక్కాలో ప్రవేశించకుండా ఆపారు. మరియు వారు హుదైబియా నుండి మరలిపోయారు.

3. దీనిని ఈ విధంగా చాలామంది వ్యాఖ్యాతలు వివరించారు: మస్జిద్ అల్-'హరామ్ మీద అక్కడ నివసించే వారికి మరియు బయటి నుండి వచ్చే వారికి సరిసమానమైన హక్కులున్నాయి. అంటే ఏ ముస్లింకు అయినా ఏ సమయంలో గానీ రాత్రింబవళ్ళు, మస్జిద్ అల్-'హరాంలో ప్రవేశించి 'తవాఫ్, నమా'జ్, 'ఉమ్రా మొదలైనవి చేసే హక్కు ఉంది. అతనిని ఎవ్వరూ, తన ప్రార్థనలనుండి ఆపరాదు. ఇక 'హరమ్ హద్దులలో ఉన్న భూమిలో ఇండ్లు కట్టుకున్న వారు తమ ఇండ్ల యజమానులు కాని మినా, ము'జ్దలిఫా, 'అరఫాత్ ('హజ్జ్ ప్రాంతాలు) మాత్రం సర్వ ముస్లింల కొరకు ఉన్నాయి. వాటిపై ఎవ్వరీ యజమాన్యం లేదు. ఈ విషయంపై ధర్మవేత్తలందరూ ఏకీభవిస్తున్నారు. చూ. 2:125.

www.Quranpdf.blogspot.in

మేము బాధాకరమైన శిక్షను రుచిచూపుతాము.

وَإِذْ بَوَّأْنَا لِإِبْرَٰهِيمَ مَكَانَ ٱلْبَيْتِ أَن لَّا تُشْرِكْ
بِى شَيْـًٔا وَطَهِّرْ بَيْتِىَ لِلطَّآئِفِينَ وَٱلْقَآئِمِينَ
وَٱلرُّكَّعِ ٱلسُّجُودِ ﴿٢٦﴾

26. మరియు మేము ఇబ్రాహీమ్‌కు ఈ గృహం (క'అబహ్) యొక్క స్థలాన్ని నిర్దేశించి (చూపుతూ)[1] అతనితో: "ఎవ్వరినీ నాకు సాటిగా (భాగస్వాములుగా) కల్పించకు. మరియు నా గృహాన్ని, ప్రదక్షిణ ('తవాఫ్) చేసేవారి కొరకు, నమా'జ్ చేసేవారి కొరకు, వంగే (రుకూ'ఉ) మరియు సాష్టాంగం (సజ్దా) చేసేవారి కొరకు, పరిశుద్ధంగా ఉంచు."[2] అని అన్నాము.

وَأَذِّن فِى ٱلنَّاسِ بِٱلْحَجِّ يَأْتُوكَ رِجَالًا وَعَلَىٰ
كُلِّ ضَامِرٍ يَأْتِينَ مِن كُلِّ فَجٍّ عَمِيقٍ ﴿٢٧﴾

27. మరియు ప్రజలకు 'హజ్జ్ యాత్రను గురించి ప్రకటించు:[3] వారు పాదాచారులుగా మరియు ప్రతి బలహీనమైన ఒంటె (సవారీ) మీద, విశాల (దూర) ప్రాంతాల నుండి మరియు కనుమల నుండి నీ వైపుకు వస్తారు.

لِّيَشْهَدُوا۟ مَنَٰفِعَ لَهُمْ وَيَذْكُرُوا۟ ٱسْمَ ٱللَّهِ فِىٓ
أَيَّامٍ مَّعْلُومَٰتٍ عَلَىٰ مَا رَزَقَهُم مِّنۢ
بَهِيمَةِ ٱلْأَنْعَٰمِ ۖ فَكُلُوا۟ مِنْهَا وَأَطْعِمُوا۟
ٱلْبَآئِسَ ٱلْفَقِيرَ ﴿٢٨﴾

28. వారు, తమకొరకు ఇక్కడ ఉన్న ప్రయోజనాలను అనుభవించటానికి మరియు ఆయన వారికి జీవనోపాధిగా ప్రసాదించిన పశువుల మీద, నిర్ణీత దినాలలో అల్లాహ్ పేరును స్మరించి (జి'బ్హ్ చేయటానికి). కావున దానిని (వాటి మాంసాన్ని) తినండి మరియు లేమికి గురిఅయిన నిరుపేదలకు తినిపించండి.[4]

---

1. నూ'హ్ ('అ.స.) 'తుఫాన్ తరువాత, క'అబహ్ గృహాన్ని నిర్మించిన వారు ఇబ్రాహీమ్ ('అ.స.) మరియు అతని కుమారుడు ఇస్మా'ఈల్ ('అ.స.) ఆ తరువాత 40 సంవత్సరాల పిదప మస్జిద్ అల్-అ'ఖ్సా నిర్మించబడింది. (ముస్నద్ అ'హ్మద్ 5/150, 166, 167 మరియు ముస్లిం, కితాబుల్ మసాజిద్).

2. 'తవాఫ్ మరియు నమా'జ్ కేవలం ఈ కాబాకే ప్రత్యేకించబడ్డాయి. కావున అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞ ప్రకారం కేవలం క'అబహ్‌కు మాత్రమే 'తవాఫ్ చేయాలి మరియు కేవలం ఈ క'అబహ్ వైపునకే ముఖం చేసి నమా'జ్ చేయాలి. ఈ క'అబహ్‌ను విడిచి ఏ ఇతర దానికి 'తవాఫ్ చేయటం లేక దాని వైపునకు ముఖం చేసి నమా'జ్ చేయటం సత్యతిరస్కారం (కుఫ్ర్) అవుతుంది.

3. 'హజ్జ్ వివరాలకు చూడండి, 2:196-203.

4. అయ్యామిమ్ మ'అలూమాత్: అంటే జి'బ్హ్ చేసే దినాలు, అంటే 10వ తేది మరియు దాని తరువాత మూడు దినాలు, అంటే 11, 12, 13 జు'ల్-'హజ్జ్ తేదీలు. దాని మూడోవంతు మాంసాన్ని నిరుపేదలకు పంచటం విధి. ఈ జి'బ్హ్ ఇస్మా'ఈల్ ('అ.స.)ను, అతని తండ్రి ఇబ్రాహీమ్ ('అ.స.)

www.Quranpdf.blogspot.in

ثُمَّ لْيَقْضُوا تَفَثَهُمْ وَلْيُوفُوا نُذُورَهُمْ وَلْيَطَّوَّفُوا بِالْبَيْتِ الْعَتِيقِ ﴿٢٩﴾

29. తరువాత వారు 'హజ్జ్ ఆచారాలు[1] (తఫస్') మరియు మొక్కుబడులు (నుజు'ర్) పూర్తి చేసుకొనిన పిదప ఆ ప్రాచీన గృహం (క'అబహ్‌) యొక్క ప్రదక్షిణచేయాలి.[2]

ذَٰلِكَ وَمَن يُعَظِّمْ حُرُمَاتِ اللَّهِ فَهُوَ خَيْرٌ لَّهُ عِندَ رَبِّهِ ۗ وَأُحِلَّتْ لَكُمُ الْأَنْعَامُ إِلَّا مَا يُتْلَىٰ عَلَيْكُمْ ۖ فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الْأَوْثَانِ وَاجْتَنِبُوا قَوْلَ الزُّورِ ﴿٣٠﴾

30. ఇదే ('హజ్జ్), మరియు ఎవడైతే అల్లాహ్ విధించిన నిషేధాలను (పవిత్ర నియమాలను) ఆదరిస్తాడో, అది అతనికొరకు, అతని ప్రభువువద్ద ఎంతో మేలైనది. మరియు మీ కొరకు ఇదివరకు మీకు (నిషిద్ధమని) చెప్పబడినవి తప్ప,[3] ఇతర పశువులన్నీ ధర్మసమ్మతం చేయబడ్డాయి. ఇకమీరు విగ్రహారాధన వంటి మాలిన్యంనుండి దూరంగా ఉండండి మరియు అబద్ధపు (బూటకపు) మాటలనుండి కూడా దూరంగాఉండండి.

حُنَفَاءَ لِلَّهِ غَيْرَ مُشْرِكِينَ بِهِ ۚ وَمَن يُشْرِكْ بِاللَّهِ فَكَأَنَّمَا خَرَّ مِنَ السَّمَاءِ فَتَخْطَفُهُ الطَّيْرُ أَوْ تَهْوِي بِهِ الرِّيحُ فِي مَكَانٍ سَحِيقٍ ﴿٣١﴾

31. ఏకాగ్రచిత్తంతో (ఏక దైవసిద్ధాంతంతో)[4] అల్లాహ్ వైపునకే మరలండి, ఆయనకు సాటి (భాగస్వాములను) కల్పించకండి. అల్లాహ్‌కు సాటి కల్పించిన వాని గతి ఆకాశంనుండి క్రింద పడిపోయే దానివంటిదే! దానిని పక్షులైనా ఎత్తుకొని పోవచ్చు, లేదా గాలి అయినా దూరప్రదేశాలకు

- అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో - జి''బ్హ్ చేసిన సందర్భాన్ని జ్ఞాపకంచేసుకోవటానికే. అంటే అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలను శిరసావహించటమే ప్రతి ముస్లిం విధి. చూడండి, 37:102-107.

1. అంటే 10వ జు'ల్-'హజ్జ్‌న చివరి షై'తాన్(జమరతుల్ 'అఖబహ్)కు - ఏదైతే మక్కా వైపు ఉందో - ఏడు రవ్వలు రువ్వి, ఖుర్బానీ చేసి, తలవెంట్రుకలను కత్తిరించుకుంటే, అది త'హ్లీలె అవ్వల్ లేక చిన్న'హలాల్ అవుతుంది. అంటే ఇ'హ్రామ్ నిషేధాలన్నీ ముగిసిపోతాయి. కాని 'తవాఫ్ ఇఫాదా ('జ్యారహ్) చేసే వరకు భార్యతో సంభోగం చేయడం నిషిద్ధం.

2. 'తవాఫె 'జ్యారహ్: ఇది విధి, తప్పకచేయవలసింది. ఇది 'అరఫాత్ నుండి బయలుదేరి 9-10తేదీల మధ్య రాత్రి ము'జ్దలిఫాలో గడిపి 10వతేదీ ఉదయం చివరి షై'తాన్(జమరతుల్ 'అఖబహ్)కు ఏడురవ్వలు రువ్వి, 'ఖుర్బానీ ఇచ్చి తలవెంట్రుకలు కత్తిరించుకొని, ఇ'హ్రామ్ విడిచిన తరువాత మక్కాకు పోయి క'అబహ్ గృహం చుట్టూ ఏడుసార్లు ప్రదక్షిణ చేయటం. ఇది 10,11,12 జు'ల్-'హజ్జ్ తేదీలలో పూర్తిచేయాలి. దీని తరువాత భార్యతో సంభోగం చేయవచ్చు. ఇది చివరి 'హలాల్. వివరాలకు చూడండి, 2:196-197.

3. చూడండి, 5:3.

4. హునఫా': అంటే ఒకే వైపుకు మొగ్గటం. అంటే ఏకదైవ సిద్ధాంతాన్ని పాటించటం. ఆరాధనలను కేవలం ఆ ఏకైక ఆరాధ్యుడు అల్లాహ్ (సు.తా)కే ప్రత్యేకించుకోవటం. ఇంకా చూడండి, 2:135.

www.Quranpdf.blogspot.in

ఎగురగొట్టుకు పోవచ్చు!

ذٰلِكَ وَمَنْ يُّعَظِّمْ شَعَآئِرَ اللّٰهِ فَاِنَّهَا مِنْ تَقْوَى الْقُلُوْبِ ۝٣٢

32. ఇదే! మరియు ఎవడైతే, అల్లాహ్ నియమించిన చిహ్నాలను[1] గౌరవిస్తాడో, అది నిశ్చయంగా, హృదయాలలో ఉన్న దైవభీతి వల్లనే!

لَكُمْ فِيْهَا مَنَافِعُ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ثُمَّ مَحِلُّهَآ اِلَى الْبَيْتِ الْعَتِيْقِ ۝٣٣

33. ఒక నిర్ణీత కాలం వరకు మీకు వాటిలో (ఈ పశువులలో) లాభాలున్నాయి.[2] ఆ తరువాత వాటి గమ్యస్థానం ప్రాచీన గృహమే (క'అబహ్‌యే)!

وَلِكُلِّ اُمَّةٍ جَعَلْنَا مَنْسَكًا لِّيَذْكُرُوا اسْمَ اللّٰهِ عَلٰى مَا رَزَقَهُمْ مِّنْ بَهِيْمَةِ الْاَنْعَامِ ۗ فَاِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ فَلَهٗٓ اَسْلِمُوْا ۗ وَبَشِّرِ الْمُخْبِتِيْنَ ۝٣٤

34. మరియు ప్రతి సమాజానికి మేము ధర్మ ఆచారాలు (ఖుర్బానీపద్ధతి)[3] నియమించి ఉన్నాము. మేము వారి జీవనోపాధికొరకు ప్రసాదించిన పశువులను, వారు (వధించేటప్పుడు) అల్లాహ్ పేరును ఉచ్చరించాలి. ఎందుకంటే మీరందరి ఆరాధ్యదైవం ఆ ఏకైక దేవుడు (అల్లాహ్)! కావున మీరు ఆయనకు మాత్రమే విధేయులై (ముస్లింలై) ఉండండి. మరియు వినయవిధేయతలు గలవారికి శుభవార్తనివ్వు.

الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتْ قُلُوْبُهُمْ وَالصّٰبِرِيْنَ عَلٰى مَآ اَصَابَهُمْ وَالْمُقِيْمِي الصَّلٰوةِ ۙ وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ۝٣٥

35. (వారికి) ఎవరి హృదయాలైతే, అల్లాహ్ పేరు ఉచ్చరించబడినప్పుడు భయంతో వణికిపోతాయో మరియు ఆపదలలో సహనం వహిస్తారో మరియు నమా'జ్ స్థాపిస్తారో మరియు వారికి ప్రసాదించిన జీవనోపాధి నుండి ఇతరులపై ఖర్చుచేస్తారో!

وَالْبُدْنَ جَعَلْنٰهَا لَكُمْ مِّنْ شَعَآئِرِ اللّٰهِ لَكُمْ

36. ఖుర్బానీ పశువులను,[4] మేము మీ

1. ష'ఆఇరల్లాహ్: అల్లాహ్ నియమించిన చిహ్నాలు అంటే 'సఫా-మర్వాలు మరియు ఖుర్బానీ పశువులు మొదలైనవి. ఇంకా చూడండి, 5:2.

2. అంటే ఖుర్బానీ పశువులను, జి'బ్హ్ చేయనంతవరకు వాటిని వినియోగించుకోవటం ధర్మ సమ్మతమే! అంటే ఒకవేళ అది ఒంటె ఉంటే దానిపై ఎక్కి 'హజ్జ్ కు పోవచ్చు. ('స'హీ'హ్ బు'ఖారీ).

3. అల్-మనాసికు: అంటే, విధేయత లేక ఆరాధన అంటే అల్లాహ్ (సు.తా.) సాన్నిధ్యం పొందటానికి, అల్లాహ్ (సు.తా.) ప్రీతి కొరకు అల్లాహ్ (సు.తా) ఆజ్ఞాపించిన ఆచారాలను పూర్తిచేయటం. అల్లాహ్‌యేతరుల పేరుతో ఖుర్బానీ చేయటం నిషిద్ధం ('హరాం). 'హజ్జ్ ఆచారాలు కూడా మనాసిక్ అనబడతాయి. దీని ఏకవచనం నుసుకున్.

4. బుద్‌నున్, బదనతున్ యొక్క బహువచనం. అంటే బాగా బలసిన పశువు. సాధారణంగా ఈ శబ్దం

www.Quranpdf.blogspot.in

فِيهَا خَيْرٌ ۖ فَاذْكُرُوا اسْمَ اللَّهِ عَلَيْهَا صَوَافَّ ۖ
فَإِذَا وَجَبَتْ جُنُوبُهَا فَكُلُوا مِنْهَا وَأَطْعِمُوا
الْقَانِعَ وَالْمُعْتَرَّ ۚ كَذَٰلِكَ سَخَّرْنَاهَا لَكُمْ لَعَلَّكُمْ
تَشْكُرُونَ ﴿٣٦﴾

కొరకు అల్లాహ్ చిహ్నాలుగాచేశాము; మీకు వాటిలో మేలున్నది. కావున వాటిని (ఖుర్బానీ కొరకు) నిలబెట్టి వాటిపై అల్లాహ్ పేరును ఉచ్ఛరించండి. అవి (ప్రాణంవిడిచి) ప్రక్కల మీద పడిపోయిన తరువాత మీరు వాటిని తినండి.[1] మరియు యాచించని పేదలకు మరియు యాచించే పేదలకు కూడా తినిపించండి. ఈ విధంగా మేము వాటిని మీకు ఉపయుక్తంగా చేశాము, బహుశా మీరు కృతజ్ఞులవుతారేమోనని.

لَن يَنَالَ اللَّهَ لُحُومُهَا وَلَا دِمَاؤُهَا وَلَٰكِن
يَنَالُهُ التَّقْوَىٰ مِنكُمْ ۚ كَذَٰلِكَ سَخَّرَهَا لَكُمْ
لِتُكَبِّرُوا اللَّهَ عَلَىٰ مَا هَدَاكُمْ ۗ وَبَشِّرِ
الْمُحْسِنِينَ ﴿٣٧﴾

37. వాటి మాంసంగానీ, వాటి రక్తంగానీ అల్లాహ్‌కు చేరవు! కానీ మీ భయభక్తులే ఆయనకు చేరుతాయి. మీకు సన్మార్గం చూపినందుకు, మీరు అల్లాహ్ ఘనతను కొనియాడటానికి, ఈవిధంగా ఆయన వాటిని మీకు వశపరిచాడు. సజ్జనులకు శుభవార్తను వినిపించు! (3/4)

إِنَّ اللَّهَ يُدَافِعُ عَنِ الَّذِينَ آمَنُوا ۗ إِنَّ اللَّهَ
لَا يُحِبُّ كُلَّ خَوَّانٍ كَفُورٍ ﴿٣٨﴾

38. * నిశ్చయంగా అల్లాహ్ విశ్వసించిన వారిని కాపాడుతాడు. నిశ్చయంగా అల్లాహ్ ఏ విశ్వాసఘాతకుణ్ణి మరియు కృతఘ్నుణ్ణి ప్రేమించడు.

أُذِنَ لِلَّذِينَ يُقَاتَلُونَ بِأَنَّهُمْ ظُلِمُوا ۚ وَإِنَّ اللَّهَ عَلَىٰ

39. తమపై దాడి చేసిన వారితో యుద్ధం చేయటానికి అనుమతి ఇవ్వబడుతోంది.[2]

ఒంటెలకే వాడబడుతుంది. కానీ 'హదీస్'ల ప్రకారం, ఖుర్బానీ కొరకు తేబడిన ఆవులు ఎడ్లు మొదలైన వాటిని సూచిస్తుంది.

1. అంటే వాటి రక్తం పూర్తిగా పారిన తరువాత అవి పూర్తిగా కదలకుండా పడిపోయిన తరువాత వాటిని తినండి. ఎందుకంటే సజీవిగా ఉన్న పశువు మాంసం తినటం నిషిద్ధం, (అబూ దావూద్, తిర్మిజీ'). 'ఖుర్బానీ పశువు మాంసం స్వయంగా తినటం కొందరు ధర్మవేత్తలు వాజిబ్‌గా మరికొందరు ముస్తహబ్‌గా ఖరారు చేశారు. 'ఖుర్బానీ మాంసాన్ని మూడు భాగాలు చేయాలి. ఒక భాగం స్వంతం మరియు తన కుటుంబం వారికి రెండోది బంధుమిత్రులకు మరియు మూడోది పేదవారి కొరకు, (ముస్లిం, బు'ఖారీ). 'ఖుర్బానీ, 'హజ్జ్ సమయంలోనే గాక, జు'ల్-'హజ్జ్ పండుగ కొరకు కూడా చేయాలి 108:2, అంటే ఎవరు 'హజ్జ్ యాత్రకుపోరో, వారు తమ ఇండ్లలో 10-12వ జు'ల్-'హజ్జ్ రోజులలో ఖుర్బానీ చేయాలి. ఇది 'ఈద్ నమాజ్ తరువాత చేయాలి, (స'హీహ్ బు'ఖారీ).

2. ఈ ఆయత్‌లో, ఖుర్ఆన్ అవతరణలో, మొదటిసారి ఆత్మరక్షణ కొరకు యుద్ధపరిమితి ఇవ్వబడింది. అబ్దుల్లాహ్ ఇబ్నె 'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం ప్రకారం ఈ ఆయత్ దైవప్రవక్త (సఅస) మక్కానుండి

www.Quranpdf.blogspot.in

نَصۡرِهِمۡ لَقَدِيرٌ ۝٣٩

ఎందుకంటే, వారు అన్యాయానికి గురిచేయ బడ్డారు. నిశ్చయంగా, అల్లాహ్ వారికి సహాయం చేయగల సమర్థుడు.

ٱلَّذِينَ أُخۡرِجُواْ مِن دِيَٰرِهِم بِغَيۡرِ حَقٍّ إِلَّآ أَن يَقُولُواْ رَبُّنَا ٱللَّهُۗ وَلَوۡلَا دَفۡعُ ٱللَّهِ ٱلنَّاسَ بَعۡضَهُم بِبَعۡضٍ لَّهُدِّمَتۡ صَوَٰمِعُ وَبِيَعٞ وَصَلَوَٰتٞ وَمَسَٰجِدُ يُذۡكَرُ فِيهَا ٱسۡمُ ٱللَّهِ كَثِيرٗاۗ وَلَيَنصُرَنَّ ٱللَّهُ مَن يَنصُرُهُۥٓۚ إِنَّ ٱللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ۝٤٠

40. వారికి ఎవరైతే కేవలం: "మా ప్రభువు అల్లాహ్!" అని అన్నందుకు మాత్రమే, అన్యాయంగా తమ ఇండ్లనుండి తరిమివేయబడ్డారో! ఒకవేళ అల్లాహ్ ప్రజలను ఒకరిద్వారా మరొకరిని తొలగిస్తూ ఉండకపోతే [1] క్రైస్తవ సన్యాసుల మఠాలు, చర్చీలు, యూదుల ప్రార్థనాలయాలు[2] మరియు మస్జిదులు, ఎక్కడైతే అల్లాహ్ పేరు అత్యధికంగా స్మరించబడుతుందో, అన్నీ ధ్వంసం చేయబడి ఉండేవి.[3] నిశ్చయంగా, తనకు తాను సహాయం చేసుకునే వానికి అల్లాహ్ తప్పకుండా సహాయం చేస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ మహాబలవంతుడు, సర్వశక్తిమంతుడు.

ٱلَّذِينَ إِن مَّكَّنَّٰهُمۡ فِي ٱلۡأَرۡضِ أَقَامُواْ ٱلصَّلَوٰةَ وَءَاتَوُاْ ٱلزَّكَوٰةَ وَأَمَرُواْ بِٱلۡمَعۡرُوفِ وَنَهَوۡاْ عَنِ ٱلۡمُنكَرِۗ وَلِلَّهِ عَٰقِبَةُ ٱلۡأُمُورِ ۝٤١

41. వారే! ఒకవేళ మేము వారికి భూమిపై అధికారాన్ని ప్రసాదిస్తే, వారు నమా'జ్ స్థాపిస్తారు, విధిదానం ('జకాత్) ఇస్తారు మరియు ధర్మమును (మంచిని) ఆదేశిస్తారు మరియు అధర్మము (చెడు) నుండి నిషేధిస్తారు.[4] సకల వ్యవహారాల అంతిమ నిర్ణయం అల్లాహ్ చేతిలోనే వుంది.

మదీనా వలసపోయిన వెంటనే అవతరింపజేయబడింది, మొదటి హిజ్రీ మొదట్లో. దీని తరువాత రెండవ హిజ్రీలో ఆయత్‌లు 2:190-193 అవతరింపజేయబడ్డాయి. ఆ తరువాత 2:216, 224 అవతరింపజేయబడ్డాయి.

1. ఇటువంటి వాక్యానికి చూడండి, 2:251.

2. యూదుల మతాచారు (అ'హ్‌బార్)లు తమ మతధర్మాలను ఉపదేశించే స్థలాలు, లేక యూదుల ప్రార్థనాలయాలు (సైనగోజెస్/ Synagogues) అనబడతాయి.

3. ధర్మ స్వాతంత్ర్యం కొరకు ఆయుధాలు ఎత్తుకోవడం అత్యవసరమైనపని. చూడండి, 2:193.

4. ఈ ఆయత్‌లో ఇస్లామీయ రాజ్యం యొక్క మూల సూత్రాలు పేర్కొనబడ్డాయి. 1) నమా'జ్, 2) 'జకాత్, 3) మంచిని ఆదేశించడం లేక ప్రోత్సహించడం, 4) చెడును నిరోధించడం లేక నివారించడం మరియు 5) షరీయత్ ప్రకారం శిక్ష విధించడం మొదలైనవి. ఇటువంటి సూత్రాలు ఇప్పుడు స'ఊదీ 'అరేబియాలోనే అత్యధికంగా పాటించబడుతున్నాయి. కాబట్టి అక్కడ ప్రపంచంలో ఏ దేశంలో లేని శాంతిభద్రతలు ఉన్నాయి. అల్లాహ్ (సు.తా) దానిని భద్రపరచు గాక!

www.Quranpdf.blogspot.in

42. మరియు (ఓ ము'హమ్మద్!) వారు (సత్యతిరస్కారులు) ఒక వేళ నిన్ను అసత్యవాదుడవని తిరస్కరిస్తే (ఆశ్చర్యపడకు); వాస్తవానికి, వారికి పూర్వం నూ'హ్, 'ఆద్ మరియు స'మూద్ జాతులవారు కూడా (తమ ప్రవక్తలను) అసత్యవాదులని తిరస్కరించారు;

وَإِن يُكَذِّبُوكَ فَقَدْ كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَعَادٌ وَثَمُودُ ﴿٤٢﴾

43. మరియు ఇబ్రాహీమ్ జాతి వారు మరియు లూ'త్ జాతి వారు;

وَقَوْمُ إِبْرَٰهِيمَ وَقَوْمُ لُوطٍ ﴿٤٣﴾

44. మరియు మద్'యన్ వాసులు కూడాను! అంతే కాదు మూసా కూడా అసత్యవాదుడవని తిరస్కరించబడ్డాడు. కావున నేను సత్య తిరస్కారులకు (మొదట) కొంత వ్యవధినిచ్చి, తరువాత పట్టుకుంటాను. (చూశారా!) నన్ను తిరస్కరించడం వారికొరకు ఎంత ఘోరమైనదిగా ఉండెనో!

وَأَصْحَٰبُ مَدْيَنَ ۖ وَكُذِّبَ مُوسَىٰ فَأَمْلَيْتُ لِلْكَٰفِرِينَ ثُمَّ أَخَذْتُهُمْ ۖ فَكَيْفَ كَانَ نَكِيرِ ﴿٤٤﴾

45. (ఈ విధంగా), మేము ఎన్నో పురాలను నాశనంచేశాము. ఎందుకంటే, వాటి (ప్రజలు) దుర్మార్గులై ఉండిరి. (ఈ నాడు) అవి నాశనమై, తమ కప్పులమీద తలక్రిందులై పడివున్నాయి, వారి బావులు మరియు వారి దృఢమైన కోటలు గూడా పాడుపడి ఉన్నాయి!

فَكَأَيِّن مِّن قَرْيَةٍ أَهْلَكْنَٰهَا وَهِىَ ظَالِمَةٌ فَهِىَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا وَبِئْرٍ مُّعَطَّلَةٍ وَقَصْرٍ مَّشِيدٍ ﴿٤٥﴾

46. ఏమీ? వారు భూమిలో ప్రయాణం చేయరా? దానిని వారి హృదయాలు (మనస్సులు) అర్థం చేసుకోగలగటానికి మరియు వారి చెవులు దానిని వినటానికి? వాస్తవమేమిటంటే వారి కన్నులైతే గ్రుడ్డివి కావు, కాని ఎదలలో ఉన్న హృదయాలే గ్రుడ్డి వయిపోయాయి.

أَفَلَمْ يَسِيرُوا۟ فِى ٱلْأَرْضِ فَتَكُونَ لَهُمْ قُلُوبٌ يَعْقِلُونَ بِهَآ أَوْ ءَاذَانٌ يَسْمَعُونَ بِهَا ۖ فَإِنَّهَا لَا تَعْمَى ٱلْأَبْصَٰرُ وَلَٰكِن تَعْمَى ٱلْقُلُوبُ ٱلَّتِى فِى ٱلصُّدُورِ ﴿٤٦﴾

47. మరియు (ఓ ము'హమ్మద్!) వారు నిన్ను శిక్ష కొరకు తొందర పెడుతున్నారు.[1] కాని, అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు.

وَيَسْتَعْجِلُونَكَ بِٱلْعَذَابِ وَلَن يُخْلِفَ ٱللَّهُ وَعْدَهُۥ ۚ وَإِنَّ يَوْمًا عِندَ رَبِّكَ كَأَلْفِ سَنَةٍ مِّمَّا تَعُدُّونَ ﴿٤٧﴾

1. చూడండి, 6:57, 8:32 మరియు 13:6.

www.Quranpdf.blogspot.in

మరియు నిశ్చయంగా, నీ ప్రభువు వద్ద ఒక్కదినం మీ లెక్కల ప్రకారం వేయిసంవత్సరాలకు సమానమైనది.[1]

وَكَأَيِّن مِّن قَرْيَةٍ أَمْلَيْتُ لَهَا وَهِيَ ظَالِمَةٌ ثُمَّ أَخَذْتُهَا وَإِلَيَّ الْمَصِيرُ ﴿٤٨﴾

48. మరియు దుర్మార్గంలో మునిగివున్న ఎన్నో నగరాలకు నేను వ్యవధినిచ్చాను! తరువాత వాటిని (శిక్షించటానికి) పట్టుకున్నాను. (వారి) గమ్యస్థానం నా వైపునకే కదా!"

قُلْ يَا أَيُّهَا النَّاسُ إِنَّمَا أَنَا لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ﴿٤٩﴾

49. (ఓ ము'హమ్మద్!) వారితో అను: "ఓ మానవులారా! నేను కేవలం మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడను మాత్రమే!"

فَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٥٠﴾

50. కావున ఎవరైతే, విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, వారికి క్షమాపణ మరియు గౌరవప్రదమైన జీవనోపాధి ఉంటాయి.[2]

وَالَّذِينَ سَعَوْا فِي آيَاتِنَا مُعَاجِزِينَ أُولَٰئِكَ أَصْحَابُ الْجَحِيمِ ﴿٥١﴾

51. కాని ఎవరైతే మా సూచనలను కించపరచటానికి ప్రయత్నిస్తారో అలాంటి వారు తప్పక భగభగ మండే నరకాగ్ని వాసులవుతారు.

وَمَا أَرْسَلْنَا مِن قَبْلِكَ مِن رَّسُولٍ وَلَا نَبِيٍّ إِلَّا إِذَا تَمَنَّىٰ أَلْقَى الشَّيْطَانُ فِي أُمْنِيَّتِهِ فَيَنسَخُ اللَّهُ مَا يُلْقِي الشَّيْطَانُ ثُمَّ يُحْكِمُ اللَّهُ آيَاتِهِ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٥٢﴾

52. మరియు (ఓ ప్రవక్తా!) నీకు పూర్వం మేము పంపిన ఏ సందేశహరుడు గానీ, లేదా ప్రవక్త గానీ, (నా సందేశాన్ని ప్రజలకు) అందించగోరినపుడు, షై'తాన్ అతని కోరికలను ఆటంకపరచకుండా ఉండలేదు.[3] కాని షై'తాన్ కల్పించిన ఆటంకాలను అల్లాహ్ నిర్మూలించాడు. ఆ తరువాత అల్లాహ్ తన ఆయత్‌లను స్థిరపరచాడు.[4] మరియు అల్లాహ్

---

1. మానవుల 'కాలగణనం' భూమి, సూర్య చంద్రుల సంచారంతో బంధింపబడివుంది. అల్లాహ్ (సు.తా) కాలానికి పరిమితుడైనవాడు కాడు. ఆయన అంతర్యామి ఆయనకు మొదలు, ముగింపు అనేవి లేవు. ఏవైతే కాలానికి సంబంధించినవో! ఇంకా చూడండి, 70:4. అక్కడ ఒక దినం ఏబదివేల సంవత్సరాలతో సమానమనబడింది. దీనిని సమర్థించటానికి ఎన్నో 'స'హీ'హ్ 'హదీస్'లున్నాయి. అల్లాహ్ (సు.తా) అన్నాడు: 'నేనే కాలాన్ని (అద్దహ్ర్).'

2. చూడండి, 8:4.

3. చూడండి, 6:112.

4. చూడండి, 11:1.

www.Quranpdf.blogspot.in

సర్వజ్ఞుడు, మహావివేచనాపరుడు;

53. ఎవరి హృదయాలలో రోగముందో![1] మరియు ఎవరి హృదయాలు కఠినమైనవో, వారికి షైతాన్ కల్పించే (సందేహాలు) ఒక పరీక్షగా చేయబడటానికి. మరియు నిశ్చయంగా ఈ దుర్మార్గులు విరోధంలో చాలా దూరం వెళ్ళిపోయారు.

لِيَجْعَلَ مَا يُلْقِي الشَّيْطٰنُ فِتْنَةً لِّلَّذِيْنَ فِيْ
قُلُوْبِهِمْ مَّرَضٌ وَّالْقَاسِيَةِ قُلُوْبُهُمْ ۗ وَاِنَّ
الظّٰلِمِيْنَ لَفِيْ شِقَاقٍۢ بَعِيْدٍ ﴿٥٣﴾

54. మరియు జ్ఞానమొసంగబడిన వారు ఇది (ఈ ఖుర్ఆన్) నీ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యమని తెలుసుకొని దానిని విశ్వసించ టానికి, వారి హృదయాలు దానికి అంకితం అవటానికి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ విశ్వసించేవారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం[2] చేస్తాడు.

وَّلِيَعْلَمَ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ اَنَّهُ الْحَقُّ مِنْ
رَّبِّكَ فَيُؤْمِنُوْا بِهٖ فَتُخْبِتَ لَهٗ قُلُوْبُهُمْ ۗ
وَاِنَّ اللّٰهَ لَهَادِ الَّذِيْنَ اٰمَنُوْٓا اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿٥٤﴾

55. మరియు సత్యతిరస్కారులు దీనిని (ఈ ఖుర్ఆన్) గురించి, అకస్మాత్తుగా అంతిమ ఘడియ వచ్చేవరకు లేదా ఆ ఏకైక దినపు శిక్ష అవతరించేవరకు సందేహంలో పడిఉంటారు.[3]

وَلَا يَزَالُ الَّذِيْنَ كَفَرُوْا فِيْ مِرْيَةٍ مِّنْهُ
حَتّٰى تَاْتِيَهُمُ السَّاعَةُ بَغْتَةً اَوْ يَاْتِيَهُمْ
عَذَابُ يَوْمٍ عَقِيْمٍ ﴿٥٥﴾

56. ఆ రోజు సర్వాధిపత్యం అల్లాహ్‌దే.[4] ఆయన వారి మధ్య తీర్పుచేస్తాడు. కావున విశ్వసించి సత్కార్యాలు చేసేవారు పరమానందకరమైన స్వర్గవనాలలో ఉంటారు.

اَلْمُلْكُ يَوْمَئِذٍ لِّلّٰهِ ۗ يَحْكُمُ بَيْنَهُمْ ۗ فَالَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فِيْ جَنّٰتِ النَّعِيْمِ ﴿٥٦﴾

57. కాని, ఎవరైతే సత్యతిరస్కారులై, మా సూచనలను అబద్ధాలని తిరస్కరించారో, వారికి అవమానకరమైన శిక్ష ఉంటుంది.

وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَا فَاُولٰٓئِكَ لَهُمْ
عَذَابٌ مُّهِيْنٌ ﴿٥٧﴾

---

1. చూడండి, 2:10.

2. **అల్-హాది**: సేకరించబడిన పదం. Guide, Leader. మార్గదర్శకుడు, సన్మార్గం చూపువాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

3. *యౌమిన్ 'అ'ఖీమ్*: అంటే గొడ్డుదినం. అంటే మళ్ళీరాని ఏకైకదినం, పునరుత్థానం. చూ. 51:41.

4. చూడండి, 25:26 మరియు 40:16.

www.Quranpdf.blogspot.in

وَالَّذِينَ هَاجَرُوا فِي سَبِيلِ اللَّهِ ثُمَّ قُتِلُوا أَوْ مَاتُوا لَيَرْزُقَنَّهُمُ اللَّهُ رِزْقًا حَسَنًا ۚ وَإِنَّ اللَّهَ لَهُوَ خَيْرُ الرَّازِقِينَ ﴿٥٨﴾

58. ఎవరు అల్లాహ్ మార్గంలో తమ ఇండ్లను వదలి (వలస) పోయి, ఆ తరువాత చంపబడతారో లేదా మరణిస్తారో, వారికి అల్లాహ్ (పరలోకంలో) శ్రేష్ఠమైన ఉపాధిని ప్రసాదిస్తాడు.[1] నిశ్చయంగా అల్లాహ్ మాత్రమే ఉత్తమ ఉపాధిప్రదాత.

لَيُدْخِلَنَّهُم مُّدْخَلًا يَرْضَوْنَهُ ۗ وَإِنَّ اللَّهَ لَعَلِيمٌ حَلِيمٌ ﴿٥٩﴾

59. ఆయన వారిని వారు తృప్తిపడే స్థలంలో ప్రవేశింపజేస్తాడు.[2] మరియు నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, సహనశీలుడు. (7/8)

ذَٰلِكَ ۖ وَمَنْ عَاقَبَ بِمِثْلِ مَا عُوقِبَ بِهِ ثُمَّ بُغِيَ عَلَيْهِ لَيَنصُرَنَّهُ اللَّهُ ۗ إِنَّ اللَّهَ لَعَفُوٌّ غَفُورٌ ﴿٦٠﴾

60. * ఇదే (వారి పరిణామం!)[3] ఇక ఎవడైతే తనకు కలిగిన బాధకు సమానంగా మాత్రమే ప్రతీకారం తీసుకున్న[4] తరువాత, అతనిపై మరల దౌర్జన్యం జరిగితే! నిశ్చయంగా అల్లాహ్ అతనికి సహాయం చేస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ మన్నించేవాడు, క్షమించేవాడు.[5]

ذَٰلِكَ بِأَنَّ اللَّهَ يُولِجُ اللَّيْلَ فِي النَّهَارِ وَيُولِجُ النَّهَارَ فِي اللَّيْلِ وَأَنَّ اللَّهَ سَمِيعٌ بَصِيرٌ ﴿٦١﴾

61. ఇలాగే జరుగుతుంది! నిశ్చయంగా, అల్లాహ్‌యే రాత్రిని పగటిలోకి ప్రవేశింప జేసేవాడు మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింపజేసేవాడు మరియు నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు అంతా చూసేవాడు.[6]

ذَٰلِكَ بِأَنَّ اللَّهَ هُوَ الْحَقُّ وَأَنَّ مَا يَدْعُونَ

62. ఇది ఎందుకంటే, నిశ్చయంగా అల్లాహ్! ఆయనే సత్యం![7] మరియు ఆయనకు

---

1. ఎవరైతే అల్లాహ్ (సు.తా) మార్గంలో వలసపోయి అక్కడ చంపబడతారో వారికి స్వర్గసుఖాలు లభిస్తాయి. ఇంకా చూడండి, 2:218 మరియు 4:95-96.

2. స్వర్గసుఖాలు ఎలాంటి వంటే వాటిని ఇంతవరకూ ఏ కన్నూ చూడలేదు, ఏ చెవీ వినలేదు మరియు ఏ మానవుడు కూడా ఊహించలేదు.

3. ఏ విశ్వాసులైతే వలసపోయి మరణిస్తారో!

4. చూడండి, 16:126 శత్రువు నుండి బాధ కలిగిన వానికి తనకు జరిగిన బాధకు సమానంగా ప్రతీకారం తీసుకునే హక్కు ఉంది. ఇలాంటి న్యాయ ప్రతీకారంలో అల్లాహ్ (సు.తా) అతనికి సహాయపడతాడు.

5. చూడండి, 2:190-193, ఒకవేళ క్షమిస్తే! అల్లాహ్ (సు.తా) కూడా చాలా క్షమించేవాడు.

6. చూడండి, 3:26-27 కాని అల్లాహ్ (సు.తా.) కోరితే దుర్మార్గులకు ప్రతీకారం కూడా చేయగలడు. అల్లాహ్ (సు.తా.) ప్రతిదీ చేయగల సమర్థుడు.

7. ఎందుకంటే అల్లాహ (సు.తా.) ధర్మమే సత్యధర్మం, ఆయన ఆరాధనయే సత్య ఆరాధన, ఆయన

www.Quranpdf.blogspot.in

مِنْ دُوْنِهٖ هُوَ الْبَاطِلُ وَاَنَّ اللّٰهَ هُوَ الْعَلِيُّ الْكَبِيْرُ ﴿٦٢﴾

బదులుగా వారు ఆరాధించేవన్నీ అసత్యాలే! మరియు నిశ్చయంగా అల్లాహ్ ఆయన మాత్రమే మహోన్నతుడు, మహనీయుడు (గొప్పవాడు).

اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً ۡ فَتُصْبِحُ الْاَرْضُ مُخْضَرَّةً ؕ اِنَّ اللّٰهَ لَطِيْفٌ خَبِيْرٌ ﴿٦٣﴾

63. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, అల్లాహ్‌యే ఆకాశంనుండి వర్షంకురిపించి, దానితో భూమిని పచ్చగాచేస్తాడని? నిశ్చయంగా, అల్లాహ్ సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసినవాడు.

لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ وَاِنَّ اللّٰهَ لَهُوَ الْغَنِىُّ الْحَمِيْدُ ﴿٦٤﴾

64. ఆకాశాలలో ఉన్నది మరియు భూమిలో ఉన్నది అంతా ఆయనకు చెందినదే. మరియు నిశ్చయంగా, అల్లాహ్! ఆయన మాత్రమే స్వయంసమృద్ధుడు, ప్రశంసనీయుడు.

اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ سَخَّرَ لَكُمْ مَّا فِى الْاَرْضِ وَالْفُلْكَ تَجْرِىْ فِى الْبَحْرِ بِاَمْرِهٖ ؕ وَيُمْسِكُ السَّمَآءَ اَنْ تَقَعَ عَلَى الْاَرْضِ اِلَّا بِاِذْنِهٖ ؕ اِنَّ اللّٰهَ بِالنَّاسِ لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿٦٥﴾

65. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, అల్లాహ్ భూమిలో ఉన్న సమస్తాన్ని మీకు వశపరచాడు. మరియు సముద్రంలో పడవ ఆయన అనుమతితోనే నడుస్తుంది మరియు ఆయనే! తాను అనుమతించేవరకు ఆకాశాన్ని భూమిమీద పడకుండా నిలిపిఉంచాడు.[1] నిశ్చయంగా, అల్లాహ్ మానవులపట్ల ఎంతో కనికరుడు, అపార కరుణాప్రదాత.

وَهُوَ الَّذِىْۤ اَحْيَاكُمْ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ؕ اِنَّ الْاِنْسَانَ لَكَفُوْرٌ ﴿٦٦﴾

66. మరియు ఆయనే మీకు జీవితాన్ని ప్రసాదించాడు, తరువాత ఆయనే మిమ్మల్ని మరణింపజేస్తాడు. ఆ తరువాత ఆయనే మిమ్మల్ని మళ్ళీ బ్రతికిస్తాడు. నిశ్చయంగా మానవుడు ఎంతో కృతఘ్నుడు!

لِكُلِّ اُمَّةٍ جَعَلْنَا مَنْسَكًا هُمْ نَاسِكُوْهُ فَلَا

67. మేము ప్రతి సమాజం వారికి ఒక

వాగ్దానమే సత్యవాగ్దానం. ఆయన, తన స్నేహితులకు వారి శత్రువులకు విరుద్ధంగా సహాయపడటం కూడా సత్యమే! అల్లాహ్(సు.తా.) తన ఉనికిలో తనకార్యసాధనలో, తన యోగ్యతలో సత్యవంతుడు.

1. అంటే నక్షత్రాలు మరియు గ్రహాలు పడిపోకుండా మరియు ఒకదానితో ఒకటి ఢీకొనకుండా ఉన్న గురుత్వాకర్షణ శక్తి (Gravitational Force) అల్లాహ్ (సు.తా.) ప్రసాదించినదే.

www.Quranpdf.blogspot.in

يُنَازِعُنَّكَ فِي الْأَمْرِ وَادْعُ إِلَىٰ رَبِّكَ ۖ إِنَّكَ
لَعَلَىٰ هُدًى مُّسْتَقِيمٍ ﴿٦٧﴾

ఆరాధనారీతిని నియమించాము.[1] వారు దానినే అనుసరిస్తారు. కావున వారిని ఈ విషయంలో నీతో వాదులాడనివ్వకు. మరియు వారిని నీ ప్రభువు వైపుకు ఆహ్వానించు. నిశ్చయంగా నీవు సరైన మార్గదర్శకత్వంలో ఉన్నావు.

وَإِن جَادَلُوكَ فَقُلِ اللَّهُ أَعْلَمُ بِمَا
تَعْمَلُونَ ﴿٦٨﴾

68. ఒకవేళ వారు నీతో వాదులాటకు దిగితే, వారితో అను: "మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.[2]

اللَّهُ يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ الْقِيَامَةِ فِيمَا كُنتُمْ فِيهِ
تَخْتَلِفُونَ ﴿٦٩﴾

69. "అల్లాహ్ పునరుత్థానదినమున, మీరు పరస్పరం కలిగిఉన్న అభిప్రాయ బేధాలను గురించి తీర్పుచేస్తాడు."

أَلَمْ تَعْلَمْ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا فِي السَّمَاءِ وَالْأَرْضِ ۗ
إِنَّ ذَٰلِكَ فِي كِتَابٍ ۚ إِنَّ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرٌ ﴿٧٠﴾

70. ఏమీ? నీకు తెలియదా? ఆకాశంలో మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసని! నిశ్చయంగా, ఇదంతా ఒక గ్రంథంలో (వ్రాయబడి) ఉంది. నిశ్చయంగా ఇదంతా అల్లాహ్‌కు చాలా సులభమైనది.[3]

وَيَعْبُدُونَ مِن دُونِ اللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِ
سُلْطَانًا وَمَا لَيْسَ لَهُم بِهِ عِلْمٌ ۗ وَمَا لِلظَّالِمِينَ
مِن نَّصِيرٍ ﴿٧١﴾

71. మరియు వారు అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధిస్తున్నారు. దాని కొరకు ఆయన ఎలాంటి నిదర్శనాన్ని అవతరింపజేయలేదు మరియు వారికి (సత్యతిరస్కారులకు) దానిని గురించి ఎలాంటి జ్ఞానం లేదు. మరియు దుర్మార్గులకు సహాయపడే వాడు ఎవ్వడూ ఉండడు.[4]

---

1. చూడండి, 5:48.

2. చూడండి, 10:41.

3. ప్రతివాడు ఏమి కాబోతున్నాడు అనేది అల్లాహ్‌కు తెలుసు కాబట్టి ఆయన సంభవించబోయేదంతా ఒక గ్రంథంలో వ్రాసిపెట్టాడు. ఇదే విధివ్రాత (ఖద్ర్). అంటే అల్లాహ్ (సు.తా) ఎవరిని కూడా మంచి లేక చెడు మార్గాలను అవలంబించటానికి బలవంతంచేయడు. 'స'హీ'హ్ ముస్లింలో ఉంది: 'అల్లాహ్ భూమ్యాకాశాల సృష్టికి 50వేల సంవత్సరాలకు ముందు తన సృష్టి యొక్క విధి వ్రాసిపెట్టాడు. అప్పుడు ఆయన విశ్వసామ్రాజ్యాధిపత్య పీఠం ('అర్ష్) నీటిపై ఉండెను.'

4. అంటే అల్లాహ్ (సు.తా)ను విడిచి ఇతరులను ఆరాధించాలని, ఎలాంటి దివ్యజ్ఞానం గానీ, - వివేచనాబుద్ధితో ఆలోచిస్తే అర్థమయ్యే - నిదర్శనం గానీ ఈ సత్యతిరస్కారుల దగ్గర ఏదీ లేదు.

www.Quranpdf.blogspot.in

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا بَيِّنَاتٍ تَعْرِفُ فِي
وُجُوهِ الَّذِينَ كَفَرُوا الْمُنكَرَ ۖ يَكَادُونَ يَسْطُونَ
بِالَّذِينَ يَتْلُونَ عَلَيْهِمْ آيَاتِنَا ۗ قُلْ أَفَأُنَبِّئُكُم
بِشَرٍّ مِّن ذَٰلِكُمُ ۗ النَّارُ وَعَدَهَا اللَّهُ الَّذِينَ
كَفَرُوا ۖ وَبِئْسَ الْمَصِيرُ ﴿٧٢﴾

72. మరియు మా స్పష్టమైన సూచనలు వారికి వినిపించబడినప్పుడు, సత్య తిరస్కారుల ముఖాలమీద తిరస్కారాన్ని నీవు గమనిస్తావు. ఇంకా వారు మా సూచనలను వినిపించే వారిపై దాదాపు విరుచుకుపడబోయే వారు. వారితో అను: "ఏమీ? నేను దీనికంటే ఘోరమైన విషయాన్ని గురించి మీకు తెలుపనా? అది నరకాగ్ని! అల్లాహ్ దానిని సత్యతిరస్కారులకు వాగ్దానం చేసిఉన్నాడు. మరియు అది ఎంత అధ్వాన్నమైన గమ్యస్థానం."

يَا أَيُّهَا النَّاسُ ضُرِبَ مَثَلٌ فَاسْتَمِعُوا لَهُ ۚ إِنَّ
الَّذِينَ تَدْعُونَ مِن دُونِ اللَّهِ لَن
يَخْلُقُوا ذُبَابًا وَلَوِ اجْتَمَعُوا لَهُ ۖ وَإِن
يَسْلُبْهُمُ الذُّبَابُ شَيْئًا لَّا يَسْتَنقِذُوهُ مِنْهُ ۚ
ضَعُفَ الطَّالِبُ وَالْمَطْلُوبُ ﴿٧٣﴾

73. ఓ మానవులారా! ఒక ఉదాహరణం ఇవ్వబడుతోంది, దానిని శ్రద్ధగావినండి! నిశ్చయంగా, మీరు అల్లాహ్‌ను వదలి ఎవరినైతే ప్రార్థిస్తున్నారో, వారంతా కలిసి ఒక్క ఈగను కూడా సృష్టించలేరు. మరియు ఒకవేళ, ఆ ఈగ వారి నుండి ఏమైనా లాక్కొనిపోయినా, వారు దానిని, దాని (ఆ ఈగ) నుండి విడిపించుకోనూ లేరు.[1] ఎంత బలహీనులు, ఈ అర్థించేవారు మరియు అర్థించబడేవారు.

مَا قَدَرُوا اللَّهَ حَقَّ قَدْرِهِ ۗ إِنَّ اللَّهَ لَقَوِيٌّ
عَزِيزٌ ﴿٧٤﴾

74. అల్లాహ్ ఘనతను వారు గుర్తించ వలసిన విధంగా గుర్తించలేదు. వాస్తవానికి, అల్లాహ్ మహాబలవంతుడు, సర్వశక్తిమంతుడు.

اللَّهُ يَصْطَفِي مِنَ الْمَلَائِكَةِ رُسُلًا وَمِنَ
النَّاسِ ۚ إِنَّ اللَّهَ سَمِيعٌ بَصِيرٌ ﴿٧٥﴾

75. అల్లాహ్ దేవదూతలనుండి మరియు మానవులనుండి తన సందేశహరులను ఎన్నుకుంటాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, అంతా చూసేవాడు.

يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۗ
وَإِلَى اللَّهِ تُرْجَعُ الْأُمُورُ ﴿٧٦﴾

76. ఆయనకు, వారికి ప్రత్యక్షంగా ఉన్నది మరియు వారికి పరోక్షంగా ఉన్నది అంతా

1. ఇక్కడ మానవులు అల్లాహ్ (సు.తా)ను వదలి ఎవరినైతే ఆరాధిస్తున్నారో వారు. అంటే, మూర్తులు, దర్గాలు, సన్యాసులు, దైవ అవతారులుగా భావించబడే వారు, అల్లాహ్ కుమారులుగా భావించబడేవారు, దైవదూతలు, ప్రవక్తలు మొదలైనవారంతా అని అర్థము.

www.Quranpdf.blogspot.in

తెలుసు. మరియు అన్ని వ్యవహారాలు (పరిష్కారానికి) అల్లాహ్ వైపునకే మరలింప బడతాయి.

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا ارْكَعُوْا وَاسْجُدُوْا وَاعْبُدُوْا رَبَّكُمْ وَافْعَلُوا الْخَيْرَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۞

77. ఓ విశ్వాసులారా! (మీ ప్రభువు సన్నిధిలో) వంగండి (రుకూ చేయండి), సాష్టాంగం (సజ్దా) చేయండి మరియు మీ ప్రభువునే ఆరాధించండి మరియు మంచిపనులు చేయండి, అప్పుడే మీరు సాఫల్యం పొందుతారు. ۩

وَجَاهِدُوْا فِي اللّٰهِ حَقَّ جِهَادِهٖ ؕ هُوَ اجْتَبٰىكُمْ وَمَا جَعَلَ عَلَيْكُمْ فِي الدِّيْنِ مِنْ حَرَجٍ ؕ مِلَّةَ اَبِيْكُمْ اِبْرٰهِيْمَ ؕ هُوَ سَمّٰىكُمُ الْمُسْلِمِيْنَ ۙ مِنْ قَبْلُ وَفِيْ هٰذَا لِيَكُوْنَ الرَّسُوْلُ شَهِيْدًا عَلَيْكُمْ وَتَكُوْنُوْا شُهَدَآءَ عَلَى النَّاسِ ۖۚ فَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاعْتَصِمُوْا بِاللّٰهِ ؕ هُوَ مَوْلٰىكُمْ ۚ فَنِعْمَ الْمَوْلٰى وَنِعْمَ النَّصِيْرُ ۞

78. మరియు అల్లాహ్ మార్గంలో పోరాడ వలసిన విధంగా ధర్మపోరాటం చేయండి.[1] ఆయన మిమ్మల్ని ఎన్నుకున్నాడు. మరియు ఆయన ధర్మవిషయంలో మీకు ఎలాంటి ఇబ్బంది కలిగించలేదు. ఇది మీ తండ్రి ఇబ్రాహీమ్ మతమే.[2] ఆయన మొదటి నుండి మీకు అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) అని పేరు పెట్టాడు. దీనికై మీ సందేశహరుడు మీకు సాక్షిగా ఉండటానికి మరియు మీరు ప్రజలకు సాక్షులుగా ఉండటానికి.[3] కావున నమా'జ్ స్థాపించండి, విధిదానం ('జకాత్) ఇవ్వండి. మరియు అల్లాహ్‌తో గట్టి సంబంధం కలిగి ఉండండి, ఆయనే మీ సంరక్షకుడు. ఎంత శ్రేష్ఠమైన సంరక్షకుడు మరియు ఎంత ఉత్తమ సహాయకుడు!

---

1. అల్-జిహాదు: ధర్మపోరాటం అంటే: 1) అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలను పాలించటానికి, తన ఆత్మతో, 2) షై'తాన్ రేకెత్తించే ప్రేరణలతో, 3) ఆత్మరక్షణకు మరియు తన ధర్మాన్ని స్వేచ్ఛగా పాటిస్తూ, శాంతితో, దానిని ఇతరులకు బోధిస్తూ ఉంటే, ఆటంకపరిచే వారితో, చేసే ధర్మ పోరాటం.
2. తండ్రి ఇబ్రాహీమ్, అంటే అతను దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) పూర్వీకుడే కాక, ఏక దైవసిద్ధాంతాన్ని అనుసరించే వారందరి తండ్రి కూడాను.
3. ఈ సాక్ష్యాలు తీర్పుదినమున జరుగుతాయి చూడండి, 2:143.

www.Quranpdf.blogspot.in

23. సూరహ్ అల్-ము'మినూన్

سُوْرَةُ الْمُؤْمِنُوْنَ

ఈ సూరహ్ అంతిమ మక్కా కాలంలో అవతరింపజేయబడిందని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇందులో **118 ఆయతులు** ఉన్నాయి. ఈ సూరహ్ సత్యధర్మాన్ని ఏకైక ఆరాధ్యుణ్ణి గురించి వ్యాఖ్యానిస్తుంది. మానవజాతి ఒకే ఒక సంఘం. (21:92-93) దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

1. (*) వాస్తవానికి విశ్వాసులు సాఫల్యం పొందుతారు;

قَدْ أَفْلَحَ الْمُؤْمِنُوْنَ ۝١

2. వారే! ఎవరైతే తమ నమా'జ్‌లో వినమ్రతను పాటిస్తారో;

الَّذِيْنَ هُمْ فِيْ صَلَاتِهِمْ خٰشِعُوْنَ ۝٢

3. మరియు ఎవరైతే వ్యర్థమైన మాటల నుండి దూరంగా ఉంటారో;

وَالَّذِيْنَ هُمْ عَنِ اللَّغْوِ مُعْرِضُوْنَ ۝٣

4. మరియు ఎవరైతే విధిదానం ('జకాత్) సక్రమంగా చెల్లిస్తారో;

وَالَّذِيْنَ هُمْ لِلزَّكٰوةِ فٰعِلُوْنَ ۝٤

5. మరియు ఎవరైతే తమ మర్మాంగాలను కాపాడుకుంటారో -

وَالَّذِيْنَ هُمْ لِفُرُوْجِهِمْ حٰفِظُوْنَ ۝٥

6. తమ భార్య(అ'జ్వాజ్)లతో లేక తమ అధీనంలో (కుడిచేతిలో) ఉన్న బానిసస్త్రీలతో తప్ప![1] అలాంటప్పుడు నిశ్చయంగా, వారు నిందార్హులు కారు.

إِلَّا عَلٰى أَزْوَاجِهِمْ أَوْ مَا مَلَكَتْ أَيْمَانُهُمْ فَإِنَّهُمْ غَيْرُ مَلُوْمِيْنَ ۝٦

7. కాని ఎవరైతే, దీనిని మించి కోరుతారో! అలాంటి వారే వాస్తవంగా హద్దులను

فَمَنِ ابْتَغٰى وَرَآءَ ذٰلِكَ فَأُولٰٓئِكَ هُمُ الْعٰدُوْنَ ۝٧

---

1. ఈ కాలంలో వాస్తవమైన బానిసలు (అంటే యుద్ధంలో పట్టుబడటంవల్ల బానిసలైన వారు) లేరు. ఎందుకంటే ఒక ముస్లింకు మానవులను బానిసలుగా కొనటం, అమ్మటం నిషిద్ధం చేయబడింది. కేవలం ధర్మయుద్ధంలో చేజిక్కిన ఖైదీలే బానిసలు. వారు ఇస్లాం స్వీకరిస్తే వారికి స్వాతంత్ర్యం ఇవ్వాలి. బానిస స్త్రీతో సంతానమైతే వారు వారసత్వంలో హక్కుదారులు. ఈ విధంగా చూస్తే బానిస స్త్రీకి కూడా భార్య హక్కులే ఉంటాయి. కేవలం మహ్ర్ మాత్రమే చెల్లించబడదు. చూడండి, 4:3, 24, 25, 24:32.

www.Quranpdf.blogspot.in

అతిక్రమించిన వారు.

وَٱلَّذِينَ هُمۡ لِأَمَٰنَٰتِهِمۡ وَعَهۡدِهِمۡ رَٰعُونَ ٨

8. మరియు వారు, ఎవరైతే తమ పూచీలను (అమానతులను) మరియు తమ వాగ్దానాలను కాపాడుకుంటారో;[1]

وَٱلَّذِينَ هُمۡ عَلَىٰ صَلَوَٰتِهِمۡ يُحَافِظُونَ ٩

9. మరియు వారు, ఎవరైతే తమ నమా'జ్‌లను కాపాడుకుంటారో!

أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡوَٰرِثُونَ ١٠

10. అలాంటి వారే (స్వర్గానికి) వారసులు అయ్యేవారు;

ٱلَّذِينَ يَرِثُونَ ٱلۡفِرۡدَوۡسَ هُمۡ فِيهَا خَٰلِدُونَ ١١

11. వారే ఫిర్‌దౌస్ స్వర్గానికి వారసులై, అందులో వారు శాశ్వతంగా ఉంటారు.[2]

وَلَقَدۡ خَلَقۡنَا ٱلۡإِنسَٰنَ مِن سُلَٰلَةٖ مِّن طِينٖ ١٢

12. మరియు వాస్తవంగా, మేము మానవుణ్ణి మట్టి యొక్క సారంతో సృష్టించాము.[3]

ثُمَّ جَعَلۡنَٰهُ نُطۡفَةٗ فِي قَرَارٖ مَّكِينٖ ١٣

13. తరువాత అతనిని ఇంద్రియ బిందువుగా ఒక కోశంలో భద్రంగా ఉంచాము.[4]

ثُمَّ خَلَقۡنَا ٱلنُّطۡفَةَ عَلَقَةٗ فَخَلَقۡنَا ٱلۡعَلَقَةَ مُضۡغَةٗ
فَخَلَقۡنَا ٱلۡمُضۡغَةَ عِظَٰمٗا فَكَسَوۡنَا ٱلۡعِظَٰمَ لَحۡمٗا ثُمَّ
أَنشَأۡنَٰهُ خَلۡقًا ءَاخَرَۚ فَتَبَارَكَ ٱللَّهُ أَحۡسَنُ ٱلۡخَٰلِقِينَ ١٤

14. ఆ తరువాత ఆ ఇంద్రియ బిందువును రక్తపుముద్దగా (జలగగా) మార్చాము. ఆ పైన ఆ రక్తపుముద్దను (జలగను) మాంసపు ముద్దగా (జీవాణువులపిండంగా) మార్చాము, ఆ జీవాణువులపిండంలో ఎముకలను ఏర్పరచి, ఆ ఎముకలను మాంసంతో కప్పాము. ఆ తరువాత దానిని మరొక (భిన్న) సృష్టిగా చేశాము. కావున శుభకరుడు (శుభప్రదుడు)[5] అయిన అల్లాహ్ యే అత్యుత్తమ సృష్టికర్త.

---

1. అమానాత్: అంటే మనఃపూర్వకంగా, బాధ్యతతో విధేయతతో, డ్యూటీ చేయటం, రహస్య మాటలను, విషయాలను కాపాడటం. చేసిన వాగ్దానాలను పూర్తిచేయటం మొదలైనవి.
2. ఫిర్‌దౌస్ అనేది స్వర్గాలలో అత్యున్నతమైనది. అక్కడి నుండియే స్వర్గపు నదులు ప్రారంభమవుతాయి. ('స'హీ'హ్ బు'ఖారీ).
3. మట్టితో, అంటే మానవుని సృష్టి భూమిలో ఉన్న పదార్థాలతోనే చేయబడింది. ఈ విషయం మనకు ఈ నాడు సైన్సు ద్వారా తెలిసింది.
4. తల్లి గర్భకోశంలో.
5. చూడండి, 7:54.

www.Quranpdf.blogspot.in

ثُمَّ إِنَّكُم بَعْدَ ذَٰلِكَ لَمَيِّتُونَ ﴿١٥﴾

15. ఆ తరువాత మీరు నిశ్చయంగా, మరణిస్తారు.

ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ تُبْعَثُونَ ﴿١٦﴾

16. అటుపిమ్మట నిశ్చయంగా, మీరు పునరుత్థాన దినమున మరల లేపబడతారు.

وَلَقَدْ خَلَقْنَا فَوْقَكُمْ سَبْعَ طَرَائِقَ وَمَا كُنَّا عَنِ الْخَلْقِ غَافِلِينَ ﴿١٧﴾

17. మరియు వాస్తవానికి మేము మీ పై ఏడు మార్గాలను (ఆకాశాలను) సృష్టించాము.[1] మరియు మేము సృష్టి విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగాలేము.

وَأَنزَلْنَا مِنَ السَّمَاءِ مَاءً بِقَدَرٍ فَأَسْكَنَّاهُ فِي الْأَرْضِ ۖ وَإِنَّا عَلَىٰ ذَهَابٍ بِهِ لَقَادِرُونَ ﴿١٨﴾

18. మరియు మేము ఆకాశంనుండి ఒక పరిమాణంతో వర్షాన్ని (నీటిని) కురిపించాము, పిదప దానిని భూమిలో నిలువజేశాము. మరియు నిశ్చయంగా, దానిని వెనక్కి తీసుకునే శక్తి మాకుంది.

فَأَنشَأْنَا لَكُم بِهِ جَنَّاتٍ مِّن نَّخِيلٍ وَأَعْنَابٍ لَّكُمْ فِيهَا فَوَاكِهُ كَثِيرَةٌ وَمِنْهَا تَأْكُلُونَ ﴿١٩﴾

19. తరువాత దాని ద్వారా మేము మీ కొరకు ఖర్జూరపు తోటలను ద్రాక్ష తోటలను ఉత్పత్తిచేశాము; అందులో మీకు ఎన్నో ఫలాలు దొరుకుతాయి. మరియు వాటి నుండి మీరు తింటారు.

وَشَجَرَةً تَخْرُجُ مِن طُورِ سَيْنَاءَ تَنبُتُ بِالدُّهْنِ وَصِبْغٍ لِّلْآكِلِينَ ﴿٢٠﴾

20. మరియు సినాయి కొండప్రాంతంలో ఒక వృక్షం పెరుగుతున్నది, అది నూనె ఇస్తుంది మరియు (దాని ఫలం) తినేవారికి రుచికరమైన (కూరగా) ఉపయోగపడుతుంది.[2]

وَإِنَّ لَكُمْ فِي الْأَنْعَامِ لَعِبْرَةً ۖ نُّسْقِيكُم مِّمَّا فِي بُطُونِهَا وَلَكُمْ فِيهَا مَنَافِعُ كَثِيرَةٌ وَمِنْهَا تَأْكُلُونَ ﴿٢١﴾

21. మరియు నిశ్చయంగా, మీ పశువులలో మీకు ఒక గుణపాఠముంది. మేము వాటి కడుపులలో ఉన్న (పాలు) మీకు త్రాపుతున్నాము. మరియు వాటిలో మీకు ఇంకా ఎన్నో ఇతర లాభాలు కూడా ఉన్నాయి. మరియు వాటి (మాంసం) మీరు తింటారు.

---

1. చూడండి 2:29.

2. ఇది జైతూన్ (ఆలివ్) వృక్షం.

www.Quranpdf.blogspot.in

وَعَلَيْهَا وَعَلَى الْفُلْكِ تُحْمَلُونَ ﴿٢٢﴾

22. మరియు వాటి మీద మరియు ఓడల మీద మీరు సవారిచేస్తారు.

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ فَقَالَ يَا قَوْمِ اعْبُدُوا
اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ أَفَلَا تَتَّقُونَ ﴿٢٣﴾

23. మరియు వాస్తవానికి మేము నూ'హ్‌ను తనజాతి ప్రజలవద్దకు పంపాము. అతడు వారితో అన్నాడు: "నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి, మీకు ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు! ఏమీ? మీరు ఆయనయందు భయభక్తులు కలిగి ఉండరా?"

فَقَالَ الْمَلَأُ الَّذِينَ كَفَرُوا مِن قَوْمِهِ مَا هَٰذَا إِلَّا
بَشَرٌ مِّثْلُكُمْ يُرِيدُ أَن يَتَفَضَّلَ عَلَيْكُمْ وَلَوْ شَاءَ اللَّهُ
لَأَنزَلَ مَلَائِكَةً مَّا سَمِعْنَا بِهَٰذَا فِي آبَائِنَا الْأَوَّلِينَ ﴿٢٤﴾

24. అతని జాతిలోని సత్యతిరస్కారులైన నాయకులు ఇలా అన్నారు: "ఇతను మీవంటి ఒక సాధారణ మానవుడే తప్ప మరేమీ కాడు! మీపై ఆధిక్యత పొందగోరుతున్నాడు. మరియు అల్లాహ్ తలుచుకుంటే దైవదూతలను పంపిఉండేవాడు. ఇలాంటి విషయం పూర్వీకులైన మన తాతముత్తాతలలో కూడ జరిగినట్లు మేము వినలేదే![1]

إِنْ هُوَ إِلَّا رَجُلٌ بِهِ جِنَّةٌ فَتَرَبَّصُوا بِهِ حَتَّىٰ حِينٍ ﴿٢٥﴾

25. "ఇతడు కేవలం పిచ్చిపట్టిన మనిషి, కావున కొంతకాలం ఇతనిని సహించండి."

قَالَ رَبِّ انصُرْنِي بِمَا كَذَّبُونِ ﴿٢٦﴾

26. (నూ'హ్) అన్నాడు: "ఓ నా ప్రభూ! వీరు నన్ను అసత్యుడవని తిరస్కరిస్తూ ఉన్నారు. కావున నాకు సహాయం చేయి."[2]

فَأَوْحَيْنَا إِلَيْهِ أَنِ اصْنَعِ الْفُلْكَ بِأَعْيُنِنَا
وَوَحْيِنَا فَإِذَا جَاءَ أَمْرُنَا وَفَارَ التَّنُّورُ ۙ فَاسْلُكْ
فِيهَا مِن كُلٍّ زَوْجَيْنِ اثْنَيْنِ وَأَهْلَكَ إِلَّا
مَن سَبَقَ عَلَيْهِ الْقَوْلُ مِنْهُمْ ۖ وَلَا تُخَاطِبْنِي
فِي الَّذِينَ ظَلَمُوا ۖ إِنَّهُم مُّغْرَقُونَ ﴿٢٧﴾

27. కావున మేము అతనికి ఈ విధంగా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము: "మా పర్యవేక్షణలో, మా దివ్యజ్ఞానం (వ'హీ) ప్రకారం ఒకఓడను తయారుచెయ్యి. తరువాత మా ఆజ్ఞ వచ్చినపుడు మరియు పొయ్యినుండి నీరు ఉబికినప్పుడు (పొంగినప్పుడు),[3] ఆ నావలో ప్రతిరకపు

---

1. నూ'హ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:25-48.

2. చూడండి, 54:10.

3. ఫారత్తన్నూరు: కొందరు వ్యాఖ్యాతలు దీనిని భూమి ప్రతిభాగం నుండి నీటి ఊటలు ఉబికి రావటం, అని అన్నారు.

www.Quranpdf.blogspot.in

జంతుజాతి నుండి ఒక్కొక్క జంటను మరియు నీ కుటుంబ సభ్యులను ఎక్కించుకో - ఎవరిని గురించి అయితే ముందుగానే నిర్ణయం జరిగిందో వారుతప్ప! ఇక దుర్మార్గుల కొరకు నాతో మనవి చేయకు. నిశ్చయంగా, వారు ముంచివేయబడతారు.

فَإِذَا اسْتَوَيْتَ أَنتَ وَمَن مَّعَكَ عَلَى الْفُلْكِ فَقُلِ الْحَمْدُ لِلَّهِ الَّذِي نَجَّانَا مِنَ الْقَوْمِ الظَّالِمِينَ ﴿٢٨﴾

28. ''ఆ తరువాత నీవు మరియు నీతో ఉన్నవారు నావలోకి ఎక్కిన పిదప ఇలా ప్రార్థించండి: 'సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే, ఆయనే మమ్మల్ని దుర్మార్గులనుండి విమోచనం కలిగించాడు.'

وَقُل رَّبِّ أَنزِلْنِي مُنزَلًا مُّبَارَكًا وَأَنتَ خَيْرُ الْمُنزِلِينَ ﴿٢٩﴾

29. ''ఇంకా ఇలా ప్రార్థించు: 'ఓ నా ప్రభూ! నన్ను శుభప్రదమైన గమ్యస్థానంలో దించు. గమ్యస్థానానికి చేర్పించే వారిలో నీవే అత్యుత్తముడవు!' ''[1]

إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ وَإِن كُنَّا لَمُبْتَلِينَ ﴿٣٠﴾

30. నిశ్చయంగా, ఇందులో (ఈ గాథలో) సూచనలున్నాయి. మరియు నిశ్చయంగా, మేము (ప్రజలను) పరీక్షకు గురిచేస్తూ ఉంటాము.

ثُمَّ أَنشَأْنَا مِن بَعْدِهِمْ قَرْنًا آخَرِينَ ﴿٣١﴾

31. వారి తరువాత మేము మరొక తరాన్ని పుట్టించాము.[2]

فَأَرْسَلْنَا فِيهِمْ رَسُولًا مِّنْهُمْ أَنِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ أَفَلَا تَتَّقُونَ ﴿٣٢﴾

32. మరియు వారివద్దకు వారినుండియే, ఒక సందేశహరుణ్ణి పంపినప్పుడు, (అతను): ''కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి. మీకు ఆయన తప్ప మరొక ఆరాధ్యదైవం లేడు. ఏమీ? మీకు దైవభీతి లేదా?'' అని అన్నాడు.

---

1. ప్రయాణం మొదలు పెట్టేటప్పుడు ఈ దు'ఆ చేయాలి. దైవప్రవక్త ('స'అస) తమ సవారిపై కూర్చుంటూ ఈ దు'ఆ చదివేవారు: 'అల్లాహుఅక్బర్. (3 సార్లు, తరువాత) సుబ'హానల్లజీ స'ఖ్ఖరలనా హా'జా' వ మా కున్నా లహూ ముఖ్రినీన్. వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్.' (ఇవి ఆయతులు 43:13-14)

2. ఈ జాతి హూద్ ('అ.స.) యొక్క 'ఆద్ జాతి అని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం.

www.Quranpdf.blogspot.in

وَقَالَ الْمَلَأُ مِنْ قَوْمِهِ الَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِلِقَاءِ الْآخِرَةِ وَأَتْرَفْنَاهُمْ فِي الْحَيَاةِ الدُّنْيَا مَا هَٰذَا إِلَّا بَشَرٌ مِثْلُكُمْ يَأْكُلُ مِمَّا تَأْكُلُونَ مِنْهُ وَيَشْرَبُ مِمَّا تَشْرَبُونَ ﴿٣٣﴾

33. దానికి, అతని జాతివారిలోని - సత్యతిరస్కారులైనట్టి వారు, పరలోక సమావేశాన్ని అబద్ధమని నిరాకరించేవారు మరియు ఇహలోక జీవితంలో మేము భాగ్యవంతులుగా చేసినట్టి - నాయకులు ఇలా అన్నారు: ''ఇతను మీ వంటి సాధారణ మానవుడే తప్ప మరేమీకాడు, మీరు తినేదే ఇతనూ తింటున్నాడు మరియు మీరు త్రాగేదే ఇతనూ త్రాగుతున్నాడు.

وَلَئِنْ أَطَعْتُمْ بَشَرًا مِثْلَكُمْ إِنَّكُمْ إِذًا لَخَاسِرُونَ ﴿٣٤﴾

34. ''మరియు ఒకవేళ మీరు మీ వంటి ఒక సాధారణ మానవుణ్ణి అనుసరించినట్లైతే! నిశ్చయంగా, మీరు నష్టపడిన వారవుతారు.

أَيَعِدُكُمْ أَنَّكُمْ إِذَا مِتُّمْ وَكُنْتُمْ تُرَابًا وَعِظَامًا أَنَّكُمْ مُخْرَجُونَ ﴿٣٥﴾

35. ''ఏమీ? మీరు మరణించి మట్టిగా ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా తిరిగి లేపబడతారని ఇతను మీకు వాగ్దానం చేస్తున్నాడా? (1/8)

هَيْهَاتَ هَيْهَاتَ لِمَا تُوعَدُونَ ﴿٣٦﴾

36. * ''అసంభవం! మీకు చేయబడే ఈ వాగ్దానం నెరవేరటం అసంభవం.

إِنْ هِيَ إِلَّا حَيَاتُنَا الدُّنْيَا نَمُوتُ وَنَحْيَا وَمَا نَحْنُ بِمَبْعُوثِينَ ﴿٣٧﴾

37. ''ఇక మన జీవితం ఈ ప్రాపంచిక జీవితం మాత్రమే! మనం మరణించేదీ జీవించేదీ ఇక్కడే! మనం ఏ మాత్రమూ తిరిగి సజీవులుగా లేపబడము!

إِنْ هُوَ إِلَّا رَجُلٌ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا وَمَا نَحْنُ لَهُ بِمُؤْمِنِينَ ﴿٣٨﴾

38. ''ఇక ఇతను, ఈ వ్యక్తి అల్లాహ్ పేరుతో కేవలం అబద్ధాలు కల్పిస్తున్నాడు మరియు మేము ఇతనిని (ఇతని మాటలను) ఎన్నటికీ విశ్వసించలేము.''

قَالَ رَبِّ انْصُرْنِي بِمَا كَذَّبُونِ ﴿٣٩﴾

39. (ఆ ప్రవక్త) అన్నాడు: ''ఓ నాప్రభూ! వీరుచేసే నిందారోపణలనుండి నన్ను కాపాడు.''

قَالَ عَمَّا قَلِيلٍ لَيُصْبِحُنَّ نَادِمِينَ ﴿٤٠﴾

40. (అల్లాహ్) ఇలా సెలవిచ్చాడు: ''వీరు కొంతకాలంలోనే పశ్చాత్తాపపడతారు.''

www.Quranpdf.blogspot.in

41. ఆ తరువాత సత్య (వాగ్దాన) ప్రకారం ఒక భయంకరమైన గర్జన ('సయ్'హా) వారిని చుట్టుముట్టింది. మేము వారిని చెత్తాచెదారంగా మార్చివేశాము. ఇక దుర్మార్గులైన జాతివారు ఈ విధంగానే దూరమైపోతారు (నాశనం చేయబడతారు)!

فَأَخَذَتْهُمُ الصَّيْحَةُ بِالْحَقِّ فَجَعَلْنَٰهُمْ غُثَآءً ۚ
فَبُعْدًا لِّلْقَوْمِ الظَّٰلِمِينَ ﴿٤١﴾

42. వారి తరువాత ఇతర తరాలవారిని పుట్టించాము.[1]

ثُمَّ أَنشَأْنَا مِنۢ بَعْدِهِمْ قُرُونًا ءَاخَرِينَ ﴿٤٢﴾

43. ఏ సమాజం వారు కూడా తమకు (నియమింపబడిన) గడువుకు ముందు కాలేరు మరియు దానికి వెనుక కాలేరు.[2]

مَا تَسْبِقُ مِنْ أُمَّةٍ أَجَلَهَا وَمَا يَسْتَـْٔخِرُونَ ﴿٤٣﴾

44. ఆ తరువాత మేము మా సందేశహరులను ఒకరి తరువాత ఒకరిని పంపుతూవచ్చాము. ప్రతిసారి ఒక సమాజం వద్దకు దాని సందేశహరుడు వచ్చినప్పుడు, వారు అతనిని అసత్యుడని తిరస్కరించారు. వారిని ఒకరి తరువాత ఒకరిని నశింపజేస్తూ వచ్చాము. చివరకు వారిని గాథలుగా చేసి వదిలాము. ఇక విశ్వసించని ప్రజలు ఈ విధంగా దూరమైపోవు (నాశనం చేయబడు) గాక!

ثُمَّ أَرْسَلْنَا رُسُلَنَا تَتْرَا ۖ كُلَّ مَا جَآءَ أُمَّةً رَّسُولُهَا
كَذَّبُوهُ ۚ فَأَتْبَعْنَا بَعْضَهُم بَعْضًا وَجَعَلْنَٰهُمْ
أَحَادِيثَ ۚ فَبُعْدًا لِّقَوْمٍ لَّا يُؤْمِنُونَ ﴿٤٤﴾

45. ఆ తరువాత మూసా మరియు అతని సోదరుడు హారూన్‌లను మా సూచనలతో మరియు స్పష్టమైన ప్రమాణంతో పంపాము;

ثُمَّ أَرْسَلْنَا مُوسَىٰ وَأَخَاهُ هَٰرُونَ بِـَٔايَٰتِنَا
وَسُلْطَٰنٍ مُّبِينٍ ﴿٤٥﴾

46. ఫిర్'ఔన్ మరియు అతని నాయకుల వద్దకు. కాని వారు దురహంకారం చూపారు, వారు తమ అహంభావంలో మునిగి ఉండేవారు.

إِلَىٰ فِرْعَوْنَ وَمَلَإِي۟هِۦ فَٱسْتَكْبَرُوا۟ وَكَانُوا۟ قَوْمًا
عَالِينَ ﴿٤٦﴾

---

1. వీరు 'సాలె'హ్, లూ'త్, మరియు షు'ఐబ్ ('అలైహిమ్. స.)లు కావచ్చు. ఎందుకంటే సూరహ్ అల్-అ'అరాఫ్ (7) మరియు సూరహ్ హూద్ (11)లలో ఇదే వరుసలో వారి వృత్తాంతం పేర్కొనబడింది.

2. ఇదే విధమైన వాక్యానికి చూడండి, 15:5 మరియు దాని వ్యాఖ్యానం. దీని మరొక తాత్పర్యం ఈ విధంగా కూడా ఉంది: 'ఏ సమాజం కూడా తన నిర్ణీత గడువుకు, ముందు గానీ మరియు వెనక గానీ కాజాలదు.'

www.Quranpdf.blogspot.in

فَقَالُوٓا۟ أَنُؤْمِنُ لِبَشَرَيْنِ مِثْلِنَا وَقَوْمُهُمَا لَنَا عَٰبِدُونَ ﴿٤٧﴾

47. అపుడు వారన్నారు: "ఏమీ? మేము మా వంటి ఈ ఇద్దరు మానవులను విశ్వసించాలా? మరియు ఎవరి జాతి వారైతే మా బానిసలుగా ఉన్నారో!"

فَكَذَّبُوهُمَا فَكَانُوا۟ مِنَ ٱلْمُهْلَكِينَ ﴿٤٨﴾

48. కావున వారు, ఆ ఇరువురిని అసత్యవాదులని తిరస్కరించి, నాశనం చేయబడిన వారిలో చేరిపోయారు.

وَلَقَدْ ءَاتَيْنَا مُوسَى ٱلْكِتَٰبَ لَعَلَّهُمْ يَهْتَدُونَ ﴿٤٩﴾

49. మరియు వాస్తవానికి మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము, బహుశా వారు మార్గదర్శకత్వం పొందుతారేమోనని!

وَجَعَلْنَا ٱبْنَ مَرْيَمَ وَأُمَّهُۥٓ ءَايَةً وَءَاوَيْنَٰهُمَآ إِلَىٰ رَبْوَةٍ ذَاتِ قَرَارٍ وَمَعِينٍ ﴿٥٠﴾

50. ఇక మర్యమ్ కుమారుణ్ణి మరియు అతని తల్లిని మేము (మా అనుగ్రహపు) సూచనగా చేశాము.[1] మరియు వారిద్దరికి ఉన్నతమైన, ప్రశాంతమైన నీడ, ప్రవహించే సెలయేళ్ళు మరియు చెలమలు గల స్థానంలో ఆశ్రయమిచ్చాము.

يَٰٓأَيُّهَا ٱلرُّسُلُ كُلُوا۟ مِنَ ٱلطَّيِّبَٰتِ وَٱعْمَلُوا۟ صَٰلِحًا ۖ إِنِّى بِمَا تَعْمَلُونَ عَلِيمٌ ﴿٥١﴾

51. ఓ సందేశహరులారా! పరిశుద్ధమైన వస్తువులనే తినండి మరియు సత్కార్యాలు చేయండి.[2] నిశ్చయంగా, మీరు చేసేదంతా నాకు బాగా తెలుసు.

وَإِنَّ هَٰذِهِۦٓ أُمَّتُكُمْ أُمَّةً وَٰحِدَةً وَأَنَا۠ رَبُّكُمْ فَٱتَّقُونِ ﴿٥٢﴾

52. మరియు నిశ్చయంగా, మీ ఈ సమాజం ఒకే ఒక్క సమాజం మరియు నేనే మీ ప్రభువును, కావున మీరు నాయందే

---

1. ఎందుకంటే మేము (అల్లాహ్):' 'ఈసాను తండ్రి లేనిదే పుట్టించాము. ఏ విధంగానైతే మేము ఆదమ్‌ను తల్లీ-తండ్రి లేనిదే మరియు 'హవ్వాను తల్లిలేనిదే ఆదమ్‌నుండి పుట్టించామో!'

2. అ'త్తయ్యిబాతు: అంటే పరిశుద్ధ వస్తువులు కొందరు వ్యాఖ్యాతలు వీటిని 'హలాల్ వస్తువులు అని అన్నారు. రెండూ సరైనవే. ఎందుకంటే ప్రతి పరిశుద్ధ వస్తువు 'హలాలే! అందుకే అల్లాహ్ (సు.తా.) అపరిశుద్ధ వస్తువులను 'హరాం చేశాడు. అ'అమాల్ 'సాలి'హ్: సత్కార్యాలు అంటే ఏ కార్యాలైతే ఖుర్ఆన్ మరియు 'స'హీ'హ్ 'హదీస్'ల ప్రకారం ఉంటాయో! ఈ రెంటి మధ్య గాఢమైన సంబంధముంది. కావున వీటిని గురించి ప్రవక్తలందరికీ బోధింపబడింది. అందుకే ప్రవక్తలందరూ తాము పనిచేసి సంపాదించిన సంపాదన నుండే తినేవారు. చాలామంది ప్రవక్తలు కొంతకాలం గొర్ల కాపరులుగా పనిచేశారు, (బు'ఖారీ). ప్రవక్తలందరూ పురుషులే!

www.Quranpdf.blogspot.in

భయభక్తులు కలిగి ఉండండి.[1]

فَتَقَطَّعُوٓا أَمْرَهُم بَيْنَهُمْ زُبُرًا ۖ كُلُّ حِزْبٍۭ بِمَا لَدَيْهِمْ فَرِحُونَ ٥٣

53. కాని వారు, తమ (ధర్మం) విషయంలో పరస్పర భేదాభిప్రాయాలు కల్పించుకొని, విభిన్నతెగలుగా చీలిపోయారు.[2] ప్రతివర్గం వారు, తాము అనుసరించే దానితో సంతోష పడుతున్నారు.[3]

فَذَرْهُمْ فِى غَمْرَتِهِمْ حَتَّىٰ حِينٍ ٥٤

54. కావున వారిని కొంతకాలం వరకు వారి మూఢత్వంలోనే మునిగి ఉండనివ్వు.

أَيَحْسَبُونَ أَنَّمَا نُمِدُّهُم بِهِۦ مِن مَّالٍ وَبَنِينَ ٥٥

55. ఏమీ? మేము వారికి సంపదలు మరియు సంతానం సమృద్ధిగా ఇస్తున్నాం అంటే!

نُسَارِعُ لَهُمْ فِى ٱلْخَيْرَٰتِ ۚ بَل لَّا يَشْعُرُونَ ٥٦

56. మేము వారికి మేలుచేయటంలో తొందరపడుతున్నామని, వారు భావిస్తున్నారా?[4] అలా కాదు వారు గ్రహించటం లేదు!

إِنَّ ٱلَّذِينَ هُم مِّنْ خَشْيَةِ رَبِّهِم مُّشْفِقُونَ ٥٧

57. నిశ్చయంగా, ఎవరైతే, తమ ప్రభువు భయం వల్ల, భీతిపరులై ఉంటారో;

وَٱلَّذِينَ هُم بِـَٔايَٰتِ رَبِّهِمْ يُؤْمِنُونَ ٥٨

58. మరియు ఎవరైతే, తమ ప్రభువు ఆయతులను విశ్వసిస్తారో;

وَٱلَّذِينَ هُم بِرَبِّهِمْ لَا يُشْرِكُونَ ٥٩

59. మరియు ఎవరైతే తమ ప్రభువుకు ఎవ్వరినీ సాటిగా (భాగస్వాములుగా) కల్పించరో;

وَٱلَّذِينَ يُؤْتُونَ مَآ ءَاتَوا۟ وَّقُلُوبُهُمْ وَجِلَةٌ أَنَّهُمْ

60. మరియు ఎవరైతే, తాము ఇవ్వ వలసిన ('జకాత్) ఇచ్చేటప్పుడు, నిశ్చయంగా వారు

---

1. ఉమ్మతున్: అంటే ఇక్కడ ధర్మం అని అర్థం. ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే, 'ఇస్లాం' అంటే అల్లాహ్(సు.తా)కు విధేయులై ఉండి, ఆయన తప్ప మరొకరిని ఆరాధించకుండా ఉండటం. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 21:92.

2. చూడండి, 21:93.

3. చూడండి, 22:67. దైవప్రవక్త ('స'అస) అన్నారు: 'యూదులు 71 తెగలుగా మరియు క్రైస్తవులు 72 తెగలుగా చీలిపోయారు. కాని నా సమాజం వారు 73 తెగలుగా చీలిపోతారు.' (ఇబ్నె 'హంబల్, అబూ-దావూద్, తిర్మిజీ', మరియు దారిమీ).

4. వాలు అక్షరాల (Italics)లో ఉన్న భాగం 55వ ఆయతుకు చెందినది. వాక్యాన్ని అర్థం చేసుకోవటంలో భేదం రాకుండా ఉండటానికి ఇక్కడ చేర్చబడింది.

www.Quranpdf.blogspot.in

إِلَىٰ رَبِّهِمْ رَاجِعُونَ ٦٠

తమ ప్రభువు వైపుకు మరలిపోవలసి ఉన్నదనే భయాన్ని తమ హృదయాలలో ఉంచుకొని ఇస్తారో;

أُولَٰئِكَ يُسَارِعُونَ فِي الْخَيْرَاتِ وَهُمْ لَهَا سَابِقُونَ ٦١

61. ఇలాంటివారే మంచిపనులు చేయటంలో పోటీపడేవారు. మరియు వారు వాటిని చేయటానికి అందరికంటే ముందు ఉండేవారు.

وَلَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا وَلَدَيْنَا كِتَابٌ يَنْطِقُ بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُونَ ٦٢

62. మరియు మేము ఏ ప్రాణిపై కూడా దాని శక్తికి మించిన భారం వేయము.[1] మరియు మావద్ద అంతా వ్రాయబడిన ఒక గ్రంథముంది, అది సత్యాన్ని పలుకుతుంది. మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.

بَلْ قُلُوبُهُمْ فِي غَمْرَةٍ مِنْ هَٰذَا وَلَهُمْ أَعْمَالٌ مِنْ دُونِ ذَٰلِكَ هُمْ لَهَا عَامِلُونَ ٦٣

63. అలాకాదు వారి హృదయాలు దీనిని గురించి అజ్ఞానంలో పడిఉన్నాయి ఇంతేగాక వారు చేసే (దుష్ట) కార్యాలు ఎన్నోఉన్నాయి వారు వాటిని చేస్తూనే ఉంటారు.[2]

حَتَّىٰ إِذَا أَخَذْنَا مُتْرَفِيهِمْ بِالْعَذَابِ إِذَا هُمْ يَجْأَرُونَ ٦٤

64. చివరకు, వారిలోని ఇహలోక భోగ భాగ్యాలలో మునిగిఉన్న వారిని శిక్షించటానికి మేము పట్టుకున్నప్పుడు, వారు మొర పెట్టుకుంటారు.[3]

لَا تَجْأَرُوا الْيَوْمَ إِنَّكُمْ مِنَّا لَا تُنْصَرُونَ ٦٥

65. (అప్పుడు వారితో ఇలా అనబడు తుంది): "ఈ రోజు మీరు మొరపెట్టుకోకండి! నిశ్చయంగా, మా తరఫునుండి మీకు ఎలాంటి సహాయం లభించడం జరుగదు.

قَدْ كَانَتْ آيَاتِي تُتْلَىٰ عَلَيْكُمْ فَكُنْتُمْ عَلَىٰ أَعْقَابِكُمْ تَنْكِصُونَ ٦٦

66. "వాస్తవానికి, నా సూచనలు మీకు వినిపించబడినప్పుడు, మీరు మీ మడమల మీద వెనుకకు తిరిగిపోయే వారు.

---

1. చూడండి, 2:286 మొదటి వాక్యం.

2. అంటే 'షిర్క్' కాక వేరే ఇతర పెద్ద పాపాలు.

3. చూడండి, 17:16.

www.Quranpdf.blogspot.in

مُسْتَكْبِرِينَ بِهِ سَامِرًا تَهْجُرُونَ ﴿٦٧﴾

67. "దురహంకారంతో దానిని[1] గురించి వ్యర్థపు ప్రలాపాలలో రాత్రులు గడుపుతూ ఉండేవారు."

أَفَلَمْ يَدَّبَّرُوا الْقَوْلَ أَمْ جَاءَهُم مَّا لَمْ يَأْتِ آبَاءَهُمُ الْأَوَّلِينَ ﴿٦٨﴾

68. ఏమీ? వారు ఈ (దైవ) వాక్కును[2] గురించి ఎన్నడూ ఆలోచించలేదా? లేక వారి పూర్వీకులైన, వారి తాతముత్తాతల వద్దకు ఎన్నడూ రానిది, వారి వద్దకు వచ్చిందనా?

أَمْ لَمْ يَعْرِفُوا رَسُولَهُمْ فَهُمْ لَهُ مُنكِرُونَ ﴿٦٩﴾

69. లేక వారు తమ సందేశహరుణ్ణి ఎరుగరా? అందుకే అతన్ని తిరస్కరిస్తున్నారా?

أَمْ يَقُولُونَ بِهِ جِنَّةٌ ۚ بَلْ جَاءَهُم بِالْحَقِّ وَأَكْثَرُهُمْ لِلْحَقِّ كَارِهُونَ ﴿٧٠﴾

70. లేక: "అతనికి పిచ్చిపట్టింది!" అని అంటున్నారా? వాస్తవానికి, అతను వారి వద్దకు సత్యాన్ని తెచ్చాడు. కాని చాలామంది సత్యాన్ని అసహ్యించుకుంటున్నారు.

وَلَوِ اتَّبَعَ الْحَقُّ أَهْوَاءَهُمْ لَفَسَدَتِ السَّمَاوَاتُ وَالْأَرْضُ وَمَن فِيهِنَّ ۚ بَلْ أَتَيْنَاهُم بِذِكْرِهِمْ فَهُمْ عَن ذِكْرِهِم مُّعْرِضُونَ ﴿٧١﴾

71. మరియు ఒకవేళ సత్యమే[3] వారి కోరికలకు అనుగుణంగా ఉంటే భూమ్యాకాశాలు మరియు వాటిలో ఉన్నదంతా నాశనమైపోయేది. వాస్తవానికి మేము వారి వద్దకు హితబోధను పంపాము.[4] కాని వారు తమ హితబోధ నుండి ముఖం త్రిప్పుకుంటున్నారు.

أَمْ تَسْأَلُهُمْ خَرْجًا فَخَرَاجُ رَبِّكَ خَيْرٌ ۖ وَهُوَ خَيْرُ الرَّازِقِينَ ﴿٧٢﴾

72. లేక నీవు (ఓ ము'హమ్మద్!) వారిని ప్రతిఫలం ఏమైనా అడుగుతున్నావా? నీ ప్రభువు ఇచ్చే ప్రతిఫలమే ఎంతో మేలైనది. ఆయనే అందరికంటే శ్రేష్ఠుడైన ఉపాధి ప్రదాత.

---

1. బిహి: దానిని గురించి అంటే, చాలామంది వ్యాఖ్యాతలు క'అబహ్ అని అంటారు. అంటే మక్కా. ముష్రిక్ ఖురైషులు తాము క'అబహ్ గృహపు కార్యకర్తలని దురహంకారంతో వ్యవహరిస్తూ ము'హమ్మద్('స'అస)పై అవతరింపజేయబడిన ఖుర్ఆన్‌ను గురించి వ్యర్థపుమాటలు పలికేవారు. ఇతర వ్యాఖ్యాతలు అంటారు: 'బిహీ - అంటే ఖుర్ఆన్. దానిని గురించి వ్యర్థపుమాటలాడుతూ రాత్రులు గడిపేవారు.' చూడండి, 31:6.

2. దైవవాక్కు అంటే ఖుర్ఆన్.

3. అల్-'హఖ్ఖు: అంటే ధర్మం మరియు షరీయత్. (ధర్మశాసనం).

4. అజ్-జి'క్రు: అంటే దివ్యఖుర్ఆన్. చూడండి, 21:10.

www.Quranpdf.blogspot.in

وَإِنَّكَ لَتَدْعُوهُمْ إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٧٣﴾

73. మరియు నిశ్చయంగా, నీవు వారిని ఋజుమార్గం వైపునకు పిలుస్తున్నావు.

وَإِنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ عَنِ الصِّرَاطِ لَنَاكِبُونَ ﴿٧٤﴾

74. మరియు నిశ్చయంగా, పరలోకాన్ని నమ్మనివారు (ఋజు) మార్గం నుండి వైదొలగినవారే! (1/4)

وَلَوْ رَحِمْنَاهُمْ وَكَشَفْنَا مَا بِهِم مِّن ضُرٍّ لَّلَجُّوا فِي طُغْيَانِهِمْ يَعْمَهُونَ ﴿٧٥﴾

75. * ఒకవేళ మేము వారిని కరుణించి, (ఇహలోకంలో వారికున్న) ఆపదను తొలగించినా! వారు తలబిరుసుతనంతో పట్టువిడువకుండా త్రోవతప్పి సంచరిస్తూ ఉంటారు.

وَلَقَدْ أَخَذْنَاهُم بِالْعَذَابِ فَمَا اسْتَكَانُوا لِرَبِّهِمْ وَمَا يَتَضَرَّعُونَ ﴿٧٦﴾

76. మరియు వాస్తవానికి, మేము వారిని శిక్షకు గురిచేశాము.[1] అయినా వారు తమ ప్రభువుముందు వంగలేదు మరియు వారు వినమ్రులు కూడా కాలేదు.

حَتَّىٰ إِذَا فَتَحْنَا عَلَيْهِم بَابًا ذَا عَذَابٍ شَدِيدٍ إِذَا هُمْ فِيهِ مُبْلِسُونَ ﴿٧٧﴾

77. చివరకు మేము వారికొరకు కఠిన శిక్షా ద్వారాన్ని తెరిచాము. అప్పుడు వారు నిరాశచెందిన వారయ్యారు.

وَهُوَ الَّذِي أَنشَأَ لَكُمُ السَّمْعَ وَالْأَبْصَارَ وَالْأَفْئِدَةَ ۚ قَلِيلًا مَّا تَشْكُرُونَ ﴿٧٨﴾

78. మరియు ఆయనే, మీకు వినేశక్తినీ, చూసేశక్తినీ మరియు (అర్థం చేసుకోవటానికి) హృదయాలను సృజించినవాడు! అయినా మీరెంత తక్కువగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు!

وَهُوَ الَّذِي ذَرَأَكُمْ فِي الْأَرْضِ وَإِلَيْهِ تُحْشَرُونَ ﴿٧٩﴾

79. మరియు మిమ్మల్ని భూమిపై వ్యాపింపజేసినవాడు ఆయనే. మరియు ఆయన వద్దనే మీరంతా సమావేశపరచబడతారు.

وَهُوَ الَّذِي يُحْيِي وَيُمِيتُ وَلَهُ اخْتِلَافُ اللَّيْلِ وَالنَّهَارِ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٨٠﴾

80. మరియు మీకు జీవితాన్ని ఇచ్చేవాడు మరియు మరణింపజేసేవాడు ఆయనే! మరియు రాత్రింబవళ్ళ మార్పు ఆయన అధీనంలోనే ఉంది. ఏమీ? మీరిది అర్థం చేసుకోలేరా?

---

1. ఇక్కడ శిక్ష అంటే బద్ర్ యుద్ధరంగంలో ముష్రికులకు సంభవించిన పరాభవం. లేక దైవ ప్రవక్త ('స'అస) ప్రార్థనవల్ల మక్కా ముష్రిక్‌లపై వచ్చిన కరువుకాలం కావచ్చు. (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

بَلْ قَالُوا مِثْلَ مَا قَالَ الْأَوَّلُونَ ﴿٨١﴾

81. కాని వారు తమ పూర్వీకులు పలికినట్లే పలుకుతున్నారు.

قَالُوا أَإِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَامًا أَإِنَّا لَمَبْعُوثُونَ ﴿٨٢﴾

82. వారంటున్నారు: "ఏమీ? మేము మరణించి, మట్టిగా మరియు ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా మళ్ళీ సజీవులుగా లేపబడతామా?

لَقَدْ وُعِدْنَا نَحْنُ وَآبَاؤُنَا هَٰذَا مِن قَبْلُ إِنْ هَٰذَا إِلَّا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٨٣﴾

83. "వాస్తవానికి, ఇటువంటి వాగ్దానాలు, మాకూ మరియు మాకు పూర్వం మా తాత ముత్తాతలకు చేయబడినవే! వాస్తవానికి ఇవి కేవలం పూర్వకాలపు కట్టుకథలు మాత్రమే."[1]

قُل لِّمَنِ الْأَرْضُ وَمَن فِيهَا إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٨٤﴾

84. వారిని ఇలా అడుగు: "ఈ భూమి మరియు ఇందులో ఉన్నదంతా ఎవరికి చెందినదో మీకు తెలిస్తే చెప్పండి?"

سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا تَذَكَّرُونَ ﴿٨٥﴾

85. వారంటారు: "అల్లాహ్‌కే!" వారితో అను: "అయినా మీరు హితోపదేశం స్వీకరించరా?"

قُلْ مَن رَّبُّ السَّمَاوَاتِ السَّبْعِ وَرَبُّ الْعَرْشِ الْعَظِيمِ ﴿٨٦﴾

86. వారిని అడుగు: "సప్తాకాశాల ప్రభువు మరియు సర్వోత్తమ సింహాసనానికి ('అర్ష్‌కు) ప్రభువు ఎవరు?"[2]

سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا تَتَّقُونَ ﴿٨٧﴾

87. వారంటారు: "అల్లాహ్ మాత్రమే!" అని. వారితో అను: "అయితే మీరెందుకు ఆయనపట్ల భయభక్తులు కలిగి ఉండరు?"

قُلْ مَن بِيَدِهِ مَلَكُوتُ كُلِّ شَيْءٍ وَهُوَ يُجِيرُ وَلَا يُجَارُ عَلَيْهِ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٨٨﴾

88. వారిని ఇలా అడుగు: "మీకు తెలిస్తే చెప్పండి! ప్రతి దానిపై పాలనాధికారం ఎవరి చేతిలో ఉంది? మరియు ప్రతిదానికి శరణమిచ్చేవాడు ఆయనే మరియు ఆయనకు వ్యతిరేకంగా శరణమివ్వగల వాడెవ్వడూ

---

1. అసా'తీరున్: అంటే పూర్వకాలంలో వ్రాసిపెట్టిన కట్టుకథలు. అంటే పునరుత్థానమని నీవు (స'అస) అంటున్నది మేము ఎన్నో తరాలనుండి వింటున్న గాథయే! అది ఎప్పుడు రానున్నది? ఇది కేవలం ఒక కట్టుకథ!

2. చూడండి, 2:29, 7:54 మరియు 9:129.

www.Quranpdf.blogspot.in

లేనివాడు, ఎవరు?''

سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ فَأَنَّىٰ تُسْحَرُونَ ﴿٨٩﴾

89. వారంటారు: ''అల్లాహ్ మాత్రమే!'' వారితో అను: ''అయితే మీరెందుకు మాయా జాలానికి గురిఅవు (మోసమోసగింపబడు) తున్నారు?''

بَلْ أَتَيْنَاهُم بِالْحَقِّ وَإِنَّهُمْ لَكَاذِبُونَ ﴿٩٠﴾

90. అలాకాదు! మేము వారికి సత్యాన్ని అందజేశాము. మరియు నిశ్చయంగా, వారే అసత్యవాదులు!

مَا اتَّخَذَ اللَّهُ مِن وَلَدٍ وَمَا كَانَ مَعَهُ مِنْ إِلَٰهٍ ۚ إِذًا لَّذَهَبَ كُلُّ إِلَٰهٍ بِمَا خَلَقَ وَلَعَلَا بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ ۚ سُبْحَانَ اللَّهِ عَمَّا يَصِفُونَ ﴿٩١﴾

91. అల్లాహ్ ఎవ్వరినీ కూడా తనకు సంతానంగా చేసుకోలేదు మరియు ఆయనతో పాటు మరొక ఆరాధ్య దేవుడు లేడు. అలా అయితే ప్రతిదేవుడు తన సృష్టితో వేరైపోయేవాడు మరియు వారు ఒకరిపైనొకరు ప్రాబల్యం పొందగోరే వారు. అల్లాహ్! వారు కల్పించేవాటికి అతీతుడు.[1]

عَالِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَتَعَالَىٰ عَمَّا يُشْرِكُونَ ﴿٩٢﴾

92. ఆయన అగోచర మరియు గోచర విషయాల జ్ఞానం గలవాడు. కావున వారు సాటికల్పించే భాగస్వాముల కంటే, ఆయన అత్యున్నతుడు.

قُل رَّبِّ إِمَّا تُرِيَنِّي مَا يُوعَدُونَ ﴿٩٣﴾

93. (ఓ ము'హమ్మద్!) ఇలా ప్రార్థించు: ''ఓ నా ప్రభూ! ఏ (శిక్ష అయితే) వారికి (అవిశ్వాసులకు) వాగ్దానం చేయబడిఉన్నదో దానిని నీవు నాకు చూపనున్నచో!

رَبِّ فَلَا تَجْعَلْنِي فِي الْقَوْمِ الظَّالِمِينَ ﴿٩٤﴾

94. ''ఓ నా ప్రభూ! నన్ను ఈ దుర్మార్గ ప్రజలలో చేర్చకు.''[2]

وَإِنَّا عَلَىٰ أَن نُّرِيَكَ مَا نَعِدُهُمْ لَقَادِرُونَ ﴿٩٥﴾

95. మరియు నిశ్చయంగా, మేము, వారికి

---

1. చూడండి, 6:100.

2. దైవప్రవక్త ('స'అస) ఇలా ప్రార్థించారు: 'ఓ అల్లాహ్ (సు.తా.)! ఒకవేళ నీవు ఈ సమాజాన్ని పరీక్షించగోరితే, లేక శిక్షించగోరితే! అంతకు ముందే నన్ను ఈ ప్రపంచం నుండి లేపుకో!' (తిర్మిజీ', అ'హ్మద్).

www.Quranpdf.blogspot.in

(అవిశ్వాసులకు) వాగ్దానము చేసినది (శిక్ష), నీకు చూపగల సమర్థులము.

اِدۡفَعۡ بِالَّتِىۡ هِىَ اَحۡسَنُ السَّيِّئَةَ ؕ نَحۡنُ اَعۡلَمُ بِمَا يَصِفُوۡنَ ۝٩٦

96. చెడును, మంచితనముతో నివారించు.[1] వారు ఆపాదించే విషయాలు మాకు బాగా తెలుసు.

وَقُلۡ رَّبِّ اَعُوۡذُ بِكَ مِنۡ هَمَزٰتِ الشَّيٰطِيۡنِ ۝٩٧

97. మరియు ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! షై'తానులు రేకెత్తించే కలతలనుండి (రక్షణపొందటానికి) నేను నీ శరణు వేడుకుంటున్నాను.

وَاَعُوۡذُ بِكَ رَبِّ اَنۡ يَّحۡضُرُوۡنِ ۝٩٨

98. "మరియు ఓ నా ప్రభూ! అవి నావద్దకు రాకుండా ఉండాలని, నేను నీ శరణు వేడుకుంటున్నాను."[2]

حَتّٰٓى اِذَا جَآءَ اَحَدَهُمُ الۡمَوۡتُ قَالَ رَبِّ ارۡجِعُوۡنِ ۝٩٩

99. చివరికి వారిలో ఒకడికి మరణం సమీపించినప్పుడు వాడిలా వేడుకుంటాడు: "ఓ నా ప్రభూ! నన్ను తిరిగి (భూలోకానికి) పంపు;

لَعَلِّىۡۤ اَعۡمَلُ صَالِحًا فِيۡمَا تَرَكۡتُ كَلَّا ؕ اِنَّهَا كَلِمَةٌ هُوَ قَآئِلُهَا ؕ وَمِنۡ وَّرَآئِهِمۡ بَرۡزَخٌ اِلٰى يَوۡمِ يُبۡعَثُوۡنَ ۝١٠٠

100. "నేను చేయకుండా వచ్చిన సత్కార్యాలు చేయటానికి."[3] అది కాని పని. నిశ్చయంగా, అది అతని నోటిమాట మాత్రమే![4] ఇక (ఈ మరణించిన) వారు తిరిగి లేపబడేదినం వరకు వారి ముందు ఒక అడ్డుతెర (బర్'జ'ఖ్) ఉంటుంది.[5]

---

1. చూడండి, 13:22 చివరి వాక్యం మరియు 41:34-35.

2. కావున ప్రతి కార్యానికి ముందు: 'బిస్మిల్లా హి'ర్ర'హ్మా ని'ర్ర'హీమ్' చదవండి. అని దైవప్రవక్త ('స'అస) అన్నారు. దీనిని గురించి 'హదీస్'లలో, దు'ఆలు కూడా పేర్కొనబడ్డాయి. (ముస్నద్ అ'హ్మద్ 2/181, అబూ-దావూద్, తిర్మిజీ').

3. ఈ దు'ఆ ప్రతి సత్యతిరస్కారి: 1) మరణం ఆసన్నమైనప్పుడు, 2) పునరుత్థానదినమున, అల్లాహ్ (సు.తా.) సమక్షంలో హాజరుచేయబడినప్పుడు మరియు 3) నరకంలోకి త్రోయబడినప్పుడు చేస్తాడు. కాని సఫలుడు కాడు. ఈ వాక్యం ఖుర్ఆన్‌లో అనేకసార్లు వచ్చింది. చూడండి, 63:10-11, 14:44, 7:53, 32:12, 6:27-28, 40:11-12, 35:37 మొదలైనవి.

4. అది కానిపని, చూడండి, 6:28.

5. ఇహలోక మరియు పరలోక జీవితపు మధ్య కాలాన్ని బర్'జ'ఖ్ అంటారు.

www.Quranpdf.blogspot.in

101. ఆ తరువాత బాకా ఊదబడిన దినమున వారి మధ్య ఎలాంటి సంబంధాలు ఉండవు. మరియు వారు ఒకరినొకరు పలుకరించుకోరు కూడా!

فَإِذَا نُفِخَ فِي الصُّورِ فَلَا أَنسَابَ بَيْنَهُمْ يَوْمَئِذٍ وَلَا يَتَسَاءَلُونَ ﴿١٠١﴾

102. ఇక ఎవరి (సత్కార్యాల) పళ్ళాలు బరువుగాఉంటాయో, అలాంటివారే సాఫల్యం పొందేవారు.

فَمَن ثَقُلَتْ مَوَازِينُهُ فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿١٠٢﴾

103. మరియు ఎవరి పళ్ళాలు తేలికగా ఉంటాయో, అలాంటివారే తమనుతాము నష్టానికి గురిచేసుకున్నవారు; వారే నరకంలో శాశ్వతంగా ఉండేవారు.

وَمَنْ خَفَّتْ مَوَازِينُهُ فَأُولَٰئِكَ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ فِي جَهَنَّمَ خَالِدُونَ ﴿١٠٣﴾

104. అగ్ని వారి ముఖాలను కాల్చి వేస్తుంది.[1] వారి పెదవులు బిగించుకుపోయి పళ్ళు బయటపడతాయి.

تَلْفَحُ وُجُوهَهُمُ النَّارُ وَهُمْ فِيهَا كَالِحُونَ ﴿١٠٤﴾

105. (వారిని అల్లాహ్ ఇలా ప్రశ్నిస్తాడు): "ఏమీ? నా సూచనలు మీకు వినిపించబడ లేదా? అప్పుడు మీరు వాటిని అసత్యాలని తిరస్కరిస్తూ ఉండే వారు కదా?"

أَلَمْ تَكُنْ آيَاتِي تُتْلَىٰ عَلَيْكُمْ فَكُنتُم بِهَا تُكَذِّبُونَ ﴿١٠٥﴾

106. వారిలా అంటారు: "ఓ మా ప్రభూ! మా దురదృష్టం మమ్మల్ని క్రమ్ముకొని ఉండింది. మేము మార్గభ్రష్టులమైన వారుగా ఉండేవారం!

قَالُوا رَبَّنَا غَلَبَتْ عَلَيْنَا شِقْوَتُنَا وَكُنَّا قَوْمًا ضَالِّينَ ﴿١٠٦﴾

107. "ఓ మా ప్రభూ! మమ్మల్ని దీని (ఈ నరకం) నుండి బయటకు తీయి. ఒకవేళ మేము మరల (పాపాలు) చేస్తే, మేము నిశ్చయంగా, దుర్మార్గులమే!"

رَبَّنَا أَخْرِجْنَا مِنْهَا فَإِنْ عُدْنَا فَإِنَّا ظَالِمُونَ ﴿١٠٧﴾

108. ఆయన (అల్లాహ్) అంటాడు: "దానిలోనే పరాభవంతో పడిఉండండి మరియు నాతో మాట్లాడకండి!"

قَالَ اخْسَئُوا فِيهَا وَلَا تُكَلِّمُونِ ﴿١٠٨﴾

---

1. ముఖం ఎందుకు పేర్కొనబడిందంటే మానవ ఉనికికి అన్నిటికంటే ముఖ్యమైన అంశం ముఖమే! నరకాగ్ని మాత్రం శరీరాన్నంతా కాల్చుతుంది.

www.Quranpdf.blogspot.in

إِنَّهُۥ كَانَ فَرِيقٌ مِّنْ عِبَادِى يَقُولُونَ رَبَّنَآ
ءَامَنَّا فَٱغْفِرْ لَنَا وَٱرْحَمْنَا وَأَنتَ خَيْرُ
ٱلرَّٰحِمِينَ ١٠٩

109. నిశ్చయంగా, నా దాసులలో కొందరు ఇలా ప్రార్థించేవారున్నారు: "ఓ మా ప్రభూ! మేము విశ్వసించాము, మమ్మల్ని క్షమించు మరియు మమ్మల్ని కరుణించు మరియు కరుణించేవారిలో నీవే అత్యుత్తముడవు!"

فَٱتَّخَذْتُمُوهُمْ سِخْرِيًّا حَتَّىٰٓ أَنسَوْكُمْ ذِكْرِى
وَكُنتُم مِّنْهُمْ تَضْحَكُونَ ١١٠

110. కాని మీరు వారిని పరిహాసానికి గురిచేసే వారు, చివరకు (ఆ పరిహాసమే) మిమ్మల్ని నా ధ్యానంనుండి మరపింపజేసింది; మరియు మీరు వారిమీద నవ్వేవారు (ఎగతాళి చేసేవారు)!

إِنِّى جَزَيْتُهُمُ ٱلْيَوْمَ بِمَا صَبَرُوٓا۟ أَنَّهُمْ هُمُ
ٱلْفَآئِزُونَ ١١١

111. నిశ్చయంగా, ఈ రోజు నేను వారికి, వారి సహనానికి తగిన ప్రతిఫలాన్ని ఇచ్చాను. నిశ్చయంగా వారే విజయం పొందిన వారు!

قَٰلَ كَمْ لَبِثْتُمْ فِى ٱلْأَرْضِ عَدَدَ سِنِينَ ١١٢

112. (అల్లాహ్) ఇలా ప్రశ్నిస్తాడు: "మీరు భూమిలో ఎన్ని సంవత్సరాలు గడిపారు?"

قَالُوا۟ لَبِثْنَا يَوْمًا أَوْ بَعْضَ يَوْمٍ فَسْـَٔلِ
ٱلْعَآدِّينَ ١١٣

113. వారిలా జవాబు ఇస్తారు: "మేమక్కడ ఒక్క దినమో లేక దినపు కొంతభాగమో ఉంటిమి. లెక్కపెట్టినవారిని అడుగు!"[1]

قَٰلَ إِن لَّبِثْتُمْ إِلَّا قَلِيلًا لَّوْ أَنَّكُمْ كُنتُمْ
تَعْلَمُونَ ١١٤

114. (అల్లాహ్) అంటాడు: "మీరక్కడ ఉన్నది కొంతకాలం మాత్రమే! ఒకవేళ ఇది మీరు తెలుసుకొని ఉంటే (ఎంత బాగుండేది)!

أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَٰكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا
لَا تُرْجَعُونَ ١١٥

115. "ఏమీ? వాస్తవానికి మేము మిమ్మల్ని వృథాగానే పుట్టించామని మరియు మీరు మా వైపునకు ఎన్నడూ మరలిరారని భావించారా?"

فَتَعَٰلَى ٱللَّهُ ٱلْمَلِكُ ٱلْحَقُّ لَآ إِلَٰهَ إِلَّا هُوَ رَبُّ
ٱلْعَرْشِ ٱلْكَرِيمِ ١١٦

116. కావున (తెలుసుకోండి) అల్లాహ్ అత్యున్నతుడు, నిజమైన విశ్వసార్వభౌముడు,[2] ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయనే గౌరవప్రదమైన సింహాసనానికి ('అర్ష్‌కు) ప్రభువు!

---

1. ఈ లెక్కపెట్టే వారు దైవదూతలు.

2. చూడండి 20:114 వ్యాఖ్యానం 2.

www.Quranpdf.blogspot.in

وَمَن يَدْعُ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ لَا بُرْهَٰنَ لَهُۥ بِهِۦ فَإِنَّمَا حِسَابُهُۥ عِندَ رَبِّهِۦٓ ۚ إِنَّهُۥ لَا يُفْلِحُ ٱلْكَٰفِرُونَ ﴿١١٧﴾

117. ఇక ఎవడైనా అల్లాహ్‌తో పాటు మరొక దైవాన్ని - తనవద్ద దాని కొరకు ఎలాంటి ఆధారం లేకుండానే - ప్రార్థిస్తాడో! నిశ్చయంగా, అతని లెక్క అతని ప్రభువువద్ద ఉంది. నిశ్చయంగా, సత్యతిరస్కారులు సాఫల్యము పొందలేరు.[1]

وَقُل رَّبِّ ٱغْفِرْ وَٱرْحَمْ وَأَنتَ خَيْرُ ٱلرَّٰحِمِينَ ﴿١١٨﴾

118. కావున నీవు ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నన్ను కరుణించు, కరుణించే వారిలో నీవే అత్యుత్తముడవు!" (3/8)

---

1. నిజమైన సాఫల్యం, స్వర్గ నివాసమే కాని ఇహలోకంలోని ఆస్తిపాస్తులు, సంతానం హోదాలు, పేరు ప్రతిష్ఠలు మొదలైనవికావు.

www.Quranpdf.blogspot.in

24. సూరహ్ అన్-నూర్

سُورَةُ النُّورِ

అన్-నూరు: అంటే జ్యోతి, ప్రకాశం, వెలుగు. అన్-నిసా (4), అన్-నూర్ (24) మరియు అల్-అ'హ్'జాబ్(33) సూరాహ్‌లలో స్త్రీల యొక్క సమస్యలు మరియు వాటి పరిష్కారాలు పేర్కొనబడ్డాయి. ఈ సూరహ్ 5వ హిజ్రీ చివరి కాలంలో లేక 6వ హిజ్రీ మొదటి కాలంలో మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో **64 ఆయతులు** ఉన్నాయి. దీని పేరు **35**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో వ్యక్తిగత గౌరవపు ప్రాముఖ్యత తెలుపబడింది, ఆయత్‌లు 27-34 మరియు ఆయత్‌లు 11-20లలో బనూ-ము'స్'తలిఖ్ దండయాత్రలో సంభవించిన సంఘటనను గురించి ఉంది. ఆయత్‌లు 2-9లలో వ్యభిచారానికి గురించిన శాసనాలు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. * ఇది ఒక సూరహ్! మేమే దీనిని అవతరింపజేశాము మరియు మేము దీనిని విధిగా జేశాము మరియు బహుశా మీరు గుణపాఠం నేర్చుకుంటారని, మే మిందులో స్పష్టమైన సూచన(ఆయాత్)లను అవతరింపజేశాము.

سُورَةٌ أَنزَلْنَاهَا وَفَرَضْنَاهَا وَأَنزَلْنَا فِيهَا آيَاتٍ بَيِّنَاتٍ لَّعَلَّكُمْ تَذَكَّرُونَ ①

2. వ్యభిచారిణి మరియు వ్యభిచారుడు, ఈ ఇద్దరిలో ప్రతి ఒక్కరికి నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి.[1] మరియు మీకు అల్లాహ్

الزَّانِيَةُ وَالزَّانِي فَاجْلِدُوا كُلَّ وَاحِدٍ مِّنْهُمَا مِائَةَ جَلْدَةٍ ۖ وَلَا تَأْخُذْكُم بِهِمَا رَأْفَةٌ فِي دِينِ

1. 'మరియు మీ స్త్రీలలో ఎవరైనా వ్యభిచారానికి పాల్పడితే, వారికి వ్యతిరేకంగా, మీలోనుండి నలుగురి సాక్ష్యం తీసుకోండి. వారు (నలుగురు) సాక్ష్యమిస్తే, వారు మరణించే వరకైనా, లేదా వారి కొరకు అల్లాహ్ ఏదైనా మార్గం చూపించేవరకైనా, వారిని ఇండ్లలో నిర్బంధించండి.' అని 4:15లో వచ్చింది. ఇక్కడ: 'వ్యభిచారిణి మరియు వ్యభిచారుడు, ఈ ఇద్దరిలో ప్రతి ఒక్కరికి నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి.' అని వచ్చింది. ఈ శిక్ష పెండ్లికాని వారిది. ఇక పెండ్లి అయిన వారు వ్యభిచారం చేస్తే రాళ్ళు రువ్వి చంపండి. అని ముస్లిం, కితాబ్ అల్ 'హుదూద్, బాబ్ 'హద్ అ'జ్జానిలో ఉంది. ఇంకా ఎన్నో 'హదీసు'లు మరియు దైవ ప్రవక్త ('స'అస) మరియు 'స'హాబీలు అమలుపరచిన విధానాలు మరియు ముస్లిం సమాజంలోని ఏకాభిప్రాయాలు ఉన్నాయి. వీటిననుసరించి వివాహితులైన స్త్రీపురుషులు వ్యభిచారం చేస్తే వారికి రాళ్ళు రువ్వి చంపే శిక్ష (రజ్మ్) విధించబడుతుంది. కాని ఈ శిక్ష విధించటానికి, లైంగిక క్రియ జరుగుతూ ఉండగా ప్రత్యక్షంగా కళ్ళారా చూశామని, సత్యవంతులైన నలుగురు వ్యక్తులు అల్లాహ్ పేరుతో ప్రమాణం చేస్తూ సాక్ష్యం ఇవ్వాలి. కేవలం వృత్తాంతానుమేయ ప్రమాణం సరిపోదు. చూడండి, 24:4.

www.Quranpdf.blogspot.in

اللّٰهِ اِنْ كُنْتُمْ تُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۚ وَلْيَشْهَدْ عَذَابَهُمَا طَآئِفَةٌ مِّنَ الْمُؤْمِنِيْنَ ②

యందు మరియు అంతిమ దినమునందు విశ్వాసముంటే - అల్లాహ్ విధించిన ధర్మ విషయంలో - వారిద్దరి యెడల మీకు జాలి కలుగకూడదు. మరియు వారిద్దరి శిక్షను, విశ్వాసులలో కొందరు చూడాలి.

اَلزَّانِيْ لَا يَنْكِحُ اِلَّا زَانِيَةً اَوْ مُشْرِكَةً ۫ وَّالزَّانِيَةُ لَا يَنْكِحُهَآ اِلَّا زَانٍ اَوْ مُشْرِكٌ ۚ وَحُرِّمَ ذٰلِكَ عَلَى الْمُؤْمِنِيْنَ ③

3. ఒక వ్యభిచారి, ఒక వ్యభిచారిణిని లేక బహుదైవా రాధకురాలయిన (ముష్రిక్) స్త్రీని మాత్రమే వివాహమాడుతాడు; మరియు ఒక వ్యభిచారిణిని, ఒక వ్యభిచారుడో లేక ఒక బహుదైవారాధకుడో మాత్రమే వివాహమాడు తాడు. మరియు ఇలాంటి విషయం విశ్వాసుల కొరకు నిషేధించబడింది.[1]

وَالَّذِيْنَ يَرْمُوْنَ الْمُحْصَنٰتِ ثُمَّ لَمْ يَاْتُوْا بِاَرْبَعَةِ شُهَدَآءَ فَاجْلِدُوْهُمْ ثَمٰنِيْنَ جَلْدَةً وَّلَا تَقْبَلُوْا لَهُمْ شَهَادَةً اَبَدًا ۚ وَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ④

4. మరియు ఎవరైనా శీలవతులైన స్త్రీలపై అపనిందమోపిన తరువాత నలుగురు సాక్షులను తీసుకొనిరాలేరో, వారికి ఎనభై కొరడాదెబ్బలు కొట్టండి మరియు వారి సాక్ష్యాన్ని ఎన్నటికీ స్వీకరించకండి. అలాంటి వారు పరమదుష్టులు (ఫాసిఖూన్).[2]

---

1. కొందరు స'హాబీ(ర'ది. 'అన్హుమ్)లు చరిత్రహీనులైన స్త్రీలతో వివాహమాడటానికి అనుమతి అడిగినప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడిందని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం.
ఇక్కడ నికా'హ్: అంటే సాధారణ వివాహంకాదు, లైంగిక సంబంధం. ఒక వ్యభిచారియే ఒక వ్యభిచారిణితో లైంగిక సంబంధం ఉంచుకుంటాడు. అని కొందరు అభిప్రాయపడ్డారు.
మరొక వ్యాఖ్యానం ఏమిటంటే: ప్రతివాడు తనవంటి వారినే తన సహవాసులుగా ఎన్నుకుంటాడు. ఇది ఇమామ్ అష్-షౌకాని వ్యాఖ్యానం.

2. ఇక్కడ వ్యభిచార నిర్ధారణకు నలుగురు సాక్షులను - ఎవరైతే లైంగిక క్రియ జరుగు తున్నప్పుడు కళ్ళారా చూశారో - తేవాలి! అని స్పష్టంగా పేర్కొనబడింది. వృత్తాంతానుమేయ ప్రమాణం సరిపోదు. అంటే అక్కడ దొరికిన ఇతర ప్రమాణాలను బట్టి లైంగికక్రియ జరిగిఉండవచ్చు అని, అంచనావేయడం సరిపోదు. నలుగురు సాక్ష్యులు లైంగిక క్రియ జరుగుతూ ఉండగా కళ్ళారా చూశాము, అని సాక్ష్యమిస్తేనే ఈ శిక్ష విధించాలి, లేకుంటే అపనింద మోపిన వానికి 80 కొరడా దెబ్బలు కొట్టాలి మరియు వాని సాక్ష్యం ఎన్నటికీ స్వీకరించరాదు. అల్లాహ్ (సు.తా.) దృష్టిలో అసత్య సాక్ష్యమిచ్చిన వాడు పరమదుష్టుడు.
మరొక విశేషమేమిటంటే, అప్పులలో, హత్యలలో మరియు ఇతర విషయాలలో ఇద్దరు సాక్షులు చాలు. కానీ, శిక్ష గంభీరమైనది, కాబట్టి వ్యభిచార విషయంలో లైంగిక క్రియ జరిగేటప్పుడు,

www.Quranpdf.blogspot.in

إِلَّا الَّذِينَ تَابُوا مِن بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ⑤

5. కాని అటుపిమ్మట ఎవరైతే పశ్చాత్తాప పడి తమనుతాము సవరించుకుంటారో! నిశ్చయంగా, అలాంటి వారిపట్ల అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَالَّذِينَ يَرْمُونَ أَزْوَاجَهُمْ وَلَمْ يَكُن لَّهُمْ شُهَدَاءُ إِلَّا أَنفُسُهُمْ فَشَهَادَةُ أَحَدِهِمْ أَرْبَعُ شَهَادَاتٍ بِاللَّهِ إِنَّهُ لَمِنَ الصَّادِقِينَ ⑥

6. మరియు ఎవరైతే, తమ భార్యలమీద అపనిందమోపి, దానికి తాము స్వయమే తప్ప ఇతరులను సాక్షులుగాతేలేరో, వారు తమంతట తామే నాలుగు సార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేసి సాక్ష్యమిస్తూ: నిశ్చయంగా, తాను సత్యం పలుకుతున్నాననీ;[1]

وَالْخَامِسَةُ أَنَّ لَعْنَتَ اللَّهِ عَلَيْهِ إِن كَانَ مِنَ الْكَاذِبِينَ ⑦

7. మరియు ఐదవసారి అతడు ఒకవేళ అసత్యం పలుకుతున్నట్లయితే! నిశ్చయంగా, అల్లాహ్ ఆగ్రహం తనమీద విరుచుకుపడు గాక! అనీ అనాలి.

وَيَدْرَأُ عَنْهَا الْعَذَابَ أَن تَشْهَدَ أَرْبَعَ شَهَادَاتٍ بِاللَّهِ إِنَّهُ لَمِنَ الْكَاذِبِينَ ⑧

8. ఇక ఆమె (భార్య) శిక్షను తప్పించు కోవటానికి, నాలుగు సార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేస్తూ: నిశ్చయంగా అతడు అబద్ధం చెబుతున్నాడనీ;

وَالْخَامِسَةَ أَنَّ غَضَبَ اللَّهِ عَلَيْهَا إِن كَانَ مِنَ الصَّادِقِينَ ⑨

9. మరియు అయిదవ సారి ఒకవేళ అతడు సత్యవంతుడైతే! నిశ్చయంగా తన మీద అల్లాహ్ ఆగ్రహం విరుచుకుపడు గాక! అనీ అనాలి.[2]

وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُ وَأَنَّ اللَّهَ تَوَّابٌ حَكِيمٌ ⑩

10. మరియు మీపై అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణయే లేకుంటే! (ఆయన

కళ్ళారా చూసినామని అల్లాహ్ పేరట ప్రమాణం చేసి, నలుగురు సాక్ష్యమిస్తేనే శిక్ష విధించాలి. చూడండి, 24:2.

1. అంటే ఇక్కడ నాల్గు సార్లు అల్లాహ్ పై ప్రమాణం చేసి అనడం, నాలుగు సాక్షులతో సమానం, అని అర్థం.

2. ఈ విధానం షరీయత్‌లో ల'అసున్ అనబడుతుంది. అంటే నిందారోపణను ఖండించటానికి చేసే ప్రమాణం. ఈ విధమైన సాక్ష్యాల తరువాత వారిద్దరి మధ్య విడాకులు జరుగుతాయి. దైవప్రవక్త ('స'అస) కాలంలో ఇటువంటి విషయాలు జరిగినందువల్లనే ఈ ఆయత్‌లు అవతరింపజేయబడ్డాయి.

www.Quranpdf.blogspot.in

మీ శిక్షను త్వరలోనే తెచ్చేవాడు) మరియు నిశ్చయంగా, అల్లాహ్ పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు, మహావివేకవంతుడు.[1]

11. నిశ్చయంగా, అపనింద మోపేవారు,[2] మీలోనుంచే కొందరున్నారు. అది మీకు హానికరమైనదని భావించకండి. వాస్తవానికి అది మీకు మేలైనదే. వారిలో ప్రతి ఒక్కనికి తాను చేసిన పాపానికి తగిన శిక్ష లభిస్తుంది. మరియు వారిలో (ఈ అపనింద మోపటంలో), పెద్ద బాధ్యత వహించిన వానికి ఘోర మైన శిక్ష పడుతుంది.

إِنَّ الَّذِينَ جَاءُو بِالْإِفْكِ عُصْبَةٌ مِّنكُمْ لَا تَحْسَبُوهُ شَرًّا لَّكُم بَلْ هُوَ خَيْرٌ لَّكُمْ لِكُلِّ امْرِئٍ مِّنْهُم مَّا اكْتَسَبَ مِنَ الْإِثْمِ وَالَّذِي تَوَلَّىٰ كِبْرَهُ مِنْهُمْ لَهُ عَذَابٌ عَظِيمٌ ﴿١١﴾

12. విశ్వాసులైన పురుషులు మరియు విశ్వాసులైన స్త్రీలు దానిని విన్నప్పుడు, తమను గురించి తాము మంచి తలంపు వహించి: "ఇది స్పష్టమైన అపనిందయే!" అని ఎందుకు అనలేదు?[3]

لَّوْلَا إِذْ سَمِعْتُمُوهُ ظَنَّ الْمُؤْمِنُونَ وَالْمُؤْمِنَاتُ بِأَنفُسِهِمْ خَيْرًا وَقَالُوا هَٰذَا إِفْكٌ مُّبِينٌ ﴿١٢﴾

---

1. ఇక్కడ అల్లాహ్ (సు.తా.) శిక్ష వెంటనే రాకపోవచ్చు. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) అనంతకరుణామయుడు, పశ్చాత్తాపాన్ని అంగీకరించే వాడు మరియు మహా వివేకవంతుడు.

2. బనూ-ముస్'తలిఖ్ యుద్ధం నుండి 5వ హిజ్రీలో తిరిగి మదీనాకు వస్తున్నప్పుడు దైవప్రవక్త ('స'అస) మరియు 'సహాబీలు (ర'ది.'అన్హుమ్) మదీనాకు కొంత దూరముండగా రాత్రి గడపటానికి ఆగుతారు. ఉదయం వారి ప్రయాణం మొదలు పెట్టినప్పుడు, 'ఆయి'షహ్ (ర.'అన్హా) యొక్క అంబారీ (హాదజ్) ఆమె లోపల ఉన్నారనుకొని - ఒంటె మీద పెట్టి ప్రయాణం మొదలుపెట్తారు. 'ఆయి'షహ్ (ర.'అన్హా) తమ హారం వెతకటానికి వెళ్ళి ఉంటుంది. ఆమె తిరిగివచ్చే వరకు ఎవ్వరూ లేనిది చూసి అక్కడే కూర్చుంటుంది. అంతలో వెనుక నుండి 'సఫ్వాన్ బిన్-ము'అ'తల్ సులమి (ర'ది.'అ.) వస్తాడు. అతడి పని, వెనుక ఉండి బిడారం వారు ఏమైనా మరచిపోతే దానిని తీసుకొనిరావడమే. అతడు 'ఆయి'షహ్ (ర.'అన్హా)ను చూసి గుర్తుపట్టి, ఆమెను తన ఒంటెమీద సవారీచేయించుకొని తాను దాని కళ్ళెం (లగాం) పట్టుకొని తీసుకొని వస్తారు. ఇది చూసి కపటవిశ్వాసుల నాయకుడు 'అబ్దుల్లాహ్ బిన్-ఉబై అపనిందమోపుతాడు. ఈ విషయం గురించి ఎన్నో 'స'హీ'హ్ 'హదీస్' లున్నాయి. ఆమెను అపనింద నుండి విముక్తి చేయటానికి, అల్లాహ్ (సు.తా.) ఈ ఆయతులను అవతరింపజేశాడు. కొంతమంది విధేయులైన ముస్లింలు కూడా మునాఫిఖుల ఈ అపనిందకు గురిఅవుతారు. వారిలో 'హస్సాన్, మి'స్'తహ్ బిన్- అసా'స'హ్ మరియు 'హమ్న బిన్త్-జ'హష్ (ర'ది.'అన్హుమ్)లు కూడా ఉంటారు. దాదాపు ఆ సంఘటన ఒక నెల తరువాత ఈ ఆయతులు (11-20) అవతరింపజేయబడ్డాయి.

3. 'ఆయి'షహ్ (ర. 'అన్హా)ను గురించి లేపిన అపనింద కొరకుచూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ,

www.Quranpdf.blogspot.in

لَوْلَا جَآءُوْ عَلَيْهِ بِأَرْبَعَةِ شُهَدَآءَ ۚ فَإِذْ لَمْ يَأْتُوا۟ بِٱلشُّهَدَآءِ فَأُو۟لَـٰٓئِكَ عِندَ ٱللَّهِ هُمُ ٱلْكَـٰذِبُونَ ﴿١٣﴾

13. మరియు వారు దీనికై నలుగురు సాక్షులను ఎందుకు తీసుకొనిరాలేదు? ఒక వేళ వారు సాక్షులను తీసుకొనిరానప్పుడు, అల్లాహ్‌వద్ద వారే అసత్యవాదులు.

وَلَوْلَا فَضْلُ ٱللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُۥ فِى ٱلدُّنْيَا وَٱلْـَٔاخِرَةِ لَمَسَّكُمْ فِى مَآ أَفَضْتُمْ فِيهِ عَذَابٌ عَظِيمٌ ﴿١٤﴾

14. మరియు ఒకవేళ మీపై అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణ, ఇహ లోకంలో మరియు పరలోకంలో లేకుంటే - మీరు ఏ విషయాలలో పడిపోయారో, వాటి పర్యవసానంగా - మీపై ఘోరమైన శిక్ష పడిఉండేది.

إِذْ تَلَقَّوْنَهُۥ بِأَلْسِنَتِكُمْ وَتَقُولُونَ بِأَفْوَاهِكُم مَّا لَيْسَ لَكُم بِهِۦ عِلْمٌ وَتَحْسَبُونَهُۥ هَيِّنًا وَهُوَ عِندَ ٱللَّهِ عَظِيمٌ ﴿١٥﴾

15. అప్పుడు మీరు దానిని (ఆ అపనిందను) మీ నాలుకలతో వ్యాపింపజేస్తూ పోయారు మరియు మీకు తెలియని దానిని మీ నోళ్ళతో పలుకసాగారు మరియు మీరు దానిని చిన్న విషయంగా భావించారు, కాని అల్లాహ్ దగ్గర (దృష్టిలో) అది ఎంతో గొప్ప విషయం (అపరాధం).

وَلَوْلَآ إِذْ سَمِعْتُمُوهُ قُلْتُم مَّا يَكُونُ لَنَآ أَن نَّتَكَلَّمَ بِهَـٰذَا سُبْحَـٰنَكَ هَـٰذَا بُهْتَـٰنٌ عَظِيمٌ ﴿١٦﴾

16. మరియు మీరు దానిని విన్నప్పుడు: "ఇలాంటి మాట పలకడం మాకు తగదు, (ఓ మా ప్రభూ!) నీవు సర్వలోపాలకు అతీతుడవు, ఇది గొప్ప నిందారోపణ!" అని ఎందుకు అనలేదు.[1]

يَعِظُكُمُ ٱللَّهُ أَن تَعُودُوا۟ لِمِثْلِهِۦٓ أَبَدًا إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿١٧﴾

17. మీరు విశ్వాసులే అయితే, ఇక మీదట ఎన్నటికీ ఇటువంటి చేష్టలు మరల చేయకూడదని అల్లాహ్ మిమ్మల్ని ఉపదేశిస్తున్నాడు.

పుస్తకం-6 'హదీస్' నం. 274.

1. ఈ మాటలు వ్యాపింపజేసిన వారితో: 'మీరు నలుగురు సాక్షులను ఎందుకు తేలేదు.' అని విశ్వాసులు ఎందుకు ప్రశ్నించలేదు. వారు నలుగురు సాక్షులను తేకుంటే మీరు వారిని అసత్యవాదులని ఎందుకు అనలేదు? ఈ ఆయత్ అవతరింపజేయబడిన తరువాత 'హస్సాన్, మి'స్'తహ్ బిన్-అసా'స'హ్ మరియు 'హమ్నా బిన్త్-జ'హష్ (ర'ది.'అన్హుమ్)లు అపనింద మోపినందుకు శిక్షింపబడ్డారు, (అ'హ్మద్, తిర్మిజీ', అబూ-దావూద్, ఇబ్నె-మాజా).

www.Quranpdf.blogspot.in

وَيُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ⑱

18. మరియు అల్లాహ్ మీకు స్పష్టమైన ఆయత్‌లను చూపుతున్నాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహావివేకవంతుడు.

اِنَّ الَّذِيْنَ يُحِبُّوْنَ اَنْ تَشِيْعَ الْفَاحِشَةُ فِى الَّذِيْنَ اٰمَنُوْا لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۙ فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَاللّٰهُ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ⑲

19. నిశ్చయంగా, ఎవరైతే, విశ్వాసవర్గంలో అశ్లీలత [1] వ్యాపించాలని కోరుతారో, అలాంటివారికి ఇహలోకంలో మరియు పరలోకంలో కూడా కఠినశిక్ష పడుతుంది.[2] మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కాని మీకు తెలియదు.

وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ وَاَنَّ اللّٰهَ رَءُوْفٌ رَّحِيْمٌ ⑳

20. మరియు మీ యెడల అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణయే లేకుంటే (మీరు నాశనమైపోయే వారు); మరియు నిశ్చయంగా, అల్లాహ్ మహా కనికరుడు, అపార కరుణాప్రదాత. (1/2)

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ؕ وَمَنْ يَّتَّبِعْ خُطُوٰتِ الشَّيْطٰنِ فَاِنَّهٗ يَاْمُرُ بِالْفَحْشَآءِ وَالْمُنْكَرِ ؕ وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ مَا زَكٰى مِنْكُمْ مِّنْ اَحَدٍ اَبَدًا ۙ وَّلٰكِنَّ اللّٰهَ يُزَكِّىْ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ㉑

21. * ఓ విశ్వాసులారా! షై'తాన్ అడుగు జాడలలో నడవకండి. మరియు ఎవడు షై'తాన్ అడుగుజాడలలో నడుస్తాడో! నిశ్చయంగా, షై'తాన్ అతనిని అశ్లీలమైన మరియు అసభ్యకరమైన పనులు చేయటానికి ప్రోత్సహిస్తాడు. మరియు మీ యెడల అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణయే లేకుంటే, మీలో ఒక్కడుకూడా నీతిమంతునిగా ఉండలేడు. కాని అల్లాహ్ తాను కోరిన వానిని నీతిమంతునిగా చేస్తాడు. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు సర్వజ్ఞుడు.

وَلَا يَاْتَلِ اُولُوا الْفَضْلِ مِنْكُمْ وَالسَّعَةِ اَنْ يُّؤْتُوْۤا اُولِى الْقُرْبٰى وَالْمَسٰكِيْنَ وَالْمُهٰجِرِيْنَ فِىْ سَبِيْلِ

22. మరియు మీలో (అల్లాహ్) అను గ్రహం మరియు సమృద్ధిగా (సంపదలు) గలవారు, తమ బంధువులకు, పేదలకు,[3] అల్లాహ్ మార్గంలో

---

1. అల్-ఫా'హిషహ్: దుర్నీతి, అశ్లీలత, చెడ్డనడత, నీచకార్యము, అపనింద మొదలైనవి.
2. అంటే 80 కొరడా దెబ్బలు చూడండి, ఆయత్ 24:4.
3. మిస్కీనున్: తన ఆదాయం నిత్యావసరాలకు సరిపోకున్నా ఇతరులను యాచించనివాడు.

www.Quranpdf.blogspot.in

اللهِ ۖ وَلْيَعْفُوا وَلْيَصْفَحُوا ۗ أَلَا تُحِبُّونَ أَن يَغْفِرَ اللَّهُ لَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢٢﴾

వలస (హి'జ్రత్) పోయేవారికి, సహాయం చేయమని ప్రతిజ్ఞచేయరాదు.[1] వారిని మన్నించాలి, (వారితప్పులను) ఉపేక్షించాలి. ఏమీ? అల్లాహ్ మీ తప్పులను క్షమించాలని మీరు కోరరా? వాస్తవానికి అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

إِنَّ الَّذِينَ يَرْمُونَ الْمُحْصَنَاتِ الْغَافِلَاتِ الْمُؤْمِنَاتِ لُعِنُوا فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿٢٣﴾

23. నిశ్చయంగా, ఎవరైతే శీలవతులు, అమాయకులు అయిన విశ్వాస స్త్రీలపై అపనిందలు మోపుతారో, వారు ఈ లోకంలోనూ మరియు పరలోకంలోనూ శపించ (బహిష్కరింప)బడతారు మరియు వారికి ఘోర శిక్ష ఉంటుంది.

يَوْمَ تَشْهَدُ عَلَيْهِمْ أَلْسِنَتُهُمْ وَأَيْدِيهِمْ وَأَرْجُلُهُم بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٢٤﴾

24. వారి నాలుకలు, వారి చేతులు మరియు వారి కాళ్ళు - వారు చేస్తూ ఉండిన కర్మలను గురించి - వారికి విరుద్ధంగా సాక్ష్యమిచ్చేరోజు!

يَوْمَئِذٍ يُوَفِّيهِمُ اللَّهُ دِينَهُمُ الْحَقَّ وَيَعْلَمُونَ أَنَّ اللَّهَ هُوَ الْحَقُّ الْمُبِينُ ﴿٢٥﴾

25. ఆ రోజు! అల్లాహ్ వారికి, (వారి కర్మలకు) పూర్తి ప్రతిఫలం ఇస్తాడు. మరియు నిశ్చయంగా, అల్లాహ్! ఆయనే పరమ సత్యమని వారు తెలుసుకుంటారు.

الْخَبِيثَاتُ لِلْخَبِيثِينَ وَالْخَبِيثُونَ لِلْخَبِيثَاتِ ۖ وَالطَّيِّبَاتُ لِلطَّيِّبِينَ وَالطَّيِّبُونَ لِلطَّيِّبَاتِ ۚ أُولَٰئِكَ مُبَرَّءُونَ مِمَّا يَقُولُونَ ۖ لَهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٢٦﴾

26. నికృష్టులైన స్త్రీలు నికృష్టులైన పురుషులకు మరియు నికృష్టులైన పురుషులు నికృష్టులైన స్త్రీలకు తగినవారు. మరియు నిర్మల స్త్రీలు నిర్మల పురుషులకు మరియు

---

1. 'ఆయి'షహ్ (ర.'అన్హా) పై అపనింద మోపిన విశ్వాసులలో ఒకడు మి'స్'తహ్ (ర'ది.'అ.), అబూబక్ర్ (ర'ది.'అ.) యొక్క దగ్గరి బంధువు. అబూబక్ర్ (ర'ది.'అ.) అతనికి సహాయం చేసేవారు. 'ఆయి'షహ్ (ర.'అన్హా)ను అపనింద నుండి విముక్తి కలిగించే ఆయతులు అవతరింపజేయబడిన తరువాత అబూబక్ర్ (ర'ది.'అ.) మి'స్'తహ్ (ర'ది.'అ.)కు ఇక ఎలాంటి సహాయం చేయనని ప్రతిజ్ఞచేస్తారు. అది అల్లాహ్ (సు.తా.)కు నచ్చక ఈ ఆయత్ అవతరింపజేశాడు. అప్పుడు అబూబక్ర్ (ర'ది.'అ.) తన ప్రతిజ్ఞకు పరిహారం (కప్ఫారహ్) చెల్లించి మి'స్'తహ్ (ర'ది.'అ.)కు మరల ఆర్థిక సహాయం చేయసాగారు. (ఇబ్నె-కసీ'ర్, ఫత్'హ్ అల్-ఖదీర్), చూడండి, 13:22.

www.Quranpdf.blogspot.in

నిర్మల పురుషులు నిర్మల స్త్రీలకు తగినవారు. వారు (కపటవిశ్వాసులు) మోపే అపనిందలకు వీరు నిర్దోషులు. వీరికి క్షమాపణ మరియు గౌరవప్రదమైన జీవనోపాధి ఉంటాయి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَدْخُلُوا بُيُوتًا غَيْرَ بُيُوتِكُمْ
حَتَّىٰ تَسْتَأْنِسُوا وَتُسَلِّمُوا عَلَىٰ أَهْلِهَا ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ
لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿٢٧﴾

27. ఓ విశ్వాసులారా! మీ ఇండ్లు తప్ప, ఇతరుల ఇండ్లలోనికి వారి అనుమతిలేకుండా మరియు ఆ ఇంటి వారికి సలామ్ చేయకుండా ప్రవేశించకండి.[1] ఈ పద్ధతే మీకు అతి ఉత్తమమైనది. మీరు ఈ హితోపదేశం జ్ఞాపకం ఉంచుకుంటారని ఆశింపబడుతోంది!

فَإِن لَّمْ تَجِدُوا فِيهَا أَحَدًا فَلَا تَدْخُلُوهَا حَتَّىٰ يُؤْذَنَ
لَكُمْ ۖ وَإِن قِيلَ لَكُمُ ارْجِعُوا فَارْجِعُوا ۖ هُوَ أَزْكَىٰ لَكُمْ ۚ
وَاللَّهُ بِمَا تَعْمَلُونَ عَلِيمٌ ﴿٢٨﴾

28. మరియు ఒకవేళ మీకు దానిలో (ఆ ఇంటిలో) ఎవ్వరూ కనబడకపోయినా, మీకు అనుమతి ఇవ్వబడనంతవరకు అందులోకి ప్రవేశించకండి. మరియు (అనుమతి ఇవ్వక), మీతో తిరిగిపొమ్మని (ఆ ఇంటి వారు) అంటే! తిరిగి వెళ్ళిపోండి. ఇదే మీకొరకు శ్రేష్ఠమైన పద్ధతి. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

لَّيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَدْخُلُوا بُيُوتًا غَيْرَ مَسْكُونَةٍ
فِيهَا مَتَاعٌ لَّكُمْ ۚ وَاللَّهُ يَعْلَمُ مَا تُبْدُونَ وَمَا تَكْتُمُونَ ﴿٢٩﴾

29. ఎవ్వరికీ నివాసస్థలం కాకుండా మీకు ప్రయోజనకరమైన వస్తువులున్న ఇండ్లలో ప్రవేశిస్తే, మీపై ఎట్టి దోషంలేదు. మరియు మీరు వ్యక్తపరిచేది మరియు మీరు దాచేది అంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

قُل لِّلْمُؤْمِنِينَ يَغُضُّوا مِنْ أَبْصَارِهِمْ وَيَحْفَظُوا
فُرُوجَهُمْ ۚ ذَٰلِكَ أَزْكَىٰ لَهُمْ ۗ إِنَّ اللَّهَ خَبِيرٌ بِمَا

30. విశ్వసించిన పురుషులతో, వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు.[2]

---

1. దైవప్రవక్త ('స'అస) ఏ ఇంటికి వెళ్ళినా మొదట సలాం చేసేవారు. తరువాత ప్రవేశించటానికి, ద్వారపు ఒకప్రక్కకు నిలబడి అనుమతి అడిగేవారు. మూడుసార్లు అనుమతి అడిగిన తరువాత కూడా జవాబు రాకుంటే మరలిపోయే వారు. ('స.బుఖా'రీ). 'ఎవరు?' అని లోపల ఉన్నవారు ప్రశ్నిస్తే బయట ఉన్నవారు తమపేరు తెలపాలి. ('స. బుఖా'రీ).

2. చూడండి, 23:5-6, అంటే పురుషులు తమ చూపులను అదుపులో ఉంచుకోవాలి. చూడదగని

www.Quranpdf.blogspot.in

يَصْنَعُونَ ﴿٣٠﴾

ఇది వారికి ఎంతో శ్రేష్ఠమైనది. నిశ్చయంగా అల్లాహ్, వారి చేష్టలను బాగా ఎరుగును.

وَقُل لِّلْمُؤْمِنَٰتِ يَغْضُضْنَ مِنْ أَبْصَٰرِهِنَّ وَيَحْفَظْنَ
فُرُوجَهُنَّ وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا مَا ظَهَرَ مِنْهَا
وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلَىٰ جُيُوبِهِنَّ وَلَا يُبْدِينَ
زِينَتَهُنَّ إِلَّا لِبُعُولَتِهِنَّ أَوْ ءَابَآئِهِنَّ أَوْ ءَابَآءِ بُعُولَتِهِنَّ أَوْ
أَبْنَآئِهِنَّ أَوْ أَبْنَآءِ بُعُولَتِهِنَّ أَوْ إِخْوَٰنِهِنَّ أَوْ بَنِىٓ
إِخْوَٰنِهِنَّ أَوْ بَنِىٓ أَخَوَٰتِهِنَّ أَوْ نِسَآئِهِنَّ أَوْ مَا مَلَكَتْ
أَيْمَٰنُهُنَّ أَوِ ٱلتَّٰبِعِينَ غَيْرِ أُو۟لِى ٱلْإِرْبَةِ مِنَ ٱلرِّجَالِ
أَوِ ٱلطِّفْلِ ٱلَّذِينَ لَمْ يَظْهَرُوا۟ عَلَىٰ عَوْرَٰتِ ٱلنِّسَآءِ
وَلَا يَضْرِبْنَ بِأَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِينَ مِن
زِينَتِهِنَّ وَتُوبُوٓا۟ إِلَى ٱللَّهِ جَمِيعًا أَيُّهَ ٱلْمُؤْمِنُونَ لَعَلَّكُمْ
تُفْلِحُونَ ﴿٣١﴾

31. మరియు విశ్వసించిన స్త్రీలతో కూడా వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు. మరియు వారి అలంకరణను ప్రదర్శించవద్దని చెప్పు - (దానంతట అదే) ప్రదర్శనమయ్యేది తప్ప. వారిని, తమ తలమీది దుప్పటిని రొమ్ముల వరకు కప్పుకోమని చెప్పు. వారు తమ అలంకారాన్ని తమ భర్తలకు, తమ తండ్రులకు, తమ భర్తల తండ్రులకు, తమ కుమారులకు, తమ భర్తల కుమారులకు, తమ సోదరులకు, తమ సోదరుల కుమారులకు, తమ సోదరీమణుల కుమారులకు, తమ (తోటి) స్త్రీలకు, తమ బానిస స్త్రీలకు, లేక కామ ఇచ్ఛలేని మగ సేవకులకు, లేక స్త్రీల గుప్తఅంగాలను గురించి తెలియని బాలురకు తప్ప, ఇతరుల ముందు ప్రదర్శించకూడదని మరియు కనబడకుండా ఉన్న తమ అలంకారం తెలియబడేటట్లుగా, వారు తమ పాదాలను నేలపైకొడుతూ నడవకూడదని చెప్పు. మరియు ఓ విశ్వాసులారా! మీరందరూ కలసి అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటే, బహుశా మీరు సాఫల్యం పొందవచ్చు!

وَأَنكِحُوا۟ ٱلْأَيَٰمَىٰ مِنكُمْ وَٱلصَّٰلِحِينَ مِنْ عِبَادِكُمْ
وَإِمَآئِكُمْ إِن يَكُونُوا۟ فُقَرَآءَ يُغْنِهِمُ ٱللَّهُ مِن فَضْلِهِۦ

32. మీలోని పెండ్లికాని వారికి మరియు శీలవతులైన మీ బానిస పురుషులు మరియు బానిస స్త్రీలకు వివాహాలు చేయించండి.[1]

విషయాల నుండి చూపులను మరల్చుకోవాలి. అంటే పురుషులు అన్య స్త్రీలను చూడటం, ఇతరుల ఆచ్ఛాదనీయ అవయవాలను చూడటం, అసభ్య దృశ్యాలపై చూపును నిలపటం తగదు, అని అర్థం. ఇంకా చూడండి, మత్తయి-(Mathew), 5:27-29.

1. అ'యామా, అయ్యిమున్ (ఏ.వ.): అంటే, కన్య, విధవ, విడాకులురాలు - మూడు రకాల స్త్రీలు మరియు భార్యలేని పురుషుడు కూడా, దైవప్రవక్త('స'అస) ప్రవచనం: "ఎవడైతే నా సున్నత్‌ను

www.Quranpdf.blogspot.in

وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿٣٢﴾

ఒకవేళ వారు పేదవారయితే, అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని సంపన్నులుగా చేయవచ్చు! మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.

وَلْيَسْتَعْفِفِ الَّذِيْنَ لَا يَجِدُوْنَ نِكَاحًا حَتّٰى
يُغْنِيَهُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ ۗ وَالَّذِيْنَ يَبْتَغُوْنَ الْكِتٰبَ
مِمَّا مَلَكَتْ اَيْمَانُكُمْ فَكَاتِبُوْهُمْ اِنْ عَلِمْتُمْ فِيْهِمْ
خَيْرًا ۖ وَّاٰتُوْهُمْ مِّنْ مَّالِ اللّٰهِ الَّذِيْٓ اٰتٰىكُمْ ۗ وَلَا
تُكْرِهُوْا فَتَيٰتِكُمْ عَلَى الْبِغَاۗءِ اِنْ اَرَدْنَ تَحَصُّنًا لِّتَبْتَغُوْا
عَرَضَ الْحَيٰوةِ الدُّنْيَا ۗ وَمَنْ يُّكْرِهْهُّنَّ فَاِنَّ اللّٰهَ
مِنْۢ بَعْدِ اِكْرَاهِهِنَّ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٣٣﴾

33. ఎవరికైతే, పెండ్లి చేసుకొనే శక్తిలేదో వారు, అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని ధనవంతులుగా చేసేవరకు శీలశుద్ధతను పాటించాలి.[1] మరియు మీ బానిసలలో ఎవరైనా స్వేచ్ఛాపత్రం వ్రాయించుకోగోరితే వారియందు మీకు మంచితనం కనబడితే, వారికి స్వేచ్ఛాపత్రం వ్రాసిఇవ్వండి.[2] అల్లాహ్ మీకు ఇచ్చిన ధనంనుండి వారికి గూడా కొంత ఇవ్వండి. మీరు ఇహలోక ప్రయోజనాల నిమిత్తం, మీ బానిస స్త్రీలు శీలవంతులుగా ఉండగోరితే, వారిని వ్యభిచారానికి బలవంతపెట్టకండి.[3] ఎవరైనా వారిని బలవంతపెడితే! నిశ్చయంగా అల్లాహ్ వారిని (ఆ బానిస స్త్రీలను) బలాత్కారం తరువాత క్షమించేవాడు, అపార కరుణాప్రదాత.

وَلَقَدْ اَنْزَلْنَآ اِلَيْكُمْ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ وَّمَثَلًا مِّنَ
الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلِكُمْ وَمَوْعِظَةً لِّلْمُتَّقِيْنَ ﴿٣٤﴾

34. మరియు వాస్తవానికి, మేము మీ వద్దకు స్పష్టమైన సూచనలను, మీకు పూర్వం గతించిన వారి ఉదాహరణలను మరియు దైవభీతి గలవారికి బోధనలను (ఉపదేశాలను) అవతరింపజేశాము. (5/8)

తిరస్కరిస్తాడో వాడు నావాడు కాడు!" ('స'హీ'హ్ బు'ఖారీ-5063, ముస్లిం-1023).

1. ఇలాంటి వారు నఫిల్ ఉపవాసాలు ఉండాలి. దానివల్ల వారు తమ మనస్సులను అదుపులో ఉంచుకోగలరు, ('స'హీ'హ్ బు'ఖారీ).

2. మీ బానిసలు స్వేచ్ఛగోరి - మీరు వారితో వారి స్వేచ్ఛకొరకు కుదుర్చుకున్న - మీ సొమ్మును కొంతకాలంలో ఇవ్వటానికి ఒప్పుకుంటే! దానిని ఒక పత్రం మీద వ్రాయించుకొని వారికి స్వేచ్ఛనివ్వండి. అంటే ఇస్లాం బానిసత్వాన్ని నిర్మూలించటానికి మొదట నుండియే పాటుపడుతున్నది. చూడండి, 9:60. 'జకాత్ డబ్బును, బానిసల స్వేచ్ఛకొరకు ఉపయోగించండని ఆజ్ఞ ఉంది.

3. ఇస్లాంకు పూర్వం, ప్రజలు తమ బానిస స్త్రీలతో వ్యభిచారం చేయించి ఆ సొమ్ము తినేవారు. ఇది ఇస్లాంలో నిషేధించబడింది.

www.Quranpdf.blogspot.in

اللّٰهُ نُورُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ مَثَلُ نُورِهٖ كَمِشْكٰوةٍ
فِيْهَا مِصْبَاحٌ ۚ اَلْمِصْبَاحُ فِىْ زُجَاجَةٍ ۚ اَلزُّجَاجَةُ
كَاَنَّهَا كَوْكَبٌ دُرِّىٌّ يُّوْقَدُ مِنْ شَجَرَةٍ مُّبٰرَكَةٍ
زَيْتُوْنَةٍ لَّا شَرْقِيَّةٍ وَّلَا غَرْبِيَّةٍ ۙ يَّكَادُ زَيْتُهَا يُضِىْٓءُ
وَلَوْ لَمْ تَمْسَسْهُ نَارٌ ۚ نُوْرٌ عَلٰى نُوْرٍ ۚ يَهْدِى اللّٰهُ لِنُوْرِهٖ
مَنْ يَّشَآءُ ۚ وَيَضْرِبُ اللّٰهُ الْاَمْثَالَ لِلنَّاسِ ۚ
وَاللّٰهُ بِكُلِّ شَىْءٍ عَلِيْمٌ ۙ ﴿٣٥﴾

35. * అల్లాహ్ ఆకాశాలకూ మరియు భూమికీ జ్యోతి![1] ఆయన జ్యోతిని, గూటిలోని దీపంతో పోల్చవచ్చు! ఆ దీపం చుట్టూ గాజు ఉంది. ఆ గాజు ఒక నక్షత్రంవలే ప్రకాశిస్తున్నది. అదొక పావనమైన 'జైతూన్ వృక్షంతో (నూనెతో) వెలిగించబడుతున్నది, అది (ఆ వృక్షం) తూర్పుకు గానీ, పడమరకు గానీ చెందినది కాదు. దానినూనె అగ్ని అంటకున్నా మండుతూనే ఉంటుంది.వెలుగు మీద వెలుగు! అల్లాహ్ తన వెలుగు వైపునకు తనకు ఇష్టమైన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు. అల్లాహ్ ఉదాహరణలద్వారా ప్రజలకు బోధిస్తాడు. మరియు అల్లాహ్‌కు ప్రతివిషయం గురించి బాగా తెలుసు.

فِىْ بُيُوْتٍ اَذِنَ اللّٰهُ اَنْ تُرْفَعَ وَيُذْكَرَ فِيْهَا اسْمُهٗ ۙ
يُسَبِّحُ لَهٗ فِيْهَا بِالْغُدُوِّ وَالْاٰصَالِ ۙ ﴿٣٦﴾

36. అల్లాహ్ ఏ ఇండ్లను (మస్జిద్‌లను) లేపి, వాటిలో ఆయన నామాన్ని స్మరించమని సెలవిచ్చాడో, అందులో వారు, ఆయన పవిత్రతను ఉదయం మరియు సాయంత్రం స్తుతిస్తూ ఉంటారు.[2]

رِجَالٌ ۙ لَّا تُلْهِيْهِمْ تِجَارَةٌ وَّلَا بَيْعٌ عَنْ ذِكْرِ اللّٰهِ وَاِقَامِ
الصَّلٰوةِ وَاِيْتَآءِ الزَّكٰوةِ ۙ يَخَافُوْنَ يَوْمًا تَتَقَلَّبُ فِيْهِ
الْقُلُوْبُ وَالْاَبْصَارُ ۙ ﴿٣٧﴾

37. ప్రజలలో కొందరిని - వారి వ్యాపారం గానీ మరియు క్రయ విక్రయాలు గానీ - అల్లాహ్ స్మరణనుండీ, నమా'జ్ స్థాపించడం నుండీ మరియు విధిదానం ('జకాత్) ఇవ్వడం నుండీ తప్పించలేవు. హృదయాలు మరియు కనుగ్రుడ్లు గిరగిర తిరిగిపోయే, ఆ దినమును గురించి, వారు

1. అన్-నూరు: He, by whose light the obscure in perception sees, and by whose guidance the erring is directed aright. Or the Manifest by whom is every manifestation. the Light, జ్యోతి, కాంతికి నిలయమైనవాడు. ఆకాశాలలో మరియు భూమిలో నున్న వారికి మార్గదర్శకత్వం చేయగలవాడు, వెలుగు చూపగలవాడు కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే!

2. చూడండి, 72:18.

www.Quranpdf.blogspot.in

భయపడుతూ ఉంటారు.[1]

38. వారు ఇలా చేయటం, అల్లాహ్ వారికి వారి మంచిపనుల కొరకు ప్రతిఫలమివ్వటానికి; మరియు తన అనుగ్రహాలను వారిపై అధికం చేయటానికి. మరియు అల్లాహ్ తాను కోరినవారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తాడు.

لِيَجْزِيَهُمُ اللَّهُ أَحْسَنَ مَا عَمِلُوا وَيَزِيدَهُم مِّن فَضْلِهِ ۗ وَاللَّهُ يَرْزُقُ مَن يَشَاءُ بِغَيْرِ حِسَابٍ ﴿٣٨﴾

39. ఇక సత్యాన్ని తిరస్కరించిన వారి కర్మలను ఎడారిలోని ఎండమావితో పోల్చవచ్చు. దప్పికగొన్న వాడు - దానిని నీరుగా భావించి దాని వద్దకు చేరి, చివరికి ఏమీ పొందలేక - అక్కడ అల్లాహ్‌ను పొందుతాడు. ఆయన అతని లెక్కను పూర్తిగా తీర్చుతాడు. మరియు అల్లాహ్ లెక్క తీర్చటంలో అతి శీఘ్రుడు.[2]

وَالَّذِينَ كَفَرُوا أَعْمَالُهُمْ كَسَرَابٍ بِقِيعَةٍ يَحْسَبُهُ الظَّمْآنُ مَاءً حَتَّىٰ إِذَا جَاءَهُ لَمْ يَجِدْهُ شَيْئًا وَوَجَدَ اللَّهَ عِندَهُ فَوَفَّاهُ حِسَابَهُ ۗ وَاللَّهُ سَرِيعُ الْحِسَابِ ﴿٣٩﴾

40. లేక (సత్యతిరస్కారుల పరిస్థితి) చాల లోతుగల సముద్రంలోని చీకట్లవలె ఉంటుంది. దానిపై ఒక గొప్పఅల క్రమ్ముకొని ఉంటుంది. దానిపై మరొక గొప్పఅల, దానిపై మేఘాలు. చీకట్లు ఒకదానిపై నొకటి క్రమ్ముకొని ఉంటాయి. అపుడు ఎవడైనా తనచేతిని (చూడాలని) చాచితే, వాడు దానిని చూడలేడు. మరియు ఎవనికైతే అల్లాహ్ వెలుగు నివ్వడో, అతనికి ఏ మాత్రం వెలుగు దొరకదు.[3]

أَوْ كَظُلُمَاتٍ فِي بَحْرٍ لُّجِّيٍّ يَغْشَاهُ مَوْجٌ مِّن فَوْقِهِ مَوْجٌ مِّن فَوْقِهِ سَحَابٌ ۚ ظُلُمَاتٌ بَعْضُهَا فَوْقَ بَعْضٍ إِذَا أَخْرَجَ يَدَهُ لَمْ يَكَدْ يَرَاهَا ۗ وَمَن لَّمْ يَجْعَلِ اللَّهُ لَهُ نُورًا فَمَا لَهُ مِن نُّورٍ ﴿٤٠﴾

---

1. చూడండి, 40:18.
2. అంటే సత్యతిరస్కారుడు ఎన్ని మంచిపనులు, సత్కార్యాలు చేసినా అవి పరలోకంలో ఎండమావులుగా అదృశ్యమైపోతాయి. అంటే అతనికి వాటి నుండి ఎట్టి పుణ్యఫలితం లభించదు. అతడు నరకంలో చేరిపోతాడు.
3. సత్యతిరస్కారులను సముద్రపులోతులో చీకట్లలో ఉన్నవాటితో పోల్చబడింది. అంటే సత్యతిరస్కారుడు అంధకారంలో మునిగి ఉన్నాడు. అవి వానిని విశ్వాసపు వెలుగులోనికి రానివ్వవు. పరలోకంలో కూడా వాడు నరకపు అంధకారంలో ఉంటాడు.
   వెలుగు సముద్రపు లోతులోకి చేరలేదు. ఎందుకంటే వెలుగులో ఇమిడి ఉన్న ఏడు రంగులు ఒకదాని తరువాత ఒకటి, సముద్రపు తలాలలోనికి వెలుగు పోయేటప్పుడు పీల్చుకోబడతాయి. కాబట్టి సముద్రపు లోపటి భాగంలో చీకటి ఉంటుందని సైంటిస్టులు ఇప్పుడిప్పుడే తెలుసుకున్నారు.

www.Quranpdf.blogspot.in

ألَمْ تَرَ أَنَّ اللَّهَ يُسَبِّحُ لَهُ مَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ وَالطَّيْرُ صَافَّاتٍ كُلٌّ قَدْ عَلِمَ صَلَاتَهُ وَتَسْبِيحَهُ وَاللَّهُ عَلِيمٌ بِمَا يَفْعَلُونَ ﴿٤١﴾

41. ఏమీ? నీకు తెలియదా (చూడటం లేదా)? నిశ్చయంగా, భూమ్యాకాశాలలో ఉన్న సర్వమూ మరియు రెక్కలు విప్పి ఎగిరే పక్షులు సైతం అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంటాయని? వాస్తవానికి ప్రతిదానికి తన నమా'జ్ మరియు స్తోత్రం చేసే పద్ధతి తెలుసు.[1] మరియు అవి చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.[2]

وَلِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَإِلَى اللَّهِ الْمَصِيرُ ﴿٤٢﴾

42. మరియు భూమ్యాకాశాల మీద సర్వాధిపత్యం అల్లాహ్‌దే! మరియు అల్లాహ్ వైపునకే (అందరూ) మరలి పోవలసి ఉంది.

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ يُزْجِي سَحَابًا ثُمَّ يُؤَلِّفُ بَيْنَهُ ثُمَّ يَجْعَلُهُ رُكَامًا فَتَرَى الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلَالِهِ وَيُنَزِّلُ مِنَ السَّمَاءِ مِن جِبَالٍ فِيهَا مِن بَرَدٍ فَيُصِيبُ بِهِ مَن يَشَاءُ وَيَصْرِفُهُ عَن مَّن يَشَاءُ يَكَادُ سَنَا بَرْقِهِ يَذْهَبُ بِالْأَبْصَارِ ﴿٤٣﴾

43. ఏమీ? నీకు తెలియదా (చూడటంలేదా)? నిశ్చయంగా అల్లాహ్‌యే మేఘాలను మెల్లమెల్లగా నడుపుతూ, వాటిని ఒక దానితో ఒకటి కలుపుతాడని, ఆ తరువాత వాటిని ప్రోగుచేస్తాడని! ఆ పిదప వాటినుండి వర్షాన్ని కురిపించేది నీవు చూస్తున్నావు కదా! మరియు ఆయనే ఆకాశంలో ఉన్న కొండల వంటి (మేఘాల) నుండి వడగండ్ల చల్లని (వర్షాన్ని) తాను కోరినవారిపై కురిపిస్తాడు. మరియు తానుకోరిన వారిని వాటినుండి తప్పిస్తాడు. వాటి పిడుగు యొక్క మెరుపు కంటి చూపులను దాదాపు హరించేలా ఉంటుంది.

يُقَلِّبُ اللَّهُ اللَّيْلَ وَالنَّهَارَ إِنَّ فِي ذَٰلِكَ لَعِبْرَةً لِّأُولِي الْأَبْصَارِ ﴿٤٤﴾

44. అల్లాహ్‌యే రేయింబవళ్ళను మార్చు తున్నాడు. నిశ్చయంగా, కన్నులు గలవారికి

కాని ఇది దివ్యఖుర్ఆన్‌లో 1400 వందల సంవత్సరాల ముందే వ్రాయబడింది.

1. అంటే ప్రతి దానికి అల్లాహ్ (సు.తా.) యొక్క స్తోత్రం (ప్రార్థన) ఏ విధంగా చేయాలో తెలుసు. భూమ్యాకాశాలలో ఉన్న ప్రతివస్తువు అల్లాహ్ (సు.తా.) స్తోత్రం చేయడమనేది కూడా అల్లాహ్ (సు.తా.) ఘనతలలో ఒకటి. ఏవిధంగానైతే వాటిని సృష్టించడం కూడా కేవలం ఆయన (సు.తా.) ఘనతలలో ఒకటో! చూడండి, 17:44.

2. విచక్షణాశక్తి లేని ప్రతివస్తువు కూడా అల్లాహ్ (సు.తా.) స్తోత్రం చేస్తుంది. అలాంటప్పుడు ఈ విచక్షణాశక్తి గల జిన్నాతులు మరియు మానవులు అల్లాహ్ (సు.తా.) స్తోత్రం చేయకుంటే వారు ఆయన శిక్షకు అర్హులు కాగూడదా?

www.Quranpdf.blogspot.in

ఇందులో గుణపాఠం ఉంది.

45. మరియు అల్లాహ్ ప్రతి ప్రాణిని నీటి నుండి సృష్టించాడు.[1] వాటిలో కొన్ని తమ కడుపుమీద ప్రాకేవి ఉన్నాయి మరియు వాటిలో కొన్ని రెండు కాళ్ళమీద నడిచేవి ఉన్నాయి మరియు వాటిలో మరికొన్ని నాలుగు (కాళ్ళ) మీద నడిచేవి ఉన్నాయి. అల్లాహ్ తానుకోరిన దానిని సృష్టిస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَاللّٰهُ خَلَقَ كُلَّ دَآبَّةٍ مِّنْ مَّآءٍ ۚ فَمِنْهُمْ مَّنْ يَّمْشِىْ عَلٰى
بَطْنِهٖ ۚ وَمِنْهُمْ مَّنْ يَّمْشِىْ عَلٰى رِجْلَيْنِ ۚ وَمِنْهُمْ مَّنْ يَّمْشِىْ
عَلٰٓى اَرْبَعٍ ؕ يَخْلُقُ اللّٰهُ مَا يَشَآءُ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىْءٍ
قَدِيْرٌ ﴿٤٥﴾

46. వాస్తవంగా! మేము సుస్పష్టమైన సూచన(ఆయాత్)లను అవతరింపజేశాము.[2] మరియు అల్లాహ్ తానుకోరిన వానికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

لَقَدْ اَنْزَلْنَآ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ ؕ وَاللّٰهُ يَهْدِىْ مَنْ يَّشَآءُ
اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿٤٦﴾

47. వారు (కపటవిశ్వాసులు) అంటారు: ''మేము అల్లాహ్‌ను మరియు సందేశహరుణ్ణి విశ్వసించాము మరియు విధేయుల మయ్యాము.'' కాని దాని తరువాత వారిలో ఒక వర్గం వారు వెనుదిరిగిపోతారు. మరియు అలాంటి వారు విశ్వసించినవారు కారు.

وَيَقُوْلُوْنَ اٰمَنَّا بِاللّٰهِ وَبِالرَّسُوْلِ وَاَطَعْنَا ثُمَّ
يَتَوَلّٰى فَرِيْقٌ مِّنْهُمْ مِّنْۢ بَعْدِ ذٰلِكَ ؕ وَمَآ اُولٰٓئِكَ
بِالْمُؤْمِنِيْنَ ﴿٤٧﴾

48. మరియు వారి మధ్య తీర్పుచేయటానికి, వారిని అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని వద్దకు పిలిచినప్పుడు, వారిలోని ఒక వర్గం వారు ముఖం త్రిప్పుకుంటారు.

وَاِذَا دُعُوْٓا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ لِيَحْكُمَ بَيْنَهُمْ اِذَا
فَرِيْقٌ مِّنْهُمْ مُّعْرِضُوْنَ ﴿٤٨﴾

49. మరియు ఒకవేళ తీర్పు (సత్యం), వారికి అనుకూలమైనదిగా ఉంటే, వారు వినమ్రతతో దానిని స్వీకరిస్తారు.[3]

وَاِنْ يَّكُنْ لَّهُمُ الْحَقُّ يَاْتُوْٓا اِلَيْهِ مُذْعِنِيْنَ ﴿٤٩﴾

---

1. అంటే సర్వజీవరాసి, అంటే జీవం ఉండి చలించేది. చూడండి, 21:30.

2. అంటే ఖుర్ఆన్ చూడండి, 6:38.

3. చూడండి, 4:60-61.

www.Quranpdf.blogspot.in

50. ఏమీ? వారి హృదయాలలో రోగముందా? లేక వారు సందేహంలో పడిపోయారా? లేక అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు తమకు న్యాయంచేయరని వారికి భయమా? అలాకాదు! అసలు వారే అన్యాయపరులు.

أَفِي قُلُوبِهِم مَّرَضٌ أَمِ ارْتَابُوا أَمْ يَخَافُونَ أَن يَحِيفَ اللَّهُ عَلَيْهِمْ وَرَسُولُهُ ۚ بَلْ أُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ﴿٥٠﴾

51. కాని వాస్తవానికి ఒకవేళ విశ్వాసులను, వారిమధ్య తీర్పుచేయటానికి అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని వద్దకు పిలిచినప్పుడు, వారి పలుకులు కేవలం ఇలాగే ఉంటాయి: ''మేము విన్నాము మరియు విధేయతచూపాము.'' మరియు ఇలాంటి వారే సాఫల్యం పొందేవారు.

إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا ۚ وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿٥١﴾

52. మరియు అల్లాహ్‌కు మరియు ఆయన సందేశహరునికి విధేయత చూపేవారు మరియు అల్లాహ్‌కు భయపడి, ఆయన యందు భయభక్తులు కలిగి ఉండే వారు, ఇలాంటి వారే సాఫల్యం (విజయం) పొందేవారు. (3/4)

وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ وَيَخْشَ اللَّهَ وَيَتَّقْهِ فَأُولَٰئِكَ هُمُ الْفَائِزُونَ ﴿٥٢﴾

53. * మరియు నీవు ఒకవేళ ఆజ్ఞాపిస్తే, అంతా వదలి తప్పక బయలుదేరగలమని వారు (ఆ కపటవిశ్వాసులు) అల్లాహ్ పేరుతో గట్టి ప్రమాణాలుచేస్తారు. వారితో అను: ''ప్రమాణాలు చేయకండి; మీ విధేయత తెలిసిందే. నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు!''

وَأَقْسَمُوا بِاللَّهِ جَهْدَ أَيْمَانِهِمْ لَئِنْ أَمَرْتَهُمْ لَيَخْرُجُنَّ ۖ قُل لَّا تُقْسِمُوا ۖ طَاعَةٌ مَّعْرُوفَةٌ ۚ إِنَّ اللَّهَ خَبِيرٌ بِمَا تَعْمَلُونَ ﴿٥٣﴾

54. వారితో అను: ''అల్లాహ్‌కు విధేయులై ఉండండి మరియు సందేశహరుణ్ణి అనుసరించండి. కాని ఒకవేళ మీరు మరలిపోతే, అతని (ప్రవక్త)పై విధించబడిన దాని బాధ్యత అతనిది;[1] మరియు మీపై విధించబడినదాని

قُلْ أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ ۖ فَإِن تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُم مَّا حُمِّلْتُمْ ۖ وَإِن تُطِيعُوهُ تَهْتَدُوا ۚ وَمَا عَلَى الرَّسُولِ إِلَّا الْبَلَاغُ الْمُبِينُ ﴿٥٤﴾

1. అంటే, ద'అవహ్ (తబ్లీగ్) చేయటం - ఇస్లాం వైపుకు ఆహ్వానించటం.

www.Quranpdf.blogspot.in

బాధ్యత మీది.[1] మీరు అతనిని (ప్రవక్తను) అనుసరిస్తే మార్గదర్శకత్వం పొందుతారు. మరియు సందేశహరుని బాధ్యత కేవలం స్పష్టంగా సందేశాన్ని అందజేయటం మాత్రమే."[2]

وَعَدَ اللَّهُ الَّذِينَ آمَنُوا مِنكُمْ وَعَمِلُوا الصَّالِحَاتِ
لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْأَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِينَ مِن
قَبْلِهِمْ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِينَهُمُ الَّذِي ارْتَضَىٰ لَهُمْ
وَلَيُبَدِّلَنَّهُم مِّن بَعْدِ خَوْفِهِمْ أَمْنًا ۚ يَعْبُدُونَنِي
لَا يُشْرِكُونَ بِي شَيْئًا ۚ وَمَن كَفَرَ بَعْدَ ذَٰلِكَ فَأُولَٰئِكَ
هُمُ الْفَاسِقُونَ ﴿٥٥﴾

55. మరియు మీలో విశ్వసించి సత్కార్యాలు చేసేవారితో: వారికి పూర్వం వారిని భూమికి ఉత్తరాధికారులుగా చేసినట్లు, వారిని కూడా ఉత్తరాధికారులుగా చేస్తానని; మరియు వారికొరకు తాను సమ్మతించిన ధర్మాన్ని (ఇస్లాంను) స్థిరపరుస్తానని; మరియు వారి పూర్వపు భయస్థితిని వారికొరకు శాంతిస్థితిగా మార్చుతానని, అల్లాహ్ వాగ్దానం చేశాడు.[3] (ఇదంతా) వారు నన్నే ఆరాధించాలని మరియు నాకు ఎవరినీ సాటి (భాగస్వాములు)గా కల్పించరాదని. మరియు దీని తరువాత కూడా ఎవరైనా సత్యతిరస్కారానికి పాల్పడితే అలాంటి వారు, వారే అవిధేయులు.

وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَأَطِيعُوا الرَّسُولَ
لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٥٦﴾

56. మరియు మీరు కరుణించబడాలి అంటే నమా'జ్‌ను స్థాపించండి, విధిదానం ('జకాత్) ఇవ్వండి మరియు సందేశహరునికి విధేయులై ఉండండి!

لَا تَحْسَبَنَّ الَّذِينَ كَفَرُوا مُعْجِزِينَ فِي الْأَرْضِ ۚ
وَمَأْوَاهُمُ النَّارُ ۖ وَلَبِئْسَ الْمَصِيرُ ﴿٥٧﴾

57. సత్యతిరస్కారులు భూమిలో తప్పించుకుంటారని భావించవద్దు. వారి నివాసం నరకాగ్నియే! అది ఎంత అధ్వాన్నమైన గమ్యస్థానం.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لِيَسْتَأْذِنكُمُ الَّذِينَ مَلَكَتْ
أَيْمَانُكُمْ وَالَّذِينَ لَمْ يَبْلُغُوا الْحُلُمَ مِنكُمْ ثَلَاثَ

58. ఓ విశ్వాసులారా! మీ బానిసలు మరియు యుక్తవయస్సుకు చేరని మీ పిల్లలు, మూడు సమయాలలో అనుమతి తీసుకొనే మీవద్దకు

---

1. అతని ('స'అస) ఆహ్వానాన్ని అంగీకరించి అల్లాహ్ (సు.తా.) మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించటం మరియు వారికి విధేయులవటం.

2. చూడండి, 13:40.

3. చూడండి, 5:3.

www.Quranpdf.blogspot.in

مَرَّٰتٍ ۚ مِّن قَبْلِ صَلَوٰةِ ٱلْفَجْرِ وَحِينَ تَضَعُونَ
ثِيَابَكُم مِّنَ ٱلظَّهِيرَةِ وَمِنۢ بَعْدِ صَلَوٰةِ ٱلْعِشَآءِ ۚ
ثَلَٰثُ عَوْرَٰتٍ لَّكُمْ ۚ لَيْسَ عَلَيْكُمْ وَلَا عَلَيْهِمْ
جُنَاحٌۢ بَعْدَهُنَّ ۚ طَوَّٰفُونَ عَلَيْكُم بَعْضُكُمْ عَلَىٰ
بَعْضٍ ۚ كَذَٰلِكَ يُبَيِّنُ ٱللَّهُ لَكُمُ ٱلْءَايَٰتِ ۗ وَٱللَّهُ عَلِيمٌ
حَكِيمٌ ﴿٥٨﴾

రావాలి. (అవి) ఉదయపు (ఫ'జ్ర్) నమా'జ్‌కు ముందు, మధ్యాహ్నం ('జుహ్ర్) తరువాత - మీరు మీ వస్త్రాలు విడిచి ఉన్నప్పుడు - మరియు రాత్రి ('ఇషా) నమా'జ్ తరువాత. ఈ మూడు, మీ కొరకు ఏకాంత (పరదా) సమయాలు. వీటి తరువాత వారు మరియు మీరు ఒకరి వద్దకు మరొకరు వచ్చి పోతూవుంటే, వారిపై గానీ, మీపై గానీ ఎలాంటి దోషం లేదు. ఈ విధంగా అల్లాహ్ మీకు తన ఆజ్ఞలను విశదీకరిస్తున్నాడు. అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَإِذَا بَلَغَ ٱلْأَطْفَٰلُ مِنكُمُ ٱلْحُلُمَ
فَلْيَسْتَـْٔذِنُوا۟ كَمَا ٱسْتَـْٔذَنَ ٱلَّذِينَ مِن
قَبْلِهِمْ ۚ كَذَٰلِكَ يُبَيِّنُ ٱللَّهُ لَكُمْ ءَايَٰتِهِۦ ۗ
وَٱللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٥٩﴾

59. మరియు మీ పిల్లలు యుక్త వయస్సుకు చేరుకున్నప్పుడు; వారికంటే పెద్ద (ముందు) వారు అనుమతి తీసుకున్నట్లు వారుకూడా అనుమతి తీసుకోవాలి. ఈ విధంగా అల్లాహ్ మీకు తన ఆజ్ఞలను విశదీకరిస్తున్నాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَٱلْقَوَٰعِدُ مِنَ ٱلنِّسَآءِ ٱلَّٰتِى لَا يَرْجُونَ نِكَاحًا
فَلَيْسَ عَلَيْهِنَّ جُنَاحٌ أَن يَضَعْنَ ثِيَابَهُنَّ
غَيْرَ مُتَبَرِّجَٰتٍۭ بِزِينَةٍ ۖ وَأَن يَسْتَعْفِفْنَ
خَيْرٌ لَّهُنَّ ۗ وَٱللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٦٠﴾

60. మరియు ఋతుస్రావం ఆగిపోయి, వివాహ ఉత్సాహంలేని స్త్రీలు - తమ సౌందర్యం బయటపడకుండా ఉండేటట్లుగా - తమపై వస్త్రాలను తీసివేస్తే, వారిపై దోషంలేదు. కాని వారు అట్లు చేయకుండా ఉండటమే వారికి ఉత్తమమైనది.[1] మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

لَّيْسَ عَلَى ٱلْأَعْمَىٰ حَرَجٌ وَلَا عَلَى ٱلْأَعْرَجِ
حَرَجٌ وَلَا عَلَى ٱلْمَرِيضِ حَرَجٌ وَلَا عَلَىٰٓ
أَنفُسِكُمْ أَن تَأْكُلُوا۟ مِنۢ بُيُوتِكُمْ أَوْ
بُيُوتِ ءَابَآئِكُمْ أَوْ بُيُوتِ أُمَّهَٰتِكُمْ أَوْ بُيُوتِ
إِخْوَٰنِكُمْ أَوْ بُيُوتِ أَخَوَٰتِكُمْ أَوْ بُيُوتِ

61. అంధుని మీద నిందలేదు మరియు కుంటివాని మీద నిందలేదు మరియు రోగిమీద నిందలేదు మరియు మీ మీద కూడా నిందలేదు: ఒకవేళ మీరు మీ ఇండ్లలో లేదా మీ తండ్రి తాతల ఇండ్లలో లేదా మీ తల్లి నాయనమ్మల ఇండ్లలో లేదా మీ సోదరుల ఇండ్లలో లేదా

---

1. చూడండి, 33:59.

www.Quranpdf.blogspot.in

أَعْمَامِكُمْ أَوْ بُيُوتِ عَمَّاتِكُمْ أَوْ بُيُوتِ
أَخْوَالِكُمْ أَوْ بُيُوتِ خَالَاتِكُمْ أَوْ مَا مَلَكْتُم
مَّفَاتِحَهُ أَوْ صَدِيقِكُمْ ۚ لَيْسَ عَلَيْكُمْ
جُنَاحٌ أَن تَأْكُلُوا جَمِيعًا أَوْ أَشْتَاتًا ۚ فَإِذَا
دَخَلْتُم بُيُوتًا فَسَلِّمُوا عَلَىٰ أَنفُسِكُمْ
تَحِيَّةً مِّنْ عِندِ اللَّهِ مُبَارَكَةً طَيِّبَةً ۚ
كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمُ الْآيَاتِ لَعَلَّكُمْ
تَعْقِلُونَ ﴿٦١﴾

మీ సోదరీమణుల ఇండ్లలో లేదా పినతండ్రుల (తండ్రి సోదరుల) ఇండ్లలో లేదా మీ మేనత్తల (తండ్రి సోదరీ మణుల) ఇండ్లలో లేదా మీ మేనమామల (తల్లి సోదరుల) ఇండ్లలో లేదా మీ పిన్నమ్మల (తల్లి సోదరీమణుల) ఇండ్లలో లేదా మీ ఆధీనంలో తాళపు చెవులు ఉన్నవారి ఇండ్లలో లేదా మీ స్నేహితుల ఇండ్లలో తింటే! మీరు అందరితో కలిసి తిన్నా లేదా వేరుగా తిన్నా కూడా మీపై నిందలేదు. అయితే మీరు ఇండ్లలోనికి ప్రవేశించినపుడు, మీరు ఒకరికొకరు సలాం చేసుకోవాలి. ఇది అల్లాహ్ తరఫునుండి నిర్ణయించబడిన దీవన, శుభప్రదమైనది మేలైనది. ఈ విధంగా అల్లాహ్ - మీరు అర్థం చేసుకుంటారని - తన ఆజ్ఞలను మీకు విశదీకరిస్తున్నాడు.

إِنَّمَا الْمُؤْمِنُونَ الَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرَسُولِهِ
وَإِذَا كَانُوا مَعَهُ عَلَىٰ أَمْرٍ جَامِعٍ لَّمْ يَذْهَبُوا
حَتَّىٰ يَسْتَأْذِنُوهُ ۚ إِنَّ الَّذِينَ يَسْتَأْذِنُونَكَ
أُولَٰئِكَ الَّذِينَ يُؤْمِنُونَ بِاللَّهِ وَرَسُولِهِ ۚ فَإِذَا
اسْتَأْذَنُوكَ لِبَعْضِ شَأْنِهِمْ فَأْذَن لِّمَن شِئْتَ
مِنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمُ اللَّهَ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٦٢﴾

62. అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను హృదయపూర్వకంగా విశ్వసించిన వారే నిజమైన విశ్వాసులు మరియు వారు ఏదైనా సామూహిక కార్యం నిమిత్తం అతని (దైవప్రవక్త)తో ఉన్నప్పుడు, అతని అనుమతి లేనిదే వెళ్ళిపోకూడదు. నిశ్చయంగా, ఎవరైతే నీతో (ఓ ము'హమ్మద్)! అనుమతి అడుగుతారో అలాంటివారే వాస్తవంగా! అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను విశ్వసించిన వారు. కనుక వారు తమ ఏ పని కొరకైనా అనుమతిఅడిగితే, వారిలో నీవు కోరిన వారికి అనుమతినివ్వు. మరియు వారిని క్షమించమని అల్లాహ్‌ను ప్రార్థించు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لَّا تَجْعَلُوا دُعَاءَ الرَّسُولِ بَيْنَكُمْ كَدُعَاءِ بَعْضِكُم
بَعْضًا ۚ قَدْ يَعْلَمُ اللَّهُ الَّذِينَ يَتَسَلَّلُونَ مِنكُمْ

63. (ఓ విశ్వాసులారా!) సందేశహరుని పిలుపును మీరు, మీలో ఒకరినొకరు పిలుచుకునే పిలుపుగా భావించకండి. మీలో ఒకరి చాటున

www.Quranpdf.blogspot.in

لِوَاذًا ۚ فَلْيَحْذَرِ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ أَن تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٦٣﴾

ఒకరు దాక్కుంటూ మెల్లగా జారిపోయే వారిని గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు.[1] దైవప్రవక్త ఆజ్ఞను ఉల్లంఘించేవారు, తాము ఏదైనా ఆపదలో చిక్కుకుపోతారేమోననీ లేదా బాధాకరమైన శిక్షకు గురిచేయబడతారేమోనని భయపడాలి.

أَلَا إِنَّ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ قَدْ يَعْلَمُ مَا أَنتُمْ عَلَيْهِ وَيَوْمَ يُرْجَعُونَ إِلَيْهِ فَيُنَبِّئُهُم بِمَا عَمِلُوا ۗ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٦٤﴾

64. వినండి! నిశ్చయంగా, ఆకాశాలలో మరియు భూమిలో నున్న సమస్తమూ అల్లాహ్‌దే! మీ స్థితి ఆయనకు బాగా తెలుసు మరియు అందరూ ఆయన వద్దకు మరలింపబడిన రోజు, వారు చేసివచ్చిన కర్మలన్నీ ఆయన వారికి తెలియజేస్తాడు. మరియు అల్లాహ్‌కు ప్రతిదానిని గురించి బాగా తెలుసు. (7/8)

---

1. మునాఫిఖులు దైవప్రవక్తతో సమాలోచనలు జరిగేటప్పుడు మెల్లగా జారుకునేవారు.

www.Quranpdf.blogspot.in

25. సూరహ్ అల్-ఫుర్ఖాన్

سُوْرَةُ الْفُرْقَانِ

అల్-ఫుర్ఖాన్: గీటురాయి, ప్రమాణం. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది దైవప్రవక్త (ﷺ) ధర్మప్రచారం ఆరంభించిన 5-6 సంవత్సరాల తరువాత మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో 77 ఆయతులు ఉన్నాయి. ప్రతి ప్రవక్త మానవుడే (ఆయత్ 20). అల్-ఫుర్ఖాన్ అంటే సత్యాసత్యాలను వేరుచేసే గీటురాయి లేక ప్రమాణం, అంటే ఈ ఖుర్ఆన్. ఇది సత్యాసత్యాలను, న్యాయ-అన్యాయాలను, ఏక-బహు దైవారాధనలను విశదీకరిస్తుంది.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

تَبٰرَكَ الَّذِيْ نَزَّلَ الْفُرْقَانَ عَلٰى عَبْدِهٖ لِيَكُوْنَ لِلْعٰلَمِيْنَ نَذِيْرَا ۙ ①

1. * సర్వలోకాలకు హెచ్చరిక చేసేదిగా, ఈ గీటురాయిని (ఫుర్ఖాన్‌ను) తన దాసునిపై క్రమక్రమంగా అవతరింపజేసిన ఆయన (అల్లాహ్) ఎంతో శుభదాయకుడు.[1]

الَّذِيْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلَمْ يَتَّخِذْ وَلَدًا وَّلَمْ يَكُنْ لَّهٗ شَرِيْكٌ فِي الْمُلْكِ وَخَلَقَ كُلَّ شَيْءٍ فَقَدَّرَهٗ تَقْدِيْرًا ②

2. భూమ్యాకాశాల విశ్వసామ్రాజ్యాధిపత్యం ఆయనకే చెందుతుంది. ఆయన ఎవ్వరినీ సంతానంగా చేసుకోలేదు.[2] విశ్వసామ్రాజ్యాధిపత్యంలో ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. మరియు ఆయన ప్రతి దానిని సృష్టించి, దానికొక విధిని నిర్ణయించాడు.[3]

وَاتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اٰلِهَةً لَّا يَخْلُقُوْنَ شَيْـًٔا وَّهُمْ

3. అయినా వారు ఆయనకు బదులుగా, ఏమీ సృష్టించలేని మరియు తామే సృష్టింప

---

1. దీనితో తెలిసేదేమిటంటే ఈ ఖుర్ఆన్ - ఏదైతే దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై అవతరింపజేయబడిందో - సర్వలోకాల వారికి, అంటే మానవుల కొరకు మరియు జిన్నాతులకొరకు గూడా మార్గదర్శినిగా అవతరింపజేయబడింది. కావున ము'హమ్మద్ ('స'అస) వారందరికీ సందేశహరుడు. ఆతను వారందరి కొరకు మార్గదర్శకునిగా పంపబడ్డారు. చూడండి 7:158. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "నేను ఎర్ర-నల్ల అందరివైపుకూ సందేశహరునిగా పంపబడ్డాను కాని పూర్వపు ప్రవక్తలు ('అలైహిమ్ స.) ఒక్క జాతివారి వైపుకు మాత్రమే పంపబడేవారు." ('స'హీ'హ్ బు'ఖారీ).

2. చూడండి, 17:111.

3. చూడండి, 87:3. అల్లాహ్ (సు.తా.) ప్రతిదాని విధిని, అంటే దాని జీవన విధానం మరియు దాని మరణం, మొదలైనవి అన్నీ మొదటనే వ్రాసిపెట్టి ఉన్నాడు. ఎందుకంటే ఆయనకు గడిచిపోయింది మరియు ముందు జరుగనున్నది అంతా తెలుసు.

www.Quranpdf.blogspot.in

يُخْلَقُوْنَ وَلَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ ضَرًّا وَّلَا نَفْعًا وَّلَا يَمْلِكُوْنَ مَوْتًا وَّلَا حَيٰوةً وَّلَا نُشُوْرًا ﴿٣﴾

బడిన వారిని ఆరాధ్యదైవాలుగా చేసుకున్నారు. మరియు వారు తమకు తాము ఎట్టి నష్టం గానీ, లాభం గానీ చేసుకోజాలరు. మరియు వారికి మరణం మీద గానీ, జీవితం మీద గానీ మరియు పునరుత్థానదినంమీద గానీ, ఎలాంటి అధికారం లేదు.

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ هٰذَآ اِلَّآ اِفْكُ ۨافْتَرٰىهُ وَاَعَانَهٗ عَلَيْهِ قَوْمٌ اٰخَرُوْنَ ۛ فَقَدْ جَآءُوْ ظُلْمًا وَّزُوْرًا ﴿٤﴾

4. మరియు సత్యతిరస్కారులు ఇలా అంటారు: "ఇది (ఈ ఖుర్ఆన్) కేవలం ఒక బూటకకల్పన; దీనిని ఇతనే కల్పించాడు. మరియు ఇతర జాతివారు కొందరు, ఇతనికి ఈ పనిలో సహాయపడ్డారు.[1] కాని వాస్తవానికి వారు అన్యాయానికి మరియు అబద్ధానికి పూనుకున్నారు."

وَقَالُوْٓا اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ اكْتَتَبَهَا فَهِيَ تُمْلٰى عَلَيْهِ بُكْرَةً وَّاَصِيْلًا ﴿٥﴾

5. మరియు వారింకా ఇలా అంటారు: "ఇవి పూర్వీకుల గాథలు, వాటిని ఇతను వ్రాసుకున్నాడు, ఇవి ఇతనికి ఉదయం మరియు సాయంత్రం చెప్పి వ్రాయించబడుతున్నాయి."[2]

قُلْ اَنْزَلَهُ الَّذِيْ يَعْلَمُ السِّرَّ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ اِنَّهٗ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿٦﴾

6. వారితో ఇలా అను: "దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) భూమ్యాకాశాల రహస్యాలు తెలిసినవాడు అవతరింపజేశాడు. నిశ్చయంగా ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

وَقَالُوْا مَالِ هٰذَا الرَّسُوْلِ يَاْكُلُ الطَّعَامَ وَيَمْشِيْ فِي الْاَسْوَاقِ ۭ لَوْلَآ اُنْزِلَ اِلَيْهِ مَلَكٌ فَيَكُوْنَ مَعَهٗ نَذِيْرًا ﴿٧﴾

7. మరియు వారిలా అంటారు: "ఇతను ఎటువంటి సందేశహరుడు, (సాధారణ వ్యక్తివలే) ఇతనూ అన్నం తింటున్నాడు మరియు వీధులలో తిరుగుతున్నాడు? (ఇతను వాస్తవంగానే దైవప్రవక్త అయితే) ఇతనికి తోడుగా హెచ్చరికచేసేవాడిగా, ఒక దేవదూత ఎందుకు అవతరింపజేయబడలేదు?[3]

---

1. చూడండి, 16:103. దైవప్రవక్త ('స'అస) ఈ గ్రంథాన్ని, అబూ ఫకీహ్ యసార్, 'అదాస్ మరియు జబర్ మొదలైన యూద విద్వాంసుల నుండి నేర్చుకున్నారని సత్యతిరస్కారులు ఆరోపించారు.

2. సత్యతిరస్కారుల నుండి.

3. సత్యతిరస్కారులు మొదట ఖుర్ఆన్‌ను అసత్యమని తిరస్కరించారు. దానిని పూర్వీకుల కట్టుకథ

www.Quranpdf.blogspot.in

أَوْ يُلْقَىٰٓ إِلَيْهِ كَنزٌ أَوْ تَكُونُ لَهُۥ جَنَّةٌ يَأْكُلُ مِنْهَا ۚ
وَقَالَ ٱلظَّـٰلِمُونَ إِن تَتَّبِعُونَ إِلَّا رَجُلًا
مَّسْحُورًا ٨

8. "లేదా ఇతనికొక నిధి ఎందుకు ఇవ్వబడలేదు? లేదా ఇతనికొక తోట ఎందుకు ఇవ్వబడలేదు? ఇతను దానినుండి తినటానికి!" ఆ దుర్మార్గులు ఇంకా ఇలా అంటారు: "మీరు కేవలం ఒక మంత్రజాలానికి గురిఅయిన మానవుణ్ణి అనుసరిస్తున్నారు."

ٱنظُرْ كَيْفَ ضَرَبُوا۟ لَكَ ٱلْأَمْثَـٰلَ فَضَلُّوا۟
فَلَا يَسْتَطِيعُونَ سَبِيلًا ٩

9. (ఓ ప్రవక్తా!) చూడు వారు నిన్ను గురించి ఎటువంటి ఉదాహరణలు ఇస్తున్నారు! వారు మార్గభ్రష్టులై పోయారు, వారు ఋజుమార్గం పొందజాలరు.

تَبَارَكَ ٱلَّذِىٓ إِن شَآءَ جَعَلَ لَكَ خَيْرًا مِّن
ذَٰلِكَ جَنَّـٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَـٰرُ
وَيَجْعَل لَّكَ قُصُورًا ١٠

10. ఆ శుభదాయకుడు కోరితే, నీకు వాటి కంటే, ఉత్తమమైన వాటిని ప్రసాదించగలడు, స్వర్గవనాలు, వాటిక్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూఉంటాయి మరియు అక్కడ నీ కొరకు పెద్దకోటలు కూడా ఉంటాయి.

بَلْ كَذَّبُوا۟ بِٱلسَّاعَةِ ۖ وَأَعْتَدْنَا لِمَن كَذَّبَ
بِٱلسَّاعَةِ سَعِيرًا ١١

11. వాస్తవానికి వారు ఆ అంతిమ ఘడియను అబద్ధమని తిరస్కరించారు. మరియు ఆ అంతిమ ఘడియను అబద్ధమని తిరస్కరించే వారి కొరకు మేము జ్వలించే నరకాగ్నిని సిద్ధపరిచాము.

إِذَا رَأَتْهُم مِّن مَّكَانٍۭ بَعِيدٍ سَمِعُوا۟ لَهَا تَغَيُّظًا
وَزَفِيرًا ١٢

12. అది, దూరం నుండి వారిని చూసినప్పుడు వారు దాని ఆవేశ ధ్వనులను మరియు దాని బుసను వింటారు.[1]

అన్నారు. ఆ తరువాత దైవప్రవక్త (స'అస)ను ఒక సాధారణ వ్యక్తి ఎలా దైవప్రవక్త కాగలడు. ఇతడు ఒక మాంత్రికుడు లేదా మంత్రజాలానికి గురి అయినవాడు లేదా ఇతరుల నుండి పూర్వ గాథలను నేర్చుకొని మాకు వినిపిస్తున్నాడు, అన్నారు. వాస్తవమేమిటంటే అతను (స'అస) నిరక్షరాస్యుడు మరియు ఆయన చెప్పే గాథలు పూర్వ గ్రంథ ప్రజల గాథల కంటే భిన్నంగా ఉన్నాయి. ఎందుకంటే వారి గాథలు, పూర్వ ప్రవక్తలు తెచ్చిన నిజ గ్రంథాల నుండి గాక తరువాత తరాలవారు వ్రాసిపెట్టినవి. వారు తమ గ్రంథాలలో ఎన్నో మార్పులు తెచ్చారు. ఖుర్ఆన్ అయితే అల్లాహ్ తరఫు నుండి వచ్చింది మరియు 1400ల సంవత్సరాలలో దానిలో ఒక్క అక్షరపు మార్పు కూడా రాలేదు. ఈ విషయాన్ని సత్యతిరస్కారులు కూడా ధృవీకరిస్తునారు.

1. చూడండి, 67:7-8.

www.Quranpdf.blogspot.in

وَإِذَآ أُلْقُوا۟ مِنْهَا مَكَانًا ضَيِّقًا مُّقَرَّنِينَ دَعَوْا۟
هُنَالِكَ ثُبُورًا ﴿١٣﴾

13. మరియు దానిలోని ఒక ఇరుకైన స్థలంలో, వారు బంధింపబడి, త్రోయబడి నప్పుడు వారక్కడ తమ చావును పిలువడం ప్రారంభిస్తారు.[1]

لَّا تَدْعُوا۟ ٱلْيَوْمَ ثُبُورًا وَٰحِدًا وَٱدْعُوا۟ ثُبُورًا
كَثِيرًا ﴿١٤﴾

14. (వారితో అనబడుతుంది): "ఈ రోజు మీరు ఒక్క చావును పిలువకండి, ఎన్నో చావులకొరకు అరవండి!"

قُلْ أَذَٰلِكَ خَيْرٌ أَمْ جَنَّةُ ٱلْخُلْدِ ٱلَّتِى وُعِدَ
ٱلْمُتَّقُونَ ۚ كَانَتْ لَهُمْ جَزَآءً وَمَصِيرًا ﴿١٥﴾

15. వారితో అను: "ఏమీ? ఇది మంచిదా, లేక దైవభీతి గలవారికి వాగ్దానం చేయబడిన శాశ్వతమైన స్వర్గమా? అదే (దైవభీతి గల) వారి ప్రతిఫలం మరియు గమ్యస్థానం.

لَّهُمْ فِيهَا مَا يَشَآءُونَ خَٰلِدِينَ ۚ كَانَ عَلَىٰ رَبِّكَ
وَعْدًا مَّسْـُٔولًا ﴿١٦﴾

16. అందులో వారికి వారు కోరింది లభిస్తుంది. వారందు శాశ్వతంగా వుంటారు. ఇది నీ ప్రభువు కర్తవ్యంతో పూర్తిచేయవలసిన వాగ్దానం.

وَيَوْمَ يَحْشُرُهُمْ وَمَا يَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ
فَيَقُولُ ءَأَنتُمْ أَضْلَلْتُمْ عِبَادِى هَٰٓؤُلَآءِ أَمْ
هُمْ ضَلُّوا۟ ٱلسَّبِيلَ ﴿١٧﴾

17. మరియు ఆయన (అల్లాహ్) వారిని (సత్యతిరస్కారులను) మరియు అల్లాహ్‌కు బదులుగా వారు ఆరాధించే వారిని, అందరినీ, ఆ రోజు సమావేశపరచి వారితో ఇలా అంటాడు: "ఏమీ? మీరేనా నా దాసులను మార్గం తప్పించిన వారు? లేక స్వయంగా వారే మార్గభ్రష్టులయ్యారా?"

قَالُوا۟ سُبْحَٰنَكَ مَا كَانَ يَنۢبَغِى لَنَآ أَن نَّتَّخِذَ
مِن دُونِكَ مِنْ أَوْلِيَآءَ وَلَٰكِن مَّتَّعْتَهُمْ
وَءَابَآءَهُمْ حَتَّىٰ نَسُوا۟ ٱلذِّكْرَ وَكَانُوا۟ قَوْمًۢا
بُورًا ﴿١٨﴾

18. వారంటారు: "ఓ మా ప్రభూ! నీవు సర్వలోపాలకు అతీతుడవు! మేము నిన్ను వదలి ఇతరులను మా సంరక్షకులుగా చేసుకోవటం మాకు తగినది కాదు, కాని నీవు వారికి మరియు వారి తండ్రితాతలకు చాలా సుఖసంతోషాలను ప్రసాదించావు, చివరకు వారు నీ బోధననే మరచిపోయి నాశనానికి గురిఅయిన వారయ్యారు."

---

1. చూడండి, 14:49.

www.Quranpdf.blogspot.in

فَقَدْ كَذَّبُوكُم بِمَا تَقُولُونَ فَمَا تَسْتَطِيعُونَ صَرْفًا وَلَا نَصْرًا ۚ وَمَن يَظْلِم مِّنكُمْ نُذِقْهُ عَذَابًا كَبِيرًا ﴿١٩﴾

19. (అప్పుడు అల్లాహ్ అంటాడు): "కాని ఇప్పుడైతే వారు, మీ మాటలను అసత్యాలని తిరస్కరిస్తున్నారు. ఇక మీరు మీ శిక్షనుండి తప్పించుకోలేరు మరియు ఎలాంటి సహాయమూ పొందలేరు. మరియు మీలో దుర్మార్గానికి పాల్పడిన వానికి మేము ఘోర శిక్ష రుచిచూపుతాము!"

وَمَا أَرْسَلْنَا قَبْلَكَ مِنَ الْمُرْسَلِينَ إِلَّا إِنَّهُمْ لَيَأْكُلُونَ الطَّعَامَ وَيَمْشُونَ فِي الْأَسْوَاقِ ۗ وَجَعَلْنَا بَعْضَكُمْ لِبَعْضٍ فِتْنَةً أَتَصْبِرُونَ ۗ وَكَانَ رَبُّكَ بَصِيرًا ﴿٢٠﴾

20. మరియు (ఓ ము'హమ్మద్!) మేము నీకు పూర్వం పంపిన సందేశహరులు అందరూ నిశ్చయంగా, ఆహారం తినేవారే, వీధులలో సంచరించేవారే. మరియు మేము మిమ్మల్ని ఒకరిని మరొకరి కొరకు పరీక్షా సాధనాలుగా చేశాము; ఏమీ? మీరు[1] సహనం వహిస్తారా? మరియు వాస్తవానికి, నీ ప్రభువు సర్వం చూసేవాడు.[2]

وَقَالَ الَّذِينَ لَا يَرْجُونَ لِقَاءَنَا لَوْلَا أُنزِلَ عَلَيْنَا الْمَلَائِكَةُ أَوْ نَرَىٰ رَبَّنَا ۗ لَقَدِ اسْتَكْبَرُوا فِي أَنفُسِهِمْ وَعَتَوْ عُتُوًّا كَبِيرًا ﴿٢١﴾

21. (*) మరియు మమ్మల్ని కలుసుకోవలసి ఉందని ఆశించనివారు ఇలా అన్నారు: "దేవదూతలు మా వద్దకు ఎందుకు పంపబడలేదు? లేదా మేము మా ప్రభువును ఎందుకు చూడలేము?" వాస్తవానికి, వారు తమను తాము చాలా గొప్పవారిగా భావించారు మరియు వారు తలబిరుసుతనంలో చాలా మితిమీరిపోయారు.[3]

يَوْمَ يَرَوْنَ الْمَلَائِكَةَ لَا بُشْرَىٰ يَوْمَئِذٍ لِّلْمُجْرِمِينَ

22. ఆ రోజు[4] వారు దేవదూతలను

---

1. మీరు అంటే విశ్వాసులు.
2. చూడండి, 6:124.
3. అల్లాహ్ (సు.తా.), అగోచరాన్ని విశ్వసించే విషయంలో మానవులను పరీక్షిస్తున్నాడు. ఒకవేళ వారి ముందుకు దైవదూతలు లేక అల్లాహ్ (సు.తా.) స్వయంగా వచ్చి ప్రతి ఒక్కరితో తనను విశ్వసించండి అని చెప్పితే! ఈ పరీక్ష అవసరమే ఉండేది కాదు. అల్లాహ్ (సు.తా.) మానవుల ఇచ్ఛ ప్రకారం కాక తన ఇష్టానుసారం ప్రవర్తిస్తాడు.
4. ఆ రోజు అంటే, మరణదినం కానీ లేక పునరుత్థానదినం కానీ కావచ్చు (ఇబ్నె-కసీ'ర్). ఆ రోజు సత్యతిరస్కారుల పరిస్థితికి చూడండి, 8:50. విశ్వాసుల పరిస్థితికి చూడండి, 41:30-32.

www.Quranpdf.blogspot.in

وَيَقُولُونَ حِجْرًا مَّحْجُورًا ﴿٢٢﴾

చూస్తారు; ఆ రోజు అపరాధులకు ఎలాంటి శుభవార్తలు ఉండవు మరియు వారు (దేవదూతలు) ఇలా అంటారు: "మీకు శుభవార్తలన్నీ ఖచ్చితంగా నిషేధించబడ్డాయి."

وَقَدِمْنَآ إِلَىٰ مَا عَمِلُوا مِنْ عَمَلٍ فَجَعَلْنَٰهُ هَبَآءً مَّنثُورًا ﴿٢٣﴾

23. మరియు మేము, వారు (అవిశ్వాసులు) చేసిన కార్యాల వైపుకు మరలుతాము, తరువాత వాటిని సూక్ష్మకణాల (ధూళి)వలే ఎగురవేస్తాము.[1]

أَصْحَٰبُ ٱلْجَنَّةِ يَوْمَئِذٍ خَيْرٌ مُّسْتَقَرًّا وَأَحْسَنُ مَقِيلًا ﴿٢٤﴾

24. ఆ దినమున స్వర్గానికి అర్హులైన వారు మంచి నివాసంలో మరియు ఉత్తమ విశ్రాంతి స్థలంలో ఉంటారు.

وَيَوْمَ تَشَقَّقُ ٱلسَّمَآءُ بِٱلْغَمَٰمِ وَنُزِّلَ ٱلْمَلَٰٓئِكَةُ تَنزِيلًا ﴿٢٥﴾

25. మరియు (జ్ఞాపకముంచుకోండి) ఆ రోజు ఆకాశం మేఘాలతో సహా బ్రద్దలు చేయబడుతుంది. మరియు దేవదూతలు వరుసగా దింపబడతారు.[2]

ٱلْمُلْكُ يَوْمَئِذٍ ٱلْحَقُّ لِلرَّحْمَٰنِ ۚ وَكَانَ يَوْمًا عَلَى ٱلْكَٰفِرِينَ عَسِيرًا ﴿٢٦﴾

26. ఆ రోజు వాస్తవమైన విశ్వ సామ్రాజ్యాధిపత్యం కేవలం ఆ అనంత కరుణామయునిదే! సత్యతిరస్కారులకు ఆ దినం ఎంతో కఠినమైనదిగా ఉంటుంది.

وَيَوْمَ يَعَضُّ ٱلظَّالِمُ عَلَىٰ يَدَيْهِ يَقُولُ يَٰلَيْتَنِى ٱتَّخَذْتُ مَعَ ٱلرَّسُولِ سَبِيلًا ﴿٢٧﴾

27. మరియు (జ్ఞాపకముంచుకోండి), ఆ దినమున దుర్మార్గుడు తన చేతులను కొరుక్కుంటూ ఇలా అంటాడు: "అయ్యో! నేను సందేశహరుని మార్గం అనుసరిస్తే, ఎంతబాగుండేది!

يَٰوَيْلَتَىٰ لَيْتَنِى لَمْ أَتَّخِذْ فُلَانًا خَلِيلًا ﴿٢٨﴾

28. "అయ్యో నా దౌర్భాగ్యం! నేను ఫలానా వానిని స్నేహితునిగా చేసుకోకుండా

---

1. హబాఅన్: అంటే చిన్న సందులోనుండి ఇంటిలోకి వచ్చే సూర్య కిరణాలలో కనబడే సూక్ష్మకణాలు. వాటిని చేతితో పట్టుకోవటం అసాధ్యం. సత్యతిరస్కారుల కర్మలు, ఇక్కడ సూక్ష్మ కణాలతో పోల్చబడ్డాయి. అవి ఇతర ఆయతులలో ఎండమావులతో, బూడిదతో లేక నున్నని బండతో పోల్చబడ్డాయి. చూడండి, 2:264, 14:18 మరియు 24:39.

2. చూడండి, 2:210.

www.Quranpdf.blogspot.in

వుంటే ఎంత బాగుండేది![1]

لَقَدْ أَضَلَّنِي عَنِ الذِّكْرِ بَعْدَ إِذْ جَاءَنِي ۗ وَكَانَ
الشَّيْطَانُ لِلْإِنسَانِ خَذُولًا ﴿٢٩﴾

29. "వాస్తవానికి అతడే, హితబోధ (ఖుర్ఆన్) నా వద్దకు వచ్చిన తరువాత కూడా, నన్ను దానినుండి తప్పించాడు! వాస్తవానికి షై'తాన్ మానవుని యెడల నమ్మకద్రోహి."[2]

وَقَالَ الرَّسُولُ يَا رَبِّ إِنَّ قَوْمِي اتَّخَذُوا هَٰذَا
الْقُرْآنَ مَهْجُورًا ﴿٣٠﴾

30. అప్పుడు సందేశహరుడు ఇలా అంటాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నా జాతివారు ఈ ఖుర్ఆన్‌ను పూర్తిగా వదలిపెట్టారు."[3]

وَكَذَٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ عَدُوًّا مِّنَ الْمُجْرِمِينَ ۗ
وَكَفَىٰ بِرَبِّكَ هَادِيًا وَنَصِيرًا ﴿٣١﴾

31. మరియు ఈ విధంగా మేము అపరాధుల నుండి ప్రతి ప్రవక్తకూ శత్రువులను నియమించాము.[4] మరియు నీ ప్రభువే, నీకు మార్గదర్శకుడిగా మరియు సహాయకుడిగా చాలు!

وَقَالَ الَّذِينَ كَفَرُوا لَوْلَا نُزِّلَ عَلَيْهِ الْقُرْآنُ
جُمْلَةً وَاحِدَةً ۚ كَذَٰلِكَ لِنُثَبِّتَ بِهِ فُؤَادَكَ ۖ
وَرَتَّلْنَاهُ تَرْتِيلًا ﴿٣٢﴾

32. మరియు సత్యతిరస్కారులు అంటారు: "ఇతని (ము'హమ్మద్) మీద ఈ ఖుర్ఆన్ పూర్తిగా ఒకేసారి ఎందుకు అవతరింపజేయబడలేదు?" మేము (ఈ ఖుర్ఆన్‌ను) ఈ విధంగా (భాగాలుగా పంపింది) నీ హృదయాన్ని దృఢపరచడానికి. మరియు మేము దీనిని క్రమక్రమంగా అవతరింపజేశాము.[5]

وَلَا يَأْتُونَكَ بِمَثَلٍ إِلَّا جِئْنَاكَ بِالْحَقِّ وَأَحْسَنَ
تَفْسِيرًا ﴿٣٣﴾

33. మరియు వారు నీ వద్దకు (నిన్ను వ్యతిరేకించటానికి) ఎలాంటి ఉపమానాన్ని తెచ్చినా! మేము నీకు దానికి సరైన జవాబు

---

1. దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే మంచివారి సాంగత్యంలో మానవుడు మంచివాడౌతాడు, మరియు దుష్టుల సాంగత్యంలో దుష్టుడౌతాడు. (ముస్లిం).

2. చూడండి, 15:17 మరియు 14:22.

3. హిజ్‌రున్: ఆటంకపరచటం, నిషేధించటం, ఆపటం మొదలైనవి. ముష్రికులు ఖుర్ఆన్ వినిపించేటప్పుడు, గొడవచేసేవారు ఇదే హిజ్‌రున్. ఖుర్ఆన్‌ను విశ్వసించకుండటం, దానిని అనుసరించకుండటం, అది నిషేధించిన దానిని విడువకుండటం మొదలైనవి కూడా ఈ అర్థంలోకి వస్తాయి.

4. ఇలాంటి ఆయత్‌కు చూడండి, 6:112.

5. అల్లాహ్ (సు.తా.) అంటున్నాడు: '*మేము ఈ ఖుర్ఆన్‌ను 23 సంవత్సరాలలో క్రమక్రమంగా అవతరింపజేశాము.*' ఇంకా చూడండి, 17:106, 73:4.

www.Quranpdf.blogspot.in

మరియు ఉత్తమమైన వ్యాఖ్యానం ఇవ్వకుండా ఉండము.[1]

34. ఎవరైతే, వారి ముఖాల మీద (బోర్లా పడవేయబడి) లాగుతూ నరకంలో కూడబెట్ట బడతారో, అలాంటివారు ఎంతో దుస్థితిలో మరియు మార్గభ్రష్టత్వంలో పడిఉన్నవారు.[2]

ٱلَّذِينَ يُحْشَرُونَ عَلَىٰ وُجُوهِهِمْ إِلَىٰ جَهَنَّمَ أُو۟لَٰٓئِكَ شَرٌّ مَّكَانًا وَأَضَلُّ سَبِيلًا ﴿٣٤﴾

35. మరియు నిశ్చయంగా, మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము మరియు అతని సోదరుడైన హారూన్‌ను అతనికి సహాయకునిగా చేశాము.[3]

وَلَقَدْ ءَاتَيْنَا مُوسَى ٱلْكِتَٰبَ وَجَعَلْنَا مَعَهُۥٓ أَخَاهُ هَٰرُونَ وَزِيرًا ﴿٣٥﴾

36. వారిద్దరితో ఇలా అన్నాము: "మీరిద్దరూ మా సూచనలను అసత్యాలని తిరస్కరించిన జాతివారివద్దకు వెళ్ళండి." తరువాత మేము (ఆ జాతి) వారిని పూర్తిగా నాశనంచేశాము.

فَقُلْنَا ٱذْهَبَآ إِلَى ٱلْقَوْمِ ٱلَّذِينَ كَذَّبُوا۟ بِـَٔايَٰتِنَا فَدَمَّرْنَٰهُمْ تَدْمِيرًا ﴿٣٦﴾

37. ఇక నూ'హ్ జాతి వారు: ఎప్పుడైతే వారు ప్రవక్తలను అసత్యవాదులని తిరస్కరించారో, మేము వారిని ముంచివేసి, సర్వజనులకు వారిని ఒకసూచనగా చేశాము. మరియు దుర్మార్గులకొరకు మేము వ్యధాభరితమైన శిక్షను సిద్ధపరిచి ఉంచాము.

وَقَوْمَ نُوحٍ لَّمَّا كَذَّبُوا۟ ٱلرُّسُلَ أَغْرَقْنَٰهُمْ وَجَعَلْنَٰهُمْ لِلنَّاسِ ءَايَةً ۖ وَأَعْتَدْنَا لِلظَّٰلِمِينَ عَذَابًا أَلِيمًا ﴿٣٧﴾

38. మరియు ఇదే విధంగా 'ఆద్ మరియు స'మూద్ మరియు అర్‌రస్స్[4]

وَعَادًا وَثَمُودَا۟ وَأَصْحَٰبَ ٱلرَّسِّ وَقُرُونًۢا بَيْنَ ذَٰلِكَ كَثِيرًا ﴿٣٨﴾

---

1. సత్యతిరస్కారులు దైవప్రవక్త ('స'అస)ను వ్యతిరేకించటానికి, ఎలాంటి ఉపమానాలు తెచ్చినా వాటికి తగిన సమాధానాలు ఇవ్వటానికి మేము క్రమక్రమంగా ఈ ఖుర్‌ఆన్‌ను అవతరింపజేశాము.

2. అంటే సత్యతిరస్కారుడు ఎన్ని సత్కార్యాలు చేసినా అవి పరలోకంలో ఎండమావులుగా అదృశ్యమైపోతాయి. అంటే అతనికి వాటి నుండి ఎలాంటి పుణ్యఫలితం లభించదు. అతడు నరకంలో చేరిపోతాడు.

3. చూడండి, 20:29.

4. రస్సున్: అంటే బావి. ఇమామ్ ఇబ్నె-జరీర్ 'తబరీ: వీరే అ'స్హాబ్ అల్-ఉ'ఖ్దూద్ అని అన్నారు. చూడండి, 85:4 (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

ప్రజలు మరియు వారి మధ్య ఎన్నో తరాల వారిని[1] (నాశనంచేశాము).

39. మరియు వారిలో ప్రతి ఒక్కరినీ మేము దృష్టాంతాలను ఇచ్చి నచ్చజెప్పాము. చివరకు ప్రతి ఒక్కరినీ పూర్తిగా నిర్మూలించాము.[2]

وَكُلًّا ضَرَبْنَا لَهُ الْأَمْثَالَ ۖ وَكُلًّا تَبَّرْنَا تَتْبِيرًا ﴿٣٩﴾

40. మరియు మేము దారుణమైన (రాళ్ళ) వర్షం కురిపించిన (లూ'త్) నగరం మీద నుండి వాస్తవానికి వారు (అవిశ్వాసులు) ప్రయాణం చేసేఉంటారు. ఏమీ? వారు దానిని (దానిస్థితిని) చూడటం లేదా? వాస్తవానికి, వారు తిరిగి బ్రతికించి లేపబడతారని నమ్మలేదు.[3]

وَلَقَدْ أَتَوْا عَلَى الْقَرْيَةِ الَّتِي أُمْطِرَتْ مَطَرَ السَّوْءِ ۚ أَفَلَمْ يَكُونُوا يَرَوْنَهَا ۚ بَلْ كَانُوا لَا يَرْجُونَ نُشُورًا ﴿٤٠﴾

41. (ఓ ము'హమ్మద్!) వారు నిన్ను చూసినప్పుడల్లా నిన్ను పరిహాసానికి గురిచేస్తూ ఇలా అంటారు: "ఏమీ? ఇతనినేనా, అల్లాహ్ తన సందేశహరునిగా చేసి పంపింది?

وَإِذَا رَأَوْكَ إِن يَتَّخِذُونَكَ إِلَّا هُزُوًا أَهَٰذَا الَّذِي بَعَثَ اللَّهُ رَسُولًا ﴿٤١﴾

42. "మేము వాటి (మా దేవతల) పట్ల (దృఢ విశ్వాసంమీద) స్థిరంగా ఉండకపోతే, ఇతను మమ్మల్ని మా దేవతల నుండి తప్పించి దూరం చేసేవాడే!" మరియు త్వరలోనే వారు మా శిక్షను చూసినప్పుడు ఎవరు మార్గం తప్పిఉన్నారో తెలుసుకుంటారు.[4]

إِن كَادَ لَيُضِلُّنَا عَنْ آلِهَتِنَا لَوْلَا أَن صَبَرْنَا عَلَيْهَا ۚ وَسَوْفَ يَعْلَمُونَ حِينَ يَرَوْنَ الْعَذَابَ مَنْ أَضَلُّ سَبِيلًا ﴿٤٢﴾

43. (ఓ ము'హమ్మద్!) ఎవడు తన మనోవాంఛలను తనకు దైవంగా చేసుకొని ఉన్నాడో, అలాంటి వానిని నీవు చూశావా? నీవు అలాంటి వానికి రక్షకుడవు కాగలవా?

أَرَأَيْتَ مَنِ اتَّخَذَ إِلَٰهَهُ هَوَاهُ أَفَأَنتَ تَكُونُ عَلَيْهِ وَكِيلًا ﴿٤٣﴾

---

1. ఖర్నున్: అంటే ఒక యుగానికి లేక ఒకతరానికి చెందిన ప్రజలు. ప్రతి ప్రవక్త సమాజాన్ని ఒక ఖర్న్‌కు చెందినది అని అనవచ్చు. (ఇబ్నె-కసీ'ర్).

2. చూడండి, 17:89.

3. చూడండి, 11:82.

4. చూడండి, 21:36.

www.Quranpdf.blogspot.in

أَمْ تَحْسَبُ أَنَّ أَكْثَرَهُمْ يَسْمَعُونَ أَوْ يَعْقِلُونَ ۚ
إِنْ هُمْ إِلَّا كَالْأَنْعَامِ ۖ بَلْ هُمْ أَضَلُّ سَبِيلًا ﴿٤٤﴾

44. లేక వారిలోని చాలా మంది వింటారని లేదా అర్థంచేసుకుంటారని నీవు భావిస్తున్నావా? అసలు వారు పశువులవంటి వారు. అలా కాదు! వారు వాటి కంటే ఎక్కువ దారితప్పిన వారు.

أَلَمْ تَرَ إِلَىٰ رَبِّكَ كَيْفَ مَدَّ الظِّلَّ وَلَوْ شَاءَ لَجَعَلَهُ
سَاكِنًا ثُمَّ جَعَلْنَا الشَّمْسَ عَلَيْهِ دَلِيلًا ﴿٤٥﴾

45. ఏమీ? నీవు చూడటంలేదా? నీ ప్రభువు! ఏ విధంగా ఛాయను పొడిగిస్తాడో? ఒకవేళ ఆయన కోరితే, దానిని నిలిపివేసి ఉండేవాడు, కాని మేము సూర్యుణ్ణి దానికి మార్గదర్శిగా చేశాము.

ثُمَّ قَبَضْنَاهُ إِلَيْنَا قَبْضًا يَسِيرًا ﴿٤٦﴾

46. తరువాత మేము దానిని (ఆ నీడను) క్రమక్రమంగా మావైపునకు లాక్కుంటాము.

وَهُوَ الَّذِي جَعَلَ لَكُمُ اللَّيْلَ لِبَاسًا وَالنَّوْمَ سُبَاتًا
وَجَعَلَ النَّهَارَ نُشُورًا ﴿٤٧﴾

47. మరియు ఆయన (అల్లాహ్)యే మీ కొరకు రాత్రిని వస్త్రం (తెర) గానూ, నిద్రను విశ్రాంతి స్థితిగానూ మరియు పగటిని తిరిగి బ్రతికించి లేపబడే (జీవనోపాధి) సమయం గానూ చేశాడు.

وَهُوَ الَّذِي أَرْسَلَ الرِّيٰحَ بُشْرًا بَيْنَ يَدَيْ
رَحْمَتِهِ ۚ وَأَنْزَلْنَا مِنَ السَّمَاءِ مَاءً طَهُورًا ﴿٤٨﴾

48. మరియు ఆయన (అల్లాహ్)యే తన కారుణ్యానికి ముందు గాలులను శుభవార్తలుగా పంపేవాడు. మరియు మేమే ఆకాశం నుండి నిర్మలమైన నీటిని కురిపించేవారము.

لِنُحْيِيَ بِهِ بَلْدَةً مَيْتًا وَنُسْقِيَهُ مِمَّا خَلَقْنَا أَنْعَامًا
وَأَنَاسِيَّ كَثِيرًا ﴿٤٩﴾

49. దాని ద్వారా ఒక మృతప్రదేశానికి ప్రాణం పోయటానికి మరియు దానిని మేము సృష్టించిన ఎన్నో పశువులకు మరియు మానవులకు త్రాగటానికీ!

وَلَقَدْ صَرَّفْنَاهُ بَيْنَهُمْ لِيَذَّكَّرُوا فَأَبَىٰ أَكْثَرُ النَّاسِ
إِلَّا كُفُورًا ﴿٥٠﴾

50. మరియు వాస్తవానికి, మేము దానిని (నీటిని) వారి మధ్య పంచాము, వారు (మా అనుగ్రహాన్ని) జ్ఞాపకముంచుకోవాలని; కానీ మానవులలో చాలా మంది దీనిని తిరస్కరించి, కృతఘ్నులవుతున్నారు.

www.Quranpdf.blogspot.in

51. మరియు మేము తలుచుకుంటే, ప్రతి నగరాని కొక హెచ్చరిక చేసేవానిని (ప్రవక్తను) పంపి ఉండేవారము.

وَلَوْ شِئْنَا لَبَعَثْنَا فِي كُلِّ قَرْيَةٍ نَّذِيرًا ﴿٥١﴾

52. కావున నీవు (ఓ ప్రవక్తా!) సత్య తిరస్కారుల అభిప్రాయాన్ని లక్ష్యపెట్టకు మరియు దీని (ఈ ఖుర్ఆన్) సహాయంతో, (వారికి హితబోధ చేయటానికి) గట్టిగా పాటుపడు. (1/8)

فَلَا تُطِعِ الْكَافِرِينَ وَجَاهِدْهُم بِهِ جِهَادًا كَبِيرًا ﴿٥٢﴾

53. * మరియు రెండు సముద్రాలను కలిపిఉంచిన వాడు ఆయనే! ఒకటేమో రుచికరమైనది, దాహం తీర్చునది, మరొకటేమో ఉప్పగనూ, చేదుగనూ ఉన్నది మరియు ఆయన ఆ రెండింటి మధ్య ఒక అడ్డుతెరను - అవి కలిసి పోకుండా - అవరోధంగా ఏర్పరచాడు.[1]

وَهُوَ الَّذِي مَرَجَ الْبَحْرَيْنِ هَٰذَا عَذْبٌ فُرَاتٌ وَهَٰذَا مِلْحٌ أُجَاجٌ وَجَعَلَ بَيْنَهُمَا بَرْزَخًا وَحِجْرًا مَّحْجُورًا ﴿٥٣﴾

54. మరియు ఆయనే నీటితో మానవుణ్ణి సృష్టించాడు.[2] తరువాత అతనికి తన వంశ బంధుత్వాన్ని మరియు వివాహబంధుత్వాన్ని ఏర్పరచాడు. మరియు వాస్తవానికి నీ ప్రభువు (ప్రతిదీ చేయగల) సమర్థుడు.

وَهُوَ الَّذِي خَلَقَ مِنَ الْمَاءِ بَشَرًا فَجَعَلَهُ نَسَبًا وَصِهْرًا ۗ وَكَانَ رَبُّكَ قَدِيرًا ﴿٥٤﴾

55. మరియు వారు అల్లాహ్‌ను వదలి తమకు లాభంగానీ, నష్టంగానీ, చేకూర్చలేని వారిని ఆరాధిస్తున్నారు. మరియు సత్యతిరస్కారుడు తన ప్రభువుకు విరుద్ధంగా, (షై'తానుకు తోడుగా) ఉంటాడు.

وَيَعْبُدُونَ مِن دُونِ اللَّهِ مَا لَا يَنفَعُهُمْ وَلَا يَضُرُّهُمْ ۗ وَكَانَ الْكَافِرُ عَلَىٰ رَبِّهِ ظَهِيرًا ﴿٥٥﴾

56. మరియు (ఓ ము'హమ్మద్!) మేము నిన్ను ఒక శుభవార్తాహరునిగా మరియు హెచ్చరిక చేసేవానిగా మాత్రమే పంపాము.

وَمَا أَرْسَلْنَاكَ إِلَّا مُبَشِّرًا وَنَذِيرًا ﴿٥٦﴾

---

1. బావుల, నదుల, సరోవరాల మరియు సముద్రాల నీరు.

2. చూడండి, 21:30 మరియు 24:45.

www.Quranpdf.blogspot.in

قُلْ مَآ أَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ إِلَّا مَن شَآءَ أَن يَتَّخِذَ إِلَىٰ رَبِّهِۦ سَبِيلًا ﴿٥٧﴾

57. కావున నీవు వారితో అను: "నేను దీని (ఈ ప్రచారాని)కై మీతో ఎలాంటి ప్రతి ఫలము నడగటంలేదు. కేవలం, తాను కోరిన వ్యక్తియే తన ప్రభువు మార్గాన్ని అవలంబించవచ్చు!"

وَتَوَكَّلْ عَلَى ٱلْحَىِّ ٱلَّذِى لَا يَمُوتُ وَسَبِّحْ بِحَمْدِهِۦ ۚ وَكَفَىٰ بِهِۦ بِذُنُوبِ عِبَادِهِۦ خَبِيرًا ﴿٥٨﴾

58. కావున ఎన్నడూ మరణించని, ఆ సజీవుని (నిత్యుని) పైననే ఆధారపడి ఉండు మరియు ఆయన స్తోత్రంతో పాటు ఆయన పవిత్రతను కొనియాడు. తన దాసుల పాపాలను ఎరుగటానికి ఆయనే చాలు.

ٱلَّذِى خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ وَمَا بَيْنَهُمَا فِى سِتَّةِ أَيَّامٍ ثُمَّ ٱسْتَوَىٰ عَلَى ٱلْعَرْشِ ۚ ٱلرَّحْمَٰنُ فَسْـَٔلْ بِهِۦ خَبِيرًا ﴿٥٩﴾

59. ఆయనే ఆకాశాలను మరియు భూమిని మరియు వాటి మధ్య ఉన్న సమస్తాన్ని ఆరు దినము (అయ్యామ్)లలో సృష్టించి, తరువాత తన సింహాసనాన్ని ('అర్షను) అధిష్ఠించాడు.[1] ఆయన అనంత కరుణామయుడు, ఆయన ఘనతను గురించి ఎరిగినవాడిని అడుగు.

وَإِذَا قِيلَ لَهُمُ ٱسْجُدُوا۟ لِلرَّحْمَٰنِ قَالُوا۟ وَمَا ٱلرَّحْمَٰنُ أَنَسْجُدُ لِمَا تَأْمُرُنَا وَزَادَهُمْ نُفُورًا ۩ ﴿٦٠﴾

60. మరియు వారితో: "ఆ కరుణా మయునికి సాష్టాంగం (సజ్దా) చేయండి." అని అన్నప్పుడల్లా, వారంటారు: "ఆ కరుణామయుడెవడు? మీరు ఆజ్ఞాపించిన వానికి మేము సాష్టాంగం (సజ్దా) చేయాలా?" మరియు అది (నీ పిలుపు) వారి వ్యతిరేకతను మరింత అధికమే చేసింది.[2] ۩

تَبَارَكَ ٱلَّذِى جَعَلَ فِى ٱلسَّمَآءِ بُرُوجًا وَجَعَلَ فِيهَا سِرَٰجًا وَقَمَرًا مُّنِيرًا ﴿٦١﴾

61. ఆకాశంలో నక్షత్రరాసు (బురూజు) లను[3] నిర్మించి అందులో ఒక (ప్రకాశించే)

---

1. చూడండి, 7:54, 9:129, 10:9, 13:2.

2. 'హుదైబియహ్ ఒప్పందాన్ని: 'బిస్మిల్లా హిర్ర'హ్మా నిర్ర'హీమ్'తో, వ్రాయటం మొదలుపెడ్తే దానికి ముష్రిక్ ఖురైషీ రాయబారి అయిన సుహైల్ బిన్ అమ్ర్ మేము ర'హ్మాన్, ర'హీంలను ఎరుగము: 'బి ఇస్మిక అల్లాహుమ్మ.' అని మొదలుపెట్టండన్నారు. (సీరత్ ఇబ్నె 'హిషామ్). చూడండి,17:110,13:30.

3. బురూజున్: మొట్టమొదటి వ్యాఖ్యాతలు బురూజున్, అంటే పెద్ద పెద్ద నక్షత్ర సముదాయాలన్నారు.

www.Quranpdf.blogspot.in

సూర్యుణ్ణి[1] మరియు వెలుగునిచ్చే (ప్రతిబింబింపజేసే) చంద్రుణ్ణి నియమించిన ఆయన (అల్లాహ్) శుభదాయకుడు.

وَهُوَ الَّذِي جَعَلَ اللَّيْلَ وَالنَّهَارَ خِلْفَةً لِّمَنْ أَرَادَ أَن يَذَّكَّرَ أَوْ أَرَادَ شُكُورًا ﴿٦٢﴾

62. మరియు ఆయనే, రేయింబవళ్ళను ఒకదాని వెంట ఒకటి అనుక్రమంగా వచ్చేటట్లు చేసినవాడు, ఇవన్నీ గమనించ గోరిన వారికొరకు లేదా కృతజ్ఞత చూపగోరిన వారికొరకు ఉన్నాయి.

وَعِبَادُ الرَّحْمَٰنِ الَّذِينَ يَمْشُونَ عَلَى الْأَرْضِ هَوْنًا وَإِذَا خَاطَبَهُمُ الْجَاهِلُونَ قَالُوا سَلَامًا ﴿٦٣﴾

63. మరియు వారే, అనంత కరుణా మయుని దాసులు, ఎవరైతే భూమి మీద నమ్రతతోనడుస్తారో! మరియు మూర్ఖులు వారిని పలుకరించినప్పుడు: "మీకు సలాం!"[2] అని అంటారో!

وَالَّذِينَ يَبِيتُونَ لِرَبِّهِمْ سُجَّدًا وَقِيَامًا ﴿٦٤﴾

64. మరియు ఎవరైతే, తమ ప్రభువు సన్నిధిలో సాష్టాంగం (సజ్దా) చేస్తూ మరియు (నమా'జ్‌లో) నిలబడుతూ రాత్రులు గడుపుతారో!

وَالَّذِينَ يَقُولُونَ رَبَّنَا اصْرِفْ عَنَّا عَذَابَ جَهَنَّمَ ۖ إِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا ﴿٦٥﴾

65. మరియు ఎవరైతే: "ఓ మా ప్రభూ! మా నుండి నరకపు శిక్షను తొలగించు. నిశ్చయంగా, దాని శిక్ష ఎడతెగని పీడన." అని అంటారో![3]

إِنَّهَا سَاءَتْ مُسْتَقَرًّا وَمُقَامًا ﴿٦٦﴾

66. నిశ్చయంగా, అది అతిచెడ్డ ఆశ్రయం మరియు నివాసస్థలం.

తరువాత కాలపు వ్యాఖ్యాతలు పన్నెండు నక్షత్రరాసులు (సముదాయాలు) - మేషం, వృషభం, మిథునం, కర్కాట్కం, సింహ, కన్య, తుల, వృశ్చిక, ధనస్సు, మకరం, కుంభం, మీనం - అనేవి అన్నారు. (అయ్‌సర్ అత్తఫాసీర్) ఇంకా చూడండి, 15:16.

1. చూడండి,10:5 ప్రకాశించే సూర్యుడు. సూర్యుని వెలుగును ప్రతిబింబింపజేసే చంద్రుడు.

2. చూడండి, 28:55, 43:89.

3. వారే అనంతకరుణామయునికి ప్రియులైనవారు ఎవరైతే నమా'జ్ చేస్తారో, విధిదానం ('జకాత్) ఇస్తారో, సత్కార్యాలు చేస్తారో మరియు తమ ప్రభువును రేయింబవళ్ళు నరకపు శిక్షనుండి తొలగించమని ప్రార్థిస్తారో! అంటే అల్లాహ్ (సు.తా.) ఆరాధన చేస్తూ ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తూ ఉండి కూడా, దానికై గర్వితులు కారో మరియు సదా తమ ప్రభువు శిక్షనుండి భీతిపరులై ఉంటారో, అలాంటి వారు! ఇంకా చూడండి, 23:60.

www.Quranpdf.blogspot.in

وَالَّذِيْنَ اِذَآ اَنْفَقُوْا لَمْ يُسْرِفُوْا وَلَمْ يَقْتُرُوْا وَكَانَ بَيْنَ ذٰلِكَ قَوَامًا ﴿٦٧﴾

67. మరియు ఎవరైతే, ఖర్చు చేసేటప్పుడు అనవసర ఖర్చు గానీ లేక లోభత్వం గానీ చేయకుండా, ఈ రెండింటి మధ్య మితంగా ఉంటారో;

وَالَّذِيْنَ لَا يَدْعُوْنَ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ وَلَا يَقْتُلُوْنَ النَّفْسَ الَّتِيْ حَرَّمَ اللّٰهُ اِلَّا بِالْحَقِّ وَلَا يَزْنُوْنَ ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ يَلْقَ اَثَامًا ﴿٦٨﴾

68. మరియు ఎవరైతే, అల్లాహ్‌తో పాటు ఇతర దైవాలను ఆరాధించరో! మరియు అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణిని కూడ న్యాయానికి తప్ప చంపరో![1] మరియు వ్యభిచారానికి పాల్పడరో.[2] మరియు ఈ విధంగా చేసేవాడు దాని ఫలితాన్ని తప్పక పొందుతాడు.

يُّضٰعَفْ لَهُ الْعَذَابُ يَوْمَ الْقِيٰمَةِ وَيَخْلُدْ فِيْهٖ مُهَانًا ﴿٦٩﴾

69. పునరుత్థాన దినంనాడు, అతనికి రెట్టింపు శిక్షపడుతుంది మరియు అతడు అందులోనే అవమానంతో శాశ్వతంగా పడిఉంటాడు.

اِلَّا مَنْ تَابَ وَاٰمَنَ وَعَمِلَ عَمَلًا صَالِحًا فَاُولٰٓئِكَ يُبَدِّلُ اللّٰهُ سَيِّاٰتِهِمْ حَسَنٰتٍ ۗ وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ﴿٧٠﴾

70. కాని, ఇక ఎవరైతే (తాము చేసిన పాపాలకు) పశ్చాత్తాపపడి, విశ్వసించి సత్కార్యాలు చేస్తారో! అలాంటి వారి పాపాలను అల్లాహ్ పుణ్యాలుగా మార్చుతాడు.[3] మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

---

1. న్యాయానికి చంపే పరిస్థితులు మూడు: 1) ఇస్లాం స్వీకరించిన తరువాత మరల సత్యతిరస్కారి అవటం, 2) పెండ్లి అయినవాడు వ్యభిచారం చేయటం, 3) ఎవరినైనా చంపటం.

2. ఒకడు దైవప్రవక్త(స'అస)తో ప్రశ్నించాడు: 'అన్నిటి కంటే మహాపాపం ఏమిటీ?' అతను (స'అస) జవాబిచ్చారు: 'అల్లాహ్ (సు.తా.)కు ఎవరినైనా సాటికల్పించటం (షిర్క్). ఎందుకంటే ఆయనయే నిన్ను సృష్టించాడు.' అతడన్నాడు: 'దాని తరువాత ఏ పాపం పెద్దది?' దైవప్రవక్త (స'అస) అన్నారు: 'తన సంతానాన్ని జీవనోపాధికి భయపడి చంపటం.' అతడు మళ్ళీ అడిగాడు ఆ తరువాత అతను జవాబిచ్చారు: 'తన పొరుగు వాని భార్యతో వ్యభిచారం చేయటం!' ఆ తరువాత దైవప్రవక్త (స'అస) అన్నారు: 'ఈ మూడు విషయాలు ఈ ఆయత్‌తో విశదీకరింపబడుతున్నాయి.' అని ఈ ఆయత్‌ను చదివారు ('స. బు'ఖారీ, ముస్లిం).

3. ఎంత పెద్ద పాపం చేసినా మరణానికి ముందు దానికై సహృదయంతో పశ్చాత్తపపడితే అల్లాహ్ (సు.తా.) క్షమించవచ్చు, ఒక్క షిర్క్ తప్ప! చూడండి, 4:93 అతడు క్షమాపణ వేడుకొననిదే మరణిస్తే నరకం తప్పదు. ('స. ముస్లిం).

www.Quranpdf.blogspot.in

وَمَنْ تَابَ وَعَمِلَ صَالِحًا فَإِنَّهُ يَتُوبُ إِلَى اللَّهِ
مَتَابًا ﴿٧١﴾

71. మరియు ఎవడైతే, పశ్చాత్తాపపడి సత్కార్యాలు చేస్తాడో! నిశ్చయంగా అలాంటి వాడు హృదయపూర్వకంగా అల్లాహ్ వైపునకు పశ్చాత్తాపంతో మరలుతాడు!

وَالَّذِينَ لَا يَشْهَدُونَ الزُّورَ وَإِذَا مَرُّوا بِاللَّغْوِ
مَرُّوا كِرَامًا ﴿٧٢﴾

72. మరియు ఎవరైతే, అబద్ధమైన సాక్ష్యం ఇవ్వరో! మరియు వ్యర్థమైన పనుల వైపునుండి పోవటం జరిగితే, సంస్కార వంతులుగా అక్కడి నుండి దాటిపోతారో![1]

وَالَّذِينَ إِذَا ذُكِّرُوا بِآيَاتِ رَبِّهِمْ لَمْ يَخِرُّوا عَلَيْهَا
صُمًّا وَعُمْيَانًا ﴿٧٣﴾

73. మరియు ఎవరైతే, తమ ప్రభువు సూచన (ఆయాత్)ల హితబోధ చేసినపుడు, వారు దానికి చెవిటివారిగా మరియు గ్రుడ్డి వారిగా ఉండిపోరో!

وَالَّذِينَ يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا
وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَاجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا ﴿٧٤﴾

74. మరియు ఎవరైతే, ఇలా ప్రార్థిస్తారో: "ఓ మా ప్రభూ! మా సహవాసు (అ'జ్వాజ్)ల మరియు సంతానం ద్వారా మా కన్నులకు చల్లదనం ప్రసాదించు. మరియు మమ్మల్ని దైవభీతి గలవారికి నాయకు(ఇమాము)లుగా చేయి."

أُولَٰئِكَ يُجْزَوْنَ الْغُرْفَةَ بِمَا صَبَرُوا وَيُلَقَّوْنَ فِيهَا
تَحِيَّةً وَسَلَامًا ﴿٧٥﴾

75. ఇలాంటి వారే తమ సహనశీలతకు ప్రతిఫలంగా (స్వర్గంలో) ఉన్నత స్థానాన్ని పొందేవారు. అక్కడ వారికి గౌరవమైన స్వాగతం మరియు శాంతి లభిస్తాయి.

خَالِدِينَ فِيهَا حَسُنَتْ مُسْتَقَرًّا وَمُقَامًا ﴿٧٦﴾

76. వారందు శాశ్వతంగా ఉంటారు. అది ఎంత మంచి నివాసం మరియు ఎంత మంచి స్థలం.

قُلْ مَا يَعْبَأُ بِكُمْ رَبِّي لَوْلَا دُعَاؤُكُمْ فَقَدْ
كَذَّبْتُمْ فَسَوْفَ يَكُونُ لِزَامًا ﴿٧٧﴾

77. (ఓ ము'హమ్మద్! అవిశ్వాసులతో) ఇలా అను: "మీరు ఆయనను ప్రార్థిస్తున్నారు కాబట్టి నా ప్రభువు మిమ్మల్ని అలక్ష్యం

---

1. ల'గ్వున్: అంటే ఆ పని దేనికైతే షరీయత్లో ఎలాంటి స్థానం లేదో! ఇటువంటి చేష్టలు మరియు మాటలు జరిగేటప్పుడు, వారు అక్కడి నుండి మెల్లగా దాటిపోతారు.

www.Quranpdf.blogspot.in

చేయడం లేదు.[1] కాని వాస్తవానికి, ఇప్పుడు మీరు (ఆయనను) తిరస్కరించారు. కావున త్వరలోనే ఆయన శిక్ష మీ పై అనివార్య మవుతుంది." (1/4)

1. అల్లాహ్ (సు.తా.) యందు భయభక్తులు కలిగివుండి కేవలం ఆయననే ఆరాధించే వారిని ఆయన (సు.తా.) లక్ష్యంచేస్తాడు. అల్లాహ్ (సు.తా.)ను తిరస్కరించిన వారికీ మరియు ఆయనకు సాటికల్పించిన వారికీ నరక శిక్ష తప్పదు.

www.Quranpdf.blogspot.in

26. సూరహ్ అష్-షు'అరా'

سُوْرَةُ الشُّعَرَاءِ

అష్-షు'అరాఉ': **కవులు**. ఈ సూరహ్ పేరు **224** ఆయత్ నుండి తీసుకోబడింది. కవులు కేవలం ఊహాగానాలే చేస్తారు. వారు తాము పలికే మాటలను ఆచరించరు. ఈ సూరహ్ దైవప్రవక్త ('స'అస) యొక్క మదీనా ప్రస్థానానికి 6-7 సంవత్సరాలకు ముందు మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో **227** **ఆయతులు** ఉన్నాయి. కాని దైవప్రవక్తలు('అలైహిమ్.స.) తమ మాటలను ఆచరణలో పెట్టి చూపుతారు. మార్గదర్శకత్వం చేస్తారు. వారు సత్యమే పలికారు. దైవప్రవక్తలు('అలైహిమ్.స.) అందరూ ఒకే విధమైన సందేశం తెచ్చారు. వారందరూ ఆరాధనను కేవలం అల్లాహ్ (సు.తా.)కు మాత్రమే ప్రత్యేకించుకొని, అల్లాహ్(సు.తా.)కు విధేయులై ఉండాలని (ఇస్లాం) మరియు ఆయనకు భాగస్వాములను కల్పించటం, ఎన్నడూ క్షమించబడని పాపమని బోధించారు. ఈ సూరహ్ నుండి క్రొత్త విధమైన నాలుగు సూరహ్‌లు వస్తున్నాయి. వాటి(26-29)లో దైవప్రవక్తల ద్వారా పంపబడిన దివ్యజ్యోతి మరియు దానికి వారి కాలపు ప్రజల ప్రతిక్రియలు వివరించబడ్డాయి. ఇందులో మూసా, ఇబ్రాహీమ్, నూ'హ్, హూద్, 'సాలి'హ్, లూ'త్ మరియు షు'ఐబ్ ('అలైహిమ్ అస్సలాముల) విషయాలున్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత
అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

1. * 'తా-సీన్-మీమ్.

طٰسٓمٓ ۝١

2. ఇవి స్పష్టమైన గ్రంథ సూచనలు (ఆయతులు).

تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ۝٢

3. (ఓ ము'హమ్మద్) వారు విశ్వసించలేదనే బాధతో బహుశా నీవు నీ ప్రాణాలే కోల్పోతావేమో![1]

لَعَلَّكَ بَاخِعٌ نَّفْسَكَ اَلَّا يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ۝٣

4. మేము కోరితే ఆకాశం నుండి వారిపై ఒక అద్భుత సంకేతాన్ని (ఆయత్‌ను) అవతరింపజేసి, దానికి వారి మెడలను నమ్రతతో వంగిపోయేలా చేసేవారము.

اِنْ نَّشَاْ نُنَزِّلْ عَلَيْهِمْ مِّنَ السَّمَآءِ اٰيَةً فَظَلَّتْ اَعْنَاقُهُمْ لَهَا خٰضِعِيْنَ ۝٤

5. మరియు వారి వద్దకు అనంత కరుణామయుని వద్దనుండి క్రొత్త సందేశం

وَمَا يَاْتِيْهِمْ مِّنْ ذِكْرٍ مِّنَ الرَّحْمٰنِ مُحْدَثٍ اِلَّا كَانُوْا عَنْهُ مُعْرِضِيْنَ ۝٥

---

1. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 18:6.

www.Quranpdf.blogspot.in

వచ్చినప్పుడల్లా, వారు దాని నుండి విముఖులు కాకుండా ఉండలేదు.

فَقَدْ كَذَّبُوا فَسَيَأْتِيهِمْ أَنۢبَٰٓؤُا۟ مَا كَانُوا۟ بِهِۦ يَسْتَهْزِءُونَ ⑥

6. వాస్తవానికి, ఇప్పుడు వారు తిరస్కరించారు, కాని త్వరలోనే వారు ఎగతాళి చేస్తూ వచ్చిన దాని యథార్థమేమిటో వారికి తెలిసిపోతుంది.[1]

أَوَلَمْ يَرَوْا۟ إِلَى ٱلْأَرْضِ كَمْ أَنۢبَتْنَا فِيهَا مِن كُلِّ زَوْجٍ كَرِيمٍ ⑦

7. ఏమీ? వారు భూమివైపు చూడలేదా? మేము దానిలో ఎంత పుష్కలంగా శ్రేష్ఠమైన రకరకాల (జీవరాసుల్ని)[2] పుట్టించామో?

إِنَّ فِى ذَٰلِكَ لَءَايَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ⑧

8. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించడం లేదు.

وَإِنَّ رَبَّكَ لَهُوَ ٱلْعَزِيزُ ٱلرَّحِيمُ ⑨

9. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

وَإِذْ نَادَىٰ رَبُّكَ مُوسَىٰٓ أَنِ ٱئْتِ ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ⑩

10. మరియు నీ ప్రభువు మూసాను ఇలా ఆదేశించిన విషయాన్ని వారికి జ్ఞాపకం చేయించు: "దుర్మార్గులైన జాతి ప్రజల వద్దకు వెళ్ళు;[3]

قَوْمَ فِرْعَوْنَ ۚ أَلَا يَتَّقُونَ ⑪

11. "ఫిర్'ఔన్ జాతి వారి వద్దకు. ఏమీ? వారికి దైవభీతిలేదా?"

قَالَ رَبِّ إِنِّىٓ أَخَافُ أَن يُكَذِّبُونِ ⑫

12. (మూసా) అన్నాడు: "ఓ నా ప్రభూ! వారు నన్ను అసత్యుడవని తిరస్కరిస్తారేమోనని నేను భయపడుతున్నాను.[4]

---

1. చూడండి, 6:4-5.
2. 'జౌజున్: అంటే ఇక్కడ వివిధరకాలు అని అర్థం.
3. మూసా ('అ.స.) తన పరివారంతో సహా తిరిగి ఈజిప్టుకు వస్తున్నప్పుడు అతనికి ఒక వెలుగు కనిపిస్తుంది. అతను దాని దగ్గరికి వెళ్ళినప్పుడు ఈ ఆదేశం వస్తుంది.
4. దీనితో తెలిసేదేమిటంటే సాధారణ మానవులవలె, దైవప్రవక్తలకు కూడా సహజమైన భయం కలగవచ్చు.

www.Quranpdf.blogspot.in

وَيَضِيقُ صَدْرِي وَلَا يَنطَلِقُ لِسَانِي فَأَرْسِلْ إِلَىٰ هَارُونَ ﴿١٣﴾

13. "నా హృదయం కుంచించుకు పోతోంది మరియు నా నాలుక తడబడుతోంది,[1] కావున నీవు హారూన్ వద్దకు కూడా (వ'హీ) పంపు.

وَلَهُمْ عَلَيَّ ذَنبٌ فَأَخَافُ أَن يَقْتُلُونِ ﴿١٤﴾

14. "మరియు వారి దగ్గర నా మీద ఒక నేరం మోపబడి ఉన్నది,[2] కావున వారు నన్ను చంపుతారేమోనని భయపడుతున్నాను."

قَالَ كَلَّا ۖ فَاذْهَبَا بِآيَاتِنَا ۖ إِنَّا مَعَكُم مُّسْتَمِعُونَ ﴿١٥﴾

15. (అల్లాహ్) సెలవిచ్చాడు: "అట్లు కానేరదు! మీరిద్దరూ మా సూచనలతో వెళ్ళండి. నిశ్చయంగా, మేము కూడా మీతో పాటు ఉండి సర్వమూ వింటూఉంటాము.[3]

فَأْتِيَا فِرْعَوْنَ فَقُولَا إِنَّا رَسُولُ رَبِّ الْعَالَمِينَ ﴿١٦﴾

16. "కావున మీరిద్దరూ ఫిర్'ఔన్ వద్దకు వెళ్ళి అనండి: 'నిశ్చయంగా, మేము సర్వ లోకాల పోషకుని సందేశహరులము.

أَنْ أَرْسِلْ مَعَنَا بَنِي إِسْرَائِيلَ ﴿١٧﴾

17. " 'కావున ఇస్రాయీ'ల్ సంతతివారిని మావెంట పోనివ్వు.' "[4]

قَالَ أَلَمْ نُرَبِّكَ فِينَا وَلِيدًا وَلَبِثْتَ فِينَا مِنْ عُمُرِكَ سِنِينَ ﴿١٨﴾

18. (ఫిర్'ఔన్) అన్నాడు: "ఏమీ? మేము నిన్ను బాల్యంలో మాతోపాటు పోషించలేదా? మరియు నీవు నీ వయస్సులోని అనేక సంవత్సరాలు మాతోపాటు గడిపావు కదా!

وَفَعَلْتَ فَعْلَتَكَ الَّتِي فَعَلْتَ وَأَنتَ مِنَ الْكَافِرِينَ ﴿١٩﴾

19. "అయినా నీవు హీనమైన ఆ పని చేశావు, కావున నీవు కృతఘ్నులలోని

---

1. దీనికి కారణం అతని నాలుకలో ఉన్న ముడి ('ఉఖ్‌దతున్) చూడండి, 20:25-34.
2. ఇది మూసా ('అ.స.) ఈజిప్టు నుండి వెళ్ళిపోకముందు అనుకోకుండా జరిగిన సంఘటన. ఒక ఫిర్'ఔన్ జాతివాడు, ఒక ఇస్రాయీ'ల్ జాతివానితో కలహిస్తూ ఉండగా - ఇస్రాయీ'లు వాని పిలుపు విని - మూసా ('అ.స.) అతనికి సహాయపడటానికి, ఫిర్'ఔన్ జాతి వానిని ఒక దెబ్బ కొట్టడం వల్ల, అతడు మరణిస్తాడు. ఆ నేరానికి వారు అతనిని చంపగోరుతారు. (వివరాలకు చూడండి, 28:15).
3. 'మీతోపాటు ఉండి.' అంటే అల్లాహ్ (సు.తా.) నేలపైకి ప్రతి మానవుని దగ్గరికి రాడు. ఆయన జ్ఞానం ప్రతి ఒక్కరితో ఉంటుంది. కాని అల్లాహ్ (సు.తా.) 'అర్ష్‌పైననే కూర్చుని ఉంటాడు. అంటే విశ్వంలో జరిగేది ఏది కూడా అల్లాహ్ (సు.తా.)కు తెలియకుండా లేదు.
4. ఎందుకంటే నీవు నాలుగువందల సంవత్సరాలు వారిని బానిసలుగా చేసిఉంచావు. ఇప్పుడు వారికి స్వేచ్ఛనివ్వు. నేను వారిని బైతుల్ మ'ఖ్దిస్ వైపునకు తీసుకొని పోతాను.

www.Quranpdf.blogspot.in

వాడవు!"[1]

20. (మూసా) అన్నాడు: "నేను పొరపాటుగా ఆ పని చేశాను!

قَالَ فَعَلْتُهَا إِذًا وَأَنَا مِنَ الضَّالِّينَ ﴿٢٠﴾

21. "ఆ పిదప మీకు భయపడి పారిపోయాను, కాని ఆ తరువాత నా ప్రభువు నాకు వివేకాన్ని ప్రసాదించి, నన్ను సందేశహరులలో చేర్చుకున్నాడు.[2]

فَفَرَرْتُ مِنكُمْ لَمَّا خِفْتُكُمْ فَوَهَبَ لِي رَبِّي حُكْمًا وَجَعَلَنِي مِنَ الْمُرْسَلِينَ ﴿٢١﴾

22. "ఇక నీవు నాకుచేసిన ఆ ఉపకారానికి నన్ను ఎత్తిపొడిస్తే! నీవు మాత్రం ఇస్రాయీ'ల్ సంతతి వారినంతా బానిసలుగా చేసుకున్నావు కదా!"[3]

وَتِلْكَ نِعْمَةٌ تَمُنُّهَا عَلَيَّ أَنْ عَبَّدتَّ بَنِي إِسْرَائِيلَ ﴿٢٢﴾

23. (ఫిర్'ఔన్) అడిగాడు: "అయితే ఈ సర్వలోకాల ప్రభువు అంటే ఏమిటి?"[4]

قَالَ فِرْعَوْنُ وَمَا رَبُّ الْعَالَمِينَ ﴿٢٣﴾

24. (మూసా) జవాబిచ్చాడు: "మీరు నమ్మేవారే అయితే! ఆయనే ఆకాశాలకూ మరియు భూమికీ మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువు!"

قَالَ رَبُّ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا إِن كُنتُم مُّوقِنِينَ ﴿٢٤﴾

25. (ఫిర్'ఔన్) తన చుట్టూ ఉన్న వారితో: "ఏమీ? మీరు వింటున్నారా?"[5] అని ప్రశ్నించాడు.

قَالَ لِمَنْ حَوْلَهُ أَلَا تَسْتَمِعُونَ ﴿٢٥﴾

26. (మూసా) అన్నాడు: "ఆయన (అల్లాహ్) మీ ప్రభువు మరియు మీ పూర్వీకులైన మీ తాతముత్తాతల ప్రభువు కూడానూ!"

قَالَ رَبُّكُمْ وَرَبُّ آبَائِكُمُ الْأَوَّلِينَ ﴿٢٦﴾

27. (ఫిర్'ఔన్) అన్నాడు: "మీ వద్దకు

قَالَ إِنَّ رَسُولَكُمُ الَّذِي أُرْسِلَ إِلَيْكُمْ لَمَجْنُونٌ ﴿٢٧﴾

---

1. చూడండి, 28:4-22, హీనమైన పని అంటే ఒక ఫిర్'ఔన్ జాతి వానిని దెబ్బకొట్టి చంపింది.
2. చూడండి, 28:15-16.
3. చూడండి, 28:4-5.
4. ఫిర్'ఔన్ తన దురహంకారంలో ఈ విధంగా ప్రశ్నిస్తున్నాడు. ఎందుకంటే ఈజిప్టు వాసులందరికీ అతడు, తానే దైవమని చెప్పి, తన ఆరాధ్యం చేయించుకునేవాడు. చూడండి, 28:38.
5. నేను తప్ప మీకు మరొక ప్రభువు కూడా ఉన్నాడా?

www.Quranpdf.blogspot.in

పంపబడిన మీ ఈ సందేశహరుడు నిశ్చయంగా, పిచ్చివాడే!"

قَالَ رَبُّ الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَمَا بَيْنَهُمَا ۖ إِن كُنتُمْ تَعْقِلُونَ ﴿٢٨﴾

28. (మూసా) అన్నాడు: "మీరు అర్థంచేసుకో గలిగితే! ఆయనే తూర్పు పడమరలకూ మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువు."[1]

قَالَ لَئِنِ اتَّخَذْتَ إِلَٰهًا غَيْرِي لَأَجْعَلَنَّكَ مِنَ الْمَسْجُونِينَ ﴿٢٩﴾

29. (ఫిర్'ఔన్) అన్నాడు: "నీవు నన్ను కాదని మరెవరినైనా ఆరాధ్యదైవంగా చేసుకుంటే నేను నిన్ను చెరసాలలో ఉన్నవారితో చేర్చుతాను."

قَالَ أَوَلَوْ جِئْتُكَ بِشَيْءٍ مُّبِينٍ ﴿٣٠﴾

30. (మూసా) అన్నాడు: "ఏమీ? నేను నీ వద్దకు ఒక స్పష్టమైన విషయాన్ని (సత్యాన్ని) తీసుకు వచ్చిన తరువాత కూడానా?"[2]

قَالَ فَأْتِ بِهِ إِن كُنتَ مِنَ الصَّادِقِينَ ﴿٣١﴾

31. (ఫిర్'ఔన్) అన్నాడు: "నీవు సత్యవంతుడవే అయితే దానిని (ఆ అద్భుత సూచనను) చూపు!"

فَأَلْقَىٰ عَصَاهُ فَإِذَا هِيَ ثُعْبَانٌ مُّبِينٌ ﴿٣٢﴾

32. అప్పుడు (మూసా) తన చేతి కర్రను పడవేయగానే, అది ఒక స్పష్టమైన పెద్ద సర్పంగా మారిపోయింది.[3]

وَنَزَعَ يَدَهُ فَإِذَا هِيَ بَيْضَاءُ لِلنَّاظِرِينَ ﴿٣٣﴾

33. తరువాత అతను (మూసా) తన చేతిని (చంకనుండి) వెలుపలికి తీయగానే, అది చూసేవారి యెదుట తెల్లగా ప్రకాశించ సాగింది![4]

قَالَ لِلْمَلَإِ حَوْلَهُ إِنَّ هَٰذَا لَسَاحِرٌ عَلِيمٌ ﴿٣٤﴾

34. (ఫిర్'ఔన్) తన చుట్టూ ఉన్న నాయకులతో అన్నాడు: "నిశ్చయంగా, ఇతనొక నేర్పుగల మాంత్రికుడు.

يُرِيدُ أَن يُخْرِجَكُم مِّنْ أَرْضِكُم بِسِحْرِهِ فَمَاذَا تَأْمُرُونَ ﴿٣٥﴾

35. "ఇతను తన మంత్రజాలంతో మిమ్మల్ని మీ దేశంనుండి తరుమగోరుతున్నాడు, అయితే

---

1. చూడండి, 2:115.
2. చూడండి, 12:1.
3. జాన్నున్ (27:10, 28:31) అంటే - చిన్న సర్పం. సు'అబా నున్ (7:107) అంటే - పెద్ద సర్పం. 'హయ్యాతున్(20:20) అంటే - చిన్నదీకావచ్చు పెద్దదీ కావచ్చు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).
4. చూడండి, 7:107-108, 20:22, 27:12, 28:38.

www.Quranpdf.blogspot.in

మీ సలహా ఏమిటి?”[1]

36. వారన్నారు: “అతనిని మరియు అతని సోదరుణ్ణి ఆపిఉంచు మరియు (మంత్రగాళ్ళను) సమావేశపరచటానికి అన్ని నగరాలకు వార్తాహరులను పంపు;

قَالُوٓا أَرْجِهْ وَأَخَاهُ وَٱبْعَثْ فِى ٱلْمَدَآئِنِ حَٰشِرِينَ ﴿٣٦﴾

37. “వారు నీ వద్దకు నేర్పుగల ప్రతి మాంత్రికుణ్ణి తెస్తారు.”

يَأْتُوكَ بِكُلِّ سَحَّارٍ عَلِيمٍ ﴿٣٧﴾

38. ఈ విధంగా ఒక నియమిత రోజున ఒక నియమిత ప్రదేశంలో మాంత్రికులంతా సమావేశపరచబడ్డారు.[2]

فَجُمِعَ ٱلسَّحَرَةُ لِمِيقَٰتِ يَوْمٍ مَّعْلُومٍ ﴿٣٨﴾

39. మరియు ప్రజలతో ఇలా ప్రశ్నించడం జరిగింది: “ఏమీ? మీరంతా సమావేశమయ్యారా?

وَقِيلَ لِلنَّاسِ هَلْ أَنتُم مُّجْتَمِعُونَ ﴿٣٩﴾

40. “ఒకవేళ మాంత్రికులు గెలుపొందితే మనమంతా వారిని అనుసరించాలి కదా!”

لَعَلَّنَا نَتَّبِعُ ٱلسَّحَرَةَ إِن كَانُوا هُمُ ٱلْغَٰلِبِينَ ﴿٤٠﴾

41. మాంత్రికులు వచ్చిన తరువాత ఫిర్'ఔన్‌తో అన్నారు: “మేము గెలుపొందితే నిశ్చయంగా, మాకు బహుమానముంది కదా?”[3]

فَلَمَّا جَآءَ ٱلسَّحَرَةُ قَالُوا لِفِرْعَوْنَ أَئِنَّ لَنَا لَأَجْرًا إِن كُنَّا نَحْنُ ٱلْغَٰلِبِينَ ﴿٤١﴾

42. (ఫిర్'ఔన్) అన్నాడు: “అవును! నిశ్చయంగా, అప్పుడు మీరు నా సన్నిహితులలో చేరుతారు!”

قَالَ نَعَمْ وَإِنَّكُمْ إِذًا لَّمِنَ ٱلْمُقَرَّبِينَ ﴿٤٢﴾

43. మూసా వారితో అన్నాడు: “మీరు విసరదలుచుకున్న దానిని విసరండి!”

قَالَ لَهُم مُّوسَىٰٓ أَلْقُوا مَآ أَنتُم مُّلْقُونَ ﴿٤٣﴾

44. అప్పుడు వారు తమ త్రాళ్ళను మరియు తమ కర్రలను విసిరి ఇలా అన్నారు:

فَأَلْقَوْا حِبَالَهُمْ وَعِصِيَّهُمْ وَقَالُوا بِعِزَّةِ فِرْعَوْنَ إِنَّا لَنَحْنُ ٱلْغَٰلِبُونَ ﴿٤٤﴾

---

1. చూడండి, 7:109-110.
2. ఇది అల్లాహ్ (సు.తా.) ఇచ్ఛయే! ప్రజలకు, మూసా ('అ.స.) సత్యుడని మరియు మాంత్రికులు చేసేదంతా బూటక కల్పనలని నిరూపించటానికి. చూడండి, 21:18.
3. చూడండి, 7:113.

www.Quranpdf.blogspot.in

''ఫిర్'ఔన్ శక్తిసాక్షిగా! నిశ్చయంగా మేమే విజయం పొందుతాము.''[1]

فَأَلْقَىٰ مُوسَىٰ عَصَاهُ فَإِذَا هِيَ تَلْقَفُ مَا يَأْفِكُونَ ﴿٤٥﴾

45. ఆ తరువాత మూసా తన కర్రను పడవేయగా, తక్షణమే అది వారి బూటకపు కల్పనలను మ్రింగివేసింది.[2]

فَأُلْقِيَ السَّحَرَةُ سَاجِدِينَ ﴿٤٦﴾

46. అప్పుడు ఆ మాంత్రికులు సజ్దాలో పడ్డారు.

قَالُوا آمَنَّا بِرَبِّ الْعَالَمِينَ ﴿٤٧﴾

47. వారన్నారు: ''మేము సర్వలోకాల ప్రభువును విశ్వసిస్తున్నాము.

رَبِّ مُوسَىٰ وَهَارُونَ ﴿٤٨﴾

48. ''మూసా మరియు హారూన్‌ల ప్రభువును.''

قَالَ آمَنتُمْ لَهُ قَبْلَ أَنْ آذَنَ لَكُمْ ۖ إِنَّهُ لَكَبِيرُكُمُ الَّذِي عَلَّمَكُمُ السِّحْرَ فَلَسَوْفَ تَعْلَمُونَ ۚ لَأُقَطِّعَنَّ أَيْدِيَكُمْ وَأَرْجُلَكُم مِّنْ خِلَافٍ وَلَأُصَلِّبَنَّكُمْ أَجْمَعِينَ ﴿٤٩﴾

49. (ఫిర్'ఔన్) అన్నాడు: ''నేను మీకు అనుమతి ఇవ్వకముందే మీరు అతనిని విశ్వసించారా?[3] నిశ్చయంగా, ఇతడే మీ గురువు, మీకు జాలవిద్యను నేర్పినవాడు. సరే! ఇప్పుడే మీరు తెలుసుకుంటారు. నేను మీ వ్యతిరేక (ప్రతిపక్ష) దిశల చేతులను మరియు కాళ్ళను నరికిస్తాను మరియు మీరందరినీ సిలువపై ఎక్కిస్తాను.''[4]

قَالُوا لَا ضَيْرَ ۖ إِنَّا إِلَىٰ رَبِّنَا مُنقَلِبُونَ ﴿٥٠﴾

50. (మాంత్రికులు) అన్నారు: ''బాధలేదు! నిశ్చయంగా, మేము మా ప్రభువు వద్దకే కదా మరలిపోయేది.

إِنَّا نَطْمَعُ أَن يَغْفِرَ لَنَا رَبُّنَا خَطَايَانَا أَن كُنَّا أَوَّلَ الْمُؤْمِنِينَ ﴿٥١﴾

51. ''నిశ్చయంగా, మా ప్రభువు మా పాపాలను క్షమిస్తాడని మేము ఆశిస్తున్నాము, ఎందుకంటే వాస్తవానికి అందరికంటే ముందుగా విశ్వసించినవారం మేమే!'' (3/8)

---

1. చూడండి, 7:116 మరియు 20:66-67.

2. చూడండి, 7:117.

3. చూడండి, 7:123.

4. చూడండి, 5:33 మరియు 7:124.

www.Quranpdf.blogspot.in

وَأَوْحَيْنَا إِلَىٰ مُوسَىٰ أَنْ أَسْرِ بِعِبَادِي إِنَّكُم مُّتَّبَعُونَ ﴿٥٢﴾

52. * మరియు మేము మూసాకు ఈ విధంగా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము: "నీవు నా దాసులను రాత్రివేళ తీసుకొని వెళ్ళిపో నిశ్చయంగా, మీరు వెంబడించబడతారు."[1]

فَأَرْسَلَ فِرْعَوْنُ فِي الْمَدَائِنِ حَاشِرِينَ ﴿٥٣﴾

53. తరువాత ఫిర్'ఔన్ అన్ని పట్టణాలకు వార్తాహరులను పంపాడు.

إِنَّ هَٰؤُلَاءِ لَشِرْذِمَةٌ قَلِيلُونَ ﴿٥٤﴾

54. (ఇలా ప్రకటన చేయించాడు): "వాస్తవానికి (ఈ ఇస్రాయీ'ల్ సంతతివారు) ఒక చిన్న తెగవారు మాత్రమే.

وَإِنَّهُمْ لَنَا لَغَائِظُونَ ﴿٥٥﴾

55. "మరియు నిశ్చయంగా, వారు మాకు చాలా కోపం తెప్పించారు;

وَإِنَّا لَجَمِيعٌ حَاذِرُونَ ﴿٥٦﴾

56. "మరియు నిశ్చయంగా, మనం ఐకమత్యంతో ఉండి జాగరూకత చూపేవారము."

فَأَخْرَجْنَاهُم مِّن جَنَّاتٍ وَعُيُونٍ ﴿٥٧﴾

57. కావున మేము వారిని, తోటలనుండి మరియు చెలమల నుండి వెళ్ళగొట్టాము;

وَكُنُوزٍ وَمَقَامٍ كَرِيمٍ ﴿٥٨﴾

58. మరియు కోశాగారాల నుండి మరియు ఉన్నతమైన స్థానాల నుండి కూడా.

كَذَٰلِكَ وَأَوْرَثْنَاهَا بَنِي إِسْرَائِيلَ ﴿٥٩﴾

59. ఈ విధంగా! మేము ఇస్రాయీ'ల్ సంతతి వారిని, వాటికి వారసులుగా చేశాము.[2]

فَأَتْبَعُوهُم مُّشْرِقِينَ ﴿٦٠﴾

60. అప్పుడు (ఫిర్'ఔన్ జాతి) వారు సూర్యోదయ కాలమున వారిని (ఇస్రాయీ'ల్ సంతతివారిని) వెంబడించారు.

فَلَمَّا تَرَاءَى الْجَمْعَانِ قَالَ أَصْحَابُ مُوسَىٰ إِنَّا لَمُدْرَكُونَ ﴿٦١﴾

61. ఆ ఇరుపక్షాల వారు ఒకరినొకరు ఎదురు పడినప్పుడు, మూసా అనుచరులు అన్నారు: "నిశ్చయంగా మేము చిక్కిపోయాము!"

قَالَ كَلَّا إِنَّ مَعِيَ رَبِّي سَيَهْدِينِ ﴿٦٢﴾

62. (మూసా) అన్నాడు: "అట్లు కానేరదు! నిశ్చయంగా, నా ప్రభువు నాతో ఉన్నాడు.

---

1. చూడండి, 7:130.

2. చూడండి, 7:137.

www.Quranpdf.blogspot.in

ఆయన నాకు మార్గదర్శకత్వం చేస్తాడు (మార్గము చూపుతాడు).'' [1]

63. అప్పుడు మేము మూసాకు: ''నీ చేతి కఱ్ఱతో సముద్రాన్ని కొట్టు!'' అని వ'హీద్వారా తెలిపాము. అప్పుడది హటాత్తుగా చీలిపోయింది, దాని ప్రతిభాగం ఒక మహా పర్వతం మాదిరిగా అయిపోయింది.[2]

فَأَوْحَيْنَآ إِلَىٰ مُوسَىٰٓ أَنِ ٱضْرِب بِّعَصَاكَ ٱلْبَحْرَ ۖ فَٱنفَلَقَ فَكَانَ كُلُّ فِرْقٍ كَٱلطَّوْدِ ٱلْعَظِيمِ ﴿٦٣﴾

64. మరియు అక్కడికి మేము రెండవ పక్షం వారిని సమీపింపజేశాము.

وَأَزْلَفْنَا ثَمَّ ٱلْءَاخَرِينَ ﴿٦٤﴾

65. మరియు మూసాను మరియు అతనితో పాటు ఉన్నవారిని అందరినీ రక్షించాము.

وَأَنجَيْنَا مُوسَىٰ وَمَن مَّعَهُۥٓ أَجْمَعِينَ ﴿٦٥﴾

66. ఆ తరువాత మిగతా వారినందరినీ ముంచివేశాము.

ثُمَّ أَغْرَقْنَا ٱلْءَاخَرِينَ ﴿٦٦﴾

67. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలా మంది విశ్వసించటం లేదు.

إِنَّ فِى ذَٰلِكَ لَءَايَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿٦٧﴾

68. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తి సంపన్నుడు, అపార కరుణాప్రదాత.

وَإِنَّ رَبَّكَ لَهُوَ ٱلْعَزِيزُ ٱلرَّحِيمُ ﴿٦٨﴾

69. ఇక వారికి ఇబ్రాహీమ్ గాథను వినిపించు.

وَٱتْلُ عَلَيْهِمْ نَبَأَ إِبْرَٰهِيمَ ﴿٦٩﴾

70. అతను తన తండ్రితో మరియు తన జాతివారితో: ''మీరెవరిని ఆరాధిస్తున్నారు?'' అని అడిగినపుడు;

إِذْ قَالَ لِأَبِيهِ وَقَوْمِهِۦ مَا تَعْبُدُونَ ﴿٧٠﴾

71. వారన్నారు: ''మేము విగ్రహాలను ఆరాధిస్తున్నాము మరియు మేము వాటికే ఎల్లప్పుడు భక్తులమై ఉంటాము.''

قَالُوا۟ نَعْبُدُ أَصْنَامًا فَنَظَلُّ لَهَا عَٰكِفِينَ ﴿٧١﴾

---

1. అంటే అల్లాహ్ (సు.తా.) సహాయం నాతో ఉంది.

2. చూడండి, 20:77.

www.Quranpdf.blogspot.in

قَالَ هَلْ يَسْمَعُوْنَكُمْ اِذْ تَدْعُوْنَ ۝٧٢

72. (ఇబ్రాహీమ్) అన్నాడు: ‘‘మీరు వీటిని పిలిచినప్పుడు ఇవి మీమొర ఆలకిస్తాయా?

اَوْ يَنْفَعُوْنَكُمْ اَوْ يَضُرُّوْنَ ۝٧٣

73. ‘‘లేదా, మీ కేమైనా మేలు చేయగలవా? లేదా హాని చేయగలవా?’’

قَالُوْا بَلْ وَجَدْنَآ اٰبَآءَنَا كَذٰلِكَ يَفْعَلُوْنَ ۝٧٤

74. వారన్నారు: ‘‘అలాకాదు! మేము మా తండ్రితాతలను ఇలా చేస్తూ ఉండగా చూశాము.’’

قَالَ اَفَرَءَيْتُمْ مَّا كُنْتُمْ تَعْبُدُوْنَ ۝٧٥

75. అతను అన్నాడు: ‘‘ఏమీ? మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మీరెవరిని ఆరాధిస్తున్నారో?

اَنْتُمْ وَاٰبَآؤُكُمُ الْاَقْدَمُوْنَ ۝٧٦

76. ‘‘మీరు గానీ మరియు మీ పూర్వీకులైన మీ తాతముత్తాతలు గానీ (ఆలోచించారా)?

فَاِنَّهُمْ عَدُوٌّ لِّيْٓ اِلَّا رَبَّ الْعٰلَمِيْنَ ۝٧٧

77. ‘‘ఎందుకంటే! నిశ్చయంగా, ఇవన్నీ నా శత్రువులే! కేవలం ఆ సర్వలోకాల ప్రభువు తప్ప!

الَّذِيْ خَلَقَنِيْ فَهُوَ يَهْدِيْنِ ۝٧٨

78. ‘‘ఆయనే నన్ను సృష్టించాడు. కాబట్టి ఆయనే నాకు మార్గదర్శకత్వం చేస్తాడు.

وَالَّذِيْ هُوَ يُطْعِمُنِيْ وَيَسْقِيْنِ ۝٧٩

79. ‘‘ఆయనే నాకు తినిపించే వాడు మరియు త్రాగించే వాడు.

وَاِذَا مَرِضْتُ فَهُوَ يَشْفِيْنِ ۝٨٠

80. ‘‘మరియు నేను వ్యాధిగ్రస్తుడనైతే, ఆయనే నాకు స్వస్థత నిచ్చేవాడు.

وَالَّذِيْ يُمِيْتُنِيْ ثُمَّ يُحْيِيْنِ ۝٨١

81. ‘‘మరియు ఆయనే నన్ను మరణింప జేసేవాడు, తరువాత మళ్ళీ బ్రతికింప జేసేవాడు.

وَالَّذِيْٓ اَطْمَعُ اَنْ يَّغْفِرَ لِيْ خَطِيْٓـَٔتِيْ يَوْمَ الدِّيْنِ ۝٨٢

82. ‘‘మరియు ఆయనే తీర్పు దినమున నా తప్పులను క్షమిస్తాడని నేను ఆశిస్తున్నాను.

رَبِّ هَبْ لِيْ حُكْمًا وَّاَلْحِقْنِيْ بِالصّٰلِحِيْنَ ۝٨٣

83. ‘‘మరియు ఓ నా ప్రభూ! నాకు వివేకాన్ని ప్రసాదించు మరియు నన్ను సద్వర్తనులలో కలుపు.

www.Quranpdf.blogspot.in

وَاجْعَل لِّي لِسَانَ صِدْقٍ فِي الْآخِرِينَ ﴿٨٤﴾

84. "మరియు తరువాత వచ్చే తరాల వారిలో నాకు మంచి పేరును ప్రసాదించు.[1]

وَاجْعَلْنِي مِن وَرَثَةِ جَنَّةِ النَّعِيمِ ﴿٨٥﴾

85. "మరియు సర్వసుఖాల స్వర్గానికి వారసులయ్యే వారిలో నన్ను చేర్చు.

وَاغْفِرْ لِأَبِي إِنَّهُ كَانَ مِنَ الضَّالِّينَ ﴿٨٦﴾

86. "మరియు నా తండ్రిని క్షమించు. నిశ్చయంగా, అతడు మార్గభ్రష్టులలోని వాడే![2]

وَلَا تُخْزِنِي يَوْمَ يُبْعَثُونَ ﴿٨٧﴾

87. "మరియు అందరూ తిరిగి బ్రతికింపబడే రోజు నన్ను అవమానంపాలు చేయకు.

يَوْمَ لَا يَنفَعُ مَالٌ وَلَا بَنُونَ ﴿٨٨﴾

88. "ఏ రోజునైతే ధనసంపత్తులు గానీ, సంతానం గానీ పనికిరావో!

إِلَّا مَنْ أَتَى اللَّهَ بِقَلْبٍ سَلِيمٍ ﴿٨٩﴾

89. "కేవలం నిర్మలమైన హృదయంతో అల్లాహ్ సన్నిధిలో హాజరైనవాడు తప్ప!"

وَأُزْلِفَتِ الْجَنَّةُ لِلْمُتَّقِينَ ﴿٩٠﴾

90. మరియు ఆ రోజు) స్వర్గం దైవభీతి గలవారి దగ్గరకు తీసుకురాబడుతుంది.

وَبُرِّزَتِ الْجَحِيمُ لِلْغَاوِينَ ﴿٩١﴾

91. మరియు నరకం మార్గం తప్పిన వారి ముందు పెట్టబడుతుంది.

وَقِيلَ لَهُمْ أَيْنَ مَا كُنتُمْ تَعْبُدُونَ ﴿٩٢﴾

92. మరియు వారితో అనబడుతుంది: "మీరు ఆరాధించే వారు (ఆ దైవాలు) ఇప్పుడు ఎక్కడున్నారు?

مِن دُونِ اللَّهِ هَلْ يَنصُرُونَكُمْ أَوْ يَنتَصِرُونَ ﴿٩٣﴾

93. "అల్లాహ్‌ను వదలి (మీరు వాటిని ఆరాధించారు కదా)! ఏమీ? వారు మీకు సహాయం చేయగలరా? లేదా తమకు తామైనా సహాయం చేసుకోగలరా?"[3]

فَكُبْكِبُوا فِيهَا هُمْ وَالْغَاوُونَ ﴿٩٤﴾

94. అపుడు వారు మరియు (వారిని) మార్గం తప్పించిన వారు, అందు(నరకం)లోకి

1. చూడండి, 19:50.

2. చూడండి, 19:47-48 మరియు 9:114.

3. అంటే దేవతలుగా భావించబడిన పుణ్యపురుషులు మరియు విగ్రహాలు లేక మానవుడు ఆరాధించే సంపత్తులు, హోదాలు ఉన్నత స్థానాలు మొదలైనవి. చూడండి, 10:28-29

www.Quranpdf.blogspot.in

విసిరివేయబడతారు.

وَجُنُودُ إِبْلِيسَ أَجْمَعُونَ ﴿٩٥﴾

95. మరియు వారితో బాటు ఇబ్లీస్ సైనికులందరూ.[1]

قَالُوا وَهُمْ فِيهَا يَخْتَصِمُونَ ﴿٩٦﴾

96. వారు పరస్పరం వాదించుకుంటూ ఇలా అంటారు:

تَاللَّهِ إِن كُنَّا لَفِي ضَلَالٍ مُّبِينٍ ﴿٩٧﴾

97. "అల్లాహ్ సాక్షిగా! మేము స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిఉన్నాము.

إِذْ نُسَوِّيكُم بِرَبِّ الْعَالَمِينَ ﴿٩٨﴾

98. "ఎప్పుడైతే మేము మిమ్మల్ని సర్వ లోకాల ప్రభువుతో సమానులుగా చేశామో!

وَمَا أَضَلَّنَا إِلَّا الْمُجْرِمُونَ ﴿٩٩﴾

99. "మరియు మమ్మల్ని మార్గభ్రష్టులుగా చేసింది కేవలం ఈ అపరాధులే.[2]

فَمَا لَنَا مِن شَافِعِينَ ﴿١٠٠﴾

100. "మాకిప్పుడు సిఫారసు చేసేవారు ఎవ్వరూ లేరు.

وَلَا صَدِيقٍ حَمِيمٍ ﴿١٠١﴾

101. "మరియు ఏ ప్రాణ స్నేహితుడు కూడా లేడు.

فَلَوْ أَنَّ لَنَا كَرَّةً فَنَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ﴿١٠٢﴾

102. "ఒకవేళ మళ్ళీ మరలిపోయే అవకాశం మాకు దొరికితే, మేము తప్పకుండా విశ్వసించిన వారిలో చేరిపోతాము!"[3]

إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٠٣﴾

103. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించటం లేదు.

وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٠٤﴾

104. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

كَذَّبَتْ قَوْمُ نُوحٍ الْمُرْسَلِينَ ﴿١٠٥﴾

105. నూ'హ్ జాతి, సందేశహరులను అసత్యవాదులని తిరస్కరించింది.

---

1. చూడండి, 2:24 19:68 మరియు 19:83.

2. చూడండి, 7:38, 33:67-68 మరియు 38:60-61.

3. చూడండి, 6:27-28.

www.Quranpdf.blogspot.in

إِذْ قَالَ لَهُمْ أَخُوهُمْ نُوحٌ أَلَا تَتَّقُونَ ﴿١٠٦﴾

106. వారి సహోదరుడు నూ'హ్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా?

إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٠٧﴾

107. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన, విశ్వసనీయుడనైన సందేశహరుడను.

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٠٨﴾

108. "కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ﴿١٠٩﴾

109. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువు వద్దనే ఉన్నది.

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١١٠﴾

110. "కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు నన్ను అనుసరించండి." (1/2)

قَالُوا أَنُؤْمِنُ لَكَ وَاتَّبَعَكَ الْأَرْذَلُونَ ﴿١١١﴾

111. * వారన్నారు: "ఏమీ? మేము నిన్ను విశ్వసించాలా? నిన్ను కేవలం అధములైన[1] వారే కదా అనుసరిస్తున్నది?"

قَالَ وَمَا عِلْمِي بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١١٢﴾

112. (నూ'హ్) అన్నాడు: "వారేమి (పనులు) చేస్తూ ఉండేవారో నాకేం తెలుసు?

إِنْ حِسَابُهُمْ إِلَّا عَلَىٰ رَبِّي ۖ لَوْ تَشْعُرُونَ ﴿١١٣﴾

113. "వారి లెక్క కేవలం నా ప్రభువు వద్ద ఉంది. మీరిది అర్థం చేసుకుంటే ఎంత బాగుండేది.[2]

وَمَا أَنَا بِطَارِدِ الْمُؤْمِنِينَ ﴿١١٤﴾

114. "మరియు, నేను విశ్వసించే వారిని ధిక్కరించేవాడను కాను.

---

1. అల్-అర్జ'లూన్: ధనసంపత్తులు లేనివారు. సమాజంలో తక్కువ శ్రేణికి చెందినవారిగా లెక్కింపబడేవారు. లేక అధమమైనవిగా భావించే వృత్తులు చేసేవారు. చూడండి, 11:27.

2. ఏ మానవుడు కూడా ఇతర మానవుడి హృదయంలో ఏముందో ఎరుగలేడు. కావున ఒకడు: 'నేను విశ్వాసుణ్ణి.' అని పలికి, తన ధర్మానికి విరుద్ధమైన చేష్టలు చేయడో, మాటలు పలుకడో, అట్టివాడు విశ్వాసుడిగానే పరిగణించబడాలి. మానవుని హృదయంలో ఉన్నది కేవలం అల్లాహ్ (సు.తా.)కే తెలుసు. కావున ఏ మానవునికి కూడా, ఇతర మానవుని విశ్వాసం గురించి అతని హృదయంలో ఉన్న ఆలోచనలను గురించి నిర్ణయం తీసుకునే హక్కు లేదు.

www.Quranpdf.blogspot.in

إِنْ أَنَا إِلَّا نَذِيرٌ مُّبِينٌ ﴿١١٥﴾

115. "నేను కేవలం స్పష్టంగా హెచ్చరిక చేసేవాడను మాత్రమే!"

قَالُوا لَئِن لَّمْ تَنتَهِ يَا نُوحُ لَتَكُونَنَّ مِنَ الْمَرْجُومِينَ ﴿١١٦﴾

116. వారన్నారు: "ఓ నూ'హ్! నీవు దీనిని మానుకోకపోతే, నీవు తప్పక రాళ్ళురువ్వి చంపబడతావు."

قَالَ رَبِّ إِنَّ قَوْمِي كَذَّبُونِ ﴿١١٧﴾

117. (నూ'హ్) అన్నాడు: "ఓ నా ప్రభూ! నా జాతి ప్రజలు నన్ను అసత్యుడవని తిరస్కరిస్తున్నారు.

فَافْتَحْ بَيْنِي وَبَيْنَهُمْ فَتْحًا وَنَجِّنِي وَمَن مَّعِيَ مِنَ الْمُؤْمِنِينَ ﴿١١٨﴾

118. "కావున నీవే నాకూ మరియు వారికీ మధ్య తీర్పుచేయి. మరియు నన్నూ మరియు నాతో పాటు ఉన్న విశ్వాసులనూ కాపాడు."[1]

فَأَنجَيْنَاهُ وَمَن مَّعَهُ فِي الْفُلْكِ الْمَشْحُونِ ﴿١١٩﴾

119. ఆ పిదప మేము అతనిని మరియు అతనితో పాటు నిండునావలో ఎక్కిఉన్నవారి నందరినీ కాపాడాము.

ثُمَّ أَغْرَقْنَا بَعْدُ الْبَاقِينَ ﴿١٢٠﴾

120. ఆ తరువాత మిగతా వారినందరినీ ముంచివేశాము.[2]

إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٢١﴾

121. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించడం లేదు.

وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٢٢﴾

122. నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

كَذَّبَتْ عَادٌ الْمُرْسَلِينَ ﴿١٢٣﴾

123. 'ఆద్ జాతి, సందేశహరులను అసత్యవాదులని తిరస్కరించింది.

إِذْ قَالَ لَهُمْ أَخُوهُمْ هُودٌ أَلَا تَتَّقُونَ ﴿١٢٤﴾

124. వారి సహోదరుడు[3] హూద్ వారితో

---

1. చూడండి, 7:89.

2. నూ'హ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:25-48. ముంచివేయబడిన వారిలో నూ'హ్ ('అ.స.) భార్య మరియు కుమారుడు కూడా ఉన్నారు. ఎందుకంటే వారు సత్యతిరస్కారులు.

3. సహోదరుడు అంటే జాతి సోదరుడు. అదే జాతికి చెందినవాడు. ఇంకా చూడండి, 7:65.

www.Quranpdf.blogspot.in

ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా?

125. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన, విశ్వసనీయుడనైన సందేశహరుడను.

إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٢٥﴾

126. "కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٢٦﴾

127. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువువద్దనే ఉంది.

وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ﴿١٢٧﴾

128. "ఏమీ? మీరు కేవలం ఆడంబరానికి ప్రతి ఎత్తైన స్థలంమీద ఒక స్మారకాన్ని నిర్మిస్తారా?

أَتَبْنُونَ بِكُلِّ رِيعٍ آيَةً تَعْبَثُونَ ﴿١٢٨﴾

129. "మరియు మీరు శాశ్వతంగా ఇక్కడే ఉండిపోతారన్నట్లు పెద్దపెద్ద కోటలు కడతారా?

وَتَتَّخِذُونَ مَصَانِعَ لَعَلَّكُمْ تَخْلُدُونَ ﴿١٢٩﴾

130. "మరియు మీరు ఎవరినైనా పట్టుకుంటే, అతి క్రూరులై పట్టుకుంటారా?

وَإِذَا بَطَشْتُمْ بَطَشْتُمْ جَبَّارِينَ ﴿١٣٠﴾

131. "ఇకనైన మీరు అల్లాహ్ యందు భయక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٣١﴾

132. "మరియు మీకు తెలిసివున్న (మంచి) వస్తువులను, మీకు విస్తారంగా ఇచ్చిన ఆయన (అల్లాహ్) యందు భయభక్తులు కలిగిఉండండి.

وَاتَّقُوا الَّذِي أَمَدَّكُمْ بِمَا تَعْلَمُونَ ﴿١٣٢﴾

133. "ఆయన విస్తారంగా మీకు పశువులను మరియు సంతానాన్ని అనుగ్రహించాడు;

أَمَدَّكُمْ بِأَنْعَامٍ وَبَنِينَ ﴿١٣٣﴾

134. "మరియు తోటలను మరియు చెలమలను.

وَجَنَّاتٍ وَعُيُونٍ ﴿١٣٤﴾

135. "నిశ్చయంగా, మీపై ఒక మహా దినమున (పడబోయే) శిక్షకు నేను

إِنِّي أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٣٥﴾

www.Quranpdf.blogspot.in

భయపడుతున్నాను!"

136. వారన్నారు: "నీవు ఉపదేశించినా, ఉపదేశించక పోయినా మాకు అంతా సమానమే!

قَالُوا سَوَاءٌ عَلَيْنَا أَوَعَظْتَ أَمْ لَمْ تَكُن مِّنَ الْوَاعِظِينَ ﴿١٣٦﴾

137. "ఇది మా పూర్వీకుల యొక్క ప్రాచీన ఆచారమే![1]

إِنْ هَٰذَا إِلَّا خُلُقُ الْأَوَّلِينَ ﴿١٣٧﴾

138. "మరియు మాకు ఎలాంటి శిక్ష విధించబడదు."

وَمَا نَحْنُ بِمُعَذَّبِينَ ﴿١٣٨﴾

139. ఈ విధంగా, వారు అతనిని అసత్యవాదుడని తిరస్కరించారు. కావున మేము వారిని నశింపజేశాము.[2] నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించటం లేదు.

فَكَذَّبُوهُ فَأَهْلَكْنَاهُمْ ۗ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٣٩﴾

140. నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٤٠﴾

141. స'మూద్ జాతి, సందేశహరులను అసత్యవాదులని తిరస్కరించింది.[3]

كَذَّبَتْ ثَمُودُ الْمُرْسَلِينَ ﴿١٤١﴾

142. వారి సహోదరుడు 'సాలి'హ్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా?[4]

إِذْ قَالَ لَهُمْ أَخُوهُمْ صَالِحٌ أَلَا تَتَّقُونَ ﴿١٤٢﴾

143. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన విశ్వసనీయుడనైన సందేశహరుడను.

إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٤٣﴾

---

1. కాబట్టి మేము దానిని విడువలేము.

2. 'ఆద్‌జాతి ఒక బలవంతమైన సమాజముండేది. చూడండి 89:8 మరియు 41:15. అయినా వారు సత్యాన్ని తిరస్కరించి, దౌర్జన్యాలు చేసినందుకు నాశనం చేయబడ్డారు.

3. స'మూద్ జాతి వారి నివాసం స'ఊది 'అరేబియాలో 'హి'జ్ర్ అనే ప్రాంతంలో ఉండేది. ఆ ప్రాంతం మదాయన్ 'సాలి'హ్ అని కూడా అనబడుతుంది. వారు అరబ్బులు. దైవప్రవక్త ('స'అస) తబూక్ దండయాత్రకు పోయేటప్పుడు, ఈ ప్రాంతం గుండా ప్రయాణం చేశారు. అక్కడినుండి పోయేటప్పుడు తన ఒంటెను త్వరత్వరగా నడిపిస్తూ, తన అనుచరులతో అల్లాహ్ (సు.తా.)ను క్షమాపణ కోరుతూ త్వరత్వరగా ఈ ప్రాంతం నుండి సాగిపోండన్నారు.

4. చూడండి, 7:73 మరియు 11:61-68.

www.Quranpdf.blogspot.in

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٤٤﴾

144. "కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ﴿١٤٥﴾

145. "నేను దానికొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువువద్దనే ఉంది.

أَتُتْرَكُونَ فِي مَا هَاهُنَا آمِنِينَ ﴿١٤٦﴾

146. "ఏమీ? మీరిప్పుడు ఇక్కడ ఉన్న స్థితిలోనే సుఖశాంతులలో ఎల్లప్పుడూ వదలి వేయబడతారని అనుకుంటున్నారా?

فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿١٤٧﴾

147. "తోటలలో మరియు చెలమలలో!

وَزُرُوعٍ وَنَخْلٍ طَلْعُهَا هَضِيمٌ ﴿١٤٨﴾

148. "మరియు ఈ పొలాలలో, మాగిన పండ్లగుత్తులు గల ఖర్జూరపుచెట్ల మధ్య;[1]

وَتَنْحِتُونَ مِنَ الْجِبَالِ بُيُوتًا فَارِهِينَ ﴿١٤٩﴾

149. "మరియు మీరు కొండలనుతొలిచి ఎంతో నేర్పుతో గృహాలను నిర్మిస్తూ ఉంటారనీ![2]

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٥٠﴾

150. "అలాకాదు, అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَلَا تُطِيعُوا أَمْرَ الْمُسْرِفِينَ ﴿١٥١﴾

151. "మరియు మితిమీరి ప్రవర్తించే వారి ఆజ్ఞలను అనుసరించకండి.

الَّذِينَ يُفْسِدُونَ فِي الْأَرْضِ وَلَا يُصْلِحُونَ ﴿١٥٢﴾

152. "ఎవరైతే, భూమిలో కల్లోలం రేకెత్తిస్తున్నారో మరియు ఎన్నడూ సంస్కరణను చేపట్టరో!"

قَالُوا إِنَّمَا أَنْتَ مِنَ الْمُسَحَّرِينَ ﴿١٥٣﴾

153. వారన్నారు: "నిశ్చయంగా, నీవు మంత్రజాలంతో వశపరచుకోబడ్డావు!

مَا أَنْتَ إِلَّا بَشَرٌ مِثْلُنَا فَأْتِ بِآيَةٍ إِنْ كُنْتَ مِنَ

154. "నీవు కేవలం మా వంటి ఒక

---

1. 'తల్'ఉన్: అంటే క్రొత్తగా పుట్టే ఖర్జూర ఫలం. కొద్దిగా పెద్దదైన తరువాత దానిని బల్'హున్, ఆతరువాత బస్'రున్, ఆపిదప ర'త్'బున్, చివరకు తమ్'రున్. ఈ విధంగా వేర్వేరు స్థితులలో ఖర్జూరఫలం పిలువబడుతోంది.

2. చూడండి, 7:74.

www.Quranpdf.blogspot.in

الصّٰدِقِيْنَ ١٥٤

మానవుడవు మాత్రమే! కావున నీవు సత్య వంతుడవే అయితే, ఏదైనా అద్భుతసూచన తీసుకురా!''

قَالَ هٰذِهٖ نَاقَةٌ لَّهَا شِرْبٌ وَّلَكُمْ شِرْبُ يَوْمٍ مَّعْلُوْمٍ ١٥٥

155. (సాలిహ్) అన్నాడు: "ఇదిగో ఈ ఆడఒంటె. ఇది నీరుత్రాగే (దినం) మరియు మీరు నీరుత్రాగే దినం నిర్ణయించబడ్డాయి.[1]

وَلَا تَمَسُّوْهَا بِسُوْٓءٍ فَيَاْخُذَكُمْ عَذَابُ يَوْمٍ عَظِيْمٍ ١٥٦

156. "దీనికి హాని కలిగించకండి. అలా చేస్తే ఒక మహాదినపు శిక్ష మిమ్మల్ని పట్టుకుంటుంది.''

فَعَقَرُوْهَا فَاَصْبَحُوْا نٰدِمِيْنَ ١٥٧

157. కాని వారు దాని మోకాలి నరమును కోసి చంపారు, ఆ తరువాత వారు పశ్చాత్తాపపడుతూ ఉండిపోయారు.[2]

فَاَخَذَهُمُ الْعَذَابُ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ۗ وَمَا كَانَ اَكْثَرُهُمْ مُّؤْمِنِيْنَ ١٥٨

158. కావున, వారిని శిక్ష పట్టుకుంది. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించటం లేదు.

وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ١٥٩

159. నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే సర్వశక్తిమంతుడు, అపార కరుణా ప్రదాత.

كَذَّبَتْ قَوْمُ لُوْطِ ِۨالْمُرْسَلِيْنَ ١٦٠

160. లూ'త్ జాతి, సందేశహరులను అసత్యవాదులని తిరస్కరించింది.[3]

اِذْ قَالَ لَهُمْ اَخُوْهُمْ لُوْطٌ اَلَا تَتَّقُوْنَ ١٦١

161. వారి సహోదరుడు లూ'త్ వారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా?

---

1. ఒంటె వృత్తాంతానికి చూడండి, 7:73-77.

2. వారు ఆ ఒంటెను చంపిన తరువాత 'సాలి'హ్ ('అ.స.) అన్నారు. మీకు మూడు రోజుల వ్యవధి మాత్రమే ఉంది. నాలుగవ రోజు వారు అల్లాహ్ శిక్ష అవతరించడం చూసి పశ్చాత్తాపపడ్డారు. కాని శిక్ష వచ్చిన తరువాత పడే పశ్చాత్తాపం లాభదాయకం కాజాలదు.

3. లూ'త్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:69-83 లూ'త్ ('అ.స.) ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క సోదరుడైన హారాన్ బిన్-ఆ'జర్ కుమారుడు. అతను కూడా ఇబ్రాహీం ('అ.స.) జీవిత కాలంలోనే ప్రవక్తగా ఎన్నుకొనబడి, సోదోమ్ మరియు గొమొర్రాహ్ ప్రాంతాలకు పంపబడ్డారు. అవి జోర్డాన్‌లో మృతసముద్రం (Dead Sea), ప్రాంతంలో ఉండేవి.

www.Quranpdf.blogspot.in

إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٦٢﴾

162. "నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన విశ్వసనీయుడనైన సందేశహరుడను.

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٦٣﴾

163. "కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండండి మరియు నన్ను అనుసరించండి.

وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ﴿١٦٤﴾

164. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువు వద్దనే ఉన్నది.

أَتَأْتُونَ الذُّكْرَانَ مِنَ الْعَالَمِينَ ﴿١٦٥﴾

165. "(ప్రకృతికి విరుద్ధంగా) సర్వ ప్రాణులలోకెల్లా మీరే పురుషుల వద్దకు పోతారేమిటీ?

وَتَذَرُونَ مَا خَلَقَ لَكُمْ رَبُّكُمْ مِنْ أَزْوَاجِكُمْ بَلْ أَنْتُمْ قَوْمٌ عَادُونَ ﴿١٦٦﴾

166. "మీ ప్రభువు, మీ కొరకు సహవాసులు(అ'జ్వాజ్)గా పుట్టించిన వారిని విడిచిపెడుతున్నారేమిటి? అలాకాదు, మీరు హద్దులు మీరి ప్రవర్తించే జాతివారు!"[1]

قَالُوا لَئِنْ لَمْ تَنْتَهِ يَا لُوطُ لَتَكُونَنَّ مِنَ الْمُخْرَجِينَ ﴿١٦٧﴾

167. (దానికి) వారన్నారు: "ఓ లూ'త్! ఇక నీవు మానుకోకపోతే నీవు దేశంనుండి బహిష్కరించబడిన వారిలో చేరుతావు!"

قَالَ إِنِّي لِعَمَلِكُمْ مِنَ الْقَالِينَ ﴿١٦٨﴾

168. (లూ'త్) అన్నాడు: "నిశ్చయంగా, మీ ఈ చేష్టలను అసహ్యించుకునే వారిలో నేనూ ఉన్నాను."

رَبِّ نَجِّنِي وَأَهْلِي مِمَّا يَعْمَلُونَ ﴿١٦٩﴾

169. (ఇలా ప్రార్థించాడు): "ఓ నా ప్రభూ! నన్నూ మరియు నా కుటుంబం వారినీ వీరి చేష్టలనుండి కాపాడు."

فَنَجَّيْنَاهُ وَأَهْلَهُ أَجْمَعِينَ ﴿١٧٠﴾

170. కావున మేము అతనిని మరియు

---

1. మొదటిసారిగా చరిత్రలో స్త్రీలను విడిచి, పురుషులు - పురుషులతో రతిక్రీడ (సంభోగం) వీరే ప్రారంభించారంటారు. ఆ నగరంపేరట, ఆ క్రియ ఈనాటికీ సొడోమి (Sodomy) అనబడుతోంది. ఈ కాలపు పశ్చిమ దేశాలలో పరస్పర అంగీకారంతో చేసే సొడోమి, లిస్బనిస్మ (Lesbianism) మరియు స్త్రీ పురుషుల వ్యభిచారాలు చట్టప్రకారం నేరంకావు. ఈ సమాజం ఎటుపోతోంది?

www.Quranpdf.blogspot.in

అతని కుటుంబంవారి నందరినీ కాపాడాము -

171. వెనుక ఉండిపోయిన వారిలో కలసి పోయిన ముసలామె తప్ప![1]

إِلَّا عَجُوزًا فِي الْغَابِرِينَ ﴿١٧١﴾

172. ఆ తరువాత, మిగతా వారిని నిర్మూలించాము.

ثُمَّ دَمَّرْنَا الْآخَرِينَ ﴿١٧٢﴾

173. వారిపై ఒక వర్షాన్ని కురిపించాము. అది (ముందు) హెచ్చరించబడిన వారిపై (కురిపించబడ్డ) అతి భయంకరమైన వర్షం.[2]

وَأَمْطَرْنَا عَلَيْهِم مَّطَرًا ۖ فَسَاءَ مَطَرُ الْمُنذَرِينَ ﴿١٧٣﴾

174. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలా మంది విశ్వసించడం లేదు.

إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٧٤﴾

175. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٧٥﴾

176. వన (అ'య్‌కహ్) వాసులు సందేశ హరులను అసత్యవాదులనితిరస్కరించారు.[3]

كَذَّبَ أَصْحَابُ لْـَٔيْكَةِ الْمُرْسَلِينَ ﴿١٧٦﴾

177. షు'ఐబ్ వారితో ఇలా అన్నాడు: “ఏమీ? మీకు దైవభీతి లేదా?[4]

إِذْ قَالَ لَهُمْ شُعَيْبٌ أَلَا تَتَّقُونَ ﴿١٧٧﴾

178. “నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన, విశ్వసనీయుడనైన సందేశహరుడను.

إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٧٨﴾

---

1. ముసలామె అంటే లూ'త్ ('అ.స.) భార్య. ఆమె సత్యతిరస్కారి. ఆమె అదే ప్రాంతవాసి. చూడండి, 7:83, 11:81, 27:57, 29:32-33 మరియు 66:10.

2. చూడండి, 11:82-83.

3. అ'య్‌కహ్ వాసులు అంటే, అడవివాసులు. మద్‌యన్‌కు కొంత దూరంలో ఉన్న అడవి ప్రాంతం అ'య్‌కహ్ అనబడుతుందని కొందరి అభిప్రాయం. మరికొందరి అభిప్రాయం ఇలా ఉంది: అ'య్‌కహ్ అంటే ఒకపెద్ద చెట్టు అది మద్‌యన్‌కు కొంత దూరంలో ఉండింది. దాని వాసులు ఆ చెట్టును ఆరాధించే వారు. షు'ఐబ్ ('అ.స.) మద్‌యన్ వాసులు. కావున అతను మద్‌యన్ వాసుల సోదరుడు అని పేర్కొనబడ్డారు. చూడండి, 7:85. వారు ఈ రెండు ప్రాంతాలలో ధర్మప్రచారం చేశారు. (ఇబ్నె-కసీ'ర్).

4. చూడండి-7:85 మరియు షు'ఐబ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:84-95.

www.Quranpdf.blogspot.in

فَاتَّقُوا اللَّهَ وَأَطِيعُونِ ﴿١٧٩﴾

179. "కావున మీరు అల్లాహ్‌యందు భయభక్తులు కలిగిఉండండి మరియు నన్ను అనుసరించండి!

وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ الْعَالَمِينَ ﴿١٨٠﴾

180. "నేను దాని కొరకు మీ నుండి ఎలాంటి ప్రతిఫలం అడగటంలేదు. నా ప్రతిఫలం కేవలం సర్వలోకాల ప్రభువువద్దనే ఉన్నది. (5/8)

أَوْفُوا الْكَيْلَ وَلَا تَكُونُوا مِنَ الْمُخْسِرِينَ ﴿١٨١﴾

181. * "మీరు (ఇచ్చినపుడు) సరిగ్గా కొలిచి ఇవ్వండి. నష్టపరిచే వారిలో చేరకండి!

وَزِنُوا بِالْقِسْطَاسِ الْمُسْتَقِيمِ ﴿١٨٢﴾

182. "త్రాసుతో సరిసమానంగాతూచండి.

وَلَا تَبْخَسُوا النَّاسَ أَشْيَاءَهُمْ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ مُفْسِدِينَ ﴿١٨٣﴾

183. "ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భూమిలో కల్లోలం రేకెత్తిస్తూ దౌర్జన్యపరులుగా ప్రవర్తించకండి.[1]

وَاتَّقُوا الَّذِي خَلَقَكُمْ وَالْجِبِلَّةَ الْأَوَّلِينَ ﴿١٨٤﴾

184. "మిమ్మల్ని మరియు మీకు పూర్వం గతించిన తరాల వారిని సృష్టించిన ఆ (ప్రభువు) నందు భయభక్తులు కలిగి ఉండండి."[2]

قَالُوا إِنَّمَا أَنْتَ مِنَ الْمُسَحَّرِينَ ﴿١٨٥﴾

185. వారన్నారు: "నిశ్చయంగా, నీవు మంత్రజాలంతో వశపరచుకోబడ్డావు!

وَمَا أَنْتَ إِلَّا بَشَرٌ مِثْلُنَا وَإِنْ نَظُنُّكَ لَمِنَ الْكَاذِبِينَ ﴿١٨٦﴾

186. "నీవు కేవలం మా వంటి ఒక మానవుడవు మాత్రమే! నిశ్చయంగా, మేము నిన్ను అసత్యవాదులలో ఒకనిగా పరిగణిస్తున్నాము!

فَأَسْقِطْ عَلَيْنَا كِسَفًا مِنَ السَّمَاءِ إِنْ كُنْتَ مِنَ الصَّادِقِينَ ﴿١٨٧﴾

187. "నీవు సత్యవంతుడవే అయితే ఆకాశం యొక్క ఒక తునకను మాపై పడవేయి."

قَالَ رَبِّي أَعْلَمُ بِمَا تَعْمَلُونَ ﴿١٨٨﴾

188. (షు'ఐబ్) అన్నాడు: "మీరు చేసేది నా ప్రభువుకు బాగా తెలుసు!"

فَكَذَّبُوهُ فَأَخَذَهُمْ عَذَابُ يَوْمِ الظُّلَّةِ إِنَّهُ كَانَ عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٨٩﴾

189. కాని, వారు అతనిని అసత్యవాదుడని తిరస్కరించారు, కావున, వారిపై ఛాయాకృత ఉపద్రవం (మేఘాల శిక్ష) వచ్చిపడింది.

---

1. చూడండి, 7:86.

2. *జిబిల్లతున్:* అంటే చాలామంది లేక పెద్ద వర్గం అని అర్థం.

www.Quranpdf.blogspot.in

నిశ్చయంగా, అదొక భయంకరమైన దినపు శిక్ష![1]

190. నిశ్చయంగా, ఇందులో ఒక సూచన ఉంది. అయినా వారిలో చాలామంది విశ్వసించటం లేదు.

إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٩٠﴾

191. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు కేవలం ఆయనే, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.[2]

وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٩١﴾

192. మరియు నిశ్చయంగా, ఇది సర్వ లోకాల ప్రభువు అవతరింపజేసిన (గ్రంథం).

وَإِنَّهُ لَتَنزِيلُ رَبِّ الْعَالَمِينَ ﴿١٩٢﴾

193. దానిని నమ్మదగిన ఆత్మ (రూ'హుల్ అమీన్) అవతరింపజేశాడు;[3]

نَزَلَ بِهِ الرُّوحُ الْأَمِينُ ﴿١٩٣﴾

194. నీ హృదయం మీద, నీవు హెచ్చరిక చేసేవారిలో చేరిపోవాలని;

عَلَىٰ قَلْبِكَ لِتَكُونَ مِنَ الْمُنذِرِينَ ﴿١٩٤﴾

195. స్పష్టమైన అరబ్బీ భాషలో![4]

بِلِسَانٍ عَرَبِيٍّ مُّبِينٍ ﴿١٩٥﴾

---

1. షు'ఐబ్ ('అ.స.) తెగవారి మీద మూడు రకాల శిక్షలు వచ్చాయి. 7:91లో భూకంపం, 11:94లో భయంకర ధ్వని, మరియు ఇక్కడ మేఘాల, రాళ్ళవర్షపు శిక్ష అని పేర్కొనబడ్డాయి. అంటే మూడురకాల శిక్షలు ఒకేసారి వచ్చాయన్నమాట. (ఇబ్నె-కసీ'ర్).
2. దీనితో ఏడు గాథలు ముగుస్తున్నాయి. అన్నితరాల ప్రజలలో ఒకే విధమైన లక్షణాలు, స్వభావాలు ఉన్నాయి. వారంతా తమ సందేశహరుల సత్యసందేశాన్ని తిరస్కరించి వారిపై దౌర్జన్యాలు చేశారు. తమ తండ్రితాతల ధర్మాలను అవలంబించారు. 'నీ ప్రభువు శిక్షను తీసుకురా,' అన్నారు. చివరకు వారిపై శిక్ష అవతరింపజేయబడి నాశనం చేయబడ్డారు. వారి పరలోక శిక్ష నరకమే. ప్రతికాలంలో కూడా చాలామట్టుకు పేదవారూ, తక్కువ ఆర్థిక, సామాజిక స్థానాలకు చెందిన వారే ప్రవక్తలను మొట్టమొదట అనుసరించారు. అందుకే స్వర్గంలో ఎక్కువగా ఇలాంటి వారే ఉంటారు.
3. ఏ విధంగానైతే పూర్వపు దైవప్రవక్తల మీద జిబ్రీల్ ('అ.స.) ద్వారా దివ్యజ్ఞానం అవతరింపజేయ బడిందో, అదే విధంగా ము'హమ్మద్ ('స'అస) పైన కూడా ఈ ఖుర్ఆన్ అవతరింపజేయబడింది. అతను నిరక్షరాస్యుడయినా, పూర్వ ప్రవక్తల గాథలు వినిపించటమే ఖుర్ఆన్ దివ్యావతరణకు నిదర్శనం. అర్-రూ'హుల్ అమీన్: నమ్మదగిన ఆత్మ, అంటే జిబ్రీల్ ('అ.స.).
4. చూడండి 14:4 ఇతర 'అరబ్ ప్రవక్తలు ఇస్మా'యీల్, హూద్, 'సాలి'హ్ మరియు షు'ఐబ్ 'అలైహిముస్సలామ్‌లు. హీబ్రూ మరియు అరమాయిక్ ప్రాచీన 'అరబ్బీ భాషలే! ఇతర దివ్యగ్రంథాలు ఆయా సంఘాలవారి కొరకు అవతరింపజేయబడి ఉండెను. 'అరబ్బీ భాషలో ఉన్న ఈ ఖుర్ఆన్ చివరి దివ్యగ్రంథం మరియు ఆధునిక కాలంలో వచ్చింది. ఇప్పుడు భూగోళమంతా ఒక గ్లోబల్ విల్లేజ్‌గా మారిపోయింది, కాబట్టి ఈ ఖుర్ఆన్ సర్వలోకాల వారికి మార్గదర్శినిగా చివరి

www.Quranpdf.blogspot.in

196. నిశ్చయంగా, దీని (ప్రస్తావన) పూర్వ దివ్యగ్రంథాలలో ఉంది.[1]

وَإِنَّهُ لَفِي زُبُرِ الْأَوَّلِينَ ﴿١٩٦﴾

197. ఇస్రాయీ'ల్ సంతతి వారిలోని విద్వాంసులు[2] ఈ విషయాన్ని ఒప్పుకోవటం వారికొక సూచనగా సరిపోదా?

أَوَلَمْ يَكُن لَّهُمْ آيَةً أَن يَعْلَمَهُ عُلَمَاءُ بَنِي إِسْرَائِيلَ ﴿١٩٧﴾

198. ఒకవేళ మేము దీనిని 'అరబ్ కాని వానిపై అవతరింపజేసి ఉంటే!

وَلَوْ نَزَّلْنَاهُ عَلَىٰ بَعْضِ الْأَعْجَمِينَ ﴿١٩٨﴾

199. అతను దానిని వారికి చదివి వినిపించినా వారు దానిని విశ్వసించేవారు కారు.[3]

فَقَرَأَهُ عَلَيْهِم مَّا كَانُوا بِهِ مُؤْمِنِينَ ﴿١٩٩﴾

200. ఈ విధంగా, మేము దీనిని (తిరస్కారాన్ని) అపరాధుల హృదయాల లోనికి దిగిపోయేలా చేశాము.

كَذَٰلِكَ سَلَكْنَاهُ فِي قُلُوبِ الْمُجْرِمِينَ ﴿٢٠٠﴾

201. కఠినశిక్షను చూడనంతవరకు వారు దీనిని విశ్వసించరు.

لَا يُؤْمِنُونَ بِهِ حَتَّىٰ يَرَوُا الْعَذَابَ الْأَلِيمَ ﴿٢٠١﴾

202. అది వారికి తెలియకుండానే అకస్మాత్తుగా వచ్చిపడుతుంది.

فَيَأْتِيَهُم بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿٢٠٢﴾

203. అప్పుడు వారంటారు: "ఏమీ? మాకు కొంత వ్యవధి ఇవ్వబడుతుందా?"[4]

فَيَقُولُوا هَلْ نَحْنُ مُنظَرُونَ ﴿٢٠٣﴾

దివ్యగ్రంథంగా పంపబడింది. చూడండి, 7:158 మరియు 25:1. ఈ ఖుర్ఆన్ 14 వందల సంవత్సరాలు గడిచినా దాని అసలు రూపంలో ఉండి, అందులో ఏ ఒక్క అక్షరపు మార్పు కూడా లేకుండా భద్రపరచబడింది. ఇది అల్లాహ్ (సు.తా.) వాగ్దానం. అల్లాహ్ (సు.తా.) ఇష్టంతో ఇది ఇప్పుడు ప్రపంచంలోని వివిధ భాషలలో అనువాదం చేయబడుతోంది. అల్లాహ్ (సు.తా.) అనుగ్రహంతో సత్యాన్ని అర్థంచేసుకోగల వారు, దీనిని అర్థంచేసుకొని, సత్యధర్మాన్ని (ఇస్లాంను) స్వీకరించి శాశ్వతంగా స్వర్గవాసానికి అర్హులయ్యే మార్గాన్ని అవలంబిస్తున్నారు.

1. ఈ ప్రస్తావన కొరకు చూడండి, 2:42 మరియు ద్వితీయోపదేశ కాండము- (Deuteronony), 18:15,18 మరియు యోహాను-(John), 14:16.

2. ఉదాహరణకు: 'అబ్దుల్లాహ్ ఇబ్నె-సల్లాం, కా'బ్ ఇబ్నె మాలిక్ మరియు ఇతర మదీనా యూద విద్వాంసులు ఈ విషయం తెలుసుకొని ఇస్లాం స్వీకరించారు. ఈ రోజు వరకు కూడా ఎంతో మంది యూద మరియు క్రైస్తవ విద్వాంసులు ఈ విషయం తెలుసుకొని ఇస్లాం స్వీకరిస్తున్నారు.

3. చూడండి, 41:44.

4. శిక్ష వచ్చిన తరువాత వ్యవధి ఇవ్వబడదు మరియు అప్పుడు చేసే పశ్చాత్తాపం కూడా అంగీకరించబడదు. చూడండి, 23:85.

www.Quranpdf.blogspot.in

أَفَبِعَذَابِنَا يَسْتَعْجِلُونَ ﴿٢٠٤﴾

204. ఏమీ? మా శిక్ష శీఘ్రంగా రావలెనని వారు కోరుతున్నారా?[1]

أَفَرَءَيْتَ إِن مَّتَّعْنَٰهُمْ سِنِينَ ﴿٢٠٥﴾

205. చూశావా? మేము కొన్ని సంవత్సరాలు వారికి (ఈ జీవితంలో) సుఖసంతోషాలతో గడిపే వ్యవధినిచ్చినా!

ثُمَّ جَآءَهُم مَّا كَانُوا۟ يُوعَدُونَ ﴿٢٠٦﴾

206. తరువాత వాగ్దానం చేయబడినది (శిక్ష) వారిపైకి వచ్చినపుడు,

مَآ أَغْنَىٰ عَنْهُم مَّا كَانُوا۟ يُمَتَّعُونَ ﴿٢٠٧﴾

207. వారు అనుభవిస్తూ ఉండిన సుఖ సంతోషాలు వారికేమీ పనికిరావు.[2]

وَمَآ أَهْلَكْنَا مِن قَرْيَةٍ إِلَّا لَهَا مُنذِرُونَ ﴿٢٠٨﴾

208. మరియు - హెచ్చరిక చేసేవారిని (ప్రవక్తలను) పంపనిదే - మేము ఏ నగరాన్ని కూడా నాశనం చేయలేదు!

ذِكْرَىٰ وَمَا كُنَّا ظَٰلِمِينَ ﴿٢٠٩﴾

209. హితబోధ నివ్వటానికి; మేము ఎన్నడూ అన్యాయస్థులముగా ప్రవర్తించలేదు.[3]

وَمَا تَنَزَّلَتْ بِهِ ٱلشَّيَٰطِينُ ﴿٢١٠﴾

210. మరియు దీనిని (ఈ దివ్యగ్రంథాన్ని) తీసుకొని క్రిందికి దిగిన వారు షైతానులు కారు.

وَمَا يَنۢبَغِى لَهُمْ وَمَا يَسْتَطِيعُونَ ﴿٢١١﴾

211. మరియు అది వారికి తగినది కాదు; వారది చేయలేరు.

إِنَّهُمْ عَنِ ٱلسَّمْعِ لَمَعْزُولُونَ ﴿٢١٢﴾

212. వాస్తవానికి, వారు దీనిని వినకుండా దూరంగా ఉంచబడ్డారు.

فَلَا تَدْعُ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ فَتَكُونَ مِنَ ٱلْمُعَذَّبِينَ ﴿٢١٣﴾

213. కావున అల్లాహ్‌తోపాటు మరొక ఆరాధ్యదైవాన్ని వేడుకోకు, అలాచేస్తే నీవుకూడా శిక్షింపబడేవారిలో చేరిపోతావు.

وَأَنذِرْ عَشِيرَتَكَ ٱلْأَقْرَبِينَ ﴿٢١٤﴾

214. మరియు నీ దగ్గరి బంధువులను హెచ్చరించు;

---

1. ఈ శిక్ష కోరిన దానికి చూడండి, 6:57 మరియు 8:32.

2. చూడండి, 2:96.

3. చూడండి, 6:131, 15:4, 20:134, 17:15, 28:59 అల్లాహ్ (సు.తా.), హెచ్చరిక చేయటానికి ప్రవక్తలను పంపనిదే ఏ సమాజాన్ని కూడా నాశనం చేయలేదు.

www.Quranpdf.blogspot.in

وَاخْفِضْ جَنَاحَكَ لِمَنِ اتَّبَعَكَ مِنَ الْمُؤْمِنِينَ ﴿٢١٥﴾

215. విశ్వాసులలో నిన్ను అనుసరించే వారిపై నీ కనికరపు రెక్కలను చాపు.[1]

فَإِنْ عَصَوْكَ فَقُلْ إِنِّي بَرِيءٌ مِّمَّا تَعْمَلُونَ ﴿٢١٦﴾

216. ఒకవేళ వారు నీపట్ల అవిధేయత చూపితే వారితో అను: "మీరు చేసే కార్యాలకు నేను బాధ్యుడనుకాను."

وَتَوَكَّلْ عَلَى الْعَزِيزِ الرَّحِيمِ ﴿٢١٧﴾

217. మరియు ఆ సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత మీద నమ్మకం ఉంచుకో!

الَّذِي يَرَاكَ حِينَ تَقُومُ ﴿٢١٨﴾

218. ఆయన నీవు నిలిచినపుడు, నిన్ను చూస్తున్నాడు.[2]

وَتَقَلُّبَكَ فِي السَّاجِدِينَ ﴿٢١٩﴾

219. మరియు సాష్టాంగం (సజ్దా) చేసేవారితో, నీ రాకపోకడలను కూడా!

إِنَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٢٢٠﴾

220. నిశ్చయంగా, ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

هَلْ أُنَبِّئُكُمْ عَلَىٰ مَن تَنَزَّلُ الشَّيَاطِينُ ﴿٢٢١﴾

221. షైతాన్‌లు ఎవరిపై దిగుతారో నేను మీకు తెలుపనా?

تَنَزَّلُ عَلَىٰ كُلِّ أَفَّاكٍ أَثِيمٍ ﴿٢٢٢﴾

222. వారు అసత్యవాదులైన పాపాత్ములపై దిగుతారు;

يُلْقُونَ السَّمْعَ وَأَكْثَرُهُمْ كَاذِبُونَ ﴿٢٢٣﴾

223. గాలి వార్తలను చెవులలో ఊదుతారు;[3] మరియు వారిలో చాలామంది అసత్యవాదులే!

وَالشُّعَرَاءُ يَتَّبِعُهُمُ الْغَاوُونَ ﴿٢٢٤﴾

224. మరియు మార్గభ్రష్టులే కవులను అనుసరిస్తారు.[4]

---

1. చూడండి, 17:24.

2. కొందరు వ్యాఖ్యాతలు: "నీవు నమా'జ్‌లో నిలిచినప్పుడు." అని అంటారు.

3. అంటే ఆ షైతానులు తమను వినేవారి చెవులలో వినీవినని బూటకపు మాటలను ఊదుతారు.

4. చూడండి, 36:69. ఆ కాలపు కొందరు 'అరబ్బులు ఈ ఖుర్ఆన్‌ను ము'హమ్మద్ ('స'అస) రచించిన కవితగా అపోహపడ్డారు. అందుకే ఈ ఆయత్‌లో కవులను అనుసరించే వారు మార్గభ్రష్టులని అల్లాహ్ (సు.తా.) విశదీకరించాడు. ఈ ఖుర్ఆన్ దివ్యజ్ఞానం (వ'హీ) కాబట్టి ఖుర్ఆన్‌లో: "దీనివంటి ఒక్కసూరహ్ నయినా మీరంతాకలసి రచించితీసుకురండి." అని సవాలు (Challenge) చేయబడింది. కానీ ఇంతవరకు ఎవ్వరుకూడా దానిని పూర్తిచేయలేక పోయారు.

www.Quranpdf.blogspot.in

ٱلَمۡ تَرَ أَنَّهُمۡ فِي كُلِّ وَادٖ يَهِيمُونَ ٢٢٥

225. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా వారు (కవులు) తమ కవిత్వంలో ప్రతి విషయాన్ని ఉద్దేశ రహితంగా (ప్రశంసిస్తూ) ఉంటారని,[1]

وَأَنَّهُمۡ يَقُولُونَ مَا لَا يَفۡعَلُونَ ٢٢٦

226. మరియు నిశ్చయంగా, వారు తాము ఆచరించని దానిని చెప్పుకుంటారని;

إِلَّا ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ وَذَكَرُواْ ٱللَّهَ كَثِيرٗا وَٱنتَصَرُواْ مِنۢ بَعۡدِ مَا ظُلِمُواْۗ وَسَيَعۡلَمُ ٱلَّذِينَ ظَلَمُوٓاْ أَيَّ مُنقَلَبٖ يَنقَلِبُونَ ٢٢٧

227. కాని, (వారిలో) విశ్వసించి, సత్కార్యాలు చేస్తూ, అల్లాహ్‌ను అమితంగా స్మరించే వారూ మరియు - తమకు అన్యాయం జరిగినప్పుడే - ప్రతీకారచర్య తీసుకునేవారు తప్ప![2] అన్యాయం చేసేవారు తమ పర్యవసానం ఏమిటో త్వరలో తెలుసుకోగలరు. (3/4)

---

1. కవులు చాలామట్టుకు ఊహాగానాలే చేస్తుంటారు. కాబట్టి కవిత్వంలో స్వవిరుద్ధమైన వ్యాఖ్యానాలు ఉంటాయి. వారి వివరణ లక్ష్యంలేనిది, భ్రమింపజేసేది. కాని ఖుర్ఆన్ మానవులను సత్యమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేయటానికి అవతరింప జేయబడింది. అల్లాహ్ (సు.తా.), మానవుని సృష్టికర్త అవతరింపజేసిన మానవుని యొక్క నిర్దేశక గ్రంథమే (Operation Manual) ఈ ఖుర్ఆన్. ఇది మానవునికి మార్గదర్శిని.
2. ఇక్కడ ఆ కవులకే, కవిత్వం చేసే అనుమతి ఇవ్వబడింది, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో మరియు అల్లాహ్(సు.తా.)ను అమితంగా ప్రార్థిస్తారో మరియు ఊహాగానాలు చేయక సత్యాధారంపై కవిత్వం చేస్తారో! ఉదాహరణకు: 'హస్సాన్ బిన్ సా'బిత్ (ర'ది.'అ.), తన కవిత్వంతో సత్యతిరస్కారుల కవిత్వానికి తగిన జవాబు ఇచ్చేవారు. దైవప్రవక్త ('స'అస) అతనితో అనేవారు: 'ఈ సత్యతిరస్కారులకు జవాబివ్వు, జిబ్రీల్ (అ.స.) నీకు తోడ్పడు గాక!' ('స'హీ'హ్ బు'ఖారీ). దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే సత్యతిరస్కారులకు జవాబివ్వటానికి, సత్యాధారంగా చేసే కవిత్వం మరియు సత్యాన్ని, తౌహీద్‌ను మరియు సున్నత్‌ను స్థాపించటానికి చేసే కవిత్వం ధర్మసమ్మతమైనదే!

www.Quranpdf.blogspot.in

27. సూరహ్ అన్-నమ్ల్

سُورَةُ النَّمْلِ

నమ్‌లున్: చీమలు. ఈ సూరహ్‌లో చీమల సంభాషణ పేర్కొనబడింది కావున దీనికి ఈ పేరు ఇవ్వబడింది. ఇది **18**వ **ఆయత్‌లో** ఉంది. దీని మరొకపేరు 'తా-సీన్, అని కూడా ఉంది. ఇది మొదటి ఆయత్‌లో ఉంది. ఈ సూరహ్ 26వ సూరహ్ తరువాత మధ్య మక్కా కాలంలో అవతరింపజేయబడింది. ఇందులో **93** ఆయతులు ఉన్నాయి.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

طٰسٓ ۚ تِلْكَ اٰيٰتُ الْقُرْاٰنِ وَكِتَابٍ مُّبِيْنٍ ۙ﴿١﴾

1. * తా-సీన్. ఇవి దివ్యఖుర్‌ఆన్ ఆయతులు మరియు ఇది ఒక స్పష్టమైన గ్రంథము.[1]

هُدًى وَّبُشْرٰى لِلْمُؤْمِنِيْنَ ۙ﴿٢﴾

2. ఇవి విశ్వాసులకు మార్గదర్శకత్వంగానూ మరియు శుభవార్తలు ఇచ్చేవిగానూ ఉన్నాయి.

الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ﴿٣﴾

3. ఎవరైతే నమా'జ్ స్థాపిస్తారో మరియు విధిదానం ('జకాత్) ఇస్తారో మరియు పరలోక జీవితాన్ని నమ్ముతారో!

اِنَّ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ زَيَّنَّا لَهُمْ اَعْمَالَهُمْ فَهُمْ يَعْمَهُوْنَ ۗ﴿٤﴾

4. నిశ్చయంగా, ఎవరైతే పరలోక జీవితాన్ని విశ్వసించరో, వారికి మేము వారి చేష్టలను ఆకర్షణీయమైనవిగా చేశాము. అందువల్ల వారు అంధులవలే దారితప్పి తిరుగుతూ ఉంటారు.[2]

اُولٰٓئِكَ الَّذِيْنَ لَهُمْ سُوْٓءُ الْعَذَابِ وَهُمْ فِي الْاٰخِرَةِ هُمُ الْاَخْسَرُوْنَ ﴿٥﴾

5. ఇలాంటి వారికి చెడ్డ శిక్ష ఉంది. మరియు చివరకు వారే అందరికంటే ఎక్కువగా నష్టపడేవారు.

---

1. ఇటువంటి ఆయత్ కొరకు చూడండి, 12:1.

2. పరలోక జీవితాన్ని నమ్మని వారు తమ భౌతిక మరియు ఆర్థిక లాభాలకే ప్రాధాన్యత నిస్తారు. కాబట్టి వారికి వారి దుష్టచేష్టలు ఆకర్షణీయమైనవిగా కనిపిస్తాయి. దానివల్ల వారు మరింత మార్గభ్రష్టత్వంలో పడిపోతారు. జిన్నాతులకు మరియు మానవులకు, సత్యాసత్యాలనూ, మంచిచెడులనూ గుర్తించే విచక్షణా శక్తి ఇవ్వబడింది కాబట్టి వారు తమ కర్మలకు తామే భాధ్యులవుతారు. అల్లాహ్ (సు.తా.) తనను తాను సరిదిద్దుకోవటానికి ప్రయత్నించేవానికే సన్మార్గం చూపుతాడు. మరియు బుద్ధిపూర్వకంగా దుర్మార్గాన్ని అవలంబించేవాడిని, వాడి దుర్మార్గంలో వదలుతాడు. చూడండి, 2:7.

www.Quranpdf.blogspot.in

6. మరియు (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా నీవు ఈ ఖుర్ఆన్‌ను, మహా వివేకవంతుడు, సర్వజ్ఞుడు అయిన (అల్లాహ్) నుండి పొందుతున్నావు.

وَإِنَّكَ لَتُلَقَّى الْقُرْآنَ مِن لَّدُنْ حَكِيمٍ عَلِيمٍ ⑥

7. (జ్ఞాపకం చేసుకోండి!) మూసా తన ఇంటివారితో: "నిశ్చయంగా నాకు ఒకఅగ్ని కనిపిస్తోంది.[1] నేను దానినుండి మీ వద్దకు ఏదైనా వార్తను తీసుకువస్తాను లేదా మీరు కాచుకోవడానికి మండే కొరివినైనా తీసుకువస్తాను." అని అన్నాడు.

إِذْ قَالَ مُوسَىٰ لِأَهْلِهِ إِنِّي آنَسْتُ نَارًا سَآتِيكُم مِّنْهَا
بِخَبَرٍ أَوْ آتِيكُم بِشِهَابٍ قَبَسٍ لَّعَلَّكُمْ تَصْطَلُونَ ⑦

8. కాని అతడు అక్కడికి చేరినప్పుడు ఒక ధ్వని ఇలా వినిపించింది: "ఈ అగ్నిలో ఉన్న వానికీ మరియు దాని పరిసరాలలో ఉన్న వానికీ శుభాలు కలుగు గాక! సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ సర్వలోపాలకు అతీతుడు.

فَلَمَّا جَاءَهَا نُودِيَ أَن بُورِكَ مَن فِي النَّارِ وَمَنْ
حَوْلَهَا وَسُبْحَانَ اللَّهِ رَبِّ الْعَالَمِينَ ⑧

9. "ఓ మూసా! నిశ్చయంగా ఆయన, అల్లాహ్‌ను నేనే! సర్వశక్తిమంతుడను, మహా వివేకవంతుడను.

يَا مُوسَىٰ إِنَّهُ أَنَا اللَّهُ الْعَزِيزُ الْحَكِيمُ ⑨

10. "నీ చేతికర్రను పడవేయి!" అతను దానిని (పడవేసి) చూశాడు. అది పామువలె కదలసాగింది.[2] అతడు వెనుదిరిగి చూడకుండా పరుగెత్తసాగాడు. (అల్లాహ్ అన్నాడు): "ఓ మూసా! భయపడకు[3] నిశ్చయంగా, నా సన్నిధిలో సందేశహరులకు ఎలాంటి భయం ఉండదు.

وَأَلْقِ عَصَاكَ ۚ فَلَمَّا رَآهَا تَهْتَزُّ كَأَنَّهَا جَانٌّ وَلَّىٰ
مُدْبِرًا وَلَمْ يُعَقِّبْ ۚ يَا مُوسَىٰ لَا تَخَفْ إِنِّي لَا يَخَافُ
لَدَيَّ الْمُرْسَلُونَ ⑩

11. "కాని ఎవడైనా తప్పు చేస్తే తప్ప! ఆ తరువాత అతడు దానికి బదులుగా మంచి

إِلَّا مَن ظَلَمَ ثُمَّ بَدَّلَ حُسْنًا بَعْدَ سُوءٍ فَإِنِّي
غَفُورٌ رَّحِيمٌ ⑪

---

1. చూడండి, 20:10.

2. చూడండి, 20:17-21.

3. దీనితో తెలిసేదేమిటంటే ప్రవక్తలకు అగోచరజ్ఞానం ఉండదు. వారు కూడా సాధారణ మానవుల వలే భయపడవచ్చు!

www.Quranpdf.blogspot.in

పనులు చేస్తే![1] నిశ్చయంగా, నేను క్షమించేవాడను, కరుణాప్రదాతను.

12. "ఇక నీ చేతిని నీ జేబులో పెట్టి (తీయి), అది ఎలాంటి లోపం లేకుండా తెల్లగా (ప్రకాశిస్తూ) బయటికి వస్తుంది.[2] ఈ తొమ్మిది అద్భుత సూచనలు (ఆయాత్) తీసుకొని నీవు ఫిర్'ఔన్ మరియు అతని జాతి వారి వద్దకు వెళ్ళు.[3] నిశ్చయంగా, వారు అవిధేయులై పోయారు!"

وَأَدْخِلْ يَدَكَ فِي جَيْبِكَ تَخْرُجْ بَيْضَاءَ مِنْ غَيْرِ سُوٓءٍ ۖ فِي تِسْعِ ءَايَٰتٍ إِلَىٰ فِرْعَوْنَ وَقَوْمِهِۦٓ ۚ إِنَّهُمْ كَانُوا۟ قَوْمًا فَٰسِقِينَ ﴿١٢﴾

13. కాని వారి ముందుకు మా ప్రత్యక్ష సూచనలు వచ్చినపుడు వారు: "ఇది స్పష్టమైన మాయాజాలమే!" అని అన్నారు.[4]

فَلَمَّا جَآءَتْهُمْ ءَايَٰتُنَا مُبْصِرَةً قَالُوا۟ هَٰذَا سِحْرٌ مُّبِينٌ ﴿١٣﴾

14. మరియు వారి హృదయాలు వాటిని అంగీకరించినా వారు అన్యాయంగా, అహంకారంతో తిరస్కరించారు. ఇక చూడు ఆ దౌర్జన్యపరుల గతి ఏమయిపోయిందో!

وَجَحَدُوا۟ بِهَا وَٱسْتَيْقَنَتْهَآ أَنفُسُهُمْ ظُلْمًا وَعُلُوًّا ۚ فَٱنظُرْ كَيْفَ كَانَ عَٰقِبَةُ ٱلْمُفْسِدِينَ ﴿١٤﴾

15. మరియు వాస్తవంగా, మేము దావూద్ మరియు సులైమాన్‌లకు జ్ఞానాన్ని ప్రసాదించాము.[5] వారిద్దరు అన్నారు: "విశ్వాసులైన తన అనేక దాసులలో, మా ఇద్దరికి ఘనతను ప్రసాదించిన ఆ అల్లాహ్‌యే సర్వస్తోత్రాలకు అర్హుడు!"

وَلَقَدْ ءَاتَيْنَا دَاوُۥدَ وَسُلَيْمَٰنَ عِلْمًا ۖ وَقَالَا ٱلْحَمْدُ لِلَّهِ ٱلَّذِى فَضَّلَنَا عَلَىٰ كَثِيرٍ مِّنْ عِبَادِهِ ٱلْمُؤْمِنِينَ ﴿١٥﴾

16. మరియు సులైమాన్, దావూద్‌కు వారసుడయ్యాడు.[6] మరియు అతను

وَوَرِثَ سُلَيْمَٰنُ دَاوُۥدَ ۖ وَقَالَ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ عُلِّمْنَا

---

1. ఒకడు పాపంచేసి, దాని తరువాత హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడి క్షమాభిక్ష వేడుకుంటే అల్లాహ్ (సు.తా.) అతనిని క్షమించవచ్చు! బహుశా మూసా ('అ.స.) వల్ల అనుకోకుండా జరిగిన ఫిర్'ఔన్ జాతివాని హత్య గురించి ఈ ఆయత్ చెప్పుతోంది. చూడండి, 28:15-17.

2. చూడండి, 7:108.

3. ఆ తొమ్మిది అద్భుత సంకేతాల కొరకు చూడండి, 17:101.

4. చూడండి, 10:76.

5. జ్ఞానం: అల్లాహ్ (సు.తా.) తన ప్రవక్తలకు ప్రసాదించే గొప్ప బహుమానం.

6. అంటే ప్రవక్తపదవి యొక్క వారసత్వం. ఎందుకంటే దావూద్('అ.స.)కు ఇతర కుమారులుండిరి.

www.Quranpdf.blogspot.in

مَنْطِقَ الطَّيْرِ وَأُوتِينَا مِن كُلِّ شَيْءٍ ۖ إِنَّ هَٰذَا لَهُوَ الْفَضْلُ الْمُبِينُ ﴿١٦﴾

(సులైమాన్) అన్నాడు: "ఓ ప్రజలారా! మాకు పక్షులభాష నేర్పబడింది. మరియు మాకు ప్రతివస్తువు ఒసంగబడింది. నిశ్చయంగా, ఇది ఒకస్పష్టమైన (అల్లాహ్) అనుగ్రహమే!"

وَحُشِرَ لِسُلَيْمَانَ جُنُودُهُ مِنَ الْجِنِّ وَالْإِنسِ وَالطَّيْرِ فَهُمْ يُوزَعُونَ ﴿١٧﴾

17. మరియు సులైమాన్ కొరకు జిన్నాతుల,[1] మానవుల మరియు పక్షుల సైన్యాలు సమీకరింపబడి ఉండేవి. తరువాత వాటిని తమతమ స్థానాల ప్రకారం వరుసలలో పెట్టి (బయలుదేరారు)!

حَتَّىٰ إِذَا أَتَوْا عَلَىٰ وَادِ النَّمْلِ قَالَتْ نَمْلَةٌ يَا أَيُّهَا النَّمْلُ ادْخُلُوا مَسَاكِنَكُمْ لَا يَحْطِمَنَّكُمْ سُلَيْمَانُ وَجُنُودُهُ وَهُمْ لَا يَشْعُرُونَ ﴿١٨﴾

18. చివరకు వారు చీమల లోయ (కనుమ)కు చేరుకున్నప్పుడు ఒక చీమ ఇలా అన్నది: "ఓ చీమలారా! మీరు మీ ఇండ్లలోకి ప్రవేశించండి, లేకపోతే సులైమాన్ మరియు అతని సైనికులు - వారికి తెలియకుండానే - మిమ్మల్ని నలిపివేయవచ్చు!"[2]

فَتَبَسَّمَ ضَاحِكًا مِّن قَوْلِهَا وَقَالَ رَبِّ أَوْزِعْنِي أَنْ أَشْكُرَ نِعْمَتَكَ الَّتِي أَنْعَمْتَ عَلَيَّ وَعَلَىٰ وَالِدَيَّ وَأَنْ أَعْمَلَ صَالِحًا تَرْضَاهُ وَأَدْخِلْنِي بِرَحْمَتِكَ فِي عِبَادِكَ الصَّالِحِينَ ﴿١٩﴾

19. (సులైమాన్) దాని మాటలకు చిరునవ్వు నవ్వి ఇలా అన్నాడు: "ఓ నా ప్రభూ! నీవు నన్ను - నాకూ మరియు నా తల్లిదండ్రులకు చూపిన అనుగ్రహాలకు - కృతజ్ఞత తెలిపే వానిగా[3] మరియు నీకు నచ్చే సత్కార్యాలు చేసేవానిగా, ప్రోత్సాహపరచు. మరియు నన్ను నీ కారుణ్యంతో సద్వర్తనులైన నీ దాసులలో చేర్చుకో!"[4]

కాని వారు ప్రవక్తలు కాలేదు. ప్రవక్త('అ.స.)లు వదలిపోయిన ధనసంపత్తులు 'సదఖ' అంటే దానాలుగా పరిగణింపబడతాయి. ('స'హీ'హ్ బు'ఖారీ).

1. ఖుర్ఆన్ అవతరణా క్రమంలో114:6లో మొదటిసారి జిన్నాతుల పేరు వచ్చింది.

2. దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే సులైమాన్('అ.స.)కు పశుపక్షుల భాషలు అర్థమయ్యేవి. కాని అతనికి అగోచరజ్ఞానం లేదు. అల్లాహ్ (సు.తా.) తప్ప మరెవ్వరికీ అగోచరజ్ఞానం ఉండదు. ఈ విషయం ముందు రాబోయే వడ్రంగిపిట్ట కథవల్ల తెలుస్తోంది.

3. చూడండి, 38:31-33.

4. దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే సద్వర్తనులైన విశ్వాసులకే స్వర్గం లభిస్తుంది. మరియు ఎవడు కూడా అల్లాహ్ (సు.తా.) అనుగ్రహం లేనిదే స్వర్గంలో ప్రవేశించలేడు. దైవప్రవక్త

www.Quranpdf.blogspot.in

20. మరియు (ఒక రోజు) అతను పక్షులను పరిశీలిస్తూ ఇలా అన్నాడు: "ఏమిటీ నాకు వడ్రంగిపిట్ట (హుద్‌హుద్) కనిపించడం లేదే! అది ఎటు అదృశ్యమై పోయింది?

وَتَفَقَّدَ الطَّيْرَ فَقَالَ مَا لِيَ لَآ أَرَى الْهُدْهُدَ أَمْ كَانَ مِنَ الْغَآئِبِينَ ﴿٢٠﴾

21. "నేను దానిని కఠినంగా శిక్షిస్తాను. లేదా దానిని కోసివేస్తాను, అది నాకు సరైన కారణం చూపితేనే తప్ప!"

لَأُعَذِّبَنَّهُ عَذَابًا شَدِيدًا أَوْ لَأَا۟ذْبَحَنَّهُ أَوْ لَيَأْتِيَنِّي بِسُلْطَٰنٍ مُّبِينٍ ﴿٢١﴾

22. ఆ తరువాత ఎంతోసేపు గడవక ముందే అది వచ్చి ఇలా అన్నది: "నీకు తెలియని విషయమొకటి నేను తెలుసుకొని వచ్చాను. నేను సబా'ను గురించి ఒక నమ్మకమైన వార్తను నీకొరకు తెచ్చాను.[1]

فَمَكَثَ غَيْرَ بَعِيدٍ فَقَالَ أَحَطتُ بِمَا لَمْ تُحِطْ بِهِۦ وَجِئْتُكَ مِن سَبَإٍ بِنَبَإٍ يَقِينٍ ﴿٢٢﴾

23. "నిశ్చయంగా, నేను అక్కడ ఒక స్త్రీని చూశాను. ఆమె వారిపై (రాణిగా) పరిపాలన చేస్తుంది. ఆమెకు ప్రతివస్తువు ఒసంగబడి ఉంది. ఆమె దగ్గర ఒక గొప్ప సింహాసనం ఉంది.

إِنِّي وَجَدتُّ امْرَأَةً تَمْلِكُهُمْ وَأُوتِيَتْ مِن كُلِّ شَيْءٍ وَلَهَا عَرْشٌ عَظِيمٌ ﴿٢٣﴾

24. "మరియు నేను ఆమెను మరియు ఆమె జాతివారిని అల్లాహ్‌ను వదలి సూర్యునికి సాష్టాంగం (సజ్దా) చేయటం చూశాను మరియు షై'తాన్ వారి కర్మలను, వారికి మంచివిగా తోచేటట్లు చేశాడు. కావున వారిని సన్మార్గం నుండి నిరోధించాడు, కాబట్టి వారు సన్మార్గం పొందలేక పోతున్నారు.

وَجَدتُّهَا وَقَوْمَهَا يَسْجُدُونَ لِلشَّمْسِ مِن دُونِ اللَّهِ وَزَيَّنَ لَهُمُ الشَّيْطَٰنُ أَعْمَٰلَهُمْ فَصَدَّهُمْ عَنِ السَّبِيلِ فَهُمْ لَا يَهْتَدُونَ ﴿٢٤﴾

('స'అస) ప్రవచనం: 'మీరు సన్మార్గం మీద మరియు సత్యం మీద ఉండండి. మరియు జ్ఞాపకముంచుకోండి. ఏ వ్యక్తి కూడా కేవలం తన సత్కార్యాలవల్లనే స్వర్గాన్ని పొందలేడు.' అప్పుడు అనుచరు(ర'ది.'అన్హుమ్)లు అన్నారు: 'ఓ సందేశహరుడా ('స'అస)! మీరు కూడానా?' అతను జవాబిచ్చారు: 'అవును నేను కూడా! అల్లాహ్ (సు.తా.) కరుణించే వరకు నేను కూడా స్వర్గంలో ప్రవేశించలేను.' ('స. బు'ఖారీ, నం. 6467, 'స. ముస్లిం 217).

1. చూడండి, 34:15. సబా' ఒక ప్రఖ్యాత వ్యక్తి పేరు మీద, ఒక తెగ, ఒక పట్టణం మరియు దేశపుపేరు పెట్టబడింది. అది యమన్ ప్రాంతంలో ఉండేది. అది మ'అరిబే యమన్ అనే పేరుతో కూడా పిలువబడింది. ఆ సమయంలో దాని పాలకురాలు (రాణి) ఒక స్త్రీ. ఆమెపేరు బిల్ఖీస్ అని అంటారు. దాని రాజధాని మ'అరిబ్. వారు సూర్యుణ్ణి పూజించేవారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

25. ''అందుకే వారు - ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ దాగివున్న వాటిని బయటికి తీసేవాడూ మరియు మీరు దాచేవాటినీ మరియు వ్యక్తపరిచేవాటినీ ఎరుగు వాడూ అయిన - అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేయటం లేదు.

أَلَّا يَسْجُدُوا لِلَّهِ الَّذِي يُخْرِجُ الْخَبْءَ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ وَيَعْلَمُ مَا تُخْفُونَ وَمَا تُعْلِنُونَ ﴿٢٥﴾

26. ''అల్లాహ్! ఆయన తప్పమరొక ఆరాధ్య దైవం లేడు. ఆయనే సర్వోత్తమ సింహాసనానికి ('అర్ష్‌కు) ప్రభువు.'' ۩ 7/8)

اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ ۩ ﴿٢٦﴾

27. * (సులైమాన్) అన్నాడు: ''నీవు సత్యం పలుకుతున్నావో, లేదా అబద్ధాలాడేవారిలో చేరినవాడవో, మేము ఇప్పుడే చూస్తాము.

قَالَ سَنَنظُرُ أَصَدَقْتَ أَمْ كُنتَ مِنَ الْكَاذِبِينَ ﴿٢٧﴾

28. నా ఈ ఉత్తరం తీసుకొని పో! దీనిని వారివద్ద పడవేయి, తరువాత వారి నుండి ఒక వైపుకు తొలగిపోయి వారేమి సమాధాన మిస్తారో చూడు.''

اذْهَب بِّكِتَابِي هَٰذَا فَأَلْقِهْ إِلَيْهِمْ ثُمَّ تَوَلَّ عَنْهُمْ فَانظُرْ مَاذَا يَرْجِعُونَ ﴿٢٨﴾

29. (రాణి) అన్నది: ''ఓ నా ఆస్థాన నాయకులారా! ఇదిగో నా వైపుకు ఒక విశేషమైన ఉత్తరం పంపబడింది.

قَالَتْ يَا أَيُّهَا الْمَلَأُ إِنِّي أُلْقِيَ إِلَيَّ كِتَابٌ كَرِيمٌ ﴿٢٩﴾

30. ''నిశ్చయంగా, ఇది సులైమాన్ దగ్గర నుండి వచ్చింది. మరియు ఇది: 'అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో,' ప్రారంభించబడింది''

إِنَّهُ مِن سُلَيْمَانَ وَإِنَّهُ بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ﴿٣٠﴾

31. ''(ఇందులో ఇలా వ్రాయబడి ఉంది): 'నా పై ఆధిక్యతను చూపకండి. నా సన్నిధిలోకి అల్లాహ్‌కు విధేయులు(ముస్లింలు) అయిరండి.' ''[1]

أَلَّا تَعْلُوا عَلَيَّ وَأْتُونِي مُسْلِمِينَ ﴿٣١﴾

---

1. సబా' వాసులు అల్లాహ్ (సు.తా.)ను వదలి సూర్యుణ్ణి పూజించేవారు. (ఆయత్‌లు 24-25) కావున సులైమాన్ ('అ.స.) ఒక ప్రవక్త కాబట్టి వారిని అల్లాహ్(సు.తా.)కు విధేయులవటానికి ఆహ్వానించారు. (చూడండి, 44:19) ఇదే విధంగా మహా ప్రవక్త ముహమ్మద్ ('స'అస) కూడా ఆయన కాలపు రాజులను ఇస్లాం స్వీకరించటానికి, ఆహ్వానపత్రాలు పంపారు.

www.Quranpdf.blogspot.in

قَالَتْ يَٰٓأَيُّهَا ٱلْمَلَؤُا۟ أَفْتُونِى فِىٓ أَمْرِى مَا كُنتُ قَاطِعَةً أَمْرًا حَتَّىٰ تَشْهَدُونِ ﴿٣٢﴾

32. (రాణి) అన్నది: "ఓ నాయకులారా! ఈ విషయంలో మీరు నాకు సలహాఇవ్వండి. నేను ఏ విషయంలోనూ, మీరు లేనిదే ఎలాంటి నిర్ణయం తీసుకోనే!"

قَالُوا۟ نَحْنُ أُو۟لُوا۟ قُوَّةٍ وَأُو۟لُوا۟ بَأْسٍ شَدِيدٍ وَٱلْأَمْرُ إِلَيْكِ فَٱنظُرِى مَاذَا تَأْمُرِينَ ﴿٣٣﴾

33. వారిలా జవాబిచ్చారు: "మనం చాలా బలవంతులం. మరియు గొప్ప యుద్ధ నిపుణులం, కాని నిర్ణయం మాత్రం నీదే! కావున, నీవు ఏమి ఆజ్ఞాపించదలచుకున్నావో ఆలోచించు!"

قَالَتْ إِنَّ ٱلْمُلُوكَ إِذَا دَخَلُوا۟ قَرْيَةً أَفْسَدُوهَا وَجَعَلُوٓا۟ أَعِزَّةَ أَهْلِهَآ أَذِلَّةً ۖ وَكَذَٰلِكَ يَفْعَلُونَ ﴿٣٤﴾

34. (రాణి) అన్నది: "రాజులు ఏ దేశంలోనైనా జొరబడినప్పుడు, వారందులో కల్లోలంరేకెత్తిస్తారు మరియు అక్కడి గౌరవనీయులైన ప్రజలను అవమానపరుస్తారు. వీరు కూడా అదేవిధంగా చేయవచ్చు!

وَإِنِّى مُرْسِلَةٌ إِلَيْهِم بِهَدِيَّةٍ فَنَاظِرَةٌۢ بِمَ يَرْجِعُ ٱلْمُرْسَلُونَ ﴿٣٥﴾

35. "కావున నేను తప్పక, వారి వద్దకు ఒక కానుకను పంపుతాను. ఆ తరువాత నా దూతలు ఏమి జవాబుతెస్తారో చూస్తాను."

فَلَمَّا جَآءَ سُلَيْمَٰنَ قَالَ أَتُمِدُّونَنِ بِمَالٍ فَمَآ ءَاتَىٰنِۦَ ٱللَّهُ خَيْرٌ مِّمَّآ ءَاتَىٰكُم بَلْ أَنتُم بِهَدِيَّتِكُمْ تَفْرَحُونَ ﴿٣٦﴾

36. (రాయబారులు) సులైమాన్ వద్దకు వచ్చినపుడు, అతను అన్నాడు: "ఏమీ? మీరు నాకు ధనసహాయం చేయదలచారా? అల్లాహ్ నాకు ఇచ్చింది, మీకు ఇచ్చిన దానికంటే ఎంతో ఉత్తమమైనది, ఇక మీ కానుకతో మీరే సంతోషపడండి!"

ٱرْجِعْ إِلَيْهِمْ فَلَنَأْتِيَنَّهُم بِجُنُودٍ لَّا قِبَلَ لَهُم بِهَا وَلَنُخْرِجَنَّهُم مِّنْهَآ أَذِلَّةً وَهُمْ صَٰغِرُونَ ﴿٣٧﴾

37. (సులైమాన్ అన్నాడు): "నీవు వారి వద్దకు తిరిగిపో, మేము వారిపైకి గొప్ప సేనలతో వస్తాము. వారు వాటిని ఎదిరించ జాలరు. మేము వారిని పరాభవించి అచ్చటి నుండి వెడలగొడ్తాము. మరియు వారు అవమానితులై ఉండిపోతారు."

قَالَ يَٰٓأَيُّهَا ٱلْمَلَؤُا۟ أَيُّكُمْ يَأْتِينِى بِعَرْشِهَا قَبْلَ أَن يَأْتُونِى مُسْلِمِينَ ﴿٣٨﴾

38. (తరువాత సులైమాన్) ఇలా అన్నాడు: "ఓ నాయకులారా! వారు అల్లాహ్‌కు విధేయు (ముస్లిం)లై రాకముందే, ఆమె సింహాసనాన్ని

www.Quranpdf.blogspot.in

నా దగ్గరకు మీలో ఎవరు తేగలరు?"

قَالَ عِفْرِيتٌ مِّنَ الْجِنِّ أَنَا آتِيكَ بِهِ قَبْلَ أَن تَقُومَ
مِن مَّقَامِكَ ۖ وَإِنِّي عَلَيْهِ لَقَوِيٌّ أَمِينٌ ﴿٣٩﴾

39. జిన్నాతులలో బలిష్ఠుడైన ఒకడు ఇలా అన్నాడు: "నీవు నీ స్థానంనుండి లేవకముందే నేను దానిని తీసుకువస్తాను. నిశ్చయంగా నేను ఇలాచేసే బలం గలవాడను, నమ్మదగిన వాడను!"

قَالَ الَّذِي عِندَهُ عِلْمٌ مِّنَ الْكِتَابِ أَنَا آتِيكَ
بِهِ قَبْلَ أَن يَرْتَدَّ إِلَيْكَ طَرْفُكَ ۚ فَلَمَّا رَآهُ
مُسْتَقِرًّا عِندَهُ قَالَ هَٰذَا مِن فَضْلِ رَبِّي
لِيَبْلُوَنِي أَأَشْكُرُ أَمْ أَكْفُرُ ۖ وَمَن شَكَرَ فَإِنَّمَا
يَشْكُرُ لِنَفْسِهِ ۖ وَمَن كَفَرَ فَإِنَّ رَبِّي غَنِيٌّ
كَرِيمٌ ﴿٤٠﴾

40. గ్రంథ జ్ఞానంగల ఒకతను ఇలా అన్నాడు: "నేను కనురెప్పపాటు కాలంలో దానిని నీ వద్దకు తేగలను!" ఆ తరువాత (సులైమాన్) దానిని వాస్తవంగా తనముందు పెట్టబడి ఉండటాన్ని చూసి ఇలా అన్నాడు: "ఇది నా ప్రభువు అనుగ్రహం. నేను కృతజ్ఞతలు చూపుదునా లేక కృతఘ్నుడనవుదునా అని పరీక్షించటానికి ఇలా చేయబడింది. కృతజ్ఞతలు తెలిపేవాడు, నిశ్చయంగా తన మేలుకొరకే కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. కాని ఎవడైనాకృతఘ్నతకు పాల్పడితే, నిశ్చయంగా, నా ప్రభువు స్వయంసమృద్ధుడు, పరమదాత[1] (అని తెలుసుకోవాలి)."

قَالَ نَكِّرُوا لَهَا عَرْشَهَا نَنظُرْ أَتَهْتَدِي أَمْ تَكُونُ
مِنَ الَّذِينَ لَا يَهْتَدُونَ ﴿٤١﴾

41. (సులైమాన్) అన్నాడు: "ఆమె గుర్తించలేకుండా ఆమె సింహాసనపు రూపాన్ని మార్చివేయండి. మనం చూద్దాం! ఆమె మార్గదర్శకత్వం పొందుతుందా, లేక మార్గదర్శకత్వం పొందనివారిలో చేరిపోతుందా?"

فَلَمَّا جَاءَتْ قِيلَ أَهَٰكَذَا عَرْشُكِ ۖ قَالَتْ
كَأَنَّهُ هُوَ ۚ وَأُوتِينَا الْعِلْمَ مِن قَبْلِهَا وَكُنَّا

42. ఆ తరువాత ఆమె అక్కడికి రాగానే: "ఏమీ? నీ సింహాసనం ఈ విధంగానే ఉంటుందా?" అని అడగ్గా, ఆమె: "నిశ్చయంగా,

---

1. **అల్-కరీము:** Most Bounteous, Generous, Most Noble, Honourable, దాతృత్వుడు, దానశీలుడు, ఔదార్యుడు, ఉదారుడు, **పరమదాత**, గొప్పవాడు, అత్యంత ఆదరణీయుడు, దివ్యుడు (82:6, 96:3,) ఈ శబ్దము అల్లాహ్ (సు.తా.)కే గాక, దివ్య ఖుర్ఆన్ కొరకు గూడా వాడబడింది, అల్-మజీద్ మాదిరిగా. **అల్-ఇక్రామ్:** కొరకు చూడండి, 55:27,78.

www.Quranpdf.blogspot.in

مُسْلِمِينَ ﴿٤٢﴾

ఇది దాని మాదిరిగానే ఉంది!'' అని అన్నది. మరియు (సులైమాన్ అన్నాడు): ''మనకు ఈమెకంటే ముందు జ్ఞానంలభించింది కావున మనం అల్లాహ్‌కు విధేయు(ముస్లిం)ల మయ్యాము!''[1]

وَصَدَّهَا مَا كَانَت تَّعْبُدُ مِن دُونِ اللَّهِ ۖ إِنَّهَا كَانَتْ مِن قَوْمٍ كَافِرِينَ ﴿٤٣﴾

43. మరియు అల్లాహ్‌ను వదలి ఆమె ఆరాధిస్తున్నది, ఆమెను (ఇస్లాంనుండి) తొలగించింది. అందుకే! ఆమె వాస్తవానికి, సత్యతిరస్కారులలో చేరిఉండేది.

قِيلَ لَهَا ادْخُلِي الصَّرْحَ ۖ فَلَمَّا رَأَتْهُ حَسِبَتْهُ لُجَّةً وَكَشَفَتْ عَن سَاقَيْهَا ۚ قَالَ إِنَّهُ صَرْحٌ مُّمَرَّدٌ مِّن قَوَارِيرَ ۗ قَالَتْ رَبِّ إِنِّي ظَلَمْتُ نَفْسِي وَأَسْلَمْتُ مَعَ سُلَيْمَانَ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿٤٤﴾

44. ఆమెతో: ''రాజ గృహంలోప్రవేశించు!'' అని చెప్పగా! ఆమె దానిని చూసి, అదొక నీటి కొలనని భావించి (తన వస్త్రాలను) పైకెత్తగా ఆమె పిక్కలు కనబడ్డాయి. అప్పుడు (సులైమాన్): ''ఇది గాజుతో నిర్మించబడిన నున్నని నేల మాత్రమే!'' అని అన్నాడు. (రాణి) అన్నది: ''ఓ నా ప్రభూ! నాకు నేను అన్యాయం చేసుకున్నాను. మరియు నేను సులైమాన్‌తో పాటు సర్వలోకాల ప్రభువైన అల్లాహ్‌కు విధేయతను (ఇస్లాంను) స్వీకరిస్తున్నాను.''[2]

وَلَقَدْ أَرْسَلْنَا إِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَالِحًا أَنِ اعْبُدُوا اللَّهَ فَإِذَا هُمْ فَرِيقَانِ يَخْتَصِمُونَ ﴿٤٥﴾

45. మరియు వాస్తవంగా! మేము స'మూద్ జాతివారి వద్దకు వారి సోదరుడగు 'సాలి'హ్‌ను: ''మీరు అల్లాహ్‌నే ఆరాధించండి.''[3] అనే (సందేశంతో) పంపాము. కాని వారు రెండు వర్గాలుగా చీలిపోయి పరస్పరం కలహించుకోసాగారు.

قَالَ يَا قَوْمِ لِمَ تَسْتَعْجِلُونَ بِالسَّيِّئَةِ قَبْلَ

46. ('సాలి'హ్) అన్నాడు: ''ఓ నాజాతి ప్రజలారా! మీరు సుస్థితికి ముందు దుస్థితి

---

1. ఇది సులైమాన్ ('అ.స.) వాక్యమని ఇబ్నె-కసీ'ర్ మరియు షౌకాని గారి అభిప్రాయం.

2. ఇస్లాం స్వీకరించిన తరువాత బిల్ఖీస్ వివాహం సులైమాన్('అ.స.)తో అయిందా లేదా అనే విషయం ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో పేర్కొనబడలేదు.

3. 'సాలి'హ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 7:73.

www.Quranpdf.blogspot.in

الْحَسَنَةِ ۖ لَوْلَا تَسْتَغْفِرُونَ اللَّهَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٦﴾

కొరకు ఎందుకు తొందరపెడుతున్నారు? మీరు అల్లాహ్‌ను మీ తప్పులను క్షమించమని ఎందుకు వేడుకోరు? బహుశా మీరు కరుణించ బడవచ్చు!"

قَالُوا اطَّيَّرْنَا بِكَ وَبِمَن مَّعَكَ ۚ قَالَ طَائِرُكُمْ عِندَ اللَّهِ ۖ بَلْ أَنتُمْ قَوْمٌ تُفْتَنُونَ ﴿٤٧﴾

47. వారన్నారు: "మేము నిన్నూ మరియు నీ అనుచరులను అపశకునపు సూచనలుగా పరిగణిస్తున్నాము!" (సాలి'హ్) అన్నాడు: "మీ శకునం అల్లాహ్ వద్ద ఉంది. వాస్తవానికి, మీరు పరీక్షించబడుతున్నారు!"[1]

وَكَانَ فِي الْمَدِينَةِ تِسْعَةُ رَهْطٍ يُفْسِدُونَ فِي الْأَرْضِ وَلَا يُصْلِحُونَ ﴿٤٨﴾

48. మరియు ఆ నగరంలో తొమ్మిది మంది ఉండేవారు. వారు దేశంలో కల్లోలం రేకెత్తిస్తూ ఉండేవారు. మరియు ఎలాంటి సంస్కరణ చేసేవారు కాదు.

قَالُوا تَقَاسَمُوا بِاللَّهِ لَنُبَيِّتَنَّهُ وَأَهْلَهُ ثُمَّ لَنَقُولَنَّ لِوَلِيِّهِ مَا شَهِدْنَا مَهْلِكَ أَهْلِهِ وَإِنَّا لَصَادِقُونَ ﴿٤٩﴾

49. వారు పరస్పరం ఇలా అనుకున్నారు: "అల్లాహ్ పై ప్రమాణంచేసి ఇలా ప్రతిజ్ఞ చేయండి.[2] మనం అతనిపై మరియు అతనితో పాటు ఉన్న వారిపై రాత్రివేళ దాడి చేద్దాము. తరువాత అతని వారసులతో: 'మీ సంబంధీకులను వధించింది మేము చూడనేలేదు. మేము నిశ్చయంగా, సత్యం పలుకుతున్నాము.' " అని అందాము.

وَمَكَرُوا مَكْرًا وَمَكَرْنَا مَكْرًا وَهُمْ لَا يَشْعُرُونَ ﴿٥٠﴾

50. మరియు ఈ విధంగా, వారు పన్నాగం పన్నారు మరియు మేము కూడా ఒక పన్నాగం పన్నాము. కాని వారికది తెలియదు.

فَانظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ مَكْرِهِمْ أَنَّا دَمَّرْنَاهُمْ وَقَوْمَهُمْ أَجْمَعِينَ ﴿٥١﴾

51. ఇక చూడండి! వారి పన్నాగపు పర్యవసానం ఏమయిందో! వాస్తవానికి మేము

---

1. చూడండి, 17:13.

2. అల్లాహ్ (సు.తా.) పై ప్రమాణం అంటే స'మూద్ జాతివారు అల్లాహ్ (సు.తా.) ను విశ్వసించే వారు. కాని వారు పాటించే మతం వారిని ఏకైక ఆరాధ్యుడైన (అల్లాహుతా'ఆలా) ఆరాధన నుండి తొలగించింది. (చూడండి, 7:73).

www.Quranpdf.blogspot.in

వారిని మరియు వారి వంశంవారి నందరినీ సర్వనాశనం చేశాము.

فَتِلْكَ بُيُوتُهُمْ خَاوِيَةً بِمَا ظَلَمُوا إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لِقَوْمٍ يَعْلَمُونَ ﴿٥٢﴾

52. అవిగో వారి గృహాలు! వారు చేసిన దుర్మార్గాలకు అవి ఎలా పాడుపడిపోయాయో చూడండి. నిశ్చయంగా ఇందులో తెలుసుకునే వారికి గొప్ప సూచన ఉంది.

وَأَنْجَيْنَا الَّذِينَ آمَنُوا وَكَانُوا يَتَّقُونَ ﴿٥٣﴾

53. మరియు విశ్వసించి, దైవభీతి కలిగి ఉన్న వారిని మేము కాపాడాము.

وَلُوطًا إِذْ قَالَ لِقَوْمِهِ أَتَأْتُونَ الْفَاحِشَةَ وَأَنْتُمْ تُبْصِرُونَ ﴿٥٤﴾

54. మరియు లూ'త్‌ను (జ్ఞాపకం చేసుకోండి)! అతను తన జాతివారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీరు బహిరంగంగా అశ్లీలకార్యాలు చేస్తారా?"[1]

أَئِنَّكُمْ لَتَأْتُونَ الرِّجَالَ شَهْوَةً مِنْ دُونِ النِّسَاءِ ۚ بَلْ أَنْتُمْ قَوْمٌ تَجْهَلُونَ ﴿٥٥﴾

55. "ఏమీ? మీరు స్త్రీలను వదలి పురుషుల వద్దకు, మీ కామఇచ్ఛను తీర్చుకోవటానికి పోతారా? వాస్తవానికి, మీరు మూఢజనులు!"

فَمَا كَانَ جَوَابَ قَوْمِهِ إِلَّا أَنْ قَالُوا أَخْرِجُوا آلَ لُوطٍ مِنْ قَرْيَتِكُمْ ۖ إِنَّهُمْ أُنَاسٌ يَتَطَهَّرُونَ ﴿٥٦﴾

56. (*) కాని, అతని జాతి వారి జవాబు ఈవిధంగా మాత్రమే ఉండింది. వారు అన్నారు: "లూ'త్ కుటుంబాన్ని మీ పట్టణం నుండి వెళ్ళగొట్టండి. వాస్తవానికి, వారు తమను తాము చాలా పవిత్రులుగా పరిగణిస్తున్నారు."[2]

فَأَنْجَيْنَاهُ وَأَهْلَهُ إِلَّا امْرَأَتَهُ قَدَّرْنَاهَا مِنَ الْغَابِرِينَ ﴿٥٧﴾

57. కావున మేము అతనిని మరియు అతని కుటుంబంవారిని కాపాడాము - అతని భార్యతప్ప - ఆమెను వెనుక ఉండిపోయేవారిలో చేర్చుటకు నిర్ణయించాము.[3]

وَأَمْطَرْنَا عَلَيْهِمْ مَطَرًا ۖ فَسَاءَ مَطَرُ الْمُنْذَرِينَ ﴿٥٨﴾

58. మరియు వారిపై (రాళ్ళ) వర్షాన్ని కురిపించాము. కాని అది, హెచ్చరించబడిన

1. లూ'త్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 7:80-84, 11:69-83, 26:160-173.
2. చూడండి, 7:82.
3. చూడండి, 7:83, 11:81 మరియు 66:10.

www.Quranpdf.blogspot.in

వారిపై కురిపించబడ్డ ఎంతో ఘోరమైన వర్షం.[1]

قُلِ الْحَمْدُ لِلّٰهِ وَسَلٰمٌ عَلٰى عِبَادِهِ الَّذِيْنَ اصْطَفٰى ۭ آٰللّٰهُ خَيْرٌ اَمَّا يُشْرِكُوْنَ ۝

59. (ఓ ముహమ్మద్!) ఇలా అను: "సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే. ఆయన ఎన్నుకొన్న, ఆయన దాసులకు శాంతి కలుగు గాక (సలాం)! ఏమీ? అల్లాహ్ శ్రేష్ఠుడా? లేక వారు ఆయనకు సాటి కల్పించే భాగస్వాములా?"

اَمَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَاَنْزَلَ لَكُمْ مِّنَ السَّمَاۗءِ مَاۗءً ۚ فَاَنْۢبَتْنَا بِهٖ حَدَاۗىِٕقَ ذَاتَ بَهْجَةٍ ۚ مَا كَانَ لَكُمْ اَنْ تُنْۢبِتُوْا شَجَرَهَا ۭ ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ ۭ بَلْ هُمْ قَوْمٌ يَّعْدِلُوْنَ ۝

60. ఏమీ? ఆయనే కాడా? ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించినవాడు మరియు మీకొరకు ఆకాశంనుండి నీటిని కురిపించిన వాడు? దానితో మేము మనోహరమైన తోటలను పుట్టించాము. వాటిలో ఒక్క చెట్టును కూడా మొలిపించటం మీకు సాధ్యమయ్యే పని కాదు కదా? ఏమీ? అల్లాహ్‌తో బాటు మరొకదేవుడు ఎవడైనా ఉన్నాడా? అలాకాదు! వారే (ఇతరులను) ఆయనకు సమానులుగా చేసే ప్రజలు!

اَمَّنْ جَعَلَ الْاَرْضَ قَرَارًا وَّجَعَلَ خِلٰلَهَآ اَنْهٰرًا وَّجَعَلَ لَهَا رَوَاسِيَ وَجَعَلَ بَيْنَ الْبَحْرَيْنِ حَاجِزًا ۭ ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ ۭ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝

61. ఏమీ? ఆయనే కాడా? భూమిని నివాసస్థలంగా చేసి,[2] దాని మధ్య నదులను ఏర్పరచి, అది కదలకుండా దానిపై పర్వతాలను మేకులుగా నాటినవాడు మరియు రెండు సముద్రాల మధ్య అడ్డుతెరను నిర్మించినవాడు?[3] ఏమీ? అల్లాహ్‌తో పాటు మరొక దేవుడు ఎవడైనా ఉన్నాడా? వాస్తవానికి చాలామంది ఇది తెలుసుకోలేరు.

اَمَّنْ يُّجِيْبُ الْمُضْطَرَّ اِذَا دَعَاهُ وَيَكْشِفُ السُّوْۗءَ وَيَجْعَلُكُمْ خُلَفَاۗءَ الْاَرْضِ ۭ ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ ۭ قَلِيْلًا

62. ఏమీ? ఆయనే కాడా? బాధితుడు వేడుకొన్నప్పుడు అతని మొరను ఆలకించి ఆపదను తొలగించే వాడు[4] మరియు భూమిలో

---

1. చూడండి, 26:173.

2. చూడండి, 77:25-26.

3. చూడండి, 25:53.

4. చూడండి, 17:67 మరియు 27:53.

www.Quranpdf.blogspot.in

مَا تَذَكَّرُونَ ﴿٦٢﴾

మిమ్మల్ని ఉత్తరాధికారులుగా చేసినవాడు?[1] ఏమీ? అల్లాహ్‌తోపాటు మరొకదేవుడు ఎవడైనా ఉన్నాడా? మీరు ఆలోచించేది చాలా తక్కువ.

أَمَّن يَهْدِيكُمْ فِي ظُلُمَاتِ الْبَرِّ وَالْبَحْرِ وَمَن يُرْسِلُ الرِّيَاحَ بُشْرًا بَيْنَ يَدَيْ رَحْمَتِهِ ۗ أَإِلَٰهٌ مَّعَ اللَّهِ ۚ تَعَالَى اللَّهُ عَمَّا يُشْرِكُونَ ﴿٦٣﴾

63. ఏమీ? ఆయనే కాడా? నేల మరియు సముద్రాల, అంధకారంలో మీకు మార్గదర్శకత్వం చేసేవాడు మరియు తన కారుణ్యానికి ముందు గాలులను శుభవార్తతో పంపేవాడు?[2] ఏమీ? అల్లాహ్‌తో పాటు మరొకదేవుడు ఎవడైనా ఉన్నాడా? వారు సాటిగా కల్పించే భాగస్వాములకంటే అల్లాహ్ అత్యున్నతుడు!

أَمَّن يَبْدَأُ الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ وَمَن يَرْزُقُكُم مِّنَ السَّمَاءِ وَالْأَرْضِ ۗ أَإِلَٰهٌ مَّعَ اللَّهِ ۚ قُلْ هَاتُوا بُرْهَانَكُمْ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٦٤﴾

64. ఏమీ? ఆయనే కాడా? సృష్టిని తొలిసారి ప్రారంభించి, తరువాత దానిని మరల ఉనికిలోకి తేగలవాడు మరియు మీకు ఆకాశం నుండి మరియు భూమినుండి జీవనోపాధిని సమకూర్చేవాడు.[3] ఏమీ? అల్లాహ్‌తోపాటు మరొకదేవుడు ఎవడైనా ఉన్నాడా? వారితో అను: "మీరు సత్యవంతులే అయితే మీ నిదర్శనాన్ని తీసుకురండి!"

قُل لَّا يَعْلَمُ مَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ الْغَيْبَ إِلَّا اللَّهُ ۚ وَمَا يَشْعُرُونَ أَيَّانَ يُبْعَثُونَ ﴿٦٥﴾

65. వారితో అను: "ఆకాశాలలోను మరియు భూమిలోను ఉన్న అగోచరవిషయ జ్ఞానం గలవాడు అల్లాహ్ తప్ప మరొకడు లేడు.[4]

---

1. చూడండి, 2:30.

2. చూడండి, 7:57.

3. చూడండి, 10:31.

4. అగోచరజ్ఞానం అల్లాహ్ (సు.తా.)కు తప్ప మరెవ్వరికీ లేదు. ప్రవక్త('అలైహిమ్ స.)లకు అల్లాహ్ (సు.తా.) వ'హీ ద్వారా తెలిపిన జ్ఞానం మాత్రమే ఉంటుంది. 'ఆయి'షహ్ (ర.'అన్హా) కథనం: "ఎవడైతే ప్రవక్తకు రేపు కాబోయే విషయాల గురించి జ్ఞానముందని భావిస్తాడో, అతడు అల్లాహ్ (సు.తా.) మీద పెద్ద అపనింద మోపుతున్నాడు. ఎందుకంటే! అల్లాహ్ (సు.తా.) అంటున్నాడు: 'భూమ్యాకాశాలలో ఉన్న అగోచర విషయాల జ్ఞానం కేవలం అల్లాహ్(సు.తా.)కే ఉంది.' " ('స'హీ'హ్ బు'ఖారీ, నం. 4855, 'స'హీ'హ్ ముస్లిం, నం. 287, తిర్మిజీ' నం. 3068) ఖతదా (ర'ది.'అ.) అన్నారు: 'అల్లాహ్ (సు.తా.) నక్షత్రాలను మూడు విషయాల కొరకు పుట్టించాడు: 1) ఆకాశపు అలంకరణ కొరకు, 2) (రాత్రిలో)

www.Quranpdf.blogspot.in

మరియు వారు తిరిగి ఎప్పుడు లేపబడతారో కూడా వారికి తెలియదు.''

بَلِ ادّٰرَكَ عِلْمُهُمْ فِي الْاٰخِرَةِ ۫ بَلْ هُمْ فِيْ
شَكٍّ مِّنْهَا ۫ بَلْ هُمْ مِّنْهَا عَمُوْنَ ۝٦٦

66. వాస్తవానికి, పరలోకజీవితం గురించి వారి జ్ఞానం శూన్యమే. అలాకాదు! దానిని గురించి వారు సంశయంలో పడివున్నారు. అలాకాదు! దాని విషయంలో వారు అంధులై పోయారు.

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْٓا ءَاِذَا كُنَّا تُرٰبًا
وَّاٰبَآؤُنَآ اَىِٕنَّا لَمُخْرَجُوْنَ ۝٦٧

67. సత్యతిరస్కారులు అంటారు: ''ఏమీ? మేమూ మరియు మా తండ్రితాతలు మట్టిగా మారిపోయిన తరువాత కూడా వాస్తవానికి మరల (సజీవులుగా) వెలికి తీయబడతామా?

لَقَدْ وُعِدْنَا هٰذَا نَحْنُ وَاٰبَآؤُنَا مِنْ قَبْلُ ۙ
اِنْ هٰذَآ اِلَّآ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝٦٨

68. ''వాస్తవానికి ఇంతకు పూర్వం కూడా మాకు మరియు మా తండ్రితాతలకు ఇదే విధంగా వాగ్దానం చేయబడింది. ఇవి కేవలం పూర్వకాలపు గాథలు మాత్రమే.''

قُلْ سِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُجْرِمِيْنَ ۝٦٩

69. వారితో అను: ''భూమిలో ప్రయాణం చేసి చూడండి. అపరాధుల గతి ఏమయిందో!''

وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَلَا تَكُنْ فِيْ ضَيْقٍ مِّمَّا
يَمْكُرُوْنَ ۝٧٠

70. మరియు నీవు వారిగురించి దుఃఖ పడకు మరియు వారి కుట్రలకు బాధపడకు.

وَيَقُوْلُوْنَ مَتٰى هٰذَا الْوَعْدُ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ۝٧١

71. వారంటున్నారు: ''మీరు సత్యవంతులే అయితే! ఈ వాగ్దానం ఎప్పుడు పూర్తికానున్నది?''

قُلْ عَسٰٓى اَنْ يَّكُوْنَ رَدِفَ لَكُمْ بَعْضُ الَّذِيْ
تَسْتَعْجِلُوْنَ ۝٧٢

72. వారితో అను: ''మీరు దేనిని (ఏ శిక్షను) గురించి తొందరపెడుతున్నారో? అందులోని కొంతభాగం బహుశా మీకు సమీపంలోనే ఉండవచ్చు![1]

మార్గదర్శకానికి (దారి తెలుసుకోవటానికి), 3) షైతాన్‌లను తరిమి కొట్టడానికి. కాని అల్లాహ్ (సు.తా.) ఆదేశాలను ఎరుగని వారు వాటి ద్వారా అగోచర జ్ఞానం (జ్యోతిష్యం) చెప్పుతామని ఇతరులను మోసగిస్తున్నారు. వారు పలికేవన్నీ మోసపు మాటలే, అబద్ధాలే. (ఇబ్నె-కసీ'ర్).

1. ఇది బద్ర్ యుద్ధాన్ని సూచిస్తోంది.

www.Quranpdf.blogspot.in

وَإِنَّ رَبَّكَ لَذُو فَضۡلٍ عَلَى ٱلنَّاسِ وَلَٰكِنَّ أَكۡثَرَهُمۡ لَا يَشۡكُرُونَ ۝٧٣

73. ''మరియు నిశ్చయంగా, నీ ప్రభువు మానవులపై ఎంతో అనుగ్రహం కలవాడు, కాని వారిలో చాలామంది కృతజ్ఞతలు చూపరు.''

وَإِنَّ رَبَّكَ لَيَعۡلَمُ مَا تُكِنُّ صُدُورُهُمۡ وَمَا يُعۡلِنُونَ ۝٧٤

74. మరియు నిశ్చయంగా, వారి హృదయాలు ఏమి దాస్తున్నాయో మరియు ఏమి వ్యక్తపరుస్తున్నాయో, నీ ప్రభువుకు బాగా తెలుసు.

وَمَا مِنۡ غَآئِبَةٍ فِي ٱلسَّمَآءِ وَٱلۡأَرۡضِ إِلَّا فِي كِتَٰبٍ مُّبِينٍ ۝٧٥

75. మరియు, ఆకాశంలో మరియు భూమిలో అగోచరంగా ఉన్నది, ఏదీ కూడా, స్పష్టమైన ఒక గ్రంథంలో వ్రాయబడకుండా లేదు.[1]

إِنَّ هَٰذَا ٱلۡقُرۡءَانَ يَقُصُّ عَلَىٰ بَنِيٓ إِسۡرَٰٓءِيلَ أَكۡثَرَ ٱلَّذِي هُمۡ فِيهِ يَخۡتَلِفُونَ ۝٧٦

76. నిశ్చయంగా, ఈ ఖుర్ఆన్ ఇస్రాయీ'ల్ సంతతివారు విభేదిస్తూవున్న పెక్కువిషయాల వాస్తవాన్ని వారికి తెలుపుతున్నది.

وَإِنَّهُۥ لَهُدٗى وَرَحۡمَةٞ لِّلۡمُؤۡمِنِينَ ۝٧٧

77. మరియు నిశ్చయంగా, ఇది విశ్వాసులకు మార్గదర్శిని మరియు కారుణ్యం.

إِنَّ رَبَّكَ يَقۡضِي بَيۡنَهُم بِحُكۡمِهِۦۚ وَهُوَ ٱلۡعَزِيزُ ٱلۡعَلِيمُ ۝٧٨

78. నిశ్చయంగా, నీ ప్రభువు వారి మధ్య న్యాయంగా తీర్పుచేస్తాడు. ఆయన సర్వశక్తి మంతుడు, సర్వజ్ఞుడు.

فَتَوَكَّلۡ عَلَى ٱللَّهِۖ إِنَّكَ عَلَى ٱلۡحَقِّ ٱلۡمُبِينِ ۝٧٩

79. కావున నీవు అల్లాహ్‌పై ఆధారపడి ఉండు. నిశ్చయంగా, నీవు స్పష్టమైన సత్యంపై ఉన్నావు.

إِنَّكَ لَا تُسۡمِعُ ٱلۡمَوۡتَىٰ وَلَا تُسۡمِعُ ٱلصُّمَّ ٱلدُّعَآءَ إِذَا وَلَّوۡاْ مُدۡبِرِينَ ۝٨٠

80. నిశ్చయంగా, నీవు మృతులకు వినిపింపజేయలేవు మరియు వీపుత్రిప్పి మరలిపోయే చెవిటివారికి కూడా నీ పిలుపును వినిపింపజేయలేవు.[2]

وَمَآ أَنتَ بِهَٰدِي ٱلۡعُمۡيِ عَن ضَلَٰلَتِهِمۡۖ

81. మరియు నీవు అంధులను మార్గ

---

1. దీని అర్థం: లౌ'హె మ'హ్ఫూజ్.

2. ఈ ఆయత్ సత్యతిరస్కారులను గురించి చెప్తోంది. వారి బుద్ధి సత్యాన్ని గ్రహించకున్నది కావున వారు మృతులుగా పేర్కొనబడ్డారు.

www.Quranpdf.blogspot.in

إِن تُسْمِعُ إِلَّا مَن يُؤْمِنُ بِـَٔايَـٰتِنَا فَهُم مُّسْلِمُونَ ﴿٨١﴾

భ్రష్టత్వం నుండి తొలగించి, వారికి మార్గదర్శకత్వం చేయలేవు. మా సూచన (ఆయాత్)లను విశ్వసించి, అల్లాహ్‌కు విధేయు (ముస్లిం)లు అయ్యే వారికిమాత్రమే నీవు (నీ మాటలను) వినిపించగలవు. (1/8)

وَإِذَا وَقَعَ ٱلْقَوْلُ عَلَيْهِمْ أَخْرَجْنَا لَهُمْ دَآبَّةً مِّنَ ٱلْأَرْضِ تُكَلِّمُهُمْ أَنَّ ٱلنَّاسَ كَانُوا۟ بِـَٔايَـٰتِنَا لَا يُوقِنُونَ ﴿٨٢﴾

82. * మరియు వారిని గురించిన (శిక్ష) వాగ్దానం పూర్తికానున్నప్పుడు,[1] మేము వారికొరకు భూమినుండి ఒకజంతువును బయటికి తీస్తాము.[2] అది వారితో నిశ్చయంగా మానవులు మా సూచన(ఆయాత్)లను నమ్మేవారు కాదని చెబుతుంది.

وَيَوْمَ نَحْشُرُ مِن كُلِّ أُمَّةٍ فَوْجًا مِّمَّن يُكَذِّبُ بِـَٔايَـٰتِنَا فَهُمْ يُوزَعُونَ ﴿٨٣﴾

83. మరియు (జ్ఞాపకముంచుకోండి) ఆ రోజు (పునరుత్థాన దినమున) మేము ప్రతి జాతివారిలో నుండి మా సూచనలను అసత్యాలని తిరస్కరించిన జన సమూహాన్ని సమీకరిస్తాము. మరియు వారు (వారి పాపాల ప్రకారం) వివిధ వరుసలలో నిలబెట్టబడతారు.

حَتَّىٰٓ إِذَا جَآءُو قَالَ أَكَذَّبْتُم بِـَٔايَـٰتِى وَلَمْ تُحِيطُوا۟ بِهَا عِلْمًا أَمَّاذَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٨٤﴾

84. చివరకు అందరూ వచ్చిన తరువాత వారి (ప్రభువు) వారిని ప్రశ్నిస్తాడు: "ఏమీ? మీరు నా సూచనలను, మీ జ్ఞానంతో గ్రహించకుండానే వాటిని అసత్యాలని తిరస్కరించారా? ఇదిగాక మీరు ఏమి చేస్తూ ఉండేవారు?"

وَوَقَعَ ٱلْقَوْلُ عَلَيْهِم بِمَا ظَلَمُوا۟ فَهُمْ لَا يَنطِقُونَ ﴿٨٥﴾

85. మరియు వారు చేసిన దుర్మార్గం వలన వారికి చేయబడిన వాగ్దానం (శిక్ష) పూర్తి అవుతుంది, కావున వారేమీ మాట్లాడలేరు.

---

1. ఎప్పుడైతే మంచిని ఆదేశించే వాడు మరియు చెడునుండి నిరోధించే వాడు ఎవ్వడూ ఉండడో!

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'పునరుత్థానదినం అంతవరకురాదు, ఎంతవరకైతే మీరు పది సంకేతాలు చూడరో!' ఆ పది సంకేతాలలో ఈ జంతువు ఒకటి, ('స'హీ'హ్ ముస్లిం). మరొక 'హదీస్'లో ఉంది: అన్నిటి కంటే మొదటి సంకేతం, సూర్యుడు తూర్పునుండి గాక పడమర నుండి ఉదయించడం. ('స'హీ'హ్ ముస్లిం).

www.Quranpdf.blogspot.in

86. ఏమీ? వారికి తెలియదా? మేము రాత్రిని వారు విశ్రాంతి పొందటానికి మరియు పగటిని (చూడగలగటానికి) ప్రకాశవంతంగా చేశామని?[1] నిశ్చయంగా, విశ్వసించేవారికి ఇందులో ఎన్నో సూచనలున్నాయి.

اَلَمْ يَرَوْا اَنَّا جَعَلْنَا الَّيْلَ لِيَسْكُنُوْا فِيْهِ وَالنَّهَارَ مُبْصِرًا ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٨٦﴾

87. మరియు (జ్ఞాపకముంచుకోండి) బాకా (స'ూర్) ఊదబడే దినమున - అల్లాహ్ కోరిన వారు తప్ప[2]- ఆకాశాలలోను మరియు భూమిలోను ఉన్నవన్నీ భయంతో కంపించిపోతాయి.[3] మరియు అన్నీ అత్యంత వినమ్రతతో ఆయన ముందు హాజరవుతాయి.

وَيَوْمَ يُنْفَخُ فِى الصُّوْرِ فَفَزِعَ مَنْ فِى السَّمٰوٰتِ وَمَنْ فِى الْاَرْضِ اِلَّا مَنْ شَآءَ اللّٰهُ ۗ وَكُلٌّ اَتَوْهُ دٰخِرِيْنَ ﴿٨٧﴾

88. మరియు నీవు పర్వతాలను చూసి అవి స్థిరంగా ఉన్నాయని అనుకుంటున్నావు. కాని అవి అప్పుడు మేఘాలవలే ఎగురుతూ పోతుంటాయి. ఇది అల్లాహ్ కార్యం! ఆయన ప్రతి కార్యాన్ని నేర్పుతో చేస్తాడు. నిశ్చయంగా మీరు చేసేదంతా ఆయన ఎరుగును.[4]

وَتَرَى الْجِبَالَ تَحْسَبُهَا جَامِدَةً وَّهِىَ تَمُرُّ مَرَّ السَّحَابِ ۗ صُنْعَ اللّٰهِ الَّذِىْٓ اَتْقَنَ كُلَّ شَىْءٍ ۗ اِنَّهٗ خَبِيْرٌۢ بِمَا تَفْعَلُوْنَ ﴿٨٨﴾

89. మంచి పనులు చేసి వచ్చిన వారికి, అంతకంటే మంచి (ప్రతిఫలం) ఉంటుంది. మరియు వారు ఆ దినపు మహా భీతినుండి సురక్షితంగా ఉంటారు.[5]

مَنْ جَآءَ بِالْحَسَنَةِ فَلَهٗ خَيْرٌ مِّنْهَا ۚ وَهُمْ مِّنْ فَزَعٍ يَّوْمَئِذٍ اٰمِنُوْنَ ﴿٨٩﴾

---

1. చూడండి, 10:67 మరియు 40:61.

2. ఎవరా అల్లాహ్ (సు.తా.) కోరినవారు? ఇమామ్ షౌకాని ప్రకారం: వారు దేవదూతలు, దైవ ప్రవక్తలు, అమరవీరులు (షుహదా') మరియు విశ్వాసులందరూ!

3. స'ూర్: బాకా, లేక కొమ్ము, దానిని ఇస్రాఫీల్ ('అ.స.) అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో ఊదుతారు. ఇది రెండుసార్లు లేక అంతకంటే ఎక్కువ సార్లు ఊదబడుతుంది. మొదట ఊదబడినప్పుడు సమస్త (జీవరాసులు) భయంతో స్పృహ కోల్పోతారు. రెండవసారి ఊదబడినప్పుడు అందరూ చనిపోతారు. మూడవసారి ఊదినప్పుడు అందరూ తమ గోరీలనుండి లేచివస్తారు. మరికొందరి ప్రకారం నాలుగవసారి బాకా ఊదబడినప్పుడు అందరూ మైదానంలో సమీకరించబడతారు.

4. చూడండి, 14:48 మరియు 20:105-107.

5. చూడండి, 21:103.

www.Quranpdf.blogspot.in

وَمَنْ جَآءَ بِالسَّيِّئَةِ فَكُبَّتْ وُجُوهُهُمْ فِي النَّارِ هَلْ تُجْزَوْنَ إِلَّا مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٩٠﴾

90. మరియు చెడుపనులు చేసివచ్చిన వారు నరకాగ్నిలోకి బోర్లా త్రోయబడతారు. (వారితో అనబడుతుంది): "మీకు ఇవ్వబడే ప్రతిఫలం మీ కర్మలకు భిన్నంగా ఉండ గలదా?"

إِنَّمَا أُمِرْتُ أَنْ أَعْبُدَ رَبَّ هَٰذِهِ الْبَلْدَةِ الَّذِي حَرَّمَهَا وَلَهُ كُلُّ شَيْءٍ ۖ وَأُمِرْتُ أَنْ أَكُونَ مِنَ الْمُسْلِمِينَ ﴿٩١﴾

91. (ఓ ము'హమ్మద్! వారితో ఇలా అను): "నిశ్చయంగా, ఈ (మక్కా) నగరపు ప్రభువునే ఆరాధించాలని నాకు ఆజ్ఞ ఇవ్వ బడింది. ఆయనే! దీనిని పవిత్రక్షేత్రంగా చేశాడు,[1] మరియు ప్రతి వస్తువు ఆయనకు చెందినదే! మరియు నేను ఆయనకు విధేయుడ (ముస్లిం)నై ఉండాలని నాకు ఆజ్ఞ ఇవ్వబడింది.

وَأَنْ أَتْلُوَ الْقُرْآنَ ۖ فَمَنِ اهْتَدَىٰ فَإِنَّمَا يَهْتَدِي لِنَفْسِهِ ۖ وَمَن ضَلَّ فَقُلْ إِنَّمَا أَنَا مِنَ الْمُنذِرِينَ ﴿٩٢﴾

92. మరియు ఈ ఖుర్ఆన్‌ను చదివి వినిపించాలని కూడా (ఆజ్ఞ ఇవ్వబడింది). కావున మార్గదర్శకత్వం పొందినవాడు తన మేలుకే, మార్గదర్శకత్వం పొందుతాడు. మరియు మార్గభ్రష్టుడైన వాడితో అను: "నిశ్చయంగా, నేను హెచ్చరిక చేసేవాడను మాత్రమే!"

وَقُلِ الْحَمْدُ لِلَّهِ سَيُرِيكُمْ آيَاتِهِ فَتَعْرِفُونَهَا ۚ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُونَ ﴿٩٣﴾

93. వారితో (ఇంకా) ఇలా అను: "సర్వ స్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే! త్వరలోనే ఆయన మీకు తన సూచనలను చూపుతాడు, అప్పుడు మీకు తెలుస్తుంది.[2] మరియు మీరు చేస్తున్న కార్యాలను నీ ప్రభువు ఎరుగకుండా లేడు!"

---

1. చూడండి, 3:96 'హ్రమహా: అంటే ఈ నగరంలో రక్తప్రసారం (హత్యచేయటం, ఇతరులపై దౌర్జన్యం, అన్యాయం చేయటం, వేటాడటం, చెట్లను నరకటం, ముల్లు కూడా తెంపటం నిషేధింపబడింది. ('స'హీ'హ్ బు'ఖారీ).

2. చూడండి, 41:53.

www.Quranpdf.blogspot.in

28. సూరహ్ అల్- ఖ'స'స్

سُورَةُ الْقَصَصِ

అల్-ఖ'స'స్: కథలు, వృత్తాంతాలు. ఈ పేరు **25**వ ఆయత్‌లో ఉంది. ఈ సూరహ్‌లో చాలా మట్టుకు మూసా ('అ.స.) గాథ ఉంది. ఇది చివరి మక్కా కాలపు సూరాహ్‌లలో ఒకటి. ఇది సూరహ్ అల్-ఇ'స్రా(17)కు ముందు అవతరింపజేయబడింది. ఆయత్ 85 దైవప్రవక్త ('స'అస) యొక్క ప్రస్థాన సమయంలో జుహ్‌ఫాలో అవతరరింపజేయబడింది. అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక ఆరాధ్యనీయుడు లేడు. ఆ నిత్యుడు, అల్లాహ్ (సు.తా.) తప్ప ప్రతిదీ నశింపనున్నది. ఇందులో **88** ఆయతులున్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

طسٓمٓ ①

1. తా-సీన్-మీమ్.

تِلْكَ آيَاتُ الْكِتَابِ الْمُبِينِ ②

2. ఇవి స్పష్టమైన గ్రంథ సూచనలు (ఆయాత్).[1]

نَتْلُوا عَلَيْكَ مِن نَّبَإِ مُوسَىٰ وَفِرْعَوْنَ بِالْحَقِّ لِقَوْمٍ يُؤْمِنُونَ ③

3. విశ్వసించే ప్రజల కొరకు, మేము మూసా మరియు ఫిర్'ఔన్‌ల యొక్క నిజ వృత్తాంతాన్ని నీకు వినిపిస్తున్నాము.

إِنَّ فِرْعَوْنَ عَلَا فِي الْأَرْضِ وَجَعَلَ أَهْلَهَا شِيَعًا يَسْتَضْعِفُ طَائِفَةً مِّنْهُمْ يُذَبِّحُ أَبْنَاءَهُمْ وَيَسْتَحْيِي نِسَاءَهُمْ ۚ إِنَّهُ كَانَ مِنَ الْمُفْسِدِينَ ④

4. నిశ్చయంగా, ఫిర్'ఔన్ భూమి మీద అహంకారంతో ప్రవర్తిస్తూ ఉండేవాడు. మరియు అందులోని ప్రజలను వర్గాలుగా విభజించి, వారిలోని ఒకతెగ వారిని నీచపరచి వారి పుత్రులను వధిస్తూ ఉండేవాడు[2] మరియు వారి స్త్రీలను బ్రతుకనిచ్చే వాడు. నిశ్చయంగా, అతడు దౌర్జన్యపరులలోని వాడిగా ఉండేవాడు.

وَنُرِيدُ أَن نَّمُنَّ عَلَى الَّذِينَ اسْتُضْعِفُوا فِي الْأَرْضِ وَنَجْعَلَهُمْ أَئِمَّةً وَنَجْعَلَهُمُ الْوَارِثِينَ ⑤

5. మరియు భూమి మీద అణచివేయబడిన వారిని కనికరించాలని మరియు వారిని నాయకులుగా చేయాలని మరియు వారిని వారసులుగా చేయాలని మేము కోరాము.[3]

---

1. చూడండి, 12:1.

2. వీరు ఇస్రాయీ'ల్ సంతతి వారు. ఫిర్'ఔన్ జాతి వారు వీరిని బానిసలుగా చేసి హింసించే వారు.

3. చూడండి, 7:137.

www.Quranpdf.blogspot.in

وَنُمَكِّنَ لَهُمْ فِي الْأَرْضِ وَنُرِيَ فِرْعَوْنَ وَهَامَانَ وَجُنُودَهُمَا مِنْهُمْ مَا كَانُوا يَحْذَرُونَ ۝

6. మరియు (ఇస్రాయీ'ల్ సంతతి) వారికి భూమిలో అధికారం ఒసంగాలనీ[1] మరియు ఫిర్'ఔన్, హామాన్[2] మరియు వారి సైనికులకు - దేనిని గురించైతే (ఫిర్'ఔన్ జాతి) వారు భయపడుతూ ఉండేవారో[3] - అదే వారికి చూపాలని!

وَأَوْحَيْنَا إِلَىٰ أُمِّ مُوسَىٰ أَنْ أَرْضِعِيهِ ۖ فَإِذَا خِفْتِ عَلَيْهِ فَأَلْقِيهِ فِي الْيَمِّ وَلَا تَخَافِي وَلَا تَحْزَنِي ۖ إِنَّا رَادُّوهُ إِلَيْكِ وَجَاعِلُوهُ مِنَ الْمُرْسَلِينَ ۝

7. మేము మూసా తల్లి మనస్సులో ఇలా[4] సూచించాము: "నీవు అతనికి (మూసాకు) పాలు ఇస్తూఉండు. కాని అతనికి ప్రమాదమున్నదని, నీవు భావిస్తే అతనిని నదిలో విడిచిపెట్టు.[5] మరియు నీవు భయపడకు మరియు దుఃఖించకు; నిశ్చయంగా మేము అతనిని నీ వద్దకు తిరిగి చేర్చుతాము. మరియు అతనిని (మా) సందేశహరులలో ఒకనిగా చేస్తాము!"

فَالْتَقَطَهُ آلُ فِرْعَوْنَ لِيَكُونَ لَهُمْ عَدُوًّا وَحَزَنًا ۗ إِنَّ فِرْعَوْنَ وَهَامَانَ وَجُنُودَهُمَا كَانُوا خَاطِئِينَ ۝

8. తరువాత ఫిర్'ఔన్ కుటుంబంవారు[6] - తమకు శత్రువై, దుఃఖకారణుడవటానికి - అతనిని ఎత్తుకున్నారు. నిశ్చయంగా ఫిర్'ఔన్, హామాన్ మరియు వారిసైనికులు పాపిష్ఠులు!

وَقَالَتِ امْرَأَتُ فِرْعَوْنَ قُرَّتُ عَيْنٍ لِي وَلَكَ ۖ لَا تَقْتُلُوهُ عَسَىٰ أَنْ يَنْفَعَنَا أَوْ نَتَّخِذَهُ وَلَدًا وَهُمْ لَا يَشْعُرُونَ ۝

9. మరియు ఫిర్'ఔన్ భార్య (అతనితో) ఇలా అన్నది: "ఇతను నీకూ మరియు నాకూ కంటిచలువ! ఇతనిని చంపకు, బహుశా ఇతడు మనకు ఉపయోగకారి కావచ్చు! లేదా మనం ఇతనిని కుమారునిగా చేసుకోవచ్చు!"[7] కాని వారు (వాస్తవాన్ని) తెలుసుకోలేక పోయారు.

---

1. ఇక్కడ అ'ర్దున్, భూమి అంటే కనాన్ (షామ్).
2. హామాన్, ఫిర్'ఔన్ యొక్క ముఖ్య నాయకుడు. చూడండి, 40:36-37.
3. అంటే, ఇస్రాయీ'ల్ సంతతివారి ద్వారా తమ నాశనం కావచ్చనే ఏ భయంవల్లనైతే ఫిర్'ఔన్ జాతి వారు ఇస్రాయీ'ల్ సంతతివారి మగ సంతానాన్ని హత్య చేస్తూ ఉండేవారో - దానినే వారికి సత్యం చేసి చూపటానికి.
4. వ'హీ: అంటే ఇక్కడ ఆమె మనస్సులో ఆలోచన పుట్టించడం.
5. చూడండి, 20:39.
6. అంటే ఫిర్'ఔన్ భార్య. ఇంకా చూడండి, 66:11.
7. వారికి సంతానం లేనందుకు ఆమె అతనిని ('అ.స.ను) కుమారునిగా చేసుకోదలచింది.

www.Quranpdf.blogspot.in

وَأَصْبَحَ فُؤَادُ أُمِّ مُوسَىٰ فَارِغًا ۖ إِن كَادَتْ لَتُبْدِي بِهِ لَوْلَا أَن رَّبَطْنَا عَلَىٰ قَلْبِهَا لِتَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ١٠

10. మరియు మూసా తల్లి హృదయం తల్లడిల్లిపోయింది. ఆమె విశ్వసించిన వారిలో ఉండటానికి మేము, ఆమె హృదయాన్ని దృఢపరచి ఉండకపోతే, ఆమె అతనిని (మూసాను) గురించి అంతా బట్టబయలు చేసిఉండేది.

وَقَالَتْ لِأُخْتِهِ قُصِّيهِ ۖ فَبَصُرَتْ بِهِ عَن جُنُبٍ وَهُمْ لَا يَشْعُرُونَ ١١

11. ఆమె, అతని (మూసా) సోదరితో[1] అన్నది: “అతని వెంటవెళ్ళు.” కావున ఆమె దూరంనుండియే అతనిని గమనించసాగింది. కానీ, వారది గ్రహించలేక పోయారు. (1/4)

وَحَرَّمْنَا عَلَيْهِ الْمَرَاضِعَ مِن قَبْلُ فَقَالَتْ هَلْ أَدُلُّكُمْ عَلَىٰ أَهْلِ بَيْتٍ يَكْفُلُونَهُ لَكُمْ وَهُمْ لَهُ نَاصِحُونَ ١٢

12. * మరియు మేము అతనిని (ఇతరుల) పాలు త్రాగకుండా మొదటనే నిషేధించి ఉన్నాము. (అతని సోదరి) వారితో అన్నది: “మీ కొరకు అతనిని, (పాలిచ్చి) పోషించగల ఒక కుటుంబంవారిని నేను మీకు చూపనా? మరియు వారు అతనిని మంచిగా చూసుకొనేవారై ఉంటారు.”

فَرَدَدْنَاهُ إِلَىٰ أُمِّهِ كَيْ تَقَرَّ عَيْنُهَا وَلَا تَحْزَنَ وَلِتَعْلَمَ أَنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ١٣

13. ఈ విధంగా మేము అతనిని (మూసాను) - అతని తల్లి కళ్ళు చల్లబడటానికి, ఆమె దుఃఖించకుండా ఉండటానికి మరియు అల్లాహ్ వాగ్దానం సత్యమైనదని ఆమె తెలుసుకోవటానికి - తిరిగి ఆమెవద్దకు చేర్చాము. కాని చాలామందికి ఇది తెలియదు.

وَلَمَّا بَلَغَ أَشُدَّهُ وَاسْتَوَىٰ آتَيْنَاهُ حُكْمًا وَعِلْمًا ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ١٤

14. మరియు అతను (మూసా) యుక్త వయస్సుకు చేరి పరిపూర్ణుడు అయినప్పుడు, మేము అతనికి వివేకాన్ని మరియు జ్ఞానాన్ని ప్రసాదించాము. మరియు ఈ విధంగా, మేము సజ్జనులకు ప్రతిఫలాన్ని ఇస్తూ ఉంటాము.[2]

---

1. మూసా ('అ.స.) సోదరీమణి పేరు మర్యమ్ బిన్తె 'ఇమ్రాన్ మరియు 'ఈసా ('అ.స.) తల్లిపేరు కూడా మర్యమ్ బిన్తె 'ఇమ్రాన్.

2. చూడండి, 12:22.

www.Quranpdf.blogspot.in

وَدَخَلَ الْمَدِينَةَ عَلَىٰ حِينِ غَفْلَةٍ مِّنْ أَهْلِهَا
فَوَجَدَ فِيهَا رَجُلَيْنِ يَقْتَتِلَانِ هَٰذَا مِن شِيعَتِهِ
وَهَٰذَا مِنْ عَدُوِّهِ ۖ فَاسْتَغَاثَهُ الَّذِي مِن شِيعَتِهِ
عَلَى الَّذِي مِنْ عَدُوِّهِ فَوَكَزَهُ مُوسَىٰ فَقَضَىٰ عَلَيْهِ
قَالَ هَٰذَا مِنْ عَمَلِ الشَّيْطَانِ ۖ إِنَّهُ عَدُوٌّ مُّضِلٌّ مُّبِينٌ ﴿١٥﴾

15. మరియు (ఒక రోజు) నగరవాసులు ఏమరుపాటులో ఉన్నప్పుడు, అతను నగరంలోకి ప్రవేశించాడు, అతను అక్కడ ఇద్దరువ్యక్తులు పోట్లాడుకోవడం చూశాడు, వారిలో ఒకడు అతని జాతికి చెందినవాడు, మరొకడు విరోధి జాతికి చెందినవాడు. అతని జాతికి చెందినవాడు, విరోధిజాతి వానికి వ్యతిరేకంగా సహాయపడమని అతనిని (మూసాను) అర్థించాడు. మూసా అతనిని ఒక గుద్దుగుద్దాడు. అది అతనిని అంతమొందించింది. (అప్పుడు) అతను (మూసా) అన్నాడు: "ఇది షై'తాన్ పనే! నిశ్చయంగా, అతడు శత్రువు మరియు స్పష్టంగా దారి తప్పించేవాడు."[1]

قَالَ رَبِّ إِنِّي ظَلَمْتُ نَفْسِي فَاغْفِرْ لِي فَغَفَرَ لَهُ ۚ
إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ ﴿١٦﴾

16. (మూసా) ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నాకు నేను అన్యాయం చేసుకున్నాను. కావున నన్ను క్షమించు!" (అల్లాహ్) అతనిని క్షమించాడు. నిశ్చయంగా ఆయన క్షమాశీలుడు, అపారకరుణాప్రదాత.[2]

قَالَ رَبِّ بِمَا أَنْعَمْتَ عَلَيَّ فَلَنْ أَكُونَ ظَهِيرًا
لِّلْمُجْرِمِينَ ﴿١٧﴾

17. (మూసా) అన్నాడు: "ఓ నా ప్రభూ! నీవు నాకు మహోపకారం చేశావు. కావున నేను ఇక ఎన్నటికీ నేరస్తులకు సహాయపడను!"

فَأَصْبَحَ فِي الْمَدِينَةِ خَائِفًا يَتَرَقَّبُ فَإِذَا الَّذِي
اسْتَنصَرَهُ بِالْأَمْسِ يَسْتَصْرِخُهُ ۚ قَالَ لَهُ مُوسَىٰ
إِنَّكَ لَغَوِيٌّ مُّبِينٌ ﴿١٨﴾

18. మరుసటి రోజు ఉదయం అతను (మూసా) భయపడుతూ అతి జాగ్రత్తగా (ఇటూ అటూ చూస్తూ) నగరంలోకివెళ్ళాడు. అప్పుడు అకస్మాత్తుగా అంతకు ముందు రోజు, అతనిని సహాయానికి పిలిచిన వాడే,

---

1. దైవప్రవక్త ప్రవచనం: 'తెగలకొరకు, తెగలపేరట కృషిచేసేవాడూ మరియు తెగలకొరకు పోరాడే వాడూ మరియు తెగలకొరకు మరణించేవాడూ మాలోనివాడుకాడు!' (అబూ దావూద్ -'జుబైర్ ఇబ్నె ముత్'ఇమ్ - కథనం ఆధారంగా) దీని భావం అడుగగా అతను ('స'అస) అన్నారు: 'అన్యాయ విషయంలో తమ వారికి సహాయపడటం.'

2. ఉద్దేశ్యపూర్వకంగా చంపకున్నా, ఒక మానవుని హత్యజరిగింది. దానికి మూసా ('అ.స.) పశ్చాత్తాపపడి క్షమాపణ వేడుకుంటే, అల్లాహ్ (సు.తా.) అతనిని క్షమించాడు.

www.Quranpdf.blogspot.in

మళ్ళీ సహాయానికై అరవసాగాడు. మూసా వానితో అన్నాడు: "నిశ్చయంగా నీవు స్పష్టమైన తప్పుదారికి లాగేవాడవు!"[1]

فَلَمَّآ أَنْ أَرَادَ أَن يَبْطِشَ بِالَّذِى هُوَ عَدُوٌّ لَّهُمَا قَالَ يَٰمُوسَىٰٓ أَتُرِيدُ أَن تَقْتُلَنِى كَمَا قَتَلْتَ نَفْسًۢا بِالْأَمْسِ ۖ إِن تُرِيدُ إِلَّآ أَن تَكُونَ جَبَّارًا فِى الْأَرْضِ وَمَا تُرِيدُ أَن تَكُونَ مِنَ الْمُصْلِحِينَ ﴿١٩﴾

19. ఆ తరువాత అతను తమ ఇద్దరికి విరోధిఅయిన వానిని గట్టిగా పట్టుకోబోగా, అతడు అరిచాడు: "ఓ మూసా! ఏమీ? నీవు నిన్న ఒకవ్యక్తిని చంపినట్లు నన్నుకూడా చంపదలచుకున్నావా? నీవు ఈ దేశంలో క్రూరునిగా మారి ఉండదలుచుకున్నావా? సద్వర్తనునిగా ఉండదలుచుకోలేదా?"

وَجَآءَ رَجُلٌ مِّنْ أَقْصَا الْمَدِينَةِ يَسْعَىٰ قَالَ يَٰمُوسَىٰٓ إِنَّ الْمَلَأَ يَأْتَمِرُونَ بِكَ لِيَقْتُلُوكَ فَاخْرُجْ إِنِّى لَكَ مِنَ النَّٰصِحِينَ ﴿٢٠﴾

20. మరియు ఒక వ్యక్తి నగరపు ఒక వైపునుండి పరిగెత్తుకుంటూ వచ్చి ఇలా అన్నాడు: "ఓ మూసా! నాయకులందరూ కలిసి నిన్ను హత్యచేయాలని సంప్రదింపులు చేస్తున్నారు. కావున నీవు వెళ్ళిపో, నేను నిశ్చయంగా, నీ శ్రేయోభిలాషిని!"

فَخَرَجَ مِنْهَا خَآئِفًا يَتَرَقَّبُ ۖ قَالَ رَبِّ نَجِّنِى مِنَ الْقَوْمِ الظَّٰلِمِينَ ﴿٢١﴾

21. అప్పుడతను భయపడుతూ, అతి జాగ్రత్తగా అక్కడినుండి బయలుదేరాడు. అతను ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నన్ను దుర్మార్గులనుండి కాపాడు!"

وَلَمَّا تَوَجَّهَ تِلْقَآءَ مَدْيَنَ قَالَ عَسَىٰ رَبِّىٓ أَن يَهْدِيَنِى سَوَآءَ السَّبِيلِ ﴿٢٢﴾

22. ఆ తరువాత అతను మద్'యన్ వైపుకు బయలుదేరుతూ, ఇలా అనుకున్నాడు: "బహుశా, నా ప్రభువు నాకు సరైనమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తున్నాడు!"[2]

---

1. ఇబ్నె 'అబ్బాస్ మరియు ముఖాతిల్(ర'ది.'అన్హుమ్)ల కథనం ప్రకారం ఆ ఇస్రాయీ'ల్ వంశీయుడు సత్యతిరస్కారి.

2. మద్'యన్ అక్కడ నివసించే ప్రజల తెగపేరు. వారు అమోరైట్ (Amorite) తెగకు చెందిన 'అరబ్బులు. యూదుల సంతతితో వారికి దగ్గరి సంబంధం ఉండెను. చూడండి, 7:85. ఇబ్రాహీమ్ ('అ.స.) కుమారుడైన ఇస్'హాఖ్ ('అ.స.) యొక్క కుమారుడగు య'అఖూబ్ ('అ.స.), మరొక పేరు ఇస్రాయీ'ల్. ఆ పేరుతోనే పిలువబడే అతని పన్నెండుమంది కుమారుల సంతతి వారే ఇస్రాయీ'ల్ సంతతివారు (బనీ ఇస్రాయీ'ల్).

www.Quranpdf.blogspot.in

وَلَمَّا وَرَدَ مَآءَ مَدْيَنَ وَجَدَ عَلَيْهِ أُمَّةً مِّنَ النَّاسِ يَسْقُونَ وَوَجَدَ مِن دُونِهِمُ امْرَأَتَيْنِ تَذُودَانِ ۖ قَالَ مَا خَطْبُكُمَا ۖ قَالَتَا لَا نَسْقِي حَتَّىٰ يُصْدِرَ الرِّعَآءُ ۖ وَأَبُونَا شَيْخٌ كَبِيرٌ ﴿٢٣﴾

23. ఇక అతను మద్'యన్ లోని ఒక బావి వద్దకు చేరుకున్నప్పుడు; అక్కడ చాలా మంది ప్రజలు, తమ తమ పశువులకు నీరు త్రాగించటాన్ని మరియు వారికి దూరంగా ఒక ప్రక్కన ఇద్దరు స్త్రీలు తమ పశువులను ఆపుతూ ఉండటాన్ని చూశాడు. (మూసా) ఆ స్త్రీలను అడిగాడు: "మీరిద్దరి చిక్కుఏమిటి?" వారిద్దరన్నారు: "ఈ పశువుల కాపరులంతా పోయేవరకు మేము (మా పశువులకు) నీరు త్రాపలేము. మరియు మా తండ్రి చాలావృద్ధుడు."

فَسَقَىٰ لَهُمَا ثُمَّ تَوَلَّىٰ إِلَى الظِّلِّ فَقَالَ رَبِّ إِنِّي لِمَا أَنزَلْتَ إِلَيَّ مِنْ خَيْرٍ فَقِيرٌ ﴿٢٤﴾

24. అప్పుడు అతను వారిద్దరి పశువులకు నీరుత్రాపాడు. తరువాత నీడలోకి పోయి ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నీవు నాపై ఏ మేలును అవతరింపజేసినా, నేను దాని ఆవశ్యకత గలవాడనే!"

فَجَآءَتْهُ إِحْدَاهُمَا تَمْشِي عَلَى اسْتِحْيَآءٍ قَالَتْ إِنَّ أَبِي يَدْعُوكَ لِيَجْزِيَكَ أَجْرَ مَا سَقَيْتَ لَنَا ۚ فَلَمَّا جَآءَهُ وَقَصَّ عَلَيْهِ الْقَصَصَ قَالَ لَا تَخَفْ ۖ نَجَوْتَ مِنَ الْقَوْمِ الظَّالِمِينَ ﴿٢٥﴾

25. తరువాత ఆ ఇద్దరిలో ఒకామె సిగ్గుపడుతూ మెల్లగా అతని వద్దకు వచ్చి ఇలాఅన్నది: "వాస్తవానికి నాతండ్రి - నీవు మా కొరకు (మా పశువులకు) నీరు త్రాపించి నందుకు - ప్రతిఫలమివ్వటానికి, నిన్ను పిలుస్తున్నాడు."[1] అతను, అతని వద్దకు పోయి తన వృత్తాంతాన్ని వినిపించాడు. అప్పుడతను అన్నాడు: "నీవు ఏ మాత్రం భయపడకు. నీవు దుర్మార్గప్రజలనుండి విముక్తి పొందావు."

قَالَتْ إِحْدَاهُمَا يَا أَبَتِ اسْتَأْجِرْهُ ۖ إِنَّ خَيْرَ مَنِ اسْتَأْجَرْتَ الْقَوِيُّ الْأَمِينُ ﴿٢٦﴾

26. వారిద్దరిలో ఒకామె ఇలా అన్నది: "నాన్నా! ఇతనిని పనికొరకు పెట్టుకో. నిశ్చయంగా, ఇలాంటి బలవంతుని మరియు

1. ఆ ఇద్దరు స్త్రీల తండ్రి పేరు ఖుర్ఆన్ పేర్కొనలేదు. ఇమామ్ షౌకాని మరియు ఇతర చాలామంది వ్యాఖ్యాతలు అతని పేరు షు'ఐబ్ ('అ.స.) అని అన్నారు. ఎందుకంటే అతను మద్'యన్ జాతి వారివైపునకే ప్రవక్తగా పంపబడి ఉండెను. కాని ఇబ్నె-కసీ'ర్ అభిప్రాయం వేరుంది. అతను అంటారు: 'షు'ఐబ్ ('అ.స.) మరియు మూసా ('అ.స.) కాలాలలో చాల గడువు ఉంది. కాబట్టి ఇతను షు'ఐబ్ ('అ.స.) తెగకు చెందిన మరొక వ్యక్తి కావచ్చు.' అల్లాహు ఆలమ్.

www.Quranpdf.blogspot.in

నమ్మదగిన వానిని పనికొరకు పెట్టుకోవటం ఎంతో మేలైనది.''

قَالَ إِنِّيٓ أُرِيدُ أَنۡ أُنكِحَكَ إِحۡدَى ٱبۡنَتَيَّ هَٰتَيۡنِ عَلَىٰٓ أَن تَأۡجُرَنِي ثَمَٰنِيَ حِجَجٖۖ فَإِنۡ أَتۡمَمۡتَ عَشۡرٗا فَمِنۡ عِندِكَۖ وَمَآ أُرِيدُ أَنۡ أَشُقَّ عَلَيۡكَۚ سَتَجِدُنِيٓ إِن شَآءَ ٱللَّهُ مِنَ ٱلصَّٰلِحِينَ ﴿٢٧﴾

27. (వారి తండ్రి) అన్నాడు: ''నీవు నా వద్ద ఎనిమిదిసంవత్సరాలు పనిచేస్తూ ఉండటానికి ఒప్పుకుంటే, నేను నా ఈ ఇద్దరు కుమార్తెలలో ఒకామెను నీకిచ్చి వివాహం చేయగోరుతున్నాను.[1] నీవు ఒకవేళ పది సంవత్సరాలు పూర్తిచేయదలిస్తే అది నీ ఇష్టం! నేను నీకు కష్టం కలిగించదలచుకోలేదు. అల్లాహ్ కోరితే, నీవు నన్ను సద్వర్తనునిగా పొందుతావు!''

قَالَ ذَٰلِكَ بَيۡنِي وَبَيۡنَكَۖ أَيَّمَا ٱلۡأَجَلَيۡنِ قَضَيۡتُ فَلَا عُدۡوَٰنَ عَلَيَّۖ وَٱللَّهُ عَلَىٰ مَا نَقُولُ وَكِيلٞ ﴿٢٨﴾

28. (మూసా) అన్నాడు: ''ఈ విషయం నీకూ మరియు నాకూ మధ్య నిశ్చయమే! ఈ రెండు గడువులలో నేను దేనిని పూర్తిచేసినా, నాపై ఎలాంటి ఒత్తిడి ఉండకూడదు. మరియు మన ఈ మాటలకు అల్లాహ్ యే సాక్షి!'' (3/8)

۞فَلَمَّا قَضَىٰ مُوسَى ٱلۡأَجَلَ وَسَارَ بِأَهۡلِهِۦٓ ءَانَسَ مِن جَانِبِ ٱلطُّورِ نَارٗاۖ قَالَ لِأَهۡلِهِ ٱمۡكُثُوٓاْ إِنِّيٓ ءَانَسۡتُ نَارٗا لَّعَلِّيٓ ءَاتِيكُم مِّنۡهَا بِخَبَرٍ أَوۡ جَذۡوَةٖ مِّنَ ٱلنَّارِ لَعَلَّكُمۡ تَصۡطَلُونَ ﴿٢٩﴾

29. * ఆ తరువాత మూసా తన గడువు[2] పూర్తిచేసి, తన కుటుంబంవారిని తీసుకొని పోతుండగా, 'తూర్ పర్వతపు దిక్కులో ఒక మంటను చూశాడు. (అప్పుడు) తన ఇంటి వారితో అన్నాడు: ''ఆగండి! నేను ఒక మంటను చూశాను, బహుశా! నేను అక్కడి

1. మన సాంఘిక సంప్రదాయంలో ఆడబిడ్డ (వధువు) ఇంటివారు తమ బిడ్డకొరకు వరుని (పెండ్లి కుమారుని) వారితో వివాహసంబంధం గురించి మొదట మాట ప్రారంభించటం అనుచితమైన విషయంగా భావిస్తారు. కాని అల్లాహ్ (సు.తా.) షరీయత్ లో ఇది అనుచితం కాదు. ఒకవేళ సద్వర్తనుడు, సుశీలుడు అయిన వరుడు ఉంటే ఆతనితో గానీ, లేక అతని కుటుంబంవారితో గానీ, వధువు ఇంటివారు మాట్లాడితే తప్పులేదు. దైవప్రవక్త ('స'అస) మరియు సహాబీల (ర'ది.'అన్హుమ్)లలో కూడా ఈ ఆచారం ఉండెను.

2. ఇబ్నె 'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం ప్రకారం అతను ఈ గడువు పది సంవత్సరాలు పూర్తిచేశారు. ఎందుకంటే మూసా ('అ.స.) వృద్ధుడైన తన భార్య తండ్రికి సహాయపడగోరారు. చూడండి, 27:7-8.

www.Quranpdf.blogspot.in

నుండి ఏదైనా మంచివార్తను తీసుకొని రావచ్చు, లేదా ఒక అగ్నికొరవినైనా! అప్పుడు మీరు దానితో చలికాచుకోవచ్చు.''

فَلَمَّآ أَتَىٰهَا نُودِىَ مِن شَـٰطِئِ ٱلْوَادِ ٱلْأَيْمَنِ فِى ٱلْبُقْعَةِ ٱلْمُبَـٰرَكَةِ مِنَ ٱلشَّجَرَةِ أَن يَـٰمُوسَىٰٓ إِنِّىٓ أَنَا ٱللَّهُ رَبُّ ٱلْعَـٰلَمِينَ ﴿٣٠﴾

30. కాని అతను దాని (అగ్ని) వద్దకు చేరుకున్నప్పుడు,[1] ఆ లోయ కుడివైపు ఉన్న ఒక శుభవంతమైన స్థలములో ఉన్న ఒకచెట్టు నుండి: ''ఓ మూసా! నిశ్చయంగా, నేనే అల్లాహ్‌ను! సర్వలోకాల ప్రభువును.'' అనే మాటలు వినిపించాయి.

وَأَنْ أَلْقِ عَصَاكَ ۖ فَلَمَّا رَءَاهَا تَهْتَزُّ كَأَنَّهَا جَآنٌّ وَلَّىٰ مُدْبِرًا وَلَمْ يُعَقِّبْ ۚ يَـٰمُوسَىٰٓ أَقْبِلْ وَلَا تَخَفْ ۖ إِنَّكَ مِنَ ٱلْـَٔامِنِينَ ﴿٣١﴾

31. (ఇంకా ఇలా వినిపించింది): ''నీ చేతికర్రను పడవేయి!'' అతను (మూసా) దానిని పామువలే కదలటం చూసి వెనక్కి మరలి పరుగెత్తాడు, తిరిగికూడా చూడలేదు. (తరువాత ఇలా సెలవీయబడింది): ''ఓ మూసా, ముందుకురా, భయపడకు! నిశ్చయంగా నీవు సురక్షితంగా ఉన్నావు!

ٱسْلُكْ يَدَكَ فِى جَيْبِكَ تَخْرُجْ بَيْضَآءَ مِنْ غَيْرِ سُوٓءٍ وَٱضْمُمْ إِلَيْكَ جَنَاحَكَ مِنَ ٱلرَّهْبِ ۖ فَذَٰنِكَ بُرْهَـٰنَانِ مِن رَّبِّكَ إِلَىٰ فِرْعَوْنَ وَمَلَإِي۟هِۦٓ ۚ إِنَّهُمْ كَانُوا۟ قَوْمًا فَـٰسِقِينَ ﴿٣٢﴾

32. ''నీ చేతిని నీచంకలోకి దూర్చుకో, అది ఎట్టి లోపంలేకుండా ప్రకాశిస్తూ బయటికి వస్తుంది.[2] నీవు భయపడకుండా ఉండటానికి నీ చేతిని నీ ప్రక్కకు అదుముకో! ఈ రెండు నీవు ఫిర్'ఔన్ మరియు అతని నాయకులకు (చూపటానికి) నీ ప్రభువు ప్రసాదించిన నిదర్శనాలు (ఆయాత్). నిశ్చయంగా, వారు చాలా దుష్టులయిపోయారు!''

قَالَ رَبِّ إِنِّى قَتَلْتُ مِنْهُمْ نَفْسًا فَأَخَافُ أَن يَقْتُلُونِ ﴿٣٣﴾

33. (మూసా) అన్నాడు: ''ఓ నా ప్రభూ! నేను వారి మనిషిని ఒకనిని చంపాను, కావున వారు నన్ను చంపుతారేమోనని భయపడు తున్నాను.

---

1. ఆ మంట వాస్తవానికి అల్లాహ్ (సు.తా.) దివ్యజ్యోతి. చూడండి, 19:52, 20:80.

2. చూడండి, 7:108.

www.Quranpdf.blogspot.in

34. "మరియు నా సోదరుడు హారూన్ మాట్లాడటంలో నాకంటే మంచి వాగ్ధాటి గలవాడు.[1] నన్ను సమర్థించటానికి అతనిని నాకు సహాయకునిగా నాతోపాటు పంపు. వాస్తవానికి వారు నన్ను అసత్యవాదివని తిరస్కరిస్తారేమోనని నేను భయపడుతున్నాను!"

وَأَخِي هَٰرُونُ هُوَ أَفْصَحُ مِنِّي لِسَانًا فَأَرْسِلْهُ مَعِيَ رِدْءًا يُصَدِّقُنِيٓ ۖ إِنِّيٓ أَخَافُ أَن يُكَذِّبُونِ ﴿٣٤﴾

35. ఆయన (అల్లాహ్) అన్నాడు: "మేము నీ సోదరుని ద్వారా నీ చేతులను బలపరుస్తాము. మరియు మేము మీ ఇద్దరికి విశేషశక్తి నొసంగుతాము. వారు మీ ఇద్దరికి ఏ మాత్రం హానిచేయలేరు. మా సూచనలద్వారా మీరిద్దరూ మరియు మిమ్మల్ని అనుసరించే వారు గెలుపొందుతారు."[2]

قَالَ سَنَشُدُّ عَضُدَكَ بِأَخِيكَ وَنَجْعَلُ لَكُمَا سُلْطَٰنًا فَلَا يَصِلُونَ إِلَيْكُمَا ۚ بِـَٔايَٰتِنَآ أَنتُمَا وَمَنِ ٱتَّبَعَكُمَا ٱلْغَٰلِبُونَ ﴿٣٥﴾

36. ఆ తరువాత మూసా మా స్పష్టమైన సూచనలను తీసుకొని వారివద్దకు పోగా వారన్నారు: "ఇది కల్పితమైన మాయాజాలం మాత్రమే.[3] ఇలాంటిది పూర్వీకులైన మా తండ్రితాతల కాలంలో కూడా జరిగినట్లు మేము వినలేదు."[4]

فَلَمَّا جَآءَهُم مُّوسَىٰ بِـَٔايَٰتِنَا بَيِّنَٰتٍ قَالُوا۟ مَا هَٰذَآ إِلَّا سِحْرٌ مُّفْتَرًى وَمَا سَمِعْنَا بِهَٰذَا فِيٓ ءَابَآئِنَا ٱلْأَوَّلِينَ ﴿٣٦﴾

37. ఇక మూసా అన్నాడు: "నా ప్రభువు తరఫునుండి ఎవడు మార్గదర్శకత్వం తీసుకొనివచ్చాడో మరియు చివరికి ఎవరి పర్యవసానం మంచిదవుతుందో ఆయనకు బాగాతెలుసు.[5] నిశ్చయంగా, దుర్మార్గులు ఎన్నడూ సాఫల్యం పొందలేరు."

وَقَالَ مُوسَىٰ رَبِّيٓ أَعْلَمُ بِمَن جَآءَ بِٱلْهُدَىٰ مِنْ عِندِهِۦ وَمَن تَكُونُ لَهُۥ عَٰقِبَةُ ٱلدَّارِ ۖ إِنَّهُۥ لَا يُفْلِحُ ٱلظَّٰلِمُونَ ﴿٣٧﴾

---

1. చూడండి, 20:27-28 మరియు 26:12-13.
2. ఈ వాక్యం ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. చూడండి, 5:67, 33:39,51:21, 40:51-52.
3. చూడండి, 74:24.
4. చూడండి, 38:5.
5. పరలోక సాఫల్యమే నిజమైన సాఫల్యం. సత్యతిరస్కారులు ఇహలోకంలో సాఫల్యం పొంద వచ్చు. భూలోకంలో దొరికే సుఖసంతోషాలు తాత్కాలికమైనవే! వాస్తవానికి పరలోక సుఖ సంతోషాలే చిరకాలముండేవి.

www.Quranpdf.blogspot.in

وَقَالَ فِرۡعَوۡنُ يٰۤاَيُّهَا الۡمَلَاُ مَا عَلِمۡتُ لَـكُمۡ مِّنۡ
اِلٰهٍ غَيۡرِىۡ‌ۚ فَاَوۡقِدۡ لِىۡ يٰهَامٰنُ عَلَى الطِّيۡنِ
فَاجۡعَلْ لِّىۡ صَرۡحًا لَّعَلِّىۡۤ اَطَّلِعُ اِلٰٓى اِلٰهِ
مُوۡسٰى وَاِنِّىۡ لَاَظُنُّهٗ مِنَ الۡكٰذِبِيۡنَ ﴿۳۸﴾

38. మరియు ఫిర్'ఔన్ అన్నాడు: "ఓ నాయకులారా! నేను తప్ప మీకు మరొక ఆరాధ్యదేవుడు గలడని నాకు తెలియదు.[1] కావున ఓ హామాన్! కాల్చిన మట్టిఇటుకలతో నాకొక ఎత్తైన గోపురాన్ని నిర్మించు. దానిపై ఎక్కి నేను బహుశా, మూసా దేవుణ్ణి చూడగలనేమో! నిశ్చయంగా నేను ఇతనిని అసత్యవాదిగా భావిస్తున్నాను."

وَاسۡتَكۡبَرَ هُوَ وَجُنُوۡدُهٗ فِى الۡاَرۡضِ بِغَيۡرِ
الۡحَـقِّ وَظَنُّوۡۤا اَنَّهُمۡ اِلَـيۡنَا لَا يُرۡجَعُوۡنَ ﴿۳۹﴾

39. మరియు, అతడు మరియు అతడి సైనికులు భూమిపై అన్యాయంగా అహంభావాన్ని ప్రదర్శించారు. మరియు నిశ్చయంగా, మా వైపుకు తాము ఎన్నడూ మరలిరారని భావించారు.

فَاَخَذۡنٰهُ وَجُنُوۡدَهٗ فَنَبَذۡنٰهُمۡ فِى الۡيَمِّ‌ۚ
فَانْظُرۡ كَيۡفَ كَانَ عَاقِبَةُ الظّٰلِمِيۡنَ ﴿۴۰﴾

40. కావున మేము అతనిని మరియు అతని సేనలను పట్టుకొని సముద్రంలోకి విసరివేశాము. ఇకచూడు! దుర్మార్గుల పర్యవసానం ఏమయిందో.

وَجَعَلۡنٰهُمۡ اَٮِٕمَّةً يَّدۡعُوۡنَ اِلَى النَّارِ‌ۚ وَيَوۡمَ
الۡقِيٰمَةِ لَا يُنۡصَرُوۡنَ ﴿۴۱﴾

41. మరియు మేము వారిని నరకం వైపునకు పిలిచే నాయకులుగా చేశాము. మరియు పునరుత్థానదినమున వారికెలాంటి సహాయం దొరకదు.

وَاَتۡبَعۡنٰهُمۡ فِىۡ هٰذِهِ الدُّنۡيَا لَـعۡنَةً‌ ۚ وَيَوۡمَ
الۡقِيٰمَةِ هُمۡ مِّنَ الۡمَقۡبُوۡحِيۡنَ ﴿۴۲﴾

42. మరియు మేము ఈ లోకంలో కూడా అభిశాపం వారిని వెంటాడేటట్లు చేశాము. మరియు పునరుత్థాన దినమున వారు తృణీకరింపబడేవారిలో చేరుతారు.

وَلَقَدۡ اٰتَيۡنَا مُوۡسَى الۡكِتٰبَ مِنۡۢ بَعۡدِ مَاۤ
اَهۡلَكۡنَا الۡقُرُوۡنَ الۡاُوۡلٰى بَصَآٮِٕرَ
لِلنَّاسِ وَهُدًى وَّرَحۡمَةً لَّعَلَّهُمۡ
يَتَذَكَّرُوۡنَ ﴿۴۳﴾

43. మరియు వాస్తవానికి - పూర్వతరాల వారిని నాశనంచేసిన తరువాత - మేము మానవులకు జ్ఞానవృద్ధి చేయటానికి మరియు వారికి మార్గదర్శకత్వంగా కారుణ్యంగా ఉండటానికి, మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము.

---

1. చూడండి, 79:24.

www.Quranpdf.blogspot.in

బహుశా వారు హితబోధ నేర్చుకుంటారని!

وَمَا كُنْتَ بِجَانِبِ الْغَرْبِيِّ إِذْ قَضَيْنَآ إِلَىٰ مُوسَى
الْأَمْرَ وَمَا كُنْتَ مِنَ الشّٰهِدِينَ ﴿٤٤﴾

44. మరియు (ఓ ము'హమ్మద్!) మేము మూసాపై మా ఆదేశం (తౌరాత్) పూర్తిగా అవతరింపజేసినపుడు, నీవు ('తూర్ పర్వతపు) కుడివైపునా లేవు. మరియు నీవు అక్కడ ప్రత్యక్ష సాక్షులలో కూడా లేవు!

وَلٰكِنَّآ أَنْشَأْنَا قُرُونًا فَتَطَاوَلَ عَلَيْهِمُ الْعُمُرُ ۚ وَمَا كُنْتَ
ثَاوِيًا فِيٓ أَهْلِ مَدْيَنَ تَتْلُوا عَلَيْهِمْ ءَايٰتِنَا ۙ
وَلٰكِنَّا كُنَّا مُرْسِلِينَ ﴿٤٥﴾

45. కాని నిశ్చయంగా, (ఆ తరువాత కూడా) మేము అనేక తరాలను ప్రభవింప జేశాము. వారి మీదుగా ఒక సుదీర్ఘకాలం గడిచిపోయింది. మా సూచనలను వినిపించటానికి నీవు మద్'యన్ వాసులతో కూడా లేవు, కాని మేము (ఎల్లప్పుడూ) మా సందేశహరులను పంపుతూ వచ్చాము.

وَمَا كُنْتَ بِجَانِبِ الطُّورِ إِذْ نَادَيْنَا وَلٰكِنْ رَّحْمَةً
مِّنْ رَّبِّكَ لِتُنْذِرَ قَوْمًا مَّآ أَتٰىهُمْ مِّنْ نَّذِيرٍ
مِّنْ قَبْلِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٤٦﴾

46. మరియు మేము (మూసాను) పిలిచినపుడు, నీవు (ఓ ము'హమ్మద్!) 'తూర్ పర్వతందగ్గర లేవు. కాని నీవు నీ ప్రభువు యొక్క కారుణ్యంతో, నీకు పూర్వం హెచ్చరిక చేసేవాడు రానటువంటి జాతి వారిని హెచ్చరించటానికి - బహుశా వారు హితబోధ నేర్చుకుంటారేమోనని - (పంపబడ్డావు).

وَلَوْلَآ أَنْ تُصِيبَهُمْ مُّصِيبَةٌ بِمَا قَدَّمَتْ
أَيْدِيهِمْ فَيَقُولُوا رَبَّنَا لَوْلَآ أَرْسَلْتَ إِلَيْنَا
رَسُولًا فَنَتَّبِعَ ءَايٰتِكَ وَنَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ﴿٤٧﴾

47. మరియు వారు తమ చేతులారా, చేసుకొని పంపిన కర్మల ఫలితంగా వారిపై ఆపద వచ్చిపడినపుడు, వారు: "ఓ మా ప్రభూ! నీవు మా వద్దకు ఒక సందేశహరుణ్ణి ఎందుకు పంపలేదు, అలా చేస్తే మేము నీ సూచనలను అనుసరిస్తూ, విశ్వాసులైనవారిలో చేరి ఉండేవారం కదా!" (అని తీర్పు దినమున అనకూడదని).

فَلَمَّا جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوا لَوْلَآ
أُوتِيَ مِثْلَ مَآ أُوتِيَ مُوسٰى ۚ أَوَلَمْ يَكْفُرُوا

48. ఆ తర్వాత మా తరఫునుండి వారి వద్దకు సత్యం వచ్చినపుడు, వారిలా అన్నారు: "మూసాకు ఇవ్వబడి నటువంటిది, ఇతనికి

www.Quranpdf.blogspot.in

بِمَآ اُوْتِيَ مُوْسٰى مِنْ قَبْلُ ۚ قَالُوْا سِحْرٰنِ تَظٰهَرَا ۣ وَقَالُوْٓا اِنَّا بِكُلٍّ كٰفِرُوْنَ ۝

ఎందుకు ఇవ్వబడలేదు!'' ఏమీ? దీనికి పూర్వం మూసాకు ఇవ్వబడిన దానిని వారు తిరస్కరించలేదా? వారన్నారు: ''రెండూ మాయాజాలాలే! అవి ఒకదానికొకటి సహాయపడుతున్నాయి.'' ఇంకా ఇలా అన్నారు: ''నిశ్చయంగా, మేము వీటన్నింటినీ తిరస్కరిస్తున్నాము.''

قُلْ فَأْتُوْا بِكِتٰبٍ مِّنْ عِنْدِ اللّٰهِ هُوَ اَهْدٰى مِنْهُمَآ اَتَّبِعْهُ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝

49. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: ''మీరు నిజాయితీపరులే అయితే, అల్లాహ్ దగ్గరనుండి ఈ రెండింటి కంటే ఉత్తమమైన మార్గం చూపే ఒక గ్రంథాన్ని తీసుకురండి. దానిని నేను అనుసరిస్తాను.''

فَاِنْ لَّمْ يَسْتَجِيْبُوْا لَكَ فَاعْلَمْ اَنَّمَا يَتَّبِعُوْنَ اَهْوَآءَهُمْ ۭ وَمَنْ اَضَلُّ مِمَّنِ اتَّبَعَ هَوٰىهُ بِغَيْرِ هُدًى مِّنَ اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ لَا يَهْدِى الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝

50. వారు నీకు ఎలాంటి సమాధానం ఇవ్వకపోతే, వారు కేవలం తమ కోరికలను అనుసరిస్తున్నారని తెలుసుకో! మరియు అల్లాహ్ మార్గదర్శకత్వాన్ని విడిచి కేవలం తన కోరికలను అనుసరించే వానికంటే ఎక్కువ మార్గభ్రష్టుడు ఎవడు? నిశ్చయంగా అల్లాహ్ దుర్మార్గులకు మార్గదర్శకత్వం చేయడు. (1/2)

وَلَقَدْ وَصَّلْنَا لَهُمُ الْقَوْلَ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ۝

51. * మరియు వారు హితబోధ పొందాలని, వాస్తవంగా మేము ఈ వచనాన్ని (ఖుర్ఆన్‌ను) క్రమక్రమంగా అందజేశాము.

اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ مِنْ قَبْلِهٖ هُمْ بِهٖ يُؤْمِنُوْنَ ۝

52. ఎవరికైతే పూర్వం మేము గ్రంథాన్ని ఇచ్చామో వారు దీనిని (ఖుర్ఆన్‌ను) విశ్వసిస్తారు.[1]

وَاِذَا يُتْلٰى عَلَيْهِمْ قَالُوْٓا اٰمَنَّا بِهٖٓ اِنَّهُ الْحَقُّ مِنْ رَّبِّنَآ اِنَّا كُنَّا مِنْ قَبْلِهٖ مُسْلِمِيْنَ ۝

53. మరియు వారికి ఇది వినిపించబడినప్పుడు, వారు ఇలా అంటారు: ''మేము దీనిని విశ్వసించాము, నిశ్చయంగా, ఇది మా

---

1. అంటే, యూదులలో 'అబ్దుల్లాహ్ బిన్-సల్లామ్ మరియు 'హబష నుండి వచ్చిన క్రైస్తవులు (ర'ది.'అన్హుమ్). చూడండి, 26:196-197.

www.Quranpdf.blogspot.in

ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యం. నిశ్చయంగా, మేము మొదటినుండియే అల్లాహ్‌కు విధేయు(ముస్లిం)లమై ఉన్నాము."[1]

54. వీరే, తమ సహనానికి ఫలితంగా రెండింతలు ప్రతిఫల మొసంగబడే వారు.[2] వీరే మంచితో చెడును నివారించే వారు. మరియు మేము వారికిచ్చిన జీవనోపాధి నుండి ఖర్చుచేసేవారు.

أُولَٰٓئِكَ يُؤْتَوْنَ أَجْرَهُم مَّرَّتَيْنِ بِمَا صَبَرُوا۟ وَيَدْرَءُونَ بِٱلْحَسَنَةِ ٱلسَّيِّئَةَ وَمِمَّا رَزَقْنَٰهُمْ يُنفِقُونَ ﴿٥٤﴾

55. మరియు వారు వ్యర్థమైన మాటలు విన్నప్పుడు, ఇలా అంటూ దూరంగా తొలగి పోతారు: "మాకు మా కర్మలు మరియు మీకు

وَإِذَا سَمِعُوا۟ ٱللَّغْوَ أَعْرَضُوا۟ عَنْهُ وَقَالُوا۟ لَنَآ أَعْمَٰلُنَا وَلَكُمْ أَعْمَٰلُكُمْ سَلَٰمٌ عَلَيْكُمْ لَا نَبْتَغِى

---

1. ఈ విషయం ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. దైవప్రవక్తలందరూ ప్రచారంచేసిన ధర్మం ఇస్లాం మాత్రమే. అంటే ఏకైక ఆరాధ్యుడు అల్లాహ్(సు.తా.)కు తప్ప ఇతరులకు దాస్యం, ఆరాధన చేయరాదని. ప్రతికాలపు వారు తమతమ భాషలలో దానికి వివిధపేర్లు ఇచ్చారు. అంటే క్రైస్తవధర్మం, యూదధర్మం, మొదలైనవి. కాని వాస్తవానికి ప్రవక్తలందరి ధర్మం ఇస్లాం మాత్రమే. అంటే అల్లాహ్ (సు.తా.)కు విధేయులై కేవలం ఆయనకే దాస్యం, ఆరాధన చేయటం. కాని ఆ ప్రాచీన దివ్యగ్రథాలు ఆయా ప్రవక్తల ప్రచారానికి ఎన్నోవందల సంవత్సరాల తరువాత లిఖిత రూపంలోకి వచ్చాయి. దానివల్ల వాటిని లిఖించిన వారు, తమ ప్రవక్తలు వినిపించిన దివ్యసందేశాలను వాటి అసలు అవతరించిన రూపంలో వ్రాయలేకపోయారు. తరువాత తరాల ధర్మవేత్తలు మొదటి వారు వ్రాసిన వాటితో ఏకీభవించక వాటిలో మార్పులు చేస్తూ పోయారు. ఉదాహరణకు: ఈ రోజు ప్రపంచంలో అన్నిటికంటే ఎక్కువ ప్రామాణిక మైనదిగా పరిగణించబడే బైబిల్ - ఏదైతే తౌరాత్, 'జబూర్ మరియు ఇంజీల్ గ్రంథా(Old and New Testaments)ల సముదాయమో - అందులో కూడా ఎన్నో సార్లు మార్పులు చేయబడ్డాయి. చివరి మార్పులు గలది, ఈనాటి (Revised) Authorized K.J.V. అందుకే అసలు ఆ ప్రవక్తలు ప్రచారం చేసింది, ఏకైక ఆరాధ్యుడైన అల్లాహ్ (సు.తా.), ఆరాధన. అయినా ఈనాడు వాటిలో మానవులు మార్పులు చేయడం వల్ల, ఆ గ్రంథాలను అనుసరిస్తున్నవారు ఏకైక ఆరాధ్యుడైన అల్లాహ్ (సు.తా.) ఆరాధనను వదలి, బహుదైవారాధన, ప్రవక్తల విగ్రహాల ఆరాధన చేస్తున్నారు. కాని ఇస్లాం స్వీకరించిన యూదులు మరియు క్రైస్తవులు సత్యాన్ని తెలుసుకొని: 'మేము మొదటి నుండియే ముస్లింలముగా ఉన్నాము.' అని అన్నారు. ఏకైక ఆరాధ్యుడైన అల్లాహ్ (సు.తా.) ఆరాధనయే సత్యధర్మమని, ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు.
2. సహనం వహించటం అంటే, ఇక్కడ దైవప్రవక్తలను మరియు దివ్యగ్రంథాలను విశ్వసించి ఆ విశ్వాసంపై స్థిరంగా ఉండటం. మొదటి దివ్యగ్రంథం మీద స్థిరంగా ఉండి, రెండవ దివ్యగ్రంథం వస్తే దానిని అనుసరించటం. ఇలాంటి వారికి రెండింతలు ప్రతిఫలముంది. రెండింతలు ప్రతిఫలం పొందే ముగ్గురిలో వీరొకరు. ('స. బు'ఖారీ) చూ. 13:22.

www.Quranpdf.blogspot.in

الْجٰهِلِيْنَ ۝٥٥

మీ కర్మలు, మీకు సలాం![1] మాకు మూర్ఖులతో పనిలేదు.''

إِنَّكَ لَا تَهْدِي مَنْ أَحْبَبْتَ وَلٰكِنَّ اللّٰهَ يَهْدِي مَنْ يَّشَآءُ ۚ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِيْنَ ۝٥٦

56. (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా నీవు, నీకు ఇష్టమైనవారికి మార్గదర్శకత్వం చేయలేవు, కాని అల్లాహ్ తాను కోరినవారికి మార్గదర్శకత్వం చేస్తాడు. మరియు ఆయనకు మార్గదర్శకత్వం పొందేవారెవరో బాగా తెలుసు.[2]

وَقَالُوْٓا إِنْ نَّتَّبِعِ الْهُدٰى مَعَكَ نُتَخَطَّفْ مِنْ أَرْضِنَا ۭ أَوَلَمْ نُمَكِّنْ لَّهُمْ حَرَمًا اٰمِنًا يُّجْبٰٓى إِلَيْهِ ثَمَرٰتُ كُلِّ شَيْءٍ رِّزْقًا مِّنْ لَّدُنَّا وَلٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ۝٥٧

57. వారు ఇలా అంటారు: ''ఒకవేళ నీతోపాటు మేము కూడా ఈ మార్గదర్శకత్వాన్ని అవలంబిస్తే! మేము మా భూమి నుండియే పారద్రోలబడతాము.''[3] ఏమీ? మేము వారిని శాంతికి నిలయమైన ఒక పవిత్రస్థలం (మక్కా)లో స్థిరనివాసము నొసంగి వారికి మా తరఫునుండి జీవనోపాధిగా అన్నిరకాల ఫలాలను సమకూర్చలేదా? కాని వారిలో చాలామందికి ఇది తెలియదు.[4]

وَكَمْ أَهْلَكْنَا مِنْ قَرْيَةٍۭ بَطِرَتْ مَعِيْشَتَهَا ۚ فَتِلْكَ مَسٰكِنُهُمْ لَمْ تُسْكَنْ مِّنْۢ بَعْدِهِمْ إِلَّا قَلِيْلًا ۭ

58. మరియు మేము ఎన్నో నగరాలను, జీవన సుఖసంపదలతో ఉప్పొంగిపోతూ ఉండగా, వాటిని నాశనంచేయలేదా! అవిగో వారి

---

1. ఈ సలాం అభివందనం కాదు. మేము మీవంటి మూర్ఖులతో వాదులాడమని తప్పించుకోవటానికి పలికేది. చూడండి, 25:63, 43:89.

2. ఈ ఆయత్ దైవప్రవక్త ('స'అస) పినతండ్రి అబూ' తాలిబ్ మరణించినప్పుడు అవతరింపజేయబడింది. అతని ఆఖరు ఘడియలలో దైవప్రవక్త ('స'అస) అతనితో అన్నారు: ''ఇప్పుడైనా: 'లాఇలాహ ఇల్లల్లాహ్' అను. దానితో నేను పునరుత్థాన దినమున నీ క్షమాపణకొరకు అల్లాహ్ (సు.తా.)ను వేడుకోగలను.'' అక్కడున్న ఖురైష్ సర్దారులనుచూసి అతను అలా అనలేదు. ('స'హీ'హ్ బు'ఖారీ) ఇంకా చూ. 14:4.

3. దీనిని ఈ విధంగా బోధించారు: 1) ఆ కాలపు ఖురైషులు ఇస్లాం స్వీకరిస్తే, వారితోటి వారు, వారిని మతద్రోహులుగా పరిగణించి వారిని, వారి నగరం మక్కా నుండి పారద్రోలుతారని భయపడ్డారు. 2) అదే విధంగా ఈ కాలంలో కూడా చాలామంది ఇది సత్యధర్మమని తెలిసి కూడా తమ బంధువులనుండి మరియు తమ సమాజంనుండి విడదీయబడతామని భయపడి సత్యాన్ని అవలంబించరు. కాని రాబోయే పరలోక జీవితపు శాశ్వత సుఖాలముందు ఈ జీవిత సుఖం అతి స్వల్పమైనదనే సత్యాన్ని వారు అర్థం చేసుకుంటే ఎంత బాగుండేది!

4. చూడండి, 14:35-41, 2:126, 29:67. ఇబ్రాహీం ('అ.స.) మక్కాకొరకు చేసినప్రార్థన.

www.Quranpdf.blogspot.in

وَكُنَّا نَحْنُ الْوَارِثِينَ ﴿٥٨﴾

నివాసాలు, వారి తరువాత వాటిలో నివసించిన వారు చాలా తక్కువ! మరియు నిశ్చయంగా, మేమే వాటికి వారసులమయ్యాము.[1]

وَمَا كَانَ رَبُّكَ مُهْلِكَ الْقُرَىٰ حَتَّىٰ يَبْعَثَ فِي أُمِّهَا رَسُولًا يَتْلُو عَلَيْهِمْ آيَاتِنَا ۚ وَمَا كُنَّا مُهْلِكِي الْقُرَىٰ إِلَّا وَأَهْلُهَا ظَالِمُونَ ﴿٥٩﴾

59. మరియు నీ ప్రభువు నగరాలను ఏ మాత్రమూ నాశనం చేసేవాడు కాదు, ఎంతవరకైతే వాటి ముఖ్య నగరానికి మా సూచన (ఆయాత్)లను వినిపించే సందేశహరులను పంపమో! మేము నగరాలను వాటి ప్రజలు దుర్మార్గులైపోతే తప్ప, నాశనం చేసేవారం కాము.[2]

وَمَا أُوتِيتُم مِّن شَيْءٍ فَمَتَاعُ الْحَيَاةِ الدُّنْيَا وَزِينَتُهَا ۚ وَمَا عِندَ اللَّهِ خَيْرٌ وَأَبْقَىٰ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٦٠﴾

60. మరియు మీకు ఇవ్వబడినవన్నీ ఈ ప్రాపంచిక జీవితపు సుఖసంతోషాల సామాగ్రి మరియు దాని అలంకరణలు మాత్రమే! కాని అల్లాహ్ వద్ద ఉన్నది దీనికంటే ఎంతో ఉత్తమమైనది మరియు నిత్యమైనది. ఏమీ? మీరిది అర్థం చేసుకోలేరా?[3]

أَفَمَن وَعَدْنَاهُ وَعْدًا حَسَنًا فَهُوَ لَاقِيهِ كَمَن مَّتَّعْنَاهُ مَتَاعَ الْحَيَاةِ الدُّنْيَا ثُمَّ هُوَ يَوْمَ الْقِيَامَةِ مِنَ الْمُحْضَرِينَ ﴿٦١﴾

61. ఏమీ? మేము చేసిన మంచి వాగ్దానాన్ని తప్పకుండా పొందేవాడు,[4] మేము ఒసంగిన ఈ ప్రాపంచిక సుఖసంతోషాలు పొంది, పునరుత్థానదినమున మా ముందు (శిక్షకై) హాజరుచేయబడేవాడితో సమానుడు కాగలడా?

---

1. చూడండి, 15:23.

2. సందేశహరులు ఎల్లప్పుడు పెద్దనగరాలలోనే పంపబడ్డారు. వారే దాని చుట్టూ ఉన్న చిన్న గ్రామాలవారికి కూడా ప్రచారం చేశారు. కేవలం సత్యతిరస్కారులుగా ఉన్నంత మాత్రాన, ఏ నగరవాసులు కూడా నాశనం చేయబడలేదు. సత్యతిరస్కారంతో బాటు వాటిలోని ప్రజలు దుర్మార్గానికి, విశ్వాసుల పట్ల దౌర్జన్యానికి పాల్పడినప్పుడే అవి నాశనం చేయబడ్డాయి. చూడండి, 11:117, 6:130-132, 28:59.

3. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'అల్లాహ్ (సు.తా.) సాక్షి! ఈ ప్రాపంచిక జీవితం పరలోక జీవితం ముందు, ఒకడు తన వ్రేలును సముద్రంలో ముంచి బయటికి తీస్తే, దానికి అంటే నీటితో సమానమైనది.' ('స'హీ'హ్ ముస్లిం).

4. అల్లాహ్ (సు.తా.) మంచి వాగ్దానం చేసిన, సద్వర్తనులైన విశ్వాసులకు: 'ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా!' చూడండి, 2:38, 62, 112, 262, 274, 277, 3:170, 5:69, 6:48, 7:35, 49, 10:62, 46:13.

www.Quranpdf.blogspot.in

وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ شُرَكَائِيَ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ﴿٦٢﴾

62. మరియు (జ్ఞాపకముంచుకోండి!) ఆ రోజు ఆయన (అల్లాహ్) వారిని పిలిచి ఇలా ప్రశ్నిస్తాడు: "మీరు నా భాగస్వాములని నొక్కిచెప్పిన (భావించిన) వారు ఇప్పుడు ఎక్కడున్నారు?"[1]

قَالَ الَّذِينَ حَقَّ عَلَيْهِمُ الْقَوْلُ رَبَّنَا هَٰؤُلَاءِ الَّذِينَ أَغْوَيْنَا أَغْوَيْنَاهُمْ كَمَا غَوَيْنَا ۖ تَبَرَّأْنَا إِلَيْكَ ۖ مَا كَانُوا إِيَّانَا يَعْبُدُونَ ﴿٦٣﴾

63. ఎవరికైతే ఆ మాట (శిక్ష) వర్తిస్తుందో, వారిలా విన్నవించుకుంటారు: "ఓ మా ప్రభూ! మేము దారితప్పించినవారు వీరే! మేము దారితప్పిన విధంగానే వీరినికూడా దారితప్పించాము. వీరితో మాకెలాంటి సంబంధంలేదని నీ ముందు ప్రకటిస్తున్నాము. అసలు వీరు మమ్మల్ని ఆరాధించనేలేదు."[2]

وَقِيلَ ادْعُوا شُرَكَاءَكُمْ فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيبُوا لَهُمْ وَرَأَوُا الْعَذَابَ ۚ لَوْ أَنَّهُمْ كَانُوا يَهْتَدُونَ ﴿٦٤﴾

64. మరియు వారితో ఇలా అనబడుతుంది: "మీరు సాటికల్పించిన మీ భాగస్వాములను పిలువండి!" అప్పుడు వారు వారిని (భాగస్వాములను) పిలుస్తారు, కాని వారు వారికి సమాధానమివ్వరు. మరియు వారు శిక్షను చూసి (అనుకుంటారు): "ఒక వేళ వాస్తవానికి తాము సన్మార్గాన్ని అవలంబించి వుంటే ఎంతబాగుండేది!"[3] అని.

وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ مَاذَا أَجَبْتُمُ الْمُرْسَلِينَ ﴿٦٥﴾

65. మరియు (జ్ఞాపకముంచుకోండి!) ఆయన (అల్లాహ్) వారిని పిలిచినరోజు ఇలా ప్రశ్నిస్తాడు: "మేము పంపిన సందేశహరులకు మీరు ఏవిధంగా సమాధానమిచ్చారు?"

فَعَمِيَتْ عَلَيْهِمُ الْأَنبَاءُ يَوْمَئِذٍ فَهُمْ لَا يَتَسَاءَلُونَ ﴿٦٦﴾

66. ఆ రోజు వారి సమాధానాలన్నీ (కారణాలన్నీ) అస్పష్టమైపోతాయి మరియు వారు ఒకరితో నొకరు సంప్రదించుకోనూ లేరు.

---

1. చూడండి, 6:22-23.

2. అసలు వీరు మమ్మల్ని ఆరాధించనే లేదు. ఈ వాక్యం ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. చూడండి, 6:49, 19:81, 82, 46:5-6, 10:28, 29:25, 2:166, 167 మొదలైనవి.

3. ఇంకా చూడండి, 18:52, 53.

www.Quranpdf.blogspot.in

فَأَمَّا مَنْ تَابَ وَآمَنَ وَعَمِلَ صَالِحًا فَعَسَىٰ أَنْ
يَكُونَ مِنَ الْمُفْلِحِينَ ﴿٦٧﴾

67. కాని ఎవడైతే పశ్చాత్తాపపడి, విశ్వసించి, సత్కార్యాలు చేస్తాడో! అతడు సాఫల్యం పొందేవారిలో చేరగలడని ఆశించవచ్చు!

وَرَبُّكَ يَخْلُقُ مَا يَشَاءُ وَيَخْتَارُ ۗ مَا كَانَ لَهُمُ
الْخِيَرَةُ ۚ سُبْحَانَ اللَّهِ وَتَعَالَىٰ عَمَّا يُشْرِكُونَ ﴿٦٨﴾

68. మరియు నీ ప్రభువు తానుకోరిన దానిని సృష్టిస్తాడు మరియు ఎన్నుకుంటాడు. మరియు ఎన్నుకునే హక్కు వారికి ఏ మాత్రం లేదు. అల్లాహ్ సర్వలోపాలకు అతీతుడు, వారు సాటికల్పించే భాగస్వాములకంటే మహోన్నతుడు.

وَرَبُّكَ يَعْلَمُ مَا تُكِنُّ صُدُورُهُمْ وَمَا يُعْلِنُونَ ﴿٦٩﴾

69. మరియు వారు తమ హృదయాలలో దాచుకున్నది మరియు బహిర్గతంచేసేది అంతా నీ ప్రభువుకు తెలుసు.

وَهُوَ اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ لَهُ الْحَمْدُ فِي الْأُولَىٰ
وَالْآخِرَةِ ۖ وَلَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٧٠﴾

70. మరియు ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు! మొదట (ఇహలోకంలో) మరియు చివరకు (పరలోకంలో) స్తుతింపదగినవాడు కేవలం ఆయనే! మరియు విశ్వన్యాయాధిపత్యం ఆయనదే. మీరంతా ఆయన వైపునకే మరలింపబడతారు.

قُلْ أَرَأَيْتُمْ إِنْ جَعَلَ اللَّهُ عَلَيْكُمُ اللَّيْلَ سَرْمَدًا
إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ مَنْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ يَأْتِيكُمْ بِضِيَاءٍ ۖ
أَفَلَا تَسْمَعُونَ ﴿٧١﴾

71. వారితో అను: "ఏమీ? మీరు ఆలోచించారా? ఒకవేళ అల్లాహ్ మీపైన పునరుత్థానదినంవరకు ఎడతెగకుండా రాత్రిని ఆవరింపజేస్తే, అల్లాహ్‌తప్ప మరేదేవుడైనా, మీకు వెలుగును తేగలడా? అయితే మీరెందుకు వినరు?"

قُلْ أَرَأَيْتُمْ إِنْ جَعَلَ اللَّهُ عَلَيْكُمُ النَّهَارَ سَرْمَدًا
إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ مَنْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ يَأْتِيكُمْ بِلَيْلٍ
تَسْكُنُونَ فِيهِ ۖ أَفَلَا تُبْصِرُونَ ﴿٧٢﴾

72. ఇంకా ఇలా అను: "ఏమీ? మీరు ఆలోచించారా? ఒకవేళ అల్లాహ్ మీపై పునరుత్థానదినమువరకు ఎడతెగకుండా పగటిని ఆవతరింపజేస్తే, అల్లాహ్ తప్ప మరే దేవుడైనా మీకు విశ్రాంతి పొందటానికి రాత్రిని తేగలడా? అయితే, మీరెందుకు చూడలేరు?"

وَمِنْ رَحْمَتِهِ جَعَلَ لَكُمُ اللَّيْلَ وَالنَّهَارَ لِتَسْكُنُوا

73. ఆయన తన కారుణ్యంతో మీకొరకు

www.Quranpdf.blogspot.in

فِيهِ وَلِتَبْتَغُوا مِن فَضْلِهِ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿٧٣﴾

రాత్రిని మరియు పగటిని, విశ్రాంతి పొందటానికి మరియు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించటానికి చేశాడు, బహుశా మీరు కృతజ్ఞులౌతారేమోనని.[1]

وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ شُرَكَائِيَ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ﴿٧٤﴾

74. మరియు (జ్ఞాపకముంచుకోండి) ఆయన (అల్లాహ్), వారిని ఆ రోజు పిలిచి ఇలా ప్రశ్నిస్తాడు: "మీరు నాకు భాగస్వాములని నొక్కిచెప్పిన (భావించిన) వారు ఇప్పుడు ఎక్కడున్నారు?"

وَنَزَعْنَا مِن كُلِّ أُمَّةٍ شَهِيدًا فَقُلْنَا هَاتُوا بُرْهَانَكُمْ فَعَلِمُوا أَنَّ الْحَقَّ لِلَّهِ وَضَلَّ عَنْهُم مَّا كَانُوا يَفْتَرُونَ ﴿٧٥﴾

75. మరియు మేము ప్రతి సమాజంనుండి ఒక సాక్షిని[2] నిలబెట్టి ఇలా అంటాము: "మీ నిదర్శనాన్ని తీసుకురండి!" అప్పుడు వారు సత్యం, నిశ్చయంగా అల్లాహ్‌వైపే ఉందని తెలుసుకుంటారు. మరియు వారు కల్పించుకున్నవన్నీ వారిని త్యజించి ఉంటాయి. (5/8)

إِنَّ قَارُونَ كَانَ مِن قَوْمِ مُوسَىٰ فَبَغَىٰ عَلَيْهِمْ وَآتَيْنَاهُ مِنَ الْكُنُوزِ مَا إِنَّ مَفَاتِحَهُ لَتَنُوأُ بِالْعُصْبَةِ أُولِي الْقُوَّةِ إِذْ قَالَ لَهُ قَوْمُهُ لَا تَفْرَحْ إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْفَرِحِينَ ﴿٧٦﴾

76. * వాస్తవానికి, ఖారూన్, మూసా జాతికి చెందినవాడే. కాని అతడు వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు.[3] మరియు మేము అతనికి ఎన్నో నిధులను ఇచ్చి ఉంటిమి. వాటి తాళపుచెవులను బలవంతులైన పదిమంది లేదా అంతకంటే ఎక్కువ మంది కూడా ఎంతో కష్టంతో మాత్రమే మోయగలిగే వారు. అతని జాతి వారు అతనితో అన్నారు: "నీవు

---

1. రాత్రి మరియు పగలు ఈ రెండూ అల్లాహ్ (సు.తా.) అనుగ్రహించిన వరాలు. ఒకవేళ రాత్రి లేకుంటే, ప్రజలందరూ ఒకేసారి విశ్రాంతి తీసుకోలేకపోయేవారు. ప్రతి ఒక్కడు తన ఇష్టానుసారం విశ్రాంతి తీసుకుంటే ప్రపంచకార్యక్రమాలు సరళంగా జరిగేవి కావు. మానవుల జీవితాలు పరస్పర సహాయోగం, వల్లనే సరళంగా జరుగుతున్నాయి. దాని కొరకు రాత్రింబవళ్ళు ఎంతో ఉపయోగకరమైనవి.
2. ఈ సాక్షులు ప్రవక్త('అలైహిమ్‌స.)లు. ప్రతిప్రవక్త తనకాలపు ప్రజలకు సాక్షిగాఉంటాడు.
3. ఎంత గొప్ప ప్రవక్తను అనుసరించినా, అహంభావం మరియు స్వాభిమానంతో ప్రవర్తించే వారిని అల్లాహ్ (సు.తా.) ప్రేమించడు. ఈ ఉదాహరణ ఇక్కడ మూసా ('అ.స.) జాతికి చెందిన ఖారూన్ అనే గొప్ప ధనవంతుడైన వ్యక్తి విషయంలో ఇవ్వబడింది. ఇంకా చూడండి, 29:39 మరియు 40:24.

www.Quranpdf.blogspot.in

విగ్రహంగా, నిశ్చయంగా అల్లాహ్ విర్రవీగే వారిని ప్రేమించడు!

وَابْتَغِ فِيمَا آتَاكَ اللَّهُ الدَّارَ الْآخِرَةَ وَلَا تَنسَ نَصِيبَكَ مِنَ الدُّنْيَا وَأَحْسِن كَمَا أَحْسَنَ اللَّهُ إِلَيْكَ وَلَا تَبْغِ الْفَسَادَ فِي الْأَرْضِ إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْمُفْسِدِينَ ﴿٧٧﴾

77. "మరియు అల్లాహ్ నీకు ఇచ్చిన సంపదతో పరలోకగృహాన్ని పొందటానికి ప్రయత్నించు. మరియు ఇహలోకంనుండి లభించే భాగాన్ని మరచిపోకు. నీకు అల్లాహ్ మేలు చేసినట్లు, నీవు కూడా (ప్రజలకు) మేలుచేయి.[1] భూమిపై కల్లోలం రేకెత్తించ టానికి ప్రయత్నించకు. నిశ్చయంగా అల్లాహ్ కల్లోలం రేకెత్తించేవారిని ప్రేమించడు!"

قَالَ إِنَّمَا أُوتِيتُهُ عَلَىٰ عِلْمٍ عِندِي ۚ أَوَلَمْ يَعْلَمْ أَنَّ اللَّهَ قَدْ أَهْلَكَ مِن قَبْلِهِ مِنَ الْقُرُونِ مَنْ هُوَ أَشَدُّ مِنْهُ قُوَّةً وَأَكْثَرُ جَمْعًا ۚ وَلَا يُسْأَلُ عَن ذُنُوبِهِمُ الْمُجْرِمُونَ ﴿٧٨﴾

78. అతడు (ఖారూన్) అన్నాడు: "నిశ్చయంగా, ఇది (ఈ ధనం) నాకు నా జ్ఞానంవల్లనే ఇవ్వబడింది!"[2] ఏమీ? అతనికి తెలియదా? నిశ్చయంగా అల్లాహ్ అతనికి ముందు ఎన్నోతరాల వారిని - అతని కంటే ఎక్కువ బలం మరియు ఎక్కువ ధనసంపదలు గలవారిని కూడా - నాశనంచేశాడని? మరియు పాపాత్ములు వారి పాపాలను గురించి ప్రశ్నింపబడరు.

فَخَرَجَ عَلَىٰ قَوْمِهِ فِي زِينَتِهِ ۖ قَالَ الَّذِينَ يُرِيدُونَ الْحَيَاةَ الدُّنْيَا يَا لَيْتَ لَنَا مِثْلَ مَا أُوتِيَ قَارُونُ إِنَّهُ لَذُو حَظٍّ عَظِيمٍ ﴿٧٩﴾

79. తరువాత అతడు తన వైభవంతో తన జాతివారి ఎదుటకువచ్చాడు. ఇహలోకజీవితపు సుఖాలు కోరేవారు ఇలా అన్నారు: "అయ్యో! మా దౌర్భాగ్యం! ఖారూన్‌కు లభించినటువంటి (ధనసంపత్తులు) మాకుకూడా లభించిఉంటే ఎంతబాగుండేది? నిశ్చయంగా అతడు ఎంతో అదృష్టవంతుడు!"

وَقَالَ الَّذِينَ أُوتُوا الْعِلْمَ وَيْلَكُمْ ثَوَابُ اللَّهِ خَيْرٌ

80. కాని జ్ఞానసంపన్నులు అన్నారు: "మీ

1. ఏ విధంగానైతే నీ ప్రభువుకు నీపై హక్కు ఉందో, అదే విధంగా నీ ఆత్మకు, నీ భార్యా పిల్లలకు, నీ బంధువులకు మరియు నీ అతిథులు మొదలైన వారికి కూడా నీ మీద, నీ ఆదాయం మీద హక్కు ఉంది. కావున ప్రతి ఒక్కనికి వాని హక్కు చెల్లించు.

2. ఇటువంటి వాక్యానికి చూడండి, 28:78 మరియు 41:50.

www.Quranpdf.blogspot.in

لِمَنْ اٰمَنَ وَعَمِلَ صَالِحًا ۚ وَلَا يُلَقّٰىهَآ اِلَّا الصّٰبِرُوْنَ ۝

దౌర్భాగ్యం! అల్లాహ్ ఇచ్చే ప్రతిఫలమే, విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి ఎంతో శ్రేష్ఠమైనది. మరియు ఈ మహా భాగ్యం, సహనం వహించే వారికి తప్ప ఇతరులకు లభించదు."[1]

فَخَسَفْنَا بِهٖ وَبِدَارِهِ الْاَرْضَ ۗ فَمَا كَانَ لَهٗ مِنْ فِئَةٍ يَّنْصُرُوْنَهٗ مِنْ دُوْنِ اللّٰهِ ۗ وَمَا كَانَ مِنَ الْمُنْتَصِرِيْنَ ۝

81. ఆ పిదప మేము అతనిని, అతని గృహంతో సహా భూమిలోకి అణగద్రొక్కాము. అతనిని, అల్లాహ్ (శిక్ష) నుండి తప్పించగల, అతని తెగవారు ఎవ్వరూ లేకపోయారు మరియు అతడు కూడా తనను తాను కాపాడుకోలేక పోయాడు.

وَاَصْبَحَ الَّذِيْنَ تَمَنَّوْا مَكَانَهٗ بِالْاَمْسِ يَقُوْلُوْنَ وَيْكَاَنَّ اللّٰهَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ وَيَقْدِرُ ۚ لَوْلَآ اَنْ مَّنَّ اللّٰهُ عَلَيْنَا لَخَسَفَ بِنَا ۗ وَيْكَاَنَّهٗ لَا يُفْلِحُ الْكٰفِرُوْنَ ۝

82. మరియు నిన్నటివరకు అతని (ఖారూన్) వలే కావలెనని ఎవరైతే కోరుతూవచ్చారో, వారు ఇప్పుడు ఇలా పలుకసాగారు: "తెలుసుకోండి![2] అల్లాహ్ తన దాసులలో, తాను కోరినవారికి జీవనోపాధిని విస్తరింపజేస్తాడు.[3] మరియు (తాను కోరినవారికి) తగ్గిస్తాడు. ఒకవేళ అల్లాహ్ అనుగ్రహమే మాపైలేకుంటే ఆయన మమ్మల్ని కూడా భూమిలోకి అణగద్రొక్కి ఉండేవాడు. తెలుసుకోండి! సత్యతిరస్కారులు ఎన్నడూ సాఫల్యం పొందలేరు!"

تِلْكَ الدَّارُ الْاٰخِرَةُ نَجْعَلُهَا لِلَّذِيْنَ لَا

83. ఆ పరలోక జీవితపు గృహాన్ని మేము భూమిలో పెద్దరికం చూపగోరని వారికొరకు

---

1. 'హదీస్' ఖుద్సీ: అల్లాహ్ (సు.తా.) అంటాడు: 'నేను నా సద్వర్తనులైన దాసులకొరకు సిద్ధపరచిన వస్తువులు ఎలాంటివంటే, వాటిని ఇంతవరకు ఏ కన్నూ చూడలేదు, ఏ చెవి వినలేదు మరియు ఏ ఆత్మ కూడా ఊహించలేదు!' (బు'ఖారీ, ముస్లిం).

2. వయ్క అన్న: ఈ శబ్దానికి, Woe unto thee, Oh, Ah, Know అనే అర్థాలిచ్చారు. అంటే, నీ పాడు గాను, అయ్యో, తెలుసుకో మొదలైనవి.

3. అల్లాహ్ (సు.తా.) ధన సంపత్తులు ప్రసాదించినంత మాత్రానా అల్లాహ్ (సు.తా.) వానితో సంతుష్టుడయ్యాడని మరియు అల్లాహ్ (సు.తా.) వాటిని ఇవ్వని వాని మీద కోపంతో ఉన్నాడని కాదు. శాశ్వత సుఖసంతోషాలు కేవలం విశ్వసించి సత్కార్యాలు చేసేవారికే లభిస్తాయి. భూలోక సుఖసంతోషాలు, పరలోక సుఖసంతోషాల ముందు అతి స్వల్పమైనవి.

www.Quranpdf.blogspot.in

يُرِيدُونَ عُلُوًّا فِي الْأَرْضِ وَلَا فَسَادًا وَالْعَاقِبَةُ لِلْمُتَّقِينَ ۝٨٣

మరియు కల్లోలం రేకెత్తించని వారికొరకు ప్రత్యేకిస్తాము. మరియు దైవభీతి గలవారికే (మేలైన) పర్యవసానం ఉంటుంది.

مَنْ جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ خَيْرٌ مِّنْهَا وَمَن جَاءَ بِالسَّيِّئَةِ فَلَا يُجْزَى الَّذِينَ عَمِلُوا السَّيِّئَاتِ إِلَّا مَا كَانُوا يَعْمَلُونَ ۝٨٤

84. మంచిపనులు చేసివచ్చిన వారికి వాటికంటే ఉత్తమమైన (ప్రతిఫలం) లభిస్తుంది.[1] మరియు చెడ్డపనులు చేసివచ్చిన వారికి, వారు చేస్తూఉండిన చెడ్డపనులకు తగిన ప్రతిఫలమే ఇవ్వబడుతుంది.

إِنَّ الَّذِي فَرَضَ عَلَيْكَ الْقُرْآنَ لَرَادُّكَ إِلَىٰ مَعَادٍ ۚ قُل رَّبِّي أَعْلَمُ مَن جَاءَ بِالْهُدَىٰ وَمَنْ هُوَ فِي ضَلَالٍ مُّبِينٍ ۝٨٥

85. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, ఈ ఖుర్ఆన్‌ను నీకు విధిగా చేసినవాడు (అల్లాహ్) తప్పక నిన్ను నీ నిర్ణీతస్థానానికి తిరిగి తెస్తాడు.[2] వారితో ఇలా అను: "ఎవడు మార్గదర్శకత్వంలో ఉన్నాడో మరియు ఎవడు స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో పడిఉన్నాడో, నా ప్రభువుకు బాగాతెలుసు."

وَمَا كُنتَ تَرْجُو أَن يُلْقَىٰ إِلَيْكَ الْكِتَابُ إِلَّا رَحْمَةً مِّن رَّبِّكَ ۖ فَلَا تَكُونَنَّ ظَهِيرًا لِّلْكَافِرِينَ ۝٨٦

86. మరియు నీకు ఈ గ్రంథం (ఖుర్ఆన్) ఇవ్వబడుతుందని నీ వెన్నడూ ఆశించలేదు, ఇది కేవలం నీ ప్రభువు కారుణ్యం వల్లనే లభించింది. కావున నీవు ఎన్నటికీ సత్య తిరస్కారులకు తోడ్పడేవాడవు కావద్దు!

وَلَا يَصُدُّنَّكَ عَنْ آيَاتِ اللَّهِ بَعْدَ إِذْ أُنزِلَتْ إِلَيْكَ ۖ وَادْعُ إِلَىٰ رَبِّكَ ۖ وَلَا تَكُونَنَّ مِنَ الْمُشْرِكِينَ ۝٨٧

87. మరియు అల్లాహ్ ఆయతులు, నీపై అవతరింపజేయబడిన తరువాత; వారు (సత్యతిరస్కారులు) వాటి (పఠనం / ప్రచారం) నుండి నిన్ను ఏ మాత్రం తొలగింపనివ్వరాదు. మరియు (ప్రజలను) నీ

1. చూడండి, 27:89 ప్రతి మంచిపనికి పదివంతులు అధికంగా పుణ్యఫలితం ఇవ్వబడుతుంది. అల్లాహ్ (సు.తా.) కోరితే అంతకంటే ఎక్కువ పుణ్య ఫలితం ఇస్తాడు. కాని ప్రతి చెడ్డపనికి దానంత శిక్ష మాత్రమే విధించబడుతుంది. పునరుత్థానదినమున ఎవరికీ అన్యాయం జరుగదు. చూడండి, 6:160.

2. అంటే తప్పక తిరిగి మక్కాకు తెస్తాడు. కావున హిజ్రత్‌కు 8 సంవత్సరాల తరువాత దైవప్రవక్త ('స'అస) తిరిగి మక్కాకు విజేయులై వచ్చారు. (ఇబ్నె-'అబ్బాస్ ర'ది.'అ. కథనం, 'స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

ప్రభువు వైపునకు ఆహ్వానించు. మరియు నీవు బహుదైవారాధకులలో చేరిపోకు.

88. మరియు అల్లాహ్‌తో పాటు ఏ ఇతర దైవాన్నీ ఆరాధించకు. ఆయన (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు. కేవలం ఆయన ఉనికి (ముఖం) తప్ప ప్రతిదీ నశిస్తుంది.[1] సర్వ న్యాయాధిపత్యం కేవలం ఆయనదే మరియు ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు. (3/4)

وَلَا تَدْعُ مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ ۘ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۚ كُلُّ شَيْءٍ هَالِكٌ إِلَّا وَجْهَهُ ۚ لَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ۝

1. చూడండి, 55:26-27.

www.Quranpdf.blogspot.in

29. సూరహ్ అల్-'అన్కబూత్

سُوْرَةُ الْعَنْكَبُوْتِ

'అన్కబూత్: సాలీడు పురుగు లేక సాలె పురుగు. దీనిపేరు **41**వ ఆయత్ నుండి తీసుకోబడింది. అసత్యాధారంపై ఉన్న ప్రతిదీ సత్యపు గాలికి ఒకరోజు ఎగిరిపోకుండా ఉండదు. ఇది చివరి మక్కా సూరహ్ అని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం. ఈ సమూహపు (29-32) సూరాలలో ఇది మొదటిది. ఈ నాలుగు సూరాహ్‌లు అలీఫ్-లామ్-మీమ్, అక్షరాలతో ప్రారంభమవుతాయి. ఇందులో **69** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. * అలిఫ్-లామ్-మీమ్.

الٓمّٓ ﴿١﴾

2. ఏమీ? ప్రజలు: "మేము విశ్వసించాము!" అని అన్నంత మాత్రాన్నే తాము విడిచిపెట్టబడతారని మరియు తాము పరీక్షింపబడరని భావిస్తున్నారా?[1]

أَحَسِبَ النَّاسُ أَنْ يُّتْرَكُوْٓا أَنْ يَّقُوْلُوْٓا اٰمَنَّا وَهُمْ لَا يُفْتَنُوْنَ ﴿٢﴾

3. మరియు వాస్తవానికి, మేము వారికి పూర్వంగతించిన వారిని కూడా పరీక్షించి ఉన్నాము. కావున నిశ్చయంగా సత్యవంతులెవరో మరియు అసత్యవంతులెవరో అల్లాహ్ వ్యక్తపరుస్తాడు.

وَلَقَدْ فَتَنَّا الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَلَيَعْلَمَنَّ اللّٰهُ الَّذِيْنَ صَدَقُوْا وَلَيَعْلَمَنَّ الْكٰذِبِيْنَ ﴿٣﴾

4. లేక, చెడుపనులు చేస్తున్నవారు, మా (శిక్ష) నుండి తప్పించుకోగలరని భావిస్తున్నారా? ఎంత చెడ్డ నిర్ణయం వారిది!

أَمْ حَسِبَ الَّذِيْنَ يَعْمَلُوْنَ السَّيِّاٰتِ أَنْ يَّسْبِقُوْنَا ۚ سَآءَ مَا يَحْكُمُوْنَ ﴿٤﴾

5. అల్లాహ్‌ను కలుసుకునే కోరిక ఉన్న వాడు, అల్లాహ్ నిర్ణయించిన ఆ సమయం తప్పక రానున్నదని నమ్మాలి. మరియు ఆయన సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

مَنْ كَانَ يَرْجُوْا لِقَآءَ اللّٰهِ فَإِنَّ أَجَلَ اللّٰهِ لَاٰتٍ ۚ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿٥﴾

6. కావున (అల్లాహ్ మార్గంలో) పాటుపడే

وَمَنْ جَاهَدَ فَإِنَّمَا يُجَاهِدُ لِنَفْسِهٖ ۚ إِنَّ اللّٰهَ

---

1. మొట్టమొదట విశ్వాసం (ఇస్లాం) స్వీకరించిన 'అమ్మార్ అతని తల్లి-దండ్రులైన సుమయ్యా మరియు యాసర్, 'సుహైబ్ మరియు బిలాల్ మొదలైన వారు (ర'ది.'అన్హుమ్) ఎన్నో తీవ్రమైన పరీక్షలకు గురిచేయబడ్డారు.

www.Quranpdf.blogspot.in

لَغَنِيٌّ عَنِ الْعٰلَمِيْنَ ۝٦

వాడు నిశ్చయంగా, తన (మేలు) కొరకే పాటుపడుతున్నాడని (తెలుసుకోవాలి).[1] నిశ్చయంగా, అల్లాహ్ సర్వలోకాల వారి అక్కర ఏ మాత్రం లేనివాడు.

وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَنُكَفِّرَنَّ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَلَنَجْزِيَنَّهُمْ اَحْسَنَ الَّذِيْ كَانُوْا يَعْمَلُوْنَ ۝٧

7. మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, నిశ్చయంగా అలాంటి వారి (పూర్వపు) పాపాలను మేము తప్పక తొలగిస్తాము మరియు వారు చేసిన సత్కార్యాలకు ఉత్తమమైన ప్రతిఫలం ఇస్తాము.

وَوَصَّيْنَا الْاِنْسَانَ بِوَالِدَيْهِ حُسْنًا ۭ وَاِنْ جٰهَدٰكَ لِتُشْرِكَ بِيْ مَا لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ فَلَا تُطِعْهُمَا ۭ اِلَيَّ مَرْجِعُكُمْ فَاُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝٨

8. మరియు మేము మానవునికి తన తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించమని ఆదేశించాము.[2] కాని వారిద్దరూ, నీవు ఎరుగని వానిని నాకు భాగస్వామిగా చేయమని బలవంతపెడితే, నీవు వారి ఆజ్ఞాపాలన చేయకు.[3] మీరందరూ నా వైపుకే మరలి రావలసిఉన్నది, అప్పుడు నేను మీకు, మీరు ఏమి చేస్తూఉండేవారో తెలుపుతాను.

وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَنُدْخِلَنَّهُمْ فِي الصّٰلِحِيْنَ ۝٩

9. మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తూఉంటారో, మేము వారిని తప్పక సద్వర్తనులతో చేర్చుతాము.

وَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ اٰمَنَّا بِاللّٰهِ فَاِذَآ اُوْذِيَ

10. మరియు ప్రజలలో కొందరు (తమ నాలుకలతో): "మేము అల్లాహ్‌ను విశ్వసించాము."

---

1. చూడండి, 45:15 జిహాదున్: అంటే - 1) తన సత్యధర్మాన్ని, తన స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను కాపాడుకోవటానికి దానిని అడ్డగించే వారితో; 2) సత్యం మీద మరియు సన్మార్గం మీద ఉండటానికి తన ఆత్మలోని అసత్యం, అధర్మంతో మరియు 3) దుష్టప్రేరణలతో - చేసే పోరాటం.

2. ఖుర్ఆన్‌లో కేవలం ఏకైక ఆరాధ్యుడు అల్లాహ్ (సు.తా.) ఆరాధనే చేయాలనీ మరియు తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించాలని అల్లాహ్ (సు.తా.) ఆదేశిస్తున్నాడు. తమ తల్లిదండ్రులను ఆదరించే వారే అల్లాహ్ (సు.తా.) యొక్క స్థానాన్ని అర్థం చేసుకో గలుగుతారు. చూడండి, 31:14-15.

3. స'అద్ బిన్ అబీ-వఖ్ఖా'స్ (ర'ది.'అ.) ఇస్లాం స్వీకరించినప్పుడు అతని తల్లి నీవు ఇస్లాం మరియు ము'హమ్మద్ (స'అస)ను వదలనంత వరకు నేను అన్న పానీయాలను ముట్టను అని మొండిపట్టు పట్టుతుంది. అప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడింది. ('స. ముస్లిం, తిర్మిజీ').

www.Quranpdf.blogspot.in

فِي اللَّهِ جَعَلَ فِتْنَةَ النَّاسِ كَعَذَابِ اللَّهِ ۖ
وَلَئِن جَاءَ نَصْرٌ مِّن رَّبِّكَ لَيَقُولُنَّ إِنَّا كُنَّا
مَعَكُمْ ۚ أَوَلَيْسَ اللَّهُ بِأَعْلَمَ بِمَا فِي صُدُورِ
الْعَالَمِينَ ⑩

అని అనే వ్యక్తులున్నారు. కాని వారు అల్లాహ్ మార్గంలో హింసించబడినప్పుడు, మానవులు పెట్టిన పరీక్షలను అల్లాహ్‌యొక్క శిక్షగా భావిస్తారు; మరియు ఒకవేళ నీ ప్రభువు నుండి సహాయంవస్తే వారు (కపటవిశ్వాసులు) అంటారు: "నిశ్చయంగా, మేము మీతోనే ఉన్నాము."[1] సర్వలోకాల వారి హృదయాల స్థితి అల్లాహ్‌కు తెలియదా ఏమిటి?

وَلَيَعْلَمَنَّ اللَّهُ الَّذِينَ آمَنُوا وَلَيَعْلَمَنَّ
الْمُنَافِقِينَ ⑪

11. మరియు నిశ్చయంగా, అల్లాహ్ విశ్వసించిన వారిని స్పష్టపరుస్తాడు మరియు ఆయన కపటవిశ్వాసులను కూడా స్పష్టపరుస్తాడు.[2]

وَقَالَ الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا اتَّبِعُوا
سَبِيلَنَا وَلْنَحْمِلْ خَطَايَاكُمْ وَمَا هُم بِحَامِلِينَ
مِنْ خَطَايَاهُم مِّن شَيْءٍ ۖ إِنَّهُمْ لَكَاذِبُونَ ⑫

12. మరియు సత్యతిరస్కారులు, విశ్వాసులతో: "మీరు మా మార్గాన్ని అనుసరించండి. మేము మీ పాపాలను భరిస్తాము." అని అంటారు. వాస్తవానికి వారి పాపాలలో నుండి దేనిని కూడా వారు భరించరు. నిశ్చయంగా, వారు అసత్యవాదులు.[3]

وَلَيَحْمِلُنَّ أَثْقَالَهُمْ وَأَثْقَالًا مَّعَ أَثْقَالِهِمْ ۖ
وَلَيُسْأَلُنَّ يَوْمَ الْقِيَامَةِ عَمَّا كَانُوا يَفْتَرُونَ ⑬

13. మరియు నిశ్చయంగా, వారు తమ బరువులను మోస్తారు. మరియు తమ బరువులతో పాటు ఇతరుల బరువులను కూడా మోస్తారు.[4]

---

1. ఇలాంటి భావమిచ్చే మరొక ఆయత్‌కు చూడండి, 4:141.

2. అంటే అల్లాహ్ (సు.తా.), సుఖదుఃఖాలనిచ్చి విశ్వాసులెవరో మరియు కపట విశ్వాసులెవరో విశదంచేస్తాడు. ఎవరైతే ప్రతి స్థితిలో అల్లాహ్ (సు.తా.)కు కృతజ్ఞులై ఉంటారో వారే నిజమైన విశ్వాసులు. ఇంకా చూడండి, 47:31 మరియు 3:179, ఇది కపటవిశ్వాసు(మునాఫిఖు)లను గురించి వచ్చిన మొదటి ఆయత్.

3. సత్యతిరస్కారులు: 'మీరు మా మార్గాన్ని అనుసరిస్తే మేము మీ పాపాలను భరిస్తాము.' అని అనే మాటలు అబద్ధాలని ఇక్కడ విశదీకరింపబడింది. అల్లాహ్ (సు.తా.) అంటున్నాడు: "భారం మోసేవాడు, ఎవరి భారాన్ని మోయడు!" పునరుత్థాన దినమున స్నేహితుడు తన స్నేహితుని స్థితిని అడగడు, 70:10 మరియు దగ్గరి బంధువులు కూడా ఒకరినొకరు అడుగుకోరు, 35:18.

4. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 16:25. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "ఇతరులను సన్మార్గానికి పిలచిన వారికి, వారు సన్మార్గాన్ని అనుసరిస్తే పునరుత్థానదినం వరకు వారంతా చేసే సత్కార్యాల ఫలితాల పుణ్యం దొరుకుతుంది. దుర్మార్గాలకు, పాపకార్యాలకు, దుష్టకార్యాలకు ఆహ్వానించే వారు తమను అనుసరించిన వారి పాపభారాన్ని పునరుత్థాన దినం వరకు భరిస్తారు." ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

మరియు నిశ్చయంగా, వారు పునరుత్థానదినమున, తమ బూటక కల్పనలను గురించి ప్రశ్నింపబడతారు.

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِۦ فَلَبِثَ فِيهِمْ أَلْفَ
سَنَةٍ إِلَّا خَمْسِينَ عَامًا فَأَخَذَهُمُ ٱلطُّوفَانُ
وَهُمْ ظَٰلِمُونَ ﴿١٤﴾

14. మరియు వాస్తవానికి, మేము నూ'హ్‌ను అతని జాతివారి వద్దకు పంపాము. అతను వారిమధ్య యాభైతక్కువ వేయి సంవత్సరాల వరకు (వారిని అల్లాహ్ ధర్మం వైపుకు ఆహ్వానిస్తూ) నివసించాడు, చివరకు వారు దుర్మార్గాన్ని విడనాడనందుకు, వారిని తుఫాను పట్టుకున్నది.[1]

فَأَنجَيْنَٰهُ وَأَصْحَٰبَ ٱلسَّفِينَةِ وَجَعَلْنَٰهَآ ءَايَةً
لِّلْعَٰلَمِينَ ﴿١٥﴾

15. తరువాత మేము అతనిని (నూ'హ్‌ను) మరియు నావలో ఎక్కినవారిని రక్షించి, దానిని సర్వలోకాల వారికి ఒక సూచనగా చేశాము.

وَإِبْرَٰهِيمَ إِذْ قَالَ لِقَوْمِهِ ٱعْبُدُوا۟ ٱللَّهَ وَٱتَّقُوهُ
ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿١٦﴾

16. మరియు (జ్ఞాపకం చేసుకోండి!) ఇలాగే ఇబ్రాహీమ్ కూడా తన జాతివారితో: "కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి మరియు ఆయనయందు భయభక్తులు కలిగిఉండండి. మీరు అర్థంచేసుకోగలిగితే, ఇది మీకు ఎంతో మేలైనది.

إِنَّمَا تَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ أَوْثَٰنًا
وَتَخْلُقُونَ إِفْكًا ۚ إِنَّ ٱلَّذِينَ تَعْبُدُونَ
مِن دُونِ ٱللَّهِ لَا يَمْلِكُونَ لَكُمْ رِزْقًا فَٱبْتَغُوا۟
عِندَ ٱللَّهِ ٱلرِّزْقَ وَٱعْبُدُوهُ وَٱشْكُرُوا۟
لَهُۥٓ ۖ إِلَيْهِ تُرْجَعُونَ ﴿١٧﴾

17. "నిశ్చయంగా, మీరు అల్లాహ్‌ను వదలి విగ్రహాలను ఆరాధిస్తూ, ఒక అభూత కల్పన చేస్తున్నారు. నిశ్చయంగా అల్లాహ్‌ను వదలి మీరు ఎవరినైతే, ఆరాధిస్తున్నారో వారికి, మీకు జీవనోపాధిని సమకూర్చే యోగ్యత లేదు. కావున మీరు, మీ జీవనోపాధిని అల్లాహ్ నుండియే అపేక్షించండి మరియు ఆయననే ఆరాధించండి. మరియు ఆయనకే

1. నూ'హ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:25-48 ఇక్కడ దీని ఉద్దేశమేమిటంటే: ఒక ప్రవక్త ('అ.స.) కూడా తాను ప్రేమించేవారిని సన్మార్గానికి తేలేడు. ఇంకా చూడండి, 28:56 నూ'హ్ ('అ.స.) వారికి 950 సంవత్సరాలు ఇస్లాం ధర్మప్రచారం చేశారు. మార్గదర్శకత్వమంతా అల్లాహ్ (సు.తా.) మార్గదర్శకత్వమే. చూడండి, 3:73.

www.Quranpdf.blogspot.in

కృతజ్ఞులై ఉండండి. మీరంతా ఆయన వైపునకే మరలింపబడతారు.

18. "ఒకవేళ మీరు (ఈ సందేశాన్ని) అబద్ధమని తిరస్కరిస్తే, (ఆశ్చర్యమేమీ లేదు) వాస్తవానికి మీకు పూర్వం ఎన్నో సమాజాలు (దివ్యసందేశాలను అబద్ధాలని) తిరస్కరించాయి. మరియు సందేశహరుని బాధ్యత, స్పష్టంగా మీకు సందేశాన్ని అందజేయటం మాత్రమే!"

وَإِنْ تُكَذِّبُوا فَقَدْ كَذَّبَ أُمَمٌ مِّنْ قَبْلِكُمْ ۖ وَمَا عَلَى الرَّسُولِ إِلَّا الْبَلَاغُ الْمُبِينُ ﴿١٨﴾

19. అల్లాహ్ సృష్టిని ఏవిధంగా ప్రారంభిస్తాడో, తరువాత దానిని ఏవిధంగా మరల ఉనికిలోకి తెస్తాడో వారు గమనించడంలేదా? నిశ్చయంగా, ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం!

أَوَلَمْ يَرَوْا كَيْفَ يُبْدِئُ اللَّهُ الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ ۚ إِنَّ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرٌ ﴿١٩﴾

20. వారితో అను: "మీరు భూమిలో సంచారం చేసి చూడండి. ఆయన సృష్టిని ఏవిధంగా ప్రారంభించాడో![1] తరువాత అల్లాహ్‌యే మరల (రెండవసారి) దానిని ఉనికిలోకి తెస్తున్నాడో! నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు!"

قُلْ سِيرُوا فِي الْأَرْضِ فَانْظُرُوا كَيْفَ بَدَأَ الْخَلْقَ ۚ ثُمَّ اللَّهُ يُنْشِئُ النَّشْأَةَ الْآخِرَةَ ۚ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٢٠﴾

21. ఆయన తాను కోరినవారిని శిక్షిస్తాడు మరియు తాను కోరినవారిని కరుణిస్తాడు. మరియు ఆయనవైపుకే మీరంతా మరలింప బడతారు.

يُعَذِّبُ مَنْ يَشَاءُ وَيَرْحَمُ مَنْ يَشَاءُ ۖ وَإِلَيْهِ تُقْلَبُونَ ﴿٢١﴾

22. మరియు మీరు భూమిలోగాని, ఆకాశంలోగాని ఆయననుండి తప్పించు కోజాలరు. మరియు అల్లాహ్ తప్ప మీకు సంరక్షకుడుగానీ మరియు సహాయకుడుగానీ ఎవ్వడూ లేడు.

وَمَا أَنْتُمْ بِمُعْجِزِينَ فِي الْأَرْضِ وَلَا فِي السَّمَاءِ ۖ وَمَا لَكُمْ مِنْ دُونِ اللَّهِ مِنْ وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿٢٢﴾

23. మరియు ఎవరైతే, అల్లాహ్ సూచనలను మరియు ఆయనతో కాబోయే సమావేశాన్ని తిరస్కరిస్తారో, అలాంటి వారు నా కరుణ పట్ల

وَالَّذِينَ كَفَرُوا بِآيَاتِ اللَّهِ وَلِقَائِهِ أُولَٰئِكَ يَئِسُوا مِنْ رَحْمَتِي وَأُولَٰئِكَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٢٣﴾

---

1. చూడండి, 23:12-14.

www.Quranpdf.blogspot.in

నిరాశచెందుతారు.[1] మరియు అలాంటి వారికి బాధాకరమైన శిక్ష పడుతుంది.

فَمَا كَانَ جَوَابَ قَوْمِهِۦٓ إِلَّآ أَن قَالُوا۟ ٱقْتُلُوهُ
أَوْ حَرِّقُوهُ فَأَنجَىٰهُ ٱللَّهُ مِنَ ٱلنَّارِ ۚ إِنَّ فِى ذَٰلِكَ
لَءَايَـٰتٍ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٢٤﴾

24. ఇక అతని (ఇబ్రాహీమ్) జాతి వారి జవాబు ఈ విధంగా అనడం తప్ప మరొకటి లేక పోయింది: "ఇతనిని చంపండి లేదా కాల్చివేయండి." చివరకు అల్లాహ్ అతనిని అగ్నినుండి రక్షించాడు.[2] నిశ్చయంగా, ఇందులో విశ్వసించేవారికి సూచనలున్నాయి.

وَقَالَ إِنَّمَا ٱتَّخَذْتُم مِّن دُونِ ٱللَّهِ أَوْثَـٰنًا
مَّوَدَّةَ بَيْنِكُمْ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ ثُمَّ
يَوْمَ ٱلْقِيَـٰمَةِ يَكْفُرُ بَعْضُكُم بِبَعْضٍ
وَيَلْعَنُ بَعْضُكُم بَعْضًا وَمَأْوَىٰكُمُ ٱلنَّارُ
وَمَا لَكُم مِّن نَّـٰصِرِينَ ﴿٢٥﴾

25. మరియు (ఇబ్రాహీమ్) ఇలా అన్నాడు: "నిశ్చయంగా, మీరు ప్రాపంచిక జీవితంలో అల్లాహ్‌ను వదలి, విగ్రహారాధనను మీమధ్య ప్రేమకు సాధనంగా చేసుకున్నారు. కాని పునరుత్థానదినమున మీకు పరస్పరం సంబంధమే లేదంటారు మరియు పరస్పరం శపించుకుంటారు మరియు మీ ఆశ్రయం నరకాగ్నియే మరియు మీకు సహాయపడేవారు ఎవ్వరూ ఉండరు." (7/8)

فَـَٔامَنَ لَهُۥ لُوطٌ ۘ وَقَالَ إِنِّى مُهَاجِرٌ إِلَىٰ رَبِّىٓ ۖ
إِنَّهُۥ هُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ﴿٢٦﴾

26. * అప్పుడు లూ'త్ అతనిని విశ్వసించాడు. (ఇబ్రాహీమ్) ఇలా అన్నాడు: "నేను నా ప్రభువు వైపునకు వలసపోతాను.[3] నిశ్చయంగా, ఆయనే సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు."

وَوَهَبْنَا لَهُۥٓ إِسْحَـٰقَ وَيَعْقُوبَ وَجَعَلْنَا فِى
ذُرِّيَّتِهِ ٱلنُّبُوَّةَ وَٱلْكِتَـٰبَ وَءَاتَيْنَـٰهُ أَجْرَهُۥ
فِى ٱلدُّنْيَا ۖ وَإِنَّهُۥ فِى ٱلْـَٔاخِرَةِ لَمِنَ

27. మరియు మేము అతనికి (ఇబ్రాహీమ్‌నకు) ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్‌లను ప్రసాదించి, అతని సంతతిలో ప్రవక్త పదవినీ మరియు గ్రంథాన్ని ఉంచి, ప్రపంచంలో

---

1. చూడండి, 8:156.
2. చూడండి, 21:69.
3. ఇబ్రాహీమ్ ('అ.స.) తన భార్య సారహ్ మరియు తన సోదరుని కుమారుడు లూ'త్ ('అ.స.)లతో, తమ దేశం కూసీ అంటే - కూఫా ప్రాంతం లోని ఒక నగరం నుండి షామ్ వైపునకు ప్రస్థానం చేశారు. ఎందుకంటే ఆ దేశపు ప్రజలు - వారు ఇస్లాం అనుసరిస్తున్నందుకు - వారిపై దౌర్జన్యాలు చేశారు.

www.Quranpdf.blogspot.in

الصّٰلِحِيْنَ ﴿٢٧﴾

అతనికి, అతని ప్రతిఫలాన్నిచ్చాము.[1] మరియు పరలోకంలో అతడు నిశ్చయంగా, సద్వర్తనులతోపాటు ఉంటాడు.[2]

وَلُوْطًا اِذْ قَالَ لِقَوْمِهٖٓ اِنَّكُمْ لَتَاْتُوْنَ الْفَاحِشَةَ ۡ مَا سَبَقَكُمْ بِهَا مِنْ اَحَدٍ مِّنَ الْعٰلَمِيْنَ ﴿٢٨﴾

28. మరియు (జ్ఞాపకం చేసుకోండి) లూ'త్ తన జాతి ప్రజలతో ఇలాఅన్నప్పుడు: "నిశ్చయంగా, మీరు చాలా హేయమైన పని చేస్తున్నారు. మీకు పూర్వం లోకంలో ఎవ్వడూ ఇటువంటి పని చేయలేదు.[3]

اَئِنَّكُمْ لَتَاْتُوْنَ الرِّجَالَ وَتَقْطَعُوْنَ السَّبِيْلَ ۙ وَتَاْتُوْنَ فِيْ نَادِيْكُمُ الْمُنْكَرَ ۭ فَمَا كَانَ جَوَابَ قَوْمِهٖٓ اِلَّآ اَنْ قَالُوا ائْتِنَا بِعَذَابِ اللّٰهِ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ﴿٢٩﴾

29. "వాస్తవానికి, మీరు (కామంతో) పురుషులవద్దకు పోతున్నారు! మరియు దారికొడుతున్నారు (దోపిడిచేస్తున్నారు)! మరియు మీ సభలలో అసభ్యకరమైనపనులు చేస్తున్నారు!" అతని జాతివారి జవాబు కేవలం ఇలానే ఉండేది: "నీవు సత్యవంతుడవే అయితే అల్లాహ్ శిక్షను మాపైకి తీసుకురా!"

قَالَ رَبِّ انْصُرْنِيْ عَلَى الْقَوْمِ الْمُفْسِدِيْنَ ﴿٣٠﴾

30. అపుడు లూ'త్ ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! దౌర్జన్యపరులపై నాకు విజయము నొసంగు."

وَلَمَّا جَآءَتْ رُسُلُنَآ اِبْرٰهِيْمَ بِالْبُشْرٰى ۙ قَالُوْٓا

31. మరియు మా దూతలు ఇబ్రాహీమ్

---

1. ఈ ప్రతిఫలమేమిటంటే అతను ఇబ్రాహీమ్ ('అ.స.) అబుల్-అంబియా అనబడ్డారు. అంటే ప్రవక్తల మూలపురుషుడు. ఎందుకంటే అతని సంతానం నుండి ఎంతోమంది ప్రవక్తలు వచ్చారు. అతని పెద్ద కుమారుడు, సయ్యిదా హాజర్ పుత్రుడైన ఇస్మా'యీల్ ('అ.స.) వంశం నుండి మహాప్రవక్త ము'హమ్మద్ ('స'అస) వచ్చారు. మరియు అతని రెండవ కుమారుడు ఇ'స్హాఖ్ ('అ.స.) యొక్క కుమారుడైన య'అఖూబ్ ('అ.స.) నుండి అతని కుమారుడైన యూసుఫ్ ('అ.స.) వచ్చారు. మరియు య'అఖూబ్ ('అ.స.) యొక్క పన్నెండు మంది కుమారులనుండి ఇంకా ఎంతో మంది ప్రవక్తలు వచ్చారు. దావూద్, సులైమాన్, మూసా మరియు 'ఈసా ('అలైహిమ్. స.)లు అందరూ య'అఖూబ్ ('అ.స.) సంతతి వారే, అంటే ఇబ్రాహీమ్ ('అ.స.) సంతతి వారే. అందుకే యూదులు, క్రైస్తవులు, ముస్లిములే గాక ముష్రికులు కూడా ఇబ్రాహీమ్ ('అ.స.)ను ఆదరిస్తారు. ప్రతి ఒక్కరూ మేము ఇబ్రాహీమ్ ('అ.స.) ధర్మాన్నే ఆచరిస్తున్నాము అంటారు. కాని, వాస్తవానికి అతని ధర్మం, ఏకైక దైవసిద్ధాంతం (ఇస్లాం) మాత్రమే.

2. చూడండి, 16:122.

3. లూ'త్ ('అ.స.) గాథ కొరకు చూడండి, 11:69-83.

www.Quranpdf.blogspot.in

إِنَّا مُهْلِكُوٓا۟ أَهْلِ هَٰذِهِ ٱلْقَرْيَةِ ۖ إِنَّ أَهْلَهَا كَانُوا۟ ظَٰلِمِينَ ﴿٣١﴾

వద్దకు శుభవార్త తీసికొనివచ్చినపుడు వారన్నారు: "నిశ్చయంగా, మేము ఈ నగర వాసులను నాశనం చేయబోతున్నాము. ఎందుకంటే వాస్తవానికి దాని ప్రజలు దుర్మార్గులై పోయారు!"

قَالَ إِنَّ فِيهَا لُوطًا ۚ قَالُوا۟ نَحْنُ أَعْلَمُ بِمَن فِيهَا ۖ لَنُنَجِّيَنَّهُۥ وَأَهْلَهُۥٓ إِلَّا ٱمْرَأَتَهُۥ كَانَتْ مِنَ ٱلْغَٰبِرِينَ ﴿٣٢﴾

32. (ఇబ్రాహీమ్) అన్నాడు: "వాస్తవానికి, అక్కడ లూ'త్ కూడా ఉన్నాడు కదా!" వారన్నారు: "అక్కడెవరున్నారో, మాకు బాగా తెలుసు. మేము అతనిని మరియు అతని కుటుంబంవారిని రక్షిస్తాము - అతని భార్యతప్ప - ఆమె వెనుక ఉండిపోయే వారిలో చేరిపోయింది."[1]

وَلَمَّآ أَن جَآءَتْ رُسُلُنَا لُوطًا سِىٓءَ بِهِمْ وَضَاقَ بِهِمْ ذَرْعًا وَقَالُوا۟ لَا تَخَفْ وَلَا تَحْزَنْ ۖ إِنَّا مُنَجُّوكَ وَأَهْلَكَ إِلَّا ٱمْرَأَتَكَ كَانَتْ مِنَ ٱلْغَٰبِرِينَ ﴿٣٣﴾

33. ఆ తరువాత మా దూతలు లూ'త్ వద్దకు రాగా అతను వారినిమిత్తం చాలాచింతించాడు.[2] మరియు ఇబ్బందిలో పడిపోయాడు. వారిలా అన్నారు: "నీవు భయపడకు మరియు దుఃఖపడకు! నిశ్చయంగా, మేము నిన్ను మరియు నీ కుటుంబంవారిని రక్షిస్తాము - నీ భార్య తప్ప - ఆమె వెనుక ఉండిపోయే వారిలో చేరిపోయింది!

إِنَّا مُنزِلُونَ عَلَىٰٓ أَهْلِ هَٰذِهِ ٱلْقَرْيَةِ رِجْزًا مِّنَ ٱلسَّمَآءِ بِمَا كَانُوا۟ يَفْسُقُونَ ﴿٣٤﴾

34. "నిశ్చయంగా, మేము ఈ నగరవాసుల మీద ఆకాశం నుండి ఘోరవిపత్తు అవతరింపజేయబోతున్నాము. ఎందుకంటే వారు అవిధేయులయ్యారు!"

وَلَقَد تَّرَكْنَا مِنْهَآ ءَايَةًۢ بَيِّنَةً لِّقَوْمٍ يَعْقِلُونَ ﴿٣٥﴾

35. మరియు వాస్తవానికి, బుద్ధిమంతుల కొరకు మేము దీనిద్వారా ఒక స్పష్టమైన సూచనను వదలిపెట్టాము.[3]

---

1. చూడండి, 7:83 మరియు 11:81.

2. చూడండి, 11:77.

3. సోడోమ్ మరియు గొమొర్రాహ్ (లూ'త్ జాతి వారి) నగరాలు ఉండే చోట్లలో, ఈ రోజు మృత సముద్రం (Dead sea) ఉంది. దానిపేరు ఇలా ఎందుకు పడిందంటే అందులో గంధకం

www.Quranpdf.blogspot.in

36. మరియు మేము మద్‌యన్ వాసుల వద్దకు వారి సహోదరుడు షు'ఐబ్‌ను పంపాము.[1] అతను ఇలా అన్నాడు: "నా జాతి ప్రజలారా! కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి. మరియు అంతిమదినం కొరకు నిరీక్షిస్తూ (భయపడుతూ) ఉండండి. మరియు దౌర్జన్యపరులుగా భూమిలో కల్లోలం రేకెత్తిస్తూ తిరగకండి!"

وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا فَقَالَ يَٰقَوْمِ اعْبُدُوا اللَّهَ وَارْجُوا الْيَوْمَ الْآخِرَ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ مُفْسِدِينَ ٣٦

37. కాని వారు అతనిని అసత్యుడని తిరస్కరించారు, ఒక తీవ్రమైన భూకంపం వారిని పట్టుకున్నది, అప్పుడు వారు తమ ఇండ్లలోనే చలనంలేని శవాలుగా మారిపోయారు.

فَكَذَّبُوهُ فَأَخَذَتْهُمُ الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ جَاثِمِينَ ٣٧

38. మరియు వాస్తవంగా, 'ఆద్ మరియు స'మూద్ జాతులవారి (వినాశ) విషయం కూడా (మిగిలిపోయిన) వారి నివాసస్థలాలనుండి, మీకు స్పష్టంగా తెలుస్తున్నది.[2] వాస్తవానికి, వారు (సత్యాన్ని) గ్రహించేవారు అయినప్పటికీ, షై'తాన్ వారి కర్మలను వారికి మంచివిగా కనబడేటట్లు చేశాడు. ఆ తరువాత వారిని మా (ఋజు) మార్గం నుండి తొలగించాడు.

وَعَادًا وَثَمُودَا۟ وَقَد تَّبَيَّنَ لَكُم مِّن مَّسَٰكِنِهِمْ ۖ وَزَيَّنَ لَهُمُ الشَّيْطَٰنُ أَعْمَٰلَهُمْ فَصَدَّهُمْ عَنِ السَّبِيلِ وَكَانُوا مُسْتَبْصِرِينَ ٣٨

39. ఇక ఖారూన్,[3] ఫిర్'ఔన్ మరియు హామానులను[4] (కూడా మేము ఇదేవిధంగా నాశనం చేశాము). వాస్తవానికి, మూసా వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకొని వచ్చాడు; కాని వారు భూమిలో అహంభావం

وَقَٰرُونَ وَفِرْعَوْنَ وَهَٰمَٰنَ ۖ وَلَقَدْ جَآءَهُم مُّوسَىٰ بِالْبَيِّنَٰتِ فَاسْتَكْبَرُوا فِي الْأَرْضِ وَمَا كَانُوا سَٰبِقِينَ ٣٩

మరియు పొటాష్ (Sulphur and Potash), అత్యధికంగా ఉండటం వల్ల అందులో ఏ జీవరాసి గానీ వృక్షరాసి గానీ నివసించజాలదు.

1. షు'ఐబ్ ('అ.స.) గాథకు చూడండి, 11:85-93.
2. 'ఆద్‌జాతి వారి నివాసం - అ'హ్‌ఖాఫ్ - యమన్, లోని హ'దరమౌత్ దగ్గర ఉంది. స'మూద్ జాతివారి నివాసం మదాయన్ 'సాలి'హ్, అనే ప్రాంతంలో మదీనా మునవ్వరా - తబూక్‌ల మధ్య స'ఊది 'అరేబియాలో ఉంది. ఇది 'హిజా'జ్ ఉత్తర ప్రాంతంలో ఉంది. చూడండి, 9:7.
3. ఖారూన్ గాథకు చూడండి, 28:76-82.
4. హామాన్ గాథకు చూడండి, 28:6.

www.Quranpdf.blogspot.in

చూపారు. కావున వారు (మా శిక్షనుండి) తప్పించుకోలేక పోయారు.

فَكُلًّا أَخَذْنَا بِذَنۢبِهِۦ ۖ فَمِنْهُم مَّنْ أَرْسَلْنَا عَلَيْهِ
حَاصِبًا وَمِنْهُم مَّنْ أَخَذَتْهُ ٱلصَّيْحَةُ وَمِنْهُم
مَّنْ خَسَفْنَا بِهِ ٱلْأَرْضَ وَمِنْهُم مَّنْ أَغْرَقْنَا ۚ
وَمَا كَانَ ٱللَّهُ لِيَظْلِمَهُمْ وَلَٰكِن كَانُوٓا۟ أَنفُسَهُمْ
يَظْلِمُونَ ﴿٤٠﴾

40. కావున ప్రతిఒక్కరిని మేము అతని పాపానికి బదులుగా పట్టుకున్నాము. వారిలో కొందరిపైకి మేము 'తుఫాన్‌గాలిని పంపాము.[1] మరికొందరిని ఒక భయంకరమైన గర్జన ('సయ్'హా) చిక్కించుకున్నది.[2] ఇంకా కొందరిని భూమిలోనికి అణగద్రొక్కాము,[3] ఇంకా ఇతరులను ముంచివేశాము.[4] మరియు అల్లాహ్ వారికెలాంటి అన్యాయం చేయలేదు, కాని వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు.

مَثَلُ ٱلَّذِينَ ٱتَّخَذُوا۟ مِن دُونِ ٱللَّهِ أَوْلِيَآءَ
كَمَثَلِ ٱلْعَنكَبُوتِ ٱتَّخَذَتْ بَيْتًا ۖ وَإِنَّ أَوْهَنَ
ٱلْبُيُوتِ لَبَيْتُ ٱلْعَنكَبُوتِ ۖ لَوْ كَانُوا۟ يَعْلَمُونَ ﴿٤١﴾

41. అల్లాహ్‌ను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్న వారి ఉపమానాన్ని సాలెపురుగు నిర్మించే ఇంటితో పోల్చవచ్చు. నిశ్చయంగా, అన్నిటికంటే బలహీనమైన ఇల్లు సాలెపురుగు ఇల్లే! వారిది తెలుసుకుంటే ఎంతబాగుండేది![5]

إِنَّ ٱللَّهَ يَعْلَمُ مَا يَدْعُونَ مِن دُونِهِۦ مِن
شَىْءٍ ۚ وَهُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ﴿٤٢﴾

42. వారు ఆయనను వదిలి దేనిని ప్రార్థిస్తున్నారో, అల్లాహ్‌కు బాగాతెలుసు. మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَتِلْكَ ٱلْأَمْثَٰلُ نَضْرِبُهَا لِلنَّاسِ ۖ وَمَا
يَعْقِلُهَآ إِلَّا ٱلْعَٰلِمُونَ ﴿٤٣﴾

43. మరియు ఈ ఉదాహరణలను మేము ప్రజలకు (అర్థంచేసుకోవాలని) ఇస్తున్నాము. మరియు జ్ఞానం గలవారు తప్ప ఇతరులు

---

1. 'తుఫాన్ గాలి 'ఆద్ జాతివారిపై వచ్చింది.

2. ఈ శిక్ష వచ్చిన వారు స'మూద్ జాతివారు.

3. ఇది ఖారూన్‌కు సంభవించిన శిక్ష.

4. ఇది ఫిర్'ఔన్ మరియు అతని సైనికులకు సంభవించిన శిక్ష.

5. ఏ విధంగానైతే సాలెపురుగు అల్లిన ఇల్లు బలహీనమైనదో! అదే విధంగా అల్లాహ్ (సు.తా.)ను వదలి ఇతరులను ఆరాధించే వారి ఆరాధన కూడా వ్యర్థమైనదే. ఎందుకంటే వారు (ఆ దేవతలు) తమను ఆరాధించే వారికి ఎలాంటి సహాయం చేయలేరు.

www.Quranpdf.blogspot.in

వీటిని అర్థంచేసుకోలేరు.

44. అల్లాహ్ ఆకాశాలను మరియు భూమిని సత్యాధారంగా సృష్టించాడు. నిశ్చయంగా, విశ్వసించేవారికి దీనిలో సూచనఉంది.

خَلَقَ اللّٰهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّلْمُؤْمِنِيْنَ ﴿٤٤﴾

45. (ఓ ప్రవక్తా!) నీపై దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా అవతరింపజేయబడిన గ్రంథాన్ని చదివివినిపించు మరియు నమా'జ్‌ను స్థాపించు. నిశ్చయంగా, నమా'జ్ అసహ్యకరమైన పనులనుండి మరియు అధర్మమైన పనులనుండి నిషేధిస్తుంది. మరియు అల్లాహ్ ధ్యానమే (అన్నిటికంటే) గొప్పది. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

اُتْلُ مَآ اُوْحِيَ اِلَيْكَ مِنَ الْكِتٰبِ وَاَقِمِ الصَّلٰوةَ ۗ اِنَّ الصَّلٰوةَ تَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ ۗ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ۗ وَاللّٰهُ يَعْلَمُ مَا تَصْنَعُوْنَ ﴿٤٥﴾

46. (*) మరియు నీవు గ్రంథప్రజలతో - దుర్మార్గాన్ని అవలంబించినవారితో తప్ప - కేవలం ఉత్తమమైనరీతిలోనే వాదించు.[1] మరియు వారితో ఇలా అను: "మేము మా కొరకు అవతరింపజేయబడిన దానిని మరియు మీ కొరకు అవతరింపజేయబడిన దానిని విశ్వసించాము. మరియు మా ఆరాధ్య దేవుడు మరియు మీ ఆరాధ్య దేవుడు ఒక్కడే (అల్లాహ్). మరియు మేము ఆయనకే విధేయు(ముస్లిం)లమై ఉన్నాము."

وَلَا تُجَادِلُوْٓا اَهْلَ الْكِتٰبِ اِلَّا بِالَّتِيْ هِيَ اَحْسَنُ ۖ اِلَّا الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ وَقُوْلُوْٓا اٰمَنَّا بِالَّذِيْٓ اُنْزِلَ اِلَيْنَا وَاُنْزِلَ اِلَيْكُمْ وَاِلٰهُنَا وَاِلٰهُكُمْ وَاحِدٌ وَّنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿٤٦﴾

47. (ఓ ము'హమ్మద్!) ఈ విధంగా మేము నీపై ఈ గ్రంథాన్ని అవతరింపజేశాము. కావున మేము (ఇంతకు పూర్వం) గ్రంథాన్ని ఇచ్చిన వారిలో కొందరు దీనిని విశ్వసిస్తారు.[2] మరియు ఇతర ప్రజలలో నుండికూడా కొందరు దీనిని విశ్వసిస్తారు.[3] మరియు మా సూచనలను సత్య

وَكَذٰلِكَ اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ ۗ فَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يُؤْمِنُوْنَ بِهٖ ۚ وَمِنْ هٰٓؤُلَآءِ مَنْ يُّؤْمِنُ بِهٖ ۗ وَمَا يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا الْكٰفِرُوْنَ ﴿٤٧﴾

---

1. చూడండి, 16:125.
2. వీరు 'అబ్దుల్లాహ్ బిన్-సల్లాం మరియు ఇతరులు.
3. వీరు మక్కా ముష్రికులలో నుండి కొందరు.

www.Quranpdf.blogspot.in

తిరస్కారులు తప్ప, మరెవ్వరూ తిరస్కరించరు.[1]

وَمَا كُنتَ تَتْلُوا مِن قَبْلِهِ مِن كِتَابٍ وَلَا تَخُطُّهُ
بِيَمِينِكَ إِذًا لَّارْتَابَ الْمُبْطِلُونَ ٤٨

48. మరియు (ఓ ము'హమ్మద్!) ఇంతకు పూర్వం నీవు ఏ గ్రంథాన్ని కూడా చదువగలిగే వాడవు కావు మరియు దేనిని కూడా నీ కుడిచేతితో వ్రాయగలిగేవాడవు కావు.[2] అలా జరిగివుంటే ఈ అసత్యవాదులు తప్పక అనుమానానికి గురిఅయి ఉండేవారు.

بَلْ هُوَ آيَاتٌ بَيِّنَاتٌ فِي صُدُورِ الَّذِينَ أُوتُوا الْعِلْمَ
وَمَا يَجْحَدُ بِآيَاتِنَا إِلَّا الظَّالِمُونَ ٤٩

49. వాస్తవానికి ఇవి, స్పష్టమైన సూచనలు (ఖుర్ఆన్ ఆయాత్), జ్ఞానమివ్వబడినవారి హృదయాలలో (భద్రంగా) ఉంచబడ్డాయి. మరియు మా సూచన(ఆయాత్)లను, దుర్మార్గులు తప్ప మరెవ్వరూ తిరస్కరించరు.

وَقَالُوا لَوْلَا أُنزِلَ عَلَيْهِ آيَاتٌ مِّن رَّبِّهِ قُلْ إِنَّمَا الْآيَاتُ
عِندَ اللَّهِ وَإِنَّمَا أَنَا نَذِيرٌ مُّبِينٌ ٥٠

50. మరియు వారు ఇలా అంటారు: "ఇతని ప్రభువు తరఫునుండి ఇతనిమీద అద్భుత సంకేతాలు ఎందుకు అవతరింపజేయబడలేదు?" వారితో ఇలా అను: "నిశ్చయంగా, అద్భుత సంకేతాలన్నీ అల్లాహ్ దగ్గరనే ఉన్నాయి.[3] మరియు నేను కేవలం స్పష్టంగా హెచ్చరిక చేసేవాడను మాత్రమే!"

أَوَلَمْ يَكْفِهِمْ أَنَّا أَنزَلْنَا عَلَيْكَ الْكِتَابَ يُتْلَىٰ عَلَيْهِمْ إِنَّ فِي
ذَٰلِكَ لَرَحْمَةً وَذِكْرَىٰ لِقَوْمٍ يُؤْمِنُونَ ٥١

51. ఏమీ? వాస్తవానికి మేము నీపై అవతరింపజేసిన ఈ గ్రంథం (ఖుర్ఆన్) వారికి వినిపించబడుతోంది కదా! ఇది వారికి చాలదా?[4] నిశ్చయంగా, ఇందులో విశ్వసించే

---

1. *జిహాదున్:* దీని అర్థానికి చూడండి, 31:32, 40:63 మరియు 41:28.

2. చూడండి, 7:157, 158.

3. చూడండి, 6:109.

4. ఖుర్ఆన్, అల్లాహ్ (సు.తా.) అద్భుత సంకేతాలలో ఒకటి. అందుకే ఖుర్ఆన్‌లో అల్లాహ్ (సు.తా.) దాని వంటి ఒక్క సూరహ్‌నైనా రచించి తెమ్మని సత్యతిరస్కారులతో సవాలు చేశాడు. కాని వారు ఈ నాటికీ దానిని పూర్తిచేయలేక పోయారు. ఇంతకంటే మంచి అద్భుత సంకేతం ఇంకేంకావాలి? విశ్వసించనివారు ఎన్ని అద్భుతసంకేతాలు చూసినా విశ్వసించరు. ఉదాహరణకు: ఫిర్'ఔన్ మరియు అతని జాతివారు.

www.Quranpdf.blogspot.in

ప్రజలకు కారుణ్యం మరియు హితబోధలున్నాయి.

قُلۡ كَفَىٰ بِٱللَّهِ بَيۡنِي وَبَيۡنَكُمۡ شَهِيدٗاۖ يَعۡلَمُ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۗ وَٱلَّذِينَ ءَامَنُواْ بِٱلۡبَٰطِلِ وَكَفَرُواْ بِٱللَّهِ أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡخَٰسِرُونَ ٥٢

52. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: ''నాకూ మరియు మీకూ మధ్య సాక్షిగా అల్లాహ్‌యే చాలు! ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ ఉన్న సమస్తమూ ఆయనకు తెలుసు.'' మరియు ఎవరైతే, అసత్యాన్ని విశ్వసించి, అల్లాహ్‌ను తిరస్కరించారో, అలాంటి వారే నష్టపడే వారు.

وَيَسۡتَعۡجِلُونَكَ بِٱلۡعَذَابِ وَلَوۡلَآ أَجَلٞ مُّسَمّٗى لَّجَآءَهُمُ ٱلۡعَذَابُۚ وَلَيَأۡتِيَنَّهُم بَغۡتَةٗ وَهُمۡ لَا يَشۡعُرُونَ ٥٣

53. మరియు వారు (అవిశ్వాసులు) శిక్షను త్వరగా తీసుకురమ్మని నిన్ను కోరుతున్నారు.[1] మరియు దానికై ఒక గడువు (అల్లాహ్ తరఫునుండి) నిర్ణయింపబడి ఉండకపోతే! ఆ శిక్ష వారిపై ఎప్పుడో వచ్చిపడి ఉండేది. మరియు నిశ్చయంగా, అది వారికి తెలియకుండానే అకస్మాత్తుగా వచ్చి వారిమీద పడనున్నది!

يَسۡتَعۡجِلُونَكَ بِٱلۡعَذَابِ وَإِنَّ جَهَنَّمَ لَمُحِيطَةُۢ بِٱلۡكَٰفِرِينَ ٥٤

54. వారు (అవిశ్వాసులు) శిక్షను త్వరగా తీసుకురమ్మని నిన్ను కోరుతున్నారు. మరియు నిశ్చయంగా, నరకాగ్ని సత్యతిరస్కారులను చుట్టుముట్టనున్నది.

يَوۡمَ يَغۡشَىٰهُمُ ٱلۡعَذَابُ مِن فَوۡقِهِمۡ وَمِن تَحۡتِ أَرۡجُلِهِمۡ وَيَقُولُ ذُوقُواْ مَا كُنتُمۡ تَعۡمَلُونَ ٥٥

55. ఆ రోజు, శిక్ష వారి పైనుండి మరియు వారి పాదాల క్రిందినుండి వారిని క్రమ్ముకున్నప్పుడు, వారితో ఇలా అనబడుతుంది: ''మీరు చేస్తూ ఉండిన కర్మల ఫలితాన్ని చవిచూడండి.''

يَٰعِبَادِيَ ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِنَّ أَرۡضِي وَٰسِعَةٞ فَإِيَّٰيَ فَٱعۡبُدُونِ ٥٦

56. ఓ విశ్వసించిన నా దాసులారా! నిశ్చయంగా, నా భూమి ఎంతో విశాలమైనది. కావున మీరు కేవలం నన్నే ఆరాధించండి.[2]

---

1. చూడండి, 8:32.

2. ఏ స్థలంలోనైతే అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించడం కష్టమయిపోతుందో మరియు ఇస్లాం ధర్మం మీద నిలువడం దుర్భరమవుతుందో అలాంటి చోటునుండి ప్రస్థానం (హి'జ్రత్)

www.Quranpdf.blogspot.in

57. ప్రతి ప్రాణి చావును చవిచూస్తుంది. ఆ తరువాత మీరందరూ మా వైపునకే మరలింపబడతారు.

كُلُّ نَفْسٍ ذَآئِقَةُ الْمَوْتِ ثُمَّ إِلَيْنَا تُرْجَعُونَ ۝٥٧

58. ఇక ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలు చేశారో! వారికి మేము స్వర్గంలో గొప్ప భవనాలలో స్థిరనివాసం ఇస్తాము. దానిక్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు. సత్కార్యాలు చేసిన వారి ప్రతిఫలం ఎంత శ్రేష్ఠమైనది!

وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَنُبَوِّئَنَّهُم مِّنَ
الْجَنَّةِ غُرَفًا تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ
فِيهَا ۚ نِعْمَ أَجْرُ الْعَامِلِينَ ۝٥٨

59. (వారికే) ఎవరైతే సహనంవహించి తమ ప్రభువునే నమ్ముకొని ఉంటారో!

الَّذِينَ صَبَرُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ۝٥٩

60. మరియు (ప్రపంచంలో) ఎన్నో ప్రాణులున్నాయి. అవి తమ జీవనోపాధిని తావము సాధించలేవు! అల్లాహ్ యే వాటికీ మరియు మీకు కూడా జీవనోపాధిని సమకూర్చుతున్నాడు. మరియు ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَكَأَيِّن مِّن دَابَّةٍ لَّا تَحْمِلُ رِزْقَهَا اللَّهُ يَرْزُقُهَا
وَإِيَّاكُمْ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ۝٦٠

61. మరియు ఒకవేళ నీవు వారితో: "ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించి, సూర్యచంద్రులను ఉపయుక్తంగా చేసింది ఎవరు?" అని అడిగితే, వారు తప్పక: "అల్లాహ్!" అని అంటారు. అయినా వారు ఎందుకు మోసగింప (సత్యంనుండి మరలింప) బడుతున్నారు?

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ وَسَخَّرَ
الشَّمْسَ وَالْقَمَرَ لَيَقُولُنَّ اللَّهُ ۖ فَأَنَّىٰ يُؤْفَكُونَ ۝٦١

62. అల్లాహ్ తన దాసులలో, తానుకోరిన వారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు తాను కోరిన వారికి దానిని మితంగా ఇస్తాడు. నిశ్చయంగా అల్లాహ్‌కు ప్రతిదానిని

اللَّهُ يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَاءُ مِنْ عِبَادِهِ
وَيَقْدِرُ لَهُ ۚ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ۝٦٢

చేయటానికి అనుమతి ఇవ్వబడింది. ఉదాహరణకు మొట్టమొదటి ముస్లింలు 'హబషాకు, ప్రస్థానం చేశారు, దాని తరువాత మదీనాకు.

www.Quranpdf.blogspot.in

గురించి బాగా తెలుసు.[1]

وَلَئِنْ سَأَلْتَهُمْ مَنْ نَزَّلَ مِنَ السَّمَآءِ مَآءً فَأَحْيَا بِهِ الْأَرْضَ مِنْ بَعْدِ مَوْتِهَا لَيَقُولُنَّ اللَّهُ قُلِ الْحَمْدُ لِلَّهِ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿٦٣﴾

63. మరియు ఒకవేళ నీవు వారితో: "ఆకాశం నుండి నీటిని కురిపించి, దాని నుండి నిర్జీవంగా ఉన్న భూమికి జీవితాన్ని ఇచ్చింది ఎవరు?" అని అడిగితే వారు తప్పకుండా: "అల్లాహ్!" అని అంటారు. నీవు ఇలా అను: "సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే!" కాని చాలా మంది అర్థం చేసుకోలేరు.[2]

وَمَا هَٰذِهِ الْحَيَوٰةُ الدُّنْيَآ إِلَّا لَهْوٌ وَلَعِبٌ وَإِنَّ الدَّارَ الْآخِرَةَ لَهِيَ الْحَيَوَانُ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٦٤﴾

64. మరియు ఈ ప్రాపంచిక జీవితం కేవలం వినోద కాలక్షేపం మరియు క్రీడ మాత్రమే. మరియు అసలు పరలోక గృహ జీవితమే వాస్తవమైన జీవితం. ఇది వారు తెలుసుకుంటే ఎంత బాగుండేది!

فَإِذَا رَكِبُوا فِي الْفُلْكِ دَعَوُا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ فَلَمَّا نَجَّىٰهُمْ إِلَى الْبَرِّ إِذَا هُمْ يُشْرِكُونَ ﴿٦٥﴾

65. వారు నావలోకి ఎక్కినప్పుడు తమ భక్తిని కేవలం అల్లాహ్‌కు మాత్రమే ప్రత్యేకించుకొని, ఆయననే ప్రార్థిస్తారు; కాని ఆయన వారిని రక్షించి నేలమీదకు తీసుకురాగానే ఆయనకు సాటి కల్పించసాగుతారు.[3]

---

1. అల్లాహ్(సు.తా.) ఇహలోకంలో ప్రసాదించే ధనసంపత్తులకు విశ్వాసంతో, సత్కార్యాలతో సంబంధంలేదు. అల్లాహ్(సు.తా.) ధనసంపత్తులు, హోదాలు ఇచ్చేది లేక పేదవారిగాఉంచేది కూడా మానవులను పరీక్షించడానికే. ఇహలోకజీవితం అతి స్వల్పమైనది. కానీ శాశ్వతమైన పరలోకజీవితంలో కేవలం విశ్వాసులై సత్కార్యాలు చేసి అల్లాహ్ (సు.తా.) అనుమతితో స్వర్గం పొందినవారికే ఎడతెగని శాశ్వత సుఖసంతోషాలు ఉంటాయి.

2. దీనిని అర్థం చేసుకోవటానికి వారు తమ తెలివిని ఉపయోగించరు. కావున వారు విగ్రహాలను, జిన్నాతులను, చచ్చినవారిని, పుణ్య పురుషులను, దేవదూతలను మొదలైన వాటిని తమ ఆరాధ్య దైవాలుగా చేసుకుంటారు.

3. ఇక్రిమ (ర'ది.'అ.) మక్కా విజయం సమయంలో మక్కా విడిచి పారిపోతాడు. అతడు ఒక నావలోఎక్కి పోతూఉండగా అది ప్రమాదంలో చిక్కుకుంటుంది. దానిలో ఉన్నవారు పరస్పరం ఇలా చెప్పుకుంటారు: "అల్లాహ్(సు.తా.)ను వేడుకోండి. ఆయన తప్ప మమ్మల్ని మరెవ్వరూ కాపాడలేరు." అప్పుడు అతడు ఆలోచిస్తాడు: "సముద్రంలో అల్లాహ్ (సు.తా.) తప్ప మరొకరు కాపాడలేకుంటే నేలపై కూడా ఇతరులెవ్వరూ కాపాడలేరు. ఒకవేళ తాను ఇక్కడనుండి బ్రతికి బయటపడితే దైవప్రవక్త ('స'అస) సన్నిధిలోకి పోయి ఇస్లాం

www.Quranpdf.blogspot.in

لِيَكْفُرُوا بِمَا آتَيْنَاهُمْ وَلِيَتَمَتَّعُوا ۖ فَسَوْفَ
يَعْلَمُونَ ﴿٦٦﴾

66. ఈ విధంగా మేము వారికి ప్రసాదించిన వాటికి కృతఘ్నులై (ప్రాపంచిక) భోగభాగ్యాలలో మునిగివున్న (దాని ఫలితం), వారు ముమ్ముందు తెలుసుకుంటారు.

أَوَلَمْ يَرَوْا أَنَّا جَعَلْنَا حَرَمًا آمِنًا وَيُتَخَطَّفُ النَّاسُ
مِنْ حَوْلِهِمْ ۚ أَفَبِالْبَاطِلِ يُؤْمِنُونَ وَبِنِعْمَةِ اللَّهِ
يَكْفُرُونَ ﴿٦٧﴾

67. ఏమీ? వారికి తెలియదా? నిశ్చయంగా మేము 'హరమ్ (మక్కా)ను ఒక శాంతినిలయంగా నెలకొల్పామని![1] మరియు వారి చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు వారినుండి లాక్కోబడుతున్నారని? అయినా వారు అసత్యాన్ని నమ్మి, అల్లాహ్ అనుగ్రహాన్ని తిరస్కరిస్తారా?

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ
بِالْحَقِّ لَمَّا جَاءَهُ ۚ أَلَيْسَ فِي جَهَنَّمَ مَثْوًى
لِلْكَافِرِينَ ﴿٦٨﴾

68. మరియు అల్లాహ్ మీద అబద్ధాలు కల్పించే వానికంటే, లేక తనవద్దకు సత్యం వచ్చినపుడు దానిని అబద్ధమని తిరస్కరించే వానికంటే, ఎక్కువ దుర్మార్గుడు ఎవడు? ఏమీ? ఇలాంటి సత్యతిరస్కారులకు నరకమే నివాసస్థలం కాదా?

وَالَّذِينَ جَاهَدُوا فِينَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا ۚ
وَإِنَّ اللَّهَ لَمَعَ الْمُحْسِنِينَ ﴿٦٩﴾

69. మరియు ఎవరైతే మా కొరకు హృదయపూర్వకంగా పాటుపడతారో, వారికి మేము మా మార్గాల వైపునకు మార్గదర్శకత్వం చేస్తాము. మరియు నిశ్చయంగా, అల్లాహ్ సజ్జనులకు తోడుగా ఉంటాడు. (1/8)

స్వీకరిస్తాను.'' అని అనుకుంటాడు. ఆదేవిధంగా జరుగుతుంది. అతడు (ర'ది.'అ.) ఇస్లాం స్వీకరించి ఇస్లాం ప్రచారంలో చాలా పాటుపడ్డాడు. (ఇబ్నె-కసీ'ర్).

1. చూడండి, 28:57.

www.Quranpdf.blogspot.in

30. సూరహ్ అర్ రూమ్

سُوْرَةُ الرُّوْمِ

అర్-రూమ్: బైజాంతీన్ (Eastern Roman Empire / The Byzantine / Constantinople) అంటే రోమన్ సామ్రాజ్యం. వీరు గ్రంథ ప్రజలు (క్రైస్తవులు). పర్షియన్‌లు అగ్ని పూజారులు. ఆ కాలంలో ఈ రెండే పెద్ద సామ్రాజ్యాలు ఉండేవి. ఈ సూరహ్ మధ్య మక్కా కాలంలో, ప్రస్థానం (హిజ్రత్) కంటే 6-7 సంవత్సరాలకు ముందు (క్రీ.శ. 615-616)లలో అవతరింపజేయబడింది. ఇందులో **60** ఆయతులు ఉన్నాయి. ఇలాంటి నాలుగు సూరాహ్‌ల వరుసలో ఇది రెండవది. (29-32) ఈ నాలుగు సూరాహ్‌లు, అలిఫ్-లామ్-మీమ్ అక్షరాలతో ప్రారంభమవుతున్నాయి. క్రైస్తవ రాజులైన రోమన్‌లు, పర్షియన్‌లకు జేరూసలం మరియు ఇతర భాగాలు కోల్పోతారు. పర్షియన్‌లంటే ఇష్టపడే మక్కా ముష్రికులు దీనికి సంతోషపడి దైవప్రవక్త ('స'అస)ను మరియు అతని తోటి ముస్లింలను ఎగతాళిచేస్తారు. అప్పుడు ఈ సూరహ్ అవతరింపజేయబడుతుంది. అల్లాహ్ (సు.తా.) వాగ్దానం ప్రకారం 7 సంవత్సారాలలోనే రోమన్‌లు తిరిగి జేరూసలంను తీసుకుంటారు. రోమన్ చక్రవర్తి హెరాకల్ (Heraclius) పర్షియన్‌లను ఓడించి వారిని ఏసియామైనర్ నుండి పారద్రోలుతాడు. చివరకు క్రీ. శకం 626లో పర్షియన్ సామ్రాజ్యం పూర్తిగా నిర్మూలించబడుతుంది. రోమన్‌ల ఈ విజయం ఖుర్ఆన్‌లో చెప్పబడిన దాన్ని సత్యపరుస్తుంది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత
అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. * అలిఫ్-లామ్-మీమ్.

الٓمّٓ ①

2. రోమన్‌లు పరాజితులయ్యారు;

غُلِبَتِ الرُّوْمُ ②

3. తమ పొరుగు భూభాగంలోనే! మరియు వారు తమ ఈ పరాజయం తరువాత, తిరిగి విజేతలు కాగలరు[1] -

فِيْٓ اَدْنَى الْاَرْضِ وَهُمْ مِّنْۢ بَعْدِ غَلَبِهِمْ سَيَغْلِبُوْنَ ③

4. (రాబోయే) కొన్ని[2] సంవత్సరాలలోనే. మొదటనయినా, తరువాతనయినా నిర్ణయాధికారం కేవలం అల్లాహ్‌దే మరియు ఆరోజు విశ్వాసులు సంతోషపడతారు;

فِيْ بِضْعِ سِنِيْنَ ۬ لِلّٰهِ الْاَمْرُ مِنْ قَبْلُ وَمِنْۢ بَعْدُ ۭ وَيَوْمَىِٕذٍ يَّفْرَحُ الْمُؤْمِنُوْنَ ④

---

1. పొరుగు నేల అంటే షామ్ మరియు ఫలస్తీన్.
2. బి'ద్ఇన్: అంటే, 3 నుండి 10 అని అర్థం.

www.Quranpdf.blogspot.in

بِنَصْرِ اللّٰهِ ؕ يَنْصُرُ مَنْ يَّشَآءُ ؕ
وَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ۝

5. అల్లాహ్ ప్రసాదించిన సహాయానికి.[1] ఆయన తనకు ఇష్టమైనవారికి సహాయం చేస్తాడు. మరియు ఆయనే సర్వశక్తి మంతుడు, అపార కరుణాప్రదాత.

وَعْدَ اللّٰهِ ؕ لَا يُخْلِفُ اللّٰهُ وَعْدَهٗ وَلٰكِنَّ اَكْثَرَ
النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝

6. మరియు (ఇది) అల్లాహ్ చేసిన వాగ్దానం అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు, కానీ వాస్తవానికి చాలామందికి ఇది తెలియదు.[2]

يَعْلَمُوْنَ ظَاهِرًا مِّنَ الْحَيٰوةِ الدُّنْيَا ۖۚ وَهُمْ عَنِ
الْاٰخِرَةِ هُمْ غٰفِلُوْنَ ۝

7. వారికి ఇహలోక జీవితపు బాహ్యారూపం మాత్రమే తెలుసు మరియు వారు పరలోకాన్ని గురించి ఏమరుపాటులో పడిఉన్నారు.

اَوَلَمْ يَتَفَكَّرُوْا فِيْۤ اَنْفُسِهِمْ ۫ مَا خَلَقَ اللّٰهُ السَّمٰوٰتِ
وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَاۤ اِلَّا بِالْحَقِّ وَاَجَلٍ مُّسَمًّى ؕ
وَاِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ بِلِقَآئِ رَبِّهِمْ لَكٰفِرُوْنَ ۝

8. ఏమీ? వారు తమను గురించి తాము ఎన్నడూ ఆలోచించలేదా? ఆకాశాలనూ భూమినీ మరియు వాటిమధ్య ఉన్నదంతా, అల్లాహ్ సత్యంతో ఒక నిర్ణీతగడువు కొరకు మాత్రమే సృష్టించాడని? అయినా నిశ్చయంగా ప్రజలలో చాలా మంది తమ ప్రభువును దర్శించ వలసివున్న వాస్తవాన్ని తిరస్కరిస్తున్నారు.

اَوَلَمْ يَسِيْرُوْا فِى الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ
عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَانُوْۤا اَشَدَّ مِنْهُمْ
قُوَّةً وَّاَثَارُوا الْاَرْضَ وَعَمَرُوْهَاۤ اَكْثَرَ مِمَّا
عَمَرُوْهَا وَجَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ ؕ فَمَا كَانَ اللّٰهُ
لِيَظْلِمَهُمْ وَلٰكِنْ كَانُوْۤا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ۝

9. ఏమీ? వీరు భూమిపై ప్రయాణం చేయలేదా? వీరి పూర్వీకుల గతి ఏమయిందో చూడటానికి? వారు, వీరికంటే ఎక్కువ బలవంతులుగా ఉండేవారు మరియు వారు భూమిని బాగా దున్నేవారు, సేద్యం చేసేవారు మరియు దానిపై, వీరి కట్టడాల కంటే ఎక్కువ కట్టడాలు కట్టారు[3] మరియు వారి వద్దకు వారి సందేశహరులు, స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చారు. అల్లాహ్ వారికెలాంటి అన్యాయం

1. ఇది దాదాపు ఎనిమిది సంవత్సరాల తరువాత 2 హిజ్రీలో (622 క్రీస్తు శకంలో) కాబోయే బద్ర్ యుద్ధం గురించి చెప్పబడుతోంది.

2. ఇది రోమన్‌లు తిరిగి విజేతలౌతారన్న వాగ్దానం. అది పూర్తిఅయింది.

3. వంకర అక్షరాలలో ఉన్నవాక్యం నోబుల్ ఖుర్ఆన్‌లో ఈ విధంగా వ్యాఖ్యానించబడింది: "వారు *దానిని వీరికంటే ఎక్కువ సంఖ్యలో వసింపజేశారు.*"

www.Quranpdf.blogspot.in

చేయలేదు, కాని వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు.

ثُمَّ كَانَ عَاقِبَةَ الَّذِينَ أَسَاءُوا السُّوأَىٰ أَن كَذَّبُوا بِآيَاتِ اللَّهِ وَكَانُوا بِهَا يَسْتَهْزِئُونَ ١٠

10. చివరకు చెడు కార్యాలు చేసినవారి ముగింపు చెడుగానే జరిగింది. ఎందుకంటే, వారు అల్లాహ్ సూచనలను అబద్ధాలని నిరాకరించేవారు వాటిని గురించి ఎగతాళి చేసేవారు.

اللَّهُ يَبْدَأُ الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ ثُمَّ إِلَيْهِ تُرْجَعُونَ ١١

11. అల్లాహ్‌యే సృష్టిని ప్రారంభిస్తాడు, తరువాత దానిని తిరిగి ఉనికి(పూర్వస్థితి)లోకి తెస్తాడు, ఆ తరువాత మీరంతా ఆయన వైపునకే మరలింపబడతారు.

وَيَوْمَ تَقُومُ السَّاعَةُ يُبْلِسُ الْمُجْرِمُونَ ١٢

12. మరియు ఆ ఘడియ (పునరుత్థానం) ఆసన్నమైన రోజు, అపరాధులందరూ నిరాశచెందుతారు.

وَلَمْ يَكُن لَّهُم مِّن شُرَكَائِهِمْ شُفَعَاءُ وَكَانُوا بِشُرَكَائِهِمْ كَافِرِينَ ١٣

13. మరియు వారు అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించిన వారెవ్వరూ వారి సిఫారసు చేయజాలరు. మరియు వారు తాము కల్పించుకున్న భాగస్వాములను తిరస్కరిస్తారు.

وَيَوْمَ تَقُومُ السَّاعَةُ يَوْمَئِذٍ يَتَفَرَّقُونَ ١٤

14. మరియు ఆ ఘడియ (పునరుత్థానం) ఆసన్నమైన రోజు - ఆ రోజు వారు (ప్రజలు) - వేర్వేరు వర్గాలలో విభజింపబడతారు.

فَأَمَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ فَهُمْ فِي رَوْضَةٍ يُحْبَرُونَ ١٥

15. అప్పుడు ఎవరైతే, విశ్వసించి, సత్కార్యాలు చేసి ఉంటారో, వారు ఉద్యాన వనంలో ఆనందంగా ఉంచబడతారు.

وَأَمَّا الَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا وَلِقَاءِ الْآخِرَةِ فَأُولَٰئِكَ فِي الْعَذَابِ مُحْضَرُونَ ١٦

16. మరియు ఎవరైతే సత్యతిరస్కారులై మా సూచనలను మరియు పరలోక సమావేశాన్ని తిరస్కరించారో, అలాంటి వారు శిక్షకొరకు హాజరు చేయబడతారు.[1]

فَسُبْحَانَ اللَّهِ حِينَ تُمْسُونَ وَحِينَ تُصْبِحُونَ ١٧

17. కావున, మీరు సాయంత్రము వేళ మరియు ఉదయం పూట అల్లాహ్ పవిత్రతను

---

1. చూడండి, 7:147.

www.Quranpdf.blogspot.in

కొనియాడండి.

18. మరియు ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ సర్వస్తోత్రాలు ఆయన (అల్లాహ్)కే మరియు సంధ్యా కాలంలోనూ మరియు మధ్యాహ్న కాలంలోనూ (స్తోత్రాలు ఆయనకే)![1]

وَلَهُ الْحَمْدُ فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ وَعَشِيًّا وَحِينَ تُظْهِرُونَ ۝١٨

19. ఆయన సజీవిని నిర్జీవినుండి తీస్తాడు. మరియు నిర్జీవిని సజీవినుండి తీస్తాడు. మరియు ఆయన భూమి మృతిచెందిన తరువాత దానికి ప్రాణంపోస్తాడు. ఇదేవిధంగా మీరుకూడా (గోరీలనుండి) వెలికితీయబడతారు.

يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَيُحْيِ الْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ وَكَذٰلِكَ تُخْرَجُونَ ۝١٩

20. మరియు ఆయన సూచనలలో ఒకటి మిమ్మల్ని మట్టినుండి సృష్టించటం.[2] ఆ తరువాత మీరు మానవులుగా (భూమిలో) వ్యాపిస్తున్నారు!

وَمِنْ آيٰتِهِ أَنْ خَلَقَكُمْ مِنْ تُرَابٍ ثُمَّ إِذَا أَنْتُمْ بَشَرٌ تَنْتَشِرُونَ ۝٢٠

21. మరియు ఆయన సూచనలలో; ఆయన మీ కొరకు మీ జాతి నుండియే - మీరు వారివద్ద సౌఖ్యం పొందటానికి - మీ సహవాసు (అ'జ్వాజ్)లను పుట్టించి, మీ మధ్య ప్రేమను మరియు కారుణ్యాన్ని కలిగించడం. నిశ్చయంగా, ఇందులో ఆలోచించే వారికి ఎన్నో సూచనలున్నాయి.

وَمِنْ آيٰتِهِ أَنْ خَلَقَ لَكُمْ مِنْ أَنْفُسِكُمْ أَزْوَاجًا لِتَسْكُنُوا إِلَيْهَا وَجَعَلَ بَيْنَكُمْ مَوَدَّةً وَرَحْمَةً ۚ إِنَّ فِي ذٰلِكَ لَآيٰتٍ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ۝٢١

22. మరియు ఆయన సూచనలలో ఆయన ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించడం; మరియు మీ భాషలలో మరియు మీ రంగులలో ఉన్న విభేదాలు కూడా ఉన్నాయి. నిశ్చయంగా, ఇందులో జ్ఞానులకు ఎన్నో

وَمِنْ آيٰتِهِ خَلْقُ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَاخْتِلَافُ أَلْسِنَتِكُمْ وَأَلْوَانِكُمْ ۚ إِنَّ فِي ذٰلِكَ لَآيٰتٍ لِلْعٰلِمِينَ ۝٢٢

---

1. ఈ రెండు ఆయతులలో ప్రతి దినపు ఐదు నమా'జుల ప్రస్తావన ఉంది. తుమ్సూన అంటే మ'గ్రిబ్ మరియు ఇషా నమా'జులు. తు'స్బి'హూన అంటే ఫ'జ్ర్ నమా'జు. మరియు 'అషియ్యన్ - 'అ'స్ర్ నమా'జు, తు''జ్'హిరూన్ - ''జు'హ్ర్ నమా'జు అని అర్థం (ఫ'త్'హ్ అల్-ఖదీర్). ఇంకా చూడండి, 11:114, 17:78 మరియు 20:130.

2. చూడండి, 3:59, 23:12 మరియు ఇతరచోట్లలో కూడా.

www.Quranpdf.blogspot.in

సూచనలున్నాయి.

وَمِنْ اٰيٰتِهٖ مَنَامُكُمْ بِالَّيْلِ وَالنَّهَارِ
وَابْتِغَآؤُكُمْ مِّنْ فَضْلِهٖ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ۝٢٣

23. మరియు ఆయన సూచనలలో, మీరు రాత్రిపూట మరియు పగటిపూట, నిద్ర పోవటం మరియు మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించడం కూడా ఉన్నాయి. నిశ్చయంగా, ఇందులో శ్రద్ధతో వినేవారికి ఎన్నో సూచనలున్నాయి.

وَمِنْ اٰيٰتِهٖ يُرِيْكُمُ الْبَرْقَ خَوْفًا وَّطَمَعًا وَّيُنَزِّلُ
مِنَ السَّمَاۗءِ مَاۗءً فَيُحْيٖ بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ۭ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝٢٤

24. మరియు ఆయన సూచనలలో, ఆయన మీకు మెరుపును చూపించి, భయాన్ని మరియు ఆశను కలుగజేయటం;[1] మరియు ఆకాశం నుండి నీటిని కురిపించి దానితో నిర్జీవిఅయిన భూమికి ప్రాణం పోయడంకూడా ఉన్నాయి. నిశ్చయంగా, ఇందులో బుద్ధిమంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి.

وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ تَقُوْمَ السَّمَاۗءُ وَالْاَرْضُ بِاَمْرِهٖ ۭ ثُمَّ
اِذَا دَعَاكُمْ دَعْوَةً ڰ مِّنَ الْاَرْضِ ڰ اِذَآ اَنْتُمْ
تَخْرُجُوْنَ ۝٢٥

25. మరియు ఆయన సూచనలలో, ఆయన ఆజ్ఞతో భూమ్యాకాశాలు నిలకడ కలిగి ఉండటం.[2] ఆ తరువాత ఆయన మిమ్మల్ని ఒక్కపిలుపు పిలువగానే మీరంతా భూమినుండి లేచి ఒకేసారి బయటికి రావటం కూడా ఉన్నాయి.

وَلَهٗ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ كُلٌّ لَّهٗ
قٰنِتُوْنَ ۝٢٦

26. మరియు ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న సమస్తమూ ఆయనదే. అన్నీ ఆయనకే ఆజ్ఞావర్తనులై ఉంటాయి.

وَهُوَ الَّذِيْ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ وَهُوَ اَهْوَنُ
عَلَيْهِ ۭ وَلَهُ الْمَثَلُ الْاَعْلٰى فِي السَّمٰوٰتِ
وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٢٧

27. మరియు ఆయనే సృష్టిని ఆరంభించిన వాడు, ఆ తరువాత దానిని తిరిగి ఉనికిలోకి తెచ్చేవాడు.[3] ఇది ఆయనకు ఎంతో సులభమైనది. భూమ్యాకాశాలలో ఆయన

---

1. వర్షం కురువవచ్చునే ఆశ. చూడండి, 13:12.

2. చూడండి, 13:2.

3. చూడండి, 10:4.

www.Quranpdf.blogspot.in

సామ్యమే సర్వోన్నతమైనది.[1] ఆయనే సర్వశక్తి మంతుడు, మహా వివేచనాపరుడు.

ضَرَبَ لَكُمْ مَّثَلًا مِّنْ اَنْفُسِكُمْ هَلْ لَّكُمْ مِّنْ مَّا مَلَكَتْ اَيْمَانُكُمْ مِّنْ شُرَكَآءَ فِيْ مَا رَزَقْنٰكُمْ فَاَنْتُمْ فِيْهِ سَوَآءٌ تَخَافُوْنَهُمْ كَخِيْفَتِكُمْ اَنْفُسَكُمْ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْقِلُوْنَ ۝

28. ఆయన, స్వయంగా మీకే చెందిన ఒక ఉపమానాన్ని మీకు తెలుపుతున్నాడు. ఏమీ? మేము మీకు జీవనోపాధిగా సమకూర్చిన దానిలో మీ బానిసలు మీతోపాటు సరిసమానులుగా, భాగస్వాములు కాగలరా? మీరు పరస్పరం ఒకరిపట్ల నొకరు భీతికలిగి ఉన్నట్లు వారిపట్ల కూడా భీతి కలిగిఉంటారా? ఈవిధంగా మేము బుద్ధిమంతులకు మా సూచనలను వివరిస్తూ ఉంటాము.[2]

بَلِ اتَّبَعَ الَّذِيْنَ ظَلَمُوْٓا اَهْوَآءَهُمْ بِغَيْرِ عِلْمٍ ۚ فَمَنْ يَّهْدِيْ مَنْ اَضَلَّ اللّٰهُ ۭ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ ۝

29. కాని దుర్మార్గులైనటువంటి వారు, తెలివిలేనిదే, తమ కోరికలను అనుసరిస్తారు. అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదిలిన వ్యక్తికి మార్గదర్శకత్వం ఎవడు చేయగలడు?[3] మరియు వారికి సహాయపడే వారు ఎవ్వరూ ఉండరు.

---

1. చూడండి, 42:11.

2. చూడండి, 16:75-76. ఇటువంటి సామెతలకు. మానవులు, తమతోటి మానవులైన బానిసలను తమతో పాటు సమానులుగా స్వీకరించలేరు. అయితే అల్లాహ్ (సు.తా.) సర్వసృష్టికర్త తాను సృష్టించిన దానిని తనకు సమానంగా ఏ విధంగా స్వీకరించగలడు. ఆయన(సు.తా.)ను వదలి, ఆయన పుట్టించిన వాటిని ఆరాధించటం ఎలా క్షమించగలడు. అందుకే ఆయన ఖుర్ఆన్‌లో వ్యక్తం చేశాడు. షిర్క్ (అల్లాహ్‌కు సాటికల్పించడం) అల్లాహ్ (సు.తా.) ఎన్నటికీ క్షమించడు.

3. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) తరఫునుండి వారికే మార్గదర్శకత్వం లభిస్తుంది, ఎవరైతే మార్గదర్శకత్వాన్ని అపేక్షిస్తారో! ఇక ఎవరైతే హృదయపూర్వకంగా అల్లాహ్ (సు.తా.) మార్గదర్శకత్వాన్ని అపేక్షించరో ఆయన వారిని మార్గభ్రష్టత్వంలో వదలుతాడు. ఇదే సున్నతుల్లాహ్ - అల్లాహ్ (సు.తా.) సంప్రదాయం. ఈ విషయం ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు విశదీకరించబడింది. అల్లాహ్ (సు.తా.) మానవులకు మరియు జిన్నాతులకు మంచి చెడుల మధ్య విచక్షణా జ్ఞానాన్నొసంగి; విశ్వసించి, మంచి పనులు చేసేవారికి స్వర్గం మరియు చెడుదారి పట్టేవారికి నరకం, అని వ్యక్తంచేశాడు. మరియు ప్రతి యుగం వారికి, అల్లాహ్(సు.తా.)ను మాత్రమే ఆరాధించమని మరియు మంచిని చేయమని ఆదేశించటానికి, చెడునుండి నివారించటానికి మార్గదర్శకులుగా ప్రవక్తలను పంపి, వారి వద్దకు దివ్యజ్ఞానం (వ'హీ) పంపుతూ వచ్చాడు. చూడండి, 14:4 మరియు 2:7.

www.Quranpdf.blogspot.in

فَأَقِمْ وَجْهَكَ لِلدِّينِ حَنِيفًا ۚ فِطْرَتَ اللَّهِ
الَّتِي فَطَرَ النَّاسَ عَلَيْهَا ۚ لَا تَبْدِيلَ لِخَلْقِ
اللَّهِ ۚ ذَٰلِكَ الدِّينُ الْقَيِّمُ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ
لَا يَعْلَمُونَ ﴿٣٠﴾

30. కావున నీవు నీ ముఖాన్ని, ఏకాగ్ర చిత్తంతో, సత్యధర్మం (ఇస్లాం) దిశలో స్థిరంగా నిలుపు. అల్లాహ్ మానవులను ఏ స్వభావంతో పుట్టించాడో, ఆ స్వభావంపైననే వారు ఉంటారు.[1] అల్లాహ్ సృష్టి స్వభావాన్ని (ఎవ్వరూ) మార్చలేరు. ఇదే సరైన ధర్మం, కాని చాలామందికి ఇది తెలియదు. (1/4)

مُنِيبِينَ إِلَيْهِ وَاتَّقُوهُ وَأَقِيمُوا الصَّلَاةَ
وَلَا تَكُونُوا مِنَ الْمُشْرِكِينَ ﴿٣١﴾

31. * (ఎల్లప్పుడు) మీరు ఆయన వైపునకే పశ్చాత్తాపంతో మరలుతూ ఉండండి. మరియు ఆయనయందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు నమా'జ్‌ను స్థాపించండి. మరియు ఆయన (అల్లాహ్)కు సాటి (భాగస్వాములు) కల్పించే వారిలో చేరిపోకండి;

مِنَ الَّذِينَ فَرَّقُوا دِينَهُمْ وَكَانُوا شِيَعًا ۖ كُلُّ
حِزْبٍ بِمَا لَدَيْهِمْ فَرِحُونَ ﴿٣٢﴾

32. వారిలో ఎవరైతే, తమ ధర్మాన్ని విభజించి వేర్వేరు తెగలుగా చేసుకున్నారో! ప్రతివర్గం వారు తమ వద్దనున్న దాని (సిద్ధాంతం)తోనే సంతోషపడుతున్నారు.[2]

وَإِذَا مَسَّ النَّاسَ ضُرٌّ دَعَوْا رَبَّهُمْ مُنِيبِينَ إِلَيْهِ
ثُمَّ إِذَا أَذَاقَهُمْ مِنْهُ رَحْمَةً إِذَا فَرِيقٌ مِنْهُمْ بِرَبِّهِمْ
يُشْرِكُونَ ﴿٣٣﴾

33. మరియు మానవులకు ఆపద వచ్చినపుడు, వారు తమ ప్రభువు వైపునకు పశ్చాత్తాపంతో మరలి ఆయనను వేడుకుంటారు. ఆ తరువాత ఆయన కారుణ్యం నుండి కొంత వారికి రుచిచూపినప్పుడు, వారిలో కొందరు

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ప్రతివ్యక్తి పుట్టుకతో స్వాభావికంగా అల్లాహ్ (సు.తా.)కు విధేయుడు (ముస్లిం) అయి ఉంటాడు. కానీ ముస్లిమేతరులైన అతని తల్లిదండ్రులు అతనిని యూదుడు, క్రైస్తవుడు, మజూసీ (లేక ఇతర మతస్తుడి)గా చేస్తారు.' ('స'హీ'హ్ బు'ఖారీ మరియు 'స'హీ'హ్ ముస్లిం).

2. అంటే ప్రతి ధర్మం, తెగ లేక వర్గం వారు తాము అనుసరించే దానితోనే సంతుష్టులై ఉంటారు. మరియు వారివద్ద దానిని సమర్థించే వాదాలు కూడా ఉంటాయి. వాస్తవానికి సత్యం మీద ఒకే ఒక్క ధర్మం, తెగ ఉండగలదు. ఆ ధర్మమే - అల్లాహ్ (సు.తా.) మార్గదర్శకత్వం చేసిన, ప్రవక్తలందరూ మరియు చివరి ప్రవక్త ము'హమ్మద్ ('స'అస) కూడా అనుసరించి, బోధించిన ధర్మం - ఇస్లాం; మహాప్రవక్త ('స'అస) మరియు అతని అనుచరు(ర'ది.'అన్హుమ్)లు అనుసరించిన ధర్మం. ఇంకా చూడండి, 6:159, 21:92-93 మరియు 23:52-53.

www.Quranpdf.blogspot.in

తమ ప్రభువుకు సాటి (భాగస్వాములను) కల్పిస్తారు,[1]

34. మేము వారికి ప్రసాదించిన దానికి (అనుగ్రహాలకు) కృతఘ్నత చూపటానికి (వారు అలా చేస్తారు). సరే! మీరు కొంతకాలం సుఖసంతోషాలు అనుభవించండి, త్వరలోనే మీరు (మీ ముగింపును) తెలుసుకుంటారు.

لِيَكْفُرُوا بِمَآ ءَاتَيْنَٰهُمْ فَتَمَتَّعُوا فَسَوْفَ تَعْلَمُونَ ﴿٣٤﴾

35. లేక మేము వారిపై ఏదైనా ప్రమాణాన్ని[2] అవతరింపజేశామా, అది వారు ఆయనకు కల్పించే భాగస్వాములను గురించి పలుకటానికి?[3]

أَمْ أَنزَلْنَا عَلَيْهِمْ سُلْطَٰنًا فَهُوَ يَتَكَلَّمُ بِمَا كَانُوا بِهِۦ يُشْرِكُونَ ﴿٣٥﴾

36. మరియు మేము మానవులకు కారుణ్యపు రుచి చూపినప్పుడు వారు దానితో చాలా సంతోషపడతారు. కాని వారు తమ చేతులారా చేసుకున్న కర్మల ఫలితంగా[4] వారికేదైనా కీడుకలిగితే నిరాశచెందుతారు.

وَإِذَآ أَذَقْنَا ٱلنَّاسَ رَحْمَةً فَرِحُوا بِهَا ۖ وَإِن تُصِبْهُمْ سَيِّئَةٌۢ بِمَا قَدَّمَتْ أَيْدِيهِمْ إِذَا هُمْ يَقْنَطُونَ ﴿٣٦﴾

37. ఏమీ? వారికి తెలియదా? అల్లాహ్ తాను కోరిన వారికి జీవనోపాధిని పుష్కలంగా ఇస్తాడని మరియు (తాను కోరినవారికి) మితంగా ఇస్తాడని? నిశ్చయంగా, ఇందులో విశ్వసించేవారికి ఎన్నో సూచనలున్నాయి.

أَوَلَمْ يَرَوْا أَنَّ ٱللَّهَ يَبْسُطُ ٱلرِّزْقَ لِمَن يَشَآءُ وَيَقْدِرُ ۚ إِنَّ فِى ذَٰلِكَ لَءَايَٰتٍ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٣٧﴾

38. కావున నీవు నీ బంధువుకు అతని హక్కు ఇవ్వు మరియు యాచించని పేదవానికి మరియు బాటసారికి (కూడా).[5] ఇది అల్లాహ్

فَـَٔاتِ ذَا ٱلْقُرْبَىٰ حَقَّهُۥ وَٱلْمِسْكِينَ وَٱبْنَ ٱلسَّبِيلِ ۚ ذَٰلِكَ خَيْرٌ لِّلَّذِينَ يُرِيدُونَ وَجْهَ ٱللَّهِ ۖ

1. చూడండి, 16:54.
2. సుల్తానున్: అంటే ఇక్కడ దివ్యజ్ఞానం వహీ అని అర్థం.
3. చూడండి, 35:40.
4. చూడండి, 4:79.
5. చూడండి, 17:26. బంధువులకు, పేదవారికి మరియు బాటసారులకు మీరు ఇచ్చేది వారిపై చేసిన అనుగ్రహం కాదు. మీరు వారిహక్కు చెల్లిస్తున్నారు. పేదవాడైన దగ్గరి బంధువుకు ఇవ్వటం వల్ల రెండింతలు పుణ్యం దొరుకుతుంది. ఒకటి నీవు నీ దగ్గరివానికి ఇచ్చినందుకు,

www.Quranpdf.blogspot.in

وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿٣٨﴾

ప్రసన్నతను కోరే వారికి ఎంతో ఉత్తమమైనది. మరియు ఇలాంటి వారే సాఫల్యము పొందేవారు.

وَمَا آتَيْتُم مِّن رِّبًا لِّيَرْبُوَ فِي أَمْوَالِ النَّاسِ فَلَا يَرْبُو عِندَ اللَّهِ ۖ وَمَا آتَيْتُم مِّن زَكَاةٍ تُرِيدُونَ وَجْهَ اللَّهِ فَأُولَٰئِكَ هُمُ الْمُضْعِفُونَ ﴿٣٩﴾

39. మరియు మీరు ప్రజలకు - రిబా'[1] (వడ్డీమీద డబ్బు / కానుకలు) ఇచ్చి దానిద్వార వారి సంపదనుండి వృద్ధి పొందాలని - ఇచ్చే ధనం, అల్లాహ్ దృష్టిలో ఏ మాత్రం వృద్ధిపొందదు. మరియు మీరు అల్లాహ్ ప్రసన్నతను పొందే ఉద్దేశంతో ఏదైనా దానం ('జకాత్) చేస్తే అలాంటి వారి (సంపద) ఎన్నోరెట్లు అధికమవుతుంది.

اللَّهُ الَّذِي خَلَقَكُمْ ثُمَّ رَزَقَكُمْ ثُمَّ يُمِيتُكُمْ ثُمَّ يُحْيِيكُمْ ۖ هَلْ مِن شُرَكَائِكُم مَّن يَفْعَلُ مِن ذَٰلِكُم مِّن شَيْءٍ ۚ سُبْحَانَهُ وَتَعَالَىٰ عَمَّا يُشْرِكُونَ ﴿٤٠﴾

40. అల్లాహ్‌యే మిమ్మల్ని పుట్టించాడు, తరువాత జీవనోపాధినిచ్చాడు. తరువాత ఆయనే మిమ్మల్ని మరణింపజేస్తాడు. ఆ తరువాత మళ్ళీ బ్రతికిస్తాడు. అయితే? మీరు (అల్లాహ్‌కు) సాటి (భాగస్వాములు)గా కల్పించినవారిలో, ఎవడైనా వీటిలో నుండి ఏదైనా ఒక్క పనిని చేయగలవాడు ఉన్నాడా![2] ఆయన సర్వలోపాలకు అతీతుడు, మీరు సాటికల్పించే భాగస్వాములకంటే ఆయన మహోన్నతుడు.

ظَهَرَ الْفَسَادُ فِي الْبَرِّ وَالْبَحْرِ بِمَا كَسَبَتْ أَيْدِي

41. మానవులు తమ చేజేతులా

రెండవది పేదవానికి ఇచ్చినందుకు ('స'హీ'హ్ 'హదీస్').

1. రిబా': వడ్డీ అనేపదం ఖుర్ఆన్ అవతరణా క్రమంలో ఈ ఆయత్‌లో మొదటిసారి వచ్చింది. దాని అర్థం: ఏదైనా ఇచ్చి - ఇచ్చిన దానికంటే - ఎక్కువ తీసుకోవటం. ఇబ్నె 'అబ్బాస్ మరియు చాలామంది ఇతర 'స'హాబీలు (ర'ది.'అన్హుమ్) ఈ ఆయత్‌లో వచ్చిన పదం రిబా' అంటే ఈ విధమైన వ్యాఖ్యానం కూడా ఇచ్చారు: ఒక పేదవాడు ఒక ధనవంతునికి లేక ఒక వ్యక్తి తన రాజుకు, లేక ఒక సేవకుడు తనను పెట్టుకున్న వానికి, తాను ఇచ్చిన దానికంటే ఎక్కువ తిరిగి వచ్చునని ఆశతో, ఇచ్చే బహుమానం, అని. ఇచ్చేటప్పుడు, ఎక్కువ తిరిగి వస్తుంది అనే భావన ఉండటం వల్లనే, ఇది నిషిద్ధం చేయబడింది (ఇబ్నె-కసీ'ర్, అయ్‌సర్ అత్తఫాసీర్). చూడండి, 3:130 మరియు 2:275-281.

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఒక దుష్టుడు మరణిస్తే, కేవలం మానవులే గాక పశుపక్షులు, చెట్లు చేమలు కూడా వాని నుండి శాంతి పొందుతాయి.' ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

www.Quranpdf.blogspot.in

النَّاسِ لِيُذِيقَهُم بَعْضَ الَّذِي عَمِلُوا لَعَلَّهُمْ
يَرْجِعُونَ ﴿٤١﴾

సంపాదించుకున్న దాని ఫలితంగా భూమిలో మరియు సముద్రంలో కల్లోలం వ్యాపించింది. ఇది వారిలో కొందరు చేసిన దుష్కర్మల ఫలితాన్ని రుచిచూపటానికి, బహుశా ఇలాగైనా వారు (అల్లాహ్ వైపునకు) మరలుతారేమోనని!

قُلْ سِيرُوا فِي الْأَرْضِ فَانظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ
الَّذِينَ مِن قَبْلُ ۚ كَانَ أَكْثَرُهُم مُّشْرِكِينَ ﴿٤٢﴾

42. వారితో ఇలా అను: "భూమిలో ప్రయాణం చేసి చూడండి, మీకు పూర్వం గతించిన వారి అంతం ఎలా జరిగిందో! వారిలో చాలామంది బహుదైవారాధకులుండిరి."

فَأَقِمْ وَجْهَكَ لِلدِّينِ الْقَيِّمِ مِن قَبْلِ أَن يَأْتِيَ
يَوْمٌ لَّا مَرَدَّ لَهُ مِنَ اللَّهِ ۖ يَوْمَئِذٍ يَصَّدَّعُونَ ﴿٤٣﴾

43. కావున నీవు నీ ముఖాన్ని సరైన ధర్మం (ఇస్లాం) వైపునకే స్థిరంగా నిలుపు[1] - అల్లాహ్ తరఫునుండి - ఆ రోజు రాకముందే దేనినైతే ఎవ్వడూ తొలగించలేడో! ఆ రోజు వారు పరస్పరం చెదిరిపోయి వేరవుతారు.[2]

مَن كَفَرَ فَعَلَيْهِ كُفْرُهُ ۖ وَمَنْ عَمِلَ صَالِحًا
فَلِأَنفُسِهِمْ يَمْهَدُونَ ﴿٤٤﴾

44. సత్యాన్ని తిరస్కరించినవాడు, తన తిరస్కార ఫలితాన్ని అనుభవిస్తాడు. మరియు సత్కార్యాలు చేసినవారు, తమ కొరకే (సాఫల్య మార్గాన్ని) తయారు చేసుకుంటారు.

لِيَجْزِيَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
مِن فَضْلِهِ ۚ إِنَّهُ لَا يُحِبُّ الْكَافِرِينَ ﴿٤٥﴾

45. ఇది ఆయన (అల్లాహ్), తన అనుగ్రహంతో విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి ప్రతిఫలమివ్వటానికి.[3] నిశ్చయంగా ఆయన సత్యతిరస్కారులను ప్రేమించడు.

وَمِنْ آيَاتِهِ أَن يُرْسِلَ الرِّيَاحَ مُبَشِّرَاتٍ
وَلِيُذِيقَكُم مِّن رَّحْمَتِهِ وَلِتَجْرِيَ الْفُلْكُ بِأَمْرِهِ

46. ఇక ఆయన సూచనలలో ఆయన గాలులను శుభవార్తలిచ్చేవిగా పంపి, మీకు తన కారుణ్యాన్ని రుచిచూపటం మరియు

---

1. అల్లాహ్ (సు.తా.) దృష్టిలో సత్యధర్మం అల్లాహ్ (సు.తా.)కు దాస్యం (ఇస్లాం) మాత్రమే. చూడండి, 3:19.

2. ఒకటి విశ్వాసులది, రెండవది సత్యతిరస్కారులది.

3. స్వర్గం పొందటానికి కేవలం విశ్వసించి సత్కార్యాలు చేయటమే సరిపోదు. దానికి అల్లాహ్ (సు.తా.) అనుగ్రహం కూడా ఉండాలి. ఆయన (సు.తా.)యే సత్కార్యాల ప్రతి ఫలాన్ని ఎన్నోరెట్లు అధికంచేసి ఇస్తాడు.

www.Quranpdf.blogspot.in

وَلِتَبْتَغُوا مِنْ فَضْلِهِ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿٤٦﴾

ఆయన ఆజ్ఞతో ఓడలను నడిపి, మిమ్మల్ని ఆయన అనుగ్రహాన్ని అన్వేషించనివ్వటం కూడా ఉన్నాయి. ఇవన్నీ, బహుశా మీరు కృతజ్ఞతలు చూపుతారేమోనని!

وَلَقَدْ أَرْسَلْنَا مِن قَبْلِكَ رُسُلًا إِلَىٰ قَوْمِهِمْ
فَجَاءُوهُم بِالْبَيِّنَاتِ فَانتَقَمْنَا مِنَ الَّذِينَ
أَجْرَمُوا ۖ وَكَانَ حَقًّا عَلَيْنَا نَصْرُ
الْمُؤْمِنِينَ ﴿٤٧﴾

47. మరియు వాస్తవానికి మేము నీకు పూర్వం కూడా, సందేశహరులను తమ తమ జాతివారి వద్దకు పంపాము.[1] వారు, వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకొని వచ్చారు. ఆ తరువాత కూడా నేరం చేసిన వారికి తగిన ప్రతీకారం[2] చేశాము. మరియు విశ్వాసులకు సహాయం చేయటం మా కర్తవ్యం.

اللَّهُ الَّذِي يُرْسِلُ الرِّيَاحَ فَتُثِيرُ سَحَابًا
فَيَبْسُطُهُ فِي السَّمَاءِ كَيْفَ يَشَاءُ وَيَجْعَلُهُ
كِسَفًا فَتَرَى الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلَالِهِ ۖ فَإِذَا
أَصَابَ بِهِ مَن يَشَاءُ مِنْ عِبَادِهِ إِذَا هُمْ
يَسْتَبْشِرُونَ ﴿٤٨﴾

48. అల్లాహ్‌యే గాలులను పంపేవాడు, కావున అవి మేఘాలను పైకిఎత్తుతాయి, ఆ తరువాత ఆయన వాటిని తాను కోరినట్లు ఆకాశంలో వ్యాపింపజేస్తాడు. మరియు వాటిని ముక్కలు ముక్కలుగా చేసి, తరువాత వాటి మధ్య నుండి వర్షాన్ని కురిపిస్తాడు. ఆయన దానిని తన దాసులలో తాను కోరినవారిపై కురిపించగా వారు సంతోషపడతారు!

وَإِن كَانُوا مِن قَبْلِ أَن يُنَزَّلَ عَلَيْهِم مِّن
قَبْلِهِ لَمُبْلِسِينَ ﴿٤٩﴾

49. మరియు వాస్తవానికి, అది (వర్షం) కురువక ముందు వారు ఎంతో నిరాశచెంది ఉండే వారు.

فَانظُرْ إِلَىٰ آثَارِ رَحْمَتِ اللَّهِ كَيْفَ يُحْيِي الْأَرْضَ
بَعْدَ مَوْتِهَا ۚ إِنَّ ذَٰلِكَ لَمُحْيِي الْمَوْتَىٰ ۖ وَهُوَ عَلَىٰ
كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٥٠﴾

50. కావున (ఓ మానవుడా!) అల్లాహ్ కారుణ్యచిహ్నాలను చూడు: ఆయన నిర్జీవంగా ఉన్న భూమిలో ఏ విధంగా ప్రాణం పోస్తాడో! నిశ్చయంగా, ఇదేవిధంగా ఆయన (మరణాంతరం) మృతులకు కూడా ప్రాణంపోస్తాడు! మరియు ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు.

---

1. చూడండి, 10:74.

2. **అల్-ముంతఖిమ్** (సేకరించబడిన పదం): Retributor, Avenger of evil, ప్రతీకారం తీర్చుకునే, ప్రతీకారం చేసే, దుష్టులను శిక్షించేవాడు. చూడండి, 32:22. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

www.Quranpdf.blogspot.in

وَلَئِنْ أَرْسَلْنَا رِيحًا فَرَأَوْهُ مُصْفَرًّا لَّظَلُّوا مِن بَعْدِهِ يَكْفُرُونَ ﴿٥١﴾

51. మరియు మేము గాలినిపంపితే, దాని నుండి వారి పంటలను పసుపుపచ్చగా మారిపోవటాన్ని చూసిన తరువాత వారు కృతఘ్నతకు లోనవుతారు (సత్య తిరస్కారులవుతారు).

فَإِنَّكَ لَا تُسْمِعُ الْمَوْتَىٰ وَلَا تُسْمِعُ الصُّمَّ الدُّعَاءَ إِذَا وَلَّوْا مُدْبِرِينَ ﴿٥٢﴾

52. నిశ్చయంగా, నీవు (ఓ ము'హమ్మద్!) మృతులకు వినిపించలేవు. మరియు నీవు వెనుదిరిగిపోయే చెవిటివారికి కూడా సందేశాన్ని వినిపించలేవు.

وَمَا أَنتَ بِهَادِ الْعُمْيِ عَن ضَلَالَتِهِمْ ۖ إِن تُسْمِعُ إِلَّا مَن يُؤْمِنُ بِآيَاتِنَا فَهُم مُّسْلِمُونَ ﴿٥٣﴾

53. మరియు నీవు అంధులను, వారి మార్గభ్రష్టత్వం నుండి తప్పించి, వారికి మార్గదర్శకత్వం చేయలేవు. నీవు కేవలం విశ్వసించి, అల్లాహ్‌కు విధేయు(ముస్లిం)లు అయిన వారికి మాత్రమే మా సూచనలు వినిపించగలవు.[1] (3/8)

اللَّهُ الَّذِي خَلَقَكُم مِّن ضَعْفٍ ثُمَّ جَعَلَ مِن بَعْدِ ضَعْفٍ قُوَّةً ثُمَّ جَعَلَ مِن بَعْدِ قُوَّةٍ ضَعْفًا وَشَيْبَةً ۚ يَخْلُقُ مَا يَشَاءُ ۖ وَهُوَ الْعَلِيمُ الْقَدِيرُ ﴿٥٤﴾

54. * అల్లాహ్‌యే మిమ్మల్ని బలహీన స్థితిలో పుట్టించిన వాడు. మళ్ళీ ఆ బలహీన స్థితి, తరువాత మీకు బలాన్నిఇచ్చాడు. ఆ బలం తరువాత మళ్ళీ మిమ్మల్ని బలహీనులుగా, ముసలివారిగా చేశాడు. ఆయన తాను కోరింది సృష్టిస్తాడు. మరియు కేవలం ఆయనే సర్వజ్ఞుడు సర్వసమర్థుడు.

وَيَوْمَ تَقُومُ السَّاعَةُ يُقْسِمُ الْمُجْرِمُونَ مَا لَبِثُوا غَيْرَ سَاعَةٍ ۚ كَذَٰلِكَ كَانُوا يُؤْفَكُونَ ﴿٥٥﴾

55. మరియు ఆ ఘడియ[2] సంభవించిన రోజు, అపరాధులు, ప్రమాణం చేసి: "మేము ఒక ఘడియసేపు కంటే ఎక్కువ కాలం (ప్రపంచంలో) ఉండలేదు"అని అంటారు. ఇదేవిధంగా వారు (ప్రాపంచిక జీవితంలో) భ్రమలో ఉండేవారు.[3]

---

1. ఇటువంటి ఆయత్‌లకు చూడండి, 27:80-81.

2. ఆ ఘడియ అంటే పునరుత్థాన ఘడియ. అదే ఈ లోకపు ఆఖరు ఘడియ.

3. చూడండి, 10:45, 17:52.

www.Quranpdf.blogspot.in

56. మరియు జ్ఞానం మరియు విశ్వాసం అనుగ్రహింపబడినవారు ఇలా అంటారు: ''వాస్తవానికి అల్లాహ్ మూలగ్రంథం[1] ప్రకారం మీరు పునరుత్థానదినంవరకు (ఇహలోకంలో) ఉంటిరి. ఇక ఇదే ఆ పునరుత్థానదినం, కాని నిశ్చయంగా! మీరిది తెలుసుకోలేక పోయారు.''

وَقَالَ الَّذِينَ أُوتُوا الْعِلْمَ وَالْإِيمَانَ لَقَدْ
لَبِثْتُمْ فِي كِتَابِ اللَّهِ إِلَىٰ يَوْمِ الْبَعْثِ ۖ فَهَٰذَا
يَوْمُ الْبَعْثِ وَلَٰكِنَّكُمْ كُنتُمْ لَا تَعْلَمُونَ ﴿٥٦﴾

57. కనుక ఆ రోజు దుర్మార్గులకు, వారి సాకులు ఏ మాత్రం ప్రయోజనకరం కావు మరియు వారికి తమను తాము సరిదిద్దుకొనే అవకాశం కూడా ఇవ్వబడదు.

فَيَوْمَئِذٍ لَّا يَنفَعُ الَّذِينَ ظَلَمُوا مَعْذِرَتُهُمْ
وَلَا هُمْ يُسْتَعْتَبُونَ ﴿٥٧﴾

58. మరియు వాస్తవానికి, మేము ఈ ఖుర్ఆన్‌లో ప్రజలకు, ప్రతిఒక్క విషయపు ఉపమానాన్ని బోధించాము.[2] అయినా నీవు వారివద్దకు ఏ అద్భుత సూచన(ఆయాత్)ను తెచ్చినా, వారిలో సత్యతిరస్కారులైన వారు ఇలా అంటారు: ''మీరు కేవలం బూటకాలే పలుకుతున్నారు.''

وَلَقَدْ ضَرَبْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ مِن كُلِّ
مَثَلٍ ۚ وَلَئِن جِئْتَهُم بِآيَةٍ لَّيَقُولَنَّ الَّذِينَ كَفَرُوا
إِنْ أَنتُمْ إِلَّا مُبْطِلُونَ ﴿٥٨﴾

59. ఈ విధంగా, అల్లాహ్ జ్ఞానహీనుల హృదయాల మీద ముద్రవేస్తాడు.[3]

كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ عَلَىٰ قُلُوبِ الَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٥٩﴾

60. కావున నీవు సహనంవహించు! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం! కావున విశ్వాసహీనులు నిన్ను వ్యాకులపరచరాదు సుమా!

فَاصْبِرْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ ۖ وَلَا يَسْتَخِفَّنَّكَ
الَّذِينَ لَا يُوقِنُونَ ﴿٦٠﴾

---

1. కితాబిల్లాహి: అంటే అల్లాహ్ వ్రాసి ఉంచిన లౌహె మ'హ్ఫూ'జ్, మూల గ్రంథం.

2. చూడండి, 39:27.

3. చూడండి, 2:7.

www.Quranpdf.blogspot.in

31. సూరహ్ లుఖ్మాన్

سُوْرَةُ لُقْمَانَ

ఇంతకు ముందు సూరహ్‌వలే ఈ సూరహ్ కూడా మధ్య మక్కా కాలంలో, హి'జ్రత్‌కు 6-7 సంవత్సరాలకు పూర్వం అవతరింపజేయబడింది. ఈ సమూహంలో ఇది మూడవది. ఇందులో **34** ఆయతులు ఉన్నాయి. దీనిపేరు **12-19** ఆయత్‌లలో నుండి తీసుకోబడింది. లుఖ్మాన్ ('అ.స.) ఒక మంచి జ్ఞానవంతుడు మరియు ప్రజ్ఞుడు.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓمٓ ①

1. అలిఫ్-లామ్-మీమ్.[1]

تِلْكَ آيَاتُ الْكِتَابِ الْحَكِيمِ ②

2. ఇవి వివేకంతో నిండిఉన్న గ్రంథ సూచనలు (ఆయాత్).

هُدًى وَرَحْمَةً لِّلْمُحْسِنِينَ ③

3. (ఇందులో) సజ్జనులకు[2] మార్గదర్శకత్వమూ మరియు కారుణ్యమూ ఉన్నాయి.

الَّذِينَ يُقِيمُونَ الصَّلَاةَ وَيُؤْتُونَ الزَّكَاةَ وَهُم بِالْآخِرَةِ هُمْ يُوقِنُونَ ④

4. (వారికే) ఎవరైతే నమా'జ్‌ను స్థాపించి విధిదానం ('జకాత్) ఇస్తారో[3] మరియు పరలోక జీవితంమీద దృఢమైన నమ్మకం కలిగిఉంటారో;

أُولَٰئِكَ عَلَىٰ هُدًى مِّن رَّبِّهِمْ ۖ وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ⑤

5. అలాంటివారే, తమ ప్రభువు తరఫు నుండి మార్గదర్శకత్వంమీద ఉన్నవారు. మరియు అలాంటివారే సాఫల్యం పొందే వారు.

وَمِنَ النَّاسِ مَن يَشْتَرِي لَهْوَ الْحَدِيثِ لِيُضِلَّ

6. మరియు మానవులలో కొందరు - జ్ఞానం లేక, వ్యర్థ కాలక్షేపం చేసే మాటలను

---

1. ఈ అక్షరాలను ముఖ'త్త'ఆత్, అంటారు. వీటి అర్థం మరియు కొన్ని సూరాహ్‌ల ప్రారంభంలో ఇవి ఎందుకు వ్రాయబడ్డాయో కేవలం అల్లాహ్ (సు.తా.)కు మాత్రమే తెలుసు.

2. ము'హ్సినీన్, ము'హ్సిన్ (ఏ.వ.): దీనికి మూడు అర్థాలున్నాయి. 1) ఉపకారం చేసేవాడు; తన తల్లిదండ్రులకు, బంధువులకు, మొదలైనవారికి. 2) సత్కార్యాలు చేసేవాడు మరియు పాపాలనుండి దూరంగా ఉండేవాడు. 3) అల్లాహ్ (సు.తా.) యొక్క ఆరాధన - భక్తి, శ్రద్ధ, దైవభీతి మరియు ఏకాగ్రతతో - చేసేవాడు.

3. చూడండి, 2:2-4.

www.Quranpdf.blogspot.in

عَنْ سَبِيلِ اللَّهِ بِغَيْرِ عِلْمٍ وَيَتَّخِذَهَا هُزُوًا ۚ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ مُهِينٌ ﴿٦﴾

కొని[1] - ప్రజలను అల్లాహ్ మార్గం నుండి తప్పించేవారున్నారు మరియు వారు దానిని (అల్లాహ్ మార్గాన్ని) పరిహాసం చేస్తుంటారు. అలాంటివారికి అవమానకరమైన శిక్ష పడుతుంది.

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِ آيَاتُنَا وَلَّىٰ مُسْتَكْبِرًا كَأَنْ لَمْ يَسْمَعْهَا كَأَنَّ فِي أُذُنَيْهِ وَقْرًا ۖ فَبَشِّرْهُ بِعَذَابٍ أَلِيمٍ ﴿٧﴾

7. అలాంటి వానికి, మా సూచనలు (ఆయాత్) వినిపింపజేసినప్పుడు, అతని రెండుచెవులలో చెవుడుఉన్నట్లుగా, అతడు వాటిని విననేలేదన్నట్లుగా, అహంకారంతో మరలిపోతాడు.[2] వానికి అతి బాధాకరమైన శిక్ష పడుతుందనే వార్తను వినిపించు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ جَنَّاتُ النَّعِيمِ ﴿٨﴾

8. నిశ్చయంగా, ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలుచేస్తారో, వారి కొరకు పరమానందకరమైన స్వర్గవనాలు ఉంటాయి.

خَالِدِينَ فِيهَا ۖ وَعْدَ اللَّهِ حَقًّا ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٩﴾

9. వారు, శాశ్వతంగా వాటిలో ఉంటారు. ఇది అల్లాహ్ యొక్క సత్యవాగ్దానం. మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

خَلَقَ السَّمَاوَاتِ بِغَيْرِ عَمَدٍ تَرَوْنَهَا ۖ وَأَلْقَىٰ فِي الْأَرْضِ رَوَاسِيَ أَنْ تَمِيدَ بِكُمْ وَبَثَّ فِيهَا مِنْ كُلِّ دَابَّةٍ ۚ وَأَنْزَلْنَا مِنَ السَّمَاءِ مَاءً فَأَنْبَتْنَا فِيهَا مِنْ كُلِّ زَوْجٍ كَرِيمٍ ﴿١٠﴾

10. మీరు చూస్తున్నారు కదా! ఆయన ఆకాశాలను స్థంభాలు లేకుండానే సృష్టించాడు.[3] మరియు భూమిలో పర్వతాలను నాటాడు, అది మీతోపాటు కదలకుండా ఉండాలని;[4] మరియు దానిలో ప్రతిరకమైన ప్రాణిని నివసింపజేశాడు. మరియు మేము ఆకాశంనుండి నీటిని కురిపించి, దానిలో రకరకాల శ్రేష్ఠమైన (పదార్థాలను)[5] ఉత్పత్తిచేశాము.

---

1. అంటే సంగీతం మరియు ఇతర వృథా మాటలలో, విషయాలలో కాలక్షేపం చేయడానికి వాడే వస్తువులు.

2. చూడండి, 23:66-67.

3. చూడండి, 13:2.

4. చూడండి, 16:15.

5. 'జౌజిన్: అంటే ప్రతిరకమైన ధాన్యాలు మరియు ఫలాలు, (ము'హమ్మద్ జూనాగఢి). మరొక అర్థం: రకరకాల జీవరాశి, (నోబుల్ ఖుర్ఆన్). రెండూ సరైనవే. ఇంకా చూడండి, 26:7.

www.Quranpdf.blogspot.in

هَٰذَا خَلْقُ اللَّهِ فَأَرُونِي مَاذَا خَلَقَ الَّذِينَ مِن
دُونِهِ ۚ بَلِ الظَّالِمُونَ فِي ضَلَالٍ مُّبِينٍ ﴿١١﴾

11. ఇదంతా అల్లాహ్ సృష్టియే! ఇక ఆయన తప్ప ఇతరులు ఏమి సృష్టించారో నాకు చూపండి. అలాకాదు ఈ దుర్మార్గులు స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో పడిఉన్నారు.

وَلَقَدْ آتَيْنَا لُقْمَانَ الْحِكْمَةَ أَنِ اشْكُرْ لِلَّهِ ۚ وَمَن يَشْكُرْ
فَإِنَّمَا يَشْكُرُ لِنَفْسِهِ ۖ وَمَن كَفَرَ فَإِنَّ اللَّهَ غَنِيٌّ
حَمِيدٌ ﴿١٢﴾

12. మరియు నిశ్చయంగా, మేము లుఖ్మాన్‌కు వివేకాన్ని ప్రసాదించాము,[1] అతను అల్లాహ్‌కు కృతజ్ఞుడుగా ఉండాలని. మరియు ఎవడైతే ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతాడో, అతడు నిశ్చయంగా, తన మేలుకొరకే కృతజ్ఞతలు తెలుపుతాడు. మరియు కృతఘ్నతకు పాల్పడినవాడు, నిశ్చయంగా అల్లాహ్ స్వయంసమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడని (తెలుసుకోవాలి).

وَإِذْ قَالَ لُقْمَانُ لِابْنِهِ وَهُوَ يَعِظُهُ يَا بُنَيَّ لَا تُشْرِكْ بِاللَّهِ ۖ
إِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ ﴿١٣﴾

13. మరియు (జ్ఞాపకంచేసుకోండి) లుఖ్మాన్ తన కుమారునికి హితబోధ చేస్తూ ఇలా అన్నాడు: "ఓ నా పుత్రుడా! అల్లాహ్‌కు సాటి (భాగస్వాములను) కల్పించకు. నిశ్చయంగా, అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించటం (బహుదైవారాధన) గొప్ప దుర్మార్గము.

وَوَصَّيْنَا الْإِنسَانَ بِوَالِدَيْهِ حَمَلَتْهُ أُمُّهُ وَهْنًا عَلَىٰ
وَهْنٍ وَفِصَالُهُ فِي عَامَيْنِ أَنِ اشْكُرْ لِي وَلِوَالِدَيْكَ
إِلَيَّ الْمَصِيرُ ﴿١٤﴾

14. "మరియు (అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు): 'మేము మానవునకు తన తల్లిదండ్రుల యెడల మంచితనంతో మెలగటం విధిగాజేశాము. అతని తల్లి అతనిని బలహీనతపై బలహీనతను సహిస్తూ (తన గర్భంలో) భరిస్తుంది. మరియు ఆ బిడ్డ చనుపాలు మాన్పించే గడువు రెండు సంవత్సరాలు. నీవు నాకు మరియు నీ తల్లిదండ్రులకు కృతజ్ఞుడవై ఉండు. నీకు నా వైపునకేమరలి రావలసి ఉన్నది.[2]

---

1. లుఖ్మాన్ ('అ.స.): ఒక మహా సత్పురుషుడు. అల్లాహ్ (సు.తా.) అతనికి ('అ.స.) మంచి జ్ఞానం, దూరదృష్టి, దైవభీతి మరియు వివేచనాశక్తిని ప్రసాదించాడు.

2. చూడండి, 17:23-24.

www.Quranpdf.blogspot.in

وَإِنْ جَٰهَدَاكَ عَلَىٰٓ أَن تُشْرِكَ بِى مَا لَيْسَ لَكَ بِهِۦ
عِلْمٌ فَلَا تُطِعْهُمَا ۖ وَصَاحِبْهُمَا فِى ٱلدُّنْيَا مَعْرُوفًا ۖ
وَٱتَّبِعْ سَبِيلَ مَنْ أَنَابَ إِلَىَّ ۚ ثُمَّ إِلَىَّ مَرْجِعُكُمْ
فَأُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿١٥﴾

15. '' 'మరియు ఒకవేళ వారిరువురు - నీవు ఎరగని దానిని - నాకు (అల్లాహ్‌కు) భాగస్వామిగా చేర్చమని, నిన్ను బలవంతం చేస్తే, వారి మాటను నీవు ఏ మాత్రం వినకు.[1] మరియు ఇహలోక విషయాలలో ధర్మ సమ్మతమైన వాటిలో వారికి తోడుగాఉండు. మరియు పశ్చాత్తాపంతో నా వైపుకు మరలేవాని మార్గాన్ని అనుసరించు. తరువాత మీరంతా నావైపునకే మరలి రావలసి ఉన్నది. అప్పుడు నేను మీరు చేసే కర్మలను గురించి మీకు తెలుపుతాను.'

يَٰبُنَىَّ إِنَّهَآ إِن تَكُ مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ
فَتَكُن فِى صَخْرَةٍ أَوْ فِى ٱلسَّمَٰوَٰتِ أَوْ فِى ٱلْأَرْضِ
يَأْتِ بِهَا ٱللَّهُ ۚ إِنَّ ٱللَّهَ لَطِيفٌ خَبِيرٌ ﴿١٦﴾

16. ''ఓ నా కుమారా! ఒక వేళ నీ కర్మ ఆవగింజంత ఉండి, అది ఒక పెద్ద రాతి బండలో గానీ, ఆకాశాలలో గానీ లేదా భూమిలో గానీ దాగివున్నా, అల్లాహ్ దానిని తప్పక (వెలుగులోకి) తెస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ ఎంతో సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసిన వాడు.

يَٰبُنَىَّ أَقِمِ ٱلصَّلَوٰةَ وَأْمُرْ بِٱلْمَعْرُوفِ وَٱنْهَ
عَنِ ٱلْمُنكَرِ وَٱصْبِرْ عَلَىٰ مَآ أَصَابَكَ ۖ إِنَّ ذَٰلِكَ
مِنْ عَزْمِ ٱلْأُمُورِ ﴿١٧﴾

17. ''ఓ నా కుమారా! నమా'జ్‌ను స్థాపించు మరియు ధర్మాన్ని ఆదేశించు మరియు అధర్మాన్ని నిషేధించు, ఆపదలో సహనంవహించు. నిశ్చయంగా, ఇవి ఎంతో *గట్టిగా ఆజ్ఞాపించబడిన విషయాలు.*[2]

وَلَا تُصَعِّرْ خَدَّكَ لِلنَّاسِ وَلَا تَمْشِ فِى ٱلْأَرْضِ
مَرَحًا ۖ إِنَّ ٱللَّهَ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُورٍ ﴿١٨﴾

18. ''మరియు నీ చెంపలను *గర్వంతో, ప్రజల యెదుట ఉబ్బించకు.*[3] మరియు భూమిపై అహంకారంతో నడవకు. నిశ్చయంగా, అల్లాహ్ డాంబికాలు చెప్పుకొని, విర్రవీగే వాడంటే ఇష్టపడడు.

---

1. చూడండి, 29:8.

2. వంకర అక్షరా (*Italics*)లలో ఉన్నది నోబుల్ ఖుర్ఆన్‌లో ఉన్న తాత్పర్యం.

3. పైన ఉన్నది ముహమ్మద్ జూనాగఢీ గారి తాత్పర్యం. ఈ వాక్యపు తాత్పర్యం నోబుల్ ఖుర్ఆన్‌లో ఇలా ఉంది:''ప్రజలతో ముఖం ప్రక్కకు త్రిప్పుకొని (చిట్లించుకొని) *గర్వంతో* మాట్లాడకు.''

www.Quranpdf.blogspot.in

19. ''మరియు నీ నడకలలో వినమ్రత పాటించు.[1] మరియు నీ స్వరాన్నితగ్గించు. నిశ్చయంగా, స్వరాలలో అన్నిటికంటే కరకైన (వినసొంపుకానిది) గాడిద స్వరమే!''

وَاقْصِدْ فِي مَشْيِكَ وَاغْضُضْ مِنْ صَوْتِكَ ۚ
إِنَّ أَنْكَرَ الْأَصْوَاتِ لَصَوْتُ الْحَمِيرِ ﴿١٩﴾

20. ఏమీ? ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న సకల వస్తువులను వాస్తవానికి అల్లాహ్ మీకు ఉపయుక్తంగాచేశాడనీ[2] మరియు ఆయన బహిరంగం గానూ మరియు గోప్యం గానూ తన అనుగ్రహాలను, మీకు ప్రసాదించాడనీ, మీకు తెలియదా? మరియు ప్రజలలో కొందరు ఎలాంటి జ్ఞానం, మార్గదర్శకత్వం మరియు వెలుగు చూపే స్పష్టమైన గ్రంథం లేనిదే అల్లాహ్‌ను గురించి వాదులాడేవారున్నారు!

أَلَمْ تَرَوْا أَنَّ اللَّهَ سَخَّرَ لَكُمْ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي
الْأَرْضِ وَأَسْبَغَ عَلَيْكُمْ نِعَمَهُ ظَاهِرَةً وَبَاطِنَةً ۗ وَمِنَ
النَّاسِ مَنْ يُجَادِلُ فِي اللَّهِ بِغَيْرِ عِلْمٍ وَلَا هُدًى
وَلَا كِتَابٍ مُنِيرٍ ﴿٢٠﴾

21. మరియు వారితో: ''అల్లాహ్ అవతరింపజేసిన దానిని అనుసరించండి!'' అని అన్నప్పుడు, వారు: ''కాదు మా తండ్రి తాతలు నడిచిన మార్గాన్నే మేము అనుసరిస్తాము.'' అని అంటారు. ఏమీ? షైతాన్ వారిని భగభగమండే అగ్ని వైపునకు ఆహ్వానిస్తున్నప్పటికీ, (వారు అలాంటి మార్గాన్నే అనుసరిస్తారా)?[3] (1/2)

وَإِذَا قِيلَ لَهُمُ اتَّبِعُوا مَا أَنْزَلَ اللَّهُ قَالُوا بَلْ
نَتَّبِعُ مَا وَجَدْنَا عَلَيْهِ آبَاءَنَا ۚ أَوَلَوْ كَانَ الشَّيْطَانُ
يَدْعُوهُمْ إِلَىٰ عَذَابِ السَّعِيرِ ﴿٢١﴾

22. * ఎవడైతే, తన ముఖాన్ని (తనను తాను) అల్లాహ్‌కు సమర్పించుకొని[4] సజ్జనుడై ఉంటాడో, అలాంటి వాడు నిస్సందేహంగా దృఢమైన ఆధారాన్ని పట్టుకున్నవాడే! మరియు సకల వ్యవహారాల ముగింపు (తీర్పు) అల్లాహ్ వద్దనే ఉంది.

وَمَنْ يُسْلِمْ وَجْهَهُ إِلَى اللَّهِ وَهُوَ مُحْسِنٌ فَقَدِ
اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقَىٰ ۗ وَإِلَى اللَّهِ عَاقِبَةُ
الْأُمُورِ ﴿٢٢﴾

---

1. చూడండి, 25:63.

2. చూడండి, 14:32-33.

3. చూడండి, 2:14 మరియు 15:17.

4. చూడండి, 2:112.

www.Quranpdf.blogspot.in

وَمَنْ كَفَرَ فَلَا يَحْزُنْكَ كُفْرُهُۥٓ ۚ إِلَيْنَا مَرْجِعُهُمْ فَنُنَبِّئُهُم بِمَا عَمِلُوٓا۟ ۚ إِنَّ ٱللَّهَ عَلِيمٌۢ بِذَاتِ ٱلصُّدُورِ ﴿٢٣﴾

23. మరియు సత్యాన్ని తిరస్కరించేవాని, తిరస్కారం నిన్ను దుఃఖానికి గురిచేయకూడదు. వారందరి మరలింపు మా వైపునకే ఉంది; అప్పుడు మేము వారు చేసిన కర్మలను వారికి తెలుపుతాము. నిశ్చయంగా, అల్లాహ్‌కు హృదయాలలో ఉన్న విషయాలు సైతం బాగా తెలుసు.

نُمَتِّعُهُمْ قَلِيلًا ثُمَّ نَضْطَرُّهُمْ إِلَىٰ عَذَابٍ غَلِيظٍ ﴿٢٤﴾

24. మేము వారిని కొంతకాలం సుఖాలను అనుభవించనిస్తాము. ఆ తరువాత మేము వారిని కఠినమైన శిక్ష వైపుకు త్రోస్తాము.

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ لَيَقُولُنَّ ٱللَّهُ ۚ قُلِ ٱلْحَمْدُ لِلَّهِ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿٢٥﴾

25. ఒకవేళ మీరు వారిని: ''ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించింది ఎవరు?'' అని అడిగితే! వారు నిస్సంకోచంగా అంటారు: ''అల్లాహ్!'' అని. వారితో అను: ''సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే!'' కాని వారిలో చాలా మందికి ఇది తెలియదు.

لِلَّهِ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۚ إِنَّ ٱللَّهَ هُوَ ٱلْغَنِىُّ ٱلْحَمِيدُ ﴿٢٦﴾

26. ఆకాశాలలో మరియు భూమిలో నున్న సమస్తమూ అల్లాహ్‌కే చెందుతుంది. నిశ్చయంగా, అల్లాహ్! కేవలం ఆయనే సర్వసంపన్నుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు.

وَلَوْ أَنَّمَا فِى ٱلْأَرْضِ مِن شَجَرَةٍ أَقْلَٰمٌ وَٱلْبَحْرُ يَمُدُّهُۥ مِنۢ بَعْدِهِۦ سَبْعَةُ أَبْحُرٍ مَّا نَفِدَتْ كَلِمَٰتُ ٱللَّهِ ۗ إِنَّ ٱللَّهَ عَزِيزٌ حَكِيمٌ ﴿٢٧﴾

27. ఒకవేళ వాస్తవానికి, భూమిలో ఉన్న వృక్షాలన్నీ కలములై ఈ సముద్రం మరియు దానితో పాటు అటువంటి ఏడు సముద్రాల (నీళ్ళంతా) సిరాగా ఉన్నా, అల్లాహ్ మాటలు (సూచనలు వ్రాయటానికి) పూర్తికావు. నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.[1]

مَّا خَلْقُكُمْ وَلَا بَعْثُكُمْ إِلَّا كَنَفْسٍ وَٰحِدَةٍ ۗ إِنَّ ٱللَّهَ سَمِيعٌۢ بَصِيرٌ ﴿٢٨﴾

28. మీ అందరినీ సృష్టించటం మరియు తిరిగి (సజీవులుగా) లేపటం ఆయనకు ఒక మానవుణ్ణి (సృష్టించి, తిరిగిలేపడం వంటిదే).

---

1. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 18:109.

www.Quranpdf.blogspot.in

నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు.

اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ
فِي الَّيْلِ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ كُلٌّ يَّجْرِيْٓ اِلٰٓى
اَجَلٍ مُّسَمًّى وَّاَنَّ اللّٰهَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿٢٩﴾

29. ఏమీ? నీకు తెలియదా (చూడటంలేదా)? నిశ్చయంగా, అల్లాహ్ రాత్రిని పగటిలోనికి ప్రవేశింపజేస్తున్నాడని మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింపజేస్తున్నాడని.[1] మరియు సూర్యుణ్ణి మరియు చంద్రుణ్ణి నియమబద్ధులుగా చేసిఉంచాడనీ ప్రతి ఒక్కటీ ఒక నిర్ణీతకాలంలో మరియు (పరిధిలో) తిరుగుతూ ఉంటాయనీ[2] మరియు నిశ్చయంగా మీరు చేసేదంతా అల్లాహ్ ఎరుగునని?

ذٰلِكَ بِاَنَّ اللّٰهَ هُوَ الْحَقُّ وَاَنَّ مَا يَدْعُوْنَ مِنْ دُوْنِهِ
الْبَاطِلُ وَاَنَّ اللّٰهَ هُوَ الْعَلِيُّ الْكَبِيْرُ ﴿٣٠﴾

30. ఇదంతా ఎందుకంటే! నిశ్చయంగా అల్లాహ్, కేవలం ఆయనే సత్యం. మరియు ఆయనను వదలి వారు ఆరాధించేవన్నీ అసత్యాలు మరియు నిశ్చయంగా అల్లాహ్! కేవలం ఆయనే మహోన్నతుడు, మహనీయుడు (గొప్పవాడు).

اَلَمْ تَرَ اَنَّ الْفُلْكَ تَجْرِيْ فِي الْبَحْرِ بِنِعْمَتِ اللّٰهِ
لِيُرِيَكُمْ مِّنْ اٰيٰتِهٖ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّكُلِّ صَبَّارٍ
شَكُوْرٍ ﴿٣١﴾

31. ఏమీ? నీకు తెలియదా? మీకు కొన్ని సూచనలను తెలుపటానికి, అల్లాహ్ అనుగ్రహంతో, ఓడ సముద్రంలో పయనం చేస్తున్నదనీ? నిశ్చయంగా, ఇందులో సహనం వహించే ప్రతివానికి, కృతజ్ఞునికి, ఎన్నో సూచనలున్నాయి.

وَاِذَا غَشِيَهُمْ مَّوْجٌ كَالظُّلَلِ دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ
الدِّيْنَ ۚ فَلَمَّا نَجّٰىهُمْ اِلَى الْبَرِّ فَمِنْهُمْ
مُّقْتَصِدٌ ۭ وَمَا يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا كُلُّ خَتَّارٍ كَفُوْرٍ ﴿٣٢﴾

32. మరియు వారిని సముద్రపు అల, మేఘంగా క్రమ్ముకున్నపుడు, వారు పరిపూర్ణ భక్తితో అల్లాహ్‌నే వేడుకుంటారు. కాని ఆయన వారిని రక్షించి ఒడ్డుకు చేర్చిన తరువాత

---

1. అంటే చలికాలంలో రాత్రి పెద్దదై పగలు చిన్నదవటం మరియు వేసవి కాలంలో పగలు పెద్దదయి రాత్రి చిన్నదవటం.

2. ఈ నిర్ణీతకాలం, పునరుత్థానదినం కావచ్చు లేక అవి తమ పరిధిలో ఒకసారి చుట్టు తిరిగి మరల మొదటి స్థానానికి వచ్చుటకు పట్టే కాలం కావచ్చు.

www.Quranpdf.blogspot.in

వారిలో కొందరు (విశ్వాస-అవిశ్వాసాల) మధ్య ఆగిపోతారు.[1] మరియు మా సూచనలను, కేవలం విశ్వాసఘాతకులు, కృతఘ్నులైన వారు మాత్రమే, తిరస్కరిస్తారు.

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُوا۟ رَبَّكُمْ وَٱخْشَوْا۟ يَوْمًا لَّا يَجْزِى وَالِدٌ عَن وَلَدِهِۦ وَلَا مَوْلُودٌ هُوَ جَازٍ عَن وَالِدِهِۦ شَيْـًٔا ۚ إِنَّ وَعْدَ ٱللَّهِ حَقٌّ ۖ فَلَا تَغُرَّنَّكُمُ ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَا وَلَا يَغُرَّنَّكُم بِٱللَّهِ ٱلْغَرُورُ ﴿٣٣﴾

33. ఓ మానవులారా! మీ ప్రభువునందే భయభక్తులు కలిగి ఉండండి, మరియు ఆ దినానికి భయపడండి, (ఏనాడైతే) తండ్రి తన కుమారునికి నష్టపరిహారం చెల్లించలేడో మరియు ఏ కుమారుడు కూడా తన తండ్రికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేడో! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం! కావున ఈ ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసానికి గురిచేయనివ్వకూడదు. మరియు ఆ వంచకుణ్ణి (షైతానును) మిమ్మల్ని అల్లాహ్ విషయంలో వంచనకు గురిచేయ నివ్వకూడదు సుమా!

إِنَّ ٱللَّهَ عِندَهُۥ عِلْمُ ٱلسَّاعَةِ وَيُنَزِّلُ ٱلْغَيْثَ وَيَعْلَمُ مَا فِى ٱلْأَرْحَامِ ۖ وَمَا تَدْرِى نَفْسٌ مَّاذَا تَكْسِبُ غَدًا ۖ وَمَا تَدْرِى نَفْسٌۢ بِأَىِّ أَرْضٍ تَمُوتُ ۚ إِنَّ ٱللَّهَ عَلِيمٌ خَبِيرٌۢ ﴿٣٤﴾

34. నిశ్చయంగా, ఆ (అంతిమ) ఘడియ జ్ఞానం, కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. మరియు ఆయనే వర్షం కురిపించేవాడు మరియు గర్భాలలో ఉన్నదాని విషయం తెలిసినవాడు. మరియు తాను రేపు ఏమి సంపాదిస్తాడో, ఏ మానవుడు కూడా ఎరుగడు. మరియు ఏ మానవుడు కూడా తాను ఏ భూభాగంలో మరణిస్తాడో కూడా ఎరుగడు.[2] నిశ్చయంగా, అల్లాహ్ మాత్రమే సర్వజ్ఞుడు, సమస్తం తెలిసినవాడు (ఎరిగినవాడు).

---

1. చూడండి, 17:67 మరియు 29:65.

2. పై ఐదు అగోచర విషయల జ్ఞానం కేవలం అల్లాహ్‌కే ఉంది అవి: 1) అంతిమ ఘడియ సమయం, 2) వర్షం వచ్చే సమయం, 3) మాతృ గర్భంలో ఉన్నదాని గతి, 4) రేపు సంభవించబోయే విషయం మరియు 5) మానవుని మరణ స్థానం ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

32. సూరహ్ అస్-సజ్దహ్

سُوْرَةُ السَّجْدَة

అస్-సజ్దహ్: సాష్టాంగం. ఇది చివరి మక్కా సూరాహ్‌లలోనిది. సూరహ్ అల్-ము'మినూన్ (23) తరువాత అవతరింపజేయబడింది. దీనిపేరు **15**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది సూరహ్ అల్-'అంకబూత్ (29)తో మొదలైన నాల్గు సూరాహ్‌లలో 4 వది, చివరిది. దైవప్రవక్త ('స'అస) జుము'అహ్ రోజు ఫ'జ్ర్ నమా'జ్‌లో మొదటి రక'అత్‌లో ఈ సూరహ్ మరియు రెండవ రక'అత్‌లో సూరహ్ అల్-ఇన్సాన్ (76), చదివేవారు, (బు'ఖారీ, ముస్లిం). దైవప్రవక్త ('స'అస) రాత్రి నిద్రపోయే ముందు ఈ సూరహ్ మరియు సూరహ్ అల్-ముల్క్ (67) చదివేవారు, (తిర్మి'జీ' 892; అ'హ్మద్ 3/340). ఇందులో **30** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. అలిఫ్-లామ్-మీమ్.

الٓمّٓ ۚ

2. నిస్సంకోచంగా, ఈ గ్రంథ (ఖుర్ఆన్) అవతరణ సర్వలోకాల ప్రభువు తరఫు నుండియే ఉంది.

تَنْزِيْلُ الْكِتٰبِ لَا رَيْبَ فِيْهِ مِنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۗ

3. ఏమీ? వారు (అవిశ్వాసులు): "ఇతనే (ము'హమ్మదే) దీనిని కల్పించాడు." అని అంటున్నారా?[1] అలాకాదు! వాస్తవానికి ఇది నీ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యం. నీకు పూర్వం హెచ్చరించే వారెవ్వరూ రాని జాతివారికి నీవు హెచ్చరిక చేయటానికి, బహుశా వారు మార్గదర్శకత్వం పొందుతా రేమోనని!

اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ۚ بَلْ هُوَ الْحَقُّ مِنْ رَّبِّكَ لِتُنْذِرَ قَوْمًا مَّآ اَتٰىهُمْ مِّنْ نَّذِيْرٍ مِّنْ قَبْلِكَ لَعَلَّهُمْ يَهْتَدُوْنَ

4. అల్లాహ్, ఆయనే ఆకాశాలను భూమిని మరియు వాటి మధ్య ఉన్నదంతా ఆరు దినము (అయ్యామ్)లలో[2] సృష్టించాడు, ఆ

اَللهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۗ مَا لَكُمْ مِّنْ

---

1. అలాంటప్పుడు వారిని ఇలాంటి గ్రంథాన్ని రచించి తెమ్మను? అనే ప్రశ్నకు చూడండి, 17:88, 52:34. ఇలాంటి 10 సూరాహ్‌లనైనా రచించి తెమ్మను? అనే ప్రశ్నకు, 11:13. ఇలాంటి ఒక్క సూరహ్‌నైనా రచించి తెమ్మను? అనే ప్రశ్నకు, 2:23, 10:38.

2. చూడండి, 7:54 వ్యాఖ్యానం 1.

www.Quranpdf.blogspot.in

دُونِهِۦ مِن وَلِيٍّ وَلَا شَفِيعٍ ۚ أَفَلَا تَتَذَكَّرُونَ ۝٤

తరువాత సింహాసనాన్ని (’అర్ష్‌ను) అధిష్ఠించాడు. ఆయన తప్ప మీకు మరొక సంరక్షకుడు గానీ, సిఫారసు చేసేవాడుగానీ ఎవ్వడూ లేడు, అయినా మీరు హితబోధ గ్రహించరా?

يُدَبِّرُ ٱلْأَمْرَ مِنَ ٱلسَّمَآءِ إِلَى ٱلْأَرْضِ ثُمَّ يَعْرُجُ إِلَيْهِ
فِى يَوْمٍ كَانَ مِقْدَارُهُۥٓ أَلْفَ سَنَةٍ مِّمَّا تَعُدُّونَ ۝٥

5. ఆయనే ఆకాశంనుండి భూమివరకు ప్రతి వ్యవహారాన్ని నడిపిస్తున్నాడు; తరువాత అంతా ఒకే దినమున,[1] ఆయన వద్దకు పోయి చేరుతుంది; దాని (ఆ దినపు) పరిమాణం మీ లెక్క ప్రకారం వేయిసంవత్సరాలు.

ذَٰلِكَ عَٰلِمُ ٱلْغَيْبِ وَٱلشَّهَٰدَةِ ٱلْعَزِيزُ ٱلرَّحِيمُ ۝٦

6. ఆయన (అల్లాహ్)యే అగోచర మరియు గోచర విషయాల జ్ఞానం గలవాడు, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

ٱلَّذِىٓ أَحْسَنَ كُلَّ شَىْءٍ خَلَقَهُۥ ۖ وَبَدَأَ خَلْقَ
ٱلْإِنسَٰنِ مِن طِينٍ ۝٧

7. ఆయన తాను సృష్టించిన ప్రతిదానిని ఉత్తమరీతిలో చేశాడు. మరియు మానవ సృష్టిని మట్టితో ప్రారంభించాడు.[2]

ثُمَّ جَعَلَ نَسْلَهُۥ مِن سُلَٰلَةٍ مِّن مَّآءٍ مَّهِينٍ ۝٨

8. తరువాత అతని సంతతిని ఒక అధమమైన ద్రవపదార్థపు సారం (వీర్యం)తో చేశాడు.

ثُمَّ سَوَّىٰهُ وَنَفَخَ فِيهِ مِن رُّوحِهِۦ ۖ وَجَعَلَ لَكُمُ ٱلسَّمْعَ
وَٱلْأَبْصَٰرَ وَٱلْأَفْـِٔدَةَ ۚ قَلِيلًا مَّا تَشْكُرُونَ ۝٩

9. ఆ తరువాత, అతనిని యుక్తమైన రూపంలో తీర్చిదిద్ది, అతనిలో తన (నుండి) ప్రాణం (ఆత్మ) ఊదాడు.[3] మరియు మీకు వినేశక్తిని, చూసేశక్తిని మరియు హృదయాలను (అర్థంచేసుకునే శక్తిని) ఇచ్చాడు. (అయినా)

---

1. అంటే ఇది పునరుత్థానదినం అని, కొందరు వ్యాఖ్యాతలు బోధించారు. అది చాలా కష్టతరమైన దినం కావటం వల్ల వేయి సంవత్సరాలవలే కనిపిస్తుంది. చూడండి, 22:47లో కూడా: “..మరియు నిశ్చయంగా, నీ ప్రభువు వద్ద ఒక్క దినం, మీ లెక్కల ప్రకారం వేయి సంవత్సరాలకు సమానమైనది.” అని ఉంది. కాని 70:4లో:“యాభై వేల సంవత్సరాలకు సమానమైన (ప్రమాణం గల) ఒక రోజులో, దేవదూతలు మరియు ఆత్మ (జిబ్రీల్ ’అ.స.) ఆయన (సు.తా.) వద్దకు అధిరోహిస్తారు.” అని, ఉంది. అంటే వారు అంత తీవ్రంగా ప్రయాణం చేస్తారన్నమాట.

2. చూడండి, 23:12.

3. చూడండి, 15:29, 38:72.

www.Quranpdf.blogspot.in

మీరు కృతజ్ఞతలు తెలుపుకునేది చాలా తక్కువ!

وَقَالُوٓا أَءِذَا ضَلَلْنَا فِى ٱلْأَرْضِ أَءِنَّا لَفِى خَلْقٍ
جَدِيدٍ ۚ بَلْ هُم بِلِقَآءِ رَبِّهِمْ كَٰفِرُونَ ⑩

10. మరియు వారు (అవిశ్వాసులు) అంటున్నారు: "ఏమీ? మేము నశించి, మట్టిలో కలిసిపోయినా, మేము మళ్ళీ క్రొత్తగా సృష్టించబడతామా?" అది కాదు! వారు తమ ప్రభువుతో కాబోయే సమావేశాన్ని తిరస్కరిస్తున్నారు.[1] (5/8)

قُلْ يَتَوَفَّىٰكُم مَّلَكُ ٱلْمَوْتِ ٱلَّذِى وُكِّلَ بِكُمْ ثُمَّ
إِلَىٰ رَبِّكُمْ تُرْجَعُونَ ⑪

11. * వారితో ఇలా అను: "మీపై నియమించబడిన మృత్యుదూత మీ ప్రాణం తీస్తాడు. ఆ తరువాత మీరు మీ ప్రభువు వద్దకు మరలింపబడతారు."

وَلَوْ تَرَىٰٓ إِذِ ٱلْمُجْرِمُونَ نَاكِسُوا رُءُوسِهِمْ عِندَ رَبِّهِمْ
رَبَّنَآ أَبْصَرْنَا وَسَمِعْنَا فَٱرْجِعْنَا نَعْمَلْ صَٰلِحًا إِنَّا
مُوقِنُونَ ⑫

12. మరియు (పునరుత్థాన దినమున) ఈ అపరాధులు, తమ ప్రభువు సమక్షంలో, ఏ విధంగా తమ తలలు వంచుకొని నిలబడి ఉంటారో, నీవు చూడగలిగితే! వారు: "ఓ మా ప్రభూ! మేమిప్పుడు చూశాము మరియు విన్నాము, కావున మమ్మల్ని తిరిగి (భూలోకానికి) పంపించు. మేము సత్కార్యాలు చేస్తాము, నిశ్చయంగా, మాకు ఇప్పుడు నమ్మకం కలిగింది." అని అంటారు.

وَلَوْ شِئْنَا لَءَاتَيْنَا كُلَّ نَفْسٍ هُدَىٰهَا وَلَٰكِنْ حَقَّ
ٱلْقَوْلُ مِنِّى لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنَ ٱلْجِنَّةِ وَٱلنَّاسِ
أَجْمَعِينَ ⑬

13. మరియు, మేము కోరినట్లయితే, ప్రతి వ్యక్తికి (ఆత్మకు) దాని మార్గదర్శకత్వం చేసి ఉండేవారము.[2] కాని, నేను: "నిశ్చయంగా జిన్నాతులు మరియు మానవులందరితో నరకాన్ని నింపివేస్తాను." అని పలికిన, నా మాట సత్యమయ్యింది.[3]

---

1. చూడండి, 13:5.

2. చూడండి, 26:4. అల్లాహ్ (సు.తా.) ఎవ్వరినీ సన్మార్గం మీద ఉండటానికి బలవంతంచేయడు కాని మార్గదర్శకత్వంచేస్తాడు. దానిని అనుసరించనివాడు శిక్షకు గురిఅవుతాడు.

3. ఇటువంటి వాక్యాలకు చూడండి, 7:18 మరియు 11:119.

www.Quranpdf.blogspot.in

فَذُوقُوا بِمَا نَسِيتُمْ لِقَاءَ يَوْمِكُمْ هَٰذَا إِنَّا نَسِينَاكُمْ ۖ وَذُوقُوا عَذَابَ الْخُلْدِ بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿١٤﴾

14. కావున మీరు మీయొక్క ఈనాటి సమావేశాన్ని మరచిపోయిన దాని ఫలితాన్ని రుచిచూడండి. నిశ్చయంగా, మేము కూడా మిమ్మల్ని మరచిపోయాము. మరియు మీరు మీకర్మల ఫలితమైన ఈ శాశ్వత శిక్షను రుచిచూడండి!

إِنَّمَا يُؤْمِنُ بِآيَاتِنَا الَّذِينَ إِذَا ذُكِّرُوا بِهَا خَرُّوا سُجَّدًا وَسَبَّحُوا بِحَمْدِ رَبِّهِمْ وَهُمْ لَا يَسْتَكْبِرُونَ ۩ ﴿١٥﴾

15. నిశ్చయంగా వారే, మా సూచనలు (ఆయాత్) వారికి బోధించినప్పుడు, వాటిని విశ్వసించి సాష్టాంగం (సజ్దా)లో పడిపోతారు మరియు తమప్రభువు పవిత్రతను కొనియాడుతారు మరియు ఆయనను స్తుతిస్తారు మరియు వారెన్నడూ గర్వపడరు; ۩

تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ يَدْعُونَ رَبَّهُمْ خَوْفًا وَطَمَعًا وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ﴿١٦﴾

16. వారు (రాత్రులలో) తమ ప్రక్కలను తమ పరుపులనుండి దూరంచేసి, తమ ప్రభువును భయంతో మరియు ఆశతో వేడుకుంటారు[1] మరియు మేము వారికి ప్రసాదించిన జీవనోపాధినుండి ఖర్చుచేస్తారు.

فَلَا تَعْلَمُ نَفْسٌ مَّا أُخْفِيَ لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١٧﴾

17. కాని వారికి, వారి కర్మల ఫలితంగా వారి కొరకు (పరలోకంలో) కళ్ళకు చలువనిచ్చే ఎటువంటి సామాగ్రి దాచిపెట్టబడి ఉందో ఏ ప్రాణికీ తెలియదు.[2]

أَفَمَن كَانَ مُؤْمِنًا كَمَن كَانَ فَاسِقًا ۚ لَّا يَسْتَوُونَ ﴿١٨﴾

18. ఏమీ? విశ్వాసి అయినవాడు (దైవభీతిలేని) అవిధేయునితో సమానుడా? (కాదు)! వారు సరిసమానులు కాలేరు.[3]

أَمَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ فَلَهُمْ جَنَّاتُ

19. ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలు చేస్తారో, వారికి వారి కర్మలకు ఫలితంగా,

---

1. రాత్రులలో లేచి తహజ్జుద్ (నఫిల్) నమాజులు చేస్తారు.

2. 'హదీస్' ఖుద్సీ: నేను నా పుణ్యాత్ములైన దాసులకొరకు స్వర్గంలో సిద్ధపరచి ఉంచిన వాటిని ఇంతవరకు ఏ కన్నూ చూడలేదు, ఏచెవీ వినలేదు మరియు ఏ మానవుడు కూడా వాటిని గురించి ఆలోచించలేడు, ('స'హీ'హ్ బు'ఖారీ మరియు 'స.ముస్లిం).

3. ఇటువంటి ఆయతులకు చూడండి, 45:21, 38:28, 59:20 మొదలైనవి.

www.Quranpdf.blogspot.in

الْمَأْوَىٰ نُزُلًا بِمَا كَانُوا يَعْمَلُونَ ١٩

వారి ఆతిథ్యం కొరకు స్వర్గవనాలలో నివాసాలుంటాయి.

وَأَمَّا الَّذِينَ فَسَقُوا فَمَأْوَاهُمُ النَّارُ كُلَّمَا أَرَادُوا أَن يَخْرُجُوا مِنْهَا أُعِيدُوا فِيهَا وَقِيلَ لَهُمْ ذُوقُوا عَذَابَ النَّارِ الَّذِي كُنتُم بِهِ تُكَذِّبُونَ ٢٠

20. ఇక ఎవరైతే, విద్రోహవైఖరి అవలంబిస్తారో, వారి నివాసం నరకాగ్నియే. ప్రతిసారి వారు దానినుండి బయటపడటానికి ప్రయత్నించినపుడల్లా, వారందులోకి తిరిగి నెట్టబడతారు. మరియు వారితో ఇలా అనబడుతుంది: "మీరు తిరస్కరిస్తూ ఉండిన నరకాగ్ని శిక్షను చవిచూడండి."

وَلَنُذِيقَنَّهُم مِّنَ الْعَذَابِ الْأَدْنَىٰ دُونَ الْعَذَابِ الْأَكْبَرِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ٢١

21. మరియు ఆ పెద్ద శిక్షకు ముందు మేము (ఇహలోకంలో) వారికి సమీప శిక్షను రుచిచూపుతాము.[1] బహుశా, వారు (పశ్చాత్తాపపడి సత్కార్యాల వైపునకు) మరలి వస్తారేమోనని!

وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِآيَاتِ رَبِّهِ ثُمَّ أَعْرَضَ عَنْهَا إِنَّا مِنَ الْمُجْرِمِينَ مُنتَقِمُونَ ٢٢

22. మరియు తన ప్రభువు సూచన (ఆయాత్)ల ద్వారా హితబోధ చేయబడిన తరువాత కూడా, వాటి నుండి విముఖుడయ్యే వానికంటే ఎక్కువ దుర్మార్గుడెవడు? నిశ్చయంగా, మేము అలాంటి అపరాధులకు ప్రతీకారం[2] చేసి తీరుతాము.

وَلَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ فَلَا تَكُن فِي مِرْيَةٍ مِّن لِّقَائِهِ وَجَعَلْنَاهُ هُدًى لِّبَنِي إِسْرَائِيلَ ٢٣

23. మరియు వాస్తవంగా, మేము మూసాకు గ్రంథాన్ని ఇచ్చాము. కావున, (ఓ ప్రవక్తా)! నీవు అతనిని (ఇస్రా' రాత్రిలో) కలుసుకోబోయే విషయాన్ని గురించి సందేహంలోపడకు.[3] మరియు మేము దానిని

---

1. చూడండి, 52:47.

2. **అల్-ముంతఖిమ్** (సేకరించబడిన పదం): ప్రతీకారం తీర్చుకునే, ప్రతీకారం చేసే, దుష్టులను శిక్షించే వాడు. చూడండి, 30:47.

3. మహాప్రవక్త ('స'అస) మె'అరాజ్ రాత్రిలో మూసా ('అ.స.)ను కలుసుకున్నప్పుడు అతను, దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)కు, అల్లాహ్ (సు.తా.)ను వేడుకొని, నమా'జ్‌ల సంఖ్యను, తగ్గించుకోమని సలహా ఇచ్చిన విషయాన్ని ఈ ఆయత్ సూచిస్తుందని వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు.

www.Quranpdf.blogspot.in

(తౌరాత్‌ను) ఇస్రాయీ'ల్ సంతతివారికి మార్గదర్శకత్వంగా చేశాము.[1]

وَجَعَلْنَا مِنْهُمْ أَئِمَّةً يَهْدُونَ بِأَمْرِنَا لَمَّا صَبَرُوا ۖ وَكَانُوا بِآيَاتِنَا يُوقِنُونَ ﴿٢٤﴾

24. మరియు మేము (ఇస్రాయీ'ల్ సంతతి) వారిలోనుండి కొందరిని నాయకులుగా చేశాము - వారు, వారికి మా ఆజ్ఞానుసారంగా మార్గదర్శకత్వం చేస్తూ ఉన్నారు - ఎంతవరకైతే వారు సహనం వహించిఉన్నారో మరియు వారు మా సూచన(ఆయాత్)లను నమ్ముతూ ఉన్నారో!

إِنَّ رَبَّكَ هُوَ يَفْصِلُ بَيْنَهُمْ يَوْمَ الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٢٥﴾

25. నిశ్చయంగా, నీ ప్రభువు, పునరుత్థాన దినమున, వారికున్న భేదాభిప్రాయాలను గురించి వారిమధ్య తీర్పుచేస్తాడు.[2]

أَوَلَمْ يَهْدِ لَهُمْ كَمْ أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّنَ الْقُرُونِ يَمْشُونَ فِي مَسَاكِنِهِمْ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ ۖ أَفَلَا يَسْمَعُونَ ﴿٢٦﴾

26. ఏమీ? వీరికి పూర్వం అనేక తరాలను నాశనం చేసిన విషయం వీరికి మార్గదర్శకత్వం కాదా? వీరు, వారి నివాసస్థలాలలో తిరుగుతున్నారు కదా! నిశ్చయంగా ఇందులో ఎన్నో సూచనలున్నాయి. ఏమీ? వీరు వినటంలేదా?

أَوَلَمْ يَرَوْا أَنَّا نَسُوقُ الْمَاءَ إِلَى الْأَرْضِ الْجُرُزِ فَنُخْرِجُ بِهِ زَرْعًا تَأْكُلُ مِنْهُ أَنْعَامُهُمْ وَأَنفُسُهُمْ ۖ أَفَلَا يُبْصِرُونَ ﴿٢٧﴾

27. ఏమీ? వారు చూడటం లేదా? నిశ్చయంగా, మేము ఒక బంజరుభూమి వైపునకు నీళ్ళను (వర్షాన్ని)పంపి దానినుండి పైరును ఉత్పత్తి చేస్తే, దానిని వారి పశువులు మరియు వారూ తింటున్నారని. ఏమీ? వారిది గమనించటం (చూడటం) లేదా?

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْفَتْحُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٢٨﴾

28. ఇంకా ఇలా అంటున్నారు: "మీరు సత్యవంతులే అయితే, ఆ తీర్పు ఎప్పుడు వస్తుందో చెప్పండి!"[3]

---

1. ఇక్కడ సంబోధన మూసా ('అ.స.)కు కూడా కావచ్చు.

2. చూడండి, 22:67-69.

3. ఇక్కడ తీర్పు అంటే, ఆ తీర్పు దేనినైతే ముష్రిక్ ఖురైషులు తమ మీదికి తెమ్మని దైవప్రవక్త ('స'అస)ను హేళనతో అడిగేవారో. అంటే అల్లాహ్ (సు.తా.) శిక్ష.

www.Quranpdf.blogspot.in

29. ఇలా అను: "ఆ తీర్పుదినం నాడు[1] సత్యతిరస్కారులు విశ్వసించగోరినా, అది వారికి ఏవిధంగానూ పనికిరాదు! మరియు వారికెలాంటి గడువు కూడా ఇవ్వబడదు."

قُلْ يَوْمَ الْفَتْحِ لَا يَنْفَعُ الَّذِينَ كَفَرُوا إِيمَانُهُمْ وَلَا هُمْ يُنْظَرُونَ ﴿٢٩﴾

30. కావున నీవు వారితో విముఖుడవగు![2] మరియు వేచిఉండు, నిశ్చయంగా, వారు కూడా (ఆ దినంకొరకు) వేచిఉంటారు. (3/4)

فَأَعْرِضْ عَنْهُمْ وَانْتَظِرْ إِنَّهُمْ مُنْتَظِرُونَ ﴿٣٠﴾

---

1. ఇక్కడ తీర్పుదినం అంటే పునరుత్థాన దినం.

2. చూడండి, 6:106.

www.Quranpdf.blogspot.in

33. సూరహ్ అల్-అ'హ్'జాబ్

سورة الأحزاب

మదీనాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **73** ఆయతులు ఉన్నాయి. దీనిపేరు **20 (9-27)** ఆయత్‌లలో వివరించబడిన, షవ్వాల్ 5వ హి'జ్రీలో జరిగిన తెగలవారి యుద్ధం పేరుతో ఇవ్వబడింది. ఆ యుద్ధం మరొక పేరు కందక యుద్ధం. 4వ హి'జ్రీలో మదీనా నుండి వెళ్ళగొట్టబడిన బనూ-న'దీర్ తెగవారు ముష్రిక్ ఖురైషులను ప్రోత్సహించి, చుట్టు ప్రక్కల నున్న ముష్రిక్ తెగలైన బనూ-కినానా, బనూ-అసద్ మరియు బనూ-'గి'త్ఫాన్ వారినీ, ఇంకా ఇతరులను కలుపుకొని మదీనా నగరాన్నీ, అందులోఉన్న ఆ కాలపు చిన్న ముస్లిం సమాజాన్నీ పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో దాదాపు 12,000 యుద్ధవీరులను తీసుకొని మదీనాపై దండయాత్ర చేస్తారు.

2వ హి'జ్రీ రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధంలో మక్కా ముష్రిక్‌లు ఓడి పారిపోతారు. 3వ హి'జ్రీ షవ్వాల్‌లో ఉహుద్ వద్ద వారు ముస్లిములపై చేసిన దండయాత్రలో ముస్లింలకు హాని కలుగజేసినా, మదీనా నగరం వారి దాడినుండి కాపాడబడుతుంది.

కాబట్టి ఈ సారి వారు ఏవిధంగానైనా మదీనా వాసులైన ముస్లింలను పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో ముస్లింలకు విరోధులైన అన్ని తెగలవారిని కలుపుకొని దాదాపు 12,000 యుద్ధవీరులతో, ఎంతో యుద్ధసామగ్రిని సిద్ధపరచుకొని వస్తారు. ఈ విషయం ముందుగానే తెలుసుకొని, దైవప్రవక్త ('స'అస) మదీనా నగరాన్ని ఏ విధంగానైనా కాపాడుకోదలుస్తారు. మదీనా చుట్టూ లావారాళ్ళు ఉన్నాయి. దక్షిణవైపు ఉన్న యూద తెగ, బనూ-ఖురై''జహ్ వారితో ముస్లింల ఒప్పందం ఉంటుంది. కాబట్టి వారు, ఆ దిక్కునుండి శత్రువులను రానివ్వమంటారు. ఇక ఒకవైపు నుండి మాత్రమే శత్రువులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి దైవప్రవక్త ('స'అస) సల్మాన్ ఫార్సీ, (ర'ది.'అ.) సలహాతో ఆ వైపు ఒక పెద్ద కందకం త్రవ్విస్తారు. దాని వల్ల శత్రువులు మదీనాలోకి రాలేకపోతారు. కాని బనూ-న'దీర్ తెగవారి మాటలకు లోనై బనూ-ఖురై''జా తెగవారు ముస్లింలతో చేసుకున్న ఒప్పందం త్రెంపుకుంటారు. కాని అల్లాహ్ (సు.తా.) అనుగ్రహంతో బనూ-ఖురై''జా మరియు బనూ-న'దీర్ తెగల మధ్య భేదాభిప్రాయాలు రావటం వల్ల బనూ-ఖురై''జా తెగవారు ముస్లింల మీద దాడిచేయరు. ముష్రిక్ ఖురైషులు మరియు వారితోపాటు వచ్చినవారు, దాదాపు మూడు వారాలు కందకపు అటువైపు ఉండి, ఆ తరువాత ఎంతో చల్లని తూఫాన్ గాలి ఎడతెగకుండా వీచటంవల్ల, దానికి తట్టుకోలేక వెనుదిరిగిపోతారు. ఈ విధంగా ఆ చిన్న ఇస్లాం సమాజం మరియు మదీనా నగరం అల్లాహ్ (సు.తా.) అనుగ్రహంతో కాపాడబడతాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత
అయిన అల్లాహ్ పేరుతో

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

1. * ఓ ప్రవక్తా! అల్లాహ్ యందు

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ ٱتَّقِ ٱللَّهَ وَلَا تُطِعِ ٱلۡكَٰفِرِينَ

www.Quranpdf.blogspot.in

وَالْمُنٰفِقِيْنَ ۭ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا حَكِيْمًا ①

భయభక్తులు కలిగి ఉండు మరియు సత్యతిరస్కారుల మరియు కపటవిశ్వాసుల యొక్క అభిప్రాయాన్ని లక్ష్యపెట్టకు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

وَّاتَّبِعْ مَا يُوْحٰٓى اِلَيْكَ مِنْ رَّبِّكَ ۭ اِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا ②

2. మరియు నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీని) మాత్రమే అనుసరించు. నిశ్చయంగా, అల్లాహ్ మీరు చేసేదంతా ఎరుగును.

وَّتَوَكَّلْ عَلَى اللّٰهِ ۭ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ③

3. కావున అల్లాహ్‌పైననే నమ్మకం ఉంచుకో మరియు కార్యసాధకుడుగా అల్లాహ్ చాలు.

مَا جَعَلَ اللّٰهُ لِرَجُلٍ مِّنْ قَلْبَيْنِ فِيْ جَوْفِهٖ ۚ وَمَا جَعَلَ اَزْوَاجَكُمُ الّٰۤـِٔيْ تُظٰهِرُوْنَ مِنْهُنَّ اُمَّهٰتِكُمْ ۚ وَمَا جَعَلَ اَدْعِيَاۗءَكُمْ اَبْنَاۗءَكُمْ ۭ ذٰلِكُمْ قَوْلُكُمْ بِاَفْوَاهِكُمْ ۭ وَاللّٰهُ يَقُوْلُ الْحَقَّ وَهُوَ يَهْدِي السَّبِيْلَ ④

4. అల్లాహ్, ఏ వ్యక్తి ఎదలో కూడా రెండు హృదయాలు పెట్టలేదు. మరియు మీరు మీ భార్యలను, 'తల్లులు' అని పలికి, ''జిహార్[1] చేసినంతటనే వారిని మీకు తల్లులుగా చేయలేదు. మరియు మీరు దత్త తీసుకొన్న వారిని మీ (కన్న) కుమారులుగా చేయలేదు. ఇవన్నీ మీరు మీ నోటితో పలికే మాటలుమాత్రమే! మరియు అల్లాహ్ సత్యం పలుకుతాడు మరియు ఆయన (ఋజు) మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

اُدْعُوْهُمْ لِاٰبَاۗىِٕهِمْ هُوَ اَقْسَطُ عِنْدَ اللّٰهِ ۚ فَاِنْ لَّمْ

5. వారిని (మీ దత్తపిల్లలను), వారి (వాస్తవ) తండ్రుల పేర్లతోనే కలిపిపిలవండి.[2] అల్లాహ్

---

1. ''జిహార్: అంటే భార్యను తల్లిగా ఎంచటం ఏ విధంగానైతే ఒక వక్షంలో రెండు హృదయాలు ఉండవో అదే విదంగా ఒక వ్యక్తికి ఇద్దరు తల్లులు ఉండరు. ఇద్దరు తండ్రులు కూడా ఉండరు. కావున ఇస్లాంకు ముందు, ముష్రికులు తమ భార్యను శిక్షించటానికి: ''ఈ నాటి నుండి నేను నిన్ను తల్లిగా భావిస్తున్నాను.'' అని చెప్పి, ఆమెకు విడాకులివ్వకుండా తన ఇంట్లోనే ఉంచుకొని బాధించేవారు. ఇస్లాం దానిని నిషేధించింది. దత్తకుమారులు, మీ కుమారులు కారు. కాబట్టి వారిని వారి వాస్తవ తండ్రి పేరుతోనే కలిపి పిలవాలి అనే శాసనం కూడా ఇచ్చింది.

2. అంటే వారు వారి వాస్తవతండ్రి పేరుతోనే పిలువబడాలి. దానితో వారి నిజ వ్యక్తిత్వం భద్రపరచబడుతుంది. వారిని మీ నిజ సంతానంగా పరిగణించకండి.

www.Quranpdf.blogspot.in

تَعْلَمُوٓا۟ ءَابَآءَهُمْ فَإِخْوَٰنُكُمْ فِى ٱلدِّينِ وَمَوَٰلِيكُمْ ۚ
وَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ فِيمَآ أَخْطَأْتُم بِهِۦ وَلَٰكِن
مَّا تَعَمَّدَتْ قُلُوبُكُمْ ۚ وَكَانَ ٱللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٥﴾

దృష్టిలో ఇదే న్యాయమైనది. ఒక వేళ వారి తండ్రులెవరో మీకు తెలియకపోతే, అపుడు వారు మీధార్మిక సోదరులు మరియు మీ స్నేహితులు.[1] మీరు ఈ విషయంలో (ఇంత వరకు) చేసిన పొరపాటు గురించి మీ కెలాంటి పాపం లేదు, కాని ఇక ముందు మీరు ఉద్దేశ్యపూర్వకంగా చేస్తే (పాపం) అవుతుంది. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

ٱلنَّبِىُّ أَوْلَىٰ بِٱلْمُؤْمِنِينَ مِنْ أَنفُسِهِمْ ۖ وَأَزْوَٰجُهُۥٓ
أُمَّهَٰتُهُمْ ۗ وَأُو۟لُوا۟ ٱلْأَرْحَامِ بَعْضُهُمْ أَوْلَىٰ بِبَعْضٍ
فِى كِتَٰبِ ٱللَّهِ مِنَ ٱلْمُؤْمِنِينَ وَٱلْمُهَٰجِرِينَ إِلَّآ أَن
تَفْعَلُوٓا۟ إِلَىٰٓ أَوْلِيَآئِكُم مَّعْرُوفًا ۚ كَانَ ذَٰلِكَ فِى ٱلْكِتَٰبِ
مَسْطُورًا ﴿٦﴾

6. విశ్వాసులకు (ముస్లింలకు), దైవప్రవక్త[2] స్వయంగా తమకంటే కూడా ముఖ్యుడు.[3] మరియు అతని భార్యలు వారికి తల్లులు. అల్లాహ్ గ్రంథం ప్రకారం రక్తసంబంధీకులు - ఇతర విశ్వాసుల మరియు వలస వచ్చిన వారి (ముహాజిరీన్) కంటే - ఒకరికొకరు ఎక్కువగా పరస్పర సంబంధం (హక్కులు) గలవారు. కాని! మీరు మీ స్నేహితులకు మేలు చేయగోరితే (అది వేరే విషయం)![4] వాస్తవానికి ఇదంతా గ్రంథంలో వ్రాయబడి వుంది.

وَإِذْ أَخَذْنَا مِنَ ٱلنَّبِيِّۦنَ مِيثَٰقَهُمْ وَمِنكَ وَمِن
نُّوحٍ وَإِبْرَٰهِيمَ وَمُوسَىٰ وَعِيسَى ٱبْنِ مَرْيَمَ ۖ وَأَخَذْنَا

7. మరియు (జ్ఞాపకం ఉంచుకో) వాస్తవానికి మేము ప్రవక్తలందరి నుండి వాగ్దానం తీసుకున్నాము మరియు నీతో (ఓ

---

1. ఒకవేళ దత్తపుత్రుని వాస్తవతండ్రి పేరు తెలియకుంటే, వారు మీ ధార్మిక సోదరులు అట్టి పక్షంలో కూడా వారిని పోషించండి, కాని మీ పుత్రులుగా చేసుకొని మీ పేరు ఇవ్వకండి.

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'నేను, మీకు మీ తండ్రులకంటే, మీ సంతానం కంటే మరియు సర్వమానవుల కంటే ఎక్కువ ప్రీతిపాత్రుడనయ్యేంత వరకు మీరు నిజమైన విశ్వాసులు కాజాలరు!' (బు'ఖారీ ముస్లిం) - అనస్ (ర'ది.'అ.) కథనం.

3. దైవప్రవక్త ('స'అస) భార్యలు (ర'ది. 'అన్హుమ్‌లు) ముస్లింల తల్లులవంటి వారు. కాబట్టి ఈ ఆయత్ శాసనం ప్రకారం దైవప్రవక్త మరణం తరువాత, వారిని ఎవ్వరూ వివాహమాడరాదు. ఇంకా చూడండి 8:75. అందులో విశ్వాసుల పరస్పర సహోదరత్వం తెలుపబడింది. మరియు ఈ ఆయత్‌లో ఒక విశ్వాసునికి, దైవప్రవక్త ('స'అస) మరియు అతని భార్యలు (ర'ది. 'అన్హుమ్‌లు), తల్లిదండ్రులవంటి వారు అని తెలుపబడింది.

4. చూడండి, 49:10 మరియు 8:75 దగ్గరి బంధువులు తప్ప ఇతరులు వారసులు కాలేరు.

www.Quranpdf.blogspot.in

مِنْهُم مِّيثَاقًا غَلِيظًا ⑦

ముహమ్మద్), నూ'హ్‌తో, ఇబ్రాహీమ్‌తో, మూసాతో మరియు మర్యమ్ కుమారుడైన 'ఈసాతో కూడా! మరియు మేము వారందరి నుండి గట్టి వాగ్దానం తీసుకున్నాము.[1]

لِّيَسْأَلَ الصَّادِقِينَ عَن صِدْقِهِمْ ۚ وَأَعَدَّ لِلْكَافِرِينَ عَذَابًا أَلِيمًا ⑧

8. ఇది సత్యవంతులను, వారి సత్యాన్ని గురించి ప్రశ్నించడానికి. మరియు ఆయన సత్యతిరస్కారుల కొరకు బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు.[2]

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اذْكُرُوا نِعْمَةَ اللَّهِ عَلَيْكُمْ إِذْ جَاءَتْكُمْ جُنُودٌ فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا وَجُنُودًا لَّمْ تَرَوْهَا ۚ وَكَانَ اللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرًا ⑨

9. ఓ విశ్వాసులారా! అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాన్ని జ్ఞాపకంచేసుకోండి. మీపైకి సైన్యాలు (దండెత్తి) వచ్చినపుడు, మేము వారిపైకి ఒక తుఫాను గాలిని మరియు మీకు కనబడని సైన్యాలను పంపాము.[3] మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

إِذْ جَاءُوكُم مِّن فَوْقِكُمْ وَمِنْ أَسْفَلَ مِنكُمْ وَإِذْ زَاغَتِ الْأَبْصَارُ وَبَلَغَتِ الْقُلُوبُ الْحَنَاجِرَ وَتَظُنُّونَ بِاللَّهِ الظُّنُونَا ⑩

10. వారు (మీ శత్రువులు) మీ మీదకు పైనుండి మరియు క్రిందినుండి (దండెత్తి) వచ్చినపుడు[4] మరియు మీ కళ్ళు (భయంతో) తిరిగిపోయి, మీ గుండెలు గొంతులోనికి వచ్చినపుడు, మీరు అల్లాహ్‌ను గురించి పలువిధాలుగా ఊహించసాగారు.

هُنَالِكَ ابْتُلِيَ الْمُؤْمِنُونَ وَزُلْزِلُوا زِلْزَالًا شَدِيدًا ⑪

11. అక్కడ (ఆ సమయంలో) విశ్వాసులు పరీక్షించబడ్డారు. మరియు దానితో వారు తీవ్రంగా కంపింపజేయబడ్డారు.

وَإِذْ يَقُولُ الْمُنَافِقُونَ وَالَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ

12. మరియు ఆ సమయంలో, కపట

---

1. చూడండి, 3:81, 42:13.

2. చూడండి, 5:109 మరియు 7:6.

3. ఈ సూరహ్ యొక్క 9-27 ఆయతులు కందక యుద్ధం ('గ'జ్వతుల్ అ'హ్'జాబ్) గురించి ఉన్నాయి. ఇంకా చూడండి, 3:124-125.

4. పైనుండి నజ్ద్, ఉత్తర తూర్పు నుండి వచ్చిన 'గ'తా్ఫాన్, హవా'జిన్ మరియు ఇతర తెగల వారు; క్రింది నుండి ఖురైషులు; మరియు పడమర దిక్కునుండి ఇతర ముష్రికులు దాడి చేయటానికి వస్తారు.

www.Quranpdf.blogspot.in

విశ్వాసులు మరియు తమ హృదయాలలో రోగమున్నవారు: "అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు మాతో చేసిన వాగ్దానాలన్నీ బూటకాలు మాత్రమే!" అని అనసాగారు.[1]

مَّا وَعَدَنَا اللَّهُ وَرَسُولُهُ إِلَّا غُرُورًا ﴿١٢﴾

13. అప్పుడు వారిలోని ఒక పక్షంవారు: "ఓ యస్'రిబ్ [2] (మదీనా మునవ్వరా) ప్రజలారా! ఇక మీరు వీరిని (శత్రువులను) ఎదిరించలేరు. కనుక వెనుదిరగండి!" అని, అన్నారు. మరియు వారిలో మరొకవర్గం వారు, ప్రవక్తతో ఈ విధంగా పలుకుతూ (వెనుదిరిగి) పోవటానికి అనుమతి అడగ సాగారు: "మా ఇండ్లు భద్రంగాలేవు."[3] కాని వాస్తవానికి అవి భద్రంగానే ఉండెను. వారు కేవలం అక్కడి నుండి పారిపోదలచారు.

وَإِذْ قَالَت طَّائِفَةٌ مِّنْهُمْ يَا أَهْلَ يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ فَارْجِعُوا ۚ وَيَسْتَأْذِنُ فَرِيقٌ مِّنْهُمُ النَّبِيَّ يَقُولُونَ إِنَّ بُيُوتَنَا عَوْرَةٌ وَمَا هِيَ بِعَوْرَةٍ ۖ إِن يُرِيدُونَ إِلَّا فِرَارًا ﴿١٣﴾

14. ఒకవేళ నగరపు చుట్టుప్రక్కల నుండి శత్రువులు లోపలికి దూరి, వారిని విద్రోహ చర్యలకు పాల్పడమని పిలిస్తే, వారువెంటనే సమ్మతించేవారు, మరియు వారు దానికోసం ఏ మాత్రం ఆలస్యం చేసేవారు కాదు.

وَلَوْ دُخِلَتْ عَلَيْهِم مِّنْ أَقْطَارِهَا ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ لَآتَوْهَا وَمَا تَلَبَّثُوا بِهَا إِلَّا يَسِيرًا ﴿١٤﴾

15. వాస్తవానికి వారు ఇంతకు ముందు, తాము వెన్ను చూపి పారిపోమని, అల్లాహ్‌తో వాగ్దానం చేసిఉన్నారు. మరియు అల్లాహ్‌తో చేసిన వాగ్దానం గురించి తప్పక ప్రశ్నించటం జరుగుతుంది.

وَلَقَدْ كَانُوا عَاهَدُوا اللَّهَ مِن قَبْلُ لَا يُوَلُّونَ الْأَدْبَارَ ۚ وَكَانَ عَهْدُ اللَّهِ مَسْئُولًا ﴿١٥﴾

16. వారితో ఇలా అను: "ఒకవేళ మీరు మరణంనుండి గానీ, లేదా హత్యనుండి గానీ, పారిపోదలచుకుంటే! ఆ పారిపోవటం మీకు ఏ

قُل لَّن يَنفَعَكُمُ الْفِرَارُ إِن فَرَرْتُم مِّنَ الْمَوْتِ أَوِ الْقَتْلِ وَإِذًا لَّا تُمَتَّعُونَ إِلَّا قَلِيلًا ﴿١٦﴾

---

1. ఈ విధమైన సందేశం వచ్చిన వారు దాదాపు డెబ్భై మంది మునాఫిఖులు.

2. ఆ కాలంలో ఆ ప్రాంతమంతా యస్'రిబ్ అనే పేరుతో పిలువబడేది. ఆప్రాంతంలోనే మదీనా మునవ్వరా ఉంది.

3. అంటే ఒడంబడిక త్రెంపిన బనూ ఖురై'జా తెగవారు దక్షిణ దిక్కునుండి దాడి చేస్తారేమోననే భయం.

www.Quranpdf.blogspot.in

మాత్రం లాభదాయకం కాదు. అప్పుడు మీరు కేవలం కొంతకాలం మాత్రమే సుఖసంతోషాలు అనుభవిస్తారు!''

قُلْ مَنْ ذَا الَّذِي يَعْصِمُكُم مِّنَ اللَّهِ إِنْ أَرَادَ بِكُمْ
سُوءًا أَوْ أَرَادَ بِكُمْ رَحْمَةً ۚ وَلَا يَجِدُونَ لَهُم مِّن
دُونِ اللَّهِ وَلِيًّا وَلَا نَصِيرًا ﴿١٧﴾

17. వారితో ఇంకా ఇలా అను: ''ఒకవేళ అల్లాహ్ మీకు కీడు చేయదలిస్తే! లేదా కరుణించదలిస్తే! ఆయన నుండి మిమ్మల్ని తప్పించేవాడెవడు?'' మరియు వారు అల్లాహ్‌ను వదలి ఇతరుణ్ణి ఎవడినీ సంరక్షకునిగా గానీ లేక సహాయకునిగా గానీ పొందలేరు. (7/8)

قَدْ يَعْلَمُ اللَّهُ الْمُعَوِّقِينَ مِنكُمْ وَالْقَائِلِينَ لِإِخْوَانِهِمْ
هَلُمَّ إِلَيْنَا ۖ وَلَا يَأْتُونَ الْبَأْسَ إِلَّا قَلِيلًا ﴿١٨﴾

18. * వాస్తవానికి మీలో ఎవరుఇతరులను (యుద్ధంనుండి) ఆటంకపరుస్తూ ఉన్నారో మరియు తమ సోదరులతో: ''మా వైపునకు రండి!'' అని పలుకుతూ ఉన్నారో, అలాంటి వారందరి గురించి, అల్లాహ్‌కు బాగా తెలుసు. మరియు వారు మాత్రం యుద్ధంలో చాలా తక్కువగా పాల్గొనేవారు;

أَشِحَّةً عَلَيْكُمْ ۖ فَإِذَا جَاءَ الْخَوْفُ رَأَيْتَهُمْ يَنظُرُونَ
إِلَيْكَ تَدُورُ أَعْيُنُهُمْ كَالَّذِي يُغْشَىٰ عَلَيْهِ مِنَ
الْمَوْتِ ۖ فَإِذَا ذَهَبَ الْخَوْفُ سَلَقُوكُم بِأَلْسِنَةٍ حِدَادٍ
أَشِحَّةً عَلَى الْخَيْرِ ۚ أُولَٰئِكَ لَمْ يُؤْمِنُوا فَأَحْبَطَ اللَّهُ
أَعْمَالَهُمْ ۚ وَكَانَ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرًا ﴿١٩﴾

19. (మీకు తోడ్పడే విషయంలో), వారు పరమలోభులుగా ఉండేవారు. (ఓ ప్రవక్తా!) వారిపైకి ప్రమాదం వచ్చినపుడు వారు (నీ సహాయం కోరుతూ), మరణం ఆసన్నమైన వ్యక్తి కనుగ్రుడ్లు త్రిప్పే విధంగా నీ వైపుకు తిరిగి చూడటాన్ని, నీవు చూస్తావు. కాని ఆ ప్రమాదం తొలగిపోయిన వెంటనే, వారు లాభాలను పొందే ఉద్దేశంతో, కత్తెరవలే ఆడే నాలుకలతో మీతో బడాయీలు చెప్పుకుంటారు. అలాంటి వారు ఏ మాత్రం విశ్వసించలేదు. కావున, అల్లాహ్ వారి కర్మలను నిరర్థకం చేశాడు. మరియు ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.

يَحْسَبُونَ الْأَحْزَابَ لَمْ يَذْهَبُوا ۖ وَإِن يَأْتِ الْأَحْزَابُ
يَوَدُّوا لَوْ أَنَّهُم بَادُونَ فِي الْأَعْرَابِ يَسْأَلُونَ

20. దాడి చేసిన వర్గాలు ఇంకా వెళ్ళిపోలేదు అనే వారు భావిస్తున్నారు. ఒకవేళ ఆ వర్గాలు తిరిగి మళ్ళీ దాడిచేస్తే!

www.Quranpdf.blogspot.in

ఎడారివాసు(బద్దూ)లతో[1] కలిసి నివసించి, అక్కడినుండి మీ వృత్తాంతాలను తెలుసుకుంటే బాగుండేది కదా! అని అనుకుంటారు. ఒకవేళ వారు మీతోపాటు ఉన్నా చాలా తక్కువగా యుద్ధంలో పాల్గొని ఉండేవారు.

عَنْ أَنۢبَآئِكُمْ وَلَوْ كَانُوا۟ فِيكُم مَّا قَٰتَلُوٓا۟ إِلَّا قَلِيلًا ﴿٢٠﴾

21. వాస్తవానికి, అల్లాహ్ యొక్క సందేశహరునిలో మీకు ఒక ఉత్తమమైన ఆదర్శం ఉంది, వారికొరకు ఎవరైతే అల్లాహ్ మరియు అంతిమదినాన్ని ఆశిస్తారో మరియు అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తారో!

لَّقَدْ كَانَ لَكُمْ فِى رَسُولِ ٱللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ لِّمَن
كَانَ يَرْجُوا۟ ٱللَّهَ وَٱلْيَوْمَ ٱلْءَاخِرَ وَذَكَرَ ٱللَّهَ كَثِيرًا ﴿٢١﴾

22. మరియు విశ్వాసులు, దాడిచేసిన వర్గాల వారిని చూసినపుడు ఇలా పలికారు: "అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు సత్యం పలికారు." ఇది వారి విశ్వాసాన్ని మరియు అల్లాహ్ పట్ల వారి విధేయతను మరింత అధికమే చేసింది.

وَلَمَّا رَءَا ٱلْمُؤْمِنُونَ ٱلْأَحْزَابَ قَالُوا۟ هَٰذَا مَا
وَعَدَنَا ٱللَّهُ وَرَسُولُهُۥ وَصَدَقَ ٱللَّهُ وَرَسُولُهُۥ
وَمَا زَادَهُمْ إِلَّآ إِيمَٰنًا وَتَسْلِيمًا ﴿٢٢﴾

23. విశ్వాసులలో అల్లాహ్‌కు తాము చేసిన ఒప్పందం నిజంచేసి చూపినవారు కూడా ఉన్నారు. వారిలో కొందరు తమ శపథాన్ని పూర్తిచేసుకున్నవారున్నారు, మరికొందరు దానిని పూర్తిచేసుకోవటానికి నిరీక్షిస్తున్నారు. మరియు వారు తమ వైఖరిని ఏ మాత్రం మార్చుకోలేదు.

مِّنَ ٱلْمُؤْمِنِينَ رِجَالٌ صَدَقُوا۟ مَا عَٰهَدُوا۟ ٱللَّهَ
عَلَيْهِ فَمِنْهُم مَّن قَضَىٰ نَحْبَهُۥ وَمِنْهُم مَّن يَنتَظِرُ
وَمَا بَدَّلُوا۟ تَبْدِيلًا ﴿٢٣﴾

24. అల్లాహ్, సత్యవంతులకు వారి సత్యానికి ప్రతిఫలం నొసంగటానికి మరియు కపటవిశ్వాసులకు తానుకోరితే శిక్ష విధించటానికి లేదా వారి పశ్చాత్తాపాన్ని స్వీకరించటానికి ఇలా చేశాడు.[2] నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لِّيَجْزِىَ ٱللَّهُ ٱلصَّٰدِقِينَ بِصِدْقِهِمْ وَيُعَذِّبَ
ٱلْمُنَٰفِقِينَ إِن شَآءَ أَوْ يَتُوبَ عَلَيْهِمْ إِنَّ ٱللَّهَ
كَانَ غَفُورًا رَّحِيمًا ﴿٢٤﴾

---

1. ఈ పదానికి ఇంకా చూడండి,9:90, 97, 98, 99, 101,120, 48:11,16, 49:14.

2. చూడండి, 6:12.

www.Quranpdf.blogspot.in

وَرَدَّ اللَّهُ الَّذِينَ كَفَرُوا بِغَيْظِهِمْ لَمْ يَنَالُوا خَيْرًا ۚ وَكَفَى اللَّهُ الْمُؤْمِنِينَ الْقِتَالَ ۚ وَكَانَ اللَّهُ قَوِيًّا عَزِيزًا ﴿٢٥﴾

25. మరియు అల్లాహ్ అవిశ్వాసులను వారి క్రోధావేశంతోనే - వారికెలాంటి మేలు లభింపజేయకుండా - వెనుకకు మరలించాడు. యుద్ధరంగంలో విశ్వాసులకు అల్లాహ్‌యే (సహాయకునిగా) మిగిలాడు. వాస్తవంగా అల్లాహ్ మహా బలవంతుడు. సర్వ శక్తిమంతుడు.

وَأَنزَلَ الَّذِينَ ظَاهَرُوهُم مِّنْ أَهْلِ الْكِتَابِ مِن صَيَاصِيهِمْ وَقَذَفَ فِي قُلُوبِهِمُ الرُّعْبَ فَرِيقًا تَقْتُلُونَ وَتَأْسِرُونَ فَرِيقًا ﴿٢٦﴾

26. మరియు గ్రంథప్రజలలో నుండి వారికి (అవిశ్వాసులకు యుద్ధంలో) తోడ్పడిన వారిని ఆయన (అల్లాహ్),[1] వారి కోటలనుండి క్రిందికి తీసుకువచ్చాడు. మరియు వారి హృదయాలలో భీతిని ప్రవేశింపజేశాడు. వారిలో కొందరిని మీరు చంపుతున్నారు, మరి కొందరిని ఖైదీలుగా చేసుకుంటున్నారు.

وَأَوْرَثَكُمْ أَرْضَهُمْ وَدِيَارَهُمْ وَأَمْوَالَهُمْ وَأَرْضًا لَّمْ تَطَئُوهَا ۚ وَكَانَ اللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرًا ﴿٢٧﴾

27. మరియు ఆయన (అల్లాహ్) వారి భూమికి, వారి ఇండ్లకు మరియు వారి ఆస్తులకు మిమ్మల్ని వారసులుగా చేశాడు. మరియు మీరు ఎన్నడూ అడుగుమోపని భూమికి గూడా, (మిమ్మల్ని వారసులుగా చేశాడు).[2] మరియు వాస్తవంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

يَا أَيُّهَا النَّبِيُّ قُل لِّأَزْوَاجِكَ إِن كُنتُنَّ تُرِدْنَ الْحَيَاةَ الدُّنْيَا وَزِينَتَهَا فَتَعَالَيْنَ أُمَتِّعْكُنَّ وَأُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيلًا ﴿٢٨﴾

28. ఓ ప్రవక్తా! నీవు నీ భార్యలతో ఇలా అను: 'ఒకవేళ మీరు ప్రాపంచిక జీవితాన్ని మరియు దాని శోభను కోరుతున్నట్లైతే, రండి నేను మీకు తప్పక జీవనసామాగ్రి నిచ్చి,

---

1. అంటే యూదులైన బనూ-ఖురై'జా తెగవారు. వారు మొదట శత్రువులకు సహాయపడమని మదీనా ముస్లింలతో ఒప్పందం చేసుకుంటారు. కాని మదీనా నగరం నుండి వెడలగొట్టబడిన బనూ-న'దీర్ తెగవారి మాటలు విని, తమ ఒడంబడికను త్రెంపి శత్రువులకు సహాయపడటానికి పూనుకుంటారు. అందుకే శత్రువులు పారిపోయింది చూసి వారు తమ కోటలలో దాక్కుంటారు. ముస్లింలు వారిని 25 రోజులు ముట్టడించి ఉంచుతారు. చివరకు వారు - తమ విశ్వాసఘాతానికి - శిక్షకు గురి అవుతారు.

2. కొందరు వ్యాఖ్యాతలు ఇది 6వ హిజ్రీలో జరిగిన 'ఖైబర్ విజయమని అభిప్రాయపడ్డారు. మరి కొందరు రోమ్ మరియు పర్షియాల విజయాలని! (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

మిమ్మల్ని మంచి పద్ధతిలో విడిచి పెడతాను.[1]

29. ''కాని ఒకవేళ మీరు అల్లాహ్‌ను మరియు ఆయన సందేశహరుణ్ణి మరియు పరలోక గృహాన్ని కోరుతున్నట్లైతే, నిశ్చయంగా అల్లాహ్ మీలో సజ్జనులైన వారికి గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు.''

وَإِن كُنتُنَّ تُرِدْنَ ٱللَّهَ وَرَسُولَهُۥ وَٱلدَّارَ ٱلْـَٔاخِرَةَ فَإِنَّ ٱللَّهَ أَعَدَّ لِلْمُحْسِنَٰتِ مِنكُنَّ أَجْرًا عَظِيمًا ﴿٢٩﴾

30. ఓ ప్రవక్త స్త్రీలారా! మీలో ఎవరైనా స్పష్టంగా అనుచితమైన పనికి పాల్పడితే ఆమెకు రెట్టింపు శిక్ష విధించబడుతుంది.[2] మరియు వాస్తవంగా, ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.

يَٰنِسَآءَ ٱلنَّبِىِّ مَن يَأْتِ مِنكُنَّ بِفَٰحِشَةٍ مُّبَيِّنَةٍ يُضَٰعَفْ لَهَا ٱلْعَذَابُ ضِعْفَيْنِ ۚ وَكَانَ ذَٰلِكَ عَلَى ٱللَّهِ يَسِيرًا ﴿٣٠﴾

31. (*) మరియు మీలో ఏ స్త్రీ అయితే అల్లాహ్‌కు మరియు ఆయన సందేశహరునికి విధేయురాలై ఉండి సత్కార్యాలు చేస్తుందో, ఆమెకు మేము రెట్టింపు ప్రతిఫలమిస్తాము మరియు ఆమె కొరకు గౌరవప్రదమైన జీవనోపాధిని సిద్ధపరచిఉంచాము.[3]

۞ وَمَن يَقْنُتْ مِنكُنَّ لِلَّهِ وَرَسُولِهِۦ وَتَعْمَلْ صَٰلِحًا نُّؤْتِهَآ أَجْرَهَا مَرَّتَيْنِ وَأَعْتَدْنَا لَهَا رِزْقًا كَرِيمًا ﴿٣١﴾

---

1. ఈ విజయాల వల్ల ముస్లింలకు ధన సంపత్తులు దొరకడం వల్ల, వారు మొదటి కంటే ఎంతో అధికంగా సుఖవంతమైన జీవితంగడుపసాగారు. ఇది చూసి దైవప్రవక్త భార్యలు (ర'ది.'అన్హుమ్) కూడా ఆ సంపదలను తమకొరకు కోరారు. దానికి జవాబుగా ఈ ఆయత్ అవతరింపజేయబడింది. దీనితో అర్థమయ్యేదేమిటంటే, ఎన్నో సంపత్తులు ముస్లింలకు దొరికినా, దైవప్రవక్త ('స'అస) తన స్వంత వినియోగం కొరకు మొదటి వలెనే అతి తక్కువ జీవనోపాధిని ఉంచుకునే వారు. అంతా ముస్లింలకు పంచేవారు. దీని తరువాత ఉమ్మహాతుల్ మూమినీన్ (ర'ది.'అన్హుమ్)లు తమ పట్టు వదలుకున్నారు. ఆ కాలంలో దైవప్రవక్త ('స'అస) వివాహబంధంలో తొమ్మిది మంది భార్య (ర'ది.'అన్హుమ్)లు ఉన్నారు. ఐదుగురు ఖురైషులు 'ఆయిషహ్, 'హ'ఫ్సా, ఉమ్ము-'హబీబా, 'సౌదా, మరియు ఉమ్మె సల్మా (ర'ది.'అన్హుమ్) మరియు నలుగురు ఇతరులు: 'సఫియ్యా, మైమూనా, 'జైనబ్ మరియు జువేరియా (ర'ది.'అన్హుమ్).
2. అల్‌ఫా'హిషహ్ అంటే ఖుర్ఆన్‌లో 'జినా' అంటే వ్యభిచారం, అనే అర్థంలో వాడబడింది. అల్- లేకుండా ఫా'హిషహ్ అని ఉంటే - ఇక్కడ ఉన్నట్టు - సభ్యతలేని పని, లేక అనుచితమైన పని అనే అర్థంలో వాడబడింది. పెద్దవారు చేసే చిన్నతప్పు కూడా పెద్దదే. కాబట్టి వారికి రెండింతలు శిక్ష ఉందని బోధింపబడింది.
3. చూడండి, 8:4.

www.Quranpdf.blogspot.in

يٰنِسَآءَ النَّبِيِّ لَسْتُنَّ كَاَحَدٍ مِّنَ النِّسَآءِ اِنِ
اتَّقَيْتُنَّ فَلَا تَخْضَعْنَ بِالْقَوْلِ فَيَطْمَعَ الَّذِيْ
فِيْ قَلْبِهٖ مَرَضٌ وَّقُلْنَ قَوْلًا مَّعْرُوْفًا ﴿٣٢﴾

32. ఓ ప్రవక్త భార్యలారా! మీరు సాధారణ స్త్రీల వంటివారు కారు. మీరు దైవభీతి గలవారైతే మీరు మెత్తని స్వరంతో మాట్లాడకండి. ఎందుకంటే! దానితో తన హృదయంలో రోగమున్న వానికి దుర్బుద్ధి పుట్టవచ్చు. కావున మీరు స్పష్టంగా, సూటిగానే మాట్లాడండి.

وَقَرْنَ فِيْ بُيُوْتِكُنَّ وَلَا تَبَرَّجْنَ تَبَرُّجَ الْجَاهِلِيَّةِ
الْاُوْلٰى وَاَقِمْنَ الصَّلٰوةَ وَاٰتِيْنَ الزَّكٰوةَ
وَاَطِعْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ لِيُذْهِبَ
عَنْكُمُ الرِّجْسَ اَهْلَ الْبَيْتِ وَيُطَهِّرَكُمْ
تَطْهِيْرًا ﴿٣٣﴾

33. మరియు మీరు మీ ఇండ్లలోనే ఉండండి మరియు పూర్వపు అజ్ఞానకాలంలో అలంకరణను ప్రదర్శిస్తూ తిరిగినట్లు తిరగకండి.[1] మరియు నమా'జ్ స్థాపించండి మరియు విధిదానం ('జకాత్) ఇవ్వండి మరియు అల్లాహ్‌కు ఆయన సందేశహరునికి విధేయులై ఉండండి. (ఓ ప్రవక్త) గృహిణులారా![2] నిశ్చయంగా, అల్లాహ్ మీ నుండి మాలిన్యాన్ని తొలగించి, మిమ్మల్ని పరిశుద్ధులుగా చేయగోరుతున్నాడు.

وَاذْكُرْنَ مَا يُتْلٰى فِيْ بُيُوْتِكُنَّ مِنْ اٰيٰتِ
اللّٰهِ وَالْحِكْمَةِ ؕ اِنَّ اللّٰهَ كَانَ لَطِيْفًا خَبِيْرًا ﴿٣٤﴾

34. మరియు మీ ఇండ్లలో వినిపించబడే అల్లాహ్ ఆయతులను మరియు జ్ఞానవిషయా ('హదీస్')లను స్మరిస్తూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ అత్యంత సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసినవాడు.[3]

اِنَّ الْمُسْلِمِيْنَ وَالْمُسْلِمٰتِ وَالْمُؤْمِنِيْنَ

35. నిశ్చయంగా, ముస్లిం (అల్లాహ్‌కు విధేయులైన) పురుషులు మరియు ముస్లిం

---

1. చూడండి, 5:50.

2. అహ్లల్ -బైత్, శబ్దానికి ఈవిధంగా అర్థాలు ఇవ్వబడ్డాయి. ఈ ఆయత్‌లో ఖుర్ఆన్, దైవప్రవక్త ('స'అస) సతీమణు (ర'ది.'అన్హుమ్)లనే సంబోధిస్తోంది. ఖుర్ఆన్‌లో ఇతరచోట్లలో కూడా భార్యలను అహ్లల్-బైత్ అని, సంబోధించబడింది. ఉదాహరణకు 11:73. కొందరు 'అలీ, ఫాతిమా, 'హసన్ మరియు 'హుసైన్ (ర'ది.'అన్హుమ్)లను మాత్రమే అహ్లల్-బైత్‌గా భావిస్తున్నారు. వాస్తవమేమిటంటే, దైవప్రవక్త సతీమణులూ (ర'ది.'అన్హుమ్), దైవప్రవక్త ('స'అస) సంతానం (ర'ది.'అన్హుమ్) మరియు ఈ నలుగురూ (ర'ది.'అన్హుమ్), అందరూ అహ్లల్-బైత్ వారే! (ఫ'త్హ్ అల్-ఖదీర్, షౌకానీ).

3. చూడండి, 6:103.

www.Quranpdf.blogspot.in

وَالْمُؤْمِنٰتِ وَالْقٰنِتِيْنَ وَالْقٰنِتٰتِ وَالصّٰدِقِيْنَ وَالصّٰدِقٰتِ وَالصّٰبِرِيْنَ وَالصّٰبِرٰتِ وَالْخٰشِعِيْنَ وَالْخٰشِعٰتِ وَالْمُتَصَدِّقِيْنَ وَالْمُتَصَدِّقٰتِ وَالصَّآئِمِيْنَ وَالصّٰٓئِمٰتِ وَالْحٰفِظِيْنَ فُرُوْجَهُمْ وَالْحٰفِظٰتِ وَالذّٰكِرِيْنَ اللّٰهَ كَثِيْرًا وَّالذّٰكِرٰتِ اَعَدَّ اللّٰهُ لَهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ﴿٣٥﴾

స్త్రీలు; విశ్వాసులైన (ము'మిన్) పురుషులు మరియు విశ్వాసులైన (ము'మిన్) స్త్రీలు; భక్తిపరులైన పురుషులు మరియు భక్తి పరులైన స్త్రీలు; సత్యవంతులైన పురుషులు మరియు సత్యవంతులైన స్త్రీలు; ఓర్పుగల పురుషులు మరియు ఓర్పుగల స్త్రీలు; వినమ్రతగల పురుషులు మరియు వినమ్రత గల స్త్రీలు; దానశీలురైన పురుషులు మరియు దానశీలురైన స్త్రీలు; ఉపవాసాలు[1] ఉండే పురుషులు మరియు ఉపవాసాలు ఉండే స్త్రీలు; తమ మర్మాంగాలను కాపాడుకునే పురుషులు మరియు (తమ మర్మాంగాలను) కాపాడుకునే స్త్రీలు;[2] మరియు అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే పురుషులు మరియు అత్యధికంగా స్మరించే స్త్రీలు; ఇలాంటి వారి కొరకు అల్లాహ్ క్షమాభిక్ష మరియు గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు.

وَمَا كَانَ لِمُؤْمِنٍ وَّلَا مُؤْمِنَةٍ اِذَا قَضَى اللّٰهُ وَرَسُوْلُهٗٓ اَمْرًا اَنْ يَّكُوْنَ لَهُمُ الْخِيَرَةُ مِنْ اَمْرِهِمْ ۭ وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَقَدْ ضَلَّ ضَلٰلًا مُّبِيْنًا ﴿٣٦﴾

36. మరియు అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు, ఒక విషయంలో నిర్ణయం తీసుకున్నప్పుడు, విశ్వసించిన పురుషునికి గానీ లేక విశ్వసించిన స్త్రీకిగానీ ఆ విషయంలో మరొక నిర్ణయం తీసుకునే హక్కులేదు.[3] మరియు ఎవడైతే అల్లాహ్ మరియు ఆయన సందేశహరునికి అవిధేయుడవుతాడో, వాస్తవంగా అతడు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిఉన్నట్లే!

وَاِذْ تَقُوْلُ لِلَّذِيْٓ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِ وَاَنْعَمْتَ عَلَيْهِ

37. మరియు (ఓ ప్రవక్తా జ్ఞాపకం చేసుకో!) అల్లాహ్ అనుగ్రహించిన మరియు నీవు

---

1. 'సౌమున్: కేవలం ఆహార పానీయాలే గాక ఇతర చెడువిషయాల నుండి కూడా దూరంగా ఉండటం. ఇంకా చూడండి, 19:26 అక్కడ ఈ శబ్దం మాట్లాడకుండా ఉండటాన్ని సూచిస్తుంది.

2. చూడండి, 24:30.

3. ఈ ఆయత్ దైవప్రవక్త ('స'అస) మరియు 'జైనబ్ (ర.'అన్హా)ల వివాహం గురించి అవతరింపజేయబడింది.

www.Quranpdf.blogspot.in

أَمْسِكْ عَلَيْكَ زَوْجَكَ وَاتَّقِ اللَّهَ وَتُخْفِي فِي نَفْسِكَ مَا اللَّهُ مُبْدِيهِ وَتَخْشَى النَّاسَ وَاللَّهُ أَحَقُّ أَن تَخْشَاهُ فَلَمَّا قَضَىٰ زَيْدٌ مِّنْهَا وَطَرًا زَوَّجْنَاكَهَا لِكَيْ لَا يَكُونَ عَلَى الْمُؤْمِنِينَ حَرَجٌ فِي أَزْوَاجِ أَدْعِيَائِهِمْ إِذَا قَضَوْا مِنْهُنَّ وَطَرًا وَكَانَ أَمْرُ اللَّهِ مَفْعُولًا ﴿٣٧﴾

అనుగ్రహించిన వ్యక్తితో[1] నీవు: "నీ భార్యను ఉంచుకో (విడిచిపెట్టకు) మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండు." అని అన్నప్పుడు; నీవు అల్లాహ్ బయటపెట్టదలచిన విషయాన్ని, నీ మనస్సులో దాచి ఉంచావు. నీవు ప్రజలకు భయపడ్డావు, వాస్తవానికి నీవు అల్లాహ్‌కు భయపడటమే చాల ఉత్తమమైనది. 'జైద్, ఆమెతో తన సంబంధాన్ని తన ఇచ్ఛానుసారంగా త్రెంపుకున్న తరువాతనే, మేము ఆమె వివాహం నీతో జరిపించాము. విశ్వాసులకు తమ దత్తపుత్రుల భార్యలతో పెండ్లి చేసుకోవటంలో - వారు తమ భార్యల నుండి తమ ఇష్టానుసారంగా తమ సంబంధం త్రెంపుకొన్నప్పుడు - ఏ విధమైన దోషం లేదు. వాస్తవానికి అల్లాహ్ ఆదేశం తప్పక అమలులోకి రావలసిందే!

مَّا كَانَ عَلَى النَّبِيِّ مِنْ حَرَجٍ فِيمَا فَرَضَ اللَّهُ لَهُ

38. అల్లాహ్ తన కొరకు ధర్మసమ్మతం

---

1. ముహమ్మద్ ('స'అస) ప్రవక్తగా ఎన్నుకోబడక ముందు 'ఖదీజహ్ (ర.'అన్హా) అతనికి ('స'అస) ఒక బానిసను కానుకగా ఇస్తారు. అతని పేరు 'జైద్ బిన్-'హారిసా. అతడు ఉత్తర అరేబియాకు చెందిన బనూ-కల్బ్ తెగకు చెందిన 'అరబ్బ్. అతడు (ర'ది.'అ.) చిన్నతనంలోనే తెగల మధ్య జరిగే యుద్ధాలలో బందీఅయ్యి అమ్మివేయబడతారు. అతనిని (ర'ది.'అ.) 'ఖదీజహ్ (ర. 'అన్హా) కొని, తరువాత దైవప్రవక్త ('స'అస)కు ఇస్తారు. దైవప్రవక్త ('స'అస) అతనికి స్వేచ్ఛనిస్తారు. ఆ తరువాత అతనిని తమ దత్తకుమారునిగా చేసుకుంటారు. దైవప్రవక్త ('స'అస)పై వ'హీ అవతరించిన తరువాత మొట్టమొదట ఇస్లాం స్వీకరించిన వారిలో ఇతను (ర'ది.'అ.) కూడా ఒకరు. అతని (ర'ది.'అ.) వివాహం దైవప్రవక్త ('స'అస) తన మేనత్త కుమార్తె 'జైనబ్ బింతె-జ'హష్ (ర.'అన్హా)తో చేయిస్తారు. కాని మొదటి నుండియే ఆమె (ర. 'అన్హా)కు ఈ వివాహం నచ్చదు. వారి మధ్య మొదటి రోజు నుండియే కలహాలు ప్రారంభమవుతాయి. 'జైద్ (ర'ది.'అ.) కూడా తన మొదటి భార్య - స్వేచ్ఛ ఇవ్వబడిన బానిస - ఉమ్ము ఆయ్‌మన్ (ర. 'అన్హా), అతని కుమారుడు ఉసామహ్ (ర'ది.'అ.) యొక్క తల్లితో సంతోషంగా కాలం గడుపుతూ ఉంటారు. 'జైద్ బిన్- 'హారిస'హ్ మరియు 'జైనబ్ బింతె-జ'హష్ (ర'ది.'అన్హుమ్)ల మధ్య ఎల్లప్పుడూ కలహాలు జరుగుతూ ఉంటాయి. దానితో 'జైద్ (ర'ది.'అ.) 5వ హిజ్రీలో 'జైనబ్ బింతె-జ'హష్ (ర.'అన్హా)కు విడాకులు ఇస్తారు. తరువాత దైవప్రవక్త ('స'అస) అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞ ప్రకారం ఆమె (ర.'అన్హా)తో వివాహం చేసుకుంటారు. దత్తపుత్రుడు ఏ మాత్రం స్వంతపుత్రుడు కాజాలడు. కావున అతడు విడిచిన స్త్రీతో వివాహం చేసుకోవచ్చు అనే విషయం కూడా దీనితో స్పష్టమవుతుంది.

www.Quranpdf.blogspot.in

سُنَّةَ اللّٰهِ فِى الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلُ ۚ وَكَانَ اَمْرُ اللّٰهِ قَدَرًا مَّقْدُوْرًا ۟ۙ

చేసిన దానిని ప్రవక్త పూర్తిచేస్తే అతనిపై ఎలాంటి నిందలేదు, ఇంతకు పూర్వం గతించిన వారి విషయంలో కూడ అల్లాహ్ సంప్రదాయం ఇదే. మరియు అల్లాహ్ ఆజ్ఞ, నిర్దేశింపబడిన (తిరుగులేని) శాసనం;

الَّذِيْنَ يُبَلِّغُوْنَ رِسٰلٰتِ اللّٰهِ وَيَخْشَوْنَهٗ وَلَا يَخْشَوْنَ اَحَدًا اِلَّا اللّٰهَ ؕ وَكَفٰى بِاللّٰهِ حَسِيْبًا ۟

39. వారికి, ఎవరైతే అల్లాహ్ సందేశాలను అందజేస్తారో మరియు కేవలం ఆయనకే భయపడతారో మరియు అల్లాహ్ తప్ప మరెవ్వరికీ భయపడరో! మరియు లెక్క తీసుకోవటానికి కేవలం అల్లాహ్‌యే చాలు!

مَا كَانَ مُحَمَّدٌ اَبَاۤ اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ؕ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمًا ۟

40. (ఓ మానవులారా!) ము'హమ్మద్ మీ పురుషుల్లో ఎవ్వడికీ తండ్రికాడు.[1] కాని అతను అల్లాహ్‌యొక్క సందేశహరుడు మరియు ప్రవక్తలలో చివరివాడు.[2] మరియు వాస్తవానికి అల్లాహ్‌యే ప్రతివిషయపు జ్ఞానం గలవాడు.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اذْكُرُوا اللّٰهَ ذِكْرًا كَثِيْرًا ۟ۙ

41. ఓ విశ్వాసులారా! అల్లాహ్‌ను (ఏకాగ్రచిత్తంతో) అత్యధికంగా స్మరించండి.

---

1. అంటే అతను ('స'అస), 'జైద్ బిన్-'హారిసా (ర'ది.'అ.) యొక్క తండ్రి కారు. మరియు ఏ ఇతర పురుషుని తండ్రి కూడా కారు. ప్రతివాడు తన నిజతండ్రి పేరుతోనే పిలువబడాలి. దైవప్రవక్త ('స'అస)కు 'ఖదీజహ్ (ర.'అన్హా) నుండి ముగ్గురు కుమారులు: ఖాసిమ్, 'తయ్యబ్ మరియు 'తాహిర్. మారియా ఖబ్తియా (ర. 'అన్హా) నుండి ఇబ్రాహీం. వారంతా బాల్యావస్థలోనే మరణించారు, (ఇబ్నె-కసీ'ర్, ము'హమ్మద్ జూనాగఢీ). కొందరు వ్యాఖ్యాతలు 'ఖదీజహ్ (ర. 'అన్హా)కు ఇద్దరు కుమారులే అని అంటారు: ఖాసిమ్ మరియు అబ్దుల్లాహ్. 'తయ్యబ్, 'తాహిర్ అనేవి అబ్దుల్లాహ్ యొక్క మారు పేర్లు అని వారంటారు.

2. 'ఖాతమున్: అంటే ముద్ర. ముద్రవేయటం చివరిపని, కావున దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) తరువాత ఇక ఏ ప్రవక్త కూడా రాడు. కాబట్టి అతను ప్రవక్తల ముద్ర (చివరివాడు), అని సంబోధించబడ్డారు. కావున అతని తరువాత తనను తాను ప్రవక్తగా పరిగణించేవాడు, అసత్యుడూ, దజ్జాల్ మాత్రమే! చివరికాలంలో దైవప్రవక్త 'ఈసా ('అ.స.) తిరిగివస్తారు. కానీ అతను ప్రవక్తగా గాక ము'హమ్మద్ ('స'అస) యొక్క ఉమ్మతి(అనుచరుని)గా వస్తారు. ఇదంతా స'హీ'హ్ 'హదీసులలో ఉంది. చాలా మంది ధర్మవేత్తల అభిప్రాయం ఇదే! అతను ('స'అస) చివరి ప్రవక్త కాబట్టి సమస్తలోకాలకు ప్రవక్తగా పంపబడ్డారు. చూడండి, 21:107.

www.Quranpdf.blogspot.in

وَّسَبِّحُوْهُ بُكْرَةً وَّاَصِيْلًا ﴿٤٢﴾

42. మరియు ఉదయం మరియు సాయంత్రం ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండండి.

هُوَ الَّذِيْ يُصَلِّيْ عَلَيْكُمْ وَمَلٰٓئِكَتُهٗ لِيُخْرِجَكُمْ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِؕ وَكَانَ بِالْمُؤْمِنِيْنَ رَحِيْمًا ﴿٤٣﴾

43. ఆయన మీపై ఆశీర్వాదాలు ('సలాత్) పంపుతూ ఉంటాడు మరియు ఆయన దూతలు మిమ్మల్ని అంధకారం నుండి వెలుగులోకి తీసుకురావటానికి (ఆయనను ప్రార్థిస్తూ ఉంటారు). మరియు ఆయన విశ్వాసుల పట్ల అపార కరుణాప్రదాత.

تَحِيَّتُهُمْ يَوْمَ يَلْقَوْنَهٗ سَلٰمٌ ۖۚ وَّاَعَدَّ لَهُمْ اَجْرًا كَرِيْمًا ﴿٤٤﴾

44. వారు ఆయనను కలుసుకునే రోజున వారికి: "మీకు శాంతి కలుగుగాక (సలాం)!" అనే అభినందనలతో స్వాగతం లభిస్తుంది.[1] మరియు ఆయన వారికొరకు గౌరవ ప్రదమైన ప్రతిఫలం సిద్ధపరచిఉంచాడు.

يٰٓاَيُّهَا النَّبِيُّ اِنَّآ اَرْسَلْنٰكَ شَاهِدًا وَّمُبَشِّرًا وَّنَذِيْرًا ﴿٤٥﴾

45. ఓ ప్రవక్తా! నిశ్చయంగా మేము, నిన్ను సాక్షిగా, శుభవార్త అందజేసేవానిగా మరియు హెచ్చరిక చేసేవానిగా మాత్రమే పంపాము!

وَّدَاعِيًا اِلَى اللّٰهِ بِاِذْنِهٖ وَسِرَاجًا مُّنِيْرًا ﴿٤٦﴾

46. మరియు ఆయన అనుమతితో, అల్లాహ్ వైపునకు పిలిచేవానిగా మరియు ప్రకాశించే దీపంగానూ (చేసి పంపాము)!

وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ بِاَنَّ لَهُمْ مِّنَ اللّٰهِ فَضْلًا كَبِيْرًا ﴿٤٧﴾

47. మరియు నిశ్చయంగా, వారి మీద అల్లాహ్ యొక్క గొప్ప అనుగ్రహం ఉందనే శుభవార్తను విశ్వాసులకు ఇవ్వు.

وَلَا تُطِعِ الْكٰفِرِيْنَ وَالْمُنٰفِقِيْنَ وَدَعْ اَذٰىهُمْ وَتَوَكَّلْ عَلَى اللّٰهِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿٤٨﴾

48. మరియు నీవు సత్యతిరస్కారుల మరియు కపటవిశ్వాసుల మాటలకు లోబడకు మరియు వారి వేధింపులను లక్ష్యపెట్టకు మరియు కేవలం అల్లాహ్‌నే నమ్ముకో. మరియు కార్యకర్తగా కేవలం అల్లాహ్‌యే చాలు!

---

1. స్వర్గవాసులు లేక దైవదూతలు దానిలోకి వచ్చేవారికి ఈ విధంగా స్వాగతం చేస్తారు.

www.Quranpdf.blogspot.in

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا نَكَحْتُمُ الْمُؤْمِنَاتِ ثُمَّ طَلَّقْتُمُوهُنَّ مِن قَبْلِ أَن تَمَسُّوهُنَّ فَمَا لَكُمْ عَلَيْهِنَّ مِنْ عِدَّةٍ تَعْتَدُّونَهَا ۖ فَمَتِّعُوهُنَّ وَسَرِّحُوهُنَّ سَرَاحًا جَمِيلًا ﴿٤٩﴾

49. ఓ విశ్వాసులారా! మీరు విశ్వాసినులైన స్త్రీలను వివాహమాడి, తరువాత - మీరు వారిని తాకక పూర్వమే - వారికి విడాకులిచ్చినట్లయితే, మీ కొరకు వేచి వుండే వ్యవధి ('ఇద్దత్) పూర్తిచేయమని అడిగే హక్కు మీకు వారిపై లేదు.[1] కనుక వారికి పారితోషికం ఇచ్చి, మంచితనంతో వారిని సాగనంపండి.[2]

يَا أَيُّهَا النَّبِيُّ إِنَّا أَحْلَلْنَا لَكَ أَزْوَاجَكَ اللَّاتِي آتَيْتَ أُجُورَهُنَّ وَمَا مَلَكَتْ يَمِينُكَ مِمَّا أَفَاءَ اللَّهُ عَلَيْكَ وَبَنَاتِ عَمِّكَ وَبَنَاتِ عَمَّاتِكَ وَبَنَاتِ خَالِكَ وَبَنَاتِ خَالَاتِكَ اللَّاتِي هَاجَرْنَ مَعَكَ وَامْرَأَةً مُّؤْمِنَةً إِن وَهَبَتْ نَفْسَهَا لِلنَّبِيِّ إِنْ أَرَادَ النَّبِيُّ أَن يَسْتَنكِحَهَا خَالِصَةً لَّكَ مِن

50. ఓ ప్రవక్తా! నిశ్చయంగా, మేము నీకు: నీవు మహ్ర్ చెల్లించిన నీ భార్యలను[3] మరియు అల్లాహ్ ప్రసాదించిన (బానిస) స్త్రీల నుండి నీ ఆధీనంలోకి వచ్చిన (స్త్రీలను)[4] మరియు నీతోపాటు వలస వచ్చిన నీ పినతండ్రి (తండ్రి సోదరుల) కుమార్తెలను మరియు నీ మేనత్తల (తండ్రి సోదరీ మణుల) కుమార్తెలను మరియు

---

1. వివాహం తరువాత స్త్రీతో సంభోగించి ఉంటే ఆమె వేచిఉండే గడువు ('ఇద్దత్) మూడు రుతుస్రావాలు. చూడండి, 2:228. కాని వివాహం తరువాత సంభోగించక ముందే విడాకులిస్తే ఆమె వేచిఉండక వెంటనే, మరొకనితో వివాహం చేసుకోవచ్చు. ఒకవేళ సంభోగం జరుగకముందే భర్త చనిపోతే 'ఇద్దత్ నాలుగు నెలల మీద పది రోజులు, (ఫ'త్హ్ అల్-ఖదీర్, ఇబ్నె-కసీ'ర్). నికా'హ్ జరిగిన తరువాతనే 'తలాఖ్, ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. నికా'హ్యే కాకుంటే 'తలాఖ్ ఇవ్వవలసిన అవసరం ఎక్కడ ఉంటుంది! "లా'తలాఖ ఖబ్'ల నికా'హ్." (ఇబ్నె-మాజా): "లా 'తలాఖ లి ఇబ్ని ఆదమ్ ఫీమా లా యమ్లికు." (అబూ-దావూద్, తిర్మిజీ' మరియు అ'హ్మద్-2/189) అంటే పెండ్లి (నికా'హ్) కానిదే 'తలాఖ్ విషయమే రాదు.
2. అంటే వారి మహ్ర్ నిర్ణయించబడి ఉంటే సగం ఇవ్వండి. లేకపోతే మీకు తోచినది ఇచ్చి మంచి విధంగా సాగనంపండి.
3. దైవప్రవక్త('స'అస)కు కొన్ని ప్రత్యేకతలు ఇవ్వబడ్డాయి. ఉదాహరణకు అతని ('స'అస)పై తహజ్జుద్ నమా'జ్ విధిగా చేయబడింది. మరియు సదఖహ్ (దానం) అతని ('స'అస)పై హరాం చేయబడింది. ఇక్కడ ఎవరికైతే అతను ('స'అస) మహ్ర్ చెల్లించారో వారు అతనికి 'హలాల్ గావించబడ్డారు. వారికి మహ్ర్ ఇంత అని నియమించబడలేదు. ఉదాహరణకు: 'సఫియా మరియు జువేరియా (ర'ది.'అన్హుమ్)ల మహ్ర్. ఇతరులందరికీ దైవప్రవక్త ('స'అస) మహ్ర్ నగదు చెల్లించారు. కేవలం ఉమ్మె 'హబీబా (ర.'అన్హా) మహ్ర్ నజ్జాషీ (ర'ది.'అ.) చెల్లించారు.
4. జువేరియా మరియు చివరిభార్య 'సఫియా(ర'ది.'అన్హుమ్)లను ఇద్దరిని అతను ('స'అస) వారి స్వేచ్ఛనే మహ్ర్గాప్రసాదించి వివాహమాడారు. రె'హానా మరియు మారియా ఖిబ్తియా (ర'ది.'అన్హుమ్)లు బానిసలుగానే ఉన్నారు. (ము'హమ్మద్ జూనాగఢీ).

www.Quranpdf.blogspot.in

دُونِ الْمُؤْمِنِينَ قَدْ عَلِمْنَا مَا فَرَضْنَا عَلَيْهِمْ فِي أَزْوَاجِهِمْ وَمَا مَلَكَتْ أَيْمَانُهُمْ لِكَيْلَا يَكُونَ عَلَيْكَ حَرَجٌ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ۞

నీ మేన మామల (తల్లి సోదరుల) కుమార్తెలను మరియు నీ పినతల్లుల (తల్లి సోదరీమణుల) కుమార్తెలను; మరియు తనను తాను ప్రవక్తకు సమర్పించుకున్న విశ్వాసిని అయిన స్త్రీని, ఒకవేళ ప్రవక్త ఆమెను వివాహం చేసుకోదలిస్తే - ఇతర విశ్వాసుల కొరకు గాక ప్రత్యేకంగా నీ కొరకే - ధర్మ సమ్మతం చేశాము. వాస్తవానికి వారి (ఇతర విశ్వాసుల)కొరకు, వారి భార్యల విషయంలో మరియు వారి బానిసల విషయంలో, మేము విధించిన పరిమితులు మాకు బాగాతెలుసు.[1] ఇదంతా మేము నీ కేవిధమైన ఇబ్బంది కలుగకుండా ఉండాలని చేశాము. వాస్తవానికి అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (1/8)

تُرْجِي مَن تَشَاءُ مِنْهُنَّ وَتُؤْوِي إِلَيْكَ مَن تَشَاءُ وَمَنِ ابْتَغَيْتَ مِمَّنْ عَزَلْتَ فَلَا جُنَاحَ عَلَيْكَ ذَٰلِكَ أَدْنَىٰ أَن تَقَرَّ أَعْيُنُهُنَّ وَلَا يَحْزَنَّ وَيَرْضَيْنَ بِمَا آتَيْتَهُنَّ كُلُّهُنَّ وَاللَّهُ يَعْلَمُ مَا فِي قُلُوبِكُمْ وَكَانَ اللَّهُ عَلِيمًا حَلِيمًا ۞

51. * నీవు వారి (నీ భార్యల)లో నుండి, నీవు కోరిన ఆమెను నీ నుండి కొంతకాలం వేరుగా ఉంచవచ్చు. మరియు నీవు కోరిన ఆమెను నీతోపాటు ఉంచుకోవచ్చు. మరియు నీవు వేరుగా ఉంచిన వారిలో నుండి ఏ స్త్రీనైనా నీవు తిరిగి పిలుచుకోగోరితే, నీపై ఎలాంటి దోషంలేదు. దీనితో వారి కళ్ళకు చల్లదనం కలుగుతుందని, వారు దుఃఖపడరనీ నీవు వారికి ఏమి ఇచ్చినా, వారు సంతోషపడుతారని ఆశించవచ్చు! వాస్తవానికి, మీ హృదయాలలో ఏముందో అల్లాహ్ కు తెలుసు.[2] మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు

---

1. ఇతర విశ్వాసులు ఒకేసారి నలుగురి కంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండరాదు. మరియు వారి నికా'హ్ కొరకు వలీ, సాక్షులు మరియు మహ్ర్ తప్పనిసరిగా ఉండాలి. ఈనాడు బానిసలు లేరు. ఎందుకంటే బానిసలు జిహాద్‌లో పట్టుబడిన వారు మాత్రమే. డబ్బిచ్చి బానిసను కొనడం ఇస్లాంలో 'హరామ్. చూడండి, 2:221, 4:3-4 మరియు 19:25.

2. 'ఆయి'షహ్ (ర.'అన్హా) కథనం - దైవప్రవక్త ('స'అస) ఇలా ప్రార్థించే వారు: "ఓ అల్లాహ్! నేను నా మేరకు నా భార్యల మధ్య న్యాయంగా వ్యవహరిస్తున్నాను. ఇక నా వశంలో లేని

www.Quranpdf.blogspot.in

శాంతస్వభావుడు (సహనశీలుడు).

52. వీరు గాక, ఇతరస్త్రీలు నీకు (వివాహమాడటానికి) ధర్మసమ్మతం కారు.[1] వీరికి బదులుగా కూడా మరెవ్వరినీ భార్యలుగా తీసుకునే అనుమతి కూడా నీకు లేదు - వారి సౌందర్యం నీకు ఎంతనచ్చినా - నీ ఆధీనంలో ఉన్న (బానిస) స్త్రీలు తప్ప![2] వాస్తవానికి అల్లాహ్ ప్రతి విషయాన్ని గమనిస్తున్నాడు.

لَا يَحِلُّ لَكَ النِّسَاءُ مِنْ بَعْدُ وَلَا أَنْ تَبَدَّلَ
بِهِنَّ مِنْ أَزْوَاجٍ وَلَوْ أَعْجَبَكَ حُسْنُهُنَّ
إِلَّا مَا مَلَكَتْ يَمِينُكَ ۗ وَكَانَ اللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ
رَقِيبًا ﴿٥٢﴾

53. ఓ విశ్వాసులారా! ప్రవక్త యొక్క ఇండ్లలోకి అనుమతి లేకుండా ప్రవేశించకండి. భోజనార్థం (పిలువబడినపుడు) ఆహారం సిద్ధపరిచే సమయం కొరకు వేచిఉండకండి, కాని మీరు పిలువబడినప్పుడు తప్పకుండా వెళ్ళండి. అయితే భోజనం చేసిన వెంటనే వెళ్ళిపోండి మరియు సాధారణ సంభాషణలో కాలక్షేపం చేస్తూ కూర్చోకండి. నిశ్చయంగా, దీని వలన ప్రవక్తకు కష్టం కలుగుతుంది; కాని అతను మిమ్మల్ని (పొమ్మనటానికి) సంకోచిస్తాడు. మరియు అల్లాహ్ సత్యం చెప్పటానికి సంకోచించడు (సిగ్గుపడడు).[3] మరియు మీరు

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَدْخُلُوا بُيُوتَ النَّبِيِّ
إِلَّا أَنْ يُؤْذَنَ لَكُمْ إِلَىٰ طَعَامٍ غَيْرَ نَاظِرِينَ إِنَاهُ
وَلَٰكِنْ إِذَا دُعِيتُمْ فَادْخُلُوا فَإِذَا طَعِمْتُمْ
فَانْتَشِرُوا وَلَا مُسْتَأْنِسِينَ لِحَدِيثٍ ۚ إِنَّ ذَٰلِكُمْ
كَانَ يُؤْذِي النَّبِيَّ فَيَسْتَحْيِي مِنْكُمْ ۖ وَاللَّهُ
لَا يَسْتَحْيِي مِنَ الْحَقِّ ۚ وَإِذَا سَأَلْتُمُوهُنَّ
مَتَاعًا فَاسْأَلُوهُنَّ مِنْ وَرَاءِ حِجَابٍ ۚ ذَٰلِكُمْ أَطْهَرُ
لِقُلُوبِكُمْ وَقُلُوبِهِنَّ ۚ وَمَا كَانَ لَكُمْ أَنْ تُؤْذُوا رَسُولَ
اللَّهِ وَلَا أَنْ تَنْكِحُوا أَزْوَاجَهُ مِنْ بَعْدِهِ أَبَدًا ۚ
إِنَّ ذَٰلِكُمْ كَانَ عِنْدَ اللَّهِ عَظِيمًا ﴿٥٣﴾

దాని కొరకు నన్ను బాధ్యునిగా చేయకు! అది కేవలం నీ చేతిలో ఉంది.'' అంటే హృదయంలో ఉన్న ప్రేమ, అది ఒక భార్యకంటే మరొక భార్య కొరకు అధికంగా ఉండవచ్చు! (ఇబ్నె-'హంబల్).

1. అప్పుడు దైవప్రవక్త ('స'అస)కు తొమ్మిది మంది సతీమణులు (ర'ది.'అన్హుమ్) ఉండేవారు. ఐదుమంది ఖురైషులు 'ఆయిషహ్, 'హఫ్సా, ఉమ్ము-'హబీబా, 'సౌదా, మరియు ఉమ్మె-సల్మా. నలుగురు ఇతరులు: 'సఫియ్యా, మైమూనా, 'జైనబ్ మరియు జువేరియా. అతను ('స'అస) ఆ తరువాత ఎవ్వరితోనూ వివాహమాడలేదు.
2. బానిస స్త్రీల విషయంలో సంఖ్యాపరిమితి లేదు. వారిని గురించి 4:3, 23:6 మరియు 70:30 లలో కూడా శాసనం ఉంది.
3. దైవప్రవక్త ('స'అస) 'జైనబ్(ర.'అన్హా)తో వివాహమాడి ఇచ్చిన వలీమా భోజనం సందర్భంలో ఈ ఆయత్ అవతరింపజేయబడింది. ఆ రోజు కొందరు 'స'హాబీలు భోజనం తరువాత కూర్చొని కాలక్షేపం చేయసాగారు, ('స. బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

ప్రవక్త భార్యలతో ఏదైనా అడగవలసి వచ్చినప్పుడు తెరచాటునుండి అడగండి. ఇది మీ హృదయాలను మరియు వారి హృదయాలను కూడా నిర్మలంగా ఉంచుతుంది. మరియు అల్లాహ్ సందేశహరునికి కష్టం కలిగించటం మీకు తగదు. మరియు అతని తరువాత అతని భార్యలతో మీరు ఎన్నటికీ వివాహం చేసుకోకండి. నిశ్చయంగా, ఇది అల్లాహ్ దృష్టిలో మహా అపరాధం.

إِن تُبْدُوا۟ شَيْـًٔا أَوْ تُخْفُوهُ فَإِنَّ ٱللَّهَ كَانَ بِكُلِّ شَىْءٍ عَلِيمًا ﴿٥٤﴾

54. ఒకవేళ మీరు ఏ విషయాన్నైనా వెలిబుచ్చినా లేదా దానిని దాచినా! నిశ్చయంగా, అల్లాహ్‌కు మాత్రం ప్రతి విషయం గురించి బాగా తెలుసు.

لَّا جُنَاحَ عَلَيْهِنَّ فِىٓ ءَابَآئِهِنَّ وَلَآ أَبْنَآئِهِنَّ وَلَآ إِخْوَٰنِهِنَّ وَلَآ أَبْنَآءِ إِخْوَٰنِهِنَّ وَلَآ أَبْنَآءِ أَخَوَٰتِهِنَّ وَلَا نِسَآئِهِنَّ وَلَا مَا مَلَكَتْ أَيْمَٰنُهُنَّ ۗ وَٱتَّقِينَ ٱللَّهَ ۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَىٰ كُلِّ شَىْءٍ شَهِيدًا ﴿٥٥﴾

55. వారి (ప్రవక్త భార్యల)పై - తమ తండ్రుల, తమ కుమారుల, తమ సోదరుల, తమ సోదరుల కుమారుల, తమ సోదరీమణుల కుమారుల, తమ స్త్రీల లేదా తమబానిస(స్త్రీల) - యెదుటకు వస్తే ఎలాంటి దోషంలేదు.[1] (ఓ స్త్రీలారా!) మీరు అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదానికి సాక్షి.

إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِىِّ ۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ صَلُّوا۟ عَلَيْهِ وَسَلِّمُوا۟ تَسْلِيمًا ﴿٥٦﴾

56. నిశ్చయంగా అల్లాహ్ మరియు ఆయన దూతలు ప్రవక్తపై దురూద్‌లు పంపుతూ ఉంటారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దురూద్‌లు మరియు మీ హృదయపూర్వక సలాంలు పంపుతూ ఉండండి.[2]

---

1. చూడండి, 24:31 అక్కడ కూడా ఈ శాసనం ఉంది.

2. అల్లాహ్ (సు.తా.) దైవదూతల ('అలైహిమ్. స.) ముందు దైవప్రవక్త ('స'అస)ను ప్రశంసిస్తాడు. మరియు అతనిపై తన కారుణ్యాలను అవతరింపజేస్తాడు. మరియు దైవదూత('అలైహిమ్.స.)లు అతని ('స'అస) ఔన్నత్యాలకు ప్రార్థనలు చేస్తారు.
సహాబీ (ర'ది.'అన్హుమ్)లు దైవప్రవక్తతో మేము ఏ విధంగా మీపై దురూద్ పంపాలి అని ప్రశ్నించగా, అతను('స'అస) నమాజ్‌లో చదివే దురూద్ ఇబ్రాహీమ్ వివరించారు, ('స.బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

إِنَّ الَّذِينَ يُؤْذُونَ اللَّهَ وَرَسُولَهُ لَعَنَهُمُ اللَّهُ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَأَعَدَّ لَهُمْ عَذَابًا مُّهِينًا ۝

57. నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన సందేశహరునికి బాధకలిగిస్తారో, వారిని అల్లాహ్ ఇహలోకంలో మరియు పరలోకంలో కూడా శపిస్తాడు (బహిష్కరిస్తాడు) మరియు ఆయన వారికై అవమానకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు.[1]

وَالَّذِينَ يُؤْذُونَ الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ بِغَيْرِ مَا اكْتَسَبُوا فَقَدِ احْتَمَلُوا بُهْتَانًا وَإِثْمًا مُّبِينًا ۝

58. మరియు ఎవరైతే, ఏ తప్పూ చేయని, విశ్వాసులైన పురుషులకు మరియు స్త్రీలకు బాధకలిగిస్తారో, వాస్తవానికి వారు అపనిందను మరియు స్పష్టమైన పాపభారాన్ని తమమీద మోపుకున్నట్లే!

يَا أَيُّهَا النَّبِيُّ قُل لِّأَزْوَاجِكَ وَبَنَاتِكَ وَنِسَاءِ الْمُؤْمِنِينَ يُدْنِينَ عَلَيْهِنَّ مِن جَلَابِيبِهِنَّ ۚ ذَٰلِكَ أَدْنَىٰ أَن يُعْرَفْنَ فَلَا يُؤْذَيْنَ ۗ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ۝

59. ఓ ప్రవక్తా! నీ భార్యలతో, నీ కుమార్తెలతో మరియు విశ్వాసినులైన స్త్రీలతోనూ తమదుపట్లను తమమీద పూర్తిగా కప్పుకోమనిచెప్పు. ఇది వారు గుర్తించబడి బాధింపబడకుండా ఉండటానికి ఎంతో సముచితమైనది.[2] మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (1/4)

لَّئِن لَّمْ يَنتَهِ الْمُنَافِقُونَ وَالَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ وَالْمُرْجِفُونَ فِي الْمَدِينَةِ لَنُغْرِيَنَّكَ بِهِمْ ثُمَّ لَا يُجَاوِرُونَكَ فِيهَا إِلَّا قَلِيلًا ۝

60. * ఒకవేళ ఈ కపట విశ్వాసులు మరియు తమ హృదయాలలో రోగం (కలుషితం) ఉన్నవారు మరియు మదీనాలో వదంతులు వ్యాపింపజేసేవారు. తమ (దుశ్చేష్టలను) మానుకోకపోతే, మేము తప్పక నీకు వారిపై ఆధిక్యత నొసంగుతాము. ఆ తరువాత వారు

---

1. అల్లాహ్(సు.తా.)ను ఎవ్వరూ బాధించలేరు. ఇక్కడ దీని అర్థం అల్లాహ్ (సు.తా.)కు ఇష్టం లేనిపని చేయడం. ఉదా: అల్లాహ్(సు.తా.)కు సంతానం అంటగట్టడం. అల్లాహ్ (సు.తా.) యొక్క సందేశహరునికి బాధ కలిగించడం అంటే, అతని ('స'అస)పై అసత్యవాదుడు, కవి, మాంత్రికుడు అని అపనిందలు మోపడం.

ల'అనతున్: అంటే అల్లాహ్ (సు.తా.) అనుగ్రహాల నుండి బహిష్కరించ, శపించ, నిషేధించ, త్రోసివేయ, దూషించ బడటం అనే అర్థాలున్నాయి. చూడండి, 2:88.

2. చూడండి, 24:31, శరీరాన్ని పూర్తిగా కప్పుకొని, నెత్తిపై ఉన్న దుప్పటిని ముఖంమీదికి లాగుకొని కప్పుకోమని ఆజ్ఞ ఇవ్వబడింది.

www.Quranpdf.blogspot.in

ఈ నగరంలో నీ పొరుగువారిగా కొన్నాళ్ళకంటే ఎక్కువ ఉండలేరు.

مَلْعُونِينَ ۖ أَيْنَمَا ثُقِفُوا أُخِذُوا وَقُتِّلُوا تَقْتِيلًا ﴿٦١﴾

61. వారు శపించ(బహిష్కరించ)బడ్డ వారు. వారు ఎక్కడ కనబడితే అక్కడ పట్టుకోబడతారు మరియు వారు దారుణంగా చంపబడతారు.[1]

سُنَّةَ اللَّهِ فِي الَّذِينَ خَلَوْا مِن قَبْلُ ۖ وَلَن تَجِدَ لِسُنَّةِ اللَّهِ تَبْدِيلًا ﴿٦٢﴾

62. ఇది ఇంతకు పూర్వం గడిచిన వారి విషయంలో జరుగుతున్న అల్లాహ్ సంప్రదాయమే! మరియు అల్లాహ్ సంప్రదాయంలో నీవు ఎలాంటి మార్పును చూడలేవు.[2]

يَسْأَلُكَ النَّاسُ عَنِ السَّاعَةِ ۖ قُلْ إِنَّمَا عِلْمُهَا عِندَ اللَّهِ ۚ وَمَا يُدْرِيكَ لَعَلَّ السَّاعَةَ تَكُونُ قَرِيبًا ﴿٦٣﴾

63. ప్రజలు నిన్ను అంతిమ ఘడియ (పునరుత్థానం)ను గురించి అడుగుతున్నారు. వారితో ఇలా అను: "దాని జ్ఞానం కేవలం అల్లాహ్ కే ఉంది." మరియు నీకెలా తెలియగలదు? బహుశా, ఆ ఘడియ సమీపంలోనే ఉండవచ్చు![3]

إِنَّ اللَّهَ لَعَنَ الْكَافِرِينَ وَأَعَدَّ لَهُمْ سَعِيرًا ﴿٦٤﴾

64. నిశ్చయంగా, అల్లాహ్ సత్య తిరస్కారులను శపించాడు (బహిష్కరించాడు) మరియు ఆయన వారికొరకు మండే (నరక) అగ్నిని సిద్ధపరచి ఉంచాడు.

خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ لَّا يَجِدُونَ وَلِيًّا وَلَا نَصِيرًا ﴿٦٥﴾

65. వారందులో శాశ్వతంగా కలకాలం ఉంటారు. వారు ఎలాంటి సంరక్షకుణ్ణి గానీ సహాయకుణ్ణి గానీ పొందలేరు.

يَوْمَ تُقَلَّبُ وُجُوهُهُمْ فِي النَّارِ يَقُولُونَ يَا لَيْتَنَا أَطَعْنَا اللَّهَ وَأَطَعْنَا الرَّسُولَا ﴿٦٦﴾

66. వారి ముఖాలు నిప్పులపై బొర్లింపబడిన నాడు; వారు: "అయ్యో! మేము అల్లాహ్ కు విధేయులమై ఉండి, సందేశహరుణ్ణి అనుసరించి ఉంటే ఎంత బాగుండేది?" అని వాపోతారు.

---

1. చూడండి, 2:191.

2. చూడండి, 35:42-44.

3. చూడండి, 7:187.

www.Quranpdf.blogspot.in

وَقَالُوا رَبَّنَا إِنَّا أَطَعْنَا سَادَتَنَا وَكُبَرَاءَنَا فَأَضَلُّونَا السَّبِيلَا ﴿٦٧﴾

67. వారు ఇంకా ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! నిశ్చయంగా, మేము మా నాయకులను మరియు మా పెద్దలను అనుసరించాము. కాని, వారే మమ్మల్ని (ఋజు) మార్గం నుండి తప్పించారు.

رَبَّنَا آتِهِمْ ضِعْفَيْنِ مِنَ الْعَذَابِ وَالْعَنْهُمْ لَعْنًا كَبِيرًا ﴿٦٨﴾

68. "ఓ మా ప్రభూ! వారికి రెట్టింపు శిక్ష విధించు మరియు వారిని పూర్తిగా శపించు (బహిష్కరించు)!"

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَكُونُوا كَالَّذِينَ آذَوْا مُوسَىٰ فَبَرَّأَهُ اللَّهُ مِمَّا قَالُوا وَكَانَ عِنْدَ اللَّهِ وَجِيهًا ﴿٦٩﴾

69. ఓ విశ్వాసులారా! మీరు మూసాను బాధించిన వారివలె అయిపోకండి.[1] తరువాత అల్లాహ్ వారు (కల్పించిన) ఆరోపణనుండి అతనికి విముక్తి కలిగించాడు. అతను (మూసా), అల్లాహ్ దృష్టిలో ఎంతో ఆదరణీయుడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَقُولُوا قَوْلًا سَدِيدًا ﴿٧٠﴾

70. ఓ విశ్వాసులారా! అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు మీరు మాట్లాడినప్పుడు యుక్తమైన మాటనే పలకండి.

يُصْلِحْ لَكُمْ أَعْمَالَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَمَنْ يُطِعِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا ﴿٧١﴾

71. ఆయన మీ కర్మలను సరిదిద్దుతాడు మరియు మీ పాపాలను క్షమిస్తాడు. మరియు ఎవడైతే అల్లాహ్‌కు విధేయుడై సందేశహరుని ఆజ్ఞను పాలిస్తాడో! నిశ్చయంగా, అతడే గొప్ప విజయం పొందినవాడు!

إِنَّا عَرَضْنَا الْأَمَانَةَ عَلَى السَّمَاوَاتِ وَالْأَرْضِ وَالْجِبَالِ فَأَبَيْنَ أَنْ يَحْمِلْنَهَا وَأَشْفَقْنَ مِنْهَا وَحَمَلَهَا الْإِنْسَانُ إِنَّهُ كَانَ ظَلُومًا جَهُولًا ﴿٧٢﴾

72. నిశ్చయంగా, మేము బాధ్యతను[2] ఆకాశాలకు, భూమికి మరియు పర్వతాలకు సమర్పించగోరాము, కాని అవి దానిని భరించటానికి సమ్మతించలేదు మరియు

---

1. మూసా ('అ.స.)ను బాధించిన వివరాలకు చూడండి, 2:55, 5:24.

2. బాధ్యత అంటే, అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞ పాటించడం వల్ల కలిగే పుణ్యఫలాలు మరియు తిరస్కరించడంవల్ల కలిగే కష్టనష్టాలు. శిక్షలకు భయపడి, ఆకాశాలూ, భూమీ మరియు పర్వతాలు, దానిని భరించటానికి సమ్మతించలేదు. కాని మానవుడు తన మూఢత్వం వల్ల ఈ బాధ్యతను తనమీద మోపుకున్నాడు.
బాధ్యత అంటే ఖుర్ఆన్ కూడా కావచ్చు!

www.Quranpdf.blogspot.in

దానికి భయపడ్డాయి, కాని మానవుడు దానిని తన మీద మోపుకున్నాడు. నిశ్చయంగా అతడు దుర్మార్గుడు, మూఢుడు కూడాను.

لِّيُعَذِّبَ اللَّهُ الْمُنَافِقِينَ وَالْمُنَافِقَاتِ وَالْمُشْرِكِينَ
وَالْمُشْرِكَاتِ وَيَتُوبَ اللَّهُ عَلَى الْمُؤْمِنِينَ
وَالْمُؤْمِنَاتِ ۗ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٧٣﴾

73. (దాని ఫలితంగా!) అల్లాహ్ కపట విశ్వాసులయిన పురుషులను మరియు కపట విశ్వాసులయిన స్త్రీలను మరియు అల్లాహ్‌కు సాటికల్పించే పురుషులను మరియు సాటి కల్పించే స్త్రీలను శిక్షిస్తాడు; మరియు విశ్వాసులైన పురుషుల మరియు విశ్వాసులైన స్త్రీల పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

www.Quranpdf.blogspot.in

34. సూరహ్ సబా'

سُورَةُ سَبَإٍ

ఇక్కడి నుండి ఆరు సూరాహ్‌ల సమూహం ప్రారంభమవుతోంది (34-39). ఇది మధ్య మక్కా కాలపు సూరహ్. ఈ సూరహ్ బహుశా సూరహ్ అల్-ఇ'స్రా (17) కంటే ముందు అవతరింపజేయబడింది. దీనిపేరు **15-20 ఆయతులలో** ఉన్న విషయంతో తీసుకోబడింది. సబా' ఒక తెగవారి పేరు. వారు ఈ కాలపు యమన్‌లో ఉండేవారు. ధనసంపత్తులు, మానవ శక్తిసామర్థ్యాలు తాత్కాలికమైనవి. 'అవి ఎప్పుడైనా నశించిపోవచ్చు.' అనే విషయం ఈ గాథవల్ల తెలుస్తుంది. బైబిల్‌లో వారు షీబా అనే పేరుతో పిలువబడ్డారు. ఇందులో **54 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الْحَمْدُ لِلَّهِ الَّذِي لَهُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ وَلَهُ الْحَمْدُ فِي الْآخِرَةِ ۚ وَهُوَ الْحَكِيمُ الْخَبِيرُ ①

1. సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే! ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకే చెందుతుంది. మరియు పరలోకంలో కూడ సర్వస్తోత్రాలకు అర్హుడు ఆయనే![1] మరియు ఆయన మహా వివేకవంతుడు, సర్వం తెలిసినవాడు.[2]

يَعْلَمُ مَا يَلِجُ فِي الْأَرْضِ وَمَا يَخْرُجُ مِنْهَا وَمَا يَنْزِلُ مِنَ السَّمَاءِ وَمَا يَعْرُجُ فِيهَا ۚ وَهُوَ الرَّحِيمُ الْغَفُورُ ②

2. భూమిలోకి ప్రవేశించేది మరియు దానినుండి బయటికివచ్చేది మరియు ఆకాశం నుండి దిగేది మరియు దానిలోకి పైకి ఎక్కిపోయేది, అంతా ఆయనకు బాగా తెలుసు. మరియు ఆయన అపార కరుణాప్రదాత, క్షమాశీలుడు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا لَا تَأْتِينَا السَّاعَةُ ۖ قُلْ بَلَىٰ وَرَبِّي لَتَأْتِيَنَّكُمْ عَالِمِ الْغَيْبِ ۖ لَا يَعْزُبُ عَنْهُ مِثْقَالُ ذَرَّةٍ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ وَلَا أَصْغَرُ مِنْ ذَٰلِكَ وَلَا أَكْبَرُ إِلَّا فِي كِتَابٍ مُبِينٍ ③

3. మరియు సత్యతిరస్కారులు ఇలా అంటారు: "అంతిమ ఘడియ (పునరుత్థానం) మాపై ఎన్నడూ రాదు!" వారితో ఇలా అను: "ఎందుకు రాదు! అగోచర విషయ జ్ఞానంగల నా ప్రభువు సాక్షిగా! అది తప్పక మీ మీదకు వస్తుంది." ఆకాశాలలో మరియు భూమిలో

---

1. ఈ స్తోత్రాలు పునరుత్థాన దినమున విశ్వాసులు చేస్తారు. చూడండి, 39:74, 7:43, 35:34.
2. చూడండి, 6:18.

www.Quranpdf.blogspot.in

ఉన్న రవ్వ (పరమాణువు)తో సమానమైన వస్తువు గానీ, లేదా దాని కంటే చిన్నది గానీ లేదా దాని కంటే పెద్దది గానీ, ఒక స్పష్టమైన గ్రంథంలో (వ్రాయబడకుండా) ఆయనకు మరుగుగా లేదు.

لِّيَجْزِيَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ۚ أُولَٰئِكَ لَهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٤﴾

4. అది (అంతిమ ఘడియ), విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి ప్రతిఫలము నివ్వటానికి వస్తుంది. అలాంటి వారికి క్షమాపణ మరియు గౌరవప్రదమైన జీవనోపాధి (స్వర్గం) ఉంటాయి.[1]

وَالَّذِينَ سَعَوْ فِي آيَاتِنَا مُعْجِزِينَ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ مِّن رِّجْزٍ أَلِيمٌ ﴿٥﴾

5. మరియు ఎవరైతే మా సూచన (ఆయాత్)లను విఫలం చేయటానికి ప్రయత్నిస్తారో, అలాంటి వారికి అధమమైన, బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَيَرَى الَّذِينَ أُوتُوا الْعِلْمَ الَّذِي أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ هُوَ الْحَقَّ وَيَهْدِي إِلَىٰ صِرَاطِ الْعَزِيزِ الْحَمِيدِ ﴿٦﴾

6. మరియు ఎవరికైతే జ్ఞానం ఇవ్వబడిందో! వారు,[2] ఇది నీ ప్రభువు తరఫు నుండి నీపై అవతరింపజేయబడిన సత్యమనీ మరియు అది సర్వశక్తిమంతుడు ప్రశంసనీయుడు (అయిన అల్లాహ్) మార్గం వైపునకే మార్గదర్శకత్వం చేస్తున్నదనీ గ్రహిస్తారు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا هَلْ نَدُلُّكُمْ عَلَىٰ رَجُلٍ يُنَبِّئُكُمْ إِذَا مُزِّقْتُمْ كُلَّ مُمَزَّقٍ إِنَّكُمْ لَفِي خَلْقٍ جَدِيدٍ ﴿٧﴾

7. మరియు సత్యతిరస్కారులు ఇలా అంటారు: "మీరు (చచ్చి) దుమ్ముగా మారి, చెల్లాచెదరైన తరువాత కూడా! నిశ్చయంగా, మళ్ళీ క్రొత్తగా సృష్టింపబడతారని తెలియజేసే వ్యక్తిని[3] మీకు చూపమంటారా?

أَفْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَم بِهِ جِنَّةٌ ۗ بَلِ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ فِي الْعَذَابِ وَالضَّلَالِ الْبَعِيدِ ﴿٨﴾

8. "అతను అల్లాహ్‌పై అబద్ధం కల్పించాడో లేక! అతనికి పిచ్చిపట్టిందో తెలియటం లేదు!" అలాకాదు, ఎవరైతే పరలోకాన్ని

---

1. చూడండి, 8:4.

2. జ్ఞానమివ్వబడిన వారు అంటే 'స'హాబా (ర'ది.'అన్హుమ్)లు, విశ్వాసులు మరియు గ్రంథజ్ఞానం గలవారు, అందరూ కావచ్చు!

3. ఇది సత్యతిరస్కారులు దైవప్రవక్త ('స'అస) గురించి పలుకుతున్నారు.

www.Quranpdf.blogspot.in

నమ్మరో వారు శిక్షకు గురిఅవుతారు. మరియు వారు మార్గభ్రష్టత్వంలో చాలాదూరం వెళ్ళిపోయారు.

9. ఏమిటి? వారు తమకు ముందున్న మరియు తమ వెనుకనున్న ఆకాశాన్ని మరియు భూమిని చూడటంలేదా? మేము కోరితే, వారిని భూమిలోకి అణగద్రొక్కే వారం, లేదా వారిపై ఆకాశంనుండి ఒక ముక్కను పడవేసేవారం. నిశ్చయంగా, ఇందులో పశ్చాత్తాపంతో (అల్లాహ్ వైపునకు) మరలే, ప్రతిదాసుని కొరకు ఒకసూచన ఉంది.[1] (3/8)

أفلم يروا إلى ما بين أيديهم وما خلفهم من
السماء والأرض إن نشأ نخسف بهم الأرض
أو نسقط عليهم كسفا من السماء إن في ذلك
لآية لكل عبد منيب ٩

10. * మరియు వాస్తవంగా, మేము దావూద్‌కు మా తరఫునుండి గొప్ప అనుగ్రహాన్ని ప్రసాదించాము: "ఓ పర్వతాల్లారా! మరియు పక్షులారా! అతనితో కలిసి (మా స్తోత్రాన్ని) ఉచ్చరించండి!"[2] (అని మేము ఆజ్ఞాపించాము). మేము అతని కొరకు ఇనుమును మెత్తదిగా చేశాము.

ولقد آتينا داود منا فضلا يا جبال أوبي
معه والطير وألنا له الحديد ١٠

11. (అతనికి ఇలా ఆదేశమిచ్చాము): "నీవు కవచాలు తయారుచేయి మరియు వాటి వలయాలను (కడియాలను) సరిసమానంగా కూర్చు!" మరియు (ఓ మానవులారా!): "మీరు సత్కార్యాలు చేయండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా నేను చూస్తున్నాను."

أن اعمل سابغات وقدر في السرد واعملوا
صالحا إني بما تعملون بصير ١١

12. మరియు మేము గాలిని సులైమాన్‌కు (వశపరచాము); దాని ఉదయపు గమనం ఒక నెల రోజుల పాటి ప్రయాణాన్ని పూర్తిచేసేది మరియు దాని సాయంకాలపు గమనం

ولسليمان الريح غدوها شهر ورواحها شهر
وأسلنا له عين القطر ومن الجن من يعمل بين
يديه بإذن ربه ومن يزغ منهم عن أمرنا نذقه

1. చూడండి, 24:31 చివరి వాక్యం.

2. చూడండి, 21:79.

www.Quranpdf.blogspot.in

مِنْ عَذَابِ السَّعِيرِ ﴿١٢﴾

ఒకనెల.[1] మరియు మేము అతని కొరకు రాగిఊటను ప్రవహింపజేశాము. మరియు అతని ప్రభువు ఆజ్ఞతో, అతని సన్నిధిలో పనిచేసే జిన్నాతులను అతనికి వశపరచాము. మరియు వారిలో మా ఆజ్ఞను ఉల్లంఘించిన వాడికి ప్రజ్వలించే నరకాగ్నిశిక్షను రుచిచూపుతూ ఉండేవారము.

يَعْمَلُونَ لَهُ مَا يَشَاءُ مِن مَّحَارِيبَ وَتَمَاثِيلَ وَجِفَانٍ كَالْجَوَابِ وَقُدُورٍ رَّاسِيَاتٍ ۚ اعْمَلُوا آلَ دَاوُودَ شُكْرًا ۚ وَقَلِيلٌ مِّنْ عِبَادِيَ الشَّكُورُ ﴿١٣﴾

13. వారు (జిన్నాతులు) అతనికి అతను కోరే, పెద్దపెద్ద కట్టడాలను, ప్రతిమలను, గుంటలవంటి పెద్దపెద్ద గంగాళాలను, (తమ స్థానము నుండి) కదిలింపలేని కళాయీలను తయారుచేసేవారు. "ఓ దావూద్ వంశీయులారా! మీరు కృతజ్ఞులై పనులు చేస్తూ ఉండండి." మరియు నా దాసులలో కృతజ్ఞతలు తెలిపేవారు చాలా తక్కువ.

فَلَمَّا قَضَيْنَا عَلَيْهِ الْمَوْتَ مَا دَلَّهُمْ عَلَىٰ مَوْتِهِ إِلَّا دَابَّةُ الْأَرْضِ تَأْكُلُ مِنسَأَتَهُ ۖ فَلَمَّا خَرَّ تَبَيَّنَتِ الْجِنُّ أَن لَّوْ كَانُوا يَعْلَمُونَ الْغَيْبَ مَا لَبِثُوا فِي الْعَذَابِ الْمُهِينِ ﴿١٤﴾

14. మేము అతని (సులైమాన్)పై మృత్యువును విధించినప్పుడు, అతని చేతికర్రను తింటూఉన్న పురుగు తప్ప, మరెవ్వరూ! అతని మరణవిషయం, వారికి (జిన్నాతులకు) తెలుపలేదు.[2] ఆ తరువాత అతను పడిపోగా జిన్నాతులు తమకు అగోచర విషయాలు తెలిసి ఉంటే, తాము అవమానకరమైన ఈ బాధలో పడి ఉండేవారంకాము కదా అని తెలుసుకున్నారు.

لَقَدْ كَانَ لِسَبَإٍ فِي مَسْكَنِهِمْ آيَةٌ ۖ جَنَّتَانِ عَن يَمِينٍ

15. వాస్తవంగా, సబా' వారి కొరకు, వారి నివాసస్థలంలో ఒక సూచన ఉంది.[3] దాని కుడి

---

1. చూడండి, 21:81-82.

2. దీనితో తెలిసేది ఏమిటంటే జిన్నాతులకు అగోచర విషయాల జ్ఞానం ఉండదు.

3. సబా': ఒక జాతి పేరు. బైబిల్‌లో వారు షీబా (Sheiba) అనే పేరుతో పిలువబడ్డారు. వారిపై ఒక స్త్రీ రాజ్యాధికారి. అది ఈ నాటి యమన్‌లోని 'హ'దరమోత్ ప్రాంతాలలో ఉండేది. ఆమె సులైమాన్ ('అ.స.)ను కలుసుకొనిన తరువాత ఇస్లాం స్వీకరించింది. అంతకు పూర్వం వారు సూర్యుణ్ణి పూజించేవారు. ఆ రాజ్యపు రాజధాని పేరు మ'అరిబ్. వారు డామ్‌లు నిర్మించారు. దానివల్ల వారు మంచి పంటలు పండించి సుఖసంతోషాలలో వర్థిల్లుతూ ఉండేవారు.

www.Quranpdf.blogspot.in

وَّشِمَالٍ ۬ؕ كُلُوۡا مِنۡ رِّزۡقِ رَبِّكُمۡ وَاشۡكُرُوۡا لَهٗ ؕ بَلۡدَةٌ طَيِّبَةٌ وَّرَبٌّ غَفُوۡرٌ ﴿۱۵﴾

మరియు ఎడమ ప్రక్కలలో రెండు తోటలు ఉండేవి (వారితో): "మీ ప్రభువు ప్రసాదించిన ఆహారంతిని ఆయనకు కృతజ్ఞతలు తెలుపండి!" (అని అనబడింది). ఇది చాలా మంచి దేశం మరియు మీ ప్రభువు క్షమాశీలుడు.

فَاَعۡرَضُوۡا فَاَرۡسَلۡنَا عَلَيۡهِمۡ سَيۡلَ الۡعَرِمِ وَبَدَّلۡنٰهُمۡ بِجَنَّتَيۡهِمۡ جَنَّتَيۡنِ ذَوَاتَىۡ اُكُلٍ خَمۡطٍ وَّاَثۡلٍ وَّشَىۡءٍ مِّنۡ سِدۡرٍ قَلِيۡلٍ ﴿۱۶﴾

16. అయినా వారు విముఖులయ్యారు. కాబట్టి మేము వారిపైకి, కట్టనుతెంచి వరదను పంపాము. మరియు వారి రెండుతోటలను చేదైన ఫలాలిచ్చేచెట్లు, ఝూవుకచెట్లు మరియు కొన్ని మాత్రమే రేగుచెట్లు ఉన్న తోటలుగా మార్చాము.[1]

ذٰلِكَ جَزَيۡنٰهُمۡ بِمَا كَفَرُوۡا ؕ وَهَلۡ نُجٰزِىۡۤ اِلَّا الۡكَفُوۡرَ ﴿۱۷﴾

17. ఇది వారి కృతఘ్నతకు (సత్య తిరస్కారానికి) బదులుగా వారికిచ్చిన ప్రతిఫలం. మరియు ఇలాంటి ప్రతిఫలం మేము కృతఘ్నులకు తప్ప, ఇతరులకు ఇవ్వము.

وَجَعَلۡنَا بَيۡنَهُمۡ وَبَيۡنَ الۡقُرَى الَّتِىۡ بٰرَكۡنَا فِيۡهَا قُرًى ظَاهِرَةً وَّقَدَّرۡنَا فِيۡهَا السَّيۡرَ ؕ سِيۡرُوۡا فِيۡهَا لَيَالِىَ وَاَيَّامًا اٰمِنِيۡنَ ﴿۱۸﴾

18. మరియు మేము వారిమధ్య మరియు మేము శుభాలు ప్రసాదించిన నగరాలమధ్య, స్పష్టంగా కనిపించే నగరాలను స్థాపించి: "వాటిమధ్య సురక్షితంగా రేయింబవళ్ళు ప్రయాణిస్తూ ఉండండి." (అని అన్నాము).

فَقَالُوۡا رَبَّنَا بٰعِدۡ بَيۡنَ اَسۡفَارِنَا وَظَلَمُوۡۤا اَنۡفُسَهُمۡ فَجَعَلۡنٰهُمۡ اَحَادِيۡثَ وَمَزَّقۡنٰهُمۡ كُلَّ مُمَزَّقٍ ؕ اِنَّ فِىۡ ذٰلِكَ لَاٰيٰتٍ لِّـكُلِّ صَبَّارٍ شَكُوۡرٍ ﴿۱۹﴾

19. కాని వారు: "ఓ మా ప్రభూ! మా ప్రయాణదూరాలను పొడిగించు." అని వేడుకొని, తమకు తామే అన్యాయం చేసు కున్నారు. కావున మేము వారిని కథలుగా మిగిల్చి, వారిని పూర్తిగా చెల్లాచెదురు చేశాము.[2] నిశ్చయంగా, ఇందులో

---

1. అస్లి'స్, ఝూవుక చెట్లు (Tamarisk Trees) లేక వాటివంటి చెట్లు. దీని తాత్పర్యమేమిటంటే, వారి అవిశ్వాస వైఖరి మరియు సత్యతిరస్కారం వల్ల, మొదట మంచి ఫలాలనిచ్చే ఆ రెండు తోటలు ఎక్కువగా చేదైన ఫలాలిచ్చే పెద్ద పెద్ద ముండ్లు గల చెట్లగా మారిపోయాయి. మరియు కొన్ని మాత్రమే మంచి ఫలాలిచ్చే రేగుచెట్లు (Lote-Trees)గా మిగిలి పోయాయి.

2. మ'ఆరిబ్ డామ్, తెగిన తరువాత అక్కడి ప్రజలు ఇటూ అటూ చెల్లాచెదరై పోయారు.

www.Quranpdf.blogspot.in

సహనశీలుడు, కృతజ్ఞుడు అయిన ప్రతి వ్యక్తికి సూచనలున్నాయి.

وَلَقَدْ صَدَّقَ عَلَيْهِمْ إِبْلِيسُ ظَنَّهُ فَاتَّبَعُوهُ إِلَّا فَرِيقًا مِّنَ الْمُؤْمِنِينَ ﴿٢٠﴾

20. వాస్తవానికి ఇబ్లీస్ (షైతాన్) వారి విషయంలో తాను ఊహించింది సత్యమయిందని నిరూపించాడు. ఎందుకంటే! విశ్వాసులలోని ఒక వర్గంవారు తప్ప, అందరూ వాడిని అనుసరించారు.

وَمَا كَانَ لَهُ عَلَيْهِم مِّن سُلْطَانٍ إِلَّا لِنَعْلَمَ مَن يُؤْمِنُ بِالْآخِرَةِ مِمَّنْ هُوَ مِنْهَا فِي شَكٍّ ۗ وَرَبُّكَ عَلَىٰ كُلِّ شَيْءٍ حَفِيظٌ ﴿٢١﴾

21. మరియు వాడికి (షైతాన్‌కు) వారిపై ఎలాంటి అధికారం లేదు.[1] కాని, పరలోకాన్ని విశ్వసించేవాడెవడో (మరియు) దానిని గురించి సంశయంలో పడ్డవాడెవడో, తెలుసుకోవటానికి మాత్రమే (మేమిలా చేశాము) మరియు నీ ప్రభువు ప్రతివిషయాన్ని కనిపెట్టుకొని ఉంటాడు.

قُلِ ادْعُوا الَّذِينَ زَعَمْتُم مِّن دُونِ اللَّهِ ۖ لَا يَمْلِكُونَ مِثْقَالَ ذَرَّةٍ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ وَمَا لَهُمْ فِيهِمَا مِن شِرْكٍ وَمَا لَهُ مِنْهُم مِّن ظَهِيرٍ ﴿٢٢﴾

22. వారితో ఇలా అను: "అల్లాహ్‌ను వదలి మీరు ఎవరినైతే, (ఆరాధ్యదైవాలుగా) భావిస్తున్నారో, వారిని పిలిచిచూడండి!" ఆకాశాలలోగానీ మరియు భూమిలోగానీ రవ్వ (పరమాణువు) అంత వస్తువుపై కూడా వారికి అధికారం లేదు. మరియు వారికి ఆ రెండింటిలో ఎలాంటి భాగస్వామ్యమూ లేదు. మరియు ఆయనకు వారిలో నుండి ఎవ్వడూ సహాయకుడునూ కాడు.[2]

وَلَا تَنفَعُ الشَّفَاعَةُ عِندَهُ إِلَّا لِمَنْ أَذِنَ لَهُ ۚ حَتَّىٰ إِذَا فُزِّعَ عَن قُلُوبِهِمْ قَالُوا مَاذَا قَالَ رَبُّكُمْ ۖ قَالُوا الْحَقَّ ۖ وَهُوَ الْعَلِيُّ الْكَبِيرُ ﴿٢٣﴾

23. మరియు ఆయన దగ్గర ఏ విధమైన సిఫారసు పనికిరాదు, ఆయన అనుమతించిన వాడి (సిఫారసు తప్ప)![3] చివరకు వారి హృదయాల నుండి భయం తొలగి పోయినప్పుడు వారు (దేవదూతలు): "మీ ప్రభువు మీతో చెప్పిందేమిటీ?" అని అడుగుతారు.

---

1. చూడండి, 14:22.

2. చూడండి, 17:56-57.

3. చూడండి, 10:3,19:87, 20:109.

www.Quranpdf.blogspot.in

దానికి వారంటారు: "సత్యం మాత్రమే!" మరియు ఆయన మహోన్నతుడు, మహనీయుడు. (1/2)

قُلْ مَنْ يَرْزُقُكُمْ مِنَ السَّمٰوٰتِ وَالْأَرْضِ ۖ قُلِ اللّٰهُ ۙ
وَإِنَّآ أَوْ إِيَّاكُمْ لَعَلٰى هُدًى أَوْ فِي ضَلٰلٍ مُّبِينٍ ﴿٢٤﴾

24. * వారిని ఇలా అడుగు: "మీకు ఆకాశాల నుండి మరియు భూమి నుండి జీవనోపాధిని సమకూర్చేవాడెవడు?" వారికి తెలుపు: "అల్లాహ్!" అయితే నిశ్చయంగా, మేమో లేక మీరో ఎవరో ఒకరు మాత్రమే సన్మార్గంలో ఉన్నాము లేదా స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో ఉన్నాము."

قُلْ لَّا تُسْـَٔلُونَ عَمَّآ أَجْرَمْنَا وَلَا نُسْـَٔلُ عَمَّا تَعْمَلُونَ ﴿٢٥﴾

25. ఇంకా ఇలా అను: "మేము చేసిన పాపాలకు మీరు ప్రశ్నించబడరు మరియు మీ కర్మలను గురించి మేమూ ప్రశ్నించబడము."

قُلْ يَجْمَعُ بَيْنَنَا رَبُّنَا ثُمَّ يَفْتَحُ بَيْنَنَا بِالْحَقِّ ۚ
وَهُوَ الْفَتَّاحُ الْعَلِيمُ ﴿٢٦﴾

26. వారితో ఇలా అను: "మన ప్రభువు మనందరినీ (పునరుత్థానదినమున) ఒకేచోట సమకూర్చుతాడు. తరువాత న్యాయంగా మన మధ్య తీర్పుచేస్తాడు. ఆయనే (సర్వోత్తమమైన) తీర్పు చేసేవాడు,[1] సర్వజ్ఞుడు."

قُلْ أَرُونِيَ الَّذِينَ أَلْحَقْتُمْ بِهِۦ شُرَكَآءَ ۖ كَلَّا ۚ
بَلْ هُوَ اللّٰهُ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٢٧﴾

27. వారితో ఇలా అను: "మీరు ఆయనకు సాటిగా నిలబెట్టిన భాగస్వాములను నాకు చూపించండి. ఎవరూ లేరు! వాస్తవానికి ఆయన, అల్లాహ్‌యే సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు."

وَمَآ أَرْسَلْنٰكَ إِلَّا كَآفَّةً لِّلنَّاسِ بَشِيرًا وَّنَذِيرًا وَّلٰكِنَّ

28. మరియు (ఓ ము'హమ్మద్!) మేము

---

1. **అల్-ఫత్తా'హు**: The Decider, The Judge, The Opener of the gates of sustenance and of mercy to His servants. తన దాసులకు జీవనోపాధి మరియు కారుణ్యపు ద్వారాలు తెరిచేవాడు. ఆపద్బాంధవుడు, న్యాయాధిపతి, తీర్పు చేసేవాడు, పరిష్కరించే వాడు.
అల్-'హాకము: The Supreme Judge, విశ్వన్యాయాధిపతి, ఏకైక శాసనుడు, శాసన నిర్మాత, (12:40), నిష్పక్షపాతంగా తీర్పుచేసే వాడు, (6:114).
అల్-'అద్‌లు: న్యాయనిర్ణేత, సరైన తీర్పు మాత్రమే చేసేవాడు. He Whom desire does not cause to incline or decline, so that He should deviate from right course in Judgement. పైవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

www.Quranpdf.blogspot.in

నిన్ను సర్వమానవులకు శుభవార్తనిచ్చే వానిగా మరియు హెచ్చరికచేసే వానిగా మాత్రమే పంపాము.[1] కాని వాస్తవానికి చాలా మంది ప్రజలకు ఇది తెలియదు.[2]

أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٢٨﴾

29. మరియు వారు: "మీరు సత్యవంతులే అయితే, ఆ వాగ్దానం ఎప్పుడు నెరవేర నున్నది?" అని అడుగుతున్నారు.[3]

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٢٩﴾

30. వారితో ఇలాఅను: "మీ కొరకు ఒక రోజు వ్యవధి నిర్ణయించబడి ఉంది; మీరు దాని రాకను ఒక్క ఘడియ వెనుకకూ చేయలేరు లేదా (ఒక్క ఘడియ) ముందుకూను చేయలేరు."[4]

قُل لَّكُم مِّيعَادُ يَوْمٍ لَّا تَسْتَأْخِرُونَ عَنْهُ سَاعَةً وَلَا تَسْتَقْدِمُونَ ﴿٣٠﴾

31. మరియు సత్యతిరస్కారులైన వారు ఇలా అంటారు: "మేము ఈ ఖుర్ఆన్‌ను మరియు దీనికి ముందువచ్చిన ఏ గ్రంథాన్ని కూడా నమ్మము." ఒకవేళ ఈ దుర్మార్గులను తమ ప్రభువుఎదుట నిలబెట్టబడినప్పుడు, వారు ఒకరిపైనొకరు, ఆరోపణలుచేసుకోవటం నీవు చూస్తే (ఎంత బాగుండును)! బలహీన వర్గం వారు దురహంకారులైన తమ నాయకులతో: "మీరే లేకుంటే మేము తప్పక విశ్వాసులమయ్యేవారం!" అని అంటారు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا لَن نُّؤْمِنَ بِهَٰذَا الْقُرْآنِ وَلَا بِالَّذِي بَيْنَ يَدَيْهِ ۗ وَلَوْ تَرَىٰ إِذِ الظَّالِمُونَ مَوْقُوفُونَ عِندَ رَبِّهِمْ يَرْجِعُ بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ الْقَوْلَ يَقُولُ الَّذِينَ اسْتُضْعِفُوا لِلَّذِينَ اسْتَكْبَرُوا لَوْلَا أَنتُمْ لَكُنَّا مُؤْمِنِينَ ﴿٣١﴾

32. దురహంకారులైన నాయకులు బలహీనులైన వారితో ఇలా అంటారు: "ఏమీ? మీ వద్దకు మార్గదర్శకత్వం వచ్చినప్పుడు మేము మిమ్మల్ని దానినుండి నిరోధించామా?

قَالَ الَّذِينَ اسْتَكْبَرُوا لِلَّذِينَ اسْتُضْعِفُوا أَنَحْنُ صَدَدْنَاكُمْ عَنِ الْهُدَىٰ بَعْدَ إِذْ جَاءَكُم ۖ بَلْ كُنتُم مُّجْرِمِينَ ﴿٣٢﴾

---

1. చూడండి, 7:158, 25:1.
2. చూడండి, 12:103, 6:116.
3. చూడండి, 7:187.
4. చూడండి, 71:4. పైన ఇవ్వబడిన తాత్పర్యం నోబుల్ ఖుర్ఆన్‌ను అనుసరించి ఉంది. అంటే మీరు ఎవ్వరునూ ఆ నిర్ణీత వ్యవధిని ఒక్కఘడియ ముందుగానూ తీసుకురాలేరు లేదా దానిని ఒక్కఘడియ కూడా ఆలస్యమూ చేయలేరు. అది అల్లాహుతా'ఆలా నిర్ణయించిన ఘడియలోనే రానున్నది. దానిని మార్చే శక్తి ఇతరులకు ఎవ్వరికీ లేదు.

www.Quranpdf.blogspot.in

అలాకాదు, మీరే అపరాధానికి పాల్పడ్డారు!"

33. మరియు బలహీనులైన వారు దురహంకారులైన నాయకులతో ఇలా అంటారు: "అలాకాదు! ఇది మీరు రాత్రింబవళ్ళు పన్నిన కుట్ర.[1] మీరు మమ్మల్ని - అల్లాహ్‌ను తిరస్కరించి - ఇతరులను ఆయనకు సాటి కల్పించమని ఆజ్ఞాపిస్తూ ఉండేవారు." మరియు వారు శిక్షను చూసినప్పుడు, తమ పశ్చాత్తాపాన్ని దాస్తారు. మరియు మేము సత్య తిరస్కారుల మెడలలో సంకెళ్ళువేస్తాము.[2] వారు తమ కర్మలకు తగిన ప్రతిఫలం తప్ప మరేదైనా పొందగలరా?

وَقَالَ الَّذِينَ اسْتُضْعِفُوا لِلَّذِينَ اسْتَكْبَرُوا بَلْ
مَكْرُ اللَّيْلِ وَالنَّهَارِ إِذْ تَأْمُرُونَنَا أَن نَّكْفُرَ بِاللَّهِ
وَنَجْعَلَ لَهُ أَندَادًا ۚ وَأَسَرُّوا النَّدَامَةَ لَمَّا رَأَوُا
الْعَذَابَ وَجَعَلْنَا الْأَغْلَالَ فِي أَعْنَاقِ الَّذِينَ
كَفَرُوا ۚ هَلْ يُجْزَوْنَ إِلَّا مَا كَانُوا يَعْمَلُونَ ﴿٣٣﴾

34. మరియు మేము హెచ్చరిక చేసే అతనిని (ప్రవక్తను), ఏ నగరానికి పంపినా, దానిలోని ఐశ్వర్యవంతులు: "నిశ్చయంగా, మేము మీవెంట పంపబడిన సందేశాన్ని తిరస్కరిస్తున్నాము." అని అనకుండా ఉండలేదు.[3]

وَمَا أَرْسَلْنَا فِي قَرْيَةٍ مِّن نَّذِيرٍ إِلَّا قَالَ مُتْرَفُوهَا
إِنَّا بِمَا أُرْسِلْتُم بِهِ كَافِرُونَ ﴿٣٤﴾

35. వారు ఇంకా ఇలా అన్నారు: "మేము (నీ కంటే) ఎక్కువ సంపద మరియు సంతానం కలిగి ఉన్నాము. మరియు మేము ఏ మాత్రం శిక్షింపబడము."

وَقَالُوا نَحْنُ أَكْثَرُ أَمْوَالًا وَأَوْلَادًا وَمَا نَحْنُ
بِمُعَذَّبِينَ ﴿٣٥﴾

36. వారితో అను: "నిశ్చయంగా, నా ప్రభువు తానుకోరిన వారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడు, మరియు (తాను కోరిన వారికి) మితంగా ఇస్తాడు. కాని చాలా మందికి ఇది తెలియదు."

قُلْ إِنَّ رَبِّي يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَاءُ وَيَقْدِرُ
وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٣٦﴾

37. మరియు, మీ సంపదగానీ మరియు మీ సంతానంగానీ మిమ్మల్ని మా దగ్గరికి తేలేవు;

وَمَا أَمْوَالُكُمْ وَلَا أَوْلَادُكُم بِالَّتِي تُقَرِّبُكُمْ

---

1. చూడండి, 10:21, 35:43, 86:15.

2. చూడండి, 13:5, 36:8.

3. మొట్టమొదట కేవలం పేదవారు మరియు దిగువ సామాజిక తరగతుల వారు మాత్రమే ప్రవక్త ('అలైహిమ్ స.)లను అనుసరించారు. చూడండి, 26:111, 11:27, 7:75, 17:16.

www.Quranpdf.blogspot.in

عِندَنَا زُلْفَىٰٓ إِلَّا مَنْ ءَامَنَ وَعَمِلَ صَـٰلِحًا
فَأُو۟لَـٰٓئِكَ لَهُمْ جَزَآءُ ٱلضِّعْفِ بِمَا عَمِلُوا۟ وَهُمْ
فِى ٱلْغُرُفَـٰتِ ءَامِنُونَ ﴿٣٧﴾

కాని విశ్వసించి సత్కార్యాలు చేసేవారు తప్ప! కావున అలాంటివారికి తాము చేసిన దానికి రెట్టింపు ప్రతిఫలం లభిస్తుంది. మరియు వారు భవనాలలో సురక్షితంగా ఉంటారు.

وَٱلَّذِينَ يَسْعَوْنَ فِىٓ ءَايَـٰتِنَا مُعَـٰجِزِينَ أُو۟لَـٰٓئِكَ
فِى ٱلْعَذَابِ مُحْضَرُونَ ﴿٣٨﴾

38. మరియు ఎవరైతే మా సూచనలను భంగపరచటానికి ప్రయత్నిస్తారో, అలాంటి వారు కఠినశిక్షకు హాజరుచేయబడతారు.

قُلْ إِنَّ رَبِّى يَبْسُطُ ٱلرِّزْقَ لِمَن يَشَآءُ مِنْ
عِبَادِهِۦ وَيَقْدِرُ لَهُۥ ۚ وَمَآ أَنفَقْتُم مِّن شَىْءٍ
فَهُوَ يُخْلِفُهُۥ ۖ وَهُوَ خَيْرُ ٱلرَّٰزِقِينَ ﴿٣٩﴾

39. వారితో అను: "నిశ్చయంగా, నా ప్రభువు తన దాసులలో తాను కోరినవారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు (తాను కోరిన) వారికి మితంగా ఇస్తాడు. మరియు మీరు (ఆయన మార్గంలో) ఖర్చు పెట్టేదంతా ఆయన మీకు తిరిగి ఇస్తాడు. మరియు ఆయనే సర్వశ్రేష్ఠుడైన జీవనోపాధి ప్రదాత."

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيعًا ثُمَّ يَقُولُ لِلْمَلَـٰٓئِكَةِ
أَهَـٰٓؤُلَآءِ إِيَّاكُمْ كَانُوا۟ يَعْبُدُونَ ﴿٤٠﴾

40. మరియు (జ్ఞాపకముంచుకోండి) ఆ రోజు ఆయన వారందరిని సమీకరించిన తరువాత దేవదూతలతో ఇలా అడుగుతాడు: "ఏమీ? వీరేనా మిమ్మల్ని ఆరాధిస్తూ ఉండేవారు?"[1]

قَالُوا۟ سُبْحَـٰنَكَ أَنتَ وَلِيُّنَا مِن دُونِهِم ۖ بَلْ كَانُوا۟
يَعْبُدُونَ ٱلْجِنَّ ۖ أَكْثَرُهُم بِهِم مُّؤْمِنُونَ ﴿٤١﴾

41. వారు (దేవదూతలు) జవాబిస్తారు: "నీవు సర్వలోపాలకు అతీతుడవు! నీవే మా సంరక్షకుడవు, వీరు కారు. వాస్తవానికి, వీరు జిన్నాతులను ఆరాధించేవారు, వీరిలో చాలా మంది, వారిని (జిన్నాతులను) విశ్వసించేవారు."[2]

فَٱلْيَوْمَ لَا يَمْلِكُ بَعْضُكُمْ لِبَعْضٍ نَّفْعًا وَلَا ضَرًّا
وَنَقُولُ لِلَّذِينَ ظَلَمُوا۟ ذُوقُوا۟ عَذَابَ ٱلنَّارِ ٱلَّتِى
كُنتُم بِهَا تُكَذِّبُونَ ﴿٤٢﴾

42. (అప్పుడు వారితో ఇట్లనబడుతుంది): "అయితే ఈ రోజు మీరు ఒకరికొకరు లాభం గానీ, నష్టం గానీ చేకూర్చుకోలేరు." మరియు మేము దుర్మార్గులతో: "మీరు తిరస్కరిస్తూ ఉండిన నరకబాధను రుచి చూడండి!" అని పలుకుతాము.

---

1. చూడండి, 25:17.

2. చూడండి, 4:117.

www.Quranpdf.blogspot.in

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا بَيِّنَاتٍ قَالُوا مَا هَٰذَا
إِلَّا رَجُلٌ يُرِيدُ أَن يَصُدَّكُمْ عَمَّا كَانَ يَعْبُدُ
آبَاؤُكُمْ وَقَالُوا مَا هَٰذَا إِلَّا إِفْكٌ مُّفْتَرًى ۚ
وَقَالَ الَّذِينَ كَفَرُوا لِلْحَقِّ لَمَّا جَاءَهُمْ
إِنْ هَٰذَا إِلَّا سِحْرٌ مُّبِينٌ ﴿٤٣﴾

43. మరియు వారికి మా స్పష్టమైన సూచన (అయాత్)లను వినిపింపజేసినప్పుడు వారు: "ఈ వ్యక్తి కేవలం మీ తండ్రితాతలు ఆరాధించే వాటినుండి మిమ్మల్ని నిరోధిస్తున్నాడు." అని అంటారు. వారింకా ఇలా అంటారు: "ఇది (ఈ ఖుర్ఆన్) కేవలం కల్పించబడిన బూటకం మాత్రమే." మరియు సత్యతిరస్కారులు, సత్యం వారి ముందుకు వచ్చినపుడు: "ఇది కేవలం స్పష్టమైన మంత్రజాలం మాత్రమే!"[1] అని అంటారు.

وَمَا آتَيْنَاهُم مِّن كُتُبٍ يَدْرُسُونَهَا ۖ وَمَا أَرْسَلْنَا
إِلَيْهِمْ قَبْلَكَ مِن نَّذِيرٍ ﴿٤٤﴾

44. (ఓ ము'హమ్మద్!) మేము, వారికి చదవటానికి ఎలాంటి గ్రంథాలు ఇవ్వలేదు.[2] మరియు మేము వారి వద్దకు నీకు పూర్వం హెచ్చరించే (సందేశహరుణ్ణి) కూడా పంపలేదు.

وَكَذَّبَ الَّذِينَ مِن قَبْلِهِمْ وَمَا بَلَغُوا مِعْشَارَ
مَا آتَيْنَاهُمْ فَكَذَّبُوا رُسُلِي ۖ فَكَيْفَ كَانَ نَكِيرِ ﴿٤٥﴾

45. మరియు వారికి పూర్వం గతించిన వారు కూడా (ఇదే విధంగా) తిరస్కరించారు. మేము (పూర్వం) వారికిచ్చిన దానిలో వీరు పదోవంతు కూడా పొందలేదు. అయినా వారు నా సందేశహరులను తిరస్కరించారు. చూశారా! నా శిక్ష ఎంత ఘోరంగా ఉండిందో![3] (5/8)

قُلْ إِنَّمَا أَعِظُكُم بِوَاحِدَةٍ ۖ أَن تَقُومُوا لِلَّهِ
مَثْنَىٰ وَفُرَادَىٰ ثُمَّ تَتَفَكَّرُوا ۚ مَا بِصَاحِبِكُم
مِّن جِنَّةٍ ۚ إِنْ هُوَ إِلَّا نَذِيرٌ لَّكُم بَيْنَ يَدَيْ
عَذَابٍ شَدِيدٍ ﴿٤٦﴾

46. * (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "వాస్తవానికి, నేను మీకు ఒక విషయం బోధిస్తాను: 'మీరు అల్లాహ్ కొరకు ఇద్దరిద్దరిగా, ఒక్కొక్కరిగా నిలవండి. తరువాత బాగా ఆలోచించండి!' మీతోపాటు ఉన్న ఈ వ్యక్తికి (ప్రవక్తకు) పిచ్చిపట్టలేదు.[4] అతను కేవలం, మీపై ఒక ఘోరశిక్ష రాకముందే, దానిని

---

1. చూడండి, 74:24.

2. చూడండి, 30:35.

3. చూడండి, 46:26.

4. చూడండి, 7:184.

www.Quranpdf.blogspot.in

గురించి మిమ్మల్ని హెచ్చరించేవాడు మాత్రమే!''[1]

قُلْ مَا سَأَلْتُكُم مِّنْ أَجْرٍ فَهُوَ لَكُمْ ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَى اللَّهِ ۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ﴿٤٧﴾

47. ఇలా అను: ''నేను మిమ్మల్ని ఏదైనా ప్రతిఫలం అడిగి ఉన్నట్లైతే, దానిని మీరే ఉంచుకోండి.[2] వాస్తవానికి, నా ప్రతిఫలం కేవలం అల్లాహ్‌వద్దనే ఉంది. మరియు ఆయనే ప్రతిదానికి సాక్షి!''

قُلْ إِنَّ رَبِّي يَقْذِفُ بِالْحَقِّ عَلَّامُ الْغُيُوبِ ﴿٤٨﴾

48. ఇలాఅను: ''నిశ్చయంగా, నా ప్రభువే సత్యాన్ని (అసత్యానికి విరుద్ధంగా) పంపే వాడు.[3] ఆయనే అగోచర యథార్థాలన్నీ తెలిసి ఉన్న వాడు.''

قُلْ جَاءَ الْحَقُّ وَمَا يُبْدِئُ الْبَاطِلُ وَمَا يُعِيدُ ﴿٤٩﴾

49. ఇలా అను: ''సత్యం వచ్చేసింది! మరియు అసత్యం (మిథ్యం) దేనినీ ఆరంభం చేయజాలదు మరియు దానిని తిరిగి ఉనికిలోకి తేజాలదు.''[4]

قُلْ إِن ضَلَلْتُ فَإِنَّمَا أَضِلُّ عَلَىٰ نَفْسِي ۖ وَإِنِ اهْتَدَيْتُ فَبِمَا يُوحِي إِلَيَّ رَبِّي ۚ إِنَّهُ سَمِيعٌ قَرِيبٌ ﴿٥٠﴾

50. ఇలా అను: ''ఒకవేళ నేను మార్గ భ్రష్టుడనైతే! నిశ్చయంగా, అది నా స్వంత నాశనానికే! మరియు ఒకవేళ మార్గదర్శకత్వం పొందితే, అది కేవలం నా ప్రభువు నాపై

---

1. ఒకరోజు దైవప్రవక్త ('స'అస) 'సఫా గుట్టమీద ఎక్కి అంటారు: ''ఓ ప్రజలారా, వినండి!''. ప్రజలందరూ అక్కడికి చేరుకుంటారు. ''ఒకవేళ: 'ఉదయమో, సాయంత్రమో, శత్రువు మీపై దాడిచేయనున్నాడు.' అని అంటే మీరు నమ్ముతారా?'' వారంటారు: ''ఎందుకు నమ్మము.'' అప్పుడతను ('స'అస) అంటారు: ''అయితే వినండి! నేను మిమ్మల్ని ఘోరశిక్ష రాకముందు విశ్వసించండని హెచ్చరిస్తున్నాను.'' దానికి అబూ-లహబ్ అంటాడు: ''నీ పాడుగాను, దీనికా నీవు మమ్మల్ని ప్రోగుచేసింది?'' అప్పుడు అల్లాహ్ (సు.తా.) సూరహ్ అల్-మసద్ (111) అవతరింపజేశాడు. ('స'హీ'హ్ బు'ఖారీ).

2. చూడండి, 25:57.

3. చూడండి, 21:18.

4. ఇక్కడ 'హఖ్ఖ్ అంటే ఖుర్ఆన్, బా'తిల్ అంటే షై'తాన్ - కుఫ్ర్ మరియు షిర్క్. మక్కా విజయం రోజు, దైవప్రవక్త ('స'అస) కాబా గృహంలో ప్రవేశించారు. అందులో అన్ని వైపులా విగ్రహాలు ఉండేవి. అతను తన బాణపు కొనతో ఆ విగ్రహాలను కొట్టుతూ ఈ ఆయత్ మరియు 17:81, చదివారు: ''వ ఖుల్ జా' అల్'హఖ్ఖు వ 'జహఖల్ బా'తిల్,'' ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

అవతరింపజేసిన దివ్యజ్ఞానం (వ'హీ) వల్లనే! నిశ్చయంగా, ఆయన సర్వం వినేవాడు, దగ్గరలోనే ఉంటాడు (అతి సన్నిహితుడు)!''[1]

وَلَوْ تَرَىٰ إِذْ فَزِعُوا فَلَا فَوْتَ وَأُخِذُوا مِن مَّكَانٍ قَرِيبٍ ﴿٥١﴾

51. మరియు వారు భయకంపితులై ఉండటాన్ని, నీవు చూడగలిగితే (ఎంత బాగుండేది), కాని వారికి తప్పించు కోవటానికి వీలుండదు. మరియు వారు చాలా సమీపంనుండి పట్టుకోబడతారు.[2]

وَقَالُوا آمَنَّا بِهِ وَأَنَّىٰ لَهُمُ التَّنَاوُشُ مِن مَّكَانٍ بَعِيدٍ ﴿٥٢﴾

52. అప్పుడు (పరలోకంలో) వారంటారు: ''మేము (ఇప్పుడు) దానిని (సత్యాన్ని) విశ్వసించాము!'' వాస్తవానికి వారు చాలా దూరంనుండి దానిని (విశ్వాసాన్ని) ఎలా పొందగలరు?

وَقَدْ كَفَرُوا بِهِ مِن قَبْلُ وَيَقْذِفُونَ بِالْغَيْبِ مِن مَّكَانٍ بَعِيدٍ ﴿٥٣﴾

53. మరియు వాస్తవానికి వారు దానిని (సత్యాన్ని) ఇంతకు ముందు తిరస్కరించి ఉన్నారు. మరియు వారు తమకు అగోచర మైన విషయానికి దూరం నుండియే నిరసన చూపుతూ ఉండేవారు.

وَحِيلَ بَيْنَهُمْ وَبَيْنَ مَا يَشْتَهُونَ كَمَا فُعِلَ بِأَشْيَاعِهِم مِّن قَبْلُ إِنَّهُمْ كَانُوا فِي شَكٍّ مُّرِيبٍ ﴿٥٤﴾

54. మరియు వారికి పూర్వం గడిచిన వారి విధంగానే, వారి మధ్య మరియు వారి కోరికల మధ్య అడ్డు వేయబడుతుంది. నిశ్చయంగా, వారు సంశయంలో పడవేసే గొప్ప సందేహంలో పడిఉండే వారు.[3]

---

1. మీరు చెవిటి లేక అగోచర శక్తిని వేడుకోవడం లేదు. వాస్తవానికి మీకు దగ్గర ఉండి వినగల మరియు మీ ప్రార్థనలను అంగీకరించగల ఆయన (సు.తా.)ను వేడుకుంటున్నారు.

2. చూడండి, 17:13, 13:5.

3. శిక్షను చూసిన తరువాత విశ్వసించగోరితే, ఆ విశ్వాసం అంగీకరించబడదు. ఖతాదా (రజి.అ.) కథనం: ''సందేహాల మరియు సంశయాల నుండి దూరంగా ఉండండి. ఎవడైతే సందేహావస్థలో మరణిస్తాడో! అదే స్థితిలో పునరుత్థరింపబడతాడు. మరియు ఎవడైతే విశ్వాసంతో మరణిస్తాడో ఆ రోజు విశ్వాసంతోనే లేపబడతాడు!'' (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

35. సూరహ్ ఫా'తిర్

سورة فاطر

ఫా'తిరున్: అంటే ఉత్పత్తికి కారకుడు, Originator, ఆరంభకుడు, ప్రభవింపజేసేవాడు ప్రతిదానిని పుట్టించేవాడు, సృష్టికి మూలాధారి. దీని మరొకపేరు **అల్-మలాయికహ్** అంటే దైవదూతలు. మొదటి ఆయత్‌లోనే ఈ రెండు పదాలున్నాయి. ఇది సూరహ్ అల్-ఫుర్ఖాన్ (25) మరియు సూరహ్ మర్యమ్(19)ల మధ్యకాలంలో అవతరింపజేయబడింది; అంటే హి'జ్రత్‌కు 7-8 సంవత్సరాలకు ముందు, మక్కాలో. ఇందులో **45 ఆయతులు** ఉన్నాయి.

అల్లాహ్ (సు.తా.)కు తాను కోరిన దానిని సృష్టించగల, దానిని మరల పునరుత్థరింప జేయగల శక్తి ఉంది. ఆయన తన సందేశాన్ని ప్రవక్తల ద్వారా అవతరింపజేస్తాడు. జ్ఞానవంతులే దైవభీతి కలిగి ఉంటారు. నిశ్చయంగా అల్లాహ్ (సు.తా.) సర్వశక్తిమంతుడు. క్షమాశీలుడు.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ○

الْحَمْدُ لِلَّهِ فَاطِرِ السَّمَاوَاتِ وَالْأَرْضِ جَاعِلِ
الْمَلَائِكَةِ رُسُلًا أُولِي أَجْنِحَةٍ مَّثْنَىٰ وَثُلَاثَ وَرُبَاعَ ۚ
يَزِيدُ فِي الْخَلْقِ مَا يَشَاءُ ۚ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ①

1. సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే! ఆకాశాలు మరియు భూమియొక్క సృష్టికి మూలాధారి.[1] ఆయనే దేవదూతలను సందేశాలు అందజేసేవారిగా నియమించాడు. వారు రెండేసి, మూడేసి లేదా నాలుగేసి రెక్కలు గలవారు.[2] ఆయన తన సృష్టిలో తాను కోరిన దానిని అధికంచేస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

مَّا يَفْتَحِ اللَّهُ لِلنَّاسِ مِن رَّحْمَةٍ فَلَا مُمْسِكَ لَهَا ۖ
وَمَا يُمْسِكْ فَلَا مُرْسِلَ لَهُ مِن بَعْدِهِ ۚ
وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ②

2. అల్లాహ్ ప్రజల కొరకు ఏ కారుణ్యాన్ని పంపినా దానిని ఆపేవాడు ఎవ్వడూ లేడు. మరియు ఏ (కారుణ్యాన్నైనా) ఆయన ఆపితే, ఆ తరువాత దానిని పంపగలవాడు కూడా ఎవ్వడూ లేడు. మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

---

1. ఫా'తిరున్: చూడండి, 6:14, 12:101.

2. ఈ దేవదూతలు జిబ్రీల్, మీకాయీ'ల్, ఇస్రాఫీల్ మరియు ఇ'జ్రాయీల్ ('అలైహిమ్. స.)లు. వారికి రెక్కలున్నాయి. మేరాజ్ రాత్రిలో దైవప్రవక్త ('స'అస) జిబ్రీల్ ('అ.స.)కు ఆరువందల రెక్కలు చూశారు, (బు'ఖారీ, ముస్లిం - ఇబ్నె మస్'ఊద్ (ర'ది.'అ.) కథనం.

www.Quranpdf.blogspot.in

يَاأَيُّهَا النَّاسُ اذْكُرُوا نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ هَلْ مِنْ خَالِقٍ غَيْرُ اللَّهِ يَرْزُقُكُمْ مِنَ السَّمَاءِ وَالْأَرْضِ لَا إِلَٰهَ إِلَّا هُوَ فَأَنَّىٰ تُؤْفَكُونَ ③

3. ఓ మానవులారా! అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి! ఏమీ? భూమ్యాకాశాల నుండి మీకు జీవనోపాధి సమకూర్చే సృష్టికర్త అల్లాహ్ తప్ప మరొకడు ఉన్నాడా?[1] ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు! అయితే మీరు ఎందుకు మోసగింప (సత్యం నుండి మరలింప) బడుతున్నారు?

وَإِنْ يُكَذِّبُوكَ فَقَدْ كُذِّبَتْ رُسُلٌ مِنْ قَبْلِكَ ۚ وَإِلَى اللَّهِ تُرْجَعُ الْأُمُورُ ④

4. మరియు (ఓ ప్రవక్తా!) ఒకవేళ వారు నిన్ను అసత్యవాదుడవని తిరస్కరించినా (ఇది క్రొత్త విషయం కాదు), వాస్తవానికి నీకు పూర్వం పంపబడిన సందేశహరులు కూడా తిరస్కరింపబడ్డారు. మరియు వ్యవహారాలన్నీ (తీర్పుకొరకు) చివరకు అల్లాహ్ వద్దకే మరలింపబడతాయి.

يَاأَيُّهَا النَّاسُ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ ۖ فَلَا تَغُرَّنَّكُمُ الْحَيَاةُ الدُّنْيَا ۖ وَلَا يَغُرَّنَّكُمْ بِاللَّهِ الْغَرُورُ ⑤

5. ఓ మానవులారా! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం! కావున ఈ ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసగించరాదు. మరియు ఆ మహావంచకుణ్ణి (షై'తాన్‌ను) కూడా మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసగింపనివ్వకండి.[2]

إِنَّ الشَّيْطَانَ لَكُمْ عَدُوٌّ فَاتَّخِذُوهُ عَدُوًّا ۚ إِنَّمَا يَدْعُو حِزْبَهُ لِيَكُونُوا مِنْ أَصْحَابِ السَّعِيرِ ⑥

6. నిశ్చయంగా, షై'తాన్ మీ శత్రువు, కావున మీరు కూడా వాడిని శత్రువుగానే భావించండి.[3] నిశ్చయంగా, వాడు తన అనుచరులను (భగభగ మండే) అగ్నివాసులవటానికే ఆహ్వానిస్తూ ఉంటాడు.

الَّذِينَ كَفَرُوا لَهُمْ عَذَابٌ شَدِيدٌ ۖ وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ مَغْفِرَةٌ وَأَجْرٌ كَبِيرٌ ⑦

7. ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో, వారికి కఠినమైన శిక్ష పడుతుంది. మరియు ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలుచేస్తారో, వారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతిఫలం

1. చూడండి, 10:31.
2. చూడండి, 31:33.
3. చూడండి, 18:50.

www.Quranpdf.blogspot.in

(స్వర్గం) కూడా ఉంటాయి.

أَفَمَن زُيِّنَ لَهُۥ سُوٓءُ عَمَلِهِۦ فَرَءَاهُ حَسَنًا ۖ فَإِنَّ ٱللَّهَ يُضِلُّ مَن يَشَآءُ وَيَهْدِى مَن يَشَآءُ ۖ فَلَا تَذْهَبْ نَفْسُكَ عَلَيْهِمْ حَسَرَٰتٍ ۚ إِنَّ ٱللَّهَ عَلِيمٌۢ بِمَا يَصْنَعُونَ ۝

8. ఏమీ? తన దుష్కార్యాలు తనకు ఆకర్షణీయంగా కనబడేటట్లు చేయబడినందుకు, ఎవడైతే వాటిని మంచికార్యాలుగా భావిస్తాడో! (అతడు సన్మార్గంలో ఉన్నవాడితో సమానుడు కాగలడా)? నిశ్చయంగా, అల్లాహ్ తానుకోరిన వానిని మార్గభ్రష్టత్వంలో వదలుతాడు మరియు తానుకోరిన వానికి మార్గదర్శకత్వం చేస్తాడు. కావున నీవు వారికొరకు చింతించి నిన్ను నీవు దుఃఖానికి గురిచేసుకోకు. నిశ్చయంగా, వారి కర్మలన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَٱللَّهُ ٱلَّذِىٓ أَرْسَلَ ٱلرِّيَٰحَ فَتُثِيرُ سَحَابًا فَسُقْنَٰهُ إِلَىٰ بَلَدٍ مَّيِّتٍ فَأَحْيَيْنَا بِهِ ٱلْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ كَذَٰلِكَ ٱلنُّشُورُ ۝

9. మరియు అల్లాహ్ యే! గాలులను పంపుతాడు. తరువాత అవి మేఘాలను ఎత్తుతాయి. ఆ తరువాత మేము వాటిని మృతప్రదేశం వైపునకు పంపి, దానితో ఆ నేలను మరణించిన తరువాత తిరిగి బ్రతికిస్తాము. ఇదేవిధంగా, (మానవుల) పునరుత్థానం కూడా జరుగుతుంది.

مَن كَانَ يُرِيدُ ٱلْعِزَّةَ فَلِلَّهِ ٱلْعِزَّةُ جَمِيعًا ۚ إِلَيْهِ يَصْعَدُ ٱلْكَلِمُ ٱلطَّيِّبُ وَٱلْعَمَلُ ٱلصَّٰلِحُ يَرْفَعُهُۥ ۚ وَٱلَّذِينَ يَمْكُرُونَ ٱلسَّيِّـَٔاتِ لَهُمْ عَذَابٌ شَدِيدٌ ۖ وَمَكْرُ أُو۟لَٰٓئِكَ هُوَ يَبُورُ ۝

10. గౌరవాన్ని కాంక్షించువాడు తెలుసుకోవాలి, గౌరవమంతా అల్లాహ్‌కే చెందుతుందని! మంచి ప్రవచనాలన్నీ[1] ఆయన వైపునకు ఎక్కిపోతాయి. మరియు సత్కర్మ దానిని పైకిఎత్తుతుంది. మరియు ఎవరైతే చెడుకుట్రలు పన్నుతారో![2] వారికి కఠిన శిక్ష ఉంటుంది. మరియు అలాంటి వారి కుట్ర, అదే! నశించిపోతుంది.

---

1. మంచి ప్రవచనాలు అంటే, తస్బీ'హ్, ఖుర్ఆన్ పఠించటం, మంచిని ఆదేశించి, చెడునుండి నిరోధించటం మొదలైనవి.

2. మక్‌రున్: అంటే, Plot, కుట్ర, కపటోపాయం, తంత్రం, ఎత్తుగడ, రహస్యంగా ఇతరులకు హాని చేయటానికి పన్నే పన్నాగం. కుఫ్ర్ మరియు షిర్క్ కూడా మక్ర్ ఎందుకంటే, దానివల్ల అల్లాహ్ (సు.తా.) మార్గానికి హాని కలుగుతుంది. దైవప్రవక్త ('స'అస)ను చంపడానికి మక్కా ముష్రికులు చేసిన మక్ర్. ఇంకా చూడండి, 10:21, 34:33 మరియు 35:43.

www.Quranpdf.blogspot.in

وَاللّٰهُ خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ جَعَلَكُمْ اَزْوَاجًا ۭ وَمَا تَحْمِلُ مِنْ اُنْثٰى وَلَا تَضَعُ اِلَّا بِعِلْمِهٖ ۭ وَمَا يُعَمَّرُ مِنْ مُّعَمَّرٍ وَّلَا يُنْقَصُ مِنْ عُمُرِهٖٓ اِلَّا فِيْ كِتٰبٍ ۭ اِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿١١﴾

11. మరియు అల్లాహ్ మిమ్మల్ని మట్టితో సృష్టించాడు.[1] తరువాత ఇంద్రియ బిందువుతో, ఆ తరువాత మిమ్మల్ని (ఆడ-మగ) జంటలుగా చేశాడు. మరియు ఏ స్త్రీ కూడా ఆయనకు తెలియకుండా గర్భం దాల్చజాలదు మరియు ప్రసవించనూ జాలదు. గ్రంథంలో వ్రాయబడనిదే, పెరుగుతున్న వాడి వయస్సు పెరగనూ జాలదు మరియు ఎవని వయస్సు తరగనూ జాలదు. నిశ్చయంగా, ఇదంతా అల్లాహ్‌కు ఎంతో సులభం.

وَمَا يَسْتَوِي الْبَحْرٰنِ ڰ هٰذَا عَذْبٌ فُرَاتٌ سَآئِغٌ شَرَابُهٗ وَهٰذَا مِلْحٌ اُجَاجٌ ۭ وَمِنْ كُلٍّ تَاْكُلُوْنَ لَحْمًا طَرِيًّا وَّتَسْتَخْرِجُوْنَ حِلْيَةً تَلْبَسُوْنَهَا ۚ وَتَرَى الْفُلْكَ فِيْهِ مَوَاخِرَ لِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿١٢﴾

12. రెండు సముద్రాలు సరిసమానం కాజాలవు.[2] వాటిలోని ఒక దాని (నీరు) రుచికరమైనది, దాహం తీర్చేది మరియు త్రాగటానికి మధురమైనది. రెండోదాని (నీరు) ఉప్పుగానూ, చేదుగానూ ఉన్నది. అయినా వాటిలో ప్రతి ఒక్కదాని నుండి మీరు తాజా మాంసం తింటున్నారు మరియు ఆభరణాలు తీసి ధరిస్తున్నారు. మరియు నీవు చూస్తున్నావు ఓడలు వాటిని చీల్చుతూ పోవటాన్ని; (వాటిలో) మీరు, ఆయన అనుగ్రహాన్ని అన్వేషించటానికి మరియు మీరు ఆయనకు కృతజ్ఞులై ఉండటానికి!

يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ فِي الَّيْلِ ۙ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ڮ كُلٌّ يَّجْرِيْ لِاَجَلٍ مُّسَمًّى ۭ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ لَهُ الْمُلْكُ ۭ وَالَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِهٖ مَا يَمْلِكُوْنَ مِنْ قِطْمِيْرٍ ﴿١٣﴾

13. ఆయనే రాత్రిని పగటిలోకి ప్రవేశింప జేస్తున్నాడు మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింపజేస్తున్నాడు మరియు సూర్య చంద్రులను నియమబద్ధులుగా చేసి ఉన్నాడు. అవి తమ తమ పరిధిలో, నిర్ణీత వ్యవధిలో తిరుగుతూ ఉన్నాయి. ఆయనే అల్లాహ్! మీ ప్రభువు, విశ్వసామ్రాజ్యాధి కారం ఆయనదే! మరియు ఆయనను వదలి మీరు వేడుకొనే

1. అల్లాహ్ (సు.తా.)తో మరుగైనది ఏదీలేదు. ఇంకా చూడండి, 6:59 భూమిలోపల మరియు తల్లిగర్భంలో ఉండే ప్రతి ఒక్కదాని విషయం అల్లాహ్ (సు.తా.)కు బాగా తెలుసు.
2. చూడండి, 25:53.

www.Quranpdf.blogspot.in

వారు, ఖర్జూర బీజంపై నున్న పొరకు[1] కూడా యజమానులు కారు.

إِن تَدْعُوهُمْ لَا يَسْمَعُوا دُعَاءَكُمْ وَلَوْ سَمِعُوا
مَا اسْتَجَابُوا لَكُمْ ۖ وَيَوْمَ الْقِيَامَةِ يَكْفُرُونَ
بِشِرْكِكُمْ ۚ وَلَا يُنَبِّئُكَ مِثْلُ خَبِيرٍ ﴿١٤﴾

14. మీరు వారిని వేడుకొన్నప్పటికీ, వారు మీ ప్రార్థనలను వినలేరు, ఒకవేళ విన్నా, వారు మీకు జవాబివ్వలేరు. మరియు పునరుత్థాన దినమున మీరు కల్పించిన దైవత్వపు భాగస్వామ్యాన్ని వారు తిరస్కరిస్తారు.[2] మరియు (సత్యాన్ని) గురించి నీకు ఆ సర్వం తెలిసినవాడు తెలిపినట్లు మరెవ్వరూ తెలుపజాలరు. (3/4)

يَا أَيُّهَا النَّاسُ أَنتُمُ الْفُقَرَاءُ إِلَى اللَّهِ ۖ
وَاللَّهُ هُوَ الْغَنِيُّ الْحَمِيدُ ﴿١٥﴾

15. * ఓ మానవులారా![3] అల్లాహ్ అక్కర గలవారు మీరే! వాస్తవానికి అల్లాహ్ స్వయంసమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు.

إِن يَشَأْ يُذْهِبْكُمْ وَيَأْتِ بِخَلْقٍ جَدِيدٍ ﴿١٦﴾

16. ఆయన కోరితే మిమ్మల్ని నాశనం చేసి (మీ స్థానంలో) క్రొత్తసృష్టిని తేగలడు.[4]

وَمَا ذَٰلِكَ عَلَى اللَّهِ بِعَزِيزٍ ﴿١٧﴾

17. మరియు అలా చేయటం అల్లాహ్‌కు కష్టమైనది కాదు.

وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۚ وَإِن تَدْعُ مُثْقَلَةٌ
إِلَىٰ حِمْلِهَا لَا يُحْمَلْ مِنْهُ شَيْءٌ وَلَوْ كَانَ ذَا
قُرْبَىٰ ۗ إِنَّمَا تُنذِرُ الَّذِينَ يَخْشَوْنَ رَبَّهُم
بِالْغَيْبِ وَأَقَامُوا الصَّلَاةَ ۚ وَمَن تَزَكَّىٰ

18. మరియు బరువు మోసేవాడెవ్వడూ మరొకని బరువును మోయడు.[5] మరియు ఒకవేళ బరువుమోసేవాడు, దానిని ఎత్తుకోవడానికి ఎవరినైనా పిలిచినా, దగ్గరి బంధువైనా దానినుండి కొంతైనా ఎత్తుకోడు.

---

1. ఖిత్‌మీరున్: అంటే ఖర్జూర బీజముపై ఉండే సన్నని పొర. paltry, small, mean, contemptible thing. లేక పనికిమాలిన, అల్పమైన, నికృష్టమైన వస్తువు.

2. చూడండి, 10:28 మరియు 29. వారు అల్లాహ్ (సు.తా.)ను విడిచి, ఆరాధించే విగ్రహాలు, మూర్తులు, దైవదూతలు, జిన్నాతులు, షైతానులు మరియు సత్పురుషులు మొదలైనవన్నీ వారి ఆరాధనను పునరుత్థాన దినమున తిరస్కరిస్తాయి.

3. మానవులారా! అంటే మానవులూ, దైవప్రవక్తలూ సత్పురుషులూ అందరూ!

4. చూడండి, 14:19.

5. చూడండి, 6:164, 17:15, 29:13, 39:7, 53:38 కాని ఇతరులను సన్మార్గం నుండి నిరోధించేవాడు, లేక తప్పించేవాడు, తన పాపభారాలతో పాటు తాను తప్పించిన వారి పాపభారాలను కూడా భరిస్తాడు.

www.Quranpdf.blogspot.in

فَاِنَّمَا يَتَزَكّٰى لِنَفْسِهٖ ۚ وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ⑱

కాని నిశ్చయంగా, నీవు వారినే హెచ్చరించ గలవు ఎవరైతే తమకు అగోచరుడైన తమ ప్రభువుకు భయపడతారో![1] మరియు నమా'జ్‌ను స్థాపిస్తారో. మరియు ఎవడైతే నీతిమంతుడవుతాడో అతడు తన స్వంత (లాభం) కొరకే నీతిమంతుడవుతాడు. మరియు (అందరికీ) అల్లాహ్ వైపునకే మరలిపోవలసి ఉన్నది.

وَمَا يَسْتَوِى الْاَعْمٰى وَالْبَصِيْرُ ⑲

19. మరియు గ్రుడ్డివాడు మరియు కళ్ళున్నవాడు సరిసమానులు కాజాలరు;

وَلَا الظُّلُمٰتُ وَلَا النُّوْرُ ⑳

20. మరియు (అదే విధంగా) చీకట్లు (అవిశ్వాసం) మరియు వెలుగు (విశ్వాసం);

وَلَا الظِّلُّ وَلَا الْحَرُوْرُ ㉑

21. మరియు నీడలు, మరియు ఎండా;[2]

وَمَا يَسْتَوِى الْاَحْيَآءُ وَلَا الْاَمْوَاتُ ؕ اِنَّ اللّٰهَ يُسْمِعُ مَنْ يَّشَآءُ ۚ وَمَآ اَنْتَ بِمُسْمِعٍ مَّنْ فِى الْقُبُوْرِ ㉒

22. మరియు బ్రతికి ఉన్నవారు మరియు మరణించినవారు కూడా సరిసమానులు కాజాలరు.[3] నిశ్చయంగా, అల్లాహ్ తాను కోరిన వానికి (హితబోధ) వినేటట్లు చేస్తాడు. కాని నీవు గోరీలలో ఉన్నవారికి వినిపించజాలవు.[4]

اِنْ اَنْتَ اِلَّا نَذِيْرٌ ㉓

23. నీవు (ఓ ము'హమ్మద్)! కేవలం హెచ్చరిక చేసేవాడవు మాత్రమే.[5]

اِنَّآ اَرْسَلْنٰكَ بِالْحَقِّ بَشِيْرًا وَّنَذِيْرًا ؕ وَاِنْ مِّنْ اُمَّةٍ اِلَّا خَلَا فِيْهَا نَذِيْرٌ ㉔

24. నిశ్చయంగా, మేము, నిన్ను సత్యం ప్రసాదించి, శుభవార్త నిచ్చేవానిగా మరియు

---

1. విశ్వాసం అంటే అగోచరుడైన అల్లాహ్ (సు.తా.)ను విశ్వసించటం. ఆయన (సు.తా.) శక్తి సామర్థ్యాలను గుర్తించి, కేవలం ఆయన (సు.తా.)నే ప్రార్థించటం.

2. అంటే స్వర్గ నరకాలు.

3. అంటే విశ్వాసులు మరియు అవిశ్వాసులు.

4. ఏవిధంగా నైతే మరణించి గోరీలలో ఉన్నవారు వినలేరో అదే విధంగా సత్యతిరస్కారం వల్ల, చనిపోయిన హృదయాలకు నీవు హితోపదేశాన్ని, సత్యాన్ని బోధించలేవు.

5. మరియు మార్గదర్శకత్వం చేయటం అల్లాహ్ (సు.తా.)కే చెందినది. ఎంతవరకైతే ఒకడు, అల్లాహ్ (సు.తా.) అతనికి ప్రసాదించిన విచక్షణాబుద్ధిని ఉపయోగించి సత్యాన్ని అనుసరించ టానికి ప్రయత్నించడో! అంతవరకు అల్లాహ్ (సు.తా.) అతనికి సన్మార్గం చూపడు. ఈ విషయం ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వ్యక్తపరచబడింది.

www.Quranpdf.blogspot.in

హెచ్చరిక చేసేవానిగా పంపాము. మరియు హెచ్చరిక చేసేవాడు వారిమధ్య లేకుండా, ఏ సమాజం కూడా గడచి పోలేదు!

25. మరియు ఒకవేళ వీరు నిన్ను అసత్య వాదుడవని తిరస్కరిస్తున్నారంటే (ఆశ్చర్యమేమీ కాదు)! ఎందుకంటే, వీరికి పూర్వం గతించిన వారు కూడా (ఇదేవిధంగా తమ ప్రవక్తలను) అసత్యవాదులని తిరస్కరించారు. వారి సందేశహరులు, వారి వద్దకు స్పష్టమైన నిదర్శనాలను, శాసనాలను ('జుబుర్)[1] మరియు వెలుగునిచ్చే గ్రంథాన్ని తీసుకొని వచ్చారు.[2]

وَإِنْ يُكَذِّبُوكَ فَقَدْ كَذَّبَ الَّذِينَ مِنْ قَبْلِهِمْ جَاءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنَاتِ وَبِالزُّبُرِ وَبِالْكِتَابِ الْمُنِيرِ ﴿٢٥﴾

26. ఆ తరువాత సత్యతిరస్కారులను నేను (శిక్షకు) గురిచేశాను. (చూశారా) నా శిక్ష ఎంత కఠినమైనదో!

ثُمَّ أَخَذْتُ الَّذِينَ كَفَرُوا فَكَيْفَ كَانَ نَكِيرِ ﴿٢٦﴾

27. ఏమీ? నీవు చూడటం లేదా? నిశ్చయంగా, అల్లాహ్‌యే ఆకాశంనుండి వర్షం కురిపించేవాడని. తరువాత దానినుండి మేము రంగురంగుల ఫలాలను ఉత్పత్తి చేస్తామని! మరియు పర్వతాలలో తెల్లని, ఎర్రని వివిధరంగుల చారలను (కొన్నిటిని) మిక్కిలి నల్లాగా కూడా చేస్తామని.[3]

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَخْرَجْنَا بِهِ ثَمَرَاتٍ مُخْتَلِفًا أَلْوَانُهَا ۚ وَمِنَ الْجِبَالِ جُدَدٌ بِيضٌ وَحُمْرٌ مُخْتَلِفٌ أَلْوَانُهَا وَغَرَابِيبُ سُودٌ ﴿٢٧﴾

28. మరియు ఇదే విధంగా మానవుల, ఇతర ప్రాణుల మరియు పశువుల రంగులు కూడా వేర్వేరుగా ఉంటాయి.[4] నిశ్చయంగా,

وَمِنَ النَّاسِ وَالدَّوَابِّ وَالْأَنْعَامِ مُخْتَلِفٌ أَلْوَانُهُ كَذَٰلِكَ ۗ إِنَّمَا يَخْشَى اللَّهَ مِنْ عِبَادِهِ

1. 'జుబురున్: అనే పదానికి, Scriptures, చిన్నచిన్న ముక్కలు లేక గ్రంథాలు, శాసనాలు, శృతులు మరియు కీర్తనలు అనే అర్థాలున్నాయి.

2. చూడండి, 13:7, మరియు 16:36 ప్రతి సమాజానికి ఒక హెచ్చరిక చేసేవాడు (ప్రవక్త) పంపబడ్డాడు.

3. ఈ వివిధ రకాల రంగులు అల్లాహ్ (సు.తా.) ప్రసాదించినవే! వాటిని చూసి అల్లాహ్ (సు.తా.) మహత్త్వాన్ని తెలుసుకుంటే ఎంత బాగుంటుంది.

4. చూడండి, 16:13.

www.Quranpdf.blogspot.in

الْعُلَمٰٓؤُا ۗ اِنَّ اللّٰهَ عَزِيْزٌ غَفُوْرٌ ﴿٢٨﴾

అల్లాహ్ దాసులలో జ్ఞానం గలవారు మాత్రమే ఆయనకు భయపడతారు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, క్షమాశీలుడు.

اِنَّ الَّذِيْنَ يَتْلُوْنَ كِتٰبَ اللّٰهِ وَاَقَامُوا
الصَّلٰوةَ وَاَنْفَقُوْا مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا
وَّعَلَانِيَةً يَّرْجُوْنَ تِجَارَةً لَّنْ تَبُوْرَ ﴿٢٩﴾

29. నిశ్చయంగా, అల్లాహ్ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) పారాయణం చేసేవారు మరియు నమా'జ్‌ను స్థాపించేవారు మరియు తమకు ప్రసాదించబడిన జీవనోపాధి నుండి రహస్యంగా మరియు బహిరంగంగా ఖర్చు (దానం) చేసేవారు అందరూ![1] నష్టంలేని వ్యాపారాన్ని అపేక్షించేవారే!

لِيُوَفِّيَهُمْ اُجُوْرَهُمْ وَيَزِيْدَهُمْ مِّنْ فَضْلِهٖ ۗ
اِنَّهٗ غَفُوْرٌ شَكُوْرٌ ﴿٣٠﴾

30. ఇదంతా అల్లాహ్ వారి ప్రతిఫలాన్ని పూర్తిగా వారికి ఇవ్వాలనీ మరియు తన అనుగ్రహంతో వారికి మరింత అధికంగా ఇవ్వాలనీ! నిశ్చయంగా, ఆయన క్షమాశీలుడు, కృతజ్ఞతలను ఆమోదించేవాడు.

وَالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ مِنَ الْكِتٰبِ هُوَ الْحَقُّ مُصَدِّقًا
لِّمَا بَيْنَ يَدَيْهِ ۗ اِنَّ اللّٰهَ بِعِبَادِهٖ لَخَبِيْرٌۢ بَصِيْرٌ ﴿٣١﴾

31. మరియు (ఓ ము'హమ్మద్!) మేము నీపై అవతరింపజేసిన గ్రంథమే నిజమైనది, దానికి పూర్వం వచ్చిన గ్రంథాలలో (మిగిలి ఉన్న సత్యాన్ని) ధృవపరిచేది. నిశ్చయంగా, అల్లాహ్ తన దాసులను బాగా ఎరిగేవాడు, సర్వదృష్టికర్త.

ثُمَّ اَوْرَثْنَا الْكِتٰبَ الَّذِيْنَ اصْطَفَيْنَا مِنْ عِبَادِنَا ۚ
فَمِنْهُمْ ظَالِمٌ لِّنَفْسِهٖ ۚ وَمِنْهُمْ مُّقْتَصِدٌ ۚ وَمِنْهُمْ
سَابِقٌۢ بِالْخَيْرٰتِ بِاِذْنِ اللّٰهِ ۗ ذٰلِكَ هُوَ الْفَضْلُ
الْكَبِيْرُ ﴿٣٢﴾

32. ఆ తరువాత మేము ఈ గ్రంథానికి, మా దాసులలో నుండి మేము ఎన్నుకున్న వారిని వారసులుగా చేశాము.[2] వారిలో కొందరు తమకు తాము అన్యాయం చేసుకున్న వారున్నారు,[3] మరి కొందరు మధ్యస్థంగా

---

1. బహిరంగంగా ఖర్చుచేయటం అంటే విధి 'జకాత్ చెల్లించటం మరియు రహస్యంగా అంటే 'జకాత్ చెల్లించిన తరువాత అధికంగా దానం చేయటం.

2. గ్రంథం అంటే ఖుర్ఆన్, ఎన్నుకున్న వారు అంటే ము'హమ్మద్ ('స'అస)ను అనుసరించే వారు, ముస్లింలు అని అర్థం. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 2:143.

3. ము'హమ్మద్ ('స'అస) ఉమ్మత్‌లో మూడు రకాల వారున్నారు. వీరు మొదటి రకానికి చెందినవారు:

www.Quranpdf.blogspot.in

ఉండే వారున్నారు,[1] ఇంకా కొందరు అల్లాహ్ సెలవుతో సత్కార్యాలలో మున్ముందు ఉండే వారూ ఉన్నారు.[2] ఇదే ఆ గొప్ప అనుగ్రహం.

33. శాశ్వతమైన స్వర్గవనాలలో వారు ప్రవేశిస్తారు. అందు వారు బంగారు కంకణాలు మరియు ముత్యాలతో అలంకరింపబడుతారు. మరియు వారి వస్త్రాలు పట్టుతో చేయబడి ఉంటాయి.[3]

جَنّٰتُ عَدۡنٍ يَّدۡخُلُوۡنَهَا يُحَلَّوۡنَ فِيۡهَا مِنۡ
اَسَاوِرَ مِنۡ ذَهَبٍ وَّلُؤۡلُؤًا ۚ وَلِبَاسُهُمۡ فِيۡهَا حَرِيۡرٌ ﴿٣٣﴾

34. మరియు (అప్పుడు) వారు ఇలా అంటారు: "మా నుండి దుఃఖాన్ని తొలగించిన అల్లాహ్ యే సర్వస్తోత్రాలకు అర్హుడు. నిశ్చయంగా, మా ప్రభువు క్షమాశీలుడు, కృతజ్ఞతలను ఆమోదించే వాడు.

وَقَالُوا الۡحَمۡدُ لِلّٰهِ الَّذِيۡۤ اَذۡهَبَ عَنَّا الۡحَزَنَ ؕ
اِنَّ رَبَّنَا لَغَفُوۡرٌ شَكُوۡرُ ۙ ﴿٣٤﴾

35. ఆయనే తన అనుగ్రహంతో మమ్మల్ని శాశ్వతమైన నివాసస్థలంలో దింపాడు. అందులో మాకు ఎలాంటి కష్టమూ లేదు మరియు అందులో ఎలాంటి అలసట కూడా లేదు."

اۨلَّذِيۡۤ اَحَلَّنَا دَارَ الۡمُقَامَةِ مِنۡ فَضۡلِهٖ ۚ
لَا يَمَسُّنَا فِيۡهَا نَصَبٌ وَّلَا يَمَسُّنَا فِيۡهَا لُغُوۡبٌ ﴿٣٥﴾

36. మరియు సత్యతిరస్కారులైన వారి కొరకు నరకాగ్ని ఉంటుంది. అందులో వారు చనిపోవాలనీ తీర్పు ఇవ్వబడదు, లేదా వారికి దాని (నరకపు) శిక్ష కూడా తగ్గింపబడదు. ఈ

وَالَّذِيۡنَ كَفَرُوۡا لَهُمۡ نَارُ جَهَنَّمَ ۚ لَا يُقۡضٰى عَلَيۡهِمۡ
فَيَمُوۡتُوۡا وَلَا يُخَفَّفُ عَنۡهُمۡ مِّنۡ عَذَابِهَا ؕ
كَذٰلِكَ نَجۡزِىۡ كُلَّ كَفُوۡرٍ ۚ ﴿٣٦﴾

తమకు తాము అన్యాయం చేసుకునే వారున్నారు. వీరు కొన్ని విధు (ఫరాయ'ద్)లను ఉపేక్షిస్తారు. మరియు కొన్ని 'హరామ్ - నిషిద్ధ విషయాల నుండి దూరంగా ఉండరు లేక మరి కొందరి అభిప్రాయం ప్రకారం చిన్న చిన్న పాపాల నుండి దూరంగా ఉండరు, కాబట్టి వీరిని తమకు తాము అన్యాయం చేసుకున్నవారు అన్నారు. వీరు తమకు తాము అన్యాయం చేసుకున్నందుకు ఇతర రెండు రకాల వారి స్థానాలకు చేరలేక పోతారు. చూడండి, 7:46.

1. వీరు రెండో రకానికి చెందినవారు మధ్యస్థంగా ఉండేవారు. వీరు కొన్నిసార్లు ముస్త'హబ్ విషయాలను విడిచిపెడతారు. మరియు కొన్ని ము'హ్రమాత్‌లను పాటించరు.
2. వీరు మూడో రకానికి చెందిన వారు, మొదటపేర్కొన్న ఇద్దరికంటే ధర్మ విషయాలలో మున్ముందు ఉండేవారు.
3. "ఏ పురుషులైతే ఇహలోకంలో పట్టు, బంగారు ధరిస్తారో వారు పరలోకంలో వాటిని ధరించలేరు." ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం) స్వర్గపు వస్త్రాల కొరకు చూడండి, 18:31.

www.Quranpdf.blogspot.in

విధంగా, మేము ప్రతి కృతఘ్నునికి (సత్యతిరస్కారునికి) ప్రతీకారం చేస్తాము.

وَهُمْ يَصْطَرِخُونَ فِيهَا ۚ رَبَّنَآ أَخْرِجْنَا نَعْمَلْ صَٰلِحًا غَيْرَ ٱلَّذِى كُنَّا نَعْمَلُ ۚ أَوَلَمْ نُعَمِّرْكُم مَّا يَتَذَكَّرُ فِيهِ مَن تَذَكَّرَ وَجَآءَكُمُ ٱلنَّذِيرُ ۖ فَذُوقُوا۟ فَمَا لِلظَّٰلِمِينَ مِن نَّصِيرٍ ﴿٣٧﴾

37. మరియు వారు దాని (నరకం)లో ఇలా మొరపెట్టుకుంటారు: "ఓ మా ప్రభూ! మమ్మల్ని బయటికితీయి. మేము పూర్వం చేసిన కార్యాలకు భిన్నంగా సత్కార్యాలు చేస్తాము." (వారికిలా సమాధానం ఇవ్వబడుతుంది): "ఏమీ? గుణపాఠం నేర్చుకోదలచిన వాడు గుణపాఠం నేర్చుకోవటానికి, మేము మీకు తగినంత వయస్సును ఇవ్వలేదా? మరియు మీ వద్దకు హెచ్చరికచేసేవాడు కూడా వచ్చాడు కదా? కావున మీరు (శిక్షను) రుచిచూడండి. ఇక్కడ దుర్మార్గులకు సహాయపడేవాడు ఎవ్వడూ ఉండడు."

إِنَّ ٱللَّهَ عَٰلِمُ غَيْبِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۚ إِنَّهُۥ عَلِيمٌۢ بِذَاتِ ٱلصُّدُورِ ﴿٣٨﴾

38. నిశ్చయంగా, అల్లాహ్‌కు ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న అగోచర విషయాలు అన్నీ తెలుసు. నిశ్చయంగా, ఆయనకు హృదయాలలో ఉన్న విషయాలు కూడా బాగా తెలుసు.[1]

هُوَ ٱلَّذِى جَعَلَكُمْ خَلَٰٓئِفَ فِى ٱلْأَرْضِ ۚ فَمَن كَفَرَ فَعَلَيْهِ كُفْرُهُۥ ۖ وَلَا يَزِيدُ ٱلْكَٰفِرِينَ كُفْرُهُمْ عِندَ رَبِّهِمْ إِلَّا مَقْتًا ۖ وَلَا يَزِيدُ ٱلْكَٰفِرِينَ كُفْرُهُمْ إِلَّا خَسَارًا ﴿٣٩﴾

39. ఆయనే మిమ్మల్ని భూమిపై ఉత్తరాధికారులుగా చేసినవాడు. కావున ఎవడు (సత్యాన్ని) తిరస్కరిస్తాడో అతని తిరస్కారం అతనిపైననే పడుతుంది. సత్యతిరస్కారులకు వారి తిరస్కారం వారి ప్రభువు వద్ద కేవలం వారియెడల అసహ్యాన్నే అధికం చేస్తుంది. మరియు సత్యతిరస్కారులకు వారి తిరస్కారం వారికి నష్టాన్నే అధికం చేస్తుంది.[2]

---

1. అంటే మిమ్మల్ని మరల భూమిలోకి పంపినా మీరు సత్కార్యాలు చేయరని, అల్లాహ్ (సు.తా.)కు బాగా తెలుసు. ఇంకా చూడండి, 6:28.

2. చూడండి, 2:30.

www.Quranpdf.blogspot.in

قُلْ أَرَءَيْتُمْ شُرَكَآءَكُمُ ٱلَّذِينَ تَدْعُونَ مِن دُونِ
ٱللَّهِ أَرُونِى مَاذَا خَلَقُوا۟ مِنَ ٱلْأَرْضِ أَمْ لَهُمْ شِرْكٌ
فِى ٱلسَّمَٰوَٰتِ ۚ أَمْ ءَاتَيْنَٰهُمْ كِتَٰبًا فَهُمْ عَلَىٰ بَيِّنَتٍ
مِّنْهُ ۚ بَلْ إِن يَعِدُ ٱلظَّٰلِمُونَ بَعْضُهُم بَعْضًا
إِلَّا غُرُورًا ﴿٤٠﴾

40. వారితో ఇలా అను: "అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించే ఈ భాగస్వాములను గురించి ఎప్పుడైనా ఆలోచించారా? వారు భూమిలో ఏమి సృష్టించారో నాకు చూపండి? లేదా వారికి ఆకాశాలలో ఏదైనా భాగస్వామ్యం ఉందా? లేదా మేము వారికి ఏదైనా గ్రంథాన్ని ఇచ్చామా? వారు దాని స్పష్టమైన ప్రమాణంపై ఉన్నారని అనటానికి? అదికాదు, అసలు ఈ దుర్మార్గులు పరస్పరం, కేవలం మోసపు మాటలను గురించి వాగ్దానం చేసుకుంటున్నారు." (7/8)

إِنَّ ٱللَّهَ يُمْسِكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ أَن تَزُولَا ۚ
وَلَئِن زَالَتَآ إِنْ أَمْسَكَهُمَا مِنْ أَحَدٍ مِّنۢ
بَعْدِهِۦٓ ۚ إِنَّهُۥ كَانَ حَلِيمًا غَفُورًا ﴿٤١﴾

41. * నిశ్చయంగా, అల్లాహ్ భూమ్యాకాశాలను తమ స్థానాలనుండి విడిపోకుండా వాటిని నిలిపిఉంచాడు. ఒకవేళ అవి తొలగిపోతే, ఆయన తప్ప మరెవరైనా వాటిని నిలిపిఉంచగలరా?[1] నిశ్చయంగా ఆయన సహనశీలుడు, క్షమాశీలుడు.

وَأَقْسَمُوا۟ بِٱللَّهِ جَهْدَ أَيْمَٰنِهِمْ لَئِن جَآءَهُمْ
نَذِيرٌ لَّيَكُونُنَّ أَهْدَىٰ مِنْ إِحْدَى ٱلْأُمَمِ ۖ فَلَمَّا
جَآءَهُمْ نَذِيرٌ مَّا زَادَهُمْ إِلَّا نُفُورًا ﴿٤٢﴾

42. మరియు, ఒకవేళ హెచ్చరిక చేసేవాడు వారి వద్దకు వస్తే! వారు తప్పక, ఇతర సమాజాల వారికంటే ఎక్కువగా సన్మార్గం మీద ఉండే వారని అల్లాహ్ సాక్షిగా గట్టి ప్రమాణాలు చేస్తారు.[2] కాని హెచ్చరిక చేసేవాడు, వారి వద్దకు వచ్చినపుడు మాత్రం (అతని రాక) వారి వ్యతిరేకతను తప్ప మరేమీ అధికం చేయలేకపోయింది;[3]

---

1. భూమ్యాకాశాలను విడిపోకుండా తమస్థానంలో ఉంచినవాడు అల్లాహ్ (సు.తా.) మాత్రమే! చూడండి, 19:90-91, 22:65, 30:25. అల్లాహ్ (సు.తా.) తప్ప మరెవ్వరూ వాటిని తమ స్థానాలలో ఉంచలేరు!

2. 'హెచ్చరికచేసేవాడు వస్తే మేము తప్పక సన్మార్గంమీద ఉంటాము.' అని ఈ ముష్రిక్‌లు గట్టిప్రమాణాలు చేశారు. కానీ, అతను వచ్చిన తరువాత అతనిని తిరస్కరించారు. ఇంకా చూడండి, 6:156-157, 37:168-170.

3. అంటే ము'హమ్మద్ ('స'అస) వచ్చిన తరువాత కూడా అతనిని తిరస్కరించారు.

www.Quranpdf.blogspot.in

43. (ఇది) వారు భూమిలో మరింత దురహంకారంతో తిరుగుతూ, దుష్టపన్నాగాలు పన్నినందుకు.[1] వాస్తవానికి దుష్టపన్నాగాలు, వాటిని పన్నేవారికే హానికలిగిస్తాయి. తమ పూర్వీకుల పట్ల అవలంబించబడిన విధానమే (వారిపట్ల గూడా) అవలంబించబడాలని వారు నిరీక్షిస్తున్నారా ఏమిటి? కాని నీవు అల్లాహ్ విధానంలో ఎలాంటి మార్పును పొందలేవు. మరియు అల్లాహ్ సంప్రదాయంలో నీవు ఎలాంటి అతిక్రమాన్ని చూడలేవు.

اسْتِكْبَارًا فِي الْأَرْضِ وَمَكْرَ السَّيِّئِ ۚ
وَلَا يَحِيقُ الْمَكْرُ السَّيِّئُ إِلَّا بِأَهْلِهِ ۚ فَهَلْ
يَنظُرُونَ إِلَّا سُنَّتَ الْأَوَّلِينَ ۚ فَلَن تَجِدَ
لِسُنَّتِ اللَّهِ تَبْدِيلًا ۖ وَلَن تَجِدَ لِسُنَّتِ اللَّهِ
تَحْوِيلًا ﴿٤٣﴾

44. వారు భూమిలో ఎన్నడూ సంచరించ లేదా ఏమిటి? వారికి పూర్వం గతించిన వారు వీరి కంటే అత్యంత బలవంతులైనా, వారి పరిణామం ఏమయిందో వారు చూడలేదా? అల్లాహ్ నుండి తప్పించుకో గలిగేది ఆకాశాలలో గానీ మరియు భూమిలో గానీ ఏదీలేదు. నిశ్చయంగా, ఆయన సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు.

أَوَلَمْ يَسِيرُوا فِي الْأَرْضِ فَيَنظُرُوا كَيْفَ كَانَ
عَاقِبَةُ الَّذِينَ مِن قَبْلِهِمْ وَكَانُوا أَشَدَّ
مِنْهُمْ قُوَّةً ۚ وَمَا كَانَ اللَّهُ لِيُعْجِزَهُ مِن
شَيْءٍ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ ۚ إِنَّهُ كَانَ
عَلِيمًا قَدِيرًا ﴿٤٤﴾

45. ఒకవేళ అల్లాహ్ మానవులను వారు చేసిన కర్మలకు గానూ పట్టుకోదలిస్తే! (భూమి) మీద ఏ ఒక్క ప్రాణిని కూడా ఆయన వదిలిపెట్టి ఉండేవాడు కాదు! నిజానికి ఆయన వారికి ఒక నియమిత సమయం వరకు గడువునిస్తున్నాడు. కాని వారి గడువు పూర్తిఅయితే; అప్పుడు నిశ్చయంగా, అల్లాహ్ ఎల్లప్పుడు తన దాసులను స్వయంగా చూసుకుంటాడు.

وَلَوْ يُؤَاخِذُ اللَّهُ النَّاسَ بِمَا كَسَبُوا مَا تَرَكَ
عَلَىٰ ظَهْرِهَا مِن دَابَّةٍ وَلَٰكِن
يُؤَخِّرُهُمْ إِلَىٰ أَجَلٍ مُّسَمًّى ۖ فَإِذَا جَاءَ
أَجَلُهُمْ فَإِنَّ اللَّهَ كَانَ بِعِبَادِهِ بَصِيرًا ﴿٤٥﴾

---

1. చూడండి, 10:21 లేక 34:33.

www.Quranpdf.blogspot.in

36. సూరహ్ యా సీన్

سُوْرَةُ يٰسٓ

ఈ సూరహ్ చదువటంవల్ల చాలా పుణ్యాలున్నాయని ఎన్నో దైవప్రవక్త ('స'అస) ప్రవచనాలున్నాయి. ఇది ఖుర్ఆన్ యొక్క హృదయం. మానవునికి మరణసమయం ఆసన్నమైనప్పుడు అతని దగ్గర ఈ సూరహ్ చదవాలని ఉల్లేఖనా(రివాయత్)లు ఉన్నాయి. కాని ఈ ఉల్లేఖనాలు పూర్తిగా ప్రామాణికమైనవి ('స'హీ'హ్) అని నిరూపించబడలేదు. ఈ సూరహ్‌లో మానవుని నైతికబాధ్యతలు వివరించబడ్డాయి. ఇది మధ్య మక్కాకాలంలో అవతరింపజేయబడింది, బహుశా సూరహ్ అల్-ఫుర్ఖాన్(25)కు ముందు. ఇందులో **83** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يٰسٓ ۚ ①

1. యా-సీన్.[1]

وَالْقُرْاٰنِ الْحَكِيْمِ ۙ ②

2. వివేకంతో నిండిఉన్న ఖుర్ఆన్ సాక్షిగా!

اِنَّكَ لَمِنَ الْمُرْسَلِيْنَ ۙ ③

3. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, నీవు సందేశహరులలో ఒకడవు.[2]

عَلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۗ ④

4. (నీవు) ఋజుమార్గంపై ఉన్నావు.

تَنْزِيْلَ الْعَزِيْزِ الرَّحِيْمِ ۙ ⑤

5. ఇది (ఈ ఖుర్ఆన్) సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత ద్వారానే అవతరింప జేయబడింది.[3]

لِتُنْذِرَ قَوْمًا مَّآ اُنْذِرَ اٰبَآؤُهُمْ فَهُمْ غٰفِلُوْنَ ⑥

6. ఏ జాతివారి తండ్రితాతలైతే హెచ్చరిక చేయబడక, నిర్లక్ష్యులై ఉన్నారో, వారిని హెచ్చరించటానికి.[4]

لَقَدْ حَقَّ الْقَوْلُ عَلٰٓى اَكْثَرِهِمْ فَهُمْ لَا يُؤْمِنُوْنَ ⑦

7. వాస్తవానికి వారిలో అనేకులను గురించి మా వాక్కు నిజం కానున్నది, కావున వారు

---

1. యా-సీన్, ఈ రెండక్షరాలు కూడా, ఇతర అక్షరాలవలె ముఖత్తఆత్‌లలోనివే! కావున వీటి నిజ అర్థం ఎవరికీ తెలియదు. కొందరు దీని అర్థం: 'ఓ మానవుడా!' అని అంటారు. మరికొందరు: 'ఇది దైవప్రవక్తను సంబోధిస్తుంది,' అని అంటారు.

2. మక్కా ముష్రికులు: 'నీవు దైవప్రవక్తవు కావు!' అని ము'హమ్మద్ ('స'అస)తో అనేవారు. చూడండి, 13:43 దానికి జవాబుగా ఈ ఆయత్ అవతరింపజేయబడింది.

3. చూడండి 34:50.

4. చూడండి, 6:131-132.

www.Quranpdf.blogspot.in

విశ్వసించరు.[1]

إِنَّا جَعَلْنَا فِيٓ أَعْنَٰقِهِمْ أَغْلَٰلًا فَهِىَ إِلَى
الْأَذْقَانِ فَهُم مُّقْمَحُونَ ٨

8. నిశ్చయంగా, మేము వారి మెడలలో పట్టాలు వేశాము.[2] అవి వారి గడ్డాలవరకు వున్నాయి. కావున వారి తలలు నిక్కివున్నాయి.

وَجَعَلْنَا مِنۢ بَيْنِ أَيْدِيهِمْ سَدًّا وَمِنْ خَلْفِهِمْ
سَدًّا فَأَغْشَيْنَٰهُمْ فَهُمْ لَا يُبْصِرُونَ ٩

9. మరియు మేము వారిముందు ఒక అడ్డు(తెర)ను మరియు వారివెనుక ఒక అడ్డు (తెర)ను నిలబెట్టాము. మరియు మేము వారిని కప్పివేశాము అందువల్ల వారు ఏమీ చూడలేరు.

وَسَوَآءٌ عَلَيْهِمْ ءَأَنذَرْتَهُمْ أَمْ لَمْ تُنذِرْهُمْ
لَا يُؤْمِنُونَ ١٠

10. మరియు నీవు వారిని హెచ్చరించినా, హెచ్చరించకపోయినా, వారికి సమానమే, వారు విశ్వసించరు!

إِنَّمَا تُنذِرُ مَنِ اتَّبَعَ الذِّكْرَ وَخَشِىَ الرَّحْمَٰنَ
بِالْغَيْبِ ۖ فَبَشِّرْهُ بِمَغْفِرَةٍ وَأَجْرٍ كَرِيمٍ ١١

11. నిశ్చయంగా, ఎవడైతే హితబోధను అనుసరిస్తూ, అగోచరుడైన కరుణామయునికి భయపడతాడో! అతనిని మాత్రమే నీవు హెచ్చరించగలవు. అతనికి క్షమాభిక్ష మరియు మంచి ప్రతిఫలం (స్వర్గం) లభిస్తుందనే శుభవార్తను అందజేయి.

إِنَّا نَحْنُ نُحْىِ الْمَوْتَىٰ وَنَكْتُبُ مَا قَدَّمُوا۟
وَءَاثَٰرَهُمْ ۚ وَكُلَّ شَىْءٍ أَحْصَيْنَٰهُ فِىٓ إِمَامٍ
مُّبِينٍ ١٢

12. నిశ్చయంగా, మేము మృతులను సజీవులుగా చేస్తాము. మరియు మేము వారు చేసిపంపిన మరియు తమ వెనుక విడిచిన చిహ్నాలను కూడా వ్రాసిపెడుతున్నాము.[3]

---

1. 'నేను జిన్నాతులు మరియు మానవులతో నరకాన్ని నింపుతాను!'(32:13, 38:85).

2. చూడండి, 13:5 మరియు 34:33.

3. ఎవడైతే ఇస్లాంలో ఒక మంచి పనిని ప్రారంభిస్తాడో అతనికి దాని పుణ్యఫలితం లభిస్తుంది. అంతేగాక, అతని తరువాత ఇతరులు దానిపై నడిస్తే - ఆ అనుసరించే వారి పుణ్యంలో ఎట్టి తగ్గింపులేకుండా - ఆ పుణ్యం కూడా అతనికి లభిస్తూ ఉంటుంది. ఇక ఒకడు చెడ్డపని ప్రారంభిస్తే అతనికి దాని శిక్ష కాక, దానిపై నడిచే వారందరి పాపాల శిక్షకూడా విధించబడుతుంది (స'హీ'హ్ ముస్లిం). ఒక వ్యక్తి మరణించిన తరువాత అతని కర్మలు ఆగిపోతాయి. మూడు విషయాలు తప్ప. 1) జ్ఞానం - దేనితోనైతే ఇతరులు లాభం పొందుతూ ఉంటారో! 2) పుణ్యాత్ములైన సంతానం - ఎవరైతే చనిపోయిన తలిదండ్రుల కొరకు ప్రార్థిస్తూ

www.Quranpdf.blogspot.in

మరియు ప్రతి విషయాన్ని మేము స్పష్టమైన గ్రంథంలో వ్రాసి పెడుతున్నాము.

وَاضْرِبْ لَهُمْ مَّثَلًا اَصْحٰبَ الْقَرْيَةِۘ اِذْ جَآءَهَا الْمُرْسَلُوْنَۚ ﴿١٣﴾

13. వారికి సందేశహరులను పంపిన ఆ నగరవాసుల[1] గాథను వినిపించు;

اِذْ اَرْسَلْنَآ اِلَيْهِمُ اثْنَيْنِ فَكَذَّبُوْهُمَا فَعَزَّزْنَا بِثَالِثٍ فَقَالُوْٓا اِنَّآ اِلَيْكُمْ مُّرْسَلُوْنَ ﴿١٤﴾

14. మేము వారి వద్దకు ఇద్దరిని పంపగా వారు ఆ ఇద్దరినీ అబద్ధీకులని తిరస్కరించారు. అపుడు మేము వారిని మూడవ వానితో బలపరిచాము. అప్పుడు వారు, వారితో: "నిశ్చయంగా, మేము (మీ వద్దకు పంపబడిన) సందేశహరులం." అని అన్నారు.

قَالُوْا مَآ اَنْتُمْ اِلَّا بَشَرٌ مِّثْلُنَاۙ وَمَآ اَنْزَلَ الرَّحْمٰنُ مِنْ شَيْءٍۙ اِنْ اَنْتُمْ اِلَّا تَكْذِبُوْنَ ﴿١٥﴾

15. (దానికి ఆ నగరవాసులు) ఇలా అన్నారు: "మీరు కేవలం మా వంటి మానవులే మరియు అనంత కరుణామయుడు మీపై ఏ (సందేశాన్నీ) అవతరింపజేయలేదు. మీరు కేవలం అబద్ధాలాడుతున్నారు?"[2]

قَالُوْا رَبُّنَا يَعْلَمُ اِنَّآ اِلَيْكُمْ لَمُرْسَلُوْنَ ﴿١٦﴾

16. (ఆ ప్రవక్తలు) అన్నారు: "మా ప్రభువుకు తెలుసు, నిశ్చయంగా మేము మీ వద్దకు పంపబడిన సందేశహరులము!

وَمَا عَلَيْنَآ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿١٧﴾

17. "మా బాధ్యత కేవలం మీకు స్పష్టంగా సందేశాన్ని అందజేయటమే!"

قَالُوْٓا اِنَّا تَطَيَّرْنَا بِكُمْۚ لَئِنْ لَّمْ تَنْتَهُوْا لَنَرْجُمَنَّكُمْ وَلَيَمَسَّنَّكُمْ مِّنَّا عَذَابٌ اَلِيْمٌ ﴿١٨﴾

18. (ఆ నగరవాసులు) అన్నారు: "నిశ్చయంగా, మేము మిమ్మల్ని ఒక దుశ్శకునంగా పరిగణిస్తున్నాము. మీరు దీనిని మానుకోకపోతే, మేము మిమ్మల్ని రాళ్ళతో కొట్టి చంపేస్తాము. మరియు మా నుండి మీకు బాధాకరమైన శిక్ష పడుతుంది."

ఉంటారో! 3) 'సద్‌ఖహ్ జారియహ్ - దేనితోనైతే అతడు మరణించిన తరువాత కూడా, ప్రజలు లాభం పొందుతూ ఉంటారో! ('స'హీ'హ్ ముస్లిం).

1. ఈ నగరం అంటాకియా (Antakiya) కావచ్చని కొందరు వ్యాఖ్యాతలన్నారు.

2. చూడండి, 6:91 మరియు 34:31.

www.Quranpdf.blogspot.in

قَالُوْا طَآئِرُكُمْ مَّعَكُمْ ۭ اَىِٕنْ ذُكِّرْتُمْ ۭ بَلْ اَنْتُمْ قَوْمٌ مُّسْرِفُوْنَ ۝١٩

19. (ఆ ప్రవక్తలు) అన్నారు: "మీ అపశకునం మీ వెంటనే ఉంది.[1] మీకు చేసే హితబోధను (మీరు అపశకునంగా పరిగణిస్తున్నారా)? అదికాదు, అసలు మీరు మితిమీరిపోయిన ప్రజలు."[2]

وَجَآءَ مِنْ اَقْصَا الْمَدِيْنَةِ رَجُلٌ يَّسْعٰى قَالَ يٰقَوْمِ اتَّبِعُوا الْمُرْسَلِيْنَ ۝٢٠

20. ఆ నగరపు దూరప్రాంతం నుండి ఒక వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చి ఇలా అన్నాడు: "ఓ నాజాతి ప్రజలారా! ఈ సందేశహరులను అనుసరించండి!

اتَّبِعُوْا مَنْ لَّا يَسْـَٔــلُكُمْ اَجْرًا وَّهُمْ مُّهْتَدُوْنَ ۝٢١

21. 'మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ కోరని వారిని (ఈ సందేశహరులను) అనుసరించండి! వారు సన్మార్గంలో ఉన్నారు.

وَمَا لِيَ لَآ اَعْبُدُ الَّذِيْ فَطَرَنِيْ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ۝٢٢

22. "మరియు నన్ను సృష్టించిన ఆయనను నేనెందుకు ఆరాధించకూడదూ? మరియు మీరంతా ఆయన వైపునకే మరలింపబడతారు.

ءَاَتَّخِذُ مِنْ دُوْنِهٖٓ اٰلِهَةً اِنْ يُّرِدْنِ الرَّحْمٰنُ بِضُرٍّ لَّا تُغْنِ عَنِّيْ شَفَاعَتُهُمْ شَـيْـــًٔا وَّلَا يُنْقِذُوْنِ ۝٢٣

23. "ఏమీ? ఆయనను వదలి నేను ఇతరులను ఆరాధ్య దైవాలుగా చేసుకోవాలా? ఒకవేళ ఆ కరుణామయుడు నాకు హాని చేయదలచుకుంటే, వారి సిఫారసు నాకు ఏ మాత్రం ఉపయోగపడదు మరియు వారు నన్ను కాపాడనూ లేరు.

اِنِّىْٓ اِذًا لَّفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝٢٤

24. "అలా చేస్తే నిశ్చయంగా, నేను స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిపోయిన వాడిని అవుతాను.

اِنِّىْٓ اٰمَنْتُ بِرَبِّكُمْ فَاسْمَعُوْنِ ۝٢٥

25. "నిశ్చయంగా, నేను మీ ప్రభువును విశ్వసిస్తున్నాను, కావున మీరు నామాట వినండి!"

---

1. చూడండి, 17:13.

2. చూడండి, 10:12.

www.Quranpdf.blogspot.in

قِيْلَ ادْخُلِ الْجَنَّةَ ۚ قَالَ يٰلَيْتَ قَوْمِيْ يَعْلَمُوْنَ ۝٢٦

26. (అతనిని వారు చంపిన తరువాత అతనితో) ఇలా అనబడింది: ''నీవు స్వర్గంలో ప్రవేశించు.'' అతడు ఇలా అన్నాడు: ''అయ్యో! నా జాతి వారికి ఈ విషయం తెలిస్తే ఎంతబాగుండేది!

بِمَا غَفَرَ لِيْ رَبِّيْ وَجَعَلَنِيْ مِنَ الْمُكْرَمِيْنَ ۝٢٧

27. ''నా ప్రభువు నన్ను క్షమించాడు మరియు నన్ను గౌరవనీయులలోకి ప్రవేశింపజేశాడు!'' అనేది.

وَمَآ اَنْزَلْنَا عَلٰى قَوْمِهٖ مِنْۢ بَعْدِهٖ مِنْ جُنْدٍ مِّنَ
السَّمَآءِ وَمَا كُنَّا مُنْزِلِيْنَ ۝٢٨

28. (*) మరియు ఆ తరువాత అతని జాతివారి మీదకు, మేము ఆకాశం నుండి ఏ సైన్యాన్నీ పంపలేదు. అసలు మాకు సైన్యాన్ని పంపే అవసరమే ఉండదు!

اِنْ كَانَتْ اِلَّا صَيْحَةً وَّاحِدَةً فَاِذَا هُمْ خٰمِدُوْنَ ۝٢٩

29. అది కేవలం ఒక పెద్ద ధ్వని[1] మాత్రమే! అంతే! వారంతా (ఒకే సారి) అంతంచేయబడ్డారు.

يٰحَسْرَةً عَلَى الْعِبَادِ ۚ مَا يَاْتِيْهِمْ مِّنْ رَّسُوْلٍ
اِلَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۝٣٠

30. ఆ దాసుల గతి ఎంత శోచనీయమయినది! వారి వద్దకు ఏ సందేశహరుడు వచ్చినా, వారు అతనిని ఎగతాళి చేయకుండా ఉండలేదు.

اَلَمْ يَرَوْا كَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنَ الْقُرُوْنِ اَنَّهُمْ
اِلَيْهِمْ لَا يَرْجِعُوْنَ ۝٣١

31. ఏమీ? వారు చూడలేదా (వారికి తెలియదా)? వారికి ముందు మేము ఎన్నో తరాలను నాశనంచేశామని? నిశ్చయంగా, వారు (వారి పూర్వీకులు) ఎన్నటికీ వారి వద్దకు తిరిగిరాలేదు.

وَاِنْ كُلٌّ لَّمَّا جَمِيْعٌ لَّدَيْنَا مُحْضَرُوْنَ ۝٣٢

32. కాని వారందరినీ కలిపి ఒకే సారి, మాముందు హాజరుపరచడం జరుగుతుంది.

وَاٰيَةٌ لَّهُمُ الْاَرْضُ الْمَيْتَةُ ۖۚ اَحْيَيْنٰهَا وَاَخْرَجْنَا
مِنْهَا حَبًّا فَمِنْهُ يَاْكُلُوْنَ ۝٣٣

33. మరియు వారి కొరకు సూచనగా జీవంలేని ఈ భూమియే ఉంది. మేము దీనికి ప్రాణంపోసి, దీని నుండి ధాన్యం తీస్తాము, దాన్ని వారు తింటారు.

---

1. 'సయ్'హతున్: ధ్వని, అరుపు, గర్జన లేక శబ్దం. ఇంకా చూడండి, 36:49,53,38:15.

www.Quranpdf.blogspot.in

34. మేము దీనిలో ఖర్జూరపు మరియు ద్రాక్ష వనాలను పెంచాము మరియు వాటిలో ఊటలను ప్రవహింపజేశాము.

وَجَعَلْنَا فِيهَا جَنّٰتٍ مِّنْ نَّخِيلٍ وَّاَعْنَابٍ وَّفَجَّرْنَا فِيهَا مِنَ الْعُيُونِ ﴿٣٤﴾

35. వారు దీని ఫలాలను తినటానికి; మరియు ఇదంతా వారి చేతులు చేసింది కాదు. అయినా వారు కృతజ్ఞతలు తెలుపరా?

لِيَاْكُلُوا مِنْ ثَمَرِهٖ ۙ وَمَا عَمِلَتْهُ اَيْدِيهِمْ ۚ اَفَلَا يَشْكُرُونَ ﴿٣٥﴾

36. భూమినుండి ఉత్పత్తి అయ్యే అన్ని వస్తువులలో, జీవులలో మరియు స్వయాన వారిలో (మానవులలో) ఇంకా వారికి తెలియని వాటిలోనూ (ఆడ-మగ) జతలను సృష్టించిన ఆయన (అల్లాహ్) లోపాలకు అతీతుడు.[1]

سُبْحٰنَ الَّذِي خَلَقَ الْاَزْوَاجَ كُلَّهَا مِمَّا تُنْۢبِتُ الْاَرْضُ وَمِنْ اَنْفُسِهِمْ وَمِمَّا لَا يَعْلَمُونَ ﴿٣٦﴾

37. మరియు వారికొరకు మా సూచనలలో రాత్రి ఒకటి; మేము దానిపై నుండి పగటిని (వెలుగును) తొలగించినప్పుడు, వారిని చీకటి ఆవరించుకుంటుంది.

وَاٰيَةٌ لَّهُمُ الَّيْلُ ۖۚ نَسْلَخُ مِنْهُ النَّهَارَ فَاِذَا هُمْ مُّظْلِمُونَ ﴿٣٧﴾

38. మరియు సూర్యుడు తన నిర్ణీత పరిధిలో, నిర్ణీత కాలంలో పయనిస్తూ ఉంటాడు. ఇది ఆ సర్వశక్తిమంతుని, సర్వజ్ఞుని నియమావళి.

وَالشَّمْسُ تَجْرِي لِمُسْتَقَرٍّ لَّهَا ۚ ذٰلِكَ تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ﴿٣٨﴾

39. మరియు చంద్రుని కొరకు మేము దశలను నియమించాము, చివరకు అతడు ఎండిన ఖర్జూరపు మట్టవలే అయిపోతాడు.

وَالْقَمَرَ قَدَّرْنٰهُ مَنَازِلَ حَتّٰى عَادَ كَالْعُرْجُونِ الْقَدِيمِ ﴿٣٩﴾

40. చంద్రుణ్ణి అందుకోవటం సూర్యుడి తరంకాదు. మరియు రాత్రి పగటిని అధిగమించజాలదు. మరియు అవన్నీ తమతమ కక్ష్యలలో సంచరిస్తూ ఉంటాయి.

لَا الشَّمْسُ يَنْۢبَغِي لَهَا اَنْ تُدْرِكَ الْقَمَرَ وَلَا الَّيْلُ سَابِقُ النَّهَارِ ۗ وَكُلٌّ فِي فَلَكٍ يَسْبَحُونَ ﴿٤٠﴾

---

1. సృష్టిలోనున్న ప్రతి వస్తువు జతలలో ఉన్నది. అవి జీవులు కానీ, నిర్జీవులు కానీ. జీవరాసులలో మరియు వృక్షరాసులలో ఆడ-మగ; చీకటి-వెలుగులు, చలి-వేడి, విద్యుచ్ఛక్తి మరియు అయస్కాంతాలలో ఉన్న ఆకర్షణా (+) మరియు వికర్షణా (-) శక్తులు, మొదలైనవి. కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే ఏకైకుడు.

www.Quranpdf.blogspot.in

وَءَايَةٌ لَّهُمْ أَنَّا حَمَلْنَا ذُرِّيَّتَهُمْ فِى ٱلْفُلْكِ ٱلْمَشْحُونِ ﴿٤١﴾

41. వారికి మరొక సూచన ఏమిటంటే, నిశ్చయంగా మేము వారి సంతతిని (నూ'హ్ యొక్క) నిండు నావలోనికి ఎక్కించాము.

وَخَلَقْنَا لَهُم مِّن مِّثْلِهِۦ مَا يَرْكَبُونَ ﴿٤٢﴾

42. మరియు మేము వారు ఎక్కి ప్రయాణం చేయటానికి, ఇటువంటి వాటిని ఎన్నో సృష్టించాము.[1]

وَإِن نَّشَأْ نُغْرِقْهُمْ فَلَا صَرِيخَ لَهُمْ وَلَا هُمْ يُنقَذُونَ ﴿٤٣﴾

43. మరియు మేము కోరినట్లయితే, వారిని ముంచివేసే వారము; అప్పుడు వారి కేకలు వినే వాడెవడూ ఉండడు మరియు వారు రక్షింపబడనూలేరు -

إِلَّا رَحْمَةً مِّنَّا وَمَتَٰعًا إِلَىٰ حِينٍ ﴿٤٤﴾

44. మేము కరుణిస్తేతప్ప! మరియు మేము కొంతకాలం వరకు వారికి వ్యవధినిస్తే తప్ప!

وَإِذَا قِيلَ لَهُمُ ٱتَّقُوا۟ مَا بَيْنَ أَيْدِيكُمْ وَمَا خَلْفَكُمْ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٥﴾

45. మరియు వారితో: "మీరు, మీ ముందున్న దానికీ (ఇహలోక శిక్షకూ) మరియు మీ వెనుక రానున్న దానికీ (పరలోక శిక్షకూ) భీతిపరులై ఉండండి,[2] బహుశా మీరు కరుణింపబడవచ్చు!" అని అన్నప్పుడు, (వారు లక్ష్యంచేయటం లేదు).

وَمَا تَأْتِيهِم مِّنْ ءَايَةٍ مِّنْ ءَايَٰتِ رَبِّهِمْ إِلَّا كَانُوا۟ عَنْهَا مُعْرِضِينَ ﴿٤٦﴾

46. మరియు వారి ప్రభువు సూచనలలో నుండి, వారి వద్దకు ఏ సూచన వచ్చినా, వారు దానినుండి ముఖం త్రిప్పుకోకుండా ఉండలేదు.

وَإِذَا قِيلَ لَهُمْ أَنفِقُوا۟ مِمَّا رَزَقَكُمُ ٱللَّهُ قَالَ ٱلَّذِينَ كَفَرُوا۟ لِلَّذِينَ ءَامَنُوٓا۟ أَنُطْعِمُ مَن لَّوْ يَشَآءُ ٱللَّهُ أَطْعَمَهُۥٓ إِنْ أَنتُمْ إِلَّا فِى ضَلَٰلٍ مُّبِينٍ ﴿٤٧﴾

47. మరియు వారితో: "అల్లాహ్ మీకు ప్రసాదించిన జీవనోపాధి నుండి ఖర్చు చేయండి." అని అన్నప్పుడు, సత్య తిరస్కారులు విశ్వాసులతో అంటారు: "ఏమీ?

---

1. చూడండి, 16:8.

2. మా బైన అయ్‌దీకుమ్ వ మా 'ఖల్‌ఫకుమ్: పైన ఇచ్చిన తాత్పర్యం నోబుల్ ఖుర్‌ఆన్‌ను అనుసరించి ఉంది. ము'హమ్మద్ జూనాగఢీ గారి తాత్పర్యం ఇలా ఉంది: 'మీ వెనుకా ముందు సంభవించే పాపాల నుండి కాపాడుకోండి.'

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ కోరితే, తానే తినిపించగల వారికి, మేము తినిపించాలా? మీరు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో ఉన్నారు.''

48. వారు ఇంకా ఇలా అంటారు: ''మీరు సత్యవంతులే అయితే, ఆ వాగ్దానం (పునరుత్థానం) ఎప్పుడు పూర్తికానున్నది?''

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا ٱلْوَعْدُ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٤٨﴾

49. వారు నిరీక్షిస్తున్నది కేవలం ఒక పెద్ద ధ్వని[1] కొరకే. మరియు వారు వాదులాడుకుంటూ ఉండగానే, అది వారిని చిక్కించుకుంటుంది.

مَا يَنظُرُونَ إِلَّا صَيْحَةً وَٰحِدَةً تَأْخُذُهُمْ وَهُمْ
يَخِصِّمُونَ ﴿٤٩﴾

50. వారు ఏ విధమైన వీలునామా కూడా వ్రాయలేరు మరియు తమ కుటుంబంవారి వద్దకు కూడా తిరిగి పోలేరు.

فَلَا يَسْتَطِيعُونَ تَوْصِيَةً وَلَآ إِلَىٰٓ أَهْلِهِمْ يَرْجِعُونَ ﴿٥٠﴾

51. మరియు (మరొకసారి) బాకా ఊదబడినప్పుడు, వారంతా గోరీలనుండి (లేచి) తమ ప్రభువు వైపునకు వేగంగా పరిగెత్తుకుంటూ వస్తారు.[2]

وَنُفِخَ فِى ٱلصُّورِ فَإِذَا هُم مِّنَ ٱلْأَجْدَاثِ إِلَىٰ رَبِّهِمْ
يَنسِلُونَ ﴿٥١﴾

52. వారంటారు: ''అయ్యో మా దౌర్భాగ్యం! మమ్మల్ని మా పడకలనుండి లేపి ఎవరు నిలబెట్టారు?'' (వారితో అనబడుతుంది): ''ఇదే ఆ కరుణామయుడు చేసిన వాగ్దానం. మరియు అతని సందేశహరులు సత్యమే పలికారు!''

قَالُوا۟ يَٰوَيْلَنَا مَنۢ بَعَثَنَا مِن مَّرْقَدِنَا ۜ هَٰذَا
مَا وَعَدَ ٱلرَّحْمَٰنُ وَصَدَقَ ٱلْمُرْسَلُونَ ﴿٥٢﴾

53. అది కేవలం ఒక పెద్ద ధ్వని[3] మాత్రమే అయి ఉంటుంది! వెంటనే వారంతా

إِن كَانَتْ إِلَّا صَيْحَةً وَٰحِدَةً فَإِذَا هُمْ جَمِيعٌ لَّدَيْنَا
مُحْضَرُونَ ﴿٥٣﴾

---

1. అంటే అకస్మాత్తుగా ఊదబడే పునరుత్థానదినపు బాకా (కొమ్ము) ధ్వని, అరుపు, గర్జన లేక శబ్దం. దీనిని మొదటిబాకా లేక నఫ్'ఖతుల్ ఫజ'అ అంటారు. దీని తరువాత రెండవబాకా ఊదబడుతుంది. దానిని నఫ్'ఖతు'స్స'అఖ్, అంటారు. అప్పుడు అల్లాహ్ (సు.తా.) తప్ప సర్వజీవరాసులు మరణిస్తారు. ఇంకా చూడండి, 36:29, 53; 38:15.

2. కొందరు వ్యాఖ్యాతలు దీనిని రెండవ బాకా అని, మరికొందరు దీనిని మూడవ బాకా అంటే నఫ్'ఖతుల్-బ'అసి' వన్నుషూర్ అని, అంటారు. ఇది ఊదబడగానే గోరీలలోని వారంతా లేచి వస్తారు. (ఇబ్నె-కసీ'ర్).

3. ఇది పునరుత్థాన దినమున ఇస్రాఫీల్ ('అ.స.) ఊదే బాకా ధ్వని.

www.Quranpdf.blogspot.in

మామ్ముందు హాజరుచేయబడతారు!

فَالْيَوْمَ لَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا وَلَا تُجْزَوْنَ إِلَّا مَا كُنتُمْ تَعْمَلُونَ ٥٤

54. ఆ రోజు ఎవ్వరికీ ఎలాంటి అన్యాయం జరుగదు. మరియు మీ కర్మలకు తగినది తప్ప, మరే ప్రతిఫలమివ్వబడదు.

إِنَّ أَصْحٰبَ الْجَنَّةِ الْيَوْمَ فِي شُغُلٍ فٰكِهُونَ ٥٥

55. నిశ్చయంగా, ఆ రోజు స్వర్గవాసులు, సుఖసంతోషాలలో నిమగ్నులై ఉంటారు.

هُمْ وَأَزْوٰجُهُمْ فِي ظِلٰلٍ عَلَى الْأَرَآئِكِ مُتَّكِـُٔونَ ٥٦

56. వారు మరియు వారి సహవాసు (అ'జ్వాజ్)లు, చల్లని నీడలలో, ఆనుడు ఆసనాలమీద హాయిగా కూర్చొనిఉంటారు.[1]

لَهُمْ فِيهَا فٰكِهَةٌ وَلَهُم مَّا يَدَّعُونَ ٥٧

57. అందులో వారికి ఫలాలు మరియు వారు కోరేవన్నీ ఉంటాయి.

سَلٰمٌ قَوْلًا مِّن رَّبٍّ رَّحِيمٍ ٥٨

58. "మీకు శాంతి కలుగుగాక (సలాం)!" అనే పలుకులు అపార కరుణాప్రదాత అయిన ప్రభువు తరఫునుండి వస్తాయి.[2]

وَامْتٰزُوا الْيَوْمَ أَيُّهَا الْمُجْرِمُونَ ٥٩

59. ఇంకా (ఇలా అనబడుతుంది): "ఓ అపరాధులారా! ఈనాడు మీరు వేరయిపొండి.[3] (1/8)

أَلَمْ أَعْهَدْ إِلَيْكُمْ يٰبَنِيٓ ءَادَمَ أَن لَّا تَعْبُدُوا الشَّيْطٰنَ ۖ إِنَّهُۥ لَكُمْ عَدُوٌّ مُّبِينٌ ٦٠

60. * "ఓ ఆదమ్ సంతతి వారలారా: 'షై'తాను ఆరాధించకండి.' అని నేను మిమ్మల్ని ఆదేశించలేదా? నిశ్చయంగా, అతడు మీకు బహిరంగశత్రువు![4]

وَأَنِ اعْبُدُونِي ۚ هٰذَا صِرٰطٌ مُّسْتَقِيمٌ ٦١

61. "మరియు మీరు నన్నే ఆరాధించండి. ఇదే ఋజుమార్గమని.

وَلَقَدْ أَضَلَّ مِنكُمْ جِبِلًّا كَثِيرًا ۖ أَفَلَمْ تَكُونُوا تَعْقِلُونَ ٦٢

62. "మరియు వాస్తవానికి వాడు (షై'తాన్) మీలో పెద్దసమూహాన్ని దారి తప్పించాడు.

---

1. చూడండి, 4:57, 18:31 మరియు 55:54.

2. చూడండి, 5:16.

3. చూడండి, 30:14, 43.

4. చూడండి, 19:44.

www.Quranpdf.blogspot.in

ఏమీ? మీకు తెలివి లేక పోయిందా?

63. "మీకు వాగ్దానం చేయబడిన ఆ నరకం ఇదే!

هٰذِهٖ جَهَنَّمُ الَّتِیْ كُنْتُمْ تُوْعَدُوْنَ ۝٦٣

64. "మీరు సత్యాన్ని తిరస్కరిస్తూ ఉన్నందుకు, ఈ రోజు దీనిలో ప్రవేశించండి (కాలండి)."

اِصْلَوْهَا الْیَوْمَ بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ۝٦٤

65. ఆ రోజు మేము వారి నోళ్ళమీద ముద్రవేస్తాము.[1] మరియు వారేమి అర్జించారో వారిచేతులు మాతో చెబుతాయి మరియు వారికాళ్ళు మాముందు సాక్ష్యమిస్తాయి.

اَلْیَوْمَ نَخْتِمُ عَلٰۤی اَفْوَاهِهِمْ وَتُكَلِّمُنَاۤ اَیْدِیْهِمْ وَتَشْهَدُ اَرْجُلُهُمْ بِمَا كَانُوْا یَكْسِبُوْنَ ۝٦٥

66. మరియు మేము కోరినట్లయితే, వారి దృష్టిని నిర్మూలించేవారము, అప్పుడు వారు దారికొరకు పెనుగులాడే వారు, కాని వారు ఎలా చూడగలిగే వారు?[2]

وَلَوْ نَشَآءُ لَطَمَسْنَا عَلٰۤی اَعْیُنِهِمْ فَاسْتَبَقُوا الصِّرَاطَ فَاَنّٰی یُبْصِرُوْنَ ۝٦٦

67. మరియు మేము కోరినట్లయితే, వారిని వారి స్థానంలోనే రూపాన్ని మార్చి ఉంచేవారం, అప్పుడు వారు ముందుకూ పోలేరు మరియు వెనుకకూ మరలలేరు.

وَلَوْ نَشَآءُ لَمَسَخْنٰهُمْ عَلٰی مَكَانَتِهِمْ فَمَا اسْتَطَاعُوْا مُضِیًّا وَّلَا یَرْجِعُوْنَ ۝٦٧

68. మరియు మేము ఎవరికి దీర్ఘాయువు నొసంగుతామో, అతని శారీరకరూపాన్ని మార్చుతాము. ఏమీ? వారు ఇది కూడా గ్రహించలేరా?[3]

وَمَنْ نُّعَمِّرْهُ نُنَكِّسْهُ فِی الْخَلْقِ ؕ اَفَلَا یَعْقِلُوْنَ ۝٦٨

69. మరియు మేము అతనికి (ము'హమ్మద్‌కు) కవిత్వం నేర్పలేదు.[4] మరియు అది అతనికి

وَمَا عَلَّمْنٰهُ الشِّعْرَ وَمَا یَنْۢبَغِیْ لَهٗ ؕ اِنْ هُوَ اِلَّا ذِكْرٌ وَّقُرْاٰنٌ مُّبِیْنٌ ۝٦٩

1. ఎందుకంటే మొదట వారు తాము చేసిన షిర్కును తిరస్కరిస్తారు. చూడండి, 6:23.

2. చూడండి, 2:20.

3. చూడండి, 4:28.

4. మక్కా ముష్రికులు దైవప్రవక్త ('స'అస)ను వివిధ ఆరోపణలతో పీడించేవారు. వాటిలో ఒకటి ఇతను ('స'అస) కవిత్వం చెబుతున్నాడని. దానికి అల్లాహ్ (సు.తా.) ఇక్కడ జవాబిస్తున్నాడు: ఒకవేళ ఇది కవిత్వం అయితే మీరు దీనివంటి ఒక్క సూరహ్‌నైనా రచించి తీసుకురండని. కాని

www.Quranpdf.blogspot.in

శోభించదు కూడా! ఇది కేవలం ఒక హితోపదేశం మరియు స్పష్టమైన పఠనగ్రంథం (ఖుర్ఆన్) మాత్రమే.[1]

لِّيُنذِرَ مَن كَانَ حَيًّا وَيَحِقَّ الْقَوْلُ عَلَى الْكَافِرِينَ ۝٧٠

70. బ్రతికివున్న ప్రతివానికి హెచ్చరిక చేయటానికి మరియు సత్యతిరస్కారుల ఎడల మా ఆదేశాన్ని నిరూపించటానికి!

أَوَلَمْ يَرَوْا أَنَّا خَلَقْنَا لَهُم مِّمَّا عَمِلَتْ أَيْدِينَا أَنْعَامًا فَهُمْ لَهَا مَالِكُونَ ۝٧١

71. ఏమి వారికి తెలియదా? నిశ్చయంగా మేము వారికొరకు మా చేతులతో పశువులను సృష్టించి, తరువాత వాటిపై వారికి యాజమాన్యం ఇచ్చామని?

وَذَلَّلْنَاهَا لَهُمْ فَمِنْهَا رَكُوبُهُمْ وَمِنْهَا يَأْكُلُونَ ۝٧٢

72. మరియు వాటిని, వారికి స్వాధీన పరిచాము. కావున వాటిలో కొన్నిటిపై వారు స్వారీచేస్తారు, మరి కొన్నిటిని (వాటి మాంసాన్ని) వారు తింటారు.

وَلَهُمْ فِيهَا مَنَافِعُ وَمَشَارِبُ ۖ أَفَلَا يَشْكُرُونَ ۝٧٣

73. మరియు వాటిలో వారికి ఎన్నో ప్రయోజనాలు మరియు పానీయాలు (పాలు) ఉన్నాయి. అయినా, వారెందుకు కృతజ్ఞతలు చూపరు?

وَاتَّخَذُوا مِن دُونِ اللَّهِ آلِهَةً لَّعَلَّهُمْ يُنصَرُونَ ۝٧٤

74. మరియు వారు అల్లాహ్‌ను వదలి, ఇతరులను ఆరాధ్యదైవాలుగా చేసుకున్నారు.[2] బహుశా వారి వలన తమకు సహాయం దొరుకుతుందేమోననే ఆశతో!

لَا يَسْتَطِيعُونَ نَصْرَهُمْ وَهُمْ لَهُمْ جُندٌ مُّحْضَرُونَ ۝٧٥

75. వారు (ఆ దైవాలు), తమకెలాంటి సహాయం చేయలేరు. అయినా! వీరు (సత్యతిరస్కారులు) వారి (ఆ దైవాల) కొరకు

దానిని ఎవ్వరూ ఈ రోజు వరకు పూర్తిచేయలేక పోయారు. ఇంకా చూడండి, 26:224-226.

1. చూడండి, 15:1.

2. అంటే విగ్రహాలు, కల్పితదైవాలు, అవతారాలుగా భావించబడే మానవులు, సాధులు, సన్యాసులు, ప్రవక్తలు, షైతాన్ మరియు దైవదూతలూ లేక ధనసంపత్తులు, బలం, శక్తి, అదృష్టం, శకునం మొదలైనవి. వీటినే వారు దైవాలుగా చేసుకొని ఆరాధిస్తున్నారు.

www.Quranpdf.blogspot.in

సైన్యం మాదిరిగా సర్వసన్నద్ధులై ఉన్నారు.[1]

فَلَا يَحْزُنْكَ قَوْلُهُمْ ۘ إِنَّا نَعْلَمُ مَا يُسِرُّوْنَ وَمَا يُعْلِنُوْنَ ۝٧٦

76. కావున (ఓ ము'హమ్మద్!) వారి మాటలు నిన్ను బాధింపనివ్వరాదు. వాస్తవానికి! మాకు, వారు దాచేవీ మరియు వెలిబుచ్చేవీ అన్నీ బాగా తెలుసు.

أَوَلَمْ يَرَ الْإِنْسَانُ أَنَّا خَلَقْنٰهُ مِنْ نُّطْفَةٍ فَإِذَا هُوَ خَصِيْمٌ
مُّبِيْنٌ ۝٧٧

77. ఏమీ? మానవుడు ఎరుగడా? నిశ్చయంగా, మేము అతనిని వీర్య బిందువుతో సృష్టించామని? అయినా! అతడు బహిరంగ ప్రత్యర్థిగా తయారయ్యాడు?[2]

وَضَرَبَ لَنَا مَثَلًا وَّنَسِيَ خَلْقَهٗ ۖ قَالَ مَنْ يُّحْيِ الْعِظَامَ
وَهِيَ رَمِيْمٌ ۝٧٨

78. మరియు అతడు మాకు పోలికలు కల్పిస్తూ తన సృష్టినే మరచిపోయాడు. అతడు ఇలా అంటాడు: "కృశించిపోయిన ఈ ఎముకలను తిరిగి ఎవడు బ్రతికించగలడు?"

قُلْ يُحْيِيْهَا الَّذِيْٓ أَنْشَأَهَآ أَوَّلَ مَرَّةٍ ۖ
وَهُوَ بِكُلِّ خَلْقٍ عَلِيْمٌ ۝٧٩

79. ఇలా అను: "మొదట వాటిని పుట్టించిన ఆయనే, మళ్ళీ వాటిని బ్రతికిస్తాడు. మరియు ఆయనకు, ప్రతిదానిని సృష్టించే జ్ఞానముంది."

الَّذِيْ جَعَلَ لَكُمْ مِّنَ الشَّجَرِ الْأَخْضَرِ نَارًا فَإِذَآ أَنْتُمْ
مِّنْهُ تُوْقِدُوْنَ ۝٨٠

80. ఆయనే పచ్చని చెట్టునుండి మీ కొరకు అగ్నిని పుట్టించే వాడు, తరువాత మీరు దానినుండి మంటను వెలిగించు కుంటారు.

أَوَلَيْسَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْأَرْضَ بِقٰدِرٍ
عَلٰٓى أَنْ يَّخْلُقَ مِثْلَهُمْ ۚ بَلٰى ۚ وَهُوَ الْخَلّٰقُ الْعَلِيْمُ ۝٨١

81. ఏమీ? ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించగల వాడు, వాటిలాంటి వాటిని మరల సృష్టించలేడా? ఎందుకు చేయలేడు! ఆయనే సర్వసృష్టికర్త, సర్వజ్ఞుడు.[3]

---

1. ఈ ఆయత్ యొక్క మరొక తాత్పర్యం ఈ విధంగా కూడా ఉంది: "వారు (ఆ దైవాలు), వీరికెలాంటి సహాయం చేయలేరు. కాని వారు (ఆ దైవాలు పునరుత్థాన దినమున తమను ఆరాధించిన వారికి) విరుద్ధ భటులుగా హాజరుచేయబడతారు." (ఇబ్నె-కసీ'ర్).

2. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 16:4.

3. చూడండి, 40:57, 46:33 మరియు 17:99.

www.Quranpdf.blogspot.in

إِنَّمَآ أَمْرُهُۥٓ إِذَآ أَرَادَ شَيْـًٔا أَن يَقُولَ لَهُۥ كُن فَيَكُونُ ٨٢

82. నిశ్చయంగా, ఆయన విధాన మేమిటంటే! ఆయన ఏదైనా చేయదలచు కున్నప్పుడు దానితో: ''అయిపో!'' అని అంటాడు, అంతే! అది అయిపోతుంది.

فَسُبْحَٰنَ ٱلَّذِى بِيَدِهِۦ مَلَكُوتُ كُلِّ شَىْءٍ وَإِلَيْهِ تُرْجَعُونَ ٨٣

83. ఎందుకంటే! సర్వలోపాలకు అతీతుడైన ఆయన (అల్లాహ్) చేతిలో ప్రతిదానికి సంబంధించిన సర్వాధికారాలు ఉన్నాయి మరియు మీరంతా ఆయన వైపునకే మరలింపబడతారు.

www.Quranpdf.blogspot.in

37. సూరహ్ అ'స్-'సాఫ్ఫాత్

سُوْرَةُ الصَّافَّاتِ

ఈ సూరహ్ మధ్య మక్కా కాలంలో అవతరింపజేయబడింది. అ'స్ 'సాఫ్ఫాత్ అంటే వరుసలలో లేక పంక్తులలో నిలబడినవారు. ఈ సూరహ్ ఈ సమూహంలో నాలుగవది. ఇందులో నూ'హ్, ఇబ్రాహీమ్, మూసా, హారూన్, ఇల్యాస్, లూ'త్ మరియు యూనుస్ ('అలైహిమ్ స.)లు చెడుతో చేసిన పోరాటం మరియు వారికి లభించిన విజయాలు వివరించబడ్డాయి. ఇందులో **182** ఆయతులు ఉన్నాయి.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالصّٰٓفّٰتِ صَفًّا ۙ﴿١﴾

1. వరుసగా బారులు తీరి నిలుచున్న వారి (దైవదూతల) సాక్షిగా!

فَالزّٰجِرٰتِ زَجْرًا ۙ﴿٢﴾

2. మేఘాలను నడిపించే వారి (దైవదూతల) సాక్షిగా![1]

فَالتّٰلِيٰتِ ذِكْرًا ۙ﴿٣﴾

3. ఈ ఉపదేశాన్ని(ఖుర్ఆన్‌ను, అల్లాహ్ దగ్గరి నుండి మానవులకు) తెచ్చే వారి (దైవదూతల) సాక్షిగా![2]

اِنَّ اِلٰهَكُمْ لَوَاحِدٌ ؕ﴿٤﴾

4. నిశ్చయంగా, మీ ఆరాధ్య దైవం కేవలం ఆయన (అల్లాహ్) ఒక్కడే![3]

رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا وَرَبُّ الْمَشَارِقِ ؕ﴿٥﴾

5. ఆకాశాలు మరియు భూమి మరియు వాటి మధ్యనున్న వాటి ప్రభువు మరియు సూర్యోదయ (తూర్పు) స్థానాలకు ప్రభువు.[4]

---

1. ఈ ఆయత్ ఈ విధంగా కూడా వివరించబడింది. 'తరుమగొట్టే వారి సాక్షిగా!'

2. ఈ ఆయత్: 'ఖుర్ఆన్ పఠించేవారి సాక్షిగా!' అని కూడా వివరించబడింది.

3. పై మూడు ఆయతులలో దైవదూత ('అ.స.)ల వివిధ కార్యాలు వివరించబడ్డాయి. ప్రతిదీ అల్లాహ్ (సు.తా.) యొక్క సృష్టి మరియు ఆయనకు చెందినదే. కావున ఆయన తాను కోరిన దాని ప్రమాణం చేస్తాడు. కాని మానవులకు అల్లాహ్ (సు.తా.) తప్ప ఇతరుల ప్రమాణం చేయటం నిషిద్ధం ('హరాం) ఎందుకంటే ప్రమాణం తీసుకునే దానిని సాక్షిగా తీసుకోవలసి ఉంటుంది. మానవునికి అల్లాహ్ (సు.తా.) తప్ప మరొక ఉత్తమ సాక్షి లేడు. ఎందుకంటే కేవలం అల్లాహ్ (సు.తా.)యే సర్వసాక్షి.

4. చూడండి, 55:17. అక్కడ రెండు తూర్పులు మరియు రెండు పడమరలు అని ఉంది. అంటే చలికాలం మరియు వేసవి కాలంలో సూర్యోదయం మరియు సూర్యాస్తమయం అయ్యే రెండు

www.Quranpdf.blogspot.in

إِنَّا زَيَّنَّا السَّمَآءَ الدُّنْيَا بِزِينَةٍ الْكَوَاكِبِ ۝٦

6. నిశ్చయంగా, మేము భూలోకానికి దగ్గరి ఆకాశాన్ని నక్షత్రసముదాయాలతో అలంకరించాము;

وَحِفْظًا مِّن كُلِّ شَيْطَٰنٍ مَّارِدٍ ۝٧

7. మరియు ధిక్కారి అయిన ప్రతి షై'తాన్ నుండి కాపాడటానికి;[1]

لَّا يَسَّمَّعُونَ إِلَى الْمَلَإِ الْأَعْلَىٰ وَيُقْذَفُونَ مِن كُلِّ جَانِبٍ ۝٨

8. ఇక వారు (షై'తాన్‌లు), ఉన్నత స్థానాలలో ఉన్న నాయకుల (దైవదూతల) మాటలు వినలేరు మరియు వారు ప్రతి దిక్కునుండి తరమబడుతూ ఉంటారు.

دُحُورًا ۖ وَلَهُمْ عَذَابٌ وَاصِبٌ ۝٩

9. ఎందుకంటే) వారు (షై'తాన్‌లు) బహిష్కరించబడ్డారు. మరియు వారికి నిరంతరమైన శిక్ష ఉంది.

إِلَّا مَنْ خَطِفَ الْخَطْفَةَ فَأَتْبَعَهُ شِهَابٌ ثَاقِبٌ ۝١٠

10. కాని, ఎవడైనా (ఏ షై'తానైనా), దేనినైనా ఎగురవేసుకొని పోతున్నట్లైతే, మండే అగ్నిజ్వాల అతనిని వెంబడిస్తుంది.[2]

فَاسْتَفْتِهِمْ أَهُمْ أَشَدُّ خَلْقًا أَم مَّنْ خَلَقْنَا ۚ إِنَّا خَلَقْنَاهُم مِّن طِينٍ لَّازِبٍ ۝١١

11. అయితే వారిని అడగండి: "ఏమీ? వారు (మానవులు) దృఢమైన సృష్టా! లేక, మేము సృష్టించిన (ఈ సృష్టి దృఢమైనదా)?" నిశ్చయంగా, మేము వారిని జిగట మట్టి ('తీనిల్లా'జిబ్)తో సృష్టించాము.

بَلْ عَجِبْتَ وَيَسْخَرُونَ ۝١٢

12. వాస్తవానికి, నీవైతే ఆశ్చర్యపడు తున్నావు, కాని వారు ఎగతాళిచేస్తున్నారు.

وَإِذَا ذُكِّرُوا لَا يَذْكُرُونَ ۝١٣

13. మరియు వారికి ఉపదేశమిచ్చినపుడు,

చివరలు. వాస్తవానికి సంవత్సరపు ప్రతిరోజున సూర్యుడు ఒక క్రొత్త చోటునుండి ఉదయిస్తాడు మరియు ఒక క్రొత్త చోటులో అస్తమిస్తాడు (ఫ'త్హ్ అల్-ఖదీర్).

1. చూడండి, 15:17 నక్షత్రాల ఉనికికి మూడు కారణాలున్నాయి. 1) ఆకాశపు అలంకరణ. 2) షైతానులు ఆకాశాలలోకి పోయి దైవదూతల మాటలు వినటానికి ప్రయత్నిస్తే వాటిని తరుమటం. 3) రాత్రి చీకటిలో మానవులకు మార్గదర్శకత్వము చేయటం. ఈ మూడు తప్ప ఇతర ఉపయోగాలు పేర్కొనబడలేదు.

2. చూడండి, 15:18.

www.Quranpdf.blogspot.in

వారు దానిని స్వీకరించరు.

وَإِذَا رَأَوْا آيَةً يَسْتَسْخِرُونَ ﴿١٤﴾

14. మరియు వారొక సంకేతాన్ని చూసినప్పుడు, దానిని ఎగతాళిచేస్తారు.

وَقَالُوا إِنْ هَٰذَا إِلَّا سِحْرٌ مُبِينٌ ﴿١٥﴾

15. మరియు వారిలా అంటారు: "ఇది స్పష్టమైన మంత్రజాలం మాత్రమే!

أَإِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَامًا أَإِنَّا لَمَبْعُوثُونَ ﴿١٦﴾

16. "ఏమిటి? మేము మరణించి మట్టిగా, ఎముకలుగా (అస్తిపంజరంగా) మారిపోయిన తరువాత కూడా మరల సజీవులుగా లేపబడతామా?

أَوَآبَاؤُنَا الْأَوَّلُونَ ﴿١٧﴾

17. "ఏమిటి? మరియు పూర్వీకులైన మా తాతముత్తాతలు కూడానా?"

قُلْ نَعَمْ وَأَنْتُمْ دَاخِرُونَ ﴿١٨﴾

18. వారితో ఇలా అను: "అవును! అప్పుడు మీరు అధమమైనవారు అవుతారు."[1]

فَإِنَّمَا هِيَ زَجْرَةٌ وَاحِدَةٌ فَإِذَا هُمْ يَنْظُرُونَ ﴿١٩﴾

19. నిశ్చయంగా, అది ఒక పెద్ద ధ్వని మాత్రమే (రెండవ బాకా), అప్పుడు వారు (లేచి) చూస్తూ ఉండిపోతారు.

وَقَالُوا يَا وَيْلَنَا هَٰذَا يَوْمُ الدِّينِ ﴿٢٠﴾

20. మరియు వారు ఇలా అంటారు: "అయ్యో! మాదౌర్భాగ్యం! ఇదే ఆ తీర్పుదినం."

هَٰذَا يَوْمُ الْفَصْلِ الَّذِي كُنْتُمْ بِهِ تُكَذِّبُونَ ﴿٢١﴾

21. (అప్పుడు వారితో ఇలా అనబడు తుంది): "మీరు అబద్ధమని తిరస్కరిస్తూ ఉండే న్యాయవిచారణదినం ఇదే!"[2] (1/4)

احْشُرُوا الَّذِينَ ظَلَمُوا وَأَزْوَاجَهُمْ وَمَا كَانُوا يَعْبُدُونَ ﴿٢٢﴾

22. * (దైవదూతలతో ఇలా అనబడు తుంది): 'ఆ దుర్మార్గులను సమావేశపరచండి! మరియు వారి సహవాసులను మరియు వారు ఆరాధిస్తూ ఉన్న వారిని -

مِنْ دُونِ اللَّهِ فَاهْدُوهُمْ إِلَىٰ صِرَاطِ الْجَحِيمِ ﴿٢٣﴾

23. "అల్లాహ్‌ను కాదని! తరువాత వారందరికీ ప్రజ్వలించే నరకాగ్ని మార్గాన్ని

---

1. చూడండి, 27:87 మరియు 40:60.
2. చూడండి, 77:13.

www.Quranpdf.blogspot.in

చూపండి;

وَقِفُوهُمْ ۖ إِنَّهُم مَّسْئُولُونَ ﴿٢٤﴾

24. "మరియు వారిని అక్కడ నిలబెట్టండి. వాస్తవానికి వారిని ప్రశ్నించవలసి ఉంది.

مَا لَكُمْ لَا تَنَاصَرُونَ ﴿٢٥﴾

25. "మీకేమైంది? మీరు పరస్పరం ఎందుకు సహాయం చేసుకోవటం లేదు?"

بَلْ هُمُ الْيَوْمَ مُسْتَسْلِمُونَ ﴿٢٦﴾

26. అలాకాదు! ఆ రోజు వారు తమను తాము అల్లాహ్‌కు అప్పగించుకుంటారు.

وَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَسَاءَلُونَ ﴿٢٧﴾

27. మరియు వారు ఒకరి వైపునకు మరొకరు మరలి ఇలా ప్రశ్నించుకుంటారు.

قَالُوا إِنَّكُمْ كُنتُمْ تَأْتُونَنَا عَنِ الْيَمِينِ ﴿٢٨﴾

28. కొందరు అంటారు: "మీరు మా వద్దకు (మమ్మల్ని మోసగించటానికి) మా కుడివైపు నుండి వచ్చేవారు!"[1]

قَالُوا بَل لَّمْ تَكُونُوا مُؤْمِنِينَ ﴿٢٩﴾

29. ఇతరులు ఇలా జవాబిస్తారు: "అలా కాదు, మీఅంతట మీరే విశ్వసించేవారుకాదు.

وَمَا كَانَ لَنَا عَلَيْكُم مِّن سُلْطَانٍ ۖ بَلْ كُنتُمْ قَوْمًا طَاغِينَ ﴿٣٠﴾

30. "మాకు మీపై ఎలాంటి అధికారం ఉండేది కాదు. అలాకాదు! మీరే తలబిరుసు తనం చూపేవారు.[2]

فَحَقَّ عَلَيْنَا قَوْلُ رَبِّنَا ۖ إِنَّا لَذَائِقُونَ ﴿٣١﴾

31. "కావున, ఇప్పుడు మన ప్రభువు వాక్కు మనపై పూర్తిఅయ్యింది. నిశ్చయంగా మనమంతా (శిక్షను) రుచిచూడగలము.

فَأَغْوَيْنَاكُمْ إِنَّا كُنَّا غَاوِينَ ﴿٣٢﴾

32. "కావున మేము మిమ్మల్ని తప్పు దారిలో పడవేశాము, నిశ్చయంగా, మేము కూడా మార్గభ్రష్టులమై ఉంటిమి!"[3]

فَإِنَّهُمْ يَوْمَئِذٍ فِي الْعَذَابِ مُشْتَرِكُونَ ﴿٣٣﴾

33. అప్పుడు నిశ్చయంగా, వారందరూ ఆ రోజు, శిక్షలో భాగస్వాములవుతారు.

---

1. అంటే ధర్మం మరియు సత్యం పేరట వచ్చేవారు. అంటే వారు ఆచరించే ధర్మమే సత్యమైనదని!

2. ఇలాంటి ఆయత్‌లకు చూడండి, 14:21, 40:47-48, 34:31-32, 33:67-68, 7:38-39.

3. చివరకు వారి నాయకులు ఒప్పుకుంటారు, వారు స్వయంగా తప్పుదారిలో ఉండి, తమ అనుచరులను కూడా తప్పుదారి పట్టించారని! షై'తాన్ మాటల కోసం చూడండి, 14:22.

www.Quranpdf.blogspot.in

34. నిశ్చయంగా, మేము అపరాధులతో ఇదే విధంగా ప్రవర్తిస్తాము.	إِنَّا كَذَٰلِكَ نَفْعَلُ بِالْمُجْرِمِينَ ﴿٣٤﴾
35. వాస్తవానికి, వారితో: "అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు." అని అన్నప్పుడు, వారు దురహంకారం చూపేవారు.	إِنَّهُمْ كَانُوا إِذَا قِيلَ لَهُمْ لَا إِلَٰهَ إِلَّا اللَّهُ يَسْتَكْبِرُونَ ﴿٣٥﴾
36. మరియు వారు ఇలా అనేవారు: "ఏమిటి? మేము ఒక పిచ్చికవి కొరకు మా ఆరాధ్యదైవాలను త్యజించాలా?"[1]	وَيَقُولُونَ أَئِنَّا لَتَارِكُوا آلِهَتِنَا لِشَاعِرٍ مَجْنُونٍ ﴿٣٦﴾
37. వాస్తవానికి, అతను (ము'హమ్మద్) సత్యాన్ని తీసుకొనివచ్చాడు. మరియు అతను (తనకు పూర్వం వచ్చిన) ప్రవక్తలను సత్యవంతులని ధృవపరచాడు.	بَلْ جَاءَ بِالْحَقِّ وَصَدَّقَ الْمُرْسَلِينَ ﴿٣٧﴾
38. నిశ్చయంగా, మీరు బాధాకరమైన శిక్షను రుచిచూడ గలరు;	إِنَّكُمْ لَذَائِقُو الْعَذَابِ الْأَلِيمِ ﴿٣٨﴾
39. మరియు మీకు, మీరు చేస్తూ ఉండిన కర్మలకు తగిన ఫలితం తప్ప, మరేమీ ఇవ్వబడదు -	وَمَا تُجْزَوْنَ إِلَّا مَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿٣٩﴾
40. ఎన్నుకోబడిన అల్లాహ్ దాసులు తప్ప![2]	إِلَّا عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ﴿٤٠﴾
41. అలాంటి వారి కొరకు వారికి తెలిసి ఉన్న జీవనోపాధి ఉంది;[3]	أُولَٰئِكَ لَهُمْ رِزْقٌ مَعْلُومٌ ﴿٤١﴾
42. అన్నిరకాల ఫలాలు. మరియు వారు ఆదరించబడతారు;	فَوَاكِهُ ۖ وَهُمْ مُكْرَمُونَ ﴿٤٢﴾
43. పరమ సుఖాలు గల స్వర్గవనాలలో;	فِي جَنَّاتِ النَّعِيمِ ﴿٤٣﴾

1. వారు దైవప్రవక్త ('స'అస)ను పిచ్చికవి మరియు దివ్యఖుర్ఆన్‌ను కవిత్వం అని హేళన చేసేవారు. చూడండి, 36:69.

2. వారికి అంటే అల్లాహ్ (సు.తా.) ఎన్నుకొన్న దాసులకు పదిరెట్లు పుణ్యఫలితం లభిస్తుంది చూడండి, 6:160.

3. చూడండి, 2:25.

www.Quranpdf.blogspot.in

عَلٰى سُرُرٍ مُّتَقٰبِلِيْنَ ۝٤٤

44. ఆసనాల మీద ఒకరికొకరు ఎదురెదురుగా కూర్చొని ఉంటారు;[1]

يُطَافُ عَلَيْهِمْ بِكَأْسٍ مِّنْ مَّعِيْنٍ ۝٤٥

45. వారి మధ్య ప్రవహించే చెలమల నుండి, పానీయపు (మధు) పాత్రలు త్రిప్పబడుతుంటాయి;

بَيْضَآءَ لَذَّةٍ لِّلشّٰرِبِيْنَ ۝٤٦

46. అది తెల్లగా (మెరిసిపోతూ) త్రాగే వారికి ఎంతో రుచికరమైనదిగా ఉంటుంది;

لَا فِيْهَا غَوْلٌ وَّلَا هُمْ عَنْهَا يُنْزَفُوْنَ ۝٤٧

47. దానివల్ల వారికి ఎలాంటి బాధా కలుగదు మరియు వారు తమ తెలివినీ పోగొట్టుకోరు.

وَعِنْدَهُمْ قٰصِرٰتُ الطَّرْفِ عِيْنٌ ۝٤٨

48. మరియు వారి దగ్గర, శీలవతులైన తమ చూపులను నిగ్రహించుకునే, అందమైన కళ్ళుగల స్త్రీలు ఉంటారు.[2]

كَاَنَّهُنَّ بَيْضٌ مَّكْنُوْنٌ ۝٤٩

49. వారు దాచబడిన గ్రుడ్లవలే (కోమలంగా) ఉంటారు.[3]

فَاَقْبَلَ بَعْضُهُمْ عَلٰى بَعْضٍ يَّتَسَآءَلُوْنَ ۝٥٠

50. అప్పుడు వారు ఒకరివైపుకొకరు మరలి, పరస్పరం ఇలా ప్రశ్నించుకుంటారు.

قَالَ قَآئِلٌ مِّنْهُمْ اِنِّيْ كَانَ لِيْ قَرِيْنٌ ۝٥١

51. వారిలో ఒకడు అంటాడు: "వాస్తవానికి (భూలోకంలో) నాకొక స్నేహితుడు (ఖరీనున్) ఉండేవాడు;

يَّقُوْلُ ءَاِنَّكَ لَمِنَ الْمُصَدِّقِيْنَ ۝٥٢

52. "అతడు నన్ను ఇలా అడిగేవాడు: 'ఏమీ? నీవు కూడా (పునరుత్థానం) నిజమేనని నమ్మేవారిలో ఒకడివా?

ءَاِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا ءَاِنَّا لَمَدِيْنُوْنَ ۝٥٣

53. 'ఏమీ? మనం చనిపోయి మట్టిగా ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా నిశ్చయంగా, మనకు ప్రతిఫలమనేది

---

1. చూడండి, 15:47.

2. చూడండి, 38:52.

3. చూడండి, 56:34 ఉష్ట్రపక్షి (నిప్పుకోడి) తన గ్రుడ్లను భద్రంగా దాచినందుకు అవి ఎంత సౌందర్యంగా ఉంటాయో స్వర్గపు 'హూర్‌లు అలాగే ఉంటారు.

www.Quranpdf.blogspot.in

ఉంటుందా?' ''

قَالَ هَلْ أَنْتُمْ مُطَّلِعُونَ ۝٥٤

54. అతడు ఇంకా ఇలా అంటాడు: ''ఏమీ? మీరు అతనిని చూడదలచు కున్నారా?''

فَاطَّلَعَ فَرَآهُ فِي سَوَاءِ الْجَحِيمِ ۝٥٥

55. తరువాత అతడు తొంగిచూసి, అతనిని (తన పూర్వ స్నేహితుణ్ణి) భగభగ మండే నరకాగ్ని మధ్యలో చూస్తాడు.

قَالَ تَاللَّهِ إِنْ كِدْتَ لَتُرْدِينِ ۝٥٦

56. అతని (ఆ స్నేహితుని)తో, అతడు అంటాడు: ''అల్లాహ్ సాక్షిగా! నీవు నన్ను నాశనంచేసి ఉండేవాడివే!

وَلَوْلَا نِعْمَةُ رَبِّي لَكُنْتُ مِنَ الْمُحْضَرِينَ ۝٥٧

57. ''ఒకవేళ నా ప్రభువు అనుగ్రహమే లేకున్నట్లయితే! నేనుకూడా (నరకానికి) హాజరుచేయబడినవారిలో చేరిపోయేవాడిని.''

أَفَمَا نَحْنُ بِمَيِّتِينَ ۝٥٨

58. (తరువాత ఆ స్వర్గవాసి తన సహచరులతో అంటాడు): ''ఏమీ? ఇక మనం మరల చనిపోము కదా?

إِلَّا مَوْتَتَنَا الْأُولَىٰ وَمَا نَحْنُ بِمُعَذَّبِينَ ۝٥٩

59. ''మన మొదటి (భూలోక) మరణం తప్ప! మనకు ఇక ఎలాంటి శిక్ష పడదు కదా?''

إِنَّ هَٰذَا لَهُوَ الْفَوْزُ الْعَظِيمُ ۝٦٠

60. నిశ్చయంగా, ఇదే ఆ గొప్ప సాఫల్యం (విజయం).[1]

لِمِثْلِ هَٰذَا فَلْيَعْمَلِ الْعَامِلُونَ ۝٦١

61. ఇలాంటి (స్థానం) పొందటానికి పాటు పడేవారు పాటుపడాలి.

أَذَٰلِكَ خَيْرٌ نُزُلًا أَمْ شَجَرَةُ الزَّقُّومِ ۝٦٢

62. ఏమీ? ఇలాంటి ఆతిథ్యం మేలైనదా? లేక జముడుఫలపు[2] ఆతిథ్యమా?

---

1. అంటే తీర్పు తరువాత స్వర్గవాసులు ఎల్లప్పుడు స్వర్గంలో మరియు నరకవాసులు శాశ్వతంగా నరకంలో ఉంటారు. అప్పుడు మరణాన్ని ఒక గొర్రె ఆకారంలో తెచ్చి స్వర్గనరకాల మధ్య జిబ్‌హ్ చేయడం జరుగుతుంది, ('హదీస్').

2. అజ్-'జఖ్ఖూము: జముడుచెట్టు ఫలం. ఇది అరబ్ తిహామహ్ ప్రాంతాలలో ఉన్నదేనని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇది ఎంతో చేదైన దుర్వాసన గల ఫలం. ఇంకా చూడండి, 17:60, 44:43 మరియు 56:52.

www.Quranpdf.blogspot.in

إِنَّا جَعَلْنَٰهَا فِتْنَةً لِّلظَّٰلِمِينَ ٦٣

63. నిశ్చయంగా, మేము దానిని, దుర్మార్గుల కొరకు ఒక పరీక్షగా చేశాము.

إِنَّهَا شَجَرَةٌ تَخْرُجُ فِىٓ أَصْلِ ٱلْجَحِيمِ ٦٤

64. నిశ్చయంగా, అది నరకపు అడుగు భాగంనుండి మొలిచే ఒక చెట్టు;

طَلْعُهَا كَأَنَّهُۥ رُءُوسُ ٱلشَّيَٰطِينِ ٦٥

65. దాని మొగ్గలు షై'తానుల తలలవలే ఉంటాయి.

فَإِنَّهُمْ لَءَاكِلُونَ مِنْهَا فَمَالِـُٔونَ مِنْهَا ٱلْبُطُونَ ٦٦

66. నిశ్చయంగా, వారు దానినుంచే తింటారు మరియు దానితోనే తమకడుపులు నింపుకుంటారు.

ثُمَّ إِنَّ لَهُمْ عَلَيْهَا لَشَوْبًا مِّنْ حَمِيمٍ ٦٧

67. తరువాత నిశ్చయంగా, దాని మీద వారికి త్రాగటానికి సలసల కాగే పానీయం మాత్రమే ఉంటుంది.[1]

ثُمَّ إِنَّ مَرْجِعَهُمْ لَإِلَى ٱلْجَحِيمِ ٦٨

68. ఆ తరువాత నిశ్చయంగా, వారి మరలింపు కేవలం భగభగ మండే నరకాగ్ని వైపునకే అవుతుంది.

إِنَّهُمْ أَلْفَوْا۟ ءَابَآءَهُمْ ضَآلِّينَ ٦٩

69. నిశ్చయంగా, అప్పుడు వారు తమ తండ్రితాతలు, మార్గభ్రష్టత్వంలో ఉండేవారని కనుగొంటారు!

فَهُمْ عَلَىٰٓ ءَاثَٰرِهِمْ يُهْرَعُونَ ٧٠

70. మరియు తాము కూడా వారి అడుగు జాడలను అనుసరించటానికి త్వరపడుతూ ఉండేవారమని!

وَلَقَدْ ضَلَّ قَبْلَهُمْ أَكْثَرُ ٱلْأَوَّلِينَ ٧١

71. మరియు వాస్తవానికి వారి పూర్వీకులు కూడా చాలామంది మార్గభ్రష్టులుగానే ఉండే వారు.

وَلَقَدْ أَرْسَلْنَا فِيهِم مُّنذِرِينَ ٧٢

72. మరియు వాస్తవానికి మేము వారి వద్దకు హెచ్చరిక చేయటానికి (సందేశ హరులను) పంపిఉన్నాము.

1. చూడండి, 47:15.

www.Quranpdf.blogspot.in

فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُنْذَرِينَ ﴿٧٣﴾

73. ఇక చూడండి! హెచ్చరిక చేయబడిన వారి పర్యవసానం ఎలా ఉండిందో!

إِلَّا عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ﴿٧٤﴾

74. ఎన్నుకోబడిన అల్లాహ్ దాసులుతప్ప!

وَلَقَدْ نَادَانَا نُوحٌ فَلَنِعْمَ الْمُجِيبُونَ ﴿٧٥﴾

75. మరియు వాస్తవంగా, నూ'హ్[1] మమ్మల్ని వేడుకున్నాడు. ఎందుకంటే, మేము (ప్రార్థనలకు) ప్రత్యుత్తరమిచ్చేవారిలో సర్వోత్తములము.

وَنَجَّيْنَاهُ وَأَهْلَهُ مِنَ الْكَرْبِ الْعَظِيمِ ﴿٧٦﴾

76. మరియు మేము అతనిని మరియు అతని కుటుంబంవారిని మహావిపత్తు (జలప్రళయం) నుండి కాపాడాము.[2]

وَجَعَلْنَا ذُرِّيَّتَهُ هُمُ الْبَاقِينَ ﴿٧٧﴾

77. మరియు అతని సంతతివారిని మాత్రమే మిగిలి ఉండేటట్లు చేశాము.[3]

وَتَرَكْنَا عَلَيْهِ فِي الْآخِرِينَ ﴿٧٨﴾

78. మరియు తరువాత వచ్చేవారిలో అతని కీర్తిని (పేరు ప్రతిష్ఠలను) నిలిపాము.

سَلَامٌ عَلَىٰ نُوحٍ فِي الْعَالَمِينَ ﴿٧٩﴾

79. సర్వ లోకాలలో నూ'హ్‌కు శాంతి కలుగు గాక (సలాం)!

إِنَّا كَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿٨٠﴾

80. నిశ్చయంగా, మేము సజ్జనులకు ఈ విధంగా ప్రతిఫలం ఇస్తూ ఉంటాము.

إِنَّهُ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِينَ ﴿٨١﴾

81. నిశ్చయంగా, అతను మా విశ్వాసులైన దాసులలోని వాడు.

ثُمَّ أَغْرَقْنَا الْآخَرِينَ ﴿٨٢﴾

82. తరువాత మేము ఇతరులను ముంచివేశాము. (3/8)

---

1. నూ'హ్ ('అ.స.) గాథ కోసం చూడండి, 11:25-48.

2. అహ్లున్: అంటే అతని కుటుంబంవారే కాక అతనితో బాటు విశ్వసించిన అతని అనుచరులు కూడాను.

3. నూ'హ్ ('అ.స.) భార్య మరియు అతని ఒక కుమారుడు విశ్వసించలేదు. కాబట్టి వారు, మునిగిపోయారు. అతని కుమారులలో 'హామ్, సామ్, యాఫస్'లు నావలో ఉన్నారు. 1) సామ్ నుండి 'అరబ్బులు, పర్షియన్‌లు, యూరోపియన్‌లు మరియు యూదులు, 2) 'హామ్ సంతతి నుండి సూడాన్, ఇండియా, 'హబషా, ఖిబ్తీలు మరియు బర్‌బర్‌లు మరియు 3) యాఫస్' సంతతినుండి తుర్కీలు, ఖజర్, యఅ'జూజ్ మఅ'జూజ్ మొదలైన వారు పుట్టారని చెబుతారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

وَإِنَّ مِن شِيعَتِهِۦ لَإِبْرَٰهِيمَ ﴿٨٣﴾

83. * మరియు నిశ్చయంగా, అతనిని అనుసరించిన వారిలో ఇబ్రాహీమ్ ఒకడు.

إِذْ جَآءَ رَبَّهُۥ بِقَلْبٍ سَلِيمٍ ﴿٨٤﴾

84. అతను తన ప్రభువు సాన్నిధ్యానికి నిర్మల హృదయంతో వచ్చి;

إِذْ قَالَ لِأَبِيهِ وَقَوْمِهِۦ مَاذَا تَعْبُدُونَ ﴿٨٥﴾

85. అతను తన తండ్రి మరియు తనజాతి వారితో ఇలా అన్నాడు: "మీరు దేనిని ఆరాధిస్తున్నారు?

أَئِفْكًا ءَالِهَةً دُونَ ٱللَّهِ تُرِيدُونَ ﴿٨٦﴾

86. "ఏమీ? మీరు అల్లాహ్‌ను వదలి మిథ్య (బూటక) దైవాలను (ఆరాధించ) గోరుతున్నారా?

فَمَا ظَنُّكُم بِرَبِّ ٱلْعَٰلَمِينَ ﴿٨٧﴾

87. "అయితే సర్వలోకాల ప్రభువును గురించి మీ అభిప్రాయమేమిటి?"

فَنَظَرَ نَظْرَةً فِى ٱلنُّجُومِ ﴿٨٨﴾

88. ఆ తరువాత, అతను నక్షత్రాలవైపుకు తన దృష్టిని సారించాడు;[1]

فَقَالَ إِنِّى سَقِيمٌ ﴿٨٩﴾

89. అప్పుడు అతను ఇలా అన్నాడు: "నిశ్చయంగా, నా ఆరోగ్యం బాగులేదు."[2]

فَتَوَلَّوْا۟ عَنْهُ مُدْبِرِينَ ﴿٩٠﴾

90. కావున వారు అతనిని వదలిపెట్టి వెళ్ళిపోయారు.

فَرَاغَ إِلَىٰٓ ءَالِهَتِهِمْ فَقَالَ أَلَا تَأْكُلُونَ ﴿٩١﴾

91. తరువాత అతను మెల్లగా వారిదేవతల (విగ్రహాల) దగ్గరికి వెళ్ళి ఇలా అన్నాడు: "ఏమీ? మీరు తినటం లేదే?

مَا لَكُمْ لَا تَنطِقُونَ ﴿٩٢﴾

92. "మీ కేమైంది? మీరెందుకు మాట్లాడరు?"

فَرَاغَ عَلَيْهِمْ ضَرْبًۢا بِٱلْيَمِينِ ﴿٩٣﴾

93. తరువాత అతను వాటి వద్దకు వెళ్ళి తన కుడిచేతితో వాటిని పగులగొట్టాడు.[3]

فَأَقْبَلُوٓا۟ إِلَيْهِ يَزِفُّونَ ﴿٩٤﴾

94. అప్పుడు, వారు (ప్రజలు) అతని

---

1. చూడండి, 6:76-78.
2. చూడండి, 21:63.
3. వివరాలకు చూడండి, 21:58.

www.Quranpdf.blogspot.in

దగ్గరకు త్వరత్వరగా వచ్చారు.

قَالَ اَتَعْبُدُوْنَ مَا تَنْحِتُوْنَ ﴿٩٥﴾

95. అతను (ఇబ్రాహీమ్) వారితో అన్నాడు: "ఏమీ? మీరు చెక్కిన వాటినే మీరు ఆరాధిస్తారా?

وَاللّٰهُ خَلَقَكُمْ وَمَا تَعْمَلُوْنَ ﴿٩٦﴾

96. "వాస్తవానికి, మిమ్మల్ని మరియు మీరు (చెక్కి) చేసిన వాటిని సృష్టించింది అల్లాహ్‌యే కదా!"[1]

قَالُوا ابْنُوْا لَهٗ بُنْيَانًا فَاَلْقُوْهُ فِى الْجَحِيْمِ ﴿٩٧﴾

97. వారు (పరస్పరం ఇలా చెప్పుకున్నారు): "ఇతనికొరకు ఒక (అగ్ని) గుండం నిర్మించి, తరువాత అతనిని ఆ భగభగ మండే అగ్నిలో పడవేయండి!"

فَاَرَادُوْا بِهٖ كَيْدًا فَجَعَلْنٰهُمُ الْاَسْفَلِيْنَ ﴿٩٨﴾

98. కావున, వారు అతనికి విరుద్ధంగా పన్నాగాలు పన్నారు, కాని మేము వారిని కించపరచాము.

وَقَالَ اِنِّىْ ذَاهِبٌ اِلٰى رَبِّىْ سَيَهْدِيْنِ ﴿٩٩﴾

99. మరియు అతను (ఇబ్రాహీమ్) అన్నాడు: "నిశ్చయంగా, నేను నా ప్రభువు (తీసుకొని వెళ్ళే) వైపునకు వెళ్ళిపోతాను. ఆయనే నాకు మార్గదర్శకత్వం చేస్తాడు."[2]

رَبِّ هَبْ لِىْ مِنَ الصّٰلِحِيْنَ ﴿١٠٠﴾

100. (అతను ఇలా ప్రార్థించాడు): "ఓ నా ప్రభూ! నాకు సద్వర్తనుడైన (కుమారుణ్ణి) ప్రసాదించు!"

فَبَشَّرْنٰهُ بِغُلٰمٍ حَلِيْمٍ ﴿١٠١﴾

101. కావున మేము అతనికి సహన శీలుడైన కుమారుని శుభవార్తనిచ్చాము.[3]

فَلَمَّا بَلَغَ مَعَهُ السَّعْىَ قَالَ يٰبُنَىَّ اِنِّىْۤ اَرٰى فِى

102. ఆ బాలుడు అతనికి తోడుగా శ్రమ చేయగల వయస్సుకు చేరుకున్నపుడు, అతను

---

1. సర్వసృష్టికి మూలాధారి అల్లాహ్ (సు.తా.) మాత్రమే! కావున ఆయనను ఆరాధించకుండా మీరు మీ చేతులతో తయారు చేసిన వాటిని ఎందుకు ఆరాధిస్తున్నారు.

2. ఇబ్రాహీమ్ ('అ.స.) మొదట బాబుల్ అనే నగరంలో ఉండేవారు. అది ఇరాఖ్‌లో ఉంది. ఆ తరువాత అతను షామ్ వైపునకు వెళ్ళిపోయారు.

3. అతను ఇబ్రాహీమ్ ('అ.స.) మొదటి కుమారుడు ఇస్మా'యీల్ ('అ.స.).

www.Quranpdf.blogspot.in

الْمَنَامِ أَنِّي أَذْبَحُكَ فَانظُرْ مَاذَا تَرَىٰ ۚ قَالَ يَا أَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ ۖ سَتَجِدُنِي إِن شَاءَ اللَّهُ مِنَ الصَّابِرِينَ ﴿١٠٢﴾

(ఇబ్రాహీమ్) అన్నాడు: "ఓ నా కుమారా! వాస్తవానికి నేను నిన్ను బలి (జిబ్హ్) చేస్తున్నట్లుగా కలలోచూశాను, ఇక నీ సలహా ఏమిటో చెప్పు!" అతను (ఇస్మా'యీల్) అన్నాడు: "ఓ నాన్నా! నీకు ఇవ్వబడిన ఆజ్ఞను నెరవేర్చు. అల్లాహ్ కోరితే నీవు నన్ను సహనశీలునిగా పొందగలవు!"

فَلَمَّا أَسْلَمَا وَتَلَّهُ لِلْجَبِينِ ﴿١٠٣﴾

103. ఆ తరువాత వారిద్దరూ ఆయన (అల్లాహ్) ఆజ్ఞను నెరవేర్చటానికి సిద్ధపడ్డారు. మరియు అతను (ఇబ్రాహీమ్) అతనిని (ఇస్మా'యీల్‌ను) నుదుటిపై బోర్లా పరుండబెట్టాడు.

وَنَادَيْنَاهُ أَن يَا إِبْرَاهِيمُ ﴿١٠٤﴾

104. మరియు మేము అతనిని పిలుస్తూ ఇలా అన్నాము: "ఓ ఇబ్రాహీమ్!

قَدْ صَدَّقْتَ الرُّؤْيَا ۚ إِنَّا كَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿١٠٥﴾

105. "వాస్తవంగా, నీవు కలను నిజం చేసి చూపించావు!" నిశ్చయంగా, మేము సజ్జనులకు ఇలాంటి ప్రతిఫలమిస్తాము.

إِنَّ هَٰذَا لَهُوَ الْبَلَاءُ الْمُبِينُ ﴿١٠٦﴾

106. నిశ్చయంగా ఇదొక స్పష్టమైన (కఠిన) పరీక్ష.

وَفَدَيْنَاهُ بِذِبْحٍ عَظِيمٍ ﴿١٠٧﴾

107. మరియు మేము అతనికి (ఇస్మా'యీల్‌కు) బదులుగా ఒక గొప్ప బలిని పరిహారంగా ఇచ్చాము.[1]

وَتَرَكْنَا عَلَيْهِ فِي الْآخِرِينَ ﴿١٠٨﴾

108. మరియు తరువాత వచ్చేతరాలలో అతని కీర్తిని నిలిపాము.

سَلَامٌ عَلَىٰ إِبْرَاهِيمَ ﴿١٠٩﴾

109. "ఇబ్రాహీమ్‌కు శాంతి కలుగు గాక (సలాం)!"

كَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿١١٠﴾

110. ఈ విధంగా మేము సజ్జనులకు ప్రతిఫలమిస్తాము.

---

1. ఈ బలి ఒక గొర్రె. అది ఇస్మా'యీల్ ('అ.స.)కు బదులుగా పంపబడింది. అది బలి చేయబడింది. దీని జ్ఞాపకార్థమే ముస్లింలు ప్రతి సంవత్సరం జు'ల్-'హజ్జ్‌లో బలి (ఖుర్బానీ) ఇస్తారు. వివరాల కోసం చూడండి, 22:27-37 మరియు 2:196-203.

www.Quranpdf.blogspot.in

اِنَّهٗ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ﴿١١١﴾

111. నిశ్చయంగా, అతను (ఇబ్రాహీమ్) విశ్వసించిన మా దాసులలోని వాడు!

وَبَشَّرْنٰهُ بِاِسْحٰقَ نَبِيًّا مِّنَ الصّٰلِحِيْنَ ﴿١١٢﴾

112. మరియు మేము అతనికి ఇస్'హాఖ్ యొక్క శుభవార్తను ఇచ్చాము, అతను ఒక సద్వర్తనుడైన ప్రవక్త.[1]

وَبٰرَكْنَا عَلَيْهِ وَعَلٰٓى اِسْحٰقَ ۗ وَمِنْ ذُرِّيَّتِهِمَا مُحْسِنٌ وَّظَالِمٌ لِّنَفْسِهٖ مُبِيْنٌ ﴿١١٣﴾

113. మరియు మేము అతనిని (ఇబ్రాహీమ్‌ను) మరియు ఇస్'హాఖ్‌ను అనుగ్రహించాము. మరియు వారి సంతతిలో కొందరు సజ్జనులు ఉండేవారు మరికొందరు తమకు తాము స్పష్టంగా అన్యాయం చేసుకున్నవారు కూడా ఉన్నారు.[2]

وَلَقَدْ مَنَنَّا عَلٰى مُوْسٰى وَهٰرُوْنَ ﴿١١٤﴾

114. మరియు వాస్తవానికి, మేము మూసా మరియు హారూన్‌లను అనుగ్రహించాము.

وَنَجَّيْنٰهُمَا وَقَوْمَهُمَا مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ﴿١١٥﴾

115. మరియు మేము వారిద్దరిని మరియు వారి జాతి వారిని మహా విపత్తునుండి విముక్తి కలిగించాము.

---

1. ఒక కుమారుణ్ణి జి'బ్'హ్ చేసిన గాథ తరువాత మరొక కుమారుని, ఇ'స్హాఖ్ ('అ.స.) యొక్క శుభవార్త ఇవ్వబడుతోంది. దీనితో స్పష్టమయ్యేది ఏమిటంటే జి'బ్'హ్ చేయబడిన కుమారుడు ఇస్మాయీల్ ('అ.స.) మాత్రమే. అప్పుడతని('అ.స.)ను ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క ఏకైక పుత్రుడు. (చూడండి, ఇబ్నె-కసీ'ర్ మరియు ఫత్'హ్ అల్-ఖదీర్).

2. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞతో, ఇ'స్హాఖ్ ('అ.స.) పుట్టకముందే, ఇబ్రాహీమ్ ('అ.స.) తన రెండవ భార్య హాజర్ మరియు ఆమె కుమారుడు ఇస్మా'యీల్ ('అలైహిమ్ స.)లను మక్కాలో వదిలారు. ఇస్మా'యీల్ ('అ.స.) అక్కడ జుర్హుమ్ అనే 'అరబ్బు తెగ స్త్రీతో వివాహం చేసుకొని అక్కడేనివసిస్తూ 'అరబ్బులలో కలిసిపోయి 'అరబ్బు అయిపోయారు. అతని వంశంలో నుండి కేవలం ము'హమ్మద్ ('స'అస) మాత్రమే ప్రవక్తగా ఎన్నుకోబడ్డారు.
ఇక ఇ'స్హాఖ్ ('అ.స.) కుమారుడు య'అఖూబ్ ('అస). అతని మరొకపేరు ఇస్రాయీ'ల్. అదే పేరుతో అతని కుటుంబం వారు బనీ-ఇస్రాయీ'ల్ అనబడ్డారు. అతనికి 12 మంది కుమారులు ప్రతి కుమారుని సంతతి నుండి ఒక బనీ-ఇస్రాయీ'ల్ తెగ ఏర్పడింది. యూసుఫ్ ('అ.స.) ఆ పన్నెండు కుమారులలో ఒకరు. బనీ-ఇస్రాయీ'ల్ సంతతిలో నుండి చాలమంది ప్రవక్తలు వచ్చారు. మూసా మరియు 'ఈసా ('అలైహిమ్ స.)లు కూడా వారి సంతతిలోని వారే!
ఈ రెండు ప్రవక్తల సంతతిలో మంచివారు పుట్టారు. ముష్రికులు కూడా పుట్టారు. కావున కేవలం తండ్రి తాతలు పుణ్యపురుషులు అయినంత మాత్రాన సంతానంలో అందరూ పుణ్యవంతులవటం తప్పనిసరి కాదు!

www.Quranpdf.blogspot.in

وَنَصَرۡنَٰهُمۡ فَكَانُواْ هُمُ ٱلۡغَٰلِبِينَ ١١٦

116. మరియు మేము వారికి సహాయం చేశాము, కాబట్టి వారు విజయం పొందిన వారయ్యారు.

وَءَاتَيۡنَٰهُمَا ٱلۡكِتَٰبَ ٱلۡمُسۡتَبِينَ ١١٧

117. మరియు వారిద్దరికి (మంచిచెడులను) స్పష్టపరిచే గ్రంథాన్ని ప్రసాదించాము.[1]

وَهَدَيۡنَٰهُمَا ٱلصِّرَٰطَ ٱلۡمُسۡتَقِيمَ ١١٨

118. మరియు వారిద్దరికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేశాము.

وَتَرَكۡنَا عَلَيۡهِمَا فِي ٱلۡأٓخِرِينَ ١١٩

119. మరియు తరువాత తరాలవారిలో వారిద్దరిని గురించి మంచి కీర్తిని నిలిపాము.

سَلَٰمٌ عَلَىٰ مُوسَىٰ وَهَٰرُونَ ١٢٠

120. "మూసా మరియు హారూన్‌లకు శాంతి కలుగు గాక (సలాం)!"

إِنَّا كَذَٰلِكَ نَجۡزِي ٱلۡمُحۡسِنِينَ ١٢١

121. నిశ్చయంగా, ఈ విధంగా మేము సజ్జనులకు ప్రతిఫలమిస్తాము.

إِنَّهُمَا مِنۡ عِبَادِنَا ٱلۡمُؤۡمِنِينَ ١٢٢

122. నిశ్చయంగా, వారిద్దరూ, విశ్వాసులైన మా దాసులలోని వారు.

وَإِنَّ إِلۡيَاسَ لَمِنَ ٱلۡمُرۡسَلِينَ ١٢٣

123. మరియు నిశ్చయంగా, ఇల్యాస్ కూడా మా సందేశహరులలో ఒకడు.[2]

إِذۡ قَالَ لِقَوۡمِهِۦٓ أَلَا تَتَّقُونَ ١٢٤

124. అతను తన జాతివారితో ఇలా అన్నప్పుడు: "ఏమీ? మీకు దైవభీతి లేదా?

أَتَدۡعُونَ بَعۡلٗا وَتَذَرُونَ أَحۡسَنَ ٱلۡخَٰلِقِينَ ١٢٥

125. "ఏమీ? మీరు బ'అల్ [3] (అనే విగ్రహాన్ని) ఆరాధిస్తూ సర్వోత్తముడైన సృష్టికర్తను వదలిపెడుతున్నారా?

ٱللَّهَ رَبَّكُمۡ وَرَبَّ ءَابَآئِكُمُ ٱلۡأَوَّلِينَ ١٢٦

126. "అల్లాహ్‌యే మీ ప్రభువు! మరియు

---

1. చూడండి, 5:44.

2. ఇల్యాస్ (Elijah) ('అ.స.) హారూన్ ('అ.స.) సంతతికి చెందిన వారు. అతని నివాసం బఅల్‌బక్ నగరం. ఇల్యాస్ (ఏలియా) హిబ్రూ (యూదుల) ప్రవక్త. ఇతను ఫలస్తీన్ ఉత్తర భాగంలో అహాబ్ మరియు అహాజియా రాజుల కాలంలో ఉన్నారు, (దాదాపు క్రీ. శకానికి 9 సంవత్సరాలకు ముందు) ఇతని తరువాత అల్-యస'అ (Elisha, 'అ.స.) ప్రవక్తగా వచ్చారు.

3. ఇల్యాస్ (Elijah 'అ.స.) కాలపు ముష్రికులు బ'అల్ అనే విగ్రహాన్ని పూజించేవారు.

www.Quranpdf.blogspot.in

మీ పూర్వీకులైన మీ తండ్రితాతల ప్రభువు కదా?"

فَكَذَّبُوهُ فَإِنَّهُمْ لَمُحْضَرُونَ ﴿١٢٧﴾

127. కాని వారు అతనిని (ఇల్యాస్‌ను) అసత్యవాదుడని తిరస్కరించారు, కాబట్టి వారు తప్పకుండా (శిక్ష కొరకు) హాజరు చేయబడతారు.

إِلَّا عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ﴿١٢٨﴾

128. ఎన్నుకోబడిన అల్లాహ్ దాసులు తప్ప!

وَتَرَكْنَا عَلَيْهِ فِي الْآخِرِينَ ﴿١٢٩﴾

129. తరువాత వచ్చే తరాలలో అతని కీర్తిని (పేరు ప్రతిష్ఠలను) నిలిపాము.

سَلَامٌ عَلَىٰ إِلْ يَاسِينَ ﴿١٣٠﴾

130. "ఇల్-యాసీన్‌కు[1] శాంతి కలుగు గాక (సలాం)!"

إِنَّا كَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿١٣١﴾

131. నిశ్చయంగా, సజ్జనులకు మేము ఈ విధంగా ప్రతిఫలమిస్తాము.

إِنَّهُ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِينَ ﴿١٣٢﴾

132. నిశ్చయంగా, అతను విశ్వాసులైన మా దాసులలోని వాడు.[2]

وَإِنَّ لُوطًا لَمِنَ الْمُرْسَلِينَ ﴿١٣٣﴾

133. మరియు నిశ్చయంగా, లూ'త్ కూడా మేము పంపిన సందేశహరులలో ఒకడు.[3]

إِذْ نَجَّيْنَاهُ وَأَهْلَهُ أَجْمَعِينَ ﴿١٣٤﴾

134. ఎప్పుడైతే మేము అతనిని మరియు అతని కుటుంబం వారినందరినీ రక్షించామో -

إِلَّا عَجُوزًا فِي الْغَابِرِينَ ﴿١٣٥﴾

135. ముసలామె (అతని భార్య) తప్ప! ఆమె వెనుక ఉండిపోయే వారిలో చేరి

---

1. ఇల్-యాసీన్ (Elias), ఇల్యాస్ (Elijah) 'అ.స. పేరు యొక్క మరొక విధమైన ఉచ్చరణ. ఏవిధంగానైతే తూర్-సీనా, యొక్క మరొక పేరు 'తూర్-సీనీన్ ఉందో!

2. ఖుర్ఆన్‌లో ఇతర ప్రవక్తల ప్రస్తావన వచ్చినపుడు, వారిని: 'విశ్వాసులు' అని పేర్కొనబడింది. దీని ద్వారా తెలిసేది ఏమిటంటే, ప్రవక్తల అందరి ధర్మం ఏకదైవ సిద్ధాంతం - ఇస్లాం. వారు అందరూ విశ్వాసం అంటే అల్లాహ్ (సు.తా.)కు విధేయులై ఉండాలనీ, అల్లాహ్ (సు.తా.) తప్ప ఇతరులను ఆరాధించరాదని బోధించారు.

3. లూ'త్ ('అ.స.) గాథ కొరకు, చూడండి, 7:80-84 మరియు 11:69-83.

www.Quranpdf.blogspot.in

పోయింది.[1]

ثُمَّ دَمَّرْنَا الْآخَرِينَ ١٣٦

136. ఆ తరువాత మిగతా వారినందరినీ నిర్మూలించాము.

وَإِنَّكُمْ لَتَمُرُّونَ عَلَيْهِم مُّصْبِحِينَ ١٣٧

137. మరియు వాస్తవానికి, మీరిప్పుడు వారి (శిథిల) ప్రాంతాల మీదుగా ఉదయపు వేళల్లో ప్రయాణిస్తూ ఉంటారు;[2]

وَبِاللَّيْلِ ۗ أَفَلَا تَعْقِلُونَ ١٣٨

138. మరియు రాత్రులలో కూడా! అయినా మీరు అర్థం చేసుకోలేరా?

وَإِنَّ يُونُسَ لَمِنَ الْمُرْسَلِينَ ١٣٩

139. మరియు నిశ్చయంగా, యూనుస్[3] కూడా మేము పంపిన సందేశహరులలోని వాడు.

إِذْ أَبَقَ إِلَى الْفُلْكِ الْمَشْحُونِ ١٤٠

140. అతను నిండు పడవవైపుకు పరిగెత్తినప్పుడు;[4]

فَسَاهَمَ فَكَانَ مِنَ الْمُدْحَضِينَ ١٤١

141. అక్కడ చీటీలలో పాల్గొన్నాడు, కాని ఓడిపోయాడు.

فَالْتَقَمَهُ الْحُوتُ وَهُوَ مُلِيمٌ ١٤٢

142. ఆ పిదప అతనిని ఒక పెద్దచేప మ్రింగింది; ఎందుకంటే అతను నిందార్హుడు.[5]

---

1. ఆమె - లూ'త్ ('అ.స.) భార్య - అవిశ్వాసులలో చేరిపోయి వెనుక ఉండిపోయింది. చూడండి, 7:83 మరియు 11:81.
2. చూడండి, 15:76. మక్కా-సిరియా మార్గంలో ఈ నగరాలు సొడోమ్ మరియు గొమ్రాహ్‌లు - ఇప్పటి మృతసముద్రం - ప్రాంతంలో ఉండేవి.
3. యూనుస్ ('అ.స.) బైబిల్‌లో యోనా (Jonah)గా పేర్కొనబడ్డారు.
4. అబఖ: అంటే, to escape, ఒక బానిస తన స్వామిని విడిచి పారిపోవటం. యూనుస్ ('అ.స.) తన స్వామి, అల్లాహ్ (సు.తా.) అనుమతి లేనిదే తన ప్రజలను విడిచి పారిపోయారు.
5. యూనుస్ ('అ.స.) ఇరాఖ్ ప్రాంతంలో నైనవా (ఇప్పటి మో'సల్) నగరానికి ప్రవక్తగా పంపబడ్డారు. అక్కడి రాజు ఒక లక్ష బనీ ఇస్రాయీల్ సంతతి వారిని బందీలుగా చేసుకున్నాడు. వారి మార్గదర్శకత్వానికి అల్లాహ్ (సు.తా.), యూనుస్ ('అ.స.)ను పంపాడు. కాని వారు అతనిని విశ్వసించలేదు. అతను వారిని అల్లాహ్(సు.తా.)శిక్ష రానున్నదనీ భయపెట్టారు. ఆ శిక్ష రాకముందే అల్లాహ్ (సు.తా.) అనుమతి లేకుండానే అతను అక్కడి నుండి పారిపోయి నావ ఎక్కారు. నావ బరువుతో మునిగి పోతుండగా, అక్కడ చీటీలు వేశారు. దానిలో అతని పేరు రాగా అతను సముద్రంలోకి దూకారు. అతనిని ఒక పెద్ద చేప మ్రింగింది.

www.Quranpdf.blogspot.in

143. అప్పుడతను, (అల్లాహ్) పవిత్రతను కొనియాడే వారిలోనివాడు కాకపోయినట్లైతే![1]

فَلَوْلَآ أَنَّهُۥ كَانَ مِنَ ٱلْمُسَبِّحِينَ ﴿١٤٣﴾

144. దాని (చేప) కడుపులో పునరుత్థాన దినం వరకు ఉండిపోయే వాడు. (1/2)

لَلَبِثَ فِى بَطْنِهِۦٓ إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿١٤٤﴾

145. * ఆ పిదప మేము అతనిని అనారోగ్యస్థితిలో, ఒక దిగంబర మైదానంలో పడవేశాము.

فَنَبَذْنَٰهُ بِٱلْعَرَآءِ وَهُوَ سَقِيمٌ ﴿١٤٥﴾

146. మరియు అతనిపై ఒక ఆనపజాతి తీగను మొలిపించాము.[2]

وَأَنۢبَتْنَا عَلَيْهِ شَجَرَةً مِّن يَقْطِينٍ ﴿١٤٦﴾

147. మరియు అతనిని ఒకలక్ష లేదా అంతకంటే ఎక్కువమంది (ప్రజల) వద్దకు పంపాము.

وَأَرْسَلْنَٰهُ إِلَىٰ مِا۟ئَةِ أَلْفٍ أَوْ يَزِيدُونَ ﴿١٤٧﴾

148. వారు విశ్వసించారు, కావున మేము ఒక నిర్ణీత కాలంవరకు వారిని సుఖసంతోషాలు అనుభవించనిచ్చాము.[3]

فَـَٔامَنُوا۟ فَمَتَّعْنَٰهُمْ إِلَىٰ حِينٍ ﴿١٤٨﴾

149. అయితే వారిని ఇలా అడుగు: "ఏమీ? నీ ప్రభువుకైతే కుమార్తెలు మరియు వారికొరకు కుమారులా?"[4]

فَٱسْتَفْتِهِمْ أَلِرَبِّكَ ٱلْبَنَاتُ وَلَهُمُ ٱلْبَنُونَ ﴿١٤٩﴾

150. "లేక మేము దేవదూతలను స్త్రీలుగా పుట్టించామా? మరియు వారు దానికి సాక్షులా?"[5]

أَمْ خَلَقْنَا ٱلْمَلَٰٓئِكَةَ إِنَٰثًا وَهُمْ شَٰهِدُونَ ﴿١٥٠﴾

చేప కడుపులో అతను అల్లాహ్ (సు.తా.)ను వేడుకున్నారు. అప్పుడతను బయట వేయబడ్డారు. ఇంకా చూడండి, 68:48.

1. అతని ప్రార్థన కోసం చూడండి, 21:87.

2. యఖ్'తీనున్: Gourd plant, ఆనపజాతి తీగ. అల్లాహ్ (సు.తా.) యూనుస్ ('అ.స.)ను ఏ చెట్టు చేమ లేని మైదానంలో పడవేసిన తరువాత అతని సహాయానికి ఒక ఆనప తీగను పుట్టించాడు. అదే విధంగా అల్లాహ్ (సు.తా.) కోరితే ఒక అవిశ్వాసిని విశ్వాసిగా మార్చవచ్చు! ఎప్పుడైతే అతడు హృదయపూర్వకంగా వేడుకుంటాడో.

3. వారు విశ్వసించిన వివరాల కోసం చూడండి, 10:98.

4. చూడండి 16:57-59.

5. వారు దైవదూతలలో స్త్రీలలో ఉండే లక్షణాలు ఏవైనా చూశారా? లేక మేము దేవదూతలను పుట్టించినప్పుడు వారు అక్కడ ఉన్నారా? వారిని స్త్రీలుగా పరిగణించటానికి?

www.Quranpdf.blogspot.in

151. అలాకాదు! నిశ్చయంగా, వారు (ఖురైషులు) తమ బూటకపు నమ్మకాల ఆధారంగా అంటున్నారు:

أَلَآ إِنَّهُم مِّنْ إِفْكِهِمْ لَيَقُولُونَ

152. "అల్లాహ్‌కు సంతానముంది!" అని. మరియు వారు నిశ్చయంగా, అబద్ధాలాడు తున్నారు!

وَلَدَ ٱللَّهُ وَإِنَّهُمْ لَكَـٰذِبُونَ

153. ఆయన (అల్లాహ్) కుమార్తెలను - కుమారులకు బదులుగా - ఎన్నుకున్నాడా?[1]

أَصْطَفَى ٱلْبَنَاتِ عَلَى ٱلْبَنِينَ

154. మీ కేమయింది? మీరెట్టి నిర్ణయాలు చేస్తున్నారు?

مَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ

155. ఏమీ? మీరు గ్రహించలేరా?

أَفَلَا تَذَكَّرُونَ

156. లేక! మీవద్ద ఏదైనా స్పష్టమైన ప్రమాణం ఉందా?

أَمْ لَكُمْ سُلْطَـٰنٌ مُّبِينٌ

157. మీరు సత్యవంతులే అయితే మీ గ్రంథాన్ని తీసుకురండి!

فَأْتُوا۟ بِكِتَـٰبِكُمْ إِن كُنتُمْ صَـٰدِقِينَ

158. మరియు వారు, ఆయన (అల్లాహ్) మరియు జిన్నాతుల మధ్య బంధుత్వం కల్పించారు.[2] కాని వాస్తవానికి జిన్నాతులకు తెలుసు, తాము ఆయన (అల్లాహ్) ముందు (లెక్కకొరకు) హాజరుచేయబడతామని.

وَجَعَلُوا۟ بَيْنَهُۥ وَبَيْنَ ٱلْجِنَّةِ نَسَبًا ۚ وَلَقَدْ عَلِمَتِ ٱلْجِنَّةُ إِنَّهُمْ لَمُحْضَرُونَ

159. వారు కల్పించే విషయాలకు అల్లాహ్ అతీతుడు (పరమపవిత్రుడు)![3]

سُبْحَـٰنَ ٱللَّهِ عَمَّا يَصِفُونَ

160. ఎన్నుకోబడిన అల్లాహ్‌దాసులుతప్ప!

إِلَّا عِبَادَ ٱللَّهِ ٱلْمُخْلَصِينَ

161. ఇక నిశ్చయంగా, మీరు మరియు

فَإِنَّكُمْ وَمَا تَعْبُدُونَ

---

1. చూడండి, 6:100, 17:40, 53:19-22.
2. ముష్రికుల కల్పన ఏమిటంటే అల్లాహ్ (సు.తా.) జిన్నాతులతో వివాహసంబంధం ఏర్పరచుకున్నాడు, దానితో ఆడపిల్లలు పుట్టారు, వారే దైవదూతలు అని, ఇది అసత్యం. జిన్నున్: అంటే మానవ ఇంద్రియాలకు అగోచర ప్రాణి.
3. చూడండి, 2:32, 6:100.

www.Quranpdf.blogspot.in

మీ ఆరాధ్య దైవాలు (కలిసి),

مَآ أَنتُمْ عَلَيْهِ بِفَٰتِنِينَ ١٦٢

162. ఎవ్వడినీ కూడా, దుష్టకార్యాలు చేయటానికి పురికొలుపలేరు,

إِلَّا مَنْ هُوَ صَالِ ٱلْجَحِيمِ ١٦٣

163. భగభగ మండే నరకాగ్నిలో కాలి పోనున్నవాడిని తప్ప!

وَمَا مِنَّآ إِلَّا لَهُۥ مَقَامٌ مَّعْلُومٌ ١٦٤

164. (దైవదూతలు ఇలా అంటారు): ''మరియు మాలో ఒక్కడు కూడా తన స్థానం నియమింపబడకుండా లేడు.

وَإِنَّا لَنَحْنُ ٱلصَّآفُّونَ ١٦٥

165. మరియు నిశ్చయంగా, మేము కూడా (ఆయనను ప్రార్థించటానికి) వరుసలు దీరి నిలుచుంటాము.

وَإِنَّا لَنَحْنُ ٱلْمُسَبِّحُونَ ١٦٦

166. మరియు నిశ్చయంగా, మేముకూడా ఆయన పవిత్రతను కొనియాడేవారమే![1]

وَإِن كَانُوا۟ لَيَقُولُونَ ١٦٧

167. మరియు (సత్యతిరస్కారులు) ఇలా అంటూ ఉండేవారు:

لَوْ أَنَّ عِندَنَا ذِكْرًا مِّنَ ٱلْأَوَّلِينَ ١٦٨

168. ''ఒకవేళ మా పూర్వీకుల నుండి మాకు ఇలాంటి బోధన లభించిఉంటే!

لَكُنَّا عِبَادَ ٱللَّهِ ٱلْمُخْلَصِينَ ١٦٩

169. ''మేము కూడా, అల్లాహ్ యొక్క ఎన్నుకున్న, భక్తులమై ఉండేవారము!''

فَكَفَرُوا۟ بِهِۦ ۖ فَسَوْفَ يَعْلَمُونَ ١٧٠

170. కాని, వారిప్పుడు దీనిని (ఈ ఖుర్ఆన్ను) తిరస్కరిస్తున్నారు. ఇక త్వర లోనే వారు తెలుసుకుంటారు!

وَلَقَدْ سَبَقَتْ كَلِمَتُنَا لِعِبَادِنَا ٱلْمُرْسَلِينَ ١٧١

171. మరియు వాస్తవానికి మా దాసులైన, మేము పంపిన సందేశహరుల విషయంలో మా నిర్ణయం జరిగింది;

---

1. అంటే దైవదూతలు కూడా అల్లాహ్(సు.తా.) సృష్టించిన ఆయన దాసులు. ఎల్లప్పుడు వారు కూడా అల్లాహ్ (సు.తా.)ను స్తుతిస్తూ ఉంటారు. ఆయన ఆజ్ఞా పాలన చేస్తూ ఉంటారు. ముష్రికులు భావించినట్లు వారు అల్లాహ్ (సు.తా.) కూతుళ్ళు కారు.

www.Quranpdf.blogspot.in

172. నిశ్చయంగా, వారు సహాయం పొందుతారని!	إِنَّهُمْ لَهُمُ الْمَنصُورُونَ ﴿١٧٢﴾
173. మరియు నిశ్చయంగా, మా సైనికులే తప్పక విజయం పొందుతారని![1]	وَإِنَّ جُندَنَا لَهُمُ الْغَالِبُونَ ﴿١٧٣﴾
174. కావున నీవు వారిని (సత్య తిరస్కారులను) కొంతకాలం వదలిపెట్టు.	فَتَوَلَّ عَنْهُمْ حَتَّىٰ حِينٍ ﴿١٧٤﴾
175. మరియు వారిని చూస్తూఉండు. ఇక త్వరలోనే వారు కూడా (తమ పర్యవసానాన్ని) చూడగలరు!	وَأَبْصِرْهُمْ فَسَوْفَ يُبْصِرُونَ ﴿١٧٥﴾
176. ఏమీ? వారు మా శిక్ష కొరకు తొందరపెడుతున్నారా?	أَفَبِعَذَابِنَا يَسْتَعْجِلُونَ ﴿١٧٦﴾
177. కాని, అది వారి ఇంటి ప్రాంగణంలో దిగినప్పుడు, హెచ్చరించబడిన వారికి అది దుర్భరమైన ఉదయం కాగలదు!	فَإِذَا نَزَلَ بِسَاحَتِهِمْ فَسَاءَ صَبَاحُ الْمُنذَرِينَ ﴿١٧٧﴾
178. కావున నీవు ప్రస్తుతానికి వారిని వదలిపెట్టు,	وَتَوَلَّ عَنْهُمْ حَتَّىٰ حِينٍ ﴿١٧٨﴾
179. మరియు చూస్తూఉండు. ఇక త్వరలోనే వారు కూడా (తమ పర్యవసానాన్ని) చూడగలరు!	وَأَبْصِرْ فَسَوْفَ يُبْصِرُونَ ﴿١٧٩﴾
180. నీ ప్రభువు సర్వలోపాలకు అతీతుడు; సర్వశక్తిమంతుడైన ప్రభువు, వారి కల్పనలకు అతీతుడు.	سُبْحَانَ رَبِّكَ رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُونَ ﴿١٨٠﴾
181. మరియు సందేశహరులందరికి శాంతి కలుగు గాక (సలాం)!	وَسَلَامٌ عَلَى الْمُرْسَلِينَ ﴿١٨١﴾
182. మరియు సర్వస్తోత్రాలకు అర్హుడైన అల్లాహ్‌యే సమస్తలోకాలకు ప్రభువు!	وَالْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿١٨٢﴾

1. చూడండి, 37:179, 58:21.

www.Quranpdf.blogspot.in

38. సూరహ్ 'సాద్

سُوْرَةُ صٓ

'సాద్: ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్‌లోని అక్షరంతో పెట్టబడింది. ఈ సూరహ్ ప్రవక్తృత్వం లభించిన నాలుగైదు సంవత్సరాల తరువాత అవతరింపజేయబడింది. దైవమార్గదర్శకత్వం గురించి ఇందులో వివరించబడింది. ఈ అనుక్రమంలో ఇది ఐదవది. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **88** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

صٓ وَالْقُرْاٰنِ ذِي الذِّكْرِ ﴿١﴾

1. 'సాద్. మరియు హితబోధతో నిండివున్న ఈ ఖుర్‌ఆన్ సాక్షిగా!

بَلِ الَّذِيْنَ كَفَرُوْا فِيْ عِزَّةٍ وَّشِقَاقٍ ﴿٢﴾

2. వాస్తవానికి, సత్యాన్ని తిరస్కరించిన వారు అహంకారంలో మరియు విరోధంలో పడివున్నారు.

كَمْ اَهْلَكْنَا مِنْ قَبْلِهِمْ مِّنْ قَرْنٍ فَنَادَوْا وَّلَاتَ حِيْنَ مَنَاصٍ ﴿٣﴾

3. వారికి పూర్వం గతించిన ఎన్నో తరాలను మేము నాశనంచేశాము. అప్పుడు వారు మొరపెట్టుకోసాగారు, కాని అప్పుడు వారికి దానినుండి తప్పించుకునే సమయం లేక పోయింది!

وَعَجِبُوْٓا اَنْ جَآءَهُمْ مُّنْذِرٌ مِّنْهُمْ وَقَالَ الْكٰفِرُوْنَ هٰذَا سٰحِرٌ كَذَّابٌ ﴿٤﴾

4. మరియు వారిని హెచ్చరించేవాడు, తమలో నుంచే రావటం చూసి వారు ఆశ్చర్యపడ్డారు! మరియు సత్యతిరస్కారులు ఇలా అన్నారు: "ఇతడు మాంత్రికుడు, అసత్యవాది.

اَجَعَلَ الْاٰلِهَةَ اِلٰهًا وَّاحِدًا ۚ اِنَّ هٰذَا لَشَيْءٌ عُجَابٌ ﴿٥﴾

5. "ఏమీ? అతను (ప్రవక్త) దైవాలందరినీ, ఒకే ఆరాధ్య దైవంగా చేశాడా? నిశ్చయంగా ఇది ఎంతో విచిత్రమైన విషయం!"

وَانْطَلَقَ الْمَلَاُ مِنْهُمْ اَنِ امْشُوْا وَاصْبِرُوْا عَلٰٓى اٰلِهَتِكُمْ ۚ اِنَّ هٰذَا لَشَيْءٌ يُّرَادُ ﴿٦﴾

6. మరియు వారి నాయకులు ఇలా అనసాగారు: "పదండి! మీరు మీ దైవాల (ఆరాధన) మీద స్థిరంగాఉండండి." నిశ్చయంగా, ఇందులో (మీకు విరుద్ధంగా)

www.Quranpdf.blogspot.in

ఏదో ఉద్దేశింపబడి ఉంది!

7. ''ఇలాంటి విషయాన్ని మేము ఇటీవలి కాలపు మతంలో వినిఉండలేదు. ఇది కేవలం కల్పన మాత్రమే!

مَا سَمِعْنَا بِهَٰذَا فِي الْمِلَّةِ الْآخِرَةِ إِنْ هَٰذَا إِلَّا اخْتِلَاقٌ ۝٧

8. ''ఏమీ? మా అందరిలోనూ, కేవలం ఇతనిపైననే, ఈ హితబోధ అవతరింపజేయ బడిందా?''[1] వాస్తవానికి వారు నా హితబోధను గురించి సంశయంలో పడివున్నారు.[2] అలాకాదు, వారు ఇంకా (నా) శిక్షను రుచిచూడలేదు!

أَأُنزِلَ عَلَيْهِ الذِّكْرُ مِن بَيْنِنَا ۚ بَلْ هُمْ فِي شَكٍّ مِّن ذِكْرِي ۖ بَل لَّمَّا يَذُوقُوا عَذَابِ ۝٨

9. లేక వారి దగ్గర సర్వశక్తుడు, సర్వప్రదుడు[3] అయిన నీ ప్రభువు యొక్క కారుణ్యనిధులు ఉన్నాయా?

أَمْ عِندَهُمْ خَزَائِنُ رَحْمَةِ رَبِّكَ الْعَزِيزِ الْوَهَّابِ ۝٩

10. లేక! ఆకాశాలు మరియు భూమి మరియు వాటి మధ్య ఉన్న సమస్తం మీద వారికి సామ్రాజ్యాధిపత్యం ఉందా? అలా అయితే వారిని తమ సాధనాలతో పైకి (ఆకాశంలోకి) ఎక్కమను!

أَمْ لَهُم مُّلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا ۖ فَلْيَرْتَقُوا فِي الْأَسْبَابِ ۝١٠

11. ఇంతకు ముందు ఓడించబడిన సైన్యాలవలే, ఒక వర్గం వీరిది కూడా ఉంటుంది!

جُندٌ مَّا هُنَالِكَ مَهْزُومٌ مِّنَ الْأَحْزَابِ ۝١١

12. వీరికి పూర్వం నూ'హ్ మరియు 'ఆద్ (జాతి) వారు మరియు మేకుల ఫిర్'ఔన్ జాతులవారు సత్యాన్ని తిరస్కరించారు;

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَعَادٌ وَفِرْعَوْنُ ذُو الْأَوْتَادِ ۝١٢

13. మరియు, స'మూద్ మరియు లూ'త్ జాతుల వారు మరియు అయ్‌కహ్ (మద్‌యన్)[4]

وَثَمُودُ وَقَوْمُ لُوطٍ وَأَصْحَابُ لْئَيْكَةِ ۚ أُولَٰئِكَ الْأَحْزَابُ ۝١٣

1. చూడండి, 43:31-32.

2. వారు సంశయంలో పడింది ము'హమ్మద్ ('స'అస) అసత్యవాది అని కాదు. అతను బోధించే ధర్మం వారి దైవాలను వదలి, అగోచరుడైన ఏకైక దైవం అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించమని చెప్పడం.

3. అల్-వహ్హాబ్: Bestower. సర్వప్రదుడు, సర్వవర ప్రదాత, పరమదాత. చూడండి, 3:8.

4. అయ్‌కహ్ వాసుల గాథ కొరకు చూడండి, 26:176.

www.Quranpdf.blogspot.in

వాసులు అందరూ ఇలాంటి వర్గాలకు చెందినవారే.

إِن كُلٌّ إِلَّا كَذَّبَ الرُّسُلَ فَحَقَّ عِقَابِ ١٤

14. ఇక వీరిలో ఏ ఒక్కరూ ప్రవక్తలను అసత్యవాదులని తిరస్కరించకుండా ఉండ లేదు, కావున నా శిక్ష అనివార్యమయ్యింది.

وَمَا يَنظُرُ هَٰؤُلَاءِ إِلَّا صَيْحَةً وَاحِدَةً مَّا لَهَا مِن فَوَاقٍ ١٥

15. మరియు వీరందరూ కేవలం ఒక గర్జన (' సయ్ ' హా)[1] కొరకు మాత్రమే ఎదురు చూస్తున్నారు, దానికి ఎలాంటి నిలుపుదల ఉండదు.

وَقَالُوا رَبَّنَا عَجِّل لَّنَا قِطَّنَا قَبْلَ يَوْمِ الْحِسَابِ ١٦

16. మరియు వారు: "ఓ మా ప్రభూ! లెక్క దినానికి ముందే మా భాగం మాకు తొందరగా ఇచ్చివెయ్యి."[2] అని అంటారు.

اصْبِرْ عَلَىٰ مَا يَقُولُونَ وَاذْكُرْ عَبْدَنَا دَاوُودَ ذَا الْأَيْدِ ۖ إِنَّهُ أَوَّابٌ ١٧

17. (ఓ ము' హమ్మద్!) వారి మాటల యెడల నీవు సహనంవహించు మరియు బలవంతుడైన, మా దాసుడు దావూద్‌ను జ్ఞాపకం చేసుకో.[3] నిశ్చయంగా, అతను ఎల్లప్పుడూ పశ్చాత్తాపంతో (అల్లాహ్ వైపునకు) మరలుతూ ఉండేవాడు.

إِنَّا سَخَّرْنَا الْجِبَالَ مَعَهُ يُسَبِّحْنَ بِالْعَشِيِّ وَالْإِشْرَاقِ ١٨

18. నిశ్చయంగా, మేము పర్వతాలను అతనితోబాటు సాయంత్రం మరియు ఉదయం మా పవిత్రతను కొనియాడుతూ ఉండేటట్లు చేశాము.

وَالطَّيْرَ مَحْشُورَةً ۖ كُلٌّ لَّهُ أَوَّابٌ ١٩

19. మరియు పక్షులు కూడా గుమికూడేవి. అంతా కలసి ఆయన (అల్లాహ్) వైపుకు మరలే వారు.

---

1. పునరుత్థాన దినమున ఇస్రాఫీల్ (' అ.స.) ఊదే బాకా ధ్వని, అరుపు, ప్రేలుడు గర్జన లేక శబ్దం. ఇంకా చూడండి, 36:29, 49, 53.

2. అంటే వారు పునరుత్థానదినం గురించి పరిహాసం చేస్తూ: 'ఆ దినం రాకముందే మా భాగపు శిక్ష మాకు ఇవ్వు.' అని అంటున్నారు. చూడండి, 8:32.

3. అల్లాహ్ (సు.తా.)కు ప్రియమైనవి దావూద్ (' అ.స.) నమా' జ్ మరియు అతని ఉపవాసం. అతను సగం రాత్రి నిద్రపోయే వారు, లేచి మూడోవంతు రాత్రి నమా' జ్ చేసేవారు. అతను రోజు విడిచి రోజు ఉపవాసం ఉండేవారు. అతను యుద్ధరంగాన్ని విడిచి ఎన్నడూ పారిపోలేదు (' స' హీ' హ్ బు' ఖారీ, ముస్లిం).

www.Quranpdf.blogspot.in

20. మరియు మేము అతని సామ్రాజ్యాన్ని పటిష్ఠపరిచాము మరియు మేము అతనికి వివేకాన్ని మరియు తిరుగులేని తీర్పు చేయడంలో, నేర్పరితనాన్ని ప్రసాదించాము. (5/8)

وَشَدَدْنَا مُلْكَهُ وَآتَيْنَاهُ الْحِكْمَةَ وَفَصْلَ الْخِطَابِ ٢٠

21. * మరియు తగవులాడుకొని వచ్చిన ఆ ఇద్దరివార్త నీకు చేరిందా?[1] వారు గోడఎక్కి అతని ప్రార్థనాగదిలోకి వచ్చారు.

وَهَلْ أَتَاكَ نَبَأُ الْخَصْمِ إِذْ تَسَوَّرُوا الْمِحْرَابَ ٢١

22. వారు దావూద్ వద్దకు వచ్చినపుడు, అతను వారిని చూసి బెదిరిపోయాడు. వారన్నారు: "భయపడకు! మేమిద్దరం ప్రత్యర్థులం, మాలో ఒకడు మరొకనికి అన్యాయం చేశాడు. కావున నీవు మా మధ్య న్యాయంగా తీర్పుచెయ్యి. మరియు నీతిమీరి నడువకు, మాకు సరైనమార్గం వైపునకు మార్గదర్శకత్వం చెయ్యి.

إِذْ دَخَلُوا عَلَىٰ دَاوُودَ فَفَزِعَ مِنْهُمْ ۖ قَالُوا لَا تَخَفْ ۖ خَصْمَانِ بَغَىٰ بَعْضُنَا عَلَىٰ بَعْضٍ فَاحْكُمْ بَيْنَنَا بِالْحَقِّ وَلَا تُشْطِطْ وَاهْدِنَا إِلَىٰ سَوَاءِ الصِّرَاطِ ٢٢

23. "వాస్తవానికి, ఇతడు నా సోదరుడు, ఇతనివద్ద తొంబై తొమ్మిది ఆడగొర్రెలున్నాయి మరియు నా దగ్గర కేవలం ఒకేఒక్క ఆడగొర్రె ఉంది, అయినా ఇతడు అంటున్నాడు: 'దీనిని నాకివ్వు.' మరియు తన మాటల నేర్పుతో నన్ను వశపరచుకుంటున్నాడు."

إِنَّ هَٰذَا أَخِي لَهُ تِسْعٌ وَتِسْعُونَ نَعْجَةً وَلِيَ نَعْجَةٌ وَاحِدَةٌ فَقَالَ أَكْفِلْنِيهَا وَعَزَّنِي فِي الْخِطَابِ ٢٣

24. (దావూద్) అన్నాడు: "వాస్తవంగా, నీ ఆడగొర్రెను తనగొర్రెలలో కలుపు కోవటానికి అడిగి, ఇతడు నీపై అన్యాయం చేస్తున్నాడు. మరియు వాస్తవానికి, చాలామంది భాగస్థులు ఒకరికొకరు అన్యాయం చేసుకుంటూ ఉంటారు, విశ్వసించి సత్కార్యాలు చేసేవారు తప్ప! కాని అటు వంటి వారు కొందరు మాత్రమే!" వాస్తవానికి మేము అతనిని (దావూద్‌ను) పరీక్షిస్తున్నామని అతను అర్థంచేసుకున్నాడు.

قَالَ لَقَدْ ظَلَمَكَ بِسُؤَالِ نَعْجَتِكَ إِلَىٰ نِعَاجِهِ ۖ وَإِنَّ كَثِيرًا مِنَ الْخُلَطَاءِ لَيَبْغِي بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَقَلِيلٌ مَا هُمْ ۗ وَظَنَّ دَاوُودُ أَنَّمَا فَتَنَّاهُ فَاسْتَغْفَرَ رَبَّهُ وَخَرَّ رَاكِعًا وَأَنَابَ ۩ ٢٤

---

1. చాలా మంది వ్యాఖ్యాతల ప్రకారం ఆ ఇద్దరు ప్రత్యర్థులు దైవదూతలు.

www.Quranpdf.blogspot.in

కాబట్టి తన ప్రభువును క్షమాపణ వేడుకున్నాడు. మరియు సాష్టాంగం (సజ్దా)లో పడిపోయాడు. మరియు పశ్చాత్తాపంతో (అల్లాహ్ వైపుకు) మరలాడు. ۩

فَغَفَرْنَا لَهُ ذَٰلِكَ ۖ وَإِنَّ لَهُ عِندَنَا لَزُلْفَىٰ وَحُسْنَ
مَآبٍ ﴿٢٥﴾

25. అప్పుడు మేము అతని ఆ(తప్పును) క్షమించాము. మరియు నిశ్చయంగా మా వద్ద అతనికి సాన్నిహిత్యం మరియు మంచి స్థానం కూడా ఉన్నాయి.

يَا دَاوُودُ إِنَّا جَعَلْنَاكَ خَلِيفَةً فِي الْأَرْضِ فَاحْكُم بَيْنَ
النَّاسِ بِالْحَقِّ وَلَا تَتَّبِعِ الْهَوَىٰ فَيُضِلَّكَ عَن
سَبِيلِ اللَّهِ ۚ إِنَّ الَّذِينَ يَضِلُّونَ عَن سَبِيلِ اللَّهِ
لَهُمْ عَذَابٌ شَدِيدٌ بِمَا نَسُوا يَوْمَ الْحِسَابِ ﴿٢٦﴾

26. (మేము అతనితో ఇలా అన్నాము): "ఓ దావూద్! నిశ్చయంగా, మేము నిన్ను భూమిలో ఉత్తరాధికారిగా నియమించాము. కావున నీవు ప్రజల మధ్య న్యాయంగా తీర్పుచెయ్యి మరియు నీ మనోకాంక్షలను అనుసరించకు, ఎందుకంటే అవి నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తాయి." నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ మార్గంనుండి తప్పిపోతారో, వారికి లెక్క దినమును మరచిపోయిన దాని ఫలితంగా, కఠినమైన శిక్ష పడుతుంది.

وَمَا خَلَقْنَا السَّمَاءَ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا بَاطِلًا ۚ
ذَٰلِكَ ظَنُّ الَّذِينَ كَفَرُوا ۚ فَوَيْلٌ لِّلَّذِينَ كَفَرُوا
مِنَ النَّارِ ﴿٢٧﴾

27. మరియు మేము ఈ ఆకాశాన్ని మరియు ఈ భూమిని మరియు వాటిమధ్య ఉన్నదాన్నంతా వృథాగా సృష్టించలేదు! ఇది సత్యాన్ని తిరస్కరించిన వారి భ్రమ మాత్రమే.[1] కావున అట్టి సత్యతిరస్కారులకు నరకాగ్ని బాధ పడనున్నది!

أَمْ نَجْعَلُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ كَالْمُفْسِدِينَ
فِي الْأَرْضِ أَمْ نَجْعَلُ الْمُتَّقِينَ كَالْفُجَّارِ ﴿٢٨﴾

28. ఏమీ? మేము విశ్వసించి, సత్కార్యాలు చేసేవారిని భూమిలో కల్లోలం రేకెత్తించే వారితో సమానులుగా చేస్తామా? లేక మేము దైవభీతి గలవారిని దుష్టులతో సమానులుగా చేస్తామా?[2]

---

1. చూడండి, 3:191, 10:5.

2. ఇహలోకంలో కొందరు దుర్మార్గులు ఎన్నో సుఖసంతోషాలను అనుభవిస్తూ ఉండవచ్చు.

www.Quranpdf.blogspot.in

كِتَٰبٌ أَنزَلْنَٰهُ إِلَيْكَ مُبَٰرَكٌ لِّيَدَّبَّرُوٓا۟ ءَايَٰتِهِۦ وَلِيَتَذَكَّرَ أُو۟لُوا۟ ٱلْأَلْبَٰبِ ٢٩

29. (ఓ ము'హమ్మద్!) మేము ఎంతో శుభవంతమైన ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్‌ను) నీపై అవతరింపజేశాము. ప్రజలు దీని సూచన (ఆయాత్)లను గురించి యోచించాలని మరియు బుద్ధిమంతులు దీని నుండి హితబోధ గ్రహించాలని.

وَوَهَبْنَا لِدَاوُۥدَ سُلَيْمَٰنَ ۚ نِعْمَ ٱلْعَبْدُ ۖ إِنَّهُۥٓ أَوَّابٌ ٣٠

30. మరియు మేము దావూద్‌కు సులైమాన్‌ను ప్రసాదించాము. అతను ఉత్తమదాసుడు! నిశ్చయంగా, అతను ఎల్లపుడు మావైపునకు పశ్చాత్తాపంతో మరలుతూ ఉండేవాడు.

إِذْ عُرِضَ عَلَيْهِ بِٱلْعَشِىِّ ٱلصَّٰفِنَٰتُ ٱلْجِيَادُ ٣١

31. ఒకరోజు సాయంకాలం అతనిముందు మేలుజాతి, వడిగల గుర్రాలు ప్రవేశపెట్ట బడినప్పుడు;

فَقَالَ إِنِّىٓ أَحْبَبْتُ حُبَّ ٱلْخَيْرِ عَن ذِكْرِ رَبِّى حَتَّىٰ تَوَارَتْ بِٱلْحِجَابِ ٣٢

32. అతను అన్నాడు: ''అయ్యో! వాస్తవంగా నేను నా ప్రభువు స్మరణకు బదులుగా ఈ సంపదను (గుర్రాలను) ప్రేమించాను.'' చివరకు (సూర్యుడు) కనుమరుగై పోయాడు.

رُدُّوهَا عَلَىَّ ۖ فَطَفِقَ مَسْحًۢا بِٱلسُّوقِ وَٱلْأَعْنَاقِ ٣٣

33. (అతను ఇంకా ఇలా అన్నాడు): ''వాటిని నా వద్దకు తిరిగి తీసుకురండి.'' తరువాత అతను వాటి పిక్కలను మరియు మెడలను నిమరసాగాడు.[1]

وَلَقَدْ فَتَنَّا سُلَيْمَٰنَ وَأَلْقَيْنَا عَلَىٰ كُرْسِيِّهِۦ جَسَدًا ثُمَّ أَنَابَ ٣٤

34. మరియు వాస్తవానికి మేము సులైమాన్‌ను పరీక్షకు గురిచేశాము మరియు అతని సింహాసనంపై ఒక కళేబరాన్ని[2] పడవేశాము,

---

మరియు దైవభీతిగల సత్పురుషులు ఆర్థిక మరియు భౌతిక కష్టాలకు గురికావచ్చు. దీని అర్థం మేమిటంటే అల్లాహ్ (సు.తా.) దగ్గర ప్రతిదాని లెక్క ఉంది కాబట్టి రాబోయే శాశ్వతమైన పరలోక జీవితంలో ప్రతివానికి తన కర్మలకు తగిన ప్రతిఫలం దొరుకుతుంది. ఎవ్వరికీ ఎలాంటి అన్యాయం జరుగదు. అల్లాహ్ (సు.తా.) ప్రతిదానికి ఒక గడువు నియమించిఉన్నాడు.

1. ఆయత్‌లు 32 మరియు 33 యొక్క ఈ అనువాదం ఇమామ్ ఇబ్నె-జరీర్ 'తబరీ వ్యాఖ్యానాన్ని అనుసరించి ఉంది.

2. జసదన్: కళేబరం, దీనిని గురించిన వివరాలు, ఖుర్ఆన్ మరియు 'హదీస్'లలో లేవు. ఒక

www.Quranpdf.blogspot.in

అప్పుడతను పశ్చాత్తాపంతో మా వైపునకు మరలాడు.

قَالَ رَبِّ اغْفِرْ لِي وَهَبْ لِي مُلْكًا لَّا يَنبَغِي لِأَحَدٍ مِّنۢ بَعْدِي ۖ إِنَّكَ أَنتَ الْوَهَّابُ ﴿٣٥﴾

35. అతను ఇలా ప్రార్థించాడు: ''ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తరువాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వప్రదుడవు!''

فَسَخَّرْنَا لَهُ الرِّيحَ تَجْرِي بِأَمْرِهِ رُخَاءً حَيْثُ أَصَابَ ﴿٣٦﴾

36. అప్పుడు మేము గాలిని అతనికి వశపరచాము. అది అతని ఆజ్ఞానుసారంగా, అతడు కోరినవైపునకు తగినట్లుగా మెల్లగా వీచేది.[1]

وَالشَّيَاطِينَ كُلَّ بَنَّاءٍ وَغَوَّاصٍ ﴿٣٧﴾

37. మరియు షైతాను(జిన్నాతు)లలో నుండి కూడా రకరకాల కట్టడాలు నిర్మించే వాటినీ మరియు సముద్రంలో మునిగి (ముత్యాలు తీసే) వాటినీ (అతనికి వశపరచి ఉన్నాము).

وَآخَرِينَ مُقَرَّنِينَ فِي الْأَصْفَادِ ﴿٣٨﴾

38. మరికొన్ని సంకెళ్ళతో బంధింపబడినవి కూడా ఉండేవి.

هَٰذَا عَطَاؤُنَا فَامْنُنْ أَوْ أَمْسِكْ بِغَيْرِ حِسَابٍ ﴿٣٩﴾

39. (అల్లాహ్ అతనితో అన్నాడు): ''ఇది నీకు మా కానుక, కావున నీవు దీనిని (ఇతరులకు) ఇచ్చినా, లేక నీవే ఉంచుకున్నా, నీతో ఎలాంటిలెక్క తీసుకోబడదు.''[2]

وَإِنَّ لَهُ عِندَنَا لَزُلْفَىٰ وَحُسْنَ مَآبٍ ﴿٤٠﴾

40. మరియు నిశ్చయంగా, అతనికి మా సాన్నిహిత్యం మరియు ఉత్తమ గమ్యస్థానం ఉన్నాయి.

బు'ఖారీ (ర'హ్మా) 'హదీస్' ప్రకారం: అది వికలాంగుడిగా పుట్టిన అతని కుమారుని శరీరం. నోబుల్ ఖుర్ఆన్ ఈ శబ్దాన్ని షై'తాన్ అని వివరించింది. అల్లాహు ఆలమ్.

1. చూడండి, 21:81-82 అక్కడ తీవ్రమైన గాలి వీచినట్లు చెప్పబడింది. ఆ తీవ్రమైన గాలి కూడా అల్లాహ్ (సు.తా.) అనుమతితో సులైమాన్ ('అ.స.) ఇచ్ఛానుసారంగా వీచేది.
2. సులైమాన్ ('అ.స.) ప్రార్థన ప్రకారం అతనికి ఒకగొప్ప రాజ్యాధికారం మరియు అతని సంపత్తుల నుండి తన ఇష్టంవచ్చిన వారికి ఇవ్వవచ్చని అనుమతి కూడా ఇవ్వబడింది.

www.Quranpdf.blogspot.in

وَاذۡكُرۡ عَبۡدَنَاۤ اَيُّوۡبَ ۘ اِذۡ نَادٰى رَبَّهٗۤ اَنِّىۡ مَسَّنِىَ الشَّيۡطٰنُ بِنُصۡبٍ وَّعَذَابٍؕ ﴿٤١﴾

41. మరియు మా దాసుడు అయ్యూబ్‌ను గురించి ప్రస్తావించు; అతను తన ప్రభువుతో ఇలా మొరపెట్టుకున్నాడు: "నిశ్చయంగా షైతాన్ నన్ను ఆపదకు మరియు శిక్షకు గురిచేశాడు."[1]

اُرۡكُضۡ بِرِجۡلِكَ ۚ هٰذَا مُغۡتَسَلٌ ۢ بَارِدٌ وَّشَرَابٌ ﴿٤٢﴾

42. (మేము అతనితో అన్నాము): "నీ కాలును నేలమీద కొట్టు. అదిగో చల్లని (నీటి చెలిమ)! నీవు స్నానం చేయటానికి మరియు త్రాగుటకూను."

وَوَهَبۡنَا لَهٗۤ اَهۡلَهٗ وَمِثۡلَهُمۡ مَّعَهُمۡ رَحۡمَةً مِّنَّا وَذِكۡرٰى لِاُولِى الۡاَلۡبَابِ ﴿٤٣﴾

43. మరియు మేము అతని కుటుంబం వారిని మరియు వారితోబాటు, వారివంటి వారిని మా కరుణతో అతనికి తిరిగి ఇచ్చాము మరియు బుద్ధిమంతులకు ఇది ఒక హితబోధ.[2]

وَخُذۡ بِيَدِكَ ضِغۡثًا فَاضۡرِبْ بِّهٖ وَلَا تَحۡنَثۡ ؕ اِنَّا وَجَدۡنٰهُ صَابِرًا ؕ نِعۡمَ الۡعَبۡدُ ؕ اِنَّهٗۤ اَوَّابٌ ﴿٤٤﴾

44. (అల్లాహ్ అతనితో అన్నాడు): "ఒక పుల్లల కట్టను నీ చేతిలోకి తీసికొని దానితో (నీ భార్యను) కొట్టు మరియు నీ ఒట్టును భంగపరచుకోకు."[3] వాస్తవానికి, మేము అతనిని ఎంతో సహనశీలునిగా పొందాము. అతను ఉత్తమ దాసుడు! నిశ్చయంగా,

---

1. అయూబ్ ('అ.స.) యొక్క పరీక్ష కూడా చాలా ప్రసిద్ధమైనది. అతను రోగంతో మరియు ధన, సంతాన నష్టంతో పరీక్షించబడ్డారు. అతనితోబాటు కేవలం అతని భార్య మాత్రమే మిగిలింది.

2. అల్లాహ్ (సు.తా.) చివరకు అయ్యూబ్ ('అ.స.) ప్రార్థనను అంగీకరించి అతని రోగాన్ని దూరంచేశాడు. మరియు అతను కోల్పోయిన ధనాన్ని, సంతానాన్ని తిరిగి ఇచ్చాడు. అంతేగాక అతనికి రెండింతలు అధికంగా ప్రసాదించాడు.

3. రోగపీడుతుడుగా ఉన్న కాలంలో అయ్యూబ్ ('అ.స.) కోపంతో తన భార్యను - ఆమె తెలియకుండా చేసిన ఒక అపరాధానికి క్రోధితుడై - నూరు కొరడా దెబ్బలు కొడతానని ప్రమాణం చేస్తారు. ఆ ప్రమాణం పూర్తి చేయటానికి అల్లాహ్ (సు.తా.) అతనితో నూరు పుల్లల కట్టతో ఒకసారి నీ భార్యను కొట్టి నీ ప్రమాణం పూర్తిచేసుకో అని ఆదేశిస్తాడు. చూడండి, 5:89. ఈ ఆజ్ఞ కేవలం అయ్యూబ్ ('అ.స.) కొరకేనా, లేక అందరి కొరకా అనే విషయంలో వ్యాఖ్యాతల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. కొందరు అంటారు: ఒకవేళ మొదట ప్రమాణం చేసినప్పుడు కఠినంగా శిక్షించదలిచే అభిప్రాయం లేకుంటే ఇలా చేయవచ్చు, (ఫ'త్హ్ అల్-ఖదీర్). ఒక 'హదీస్' ద్వారా తెలుస్తోంది: ఒకసారి దైవప్రవక్త ('స'అస) ఒక బలహీనుడైన వ్యభిచారికి, నూరు కొరడా దెబ్బలకు బదులుగా నూరు పుల్లలున్న చీపురు కట్టతో ఒకేసారి కొట్టి వదిలారు (ముస్నద్ అ'హ్మద్, 5/222, ఇబ్నె మాజా).

www.Quranpdf.blogspot.in

ఎల్లప్పుడు మా వైపునకు పశ్చాత్తాపంతో మరలుతూ ఉండేవాడు.

وَاذْكُرْ عِبٰدَنَآ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ اُولِى الْاَيْدِىْ وَالْاَبْصَارِ ﴿٤٥﴾

45. మరియు మా దాసులైన ఇబ్రాహీమ్, ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్‌లను జ్ఞాపకం చేసుకో! వారు గొప్ప కార్యశీలురు మరియు దూరదృష్టి గలవారు.

اِنَّآ اَخْلَصْنٰهُمْ بِخَالِصَةٍ ذِكْرَى الدَّارِ ﴿٤٦﴾

46. నిశ్చయంగా, మేము వారిని ఒక విశిష్టగుణం కారణంగా ఎన్నుకున్నాము, అది వారి పరలోకచింతన.

وَاِنَّهُمْ عِنْدَنَا لَمِنَ الْمُصْطَفَيْنَ الْاَخْيَارِ ﴿٤٧﴾

47. మరియు నిశ్చయంగా, మా దృష్టిలో వారు ఎన్నుకొనబడిన ఉత్తమ పురుషులలోని వారు!

وَاذْكُرْ اِسْمٰعِيْلَ وَالْيَسَعَ وَذَا الْكِفْلِ ۗ وَكُلٌّ مِّنَ الْاَخْيَارِ ﴿٤٨﴾

48. మరియు ఇస్మా'యీల్, అల్‌యస'అ మరియు జుల్-కిఫ్ల్‌లను[1] కూడా జ్ఞాపకం చేసుకో. మరియు వారందరూ ఎన్నుకొనబడిన ఉత్తమ పురుషులలోని వారు.

هٰذَا ذِكْرٌ ۗ وَاِنَّ لِلْمُتَّقِيْنَ لَحُسْنَ مَاٰبٍ ﴿٤٩﴾

49. ఇది ఒక ప్రస్తావన. మరియు నిశ్చయంగా! దైవభీతి గలవారికి ఉత్తమ గమ్యస్థానం ఉంది.

جَنّٰتِ عَدْنٍ مُّفَتَّحَةً لَّهُمُ الْاَبْوَابُ ﴿٥٠﴾

50. శాశ్వతమైన స్వర్గవనాలు, వాటి ద్వారాలు వారి కొరకు తెరువబడిఉంటాయి.

مُتَّكِـِٕيْنَ فِيْهَا يَدْعُوْنَ فِيْهَا بِفَاكِهَةٍ كَثِيْرَةٍ وَّشَرَابٍ ﴿٥١﴾

51. వారు అందులో దిండ్లను ఆనుకొని కూర్చొని, అందులో వారు అనేక ఫలాలను మరియు పానీయాలను అడుగుతూ ఉంటారు. (3/4)

وَعِنْدَهُمْ قٰصِرٰتُ الطَّرْفِ اَتْرَابٌ ﴿٥٢﴾

52. * మరియు వారి దగ్గర సమవయస్కులు మరియు తమ చూపులను వారి కొరకే

---

1. అల్-యస'అ (Elisha 'అ.స.), ఇల్యాస్ (Elijah, 'అ.స.), తరువాత వచ్చిన ప్రవక్త. యస'అ, 'అరబ్బీ పదం కాదు. జు'ల్-కిఫ్ల్ కొరకు చూడండి, 21:85.

www.Quranpdf.blogspot.in

ప్రత్యేకించుకొనే శీలవతులైన స్త్రీలు ఉంటారు.[1]

هَٰذَا مَا تُوعَدُونَ لِيَوْمِ الْحِسَابِ ﴿٥٣﴾

53. లెక్కదినం కొరకు మీతో (దైవభీతి గలవారితో) చేయబడిన వాగ్దానం ఇదే!

إِنَّ هَٰذَا لَرِزْقُنَا مَا لَهُ مِن نَّفَادٍ ﴿٥٤﴾

54. నిశ్చయంగా, ఇదే మేమిచ్చే జీవనోపాధి. దానికి తరుగులేదు;

هَٰذَا ۚ وَإِنَّ لِلطَّاغِينَ لَشَرَّ مَآبٍ ﴿٥٥﴾

55. ఇదే (విశ్వాసులకు లభించేది). మరియు నిశ్చయంగా, తలబిరుసుతనంగల దుష్టులకు అతిచెడ్డ గమ్యస్థానం ఉంటుంది -

جَهَنَّمَ يَصْلَوْنَهَا فَبِئْسَ الْمِهَادُ ﴿٥٦﴾

56. నరకం! వారందులో కాలుతారు. ఎంత బాధాకరమైన విరామ (నివాస) స్థలము.

هَٰذَا فَلْيَذُوقُوهُ حَمِيمٌ وَغَسَّاقٌ ﴿٥٧﴾

57. ఇదే (దుష్టులకు లభించేది), కావున వారు దాని రుచిచూస్తారు; సలసలకాగే నీరు మరియు చీము.

وَآخَرُ مِن شَكْلِهِ أَزْوَاجٌ ﴿٥٨﴾

58. ఇంకా ఇలాంటివే అనేకం ఉంటాయి!

هَٰذَا فَوْجٌ مُّقْتَحِمٌ مَّعَكُمْ ۖ لَا مَرْحَبًا بِهِمْ ۚ إِنَّهُمْ صَالُو النَّارِ ﴿٥٩﴾

59. "ఇదొక దళం, మీ వైపునకు త్రోయబడుతూ వస్తున్నది. వారికి ఎలాంటిస్వాగతం లేదు! నిశ్చయంగా, వారు నరకాగ్నిలో కాలుతారు."

قَالُوا بَلْ أَنتُمْ لَا مَرْحَبًا بِكُمْ ۖ أَنتُمْ قَدَّمْتُمُوهُ لَنَا ۖ فَبِئْسَ الْقَرَارُ ﴿٦٠﴾

60. (సత్యతిరస్కారులు తమను మార్గం తప్పించిన వారితో) అంటారు: "అయితే మీకు కూడా స్వాగతం లేదు కదా! ఈ పర్యవసానాన్ని మా ముందుకు తెచ్చిన వారు మీరే కదా! ఎంత చెడ్డ నివాసస్థలము."

---

1. ఇలాంటి వివరణ ఖుర్ఆన్‌లో మూడుసార్లు వచ్చింది. ఇక్కడ, 37:48 మరియు 55:56లలో. ఇంకా చూడండి, 4:124, 16:97 మరియు 40:40, 9:72 విశ్వసించి సత్కార్యాలు చేసే వారంతా (పురుషులు, స్త్రీలు) స్వర్గవాసులవుతారు. కావున ప్రతి పురుషునికి శీలవతి, విశ్వాసురాలైన తన భార్య స్వర్గంలో సహవాసి ('జౌజ)గా ఉంటుంది. ఇంకా చూడండి, 36:56: 'వారు మరియు వారి సహవాసులు (అ'జ్వాజ్), చల్లని నీడలలో, ఆసనాలమీద ఆనుకొని హాయిగా కూర్చొని ఉంటారు.'

www.Quranpdf.blogspot.in

61. వారు ఇంకా ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మా యెదుట దీనిని (నరకాన్ని) తెచ్చినవానికి రెట్టింపు నరకాగ్ని శిక్షను విధించు!"[1]

قَالُوا رَبَّنَا مَنْ قَدَّمَ لَنَا هَٰذَا فَزِدْهُ عَذَابًا ضِعْفًا فِي النَّارِ ﴿٦١﴾

62. ఇంకా వారు ఇలా అంటారు: "మాకేమయింది? మనం చెడ్డవారిగా ఎంచిన వారు ఇక్కడ మనకు కనబడటం లేదేమిటి?

وَقَالُوا مَا لَنَا لَا نَرَىٰ رِجَالًا كُنَّا نَعُدُّهُمْ مِنَ الْأَشْرَارِ ﴿٦٢﴾

63. "మనం ఊరికే వారిని ఎగతాళి చేశామా? లేదా వారు మనకు కనుమరుగయ్యారా?"

أَتَّخَذْنَاهُمْ سِخْرِيًّا أَمْ زَاغَتْ عَنْهُمُ الْأَبْصَارُ ﴿٦٣﴾

64. నిశ్చయంగా, ఇదే నిజం! నరకవాసులు ఇలాగే వాదులాడుకుంటారు.

إِنَّ ذَٰلِكَ لَحَقٌّ تَخَاصُمُ أَهْلِ النَّارِ ﴿٦٤﴾

65. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "వాస్తవానికి నేను హెచ్చరించేవాడను మాత్రమే! అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు! ఆయన అద్వితీయుడు తన సృష్టిమీద సంపూర్ణ అధికారం, ఆధిక్యత గలవాడు.[2]

قُلْ إِنَّمَا أَنَا مُنْذِرٌ ۖ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا اللَّهُ الْوَاحِدُ الْقَهَّارُ ﴿٦٥﴾

66. "ఆకాశాలు, భూమి మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికి ప్రభువు, సర్వశక్తిమంతుడు, క్షమాశీలుడు."

رَبُّ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا الْعَزِيزُ الْغَفَّارُ ﴿٦٦﴾

67. వారితో అను: "ఇది (ఈ ఖుర్ఆన్) ఒక గొప్ప సందేశం.

قُلْ هُوَ نَبَأٌ عَظِيمٌ ﴿٦٧﴾

68. "దాని నుండి మీరు విముఖులవుతున్నారు!"

أَنْتُمْ عَنْهُ مُعْرِضُونَ ﴿٦٨﴾

69. (ఓ ము'హమ్మద్! ఇలా అను): "ఉన్నత స్థానాలలో ఉన్న ముఖ్యుల (దేవదూతల)

مَا كَانَ لِيَ مِنْ عِلْمٍ بِالْمَلَإِ الْأَعْلَىٰ إِذْ يَخْتَصِمُونَ ﴿٦٩﴾

---

1. చూడండి, 7:38 మరియు 33:67-68. అక్కడ కూడా ఇలాగే అంటారు.

2. అల్-వాహిద్-అల్-ఖహ్హార్: అద్వితీయుడు-ప్రబలుడు, చూడండి, 6:18 వ్యాఖ్యానం 1.

www.Quranpdf.blogspot.in

మధ్య (ఆదమ్ సృష్టిని గురించి) ఒకప్పుడు జరిగిన వివాదం గురించి నాకు తెలియదు.[1]

إِن يُوحَىٰٓ إِلَيَّ إِلَّآ أَنَّمَآ أَنَا۠ نَذِيرٞ مُّبِينٌ ٧٠

70. ''కాని అది నాకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారానే తెలుపబడింది. వాస్తవానికి, నేను స్పష్టంగా హెచ్చరికచేసేవాణ్ణి మాత్రమే!''

إِذۡ قَالَ رَبُّكَ لِلۡمَلَٰٓئِكَةِ إِنِّي خَٰلِقُۢ بَشَرٗا مِّن طِينٖ ٧١

71. నీ ప్రభువు దేవదూతలతో ఇలా అన్న మాటను (జ్ఞాపకంచేసుకో): ''నేను మట్టితో ఒక మనిషిని సృష్టించబోతున్నాను.[2]

فَإِذَا سَوَّيۡتُهُۥ وَنَفَخۡتُ فِيهِ مِن رُّوحِي فَقَعُواْ لَهُۥ سَٰجِدِينَ ٧٢

72. ''ఇక ఎప్పుడైతే, నేను అతని సృష్టిని పూర్తిచేసి అతనిలోనా (తరఫునుండి) ఆత్మను (జీవాన్ని) ఊదుతానో అప్పుడు,[3] మీరు అతని ముందు సాష్టాంగం(సజ్దా)లో పడిపొండి.''[4]

فَسَجَدَ ٱلۡمَلَٰٓئِكَةُ كُلُّهُمۡ أَجۡمَعُونَ ٧٣

73. అప్పుడు దేవదూతలందరూ కలసి అతనికి సజ్దా చేశారు[5] -

إِلَّآ إِبۡلِيسَ ٱسۡتَكۡبَرَ وَكَانَ مِنَ ٱلۡكَٰفِرِينَ ٧٤

74. ఒక్క ఇబ్లీస్ [6] తప్ప! అతడు

---

1. ఈ వివాదం గురించి చూడండి, 2:30-34. ఆదమ్('అ.స.)ను గురించి చూడండి, 7:11-18, 15:26-44, 17:61-65, 18:50, 38:69-85. ఈ ఆయత్ వీటన్నింటి కంటే మొదట అవతరింపజేయబడింది.

2. బషరున్: అంటే ప్రదర్శన, ఇతరులకు కనిపించగలది.
జిన్నున్: అంటే కనబడనిది, ఇవి రెండు వ్యతిరేక భౌతికస్థితిగల జీవాలు.

3. రూహున్: ఆత్మ (ప్రాణం), దీని యజమాని కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే. ఆత్మ అనేది అల్లాహ్ (సు.తా.) తప్ప ఇతరుల ఆధీనంలో లేదు. అది (ఆత్మ) ఊదగానే మానవుడు చలనంలోకి వస్తాడు. మానవునిలో అల్లాహ్ (సు.తా.) ఆత్మను ఊదాడు. ఇది ఎంత గౌరవప్రదమైన విషయం.

4. ఈ సజ్దా గౌరవార్థం చేసిందే. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను శిరసావహించటానికి. ఇది ఆరాధనగా చేసిన సజ్దా కాదు. దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) సున్నత్‌లో గౌరవార్థం చేసే సజ్దా కూడా హరాం చేయబడింది. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఒకవేళ ఇది అనుమతించబడి ఉంటే నేను స్త్రీకి తన భర్తకు సజ్దా చేసే అనుమతి ఇచ్చేవాడిని.' (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం).

5. దైవదూతలందరూ కలసి ఒకే సారి సజ్దా చేశారు.

6. ఇబ్లీస్ దైవదూత కాడు, అతడు జిన్, అగ్నితో సృష్టించబడ్డాడు. దైవదూత ('అలైహిమ్ స.)లు జ్యోతి(నూర్)తో సృష్టించబడ్డారు. ఆదమ్‌కు దైవదూతలు సజ్దా చేసినప్పుడు అతడు అక్కడ

www.Quranpdf.blogspot.in

గర్వితుడయ్యాడు మరియు సత్యతిరస్కారులలో కలిసిపోయాడు.

75. (అల్లాహ్) ఇలా అన్నాడు: "ఓ ఇబ్లీస్! నేను నా రెండు చేతులతో సృష్టించిన వానికి సాష్టాంగం (సజ్దా) చేయకుండా నిన్ను ఆపింది ఏమిటీ? నీవుగర్వితుడవైపోయావా! లేదా నిన్ను, నీవు ఉన్నతశ్రేణికిచెందిన వాడవనుకున్నావా?"

قَالَ يَٰٓإِبْلِيسُ مَا مَنَعَكَ أَن تَسْجُدَ لِمَا خَلَقْتُ بِيَدَيَّ ۖ أَسْتَكْبَرْتَ أَمْ كُنتَ مِنَ ٱلْعَالِينَ ﴿٧٥﴾

76. (ఇబ్లీస్) అన్నాడు: "నేను అతనికంటే శ్రేష్ఠుడను. నీవు నన్ను అగ్నితో సృష్టించావు మరియు అతనిని మట్టితో సృష్టించావు."

قَالَ أَنَا۠ خَيْرٌ مِّنْهُ ۖ خَلَقْتَنِى مِن نَّارٍ وَخَلَقْتَهُۥ مِن طِينٍ ﴿٧٦﴾

77. (అల్లాహ్) అన్నాడు: "ఇక ఇక్కడి నుండి వెళ్ళిపో! నిశ్చయంగా నీవుభ్రష్టుడవు.

قَالَ فَٱخْرُجْ مِنْهَا فَإِنَّكَ رَجِيمٌ ﴿٧٧﴾

78. "మరియు నిశ్చయంగా, తీర్పుదినం వరకు నీపై నా శాపం (బహిష్కారం) ఉంటుంది."

وَإِنَّ عَلَيْكَ لَعْنَتِىٓ إِلَىٰ يَوْمِ ٱلدِّينِ ﴿٧٨﴾

79. (అప్పుడు ఇబ్లీస్) ఇలా మనవి చేసుకున్నాడు: "ఓ నా ప్రభూ! మృతులు తిరిగి లేపబడే దినంవరకు నాకు వ్యవధినివ్వు!"

قَالَ رَبِّ فَأَنظِرْنِىٓ إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿٧٩﴾

80. (అల్లాహ్) సెలవిచ్చాడు: "సరే! నీకు వ్యవధి ఇవ్వబడుతోంది!

قَالَ فَإِنَّكَ مِنَ ٱلْمُنظَرِينَ ﴿٨٠﴾

81. "ఆ నియమితదినపు ఆ గడువు వచ్చే వరకు."

إِلَىٰ يَوْمِ ٱلْوَقْتِ ٱلْمَعْلُومِ ﴿٨١﴾

82. (ఇబ్లీస్) అన్నాడు: "నీ శక్తి సాక్షిగా నేను వారందరినీ తప్పుదారి పట్టిస్తాను;

قَالَ فَبِعِزَّتِكَ لَأُغْوِيَنَّهُمْ أَجْمَعِينَ ﴿٨٢﴾

83. "వారిలోనుండి నీవు ఎన్నుకున్న నీ దాసుల్ని తప్ప!"

إِلَّا عِبَادَكَ مِنْهُمُ ٱلْمُخْلَصِينَ ﴿٨٣﴾

ఉండి కూడా అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను శిరసావహించలేదు, కాబట్టి అల్లాహ్ (సు.తా.) అతన్ని శపించాడు (బహిష్కరించాడు).

www.Quranpdf.blogspot.in

قَالَ فَالْحَقُّ وَالْحَقَّ أَقُولُ ﴿٨٤﴾

84. (అల్లాహ్) అన్నాడు: ''అయితే సత్యం ఇదే! మరియు నేను సత్యంపలుకుతున్నాను;

لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنكَ وَمِمَّن تَبِعَكَ مِنْهُمْ أَجْمَعِينَ ﴿٨٥﴾

85. ''నీవు మరియు వారిలోనుండి నిన్ను అనుసరించే వారందరితో నేను నరకాన్ని నింపుతాను!''

قُلْ مَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَا أَنَا مِنَ الْمُتَكَلِّفِينَ ﴿٨٦﴾

86. (ఓ ప్రవక్తా!) వారితో అను: ''నేను దీని (ఈ సందేశం) కొరకు మీనుండి, ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటంలేదు మరియు నేను వంచకులలోనివాడను కాను.

إِنْ هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَالَمِينَ ﴿٨٧﴾

87. ''ఇది (ఈ ఖుర్ఆన్) సమస్తలోకాల వారందరికీ కేవలం ఒక జ్ఞాపిక (హితబోధ)!

وَلَتَعْلَمُنَّ نَبَأَهُ بَعْدَ حِينٍ ﴿٨٨﴾

88. ''మరియు అచిరకాలంలోనే దీని ఉద్దేశాన్ని (వార్తను) మీరు తప్పక తెలుసుకుంటారు.''

www.Quranpdf.blogspot.in

39. సూరహ్ అ'జ్-'జుమర్

سُورَةُ الزُّمَر

'జుమరున్: అంటే గుంపులు, సముదాయం, సమూహం లేక సైనికులు అని అర్థం. ఈ సూరహ్ మధ్య మక్కా కాలంలో అవతరింపజేయబడింది. ఇందులో 75 ఆయతులు ఉన్నాయి. ఈ పదం 71-73 ఆయత్‌లలో వచ్చింది. అల్లాహ్ (సు.తా.) ఉనికి మరియు ఆయన ఏకత్వం, సృష్టియొక్క ప్రతి దానిలో విశదమౌతోంది. ఎన్నో ఆయతులు అంతిమ ఘడియను గురించి కూడా వివరిస్తున్నాయి. దైవప్రవక్త ('స'అస) ప్రతి రాత్రి నమా'జ్‌లో సూరహ్ అల్-ఇస్రా (17) మరియు ఈ సూరహ్ చదివేవారు. (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం). ఈ అనుక్రమంలో ఇది చివరి (ఆరవ) సూరహ్.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْحَكِيْمِ ①

1. ఈ గ్రంథ (ఖుర్ఆన్) అవతరణ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడైన అల్లాహ్ తరఫునుండి జరిగింది.

اِنَّآ اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ فَاعْبُدِ اللّٰهَ مُخْلِصًا لَّهُ الدِّيْنَ ②

2. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా మేము ఈ గ్రంథాన్ని, సత్యంతో నీపై అవతరింపజేశాము. కావున నీవు అల్లాహ్‌నే ఆరాధిస్తూ నీభక్తిని కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకో!

اَلَا لِلّٰهِ الدِّيْنُ الْخَالِصُ ۭ وَالَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَاۗءَ ۘ مَا نَعْبُدُهُمْ اِلَّا لِيُقَرِّبُوْنَآ اِلَى اللّٰهِ زُلْفٰى ۭ اِنَّ اللّٰهَ يَحْكُمُ بَيْنَهُمْ فِيْ مَا هُمْ فِيْهِ يَخْتَلِفُوْنَ ڛ اِنَّ اللّٰهَ لَا يَهْدِيْ مَنْ هُوَ كٰذِبٌ كَفَّارٌ ③

3. వినండి! భక్తి కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ప్రత్యేకించబడింది! ఇక ఆయనను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకునే వారు (ఇలా అంటారు): "వారు మమ్మల్ని అల్లాహ్ సాన్నిధ్యానికి చేర్చుతారని మాత్రమే మేము వారిని ఆరాధిస్తున్నాము!"[1] నిశ్చయంగా అల్లాహ్ వారిలో ఉన్న భేదాభిప్రాయాలకు

---

1. సిఫారస్: అల్లాహ్ (సు.తా.) దగ్గర ఎవరి సిఫారసూ చెల్లదు. ఆయన అనుమతించిన వారి సిఫారస్ తప్ప! వారు దైవదూతలు గానీ ప్రవక్తలు గానీ లేక సత్పురుషులు కావచ్చు. కాని ముఖ్య విషయమేమిటంటే, అల్లాహ్ (సు.తా.), తనకు తప్ప ఇతరులకు ఆరాధన / దాస్యం, చేయటాన్ని ఎన్నటికీ క్షమించడు. దైవత్వంలో ఆయనకు భాగస్వాములను కల్పిస్తే, ఆయన (సు.తా.) దానిని ఎన్నటికీ క్షమించడు. అది తప్ప ఇతర ఏ పాపాన్నైనా, తానుకోరిన వారిని క్షమించవచ్చు!

www.Quranpdf.blogspot.in

తగినట్లుగా వారి మధ్య తీర్పు చేస్తాడు.[1] నిశ్చయంగా, అల్లాహ్ అసత్యవాదికి, కృతఘ్నునికి మార్గదర్శకత్వం చేయడు.[2]

لَوْ أَرَادَ اللَّهُ أَنْ يَتَّخِذَ وَلَدًا لَاصْطَفَىٰ مِمَّا يَخْلُقُ
مَا يَشَاءُ ۚ سُبْحَانَهُ ۖ هُوَ اللَّهُ الْوَاحِدُ الْقَهَّارُ ﴿٤﴾

4. ఒకవేళ అల్లాహ్ ఎవరినైనా కుమారునిగా చేసుకోదలిస్తే,[3] తన సృష్టిలో తాను కోరిన వానిని ఎన్నుకొని ఉండేవాడు. ఆయన సర్వలోపాలకు అతీతుడు. ఆయన, అల్లాహ్! అద్వితీయుడు, తనసృష్టి మీద సంపూర్ణ అధికారం (ప్రాబల్యం) గలవాడు.[4]

خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ بِالْحَقِّ ۖ يُكَوِّرُ اللَّيْلَ عَلَى
النَّهَارِ وَيُكَوِّرُ النَّهَارَ عَلَى اللَّيْلِ ۖ وَسَخَّرَ الشَّمْسَ
وَالْقَمَرَ ۖ كُلٌّ يَجْرِي لِأَجَلٍ مُسَمًّى ۗ
أَلَا هُوَ الْعَزِيزُ الْغَفَّارُ ﴿٥﴾

5. ఆయన ఆకాశాలను మరియు భూమిని సత్యంతో సృష్టించాడు.[5] ఆయన రాత్రిని పగటిమీద చుట్టుతున్నాడు. మరియు పగటిని రాత్రిమీద చుట్టుతున్నాడు.[6] సూర్యుణ్ణి మరియు చంద్రుణ్ణి నియమబద్ధులుగా చేసిఉంచాడు. వాటిలో ప్రతిఒక్కటీ ఒక నిర్ణీతకాలంలో (నిర్ణీతపరిధిలో) పయనిస్తున్నాయి. వినండి! ఆయన, సర్వశక్తిమంతుడు, క్షమించేవాడు.

خَلَقَكُمْ مِنْ نَفْسٍ وَاحِدَةٍ ثُمَّ جَعَلَ مِنْهَا زَوْجَهَا
وَأَنْزَلَ لَكُمْ مِنَ الْأَنْعَامِ ثَمَانِيَةَ أَزْوَاجٍ ۚ يَخْلُقُكُمْ فِي
بُطُونِ أُمَّهَاتِكُمْ خَلْقًا مِنْ بَعْدِ خَلْقٍ فِي ظُلُمَاتٍ ثَلَاثٍ ۚ
ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ لَهُ الْمُلْكُ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَأَنَّىٰ

6. ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి (ఆదమ్) నుండి సృష్టించాడు. తరువాత అతని నుండి అతని జంట('జౌజ)ను పుట్టించాడు.[7] మరియు మీ కొరకు ఎనిమిది జతల (ఆడ-మగ) పశువులను పుట్టించాడు.[8]

---

1. అంటే ఆరాధించిన వారి మరియు ఆరాధించబడే వారి మధ్య, తీర్పు చేస్తాడు. ఇంకా చూడండి, 34:31-33.

2. చూడండి, 6:22-24.

3. చూడండి, 6:100 అల్లాహ్ (సు.తా.) సంతానపు లోభానికి అతీతుడు. నిరపేక్షాపరుడు.

4. చూడండి, 6:18 వ్యాఖ్యానం 1.

5. చూడండి, 10:5.

6. చూడండి, 7:54.

7. చూడండి, 4:1. 'జౌజ: అంటే, జంట, జత, సహచరి, సహవాసి అనే అర్థాలున్నాయి.

8. అంటే గొర్రె, మేక, ఆవు మరియు ఒంటె. ఇవి ఆడ-మగ కలిసి ఎనిమిది అవుతాయి, వివరాలు 6:143-144లలో వచ్చాయి.

www.Quranpdf.blogspot.in

تُصْرَفُونَ ۝

ఆయన మిమ్మల్ని మీ తల్లుల గర్భాలలో మూడు చీకటి తెరలలో ఒక రూపం తరువాత మరొక రూపాన్ని ఇచ్చాడు.[1] ఆయనే అల్లాహ్! మీ ప్రభువు విశ్వాధిపత్యం ఆయనదే, ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. అలాంటప్పుడు మీరు ఎలా (సత్యంనుండి) తప్పించబడుతున్నారు?

اِنْ تَكْفُرُوْا فَاِنَّ اللّٰهَ غَنِيٌّ عَنْكُمْ ۟ وَلَا يَرْضٰى
لِعِبَادِهِ الْكُفْرَ ۚ وَاِنْ تَشْكُرُوْا يَرْضَهُ لَكُمْ ؕ وَلَا تَزِرُ
وَازِرَةٌ وِّزْرَ اُخْرٰى ؕ ثُمَّ اِلٰى رَبِّكُمْ مَّرْجِعُكُمْ فَيُنَبِّئُكُمْ
بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ؕ اِنَّهٗ عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ۝

7. ఒకవేళ మీరు సత్యాన్ని తిరస్కరిస్తే, నిశ్చయంగా, అల్లాహ్ మీ అక్కర లేని వాడు.[2] మరియు ఆయన తన దాసులు సత్యతిరస్కార వైఖరిని అవలంబించడాన్ని ఇష్టపడడు. మరియు మీరు కృతజ్ఞులైనట్లయితే ఆయన మీ పట్ల ఎంతో సంతోషపడతాడు. మరియు బరువు మోసేవాడు ఎవ్వడూ ఇతరుల బరువును మోయడు.[3] చివరకు మీరందరికీ, మీ ప్రభువు వైపునకే మరల వలసి ఉంది! అప్పుడు ఆయన, మీరు ఏమేమి చేస్తూఉండేవారో మీకు తెలియజేస్తాడు. నిశ్చయంగా, ఆయనకు హృదయాలలో ఉన్న విషయాలన్నీ బాగా తెలుసు. (7/8)

وَاِذَا مَسَّ الْاِنْسَانَ ضُرٌّ دَعَا رَبَّهٗ مُنِيْبًا اِلَيْهِ ثُمَّ
اِذَا خَوَّلَهٗ نِعْمَةً مِّنْهُ نَسِيَ مَا كَانَ يَدْعُوْۤا اِلَيْهِ مِنْ
قَبْلُ وَجَعَلَ لِلّٰهِ اَنْدَادًا لِّيُضِلَّ عَنْ سَبِيْلِهٖ ؕ قُلْ
تَمَتَّعْ بِكُفْرِكَ قَلِيْلًا ۖۗ اِنَّكَ مِنْ اَصْحٰبِ النَّارِ ۝

8. * మానవునికి ఏదైనా కష్టం కలిగినప్పుడు అతడు పశ్చాత్తాపంతో తన ప్రభువు వైపునకు మరలి ఆయనను వేడుకుంటాడు. తరువాత ఆయన (అల్లాహ్) అతనికి తన అనుగ్రహాన్ని ప్రసాదించినప్పుడు, అతడు పూర్వం దేనిని గురించి వేడుకుంటూ

---

1. ఈ తెరలు: 1) తల్లి కడుపు (Abdominal Wall), 2) గర్భాశయం (Uterine Wall), 3) మావిపొర (Amniotic Membrane). ఇంకా చూడండి, 22:5, 23:12-14.

2. చూడండి, 14:8.

3. ఈ వాక్యం ఖుర్ఆన్‌లో ఐదుసార్లు వచ్చింది. ఇక్కడ మరియు 6:164, 17:15, 35:18, మరియు 53:38. ఇది: 'ఏసు క్రీస్తు, క్రైస్తవులందరి పాపభారాన్ని భరిస్తారు.' అని క్రైస్తవులు అనే సిద్ధాంతాన్ని ఖండిస్తోంది.

www.Quranpdf.blogspot.in

ఉండేవాడో దానిని మరచిపోతాడు మరియు అల్లాహ్‌కు సాటికల్పించి, (ఇతరులను) ఆయన మార్గంనుండి తప్పిస్తాడు.[1] (అలాంటి వానితో) ఇలా అను: "నీవు, నీ సత్యతిరస్కార వైఖరితో కొంతకాలం సంతోషపడు. నిశ్చయంగా, నీవు నరకవాసుల్లోని వాడవు అవుతావు!"

أَمَّنْ هُوَ قَانِتٌ آنَاءَ اللَّيْلِ سَاجِدًا وَقَائِمًا يَحْذَرُ الْآخِرَةَ وَيَرْجُو رَحْمَةَ رَبِّهِ ۗ قُلْ هَلْ يَسْتَوِي الَّذِينَ يَعْلَمُونَ وَالَّذِينَ لَا يَعْلَمُونَ ۗ إِنَّمَا يَتَذَكَّرُ أُولُو الْأَلْبَابِ ﴿٩﴾

9. ఏమీ? ఎవడైతే శ్రద్ధతో రాత్రి ఘడియలలో సాష్టాంగం (సజ్దా) చేస్తూ మరియు నిలిచి (నమా'జ్) చేస్తూ, పరలోక (జీవిత)మును గురించి భయపడుతూ, తన ప్రభువు కారుణ్యాన్ని ఆశిస్తూ ఉంటాడో! (అలాంటి వాడు, అలా చేయని వాడితో సమానుడా)? వారిని అడుగు: "ఏమీ? విజ్ఞానులు మరియు అజ్ఞానులు సరిసమానులు కాగలరా? వాస్తవానికి బుద్ధిమంతులే హితబోధ స్వీకరిస్తారు.

قُلْ يَا عِبَادِ الَّذِينَ آمَنُوا اتَّقُوا رَبَّكُمْ ۚ لِلَّذِينَ أَحْسَنُوا فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةٌ ۗ وَأَرْضُ اللَّهِ وَاسِعَةٌ ۗ إِنَّمَا يُوَفَّى الصَّابِرُونَ أَجْرَهُمْ بِغَيْرِ حِسَابٍ ﴿١٠﴾

10. (ఓ ము'హమ్మద్! అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడని అను): "ఓ విశ్వసించిన నా దాసులారా! మీ ప్రభువునందు భయభక్తులు కలిగిఉండండి. ఎవరైతే ఈలోకంలో సత్పురుషులై ఉంటారో (వారికి పరలోకంలో) మేలు జరుగుతుంది. మరియు అల్లాహ్ భూమి చాలా విశాలమైనది.[2] నిశ్చయంగా, సహనంవహించిన వారికి లెక్కలేనంత ప్రతిఫలం ఇవ్వబడుతుంది."

قُلْ إِنِّي أُمِرْتُ أَنْ أَعْبُدَ اللَّهَ مُخْلِصًا لَهُ الدِّينَ ﴿١١﴾

11. (ఓ ము'హమ్మద్! ఇంకా) ఇలా అను: "నిశ్చయంగా, నేను అల్లాహ్‌ను మాత్రమే

---

1. చూడండి, 2:22.

2. పాపం మరియు సత్యతిరస్కారం నుండి - పుణ్యం, సత్యం మరియు అల్లాహ్ (సు.తా.) వైపునకు - మరలే అవకాశం ఎల్లప్పుడూ ఉంది. ఇదే వాస్తవమైన 'హిజ్రత్' వలసపోవటం. ఇంకా చూడండి, 4:97. ఒక వ్యక్తికి తన నివాసస్థలంలో ఉంటూ ఈమాన్‌పై ఉండటం దుర్భరమైతే! అతడు ఇతర చోట్లకు హిజ్రత్ చేసి తన ధర్మాన్ని కాపాడుకోవాలి.

www.Quranpdf.blogspot.in

ఆరాధిస్తూ, నా భక్తిని కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని ఆజ్ఞాపించబడ్డాను.

وَأُمِرْتُ لِأَنْ أَكُونَ أَوَّلَ الْمُسْلِمِينَ ﴿١٢﴾

12. "మరియు నేను అందరికంటే ముందు (అల్లాహ్ కు) విధేయుడను (ముస్లింను) అయిఉండాలి." అని కూడా ఆజ్ఞాపించబడ్డాను.

قُلْ إِنِّي أَخَافُ إِنْ عَصَيْتُ رَبِّي عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٣﴾

13. (ఇంకా) ఇలా అను: "ఒకవేళ నేను నా ప్రభువుకు అవిధేయుడనైతే ఆ మహాదినపు శిక్షకు గురిఅవుతానని భయపడుతున్నాను."

قُلِ اللَّهَ أَعْبُدُ مُخْلِصًا لَهُ دِينِي ﴿١٤﴾

14. (ఇంకా) ఇలా అను: "నేను కేవలం అల్లాహ్‌నే ఆరాధిస్తూ నాభక్తిని (ఆరాధనను) కేవలం ఆయనకొరకే ప్రత్యేకించుకుంటాను;

فَاعْبُدُوا مَا شِئْتُمْ مِنْ دُونِهِ ۗ قُلْ إِنَّ الْخَاسِرِينَ الَّذِينَ خَسِرُوا أَنْفُسَهُمْ وَأَهْلِيهِمْ يَوْمَ الْقِيَامَةِ ۗ أَلَا ذَٰلِكَ هُوَ الْخُسْرَانُ الْمُبِينُ ﴿١٥﴾

15. "కావున మీరు ఆయనను వదలి మీకు ఇష్టమైన వారిని ఆరాధించండి!" ఇంకా ఇలాఅను: "పునరుత్థానదినమున తమకు తాము మరియు తమ కుటుంబంవారికి నష్టం కలిగించుకున్న వారే, నిశ్చయంగా నష్టపడ్డవారు. వాస్తవానికి అదే స్పష్టమైన నష్టం!"

لَهُمْ مِنْ فَوْقِهِمْ ظُلَلٌ مِنَ النَّارِ وَمِنْ تَحْتِهِمْ ظُلَلٌ ۚ ذَٰلِكَ يُخَوِّفُ اللَّهُ بِهِ عِبَادَهُ ۚ يَا عِبَادِ فَاتَّقُونِ ﴿١٦﴾

16. వారిని, వారిపై నుండి అగ్ని జ్వాలలు క్రమ్ముకుంటాయి మరియు వారి క్రింది నుండి (అగ్నిజ్వాలలు) క్రమ్ముకుంటాయి. ఈ విధంగా, అల్లాహ్ తన దాసులను భయపెడుతున్నాడు:[1] "ఓ నా దాసులారా! నా పట్ల మాత్రమే భయభక్తులు కలిగి ఉండండి."

وَالَّذِينَ اجْتَنَبُوا الطَّاغُوتَ أَنْ يَعْبُدُوهَا وَأَنَابُوا إِلَى اللَّهِ لَهُمُ الْبُشْرَىٰ ۚ فَبَشِّرْ عِبَادِ ﴿١٧﴾

17. మరియు ఎవరైతే కల్పితదైవాలను ('తాగూత్) త్యజించి, వాటిని ఆరాధించకుండా, పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపునకు మరలుతారో!

---

1. ఇక్కడ అల్లాహ్ (సు.తా.) తన దాసులను మరొకసారి: 'నరకాగ్ని నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి.' అని హెచ్చరిస్తున్నాడు. ఈ విధమైన హెచ్చరిక ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చింది. చూడండి, 74:35-36.

వారికి శుభవార్త ఉంది.[1] కావున నా దాసులకు ఈ శుభవార్తను ఇవ్వు.

الَّذِينَ يَسْتَمِعُونَ الْقَوْلَ فَيَتَّبِعُونَ أَحْسَنَهُ ۚ أُولَٰئِكَ الَّذِينَ هَدَاهُمُ اللَّهُ ۖ وَأُولَٰئِكَ هُمْ أُولُو الْأَلْبَابِ ﴿١٨﴾

18. ఎవరైతే మాటను శ్రద్ధగా విని, అందులోని ఉత్తమమైన దానిని అనుసరిస్తారో! అలాంటి వారే, అల్లాహ్ మార్గదర్శకత్వం పొందినవారు. మరియు అలాంటివారే బుద్ధిమంతులు.

أَفَمَنْ حَقَّ عَلَيْهِ كَلِمَةُ الْعَذَابِ أَفَأَنْتَ تُنْقِذُ مَنْ فِي النَّارِ ﴿١٩﴾

19. ఏమీ? ఎవడిని గురించి అయితే ఆయన (అల్లాహ్ తరఫునుండి) శిక్ష నిర్ణయించబడి ఉందో, వానిని నీవు నరకాగ్నిలో నుండి బయటికి తీయగలవా?

لَٰكِنِ الَّذِينَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ غُرَفٌ مِنْ فَوْقِهَا غُرَفٌ مَبْنِيَّةٌ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ ۖ وَعْدَ اللَّهِ ۖ لَا يُخْلِفُ اللَّهُ الْمِيعَادَ ﴿٢٠﴾

20. కాని ఎవరైతే తమ ప్రభువు యెడల భయభక్తులు కలిగిఉన్నారో! వారికొరకు అంతస్తుపై అంతస్తుగా, కట్టబడిన ఎత్తైన భవనాలు ఉంటాయి. వాటి క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. ఇది అల్లాహ్ వాగ్దానం. అల్లాహ్ తన వాగ్దానాన్ని ఎన్నడూ భంగపరచడు.

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَسَلَكَهُ يَنَابِيعَ فِي الْأَرْضِ ثُمَّ يُخْرِجُ بِهِ زَرْعًا مُخْتَلِفًا أَلْوَانُهُ ثُمَّ يَهِيجُ فَتَرَاهُ مُصْفَرًّا ثُمَّ يَجْعَلُهُ حُطَامًا ۚ إِنَّ فِي ذَٰلِكَ لَذِكْرَىٰ لِأُولِي الْأَلْبَابِ ﴿٢١﴾

21. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, అల్లాహ్ ఆకాశం నుండి నీటిని కురిపించి, తరువాత దానిని భూమిలో ఊటలుగా ప్రవహింపజేస్తున్నాడని? ఆ తరువాత దానివల్ల వివిధ రంగుల వృక్షకోటిని ఉత్పత్తిచేస్తాడు. ఆ తరువాత అది ఎండిపోయినపుడు, నీవు దానిని పసుపురంగుగా మారిపోవటాన్ని చూస్తావు. చివరకు ఆయన దానిని పొట్టుగా మార్చివేస్తాడు. నిశ్చయంగా, ఇందులో బుద్ధిమంతులకు హితబోధ ఉంది.

أَفَمَنْ شَرَحَ اللَّهُ صَدْرَهُ لِلْإِسْلَامِ فَهُوَ عَلَىٰ نُورٍ مِنْ

22. ఏమీ? ఏ వ్యక్తి హృదయాన్నైతే అల్లాహ్ విధేయత (ఇస్లామ్) కొరకు తెరుస్తాడో,

1. చూడండి, 10:62-64.

www.Quranpdf.blogspot.in

رَبِّهٖ ؕ فَوَيۡلٌ لِّلۡقٰسِيَةِ قُلُوۡبُهُمۡ مِّنۡ ذِكۡرِ اللّٰهِ ؕ
اُولٰٓـئِكَ فِىۡ ضَلٰلٍ مُّبِيۡنٍ ﴿۲۲﴾

అతడు తన ప్రభువు చూపిన వెలుగులో నడుస్తూ ఉంటాడో (అలాంటివాడు సత్యతిరస్కారితో సమానుడు కాగలడా?) ఎవరి హృదయాలైతే అల్లాహ్ హితోపదేశం పట్ల కఠినమైపోయాయో, అలాంటి వారికి వినాశం ఉంది. అలాంటివారు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిఉన్నారు!

اَللّٰهُ نَزَّلَ اَحۡسَنَ الۡحَدِيۡثِ كِتٰبًا مُّتَشَابِهًا مَّثَانِىَ ۖ
تَقۡشَعِرُّ مِنۡهُ جُلُوۡدُ الَّذِيۡنَ يَخۡشَوۡنَ رَبَّهُمۡ ۚ ثُمَّ
تَلِيۡنُ جُلُوۡدُهُمۡ وَقُلُوۡبُهُمۡ اِلٰى ذِكۡرِ اللّٰهِ ؕ ذٰلِكَ
هُدَى اللّٰهِ يَهۡدِىۡ بِهٖ مَنۡ يَّشَآءُ ؕ وَمَنۡ يُّضۡلِلِ
اللّٰهُ فَمَا لَهٗ مِنۡ هَادٍ ﴿۲۳﴾

23. అల్లాహ్ సర్వశ్రేష్ఠమైన బోధనను ఒక గ్రంథరూపంలో అవతరింపజేశాడు. దానిలో ఒకేరకమైన (వచనాలను) మాటి మాటికీ ఎన్నోవిధాలుగా (విశదీకరించాడు).[1] తమ ప్రభువుకు భయపడేవారి శరీరాలు (చర్మాలు) దానితో (ఆ పఠనంతో) గజగజ వణకుతాయి. కాని తరువాత వారిచర్మాలు మరియు వారి హృదయాలు అల్లాహ్ ధ్యానం వలన మెత్తబడతాయి. ఇది అల్లాహ్ మార్గదర్శకత్వం. ఆయన దీనితో తాను కోరిన వారికి మార్గదర్శకత్వంచేస్తాడు. మరియు ఏ వ్యక్తిని అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదలుతాడో అతనికి మార్గదర్శకుడు ఎవ్వడూ ఉండడూ.[2]

اَفَمَنۡ يَّتَّقِىۡ بِوَجۡهِهٖ سُوۡٓءَ الۡعَذَابِ يَوۡمَ الۡقِيٰمَةِ ؕ
وَقِيۡلَ لِلظّٰلِمِيۡنَ ذُوۡقُوۡا مَا كُنۡتُمۡ تَكۡسِبُوۡنَ ﴿۲۴﴾

24. ఏమీ? పునరుత్థానదినపు కఠినమైన శిక్షను తన ముఖంతో కాపాడుకోవలసిన వాడు (స్వర్గంలో ప్రవేశించేవానితో సమానుడా)? మరియు (ఆ రోజు) దుర్మార్గులతో ఇలా అనబడుతుంది: "మీరు సంపాదించిన దానిని రుచిచూడండి."

كَذَّبَ الَّذِيۡنَ مِنۡ قَبۡلِهِمۡ فَاَتٰٮهُمُ الۡعَذَابُ
مِنۡ حَيۡثُ لَا يَشۡعُرُوۡنَ ﴿۲۵﴾

25. వీరికి పూర్వమున్న వారు కూడా (అల్లాహ్ సందేశాలను) అబద్ధాలని తిరస్కరించారు, కాబట్టి వారు ఊహించలేని దిశనుండి వారిపై

---

1. చూడండి, 4:82 మరియు 25:32.

2. చూడండి, 14:4.

www.Quranpdf.blogspot.in

శిక్ష వచ్చిపడింది.

فَأَذَاقَهُمُ اللَّهُ الْخِزْيَ فِي الْحَيَاةِ الدُّنْيَا ۖ وَلَعَذَابُ
الْآخِرَةِ أَكْبَرُ ۚ لَوْ كَانُوا يَعْلَمُونَ ٢٦

26. ఈ విధంగా, అల్లాహ్ వారికి ఇహలోక జీవితంలో కూడా అవమానాన్ని రుచి చూపాడు.[1] మరియు వారి పరలోక శిక్ష దీనికంటే ఎంతో ఘోరమైనదిగా ఉంటుంది. వారు ఇది గ్రహిస్తే ఎంత బాగుండేది!

وَلَقَدْ ضَرَبْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ مِن
كُلِّ مَثَلٍ لَّعَلَّهُمْ يَتَذَكَّرُونَ ٢٧

27. మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌లో ప్రజలకొరకు అనేకరకాల దృష్టాంతాలు పేర్కొన్నాము, బహుశా వారు గుణపాఠం నేర్చుకుంటారని;

قُرْآنًا عَرَبِيًّا غَيْرَ ذِي عِوَجٍ لَّعَلَّهُمْ يَتَّقُونَ ٢٨

28. 'అరబ్బీభాషలో ఉన్న ఈ ఖుర్ఆన్‌ను,[2] ఏ విధమైన వక్రత లేకుండా అవతరింపజేశాము; బహుశా వారు దైవభీతి కలిగివుంటారని.

ضَرَبَ اللَّهُ مَثَلًا رَّجُلًا فِيهِ شُرَكَاءُ مُتَشَاكِسُونَ
وَرَجُلًا سَلَمًا لِّرَجُلٍ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا ۚ الْحَمْدُ لِلَّهِ ۚ
بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ٢٩

29. అల్లాహ్ ఒక దృష్టాంతం ఇస్తున్నాడు: ఒక మానవుడు (బానిస) పరస్పరం విరోధమున్న ఎంతోమంది యజమానులకు చెందినవాడు. మరొక మానవుడు (బానిస) పూర్తిగా ఒకేఒక్క యజమానికి చెందిన వాడు. వారిద్దరి పరిస్థితి సమానంగా ఉంటుందా?[3] సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే! కాని వారిలో చాలా మందికి ఇది తెలియదు.

إِنَّكَ مَيِّتٌ وَإِنَّهُم مَّيِّتُونَ ٣٠

30. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, (ఒక రోజు) నీవు మరణిస్తావు. మరియు నిశ్చయంగా, వారు కూడా మరణిస్తారు.[4]

---

1. చూడండి, 16:26.

2. చూడండి, 12:2, 13:37, 14:4, మరియు 41:44.

3. ఇదే విధంగా ఎంతోమంది దైవాలను ఆరాధించేవాడు, ఒకే అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించే వాడితో సమానుడుకాలేడు. బహుదైవారాధకుడు ఎల్లప్పుడు వారి కలహాలలో మునిగిఉంటాడు.

4. చూడండి, 3:144 ఇతర మానవుల వలే దైవప్రవక్త('స'అస)కు కూడా మరణం వచ్చింది. పునరుత్థాన దినం వరకు అతను కూడా బర్'జఖ్‌లో ఉంటారు.

www.Quranpdf.blogspot.in

ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ عِندَ رَبِّكُمْ تَخْتَصِمُونَ ٣١

31. ఆ తరువాత నిశ్చయంగా పునరుత్థాన దినమున మీరంతా మీ ప్రభువు సమక్షంలో మీ వివాదాలను విన్నవించు కుంటారు.

فَمَنْ أَظْلَمُ مِمَّن كَذَبَ عَلَى اللَّهِ وَكَذَّبَ
بِالصِّدْقِ إِذْ جَاءَهُ ۚ أَلَيْسَ فِي جَهَنَّمَ مَثْوًى
لِّلْكَافِرِينَ ٣٢

32. (*) ఇక అల్లాహ్‌ను గురించి అసత్యం కల్పించి, సత్యం తనముందుకు వచ్చి నప్పుడు దానిని తిరస్కరించే వానికంటే పరమ దుర్మార్గుడెవడు? అందుకే! సత్య తిరస్కారులకు కేవలం నరకంలోనే కదా నివాసం ఉండేది?

وَالَّذِي جَاءَ بِالصِّدْقِ وَصَدَّقَ بِهِ ۙ أُولَٰئِكَ
هُمُ الْمُتَّقُونَ ٣٣

33. మరియు సత్యాన్ని తెచ్చిన వాడూ మరియు దానిని హృదయపూర్వకంగా నమ్మిన వాడూ, ఇలాంటివారే దైవభీతి గలవారు.

لَهُم مَّا يَشَاءُونَ عِندَ رَبِّهِمْ ۚ ذَٰلِكَ جَزَاءُ
الْمُحْسِنِينَ ٣٤

34. వారికి తమ ప్రభువువద్ద వారు కోరిందంతా లభిస్తుంది. ఇదే సజ్జనులకు దొరికే ప్రతిఫలం.[1]

لِيُكَفِّرَ اللَّهُ عَنْهُمْ أَسْوَأَ الَّذِي عَمِلُوا وَيَجْزِيَهُمْ
أَجْرَهُم بِأَحْسَنِ الَّذِي كَانُوا يَعْمَلُونَ ٣٥

35. దానికి బదులుగా అల్లాహ్, వారు చేసిన ఘోరపాపకార్యాలను రద్దు చేయటానికి మరియు వారు చేస్తూవచ్చిన మంచిపనులకు అత్యుత్తమ ప్రతిఫలం ఇవ్వటానికి!

أَلَيْسَ اللَّهُ بِكَافٍ عَبْدَهُ ۖ وَيُخَوِّفُونَكَ بِالَّذِينَ مِن
دُونِهِ ۚ وَمَن يُضْلِلِ اللَّهُ فَمَا لَهُ مِنْ هَادٍ ٣٦

36. ఏమీ? అల్లాహ్ తన దాసునికి చాలడా? అయినా వారు ఆయన (అల్లాహ్)ను విడిచి, ఇతరులను గురించి నిన్ను భయపెడుతున్నారు. మరియు అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో పడనిచ్చిన వానికి మార్గదర్శకుడు ఎవ్వడూ ఉండడు.

وَمَن يَهْدِ اللَّهُ فَمَا لَهُ مِن مُّضِلٍّ ۗ أَلَيْسَ اللَّهُ

37. మరియు అల్లాహ్ మార్గదర్శకత్వం

---

1. ము'హ్సినీన్: దీనికి సజ్జనులు, పుణ్యవంతులు, సత్పురుషులు మొదలైన అర్థాలున్నాయి. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'మీరు అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించేటప్పుడు మీరు ఆయన (సు.తా.)ను చూస్తున్నారని భావించండి. అది సాధ్యం కాకపోతే కనీసం ఆయన (సు.తా.) మిమ్మల్నిచూస్తున్నాడని భావించండి. (అన్ త'అబుదల్లాహ్ క అన్నక తరాహు; ఫ ఇన్ లమ్ తకున్ తరాహు, ఫ ఇన్నహు యరాక).'

www.Quranpdf.blogspot.in

بِعَزِيزٍ ذِي انْتِقَامٍ ﴿٣٧﴾

చేసిన వానిని, మార్గభ్రష్టుడు చేయగల వాడెవ్వడూ లేడు! ఏమీ? అల్లాహ్ సర్వశక్తి మంతుడు, ప్రతీకారం చేయగలవాడు కాడా?

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ
لَيَقُولُنَّ اللَّهُ ۚ قُلْ أَفَرَأَيْتُم مَّا تَدْعُونَ
مِن دُونِ اللَّهِ إِنْ أَرَادَنِيَ اللَّهُ بِضُرٍّ هَلْ هُنَّ
كَاشِفَاتُ ضُرِّهِ أَوْ أَرَادَنِي بِرَحْمَةٍ هَلْ هُنَّ
مُمْسِكَاتُ رَحْمَتِهِ ۚ قُلْ حَسْبِيَ اللَّهُ ۖ
عَلَيْهِ يَتَوَكَّلُ الْمُتَوَكِّلُونَ ﴿٣٨﴾

38. మరియు ఒకవేళ నీవు వారితో: "భూమ్యాకాశాలను సృష్టించింది ఎవరు?" అని అడిగితే, వారు నిశ్చయంగా: "అల్లాహ్!" అని అంటారు.[1] వారిని ఇలా అడుగు: "ఏమీ? మీరు ఆలోచించరా? అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించేవి - అల్లాహ్ నాకు కీడు చేయదలచుకుంటే - ఆయన కీడునుండి, నన్ను తప్పించగలవా? లేక, ఆయన (అల్లాహ్) నన్ను కరుణించగోరితే ఇవి ఆయన కారుణ్యాన్ని ఆపగలవా?" వారితో ఇంకా ఇలా అను: "నాకు కేవలం అల్లాహ్ చాలు! ఆయన (అల్లాహ్)ను నమ్మేవారు (విశ్వాసులు), కేవలం ఆయన మీదే నమ్మకముంచుకుంటారు."

قُلْ يَا قَوْمِ اعْمَلُوا عَلَىٰ مَكَانَتِكُمْ إِنِّي عَامِلٌ ۖ
فَسَوْفَ تَعْلَمُونَ ﴿٣٩﴾

39. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "నా జాతి ప్రజలారా! మీరు మీ ఇష్ట ప్రకారం మీపని చేస్తూ ఉండండి; నిశ్చయంగా, నేనూ నాపని చేస్తూఉంటాను. తరువాత మీరు తెలుసుకోగలరు;

مَن يَأْتِيهِ عَذَابٌ يُخْزِيهِ وَيَحِلُّ عَلَيْهِ عَذَابٌ
مُّقِيمٌ ﴿٤٠﴾

40. "(ఇహలోకంలో) ఎవరిమీద అవమాన కరమైన శిక్ష వచ్చిపడుతుందో మరియు (పరలోక జీవితంలో) ఎవరిమీద శాశ్వతమైన శిక్ష పడనున్నదో!"

إِنَّا أَنزَلْنَا عَلَيْكَ الْكِتَابَ لِلنَّاسِ بِالْحَقِّ ۖ فَمَنِ
اهْتَدَىٰ فَلِنَفْسِهِ ۖ وَمَن ضَلَّ فَإِنَّمَا يَضِلُّ
عَلَيْهَا ۖ وَمَا أَنتَ عَلَيْهِم بِوَكِيلٍ ﴿٤١﴾

41. నిశ్చయంగా, మేము మానవులందరి కొరకు, ఈ గ్రంథాన్ని, సత్యంతో నీపై అవతరింపజేశాము. కావున సన్మార్గంపై నడిచేవాడు, తన మేలుకొరకే అలాచేస్తాడు. మరియు నిశ్చయంగా, మార్గభ్రష్టుడైన వాడు

---

1. ఇటువంటి వాక్యానికి చూడండి, 31:25.

www.Quranpdf.blogspot.in

తన కీడుకొరకే మార్గభ్రష్టుడవుతాడు. మరియు నీవు వారికొరకు బాధ్యుడవుకావు.[1]

42. అల్లాహ్‌యే ఆత్మలను (ప్రాణాలను) మరణకాలమున వశపరచుకునే వాడు మరియు మరణించనివాడి (ఆత్మలను) నిద్రావస్థలో (వశపరచుకునే వాడునూ). తరువాత దేనికైతే మరణం నిర్ణయింపబడు తుందో దానిని ఆపుకొని, మిగతావారి (ఆత్మలను) ఒక నియమిత కాలం కొరకు తిరిగి పంపుతాడు.[2] నిశ్చయంగా, ఇందులో ఆలోచించేవారికి గొప్ప సూచనలు (ఆయాత్) ఉన్నాయి.

اَللّٰهُ يَتَوَفَّى الْاَنْفُسَ حِيْنَ مَوْتِهَا وَالَّتِيْ لَمْ تَمُتْ فِيْ مَنَامِهَا ۚ فَيُمْسِكُ الَّتِيْ قَضٰى عَلَيْهَا الْمَوْتَ وَيُرْسِلُ الْاُخْرٰىٓ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝

43. ఏమీ? వారు అల్లాహ్‌ను వదలి ఇతరులను సిఫారసుదారులుగా చేసుకున్నారా? వారిని ఇలా అడుగు: "ఏమీ? వారి కెలాంటి అధికారం లేకున్నా మరియు వారికి బుద్ధిలేకున్నానా?"[3]

اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ شُفَعَاۗءَ ۭ قُلْ اَوَلَوْ كَانُوْا لَا يَمْلِكُوْنَ شَيْـــًٔا وَّلَا يَعْقِلُوْنَ ۝

44. ఇలా అను: "సిఫారసు కేవలం అల్లాహ్ అధీనంలోనే ఉంది. భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం కేవలం ఆయనకే చెందుతుంది. తరువాత ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు."

قُلْ لِّلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا ۭ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ ثُمَّ اِلَيْهِ تُرْجَعُوْنَ ۝

45. మరియు ఒకవేళ అద్వితీయుడైన అల్లాహ్‌ను గురించి ప్రస్తావన జరిగినపుడు,

وَاِذَا ذُكِرَ اللّٰهُ وَحْدَهُ اشْمَاَزَّتْ قُلُوْبُ الَّذِيْنَ

---

1. చూడండి, 17:2

2. చూడండి, 6:60-61.

3. చూడండి, 2:255 అల్లాహ్ (సు.తా.) అనుమతిచ్చిన వాడు తప్ప మరెవ్వరూ సిఫారసు చేయలేరు. ఇంకా చూడండి, 20:109, 21:28 లేక 34:23. పునరుత్థానదినమున అల్లాహ్ (సు.తా.) తన ప్రవక్తలకు సిఫారసు చేయటానికి అనుమతినిస్తాడు, అలాంటి వారి కొరకు ఎవరి పశ్చాత్తాపాన్నైతే అల్లాహ్ (సు.తా.) అంగీకరించాడో! చూడండి, 19:87. అల్లాహ్ (సు.తా.) దగ్గర ఎవ్వరి సిఫారసు అవసరం లేదు. ఆయన సర్వజ్ఞుడు. ఆయన తాను కోరినదే చేస్తాడు. అలాంటప్పుడు కేవలం ఆ ఏకైక ప్రభువు, అల్లాహ్ (సు.తా.) ఆరాధననే ఎందుకు చేయకూడదు? అప్పుడు ఎవ్వరి సిఫారసు అవసరముండదు.

www.Quranpdf.blogspot.in

لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ ۖ وَإِذَا ذُكِرَ الَّذِينَ مِن
دُونِهِ إِذَا هُمْ يَسْتَبْشِرُونَ ﴿٤٥﴾

పరలోకాన్ని విశ్వసించని వారి హృదయాలు క్రుంగిపోతాయి. మరియు ఒకవేళ ఆయన తప్ప ఇతరుల ప్రస్తావన జరిగినపుడు వారు సంతోషంతో పొంగిపోతారు!

قُلِ اللَّهُمَّ فَاطِرَ السَّمَاوَاتِ وَالْأَرْضِ عَالِمَ
الْغَيْبِ وَالشَّهَادَةِ أَنتَ تَحْكُمُ بَيْنَ عِبَادِكَ
فِي مَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٤٦﴾

46. ఇలా అను: "ఓ అల్లాహ్! భూమ్యాకాశాల సృష్టికి మూలాధారుడా! అగోచర గోచరాలను ఎరిగినవాడా! నీవే నీ దాసులమధ్య ఉన్న భేదాభిప్రాయాలను గురించి తీర్పు చేసేవాడవు."

وَلَوْ أَنَّ لِلَّذِينَ ظَلَمُوا مَا فِي الْأَرْضِ جَمِيعًا
وَمِثْلَهُ مَعَهُ لَافْتَدَوْا بِهِ مِن سُوءِ الْعَذَابِ
يَوْمَ الْقِيَامَةِ ۚ وَبَدَا لَهُم مِّنَ اللَّهِ مَا لَمْ
يَكُونُوا يَحْتَسِبُونَ ﴿٤٧﴾

47. మరియు ఒకవేళ వాస్తవానికి ఈ దుర్మార్గుల వద్ద భూమిలో ఉన్న సమస్తమూ మరియు దానితో పాటు దానంత (రెట్టింపు) సంపద ఉన్నా పునరుత్థానదినపు ఘోరశిక్ష నుండి తప్పించుకోవటానికి, వారు దానిని పరిహారంగా ఇవ్వగోరుతారు.[1] ఎందుకంటే! అల్లాహ్ తరఫునుండి వారిముందు, వారు ఎన్నడూ లెక్కించనిదంతా ప్రత్యక్షమవుతుంది.

وَبَدَا لَهُمْ سَيِّئَاتُ مَا كَسَبُوا وَحَاقَ بِهِم
مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٤٨﴾

48. మరియు వారు చేసివున్న దుష్ట కార్యాలన్నీ స్పష్టంగా వారిముందుకు వస్తాయి. మరియు వారు ఎగతాళి చేస్తూ వచ్చిందే వారిని చుట్టుకుంటుంది.

فَإِذَا مَسَّ الْإِنسَانَ ضُرٌّ دَعَانَا ثُمَّ إِذَا خَوَّلْنَاهُ
نِعْمَةً مِّنَّا قَالَ إِنَّمَا أُوتِيتُهُ عَلَىٰ عِلْمٍ ۚ بَلْ هِيَ
فِتْنَةٌ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٤٩﴾

49. ఒకవేళ మానవునికి ఆపద వస్తే అతడు మమ్మల్ని వేడుకుంటాడు. ఆ తరువాత మేము మా దిక్కునుండి అతనికి అనుగ్రహాన్ని ప్రసాదిస్తే అతడు: "నిశ్చయంగా ఇది నాకున్న తెలివివల్ల నాకు ఇవ్వబడింది!"[2] అని అంటాడు. వాస్తవానికి, అది ఒక పరీక్ష, కాని చాలా మంది ఇది తెలుసుకోలేరు.

قَدْ قَالَهَا الَّذِينَ مِن قَبْلِهِمْ فَمَا أَغْنَىٰ عَنْهُم

50. వాస్తవానికి, వీరికి పూర్వం గతించిన

---

1. చూడండి, 3:91. కాని అది, స్వీకరించబడదు. దీనికి ఇంకా చూడండి, 2:48.

2. చూడండి, 28:78.

www.Quranpdf.blogspot.in

مَّا كَانُوا يَكْسِبُونَ ۝٥٠

వారు కూడా ఇలాగే అన్నారు, కాని వారు సంపాదించినదంతా వారికి ఏ విధంగానూ పనికి రాలేదు.

فَأَصَابَهُمْ سَيِّئَاتُ مَا كَسَبُوا ۚ وَالَّذِينَ ظَلَمُوا
مِنْ هَٰؤُلَاءِ سَيُصِيبُهُمْ سَيِّئَاتُ مَا كَسَبُوا وَمَا هُمْ
بِمُعْجِزِينَ ۝٥١

51. కావున, వారు చేసిన దుష్కార్యాల ఫలితాలు వారిపైపడ్డాయి. మరియు వారిలోని దుర్మార్గులు తాముచేసిన దుష్కార్యాల ఫలితాలను త్వరలోనే అనుభవిస్తారు. మరియు వారు ఏవిధంగానూ తప్పించుకోలేరు.

أَوَلَمْ يَعْلَمُوا أَنَّ اللَّهَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَشَاءُ
وَيَقْدِرُ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ يُؤْمِنُونَ ۝٥٢

52. ఏమీ? వారికి తెలియదా? నిశ్చయంగా, అల్లాహ్ తాను కోరినవారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడని మరియు (తాను కోరినవారికి) మితంగా ఇస్తాడని? నిశ్చయంగా ఇందులో విశ్వసించేవారికి ఎన్నో సూచనలు (ఆయాత్) ఉన్నాయి. (1/8)

قُلْ يَا عِبَادِيَ الَّذِينَ أَسْرَفُوا عَلَىٰ أَنْفُسِهِمْ
لَا تَقْنَطُوا مِنْ رَحْمَةِ اللَّهِ ۚ إِنَّ اللَّهَ يَغْفِرُ الذُّنُوبَ
جَمِيعًا ۚ إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ ۝٥٣

53. * ఇలా అను: "స్వయంగా మీకు (మీ ఆత్మలకు) మీరే అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాహ్ కారుణ్యంపట్ల నిరాశచెందకండి. నిశ్చయంగా, అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు.[1] నిశ్చయంగా ఆయన! కేవలం ఆయనే క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَأَنِيبُوا إِلَىٰ رَبِّكُمْ وَأَسْلِمُوا لَهُ مِنْ قَبْلِ أَنْ
يَأْتِيَكُمُ الْعَذَابُ ثُمَّ لَا تُنْصَرُونَ ۝٥٤

54. "మరియు మీరు పశ్చాత్తాపంతో మీ ప్రభువు వైపునకు మరలండి మరియు మీపైకి శిక్ష రాకముందే, మీరు ఆయనకు విధేయులు (ముస్లింలు) అయిఉండండి, తరువాత మీకు ఎలాంటి సహాయం లభించదు.[2]

وَاتَّبِعُوا أَحْسَنَ مَا أُنْزِلَ إِلَيْكُمْ مِنْ رَبِّكُمْ مِنْ

55. "మరియు మీకు తెలియకుండానే అకస్మాత్తుగా, మీపైకి శిక్ష రాకముందే మీ

---

1. చూడండి, 6:54 మరియు 4:110.

2. మరణం ఆసన్నమైనప్పుడు పడే పశ్చాత్తాపం అంగీకరించబడదు. చూడండి, 4:18.

www.Quranpdf.blogspot.in

ప్రభువు తరఫునుండి మీ కొరకు అవతరింప జేయబడిన శ్రేష్ఠమైన దానిని (ఈ ఖుర్ఆన్‌ను) అనుసరించండి.''[1]

قَبْلِ أَن يَأْتِيَكُمُ الْعَذَابُ بَغْتَةً وَأَنتُمْ لَا تَشْعُرُونَ ﴿٥٥﴾

56. లేకపోతే మానవుడు: ''నా పాడుగాను! నేను అల్లాహ్ విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉండకపోతే మరియు ఎగతాళి చేసేవారిలో చేరి ఉండకపోతే ఎంత బాగుండేది!'' అని పశ్చాత్తాపపడవచ్చు!

أَن تَقُولَ نَفْسٌ يَا حَسْرَتَىٰ عَلَىٰ مَا فَرَّطتُ فِي جَنبِ اللَّهِ وَإِن كُنتُ لَمِنَ السَّاخِرِينَ ﴿٥٦﴾

57. లేక, ఇలా అనవచ్చు: ''ఒకవేళ అల్లాహ్ నాకు సన్మార్గం చూపివుంటే, నేను కూడా దైవభీతి గలవారిలో చేరిపోయేవాడిని కదా!''[2]

أَوْ تَقُولَ لَوْ أَنَّ اللَّهَ هَدَانِي لَكُنتُ مِنَ الْمُتَّقِينَ ﴿٥٧﴾

58. లేక, శిక్షను చూసి ఇలా అనవచ్చు: ''ఒకవేళ నాకు మరల (ఇహలోకానికి) పోయే అవకాశం దొరికిఉంటే నేను తప్పక సజ్జనులలో చేరిపోయేవాడిని కదా!''[3]

أَوْ تَقُولَ حِينَ تَرَى الْعَذَابَ لَوْ أَنَّ لِي كَرَّةً فَأَكُونَ مِنَ الْمُحْسِنِينَ ﴿٥٨﴾

59. (అప్పుడు అతనికి అల్లాహ్ ఇలా సెలవిస్తాడు): ''అలా కాదు! వాస్తవానికి నా సూచనలు (ఆయాత్) నీవద్దకు వచ్చాయి. కాని నీవు వాటిని అబద్ధాలని తిరస్కరించావు మరియు గర్వానికి లోనయ్యావు మరియు నీవు సత్యతిరస్కారులలో చేరిపోయావు.''

بَلَىٰ قَدْ جَاءَتْكَ آيَاتِي فَكَذَّبْتَ بِهَا وَاسْتَكْبَرْتَ وَكُنتَ مِنَ الْكَافِرِينَ ﴿٥٩﴾

60. మరియు పునరుత్థాన దినమున అల్లాహ్‌పై అబద్ధాలు పలికిన వారి ముఖాలను నల్లగా మారిపోవటాన్ని నీవు గమనిస్తావు. ఏమీ? ఈ గర్విష్ఠుల నివాసం నరకంలోనే ఉండదా?

وَيَوْمَ الْقِيَامَةِ تَرَى الَّذِينَ كَذَبُوا عَلَى اللَّهِ وُجُوهُهُم مُّسْوَدَّةٌ ۚ أَلَيْسَ فِي جَهَنَّمَ مَثْوًى لِّلْمُتَكَبِّرِينَ ﴿٦٠﴾

61. మరియు అల్లాహ్, భయభక్తులు గలవారిని వారి సాఫల్యానికి బదులుగా వారికి

وَيُنَجِّي اللَّهُ الَّذِينَ اتَّقَوْا بِمَفَازَتِهِمْ لَا

---

1. ఈ శిక్ష ఇహలోకంలో వచ్చే ఆపదలు.

2. చూడండి, 6:148.

3. చూడండి, 2:167, 26:102 మరియు 6:27-28.

www.Quranpdf.blogspot.in

يَمَسُّهُمُ السُّوٓءُ وَلَا هُمۡ يَحۡزَنُونَ ٦١

ముక్తిని ప్రసాదిస్తాడు. ఎలాంటి బాధ వారిని ముట్టుకోదు మరియు వారు దుఃఖపడరు కూడా!

ٱللَّهُ خَٰلِقُ كُلِّ شَيۡءٖۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيۡءٖ وَكِيلٞ ٦٢

62. అల్లాహ్‌యే ప్రతి దానిని సృష్టించే వాడు మరియు ఆయనే ప్రతిదానికీ కార్యకర్త.[1]

لَّهُۥ مَقَالِيدُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۗ وَٱلَّذِينَ كَفَرُواْ
بِـَٔايَٰتِ ٱللَّهِ أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡخَٰسِرُونَ ٦٣

63. ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న నిక్షేపాల తాళపుచెవులు ఆయనవద్దనే ఉన్నాయి. మరియు ఎవరైతే అల్లాహ్ సూచన (ఆయాత్)లను తిరస్కరిస్తారో అలాంటివారు, వారే! నష్టానికి గురిఅయ్యే వారు.

قُلۡ أَفَغَيۡرَ ٱللَّهِ تَأۡمُرُوٓنِّيٓ أَعۡبُدُ أَيُّهَا
ٱلۡجَٰهِلُونَ ٦٤

64. (ఓ ప్రవక్తా!) ఇలా అను: "ఓ మూర్ఖులారా! ఏమీ? అల్లాహ్‌ను వదలి, ఇతరులను ఆరాధించమని, మీరు నన్ను ఆజ్ఞాపిస్తున్నారా?"

وَلَقَدۡ أُوحِيَ إِلَيۡكَ وَإِلَى ٱلَّذِينَ مِن
قَبۡلِكَ لَئِنۡ أَشۡرَكۡتَ لَيَحۡبَطَنَّ عَمَلُكَ
وَلَتَكُونَنَّ مِنَ ٱلۡخَٰسِرِينَ ٦٥

65. మరియు వాస్తవానికి! నీకూ మరియు నీ కంటే ముందు వచ్చిన (ప్రతి ప్రవక్తకూ) దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా ఇలా తెలుప బడింది: "ఒకవేళ నీవు బహుదైవారాధన (షిర్క్) చేసినట్లైతే నీ కర్మలన్నీ వ్యర్థమై పోతాయి మరియు నిశ్చయంగా, నీవు నష్టానికి గురి అయిన వారిలో చేరిపోతావు."

بَلِ ٱللَّهَ فَٱعۡبُدۡ وَكُن مِّنَ ٱلشَّٰكِرِينَ ٦٦

66. అలాకాదు! నీవు కేవలం అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించు మరియు కృతజ్ఞులలో చేరిపో!

وَمَا قَدَرُواْ ٱللَّهَ حَقَّ قَدۡرِهِۦ وَٱلۡأَرۡضُ
جَمِيعٗا قَبۡضَتُهُۥ يَوۡمَ ٱلۡقِيَٰمَةِ وَٱلسَّمَٰوَٰتُ مَطۡوِيَّٰتُۢ
بِيَمِينِهِۦۚ سُبۡحَٰنَهُۥ وَتَعَٰلَىٰ عَمَّا يُشۡرِكُونَ ٦٧

67. వారు అల్లాహ్ సామర్థ్యాన్ని గుర్తించ వలసిన విధంగా గుర్తించలేదు; పునరుత్థాన దినమున భూమి అంతా ఆయన పిడికిలిలో ఉంటుంది; మరియు ఆకాశాలన్నీ చుట్టబడి ఆయన కుడిచేతిలో ఉంటాయి.[2] ఆయన

---

1. అల్-వకీలు: కార్యకర్త. చూడండి, 3:173, వ్యాఖ్యానం 2.

2. ఇటువంటి వాక్యం కోసం చూడండి, 21:104.

www.Quranpdf.blogspot.in

సర్వలోపాలకు అతీతుడు మరియు వారు కల్పించే భాగస్వాములకంటే అత్యున్నతుడు.

68. మరియు బాకా ('సూర్) ఊదబడి నప్పుడు ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నవారందరూ మూర్ఛిల్లి పడిపోతారు - అల్లాహ్ కోరినవారు తప్ప. ఆ తరువాత రెండవ సారి బాకా ఊదబడుతుంది, అప్పుడు వారందరూ లేచి చూడటం ప్రారంభిస్తారు.[1]

وَنُفِخَ فِي الصُّورِ فَصَعِقَ مَن فِي السَّمَٰوَٰتِ وَمَن فِي الْأَرْضِ إِلَّا مَن شَاءَ اللَّهُ ۖ ثُمَّ نُفِخَ فِيهِ أُخْرَىٰ فَإِذَا هُمْ قِيَامٌ يَنظُرُونَ ﴿٦٨﴾

69. మరియు భూమి తన ప్రభువు తేజస్సుతో వెలిగిపోతుంది[2] మరియు కర్మపత్రం వారి యెదుట ఉంచబడుతుంది,[3] ప్రవక్తలు మరియు (ఇతర) సాక్షులు రప్పింప బడతారు.[4] మరియు వారి మధ్య న్యాయంగా తీర్పుచేయబడుతుంది మరియు వారికెట్టి అన్యాయం జరుగదు.

وَأَشْرَقَتِ الْأَرْضُ بِنُورِ رَبِّهَا وَوُضِعَ الْكِتَٰبُ وَجِايٓءَ بِالنَّبِيِّۦنَ وَالشُّهَدَاءِ وَقُضِيَ بَيْنَهُم بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٦٩﴾

70. మరియు ప్రతివ్యక్తి (ఆత్మ) తాను చేసిన కర్మలకు పూర్తి ప్రతిఫలం పొందుతాడు.[5] ఎందుకంటే వారు చేస్తున్నదంతా ఆయనకు బాగా తెలుసు.

وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ وَهُوَ أَعْلَمُ بِمَا يَفْعَلُونَ ﴿٧٠﴾

71. సత్యాన్ని తిరస్కరించిన వారు

وَسِيقَ الَّذِينَ كَفَرُوا إِلَىٰ جَهَنَّمَ زُمَرًا ۖ حَتَّىٰ إِذَا

---

1. రెండవసారి ఊదబడే బాకాకై చూడండి, 37:19. అబూ-హురైరాహ్ కథనం. దైవప్రవక్త ('స'అస) అన్నారు: "రెండవ బాకా ఊదబడిన తరువాత, నేనే అందరికంటే ముందు తలెత్తి చూస్తాను. అప్పుడు మూసా ('అ.స.) 'అర్ష్‌ను పట్టుకొని ఉంటారు. అతను ('అ.స.) ఆ స్థితిలో మొదటినుండే ఉన్నారా లేక రెండవ బాకా ఊదబడిన తరువాతనా అనేది, నాకు తెలియదు." ('స'హీ'హ్ బు'ఖారీ పు. 6 'హ. సం. 337).

2. చూడండి, 14:48. "పునరుత్థానదినమున ఈ భూమి మరొక భూమిగా మార్చబడుతుంది మరియు ఆకాశాలు కూడా." ఇంకా చూడండి, 20:105-107.

3. చూడండి, 17:13-14 మరియు 18:49.

4. చూడండి, 6:130, 17:14, 24:24, 36:65 మరియు 41:20 వీటన్నింటిలో మానవుని అవయవాలు, అతనికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయని ఉంది. ఇక 4:41లో ప్రవక్తలందరూ తమ తమ సమాజం వారికి సాక్షులుగా ఉంటారని ఉంది.

5. చూడండి, 99:7-8.

www.Quranpdf.blogspot.in

جَآءُوهَا فُتِحَتْ أَبْوَٰبُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَآ
أَلَمْ يَأْتِكُمْ رُسُلٌ مِّنكُمْ يَتْلُونَ عَلَيْكُمْ ءَايَٰتِ
رَبِّكُمْ وَيُنذِرُونَكُمْ لِقَآءَ يَوْمِكُمْ هَٰذَا ۚ قَالُوا۟
بَلَىٰ وَلَٰكِنْ حَقَّتْ كَلِمَةُ ٱلْعَذَابِ عَلَى ٱلْكَٰفِرِينَ ﴿٧١﴾

గుంపులు గుంపులుగా నరకం వైపునకు తోలబడతారు. చివరకు వారు దానివద్దకు వచ్చినపుడు, దాని ద్వారాలు తెరువబడతాయి మరియు వారితో దాని రక్షకులు ఇలా అంటారు: "ఏమీ? మీలోనుండి, మీ ప్రభువు సూచనలను వినిపించే సందేశహరులు మీ వద్దకు రాలేదా? మరియు వారు మిమ్మల్ని ఈ నాటి మీ సమావేశాన్ని గురించి హెచ్చరించ లేదా?" వారంటారు: "అవును (హెచ్చరించారు)!" కాని (అప్పటికే) సత్య తిరస్కారులపై శిక్షానిర్ణయం తీసుకోబడి ఉంటుంది.[1]

قِيلَ ٱدْخُلُوٓا۟ أَبْوَٰبَ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَا ۖ
فَبِئْسَ مَثْوَى ٱلْمُتَكَبِّرِينَ ﴿٧٢﴾

72. వారితో ఇలా అనబడుతుంది: "నరక ద్వారాలలోనికి ప్రవేశించండి, ఇక్కడ మీరు శాశ్వతంగా ఉంటారు. గర్విష్ఠుల నివాసస్థలం ఎంత చెడ్డది!"

وَسِيقَ ٱلَّذِينَ ٱتَّقَوْا۟ رَبَّهُمْ إِلَى ٱلْجَنَّةِ زُمَرًا ۖ حَتَّىٰٓ
إِذَا جَآءُوهَا وَفُتِحَتْ أَبْوَٰبُهَا وَقَالَ لَهُمْ
خَزَنَتُهَا سَلَٰمٌ عَلَيْكُمْ طِبْتُمْ فَٱدْخُلُوهَا
خَٰلِدِينَ ﴿٧٣﴾

73. మరియు తమ ప్రభువు పట్ల భయభక్తులు గలవారు గుంపులు గుంపులుగా స్వర్గం వైపునకు తీసుకొనిపోబడతారు. చివరకు వారు దానిదగ్గరికి వచ్చినపుడు, దాని ద్వారాలు తెరువబడతాయి[2] మరియు దాని రక్షకులు వారితో అంటారు: "మీకు శాంతి కలుగు గాక (సలాం)! మీరు మంచిగా ప్రవర్తించారు, కావున ఇందులో శాశ్వతంగా ఉండటానికి ప్రవేశించండి!"

وَقَالُوا۟ ٱلْحَمْدُ لِلَّهِ ٱلَّذِى صَدَقَنَا وَعْدَهُۥ

74. మరియు వారంటారు: "మాకు చేసిన వాగ్దానాన్ని నిజంచేసి చూపిన అల్లాహ్‌యే

1. చూడండి, 67:8-10 నరకానికి ఏడు ద్వారాలున్నాయి.

2. చూడండి, 38:50 స్వర్గానికి ఎనిమిది ద్వారాలున్నాయి. వాటిలో ఒకటి 'రయ్యాన్' దాని గుండా ఉపవాసాలు ఉండే వారు ప్రవేశిస్తారు. ('స'హీ'హ్ బు'ఖారీ, నం. 2257, ముస్లిం నం. 808). ఇతర ద్వారాలకు కూడా పేర్లున్నాయి. బాబ్ అ'స్సలాహ్, బాబ్ అ'స్సదఖహ్, బాబ్ అజ్జిహాద్ మొదలైనవి ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

www.Quranpdf.blogspot.in

وَاَوْرَثَنَا الْاَرْضَ نَتَبَوَّاُ مِنَ الْجَنَّةِ حَيْثُ نَشَآءُ ۚ فَنِعْمَ اَجْرُ الْعٰمِلِيْنَ ۞

సర్వస్తోత్రాలకు అర్హుడు మరియు ఆయనే మమ్మల్ని ఈ నేలకు వారసులుగా చేశాడు. స్వర్గంలో మేము కోరినచోట స్థిరనివాసం ఏర్పరచు కోగలము! సత్కార్యాలు చేసేవారి ప్రతిఫలం ఎంత ఉత్తమమైనది!''

وَتَرَى الْمَلٰٓئِكَةَ حَآفِّيْنَ مِنْ حَوْلِ الْعَرْشِ يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ ۚ وَقُضِيَ بَيْنَهُمْ بِالْحَقِّ وَقِيْلَ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۞

75. మరియు దైవదూతలను, తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయనను స్తుతిస్తూ, ఆయన సింహాసనాన్ని ('అర్ష్‌ను) అన్ని వైపులనుండి చుట్టుకొని ఉండటాన్ని నీవు చూస్తావు.[1] మరియు వారి (సర్వప్రాణుల) మధ్య న్యాయంగా తీర్పు చేయబడుతుంది మరియు: ''సర్వస్తోత్రాలకు అర్హుడైన అల్లాహ్‌యే సమస్తలోకాలకు ప్రభువు.'' అని పలుకబడుతుంది. (1/4)

1. చూడండి, 7:54.

www.Quranpdf.blogspot.in

40. సూరహ్ అల్ ముఅ'మిన్

سُوْرَةُ الْمُؤْمِنِ

'గాఫిరున్: క్షమించేవాడు. దీని మరొక పేరు సూరహ్ **అల్-ము'మిన్**, విశ్వాసి. ఇంకొకపేరు సూరహ్ **అత్-'తౌల్**, అని కూడా ఉంది. ఈ సూరహ్‌తో 'హా-మీమ్, అక్షరాలతో మొదలయ్యే 7 సూరాహ్‌లు వస్తున్నాయి. ఇవన్నీ చివరి మక్కా కాలపు సూరాహ్‌లు. ఇందులో **85 ఆయతులు** ఉన్నాయి. వీటిలో విశ్వాస-అవిశ్వాసం మరియు దివ్యజ్ఞాన అవతరణ మరియు సత్యతిరస్కారుల తిరస్కారం, మంచి-చెడులు మరియు సత్యాసత్యాల మధ్య భేదాలు వివరించబడ్డాయి. దీని పేరు **మూడవ ఆయత్** నుండి తీసుకోబడింది. అల్-ము'మిన్ పదం 28-45 ఆయత్‌లో వచ్చింది. అత్-'తౌల్ పదం మూడవ ఆయత్‌లోనే ఉంది. జి'-'త్తౌలు, అంటే ధనసంపత్తులు ప్రసాదించేవాడు, లేక తన దాసులను అనుగ్రహించేవాడు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

حٰمٓ ۝١

1. * హా-మీమ్.

تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْعَلِيْمِ ۝٢

2. ఈ గ్రంథ (ఖుర్ఆన్) అవతరణ సర్వ శక్తిమంతుడు, సర్వజ్ఞుడు అయిన అల్లాహ్ తరఫునుండి జరిగింది.

غَافِرِ الذَّنْبِ وَقَابِلِ التَّوْبِ شَدِيْدِ الْعِقَابِ ذِى الطَّوْلِ ۗ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۗ اِلَيْهِ الْمَصِيْرُ ۝٣

3. పాపాలను క్షమించేవాడు[1] మరియు పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, శిక్షించటంలో కఠినుడు,[2] ఎంతో ఉదారస్వభావుడు.[3] ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు. (అందరీ) మరలింపు ఆయన వైపునకే ఉంది!

مَا يُجَادِلُ فِيْٓ اٰيٰتِ اللّٰهِ اِلَّا الَّذِيْنَ كَفَرُوْا فَلَا يَغْرُرْكَ تَقَلُّبُهُمْ فِى الْبِلَادِ ۝٤

4. సత్యతిరస్కారులు తప్ప, ఇతరు లెవ్వరూ అల్లాహ్ సూచన(ఆయాత్)లను గురించి వాదించరు, కావున భూమిలో వారి గర్వపూరితమైన నడక నిన్ను

---

1. అల్-'గాఫిర్: Oft-Forgiving, Most Forgiving. క్షమాగుణ పరిపూర్ణుడు, పాపాలను క్షమించేవాడు, ఎక్కువగా క్షమించేవాడు. ఇంకా చూడండి, అల్-'గప్ఫారు: క్షమించేవాడు, 20:82; అల్-'గఫూరు: క్షమాశీలుడు, 2:173.

2. చూడండి, 8:52, 15:50.

3. జి'-'త్తౌలు: అంటే Bestower of Favours, ఎంతో ఉదారస్వభావుడు, దాతృత్వుడు, ధనసంపత్తులు ప్రసాదించేవాడు, లేక తన దాసులను అనుగ్రహించేవాడు.

www.Quranpdf.blogspot.in

మోసగించనివ్వరాదు!

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ وَّالْأَحْزَابُ مِنْۢ بَعْدِهِمْ ۖ وَهَمَّتْ كُلُّ أُمَّةٍۭ بِرَسُوْلِهِمْ لِيَأْخُذُوْهُ ۖ وَجَادَلُوْا بِالْبَاطِلِ لِيُدْحِضُوْا بِهِ الْحَقَّ فَأَخَذْتُهُمْ ۖ فَكَيْفَ كَانَ عِقَابِ ۝٥

5. వారికి పూర్వం గడిచిన నూ'హ్ జాతి వారూ మరియు వారి పిదప వచ్చిన ఇతర వర్గాలవారు కూడా (తమ ప్రవక్తలను) అసత్యవాదులని తిరస్కరించారు. మరియు ప్రతి సమాజంవారు తమ సందేశహరుణ్ణి నిర్బంధించటానికి ప్రయత్నాలు చేశారు. మరియు అసత్యంతో సత్యాన్ని ఖండించటానికి వాదులాడారు; కావున చివరకు నేను వారిని పట్టుకున్నాను. చూశారా! నాశిక్ష ఎలా ఉండిందో!

وَكَذٰلِكَ حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِيْنَ كَفَرُوْٓا أَنَّهُمْ أَصْحٰبُ النَّارِ ۝٦

6. మరియు ఈ విధంగా సత్యతిరస్కారానికి పాల్పడిన వారిని గురించి: "నిశ్చయంగా వారు నరకవాసులు." అని, అన్న నీ ప్రభువు వాక్కు సత్యమయ్యింది.

اَلَّذِيْنَ يَحْمِلُوْنَ الْعَرْشَ وَمَنْ حَوْلَهٗ يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ وَيُؤْمِنُوْنَ بِهٖ وَيَسْتَغْفِرُوْنَ لِلَّذِيْنَ اٰمَنُوْا ۚ رَبَّنَا وَسِعْتَ كُلَّ شَيْءٍ رَّحْمَةً وَّعِلْمًا فَاغْفِرْ لِلَّذِيْنَ تَابُوْا وَاتَّبَعُوْا سَبِيْلَكَ وَقِهِمْ عَذَابَ الْجَحِيْمِ ۝٧

7. సింహాసనాన్ని ('అర్షను) మోసేవారు మరియు దానిచుట్టు ఉండేవారు దైవదూతలు), తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయనను స్తుతిస్తూఉంటారు.[1] మరియు ఆయన మీద విశ్వాసం కలిగిఉంటారు. మరియు విశ్వసించిన వారికొరకు క్షమాభిక్ష కోరుతూ: "ఓ మా ప్రభూ! నీవు నీ కారుణ్యం మరియు నీ జ్ఞానంతో ప్రతిదానిని ఆవరించి ఉన్నావు. కావున పశ్చాత్తాపంతో నీవైపునకు మరలి, నీ మార్గాన్ని అనుసరించేవారిని క్షమించు; మరియు వారిని భగభగ మండే నరకాగ్ని శిక్ష నుండి కాపాడు!

رَبَّنَا وَأَدْخِلْهُمْ جَنّٰتِ عَدْنِ ِالَّتِيْ وَعَدْتَّهُمْ وَمَنْ صَلَحَ مِنْ اٰبَآئِهِمْ وَأَزْوَاجِهِمْ وَذُرِّيّٰتِهِمْ ۚ إِنَّكَ أَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٨

8. "ఓ మా ప్రభూ! ఇంకా వారిని, నీవు వాగ్దానం చేసిన, కలకాలముండే స్వర్గ వనాలలో ప్రవేశింపజేయి మరియు వారి తండ్రులలో వారి సహవాసులలో (అ'జ్వాజ్‌లలో)

---

1. చూడండి, 7:54 మరియు 39:75.

www.Quranpdf.blogspot.in

మరియు వారి సంతానంలో, సద్వర్తనులైన వారిని కూడా! నిశ్చయంగా, నీవే సర్వశక్తిమంతుడవు, మహా వివేకవంతుడవు.[1]

9. "మరియు వారిని దుష్కార్యాల నుండి కాపాడు. మరియు ఆ రోజు నీవు ఎవడినైతే దుష్కార్యాల నుండి కాపాడుతావో! వాస్తవంగా వాడిని నీవు కరుణించినట్లే! మరియు అదే ఆ గొప్ప సాఫల్యం (విజయం)."[2]

وَقِهِمُ السَّيِّاٰتِ ۗ وَمَنْ تَقِ السَّيِّاٰتِ يَوْمَئِذٍ فَقَدْ رَحِمْتَهٗ ۗ وَذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ⑨

10. నిశ్చయంగా, (ఆ రోజు) సత్య తిరస్కారులను పిలిచి వారితో: "ఈ రోజు మీకు, మీ పట్ల ఎంత అసహ్యం కలుగుతున్నదో! మిమ్మల్ని విశ్వాసం వైపునకు పిలువగా మీరు నిరాకరించినపుడు, అల్లాహ్‌కు మీపట్ల ఇంతకంటే ఎక్కువ అసహ్యం కలిగేది!" అని అనబడుతుంది.

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا يُنَادَوْنَ لَمَقْتُ اللّٰهِ اَكْبَرُ مِنْ مَّقْتِكُمْ اَنْفُسَكُمْ اِذْ تُدْعَوْنَ اِلَى الْاِيْمَانِ فَتَكْفُرُوْنَ ⑩

11. వారు ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! నీవు మాకు రెండుసార్లు మరణాన్ని ఇచ్చావు మరియు రెండుసార్లు జీవితాన్ని ఇచ్చావు.[3] ఇప్పుడు మేము మా పాపాలను ఒప్పుకుంటున్నాము. కావున ఇప్పుడైనా ఇక్కడి (నరకం) నుండి బయటపడే మార్గం ఏదైనా ఉందా?"

قَالُوْا رَبَّنَآ اَمَتَّنَا اثْنَتَيْنِ وَاَحْيَيْتَنَا اثْنَتَيْنِ فَاعْتَرَفْنَا بِذُنُوْبِنَا فَهَلْ اِلٰى خُرُوْجٍ مِّنْ سَبِيْلٍ ⑪

12. (వారికి ఇలా సమాధానం ఇవ్వబడు తుంది): "దీనికి కారణమేమిటంటే వాస్తవానికి అద్వితీయుడైన అల్లాహ్‌ను ప్రార్థించమన్నప్పుడు

ذٰلِكُمْ بِاَنَّهٗٓ اِذَا دُعِيَ اللّٰهُ وَحْدَهٗ كَفَرْتُمْ ۚ وَاِنْ يُّشْرَكْ بِهٖ تُؤْمِنُوْا ۗ فَالْحُكْمُ لِلّٰهِ الْعَلِيِّ الْكَبِيْرِ ⑫

---

1. చూడండి, 52:21.

2. పై మూడు ఆయత్‌లలో విశ్వాసుల కొరకు రెండు శుభవార్తలు ఉన్నాయి. 1) దైవదూతలు ('అలైహిమ్. స.) వారికై, ప్రార్థనలు చేస్తూ ఉంటారు. 2) విశ్వాసుల కుటుంబీకులందరూ స్వర్గంలో ఒకే చోట ఉంటారు.

3. చూడండి, 2:28. రెండు మరణాలు అంటే మొదటిది మానవుడు ఉనికిలోకి రాకముందు ఉన్నస్థితి. రెండవది భూలోక జీవితంలో మరణించటం. రెండు జీవితాలంటే మొదటిది భూలోక జీవితం, రెండవది పరలోక జీవితం. వ్యాఖ్యాతలందరూ ఈ విశదీకరణతో ఏకీభవిస్తున్నారు.

www.Quranpdf.blogspot.in

మీరు తిరస్కరించారు మరియు ఆయనకు భాగస్వాములు కల్పించబడినప్పుడు, మీరు విశ్వసించారు! ఇప్పుడు తీర్పు మహోన్నతుడు, మహనీయుడు[1] అయిన అల్లాహ్ చేతిలోఉంది."[2]

هُوَ الَّذِي يُرِيكُمْ آيَاتِهِ وَيُنَزِّلُ لَكُم مِّنَ السَّمَاءِ رِزْقًا ۚ وَمَا يَتَذَكَّرُ إِلَّا مَن يُنِيبُ ﴿١٣﴾

13. ఆయనే మీకు తన అద్భుత సూచనలను చూపించేవాడు మరియు ఆకాశంనుండి మీ కొరకు జీవనోపాధిని అవతరింపజేసేవాడు. కాని, ఆయన వైపునకు పశ్చాత్తాపంతో మరలేవారు తప్ప, ఇతరులు వీటిని గ్రహించలేరు.

فَادْعُوا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ وَلَوْ كَرِهَ الْكَافِرُونَ ﴿١٤﴾

14. కావున (ఓ విశ్వాసులారా!) మీరు మీధర్మాన్ని (భక్తిని) కేవలం ఆయనకే ప్రత్యేకించుకొని, అల్లాహ్‌ను మాత్రమే ప్రార్థించండి సత్యతిరస్కారులకు ఇది ఎంత అసహ్యకరమైనా!

رَفِيعُ الدَّرَجَاتِ ذُو الْعَرْشِ يُلْقِي الرُّوحَ مِنْ أَمْرِهِ عَلَىٰ مَن يَشَاءُ مِنْ عِبَادِهِ لِيُنذِرَ يَوْمَ التَّلَاقِ ﴿١٥﴾

15. ఆయన మహోన్నతమైన స్థానాలు గలవాడు,[3] (సర్వాధికార) సింహాసనానికి ('అర్ష్‌కు) అధిపతి;[4] తన దాసులలో తనకు ఇష్టమైనవారిపై, తన ఆజ్ఞ ప్రకారం, తన దివ్యజ్ఞానాన్ని (రూ'హ్‌ను) అవతరింపజేస్తాడు,[5]

---

1. చూడండి, 4:34.

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: తీర్పు దినమున స్వర్గానికి అర్హులైన వారు స్వర్గానికి పంపబడతారు. నరకానికి అర్హులైన వారు నరకానికి. ఆ తరువాత అల్లాహ్ (సు.తా.) అంటాడు: 'ఎవని హృదయంలో ఆవగింజంత విశ్వాసం ఉందో అతనిని నరకం నుండి తీయండి.' అప్పుడు వారు తీయబడతారు. వారు కాలి నల్లబడిపోయి ఉంటారు. వారు జీవనదిలోకి త్రోయబడతారు. వారు నది ఒడ్డున మొగ్గలు అంకురించినట్లు, అంకురించి బయటికి వస్తారు. (అబూ సయీద్ అల్-ఖుద్రీ కథనం; బు'ఖారీ, ముస్లిం, నసాయి', మరియు ఇబ్నె 'హంబల్) ఈ విధంగా కొంతైనా విశ్వాసమున్నవారు క్షమించబడతారు.

3. రఫీ'ఉ: Exalted, ఉన్నత స్థానాలు గలవాడు, అర్-రాఫి'ఉ: (సేకరించబడిన పదం) The Exalter, of the believer by prospering him. Exalter of the obedient. విశ్వాసులను ఉన్నతస్థాయిలోకి ఎత్తువాడు, పైకెత్తేవాడు లేక విధేయులను ప్రశంసించువాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

4. చూడండి, 7:54.

5. అర్-రూ'హు: దివ్యజ్ఞానం, చూడండి, 16:2, 42:52 అక్కడ కూడా రూ'హ్ దివ్యజ్ఞానంగా పేర్కొనబడింది. 19:17, 78:38 మరియు 97:4లలో రూ'హ్, జిబ్రీల్ (అ.స.)ను సూచిస్తోంది.

www.Quranpdf.blogspot.in

ఆయనతో సమావేశమయ్యే దినము గురించి హెచ్చరించటానికి;

يَوْمَ هُم بَارِزُونَ ۖ لَا يَخْفَىٰ عَلَى اللَّهِ مِنْهُمْ شَيْءٌ ۚ لِّمَنِ الْمُلْكُ الْيَوْمَ ۖ لِلَّهِ الْوَاحِدِ الْقَهَّارِ ﴿١٦﴾

16. ఆ రోజు వారందరూ బయటికి వస్తారు. వారి ఏ విషయం కూడా అల్లాహ్ నుండి రహస్యంగా ఉండదు. ఆ రోజు విశ్వ సామ్రాజ్యాధికారం ఎవరిది? అద్వితీయుడూ, ప్రబలుడూ[1] అయిన అల్లాహ్‌దే!

الْيَوْمَ تُجْزَىٰ كُلُّ نَفْسٍ بِمَا كَسَبَتْ ۚ لَا ظُلْمَ الْيَوْمَ ۚ إِنَّ اللَّهَ سَرِيعُ الْحِسَابِ ﴿١٧﴾

17. ఆ రోజు ప్రతిప్రాణికి తాను సంపాదించిన దాని ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఆ రోజు ఎవ్వరికీ అన్యాయం జరుగదు. నిశ్చయంగా, అల్లాహ్ లెక్క తీసుకోవటంలో అతి శీఘ్రుడు.

وَأَنذِرْهُمْ يَوْمَ الْآزِفَةِ إِذِ الْقُلُوبُ لَدَى الْحَنَاجِرِ كَاظِمِينَ ۚ مَا لِلظَّالِمِينَ مِنْ حَمِيمٍ وَلَا شَفِيعٍ يُطَاعُ ﴿١٨﴾

18. మరియు (ఓ ము'హమ్మద్!) సమీపంలో రానున్న దినాన్నిగురించి వారిని హెచ్చరించు. అప్పుడు గుండెలు గొంతుల వరకు వచ్చి అడ్డుకొని, ఊపిరిఆడకుండా చేస్తాయి. (ఆరోజు) దుర్మార్గులకు, ఆప్తమిత్రుడుగానీ, మాట చెల్లునట్టి సిఫారసు చేసేవాడుగానీ,[2] ఎవ్వడూ ఉండడు.

يَعْلَمُ خَائِنَةَ الْأَعْيُنِ وَمَا تُخْفِي الصُّدُورُ ﴿١٩﴾

19. ఆయన (అల్లాహ్)కు, చూపులలోని నమ్మకద్రోహం మరియు హృదయాలలో దాగివున్న రహస్యాలు అన్నీ తెలుసు.

وَاللَّهُ يَقْضِي بِالْحَقِّ ۖ وَالَّذِينَ يَدْعُونَ مِن دُونِهِ لَا يَقْضُونَ بِشَيْءٍ ۗ إِنَّ اللَّهَ هُوَ السَّمِيعُ الْبَصِيرُ ﴿٢٠﴾

20. మరియు అల్లాహ్, న్యాయంగా తీర్పుచేస్తాడు. మరియు వారు ఆయన (అల్లాహ్)ను వదలి ఎవరినైతే ప్రార్థిస్తూ ఉన్నారో, వారు ఎలాంటి తీర్పుచేయలేరు. నిశ్చయంగా, అల్లాహ్! ఆయన మాత్రమే

---

1. అల్-ఖహ్హారు: తన సృష్టిపై సంపూర్ణ అధికారం, ఆధిపత్యం గలవాడు, లోబరచుకొనేవాడు, ప్రబలుడు. అల్-ఖాహిరుకు చూడండి, 6:18, 61. అల్ వా'హిద్‌కు చూడండి, 2:133.
అల్-వా'హిద్ అల్-ఖహ్హార్‌లకు చూడండి.12:39, 13:16, 14:48, 38:65, 39:4, 40:16.

2. సిఫారసుకు చూడండి, 10:3.

www.Quranpdf.blogspot.in

సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు. (3/8)

أَوَلَمْ يَسِيرُوا فِي الْأَرْضِ فَيَنظُرُوا كَيْفَ كَانَ
عَاقِبَةُ الَّذِينَ كَانُوا مِن قَبْلِهِمْ كَانُوا هُمْ
أَشَدَّ مِنْهُمْ قُوَّةً وَآثَارًا فِي الْأَرْضِ فَأَخَذَهُمُ
اللَّهُ بِذُنُوبِهِمْ وَمَا كَانَ لَهُم مِّنَ اللَّهِ مِن وَاقٍ ﴿٢١﴾

21. * ఏమీ? వారు భూమిలో సంచారం చేసి తమకు ముందు గతించిన వారి ముగింపు ఎలా జరిగిందో చూడలేదా? వారు, వీరికంటే ఎక్కువ బలం గలవారు. మరియు వీరికంటే ఎక్కువ గుర్తులను భూమిలో వదిలిపోయారు; కాని అల్లాహ్ వారి పాపాలకుగానూ వారిని పట్టుకున్నాడు మరియు అప్పుడు వారిని అల్లాహ్ పట్టునుండి కాపాడేవాడు ఎవ్వడూ లేకపోయాడు.

ذَٰلِكَ بِأَنَّهُمْ كَانَت تَّأْتِيهِمْ رُسُلُهُم بِالْبَيِّنَاتِ
فَكَفَرُوا فَأَخَذَهُمُ اللَّهُ ۚ إِنَّهُ قَوِيٌّ شَدِيدُ
الْعِقَابِ ﴿٢٢﴾

22. ఇలా ఎందుకు జరిగిందంటే! వారి ప్రవక్తలు వారివద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చారు! కాని వారు, వారిని తిరస్కరించారు, కాబట్టి అల్లాహ్ వారిని శిక్షకు గురిచేశాడు. నిశ్చయంగా, ఆయన మహా బలశాలి, శిక్ష విధించటంలో కఠినుడు.

وَلَقَدْ أَرْسَلْنَا مُوسَىٰ بِآيَاتِنَا وَسُلْطَانٍ مُّبِينٍ ﴿٢٣﴾

23. మరియు వాస్తవంగా, మేము మూసాను మా సూచన(ఆయాత్)లతో మరియు స్పష్టమైన అధికారంతో పంపి ఉన్నాము;

إِلَىٰ فِرْعَوْنَ وَهَامَانَ وَقَارُونَ فَقَالُوا سَاحِرٌ
كَذَّابٌ ﴿٢٤﴾

24. ఫిర్'ఔన్, హామాన్ మరియు ఖారూన్‌ల[1] వద్దకు! కాని వారు: "ఇతను మాంత్రికుడు, అసత్యవాది!" అని అన్నారు.

فَلَمَّا جَاءَهُم بِالْحَقِّ مِنْ عِندِنَا قَالُوا اقْتُلُوا
أَبْنَاءَ الَّذِينَ آمَنُوا مَعَهُ وَاسْتَحْيُوا نِسَاءَهُمْ ۚ
وَمَا كَيْدُ الْكَافِرِينَ إِلَّا فِي ضَلَالٍ ﴿٢٥﴾

25. తరువాత అతను మా వద్దనుండి సత్యాన్ని వారి ముందుకు తీసుకొని రాగా వారన్నారు: " ఇతనిని విశ్వసించే వారందరి పుత్రులను చంపండి మరియు వారి స్త్రీలను బ్రతకనివ్వండి."[2] కాని సత్యతిరస్కారుల

---

1. ఖారూన్, మొదట మూసా ('అ.స.)ను అనుసరించాడు. తరువాత అవిశ్వాసుడయ్యాడు. వివరాలకు చూడండి, 28:76. హామాన్, కొరకు చూడండి 28:6, అతడు ఫిర్'ఔన్ సభలో మంత్రిగా ఉండేవాడు.

2. ఫిర్'ఔను, మూసా ('అ.స.) జన్మానికి ముందు కూడా తాను బానిసలుగా చేసి ఉంచిన బనీ-ఇస్రాయీ'ల్ సంతతి వారి మగ సంతానాన్ని పుట్టిన వెంటనే చంపిస్తూ ఉండేవాడు. ఎందు

www.Quranpdf.blogspot.in

పన్నాగాలు వ్యర్థమే అవుతాయి.

26. మరియు ఫిర్'ఔన్ ఇలా అన్నాడు: "మూసాను చంపేపని నాకు వదలిపెట్టండి; అతనిని తన ప్రభువును పిలుచుకోనివ్వండి. వాస్తవానికి, నా భయమేమిటంటే, అతను మీ ధర్మాన్ని మార్చవచ్చు, లేదా దేశంలో కల్లోలాన్ని రేకెత్తించవచ్చు!"

وَقَالَ فِرْعَوْنُ ذَرُوْنِيْٓ اَقْتُلْ مُوْسٰى وَلْيَدْعُ رَبَّهٗ ۚ اِنِّيْٓ اَخَافُ اَنْ يُّبَدِّلَ دِيْنَكُمْ اَوْ اَنْ يُّظْهِرَ فِي الْاَرْضِ الْفَسَادَ ﴿٢٦﴾

27. మరియు మూసా అన్నాడు: "నిశ్చయంగా, నేను లెక్కతీసుకోబడే రోజును విశ్వసించని ప్రతిదురహంకారి నుండి కాపాడటానికి, నాకూ మరియు మీకూ కూడా ప్రభువైన ఆయన (అల్లాహ్) శరణు వేడుకుంటున్నాను!"[1]

وَقَالَ مُوْسٰٓى اِنِّيْ عُذْتُ بِرَبِّيْ وَرَبِّكُمْ مِّنْ كُلِّ مُتَكَبِّرٍ لَّا يُؤْمِنُ بِيَوْمِ الْحِسَابِ ﴿٢٧﴾

28. అప్పుడు తన విశ్వాసాన్ని గుప్తంగా ఉంచిన ఫిర్'ఔన్ కుటుంబపు ఒక వ్యక్తి ఇలా అన్నాడు:[2] "ఏమీ? మీరు, 'అల్లాహ్‌యే నా ప్రభువు.' అని అన్నందుకు, ఒక వ్యక్తిని చంపగోరుతున్నారా? వాస్తవానికి, అతను మీ ప్రభువు తరఫునుండి మీ వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చాడు కదా! మరియు ఒకవేళ అతను అసత్యవాది అయితే, అతని అసత్యం అతని మీదనే పడుతుంది! కాని ఒకవేళ అతను సత్యవంతుడే అయితే, అతను హెచ్చరించే (శిక్ష) మీపై పడవచ్చు

وَقَالَ رَجُلٌ مُّؤْمِنٌ ۖ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَكْتُمُ اِيْمَانَهٗٓ اَتَقْتُلُوْنَ رَجُلًا اَنْ يَّقُوْلَ رَبِّيَ اللّٰهُ وَقَدْ جَآءَكُمْ بِالْبَيِّنٰتِ مِنْ رَّبِّكُمْ ۭ وَاِنْ يَّكُ كَاذِبًا فَعَلَيْهِ كَذِبُهٗ ۚ وَاِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ بَعْضُ الَّذِيْ يَعِدُكُمْ ۭ اِنَّ اللّٰهَ لَا يَهْدِيْ مَنْ هُوَ مُسْرِفٌ كَذَّابٌ ﴿٢٨﴾

కంటే వారి సంతతిలోని బాలుడు అతని నాశనానికి కారకుడవుతాడని, అతనికి, జ్యోతిష్యులు చెప్పి ఉంటారు. ఈ సారి మూసా ('అ.స.) మరియు అతని సంతతి వారి మధ్య అవిశ్వాసం, కలహాలు రేకెత్తించే ఉద్దేశ్యంతో వారి పుత్రులను చంపమని ఆజ్ఞాపిస్తాడు. వారు పలికిన మాటలకు చూడండి, 7:129.

1. ఫిర్'ఔన్, మూసా ('అ.స.)ను చంపగోరినప్పుడు అతను ఈ విధంగా ప్రార్థించారు. దైవప్రవక్త ('స'అస) కూడా తమకు శత్రువుల భయం ఉంటే ఈ దు'ఆ చేసేవారు. ముస్నద్ అ'హ్మద్, 4/415 'ఓ అల్లాహ్ (సు.తా.) మేము నిన్ను వారికి విరుద్ధంగా ఉంచుతున్నాము. మరియు వారి ఆగడాల నుండి నీ రక్షణ కోరుతున్నాము.'

2. ఇటువంటి గాథకు చూడండి, 36:20-27.

www.Quranpdf.blogspot.in

కదా! నిశ్చయంగా, అల్లాహ్ మితిమీరే అసత్యవాదికి సన్మార్గం చూపడు!

يَٰقَوْمِ لَكُمُ ٱلْمُلْكُ ٱلْيَوْمَ ظَٰهِرِينَ فِى ٱلْأَرْضِ فَمَن يَنصُرُنَا مِنۢ بَأْسِ ٱللَّهِ إِن جَآءَنَا ۚ قَالَ فِرْعَوْنُ مَآ أُرِيكُمْ إِلَّا مَآ أَرَىٰ وَمَآ أَهْدِيكُمْ إِلَّا سَبِيلَ ٱلرَّشَادِ ﴿٢٩﴾

29. "ఓ నా జాతి ప్రజలారా! ఈ నాడు రాజ్యాధికారం మీదే; దేశంలో మీరు ప్రాబల్యం వహించిఉన్నారు, కాని ఒకవేళ అల్లాహ్ శిక్ష మనమీద వచ్చిపడితే, అప్పుడు మనకెవడు సహాయం చేయగలడు?" అప్పుడు ఫిర్'ఔన్ అన్నాడు: "నాకు సముచితమైన మార్గమే నేను మీకూ చూపుతాను, నేను మీకు మార్గదర్శకత్వం చేసేది కేవలం సరైనమార్గం వైపునకే!"[1]

وَقَالَ ٱلَّذِىٓ ءَامَنَ يَٰقَوْمِ إِنِّىٓ أَخَافُ عَلَيْكُم مِّثْلَ يَوْمِ ٱلْأَحْزَابِ ﴿٣٠﴾

30. మరియు విశ్వసించిన ఆ వ్యక్తి అన్నాడు: "నా జాతి ప్రజలారా! నిశ్చయంగా పూర్వం అనేక సంఘాలకు దాపురించిన దినమే మీకూ దాపురించునేమోనని నేను భయపడుతున్నాను!

مِثْلَ دَأْبِ قَوْمِ نُوحٍ وَعَادٍ وَثَمُودَ وَٱلَّذِينَ مِنۢ بَعْدِهِمْ ۚ وَمَا ٱللَّهُ يُرِيدُ ظُلْمًا لِّلْعِبَادِ ﴿٣١﴾

31. "నూ'హ్, 'ఆద్, స'మూద్ మరియు వారి తరువాత వచ్చిన జాతులవారికి వచ్చి నటువంటి (దుర్దినం). మరియు అల్లాహ్ తన దాసులకు అన్యాయం చేయగోరడు.

وَيَٰقَوْمِ إِنِّىٓ أَخَافُ عَلَيْكُمْ يَوْمَ ٱلتَّنَادِ ﴿٣٢﴾

32. "మరియు ఓ నాజాతి ప్రజలారా! వాస్తవానికి నేను, మీరు పరస్పరం పిలుచుకునే, ఆ దినం[2] గురించి భయపడుతున్నాను."

يَوْمَ تُوَلُّونَ مُدْبِرِينَ مَا لَكُم مِّنَ ٱللَّهِ مِنْ عَاصِمٍ ۗ وَمَن يُضْلِلِ ٱللَّهُ فَمَا لَهُۥ مِنْ هَادٍ ﴿٣٣﴾

33. ఆ రోజు మీరు వెనుదిరిగి పారి పోవాలనుకుంటారు, కాని అల్లాహ్ (శిక్ష) నుండి మిమ్మల్ని తప్పించేవాడు ఎవ్వడూ ఉండడు. మరియు అల్లాహ్ మార్గ భ్రష్టత్వంలో వదలిన వాడికి, మార్గదర్శకుడు ఎవ్వడూ ఉండడు.

---

1. ఫిర్'ఔన్ చూపే మార్గం సత్యమైనది కాదు, చూడండి, 11:97.

2. పునరుత్థానదినమున స్వర్గవాసులు మరియు నరకవాసులు ఒకరినొకరు పిలుచుకుంటారు, చూడండి, 7:48-49.

www.Quranpdf.blogspot.in

وَلَقَدْ جَآءَكُمْ يُوسُفُ مِن قَبْلُ بِٱلْبَيِّنَٰتِ فَمَا زِلْتُمْ فِى شَكٍّ مِّمَّا جَآءَكُم بِهِۦ ۖ حَتَّىٰٓ إِذَا هَلَكَ قُلْتُمْ لَن يَبْعَثَ ٱللَّهُ مِنۢ بَعْدِهِۦ رَسُولًا ۚ كَذَٰلِكَ يُضِلُّ ٱللَّهُ مَنْ هُوَ مُسْرِفٌ مُّرْتَابٌ ﴿٣٤﴾

34. మరియు వాస్తవానికి ఇంతకు పూర్వం యూసుఫ్ మీ వద్దకు స్పష్టమైన ప్రమాణాలు తీసుకొని వచ్చాడు. కాని మీరు అతడు తెచ్చిన వాటిని గురించి సందేహంలోపడ్డారు. చివరకు అతడు మరణించినప్పుడు, మీరన్నారు: "ఇక అల్లాహ్ ఇతని తరువాత ఏ ప్రవక్తనూ పంపడు!"[1] ఈ విధంగా అల్లాహ్ మితిమీరి ప్రవర్తించేవారిని, సందేహంలో పడేవారిని మార్గభ్రష్టత్వంలో వదలుతాడు.

ٱلَّذِينَ يُجَٰدِلُونَ فِىٓ ءَايَٰتِ ٱللَّهِ بِغَيْرِ سُلْطَٰنٍ أَتَىٰهُمْ ۖ كَبُرَ مَقْتًا عِندَ ٱللَّهِ وَعِندَ ٱلَّذِينَ ءَامَنُوا۟ ۚ كَذَٰلِكَ يَطْبَعُ ٱللَّهُ عَلَىٰ كُلِّ قَلْبِ مُتَكَبِّرٍ جَبَّارٍ ﴿٣٥﴾

35. ఎవరైతే అల్లాహ్ సూచన (ఆయాత్)లను గురించి తమదగ్గర ఏ ఆధారంలేనిదే వాదిస్తారో, వారు అల్లాహ్ దగ్గర మరియు విశ్వసించిన వారిదగ్గర ఎంతో గర్హణీయులు. ఈ విధంగా అల్లాహ్ దురహంకారీ, నిర్దయుడూ (క్రూరుడు) అయిన ప్రతివ్యక్తి హృదయంమీద ముద్రవేస్తాడు.

وَقَالَ فِرْعَوْنُ يَٰهَٰمَٰنُ ٱبْنِ لِى صَرْحًا لَّعَلِّىٓ أَبْلُغُ ٱلْأَسْبَٰبَ ﴿٣٦﴾

36. మరియు ఫిర్'ఔన్ ఇలా అన్నాడు: "ఓ హామాన్! నా కొరకు ఒక ఎత్తైన గోపురాన్ని నిర్మించు, బహుశా (దానిపైకి ఎక్కి) నేను మార్గాలను పొందవచ్చు -

أَسْبَٰبَ ٱلسَّمَٰوَٰتِ فَأَطَّلِعَ إِلَىٰٓ إِلَٰهِ مُوسَىٰ وَإِنِّى لَأَظُنُّهُۥ كَٰذِبًا ۚ وَكَذَٰلِكَ زُيِّنَ لِفِرْعَوْنَ سُوٓءُ عَمَلِهِۦ وَصُدَّ عَنِ ٱلسَّبِيلِ ۚ وَمَا كَيْدُ فِرْعَوْنَ إِلَّا فِى تَبَابٍ ﴿٣٧﴾

37. "ఆకాశాలలోనికి వెళ్ళే మార్గాలు! మరియు వాటి ద్వారా నేను మూసా దేవుణ్ణి చూడటానికి. ఎందుకంటే, నిశ్చయంగా నేను అతనిని అసత్యవాదిగా భావిస్తున్నాను!" మరియు ఈ విధంగా ఫిర్'ఔన్‌కు తన దుష్కార్యాలు మంచివిగా కనబడ్డాయి. మరియు అతడు సన్మార్గం నుండి నిరోధించ బడ్డాడు. మరియు ఫిర్'ఔన్ యొక్క ప్రతి పన్నాగం అతనిని

---

1. బహుశా ఈజిప్ట్‌లో యూసుఫ్ ('అ.స.) తమ తెగవారైన హిక్సోస్ (Hyksos) వారిలోనే ప్రవక్తగా పరిగణించబడ్డారు. వారు 'అరబ్బులు. హిబ్రూ భాషతో కలిసే భాష మాట్లాడేవారు. ఇతర ప్రజలు అతనిని ప్రవక్తగా ఎంచలేదు.

www.Quranpdf.blogspot.in

నాశనానికి మాత్రమే గురిచేసింది.

وَقَالَ الَّذِيٓ اٰمَنَ يٰقَوْمِ اتَّبِعُوْنِ اَهْدِكُمْ سَبِيْلَ الرَّشَادِ ۚ

38. మరియు విశ్వసించిన ఆ వ్యక్తి ఇంకా ఇలా అన్నాడు: "నా జాతి ప్రజలారా! నన్ను అనుసరించండి, నేను మీకు సరైన మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాను.

يٰقَوْمِ اِنَّمَا هٰذِهِ الْحَيٰوةُ الدُّنْيَا مَتَاعٌ ۡ وَّاِنَّ الْاٰخِرَةَ هِيَ دَارُ الْقَرَارِ

39. "నా జాతి ప్రజలారా! నిశ్చయంగా, ఈ ఇహలోక జీవితసుఖం తాత్కాలికమైనదే మరియు నిశ్చయంగా, పరలోకమే శాశ్వతమైన నివాసస్థలము.

مَنْ عَمِلَ سَيِّئَةً فَلَا يُجْزٰٓى اِلَّا مِثْلَهَا ۚ وَمَنْ عَمِلَ صَالِحًا مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَاُولٰٓئِكَ يَدْخُلُوْنَ الْجَنَّةَ يُرْزَقُوْنَ فِيْهَا بِغَيْرِ حِسَابٍ

40. "దుష్కార్యాలు చేసినవానికి, వాటికి సరిపోయే ప్రతీకారం మాత్రమే లభిస్తుంది. మరియు విశ్వసించి సత్కార్యాలు చేసేవాడు, పురుషుడైనా లేదా స్త్రీ అయినా! అతడు (ఆమె) విశ్వాసి అయితే; అలాంటి వారు స్వర్గంలో ప్రవేశిస్తారు.[1] అందు వారికి అపరిమితమైన జీవనోపాధి ఇవ్వబడుతుంది.[2] (1/2)

وَيٰقَوْمِ مَا لِيْٓ اَدْعُوْكُمْ اِلَى النَّجٰوةِ وَتَدْعُوْنَنِيْٓ اِلَى النَّارِ

41. * "మరియు నా జాతి ప్రజలారా! ఇది ఎంత విచిత్రమైన విషయం! నేనేమో మిమ్మల్ని ముక్తి వైపునకు పిలుస్తున్నాను. మరియు మీరేమో నన్ను నరకాగ్ని వైపునకు పిలుస్తున్నారు.

تَدْعُوْنَنِيْ لِاَكْفُرَ بِاللّٰهِ وَاُشْرِكَ بِهٖ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ ۡ وَّاَنَا اَدْعُوْكُمْ اِلَى الْعَزِيْزِ الْغَفَّارِ

42. "మీరు నన్ను - అల్లాహ్‌ను తిరస్కరించి - ఎవరిని గురించైతే నాకు ఎలాంటి జ్ఞానంలేదో! వారిని, ఆయనకు భాగ

---

1. పాపులకు వారి దుష్టకార్యాలకు సరిసమానమైన శిక్షయే ఇవ్వబడుతుంది. విశ్వసించి సత్కార్యాలు చేసేవారు మాత్రమే స్వర్గానికి హక్కుదారులు. విశ్వసించక ఎన్ని సత్కార్యాలు చేసినా అవి వ్యర్థమే అవుతాయి. అదే విధంగా సత్కార్యాలు చేయని విశ్వాసి కూడా కేవలం విశ్వాసం ఆధారంగా స్వర్గానికి హక్కుదారుడు కాజాలడు, సత్కార్యాలు చేసి, అల్లాహ్ (సు.తా.) కరుణిస్తే తప్ప.

2. రిజ్ఖున్: జీవనోపాధి, అంటే కేవలం అన్న పానీయాలే కాక, అన్నీ మంచి వస్తువులు, సుఖసంతోషాలు, తెలివితేటలు మొదలైనవి. ఏవైతే సుఖమయ జీవితానికి అవసరమో!

www.Quranpdf.blogspot.in

స్వాములుగా కల్పించమని పిలుస్తున్నారు. మరియు నేనేమో మిమ్మల్ని సర్వశక్తిమంతుని, క్షమాశీలుని వైపునకు పిలుస్తున్నాను.

لَا جَرَمَ أَنَّمَا تَدْعُونَنِي إِلَيْهِ لَيْسَ لَهُ دَعْوَةٌ فِي الدُّنْيَا وَلَا فِي الْآخِرَةِ وَأَنَّ مَرَدَّنَا إِلَى اللَّهِ وَأَنَّ الْمُسْرِفِينَ هُمْ أَصْحَابُ النَّارِ ﴿٤٣﴾

43. "నిస్సందేహంగా! వాస్తవానికి, మీరు దేనివైపునకైతే (ప్రార్థించటానికి) నన్ను పిలుస్తున్నారో! దానికి ఇహలోకంలోను మరియు పరలోకంలోను ప్రార్థనా అర్హత లేదు.[1] మరియు నిశ్చయంగా, మనందరి మరలింపు అల్లాహ్ వైపునకే మరియు నిశ్చయంగా, మితిమీరి ప్రవర్తించే వారే నరకాగ్ని వాసులవుతారు.

فَسَتَذْكُرُونَ مَا أَقُولُ لَكُمْ ۚ وَأُفَوِّضُ أَمْرِي إِلَى اللَّهِ ۚ إِنَّ اللَّهَ بَصِيرٌ بِالْعِبَادِ ﴿٤٤﴾

44. "కావున నేను మీతో చెప్పే విషయం ముమ్ముందు మీరే తెలుసుకోగలరు. ఇక నా వ్యవహారాన్ని నేను అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను. నిశ్చయంగా, అల్లాహ్ తన దాసులను కనిపెట్టుకొని ఉంటాడు."

فَوَقَاهُ اللَّهُ سَيِّئَاتِ مَا مَكَرُوا ۖ وَحَاقَ بِآلِ فِرْعَوْنَ سُوءُ الْعَذَابِ ﴿٤٥﴾

45. ఆ తరువాత అల్లాహ్ అతనిని వారు పన్నిన చెడుకుట్రల నుండి కాపాడాడు. మరియు ఫిర్'ఔన్ జనులను దుర్భరమైనశిక్ష చుట్టుకున్నది.

النَّارُ يُعْرَضُونَ عَلَيْهَا غُدُوًّا وَعَشِيًّا ۖ وَيَوْمَ تَقُومُ السَّاعَةُ أَدْخِلُوا آلَ فِرْعَوْنَ أَشَدَّ الْعَذَابِ ﴿٤٦﴾

46. ఆ నరకాగ్ని! వారు దాని యెదుటకు ఉదయమూ మరియు సాయంత్రమూ రప్పింపబడుతూ ఉంటారు.[2] మరియు (పునరుత్థాన)దినపు ఘడియ వచ్చినపుడు: "ఫిర్'ఔన్ జనులను తీవ్రమైన శిక్షలో పడ

---

1. ఇలాంటి అర్థమిచ్చే వాక్యాల కోసం చూడండి, 46:5, 35:14.

2. గోరీలలో ఉన్నవారు ఉదయం మరియు సాయంత్రం దాని ముందు ప్రవేశ పెట్టబడతారు. ఇదే గోరీల శిక్ష, 'అజాబె ఖబ్ర్!' దీనిని గురించి ఎన్నో 'హదీస్'లు ఉన్నాయి. 'ఆయి'షహ్ (ర. 'అన్హా) దైవప్రవక్త ('స'అస)తో ప్రశ్నిస్తే అతను ఇలా అన్నారు: 'అవును గోరీల శిక్ష తథ్యం.' ('స'హీ'హ్ బు'ఖారీ) మరొక 'హదీస్': మీలో ఎవరైనా మరణిస్తే అతనికి ఉదయం మరియు సాయంత్రం అతని చోటు (స్వర్గంలో లేక నరకంలో అతని స్థానం) చూపబడుతుంది. మరియు అతనితో అనబడుతుంది: 'ఇదే నీ గమ్యస్థానం. పునరుత్థాన దినమున అల్లాహ్ (సు.తా.) నిన్ను ఇక్కడికే పంపుతాడు.' ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం). చనిపోయిన తరువాత పునరుత్థానదినం వరకు ఉండే కాలాన్ని బర్'జఖ్ అంటారు.

www.Quranpdf.blogspot.in

వేయండి!''[1] అని ఆజ్ఞ ఇవ్వబడుతుంది.

47. ఇక వారు నరకాగ్నిలో పరస్పరం వాదులాడుతున్నప్పుడు, (ఇహలోకంలో) బలహీనులుగా పరిగణింపబడినవారు పెద్ద మనుషులుగా (నాయకులుగా) పరిగణింపబడే వారితో ఇలా అంటారు: ''వాస్తవానికి, మేము మిమ్మల్ని అనుసరిస్తూ ఉండేవారము, కావున మీరిప్పుడు మానుండి నరకాగ్నిని కొంతనైనా తొలగించగలరా?''

وَإِذْ يَتَحَاجُّونَ فِي النَّارِ فَيَقُولُ الضُّعَفَٰٓؤُا۟
لِلَّذِينَ اسْتَكْبَرُوٓا۟ إِنَّا كُنَّا لَكُمْ تَبَعًا
فَهَلْ أَنتُم مُّغْنُونَ عَنَّا نَصِيبًا مِّنَ النَّارِ ﴿٤٧﴾

48. దురహంకారంలో మునిగి ఉన్నవారు (ఆ పెద్ద మనుషులు) ఇలా అంటారు: ''వాస్తవానికి, మనమందరం అందులో (నరకాగ్నిలో) ఉన్నాం. నిశ్చయంగా, అల్లాహ్ తనదాసుల మధ్య వాస్తవమైన తీర్పుచేశాడు!''

قَالَ الَّذِينَ اسْتَكْبَرُوٓا۟ إِنَّا كُلٌّ فِيهَآ إِنَّ اللَّهَ
قَدْ حَكَمَ بَيْنَ الْعِبَادِ ﴿٤٨﴾

49. మరియు నరకాగ్నిలో పడివున్నవారు, నరకపు రక్షకులతో: ''మా శిక్షను కనీసం ఒక్కరోజు కొరకైనా తగ్గించమని, మీరు మీ ప్రభువును ప్రార్థించండి!'' అని అంటారు.

وَقَالَ الَّذِينَ فِي النَّارِ لِخَزَنَةِ جَهَنَّمَ ادْعُوا۟
رَبَّكُمْ يُخَفِّفْ عَنَّا يَوْمًا مِّنَ الْعَذَابِ ﴿٤٩﴾

50. వారు (రక్షకులు) అంటారు: ''ఏమీ? మీ వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని మీ దైవప్రవక్తలు రాలేదా?'' అప్పుడు వారంటారు: ''అవును (వచ్చారు)!'' వారికి ఇలా జవాబివ్వబడుతుంది: ''అయితే మీరే ప్రార్థించండి!'' కాని సత్యతిరస్కారుల ప్రార్థన నిష్ఫలమే అవుతుంది.

قَالُوٓا۟ أَوَلَمْ تَكُ تَأْتِيكُمْ رُسُلُكُم بِالْبَيِّنَٰتِ ۖ
قَالُوا۟ بَلَىٰ ۚ قَالُوا۟ فَادْعُوا۟ ۗ وَمَا دُعَٰٓؤُا۟
الْكَٰفِرِينَ إِلَّا فِي ضَلَٰلٍ ﴿٥٠﴾

51. నిశ్చయంగా, మేము మా ప్రవక్తలకు మరియు విశ్వసించినవారికి ఇహలోక జీవితంలో మరియు సాక్షులు నిలబడేరోజున కూడా సహాయము నొసంగుతాము.[2]

إِنَّا لَنَنصُرُ رُسُلَنَا وَالَّذِينَ ءَامَنُوا۟ فِي الْحَيَوٰةِ
الدُّنْيَا وَيَوْمَ يَقُومُ الْأَشْهَٰدُ ﴿٥١﴾

---

1. ఆల-ఫిర్'ఔన్: అంటే, ఫిర్'ఔన్, అతని జాతివారు మరియు అతని అనుచరులందరూ.

2. పునరుత్థానదినమున దైవదూతలు మరియు దైవప్రవక్త ('అలైహిమ్ స.)లు సాక్ష్యమిస్తారు. కావున

www.Quranpdf.blogspot.in

يَوْمَ لَا يَنفَعُ الظَّٰلِمِينَ مَعْذِرَتُهُمْ وَلَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوٓءُ الدَّارِ ﴿٥٢﴾

52. ఆ రోజు దుర్మార్గులకు వారి సాకులు ఏ మాత్రం ఉపయోగకరం కావు. వారికి (అల్లాహ్) శాపం (బహిష్కారం) ఉంటుంది.[1] మరియు వారికి అతి దుర్భరమైన నిలయం ఉంటుంది.

وَلَقَدْ ءَاتَيْنَا مُوسَى الْهُدَىٰ وَأَوْرَثْنَا بَنِىٓ إِسْرَٰٓءِيلَ الْكِتَٰبَ ﴿٥٣﴾

53. మరియు వాస్తవంగా మేము మూసాకు మార్గదర్శకత్వం చేశాము. మరియు ఇస్రాయీ'ల్ సంతతి వారిని గ్రంథానికి ('తౌరాత్‌కు) వారసులుగా చేశాము;[2]

هُدًى وَذِكْرَىٰ لِأُولِى الْأَلْبَٰبِ ﴿٥٤﴾

54. బుద్ధిమంతులకు, మార్గదర్శకత్వంగా మరియు హితోపదేశంగా!

فَاصْبِرْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَاسْتَغْفِرْ لِذَنۢبِكَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ بِالْعَشِىِّ وَالْإِبْكَٰرِ ﴿٥٥﴾

55. కావున నీవు సహనంవహించు! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం; నీ పాపాలకు క్షమాపణవేడుకో మరియు సాయంత్రం మరియు ఉదయం నీ ప్రభువు పవిత్రతను కొనియాడు ఆయనను స్తుతించు.

إِنَّ الَّذِينَ يُجَٰدِلُونَ فِىٓ ءَايَٰتِ اللَّهِ بِغَيْرِ سُلْطَٰنٍ أَتَىٰهُمْ إِن فِى صُدُورِهِمْ إِلَّا كِبْرٌ مَّا هُم بِبَٰلِغِيهِ فَاسْتَعِذْ بِاللَّهِ إِنَّهُۥ هُوَ السَّمِيعُ الْبَصِيرُ ﴿٥٦﴾

56. నిశ్చయంగా, ఎవరైతే, తమదగ్గర, ఎలాంటి ప్రమాణం లేనిదే అల్లాహ్ సూచనలను (ఆయాత్)లను గురించి వాదులాడుతారో, వాస్తవానికి వారి హృదయాలలో గొప్పతనపు గర్వం నిండిఉంది. కాని వారు దానిని (గొప్ప తనాన్ని) పొందజాలరు. కావున నీవు అల్లాహ్ శరణువేడుకో. నిశ్చయంగా, ఆయనే సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు.

لَخَلْقُ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ أَكْبَرُ مِنْ خَلْقِ النَّاسِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٥٧﴾

57. వాస్తవానికి ఆకాశాలను మరియు భూమిని సృష్టించటం, మానవులను సృష్టించటం కంటే ఎంతో గొప్ప విషయం, కానీ చాలా మంది ప్రజలకు ఇది తెలియదు.

పునరుత్థానదినం, సాక్ష్యాల దినం అని కూడా అనబడుతోంది. ఇంకా చూడండి, 39:69.

1. ల'అనతున్: అంటే అల్లాహ్ (సు.తా.) కారుణ్యం నుండి బహిష్కారం.

2. చూడండి, 5:44.

www.Quranpdf.blogspot.in

وَمَا يَسْتَوِي الْأَعْمَىٰ وَالْبَصِيرُ وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَلَا الْمُسِيءُ ۚ قَلِيلًا مَّا تَتَذَكَّرُونَ ﴿٥٨﴾

58. మరియు గ్రుడ్డివాడు మరియు చూడ గలవాడు, సమానులు కాజాలరు మరియు అదేవిధంగా! విశ్వసించి సత్కార్యాలు చేసే వారు మరియు దుర్వర్తనులు కూడా (సమానులు కాజాలరు). మీరు అర్థం చేసుకునేది చాలా తక్కువ!

إِنَّ السَّاعَةَ لَآتِيَةٌ لَّا رَيْبَ فِيهَا وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُونَ ﴿٥٩﴾

59. నిశ్చయంగా, అంతిమ ఘడియ తప్పక రానున్నది, అందులో ఎలాంటి సందేహం లేదు. అయినా చాలా మంది ప్రజలు విశ్వసించరు.

وَقَالَ رَبُّكُمُ ادْعُونِي أَسْتَجِبْ لَكُمْ ۚ إِنَّ الَّذِينَ يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِي سَيَدْخُلُونَ جَهَنَّمَ دَاخِرِينَ ﴿٦٠﴾

60. మరియు మీ ప్రభువు ఇలా అన్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను.[1] నిశ్చయంగా, ఎవరైతే నా ప్రార్థనపట్ల దురహంకారం చూపుతారో, వారు తప్పక అవమానితులై నరకంలో ప్రవేశించగలరు."

اللَّهُ الَّذِي جَعَلَ لَكُمُ اللَّيْلَ لِتَسْكُنُوا فِيهِ وَالنَّهَارَ مُبْصِرًا ۚ إِنَّ اللَّهَ لَذُو فَضْلٍ عَلَى النَّاسِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُونَ ﴿٦١﴾

61. అల్లాహ్! ఆయనే, మీ కొరకు విశ్రాంతి తీసుకోవటానికి రాత్రిని మరియు (చూడటానికి) ప్రకాశవంతమైన పగటిని నియమించినవాడు.[2] నిశ్చయంగా, అల్లాహ్ ప్రజలపట్ల ఎంతో అనుగ్రహుండు, కాని చాలా మంది ప్రజలు కృతజ్ఞతలు తెలుపరు.

ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ خَالِقُ كُلِّ شَيْءٍ لَّا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَأَنَّىٰ تُؤْفَكُونَ ﴿٦٢﴾

62. ఆయనే, అల్లాహ్, మీ ప్రభువు! ప్రతి దానిని సృష్టించిన వాడు. ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు! అయితే మీరు ఎందుకు మోసగింప (సత్యం నుండి మరలింప) బడుతున్నారు?[3]

---

1. 'హదీస్': "అద్దు'ఆఉ హువల్ 'ఇబాదహ్, వ అద్దు'ఆఉ ముఖ్ఖుల్ 'ఇబాదహ్." దు'ఆ అంటే ఇక్కడ చాలా మంది వ్యాఖ్యాతల అభిప్రాయంలో 'ఇబాదహ్ అంటే నమా'జ్. (ముస్నద్ అ'హ్మద్ 4/271) ఇంకా చూడండి 2:186.

2. చూడండి, 27:86.

3. చూడండి, 5:75, చివరి వాక్యం.

www.Quranpdf.blogspot.in

كَذَٰلِكَ يُؤْفَكُ الَّذِينَ كَانُوا بِآيَاتِ اللَّهِ يَجْحَدُونَ ٦٣

63. ఇదే విధంగా, అల్లాహ్ సూచన (ఆయాత్)లను తిరస్కరించే వారందరూ మోసగింపబడుతూ ఉంటారు.

اللَّهُ الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ قَرَارًا وَالسَّمَاءَ بِنَاءً وَصَوَّرَكُمْ فَأَحْسَنَ صُوَرَكُمْ وَرَزَقَكُم مِّنَ الطَّيِّبَاتِ ۚ ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ ۖ فَتَبَارَكَ اللَّهُ رَبُّ الْعَالَمِينَ ٦٤

64. అల్లాహ్‌యే! మీ కొరకు భూమిని నివాసస్థలంగా మరియు ఆకాశాన్ని కప్పుగా నియమించిన వాడు మరియు ఆయనే మీకు మంచి రూపాన్నిచ్చి దానిని ఎంతో చక్కగా తీర్చిదిద్దాడు మరియు మీకు మంచి వస్తువులను జీవనోపాధిగా సమకూర్చాడు. ఆయనే అల్లాహ్! మీ పోషకుడు. కావున అల్లాహ్ ఎంతో శుభదాయకుడు, సర్వలోకాలకు ప్రభువు.

هُوَ الْحَيُّ لَا إِلَٰهَ إِلَّا هُوَ فَادْعُوهُ مُخْلِصِينَ لَهُ الدِّينَ ۗ الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ٦٥

65. ఆయన సజీవుడు.[1] ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, కావున మీరు ఆయననే ప్రార్థించండి! మీ ధర్మాన్ని (భక్తిని) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకోండి. సర్వస్తోత్రాలకు అర్హుడు, సర్వలోకాల పోషకుడైన అల్లాహ్ మాత్రమే. (5/8)

قُلْ إِنِّي نُهِيتُ أَنْ أَعْبُدَ الَّذِينَ تَدْعُونَ مِن دُونِ اللَّهِ لَمَّا جَاءَنِيَ الْبَيِّنَاتُ مِن رَّبِّي وَأُمِرْتُ أَنْ أُسْلِمَ لِرَبِّ الْعَالَمِينَ ٦٦

66. * ఇలా అను: "నిశ్చయంగా, నా ప్రభువు తరఫునుండి, నాకు స్పష్టమైన సూచనలు వచ్చిన తరువాతనే, అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించేవాటి ఆరాధననుండి, నేను వారించబడ్డాను మరియు నేను సర్వలోకాల ప్రభువుకు మాత్రమే విధేయుడను(ముస్లింను) అయిఉండాలని, ఆజ్ఞాపించబడ్డాను."

هُوَ الَّذِي خَلَقَكُم مِّن تُرَابٍ ثُمَّ مِن نُّطْفَةٍ ثُمَّ مِنْ عَلَقَةٍ ثُمَّ يُخْرِجُكُمْ طِفْلًا ثُمَّ لِتَبْلُغُوا أَشُدَّكُمْ ثُمَّ لِتَكُونُوا شُيُوخًا ۚ وَمِنكُم مَّن يُتَوَفَّىٰ مِن قَبْلُ ۖ وَلِتَبْلُغُوا أَجَلًا مُّسَمًّى وَلَعَلَّكُمْ تَعْقِلُونَ ٦٧

67. ఆయనే, మిమ్మల్ని మట్టితో సృష్టించాడు.[2] తరువాత వీర్య బిందువుతో, ఆ తరువాత పిండం(రక్తముద్ద)తో, ఆ తరువాత మిమ్మల్ని శిశువు రూపంలో బయటికి తీస్తాడు. ఆ తరువాత మిమ్మల్ని యుక్త వయస్సులో

1. అల్-'హయ్యు: సజీవుడు, నిత్యుడు, నిత్యజీవుడు. చూడండి, 2:255.

2. చూడండి,3:59,11:61,22:5,30:20. ఈ ఆయత్‌లో, 'తురాబ్ 'తో సృష్టించాడని ఉంది.

www.Quranpdf.blogspot.in

బలం గలవారిగా చేస్తాడు; చివరకు మిమ్మల్ని ముసలివారిగా మార్చుతాడు. మీలో కొందరు దీనికి ముందే చనిపోతారు. మరియు మీరంతా మీ నియమిత కాలం వరకే నివసిస్తారు. బహుశా మీరు అర్థం చేసుకుంటారని (ఇదంతా మీకు వివరించబడుతోంది).

68. జీవితం ఇచ్చేవాడు మరియు మరణింపజేసేవాడు ఆయనే! ఆయన ఏదైనా చేయాలనుకున్నప్పుడు, కేవలం దానితో: "అయిపో!" అని అంటాడు, అంతే అది అయిపోతుంది.

هُوَ الَّذِي يُحْيِ وَيُمِيتُ ۖ فَإِذَا قَضَىٰ أَمْرًا فَإِنَّمَا يَقُولُ لَهُ كُن فَيَكُونُ ﴿٦٨﴾

69. ఏమీ? నీకు తెలియదా? అల్లాహ్ సూచన(ఆయాత్)లను గురించి వాదులాడే వారు ఏవిధంగా (సత్యంనుండి) తప్పించ బడుతున్నారో?

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ يُجَادِلُونَ فِي آيَاتِ اللَّهِ أَنَّىٰ يُصْرَفُونَ ﴿٦٩﴾

70. ఎవరైతే ఈ గ్రంథాన్ని అసత్యమని తిరస్కరించారో మరియు మేము మా సందేశహరులకు ఇచ్చి పంపిన దానిని (తిరస్కరించారో), వారు తప్పక త్వరలోనే (తమ పర్యవసానం) తెలుసుకుంటారు;

الَّذِينَ كَذَّبُوا بِالْكِتَابِ وَبِمَا أَرْسَلْنَا بِهِ رُسُلَنَا ۖ فَسَوْفَ يَعْلَمُونَ ﴿٧٠﴾

71. ఎప్పుడైతే వారిమెడలలో సంకెళ్ళు[1] (ఇనుపపట్టీలు) మరియు గొలుసులు వేయబడతాయో మరియు వారు ఈడ్చబడతారో!

إِذِ الْأَغْلَالُ فِي أَعْنَاقِهِمْ وَالسَّلَاسِلُ يُسْحَبُونَ ﴿٧١﴾

72. సలసల కాగే నీళ్ళలోకి; తరువాత నరకాగ్నిలోకి కాల్చబడటానికి.

فِي الْحَمِيمِ ثُمَّ فِي النَّارِ يُسْجَرُونَ ﴿٧٢﴾

73. అప్పుడు వారితో అనబడుతుంది: "మీరు సాటికల్పించే (భాగస్వాములు) ఇప్పుడు ఎక్కడున్నారు?

ثُمَّ قِيلَ لَهُمْ أَيْنَ مَا كُنتُمْ تُشْرِكُونَ ﴿٧٣﴾

74. "(ఎవరినైతే) మీరు అల్లాహ్‌ను వదలి

مِن دُونِ اللَّهِ ۖ قَالُوا ضَلُّوا عَنَّا بَل لَّمْ نَكُن

1. మెడలలో సంకెళ్ళ - కొరకు, చూడండి, 13:5, 34:33 మరియు 36:8.

www.Quranpdf.blogspot.in

تَدْعُوا مِن قَبْلُ شَيْئًا ۚ كَذَٰلِكَ يُضِلُّ اللَّهُ الْكَافِرِينَ ﴿٧٤﴾

(ప్రార్థిస్తూ ఉన్నారో)!'' వారంటారు: ''వారు మమ్మల్ని త్యజించారు! అలాకాదు దీనికి పూర్వం మేము ఎవరినీ ప్రార్థించేవారమే కాదు.''[1] ఈవిధంగా అల్లాహ్ సత్యతిరస్కారులను మార్గభ్రష్టత్వంలో వదలుతాడు.

ذَٰلِكُم بِمَا كُنتُمْ تَفْرَحُونَ فِي الْأَرْضِ بِغَيْرِ الْحَقِّ وَبِمَا كُنتُمْ تَمْرَحُونَ ﴿٧٥﴾

75. (వారితో ఇలా అనబడుతుంది): ''ఇదంతా మీరు అన్యాయంగా, భూమిలో విర్రవీగుతూ ఉన్నందుకు మరియు దురభిమానంతో ప్రవర్తించినందుకూ!

ادْخُلُوا أَبْوَابَ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا ۖ فَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِينَ ﴿٧٦﴾

76. ''(కావున ఇప్పుడు) నరకద్వారాలలో ప్రవేశించండి, అందులో శాశ్వతంగా ఉండటానికి. దురహంకారంతో ప్రవర్తించిన వారి నివాసస్థలం ఎంత దుర్భరమైనది!''

فَاصْبِرْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ ۚ فَإِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِي نَعِدُهُمْ أَوْ نَتَوَفَّيَنَّكَ فَإِلَيْنَا يُرْجَعُونَ ﴿٧٧﴾

77. కావున (ఓ ప్రవక్తా!) నీవు సహనం వహించు! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం. మేము వారికి చేసిన వాగ్దానాల (శిక్ష) నుండి కొంత నీకు చూపినా! లేదా (దానికి ముందు) నిన్ను మరణింపజేసినావారందరూ మా వైపునకే కదా మరలింపబడతారు![2]

وَلَقَدْ أَرْسَلْنَا رُسُلًا مِّن قَبْلِكَ مِنْهُم مَّن قَصَصْنَا عَلَيْكَ وَمِنْهُم مَّن لَّمْ نَقْصُصْ عَلَيْكَ ۗ وَمَا كَانَ لِرَسُولٍ أَن يَأْتِيَ بِآيَةٍ إِلَّا بِإِذْنِ اللَّهِ ۚ فَإِذَا جَاءَ أَمْرُ اللَّهِ قُضِيَ بِالْحَقِّ وَخَسِرَ هُنَالِكَ الْمُبْطِلُونَ ﴿٧٨﴾

78. మరియు (ఓ ము'హమ్మద్!) వాస్తవానికి మేము నీకు పూర్వం అనేక ప్రవక్తలను పంపాము; వారిలో కొందరి వృత్తాంతం మేము నీకు తెలిపాము; మరికొందరిని గురించి నీకు తెలుపలేదు. మరియు అల్లాహ్ అనుమతిలేనిదే, ఏ ప్రవక్తా కూడా ఏ అద్భుతక్రియ (ఆయాత్)లను స్వయంగా చేయలేడు.[3] కాని

---

1. చూడండి, 6:23.

2. చూడండి, 10:46.

3. చూడండి, 6:109. అద్భుతక్రియలు (ము'అజి'జాత్) కేవలం అల్లాహ్ (సు.తా.) అధీనంలోనే ఉన్నాయి. ఆయన తాను కోరినప్పుడే వాటిని చూపిస్తాడు. పూర్వకాలపు చాలా మంది ప్రవక్తల జాతి ప్రజలు, అద్భుతక్రియలు చూసికూడా విశ్వసించ లేదు.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ ఆజ్ఞ వచ్చినపుడు, న్యాయంగా తీర్పుచేయబడుతుంది. మరియు అప్పుడు అసత్యవాదులు నష్టానికి గురిఅవుతారు.

79. అల్లాహ్ మీ కొరకు పశువులను సృష్టించాడు, వాటిమీద మీరు సవారీ చేయటానికి మరియు వాటిలో కొన్నింటిని మీరు తినుటకూను![1]

اَللّٰهُ الَّذِیْ جَعَلَ لَكُمُ الْاَنْعَامَ لِتَرْكَبُوْا
مِنْهَا وَمِنْهَا تَاْكُلُوْنَ ﴿٧٩﴾

80. మరియు వాటి వల్ల మీకు ఇతర లాభాలు కూడా ఉన్నాయి, వాటి ద్వారా మీ హృదయాలు కోరిన చోట్లకు పోవటానికి ఉపయోగపడతాయి మరియు వాటి మీద మరియు పడవల మీద మీరు తీసుకుపోబడతారు.

وَلَكُمْ فِیْهَا مَنَافِعُ وَلِتَبْلُغُوْا عَلَیْهَا حَاجَةً
فِیْ صُدُوْرِكُمْ وَعَلَیْهَا وَعَلَى الْفُلْكِ تُحْمَلُوْنَ ﴿٨٠﴾

81. మరియు (ఈ విధంగా) ఆయన మీకు తన సూచన (ఆయాత్)లను చూపుతున్నాడు. అయితే అల్లాహ్ యొక్క ఏ ఏ సూచన (ఆయాత్)లను మీరు నిరాకరిస్తారు?

وَیُرِیْكُمْ اٰیٰتِهٖ ۖۗ فَاَیَّ اٰیٰتِ اللّٰهِ تُنْكِرُوْنَ ﴿٨١﴾

82. ఏమీ? వీరు భూమిలో సంచరించ లేదా? అప్పుడు వీరికి పూర్వం గతించినవారి గతి ఏమయిందో కనిపించలేదా? వారు వీరికంటే సంఖ్యాపరంగా అధికులు మరియు వీరికంటే ఎక్కువ బలవంతులు మరియు భూమిలో (ఎక్కువ) చిహ్నాలు వదలిపోయారు, కాని వారి సంపాదన వారికి ఏ విధంగానూ పనికిరాలేదు.

اَفَلَمْ یَسِیْرُوْا فِی الْاَرْضِ فَیَنْظُرُوْا كَیْفَ كَانَ
عَاقِبَةُ الَّذِیْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَانُوْۤا اَكْثَرَ
مِنْهُمْ وَاَشَدَّ قُوَّةً وَّاٰثَارًا فِی الْاَرْضِ
فَمَاۤ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا یَكْسِبُوْنَ ﴿٨٢﴾

83. ఎందుకంటే! వారి సందేశహరులు వారి వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చినప్పుడు, వారు తమ దగ్గరున్న జ్ఞానానికి గర్వపడ్డారు; కాబట్టి వారు దేనిని గురించి పరిహాసాలాడుతూ ఉన్నారో అదే వారిని చుట్టుకున్నది.

فَلَمَّا جَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَیِّنٰتِ فَرِحُوْا بِمَا عِنْدَهُمْ
مِّنَ الْعِلْمِ وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ یَسْتَهْزِءُوْنَ ﴿٨٣﴾

---

1. చూడండి, 6:143-144.

www.Quranpdf.blogspot.in

فَلَمَّا رَأَوْا بَأْسَنَا قَالُوٓا ءَامَنَّا بِٱللَّهِ وَحْدَهُۥ وَكَفَرْنَا بِمَا كُنَّا بِهِۦ مُشْرِكِينَ ﴿٨٤﴾

84. ఆ తరువాత మా శిక్షను చూసినప్పుడు వారు ఇలా అన్నారు: "మేము అద్వితీయుడైన అల్లాహ్‌ను విశ్వసిస్తున్నాము మరియు మేము (అల్లాహ్‌కు) సాటికల్పిస్తూ వచ్చిన భాగస్వాములను తిరస్కరిస్తున్నాము."

فَلَمْ يَكُ يَنفَعُهُمْ إِيمَٰنُهُمْ لَمَّا رَأَوْا بَأْسَنَا ۖ سُنَّتَ ٱللَّهِ ٱلَّتِى قَدْ خَلَتْ فِى عِبَادِهِۦ ۖ وَخَسِرَ هُنَالِكَ ٱلْكَٰفِرُونَ ﴿٨٥﴾

85. కాని మా శిక్షను చూసిన తర్వాత, వారి విశ్వాసం వారికి ఏ మాత్రం లాభదాయకం కాజాలదు. ఇదే అల్లాహ్ తన దాసులకొరకు వాస్తవంగా, నియమించిన విధానం. మరియు అక్కడ సత్యతిరస్కారులు నష్టానికి గురిఅవుతారు.

www.Quranpdf.blogspot.in

41. సూరహ్ 'హా మీమ్ అస్ సజ్దహ్

سُوْرَةُ حٰمٓ السَّجْدَة

ఈ సూరహ్, 40వ సూరహ్ తరువాత అవతరింపజేయబడింది. ఫు'స్సిలత్ అంటే ప్రతిపాదించ, వివరించ, వ్యాఖ్యానించ బడిన విషయం. ఈ శబ్దం 3వ ఆయత్‌లో ఉంది. దీని మరొక పేరు. 'హా-మీమ్ అస్-సజ్దహ్. ఈ శబ్దం 37వ ఆయత్‌లో ఉంది. 32వ సూరహ్ పేరు సజ్దా కాబట్టి, దీని ముందు 'హా-మీమ్ పెట్టబడ్డాయి. దీని అవతరణ విషయం ఈ విధంగా వివరించబడింది: దైవప్రవక్త ('స'అస) యొక్క అనుచరులు దినదినానికి ఎక్కువ కావటం చూసి, ముష్రిక్ ఖురైషులు అందరూ కలసి సమావేశం చేసి, 'ఉత్బ బిన్-రబీ'అ అనే వ్యక్తిని దైవప్రవక్త ('స'అస) దగ్గరికి రాయబారిగా పంపుతారు. అతడు దైవప్రవక్త ('స'అస)తో: 'నీకు ధనసంపత్తులు, నాయకపదవి, అందమైన స్త్రీలతో వివాహం లేక నీకు ('స'అస) ఏదైన దుష్టజిన్ బాధిస్తున్నట్లయితే దాని కొరకు మంత్రతంత్రాలు కూడా చేయిస్తాము, నీవు ప్రచారం చేసే, ఈ క్రొత్త ధర్మాన్ని విడిచి మన తండ్రితాతల ధర్మాన్ని అనుసరించు.' అని అంటాడు. అప్పుడు దైవప్రవక్త ('స'అస) ఈ సూరహ్ చదివి వినిపిస్తారు. దానితో అతడు తిరిగిపోయి ఖురైషీలతో: "అతను ('స'అస) చెప్పే మాటలు మంత్రజాలం కావు, కవిత్వం కావు, అవి సత్యాలే!" అని అంటాడు. దానికి వారు: "నీవు కూడా అతని మంత్రజాలానికి గురిఅయ్యావు!" అని అంటారు. మక్కాలో అవతరించిన ఈ సూరహ్‌లో 54 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

حٰمٓ ﴿١﴾

1. హా -మీమ్.

تَنْزِيْلٌ مِّنَ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴿٢﴾

2. దీని (ఈ ఖుర్ఆన్) అవతరణ అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత తరఫునుండి జరిగింది.

كِتٰبٌ فُصِّلَتْ اٰيٰتُهٗ قُرْاٰنًا عَرَبِيًّا لِّقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿٣﴾

3. ఇదొక గ్రంథం, దీని సూచనలు (ఆయాత్) తెలివిగల వారి కొరకు, 'అరబ్బీ[1] భాషలో స్పష్టమైన ఉపన్యాసం (ఖుర్ఆన్)గా వివరించబడ్డాయి.

بَشِيْرًا وَّنَذِيْرًا ۚ فَاَعْرَضَ اَكْثَرُهُمْ فَهُمْ لَا يَسْمَعُوْنَ ﴿٤﴾

4. (స్వర్గపు) శుభవార్తనిచ్చేదిగా మరియు హెచ్చరించేదిగా; అయినా చాలా మంది

1. చూడండి, 12:2.

www.Quranpdf.blogspot.in

దీనిపట్ల విముఖత చూపుతున్నారు, కాబట్టి వారు వినటంలేదు.

وَقَالُوا قُلُوبُنَا فِي أَكِنَّةٍ مِّمَّا تَدْعُونَا إِلَيْهِ وَفِي
آذَانِنَا وَقْرٌ وَمِن بَيْنِنَا وَبَيْنِكَ حِجَابٌ فَاعْمَلْ
إِنَّنَا عَامِلُونَ ۝٥

5. మరియు వారు ఇలా అన్నారు: "నీవు దేనివైపునకైతే మమ్మల్ని పిలుస్తున్నావో, దానిపట్ల మా హృదయాలమీద తెరలు కప్పబడిఉన్నాయి; మరియు మా చెవులలో చెవుడు ఉంది మరియు నీకూ మాకూ మధ్య ఒక అడ్డుతెర ఉంది;[1] కావున నీవు నీ పని చేయి, మేము మా పని చేస్తాము."

قُلْ إِنَّمَا أَنَا بَشَرٌ مِّثْلُكُمْ يُوحَىٰ إِلَيَّ أَنَّمَا إِلَٰهُكُمْ إِلَٰهٌ
وَاحِدٌ فَاسْتَقِيمُوا إِلَيْهِ وَاسْتَغْفِرُوهُ ۗ
وَوَيْلٌ لِّلْمُشْرِكِينَ ۝٦

6. (ఓ ప్రవక్తా!) ఇలా అను: "నిశ్చయంగా నేను కూడా మీలాంటి ఒక మానవుణ్ణి మాత్రమే![2] నాకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా ఇలా తెలుపబడింది: 'నిశ్చయంగా, మీ ఆరాధ్య దేవుడు, ఒకేఒక్క దేవుడు (అల్లాహ్) కావున మీరు నేరుగా ఆయన వైపునకే మరలండి మరియు ఆయననే క్షమాపణకై వేడుకోండి.' " మరియు ఆయన (అల్లాహ్)కు సాటికల్పించే వారికి వినాశం ఉంది.

الَّذِينَ لَا يُؤْتُونَ الزَّكَاةَ وَهُم بِالْآخِرَةِ
هُمْ كَافِرُونَ ۝٧

7. వారికి, ఎవరైతే విధిదానం ('జకాత్) ఇవ్వరో మరియు పరలోకాన్ని తిరస్కరిస్తారో![3]

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ أَجْرٌ
غَيْرُ مَمْنُونٍ ۝٨

8. నిశ్చయంగా, ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో వారికి ఎడతెగని ప్రతిఫలం (స్వర్గం) ఉంటుంది. (3/4)

قُلْ أَئِنَّكُمْ لَتَكْفُرُونَ بِالَّذِي خَلَقَ الْأَرْضَ فِي

9. * వారితో ఇలా అను: "ఏమీ? మీరు, భూమిని రెండు రోజులలో సృష్టించిన ఆయన

---

1. చూడండి, 7:46, 6:25.

2. చూడండి, 6:50.

3. అ'జ్జకాతు: మదీనాలో 2వ హిజ్రీలో విధిగా నియమించబడింది. కావున ఇక్కడ 'జకాత్ అంటే దానం. మొదట ఉదయం మరియు సాయంత్రం రెండు నమాజులు విధిగా చేయబడి ఉండేవి. హిజ్రత్‌కు ఒకటిన్నర సంవత్సరం ముందు మే'రాజ్‌లో ఐదు నమా'జ్‌లు విధిగా చేయబడ్డాయి. (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

يَوْمَيْنِ وَتَجْعَلُوْنَ لَهٗٓ اَنْدَادًا ؕ ذٰلِكَ رَبُّ الْعٰلَمِيْنَ ۚ﴿۹﴾

(అల్లాహ్)ను తిరస్కరించి, ఇతరులను ఆయనకు సమానులుగా నిలబెడతారా? సర్వలోకాలకు పోషకుడు ఆయనే కదా?"[1]

وَجَعَلَ فِيْهَا رَوَاسِيَ مِنْ فَوْقِهَا وَبٰرَكَ فِيْهَا وَقَدَّرَ فِيْهَآ اَقْوَاتَهَا فِيْٓ اَرْبَعَةِ اَيَّامٍ ؕ سَوَآءً لِّلسَّآئِلِيْنَ ﴿۱۰﴾

10. మరియు ఆయన దాని(భూమి)లో దాని పైనుండి స్థిరమైన పర్వతాలను నెలకొలిపాడు[2] మరియు అందులో శుభాలను అనుగ్రహించాడు మరియు అర్థించే వారి కొరకు, వారి అవసరాలకు సరిపోయేటట్లు జీవనోపాధిని సమకూర్చాడు, ఇదంతా నాలుగు రోజులలో పూర్తిచేశాడు.

ثُمَّ اسْتَوٰٓى اِلَى السَّمَآءِ وَهِيَ دُخَانٌ فَقَالَ لَهَا وَلِلْاَرْضِ ائْتِيَا طَوْعًا اَوْ كَرْهًا ؕ قَالَتَآ اَتَيْنَا طَآئِعِيْنَ ﴿۱۱﴾

11. అప్పుడే[3] ఆయన కేవలం పొగగా[4] ఉన్న ఆకాశం వైపునకు తన ధ్యానాన్ని మరల్చి, దానిని మరియు భూమిని ఉద్దేశించి ఇలా అన్నాడు: "మీరిద్దరు (ఉనికిలోకి) రండి మీకు ఇష్టమున్నా, ఇష్టం లేకపోయినా!" అవి రెండూ: "మేమిద్దరమూ విధేయులమై (ఉనికిలోకి) వస్తాము." అని అన్నాయి.

فَقَضٰىهُنَّ سَبْعَ سَمٰوَاتٍ فِيْ يَوْمَيْنِ وَاَوْحٰى فِيْ كُلِّ سَمَآءٍ اَمْرَهَا ؕ وَزَيَّنَّا السَّمَآءَ الدُّنْيَا بِمَصَابِيْحَ ۖ وَحِفْظًا ؕ ذٰلِكَ تَقْدِيْرُ الْعَزِيْزِ الْعَلِيْمِ ﴿۱۲﴾

12. కావున ఆయన వాటిని రెండు రోజులలో ఏడు ఆకాశాలుగా నిర్మించాడు, మరియు ప్రతి ఆకాశానికి దాని వ్యవహారాన్ని దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా నిర్దేశించాడు. మరియు మేము ఈ ప్రపంచపు ఆకాశాన్ని దీపాలతో (నక్షత్రాలతో) అలంకరించాము మరియు దానిని సురక్షితం చేశాము.[5] ఇదే సర్వశక్తిమంతుని, సర్వజ్ఞుని నియామకం.

---

1. సృష్టిని ఆరు రోజులలో సృష్టించాడు. చూడండి, 7:54.

2. భూమిలోనుండి పర్వతాలను పుట్టించి వాటిని దానిపై నాటాడు, భూమి కదలిపోకుండా.

3. సు'మ్మ: 'అరబ్బీ భాషలో ఒకే విషయాన్ని బోధించే రెండువాక్యాలను కలుపుటకు గూడా ఈ శబ్దం సు'మ్మ వాడబడుతోంది. ఇక్కడ వాడబడినట్లు.

4. దుఖానున్: పొగ, ఇది హైడ్రోజన్ గ్యాస్ కావచ్చు. దీని నుండియే ప్రపంచంలోని మూలపదార్థాలు (Elements) అన్నీ రూపొందించబడ్డాయి. చూడండి, 2:29.

5. చూడండి, 15:16-18 మరియు 37:6.

www.Quranpdf.blogspot.in

فَإِنْ أَعْرَضُوا فَقُلْ أَنذَرْتُكُمْ صَٰعِقَةً مِّثْلَ صَٰعِقَةِ عَادٍ وَثَمُودَ ﴿١٣﴾

13. ఇప్పుడు ఒకవేళ వారు విముఖులైతే వారితో ఇలా అను: " 'ఆద్ మరియు స'మూద్ జాతుల వారిపై వచ్చిపడినట్టి గొప్ప పిడుగులాంటి శిక్ష గురించి మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను."[1]

إِذْ جَآءَتْهُمُ ٱلرُّسُلُ مِنۢ بَيْنِ أَيْدِيهِمْ وَمِنْ خَلْفِهِمْ أَلَّا تَعْبُدُوٓا۟ إِلَّا ٱللَّهَ ۖ قَالُوا۟ لَوْ شَآءَ رَبُّنَا لَأَنزَلَ مَلَٰٓئِكَةً فَإِنَّا بِمَآ أُرْسِلْتُم بِهِۦ كَٰفِرُونَ ﴿١٤﴾

14. ఇక దైవప్రవక్తలు వారి వద్దకు వారి ముందునుండి మరియు వారి వెనుకనుండి వచ్చి: "మీరు అల్లాహ్‌ను తప్ప మరెవ్వరినీ ఆరాధించకండి!" అని అన్నప్పుడు, వారు ఇలా అన్నారు: "మా ప్రభువే గనక కోరితే దేవదూతలను పంపి ఉండేవాడు.[2] కావున మేము మీ ద్వారా పంపబడిన దానిని నిశ్చయంగా, తిరస్కరిస్తున్నాము!"

فَأَمَّا عَادٌ فَٱسْتَكْبَرُوا۟ فِى ٱلْأَرْضِ بِغَيْرِ ٱلْحَقِّ وَقَالُوا۟ مَنْ أَشَدُّ مِنَّا قُوَّةً ۖ أَوَلَمْ يَرَوْا۟ أَنَّ ٱللَّهَ ٱلَّذِى خَلَقَهُمْ هُوَ أَشَدُّ مِنْهُمْ قُوَّةً ۖ وَكَانُوا۟ بِـَٔايَٰتِنَا يَجْحَدُونَ ﴿١٥﴾

15. ఇక 'ఆద్ వారి విషయం: వారు దురహంకారంతో భూమిలో అన్యాయంగా ప్రవర్తించే వారు. మరియు ఇలా అనేవారు: "బలంలో మమ్మల్ని మించినవాడు ఎవడున్నాడు?" ఏమీ? వారికి తెలియదా? నిశ్చయంగా, వారిని సృష్టించిన అల్లాహ్ బలంలో వారికంటే ఎంతో మించినవాడని? అయినా వారు మా సూచన(ఆయాత్)లను తిరస్కరిస్తూ ఉండేవారు!

فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا صَرْصَرًا فِىٓ أَيَّامٍ نَّحِسَاتٍ لِّنُذِيقَهُمْ عَذَابَ ٱلْخِزْىِ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ وَلَعَذَابُ ٱلْءَاخِرَةِ أَخْزَىٰ ۖ وَهُمْ لَا يُنصَرُونَ ﴿١٦﴾

16. చివరకు మేము వారికి, ఇహలోక జీవితంలోనే అవమానకరమైన శిక్ష రుచి చూపించాలని, అశుభమైన దినాలలో వారిపై తీవ్రమైన తుఫానుగాలిని పంపాము.[3] మరియు వారి పరలోకశిక్ష దీనికంటే ఎంతో

---

1. 'ఆద్ జాతివారి గాథకై చూడండి, 7:65-69 మరియు స'మూద్‌వారి గాథకై చూడండి, 26:123-158.

2. చూడండి, 6:8-9 మరియు 15:7.

3. తూఫాన్ గాలి వీచిన దినాలు ఆ సత్యతిరస్కారుల కొరకే అశుభమైనవి. కాని ఆ పేరుగల దినాలు అందరి కొరకూ అశుభమైనవని దీని అర్థం కాదు. వివరాలకు చూడండి, 69:6-8.

www.Quranpdf.blogspot.in

అవమాన కరమైనదిగా ఉండబోతుంది. మరియు వారికెలాంటి సహాయం లభించదు.

وَأَمَّا ثَمُودُ فَهَدَيْنَاهُمْ فَاسْتَحَبُّوا الْعَمَىٰ عَلَى الْهُدَىٰ
فَأَخَذَتْهُمْ صَاعِقَةُ الْعَذَابِ الْهُونِ بِمَا كَانُوا
يَكْسِبُونَ ﴿١٧﴾

17. మరియు స'మూద్ వారి విషయం: మేము వారికి మార్గదర్శకత్వం చేశాము. కాని వారు మార్గదర్శకత్వానికి బదులు గ్రుడ్డితనాన్నే ఇష్టపడ్డారు. చివరకు వారి (దుష్ట) కర్మలకు ఫలితంగా, వారిపై పిడుగులాంటి అవమానకరమైన శిక్ష పడింది.[1]

وَنَجَّيْنَا الَّذِينَ آمَنُوا وَكَانُوا يَتَّقُونَ ﴿١٨﴾

18. మరియు మేము వారిలో విశ్వాసులైన వారిని మరియు దైవభీతిగల వారిని రక్షించాము.

وَيَوْمَ يُحْشَرُ أَعْدَاءُ اللَّهِ إِلَى النَّارِ فَهُمْ
يُوزَعُونَ ﴿١٩﴾

19. మరియు (జ్ఞాపకముంచుకోండి) అల్లాహ్ యొక్క విరోధులు నరకాగ్ని వైపుకు సమీకరించబడే రోజు, వారు తమతమ స్థానాలకు పంపబడతారు.

حَتَّىٰ إِذَا مَا جَاءُوهَا شَهِدَ عَلَيْهِمْ سَمْعُهُمْ
وَأَبْصَارُهُمْ وَجُلُودُهُمْ بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٢٠﴾

20. చివరకు వారు దానిని (నరకాగ్నిని) చేరుకున్నప్పుడు; వారి చెవులు వారి కళ్ళు మరియు వారి చర్మాలు వారు చేస్తూ ఉండిన కర్మలను గురించి, వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి.

وَقَالُوا لِجُلُودِهِمْ لِمَ شَهِدْتُمْ عَلَيْنَا ۖ قَالُوا
أَنْطَقَنَا اللَّهُ الَّذِي أَنْطَقَ كُلَّ شَيْءٍ وَهُوَ
خَلَقَكُمْ أَوَّلَ مَرَّةٍ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٢١﴾

21. మరియు వారు తమ చర్మాలను (అవయవాలను) అడుగుతారు: "మీరెందుకు మాకు వ్యతిరేకంగా సాక్ష్యమిస్తున్నారు?" అవి ఇలా సమాధానమిస్తాయి: "ప్రతి వస్తువుకు మాట్లాడే శక్తి ప్రసాదించిన అల్లాహ్ యే మమ్మల్ని మాట్లాడింపజేశాడు." మరియు ఆయనే మిమ్మల్ని మొదటి సారి సృష్టించిన వాడు, మరియు ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు.[2]

---

1. చూడండి, 69:5.

2. చూడండి, 24:24, 36:65.

www.Quranpdf.blogspot.in

وَمَا كُنتُمْ تَسْتَتِرُونَ أَن يَشْهَدَ عَلَيْكُمْ سَمْعُكُمْ وَلَا أَبْصَارُكُمْ وَلَا جُلُودُكُمْ وَلَٰكِن ظَنَنتُمْ أَنَّ اللَّهَ لَا يَعْلَمُ كَثِيرًا مِّمَّا تَعْمَلُونَ ﴿٢٢﴾

22. మరియు (మీరు దుష్కార్యాలు చేసేటప్పుడు) మీ చెవులనుండి మీ కండ్లనుండి మరియు మీ చర్మాలనుండి - మీకు వ్యతిరేకంగా సాక్ష్యం వస్తుందేమోనని - మిమ్మల్ని మీరు దాచుకునేవారు కాదు. అంతేకాదు మీరు చేస్తున్న ఎన్నో కార్యాలు వాస్తవంగా, అల్లాహ్‌కు తెలియటంలేదని మీరు భావించేవారు.

وَذَٰلِكُمْ ظَنُّكُمُ الَّذِي ظَنَنتُم بِرَبِّكُمْ أَرْدَاكُمْ فَأَصْبَحْتُم مِّنَ الْخَاسِرِينَ ﴿٢٣﴾

23. మరియు మీ ప్రభువుపట్ల మీరు భావించిన ఈ భావనే మిమ్మల్ని నాశనం చేసింది. కావున మీరు నష్టపోయే వారిలో చేరిపోయారు.

فَإِن يَصْبِرُوا فَالنَّارُ مَثْوًى لَّهُمْ ۖ وَإِن يَسْتَعْتِبُوا فَمَا هُم مِّنَ الْمُعْتَبِينَ ﴿٢٤﴾

24. అప్పుడు వారు సహనం చూపినా, నరకాగ్నియే వారి నివాసస్థాన మవుతుంది. ఒకవేళ వారు (తమను తాము సరిదిద్దు కోవటానికి) అవకాశం కొరకు వేడుకున్నా వారికి అవకాశం ఇవ్వబడదు.[1] (7/8)

وَقَيَّضْنَا لَهُمْ قُرَنَاءَ فَزَيَّنُوا لَهُم مَّا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَحَقَّ عَلَيْهِمُ الْقَوْلُ فِي أُمَمٍ قَدْ خَلَتْ مِن قَبْلِهِم مِّنَ الْجِنِّ وَالْإِنسِ ۖ إِنَّهُمْ كَانُوا خَاسِرِينَ ﴿٢٥﴾

25. * మరియు మేము వీరికి స్నేహితులుగా (షైతానులను) నియమించాము. వారు వీరి ముందూ వెనుకా ఉన్నవాటిని వీరికి ఆకర్షణీయమైనవాటిగా చేశారు. కావున వీరికి పూర్వం గతించిన జిన్నాతుల మరియు మానవుల తరాల విషయంలో జరిగిన శిక్షా నిర్ణయమే, వీరి విషయంలో కూడా జరిగింది. నిశ్చయంగా, వీరే నష్టానికి గురిఅయిన వారయ్యారు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا لَا تَسْمَعُوا لِهَٰذَا الْقُرْآنِ وَالْغَوْا فِيهِ لَعَلَّكُمْ تَغْلِبُونَ ﴿٢٦﴾

26. మరియు సత్యతిరస్కారులు (పరస్పరం) ఇలా చెప్పుకుంటారు: "ఈ ఖుర్ఆన్‌ను వినకండి! మరియు ఇది వినిపించబడినప్పుడు వినబడకుండా విఘ్నంకలిగించండి, బహుశా మీరు ప్రాబల్యం పొందవచ్చు!"

---

1. చూడండి, 6:27-28 మరియు 32:12.

www.Quranpdf.blogspot.in

فَلَنُذِيقَنَّ الَّذِينَ كَفَرُوا عَذَابًا شَدِيدًا وَلَنَجْزِيَنَّهُمْ أَسْوَأَ الَّذِي كَانُوا يَعْمَلُونَ ﴿٢٧﴾

27. కావున మేము నిశ్చయంగా, ఈ సత్యతిరస్కారులకు కఠినశిక్షను చవి చూపిస్తాము మరియు వారు చేస్తూఉండిన దుష్టకార్యాలకు తగినఫలితాన్ని నొసంగుతాము -

ذَٰلِكَ جَزَاءُ أَعْدَاءِ اللَّهِ النَّارُ ۖ لَهُمْ فِيهَا دَارُ الْخُلْدِ ۖ جَزَاءً بِمَا كَانُوا بِآيَاتِنَا يَجْحَدُونَ ﴿٢٨﴾

28. అల్లాహ్ విరోధులకు దొరికే ప్రతిఫలం ఇదే - నరకాగ్ని. అందు వారి శాశ్వతగృహం ఉంటుంది. ఇది మా సూచన(ఆయాత్)లను తిరస్కరిస్తూవున్న దాని ప్రతిఫలం.

وَقَالَ الَّذِينَ كَفَرُوا رَبَّنَا أَرِنَا الَّذَيْنِ أَضَلَّانَا مِنَ الْجِنِّ وَالْإِنسِ نَجْعَلْهُمَا تَحْتَ أَقْدَامِنَا لِيَكُونَا مِنَ الْأَسْفَلِينَ ﴿٢٩﴾

29. అప్పుడా సత్యతిరస్కారులు ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మమ్మల్ని మార్గ భ్రష్టులుగా చేసిన ఆ జిన్నాతులను మరియు మానవులను మాకు చూపించు; వారు మరింత పరాభవం పొందటానికి మేము వారిని మా పాదాలక్రింద పడవేసి త్రొక్కుతాము."[1]

إِنَّ الَّذِينَ قَالُوا رَبُّنَا اللَّهُ ثُمَّ اسْتَقَامُوا تَتَنَزَّلُ عَلَيْهِمُ الْمَلَائِكَةُ أَلَّا تَخَافُوا وَلَا تَحْزَنُوا وَأَبْشِرُوا بِالْجَنَّةِ الَّتِي كُنتُمْ تُوعَدُونَ ﴿٣٠﴾

30. నిశ్చయంగా, ఎవరైతే: "అల్లాహ్‌యే మా ప్రభువు!" అని పలుకుతూ తరువాత దానిపైననే స్థిరంగా ఉంటారో![2] వారిపై దేవదూతలు దిగివచ్చి (ఇలా అంటారు): "మీరు భయపడకండి మరియు దుఃఖపడకండి, మీకు వాగ్దానం చేయబడిన స్వర్గపు శుభవార్తను వినండి!

نَحْنُ أَوْلِيَاؤُكُمْ فِي الْحَيَاةِ الدُّنْيَا وَفِي الْآخِرَةِ ۖ وَلَكُمْ فِيهَا مَا تَشْتَهِي أَنفُسُكُمْ وَلَكُمْ فِيهَا مَا تَدَّعُونَ ﴿٣١﴾

31. "మేము ఇహలోకజీవితంలో మరియు పరలోకజీవితంలో కూడా మీకు సన్నిహితులముగా ఉన్నాము. మరియు మీ కొరకు అందులో మీ మనస్సులు కోరిందంతా ఉంటుంది. మరియు మీరు ఆశించేదంతా దొరుకుతుంది.

---

1. చూడండి, 7:38.

2. ఒక సహాబీ(ర'ది.'అ.) దైవప్రవక్త (సఅస)తో ఇలా ప్రశ్నించాడు: 'నాకు ఇటువంటి మాట చెప్పండి, దానితో మీ తరువాత ఎవ్వరినీ అడిగే అవసరం ఉండగూడదు!' దానికి దైవప్రవక్త ('స'అస) అన్నారు: 'ఇలా అను నేను అల్లాహ్ (సు.తా.)ను విశ్వసించాను, తరువాత దాని (విశ్వాసం) పైననే స్థిరంగాఉన్నాను.' ('స'హీ'హ్ ముస్లిం).

www.Quranpdf.blogspot.in

نُزُلًا مِّنْ غَفُوْرٍ رَّحِيْمٍ ﴿٣٢﴾

32. "ఇదంతా క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత ప్రసాదించిన ఆతిథ్యము."

وَمَنْ اَحْسَنُ قَوْلًا مِّمَّنْ دَعَآ اِلَى اللّٰهِ وَعَمِلَ صَالِحًا وَّقَالَ اِنَّنِيْ مِنَ الْمُسْلِمِيْنَ ﴿٣٣﴾

33. మరియు (ప్రజలను) అల్లాహ్ వైపునకు పిలుస్తూ, సత్కార్యాలు చేస్తూ: "నిశ్చయంగా, నేను అల్లాహ్‌కే విధేయుడను (ముస్లింను)!" అని పలికే వాని మాటకంటే మంచిమాట మరెవరిది?

وَلَا تَسْتَوِى الْحَسَنَةُ وَلَا السَّيِّئَةُ ۭ اِدْفَعْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ فَاِذَا الَّذِيْ بَيْنَكَ وَبَيْنَهٗ عَدَاوَةٌ كَاَنَّهٗ وَلِيٌّ حَمِيْمٌ ﴿٣٤﴾

34. మరియు మంచీ మరియు చెడులు సరిసమానం కాజాలవు. (చెడును) మంచితో తొలగించు; అప్పుడు నీతో విరోధమున్న వాడు కూడా తప్పక నీ ప్రాణస్నేహితుడు అవుతాడు.[1]

وَمَا يُلَقّٰىهَآ اِلَّا الَّذِيْنَ صَبَرُوْا ۚ وَمَا يُلَقّٰىهَآ اِلَّا ذُوْ حَظٍّ عَظِيْمٍ ﴿٣٥﴾

35. మరియు ఇది కేవలం సహనశీలురకు తప్ప ఇతరులకు లభించదు. మరియు ఇది[2] గొప్ప అదృష్టవంతులకు తప్ప ఇతరులకు లభించదు.

وَاِمَّا يَنْزَغَنَّكَ مِنَ الشَّيْطٰنِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللّٰهِ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿٣٦﴾

36. మరియు ఒకవేళ షైతాన్ నుండి నీకు ఏదైనా కలత కలిగినపుడు, నీవు అల్లాహ్ శరణువేడుకో.[3] నిశ్చయంగా ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَمِنْ اٰيٰتِهِ الَّيْلُ وَالنَّهَارُ وَالشَّمْسُ وَالْقَمَرُ ۭ لَا تَسْجُدُوْا لِلشَّمْسِ وَلَا لِلْقَمَرِ وَاسْجُدُوْا لِلّٰهِ الَّذِيْ خَلَقَهُنَّ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ﴿٣٧﴾

37. మరియు ఆయన సూచన (ఆయాత్)లలో రేయింబవళ్ళు మరియు సూర్యచంద్రులున్నాయి. మీరు సూర్యునికిగానీ చంద్రునికిగానీ సాష్టాంగం (సజ్దా) చేయకండి, కాని కేవలం వాటిని సృష్టించిన అల్లాహ్‌కు మాత్రమే సాష్టాంగం (సజ్దా) చేయండి -

1. చూడండి, 13:22. ఎవరైనా మీకు కీడుచేస్తే వానికి మేలుచేయండి. ఎవడైనా మీకు అన్యాయం చేస్తే వాడిని క్షమించండి. ఎవడైనా మీ మీద దౌర్జన్యంచేస్తే సహనం వహించండి. ఈ విధమైన వ్యవహారాలతో మీ శత్రువు కూడా మీ స్నేహితుడవుతాడు.

2. అంటే స్వర్గవాసం.

3. చూడండి, 7:200.

www.Quranpdf.blogspot.in

నిజంగానే మీరు ఆయనను ఆరాధించే వారే అయితే!

38. ఒకవేళ వారు దురహంకారానికి పాల్పడితే! ఇక నీ ప్రభువుకు దగ్గరగా ఉన్నవారు (దేవదూతలు) రేయింబవళ్ళు ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటారు; మరియు వారెన్నడూ అలసట చూపరు. ۩

فَإِنِ اسْتَكْبَرُوا فَالَّذِينَ عِنْدَ رَبِّكَ يُسَبِّحُونَ لَهُ
بِالَّيْلِ وَالنَّهَارِ وَهُمْ لَا يَسْأَمُونَ ۩ ﴿٣٨﴾

39. మరియు ఆయన సూచన (ఆయాత్)లలో ఒకటి: నిశ్చయంగా, నీవు భూమిని పాడు (ఎండిపోయిన బంజరు) నేలగా చూస్తున్నావు; కాని మేము దానిపై నీటిని (వర్షాన్ని) కురిపించగానే, అది పులకించి, ఉబ్బిపోతుంది. నిశ్చయంగా, దీనిని (ఈ భూమిని) బ్రతికించి లేపే ఆయన (అల్లాహ్‌యే) మృతులను కూడా బ్రతికించి లేపుతాడు. నిశ్చయంగా, ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَمِنْ آيَاتِهِ أَنَّكَ تَرَى الْأَرْضَ خَاشِعَةً فَإِذَا أَنْزَلْنَا
عَلَيْهَا الْمَاءَ اهْتَزَّتْ وَرَبَتْ إِنَّ الَّذِي أَحْيَاهَا لَمُحْيِي
الْمَوْتَىٰ إِنَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٣٩﴾

40. నిశ్చయంగా, మా సూచనలకు వికృత అర్థం అంటగట్టేవారు మాకు కనిపించకుండా ఉండలేరు. అయితే! పునరుత్థానదినమున నరకాగ్నిలో పడవేయబడేవాడు ఉత్తముడా? లేక శాంతియుతంగా వచ్చేవాడా? మీరు కోరేది మీరు చేయండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా ఆయన చూస్తున్నాడు.

إِنَّ الَّذِينَ يُلْحِدُونَ فِي آيَاتِنَا لَا يَخْفَوْنَ عَلَيْنَا
أَفَمَنْ يُلْقَىٰ فِي النَّارِ خَيْرٌ أَمْ مَنْ يَأْتِي آمِنًا يَوْمَ
الْقِيَامَةِ اعْمَلُوا مَا شِئْتُمْ إِنَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٤٠﴾

41. నిశ్చయంగా, తమ దగ్గరకు హితబోధ వచ్చినపుడు దానిని తిరస్కరించే వారే (నష్టపోయే వారు). మరియు నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) చాలా శక్తిపంతమైన (గొప్ప) గ్రంథం;

إِنَّ الَّذِينَ كَفَرُوا بِالذِّكْرِ لَمَّا جَاءَهُمْ
وَإِنَّهُ لَكِتَابٌ عَزِيزٌ ﴿٤١﴾

42. అసత్యం దాని (ఖుర్ఆన్) ముందు నుండిగానీ లేదా దాని వెనుక నుండిగానీ దానిపైకి రాజాలదు. అది మహా వివేకవంతుడు,

لَا يَأْتِيهِ الْبَاطِلُ مِنْ بَيْنِ يَدَيْهِ وَلَا مِنْ خَلْفِهِ
تَنْزِيلٌ مِنْ حَكِيمٍ حَمِيدٍ ﴿٤٢﴾

www.Quranpdf.blogspot.in

సర్వస్తోత్రాలకు అర్హుడు, అయిన ఆయన (అల్లాహ్) తరఫునుండి అవతరింపజేయబడింది.[1]

مَا يُقَالُ لَكَ إِلَّا مَا قَدْ قِيلَ لِلرُّسُلِ مِن قَبْلِكَ ۚ إِنَّ رَبَّكَ لَذُو مَغْفِرَةٍ وَذُو عِقَابٍ أَلِيمٍ ﴿٤٣﴾

43. (ఓ ము'హమ్మద్!) వాస్తవానికి, నీకు చెప్పబడిన దానిలో పూర్వం గతించిన ప్రవక్తలకు చెప్పబడనిది ఏదీలేదు.[2] నిశ్చయంగా, నీ ప్రభువు మాత్రమే క్షమాశీలుడు మరియు బాధాకరమైన శిక్ష విధించేవాడు కూడాను!

وَلَوْ جَعَلْنَاهُ قُرْآنًا أَعْجَمِيًّا لَّقَالُوا لَوْلَا فُصِّلَتْ آيَاتُهُ ۖ أَأَعْجَمِيٌّ وَعَرَبِيٌّ ۗ قُلْ هُوَ لِلَّذِينَ آمَنُوا هُدًى وَشِفَاءٌ ۖ وَالَّذِينَ لَا يُؤْمِنُونَ فِي آذَانِهِمْ وَقْرٌ وَهُوَ عَلَيْهِمْ عَمًى ۚ أُولَٰئِكَ يُنَادَوْنَ مِن مَّكَانٍ بَعِيدٍ ﴿٤٤﴾

44. ఒకవేళ మేము ఈ ఖుర్ఆన్‌ను అరబ్బేతర భాషలో అవతరింపజేసి ఉండి నట్లైతే వారు ఇలా అని ఉండేవారు: "దీని సూచనలు (ఆయాత్) స్పష్టంగా ఎందుకు వివరించబడలేదు?[3] (గ్రంథమేమో) అరబ్బేతర భాషలో మరియు (సందేశహరుడేమో) అరబ్బు?" వారితో ఇలా అను: "ఇది (ఈ ఖుర్ఆన్) విశ్వసించిన వారికి మార్గదర్శకత్వం మరియు స్వస్థత నొసంగేది. మరియు విశ్వసించని వారి చెవులకు అవరోధం మరియు వారి కళ్ళకు ఒక గంత. అలాంటి వారిస్థితి ఎంతో దూరం నుండి పిలువబడినవారి అరుపులాంటిది!"

---

1. ఈ ఖుర్ఆన్ అన్ని విధాలుగా భద్రపరచబడింది - దాని ముందునుండి గానీ మరియు వెనుకనుండి గానీ - అంటే అసత్యవాదులు దీని ముందు నుండి వచ్చి ఇందులో దేనినీ తగ్గించలేరు. మరియు దీని వెనుక నుండి వచ్చి దీనిలో దేనినీ అధికం చేయలేరు. అంటే ఇందులో ఏ విధమైన మార్పులు తేలేరు. ఎందుకంటే ఇది మహా వివేకవంతుడు, సర్వస్తోత్రాలకు అర్హుడైన అల్లాహ్ (సు.తా.) తరఫునుండి అవతరింపజేయబడింది. మరియు ఆయనే పునరుత్థానదినం వరకు దీనిని (ఖుర్ఆన్‌ను) భద్రంగా ఉంచుతాను, అని అన్నాడు, (ఇబ్నె-కసీ'ర్).

2. చూడండి, 51:52-53. వ్యాఖ్యాతలు దీనిని రెండు విధాలుగా అర్థం చేసుకున్నారు. **ఒకటి:** పూర్వప్రజలు తమ ప్రవక్త('అ.స.)లతో ఇతను పిచ్చివాడు, మాంత్రికుడు, అసత్యవాదుడు, వగైరా అన్నమాటలనే ఈ మక్కా ముష్రికులు కూడా మీతో అంటున్నారు. ఈ విధమైన మాటలతో దైవప్రవక్త ఓదార్చబడుతున్నారు.
రెండో అర్థం: దైవప్రవక్త ('స'అస)తో ఏకాగ్రచిత్తం, ఏక దైవారాధన, (ఇస్లాం) గురించి చెప్పబడిన మాటలు, ఇంతకు ముందు ప్రవక్తలందరితో చెప్పబడిన మాటలే! (ఫ'త్హ్ అల్-ఖదీర్).

3. చూడండి, 13:37 మరియు 14:4.

www.Quranpdf.blogspot.in

45. వాస్తవానికి మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము, కాని దాని విషయంలో కూడా భేదాభిప్రాయాలు వచ్చాయి. ఒకవేళ నీ ప్రభువునుండి, మొదటినుంచే నిర్ణయం తీసుకోబడి ఉండకపోతే,[1] వారిమధ్య ఎప్పుడో తీర్పు జరిగివుండేది. మరియు నిశ్చయంగా, వారు దానిని గురించి ఆందోళన కలిగించే సందేహానికి గురిఅయ్యారు.

وَلَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ فَاخْتُلِفَ فِيهِ ۗ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ ۚ وَإِنَّهُمْ لَفِي شَكٍّ مِّنْهُ مُرِيبٍ ﴿٤٥﴾

46. ఎవడైతే సత్కార్యం చేస్తాడో అతడు తన (మేలు) కొరకే చేస్తాడు. మరియు దుష్కార్యం చేసేవాడు దాని (ఫలితాన్ని) అనుభవిస్తాడు. మరియు నీ ప్రభువు తన దాసులకు అన్యాయం చేసేవాడు కాడు.

مَّنْ عَمِلَ صَالِحًا فَلِنَفْسِهِ ۖ وَمَنْ أَسَاءَ فَعَلَيْهَا ۗ وَمَا رَبُّكَ بِظَلَّامٍ لِّلْعَبِيدِ ﴿٤٦﴾

47. (*) ఆ (అంతిమ) ఘడియ జ్ఞానం కేవలం ఆయనకే చెందినది.[2] మరియు ఆయనకు తెలియకుండా ఫలాలు పుష్పకోశాల[3] నుండి బయటికిరావు మరియు ఆయనకు తెలియకుండా ఏ స్త్రీ కూడా గర్భందాల్చదు మరియు ప్రసవించదు. మరియు ఏ దినమునైతే వారిని పిలిచి: "మీరు నాకు సాటికల్పించే ఆ భాగస్వాములు ఎక్కడున్నారు?" అని అడిగితే, వారు ఇలా జవాబిస్తారు: "మాలో ఎవ్వడు కూడా దీనికి సాక్ష్యం ఇచ్చేవాడు లేడని మేము ఇదివరకే మనవి చేసుకున్నాము!"

إِلَيْهِ يُرَدُّ عِلْمُ السَّاعَةِ ۚ وَمَا تَخْرُجُ مِن ثَمَرَاتٍ مِّنْ أَكْمَامِهَا وَمَا تَحْمِلُ مِنْ أُنثَىٰ وَلَا تَضَعُ إِلَّا بِعِلْمِهِ ۚ وَيَوْمَ يُنَادِيهِمْ أَيْنَ شُرَكَائِي قَالُوا آذَنَّاكَ مَا مِنَّا مِن شَهِيدٍ ﴿٤٧﴾

48. మరియు వారు ఇంతకు పూర్వం ఆరాధించేవారంతా వారిని త్యజించిఉంటారు.

وَضَلَّ عَنْهُم مَّا كَانُوا يَدْعُونَ مِن قَبْلُ ۖ وَظَنُّوا

---

1. అంటే వారికొక గడువు నిర్ణయింపబడి ఉంది మరియు వారికి వ్యవధి ఇవ్వబడుతోంది. చూడండి, 35:45

2. చూడండి, 7:187 మరియు 79:44.

3. అక్మామ్: Sheath, Bud, Calyx, పుష్పకోశం, కవచం, ఒర, పొర, తొడిమ.

www.Quranpdf.blogspot.in

مَا لَهُم مِّن مَّحِيصٍ ﴿٤٨﴾

మరియు తమకు తప్పించుకునే మార్గం లేదని వారు గ్రహిస్తారు.[1]

لَّا يَسْأَمُ الْإِنسَانُ مِن دُعَاءِ الْخَيْرِ وَإِن مَّسَّهُ الشَّرُّ فَيَئُوسٌ قَنُوطٌ ﴿٤٩﴾

49. మానవుడు మేలు కొరకు ప్రార్థిస్తూ ఎన్నడూ అలసిపోడు. కాని ఒకవేళ అతనికి ఏదైనా ఆపద కలిగితే, అతడు ఆశవదలి నిరాశ చెందుతాడు.[2]

وَلَئِنْ أَذَقْنَاهُ رَحْمَةً مِّنَّا مِن بَعْدِ ضَرَّاءَ مَسَّتْهُ لَيَقُولَنَّ هَٰذَا لِي وَمَا أَظُنُّ السَّاعَةَ قَائِمَةً وَلَئِن رُّجِعْتُ إِلَىٰ رَبِّي إِنَّ لِي عِندَهُ لَلْحُسْنَىٰ فَلَنُنَبِّئَنَّ الَّذِينَ كَفَرُوا بِمَا عَمِلُوا وَلَنُذِيقَنَّهُم مِّنْ عَذَابٍ غَلِيظٍ ﴿٥٠﴾

50. మరియు ఒకవేళ మేము అతనికి ఆపదకాలం దాటిపోయిన తర్వాత మా కారుణ్యాన్ని రుచిచూపిస్తే అతడు తప్పకుండా ఇలా అంటాడు: "ఇది నా హక్కే! మరియు పునరుత్థానదినం వస్తుందని నేను భావించను. మరియు ఒకవేళ నేను నా ప్రభువు వద్దకు మరలింపబడినా! నిశ్చయంగా నాకు ఆయన దగ్గర మేలే ఉంటుంది." కాని మేము సత్యతిస్కారులకు వారు చేసిన కర్మలను గురించి వారికి తప్పక తెలుపుతాము మరియు వారికి భయంకరమైన శిక్ష రుచిచూపిస్తాము.

وَإِذَا أَنْعَمْنَا عَلَى الْإِنسَانِ أَعْرَضَ وَنَأَىٰ بِجَانِبِهِ وَإِذَا مَسَّهُ الشَّرُّ فَذُو دُعَاءٍ عَرِيضٍ ﴿٥١﴾

51. మరియు ఒకవేళ మేము మానవుణ్ణి అనుగ్రహిస్తే, అతడు మా నుండి విముఖుడై ప్రక్కకు మరలిపోతాడు మరియు ఒకవేళ తనకు ఆపదవస్తే సుదీర్ఘమైన ప్రార్థనలుచేస్తాడు.

قُلْ أَرَأَيْتُمْ إِن كَانَ مِنْ عِندِ اللَّهِ ثُمَّ كَفَرْتُم بِهِ مَنْ أَضَلُّ مِمَّنْ هُوَ فِي شِقَاقٍ بَعِيدٍ ﴿٥٢﴾

52. ఇలా అను: "ఏమీ? మీరు ఆలోచించారా? ఒకవేళ ఇది (ఈ ఖుర్ఆన్) అల్లాహ్ తరఫునుండి వచ్చిఉండి మీరు దానిని తిరస్కరిస్తే, దానిని వ్యతిరేకించటంలో చాలాదూరం పోయిన వానికంటే ఎక్కువ మార్గభ్రష్టుడెవడు?"

سَنُرِيهِمْ آيَاتِنَا فِي الْآفَاقِ وَفِي أَنفُسِهِمْ حَتَّىٰ

53. ఇక త్వరలోనే మేము వారికి మా

---

1. చూడండి, 18:53.

2. చూడండి,11:9.

www.Quranpdf.blogspot.in

يَتَبَيَّنَ لَهُمْ أَنَّهُ الْحَقُّ ۗ أَوَلَمْ يَكْفِ بِرَبِّكَ أَنَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ﴿٥٣﴾

సంకేతా(ఆయాత్)లను, వారి చుట్టూ ఉన్న ఖగోళంలో[1] మరియు వారి యందును చూపుతాము; చివరకు ఇదే (ఈ ఖుర్ఆనే) సత్యమని వారికి స్పష్టమవుతుంది. ఏమీ? నీ ప్రభువు! నిశ్చయంగా, ఆయనే ప్రతిదానికి సాక్షి, అనే విషయం చాలదా?

أَلَا إِنَّهُمْ فِي مِرْيَةٍ مِّن لِّقَاءِ رَبِّهِمْ ۗ أَلَا إِنَّهُ بِكُلِّ شَيْءٍ مُّحِيطٌ ﴿٥٤﴾

54. అదికాదు! నిశ్చయంగా, వారు తమ ప్రభువును కలుసుకునే విషయంపట్ల సందేహంలో పడివున్నారు. జాగ్రత్త! నిశ్చయంగా, ఆయన ప్రతిదానిని ఆవరించిఉన్నాడు.

---

1. ఉదాహరణకు సూర్యచంద్రులు, రాత్రింబవళ్ళు, గాలివానలు మొదలైనవి.

www.Quranpdf.blogspot.in

42. సూరహ్ అష్-షూరా

سُوْرَةُ الشُّوْرٰى

అష్-షూరా: సలహా. వ'హీ దివ్యజ్ఞాన అవతరణ సత్యమని ఈ సూరహ్ మొదటి మరియు చివరి ఆయతులలో విశదీకరించబడింది. ప్రవక్తలందరూ ఒకే ఒక్క సత్యప్రచారం చేశారు. అంటే అల్లాహ్ (సు.తా.) ఉన్నాడు. ఆయనే! ఒకే ఒక్క ఆరాధ్యుడు మరియు ప్రభువు. ఆయనను పోలినది విశ్వంలో ఏదీలేదు. ఆయనను దేనితోనూ పోల్చలేము. ఆయన వివరణకు అతీతుడు. ఆయన తన సృష్టిపై కారణ-పరిణామాల శాసనాన్ని విధించాడు. కావున మానవుడు ఈ జీవితంలో చేసిన దాని ఫలితాన్నే వచ్చే (పరలోక) జీవితంలో అనుభవిస్తాడు. దీనిపేరు **38**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఈ అనుక్రమంలో ఇది మూడో సూరహ్. ఇది మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో **53** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

حٰمٓ ۝١

1. హా-మీమ్.

عٓسٓقٓ ۝٢

2. ఐన్-సీన్-ఖ్వాఫ్.

كَذٰلِكَ يُوْحِيْٓ اِلَيْكَ وَاِلَى الَّذِيْنَ مِنْ قَبْلِكَ ۙ اللّٰهُ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٣

3. (ఓ ము'హమ్మద్!) సర్వశక్తిమంతుడూ, మహా వివేకవంతుడూ అయిన అల్లాహ్, ఇదేవిధంగా నీకూ మరియు నీకంటే ముందు వచ్చినవారికి కూడా దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేశాడు.[1]

لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ

4. ఆకాశాలలో మరియు భూమిలో

1. ఏ విధంగానైతే దైవప్రవక్త ('స'అస)పై దివ్యజ్ఞానం అవతరింపజేయబడిందో, అదే విధంగా అతనికి ముందు వచ్చిన ప్రవక్తలపై కూడా అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస)పై వ'హీ అవతరణను గురించి, ఒక 'స'హాబీ (ర'ది.'అ.), దైవప్రవక్త('స'అస)ను ప్రశ్నించగా ఇలా అన్నారు: "కొన్ని సార్లు అది (వ'హీ) నా దగ్గరకు ఘంటల శబ్దంవలే వస్తుంది. ఇది చాలా కఠినతరమైనది. అది ఆగిన తరువాత నాకు అంతా కంఠస్తమైపోతుంది. కొన్నిసార్లు దైవదూత ('అ.స.) మానవరూపంలో వచ్చి నాకు చెబుతాడు. అతను చెప్పినదంతా నాకు జ్ఞాపకమైపోతుంది." 'ఆయిషహ్ (ర.'అన్హా) అన్నారు: "నేను విపరీతమైన చలికాలంలో కూడా, వ'హీ అవతరణ ముగిసిన తరువాత, దైవప్రవక్త ('స'అస)ను చెమటలో మునిగిపోవటాన్ని చూశాను. మరియు అతని నుదుటి నుండి చెమట బిందువులు కారటం కూడా చూశాను." ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

وَهُوَ الْعَلِيُّ الْعَظِيْمُ ④

ఉన్నదంతా ఆయనకు చెందినదే. ఆయన మహోన్నతుడు, సర్వోత్తముడు.

تَكَادُ السَّمٰوٰتُ يَتَفَطَّرْنَ مِنْ فَوْقِهِنَّ وَالْمَلٰٓئِكَةُ
يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ وَيَسْتَغْفِرُوْنَ لِمَنْ فِي
الْاَرْضِ ؕ اَلَآ اِنَّ اللّٰهَ هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ⑤

5. ఆకాశాలు, పైనుండి దాదాపు ప్రేలి పోసున్నాయి. మరియు దేవదూతలు తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయనను స్తుతిస్తూఉన్నారు మరియు భూమిలో ఉన్నవారి కొరకు క్షమాపణ కోరుతున్నారు. చూడండి, నిశ్చయంగా అల్లాహ్! ఆయనే క్షమాశీలుడు, అపారకరుణాప్రదాత.

وَالَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ اللّٰهُ حَفِيْظٌ عَلَيْهِمْ ۖ
وَمَآ اَنْتَ عَلَيْهِمْ بِوَكِيْلٍ ⑥

6. మరియు ఎవరైతే ఆయనను వదలి ఇతరులను తమ సంరక్షకులుగా చేసుకుంటారో, వారిని అల్లాహ్ కనిపెట్టుకొనిఉన్నాడు. మరియు నీవు వారికి బాధ్యుడవు కావు.[1]

وَكَذٰلِكَ اَوْحَيْنَآ اِلَيْكَ قُرْاٰنًا عَرَبِيًّا لِّتُنْذِرَ
اُمَّ الْقُرٰى وَمَنْ حَوْلَهَا وَتُنْذِرَ يَوْمَ الْجَمْعِ لَا رَيْبَ
فِيْهِ ؕ فَرِيْقٌ فِي الْجَنَّةِ وَفَرِيْقٌ فِي السَّعِيْرِ ⑦

7. మరియు ఈ విధంగా మేము నీ పై ఈ ఖుర్ఆన్‌ను, అరబ్బీభాషలో, దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా అవతరింపజేశాము.[2] దానితో నీవు ఉమ్ముల్-ఖురా (మక్కా)[3] మరియు దాని చుట్టుప్రక్కల వారిని హెచ్చరించటానికి మరియు - దానిని గురించి ఎలాంటి సందేహంలేని - ఆ సమావేశ దినాన్ని గురించి హెచ్చరించేందుకు కూడా.[4] (ఆ రోజు) ఒక వర్గంవారు స్వర్గానికిపోతారు, మరొకవర్గం వారు మండే నరకాగ్నిలోకిపోతారు.

وَلَوْ شَآءَ اللّٰهُ لَجَعَلَهُمْ اُمَّةً وَّاحِدَةً وَّلٰكِنْ

8. మరియు ఒకవేళ అల్లాహ్ కోరితే వారందరినీ ఒకే సమాజంగా చేసిఉండే

---

1. నీ బాధ్యత కేవలం మా సందేశాన్ని వారికి అందజేయటమే!

2. చూడండి,14:4,13:37,19:97 ప్రతిప్రవక్త('అ.స.) తనకాలపు ప్రజలభాషనే మాట్లాడే వాడు.

3. ఉమ్ముల్-ఖురా: అంటే అన్ని నగరాల తల్లి. మక్కా యొక్క మరొక పేరు. ఇది అతి ప్రాచీన నగరం. చూడండి, 6:92.

4. పునరుత్థానదినం: సమావేశదినం ఎందుకు అనబడిందంటే, ఆ రోజు అన్ని తరాలకు చెందిన మానవులు, మంచివారు, చెడ్డవారు, విశ్వాసులు, అవిశ్వాసులు అందరూ సమావేశపరచ బడతారు.

www.Quranpdf.blogspot.in

يُدْخِلُ مَنْ يَّشَآءُ فِيْ رَحْمَتِهٖ ۭ وَالظّٰلِمُوْنَ
مَا لَهُمْ مِّنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ۝٨

వాడు![1] కాని ఆయన తానుకోరిన వారిని తన కరుణకు పాత్రులుగా చేసుకుంటాడు.[2] మరియు దుర్మార్గుల కొరకు, రక్షించేవాడు గానీ సహాయపడేవాడు గానీ ఎవ్వడూ ఉండడు.

اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ ۚ فَاللّٰهُ هُوَ الْوَلِيُّ
وَهُوَ يُحْيِ الْمَوْتٰى ۡ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝٩

9. లేక, వారు ఆయనను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నారా? కానీ అల్లాహ్! కేవలం ఆయనే సంరక్షకుడు మరియు ఆయనే మృతులను బ్రతికించే వాడు మరియు ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَمَا اخْتَلَفْتُمْ فِيْهِ مِنْ شَيْءٍ فَحُكْمُهٗٓ اِلَى اللّٰهِ ۭ
ذٰلِكُمُ اللّٰهُ رَبِّيْ عَلَيْهِ تَوَكَّلْتُ ڰ وَاِلَيْهِ اُنِيْبُ ۝١٠

10. మరియు మీరు ఏ విషయాన్ని గురించి భేదాభిప్రాయాలు కలిగివున్నారో, దాని తీర్పు అల్లాహ్ వద్దనే ఉంది.[3] ఆయనే అల్లాహ్! నా ప్రభువు, నేను ఆయననే నమ్ముకున్నాను మరియు నేను పశ్చాత్తాపంతో ఆయన వైపునకే మరలుతాను.

فَاطِرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ جَعَلَ لَكُمْ مِّنْ اَنْفُسِكُمْ
اَزْوَاجًا وَّمِنَ الْاَنْعَامِ اَزْوَاجًا ۚ يَذْرَؤُكُمْ فِيْهِ ۭ
لَيْسَ كَمِثْلِهٖ شَيْءٌ ۚ وَهُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ۝١١

11. ఆయనే ఆకాశాలు మరియు భూమి యొక్క సృష్టికి మూలాధారి. ఆయన మీలో నుండే మీకొరకు జంటల్ని మరియు పశువులలో కూడా జంటల్ని చేశాడు.[4] ఈ విధంగా, ఆయన మిమ్మల్ని వ్యాపింపజేస్తున్నాడు. ఆయనకు పోలింది ఏదీలేదు.[5] మరియు ఆయన సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు.

لَهٗ مَقَالِيْدُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ يَبْسُطُ الرِّزْقَ
لِمَنْ يَّشَآءُ وَيَقْدِرُ ۭ اِنَّهٗ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝١٢

12. ఆకాశాల యొక్క మరియు భూమి యొక్క తాళపుచెవులు ఆయనవద్దనే వున్నాయి. ఆయన తాను కోరినవానికి జీవనోపాధిని

---

1. చూడండి, 5:48, 16:93, 10:19.

2. చూడండి, 14:4 మరియు 22:16.

3. చూడండి, 5:101.

4. చూడండి, 16:72.

5. ఆయన (సు.తా.)తో పోల్చదగినది విశ్వంలో ఏదీ లేదు. చూడండి, 6:100,112:4.

www.Quranpdf.blogspot.in

పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు (తాను కోరినవానికి) దానిని మితంగాఇస్తాడు. నిశ్చయంగా, ఆయనకు ప్రతిదానిని గురించి బాగాతెలుసు. (1/8)

شَرَعَ لَكُم مِّنَ الدِّينِ مَا وَصَّىٰ بِهِ نُوحًا وَالَّذِي أَوْحَيْنَا إِلَيْكَ وَمَا وَصَّيْنَا بِهِ إِبْرَاهِيمَ وَمُوسَىٰ وَعِيسَىٰ أَنْ أَقِيمُوا الدِّينَ وَلَا تَتَفَرَّقُوا فِيهِ كَبُرَ عَلَى الْمُشْرِكِينَ مَا تَدْعُوهُمْ إِلَيْهِ اللَّهُ يَجْتَبِي إِلَيْهِ مَن يَشَاءُ وَيَهْدِي إِلَيْهِ مَن يُنِيبُ ﴿١٣﴾

13. * ఆయన, నూ'హ్‌కు విధించిన (ఇస్లాం) ధర్మాన్నే, మీ కొరకు శాసించాడు; మరియు దానినే (ఓ ము'హమ్మద్!) మేము నీకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా అవతరింప జేశాము; మరియు మేము దానినే ఇబ్రాహీమ్, మూసా మరియు 'ఈసాలకు కూడా విధిగా జేశాము. ఈ ధర్మాన్నే స్థాపించాలని[1] మరియు దానిని గురించి భేదాభిప్రాయాలకు గురికాకుండా ఉండాలని. నీవు దాని వైపునకు పిలిచేది బహుదైవారాధకులకు ఎంతో సహింపలేనిదిగా ఉంది. అల్లాహ్ తాను కోరిన వానిని తన వైపునకు ఆకర్షిస్తాడు మరియు పశ్చాత్తాపంతో తనవైపునకు మరలేవానికి మార్గదర్శకత్వం చేస్తాడు.[2]

وَمَا تَفَرَّقُوا إِلَّا مِن بَعْدِ مَا جَاءَهُمُ الْعِلْمُ بَغْيًا بَيْنَهُمْ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ إِلَىٰ أَجَلٍ مُّسَمًّى لَّقُضِيَ بَيْنَهُمْ وَإِنَّ الَّذِينَ أُورِثُوا الْكِتَابَ مِن بَعْدِهِمْ لَفِي شَكٍّ مِّنْهُ مُرِيبٍ ﴿١٤﴾

14. మరియు వారి వద్దకు (సత్య) జ్ఞానం వచ్చిన తరువాతనే - వారి పరస్పర ద్వేషంవల్ల - వారి మధ్య భేదాభిప్రాయాలు వచ్చాయి. మరియు ఒక నిర్ణీతకాలపు వాగ్దానం నీ ప్రభువు తరఫునుండి చేయబడి ఉండకపోతే, వారి

---

1. అద్దీన్: ధర్మం అంటే అల్లాహ్(సు.తా.)ను విశ్వసించి ఆయన అద్వితీయాన్ని నమ్మి, ఆయన ప్రవక్తలను అనుసరించి, ఆయన షరీయత్‌పై నడవటం. ప్రవక్తలందరి ధర్మం ఇదే! చూడండి, 2:213. కాని వారి షరీయత్‌లలో కొన్ని భేదాలుండవచ్చు. (చూడండి, 5:48) అందుకే దైవప్రవక్త ('స'అస) అన్నారు: 'మేము (ప్రవక్తలం) అంతా సోదరులం. మా అందరి ధర్మం ఒక్కటే ఇస్లాం!' ('స'హీ'హ్ బు'ఖారీ).

2. అల్లాహ్ (సు.తా.), అతనికే మార్గదర్శకత్వం చేస్తాడు, ఎవడైతే స్వయంగా, అల్లాహ్ (సు.తా.) వైపునకు మరలుతాడో! ఇక ఎవడైతే మార్గభ్రష్టత్వాన్ని ఎన్నుకుంటాడో, ఆయన, అతనిని దానిలో వదలుతాడు. అల్లాహ్ (సు.తా.) దృష్టిలో, ఆయనకు విధేయత (ఇస్లాం) మాత్రమే నిజమైన ధర్మం. చూడండి, 3:19, 3:85, 21:92 మరియు 23:52.

www.Quranpdf.blogspot.in

మధ్య తీర్పు ఎప్పుడో జరిగిఉండేది.[1] మరియు నిశ్చయంగా, వారి తర్వాత గ్రంథాన్ని వారసత్వంలో పొందిన వారు దానిని (ఇస్లాంను) గురించి గొప్ప సంశయంలో పడిఉన్నారు.

فَلِذَٰلِكَ فَادْعُ ۖ وَاسْتَقِمْ كَمَا أُمِرْتَ ۖ وَلَا تَتَّبِعْ
أَهْوَاءَهُمْ ۖ وَقُلْ آمَنتُ بِمَا أَنزَلَ اللَّهُ مِن
كِتَابٍ ۖ وَأُمِرْتُ لِأَعْدِلَ بَيْنَكُمُ ۖ اللَّهُ رَبُّنَا
وَرَبُّكُمْ ۖ لَنَا أَعْمَالُنَا وَلَكُمْ أَعْمَالُكُمْ ۖ لَا حُجَّةَ
بَيْنَنَا وَبَيْنَكُمُ ۖ اللَّهُ يَجْمَعُ بَيْنَنَا ۖ وَإِلَيْهِ
الْمَصِيرُ ﴿١٥﴾

15. కావున నీవు (ఓ ము'హమ్మద్!) దీని (ఈ సత్యధర్మం) వైపునకే వారిని పిలువు. మరియు నీకు ఆజ్ఞాపించబడిన విధంగా దానిపై స్థిరంగా ఉండు. మరియు వారి కోరికలను అనుసరించకు. మరియు వారితో ఇలా అను: "అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్నే నేను విశ్వసించాను. మరియు మీ మధ్య న్యాయం చేయమని నేను ఆజ్ఞాపించబడ్డాను. అల్లాహ్‌యే మా ప్రభువు! మరియు మీ ప్రభువు కూడాను, మా కర్మలు మాకూ మరియు మీ కర్మలు మీకూ. మా మధ్య మరియు మీ మధ్య ఎలాంటి వివాదం ఉండనవసరం లేదు. అల్లాహ్ మనందరినీ సమావేశపరుస్తాడు. మరియు ఆయనవైపే (మనందరి) గమ్యస్థానముంది."

وَالَّذِينَ يُحَاجُّونَ فِي اللَّهِ مِن بَعْدِ مَا اسْتُجِيبَ لَهُ
حُجَّتُهُمْ دَاحِضَةٌ عِندَ رَبِّهِمْ وَعَلَيْهِمْ غَضَبٌ
وَلَهُمْ عَذَابٌ شَدِيدٌ ﴿١٦﴾

16. మరియు అల్లాహ్ సందేశం స్వీకరించిన తర్వాత, (స్వీకరించినవారితో) ఆయనను గురించి ఎవరు వాదిస్తారో, వారి వాదం వారి ప్రభువు సన్నిధిలో నిరర్థకమైనది; మరియు వారిపై ఆయన (అల్లాహ్) ఆగ్రహం విరుచుకుపడుతుంది మరియు వారికి కఠిన శిక్ష పడుతుంది.

اللَّهُ الَّذِي أَنزَلَ الْكِتَابَ بِالْحَقِّ وَالْمِيزَانَ ۗ

17. అల్లాహ్‌యే సత్యంతో గ్రంథాన్ని[2] మరియు (న్యాయానికి) త్రాసును[3]

---

1. చూడండి, 10:19.

2. గ్రంథం అంటే ఇక్కడ అన్నీ దివ్యగ్రంథాలు.

3. త్రాసు ఎందుకు పేర్కొనబడిందంటే, న్యాయంగా తూచటానికి త్రాసు మాత్రమే ఉపయోగపడుతుంది. దీనికై చూడండి, 57:25 మరియు 55:7-9.

www.Quranpdf.blogspot.in

وَمَا يُدْرِيكَ لَعَلَّ السَّاعَةَ قَرِيبٌ ﴿١٧﴾

అవతరింపజేశాడు. మరి నీవు ఏవిధంగా గ్రహించగలవు. బహుశా తీర్పుగడియ సమీపంలోనే ఉండవచ్చు!

يَسْتَعْجِلُ بِهَا الَّذِينَ لَا يُؤْمِنُونَ بِهَا ۖ وَالَّذِينَ آمَنُوا مُشْفِقُونَ مِنْهَا وَيَعْلَمُونَ أَنَّهَا الْحَقُّ ۗ أَلَا إِنَّ الَّذِينَ يُمَارُونَ فِي السَّاعَةِ لَفِي ضَلَالٍ بَعِيدٍ ﴿١٨﴾

18. దానిని నమ్మనివారే దానికొరకు తొందరపెడతారు. మరియు విశ్వసించిన వారు, దానిని గురించి భయపడతారు మరియు అది రావటం నిశ్చయంగా, సత్యమేనని తెలుసుకుంటారు. వినండి! నిశ్చయంగా ఎవరైతే తీర్పు ఘడియను గురించి వాదులాడుతారో, వారు మార్గభ్రష్టత్వంలో చాలాదూరం పోయిన వారే!

اللَّهُ لَطِيفٌ بِعِبَادِهِ يَرْزُقُ مَنْ يَشَاءُ ۖ وَهُوَ الْقَوِيُّ الْعَزِيزُ ﴿١٩﴾

19. అల్లాహ్ తన దాసులపట్ల ఎంతో మృదుహృదయుడు; ఆయన తాను కోరిన వారికి జీవనోపాధిని ప్రసాదిస్తాడు. మరియు ఆయన మహా బలవంతుడు, సర్వశక్తి సంపన్నుడు.

مَنْ كَانَ يُرِيدُ حَرْثَ الْآخِرَةِ نَزِدْ لَهُ فِي حَرْثِهِ ۖ وَمَنْ كَانَ يُرِيدُ حَرْثَ الدُّنْيَا نُؤْتِهِ مِنْهَا وَمَا لَهُ فِي الْآخِرَةِ مِنْ نَصِيبٍ ﴿٢٠﴾

20. ఎవడు పరలోకఫలాన్ని కోరుకుంటాడో, మేము అతనికి అతని ఫలంలో వృద్ధికలిగిస్తాము.[1] మరియు ఎవడైతే ఇహలోకఫలాన్ని కోరుకుంటాడో, మేము అతనికి దాని నొసంగుతాము మరియు అతనికి పరలోక (ప్రతిఫలంలో) ఎలాంటి భాగముండదు.[2]

أَمْ لَهُمْ شُرَكَاءُ شَرَعُوا لَهُمْ مِنَ الدِّينِ مَا لَمْ يَأْذَنْ بِهِ اللَّهُ ۚ وَلَوْلَا كَلِمَةُ الْفَصْلِ لَقُضِيَ بَيْنَهُمْ ۗ وَإِنَّ الظَّالِمِينَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٢١﴾

21. ఏమీ? అల్లాహ్ అనుమతించని ధర్మాన్ని వారికొరకు విధించగల, ఆయన భాగస్వాములు ఎవరైనా వారిదగ్గర ఉన్నారా? ఒకవేళ తీర్పుదినపు వాగ్దానం ముందే చేయబడి ఉండకపోతే, వారి మధ్య తీర్పు ఎప్పుడో జరిగివుండేదే. మరియు నిశ్చయంగా,

---

1. పుణ్యఫలితంలో ఈ అధికం, అల్లాహ్ (సు.తా.) కోరితే పదిరెట్లు లేక ఏడు వందల రెట్లు లేక ఇంకా ఎక్కువ రెట్లు కావచ్చు.

2. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 17:18.

www.Quranpdf.blogspot.in

ఈ దుర్మార్గులకు బాధాకరమైన శిక్ష పడుతుంది.

تَرَى الظّٰلِمِيْنَ مُشْفِقِيْنَ مِمَّا كَسَبُوْا وَهُوَ وَاقِعٌۢ بِهِمْ ۗ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فِيْ رَوْضٰتِ الْجَنّٰتِ ۚ لَهُمْ مَّا يَشَآءُوْنَ عِنْدَ رَبِّهِمْ ۗ ذٰلِكَ هُوَ الْفَضْلُ الْكَبِيْرُ ﴿٢٢﴾

22. ఈ దుర్మార్గులు (పునరుత్థానదినాన) తాము చేసిన కర్మల ఫలితాన్ని చూసి భయపడటాన్ని, నీవు చూస్తావు మరియు అది వారిపై తప్పక పడుతుంది. మరియు ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలు చేస్తారో, వారు స్వర్గపు పచ్చిక మైదానాలలో ఉంటారు. వారికి తాము కోరేదంతా తమ ప్రభువు తరఫునుండి లభిస్తుంది. అదే ఆ గొప్ప అనుగ్రహం.

ذٰلِكَ الَّذِيْ يُبَشِّرُ اللّٰهُ عِبَادَهُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۗ قُلْ لَّآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا اِلَّا الْمَوَدَّةَ فِي الْقُرْبٰى ۗ وَمَنْ يَّقْتَرِفْ حَسَنَةً نَّزِدْ لَهٗ فِيْهَا حُسْنًا ۗ اِنَّ اللّٰهَ غَفُوْرٌ شَكُوْرٌ ﴿٢٣﴾

23. ఆ (స్వర్గపు) శుభవార్తనే, అల్లాహ్ విశ్వసించి సత్కార్యాలు చేసే తన దాసులకు తెలియజేస్తున్నాడు. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "నేను దీనికి బదులుగా మీ నుండి బంధుత్వప్రేమ తప్ప వేరే ప్రతిఫలాన్ని కోరడం లేదు!"[1] మరియు ఎవడు మంచిని సంపాదించుకుంటాడో, అతనికి దానిలో మేము మరింత మంచిని పెంచుతాము. నిశ్చయంగా,

---

1. మక్కా ముష్రిక్ ఖురైషులు చాలామంది దైవప్రవక్త (స'అస) దగ్గరి సంబంధీకులే. ఇక్కడవారితో: 'స్నేహ, ప్రేమభావాలు చూపకున్నా - తాను, అల్లాహ్ (సు.తా.) ధర్మం ఇస్లాంను ప్రచారం చేస్తున్నందుకు - కనీసం శత్రుత్వమైనా వహించకండి.' అని చెప్పమని అల్లాహ్ (సు.తా.) దైవప్రవక్త(స'అస)ను ఆదేశిస్తున్నాడు.
మరొక ముఖ్య విషయం ఇక్కడ షియా తెగవారు భిన్నంగా అర్థంచేసుకొని దానిని ప్రచారం చేస్తున్నది: ఇక్కడ బంధుత్వ ప్రేమను వారు, 'అలీ, ఫాతిమా, 'హసన్ మరియు 'హుసైన్ ర'ది.'అన్హుమ్‌లతో మాత్రమే, ప్రేమతో వ్యవహరించడం, అని అర్థం తీశారు. ఈ సూరహ్ మక్కాలో అవతరింపజేయబడింది. అప్పుడు 'అలీ మరియు ఫాతిమా (ర'ది.'అన్హుమ్)ల, వివాహం కూడా కాలేదు. మరొక విషయమేమిటంటే దైవప్రవక్త (స'అస)కు నలుగురు కుమార్తెలు, 'జైనబ్, రుఖయ్యా, ఉమ్మె కుల్సూ'మ్, ఫాతిమ మరియు ముగ్గురు కుమారులు, ఖాసిమ్, 'అబ్దుల్లాహ్ మరియు ఇబ్రాహీమ్ (రజి.అన్హుమ్). కుమారులందరూ చిన్న వయస్సులలోనే చనిపోయారు. కాని ఇతర ముగ్గురు కుమార్తెలు (ర'ది.'అన్హుమ్) భర్తా, పిల్లలు గలవారు. వారు కూడా దైవప్రవక్త (స'అస) యొక్క దగ్గరి సంబంధీకు(ఖురబా)లలోని వారే కదా! వారిలో ఇద్దరు మూడవ 'ఖలీఫా 'ఉస్మాన్ (ర'ది.'అ.) భార్యలు కూడాను. కాని ఈ షియా తెగవారు, వారిని దైవప్రవక్త (స'అస) దగ్గరి సంబంధీకులలో పరిగణించకపోవడం అతిశయం కాదా!

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ క్షమాశీలుడు, కృతజ్ఞతలను ఆమోదించేవాడు.

أَمْ يَقُولُونَ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا ۖ فَإِن يَشَإِ اللَّهُ
يَخْتِمْ عَلَىٰ قَلْبِكَ ۗ وَيَمْحُ اللَّهُ الْبَاطِلَ وَيُحِقُّ الْحَقَّ
بِكَلِمَاتِهِ ۚ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ﴿٢٤﴾

24. ఏమీ? వారు: ''అతను (ము'హమ్మద్!) అల్లాహ్ పేరుతో అసత్యాలు కల్పిస్తున్నాడు.'' అని అంటున్నారా? కాని ఒకవేళ అల్లాహ్ తలచుకుంటే, నీ హృదయం మీద ముద్రవేసేవాడు. మరియు అల్లాహ్ అసత్యాన్ని రూపుమాపి, తన ఆజ్ఞతో సత్యాన్ని స్థాపిస్తాడు.[1] నిశ్చయంగా ఆయనకు హృదయాలలో ఉన్నదంతా బాగా తెలుసు.

وَهُوَ الَّذِي يَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهِ وَيَعْفُو عَنِ
السَّيِّئَاتِ وَيَعْلَمُ مَا تَفْعَلُونَ ﴿٢٥﴾

25. ఆయనే తన దాసుల పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు. మరియు పాపాలను మన్నించేవాడు. మరియు మీరు చేసేదంతా ఆయనకు బాగా తెలుసు.

وَيَسْتَجِيبُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَيَزِيدُهُم
مِّن فَضْلِهِ ۚ وَالْكَافِرُونَ لَهُمْ عَذَابٌ شَدِيدٌ ﴿٢٦﴾

26. మరియు ఆయన విశ్వసించి, సత్కార్యాలు చేసేవారి ప్రార్థనలను అంగీకరిస్తాడు మరియు వారిపై తన అనుగ్రహాన్ని మరింత అధికంచేస్తాడు. ఇక సత్యతిరస్కారులు! వారికి కఠినశిక్ష పడుతుంది. (1/4)

وَلَوْ بَسَطَ اللَّهُ الرِّزْقَ لِعِبَادِهِ لَبَغَوْا فِي الْأَرْضِ
وَلَٰكِن يُنَزِّلُ بِقَدَرٍ مَّا يَشَاءُ ۚ إِنَّهُ بِعِبَادِهِ خَبِيرٌ بَصِيرٌ ﴿٢٧﴾

27. * మరియు ఒకవేళ అల్లాహ్ తన దాసులందరికీ పుష్కలంగా జీవనోపాధిని ప్రసాదించి ఉంటే, వారు భూమిలో తిరుగుబాటుకు పాల్పడేవారు. కావున ఆయన తన ఇష్టప్రకారం, మితంగాఇస్తాడు. నిశ్చయంగా ఆయన తన దాసులను గురించి బాగా ఎరుగును, ఆయన అంతా చూస్తుతున్నాడు!

وَهُوَ الَّذِي يُنَزِّلُ الْغَيْثَ مِن بَعْدِ مَا قَنَطُوا
وَيَنشُرُ رَحْمَتَهُ ۚ وَهُوَ الْوَلِيُّ الْحَمِيدُ ﴿٢٨﴾

28. మరియు ఆయనే, వారు నిరాశకులోనై ఉన్నప్పుడు వర్షాన్ని కురిపిస్తాడు మరియు తన కారుణ్యాన్ని వ్యాపింపజేస్తాడు. మరియు

---

1. చూడండి, 10:82.

www.Quranpdf.blogspot.in

ఆయనే సంరక్షకుడు, ప్రశంసనీయుడు.

وَمِنْ آيَاتِهِ خَلْقُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَثَّ
فِيهِمَا مِن دَابَّةٍ ۚ وَهُوَ عَلَىٰ جَمْعِهِمْ إِذَا يَشَاءُ قَدِيرٌ ﴿٢٩﴾

29. మరియు ఆయన సూచన (ఆయాత్)లలో, ఆకాశాలను మరియు భూమిని మరియు వాటిలో వ్యాపింపజేసిన జీవరాసులను సృష్టించటం కూడా ఉంది. మరియు ఆయన తాను కోరినప్పుడు వాటి నన్నింటినీ సమీకరించగల సమర్థుడు.

وَمَا أَصَابَكُم مِّن مُّصِيبَةٍ فَبِمَا كَسَبَتْ أَيْدِيكُمْ
وَيَعْفُو عَن كَثِيرٍ ﴿٣٠﴾

30. మీ పై ఏ ఆపద వచ్చినా, అది మీ చేతులారా మీరు సంపాదించుకున్నదే! మరియు ఆయన (మీ తప్పులను) ఎన్నింటినో క్షమిస్తాడు.[1]

وَمَا أَنتُم بِمُعْجِزِينَ فِي الْأَرْضِ ۖ وَمَا لَكُم مِّن
دُونِ اللَّهِ مِن وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿٣١﴾

31. మరియు మీరు భూమిలో ఆయన నుంచి తప్పించుకోలేరు. మరియు మీకు అల్లాహ్ తప్ప మరొక సంరక్షకుడు గానీ, సహాయకుడు గానీ లేడు!

وَمِنْ آيَاتِهِ الْجَوَارِ فِي الْبَحْرِ كَالْأَعْلَامِ ﴿٣٢﴾

32. మరియు ఆయన సూచన (ఆయాత్)లలో సముద్రంలో, కొండల మాదిరిగా పయనించే ఓడలు కూడా వున్నాయి.

إِن يَشَأْ يُسْكِنِ الرِّيحَ فَيَظْلَلْنَ رَوَاكِدَ عَلَىٰ ظَهْرِهِ ۚ
إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُورٍ ﴿٣٣﴾

33. ఒకవేళ ఆయన కోరితే గాలిని ఆపగలడు అప్పుడవి దాని (సముద్రపు) వీపు మీద నిలిచిపోతాయి. నిశ్చయంగా, ఇందులో సహనం గలవానికి, కృతజ్ఞునికి ఎన్నో సూచనలున్నాయి.

أَوْ يُوبِقْهُنَّ بِمَا كَسَبُوا وَيَعْفُ عَن كَثِيرٍ ﴿٣٤﴾

34. లేదా ఆయన వారి కర్మల ఫలితంగా వారిని (ముంచి) నాశనం చేయవచ్చు, కాని ఆయన ఎన్నింటినో క్షమిస్తాడు కూడాను.

---

1. చూడండి, 51:52-53. వ్యాఖ్యాతలు దీనిని రెండు విధాలుగా అర్థం చేసుకున్నారు.
ఒకటి: పూర్వప్రజలు తమ ప్రవక్త('అలైహిమ్ స.)లతో ఇతను పిచ్చివాడు, మాంత్రికుడు, అసత్యవాదుడు, వగైరా అన్న మాటలనే ఈ మక్కా ముష్రికులు కూడా నీతో అంటున్నారు. ఈ విధంగా దైవప్రవక్త ('స'అస) ఓదార్చబడుతున్నారు.
రెండో అర్థం: దైవప్రవక్త('స'అస)తో ఏకాగ్రచిత్తం, ఏక దైవారాధన, (ఇస్లాం) గురించి చెప్పబడిన మాటలు, ఇంతకు ముందు ప్రవక్తలందరితో చెప్పబడిన మాటలే! (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

35. మరియు మా సూచన (ఆయాత్)లను గురించి వాదులాడేవారు, తమకు తప్పించుకునే చోటు లేదని తెలుసుకుంటారు.[1]

وَيَعْلَمَ الَّذِينَ يُجَادِلُونَ فِي آيَاتِنَا مَا لَهُم مِّن مَّحِيصٍ ۝٣٥

36. కావున మీకు ఇవ్వబడిందంతా ప్రాపంచిక జీవితపు సుఖసంతోషమే. కనుక అల్లాహ్ వద్దనున్నదే - విశ్వసించి తమ ప్రభువునే నమ్ముకున్న వారికొరకు - ఉత్తమమైనదీ మరియు శాశ్వతమైనదీను.[2]

فَمَا أُوتِيتُم مِّن شَيْءٍ فَمَتَاعُ الْحَيَاةِ الدُّنْيَا ۖ وَمَا عِندَ اللَّهِ خَيْرٌ وَأَبْقَىٰ لِلَّذِينَ آمَنُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ۝٣٦

37. మరియు అలాంటి వారు పెద్ద పాపాలు మరియు అశ్లీలమైన పనులకు దూరంగా ఉంటారు మరియు కోపం వచ్చినా క్షమిస్తారు;[3]

وَالَّذِينَ يَجْتَنِبُونَ كَبَائِرَ الْإِثْمِ وَالْفَوَاحِشَ وَإِذَا مَا غَضِبُوا هُمْ يَغْفِرُونَ ۝٣٧

38. మరియు అలాంటి వారు తమ ప్రభువు ఆజ్ఞాపాలన చేస్తారు మరియు నమా'జ్ స్థాపిస్తారు[4] మరియు తమ వ్యవహారాలను పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకుంటారు[5] మరియు మేము వారికి ప్రసాదించిన జీవనోపాధి నుండి ఇతరుల మీద ఖర్చుచేస్తారు;

وَالَّذِينَ اسْتَجَابُوا لِرَبِّهِمْ وَأَقَامُوا الصَّلَاةَ وَأَمْرُهُمْ شُورَىٰ بَيْنَهُمْ وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ۝٣٨

39. మరియు అలాంటి వారు తమపై దౌర్జన్యం జరిగినపుడు దానికి న్యాయప్రతీకారం మాత్రమే చేస్తారు.[6]

وَالَّذِينَ إِذَا أَصَابَهُمُ الْبَغْيُ هُمْ يَنتَصِرُونَ ۝٣٩

---

1. చూడండి, 40:35.

2. కావున ఇహలోక జీవిత సుఖసంతోషాలకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వకుండా, విశ్వసించి సత్కార్యాలు చేయటంలో పోటీపడండి.

3. దైవప్రవక్త ('స'అస) తన స్వంతానికి జరిగిన కష్ట నష్టాలకూ, హానికీ ఎన్నడూ ప్రతీకారం తీసుకోలేదు. కాని అల్లాహ్ (సు.తా.) యొక్క హద్దులను అతిక్రమించటం అతనికి సహించరాని విషయం, (బు'ఖారీ, ముస్లిం).

4. నమా'జ్‌ను సరిగ్గా, దాని సమయంలో చేయటం విశ్వాసానికి ప్రధాన ఆనవాలు.

5. 'స'హాబా (ర'ది.'అన్హుమ్)లు తమ విషయాలలో పరస్పరం సంప్రదింపులు, సలహాలు చేసుకునేవారు. దైవప్రవక్త ('స'అస) కూడా ముఖ్యమైన విషయాలలో, యుద్ధ సన్నాహాలలో తమ అనుచరు(ర'ది.'అన్హుమ్)లతో సంప్రదింపులు చేసేవారు. ఒక పాలకుడు కూడా తనకు సలహాలివ్వటానికి నిపుణులను నియమించుకోవడం ఎంతో ముఖ్యం. చూడండి, 3:159.

6. దైవప్రవక్త ('స'అస) ఎన్నడూ, తనకు హాని చేసిన వారితో కూడా ప్రతీకారం తీర్చుకోలేదు.

www.Quranpdf.blogspot.in

40. మరియు కీడుకు ప్రతీకారం దానంతటి కీడు మాత్రమే. కాని ఎవడైనా క్షమించి సంధి చేసుకుంటే అతని ప్రతిఫలం అల్లాహ్ దగ్గరఉంది. నిశ్చయంగా ఆయన దుర్మార్గులంటే ఇష్టపడడు.[1]

وَجَزٰٓؤُا سَيِّئَةٍ سَيِّئَةٌ مِّثْلُهَا ۚ فَمَنْ عَفَا
وَاَصْلَحَ فَاَجْرُهٗ عَلَى اللّٰهِ ؕ اِنَّهٗ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ﴿٤٠﴾

41. కాని ఎవరైనా తమకు అన్యాయం జరిగినప్పుడు దానికి తగినంత న్యాయప్రతీకారం మాత్రమే తీసుకుంటే అలాంటి వారు నిందార్హులు కారు.

وَلَمَنِ انْتَصَرَ بَعْدَ ظُلْمِهٖ فَاُولٰٓئِكَ
مَا عَلَيْهِمْ مِّنْ سَبِيْلٍ ﴿٤١﴾

42. కాని, వాస్తవానికి ఎవరైతే ప్రజలపై దౌర్జన్యాలుచేస్తారో మరియు భూమిలో అన్యాయంగా ఉపద్రవాలు రేకెత్తిస్తారో అలాంటి వారు నిందార్హులు. అలాంటి వారు, వారికే! బాధాకరమైన శిక్ష గలదు.

اِنَّمَا السَّبِيْلُ عَلَى الَّذِيْنَ يَظْلِمُوْنَ النَّاسَ
وَيَبْغُوْنَ فِى الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ؕ اُولٰٓئِكَ
لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٤٢﴾

43. మరియు ఎవడైతే సహనం వహించి క్షమిస్తాడో! నిశ్చయంగా, అది (అల్లాహ్ దృష్టిలో) ఎంతో సహృదయం(సాహసం)తో కూడిన పని![2]

وَلَمَنْ صَبَرَ وَغَفَرَ اِنَّ ذٰلِكَ لَمِنْ عَزْمِ الْاُمُوْرِ ﴿٤٣﴾

44. మరియు, ఎవడినైతే అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో పడనిస్తాడో! దాని తరువాత వాడికి సంరక్షకుడు, ఎవ్వడూ ఉండడు.[3] మరియు ఈ దుర్మార్గులు శిక్షను చూసినపుడు: "మేము తిరిగి (భూలోకంలోకి) పోయే మార్గమేదైనా ఉందా?" అని అడగటం నీవు చూస్తావు.[4]

وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ وَّلِيٍّ مِّنْۢ بَعْدِهٖ ؕ وَتَرَى
الظّٰلِمِيْنَ لَمَّا رَاَوُا الْعَذَابَ يَقُوْلُوْنَ هَلْ اِلٰى مَرَدٍّ
مِّنْ سَبِيْلٍ ﴿٤٤﴾

45. మరియు వారిని, దాని (నరకం) ముందుకు తీసుకొనివచ్చినప్పుడు, వారు

وَتَرٰىهُمْ يُعْرَضُوْنَ عَلَيْهَا خٰشِعِيْنَ مِنَ الذُّلِّ

ఉదాహరణకు అతనికి ఆహారంలో విషమిచ్చిన యూద స్త్రీతో మరియు అతనిపై మంత్రజాలం (చేతబడి) చేసిన లుబైద్ బిన్ 'ఆసిమ్‌తో లేక అతనిని చంపగోరిన వారితో గాని ప్రతీకారం తీర్చుకోలేదు.

1. చూడండి, 2:190.

2. చూడండి, 41:34-35 మరియు 13:22.

3. చూడండి, 14:4 చివరి వాక్యం.

4. చూడండి, 6:27-28.

www.Quranpdf.blogspot.in

يَنْظُرُوْنَ مِنْ طَرْفٍ خَفِيٍّ ۭ وَقَالَ الَّذِيْنَ اٰمَنُوْٓا
اِنَّ الْخٰسِرِيْنَ الَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَاَهْلِيْهِمْ يَوْمَ
الْقِيٰمَةِ ۭ اَلَآ اِنَّ الظّٰلِمِيْنَ فِيْ عَذَابٍ مُّقِيْمٍ ۝

అవమానంతో కృంగిపోతూ, దొంగచూపులతో దానిని చూడటం నీవు గమనిస్తావు. మరియు విశ్వసించిన వారు ఇలా అంటారు: "నిశ్చయంగా, తమను తాము మరియు తమ సంబంధీకులను (అనుచరులను) నష్టానికి గురిచేసుకున్నవారే, ఈ పునరుత్థాన దినమున నష్టపోయే వారు. జాగ్రత్త! నిశ్చయంగా, దుర్మార్గులే శాశ్వతమైన శిక్షకు గురిఅవుతారు."

وَمَا كَانَ لَهُمْ مِّنْ اَوْلِيَاۗءَ يَنْصُرُوْنَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ ۭ
وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ سَبِيْلٍ ۝

46. మరియు అల్లాహ్ తప్ప, ఇతరులెవ్వరూ వారికి రక్షకులుగాగానీ, సహాయకులుగాగానీ ఉండరు. మరియు అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదిలినవారికి (దానినుండి బయటపడే) మార్గమేదీ వుండదు.

اِسْتَجِيْبُوْا لِرَبِّكُمْ مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ يَوْمٌ لَّا مَرَدَّ لَهٗ
مِنَ اللّٰهِ ۭ مَا لَكُمْ مِّنْ مَّلْجَاٍ يَّوْمَىِٕذٍ وَّمَا لَكُمْ مِّنْ نَّكِيْرٍ ۝

47. (కావున ఓ మానవులారా మరియు జిన్నాతులారా!) మీరు, తొలగింపబడే అవకాశం లేనటువంటి ఆ దినం, అల్లాహ్ తరఫునుండి రాకముందే, మీ ప్రభువు ఆజ్ఞను శిరసావహించండి. ఆ రోజున మీకు ఎక్కడా ఆశ్రయం లభించదు. మరియు మీకు (మీ పాపాలను) నిరాకరించటానికి కూడా వీలుండదు.[1]

فَاِنْ اَعْرَضُوْا فَمَآ اَرْسَلْنٰكَ عَلَيْهِمْ حَفِيْظًا ۭ اِنْ عَلَيْكَ
اِلَّا الْبَلٰغُ ۭ وَاِنَّآ اِذَآ اَذَقْنَا الْاِنْسَانَ مِنَّا رَحْمَةً فَرِحَ
بِهَا ۚ وَاِنْ تُصِبْهُمْ سَيِّئَةٌۢ بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ
فَاِنَّ الْاِنْسَانَ كَفُوْرٌ ۝

48. (ఓ ప్రవక్తా!) ఒకవేళ వారు విముఖులైతే మేము నిన్ను వారిపై రక్షకునిగా చేసి పంపలేదు. నీ పని కేవలం (సందేశాన్ని) అందజేయటం మాత్రమే.[2] మరియు మేము మానవునికి మా కారుణ్యాన్ని రుచిచూపిస్తే, దానికి అతడు సంతోషంతో పొంగిపోతాడు. కాని ఒకవేళ వారికి తమ చేతులారా చేసుకున్నదానికి ఫలితంగా, కీడు కలిగినట్లయితే! నిశ్చయంగా, అప్పుడు మానవుడు కృతఘ్నుడవుతాడు!

---

1. చూడండి, 75:10-12.

2. చూడండి, 2:272, 13:40 మరియు 88:21-22.

www.Quranpdf.blogspot.in

لِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ يَخْلُقُ مَا يَشَآءُ ؕ يَهَبُ لِمَنْ يَّشَآءُ اِنَاثًا وَّيَهَبُ لِمَنْ يَّشَآءُ الذُّكُوْرَ ﴿٤٩﴾

49. భూమ్యాకాశాల సామ్రాజ్యాధికారం అల్లాహ్‌దే! ఆయన తానుకోరింది సృష్టిస్తాడు. ఆయన తానుకోరిన వారికి కుమార్తెలను ప్రసాదిస్తాడు మరియు తాను కోరినవారికి కుమారులను ప్రసాదిస్తాడు.

اَوْ يُزَوِّجُهُمْ ذُكْرَانًا وَّاِنَاثًا ۚ وَيَجْعَلُ مَنْ يَّشَآءُ عَقِيْمًا ؕ اِنَّهٗ عَلِيْمٌ قَدِيْرٌ ﴿٥٠﴾

50. లేదా! వారికి కుమారులను మరియు కుమార్తెలను కలిపి ప్రసాదిస్తాడు. మరియు తాను కోరినవారికి అసలు సంతానమే ఇవ్వడు. నిశ్చయంగా, ఆయన సర్వజ్ఞుడు, అంతా చేయగల సమర్థుడు. (3/8)

وَمَا كَانَ لِبَشَرٍ اَنْ يُّكَلِّمَهُ اللّٰهُ اِلَّا وَحْيًا اَوْ مِنْ وَّرَآئِ حِجَابٍ اَوْ يُرْسِلَ رَسُوْلًا فَيُوْحِيَ بِاِذْنِهٖ مَا يَشَآءُ ؕ اِنَّهٗ عَلِيٌّ حَكِيْمٌ ﴿٥١﴾

51. * మరియు అల్లాహ్‌తో మాట్లాడ గలిగేశక్తి ఏ మానవునికీ లేదు; కేవలం దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా లేదా తెరవెనుక నుండి, లేదా ఆయన పంపిన సందేశహరుని ద్వారా, ఆయన అనుమతితో, ఆయన కోరిన (వ'హీ) అవతరింపజేయబడటం తప్ప![1] నిశ్చయంగా ఆయన మహోన్నతుడు, మహా వివేకవంతుడు.

وَكَذٰلِكَ اَوْحَيْنَآ اِلَيْكَ رُوْحًا مِّنْ اَمْرِنَا ؕ مَا كُنْتَ تَدْرِيْ مَا الْكِتٰبُ وَلَا الْاِيْمَانُ وَلٰكِنْ جَعَلْنٰهُ نُوْرًا نَّهْدِيْ بِهٖ مَنْ نَّشَآءُ مِنْ عِبَادِنَا ؕ وَاِنَّكَ لَتَهْدِيْٓ اِلٰى صِرَاطٍ

52. మరియు ఇదేవిధంగా (ఓ ము'హమ్మద్!) మేము మా ఆజ్ఞతో నీ వద్దకు దివ్యజ్ఞానం (రూ'హ్) అవతరింపజేశాము.[2] (దీనికి ముందు) నీకు గ్రంథమేమిటో మరియు విశ్వాసమేమిటో

---

1. ఈ ఆయత్‌లో దివ్యజ్ఞానం (వ'హీ) అవతరింపజేయబడే మూడు విధానాలు పేర్కొనబడ్డాయి: 1) హృదయంలో ఒక విషయం వేయబడటం, లేక స్వప్నంలో వినిపింపజేయబడటం - ఇది అల్లాహ్ (సు.తా.) తరఫు నుండియే ఉందనే దృఢనమ్మకంతో! 2) తెర వెనక నుండి వినిపింపజేయబడటం - ఏవిధంగానైతే మూసా ('అ.స.)కు 'తూర్ పర్వతం మీద వినిపించబడిందో! 3) దైవదూత ('అలైహిమ్ స.)ల ద్వారా అల్లాహ్ (సు.తా.) తన వ'హీని పంపటం. ఏ విధంగానైతే దైవప్రవక్త ('స'అస) దగ్గరకు జిబ్రీల్ ('అ.స.) వ'హీని తీసుకొని వచ్చేవారో! చూడండి, 53:10.
2. రూ'హున్: ఇక్కడ దివ్య జ్ఞానం (ఖుర్ఆన్) అనే అర్థమిస్తోంది. ఎందుకంటే ఖుర్ఆన్ వల్ల హృదయాలకు 'జీవం' లభిస్తుంది. ఏ విధంగానైతే రూ'హ్‌తో మానవునికి జీవం లభిస్తుందో! చూడండి, 16:2, 40:15.

www.Quranpdf.blogspot.in

مُّسْتَقِيمٍ ﴿٥٢﴾

తెలియదు. కాని మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) జ్యోతిగా జేసి, దీనిద్వారా మా దాసులలో మేము కోరినవారికి, మార్గదర్శకత్వం చేస్తాము.[1] మరియు నిశ్చయంగా, నీవు (ప్రజలకు) ఋజుమార్గం వైపునకు దారి చూపుతున్నావు -

صِرَاطِ اللَّهِ الَّذِي لَهُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۗ أَلَا إِلَى اللَّهِ تَصِيرُ الْأُمُورُ ﴿٥٣﴾

53. అల్లాహ్ మార్గం![2] భూమ్యాకాశాలలో నున్న ప్రతిదీ ఆయనకే చెందుతుంది. వాస్తవానికి, వ్యవహారాలన్నీ చివరకు (తీర్పు కొరకు) అల్లాహ్ వద్దకే చేరుతాయి.

1. చూడండి, 41:44.

2. అంటే ఇస్లాం.

www.Quranpdf.blogspot.in

43. సూరహ్ అ'జ్-'జు'ఖ్రుఫ్

سُوْرَةُ الزُّخْرُفِ

'జు'ఖ్రుఫ్: అంటే బంగారం, ఆభరణాలు లేక అలంకరణ. 'హా-మీమ్ వరుసలో ఈ సూరహ్ నాలుగవది. దీని పేరు **35**వ **ఆయత్** నుండి తీసుకోబడింది. ప్రజలు తమ తండ్రితాతలు అనుసరించే ధర్మాలను అంధ విశ్వాసంతో అనుసరిస్తూ, అల్లాహ్ (సు.తా.) ప్రసాదించిన విచక్షణాజ్ఞానాన్ని ఉపయోగించకపోవటం వల్లనే మార్గభ్రష్టత్వంలో పడిపోతున్నారు. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **89** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

حٰمٓ ①

1. హా-మీమ్.

وَالْكِتٰبِ الْمُبِيْنِ ②

2. స్పష్టమైన ఈ గ్రంథం (ఖుర్ఆన్) సాక్షిగా![1]

اِنَّا جَعَلْنٰهُ قُرْءٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمْ تَعْقِلُوْنَ ③

3. నిశ్చయంగా, మీరు అర్థం చేసుకోగలగటానికి, మేము దీనిని అరబ్బీ భాషలో ఖుర్ఆన్‌గా[2] అవతరింపజేశాము.

وَاِنَّهٗ فِيْٓ اُمِّ الْكِتٰبِ لَدَيْنَا لَعَلِيٌّ حَكِيْمٌ ④

4. మరియు నిశ్చయంగా, ఇది మా వద్ద నున్న మాతృ గ్రంథంలోనిదే![3] అది మహోన్నతమైనది, వివేకంతో నిండిఉన్నది.

اَفَنَضْرِبُ عَنْكُمُ الذِّكْرَ صَفْحًا اَنْ كُنْتُمْ قَوْمًا مُّسْرِفِيْنَ ⑤

5. ఏమిటి? మీరు మితిమీరి ప్రవర్తిస్తున్నారని, మేము ఈ హితోపదేశాన్ని (ఖుర్ఆన్‌ను) మీ నుండి తొలగించాలా?[4]

وَكَمْ اَرْسَلْنَا مِنْ نَّبِيٍّ فِي الْاَوَّلِيْنَ ⑥

6. మరియు మేము పూర్వం గతించిన

---

1. చూడండి, 12:1.

2. ఖుర్ఆనున్ / ఖుర్ఆనన్: దీని పదార్థాలు సంభాషణ, ప్రసంగం, ఉపన్యాసం, పఠనగ్రంథం, Recitation, Talk, Lecture, Discourse, Sermon, అని ఉన్నాయి. అల్-ఖుర్ఆను అంటే ఈ ఖుర్ఆన్ గ్రంథం. అల్‌ఖుర్ఆనుల్-కరీమ్ అంటే The Glorious Quran, ఈ దివ్యఖుర్ఆన్.

3. ఉమ్ముల్ కితాబ్: చూడండి, 13:39, 85:22. అంటే లౌ'హె మ'హ్ఫూ''జ్. మాతృ గ్రంథం, సురక్షితమైన ఫలకం, మూలగ్రంథం. అంటే యథాస్థితిలో, భద్రంగా ఉంచబడిన గ్రంథం.

4. మీరు మితిమీరి ప్రవర్తిస్తున్నారని మేము మీకు హితబోధ చేయటం మానుకుంటామని భావిస్తున్నారా? (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

వారివద్దకు ఎంతోమంది ప్రవక్తలను పంపాము.

وَمَا يَأْتِيهِم مِّن نَّبِيٍّ إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ۝٧

7. మరియు వారు, తమ వద్దకు వచ్చిన ప్రవక్తలలో ఏ ఒక్కరిని కూడా ఎగతాళి చేయకుండా వదలలేదు.

فَأَهْلَكْنَا أَشَدَّ مِنْهُم بَطْشًا وَمَضَىٰ مَثَلُ الْأَوَّلِينَ ۝٨

8. కావున వీరికంటే ఎంతో బలిష్ఠులైన వారిని మేము పట్టుకొని నాశనంచేశాము.[1] మరియు పూర్వజాతుల వారి దృష్టాంతాలు ఈ విధంగా గడిచాయి.

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ لَيَقُولُنَّ خَلَقَهُنَّ الْعَزِيزُ الْعَلِيمُ ۝٩

9. ఒకవేళ, నీవు వారితో: "భూమ్యాకాశాలను ఎవరు సృష్టించారు?" అని అడిగితే! వారు తప్పక: "వాటిని సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు సృష్టించాడు." అని అంటారు.

الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ مَهْدًا وَجَعَلَ لَكُمْ فِيهَا سُبُلًا لَّعَلَّكُمْ تَهْتَدُونَ ۝١٠

10. ఆయనే మీ కొరకు ఈ భూమిని పరుపుగా చేశాడు; మరియు మీరు మీ గమ్యస్థానాలకు చేరుకోవడానికి, అందులో మీ కొరకు త్రోవలు ఏర్పరచాడు.[2]

وَالَّذِي نَزَّلَ مِنَ السَّمَاءِ مَاءً بِقَدَرٍ فَأَنشَرْنَا بِهِ بَلْدَةً مَّيْتًا ۚ كَذَٰلِكَ تُخْرَجُونَ ۝١١

11. మరియు ఆయనే ఆకాశంనుండి తగినంత నీటిని (వర్షాన్ని) కురిపిస్తాడు. తరువాత దానిద్వారా మేము చచ్చిన నేలను బ్రతికిస్తాము. ఇదేవిధంగా మీరు కూడా (బ్రతికింపబడి) బయటికి తీయబడతారు.

وَالَّذِي خَلَقَ الْأَزْوَاجَ كُلَّهَا وَجَعَلَ لَكُم مِّنَ الْفُلْكِ وَالْأَنْعَامِ مَا تَرْكَبُونَ ۝١٢

12. మరియు ఆయనే అన్నిరకాల జతలను పుట్టించాడు! మరియు ఓడలను మరియు పశువులను మీకు వాహనాలగా చేశాడు;

لِتَسْتَوُوا عَلَىٰ ظُهُورِهِ ثُمَّ تَذْكُرُوا نِعْمَةَ رَبِّكُمْ إِذَا اسْتَوَيْتُمْ عَلَيْهِ وَتَقُولُوا سُبْحَانَ الَّذِي سَخَّرَ لَنَا هَٰذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ ۝١٣

13. మీరు వాటి వీపుల మీద ఎక్కటానికి; తరువాత మీరు వాటిమీద కూర్చున్నప్పుడు, మీ ప్రభువు అనుగ్రహాన్ని తలచుకొని ఇలా ప్రార్థించటానికి: "ఆ సర్వలోపాలకు అతీతుడైన

1. అంటే వారు మక్కాముష్రికుల కంటే ఎక్కువ బలవంతులు. ఇంకా చూడండి, 40:82.
2. చూడండి, 20:53.

www.Quranpdf.blogspot.in

ఆయన (అల్లాహ్) వీటిని మాకు వశపరచాడు, లేకపోతే వాటిని ఆ (వశపరచుకునే) సామర్థ్యం మాకు లేదు.

وَإِنَّآ إِلَىٰ رَبِّنَا لَمُنقَلِبُونَ ۝١٤

14. "మరియు నిశ్చయంగా, మేము మా ప్రభువు వైపునకే మరలిపోవలసి ఉన్నది!"[1]

وَجَعَلُوا۟ لَهُۥ مِنْ عِبَادِهِۦ جُزْءًا ۚ إِنَّ ٱلْإِنسَـٰنَ لَكَفُورٌ مُّبِينٌ ۝١٥

15. మరియు వారు ఆయన దాసులలో కొందరిని ఆయనలో భాగంగా (భాగస్వాములుగా / సంతానంగా) చేశారు.[2] నిశ్చయంగా మానవుడు పరమ కృతఘ్నుడు!

أَمِ ٱتَّخَذَ مِمَّا يَخْلُقُ بَنَاتٍ وَأَصْفَىٰكُم بِٱلْبَنِينَ ۝١٦

16. ఏమిటి? ఆయన తాను సృష్టించిన వాటిలో నుండి తనకొరకు కుమార్తెలను తీసుకొని మీ కొరకు ప్రత్యేకంగా కుమారులను ఉంచాడా?[3]

وَإِذَا بُشِّرَ أَحَدُهُم بِمَا ضَرَبَ لِلرَّحْمَـٰنِ مَثَلًا ظَلَّ وَجْهُهُۥ مُسْوَدًّا وَهُوَ كَظِيمٌ ۝١٧

17. మరియు వారు, కరుణామయునికి అంటగట్టేది (ఆడ సంతానమే గనక) వారిలో ఎవడికైనా కలిగిందనే వార్త అందజేయబడి నప్పుడు, అతని ముఖం నల్లబడిపోతుంది మరియు అతడు దుఃఖంలో మునిగిపోతాడు!

أَوَمَن يُنَشَّؤُا۟ فِى ٱلْحِلْيَةِ وَهُوَ فِى ٱلْخِصَامِ غَيْرُ مُبِينٍ ۝١٨

18. ఏమీ? ఆభరణాల అలంకారంలో పెంచబడి మరియు వివాదంలో తన అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించలేని (స్త్రీ) సంతానాన్ని అల్లాహ్‌కు అంటగట్టుతున్నారా)?

وَجَعَلُوا۟ ٱلْمَلَـٰٓئِكَةَ ٱلَّذِينَ هُمْ عِبَـٰدُ ٱلرَّحْمَـٰنِ إِنَـٰثًا ۚ أَشَهِدُوا۟ خَلْقَهُمْ ۚ سَتُكْتَبُ شَهَـٰدَتُهُمْ

19. మరియు వీరు కరుణామయునికి దాసులైన దేవదూతలను స్త్రీలుగా పరిగణిస్తున్నారా? వీరు! వారు (దేవదూతలు)

---

1. దైవప్రవక్త ('స'అస) తమ వాహనం ఎక్కినప్పుడు: మూడు సార్లు అల్లాహు అక్బర్ తరువాత "సుబ'హానల్లజీ' స'ఖ్ఖరలనా హాజా' వ మా కున్నా లహూ ముఖ్‌రినీన్. వ ఇన్నా ఇలా రబ్బినా లమున్‌ఖలిబూన్!" వరకు ఈ ఆయత్‌లు (43:13-14) చదివే వారు. ('స. ముస్లిం).

2. వారు (ముష్రికులు) దైవదూత ('అలైహిమ్ స.)లను అల్లాహ్ (సు.తా.) కుమార్తెలుగా భావించే వారు. ఇక్కడ 'ఇబాదున్ - దాసులు, అంటే దైవదూతలు మరియు జు'జ్అన్ - అంటే కుమార్తెలు. ఇంకా చూడండి, 6:100.

3. చూడండి, 16:57-59.

www.Quranpdf.blogspot.in

وَيُسْـَٔلُونَ ١٩

సృష్టింపబడినప్పుడు చూశారా ఏమిటి? వీరి ఆరోపణలు వ్రాసిపుంచబడతాయి. మరియు వీరు దానిని గురించి ప్రశ్నింపబడతారు.

وَقَالُوا لَوْ شَآءَ الرَّحْمٰنُ مَا عَبَدْنٰهُمْ ۗ مَا لَهُمْ بِذٰلِكَ
مِنْ عِلْمٍ ۗ اِنْ هُمْ اِلَّا يَخْرُصُوْنَ ٢٠

20. మరియు వారు ఇలా అంటారు: "ఒకవేళ ఆ కరుణామయుడు తలచుకుంటే మేము వారిని ఆరాధించేవారం కాదు." దాని వాస్తవజ్ఞానం వారికి లేదు. వారు కేవలం ఊహాగానాలే చేస్తున్నారు!

اَمْ اٰتَيْنٰهُمْ كِتٰبًا مِّنْ قَبْلِهٖ فَهُمْ بِهٖ مُسْتَمْسِكُوْنَ ٢١

21. మేము వారికి ఇంతకు ముందు ఏదైనా గ్రంథాన్ని ఇచ్చి ఉన్నామా ఏమిటి? వారుదానిని ఖచ్చితంగా అనుసరించటానికి?

بَلْ قَالُوْٓا اِنَّا وَجَدْنَآ اٰبَآءَنَا عَلٰٓى اُمَّةٍ وَّاِنَّا عَلٰٓى
اٰثٰرِهِمْ مُّهْتَدُوْنَ ٢٢

22. అలా కాదు! వారిలా అంటారు: "వాస్తవానికి మేము, మా తండ్రితాతలను ఇలాంటి సమాజాన్నే (మతాన్నే) అనుసరిస్తుండగా చూశాము. మరియు నిశ్చయంగా, మేము కూడా వారి అడుగుజాడల్లోనే వారి మార్గదర్శకత్వంపై ఉన్నాము."

وَكَذٰلِكَ مَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ فِيْ قَرْيَةٍ مِّنْ
نَّذِيْرٍ اِلَّا قَالَ مُتْرَفُوْهَآ ۙ اِنَّا وَجَدْنَآ اٰبَآءَنَا عَلٰٓى
اُمَّةٍ وَّاِنَّا عَلٰٓى اٰثٰرِهِمْ مُّقْتَدُوْنَ ٢٣

23. మరియు ఇదే విధంగా, నీకు ముందు (ఓ ము'హమ్మద్!) మేము హెచ్చరించే వాడిని ఏ పట్టణానికి పంపినా దానిలోని ఐశ్వర్యవంతులు అనేవారు:[1] "వాస్తవానికి మేము మా తండ్రితాతలను ఇలాంటి సమాజాన్నే (మతాన్నే) అనుసరిస్తూ ఉండగా చూశాము. మరియు నిశ్చయంగా, మేము కూడా వారి అడుగుజాడలనే అనుసరిస్తాము."(1/2)

قٰلَ اَوَلَوْ جِئْتُكُمْ بِاَهْدٰى مِمَّا وَجَدْتُّمْ عَلَيْهِ اٰبَآءَكُمْ ۗ
قَالُوْٓا اِنَّا بِمَآ اُرْسِلْتُمْ بِهٖ كٰفِرُوْنَ ٢٤

24. * (వారి ప్రవక్త) ఇలా అనేవాడు: "ఒకవేళ నేను మీ తండ్రితాతలు అనుసరిస్తూ వచ్చిన దానికంటే ఉత్తమమైన మార్గదర్శకత్వాన్ని మీ కోసం తెచ్చినా (మీరు వారినే

---

1. చూడండి, 11:116.

www.Quranpdf.blogspot.in

అనుసరిస్తారా)?" వారిలా జవాబిచ్చే వారు: "నిశ్చయంగా, మీరు దేనితో పంపబడ్డారో దానిని మేము తిరస్కరిస్తున్నాము."

فَانْتَقَمْنَا مِنْهُمْ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ﴿٢٥﴾

25. కావున మేము వారిపై మా ప్రతీకారాన్ని (శిక్షను) పంపాము. చూశారా! సత్యాన్నితిరస్కరించిన వారిగతి ఏమయిందో!

وَإِذْ قَالَ إِبْرَاهِيمُ لِأَبِيهِ وَقَوْمِهِ إِنَّنِي بَرَاءٌ مِمَّا تَعْبُدُونَ ﴿٢٦﴾

26. మరియు (జ్ఞాపకం చేసుకోండి) ఇబ్రాహీమ్ తన తండ్రి మరియు తన జాతివారితో ఇలా అన్నప్పుడు: "నిశ్చయంగా, మీరు పూజించేవారితో నాకు ఎలాంటి సంబంధం లేదు.[1]

إِلَّا الَّذِي فَطَرَنِي فَإِنَّهُ سَيَهْدِينِ ﴿٢٧﴾

27. "(నేనైతే) నన్ను సృజించిన ఆయన (అల్లాహ్‌నే ఆరాధిస్తాను). ఎందుకంటే! నిశ్చయంగా, ఆయన (అల్లాహ్)యే నాకు మార్గదర్శకత్వం చేయగలడు."

وَجَعَلَهَا كَلِمَةً بَاقِيَةً فِي عَقِبِهِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٢٨﴾

28. మరియు అతను (ఇబ్రాహీమ్) ఈ వచనాన్నే తన తర్వాత తన సంతానం కొరకు విడిచి వెళ్ళాడు.[2] బహుశా వారు దానివైపుకు మరలేందుకు!

بَلْ مَتَّعْتُ هَٰؤُلَاءِ وَآبَاءَهُمْ حَتَّىٰ جَاءَهُمُ الْحَقُّ وَرَسُولٌ مُبِينٌ ﴿٢٩﴾

29. వాస్తవానికి, నేను వారికి మరియు వారి తండ్రితాతలకు ప్రాపంచిక సుఖసంతోషాలను ఇస్తూనే వచ్చాను. చివరకు వారి వద్దకు సత్యం మరియు (దానిని) స్పష్టంగా వివరించే దైవప్రవక్త కూడా వచ్చాడు.[3]

وَلَمَّا جَاءَهُمُ الْحَقُّ قَالُوا هَٰذَا سِحْرٌ وَإِنَّا بِهِ كَافِرُونَ ﴿٣٠﴾

30. కాని వారివద్దకు సత్యం (ఈ ఖుర్ఆన్) వచ్చినపుడు వారన్నారు: "ఇది కేవలం మంత్రజాలమే.[4] మరియు నిశ్చయంగా మేము

---

1. ఇబ్రాహీమ్ ('అ.స.) గాథకు చూడండి, 6:74 మరియు 21:51.

2. చూడండి, 2:132.

3. చూడండి, 21:44.

4. చూడండి, 74:24.

www.Quranpdf.blogspot.in

దీనిని తిరస్కరిస్తున్నాము."

31. వారు ఇంకా ఇలా అన్నారు: "ఈ ఖుర్ఆన్ ఈ రెండు నగరాలలోని ఒక గొప్ప వ్యక్తిపై ఎందుకు అవతరింపజేయబడ లేదు?"[1]

وَقَالُوا لَوْلَا نُزِّلَ هَٰذَا الْقُرْآنُ عَلَىٰ رَجُلٍ مِّنَ الْقَرْيَتَيْنِ عَظِيمٍ ﴿٣١﴾

32. నీ ప్రభువు కారుణ్యాన్ని పంచిపెట్టే వారు వారేనా ఏమిటి? మేమే వారి జీవనోపాయాలను, ఈ ప్రాపంచిక జీవితంలో వారి మధ్య పంచిపెట్టాము. వారు ఒకరితోనొకరు పని తీసుకోవటానికి,[2] వారిలో కొందరికి మరికొందరిపై స్థానాలను పెంచాము. మరియు వారు కూడబెట్టే దాని (సంపద) కంటే నీ ప్రభువు కారుణ్యమే[3] ఎంతో ఉత్తమమైనది.

أَهُمْ يَقْسِمُونَ رَحْمَتَ رَبِّكَ ۚ نَحْنُ قَسَمْنَا بَيْنَهُم مَّعِيشَتَهُمْ فِي الْحَيَاةِ الدُّنْيَا ۚ وَرَفَعْنَا بَعْضَهُمْ فَوْقَ بَعْضٍ دَرَجَاتٍ لِّيَتَّخِذَ بَعْضُهُم بَعْضًا سُخْرِيًّا ۗ وَرَحْمَتُ رَبِّكَ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ﴿٣٢﴾

33. మరియు మానవులందరూ ఒక (దుష్ట) సమాజంగా మారి పోతారన్న భయమే గనక మాకు లేకున్నట్లయితే, మేము ఆ కరుణామయుణ్ణి తిరస్కరించే వారి ఇళ్ళ కప్పులనూ మరియు వాటిపైకి ఎక్కే మెట్లను వెండితో నిర్మించేవారము.

وَلَوْلَا أَن يَكُونَ النَّاسُ أُمَّةً وَاحِدَةً لَّجَعَلْنَا لِمَن يَكْفُرُ بِالرَّحْمَٰنِ لِبُيُوتِهِمْ سُقُفًا مِّن فِضَّةٍ وَمَعَارِجَ عَلَيْهَا يَظْهَرُونَ ﴿٣٣﴾

34. మరియు వారి ఇండ్ల తలుపులను మరియు వారు ఆనుకొని కూర్చునే పీఠాలను కూడా;

وَلِبُيُوتِهِمْ أَبْوَابًا وَسُرُرًا عَلَيْهَا يَتَّكِئُونَ ﴿٣٤﴾

35. మరియు బంగారంతో కూడా![4] మరియు

وَزُخْرُفًا ۚ وَإِن كُلُّ ذَٰلِكَ لَمَّا مَتَاعُ الْحَيَاةِ الدُّنْيَا ۚ

---

1. ఈ రెండు నగరవాసులలో పేరు ప్రఖ్యాతులున్న మక్కాకు చెందిన వలీద్ బిన్- ము'గైరా మరియు 'తాయఫ్‌కు చెందిన 'ఉర్వా బిన్-మస'వూద్ స'ఖఫీ కావచ్చని వ్యాఖ్యాతలంటారు.

2. అల్లాహ్ (సు.తా.) వ్యవహారాలను సరళంగా నడపటానికి, ప్రజలలో ధనసంపత్తులను, తెలివి జ్ఞానాలను, ఎక్కువ తక్కువగా పంచాడు. దీనివల్ల ప్రతి మానవుడు మరొకని సహాయం మీద ఆధారపడి ఉన్నాడు. ధనవంతుడు పేదవాని మీద పేదవాడు ధనవంతుని మీద.

3. ఈ కారుణ్యం అంటే పరలోక జీవితసుఖం.

4. 'జు'ఖ్రుఫున్: బంగారం. దీని అర్థం ఆభరణాలు లేక అలంకరణ కూడా అవుతుంది. చూడండి, 10:24. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "అల్లాహ్ (సు.తా.) దగ్గర ఈ ప్రపంచపు విలువ దోమరెక్కకు సమానంగా ఉండి ఉన్నా, అల్లాహ్ (సు.తా.) ఏ సత్యతిరస్కారిని గుటికెడు నీళ్ళుకూడా త్రాగనిచ్చేవాడు కాదు." (తిర్మిజీ', ఇబ్నె-మాజహ్).

www.Quranpdf.blogspot.in

وَالْآخِرَةُ عِنْدَ رَبِّكَ لِلْمُتَّقِينَ ﴿٣٥﴾

ఇవన్నీ ప్రాపంచిక జీవిత సుఖసంతోషాలు మాత్రమే. మరియు దైవభీతి గలవారికి నీ ప్రభువువద్ద పరలోకజీవిత (సుఖం) ఉంటుంది.

وَمَنْ يَعْشُ عَنْ ذِكْرِ الرَّحْمَٰنِ نُقَيِّضْ لَهُ شَيْطَانًا
فَهُوَ لَهُ قَرِينٌ ﴿٣٦﴾

36. మరియు ఎవడైతే కరుణామయుని స్మరణ విషయంలో అంధుడిగా ప్రవర్తిస్తాడో అతనిపై మేము ఒక షై'తాన్‌ను నియమిస్తాము. ఇక వాడు (ఆ షై'తాన్) వాని సహచరుడు (ఖరీనున్) అవుతాడు.[1]

وَإِنَّهُمْ لَيَصُدُّونَهُمْ عَنِ السَّبِيلِ وَيَحْسَبُونَ أَنَّهُمْ
مُهْتَدُونَ ﴿٣٧﴾

37. మరియు నిశ్చయంగా, వారు (షై'తాన్‌లు) వారిని (అల్లాహ్) మార్గం నుండి ఆటంకపరుస్తారు. మరియు వారేమో నిశ్చయంగా, తాము సరైన మార్గదర్శకత్వంలోనే ఉన్నామని భావిస్తారు!

حَتَّىٰ إِذَا جَاءَنَا قَالَ يَا لَيْتَ بَيْنِي وَبَيْنَكَ بُعْدَ
الْمَشْرِقَيْنِ فَبِئْسَ الْقَرِينُ ﴿٣٨﴾

38. చివరకు అతడు మా వద్దకు వచ్చినపుడు (తన వెంట ఉన్న షై'తాన్‌తో) ఇలా అంటాడు: "అయ్యో, నా దౌర్భాగ్యం! నీకూ-నాకూ మధ్య తూర్పు పడమరల[2] మధ్య ఉన్నంత దూరం ఉండివుంటే ఎంత బాగుండేది! ఎందుకంటే నీవు అతిచెడ్డ సహచరుడివి!"

وَلَنْ يَنْفَعَكُمُ الْيَوْمَ إِذْ ظَلَمْتُمْ أَنَّكُمْ فِي الْعَذَابِ
مُشْتَرِكُونَ ﴿٣٩﴾

39. మరియు మీరు దుర్మార్గం చేశారు! కావున, ఈ రోజు మీరంతా ఈ శిక్షలో కలిసి ఉండటం మీకు ఏ మాత్రం లాభదాయకం కాదు.[3]

أَفَأَنْتَ تُسْمِعُ الصُّمَّ أَوْ تَهْدِي الْعُمْيَ وَمَنْ كَانَ

40. (ఓ ము'హమ్మద్!) నీవు చెవిటివాడికి వినిపింపజేయగలవా? లేదా గ్రుడ్డివాడికి

---

1. చూడండి, 41:25.

2. అల్-మష్‌రిఖైన్: ప్రాచీన అరబ్బీభాషా సంప్రదాయం ప్రకారం కొన్నిసార్లు ఒక శబ్దానికి ద్వివచనం ఇవ్వటం వల్ల దాని అర్థం రెండు విభిన్న వస్తువులను సూచిస్తుంది. ఉదా: ఇక్కడ వ్రాసినట్లు అల్-మష్‌రిఖైన్, అంటే తూర్పుపడమరలు; ఖమరైన్, అంటే సూర్యచంద్రులు.

3. ఈ ఆయత్‌కు ఈ విధంగా కూడా తాత్పర్యం ఇవ్వబడింది: '*మరియు మీరు దుర్మార్గం చేశారు, అది ఈ రోజు మీకు ఏ మాత్రం లాభదాయకం కాదు; నిశ్చయంగా, మీరందరు ఈ శిక్షను పంచుకుంటారు.*' ఇంకా చూడండి, 14:49.

www.Quranpdf.blogspot.in

فِي ضَلَٰلٖ مُّبِينٖ ﴿٤٠﴾

మార్గం చూపించగలవా? లేక, స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో ఉన్నవాడికి (మార్గదర్శ కత్వం చేయగలవా)?[1]

فَإِمَّا نَذۡهَبَنَّ بِكَ فَإِنَّا مِنۡهُم مُّنتَقِمُونَ ﴿٤١﴾

41. ఒకవేళ వాస్తవానికి మేము నిన్ను తీసుకొనిపోయినా, వారికి మాత్రం తప్పకుండా ప్రతీకారం చేస్తాము.

أَوۡ نُرِيَنَّكَ ٱلَّذِي وَعَدۡنَٰهُمۡ فَإِنَّا عَلَيۡهِم مُّقۡتَدِرُونَ ﴿٤٢﴾

42. లేదా మేము వారికి వాగ్దానం చేసిన దానిని (శిక్షను) నీకు తప్పక చూపగలము. ఎందుకంటే మాకు వారిపై పూర్తి అధికారముంది.

فَٱسۡتَمۡسِكۡ بِٱلَّذِيٓ أُوحِيَ إِلَيۡكَۖ إِنَّكَ عَلَىٰ صِرَٰطٖ مُّسۡتَقِيمٖ ﴿٤٣﴾

43. కావున నీవు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా వచ్చిన సందేశం మీద స్థిరంగా ఉండు. నిశ్చయంగా, నీవు ఋజుమార్గం మీద ఉన్నావు.

وَإِنَّهُۥ لَذِكۡرٞ لَّكَ وَلِقَوۡمِكَۖ وَسَوۡفَ تُسۡـَٔلُونَ ﴿٤٤﴾

44. మరియు నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) నీకు మరియు నీ జాతివారికి ఒక హితబోధ. మరియు (దీనిని గురించి) మీరు ప్రశ్నింపబడగలరు.[2]

وَسۡـَٔلۡ مَنۡ أَرۡسَلۡنَا مِن قَبۡلِكَ مِن رُّسُلِنَآ أَجَعَلۡنَا مِن دُونِ ٱلرَّحۡمَٰنِ ءَالِهَةٗ يُعۡبَدُونَ ﴿٤٥﴾

45. మరియు (ఓ ము'హమ్మద్!) నీకు పూర్వం మేము పంపిన మా ప్రవక్తలను అడుగు: "మేము, ఆ కరుణామయుడు తప్ప ఇతర దైవాలను ఆరాధింపబడటానికి నియమించామేమో?"

وَلَقَدۡ أَرۡسَلۡنَا مُوسَىٰ بِـَٔايَٰتِنَآ إِلَىٰ فِرۡعَوۡنَ وَمَلَإِيْهِۦ فَقَالَ إِنِّي رَسُولُ رَبِّ ٱلۡعَٰلَمِينَ ﴿٤٦﴾

46. మరియు వాస్తవంగా, మేము మూసాను, మా సూచన(ఆయాత్)లతో ఫిర్'ఔన్ మరియు అతని నాయకుల వద్దకు పంపాము. అతను వారితో ఇలా అన్నాడు: "నిశ్చయంగా, నేను సర్వలోకాల ప్రభువు యొక్క సందేశహరుణ్ణి."

فَلَمَّا جَآءَهُم بِـَٔايَٰتِنَآ إِذَا هُم مِّنۡهَا يَضۡحَكُونَ ﴿٤٧﴾

47. కాని, అతను వారి వద్దకు మా సూచన(ఆయాత్)లను తీసుకొని వచ్చినప్పుడు,

---

1. చూడండి, 35:22.

2. ప్రవక్తలందరూ ప్రశ్నింపబడతారు. చూడండి, 5:109.

www.Quranpdf.blogspot.in

వారు వాటి గురించి పరిహాసలాడేవారు.[1]

48. మరియు మేము వారికి చూపిన ప్రతి అద్భుత సూచన (ఆయత్), దానికి ముందు చూపినటువంటి దాని (అద్భుత సూచన) కంటే మించినదిగా ఉండేది.[2] మరియు మేము వారిని శిక్షకు గురిచేశాము. బహుశా, ఇలాగైనా వారు మరలి వస్తారేమోనని![3]

وَمَا نُرِيهِم مِّنْ آيَةٍ إِلَّا هِيَ أَكْبَرُ مِنْ أُخْتِهَا ۖ وَأَخَذْنَاهُم بِالْعَذَابِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٤٨﴾

49. మరియు వారు (మూసాతో) ఇలా అన్నారు: "ఓ మాంత్రికుడా! (నీ ప్రభువు) నీతో చేసిన ఒప్పందం ప్రకారం నీ ప్రభువును ప్రార్థించు, మేము తప్పక సన్మార్గులమవుతాము."

وَقَالُوا يَا أَيُّهَ السَّاحِرُ ادْعُ لَنَا رَبَّكَ بِمَا عَهِدَ عِندَكَ إِنَّنَا لَمُهْتَدُونَ ﴿٤٩﴾

50. కాని మేము వారి పైనుండి ఆ శిక్షను తొలగించిన వెంటనే వారు తమ వాగ్దానాన్ని భంగపరచేవారు.

فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ الْعَذَابَ إِذَا هُمْ يَنكُثُونَ ﴿٥٠﴾

51. మరియు, ఫిర్'ఔన్ తన జాతి ప్రజలలో ప్రకటిస్తూ ఇలా అన్నాడు: "ఓ నా జాతి ప్రజలారా! ఈజిప్టు (మి'స్ర్) యొక్క సామ్రాజ్యాధిపత్యం నాది కాదా? మరియు ఈ సెలయేళ్ళు నా క్రింద ప్రవహించటం లేదా? ఇది మీకు కనిపించటంలేదా?

وَنَادَىٰ فِرْعَوْنُ فِي قَوْمِهِ قَالَ يَا قَوْمِ أَلَيْسَ لِي مُلْكُ مِصْرَ وَهَٰذِهِ الْأَنْهَارُ تَجْرِي مِن تَحْتِي ۖ أَفَلَا تُبْصِرُونَ ﴿٥١﴾

52. "ఈ తుచ్ఛమైన వాడు మరియు (తన మాటను) స్పష్టంగా వివరించలేనివాడి (మూసా) కంటే నేను శ్రేష్ఠుణ్ణి కానా?[4]

أَمْ أَنَا خَيْرٌ مِّنْ هَٰذَا الَّذِي هُوَ مَهِينٌ وَلَا يَكَادُ يُبِينُ ﴿٥٢﴾

---

1. చూడండి, 6:109.
2. అద్భుత సూచనల కోసం చూడండి, 7:133-135.
3. అల్లాహ్ (సు.తా.) వైపునకు మరలటం మానవుడు అల్లాహ్ (సు.తా.) ఉనికిని గ్రహించే స్వాభావిక లక్షణం. కాని మానవుడు అల్లాహ్ (సు.తా.) నుండి మరలిపోవటం అతని మానసిక పతనం, ఆధ్యాత్మిక భ్రష్టత్వం. చూడండి, 7:172-173.
4. మూసా ('అ.స.) సరిగ్గా మాట్లాడలేక పోయేవారు. నత్తినత్తిగా మాట్లాడే వారు (Stammer). దానికి చూడండి 20:27-28.

www.Quranpdf.blogspot.in

فَلَوْلَا أُلْقِيَ عَلَيْهِ أَسْوِرَةٌ مِّن ذَهَبٍ أَوْ جَاءَ مَعَهُ
الْمَلَائِكَةُ مُقْتَرِنِينَ ٥٣

53. "అయితే ఇతనికి బంగారుకంకణాలు ఎందుకు వేయబడలేదు. లేదా, ఇతనికి తోడుగా ఇతనితోపాటు దేవదూతలు ఎందుకురాలేదు?"[1]

فَاسْتَخَفَّ قَوْمَهُ فَأَطَاعُوهُ ۚ إِنَّهُمْ كَانُوا قَوْمًا
فَاسِقِينَ ٥٤

54. ఈ విధంగా, అతడు (ఫిర్'ఔన్) తన జాతివారిని ప్రేరేపింపజేయటం వలన వారు అతనిని అనుసరించారు. నిశ్చయంగా వారు దుర్జనులు (ఫాసిఖీన్).

فَلَمَّا آسَفُونَا انتَقَمْنَا مِنْهُمْ فَأَغْرَقْنَاهُمْ أَجْمَعِينَ ٥٥

55. ఈ విధంగా వారు మమ్మల్ని కోపానికి గురిచేయటం వల్ల, మేము వారికి ప్రతీకారం చేశాము. మరియు వారందరినీ ముంచివేశాము.

فَجَعَلْنَاهُمْ سَلَفًا وَمَثَلًا لِّلْآخِرِينَ ٥٦

56. ఇక మేము, వారిని తర్వాత వచ్చేవారి కొరకు ఒక గడిచిన నిదర్శనంగా మరియు ఒక ఉదాహరణగా చేశాము. (5/8)

وَلَمَّا ضُرِبَ ابْنُ مَرْيَمَ مَثَلًا إِذَا قَوْمُكَ مِنْهُ
يَصِدُّونَ ٥٧

57. * మరియు మర్యమ్ కుమారుడు ఒక ఉదాహరణగా పేర్కొనబడినప్పుడు (ఓ ము'హమ్మద్!) నీ జాతి ప్రజలు అతనిని గురించి కేకలు వేస్తారు.

وَقَالُوا أَآلِهَتُنَا خَيْرٌ أَمْ هُوَ ۚ مَا ضَرَبُوهُ لَكَ إِلَّا جَدَلًا ۚ
بَلْ هُمْ قَوْمٌ خَصِمُونَ ٥٨

58. మరియు అంటారు: "మా దేవుళ్ళు మంచివా లేక అతడా ('ఈసానా)?" వారు ఈ విషయం నీ ముందు పెట్టేది కేవలం జగడమాడటానికే. వాస్తవానికి వారు కలహప్రియులైన జనులు.

إِنْ هُوَ إِلَّا عَبْدٌ أَنْعَمْنَا عَلَيْهِ وَجَعَلْنَاهُ مَثَلًا

59. అతను ('ఈసా) కేవలం ఒక దాసుడు మాత్రమే. మేము అతనిని

---

1. ప్రాచీన కాలంలో ఈజిప్టులో బంగారు కంకణాలు, మెడలలో బంగారు ఆభరణాలు పెద్దరికాన్ని సూచించేవి. (ఆదికాండము-Genesis, 12:42) అంటే మూసా ('అ.స.) అల్లాహ్ (సు.తా.) సందేశహరుడైతే అల్లాహ్ (సు.తా.), అతనికి, అతని గొప్పతనానికి తగినట్లు బంగారు ఆభరణాలు, కంకణాలు, ఎందుకు ప్రసాదించలేదు? ఇదే విధమైన ప్రశ్నలు ముష్రిక్ ఖురైషులు దైవప్రవక్త ('స'అస)ను కూడా అడిగారు.

www.Quranpdf.blogspot.in

لِّبَنِيٓ إِسۡرَٰٓءِيلَ ۝٥٩

అనుగ్రహించాము. మరియు మేము అతనిని ఇస్రాయీ'ల్ సంతతి వారికి ఒక నిదర్శనంగా చేశాము.

وَلَوۡ نَشَآءُ لَجَعَلۡنَا مِنكُم مَّلَٰٓئِكَةٗ فِي ٱلۡأَرۡضِ يَخۡلُفُونَ ۝٦٠

60. మరియు మేము కోరితే మీకు బదులుగా, దేవదూతలను భూమిపై ఉత్తరాధికారులుగా చేసేవారము.

وَإِنَّهُۥ لَعِلۡمٞ لِّلسَّاعَةِ فَلَا تَمۡتَرُنَّ بِهَا وَٱتَّبِعُونِۚ هَٰذَا صِرَٰطٞ مُّسۡتَقِيمٞ ۝٦١

61. మరియు నిశ్చయంగా, అతని ('ఈసా పునరాగమనం) అంతిమ ఘడియ రావటానికి సూచన.[1] కావున మీరు దానిని (ఆ ఘడియను) గురించి సంశయంలోపడకండి. మరియు నన్నే (అల్లాహ్‌నే) అనుసరించండి, ఇదే ఋజుమార్గం.

وَلَا يَصُدَّنَّكُمُ ٱلشَّيۡطَٰنُۖ إِنَّهُۥ لَكُمۡ عَدُوّٞ مُّبِينٞ ۝٦٢

62. మరియు షై'తాన్‌ను, మిమ్మల్ని ఆటంకపరచనివ్వకండి. నిశ్చయంగా అతడు మీకు బహిరంగ శత్రువు.

وَلَمَّا جَآءَ عِيسَىٰ بِٱلۡبَيِّنَٰتِ قَالَ قَدۡ جِئۡتُكُم بِٱلۡحِكۡمَةِ وَلِأُبَيِّنَ لَكُم بَعۡضَ ٱلَّذِي تَخۡتَلِفُونَ فِيهِۖ فَٱتَّقُواْ ٱللَّهَ وَأَطِيعُونِ ۝٦٣

63. మరియు, 'ఈసా స్పష్టమైన (మా) సూచనలు తీసుకొనివచ్చినప్పుడు ఇలా అన్నాడు: "వాస్తవంగా, నేను మీ వద్దకు వివేకాన్ని తీసుకొనివచ్చాను;[2] మరియు మీరు విభేదాలకులోనైన కొన్ని విషయాల వాస్తవాన్ని మీకు స్పష్టంగా వివరించటానికి వచ్చాను. కావున మీరు అల్లాహ్‌పట్ల భయభక్తులు కలిగి ఉండండి. మరియు నన్ను అనుసరించండి.

إِنَّ ٱللَّهَ هُوَ رَبِّي وَرَبُّكُمۡ فَٱعۡبُدُوهُۚ هَٰذَا صِرَٰطٞ مُّسۡتَقِيمٞ ۝٦٤

64. "నిశ్చయంగా, అల్లాహ్‌యే నా ప్రభువు మరియు మీ ప్రభువు కూడాను. కావున మీరు ఆయననే ఆరాధించండి. ఇదే ఋజుమార్గం."

---

1. చాలా మంది వ్యాఖ్యాతల ప్రకారం 'ఈసా ('అ.స.) మరల వచ్చారంటే, పునరుత్థానదినం దగ్గరున్నట్లే! ఇది ఎన్నో 'స'హీ'హ్ 'హదీస్'లలో పేర్కొనబడింది.

2. వివేకం, అంటే దివ్యజ్ఞానం (వ'హీ).

www.Quranpdf.blogspot.in

فَاخْتَلَفَ الْأَحْزَابُ مِنْ بَيْنِهِمْ ۚ فَوَيْلٌ لِّلَّذِينَ ظَلَمُوا مِنْ عَذَابِ يَوْمٍ أَلِيمٍ ﴿٦٥﴾

65. అయినా, తరువాత వచ్చిన వర్గాల వారు పరస్పర వర్గవిభేదాలకు లోనయ్యారు. కావున దుర్మార్గానికి పాల్పడిన వారికి బాధాకరమైన ఆ దినమున శిక్ష పడుతుంది!

هَلْ يَنظُرُونَ إِلَّا السَّاعَةَ أَن تَأْتِيَهُم بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿٦٦﴾

66. వారు కేవలం ఆ అంతిమ ఘడియ అకస్మాత్తుగా - తమకు తెలియకుండానే - తమపై వచ్చిపడాలని నిరీక్షిస్తున్నారా ఏమిటి?

الْأَخِلَّاءُ يَوْمَئِذٍ بَعْضُهُمْ لِبَعْضٍ عَدُوٌّ إِلَّا الْمُتَّقِينَ ﴿٦٧﴾

67. ఆ దినమున దైవభీతి గలవారు తప్ప ఇతర స్నేహితులంతా ఒకరికొకరు శత్రువు లవుతారు.

يَا عِبَادِ لَا خَوْفٌ عَلَيْكُمُ الْيَوْمَ وَلَا أَنتُمْ تَحْزَنُونَ ﴿٦٨﴾

68. (విశ్వాసులతో ఇలా అనబడుతుంది): "ఓ నాదాసులారా! ఈనాడు మీకు ఏ భయమూ లేదు మరియు మీరు దుఃఖపడరు కూడా!

الَّذِينَ آمَنُوا بِآيَاتِنَا وَكَانُوا مُسْلِمِينَ ﴿٦٩﴾

69. "అలాంటి వారు, ఎవరైతే మా సూచనలను విశ్వసించారో మరియు ముస్లింలు అయిఉన్నారో!

ادْخُلُوا الْجَنَّةَ أَنتُمْ وَأَزْوَاجُكُمْ تُحْبَرُونَ ﴿٧٠﴾

70. "మీరు మరియు మీ సహవాసులు (అ'జ్వాజ్) సంతోషంగా స్వర్గంలో ప్రవేశించండి."

يُطَافُ عَلَيْهِم بِصِحَافٍ مِّن ذَهَبٍ وَأَكْوَابٍ ۖ وَفِيهَا مَا تَشْتَهِيهِ الْأَنفُسُ وَتَلَذُّ الْأَعْيُنُ ۖ وَأَنتُمْ فِيهَا خَالِدُونَ ﴿٧١﴾

71. వారి మధ్య, బంగారు పళ్ళాలు[1] మరియు కప్పులు త్రిప్పబడతాయి. మరియు అందులో, మనస్సులు కోరేవి మరియు కళ్ళకు ఇంపుగా ఉండేవి, అన్నీ ఉంటాయి. మరియు మీరందులో శాశ్వతంగా ఉంటారు.

وَتِلْكَ الْجَنَّةُ الَّتِي أُورِثْتُمُوهَا بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٧٢﴾

72. మరియు మీరు చేస్తూవున్న కర్మల ఫలితానికి బదులుగా, మీరు ఈ స్వర్గానికి వారసులయ్యారు.

---

1. 'సి'హా'ఫున్, 'స'హ్'ఫతున్ (ఏ.వ.): Plate, అన్నం తినే పళ్ళెం. అన్నిటి కంటే పెద్ద పళ్ళాన్ని జఫ్నతున్ అంటారు. దాని తరువాత ఖ'స్'అతున్ దీనిలో పదిమంది తినగలుగుతారు. దానిలో సగం ఉండేది 'సహ్'ఫతున్, దాని కంటే చిన్నది మికీలతున్. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

لَكُمْ فِيهَا فَاكِهَةٌ كَثِيرَةٌ مِّنْهَا تَأْكُلُونَ ﴿٧٣﴾

73. మీకు అందులో పండ్లూఫలాలు పుష్కలంగా ఉంటాయి, వాటిని మీరు తింటారు.

إِنَّ الْمُجْرِمِينَ فِي عَذَابِ جَهَنَّمَ خَالِدُونَ ﴿٧٤﴾

74. నిశ్చయంగా అపరాధులు నరకశిక్షలో శాశ్వతంగా ఉంటారు.[1]

لَا يُفَتَّرُ عَنْهُمْ وَهُمْ فِيهِ مُبْلِسُونَ ﴿٧٥﴾

75. వారి (శిక్ష) ఏ మాత్రం తగ్గించబడదు మరియు వారందులో హతాశులై పడిఉంటారు.

وَمَا ظَلَمْنَاهُمْ وَلَٰكِن كَانُوا هُمُ الظَّالِمِينَ ﴿٧٦﴾

76. మేము వారికి ఎలాంటి అన్యాయం చేయలేదు, కాని వారే దుర్మార్గులై ఉండిరి.[2]

وَنَادَوْا يَا مَالِكُ لِيَقْضِ عَلَيْنَا رَبُّكَ ۖ قَالَ إِنَّكُم مَّاكِثُونَ ﴿٧٧﴾

77. మరియు వారిలా మొరపెట్టు కుంటారు: "ఓ నరక పాలకుడా (మాలిక్)! నీప్రభువును మమ్మల్ని అంతంచేయమను." అతను అంటాడు: "నిశ్చయంగా మీరిక్కడే (ఇదే విధంగా) పడి ఉంటారు."

لَقَدْ جِئْنَاكُم بِالْحَقِّ وَلَٰكِنَّ أَكْثَرَكُمْ لِلْحَقِّ كَارِهُونَ ﴿٧٨﴾

78. వాస్తవానికి మేము మీ వద్దకు సత్యాన్ని తీసుకొనివచ్చాము, కాని మీలో చాలామంది సత్యమంటేనే అసహ్యించుకునే వారు.

أَمْ أَبْرَمُوا أَمْرًا فَإِنَّا مُبْرِمُونَ ﴿٧٩﴾

79. వారు ఏదైనా నిర్ణయం (పన్నాగం) చేస్తున్నారా ఏమిటి? అయితే నిశ్చయంగా, మేము కూడా ఒక గట్టి నిర్ణయం (పన్నాగం) చేస్తున్నాము.[3]

أَمْ يَحْسَبُونَ أَنَّا لَا نَسْمَعُ سِرَّهُمْ وَنَجْوَاهُم ۚ بَلَىٰ وَرُسُلُنَا لَدَيْهِمْ يَكْتُبُونَ ﴿٨٠﴾

80. లేదా! మేము వారి రహస్య విషయాలను మరియు వారి గుసగుసలను వినటంలేదని వారనుకుంటున్నారా? అలా కాదు, (వాస్తవానికి) మా దూతలు వారి దగ్గర ఉండి, అంతా వ్రాస్తున్నారు.

---

1. చూడండి, 6:128 చివరి వాక్యం మరియు 40:12/3 వ్యాఖ్యానంలో సూచించిన 'హదీస్'.

2. అంటే వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు.

3. చూడండి, 52:42.

www.Quranpdf.blogspot.in

قُلْ إِن كَانَ لِلرَّحْمَٰنِ وَلَدٌ فَأَنَا أَوَّلُ الْعَابِدِينَ ٨١

81. వారితో ఇలా అను: "ఒకవేళ ఆ కరుణామయునికి కుమారుడే ఉంటే, అందరికంటే ముందు నేనే అతనిని ఆరాధించేవాడిని."

سُبْحَانَ رَبِّ السَّمَاوَاتِ وَالْأَرْضِ رَبِّ الْعَرْشِ عَمَّا يَصِفُونَ ٨٢

82. భూమ్యాకాశాలకు ప్రభువు మరియు సింహాసనానికి ('అర్ష్‌కు) ప్రభువు అయిన ఆయన (అల్లాహ్), వారికల్పనలకు అతీతుడు.[1]

فَذَرْهُمْ يَخُوضُوا وَيَلْعَبُوا حَتَّىٰ يُلَاقُوا يَوْمَهُمُ الَّذِي يُوعَدُونَ ٨٣

83. వారికి వాగ్దానం చేయబడిన ఆ దినాన్ని వారు దర్శించేవరకు, వారిని వారి వాదోపవాదాలలో మరియు వారి క్రీడలలో మునిగి ఉండనీ!

وَهُوَ الَّذِي فِي السَّمَاءِ إِلَٰهٌ وَفِي الْأَرْضِ إِلَٰهٌ ۚ وَهُوَ الْحَكِيمُ الْعَلِيمُ ٨٤

84. మరియు ఆయన(అల్లాహ్) మాత్రమే ఆకాశాలలో ఆరాధ్యుడు మరియు భూమిలో కూడా ఆరాధ్యుడు. మరియు ఆయన మహా వివేకవంతుడు, సర్వజ్ఞుడు.[2]

وَتَبَارَكَ الَّذِي لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا وَعِندَهُ عِلْمُ السَّاعَةِ وَإِلَيْهِ تُرْجَعُونَ ٨٥

85. మరియు ఆకాశాలలోను మరియు భూమిలోను మరియు ఆ రెండింటి మధ్యను ఉన్న సమస్తానికీ సామ్రాజ్యాధికారి అయిన ఆయన (అల్లాహ్) శుభదాయకుడు; మరియు అంతిమఘడియ జ్ఞానం కేవలం ఆయనకే ఉంది; మరియు ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు.

وَلَا يَمْلِكُ الَّذِينَ يَدْعُونَ مِن دُونِهِ الشَّفَاعَةَ إِلَّا مَن شَهِدَ بِالْحَقِّ وَهُمْ يَعْلَمُونَ ٨٦

86. మరియు వారు ఆయనను వదలి, ఎవరినైతే ప్రార్థిస్తున్నారో, వారికి సిఫారసు చేసే అధికారం లేదు.[3] కేవలం సత్యానికి సాక్ష్యమిచ్చేవారు మరియు (అల్లాహ్ ఒక్కడే! అని) తెలిసి ఉన్నవారు తప్ప!

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَهُمْ لَيَقُولُنَّ اللَّهُ ۖ فَأَنَّىٰ

87. మరియు నీవు: "మిమ్మల్ని ఎవరు

1. చూడండి, 6:100.
2. చూడండి, 6:3.
3. చూడండి, 10:3.

www.Quranpdf.blogspot.in

يُؤْفَكُونَ ﴿٨٧﴾

సృష్టించారు?'' అని వారితో అడిగినప్పుడు, వారు నిశ్చయంగా: ''అల్లాహ్!'' అని అంటారు. అయితే వారు ఎందుకు మోసగింప (సత్యం నుండి మరలింప) బడుతున్నారు?

وَقِيلِهِ يَٰرَبِّ إِنَّ هَٰٓؤُلَآءِ قَوْمٌ لَّا يُؤْمِنُونَ ﴿٨٨﴾

88. ''ఓ నా ప్రభూ! నిశ్చయంగా, ఈ ప్రజలు విశ్వసించరు!'' అని పలికే (ప్రవక్త యొక్క) మాట (అల్లాహ్‌కు బాగా తెలుసు).

فَاصْفَحْ عَنْهُمْ وَقُلْ سَلَٰمٌ ۚ فَسَوْفَ يَعْلَمُونَ ﴿٨٩﴾

89. కావున నీవు (ఓ ము'హమ్మద్!) వారిని ఉపేక్షించు. మరియు ఇలా అను: ''మీకు సలాం!''[1] తరువాత వారు తెలుసుకుంటారు.

---

1. ఇక్కడ కేవలం సలామున్ ఉంది; అస్సలాము అని లేదు. అంటే - మీదారి మీది మరియు మాదారి మాది, అని అర్థం. మీరు ముమ్ముందు తెలుసుకుంటారు. ఎవరు సన్మార్గం మీద ఉన్నారో! మరియు ఎవరు దుర్మార్గం మీద ఉన్నారో! ఇంకా చూడండి, 25:63, 28:55.

www.Quranpdf.blogspot.in

44. సూరహ్ అద్-దు'ఖాన్

سُوْرَةُ الدُّخَانِ

దు'ఖానున్: పొగ. ఈ సూరహ్ కూడా ఇతర 'హా-మీమ్ సూరాహ్‌లవలే మక్కా మధ్య కాలపు చివరి భాగంలో అవతరింపజేయబడింది. ఈ సూరాహ్‌లలో ఇది ఐదవది. దీని పేరు **10**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ పునరుత్థానదినం సత్యమనీ, అది తప్పక వస్తుందని తెలుపుతోంది మరియు అప్పుడు సంభవించే విషయాలను కూడా వివరిస్తోంది. ఇందులో **59** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

حٰمٓ ①

1. 'హా-మీమ్.

وَالْكِتٰبِ الْمُبِيْنِ ②

2. స్పష్టమైన ఈ గ్రంథం సాక్షిగా![1]

اِنَّآ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةٍ مُّبٰرَكَةٍ اِنَّا كُنَّا مُنْذِرِيْنَ ③

3. నిశ్చయంగా, మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) శుభప్రదమైన రాత్రిలో అవతరింపజేశాము.[2] నిశ్చయంగా, మేము (ప్రజలను) ఎల్లప్పుడూ హెచ్చరిస్తూ వచ్చాము.[3]

فِيْهَا يُفْرَقُ كُلُّ اَمْرٍ حَكِيْمٍ ④

4. దానిలో (ఆ రాత్రిలో), ప్రతి విషయం వివేకంతో విశదీకరించబడింది,

اَمْرًا مِّنْ عِنْدِنَا اِنَّا كُنَّا مُرْسِلِيْنَ ⑤

5. మా ఆజ్ఞానుసారంగా. నిశ్చయంగా, మేము (సందేశహరులను) పంపుతూవచ్చాము.

---

1. చూడండి, 12:1.

2. ఖుర్ఆన్ అవతరింపజేయబడిన రాత్రి లైలతుల్ ఖద్ర్ శుభవంతమైన రాత్రి. చూడండి, సూరహ్ అల్-ఖద్ర్ (97). ఇంకా చూడండి, 2:185 ఈ రాత్రి రమ'దాన్ నెల చివరి 10 రోజులలోని బేసి రాత్రులలో ఒకటి అని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం. 1) ఈ రాత్రిలో ఖుర్ఆన్ అవతరింపజేయబడింది. 2) ఈ రాత్రిలోనే దైవదూత ('అలైహిమ్ స.)లు మరియు పవిత్ర ఆత్మ (జిబ్రీల్ 'అ.స.) దిగివస్తారు. 3) ఈ రాత్రిలో, రాబోయే సంవత్సరంలో జరుగబోయే విషయాల నిర్ణయం జరుగుతుంది. 4) ఈ రాత్రిలో చేసే ఆరాధన ('ఇబాదహ్) వేయి నెలల (83 సంవత్సరాల 4 నెలల) ఆరాధన కంటే ఉత్తమమైనది. ఈ రాత్రిలోనే ఖుర్ఆన్ ఏడవ ఆకాశంపై ఉన్న లౌ'హె మ'హ్ఫూ''జ్ నుండి భూలోకపు ఆకాశంపై ఉన్న బైతుల్ 'ఇజ్జహ్‌లోకి మొత్తం ఒకేసారి దింపబడింది. ఆ తరువాత 23 సంవత్సరాలలో క్రమక్రమంగా దైవప్రవక్త ('స'అస) మీద అవతరింపజేయబడింది.

3. ఖుర్ఆన్ అవతరణ ప్రజలకు మంచి చెడును బోధించటానికి జరిగింది.

www.Quranpdf.blogspot.in

رَحْمَةً مِّن رَّبِّكَ ۚ إِنَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ⑥

6. నీ ప్రభువు తరఫునుండి కారుణ్యంగా! నిశ్చయంగా, ఆయనే అంతా వినేవాడు, సర్వజ్ఞుడు.

رَبِّ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا ۖ إِن كُنتُم مُّوقِنِينَ ⑦

7. భూమ్యాకాశాలకు మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువు. మీకు వాస్తవంగా నమ్మకమే ఉంటే!

لَا إِلَٰهَ إِلَّا هُوَ يُحْيِي وَيُمِيتُ ۖ رَبُّكُمْ وَرَبُّ آبَائِكُمُ الْأَوَّلِينَ ⑧

8. ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయనే జీవితాన్ని ప్రసాదించేవాడు మరియు ఆయనే మరణాన్ని ఇచ్చేవాడు. ఆయనే మీ ప్రభువు మరియు పూర్వీకులైన మీ తాతముత్తాతల ప్రభువు.[1]

بَلْ هُمْ فِي شَكٍّ يَلْعَبُونَ ⑨

9. అసలు! వారు సందేహంలోపడి ఆటల్లో మునిగిఉన్నారు (పరిహసిస్తున్నారు).

فَارْتَقِبْ يَوْمَ تَأْتِي السَّمَاءُ بِدُخَانٍ مُّبِينٍ ⑩

10. కావున నీవు ఆకాశంనుండి స్పష్టమైన పొగవచ్చే దినం కొరకు నిరీక్షించు!

يَغْشَى النَّاسَ ۖ هَٰذَا عَذَابٌ أَلِيمٌ ⑪

11. అది మానవులందరినీ క్రమ్ముకుంటుంది. అదొక బాధాకరమైన శిక్ష.

رَّبَّنَا اكْشِفْ عَنَّا الْعَذَابَ إِنَّا مُؤْمِنُونَ ⑫

12. (అప్పుడు వారు ఇలా వేడుకుంటారు): "ఓ మా ప్రభూ! ఈ శిక్షను మా నుండి తొలగించు. నిశ్చయంగా, మేము విశ్వాసులమవుతాము."

أَنَّىٰ لَهُمُ الذِّكْرَىٰ وَقَدْ جَاءَهُمْ رَسُولٌ مُّبِينٌ ⑬

13. ఇక (అంతిమ ఘడియలో) హితబోధ స్వీకరించటం వారికి ఎలా పనికి రాగలదు? వాస్తవానికి వారివద్దకు (సత్యాన్ని) స్పష్టంగా తెలియజేసే ప్రవక్త వచ్చి ఉన్నాడు;

ثُمَّ تَوَلَّوْا عَنْهُ وَقَالُوا مُعَلَّمٌ مَّجْنُونٌ ⑭

14. అప్పుడు వారు అతని నుండి మరలి పోయారు మరియు ఇలా అన్నారు: "ఇతను ఇతరుల నుండి నేర్చుకున్నాడు, ఇతనొక

---

1. చూడండి, 7:158. ఈ ఆయత్‌ను పోలిన ఆయత్.

www.Quranpdf.blogspot.in

పిచ్చివాడు!''[1]

إِنَّا كَاشِفُوا الْعَذَابِ قَلِيلًا إِنَّكُمْ عَائِدُونَ ﴿١٥﴾

15. వాస్తవానికి మేము కొంతకాలం వరకు ఈ శిక్షను తొలగిస్తే నిశ్చయంగా, మీరు చేస్తూవచ్చిందే మళ్ళీచేస్తారు.

يَوْمَ نَبْطِشُ الْبَطْشَةَ الْكُبْرَىٰ إِنَّا مُنْتَقِمُونَ ﴿١٦﴾

16. మేము శిక్షించటం కోసం గట్టిగా పట్టుకున్న రోజు, మేము నిశ్చయంగా, ప్రతీకారం చేస్తాము. (3/4)

وَلَقَدْ فَتَنَّا قَبْلَهُمْ قَوْمَ فِرْعَوْنَ وَجَاءَهُمْ رَسُولٌ كَرِيمٌ ﴿١٧﴾

17. * మరియు వాస్తవంగా, వారికి పూర్వం మేము ఫిర్'ఔన్ జాతివారిని పరీక్షకు గురిచేశాము. మరియు వారివద్దకు గౌరవనీయుడైన ప్రవక్త వచ్చి ఉన్నాడు.

أَنْ أَدُّوا إِلَيَّ عِبَادَ اللَّهِ إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٨﴾

18. (అతను ఇలా అన్నాడు): ''అల్లాహ్ దాసులను నాకు అప్పగించు.[2] నేను మీ వద్దకు పంపబడిన నమ్మకస్తుణ్ణయిన సందేశహరుణ్ణి.

وَأَنْ لَا تَعْلُوا عَلَى اللَّهِ إِنِّي آتِيكُمْ بِسُلْطَانٍ مُبِينٍ ﴿١٩﴾

19. ''మరియు మీరు అల్లాహ్ ముందు అహంభావాన్ని (ఔన్నత్యాన్ని) చూపకండి. నిశ్చయంగా, నేను మీ వద్దకు స్పష్టమైన ప్రమాణం తీసుకొనివచ్చాను.

وَإِنِّي عُذْتُ بِرَبِّي وَرَبِّكُمْ أَنْ تَرْجُمُونِ ﴿٢٠﴾

20. ''మరియు నిశ్చయంగా, నేను నా ప్రభువు మరియు మీ ప్రభువు (అయిన అల్లాహ్) యొక్క శరణు పొందాను - మీరు నన్ను రాళ్ళురువ్వి చంపకుండా ఉండటానికి!

وَإِنْ لَمْ تُؤْمِنُوا لِي فَاعْتَزِلُونِ ﴿٢١﴾

21. ''ఒకవేళ మీరు నా మాట నమ్మక పోయినా సరే! నాజోలికి మాత్రం రాకండి!''

فَدَعَا رَبَّهُ أَنَّ هَٰؤُلَاءِ قَوْمٌ مُجْرِمُونَ ﴿٢٢﴾

22. చివరకు అతను తన ప్రభువును ఇలా ప్రార్థించాడు: ''నిశ్చయంగా, ఈ జనులు చాలా అపరాధులు!''

---

1. చూడండి, 16:103 మరియు 25:4.

2. 'ఇబాదల్లాహ్: అంటే ఇక్కడ మూసా ('అ.స.) జాతివారైన బనీ ఇస్రాయీ'ల్ తెగవారు.

www.Quranpdf.blogspot.in

فَأَسْرِ بِعِبَادِي لَيْلًا إِنَّكُم مُّتَّبَعُونَ ﴿٢٣﴾

23. (అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు): "నీవు నా దాసులను తీసుకొని రాత్రివేళ బయలుదేరు, నిశ్చయంగా మీరు వెంబడించబడతారు.

وَاتْرُكِ الْبَحْرَ رَهْوًا ۖ إِنَّهُمْ جُندٌ مُّغْرَقُونَ ﴿٢٤﴾

24. "మరియు సముద్రాన్ని చీల్చి నెమ్మదిగా వెళ్ళిపో.[1] నిశ్చయంగా, ఆ సైనికులు అందులో మునిగిపోతారు!"

كَمْ تَرَكُوا مِن جَنَّاتٍ وَعُيُونٍ ﴿٢٥﴾

25. వారు ఎన్నో తోటలను మరియు చెలమలను వెనుక విడిచిపోయారు;

وَزُرُوعٍ وَمَقَامٍ كَرِيمٍ ﴿٢٦﴾

26. మరియు ఎన్నో పంటపొలాలను మరియు గొప్ప భవనాలను;

وَنَعْمَةٍ كَانُوا فِيهَا فَاكِهِينَ ﴿٢٧﴾

27. మరియు వారు అనుభవిస్తూ ఉన్న ఎన్నో సుఖసంతోషాలను కూడా!

كَذَٰلِكَ ۖ وَأَوْرَثْنَاهَا قَوْمًا آخَرِينَ ﴿٢٨﴾

28. ఈ విధంగా, (వారి ముగింపు జరిగింది). మరియు మేము వాటికి ఇతర జాతివారిని వారసులుగా చేశాము.

فَمَا بَكَتْ عَلَيْهِمُ السَّمَاءُ وَالْأَرْضُ وَمَا كَانُوا مُنظَرِينَ ﴿٢٩﴾

29. కాని, వారికొరకు ఆకాశం గానీ, భూమి గానీ విలపించలేదు మరియు వారికి ఎలాంటి వ్యవధి కూడా ఇవ్వబడలేదు.

وَلَقَدْ نَجَّيْنَا بَنِي إِسْرَائِيلَ مِنَ الْعَذَابِ الْمُهِينِ ﴿٣٠﴾

30. మరియు వాస్తవంగా! మేము ఇస్రాయీ'ల్ సంతతివారిని అవమానకరమైన శిక్షనుండి విముక్తి కలిగించాము -

مِن فِرْعَوْنَ ۚ إِنَّهُ كَانَ عَالِيًا مِّنَ الْمُسْرِفِينَ ﴿٣١﴾

31. ఫిర్'ఔన్ నుండి. నిశ్చయంగా అతడు మితిమీరి ప్రవర్తించేవారిలో, అగ్రగణ్యుడు.

وَلَقَدِ اخْتَرْنَاهُمْ عَلَىٰ عِلْمٍ عَلَى الْعَالَمِينَ ﴿٣٢﴾

32. మరియు వాస్తవానికి మాకు తెలిసి ఉండి కూడా మేము వారిని లోకంలో (ఆ కాలపు) సర్వజనులపై ఎన్నుకున్నాము.[2]

---

1. చూడండి, 26:63-66. రహ్వాన్: అంటే ప్రశాంతమైనది లేక తడిలేనిది. జౌహరీ (ర'హ్మ) దీనిని ప్రశాంతంగా చీలిపోయి ఉన్నది, అని వివరించారు.

2. ఎందుకంటే ఆ కాలంలో కేవలం బనీ-ఇస్రాయీ'ల్ వారు మాత్రమే ఏకైక ఆరాధ్యుడు అల్లాహ్

www.Quranpdf.blogspot.in

وَآتَيْنَاهُمْ مِنَ الْآيَاتِ مَا فِيهِ بَلَاءٌ مُبِينٌ ٣٣

33. మరియు మేము వారికి అద్భుత సూచన (ఆయాత్)లను ఒసంగి ఉంటిమి. అందులో వారికి స్పష్టమైన పరీక్షఉండింది.

إِنَّ هَٰؤُلَاءِ لَيَقُولُونَ ٣٤

34. నిశ్చయంగా, వీరు (ఖురైషులు) ఇలా అంటున్నారు:

إِنْ هِيَ إِلَّا مَوْتَتُنَا الْأُولَىٰ وَمَا نَحْنُ بِمُنْشَرِينَ ٣٥

35. "వాస్తవానికి, మాకు ఈ మొదటి మరణం మాత్రమే ఉంది, ఆ తరువాత మేము తిరిగి బ్రతికించబడము.

فَأْتُوا بِآبَائِنَا إِنْ كُنْتُمْ صَادِقِينَ ٣٦

36. "మీరు సత్యవంతులే అయితే, మా తాతముత్తాతలను లేపి తీసుకురండి!"[1]

أَهُمْ خَيْرٌ أَمْ قَوْمُ تُبَّعٍ وَالَّذِينَ مِنْ قَبْلِهِمْ ۚ أَهْلَكْنَاهُمْ ۖ إِنَّهُمْ كَانُوا مُجْرِمِينَ ٣٧

37. వారు మేలైన వారా? లేక తుబ్బ'అ జాతివారు[2] మరియు వారికంటే పూర్వం వారా? మేము వారందరినీ నాశనంచేశాము. నిశ్చయంగా, వారందరూ అపరాధులే!

وَمَا خَلَقْنَا السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا لَاعِبِينَ ٣٨

38. మేము ఈ ఆకాశాలను మరియు భూమిని మరియు వాటి మధ్య నున్న సమస్తాన్నీ ఆట (కాలక్షేపం) కొరకు సృష్టించలేదు.[3]

مَا خَلَقْنَاهُمَا إِلَّا بِالْحَقِّ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ٣٩

39. మేము వాటిని ఒక లక్ష్యంతోనే సృష్టించాము, కాని చాలా మందికి ఇది తెలియదు.[4]

إِنَّ يَوْمَ الْفَصْلِ مِيقَاتُهُمْ أَجْمَعِينَ ٤٠

40. నిశ్చయంగా, తీర్పుదినం వారందరి కొరకు ఒక నిర్ణీతదినం.[5]

(సు.తా.)ను ప్రార్థించేవారు. మిగతా వారంతా బహుదైవారాధకులుగా ఉన్నారు.

1. చూడండి, 43:22-23.

2. తుబ్బ'అ అంటే సబా' ప్రాంతంలో నివసించే 'హిమ్‌యార్ తెగకు చెందినవారు. వారి రాజుల బిరుదు తుబ్బ'అ. ఏవిధంగానైతే రోమన్ రాజులు సీజర్ అనబడేవారో! వారు చాలా కాలం దక్షిణ 'అరేబియా మీద రాజరికం చేశారు. వారిని, అబిసీనియా వారు (Abyssinians) 4వ క్రీ.శ.లో అంతమొందించారు. చూడండి, 50:14 వారు సత్యతిరస్కారులు.

3. ఇటువంటి ఆయత్ కోసం చూడండి, 38:27, 23:115-116, 15:85 మరియు 21:16.

4. చూడండి, 10:5.

5. చూడండి, 77:13.

www.Quranpdf.blogspot.in

41. ఆ దినమున ఏ స్నేహితుడు కూడా మరొక స్నేహితునికి ఏ మాత్రం ఉపయోగపడడు. మరియు వారికి ఎలాంటి సహాయమూ లభించదు[1]-

يَوْمَ لَا يُغْنِي مَوْلًى عَن مَّوْلًى شَيْئًا وَلَا هُمْ يُنصَرُونَ ﴿٤١﴾

42. అల్లాహ్ కరుణించిన వానికి తప్ప! నిశ్చయంగా, ఆయనే సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

إِلَّا مَن رَّحِمَ اللَّهُ ۚ إِنَّهُ هُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿٤٢﴾

43. నిశ్చయంగా, జఖ్ఖూమ్ వృక్షఫలం,

إِنَّ شَجَرَتَ الزَّقُّومِ ﴿٤٣﴾

44. పాపులకు ఆహారంగా ఇవ్వబడుతుంది;

طَعَامُ الْأَثِيمِ ﴿٤٤﴾

45. మరిగే నూనె (సీసం) వలే,[2] అది వారి కడుపులో మరుగుతుంది,

كَالْمُهْلِ يَغْلِي فِي الْبُطُونِ ﴿٤٥﴾

46. సలసల కాగే నీటి లాగా!

كَغَلْيِ الْحَمِيمِ ﴿٤٦﴾

47. (ఇలా అనబడుతుంది): "ఇతనిని పట్టుకొని భగభగ మండే నరకాగ్ని మధ్యలోకి ఈడ్వండి,

خُذُوهُ فَاعْتِلُوهُ إِلَىٰ سَوَاءِ الْجَحِيمِ ﴿٤٧﴾

48. "ఆ తరువాత అతని నెత్తిమీద సలసల కాగే నీటి శిక్షను పోయండి.

ثُمَّ صُبُّوا فَوْقَ رَأْسِهِ مِنْ عَذَابِ الْحَمِيمِ ﴿٤٨﴾

49. " 'దీనిని రుచిచూడు; నిశ్చయంగా, నీవు శక్తిమంతుడివిగా, గౌరవనీయుడివిగా ఉండేవాడివి కదా!'

ذُقْ إِنَّكَ أَنتَ الْعَزِيزُ الْكَرِيمُ ﴿٤٩﴾

50. "నిశ్చయంగా, ఇదే మీరు సందేహంలో పడివున్న విషయం!"

إِنَّ هَٰذَا مَا كُنتُم بِهِ تَمْتَرُونَ ﴿٥٠﴾

51. నిశ్చయంగా, దైవభీతి గలవారు శాంతి భద్రతలుగల స్థలంలో ఉంటారు.

إِنَّ الْمُتَّقِينَ فِي مَقَامٍ أَمِينٍ ﴿٥١﴾

52. ఉద్యానవనాలలో మరియు చెలమల మధ్య.

فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿٥٢﴾

---

1. చూడండి, 23:101, 70:10. మౌలా: అంటే కొందరు, "దగ్గరి బంధువు," అని కూడా తాత్పర్యమిచ్చారు.

2. అల్-ముహ్ లు: కరిగిన రాగి అని కూడా కొందరు వ్యాఖ్యానించారు.

www.Quranpdf.blogspot.in

53. వారు, మృదువైన పట్టువస్త్రాలు మరియు బంగారు (జరీ) పట్టు వస్త్రాలు ధరించి, ఒకరికొకరు ఎదురెదురుగా కూర్చొని ఉంటారు.[1]

يَلْبَسُونَ مِن سُندُسٍ وَإِسْتَبْرَقٍ مُّتَقَابِلِينَ ۝٥٣

54. ఇలా ఉంటుంది వారిస్థితి! మరియు మేము వారిని అందమైన, ప్రకాశవంతమైన కళ్ళుగల వారి (హూర్‌ల)తో వివాహం చేయిస్తాము.[2]

كَذَٰلِكَ وَزَوَّجْنَاهُم بِحُورٍ عِينٍ ۝٥٤

55. వారక్కడ శాంతియుతంగా ఉంటూ అనేకరకాలైన ఫలాలను అడుగుతుంటారు.[3]

يَدْعُونَ فِيهَا بِكُلِّ فَاكِهَةٍ آمِنِينَ ۝٥٥

56. వారక్కడ మరణాన్ని[4] ఎన్నడూ రుచిచూడరు; వారి మొదటి (ఇహలోక) మరణం తప్ప! మరియు ఆయన వారిని భగభగ మండే అగ్నిశిక్ష నుండి కాపాడాడు;

لَا يَذُوقُونَ فِيهَا الْمَوْتَ إِلَّا الْمَوْتَةَ الْأُولَىٰ ۖ وَوَقَاهُمْ عَذَابَ الْجَحِيمِ ۝٥٦

57. నీ ప్రభువు అనుగ్రహం వల్ల. ఇదే, ఆ గొప్ప సాఫల్యం!

فَضْلًا مِّن رَّبِّكَ ۚ ذَٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيمُ ۝٥٧

58. అందుకే నిశ్చయంగా, మేము (ఈ ఖుర్ఆన్‌ను) నీ భాషలో సులభంచేశాము. ఇలాగైనా వారు అర్థం చేసుకుంటారని (హితబోధ గ్రహిస్తారని).[5]

فَإِنَّمَا يَسَّرْنَاهُ بِلِسَانِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ۝٥٨

59. కావున, నీవు నిరీక్షించు! నిశ్చయంగా వారు కూడా నిరీక్షిస్తున్నారు.

فَارْتَقِبْ إِنَّهُم مُّرْتَقِبُونَ ۝٥٩

---

1. చూడండి, 18:31 మరియు 35:33.

2. 'హూరున్: చూడండి, 56:22, 52:20, 55:56, 37:48,38:52. వారి కళ్ళనలుపు మరియు తెలుపు ఎంతో అందంగా ఉంటాయి. వారిని చూసినవారు వారి అందానికి ముగ్ధులైపోతారు.

3. చూడండి, 43:73.

4. 'స'హీ'హ్ 'హదీస్'లో ఉంది: మృత్యువును ఒక గొఱ్ఱె ఆకారంలో తెచ్చి స్వర్గనరకాల మధ్య జిబ్హ్ చేస్తారు. మరియు ఈ విధంగా ప్రకటిస్తారు: 'ఓ స్వర్గ వాసులారా! ఇక మీకు మృత్యువు లేదు; మీరు కలకాలం స్వర్గంలో ఉంటారు. ఓ నరక వాసులారా! మీకు సదా నరకవాసమే. మీకు మృత్యువు లేదు.' ('స.బు'ఖారీ, ముస్లిం) ఇంకా చూడండి, 19:39, 37:58-59.

5. చూడండి, 19:97.

www.Quranpdf.blogspot.in

45. సూరహ్ అల్-జాసి'యహ్

سُورَةُ الْجَاثِيَة

జాసి'యతున్: భక్తితో మోకరిల్లటం, కూలబడటం ఇది సూరహ్ అద్-'దుఖాన్ (44) తరువాత అవతరింపజేయబడింది. దీని పేరు **28**వ ఆయత్‌లో వచ్చింది. మానవులంతా పునరుత్థాన దినమున నమ్రతతో అల్లాహ్‌ముందు మోకరిల్లుతారు. 'హా-మీమ్, సూరాహ్‌లలో ఇది ఆరవది. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **37** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

حٰمٓ ۝١

1. 'హా-మీమ్.

تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللهِ الْعَزِيْزِ الْحَكِيْمِ ۝٢

2. ఈ గ్రంథ (ఖుర్ఆన్) అవతరణ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడైన అల్లాహ్ తరఫునుండి జరిగింది.

اِنَّ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ لَاٰيٰتٍ لِّلْمُؤْمِنِيْنَ ۝٣

3. నిశ్చయంగా, విశ్వసించే వారి కొరకు, ఆకాశాలలో మరియు భూమిలో అనేక సూచనలు (ఆయాత్) ఉన్నాయి.[1]

وَفِيْ خَلْقِكُمْ وَمَا يَبُثُّ مِنْ دَآبَّةٍ اٰيٰتٌ لِّقَوْمٍ يُّوْقِنُوْنَ ۝٤

4. మరియు మీ సృష్టిలోనూ మరియు (భూమిలో) ఆయన వ్యాపింపజేసిన జీవరాసులలోనూ, దృఢవిశ్వాసమున్నవారి కొరకు ఎన్నో సూచనలు (ఆయాత్) ఉన్నాయి.[2]

وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ وَمَآ اَنْزَلَ اللهُ مِنَ السَّمَآءِ مِنْ رِّزْقٍ فَاَحْيَا بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا وَتَصْرِيْفِ الرِّيٰحِ اٰيٰتٌ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝٥

5. మరియు రేయింబవళ్ళ అనుక్రమంలో మరియు అల్లాహ్ ఆకాశం నుండి జీవనోపాధిని (వర్షాన్ని) పంపి, దాని ద్వారా భూమికి దాని మరణం తర్వాత తిరిగి జీవం పోయటంలో మరియు వాయువుల మారటంలోనూ బుద్ధిమంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి.

تِلْكَ اٰيٰتُ اللهِ نَتْلُوْهَا عَلَيْكَ بِالْحَقِّ ۚ فَبِاَيِّ

6. ఇవి అల్లాహ్ సూచనలు (ఆయాత్), మేము వీటిని నీకు యథాతథంగా

---

1. చూడండి, 2:164.

2. చూడండి, 7:185 మరియు 10:5.

www.Quranpdf.blogspot.in

حَدِيثٍ بَعْدَ اللَّهِ وَآيَاتِهِ يُؤْمِنُونَ ﴿٦﴾

వినిపిస్తున్నాము. ఇక వారు అల్లాహ్‌ను మరియు ఆయన సూచన(ఆయాత్)లను కాక మరే సమాచారాన్ని విశ్వసిస్తారు?[1]

وَيْلٌ لِّكُلِّ أَفَّاكٍ أَثِيمٍ ﴿٧﴾

7. అపవాదుడు, పాపిష్ఠుడు అయిన ప్రతివ్యక్తికి తీవ్రమైన వ్యథ గలదు.

يَسْمَعُ آيَاتِ اللَّهِ تُتْلَىٰ عَلَيْهِ ثُمَّ يُصِرُّ مُسْتَكْبِرًا كَأَن لَّمْ يَسْمَعْهَا ۖ فَبَشِّرْهُ بِعَذَابٍ أَلِيمٍ ﴿٨﴾

8. అతడు తన ముందు పఠించబడే అల్లాహ్ సూచన(ఆయాత్)లను వింటున్నాడు ఆ తరువాత మూర్ఖపుపట్టుతో దురహంకారంతో వాటిని విననట్లు వ్యవహరిస్తున్నాడు. కావున అతనికి బాధాకరమైన శిక్ష పడనున్నదనే వార్తను వినిపించు.

وَإِذَا عَلِمَ مِنْ آيَاتِنَا شَيْئًا اتَّخَذَهَا هُزُوًا ۚ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ مُّهِينٌ ﴿٩﴾

9. మరియు మా సూచన (ఆయాత్)లకు సంబంధించిన విషయం అతనికి తెలిసినప్పుడు, వాటిని గురించి ఎగతాళిచేస్తాడు. అటువంటి వారందరికీ అవమానకరమైన శిక్ష ఉంది.

مِّن وَرَائِهِمْ جَهَنَّمُ ۖ وَلَا يُغْنِي عَنْهُم مَّا كَسَبُوا شَيْئًا وَلَا مَا اتَّخَذُوا مِن دُونِ اللَّهِ أَوْلِيَاءَ ۖ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿١٠﴾

10. వారి ముందు నరకముంటుంది. మరియు వారి సంపాదన వారికి ఏమాత్రం పనికిరాదు. మరియు అల్లాహ్‌ను వదలి వారు సంరక్షకులుగా చేసుకున్న వారుకూడా వారికి ఏవిధంగానూ ఉపయోగపడరు. మరియు వారికి ఘోరమైన శిక్ష ఉంటుంది.

هَٰذَا هُدًى ۖ وَالَّذِينَ كَفَرُوا بِآيَاتِ رَبِّهِمْ لَهُمْ عَذَابٌ مِّن رِّجْزٍ أَلِيمٌ ﴿١١﴾

11. ఇది (ఈ ఖుర్ఆన్) మార్గదర్శకత్వం. మరియు ఎవరైతే తమ ప్రభువు సూచన (ఆయాత్)లను తిరస్కరిస్తారో, వారికి అధమమైన, బాధాకరమైన శిక్ష ఉంది.[2] (7/8)

اللَّهُ الَّذِي سَخَّرَ لَكُمُ الْبَحْرَ لِتَجْرِيَ الْفُلْكُ فِيهِ بِأَمْرِهِ وَلِتَبْتَغُوا مِن فَضْلِهِ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿١٢﴾

12. * అల్లాహ్! ఆయనే, సముద్రాన్ని మీకు ఉపయుక్తంగా చేశాడు; దానిలో తన ఆజ్ఞతో ఓడలు పయనించటానికి మరియు మీరు ఆయన

---

1. చూడండి, 39:23.

2. చూడండి, 34:5.

www.Quranpdf.blogspot.in

అనుగ్రహాన్ని అన్వేషించటానికి మరియు బహుశా మీరు కృతజ్ఞులవుతారని.

13. మరియు ఆయన ఆకాశాలలో మరియు భూమిలో నున్న సమస్తాన్ని, తన అనుగ్రహంతో మీకు ఉపయుక్తంగా చేశాడు. నిశ్చయంగా, ఇందులో ఆలోచించే వారికి ఎన్నో సూచనలు (ఆయాత్) ఉన్నాయి.

وَسَخَّرَ لَكُم مَّا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْأَرْضِ جَمِيعًا مِّنْهُ إِنَّ فِي ذٰلِكَ لَآيٰتٍ لِّقَوْمٍ يَتَفَكَّرُونَ ﴿١٣﴾

14. (ఓ ప్రవక్తా!) విశ్వసించిన వారితో: "'ఒక జాతి వారికి తమ కర్మలకు తగిన ప్రతిఫలమిచ్చే అల్లాహ్ దినాలు[1] వస్తాయని' నమ్మని వారిని క్షమించండి." అని చెప్పు.[2]

قُل لِّلَّذِينَ آمَنُوا يَغْفِرُوا لِلَّذِينَ لَا يَرْجُونَ أَيَّامَ اللَّهِ لِيَجْزِيَ قَوْمًا بِمَا كَانُوا يَكْسِبُونَ ﴿١٤﴾

15. సత్కార్యం చేసేవాడు తన మేలుకే చేస్తాడు. మరియు దుష్కార్యం చేసేవాడు దాని (ఫలితాన్ని) అనుభవిస్తాడు. చివరకు మీరంతా మీ ప్రభువు వైపునకే మరలింపబడతారు.

مَنْ عَمِلَ صَالِحًا فَلِنَفْسِهِ وَمَنْ أَسَاءَ فَعَلَيْهَا ثُمَّ إِلَىٰ رَبِّكُمْ تُرْجَعُونَ ﴿١٥﴾

16. మరియు వాస్తవంగా, మేము ఇస్రాయీ'ల్ సంతతి వారికి గ్రంథాన్ని ('తౌరాత్‌ను), వివేకాన్ని మరియు ప్రవక్త పదవులను ప్రసాదించి ఉన్నాము మరియు వారికి మంచి జీవనోపాధిని ప్రసాదించి ఉన్నాము మరియు వారిని (వారి కాలపు) ప్రజలపై ప్రత్యేకంగా ఆదరించి ఉన్నాము.[3]

وَلَقَدْ آتَيْنَا بَنِي إِسْرَائِيلَ الْكِتَابَ وَالْحُكْمَ وَالنُّبُوَّةَ وَرَزَقْنَاهُم مِّنَ الطَّيِّبَاتِ وَفَضَّلْنَاهُمْ عَلَى الْعَالَمِينَ ﴿١٦﴾

17. మరియు వారికి ధర్మ విషయంలో స్పష్టమైన నిదర్శనాలు ఇచ్చి ఉన్నాము.[4] వారు తమ పరస్పర ద్వేషాల వల్ల వారికి

وَآتَيْنَاهُم بَيِّنَاتٍ مِّنَ الْأَمْرِ فَمَا اخْتَلَفُوا إِلَّا مِن بَعْدِ مَا جَاءَهُمُ الْعِلْمُ بَغْيًا بَيْنَهُمْ إِنَّ رَبَّكَ

---

1. అయ్యామల్లాహ్: అల్లాహ్ దినాలు, అంటే పునరుత్థానదినం. చూడండి, 14:5.

2. ఈ ఆజ్ఞ ప్రవక్తృత్వం ప్రసాదించబడిన మొదటి రోజులలోఉండేది. అప్పుడు ముస్లింలు, కొంతమంది మాత్రమే ఉండేవారు. మరియు వారిలో చాలామంది సమాజంలో బలహీన వర్గాలకు చెందినవారు. ఎప్పుడైతే ముస్లింలు తమ శత్రువులను ఎదుర్కొనే స్థితికి వచ్చారో వారికి జిహాద్ ఆజ్ఞ ఇవ్వబడింది.

3. ఆ కాలంలో బనీ-ఇస్రాయీ'ల్ వారు మాత్రమే, ఏకదైవారాధకులుండిరి. చూడండి, 2:47.

4. అల్-అమ్ర్: ఇక్కడ చాలా వ్యాఖ్యాతల దృష్టిలో 'ధర్మం' కొరకు వాడబడింది.

www.Quranpdf.blogspot.in

يَقْضِي بَيْنَهُمْ يَوْمَ الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ
يَخْتَلِفُونَ ﴿١٧﴾

జ్ఞానం వచ్చిన పిదపనే విభేదాలకు లోనయ్యారు.[1] నిశ్చయంగా, నీ ప్రభువు వారిమధ్య ఉన్న విభేదాలను గురించి పునరుత్థానదినమున, వారిమధ్య తీర్పుచేస్తాడు.

ثُمَّ جَعَلْنَاكَ عَلَىٰ شَرِيعَةٍ مِّنَ الْأَمْرِ فَاتَّبِعْهَا
وَلَا تَتَّبِعْ أَهْوَاءَ الَّذِينَ لَا يَعْلَمُونَ ﴿١٨﴾

18. తరువాత (ఓ ము'హమ్మద్!) మేము, నిన్ను, (మేము) నియమించిన ధర్మవిధానం మీద ఉంచాము. కావున నీవు దానినే అనుసరించు మరియు నీవు జ్ఞానంలేని వారి కోరికలను అనుసరించకు.

إِنَّهُمْ لَن يُغْنُوا عَنكَ مِنَ اللَّهِ شَيْئًا ۚ وَإِنَّ الظَّالِمِينَ
بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۖ وَاللَّهُ وَلِيُّ الْمُتَّقِينَ ﴿١٩﴾

19. నిశ్చయంగా వారు, నీకు - అల్లాహ్‌కు ప్రతిగా - ఏ మాత్రం ఉపయోగపడలేరు. మరియు నిశ్చయంగా దుర్మార్గులు ఒకరికొకరు రక్షకులు. మరియు అల్లాహ్‌యే దైవభీతి గలవారి సంరక్షకుడు.

هَٰذَا بَصَائِرُ لِلنَّاسِ وَهُدًى وَرَحْمَةٌ لِّقَوْمٍ
يُوقِنُونَ ﴿٢٠﴾

20. ఇది (ఈ ఖుర్ఆన్) మానవులకు అంతర్దృష్టి (పరిజ్ఞానం) ఇచ్చేదిగానూ మరియు విశ్వసించే జనులకు మార్గదర్శకత్వంగానూ మరియు కారుణ్యంగానూ ఉంది.

أَمْ حَسِبَ الَّذِينَ اجْتَرَحُوا السَّيِّئَاتِ أَن نَّجْعَلَهُمْ
كَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ سَوَاءً مَّحْيَاهُمْ
وَمَمَاتُهُمْ ۚ سَاءَ مَا يَحْكُمُونَ ﴿٢١﴾

21. దుష్కార్యాలకు పాల్పడినవారు, వారి ఇహలోక జీవితంలోనూ మరియు వారి మరణాంతర జీవితంలోనూ - వారినీ మరియు విశ్వసించి సత్కార్యాలు చేసే వారినీ - మేము ఒకే విధంగా పరిగణిస్తామని భావిస్తున్నారా ఏమిటి? వారి నిర్ణయాలు ఎంత చెడ్డవి!

وَخَلَقَ اللَّهُ السَّمَاوَاتِ وَالْأَرْضَ بِالْحَقِّ وَلِتُجْزَىٰ
كُلُّ نَفْسٍ بِمَا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٢﴾

22. మరియు అల్లాహ్ ఆకాశాలనూ మరియు భూమినీ సత్యంతో సృష్టించాడు మరియు ప్రతివ్యక్తికి తన కర్మలకు తగిన ప్రతిఫలమివ్వటానికి మరియు వారికి ఎలాంటి అన్యాయం జరుగదు.

---

1. చూడండి, 23:53.

www.Quranpdf.blogspot.in

أَفَرَءَيْتَ مَنِ ٱتَّخَذَ إِلَٰهَهُۥ هَوَىٰهُ وَأَضَلَّهُ ٱللَّهُ عَلَىٰ عِلْمٍ وَخَتَمَ عَلَىٰ سَمْعِهِۦ وَقَلْبِهِۦ وَجَعَلَ عَلَىٰ بَصَرِهِۦ غِشَٰوَةً فَمَن يَهْدِيهِ مِنۢ بَعْدِ ٱللَّهِ ۚ أَفَلَا تَذَكَّرُونَ ﴿٢٣﴾

23. తన మనోవాంఛలను తన దైవంగా చేసుకున్న వానిని నీవు చూశావా? మరియు అతడు జ్ఞానవంతుడు అయినప్పటికీ, అల్లాహ్! అతనిని మార్గభ్రష్టత్వంలో వదిలాడు[1] మరియు అతని చెవులమీద మరియు అతని హృదయం మీద ముద్రవేశాడు మరియు అతని కళ్ళమీద తెరవేశాడు;[2] ఇక అల్లాహ్ తప్ప అతనికి మార్గదర్శకత్వం చేసేవాడెవడున్నాడు? ఇది మీరు గ్రహించలేరా?

وَقَالُوا۟ مَا هِىَ إِلَّا حَيَاتُنَا ٱلدُّنْيَا نَمُوتُ وَنَحْيَا وَمَا يُهْلِكُنَآ إِلَّا ٱلدَّهْرُ ۚ وَمَا لَهُم بِذَٰلِكَ مِنْ عِلْمٍ ۖ إِنْ هُمْ إِلَّا يَظُنُّونَ ﴿٢٤﴾

24. మరియు వారిలా అంటారు: "మా (జీవితం) కేవలం ఈ ప్రాపంచిక జీవితం మాత్రమే! మేము మరణించేది మరియు జీవించేది ఇక్కడే మరియు మమ్మల్ని నశింపజేసేది ఈ కాలచక్రం మాత్రమే!"[3] మరియు వాస్తవానికి, దానిని గురించి వారికి ఎలాంటి జ్ఞానం లేదు. వారు కేవలం ఊహాగానాలే చేస్తున్నారు.

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ ءَايَٰتُنَا بَيِّنَٰتٍ مَّا كَانَ حُجَّتَهُمْ إِلَّآ أَن قَالُوا۟ ٱئْتُوا۟ بِـَٔابَآئِنَآ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٢٥﴾

25. మరియు వారి ముందు స్పష్టమైన మా సూచనలు (ఆయాత్) వినిపించబడినప్పుడు: "మీరు సత్యవంతులే అయితే మా తాతముత్తాతలను (బ్రతికించి) తీసుకురండి!" అని మాత్రమే వాదిస్తారు.[4]

قُلِ ٱللَّهُ يُحْيِيكُمْ ثُمَّ يُمِيتُكُمْ ثُمَّ يَجْمَعُكُمْ إِلَىٰ يَوْمِ ٱلْقِيَٰمَةِ لَا رَيْبَ فِيهِ وَلَٰكِنَّ أَكْثَرَ ٱلنَّاسِ لَا يَعْلَمُونَ ﴿٢٦﴾

26. వారితో ఇలా అను: "అల్లాహ్‌యే మీకు జీవితం ఇచ్చేవాడు తరువాత మరణింపజేసేవాడు, ఆ పిదప పునరుత్థాన దినమున సమావేశపరచే వాడూను! ఇందులో ఎలాంటి సందేహం లేదు.

---

1. చూడండి, 14:4.

2. చూడండి, 2:7 మరియు 7:186.

3. 'హదీస్' ఖుద్సీ, అల్లాహ్ (సు.తా.) అంటాడు: "ఆదమ్ కుమారుడు నాకు బాధకలిగిస్తాడు - కాలాన్ని దూషిస్తాడు - (అంటే కాలం వల్ల తనకు దురవస్థ వచ్చిందంటాడు). వాస్తవానికి కాలం అనేది ఏమీ లేదు. నేనే కాలాన్ని! సర్వాధికారాలు నా చేతిలోనే ఉన్నాయి. రాత్రింబవళ్ళనూ మార్చేవాడను నేనే."('స. బు'ఖారీ, ముస్లిం).

4. చూడండి, 44:36.

www.Quranpdf.blogspot.in

అయినా చాలామంది జనులకు ఇది తెలియదు.''

وَلِلَّهِ مُلْكُ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ ۚ وَيَوْمَ تَقُومُ السَّاعَةُ
يَوْمَئِذٍ يَخْسَرُ الْمُبْطِلُونَ ﴿٢٧﴾

27. మరియు ఆకాశాల మరియు భూమి యొక్క సామ్రాజ్యాధిపత్యం కేవలం అల్లాహ్‌కే చెందినది. మరియు ఆ ఘడియ ఆసన్నమైన నాడు, ఆ దినమున అసత్యవాదులు నష్టానికి గురిఅవుతారు.

وَتَرَىٰ كُلَّ أُمَّةٍ جَاثِيَةً ۚ كُلُّ أُمَّةٍ تُدْعَىٰ إِلَىٰ كِتَٰبِهَا
الْيَوْمَ تُجْزَوْنَ مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٨﴾

28. మరియు ప్రతి సమాజం వారిని నీవు మోకరిల్లి[1] ఉండటాన్ని చూస్తావు. ప్రతిజాతి వారిని తమ కర్మపత్రం వైపునకు పిలవడం జరుగుతుంది. (వారితో ఇలా అనబడుతుంది): ''ఈ రోజు మీరు చేస్తూ ఉండిన కర్మలకు తగిన ప్రతిఫలం మీకు ఇవ్వబడుతుంది.

هَٰذَا كِتَٰبُنَا يَنطِقُ عَلَيْكُم بِالْحَقِّ ۚ إِنَّا كُنَّا
نَسْتَنسِخُ مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٩﴾

29. ''ఇది మేము వ్రాసిపెట్టిన (మీ కర్మ) పత్రం, ఇది మీ గురించి సత్యమే పలుకుతుంది.[2] నిశ్చయంగా, మేము మీరుచేస్తున్న కర్మలన్నింటినీ వ్రాయిస్తూ ఉండే వారము.''

فَأَمَّا الَّذِينَ ءَامَنُوا وَعَمِلُوا الصَّٰلِحَٰتِ فَيُدْخِلُهُمْ
رَبُّهُمْ فِي رَحْمَتِهِ ۚ ذَٰلِكَ هُوَ الْفَوْزُ الْمُبِينُ ﴿٣٠﴾

30. కావున విశ్వసించి సత్కార్యాలు చేస్తూ ఉండిన వారిని, వారి ప్రభువు తన కారుణ్యంలోకి ప్రవేశింపజేసుకుంటాడు.[3] ఇదే ఆ స్పష్టమైన విజయం.

وَأَمَّا الَّذِينَ كَفَرُوا أَفَلَمْ تَكُنْ ءَايَٰتِي تُتْلَىٰ عَلَيْكُمْ
فَاسْتَكْبَرْتُمْ وَكُنتُمْ قَوْمًا مُّجْرِمِينَ ﴿٣١﴾

31. మరియు సత్యాన్ని తిరస్కరించిన వారితో (ఇలా అనబడుతుంది): ''మీకు మా సూచనలు వినిపించబడలేదా? కాని మీరు దురహంకారంలో పడిపోయారు మరియు అపరాధులైపోయారు.''

وَإِذَا قِيلَ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَالسَّاعَةُ لَا رَيْبَ
فِيهَا قُلْتُم مَّا نَدْرِي مَا السَّاعَةُ إِن نَّظُنُّ

32. మరియు: ''నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం మరియు అంతిమ ఘడియను గురించి ఎలాంటి సందేహం లేదు.'' అని

---

1. జాసి'యతున్: Kneeling down, మోకరిల్లటం, మోకాళ్ళ భూమికి ఆనించి కూర్చోవడం.

2. చూడండి, 39:69 మరియు 18:49.

3. అంటే స్వర్గం.

www.Quranpdf.blogspot.in

إِلَّا ظَنًّا وَمَا نَحْنُ بِمُسْتَيْقِنِينَ ﴿٣٢﴾

అన్నప్పుడు మీరన్నారు: "ఆ అంతిమ ఘడియ ఏమిటో మాకు తెలియదు. అది కేవలం ఒక ఊహాగానం తప్ప మరేమీ కాదని మేము భావిస్తున్నాము. మేము దానిని ఏ మాత్రం నమ్మేవారము కాము."[1]

وَبَدَا لَهُمْ سَيِّئَاتُ مَا عَمِلُوا وَحَاقَ بِهِم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٣٣﴾

33. అప్పుడు వారిముందు వారు చేస్తూ ఉండిన దుష్కార్యాలు ప్రత్యక్షమవుతాయి. మరియు వారు దేనిని గురించి పరిహాసమాడుతూ ఉన్నారో, అదే వారిని క్రమ్ముకుంటుంది.

وَقِيلَ الْيَوْمَ نَنسَاكُمْ كَمَا نَسِيتُمْ لِقَاءَ يَوْمِكُمْ هَٰذَا وَمَأْوَاكُمُ النَّارُ وَمَا لَكُم مِّن نَّاصِرِينَ ﴿٣٤﴾

34. మరియు వారితో ఇలా అనబడుతుంది: "ఈ రోజు మేము మిమ్మల్ని మరచిపోతాము, ఏ విధంగానైతే మీరు మీ సమావేశపు ఈ దినాన్ని మరచిపోయారో! మరియు మీ నివాసం నరకాగ్నియే మరియు మీకు సహాయపడేవారు ఎవ్వరూ ఉండరు."

ذَٰلِكُم بِأَنَّكُمُ اتَّخَذْتُمْ آيَاتِ اللَّهِ هُزُوًا وَغَرَّتْكُمُ الْحَيَاةُ الدُّنْيَا ۚ فَالْيَوْمَ لَا يُخْرَجُونَ مِنْهَا وَلَا هُمْ يُسْتَعْتَبُونَ ﴿٣٥﴾

35. ఇది ఎందుకంటే, వాస్తవానికి మీరు అల్లాహ్ సూచన(ఆయాత్)లను పరిహాసంగా తీసుకున్నారు. మరియు ఇహలోక జీవితం మిమ్మల్ని మోసపుచ్చింది. కావున ఈ రోజు వారిని దాని (నరకం) నుండి బయటికి తీయడం జరగదు.[2] మరియు వారికి తమ తప్పులను సరిదిద్దుకునే అవకాశమూ దొరకదు.

فَلِلَّهِ الْحَمْدُ رَبِّ السَّمَاوَاتِ وَرَبِّ الْأَرْضِ رَبِّ الْعَالَمِينَ ﴿٣٦﴾

36. ఇక సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే! ఆయనే ఆకాశాలకూ ప్రభువు మరియు భూమికీ ప్రభువు; ఆయనే సర్వలోకాలకు కూడా ప్రభువు!

وَلَهُ الْكِبْرِيَاءُ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٣٧﴾

37. ఆకాశాలలో మరియు భూమిలో ఘనత (మహనీయత) ఆయనకే చెందుతుంది. మరియు ఆయనే సర్వశక్తి మంతుడు, మహా వివేకవంతుడు.

---

1. అంటే పునరుత్థాన దినం, సత్యం.

2. చూడండి, 6:128 మరియు 43:74.

www.Quranpdf.blogspot.in

46. సూరహ్ అల్-అ'హ్ఖాఫ్

سُورَةُ الأَحْقَافِ

అ'హ్ఖాఫ్: ఒరిగిన ఇసుక దిబ్బలు. 'హా-మీమ్, సూరాహ్‌లలో ఇది ఏడవది మరియు చివరిది. దీని పేరు **21**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఈ ఒరిగిన ఇసుక దిబ్బలు 'ఆద్ జాతివారి దేశపు చిహ్నాలు. ఇవి హ'దర్‌మౌత్ మరియు యమన్ పరిసరాలలో ఉన్నాయి. చూడండి, 7:65. వారి దేశంలో అప్పుడు పుష్కలంగా ధనధాన్యాలుండేవి. వారి సత్య తిరస్కారం వల్ల వారిమీద అల్లాహ్ (సు.తా.) శిక్ష అవతరించింది. చూడండి, 46:24-25. 'ఎల్లప్పుడు సత్యమే వర్థిల్లుతుంది.' అనేది ఈ సూరహ్ ఉపదేశం. ప్రతిదాని సృష్టికి ఒక కారణముంది. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **35** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

حمٓ ⑴

1. (*) 'హా-మీమ్.[1]

تَنزِيلُ الْكِتَابِ مِنَ اللَّهِ الْعَزِيزِ الْحَكِيمِ ⑵

2. ఈ గ్రంథ (ఖుర్‌ఆన్) అవతరణ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడైన అల్లాహ్ తరఫునుండి జరిగింది.

مَا خَلَقْنَا السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا إِلَّا بِالْحَقِّ وَأَجَلٍ مُّسَمًّى ۚ وَالَّذِينَ كَفَرُوا عَمَّا أُنذِرُوا مُعْرِضُونَ ⑶

3. మేము ఆకాశాలను, భూమిని మరియు వాటి మధ్య ఉన్న సమస్తాన్ని, సత్యంతో ఒక నిర్ణీతకాలంకొరకు మాత్రమే సృష్టించాము.[2] మరియు సత్యాన్ని తిరస్కరించిన వారు తమకు చేయబడిన హెచ్చరికనుండి విముఖులవుతున్నారు.

قُلْ أَرَأَيْتُم مَّا تَدْعُونَ مِن دُونِ اللَّهِ أَرُونِي مَاذَا خَلَقُوا مِنَ الْأَرْضِ أَمْ لَهُمْ شِرْكٌ فِي السَّمَاوَاتِ ۖ ائْتُونِي بِكِتَابٍ مِّن قَبْلِ هَٰذَا أَوْ أَثَارَةٍ مِّنْ عِلْمٍ إِن كُنتُمْ صَادِقِينَ ⑷

4. వారితో ఇలా అను: "అల్లాహ్‌ను వదలి, మీరు ప్రార్థిస్తున్నవాటిని గురించి ఆలోచించారా? అయితే నాకు చూపండి.[3] వారు భూమిలో ఏమి సృష్టించారో? లేదా, వారికి ఆకాశాలలో ఏదైనా భాగముందా? మీరు సత్యవంతులే అయితే, దీనికి (ఈ ఖుర్‌ఆన్‌కు) ముందు

---

1. ఈ అక్షరాలు ముఖత్త'ఆత్, అనబడతాయి. వీటి నిజ అర్థం కేవలం అల్లాహ్ (సు.తా.)కు మాత్రమే తెలుసు.

2. చూడండి, 14:48.

3. రఅ'య్‌తుమ్: అంటే చెప్పండి, చూపండి, లేక ఆలోచించారా.

www.Quranpdf.blogspot.in

వచ్చిన ఏదైనా గ్రంథాన్ని, లేదా ఏదైనా మిగిలి ఉన్న జ్ఞానాన్ని తెచ్చి చూపండి."[1]

وَمَنْ اَضَلُّ مِمَّنْ يَّدْعُوْا مِنْ دُوْنِ اللّٰهِ مَنْ لَّا يَسْتَجِيْبُ لَهٗۤ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ وَهُمْ عَنْ دُعَآئِهِمْ غٰفِلُوْنَ ۝

5. మరియు అల్లాహ్‌ను వదలి పునరుత్థాన దినంవరకు తమ ప్రార్థనలను విని సమాధాన మివ్వలేనటువంటి వారిని ప్రార్థించే వారికంటే, ఎక్కువ మార్గభ్రష్టులెవరు? మరియు వారు వీరి (ప్రార్థించేవారి) ప్రార్థనలను ఎరుగకుండా ఉన్నారు.

وَاِذَا حُشِرَ النَّاسُ كَانُوْا لَهُمْ اَعْدَآءً وَّكَانُوْا بِعِبَادَتِهِمْ كٰفِرِيْنَ ۝

6. మరియు మానవులను (పునరుత్థాన దినమున) సమావేశపరచినపుడు, వారు! (తమను ఆరాధించిన) వారికి విరోధులై ఉంటారు మరియు వారి ఆరాధనను తిరస్కరిస్తారు.[2]

وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ قَالَ الَّذِيْنَ كَفَرُوْا لِلْحَقِّ لَمَّا جَآءَهُمْ هٰذَا سِحْرٌ مُّبِيْنٌ ۝

7. మరియు వారికి మా స్పష్టమైన సూచనలు (ఆయాత్) వినిపించినప్పుడు, సత్యతిరస్కారులు - సత్యం (ఈ ఖుర్ఆన్) వారి ముందుకు వచ్చినప్పుడు - ఇలా అంటారు: "ఇది స్పష్టమైన మంత్రజాలమే!"[3]

اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ؕ قُلْ اِنِ افْتَرَيْتُهٗ فَلَا تَمْلِكُوْنَ لِيْ مِنَ اللّٰهِ شَيْـًٔا ؕ هُوَ اَعْلَمُ بِمَا تُفِيْضُوْنَ فِيْهِ ؕ كَفٰى بِهٖ شَهِيْدًۢا بَيْنِيْ

8. లేదా ఇలా అంటారు: "ఇతనే (ము'హమ్మదే) దీనిని కల్పించాడు." వారితో ఇలా అను: "ఒకవేళ నేను దీనిని కల్పించి ఉండినట్లైతే, మీరు నన్ను అల్లాహ్ (శిక్ష)

---

1. అసా'రతిమ్ మిన్ 'ఇల్మిన్: అంటే తెలివితేటలు, బఖియ్యాతిమ్-మిన్-'ఇల్మిన్: అంటే పూర్వప్రవక్తలమీద అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం వహీ నుండి మిగిలిఉన్న నిజ దివ్యజ్ఞానం.

2. ఈ విధమైన ఆయత్‌లు ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు వచ్చాయి. చూడండి, 10:29, 19:81-82,29:25,18:52,16:86 మొదలైనవి అల్లాహ్(సు.తా.)కు సాటికల్పించి ఆరాధించే దైవాలు రెండురకాలు. 1) నిర్జీవులు: అవి విగ్రహాలు, చెట్లుచేమలూ, సూర్య చంద్రులూ, అగ్ని మొదలైనవి. పునరుత్థానదినమున అల్లాహ్(సు.తా.) వీటికి మాట్లాడే శక్తిని ప్రసాదిస్తాడు. అవి, వారి ఆరాధనను తిరస్కరిస్తాయి. 2) రెండవరకానికి చెందిన వారు, ప్రవక్తలు, ఉదాహరణ 'ఈసా, 'ఉజైర్, దైవదూతలు ('అలైహిమ్ స.) మరియు సద్పురుషులు వీరి సమాధానం అల్లాహ్(సు.తా.) సమక్షంలో - ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన - 'ఈసా('అ.స.) యొక్క సమాధానంలాగానే ఉంటుంది. ఇంతేకాక షై'తానులుకూడా వీరిఆరాధనను నిరాకరిస్తారు. ఉదాహరణకు చూ. 28:63.

3. అవతరణాక్రమంలో,74:24లో సి'హ్‌రున్ అనే పదం మొదటిసారి వచ్చింది.

www.Quranpdf.blogspot.in

وَبَيْنَكُمْ وَهُوَ الْغَفُورُ الرَّحِيمُ ⑧

నుండి ఏ మాత్రం కాపాడలేరు. మీరు కల్పించే మాటలు ఆయనకు బాగాతెలుసు. నాకూ, మీకూ మధ్య ఆయన (అల్లాహ్) సాక్ష్యమే చాలు! మరియు ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.''

قُلْ مَا كُنْتُ بِدْعًا مِّنَ الرُّسُلِ وَمَا أَدْرِي مَا يُفْعَلُ بِي وَلَا بِكُمْ ۖ إِنْ أَتَّبِعُ إِلَّا مَا يُوحَىٰ إِلَيَّ وَمَا أَنَا إِلَّا نَذِيرٌ مُّبِينٌ ⑨

9. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: ''నేను మొట్టమొదటి ప్రవక్తనేమీ కాను. నాకూ మరియు మీకూ ఏమి కానున్నదో నాకు తెలియదు.[1] నేను అనుసరించేది, నాకు అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీ) మాత్రమే. మరియు నేను కేవలం స్పష్టంగా హెచ్చరిక చేసేవాడను మాత్రమే.''

قُلْ أَرَأَيْتُمْ إِنْ كَانَ مِنْ عِنْدِ اللَّهِ وَكَفَرْتُمْ بِهِ وَشَهِدَ شَاهِدٌ مِّنْ بَنِي إِسْرَائِيلَ عَلَىٰ مِثْلِهِ فَآمَنَ وَاسْتَكْبَرْتُمْ ۖ إِنَّ اللَّهَ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ⑩

10. వారితో ఇలా అను: ''ఇది (ఈ ఖుర్ఆన్) ఒకవేళ అల్లాహ్ తరఫునుండి వచ్చిఉండి, మీరు దీనిని తిరస్కరిస్తూ ఉండినట్లైతే (మీగతి ఏమవుతుందో) మీరు ఆలోచించారా? ఇస్రాయీ'ల్ సంతతికి చెందిన ఒక సాక్షి ఇది (ఈ ఖుర్ఆన్) దాని ('తౌరాత్) లాంటి గ్రంథమేనని, సాక్ష్యం ఇచ్చాడు మరియు విశ్వసించాడు కూడా.[2] కాని మీరేమో అహంభావానికి గురిఅయ్యారు. నిశ్చయంగా అల్లాహ్ దుర్మార్గులకు మార్గదర్శకత్వం చేయడు.''

وَقَالَ الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا لَوْ كَانَ خَيْرًا مَّا سَبَقُونَا إِلَيْهِ ۚ وَإِذْ لَمْ يَهْتَدُوا بِهِ فَسَيَقُولُونَ هَٰذَا إِفْكٌ قَدِيمٌ ⑪

11. సత్యతిరస్కారులు, విశ్వాసులను గురించి ఇలా అంటారు: ''ఒకవేళ ఇందు (ఇస్లాం)లో మేలే ఉంటే, వీరు మా కంటే ముందుగా దాని వైపునకు పోయివుండే వారు కాదు!''[3] మరియు

---

1. ''అల్లాహ్ (సు.తా.) సాక్షిగా నేను('స'అస) దైవప్రవక్తను అయినప్పటికీ, మీకూ మరియు నాకూ పునరుత్థానదినమున ఏమి సంభవించనున్నదో నాకుతెలియదు.'' ('స. బు'ఖారీ).

2. ఈ సాక్షి 'అబ్దుల్లాహ్ బిన్-సల్లామ్ (ర'ది.'అ.). తౌరాత్‌లో దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) రాబోతున్నాడని పేర్కొనబడిన వాక్యాలకు చూడండి, 2:42.

3. అంటే మొట్టమొదట ఇస్లాం స్వీకరించిన వారిలోని పేదవారూ మరియు బలహీనవర్గాలకు చెందిన వారూ అయిన బిలాల్, 'అమ్మార్, 'సుహైబ్ మరియు 'ఖబ్బాబ్ మొదలైన వారిని

www.Quranpdf.blogspot.in

వారు దాని (ఖుర్ఆన్) నుండి మార్గదర్శకత్వం పొంద లేదు! కాబట్టి వారు: "ఇదొక ప్రాచీన బూటక కల్పనయే!" అని అంటారు.

وَمِن قَبْلِهِۦ كِتَٰبُ مُوسَىٰٓ إِمَامًا وَرَحْمَةً ۚ وَهَٰذَا كِتَٰبٌ
مُّصَدِّقٌ لِّسَانًا عَرَبِيًّا لِّيُنذِرَ ٱلَّذِينَ ظَلَمُوا۟
وَبُشْرَىٰ لِلْمُحْسِنِينَ ١٢

12. మరియు దీనికి (ఈ గ్రంథానికి) పూర్వం, మూసా గ్రంథం మార్గదర్శినిగా మరియు కారుణ్యంగా వచ్చింది. మరియు ఈ గ్రంథం (ఖుర్ఆన్) దానిని ధృవీకరిస్తూ, అరబ్బీ భాషలో, దుర్మార్గులను హెచ్చరించటానికి మరియు సజ్జనులకు శుభవార్తలు ఇవ్వటానికి వచ్చింది.

إِنَّ ٱلَّذِينَ قَالُوا۟ رَبُّنَا ٱللَّهُ ثُمَّ ٱسْتَقَٰمُوا۟ فَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ١٣

13. నిశ్చయంగా, ఎవరైతే: "మా ప్రభువు అల్లాహ్‌యే!" అని, తరువాత దానిపై స్థిరంగా ఉంటారో! అలాంటి వారికి ఎలాంటి భయమూ వుండదు మరియు వారు దుఃఖపడరు కూడా!

أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلْجَنَّةِ خَٰلِدِينَ فِيهَا جَزَآءًۢ بِمَا كَانُوا۟
يَعْمَلُونَ ١٤

14. అలాంటి వారే స్వర్గవాసులవుతారు. తాము చేస్తూ ఉండిన (మంచి) కర్మల ఫలితంగా, వారు అందులో శాశ్వతంగా ఉంటారు.

وَوَصَّيْنَا ٱلْإِنسَٰنَ بِوَٰلِدَيْهِ إِحْسَٰنًا ۖ حَمَلَتْهُ أُمُّهُۥ
كُرْهًا وَوَضَعَتْهُ كُرْهًا ۖ وَحَمْلُهُۥ وَفِصَٰلُهُۥ ثَلَٰثُونَ شَهْرًا ۚ
حَتَّىٰٓ إِذَا بَلَغَ أَشُدَّهُۥ وَبَلَغَ أَرْبَعِينَ سَنَةً قَالَ رَبِّ
أَوْزِعْنِىٓ أَنْ أَشْكُرَ نِعْمَتَكَ ٱلَّتِىٓ أَنْعَمْتَ عَلَىَّ وَعَلَىٰ
وَٰلِدَىَّ وَأَنْ أَعْمَلَ صَٰلِحًا تَرْضَىٰهُ وَأَصْلِحْ لِى فِى

15. మరియు మేము మానవునికి తన తల్లిదండ్రుల పట్ల మంచితనంతో మెలగాలని ఆదేశించాము.[1] అతని తల్లి అతనిని ఎంతో బాధతో తనగర్భంలో భరించింది మరియు ఎంతో బాధతో అతనిని కన్నది. మరియు అతనిని గర్భంలో భరించి అతనిని పాలు

(ర'ది.'అన్హుమ్‌లను) గురించి, మక్కా ముష్రిక్ నాయకులు చెప్పిన మాటలివి.

1. చూడండి, 29:8, మరియు 31:14 ఒక 'స'హాబి దైవప్రవక్త('స'అస)తో ఇలా ప్రశ్నిస్తాడు: 'నా సద్వర్తనకు అందరికంటే ఎక్కువ హక్కుదారులు ఎవరు?' దానికి అతను ('స'అస) ఇలా సమాధానమిస్తారు: 'నీతల్లి!' అతడు మళ్ళీ అదేప్రశ్న అడుగుతాడు. దైవప్రవక్త ('స'అస) అంటారు: 'నీతల్లి!' అతడు మూడవసారి అదేప్రశ్న అడుగుతాడు. అప్పుడు కూడా: 'నీ తల్లి!' అని అంటారు. అతడు నాలుగవసారి అదే ప్రశ్న అడుగగా దైవప్రవక్త ('స'అస) అంటారు: 'నీ తండ్రి!' దీనితో మానవ జీవితంలో తల్లి అందరికంటే - తండ్రి కంటే కూడా మూడురెట్లు - అధికంగా ఆదరణకు, సద్వర్తనకు అర్హతగలది, అని తెలుస్తోంది! ('స. ముస్లిం).

www.Quranpdf.blogspot.in

ذُرِّيَّتِيْ ۚ إِنِّيْ تُبْتُ إِلَيْكَ وَإِنِّيْ مِنَ الْمُسْلِمِيْنَ ﴿١٥﴾

విడిపించేవరకు ముప్పై నెలలు అవుతాయి.[1] చివరకు అతడు పెరిగి పెద్దవాడవుతాడు మరియు అతడు నలభైసంవత్సరాల[2] వయస్సుకు చేరి ఇలా అంటాడు: "ఓ నా ప్రభూ! నీవు, నాకూ మరియు నా తల్లిదండ్రులకూ ప్రసాదించిన అనుగ్రహాలకు నేను నీకు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి మరియు నీవు ఇష్టపడే సత్కార్యాలు చేయటానికి నాకు సద్బుద్ధిని ప్రసాదించు మరియు నా సంతానాన్ని కూడా సద్వర్తనులుగా చేయి. నిశ్చయంగా, నేను పశ్చాత్తాపంతో నీ వైపునకు మరలుతున్నాను. మరియు నిశ్చయంగా, నేను నీకు విధేయులు (ముస్లింలు) అయిన వారిలో ఒకడిని."[3]

أُولَٰئِكَ الَّذِيْنَ نَتَقَبَّلُ عَنْهُمْ أَحْسَنَ مَا عَمِلُوْا وَنَتَجَاوَزُ عَنْ سَيِّئَاتِهِمْ فِيْ أَصْحَابِ الْجَنَّةِ ۖ وَعْدَ الصِّدْقِ الَّذِيْ كَانُوْا يُوْعَدُوْنَ ﴿١٦﴾

16. ఇలాంటి వారి నుండి మేము వారి మంచి కర్మలను స్వీకరిస్తాము.[4] మరియు వారి చెడుకర్మలను ఉపేక్షిస్తాము; వారు స్వర్గవాసులలో చేరుతారు. ఇది వారికి చేయబడిన వాగ్దానం, ఒక సత్యవాగ్దానం.

وَالَّذِيْ قَالَ لِوَالِدَيْهِ أُفٍّ لَّكُمَا أَتَعِدَانِنِيْ أَنْ أُخْرَجَ وَقَدْ خَلَتِ الْقُرُوْنُ مِنْ قَبْلِيْ وَهُمَا يَسْتَغِيْثَانِ اللّٰهَ وَيْلَكَ آمِنْ ۖ إِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ ۚ فَيَقُوْلُ مَا هَٰذَا إِلَّا

17. మరియు ఎవడైనా తన తల్లి దండ్రులతో ఇలా అంటే: "ఛీ పొండి (ఉఫ్)![5] నేను (గోరీ నుండి సజీవిగా) లేపబడతానని మీరు నన్ను బెదిరిస్తున్నారా? మరియు వాస్తవానికి, నాకు

1. పాలిచ్చే గడువు 2:233 మరియు 31:14 లలో రెండు సంవత్సరాలు, అని ఉంది. దీనితో వ్యక్తమయ్యేది ఏమిటంటే - సజీవ శిశువుకు జన్మం ఇవ్వటానికి కనీస గడువు 6 మాసాలు. ఈ విధంగా పాలు విడిపించే మొత్తం కాలం ముప్ఫై నెలలు.

2. నలభైసంవత్సరాల వయస్సుకు చేరిన తరువాతనే మానవుడు సంపూర్ణ మానసిక వికాసం పొందుతాడు.

3. అవ్‌జి'అనీ: అంటే నాకు దైవభీతి మరియు భయభక్తులను ప్రసాదించు. ఒక వయస్సు గడిచిన తర్వాత ఈ దు'ఆ (రబ్బి అవ్‌జి'అనీ...నుండి...మినల్ ముస్లిమీన్.), అంటే ఆయత్ చివరి వరకు, అత్యధికంగా చేయాలి అని ధర్మవేత్తల అభిప్రాయం.

4. చూడండి, 29:7.

5. 'ఉఫిన్': ఛీ పొండి! ఇది అయిష్టతను, ఏవగింపును తెలిపే పదం.

www.Quranpdf.blogspot.in

اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝١٧

ముందు ఎన్నోతరాలు గతించాయి, (కాని తిరిగి లేపబడలేదు కదా)?'' మరియు వారిద్దరూ అల్లాహ్ సహాయంకోరుతూ ఇలాఅంటారు: ''ఓ దౌర్భాగ్యుడా! విశ్వసించు! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం!'' అప్పుడు వాడు ఇలా అంటాడు: ''ఇవన్నీ కేవలం పాతకాలపు కట్టుకథలు తప్ప మరేమీ కావు.''

اُولٰٓئِكَ الَّذِيْنَ حَقَّ عَلَيْهِمُ الْقَوْلُ فِيْٓ اُمَمٍ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِمْ مِّنَ الْجِنِّ وَالْاِنْسِ ۭ اِنَّهُمْ كَانُوْا خٰسِرِيْنَ ۝١٨

18. వీరికి పూర్వం గతించిన జిన్నాతుల మరియు మానవ సమాజాలలో, ఇటువంటి వారి మీదనే (అల్లాహ్) వాక్కు (శిక్ష) సత్యమయింది. నిశ్చయంగా, వారే నష్టపడిన వారయ్యారు.[1]

وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا عَمِلُوْا ۚ وَلِيُوَفِّيَهُمْ اَعْمَالَهُمْ وَهُمْ لَا يُظْلَمُوْنَ ۝١٩

19. ప్రతి ఒక్కరికీ వారివారి కర్మలకు తగిన స్థానాలుంటాయి. మరియు ఇది వారి కర్మలకు తగినట్లుగా పూర్తిప్రతిఫల మివ్వటానికి మరియు వారికి ఎలాంటి అన్యాయం జరుగదు.

وَيَوْمَ يُعْرَضُ الَّذِيْنَ كَفَرُوْا عَلَى النَّارِ ۭ اَذْهَبْتُمْ طَيِّبٰتِكُمْ فِيْ حَيَاتِكُمُ الدُّنْيَا وَاسْتَمْتَعْتُمْ بِهَا ۚ فَالْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ الْهُوْنِ بِمَا كُنْتُمْ تَسْتَكْبِرُوْنَ فِي الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ وَبِمَا كُنْتُمْ تَفْسُقُوْنَ ۝٢٠

20. మరియు ఆ రోజు సత్యాన్ని తిరస్కరించిన వారిని నరకాగ్ని ముందుకు తెచ్చి, వారితో (ఇలా అనబడుతుంది): ''మీరు, మీ ఇహలోక జీవితంలో మీ భోగ భాగ్యాలను తరిగించుకున్నారు మరియు వాటిని బాగా అనుభవించారు; కావున మీరు ఏ హక్కూలేకుండా భూమిలో ప్రదర్శించిన అహంకారానికి మరియు మీరు చేసిన అవిధేయతకు ప్రతిఫలంగా, ఈ రోజు మీకు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది.'' (1/8)

وَاذْكُرْ اَخَا عَادٍ ۭ اِذْ اَنْذَرَ قَوْمَهٗ بِالْاَحْقَافِ

21. * మరియు జ్ఞాపకంచేసుకోండి, 'ఆద్ జాతి సోదరుడు (హూద్) ఇసుక దిబ్బలలో[2]

---

1. అల్లాహ్ (సు.తా.) వాక్కుకు చూడండి, 38:85.
2. అల్-అ'హ్ఖాఫ్, 'హిఖ్ఫున్ దీని ఏకవచనం: అంటే పొడువుగా పోయే ఇసుక దిబ్బలు. ఇది

www.Quranpdf.blogspot.in

وَقَدۡ خَلَتِ ٱلنُّذُرُ مِنۢ بَيۡنِ يَدَيۡهِ وَمِنۡ خَلۡفِهِۦٓ أَلَّا تَعۡبُدُوٓاْ إِلَّا ٱللَّهَ إِنِّيٓ أَخَافُ عَلَيۡكُمۡ عَذَابَ يَوۡمٍ عَظِيمٖ ٢١

వున్న తన జాతివారిని హెచ్చరించింది. మరియు అలా హెచ్చరించేవారు అతనికి పూర్వం కూడా వచ్చారు మరియు అతని తరువాత కూడా వచ్చారు. (అతను ఇలా అన్నాడు): "మీరు అల్లాహ్‌ను తప్ప ఇతరులను ఆరాధించకండి. (అలా చేస్తే) నిశ్చయంగా, ఆ గొప్ప దినమున మీపై పడబోయే, ఆ శిక్షను గురించి నేను భయపడుతున్నాను."

قَالُوٓاْ أَجِئۡتَنَا لِتَأۡفِكَنَا عَنۡ ءَالِهَتِنَا فَأۡتِنَا بِمَا تَعِدُنَآ إِن كُنتَ مِنَ ٱلصَّٰدِقِينَ ٢٢

22. వారిలా అన్నారు: "మా దేవతల నుండి మమ్మల్ని దూరంచేయటానికా నీవు వచ్చింది? నీవు సత్యవంతుడవే అయితే నీవు బెదిరించే (ఆ శిక్షను) తీసుకురా!"

قَالَ إِنَّمَا ٱلۡعِلۡمُ عِندَ ٱللَّهِ وَأُبَلِّغُكُم مَّآ أُرۡسِلۡتُ بِهِۦ وَلَٰكِنِّيٓ أَرَىٰكُمۡ قَوۡمٗا تَجۡهَلُونَ ٢٣

23. (హూద్) అన్నాడు: "నిశ్చయంగా, దాని (ఆ శిక్ష) జ్ఞానం కేవలం అల్లాహ్‌కే వుంది. మరియు నేను మాత్రం నాకు ఇచ్చి పంపబడిన సందేశాన్ని మీకు అందజేస్తున్నాను. కాని, నేను మిమ్మల్ని మూఢత్వంలో పడిపోయిన వారిగా చూస్తున్నాను!"

فَلَمَّا رَأَوۡهُ عَارِضٗا مُّسۡتَقۡبِلَ أَوۡدِيَتِهِمۡ قَالُواْ هَٰذَا عَارِضٞ مُّمۡطِرُنَاۚ بَلۡ هُوَ مَا ٱسۡتَعۡجَلۡتُم بِهِۦۖ رِيحٞ فِيهَا عَذَابٌ أَلِيمٞ ٢٤

24. ఆ తరువాత వారు ఒక దట్టమైన మేఘాన్ని వారి లోయల వైపునకు రావటం చూసి ఇలా అన్నారు: "ఈ మేఘం మాకు వర్షం ఇస్తుంది!"[1] (హూద్ అన్నాడు): "కాదుకాదు, మీరు దేనికి తొందరపెడుతున్నారో అది

హూద్ ('అ.స.) జాతివారైన 'ఆద్‌లు నివసించే ప్రాంతం పేరు. ఇది 'హ'దర్‌మౌత్ (యమన్) ప్రాంతంలో ఉంది. వారు కూడా హద్దులుమీరి ప్రవర్తించారు.

1. 'ఆయి'షహ్ (ర.'అన్హా), దైవప్రవక్త ('స'అస)తో అన్నారు: "ప్రజలు మేఘాలను చూసి సంతోషపడుతారు. కానీ మేఘాలను చూసినప్పుడు మీరు ('స'అస) ఆందోళన పడుతా రెందుకు?" దానికి అతను ('స'అస) జవాబిచ్చారు: " 'ఆయి'షహ్ (ర.'అన్హా) ఈ మేఘాలలో అల్లాహ్ (సు.తా.) శిక్ష లేదనే హామీ ఏమీ లేదు కదా! ఒక జాతి గాలి శిక్షతో నాశనం చేయబడింది కదా! వారు కూడా మేఘాలను చూసి అన్నారు: 'ఈ మేఘాలు మాపై వర్షం కురిపిస్తాయి.' " ('స. బు'ఖారీ, 'స. ముస్లిం) మేఘాలను చూసినప్పుడు దైవప్రవక్త ('స'అస) దు'ఆ చేసేవారు. దీనికి చూడండి, 69:6-8, 7:72, 11:53-56.

www.Quranpdf.blogspot.in

(ఆశిక్ష) ఇదే! ఒక తుఫాను గాలి అందులో బాధాకరమైన శిక్ష ఉంది;

تُدَمِّرُ كُلَّ شَيْءٍ بِأَمْرِ رَبِّهَا فَأَصْبَحُوا لَا
يُرَىٰ إِلَّا مَسَاكِنُهُمْ ۚ كَذَٰلِكَ نَجْزِي الْقَوْمَ
الْمُجْرِمِينَ ﴿٢٥﴾

25. ''అది తన ప్రభువు ఆజ్ఞతో ప్రతి దానిని నాశనంచేస్తుంది.'' చివరకు వారి నివాసస్థలాలు తప్ప, అక్కడ ఏమీ కనిపించకుండా పోయాయి. ఈ విధంగా మేము నేరస్తులకు ప్రతీకారం చేస్తాము.

وَلَقَدْ مَكَّنَّاهُمْ فِيمَا إِن مَّكَّنَّاكُمْ فِيهِ
وَجَعَلْنَا لَهُمْ سَمْعًا وَأَبْصَارًا وَأَفْئِدَةً فَمَا
أَغْنَىٰ عَنْهُمْ سَمْعُهُمْ وَلَا أَبْصَارُهُمْ وَلَا
أَفْئِدَتُهُم مِّن شَيْءٍ إِذْ كَانُوا يَجْحَدُونَ
بِآيَاتِ اللَّهِ وَحَاقَ بِهِم مَّا كَانُوا بِهِ
يَسْتَهْزِئُونَ ﴿٢٦﴾

26. మరియు వాస్తవానికి మేము వారిని దృఢంగా స్థిరపరచి ఉన్నాము; ఆవిధంగా మేము, (ఓ ఖురైషులారా) మిమ్మల్ని కూడా స్థిరపరచలేదు. మేము వారికి చెవులను, కన్నులను మరియు హృదయాలను ఇచ్చాము. కాని వారి చెవులూ, కళ్ళూ మరియు హృదయాలు వారికి ఉపయోగపడలేదు; ఎందుకంటే వారు అల్లాహ్ సూచనలను తిరస్కరిస్తూ ఉండేవారు మరియు వారు దేనిని గురించి పరిహాసం చేస్తూ ఉండేవారో అదే వారిని చుట్టుకున్నది.

وَلَقَدْ أَهْلَكْنَا مَا حَوْلَكُم مِّنَ الْقُرَىٰ
وَصَرَّفْنَا الْآيَاتِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٢٧﴾

27. మరియు వాస్తవానికి, మేము మీ చుట్టుప్రక్కల ఎన్నో నగరాలను నాశనం చేశాము. మరియు బహుశా వారు (సత్యం వైపునకు) మరలివస్తారని, మా సంకేతాలను వారికి ఎన్నోవిధాలుగా చూపాము.

فَلَوْلَا نَصَرَهُمُ الَّذِينَ اتَّخَذُوا مِن دُونِ
اللَّهِ قُرْبَانًا آلِهَةً ۖ بَلْ ضَلُّوا عَنْهُمْ ۚ وَذَٰلِكَ
إِفْكُهُمْ وَمَا كَانُوا يَفْتَرُونَ ﴿٢٨﴾

28. అల్లాహ్‌ను వదలి వారు - తమను ఆయన సాన్నిధ్యానికి తేగలవారని - భావించిన, వారి దేవతలు వారికెందుకు సహాయంచేయవు? అలాకాదు! అవి వారిని త్యజించాయి. ఎందుకంటే అది కేవలం వారి భ్రమ. మరియు వారు కల్పించుకున్న బూటక కల్పన మాత్రమే!

وَإِذْ صَرَفْنَا إِلَيْكَ نَفَرًا مِّنَ الْجِنِّ يَسْتَمِعُونَ

29. మరియు (ఓ ము'హమ్మద్!) జిన్నాతుల ఒక సమూహాన్ని[1] మేము - ఖుర్ఆన్‌ను

1. నఫరన్: అంటే '3నుండి 10 వరకు' ఉండే సంఖ్యల సమూహం. ఈ సంఘటన మక్కా-'తాయఫ్

www.Quranpdf.blogspot.in

الْقُرْاٰنَ ۚ فَلَمَّا حَضَرُوْهُ قَالُوْٓا اَنْصِتُوْا ۚ فَلَمَّا قُضِيَ وَلَّوْا اِلٰى قَوْمِهِمْ مُّنْذِرِيْنَ ﴿٢٩﴾

వినటానికి - నీ వైపునకు మొగ్గునట్లు చేసినపుడు, వారు అక్కడ చేరిన తరువాత పరస్పరం ఇలా మాట్లాడుకున్నారు: "నిశ్శబ్దంగా వినండి!" అది (ఆ పఠనం) ముగిసిన తరువాత, వారు హెచ్చరిక చేసేవారిగా, తమ జాతి వైపునకు మరలిపోయారు.

قَالُوْا يٰقَوْمَنَآ اِنَّا سَمِعْنَا كِتٰبًا اُنْزِلَ مِنْ بَعْدِ مُوْسٰى مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ يَهْدِيْٓ اِلَى الْحَقِّ وَاِلٰى طَرِيْقٍ مُّسْتَقِيْمٍ ﴿٣٠﴾

30. వారు (జిన్నాతులు) ఇలా అన్నారు: "ఓ మా జాతివారలారా! వాస్తవంగా మేము మూసా తరువాత అవతరింపజేయబడిన ఒక గ్రంథాన్ని విన్నాము. అది దానికిపూర్వం వచ్చిన దానిని ('తౌరాత్‌ను) ధృవీకరిస్తుంది; సత్యం వైపునకు మరియు ఋజుమార్గం (ఇస్లాం) వైపునకు మార్గదర్శకత్వం చేస్తుంది.[1]

يٰقَوْمَنَآ اَجِيْبُوْا دَاعِيَ اللّٰهِ وَاٰمِنُوْا بِهٖ يَغْفِرْ لَكُمْ مِّنْ ذُنُوْبِكُمْ وَيُجِرْكُمْ مِّنْ عَذَابٍ اَلِيْمٍ ﴿٣١﴾

31. "మా జాతి వారలారా! అల్లాహ్ వైపునకు పిలిచే వానిని అనుసరించండి. మరియు ఆయన (అల్లాహ్) ను విశ్వసించండి. ఆయన మీ పాపాలను క్షమిస్తాడు మరియు మిమ్మల్ని బాధాకరమైన శిక్షనుండి కాపాడుతాడు.

وَمَنْ لَّا يُجِبْ دَاعِيَ اللّٰهِ فَلَيْسَ بِمُعْجِزٍ فِي الْاَرْضِ وَلَيْسَ لَهٗ مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءُ ۭ اُولٰۗىِٕكَ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿٣٢﴾

32. "మరియు అల్లాహ్ వైపునకు పిలిచే వానిని అనుసరించనివాడు భూమిలో (అల్లాహ్ నుండి) తప్పించుకోలేడు. మరియు అతడికి, ఆయన తప్ప మరొక సంరక్షకుడు లేడు. అలాంటి వారు స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో పడిఉన్నట్లే!"

اَوَلَمْ يَرَوْا اَنَّ اللّٰهَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ

33. ఏమీ? వారికితెలియదా? నిశ్చయంగా

దారిలో న'ఖ్ల లోయలో సంభవించింది. వివరాలకు చూడండి, 72:1-15. ('స. ముస్లిం, 'స. బు'ఖారీ) ఈ సంఘటన తరువాత జిన్నాతుల రాయబారులు దైవప్రవక్త ('స'అస) దగ్గరికి ఎన్నోసార్లు ఇస్లాం స్వీకరించటానికి, నేర్చుకోవటానికి వచ్చారు. (ఇబ్నె-కసీ'ర్).

1. ప్రవక్తలందరూ మానవులే! జిన్నాతులలో ప్రవక్తలు వచ్చినట్లు ఖుర్ఆన్‌లో, 'స'హీ'హ్ 'హదీస్'లలో లేదు. చూడండి, 16:43, 25:20. ఈ సూరహ్‌లోని ఆయత్‌లతో దైవప్రవక్త ('స'అస) జిన్నాతులకు కూడా ప్రచారంచేశారని తెలుస్తోంది.

www.Quranpdf.blogspot.in

وَلَمْ يَعْيَ بِخَلْقِهِنَّ بِقَادِرٍ عَلَىٰٓ أَنْ يُّحْيِيَ الْمَوْتَىٰ
بَلَىٰٓ إِنَّهُۥ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٣٣﴾

ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించిన వాడు అల్లాహ్‌యేనని మరియు ఆయన వారిని సృష్టించటంలో అలసిపోడని, మరణించిన వారిని తిరిగి బ్రతికించగల సామర్థ్యం గలవాడని? (ఎందుకు కలిగిలేడు)! నిశ్చయంగా, ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَيَوْمَ يُعْرَضُ الَّذِينَ كَفَرُوا عَلَى النَّارِ أَلَيْسَ هَٰذَا
بِالْحَقِّ قَالُوا بَلَىٰ وَرَبِّنَا قَالَ فَذُوقُوا الْعَذَابَ
بِمَا كُنْتُمْ تَكْفُرُونَ ﴿٣٤﴾

34. మరియు సత్యాన్ని తిరస్కరించిన వారిని నరకాగ్ని ముందు ప్రవేశపెట్టబడే రోజు వారితో ఇలా ప్రశ్నించడం జరుగుతుంది: "ఏమీ? ఇది సత్యం కాదా?" అని. వారంటారు: "ఎందుకు కాదు! మా ప్రభువు సాక్షిగా (ఇది సత్యమే!)" వారితో అనబడుతుంది: "అయితే, మీరు తిరస్కరిస్తూవున్న దానికి గానూ ఈ శిక్షను రుచిచూడండి!"

فَاصْبِرْ كَمَا صَبَرَ أُولُوا الْعَزْمِ مِنَ الرُّسُلِ
وَلَا تَسْتَعْجِلْ لَّهُمْ كَأَنَّهُمْ يَوْمَ يَرَوْنَ
مَا يُوعَدُونَ لَمْ يَلْبَثُوٓا إِلَّا سَاعَةً مِّنْ نَّهَارٍ
بَلَٰغٌ فَهَلْ يُهْلَكُ إِلَّا الْقَوْمُ الْفَٰسِقُونَ ﴿٣٥﴾

35. కావున నీవు (ఓ ప్రవక్తా!) సహనం వహించు! దృఢసంకల్పంగల ప్రవక్తలు సహనంవహించినట్లు; మరియు వారి విషయంలో తొందరపడకు. నిశ్చయంగా, వారికి వాగ్దానం చేయబడిన (శిక్షను) వారు చూసిన రోజు; వారు (ఈ ప్రపంచంలో) దినంలోని ఒక ఘడియ కంటే ఎక్కువకాలం గడపలేదని అనుకుంటారు. (ఇదే మా) సందేశం! అలాంటప్పుడు, దుష్టులు (ఫాసిఖూన్) గాక, ఇతరులు నశింపజేయబడతారా?

www.Quranpdf.blogspot.in

47. సూరహ్ ముహమ్మద్

سُوْرَةُ مُحَمَّدٍ

ఈ సూరహ్ మరొక పేరు **అల్-ఖితాల్** అని కూడా ఉంది. దైవప్రవక్త (స'అస) పేరు **2వ ఆయత్**లో వచ్చింది. ఇది మొదటి మదీనా కాలపు సూరాహ్‌లలోనిది. ఇందులో **38 ఆయతులు** ఉన్నాయి. ఇంతవరకు 5/6వ భాగం ఖుర్ఆన్ పూర్తిఅయ్యింది. ఈ మిగిలిన 1/6వ భాగంలో చిన్నచిన్న సూరాహ్‌లు ఉన్నాయి. ఈ వరుసలో 3 సూరాహ్‌లు ఉన్నాయి.

ముహమ్మద్ (స'అస) పేరు ఖుర్ఆన్‌లో 4 సార్లు వచ్చింది. ఇక్కడ, 3:144, 33:40, మరియు 48:29లలో. **అహ్మద్** (స'అస) అని, ఒకేసారి 61:6లో వచ్చింది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اَلَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ اَضَلَّ اَعْمَالَهُمْ ۝١

1. ఎవరైతే సత్యాన్ని తిరస్కరించి (ఇతరులను) అల్లాహ్ మార్గంనుండి నిరోధించారో, వారి కర్మలను ఆయన (అల్లాహ్) నిష్ఫలంచేశాడు.

وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَاٰمَنُوْا بِمَا نُزِّلَ عَلٰى مُحَمَّدٍ وَّهُوَ الْحَقُّ مِنْ رَّبِّهِمْ كَفَّرَ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَاَصْلَحَ بَالَهُمْ ۝٢

2. మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తూ - **ముహమ్మద్** మీద అవతరింపజేయబడిన దానిని - తమ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యమని నమ్మారో! వారి పాపాలను ఆయన తుడిచివేశాడు మరియు వారి స్థితిని బాగుపరిచాడు.

ذٰلِكَ بِاَنَّ الَّذِيْنَ كَفَرُوا اتَّبَعُوا الْبَاطِلَ وَاَنَّ الَّذِيْنَ اٰمَنُوا اتَّبَعُوا الْحَقَّ مِنْ رَّبِّهِمْ كَذٰلِكَ يَضْرِبُ اللّٰهُ لِلنَّاسِ اَمْثَالَهُمْ ۝٣

3. ఇలా ఎందుకు జరిగిందంటే! వాస్తవానికి అవిశ్వాసులు అసత్యాన్ని అనుసరించారు మరియు విశ్వసించిన వారు తమప్రభువు తరఫునుండి వచ్చిన సత్యాన్ని అనుసరించారు. ఈ విధంగా అల్లాహ్! ప్రజలకు ఉదాహరణల ద్వారా (వారిస్థానం) తెలియజేస్తున్నాడు.

فَاِذَا لَقِيْتُمُ الَّذِيْنَ كَفَرُوْا فَضَرْبَ الرِّقَابِ حَتّٰٓى اِذَآ

4. కావున మీరు సత్యతిరస్కారులను (యుద్ధంలో) ఎదుర్కొన్నప్పుడు,[1] వారిపై

1. ప్రతి మానవునికి తనకు నచ్చిన ధర్మాన్ని అనుసరించే హక్కు ఉంది. ధర్మ విషయంలో బలవంతం లేదు, చూడండి 2:256. కావున ఎవరైనా మీ ఇస్లాం ధర్మపాలన కారణంగా మీపై దౌర్జన్యాలు

www.Quranpdf.blogspot.in

اَثۡخَنۡتُمُوۡهُمۡ فَشُدُّوا الۡوَثَاقَ ۙ فَاِمَّا مَنًّۢا بَعۡدُ وَاِمَّا فِدَآءً حَتّٰى تَضَعَ الۡحَرۡبُ اَوۡزَارَهَا ۛۚ ذٰ لِكَ ؕ وَلَوۡ يَشَآءُ اللّٰهُ لَانۡتَصَرَ مِنۡهُمۡ وَلٰـكِنۡ لِّيَبۡلُوَا۟ بَعۡضَكُمۡ بِبَعۡضٍ ؕ وَالَّذِيۡنَ قُتِلُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ فَلَنۡ يُّضِلَّ اَعۡمَالَهُمۡ ‏﴿۴﴾

ప్రాబల్యం పొందేవరకు, వారి మెడలపై కొట్టండి. ఆ తరువాత వారిని గట్టిగా బంధించండి, (యుద్ధం ముగిసిన) తరువాత వారిని కనికరించి వదలిపెట్టండి, లేదా పరిహారధనం తీసుకొని వదలిపెట్టండి.[1] (మీతో) యుద్ధం చేసేవారు తమ ఆయుధాలను పడవేసేవరకు (వారితో పోరాడండి). ఇది మీరు చేయవలసిన పని. అల్లాహ్ తలుచుకుంటే ఆయన వారికి ప్రతీకారం చేసేవాడు, కాని మిమ్మల్ని ఒకరిద్వారా మరొకరిని పరీక్షించటానికి (ఆయన ఇలా చేశాడు). మరియు ఎవరైతే అల్లాహ్ మార్గంలో చంపబడ్డారో, అలాంటివారి కర్మలను ఆయన వ్యర్థంచేయడు.

سَيَهۡدِيۡهِمۡ وَيُصۡلِحُ بَالَهُمۡ‏ ﴿۵﴾

5. ఆయన వారికి మార్గదర్శకత్వంచేస్తాడు మరియు వారి స్థితిని చక్కబరుస్తాడు.

وَيُدۡخِلُهُمُ الۡجَـنَّةَ عَرَّفَهَا لَهُمۡ‏ ﴿۶﴾

6. మరియు వారికి తెలియజేసియున్న, స్వర్గంలోకి వారిని ప్రవేశింపజేస్తాడు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡۤا اِنۡ تَـنۡصُرُوا اللّٰهَ يَنۡصُرۡكُمۡ وَيُثَبِّتۡ اَقۡدَامَكُمۡ‏ ﴿۷﴾

7. ఓ విశ్వాసులారా! ఒకవేళ మీరు అల్లాహ్‌కు (ఆయన మార్గంలో) సహాయపడితే, ఆయన మీకు సహాయంచేస్తాడు మరియు మీ పాదాలను స్థిరపరుస్తాడు.[2]

وَالَّذِيۡنَ كَفَرُوۡا فَتَعۡسًا لَّهُمۡ وَاَضَلَّ اَعۡمَالَهُمۡ‏ ﴿۸﴾

8. ఇకపోతే సత్యాన్ని తిరస్కరించినవారికి వినాశం తప్పదు. మరియు (అల్లాహ్) వారి కర్మలు వ్యర్థం చేస్తాడు.

చేస్తే! మీరు ఇస్లాంపై నడవకుండా మీ స్వాతంత్ర్యాన్ని భంగపరిస్తే, వారితో మీ మానప్రాణాల రక్షణ మరియు మీ ఇస్లాంధర్మ రక్షణకై, వారిని పూర్తిగా అణగద్రొక్కేవరకు, లేదా వారిని ఖైదీలుగా చేసుకొనే వరకు, వారితో భయంకరంగా పోరాడమే జిహాద్. వారిపై ప్రాబల్యం వహించిన తరువాత వారిని బంధించండి. యుద్ధం ముగిసిన తరువాత వారిలో మంచితనం చూస్తే వారిని కనికరించి, లేదా పరిహారం తీసుకొని వదలండి. చూడండి, 2:190-191. ఇంకా చూడండి, జిహాద్‌ను గురించి అవతరింపజేయబడిన మొట్టమొదటి ఆయత్‌లకు, 22:39-40.

1. పరిహారధనానికి బదులుగా యుద్ధ ఖైదీలను పరస్పరం మార్పిడి కూడా చేసుకోవచ్చు.

2. చూడండి, 22:40.

www.Quranpdf.blogspot.in

ذٰلِكَ بِاَنَّهُمْ كَرِهُوْا مَاۤ اَنْزَلَ اللّٰهُ فَاَحْبَطَ اَعْمَالَهُمْ ۝٩

9. ఇది ఎందుకంటే వాస్తవానికి, వారు అల్లాహ్ అవతరింపజేసిన దానిని అసహ్యించుకున్నారు, కావున ఆయన వారి కర్మలను విఫలం చేశాడు.[1] (1/4)

اَفَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۚ دَمَّرَ اللّٰهُ عَلَيْهِمْ ۫ وَلِلْكٰفِرِيْنَ اَمْثَالُهَا ۝١٠

10. * ఏమీ? వారు భూమిలో సంచరించి చూడలేదా? వారికి పూర్వం గతించిన వారి పర్యవసానం ఏమయిందో? అల్లాహ్ వారిని నిర్మూలించాడు. మరియు సత్యతిరస్కారులకు అలాంటిగతే పట్టబోతోంది.[2]

ذٰلِكَ بِاَنَّ اللّٰهَ مَوْلَى الَّذِيْنَ اٰمَنُوْا وَاَنَّ الْكٰفِرِيْنَ لَا مَوْلٰى لَهُمْ ۝١١

11. ఇది ఎందుకంటే! నిశ్చయంగా, విశ్వసించిన వారి సంరక్షకుడు అల్లాహ్! మరియు నిశ్చయంగా, సత్యతిరస్కారులకు సంరక్షకుడు ఎవ్వడూ లేడు.[3]

اِنَّ اللّٰهَ يُدْخِلُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۗ وَالَّذِيْنَ كَفَرُوْا يَتَمَتَّعُوْنَ وَيَاْكُلُوْنَ كَمَا تَاْكُلُ الْاَنْعَامُ وَالنَّارُ مَثْوًى لَّهُمْ ۝١٢

12. నిశ్చయంగా, అల్లాహ్! విశ్వసించి సత్కార్యాలు చేసేవారిని స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. వాటి క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. మరియు సత్యాన్ని తిరస్కరించి భోగభాగ్యాలలో మునిగి ఉండి పశువుల మాదిరిగా తింటున్నవారి నివాసం నరకాగ్నియే అవుతుంది.[4]

---

1. కర్మలంటే ఇక్కడ సత్యతిరస్కారుల సత్కర్మలు విఫలమవుతాయి. విశ్వాసం లేనిదే ఎన్ని పుణ్యకార్యాలు చేసినా అవి విఫలమే అవుతాయి. పరలోకంలో వాటికి ఎలాంటి మంచి ఫలితం దొరకదు. సత్యతిరస్కారుల గమ్యస్థానం నరకమే.

2. చూడండి, 6:10.

3. ఉ'హుద్ యుద్ధంలో మక్కా ముష్రిక్‌లు తమకు కొంత ప్రాబల్యం దొరికినందుకు: 'అ'అలు హుబల్' - హుబల్‌కు జై! అని, అంటే! విశ్వాసులు: 'అల్లాహు అ'అలావ అజల్లు.' - అల్లాహ్ మహోన్నతుడు, గొప్పస్థానం గలవాడు. అని అన్నారు. మరియు ముష్రికులు: 'లనల్ 'ఉ'జ్జా వలా 'ఉ'జ్జాలకుమ్' - 'ఉ'జ్జా మాతోపాటు ఉన్నాడు, 'ఉ'జ్జా మీతోలేడు. అని, అంటే! ముస్లింలు: 'అల్లాహు మౌలానా వలా మౌలా లకుమ్' - అల్లాహ్ (సు.తా.) మా సంరక్షకుడు, మీ సంరక్షకుడు ఎవ్వడూ లేడు! అని అన్నారు. ('స. బు'ఖారీ).

4. సత్యతిరస్కారులకు, తమ ఐహిక జీవితానికే ప్రాధాన్యతనివ్వటం, అంటే కడుపు నింపు కోవటం మరియు లైంగిక అవసరాలను పూర్తి చేసుకోవటమే ప్రధానమైనది. వీరు పరలోక జీవితం గురించి పూర్తిగా అంధకారంలో పడిఉన్నారు.

www.Quranpdf.blogspot.in

وَكَأَيِّن مِّن قَرْيَةٍ هِيَ أَشَدُّ قُوَّةً مِّن قَرْيَتِكَ الَّتِي
أَخْرَجَتْكَ أَهْلَكْنَاهُمْ فَلَا نَاصِرَ لَهُمْ ﴿١٣﴾

13. మరియు (ఓ ము'హమ్మద్!) నిన్ను బహిష్కరించిన నగరంకంటే బలమైన ఎన్నో నగరాలను మేము నాశనంచేశాము వారికి సహాయపడే వాడెవ్వడూ లేకపోయాడు.[1]

أَفَمَن كَانَ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّهِ كَمَن زُيِّنَ لَهُ سُوءُ
عَمَلِهِ وَاتَّبَعُوا أَهْوَاءَهُم ﴿١٤﴾

14. ఏమీ? తన ప్రభువు తరఫునుండి వచ్చిన స్పష్టమైన మార్గంమీద ఉన్నవాడు, తమ దుష్కార్యాలను మనోహరమైనవిగా భావించి, తమ మనోవాంఛలను అనుసరించే వారితో సమానుడు కాగలడా?

مَّثَلُ الْجَنَّةِ الَّتِي وُعِدَ الْمُتَّقُونَ ۖ فِيهَا أَنْهَارٌ مِّن
مَّاءٍ غَيْرِ آسِنٍ وَأَنْهَارٌ مِّن لَّبَنٍ لَّمْ يَتَغَيَّرْ طَعْمُهُ وَأَنْهَارٌ
مِّنْ خَمْرٍ لَّذَّةٍ لِّلشَّارِبِينَ وَأَنْهَارٌ مِّنْ عَسَلٍ
مُّصَفًّى ۖ وَلَهُمْ فِيهَا مِن كُلِّ الثَّمَرَاتِ وَمَغْفِرَةٌ مِّن
رَّبِّهِمْ ۖ كَمَنْ هُوَ خَالِدٌ فِي النَّارِ وَسُقُوا مَاءً حَمِيمًا
فَقَطَّعَ أَمْعَاءَهُمْ ﴿١٥﴾

15. భయభక్తులు గలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గం యొక్క ఉదాహరణ ఇలావుంది: అందులో వాసన మరియు రంగు మారని నీటి సెలయేళ్ళు ఉంటాయి మరియు రుచిమారని పాలకాలువలు ఉంటాయి[2] మరియు అందులో త్రాగేవారికి మధురంగా వుండే మద్యపానపు కాలువలు ఉంటాయి మరియు అందులో శుద్ధమైన తేనె కాలువలుంటాయి. మరియు వారికొరకు అందులో అన్నిరకాల మంచి ఫలాలు మరియు వారి ప్రభువు నుండి క్షమాపణ కూడా వుంటాయి.[3] ఇలాంటి వాడు - నరకాగ్నిలో శాశ్వతంగా వుండి సలసలకాగే నీటిని[4] త్రాగేందుకు ఇవ్వబడి, దానితో ప్రేగులు కోయబడినట్లు బాధపడేవానితో - సమానుడు కాగలడా?

وَمِنْهُم مَّن يَسْتَمِعُ إِلَيْكَ حَتَّىٰ إِذَا خَرَجُوا مِنْ

16. మరియు (ఓ ము'హమ్మద్!) వారి

---

1. ఈ ఆయత్ దైవప్రవక్త ('స'అస) యొక్క మక్కా నుండి మదీనా ప్రస్థానం చేసిన మొదటి రాత్రి అవతరింపజేయబడింది. ('తబరీ - ఇబ్నె-'అబ్బాస్, కథనం) ఇంకా చూడండి, 6:131.
2. చూడండి, 37:45-47 మరియు 56:19.
3. మీరు ఎప్పుడు ప్రార్థించినా జన్నతుల్ఫిర్దౌస్ కొరకే ప్రార్థించండి. అది స్వర్గాలలో అన్నిటికంటే ఉత్తమమైనది. దానినుంచే స్వర్గపు సెలయేర్లు ప్రారంభమవుతాయి. మరియు దానిపైననే అనంతకరుణామయుని సింహాసనం ('అర్ష్) ఉంది. ('స.బు'ఖారీ).
4. చూడండి, 6:70.

www.Quranpdf.blogspot.in

عِندِكَ قَالُوا لِلَّذِينَ أُوتُوا الْعِلْمَ مَاذَا قَالَ آنِفًا ۚ أُولَٰئِكَ الَّذِينَ طَبَعَ اللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ وَاتَّبَعُوا أَهْوَاءَهُمْ ﴿١٦﴾

(కపటవిశ్వాసుల)లో నీ మాటలను చెవియొగ్గి వినేవారు కొందరున్నారు.[1] కాని వారు నీ దగ్గరనుండి వెళ్ళిపోయిన తరువాత, జ్ఞాన వంతులను ఇలా ప్రశ్నిస్తారు: "అతను చెప్పినదేమిటీ?" వీరే! అల్లాహ్ హృదయాల మీద ముద్రవేసిన వారు మరియు వీరే తమ మనోవాంఛలను అనుసరించే వారు.[2]

وَالَّذِينَ اهْتَدَوْا زَادَهُمْ هُدًى وَآتَاهُمْ تَقْوَاهُمْ ﴿١٧﴾

17. మరియు మార్గదర్శకత్వం పొందిన వారికి ఆయన (అల్లాహ్) ఇంకా ఎక్కువగా సన్మార్గం చూపుతాడు మరియు వారి దైవభీతిని వృద్ధిచేస్తాడు.

فَهَلْ يَنظُرُونَ إِلَّا السَّاعَةَ أَن تَأْتِيَهُم بَغْتَةً ۖ فَقَدْ جَاءَ أَشْرَاطُهَا ۚ فَأَنَّىٰ لَهُمْ إِذَا جَاءَتْهُمْ ذِكْرَاهُمْ ﴿١٨﴾

18. ఏమీ? ఇప్పుడు వారు అంతిమఘడియ అకస్మాత్తుగా రావాలని ఎదురుచూస్తున్నారా? వాస్తవానికి, దాని చిహ్నాలు కూడా వచ్చేశాయి.[3] అది వచ్చిపడితే, ఇక వారికి హితోపదేశం స్వీకరించే అవకాశం ఎక్కడ ఉంటుంది?

فَاعْلَمْ أَنَّهُ لَا إِلَٰهَ إِلَّا اللَّهُ وَاسْتَغْفِرْ لِذَنبِكَ وَلِلْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ ۗ وَاللَّهُ يَعْلَمُ مُتَقَلَّبَكُمْ وَمَثْوَاكُمْ ﴿١٩﴾

19. కావున (ఓ ము'హమ్మద్) తెలుసుకో! నిశ్చయంగా, అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. కావున నీ పాపాలకు మరియు విశ్వాస స్త్రీల కొరకు మరియు విశ్వాస పురుషుల కొరకు కూడా క్షమాపణ వేడుకో![4] మరియు అల్లాహ్‌కు మీ కార్యకలాపాలు మరియు మీ (అంతిమ) నివాసం కూడా తెలుసు.

---

1. చూడండి, 6:25 మరియు 10:42-43.

2. చూడండి, 2:7.

3. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'నా కాలం మరియు పునరుత్థానదినం ఈ రెండు వ్రేళ్ళవలే ఉన్నాయి.' అంటూ అతను ('స'అస) తన రెండు వ్రేళ్ళను చూపుతూ అన్నారు: 'ఏ విధంగానైతే ఒక వ్రేలు మరొక వ్రేలుతో కొద్ది మాత్రమే పొడవుగా ఉందో, అదేవిధంగా పునరుత్థాన దినం నా తరువాత కొంత కాలంలోనే రానున్నది.' ('స. బు'ఖారీ).

4. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ప్రజలారా! అల్లాహ్ (సు.తా.) సన్నిధిలో, పశ్చాత్తాపపడుతూ క్షమాపణలు వేడుకుంటూ ఉండండి. నేను కూడా అల్లాహ్ (సు.తా.) సన్నిధిలో ప్రతిరోజూ డెబ్భై కంటే ఎక్కువసార్లు పశ్చాత్తాపపడుతూ క్షమాపణవేడుకుంటూ ఉంటాను.' ('స. బు'ఖారీ)

www.Quranpdf.blogspot.in

وَيَقُولُ الَّذِينَ آمَنُوا لَوْلَا نُزِّلَتْ سُورَةٌ ۖ فَإِذَا أُنزِلَتْ سُورَةٌ مُّحْكَمَةٌ وَذُكِرَ فِيهَا الْقِتَالُ ۙ رَأَيْتَ الَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ يَنظُرُونَ إِلَيْكَ نَظَرَ الْمَغْشِيِّ عَلَيْهِ مِنَ الْمَوْتِ ۖ فَأَوْلَىٰ لَهُمْ ﴿٢٠﴾

20. మరియు విశ్వసించిన వారు ఇలా అంటున్నారు: "(యద్ధంచేయమని ఆదేశిస్తూ) ఒక సూరహ్ ఎందుకు అవతరింప జేయబడలేదు?"[1] కాని ఇప్పుడు యుద్ధం చేయమని నిర్దేశిస్తూ ఒక సూరహ్ అవతరింపజేయబడితే తమ హృదయాలలో వ్యాధి ఉన్నవారు, మరణం ఆవహించిన వారివలే నీ వైపునకు చూడటాన్ని, నీవు గమనిస్తావు.[2] కాని అది వారికే మేలైనదై ఉండేది -

طَاعَةٌ وَقَوْلٌ مَّعْرُوفٌ ۚ فَإِذَا عَزَمَ الْأَمْرُ فَلَوْ صَدَقُوا اللَّهَ لَكَانَ خَيْرًا لَّهُمْ ﴿٢١﴾

21. ఆజ్ఞాపాలన చేయటం మరియు మంచి మాటలు పలుకటం. ఒకవేళ (జిహాద్ కొరకు) దృఢమైన నిర్ణయం తీసుకోబడినప్పుడు, వారు అల్లాహ్ విషయంలో సత్యవంతులుగా ఉన్నట్లయితే వారికే మేలు జరిగేది.

فَهَلْ عَسَيْتُمْ إِن تَوَلَّيْتُمْ أَن تُفْسِدُوا فِي الْأَرْضِ وَتُقَطِّعُوا أَرْحَامَكُمْ ﴿٢٢﴾

22. (వారితో ఇలా అను): "ఏమీ? మీరు (అల్లాహ్) ఆజ్ఞాపాలనకు విముఖులై, మరల భూమిలో సంక్షోభం రేకెత్తిస్తూ మీ బంధుత్వాలను తెంపుకుంటారా?"

أُولَٰئِكَ الَّذِينَ لَعَنَهُمُ اللَّهُ فَأَصَمَّهُمْ وَأَعْمَىٰ أَبْصَارَهُمْ ﴿٢٣﴾

23. ఇలాంటి వారినే అల్లాహ్ శపించాడు (బహిష్కరించాడు). వారిని చెవిటివారిగా చేశాడు మరియు వారికండ్లను గ్రుడ్డిచేశాడు.

أَفَلَا يَتَدَبَّرُونَ الْقُرْآنَ أَمْ عَلَىٰ قُلُوبٍ أَقْفَالُهَا ﴿٢٤﴾

24. వారు ఈ ఖుర్ఆన్‌ను గురించి యోచించరా? లేదా వారి హృదయాల మీద తాళాలు పడివున్నాయా?

إِنَّ الَّذِينَ ارْتَدُّوا عَلَىٰ أَدْبَارِهِم مِّن بَعْدِ مَا تَبَيَّنَ لَهُمُ الْهُدَى ۙ الشَّيْطَانُ سَوَّلَ لَهُمْ وَأَمْلَىٰ لَهُمْ ﴿٢٥﴾

25. మార్గదర్శకత్వం స్పష్టమైన తర్వాత కూడా, ఎవరైతే తమ వీపులు త్రిప్పుకొని మరలిపోయారో! నిశ్చయంగా, షైతాన్ (వారి చేష్టలను) వారికి మంచివిగా చూపాడు మరియు

---

1. ఈ సూరహ్ 22:39 కంటే ముందు అవతరింపజేయబడింది.

2. చూడండి, 4:77 ఇటువంటి వాక్యానికి.

www.Quranpdf.blogspot.in

(అల్లాహ్) వారికి వ్యవధినిచ్చాడు.

26. ఇది ఎందుకంటే, వాస్తవానికి వారు, అల్లాహ్ అవతరింపజేసిన దానిని అసహ్యించుకునేవారితో ఇలా అన్నారు: "మేము కొన్ని విషయాలలో మిమ్మల్ని అనుసరిస్తాము." కాని అల్లాహ్‌కు వారి రహస్యాలోచనల గురించి బాగా తెలుసు.[1]

ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا لِلَّذِينَ كَرِهُوا مَا نَزَّلَ اللَّهُ سَنُطِيعُكُمْ
فِي بَعْضِ الْأَمْرِ ۖ وَاللَّهُ يَعْلَمُ إِسْرَارَهُمْ ﴿٢٦﴾

27. అయితే దేవదూతలు వారి ఆత్మలను వశపరచుకొని, వారి ముఖాలమీద మరియు వీపులమీద కొడుతూ వారిని తీసుకు వెళ్ళేటప్పుడు వారి పరిస్థితి ఎలా ఉంటుంది?[2]

فَكَيْفَ إِذَا تَوَفَّتْهُمُ الْمَلَائِكَةُ يَضْرِبُونَ وُجُوهَهُمْ
وَأَدْبَارَهُمْ ﴿٢٧﴾

28. ఇది వాస్తవానికి, వారు అల్లాహ్‌కు ఆగ్రహం కలిగించే విధానాన్ని అనుసరించినందుకు మరియు ఆయన సమ్మతించే మార్గాన్ని అసహ్యించుకున్నందుకు! కావున ఆయన వారి కర్మలను వృథాచేశాడు.

ذَٰلِكَ بِأَنَّهُمُ اتَّبَعُوا مَا أَسْخَطَ اللَّهَ وَكَرِهُوا رِضْوَانَهُ
فَأَحْبَطَ أَعْمَالَهُمْ ﴿٢٨﴾

29. ఏమీ? తమ హృదయాలలో వ్యాధి ఉన్నవారు, అల్లాహ్ వారి ద్వేషాన్ని బయట పెట్టడని భావిస్తున్నారా?[3]

أَمْ حَسِبَ الَّذِينَ فِي قُلُوبِهِمْ مَرَضٌ أَنْ لَنْ
يُخْرِجَ اللَّهُ أَضْغَانَهُمْ ﴿٢٩﴾

30. మరియు మేము తలచుకుంటే, వారిని నీకు చూపేవారం; వారి లక్షణాలనుబట్టి నీవు వారిని తెలుసుకోగలవు. మరియు వారు మాట్లాడే రీతిని బట్టి, వారిని నీవు తప్పక తెలుసుకోగలవు. మరియు అల్లాహ్‌కు మీ కర్మలు బాగా తెలుసు.

وَلَوْ نَشَاءُ لَأَرَيْنَاكَهُمْ فَلَعَرَفْتَهُمْ بِسِيمَاهُمْ ۚ وَلَتَعْرِفَنَّهُمْ
فِي لَحْنِ الْقَوْلِ ۚ وَاللَّهُ يَعْلَمُ أَعْمَالَكُمْ ﴿٣٠﴾

31. మరియు నిశ్చయంగా, మీలో ధర్మ యుద్ధం చేసే వారెవరో మరియు సహనం

وَلَنَبْلُوَنَّكُمْ حَتَّىٰ نَعْلَمَ الْمُجَاهِدِينَ مِنْكُمْ وَالصَّابِرِينَ

---

1. చూడండి, 4:81.

2. ఇటువంటి వాక్యాల కోసం చూడండి, 6:93 మరియు 8:50.

3. అ'ద్'గానున్: 'ది'గ్నున్ యొక్క బహువచనం. ద్వేషం, పగ, ఆసహ్యం, ఏవగింపు.

www.Quranpdf.blogspot.in

وَنَبْلُوَا۟ أَخْبَارَكُمْ ٣١

వహించే వారెవరో! తెలుసుకోనంత వరకు మేము మిమ్మల్ని తప్పక పరీక్షిస్తాము.[1] మరియు మేము మీ ప్రతిజ్ఞావచనాలను కూడా పరీక్షిస్తాము.

إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ وَصَدُّوا۟ عَن سَبِيلِ ٱللَّهِ وَشَآقُّوا۟ ٱلرَّسُولَ مِنۢ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمُ ٱلْهُدَىٰ لَن يَضُرُّوا۟ ٱللَّهَ شَيْـًٔا وَسَيُحْبِطُ أَعْمَٰلَهُمْ ٣٢

32. నిశ్చయంగా, మార్గదర్శకత్వం స్పష్టంగా తెలిసిన తర్వాత కూడా, సత్యాన్ని తిరస్కరించి ప్రజలను అల్లాహ్ మార్గంనుండి నిరోధిస్తూ, ప్రవక్తతో విరోధం కలిగివున్నవారు,[2] అల్లాహ్‌కు ఏ మాత్రం నష్టం కలిగించలేరు. కాని ఆయన వారి కర్మలను నిష్ఫలం చేయగలడు. (3/8)

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ وَلَا تُبْطِلُوٓا۟ أَعْمَٰلَكُمْ ٣٣

33. * ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు అల్లాహ్‌కు విధేయులై ఉండండి మరియు ప్రవక్తను అనుసరించండి మరియు మీ కర్మలను వ్యర్థం చేసుకోకండి.[3]

إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ وَصَدُّوا۟ عَن سَبِيلِ ٱللَّهِ ثُمَّ مَاتُوا۟ وَهُمْ كُفَّارٌ فَلَن يَغْفِرَ ٱللَّهُ لَهُمْ ٣٤

34. నిశ్చయంగా, సత్యాన్ని తిరస్కరిస్తూ ప్రజలను అల్లాహ్ మార్గం నుండి నిరోధిస్తూ వుండి, సత్యతిరస్కారులుగానే మరణించిన వారిని అల్లాహ్ ఎంత మాత్రం క్షమించడు.

فَلَا تَهِنُوا۟ وَتَدْعُوٓا۟ إِلَى ٱلسَّلْمِ وَأَنتُمُ ٱلْأَعْلَوْنَ وَٱللَّهُ مَعَكُمْ وَلَن يَتِرَكُمْ أَعْمَٰلَكُمْ ٣٥

35. కావున మీరు (ధర్మయుద్ధంలో) ధైర్యాన్ని వీడకండి మరియు సంధికొరకు అడగకండి మరియు మీరే ప్రాబల్యం వహిస్తారు.[4] మరియు అల్లాహ్ మీకు తోడుగా ఉన్నాడు మరియు ఆయన మీ కర్మలను వృథా కానివ్వడు.

---

1. చూడండి, 3:140.
2. చూడండి, 8:13 మరియు 2:190.
3. చూడండి, 53:32 ఎన్ని మంచి పనులు చేసినా అవి అల్లాహ్ (సు.తా.) మరియు ఆయన ప్రవక్త ('స'అస) విధేయతల పరిధి నుండి బయట ఉంటే అవి వ్యర్థమే అవుతాయి.
4. చూడండి, 3:139 కాని మీరు మీ శత్రువులకంటే బలహీనులుగా ఉన్నారనుకుంటే సంధి చేసుకోవచ్చు. దైవప్రవక్త ('స'అస) మక్కా ముష్రికులతో హుదైబియాలో పది సంవత్సరాల సంధి చేసుకొన్నారు.

www.Quranpdf.blogspot.in

إِنَّمَا الْحَيَاةُ الدُّنْيَا لَعِبٌ وَلَهْوٌ وَإِن تُؤْمِنُوا وَتَتَّقُوا يُؤْتِكُمْ أُجُورَكُمْ وَلَا يَسْأَلْكُمْ أَمْوَالَكُمْ ۝٣٦

36. నిశ్చయంగా, ఈ ప్రాపంచిక జీవితం ఒక ఆట మరియు కాలక్షేపం మాత్రమే. ఒకవేళ మీరు విశ్వసించి దైవభీతి కలిగి ఉన్నట్లయితే, ఆయన మీకు మీ ప్రతిఫలం ఇస్తాడు. మరియు మీ నుండి ధనాన్ని కూడా అడగడు.[1]

إِن يَسْأَلْكُمُوهَا فَيُحْفِكُمْ تَبْخَلُوا وَيُخْرِجْ أَضْغَانَكُمْ ۝٣٧

37. ఒకవేళ ఆయన దానిని (ధనాన్నే) అడిగితే మరియు దానికొరకు గట్టిపట్టు పట్టితే, మీరు పిసినారితనం చూపితే, ఆయన మీ ద్వేషాన్ని బయటపెట్టేవాడు.

هَا أَنتُمْ هَٰؤُلَاءِ تُدْعَوْنَ لِتُنفِقُوا فِي سَبِيلِ اللَّهِ فَمِنكُم مَّن يَبْخَلُ ۖ وَمَن يَبْخَلْ فَإِنَّمَا يَبْخَلُ عَن نَّفْسِهِ ۚ وَاللَّهُ الْغَنِيُّ وَأَنتُمُ الْفُقَرَاءُ ۚ وَإِن تَتَوَلَّوْا يَسْتَبْدِلْ قَوْمًا غَيْرَكُمْ ثُمَّ لَا يَكُونُوا أَمْثَالَكُم ۝٣٨

38. ఇదిగో చూడండి! వారు మీరే! అల్లాహ్ మార్గంలో ఖర్చుచేయండని పిలువబడుతున్న వారు. కాని మీలో కొందరు పిసినారితనం వహిస్తున్నారు. మరియు ఎవడు పిసినారితనం వహిస్తున్నాడో, అతడు నిజానికి తన సొంత విషయంలోనే పిసినారితనం వహిస్తున్నాడు. మరియు అల్లాహ్ స్వయంసమృద్ధుడు మరియు మీరే కొరతగల (పేద) వారు.[2] మరియు మీరు విముఖులైతే ఆయన మీకు బదులుగా ఇతర జాతిని మీ స్థానంలో తేగలడు, అప్పుడు వారు మీలాంటివారై ఉండరు.

---

1. అల్లాహ్ (సు.తా.)కు మీ ధనం అవసరం లేదు. మదీనా కాలపు మొదటి రోజులలోనే 'జకాత్ విధించబడింది. అది ఇస్లాంధర్మాన్ని కాపాడుకోవటానికి దాని ప్రచారానికి మరియు ముస్లింల కుశలతకొరకు వారిసౌకర్యాల కొరకు. 'జకాత్ ఒక సంవత్సరం వరకు జమఉన్న ధనసంపత్తులమీద, 2.5 % మాత్రమే. సంవత్సరం గడిచిన పిదపనే 'జకాత్ ఇవ్వాలి. జకాత్ చెల్లించే వివరాలకు ధర్మవేత్తలను (ఫుఖహాలను) సంప్రదించండి.

2. అల్లాహ్ (సు.తా.) మిమ్మల్ని ఖర్చుచేయమని ప్రోత్సహించేది. మీ ఆత్మశుద్ధి కొరకు, మీ చుట్టు ప్రక్కలలో ఉండే పేదవారి అత్యావసరాలను పూర్తి చేయటానికి మరియు మీరు మీ శత్రువులపై ఆధిక్యతపొందటానికి.

www.Quranpdf.blogspot.in

48. సూరహ్ అల్-ఫత్'హ్

سُورَةُ الفَتْح

ఫ'త్హ్: విజయం. ఈ సమూహపు 3 సూరాహ్‌లలో ఇది 2వది. ఇది 'హుదైబియా ఒప్పందం తరువాత 6వ హి.జ్రీ (628 క్రీ.శ.)లో అవతరింపజేయబడిన మదీనా సూరహ్. ఇందులో **29 ఆయతులు** ఉన్నాయి. దీని పేరు మొదటి ఆయత్‌లో ఉంది. జు'ల్-ఖాఇదహ్ 6వ హి.జ్రీలో దైవప్రవక్త ('స'అస), దాదాపు 1400 అనుచరులతో ఇ'హ్రామ్ ధరించి 'ఉమ్రా కొరకు బయలుదేరుతారు. అది విని, మక్కా ముష్రిక్‌లు, వారి దారికి, అడ్డుపోతారు. అది తెలుసుకొని దైవ ప్రవక్త ('స'అస) బీర్ 'ఉస్ఫాన్ నుండి తమ త్రోవను మార్చి, 'హుదైబియా అనే ప్రాంతం వైపునకు వెళ్ళి అక్కడ ఆగుతారు. 'హుదైబియా జిద్దా-మక్కాల మధ్య 'హరం సరిహద్దుల బయట ఉంది. అక్కడి నుండి తమను 'ఉమ్రా చేసుకోవటానికి అనుమతి అడగటానికి రాయబారిగా 'ఉస్మాన్ బిన్ 'అప్ఫాన్(ర'ది.'అ.)ను మక్కాకు పంపుతారు. అతనిని చంపారని, శత్రువులు వదంతిలేపుతారు. అది విని దైవప్రవక్త ('స'అస) తమ అనుచరులతో (ర'ది.'అన్హుమ్) వాగ్దానం తీసుకుంటారు. దీనినే బై'అతుర్రి'ద్వాన్ అంటారు. ఆ తరువాత 'ఉస్మాన్ (ర'ది.'అ.) తిరిగి వస్తారు. తరువాత మక్కా ముష్రికులతో ఒప్పందం జరుగుతుంది. అందులో: 1) పది సంవత్సరాల వరకు వారిమధ్య ఎలాంటి యుద్ధం జరగకూడదు. 2) ఇరువురు, ఇతర తెగలవారితో, ఎవరితోనైనా స్నేహం చేసుకోవచ్చు. 3) ఒక ఖురైషుడు తన పెద్దవారి అనుమతి లేనిదే ఇస్లాం స్వీకరించి మదీనా వెళ్తే, ఆ పెద్దవారు అడిగితే, అతనిని వారికి అప్పగించాలి. కాని ఎవడైనా ఇస్లాం వదలి మక్కా వెళ్తే వారు అతనిని ముస్లింలకు అప్పగించే అవసరంలేదు. 4) ఆ సంవత్సరం వారు 'ఉమ్రా చేయకుండా తిరిగి వెళ్ళిపోవాలి. వచ్చే సంవత్సరం వారికి 3 రోజుల కొరకు 'ఉమ్రా చేయటానికి మక్కాలోకి వచ్చే అనుమతి ఇవ్వబడుతుంది, మొదలైనవి... మొదట ఈ ఒప్పందం అనుచరుల (ర'ది.'అన్హుమ్) దృష్టిలో మక్కా ముష్రిక్‌లకు లాభదాయకమైనదిగా కనిపించినా! చివరకు, అది మక్కా ముష్రిక్‌లకే దుర్భరమవుతుంది. ఈ ఒప్పందం తరువాత రెండు సంవత్సరాలలోనే ఖురైషులతో స్నేహసంబంధాలు గల బనీ-బక్ర్ తెగవారు, ముస్లింలతో స్నేహంగల బనీ-'ఖు'జా'అ తెగవారి కొందరు వ్యక్తులను మక్కాలో చంపుతారు. దాని ఫలితంగా 8వ హి.జ్రీలో దైవప్రవక్త ('స'అస) పదివేల మందితో మక్కా ఆక్రమణకు బయలుదేరి. మక్కాను ఆక్రమించుకుంటారు. 19 సంవత్సరాలలో చాలా తక్కువ మంది, దాదాపు 3000, మాత్రమే ముస్లింలు అవుతారు. కాని ఈ ఒప్పందం తరువాత ప్రజలు వేల సంఖ్యలో ముస్లింలు అవుతారు. 8వ హి.జ్రీలో 10వేల యుద్ధనిపుణులు తయారవుతారు. మరియు 10వ హి.జ్రీలో లక్షమంది ముస్లింలు దైవప్రవక్త('స'అస)తో 'హజ్జ్ కొరకు పోతారు. మొదట ముస్లింలకు అనుకూలమైనదిగా లేకపోయినా, ఈ ఒప్పందం ముస్లింలకు గొప్ప విజయాన్ని ఇస్తుంది. అందుకనే, ఈ సూరహ్‌కు అల్-ఫ'త్హ్ విజయం అనే పేరు ఇచ్చారు.

www.Quranpdf.blogspot.in

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اِنَّا فَتَحْنَا لَكَ فَتْحًا مُّبِيْنًا ۝١

1. (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా, మేము నీకు స్పష్టమైన విజయాన్ని ప్రసాదించాము,

لِّيَغْفِرَ لَكَ اللّٰهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْۢبِكَ وَمَا تَاَخَّرَ وَيُتِمَّ
نِعْمَتَهٗ عَلَيْكَ وَيَهْدِيَكَ صِرَاطًا مُّسْتَقِيْمًا ۝٢

2. అల్లాహ్! నీ పూర్వపు మరియు భావి కాలపు తప్పులను క్షమించటానికి మరియు నీపై తన అనుగ్రహాన్ని పూర్తిచేయటానికి మరియు నీకు ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేయటానికి;

وَّيَنْصُرَكَ اللّٰهُ نَصْرًا عَزِيْزًا ۝٣

3. మరియు అల్లాహ్! నీకు గొప్ప సహకారంతో సహాయపడటానికి.

هُوَ الَّذِيْٓ اَنْزَلَ السَّكِيْنَةَ فِيْ قُلُوْبِ الْمُؤْمِنِيْنَ
لِيَزْدَادُوْٓا اِيْمَانًا مَّعَ اِيْمَانِهِمْ ۭ وَلِلّٰهِ جُنُوْدُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ۝٤

4. ఆయనే, విశ్వాసుల హృదయాలలో శాంతిని అవతరింపజేశాడు - వారివిశ్వాసంలో మరింత విశ్వాసాన్ని అధికం చేసేందుకు. మరియు ఆకాశాలలోని, భూమిలోని సైన్యాలన్నీ అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

لِّيُدْخِلَ الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَيُكَفِّرَ عَنْهُمْ سَيِّاٰتِهِمْ ۭ
وَكَانَ ذٰلِكَ عِنْدَ اللّٰهِ فَوْزًا عَظِيْمًا ۝٥

5. విశ్వాసులైన పురుషులను మరియు విశ్వాసులైన స్త్రీలను క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేసేందుకు, అందులో వారు శాశ్వతంగా ఉండేందుకు మరియు వారి పాపాలను తొలగించేందుకూను. మరియు అల్లాహ్ దృష్టిలో ఇది ఒక గొప్ప విజయం.

وَّيُعَذِّبَ الْمُنٰفِقِيْنَ وَالْمُنٰفِقٰتِ وَالْمُشْرِكِيْنَ
وَالْمُشْرِكٰتِ الظَّاۗنِّيْنَ بِاللّٰهِ ظَنَّ السَّوْءِ ۭ عَلَيْهِمْ
دَاۗىِٕرَةُ السَّوْءِ ۚ وَغَضِبَ اللّٰهُ عَلَيْهِمْ وَلَعَنَهُمْ
وَاَعَدَّ لَهُمْ جَهَنَّمَ ۭ وَسَاۗءَتْ مَصِيْرًا ۝٦

6. మరియు కపటవిశ్వాసులు (మునాఫిఖీన్) అయిన పురుషులను మరియు కపటవిశ్వాసులైన స్త్రీలను; మరియు బహుదైవారాధకులైన పురుషులను మరియు బహుదైవారాధకులైన స్త్రీలను; అల్లాహ్‌ను గురించి చెడుభావనలు, భావించే వారందరినీ శిక్షించేందుకు. వారిపై చెడు అన్ని వైపులనుండి ఆవరించి ఉంటుంది.

www.Quranpdf.blogspot.in

మరియు అల్లాహ్ యొక్క ఆగ్రహం వారిపై విరుచుకుపడుతుంది. మరియు ఆయన వారిని శపించాడు (బహిష్కరించాడు); మరియు వారికొరకు నరకాన్ని సిద్ధపరచి ఉంచాడు. మరియు అది ఎంత చెడ్డ గమ్యస్థానం!

7. ఆకాశాలలోని మరియు భూమిలోని సైన్యాలన్నీ అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَلِلّٰهِ جُنُودُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَكَانَ اللّٰهُ عَزِيْزًا
حَكِيْمًا ۝٧

8. నిశ్చయంగా, (ఓ ము'హమ్మద్!) మేము నిన్ను సాక్షిగా, శుభవార్తలు అందజేసేవానిగా మరియు హెచ్చరించేవాని గానూ చేసి పంపాము.

اِنَّآ اَرْسَلْنٰكَ شَاهِدًا وَّمُبَشِّرًا وَّنَذِيْرًا ۝٨

9. ఎందుకంటే (ఓ ముస్లింలారా!) మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను విశ్వసించాలనీ మరియు మీరు అతని (ప్రవక్త)తో సహకరించాలనీ మరియు అతనిని గౌరవించాలనీ మరియు ఉదయం మరియు సాయంత్రం ఆయన (అల్లాహ్) పవిత్రతను కొనియాడాలనీ!

لِّتُؤْمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَتُعَزِّرُوْهُ وَتُوَقِّرُوْهُ ۚ
وَتُسَبِّحُوْهُ بُكْرَةً وَّاَصِيْلًا ۝٩

10. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, (నీ చేతిలో చేయివేసి) నీతో శపథంచేసేవారు, వాస్తవానికి అల్లాహ్‌తో శపథం చేస్తున్నారు.[1] అల్లాహ్ చెయ్యి వారి చేతులమీద ఉంది. ఇక ఎవడు (తన శపథాన్ని) భంగంచేస్తాడో, వాస్తవానికి అతడు తన నష్టంకొరకే తన శపథాన్ని భంగంచేస్తాడు. మరియు ఎవడు తన వాగ్దానాన్ని పూర్తిచేస్తాడో, అల్లాహ్ అతనికి గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తాడు.

اِنَّ الَّذِيْنَ يُبَايِعُوْنَكَ اِنَّمَا يُبَايِعُوْنَ اللّٰهَ ۗ يَدُ اللّٰهِ
فَوْقَ اَيْدِيْهِمْ ۚ فَمَنْ نَّكَثَ فَاِنَّمَا يَنْكُثُ عَلٰى نَفْسِهٖ ۚ وَمَنْ
اَوْفٰى بِمَا عٰهَدَ عَلَيْهُ اللّٰهَ فَسَيُؤْتِيْهِ اَجْرًا عَظِيْمًا ۝١٠

---

1. చూడండి, 4:80.

www.Quranpdf.blogspot.in

سَيَقُولُ لَكَ الْمُخَلَّفُونَ مِنَ الْأَعْرَابِ شَغَلَتْنَا
أَمْوَالُنَا وَأَهْلُونَا فَاسْتَغْفِرْ لَنَا ۚ يَقُولُونَ
بِأَلْسِنَتِهِم مَّا لَيْسَ فِي قُلُوبِهِمْ ۚ قُلْ فَمَن يَمْلِكُ
لَكُم مِّنَ اللَّهِ شَيْئًا إِنْ أَرَادَ بِكُمْ ضَرًّا أَوْ أَرَادَ بِكُمْ
نَفْعًا ۚ بَلْ كَانَ اللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿١١﴾

11. వెనుక ఉండిపోయిన ఎడారి వాసు (బద్దూ)లు[1] నీతో ఇలా అంటారు: "మా ఆస్తిపాస్తుల మరియు మా ఆలుబిడ్డల చింత మాకు తీరికలేకుండాచేశాయి. కావున మా క్షమాపణకై ప్రార్థించండి!" వారు తమ హృదయాలలో లేనిది తమ నాలుకలతో పలుకుతున్నారు. వారితో ఇలా అను: "ఒకవేళ అల్లాహ్ మీకు నష్టం చేయదలిస్తే, లేదా లాభం చేయదలిస్తే, ఆయన నుండి మిమ్మల్ని తప్పించగల శక్తి ఎవరికుంది? వాస్తవానికి మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును!

بَلْ ظَنَنتُمْ أَن لَّن يَنقَلِبَ الرَّسُولُ وَالْمُؤْمِنُونَ إِلَىٰ
أَهْلِيهِمْ أَبَدًا وَزُيِّنَ ذَٰلِكَ فِي قُلُوبِكُمْ وَظَنَنتُمْ ظَنَّ
السَّوْءِ وَكُنتُمْ قَوْمًا بُورًا ﴿١٢﴾

12. "అలాకాదు! ప్రవక్త మరియు విశ్వాసులు ఎన్నటికీ - తమ ఆలుబిడ్డల వద్దకు - తిరిగి రాలేరని మీరు భావించారు; మరియు ఇది (ఈ ఆలోచన) మీ హృదయాలకు చాలా నచ్చింది మరియు మీరు చాలా చెడ్డ తలంపులు చేశారు మరియు మీరు అధోగతికి చెందినవారు."

وَمَن لَّمْ يُؤْمِن بِاللَّهِ وَرَسُولِهِ فَإِنَّا أَعْتَدْنَا
لِلْكَافِرِينَ سَعِيرًا ﴿١٣﴾

13. మరియు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను విశ్వసించని సత్యతిరస్కారుల కొరకు మేము నిశ్చయంగా, భగభగ మండే అగ్నిజ్వాలలను సిద్ధపరచి ఉంచాము.

وَلِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ يَغْفِرُ لِمَن يَشَاءُ
وَيُعَذِّبُ مَن يَشَاءُ ۚ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿١٤﴾

14. మరియు భూమ్యాకాశాలపై సామ్రాజ్యాధిపత్యం అల్లాహ్‌దే! ఆయన తాను కోరినవారిని క్షమిస్తాడు మరియు తాను కోరిన వారిని శిక్షిస్తాడు. ఎందుకంటే అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

سَيَقُولُ الْمُخَلَّفُونَ إِذَا انطَلَقْتُمْ إِلَىٰ مَغَانِمَ

15. ఇక మీరు విజయధనాన్ని తీసుకోపటానికి

---

1. 'గిఫార్, ముజైనహ్, జుహైనహ్, అష్జా'అ, అస్లమ్, దయల్ అనే బద్దూ తెగల వారు, సాకులుచెప్పారు. వారు ఆయుధాలు లేకుండా మక్కా వెళ్ళితే ముష్రికులు వారిని చంపవచ్చని భయపడ్డారు. అందుకే దైవప్రవక్త('స'అస)కు 'హుదైబియాహ్ ఒప్పందం చేసుకోవలసి వచ్చింది.

www.Quranpdf.blogspot.in

لِتَأْخُذُوهَا ذَرُونَا نَتَّبِعْكُمْ ۖ يُرِيدُونَ أَن
يُبَدِّلُوا كَلَامَ اللَّهِ ۚ قُل لَّن تَتَّبِعُونَا
كَذَٰلِكُمْ قَالَ اللَّهُ مِن قَبْلُ ۖ فَسَيَقُولُونَ
بَلْ تَحْسُدُونَنَا ۚ بَلْ كَانُوا لَا يَفْقَهُونَ
إِلَّا قَلِيلًا ﴿١٥﴾

పోయినప్పుడు, వెనుక ఉండిపోయిన వారు ఇలా అంటారు: "మమ్మల్ని కూడా మీ వెంట రానివ్వండి."[1] వారు అల్లాహ్ ఉత్తరువును మార్చగోరుతున్నారు.[2] వారితో అను: "మీరు మావెంట రాజాలరు; మీ గురించి అల్లాహ్ ముందే ఈ విధంగా చెప్పాడు." అప్పుడు వారు ఇలా అంటారు: "అది కాదు! మీరు మా మీద అసూయపడుతున్నారు." అలాకాదు! వారు వాస్తవాన్ని అర్థం చేసుకొనగలిగేది చాలా తక్కువ.

قُل لِّلْمُخَلَّفِينَ مِنَ الْأَعْرَابِ سَتُدْعَوْنَ إِلَىٰ قَوْمٍ
أُولِي بَأْسٍ شَدِيدٍ تُقَاتِلُونَهُمْ أَوْ يُسْلِمُونَ ۖ فَإِن
تُطِيعُوا يُؤْتِكُمُ اللَّهُ أَجْرًا حَسَنًا ۖ وَإِن تَتَوَلَّوْا كَمَا
تَوَلَّيْتُم مِّن قَبْلُ يُعَذِّبْكُمْ عَذَابًا أَلِيمًا ﴿١٦﴾

16. వెనుక ఉండిపోయిన ఎడారి వాసు (బద్దూ)లతో ఇలా అను: "ఇకమీద చాలా కఠినంగా పోరాడే వారికి విరుద్ధంగా (యుద్ధం చేసేందుకు) మీరు పిలువబడతారు. అప్పుడు (మీరు చనిపోయే వరకూ) వారితో యుద్ధం చేయవలసి ఉంటుంది, లేదా వారు లొంగిపోయే వరకు. ఒకవేళ మీరు ఆజ్ఞా పాలన చేస్తే, అల్లాహ్ మీకు మంచి ప్రతి ఫలం ఇస్తాడు. ఒకవేళ మీరు ఇంతకు ముందు మరలిపోయినట్లు, మరలిపోతే ఆయన మీకు అత్యంత బాధాకరమైన శిక్ష విధించగలడు."

لَّيْسَ عَلَى الْأَعْمَىٰ حَرَجٌ وَلَا عَلَى الْأَعْرَجِ حَرَجٌ وَلَا
عَلَى الْمَرِيضِ حَرَجٌ ۗ وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ يُدْخِلْهُ
جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۖ وَمَن يَتَوَلَّ يُعَذِّبْهُ
عَذَابًا أَلِيمًا ﴿١٧﴾

17. కాని గ్రుడ్డివానిపై ఎలాంటి నిందలేదు మరియు కుంటివానిపై కూడా ఎలాంటి నింద లేదు మరియు అదేవిధంగా వ్యాధిగ్రస్తునిపై కూడా ఎలాంటి నిందలేదు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపే వారిని,

---

1. ఇక్కడ 'ఖైబర్ యుద్ధ ప్రస్తావన ఉంది. అది 7వ హిజ్రీలో జరిగింది. 'హుదైబియా ఒప్పందం తరువాత సూరహ్ అల్-ఫత్'హ్ అవతరింపజేయబడింది. అది విని 6వ హిజ్రీలో సాకులు చెప్పి మక్కాకు 'ఉమ్రా కొరకు రానివారు - విజయధనపు ఆశతో - 'ఖైబర్ యుద్ధంలో పాల్గొనటానికి అనుమతి అడుగుతారు. అప్పుడు దైవప్రవక్త ('స'అస), కేవలం 6వ హిజ్రీలో 'ఉమ్రా కొరకు మక్కాకు పోయినవారు మాత్రమే 'ఖైబర్‌కు పోవాలని, సెలవిస్తారు.

2. చూడండి, 8:1.

www.Quranpdf.blogspot.in

ఆయన క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. మరియు వెనుదిరిగిన వానికి ఆయన బాధా కరమైన శిక్ష విధిస్తాడు. (1/2)

لَقَدْ رَضِيَ اللَّهُ عَنِ الْمُؤْمِنِينَ إِذْ يُبَايِعُونَكَ تَحْتَ الشَّجَرَةِ فَعَلِمَ مَا فِي قُلُوبِهِمْ فَأَنْزَلَ السَّكِينَةَ عَلَيْهِمْ وَأَثَابَهُمْ فَتْحًا قَرِيبًا ﴿١٨﴾

18. * వాస్తవానికి విశ్వాసులు చెట్టు క్రింద నీతో చేసిన శపథం[1] చూసి అల్లాహ్ సంతోషించాడు; మరియు వారి హృదయాల స్థితి ఆయనకు తెలిసిందే. కావున ఆయన వారి మీద శాంతిని అవతరింపజేశాడు. మరియు బహుమానంగా వారికి సమీప విజయాన్ని ప్రసాదించాడు.[2]

وَمَغَانِمَ كَثِيرَةً يَأْخُذُونَهَا وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا ﴿١٩﴾

19. మరియు అందులో వారు చాలా విజయధనాన్ని కూడా పొందుతారు. మరియు అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

وَعَدَكُمُ اللَّهُ مَغَانِمَ كَثِيرَةً تَأْخُذُونَهَا فَعَجَّلَ لَكُمْ هَٰذِهِ وَكَفَّ أَيْدِيَ النَّاسِ عَنْكُمْ وَلِتَكُونَ آيَةً لِلْمُؤْمِنِينَ وَيَهْدِيَكُمْ صِرَاطًا مُسْتَقِيمًا ﴿٢٠﴾

20. మరియు అల్లాహ్ మీకు ఇంకా చాలా విజయధనాల వాగ్దానం చేశాడు. మీరు వాటిని పొందుతారు. కావున మీకు వాటిని త్వరగా ప్రసాదిస్తాడు. మరియు ఆయన ప్రజల చేతులను మీనుండి ఆపాడు. ఇది విశ్వాసులకు ఒక సూచనగా ఉండేందుకు మరియు ఆయన మీకు ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేసేందుకూను.[3]

وَأُخْرَىٰ لَمْ تَقْدِرُوا عَلَيْهَا قَدْ أَحَاطَ اللَّهُ

21. ఇంకా ఇతర (విజయాలు) కూడా! వాటిని మీరింకా సాధించలేదు. వాస్తవానికి,

---

1. ఇది 'హుదైబియాలో 6వ హిజ్రీలో 'ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (ర'ది.'అ.) మరణవార్త విని, దైవప్రవక్త ('స'అస) చేతిపై ఒక తుమ్మచెట్టు క్రింద 'స'హాబాలు (ర'ది.'అన్హుమ్) అందరూ, తమ చివరి ప్రాణాలవరకు 'ఉస్మాన్ (ర'ది.'అ.) మరణపు ప్రతీకారం తీర్చుకోవటానికి పోరాడుతామని, చేసిన ప్రతిజ్ఞ.

2. ఇది 'ఖైబర్ విజయమని చాలామంది వ్యాఖ్యాతలు అంటారు. కొందరు ఇది 8వ హిజ్రీ మక్కా విజయమని, ఆ తరువాత ముస్లింలకు లభించిన ఇతర విజయాలని అంటారు.

3. ఇది తరువాత జరిగే యుద్ధాలు మరియు వాటిలో దొరికే విజయధనపు ప్రస్తావన.

بِهَا ۚ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرًا ۝٢١

అల్లాహ్ వాటిని ఆవరించిఉన్నాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَلَوْ قٰتَلَكُمُ الَّذِيْنَ كَفَرُوْا لَوَلَّوُا الْاَدْبَارَ ثُمَّ
لَا يَجِدُوْنَ وَلِيًّا وَّلَا نَصِيْرًا ۝٢٢

22. మరియు ఒకవేళ సత్యతిరస్కారులు మీతో యుద్ధానికి దిగివుంటే, వారు తప్పక వెన్నుచూపి పారిపోయేవారు, అప్పుడు వారు ఏ రక్షకుడిని గానీ లేదా సహాయకుడిని గానీ పొందేవారు కాదు.[1]

سُنَّةَ اللّٰهِ الَّتِىْ قَدْ خَلَتْ مِنْ قَبْلُ ۚۖ وَلَنْ تَجِدَ
لِسُنَّةِ اللّٰهِ تَبْدِيْلًا ۝٢٣

23. ఇది మొదటి నుంచే వస్తూఉన్న అల్లాహ్ సంప్రదాయం. నీవు అల్లాహ్ సంప్రదాయంలో ఎలాంటి మార్పును పొందలేవు.

وَهُوَ الَّذِىْ كَفَّ اَيْدِيَهُمْ عَنْكُمْ وَاَيْدِيَكُمْ عَنْهُمْ
بِبَطْنِ مَكَّةَ مِنْۢ بَعْدِ اَنْ اَظْفَرَكُمْ عَلَيْهِمْ ۗ
وَكَانَ اللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرًا ۝٢٤

24. మరియు మక్కా లోయలో మీకు వారి మీద ప్రాబల్యం ఇచ్చిన తర్వాత, ఆయనే వారి చేతులను మీపై పడకుండా మరియు మీ చేతులు వారిపై పడకుండా చేశాడు.[2] మరియు మీరు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.

هُمُ الَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْكُمْ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ
وَالْهَدْىَ مَعْكُوْفًا اَنْ يَّبْلُغَ مَحِلَّهٗ ۗ وَلَوْلَا رِجَالٌ
مُّؤْمِنُوْنَ وَنِسَآءٌ مُّؤْمِنٰتٌ لَّمْ تَعْلَمُوْهُمْ اَنْ تَطَـُٔوْهُمْ
فَتُصِيْبَكُمْ مِّنْهُمْ مَّعَرَّةٌ ۢ بِغَيْرِ عِلْمٍ ۚ لِيُدْخِلَ اللّٰهُ
فِىْ رَحْمَتِهٖ مَنْ يَّشَآءُ ۚ لَوْ تَزَيَّلُوْا لَعَذَّبْنَا الَّذِيْنَ
كَفَرُوْا مِنْهُمْ عَذَابًا اَلِيْمًا ۝٢٥

25. (వాస్తవానికి) సత్యాన్ని తిరస్కరించి, మిమ్మల్ని మస్జిద్ అల్-'హరామ్‌కు పోకుండా నిరోధించి, బలి (ఖుర్బానీ) జంతువులను వాటిని బలిచేసే స్థలానికి చేరనివ్వకుండా ఆపింది వారే కదా![3] ఒకవేళ వారిలో విశ్వాసులైన పురుషులు మరియు విశ్వాసులైన స్త్రీలు లేకుంటే - ఎవరిని గురించైతే మీకు తెలియదో - వారిని మీరు త్రొక్కివేసి ఉండేవారు. దాని వలన మీరు -

1. ఇది 'హుదైబియా ఒప్పందాన్ని సూచిస్తోంది.
2. 'హుదైబియా ఒప్పందానికి ముందు దాదాపు 80 మంది ముష్రికులు ఆయుధాలు తీసుకొని దైవప్రవక్త ('స'అస)ను చంపాలని బయలుదేరుతారు. కాని ముస్లింలు వారిని పట్టుకొని ఖైదీలు చేసుకుంటారు. ఒప్పందం జరిగిన తరువాత దైవప్రవక్త ('స'అస) వారిని విడిచిపెడ్తారు. (ముస్లిం, నసాయి' - 'తబరీ).
3. అల్-హద్'య: అంటే మక్కాకు 'ఉమ్రా లేక 'హజ్జ్ కొరకు పోయేవారు, అక్కడ బలిఇచ్చే పశువు. వారు దానిని తమ వెంట తీసుకురావచ్చు లేదా అక్కడే కొనవచ్చు. మ'హిల్లున్: అంటే ఖుర్బానీ (బలి) ఇచ్చేచోటు. ఇది 'హరం సరిహద్దులలోని భాగం ('హుదూద్ అల్-'హరం).

www.Quranpdf.blogspot.in

మీకు తెలియకుండానే - పాపానికి గురి అయ్యేవారు. అల్లాహ్ తాను కోరిన వారిని తన కారుణ్యంలోనికి తీసుకుంటాడు. ఒకవేళ వారు (విశ్వాసులు), వారి నుండి వేరుగా ఉండి ఉంటే, మేము తప్పక వారిలోని సత్యతిరస్కారులకు బాధాకరమైన శిక్ష విధించి ఉండేవారము.

26. సత్యాన్ని తిరస్కరించిన వారు, తమ హృదయాలలోని మూఢ అభిమానం వల్ల, మూర్ఖపట్టు వహించినప్పుడు,[1] అల్లాహ్! తన సందేశహరునిమీద మరియు విశ్వాసుల మీద, శాంతిని అవతరింపజేశాడు. మరియు వారిలో దైవభీతిని స్థిరపరచాడు మరియు వారే దానికి హక్కుదారులు మరియు అర్హులు కూడాను.

إِذْ جَعَلَ الَّذِينَ كَفَرُوا فِي قُلُوبِهِمُ الْحَمِيَّةَ حَمِيَّةَ الْجَاهِلِيَّةِ فَأَنزَلَ اللَّهُ سَكِينَتَهُ عَلَىٰ رَسُولِهِ وَعَلَى الْمُؤْمِنِينَ وَأَلْزَمَهُمْ كَلِمَةَ التَّقْوَىٰ وَكَانُوا أَحَقَّ بِهَا وَأَهْلَهَا ۚ وَكَانَ اللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمًا ﴿٢٦﴾

---

1. 'హమియ్యతల్ జాహిలియ్యహ్: అంటే ఇక్కడ ముస్లింలను ఎన్నటికీ మక్కాలోకి రానివ్వకూడదు అనే మూర్ఖ హఠము. అంటే ముస్లింలు 'హరంలో ప్రవేశించి, నమా'జ్ చేయటాన్ని మక్కా ముష్రిక్ ఖురైషులు సహించేవారు కాదు. ఎందుకంటే ముస్లింలు అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించేవారు. కాని ముష్రిక్‌లు తమ విగ్రహాలను ఆరాధించేవారు. ఆ అభిమానం వారు ముస్లింలతో చేసిన సంధిలో వ్యక్తమవుతోంది. అది మొదట ముష్రిక్‌లకు అనుకూలమైనదిగా కనిపించినా చివరకు వారికి సహించరానిదిగా మారింది. వారి పతనానికి కారణమయ్యింది.
ఆ సంధి వ్రాసేటప్పుడు దైవప్రవక్త ('స'అస), 'అలీ (ర'ది.'అ.)తో మొదట: ''బిస్మిల్లా హిర్ర'హ్మా నిర్ర'హీమ్'' అని వ్రాయమంటారు. అప్పుడు సంధి చేసుకోవటానికి వచ్చిన సుహైల్ బిన్ 'అమ్ర్ అంటాడు: మేము 'అర్ర'హ్మాన్ అర్ర'హీమ్' ఏమిటో ఎరుగము. మేము వాడే పదం: ''బిస్మిక అల్లాహుమ్మ'' - 'నీ పేరుతో ఓ అల్లాహ్!' అని వ్రాయి, అంటాడు. దైవప్రవక్త ('స'అస) అలీ (ర'ది.'అ.)ను అలా వ్రాయమని అంటారు. ఆ తరువాత దైవప్రవక్త ('స'అస) అంటారు: 'ము'హమ్మద్ రసూలుల్లాహ్ మరియు మక్కా వాసుల మధ్య ఈ సంధి జరుగుతున్నది.' అని వ్రాయమంటారు. అలీ (ర'ది.'అ.)ను వెంటనే ఆపుతూ ముష్రిక్ నాయకుడు అంటాడు: 'రసూలుల్లాహ్' అనే పదవి మీదనే కదా మా మధ్య - మీ మధ్య వివాదమున్నది. అలాకాదు: 'ము'హమ్మద్ బిన్ అబ్దుల్లాహ్' అని వ్రాయాలి అంటాడు. దైవప్రవక్త ('స'అస) దానిని కొట్టేసి అలాగే వ్రాయమని అలీ (ర'ది.'అ.)తో అంటారు. దానికి అలీ (ర'ది.'అ.) ఒప్పుకోరు. అప్పుడు దైవప్రవక్త ('స'అస) తమ చేతితోనే దానిని కొట్టేసి, అతడు చెప్పినట్లు వ్రాయమంటారు. అప్పుడు ముస్లింల క్రోధావేశాలకు అంతులేకుండా పోతుంది. కాని అల్లాహ్ (సు.తా.) వారి హృదయాలకు శాంతిని ప్రసాదిస్తాడు. ('స.ముస్లిం, నసాయి', ఇబ్నె'హంబల్ - 'తబరీ).

www.Quranpdf.blogspot.in

మరియు అల్లాహ్‌కు ప్రతి విషయం గురించి బాగా తెలుసు.

لَقَدْ صَدَقَ اللّٰهُ رَسُوْلَهُ الرُّءْيَا بِالْحَقِّ لَتَدْخُلُنَّ الْمَسْجِدَ الْحَرَامَ اِنْ شَآءَ اللّٰهُ اٰمِنِيْنَ مُحَلِّقِيْنَ رُءُوْسَكُمْ وَمُقَصِّرِيْنَ لَا تَخَافُوْنَ فَعَلِمَ مَا لَمْ تَعْلَمُوْا فَجَعَلَ مِنْ دُوْنِ ذٰلِكَ فَتْحًا قَرِيْبًا ﴿٢٧﴾

27. వాస్తవానికి అల్లాహ్ తన ప్రవక్తకు, అతని స్వప్నాన్ని, నిజంచేసి చూపాడు.[1] అల్లాహ్ కోరితే, మీరు తప్పక శాంతి యుతంగా, మీ తలలను పూర్తిగా గొరిగించుకొని లేదా తల వెంట్రుకలను కత్తిరించుకొని, మస్జిద్ అల్-హరామ్‌లోకి భయపడకుండా ప్రవేశించేవారు. మీకు తెలియనిది ఆయనకు తెలుసు, కావున ఇదే కాక సమీపంలోనే మీకు మరొక విజయాన్ని ప్రసాదించబోతున్నాడు.[2]

هُوَ الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهُ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهُ عَلَى الدِّيْنِ كُلِّهِ ۗ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ﴿٢٨﴾

28. ఆయనే, తన ప్రవక్తను మార్గదర్శకత్వంతో మరియు సత్యధర్మంతో అది అన్ని ధర్మాలపై ఆధిక్యత కలిగివుండేలాచేసి పంపాడు. మరియు సాక్షిగా అల్లాహ్‌యే చాలు.[3]

مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ ۗ وَالَّذِيْنَ مَعَهٗٓ اَشِدَّآءُ عَلَى الْكُفَّارِ رُحَمَآءُ بَيْنَهُمْ تَرٰىهُمْ رُكَّعًا سُجَّدًا يَّبْتَغُوْنَ فَضْلًا مِّنَ اللّٰهِ وَرِضْوَانًا ۖ سِيْمَاهُمْ فِيْ وُجُوْهِهِمْ مِّنْ اَثَرِ السُّجُوْدِ ۗ ذٰلِكَ مَثَلُهُمْ فِي التَّوْرٰىةِ ۖ وَمَثَلُهُمْ فِي الْاِنْجِيْلِ ۚ كَزَرْعٍ اَخْرَجَ شَطْـَٔهٗ فَاٰزَرَهٗ فَاسْتَغْلَظَ فَاسْتَوٰى عَلٰى سُوْقِهٖ يُعْجِبُ الزُّرَّاعَ لِيَغِيْظَ بِهِمُ الْكُفَّارَ ۗ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ مِنْهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ﴿٢٩﴾

29. ము'హమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు. మరియు అతని వెంట ఉన్నవారు, సత్యతిరస్కారుల పట్ల కఠినులు మరియు పరస్పరం కరుణామయులు.[4] నీవు వారిని వంగుతూ (రుకూ'ఉచేస్తూ), సాష్టాంగా (సజ్దా)లు చేస్తూ ఉండటం చూస్తున్నావు. వారు అల్లాహ్ అనుగ్రహాన్ని మరియు ప్రసన్నతను అర్థిస్తూ ఉంటారు. వారిముఖాల మీద సాష్టాంగం (సజ్దా) చేయటం వల్ల వచ్చిన గుర్తులు వుంటాయి. వారి ఈ ఉపమానం 'తౌరాత్‌లో

---

1. దైవప్రవక్త ('స'అస) తన అనుచరులతో (ర'ది.'అన్హుమ్) సహా ఇ'హ్రామ్ ధరించి 'హరమ్‌లో ప్రవేశించినట్లు చూసిన స్వప్నం. అది 7వ హిజ్రీలో పూర్తి అయింది. అప్పుడు వారంతా 'ఉమ్రా చేసారు.

2. అంటే మక్కా, 'ఖైబర్ మరియు ముస్లింలకు లభించిన ఇతర విజయాలు.

3. ముస్లింలు, ఇస్లాంను తూ.చా. తప్పక పాటిస్తే ఈ రోజు కూడా వారు అన్ని ధర్మాలవారి మీద ప్రాబల్యం వహించగలరు. చూడండి, 3:139.

4. చూడండి, 5:54.

www.Quranpdf.blogspot.in

కూడా ఇవ్వబడింది. మరియు ఇంజీల్‌లో వారు ఒక పైరుతో పోల్చబడ్డారు: మొదట (బీజం నుండి) ఒక మొలక అంకురిస్తుంది,[1] తరువాత ఆయన దానిని బలపరుస్తాడు, తరువాత దానిని లావుగా చేస్తాడు. ఆ తరువాత అది తన కాండం మీద నిటారుగా నిలబడి[2] రైతులను ఆనందపరిచి సత్య తిరస్కారులకు క్రోధావేశాలు కలిగిస్తుంది. విశ్వసించి, సత్కార్యాలు చేసే వారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానంచేశాడు. (5/8)

---

1. ష'త్అ'హ: అంటే బీజాన్ని చీల్చి బయటికి వచ్చే మొదటి అంకురం.
2. ఇది 'స'హాబా(ర'ది.'అ.)లను సూచిస్తోంది. మొదట వారు అల్పసంఖ్యలో మరియు బలహీనులుగా ఉంటారు, క్రమక్రమంగా వారి సంఖ్య పెరిగి వారు బలాఢ్యులవుతారు.

www.Quranpdf.blogspot.in

49. సూరహ్ అల్-'హుజురాత్

سُورَةُ الحُجُرَاتِ

'హుజురాత్: గృహాలు, ఇండ్లు. ఈ పేరు **4వ ఆయత్** నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ ఈ వరుసలో 3వది మరియు చివరిది. 9వ హిజ్రీలో మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో **18 ఆయతులు** ఉన్నాయి.

ఇందులో దైవప్రవక్త ('స'అస)కు ముస్లింలపై ఉన్న హక్కులు మరియు అతని పట్ల వారి మర్యాదలు మరియు ముస్లిం సహోదరుల పరస్పర హక్కులు మరియు తమ నాయకుని పట్ల ముస్లింల బాధ్యతలు బోధింపబడ్డాయి. 9వ హిజ్రీలో రాయబారాలు చాల వస్తాయి. ఈ సూరహ్ వాటిని గురించి కూడా చెబుతోంది.

1) 'తివాలు ముఫ'స్సల్ (49-79): ఈ సమూహపు సూరాహ్‌లలో ఇది మొదటిది అని కొందరంటారు. మరికొందరు, ఇవి సూరహ్ ఖాఫ్ (50) నుండి మొదలౌతాయి అంటారు. వీటిని ఫజ్ర్ నమా'జ్‌లో చదవటం మస్నూన్, ముస్త'హాబ్. (ఫ'త్హ్ అల్-ఖదీర్, ఇబ్నె-కసీ'ర్).

2) అవ్సా'తు ముఫ'స్సల్ (80-91): వీటిని ''జుహ్ర్ మరియు 'ఇషా నమాజులలో చదవటం, మస్నూన్, ముస్త'హబ్.

3) ఖి'సారు ముఫ'స్సల్ (92-114): వీటిని మగ్‌రిబ్ నమాజ్‌లో చదవటం, మస్నూన్, ముస్త'హబ్. (అయ్‌సర్ అత్తఫాసీర్).

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُقَدِّمُوا بَيْنَ يَدَيِ اللَّهِ وَرَسُولِهِ ۖ وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ①

1. * ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త అనుమతికి ముందే నిర్ణయాలకు దిగకండి.[1] అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ అంతా వినేవాడు, సర్వజ్ఞుడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَرْفَعُوا أَصْوَاتَكُمْ فَوْقَ صَوْتِ النَّبِيِّ وَلَا تَجْهَرُوا لَهُ بِالْقَوْلِ كَجَهْرِ بَعْضِكُمْ

2. ఓ విశ్వాసులారా! మీ కంఠస్వరాలను, ప్రవక్త కంఠస్వరాని కంటే పెంచకండి మరియు మీరు పరస్పరం ఒకరితోనొకరు

---

1. ధర్మం విషయంలో మీ స్వంత నిర్ణయాలకు దిగకండి. అల్లాహ్ (సు.తా.) మరియు దైవప్రవక్త ('స'అస) ఆజ్ఞలనే పాటించండి. అంటే ఖుర్ఆన్ మరియు 'స'హీ'హ్ 'హదీస్'ల ఆదేశాలను మాత్రమే అనుసరించండి. మీ స్వంత భావాలను, నిర్ణయాలను ధర్మంలో చొచ్చిస్తే, అది బిద్'అత్ అవుతుంది. చూడండి, 4:65.

www.Quranpdf.blogspot.in

لِبَعْضٍ أَن تَحْبَطَ أَعْمَالُكُمْ وَأَنتُمْ لَا تَشْعُرُونَ ۝٢

విచ్చలవిడిగా మాట్లాడుకునే విధంగా అతనితో మాట్లాడకండి, దానివల్ల మీకు తెలియకుండానే, మీ కర్మలు వ్యర్థంకావచ్చు!

إِنَّ الَّذِينَ يَغُضُّونَ أَصْوَاتَهُمْ عِندَ رَسُولِ اللَّهِ أُولَٰئِكَ الَّذِينَ امْتَحَنَ اللَّهُ قُلُوبَهُمْ لِلتَّقْوَىٰ ۚ لَهُم مَّغْفِرَةٌ وَأَجْرٌ عَظِيمٌ ۝٣

3. నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ యొక్క సందేశహరుని సన్నిధిలో తమ కంఠస్వరాలను తగ్గిస్తారో, అలాంటి వారి హృదయాలను అల్లాహ్ భయభక్తుల కొరకు పరీక్షించి ఉన్నాడు. వారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతిఫలం ఉంటాయి.

إِنَّ الَّذِينَ يُنَادُونَكَ مِن وَرَاءِ الْحُجُرَاتِ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ۝٤

4. (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా, ఎవరైతే, నిన్ను గృహాల బయటనుండి బిగ్గరగా (అరుస్తూ) పిలుస్తారో, వారిలో చాలామంది బుద్ధిహీనులే.[1]

وَلَوْ أَنَّهُمْ صَبَرُوا حَتَّىٰ تَخْرُجَ إِلَيْهِمْ لَكَانَ خَيْرًا لَّهُمْ ۚ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ۝٥

5. మరియు ఒకవేళ వారు నీవు బయటకు వచ్చేవరకు ఓపిక పట్టివుంటే, అది వారికే మేలై ఉండేది. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن جَاءَكُمْ فَاسِقٌ بِنَبَإٍ فَتَبَيَّنُوا أَن تُصِيبُوا قَوْمًا بِجَهَالَةٍ فَتُصْبِحُوا عَلَىٰ مَا فَعَلْتُمْ نَادِمِينَ ۝٦

6. ఓ విశ్వాసులారా! ఎవడైనా ఒక అవిధేయుడు (ఫాసిఖ్), మీ వద్దకు ఏదైనా వార్తతెస్తే, మీరు - మీకు తెలియకుండానే జనులకు నష్టంకలిగించి, మీరు చేసిన దానికి పశ్చాత్తాపపడవలసిన స్థితి రాకముందే - నిజానిజాలను విచారించి తెలుసుకోండి.[2]

وَاعْلَمُوا أَنَّ فِيكُمْ رَسُولَ اللَّهِ ۚ لَوْ يُطِيعُكُمْ فِي كَثِيرٍ مِّنَ الْأَمْرِ لَعَنِتُّمْ وَلَٰكِنَّ اللَّهَ حَبَّبَ إِلَيْكُمُ الْإِيمَانَ

7. మరియు మీ మధ్య అల్లాహ్ యొక్క సందేశహరుడు ఉన్నాడనే విషయాన్ని బాగా గుర్తుంచుకోండి. ఒకవేళ అతను చాలా

1. ఒకరోజు మధ్యాహ్నం బనూ-తమీమ్ తెగవారు - మర్యాదలు తెలియని ఎడారివాసు (బద్దూ)లు - దైవప్రవక్త ('స'అస) ఇంటి ముందుకు వచ్చి పెద్ద కంఠస్వరంతో అతని ('స'అస)పేరు తీసుకొని అరుస్తారు; అప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడుతుంది. (ముస్నద్ అ'హ్మద్, 3/488, 6/394).

2. ఒకవేళ దైవప్రవక్త ('స'అస) మీ మాటలు విని మిమ్మల్ని అనుసరిస్తే దానితో మీరే ఎక్కువ కష్టాలలో పడిపోవచ్చు! చూడండి, 23:71.

www.Quranpdf.blogspot.in

وَزَيَّنَهُ فِي قُلُوبِكُمْ وَكَرَّهَ إِلَيْكُمُ الْكُفْرَ وَالْفُسُوقَ وَالْعِصْيَانَ ۚ أُولَٰئِكَ هُمُ الرَّاشِدُونَ ⑦

విషయాలలో మీ మాటనే వింటే మీరే ఆపదలో పడవచ్చు, కానీ అల్లాహ్ మీకు విశ్వాసం పట్ల ప్రేమ కలిగించాడు మరియు దానిని మీ హృదయాలకు ఆకర్షణీయమైనదిగా చేశాడు. మరియు సత్యతిరస్కారాన్ని, అవిధేయతను మరియు దుర్నడతను (ఆజ్ఞోల్లంఘనను) మీకు అసహ్యాకరమైనదిగా చేశాడు. అలాంటి వారే సరైన మార్గదర్శకత్వం పొందినవారు.

فَضْلًا مِّنَ اللَّهِ وَنِعْمَةً ۚ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ⑧

8. అది అల్లాహ్ తరఫునుండి వారికి లభించిన అనుగ్రహం మరియు ఉపకారం. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَإِن طَائِفَتَانِ مِنَ الْمُؤْمِنِينَ اقْتَتَلُوا فَأَصْلِحُوا بَيْنَهُمَا ۖ فَإِن بَغَتْ إِحْدَاهُمَا عَلَى الْأُخْرَىٰ فَقَاتِلُوا الَّتِي تَبْغِي حَتَّىٰ تَفِيءَ إِلَىٰ أَمْرِ اللَّهِ ۚ فَإِن فَاءَتْ فَأَصْلِحُوا بَيْنَهُمَا بِالْعَدْلِ وَأَقْسِطُوا ۖ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُقْسِطِينَ ⑨

9. మరియు ఒకవేళ విశ్వాసులలోని రెండు వర్గాలవారు పరస్పరం కలహించుకుంటే, వారిద్దరిమధ్య సంధిచేయించండి. కాని ఒకవేళ, వారిలోని ఒక వర్గం వారు రెండవ వర్గం వారిపై దౌర్జన్యం చేస్తే, దౌర్జన్యం చేసిన వారు, అల్లాహ్ ఆజ్ఞ వైపునకు మరలేవరకు, వారికి వ్యతిరేకంగా పోరాడండి.[1] తరువాత వారు మరలివస్తే, వారి మధ్య న్యాయంగా సంధి చేయించండి మరియు నిష్పక్షపాతంగా వ్యవహరించండి. నిశ్చయంగా, అల్లాహ్ నిష్పక్షపాతంగా వ్యవహరించే వారిని ప్రేమిస్తాడు.

إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ ۚ وَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ⑩

10. వాస్తవానికి విశ్వాసులు పరస్పరం సహోదరులు, కావున మీ సహోదరుల మధ్య సంధిచేయించండి.[2] మరియు మీరు కరుణించబడాలంటే అల్లాహ్ యందు

---

1. ఒక ముస్లిం మరొక ముస్లింపై దౌర్జన్యం చేస్తే, ఖుర్ఆన్ మరియు 'హదీస్' వెలుగులో వారి మధ్య సంధి చేయించడానికి ప్రయత్నించాలి. దౌర్జన్యం చేసేవాడు దానికి అంగీకరించకపోతే, ముస్లింలు అందరూ కలిసి అతడు అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞను అనుసరించటానికి అంగీకరించే వరకు అతనికి వ్యతిరేకంగా పోరాడాలి.

2. చూడండి, 9:71.

www.Quranpdf.blogspot.in

భయభక్తులు కలిగి ఉండండి.

11. ఓ విశ్వాసులారా! మీలో ఎవరూ (పురుషులు) ఇతరులెవరినీ ఎగతాళి చేయరాదు. బహుశా వారే (ఎగతాళి చేయబడే వారే) వీరికంటే శ్రేష్ఠులుకావచ్చు![1] అదే విధంగా స్త్రీలు కూడా ఇతర స్త్రీలను ఎగతాళి చేయరాదు. బహుశా వారే (ఎగతాళి చేయబడే స్త్రీలే) వీరికంటే శ్రేష్ఠురాండ్రు కావచ్చు! మీరు పరస్పరం ఎత్తి పొడుచుకోకండి మరియు చెడ్డ పేర్లతో పిలుచుకోకండి. విశ్వసించిన తర్వాత ఒకనిని చెడ్డపేరుతో పిలవటం ఎంతో నీచమైన విషయం మరియు (ఇలా చేసిన పిదప) పశ్చాత్తాపపడకుంటే, అలాంటి వారు చాలా దుర్మార్గులు.[2]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا يَسْخَرْ قَوْمٌ مِّن قَوْمٍ عَسَىٰٓ أَن يَكُونُوا۟ خَيْرًا مِّنْهُمْ وَلَا نِسَآءٌ مِّن نِّسَآءٍ عَسَىٰٓ أَن يَكُنَّ خَيْرًا مِّنْهُنَّ ۖ وَلَا تَلْمِزُوٓا۟ أَنفُسَكُمْ وَلَا تَنَابَزُوا۟ بِٱلْأَلْقَٰبِ ۖ بِئْسَ ٱلِٱسْمُ ٱلْفُسُوقُ بَعْدَ ٱلْإِيمَٰنِ ۚ وَمَن لَّمْ يَتُبْ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلظَّٰلِمُونَ ﴿١١﴾

12. ఓ విశ్వాసులరా! అతిగా అనుమానించడం నుండి దూరంగా ఉండండి, ఎందుకంటే కొన్ని అనుమానాలే నిశ్చయంగా పాపాలు. మరియు మీరు మీ పరస్పర రహస్యాలను తెలుసుకోవటానికి ప్రయత్నించకండి మరియు చాడీలు చెప్పుకోకండి. మీలో ఎవడైనా చచ్చిన తన సోదరుని మాంసం తినటానికి ఇష్టపడతాడా? మీరు దానిని అసహ్యించుకుంటారు కదా! అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, అపార కరుణాప్రదాత.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱجْتَنِبُوا۟ كَثِيرًا مِّنَ ٱلظَّنِّ إِنَّ بَعْضَ ٱلظَّنِّ إِثْمٌ ۖ وَلَا تَجَسَّسُوا۟ وَلَا يَغْتَب بَّعْضُكُم بَعْضًا ۚ أَيُحِبُّ أَحَدُكُمْ أَن يَأْكُلَ لَحْمَ أَخِيهِ مَيْتًا فَكَرِهْتُمُوهُ ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۚ إِنَّ ٱللَّهَ تَوَّابٌ رَّحِيمٌ ﴿١٢﴾

13. ఓ మానవులారా! నిశ్చయంగా మేము మిమ్మల్ని ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنَّا خَلَقْنَٰكُم مِّن ذَكَرٍ وَأُنثَىٰ وَجَعَلْنَٰكُمْ

---

1. మీరు ఇతరులను చిన్న వారిగా భావించి వారిని ఎగతాళి చేయకండి. వారిని కించపరచకండి. ఎవడు ఉత్తముడో, ఎవడు అధముడో కేవలం అల్లాహ్ (సు.తా.)కే తెలుసు. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఇతరులను నీచమైనవారుగా, తుచ్ఛమైనవారుగా భావించడం పెద్ద పాపాలలో ఒకటి.' (అబూ దావూద్).

2. చూడండి, 6:82.

www.Quranpdf.blogspot.in

شُعُوْبًا وَّقَبَآئِلَ لِتَعَارَفُوْا ۚ اِنَّ اَكْرَمَكُمْ عِنْدَ اللّٰهِ اَتْقٰىكُمْ ۚ اِنَّ اللّٰهَ عَلِيْمٌ خَبِيْرٌ ﴿١٣﴾

నుండి పుట్టించాము మరియు మీరు ఒకరి నొకరు గుర్తించుకోవటానికి మిమ్మల్ని జాతులుగా మరియు తెగలుగా చేశాము.[1] నిశ్చయంగా, మీలో ఎక్కువ దైవభీతి గలవాడే, అల్లాహ్ దగ్గర ఎక్కువ గౌరవం గలవాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, సర్వం తెలిసినవాడు. (3/4)

قَالَتِ الْاَعْرَابُ اٰمَنَّا ۗ قُلْ لَّمْ تُؤْمِنُوْا وَلٰكِنْ قُوْلُوْٓا اَسْلَمْنَا وَلَمَّا يَدْخُلِ الْاِيْمَانُ فِيْ قُلُوْبِكُمْ ۗ وَاِنْ تُطِيْعُوا اللّٰهَ وَرَسُوْلَهٗ لَا يَلِتْكُمْ مِّنْ اَعْمَالِكُمْ شَيْـًٔا ۗ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٤﴾

14. * ఎడారి వాసులు (బద్దూలు): "మేము విశ్వసించాము." అని అంటారు. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "మీరు ఇంకా విశ్వసించలేదు కావున: 'మేము విధేయుల (ముస్లింల) మయ్యాము.' అని అనండి. ఎందుకంటే విశ్వాసం (ఈమాన్) మీ హృదయాలలోకి ఇంకా ప్రవేశించలేదు. ఒకవేళ మీరు అల్లాహ్ యొక్క మరియు ఆయన ప్రవక్త యొక్క ఆజ్ఞాపాలన చేస్తే, ఆయన మీ కర్మలను ఏ మాత్రం వృథా కానివ్వడు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

اِنَّمَا الْمُؤْمِنُوْنَ الَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ ثُمَّ لَمْ يَرْتَابُوْا وَجٰهَدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ ۗ اُولٰٓئِكَ هُمُ الصّٰدِقُوْنَ ﴿١٥﴾

15. వాస్తవానికి, ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించి, ఆ తరువాత ఏ అనుమానానికీ లోనుకాకుండా, అల్లాహ్ మార్గంలో, తమ సిరిసంపదలతో మరియు ప్రాణాలతో పోరాడుతారో! అలాంటి వారు, వారే! సత్యవంతులు.

قُلْ اَتُعَلِّمُوْنَ اللّٰهَ بِدِيْنِكُمْ ۗ وَاللّٰهُ يَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۗ وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿١٦﴾

16. వారితో ఇలా అను: "ఏమిటి? మీరు అల్లాహ్‌కు మీ ధర్మస్వీకారం గురించి తెలియజేస్తున్నారా? ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌కు బాగాతెలుసు. మరియు అల్లాహ్‌కు ప్రతివిషయం గురించి బాగా తెలుసు."

---

1. షు'ఊబున్, ష'అబున్ యొక్క బహువచనం, పెద్ద కుటుంబాన్ని ష'అబ్ అంటారు. దాని తరువాత ఖబీలహ్, 'ఇమారహ్, బ'తన్, ఫ'సీలహ్ మరియు 'అషీరహ్. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

www.Quranpdf.blogspot.in

يَمُنُّونَ عَلَيْكَ أَنْ أَسْلَمُوا ۖ قُل لَّا تَمُنُّوا عَلَىٰ
إِسْلَامَكُم ۖ بَلِ اللَّهُ يَمُنُّ عَلَيْكُمْ أَنْ
هَدَاكُمْ لِلْإِيمَانِ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٧﴾

17. (ఓ ము'హమ్మద్!) వారు ఇస్లాంను స్వీకరించి, నీకు ఉపకారం చేసినట్లు వ్యవహరిస్తున్నారు. వారితో ఇలా అను: ''మీరు ఇస్లాంను స్వీకరించి నాకు ఎలాంటి ఉపకారం చేయలేదు! వాస్తవానికి, మీరు సత్యవంతులే అయితే! మీకు విశ్వాసం వైపునకు మార్గదర్శకత్వం చేసి, అల్లాహ్‌యే మీకు ఉపకారం చేశాడని తెలుసుకోండి.''

إِنَّ اللَّهَ يَعْلَمُ غَيْبَ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ
وَاللَّهُ بَصِيرٌ بِمَا تَعْمَلُونَ ﴿١٨﴾

18. నిశ్చయంగా, అల్లాహ్! ఆకాశాలలో మరియు భూమిలో నున్న అగోచర విషయా లన్నింటినీ ఎరుగును. మరియు మీరు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.

www.Quranpdf.blogspot.in

50. సూరహ్ ఖాఫ్

سُوْرَةُ قٓ

మొదటి ఆయత్‌లోనే ఈ సూరహ్ పేరుగల ఈ అక్షరముంది. దైవప్రవక్త('స'అస) సూరహ్ ఖాఫ్(50), సూరహ్ అల్-ఖమర్(54)లను పండుగల మరియు జుము'అహ్ నమా'జ్‌లలో పఠించేవారు, అంటే పెద్ద సమూహం ఉన్నప్పుడు, ('స. ముస్లిం). ఇది దైవప్రవక్త('స'అస), ప్రవక్త పదవికి ఎన్నుకోబడిన 4 సంవత్సరాల తరువాత అవతరింపజేయబడింది. ఇందులో మరణం మరియు పునరుత్థానం గురించి వివరాలున్నాయి. ఇది మక్కాకు చెందిన ఈ సమూహపు 7 సూరాహ్‌లలో మొదటిది (50-56). అవతరణాక్రమంలో సూరహ్ అల్-ఖలమ్/నూన్ (68) తరువాత-మొదట అక్షరాలు ఉన్న సూరాలలో - ఇది రెండవది. ఇందులో **45** ఆయతులు ఉన్నాయి.

అనంత కరణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. ఖాఫ్. మరియు దివ్యమైన[1] ఈ ఖుర్ఆన్ సాక్షిగా!

قٓ ۚ وَالْقُرْاٰنِ الْمَجِيْدِ ①

2. అలాకాదు! హెచ్చరికచేసేవాడు, వారి వద్దకు వారిలోనుంచే వచ్చాడనే విషయం వారికి ఆశ్చర్యం కలిగించింది, కావున సత్యతిరస్కారులు ఇలా అన్నారు:[2] "ఇది ఆశ్చర్యకరమైన విషయం!

بَلْ عَجِبُوْٓا اَنْ جَآءَهُمْ مُّنْذِرٌ مِّنْهُمْ فَقَالَ الْكٰفِرُوْنَ هٰذَا شَیْءٌ عَجِیْبٌ ②

3. "మేము మరణించి మట్టిగా మారిపోయినా (మరల బ్రతికించబడతామా)? ఈ విధంగా మరల (సజీవులై) రావటం చాలా అసంభవమైన విషయం!"

ءَاِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا ۚ ذٰلِكَ رَجْعٌۢ بَعِيْدٌ ③

4. వాస్తవానికి వారి (శరీరాల)లో నుండి భూమి దేనిని తగ్గిస్తుందో మాకు బాగా తెలుసు.[3]

قَدْ عَلِمْنَا مَا تَنْقُصُ الْاَرْضُ مِنْهُمْ ۚ وَعِنْدَنَا كِتٰبٌ حَفِیْظٌ ④

---

1. అల్-మజీదు: ఖుర్ఆన్‌ను సంబోధించిన సందర్భానికి చూడండి, 85:21. Glorious, Noble, దివ్యమైన, ఉత్కృష్టమైన. అల్లాహుతా'ఆలాను సంబోధించిన సందర్భానికి చూడండి, 11:73, 85:15. మహత్త్వపూర్ణుడు.

2. చూడండి, 25:7, 20.

3. పునరుత్థానం అంటే పూర్తిగా దుమ్ము ధూళిగా మారిపోయిన మానవులను తిరిగి మొదటి రూపంలో బ్రతికించి తీసుకు రావటం. చూడండి, 10:4, 21:104, 30:11, 85:13 మొదలైనవి. ఇంకా

www.Quranpdf.blogspot.in

మరియు మా దగ్గర అంతా ఒక సురక్షితమైన గ్రంథంలో (వ్రాయబడి) ఉంది.

بَلْ كَذَّبُوا بِالْحَقِّ لَمَّا جَاءَهُمْ فَهُمْ فِي أَمْرٍ مَرِيجٍ ۝٥

5. కాని వారు, సత్యం వారివద్దకు వచ్చినపుడు దానిని అసత్యమని తిరస్కరించారు. కాబట్టి వారు ఈ విషయం గురించి కలవరపడుతున్నారు.

أَفَلَمْ يَنظُرُوا إِلَى السَّمَاءِ فَوْقَهُمْ كَيْفَ بَنَيْنَاهَا وَزَيَّنَّاهَا وَمَا لَهَا مِن فُرُوجٍ ۝٦

6. వారు, తమ మీద ఉన్న ఆకాశం వైపునకు చూడటం లేదా ఏమిటి? మేము దానిని ఏవిధంగా నిర్మించి అలంకరించామో మరియు దానిలో ఎలాంటి చీలికలూ (పగుళ్ళూ) లేవు.[1]

وَالْأَرْضَ مَدَدْنَاهَا وَأَلْقَيْنَا فِيهَا رَوَاسِيَ وَأَنبَتْنَا فِيهَا مِن كُلِّ زَوْجٍ بَهِيجٍ ۝٧

7. ఇక భూమిని! మేము దానిని విస్తరింపజేసి, దానిలో స్థిరమైన పర్వతాలను నాటాము మరియు అందులో అన్నిరకాల మనోహరమైన వృక్షకోటిని ఉత్పత్తి చేశాము.[2]

تَبْصِرَةً وَذِكْرَىٰ لِكُلِّ عَبْدٍ مُّنِيبٍ ۝٨

8. (అల్లాహ్) వైపునకు మరలే ప్రతి దాసునికి సూచనగా మరియు బోధనగా!

وَنَزَّلْنَا مِنَ السَّمَاءِ مَاءً مُّبَارَكًا فَأَنبَتْنَا بِهِ جَنَّاتٍ وَحَبَّ الْحَصِيدِ ۝٩

9. మరియు మేము ఆకాశంనుండి శుభదాయకమైన నీటిని కురిపించి దాని ద్వారా తోటలను ఉత్పతి చేశాము మరియు ధాన్యాలను పండించాము.

وَالنَّخْلَ بَاسِقَاتٍ لَّهَا طَلْعٌ نَّضِيدٌ ۝١٠

10. మరియు ఎత్తైన ఖర్జూరపు చెట్లను పెంచి, వాటికి వరుసలలో పండ్లగుత్తులను (పుట్టించాము),[3]

رِّزْقًا لِّلْعِبَادِ وَأَحْيَيْنَا بِهِ بَلْدَةً مَّيْتًا كَذَٰلِكَ الْخُرُوجُ ۝١١

11. మా దాసులకు జీవనోపాధిగా. మరియు దానితో (ఆ నీటితో) చచ్చిన భూమికి ప్రాణం

చూడండి, 10:34, 27:64 మరియు 30:27.

1. అంటే ఎలాంటి లోపాలూ లేవు. చూడండి. 67:3-4.

2. బహీజున్: మనోహరమైన. ఇక్కడ 'జౌజ్-అంటే జతలు. చూడండి, 22:5.

3. బాసిఖాతిన్: 'తివాలన్ షాహిఖాతిన్, ఎత్తైన. 'తల్'ఉన్: క్రొత్తగా పుట్టిన ఖర్జూరపు ఫలాలు, న'దీదున్: గుత్తులు.

www.Quranpdf.blogspot.in

పోశాము. ఇదేవిధంగా (చచ్చినవారిని) కూడా లేపుతాము.

12. వారికి పూర్వం నూ'హ్‌జాతి వారు, అర్-రస్[1] వాసులు మరియు స'మూద్ జాతి వారు కూడా, సత్యాన్ని తిరస్కరించారు.

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَأَصْحَابُ الرَّسِّ وَثَمُودُ ﴿١٢﴾

13. మరియు 'ఆద్‌జాతివారు, ఫిర్'ఔన్ జాతివారు మరియు లూ'త్ సహోదరులు కూడా;

وَعَادٌ وَفِرْعَوْنُ وَإِخْوَانُ لُوطٍ ﴿١٣﴾

14. మరియు అయ్‌కహ్ (వన) వాసులు మరియు తుబ్బ'అ[2] జాతివారు కూడాను. ప్రతి ఒక్కరూ తమ ప్రవక్తలను అసత్యులని తిరస్కరించారు, కావున నా బెదిరింపు వారి విషయంలో సత్యమయింది.

وَأَصْحَابُ الْأَيْكَةِ وَقَوْمُ تُبَّعٍ ۚ كُلٌّ كَذَّبَ الرُّسُلَ فَحَقَّ وَعِيدِ ﴿١٤﴾

15. ఏమిటి? మేము మొదటి సృష్టితోనే అలసిపోయామా? అలాకాదు, అసలు వారు క్రొత్త సృష్టి (పునరుత్థానమును) గురించి సందేహంలో పడిఉన్నారు.[3]

أَفَعَيِينَا بِالْخَلْقِ الْأَوَّلِ ۚ بَلْ هُمْ فِي لَبْسٍ مِّنْ خَلْقٍ جَدِيدٍ ﴿١٥﴾

16. మరియు వాస్తవంగా, మేమే మానవుణ్ణి సృష్టించాము మరియు అతని మనస్సులో మెదిలే ఊహలను కూడా మేము ఎరుగుతాము.[4] మరియు మేము అతనికి అతని కంఠరక్తనాళం కంటే కూడా అతి దగ్గరగా ఉన్నాము.

وَلَقَدْ خَلَقْنَا الْإِنسَانَ وَنَعْلَمُ مَا تُوَسْوِسُ بِهِ نَفْسُهُ ۖ وَنَحْنُ أَقْرَبُ إِلَيْهِ مِنْ حَبْلِ الْوَرِيدِ ﴿١٦﴾

---

1. చూడండి, 25:38 మరియు సూరహ్ అల్-బురూజ్ (85). అర్-రస్ వారు ఎవరనే విషయంలో భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఇబ్నె జరీర్ 'తబరీ (రహ్మ) అభిప్రాయంలో వీరే అస్'హాబ్ అల్ ఉ'ఖ్దూద్.

2. తుబ్బ'అ జాతివారి కొరకు చూడండి, 44:37. అయ్‌కహ్ వాసులు (వనవాసులు) అంటే మద్‌యన్ వాసులు. చూడండి, 26:176. ఇంకా వివరాలకు చూడండి, 11:84-95.

3. చూడండి, 30:27 మరియు 36:78-79.

4. హృదయాలలో దాగి ఉన్న విషయాలన్నీ అల్లాహ్ (సు.తా.)కు తెలుసు. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'అల్లాహ్ (సు.తా.) నా అనుచరుల మనస్సులలో మెదిలే విషయాలను క్షమించాడు. అంటే వాటి నిమిత్తం శిక్షించడు. ఎంతవరకైతే వారు వాటిని తమ నోటితో ఉచ్చరించరో! లేదా వాటిని ఆచరణలోకి తీసుకురారో!' ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

www.Quranpdf.blogspot.in

إِذْ يَتَلَقَّى الْمُتَلَقِّيَانِ عَنِ الْيَمِينِ وَعَنِ الشِّمَالِ قَعِيدٌ ⑰

17. (జ్ఞాపకముంచుకోండి) అతని కుడి మరియు ఎడమ ప్రక్కలలో కూర్చుండి (ప్రతి విషయాన్ని వ్రాసే) ఇద్దరు పర్య వేక్షకులు (దేవదూతలు) అతనిని కలుసుకొన్న తరువాత నుంచి -

مَا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ⑱

18. అతనితో బాటు ఒక పర్యవేక్షకుడైనా సిద్ధంగా లేనిదే - అతడు ఏ మాటనూ పలకలేడు.

وَجَاءَتْ سَكْرَةُ الْمَوْتِ بِالْحَقِّ ذَٰلِكَ مَا كُنتَ مِنْهُ تَحِيدُ ⑲

19. మరియు మరణమూర్ఛ వచ్చేది సత్యం. అది, ఇదే! దేని నుండైతే నీవు తప్పించుకో గోరుతూ ఉండేవాడివో!

وَنُفِخَ فِي الصُّورِ ذَٰلِكَ يَوْمُ الْوَعِيدِ ⑳

20. మరియు బాకా (సూర్) ఊదబడుతుంది. ఆ హెచ్చరించబడిన (పునరుత్థాన) దినం అదే!

وَجَاءَتْ كُلُّ نَفْسٍ مَّعَهَا سَائِقٌ وَشَهِيدٌ ㉑

21. మరియు ప్రతి ఆత్మ (ప్రాణి) ఒక తోలేవాడితో మరొక సాక్ష్యమిచ్చేవాడితో సహా వస్తుంది.

لَّقَدْ كُنتَ فِي غَفْلَةٍ مِّنْ هَٰذَا فَكَشَفْنَا عَنكَ غِطَاءَكَ فَبَصَرُكَ الْيَوْمَ حَدِيدٌ ㉒

22. (ఇలా అనబడుతుంది): "వాస్తవానికి నీవు (ఈ దినాన్ని గురించి) నిర్లక్ష్యంగా ఉండేవాడివి. కావున ఇపుడు మేము నీ ముందున్న తెరను తొలగించాము. కావున, ఈ రోజు నీ దృష్టి చాలా చురుకుగాఉంది."

وَقَالَ قَرِينُهُ هَٰذَا مَا لَدَيَّ عَتِيدٌ ㉓

23. మరియు అతని సహచరుడు (ఖరీనున్) ఇలా అంటాడు: "ఇదిగో నాదగ్గర సిద్ధంగా ఉన్న (ఇతని కర్మపత్రం) ఇది!"

أَلْقِيَا فِي جَهَنَّمَ كُلَّ كَفَّارٍ عَنِيدٍ ㉔

24. (ఇలా ఆజ్ఞ వస్తుంది): "మూర్ఖపు పట్టు (హఠము) గల ప్రతి సత్యతిరస్కారుణ్ణి మీరిద్దరు కలసి నరకంలో విసరివేయండి;

مَّنَّاعٍ لِّلْخَيْرِ مُعْتَدٍ مُّرِيبٍ ㉕

25. "మంచిని నిషేధించిన వాడిని, హద్దులుమీరి ప్రవర్తిస్తూ సందేహాలను వ్యాపింపజేసేవాడిని;

www.Quranpdf.blogspot.in

الَّذِي جَعَلَ مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ فَأَلْقِيَاهُ فِي الْعَذَابِ الشَّدِيدِ ﴿٢٦﴾

26. "అల్లాహ్‌కు సాటిగా ఇతర ఆరాధ్యదైవాన్ని కల్పించినవాడు ఇతడే. కావున ఇతనిని మీరిద్దరూ కలిసి ఘోరశిక్షలో పడవేయండి." (7/8)

قَالَ قَرِينُهُ رَبَّنَا مَا أَطْغَيْتُهُ وَلَٰكِن كَانَ فِي ضَلَالٍ بَعِيدٍ ﴿٢٧﴾

27. * అతని సహచరుడు (ఖరీనున్) ఇలా అంటాడు:[1] "ఓ మా ప్రభూ! నేను ఇతని తలబిరుసుతనాన్ని ప్రోత్సహించలేదు, కాని ఇతడే స్వయంగా, మార్గభ్రష్టత్వంలో చాలా దూరం వెళ్ళిపోయాడు."

قَالَ لَا تَخْتَصِمُوا لَدَيَّ وَقَدْ قَدَّمْتُ إِلَيْكُم بِالْوَعِيدِ ﴿٢٨﴾

28. ఆయన (అల్లాహ్) ఇలా అంటాడు: "మీరు నా దగ్గర వాదులాడకండి మరియు వాస్తవానికి నేను ముందుగానే మీ వద్దకు హెచ్చరికను పంపిఉన్నాను.

مَا يُبَدَّلُ الْقَوْلُ لَدَيَّ وَمَا أَنَا بِظَلَّامٍ لِّلْعَبِيدِ ﴿٢٩﴾

29. "నా దగ్గర మాట మార్చటం జరుగదు మరియు నేను నా దాసులకు అన్యాయం చేసేవాడను కాను."

يَوْمَ نَقُولُ لِجَهَنَّمَ هَلِ امْتَلَأْتِ وَتَقُولُ هَلْ مِن مَّزِيدٍ ﴿٣٠﴾

30. ఆ రోజు మేము నరకంతో: "ఏమీ? నీవు నిండిపోయావా? అని ప్రశ్నిస్తాము. మరియు అది: "ఏమీ? ఇంకా ఏమైనా ఉందా?" అని అడుగుతుంది.[2]

وَأُزْلِفَتِ الْجَنَّةُ لِلْمُتَّقِينَ غَيْرَ بَعِيدٍ ﴿٣١﴾

31. మరియు స్వర్గం దైవభీతి గలవారి దగ్గరకు తీసుకురాబడుతుంది! అది వారి నుండి ఏ మాత్రం దూరంగా ఉండదు.

هَٰذَا مَا تُوعَدُونَ لِكُلِّ أَوَّابٍ حَفِيظٍ ﴿٣٢﴾

32. (వారితో ఇలా అనబడుతుంది): "ఇదే మీకు వాగ్దానం చేయబడినది. మళ్ళీ మళ్ళీ మా వైపుకు మరలే ప్రతివానికి, (మా హద్దులను) లక్ష్యపెట్టిన (పాటించిన) వానికి;

مَّنْ خَشِيَ الرَّحْمَٰنَ بِالْغَيْبِ وَجَاءَ بِقَلْبٍ مُّنِيبٍ ﴿٣٣﴾

33. "అగోచరుడైన ఆ కరుణామయునికి

---

1. చూడండి, 14:22.

2. చూడండి, 32:13.

www.Quranpdf.blogspot.in

భయపడే వానికి మరియు మా వైపునకు పశ్చాత్తాప హృదయంతో మరలేవానికి,

34. ''ఇందులో (స్వర్గంలో), శాంతితో ప్రవేశించండి. ఇదే శాశ్వత జీవితదినం.''

ادْخُلُوهَا بِسَلَامٍ ذَٰلِكَ يَوْمُ الْخُلُودِ ﴿٣٤﴾

35. అందులో వారికి, వారు కోరేదంతా ఉంటుంది. మరియు మా దగ్గర ఇంకా చాలా ఉంది.[1]

لَهُم مَّا يَشَاءُونَ فِيهَا وَلَدَيْنَا مَزِيدٌ ﴿٣٥﴾

36. మరియు మేము, వీరికి పూర్వం ఎన్నోతరాల వారిని నాశనం చేశాము. వారు వీరికంటే ఎక్కువ శక్తిమంతులు. కాని, (మా శిక్ష పడినప్పుడు) వారు దేశదిమ్మరులై పోయారు. ఏమీ? వారికి తప్పించుకొనే మార్గం ఏదైనా దొరికిందా?

وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّن قَرْنٍ هُمْ أَشَدُّ مِنْهُم بَطْشًا فَنَقَّبُوا فِي الْبِلَادِ هَلْ مِن مَّحِيصٍ ﴿٣٦﴾

37. నిశ్చయంగా, హృదయమున్నవాడికి, శ్రద్ధతో వినేవాడికి మరియు లక్ష్యపెట్టేవాడికి ఇందులో ఒక గుణపాఠముంది.

إِنَّ فِي ذَٰلِكَ لَذِكْرَىٰ لِمَن كَانَ لَهُ قَلْبٌ أَوْ أَلْقَى السَّمْعَ وَهُوَ شَهِيدٌ ﴿٣٧﴾

38. మరియు వాస్తవంగా! మేము ఆకాశాలను మరియు భూమిని మరియు వాటి మధ్య నున్న సమస్తాన్ని ఆరుదినము (అయ్యామ్)లలో సృష్టించాము. కాని మాకు ఎలాంటి అలసట కలుగలేదు.

وَلَقَدْ خَلَقْنَا السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا فِي سِتَّةِ أَيَّامٍ وَمَا مَسَّنَا مِن لُّغُوبٍ ﴿٣٨﴾

39. కావున (ఓ ము'హమ్మద్!) వారు పలికే మాటలకు సహనం వహించు మరియు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు. ఆయన స్తోత్రాలు చెయ్యి, ప్రతి రోజు సూర్యోదయానికి ముందు మరియు సూర్యాస్తమయానికి ముందు కూడా;[2]

فَاصْبِرْ عَلَىٰ مَا يَقُولُونَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوعِ الشَّمْسِ وَقَبْلَ الْغُرُوبِ ﴿٣٩﴾

40. మరియు రాత్రివేళలలో కూడా ఆయన

وَمِنَ اللَّيْلِ فَسَبِّحْهُ وَأَدْبَارَ السُّجُودِ ﴿٤٠﴾

1. చూడండి, 10:26.
2. ఫజ్ర్ మరియు 'అ'స్ర్ నమా'జ్‌లు చేయండి.

www.Quranpdf.blogspot.in

పవిత్రతను కొనియాడు[1] మరియు సాష్టాంగం (సజ్దా) చేసిన తరువాత కూడా స్తుతించు.[2]

وَاسْتَمِعْ يَوْمَ يُنَادِ الْمُنَادِ مِنْ مَّكَانٍ قَرِيبٍ ﴿٤١﴾

41. మరియు చెవియొగ్గి విను, చాటింపు చేసేవాడు అతి దగ్గరి నుంచే పిలిచే రోజున!

يَوْمَ يَسْمَعُونَ الصَّيْحَةَ بِالْحَقِّ ذَٰلِكَ يَوْمُ الْخُرُوجِ ﴿٤٢﴾

42. ఆ రోజు మీరు ఒక భయంకర శబ్దం వినేది సత్యం. (గోరీలలో నుండి) బయటికి వచ్చే దినం అదే!

إِنَّا نَحْنُ نُحْيِي وَنُمِيتُ وَإِلَيْنَا الْمَصِيرُ ﴿٤٣﴾

43. నిశ్చయంగా, మేమే జీవనమిచ్చే వారం మరియు మేమే మరణింపజేసేవారం మరియు మీరందరీ మరలింపు మా వైపునకే జరుగుతుంది.

يَوْمَ تَشَقَّقُ الْأَرْضُ عَنْهُمْ سِرَاعًا ذَٰلِكَ حَشْرٌ عَلَيْنَا يَسِيرٌ ﴿٤٤﴾

44. ఆ రోజు భూమిచీలిపోయి వారందరూ పరుగిడుతూ బయటికివస్తారు. అదే సమావేశసమయం. అది మాకెంతో సులభం.

نَّحْنُ أَعْلَمُ بِمَا يَقُولُونَ وَمَا أَنتَ عَلَيْهِم بِجَبَّارٍ فَذَكِّرْ بِالْقُرْآنِ مَن يَخَافُ وَعِيدِ ﴿٤٥﴾

45. వారనేది మాకు బాగా తెలుసు. నీవు వారిని (విశ్వసించమని) బలవంతం చేయలేవు. కావున నా హెచ్చరికకు భయపడేవాడికి మాత్రమే నీవు ఈ ఖుర్ఆన్ ద్వారా హితబోధచెయ్యి.

---

1. చూడండి, 17:79 అంటే రాత్రిపూట లేచి తహజ్జుద్ నమా'జ్ చేయండి. మే'రాజ్‌కు ముందు ముస్లింలందరికీ ఫ'జ్ర్ మరియు 'అ'స్ర్ నమా'జ్‌లు విధించబడి ఉండేవి మరియు దైవప్రవక్త ('స'అస) తహజ్జుద్ విధిగా చేసేవారు. కానీ మే'రాజ్ తరువాత 5 నమా'జ్‌లు అందరి కొరకు విధిగా చేయబడ్డాయి. (ఇబ్నె-కసీ'ర్).
2. ఫ'ర్ద్ నమాజుల తరువాత త'స్బీహ్ చేయాలి. అంటే సుబ్'హానల్లాహ్ 33 సార్లు, అల్'హమ్దులిల్లాహ్ 33 సార్లు మరియు అల్లాహు అక్బర్ 34 సార్లు చదవాలి. ('స. బు'ఖారీ, 'స. ముస్లిం).

www.Quranpdf.blogspot.in

51. సూరహ్ అజ్-జా'రియాత్

سُورَةُ الذَّارِيَات

అజ్-జా'రియాత్: ఎగురగొట్టే, వెదజల్లే, చెల్లాచెదురుచేసే, లేక విసరే వాయువులు. పునరుత్థానం గురించి వివరించే 7 సూరాహ్‌లలో ఇది 2వది. సుయూతీ అభిప్రాయంలో ఇది ప్రస్థానానికి 2 సంవత్సరాలకు ముందు మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో **60** ఆయతులున్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. దుమ్ము ఎగురవేసే వాటి (గాలుల) సాక్షిగా!

وَالذّٰرِيٰتِ ذَرْوًا ①

2. మరియు, (నీటి)భారాన్ని మోసే (మేఘాల);

فَالْحٰمِلٰتِ وِقْرًا ②

3. మరియు సముద్రంలో సులభంగా తేలియాడే (ఓడల);

فَالْجٰرِيٰتِ يُسْرًا ③

4. మరియు (ఆయన) ఆజ్ఞతో (అను గ్రహాలను) పంచిపెట్టే (దేవదూతలసాక్షిగా);[1]

فَالْمُقَسِّمٰتِ اَمْرًا ④

5. నిశ్చయంగా, మీకు చేయబడ్డ వాగ్దానం సత్యం.

اِنَّمَا تُوْعَدُوْنَ لَصَادِقٌ ⑤

6. మరియు నిశ్చయంగా తీర్పు రానున్నది.

وَّاِنَّ الدِّيْنَ لَوَاقِعٌ ⑥

7. మార్గాలతో నిండిన ఆకాశం సాక్షిగా!

وَالسَّمَآءِ ذَاتِ الْحُبُكِ ⑦

8. నిశ్చయంగా, మీరు భేదాభిప్రాయాలలో పడి ఉన్నారు.[2]

اِنَّكُمْ لَفِيْ قَوْلٍ مُّخْتَلِفٍ ⑧

---

1. సాక్షిగా అంటే ఇక్కడ నొక్కి చెప్పడం అన్నట్లు. లేక ఉదాహరణగా ఇవ్వటం. ఏ విధంగానైతే గాలులు, మేఘాలు, నీటిపై ఓడలు పయనించటం ఎంత సత్యమో పునరుత్థానం కూడా అంతే సత్యం.

2. మీలో ఏకాభిప్రాయంలేదు. మీలో కొందరు దైవప్రవక్త ('స'అస)ను మాంత్రికుడు, మరి కొందరు కవి, మరికొందరు జ్యోతిషుడు, మరికొందరు అసత్యవాది, అని అంటున్నారు. అంతే కాదు మీలో కొందరు పునరుత్థానదినం రానేరాదని అంటున్నారు. మరికొందరు దాని గురించి సంశయంలో పడిఉన్నారు. మీరు అల్లాహ్ (సు.తా.)ను సృష్టికర్త మరియు సర్వపోషకుడని, అంటారు, కాని ఇతరులను కూడా ఆయన (సు.తా.)కు సాటి (భాగస్వాములు)గా నిలబెడతారు. మీలో చిత్తశుద్ధి, ఏకాభిప్రాయం లేవు.

www.Quranpdf.blogspot.in

يُؤْفَكُ عَنْهُ مَنْ أُفِكَ ⑨

9. (సత్యంనుండి) మరలింపబడిన వాడే, మోసగింపబడిన వాడు.

قُتِلَ الْخَرّٰصُوْنَ ⑩

10. ఆధారంలేని అభిప్రాయాలు గలవారే నాశనం చేయబడే వారు!

الَّذِيْنَ هُمْ فِيْ غَمْرَةٍ سَاهُوْنَ ⑪

11. ఎవరైతే నిర్లక్ష్యంలోపడి అశ్రద్ధగా ఉన్నారో!

يَسْـَٔلُوْنَ اَيَّانَ يَوْمُ الدِّيْنِ ⑫

12. వారు ఇలా అడుగుతున్నారు: "తీర్పు దినం ఎప్పుడు రానున్నది?"

يَوْمَ هُمْ عَلَى النَّارِ يُفْتَنُوْنَ ⑬

13. ఆ దినమున, వారు అగ్నితో దహింప (పరీక్షింప)బడతారు.

ذُوْقُوْا فِتْنَتَكُمْ هٰذَا الَّذِيْ كُنْتُمْ بِهٖ تَسْتَعْجِلُوْنَ ⑭

14. (వారితో ఇలా అనబడుతుంది): "మీ పరీక్షను[1] రుచిచూడండి! మీరు దీని కొరకే తొందర పెట్టేవారు!"

اِنَّ الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّعُيُوْنٍ ⑮

15. నిశ్చయంగా, దైవభీతి గలవారు చెలమలు గల స్వర్గవనాలలో ఉంటారు.

اٰخِذِيْنَ مَآ اٰتٰىهُمْ رَبُّهُمْ ۭ اِنَّهُمْ كَانُوْا قَبْلَ ذٰلِكَ مُحْسِنِيْنَ ⑯

16. తమ ప్రభువు తమకు ప్రసాదించిన వాటితో సంతోషపడుతూ! నిశ్చయంగా వారు అంతకు పూర్వం సజ్జనులై ఉండే వారు.

كَانُوْا قَلِيْلًا مِّنَ الَّيْلِ مَا يَهْجَعُوْنَ ⑰

17. వారు రాత్రివేళలో చాలా తక్కువగా నిద్రపోయే వారు.

وَبِالْاَسْحَارِ هُمْ يَسْتَغْفِرُوْنَ ⑱

18. మరియు వారు రాత్రి చివరి గడియలలో[2] క్షమాపణ వేడుకునే వారు.

---

1. ఫిత్‌నతున్: అంటే ఇక్కడ శిక్ష లేక నరకాగ్నిలో కాలటం. చూడండి, 6:128, 40:12, 43:74.

2. అల్-అస్'హారు: అంటే చివరి మూడోవంతు రాత్రి. అది ప్రార్థన (దు'ఆ)లు అంగీకరించబడే సమయం. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: మూడోవంతు రాత్రి బాకీ ఉన్నప్పుడు అల్లాహ్ (సు.తా.) భూమికి దగ్గరగా ఉన్న ఆకాశంమీదికి దిగివస్తాడు మరియు ఇలా అంటాడు: 'ఏమీ? తౌబాచేసే (పశ్చాత్తాపపడే) వారు ఎవరైనా ఉన్నారా? నేను వారి పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాను. క్షమాపణవేడుకొనేవారు ఎవరైనా ఉన్నారా? నేను వారిని క్షమిస్తాను. ఏమీ? ఎవరైనా ఏమైనా కోరుకునే వారున్నారా? నేను వారి కోరికలను పూర్తిచేస్తాను. ఇలా తెల్లవారే వరకు ప్రశ్నిస్తూ ఉంటాడు.' ('స'హీ'హ్ ముస్లిం) చూడండి, 3:17.

www.Quranpdf.blogspot.in

وَفِيٓ أَمۡوَٰلِهِمۡ حَقّٞ لِّلسَّآئِلِ وَٱلۡمَحۡرُومِ ﴿١٩﴾

19. మరియు వారి సంపదలో యాచించే వారికి మరియు అవశ్యకత గలవారికి[1] హక్కు ఉండేది.

وَفِي ٱلۡأَرۡضِ ءَايَٰتٞ لِّلۡمُوقِنِينَ ﴿٢٠﴾

20. మరియు భూమిలో కూడా నమ్మేవారి కొరకు ఎన్నో నిదర్శనాలు (ఆయాత్) ఉన్నాయి.

وَفِيٓ أَنفُسِكُمۡۚ أَفَلَا تُبۡصِرُونَ ﴿٢١﴾

21. మరియు స్వయంగా మీలో కూడా ఉన్నాయి. ఏమీ? మీరు చూడలేరా?[2]

وَفِي ٱلسَّمَآءِ رِزۡقُكُمۡ وَمَا تُوعَدُونَ ﴿٢٢﴾

22. మరియు ఆకాశంలో మీ జీవనోపాధి మరియు మీకు వాగ్దానం చేయబడినది ఉంది.

فَوَرَبِّ ٱلسَّمَآءِ وَٱلۡأَرۡضِ إِنَّهُۥ لَحَقّٞ مِّثۡلَ مَآ أَنَّكُمۡ تَنطِقُونَ ﴿٢٣﴾

23. కావున భూమ్యాకాశాల ప్రభువు సాక్షిగా! నిశ్చయంగా, ఇది సత్యం; అదే విధంగా ఏ విధంగానైతే మీరు మాట్లాడ గలిగేది (సత్యమో)!

هَلۡ أَتَىٰكَ حَدِيثُ ضَيۡفِ إِبۡرَٰهِيمَ ٱلۡمُكۡرَمِينَ ﴿٢٤﴾

24. ఏమీ? ఇబ్రాహీమ్ యొక్క గౌరవ నీయులైన అతిథుల గాథ నీకు చేరిందా?[3]

إِذۡ دَخَلُواْ عَلَيۡهِ فَقَالُواْ سَلَٰمٗاۖ قَالَ سَلَٰمٞ قَوۡمٞ مُّنكَرُونَ ﴿٢٥﴾

25. వారు అతని వద్దకు వచ్చినపుడు: "మీకు సలాం!" అని అన్నారు. అతను: "మీకూ సలాం!" అని జవాబిచ్చి: "మీరు పరిచయంలేని (కొత్త) వారుగా ఉన్నారు." అని అన్నాడు.

فَرَاغَ إِلَىٰٓ أَهۡلِهِۦ فَجَآءَ بِعِجۡلٖ سَمِينٖ ﴿٢٦﴾

26. తరువాత అతను తన ఇంటిలోకి పోయి బలిసిన (వేయించిన) ఒక ఆవు దూడను తీసుకొనివచ్చాడు.

فَقَرَّبَهُۥٓ إِلَيۡهِمۡ قَالَ أَلَا تَأۡكُلُونَ ﴿٢٧﴾

27. దానిని వారి ముందుకుజరిపి: "ఏమీ? మీరెందుకు తినటంలేదు?" అని అడిగాడు.

---

1. మ'హ్రూమ్‌లకు: అంటే ఆవశ్యకత ఉండి కూడా యాచించని వారికి.

2. చూడండి, 45:4.

3. ఇబ్రాహీమ్ ('అ.స.) గాథ కోసం చూడండి, 11:69 మరియు 15:51. ఈ ఆయతులు అవతరింపజేయబడేవరకు ఈ గాథ దైవప్రవక్త ('స'అస)కు తెలియదు. కాబట్టి వహీ ద్వారా తెలుపబడుతోంది.

www.Quranpdf.blogspot.in

فَأَوْجَسَ مِنْهُمْ خِيفَةً ۖ قَالُوا لَا تَخَفْ ۖ وَبَشَّرُوهُ بِغُلَامٍ عَلِيمٍ ﴿٢٨﴾

28. (వారు తినకుండా ఉండటం చూసి), వారినుండి భయపడసాగాడు.[1] వారన్నారు: "భయపడకు!" మరియు వారు అతనికి జ్ఞానవంతుడైన కుమారుని శుభవార్తనిచ్చారు.

فَأَقْبَلَتِ امْرَأَتُهُ فِي صَرَّةٍ فَصَكَّتْ وَجْهَهَا وَقَالَتْ عَجُوزٌ عَقِيمٌ ﴿٢٩﴾

29. అప్పుడతని భార్య అరుస్తూ వారి ముందుకు వచ్చి, తన చేతిని నుదుటి మీద కొట్టుకుంటూ: "నేను ముసలిదాన్ని, గొడ్రాలను కదా!" అని అన్నది.

قَالُوا كَذَٰلِكِ قَالَ رَبُّكِ ۖ إِنَّهُ هُوَ الْحَكِيمُ الْعَلِيمُ ﴿٣٠﴾

30. వారన్నారు: "నీ ప్రభువు ఇలాగే అన్నాడు! నిశ్చయంగా, ఆయన మహా వివేకవంతుడు, సర్వజ్ఞుడు!"

قَالَ فَمَا خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿٣١﴾

31. (*) (ఇబ్రాహీమ్) అడిగాడు: "ఓ సందేశహరు(దేవదూత)లారా! అయితే మీరు వచ్చిన కారణమేమిటి?"

قَالُوا إِنَّا أُرْسِلْنَا إِلَىٰ قَوْمٍ مُجْرِمِينَ ﴿٣٢﴾

32. వారన్నారు: "వాస్తవానికి, మేము నేరస్థులైన జనుల వైపునకు పంపబడ్డాము.

لِنُرْسِلَ عَلَيْهِمْ حِجَارَةً مِنْ طِينٍ ﴿٣٣﴾

33. "వారి మీద (కాల్చబడిన) మట్టి రాళ్ళను కురిపించటం కోసం![2]

مُسَوَّمَةً عِنْدَ رَبِّكَ لِلْمُسْرِفِينَ ﴿٣٤﴾

34. "నీ ప్రభువు తరఫునుండి గుర్తువేయ బడిన(రాళ్ళు);[3] మితిమీరిప్రవర్తించే వారికొరకు!"

فَأَخْرَجْنَا مَنْ كَانَ فِيهَا مِنَ الْمُؤْمِنِينَ ﴿٣٥﴾

35. అప్పుడు మేము అందులో ఉన్న విశ్వాసులందరినీ బయటికి తీశాము.[4]

فَمَا وَجَدْنَا فِيهَا غَيْرَ بَيْتٍ مِنَ الْمُسْلِمِينَ ﴿٣٦﴾

36. మేము అందు ఒక్క గృహం తప్ప![5]

---

1. ఇంటికి వచ్చిన అతిథులు ఆహారం తినకపోవడం చూసి, వారు సహృదయంతో రాలేదు! ఏదో, ఆపద నిలబెట్టుటకైతే రాలేదు కదా! అని భయపడ్డాడు.

2. చూడండి, 11:82.

3. ముసవ్వమతున్: అంటే ప్రత్యేకించబడినవి.

4. వివరాలకు చూడండి, 11:77 మరియు 15:61.

5. ఆ ఇల్లు లూ'త్ ('అ.స.) యొక్క ఇల్లు. అతని ఇద్దరు కుమార్తెలు మరియు కొంతమంది విశ్వాసులు. అంతా కలసి దాదాపు 13 మంది మాత్రమే ఉంటారు. లూ'త్ ('అ.స.) భార్య వారితో చేరక, సత్యతిరస్కారులలో చేరిపోతుంది.

www.Quranpdf.blogspot.in

ఇతర విధేయుల (ముస్లింల)[1] గృహాన్ని చూడలేదు.

وَتَرَكْنَا فِيهَا آيَةً لِّلَّذِينَ يَخَافُونَ الْعَذَابَ الْأَلِيمَ ﴿٣٧﴾

37. మరియు బాధాకరమైన శిక్షకు భయ పడేవారి కొరకు, మేము అక్కడ ఒక సూచన (ఆయత్)ను వదలిపెట్టాము.[2]

وَفِي مُوسَىٰ إِذْ أَرْسَلْنَاهُ إِلَىٰ فِرْعَوْنَ بِسُلْطَانٍ مُّبِينٍ ﴿٣٨﴾

38. ఇక మూసా (గాథ)లో కూడ (ఒక సూచన వుంది) మేము అతనిని ఫిర్'ఔన్ వద్దకు స్పష్టమైన ప్రమాణంతో పంపినపుడు;

فَتَوَلَّىٰ بِرُكْنِهِ وَقَالَ سَاحِرٌ أَوْ مَجْنُونٌ ﴿٣٩﴾

39. అతడు (ఫిర్'ఔన్) తన సభాసదులతో సహా మరలిపోతూ, ఇలా అన్నాడు: "ఇతడు మాంత్రికుడు లేదా పిచ్చివాడు!"

فَأَخَذْنَاهُ وَجُنُودَهُ فَنَبَذْنَاهُمْ فِي الْيَمِّ وَهُوَ مُلِيمٌ ﴿٤٠﴾

40. కావున మేము అతనిని మరియు అతని సైనికులను పట్టుకొని, వారందరినీ సముద్రంలో ముంచివేశాము మరియు దానికి అతడే నిందితుడు.

وَفِي عَادٍ إِذْ أَرْسَلْنَا عَلَيْهِمُ الرِّيحَ الْعَقِيمَ ﴿٤١﴾

41. ఇక 'ఆద్ జాతివారిలో కూడా (ఒక సూచన వుంది): మేము వారిపై వినాశకరమైన

---

1. ఒకరు దైవప్రవక్త (స'అస)ను ప్రశ్నిస్తారు: 'ఇస్లాం అంటే ఏమిటి?' అతను (స'అస) అంటారు: '1) లా ఇలాహ ఇల్లల్లాహ్ (షహాదహ్) సాక్ష్యం పలకడం, 2) నమా'జ్ స్థాపించడం, 3) 'జకాత్ ఇవ్వడం, 4) రమజాన్ నెలలో ఉపవాసముండడం మరియు 5) హజ్జ్ చేయడం.' అని అంటారు, తరువాత 'ఈమాన్ అంటే ఏమిటి?' అని ప్రశ్నిస్తే, అతను (స'అస) అంటారు: '1) అల్లాహ్ (సు.తా.)ను విశ్వసించడం, 2) ఆయన దూతలను, 3) దివ్యగ్రంథాలను, 4) ప్రవక్తలను, 5) పునరుత్థాన దినాన్ని మరియు 6) ఖద్ర్ (మంచి లేక చెడు ఏది సంభవించినా అల్లాహ్ తరఫునుండేనని) విశ్వసించడం.' అంటే హృదయపూర్వకంగా ఈ విషయాలను నమ్మడమే ఈమాన్. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలను మరియు విధులను పాటించడం ఇస్లాం. దీని ప్రకారం ప్రతి మూ'మిన్ ముస్లిం మరియు ప్రతి ముస్లిం మూ'మిన్. (ఫ'త్హ్ అల్-ఖదీర్).
ఇక ఎవరైతే మూ'మిన్ మరియు ముస్లింల మధ్య వ్యత్యాసం చూపుతారో, వారు అంటారు: 'ఖుర్ఆన్‌లో ఇక్కడ ఒకేరకమైన జనుల కొరకు మూ'మిన్ మరియు ముస్లిం శబ్దాలు వాడబడ్డాయి. కాని వీటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బట్టి ప్రతి మూ'మిన్ ముస్లిం అవుతాడు. కానీ ప్రతి ముస్లిం మూ'మిన్ అవటం అనివార్యం కాదు.' ఇబ్నె-కసీ'ర్, (వివరాలకు ము'హమ్మద్ జూనాగఢి-పేజీ, 1478, మలిక్ ఫహద్ ఖుర్ఆన్ ప్రింటింగ్ కాంప్లెక్స్, మదీన మునవ్వరహ్).

2. ఆ సూచన (గుర్తు), అంటే మృత సముద్రం.

www.Quranpdf.blogspot.in

గాలిని పంపినప్పుడు![1]

مَا تَذَرُ مِنْ شَيْءٍ أَتَتْ عَلَيْهِ إِلَّا جَعَلَتْهُ كَالرَّمِيمِ ﴿٤٢﴾

42. అది దేనిపైనయితే వీచిందో, దానిని క్షీణింపజేయకుండా వదలలేదు.[2]

وَفِي ثَمُودَ إِذْ قِيلَ لَهُمْ تَمَتَّعُوا حَتَّىٰ حِينٍ ﴿٤٣﴾

43. మరియు స'మూద్ జాతివారి గాథలో కూడా (ఒక సూచనఉంది). వారితో: "కొంత కాలం మీరు సుఖసంతోషాలను అనుభవించండి." అని అన్నాము.[3]

فَعَتَوْا عَنْ أَمْرِ رَبِّهِمْ فَأَخَذَتْهُمُ الصَّاعِقَةُ وَهُمْ يَنظُرُونَ ﴿٤٤﴾

44. అప్పుడు వారు తమ ప్రభువు ఆజ్ఞను ఉపేక్షించారు. కావున వారు చూస్తూ ఉండగానే ఒకపెద్ద పిడుగు వారి మీద విరుచుకు పడింది.[4]

فَمَا اسْتَطَاعُوا مِن قِيَامٍ وَمَا كَانُوا مُنتَصِرِينَ ﴿٤٥﴾

45. అప్పుడు వారికి లేచి నిలబడే శక్తి కూడా లేకపోయింది మరియు వారు తమను తాము కూడా కాపాడుకోలేక పోయారు.

وَقَوْمَ نُوحٍ مِّن قَبْلُ ۖ إِنَّهُمْ كَانُوا قَوْمًا فَاسِقِينَ ﴿٤٦﴾

46. మరియు దీనికి ముందు నూ'హ్ జాతి వారినికూడా (నాశనంచేశాము). నిశ్చయంగా వారు కూడా అవిధేయులు.

وَالسَّمَاءَ بَنَيْنَاهَا بِأَيْدٍ وَإِنَّا لَمُوسِعُونَ ﴿٤٧﴾

47. మరియు ఆకాశాన్ని మేము (మా) చేతులతో నిర్మించాము. మరియు నిశ్చయంగా మేమే దానిని విస్తరింపజేయగల వారము.

وَالْأَرْضَ فَرَشْنَاهَا فَنِعْمَ الْمَاهِدُونَ ﴿٤٨﴾

48. మరియు భూమిని మేము పరుపుగా చేశాము, మేమే చక్కగా పరిచేవారము!

---

1. చూడండి, 7:65.
2. ఆ గాలి ఎనిమిది రోజులు ఏడురాత్రులు వీచింది. చూడండి, 69:7.
3. వారి కోరిక ప్రకారం వారికి ఒక ఆడఒంటె అల్లాహ్ (సు.తా.) తరఫునుండి, ఒక అద్భుత సూచనగా పంపబడితే, వారు దానిని చంపారు. అప్పుడు వారితో: 'ఇక మీరు మూడు రోజులు సుఖసంతోషాలను అనుభవించండి.' అని అనబడింది.
4. 'సా'ఇఖతున్: అంటే ఒకపెద్ద ధ్వని, గర్జన లేక పిడుగు నుండి వచ్చేధ్వనిలాంటిది. ఈ ధ్వని ఆకాశంలో నుండి వచ్చింది మరియు భూమిలో భూకంపం కూడా వచ్చింది. చూడండి, 7:73-79.

www.Quranpdf.blogspot.in

وَمِنْ كُلِّ شَيْءٍ خَلَقْنَا زَوْجَيْنِ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ﴿٤٩﴾

49. మరియు మేము ప్రతి దానిని జంటలుగా సృష్టించాము, మీరు గ్రహించాలని.[1]

فَفِرُّوا إِلَى اللَّهِ إِنِّي لَكُمْ مِنْهُ نَذِيرٌ مُبِينٌ ﴿٥٠﴾

50. "కావున మీరు అల్లాహ్ వైపునకు పరుగెత్తండి. నిశ్చయంగా, నేను (ము'హమ్మద్) ఆయన తరఫునుండి మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడిని మాత్రమే!

وَلَا تَجْعَلُوا مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ إِنِّي لَكُمْ مِنْهُ نَذِيرٌ مُبِينٌ ﴿٥١﴾

51. "మరియు మీరు అల్లాహ్‌కు సాటిగా ఇతర దైవాన్ని నిలుపకండి! నిశ్చయంగా, నేను (ము'హమ్మద్) ఆయన తరఫునుండి మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడిని మాత్రమే!"

كَذَٰلِكَ مَا أَتَى الَّذِينَ مِنْ قَبْلِهِمْ مِنْ رَسُولٍ إِلَّا قَالُوا سَاحِرٌ أَوْ مَجْنُونٌ ﴿٥٢﴾

52. ఇదేవిధంగా, వారికి పూర్వం గడచిన వారివద్దకు ఏ ప్రవక్త వచ్చినా వారు: "ఇతను మాంత్రికుడు లేదా పిచ్చివాడు." అని అనకుండా ఉండలేదు.

أَتَوَاصَوْا بِهِ ۚ بَلْ هُمْ قَوْمٌ طَاغُونَ ﴿٥٣﴾

53. ఏమీ? దీనిని (ఇలా పలుకుటను) వారు ఒకరికొకరు వారసత్వంగా ఇచ్చుకున్నారా? అలాకాదు! అసలు వారు తలబిరుసుతనంతో ప్రవర్తించే జనం!

فَتَوَلَّ عَنْهُمْ فَمَا أَنْتَ بِمَلُومٍ ﴿٥٤﴾

54. కావున నీవు వారినుండి మరలిపో, ఇక నీపై ఎలాంటి నిందలేదు.

وَذَكِّرْ فَإِنَّ الذِّكْرَىٰ تَنْفَعُ الْمُؤْمِنِينَ ﴿٥٥﴾

55. మరియు వారిని ఉపదేశిస్తూ వుండు, నిశ్చయంగా ఉపదేశం విశ్వాసులకు ప్రయోజనకరమవుతుంది.

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ ﴿٥٦﴾

56. మరియు నేను జిన్నాతులను మరియు మానవులను సృష్టించింది, కేవలం వారు నన్ను ఆరాధించటానికే!

---

1. అంటే ప్రతి దానిని జంటలుగా సృష్టించాము. ఆడ-మగలు, చీకటి-వెలుగులు, సూర్య-చంద్రులు, తీపి-చేదులు, రాత్రింబవళ్ళు, కీడు-మేలు, జీవన్మరణాలు, విశ్వాసం-అవిశ్వాసం, స్వర్గనరకాలు, జిన్నాతులు-మానవులు, మొదలైనవి. వీటన్నింటినీ సృష్టించిన వాడు అల్లాహ్ (సు.తా.). ఆయన (సు.తా.)కు ఎవరూ భాగస్వాములు లేరు. చూడండి, 36:36.

www.Quranpdf.blogspot.in

مَآ اُرِيۡدُ مِنۡهُمۡ مِّنۡ رِّزۡقٍ وَّمَآ اُرِيۡدُ اَنۡ يُّطۡعِمُوۡنِ ۝٥٧

57. నేను వారినుండి ఎలాంటి జీవనోపాధిని కోరటం లేదు మరియు వారు నాకు ఆహారం పెట్టాలని కూడా కోరటం లేదు.

اِنَّ اللّٰهَ هُوَ الرَّزَّاقُ ذُو الۡقُوَّةِ الۡمَتِيۡنُ ۝٥٨

58. నిశ్చయంగా, అల్లాహ్! ఆయన మాత్రమే ఉపాధి ప్రదాత, మహా బలవంతుడు, స్థైర్యం గలవాడు.[1]

فَاِنَّ لِلَّذِيۡنَ ظَلَمُوۡا ذَنُوۡبًا مِّثۡلَ ذَنُوۡبِ اَصۡحٰبِهِمۡ فَلَا يَسۡتَعۡجِلُوۡنِ ۝٥٩

59. కావున నిశ్చయంగా, దుర్మార్గానికి పాల్పడినవారి పాపాలు వారి (పూర్వ) స్నేహితుల పాపాలవంటివే! కావున వారు నా (శిక్ష కొరకు) తొందరపెట్టనవసరం లేదు!

فَوَيۡلٌ لِّلَّذِيۡنَ كَفَرُوۡا مِنۡ يَّوۡمِهِمُ الَّذِىۡ يُوۡعَدُوۡنَ ۝٦٠

60. కావున సత్యతిరస్కారులకు వినాశం గలదు - వారికి వాగ్దానం చేయబడిన - ఆ దినమున!

---

1. అర్-ర'జ్జాఖు: All Provider, The Sustainer. The supplier of the means of subsistence. ఉపాధి ప్రదాత, సర్వపోషకుడు, జీవనోపాధిని ప్రసాదించేవాడు. అల్-ఖవియ్యు: Owner of Power, మహా బలవంతుడు, బలశాలి, బలాఢ్యుడు. చూడండి, 11:66, 28:26, 42:19.
అల్-మతీను: The Strongest, Steadfast, Hard, Firm, స్థైర్యవంతుడు. దృఢమైనవాడు, పటిష్ఠవంతుడు, నిలకడ, స్థామం గలవాడు, ఇక్కడ ఒకేచోట వచ్చింది. పైవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

www.Quranpdf.blogspot.in

52. సూరహ్ అ'త్-'తూర్

سُوْرَةُ الطُّوْرِ

అ'త్-'తూరు: ఒక పర్వతం పేరు. ఈ పదం మొదటి ఆయత్‌లో పేర్కొనబడింది. అది సినాయి ద్వీపకల్పంలో ఉంది. ఆ పర్వతం మీదనే మూసా ('అ.స.)పై 'తౌరాత్ అవతరింప జేయబడింది. ఈ సూరహ్ ఈ సముదాయంలో 3వది. మధ్య మక్కా కాలంలో అవతరింప జేయబడింది. ఇందులో **49** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالطُّوْرِ ۝١

1. తూర్ పర్వతం సాక్షిగా![1]

وَكِتٰبٍ مَّسْطُوْرٍ ۝٢

2. వ్రాయబడిన గ్రంథం సాక్షిగా!

فِيْ رَقٍّ مَّنْشُوْرٍ ۝٣

3. విప్పబడిన చర్మపత్రం మీద.[2]

وَّالْبَيْتِ الْمَعْمُوْرِ ۝٤

4. చిరకాల సందర్శనాలయం సాక్షిగా![3]

وَالسَّقْفِ الْمَرْفُوْعِ ۝٥

5. పైకెత్తబడిన కప్పు (అంతరిక్షం) సాక్షిగా![4]

وَالْبَحْرِ الْمَسْجُوْرِ ۝٦

6. ఉప్పొంగే సముద్రం సాక్షిగా![5]

اِنَّ عَذَابَ رَبِّكَ لَوَاقِعٌ ۝٧

7. నిశ్చయంగా, నీ ప్రభువు శిక్ష సంభవించనున్నది.

مَّا لَهٗ مِنْ دَافِعٍ ۝٨

8. దానిని తప్పించేవాడు ఎవ్వడూ లేడు.

يَّوْمَ تَمُوْرُ السَّمَآءُ مَوْرًا ۝٩

9. ఆకాశాలు భయంకరంగా కంపించే రోజు!

---

1. ఈ 'తూర్ పర్వతం మీదనే మూసా ('అ.స.) అల్లాహ్ (సు.తా.)తో మాట్లాడారు. దీని మరొక పేరు 'తూర్ సినాయి అని కూడా ఉంది.

2. *రఖ్ఖిన్:* Parchment, అంటే రాతకు అనువయ్యేటట్లు పదునుచేసిన గొర్రెతోలు, చర్మపత్రం, చర్మపత్ర రాతప్రతి.

3. *బైతుల్ మ'అమూర్:* ఏడవ ఆకాశం మీద ఉన్న ఆలయం అక్కడ దైవదూతలు అల్లాహ్ (సు.తా.) ఆరాధన చేస్తూ ఉంటారు. ప్రతిరోజూ అక్కడికి డెబ్భై వేల దైవదూతలు ఆరాధన కోసం వస్తారు. అయినా వారికి పునరుత్థానదినం వరకూ రెండవసారి దాని దర్శనం చేసే అవకాశం దొరకదు. మ'అమూర్ అంటే నిండిఉన్న ప్రదేశం. కాబట్టి కొందరు వ్యాఖ్యాతలు బైతుల్ మ'అమూర్ అంటే మక్కాలోని కాబా అని, కూడా అంటారు. ఎందుకంటే అదికూడా ఎల్లప్పుడు అక్కడికి ఆరాధనకొరకు వచ్చే ప్రజలతో నిండి ఉంటుంది.

4. చూడండి, 21:32.

5. చూడండి, 81:6.

www.Quranpdf.blogspot.in

وَتَسِيرُ الْجِبَالُ سَيْرًا ﴿١٠﴾

10. మరియు పర్వతాలు దారుణంగా చలించినప్పుడు!

فَوَيْلٌ يَوْمَئِذٍ لِلْمُكَذِّبِينَ ﴿١١﴾

11. అప్పుడు, ఆ రోజు, అసత్యవాదులకు వినాశం ఉంది.

الَّذِينَ هُمْ فِي خَوْضٍ يَلْعَبُونَ ﴿١٢﴾

12. ఎవరైతే వృథామాటలలో కాలక్షేపం చేస్తూ ఉంటారో!

يَوْمَ يُدَعُّونَ إِلَىٰ نَارِ جَهَنَّمَ دَعًّا ﴿١٣﴾

13. వారు నరకాగ్నిలోకి నెట్టుతూ త్రోయబడే రోజు;

هَٰذِهِ النَّارُ الَّتِي كُنْتُمْ بِهَا تُكَذِّبُونَ ﴿١٤﴾

14. (వారితో ఇలా అనబడుతుంది): "మీరు అసత్యమని నిరాకరిస్తూవుండిన నరకాగ్ని ఇదే!

أَفَسِحْرٌ هَٰذَا أَمْ أَنْتُمْ لَا تُبْصِرُونَ ﴿١٥﴾

15. "ఏమీ? ఇది మంత్రజాలమా? లేక దీనిని మీరు చూడలేక పోతున్నారా?

اصْلَوْهَا فَاصْبِرُوا أَوْ لَا تَصْبِرُوا سَوَاءٌ عَلَيْكُمْ ۖ
إِنَّمَا تُجْزَوْنَ مَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿١٦﴾

16. "ఇందులో మీరు కాలుతూ ఉండండి. దానికి మీరు సహనం వహించినా, సహనం వహించక పోయినా అంతా మీకు సమానమే! నిశ్చయంగా, మీ కర్మలకు తగిన ప్రతిఫలమే మీకు ఇవ్వబడుతున్నది."

إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ وَنَعِيمٍ ﴿١٧﴾

17. నిశ్చయంగా, భయభక్తులు గలవారు స్వర్గవనాలలో సుఖసంతోషాలలో ఉంటారు.

فَاكِهِينَ بِمَا آتَاهُمْ رَبُّهُمْ وَوَقَاهُمْ رَبُّهُمْ عَذَابَ
الْجَحِيمِ ﴿١٨﴾

18. వారి ప్రభువు వారికి ప్రసాదించిన వాటిని హాయిగా అనుభవిస్తూ ఉంటారు. మరియు వారి ప్రభువు వారిని భగభగ మండే నరక శిక్ష నుండి కాపాడాడు.

كُلُوا وَاشْرَبُوا هَنِيئًا بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿١٩﴾

19. (వారితో ఇలా అనబడుతుంది): "మీరు చేస్తూవుండిన కర్మలకు ఫలితంగా హాయిగా తినండి త్రాగండి!"

مُتَّكِئِينَ عَلَىٰ سُرُرٍ مَصْفُوفَةٍ ۖ وَزَوَّجْنَاهُمْ بِحُورٍ عِينٍ ﴿٢٠﴾

20. వారు వరుసగా వేయబడిన ఆసనాల మీద, దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు మేము అందమైన పెద్దపెద్ద కన్నులుగల

www.Quranpdf.blogspot.in

సుందరీమణులతో[1] వారి వివాహం చేయిస్తాము.

21. మరియు ఎవరైతే విశ్వసించారో మరియు వారి సంతానం వారు విశ్వాసంలో వారిని అనుసరిస్తారో! అలాంటి వారిని వారి సంతానంతో (స్వర్గంలో) కలుపుతాము.[2] మరియు వారి కర్మలలో వారికి ఏ మాత్రం నష్టం కలిగించము. ప్రతివ్యక్తి తాను సంపా దించిన దానికి తాకట్టుగా ఉంటాడు.[3]

وَالَّذِينَ آمَنُوا وَاتَّبَعَتْهُمْ ذُرِّيَّتُهُم بِإِيمَانٍ أَلْحَقْنَا بِهِمْ ذُرِّيَّتَهُمْ وَمَا أَلَتْنَاهُم مِّنْ عَمَلِهِم مِّن شَيْءٍ ۚ كُلُّ امْرِئٍ بِمَا كَسَبَ رَهِينٌ ﴿٢١﴾

22. మరియు మేము వారికి, వారు కోరే ఫలాలను మరియు మాంసాన్ని పుష్కలంగా ప్రసాదిస్తాము.

وَأَمْدَدْنَاهُم بِفَاكِهَةٍ وَلَحْمٍ مِّمَّا يَشْتَهُونَ ﴿٢٢﴾

23. అందులో (ఆ స్వర్గంలో) వారు ఒకరి కొకరు (మధు) పాత్ర మార్చుకుంటూ ఉంటారు, దాన్ని (త్రాగటం) వల్ల వారు వ్యర్థపుమాటలు మాట్లాడరు మరియు పాపాలు చేయరు.[4] (1/8)

يَتَنَازَعُونَ فِيهَا كَأْسًا لَّا لَغْوٌ فِيهَا وَلَا تَأْثِيمٌ ﴿٢٣﴾

24. * మరియు దాచబడిన ముత్యాల వంటి బాలురు,[5] వారి సేవకొరకు వారి చుట్టు ప్రక్కలలో తిరుగుతూ ఉంటారు.

وَيَطُوفُ عَلَيْهِمْ غِلْمَانٌ لَّهُمْ كَأَنَّهُمْ لُؤْلُؤٌ مَّكْنُونٌ ﴿٢٤﴾

25. మరియు వారు ఒకరివైపుకొకరు మరలి పరస్పరం (తమ గతించిన జీవితాలను గురించి) మాట్లాడుకుంటూ ఉంటారు.

وَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَسَاءَلُونَ ﴿٢٥﴾

26. వారు ఇలా అంటారు: "వాస్తవానికి మనం ఇంతకుపూర్వం మన కుటుంబం వారి

قَالُوا إِنَّا كُنَّا قَبْلُ فِي أَهْلِنَا مُشْفِقِينَ ﴿٢٦﴾

---

1. 'హూరున్: కొరకు చూడండి, 56:22, 55:56, 44:54, 38:52, 37:48.

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'మానవుడు మరణిస్తే అతని కర్మలు ఆగిపోతాయి. కాని మూడు విషయాల పుణ్యఫలితం మరణించిన తరువాత కూడా దొరుకుతూ ఉంటుంది. 1) 'సదఖహ్ జారియహ్, 2) అతడు వదలిన జ్ఞానం - దేనితో నైతే ఇతరులు లాభంపొందుతూ ఉంటారో! 3) సద్వర్తనులైన సంతానం - ఎవరైతే అతని కొరకు ప్రార్థిస్తూ ఉంటారో!' ('స. ముస్లిం).

3. ఇటువంటి ఆయత్ కే చూడండి, 74:38.

4. చూడండి, 37:47 మరియు 56:19.

5. చూడండి, 56:17-18.

www.Quranpdf.blogspot.in

మధ్య ఉన్నప్పుడు (అల్లాహ్ శిక్షకు) భయ పడుతూ ఉండేవారము.

فَمَنَّ اللّٰهُ عَلَيْنَا وَوَقٰىنَا عَذَابَ السَّمُوْمِ ۝٢٧

27. "కావున నిశ్చయంగా, అల్లాహ్ మనమీద కనికరంచూపాడు మరియు మమ్మి దహించేగాలుల శిక్షనుండి కాపాడాడు.[1]

اِنَّا كُنَّا مِنْ قَبْلُ نَدْعُوْهُ ؕ اِنَّهٗ هُوَ الْبَرُّ الرَّحِيْمُ ۝٢٨

28. "నిశ్చయంగా, మనం ఇంతకు పూర్వం ఆయననే ప్రార్థిస్తూ ఉండేవారము. నిశ్చయంగా, ఆయన మహోపకారి,[2] అపార కరుణాప్రదాత!"

فَذَكِّرْ فَمَآ اَنْتَ بِنِعْمَتِ رَبِّكَ بِكَاهِنٍ وَّلَا مَجْنُوْنٍ ۝٢٩

29. కావున (ఓ ప్రవక్తా!) నీవు హితోపదేశం చేస్తూవుండు. నీ ప్రభువు అనుగ్రహం వల్ల నీవు జ్యోతిషుడవు కావు మరియు పిచ్చివాడవూ కావు.

اَمْ يَقُوْلُوْنَ شَاعِرٌ نَّتَرَبَّصُ بِهٖ رَيْبَ الْمَنُوْنِ ۝٣٠

30. లేదా? వారు: "ఇతను ఒక కవి, ఇతని వినాశకాలం కోసం మేము ఎదురు చూస్తున్నాము." అని అంటున్నారా?[3]

قُلْ تَرَبَّصُوْا فَاِنِّيْ مَعَكُمْ مِّنَ الْمُتَرَبِّصِيْنَ ۝٣١

31. వారితో ఇలా అను: "మీరు ఎదురుచూస్తూ ఉండండి, నిశ్చయంగా, నేను కూడా మీతోపాటు ఎదురుచూస్తూ ఉంటాను!"

اَمْ تَاْمُرُهُمْ اَحْلَامُهُمْ بِهٰذَآ اَمْ هُمْ قَوْمٌ طَاغُوْنَ ۝٣٢

32. ఏమీ? వారి బుద్ధులు వారికి ఇవే ఆజ్ఞాపిస్తున్నాయా? లేక వారు తలబిరుసు తనం గల జనులా?[4]

اَمْ يَقُوْلُوْنَ تَقَوَّلَهٗ ۚ بَلْ لَّا يُؤْمِنُوْنَ ۝٣٣

33. ఏమీ? వారు: "ఇతనే, దీనిని (ఈ సందేశాన్ని) కల్పించుకున్నాడు." అని అంటున్నారా? అలాకాదు, వారు అసలు విశ్వసించదలుచుకోలేదు!

---

1. సమూమున్: అతి వేడిగల దహించే గాలి. నరకపు పేర్లలో ఇది కూడా ఒకటి.

2. అల్-బర్రు: Truely Benign to His servants, Gentle, Kind, Most Subtle, కృపాళువు, మహోపకారి, దయామయుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

3. రైబున్: అంటే అకస్మాత్తుగా జరిగే సంఘటన. మనూనున్: ఇది మరణపు పేర్లలో ఒకటి. అంటే కాల క్రమంలో సంభవించే ఉపద్రవం లేక దుర్ఘటన.

4. చూడండి, 96:6-7.

www.Quranpdf.blogspot.in

34. వారు సత్యవంతులే అయితే దీని వంటి ఒక వచనాన్ని (రచించి) తెమ్మను.[1]

فَلْيَأْتُوا بِحَدِيثٍ مِّثْلِهِ إِن كَانُوا صَادِقِينَ ﴿٣٤﴾

35. వారు ఏ (సృష్టికర్త) లేకుండానే సృష్టింపబడ్డారా? లేక వారే సృష్టికర్తలా?

أَمْ خُلِقُوا مِنْ غَيْرِ شَيْءٍ أَمْ هُمُ الْخَالِقُونَ ﴿٣٥﴾

36. లేక వారు ఆకాశాలను మరియు భూమిని సృష్టించారా? అలాకాదు, అసలు వారికి విశ్వాసం లేదు.

أَمْ خَلَقُوا السَّمَاوَاتِ وَالْأَرْضَ ۚ بَل لَّا يُوقِنُونَ ﴿٣٦﴾

37. వారి దగ్గర నీ ప్రభువు కోశాగారాలు ఏవైనా ఉన్నాయా? లేక వారు వాటికి అధికారులా?

أَمْ عِندَهُمْ خَزَائِنُ رَبِّكَ أَمْ هُمُ الْمُصَيْطِرُونَ ﴿٣٧﴾

38. వారి దగ్గర నిచ్చెన ఏదైనా ఉందా? దానితో పైకెక్కి వారు (దేవదూతలమాటలు) వినటానికి? అలా అయితే! వారిలో ఎవడైతే విన్నాడో, అతనిని స్పష్టమైన నిదర్శనాన్ని తెమ్మను.

أَمْ لَهُمْ سُلَّمٌ يَسْتَمِعُونَ فِيهِ ۖ فَلْيَأْتِ مُسْتَمِعُهُم بِسُلْطَانٍ مُّبِينٍ ﴿٣٨﴾

39. ఆయన (అల్లాహ్)కు కూతుళ్ళా మరియు మీకేమో కుమారులా?[2]

أَمْ لَهُ الْبَنَاتُ وَلَكُمُ الْبَنُونَ ﴿٣٩﴾

40. (ఓ ము'హమ్మద్!) నీవు వారితో ఏమైనా ప్రతిఫలం అడుగుతున్నావా? వారు ఋణభారంతో అణిగిపోవటానికి?

أَمْ تَسْأَلُهُمْ أَجْرًا فَهُم مِّن مَّغْرَمٍ مُّثْقَلُونَ ﴿٤٠﴾

41. లేక వారి దగ్గర అగోచర విషయపు జ్ఞానముందా? వారు దానిని వ్రాసిపెట్టారా?[3]

أَمْ عِندَهُمُ الْغَيْبُ فَهُمْ يَكْتُبُونَ ﴿٤١﴾

42. లేక వారేదైనా పన్నాగం పన్న దలచారా? కాని ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో, వారే పన్నాగానికి గురి అవుతారు.[4]

أَمْ يُرِيدُونَ كَيْدًا ۖ فَالَّذِينَ كَفَرُوا هُمُ الْمَكِيدُونَ ﴿٤٢﴾

---

1. చూడండి, 17:88.

2. చూడండి, 16:57-59.

3. చూడండి, 68:47.

4. చూడండి, 35:43.

www.Quranpdf.blogspot.in

أَمْ لَهُمْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ ۚ سُبْحَانَ اللَّهِ عَمَّا يُشْرِكُونَ ﴿٤٣﴾

43. లేక వారికి అల్లాహ్ గాకుండా మరొక ఆరాధ్య దేవుడు ఉన్నాడా? వారు కల్పించే భాగస్వాములకు అల్లాహ్ అతీతుడు.

وَإِن يَرَوْا كِسْفًا مِّنَ السَّمَاءِ سَاقِطًا يَقُولُوا سَحَابٌ مَّرْكُومٌ ﴿٤٤﴾

44. ఒకవేళ వారు ఆకాశపు ఒక తునకను రాలిపడటం చూసినా: "ఇవి దట్టమైన మేఘాలు!" అని అనేవారు.

فَذَرْهُمْ حَتَّىٰ يُلَاقُوا يَوْمَهُمُ الَّذِي فِيهِ يُصْعَقُونَ ﴿٤٥﴾

45. కావున వారు తమ (తీర్పు) దినాన్ని దర్శించేవరకు వారిని వదలిపెట్టు. అప్పుడు వారు భీతితో మూర్ఛపోయి పడిపోతారు.

يَوْمَ لَا يُغْنِي عَنْهُمْ كَيْدُهُمْ شَيْئًا وَلَا هُمْ يُنصَرُونَ ﴿٤٦﴾

46. ఆ రోజు వారి పన్నాగం వారికి ఏ మాత్రం పనికి రాదు. మరియు వారికి ఎలాంటి సహాయం కూడా లభించదు.

وَإِنَّ لِلَّذِينَ ظَلَمُوا عَذَابًا دُونَ ذَٰلِكَ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٤٧﴾

47. మరియు నిశ్చయంగా, దుర్మార్గానికి పాల్పడినవారికి, ఇదే గాక మరొక శిక్షకూడా ఉంది,[1] కాని వారిలో చాలామందికి అది తెలియదు.

وَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ فَإِنَّكَ بِأَعْيُنِنَا ۖ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ حِينَ تَقُومُ ﴿٤٨﴾

48. కావున (ఓ ము'హమ్మద్!) నీవు, నీ ప్రభువు ఆజ్ఞ వచ్చేవరకు సహనంవహించు. నిశ్చయంగా, నీవు మా దృష్టిలో ఉన్నావు. మరియు నీవు నిద్రనుండి లేచినపుడు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు, ఆయన స్తోత్రం చెయ్యి.

وَمِنَ اللَّيْلِ فَسَبِّحْهُ وَإِدْبَارَ النُّجُومِ ﴿٤٩﴾

49. మరియు రాత్రివేళలలో కూడా ఆయన పవిత్రతను కొనియాడు.[2] మరియు నక్షత్రాలు అస్తమించేవేళలలోకూడాను![3]

---

1. ఇటువంటి ఆయత్కై చూడండి, 32:21.

2. అంటే తహజ్జుద్ నమా'జ్. దైవప్రవక్త ('స'అస) ఎల్లప్పుడూ తహజ్జుద్ నమాజ్ చేసేవారు.

3. అంటే ఫ'జ్ర్ నమా'జ్ వేళ చేసే సున్నత్లు. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఫ'జ్ర్ యొక్క రెండు సున్నతులు ఈ లోకం మరియు దానిలో ఉన్నవాటన్నింటికంటే గొప్పవి.' ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

www.Quranpdf.blogspot.in

53. సూరహ్ అన్-నజ్మ్

سُوْرَةُ النَّجْمِ

అన్-నజ్ము: నక్షత్రం. మొదటి ఆయత్‌లోనే ఈ పదం ఉంది. మక్కా సూరాహ్‌ల ఈ సమూహంలో ఇది 4వది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్, బహుశా సూరహ్ అల్-ఇ'ఖ్లా'స్ (112) తరువాత అవతరింపజేయబడింది. ఇందులో **62** ఆయతులు ఉన్నాయి. ఇందులో అల్లాహ్ (సు.తా.) ఏకత్వపు ప్రాముఖ్యత వివరించబడింది. ఇది దైవప్రవక్త ('స'అస) సత్యతిరస్కారుల ముందు చదివిన మొదటి సూరహ్. దీని పఠనం ముగించిన తరువాత అతను ('స'అస) సజ్దా చేశారు. అతని('స'అస)తో బాటు అందరూ సజ్దా చేశారు. ఒక్క ఉమయ్య బిన్-'ఖలఫ్ తప్ప. అతడు తన చేతిలోకి మట్టి తీసుకొని దానిపై సజ్దా చేశాడు. కాబట్టి అతను సత్యతిరస్కారిగానే మరణించాడు. ('స'హీ'హ్ బు'ఖారీ). కొందరు ఇతడు 'ఉత్బాబిన్- రబీ'అ అంటారు. (ఇబ్నె-కసీ'ర్).

'జైద్ బిన్-సా'బిత్ (ర'ది.'అ.) కథనం: 'నేను దైవప్రవక్త ('స'అస) ముందు ఈ సూరహ్ చదివాను. అతనప్పుడు సజ్దా చేయలేదు,' ('స'హీ'హ్ బు'ఖారీ). దీని ద్వారా తెలిసేది ఏమిటంటే సజ్దా చేయటం అభిలషణీయం (ముస్త'హబ్), ఫ'ర్ద్ కాదు. ఒకవేళ సజ్దా చేయక పోయినా ఫర్వాలేదు!

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. అస్తమించే నక్షత్రం సాక్షిగా![1]

وَالنَّجْمِ اِذَا هَوٰى ①

2. మీ సహచరుడు (ము'హమ్మద్), మార్గభ్రష్టుడు కాలేదు మరియు తప్పు దారిలోనూ లేడు.[2]

مَا ضَلَّ صَاحِبُكُمْ وَمَا غَوٰى ②

3. మరియు అతను తన మనోవాంఛలను అనుసరించి కూడా మాట్లాడడు.

وَمَا يَنْطِقُ عَنِ الْهَوٰى ③

4. ఇది (అతను పలుకుతున్నది), అతనిపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీ) మాత్రమే.

اِنْ هُوَ اِلَّا وَحْيٌ يُّوْحٰى ④

5. అది అతనికి మహా బలవంతుడు (జిబ్రీల్) నేర్పాడు.

عَلَّمَهٗ شَدِيْدُ الْقُوٰى ⑤

---

1. లేక 'రాలిపోయే నక్షత్రం...' అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం.

2. చూడండి, 7:184. మా 'గవా: తప్పు దారిలోనూ లేడు, పెడదారి పట్టలేదు.

www.Quranpdf.blogspot.in

ذُوْ مِرَّةٍ فَاسْتَوٰى ﴿٦﴾

6. అతను శక్తిసామర్థ్యాలు గలవాడు,[1] తన వాస్తవరూపంలో ప్రత్యక్షమయినప్పుడు.

وَهُوَ بِالْاُفُقِ الْاَعْلٰى ﴿٧﴾

7. అతను ఎత్తైన దిజ్మండలంలో (దిక్చక్రంలో) కనిపించాడు.[2]

ثُمَّ دَنَا فَتَدَلّٰى ﴿٨﴾

8. తరువాత సమీపించాడు, మరింత క్రిందికి దిగివచ్చాడు.

فَكَانَ قَابَ قَوْسَيْنِ اَوْ اَدْنٰى ﴿٩﴾

9. అప్పుడు అతను రెండు ధనస్సుల దూరంలోనో లేక అంతకంటే తక్కువ దూరంలోనో ఉన్నాడు.

فَاَوْحٰٓى اِلٰى عَبْدِهٖ مَآ اَوْحٰى ﴿١٠﴾

10. అప్పుడు అతను (జిబ్రీల్), ఆయన (అల్లాహ్) దాసునిపై అవతరింపజేయవలసిన, దాని (వ'హీ)ని అవతరింపజేశాడు.

مَا كَذَبَ الْفُؤَادُ مَا رَاٰى ﴿١١﴾

11. అతను (ప్రవక్త) చూసిన దానిని, అతని హృదయం అబద్ధమని అనలేదు.

اَفَتُمٰرُوْنَهٗ عَلٰى مَا يَرٰى ﴿١٢﴾

12. అయితే మీరు, అతను (కళ్ళారా) చూసిన దానిని గురించి (అతనితో) వాదులాడుతారా?

وَلَقَدْ رَاٰهُ نَزْلَةً اُخْرٰى ﴿١٣﴾

13. మరియు వాస్తవానికి అతను (ప్రవక్త) అతనిని (జిబ్రీల్‌ను) మరొకసారి (ప్రత్యక్షంగా) అవతరించినప్పుడు చూశాడు.

عِنْدَ سِدْرَةِ الْمُنْتَهٰى ﴿١٤﴾

14. (సప్తాకాశంలో) చివరి హద్దులోనున్న రేగుచెట్టు (సిద్‌రతుల్-మున్‌తహా) దగ్గర.[3]

---

1. శారీరక శక్తి గలవాడు.
2. చూడండి, 81:23, 'స'హీ'హ్ 'హదీస్'ల ప్రకారం దైవప్రవక్త ('స'అస), రెండుసార్లు దైవదూత జిబ్రీల్('అ.స.)ను అతని నిజరూపంలో చూశారు. మొదటిసారి ఫ'త్‌రతుల్ వ'హీ తరువాత. చూడండి, సూరహ్ అల్-ముద్దస్సి'ర్ (74) మరియు రెండవ సారి మే'రాజ్ రాత్రిలో ఏడవఆకాశపు చివరిహద్దులోనున్న రేగుచెట్టు(సిద్‌రతుల్- మున్‌తహా) దగ్గర. ఎవరు కూడా ఆ హద్దును దాటిపోలేరు. చూడండి, ఈ సూరహ్ 53:13-18 ఆయత్‌లు.
3. అంటే మే'రాజ్ రాత్రిలో ఏడవ ఆకాశపు చివరి హద్దులోనున్న రేగుచెట్టు(సిద్‌రతుల్-మున్‌తహా)దగ్గర దైవప్రవక్త('స'అస) జిబ్రీల్('అ.స.)ను అతని నిజరూపంలో రెండవసారి

www.Quranpdf.blogspot.in

عِنۡدَهَا جَنَّةُ الۡمَاۡوٰىؕ‏ ﴿۱۵﴾

15. అక్కడికి దగ్గరలోనే జన్నతుల్ మఅ'వా ఉంది.[1]

اِذۡ يَغۡشَى السِّدۡرَةَ مَا يَغۡشٰىۙ‏ ﴿۱۶﴾

16. అప్పుడు ఆ సిద్‌రహ్ వృక్షాన్ని కప్పేది కప్పేసినప్పుడు![2]

مَا زَاغَ الۡبَصَرُ وَمَا طَغٰى‏ ﴿۱۷﴾

17. అతని (ప్రవక్త) దృష్టి తప్పిపోనూ లేదు మరియు హద్దులుదాటి కూడా పోలేదు.

لَقَدۡ رَاٰى مِنۡ اٰيٰتِ رَبِّهِ الۡكُبۡرٰى‏ ﴿۱۸﴾

18. వాస్తవంగా, అతను (ము'హమ్మద్) తన ప్రభువు యొక్క గొప్పగొప్ప సూచన (ఆయాత్)లను చూశాడు.[3]

اَفَرَءَيۡتُمُ اللّٰتَ وَالۡعُزّٰىۙ‏ ﴿۱۹﴾

19. మీరు, అల్-లాత్ మరియు అల్-'ఉ'జ్జాలను గురించి ఆలోచించారా?[4]

وَمَنٰوةَ الثَّالِثَةَ الۡاُخۡرٰى‏ ﴿۲۰﴾

20. మరియు మూడవదీ చివరిది అయిన మనాత్‌ను (గురించి కూడా)?[5]

చూశారు. ఏ దైవదూత కూడా ఆ 'సిద్‌రతుల్-మున్‌తహా కంటే ముందుకు పోలేదు. దైవదూత ('అలైహిమ్. స.)లకు అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలు లభించేది అక్కడే.

1. దీనిని జన్నతుల్-మఅ'వా అనటానికి కారణం. ఇది ఒకప్పటి ఆదమ్('అ.స.) యొక్క నివాసస్థలం. ఆత్మలన్నీ అక్కడికేపోయి చేరుతాయని కొందరంటారు.(ఫ'త్హ్ అల్-ఖదీర్).

2. మే'రాజ్ రాత్రిలో దైవప్రవక్త('స'అస) అక్కడికి చేరుకున్నప్పుడు బంగారు పక్షులు దాని చుట్టూ ఎగురుతూ ఉంటాయి. దైవదూతల నీడలు దానిపై పడుతూ ఉంటాయి. అల్లాహ్ (సు.తా.) యొక్క జ్యోతి అక్కడ ఉంటుంది, (ఇబ్నె-కసీ'ర్ మరియు ఇతరులు). అక్కడ దైవప్రవక్త('స'అస)కు మూడు విషయాలు ప్రసాదించబడ్డాయి. 1) ఐదుపూటల నమా'జ్‌లు, 2) సూరహ్ బఖరహ్ చివరి ఆయతులు మరియు 3) షిర్క్‌కు దూరంగా ఉండే ముస్లింను క్షమిస్తాననే వాగ్దానం. ('స'హీ'హ్ ముస్లిం).

3. ఆ సూచనలు, జిబ్రీల్('అ.స.)ను నిజరూపంలో చూసింది. సిద్‌రతుల్-మున్‌తహాను చూసింది. మరియు ఇతర విషయాలను చూసింది. అవి 'హదీస్'లలో పేర్కొనబడ్డాయి. వివరాలకు చూడండి, 17:1 మరియు 7:187-188.

4. రఅ'య్‌తుమ్: అంటే అసలు అర్థం: 'చూశారా?' అని. కాని ఇక్కడ దాని అర్థం 'ఆలోచించారా?' లేక 'గమనించారా?' ఖుర్ఆన్‌లో ఈ పదం ఈ అర్థంలో చాలాసార్లు ఉపయోగించబడింది. ఇతర అర్థాలు యోచించు, అనుకొను, భావించు, తలచు, అభిప్రాయపడు, మొదలైనవి.

5. అంటే వారి శక్తి ఏమిటీ? అవి మీ కేమైనా మేలు గానీ, కీడు గానీ చేయగలవా? ఏమైనా సృష్టించగలవా? అవి తమకు తామే సహాయం చేసుకోలేవు మరి మీకెలా సహాయం చేయగలవు. ఇక్కడ ఆ కాలపు కేవలం మూడు విగ్రహాల పేర్లే పేర్కొనబడ్డాయి.

www.Quranpdf.blogspot.in

أَلَكُمُ الذَّكَرُ وَلَهُ الْأُنثَىٰ ﴿٢١﴾

21. మీ కొరకైతే కుమారులు మరియు ఆయన కొరకు కుమార్తెలా?[1]

تِلْكَ إِذًا قِسْمَةٌ ضِيزَىٰ ﴿٢٢﴾

22. ఇది అన్యాయమైన విభజన కాదా!

إِنْ هِيَ إِلَّا أَسْمَاءٌ سَمَّيْتُمُوهَا أَنتُمْ وَآبَاؤُكُم مَّا أَنزَلَ اللَّهُ بِهَا مِن سُلْطَانٍ ۚ إِن يَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَمَا تَهْوَى الْأَنفُسُ ۖ وَلَقَدْ جَاءَهُم مِّن رَّبِّهِمُ الْهُدَىٰ ﴿٢٣﴾

23. ఇవన్నీ మీరు మరియు మీ తండ్రి తాతలు పెట్టిన పేర్లు మాత్రమే, అల్లాహ్ వీటిని గురించి ఎట్టి ప్రమాణం అవతరింపజేయలేదు.[2] వారు, కేవలం తమ ఊహాగానాలను మరియు తమ ఆత్మలు కోరే మనోవాంఛలను మాత్రమే అనుసరిస్తున్నారు.[3] వాస్తవానికి వారి ప్రభువు తరఫునుండి వారి వద్దకు మార్గదర్శకత్వం కూడా వచ్చిఉన్నది!

أَمْ لِلْإِنسَانِ مَا تَمَنَّىٰ ﴿٢٤﴾

24. ఏమిటి? మానవునికి తాను కోరిన దంతా లభిస్తుందా?

فَلِلَّهِ الْآخِرَةُ وَالْأُولَىٰ ﴿٢٥﴾

25. వాస్తవానికి, అంతిమం (పరలోకం) మరియు ప్రథమం (ఇహలోకం) అన్నీ అల్లాహ్‌కే చెందినవి. (1/4)

وَكَم مِّن مَّلَكٍ فِي السَّمَاوَاتِ لَا تُغْنِي شَفَاعَتُهُمْ شَيْئًا إِلَّا مِن بَعْدِ أَن يَأْذَنَ اللَّهُ لِمَن يَشَاءُ وَيَرْضَىٰ ﴿٢٦﴾

26. * మరియు ఆకాశాలలో ఎందరో దేవదూతలు ఉన్నారు. కాని వారి సిఫారసు ఏ మాత్రం పనికిరాదు; అల్లాహ్ ఎవరి పట్లనైతే ప్రసన్నుడై, తన ఇష్టంతో వారికి అనుమతిస్తేనే తప్ప![4]

إِنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ لَيُسَمُّونَ الْمَلَائِكَةَ تَسْمِيَةَ الْأُنثَىٰ ﴿٢٧﴾

27. నిశ్చయంగా, ఎవరైతే పరలోక జీవితాన్ని విశ్వసించరో! వారే దేవదూతలను స్త్రీల పేర్లతో పిలుస్తారు;

---

1. ఆడపిల్లలంటే ఆ కాలపు 'అరబ్బులలో ఉన్న అసహ్యానికి చూడండి, 16:57-59, 62.

2. చూడండి, 12:40.

3. మనోవాంఛలు అంటే, ఆ దేవతలు తమ కొరకు అల్లాహ్ (సు.తా.) దగ్గర సిఫారసు చేస్తారని భావించటం.

4. అల్లాహ్ (సు.తా.)కు అతి సమీపంగా ఉండే దైవదూత ('అ.స.)లకు కూడా కేవలం వారి కోసమే సిఫారసు చేసే హక్కు ఉంటుంది, ఎవరి కొరకైతే అల్లాహ్ (సు.తా.) సిఫారసు చేయటానికి అనుమతినిస్తాడో! వివరాలకు చూడండి, 10:3 మరియు 10:18.

www.Quranpdf.blogspot.in

وَمَا لَهُمْ بِهٖ مِنْ عِلْمٍ ؕ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ ۚ وَاِنَّ الظَّنَّ لَا يُغْنِىْ مِنَ الْحَقِّ شَيْـًٔا ۚ﴿۲۸﴾

28. ఈ విషయం గురించి వారికి ఎలాంటి జ్ఞానంలేదు. వారు కేవలం తమ ఊహలనే అనుసరిస్తున్నారు. కాని వాస్తవానికి, ఊహ సత్యానికి ఏమాత్రం బదులు కాజాలదు.

فَاَعْرِضْ عَنْ مَّنْ تَوَلّٰى ۙ عَنْ ذِكْرِنَا وَلَمْ يُرِدْ اِلَّا الْحَيٰوةَ الدُّنْيَا ؕ﴿۲۹﴾

29. కావున, మా హితబోధ (ఖుర్ఆన్) నుండి ముఖం త్రిప్పుకొని ఇహలోక జీవితం తప్ప మరేమీ కోరని వ్యక్తిని నీవు పట్టించుకోకు.

ذٰلِكَ مَبْلَغُهُمْ مِّنَ الْعِلْمِ ؕ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ عَنْ سَبِيْلِهٖ ۙ وَهُوَ اَعْلَمُ بِمَنِ اهْتَدٰى ﴿۳۰﴾

30. ఇదే వారి జ్ఞానపరిధి. నిశ్చయంగా, నీ ప్రభువుకు, ఆయన మార్గంనుండి ఎవడు తప్పిపోయాడో బాగా తెలుసు. మరియు ఎవడు సన్మార్గంలో ఉన్నాడో కూడా, ఆయనకు బాగా తెలుసు.

وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ۙ لِيَجْزِىَ الَّذِيْنَ اَسَآءُوْا بِمَا عَمِلُوْا وَيَجْزِىَ الَّذِيْنَ اَحْسَنُوْا بِالْحُسْنٰى ۚ﴿۳۱﴾

31. మరియు ఆకాశాలలో నున్నది మరియు భూమిలో నున్నది. అంతా అల్లాహ్‌కే చెందుతుంది - దుష్టులకు వారి కర్మలకు తగిన ప్రతిఫలం ఇవ్వటానికి మరియు సత్కార్యాలు చేసిన వారికి మంచి ప్రతిఫలం ఇవ్వటానికి.[1]

اَلَّذِيْنَ يَجْتَنِبُوْنَ كَبٰٓئِرَ الْاِثْمِ وَالْفَوَاحِشَ اِلَّا اللَّمَمَ ؕ اِنَّ رَبَّكَ وَاسِعُ الْمَغْفِرَةِ ؕ هُوَ اَعْلَمُ بِكُمْ اِذْ اَنْشَاَكُمْ مِّنَ الْاَرْضِ وَاِذْ اَنْتُمْ اَجِنَّةٌ فِىْ بُطُوْنِ اُمَّهٰتِكُمْ ۚ فَلَا تُزَكُّوْۤا اَنْفُسَكُمْ ؕ هُوَ اَعْلَمُ بِمَنِ اتَّقٰى ﴿۳۲﴾

32. ఎవరైతే చిన్నచిన్న తప్పులు తప్ప, పెద్దపాపాల నుండి[2] మరియు అసహ్యా కరమైన పనుల నుండి దూరంగా ఉంటారో వారి కొరకు, నిశ్చయంగా, నీ ప్రభువు క్షమాపణ పరిధి చాలా విశాలమైనది. మిమ్మల్ని మట్టినుండి సృష్టించినప్పటినుండి మరియు మీరు మీ

---

1. సత్కార్యాలకు ఎన్నోరెట్లు ప్రతిఫలమివ్వబడుతుంది. కాని పాపాలకు మాత్రం సమాన శిక్షయే విధించబడుతుంది. చూడండి, 6:160.

2. పెద్దపాపాల వివరణ విషయంలో విద్వాంసుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. చాలా మంది విద్వాంసుల దృష్టిలో నరకశిక్ష సూచించబడిన పాపాలు పెద్దవి లేక ఖుర్ఆన్ మరియు 'హదీస్'లో గట్టిగా వారించబడినవి కూడా! అలాగే చిన్న పాపాలు మళ్ళీమళ్ళీ చేయటం కూడా పెద్ద పాపమే.
ఫవా'హిషున్, ఫా'హిషతున్ యొక్క బహువచనం. అంటే సిగ్గుమాలిన పనులు ఉదా: 'జినా మరియు లువా'తత్. ఎవరైతే పెద్ద పాపాల నుండి మరియు అసహ్యాకరమైన పనుల నుండి దూరంగా ఉంటారో వారికి క్షమాభిక్ష దొరకవచ్చు అని ఈ ఆయత్‌లో చెప్పబడింది.

www.Quranpdf.blogspot.in

తల్లుల గర్భాలలో పిండాలుగా[1] ఉన్నప్పటి నుండి కూడా, ఆయనకు మీ గురించి బాగా తెలుసు. కావున మీరు మీ పవిత్రతను గురించి (గొప్పలు) చెప్పుకోకండి.[2] ఎవడు భయభక్తులు గలవాడో ఆయనకు బాగా తెలుసు.

أَفَرَءَيْتَ ٱلَّذِى تَوَلَّىٰ ﴿٣٣﴾

33. నీవు (ఇస్లాంనుండి) మరలిపోయే వాడిని చూశావా?

وَأَعْطَىٰ قَلِيلًا وَأَكْدَىٰٓ ﴿٣٤﴾

34. మరియు (అల్లాహ్ మార్గంలో) కొంత మాత్రమే ఇచ్చి, చేయి ఆపుకునే వాడిని?

أَعِندَهُۥ عِلْمُ ٱلْغَيْبِ فَهُوَ يَرَىٰٓ ﴿٣٥﴾

35. అతని వద్ద అగోచర జ్ఞానముందా? అతడు (స్పష్టంగా) చూడటానికి?

أَمْ لَمْ يُنَبَّأْ بِمَا فِى صُحُفِ مُوسَىٰ ﴿٣٦﴾

36. లేక, మూసా గ్రంథంలో నున్న విషయాలు అతనికి తెలుపబడలేదా?

وَإِبْرَٰهِيمَ ٱلَّذِى وَفَّىٰٓ ﴿٣٧﴾

37. మరియు తన బాధ్యతను నెరవేర్చిన ఇబ్రాహీమ్ విషయము;[3]

أَلَّا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ﴿٣٨﴾

38. మరియు (పాపాల) భారం మోసే వాడెవడూ ఇతరుల (పాపాల) భారం మోయడని;[4]

وَأَن لَّيْسَ لِلْإِنسَٰنِ إِلَّا مَا سَعَىٰ ﴿٣٩﴾

39. మరియు మానవునికి తాను చేసిన దాని ఫలితం తప్ప మరొకటి లభించదని;[5]

---

1. అజిన్నతున్-జనీనున్ యొక్క బహువచనం అంటే తల్లిగర్భంలో ఉండే పిండం. అది ఇతరులకు కనిపించదు కనుక దాన్ని ఆ విధంగా అంటారు.

2. చూడండి, 4:49.

3. చూడండి, 2:124.

4. ఈ ఆయత్ ఖుర్ఆన్‌లో ఐదుసార్లు వచ్చింది. 6:164, 17:15, 35:18, 39:7 మరియు ఇక్కడ. ఈ సూరహ్‌లో ఖుర్ఆన్ అవతరణలో మొట్ట మొదటి సారి వచ్చింది. ఇది క్రైస్తవుల 'మూలపాపం' అనే సిద్ధాంతాన్ని ఖండిస్తోంది. రెండవది: 'ఒకని పాపభారాన్ని ఒక ప్రవక్త ('అ.స.) లేక సన్యాసి భరిస్తాడు.' అనే సిద్ధాంతాన్ని కూడా ఖండిస్తోంది. ఉదా: క్రైస్తవులు: 'దైవప్రవక్త 'ఈసా ('అ.స.) మానవజాతి పాపాలను భరిస్తాడు.' అనే సిద్ధాంతం.

5. దైవప్రవక్త('స'అస) ప్రవచనం: 'కర్మల ఫలితాలు, వాటి కర్తల ఉద్దేశాలను బట్టి నిర్ణయించబడతాయి. ప్రతివాడు తాను బుద్ధిపూర్వకంగా చేసిన దాని ఫలితమే పొందుతాడు.'

www.Quranpdf.blogspot.in

40. మరియు నిశ్చయంగా, అతనికి తన కృషి ఫలితమే చూపబడుతుందని; وَأَنَّ سَعْيَهُۥ سَوْفَ يُرَىٰ ۝٤٠

41. అప్పుడు అతనికి తన కృషికి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుందని; ثُمَّ يُجْزَىٰهُ ٱلْجَزَآءَ ٱلْأَوْفَىٰ ۝٤١

42. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు వద్దనే (ప్రతిదాని) ముగింపు ఉన్నదని; وَأَنَّ إِلَىٰ رَبِّكَ ٱلْمُنتَهَىٰ ۝٤٢

43. మరియు నిశ్చయంగా, ఆయనే నిన్ను నవ్విస్తున్నాడు మరియు ఏడ్పిస్తున్నాడని; وَأَنَّهُۥ هُوَ أَضْحَكَ وَأَبْكَىٰ ۝٤٣

44. మరియు నిశ్చయంగా, ఆయనే మరణింపజేసేవాడు మరియు జీవితాన్ని ప్రసాదించే వాడని; وَأَنَّهُۥ هُوَ أَمَاتَ وَأَحْيَا ۝٤٤

45. మరియు నిశ్చయంగా, మగ-ఆడ జంటలను సృష్టించిన వాడు ఆయనేనని - وَأَنَّهُۥ خَلَقَ ٱلزَّوْجَيْنِ ٱلذَّكَرَ وَٱلْأُنثَىٰ ۝٤٥

46. విసర్జింపబడిన, వీర్య బిందువు నుండి. مِن نُّطْفَةٍ إِذَا تُمْنَىٰ ۝٤٦

47. మరియు నిశ్చయంగా, దానికి మరొక జీవితాన్ని (పునరుత్థానం) ప్రసాదించడం ఆయన (అల్లాహ్)కే చెందినదని; وَأَنَّ عَلَيْهِ ٱلنَّشْأَةَ ٱلْأُخْرَىٰ ۝٤٧

48. మరియు నిశ్చయంగా, ఆయనే సంపన్నునిగా చేసేవాడు మరియు తృప్తి నిచ్చువాడని; وَأَنَّهُۥ هُوَ أَغْنَىٰ وَأَقْنَىٰ ۝٤٨

49. మరియు నిశ్చయంగా ఆయనే وَأَنَّهُۥ هُوَ رَبُّ ٱلشِّعْرَىٰ ۝٤٩

(బు'ఖారీ, ముస్లిం, తిర్మిజీ', అబూ-దావూద్, నసాయి', ఇబ్నె-మాజా, ఇబ్నె-'హంబల్ మరియు ఇతరులు). ఆమాల్ అంటే కర్మలు - మంచివి గానీ, చెడ్డవీ గానీ. చేయడమే గాక పలకడం గూడా లెక్కించబడుతుంది. ఒక పని, చేయటమే గాక, బుద్ధిపూర్వకంగా ఒక పని చేయకుండా ఉండటం కూడా కర్మగానే లెక్కింపబడుతుంది. అది మంచిపని గానీ లేక చెడ్డ పని గానీ. అదే విధంగా నమ్మకాలను, విశ్వాసాలను ప్రకటించటం కూడా, అవి మూఢనమ్మకాలు గానీ లేదా సత్య విశ్వాసాలు గానీ లెక్కింపబడతాయి. అంటే మానవుడు చేసే ప్రతి పని, పలికే ప్రతిమాట లెక్కింపబడుతుందన్న మాట.

www.Quranpdf.blogspot.in

అగ్ని[1] నక్షత్రానికి ప్రభువని;

وَاَنَّهٗۤ اَهۡلَكَ عَادَا ۨالۡاُوۡلٰى ۙ‏

50. మరియు నిశ్చయంగా, ఆయనే తొలి 'ఆద్ జాతిని నాశనం చేసినవాడని;[2]

وَثَمُوۡدَا۟ فَمَاۤ اَبۡقٰى ۙ‏

51. మరియు స'మూద్ జాతిని; ఒక్కడూ కూడా లేకుండా రూపుమాపాడని.[3]

وَقَوۡمَ نُوۡحٍ مِّنۡ قَبۡلُ‌ ؕ اِنَّهُمۡ كَانُوۡا هُمۡ اَظۡلَمَ وَاَطۡغٰى ؕ‏

52. మరియు అంతకు పూర్వం నూ'హ్ జాతివారిని. నిశ్చయంగా, వారు పరమ దుర్మార్గులు మరియు తలబిరుసులు.

وَالۡمُؤۡتَفِكَةَ اَهۡوٰى ۙ‏

53. మరియు ఆయనే తలక్రిందులైన నగరాలను నాశనం చేశాడు.[4]

فَغَشّٰٮهَا مَا غَشّٰى‌ ۚ‏

54. తరువాత వాటిని క్రమ్ముకొనవలసింది (రాళ్ళ వర్షం) క్రమ్ముకున్నది.

فَبِاَىِّ اٰلَاۤءِ رَبِّكَ تَتَمَارٰى‏

55. అయితే (ఓ మానవుడా!) నీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను గురించి నీవు అనుమానంలో పడిఉంటావు?[5]

هٰذَا نَذِيۡرٌ مِّنَ النُّذُرِ الۡاُوۡلٰى‏

56. ఇదివరకు వచ్చిన హెచ్చరిక చేసే వారివలే ఇతను (ము'హమ్మద్) కూడా హెచ్చరిక చేసేవాడు మాత్రమే!

اَزِفَتِ الۡاٰزِفَةُ‌ ۚ‏

57. రానున్న ఘడియ (పునరుత్థానదినం) సమీపంలోనే వుంది.

لَيۡسَ لَهَا مِنۡ دُوۡنِ اللّٰهِ كَاشِفَةٌ ؕ‏

58. అల్లాహ్ తప్ప మరెవ్వరూ దానిని తొలగించ లేరు.

---

1. అష్ షి'అరా: Sirius, అగ్ని నక్షత్రం. ఇది ఆకాశంలో దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. ముష్రిక్ 'అరబ్బులు దీన్ని పూజించేవారు.
2. 'ఆద్ జాతివారి గాథకై చూడండి, 7:65-69 వీరు నూ'హ్ జాతివారి తరువాత నాశనం చేయబడ్డవారు.
3. స'మూద్ జాతివారి గాథకై చూడండి, 7:73, మరియు 26:141-158.
4. లూ'త్ ప్రజల నాశనానికై చూడండి, 11:77-83.
5. చూడండి, 55:13.

www.Quranpdf.blogspot.in

أَفَمِنْ هَٰذَا الْحَدِيثِ تَعْجَبُونَ ﴿٥٩﴾

59. ఏమీ? మీరు ఈ సందేశాన్ని చూసి ఆశ్చర్యపడుతున్నారా?

وَتَضْحَكُونَ وَلَا تَبْكُونَ ﴿٦٠﴾

60. మరియు మీరు నవ్వుతున్నారా? మరియు మీకు ఏడుప్పు రావటంలేదా?

وَأَنتُمْ سَامِدُونَ ﴿٦١﴾

61. మరియు మీరు నిర్లక్ష్యంలో మునిగి ఉన్నారు.[1]

فَاسْجُدُوا لِلَّهِ وَاعْبُدُوا ۩ ﴿٦٢﴾

62. కావున! అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేయండి. మరియు (ఆయనను మాత్రమే) ఆరాధించండి![2] ۩

1. లేక: 'ఆటపాటల్లో మునిగి ఉన్నారా?'
2. ఈ ఆజ్ఞను పాటిస్తూ దైవప్రవక్త ('స'అస) సజ్దా చేశారు. అతనితోబాటు 'స'హాబా(ర'ది.'అన్హుమ్)లు మరియు అక్కడున్న ముష్రికీన్ కూడా సజ్దాచేశారు.

www.Quranpdf.blogspot.in

54. సూరహ్ అల్-ఖమర్

سُورَةُ القَمَر

అల్-ఖమరు: చంద్రుడు, The Moon. మొదటి ఆయత్‌లో ఈ పేరు ఉంది. ఈ సమూహంలో ఇది 5వ సూరహ్. ఇది మక్కా మొదటి కాలంలో అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) పండుగ('ఈద్)ల నమా'జ్‌లలో చదివే సూరాహ్‌లలో సూరహ్ ఖాఫ్ (50) మరియు ఇది పేర్కొనదగినవి. ఇందులో **55** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. ఆ ఘడియ దగ్గరకువచ్చింది మరియు చంద్రుడు పూర్తిగా చీలిపోయాడు.[1]

اقْتَرَبَتِ السَّاعَةُ وَانشَقَّ الْقَمَرُ ①

2. అయినా (సత్యతిరస్కారులు), అద్భుత సూచనను చూసినా తమ ముఖాలను త్రిప్పు కొంటున్నారు. మరియు: "ఇది ఎప్పటినుంచో జరుగుతూ వస్తున్న మంత్రజాలమే." అని అంటున్నారు.

وَإِن يَرَوْا آيَةً يُعْرِضُوا وَيَقُولُوا سِحْرٌ مُّسْتَمِرٌّ ②

3. మరియు వారు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) అసత్యమని తిరస్కరించారు. మరియు తమ మనోవాంఛలను అనుసరించారు. మరియు ప్రతి వ్యవహారం ఒక పర్యవసానానికి చేరవలసి ఉంటుంది.[2]

وَكَذَّبُوا وَاتَّبَعُوا أَهْوَاءَهُمْ ۚ وَكُلُّ أَمْرٍ مُّسْتَقِرٌّ ③

4. మరియు వాస్తవానికి, వారివద్దకు సమాచారాలు వచ్చాయి. అందు వారికి మందలింపులు ఉండేవి.

وَلَقَدْ جَاءَهُم مِّنَ الْأَنبَاءِ مَا فِيهِ مُزْدَجَرٌ ④

5. కావలసినంత వివేకమూ ఉండేది. కాని ఆ హెచ్చరికలు వారికి ప్రయోజనకరం కాలేదు.

حِكْمَةٌ بَالِغَةٌ ۖ فَمَا تُغْنِ النُّذُرُ ⑤

---

1. ఈ అద్భుత నిదర్శనం, మక్కావాసుల కోరికపై దైవప్రవక్త ('స'అస) చూపించారు. ('స. ముస్లిం).

2. ప్రతి కార్యానికి పర్యవసానం ఉంది. అంటే మంచికి మంచి ప్రతిఫలం మరియు చెడుకు శిక్ష. ఈ ప్రతిఫలం ఈ లోకంలోనేలభించవచ్చు లేనిచో పరలోకంలోతప్పకుండా లభిస్తుంది.

www.Quranpdf.blogspot.in

فَتَوَلَّ عَنْهُمْ ۘ يَوْمَ يَدْعُ الدَّاعِ إِلَىٰ شَيْءٍ نُّكُرٍ ۝٦

6. కావున (ఓ ము'హమ్మద్!) నీవు వారి నుండి మరలిపో! పిలిచేవాడు భయంకరమైన ఒక విషయం వైపునకు పిలిచే రోజున;

خُشَّعًا أَبْصَارُهُمْ يَخْرُجُونَ مِنَ الْأَجْدَاثِ كَأَنَّهُمْ جَرَادٌ مُّنتَشِرٌ ۝٧

7. వారి చూపులు క్రిందికి వాలిఉంటాయి, వారు చెల్లాచెదురైన మిడతలవలే, తమ గోరీలనుండి లేచి బయటికి వస్తారు;

مُّهْطِعِينَ إِلَى الدَّاعِ ۖ يَقُولُ الْكَافِرُونَ هَٰذَا يَوْمٌ عَسِرٌ ۝٨

8. వేగంగా పిలిచేవాని వైపునకు! సత్య తిరస్కారులు: "ఇది చాలా కఠినమైన రోజు." అని అంటారు. (3/8)

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ فَكَذَّبُوا عَبْدَنَا وَقَالُوا مَجْنُونٌ وَازْدُجِرَ ۝٩

9. * వారికి పూర్వం నూ'హ్[1] జాతివారు (తమ ప్రవక్తలను) అసత్యవాదులని తిరస్కరించి ఉన్నారు, అప్పుడు వారు మా దాసుణ్ణి: "అసత్యవాది!" అని అన్నారు. మరియు: "ఇతడు పిచ్చివాడు." అని అన్నారు. మరియు అతను కసిరికొట్టబడ్డాడు.

فَدَعَا رَبَّهُ أَنِّي مَغْلُوبٌ فَانتَصِرْ ۝١٠

10. అప్పుడతను తన ప్రభువును ఇలా ప్రార్థించాడు: "నిశ్చయంగా నేను ఓడిపోయాను కావున నాకు సహాయం చేయి!"

فَفَتَحْنَا أَبْوَابَ السَّمَاءِ بِمَاءٍ مُّنْهَمِرٍ ۝١١

11. అప్పుడు మేము ఆకాశపు ద్వారాలు తెరిచి కుంభవర్షాన్ని కురిపించాము.

وَفَجَّرْنَا الْأَرْضَ عُيُونًا فَالْتَقَى الْمَاءُ عَلَىٰ أَمْرٍ قَدْ قُدِرَ ۝١٢

12. మరియు భూమినుండి ఊటలను పొంగింపజేశాము అపుడు నిర్ణీతకార్యానికి గాను నీళ్ళన్నీ కలిసిపోయాయి.

وَحَمَلْنَاهُ عَلَىٰ ذَاتِ أَلْوَاحٍ وَدُسُرٍ ۝١٣

13. మరియు మేము అతనిని (నూ'హ్‌ను) పలకలు మరియు మేకులు గల దాని (ఓడ)పై ఎక్కించాము.

تَجْرِي بِأَعْيُنِنَا جَزَاءً لِّمَن كَانَ كُفِرَ ۝١٤

14. అది మా కన్నుల ముందు తేలియాడుతూ పోయింది. (తన జాతివారిచేత) తిరస్కరింపబడిన

---

1. నూ'హ్ గాథ కోసం చూడండి, 11:25-48 మరియు 26:116.

www.Quranpdf.blogspot.in

వానికి ప్రతిఫలంగా!

15. మరియు వాస్తవానికి మేము దానిని (ఆ ఓడను) ఒక సూచనగా చేసి వదలిపెట్టాము. అయితే, హితబోధ స్వీకరించే వాడు ఎవడైనా ఉన్నాడా?[1]

وَلَقَدْ تَّرَكْنٰهَآ اٰيَةً فَهَلْ مِنْ مُّدَّكِرٍ ﴿١٥﴾

16. చూశారా! నా శిక్ష మరియు నా హెచ్చరికలు ఎలా ఉండెనో?

فَكَيْفَ كَانَ عَذَابِىْ وَنُذُرِ ﴿١٦﴾

17. మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించటం కోసం సులభం చేశాము. అయితే హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ﴿١٧﴾

18. ఆద్‌జాతి సత్యాన్ని తిరస్కరించింది. చూశారా! నా శిక్ష మరియు నాహెచ్చరికలు ఎలా ఉండెనో?

كَذَّبَتْ عَادٌ فَكَيْفَ كَانَ عَذَابِىْ وَنُذُرِ ﴿١٨﴾

19. నిశ్చయంగా, మేము పూర్తిగా దురదృష్టమైన (అరిష్టదాయకమైన) ఒక రోజున, తీవ్రమైన ఎడతెగని తుఫానుగాలిని పంపాము.[2]

اِنَّآ اَرْسَلْنَا عَلَيْهِمْ رِيْحًا صَرْصَرًا فِىْ يَوْمِ نَحْسٍ مُّسْتَمِرٍّ ﴿١٩﴾

20. అది ప్రజలను, వేళ్ళతో పెళ్ళగింప బడిన ఖర్జూరపు చెట్లవలె పెళ్ళగించి వేసింది.[3]

تَنْزِعُ النَّاسَ كَاَنَّهُمْ اَعْجَازُ نَخْلٍ مُّنْقَعِرٍ ﴿٢٠﴾

21. ఇక చూశారా! నా శిక్ష మరియు నాహెచ్చరికలు ఎలా ఉండెనో?

فَكَيْفَ كَانَ عَذَابِىْ وَنُذُرِ ﴿٢١﴾

22. మరియు వాస్తవానికి మేము ఈ

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ﴿٢٢﴾

---

1. ముద్దకిర్: ఈ పదం అసలు రూపం, 'మజ్'తకిర్.' అంటే హితబోధ స్వీకరించేవాడని అర్థం, (ఫ'త్హ్ అల్-ఖదీర్). చూడండి, 36:41-42.

2. ఆ 'తుఫాను గాలి ఏడు రాత్రులు మరియు ఎనిమిది పగళ్ళు ఎడతెగకుండా వీచింది. ఆ విధంగా ఆ దినాలు, ఆ సత్యతిరస్కారులకు అశుభకరంగా పరిణమించాయి. అంతేగాని విశ్వాసులకు ఏ దినమూ అశుభం కాదు. ఏ దినాన్ని గూడా ఈ ప్రత్యేక దినం అశుభమైనదని అనటం తప్పు. వారంలోని ఏడుదినాలూ మంచివే.

3. చూడండి, 69:6-8.

www.Quranpdf.blogspot.in

ఖుర్‌ఆన్‌ను హితబోధ గ్రహించటం కోసం సులభంచేశాము, అయితే హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

23. స'మూద్ జాతి హెచ్చరికలను అసత్యాలని తిరస్కరించింది.

كَذَّبَتْ ثَمُودُ بِالنُّذُرِ ﴿٢٣﴾

24. అప్పుడు వారు ఇలా అన్నారు: "ఏమీ? మాలోని ఒకవ్యక్తిని, ఒంటరివాడిని, మేము అనుసరించాలా? అలా అయితే నిశ్చయంగా, మేము మార్గభ్రష్టులం మరియు పిచ్చివారం అయినట్లే కదా?"

فَقَالُوا أَبَشَرًا مِّنَّا وَاحِدًا نَّتَّبِعُهُ إِنَّا إِذًا لَّفِي ضَلَالٍ وَسُعُرٍ ﴿٢٤﴾

25. "ఏమీ? మా అందరిలో, కేవలం అతని మీదనే (దివ్య) సందేశం పంపబడిందా? అలాకాదు! అసలు అతను అసత్యవాది, డంబాలు పలికేవాడు!"

أَأُلْقِيَ الذِّكْرُ عَلَيْهِ مِن بَيْنِنَا بَلْ هُوَ كَذَّابٌ أَشِرٌ ﴿٢٥﴾

26. అసత్యవాది, డంబాలు పలికేవాడు! ఎవడో రేపే (త్వరలోనే) వారికి తెలిసిపోతుంది!

سَيَعْلَمُونَ غَدًا مَّنِ الْكَذَّابُ الْأَشِرُ ﴿٢٦﴾

27. నిశ్చయంగా, మేము ఆడఒంటెను, వారిని పరీక్షించటంకోసం పంపుతున్నాము, కావున (ఓ 'సాలి'హ్!) వారి విషయంలో వేచిఉండు మరియు సహనంవహించు!

إِنَّا مُرْسِلُو النَّاقَةِ فِتْنَةً لَّهُمْ فَارْتَقِبْهُمْ وَاصْطَبِرْ ﴿٢٧﴾

28. మరియు వారి మధ్య నీరు (న్యాయంగా) పంచబడాలని వారికి బోధించు. ప్రతిఒక్కరూ తమవంతు వచ్చే రోజునే త్రాగాలని నియమించబడింది.[1]

وَنَبِّئْهُمْ أَنَّ الْمَاءَ قِسْمَةٌ بَيْنَهُمْ ۖ كُلُّ شِرْبٍ مُّحْتَضَرٌ ﴿٢٨﴾

29. ఆ పిదప వారు తమ సహచరుణ్ణి పిలిచారు. వాడు దాన్ని పట్టుకొని (దాని వెనుకకాలి మోకాలినరాలు కోసి) చంపాడు.[2]

فَنَادَوْا صَاحِبَهُمْ فَتَعَاطَىٰ فَعَقَرَ ﴿٢٩﴾

---

1. చూడండి, 26:155. ఒకరోజు ఒంటెను నీరుత్రాగనివ్వాలి, రెండవరోజు ప్రజలు త్రాగాలి.

2. చూడండి, 7:77.

www.Quranpdf.blogspot.in

30. అప్పుడు చూశారా! నా శిక్ష మరియు నా హెచ్చరికలు ఎలా ఉండెనో?

فَكَيْفَ كَانَ عَذَابِي وَنُذُرِ ﴿٣٠﴾

31. నిశ్చయంగా, మేము వారి మీదకు ఒక భయంకరమైన శబ్దాన్ని (సయ్‌హను) పంపాము, దాంతో వారు త్రొక్కబడిన పశువుల దొడ్డి కంచెవలే నుగ్గునుగ్గు అయిపోయారు.

إِنَّا أَرْسَلْنَا عَلَيْهِمْ صَيْحَةً وَاحِدَةً فَكَانُوا كَهَشِيمِ الْمُحْتَظِرِ ﴿٣١﴾

32. మరియు వాస్తవానికి, మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించటానికి సులభం చేశాము, అయితే హితబోధ స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْآنَ لِلذِّكْرِ فَهَلْ مِن مُّدَّكِرٍ ﴿٣٢﴾

33. లూ'త్ జాతి కూడా హెచ్చరికలను అసత్యాలని తిరస్కరించింది.

كَذَّبَتْ قَوْمُ لُوطٍ بِالنُّذُرِ ﴿٣٣﴾

34. నిశ్చయంగా, మేము, లూ'త్ ఇంటి వారు తప్ప! ఇతరుల మీదికి రాళ్ళు విసిరే 'తుఫాన్ గాలిని పంపాము. (లూ'త్ ఇంటి) వారిని మేము వేకువజామున రక్షించాము;[1]

إِنَّا أَرْسَلْنَا عَلَيْهِمْ حَاصِبًا إِلَّا آلَ لُوطٍ نَّجَّيْنَاهُم بِسَحَرٍ ﴿٣٤﴾

35. మా తరఫునుండి అనుగ్రహంగా. ఈ విధంగా మేము కృతజ్ఞులకు ప్రతిఫలం ఇస్తాము.

نِّعْمَةً مِّنْ عِندِنَا كَذَٰلِكَ نَجْزِي مَن شَكَرَ ﴿٣٥﴾

36. మరియు వాస్తవానికి (లూ'త్ తన జాతి) వారిని మా రాబోయే శిక్షను గురించి హెచ్చరించాడు. కాని వారు మా హెచ్చరికలను సందేహించి (మొండి) వాదనలకు దిగారు!

وَلَقَدْ أَنذَرَهُم بَطْشَتَنَا فَتَمَارَوْا بِالنُّذُرِ ﴿٣٦﴾

37. మరియు వాస్తవానికి వారు అతని అతిథులను[2] అతని నుండి బలవంతంగా లాక్కోవాలని అనుకున్నారు. కావున మేము

وَلَقَدْ رَاوَدُوهُ عَن ضَيْفِهِ فَطَمَسْنَا أَعْيُنَهُمْ فَذُوقُوا عَذَابِي وَنُذُرِ ﴿٣٧﴾

---

1. ఆల-లూ'తున్: అంటే అతనితో సహా అతని ఇద్దరు కూతుళ్ళు మరియు కొందరు అతని అనుచరులు. అతని భార్య సత్యతిరస్కారులలో చేరిపోయింది. ఈ గాథ వివరాల కోసం చూడండి, 11:69-83.

2. వారు జిబ్రీల్, మీకాయీ'ల్ మరియు ఇస్రాఫీల్ ('అలైహిమ్.స.)లు. చూడండి, 11:77-79.

www.Quranpdf.blogspot.in

వారి కళ్ళను పోగొట్టాము. (వారితో ఇలా అన్నాము): "ఇప్పుడు నా శిక్షను మరియు నా హెచ్చరికను చవిచూడండి."

وَلَقَدْ صَبَّحَهُم بُكْرَةً عَذَابٌ مُّسْتَقِرٌّ ﴿٣٨﴾

38. మరియు వాస్తవానికి, ఉదయపు వేళ శాశ్వతమైన శిక్ష వారిమీద పడింది:

فَذُوقُوا عَذَابِي وَنُذُرِ ﴿٣٩﴾

39. "ఇప్పుడు మీరు నా శిక్షను మరియు నా హెచ్చరికలను చవిచూడండి."

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْآنَ لِلذِّكْرِ فَهَلْ مِن مُّدَّكِرٍ ﴿٤٠﴾

40. మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించడానికి సులభం చేశాము. అయితే, హితబోధ స్వీకరించే వాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدْ جَاءَ آلَ فِرْعَوْنَ النُّذُرُ ﴿٤١﴾

41. మరియు వాస్తవానికి ఫిర్'ఔన్ జాతి వారికి కూడా హెచ్చరికలు వచ్చాయి.

كَذَّبُوا بِآيَاتِنَا كُلِّهَا فَأَخَذْنَاهُمْ أَخْذَ عَزِيزٍ مُّقْتَدِرٍ ﴿٤٢﴾

42. వారు మా సూచనలను అన్నిటినీ అబద్ధాలని తిరస్కరించారు, కావున మేము వారిని పట్టుకున్నాము, సర్వశక్తిమంతుడు సర్వసమర్థుడు పట్టుకునే విధంగా!

أَكُفَّارُكُمْ خَيْرٌ مِّنْ أُولَٰئِكُمْ أَمْ لَكُم بَرَاءَةٌ فِي الزُّبُرِ ﴿٤٣﴾

43. (ఓ ఖురైషులారా!) ఏమీ? మీ సత్యతిరస్కారులు మీకు పూర్వం గడిచిన వారికంటే శ్రేష్ఠులా? లేక దివ్య గ్రంథాలలో మీ కొరకు (మా శిక్ష నుండి) ఏదైనా మినహాయింపు వ్రాయబడి ఉందా?

أَمْ يَقُولُونَ نَحْنُ جَمِيعٌ مُّنتَصِرٌ ﴿٤٤﴾

44. లేక వారు: "మాది ఒక శక్తిగల వర్గం, (కావున) మేము ప్రాబల్యం పొందగలం" అని అంటున్నారా?

سَيُهْزَمُ الْجَمْعُ وَيُوَلُّونَ الدُّبُرَ ﴿٤٥﴾

45. కాని త్వరలోనే ఈ శక్తిగల వర్గం పరాజయం పొందగలదు. మరియు వారు వెన్నుచూపి పారిపోతారు.[1]

---

1. దైవప్రవక్త ('స'అస) ఈ ఆయత్‌ను బద్ర్ యుద్ధ ఆరంభంలో చదివారు.

www.Quranpdf.blogspot.in

بَلِ السَّاعَةُ مَوْعِدُهُمْ وَالسَّاعَةُ أَدْهَىٰ وَأَمَرُّ ﴿٤٦﴾

46. అంతేకాదు! అంతిమ ఘడియయే, వారి వాగ్దాన సమయం మరియు ఆ ఘడియ ఎంతో దారుణమైనది మరియు ఎంతో తీవ్రమైనదీను (చేదైనదీను).

إِنَّ الْمُجْرِمِينَ فِي ضَلَالٍ وَسُعُرٍ ﴿٤٧﴾

47. నిశ్చయంగా, పాపాత్ములు మార్గభ్రష్టత్వంలో ఉన్నారు మరియు వారు (పరలోకంలో) నరకాగ్నిలో కాలుతారు.

يَوْمَ يُسْحَبُونَ فِي النَّارِ عَلَىٰ وُجُوهِهِمْ ذُوقُوا مَسَّ سَقَرَ ﴿٤٨﴾

48. ఆ రోజు వారు తమ ముఖాల మీద నరకాగ్నిలోకి ఈడ్చబడతారు; (వారితో): ''నరకాగ్ని స్పర్శను చవిచూడండి!'' అని అనబడుతుంది.[1]

إِنَّا كُلَّ شَيْءٍ خَلَقْنَاهُ بِقَدَرٍ ﴿٤٩﴾

49. నిశ్చయంగా, మేము ప్రతి దానిని ఒక విధివ్రాత (ఖద్ర్)తో సృష్టించాము.[2]

وَمَا أَمْرُنَا إِلَّا وَاحِدَةٌ كَلَمْحٍ بِالْبَصَرِ ﴿٥٠﴾

50. మరియు మా ఆజ్ఞ కేవలం ఒక్కటే చాలు, కనురెప్పపాటుది, (అది అయిపోతుంది).[3]

وَلَقَدْ أَهْلَكْنَا أَشْيَاعَكُمْ فَهَلْ مِنْ مُدَّكِرٍ ﴿٥١﴾

51. మరియు వాస్తవానికి, మేము మీవంటి వారిని, ఎందరినో నాశనంచేశాము. అయితే, హితబోధస్వీకరించేవాడు ఎవడైనాఉన్నాడా?

وَكُلُّ شَيْءٍ فَعَلُوهُ فِي الزُّبُرِ ﴿٥٢﴾

52. మరియు వారు చేసిన ప్రతివిషయం వారి కర్మగ్రంథాలలో (చిట్టాలలో) వ్రాయబడి ఉంది.[4]

وَكُلُّ صَغِيرٍ وَكَبِيرٍ مُسْتَطَرٌ ﴿٥٣﴾

53. మరియు ప్రతి చిన్న మరియు ప్రతి

---

1. చూడండి, 33:66 మరియు 25:34.

2. అహ్లెసున్నత్ వల్-జమా'అత్ విద్వాంసులు ఈ ఆయత్ మరియు ఇటువంటి ఆయత్‌ల ఆధారంగా అంటారు. అల్లాహ్(సు.తా.)కు మానవులను సృష్టించకముందే వారికి సంబంధించిన అన్ని విషయాల జ్ఞానముంది, కావున ఆయన అందరి 'ఖద్ర్,' Destiny, విధి, అంటే విధివ్రాత, నియమం, లేక అదృష్టం ముందే వ్రాసిపెట్టాడు. (ఇబ్నె-కసీ'ర్).

3. అల్లాహ్ (సు.తా.) ఏదైనా చేయాలనుకుంటే, దానిని: 'అయిపో!' అని అంటాడు. అంతే అది అయిపోతుంది. చూడండి, 2:117, 3:47, 59, 6:73, 16:40, 19:35, 36:82, 40:68.

4. లేక లౌ'హె-మ'హ్ఫూ''జ్‌లో వ్రాయబడిఉంది.

www.Quranpdf.blogspot.in

పెద్ద విషయం అన్నీ వ్రాయబడి ఉన్నాయి.[1]

54. నిశ్చయంగా, దైవభీతి గలవారు స్వర్గవనాలలో సెలయేళ్ళదగ్గర ఉంటారు.

إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ وَنَهَرٍ ﴿٥٤﴾

55. సత్యపీఠం మీద,[2] విశ్వసామ్రాట్టు,[3] సర్వసమర్థుని సన్నిధిలో. (1/2)

فِي مَقْعَدِ صِدْقٍ عِندَ مَلِيكٍ مُّقْتَدِرٍ ﴿٥٥﴾

1. అంటే మానవుల కర్మలూ, మాటలూ అన్నీ వ్రాయబడి ఉన్నాయి చిన్నవి గానీ పెద్దవి గానీ, మంచివి గానీ చెడ్డవి గానీ!
2. మఖ్ 'అది సిద్‌ఖిన్: గౌరవప్రదమైన స్థానంలో - అంటే స్వర్గం.
3. చూడండి, 20:114 వ్యాఖ్యానం 2.

www.Quranpdf.blogspot.in

55. సూరహ్ అర్-ర'హ్మాన్

سُورَةُ الرَّحْمٰن

అర్ -ర'హ్మాన్: **అనంతకరుణామయుడు.** చాలా మంది వ్యాఖ్యాతలు ఈ సూరహ్ మదీనాలో అవతరింపజేయబడిందని అంటారు. ఈ సూరహ్‌లో **78 ఆయతులు** ఉన్నాయి. ఈ సముదాయంలో ఇది 6వది. దీనిపేరు **మొదటి ఆయత్‌**లోనే ఉంది. ఇది పునరుత్థానదినం గురించి వివరిస్తోంది. దైవప్రవక్త('స'అస) ప్రవచనం: "ఏమీ? మీరు మౌనం వహిస్తున్నారా? మీ కంటే జిన్నాతులు మేలు! రాత్రి నేను ఈ సూరహ్‌ను జిన్నాతులకు వినిపించినప్పుడు నేను: 'ఫబి అయ్యి ఆలాయి' రబ్బికుమా తుకజ్జి'బాన్.' చదివినప్పుడల్లా జిన్నాతులు దానికి జవాబుగా: 'ఓ మా ప్రభూ! మేము నీ యొక్క ఏ అనుగ్రహాలను కూడా నిరాకరించడం లేదు! సర్వస్తోత్రాలకు అర్హుడవు నీవు మాత్రమే!' అని అన్నారు." (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

اَلرَّحْمٰنُ ۙ﴿۱﴾

1. * **అనంత కరుణామయుడు** (అల్లాహ్)!

عَلَّمَ الْقُرْاٰنَ ؕ﴿۲﴾

2. ఆయనే ఈ ఖుర్ఆన్‌ను నేర్పాడు.[1]

خَلَقَ الْاِنْسَانَ ۙ﴿۳﴾

3. ఆయనే మానవుణ్ణి సృష్టించాడు.

عَلَّمَهُ الْبَيَانَ ﴿۴﴾

4. ఆయనే అతనికి మాట్లాడటం నేర్పాడు.

اَلشَّمْسُ وَالْقَمَرُ بِحُسْبَانٍ ۙ﴿۵﴾

5. సూర్యుడు మరియు చంద్రుడు ఒక నియమిత గమనాన్ని (నియమిత పరిధిలో) అనుసరిస్తున్నారు.

وَّالنَّجْمُ وَالشَّجَرُ يَسْجُدٰنِ ﴿۶﴾

6. మరియు నక్షత్రాలు మరియు వృక్షాలు అన్నీ ఆయనకు సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉంటాయి.[2]

وَالسَّمَآءَ رَفَعَهَا وَوَضَعَ الْمِيْزَانَ ۙ﴿۷﴾

7. మరియు ఆయనే ఖగోళాన్ని పైకెత్తి ఉంచాడు మరియు ఆయనే త్రాసును

---

1. ఇది మక్కా ముష్రికులకు ఇవ్వబడిన జవాబు. ఎందుకంటే వారు, దైవప్రవక్త ('స'అస) మీద, ఈ ఖుర్ఆన్‌ను అతనికి ఒక మానవుడు నేర్పాడు అనే అపనింద మోపారు. కాని వాస్తవానికి అల్లాహ్(సు.తా.) దీనిని తన సందేశహరునికి నేర్పాడు మరియు అతను తమ అనుచరులకు (ర'ది.'అన్హుమ్) నేర్పారు, (ఫ'త్హ్ అల్-ఖదీర్).

2. చూడండి, 22:18.

www.Quranpdf.blogspot.in

నెలకొల్పాడు.[1]

اَلَّا تَطْغَوْا فِى الْمِيْزَانِ ۝٨

8. తద్వారా మీరు తూకంలో మోసానికి పాల్పడకూడదని![2]

وَاَقِيْمُوا الْوَزْنَ بِالْقِسْطِ وَلَا تُخْسِرُوا الْمِيْزَانَ ۝٩

9. మరియు న్యాయంగా తూకంచేయండి మరియు తూకంలో తగ్గించకండి.

وَالْاَرْضَ وَضَعَهَا لِلْاَنَامِ ۝١٠

10. మరియు ఆయన, భూమిని సకల జీవరాసులకొరకు ఉంచాడు.

فِيْهَا فَاكِهَةٌ ۙ وَّالنَّخْلُ ذَاتُ الْاَكْمَامِ ۝١١

11. అందులో రకరకాల ఫలాలు మరియు పొర(పుష్పకోశా)లలో ఉండే ఖర్జూరపండ్లు ఉన్నాయి.

وَالْحَبُّ ذُو الْعَصْفِ وَالرَّيْحَانُ ۝١٢

12. మరియు దంట్లపై (పొరలలో చుట్టబడి)[3] ఉన్న ధాన్యం మరియు సుగంధ పుష్పాలు కూడా!

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝١٣

13. అయితే మీరిరువురు (మానవులు మరియు జిన్నాతులు) మీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

خَلَقَ الْاِنْسَانَ مِنْ صَلْصَالٍ كَالْفَخَّارِ ۝١٤

14. ఆయన మానవుణ్ణి పెంకులాంటి శబ్దమిచ్చే మట్టితో [4] సృష్టించాడు.

وَخَلَقَ الْجَاۤنَّ مِنْ مَّارِجٍ مِّنْ نَّارٍ ۝١٥

15. మరియు జిన్నాతులను అగ్ని జ్వాలలతో సృష్టించాడు.[5]

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝١٦

16. అయితే మీరిద్దరు మీ ప్రభువుయొక్క ఏ యే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

---

1. అంటే ప్రపంచంలో న్యాయాన్ని నెలకొల్పాడు. చూడండి, 57:25, 42:17.

2. అంటే న్యాయానికి విరుద్ధంగా పోకండి, న్యాయాన్ని భంగపరచకండి.

3. అల్-'అస్ఫు: అంటే ఎండిన గడ్డి, గడ్డి పరక, పొట్టు, ఊక, పొర, ధాన్యపు దంట్లు ఎండిపోయిన తరువాత 'అస్ఫ్ గా మారిపోతాయి. దానిని పశువులు తింటాయి.

4. 'సల్-'సాలిన్: అంటే ఎండిన మట్టి. ఫ'ఖ్ఖారున్: అంటే మంటలో కాలిన మట్టి ఇంకా చూడండి, 15:26.

5. చూడండి, 15:27, 6:100 మరియు 37:158.

www.Quranpdf.blogspot.in

رَبُّ الْمَشْرِقَيْنِ وَرَبُّ الْمَغْرِبَيْنِ ﴿١٧﴾

17. ఆయనే రెండు తూర్పు (దిక్కు)లకు మరియు రెండు పడమర (దిక్కు)లకు ప్రభువు.[1]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿١٨﴾

18. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

مَرَجَ الْبَحْرَيْنِ يَلْتَقِيَانِ ﴿١٩﴾

19. ఆయనే రెండు సముద్రాలను కలుసుకోవటానికి వదలిపెట్టాడు.

بَيْنَهُمَا بَرْزَخٌ لَّا يَبْغِيَانِ ﴿٢٠﴾

20. ఆ రెండింటి మధ్య, అవి అతిక్రమించలేని అడ్డుతెర వుంది.[2]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٢١﴾

21. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

يَخْرُجُ مِنْهُمَا اللُّؤْلُؤُ وَالْمَرْجَانُ ﴿٢٢﴾

22. ఆ రెండింటి నుండి ముత్యాలు మరియు పగడాలు వస్తాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٢٣﴾

23. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

وَلَهُ الْجَوَارِ الْمُنشَآتُ فِي الْبَحْرِ كَالْأَعْلَامِ ﴿٢٤﴾

24. మరియు ఎత్తైన కొండలవలే సముద్రంలో పయనించే ఓడలు ఆయనకు చెందినవే![3]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٢٥﴾

25. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ﴿٢٦﴾

26. దానిపై (భూమిపై) నున్నది ప్రతిదీ నశిస్తుంది.

---

1. చూడండి, 37:5 మరియు 70:40.

2. ఈ విషయం ఎన్నో విధాలుగా బోధించబడింది: 1) భూమిపై మంచి నీళ్ళ నదులు, చెరువులు సరస్సులు మొదలైనవి మరియు ఉప్పునీటి సముద్రాలు, అన్నీ భూమి మీదనే ఉన్నా, వాటి రుచులు వేరు వేరుగా ఉన్నాయి. 2) ఉప్పునీటి సముద్రాలలో మంచినీటి ప్రవాహాలు ప్రవహిస్తూ ఉంటాయి. కాని అవి కలిసిపోవు. వాటి రుచి, భిన్నంగానే ఉంటుంది. 3) మరికొన్ని చోట్లలో నదుల నీరు సముద్రంలో పోయి కలుస్తుంది. చాలా దూరం వరకు ఒకవైపు సముద్రపు నీళ్ళు ఉప్పుగానూ మరొక వైపు నది నీళ్ళు తియ్యగాను ఉంటాయి. ఇంకా చూడండి, 25:53.

3. చూడండి, 42:32-34.

www.Quranpdf.blogspot.in

وَّيَبْقٰى وَجْهُ رَبِّكَ ذُو الْجَلٰلِ وَالْاِكْرَامِ ۚ﴿٢٧﴾

27. మరియు మిగిలివుండేది, కేవలం మహిమాన్వితుడు[1] మరియు పరమదాత[2] అయిన నీ ప్రభువు ముఖం(ఉనికి) మాత్రమే![3]

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٢٨﴾

28. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

يَسْـَٔلُهٗ مَنْ فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ كُلَّ يَوْمٍ هُوَ فِىْ شَاْنٍ ۚ﴿٢٩﴾

29. భూమిలో మరియు ఆకాశాలలో నున్న ప్రతిదీ (తమ జీవనోపాధి కొరకు) ఆయననే యాచిస్తుంది. మరియు ప్రతిక్షణం (రోజు) ఆయన ఒకకార్యంలో నిమగ్నుడై ఉంటాడు.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٣٠﴾

30. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

سَنَفْرُغُ لَكُمْ اَيُّهَ الثَّقَلٰنِ ۚ﴿٣١﴾

31. భారాలను మోసే మీరిద్దరు![4] త్వరలోనే మేము మీ విషయం నిర్ణయించగలము.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٣٢﴾

32. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ اِنِ اسْتَطَعْتُمْ اَنْ تَنْفُذُوْا مِنْ اَقْطَارِ السَّمٰوٰتِ وَالْاَرْضِ فَانْفُذُوْا ۗ لَا تَنْفُذُوْنَ اِلَّا بِسُلْطٰنٍ ۚ﴿٣٣﴾

33. ఓ జిన్నాతుల మరియు మానవ జాతివారలారా! ఒకవేళ మీరు ఆకాశాల మరియు భూమి యొక్క సరిహద్దుల నుండి బయటికి వెళ్ళిపోగలిగితే, వెళ్ళిపోండి! (అల్లాహ్) యొక్క సెలవు లేనిదే మీరు వాటినుండి వెళ్ళిపోలేరు.[5]

---

1. జు'ల్-జలాల్: Majesty, Possessor of Glory, Greatness, మహిమాన్వితుడు, ఘనత, వైభవం, విఖ్యాతి, ప్రతాపం గలవాడు, సార్వభౌముడు.
2. అల్-ఇక్రామ్: Most Generous, Bounteous, Noble, Honourable, పరమదాత, దాతృత్వుడు, ఆదరణీయుడు, మహోపకారి, ఉదారుడు, దివ్యుడు. చూడండి, 55:78. జుల్-జలాలి వల్-ఇక్రామ్: మహిమాన్వితుడు మరియు పరమదాత, Lord of Majesty and Generosity, ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.
3. చూడండి, 28:88.
4. అస్-స'ఖలాని: దీని మరొక తాత్పర్యం: ' భూమికి భారమైన మీరిద్దరు!' అని ఇవ్వబడింది. ఈపదం జిన్నాతులు మరియు మానవుల కోసం వాడబడింది.
5. అల్లాహ్ (సు.తా.) యొక్క విధివ్రాత నుండి పారిపోగల శక్తి ఎవ్వరికీ లేదు. ఎక్కడికి పారిపోగలరు? అల్లాహ్ (సు.తా.) హద్దులలో లేని చోటు అనేదే లేదు!

www.Quranpdf.blogspot.in

34. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝٣٤

35. మీ ఇద్దరిపైకి అగ్నిజ్వాలలు మరియు పొగ[1] పంపబడతాయి. అప్పుడు మీరు ఎదుర్కోలేరు (మిమ్మల్ని మీరు కాపాడుకోలేరు).

يُرْسَلُ عَلَيْكُمَا شُوَاظٌ مِّنْ نَّارٍ ۙ وَّنُحَاسٌ فَلَا تَنْتَصِرٰنِ ۝٣٥

36. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝٣٦

37. మరియు ఆకాశం ప్రేలిపోయినప్పుడు అది మండే నూనెగా ఎర్రగా మారిపోతుంది.[2]

فَاِذَا انْشَقَّتِ السَّمَاۤءُ فَكَانَتْ وَرْدَةً كَالدِّهَانِ ۝٣٧

38. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝٣٨

39. ఇక, ఆ రోజు ఏ మానవునితో గానీ, లేక, ఏ జిన్నాతునితో గానీ అతని పాపాలను గురించి అడగడం జరుగదు.[3]

فَيَوْمَئِذٍ لَّا يُسْـَٔلُ عَنْ ذَنْۢبِهٖٓ اِنْسٌ وَّلَا جَاۤنٌّ ۝٣٩

40. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝٤٠

41. ఈ నేరస్తులు వారి వారి ముఖ చిహ్నాలతోనే గుర్తింపబడతారు. అప్పుడు వారు, వారి ముంగురులు మరియు కాళ్ళుపట్టి లాగబడతారు.[4]

يُعْرَفُ الْمُجْرِمُوْنَ بِسِيْمٰهُمْ فَيُؤْخَذُ بِالنَّوَاصِيْ وَالْاَقْدَامِ ۝٤١

42. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝٤٢

43. ఈ నేరస్థులు అసత్యమని తిరస్కరిస్తూ వుండిన నరకం ఇదే!

هٰذِهٖ جَهَنَّمُ الَّتِيْ يُكَذِّبُ بِهَا الْمُجْرِمُوْنَ ۝٤٣

---

1. సు'హాసున్: దీని మరొక అర్థం కరిగిన రాగి లేక ఇత్తడి.

2. అద్దిహాను: దీని మరొక అర్థం ఎర్రని చర్మం (పచ్చిది లేదా శుభ్రం చేసింది).

3. చూడండి, 18:49 వారి, నాలుకలు చేతులు మరియు కాళ్ళు వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి. ఇంకా చూడండి, 24:24.

4. చూడండి, 96:15-16.

www.Quranpdf.blogspot.in

44. వారు దాని (ఆ నరకం)లో మరియు సలసల కాగే నీటి మధ్య అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు.

يَطُوفُونَ بَيْنَهَا وَبَيْنَ حَمِيمٍ آنٍ ﴿٤٤﴾

45. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٥﴾

46. మరియు ఎవడైతే తన ప్రభువు సన్నిధిలో హాజరుకావలసి ఉంటుందనే భయం కలిగిఉంటాడో, అతనికి రెండు స్వర్గ వనాలుంటాయి.

وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِ جَنَّتَانِ ﴿٤٦﴾

47. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٧﴾

48. అవి రెండూ అనేక శాఖల (వృక్షాల)తో నిండి ఉంటాయి.[1]

ذَوَاتَا أَفْنَانٍ ﴿٤٨﴾

49. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٤٩﴾

50. ఆ రెండింటిలో రెండు సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి.[2]

فِيهِمَا عَيْنَانِ تَجْرِيَانِ ﴿٥٠﴾

51. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٥١﴾

52. ఆ రెండింటిలో ప్రతి ఫలము జోడుగా (రెండు రకాలుగా) ఉంటుంది.

فِيهِمَا مِنْ كُلِّ فَاكِهَةٍ زَوْجَانِ ﴿٥٢﴾

53. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٥٣﴾

54. వారు జరీపని అస్తరుగల పట్టు తివాచీల మీద ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు ఆ రెండు స్వర్గవనాల ఫలాలు

مُتَّكِئِينَ عَلَىٰ فُرُشٍ بَطَائِنُهَا مِنْ إِسْتَبْرَقٍ ۚ وَجَنَى الْجَنَّتَيْنِ دَانٍ ﴿٥٤﴾

---

1. చూడండి, 32:17 స్వర్గంలో ఉన్న భోగభాగ్యాలు ఎవ్వరూ ఊహించలేరు.
2. ఒక సెలయేరు పేరు తస్నీమ్, మరొక దానిపేరు సల్సబీల్.

www.Quranpdf.blogspot.in

దగ్గరగా అందుబాటులో ఉంటాయి.[1]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٥٥﴾

55. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِنَّ قَاصِرَاتُ الطَّرْفِ لَمْ يَطْمِثْهُنَّ إِنْسٌ قَبْلَهُمْ وَلَا جَانٌّ ﴿٥٦﴾

56. అందులో తమ దృష్టిని ఎల్లప్పుడూ క్రిందికి వంచి ఉంచే నిర్మల కన్యలుంటారు. వారిని ఇంతకు పూర్వం ఏ మానవుడు గానీ, ఏ జిన్నాతు గానీ తాకి ఉండడు.[2]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٥٧﴾

57. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

كَأَنَّهُنَّ الْيَاقُوتُ وَالْمَرْجَانُ ﴿٥٨﴾

58. వారు కెంపులను (మాణిక్యాలను) మరియు పగడాలను పోలి ఉంటారు.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٥٩﴾

59. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

هَلْ جَزَاءُ الْإِحْسَانِ إِلَّا الْإِحْسَانُ ﴿٦٠﴾

60. సత్కార్యానికి మంచి ప్రతిఫలం తప్ప మరేమైనా ఉంటుందా?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٦١﴾

61. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

وَمِنْ دُونِهِمَا جَنَّتَانِ ﴿٦٢﴾

62. మరియు ఆ రెండే కాక ఇంకా రెండు స్వర్గవనాలు ఉంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٦٣﴾

63. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

مُدْهَامَّتَانِ ﴿٦٤﴾

64. అవి దట్టంగా ముదురుపచ్చగా ఉంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٦٥﴾

65. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِمَا عَيْنَانِ نَضَّاخَتَانِ ﴿٦٦﴾

66. ఆ రెండు తోటలలో పొంగి ప్రవహించే

1. చూడండి, 18:31.

2. చూడండి, 56:35-36, 38:52.

www.Quranpdf.blogspot.in

రెండు చెలమలుంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٦٧﴾

67. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِمَا فَاكِهَةٌ وَنَخْلٌ وَرُمَّانٌ ﴿٦٨﴾

68. ఆ రెండింటిలో ఫలాలు, ఖర్జూరాలు మరియు దానిమ్మలు ఉంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٦٩﴾

69. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِنَّ خَيْرَاتٌ حِسَانٌ ﴿٧٠﴾

70. వాటిలో గుణవంతులు, సౌందర్యవతులైన స్త్రీలు ఉంటారు.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٧١﴾

71. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

حُورٌ مَّقْصُورَاتٌ فِي الْخِيَامِ ﴿٧٢﴾

72. నిర్మలమైన, శీలవతులైన స్త్రీ (హూర్)లు డేరాలలో ఉంటారు.[1]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٧٣﴾

73. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

لَمْ يَطْمِثْهُنَّ إِنسٌ قَبْلَهُمْ وَلَا جَانٌّ ﴿٧٤﴾

74. ఆ స్త్రీలను ఇంతకుముందు ఏ మానవుడు కాని, ఏ జిన్నాతుకాని తాకి ఉండడు.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٧٥﴾

75. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

مُتَّكِئِينَ عَلَىٰ رَفْرَفٍ خُضْرٍ وَعَبْقَرِيٍّ حِسَانٍ ﴿٧٦﴾

76. వారు అందమైన తివాచీల మీద ఆకుపచ్చని దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿٧٧﴾

77. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?[2]

---

1. చూడండి, 55:56, 52:20, 44:54, 38:52 మరియు 37:48.
2. ఈ ఆయత్, ఈ సూరహ్‌లో 31 సార్లు వచ్చింది. అల్లాహ్(సు.తా.) ఈ సూరహ్‌లో స్వర్గంలో ప్రసాదించబడే అన్ని రకాల సౌకర్యాలను, భోగభాగ్యాలను వివరించిన తరువాత ఈ ప్రశ్న

www.Quranpdf.blogspot.in

78. మహిమాన్వితుడు మరియు పరమదాత[1] అయిన నీ ప్రభువు పేరే ఎంతో సర్వశ్రేష్ఠమైనది.[2] (5/8)

تَبٰرَكَ اسْمُ رَبِّكَ ذِي الْجَلٰلِ وَالْاِكْرَامِ ۝

వేశాడు. అంతే కాక నరక శిక్ష తరువాత కూడా ఈ ప్రశ్న వేశాడు. అంటే మీరు దాని నుండి ఎందుకు తప్పించుకోవటానికి ప్రయత్నించరు? అని అర్థం. రెండవది: ఏమిటంటే, జిన్నాతులు కూడా మానవులవలే బుద్ధి మరియు మంచి చెడును అర్థం చేసుకునే విచక్షణాశక్తి కలిగిఉన్నారు. కావున వారు కూడా ఏక దైవారాధన చేయటానికి ఆజ్ఞాపించబడ్డారు. సర్వసృష్టిలో కేవలం ఈ రెండురకాల జీవులు మాత్రమే - బుద్ధి మరియు విచక్షణాశక్తి ప్రసాదించబడటం వల్ల - పరీక్షకు గురిచేయబడ్డారు. అందులో నెగ్గిన వారికి స్వర్గం మరియు నెగ్గని వారికి నరకం. మూడవది: అల్లాహ్ (సు.తా.) ప్రసాదించిన సుఖసంతోషాలను అనుభవించటం ముస్త'హాబ్. ఈ ఆయత్ మళ్ళీ మళ్ళీ చెప్పే నాలుగవ ఉద్దేశ్యం: అల్లాహ్‌కు అవిధేయులై ఉండటం నుండి ఆపటం. ఎందుకంటే ఆయనే (సు.తా.) ఈ అనుగ్రహాలన్నింటినీ ప్రసాదించాడు. కావున దైవప్రవక్త('స'అస) దీనికి జవాబుగా అన్నారు: 'ఓ మా ప్రభూ! మేము నీ యొక్క ఏ అనుగ్రహాన్ని కూడా నిరాకరించడంలేదు, సర్వస్తోత్రాలకు అర్హుడవు నీవే!' (తిర్మిజీ' - అల్బానీ ప్రమాణీకం).

1. చూడండి, 55:27 వ్యాఖ్యానం 2.

2. *తబారక, బరకతున్:* అంటే ఎల్లప్పుడు శాశ్వతంగా ఉండే మేలు. ఆయన దగ్గర ఎల్లప్పుడు మేలే ఉంది. కొందరు దీని అర్థం, ఎంతో శుభదాయకమైనది, సర్వశ్రేష్ఠమైనది అని అన్నారు. ఆయన పేరే ఇంత శ్రేష్ఠమైనదైతే ఆయన స్వయంగా ఎంత గొప్పవాడు, మహిమగల వాడు మరియు శుభాలను ప్రసాదించేవాడు కాగలడు!

www.Quranpdf.blogspot.in

56. సూరహ్ అల్-వాఖి'అహ్

سُورَةُ الوَاقِعَةِ

అల్-వాఖి'అహ్ : రానున్న సంఘటన. ఇది సంపదల సూరహ్ అని ప్రఖ్యాతి చెందింది. "దీనిని ప్రతిరోజు రాత్రి చదివేవాడు ఎన్నడూ పస్తులుండడు." కాని ఈ ప్రవచనం, ప్రమాణీకమైనది కాదు. (అల్బానీ). దీని పేరు మొదటి ఆయత్‌లో ఉంది. ఈ సమూహాంలో ఇది 7వది, చివరిది. ఈ సూరాహ్‌లన్నీ దివ్యజ్ఞానం మరియు పరలోక జీవితాన్ని గురించి చర్చించాయి. ఈ సూరహ్ మక్కా మొదటి కాలానికి చెందింది. పునరుత్థానం గురించి ఇందు వివరాలున్నాయి. ఇందులో **96 ఆయతులు** ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. * ఆ అనివార్య సంఘటన సంభవించినపుడు,[1]

إِذَا وَقَعَتِ الْوَاقِعَةُ ۝١

2. అది సంభవించటంలో ఎలాంటి అసత్యం లేదు.

لَيْسَ لِوَقْعَتِهَا كَاذِبَةٌ ۝٢

3. అది కొందరిని హీనపరుస్తుంది, మరి కొందరిని పైకెత్తుతుంది.[2]

خَافِضَةٌ رَّافِعَةٌ ۝٣

4. భూమి తీవ్రకంపనంతో కంపించినపుడు;

إِذَا رُجَّتِ الْأَرْضُ رَجًّا ۝٤

5. మరియు పర్వతాలు పొడిగా మార్చబడినపుడు;

وَبُسَّتِ الْجِبَالُ بَسًّا ۝٥

6. అప్పుడు వాటి దుమ్ము నలువైపులా నిండిపోయినపుడు;

فَكَانَتْ هَبَاءً مُّنْبَثًّا ۝٦

7. మరియు మీరు మూడు వర్గాలుగా విభజింపబడతారు.

وَكُنْتُمْ أَزْوَاجًا ثَلٰثَةً ۝٧

8. ఇక కుడిపక్షం వారు, ఆ కుడిపక్షము

فَأَصْحٰبُ الْمَيْمَنَةِ ۙ مَا أَصْحٰبُ الْمَيْمَنَةِ ۝٨

---

1. అనివార్య సంఘటన అంటే, అంతిమ ఘడియ, పునరుత్థానదినం.

2. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞలను అనుసరించిన వారు పైకెత్తబడతారు. వాటిని తిరస్కరించినవారు హీనపరచబడతారు.

www.Quranpdf.blogspot.in

వారు ఎంత (అదృష్టవంతులు)![1]

وَأَصْحَٰبُ ٱلْمَشْـَٔمَةِ مَآ أَصْحَٰبُ ٱلْمَشْـَٔمَةِ ٩

9. మరికొందరు వామపక్షం వారుంటారు,[2] ఆ వామపక్షపు వారు ఎంత (దౌర్భాగ్యులు)!

وَٱلسَّٰبِقُونَ ٱلسَّٰبِقُونَ ١٠

10. మరియు (ఇహలోకంలో విశ్వాసంలో) ముందున్న వారు (స్వర్గంలో కూడా) ముందుంటారు.

أُو۟لَٰٓئِكَ ٱلْمُقَرَّبُونَ ١١

11. అలాంటి వారు (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందుతారు.

فِى جَنَّٰتِ ٱلنَّعِيمِ ١٢

12. వారు సర్వసుఖాలు గల స్వర్గవనాలలో ఉంటారు.

ثُلَّةٌ مِّنَ ٱلْأَوَّلِينَ ١٣

13. మొదటి తరాల వారిలో నుండి చాలా మంది;

وَقَلِيلٌ مِّنَ ٱلْءَاخِرِينَ ١٤

14. మరియు తరువాత తరాలవారిలో నుండి కొంతమంది.

عَلَىٰ سُرُرٍ مَّوْضُونَةٍ ١٥

15. (బంగారు) జలతారు అల్లిన ఆసనాల మీద;

مُّتَّكِـِٔينَ عَلَيْهَا مُتَقَٰبِلِينَ ١٦

16. ఒకరికొకరు ఎదురెదురుగా, వాటిమీద దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు.[3]

يَطُوفُ عَلَيْهِمْ وِلْدَٰنٌ مُّخَلَّدُونَ ١٧

17. వారిచుట్టు ప్రక్కలలో నిత్య బాల్యంగల బాలురు (సేవకులు) తిరుగుతూ ఉంటారు.

بِأَكْوَابٍ وَأَبَارِيقَ وَكَأْسٍ مِّن مَّعِينٍ ١٨

18. (మధువు) ప్రవహించే చెలమల నుండి నింపిన పాత్రలు, గిన్నెలు మరియు కప్పులతో!

لَّا يُصَدَّعُونَ عَنْهَا وَلَا يُنزِفُونَ ١٩

19. దాని వలన వారికి తలనొప్పి గానీ లేక మత్తు గానీ కలుగదు.

---

1. కుడి పక్షం వారంటే తమ కర్మపత్రాలు కుడి చేతిలో ఇవ్వబడేవారు. అంటే స్వర్గానికి అర్హులైనవారు. చూడండి, 74:39.

2. వామ (ఎడమ) పక్షం వారు అంటే తమ కర్మపత్రాలు ఎడమచేతిలో ఇవ్వబడిన వారు. అంటే నరకానికి అర్హులైనవారు. చూడండి, 90:19.

3. చూడండి, 15:47.

www.Quranpdf.blogspot.in

وَفَاكِهَةٍ مِّمَّا يَتَخَيَّرُونَ ۝٢٠

20. మరియు వారు కోరే పండ్లూ, ఫలాలు ఉంటాయి.

وَلَحْمِ طَيْرٍ مِّمَّا يَشْتَهُونَ ۝٢١

21. మరియు వారు ఇష్టపడే పక్షుల మాంసం.[1]

وَحُورٌ عِينٌ ۝٢٢

22. మరియు అందమైన కన్నులు గల సుందరాంగులు ('హూరున్);

كَأَمْثَالِ اللُّؤْلُؤِ الْمَكْنُونِ ۝٢٣

23. దాచబడిన ముత్యాలవలే!

جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ ۝٢٤

24. ఇదంతా వారు చేస్తూ ఉండిన (సత్కార్యాలకు) ప్రతిఫలంగా!

لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا وَلَا تَأْثِيمًا ۝٢٥

25. అందులో వారు వ్యర్థమైన మాటలు గానీ, పాప విషయాలు గానీ వినరు.[2]

إِلَّا قِيلًا سَلَامًا سَلَامًا ۝٢٦

26. "శాంతి (సలాం) శాంతి (సలాం)!" అనే మాటలు తప్ప![3]

وَأَصْحَابُ الْيَمِينِ مَا أَصْحَابُ الْيَمِينِ ۝٢٧

27. మరియు కుడి పక్షం వారు, ఆ కుడి పక్షం వారు ఎంత (అదృష్టవంతులు)!

فِي سِدْرٍ مَّخْضُودٍ ۝٢٨

28. వారు ముళ్ళు లేని సిద్ర వృక్షాల మధ్య![4]

وَطَلْحٍ مَّنضُودٍ ۝٢٩

29. మరియు పండ్లగెలలతో నిండిన అరటి చెట్లు,

وَظِلٍّ مَّمْدُودٍ ۝٣٠

30. మరియు వ్యాపించి ఉన్న నీడలు,[5]

وَمَاءٍ مَّسْكُوبٍ ۝٣١

31. మరియు ఎల్లపుడు ప్రవహించే నీరు,

---

1. 'నేను నా సద్వర్తనులైన దాసుల కొరకు సిద్ధపరచి ఉంచినదాన్ని ఇంతవరకూ ఏ కన్నూ చూడలేదు, ఏ చెవీ వినలేదు మరియు ఏ మానవ హృదయం (మనస్సు) కూడా ఊహించలేదు.' (బు'ఖారీ, ముస్లిం, తిర్మిజీ' - అబూహురైరహ్ కథనం, ఇంకా చూడండి, 32:17).

2. ప్రాపంచిక జీవితంలో పోట్లాటలు, ఏవగింపులు, అసహ్యాలు స్వంత అన్నదమ్ముల మధ్య కూడా తప్పవు. కాని స్వర్గవాసుల మధ్య ఇటువంటి వ్యర్థపు మాటలు ఎన్నడూ జరుగవు.

3. చూడండి, 19:62.

4. చూడండి, 53:14.

5. చూడండి, 4:57.

www.Quranpdf.blogspot.in

وَّفَاكِهَةٍ كَثِيْرَةٍ ۙ﴿٣٢﴾

32. మరియు సమృద్ధిగా ఉన్న పండ్లు ఫలాలు,

لَّا مَقْطُوْعَةٍ وَّلَا مَمْنُوْعَةٍ ۙ﴿٣٣﴾

33. ఎడతెగ కుండా మరియు అంతం కాకుండా (ఉండే వనాలలో);

وَّفُرُشٍ مَّرْفُوْعَةٍ ﴿٣٤﴾

34. మరియు ఎత్తైన ఆసనాల మీద (కూర్చొని) ఉంటారు.[1]

اِنَّآ اَنْشَاْنٰهُنَّ اِنْشَآءً ۙ﴿٣٥﴾

35. నిశ్చయంగా, మేము వారిని ప్రత్యేక సృష్టిగా సృష్టించాము;

فَجَعَلْنٰهُنَّ اَبْكَارًا ۙ﴿٣٦﴾

36. మరియు వారిని (నిర్మలమైన) కన్యలుగా చేశాము;[2]

عُرُبًا اَتْرَابًا ۙ﴿٣٧﴾

37. వారు ప్రేమించే వారుగానూ, సమ వయస్సుగల వారుగానూ (ఉంటారు);[3]

لِّاَصْحٰبِ الْيَمِيْنِ ﴿٣٨﴾

38. కుడి పక్షం వారి కొరకు.

ثُلَّةٌ مِّنَ الْاَوَّلِيْنَ ۙ﴿٣٩﴾

39. అందులో చాలా మంది మొదటి తరాలకు చెందిన వారుంటారు;

وَثُلَّةٌ مِّنَ الْاٰخِرِيْنَ ﴿٤٠﴾

40. మరియు తరువాత తరాల వారిలో నుండి కూడా చాలా మంది ఉంటారు.

وَاَصْحٰبُ الشِّمَالِ ۙ مَآ اَصْحٰبُ الشِّمَالِ ﴿٤١﴾

41. ఇక వామ (ఎడమ) పక్షం వారు; ఆ వామ పక్షం వారు ఎంత (దౌర్భాగ్యులు)?

فِيْ سَمُوْمٍ وَّحَمِيْمٍ ۙ﴿٤٢﴾

42. వారు దహించే నరకాగ్నిలో మరియు సలసల కాగే నీటిలో;

وَّظِلٍّ مِّنْ يَّحْمُوْمٍ ۙ﴿٤٣﴾

43. మరియు నల్లటి పొగ ఛాయలో (ఉంటారు).

---

1. కొందరు వ్యాఖ్యాతలు: 'ఫురుషిన్'- శబ్దానికి, భార్యలు అని అర్థమిచ్చారు. మరియు 'మర్ఫూ'అతిన్' అంటే మంచి, పెద్ద స్థానాలు గలవారు అని.

2. సద్వర్తనులైన స్త్రీలు చనిపోయినప్పుడు ఎంత వృద్ధులుగా ఉన్నా, పునరుత్థాన దినమున యవ్వన కన్యలుగా లేపబడతారు. వారు నిత్యం యవ్వన స్థితిలోనే ఉంటారు.

3. చూడండి, 38:52 మరియు 78:33.

www.Quranpdf.blogspot.in

لَا بَارِدٍ وَّلَا كَرِيْمٍ ۝٤٤

44. అది చల్లగానూ ఉండదు మరియు ఓదార్చేది గానూ ఉండదు;

اِنَّهُمْ كَانُوْا قَبْلَ ذٰلِكَ مُتْرَفِيْنَ ۝٤٥

45. నిశ్చయంగా, వారు ఇంతకు ముందు చాలా భోగభాగ్యాలలో పడి ఉండిరి;

وَكَانُوْا يُصِرُّوْنَ عَلَى الْحِنْثِ الْعَظِيْمِ ۝٤٦

46. మరియు వారు మూర్ఖపు పట్టుతో ఘోరమైన పాపాలలో పడి ఉండిరి;

وَكَانُوْا يَقُوْلُوْنَ ۥ اَئِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ ۝٤٧

47. మరియు వారు ఇలా అనేవారు: 'ఏమీ? మేము మరణించి, మట్టిగా మరియు ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా మరల బ్రతికించి లేపబడతామా?

اَوَ اٰبَآؤُنَا الْاَوَّلُوْنَ ۝٤٨

48. "మరియు పూర్వీకులైన మా తాత ముత్తాతలు కూడానా?"

قُلْ اِنَّ الْاَوَّلِيْنَ وَالْاٰخِرِيْنَ ۝٤٩

49. వారితో ఇలా అను: "నిశ్చయంగా, పూర్వీకులు మరియు తరువాత వారు కూడాను!

لَمَجْمُوْعُوْنَ ۥ اِلٰى مِيْقَاتِ يَوْمٍ مَّعْلُوْمٍ ۝٥٠

50. "వారందరూ ఆ నిర్ణీత రోజు, ఆ సమయమున సమావేశపరచబడతారు.

ثُمَّ اِنَّكُمْ اَيُّهَا الضَّآلُّوْنَ الْمُكَذِّبُوْنَ ۝٥١

51. "అయితే నిశ్చయంగా మార్గ భ్రష్టులైన ఓ అసత్యవాదులారా!

لَاٰكِلُوْنَ مِنْ شَجَرٍ مِّنْ زَقُّوْمٍ ۝٥٢

52. "మీరు జఖ్ఖూమ్ చెట్టును (ఫలాలను) తింటారు.[1]

فَمَالِـُٔوْنَ مِنْهَا الْبُطُوْنَ ۝٥٣

53. "దానితో కడుపులు నింపుకుంటారు.

فَشٰرِبُوْنَ عَلَيْهِ مِنَ الْحَمِيْمِ ۝٥٤

54. "తరువాత, దాని మీద సలసల కాగే నీరు త్రాగుతారు.

فَشٰرِبُوْنَ شُرْبَ الْهِيْمِ ۝٥٥

55. "వాస్తవానికి మీరు దానిని దప్పిక గొన్న ఒంటెలవలే త్రాగుతారు."

هٰذَا نُزُلُهُمْ يَوْمَ الدِّيْنِ ۝٥٦

56. తీర్పుదినం నాడు (ఈ వామ పక్షం వారికి లభించే) ఆతిథ్యం ఇదే!

---

1. చూడండి, 38:52 మరియు 78:33.

www.Quranpdf.blogspot.in

57. మిమ్మల్ని మేమే సృష్టించాము; అయితే మీరెందుకు ఇది సత్యమని నమ్మరు?

نَحْنُ خَلَقْنَٰكُمْ فَلَوْلَا تُصَدِّقُونَ ٥٧

58. ఏమీ? మీరెప్పుడైనా, మీరు విసర్జించే వీర్యబిందువును గమనించారా?

أَفَرَءَيْتُم مَّا تُمْنُونَ ٥٨

59. ఏమీ? మీరా, దానిని సృష్టించేవారు? లేక మేమా దాని సృష్టికర్తలము?

ءَأَنتُمْ تَخْلُقُونَهُۥٓ أَمْ نَحْنُ ٱلْخَٰلِقُونَ ٥٩

60. మేమే మీ కోసం మరణం నిర్ణయించాం మరియు మమ్మల్ని అధిగమించేది ఏదీ లేదు;

نَحْنُ قَدَّرْنَا بَيْنَكُمُ ٱلْمَوْتَ وَمَا نَحْنُ بِمَسْبُوقِينَ ٦٠

61. మీ రూపాలను మార్చివేసి మీరు ఎరుగని (ఇతర రూపంలో) మిమ్మల్ని సృష్టించటం నుండి.

عَلَىٰٓ أَن نُّبَدِّلَ أَمْثَٰلَكُمْ وَنُنشِئَكُمْ
فِى مَا لَا تَعْلَمُونَ ٦١

62. మరియు వాస్తవానికి మీ మొదటి సృష్టిని గురించి మీరు తెలుసుకున్నారు, అయితే మీరెందుకు గుణపాఠం నేర్చుకోరు?

وَلَقَدْ عَلِمْتُمُ ٱلنَّشْأَةَ ٱلْأُولَىٰ فَلَوْلَا تَذَكَّرُونَ ٦٢

63. మీరు నాటే, విత్తనాలను గురించి, మీరెప్పుడైనా ఆలోచించారా?

أَفَرَءَيْتُم مَّا تَحْرُثُونَ ٦٣

64. మీరా వాటిని పండించేది? లేక మేమా వాటిని పండించేవారం?

ءَأَنتُمْ تَزْرَعُونَهُۥٓ أَمْ نَحْنُ ٱلزَّٰرِعُونَ ٦٤

65. మేము తలచుకుంటే, దానిని పొట్టుగా మార్చివేయగలం, అప్పుడు మీరు ఆశ్చర్యంలో పడిపోతారు.

لَوْ نَشَآءُ لَجَعَلْنَٰهُ حُطَٰمًا فَظَلْتُمْ تَفَكَّهُونَ ٦٥

66. (మీరు అనేవారు): "నిశ్చయంగా, మేము పాడైపోయాము!

إِنَّا لَمُغْرَمُونَ ٦٦

67. "కాదుకాదు, మేము దరిద్రులమయ్యాము!" అని.

بَلْ نَحْنُ مَحْرُومُونَ ٦٧

68. ఏమీ? మీరు ఎప్పుడైనా మీరు త్రాగే నీటిని గురించి ఆలోచించారా?

أَفَرَءَيْتُمُ ٱلْمَآءَ ٱلَّذِى تَشْرَبُونَ ٦٨

69. మీరా దానిని మేఘాల నుండి కురిపించే

ءَأَنتُمْ أَنزَلْتُمُوهُ مِنَ ٱلْمُزْنِ أَمْ نَحْنُ

www.Quranpdf.blogspot.in

వారు? లేక మేమా దానిని కురిపించేవారము?

الْمُنْزِلُوْنَ ﴿٦٩﴾

70. మేము తలచుకుంటే దానిని ఎంతో ఉప్పుగా ఉండేలా చేసేవారము! అయినా మీరెందుకు కృతజ్ఞత చూపరు?

لَوْ نَشَآءُ جَعَلْنٰهُ اُجَاجًا فَلَوْلَا تَشْكُرُوْنَ ﴿٧٠﴾

71. మీరు రాజేసే అగ్నిని గమనించారా?

اَفَرَءَيْتُمُ النَّارَ الَّتِيْ تُوْرُوْنَ ﴿٧١﴾

72. దాని వృక్షాన్ని పుట్టించినవారు మీరా? లేక దానిని ఉత్పత్తి చేసినది మేమా?[1]

ءَاَنْتُمْ اَنْشَاْتُمْ شَجَرَتَهَآ اَمْ نَحْنُ الْمُنْشِـُٔوْنَ ﴿٧٢﴾

73. మేము దానిని (నరకాగ్నిని), గుర్తు చేసేదిగా మరియు ప్రయాణీకులకు (అవసరం గలవారికి) ప్రయోజనకారిగా చేశాము.[2]

نَحْنُ جَعَلْنٰهَا تَذْكِرَةً وَّمَتَاعًا لِّلْمُقْوِيْنَ ﴿٧٣﴾

74. కావున సర్వోత్తముడైన నీ ప్రభువు నామాన్ని స్తుతించు. (3/4)

فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيْمِ ﴿٧٤﴾

75. * ఇక నేను నక్షత్రాల స్థానాల (కక్ష్యల) సాక్షిగా చెబుతున్నాను.

فَلَآ اُقْسِمُ بِمَوٰقِعِ النُّجُوْمِ ﴿٧٥﴾

76. మరియు నిశ్చయంగా, మీరు గమనించ గలిగితే, ఈ శపథం ఎంతో గొప్పది!

وَاِنَّهٗ لَقَسَمٌ لَّوْ تَعْلَمُوْنَ عَظِيْمٌ ﴿٧٦﴾

77. నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ దివ్యమైనది.

اِنَّهٗ لَقُرْاٰنٌ كَرِيْمٌ ﴿٧٧﴾

78. సురక్షితమైన[3] గ్రంథంలో ఉన్నది.

فِيْ كِتٰبٍ مَّكْنُوْنٍ ﴿٧٨﴾

79. దానిని[4] పరిశుద్ధులు తప్ప మరెవ్వరూ తాకలేరు.

لَّا يَمَسُّهٗٓ اِلَّا الْمُطَهَّرُوْنَ ﴿٧٩﴾

80. ఇది సర్వలోకాల ప్రభువు తరఫు

تَنْزِيْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ﴿٨٠﴾

---

1. అంటే అన్ని రకాల ఇంధనం, బొగ్గు, పెట్రోలు, మొదలైనవి చెట్ల నుంచే వస్తాయని.

2. 'హదీస్'లో మూడు వస్తువుల నుండి ఎవ్వరినీ ఆపకూడదని ఉంది: అవి నీరు, ఆహారం మరియు అగ్ని, (అబూ-దావూద్, సునన్ ఇబ్నె-మాజా - ఇబ్నె-కసీ'ర్ వ్యాఖ్యానం).

3. అంటే లౌ'హె-మ'హ్ఫూ''జ్.

4. దానిని అంటే లౌ'హె-మ'హ్ఫూ''జ్ మరియు పరిశుద్ధులు అంటే దైవదూతలు, అని కొందరి అభిప్రాయం. మరికొందరు దానిని - అంటే - ఖుర్ఆన్, అని అన్నారు. దానిని ఆకాశంనుండి అవతరింపజేస్తున్నవారు కేవలం దైవదూతలే! సత్యతిరస్కారులు అపోహలు లేపినట్లు, షైతానులు కాదు. ఎందుకంటే వారు దానిని తాకలేరు. చూడండి, 85:21-22.

www.Quranpdf.blogspot.in

నుండి అవతరింపజేయబడింది.

أَفَبِهَٰذَا الْحَدِيثِ أَنتُم مُّدْهِنُونَ ﴿٨١﴾

81. ఏమీ? మీరు ఈ సందేశాన్ని[1] తేలికగా తీసుకుంటున్నారా?

وَتَجْعَلُونَ رِزْقَكُمْ أَنَّكُمْ تُكَذِّبُونَ ﴿٨٢﴾

82. మరియు (అల్లాహ్) మీకు ప్రసాదిస్తున్న జీవనోపాధికి (కృతజ్ఞత) చూపక, వాస్తవానికి ఆయనను మీరు తిరస్కరిస్తున్నారా?[2]

فَلَوْلَا إِذَا بَلَغَتِ الْحُلْقُومَ ﴿٨٣﴾

83. అయితే (చనిపోయే వాడి) ప్రాణం గొంతులోనికి వచ్చినపుడు, మీరెందుకు (ఆపలేరు)?

وَأَنتُمْ حِينَئِذٍ تَنظُرُونَ ﴿٨٤﴾

84. మరియు అప్పుడు మీరు (ఏమీ చేయలేక) చూస్తూ ఉండిపోతారు.

وَنَحْنُ أَقْرَبُ إِلَيْهِ مِنكُمْ وَلَٰكِن لَّا تُبْصِرُونَ ﴿٨٥﴾

85. మరియు అప్పుడు, మేము అతనికి మీ కంటే చాలా దగ్గరలో ఉంటాము, కాని మీరు చూడలేకపోతారు.[3]

فَلَوْلَا إِن كُنتُمْ غَيْرَ مَدِينِينَ ﴿٨٦﴾

86. ఒకవేళ మీరు ఎవరి అదుపాజ్ఞలో లేరనుకుంటే,

تَرْجِعُونَهَا إِن كُنتُمْ صَادِقِينَ ﴿٨٧﴾

87. మీరు సత్యవంతులే అయితే దానిని (ఆ ప్రాణాన్ని) ఎందుకు తిరిగి రప్పించుకోలేరు?

فَأَمَّا إِن كَانَ مِنَ الْمُقَرَّبِينَ ﴿٨٨﴾

88. కాని అతడు (మరణించేవాడు), (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందినవాడైతే![4]

فَرَوْحٌ وَرَيْحَانٌ وَجَنَّتُ نَعِيمٍ ﴿٨٩﴾

89. అతని కొరకు సుఖసంతోషాలు మరియు తృప్తి మరియు పరమానంద కరమైన స్వర్గవనం ఉంటాయి.

---

1. సందేశమంటే ఇక్కడ ఖుర్ఆన్ అని హదీస్‌లో పేర్కొనబడింది.

2. పైది ఇబ్నె-కసీ'ర్ తాత్పర్యం. ము'హమ్మద్ జూనాగఢీ గారి తాత్పర్యం ఈ విధంగా ఉంది: 'మరియు మీరు తిరస్కరిస్తూ ఉండటమే మీ జీవనోపాధిగా చేసుకుంటున్నారా?'

3. ఇక్కడ కొందరు అల్లాహ్ (సు.తా.) తన జ్ఞానంతో మీ దగ్గరలో ఉన్నాడనీ, మరికొందరు ఇక్కడ దీని భావం ప్రాణం తీసే దైవదూతలనీ వ్యాఖ్యానించారు.

4. సూరహ్ మొదట్లో పేర్కొన్న మూడు రకాల వారిలో వీరు మొదటి రకానికి చెందినవారు.

www.Quranpdf.blogspot.in

وَاَمَّآ اِنۡ كَانَ مِنۡ اَصۡحٰبِ الۡيَمِيۡنِۙ ۝٩٠

90. మరియు ఎవడైతే కుడిపక్షం వారికి చెందిన వాడైతే![1]

فَسَلٰمٌ لَّكَ مِنۡ اَصۡحٰبِ الۡيَمِيۡنِؕ ۝٩١

91. అతనితో: "నీకు శాంతి కలుగుగాక (సలాం)! నీవు కుడిపక్షంవారిలో చేరావు." (అని అనబడుతుంది).

وَاَمَّآ اِنۡ كَانَ مِنَ الۡمُكَذِّبِيۡنَ الضَّآلِّيۡنَۙ ۝٩٢

92. మరియు ఎవడైతే, అసత్యవాదులు, మార్గభ్రష్టులైన వారిలో చేరుతాడో![2]

فَنُزُلٌ مِّنۡ حَمِيۡمٍۙ ۝٩٣

93. అతని ఆతిథ్యానికి సలసల కాగే నీరు ఉంటుంది.

وَّتَصۡلِيَةُ جَحِيۡمٍ ۝٩٤

94. మరియు భగభగమండే నరకాగ్ని ఉంటుంది.

اِنَّ هٰذَا لَهُوَ حَقُّ الۡيَقِيۡنِۚ ۝٩٥

95. నిశ్చయంగా, ఇది రూఢీ అయిన నమ్మదగిన సత్యం!

فَسَبِّحۡ بِاسۡمِ رَبِّكَ الۡعَظِيۡمِ ۝٩٦

96. కావున సర్వోత్తముడైన నీ ప్రభువు పేరును స్తుతించు.[3]

---

1. వీరు రెండవ రకానికి చెందిన వారు.

2. వీరు మూడవరకానికి చెందినవారు. వీరు అస్'హాబ్ అల్-మష్అమ అని, ఈ సూరహ్ మొదట్లో పేర్కొనబడ్డారు.

3. 'హదీస్'లో వచ్చింది: రెండు పదాలు అల్లాహ్(సు.తా.)కు ఎంతో ప్రియమైనవి. ఉచ్చరించటానికి సులభమైనవి మరియు ప్రతిఫలం రీత్యా బరువైనవి. "సుబ్'హా నల్లాహి వ బి'హమ్'ది హీ, సుబ్'హా'నల్లాహిల్ 'అ''జీమ్!" ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

www.Quranpdf.blogspot.in

57. సూరహ్ అల్-'హదీద్

سُورَةُ الحَدِيد

ఈ సూరాహ్ 8వ హి'జ్రీ ప్రాంతంలో మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో **29** **ఆయతులు** ఉన్నాయి. అల్-'హదీదు: ఇనుము. దీనిపేరు **25**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఇంతవరకు దాదాపు 9/10 వంతులు ఖుర్ఆన్ పూర్తి అయ్యింది. మిగిలిన 1/10 భాగాన్ని 2భాగాలలో విభజించవచ్చు. మొదటి దానిలో 10 సూరాహ్‌లు ఉన్నాయి, 57-66 వరకు. ఇవన్నీ మదీనాలో అవతరింపజేయబడ్డాయి. ప్రతి ఒక్కటి సాంఘిక జీవితపు ఒక విషయాన్ని వివరిస్తోంది. రెండవ భాగంలో 48 సూరాహ్‌లు, 67-114 వరకు ఉన్నాయి. ఇవి చిన్నచిన్న మక్కా సూరాహ్‌లు, కొన్ని తప్ప. ప్రతి ఒక్కటి ధర్మ విషయాలను బోధిస్తోంది. ఈ సూరహ్ వినయవిధేయతలను బోధిస్తోంది, అహంకారాన్ని ఖండిస్తోంది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ۝

سَبَّحَ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ۝١

1. ఆకాశాలలోను మరియు భూమిలోనూ ఉన్న సమస్తం అల్లాహ్ పవిత్రతను కొనియాడుతుంటాయి.[1] మరియు ఆయనే సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ يُحْيِي وَيُمِيتُ ۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ۝٢

2. ఆకాశాలపై మరియు భూమిపై సామ్రాజ్యాధిపత్యం ఆయనదే. ఆయనే జీవనమిచ్చేవాడు మరియు మరణమిచ్చే వాడు. మరియు ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు.

هُوَ الْأَوَّلُ وَالْآخِرُ وَالظَّاهِرُ وَالْبَاطِنُ ۖ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ۝٣

3. ఆయనే ప్రథమం మరియు ఆయనే అంతం[2] మరియు ఆయనే ప్రత్యక్షుడు మరియు ఆయనే పరోక్షుడు.[3] మరియు ఆయనే ప్రతిదాని

---

1. చూడండి, 17:44, 21:79.

2. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'కాలం, అనేది మానవుని జ్ఞానపరిధికి మించినది, కాని దానిని అల్లాహ్ (సు.తా.) సృష్టించాడు.'

3. ప్రతి వస్తువు చివరకు అల్లాహ్ (సు.తా.) వద్దకే చేరుతుంది. ఎందుకంటే ఆయన (సు.తా.) ప్రతిదానికి మూలం. ఆయన ప్రతిదానికి - మరే ఇతర దానికంటే - తన జ్ఞానపరంగా సమీపంలో ఉన్నాడు.

అల్-అవ్వలు: The First, ప్రథముడు, మొట్ట మొదటి వాడు, ఆద్యుడు, సర్వసృష్టిరాసుల సృష్టికి పూర్వమే ఉన్నవాడు.

www.Quranpdf.blogspot.in

గురించి జ్ఞానం గలవాడు.

هُوَ الَّذِي خَلَقَ السَّمٰوٰتِ وَالْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ يَعْلَمُ مَا يَلِجُ فِي الْأَرْضِ وَمَا يَخْرُجُ مِنْهَا وَمَا يَنْزِلُ مِنَ السَّمَآءِ وَمَا يَعْرُجُ فِيهَا وَهُوَ مَعَكُمْ أَيْنَ مَا كُنْتُمْ وَاللّٰهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ۝٤

4. ఆయనే ఆకాశాలను మరియు భూమిని ఆరు దినములలో (అయ్యామ్) సృష్టించిన వాడు, తరువాత ఆయన సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు.[1] భూమిలోకి పోయేది మరియు దానినుండి బయటికి వచ్చేది మరియు ఆకాశంనుండి దిగేది మరియు దానిలోకి ఎక్కేది అంతా ఆయనకు తెలుసు.[2] మరియు మీరెక్కడున్నా ఆయన మీతో పాటు ఉంటాడు. మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

لَهُ مُلْكُ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَإِلَى اللّٰهِ تُرْجَعُ الْأُمُورُ ۝٥

5. ఆకాశాలపై మరియు భూమిపై సామ్రాజ్యాధిపత్యం ఆయనదే మరియు అన్ని వ్యవహారాలు (నిర్ణయానికై) అల్లాహ్ వైపునకే తీసుకుపోబడతాయి.

يُولِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُولِجُ النَّهَارَ فِي الَّيْلِ وَهُوَ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ۝٦

6. ఆయనే రాత్రిని పగటిలోకి ప్రవేశింపజేస్తాడు మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింపజేస్తాడు.[3] మరియు ఆయనకు హృదయాలలో ఉన్న విషయాలన్నీ బాగా తెలుసు.

اٰمِنُوا بِاللّٰهِ وَرَسُولِهِ وَأَنْفِقُوا مِمَّا جَعَلَكُمْ

7. అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను

అల్-ఆఖిరు: The Last, The End. **అంతం**, అంతిమ, కడపటి, చివరికి మిగిలే వాడు, సర్వసృష్టిరాసుల వినాశం తరువాతకూడా ఉండేవాడు.

అజ్-'జాహిరు: The Ascendant or Predominant, over all things, The Outward. ప్రత్యక్షుడు, గోచరుడు, బాహ్యం.

అల్-బాతిను: He who knows the secret and hidden things. He who is veiled from the eyes and imaginations of created beings. పరోక్షుడు, అగోచరుడు, దృష్టికిగోచరించని, గోప్యమైన, మరగైనవాడు. ఇవి అల్లాహ్(సు.తా.) అత్యుత్తమ పేర్లు.

1. చూడండి, 7:54; 10:3, 32:4 మొదలైన వాటిలో ఈ వాక్యం ఉంది.

2. చూడండి, 34:2.

3. అంటే కొన్ని దినాలు రాత్రి పెద్దది పగలు చిన్నదిగా ఉంటాయి, మరికొన్ని దినాలు పగలు పెద్దది మరియు రాత్రి చిన్నదిగా ఉంటాయి.

www.Quranpdf.blogspot.in

مُّسْتَخْلَفِينَ فِيهِ ۖ فَالَّذِينَ آمَنُوا مِنكُمْ
وَأَنفَقُوا لَهُمْ أَجْرٌ كَبِيرٌ ⑦

విశ్వసించండి, ఆయన మిమ్మల్ని ఉత్తరాధికారులుగా జేసిన వాటినుండి (దానంగా) ఖర్చు పెట్టండి.[1] మీలో ఎవరైతే విశ్వసించి తమ ధనాన్ని (దానముగా) ఖర్చుచేస్తారో, వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

وَمَا لَكُمْ لَا تُؤْمِنُونَ بِاللَّهِ ۙ وَالرَّسُولُ يَدْعُوكُمْ لِتُؤْمِنُوا
بِرَبِّكُمْ وَقَدْ أَخَذَ مِيثَاقَكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ ⑧

8. మరియు మీకేమయింది? మీరు (వాస్తవానికి) విశ్వాసులే అయితే? మీ రెందుకు అల్లాహ్‌ను విశ్వసించరు? మరియు ప్రవక్త, మిమ్మల్ని మీ ప్రభువును విశ్వసించండని పిలుస్తున్నాడు మరియు వాస్తవానికి మీచేత ప్రమాణం కూడా చేయించుకున్నాడు.[2]

هُوَ الَّذِي يُنَزِّلُ عَلَىٰ عَبْدِهِ آيَاتٍ بَيِّنَاتٍ
لِّيُخْرِجَكُم مِّنَ الظُّلُمَاتِ إِلَى النُّورِ ۚ
وَإِنَّ اللَّهَ بِكُمْ لَرَءُوفٌ رَّحِيمٌ ⑨

9. తన దాసుని (ము'హమ్మద్)పై స్పష్టమైన సూచనలు (ఆయాత్) అవతరింపజేసేవాడు ఆయనే! అతను వాటి ద్వారా మిమ్మల్ని అంధకారం నుండి వెలుతురులోకి తీసుకురావటానికి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ మిమ్మల్ని ఎంతో కనికరించేవాడు, అపార కరుణాప్రదాత.

وَمَا لَكُمْ أَلَّا تُنفِقُوا فِي سَبِيلِ اللَّهِ وَلِلَّهِ مِيرَاثُ
السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ لَا يَسْتَوِي مِنكُم مَّنْ أَنفَقَ
مِن قَبْلِ الْفَتْحِ وَقَاتَلَ ۚ أُولَٰئِكَ أَعْظَمُ دَرَجَةً
مِّنَ الَّذِينَ أَنفَقُوا مِن بَعْدُ وَقَاتَلُوا ۚ وَكُلًّا وَعَدَ
اللَّهُ الْحُسْنَىٰ ۚ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ⑩

10. మరియు మీకేమయింది? మీరెందుకు అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టడం లేదు? ఆకాశాలు మరియు భూమి యొక్క వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది.[3] (మక్కా) విజయానికి ముందు (అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టిన వారితో మరియు పోరాడిన వారితో, (మక్కా విజయం తరువాత పోరాడిన వారు మరియు ఖర్చు పెట్టిన వారు) సమానులు కాజాలరు! అలాంటి వారి స్థానం (విజయం తరువాత

---

1. మానవుడు: 'నా సొమ్ము, నా సొమ్ము' అంటాడు. వాస్తవానికి, 1) నీవు తిని త్రాగి ఖర్చు చేసింది, 2) నీవు తొడిగి చించింది మరియు 3) నీవు అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చు చేసింది మాత్రమే నీ సొమ్ము. వీటిని విడిచి మిగతాదంతా ఇతరులదే. ('స'హీ'హ్ ముస్లిం; ముస్నద్ అ'హ్మద్, 4/24).

2. చూడండి, 7:172 అల్లాహ్ (సు.తా.) తన దాసుల చేత ఈ ప్రమాణం చేయించాడు.

3. చూడండి, 15:23.

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టిన మరియు పోరాడిన వారికంటే గొప్పది. కాని వారందరికీ అల్లాహ్ ఉత్తమమైన (ప్రతిఫల) వాగ్దానం చేశాడు.[1] మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

مَنْ ذَا الَّذِیْ یُقْرِضُ اللّٰهَ قَرْضًا حَسَنًا فَیُضٰعِفَهٗ لَهٗ وَلَهٗۤ اَجْرٌ كَرِیْمٌ ⑪

11. అల్లాహ్‌కు ఉత్తమమైన అప్పు ఇచ్చేవాడు ఎవడు? ఆయన దానిని ఎన్నోరెట్లు హెచ్చించి తిరిగి అతనికి ఇస్తాడు[2] మరియు అతనికి శ్రేష్ఠమైన ప్రతిఫలం (స్వర్గం) ఉంటుంది.

یَوْمَ تَرَی الْمُؤْمِنِیْنَ وَالْمُؤْمِنٰتِ یَسْعٰی نُوْرُهُمْ بَیْنَ اَیْدِیْهِمْ وَبِاَیْمَانِهِمْ بُشْرٰىكُمُ الْیَوْمَ جَنّٰتٌ تَجْرِیْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِیْنَ فِیْهَا ؕ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِیْمُ ⑫

12. ఆ దినమున నీవు విశ్వాసులైన పురుషులను మరియు విశ్వాసులైన స్త్రీలను చూస్తే, వారి వెలుగు, వారి ముందునుండి మరియు వారి కుడివైపు నుండి పరిగెత్తుతూ ఉంటుంది.[3] (వారితో ఇలా అనబడుతుంది): "ఈ రోజు మీకు క్రింద సెలయేర్లు ప్రవహించే స్వర్గవనాల శుభవార్త ఇవ్వబడుతోంది, మీరందులో శాశ్వతంగా ఉంటారు! ఇదే ఆ గొప్ప విజయం."[4]

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "మీరు నా అనుచరు (ర'ది.'అన్హుమ్)లను ఎవ్వరినీ నిందించకండి. ఎవరిచేతిలో నా ప్రాణముందో ఆయన (సు.తా.) ప్రమాణం-మీలో ఎవడైనా ఉ'హుద్ పర్వతమంత బంగారాన్ని అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేసినా, అది నా అనుచరుడు ('స'హాబి) ఖర్చుచేసిన ఒక్క 'ముద్' లేక సగం 'ముద్'తో సమానం కాజాలదు." ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

2. ఇటువంటి వాక్యం కోసం చూడండి, 2:245 అల్లాహ్ (సు.తా.)కు మంచి అప్పు ఇవ్వడం అంటే అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేయటం లేక దానం చేయటం. మానవుడు అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేసేది, అతనికి అల్లాహ్ (సు.తా.) అనుగ్రహించి ప్రసాదించినవే! అయినా అల్లాహ్ (సు.తా.) దానిని అప్పుగా పేర్కొనటం కేవలం ఆయన (సు.తా.) అనుగ్రహం మరియు కనికరం. ఆయన (సు.తా.) దానికి అదే విధంగా ప్రతిఫల మొసంగుతాడు, ఏవిధంగానైతే అప్పుతీర్చడం విధిగా చేయబడిందో!

3. ఈ విషయం పుల్‌సరాత్‌పై జరుగుతుంది. ఈ జ్యోతి వారి సత్కార్యాల ఫలితం. దానివల్ల వారు సులభంగా స్వర్గపు త్రోవను ముగించుకుంటారు. ఇబ్నె-కసీ'ర్‌లో మరియు ఇబ్నె-జరీర్‌లో 'వ బి అయ్‌మానిహిమ్,'ను ఇలాబోధించారు: 'వారి కుడిచేతులలో వారికర్మ పత్రాలుంటాయి.'

4. ఈ పలుకులు వారి స్వాగతంకొరకు వేచిఉండే దైవదూతలు ('అలైహిమ్. స.) పలుకుతారు.

www.Quranpdf.blogspot.in

يَوْمَ يَقُولُ الْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ لِلَّذِيْنَ اٰمَنُوا انْظُرُوْنَا نَقْتَبِسْ مِنْ نُّوْرِكُمْ ۚ قِيْلَ ارْجِعُوْا وَرَآءَكُمْ فَالْتَمِسُوْا نُوْرًا ۗ فَضُرِبَ بَيْنَهُمْ بِسُوْرٍ لَّهٗ بَابٌ ۗ بَاطِنُهٗ فِيْهِ الرَّحْمَةُ وَظَاهِرُهٗ مِنْ قِبَلِهِ الْعَذَابُ ﴿١٣﴾

13. ఆ రోజు కపట విశ్వాసులైన పురుషులు మరియు కపట విశ్వాసులైన స్త్రీలు విశ్వాసులతో ఇలా అంటారు:[1] "మీరు మా కొరకు కొంచెం వేచి ఉండండి, మేము మీ వెలుగునుండి కొంచెంతీసుకుంటాము."[2] వారితో ఇలా అనబడుతుంది: "మీరు వెనుకకు మరలిపొండి, తరువాత వెలుగు కొరకు వెదకండి!" అప్పుడు వారి మధ్య ఒకగోడ నిలబెట్టబడుతుంది. దానికి ఒక ద్వారముంటుంది, దాని లోపలివైపు కారుణ్యముంటుంది[3] మరియు దాని బయట వైపు శిక్ష ఉంటుంది.[4]

يُنَادُوْنَهُمْ اَلَمْ نَكُنْ مَّعَكُمْ ۗ قَالُوْا بَلٰى وَلٰكِنَّكُمْ فَتَنْتُمْ اَنْفُسَكُمْ وَتَرَبَّصْتُمْ وَارْتَبْتُمْ وَغَرَّتْكُمُ الْاَمَانِيُّ حَتّٰى جَآءَ اَمْرُ اللّٰهِ وَغَرَّكُمْ بِاللّٰهِ الْغَرُوْرُ ﴿١٤﴾

14. (బయట నున్న కపటవిశ్వాసులు) ఇలా అరుస్తారు: "ఏమీ? మేము మీతో పాటు ఉండేవాళ్ళం కాదా?" (విశ్వాసులు) ఇలా జవాబిస్తారు: "ఎందుకు ఉండలేదు? కానీ వాస్తవానికి మిమ్మల్ని మీరు స్వయంగా పరీక్షకు గురిచేసుకున్నారు. మీరు మా (నాశనం కోసం) వేచి ఉన్నారు. మరియు మీరు (పునరుత్థానాన్ని) సందేహిస్తూ ఉన్నారు మరియు మీ తుచ్ఛమైన కోరికలు మిమ్మల్ని మోసపుచ్చాయి. చివరకు అల్లాహ్ నిర్ణయం వచ్చింది. మరియు ఆ మోసగాడు (షైతాన్) మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోస పుచ్చాడు.[5]

فَالْيَوْمَ لَا يُؤْخَذُ مِنْكُمْ فِدْيَةٌ وَّلَا مِنَ الَّذِيْنَ كَفَرُوْا ۗ مَاْوٰىكُمُ النَّارُ ۗ هِيَ مَوْلٰىكُمْ ۗ وَبِئْسَ الْمَصِيْرُ ﴿١٥﴾

15. కావున ఈ రోజు మీ నుండి ఏ విధమైన పరిహారం తీసుకోబడదు. మరియు సత్యతిరస్కారుల నుండి కూడా తీసుకోబడదు.

---

1. చూడండి, 29:11.

2. కపటవిశ్వాసులైన స్త్రీ పురుషులు కొంతదూరం విశ్వాసుల వెలుగులో నడిచిన తరువాత, అల్లాహ్ (సు.తా.) వారిపై చీకటిని విధిస్తాడు. అప్పుడు వారు అలా పలుకుతారు.

3. అంటే స్వర్గం.

4. అంటే నరకం.

5. చూడండి, 31:33.

www.Quranpdf.blogspot.in

మీ నివాసం నరకమే, అదే మీ ఆశ్రయం.[1] ఎంతచెడ్డ గమ్యస్థానం!" (7/8)

16. * ఏమీ? విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావనతో కృంగిపోయి, ఆయన అవతరింపజేసిన సత్యానికి విధేయులయ్యే సమయం ఇంకా రాలేదా? పూర్వగ్రంథ ప్రజల్లాగా వారుకూడా మారిపోకూడదు. ఎందుకంటే చాలాకాలం గడిచిపోయినందుకు వారి హృదయాలు కఠినమైపోయాయి. మరియు వారిలో చాలామంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.[2]

أَلَمْ يَأْنِ لِلَّذِينَ آمَنُوا أَن تَخْشَعَ قُلُوبُهُمْ لِذِكْرِ اللَّهِ وَمَا نَزَلَ مِنَ الْحَقِّ وَلَا يَكُونُوا كَالَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن قَبْلُ فَطَالَ عَلَيْهِمُ الْأَمَدُ فَقَسَتْ قُلُوبُهُمْ وَكَثِيرٌ مِّنْهُمْ فَاسِقُونَ ﴿١٦﴾

17. బాగా తెలుసుకోండి! నిశ్చయంగా అల్లాహ్, భూమి చనిపోయిన తరువాత, దానికి మళ్ళీ జీవం పోస్తాడు. వాస్తవానికి మేము ఈ సూచనలను మీకు స్పష్టంగా తెలుపుతున్నాము, బహుశా మీరు అర్థం చేసుకుంటారని.

اعْلَمُوا أَنَّ اللَّهَ يُحْيِي الْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ قَدْ بَيَّنَّا لَكُمُ الْآيَاتِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿١٧﴾

18. నిశ్చయంగా, విధిదానం ('జకాత్) చేసే పురుషులు మరియు విధిదానం చేసే స్త్రీలు మరియు అల్లాహ్‌కు మంచి అప్పు ఇచ్చేవారికి, ఆయన దానిని ఎన్నోరెట్లు పెంచి (తిరిగి) ఇస్తాడు.[3] మరియు వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

إِنَّ الْمُصَّدِّقِينَ وَالْمُصَّدِّقَاتِ وَأَقْرَضُوا اللَّهَ قَرْضًا حَسَنًا يُضَاعَفُ لَهُمْ وَلَهُمْ أَجْرٌ كَرِيمٌ ﴿١٨﴾

19. మరియు ఎవరైతే అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసిస్తారో, అలాంటి వారే

وَالَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرُسُلِهِ أُولَٰئِكَ هُمُ

1. మౌలా: కార్యకర్త, యజమాని, సంరక్షకుడు, కర్తవ్యాన్ని నిర్వహించేవాడు స్నేహితుడు, సహచరుడు, ఎల్లప్పుడు తోడుగా ఉండువాడు. ఇక్కడ నరకపు కర్తవ్యం శిక్ష విధించటమే కదా!

2. చూడండి, 5:13.

3. ఒకదానికి పదిరెట్లు, ఐదువందలరెట్లు లేక అంతకంటే అధికంగా కూడా ఇస్తాడు. ఈ ఎక్కువరెట్ల పుణ్యం వారి మాలిన్యరహితం, ఆవశ్యకత మరియు ఖర్చుచేసిన చోటు మరియు కాలాన్ని బట్టి ఉంటాయి. ఏ విధంగానైతే ఇంతకు ముందు పేర్కొనబడిందో ఫ'త్హ్ మక్కాకు మొదట ఖర్చు చేసిన వారికి, దాని తరువాత ఖర్చుచేసిన వారికంటే ఎక్కువ పుణ్యముందని.

www.Quranpdf.blogspot.in

الصِّدِّيقُونَ ۖ وَالشُّهَدَاءُ عِندَ رَبِّهِمْ لَهُمْ أَجْرُهُمْ وَنُورُهُمْ ۖ وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ الْجَحِيمِ ﴿١٩﴾

సత్యసంధులైన (విశ్వాసులు). మరియు వారే తమ ప్రభువువద్ద అమర వీరులు. వారికి వారి ప్రతిఫలం మరియు జ్యోతి లభిస్తాయి. కాని ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో మరియు మా ఆయతులను అబద్ధాలని అంటారో, అలాంటి వారు తప్పక భగభగమండే నరకాగ్ని వాసులవుతారు.

اعْلَمُوا أَنَّمَا الْحَيَاةُ الدُّنْيَا لَعِبٌ وَلَهْوٌ وَزِينَةٌ وَتَفَاخُرٌ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِي الْأَمْوَالِ وَالْأَوْلَادِ ۖ كَمَثَلِ غَيْثٍ أَعْجَبَ الْكُفَّارَ نَبَاتُهُ ثُمَّ يَهِيجُ فَتَرَاهُ مُصْفَرًّا ثُمَّ يَكُونُ حُطَامًا ۖ وَفِي الْآخِرَةِ عَذَابٌ شَدِيدٌ وَمَغْفِرَةٌ مِّنَ اللَّهِ وَرِضْوَانٌ ۚ وَمَا الْحَيَاةُ الدُّنْيَا إِلَّا مَتَاعُ الْغُرُورِ ﴿٢٠﴾

20. బాగా తెలుసుకోండి! నిశ్చయంగా, ఇహలోక జీవితం, ఒక ఆట మరియు ఒక వినోదం మరియు ఒక శృంగారం మరియు మీరు పరస్పరం గొప్పలు చెప్పుకోవడం మరియు సంపద మరియు సంతానం విషయంలో ఆధిక్యత పొందటానికి ప్రయత్నించడం మాత్రమే.[1] దాని దృష్టాంతం ఆ వర్షంవలే ఉంది: దాని (వర్షం) వల్ల పెరిగే పైరు రైతులకు ఆనందం కలిగిస్తుంది.[2] ఆ పిదప అది ఎండిపోయి పసుపుపచ్చగా మారిపోతుంది. ఆ పిదప అది పొట్టుగా మారిపోతుంది. కాని పరలోక జీవితంలో మాత్రం (దుష్టులకు) బాధాకరమైన శిక్ష మరియు (సత్పురుషులకు) అల్లాహ్ నుండి క్షమాపణ మరియు ఆయన ప్రసన్నత ఉంటాయి. కావున ఇహలోక జీవితం కేవలం మోసగించే భోగభాగ్యాలు మాత్రమే.

سَابِقُوا إِلَىٰ مَغْفِرَةٍ مِّن رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا كَعَرْضِ السَّمَاءِ وَالْأَرْضِ أُعِدَّتْ لِلَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرُسُلِهِ ۚ ذَٰلِكَ فَضْلُ اللَّهِ يُؤْتِيهِ مَن يَشَاءُ ۚ وَاللَّهُ ذُو الْفَضْلِ الْعَظِيمِ ﴿٢١﴾

21. మీ ప్రభువు క్షమాపణ వైపునకు మరియు ఆకాశం మరియు భూమి యొక్క వైశాల్యమంతటి విశాలమైన స్వర్గం వైపునకు పరుగెత్తండి. అది అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించే వారి కొరకు సిద్ధపరచబడి

---

1. చూడండి, 38:27 మరియు 23:115.

2. అల్-కుఫ్ఫారు*:* అంటే ఇక్కడ రైతు అనే అర్థంలో వాడబడింది. అంటే దాచేవాడు, రైతు భూమిలో విత్తనాలను దాచుతాడు. అదేవిధంగా సత్యతిరస్కారుల హృదయాలలో అల్లాహ్ (సు.తా.) మరియు అంతిమదినపు తిరస్కారం దాగి ఉంటుంది.

www.Quranpdf.blogspot.in

ఉంది. ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన తానుకోరిన వారికి దానిని ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ అనుగ్రహశాలి, సర్వోత్తముడు.

مَآ أَصَابَ مِن مُّصِيبَةٍ فِى ٱلْأَرْضِ وَلَا فِىٓ أَنفُسِكُمْ إِلَّا فِى كِتَٰبٍ مِّن قَبْلِ أَن نَّبْرَأَهَآ ۚ إِنَّ ذَٰلِكَ عَلَى ٱللَّهِ يَسِيرٌ ﴿٢٢﴾

22. భూమి మీద గానీ లేదా స్వయంగా మీ మీద గానీ విరుచుకుపడే ఏ ఆపద అయినా సరే! మేము దానిని సంభవింపజేయక ముందే గ్రంథంలో వ్రాయబడకుండా లేదు. నిశ్చయంగా, ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.[1]

لِّكَيْلَا تَأْسَوْا۟ عَلَىٰ مَا فَاتَكُمْ وَلَا تَفْرَحُوا۟ بِمَآ ءَاتَىٰكُمْ ۗ وَٱللَّهُ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُورٍ ﴿٢٣﴾

23. ఇదంతా మీరు పోయినదానికి నిరాశ చెందకూడదని మరియు మీకు ఇచ్చినదానికి సంతోషంతో ఉప్పొంగిపోరాదని.[2] మరియు అల్లాహ్ బడాయీలు చెప్పుకునే వారూ, గర్వించే వారూ అంటే ఇష్టపడడు.

ٱلَّذِينَ يَبْخَلُونَ وَيَأْمُرُونَ ٱلنَّاسَ بِٱلْبُخْلِ ۗ وَمَن يَتَوَلَّ فَإِنَّ ٱللَّهَ هُوَ ٱلْغَنِىُّ ٱلْحَمِيدُ ﴿٢٤﴾

24. ఎవరైతే స్వయంగా లోభత్వం చూపుతూ[3] ఇతరులను కూడా లోభత్వానికి పురికొలుపుతారో మరియు ఎవడైతే (సత్యం నుండి) వెనుదిరుగుతాడో వాడు (తెలుసు కోవాలి), నిశ్చయంగా అల్లాహ్ స్వయం సమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడని!

لَقَدْ أَرْسَلْنَا رُسُلَنَا بِٱلْبَيِّنَٰتِ وَأَنزَلْنَا مَعَهُمُ ٱلْكِتَٰبَ وَٱلْمِيزَانَ لِيَقُومَ ٱلنَّاسُ بِٱلْقِسْطِ ۖ وَأَنزَلْنَا ٱلْحَدِيدَ فِيهِ بَأْسٌ شَدِيدٌ وَمَنَٰفِعُ لِلنَّاسِ وَلِيَعْلَمَ ٱللَّهُ مَن يَنصُرُهُۥ وَرُسُلَهُۥ

25. వాస్తవానికి, మేము మా సందేశహరులను స్పష్టమైన సూచనలనిచ్చి పంపాము మరియు వారితో బాటు గ్రంథాన్ని అవతరింపజేశాము. మరియు మానవులు న్యాయశీలురుగా మెలగటానికి త్రాసును

---

1. అల్లాహ్(సు.తా.)కు జరిగిందీ, జరగబోయేదీ అన్నివిషయాల జ్ఞానముంది. కాబట్టి ఆయన (సు.తా.) సృష్టిని ఆరంభించకముందే అంతా ఒకగ్రంథంలో వ్రాసిపెట్టాడు. అదే ఖద్ర్/తఖ్దీర్, (స.ముస్లిం).

2. మూమిన్ బాధ కలిగినప్పుడు సహనం వహిస్తాడు మరియు సంతోషం కలిగినప్పుడు అల్లాహ్ (సు.తా.)కు కృతజ్ఞుడవుతాడు. ఎందుకంటే అతను అది తన శ్రమ కాదు అల్లాహ్ (సు.తా.) యొక్క అనుగ్రహమని నమ్ముతాడు.

3. అంటే అల్లాహ్ (సు.తా.) మార్గంలో ఖర్చుచేయటంలో లోభత్వం. చూడండి, 4:36-37.

www.Quranpdf.blogspot.in

بِالْغَيْبِ ۚ إِنَّ اللَّهَ قَوِيٌّ عَزِيزٌ ﴿٢٥﴾

కూడా పంపాము[1] మరియు ఇనుమును కూడా ప్రసాదించాము. అందులో గొప్పశక్తి ఉంది, మరియు మానవులకు ఎన్నో ప్రయోజనాలున్నాయి.[2] మరియు (ఇదంతా) అల్లాహ్ అగోచరుడైన తనకు మరియు తన ప్రవక్తలకు ఎవడు సహాయకుడవుతాడో తెలుసుకోవటానికి చేశాడు. నిశ్చయంగా, అల్లాహ్ మహా బలశాలి, సర్వ శక్తిమంతుడు.

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا وَإِبْرَاهِيمَ وَجَعَلْنَا فِي ذُرِّيَّتِهِمَا
النُّبُوَّةَ وَالْكِتَابَ ۖ فَمِنْهُم مُّهْتَدٍ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ
فَاسِقُونَ ﴿٢٦﴾

26. మరియు వాస్తవంగా మేము నూ'హ్‌ను మరియు ఇబ్రాహీమ్‌ను పంపాము. మరియు వారిద్దరి సంతానంలో ప్రవక్తపదవినీ మరియు గ్రంథాన్ని ఉంచాము. కాని వారి సంతతిలో కొందరు మార్గదర్శకత్వం మీద ఉన్నారు, కాని వారిలో చాలామంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.

ثُمَّ قَفَّيْنَا عَلَىٰ آثَارِهِم بِرُسُلِنَا وَقَفَّيْنَا بِعِيسَى ابْنِ
مَرْيَمَ وَآتَيْنَاهُ الْإِنجِيلَ وَجَعَلْنَا فِي قُلُوبِ الَّذِينَ
اتَّبَعُوهُ رَأْفَةً وَرَحْمَةً وَرَهْبَانِيَّةً ابْتَدَعُوهَا
مَا كَتَبْنَاهَا عَلَيْهِمْ إِلَّا ابْتِغَاءَ رِضْوَانِ اللَّهِ فَمَا
رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا ۖ فَآتَيْنَا الَّذِينَ آمَنُوا مِنْهُمْ
أَجْرَهُمْ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ فَاسِقُونَ ﴿٢٧﴾

27. ఆ తరువాత చాలామంది ప్రవక్తలను మేము వారి తరువాత పంపాము. మరియు మర్యమ్ కుమారుడు ఈసాను కూడా పంపాము మరియు అతనికి ఇంజీల్‌ను ప్రసాదించాము. మరియు అతనిని అనుసరించే వారి హృదయాలలో మేము జాలిని, కరుణను కలిగించాము, కాని సన్యాసాన్ని[3] వారే స్వయంగా కల్పించుకున్నారు. మేము

---

1. మీ'జాన్: అంటే త్రాసు - ఇక్కడ న్యాయం అని అర్థం.

2. ఇనుమువల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఇది భూమిలో విస్తారంగా దొరుకుతుంది.

3. కఠోరమైన సన్యాసాన్ని వారే (క్రైస్తవులే) తమపైతాము విధించుకున్నారు. వారుప్రాపంచిక జీవితానికి విలువఇవ్వలేదు. దీనిని ఖుర్ఆన్ ఖండిస్తుంది. చూడండి, 2:143.రఅఫతన్ - అంటే జాలి, కనికరం, దయ. రుహ్బానియ్యహ్ - అంటే త్యాగం, విడిచిపెట్టడం. అంటే ప్రాపంచిక విషయాలను త్యజించటం. అంటే సన్యాసత్వం స్వీకరించటం. ఇది వారే స్వయంగాకల్పించుకున్నారు. అల్లాహ్ (సు.తా.) దీనిని విధించలేదు. వారు అల్లాహ్ (సు.తా.)ను సంతోషపరచాలని దీనిని అవలంబించారు. కాని అల్లాహ్ (సు.తా.) తాను చూపిన మార్గంపై నడిచే వారితోనే సంతోషపడతాడు. దానిలో క్రొత్తవిషయాలను పుట్టించి వాటిని అవలంబించే వారితో కాదు.

www.Quranpdf.blogspot.in

దానిని వారిపై విధించలేదు, కాని అల్లాహ్ ప్రసన్నతను పొందగోరి వారే దానిని విధించుకున్నారు, కాని వారు దానిని పాటించ వలసిన విధంగా నిజాయితీతో పాటించలేదు. కావున వారిలో విశ్వసించిన వారికి వారి ప్రతిఫలాన్ని ప్రసాదించాము. కాని వారిలో చాలామంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا ٱتَّقُوا ٱللَّهَ وَءَامِنُوا بِرَسُولِهِۦ
يُؤْتِكُمْ كِفْلَيْنِ مِن رَّحْمَتِهِۦ وَيَجْعَل لَّكُمْ نُورًا
تَمْشُونَ بِهِۦ وَيَغْفِرْ لَكُمْ ۚ وَٱللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢٨﴾

28. ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, మరియు ఆయన సందేశహరుణ్ణి విశ్వసించండి, ఆయన (అల్లాహ్) మీకు రెట్టింపు కరుణను ప్రసాదిస్తాడు మరియు వెలుగును ప్రసాదిస్తాడు, మీరు అందులో నడుస్తారు మరియు ఆయన మిమ్మల్ని క్షమిస్తాడు. మరియు అల్లాహ్ ఎంతో క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لِّئَلَّا يَعْلَمَ أَهْلُ ٱلْكِتَٰبِ أَلَّا يَقْدِرُونَ عَلَىٰ شَىْءٍ
مِّن فَضْلِ ٱللَّهِ ۙ وَأَنَّ ٱلْفَضْلَ بِيَدِ ٱللَّهِ يُؤْتِيهِ مَن
يَشَآءُ ۚ وَٱللَّهُ ذُو ٱلْفَضْلِ ٱلْعَظِيمِ ﴿٢٩﴾

29. అల్లాహ్ అనుగ్రహం మీద తమకు ఎలాంటి అధికారం లేదని మరియు నిశ్చయంగా, అనుగ్రహం కేవలం అల్లాహ్ చేతిలో ఉందని మరియు ఆయన తాను కోరిన వారికి దానిని ప్రసాదిస్తాడని, పూర్వ గ్రంథప్రజలు తెలుసుకోవాలి. మరియు అల్లాహ్ అనుగ్రహశాలి, సర్వోత్తముడు.

www.Quranpdf.blogspot.in

58. సూరహ్ అల్-ముజాదిలహ్

سُورَةُ المُجَادِلَة

అల్ ముజా(ది)దలహ్: వాదించటం. ఈ 10 మదీనా సూరాహ్‌ల సమూహంలో ఇది 2వది. ఇందులో **22 ఆయతులు** ఉన్నాయి. ఇస్లాంకు ముందు 'అరబ్బులలో స్త్రీలపై జరిగే అన్యాయాన్ని గురించి మరియు దానిని నిషేధించడం గురించి ఇందులో వివరించబడింది. ఇది దాదాపు 4-5 హిజ్రీ లలో అవతరింపజేయబడింది. దీనిపేరు **మొదటి ఆయత్** నుండి తీసుకోబడింది. ఇది బహుశా సూరహ్ అల్-అహ్‌జాబ్ (33) కంటే ముందు అవతరింపజేయబడింది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

قَدْ سَمِعَ اللّٰهُ قَوْلَ الَّتِيْ تُجَادِلُكَ فِيْ زَوْجِهَا وَتَشْتَكِيْٓ اِلَى اللّٰهِ ۖ وَاللّٰهُ يَسْمَعُ تَحَاوُرَكُمَا ۭ اِنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ①

1. (*) వాస్తవానికి, తన భర్తను గురించి నీతో వాదిస్తున్న మరియు అల్లాహ్‌తో మొర పెట్టుకుంటున్న ఆ స్త్రీ మాటలు అల్లాహ్ విన్నాడు.[1] అల్లాహ్ మీ ఇద్దరి సంభాషణ వింటున్నాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సమస్తం చూసేవాడు.

اَلَّذِيْنَ يُظٰهِرُوْنَ مِنْكُمْ مِّنْ نِّسَآئِهِمْ مَّا هُنَّ اُمَّهٰتِهِمْ ۭ اِنْ اُمَّهٰتُهُمْ اِلَّا الّٰٓـِٔيْ وَلَدْنَهُمْ ۭ وَاِنَّهُمْ لَيَقُوْلُوْنَ مُنْكَرًا مِّنَ الْقَوْلِ وَزُوْرًا ۭ وَاِنَّ اللّٰهَ لَعَفُوٌّ غَفُوْرٌ ②

2. మీలో ఎవరైతే తమ భార్యలను 'జిహార్ ద్వారా దూరంగా ఉంచుతారో! అలాంటి వారికి వారి భార్యలు తల్లులు కాలేరు. వారిని కన్న వారు మాత్రమే వారి తల్లులు.[2] మరియు నిశ్చయంగా, వారు అనుచితమైన మరియు అబద్ధమైన మాట పలుకుతున్నారు. మరియు నిశ్చయంగా, అల్లాహ్ మన్నించేవాడు, క్షమాశీలుడు.

---

1. ఇక్కడ 'ఖౌలహ్ బిన్త్ మాలిక్ బిన్ స''అలబహ్ (ర. 'అన్హా)ను ఆమె భర్త ఔస్ బిన్ 'సామిత్ (ర'ది.'అ.) 'జిహార్ చేసినందుకు ఆమె మొరపెట్టుకుంటుంది. దానికి అల్లాహ్ (సు.తా.) ఆదేశం వచ్చిన తరువాత, అది నిర్మూలించబడిన విషయం ఈ సూరహ్ యొక్క 1-4వ ఆయతులలో పేర్కొనబడింది. 'జిహార్ - అంటే, ''నీ వీపు నాకు నా తల్లి వీపు వంటిది.'' అని తన భార్యను తాకకుండా దూరముండటం. మరియు ఆమెకు విడాకులు కూడా ఇవ్వకుండా ఉండటం. ఆమె దైవ ప్రవక్త ('స'అస) దగ్గరకు వచ్చి ఈ ఆచారాన్ని గురించి వాదులాడింది. అప్పుడు ఈ ఆయత్‌లు అవతరింపజేయబడ్డాయి. (అబూ-దావూద్) ఇంకా చూడండి, 33:4. స్త్రీ తన భర్తనుంచి విడాకులు తీసుకోగోరితే దానికి సంబంధించిన ఆదేశానికి చూడండి, 2:229. దానిని ఖుల్'అ అంటారు.

2. మీరు 'జిహార్ అన్నంత మాత్రాన్నే మీభార్యలు మీతల్లులు కారు, మిమ్మల్ని కన్నవారే మీ తల్లులు.

www.Quranpdf.blogspot.in

وَالَّذِينَ يُظَٰهِرُونَ مِن نِّسَآئِهِمْ ثُمَّ يَعُودُونَ
لِمَا قَالُوا فَتَحْرِيرُ رَقَبَةٍ مِّن قَبْلِ أَن يَتَمَآسَّا ذَٰلِكُمْ
تُوعَظُونَ بِهِ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ۝٣

3. మరియు ఎవరైతే తమ భార్యలను "జిహార్ ద్వారా దూరంచేసి తరువాత తమ మాటను వారు ఉపసంహరించుకోదలిస్తే! వారిద్దరు ఒకరినొకరు తాకకముందు, ఒక బానిసను విడుదలచేయించాలి.[1] ఈ విధంగా మీకు ఉపదేశమివ్వబడుతోంది. మరియు మీరు చేస్తున్నదంతా అల్లాహ్ ఎరుగును.

فَمَن لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ مِن قَبْلِ
أَن يَتَمَآسَّا فَمَن لَّمْ يَسْتَطِعْ فَإِطْعَامُ سِتِّينَ مِسْكِينًا
ذَٰلِكَ لِتُؤْمِنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَتِلْكَ حُدُودُ اللَّهِ
وَلِلْكَافِرِينَ عَذَابٌ أَلِيمٌ ۝٤

4. కాని ఎవడైతే ఇలా చేయలేడో, అతడు తన భార్యను తాకకముందు, రెండు నెలలు వరుసగా ఉపవాసముండాలి. ఇది కూడా చేయలేని వాడు, అరవైమంది నిరుపేదలకు భోజనం పెట్టాలి. ఇదంతా మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను దృఢంగా విశ్వసించటానికి. మరియు ఇవి అల్లాహ్ నిర్ణయించిన హద్దులు. మరియు సత్య తిరస్కారులకు బాధాకరమైన శిక్ష పడుతుంది.

إِنَّ الَّذِينَ يُحَادُّونَ اللَّهَ وَرَسُولَهُ كُبِتُوا كَمَا كُبِتَ
الَّذِينَ مِن قَبْلِهِمْ وَقَدْ أَنزَلْنَا آيَاتٍ بَيِّنَاتٍ
وَلِلْكَافِرِينَ عَذَابٌ مُّهِينٌ ۝٥

5. నిశ్చయంగా, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను వ్యతిరేకించే వారు, తమకు పూర్వం గతించినవారు అవమానింపబడినట్లు అవమానింపబడతారు. మరియు వాస్తవానికి మేము స్పష్టమైన సూచన(ఆయాత్)లను అవతరింపజేశాము. మరియు సత్య తిరస్కారులకు అవమానకరమైన శిక్ష పడుతుంది.

يَوْمَ يَبْعَثُهُمُ اللَّهُ جَمِيعًا فَيُنَبِّئُهُم بِمَا عَمِلُوا
أَحْصَاهُ اللَّهُ وَنَسُوهُ وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ۝٦

6. అల్లాహ్ వారందరిని మరల బ్రతికించి లేపి, వారు చేసిందంతా వారికి తెలిపేరోజున వారు (తాము చేసిందంతా) మరచిపోయి ఉండవచ్చు, కాని అల్లాహ్ అంతా లెక్కపెట్టి ఉంచుతాడు. మరియు అల్లాహ్ యే ప్రతిదానికి సాక్షి.

---

1. ఇక్కడ దాని పరిహారం చెప్పబడుతోంది. ఒక బానిసను విడుదల చేయించాలి, లేక రెండు నెలల ఎడతెగకుండా ఉపవాసాలుండాలి, లేక 60 మంది పేదలకు, ప్రతివానికి 2 ముద్‌లు అంటే 1.25 కిలో గ్రాములు ధాన్యం ఇవ్వాలి లేక కడుపు నిండా అన్నం తినిపించాలి. వారందరినీ ఒకే సారి తినిపించనవసరం లేదు. వేర్వేరు సమయాలలో తినిపించవచ్చు. (ఫత్హ్ అల్ ఖదీర్).

www.Quranpdf.blogspot.in

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۖ
مَا يَكُونُ مِن نَّجْوَىٰ ثَلَاثَةٍ إِلَّا هُوَ رَابِعُهُمْ وَلَا خَمْسَةٍ
إِلَّا هُوَ سَادِسُهُمْ وَلَا أَدْنَىٰ مِن ذَٰلِكَ وَلَا أَكْثَرَ إِلَّا هُوَ
مَعَهُمْ أَيْنَ مَا كَانُوا ۖ ثُمَّ يُنَبِّئُهُم بِمَا عَمِلُوا يَوْمَ الْقِيَامَةِ ۚ
إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٧﴾

7. ఏమీ? నీకు తెలియదా? నిశ్చయంగా, ఆకాశాలలో మరియు భూమిలో నున్న సర్వమూ అల్లాహ్‌కు తెలుసునని? ఏ ముగ్గురు కలిసి రహస్యసమాలోచనలు చేస్తూవున్నా ఆయన నాలుగవవాడిగా ఉంటాడు. మరియు ఏ అయిదుగురు రహస్యసమాలోచనలు చేస్తూ వున్నా ఆయన ఆరవవాడిగా ఉంటాడు. మరియు అంతకు తక్కువ మంది గానీ లేక అంతకు ఎక్కువ మంది గానీ ఉన్నా ఆయన వారితో తప్పక ఉంటాడు.[1] వారు ఎక్కడ వున్నాసరే! తరువాత ఆయన పునరుత్థానదినమున వారు చేసిన కర్మలను వారికి తెలుపుతాడు. నిశ్చయంగా, అల్లాహ్‌కు ప్రతివిషయం గురించి బాగా తెలుసు.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ نُهُوا عَنِ النَّجْوَىٰ ثُمَّ يَعُودُونَ لِمَا
نُهُوا عَنْهُ وَيَتَنَاجَوْنَ بِالْإِثْمِ وَالْعُدْوَانِ وَمَعْصِيَتِ
الرَّسُولِ وَإِذَا جَاءُوكَ حَيَّوْكَ بِمَا لَمْ يُحَيِّكَ بِهِ اللَّهُ
وَيَقُولُونَ فِي أَنفُسِهِمْ لَوْلَا يُعَذِّبُنَا اللَّهُ بِمَا نَقُولُ ۚ
حَسْبُهُمْ جَهَنَّمُ يَصْلَوْنَهَا ۖ فَبِئْسَ الْمَصِيرُ ﴿٨﴾

8. ఏమీ? నీకు తెలియదా (చూడటంలేదా)? రహస్య సమాలోచనల్ని నిషేధించటం జరిగినప్పటికీ! వారు - వారికి నిషేధింపబడిన దానినే - మళ్ళీ చేస్తున్నారని?[2] మరియు వారు రహస్యంగా - పాపం, హద్దులు మీరి ప్రవర్తించడం మరియు ప్రవక్త ఆజ్ఞలను ఉల్లంఘించడం గురించి - సమాలోచనలు చేస్తున్నారని? (ఓ ము'హమ్మద్!) నీ వద్దకు వచ్చినపుడు, అల్లాహ్ కూడా నీకు సలాం చేయనివిధంగా, వారు నీకు సలాంచేస్తూ, తమలో తాము ఇలా అనుకుంటారు:[3] "మేము పలికే మాటలకు,

---

1. అంటే అల్లాహ్ (సు.తా.) తన జ్ఞానంతో వారితో ఉంటాడు.

2. ఈ ఆయత్ మదీనా యొక్క యూదులను మరియు కపటవిశ్వాసులను గురించి పలుకుతుంది. వారు ఉన్నచోట నుండి ముస్లింలు పోతూ ఉంటే, వారు గుసగుసలాడేవారు, దానికి ముస్లింలు, వారు తమను గురించి ఏదైనా దురాలోచనలు చేస్తున్నారేమో! లేక ముస్లింల సైన్యం మీద ఏదైన శత్రువుల సైన్యం దాడిచేసి వారికి నష్టం కలిగించిందేమో! అని భయపడే వారు, కావున దైవప్రవక్త ('స'అస) ఇట్టి గుసగుసలను నిషేధించారు. అయినా వారు కొంతకాలం తరువాత మళ్ళీ ప్రారంభించారు. ఆ సందర్భంలోనే ఈ ఆయత్ అవతరింపబడింది. చూడండి, 4:114.

3. అల్లాహ్ (సు.తా.), మిమ్మల్ని పరస్పరం 'అస్సలాము 'అలైకుమ్ వ ర'హ్మతుల్లాహ్,' మీకు శాంతి కలుగు గాక! అని, చెప్పుకోండి. అని ఆజ్ఞాపించాడు. కాని యూదులు దైవప్రవక్త ('స'అస)ను

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ మమ్మల్ని ఎందుకు శిక్షించటం లేదు?" వారికి నరకమే చాలు, వారందులో ప్రవేశిస్తారు. ఎంత ఘోరమైన గమ్యస్థానం!

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا تَنَٰجَيْتُمْ فَلَا تَتَنَٰجَوْا۟
بِٱلْإِثْمِ وَٱلْعُدْوَٰنِ وَمَعْصِيَتِ ٱلرَّسُولِ وَتَنَٰجَوْا۟
بِٱلْبِرِّ وَٱلتَّقْوَىٰ ۖ وَٱتَّقُوا۟ ٱللَّهَ ٱلَّذِىٓ إِلَيْهِ تُحْشَرُونَ ٩

9. ఓ విశ్వాసులారా! మీరు రహస్య సమాలోచనలు చేస్తే - పాప కార్యాలు, హద్దులు మీరి ప్రవర్తించటం మరియు ప్రవక్త ఆజ్ఞలను ఉల్లంఘించటం గురించి కాకుండా - పుణ్యకార్యాలు మరియు దైవభీతికి సంబంధించిన విషయాలను గురించి మాత్రమే (రహస్య సమాలోచనలు) చేయండి. మరియు అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి. ఆయన సన్నిధిలోనే మీరు సమావేశపరచబడతారు.

إِنَّمَا ٱلنَّجْوَىٰ مِنَ ٱلشَّيْطَٰنِ لِيَحْزُنَ ٱلَّذِينَ ءَامَنُوا۟
وَلَيْسَ بِضَآرِّهِمْ شَيْـًٔا إِلَّا بِإِذْنِ ٱللَّهِ ۚ وَعَلَى ٱللَّهِ
فَلْيَتَوَكَّلِ ٱلْمُؤْمِنُونَ ١٠

10. నిశ్చయంగా, రహస్యసమాలోచన షై'తాన్ చేష్టయే.[1] అది విశ్వాసులకు దుఃఖం కలిగించటానికే! కాని అల్లాహ్ అనుమతి లేనిదే అది వారికి ఏ మాత్రం నష్టం కలిగించ జాలదు.[2] మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్ మీదే నమ్మకం ఉంచుకోవాలి.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا قِيلَ لَكُمْ تَفَسَّحُوا۟ فِى
ٱلْمَجَٰلِسِ فَٱفْسَحُوا۟ يَفْسَحِ ٱللَّهُ لَكُمْ ۖ وَإِذَا قِيلَ
ٱنشُزُوا۟ فَٱنشُزُوا۟ يَرْفَعِ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُوا۟

11. ఓ విశ్వాసులారా సమావేశాలలో (వచ్చే వారికి) చోటు కల్పించమని మీతో అన్నప్పుడు, మీరు జరిగి, చోటు కల్పిస్తే, అల్లాహ్ మీకు విశాలమైన చోటును ప్రసాదిస్తాడు.[3] మరియు

చూసినప్పుడు: 'అస్సాము 'అలైకుమ్.' అంటే మీకు చావు వచ్చుగాక! అని అనేవారు. కావున దైవప్రవక్త ('స'అస) అలాంటి వారికి: 'వ 'అలైకుమ్.' అని జవాబు ఇవ్వండి, అని అన్నారు. అంటే మీరన్నదే మీకు! ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

1. ఒకవేళ మీరు ముగ్గురు ఒకేచోట ఉంటే, మీరు మీలో ఒకడిని విడిచి మిగతా ఇద్దరు పరస్పరం గుసగుసలాడుకోరాదు! ఎందుకంటే అది, మూడోవాణ్ణి చింతకు గురిచేస్తుంది. ('స'హీ'హ్ ముస్లిం, 'స'హీ'హ్ బు'ఖారీ) అతడు అనుమతి ఇస్తే, మిగతా ఇద్దరు ఏకాంతంలో మాట్లాడుకోవచ్చు!

2. చూడండి, 14:22.

3. ఈ సమావేశాలు ధర్మ సమావేశాలు జుమ'అహ్ లేక ఇతర సమావేశాలు కావచ్చు! మొదట వచ్చిన వారు విడివిడిగా దూరం దూరంగా కూర్చుంటే తరువాత వచ్చే వారికి చోటు దొరుకుతుంది. దైవప్రవక్త ప్రవచనం: 'ఏ వ్యక్తికి కూడా మరొక వ్యక్తిని ఆతని చోటునుండి లేపి కూర్చోవటం సభ్యత

www.Quranpdf.blogspot.in

مِنكُمْ وَالَّذِينَ أُوتُوا الْعِلْمَ دَرَجَٰتٍ ۚ
وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١١﴾

ఒకవేళ మీతో (నమా'జ్ లేక జిహాద్‌కు) లేవండి అని చెప్పబడితే! మీరు లేవండి. మరియు మీలో విశ్వసించిన వారికి మరియు జ్ఞానం ప్రసాదించబడిన వారికి అల్లాహ్ ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాడు.[1] మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوٓا إِذَا نَٰجَيْتُمُ الرَّسُولَ فَقَدِّمُوا
بَيْنَ يَدَىْ نَجْوَىٰكُمْ صَدَقَةً ۚ ذَٰلِكَ خَيْرٌ لَّكُمْ وَأَطْهَرُ ۚ
فَإِن لَّمْ تَجِدُوا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٢﴾

12. ఓ విశ్వాసులారా! మీరు ప్రవక్తతో ఏకాంతంలో మాట్లాడదలిస్తే, మాట్లాడబోయే ముందు, ఏదైనా కొంత దానం చేయండి. ఇది మీ కొరకు ఉత్తమమైనది మరియు చాలా శ్రేష్ఠమైనది. కాని (ఒకవేళ దానం చేయటానికి) మీ వద్ద ఏమీ లేకపోతే, నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత అని తెలుసుకోండి.

ءَأَشْفَقْتُمْ أَن تُقَدِّمُوا بَيْنَ يَدَىْ نَجْوَىٰكُمْ
صَدَقَٰتٍ ۚ فَإِذْ لَمْ تَفْعَلُوا وَتَابَ اللَّهُ عَلَيْكُمْ فَأَقِيمُوا
الصَّلَوٰةَ وَءَاتُوا الزَّكَوٰةَ وَأَطِيعُوا اللَّهَ وَرَسُولَهُۥ ۚ
وَاللَّهُ خَبِيرٌۢ بِمَا تَعْمَلُونَ ﴿١٣﴾

13. ఏమీ? మీరు (ప్రవక్తతో) మీ ఏకాంత సమాలోచనలకు ముందు దానాలు చేయవలసి ఉన్నదని భయపడుతున్నారా? ఒకవేళ మీరు అలా (దానం) చేయకపోతే అల్లాహ్ మిమ్మల్ని మన్నించాడు, కావున మీరు నమా'జ్‌ను స్థాపించండి మరియు విధిదానం ('జకాత్) ఇవ్వండి. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయులుగా ఉండండి. వాస్తవానికి మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును. (1/8)

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ تَوَلَّوْا قَوْمًا غَضِبَ اللَّهُ عَلَيْهِم مَّا هُم
مِّنكُمْ وَلَا مِنْهُمْ وَيَحْلِفُونَ عَلَى الْكَذِبِ وَهُمْ
يَعْلَمُونَ ﴿١٤﴾

14. * ఏమీ? అల్లాహ్ ఆగ్రహానికి గురి అయిన జాతివారి వైపుకు మరలినవారిని నీవు చూడలేదా? వారు మీతో చేరినవారు కారు

కాదు. కావున మీరు సమావేశంలో కూర్చున్నప్పుడు దూరం దూరంగా కూర్చోండి.' ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ఒక భక్తిపరుని ('ఆబిద్)పై ఒక జ్ఞానవంతుని ('ఆలిమ్) యొక్క ఆధిక్యత పూర్ణిమ రాత్రిలో, నక్షత్రాలపైచంద్రునికి ఉండే ఆధిక్యత వంటిది. (ఇబ్నె-'హంబల్, అబూ-దావూద్, తిర్మిజీ', నసాయీ', ఇబ్నె-మాజా. మరియు దారిమీ).

www.Quranpdf.blogspot.in

మరియు వారితోను చేరినవారు కారు. వారు బుద్ధిపూర్వకంగా అసత్య ప్రమాణం చేస్తున్నారు.

أَعَدَّ ٱللَّهُ لَهُمْ عَذَابًا شَدِيدًا ۖ إِنَّهُمْ سَآءَ مَا كَانُوا۟ يَعْمَلُونَ ﴿١٥﴾

15. అల్లాహ్ వారి కొరకు కఠిన శిక్షను సిద్ధపరచి ఉంచాడు. నిశ్చయంగా, వారు చేసే పనులన్నీ చాలాచెడ్డవి.

ٱتَّخَذُوٓا۟ أَيْمَـٰنَهُمْ جُنَّةً فَصَدُّوا۟ عَن سَبِيلِ ٱللَّهِ فَلَهُمْ عَذَابٌ مُّهِينٌ ﴿١٦﴾

16. వారు తమ ప్రమాణాలను డాలుగా చేసుకొని (ప్రజలను) అల్లాహ్ మార్గంనుండి నిరోధిస్తున్నారు, కావున వారికి అవమాన కరమైన శిక్ష పడుతుంది.

لَّن تُغْنِىَ عَنْهُمْ أَمْوَٰلُهُمْ وَلَآ أَوْلَـٰدُهُم مِّنَ ٱللَّهِ شَيْـًٔا ۚ أُو۟لَـٰٓئِكَ أَصْحَـٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَـٰلِدُونَ ﴿١٧﴾

17. అల్లాహ్ (శిక్ష) నుండి కాపాడటానికి, వారి సంపదలు గానీ, వారి సంతానం గానీ, వారికి ఏమాత్రం పనికిరావు. ఇలాంటి వారే నరకాగ్ని వాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

يَوْمَ يَبْعَثُهُمُ ٱللَّهُ جَمِيعًا فَيَحْلِفُونَ لَهُۥ كَمَا يَحْلِفُونَ لَكُمْ ۖ وَيَحْسَبُونَ أَنَّهُمْ عَلَىٰ شَىْءٍ ۚ أَلَآ إِنَّهُمْ هُمُ ٱلْكَـٰذِبُونَ ﴿١٨﴾

18. అల్లాహ్ వారందరినీ మరల బ్రతికించి లేపిన రోజు, వారు మీతో ప్రమాణాలు చేసినట్లు ఆయన (అల్లాహ్) ముందు కూడా ప్రమాణాలు చేస్తారు. మరియు దానివలన వారు మంచి స్థితిలో ఉన్నారని భావిస్తారు. జాగ్రత్త! నిశ్చయంగా, ఇలాంటి వారే అసత్యవాదులు!

ٱسْتَحْوَذَ عَلَيْهِمُ ٱلشَّيْطَـٰنُ فَأَنسَىٰهُمْ ذِكْرَ ٱللَّهِ ۚ أُو۟لَـٰٓئِكَ حِزْبُ ٱلشَّيْطَـٰنِ ۚ أَلَآ إِنَّ حِزْبَ ٱلشَّيْطَـٰنِ هُمُ ٱلْخَـٰسِرُونَ ﴿١٩﴾

19. షైతాన్ వారిపై ప్రాబల్యం పొందినందు వలన వారిని అల్లాహ్ ధ్యానం నుండి మరపింపజేశాడు. అలాంటి వారు షైతాన్ పక్షానికి చెందినవారు. జాగ్రత్త! షైతాన్ పక్షానికి చెందినవారు, వారే! నిశ్చయంగా నష్టపోయే వారు.

إِنَّ ٱلَّذِينَ يُحَآدُّونَ ٱللَّهَ وَرَسُولَهُۥٓ أُو۟لَـٰٓئِكَ فِى ٱلْأَذَلِّينَ ﴿٢٠﴾

20. నిశ్చయంగా, ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను వ్యతిరేకిస్తారో! అలాంటి వారే, పరమనీచులలో చేరినవారు.

كَتَبَ ٱللَّهُ لَأَغْلِبَنَّ أَنَا۠ وَرُسُلِىٓ ۚ إِنَّ ٱللَّهَ قَوِىٌّ عَزِيزٌ ﴿٢١﴾

21. "నిశ్చయంగా, నేను మరియు నా ప్రవక్తలు మాత్రమే ప్రాబల్యం వహిస్తాము." అని

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ వ్రాసిపెట్టాడు[1] నిశ్చయంగా, అల్లాహ్ మహా బలశాలి, సర్వశక్తిమంతుడు!

22. అల్లాహ్ మరియు పరలోకాన్ని విశ్వసించే జనులలో, అల్లాహ్ మరియు ఆయన సందేశహరుణ్ణి వ్యతిరేకించే వారితో స్నేహం చేసుకునేవారిని నీవు పొందలేవు;[2] ఆ వ్యతిరేకించే వారు, తమ తండ్రులైనా లేదా తమ కుమారులైనా లేదా తమ సోదరులైనా లేదా తమ కుటుంబంవారైనా సరే![3] అలాంటి వారి హృదయాలలో ఆయన విశ్వాసాన్ని స్థిరపరచాడు. మరియు వారిని తన వైపునుండి ఒక ఆత్మశక్తి (రూ'హ్) ఇచ్చి బలపరిచాడు. మరియు వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. అల్లాహ్ వారిపట్ల ప్రసన్నుడవుతాడు మరియు వారు ఆయనపట్ల ప్రసన్నులవుతారు. ఇలాంటివారు అల్లాహ్ పక్షానికి చెందినవారు. గుర్తుంచుకోండి! నిశ్చయంగా, అల్లాహ్ పక్షం వారే సాఫల్యం పొందేవారు.

لَا تَجِدُ قَوْمًا يُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ يُوَادُّونَ مَنْ حَادَّ اللَّهَ وَرَسُولَهُ وَلَوْ كَانُوا آبَاءَهُمْ أَوْ أَبْنَاءَهُمْ أَوْ إِخْوَانَهُمْ أَوْ عَشِيرَتَهُمْ ۚ أُولَٰئِكَ كَتَبَ فِي قُلُوبِهِمُ الْإِيمَانَ وَأَيَّدَهُمْ بِرُوحٍ مِنْهُ ۖ وَيُدْخِلُهُمْ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا ۚ رَضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ۚ أُولَٰئِكَ حِزْبُ اللَّهِ ۚ أَلَا إِنَّ حِزْبَ اللَّهِ هُمُ الْمُفْلِحُونَ ﴿٢٢﴾

---

1. లౌ'హె-మ'హ్ఫూ'జ్‌లో వ్రాసిపెట్టబడిన విధివ్రాతలోఎలాంటి మార్పు జరగదు. ఇంకా చూడండి, 40:51-52.

2. చూడండి, 3:28, 9:24 మొదలైనవి.

3. చూడండి, 8:67.

www.Quranpdf.blogspot.in

59. సూరహ్ అల్-'హష్ర్

سُوْرَةُ الْحَشْرِ

అల్-'హష్రు: సమకూర్చటం, సమావేశపరచటం, ప్రోగుచేయటం, కూడబెట్టటం, సమీకరించటం. ఈ 10 మదీనా సూరాహ్‌లలో ఇది 3వది. 3వ హిజ్రీలో ఉ'హుద్ యుద్ధంలో ముస్లింలకు కొంత పరాభవం కలిగినందుకు, బనూ-న'దీర్ తెగవారు ముస్లింలతో చేసుకున్న ఒప్పందాన్ని త్రెంపుకొని, మక్కా ముష్రిక్ ఖురైషులతో మైత్రి చేసుకొని విశ్వాసఘాతకం చేసినందుకు, వారిని రబీ' అల్-అవ్వల్ 4వ హిజ్రీలో మదీనా మునవ్వరహ్ నుండి వెడలగొట్టిన విషయం పేర్కొనబడింది. (2-7). సమాజపు కొన్ని ముఖ్య అంశాలు ఇందులో వివరించబడ్డాయి. దీని పేరు **2వ ఆయత్‌**లో ఉంది. బనూ-న'దీర్ తెగవారిని గురించి ఈ సూరాహ్ అవతరింపజేయబడింది. కాబట్టి ఇది సూరహ్ **అన్-న'దీర్** అని కూడా అనబడుతుంది. ('స'హీ'హ్ బు'ఖారీ). వారిలో చాలా మంది సిరియాకు వెళ్ళిపోయారు. రెండు కుటుంబాల వారు మాత్రమే 'ఖైబర్‌కు పోయారు. విశ్వాసులు, తాము సత్యసంధులై దైవభీతిపరులైతే - సంఖ్యలో, ధన సంపత్తులలో మరియు యద్ధ సామాగ్రిలో తక్కువ ఉన్నా - సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు అయిన అల్లాహ్ (సు.తా.) వారికి తప్పక సహాయం చేస్తాడని నమ్మాలి. ఇందులో **24 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ①

1. ఆకాశాలలో నున్న సమస్తమూ మరియు భూమిలో నున్న సమస్తమూ, అల్లాహ్ పవిత్రతను కొనియాడుతుంటాయి. మరియు ఆయనే సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

هُوَ الَّذِيْٓ اَخْرَجَ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ مِنْ دِيَارِهِمْ لِاَوَّلِ الْحَشْرِ ۗ مَا ظَنَنْتُمْ اَنْ يَّخْرُجُوْا وَظَنُّوْٓا

2. గ్రంథప్రజలలోని సత్యతిరస్కారులను మొదట సమీకరించిన (బనూ-న'దీర్ తెగ) వారిని, వారి గృహాలనుండి వెళ్ళగొట్టిన వాడు ఆయనే.[1]

---

1. దైవప్రవక్త ('స'అస) ప్రస్థానం చేసి మక్కా నుండి మదీనాకు వచ్చినప్పుడు మదీనా చుట్టుప్రాంతాలలో మూడు యూద తెగలవారు ఉండేవారు. 1) బనూ-ఖైనుఖా'అ, *2)* బనూ-న'దీర్ మరియు *3)* బనూ-ఖురై'జహ్. దైవప్రవక్త ('స'అస) వారందరితో సంధి చేసుకుంటారు. బనూ-ఖైనుఖా'అ తెగవారు తమ దౌర్జన్యాలవల్ల వెడలగొట్టబడతారు. దానికి చూడండి, 59:15 వ్యాఖ్యానం 2. బనూ-న'దీర్ తెగవారు 3వ హిజ్రీలో, ముస్లింలకు ఉ'హుద్ యుద్ధరంగంలో కొంత నష్టం కలిగినందుకు, దైవప్రవక్త ('స'అస)తో తమ సంధిని తెంపుకుంటారు. అతనిని చంపటానికి ప్రయత్నిస్తారు. ముష్రిక్ ఖురైషులతో కలిసి ముస్లింలను పూర్తిగా నిర్మూలించాలని పన్నాగాలు పన్నుతారు. అప్పుడు దైవప్రవక్త ('స'అస) వారితో: 'మాతో యుద్ధం చేయటానికి సిద్ధపడండి లేక మదీనా విడిచి వెళ్ళిపోండి!' అనే రెండు దారులు చూపుతారు. వారు వెళ్ళిపోవటానికి ఒప్పుకొని,

www.Quranpdf.blogspot.in

أَنَّهُمْ مَّانِعَتُهُمْ حُصُونُهُمْ مِّنَ اللَّهِ فَأَتَاهُمُ اللَّهُ مِنْ حَيْثُ لَمْ يَحْتَسِبُوا وَقَذَفَ فِي قُلُوبِهِمُ الرُّعْبَ يُخْرِبُونَ بُيُوتَهُمْ بِأَيْدِيهِمْ وَأَيْدِي الْمُؤْمِنِينَ فَاعْتَبِرُوا يَا أُولِي الْأَبْصَارِ ﴿٢﴾

వారు వెళ్ళిపోతారని మీరు ఏ మాత్రం భావించలేదు. మరియు అల్లాహ్ నుండి తమను తమ కోటలు తప్పక రక్షిస్తాయని వారు భావించారు! కాని అల్లాహ్ (శిక్ష) వారు ఊహించని వైపునుండి, వారిపై వచ్చిపడింది. మరియు ఆయన వారి హృదయాలలో భయం కలుగజేశాడు, కావున వారు తమ ఇండ్లను తమ చేతులారా మరియు విశ్వాసుల చేతులతో కూడా, నాశనం చేయించుకున్నారు. కావున ఓ పరిజ్ఞానం (కళ్ళు) గలవారలారా! గుణపాఠం నేర్చుకోండి.

وَلَوْلَا أَن كَتَبَ اللَّهُ عَلَيْهِمُ الْجَلَاءَ لَعَذَّبَهُمْ فِي الدُّنْيَا وَلَهُمْ فِي الْآخِرَةِ عَذَابُ النَّارِ ﴿٣﴾

3. మరియు ఒకవేళ అల్లాహ్ వారి విషయంలో దేశబహిష్కారం వ్రాసిఉండకపోతే, వారిని ఈ ప్రపంచములోనే శిక్షించి ఉండేవాడు. మరియు వారికి పరలోకంలో నరక కాగ్ని శిక్ష పడుతుంది.

ذَٰلِكَ بِأَنَّهُمْ شَاقُّوا اللَّهَ وَرَسُولَهُ ۖ وَمَن يُشَاقِّ اللَّهَ فَإِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ ﴿٤﴾

4. ఇది ఎందుకంటే, వారు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను వ్యతిరేకించారు. మరియు అల్లాహ్‌ను వ్యతిరేకించిన వాడిని శిక్షించటంలో నిశ్చయంగా, అల్లాహ్ చాలా కఠినుడు.

مَا قَطَعْتُم مِّن لِّينَةٍ أَوْ تَرَكْتُمُوهَا قَائِمَةً عَلَىٰ أُصُولِهَا فَبِإِذْنِ اللَّهِ وَلِيُخْزِيَ الْفَاسِقِينَ ﴿٥﴾

5. (ఓ విశ్వాసులారా!) మీరు ఏ ఖర్జూరపు చెట్లను నరికివేశారో[1] లేక ఏ ఖర్జూరపు చెట్లను వాటి వ్రేళ్ళమీద నిలబడేలా వదలిపెట్టారో, అంతా అల్లాహ్ ఆజ్ఞతోనే జరిగింది. మరియు ఇదంతా అవిధేయులను అవమానించటానికి జరిగిన విషయం.

పది రోజుల గడువు కోరుతారు. ఈ మధ్య వారు, కపటవిశ్వాసుల నాయకుడైన 'అబ్దుల్లా బిన్ ఉబైతో రహస్యసమాలోచనలు చేస్తారు. అతడు వారితో: 'మీరు యుద్ధం చేస్తే మీకు మేము రెండువేల యుద్ధవీరులతో సహాయం చేస్తాము. కావున మీ కోటలను వదలి వెళ్ళకండి! ఒకవేళ ముస్లింలు మిమ్మల్ని వెడలగొట్టితే మేము కూడా మీ వెంటవస్తాము!' అని అంటాడు. అప్పుడు ముస్లింలు వారి కోటలను 21 రోజులు చుట్టు ముట్టి ఉంచుతారు. 'అబ్దుల్లా బిన్ ఉబై వారికి సహాయపడనందుకు, ముస్లింల అనుమతితో తాము తీసుకోగల సామాగ్రి తీసుకొని వెళ్ళిపోతారు.

1. లీనతున్: ఒక రకపు ఖర్జూరపు చెట్టు. ఏ విధంగానైతే అజ్వా, బర్నీ ఉన్నాయో.

www.Quranpdf.blogspot.in

6. మరియు అల్లాహ్ తన ప్రవక్తకు, వారి నుండి ఇప్పించిన ఫయ్'అ కొరకు, మీరు గుర్రాలను గానీ ఒంటెలను గానీ పరిగెత్తించలేదు.[1] కాని అల్లాహ్ తాను కోరిన వారిపై, తన సందేశహరునికి ఆధిక్యత నొసంగుతాడు. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَمَآ أَفَآءَ ٱللَّهُ عَلَىٰ رَسُولِهِۦ مِنْهُمْ فَمَآ أَوْجَفْتُمْ عَلَيْهِ
مِنْ خَيْلٍ وَلَا رِكَابٍ وَلَٰكِنَّ ٱللَّهَ يُسَلِّطُ رُسُلَهُۥ
عَلَىٰ مَن يَشَآءُ ۚ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ٦

7. అల్లాహ్ తన ప్రవక్తకు ఆ నగర వాసుల నుండి ఇప్పించిన దాని(ఫయ్అ')లో, అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు మరియు అతని దగ్గరి బంధువులకు మరియు అనాథులకు మరియు పేదలకు మరియు బాటసారులకు హక్కు ఉంది.[2] అది మీలో ధనవంతులైన వారి మధ్యనే తిరగకుండా ఉండటానికి, ఇలా నిర్ణయించబడింది. మరియు ప్రవక్త మీకు ఇచ్చిన దానిని తీసుకోండి మరియు అతను మీకు నిషేధించిన దానికి దూరంగా ఉండండి. అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా, అల్లాహ్ శిక్షించటంలో చాలా కఠినుడు.

مَّآ أَفَآءَ ٱللَّهُ عَلَىٰ رَسُولِهِۦ مِنْ أَهْلِ ٱلْقُرَىٰ فَلِلَّهِ
وَلِلرَّسُولِ وَلِذِى ٱلْقُرْبَىٰ وَٱلْيَتَٰمَىٰ وَٱلْمَسَٰكِينِ
وَٱبْنِ ٱلسَّبِيلِ كَىْ لَا يَكُونَ دُولَةًۢ بَيْنَ ٱلْأَغْنِيَآءِ
مِنكُمْ ۚ وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ
فَٱنتَهُوا۟ ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلْعِقَابِ ٧

8. (దానిలో నుండి కొంత భాగంపై) తమ ఇండ్ల నుండి మరియు తమ ఆస్తిపాస్తుల నుండి వెడలగొట్టబడి, వలసవచ్చిన (ముహాజిర్) పేద వారికి కూడా హక్కు ఉంది. వారు అల్లాహ్ అనుగ్రహాన్ని మరియు ఆయన ప్రసన్నతను కోరుతున్నారు. మరియు వారు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు సహాయం చేస్తున్నారు. ఇలాంటివారు, వీరే సత్య వంతులు.[3]

لِلْفُقَرَآءِ ٱلْمُهَٰجِرِينَ ٱلَّذِينَ أُخْرِجُوا۟ مِن دِيَٰرِهِمْ
وَأَمْوَٰلِهِمْ يَبْتَغُونَ فَضْلًا مِّنَ ٱللَّهِ وَرِضْوَٰنًا
وَيَنصُرُونَ ٱللَّهَ وَرَسُولَهُۥٓ ۚ أُو۟لَٰٓئِكَ هُمُ ٱلصَّٰدِقُونَ ٨

---

1. శత్రువు యుద్ధానికిముందే పారిపోయి వదిలేసామగ్రిని-ఫయ్'ఉ'న్-అంటారు. యుద్ధంలో విజ యం పొందిన తరువాత దొరికే సామగ్రిని-'గనీమత్ - అంటారు. చూడండి, 8:41.

2. యుద్ధబూటి / విజయధనం (మాలె 'గనీమత్) నుండి, 1/5వ వంతులో మాత్రమే ఇలాంటి వారికి హక్కు ఉంది. కాని ఫయ్అ'లో పూర్తి ఆదాయాన్ని ఇలాంటి వారిలోనే పంచాలి. ఎందుకంటే ఇక్కడ యుద్ధం చేసి గెలిచిన వారంటూ ఎవరూ లేరు.

3. ఇందులో, ఫయ్అ' యొక్క ఒక భాగాన్ని వలస వచ్చిన వారికి ఇవ్వాలని పేర్కొనబడింది.

www.Quranpdf.blogspot.in

وَالَّذِينَ تَبَوَّءُو الدَّارَ وَالْإِيمَانَ مِن قَبْلِهِمْ يُحِبُّونَ مَنْ هَاجَرَ إِلَيْهِمْ وَلَا يَجِدُونَ فِي صُدُورِهِمْ حَاجَةً مِّمَّا أُوتُوا وَيُؤْثِرُونَ عَلَىٰ أَنفُسِهِمْ وَلَوْ كَانَ بِهِمْ خَصَاصَةٌ ۚ وَمَن يُوقَ شُحَّ نَفْسِهِ فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿٩﴾

9. మరియు ఎవరైతే - ఈ (వలస వచ్చిన వారు) రాక పూర్వమే - విశ్వసించి వలస కేంద్రం (మదీనా)లో నివసిస్తూ ఉండేవారో! వారికి కూడా హక్కు వుంది.[1] వారు తమ వద్దకు వలస వచ్చిన వారిని ప్రేమిస్తారు. మరియు వారు (వలస వచ్చిన) వారికి ఏది ఇవ్వబడినా! దాని అవసరం తమకు ఉన్నట్లు భావించరు. మరియు తమకు అవసరమున్నా వారికి తమ సొంత (అవసరాల) మీద ప్రాధాన్యతనిస్తారు. మరియు ఎవరైతే ఆత్మలోభం నుండి రక్షింపబడతారో! అలాంటి వారు, వారే! సాఫల్యం పొందేవారు.[2]

وَالَّذِينَ جَاءُوا مِن بَعْدِهِمْ يَقُولُونَ رَبَّنَا اغْفِرْ لَنَا وَلِإِخْوَانِنَا الَّذِينَ سَبَقُونَا بِالْإِيمَانِ وَلَا تَجْعَلْ فِي قُلُوبِنَا غِلًّا لِّلَّذِينَ آمَنُوا رَبَّنَا إِنَّكَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٠﴾

10. మరియు ఎవరైతే వారి తరువాత వచ్చారో! వారికి అందులో హక్కు ఉంది. వారు ఇలా అంటారు: "ఓ మా ప్రభూ! మమ్మల్ని మరియు మా కంటే ముందు విశ్వసించిన మా సోదరులను క్షమించు. మరియు మా హృదయాలలో విశ్వాసుల పట్ల ద్వేషాన్ని కలిగించకు.[3] ఓ మా ప్రభూ! నిశ్చయంగా,

---

దానితో పాటు వలస వచ్చినవారి (ముహాజిర్ల) గొప్పతనం కూడా వివరించబడింది. వారిని గురించి అల్లాహ్ (సు.తా.) ఇలాంటి ఆయత్ అవతరింపజేసిన తరువాత కూడా వారి విశ్వాసాన్ని అనుమానించటం, ఖుర్ఆన్ను తిరస్కరించటమే!

1. వీరు - ముహాజిర్లు మదీనాకు రాకముందే - విశ్వసించిన, మదీనా వాసులైన అన్సారులు. ఫయ్'అ ధనం మొదట ముహాజిర్లకు పంచిపెట్టబడినా, వీరు అసూయపడలేదు.

2. 'మిమ్మల్ని మీరు లోభం నుండి రక్షించుకోండి. ఈ లోభమే పూర్వ కాలపు వారిని నాశనం చేసింది. అదే వారిని రక్తపాతానికి గురిచేసింది. మరియు వారు నిషిద్ధ ('హారామ్) వస్తువులను, ధర్మసమ్మతం ('హలాల్) చేసుకున్నారు.' ('స'హీ'హ్ ముస్లిం).

3. వీరు ఫయ్అ'కు హక్కుదారులైన మరొక రకం వారు. వీరు సహాబీల తరువాత తరంవారు మరియు వారి అడుగుజాడలలో నడిచేవారు. వీరిలో తాబ'యీన్ మరియు వారిని అనుసరించిన వారూ మరియు పునరుత్థానదినం వరకు ఈమాన్లో ప్రవేశించే వారందరూ ఉన్నారు! ఇమామ్ మాలిక్ (ర'హ్మ) ఈ ఆయత్ వ్యాఖ్యానంలో అన్నారు: 'రాఫజీ, ఎవరైతే 'స'హాబా(ర'ది.'అన్హుమ్)లను దూషిస్తారో, వారికి ఫయ్అ' - ధనంలో భాగం లేదు. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) 'స'హాబా(ర'ది.'అన్హుమ్)లను పొగుడుతున్నాడు. మరియు వారేమో 'స'హాబా(ర'ది.'అన్హుమ్)లను దూషిస్తున్నారు.' (ఇబ్నె-కసీ'ర్). 'ఆయి'షహ్ (ర. 'అన్హా) కథనం: మీరు 'స'హాబా(ర'ది.'అన్హుమ్)ల కొరకు ఇస్తి'గ్ఫార్ చేయండని, దైవప్రవక్త ('స'అస) ద్వారా ఆజ్ఞాపించబడ్డారు. కాని మీరు వారిని దూషిస్తున్నారు. నేను మీ ప్రవక్త

www.Quranpdf.blogspot.in

నీవు చాలా కనికరించేవాడవు, అపార కరుణాప్రదాతవు!'' (1/4)

ألم تر إلى الذين نافقوا يقولون لإخوانهم
الذين كفروا من أهل الكتب لئن أخرجتم
لنخرجن معكم ولا نطيع فيكم أحدا أبدا وإن
قوتلتم لننصرنكم والله يشهد إنهم لكذبون ⑪

11. * (ఓ ము'హమ్మద్!) కపట విశ్వాసులను గురించి నీకు తెలియదా?[1] వారు గ్రంథ ప్రజలలో సత్యతిరస్కారులైన తమ సోదరులతో, ఇలా అంటారు: ''ఒకవేళ మీరు వెళ్ళగొట్టబడినట్లయితే, మేము కూడా తప్పక మీతోబాటు వెళ్తాము. మరియు మీ విషయంలో మేము ఎవ్వరి మాటావినము. ఒకవేళ మీతో యుద్ధంజరిగితే, మేము తప్పక మీకు సహాయపడతాము.'' మరియు నిశ్చయంగా వారు అసత్యవాదులు, అల్లాహ్‌యే దీనికి సాక్షి!

لئن أخرجوا لا يخرجون معهم ولئن قوتلوا
لا ينصرونهم ولئن نصروهم ليولن الأدبار
ثم لا ينصرون ⑫

12. కాని (వాస్తవానికి) వారు (యూదులు) వెడలగొట్టబడితే, వీరు (ఈ కపటవిశ్వాసులు) వారివెంట ఎంతమాత్రం వెళ్ళరు మరియు వారితో యుద్ధంజరిగితే, (ఈ కపటవిశ్వాసులు) వారికి ఏమాత్రం సహాయపడరు.[2] ఒకవేళ వీరు, వారికి (యూదులకు) సహాయపడినా, వారు తప్పక వెన్నుచూపి పారిపోతారు. ఆ తరువాత వారు విజయం (సహాయం) పొందలేరు.

لأنتم أشد رهبة في صدورهم من الله
ذلك بأنهم قوم لا يفقهون ⑬

13. వారి హృదయాలలో, అల్లాహ్ భయం కంటే, మీ భయమే ఎక్కువ ఉంది. ఇది ఎందు కంటే! వాస్తవానికి వారు అర్థం చేసుకోలేని జనులు.

لا يقاتلونكم جميعا إلا في قرى محصنة

14. వారందరూ కలసి కూడా, దృఢమైన కోటలుగల నగరాలలోనో, లేదా గోడల చాటు

('స'అస)ను ఇలా అంటుండగా విన్నాను: 'ఈ జాతిలోని చివరివారు తమ మొదటి వారిని శపించనంతవరకూ ఈ జాతి నశించదు.!' (బ'గవీ ఈ 'హదీస్'ను ఉల్లేఖించారు).

1. ఈ ఆయత్‌లు (11-14లు) ముస్లింలు, బనూ-న'దీర్ వారిపైకి దాడి చేయటానికి వెళ్ళకముందు అవతరింపజేయబడ్డాయి.

2. ఈ ఆయత్ మునాఫిఖుల బూటక వాగ్దానాలను వివరిస్తోంది. అలాగే జరిగింది. బనూ-న'దీర్ తెగవారిని వారి ఇండ్లనుండి వెడలగొట్టినప్పుడూ మరియు బనూ-ఖురై''జహ్ తెగవారిని బంధించినప్పుడూ, ఈ కపట విశ్వాసులు వారికి ఎలాంటి సహాయం చేయలేదు.

www.Quranpdf.blogspot.in

اَوْ مِنْ وَّرَآءِ جُدُرٍؕ بَاْسُهُمْ بَیْنَهُمْ شَدِیْدٌؕ تَحْسَبُهُمْ جَمِیْعًا وَّ قُلُوْبُهُمْ شَتّٰیؕ ذٰلِكَ بِاَنَّهُمْ قَوْمٌ لَّا یَعْقِلُوْنَۚ﴿۱۴﴾

నుండో తప్ప, మీతో యుద్ధం చేయజాలరు. వారి మధ్య ఒకరి మీద ఒకరికి ఉన్న ద్వేషం, ఎంతో తీవ్రమైనది. వారు కలసిఉన్నట్లు నీవు భావిస్తావు, కాని వారి హృదయాలు చీలిపోయి ఉన్నాయి. ఇది ఎందుకంటే, వాస్తవానికి వారు బుద్ధిహీనులైన జనులు.

كَمَثَلِ الَّذِیْنَ مِنْ قَبْلِهِمْ قَرِیْبًا ذَاقُوْا وَبَالَ اَمْرِهِمْۚ وَ لَهُمْ عَذَابٌ اَلِیْمٌۚ﴿۱۵﴾

15. వీరి దృష్టాంతం సమీపంలోనే గడిచిన వారిని (బనూ ఖైనుఖా'అ'లను) పోలిఉంది. వారు తమ కార్యాల ఫలితాన్ని చవిచూశారు, మరియు (పరలోకంలో) వారికి బాధాకరమైన శిక్ష ఉంది.[1]

كَمَثَلِ الشَّیْطٰنِ اِذْ قَالَ لِلْاِنْسَانِ اكْفُرْۚ فَلَمَّا كَفَرَ قَالَ اِنِّیْ بَرِیْٓءٌ مِّنْكَ اِنِّیْۤ اَخَافُ اللّٰهَ رَبَّ الْعٰلَمِیْنَ﴿۱۶﴾

16. వారి దృష్టాంతం మానవుణ్ణి ప్రేరేపిస్తూ, ఇలా అనే ఆ షైతాన్ వలే ఉంది అతడు: "సత్యాన్ని తిరస్కరించు." అని అంటాడు. అతడు తిరస్కరించిన తరువాత ఇలా అంటాడు: "నిశ్చయంగా, నాకు నీతో ఏ విధమైన సంబంధం లేదు, నిశ్చయంగా, నేను సర్వలోకాల ప్రభువైన అల్లాహ్‌కు భయపడే వాడిని!"[2]

فَكَانَ عَاقِبَتَهُمَاۤ اَنَّهُمَا فِی النَّارِ خَالِدَیْنِ فِیْهَاؕ وَ ذٰلِكَ جَزٰٓؤُا الظّٰلِمِیْنَ۠﴿۱۷﴾

17. తరువాత ఆ ఇద్దరి పర్యవసానం, నిశ్చయంగా ఆ ఇరువురూ నరకాగ్నిలో ఉండటమే! అందువారు శాశ్వతంగా ఉంటారు. మరియు దుర్మార్గులకు లభించేప్రతిఫలం ఇదే!

یٰۤاَیُّهَا الَّذِیْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَ لْتَنْظُرْ نَفْسٌ مَّا قَدَّمَتْ لِغَدٍۚ وَ اتَّقُوا اللّٰهَؕ اِنَّ اللّٰهَ خَبِیْرٌۢ بِمَا تَعْمَلُوْنَ﴿۱۸﴾

18. ఓ విశ్వాసులారా! అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి. మరియు ప్రతివ్యక్తి, తాను రేపటికొరకు ఏమి సమకూర్చుకున్నాడో చూసుకోవాలి. మరియు అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగిఉండండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్ ఎరుగును!

---

1. ఈ ఆయత్ 2వ హిజ్రీలో, బద్ర్ యుద్ధం తరువాత మదీనా నుండి వెడలగొట్టబడిన బనూ ఖైనుఖా'అ' తెగవారిని ఉద్దేశించిందని కొందరి అభిప్రాయం. మరికొందరి అభిప్రాయం ఇది 2వ హిజ్రీలో మక్కా ముష్రికులతో జరిగిన బద్ర్ యుద్ధానికి సంబంధించినదని, (ఇబ్నె-కసీ'ర్).

2. చూడండి, 8:48 మరియు 14:22.

www.Quranpdf.blogspot.in

وَلَا تَكُونُوا كَالَّذِينَ نَسُوا اللَّهَ فَأَنسَاهُمْ أَنفُسَهُمْ ۚ أُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ⑲

19. మరియు అల్లాహ్‌ను మరచిపోయిన వారి మాదిరిగా మీరూ అయిపోకండి. అందు వలన ఆయన వారిని, తమను తాము మరచి పోయేటట్లు చేశాడు. అలాంటి వారు! వారే అవిధేయులు (ఫాసిఖూన్).

لَا يَسْتَوِي أَصْحَابُ النَّارِ وَأَصْحَابُ الْجَنَّةِ ۚ أَصْحَابُ الْجَنَّةِ هُمُ الْفَائِزُونَ ⑳

20. నరకవాసులు మరియు స్వర్గవాసులు సరిసమానులు కాజాలరు. స్వర్గవాసులు, వారే! విజయం పొందినవారు.

لَوْ أَنزَلْنَا هَٰذَا الْقُرْآنَ عَلَىٰ جَبَلٍ لَّرَأَيْتَهُ خَاشِعًا مُّتَصَدِّعًا مِّنْ خَشْيَةِ اللَّهِ ۚ وَتِلْكَ الْأَمْثَالُ نَضْرِبُهَا لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَفَكَّرُونَ ㉑

21. ఒకవేళ మేము ఈ ఖుర్‌ఆన్‌ను ఏ పర్వతంపైనైనా అవతరింపజేసి ఉంటే, అల్లాహ్ భయంవల్ల అది అణిగి బ్రద్దలై పోవటాన్ని నీవు చూసిఉంటావు. మరియు బహుశా ప్రజలు ఆలోచిస్తారని, ఇలాంటి దృష్టాంతాలను మేము వారిముందు పెడుతున్నాము.

هُوَ اللَّهُ الَّذِي لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ عَالِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ ۖ هُوَ الرَّحْمَٰنُ الرَّحِيمُ ㉒

22. ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయనకు అగోచర మరియు గోచర విషయాలన్నీ తెలుసు.[1] ఆయన అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత.

هُوَ اللَّهُ الَّذِي لَا إِلَٰهَ إِلَّا هُوَ الْمَلِكُ الْقُدُّوسُ السَّلَامُ الْمُؤْمِنُ الْمُهَيْمِنُ الْعَزِيزُ الْجَبَّارُ الْمُتَكَبِّرُ ۚ سُبْحَانَ اللَّهِ عَمَّا يُشْرِكُونَ ㉓

23. ఆయనే, అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన విశ్వ సార్వభౌముడు, పరమ పవిత్రుడు, శాంతికి మూలాధారుడు, శాంతిప్రదాత, శరణమిచ్చేవాడు, సర్వ శక్తిమంతుడు, నిరంకుశుడు, గొప్పవాడు. వారు కల్పించే భాగస్వాములకు అల్లాహ్ అతీతుడు.[2]

---

1. చూడండి, 6:73.

2. అల్-మలికు: Sovereign, విశ్వసార్వభౌముడు, చక్రవర్తి, విశ్వాధిపతి, సర్వాధికారి. చూడండి, 20:114 వ్యాఖ్యానం2.

అల్-ఖుద్దూసు: All-Holy, All-Pure, పరమపవిత్రుడు, పరిశుద్ధుడు, పాపనుడు. ఇంకా చూడండి, 62:1.

అస్-సలాము: Author of Safety and Security, Free from all defects, imperfections, blemish or vices, శాంతికి మూలాధారి, సురక్షితుడు, సర్వదౌర్బల్యాలకు, బలహీనతలకు అతీతుడు.

అల్-ముఅ్‌మిను: He who Maketh mankind Secure from His punishment, శాంతి ప్రదాత,

www.Quranpdf.blogspot.in

هُوَ اللّٰهُ الْخَالِقُ الْبَارِئُ الْمُصَوِّرُ لَهُ الْأَسْمَآءُ الْحُسْنٰى ۚ يُسَبِّحُ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٢٤﴾

24. ఆయనే, అల్లాహ్! విశ్వసృష్టికర్త, ప్రతిదానిని సృజించేవాడు మరియు రూపాలను తీర్చిదిద్దేవాడు. ఆయనకు సర్వ శ్రేష్ఠమైన పేర్లున్నాయి.[1] ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న సమస్తమూ, ఆయన పవిత్రతను కొనియాడుతుంటాయి. మరియు ఆయనే సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

శాంతిమయుడు. సకల ఆపదలు, యాతనలనుండి కాపాడి ప్రశాంతిని ప్రసాదించేవాడు, భద్రత నిచ్చేవాడు.

అల్-ముహైమిను: Preserver of Safety, One who determines what is true and false, He who will faithfully perform to His servants what He has promised them. శరణమిచ్చేవాడు, సంరక్షకుడు, సత్యాసత్యాలను పరిష్కరించే, నిర్ణయించే వాడు, తన సృష్టిని కనిపెట్టుకొని ఉండేవాడు, **జాగరూకుడు.**

అల్-'అ'జీ'జ్: All-Mighty, సర్వశక్తిమంతుడు చూడండి, 2:129.

అల్-జబ్బారు: The Compeller of His creatures to do whatsoever He willeth, Irresistible, Insolent, Who exhalts Himself, Un-controlled, నిరంకుశుడు, గొప్ప ప్రాబల్యం గలవాడు.

అల్-ముతకబ్బిరు: The Incomparably Great, The Most Great, గొప్పవాడు, గొప్పదనానికి సరోవరం, మహనీయుడు, సర్వాధికుడు. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

సుబ్'హాన: I extol or celeberate or declare Thy remoteness or freedom from every Impurity or Imperfection. Or extolled be His absolute perfection. Hallowed, Exalted, Extolled, Glorified, సర్వలోపాలకు **అతీతుడు**, పరిశుద్ధుడు, పరమ పవిత్రుడు, పావనుడు, ప్రశంసనీయుడు, శ్లాఘింప, పొగడ, స్తుతింపదగినవాడు. చూడండి, 2:32, 116, 12:108.

1. **అల్-'ఖాలిఖు**: The Creater of all things. సృష్టికర్త. చూడండి, 6:102.

అల్-బారిఉ': The Maker, ప్రతిదాని నిర్మాత, ఎట్టి పోలిక, సామ్యం లేకుండా ప్రతిదానిని సృజించేవాడు. లేమి నుండి ఉనికి లోకి తెచ్చేవాడు. చూడండి, 2:54.

అల్-ము'సవ్విరు: The Fashioner, of all existing things, రూపమిచ్చేవాడు. తాను కోరిన విధంగా తన సృష్టి రూపాన్ని తీర్చిదిద్దేవాడు. 3:6

అల్-'హకీము: All-Wise, Possessing knowledge or Science, Omniscient, మహా వివేకవంతుడు, వివేచనాపరుడు. చూడండి, 2:32. ఇంకా చూడండి, 7:180. ఇవి అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లు.

www.Quranpdf.blogspot.in

60. సూరహ్ అల్-ముమ్‌తహినహ్

سُورَةُ الْمُمْتَحِنَةِ

అల్-ముమ్‌త'హి('హ)నహ్: The Examined One, అంటే పరిశోధింపబడినది, పరిశీలింపబడినది, పరీక్షించబడినది. ఈ సమూహపు 10 మదీనా సూరాహ్‌లలో ఇది 4వది. ఈ సూరహ్ 7-8 హిజ్రీలలో అవతరింపజేయబడింది. దీనిపేరు **10**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ముష్రిక్‌లను వదలి 'మేము విశ్వసించాము' అని మదీనాకు వచ్చే స్త్రీల నిజాయితీని పరిశీలించాలని ఈ సూరహ్‌లో ఆజ్ఞ వచ్చింది. ఇందులో **13** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا عَدُوِّي وَعَدُوَّكُمْ أَوْلِيَاءَ
تُلْقُونَ إِلَيْهِمْ بِالْمَوَدَّةِ وَقَدْ كَفَرُوا بِمَا جَاءَكُمْ مِنَ
الْحَقِّ يُخْرِجُونَ الرَّسُولَ وَإِيَّاكُمْ أَنْ تُؤْمِنُوا بِاللَّهِ رَبِّكُمْ
إِنْ كُنْتُمْ خَرَجْتُمْ جِهَادًا فِي سَبِيلِي وَابْتِغَاءَ مَرْضَاتِي
تُسِرُّونَ إِلَيْهِمْ بِالْمَوَدَّةِ وَأَنَا أَعْلَمُ بِمَا أَخْفَيْتُمْ وَمَا
أَعْلَنْتُمْ وَمَنْ يَفْعَلْهُ مِنْكُمْ فَقَدْ ضَلَّ سَوَاءَ
السَّبِيلِ ①

1. ఓ విశ్వాసులారా! నాకు శత్రువులైనవారిని మరియు మీకుకూడా శత్రువులైనవారిని - వారి మీద ప్రేమచూపిస్తూ - వారిని మీ స్నేహితులుగా చేసుకోకండి.[1] మరియు వాస్తవానికి వారు మీ వద్దకు వచ్చిన సత్యాన్ని తిరస్కరించారు. మీ ప్రభువైన అల్లాహ్‌ను మీరు విశ్వసించి నందుకు, వారు ప్రవక్తను మరియు మిమ్మల్ని (మీ నగరం నుండి) వెడలగొట్టారు! ఒకవేళ మీరు నా ప్రసన్నతకోరి, నా మార్గంలో ధర్మయుద్ధం కొరకు వెళితే (ఈ సత్యతిరస్కారులను మీ స్నేహితులుగా చేసుకోకండి). వారి పట్ల వాత్సల్యం చూపుతూ మీరు వారికి రహస్యంగా

---

1. 'హుదైబియా సంధి అయినకొన్ని రోజుల తరువాత మక్కా ముష్రిక్‌లు దానిని ఉల్లంఘిస్తారు. దానికి దైవప్రవక్త ('స'అస) రహస్యంగా యుద్ధసన్నాహాలు ప్రారంభిస్తారు. 'హా'తిబ్ బిన్ అబీ బల్త'అ (ర'ది.'అ.) అనే బదరీ 'స'హాబి ఈ విషయాన్ని ఒక పత్రం మీద వ్రాసి మక్కాకు పోయే ఒక స్త్రీకి ఇస్తాడు. ఈ విషయం దైవప్రవక్త('స'అస)కు వహీ ద్వారా తెలుస్తుంది. అతను ('స'అస) అలీ, ముఖ్దాద్ మరియు 'జుబైర్ (ర'ది.'అన్హుమ్)లతో: రవ్'దయే'ఖా'ఖ్, దగ్గర ఒక స్త్రీ ఉంది. ఆమె దగ్గర ఒక ఉత్తరం ఉంది. దానిని తీసుకురండి!' అని పంపుతారు. వారు ఆ ఉత్తరాన్ని ఆమె తల వెంట్రుకలనుండి తీయించి తెస్తారు. 'హా'తిబ్ (ర'ది.'అ.)ను ప్రశ్నించగా: 'నేను ఖురైషును కాను. నా భార్యా పిల్లలు మక్కాలో నిస్సహాయులుగా ఉన్నారు. నేను ఖురైషులకు ఈ వార్త ఇస్తే వారు నా భార్యాపిల్లల పట్ల కనికరులుగా ఉంటారని ఇలా చేశాను.' అని అంటాడు. దైవప్రవక్త ('స'అస) అతని సత్యాన్ని తెలుసుకొని అతనిని క్షమిస్తారు. ఆ సందర్భంలో ఈ ఆయత్ అవతరింపజేయబడింది. ('స. బు'ఖారీ, 'స. ముస్లిం).

www.Quranpdf.blogspot.in

సందేశం పంపుతారా! మీరు దాచేది మరియు వెలిబుచ్చేది, నాకు బాగా తెలుసు. మరియు మీలోఎవడైతే ఇలా చేస్తాడో, అతడు వాస్తవంగా, ఋజుమార్గం నుండి తప్పిపోయిన వాడే!

إن يثقفوكم يكونوا لكم أعداء ويبسطوا إليكم
أيديهم وألسنتهم بالسوء وودوا لو تكفرون ②

2. ఒకవేళ వారు మీ మీద ప్రాబల్యం వహిస్తే, వారు మీకు విరోధులవుతారు, మరియు కీడుతో మీ వైపుకు తమ చేతులను మరియు తమ నాలుకలను చాపుతారు.[1] మరియు మీరు కూడా సత్యతిరస్కారులై పోవాలని కోరుతారు.

لن تنفعكم أرحامكم ولا أولادكم يوم القيامة
يفصل بينكم والله بما تعملون بصير ③

3. మీ బంధువులు గానీ, మీ సంతానం గానీ మీకు ఏ విధంగానూ పనికిరారు.[2] ఆయన పునరుత్థానదినమున మీ మధ్య తీర్పుచేస్తాడు. మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

قد كانت لكم أسوة حسنة في إبراهيم والذين معه
إذ قالوا لقومهم إنا برآء منكم ومما تعبدون
من دون الله كفرنا بكم وبدا بيننا وبينكم العداوة
والبغضاء أبدا حتى تؤمنوا بالله وحده إلا قول
إبراهيم لأبيه لأستغفرن لك وما أملك لك من
الله من شيء ربنا عليك توكلنا وإليك أنبنا
وإليك المصير ④

4. వాస్తవానికి ఇబ్రాహీమ్ మరియు అతనితో ఉన్నవారిలో మీ కొరకు ఒక మంచి ఆదర్శం ఉంది. వారు తమ జాతివారితో ఇలా అన్నప్పుడు: "నిశ్చయంగా, అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించేవాటితో మరియు మీతో, మాకు ఎలాంటి సంబంధంలేదు. మేము మిమ్మల్ని త్యజించాము మరియు మీరు అద్వితీయుడైన అల్లాహ్‌ను విశ్వసించనంతవరకు, మాకూ మీకూ మధ్య విరోధం మరియు ద్వేషం ఉంటుంది." ఇక ఇబ్రాహీమ్ తన తండ్రితో: "నేను తప్పక నిన్ను క్షమించమని (నా ప్రభువును) వేడుకుంటాను. ఇది తప్ప, నీ కొరకు అల్లాహ్ నుండి మరేమీ పొందే అధికారం నాకు లేదు." అని మాత్రమే అనగలిగాడు.[3] (అల్లాహ్‌తో ఇలా ప్రార్థించాడు):

---

1. అంటే తమ చేష్టలతో మరియు మాటలతో మిమ్మల్ని వేధిస్తారు.

2. చూడండి, 80:34.

3. కాని అతని తండ్రి ముష్రిక్‌గా మరణించిన తరువాత ఇబ్రాహీమ్ ('అ.స.) తన తండ్రితో సంబంధం తెంపుకున్నాడు. చూడండి, 9:114 మరియు 19:47-48.

www.Quranpdf.blogspot.in

"ఓ నా ప్రభూ! మేము నిన్నే నమ్ముకున్నాము[1] మరియు నీ వైపునకే పశ్చాత్తాపంతో మరలుతున్నాము మరియు నీ వైపుకే మా గమ్యస్థానముంది.

5. "ఓ మా ప్రభూ! మమ్మల్ని సత్యతిరస్కారుల కొరకు పరీక్షాసాధనంగా చేయకు[2] మరియు ఓ మా ప్రభూ మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా కేవలం, నీవే! సర్వ శక్తిమంతుడువు, మహా వివేచనాపరుడవు."

رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلَّذِينَ كَفَرُوا وَاغْفِرْ لَنَا رَبَّنَا ۖ إِنَّكَ أَنتَ الْعَزِيزُ الْحَكِيمُ ۝٥

6. వాస్తవంగా! మీకు - అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని అపేక్షించే వారికి[3] - వారిలో ఒక మంచి ఆదర్శం ఉంది. మరియు ఎవడైనా దీనినుండి మరలిపోతే! నిశ్చయంగా, అల్లాహ్ నిరపేక్షాపరుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు (అని తెలుసుకోవాలి). (3/8)

لَقَدْ كَانَ لَكُمْ فِيهِمْ أُسْوَةٌ حَسَنَةٌ لِّمَن كَانَ يَرْجُو اللَّهَ وَالْيَوْمَ الْآخِرَ ۚ وَمَن يَتَوَلَّ فَإِنَّ اللَّهَ هُوَ الْغَنِيُّ الْحَمِيدُ ۝٦

7. * బహుశా, అల్లాహ్ మీ మధ్య మరియు మీకు విరోధులైన వారి మధ్య ప్రేమ కలిగించవచ్చు. మరియు అల్లాహ్ (ప్రతిదీ చేయగల) సమర్థుడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

عَسَى اللَّهُ أَن يَجْعَلَ بَيْنَكُمْ وَبَيْنَ الَّذِينَ عَادَيْتُم مِّنْهُم مَّوَدَّةً ۚ وَاللَّهُ قَدِيرٌ ۚ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ۝٧

8. ఎవరైతే ధర్మవిషయంలో మీతో యుద్ధంచేయరో మరియు మిమ్మల్ని మీ గృహాల నుండి వెళ్ళగొట్టరో! వారిపట్ల మీరు సత్ప్రవర్తనతో

لَّا يَنْهَاكُمُ اللَّهُ عَنِ الَّذِينَ لَمْ يُقَاتِلُوكُمْ فِي الدِّينِ وَلَمْ يُخْرِجُوكُم مِّن دِيَارِكُمْ أَن تَبَرُّوهُمْ وَتُقْسِطُوا

1. తవక్కల్: అంటే వీలైనంత వరకు ప్రయత్నంచేసి, ఆ తరువాత అల్లాహ్ (సు.తా.) పై నమ్మకం ఉంచుకొని, అల్లాహ్(సు.తా.)పై ఆధారపడాలి. అలా చేయకుండా అల్లాహ్ (సు.తా.)పై మాత్రమే ఆధారపడి ఉంటామనడం తగినది కాదు. దైవప్రవక్త ('స'అస) దగ్గరికి ఒక వ్యక్తి వస్తాడు. అతడు తన ఒంటెను బయటవిడిచి లోపలికి వెళ్తాడు. దైవప్రవక్త ('స'అస) అడగ్గా ఇలా అంటాడు: 'నేను ఒంటెను అల్లాహ్‌కు అప్పగించి వచ్చాను.' దైవప్రవక్త ('స'అస) అంటారు: 'ఇది తవక్కల్ కాదు. మొదట దానిని కట్టి ఉంచు తరువాత అల్లాహ్ (సు.తా.)పై ఆధారపడు!' (తిర్మిజీ').

2. ఇటువంటి ఆయత్‌కు చూడండి, 10:85.

3. చూడండి, 33:21.

www.Quranpdf.blogspot.in

اِلَيْهِمْ ۗ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُقْسِطِيْنَ ۝٨

మరియు న్యాయంతో వ్యవహరించటాన్ని అల్లాహ్ నిషేధించలేదు.[1] నిశ్చయంగా, అల్లాహ్ న్యాయవర్తనులను ప్రేమిస్తాడు.[2]

اِنَّمَا يَنْهٰىكُمُ اللّٰهُ عَنِ الَّذِيْنَ قٰتَلُوْكُمْ فِى الدِّيْنِ
وَاَخْرَجُوْكُمْ مِّنْ دِيَارِكُمْ وَظٰهَرُوْا عَلٰٓى اِخْرَاجِكُمْ اَنْ
تَوَلَّوْهُمْ ۚ وَمَنْ يَّتَوَلَّهُمْ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ۝٩

9. కాని, వాస్తవానికి ఎవరైతే, ధర్మ విషయంలో మీతో యుద్ధంచేస్తారో మరియు మిమ్మల్ని మీ ఇండ్లనుండి వెళ్ళగొడ్తారో మరియు మిమ్మల్ని వెళ్ళగొట్టటంలో పరస్పరం సహకరించుకుంటారో; వారితో స్నేహం చేయటాన్ని అల్లాహ్ మీ కొరకు నిషేధిస్తున్నాడు. మరియు ఎవరైతే వారితో స్నేహంచేస్తారో, అలాంటివారు, వారే! దుర్మార్గులు.[3]

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا جَآءَكُمُ الْمُؤْمِنٰتُ مُهٰجِرٰتٍ
فَامْتَحِنُوْهُنَّ ۗ اَللّٰهُ اَعْلَمُ بِاِيْمَانِهِنَّ ۚ فَاِنْ
عَلِمْتُمُوْهُنَّ مُؤْمِنٰتٍ فَلَا تَرْجِعُوْهُنَّ اِلَى الْكُفَّارِ ۗ
لَا هُنَّ حِلٌّ لَّهُمْ وَلَا هُمْ يَحِلُّوْنَ لَهُنَّ ۗ وَاٰتُوْهُمْ مَّآ

10. ఓ విశ్వాసులారా! విశ్వసించిన స్త్రీలు, మీ వద్దకు వలస వచ్చినపుడు, వారిని పరీక్షించండి.[4] అల్లాహ్‌కు వారి విశ్వాసం గురించి బాగా తెలుసు. వారు వాస్తవంగా విశ్వసించిన వారని మీకు తెలిసినప్పుడు, వారిని

---

1. ఎలాంటి సత్యతిరస్కారులతో సత్ప్రవర్తనతో వ్యవహరించాలో వారి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఒకటి: మీరు కేవలం ముస్లింలు అయినందుకు మీతో శత్రుత్వం వహించి మీతో పోరాడనివారితో, రెండు: మిమ్మల్ని మీ ఇల్లూ వాకిలి విడిచిపొమ్మని బలవంతం చేయనివారితో! మూడు: మీకు విరుద్ధంగా ఇతర సత్య తిరస్కారులకు సహాయపడని వారితో!

2. దైవప్రవక్త ('స'అస)ను అస్మా బిన్తె అబూబక్ర్ సిద్దీఖ్ (ర. 'అన్హా), ముష్రిక్‌రాలైన తన తల్లితో ఎలా వ్యవహరించాలని అడిగారు. అతను ('స'అస) ఇలా జవాబిచ్చారు: 'నీ తల్లితో రక్త సంబంధాన్ని ఉంచుకో!' ('స'హీ'హ్ ముస్లిం, 'స'హీ'హ్ బు'ఖారీ) మరొక విషయం ఏమిటంటే బంధువులు కాని సత్యతిరస్కారులతో కూడ న్యాయంగా ప్రవర్తించాలి.

3. చూడండి, 5:51.

4. 6వ హిజ్రీలో జరిగిన 'హుదైబియా ఒప్పందంలో ఏవ్యక్తి అయినా మక్కానుండి మదీనాకు వెళ్ళిపోతే ఆవ్యక్తిని మక్కావారు - తిరిగి ఇవ్వమని అడిగితే - ఇవ్వాలి అనే షర్త్ ఉండింది. కాని అందులో స్త్రీ/ పురుషుల విషయం స్పష్టంగా లేదు. దానిని బట్టి ముస్లింలయి మదీనాకు వచ్చిన స్త్రీలను వాపసు ఇవ్వండి అని మక్కా ముష్రిక్‌లు కోరగా, ఈ ఆయత్ అవతరింపజేయబడింది. వారు కేవలం ఇస్లాం కొరకే వచ్చారని, నిర్ధారణ చేసుకోవాలని ఆజ్ఞ ఉంది. యుక్త వయస్కుడైన పురుషునికి లేక స్త్రీకి తనకు నచ్చిన ధర్మాన్ని అనుసరించే హక్కు ఉంది. ఈ ఆయత్ అవతరించక ముందు చాలా మంది ముస్లింల భర్తలు లేక భార్యలు ముష్రికులుగా ఉండేవారు. ఉదాహరణకు దైవప్రవక్త ('స'అస) బిడ్డ 'జైనబ్ (ర. 'అన్హా) భర్త అబుల్ 'ఆ'స్ బిన్ రబీ'అ, ముష్రిక్‌గా ఉండేవారు. అతను బద్ర్ యుద్ధపు కొంత కాలం తరువాత ఇస్లాం స్వీకరించి మదీనాకు వచ్చారు.

www.Quranpdf.blogspot.in

أَنفَقُوا۟ ۚ وَلَا جُنَاحَ عَلَيْكُمْ أَن تَنكِحُوهُنَّ إِذَآ ءَاتَيْتُمُوهُنَّ أُجُورَهُنَّ ۚ وَلَا تُمْسِكُوا۟ بِعِصَمِ ٱلْكَوَافِرِ وَسْـَٔلُوا۟ مَآ أَنفَقْتُمْ وَلْيَسْـَٔلُوا۟ مَآ أَنفَقُوا۟ ۚ ذَٰلِكُمْ حُكْمُ ٱللَّهِ ۖ يَحْكُمُ بَيْنَكُمْ ۚ وَٱللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١٠﴾

సత్యతిరస్కారుల వద్దకు తిరిగి పంపకండి. (ఎందు కంటే) ఆ స్త్రీలు వారికి (సత్యతిరస్కారులకు) ధర్మసమ్మతమైన (భార్యలు) కారు మరియు వారు కూడా ఆ స్త్రీలకు ధర్మ సమ్మతమైన (భర్తలు) కారు. కాని, వారు (సత్యతిరస్కారు లు), వారికిచ్చిన (మహ్ర్) మీరు వారికి చెల్లించండి. మరియు వారికి వారి మహ్ర్ ఇచ్చిన తరువాత, ఆ స్త్రీలను వివాహమాడితే మీకు ఎలాంటి దోషంలేదు. మరియు మీరు కూడా సత్యతిరస్కారులైన స్త్రీలను మీ వివాహబంధంలో ఉంచుకోకండి.[1] (అవిశ్వాసులుగా ఉండిపోదలచిన) మీ భార్యల నుండి మీరు ఇచ్చిన మహర్ అడిగి తీసుకోండి.[2] (అలాగే అవిశ్వాసులను, విశ్వాసులైన తమ) భార్యలనుండి మహ్ర్ అడిగి తీసుకోనివ్వండి. ఇది అల్లాహ్ తీర్మానం. ఆయన ఈ విధంగా మీ మధ్య తీర్పుచేస్తున్నాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

وَإِن فَاتَكُمْ شَىْءٌ مِّنْ أَزْوَٰجِكُمْ إِلَى ٱلْكُفَّارِ فَعَاقَبْتُمْ فَـَٔاتُوا۟ ٱلَّذِينَ ذَهَبَتْ أَزْوَٰجُهُم مِّثْلَ مَآ أَنفَقُوا۟ ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ ٱلَّذِىٓ أَنتُم بِهِۦ مُؤْمِنُونَ ﴿١١﴾

11. మరియు ఒకవేళ మీ (విశ్వాసుల) భార్యలలో ఒకామె, మిమ్మల్ని విడిచి సత్యతిరస్కారుల వద్దకు వెళ్ళిపోతే! (ఆ సత్యతిరస్కారులు, మీరు ఆ స్త్రీలకు చెల్లించిన మహ్ర్, మీకు వాపసు ఇవ్వడానికి నిరాకరిస్తే)! ఆ తరువాత మీకు వారితో ప్రతీకారం తీర్చుకొనే అవకాశం దొరికితే (మీరు వారిపై యుద్ధంచేసి విజయం పొందితే)![3] దాని (విజయధనం)

---

1. 'ఉమర్ (ర'ది.'అ.) గారి ఇద్దరు భార్యలు ముష్రికులు. ఈ ఆయత్ అవతరణ తరువాత అతను వారికి విడాకులిచ్చారు.
2. ఒక స్త్రీ ఇస్లాం స్వీకరించగానే ఆమె ముష్రిక్ భర్తతో ఆమె వివాహబంధం వెంటనే తెగిపోతుంది. అతడు ఆమె నుండి తన మహ్ర్ వాపసు తీసుకోవచ్చు.
3. 'ఆఖబ్'తుమ్ (దీని మరొక వ్యాఖ్యానం): ప్రతీకారం తీసుకునే అవకాశం దొరికితే అంటే, ముష్రికుల భార్యలు కూడా ముస్లింలై, ముస్లింల దగ్గరికి వస్తే వారి - ఆ ముస్లింలు అయిన స్త్రీల - మహ్ర్ వారి మొదటి ముష్రిక్ భర్తలకు చెల్లించక, దాని నుండి ఏ ముస్లింల భార్యలైతే ముష్రికులై వెళ్ళిపోయారో ఆ పురుషులకు చెల్లించాలి.

www.Quranpdf.blogspot.in

నుండి, ఎవరి భార్యలైతే సత్య తిరస్కారుల వద్దకు పోయారో వారికి - వారు (తమ భార్యలకు) ఇచ్చిన దానికి (మహ్రకు) సమానంగా - చెల్లించండి. మరియు మీరు విశ్వసించిన, అల్లాహ్‌యందు, భయభక్తులు కలిగి ఉండండి.

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ إِذَا جَآءَكَ ٱلْمُؤْمِنَٰتُ يُبَايِعْنَكَ عَلَىٰٓ أَن لَّا يُشْرِكْنَ بِٱللَّهِ شَيْـًٔا وَلَا يَسْرِقْنَ وَلَا يَزْنِينَ وَلَا يَقْتُلْنَ أَوْلَٰدَهُنَّ وَلَا يَأْتِينَ بِبُهْتَٰنٍ يَفْتَرِينَهُۥ بَيْنَ أَيْدِيهِنَّ وَأَرْجُلِهِنَّ وَلَا يَعْصِينَكَ فِى مَعْرُوفٍ فَبَايِعْهُنَّ وَٱسْتَغْفِرْ لَهُنَّ ٱللَّهَ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٢﴾

12. ఓ ప్రవక్తా! విశ్వసించిన స్త్రీలు ప్రమాణం (బైఅత్) చేయటానికి నీ వద్దకు వచ్చి, తాము ఎవరినీ అల్లాహ్‌కు సాటి కల్పించమని మరియు దొంగతనం చేయమని మరియు వ్యభిచారం చేయమని మరియు తమ సంతానాన్ని హత్యచేయమని మరియు తమచేతుల మధ్య మరియు తమకాళ్ళ మధ్య నిందారోపణ కల్పించమని మరియు ధర్మసమ్మతమైన విషయాలలో నీకు అవిధేయత చూపమని, ప్రమాణంచేస్తే, వారినుండి ప్రమాణం (బైఅత్) తీసుకో[1] మరియు వారిని క్షమించమని అల్లాహ్‌ను ప్రార్థించు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَتَوَلَّوْا۟ قَوْمًا غَضِبَ ٱللَّهُ عَلَيْهِمْ قَدْ يَئِسُوا۟ مِنَ ٱلْءَاخِرَةِ كَمَا يَئِسَ ٱلْكُفَّارُ مِنْ أَصْحَٰبِ ٱلْقُبُورِ ﴿١٣﴾

13. ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆగ్రహానికి గురి అయిన జాతి వారిని స్నేహితులుగా చేసుకోకండి.[2] వాస్తవానికి గోరీలలో ఉన్న సత్యతిరస్కారులు, నిరాశచెందినట్లు వారు కూడా పరలోక జీవితంపట్ల నిరాశచెంది ఉన్నారు.

---

1. ఈ విధమైన ప్రమాణం దైవప్రవక్త ('స'అస) ఇస్లాం స్వీకరించి, ముష్రికులను వదలి వచ్చే స్త్రీలచేత చేయించే వారు. మరియు 8వ హిజ్రీలో మక్కా విజయం తరువాత కూడా చేయించారు. కానీ శపథం చేయించేటప్పుడు దైవప్రవక్త ఏ స్త్రీని కూడా ముట్టుకోలేదు అంటే చేతిపై చేయిపెట్టి ప్రమాణం చేయించలేదు, కేవలం వారి నోటితో మాత్రమే ప్రమాణం చేయించారు! ('స'హీ'హ్ బు'ఖారీ - 'ఆయి'షహ్ (ర. 'అన్హా) కథనం).

2. చూడండి, 58:14.

www.Quranpdf.blogspot.in

61. సూరహ్ అస్-'సఫ్ఫ్

سُوْرَةُ الصَّفِّ

అస్-'సఫ్ఫు: వరుస. ఇంతకు ముందు సూరహ్‌లో సత్యతిరస్కారులపట్ల ఎలా వ్యవహరించాలో వివరించబడింది. ఈ సూరహ్‌లో ధర్మయుద్ధం గురించిన వివరాలున్నాయి. ఈ మదీనా సముదాయంలో ఇది 5వ సూరహ్. దీని పేరు 4వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది బహుశా ఉ'హుద్ యుద్ధం తరువాత 3-4 హిజ్రీలలో అవతరింపజేయబడింది. 'స'హాబా(ర'ది.'అన్హుమ్)లు: 'అల్లాహ్‌కు అన్నిటికంటే ప్రీతికరమైన కార్యం ఏది?' అని దైవప్రవక్త ('స'అస)ను అడగాలనుకున్నారు. కాని సాహసించలేకపోయారు. అప్పుడు ఈ సూరహ్ అవతరింపజేయబడింది, (అ'హ్మద్, తిర్మిజీ'). ఇందులో 14 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝١

1. ఆకాశాలలో నున్న సమస్తమూ మరియు భూమిలో నున్న సమస్తమూ, అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంటాయి. మరియు ఆయనే సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِمَ تَقُوْلُوْنَ مَا لَا تَفْعَلُوْنَ ۝٢

2. ఓ విశ్వాసులారా! మీరు చేయని దానిని ఎందుకు పలుకుతున్నారు?[1]

كَبُرَ مَقْتًا عِنْدَ اللّٰهِ اَنْ تَقُوْلُوْا مَا لَا تَفْعَلُوْنَ ۝٣

3. మీరు చేయని దానిని పలకటం అల్లాహ్ దృష్టిలో చాలా అసహ్యాకరమైన విషయం.

اِنَّ اللّٰهَ يُحِبُّ الَّذِيْنَ يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِهٖ صَفًّا كَاَنَّهُمْ بُنْيَانٌ مَّرْصُوْصٌ ۝٤

4. నిశ్చయంగా, అల్లాహ్! తన మార్గంలో దృఢమైన కట్టడంవలే బారులుతీరి పోరాడేవారిని ప్రేమిస్తాడు.

وَاِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهٖ يٰقَوْمِ لِمَ تُؤْذُوْنَنِيْ وَقَدْ تَّعْلَمُوْنَ اَنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ ۗ فَلَمَّا زَاغُوْٓا اَزَاغَ اللّٰهُ قُلُوْبَهُمْ ۗ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الْفٰسِقِيْنَ ۝٥

5. మరియు మూసా తన జాతివారితో ఇలా అన్న విషయం (జ్ఞాపకం చేసుకోండి): "ఓ నా జాతి ప్రజలారా! వాస్తవానికి, నేను మీ వద్దకు పంపబడిన అల్లాహ్ యొక్క సందేశహరుడనని రూఢిగా తెలిసికూడా, మీరు నన్ను ఎందుకు బాధిస్తున్నారు?" అయినా వారు వక్రమార్గం

---

1. ఈ ఆయత్ ఉ'హుద్ యుద్ధరంగంలో దైవప్రవక్త ('స'అస) అనుమతి లేనిదే తమ స్థానాలను వదలి విజయధనాన్ని ప్రోగు చేసుకోవటానికి వెళ్ళిన 'స'హాబా (ర'ది.'అన్హుమ్)లను గురించి ఉంది.

www.Quranpdf.blogspot.in

అవలంబించినందుకు, అల్లాహ్ వారి హృదయాలను వక్రమార్గంలో పడవేశాడు. మరియు అల్లాహ్ దుర్జను(ఫాసిఖీన్)లకు సన్మార్గం చూపడు.

وَإِذْ قَالَ عِيسَى ابْنُ مَرْيَمَ يَا بَنِي إِسْرَائِيلَ إِنِّي رَسُولُ اللَّهِ إِلَيْكُم مُّصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرَاةِ وَمُبَشِّرًا بِرَسُولٍ يَأْتِي مِن بَعْدِي اسْمُهُ أَحْمَدُ فَلَمَّا جَاءَهُم بِالْبَيِّنَاتِ قَالُوا هَٰذَا سِحْرٌ مُّبِينٌ ⑥

6. మరియు మర్యమ్ కుమారుడు 'ఈసా[1] (తన జాతివారితో) ఇలా అన్నది (జ్ఞాపకం చేసుకోండి): "ఓ ఇస్రాయీ'ల్ సంతతి వారలారా! నిశ్చయంగా, నేను మీవద్దకు పంపబడిన అల్లాహ్ యొక్క సందేశహరుణ్ణి, నాకుపూర్వం, వచ్చిఉన్న 'తౌరాత్ గ్రంథాన్ని ధృవపరుస్తున్నాను. మరియు నా తరువాత అ'హ్మద్[2] అనే సందేశహరుడు రాబోతున్నాడు, అనే శుభవార్తను ఇస్తున్నాను." తరువాత అతను (అ'హ్మద్)[3] వారి వద్దకు, స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చినపుడు వారు ఇలా అన్నారు: "ఇది కేవలం స్పష్టమైన మంత్రజాలమే!"

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ الْكَذِبَ وَهُوَ يُدْعَىٰ إِلَى الْإِسْلَامِ ۚ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ⑦

7. తనను ఇస్లామ్ వైపునకు పిలిచినప్పుడు, అల్లాహ్ మీద అపనిందలు మోపేవాని కంటే పరమ దుర్మార్గుడెవడు? మరియు అల్లాహ్ దుర్మార్గులైన ప్రజలకు మార్గదర్శకత్వం చేయడు.

يُرِيدُونَ لِيُطْفِئُوا نُورَ اللَّهِ بِأَفْوَاهِهِمْ وَاللَّهُ مُتِمُّ نُورِهِ

8. వారు అల్లాహ్ జ్యోతిని (ఇస్లాంను) తమ

---

1. ఇస్రాయీ'ల్ సంతతివారు ఏ విధంగా మూసా ('అ.స.) ఆదేశాలను ఉల్లంఘించారో! అదే విధంగా వారు 'ఈసా('అ.స.)ను కూడా తిరస్కరించారు. అలాంటప్పుడు దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)ను యూదులు తిరస్కరించడం క్రొత్త విషయమేమీ కాదు. వారి చరిత్ర చూస్తే వారు ఎందరో దైవప్రవక్త ('అ.స.)లను తిరస్కరించారు మరియు కొందరిని చంపారు. 'ఈసా ('అ.స.) తౌరాత్‌ను ధృవపరిచారు.

2. 'ఈసా('అ.స.) తన తరువాత అ'హ్మద్అనే ప్రవక్త('స'అస) రానున్నాడు, అనే శుభవార్తను వినిపిస్తున్నారు. అతను('స'అస) ఇలా అన్నారు: 'నేను నాతండ్రి, ఇబ్రాహీమ్ ('అ.స.) ప్రార్థన(దు'ఆ)ను మరియు 'ఈసా('అ.స.) సూచన(బషారత్)ను,'(అయ్‌సర్ అత్తఫాసీర్). 'హమ్ద్ అంటే ప్రశంస (praise, laudation). అ'హ్మద్ పదాన్ని దాని ఫా'ఇల్ రూపంలో తీసుకుంటే అల్లాహుతాలాను అందరికంటే అధికంగా స్తుతించేవాడు మరియు మఫ్'ఊల్ రూపంలో తీసుకుంటే అత్యధికంగా కొనియాడబడినవాడు, అనే అర్థాలు వస్తాయి, (ఫ'త్హ్ అల్-ఖదీర్).

3. హిందూ ధర్మ గ్రంథాలలో కూడా అ'హ్మద్ అనే అంతిమఋషి రానున్నాడని ఎన్నో చోట్లలో పేర్కొనబడింది.

www.Quranpdf.blogspot.in

وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ۝٨

నోటితో ఊది, ఆర్పివేయాలనుకుంటున్నారు. కాని సత్యతిరస్కారులకు ఎంత అసహ్యా కరమైనా! అల్లాహ్ తన జ్యోతిని వ్యాపింపజేయాలని నిర్ణయించుకున్నాడు.

هُوَ الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ وَلَوْ كَرِهَ الْمُشْرِكُوْنَ ۝٩

9. ఆయనే, తన ప్రవక్తకు మార్గదర్శ కత్వాన్ని మరియు సత్యధర్మాన్ని ఇచ్చి పంపి, దానిని సకల ధర్మాలపై అధిక్యత వహించే ధర్మంగా చేశాడు[1] - అది బహు దైవారాధకులకు ఎంత అసహ్యాకరమైనా!

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا هَلْ اَدُلُّكُمْ عَلٰى تِجَارَةٍ تُنْجِيْكُمْ مِّنْ عَذَابٍ اَلِيْمٍ ۝١٠

10. ఓ విశ్వాసులారా! మిమ్మల్ని బాధాకరమైన శిక్షనుండి కాపాడే వ్యాపారాన్ని మీకు సూచించాలా?[2]

تُؤْمِنُوْنَ بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَتُجَاهِدُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ بِاَمْوَالِكُمْ وَاَنْفُسِكُمْ ۭ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝١١

11. (అది), మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను విశ్వసించండం మరియు అల్లాహ్ మార్గంలో మీ సంపదలను మరియు మీ ప్రాణాలను వినియోగించి పోరాడటం. మీరు తెలుసుకుంటే! ఇదే మీకు ఎంతో మేలైనది.

يَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ وَيُدْخِلْكُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ وَمَسٰكِنَ طَيِّبَةً فِيْ جَنّٰتِ عَدْنٍ ۭ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ۝١٢

12. (ఇలా చేస్తే) ఆయన మీ పాపాలను క్షమిస్తాడు మరియు మిమ్మల్ని క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో[3] ప్రవేశింపజేస్తాడు. మరియు శాశ్వతమైన స్వర్గవనాలలో మంచి గృహాలను ప్రసాదిస్తాడు. అదే ఆ గొప్ప విజయం.

وَاُخْرٰى تُحِبُّوْنَهَا ۭ نَصْرٌ مِّنَ اللّٰهِ وَفَتْحٌ قَرِيْبٌ ۭ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ۝١٣

13. మరియు మీకు ప్రీతికరమైన, మరొక (అనుగ్రహం) కూడా ఉంది! (అది) అల్లాహ్ సహాయం మరియు శీఘ్ర విజయం. మరియు ఈ

---

1. చూడండి, 3:19.

2. అంటే విశ్వాసం మరియు అల్లాహ్ (సు.తా.) మార్గంలో జిహాద్. ఎందుకంటే వీటిలో కూడా వ్యాపారంలో దొరికినట్లు లాభం దొరుకుతుంది. అది స్వర్గప్రవేశం. దీనికంటే మంచి లాభం ఇంకేముంటుంది. ఇంకా చూడండి, 9:111.

3. చూడండి, 38:50.

www.Quranpdf.blogspot.in

శుభవార్తను విశ్వాసులకు తెలుపు.[1]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُونُوٓا۟ أَنصَارَ ٱللَّهِ كَمَا قَالَ عِيسَى ٱبْنُ مَرْيَمَ لِلْحَوَارِيِّـۧنَ مَنْ أَنصَارِىٓ إِلَى ٱللَّهِ ۖ قَالَ ٱلْحَوَارِيُّونَ نَحْنُ أَنصَارُ ٱللَّهِ ۖ فَـَٔامَنَت طَّآئِفَةٌ مِّنۢ بَنِىٓ إِسْرَٰٓءِيلَ وَكَفَرَت طَّآئِفَةٌ ۖ فَأَيَّدْنَا ٱلَّذِينَ ءَامَنُوا۟ عَلَىٰ عَدُوِّهِمْ فَأَصْبَحُوا۟ ظَٰهِرِينَ ﴿١٤﴾

14. ఓ విశ్వాసులారా! మర్యమ్ కుమారుడు 'ఈసా తన శిష్యు(హవారియ్యూన్)లకు ఉపదేశించిన విధంగా, మీరు కూడా అల్లాహ్‌కు సహాయకులుగా ఉండండి. (ఆయన వారితో ఇలా అన్నాడు): "అల్లాహ్ మార్గంలో నాకు తోడ్పడేవారు ఎవరు?" ఆ శిష్యులు ఇలా జవాబిచ్చారు: "మేము అల్లాహ్ (మార్గంలో) తోడ్పడేవారము!" అప్పుడు ఇస్రాయీ'ల్ సంతతివారిలో ఒక వర్గం వారు విశ్వసించారు, మరొక వర్గంవారు తిరస్కరించారు. తరువాత మేము విశ్వసించిన వారికి, వారి శత్రువులకు వ్యతిరేకంగా సహాయంచేశాము, కావున వారు ఆధిక్యతను పొందారు! (1/2)

1. మీరు అల్లాహ్ (సు.తా.) మార్గంలో పోరాడితే మీకు విజయం లభిస్తుంది. చూడండి, 47:7 మరియు 22:40 ఇంకా చూడండి, 3:139.

www.Quranpdf.blogspot.in

62. సూరహ్ అల్-జుము'అహ్

سُوْرَةُ الْجُمُعَةِ

అల్-జుము'అహ్: The Congregation, సమావేశం, మతవిధుల నిర్వహణకు కూడిన జనసముదాయం. ఇది ఈ సమూహపు మదీనా సూరాహ్‌లలో 6వది. దీని పేరు **9**వ ఆయత్‌నుండి తీసుకోబడింది. మదీనా ప్రారంభపు కాలంలో (2-4వ హి్జ్రీ)లలో అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) జుము'అహ్ నమాజులో సూరహ్ అల్-జుము'అహ్ (62) మరియు సూరహ్ అల్-మునాఫిఖూన్ (63) చదివే వారు, ('స'హీ'హ్ ముస్లిం). ఇందులో **11** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. * ఆకాశాలలోనున్నవి మరియు భూమిలో నున్నవి, సమస్తమూ విశ్వసార్వభౌముడు,[1] పరమపవిత్రుడు, సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు అయిన అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంటాయి.

يُسَبِّحُ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ الْمَلِكِ الْقُدُّوْسِ الْعَزِيْزِ الْحَكِيْمِ ①

2. ఆయనే ఆ నిరక్షరాస్యులైన[2] వారిలో నుండి ఒక సందేశహరుణ్ణి లేపాడు. అతను వారికి ఆయన సూచన(ఆయాత్)లను చదివి వినిపిస్తున్నాడు మరియు వారిని సంస్కరిస్తున్నాడు మరియు వారికి గ్రంథాన్ని మరియు వివేకాన్ని బోధిస్తున్నాడు. మరియు వాస్తవానికి వారు, అంతకు పూర్వం స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిఉండేవారు.

هُوَ الَّذِيْ بَعَثَ فِي الْاُمِّيّٖنَ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيْهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ ۗ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ②

3. మరియు ఇంకా వారిలో చేరని ఇతరులకు కూడా (బోధించటానికి). మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ۗ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ③

4. ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన దానిని

ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ۗ

---

1. చూడండి, 20:114 వ్యాఖ్యానం 2.

2. అల్-ఉమ్మియ్యూన: నిరక్షరాస్యులు. అంటే ఆ కాలంలో అరబ్బులలో చాలామందికి చదవటం వ్రాయటం వచ్చేది కాదు. స్వయంగా దైవప్రవక్త ('స'అస) కూడా నిరక్షరాస్యులే. చూడండి, 7:157-158.

www.Quranpdf.blogspot.in

وَاللَّهُ ذُو الْفَضْلِ الْعَظِيمِ ④

తానుకోరిన వారికి ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ అనుగ్రహశాలి, సర్వోత్తముడు.

مَثَلُ الَّذِينَ حُمِّلُوا التَّوْرَاةَ ثُمَّ لَمْ يَحْمِلُوهَا كَمَثَلِ
الْحِمَارِ يَحْمِلُ أَسْفَارًا ۚ بِئْسَ مَثَلُ الْقَوْمِ الَّذِينَ كَذَّبُوا
بِآيَاتِ اللَّهِ ۚ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ⑤

5. తౌరాత్ బాధ్యత (భారం) మోపబడిన తరువాత దానిపై అమలు చేయలేకపోయిన వారి పోలిక, పుస్తకాల భారాన్ని మోసే ఆ గాడిదవలే ఉంది. (వారు ఆ భారాన్ని భరించారే గానీ, దానిని అర్థం చేసుకోలేక పోయారు). అల్లాహ్ సూచన(ఆయాత్)లను తిరస్కరించిన వారి దృష్టాంతము ఎంతచెడ్డది. మరియు అల్లాహ్ దుర్మార్గులకు మార్గదర్శకత్వం చేయడు.

قُلْ يَا أَيُّهَا الَّذِينَ هَادُوا إِن زَعَمْتُمْ أَنَّكُمْ أَوْلِيَاءُ لِلَّهِ
مِن دُونِ النَّاسِ فَتَمَنَّوُا الْمَوْتَ إِن كُنتُمْ
صَادِقِينَ ⑥

6. వారితో ఇలా అను: "ఓ యూదులారా! నిశ్చయంగా, ఇతర ప్రజలకంటే మీరు మాత్రమే అల్లాహ్‌కు ప్రియమైన వారు (స్నేహితులు) అనే భావం మీకుంటే, మీ (వాదంలో) మీరు సత్యవంతులే అయితే మీరు చావును కోరండి."[1]

وَلَا يَتَمَنَّوْنَهُ أَبَدًا بِمَا قَدَّمَتْ أَيْدِيهِمْ ۚ
وَاللَّهُ عَلِيمٌ بِالظَّالِمِينَ ⑦

7. కాని వారు తాము చేసి పంపుకున్న కర్మల (ఫలితాలకు భయపడి) దానిని ఏ మాత్రం కోరుకోరు![2] మరియు అల్లాహ్‌కు దుర్మార్గులను గురించి బాగా తెలుసు.

قُلْ إِنَّ الْمَوْتَ الَّذِي تَفِرُّونَ مِنْهُ فَإِنَّهُ مُلَاقِيكُمْ ۖ
ثُمَّ تُرَدُّونَ إِلَىٰ عَالِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُم
بِمَا كُنتُمْ تَعْمَلُونَ ⑧

8. వారితో ఇలా అను: "వాస్తవానికి ఏ చావునుండి అయితే మీరు పారిపోతున్నారో! నిశ్చయంగా, అదే మిమ్మల్ని పట్టుకుంటుంది. ఆ తరువాత మీరు, అగోచర మరియు గోచర విషయాలు తెలిసిన ఆయన (అల్లాహ్) వైపునకు మరలింపబడతారు, అప్పుడు ఆయన మీరు చేస్తూఉండిన కర్మలను మీకు తెలుపుతాడు."

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا نُودِيَ لِلصَّلَاةِ مِن يَوْمِ

9. ఓ విశ్వాసులారా! శుక్రవారం (జుము'అహ్) రోజు నమా'జ్‌కొరకు పిలుపు ఇవ్వబడినప్పుడు,

1. చూడండి, 5:18 మరియు 2:111.

2. చూడండి, 2 : 94.

www.Quranpdf.blogspot.in

الْجُمُعَةِ فَاسْعَوْا إِلَىٰ ذِكْرِ اللَّهِ وَذَرُوا الْبَيْعَ ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ⑨

మీరు మీ వ్యాపారాలను విడిచి అల్లాహ్ స్మరణ వైపునకు పరుగెత్తండి. మీరు తెలుసుకో గలిగితే, ఇది మీకు ఎంతో ఉత్తమమైనది!

فَإِذَا قُضِيَتِ الصَّلَاةُ فَانتَشِرُوا فِي الْأَرْضِ وَابْتَغُوا مِن فَضْلِ اللَّهِ وَاذْكُرُوا اللَّهَ كَثِيرًا لَّعَلَّكُمْ تُفْلِحُونَ ⑩

10. ఇక నమా'జ్ పూర్తి అయిన తరువాత భూమిలో వ్యాపించండి మరియు అల్లాహ్ అనుగ్రహాన్ని అన్వేషించండి మరియు మీరు సాఫల్యం పొందాలంటే అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తూ ఉండండి!

وَإِذَا رَأَوْا تِجَارَةً أَوْ لَهْوًا انفَضُّوا إِلَيْهَا وَتَرَكُوكَ قَائِمًا ۚ قُلْ مَا عِندَ اللَّهِ خَيْرٌ مِّنَ اللَّهْوِ وَمِنَ التِّجَارَةِ ۚ وَاللَّهُ خَيْرُ الرَّازِقِينَ ⑪

11. మరియు (ఓ ము'హమ్మద్!) వారు వ్యాపారాన్ని గానీ లేదా వినోదక్రీడను గానీ చూసినప్పుడు, నిన్ను నిలబడివున్న స్థితిలోనే వదలి పెట్టి, దాని చుట్టు గుమిగూడుతారు.[1] వారితో ఇలా అను: "వినోదక్రీడల కంటే మరియు వ్యాపారం కంటే, అల్లాహ్ వద్ద ఉన్నదే ఎంతో ఉత్తమమైనది. మరియు అల్లాహ్‌యే జీవనోపాధి ప్రసాదించటంలో అత్యుత్తముడు."

1. ఒక జుము'అహ్ రోజు దైవప్రవక్త ('స'అస) జుము'అహ్ ఉపన్యాసం (ఖుత్బా) ఇస్తుంటారు. అప్పుడు ఒక వ్యాపార బృందం మదీనాలో ప్రవేశిస్తుంది. అప్పుడు ఖుత్బా వింటున్న వారిలో నుండి చాలా మంది ఉపన్యాసాన్ని వదలి, వస్తువులు అయిపోకముందే త్వరగా కొనుక్కుందాం అనే పేరాశతో వెళ్ళిపోతారు. కేవలం 12 మంది మాత్రమే మస్జిద్‌లో మిగిలి పోతారు. అప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడింది.

www.Quranpdf.blogspot.in

63. సూరహ్ అల్-మునాఫిఖూన్

سُورَةُ المُنَافِقُونَ

అల్ మునాఫిఖూన్: కపటవిశ్వాసులు, వంచకులు, డాంబికులు, ఈ మదీనా సూరాహ్‌ల సమూహంలో ఇది 7వది. ఇది ఉహుద్ యుద్ధం తరువాత 3-4 హిజ్రీలలో అవతరింపజేయబడింది. ఇందులో కపటవిశ్వాసులను గురించిన విషయాలు ఉన్నాయి. దీనిపేరు మొదటి ఆయత్‌లోనే పేర్కో బడింది. ఇందులో **11** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

إِذَا جَاءَكَ الْمُنَافِقُونَ قَالُوا نَشْهَدُ إِنَّكَ لَرَسُولُ اللَّهِ ۗ وَاللَّهُ يَعْلَمُ إِنَّكَ لَرَسُولُهُ وَاللَّهُ يَشْهَدُ إِنَّ الْمُنَافِقِينَ لَكَاذِبُونَ ۝١

1. (ఓ ప్రవక్తా!) ఈ కపటవిశ్వాసులు (మునాఫిఖూన్) నీ వద్దకు వచ్చినపుడు,[1] ఇలా అంటారు: "నీవు అల్లాహ్ యొక్క సందేశహరుడవని మేము సాక్ష్యమిస్తున్నాము." మరియు నిశ్చయంగా, నీవు ఆయన సందేశహరుడవని అల్లాహ్‌కు తెలుసు మరియు ఈ కపటవిశ్వాసులు, నిశ్చయంగా అసత్యవాదులని అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు.

اتَّخَذُوا أَيْمَانَهُمْ جُنَّةً فَصَدُّوا عَنْ سَبِيلِ اللَّهِ ۚ إِنَّهُمْ سَاءَ مَا كَانُوا يَعْمَلُونَ ۝٢

2. వారు తమ ప్రమాణాలను డాలుగా చేసుకున్నారు. ఆవిధంగా వారు (ఇతరులను) అల్లాహ్ మార్గంనుండి నిరోధిస్తున్నారు.[2] నిశ్చయంగా, వారు చేస్తున్న చేష్టలు ఎంతో నీచమైనవి.

ذَٰلِكَ بِأَنَّهُمْ آمَنُوا ثُمَّ كَفَرُوا فَطُبِعَ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَفْقَهُونَ ۝٣

3. ఇది నిశ్చయంగా, వారు విశ్వసించిన తరువాత సత్యతిరస్కారులు అవటం మూలంగానే జరిగింది కావున వారి హృదయాల మీద ముద్ర వేయబడి ఉంది. కనుక వారు ఏమీ అర్థంచేసుకోలేరు. (5/8)

وَإِذَا رَأَيْتَهُمْ تُعْجِبُكَ أَجْسَامُهُمْ ۖ وَإِنْ يَقُولُوا تَسْمَعْ

4. * మరియు నీవు గనక వారిని చూస్తే! వారి రూపాలు నీకు ఎంతో అద్భుతమైనవిగా

---

1. ఇక్కడ 'అబ్దుల్లాహ్ బిన్ ఉబై మరియు అతని తోటివారిని గురించి చెప్పబడుతోంది.

2. ఇటువంటి వాక్యానికై చూడండి, 58:16.

www.Quranpdf.blogspot.in

لِقَوْلِهِمْ كَأَنَّهُمْ خُشُبٌ مُّسَنَّدَةٌ يَحْسَبُونَ كُلَّ صَيْحَةٍ عَلَيْهِمْ هُمُ الْعَدُوُّ فَاحْذَرْهُمْ قَاتَلَهُمُ اللَّهُ أَنَّىٰ يُؤْفَكُونَ ④

కనిపిస్తాయి. మరియు వారు మాట్లాడినప్పుడు, నీవు వారి మాటలను వింటూ ఉండిపోతావు. నిశ్చయంగా, వారు గోడకు ఆనించబడిన మొద్దులవలే ఉన్నారు. వారు ప్రతి అరుపును తమకు వ్యతిరేకమైనదిగానే భావిస్తారు. వారు శత్రువులు, కావున వారిపట్ల జాగ్రత్తగా ఉండు. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక![1] వారెంత పెడమార్గంలో పడివున్నారు.

وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا يَسْتَغْفِرْ لَكُمْ رَسُولُ اللَّهِ لَوَّوْا رُءُوسَهُمْ وَرَأَيْتَهُمْ يَصُدُّونَ وَهُم مُّسْتَكْبِرُونَ ⑤

5. మరియు వారితో: "రండి అల్లాహ్ ప్రవక్త మీ క్షమాపణ కొరకు (అల్లాహ్‌ను) ప్రార్థిస్తాడు." అని అన్నప్పుడు, వారు తమ తలలు త్రిప్పు కోవటాన్ని మరియు దురహంకారంతో మరలి పోవటాన్ని నీవు చూస్తావు.

سَوَاءٌ عَلَيْهِمْ أَسْتَغْفَرْتَ لَهُمْ أَمْ لَمْ تَسْتَغْفِرْ لَهُمْ لَن يَغْفِرَ اللَّهُ لَهُمْ إِنَّ اللَّهَ لَا يَهْدِي الْقَوْمَ الْفَاسِقِينَ ⑥

6. (ఓ ప్రవక్తా!) నీవు వారి కొరకు క్షమాపణ కోరినా లేక క్షమాపణ కోరకపోయినా వారి విషయంలో రెండూ సమానమే! (ఎందుకంటే) అల్లాహ్ వారిని ఎంత మాత్రం క్షమించడు. నిశ్చయంగా, అల్లాహ్ అవిధేయులకు మార్గదర్శకత్వం చేయడు.[2]

هُمُ الَّذِينَ يَقُولُونَ لَا تُنفِقُوا عَلَىٰ مَنْ عِندَ رَسُولِ اللَّهِ حَتَّىٰ يَنفَضُّوا وَلِلَّهِ خَزَائِنُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَلَٰكِنَّ الْمُنَافِقِينَ لَا يَفْقَهُونَ ⑦

7. వారే ఇలా అంటూ ఉండే వారు: "అల్లాహ్ సందేశహరుని వద్దనున్న వారిపై మీరు ఖర్చుచేయకుండా ఉంటే! చివరకు వారే చెల్లాచెదురైపోతారు." [3] వాస్తవానికి

---

1. ఇట్టి వాక్యానికై చూడండి, 9:30.

2. చూడండి, 9:80.

3. దైవప్రవక్త ('స'అస) మదీనా రాకముందు 'అబ్దుల్లా బిన్ ఉబై మదీనావాసుల నాయకుడయ్యే సూచనలుంటాయి. దైవప్రవక్త ('స'అస) ప్రాబల్యం హెచ్చయి అతని ('స'అస) అనుచరు (ర'ది.'అన్హుమ్)ల సంఖ్య దినదినానికి పెరుగటం చూసి, అతడు బాహ్యంగా ముస్లిం అయినా! అతని హృదయంలో దైవప్రవక్త ('స'అస) మరియు ముస్లింల పట్ల ద్వేషం ఉంటుంది. కావున అతడు వారిని ఎత్తిపొడవటానికి ఏ అవకాశం దొరికినా వదిలేవాడు కాదు. బనీ ము'స్'తలిఖ్ 'గజ్వ నుండి తిరిగి వస్తున్నప్పుడు ఒక అన్సారి మరియు ఒక ముహాజిర్ (ర'ది.'అన్హుమ్)ల మధ్య చిన్న కలహం చెలరేగుతుంది. వారిద్దరు తమతమ తెగలవారిని పిలుచుకుంటారు. అప్పుడు సమయం చూసి

www.Quranpdf.blogspot.in

ఆకాశాలలో మరియు భూమిలో నున్న సమస్త కోశాగారాలు అల్లాహ్‌కే చెందినవి. కాని ఈ కపటవిశ్వాసులు అది గ్రహించలేరు.

يَقُولُونَ لَئِن رَّجَعْنَا إِلَى الْمَدِينَةِ لَيُخْرِجَنَّ الْأَعَزُّ مِنْهَا الْأَذَلَّ ۚ وَلِلَّهِ الْعِزَّةُ وَلِرَسُولِهِ وَلِلْمُؤْمِنِينَ وَلَٰكِنَّ الْمُنَافِقِينَ لَا يَعْلَمُونَ ﴿٨﴾

8. వారు (కపటవిశ్వాసులు) ఇంకా ఇలా అంటున్నారు: "మనం మదీనా నగరానికి తిరిగి వెళ్ళిన తరువాత, నిశ్చయంగా గౌరవనీయుల మైన (మనం), అక్కడవున్న తుచ్ఛమైన వారిని తప్పక వెడలగొడ్తాం." మరియు గౌరవమనేది అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికి మరియు విశ్వాసులకు మాత్రమే చెందినది, కాని ఈ కపటవిశ్వాసులకు అది తెలియదు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُلْهِكُمْ أَمْوَالُكُمْ وَلَا أَوْلَادُكُمْ عَن ذِكْرِ اللَّهِ ۚ وَمَن يَفْعَلْ ذَٰلِكَ فَأُولَٰئِكَ هُمُ الْخَاسِرُونَ ﴿٩﴾

9. ఓ విశ్వాసులారా! మీ సంపదలు, మీ సంతానం మిమ్మల్ని అల్లాహ్ స్మరణనుండి నిర్లక్ష్యంలో పడవేయరాదు సుమా! ఎవరైతే ఇలా నిర్లక్ష్యంలోపడతారో అలాంటి వారే నష్టపడే వారు.

وَأَنفِقُوا مِن مَّا رَزَقْنَاكُم مِّن قَبْلِ أَن يَأْتِيَ أَحَدَكُمُ الْمَوْتُ فَيَقُولَ رَبِّ لَوْلَا أَخَّرْتَنِي إِلَىٰ أَجَلٍ قَرِيبٍ فَأَصَّدَّقَ وَأَكُن مِّنَ الصَّالِحِينَ ﴿١٠﴾

10. మరియు మీలో ఎవరికైనా మరణ సమయం సమీపించి: "ఓ నా ప్రభూ! నీవు నాకు మరికొంత వ్యవధి ఎందుకివ్వలేదు! నేను దానధర్మాలు చేసి, సత్పురుషులలో చేరిపోయే వాడిని కదా?" అని పలికే స్థితి రాకముందే, మేము మీకు ప్రసాదించిన జీవనోపాధి నుండి ఖర్చుచేయండి.

وَلَن يُؤَخِّرَ اللَّهُ نَفْسًا إِذَا جَاءَ أَجَلُهَا ۚ وَاللَّهُ خَبِيرٌ بِمَا تَعْمَلُونَ ﴿١١﴾

11. కాని ఒక వ్యక్తికి (మరణ) సమయం ఆసన్నమైనప్పుడు అల్లాహ్ అతనికి ఏ మాత్రం వ్యవధినివ్వడు. మరియు మీరు చేస్తున్నదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

'అబ్దుల్లా బిన్ ఉబై అన్సారులతో అంటాడు: 'చూశారా! మీదే తిని ఇప్పుడు మీ మీదికే వస్తున్నారు, ఈ ముహాజిర్‌లు! వీరికి పెట్టడం మానేస్తే, మదీనా విడిచిపోతారు!' ఈ మాటలు 'జైద్ బిన్-అర్ఖమ్ (ర'ది.'అ.) దైవప్రవక్త('స'అస)కు తెలుపుతారు. దైవప్రవక్త('స'అస) విచారించగా, 'అబ్దుల్లాబిన్-ఉబై తాను అలా అనలేదని నిరాకరిస్తాడు. ఆ సందర్భంలో ఈ సూరహ్ అవతరింపజేయబడింది, ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

64. సూరహ్ అత్-త'గాబున్

سُوْرَةُ التَّغَابُنِ

అత్-త'గాబున్: లాభనష్టాలు. దీనిపేరు 9వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ మొదటి హి'జ్రీలో మదీనాలో అవతరింపజేయబడిందని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం. ఈ సమూహంలో ఇది 8వ సూరహ్. ఈ సూరహ్‌లో సమాజపు పరస్పర వ్యవహార సంబంధాలు వివరించబడ్డాయి. ఇందులో 18 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يُسَبِّحُ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۚ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ ۡ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝١

1. ఆకాశాలలో నున్న సమస్తమూ మరియు భూమిలోనున్న సమస్తమూ, అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంటాయి. విశ్వ సామ్రాజ్యాధిపత్యం ఆయనదే మరియు సర్వస్తోత్రాలు ఆయనకే. మరియు ఆయనే ప్రతిదీ చేయగల సమర్థుడు.

هُوَ الَّذِيْ خَلَقَكُمْ فَمِنْكُمْ كَافِرٌ وَّمِنْكُمْ مُّؤْمِنٌ ۗ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝٢

2. ఆయనే మిమ్మల్ని సృష్టించాడు. మీలో కొందరు సత్యతిరస్కారులున్నారు మరియు మీలో కొందరు విశ్వాసులున్నారు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.[1]

خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ وَصَوَّرَكُمْ فَاَحْسَنَ صُوَرَكُمْ ۚ وَاِلَيْهِ الْمَصِيْرُ ۝٣

3. ఆయన ఆకాశాలను మరియు భూమిని సత్యంతో సృష్టించాడు మరియు మిమ్మల్ని ఉత్తమరూపంలో రూపొందించాడు.[2] మరియు మీ గమ్యస్థానం ఆయన వైపునకే ఉంది.

يَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ وَيَعْلَمُ مَا تُسِرُّوْنَ وَمَا تُعْلِنُوْنَ ۗ وَاللّٰهُ عَلِيْمٌ ۢ بِذَاتِ الصُّدُوْرِ ۝٤

4. ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకు తెలుసు. మరియు మీరు దాచేది మరియు వెలిబుచ్చేది అంతా ఆయనకు బాగా తెలుసు. మరియు అల్లాహ్‌కు హృదయాలలో దాగిఉన్నదంతా తెలుసు.

اَلَمْ يَاْتِكُمْ نَبَؤُا الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَبْلُ ۡ فَذَاقُوْا

5. ఇంతకు పూర్వం, సత్యాన్ని తిరస్కరించి,

---

1. చూడండి, 67:2.

2. చూడండి, 82:6-8 మరియు 40:64.

www.Quranpdf.blogspot.in

وَبَالَ أَمْرِهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ۝

తమ కర్మల దుష్ఫలితాన్ని చవిచూసిన వారి వృత్తాంతం మీకు అందలేదా? మరియు వారికి (పరలోకంలో) బాధాకరమైన శిక్ష ఉంటుంది.

ذَٰلِكَ بِأَنَّهُ كَانَت تَّأْتِيهِمْ رُسُلُهُم بِالْبَيِّنَاتِ
فَقَالُوا أَبَشَرٌ يَهْدُونَنَا فَكَفَرُوا وَتَوَلَّوا ۚ وَّاسْتَغْنَى
اللَّهُ ۚ وَاللَّهُ غَنِيٌّ حَمِيدٌ ۝

6. దీనికి కారణమేమిటంటే, వాస్తవానికి వారివద్దకు వారి ప్రవక్తలు, స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చినప్పటికీ, వారు: "ఏమీ? మాకు మానవులు మార్గదర్శకత్వం చేస్తారా?"[1] అని పలుకుతూ సత్యాన్ని తిరస్కరించి మరలిపోయారు. మరియు అల్లాహ్ కూడా వారిని నిర్లక్ష్యం చేశాడు. మరియు అల్లాహ్ స్వయంసమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు.

زَعَمَ الَّذِينَ كَفَرُوا أَن لَّن يُبْعَثُوا ۚ قُلْ
بَلَىٰ وَرَبِّي لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا
عَمِلْتُمْ ۚ وَذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرٌ ۝

7. సత్యాన్ని తిరస్కరించిన వారు (చనిపోయిన తరువాత) మరల సజీవులుగా లేపబడమని భావిస్తున్నారు. వారితో ఇలా అను: "అది కాదు, నా ప్రభువు సాక్షిగా! మీరు తప్పకుండా లేపబడతారు.[2] తరువాత మీరు (ప్రపంచంలో) చేసిందంతా మీకు తెలుపబడు తుంది. మరియు ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం."

فَآمِنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَالنُّورِ الَّذِي أَنزَلْنَا ۚ
وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ۝

8. కావున మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను మరియు మేము అవతరింపజేసిన జ్యోతిని (ఈ ఖుర్‌ఆన్‌ను) విశ్వసించండి. మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

يَوْمَ يَجْمَعُكُمْ لِيَوْمِ الْجَمْعِ ذَٰلِكَ يَوْمُ التَّغَابُنِ ۗ وَمَن

9. (జ్ఞాపకముంచుకోండి) సమావేశపు

---

1. ఏ విధంగానైతే ఈనాడు కూడా బిద్'అత్‌చేసేవారు దైవప్రవక్తను మానవునిగా భావించటం లేదో!

2. ఖుర్‌ఆన్‌లో మూడుసార్లు అల్లాహ్ (సు.తా.) తన సందేశహరునికి ('స'అస) ఆదేశించాడు: "నీ ప్రభువు సాక్షిగా చెప్పు: 'అల్లాహ్ (సు.తా.) పునరుత్థానం తప్పక చేస్తాడని.' వాటిలో ఇది ఒకటి." చూడండి, **10:53**, **34:3**. అది మీరు ప్రపంచంలో చేసిన కర్మలకు తగిన ప్రతిఫల మివ్వటానికి. ఎందుకంటే చాలామందికి ఈ లోకంలో వారికి తగిన ప్రతిఫలం దొరకదు. దుర్మార్గులు ఇక్కడ శిక్షింపబడకుండా పోవచ్చు. సన్మార్గులకు వారి మంచిపనులకు పూర్తి ప్రతిఫలం దొరకక పోవచ్చు! కాని వచ్చే జీవితంలో ప్రతి ఒక్కరికి వారి కర్మలకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వారికి ఎలాంటి అన్యాయం జరుగదు. పునరుత్థరింపజేయటం అల్లాహ్ (సు.తా.)కు ఎంతో సులభమైనది.

www.Quranpdf.blogspot.in

يُؤْمِنْ بِاللَّهِ وَيَعْمَلْ صَالِحًا يُكَفِّرْ عَنْهُ سَيِّئَاتِهِ وَيُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ۚ ذَٰلِكَ الْفَوْزُ الْعَظِيمُ ﴿٩﴾

రోజున ఆయన మీ అందరిని సమావేశ పరుస్తాడు.[1] అదే లాభనష్టాల దినం. మరియు ఎవడైతే అల్లాహ్‌ను విశ్వసించి సత్కార్యాలు చేస్తాడో, అలాంటి వాని పాపాలను ఆయన తొలగిస్తాడు. మరియు అతనిని క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు, వారందులో శాశ్వతంగా కలకాలం ఉంటారు. అదే గొప్ప విజయం.

وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ خَالِدِينَ فِيهَا ۖ وَبِئْسَ الْمَصِيرُ ﴿١٠﴾

10. మరియు ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో మరియు మా సూచన(ఆయాత్)లను అబద్ధాలని నిరాకరిస్తారో, అలాంటి వారు నరకవాసులవుతారు; అందు వారు శాశ్వతంగా ఉంటారు. మరియు అది ఎంత చెడ్డ గమ్యస్థానం!

مَا أَصَابَ مِنْ مُصِيبَةٍ إِلَّا بِإِذْنِ اللَّهِ ۗ وَمَنْ يُؤْمِنْ بِاللَّهِ يَهْدِ قَلْبَهُ ۚ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١١﴾

11. ఏ ఆపద కూడా, అల్లాహ్ అనుమతి లేనిదే సంభవించదు. మరియు ఎవడైతే అల్లాహ్‌ను విశ్వసిస్తాడో, అల్లాహ్ అతని హృదయానికి మార్గదర్శకత్వం చేస్తాడు. మరియు అల్లాహ్‌కు ప్రతివిషయం గురించి బాగా తెలుసు.

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ ۚ فَإِنْ تَوَلَّيْتُمْ فَإِنَّمَا عَلَىٰ رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ ﴿١٢﴾

12. మీరు అల్లాహ్‌కు విధేయులై ఉండండి మరియు సందేశహరుణ్ణి అనుసరించండి. ఒకవేళ మీరు మరలిపోతే, (తెలుసుకోండి) వాస్తవానికి మా సందేశహరుని బాధ్యత కేవలం (మాసందేశాన్ని) మీకు స్పష్టంగా అందజేయటం మాత్రమే!

اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۚ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٣﴾

13. అల్లాహ్! ఆయన తప్ప, మరొక ఆరాధ్యుడు లేడు! మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్ మీదే నమ్మకం ఉంచుకోవాలి!

---

1. చూడండి,11:103. మరియు 56:49-50 పునరుత్థాన దినం, సమావేశదినం ఎందుకు అనబడిందంటే - ఆ రోజు యుగయుగాల ప్రజలందరు ఒకేసారి బ్రతికించి లేపబడతారు. మరియు ఒకేచోట సమావేశపరచబడతారు. అది ఒక పెద్ద మైదానం. ప్రతి ఒక్కడు ఎంతో దూరం వరకు చూడగల్గుతాడు.

www.Quranpdf.blogspot.in

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّ مِنْ اَزْوَاجِكُمْ وَاَوْلَادِكُمْ عَدُوًّا لَّكُمْ فَاحْذَرُوْهُمْ ۚ وَاِنْ تَعْفُوْا وَتَصْفَحُوْا وَتَغْفِرُوْا فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٤﴾

14. ఓ విశ్వాసులారా! నిశ్చయంగా, మీ సహవాసులు (అ'జ్వాజ్) మరియు మీ సంతానంలో మీ శత్రువులుండవచ్చు! కావున మీరు వారిపట్ల జాగ్రత్త వహించండి. కాని ఒకవేళ మీరు వారి అపరాధాన్ని మన్నించి వారిని ఉపేక్షించి వారిని క్షమించితే! నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత (అని తెలుసుకోండి).

اِنَّمَآ اَمْوَالُكُمْ وَاَوْلَادُكُمْ فِتْنَةٌ ۗ وَاللّٰهُ عِنْدَهٗٓ اَجْرٌ عَظِيْمٌ ﴿١٥﴾

15. నిశ్చయంగా, మీ సంపదలు మరియు మీ సంతానం మీ కొరకు ఒక పరీక్ష. మరియు అల్లాహ్! ఆయన దగ్గర గొప్ప ప్రతిఫలం (స్వర్గం) ఉంది.[1]

فَاتَّقُوا اللّٰهَ مَا اسْتَطَعْتُمْ وَاسْمَعُوْا وَاَطِيْعُوْا وَاَنْفِقُوْا خَيْرًا لِّاَنْفُسِكُمْ ۗ وَمَنْ يُّوْقَ شُحَّ نَفْسِهٖ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿١٦﴾

16. కావున మీరు మీ శక్తిమేరకు అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండి, (ఆయన సూచనలను విని), ఆయనకు విధేయులై ఉండండి మరియు (మీ ధనం నుండి) దానం చేస్తే! అది మీ సొంత మేలుకే. మరియు ఎవరైతే తమ హృదయలోభత్వం నుండి రక్షణ పొందుతారో, అలాంటి వారే సాఫల్యం పొందేవారు.[2]

اِنْ تُقْرِضُوا اللّٰهَ قَرْضًا حَسَنًا يُّضٰعِفْهُ لَكُمْ وَيَغْفِرْ لَكُمْ ۗ وَاللّٰهُ شَكُوْرٌ حَلِيْمٌ ﴿١٧﴾

17. ఒకవేళ మీరు అల్లాహ్‌కు అప్పుగా మంచి అప్పుఇస్తే, ఆయన దానిని ఎన్నోరెట్లు పెంచి తిరిగి మీకు ప్రసాదిస్తాడు మరియు మిమ్మల్ని క్షమిస్తాడు. వాస్తవానికి అల్లాహ్ కృతజ్ఞతలను ఆమోదించేవాడు సహనశీలుడు.

عٰلِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿١٨﴾

18. ఆయన అగోచర మరియు గోచర విషయాలన్నీ బాగా తెలిసినవాడు, అపార శక్తి సంపన్నుడు, మహా వివేకవంతుడు. (3/4)

---

1. ఇటువంటి వాక్యానికై చూడండి, 8:28.

2. ఇట్టి వాక్యానికై చూడండి, 59:9.

www.Quranpdf.blogspot.in

65. సూరహ్ అ'త్-'తలాఖ్

سُوْرَةُ الطَّلَاقِ

అ'త్-'తలాఖు: విడాకులు. ఈ విషయం **1-7** ఆయతులలో వివరించబడింది. ఇది, ఈ సమూహపు 10 మదీనా చిన్న చిన్న సూరాహ్‌లలో 9వది. దాదాపు 6వ హి'జ్రీలో అవతరింపజేయబడింది. ఇందులో **12** ఆయతులు ఉన్నాయి. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'విడాకులు అల్లాహ్ (సు.తా.) దృష్టిలో అనుమతింపబడిన వాటిలో అత్యంత అయిష్టకరమైన విషయం.' (అబూ-దావూద్, 'అబ్దుల్లాహ్ బిన్-'ఉమర్ కథనం). చూడండి, 2:228-233.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ إِذَا طَلَّقْتُمُ ٱلنِّسَآءَ فَطَلِّقُوهُنَّ لِعِدَّتِهِنَّ وَأَحْصُوا۟ ٱلْعِدَّةَ ۖ وَٱتَّقُوا۟ ٱللَّهَ رَبَّكُمْ ۖ لَا تُخْرِجُوهُنَّ مِنۢ بُيُوتِهِنَّ وَلَا يَخْرُجْنَ إِلَّآ أَن يَأْتِينَ بِفَٰحِشَةٍ مُّبَيِّنَةٍ ۚ وَتِلْكَ حُدُودُ ٱللَّهِ ۚ وَمَن يَتَعَدَّ حُدُودَ ٱللَّهِ فَقَدْ ظَلَمَ نَفْسَهُۥ ۚ لَا تَدْرِى لَعَلَّ ٱللَّهَ يُحْدِثُ بَعْدَ ذَٰلِكَ أَمْرًا ①

1. * ఓ ప్రవక్తా! మీరు స్త్రీలకు విడాకులు ('తలాఖ్) ఇచ్చేటప్పుడు వారికి, వారి నిర్ణీత గడువు('ఇద్దత్)తో విడాకులివ్వండి. మరియు ఆ గడువును ఖచ్చితంగా లెక్కపెట్టండి.[1] మరియు మీ ప్రభువైన అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి. వారు బహిరంగంగా అశ్లీల చేష్టలకు పాల్పడితే తప్ప, మీరు వారిని వారి ఇండ్లనుండి వెడలగొట్టకండి మరియు వారు కూడా స్వయంగా వెళ్ళిపోకూడదు.[2] మరియు ఇవి అల్లాహ్ నిర్ణయించిన హద్దులు. మరియు ఎవడైతే అల్లాహ్ (నిర్ణయించిన) హద్దులను అతిక్రమిస్తాడో వాస్తవానికి వాడు తనకు తానే అన్యాయం చేసుకున్నట్లు. నీకు తెలియదు,

1. నిర్ణీతగడువుతో అంటే గడువు ప్రారంభం కాగల సమయంలో, నిర్ణీతగడువు లోపల ఆమెతో రాజీపడే అవకాశం ఉండేరీతిలో విడాకులివ్వాలి. ఇబ్నె ఉమర్ (ర'ది.'అ.) తన భార్యకు ఋతుస్రావకాలం (బహిష్ఠు సమయం)లో విడాకులిస్తే దైవప్రవక్త ('స'అస) క్రోధితులయ్యారు. స్త్రీలు పరిశుద్ధులుగా ఉన్నకాలంలో వారితో లైంగిక సంబంధం చేయకముందు విడాకులివ్వాలి అని బోధించారు, ('స. బు'ఖారీ). ఇక్కడ పేర్కొన్న 'హదీస్' ఈ ఆయత్ వెలుగులో ఉంది. ఆ గడువును ఖచ్చితంగా లెక్కపెట్టాలి.

2. 'ఇద్దత్ కాలం పూర్తిఅయ్యే వరకు స్త్రీలు తమ భర్త ఇంటిలోనే ఉండాలి. భర్త ఆమె అన్న వస్త్రాల ఖర్చులు భరించాలి.

www.Quranpdf.blogspot.in

బహుశా! దాని తరువాత అల్లాహ్ ఏదైనా క్రొత్తమార్గం చూపించవచ్చు![1]

فَإِذَا بَلَغْنَ أَجَلَهُنَّ فَأَمْسِكُوهُنَّ بِمَعْرُوفٍ أَوْ فَارِقُوهُنَّ بِمَعْرُوفٍ وَأَشْهِدُوا ذَوَيْ عَدْلٍ مِّنكُمْ وَأَقِيمُوا الشَّهَادَةَ لِلَّهِ ذَٰلِكُمْ يُوعَظُ بِهِ مَن كَانَ يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَمَن يَتَّقِ اللَّهَ يَجْعَل لَّهُ مَخْرَجًا ۝

2. ఇక వారి నిర్ణీత గడువు ముగిసినప్పుడు, వారిని ధర్మప్రకారంగా (వివాహబంధంలో) ఉంచుకోండి, లేదా ధర్మప్రకారంగా వారిని విడిచిపెట్టండి. మరియు మీలో న్యాయవంతులైన ఇద్దరు వ్యక్తులను సాక్షులుగా పెట్టుకోండి. మరియు అల్లాహ్ కొరకు సాక్ష్యం సరిగ్గాఇవ్వండి. అల్లాహ్‌ను మరియు అంతిమ దినమును విశ్వసించే ప్రతివ్యక్తికొరకు, ఈ విధమైన ఉపదేశమివ్వబడుతోంది. మరియు అల్లాహ్ యందు భయభక్తులు గలవానికి, ఆయన ముక్తిమార్గం చూపుతాడు.

وَيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا يَحْتَسِبُ وَمَن يَتَوَكَّلْ عَلَى اللَّهِ فَهُوَ حَسْبُهُ إِنَّ اللَّهَ بَالِغُ أَمْرِهِ قَدْ جَعَلَ اللَّهُ لِكُلِّ شَيْءٍ قَدْرًا ۝

3. మరియు ఆయన, అతనికి, అతడు ఊహించని దిక్కునుండి జీవనోపాధిని ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ మీద నమ్మకం ఉంచుకున్నవానికి ఆయనే చాలు. నిశ్చయంగా, అల్లాహ్ తన పని పూర్తిచేసి తీరుతాడు. వాస్తవానికి, అల్లాహ్ ప్రతిదానికి దాని విధి (ఖద్ర్) నిర్ణయించి ఉన్నాడు.

وَاللَّائِي يَئِسْنَ مِنَ الْمَحِيضِ مِن نِّسَائِكُمْ إِنِ ارْتَبْتُمْ

4. మరియు మీ స్త్రీలు ఋతుస్రావపు వయస్సు గడిచిపోయిన వారైతే లేక మీకు

---

1. అంటే అల్లాహ్ (సు.తా.) వారిమధ్య మళ్ళీ ప్రేమ కలిగించవచ్చు మరియు వారు తిరిగి తమ వివాహబంధాన్ని స్థిరపరచుకోవచ్చు! అందుకే ఒకసారి ఒకే విడాకులివ్వడం ప్రోత్సహించబడింది. మరియు చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం ప్రకారం-ఈ ఆయత్ వెలుగులో-మూడు విడాకులు ఒకేసారిఇవ్వడం నిషేధింపబడింది. ఎందుకంటే మొదటి మరియు రెండవ విడాకు తరువాత వివాహాన్ని తిరిగి స్థిరపరచుకోవచ్చు! (ఫ'త్హ్ అల్-ఖదీర్). ఒక స్త్రీకి అంతకుముందు రెండువిడాకులివ్వబడి ఆతరువాత మూడవవిడాకు ఇస్తే! అప్పుడు ఆమె తనభర్త ఇంట్లో ఉండజాలదు. మరియు అలాంటి పరిస్థితిలో, ఆమె మరొకపురుషుణ్ణి వివాహమాడకముందు, తిరిగి తనమొదటిభర్తతో వివాహంకూడా చేసుకోజాలదు. ఇది ఫాతిమబిన్తెఖైస్(ర. 'అన్హా)కు జరిగిన విషయంతో స్పష్టమవుతోంది. ఆమెభర్త ఆమెకు మూడవసారి విడాకులిచ్చిన తరువాత ఆమె తనభర్త ఇంటినుండి వెళ్ళిపోవటానికి నిరాకరించింది. అప్పుడావిషయం దైవప్రవక్త('స'అస) దగ్గరికి వస్తే అతనామెను, తన భర్తఇల్లు విడవమని ఆజ్ఞాపించారు,(అ'హ్మద్, నసాయీ').

www.Quranpdf.blogspot.in

فَعِدَّتُهُنَّ ثَلٰثَةُ اَشْهُرٍ وَّالّٰٓـِٔيْ لَمْ يَحِضْنَ ۭ وَاُولَاتُ الْاَحْمَالِ اَجَلُهُنَّ اَنْ يَّضَعْنَ حَمْلَهُنَّ ۭ وَمَنْ يَّتَّقِ اللّٰهَ يَجْعَلْ لَّهٗ مِنْ اَمْرِهٖ يُسْرًا ۝

దానిని గురించి ఎలాంటి అనుమానం ఉంటే; లేక వారి ఋతుస్రావం ఇంకా ప్రారంభం కాని వారైతే, అలాంటి వారి గడువు మూడు మాసాలు.[1] మరియు గర్భవతులైన స్త్రీల గడువు వారి కాన్పు అయ్యేవరకు.[2] మరియు అల్లాహ్‌పట్ల భయభక్తులు గలవానికి ఆయన, అతని వ్యవహారంలో సౌలభ్యం కలిగిస్తాడు.

ذٰلِكَ اَمْرُ اللّٰهِ اَنْزَلَهٗٓ اِلَيْكُمْ ۭ وَمَنْ يَّتَّقِ اللّٰهَ يُكَفِّرْ عَنْهُ سَيِّاٰتِهٖ وَيُعْظِمْ لَهٗٓ اَجْرًا ۝

5. ఇది అల్లాహ్ ఆజ్ఞ, ఆయన దానిని మీపై అవతరింపజేశాడు. మరియు ఎవడైతే అల్లాహ్‌పట్ల భయభక్తులు కలిగిఉంటాడో, ఆయన అతని పాపాలను తొలగిస్తాడు. మరియు అతని ప్రతిఫలాన్ని అధికంచేస్తాడు.

اَسْكِنُوْهُنَّ مِنْ حَيْثُ سَكَنْتُمْ مِّنْ وُّجْدِكُمْ وَلَا تُضَاۗرُّوْهُنَّ لِتُضَيِّقُوْا عَلَيْهِنَّ ۭ وَاِنْ كُنَّ اُولَاتِ حَمْلٍ فَاَنْفِقُوْا عَلَيْهِنَّ حَتّٰى يَضَعْنَ حَمْلَهُنَّ ۚ فَاِنْ اَرْضَعْنَ لَكُمْ فَاٰتُوْهُنَّ اُجُوْرَهُنَّ ۚ وَاْتَمِرُوْا بَيْنَكُمْ بِمَعْرُوْفٍ ۚ وَاِنْ تَعَاسَرْتُمْ فَسَتُرْضِعُ لَهٗٓ اُخْرٰى ۝

6. (నిర్ణీత గడువు కాలంలో) మీ శక్తి మేరకు, మీరు నివసించేచోటనే, వారిని కూడా నివసించనివ్వండి. మరియు వారిని ఇబ్బందులకు గురిచేయడానికి వారిని బాధించకండి. మరియు వారు గర్భవతులైతే, వారు ప్రసవించేవరకు వారిమీద ఖర్చుపెట్టండి. ఒకవేళ వారు మీ బిడ్డలకు పాలు పడుతున్నట్లైతే వారికి వారి ప్రతిఫలం ఇవ్వండి. దాని కొరకు మీరు ధర్మసమ్మతంగా మీ మధ్య సంప్రదింపులు చేసుకోండి. ఒకవేళ మీకు దాని (పాలిచ్చే) విషయంలో ఇబ్బందులు కలిగితే, (తండ్రి) మరొక స్త్రీతో (బిడ్డకు) పాలిప్పించవచ్చు!

لِيُنْفِقْ ذُوْ سَعَةٍ مِّنْ سَعَتِهٖ ۭ وَمَنْ قُدِرَ عَلَيْهِ رِزْقُهٗ

7. సంపన్నుడైన వ్యక్తి తన ఆర్థిక స్తోమత ప్రకారం ఖర్చుపెట్టాలి. మరియు

---

1. ఋతుస్రావం ప్రారంభంకాని స్త్రీలకు మరియు ఋతుస్రావం ఆగిపోయిన స్త్రీలకు వేచి ఉండే గడువు మూడునెలలు.

2. గర్భవతులైన స్త్రీల గడువు - విడాకులివ్వబడినా లేక భర్తమరణించినా - ప్రసవించే వరకు! అలాంటి ప్రసవం విడాకుల తరువాత లేక భర్త మరణించిన రెండవరోజే అయినా సరే! ఈ విషయం 'హదీస్'లలో కూడా ఉంది. (బు'ఖారీ, ముస్లిం). ఇతర స్త్రీలు భర్త మరణించిన తరువాత నాలుగు మాసాల పదిరోజులు వేచిఉండాలి. (2:234).

www.Quranpdf.blogspot.in

فَلْيُنْفِقْ مِمَّآ اٰتٰىهُ اللّٰهُ ۚ لَا يُكَلِّفُ اللّٰهُ نَفْسًا اِلَّا مَآ اٰتٰىهَا ۚ سَيَجْعَلُ اللّٰهُ بَعْدَ عُسْرٍ يُّسْرًا ۝

తక్కువ జీవనోపాధి గలవ్యక్తి అల్లాహ్ తనకు ప్రసాదించిన విధంగా ఖర్చుపెట్టాలి. అల్లాహ్ ఏ వ్యక్తిపై కూడా అతనికి ప్రసాదించిన దానికంటే మించిన భారం వేయడు.[1] అల్లాహ్ కష్టం తరువాత సుఖం కూడా కలిగిస్తాడు.

وَكَاَيِّنْ مِّنْ قَرْيَةٍ عَتَتْ عَنْ اَمْرِ رَبِّهَا وَرُسُلِهٖ فَحَاسَبْنٰهَا حِسَابًا شَدِيْدًا ۙ وَّعَذَّبْنٰهَا عَذَابًا نُّكْرًا ۝

8. మరియు ఎన్నో నగరవాసులు, తమ ప్రభువు మరియు ఆయన ప్రవక్తల ఆజ్ఞలను తిరస్కరించారు. అప్పుడు మేము వాటి ప్రజల నుండి కఠినంగా లెక్క తీసుకున్నాము. మరియు వారికి తీవ్రమైన శిక్షను సిద్ధపరిచాము.

فَذَاقَتْ وَبَالَ اَمْرِهَا وَكَانَ عَاقِبَةُ اَمْرِهَا خُسْرًا ۝

9. కావున వారు తమ వ్యవహారాల దుష్ఫలితాన్ని రుచిచూశారు.[2] మరియు వారి వ్యవహారాల పర్యవసానం నష్టమే!

اَعَدَّ اللّٰهُ لَهُمْ عَذَابًا شَدِيْدًا ۙ فَاتَّقُوا اللّٰهَ يٰٓاُولِى الْاَلْبَابِ ۚ الَّذِيْنَ اٰمَنُوْا ۚ قَدْ اَنْزَلَ اللّٰهُ اِلَيْكُمْ ذِكْرًا ۝

10. అల్లాహ్ వారి కొరకు కఠినమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు. కావున విశ్వాసులైన బుద్ధిమంతులారా! అల్లాహ్‌పట్ల భయభక్తులు కలిగి ఉండండి. వాస్తవానికి అల్లాహ్ మీ వద్దకు హితబోధను (ఖుర్ఆన్‌ను) అవతరింపజేశాడు.

رَّسُوْلًا يَّتْلُوْا عَلَيْكُمْ اٰيٰتِ اللّٰهِ مُبَيِّنٰتٍ لِّيُخْرِجَ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ مِنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ۗ وَمَنْ يُّؤْمِنْ بِاللّٰهِ وَيَعْمَلْ صَالِحًا يُّدْخِلْهُ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ۗ قَدْ اَحْسَنَ اللّٰهُ لَهٗ رِزْقًا ۝

11. ఒక ప్రవక్తను కూడా! అతను మీకు స్పష్టమైన అల్లాహ్ సూచన(ఆయాత్)లను వినిపిస్తున్నాడు.[3] అది, విశ్వసించి సత్కార్యాలు చేసేవారిని అంధకారాల నుండి వెలుగులోనికి తీసుకురావటానికి. మరియు అల్లాహ్‌ను విశ్వసించి సత్కార్యాలు చేసేవారిని, ఆయన క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. అక్కడ వారు శాశ్వతంగా కలకాలం ఉంటారు. వాస్తవానికి అల్లాహ్ అలాంటి వ్యక్తి కొరకు ఉత్తమ జీవనోపాధిని ప్రసాదించాడు.

---

1. చూడండి, 2:233.

2. చూడండి, 64:5.

3. ఇక్కడ ప్రవక్త అంటే ము'హమ్మద్ ('స'అస).

www.Quranpdf.blogspot.in

اَللّٰهُ الَّذِىۡ خَلَقَ سَبۡعَ سَمٰوٰتٍ وَّمِنَ الۡاَرۡضِ مِثۡلَهُنَّ ؕ
يَتَنَزَّلُ الۡاَمۡرُ بَيۡنَهُنَّ لِتَعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىۡءٍ
قَدِيۡرٌ ۙ وَّاَنَّ اللّٰهَ قَدۡ اَحَاطَ بِكُلِّ شَىۡءٍ عِلۡمًا ﴿۱۲﴾

12. అల్లాహ్‌యే సప్తాకాశాలను మరియు వాటిని పోలిన భూమండలాన్ని సృష్టించి, వాటి మధ్య ఆయన తన ఆదేశాలను అవతరింప జేస్తూ వుంటాడు. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు మరియు వాస్తవానికి అల్లాహ్ తన జ్ఞానంతో ప్రతిదానిని పరివేష్టించి వున్నాడని మీరు తెలుసుకోవటానికి. (7/8)

www.Quranpdf.blogspot.in

66. సూరహ్ అత్-త'హ్రీమ్

سُورَةُ التَّحْرِيمِ

అత్-'త'హ్రీము: నిషేధించటం. ఈ చిన్నచిన్న మదీనాసూరాహ్(57-66)లలో ఇది 10వది మరియు చివరిది. ఇది దాదాపు 7వహిజ్రీలో మదీనాలో అవతరింపజేయబడింది. దీని పేరు మొదటి ఆయత్‌లోనే వచ్చింది. ఇందులో **12** ఆయతులున్నాయి.

దైవప్రవక్త ('స'అస) తమ భార్యలలో ఒకామె 'జైనబ్ బింతె జ'హష్ (ర.'అన్హా) ఇంటికి పోయినప్పుడు, అక్కడ తేనె త్రాగేవారు మరియు అక్కడ కొంత ఎక్కువ కాలం ఆగేవారు. ఈ విషయం 'ఆయి'షహ్ మరియు 'హ'ఫ్స(ర.'అన్హా)లకు, సహించరానిదయ్యింది. ఈ విషయాన్ని వారు మాన్పించదలచి, ఒకరోజు దైవప్రవక్త ('స'అస), 'జైనబ్ బింతె జ'హష్ (ర.'అన్హా), ఇంటినుండి వారిలో ఒకామె ఇంటికి రాగానే ఆమె: 'ఓ దైవప్రవక్త ('స'అస) మీ నోటినుండి మ'గాఫీర్ (దుర్వాసన గల ఒకపువ్వు) వాసన వస్తుందేమిటీ?' అని అన్నది. దానికి దైవప్రవక్త ('స'అస): 'నేను తేనె మాత్రమే త్రాగాను! అల్లాహ్ (సు.తా.) సాక్షిగా ఇకముందు నేను తేనె త్రాగను.' అని దానిని తమపై నిషేధించుకున్నారు. ఆ సందర్భంలో ఈ ఆయతులు అవతరింపజేయబడ్డాయి, ('స'హీ'హ్ బు'ఖారీ).

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ لِمَ تُحَرِّمُ مَآ أَحَلَّ ٱللَّهُ لَكَۖ تَبۡتَغِي مَرۡضَاتَ أَزۡوَٰجِكَۚ وَٱللَّهُ غَفُورٞ رَّحِيمٞ ١

1. * ఓ ప్రవక్తా! అల్లాహ్ నీకు ధర్మసమ్మతం చేసిన దానిని నీవు ఎందుకు నిషేధించు కుంటున్నావు?[1] నీవు నీ భార్యల ప్రసన్నతను కోరుతున్నావా? మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

قَدۡ فَرَضَ ٱللَّهُ لَكُمۡ تَحِلَّةَ أَيۡمَٰنِكُمۡۚ وَٱللَّهُ مَوۡلَىٰكُمۡۖ وَهُوَ ٱلۡعَلِيمُ ٱلۡحَكِيمُ ٢

2. వాస్తవానికి అల్లాహ్ మీ ప్రమాణాల పరిహారపద్ధతి మీకు నిర్దేశించాడు.[2] మరియు అల్లాహ్‌యే మీ యజమాని. మరియు ఆయన సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَإِذۡ أَسَرَّ ٱلنَّبِيُّ إِلَىٰ بَعۡضِ أَزۡوَٰجِهِۦ حَدِيثٗا فَلَمَّا

3. మరియు (జ్ఞాపకం చేసుకోండి) ప్రవక్త

1. ఈ ఆయత్ ద్వారా విశదమయ్యేదేమిటంటే దైవప్రవక్త ('స'అస)కు కూడా అల్లాహ్ (సు.తా.) 'హలాల్ చేసిన దానిని 'హరాం చేసే అధికారం లేదు.

2. ప్రమాణాలకు పరిహారం ఇచ్చే విధానానికై చూడండి, 5:89. దైవప్రవక్త ('స'అస) కూడా పై ఆయత్ అవతరింపజేయబడిన తరువాత అదే విధంగా పరిహారం ఇచ్చారు, (ఫ'త్హ్ అల్-ఖదీర్) ఇంకా చూడండి, 2:224.

www.Quranpdf.blogspot.in

نَبَّأَتۡ بِهِۦ وَأَظۡهَرَهُ ٱللَّهُ عَلَيۡهِ عَرَّفَ بَعۡضَهُۥ وَأَعۡرَضَ عَنۢ بَعۡضٖۖ فَلَمَّا نَبَّأَهَا بِهِۦ قَالَتۡ مَنۡ أَنۢبَأَكَ هَٰذَاۖ قَالَ نَبَّأَنِيَ ٱلۡعَلِيمُ ٱلۡخَبِيرُ ۝٣

తన భార్యలలో ఒకామెకు[1] రహస్యంగా ఒక విషయం చెప్పగా ఆమె దానిని (ఆ రహస్యాన్ని) మరొకామెకు[2] చెప్పింది మరియు అల్లాహ్ అతనికి (ప్రవక్తకు) ఆ విషయాన్ని తెలియజేశాడు. (వాస్తవానికి) అతను (ప్రవక్త) ఆ విషయాన్ని (మొదటి) ఆమెకు కొంత తెలిపి, మరికొంత తెలుపలేదు. ఇక అతను (ప్రవక్త, మొదటి) ఆమెకు దానిని (రహస్యం బయటపడిన సంగతిని) తెలిపినప్పుడు, ఆమె (ఆశ్చర్యపోతూ) అతనితో ఇలా అడిగింది: "ఇది నీకు ఎవరు తెలిపారు?" అతను జవాబిచ్చాడు: "నాకు ఈ విషయం ఆ సర్వజ్ఞుడు, ఆ సర్వం తెలిసినవాడు తెలిపాడు."[3]

إِن تَتُوبَآ إِلَى ٱللَّهِ فَقَدۡ صَغَتۡ قُلُوبُكُمَاۖ وَإِن تَظَٰهَرَا عَلَيۡهِ فَإِنَّ ٱللَّهَ هُوَ مَوۡلَىٰهُ وَجِبۡرِيلُ وَصَٰلِحُ ٱلۡمُؤۡمِنِينَۖ وَٱلۡمَلَٰٓئِكَةُ بَعۡدَ ذَٰلِكَ ظَهِيرٌ ۝٤

4. (ఆ ఇద్దరు స్త్రీలతో ఇలా అనబడింది): "ఒకవేళ మీరిద్దరూ అల్లాహ్ వైపునకు పశ్చాత్తాపంతో మరలితే (అది మీ మేలుకే), వాస్తవానికి మీ ఇద్దరి హృదయాలు (ఋజుమార్గం నుండి) తొలగిపోయాయి. ఒకవేళ మీరిద్దరు ప్రవక్తకు విరోధంగా పోతే! నిశ్చయంగా, అల్లాహ్ అతని సంరక్షకుడు మరియు జిబ్రీల్ మరియు సత్పురుషులైన విశ్వాసులు అతని (సహాయకులు). మరియు దేవదూతలందరు కూడా అతని సహాయకులని (తెలుసుకోండి).

عَسَىٰ رَبُّهُۥٓ إِن طَلَّقَكُنَّ أَن يُبۡدِلَهُۥٓ أَزۡوَٰجًا خَيۡرٗا مِّنكُنَّ مُسۡلِمَٰتٖ مُّؤۡمِنَٰتٖ قَٰنِتَٰتٖ تَٰٓئِبَٰتٍ عَٰبِدَٰتٖ سَٰٓئِحَٰتٖ ثَيِّبَٰتٖ وَأَبۡكَارٗا ۝٥

5. "ఒకవేళ అతను (ము'హమ్మద్) మీ అందరికీ విడాకులిస్తే! అల్లాహ్, మీకు బదులుగా, మీకంటే మంచి భార్యలను, అతనికి (ప్రవక్తకు) ప్రసాదించగలడు! వారు మంచి ముస్లింలు, విశ్వాసులు, భక్తిపరులు, పశ్చాత్తాపపడేవారు,

1. 'హఫ్స (ర.'అన్హా).

2. 'ఆయి'షహ్ (ర.'అన్హా).

3. ఖుర్ఆన్ మాత్రమే కాక ఇతరవిషయాలు కూడా దైవప్రవక్త ('స'అస)కు దివ్యజ్ఞానం ద్వారా తెలియజేయబడేవి.

www.Quranpdf.blogspot.in

(అల్లాహ్‌ను) ఆరాధించేవారు, వలసపోయే (ఉపవాసాలు చేసే)[1] వారు అయిన విధవలు లేదా కన్యలు అయిఉంటారు!''[2]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ قُوٓا۟ أَنفُسَكُمْ وَأَهْلِيكُمْ نَارًا
وَقُودُهَا ٱلنَّاسُ وَٱلْحِجَارَةُ عَلَيْهَا مَلَٰٓئِكَةٌ غِلَاظٌ
شِدَادٌ لَّا يَعْصُونَ ٱللَّهَ مَآ أَمَرَهُمْ
وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ ۝٦

6. ఓ విశ్వాసులారా! మీరు మిమ్మల్ని మరియు మీ కుటుంబంవారిని, మానవులు మరియు రాళ్ళు ఇంధనం కాబోయే నరకాగ్ని నుండి కాపాడుకోండి![3] దానిపై ఎంతో బలిష్ఠులూ, కఠినులూ అయిన దేవదూతలు నియమింపబడి ఉంటారు. వారు అల్లాహ్ ఇచ్చిన ఆజ్ఞను ఉల్లంఘించరు మరియు వారికిచ్చిన ఆజ్ఞలనే నెరవేరుస్తూ ఉంటారు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ كَفَرُوا۟ لَا تَعْتَذِرُوا۟ ٱلْيَوْمَ ۖ إِنَّمَا
تُجْزَوْنَ مَا كُنتُمْ تَعْمَلُونَ ۝٧

7. ఓ సత్యతిరస్కారులారా! ఈ రోజు మీరు సాకులుచెప్పకండి. నిశ్చయంగా, మీరు చేస్తూఉండిన కర్మలకు, తగిన ప్రతిఫలమే మీకు ఇవ్వబడుతోంది.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ تُوبُوٓا۟ إِلَى ٱللَّهِ تَوْبَةً نَّصُوحًا
عَسَىٰ رَبُّكُمْ أَن يُكَفِّرَ عَنكُمْ سَيِّـَٔاتِكُمْ وَيُدْخِلَكُمْ
جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ يَوْمَ لَا يُخْزِى ٱللَّهُ
ٱلنَّبِىَّ وَٱلَّذِينَ ءَامَنُوا۟ مَعَهُۥ ۖ نُورُهُمْ يَسْعَىٰ بَيْنَ أَيْدِيهِمْ

8. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ వైపునకు మనఃపూర్వకమైన పశ్చాత్తాపంతో, క్షమాపణ కొరకు మరలితే![4] మీ ప్రభువు మీ పాపాలను తొలగించి, మిమ్మల్ని క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గ వనాలలో ప్రవేశింపజేస్తాడు;

---

1. సాఇ''హాత్‌కై చూడండి, 9:112.

2. దైవప్రవక్త ('స'అస) భార్య (ర.'అన్హుమ్)లలో కేవలం 'ఆయి'షహ్ (ర.'అన్హా) మాత్రమే కన్య, 'జైనబ్ బిన్తె జహష్ (ర.'అన్హా) విడాకురాలు మరియు మిగతా భార్యలందరూ విధవలు. అతను ఏ భార్యకు కూడా విడాకులివ్వలేదు.

3. ఇక్కడ విశ్వాసులతో: 'మీరు మీ ఇంటి వారికి ఇస్లాం బోధించండి మరియు సద్వర్తనులుగా ఉండటానికి తగిన శిక్షణ ఇవ్వండి. బిడ్డ ఏడు సంవత్సరాల వాడు అయినప్పుడు నమా'జ్ చేయటానికి ప్రోత్సహించండి. పదిసంవత్సరాల వయస్సులో నమా'జ్ చేయకుంటే శిక్షించండి.' (అబూదావూద్, తిర్మిజీ'). ఇదే విధంగా ఉపవాసాల కోసం మరియు మంచి పనుల కోసం ప్రోత్సహించండి. నరకానికై చూడండి, 74:27.

4. మనఃపూర్వక పశ్చాత్తాపం అంటే: 1) తాము చేసిన పాపాన్ని వదులుకోవాలి. 2) అల్లాహ్ (సు.తా.) ముందు వినమ్రులై పశ్చాత్తాపపడాలి. 3) మరల దానిని చేయకుండా ఉండాలి. 4) ఒకవేళ దాని సంబంధం మానవులతో ఉంటే, ఎవరి హక్కుకు హాని కలిగిందో, అతనితో క్షమాపణ కోరుకోవాలి. కేవలం నోటితో పశ్చాత్తాపపడితే సరిపోదు.

www.Quranpdf.blogspot.in

وَبِأَيْمَانِهِمْ يَقُولُونَ رَبَّنَآ أَتْمِمْ لَنَا نُورَنَا وَاغْفِرْ لَنَآ ۖ
إِنَّكَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿٨﴾

ఆ రోజు అల్లాహ్ తన ప్రవక్తను మరియు అతనితో పాటు విశ్వసించిన వారిని అవమానంపాలు చేయడు. వారి కాంతి, వారి ముందు మరియు వారి కుడివైపు నుండి ప్రసరిస్తూ ఉంటుంది.[1] వారు ఇలా ప్రార్థిస్తారు: ''ఓ మా ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణంచేయి మరియు మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా, నీవే ప్రతిదీ చేయగల సమర్థుడవు!''

يَٰٓأَيُّهَا ٱلنَّبِىُّ جَٰهِدِ ٱلْكُفَّارَ وَٱلْمُنَٰفِقِينَ وَٱغْلُظْ
عَلَيْهِمْ ۚ وَمَأْوَىٰهُمْ جَهَنَّمُ ۖ وَبِئْسَ ٱلْمَصِيرُ ﴿٩﴾

9. ఓ ప్రవక్తా! నీవు సత్యతిరస్కారులతో మరియు కపటవిశ్వాసులతో ధర్మయుద్ధం చెయ్యి. మరియు వారి విషయంలో కఠినంగా వ్యవహరించు. మరియు వారి ఆశ్రయం నరకమే! అది అతిచెడ్డ గమ్యస్థానం.[2]

ضَرَبَ ٱللَّهُ مَثَلًا لِّلَّذِينَ كَفَرُوا۟ ٱمْرَأَتَ نُوحٍ
وَٱمْرَأَتَ لُوطٍ ۖ كَانَتَا تَحْتَ عَبْدَيْنِ مِنْ عِبَادِنَا
صَٰلِحَيْنِ فَخَانَتَاهُمَا فَلَمْ يُغْنِيَا عَنْهُمَا مِنَ ٱللَّهِ
شَيْـًٔا وَقِيلَ ٱدْخُلَا ٱلنَّارَ مَعَ ٱلدَّٰخِلِينَ ﴿١٠﴾

10. సత్యతిరస్కారుల విషయంలో అల్లాహ్ నూ'హ్ భార్య మరియు లూ'త్ భార్యల ఉదాహరణలను ఇచ్చాడు.[3] ఆ ఇద్దరు స్త్రీలు మా సత్పురుషులైన మా ఇద్దరు దాసుల (వివాహ) బంధంలో ఉండిరి. కాని ఆ ఇద్దరు స్త్రీలు వారిద్దరిని మోసగించారు. కావున వారిద్దరు, ఆ ఇద్దరు స్త్రీల విషయంలో అల్లాహ్ ముందు (పరలోకంలో) ఏ విధంగాను సహాయపడలేరు.[4] మరియు (తీర్పు దినమున) వారితో: ''నరకాగ్నిలో ప్రవేశించే వారితో సహా మీరిద్దరు స్త్రీలు కూడా ప్రవేశించండి!'' అని చెప్పబడుతుంది.

---

1. చూడండి, 57:12-13.

2. చూడండి, 9:73 సత్యతిరస్కారుల మరియు కపటవిశ్వాసుల గమ్యస్థానం నరకమే!

3. లూ'త్ ('అ.స.) భార్య విషయానికై చూడండి, 7:83 మరియు 11:81. నూ'హ్ ('అ.స.) భార్యను గురించి కేవలం ఇక్కడ మాత్రమే చెప్పబడింది. వీరిద్దరు చెడునడవడిక, చెడుచరిత్రవారు కారు, కానీ సత్యతిరస్కారులు.

4. సత్యతిరస్కారులు దగ్గరి బంధువులైనా వారితో సంబంధాలు తెంపుకోవాలి. చూడండి, 11:46.

www.Quranpdf.blogspot.in

وَضَرَبَ اللّٰهُ مَثَلًا لِّلَّذِيْنَ اٰمَنُوا امْرَاَتَ فِرْعَوْنَ ۘ اِذْ قَالَتْ رَبِّ ابْنِ لِيْ عِنْدَكَ بَيْتًا فِي الْجَنَّةِ وَنَجِّنِيْ مِنْ فِرْعَوْنَ وَعَمَلِهٖ وَنَجِّنِيْ مِنَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ۙ﴿١١﴾

11. మరియు అల్లాహ్, విశ్వసించిన వారిలో ఫిర్'ఔన్ భార్యను ఉదాహరణగా పేర్కొన్నాడు.[1] ఆమె ఇలా అన్న విషయం (జ్ఞాపకం చేసుకోండి): "ఓ నా ప్రభూ! నా కొరకు నీ వద్ద స్వర్గంలో ఒక గృహాన్ని నిర్మించు! మరియు నన్ను, ఫిర్'ఔన్ మరియు అతని చేష్టలనుండి కాపాడు మరియు నన్ను ఈ దుర్మార్గ జాతివారి నుండి కాపాడు."

وَمَرْيَمَ ابْنَتَ عِمْرٰنَ الَّتِيْٓ اَحْصَنَتْ فَرْجَهَا فَنَفَخْنَا فِيْهِ مِنْ رُّوْحِنَا وَصَدَّقَتْ بِكَلِمٰتِ رَبِّهَا وَكُتُبِهٖ وَكَانَتْ مِنَ الْقٰنِتِيْنَ ﴿١٢﴾

12. మరియు 'ఇమ్రాన్ కుమార్తె మర్యమ్‌ను[2] (కూడా ఉదాహరణగా పేర్కొన్నాడు) ఆమె తన శీలాన్ని కాపాడుకున్నది. మరియు మేము ఆమెలోకి మా (తరపు నుండి) జీవం (ఆత్మ) ఊదాము.[3] మరియు ఆమె తన ప్రభువు సమాచారాలను మరియు ఆయన గ్రంథాలను, సత్యాలని ధృవపరిచింది మరియు ఆమె భక్తిపరులలో చేరిపోయింది.[4]

---

1. చూడండి, 28:9.

2. చూడండి, 3:33.

3. చూడండి, 21:91.

4. స్త్రీలందరిలో 'ఖదీజా బింత్ 'ఖువైలిద్, ఫాతిమా, మర్యం మరియు ఫిర్'ఔన్ భార్య ఆసియహ్ (ర'ది.'అన్హుమ్)లు, అతి ఉత్తమమైన వారు. (ముస్నద్ అ'హ్మద్). మరొక 'హదీస్': చాలామంది పురుషులు పరిపూర్ణతకు చేరుకున్నారు. కాని స్త్రీలలో కేవలం ఫిర్'ఔన్ భార్య ఆసియహ్ మరియు 'ఇమ్రాన్ కూతురు మర్యం (ర'ది.'అన్హుమ్)లు పరిపూర్ణతకు చేరుకున్నారు. మరియు 'ఆయి'షహ్ (ర.'అన్హా) యొక్క ఔన్నత్యం ఇతర స్త్రీలపై స'రీద్‌కు ఇతర ఆహారంపై ఉన్నట్లు ఉంది. ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

67. సూరహ్ అల్-ముల్క్

سُورَةُ المُلْك

ఇంతవరకు 14/15వ వంతు ఖుర్ఆన్ పూర్తి అయ్యింది. ఇక మిగిలిన 1/15 భాగంలో చిన్న చిన్న సూరాహ్‌లు చాలా మట్టుకు మక్కాకు చెందినవి ఉన్నాయి. ఈ సూరహ్‌లో **30 ఆయతులు** ఉన్నాయి. అల్-ముల్క్: The Dominion, అధికారం, ఆధిపత్యం, రాజ్యం, సామ్రాజ్యాధిపత్యం, ప్రభుత్వం. ఈ పేరు మొదటి **ఆయత్** నుండి తీసుకోబడింది. దీని గొప్పతనాలను గురించిన 'హదీస్'లు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి: "ఒక సూరహ్ 30 ఆయతులది ఉంది. అది మానవునికి సిఫారసు చేస్తుంది, దానివల్ల అతడు క్షమించబడతాడు." అన్న 'హదీస్' (సునన్ తిర్మిజీ', సునన్ అబూ-దావూద్, ఇబ్నె-మాజా మరియు ముస్నద్ అ'హ్మద్). మరొక 'హదీస్': "ఖుర్ఆన్‌లో ఒక సూరహ్ ఉంది అది తనను చదివిన వాడిని స్వర్గానికి పంపేవరకు అల్లాహ్‌తో వాదులాడుతుంది." (మజ్మ'అ అ'జ్జవాయి'ద్ 7/172,) మరొక 'హదీస్': "దైవప్రవక్త ('స'అస) రాత్రి నిద్రపోకముందు సూరహ్ అస్-సజ్దా (32) మరియు సూరహ్ అల్-ముల్క్ (67) తప్పక చదివే వారు." మరొక షే'ఖ్ అల్బానీ సమకూర్చిన 'స'హీ'హ్ రివాయత్‌లో: "సూరహ్ అల్-ముల్క్ గోరీ శిక్షనుండి కాపాడుతుంది. అయితే చదివేవాడు ఇస్లాం ఆజ్ఞలను మరియు విధులను పాటించే వాడై ఉండాలి!" అని ఉంది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. (*) ఎవరి చేతిలోనయితే విశ్వ సామ్రాజ్యాధిపత్యం ఉందో! ఆయన సర్వశ్రేష్ఠుడు (శుభదాయకుడు) మరియు ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు.

تَبٰرَكَ الَّذِىْ بِيَدِهِ الْمُلْكُ وَهُوَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرُ ۙ﴿١﴾

2. ఆయనే! మీలో మంచిపనులు చేసేవారెవరో పరీక్షించటానికి, చావు-బ్రతుకులను సృష్టించాడు.[1] మరియు ఆయన సర్వశక్తిమంతుడు, క్షమాశీలుడు.

الَّذِىْ خَلَقَ الْمَوْتَ وَالْحَيٰوةَ لِيَبْلُوَكُمْ اَيُّكُمْ اَحْسَنُ عَمَلًا ؕ وَهُوَ الْعَزِيْزُ الْغَفُوْرُ ۙ﴿٢﴾

3. ఆయనే, ఒకదానిపై ఒకటి ఏడు

الَّذِىْ خَلَقَ سَبْعَ سَمٰوٰتٍ طِبَاقًا ؕ مَا تَرٰى فِىْ خَلْقِ

---

1. రూ'హ్: ఒక విచిత్రమైన శక్తి. దానివాస్తవం అల్లాహ్(సు.తా.)కు తప్ప మరెవ్వరికీ తెలియదు. దాని సంబంధం ఒక శరీరంతో ఏర్పడినప్పుడు అది సజీవిగా పరిగణించబడుతుంది. దాని సంబంధం తెగిపోయిన శరీరం, మృతదేహంగా (నిర్జీవిగా) పరిగణించబడుతుంది. అల్లాహ్ (సు.తా.) ఈ తాత్కాలిక జీవితాన్నిచ్చి, తరువాత మరణింపజేస్తాడు. ఈ తాత్కాలి కజీవితాన్ని సరైనవిధంగా ఎవడు వినియోగిస్తాడనేది ఆయన (సు.తా.) పరీక్షిస్తున్నాడు. ఎవడైతే ఈ తాత్కాలిక జీవితాన్ని విశ్వాసం మరియు అల్లాహ్ (సు.తా.) విధేయత కోసం వినియోగిస్తాడో వాడు మంచి ప్రతిఫలం పొందుతాడు. అలా చేయని వాడి కొరకు నరకశిక్ష ఉంటుంది.

www.Quranpdf.blogspot.in

الرَّحْمٰنِ مِنْ تَفٰوُتٍ ۚ فَارْجِعِ الْبَصَرَ ۙ هَلْ تَرٰى مِنْ فُطُوْرٍ ﴿٣﴾

ఆకాశాలను సృష్టించాడు. ఆ అనంత కరుణామయుని సృష్టిలో నీవు ఎలాంటి లోపాన్నీ చూడలేవు. కావాలంటే మరొకసారి చూడు: ''ఏమీ? నీకేమైనా లోపం కనిపిస్తుందా?''

ثُمَّ ارْجِعِ الْبَصَرَ كَرَّتَيْنِ يَنْقَلِبْ اِلَيْكَ الْبَصَرُ خَاسِئًا وَّهُوَ حَسِيْرٌ ﴿٤﴾

4. ఇంకా, మాటిమాటికీ నీ చూపులు త్రిప్పిచూడు. అది (నీ చూపు) విఫలమై, అలిసిసొలసి తిరిగి నీవైపుకే వస్తుంది.

وَلَقَدْ زَيَّنَّا السَّمَآءَ الدُّنْيَا بِمَصَابِيْحَ وَجَعَلْنٰهَا رُجُوْمًا لِّلشَّيٰطِيْنِ وَاَعْتَدْنَا لَهُمْ عَذَابَ السَّعِيْرِ ﴿٥﴾

5. మరియు వాస్తవంగా, మేము భూమికి దగ్గరగా ఉన్న ఆకాశాన్ని దీపాలతో అలంకరించాము. మరియు వాటిని, షైతాన్‌లను తరిమికొట్టే సాధనాలుగా చేశాము.[1] మరియు వారి(షైతాన్‌ల)కొరకు మేము భగభగ మండే అగ్ని జ్వాలల శిక్షను సిద్ధపరచి ఉంచాము.

وَلِلَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ عَذَابُ جَهَنَّمَ ۗ وَبِئْسَ الْمَصِيْرُ ﴿٦﴾

6. మరియు తమ ప్రభువు (అల్లాహ్)ను తిరస్కరించే వారికి నరకశిక్ష ఉంది. అది ఎంత చెడ్డ గమ్యస్థానం.

اِذَآ اُلْقُوْا فِيْهَا سَمِعُوْا لَهَا شَهِيْقًا وَّهِيَ تَفُوْرُ ﴿٧﴾

7. వారు అందులోకి విసిరివేయబడి నప్పుడు, వారు దాని (భయంకరమైన) గర్జనను వింటారు. మరియు అది మరిగిపొంగుతూ ఉంటుంది.

تَكَادُ تَمَيَّزُ مِنَ الْغَيْظِ ۗ كُلَّمَآ اُلْقِيَ فِيْهَا فَوْجٌ سَاَلَهُمْ خَزَنَتُهَآ اَلَمْ يَأْتِكُمْ نَذِيْرٌ ﴿٨﴾

8. అది దాదాపు ఉద్రేకంతో ప్రేలిపోతూ ఉంటుంది. ప్రతిసారి అందులోకి (పాపుల) గుంపు పడవేయబడినప్పుడు! దాని కాపలాదారులు వారితో: ''ఏమీ? మీ వద్దకు ఏ హెచ్చరిక చేసేవాడు రాలేదా?'' అని ప్రశ్నిస్తారు.

قَالُوْا بَلٰى قَدْ جَآءَنَا نَذِيْرٌ ۙ فَكَذَّبْنَا وَقُلْنَا مَا نَزَّلَ اللّٰهُ مِنْ شَيْءٍ ۖۚ اِنْ اَنْتُمْ اِلَّا فِيْ ضَلٰلٍ كَبِيْرٍ ﴿٩﴾

9. వారంటారు: ''ఎందుకు రాలేదు! వాస్తవానికి మా వద్దకు హెచ్చరిక చేసేవాడు వచ్చాడు, కాని మేము అతనిని అసత్యుడవని

1. చూడండి, 37:6-10.

www.Quranpdf.blogspot.in

తిరస్కరించాము మరియు అతనితో ఇలాఅన్నాము: 'అల్లాహ్ దేనినీ (ఏ దివ్య జ్ఞానాన్ని) అవతరింపజేయలేదు; మీరు కేవలం ఘోర మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నారు!' "

وَقَالُوا لَوْ كُنَّا نَسْمَعُ أَوْ نَعْقِلُ مَا كُنَّا فِي أَصْحَابِ السَّعِيرِ ⑩

10. ఇంకా వారు ఇలా అంటారు: "ఒకవేళ మేము వినిఉంటే లేదా గ్రహించిఉంటే, మేము మండే అగ్నిజ్వాలలలో పడివుండే వారితో చేరేవారము కాము కదా!"

فَاعْتَرَفُوا بِذَنْبِهِمْ فَسُحْقًا لِأَصْحَابِ السَّعِيرِ ⑪

11. అప్పుడు వారే స్వయంగా తమ పాపాన్ని ఒప్పుకుంటారు. కావున, భగభగ మండే అగ్నిజ్వాలవాసులు దూరమైపోవు గాక!

إِنَّ الَّذِينَ يَخْشَوْنَ رَبَّهُم بِالْغَيْبِ لَهُم مَّغْفِرَةٌ وَأَجْرٌ كَبِيرٌ ⑫

12. నిశ్చయంగా, ఎవరైతే అగోచరుడైన తమ ప్రభువుకు భయపడతారో! వారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతిఫలం ఉంటాయి.

وَأَسِرُّوا قَوْلَكُمْ أَوِ اجْهَرُوا بِهِ ۖ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ⑬

13. మరియు మీరు మీ మాటలను రహస్యంగా ఉంచినా సరే! లేక వాటిని వెల్లడిచేసినా సరే! నిశ్చయంగా, ఆయనకు హృదయాలస్థితి బాగా తెలుసు.

أَلَا يَعْلَمُ مَنْ خَلَقَ وَهُوَ اللَّطِيفُ الْخَبِيرُ ⑭

14. ఏమిటీ? పుట్టించిన వాడికే తెలియదా? మరియు ఆయన సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసినవాడు!

هُوَ الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ ذَلُولًا فَامْشُوا فِي مَنَاكِبِهَا وَكُلُوا مِن رِّزْقِهِ ۖ وَإِلَيْهِ النُّشُورُ ⑮

15. భూమిని మీ అధీనంలో ఉంచినవాడు ఆయనే! కావున మీరు దాని దారులలో తిరగండి. మరియు ఆయన ప్రసాదించిన జీవనోపాధినితినండి. మరియు మీరు ఆయన వైపునకే సజీవులై మరలి పోవలసి ఉంది.

ءَأَمِنتُم مَّن فِي السَّمَاءِ أَن يَخْسِفَ بِكُمُ الْأَرْضَ فَإِذَا هِيَ تَمُورُ ⑯

16. ఏమీ? మీరు నిర్భయంగా ఉన్నారా? ఆకాశాలలో ఉన్నవాడు, మిమ్మల్ని భూమి లోకి అణగద్రొక్కడని, ఎప్పుడైతే అది తీవ్ర కంపనాలకు గురిఅవుతుందో?

www.Quranpdf.blogspot.in

أَمْ أَمِنتُم مَّن فِي السَّمَاءِ أَن يُرْسِلَ عَلَيْكُمْ حَاصِبًا ۖ فَسَتَعْلَمُونَ كَيْفَ نَذِيرِ ﴿١٧﴾

17. లేక, ఆకాశాలలో ఉన్నవాడు, మీపైకి రాళ్ళు కురిపించే గాలివాన పంపడని మీరు నిర్భయంగా ఉన్నారా? నా హెచ్చరిక ఎలాంటిదో అప్పుడు మీరు తెలుసుకోగలరు.

وَلَقَدْ كَذَّبَ الَّذِينَ مِن قَبْلِهِمْ فَكَيْفَ كَانَ نَكِيرِ ﴿١٨﴾

18. మరియు వాస్తవానికి వారికి పూర్వం గతించిన వారు కూడా (ప్రవక్తలను) తిరస్కరించారు. నా పట్టు (శిక్ష) ఎంత తీవ్రంగా ఉండిందో (చూశారా)?

أَوَلَمْ يَرَوْا إِلَى الطَّيْرِ فَوْقَهُمْ صَافَّاتٍ وَيَقْبِضْنَ ۚ مَا يُمْسِكُهُنَّ إِلَّا الرَّحْمَٰنُ ۚ إِنَّهُ بِكُلِّ شَيْءٍ بَصِيرٌ ﴿١٩﴾

19. ఏమీ? వారు తమ మీద ఎగిరేపక్షులు రెక్కలను ఎలా చాపుతూ ముడుచుకుంటూ, ఎగురుతున్నాయో చూడటం లేదా? ఆ అనంత కరుణామయుడు తప్ప మరెవ్వరూ వాటిని అలా నిలిపి ఉంచలేరు కదా! నిశ్చయంగా ఆయన ప్రతిదానినీ చూస్తున్నాడు!

أَمَّنْ هَٰذَا الَّذِي هُوَ جُندٌ لَّكُمْ يَنصُرُكُم مِّن دُونِ الرَّحْمَٰنِ ۚ إِنِ الْكَافِرُونَ إِلَّا فِي غُرُورٍ ﴿٢٠﴾

20. ఏమీ? అనంత కరుణామయుడు తప్ప మీకు సేనవలే అడ్డుగానిలిచి, మీకు సహాయపడగలవాడెవడైనా ఉన్నాడా? ఈ సత్యతిరస్కారులు కేవలం మోసంలో పడివున్నారు.

أَمَّنْ هَٰذَا الَّذِي يَرْزُقُكُمْ إِنْ أَمْسَكَ رِزْقَهُ ۚ بَل لَّجُّوا فِي عُتُوٍّ وَنُفُورٍ ﴿٢١﴾

21. ఒకవేళ ఆయన మీ జీవనోపాధిని ఆపివేస్తే, మీకు జీవనోపాధి ఇచ్చేవాడు ఎవడున్నాడు? అయినా వారు తలబిరుసుతనంలో మునిగి (సత్యానికి) దూరమై పోతున్నారు.

أَفَمَن يَمْشِي مُكِبًّا عَلَىٰ وَجْهِهِ أَهْدَىٰ أَمَّن يَمْشِي سَوِيًّا عَلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٢٢﴾

22. ఏమీ? ఎవడైతే తన ముఖంమీద దేవులాడుతూ నడుస్తాడో, అతడు సరైన మార్గం పొందుతాడా?[1] లేక చక్కగా ఋజు మార్గం మీద నడిచేవాడు పొందుతాడా?

قُلْ هُوَ الَّذِي أَنشَأَكُمْ وَجَعَلَ لَكُمُ السَّمْعَ

23. వారితో ఇలాఅను: "ఆయనేమిమ్మల్ని

1. చూడండి, 17:97.

www.Quranpdf.blogspot.in

وَالْأَبْصَارَ وَالْأَفْـِٕدَةَ ۚ قَلِيلًا مَّا تَشْكُرُونَ ﴿٢٣﴾

సృజించాడు. మరియు ఆయనే మీకు వినికిడినీ, దృష్టినీ మరియు హృదయాలనూ ఇచ్చాడు. (అయినా) మీరు కృతజ్ఞతలు తెలిపేది చాలా తక్కువ!''

قُلْ هُوَ الَّذِي ذَرَأَكُمْ فِي الْأَرْضِ وَإِلَيْهِ تُحْشَرُونَ ﴿٢٤﴾

24. (ఇంకా) ఇలా అను: "ఆయనే మిమ్మల్ని భూమిలో వ్యాపింపజేశాడు మరియు ఆయన వద్దనే మీరంతా సమావేశపరచబడతారు.''

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٢٥﴾

25. మరియు వారుఇలా అడుగుతున్నారు: "మీరు సత్యవంతులే అయితే, ఈ వాగ్దానం ఎప్పుడు నెరవేరనున్నది?''

قُلْ إِنَّمَا الْعِلْمُ عِندَ اللَّهِ وَإِنَّمَا أَنَا نَذِيرٌ مُّبِينٌ ﴿٢٦﴾

26. వారితో ఇలా అను: "నిశ్చయంగా, దాని జ్ఞానం కేవలం అల్లాహ్‌కే ఉంది.[1] మరియు నేను స్పష్టంగా హెచ్చరిక చేసేవాడిని మాత్రమే!''

فَلَمَّا رَأَوْهُ زُلْفَةً سِيئَتْ وُجُوهُ الَّذِينَ كَفَرُوا وَقِيلَ هَٰذَا الَّذِي كُنتُم بِهِ تَدَّعُونَ ﴿٢٧﴾

27. తరువాత వారు దానిని సమీపంలో ఉండటం చూసినప్పుడు, సత్యతిరస్కారుల ముఖాలు దుఃఖంతోనిండి నల్లబడిపోతాయి.[2] మరియు వారితో ఇలా అనబడుతుంది: "మీరు దేనినయితే అడుగుతూ ఉండేవారో అది (ఆ వాగ్దానం) ఇదే!''[3]

قُلْ أَرَأَيْتُمْ إِنْ أَهْلَكَنِيَ اللَّهُ وَمَن مَّعِيَ أَوْ رَحِمَنَا فَمَن يُجِيرُ الْكَافِرِينَ مِنْ عَذَابٍ أَلِيمٍ ﴿٢٨﴾

28. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: "ఏమీ? మీరు ఆలోచించారా? ఒకవేళ అల్లాహ్ నన్ను మరియు నా తోటివారిని నాశనం చేయనూవచ్చు! లేదా మమ్మల్ని కరుణించనూవచ్చు. కాని సత్యతిరస్కారు లను బాధాకరమైన శిక్షనుండి ఎవడు రక్షించగలడు?''

قُلْ هُوَ الرَّحْمَٰنُ آمَنَّا بِهِ وَعَلَيْهِ تَوَكَّلْنَا ۖ

29. వారితో ఇంకా ఇలా అను: "ఆయనే

1. ఇంకా చూడండి, 7:187.

2. చూడండి, 3:106.

3. చూడండి, 38:16 మరియు 8:32 మొదలైనవి.

www.Quranpdf.blogspot.in

فَسَتَعۡلَمُونَ مَنۡ هُوَ فِي ضَلَٰلٖ مُّبِينٖ ٢٩

అనంత కరుణామయుడు, మేము ఆయననే విశ్వసించాము మరియు ఆయననే నమ్ముకున్నాము. ఇక ఎవరు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిఉన్నారో త్వరలోనే మీరు తెలుసుకోగలరు!"

قُلۡ أَرَءَيۡتُمۡ إِنۡ أَصۡبَحَ مَآؤُكُمۡ غَوۡرٗا فَمَن يَأۡتِيكُم بِمَآءٖ مَّعِينِۭ ٣٠

30. వారితో ఇలా అను: "ఏమీ? మీరు ఆలోచించారా? ఒకవేళ మీ బావులలోని నీరు, భూమిలోనికి ఇంకిపోతే, ప్రవహించే ఈ నీటి ఊటలను మీ కొరకు ఎవడు బయటికి తేగలడు?" (1/8)

www.Quranpdf.blogspot.in

68. సూరహ్ అల్-ఖలమ్

سُورَةُ القَلَم

ఖలమున్: The Pen, కలం. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. అవతరణాక్రమంలో ఇది 3వది. సూరహ్ అల్-'అలఖ్ (96) యొక్క మొదటి 5 ఆయతుల తరువాత సూరహ్ అల్-ముద్దస్సి'ర్ (74) అవతరింపజేయబడింది. దాని తరువాత ఈ సూరహ్ అల్-ఖలమ్ (68) అవతరింపజేయబడిందని, చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం. దీని మరొక పేరు సూరహ్ నూన్. ఇందులో **52** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

نٓ وَالْقَلَمِ وَمَا يَسْطُرُوْنَ ①

1. * నూన్.[1] కలం సాక్షిగా![2] వారు (దేవదూతలు) వ్రాస్తున్నదాని సాక్షిగా!

مَآ اَنْتَ بِنِعْمَةِ رَبِّكَ بِمَجْنُوْنٍ ②

2. నీ ప్రభువు అనుగ్రహం వలన నీవు (ఓ ము'హమ్మద్) పిచ్చివాడవు కావు!

وَاِنَّ لَكَ لَاَجْرًا غَيْرَ مَمْنُوْنٍ ③

3. మరియు నిశ్చయంగా, నీకు ఎన్నటికీ తరిగిపోని ప్రతిఫలం ఉంది.

وَاِنَّكَ لَعَلٰى خُلُقٍ عَظِيْمٍ ④

4. మరియు నిశ్చయంగా, నీవు ఉత్తమమైన శీలవంతుడవు![3]

فَسَتُبْصِرُ وَيُبْصِرُوْنَ ⑤

5. కావున త్వరలోనే నీవు చూడగలవు మరియు వారు కూడా చూడగలరు;

بِاَيِّكُمُ الْمَفْتُوْنُ ⑥

6. మీలో ఎవరికి పిచ్చి ఉందో!

---

1. ఖుర్ఆన్ అవతరణలో, అవతరించిన మొదటి బీజ అక్షరం ఇది. ఈ అక్షరం 'నూన్,' ముఖత్త'ఆత్‌లలోనిది.

2. అల్-ఖలము: చూడండి, 96:3-5. కొందరు: ఇక్కడ ప్రమాణంచేసే కలం, అంటే ఆ మొట్టమొదట సృష్టించబడి, 'విధివ్రాత' వ్రాయమని ఆజ్ఞాపించబడిన కలము, అని చెబుతారు, సునన్ తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం (త'స్ హీ'హ్).

3. అంటే అల్లాహ్ (సు.తా.) నీకు ఆదేశించిన మార్గం(ఇస్లాం)లో నీవు ఉన్నావు. దీని మరొక భావం నీవు మొదటి నుండియే ఉత్తమమైన గుణగణాలు గలవాడవు, సత్యసంధుడవు. 'ఆయి'షహ్(ర.'అన్హా)తో దైవప్రవక్త ('స'అస) యొక్క గుణగణాలు మరియు ప్రవర్తనను గురించి ప్రశ్నించగా ఆమె (ర.'అన్హా) అన్నారు: " 'ఖులుఖుహూ ఖుర్ఆన్' " అంటే అతని గుణగణాలు ఖుర్ఆన్‌కు ప్రతి రూపాలు, ('స.ముస్లిం).

www.Quranpdf.blogspot.in

إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِمَن ضَلَّ عَن سَبِيلِهِۦ وَهُوَ أَعْلَمُ بِٱلْمُهْتَدِينَ ۝٧

7. నిశ్చయంగా, నీ ప్రభువు! ఆయనకు ఎవడు మార్గభ్రష్టుడయ్యాడో తెలుసు మరియు ఎవడు సన్మార్గం మీద ఉన్నాడో కూడా ఆయనకు బాగా తెలుసు!

فَلَا تُطِعِ ٱلْمُكَذِّبِينَ ۝٨

8. కావున నీవు ఈ అసత్యవాదులను అనుసరించకు.

وَدُّوا۟ لَوْ تُدْهِنُ فَيُدْهِنُونَ ۝٩

9. ఒకవేళ నీవు (ధర్మం విషయంలో) మెత్తపడితే వారు కూడా మెత్తపడగోరుతున్నారు.[1]

وَلَا تُطِعْ كُلَّ حَلَّافٍ مَّهِينٍ ۝١٠

10. కావున నీవు ప్రమాణాలు చేసే ప్రతి నీచుడిని అనుసరించకు;

هَمَّازٍ مَّشَّآءٍۭ بِنَمِيمٍ ۝١١

11. చాడీలు చెప్పేవాడిని, ఎత్తిపొడుస్తూ ఉండేవాడిని;

مَّنَّاعٍ لِّلْخَيْرِ مُعْتَدٍ أَثِيمٍ ۝١٢

12. మంచిని నిరోధించేవాడిని, హద్దులు మీరి ప్రవర్తించే పాపిష్ఠుడిని;

عُتُلٍّۭ بَعْدَ ذَٰلِكَ زَنِيمٍ ۝١٣

13. నిర్దయుడిని, ఇంతే గాకుండా అపఖ్యాతిగల (నిందార్హుడైన) వాడిని;

أَن كَانَ ذَا مَالٍ وَبَنِينَ ۝١٤

14. వాడు ధనవంతుడూ మరియు సంతానభాగ్యంతో తులతూగుతూ ఉన్న వాడు అయినా సరే!

إِذَا تُتْلَىٰ عَلَيْهِ ءَايَٰتُنَا قَالَ أَسَٰطِيرُ ٱلْأَوَّلِينَ ۝١٥

15. ఒకవేళ వాడికి మా సూచనలు (ఆయాత్) వినిపిస్తే, అందుకు వాడు: "ఇవి పూర్వకాలపు కట్టుకథలే!" అని అంటాడు.

سَنَسِمُهُۥ عَلَى ٱلْخُرْطُومِ ۝١٦

16. మేము త్వరలోనే వాడి ముక్కుమీద వాత పెడ్తాము.

إِنَّا بَلَوْنَٰهُمْ كَمَا بَلَوْنَآ أَصْحَٰبَ ٱلْجَنَّةِ

17. నిశ్చయంగా, మేము ఆ తోట వారిని పరీక్షించినట్లుగా వీరిని కూడా పరీక్షిస్తాము.

---

1. అంటే నీవు ('స'అస) ధర్మవిషయంలో కొన్ని సవరణలు చేయటానికి ఒప్పుకుంటే, వారు నీతో రాజీపడటానికి సిద్ధంగా ఉన్నారు.

www.Quranpdf.blogspot.in

إِذْ أَقْسَمُوا لَيَصْرِمُنَّهَا مُصْبِحِينَ ﴿١٧﴾

ఎవరైతే తెల్లవారగానే తప్పక దాని పంట కోసుకుందామని ప్రతిజ్ఞ చేసుకున్నారో!

وَلَا يَسْتَثْنُونَ ﴿١٨﴾

18. మరియు (అల్లాహ్ కోరితే) అనే, మినహాయింపుకు తావు ఇవ్వకుండా!

فَطَافَ عَلَيْهَا طَائِفٌ مِّن رَّبِّكَ وَهُمْ نَائِمُونَ ﴿١٩﴾

19. కావున వారు పడుకొని ఉండగానే నీ ప్రభువు తరఫునుండి (ఆ తోటపై) ఒక ఆపద వచ్చిపడింది.

فَأَصْبَحَتْ كَالصَّرِيمِ ﴿٢٠﴾

20. దాంతో తెల్లవారే సరికి (ఆ తోట) పంటకోసిన పొలంవలే మారిపోయింది.

فَتَنَادَوْا مُصْبِحِينَ ﴿٢١﴾

21. తరువాత ఉదయం లేచి వారు ఒకరితో నొకరు ఇలా చెప్పుకోసాగారు:

أَنِ اغْدُوا عَلَىٰ حَرْثِكُمْ إِن كُنتُمْ صَارِمِينَ ﴿٢٢﴾

22. "మీరు పంటను కోయదలచుకుంటే, ఉదయమే మీ పొలానికి వెళ్ళండి."

فَانطَلَقُوا وَهُمْ يَتَخَافَتُونَ ﴿٢٣﴾

23. ఆ తరువాత వారు ఒకరితోనొకరు (ఈ విధంగా) మెల్లగా చెప్పుకుంటూ బయలుదేరారు.

أَن لَّا يَدْخُلَنَّهَا الْيَوْمَ عَلَيْكُم مِّسْكِينٌ ﴿٢٤﴾

24. "ఈ రోజు ఏ పేదవాడిని కూడా మీ దగ్గరకు రానివ్వకండి!"

وَغَدَوْا عَلَىٰ حَرْدٍ قَادِرِينَ ﴿٢٥﴾

25. మరియు వారు (పేదవారిని) దగ్గరకు రానివ్వకూడదని గట్టి నిర్ణయంతో, తెల్లవారు ఝామున బయలుదేరారు.

فَلَمَّا رَأَوْهَا قَالُوا إِنَّا لَضَالُّونَ ﴿٢٦﴾

26. వారు దానిని (తోటను) చూసి ఇలా వాపోయారు: 'నిశ్చయంగా, మనం దారి తప్పాము!

بَلْ نَحْنُ مَحْرُومُونَ ﴿٢٧﴾

27. "కాదు కాదు! మనం సర్వం కోల్పోయాము!"

قَالَ أَوْسَطُهُمْ أَلَمْ أَقُل لَّكُمْ لَوْلَا تُسَبِّحُونَ ﴿٢٨﴾

28. వారిలో మధ్య రకానికి చెందిన వాడు ఇలా అన్నాడు: "ఏమీ? నేను మీతో అన లేదా? మీరు ఎందుకు ఆయన (అల్లాహ్) పవిత్రతను

www.Quranpdf.blogspot.in

కొనియాడరని ('ఇన్షా అల్లాహ్!' అనరని)?"[1]

29. వారు ఇలా అన్నారు: "మా ప్రభువు సర్వలోపాలకూ అతీతుడు! నిశ్చయంగా, మేమే దుర్మార్గులము!"

قَالُوا سُبْحَٰنَ رَبِّنَآ إِنَّا كُنَّا ظَٰلِمِينَ ﴿٢٩﴾

30. తరువాత వారు అభిముఖులై ఒకరి నొకరు నిందించుకోసాగారు.

فَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَلَٰوَمُونَ ﴿٣٠﴾

31. వారు ఇలా వాపోయారు: "అయ్యో! మా పాడుగాను! నిశ్చయంగా, మేము తలబిరుసుతనం చూపాము!

قَالُوا يَٰوَيْلَنَآ إِنَّا كُنَّا طَٰغِينَ ﴿٣١﴾

32. "బహుశా! మన ప్రభువు మనకు దీనికి బదులుగా దీనికంటే శ్రేష్ఠమైన దానిని ప్రసాదించవచ్చు! నిశ్చయంగా, మనం మన ప్రభువు వైపునకు (పశ్చాత్తాపంతో) మరలుదాము!"

عَسَىٰ رَبُّنَآ أَن يُبْدِلَنَا خَيْرًا مِّنْهَآ إِنَّآ إِلَىٰ رَبِّنَا رَٰغِبُونَ ﴿٣٢﴾

33. ఈ విధంగా ఉంటుంది శిక్ష! మరియు పరలోకశిక్ష దీని కంటే ఘోరంగా ఉంటుంది. వారు ఇది తెలుసుకుంటే ఎంత బాగుండేది!

كَذَٰلِكَ ٱلْعَذَابُ ۖ وَلَعَذَابُ ٱلْءَاخِرَةِ أَكْبَرُ ۚ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٣٣﴾

34. నిశ్చయంగా, దైవభీతి గలవారికి వారి ప్రభువువద్ద పరమానందకరమైన స్వర్గ వనాలు ఉంటాయి.

إِنَّ لِلْمُتَّقِينَ عِندَ رَبِّهِمْ جَنَّٰتِ ٱلنَّعِيمِ ﴿٣٤﴾

35. ఏమీ? మేము విధేయు (ముస్లిం)లను నేరస్థులతో సమానంగా ఎంచుదుమా?[2]

أَفَنَجْعَلُ ٱلْمُسْلِمِينَ كَٱلْمُجْرِمِينَ ﴿٣٥﴾

36. మీ కేమయింది? మీరు ఏ విధమైన నిర్ణయాలు చేస్తున్నారు?

مَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ ﴿٣٦﴾

1. కొందరు వ్యాఖ్యాతలు ఇక్కడ తస్బీహ్ అంటే ఇన్షా' అల్లాహ్ - అల్లాహ్ కోరితే! అని అనటమని వ్యాఖ్యానించారు.

2. ఖుర్ఆన్ అవతరణాక్రమంలో ముస్లిం పదం ఇక్కడ మొట్టమొదటిసారి వచ్చింది. ముస్లిం అంటే అల్లాహ్(సు,తా.)కు విధేయుడై, ఆయన (సు.తా.) ఆజ్ఞాపించిన ఏకదైవ సిద్ధాంతంపై ఉండి, ఆరాధనను కేవలం ఆయన(సు,తా.)కే ప్రత్యేకించుకొని, ఆరాధనలో ఎవ్వరినీకూడా ఆయన(సు.తా.)కు సాటిగా నిలబెట్టకుండా ఉండేవాడు. తనను తాను కేవలం అల్లాహ్ (సు.తా.) దాస్యానికి మాత్రమే అంకితం చేసుకున్నవాడు. దీని మూల పదం సలాం, అంటే శాంతి.

www.Quranpdf.blogspot.in

37. మీ వద్ద ఏదయినా (దివ్య) గ్రంథ ముందా? దానినుండి మీరు నేర్చుకోవటానికి!

اَمْ لَكُمْ كِتٰبٌ فِيْهِ تَدْرُسُوْنَ ۝٣٧

38. నిశ్చయంగా, అందులో మీకు మీరు కోరేదంతా ఉందని?

اِنَّ لَكُمْ فِيْهِ لَمَا تَخَيَّرُوْنَ ۝٣٨

39. లేక, పునరుత్థానదినం వరకు, మీరు నిర్ణయించుకున్నదే మీకు తప్పక లభిస్తుందని, మేము మీతో చేసిన గట్టిప్రమాణం ఏదైనా ఉందా?

اَمْ لَكُمْ اَيْمَانٌ عَلَيْنَا بَالِغَةٌ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۙ اِنَّ لَكُمْ لَمَا تَحْكُمُوْنَ ۝٣٩

40. వారిలో దీనికి ఎవడు హామీగా ఉన్నాడో అడుగు.

سَلْهُمْ اَيُّهُمْ بِذٰلِكَ زَعِيْمٌ ۝٤٠

41. లేక, వారికి ఎవరైనా (వారు అల్లాహ్‌కు కల్పించిన) భాగస్వాములు ఉన్నారా? ఒకవేళ వారు సత్యవంతులే అయితే తమ ఆ భాగస్వాములను తీసుకురమ్మను.

اَمْ لَهُمْ شُرَكَاۤءُ ۚ فَلْيَأْتُوْا بِشُرَكَاۤىِٕهِمْ اِنْ كَانُوْا صٰدِقِيْنَ ۝٤١

42. (జ్ఞాపకముంచుకోండి) ఏ రోజయితే పిక్కఎముక తెరిచివేయబడుతుందో! మరియు వారు సాష్టాంగం (సజ్దా) చేయటానికి పిలువబడతారో, అప్పుడు వారు (కపటవిశ్వాసులు), అలా (సజ్దా) చేయలేరు!

يَوْمَ يُكْشَفُ عَنْ سَاقٍ وَّيُدْعَوْنَ اِلَى السُّجُوْدِ فَلَا يَسْتَطِيْعُوْنَ ۝٤٢

43. వారి చూపులు క్రిందికి వాలిపోయి ఉంటాయి, అవమానం వారిని ఆవరించి ఉంటుంది. మరియు వాస్తవానికి వారు నిక్షేపంగా ఉన్నప్పుడు సాష్టాంగం (సజ్దా) చేయటానికి ఆహ్వానించబడితే (తిరస్కరించే వారు)!

خَاشِعَةً اَبْصَارُهُمْ تَرْهَقُهُمْ ذِلَّةٌ ۗ وَقَدْ كَانُوْا يُدْعَوْنَ اِلَى السُّجُوْدِ وَهُمْ سٰلِمُوْنَ ۝٤٣

44. కావున నన్ను మరియు ఈ సందేశాన్ని అబద్ధమని నిరాకరించే వారిని వదలండి. వారు గ్రహించని విధంగా మేము వారిని క్రమక్రమంగా (వినాశం వైపునకు) తీసుకొని పోతాము.[1]

فَذَرْنِيْ وَمَنْ يُّكَذِّبُ بِهٰذَا الْحَدِيْثِ ۗ سَنَسْتَدْرِجُهُمْ مِّنْ حَيْثُ لَا يَعْلَمُوْنَ ۝٤٤

1. చూడండి, 7:182-183.

www.Quranpdf.blogspot.in

45. మరియు నేను వారికి కొంత వ్యవధినిస్తున్నాను. నిశ్చయంగా నా పన్నాగం చాలా దృఢమైనది.[1]

وَأُمْلِي لَهُمْ ۚ إِنَّ كَيْدِي مَتِينٌ ﴿٤٥﴾

46. లేక, (ఓ ప్రవక్తా!) నీవు వారిని ఏదైనా ప్రతిఫలం ఇవ్వమని అడుగుతున్నావా? వారికి దాని రుణం భారమవటానికి?

أَمْ تَسْأَلُهُمْ أَجْرًا فَهُم مِّن مَّغْرَمٍ مُّثْقَلُونَ ﴿٤٦﴾

47. లేక, వారివద్ద ఏదైనా అగోచరజ్ఞానం ఉందా?[2] వారు దానిని వ్రాసి పెట్టడానికి?

أَمْ عِندَهُمُ الْغَيْبُ فَهُمْ يَكْتُبُونَ ﴿٤٧﴾

48. కావున నీవు నీ ప్రభువు ఆజ్ఞ కొరకు వేచిఉండు. మరియు నీవు, చేపవాని (యూనుస్)వలే వ్యవహరించకు.[3] (గుర్తుకు తెచ్చుకో) అతను దుఃఖంలో ఉన్నప్పుడు (తన ప్రభువును) మొరపెట్టుకున్నాడు.

فَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ وَلَا تَكُن كَصَاحِبِ الْحُوتِ إِذْ نَادَىٰ وَهُوَ مَكْظُومٌ ﴿٤٨﴾

49. అతని ప్రభువు అనుగ్రహమే గనక అతనికి అందకపోయి ఉంటే, అతడు అవమానకరమైన స్థితిలో (చేపకడుపులో పడిఉండే వాడు కాని మేము అతనిని క్షమించాము). కావున అతడు చౌట (బంజరు) మైదానంలో విసరివేయబడ్డాడు.[4]

لَّوْلَا أَن تَدَارَكَهُ نِعْمَةٌ مِّن رَّبِّهِ لَنُبِذَ بِالْعَرَاءِ وَهُوَ مَذْمُومٌ ﴿٤٩﴾

50. చివరకు అతని ప్రభువు అతనిని

فَاجْتَبَاهُ رَبُّهُ فَجَعَلَهُ مِنَ الصَّالِحِينَ ﴿٥٠﴾

---

1. కైదున్: పన్నుగడ, పన్నాగం, పథకం, యోజన, వ్యూహం. ఇంకా చూడండి, 10:5.

2. 'గైబున్: అగోచరం. ఈ పదం ఖుర్ఆన్ అవతరణాక్రమంలో ఇక్కడ మొట్టమొదటి సారి వచ్చింది. ఇంకా చూడండి, 96:6.

3. యూనుస్ ('అ.స) యొక్క వివరాల కోసం చూడండి, 21:87 మరియు 37:140.

4. దీని మరొక తాత్పర్యం ఇలా ఉంది: ''ఒకవేళ అతనిపై అతని ప్రభువు (సు.తా.) అనుగ్రహమే గనక లేకుంటే! నిశ్చయంగా, అతను అవమానకరమైన స్థితిలో బంజరు మైదానంలో విసరివేయబడేవాడు.'' మరొక వ్యాఖ్యానం: ''అల్లాహ్ (సు.తా.) అతనికి పశ్చాత్తాపపడే సద్బుద్ధి గనక ఇవ్వకుండా ఉంటే మరియు అతని ప్రార్థన అంగీకరించబడకుండా ఉంటే అతను సముద్రపు అంచున వేయబడకుండా ఉంటే - ఎక్కడైతే అతనికి ఆహారం ఇచ్చాడో మరియు తీగ పెంచాడో - బంజరు భూమిలో విసరివేయబడిఉండే వాడు. మరియు అల్లాహ్ (సు.తా.) వద్ద అతని పరిస్థితి అవమానకరమైనదై ఉండేది. కాని అతని ప్రార్థన అంగీకరించబడిన తరువాత అతను అనుగ్రహించబడ్డాడు.'' ఇంకా చూడండి, 37:143.

www.Quranpdf.blogspot.in

ఎన్నుకొని సత్పురుషులలో చేర్చాడు.

وَإِن يَكَادُ الَّذِينَ كَفَرُوا لَيُزْلِقُونَكَ بِأَبْصَارِهِمْ لَمَّا سَمِعُوا الذِّكْرَ وَيَقُولُونَ إِنَّهُ لَمَجْنُونٌ ۝٥١

51. మరియు ఈ సత్యతిరస్కారులు, ఈ సందేశాన్ని (ఖుర్ఆన్‌ను) విన్నప్పుడు, తమ చూపులతో నీ కాళ్ళు ఊడగొడతారా అన్నట్లు (నిన్ను జారించి పడవేసేటట్లు) నిన్ను చూస్తున్నారు.[1] మరియు వారు నిన్ను (ఓ ముహమ్మద్!): "నిశ్చయంగా ఇతడు పిచ్చివాడు!" అని అంటున్నారు.

وَمَا هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَالَمِينَ ۝٥٢

52. కాని సర్వలోకాల (వారికి) ఇదొక హితోపదేశం మాత్రమే! (1/4)

1. ఒకవేళ నీకు అల్లాహ్ (సు.తా.) రక్షణయే గనక లేకుంటే! వారిదిష్టి నీకు తగిలేది. (ఇబ్నె-కసీ'ర్). ఇబ్నె-కసీ'ర్ ఇంకా ఇలా వ్రాశారు. దిష్టి తగలటం మరియు అల్లాహ్ (సు.తా.) అనుమతితో దానివల్ల నష్టం కలగటం నిజమే. కావున 'హదీస్'లలో దీని నుండి విముక్తి పొందటానికి దు'ఆలు ఇవ్వబడ్డాయి మరియు ఈ సలహాలు కూడా ఇవ్వబడ్డాయి: ఏదైనా మంచి వస్తువును చూస్తే దిష్టి తగులకుండా ఉండటానికి: 'మాషాఅల్లాహ్' లేక 'బారకల్లాహ్' అనాలి. ఒకవేళ దిష్టి తగిలితే: దిష్టి పెట్టిన వాడు ఒకపాత్రలో స్నానంచేసి ఆ నీటిని దిష్టి తగిలినవాడిమీద పోయాలి. (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

69. సూరహ్ అల్-'హాఖ్ఖహ్ | سُورَةُ الحَاقَّةِ

అల్-'హాఖ్ఖహ్: The Reality, The Inevitable, పరమయథార్థం, నిజం, సత్యం, **అనివార్య సంఘటన**. (ఇది పునరుత్థాన దినానికి గల మరొక పేరు). ఈ సూరహ్ మక్కాలో, సూరహ్ అల్ -ముల్క్ (67), తరువాత అవతరింపజేయబడింది. దాదాపు హి'జ్రత్‌కు 3-4 సంవత్సరాలకు ముందు. దీనిపేరు **మొదటి మూడు ఆయత్‌లలో** పేర్కొనబడింది. ఇందులో **52** ఆయతులు ఉన్నాయి. ఇంకా చూడండి, 37-19, 39-68 చివరి భాగం మరియు 50:21-22.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اَلْحَاۗقَّةُ ۝۱

1. * ఆ అనివార్య సంఘటన (పునరుత్థానం)!

مَا الْحَاۗقَّةُ ۝۲

2. ఏమిటా అనివార్యసంఘటన?

وَمَاۤ اَدْرٰىكَ مَا الْحَاۗقَّةُ ۝۳

3. మరియు ఆ అనివార్య సంఘటన, అంటే ఏమిటో నీకేమితెలుసు?

كَذَّبَتْ ثَمُوْدُ وَعَادٌۢ بِالْقَارِعَةِ ۝۴

4. స'మూద్ మరియు 'ఆద్ జాతి వారు అకస్మాత్తుగా విరుచుకుపడే ఆ ఉపద్రవాన్ని అసత్యమని తిరస్కరించారు.[1]

فَاَمَّا ثَمُوْدُ فَاُهْلِكُوْا بِالطَّاغِيَةِ ۝۵

5. కావున స'మూద్ జాతివారైతే ఒక భయంకరమైన గర్జనద్వారా నాశనం చేయబడ్డారు.

وَاَمَّا عَادٌ فَاُهْلِكُوْا بِرِيْحٍ صَرْصَرٍ عَاتِيَةٍ ۝۶

6. మరియు ఆద్ జాతివారేమో అతి తీవ్రమైన తుఫాను గాలి ద్వారా నాశనం చేయబడ్డారు.

سَخَّرَهَا عَلَيْهِمْ سَبْعَ لَيَالٍ وَّثَمٰنِيَةَ اَيَّامٍ ۙ حُسُوْمًا فَتَرَى الْقَوْمَ فِيْهَا صَرْعٰى ۙ كَاَنَّهُمْ اَعْجَازُ نَخْلٍ خَاوِيَةٍ ۝۷

7. ఆయన (అల్లాహ్), దానిని వారి మీద ఏడు రాత్రులు మరియు ఎనిమిది పగళ్ళ వరకు ఎడతెగకుండా ఆవరింపజేశాడు.[2] దానివలన వారు వేళ్ళతో పెళ్ళగించబడిన ఖర్జూరపు బోదెలవలే పడి పోవటం, నీవు చూస్తావు!

---

1. 'ఆద్ మరియు స'మూద్ జాతుల సమాచారం కొరకు చూడండి, 7:65-79.

2. చూడండి, 7:78.

www.Quranpdf.blogspot.in

فَهَلْ تَرَىٰ لَهُم مِّنۢ بَاقِيَةٍ ⑧

8. అయితే ఇప్పుడు వారిలో ఎవరైనా మిగిలి ఉన్నట్లు నీవు చూస్తున్నావా?

وَجَآءَ فِرْعَوْنُ وَمَن قَبْلَهُۥ وَٱلْمُؤْتَفِكَٰتُ بِٱلْخَاطِئَةِ ⑨

9. ఫిర్'ఔన్ మరియు అతనికి పూర్వం గతించిన వారూ మరియు తలక్రిందులు చేయబడిన నగరాలవారూ,[1] అందరూ గొప్ప నేరాలకు పాల్పడిన వారే.

فَعَصَوْا۟ رَسُولَ رَبِّهِمْ فَأَخَذَهُمْ أَخْذَةً رَّابِيَةً ⑩

10. మరియు వారు తమ ప్రభువు పంపిన ప్రవక్తలకు అవిధేయత కనబరచారు, కావున ఆయన వారిని కఠినమైనపట్టుతో పట్టుకున్నాడు.

إِنَّا لَمَّا طَغَا ٱلْمَآءُ حَمَلْنَٰكُمْ فِى ٱلْجَارِيَةِ ⑪

11. నిశ్చయంగా, ఎప్పుడైతే (నూ'హ్ తుఫాన్) నీరు హద్దులు లేకుండా ఉప్పొంగి పోయిందో! అప్పుడు మేము, మిమ్మల్ని[2] పయనించే (నావలో) ఎక్కించాము.

لِنَجْعَلَهَا لَكُمْ تَذْكِرَةً وَتَعِيَهَآ أُذُنٌ وَٰعِيَةٌ ⑫

12. దానిని, మీకొక హితబోధగానూ మరియు జ్ఞాపకముంచుకోగల చెవి, దానిని జ్ఞాపకం ఉంచుకోవటానికి అనువైనదిగా చేశాము.

فَإِذَا نُفِخَ فِى ٱلصُّورِ نَفْخَةٌ وَٰحِدَةٌ ⑬

13. ఇక ఎప్పుడైతే ఒకపెద్ద ధ్వనితో బాకా ఊదబడుతుందో![3]

وَحُمِلَتِ ٱلْأَرْضُ وَٱلْجِبَالُ فَدُكَّتَا دَكَّةً وَٰحِدَةً ⑭

14. మరియు భూమి మరియు పర్వతాలు పైకి ఎత్తబడి ఒక పెద్ద దెబ్బతో తుత్తునియలుగా చేయబడతాయో!

فَيَوْمَئِذٍ وَقَعَتِ ٱلْوَاقِعَةُ ⑮

15. అప్పుడు, ఆ రోజున సంభవించ వలసిన, ఆ అనివార్య సంఘటన సంభవిస్తుంది.

وَٱنشَقَّتِ ٱلسَّمَآءُ فَهِىَ يَوْمَئِذٍ وَاهِيَةٌ ⑯

16. మరియు ఆ రోజున ఆకాశం బ్రద్దలై పోతుంది మరియు దాని వ్యవస్థ

---

1. అంటే లూ'త్ ('అ.స.) ప్రజలు. సోడోమ్, గొమొర్రాహ్ వాసులు చూడండి,11:69-83.

2. మిమ్మల్ని అంటే మీ పూర్వికులను.

3. అల్-'హాఖ్ఖహ్: ఏ విధంగా సంభవిస్తుందో ఇక్కడ వివరించబడుతోంది. ఇస్రాఫీల్ ('అ.స.) పెద్ద ధ్వనితో బాకా ఊదగానే అది సంభవిస్తుంది.

www.Quranpdf.blogspot.in

సడలిపోతుంది.[1]

17. మరియు దేవదూతలు దాని ('అర్ష్) ప్రక్కలలో ఉంటారు. మరియు నీ ప్రభువు యొక్క సింహాసనాన్ని ('అర్ష్‌ను), ఆ రోజు ఎనిమిదిమంది (దేవదూతలు) ఎత్తుకొని ఉంటారు.

وَالْمَلَكُ عَلَىٰ أَرْجَائِهَا ۚ وَيَحْمِلُ عَرْشَ رَبِّكَ فَوْقَهُمْ يَوْمَئِذٍ ثَمَانِيَةٌ ﴿١٧﴾

18. ఆ రోజు మీరు (తీర్పుకొరకు) హాజరు చేయబడతారు. మీరు దాచిన ఏ రహస్యం కూడా (ఆ రోజు) దాగి ఉండదు.[2]

يَوْمَئِذٍ تُعْرَضُونَ لَا تَخْفَىٰ مِنكُمْ خَافِيَةٌ ﴿١٨﴾

19. ఇక ఎవనికైతే తన కర్మపత్రము కుడిచేతిలో ఇవ్వబడుతుందో, అతడు ఇలా అంటాడు: "ఇదిగో నాకర్మపత్రాన్ని తీసుకొని చదవండి!

فَأَمَّا مَنْ أُوتِيَ كِتَابَهُ بِيَمِينِهِ فَيَقُولُ هَاؤُمُ اقْرَءُوا كِتَابِيَهْ ﴿١٩﴾

20. "నిశ్చయంగా, నా లెక్క నాకు తప్పకుండా లభిస్తుందని నేను భావించే వాడిని!"

إِنِّي ظَنَنتُ أَنِّي مُلَاقٍ حِسَابِيَهْ ﴿٢٠﴾

21. కావున, అతడు సంతోషకరమైన జీవితం గడుపుతాడు.

فَهُوَ فِي عِيشَةٍ رَّاضِيَةٍ ﴿٢١﴾

22. అత్యున్నతమైన స్వర్గవనంలో;[3]

فِي جَنَّةٍ عَالِيَةٍ ﴿٢٢﴾

23. దాని పండ్లగుత్తులు, సమీపంలో వ్రేలాడుతూ ఉంటాయి.

قُطُوفُهَا دَانِيَةٌ ﴿٢٣﴾

24. (వారితో ఇలా అనబడుతుంది): "గడిచిపోయిన దినాలలో మీరు చేసిపంపిన కర్మలకు ప్రతిఫలంగా, ఇప్పుడు మీరు హాయిగా తినండి మరియు త్రాగండి!"

كُلُوا وَاشْرَبُوا هَنِيئًا بِمَا أَسْلَفْتُمْ فِي الْأَيَّامِ الْخَالِيَةِ ﴿٢٤﴾

---

1. అంటే దీని అర్థం ఇలా కావచ్చు. ఆకాశంలోని గ్రహాల వ్యవస్థ సడలిపోతుంది. అవి బ్రద్ధలైపోయి వాటి మధ్య నున్న గురుత్వాకర్షణ శక్తి నశించిపోతుంది.

2. అంటే 'హాజరుచేయబడి, ప్రతివాని కర్మపత్రాలు అతని చేతికిచ్చి వాటి ఆధారంగా అతని తీర్పు జరుగుతుంది. ఆ తీర్పు ప్రకారం అతడు తన గమ్యస్థానానికి (స్వర్గం లేక నరకానికి) పంపబడతాడు.

3. స్వర్గాలలో ఎన్నోదరజాలు ఉన్నాయి . నూరు దరజాలున్నాయని 'హదీస్'లో చెప్పబడింది. దరజా అంటే వర్గం, క్రమం, శ్రేణి, కక్ష్య, లేక తరగతి.

www.Quranpdf.blogspot.in

وَاَمَّا مَنْ اُوْتِیَ كِتٰبَهٗ بِشِمَالِهٖ ۙ فَيَقُوْلُ يٰلَيْتَنِیْ لَمْ اُوْتَ كِتٰبِيَهْ ﴿٢٥﴾

25. ఇక ఎవడికైతే, తన కర్మపత్రం ఎడమచేతికి ఇవ్వబడుతుందో, అతడు ఇలా వాపోతాడు: "అయ్యో నా పాడుగాను! నా కర్మపత్రం అసలు నాకు ఇవ్వబడకుండా ఉంటే ఎంత బాగుండేది!

وَلَمْ اَدْرِ مَا حِسَابِيَهْ ﴿٢٦﴾

26. "మరియు నా లెక్క ఏమిటో నాకు తెలియకుంటే ఎంత బాగుండేది!

يٰلَيْتَهَا كَانَتِ الْقَاضِيَةَ ﴿٢٧﴾

27. "అయ్యో, నా పాడుగాను! అది (ఆ మరణమే) నాకు అంతిమ మరణమై ఉంటే ఎంతబాగుండేది!

مَاۤ اَغْنٰى عَنِّیْ مَالِيَهْ ﴿٢٨﴾

28. "నా సంపద నాకేమీ పనికిరాలేదు;

هَلَكَ عَنِّیْ سُلْطٰنِيَهْ ﴿٢٩﴾

29. "నా అధికారమంతా అంతమైపోయింది!"

خُذُوْهُ فَغُلُّوْهُ ﴿٣٠﴾

30. (అప్పుడు ఇలా ఆజ్ఞ ఇవ్వబడుతుంది): "అతన్ని పట్టుకోండి మరియు అతని మెడలో సంకెళ్ళువేయండి;[1]

ثُمَّ الْجَحِيْمَ صَلُّوْهُ ﴿٣١﴾

31. "తరువాత అతనిని భగభగమండే నరకాగ్నిలో వేయండి.

ثُمَّ فِیْ سِلْسِلَةٍ ذَرْعُهَا سَبْعُوْنَ ذِرَاعًا فَاسْلُكُوْهُ ﴿٣٢﴾

32. "ఆ తరువాత అతనిని డెబ్భైమూరల పొడువుగల గొలుసుతో బంధించండి!"[2]

اِنَّهٗ كَانَ لَا يُؤْمِنُ بِاللّٰهِ الْعَظِيْمِ ﴿٣٣﴾

33. వాస్తవానికి అతడు సర్వోత్తముడైన అల్లాహ్‌ను విశ్వసించేవాడు కాదు.

وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ ﴿٣٤﴾

34. మరియు నిరుపేదలకు ఆహారం పెట్టమని ప్రోత్సహించేవాడు కాదు.

فَلَيْسَ لَهُ الْيَوْمَ هٰهُنَا حَمِيْمٌ ﴿٣٥﴾

35. కావున, ఈ నాడు అతనికి ఇక్కడ ఏ స్నేహితుడూ లేడు;

وَّلَا طَعَامٌ اِلَّا مِنْ غِسْلِيْنٍ ﴿٣٦﴾

36. మరియు అసహ్యకరమైన గాయాల

---

1. 'గుల్లూహున్: అతనికి సంకెళ్ళు వేయండి. చూడండి, 13:5, 34:33, 36:8, 40:71.
2. చూడండి, 14:49.

www.Quranpdf.blogspot.in

కడుగు తప్ప, మరొక ఆహారమూ లేదు!

لَّا يَأْكُلُهُۥٓ إِلَّا ٱلْخَٰطِـُٔونَ ٣٧

37. దానిని పాపులు తప్ప మరెవ్వరూ తినరు!

فَلَآ أُقْسِمُ بِمَا تُبْصِرُونَ ٣٨

38. కావున, నేను మీరు చూడగలిగే వాటి శపథం చేస్తున్నాను;

وَمَا لَا تُبْصِرُونَ ٣٩

39. మరియు మీరు చూడలేనట్టి వాటి (శపథం) కూడా!

إِنَّهُۥ لَقَوْلُ رَسُولٍ كَرِيمٍ ٤٠

40. నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) గౌరవనీయుడైన సందేశహరుని (పై అవతరింపజేయబడిన) వాక్కు.

وَمَا هُوَ بِقَوْلِ شَاعِرٍ ۚ قَلِيلًا مَّا تُؤْمِنُونَ ٤١

41. మరియు ఇది ఒక కవి యొక్కవాక్కు కాదు. మీరు విశ్వసించేది చాలా తక్కువ.

وَلَا بِقَوْلِ كَاهِنٍ ۚ قَلِيلًا مَّا تَذَكَّرُونَ ٤٢

42. మరియు ఇది ఏ జ్యోతిష్కుని వాక్కు కూడాకాదు! మీరు గ్రహించేది చాలాతక్కువ.

تَنزِيلٌ مِّن رَّبِّ ٱلْعَٰلَمِينَ ٤٣

43. ఇది సర్వలోకాల ప్రభువు తరఫు నుండి అవతరించింది.

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ ٱلْأَقَاوِيلِ ٤٤

44. ఒక వేళ ఇతను (ఈ ప్రవక్త), మా (అల్లాహ్‌ను) గురించి ఏదైనా అబద్ధపుమాట కల్పించి ఉంటే!

لَأَخَذْنَا مِنْهُ بِٱلْيَمِينِ ٤٥

45. మేము అతని కుడిచేతిని పట్టుకునే వారం.

ثُمَّ لَقَطَعْنَا مِنْهُ ٱلْوَتِينَ ٤٦

46. తరువాత అతని (మెడ) రక్తనాళాన్ని కోసేవారం.

فَمَا مِنكُم مِّنْ أَحَدٍ عَنْهُ حَٰجِزِينَ ٤٧

47. అప్పుడు మీలోనుండి ఏ ఒక్కడు కూడా అతనిని (మా శిక్షనుండి) కాపాడలేక పోయేవాడు.

وَإِنَّهُۥ لَتَذْكِرَةٌ لِّلْمُتَّقِينَ ٤٨

48. మరియు నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) దైవభీతి గలవారికొక హితోపదేశం.

www.Quranpdf.blogspot.in

وَإِنَّا لَنَعْلَمُ أَنَّ مِنكُم مُّكَذِّبِينَ ﴿٤٩﴾

49. మరియు నిశ్చయంగా మీలో కొందరు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) అసత్యమని అనేవారు ఉన్నారని మాకు బాగా తెలుసు.

وَإِنَّهُ لَحَسْرَةٌ عَلَى الْكَافِرِينَ ﴿٥٠﴾

50. మరియు నిశ్చయంగా, ఇది (ఈ తిరస్కారం) సత్యతిరస్కారులకు దుఃఖకారణ మవుతుంది.

وَإِنَّهُ لَحَقُّ الْيَقِينِ ﴿٥١﴾

51. మరియు నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) నమ్మదగిన సత్యం.

فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيمِ ﴿٥٢﴾

52. కావున నీవు సర్వోత్తముడైన నీ ప్రభువు పవిత్ర నామాన్ని స్తుతించు.

www.Quranpdf.blogspot.in

70. సూరహ్ అల్-మ'ఆరిజ్

سُورَةُ المَعَارِج

అల్-మ'ఆరిజ్: The Ways of Ascent, అధిరోహణ, ఊర్ధ్వగమన, ఆరోహణ, లేక పైకి వెళ్ళే మార్గాలు. ఈ సూరహ్ పేరు **3**వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది మధ్య మక్కా కాలపు సూరహ్. ఇందులో **44** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

سَاَلَ سَآئِلٌۢ بِعَذَابٍ وَّاقِعٍ ۝١

1. ప్రశ్నించేవాడు,[1] ఆ అనివార్యమైన శిక్షను గురించి ప్రశ్నించాడు;

لِّلْكٰفِرِيْنَ لَيْسَ لَهٗ دَافِعٌ ۝٢

2. సత్యతిరస్కారులకు ఉన్న (విధించబడే) దాని గురించి; దానిని ఎవ్వడూ తొలగించలేడు.

مِّنَ اللّٰهِ ذِي الْمَعَارِجِ ۝٣

3. అది ఆరోహణ మార్గాలకు యజమానుడైన అల్లాహ్ తరఫునుండి వస్తుంది.[2]

تَعْرُجُ الْمَلٰٓئِكَةُ وَالرُّوْحُ اِلَيْهِ فِيْ يَوْمٍ كَانَ مِقْدَارُهٗ خَمْسِيْنَ اَلْفَ سَنَةٍ ۝٤

4. యాభైవేల సంవత్సరాలకు సమానమైన (ప్రమాణంగల) ఒకరోజులో,[3] దేవదూతలు మరియు ఆత్మ(జిబ్రీల్)[4] ఆయన వద్దకు అధిరోహిస్తారు.

فَاصْبِرْ صَبْرًا جَمِيْلًا ۝٥

5. కావున (ఓ ము'హమ్మద్!) నీవు సహనంవహించు, ఉత్తమమైన సహనంతో!

اِنَّهُمْ يَرَوْنَهٗ بَعِيْدًا ۝٦

6. వాస్తవానికి, వారు (ప్రజలు) అది (ఆ దినం) దూరంగా ఉందని అనుకుంటున్నారు.

---

1. ఈ ప్రశ్నించే, సత్యతిరస్కారి న'దర్ బిన్-'హారిస్' లేక అబూజహల్ కావచ్చని వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు. చూడండి, 8:32. అతడు బద్ర్ యుద్ధంలో చంపబడ్డాడు.

2. చూడండి, 76:3.

3. చూడండి, 22:47. అక్కడ నీ ప్రభువు దృష్టిలో ఒక దినము మీరు లెక్కించే వేయి సంవత్సరాలకు సమానము. ఇంకా చూడండి, 32:5. అల్లాహ్ (సు.తా.) అనంతుడు, అపారుడు, అంతులేనివాడు, కాలపరిమితికి అతీతుడు. పరలోక జీవితంలో మానవునికి కూడా కాలమనే దానికి ఎలాంటి అర్థం ఉండదు.

4. రూ'హ్: దీనిని ఇక్కడ కొందరు వ్యాఖ్యాతలు జిబ్రీల్ ('అ.స.) అన్నారు. మరికొందరు మానవుల ఆత్మలన్నారు. చూడండి, 19:17 వ్యాఖ్యానం 3.

www.Quranpdf.blogspot.in

وَنَرٰىهُ قَرِيْبًا ۝٧

7. కాని మాకది అతిదగ్గరలో కనిపిస్తోంది.

يَوْمَ تَكُوْنُ السَّمَآءُ كَالْمُهْلِ ۝٨

8. ఆ రోజు ఆకాశం మరిగే సీసం (నూనె)వలే అయిపోతుంది.

وَتَكُوْنُ الْجِبَالُ كَالْعِهْنِ ۝٩

9. మరియు కొండలు ఏకిన ఉన్నివలె అయిపోతాయి.[1]

وَلَا يَسْـَٔلُ حَمِيْمٌ حَمِيْمًا ۝١٠

10. మరియు ప్రాణస్నేహితుడు కూడా తన స్నేహితుని (క్షేమాన్ని) అడగడు.

يُّبَصَّرُوْنَهُمْ ۭ يَوَدُّ الْمُجْرِمُ لَوْ يَفْتَدِيْ مِنْ عَذَابِ يَوْمِىِٕذٍۢ بِبَنِيْهِ ۝١١

11. వారు ఒకరినొకరు చూసుకుంటూ ఉంటారు. ఆ రోజు అపరాధి తన సంతానాన్ని పరిహారంగా ఇచ్చి అయినా శిక్షనుండి తప్పించుకో గోరుతాడు;

وَصَاحِبَتِهٖ وَاَخِيْهِ ۝١٢

12. మరియు తన సహవాసిని మరియు తన సోదరుణ్ణి;

وَفَصِيْلَتِهِ الَّتِيْ تُــــْٔوِيْهِ ۝١٣

13. మరియు తనకు ఆశ్రయమిచ్చిన దగ్గరి బంధువులను;

وَمَنْ فِي الْاَرْضِ جَمِيْعًا ۙ ثُمَّ يُنْجِيْهِ ۝١٤

14. మరియు భూమిలో ఉన్న వారి నందరినీ కూడా ఇచ్చి అయినా, తాను విముక్తి పొందాలని కోరుతాడు.

كَلَّا ۭ اِنَّهَا لَظٰى ۝١٥

15. కాని అలా కానేరదు! నిశ్చయంగా, ఆ మండే అగ్నిజ్వాల (అతని కొరకు వేచి ఉంటుంది)!

نَزَّاعَةً لِّلشَّوٰى ۝١٦

16. అది అతని చర్మాన్ని పూర్తిగా వలచి కాల్చివేస్తుంది.

تَدْعُوْا مَنْ اَدْبَرَ وَتَوَلّٰى ۝١٧

17. అది (సత్యం నుండి) వెనుదిరిగి మరియు వెన్నుచూపి, పోయేవారిని (అందరినీ) పిలుస్తుంది.

وَجَمَعَ فَاَوْعٰى ۝١٨

18. మరియు (ధనాన్ని) కూడబెట్టి, దానిని

1. చూడండి, 101:5 ఇటువంటి ఆయత్‌కు.

www.Quranpdf.blogspot.in

దాచే వారిని. (3/8)

19. * నిశ్చయంగా మానవుడు ఆత్రగాడుగా (తొందరపడే వాడిగా) సృష్టించబడ్డాడు;

إِنَّ ٱلۡإِنسَٰنَ خُلِقَ هَلُوعًا ﴿١٩﴾

20. తనకు కీడు కలిగినప్పుడు వాడు ఆందోళన చెందుతాడు;

إِذَا مَسَّهُ ٱلشَّرُّ جَزُوعًا ﴿٢٠﴾

21. మరియు తనకు మేలు కలిగినపుడు స్వార్థపరునిగా ప్రవర్తిస్తాడు.

وَإِذَا مَسَّهُ ٱلۡخَيۡرُ مَنُوعًا ﴿٢١﴾

22. నమా'జ్‌ను ఖచ్చితంగా పాటించే వారు తప్ప!

إِلَّا ٱلۡمُصَلِّينَ ﴿٢٢﴾

23. ఎవరైతే తమ నమా'జ్‌ను సదా నియమంతో పాటిస్తారో;

ٱلَّذِينَ هُمۡ عَلَىٰ صَلَاتِهِمۡ دَآئِمُونَ ﴿٢٣﴾

24. మరియు అలాంటి వారు, ఎవరైతే తమ సంపదలలో (ఇతరులకు) ఉన్న హక్కును సమ్మతిస్తారో![1]

وَٱلَّذِينَ فِيٓ أَمۡوَٰلِهِمۡ حَقٌّ مَّعۡلُومٞ ﴿٢٤﴾

25. యాచకులకు మరియు లేమికి గురి అయిన వారికి;[2]

لِّلسَّآئِلِ وَٱلۡمَحۡرُومِ ﴿٢٥﴾

26. మరియు అలాంటి వారికి, ఎవరైతే తీర్పుదినాన్ని సత్యమని నమ్ముతారో;

وَٱلَّذِينَ يُصَدِّقُونَ بِيَوۡمِ ٱلدِّينِ ﴿٢٦﴾

27. మరియు ఎవరైతే తమ ప్రభువు శిక్షకు భయపడుతారో!

وَٱلَّذِينَ هُم مِّنۡ عَذَابِ رَبِّهِم مُّشۡفِقُونَ ﴿٢٧﴾

28. నిశ్చయంగా, వారి ప్రభువు యొక్క ఆ శిక్ష; దాని పట్ల ఎవ్వరూ నిర్భయంగా ఉండలేరు!

إِنَّ عَذَابَ رَبِّهِمۡ غَيۡرُ مَأۡمُونٖ ﴿٢٨﴾

29. మరియు ఎవరైతే, తమ మర్మాంగాలను కాపాడుకుంటారో!

وَٱلَّذِينَ هُمۡ لِفُرُوجِهِمۡ حَٰفِظُونَ ﴿٢٩﴾

30. తమ భార్యలు (అ'జ్వాజ్), లేదా

إِلَّا عَلَىٰٓ أَزۡوَٰجِهِمۡ أَوۡ مَا مَلَكَتۡ أَيۡمَٰنُهُمۡ

1. అంటే, 'జకాత్ మరియు ఇతర దానధర్మాలు చేసేవారు.

2. ఇటువంటి ఆయత్‌కై చూడండి, 51:19.

www.Quranpdf.blogspot.in

فَإِنَّهُمْ غَيْرُ مَلُومِينَ ۝٣٠

ధర్మసమ్మతంగా తమ ఆధీనంలో ఉన్న (బానిస) స్త్రీలతో తప్ప[1] అలాంటపప్పుడు వారు నిందార్హులు కారు.

فَمَنِ ابْتَغَىٰ وَرَاءَ ذَٰلِكَ فَأُولَٰئِكَ هُمُ الْعَادُونَ ۝٣١

31. కాని ఎవరైతే వీటినిమించి పోగోరుతారో, అలాంటి వారే మితిమీరి పోయేవారు.

وَالَّذِينَ هُمْ لِأَمَانَاتِهِمْ وَعَهْدِهِمْ رَاعُونَ ۝٣٢

32. మరియు ఎవరైతే తమ అమానతులను మరియు తమ వాగ్దానాలను కాపాడుకుంటారో;

وَالَّذِينَ هُمْ بِشَهَادَاتِهِمْ قَائِمُونَ ۝٣٣

33. మరియు ఎవరైతే తమ సాక్ష్యాల మీద స్థిరంగా ఉంటారో;

وَالَّذِينَ هُمْ عَلَىٰ صَلَاتِهِمْ يُحَافِظُونَ ۝٣٤

34. మరియు ఎవరైతే తమ నమాజులను కాపాడుకుంటారో;

أُولَٰئِكَ فِي جَنَّاتٍ مُكْرَمُونَ ۝٣٥

35. ఇలాంటి వారంతా సగౌరవంగా స్వర్గవనాలలో ఉంటారు.

فَمَالِ الَّذِينَ كَفَرُوا قِبَلَكَ مُهْطِعِينَ ۝٣٦

36. ఈ సత్యతిరస్కారులకు ఏమయ్యింది? వీ రెందుకు హడావిడిగా, నీ ముందు ఇటూ అటూ తిరుగుతున్నారు?

عَنِ الْيَمِينِ وَعَنِ الشِّمَالِ عِزِينَ ۝٣٧

37. కుడి ప్రక్కనుండి మరియు ఎడమ ప్రక్కనుండి గుంపులుగా;[2]

أَيَطْمَعُ كُلُّ امْرِئٍ مِنْهُمْ أَنْ يُدْخَلَ جَنَّةَ نَعِيمٍ ۝٣٨

38. ఏమీ? వారిలో ప్రతిఒక్కడూ, తాను పరమ సుఖాలుగల స్వర్గవనంలో ప్రవేశింప జేయబడతానని ఆశిస్తున్నాడా?

كَلَّا ۖ إِنَّا خَلَقْنَاهُمْ مِمَّا يَعْلَمُونَ ۝٣٩

39. అలా కానేరదు! నిశ్చయంగా, మేము వారిని దేనితో పుట్టించామో వారికి బాగా తెలుసు!

---

1. ధర్మయుద్ధం (జిహాద్)లో ఖైదీలుగా పట్టుబడ్డవారే బానిసలు, కనుక ఈ కాలంలో, ఇస్లాం నిర్దేశం ప్రకారం, బానిసలు అనబడేవారు అసలు లేరు. ఇంకా చూడండి, 23:5-7, 4:3.

2. దైవప్రవక్త ('స'అస) కాలంలో సత్యతిరస్కారులు అతని సమావేశాలలో వచ్చేవారు. కాని అతని మాటలు విని, వాటిని ఆచరించక ఎగతాళి చేస్తూ గుంపులుగా వెళ్ళిపోయే వారు. మీరు (విశ్వాసులు) కాదు మేమే స్వర్గంలోకి ప్రవేశిస్తాము, అని అనేవారు.

www.Quranpdf.blogspot.in

فَلَآ أُقْسِمُ بِرَبِّ الْمَشْٰرِقِ وَالْمَغْٰرِبِ إِنَّا لَقَٰدِرُونَ ۝٤٠

40. కావున! నేను తూర్పుల మరియు పడమరల ప్రభువు శపథంచేసి చెబుతున్నాను.[1] నిశ్చయంగా, మేము అలా చేయగల సమర్థులము;

عَلَىٰٓ أَن نُّبَدِّلَ خَيْرًا مِّنْهُمْ وَمَا نَحْنُ بِمَسْبُوقِينَ ۝٤١

41. వారికి బదులుగా వారికంటే ఉత్తమమైన వారిని వారి స్థానంలో తీసుకు రావటానికి; మరియు మమ్మల్ని మించిపోయే వారు ఎవ్వరూ లేరు.

فَذَرْهُمْ يَخُوضُوا۟ وَيَلْعَبُوا۟ حَتَّىٰ يُلَٰقُوا۟ يَوْمَهُمُ ٱلَّذِى يُوعَدُونَ ۝٤٢

42. కావున వారిని - వారితో వాగ్దానం చేయబడిన ఆ దినానికి చేరేవరకు - వ్యర్థపు మాటలలో మరియు విలాస వినోదాల్లో విడిచిపెట్టు.

يَوْمَ يَخْرُجُونَ مِنَ ٱلْأَجْدَاثِ سِرَاعًا كَأَنَّهُمْ إِلَىٰ نُصُبٍ يُوفِضُونَ ۝٤٣

43. ఆ రోజు వారు తమ సమాధులనుండి లేచి, తమ గమ్యస్థానాలకు చేరుకోవటానికి తొందరపడుతూ వేగంగా బయటికి వస్తారు.

خَٰشِعَةً أَبْصَٰرُهُمْ تَرْهَقُهُمْ ذِلَّةٌ ۚ ذَٰلِكَ ٱلْيَوْمُ ٱلَّذِى كَانُوا۟ يُوعَدُونَ ۝٤٤

44. వారి చూపులు క్రిందికి వాలి ఉంటాయి, అవమానం వారిని క్రమ్ముకొని ఉంటుంది. అదే వారికి వాగ్దానం చేయబడిన దినం!

---

1. చూడండి, 37:5 మరియు 55:17 తూర్పులూ మరియు పడమరలూ అంటే ఒక సంవత్సరపు కాలంలో ప్రతి రోజు సూర్యుడు ఒక కొత్త స్థానం నుండి ఉదయిస్తాడు మరియు ఒక కొత్త స్థానంలో అస్తమిస్తాడు. మరొక వ్యాఖ్యాన మేమిటంటే భూగోళంలోని విభిన్న భాగాలలో సూర్యుడు వేర్వేరు సమయాలలో వరుసగా ఉదయిస్తూ, అస్తమిస్తూ ఉంటాడు.

www.Quranpdf.blogspot.in

71. సూరహ్ నూ'హ్

سُورَةُ نُوحٍ

ఖుర్ఆన్‌లో నూ'హ్ 'అ.స. (Noah) ప్రస్తావన ఎన్నో సార్లు వచ్చింది. ఈ సూరహ్ మొదటి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. చూడండి, 11:25. దీని పేరు మొదటి ఆయత్‌లో ఉంది. ఇందులో 28 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

1. నిశ్చయంగా, మేము నూ'హ్‌ను, అతని జాతివారి వద్దకు: "వారిపై బాధాకరమైన శిక్ష రాకముందే వారిని హెచ్చరించు!" అని (ఆజ్ఞాపించి) పంపాము.

إِنَّآ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِۦٓ أَنْ أَنذِرْ قَوْمَكَ مِن قَبْلِ أَن يَأْتِيَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١﴾

2. అతను వారితో ఇలా అన్నాడు: "ఓ నా జాతి ప్రజలారా! నిశ్చయంగా, నేను మీకు స్పష్టంగా హెచ్చరిక చేయటానికి వచ్చిన వాడిని!

قَالَ يَٰقَوْمِ إِنِّى لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ﴿٢﴾

3. "కావున మీరు అల్లాహ్‌నే ఆరాధించండి మరియు ఆయనయందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి.

أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ وَٱتَّقُوهُ وَأَطِيعُونِ ﴿٣﴾

4. "అలా చేస్తే ఆయన మీ పాపాలను క్షమిస్తాడు. మరియు ఒక నియమిత కాలం వరకు మిమ్మల్ని వదలిపెడ్తాడు. నిశ్చయంగా అల్లాహ్ నిర్ణయించిన కాలం వచ్చినపుడు, దానిని తప్పించడం సాధ్యంకాదు. ఇది మీరు తెలుసుకుంటే ఎంత బాగుండేది!"

يَغْفِرْ لَكُم مِّن ذُنُوبِكُمْ وَيُؤَخِّرْكُمْ إِلَىٰٓ أَجَلٍ مُّسَمًّى ۚ إِنَّ أَجَلَ ٱللَّهِ إِذَا جَآءَ لَا يُؤَخَّرُ ۖ لَوْ كُنتُمْ تَعْلَمُونَ ﴿٤﴾

5. అతను ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నిశ్చయంగా, నేను నాజాతి వారిని రేయింబవళ్ళు పిలిచాను;

قَالَ رَبِّ إِنِّى دَعَوْتُ قَوْمِى لَيْلًا وَنَهَارًا ﴿٥﴾

6. "కాని, నా పిలుపు, వారి పలాయనాన్ని మాత్రమే హెచ్చించింది.

فَلَمْ يَزِدْهُمْ دُعَآءِىٓ إِلَّا فِرَارًا ﴿٦﴾

7. "మరియు వాస్తవానికి, నేను వారిని, నీ

وَإِنِّى كُلَّمَا دَعَوْتُهُمْ لِتَغْفِرَ لَهُمْ جَعَلُوٓا۟ أَصَٰبِعَهُمْ

www.Quranpdf.blogspot.in

فِیۡۤ اٰذَانِہِمۡ وَ اسۡتَغۡشَوۡا ثِیَابَہُمۡ وَ اَصَرُّوۡا وَ اسۡتَکۡبَرُوا اسۡتِکۡبَارًا ۚ﴿۷﴾

క్షమాభిక్ష వైపునకు పిలిచినప్పుడల్లా, వారు తమ చెవులలో వ్రేళ్ళు దూర్చుకునేవారు మరియు తమ వస్త్రాలను తమపై కప్పుకునేవారు మరియు వారు మొండి వైఖరి అవలంబిస్తూ దురహంకారంలో మునిగి ఉండేవారు.

ثُمَّ اِنِّیۡ دَعَوۡتُہُمۡ جِہَارًا ۙ﴿۸﴾

8. ''తరువాత వాస్తవానికి నేను వారిని ఎలుగెత్తి పిలిచాను.

ثُمَّ اِنِّیۡۤ اَعۡلَنۡتُ لَہُمۡ وَ اَسۡرَرۡتُ لَہُمۡ اِسۡرَارًا ۙ﴿۹﴾

9. ''ఆ తరువాత వాస్తవంగా, నేను వారికి బహిరంగంగా చాటి చెప్పాను మరియు ఏకాంతంలో, రహస్యంగా కూడా పిలిచాను.

فَقُلۡتُ اسۡتَغۡفِرُوۡا رَبَّکُمۡ ؕ اِنَّہٗ کَانَ غَفَّارًا ﴿ۙ۱۰﴾

10. ''ఇంకా వారితో ఇలా అన్నాను: 'మీ ప్రభువును క్షమాపణకై వేడుకోండి, నిశ్చయంగా ఆయన ఎంతో క్షమాశీలుడు!

یُّرۡسِلِ السَّمَآءَ عَلَیۡکُمۡ مِّدۡرَارًا ﴿ۙ۱۱﴾

11. 'ఆయన మీపై ఆకాశం నుండి ధారాళంగా వర్షాన్ని కురిపింపజేస్తాడు.[1]

وَّ یُمۡدِدۡکُمۡ بِاَمۡوَالٍ وَّ بَنِیۡنَ وَ یَجۡعَلۡ لَّکُمۡ جَنّٰتٍ وَّ یَجۡعَلۡ لَّکُمۡ اَنۡہٰرًا ﴿ؕ۱۲﴾

12. 'మరియు మీకు ధన సంపదలలోను మరియు సంతానంలోను వృద్ధినొసంగుతాడు మరియు మీకొరకు తోటలను ఉత్పత్తిచేస్తాడు మరియు నదులను ప్రవహింపజేస్తాడు.' ''

مَا لَکُمۡ لَا تَرۡجُوۡنَ لِلّٰہِ وَقَارًا ﴿ۚ۱۳﴾

13. మీకేమయింది? మీరు అల్లాహ్ మహత్త్వమును ఎందుకు ఆదరించరు?[2]

وَ قَدۡ خَلَقَکُمۡ اَطۡوَارًا ﴿۱۴﴾

14. మరియు వాస్తవానికి ఆయనే, మిమ్మల్ని విభిన్న దశలలో సృష్టించాడు.[3]

اَلَمۡ تَرَوۡا کَیۡفَ خَلَقَ اللّٰہُ سَبۡعَ سَمٰوٰتٍ طِبَاقًا ﴿ۙ۱۵﴾

15. ఏమీ? మీరు చూడటం లేదా? అల్లాహ్ ఏడు ఆకాశాలను ఏ విధంగా అంతస్తులలో

---

1. ఈ ఆయత్ ఆధారంగా కొందరు విద్వాంసులు ఈ సూరహ్‌ను వర్షం కొరకు చేసే నమా'జ్‌లో చదువటం ముస్త'హబ్ అని అంటారు. ఇటువంటి ఆయత్ కోసం చూడండి, 11:52.

2. వఖారున్: అంటే మహత్త్వం, ప్రభావం, ప్రతాపం, ఘనత.
రజా: అంటే లక్ష్యపెట్టు, ఆదరించు భయపడు.

3. చూడండి, 22:5, 23:14 మొదలైనవి.

సృష్టించాడో![1]

وَّجَعَلَ الْقَمَرَ فِيهِنَّ نُورًا وَّجَعَلَ الشَّمْسَ
سِرَاجًا ﴿١٦﴾

16. మరియు వాటి మధ్య చంద్రుణ్ణి (ప్రతిబింబించే) కాంతిగాను మరియు సూర్యుణ్ణి (వెలిగే) దీపంగాను చేశాడు![2]

وَاللَّهُ أَنبَتَكُم مِّنَ الْأَرْضِ نَبَاتًا ﴿١٧﴾

17. మరియు అల్లాహ్ యే మిమ్మల్ని భూమి(మట్టి)నుండి[3] ఉత్పత్తిచేశాడు!

ثُمَّ يُعِيدُكُمْ فِيهَا وَيُخْرِجُكُمْ إِخْرَاجًا ﴿١٨﴾

18. తరువాత ఆయన మిమ్మల్ని అందులోకే తీసుకొనిపోతాడు మరియు మిమ్మల్ని దానినుండి (బ్రతికించి) బయటికి తీస్తాడు!

وَاللَّهُ جَعَلَ لَكُمُ الْأَرْضَ بِسَاطًا ﴿١٩﴾

19. మరియు అల్లాహ్ యే మీ కొరకు భూమిని విస్తరింపజేశాడు.

لِّتَسْلُكُوا مِنْهَا سُبُلًا فِجَاجًا ﴿٢٠﴾

20. మీరు దానిపై నున్న విశాలమైన మార్గాలలో నడవటానికి.

قَالَ نُوحٌ رَّبِّ إِنَّهُمْ عَصَوْنِي وَاتَّبَعُوا مَن لَّمْ
يَزِدْهُ مَالُهُ وَوَلَدُهُ إِلَّا خَسَارًا ﴿٢١﴾

21. నూ'హ్ ఇంకా ఇలా విన్నవించుకున్నాడు: "ఓ నా ప్రభూ! వాస్తవానికి వారు నా మాటను ధిక్కరించారు. మరియు వాడిని అనుసరించారు, ఎవడి సంపద మరియు సంతానం వారికి కేవలం నష్టం తప్ప మరేమి అధికంచేయదో!

وَمَكَرُوا مَكْرًا كُبَّارًا ﴿٢٢﴾

22. "మరియు వారు పెద్దకుట్ర పన్నారు.[4]

وَقَالُوا لَا تَذَرُنَّ آلِهَتَكُمْ وَلَا تَذَرُنَّ وَدًّا
وَلَا سُوَاعًا وَلَا يَغُوثَ وَيَعُوقَ وَنَسْرًا ﴿٢٣﴾

23. "మరియు వారు ఒకరితోనొకరు ఇలా అనుకున్నారు: 'మీరు మీ ఆరాధ్య దైవాలను విడిచిపెట్టకండి. వద్ద్ మరియు సువా'అ, య'గూస్', య'ఊఖ్ మరియు నస్ర్‌లను విడిచిపెట్టకండి!'

وَقَدْ أَضَلُّوا كَثِيرًا وَلَا تَزِدِ الظَّالِمِينَ

24. "మరియు వాస్తవానికి, వారు చాలా

---

1. చూడండి, 67:3.
2. చూడండి, 10:5.
3. అంటే భూమిలో ఉన్న మూల పదార్థాలనుండి.
4. నూ'హ్('అ.స.)ను చంపటానికి కుట్రపన్నారని కొందరి అభిప్రాయం.

www.Quranpdf.blogspot.in

إِلَّا ضَلَٰلًا ۝٢٤

మందిని తప్పుదారిలో పడవేశారు. కావున (ఓ నా ప్రభూ!): "నీవు కూడా ఈ దుర్మార్గులకు కేవలం వారి మార్గభ్రష్టత్వాన్నే హెచ్చించు!"

مِّمَّا خَطِيٓـَٔـٰتِهِمْ أُغْرِقُوا۟ فَأُدْخِلُوا۟ نَارًا فَلَمْ يَجِدُوا۟ لَهُم مِّن دُونِ ٱللَّهِ أَنصَارًا ۝٢٥

25. వారు తమ పాపాల కారణంగా ముంచివేయబడ్డారు మరియు నరకాగ్నిలోకి త్రోయబడ్డారు, కావున వారు అల్లాహ్ తప్ప తమను కాపాడే వారినెవ్వరినీ పొందలేక పోయారు.

وَقَالَ نُوحٌ رَّبِّ لَا تَذَرْ عَلَى ٱلْأَرْضِ مِنَ ٱلْكَٰفِرِينَ دَيَّارًا ۝٢٦

26. మరియు నూ'హ్ ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! సత్యతిరస్కారులలో ఒక్కరిని కూడా భూమి మీద వదలకు.[1]

إِنَّكَ إِن تَذَرْهُمْ يُضِلُّوا۟ عِبَادَكَ وَلَا يَلِدُوٓا۟ إِلَّا فَاجِرًا كَفَّارًا ۝٢٧

27. "ఒకవేళ నీవు వారిని వదలిపెడితే, నిశ్చయంగా, వారు నీ దాసులను మార్గభ్రష్టత్వంలో పడవేస్తారు. మరియు వారు పాపులను మరియు కృతఘ్నులను మాత్రమే పుట్టిస్తారు.

رَّبِّ ٱغْفِرْ لِى وَلِوَٰلِدَىَّ وَلِمَن دَخَلَ بَيْتِىَ مُؤْمِنًا وَلِلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ وَلَا تَزِدِ ٱلظَّٰلِمِينَ إِلَّا تَبَارًۢا ۝٢٨

28. "ఓ నా ప్రభూ! నన్నూ, నా తల్లిదండ్రులను మరియు విశ్వాసిగా నా ఇంటిలోనికి ప్రవేశించే వానిని మరియు విశ్వాసులైన పురుషులను మరియు విశ్వాసులైన స్త్రీలను, అందరినీ క్షమించు. మరియు దుర్మార్గులకు వినాశం తప్ప మరేమీ అధికంచేయకు!" (1/2)

1. చూడండి, 11:36.

www.Quranpdf.blogspot.in

72. సూరహ్ అల్-జిన్న్

سُورَةُ الجِنّ

ఈ సూరహ్ పేరు **మొదటి ఆయత్** నుండి తీసుకోబడింది. ఇది చివరి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. దాదాపు ప్రస్థానం (హి్జ్రత్)కు రెండు సంవత్సరాలకు ముందు. మక్కావారు తిరస్కరించినందుకు దైవప్రవక్త ('స'అస) ధర్మప్రచారం చేయటానికి 'తాయఫ్‌కు వెళ్ళారు. కాని 'తాయఫ్ వాసులు అతనిని అవమానిస్తారు. అప్పుడు దైవప్రవక్త ('స'అస) అల్లాహ్(సు.తా.)ను ప్రార్థిస్తారు. దాదాపు రెండు నెలల తరువాత యస్'రిబ్ (మదీనా) నుండి కొందరు వచ్చి ఇస్లాం స్వీకరిస్తారు. వారు దైవప్రవక్త ('స'అస)ను మదీనాకు రమ్మని ఆహ్వానిస్తారు. ఇందులో **28 ఆయతులు** ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

قُلْ اُوْحِيَ اِلَيَّ اَنَّهُ اسْتَمَعَ نَفَرٌ مِّنَ الْجِنِّ فَقَالُوْٓا اِنَّا سَمِعْنَا قُرْاٰنًا عَجَبًا ①

1. * (ఓ ప్రవక్తా!) ఇలా అను: "నాకు ఈ విధంగా దివ్యసందేశం పంపబడింది; నిశ్చయంగా ఒక **జిన్నాతుల** సమూహం,[1] దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) విని, తమ జాతివారితో ఇలా అన్నారు: 'వాస్తవానికి మేము ఒక అద్భుతమైన పఠనాన్ని (ఖుర్ఆన్‌ను) విన్నాము!

يَّهْدِيْٓ اِلَى الرُّشْدِ فَاٰمَنَّا بِهٖ ۭ وَلَنْ نُّشْرِكَ بِرَبِّنَآ اَحَدًا ②

2. " 'అది సరైనమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తుంది. కావున మేము దానిని విశ్వసించాము.[2] మరియు మేము మా ప్రభువుకు ఎవ్వడిని కూడా భాగస్వామిగా సాటి కల్పించము.

وَّاَنَّهٗ تَعٰلٰى جَدُّ رَبِّنَا مَا اتَّخَذَ صَاحِبَةً

3. " 'మరియు నిశ్చయంగా, మా ప్రభువు వైభవం ఎంతో ఉన్నతమైనది. ఆయన ఎవ్వడినీ

---

1. నఫరున్: అంటే 3నుండి 10 వరకు ఉండే సంఖ్యల సమూహం. నఖ్‌లా లోయలో దైవప్రవక్త ('స'అస) తమ అనుచరు(ర'ది.'అన్హుమ్)లతో సహా ఫజ్ర్ నమా'జ్ చేస్తుండగా అక్కడి నుండి కొందరు జిన్నాతులు పోతూ వారి ఖుర్ఆన్ విని ప్రభావితులయి విశ్వసిస్తారు. ఈ విషయం 46:29లో వచ్చింది. జిన్నాతులు ఖుర్ఆన్ విన్నది దైవప్రవక్త ('స'అస)కు తెలియదు. అది వ'హీ ద్వారా తెలుపబడిందని ఇక్కడ పేర్కొనబడింది.

2. ఖుర్ఆన్‌ను వినగానే జిన్నాతులు విశ్వసించారు. కాని మానవులు మాత్రం దానిని మళ్ళీమళ్ళీ వినికూడా విశ్వసించడం లేదు.

www.Quranpdf.blogspot.in

وَّلَا وَلَدًا ۝

భార్య(సాహిబతున్)గా గానీ, కుమారునిగా గానీ చేసుకోలేదు.

وَّاَنَّهٗ كَانَ يَقُوْلُ سَفِيْهُنَا عَلَى اللّٰهِ شَطَطًا ۝

4. " 'మరియు నిశ్చయంగా, మనలోని అవివేకులు, కొందరు అల్లాహ్ విషయంలో దారుణమైన మాటలు పలుకుతున్నారు.

وَّاَنَّا ظَنَنَّاۤ اَنْ لَّنْ تَقُوْلَ الْاِنْسُ وَالْجِنُّ عَلَى اللّٰهِ كَذِبًا ۝

5. " 'మరియు వాస్తవానికి, మనం మానవులు గానీ, జిన్నాతులు గానీ అల్లాహ్‌ను గురించి అబద్ధం పలకరని భావించేవారము.

وَّاَنَّهٗ كَانَ رِجَالٌ مِّنَ الْاِنْسِ يَعُوْذُوْنَ بِرِجَالٍ مِّنَ الْجِنِّ فَزَادُوْهُمْ رَهَقًا ۝

6. " 'మరియు వాస్తవానికి, మానవులలో నుండి కొందరు పురుషులు, జిన్నాతులలో నుండి కొందరు పురుషుల శరణువేడుతూ ఉండేవారు. ఈ విధంగా వారు, వారి (జిన్నాతుల) తలబిరుసుతనం మరింత అధికమే చేసేవారు.[1]

وَّاَنَّهُمْ ظَنُّوْا كَمَا ظَنَنْتُمْ اَنْ لَّنْ يَّبْعَثَ اللّٰهُ اَحَدًا ۝

7. " 'మరియు వాస్తవానికి, వారు (మానవులు) కూడా మీరు (జిన్నాతులు) భావించినట్లు, అల్లాహ్ ఎవ్వడినీ కూడా సందేశహరునిగా పంపడని భావించారు.

وَّاَنَّا لَمَسْنَا السَّمَآءَ فَوَجَدْنٰهَا مُلِئَتْ حَرَسًا شَدِيْدًا وَّشُهُبًا ۝

8. " 'మరియు నిశ్చయంగా, మేము ఆకాశాలలో (రహస్యాలను) తొంగి చూడటానికి ప్రయత్నించినపుడు, మేము దానిని కఠినమైన కావలివారితో మరియు అగ్నిజ్వాలలతో నిండి ఉండటాన్ని చూశాము.[2]

وَّاَنَّا كُنَّا نَقْعُدُ مِنْهَا مَقَاعِدَ لِلسَّمْعِ ؕ فَمَنْ

9. " 'మరియు వాస్తవానికి పూర్వం అక్కడి

---

1. చివరి వాక్యానికి కొందరు వ్యాఖ్యాతలు ఈ విధముగా తాత్పర్యం చెప్పారు: 'కాని వారు, వారి (మానవుల) పాపాన్ని అవిశ్వాసాన్ని మరింత అధికంచేశారు.' ఇస్లాంకు ముందు అరబ్బులు తమ ప్రయాణాలలో ఎక్కడైనా ఆగితే, అక్కడి జిన్నాతులతో శరణు కోరేవారు. ఇస్లాం దీనిని నిషేధించింది. మరియు కేవలం ఒకే ఒక్క ప్రభువు, అల్లాహ్ (సు.తా.)తో శరణుకోరటాన్ని మాత్రమే విధిగా చేసింది.

2. చూడండి,15:17-18 ఆకాశాలలో దైవదూత ('అలైహిమ్.స.)లు, ఇతరులు అక్కడి మాటలు వినకుండా కాపలా కాస్తూఉంటారు. మరియు ఈ అగ్ని కణాలు (షుహుంబున్-షిహాబున్ యొక్క బ.వ.), ఆకాశాలలోని మాటలు వినటానికి పైకిపోయే జిన్నాతులపై పడతాయి.

www.Quranpdf.blogspot.in

يَّسْتَمِعِ الْاٰنَ يَجِدْ لَهٗ شِهَابًا رَّصَدًا ۙ﴿٩﴾

మాటలు వినటానికి మేము రహస్యంగా అక్కడ కూర్చునే వారం.[1] కాని ఇప్పుడు ఎవడైనా (రహస్యంగా) వినే ప్రయత్నం చేస్తే, అతడికొరకు అక్కడ ఒక అగ్ని జ్వాల పొంచిఉంటుంది.[2]

وَّاَنَّا لَا نَدْرِيْٓ اَشَرٌّ اُرِيْدَ بِمَنْ فِي الْاَرْضِ اَمْ اَرَادَ بِهِمْ رَبُّهُمْ رَشَدًا ۙ﴿١٠﴾

10. " 'మరియు వాస్తవానికి, భూమిలో ఉన్న వారికి ఏదైనా కీడు ఉద్దేశింపబడిందా, లేక వారి ప్రభువు వారికి సరైనమార్గం చూప గోరుతున్నాడా, అనే విషయం మాకు అర్థం కావడం లేదు.

وَّاَنَّا مِنَّا الصّٰلِحُوْنَ وَمِنَّا دُوْنَ ذٰلِكَ ۭ كُنَّا طَرَاۗىِٕقَ قِدَدًا ۙ﴿١١﴾

11. " 'మరియు వాస్తవానికి, మనలో కొందరు సద్వర్తనులున్నారు, మరికొందరు దానికి విరుద్ధంగా ఉన్నారు. వాస్తవానికి మనం విభిన్నమార్గాలను అనుసరిస్తూ వచ్చాము.[3]

وَّاَنَّا ظَنَنَّآ اَنْ لَّنْ نُّعْجِزَ اللّٰهَ فِي الْاَرْضِ وَلَنْ نُّعْجِزَهٗ هَرَبًا ۙ﴿١٢﴾

12. " 'మరియు నిశ్చయంగా, మేము అల్లాహ్‌నుండి భూలోకంలో తప్పించు కోలేము అని అర్థంచేసుకున్నాము. మరియు పారిపోయి కూడా ఆయన నుండి తప్పించుకోలేము.

وَّاَنَّا لَمَّا سَمِعْنَا الْهُدٰٓى اٰمَنَّا بِهٖ ۭ فَمَنْ يُّؤْمِنْۢ بِرَبِّهٖ فَلَا يَخَافُ بَخْسًا وَّلَا رَهَقًا ۙ﴿١٣﴾

13. " 'మరియు నిశ్చయంగా, మేము ఈ మార్గదర్శకత్వాన్ని(ఖుర్ఆన్‌ను) విన్నప్పుడు దానిని విశ్వసించాము. కావున ఎవడైతే తన ప్రభువును విశ్వసిస్తాడో అతడికి తన సత్కర్మల ఫలితంలో నష్టాన్ని గురించీ మరియు శిక్షలో హెచ్చింపును గురించీ భయపడే అవసరం ఉండదు.

وَّاَنَّا مِنَّا الْمُسْلِمُوْنَ وَمِنَّا الْقٰسِطُوْنَ ۭ فَمَنْ اَسْلَمَ

14. " 'మరియు నిశ్చయంగా, మనలో

---

1. మరియు ఆకాశాల మాటలు విని జ్యోతిష్యులకు చెప్పేవారము. వాటిలో వారు తమ వైపునుండి నూరు అబద్ధాలు కలిపి చెప్పేవారు.

2. కాని దైవప్రవక్త ('స'అస) వచ్చిన తరువాత నుండి ఈ పని ఆపబడింది. ఇప్పుడు ఎవడైనా పైకి పోవటానికి ప్రయత్నిస్తే అగ్నికణం అతనిపై పడుతుంది.

3. జిన్నాతులలో కూడా వేర్వేరు జాతులవారు, యూదులు, క్రైస్తవులు, ముస్లింలు మరియు సత్యతిరస్కారులు మొదలైనవారు ఉన్నారు.

www.Quranpdf.blogspot.in

فَأُولَٰٓئِكَ تَحَرَّوۡا رَشَدٗا ١٤

కొందరు అల్లాహ్‌కు విధేయులైన వారు (ముస్లింలు) ఉన్నారు. మరి కొందరు నిశ్చయంగా, అన్యాయపరులు[1] (సత్యానికి దూరమైనవారు) ఉన్నారు. కావున ఎవరైతే అల్లాహ్‌కు విధేయత (ఇస్లాం)ను అవలంబించారో, అలాంటి వారే సరైనమార్గాన్ని కనుగొన్న వారు!' "

وَأَمَّا ٱلۡقَٰسِطُونَ فَكَانُواْ لِجَهَنَّمَ حَطَبٗا ١٥

15. మరియు అన్యాయపరులే (సత్యానికి దూరమైనవారు) నరకానికి ఇంధనమయ్యే వారు![2]

وَأَلَّوِ ٱسۡتَقَٰمُواْ عَلَى ٱلطَّرِيقَةِ لَأَسۡقَيۡنَٰهُم مَّآءً غَدَقٗا ١٦

16. ఒకవేళ వారు (సత్యతిరస్కారులు) ఋజుమార్గం మీద స్థిరంగా ఉన్నట్లైతే, మేము వారిపై పుష్కలంగా నీటిని కురిపించేవారము.

لِّنَفۡتِنَهُمۡ فِيهِۚ وَمَن يُعۡرِضۡ عَن ذِكۡرِ رَبِّهِۦ يَسۡلُكۡهُ عَذَابٗا صَعَدٗا ١٧

17. దానితో వారిని పరీక్షించటానికి! మరియు ఎవడైతే తన ప్రభువు ధ్యానం నుండి విముఖుడవుతాడో, ఆయన వానిని తీవ్రమైన శిక్షకు గురిచేస్తాడు.

وَأَنَّ ٱلۡمَسَٰجِدَ لِلَّهِ فَلَا تَدۡعُواْ مَعَ ٱللَّهِ أَحَدٗا ١٨

18. మరియు నిశ్చయంగా, మస్జిదులు అల్లాహ్ కొరకే ప్రత్యేకించబడ్డాయి. కావున వాటిలో అల్లాహ్‌తో బాటు ఇతరులెవ్వరినీ ప్రార్థించకండి.

وَأَنَّهُۥ لَمَّا قَامَ عَبۡدُ ٱللَّهِ يَدۡعُوهُ كَادُواْ يَكُونُونَ عَلَيۡهِ لِبَدٗا ١٩

19. మరియు నిశ్చయంగా, అల్లాహ్ యొక్క దాసుడు (ము'హమ్మద్) ఆయన (అల్లాహ్)ను ప్రార్థించటానికి నిలబడినప్పుడు, వారు (జిన్నాతులు) అతనిచుట్టు దట్టంగా (అతని ఖుర్ఆన్ పఠనాన్ని వినటానికి) గుమిగూడుతారు.[3]

---

1. ఖాసితూన్: ఈ పదానికి - సందర్భాన్ని బట్టి - న్యాయవర్తనులు, అన్యాయపరులు అనే రెండూ అర్థాలు వస్తాయి. ఈ సందర్భంలో అన్యాయపరులు, లేక సన్మార్గంనుండి లేక సత్యం నుండి విముఖులైనవారు అనే అర్థంలో వాడబడింది.

2. అంటే జిన్నాతులలో కూడా నరకం మరియు స్వర్గంలోకి పోయేవారున్నారు. సత్యతిరస్కారులు నరకంలోకి మరియు విశ్వాసులు స్వర్గంలోకి పోతారు.

3. దీని మరొక తాత్పర్యంలో: "(మానవులు మరియు జిన్నాతులు) అల్లాహ్ (సు.తా.) దాసుడు

www.Quranpdf.blogspot.in

قُلْ إِنَّمَآ أَدْعُوا۟ رَبِّى وَلَآ أُشْرِكُ بِهِۦٓ أَحَدًا ۝٢٠

20. వారితో ఇలా అను: "నిశ్చయంగా నేను, నా ప్రభువును మాత్రమే ప్రార్థిస్తాను మరియు ఆయనకు ఎవ్వరినీ సాటి కల్పించను."[1]

قُلْ إِنِّى لَآ أَمْلِكُ لَكُمْ ضَرًّا وَلَا رَشَدًا ۝٢١

21. వారితో ఇలా అను: "నిశ్చయంగా, మీకు కీడుచేయటం గానీ, లేదా సరైన మార్గం చూపటం గానీ నా వశంలో లేదు."

قُلْ إِنِّى لَن يُجِيرَنِى مِنَ ٱللَّهِ أَحَدٌ وَلَنْ أَجِدَ مِن دُونِهِۦ مُلْتَحَدًا ۝٢٢

22. ఇంకా ఇలా అను: "నిశ్చయంగా, నన్ను అల్లాహ్ నుండి ఎవ్వడునూ కాపాడలేడు మరియు నాకు ఆయనతప్ప మరొకరి ఆశ్రయం కూడా లేదు;

إِلَّا بَلَٰغًا مِّنَ ٱللَّهِ وَرِسَٰلَٰتِهِۦ ۚ وَمَن يَعْصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَإِنَّ لَهُۥ نَارَ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۝٢٣

23. "(నా పని) కేవలం అల్లాహ్ ఉపదేశాన్ని మరియు ఆయన సందేశాన్ని అందజేయటమే!" ఇక ఎవడైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆజ్ఞలను ఉల్లంఘిస్తాడో! అతడు నిశ్చయంగా, నరకాగ్నికి గురి అవుతాడు; అందులో శాశ్వతంగా కలకాలం ఉంటాడు.

حَتَّىٰٓ إِذَا رَأَوْا۟ مَا يُوعَدُونَ فَسَيَعْلَمُونَ مَنْ أَضْعَفُ نَاصِرًا وَأَقَلُّ عَدَدًا ۝٢٤

24. చివరకు వారికి వాగ్దానం చేయబడిన దానిని వారు చూసినప్పుడు, ఎవరి సహాయకులు బలహీనులో, మరెవరి వర్గం సంఖ్యాపరంగా తక్కువో వారికి తెలిసిపోతుంది.[2]

قُلْ إِنْ أَدْرِىٓ أَقَرِيبٌ مَّا تُوعَدُونَ أَمْ يَجْعَلُ لَهُۥ رَبِّىٓ أَمَدًا ۝٢٥

25. ఇలా అను: "మీకు వాగ్దానం చేయబడిన (శిక్ష) సమీపంలోనే రానున్నదో, లేక దాని కొరకు నా ప్రభువు దీర్ఘకాలవ్యవధి

(ము'హమ్మద్ 'స'అస, అల్లాహుంతా'ఆలాను) ప్రార్థించటానికి నిలబడినపుడు అతని చుట్టూ దట్టంగా గుమిగూడి (అల్లాహ్ జ్యోతిని తమ నోట్లతో ఊది ఆర్పివేయగోరుతారు)." అని ఉంది. ఈ తాత్పర్యం ఇబ్నె-'అబ్బాస్, ముజాహిద్, సయ్యీద్ బిన్-'జుబైర్ మరియు ఇబ్నె-' జైద్ (ర'ది. 'అన్హుమ్)లు ఇచ్చారు. ఇబ్నె-జరీర్ (ర'హ్మా) దీనికి ప్రాధాన్యత నిచ్చారు. ఇది ఇబ్నె-కసీ'ర్(ర'హ్మా)లో పేర్కొనబడింది.

1. అలాంటప్పుడు వారితో ఇలా అను: 'నేను నా ప్రభువు (సు.తా.)ను మాత్రమే ప్రార్థిస్తాను. మరియు ఆయన (సు.తా.)కు ఎవ్వరినీ సాటి కల్పించను.'

2. ఇటువంటి ఆయత్ కోసం చూడండి, 19:75.

www.Quranpdf.blogspot.in

నియమించాడో నాకు తెలియదు."

عٰلِمُ الْغَيْبِ فَلَا يُظْهِرُ عَلٰى غَيْبِهٖٓ اَحَدًا ﴿٢٦﴾

26. ఆయనే అగోచర జ్ఞానం గలవాడు, కావున ఆయన అగోచర విషయాలు ఎవ్వడికీ తెలియజేయడు -

اِلَّا مَنِ ارْتَضٰى مِنْ رَّسُوْلٍ فَاِنَّهٗ يَسْلُكُ مِنْۢ بَيْنِ يَدَيْهِ وَمِنْ خَلْفِهٖ رَصَدًا ﴿٢٧﴾

27. తాను కోరి ఎన్నుకొన్న ప్రవక్తకు తప్ప[1] - ఎందుకంటే, ఆయన నిశ్చయంగా, అతని (ఆ ప్రవక్త) ముందు మరియు వెనుక రక్షకభటులను నియమిస్తాడు.

لِّيَعْلَمَ اَنْ قَدْ اَبْلَغُوْا رِسٰلٰتِ رَبِّهِمْ وَاَحَاطَ بِمَا لَدَيْهِمْ وَاَحْصٰى كُلَّ شَيْءٍ عَدَدًا ﴿٢٨﴾

28. వారు, అతను తన ప్రభువు యొక్క సందేశాన్ని యథాతథంగా అందజేస్తున్నాడని తెలుసుకోవటానికి మరియు ఆయన వారి అన్నివిషయాలను పరివేష్టించి ఉన్నాడు మరియు వారి ప్రతిఒక్క విషయాన్ని లెక్కపెట్టి ఉంచుతాడు.

---

1. చూడండి, 3:179.

www.Quranpdf.blogspot.in

73. సూరహ్ అల్-ముజ్జమ్మిల్

سُورَةُ المُزَّمِّلِ

అల్-ముజ్జమ్మిల్: The Enwrapped One దుప్పటి కప్పుకున్నవాడు. ఈ సూరహ్ అవతరణాక్రమంలో నాలుగవది. మొదటి మక్కా కాలానికి చెందినది. దీనిపేరు మొదటి ఆయత్‌లో నుండి తీసుకోబడింది. ఇందులో 20 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَا أَيُّهَا الْمُزَّمِّلُ ①

1. ఓ దుప్పటి కప్పుకున్నవాడా![1]

قُمِ اللَّيْلَ إِلَّا قَلِيلًا ②

2. రాత్రంతా (నమాజ్‌లో) నిలబడు, కొంత భాగాన్ని విడిచి;

نِصْفَهُ أَوِ انقُصْ مِنْهُ قَلِيلًا ③

3. దాని సగ భాగంలో, లేదా దానికంటే కొంత తక్కువ;

أَوْ زِدْ عَلَيْهِ وَرَتِّلِ الْقُرْآنَ تَرْتِيلًا ④

4. లేదా దానికంటే కొంత ఎక్కువ; మరియు ఖుర్ఆన్‌ను ఆగి-ఆగి, నెమ్మదిగా, స్పష్టంగా పఠించు.

إِنَّا سَنُلْقِي عَلَيْكَ قَوْلًا ثَقِيلًا ⑤

5. నిశ్చయంగా, మేము నీపై భారమైన సందేశాన్ని అవతరింపజేయబోతున్నాము.

إِنَّ نَاشِئَةَ اللَّيْلِ هِيَ أَشَدُّ وَطْئًا وَأَقْوَمُ قِيلًا ⑥

6. నిశ్చయంగా, రాత్రివేళ లేవటం (మనస్సును) అదుపులో ఉంచుకోవటానికి ఎంతో ఉపయుక్తమైనది మరియు (అల్లాహ్) ప్రవచనాలను (అర్థం చేసుకోవటానికి) కూడా ఎంతో అనుగుణమైనది.

إِنَّ لَكَ فِي النَّهَارِ سَبْحًا طَوِيلًا ⑦

7. వాస్తవానికి, పగటివేళ నీకు చాలా పనులుంటాయి.

وَاذْكُرِ اسْمَ رَبِّكَ وَتَبَتَّلْ إِلَيْهِ تَبْتِيلًا ⑧

8. మరియు నీవు నీ ప్రభువు నామాన్ని స్మరిస్తూ ఉండు. మరియు అత్యంత శ్రద్ధతో

1. ఈ సూరహ్ అవతరింపజేయబడినప్పుడు దైవప్రవక్త ('స'అస) దుప్పటి కప్పుకొని పడుకొని ఉంటారు. అతనికి లేచి తహజ్జుద్ నమాజ్ చేయమని ఆజ్ఞ ఇవ్వబడింది. తహజ్జుద్ అతని కొరకు వాజిబ్-తప్పనిసరి చేయబడి ఉండెను. (ఇబ్నె-కసీ'ర్).

www.Quranpdf.blogspot.in

ఆయనవైపుకు మరలుతూ ఉండు.

9. ఆయనే తూర్పూ పడమరల స్వామి, ఆయన తప్ప మరొక ఆరాధ్యదైవం లేడు, కావున నీవు ఆయననే కార్యకర్తగా చేసుకో.

رَبُّ الْمَشْرِقِ وَالْمَغْرِبِ لَآ إِلَٰهَ إِلَّا هُوَ فَاتَّخِذْهُ وَكِيلًا ﴿٩﴾

10. మరియు వారు పలికే మాటలకు సహనంవహించు మరియు మంచితనంతో వారినుండి తొలగిపో.

وَاصْبِرْ عَلَىٰ مَا يَقُولُونَ وَاهْجُرْهُمْ هَجْرًا جَمِيلًا ﴿١٠﴾

11. మరియు అసత్యవాదులైన ఈ సంపన్నులను, నాకు వదలిపెట్టు.[1] మరియు వారికి కొంత వ్యవధి నివ్వు.

وَذَرْنِي وَالْمُكَذِّبِينَ أُولِي النَّعْمَةِ وَمَهِّلْهُمْ قَلِيلًا ﴿١١﴾

12. నిశ్చయంగా, మా వద్ద వారికొరకు సంకెళ్ళు మరియు భగభగమండే నరకాగ్ని ఉన్నాయి.

إِنَّ لَدَيْنَآ أَنكَالًا وَجَحِيمًا ﴿١٢﴾

13. మరియు గొంతులో ఇరుక్కుపోయే ఆహారం మరియు బాధాకరమైన శిక్ష (ఉన్నాయి).

وَطَعَامًا ذَا غُصَّةٍ وَعَذَابًا أَلِيمًا ﴿١٣﴾

14. ఆ రోజు భూమి మరియు పర్వతాలు కంపించిపోతాయి. మరియు పర్వతాలు ప్రవహించే ఇసుక దిబ్బలుగా మారి పోతాయి.[2]

يَوْمَ تَرْجُفُ الْأَرْضُ وَالْجِبَالُ وَكَانَتِ الْجِبَالُ كَثِيبًا مَّهِيلًا ﴿١٤﴾

15. మేము ఫిర్'ఔన్ వద్దకు సందేశహరుణ్ణి పంపినట్లు, నిశ్చయంగా మీ వద్దకు కూడా ఒక సందేశహరుణ్ణి, మీకు సాక్షిగా ఉండటానికి పంపాము.

إِنَّآ أَرْسَلْنَآ إِلَيْكُمْ رَسُولًا شَاهِدًا عَلَيْكُمْ كَمَآ أَرْسَلْنَآ إِلَىٰ فِرْعَوْنَ رَسُولًا ﴿١٥﴾

16. కాని ఫిర్'ఔన్ ఆ సందేశహరునికి అవిధేయత చూపాడు. కావున మేము అతనిని తీవ్రమైన శిక్షకు గురిచేశాము.

فَعَصَىٰ فِرْعَوْنُ الرَّسُولَ فَأَخَذْنَٰهُ أَخْذًا وَبِيلًا ﴿١٦﴾

17. ఒకవేళ మీరు సత్యాన్ని తిరస్కరిస్తే, బాలురను ముసలివారిగా చేసేటటువంటి ఆ

فَكَيْفَ تَتَّقُونَ إِن كَفَرْتُمْ يَوْمًا يَجْعَلُ الْوِلْدَٰنَ شِيبًا ﴿١٧﴾

---

1. చూడండి, 74:11.
2. చూడండి, 14:48 మరియు 20:105-107.

www.Quranpdf.blogspot.in

దినపు శిక్షనుండి ఎలా తప్పించుకోగలరు?[1]

18. అప్పుడు ఆకాశం బ్రద్దలైపోతుంది. ఆయన యొక్క వాగ్దానం తప్పక నెరవేరి తీరుతుంది.

السَّمَآءُ مُنفَطِرٌۢ بِهِۦ ۚ كَانَ وَعْدُهُۥ مَفْعُولًا ۝١٨

19. నిశ్చయంగా, ఇదొక ఉపదేశం కావున ఇష్టమైన వాడు తన ప్రభువు వద్దకు పోయే మార్గాన్ని అవలంబించవచ్చు! (5/8)

إِنَّ هَٰذِهِۦ تَذْكِرَةٌ ۖ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ سَبِيلًا ۝١٩

20. * (ఓ ము'హమ్మద్!) నీవు, వాస్తవానికి దాదాపు మూడింట రెండువంతుల రాత్రి లేక సగం (రాత్రి) లేక మూడింట ఒక భాగం (నమా'జ్‌లో) నిలుస్తావనేది నీ ప్రభువుకు బాగా తెలుసు. మరియు నీతోపాటు ఉన్న వారిలో కొందరు కూడా! మరియు అల్లాహ్ రేయింబవళ్ళ పరిమాణాలను నిర్ణయిస్తాడు. మీరు ఖచ్చితంగా పూర్తి రాత్రి (ప్రార్థించ) లేరని ఆయనకు తెలుసు. కావున ఆయన మీ వైపునకు (కనికరంతో) మరలాడు. కావున ఖుర్‌ఆన్‌ను, మీరు సులభంగా పఠించగలిగినంతే పఠించండి. మీలో కొందరు వ్యాధిగ్రస్తులు కావచ్చు, మరికొందరు అల్లాహ్ అనుగ్రహాన్ని అన్వేషిస్తూ భూమిలో ప్రయాణంలో ఉండవచ్చు, మరికొందరు అల్లాహ్ మార్గంలో ధర్మయుద్ధం చేస్తూ ఉండవచ్చు, అని ఆయనకు బాగా తెలుసు. కావున మీకు దానిలో సులభమైనంత దానినే పఠించండి.[2] మరియు

إِنَّ رَبَّكَ يَعْلَمُ أَنَّكَ تَقُومُ أَدْنَىٰ مِن ثُلُثَىِ ٱلَّيْلِ وَنِصْفَهُۥ وَثُلُثَهُۥ وَطَآئِفَةٌ مِّنَ ٱلَّذِينَ مَعَكَ ۚ وَٱللَّهُ يُقَدِّرُ ٱلَّيْلَ وَٱلنَّهَارَ ۚ عَلِمَ أَن لَّن تُحْصُوهُ فَتَابَ عَلَيْكُمْ ۖ فَٱقْرَءُوا۟ مَا تَيَسَّرَ مِنَ ٱلْقُرْءَانِ ۚ عَلِمَ أَن سَيَكُونُ مِنكُم مَّرْضَىٰ ۙ وَءَاخَرُونَ يَضْرِبُونَ فِى ٱلْأَرْضِ يَبْتَغُونَ مِن فَضْلِ ٱللَّهِ ۙ وَءَاخَرُونَ يُقَٰتِلُونَ فِى سَبِيلِ ٱللَّهِ ۖ فَٱقْرَءُوا۟ مَا تَيَسَّرَ مِنْهُ ۚ وَأَقِيمُوا۟ ٱلصَّلَوٰةَ وَءَاتُوا۟ ٱلزَّكَوٰةَ وَأَقْرِضُوا۟ ٱللَّهَ قَرْضًا حَسَنًا ۚ وَمَا تُقَدِّمُوا۟ لِأَنفُسِكُم مِّنْ خَيْرٍ تَجِدُوهُ عِندَ ٱللَّهِ هُوَ خَيْرًا وَأَعْظَمَ أَجْرًا ۚ وَٱسْتَغْفِرُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌۢ ۝٢٠

---

1. పునరుత్థాన దినమున ఆదమ్ ('అ.స.)తో ఇలా అనబడుతుంది: "నీ సంతానం నుండి నరకం వారిని ఎన్నుకో." అతను ప్రశ్నిస్తారు: "ఓ అల్లాహ్ (సు.తా.)! ఏ విధంగా?" అల్లాహ్ (సు.తా.) అంటాడు: "ప్రతి వేయిమంది నుండి 999 మందిని, అప్పుడు గర్భవతులైన స్త్రీల పిండాలు పడిపోతాయి మరియు పిల్లలు వృద్ధులైపోతారు." ఈ విషయం విని అనుచరు(ర'ది.'అన్హుమ్)లు చాలా చింతలో పడిపోయారు. అప్పుడు దైవప్రవక్త ('స'అస) అంటారు: "యఅ'జూజ్, మఅ'జూజ్‌ల జాతివారి నుండి 999 ఉంటారు. మరియు మీలో నుండి ఒకడు; అల్లాహ్ (సు.తా.) కరుణపై నాకు విశ్వాసముంది. స్వర్గవాసులలోనుండి సగంమంది మీరుంటారు." ('స. బు'ఖారీ).

2. అల్లాహ్ (సు.తా.) మిమ్మల్ని కనికరించాడు కావున, తహజ్జుద్‌లో మీకు సులభమైనంతనే పఠించండి.

www.Quranpdf.blogspot.in

నమా'జ్‌ను స్థాపించండి,[1] విధిదానం ('జకాత్) ఇవ్వండి. మరియు అల్లాహ్‌కు మంచి అప్పును, అప్పుగా ఇస్తూ ఉండండి. మరియు మీరు, మీ కొరకు ముందుగా చేసి పంపుకున్న మంచి కార్యాలన్నింటినీ అల్లాహ్ దగ్గర పొందుతారు. అదే చాలా ఉత్తమమైనది. మరియు దాని ప్రతిఫలం చాలా గొప్పది. మరియు మీరు అల్లాహ్‌ను క్షమాభిక్ష అర్థిస్తూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

రెండు రకాతులైనా సరే. దైవప్రవక్త ('స'అస) చాలా మట్టుకు ఎనిమిది రకాతులు చేసేవారు. అతనినే అనుసరించినా ఎంతో మేలు. మీ తహజ్జుద్ నమా'జ్‌లో వీలైనంత ఖుర్ఆన్ పఠనంచేయండి. నెమ్మదిగా స్పష్టంగా పఠించండి.

1. అంటే ఐదు సార్లు చేసే ఫ'ర్ద్ నమా'జ్‌లు. చాలా మంది వ్యాఖ్యాతల అభిప్రాయంలో ఈ ఆయత్ మదీనాలో అవతరింపజేయబడింది.

www.Quranpdf.blogspot.in

74. సూరహ్ అల్-ముద్దస్సి'ర్

سُورَةُ المُدَّثِّر

అల్-ముద్దస్సి'ర్: The Enfolded One, బట్టల (దుప్పటి)లో చుట్టుకున్నవాడు! మొదటి ఆయత్‌లోనే ఈ పదముంది. దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై సూరహ్ అల్-ఇఖ్రఅ' (96:1-5) మొదటి అయిదు ఆయతులు అవతరించిన తరువాత కొంతకాలం (6 నెలల నుండి 3 సంవత్సరాల) వరకు ఏ వ'హీ అవతరింపజేయబడలేదు. ఈ కాలాన్ని, ఫతరతుల్ వ'హీ అంటారు. అప్పుడు దైవప్రవక్త ('స'అస) ఎంతో కలవరపడ్డారు. అప్పుడు అతని భార్య 'ఖదీజహ్ (ర.'అన్హా) అతనికి నైతిక ప్రోత్సాహాన్నిచ్చారు. ఆ తరువాత ఒకరోజు జిబ్రీల్ ('అ.స.) ఆకాశాలు మరియు భూమి మధ్య ప్రత్యక్షమయ్యారు. ఆ తరువాత ఈ సూరహ్ అవతరిపంజేయబడింది. ఆ తరువాత వ'హీ త్వరత్వరగా రావడం ఆరంభమయ్యింది, ('స. బు'ఖారీ, ముస్లిం). దీని కొన్ని ఆయతులు తరువాత అవతరింపజేయబడ్డాయి. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **56 ఆయతులు** ఉన్నాయి.

ఈ సూరహ్ ఇస్లాం విధులను, అల్లాహ్ ఏకత్వాన్ని పునరుత్థానాన్ని మరియు అంతిమ తీర్పును వివరిస్తోంది. మానవుడు బలహీనుడని, అల్లాహ్ (సు.తా.)పై అతడు ఆధారపడి ఉన్నాడని, ప్రతిమానవుడు తన కర్మలకు తానే బాధ్యుడని, అతడు వాటి ఫలితాన్ని అనుభవిస్తాడని మరియు అతని కర్మలను బట్టి స్వర్గనరకాలున్నాయని బోధిస్తోంది.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَٰٓأَيُّهَا ٱلْمُدَّثِّرُ ۝١

1. ఓ దుప్పటిలోచుట్టుకున్నవాడా!

قُمْ فَأَنذِرْ ۝٢

2. లే! ఇక హెచ్చరించు!

وَرَبَّكَ فَكَبِّرْ ۝٣

3. మరియు నీ ప్రభువు గొప్పతనాన్ని (ఘనతను) కొనియాడు!

وَثِيَابَكَ فَطَهِّرْ ۝٤

4. మరియు నీ వస్త్రాలను పరిశుభ్రంగా ఉంచుకో!

وَٱلرُّجْزَ فَٱهْجُرْ ۝٥

5. మరియు మాలిన్యానికి దూరంగా ఉండు!

وَلَا تَمْنُن تَسْتَكْثِرُ ۝٦

6. మరియు ఎక్కువ పొందాలనే ఆశతో ఇవ్వకు (ఉపకారం చేయకు)!

وَلِرَبِّكَ فَٱصْبِرْ ۝٧

7. మరియు నీ ప్రభువు కొరకు సహనం వహించు!

www.Quranpdf.blogspot.in

فَإِذَا نُقِرَ فِي النَّاقُورِ ٨

8. మరియు బాకా (నాఖూర్) ఊదబడి నప్పుడు;

فَذَٰلِكَ يَوْمَئِذٍ يَوْمٌ عَسِيرٌ ٩

9. ఆ దినం చాలా కఠినమైన దినమై ఉంటుంది;

عَلَى الْكَافِرِينَ غَيْرُ يَسِيرٍ ١٠

10. సత్యతిరస్కారులకు అది సులభమైన (దినం) కాదు.[1]

ذَرْنِي وَمَنْ خَلَقْتُ وَحِيدًا ١١

11. వదలండి! నన్నూ మరియు నేను ఒంటరిగా పుట్టించిన వానినీ![2]

وَجَعَلْتُ لَهُ مَالًا مَمْدُودًا ١٢

12. మరియు నేను అతనికి పుష్కలంగా సంపద నిచ్చాను.

وَبَنِينَ شُهُودًا ١٣

13. మరియు అతనికి తోడుగా ఉండే కుమారులను!

وَمَهَّدْتُ لَهُ تَمْهِيدًا ١٤

14. మరియు అతని కొరకు అతని జీవన సౌకర్యాలను సులభం చేశాను.

ثُمَّ يَطْمَعُ أَنْ أَزِيدَ ١٥

15. అయినా నేను అతనికి ఇంకా ఇవ్వాలని అతడు ఆశిస్తూ ఉంటాడు.

كَلَّا ۖ إِنَّهُ كَانَ لِآيَاتِنَا عَنِيدًا ١٦

16. అలాకాదు! వాస్తవానికి అతడు మా (అల్లాహ్) సూచన(ఆయాత్)ల పట్ల విరోధం కలిగివున్నాడు.

سَأُرْهِقُهُ صَعُودًا ١٧

17. నేను త్వరలోనే అతనిని దుర్గమమైన స్థానానికి (శిక్ష)కు నెట్టుతాను!

إِنَّهُ فَكَّرَ وَقَدَّرَ ١٨

18. వాస్తవానికి అతడు ఆలోచించాడు మరియు మనస్సులో ప్రణాళిక చేసుకున్నాడు.

---

1. అల్-కాఫిరీన్: అంటే సత్యతిరస్కారులు. ఈ పదం ఇక్కడ ఖుర్ఆన్ అవతరణాక్రమంలో మొదటిసారి వచ్చింది. 57:20లో మాత్రం ఈ పదానికి భూమిని దున్నేవాడు అనే అర్థం ఉంది. మిగతా అన్నీ చోట్లలో ఈ పదం సత్యతిరస్కారులనే అర్థంలోనే వాడబడింది.

2. చూడండి, 6:94, 19:80, 95. కొందరు వ్యాఖ్యాతలు ఈ ఆయత్ వలీద్ బిన్ ము'గైరాను ఉద్దేశిస్తోంది అని అభిప్రాయపడ్డారు. అతడు సత్యతిరస్కారం మరియు దురహంకారంలో మితిమీరి పోయాడు. ఈ ఆయత్ ఇటువంటి ప్రతి సత్యతిరస్కారిని సూచిస్తుంది.

www.Quranpdf.blogspot.in

فَقُتِلَ كَيْفَ قَدَّرَ ﴿١٩﴾

19. కావున (అతనిని) తాను ప్రణాళిక చేసుకున్నట్లు నాశనానికి గురికానివ్వండి!

ثُمَّ قُتِلَ كَيْفَ قَدَّرَ ﴿٢٠﴾

20. అవును (అతనిని) తాను ప్రణాళిక చేసుకున్నట్లు, నాశనానికి గురికానివ్వండి!

ثُمَّ نَظَرَ ﴿٢١﴾

21. అప్పుడు అతడు ఆలోచించాడు.

ثُمَّ عَبَسَ وَبَسَرَ ﴿٢٢﴾

22. తరువాత అతడు నుదురు చిట్లించుకున్నాడు మరియు కోపంతో చూశాడు (ముఖం మాడ్చుకున్నాడు);

ثُمَّ أَدْبَرَ وَاسْتَكْبَرَ ﴿٢٣﴾

23. తరువాత అతడు వెనుకకు మరలి దురహంకారం చూపాడు.[1]

فَقَالَ إِنْ هَٰذَا إِلَّا سِحْرٌ يُؤْثَرُ ﴿٢٤﴾

24. అప్పుడు అతడు ఇలా అన్నాడు: "ఇది పూర్వం నుండి వస్తూవున్న ఒక మంత్రజాలం మాత్రమే!

إِنْ هَٰذَا إِلَّا قَوْلُ الْبَشَرِ ﴿٢٥﴾

25. "ఇది కేవలం ఒక మానవ వాక్కు మాత్రమే!"

سَأُصْلِيهِ سَقَرَ ﴿٢٦﴾

26. త్వరలోనే నేను అతనిని నరకాగ్నిలో కాల్చుతాను.

وَمَا أَدْرَاكَ مَا سَقَرُ ﴿٢٧﴾

27. మరియు ఆ నరకాగ్ని అంటే నీవు ఏమనుకుంటున్నావు?[2]

لَا تُبْقِي وَلَا تَذَرُ ﴿٢٨﴾

28. అది (ఎవరినీ) మిగల్చదు మరియు వదలిపెట్టదు.[3]

---

1. చూడండి, 96:6-7.

2. సఖరున్: నరకానికి ఏడు అంతస్తులు లేక శ్రేణులున్నాయి. 1) జహన్నమ్ (నరకం), 2) ల'జ్జా (ధ్వంసం చేసే అగ్ని), 3) 'హు'తమ (అణగ/చితకగొట్టే శిక్ష), 4) స'యీర్ (ప్రజ్వలించే అగ్ని), 5) సఖర్ (నరకాగ్ని), 6) జ'హీమ్ (మండే అగ్ని), 7) హావియహ్. ఇది అన్నిటి కంటే క్రింది అంతస్తు, ఇందులో మునాఫిఖులు (కపటవిశ్వాసులు) ఉంటారు. ఏడు ద్వారాలు అంటే ఏడు విధాలైన పాపుల దారులు. చూడండి, 15:44.

3. అంటే అది నరకవాసులను బ్రతుకనివ్వదూ మరియు చావనివ్వదూ, వారి శరీరపు ప్రతి భాగాన్ని కాల్చుతుంది.

www.Quranpdf.blogspot.in

لَوَّاحَةٌ لِّلْبَشَرِ ﴿٢٩﴾

29. అది మానవుని (చర్మాన్ని) దహించి వేస్తుంది.[1]

عَلَيْهَا تِسْعَةَ عَشَرَ ﴿٣٠﴾

30. దాని పై పందొమ్మిది (దేవదూతలు నియమించబడి) ఉన్నారు.

وَمَا جَعَلْنَا أَصْحَابَ النَّارِ إِلَّا مَلَائِكَةً وَمَا جَعَلْنَا عِدَّتَهُمْ إِلَّا فِتْنَةً لِّلَّذِينَ كَفَرُوا لِيَسْتَيْقِنَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ وَيَزْدَادَ الَّذِينَ آمَنُوا إِيمَانًا وَلَا يَرْتَابَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ وَالْمُؤْمِنُونَ وَلِيَقُولَ الَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ وَالْكَافِرُونَ مَاذَا أَرَادَ اللَّهُ بِهَٰذَا مَثَلًا كَذَٰلِكَ يُضِلُّ اللَّهُ مَن يَشَاءُ وَيَهْدِي مَن يَشَاءُ وَمَا يَعْلَمُ جُنُودَ رَبِّكَ إِلَّا هُوَ وَمَا هِيَ إِلَّا ذِكْرَىٰ لِلْبَشَرِ ﴿٣١﴾

31. మరియు మేము దేవదూతలను మాత్రమే నరకానికి రక్షకులుగా నియమించాము. మరియు మేము వారి సంఖ్యను (పందొమ్మిదిని), సత్యతిరస్కారులకు ఒక పరీక్షగా, గ్రంథప్రజలకు నమ్మకం కలగటానికి, విశ్వాసుల విశ్వాసాన్ని అధికం చేయటానికి మరియు గ్రంథప్రజలు మరియు విశ్వాసులు సందేహంలో పడకుండా ఉండ టానికి మరియు తమ హృదయాలలో రోగమున్న వారు మరియు సత్యతిరస్కారులు: "ఈ ఉపమానం ఇవ్వటంలో అల్లాహ్ ఉద్దేశమేమిటి?" అని పలుకటానికి! ఈ విధంగా అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టత్వంలో వదులుతాడు. మరియు తాను కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు.[2] మరియు నీ ప్రభువు సైన్యాలను ఆయన తప్ప మరెవ్వరూ ఎరుగరు. మరియు ఇదంతా మానవునికి ఒక జ్ఞాపిక మాత్రమే.

كَلَّا وَالْقَمَرِ ﴿٣٢﴾

32. అలాకాదు! చంద్రుని సాక్షిగా!

وَاللَّيْلِ إِذْ أَدْبَرَ ﴿٣٣﴾

33. గడిచిపోయే రాత్రి సాక్షిగా!

وَالصُّبْحِ إِذَا أَسْفَرَ ﴿٣٤﴾

34. ప్రకాశించే, ఉదయం సాక్షిగా!

إِنَّهَا لَإِحْدَى الْكُبَرِ ﴿٣٥﴾

35. నిశ్చయంగా, ఇది (ఈ నరకాగ్ని ప్రస్తావన) ఒక గొప్ప విషయం.

نَذِيرًا لِّلْبَشَرِ ﴿٣٦﴾

36. మానవునికి ఒక హెచ్చరిక;

---

1. చూడండి, 87:12-13.

2. చూడండి, 2:26.

www.Quranpdf.blogspot.in

لِمَنْ شَآءَ مِنْكُمْ اَنْ يَّتَقَدَّمَ اَوْ يَتَاَخَّرَ ﴿٣٧﴾

37. మీలో ముందుకు రావాలని కోరుకునే వానికి లేదా వెనుక ఉండిపోయే వానికి;

كُلُّ نَفْسٍۭ بِمَا كَسَبَتْ رَهِيْنَةٌ ﴿٣٨﴾

38. ప్రతి మానవుడు తానుచేసిన కర్మలకు తాకట్టుగా ఉంటాడు.

اِلَّاۤ اَصْحٰبَ الْيَمِيْنِ ﴿٣٩﴾

39. కుడి పక్షంవారు తప్ప!

فِيْ جَنّٰتٍ ۛ يَتَسَآءَلُوْنَ ﴿٤٠﴾

40. వారు స్వర్గాలలో ఉంటూ ఒకరికొకరు ఇలా ప్రశ్నించుకుంటారు!

عَنِ الْمُجْرِمِيْنَ ﴿٤١﴾

41. అపరాధులను గురించి (మరియు వారితో అంటారు):

مَا سَلَكَكُمْ فِيْ سَقَرَ ﴿٤٢﴾

42. "మిమ్మల్ని ఏ విషయం నరకంలోకి ప్రవేశింపజేసింది?"

قَالُوْا لَمْ نَكُ مِنَ الْمُصَلِّيْنَ ﴿٤٣﴾

43. వారు (నరకవాసులు) ఇలా జవాబిస్తారు: "మేము నమా'జ్ చేసేవాళ్ళంకాము.

وَلَمْ نَكُ نُطْعِمُ الْمِسْكِيْنَ ﴿٤٤﴾

44. "మరియు నిరుపేదకు ఆహారం పెట్టే వాళ్ళంకాము;

وَكُنَّا نَخُوْضُ مَعَ الْخَآئِضِيْنَ ﴿٤٥﴾

45. "మరియు వృథా కాలక్షేపం చేసే వారితో కలిసి వ్యర్థ ప్రలాపాలు (ప్రసంగాలు) చేస్తూ ఉండేవాళ్ళము;

وَكُنَّا نُكَذِّبُ بِيَوْمِ الدِّيْنِ ﴿٤٦﴾

46. "మరియు తీర్పుదినాన్ని అబద్ధమని నిరాకరిస్తూ ఉండేవాళ్ళము;

حَتّٰۤى اَتٰىنَا الْيَقِيْنُ ﴿٤٧﴾

47. "చివరకు ఆ అనివార్యమైన (ఘడియ) మాపై వచ్చిపడింది."[1]

فَمَا تَنْفَعُهُمْ شَفَاعَةُ الشّٰفِعِيْنَ ﴿٤٨﴾

48. అప్పుడు సిఫారసుచేసే వారి సిఫారసు, వారికి ఏమాత్రం ఉపయోగపడదు.[2]

فَمَا لَهُمْ عَنِ التَّذْكِرَةِ مُعْرِضِيْنَ ﴿٤٩﴾

49. అయితే, వారికేమయింది? ఈ హితోపదేశం నుండి వారెందుకు ముఖం

---

1. చూడండి, 15:99.
2. సిఫారస్ కొరకు చూడండి, 10:3.

www.Quranpdf.blogspot.in

త్రిప్పుకుంటున్నారు.

كَأَنَّهُمْ حُمُرٌ مُّسْتَنفِرَةٌ ﴿٥٠﴾

50. వారిస్థితి బెదిరిన అడవి గాడిదల మాదిరిగా ఉంది;

فَرَّتْ مِن قَسْوَرَةٍ ﴿٥١﴾

51. సింహం నుండి పారిపోయే (గాడిదల మాదిరిగా)![1]

بَلْ يُرِيدُ كُلُّ امْرِئٍ مِّنْهُمْ أَن يُؤْتَىٰ صُحُفًا مُّنَشَّرَةً ﴿٥٢﴾

52. అలాకాదు! వారిలో ప్రతి ఒక్కవ్యక్తి తనకు విప్పబడిన గ్రంథాలు ఇవ్వబడాలని కోరుతున్నాడు.[2]

كَلَّا ۖ بَل لَّا يَخَافُونَ الْآخِرَةَ ﴿٥٣﴾

53. కాదుకాదు! అసలు వారు పరలోక జీవితం గురించి భయపడటంలేదు.

كَلَّا إِنَّهُ تَذْكِرَةٌ ﴿٥٤﴾

54. అలాకాదు! నిశ్చయంగా, ఇది ఒక హితోపదేశం.

فَمَن شَاءَ ذَكَرَهُ ﴿٥٥﴾

55. కావున కోరినవాడు దీనినుండి హిత బోధ గ్రహించవచ్చు.

وَمَا يَذْكُرُونَ إِلَّا أَن يَشَاءَ اللَّهُ ۚ هُوَ أَهْلُ التَّقْوَىٰ وَأَهْلُ الْمَغْفِرَةِ ﴿٥٦﴾

56. కాని అల్లాహ్ కోరితే తప్ప![3] వీరు దీనినుండి హితబోధ గ్రహించలేరు. ఆయనే (అల్లాహ్‌యే) భయభక్తులకు అర్హుడు మరియు ఆయనే క్షమించే అర్హతగలవాడు. (3/4)

---

1. దీనిని వ్యాఖ్యాతలు - సింహం, పులి లేక వేటగాడి నుండి - పారిపోవటం, అని అన్నారు.

2. విప్పబడిన గ్రంథాలు అంటే: ము'హమ్మద్ ('స'అస) అల్లాహ్ (సు.తా.) యొక్క ప్రవక్త అని వ్రాయబడిన గ్రంథం ప్రతి ఒక్కరికి ఇవ్వబడాలని లేక దైవగ్రంథం ప్రతిఒక్కరికి ఇవ్వబడాలని. చూడండి, 2:118 వారు ఇలా పలకడం వారి దురహంకారాన్ని సూచిస్తుంది.

3. చూడండి, 81:28-29 మరియు 14:4.

www.Quranpdf.blogspot.in

75. సూరహ్ అల్-ఖియామహ్

سُورَةُ الْقِيَامَةِ

అల్-ఖియామహ్: The Resurrection, పునరుత్థానం. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్‌లోనే ఉంది. ఇందులో పునరుత్థానదినం గురించి వివరాలున్నాయి. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. ఇందులో **40** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. * అలాకాదు! నేను పునరుత్థానదినపు శపథం చేస్తున్నాను.

لَآ أُقْسِمُ بِيَوْمِ الْقِيٰمَةِ ١

2. అలాకాదు! నేను తనను తాను నిందించుకునే అంతరాత్మ శపథం చేస్తున్నాను.

وَلَآ أُقْسِمُ بِالنَّفْسِ اللَّوَّامَةِ ٢

3. ఏమిటి? మేము అతని ఎముకలను ప్రోగుచేయలేమని మానవుడు భావిస్తున్నాడా?

أَيَحْسَبُ الْإِنْسَانُ أَلَّنْ نَجْمَعَ عِظَامَهُ ٣

4. వాస్తవానికి! మేము అతని వ్రేళ్ళ కొనలను గూడా సరిగ్గా సవరించగల సమర్థులము.

بَلٰى قٰدِرِيْنَ عَلٰٓى أَنْ نُسَوِّيَ بَنَانَهُ ٤

5. అయినా, మానవుడు ఇక మీద కూడా దుష్కార్యాలు చేయగోరుతున్నాడు.

بَلْ يُرِيْدُ الْإِنْسَانُ لِيَفْجُرَ أَمَامَهُ ٥

6. అతడు: "అయితే ఈ పునరుత్థానదినం ఎప్పుడు వస్తుంది?" అని అడుగుతున్నాడు.

يَسْئَلُ أَيَّانَ يَوْمُ الْقِيٰمَةِ ٦

7. కళ్ళు మిరుమిట్లు గొన్నప్పుడు;

فَإِذَا بَرِقَ الْبَصَرُ ٧

8. మరియు చంద్రునికి గ్రహణం పట్టినప్పుడు;

وَخَسَفَ الْقَمَرُ ٨

9. మరియు సూర్యచంద్రులు కలిపి వేయబడినప్పుడు;

وَجُمِعَ الشَّمْسُ وَالْقَمَرُ ٩

10. మానవుడు ఆ రోజు: "ఎక్కడికి పారిపోవాలి?" అని అంటాడు.

يَقُوْلُ الْإِنْسَانُ يَوْمَئِذٍ أَيْنَ الْمَفَرُّ ١٠

11. అది కాదు! (అతనికి) ఎక్కడా శరణం ఉండదు!

كَلَّا لَا وَزَرَ ١١

www.Quranpdf.blogspot.in

إِلَىٰ رَبِّكَ يَوْمَئِذٍ الْمُسْتَقَرُّ ﴿١٢﴾

12. ఆ రోజు నీ ప్రభువువద్దనే ఆశ్రయం ఉంటుంది.

يُنَبَّأُ الْإِنسَانُ يَوْمَئِذٍ بِمَا قَدَّمَ وَأَخَّرَ ﴿١٣﴾

13. ఆ రోజు మానవుడికి, తాను చేసిపంపింది మరియు వెనక వదలింది అంతా తెలుపబడుతుంది.[1]

بَلِ الْإِنسَانُ عَلَىٰ نَفْسِهِ بَصِيرَةٌ ﴿١٤﴾

14. అలాకాదు! మానవుడు తనకు విరుద్ధంగా, తానే సాక్షి అవుతాడు;

وَلَوْ أَلْقَىٰ مَعَاذِيرَهُ ﴿١٥﴾

15. మరియు అతడు ఎన్ని సాకులు చెప్పినా సరే![2]

لَا تُحَرِّكْ بِهِ لِسَانَكَ لِتَعْجَلَ بِهِ ﴿١٦﴾

16. నీవు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను గ్రహించటానికి) నీ నాలుకను త్వరత్వరగా కదిలించకు.[3]

إِنَّ عَلَيْنَا جَمْعَهُ وَقُرْآنَهُ ﴿١٧﴾

17. నిశ్చయంగా, దీనిని సేకరించటం మరియు దీనిని చదివించటం మా భాధ్యతే!

فَإِذَا قَرَأْنَاهُ فَاتَّبِعْ قُرْآنَهُ ﴿١٨﴾

18. కావున మేము దీనిని పఠించినప్పుడు నీవు ఆ పారాయణాన్ని శ్రద్ధగా అనుసరించు.

ثُمَّ إِنَّ عَلَيْنَا بَيَانَهُ ﴿١٩﴾

19. ఇక దాని భావాన్ని అర్థమయ్యేలా చేయటం మా బాధ్యతే![4]

كَلَّا بَلْ تُحِبُّونَ الْعَاجِلَةَ ﴿٢٠﴾

20. అలాకాదు! వాస్తవానికి మీరు అనిశ్చితమైన (ఇహలోక జీవితం పట్ల) వ్యామోహం పెంచుకుంటున్నారు;

وَتَذَرُونَ الْآخِرَةَ ﴿٢١﴾

21. మరియు పరలోక జీవితాన్ని

---

1. చూడండి, 18:49.
2. చూడండి, 24:24, 36:25 లేక 41:20-22.
3. జిబ్రీల్ ('అ.స.) ఖుర్ఆన్ అవతరింపజేసేటప్పుడు, దైవప్రవక్త ('స'అస) ఏ పదాన్ని కూడా మరచిపోరాదని త్వరత్వరగా చదివేవారు. అల్లాహుతా'అలా త్వరత్వరగా చదువటం నుండి నివారించాడు. ('స. బు'ఖారీ) ఇటువంటి వాక్యానికై చూడండి, 20:114.
4. దైవప్రవక్త ('స'అస) ఖుర్ఆన్‌ను ప్రజలకు అర్థమవటానికి వివరించి చెప్పింది కూడా అల్లాహ్ (సు.తా.) తరఫు నుండి, తనకు తెలుపబడిందే. ఈ వివరణలే హదీసులు!

www.Quranpdf.blogspot.in

వదలిపెడుతున్నారు![1]

22. ఆ రోజున కొన్ని ముఖాలు కళకళ లాడుతూ ఉంటాయి;

وُجُوْهٌ يَّوْمَىِٕذٍ نَّاضِرَةٌ ﴿٢٢﴾

23. తమ ప్రభువు (అల్లాహ్) వైపునకు చూస్తూ ఉంటాయి;[2]

اِلٰى رَبِّهَا نَاظِرَةٌ ﴿٢٣﴾

24. మరికొన్ని ముఖాలు ఆ రోజు, కాంతి హీనమై ఉంటాయి;[3]

وَوُجُوْهٌ يَّوْمَىِٕذٍۭ بَاسِرَةٌ ﴿٢٤﴾

25. నడుమును విరిచే బాధ వారికి కలుగుతుందని భావించి.[4]

تَظُنُّ اَنْ يُّفْعَلَ بِهَا فَاقِرَةٌ ﴿٢٥﴾

26. అలాకాదు! ప్రాణం గొంతులోకి వచ్చినపుడు;[5]

كَلَّآ اِذَا بَلَغَتِ التَّرَاقِيَ ﴿٢٦﴾

27. మరియు: "ఎవడైనా ఉన్నాడా? అతనిని (మరణంనుండి) కాపాడటానికి?" అని అనబడుతుంది.[6]

وَقِيْلَ مَنْ ٚ رَاقٍ ﴿٢٧﴾

28. మరియు అప్పుడు అతడు వాస్తవానికి తన ఎడబాటుకాలం వచ్చిందని గ్రహిస్తాడు;

وَّظَنَّ اَنَّهُ الْفِرَاقُ ﴿٢٨﴾

29. మరియు ఒక పిక్క మరొక పిక్కతో కలిసిపోతుంది.[7]

وَالْتَفَّتِ السَّاقُ بِالسَّاقِ ﴿٢٩﴾

30. ఆ రోజు నీ ప్రభువు వైపునకు ప్రయాణం ఉంటుంది!

اِلٰى رَبِّكَ يَوْمَىِٕذِ ِۨالْمَسَاقُ ﴿٣٠﴾

31. కాని అతడు సత్యాన్ని నమ్మలేదు

فَلَا صَدَّقَ وَلَا صَلّٰى ﴿٣١﴾

---

1. అంటే పరలోక జీవితాన్ని నమ్మటంలేదు. మీరు మీ జీవితం కేవలం ఈ ఇహలోక జీవితం మాత్రమే అనే భ్రమలో పడిఉన్నారు. మీరు పునరుత్థరింపబడతారని నమ్మటంలేదు.
2. ఇవి విశ్వాసుల ముఖాలు.
3. ఇవి సత్య తిరస్కారుల ముఖాలు.
4. అంటే వారు నరకంలో వేయబడతారని తెలుసుకొని.
5. మరణం ఆసన్నమైనప్పుడు.
6. ఇటువంటి ఆయత్ కోసం చూడండి, 28:71-72.
7. అంటే అతడు, తాను కష్టాలపాలవుతున్నానని తెలుసుకుంటాడు.

www.Quranpdf.blogspot.in

మరియు నమా'జ్ సలపనూ లేదు![1]

وَلٰكِنْ كَذَّبَ وَتَوَلّٰىۙ ﴿٣٢﴾

32. మరియు అతడు (ఈ సందేశాన్ని) అసత్యమన్నాడు మరియు దాని నుండి వెనుదిరిగాడు!

ثُمَّ ذَهَبَ اِلٰٓى اَهْلِهٖ يَتَمَطّٰىؕ ﴿٣٣﴾

33. ఆ తరువాత నిక్కుతూ నీల్గుతూ తన ఇంటివారి వద్దకు పోయాడు!

اَوْلٰى لَكَ فَاَوْلٰىۙ ﴿٣٤﴾

34. (ఓ సత్యతిరస్కారుడా!) నీకు నాశనం మీద నాశనం రానున్నది!

ثُمَّ اَوْلٰى لَكَ فَاَوْلٰىؕ ﴿٣٥﴾

35. అవును, నీకు నాశనం మీద నాశనం రానున్నది!

اَيَحْسَبُ الْاِنْسَانُ اَنْ يُّتْرَكَ سُدًىؕ ﴿٣٦﴾

36. ఏమిటి? మానవుడు తనను విచ్చలవిడిగా వదలిపెట్టడం జరుగుతుందని భావిస్తున్నాడా?

اَلَمْ يَكُ نُطْفَةً مِّنْ مَّنِيٍّ يُّمْنٰىۙ ﴿٣٧﴾

37. ఏమీ? అతడు ప్రసరింపజేయబడిన ఒక వీర్యబిందువు కాడా?

ثُمَّ كَانَ عَلَقَةً فَخَلَقَ فَسَوّٰىۙ ﴿٣٨﴾

38. తరువాత ఒక రక్తకండగా (జలగగా) ఉండేవాడు కాదా? తరువాత ఆయనే (అల్లాహ్‌యే) అతనిని సృష్టించి అతని రూపాన్ని తీర్చిదిద్దాడు.[2]

فَجَعَلَ مِنْهُ الزَّوْجَيْنِ الذَّكَرَ وَالْاُنْثٰىؕ ﴿٣٩﴾

39. ఆ తరువాత అతని నుండి స్త్రీ పురుషుల రెండు రకాలను (జాతులను) ఏర్పరచాడు.

اَلَيْسَ ذٰلِكَ بِقٰدِرٍ عَلٰٓى اَنْ يُّحْـِۧيَ الْمَوْتٰى ﴿٤٠﴾

40. అలాంటప్పుడు ఆయనకు మరణించిన వారిని మళ్ళీ బ్రతికించే సామర్థ్యం లేదా?

---

1. చూడండి, 4:17-18.

2. చూడండి, 87:2 మరియు 91:7.

www.Quranpdf.blogspot.in

76. సూరహ్ అద్ దహ్ర్ | سُورَةُ الدَّهْرِ

అల్-ఇన్సాను: The Man, మానవుడు. దీనికి సూరహ్ అద్-దహ్ర్, The Time, కాలచక్రం, సమయం అనే పేరుకూడా ఉంది. ఈ రెండు పదాలు మొదటి ఆయత్‌లోనే ఉన్నాయి. దైవప్రవక్త ('స'అస) జుమ'అహ్ రోజు ఫజ్ర్ నమాజులలో సూరహ్ అస్-సజ్దా (32) మరియు ఈ సూరహ్ (76) చదివేవారు ('స'హీ'హ్ ముస్లిం). చాలా మంది వ్యాఖ్యాతల అభిప్రాయంలో ఈ సూరహ్ మదీనాలో అవతరింపజేయబడింది. (ఫ'త్హ్ అల్-ఖదీర్) ఇందులో **31** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. అనంత కాలచక్రంలో, మానవుడు తాను చెప్పుకోదగిన వస్తువు కాకుండా ఉన్న సమయం గడవలేదా?

هَلْ أَتَىٰ عَلَى الْإِنسَانِ حِينٌ مِّنَ الدَّهْرِ لَمْ يَكُن شَيْئًا مَّذْكُورًا ﴿١﴾

2. నిశ్చయంగా, మేము, మానవుణ్ణి ఒక మిశ్రమ వీర్య బిందువుతో సృష్టించాము.[1] అతనిని పరీక్షించటానికి, మేము అతనిని వినేవాడిగా, చూసేవాడిగా చేశాము.[2]

إِنَّا خَلَقْنَا الْإِنسَانَ مِن نُّطْفَةٍ أَمْشَاجٍ نَّبْتَلِيهِ فَجَعَلْنَاهُ سَمِيعًا بَصِيرًا ﴿٢﴾

3. నిశ్చయంగా, మేము అతనికి మార్గం చూపాము. ఇక అతడు కృతజ్ఞుడు కావచ్చు, లేదా కృతఘ్నుడూ కావచ్చు![3]

إِنَّا هَدَيْنَاهُ السَّبِيلَ إِمَّا شَاكِرًا وَإِمَّا كَفُورًا ﴿٣﴾

4. నిశ్చయంగా, మేము సత్యతిరస్కారుల కొరకు సంకెళ్ళను, మెడలో పట్టాలను మరియు భగభగమండే అగ్నిని సిద్ధపరచి ఉంచాము.[4]

إِنَّا أَعْتَدْنَا لِلْكَافِرِينَ سَلَاسِلَا وَأَغْلَالًا وَسَعِيرًا ﴿٤﴾

---

1. అంటే స్త్రీ పురుషుల వీర్యబిందువుల మిశ్రమంతో! అంటే పురుషుని రేతస్సు, లేక వీర్యబిందువు, లేక శుక్లం (Sperm), మరియు స్త్రీ బీజకణం (Ovum) చూడండి, 86:6-7.

2. పరీక్షించటం కోసం, చూడండి, 67:2.

3. ప్రతి మానవుడు తన ఆత్మను వ్యాపారంలో పెడ్తాడు. దానిని నష్టంలో పడవేస్తాడు లేక లాభంలో ('స.ముస్లిం). నష్టం అంటే నరకం, లాభం అంటే స్వర్గం. ఇంకా చూడండి, 90:10.

4. ఇది అల్లాహ్ (సు.తా.) ప్రసాదించిన స్వేచ్ఛను చెడు మార్గంలో వినియోగించటం వల్ల లభించే ప్రతిఫలం. ఇంకా చూడండి, 73:12-13.

www.Quranpdf.blogspot.in

إِنَّ الْأَبْرَارَ يَشْرَبُونَ مِن كَأْسٍ كَانَ مِزَاجُهَا كَافُورًا ۝

5. నిశ్చయంగా, పుణ్యాత్ములు కాఫూర్ అనే ఒక చెలమ నుండి ఒక గిన్నెలో తెచ్చిన (పానీయాన్ని) త్రాగుతారు.[1]

عَيْنًا يَشْرَبُ بِهَا عِبَادُ اللَّهِ يُفَجِّرُونَهَا تَفْجِيرًا ۝

6. ధారాళంగా పొంగి ప్రవహింపజేయబడే ఊటలనుండి, అల్లాహ్ దాసులు త్రాగుతూ ఉంటారు.[2]

يُوفُونَ بِالنَّذْرِ وَيَخَافُونَ يَوْمًا كَانَ شَرُّهُ مُسْتَطِيرًا ۝

7. వారు తమ మొక్కుబడులను పూర్తి చేసుకున్నవారై ఉంటారు.[3] మరియు దాని హాని అన్నివైపులా క్రమ్ముకొనే, ఆ దినమును గురించి భయపడుతూ ఉంటారు.

وَيُطْعِمُونَ الطَّعَامَ عَلَىٰ حُبِّهِ مِسْكِينًا وَيَتِيمًا وَأَسِيرًا ۝

8. మరియు అది తమకు ప్రీతికరమైనప్పటికీ, వారు నిరుపేదలకు మరియు అనాథులకు మరియు ఖైదీలకు, ఆహారం పెట్టేవారై ఉంటారు.[4]

إِنَّمَا نُطْعِمُكُمْ لِوَجْهِ اللَّهِ لَا نُرِيدُ مِنكُمْ جَزَاءً وَلَا شُكُورًا ۝

9. వారు (వారితో ఇలా అంటారు): "వాస్తవానికి మేము అల్లాహ్ ప్రసన్నత కొరకే మీకు ఆహారం పెడుతున్నాము. మేము మీ నుండి ఎలాంటి ప్రతిఫలం గానీ, లేదా కృతజ్ఞతలు గానీ ఆశించటం లేదు.

إِنَّا نَخَافُ مِن رَّبِّنَا يَوْمًا عَبُوسًا قَمْطَرِيرًا ۝

10. "నిశ్చయంగా, మేము మా ప్రభువు నుండి వచ్చే ఉగ్రమైన, దుర్భరమైన, ఆ దినానికి భయపడుతున్నాము!"

---

1. చూడండి, 83:25-28.
2. అంటే అది ఎన్నటికీ తరిగిపోదు.
3. మొక్కుబడులు కేవలం అల్లాహ్ (సు.తా.)కే చేస్తారు. మరియు వాటిని పూర్తిచేస్తారు. 'అల్లాహ్ (సు.తా.) పేరుతో మొక్కుబడిచేసుకుంటే దానిని పూర్తి చేసుకోవాలి.' ('స. బు'ఖారీ).
4. దైవప్రవక్త ('స'అస) ఆదేశానుసారం 'స'హాబీలు (ర'ది.'అన్హుమ్) బద్ర్‌యుద్ధ ఖైదీలకు మొదట అన్నంపెట్టి, తరువాత తాము తినేవారు, (ఇబ్నె-కసీ'ర్). మన అధీనంలో ఉన్న సేవకులతో కూడా మంచిగా వ్యవహరించాలి. దైవప్రవక్త ('స'అస) చివరి ఉపదేశం: "నమా'జ్‌ను మరియు మీ సేవకులను ఆదరించండి." (ఇబ్నె-మాజా). ఇంకా చూడండి, 2:177 మరియు 90:14-16.

www.Quranpdf.blogspot.in

فَوَقٰىهُمُ اللّٰهُ شَرَّ ذٰلِكَ الْيَوْمِ وَلَقّٰىهُمْ نَضْرَةً وَّسُرُوْرًا ﴿١١﴾

11. కావున అల్లాహ్ వారిని ఆ దినపు కీడు నుండి కాపాడాడు. మరియు వారికి ఉల్లాసాన్ని మరియు ఆనందాన్ని ప్రసాదించాడు.

وَجَزٰىهُمْ بِمَا صَبَرُوْا جَنَّةً وَّحَرِيْرًا ﴿١٢﴾

12. మరియు వారి సహనానికి[1] ప్రతిఫలంగా వారికి స్వర్గాన్ని మరియు పట్టువస్త్రాలను ఇచ్చాడు.[2]

مُّتَّكِـِٕيْنَ فِيْهَا عَلَى الْاَرَآئِكِ ۚ لَا يَرَوْنَ فِيْهَا شَمْسًا وَّلَا زَمْهَرِيْرًا ﴿١٣﴾

13. అందులో, వారు ఎత్తైన పీఠాలమీద దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు. అందులో వారు ఎండ (బాధ)గానీ, చలి తీవ్రతనుగానీ చూడరు!

وَدَانِيَةً عَلَيْهِمْ ظِلٰلُهَا وَذُلِّلَتْ قُطُوْفُهَا تَذْلِيْلًا ﴿١٤﴾

14. మరియు అందులో వారిపై నీడలు పడుతుంటాయి.[3] దాని ఫలాల గుత్తులు వారికి అందుబాటులో ఉంటాయి.

وَيُطَافُ عَلَيْهِمْ بِاٰنِيَةٍ مِّنْ فِضَّةٍ وَّاَكْوَابٍ كَانَتْ قَوَارِيْرَا۠ ﴿١٥﴾

15. మరియు వారి మధ్య వెండిపాత్రలు మరియు గాజుగ్లాసులు త్రిప్పబడుతూ ఉంటాయి.

قَوَارِيْرَا۠ مِنْ فِضَّةٍ قَدَّرُوْهَا تَقْدِيْرًا ﴿١٦﴾

16. ఆ గాజుగ్లాసులు స్ఫటికంవలే తెల్లనైన వెండితో చేయబడిఉంటాయి. అవి నియమబద్ధంగా నింపబడిఉంటాయి.

وَيُسْقَوْنَ فِيْهَا كَاْسًا كَانَ مِزَاجُهَا زَنْجَبِيْلًا ﴿١٧﴾

17. మరియు వారికి సొంటి కలిపిన మధుపాత్రలు త్రాగటానికి ఇవ్వబడతాయి.[4]

عَيْنًا فِيْهَا تُسَمّٰى سَلْسَبِيْلًا ﴿١٨﴾

18. అది స్వర్గంలోని సల్సబీల్ అనే పేరు గల ఒక ఊట! (7/8)

وَيَطُوْفُ عَلَيْهِمْ وِلْدَانٌ مُّخَلَّدُوْنَ ۚ اِذَا رَاَيْتَهُمْ حَسِبْتَهُمْ لُؤْلُؤًا مَّنْثُوْرًا ﴿١٩﴾

19. * మరియు వారి మధ్య శాశ్వతంగా, యవ్వనులుగా ఉండే బాలురు తిరుగుతూ

---

1. 'సబరున్: సహనం, అంటే ధర్మమార్గంలో వచ్చే కష్టాలను భరించటం. అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞాపాలన కొరకు తమ సుఖసంతోషాలను మరియు అపేక్షలను త్యాగం చేయటం. అల్లాహ్ (సు.తా.) అవిధేయతనుండి దూరంగా ఉండటం.

2. చూడండి, 18:31.

3. చూడండి, 4:57.

4. చూడండి, 43:71.

www.Quranpdf.blogspot.in

ఉంటారు. మరియు నీవు వారిని చూస్తే, వారిని వెదజల్లిన ముత్యాలుగా భావిస్తావు.[1]

وَإِذَا رَأَيْتَ ثَمَّ رَأَيْتَ نَعِيمًا وَمُلْكًا كَبِيرًا ﴿٢٠﴾

20. మరియు నీవు అక్కడ (స్వర్గంలో) చూస్తే, ఎక్కడ చూసినా ఆనందమే పొందుతావు. మరియు ఒక మహత్తర సామ్రాజ్య వైభవం కనిపిస్తుంది.

عَالِيَهُمْ ثِيَابُ سُندُسٍ خُضْرٌ وَإِسْتَبْرَقٌ وَحُلُّوا أَسَاوِرَ مِن فِضَّةٍ وَسَقَاهُمْ رَبُّهُمْ شَرَابًا طَهُورًا ﴿٢١﴾

21. వారి ఒంటి మీద సన్నని ఆకుపచ్చని శ్రేష్ఠమైన పట్టు వస్త్రాలు మరియు బంగారు జలతారు అల్లిన దుస్తులుంటాయి. మరియు వారికి వెండి కంకణాలు తొడిగించబడతాయి మరియు వారి ప్రభువు వారికి నిర్మలమైన పానీయాన్ని త్రాగటానికి ప్రసాదిస్తాడు.

إِنَّ هَٰذَا كَانَ لَكُمْ جَزَاءً وَكَانَ سَعْيُكُم مَّشْكُورًا ﴿٢٢﴾

22. (వారితో ఇలా అనబడుతుంది): "నిశ్చయంగా, ఇది మీకు ఇవ్వబడే ప్రతిఫలం. ఎందుకంటే, మీ శ్రమ అంగీకరించబడింది."

إِنَّا نَحْنُ نَزَّلْنَا عَلَيْكَ الْقُرْآنَ تَنزِيلًا ﴿٢٣﴾

23. నిశ్చయంగా, మేమే, ఈ ఖుర్ఆన్‌ను, నీ పై (ఓ ము'హమ్మద్!) క్రమక్రమంగా అవతరింపజేశాము.

فَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ وَلَا تُطِعْ مِنْهُمْ آثِمًا أَوْ كَفُورًا ﴿٢٤﴾

24. కావున నీవు నీ ప్రభువు యొక్క ఆజ్ఞపై స్థిరంగా ఉండు మరియు వీరిలోని ఏ పాపియొక్క లేదా సత్యతిరస్కారుని యొక్క మాట గాని వినకు.[2]

وَاذْكُرِ اسْمَ رَبِّكَ بُكْرَةً وَأَصِيلًا ﴿٢٥﴾

25. మరియు నీ ప్రభువు నామాన్ని ఉదయం మరియు సాయంత్రం స్మరిస్తూ ఉండు.[3]

---

1. వారు ఎల్లప్పుడూ బాలురుగానే ఉంటారు. వారు వృద్ధులు కారు. వారికి మరణం రాదు. ఇంకా చూడండి, 56:17-18 మరియు 52:24.
2. మక్కా సత్యతిరస్కారులు దైవప్రవక్త ('స'అస)ను: అతని ధర్మప్రచారాన్ని ఆపమనే వారు. మరియు తమ దేవతలను ఆరాధించమనే వారు. దానికి బదులుగా వారు అతనికి కోరినంత ధనం, అధికారం, ఇస్తాం అనేవారు. మరియు అతనికి ఇష్టమైన స్త్రీతో వివాహం చేయిస్తాం అనేవారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).
3. అంటే అన్ని వేళలలో ఉదయం ఫజ్ర్, సాయంత్రం 'జుహ్ర్ మరియు 'అస్ర్ నమా'జ్‌లు.

www.Quranpdf.blogspot.in

وَمِنَ الَّيْلِ فَاسْجُدْ لَهٗ وَسَبِّحْهُ لَيْلًا طَوِيْلًا ﴿٢٦﴾

26. మరియు రాత్రివేళ ఆయన సన్నిధిలో సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉండు [1] మరియు రాత్రి వేళ సుదీర్ఘకాలం, ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండు.

اِنَّ هٰٓؤُلَآءِ يُحِبُّوْنَ الْعَاجِلَةَ وَيَذَرُوْنَ وَرَآءَهُمْ يَوْمًا ثَقِيْلًا ﴿٢٧﴾

27. నిశ్చయంగా, వీరు అనిశ్చితమైన ఈ ప్రాపంచిక జీవితంపట్ల మోహితులైవున్నారు. మరియు ముస్ముందు రానున్న భారమైన దినాన్ని విస్మరిస్తున్నారు.[2]

نَحْنُ خَلَقْنٰهُمْ وَشَدَدْنَآ اَسْرَهُمْ ۚ وَاِذَا شِئْنَا بَدَّلْنَآ اَمْثَالَهُمْ تَبْدِيْلًا ﴿٢٨﴾

28. మేమే వీరిని సృష్టించినవారము మరియు వీరి శరీరాన్ని దృఢపరిచినవారము. మరియు మేము కోరినప్పుడు వీరికి బదులుగా వీరివంటి వారిని తేగలము.

اِنَّ هٰذِهٖ تَذْكِرَةٌ ۚ فَمَنْ شَآءَ اتَّخَذَ اِلٰى رَبِّهٖ سَبِيْلًا ﴿٢٩﴾

29. నిశ్చయంగా, ఇదొక హితోపదేశం కావున ఇష్టపడిన వాడు తన ప్రభువు వైపునకు పోయే మార్గాన్ని అవలంబించవచ్చు!

وَمَا تَشَآءُوْنَ اِلَّآ اَنْ يَّشَآءَ اللّٰهُ ۭ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا حَكِيْمًا ﴿٣٠﴾

30. మరియు, అల్లాహ్ కోరకపోతే, మీరు కోరేదీ (జరగదు)! నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

يُّدْخِلُ مَنْ يَّشَآءُ فِيْ رَحْمَتِهٖ ۭ وَالظّٰلِمِيْنَ اَعَدَّ لَهُمْ عَذَابًا اَلِيْمًا ﴿٣١﴾

31. ఆయన, తాను కోరిన వారిని తన కారుణ్యంలోకి తీసుకుంటాడు. మరియు దుర్మార్గుల కొరకు, ఆయన బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు.

---

1. రాత్రివేళలో మ'గ్'రిబ్ మరియు 'ఇషా నమా'జ్‌లు మరియు తహజ్జుద్ నమా'జ్‌లు.

2. భారమైన దినం అంటే పునరుత్థాన దినం.

www.Quranpdf.blogspot.in

77. సూరహ్ అల్-ముర్సలాత్

سُوْرَةُ الْمُرْسَلٰتِ

అల్-ముర్సలాతు: Those sent forth, పంపబడేవి. ఈ సూరహ్ ఆరంభ మక్కా కాలపు సూరాహ్‌లలో ఒకటి. ఈ సూరహ్ సత్యతిరస్కారులను రాబోయే జీవితపు శిక్ష గురించి హెచ్చరిస్తుంది. 'అబ్దుల్లాహ్ ఇబ్నె-మస్'ఊద్ (ర'ది.'అ.) కథనం: 'మేము మునాలోని ఒక గుహలో ఉండగా ఈ సూరహ్ అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) దీనిని చదువుతుండగా అకస్మాత్తుగా ఒక పాము వచ్చింది. దైవ ప్రవక్త ('స'అస) దానిని చంపమన్నారు. కాని అది త్వరగా వెళ్ళిపోయింది. అప్పుడు అతనన్నారు: 'నీవు దాని హానినుండి మరియు అది నీ హాని నుండి తప్పించుకున్నారు. ('స'హీ'హ్ బు'ఖారీ మరియు 'స'హీ'హ్ ముస్లిం) దైవప్రవక్త ('స'అస) కొన్ని సార్లు మ'గ్‌రిబ్ నమా'జ్‌లో ఈ సూరహ్ చదివే వారు ('స'హీ'హ్ బు'ఖారీ). ఇందులో **50** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالْمُرْسَلٰتِ عُرْفًا ۙ﴿١﴾

1. ఒకదాని తరువాత ఒకటి, వరుసగా పంపబడే వాయువుల సాక్షిగా![1]

فَالْعٰصِفٰتِ عَصْفًا ۙ﴿٢﴾

2. మరియు తీవ్రమైన వేగంతో వీచే వాయువుల సాక్షిగా![2]

وَّالنّٰشِرٰتِ نَشْرًا ۙ﴿٣﴾

3. మరియు మేఘాలను దూరదూరంగా వ్యాపింపజేసే వాయువుల సాక్షిగా![3]

فَالْفٰرِقٰتِ فَرْقًا ۙ﴿٤﴾

4. మరియు మంచి చెడులను విశదపరచే (దైవదూతల) సాక్షిగా![4]

فَالْمُلْقِيٰتِ ذِكْرًا ۙ﴿٥﴾

5. సందేశాలను ప్రవక్తల వద్దకు తెచ్చే (దైవదూత) సాక్షిగా![5]

---

1. లేక దైవదూతల, లేక సందేశహరుల సాక్షిగా అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. 'ఉర్ఫన్-అంటే దివ్యజ్ఞానం (వ'హీ) లేక షరీయత్ ఆజ్ఞలని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం.

2. లేక దైవదూతల సాక్షిగా! ఎవరైతే తీవ్రంగా వీచే గాలులతో సహా పంపబడతారో!

3. లేక దైవదూతల సాక్షిగా! ఇబ్నె-కసీ'ర్, 'తబరీ మరియు ఇతర చాలా మంది వ్యాఖ్యాతలు కూడా (రహ్మ.) ఈ మూడు ఆయతులలో గాలుల ప్రస్తావన ఉందనే అభిప్రాయపడ్డారు.

4. లేక ఖుర్ఆన్ ఆయతుల లేక ప్రవక్తల సాక్షిగా.

5. లేక అల్లాహ్ (స.తా.) యొక్క వహీని ప్రజలకు అందజేసే ప్రవక్త ('అ.స.)ల సాక్షిగా! ఇమామ్ షౌకాని అభిప్రాయంలో - ముర్సలాత్, 'ఆసిఫాత్ మరియు నాషిరాత్ - గాలులను సంబోధిస్తున్నాయి

www.Quranpdf.blogspot.in

6. సాకుగా లేక హెచ్చరికగా![1]	عُذۡرًا اَوۡ نُذۡرًا ۙ﴿٦﴾
7. నిశ్చయంగా, మీకు వాగ్దానం చేయబడినది, జరగవలసి ఉంది.	اِنَّمَا تُوۡعَدُوۡنَ لَوَاقِعٌ ؕ﴿٧﴾
8. అప్పుడు ఎప్పుడైతే నక్షత్రాలు కాంతిహీనమై పోతాయో!	فَاِذَا النُّجُوۡمُ طُمِسَتۡ ۙ﴿٨﴾
9. మరియు ఆకాశం చీలిపోతుందో!	وَاِذَا السَّمَآءُ فُرِجَتۡ ۙ﴿٩﴾
10. మరియు పర్వతాలు పొడిగా మారి, చెల్లాచెదురుగా చేయబడతాయో!	وَاِذَا الۡجِبَالُ نُسِفَتۡ ۙ﴿١٠﴾
11. మరియు ప్రవక్తలు తమ నిర్ణీత సమయంలో సమావేశపరచబడతారో![2]	وَاِذَا الرُّسُلُ اُقِّتَتۡ ؕ﴿١١﴾
12. ఏ దినానికి గాను, (ఇవన్నీ) వాయిదా వేయబడ్డాయి?	لِاَیِّ یَوۡمٍ اُجِّلَتۡ ؕ﴿١٢﴾
13. ఆ తీర్పు దినం కొరకా![3]	لِیَوۡمِ الۡفَصۡلِ ۚ﴿١٣﴾
14. మరియు ఆ తీర్పుదినం అంటే ఏమిటో నీకెలా అర్థంకాగలదు?	وَمَاۤ اَدۡرٰىکَ مَا یَوۡمُ الۡفَصۡلِ ؕ﴿١٤﴾
15. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!	وَیۡلٌ یَّوۡمَئِذٍ لِّلۡمُکَذِّبِیۡنَ ﴿١٥﴾
16. ఏమీ? మేము పూర్వీకులను నాశనం చేయలేదా?	اَلَمۡ نُہۡلِکِ الۡاَوَّلِیۡنَ ؕ﴿١٦﴾
17. తరువాత రాబోయే వారిని కూడా, మేము వారి వెనక పంపుతాము.	ثُمَّ نُتۡبِعُہُمُ الۡاٰخِرِیۡنَ ﴿١٧﴾

మరియు ఫారిఖాత్, ముల్ఖియాత్ -దైవదూతలను. ఈ వ్యాఖ్యానంతో కూడా చాలామంది వ్యాఖ్యాతలు ఏకీభవిస్తున్నారు.

1. దీని మరొక తాత్పర్యం: "(మానవులకు) తెలియజేసే ఉద్దేశంతో గానీ, లేక హెచ్చరిక చేయటానికి గానీ."

2. చూడండి, 4:41-42, 5:109, 7:6 లేక 39:69.

3. యౌమల్ ఫ'స్ల్: పునరుత్థానదినం. ఖుర్ఆన్ అవతరణాక్రమంలో ఇక్కడ మొదటి సారి పేర్కొనబడింది. ఇంకా చూడండి, 37:21, 44:40, 78:17 మరియు 77:38.

www.Quranpdf.blogspot.in

كَذٰلِكَ نَفْعَلُ بِالْمُجْرِمِيْنَ ﴿١٨﴾

18. ఈ విధంగా మేము నేరస్థుల పట్ల వ్యవహరిస్తాము.

وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ﴿١٩﴾

19. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

اَلَمْ نَخْلُقْكُّمْ مِّنْ مَّآءٍ مَّهِيْنٍ ﴿٢٠﴾

20. ఏమీ? మేము మిమ్మల్ని తుచ్ఛమైన నీటితో (వీర్యబిందువుతో) సృష్టించలేదా?

فَجَعَلْنٰهُ فِيْ قَرَارٍ مَّكِيْنٍ ﴿٢١﴾

21. తరువాత మేము దానిని ఒక భద్రమైన స్థానంలో ఉంచాము.

اِلٰى قَدَرٍ مَّعْلُوْمٍ ﴿٢٢﴾

22. ఒక నిర్ణీతకాలం వరకు.

فَقَدَرْنَا ۖ فَنِعْمَ الْقٰدِرُوْنَ ﴿٢٣﴾

23. ఈ విధంగా మేము నిర్ణయించాము, ఎందుకంటే మేమే ఉత్తమమైన నిర్ణయాలు తీసుకునేవారము.[1]

وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ﴿٢٤﴾

24. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

اَلَمْ نَجْعَلِ الْاَرْضَ كِفَاتًا ﴿٢٥﴾

25. ఏమీ? మేము భూమిని ఒక సమీకరించే స్థానంగా చేయలేదా?

اَحْيَآءً وَّاَمْوَاتًا ﴿٢٦﴾

26. జీవులకూ మరియు మృతులకూను?

وَّجَعَلْنَا فِيْهَا رَوَاسِيَ شٰمِخٰتٍ وَّاَسْقَيْنٰكُمْ مَّآءً فُرَاتًا ﴿٢٧﴾

27. మరియు దానిలో ఎత్తైన పర్వతాలను స్థిరంగా నిలుపలేదా? మరియు మీకు త్రాగటానికి మంచినీటిని ప్రసాదించలేదా?

وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ﴿٢٨﴾

28. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

اِنْطَلِقُوْٓا اِلٰى مَا كُنْتُمْ بِهٖ تُكَذِّبُوْنَ ﴿٢٩﴾

29. (సత్యతిరస్కారులతో ఇలా అనబడుతుంది): "మీరు తిరస్కరిస్తూ వచ్చిన దాని వైపునకు పొండి!"

اِنْطَلِقُوْٓا اِلٰى ظِلٍّ ذِيْ ثَلٰثِ شُعَبٍ ﴿٣٠﴾

30. (దాని పొగ) మూడు శాఖలుగా చీలిపోయే నీడ వైపునకు పొండి;

---

1. చూడండి, 23:12-14.

www.Quranpdf.blogspot.in

لَّا ظَلِيلٍ وَلَا يُغْنِي مِنَ اللَّهَبِ ﴿٣١﴾

31. కాని అది ఏ విధమైన (చల్లని)నీడనూ ఇవ్వదూ మరియు (నరక) జ్వాలల నుండి కూడా కాపాడదు!

إِنَّهَا تَرْمِي بِشَرَرٍ كَالْقَصْرِ ﴿٣٢﴾

32. వాస్తవానికి, అది పెద్దపెద్ద మొద్దుల వంటి అగ్నికణాలను విసురుతుంది.

كَأَنَّهُ جِمَالَتٌ صُفْرٌ ﴿٣٣﴾

33. వాస్తవానికి ఆ అగ్నికణాలు పసుపు పచ్చని ఒంటెలవలే కనిపిస్తాయి.

وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٣٤﴾

34. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

هَٰذَا يَوْمُ لَا يَنطِقُونَ ﴿٣٥﴾

35. ఆ దినాన వారు మాట్లాడలేరు.

وَلَا يُؤْذَنُ لَهُمْ فَيَعْتَذِرُونَ ﴿٣٦﴾

36. మరియు వారికి సాకులు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వబడదు.

وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٣٧﴾

37. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

هَٰذَا يَوْمُ الْفَصْلِ ۖ جَمَعْنَاكُمْ وَالْأَوَّلِينَ ﴿٣٨﴾

38. అది తీర్పుదినమై ఉంటుంది! మేము మిమ్మల్ని మరియు మీ పూర్వీకులను సమావేశపరచి ఉంటాము!

فَإِن كَانَ لَكُمْ كَيْدٌ فَكِيدُونِ ﴿٣٩﴾

39. కావున మీవద్ద ఏదైనా పన్నాగముంటే దానిని పన్నండి.[1]

وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٤٠﴾

40. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

إِنَّ الْمُتَّقِينَ فِي ظِلَالٍ وَعُيُونٍ ﴿٤١﴾

41. నిశ్చయంగా భయభక్తులు గలవారు (ఆ రోజు చల్లని) నీడలలో చెలమల దగ్గర ఉంటారు.

وَفَوَاكِهَ مِمَّا يَشْتَهُونَ ﴿٤٢﴾

42. మరియు వారికి, వారు కోరే ఫలాలు లభిస్తాయి.

كُلُوا وَاشْرَبُوا هَنِيئًا بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٤٣﴾

43. (వారితో ఇలా అనబడుతుంది): "మీరు చేస్తూ ఉండిన కర్మలకు ఫలితంగా హాయిగా

---

1. ఇటువంటి సందేశం గల ఆయత్ కోసం చూడండి, 55:33.

www.Quranpdf.blogspot.in

తినండి, త్రాగండి!''

إِنَّا كَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿٤٤﴾

44. నిశ్చయంగా, మేము సజ్జనులకు ఇలాంటి ప్రతిఫలమే ఇస్తాము.

وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٤٥﴾

45. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

كُلُوا وَتَمَتَّعُوا قَلِيلًا إِنَّكُم مُّجْرِمُونَ ﴿٤٦﴾

46. (ఓ సత్యతిరస్కారులారా!) మీరు కొంతకాలం తినండి, సుఖాలు అనుభవించండి. నిశ్చయంగా, మీరు నేరస్థులు!

وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٤٧﴾

47. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది!

وَإِذَا قِيلَ لَهُمُ ارْكَعُوا لَا يَرْكَعُونَ ﴿٤٨﴾

48. మరియు వారితో: ''(అల్లాహ్‌ముందు) వంగండి (రుకూ'ఉ చేయండి).'' అని అన్నప్పుడు, వారు వంగలేదు.

وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٤٩﴾

49. ఆ రోజు (పునరుత్థానాన్ని) తిరస్కరించే వారికి వినాశం ఉంది![1]

فَبِأَيِّ حَدِيثٍ بَعْدَهُ يُؤْمِنُونَ ﴿٥٠﴾

50. దీని (ఈ ఖుర్ఆన్) తరువాత, ఇక వారు మరెలాంటి సందేశాన్ని విశ్వసిస్తారు?

---

1. ఈ ఆయత్ ఈ సూరహ్‌లో పదిసార్లు వచ్చింది. ఏ విధంగానైతే: ''అయితే మీరిరువురు (మానవులు మరియు జిన్నాతులు) మీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను నిరాకరిస్తారు?'' అనే ఆయతు సూరహ్ అర్-ర'హ్మాన్ (55)లో 31సార్లు, వచ్చిందో! అంటే, పునరుత్థానదినాన్ని తిరస్కరించే వారికి వినాశం తప్పదనే విషయాన్ని అల్లాహుతా'లా మాటిమాటికి విశదీకరిస్తున్నాడు.

www.Quranpdf.blogspot.in

78. సూరహ్ అన్-నబా'

سُورَةُ النَّبَإِ

అన్ నబా': The Great News, The Tiding, వార్త, సమాచారం. ఈ పేరు రెండవ ఆయత్‌లో నుండి తీసుకోబడింది. ఇది చివరి మక్కా కాలపు సూరహ్. ఇది పునరుత్థానం మరియు అంతిమ తీర్పులను గురించి తెలుపుతోంది. ఇందులో **40** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

عَمَّ يَتَسَاءَلُونَ ۝١

1. (*) ఏ విషయాన్ని గురించి వారు (ఒకరినొకరు) ప్రశ్నించుకుంటున్నారు?[1]

عَنِ النَّبَإِ الْعَظِيمِ ۝٢

2. ఆ మహా వార్తను గురించేనా?

الَّذِي هُمْ فِيهِ مُخْتَلِفُونَ ۝٣

3. దేనిని గురించైతే వారు భేదాభిప్రాయాలను కలిగిఉన్నారో!

كَلَّا سَيَعْلَمُونَ ۝٤

4. అదికాదు! వారు త్వరలోనే దానిని తెలుసుకోగలరు.

ثُمَّ كَلَّا سَيَعْلَمُونَ ۝٥

5. ఎంత మాత్రము కాదు! వారు త్వరలోనే దానిని తెలుసుకోగలరు.

أَلَمْ نَجْعَلِ الْأَرْضَ مِهَادًا ۝٦

6. ఏమీ? మేము భూమిని పరుపుగా చేయలేదా?

وَالْجِبَالَ أَوْتَادًا ۝٧

7. మరియు పర్వతాలను మేకులుగా?[2]

وَخَلَقْنَاكُمْ أَزْوَاجًا ۝٨

8. మరియు మేము మిమ్మల్ని (స్త్రీ-పురుషుల) జంటలుగా సృష్టించాము.[3]

---

1. దైవప్రవక్త('స'అస)పై అవతరింపజేయబడిన ఖుర్ఆన్‌ను మరియు అతనిని ప్రవక్తగా అల్లాహ్ (సు.తా.) ఎన్నుకున్న విషయాన్ని నమ్మలేక సత్యతిరస్కారులు ఒకరితో నొకరు ఈ విధంగా ప్రశ్నించుకున్నారు: ''ఏమీ? పునరుత్థానం నిజమేనా? ఇతడు వాస్తవంగానే ప్రవక్తనా?'' మొదలైనవి. దానికి అల్లాహ్ (సు.తా.) స్వయంగా జవాబిచ్చాడు.

2. చూడండి, 16:15.

3. మానవులలో, జంతువులలో మరియు ఇతర ప్రాణంలేని వస్తువులలో కూడా జంటలున్నాయి. ఉదా: రాత్రిం-బవళ్ళు, సూర్య-చంద్రులు, ఆకాశం-భూమి, నలుపు-తెలుపు మొదలైనవి. ఇంకా చూడండి, 36:36.

www.Quranpdf.blogspot.in

9. మరియు మేము నిద్రను, మీకు విశ్రాంతి నిచ్చేదిగా చేశాము.

وَّجَعَلْنَا نَوْمَكُمْ سُبَاتًا ۟

10. మరియు రాత్రిని ఆచ్ఛాదనంగా చేశాము.

وَّجَعَلْنَا الَّيْلَ لِبَاسًا ۟

11. మరియు పగటిని జీవనోపాధి సమయంగా చేశాము.

وَّجَعَلْنَا النَّهَارَ مَعَاشًا ۟

12. మరియు మేము మీపైన పటిష్ఠమైన ఏడు (ఆకాశాలను) నిర్మించాము.

وَبَنَيْنَا فَوْقَكُمْ سَبْعًا شِدَادًا ۟

13. మరియు (అందులో) ప్రకాశించే దీపాన్ని (సూర్యుణ్ణి) ఉంచాము.

وَّجَعَلْنَا سِرَاجًا وَّهَّاجًا ۟

14. మరియు మేఘాలనుండి ధారాపాతంగా వర్షాన్ని కురిపించాము.[1]

وَّاَنْزَلْنَا مِنَ الْمُعْصِرٰتِ مَآءً ثَجَّاجًا ۟

15. దానితో మేము ధాన్యం మరియు పచ్చికను (చెట్లుచేమలను) పెరిగించటానికి!

لِّنُخْرِجَ بِهٖ حَبًّا وَّنَبَاتًا ۟

16. మరియు దట్టమైన తోటలను.

وَّجَنّٰتٍ اَلْفَافًا ۟

17. నిశ్చయంగా, తీర్పుదినం ఒక నిర్ణీత సమయం.[2]

اِنَّ یَوْمَ الْفَصْلِ كَانَ مِیْقَاتًا ۟

18. ఆ రోజు బాకా ఊద బడినప్పుడు! అప్పుడు మీరంతా గుంపులు గుంపులుగా లేచివస్తారు.

یَّوْمَ یُنْفَخُ فِی الصُّوْرِ فَتَاْتُوْنَ اَفْوَاجًا ۟

19. మరియు ఆకాశం తెరువబడుతుంది, అందులో ద్వారాలు ఏర్పడుతాయి;

وَّفُتِحَتِ السَّمَآءُ فَكَانَتْ اَبْوَابًا ۟

20. మరియు పర్వతాలు ఎండమావులుగా అదృశ్యమైపోతాయి.[3]

وَّسُیِّرَتِ الْجِبَالُ فَكَانَتْ سَرَابًا ۟

21. నిశ్చయంగా, నరకం ఒక మాటు;

اِنَّ جَهَنَّمَ كَانَتْ مِرْصَادًا ۟

22. ధిక్కారుల గమ్యస్థానం;

لِّلطّٰغِیْنَ مَاٰبًا ۟

1. ము'అ'సిరాత్: నీటితో నిండి ఉండి ఇంకా కురవని మేఘాలు.

2. చూడండి, 77:13.

3. చూడండి, 69:14, 14:48, 101:5, 70:9, 56:6, 20:105, మొదలైనవి.

www.Quranpdf.blogspot.in

لّٰبِثِيْنَ فِيْهَآ اَحْقَابًا ﴿٢٣﴾

23. అందులో వారు యుగాలతరబడి ఉంటారు.[1]

لَا يَذُوْقُوْنَ فِيْهَا بَرْدًا وَّلَا شَرَابًا ﴿٢٤﴾

24. అందులో వారు ఎలాంటి చల్లదనాన్ని గానీ మరియు (చల్లని) పానీయాన్ని గానీ చవిచూడరు.

اِلَّا حَمِيْمًا وَّغَسَّاقًا ﴿٢٥﴾

25. సలసల కాగే నీరు మరియు చీములాంటి మురికి (పానీయం) తప్ప![2]

جَزَآءً وِّفَاقًا ﴿٢٦﴾

26. (వారి కర్మలకు) తగిన పూర్తి ప్రతిఫలంగా!

اِنَّهُمْ كَانُوْا لَا يَرْجُوْنَ حِسَابًا ﴿٢٧﴾

27. వాస్తవానికి వారు లెక్క తీసుకోబడుతుందని ఆశించలేదు.

وَّكَذَّبُوْا بِاٰيٰتِنَا كِذَّابًا ﴿٢٨﴾

28. పైగా వారు మా సూచన(ఆయాత్)లను అసత్యాలని తిరస్కరించారు.

وَكُلَّ شَيْءٍ اَحْصَيْنٰهُ كِتٰبًا ﴿٢٩﴾

29. మరియు మేము (వారు చేసిన) ప్రతి దానిని ఒక పుస్తకంలో వ్రాసిపెట్టాము.[3]

فَذُوْقُوْا فَلَنْ نَّزِيْدَكُمْ اِلَّا عَذَابًا ﴿٣٠﴾

30. కావున మీరు (మీ కర్మల ఫలితాన్ని) చవిచూడండి. ఎందుకంటే, మేము మీకు శిక్షతప్ప మరేమీ అధికం చేయము.[4]

اِنَّ لِلْمُتَّقِيْنَ مَفَازًا ﴿٣١﴾

31. నిశ్చయంగా, దైవభీతి గలవారికి సాఫల్యం (స్వర్గం) ఉంది;

حَدَآئِقَ وَاَعْنَابًا ﴿٣٢﴾

32. ఉద్యానవనాలూ, ద్రాక్షతోటలూ!

وَّكَوَاعِبَ اَتْرَابًا ﴿٣٣﴾

33. మరియు ఈడూజోడూగల (యవ్వన) సుందర కన్యలు;

وَّكَاْسًا دِهَاقًا ﴿٣٤﴾

34. మరియు నిండిపొర్లే (మధు) పాత్ర.

---

1. చూడండి, 6:128 మరియు 11:107.

2. చూడండి, 38:57-58.

3. చూడండి, 36:12.

4. చూడండి, 4:56, 17:97.

www.Quranpdf.blogspot.in

لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا وَلَا كِذَّٰبًا ﴿٣٥﴾

35. అందులో (స్వర్గంలో) వారు ఏలాంటి వ్యర్థపు మాటలు గానీ, అసత్యాలు గానీ వినరు.

جَزَآءً مِّن رَّبِّكَ عَطَآءً حِسَابًا ﴿٣٦﴾

36. (ఇదంతా) నీ ప్రభువు తరఫునుండి లభించే ప్రతిఫలం, చాలినంత బహుమానం.

رَّبِّ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَمَا بَيْنَهُمَا ٱلرَّحْمَٰنِ لَا يَمْلِكُونَ مِنْهُ خِطَابًا ﴿٣٧﴾

37. భూమ్యాకాశాలు మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువైన అనంత కరుణామయుని (బహుమానం), ఆయన ముందు మాట్లాడే సాహసం ఎవ్వరికీ లేదు.

يَوْمَ يَقُومُ ٱلرُّوحُ وَٱلْمَلَٰٓئِكَةُ صَفًّا ۖ لَّا يَتَكَلَّمُونَ إِلَّا مَنْ أَذِنَ لَهُ ٱلرَّحْمَٰنُ وَقَالَ صَوَابًا ﴿٣٨﴾

38. ఏ రోజునయితే ఆత్మ (జిబ్రీల్)[1] మరియు దేవదూతలు వరుసలలో నిలిచిఉంటారో! అప్పుడు ఆ అనంత కరుణామయుడు అనుమతించిన వాడు తప్ప, మరెవ్వరూ మాట్లాడలేరు; ఒకవేళ ఎవడైనా మాట్లాడినా అతడు సరైన మాటే మాట్లాడుతాడు.[2]

ذَٰلِكَ ٱلْيَوْمُ ٱلْحَقُّ ۖ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ مَـَٔابًا ﴿٣٩﴾

39. అదే అంతిమ సత్యదినం. కావున ఇష్టమున్నవాడు, తన ప్రభువు వైపునకు చేరే మార్గాన్ని అవలంబించాలి![3]

إِنَّآ أَنذَرْنَٰكُمْ عَذَابًا قَرِيبًا يَوْمَ يَنظُرُ ٱلْمَرْءُ مَا قَدَّمَتْ يَدَاهُ وَيَقُولُ ٱلْكَافِرُ يَٰلَيْتَنِى كُنتُ تُرَٰبًۢا ﴿٤٠﴾

40. నిశ్చయంగా, మేము అతి సమీపంలో ఉన్న శిక్షను గురించి మిమ్మల్ని హెచ్చరించాము. ఆ రోజు ప్రతి మనిషి తన చేజేతులా చేసుకొని ముందు పంపుకున్నదంతా ప్రత్యక్షంగా చూసుకుంటాడు.[4] మరియు సత్యతిరస్కారి: "అయ్యో, నా పాడుగాను! నేను మట్టినయి ఉంటే ఎంత బాగుండేది!"[5] అని వాపోతాడు.

---

1. చూడండి, 16:2 మరియు 97:4.

2. అల్లాహ్ (సు.తా.) దైవదూతలకు మరియు దైవప్రవక్తలకు ('అలైహిమ్ స.) మాట్లాడే అనుమతి నిస్తాడు. వారు కేవలం సత్యమే పలుకుతారు. చూడండి, 10:3.

3. చూడండి, 69:1.

4. చూడండి, 18:49 మరియు 75:13.

5. చూడండి, 69:27.

www.Quranpdf.blogspot.in

79. సూరహ్ అన్-నాజి'ఆత్

سُورَةُ النَّازِعَاتِ

అన్-నాజి'ఆత్: Those Who Pull Out, బలవంతంగా లాగు లేక ఈడ్చువారు, లేక కఠినంగా తీయువారు. ఇది సూరహ్ అన్-నబా' (78) తరువాత అవతరింపజేయబడిన చివరి మక్కా కాలపు సూరహ్. ఇందులో **46** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. (అవిశ్వాసుల ప్రాణాలను) కఠినంగా లాగితీసే వారి (దేవదూతల) సాక్షిగా![1]

وَالنَّازِعَاتِ غَرْقًا ۝

2. (విశ్వాసుల ప్రాణాలను) నెమ్మదిగా తీసేవారి (దేవదూతల) సాక్షిగా![2]

وَالنَّاشِطَاتِ نَشْطًا ۝

3. (విశ్వంలో) తేలియాడుతూ పోయే వారి సాక్షిగా![3]

وَالسَّابِحَاتِ سَبْحًا ۝

4. మరియు పందెంలో వలే (ఒకరితోనొకరు) పోటీపడే వారి సాక్షిగా!

فَالسَّابِقَاتِ سَبْقًا ۝

5. మరియు (తమ ప్రభువు) ఆజ్ఞానుసారం వ్యవహారాలు నిర్వహించే వారి (దేవదూతల) సాక్షిగా!

فَالْمُدَبِّرَاتِ أَمْرًا ۝

6. ఆ రోజు (మొదటి) బాకా ధ్వని భూగోళాన్ని తీవ్రంగా కంపింపజేస్తుంది.[4]

يَوْمَ تَرْجُفُ الرَّاجِفَةُ ۝

7. దాని తర్వాత రెండవసారి[5] బాకా ఊదబడుతుంది, (అప్పుడు అందరూ పునరుత్థరింపబడతారు).

تَتْبَعُهَا الرَّادِفَةُ ۝

---

1. నాజి'ఆత్: బలవంతంగా, కఠినంగా లాగి తీయటం. 'గర్ఖన్: మునిగి. ఈ సూరహ్‌లోని 1-5 ఆయతుల తాత్పర్యంలో వ్యాఖ్యాతల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి.

2. నష్'తన్: ముడివిప్పటం - అంటే నెమ్మదిగా తీయటం.

3. సబ్'హన్: ఈదుట, తేలుతూపోవుట.

4. ఇది మొదటి బాకా ధ్వని. దీనిని నఫ్ఖయే ఫనా అంటారు. అప్పుడు ప్రతీది నశిస్తుంది.

5. ఈ రెండవ బాకా ధ్వనితో అందరూ బ్రతికి తమ గోరీలనుండి బయటికి లేచి వస్తారు.

www.Quranpdf.blogspot.in

8. ఆ రోజు (కొన్ని) హృదయాలు (భయంతో) దడదడలాడుతూ ఉంటాయి.

قُلُوْبٌ يَّوْمَىِٕذٍ وَّاجِفَةٌ ۝٨

9. వారి చూపులు క్రిందికి వాలి ఉంటాయి.

اَبْصَارُهَا خَاشِعَةٌ ۝٩

10. వారు ఇలా అంటున్నారు: "ఏమీ? మనం మన పూర్వస్థితిలోకి మళ్ళీ తీసుకు రాబడతామా?

يَقُوْلُوْنَ ءَاِنَّا لَمَرْدُوْدُوْنَ فِي الْحَافِرَةِ ۝١٠

11. "మనం శిథిలమైన ఎముకలుగా మారిపోయిన తరువాత కూడానా?"

ءَاِذَا كُنَّا عِظَامًا نَّخِرَةً ۝١١

12. వారు (ఇంకా ఇలా) అంటారు: "అయితే ఈ తిరిగి రావటమనేది చాల నష్టదాయకమైనదే!"

قَالُوْا تِلْكَ اِذًا كَرَّةٌ خَاسِرَةٌ ۝١٢

13. కాని అది వాస్తవానికి, ఒకే ఒక (తీవ్రమైన) ధ్వని.

فَاِنَّمَا هِيَ زَجْرَةٌ وَّاحِدَةٌ ۝١٣

14. అప్పుడు వారందరూ, ఒకేసారి లేచి మైదానంలోకి వచ్చి ఉంటారు.

فَاِذَا هُمْ بِالسَّاهِرَةِ ۝١٤

15. ఏమీ? నీకు మూసా వృత్తాంతం అందిందా?[1]

هَلْ اَتٰىكَ حَدِيْثُ مُوْسٰى ۝١٥

16. అతని ప్రభువు పవిత్ర 'తువా లోయలో అతనిని పిలిచినప్పుడు,[2]

اِذْ نَادٰىهُ رَبُّهٗ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ۝١٦

17. (ఇలా అన్నాడు): "ఫిర్'ఔన్ వద్దకు వెళ్ళు, నిశ్చయంగా, అతడు ధిక్కారు డయ్యాడు.

اِذْهَبْ اِلٰى فِرْعَوْنَ اِنَّهٗ طَغٰى ۝١٧

18. "ఇక (అతనితో) ఇట్లను: 'ఏమీ? నీవు పాపరహితుడవటానికి ఇష్టపడతావా?

فَقُلْ هَلْ لَّكَ اِلٰى اَنْ تَزَكّٰى ۝١٨

19. 'మరియు నేను నీకు నీ ప్రభువు వైపునకు మార్గదర్శకత్వం చేస్తాను, మరి నీవు

وَاَهْدِيَكَ اِلٰى رَبِّكَ فَتَخْشٰى ۝١٩

1. మూసా ('అ.స.) వృత్తాంతానికి చూడండి. 20:9-98.

2. అల్లాహ్ (సు.తా.) మూసా('అ.స.)తో మాట్లాడాడు. అతనిని సందేశహరునిగా ఎన్నుకున్నాడు.

www.Quranpdf.blogspot.in

ఆయన పట్ల భీతికలిగి ఉంటావా?' "

فَأَرَاهُ الْآيَةَ الْكُبْرَىٰ ﴿٢٠﴾

20. తరువాత అతను (మూసా) అతడికి (ఫిర్'ఔన్‌కు) గొప్ప అద్భుత నిదర్శనాన్ని చూపాడు.

فَكَذَّبَ وَعَصَىٰ ﴿٢١﴾

21. కాని అతడు (ఫిర్'ఔన్) దానిని అబద్ధమని తిరస్కరించాడు మరియు (అతని మాటను) ఉల్లంఘించాడు.

ثُمَّ أَدْبَرَ يَسْعَىٰ ﴿٢٢﴾

22. ఆ తర్వాత అతడు (ఫిర్'ఔన్) వెనక్కి మరలిపోయి, (కుట్రలు) పన్నసాగాడు.

فَحَشَرَ فَنَادَىٰ ﴿٢٣﴾

23. పిదప (ప్రజలను) సమావేశపరచి, ఎలుగెత్తి చాటుతూ;

فَقَالَ أَنَا رَبُّكُمُ الْأَعْلَىٰ ﴿٢٤﴾

24. ఇలా అన్నాడు: "నేనే మీ యొక్క మహోన్నత ప్రభువును!"[1]

فَأَخَذَهُ اللَّهُ نَكَالَ الْآخِرَةِ وَالْأُولَىٰ ﴿٢٥﴾

25. కావున అల్లాహ్ అతనిని ఇహపర లోకాల శిక్షకు గురిచేశాడు.[2]

إِنَّ فِي ذَٰلِكَ لَعِبْرَةً لِّمَن يَخْشَىٰ ﴿٢٦﴾

26. నిశ్చయంగా, ఇందులో(అల్లాహ్‌కు) భయపడే ప్రతివ్యక్తికొరకు గుణపాఠముంది.

أَأَنتُمْ أَشَدُّ خَلْقًا أَمِ السَّمَاءُ ۚ بَنَاهَا ﴿٢٧﴾

27. ఏమీ? మిమ్మల్ని సృష్టించడం కఠిన మయిన పనా? లేక ఆకాశాన్నా? ఆయనే కదా దానిని నిర్మించింది![3]

رَفَعَ سَمْكَهَا فَسَوَّاهَا ﴿٢٨﴾

28. ఆయన దాని కప్పును (ఎత్తును) చాలా పైకి లేపాడు. తరువాత దానిని క్రమపరిచాడు;

وَأَغْطَشَ لَيْلَهَا وَأَخْرَجَ ضُحَاهَا ﴿٢٩﴾

29. మరియు ఆయన దాని రాత్రిని చీకటిగా చేశాడు మరియు దాని పగటిని (వెలుగును) బహిర్గతం చేశాడు.

---

1. చూడండి, 28:38, ఫిర్'ఔన్ తనను తాను దేవుడని చెప్పుకున్నాడు మరియు హద్దులు మీరి సత్యాన్ని తిరస్కరించాడు.

2. చూడండి, 7:137 అతని ఇహలోక శిక్షకు.

3. చూడండి, 2:29 మరియు 40:57.

www.Quranpdf.blogspot.in

وَالْأَرْضَ بَعْدَ ذَٰلِكَ دَحَاهَا ﴿٣٠﴾

30. మరియు ఆ పిదప భూమిని పరచినట్లు చేశాడు.[1]

أَخْرَجَ مِنْهَا مَاءَهَا وَمَرْعَاهَا ﴿٣١﴾

31. దాని నుండి దాని నీళ్ళను మరియు దాని పచ్చికను బయటికి తీశాడు;

وَالْجِبَالَ أَرْسَاهَا ﴿٣٢﴾

32. మరియు పర్వతాలను (దానిలో) స్థిరంగా నాటాడు;

مَتَاعًا لَّكُمْ وَلِأَنْعَامِكُمْ ﴿٣٣﴾

33. మీకు మరియు మీ పశువులకు జీవన సామగ్రిగా![2]

فَإِذَا جَاءَتِ الطَّامَّةُ الْكُبْرَىٰ ﴿٣٤﴾

34. ఇక ఆ గొప్ప దుర్ఘటన (పునరుత్థాన దినం) వచ్చినప్పుడు;

يَوْمَ يَتَذَكَّرُ الْإِنسَانُ مَا سَعَىٰ ﴿٣٥﴾

35. ఆ రోజు మానవుడు తాను చేసిందంతా జ్ఞాపకం చేసుకుంటాడు;

وَبُرِّزَتِ الْجَحِيمُ لِمَن يَرَىٰ ﴿٣٦﴾

36. మరియు చూసేవారి యెదుటకు, నరకాగ్ని స్పష్టంగా కనబడేటట్లు తేబడుతుంది.[3]

فَأَمَّا مَن طَغَىٰ ﴿٣٧﴾

37. ఇక ధిక్కారంతో హద్దులు మీరి ప్రవర్తించిన వాడికి;

وَآثَرَ الْحَيَاةَ الدُّنْيَا ﴿٣٨﴾

38. మరియు ఐహిక జీవితానికి ప్రాధాన్యత నిచ్చిన వాడికి;

فَإِنَّ الْجَحِيمَ هِيَ الْمَأْوَىٰ ﴿٣٩﴾

39. నిశ్చయంగా, నరకాగ్నియే, వాని నివాసస్థాన మవుతుంది!

وَأَمَّا مَنْ خَافَ مَقَامَ رَبِّهِ وَنَهَى النَّفْسَ عَنِ الْهَوَىٰ ﴿٤٠﴾

40. మరియు తన ప్రభువు ముందు నిలబడ వలసి వుంటుందన్న భయంతో తన మనస్సును దుష్టవాంఛలకు దూరంగా ఉంచిన వ్యక్తికి;

فَإِنَّ الْجَنَّةَ هِيَ الْمَأْوَىٰ ﴿٤١﴾

41. నిశ్చయంగా, స్వర్గమే, అతని నివాసస్థాన మవుతుంది!

---

1. దహాహున్: అంటే నిప్పుకోడి గ్రుడ్డు ఆకారం అని కొందరు వ్యాఖ్యానించారు. ఈ రోజు సైంటిస్టులు భూమి ఆకారం నిప్పుకోడి గ్రుడ్డు ఆకారంలో ఉందని నిరూపించారు.

2. చూడండి, 80:24-32.

3. చూడండి, 26:91.

www.Quranpdf.blogspot.in

يَسْـَٔلُوْنَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ مُرْسٰىهَا ﴿٤٢﴾

42. (ఓ ము'హమ్మద్!) వీరు నిన్ను - ఆ ఘడియను గురించి: "అసలు అది ఎప్పుడొస్తుంది?" అని అడుగుతున్నారు.

فِيْمَ اَنْتَ مِنْ ذِكْرٰىهَا ﴿٤٣﴾

43. దాని గురించి చెప్పడానికి దాంతో నీకేమి సంబంధం?

اِلٰى رَبِّكَ مُنْتَهٰىهَا ﴿٤٤﴾

44. దాని వాస్తవజ్ఞానం నీ ప్రభువుకే ఉంది!

اِنَّمَآ اَنْتَ مُنْذِرُ مَنْ يَّخْشٰىهَا ﴿٤٥﴾

45. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, నీవు, దానికి భయపడే వారిని హెచ్చరించే వాడవు మాత్రమే!

كَاَنَّهُمْ يَوْمَ يَرَوْنَهَا لَمْ يَلْبَثُوْٓا اِلَّا عَشِيَّةً اَوْ ضُحٰىهَا ﴿٤٦﴾

46. వారు దానిని చూసిన రోజు (తాము ప్రపంచంలో) కేవలం ఒక సాయంత్రమో లేక ఒక ఉదయమో గడిపినట్లు భావిస్తారు.[1] (1/8)

80. సూరహ్ 'అబస

سُوْرَةُ عَبَسَ

'అబస: He Frowned, కనుబొమలు ముడివేసుకున్నాడు, ముఖం చిట్లించుకున్నాడు, కోపముఖం చూపాడు. ఈ పదం మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ మొదటి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. ఒకసారి దైవప్రవక్త('స'అస) పెద్ద (అష్రాఫ్) ఖురైషులతో మాట్లాడుతూ ఉంటారు. అప్పుడు 'అబ్దుల్లాహ్ బిన్-ఉమ్మె మక్తూమ్(ర'ది.'అ.) వచ్చి కొన్ని ధర్మవిషయాలను గురించి ప్రశ్నిస్తారు. అతడు అంధుడు. అప్పుడు దైవప్రవక్త('స'అస) అయిష్టతతో ముఖం చిట్లించుకుంటారు. అప్పుడు ఈ ఆయత్‌లు అవతరింపజేయబడతాయి. (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం) ఇందులో **42** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

عَبَسَ وَتَوَلّٰٓى ﴿١﴾

1. * అతను (ప్రవక్త) భృకుటి ముడివేసుకున్నాడు మరియు ముఖం త్రిప్పుకున్నాడు;

اَنْ جَآءَهُ الْاَعْمٰى ﴿٢﴾

2. ఆ గ్రుడ్డి వాడు తన వద్దకు వచ్చాడని!

---

1. మానవుడు చేసే భూమికి చెందిన కాల పరిమాణం పరలోకంలో ఉండదు. ఇంకా చూడండి, 2:259, 17:52, 18:19, 20:103-104, 23:112-113, 30:55. 'అషియ్యతున్: అంటే జు'హ్ర్ నుండి సూర్యాస్తమయం వరకు మరియు జుహా: అంటే సూర్యోదయం నుండి మధ్యాహ్నం వరకు.

www.Quranpdf.blogspot.in

وَمَا يُدۡرِيكَ لَعَلَّهُۥ يَزَّكَّىٰٓ ۝٣
3. కాని నీకేం తెలుసు? బహుశా అతడు తనను తాను సంస్కరించుకోవచ్చు!

أَوۡ يَذَّكَّرُ فَتَنفَعَهُ ٱلذِّكۡرَىٰٓ ۝٤
4. లేదా అతడు హితబోధ పొందవచ్చు మరియు ఆ హితబోధ అతనికి ప్రయోజనకరం కావచ్చు!

أَمَّا مَنِ ٱسۡتَغۡنَىٰ ۝٥
5. కాని అతడు, ఎవడైతే తనను తాను స్వయంసమృద్ధుడు, అనుకుంటున్నాడో!

فَأَنتَ لَهُۥ تَصَدَّىٰ ۝٦
6. అతని పట్ల నీవు ఆసక్తి చూపుతున్నావు.[1]

وَمَا عَلَيۡكَ أَلَّا يَزَّكَّىٰ ۝٧
7. ఒకవేళ అతడు సంస్కరించుకోకపోతే నీపై బాధ్యత ఏముంది?[2]

وَأَمَّا مَن جَآءَكَ يَسۡعَىٰ ۝٨
8. కాని, ఎవడైతే తనంతట తాను, నీ వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చాడో!

وَهُوَ يَخۡشَىٰ ۝٩
9. మరియు (అల్లాహ్ యెడల) భీతిపరుడై ఉన్నాడో!

فَأَنتَ عَنۡهُ تَلَهَّىٰ ۝١٠
10. అతనిని నీవు నిర్లక్ష్యం చేస్తున్నావు.

كَلَّآ إِنَّهَا تَذۡكِرَةٞ ۝١١
11. అలాకాదు! నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) ఒక హితోపదేశం.[3]

فَمَن شَآءَ ذَكَرَهُۥ ۝١٢
12. కావున ఇష్టమున్న వారు దీనిని స్వీకరించవచ్చు!

فِي صُحُفٖ مُّكَرَّمَةٖ ۝١٣
13. ఇది ప్రతిష్ఠాత్మకమైన పుటలలో (వ్రాయబడి) ఉన్నది;

مَّرۡفُوعَةٖ مُّطَهَّرَةِۭ ۝١٤
14. మహోన్నతమైనది, పవిత్రమైనది;

بِأَيۡدِي سَفَرَةٖ ۝١٥
15. లేఖకుల(దేవదూతల)చేతులలోఉన్నది;

كِرَامِۭ بَرَرَةٖ ۝١٦
16. వారు గౌరవనీయులైన సత్పురుషులు

---

1. ఇక్కడ సూచించబడుతున్నది ఏమిటంటే విధేయులను ఉపేక్షించి, విముఖులయ్యే వారికి బోధన చేయటానికి, ఆసక్తి చూపనవసరం లేదు!
2. నీ బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయటం మాత్రమే. నీవు వారి వెంటపడి బ్రతిమాలనవసరం లేదు.
3. చూడండి, 7:172.

www.Quranpdf.blogspot.in

(ఆజ్ఞానువర్తనులు).

17. మానవుడు నాశనం గాను! అతడు ఎంత కృతఘ్నుడు![1]
قُتِلَ الْإِنسَانُ مَا أَكْفَرَهُ ﴿١٧﴾

18. ఆయన(అల్లాహ్) (దేనితో) అతనిని సృష్టించాడు?
مِنْ أَيِّ شَيْءٍ خَلَقَهُ ﴿١٨﴾

19. అతనిని, వీర్యబిందువుతో సృష్టించాడు తరువాత అతనిని తగిన విధంగా తీర్చిదిద్దాడు.
مِن نُّطْفَةٍ خَلَقَهُ فَقَدَّرَهُ ﴿١٩﴾

20. ఆ తరువాత, అతని మార్గాన్ని అతనికి సులభతరం చేశాడు;[2]
ثُمَّ السَّبِيلَ يَسَّرَهُ ﴿٢٠﴾

21. ఆ పైన అతనిని మరణింపజేసి గోరీలోకి చేర్చాడు;
ثُمَّ أَمَاتَهُ فَأَقْبَرَهُ ﴿٢١﴾

22. మళ్ళీ ఆయన (అల్లాహ్) కోరినపుడు అతనిని తిరిగి బ్రతికించి లేపాడు.
ثُمَّ إِذَا شَاءَ أَنشَرَهُ ﴿٢٢﴾

23. అలాకాదు, ఆయన (అల్లాహ్) ఆదేశించిన దానిని (మానవుడు) నెరవేర్చలేదు.
كَلَّا لَمَّا يَقْضِ مَا أَمَرَهُ ﴿٢٣﴾

24. ఇక, మానవుడు తన ఆహారాన్ని గమనించాలి!
فَلْيَنظُرِ الْإِنسَانُ إِلَىٰ طَعَامِهِ ﴿٢٤﴾

25. నిశ్చయంగా, మేము నీటిని (వర్షాన్ని) ఎంత పుష్కలంగా కురిపించాము.
أَنَّا صَبَبْنَا الْمَاءَ صَبًّا ﴿٢٥﴾

26. ఆ తరువాత భూమిని (మొలిచే మొక్కలతో) చీల్చాము, ఒక అద్భుతమైన చీల్పుతో!
ثُمَّ شَقَقْنَا الْأَرْضَ شَقًّا ﴿٢٦﴾

27. తరువాత దానిలో ధాన్యాన్ని పెంచాము;
فَأَنبَتْنَا فِيهَا حَبًّا ﴿٢٧﴾

28. మరియు ద్రాక్షలను మరియు కూర గాయలను;
وَعِنَبًا وَقَضْبًا ﴿٢٨﴾

29. మరియు ఆలివ్ (జైతూన్) మరియు ఖర్జూరపు చెట్లను;
وَزَيْتُونًا وَنَخْلًا ﴿٢٩﴾

---

1. ఎట్టి ప్రమాణం లేకుండానే పునరుత్థానాన్ని తిరస్కరించే మానవుడికి ఈ శాపం!
2. అంటే అతనికి మంచి-చెడుల మార్గాలు స్పష్టంగా తెలుపబడ్డాయి.

www.Quranpdf.blogspot.in

30. మరియు దట్టమైన తోటలను;

31. మరియు (రకరకాల) పండ్లను మరియు పచ్చికలను;

32. మీకు మరియు మీ పశువులకు జీవన సామగ్రిగా.

33. ఎప్పుడైతే, చెవులను చెవిటిగా చేసే ఆ గొప్ప ధ్వని వస్తుందో!

34. ఆ రోజు, మానవుడు తన సోదరుని నుండి దూరంగా పారిపోతాడు;

35. మరియు తన తల్లి నుండి మరియు తండ్రి నుండి;

36. మరియు తన భార్య (సాహిబతి) నుండి మరియు తన సంతానం నుండి.

37. ఆ రోజు వారిలో ప్రతి మానవునికి తనను గురించి మాత్రమే చాలినంత చింత ఉంటుంది.[1]

38. ఆ రోజు కొన్నిముఖాలు ఆనందంతో ప్రకాశిస్తూ ఉంటాయి;

39. అవి చిరునవ్వులతో ఆనందోత్సాహా లతో కళకళలాడుతుంటాయి.

40. మరికొన్ని ముఖాలు ఆ రోజు దుమ్ము కొట్టుకొని (ఎంతో వ్యాకులంతో) నిండి ఉంటాయి.

41. అవి నల్లగా మాడిపోయి ఉంటాయి;

42. అలాంటి వారు, వారే! సత్యతిరస్కారు లైన దుష్టులు.

وَحَدَآئِقَ غُلۡبٗا ٣٠

وَفَٰكِهَةٗ وَأَبّٗا ٣١

مَّتَٰعٗا لَّكُمۡ وَلِأَنۡعَٰمِكُمۡ ٣٢

فَإِذَا جَآءَتِ ٱلصَّآخَّةُ ٣٣

يَوۡمَ يَفِرُّ ٱلۡمَرۡءُ مِنۡ أَخِيهِ ٣٤

وَأُمِّهِۦ وَأَبِيهِ ٣٥

وَصَٰحِبَتِهِۦ وَبَنِيهِ ٣٦

لِكُلِّ ٱمۡرِيٕٖ مِّنۡهُمۡ يَوۡمَئِذٖ شَأۡنٞ يُغۡنِيهِ ٣٧

وُجُوهٞ يَوۡمَئِذٖ مُّسۡفِرَةٞ ٣٨

ضَاحِكَةٞ مُّسۡتَبۡشِرَةٞ ٣٩

وَوُجُوهٞ يَوۡمَئِذٍ عَلَيۡهَا غَبَرَةٞ ٤٠

تَرۡهَقُهَا قَتَرَةٌ ٤١

أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡكَفَرَةُ ٱلۡفَجَرَةُ ٤٢

---

1. అంటే ప్రతి మానవుడు తన వారిని నిర్లక్ష్యం చేస్తాడు. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "పునరుత్థాన దినమున మానవులందరూ నగ్నశరీరులై ఉంటారు మరియు వారి కాళ్ళలో మేజోళ్ళు ఉండవు మరియు వారు ఖత్నా చేయబడకుండా ఉంటారు." అప్పుడు 'ఆయి'షహ్ (ర.'అన్హా): "ఏమీ ఈ విధంగా మర్మాంగాల మీద దృష్టిపడదా?" అని అడుగుతారు. దైవప్రవక్త ('స'అస) దానికి సమాధానంగా ఈ ఆయత్ చదువుతారు. (తిర్మిజీ', నసాయీ').

www.Quranpdf.blogspot.in

81. సూరహ్ అత్-తక్వీర్

سُورَةُ التَّكْوِير

అత్-తక్వీర్: Shrouding in Darkness, (అంధకారంలో) చుట్టివేయబడటం, మూయబడటం, కాంతిని కోల్పోవటం. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్ (బహుశా అవతరణలో ఏడవది). ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్‌నుండి తీసుకోబడింది. ఇది అంతిమ ఘడియను సూచిస్తోంది. 8-9 ఆయత్‌లలో అజ్ఞానకాలపు ముష్రిక్ అరబ్బులు తమ ఆడ శిశువులను పుట్టిన వెంటనే సజీవంగా మట్టిలో పూడ్చివేసే దారుణమైన సామాజిక దురాచారం పేర్కొనబడింది. ఇందులో **29** ఆయతులు ఉన్నాయి. ఈ సూరహ్‌లో పునరుత్థానదినపు దృశ్యం చూపబడింది. అందుకే దైవప్రవక్త ('స'అస) అన్నారు: "ఎవనికైతే పునరుత్థాన దినపు దృశ్యాన్ని చూడాలనిఉందో అతడు సూరహ్ అత్-తక్వీర్ (81), సూరహ్ అల్-ఇన్ఫితార్ (82) మరియు సూరహ్ అల్-ఇన్షిఖాఖ్ (84)లు ధ్యానంతో చదవాలి." (తిర్మిజీ', ముస్నద్ అ'హ్మద్; అల్బానీ 'స'హీ'హ్ అని ప్రమాణీకరించారు).

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. సూర్యుడు (అంధకారంలో) చుట్టివేయబడి, కాంతిహీనుడైనప్పుడు![1]

إِذَا الشَّمْسُ كُوِّرَتْ ۝١

2. మరియు నక్షత్రాలు (కాంతిని కోల్పోయి) రాలిపోవునప్పుడు!

وَإِذَا النُّجُومُ انكَدَرَتْ ۝٢

3. మరియు పర్వతాలు కదిలించబడినప్పుడు![2]

وَإِذَا الْجِبَالُ سُيِّرَتْ ۝٣

4. మరియు నిండు సూడి ఒంటెలు, నిరపేక్షంగా వదిలివేయబడినప్పుడు!

وَإِذَا الْعِشَارُ عُطِّلَتْ ۝٤

5. మరియు క్రూరమృగాలన్నీ ఒకచోట సమకూర్చబడినప్పుడు![3]

وَإِذَا الْوُحُوشُ حُشِرَتْ ۝٥

6. మరియు సముద్రాలు ఉప్పొంగి పోయినప్పుడు![4]

وَإِذَا الْبِحَارُ سُجِّرَتْ ۝٦

---

1. పునరుత్థానదినమున సూర్యచంద్రులు చుట్టివేయబడతారు. ('స'హీ'హ్ బు'ఖారీ).

2. పర్వతాలు భూమి నుండి ఊడబెరికి ఏకిన దూదివలే గాలిలో ఎగురవేయబడతాయి. చూడండి, 20:105-107 మరియు 14:48.

3. చూడండి, 6:38.

4. ఈ ఆయత్‌కు ఈ విధంగా కూడా తాత్పర్యమివ్వబడింది: "లేక సముద్రాలలో అగ్ని జ్వాలలు

www.Quranpdf.blogspot.in

وَإِذَا النُّفُوسُ زُوِّجَتْ ۝٧

7. మరియు ఆత్మలు (శరీరాలతో) తిరిగి కలుపబడినప్పుడు![1]

وَإِذَا الْمَوْءُودَةُ سُئِلَتْ ۝٨

8. మరియు సజీవంగా పాతిపెట్టబడిన బాలిక ప్రశ్నించబడినప్పుడు:

بِأَيِّ ذَنبٍ قُتِلَتْ ۝٩

9. ఏ అపరాధానికి తాను హత్యచేయబడిందని?

وَإِذَا الصُّحُفُ نُشِرَتْ ۝١٠

10. మరియు కర్మపత్రాలు తెరువబడినప్పుడు![2]

وَإِذَا السَّمَاءُ كُشِطَتْ ۝١١

11. మరియు ఆకాశం ఒలిచివేయబడినప్పుడు!

وَإِذَا الْجَحِيمُ سُعِّرَتْ ۝١٢

12. మరియు నరకాగ్ని మండించబడినప్పుడు!

وَإِذَا الْجَنَّةُ أُزْلِفَتْ ۝١٣

13. మరియు స్వర్గం దగ్గరకు తీసుకు రాబడినప్పుడు!

عَلِمَتْ نَفْسٌ مَّا أَحْضَرَتْ ۝١٤

14. ప్రతి ఆత్మ తాను చేసి తెచ్చిన కర్మలను తెలుసుకుంటుంది.

فَلَا أُقْسِمُ بِالْخُنَّسِ ۝١٥

15. అలాకాదు! నేను తొలగిపోయే నక్షత్రాల సాక్షిగా చెబుతున్నాను,

الْجَوَارِ الْكُنَّسِ ۝١٦

16. (ఏవైతే) వేగంగా తిరుగుతూ కనుమరుగవుతున్నాయో![3]

وَاللَّيْلِ إِذَا عَسْعَسَ ۝١٧

17. మరియు గడచిపోయే రాత్రి సాక్షిగా!

وَالصُّبْحِ إِذَا تَنَفَّسَ ۝١٨

18. మరియు ప్రకాశించే ఉదయం సాక్షిగా!

చెలరేగినప్పుడు.''

1. దీనిని ఎన్నోవిధాలుగా వ్యాఖ్యానించారు, ఎక్కువగా సమ్మతమైనది: 'ఒకే ధర్మంవారు ఒక చోట జమచేయబడతారు. యూదులందరు ఒక చోట, క్రైస్తవులు ఒకచోట మరియు ముస్లింలు ఒకచోట.'

2. కర్మపత్రాలు మరణించిన రోజు మూయబడి పునరుత్థాన దినమున మరల తెరువబడతాయి. అప్పుడు కర్మపత్రాలు పుణ్యాత్ములకు కుడిచేతులలో మరియు పాపాత్ములకు ఎడమ చేతులలో ఇవ్వబడతాయి.

3. అల్ జవారి: నడిచేది, తిరిగేది. అల్ కున్నసి: దాక్కునేది, కనుమరుగయ్యేది.

www.Quranpdf.blogspot.in

19. నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) గౌరవనీయుడైన సందేశహరుడు (తెచ్చిన) వాక్కు![1]	إِنَّهُۥ لَقَوْلُ رَسُولٍ كَرِيمٍ ١٩
20. అతను (జిబ్రీల్) మహా బలశాలి, సింహాసన ('అర్ష్)[2] అధిపతి సన్నిధిలో ఉన్నత స్థానం గలవాడు!	ذِى قُوَّةٍ عِندَ ذِى ٱلْعَرْشِ مَكِينٍ ٢٠
21. అతని ఆజ్ఞలు పాటింపబడతాయి మరియు (అతను) విశ్వసనీయుడు!	مُّطَاعٍ ثَمَّ أَمِينٍ ٢١
22. మరియు (ఓ ప్రజలారా!) మీ సహచరుడు పిచ్చివాడు కాడు![3]	وَمَا صَاحِبُكُم بِمَجْنُونٍ ٢٢
23. మరియు వాస్తవంగా, అతను ఆ సందేశహరుణ్ణి (జిబ్రీల్‌ను) ప్రకాశవంతమైన దిఙ్మండలంలో చూశాడు.[4]	وَلَقَدْ رَءَاهُ بِٱلْأُفُقِ ٱلْمُبِينِ ٢٣
24. మరియు అతను (ము'హమ్మద్) అగోచరజ్ఞానాన్ని ప్రజలనుండి దాచేవాడు కాడు.	وَمَا هُوَ عَلَى ٱلْغَيْبِ بِضَنِينٍ ٢٤
25. మరియు ఇది (ఈ ఖుర్ఆన్) శపించ (బహిష్కరించ)బడిన షై'తాన్ వాక్కు కాదు.	وَمَا هُوَ بِقَوْلِ شَيْطَٰنٍ رَّجِيمٍ ٢٥
26. మరి మీరు ఎటు పోతున్నారు?	فَأَيْنَ تَذْهَبُونَ ٢٦
27. ఇది (ఈ ఖుర్ఆన్) సర్వలోకాలకు ఒక హితోపదేశం.	إِنْ هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَٰلَمِينَ ٢٧
28. మీలో, ఋజుమార్గంలో నడవదలచుకున్న ప్రతివాని కొరకు.	لِمَن شَآءَ مِنكُمْ أَن يَسْتَقِيمَ ٢٨

1. అంటే జిబ్రీల్ ('అ.స.) తెచ్చిన వాక్కు.

2. అల్-'అర్షు: సింహాసనం లేక విశ్వాధికారపీఠం. ఈ పదం అవతరణలో ఇక్కడ మొదటిసారి వచ్చింది. వివరాలకు చూడండి, 7:54.

3. చూడండి, 7:184. ఈ వాక్యం మక్కా వాసులతో చెప్పబడింది. ఇంకా విశదమయ్యే విషయం ఏమిటంటే దైవప్రవక్త ('స'అస) ఒక మానవుడు మరియు అల్లాహ్ (సు.తా.) ఎన్నుకొన్న ప్రవక్త.

4. చూడండి, 53:5 దైవప్రవక్త ('స'అస) జిబ్రీల్('అ.స.)ను రెండుసార్లు అతని నిజరూపంలో చూశారు. మొదటిసారి ఇక్కడ, రెండవసారి మేరాజ్ రాత్రిలో.

www.Quranpdf.blogspot.in

29. మరియు సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ తలచనంత వరకు, మీరు తలచినంత మాత్రాన ఏమీ కాదు.[1] (1/4)

وَمَا تَشَآءُونَ إِلَّآ أَن يَشَآءَ ٱللَّهُ رَبُّ ٱلْعَٰلَمِينَ ﴿٢٩﴾

82. సూరహ్ అల్-ఇన్ఫి'తార్

سُورَةُ الانفِطَار

అల్-ఇన్ఫి'తార్: The Cleaving, చీలిపోవుట, బీటలువారుట, బ్రద్దలగుట, పెళ్ళుమనుట, ప్రేలుట, పగులుట.ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. కొందరు దీనిని మొదటి మక్కా కాలపు సూరహ్ అని అంటారు, మరి కొందరు చివరి కాలపు సూరహ్ అంటారు. ఇందులో 19 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

1. * ఆకాశం చీల్చబడినప్పుడు![2]

إِذَا ٱلسَّمَآءُ ٱنفَطَرَتْ ﴿١﴾

2. మరియు నక్షత్రాలు చెదిరిపోయినప్పుడు!

وَإِذَا ٱلْكَوَاكِبُ ٱنتَثَرَتْ ﴿٢﴾

3. మరియు సముద్రాలు పొంగి పొరలిపోయి నప్పుడు!

وَإِذَا ٱلْبِحَارُ فُجِّرَتْ ﴿٣﴾

4. మరియు సమాధులు పెళ్ళగింప (తెరువ) బడినప్పుడు!

وَإِذَا ٱلْقُبُورُ بُعْثِرَتْ ﴿٤﴾

5. ప్రతి వ్యక్తికి తాను చేసి పంపుకున్నది మరియు వెనుక వదలిపెట్టింది అంతా తెలిసిపోతుంది.

عَلِمَتْ نَفْسٌ مَّا قَدَّمَتْ وَأَخَّرَتْ ﴿٥﴾

6. ఓ మానవుడా! పరమదాత అయిన నీ ప్రభువును గురించి, ఏ విషయం నిన్ను ఏమరుపాటుకు గురిచేసింది?

يَٰٓأَيُّهَا ٱلْإِنسَٰنُ مَا غَرَّكَ بِرَبِّكَ ٱلْكَرِيمِ ﴿٦﴾

7. ఆయనే నిన్ను సృష్టించాడు, తరువాత ఎలాంటి లోపం లేకుండా నిన్ను తీర్చిదిద్దాడు మరియు నిన్ను తగిన ప్రమాణంలో రూపొందించాడు.

ٱلَّذِى خَلَقَكَ فَسَوَّىٰكَ فَعَدَلَكَ ﴿٧﴾

1. ఇటువంటి మరో ఆయత్ కోసం చూడండి, 76:29-30.

2. ఇది పునరుత్థానదినపు సూచన.

www.Quranpdf.blogspot.in

فِيۡۤ اَىِّ صُوۡرَةٍ مَّا شَآءَ رَكَّبَكَ ؕ

8. తాను తలచిన ఆకారంలో నిన్ను మలిచాడు.

كَلَّا بَلۡ تُكَذِّبُوۡنَ بِالدِّيۡنِ ۙ

9. అలాకాదు! వాస్తవానికి మీరు (పరలోక) తీర్పును అబద్ధమని తిరస్కరిస్తున్నారు!

وَاِنَّ عَلَيۡكُمۡ لَحٰفِظِيۡنَ ۙ

10. మరియు, నిశ్చయంగా! మిమ్మల్ని కనిపెట్టుకొని ఉండే వారు (దేవదూతలు) ఉన్నారు.[1]

كِرَامًا كَاتِبِيۡنَ ۙ

11. వారు, గౌరవనీయులైన లేఖకులు;

يَعۡلَمُوۡنَ مَا تَفۡعَلُوۡنَ

12. మీరు చేసేదంతా తెలుసుకునేవారు!

اِنَّ الۡاَبۡرَارَ لَفِىۡ نَعِيۡمٍ ۚ

13. నిశ్చయంగా పుణ్యాత్ములు[2] సుఖ సంతోషాలలో తేలియాడుతూ ఉంటారు.

وَّاِنَّ الۡفُجَّارَ لَفِىۡ جَحِيۡمٍ ۚ

14. మరియు నిశ్చయంగా, దుష్టులు భగభగ మండే నరకాగ్నిలో ఉంటారు.[3]

يَّصۡلَوۡنَهَا يَوۡمَ الدِّيۡنِ

15. తీర్పు దినమున వారు అందులో ప్రవేశిస్తారు.

وَمَا هُمۡ عَنۡهَا بِغَآئِبِيۡنَ ؕ

16. మరియు వారు దానినుండి ఎంత మాత్రం తప్పించుకోలేరు.

وَمَاۤ اَدۡرٰٮكَ مَا يَوۡمُ الدِّيۡنِ ۙ

17. మరియు ఆ తీర్పుదినం అంటే ఏమిటో నీకెలా తెలుస్తుంది?

ثُمَّ مَاۤ اَدۡرٰٮكَ مَا يَوۡمُ الدِّيۡنِ ؕ

18. అపును మరి! ఆ తీర్పు దినం అంటే ఏమిటో నీకెలా తెలుస్తుంది?

يَوۡمَ لَا تَمۡلِكُ نَفۡسٌ لِّنَفۡسٍ شَيۡـًٔا ؕ وَالۡاَمۡرُ يَوۡمَٮِٕذٍ لِّلّٰهِ

19. ఆ దినమున ఏ మానవునికి కూడా ఇతరునికి ఎలాంటి సహాయం చేసే అధికారం ఉండదు. మరియు ఆ రోజు నిర్ణయాధికారం కేవలం అల్లాహ్‌కే ఉంటుంది.[4]

---

1. చూడండి, 50:17-18.

2. అబ్రార్: Pious, ధర్మనిష్ఠాపరులు, దైవభక్తిపరులు, Righteous, ఋజువర్తనులు, ధర్మశీలురు, న్యాయనిష్ఠ గలవారు.

3. చూడండి, 42:7.

4. చూడండి, 40:16.

www.Quranpdf.blogspot.in

83. సూరహ్ అల్-ము'తఫ్ఫిఫీన్

سُوْرَةُ الْمُطَفِّفِيْنَ

అల్-ము'తఫ్ఫిఫీన్: Those Who Deal in Fraud, తగ్గించి ఇచ్చేవారు, లోభత్వం చూపేవారు, కొలతలలో తూనికలలో మోసంచేసే వారు. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. కొందరు దీనిని మక్కా చివరి కాలపు సూరహ్ అని అంటారు. మరికొందరు దైవప్రవక్త ('స'అస) మదీనా వచ్చినప్పుడు అక్కడి వారు కొలతలలో మరియు తూనికలలో తగ్గించే వారు. ఆ సందర్భంలో ఈ సూరహ్ అవతరింపజేయబడిందంటారు (ఇబ్నె-మాజా). సూరహ్ అల్-'అంకబూత్ (29) కూడా ఇదే విధంగా రెండు చోట్లలో అవతరింపజేయబడినట్లు భావింపబడుతోంది. ఇందులో **36** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَيْلٌ لِّلْمُطَفِّفِيْنَ ۝١

1. కొలతలలో, తూనికలలో తగ్గించి ఇచ్చేవారికి వినాశముంది.

الَّذِيْنَ اِذَا اكْتَالُوْا عَلَى النَّاسِ يَسْتَوْفُوْنَ ۝٢

2. వారు ప్రజలనుండి తీసుకునేటప్పుడు పూర్తిగా తీసుకుంటారు.

وَاِذَا كَالُوْهُمْ اَوْ وَّزَنُوْهُمْ يُخْسِرُوْنَ ۝٣

3. మరియు తాము ప్రజలకు కొలిచి గానీ లేక తూచి గానీ ఇచ్చేటప్పుడు మాత్రం తగ్గించి ఇస్తారు.[1]

اَلَا يَظُنُّ اُولٰٓئِكَ اَنَّهُمْ مَّبْعُوْثُوْنَ ۝٤

4. ఏమీ? ఇలాంటి వారు తిరిగి బ్రతికించి లేపబడరని భావిస్తున్నారా?

لِيَوْمٍ عَظِيْمٍ ۝٥

5. ఒక గొప్ప దినమున!

يَّوْمَ يَقُوْمُ النَّاسُ لِرَبِّ الْعٰلَمِيْنَ ۝٦

6. సర్వ లోకాల ప్రభువు సమక్షంలో ప్రజలు అందరూ నిలబడే రోజు.[2]

كَلَّآ اِنَّ كِتٰبَ الْفُجَّارِ لَفِيْ سِجِّيْنٍ ۝٧

7. అలాకాదు! నిశ్చయంగా, దుష్టుల కర్మపత్రం సిజ్జీనులో ఉంది.

---

1. ఒక 'హదీస్'లో ఇలా ఉంది: ''ఏ సమాజంవారైతే కొలతలలో మరియు తూనికలలో తగ్గిస్తారో! వారిపై కరువు మరియు పరిపాలకుల ఆగడాలు విరుచుకుపడతాయి.'' (ఇబ్నె-మాజా - అల్బానీ దీనిని 'స'హీ'హ్‌గా ప్రమాణీకరించారు). ఈ మూడు ఆయతులు అన్ని రకాల మోసాలను ఖండిస్తున్నాయి.

2. ఇది వారే చేస్తారు, ఎవరైతే, పునరుత్థాన దినమున అల్లాహ్ (సు.తా.) ముందు నిలబడ వలసి ఉందని నమ్మరో! వారికి అల్లాహ్ (సు.తా.) భయంలేదు, ('స'హీ'హ్ బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

وَمَآ أَدْرَىٰكَ مَا سِجِّينٌ ۝٨

8. ఆ సిజ్జీన్ అంటే నీవు ఏమనుకుంటున్నావు?

كِتَٰبٌ مَّرْقُومٌ ۝٩

9. వ్రాసిపెట్టబడిన (చెరగని) గ్రంథం.[1]

وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ۝١٠

10. సత్యాన్ని తిరస్కరించేవారికి ఆరోజు వినాశం ఉంది.

ٱلَّذِينَ يُكَذِّبُونَ بِيَوْمِ ٱلدِّينِ ۝١١

11. వారికే! ఎవరైతే తీర్పుదినాన్ని తిరస్కరిస్తారో!

وَمَا يُكَذِّبُ بِهِۦٓ إِلَّا كُلُّ مُعْتَدٍ أَثِيمٍ ۝١٢

12. మరియు మితిమీరి ప్రవర్తించే పాపిష్ఠుడు తప్ప మరెవ్వడూ దానిని (తీర్పుదినాన్ని) తిరస్కరించడు.

إِذَا تُتْلَىٰ عَلَيْهِ ءَايَٰتُنَا قَالَ أَسَٰطِيرُ ٱلْأَوَّلِينَ ۝١٣

13. మా సూచనలు (ఆయతులు) అతడికి వినిపించబడినప్పుడు అతడు: "ఇవి పూర్వకాలపు కట్టుకథలే!" అని అంటాడు.

كَلَّا ۖ بَلْ ۜ رَانَ عَلَىٰ قُلُوبِهِم مَّا كَانُوا۟ يَكْسِبُونَ ۝١٤

14. అలా కాదు! వాస్తవానికి వారి హృదయాలకు వారి (దుష్ట) కార్యాల త్రుప్పు పట్టింది.[2]

كَلَّآ إِنَّهُمْ عَن رَّبِّهِمْ يَوْمَئِذٍ لَّمَحْجُوبُونَ ۝١٥

15. అంతే కాదు, ఆ రోజు నిశ్చయంగా, వారు తమ ప్రభువు కారుణ్యం నుండి నిరోధింపబడతారు.

ثُمَّ إِنَّهُمْ لَصَالُوا۟ ٱلْجَحِيمِ ۝١٦

16. తరువాత వారు నిశ్చయంగా, భగభగ మండే నరకాగ్నిలోకి పోతారు.

ثُمَّ يُقَالُ هَٰذَا ٱلَّذِى كُنتُم بِهِۦ تُكَذِّبُونَ ۝١٧

17. అప్పుడు వారితో: "దేనినైతే మీరు అసత్యమని తిరస్కరిస్తూ వచ్చారో, అది ఇదే!" అని చెప్పబడుతుంది.

كَلَّآ إِنَّ كِتَٰبَ ٱلْأَبْرَارِ لَفِى عِلِّيِّينَ ۝١٨

18. అలా కాదు! నిశ్చయంగా, ధర్మ నిష్ఠాపరుల (పుణ్యాత్ముల) కర్మపత్రం మహోన్నత గ్రంథం

---

1. సిజ్జీన్, అంటే కారాగారం. ఇక్కడ చెరిగిపోకుండా నష్టంకాకుండా వ్రాసిపెట్టబడిన గ్రంథమని అర్థం.
2. రానా: అంటే పాపాల వల్ల హృదయం మీద ఏర్పడే ఒక నల్లని మచ్చ. 'హదీస్'లో ఇలా ఉంది: "మానవుడు పాపం చేసినపుడు అతని హృదయం మీద ఒక నల్లనిమచ్చ ఏర్పడుతుంది. ఒకవేళ అతడు పశ్చాత్తాపపడి ఆ పాపం మరల చేయకుంటే అది దూరమైపోతుంది.ఒకవేళ అతడు పాపం మీద పాపం చేస్తూఉంటే ఆ నల్లమచ్చ పెరుగుతుంది. చివరకు అది అతని హృదయం మీద పూర్తిగా క్రమ్ముకొంటుంది. అదే 'రానా' అని పేర్కొనబడినది." (తిర్మిజీ', ఇబ్నె-మాజా, ముస్నద్ అ'హ్మద్).

www.Quranpdf.blogspot.in

('ఇల్లియ్యీన్)లో ఉంది.[1]

19. మరి ఆ 'ఇల్లియ్యీన్ అంటే నీవు ఏమనుకుంటున్నావు? وَمَآ أَدْرَىٰكَ مَا عِلِّيُّونَ ۝١٩

20. అది వ్రాసిపెట్టబడిన ఒక గ్రంథం. كِتَٰبٌ مَّرْقُومٌ ۝٢٠

21. దానికి, (అల్లాహ్‌కు) సన్నిహితులైన వారు (దేవదూతలు) సాక్ష్యంగా ఉంటారు.[2] يَشْهَدُهُ ٱلْمُقَرَّبُونَ ۝٢١

22. నిశ్చయంగా, పుణ్యాత్ములు సుఖసంతోషాలలో ఉంటారు. إِنَّ ٱلْأَبْرَارَ لَفِى نَعِيمٍ ۝٢٢

23. ఎత్తైన ఆసనాలపై కూర్చొని (స్వర్గ దృశ్యాలను) తిలకిస్తూ.[3] عَلَى ٱلْأَرَآئِكِ يَنظُرُونَ ۝٢٣

24. వారి ముఖాలు సుఖసంతోషాలతో కళకళలాడుతూ ఉండటం నీవు చూస్తావు. تَعْرِفُ فِى وُجُوهِهِمْ نَضْرَةَ ٱلنَّعِيمِ ۝٢٤

25. సీలు చేయబడిన నాణ్యమైన మధువు వారికి త్రాగటానికి ఇవ్వబడుతుంది.[4] يُسْقَوْنَ مِن رَّحِيقٍ مَّخْتُومٍ ۝٢٥

26. దాని చివరి చుక్కలోనూ కస్తూరి సువాసన ఉంటుంది. కాబట్టి దానిని పొందటానికి అపేక్షించే వారంతా ప్రయాసపడాలి. خِتَٰمُهُۥ مِسْكٌ ۚ وَفِى ذَٰلِكَ فَلْيَتَنَافَسِ ٱلْمُتَنَٰفِسُونَ ۝٢٦

27. మరియు దానిలో (ఆ మధువులో) తస్నీమ్ وَمِزَاجُهُۥ مِن تَسْنِيمٍ ۝٢٧

---

1. 'ఇల్లియ్యూను, 'ఉలువ్వున్: ఎత్తైన స్థలం. ఇది సిజ్జీన్‌కు విరుద్ధపదం. ఇది ఆకాశాలలో, స్వర్గంలో సిద్‌రతుల్ మున్‌తహా, లేక 'అర్ష్ దగ్గర ఉన్నచోటు. అక్కడ పుణ్యాత్ముల కర్మపత్రాలు భద్రపరచబడి ఉంటాయి.
2. యష్‌హదు: అంటే ఇక్కడ పర్యవేక్షిస్తుంటారు, అనే అర్థం కూడా వస్తుంది.
3. చూడండి, 75:23.
4. ర'హీఖున్: స్వచ్ఛమైన, తేటైన, ఉత్తమమైన, మధురమైనపానీయం, అందులో ఎట్టి కల్తీ ఉండదు. మ'ఖ్తూమున్: సీలుచేయబడినది. దాని స్వచ్ఛతకు హామీగా. కొందరు 'ఖితామున్ - అంటే సువాసన అంటారు. దాని సువాసన కస్తూరివలే ఉంటుంది. (ఇబ్నె-కసీ'ర్). 'హదీస్'లో ఉంది: "ఏ విశ్వాసుడైతే, దప్పికగొన్న విశ్వాసునికి నీరు త్రాపుతాడో పునరుత్థాన దినమున అల్లాహ్ (సు.తా.) అతనికి ర'హీఖ్ అల్-మ'ఖ్తూమ్ త్రాపుతాడు మరియు అన్నం పెట్టిన వాడికి స్వర్గపు ఫలాలు తినిపిస్తాడు. మరియు వస్త్రాలు లేని వానికి వస్త్రాలు ఇచ్చేవానికి స్వర్గపు వస్త్రాలు ప్రసాదిస్తాడు." (ముస్నద్ అ'హ్మద్, 3/13-14).

www.Quranpdf.blogspot.in

కలుపబడి ఉంటుంది.[1]

عَيْنًا يَّشْرَبُ بِهَا الْمُقَرَّبُوْنَ ﴿٢٨﴾

28. అదొక చెలమ, (అల్లాహ్) సాన్నిధ్యం పొందినవారే దానినుండి త్రాగుతారు.[2]

اِنَّ الَّذِيْنَ اَجْرَمُوْا كَانُوْا مِنَ الَّذِيْنَ اٰمَنُوْا يَضْحَكُوْنَ ﴿٢٩﴾

29. వాస్తవానికి (ప్రపంచంలో) అపరాధులు విశ్వసించిన వారిని హేళన చేసేవారు.

وَاِذَا مَرُّوْا بِهِمْ يَتَغَامَزُوْنَ ﴿٣٠﴾

30. మరియు వీరు (విశ్వాసులు), వారి (అవిశ్వాసుల) యెదుట నుండి పోయినప్పుడు, వారు (అవిశ్వాసులు) పరస్పరం కనుసైగలు చేసుకునే వారు.

وَاِذَا انْقَلَبُوْٓا اِلٰٓى اَهْلِهِمُ انْقَلَبُوْا فَكِهِيْنَ ﴿٣١﴾

31. మరియు (అవిశ్వాసులు) తమ ఇంటివారి దగ్గరికి పోయినప్పుడు (విశ్వాసులను గురించి) పరిహాసిస్తూ మరలేవారు.

وَاِذَا رَاَوْهُمْ قَالُوْٓا اِنَّ هٰٓؤُلَآءِ لَضَآلُّوْنَ ﴿٣٢﴾

32. మరియు (విశ్వాసులను) చూసినప్పుడల్లా: "నిశ్చయంగా, వీరు దారితప్పిన వారు!" అని అనేవారు.

وَمَآ اُرْسِلُوْا عَلَيْهِمْ حٰفِظِيْنَ ﴿٣٣﴾

33. మరియు వారు (అవిశ్వాసులు) వీరి (విశ్వాసుల) మీద కాపలాదారులుగా పంపబడ లేదు!

فَالْيَوْمَ الَّذِيْنَ اٰمَنُوْا مِنَ الْكُفَّارِ يَضْحَكُوْنَ ﴿٣٤﴾

34. కాని ఈ రోజు (పునరుత్థానదినం నాడు) విశ్వసించిన వారు, సత్యతిరస్కారులను చూసి నవ్వుతారు.

عَلَى الْاَرَآئِكِ يَنْظُرُوْنَ ﴿٣٥﴾

35. ఎత్తైన ఆసనాలపై కూర్చొని (స్వర్గ దృశ్యాలను) తిలకిస్తూ (ఇలా అంటారు):

هَلْ ثُوِّبَ الْكُفَّارُ مَا كَانُوْا يَفْعَلُوْنَ ﴿٣٦﴾

36. "ఇక! ఈ సత్యతిరస్కారులకు, వారి చేష్టలకు తగిన ప్రతిఫలం తప్ప మరేమైనా దొరుకునా?" (3/8)

---

1. తస్నీమున్: ఎత్తైన స్థలం. ఆ పానీయం స్వర్గపు ఎత్తైన ప్రదేశం నుండి చెలమల ద్వారా వస్తుంది.
2. చూడండి, 76:5-6.

www.Quranpdf.blogspot.in

84. సూరహ్ అల్-ఇన్షిఖాఖ్

سُورَةُ الانْشِقَاق

అల్-ఇన్షిఖాఖ్: The Splitting asunder, బ్రద్దలవటం, ప్రేలిపోవటం, పగిలిపోవటం, ఖండన. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది సూరహ్ అల్-ఇన్ఫి'తార్ (82) తరువాత అవతరింపజేయబడింది. ఇది చివరి మక్కా సూరాహ్లలో ఒకటి. ఇందులో **25** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. * ఆకాశం బ్రద్దలయిపోయినప్పుడు![1]

إِذَا السَّمَاءُ انشَقَّتْ ﴿١﴾

2. మరియు అది తన ప్రభువు ఆదేశపాలన చేసింది మరియు అదే దాని విధ్యుక్త ధర్మం.[2]

وَأَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ﴿٢﴾

3. మరియు భూమి విస్తరింపజేయబడి (చదునుగా చేయబడి) నప్పుడు;

وَإِذَا الْأَرْضُ مُدَّتْ ﴿٣﴾

4. మరియు అది తన లోపల ఉన్నదంతా బయటికి విసరివేసి, ఖాళీ అయినప్పుడు;

وَأَلْقَتْ مَا فِيهَا وَتَخَلَّتْ ﴿٤﴾

5. అది తన ప్రభువు ఆదేశపాలన చేసింది మరియు అదే దాని విధ్యుక్త ధర్మం.

وَأَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ﴿٥﴾

6. ఓ మానవుడా! నిశ్చయంగా, నీవు నీ ప్రభువు వైపునకు, నీ (మంచి-చెడు) కర్మలను తీసుకొని మరలుతున్నావు, ఒక నిశ్చిత మరలుపు. అప్పుడు నీవు నీ (కర్మల ఫలితాన్ని) పొందుతావు.

يَا أَيُّهَا الْإِنسَانُ إِنَّكَ كَادِحٌ إِلَىٰ رَبِّكَ كَدْحًا فَمُلَاقِيهِ ﴿٦﴾

7. అప్పుడు తన కర్మపత్రం కుడి చేతిలో ఇవ్వబడిన వాడి నుండి;[3]

فَأَمَّا مَنْ أُوتِيَ كِتَابَهُ بِيَمِينِهِ ﴿٧﴾

8. అతని లెక్క అతి తేలికగా తీసుకోబడ గలదు.

فَسَوْفَ يُحَاسَبُ حِسَابًا يَسِيرًا ﴿٨﴾

---

1. అంటే పునరుత్థాన దినము.

2. చూడండి, 20: 105-107.

3. చూడండి, 69:19.

www.Quranpdf.blogspot.in

وَّيَنقَلِبُ إِلَىٰٓ أَهۡلِهِۦ مَسۡرُورٗا ٩

9. మరియు అతడు సంతోషంగా తనవారి దగ్గరకు మరలిపోతాడు!

وَأَمَّا مَنۡ أُوتِيَ كِتَٰبَهُۥ وَرَآءَ ظَهۡرِهِۦ ١٠

10. ఇక తన కర్మపత్రం వీపు వెనుక నుండి ఇవ్వబడిన వాడు;[1]

فَسَوۡفَ يَدۡعُواْ ثُبُورٗا ١١

11. అప్పుడు తన నాశనాన్నే కోరు కుంటాడు;

وَيَصۡلَىٰ سَعِيرًا ١٢

12. మరియు అతడు మండుతున్న నరకాగ్నిలో పడిపోతాడు.

إِنَّهُۥ كَانَ فِيٓ أَهۡلِهِۦ مَسۡرُورًا ١٣

13. వాస్తవానికి, అతడు (ప్రపంచంలో) తనవారి మధ్య సుఖసంతోషాలలో మునిగి ఉండేవాడు.[2]

إِنَّهُۥ ظَنَّ أَن لَّن يَحُورَ ١٤

14. వాస్తవానికి, అతడు (మా వైపుకు) మరలిరాడని భావించేవాడు.

بَلَىٰٓۚ إِنَّ رَبَّهُۥ كَانَ بِهِۦ بَصِيرٗا ١٥

15. అలాకాదు! వాస్తవానికి, అతని ప్రభువు అతనిని గమనిస్తూ ఉండేవాడు.

فَلَآ أُقۡسِمُ بِٱلشَّفَقِ ١٦

16. కనుక, నేను సంధ్య కాలపు ఎరుపు సాక్షిగా చెబుతున్నాను![3]

وَٱلَّيۡلِ وَمَا وَسَقَ ١٧

17. రాత్రి సాక్షిగా, అది ప్రోగుచేసే వాటి సాక్షిగా!

وَٱلۡقَمَرِ إِذَا ٱتَّسَقَ ١٨

18. పూర్ణ చంద్రుని సాక్షిగా![4]

لَتَرۡكَبُنَّ طَبَقًا عَن طَبَقٖ ١٩

19. మీరందరూ తప్పనిసరిగా ఒక స్థితి నుండి మరొక స్థితికి క్రమక్రమంగా మారుతూ పోవలసి ఉంటుంది.[5]

---

1. చూడండి, 69:25-26.

2. చూడండి, 75:33.

3. అష్-షఫఖు: సూర్యాస్తమయం తరువాత ఆకాశంలో కనబడే ఎరుపు, సంధ్యారుణిమ. అది 'ఇషా సమయం మొదలయ్యే వరకు ఉంటుంది.

4. అత్తసఖ: అంటే పౌర్ణిమనాటి చంద్రుడు.

5. 'తబఖున్: కఠినత. ఇక్కడ కఠినాలు అంటే ఒక స్థితి నుండి మరొక స్థితికి మారటం.

www.Quranpdf.blogspot.in

20. అయితే వీరికేమయింది? వీరు ఎందుకు విశ్వసించరు?

فَمَا لَهُمْ لَا يُؤْمِنُونَ ۝٢٠

21. మరియు ఖుర్ఆన్ వీరి ముందు పఠింపబడినప్పుడు వీరెందుకు సాష్టాంగం (సజ్దా) చేయరు?[1] ۩

وَإِذَا قُرِئَ عَلَيْهِمُ الْقُرْآنُ لَا يَسْجُدُونَ ۩ ۝٢١

22. అలా కాదు! ఈ సత్యతిరస్కారులు దీనిని అసత్యమంటున్నారు.

بَلِ الَّذِينَ كَفَرُوا يُكَذِّبُونَ ۝٢٢

23. మరియు వారు కూడబెట్టేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَاللَّهُ أَعْلَمُ بِمَا يُوعُونَ ۝٢٣

24. కాబట్టి వారికి (పరలోకంలో) లభించే వ్యధా భరితమైన శిక్ష యొక్క వార్తనివ్వు!

فَبَشِّرْهُمْ بِعَذَابٍ أَلِيمٍ ۝٢٤

25. కాని విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి తప్ప! వారికి ఎన్నటికీ అంతం గాని ప్రతిఫలం ఉంటుంది.

إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ۝٢٥

85. సూరహ్ అల్-బురూజ్

سُورَةُ الْبُرُوجِ

అల్-బురూజ్: బురుజులు, The Big Stars, The Great Constillations, తారాగణం, నక్షత్రరాశులు, నక్షత్ర సముదాయం. ఇది సూరహ్ అష్-షమ్స్ (91) తరువాత అవతరింపజేయబడిన మక్కా సూరహ్. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో 22 ఆయతులు ఉన్నాయి. దైవప్రవక్త ('స'అస) 'జుహ్ర్ మరియు 'అస్ర్ నమాజులలో సూరహ్ అల్-బురూజ్ (85) మరియు సూరహ్ అత్-'తారిఖ్ (86) చదివేవారు. (తిర్మిజీ'). 4-7వ ఆయత్‌లలో, ప్రాచీన కాలంలో స'ఊదీ 'అరేబియాలో ఉన్న నజ్‌రాన్ యొక్క సత్యతిరస్కారులు విశ్వాసులను అగ్నికందకంలో త్రోసిచంపిన దారుణసంఘటన పేర్కొనబడింది. ఈ విధమైన దౌర్జన్యాలు ఇతర చోట్లలో కూడా జరిగినట్లు పేర్కొనబడ్డాయి. వివరాలకు చూడండి ఇబ్నె-కసీ'ర్.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. విస్తారమైన తారాగణం గల ఆకాశం సాక్షిగా![2]

وَالسَّمَاءِ ذَاتِ الْبُرُوجِ ۝١

1. 'హదీస్'ల ద్వారా దైవప్రవక్త ('స'అస) మరియు 'స'హాబా(ర'ది.'అన్హుమ్)లు, ఇక్కడ సజ్దా చేశారని తెలుస్తుంది.

2. చూడండి, 25:61.

www.Quranpdf.blogspot.in

وَالْيَوْمِ الْمَوْعُوْدِ ②

2. వాగ్దానం చేయబడిన (పునరుత్థాన) దినం సాక్షిగా!

وَشَاهِدٍ وَّمَشْهُوْدٍ ③

3. చూచే దినం మరియు చూడబడే దినం సాక్షిగా![1]

قُتِلَ اَصْحٰبُ الْاُخْدُوْدِ ④

4. అగ్ని కందకం (ఉ'ఖ్దూద్) వారు నాశనం చేయబడ్డారు.[2]

النَّارِ ذَاتِ الْوَقُوْدِ ⑤

5. ఇంధనంతో తీవ్రంగా మండే అగ్నిని రాజేసేవారు.

اِذْ هُمْ عَلَيْهَا قُعُوْدٌ ⑥

6. వారు దాని (ఆ కందకం) అంచుపై కూర్చొని ఉన్నప్పుడు![3]

وَّهُمْ عَلٰى مَا يَفْعَلُوْنَ بِالْمُؤْمِنِيْنَ شُهُوْدٌ ⑦

7. మరియు తాము విశ్వాసులపట్ల చేసే ఘోర కార్యాలను (సజీవ దహనాలను) తిలకించే వారు.

وَمَا نَقَمُوْا مِنْهُمْ اِلَّآ اَنْ يُّؤْمِنُوْا بِاللّٰهِ الْعَزِيْزِ الْحَمِيْدِ ⑧

8. మరియు వారు విశ్వాసులపట్ల కసి పెంచుకోవడానికి కారణం - వారు (విశ్వాసులు) సర్వశక్తిమంతుడు సర్వస్తోత్రాలకు అర్హుడైన - అల్లాహ్‌ను విశ్వసించడం మాత్రమే!

الَّذِيْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ شَهِيْدٌ ⑨

9. ఆయనే! ఎవనికైతే భూమ్యాకాశాల ఆధిపత్యం ఉందో! మరియు అల్లాహ్‌యే ప్రతి దానికి సాక్షి.

اِنَّ الَّذِيْنَ فَتَنُوا الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ ثُمَّ لَمْ يَتُوْبُوْا فَلَهُمْ عَذَابُ جَهَنَّمَ وَلَهُمْ عَذَابُ

10. ఎవరైతే విశ్వాసులైన పురుషులను మరియు విశ్వాసులైన స్త్రీలను హింసిస్తారో, ఆ తరువాత పశ్చాత్తాపంతో క్షమాపణ కోరరో!

---

1. ఈ ఆయత్ వ్యాఖ్యానంలో భేదాభిప్రాయాలున్నాయి. ఇమామ్ షౌకాని ఒక 'హదీస్' ఆధారంగా అన్నారు: షాహిదున్: అంటే జుము'అహ్ దినం. ఆ రోజు విశ్వాసి చేసిన పని, పునరుత్థాన దినమున దానికి సాక్ష్యమిస్తుంది. మష్‌హూదున్: అంటే 9వ జు'ల్-'హజ్జ్, 'అరఫాత్ దినం. ఏ రోజైతే ముస్లింలు 'హజ్జ్ కొరకు సమావేశమవుతారో! మరొక తాత్పర్యం: ''అంతా చూసే ఆయన, అల్లాహుతా'ఆలా సాక్షిగా మరియు ఆయన సాక్షిగా నిలిపేవాని సాక్షిగా!'

2. పైన పేర్కొన్నట్లు నజ్‌రాన్‌లోని సత్యతిరస్కారులు, ఆ కాలపు విశ్వాసులను ఒక అగ్ని కందకంలో త్రోసి చంపేవారు.

3. విశ్వాసులను అగ్నిలో వేసి వారు (సత్యతిరస్కారులు) చూసి ఆనందించే వారు.

www.Quranpdf.blogspot.in

الْحَرِيقِ ﴿١٠﴾

నిశ్చయంగా, అలాంటి వారికి నరకశిక్ష ఉంటుంది. మరియు వారికి మండే అగ్ని శిక్ష విధించబడుతుంది.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ جَنَّاتٌ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۚ ذَٰلِكَ الْفَوْزُ الْكَبِيرُ ﴿١١﴾

11. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసే వారి కొరకు క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలు ఉంటాయి.[1] అదే గొప్ప విజయం.

إِنَّ بَطْشَ رَبِّكَ لَشَدِيدٌ ﴿١٢﴾

12. నిశ్చయంగా, నీ ప్రభువు యొక్క పట్టు (శిక్ష) చాలా కఠినమైనది.[2]

إِنَّهُ هُوَ يُبْدِئُ وَيُعِيدُ ﴿١٣﴾

13. నిశ్చయంగా, ఆయనే (సృష్టిని) ఆరంభించే వాడు మరియు ఆయనే (దానిని) మరల ఉనికిలోకి తెచ్చేవాడు.

وَهُوَ الْغَفُورُ الْوَدُودُ ﴿١٤﴾

14. మరియు ఆయన క్షమాశీలుడు, అమిత వాత్సల్యుడు.

ذُو الْعَرْشِ الْمَجِيدُ ﴿١٥﴾

15. సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించిన వాడు,[3] మహత్వపూర్ణుడు.[4]

فَعَّالٌ لِّمَا يُرِيدُ ﴿١٦﴾

16. తాను తలచింది చేయగలవాడు.

هَلْ أَتَاكَ حَدِيثُ الْجُنُودِ ﴿١٧﴾

17. ఏమీ? సైన్యాల వారి సమాచారం నీకు అందిందా?

فِرْعَوْنَ وَثَمُودَ ﴿١٨﴾

18. ఫిర్'ఔన్ మరియు స'మూద్ వారి (సైన్యాల).

بَلِ الَّذِينَ كَفَرُوا فِي تَكْذِيبٍ ﴿١٩﴾

19. అలాకాదు, సత్యతిరస్కారులు (సత్యాన్ని) తిరస్కరించుటలో నిమగ్నులై వున్నారు.

وَاللَّهُ مِن وَرَائِهِم مُّحِيطٌ ﴿٢٠﴾

20. మరియు అల్లాహ్ వారిని వెనుక (ప్రతి దిక్కు) నుండి చుట్టుముట్టి ఉన్నాడు.

---

1. ఖుర్ఆన్ అవతరణా క్రమంలో స్వర్గవనాలను గురించి ఇక్కడ మొదటిసారి వచ్చింది.

2. ఆయన మొదట వ్యవధినిస్తాడు. ఇక శిక్షించటానికి పట్టుకొన్నప్పుడు, ఆయన పట్టునుండి ఎవ్వరూ తప్పించుకోలేరు మరియు ఎవ్వరూ తప్పించజాలరు కూడానూ!

3. సింహాసనాధీశుడు, చూడండి, 7:54.

4. చూడండి, అల్లాహుతా'ఆలాను సంబోధించిన సందర్భానికి, 11:73. అల్-మజీదు: వైభవం గలవాడు, ప్రభావం, ప్రతాపం విశిష్టత, దివ్యుడు, మహిమాన్వితుడు, మహత్త్వపూర్ణుడు.

www.Quranpdf.blogspot.in

بَلْ هُوَ قُرْاٰنٌ مَّجِيْدٌ ۙ

21. వాస్తవానికి, ఇది ఒక దివ్యమైన[1] ఖుర్ఆన్;

فِيْ لَوْحٍ مَّحْفُوْظٍ ۧ

22. సురక్షితమైన ఫలకం (లౌ'హె మ'హ్ఫూ''జ్)లో[2] (వ్రాయబడి) ఉంది.

86. సూరహ్ అ'త్-'తారిఖ్

سُوْرَةُ الطَّارِقِ

అ'త్-'తారిఖ్: రాత్రివేళ వచ్చేది, The Night-Comer, కాంతివంతమైన నక్షత్రం. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది ఆరంభ మక్కా కాలంలో అవతరింపజేయబడింది. బహుశా 4వ సంవత్సరంలో. ఇందులో 17 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

وَالسَّمَآءِ وَالطَّارِقِ ۙ

1. ఆకాశం మరియు రాత్రివేళ వచ్చే నక్షత్రం (అ'త్-'తారిఖ్) సాక్షిగా!

وَمَآ اَدْرٰىكَ مَا الطَّارِقُ ۙ

2. రాత్రి వేళ వచ్చేది (అ'త్-'తారిఖ్) అంటే ఏమిటో నీకు ఎలా తెలుస్తుంది?

النَّجْمُ الثَّاقِبُ ۙ

3. అదొక అత్యంత ప్రకాశవంతమైన నక్షత్రం.

اِنْ كُلُّ نَفْسٍ لَّمَّا عَلَيْهَا حَافِظٌ ۗ

4. కనిపెట్టుకొని ఉండేవాడు (దేవదూత) లేకుండా ఏ వ్యక్తి కూడా లేడు.[3]

فَلْيَنْظُرِ الْاِنْسَانُ مِمَّ خُلِقَ ۗ

5. కావున మానవుడు తాను దేనితో సృష్టించబడ్డాడో గమనించాలి!

خُلِقَ مِنْ مَّآءٍ دَافِقٍ ۙ

6. అతడు విసర్జించబడే (చిమ్ముకుంటూ వెలువడే) ద్రవపదార్థంతో సృష్టించబడ్డాడు.

يَّخْرُجُ مِنْۢ بَيْنِ الصُّلْبِ وَالتَّرَآئِبِ ۗ

7. అది వెన్ను మరియు రొమ్ము ఎముకల

1. చూడండి, ఖుర్ఆన్‌ను సంబోధించిన సందర్భానికి, 50:1.

2. చూడండి, 13:39 మరియు 43:4. ఉమ్ముల్ కితాబ్, అంటే లౌ'హె మ'హ్ఫూ''జ్. సురక్షితమైన ఫలకం, మూల గ్రంథం. అంటే యథాస్థితిలో, భద్రంగా ఉంచబడిన గ్రంథం

3. చూడండి, 13:11 మరియు 82:10-12.

www.Quranpdf.blogspot.in

మధ్య భాగం నుండి బయటికి వస్తుంది.

إِنَّهُۥ عَلَىٰ رَجْعِهِۦ لَقَادِرٌ ۝٨

8. నిశ్చయంగా, ఆయన (సృష్టికర్త), అతనిని మరల బ్రతికించి తేగల సామర్థ్యం గలవాడు!

يَوْمَ تُبْلَى ٱلسَّرَآئِرُ ۝٩

9. ఏ రోజయితే రహస్యవిషయాల విచారణ జరుగుతుందో!

فَمَا لَهُۥ مِن قُوَّةٍ وَلَا نَاصِرٍ ۝١٠

10. అప్పుడు అతనికి (మానవునికి) ఎలాంటి శక్తి ఉండదు మరియు ఏ సహాయకుడునూ ఉండడు.[1]

وَٱلسَّمَآءِ ذَاتِ ٱلرَّجْعِ ۝١١

11. వర్షం కురిపించే ఆకాశం సాక్షిగా![2]

وَٱلْأَرْضِ ذَاتِ ٱلصَّدْعِ ۝١٢

12. (చెట్లు మొలకెత్తేటప్పుడు) చీలిపోయే భూమి సాక్షిగా!

إِنَّهُۥ لَقَوْلٌ فَصْلٌ ۝١٣

13. నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్, సత్యాసత్యాలను) వేరుపరచే వాక్కు (గీటురాయి).

وَمَا هُوَ بِٱلْهَزْلِ ۝١٤

14. మరియు ఇది వృథా కాలక్షేపానికి వచ్చినది కాదు.

إِنَّهُمْ يَكِيدُونَ كَيْدًا ۝١٥

15. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా వారు (నీకు విరుద్ధంగా) కుట్రలు పన్నుతున్నారు.[3]

وَأَكِيدُ كَيْدًا ۝١٦

16. మరియు నేను కూడ పన్నాగం పన్నుతున్నాను.

فَمَهِّلِ ٱلْكَٰفِرِينَ أَمْهِلْهُمْ رُوَيْدًۢا ۝١٧

17. కనుక నీవు సత్యతిరస్కారులకు కొంత వ్యవధినివ్వు![4] వారి పట్ల మృదువుగా వ్యవహరించు.(1/2)

---

1. అల్లాహ్ (సు.తా.) శిక్షనుండి తప్పించుకోవటానికి.

2. అర్-రజ్'ఉ: తిరిగి రావటం. వర్షం కూడా మళ్ళీమళ్ళీ వస్తుంది కాబట్టి ఈ పేరుతో పిలువబడుతుంది.

3. చూడండి, 34:33.

4. చూడండి, 7:182-183

www.Quranpdf.blogspot.in

87. సూరహ్ అల్-అ'అలా

سُورَةُ الأَعْلَى

అల్-అ'అలా: The Most High, మహోన్నతుడు. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ప్రారంభ మక్కా కాలపు, బహుశా సూరహ్ అల్-అన్ఫాల్ (8) లేక సూరహ్ అత్-తక్వీర్ (81) తరువాత అవతరింపజేయబడింది. దైవప్రవక్త ('స'అస) పండుగ ('ఈద్)ల నమా'జ్‌లలో మరియు జుము'అహ్ నమా'జ్‌లలో ఈ సూరహ్ (87)ను మరియు సూరహ్ అల్-'గాషియహ్(88)ను పఠించేవారు. వి'త్ర్ నమా'జ్ మొదటి రకాత్‌లో ఈ సూరహ్(87)ను, రెండవ రకాత్‌లో సూరహ్ అల్-కాఫిరూన్(109)ను మరియు మూడవ రకాత్‌లో సూరహ్ అల్-ఇ'ఖ్లా'స్(112)ను పఠించేవారు. ఇందులో **19** ఆయతులు ఉన్నాయి.

బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీం

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

1. * మహోన్నతుడైన నీ ప్రభువు నామాన్ని స్తుతించు!

سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى ①

2. ఆయనే (ప్రతి దానిని) సృష్టించాడు మరియు తగిన ప్రమాణంలో రూపొందించాడు.[1]

الَّذِيْ خَلَقَ فَسَوّٰى ②

3. మరియు ఆయనే దాని ప్రకృతి లక్షణాలను నిర్ణయించాడు,[2] మరియు మార్గం చూపాడు!

وَالَّذِيْ قَدَّرَ فَهَدٰى ③

4. మరియు ఆయనే పచ్చికను మొలిపింపజేశాడు!

وَالَّذِيْٓ اَخْرَجَ الْمَرْعٰى ④

5. మరల దానిని నల్లని చెత్తాచెదారంగా చేశాడు.[3]

فَجَعَلَهٗ غُثَآءً اَحْوٰى ⑤

6. మేము నీ చేత (ఖుర్‌ఆన్‌ను) చదివింప జేస్తాము, తరువాత నీవు (దానిని) మరచిపోవు-

سَنُقْرِئُكَ فَلَا تَنْسٰٓى ⑥

7. అల్లాహ్ కోరింది తప్ప![4] నిశ్చయంగా,

اِلَّا مَا شَآءَ اللّٰهُ ۭ اِنَّهٗ يَعْلَمُ الْجَهْرَ وَمَا يَخْفٰى ⑦

---

1. చూడండి, 82:7.

2. చూడండి, 25:2 మరియు 20:50.

3. 'గుసా'అన్: ఎండినగడ్డి. అ'హ్వా: నల్లని. అంటే పచ్చి గడ్డిని ఎండింపజేసి నల్లని చెత్తాచెదారంగా చేస్తాడు.

4. అంటే అల్లాహ్ (సు.తా.) రద్దుచేయదలచిన దానిని మరపింపజేస్తాడు.

www.Quranpdf.blogspot.in

బహిరంగంగా ఉన్నదీ మరియు గోప్యంగా ఉన్నదీ అన్నీ ఆయనకు బాగా తెలుసు.

وَنُيَسِّرُكَ لِلْيُسْرَىٰ ﴿٨﴾
8. మరియు మేము నీ మార్గాన్ని సులభం చేయడానికి నీకు సౌలభ్యాన్ని కలుగజేస్తాము.[1]

فَذَكِّرْ إِن نَّفَعَتِ الذِّكْرَىٰ ﴿٩﴾
9. కావున నీవు హితోపదేశం చేస్తూ ఉండు; వారికి హితోపదేశం లాభదాయకం కావచ్చు![2]

سَيَذَّكَّرُ مَن يَخْشَىٰ ﴿١٠﴾
10. (అల్లాహ్‌కు) భయపడే వాడు హితోపదేశాన్ని స్వీకరిస్తాడు.

وَيَتَجَنَّبُهَا الْأَشْقَى ﴿١١﴾
11. మరియు దౌర్భాగ్యుడు దానికి దూరమైపోతాడు.

الَّذِي يَصْلَى النَّارَ الْكُبْرَىٰ ﴿١٢﴾
12. అలాంటి వాడే ఘోరమైన అగ్నిలో పడి కాలుతాడు.

ثُمَّ لَا يَمُوتُ فِيهَا وَلَا يَحْيَىٰ ﴿١٣﴾
13. అప్పుడు, అతడు అందులో చావనూ లేడు, బ్రతకనూ లేడు.[3]

قَدْ أَفْلَحَ مَن تَزَكَّىٰ ﴿١٤﴾
14. సుశీలతను(పవిత్రతను)పాటించే వాడు తప్పక సాఫల్యం పొందుతాడు.

وَذَكَرَ اسْمَ رَبِّهِ فَصَلَّىٰ ﴿١٥﴾
15. మరియు తన ప్రభువు నామాన్ని స్మరిస్తూ, నమా'జ్ చేస్తూ ఉండేవాడు.

بَلْ تُؤْثِرُونَ الْحَيَاةَ الدُّنْيَا ﴿١٦﴾
16. అలాకాదు! మీరు ఐహిక జీవితానికి ప్రాధాన్యత నిస్తున్నారు;

وَالْآخِرَةُ خَيْرٌ وَأَبْقَىٰ ﴿١٧﴾
17. కాని పరలోక జీవితమే మేలైనది మరియు చిరకాలముండేది.

إِنَّ هَٰذَا لَفِي الصُّحُفِ الْأُولَىٰ ﴿١٨﴾
18. నిశ్చయంగా, ఈ విషయం పూర్వ గ్రంథాలలో ఉంది;

---

1. వ'హీని జ్ఞాపకముంచుకోవటం మరియు దానిపై నడవటం మేము (అల్లాహుతా'ఆలా), నీకు సులభం చేస్తాము.

2. నీ (ము'హమ్మద్ 'స. 'అ.స.) పని హితోపదేశం చేయటం మాత్రమే! నీ హితోపదేశం వారికి లాభదాయకం కావచ్చు! వారు దానితో లాభం పొందకున్నా నీ పని కేవలం హితోపదేశం చేయటమే!

3. చూడండి, 74:28-29.

www.Quranpdf.blogspot.in

صُحُفِ إِبْرٰهِيمَ وَمُوسٰى ﴿١٩﴾

19. ఇబ్రాహీమ్ మరియు మూసాలపై (అవతరింపజేయబడిన) గ్రంథాలలో.

سُورَةُ الْغَاشِيَةِ

88. సూరహ్ అల్-'గాషియహ్

అల్-'గాషియహ్: The Overwhelming, క్రమ్ముకొనేది, హఠాత్తుగా ఆసన్నమయ్యేది, పునరుత్థానదినం, దాని విపత్తు సర్వసృష్టిని క్రమ్ముకొంటుంది. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది ఆరంభ మక్కా కాలపు సూరహ్. దైవప్రవక్త ('స'అస) జుము'అహ్ నమాజులలో సూరహ్ అల్-జుము'అహ్ (62) తరువాత దీనిని (88) పఠించేవారు (ముఅ'త్తఅ' ఇమామ్ మాలిక్). ఇందులో **26** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

هَلْ أَتٰىكَ حَدِيثُ الْغَاشِيَةِ ﴿١﴾

1. హఠాత్తుగా ఆసన్నమయ్యే ఆ విపత్తు (పునరుత్థానదినపు) సమాచారం నీకు అందిందా?

وُجُوهٌ يَوْمَئِذٍ خَاشِعَةٌ ﴿٢﴾

2. కొన్ని ముఖాలు ఆ రోజు వాలి (క్రుంగి) పోయి ఉంటాయి.

عَامِلَةٌ نَّاصِبَةٌ ﴿٣﴾

3. (ప్రపంచంలోని వృథా) శ్రమకు, (పరలోకంలో జరిగే) అవమానానికి,[1]

تَصْلٰى نَارًا حَامِيَةً ﴿٤﴾

4. వారు దహించే అగ్నిలో పడి కాలుతారు.

تُسْقٰى مِنْ عَيْنٍ اٰنِيَةٍ ﴿٥﴾

5. వారికి సలసల కాగే చెలమ నీరు త్రాగటానికి ఇవ్వబడుతుంది.

لَيْسَ لَهُمْ طَعَامٌ إِلَّا مِنْ ضَرِيعٍ ﴿٦﴾

6. వారికి చేదు ముళ్ళగడ్డ (జరీ') తప్ప మరొక ఆహారం ఉండదు.

لَّا يُسْمِنُ وَلَا يُغْنِي مِنْ جُوعٍ ﴿٧﴾

7. అది వారికి బలమూ నియ్యదు మరియు ఆకలీ తీర్చదు!

وُجُوهٌ يَوْمَئِذٍ نَّاعِمَةٌ ﴿٨﴾

8. ఆరోజున, మరికొన్ని ముఖాలు కళకళలాడుతూ ఉంటాయి;

لِّسَعْيِهَا رَاضِيَةٌ ﴿٩﴾

9. తాము చేసుకున్న సత్కార్యాలకు

1. నాసిబతున్: శ్రమకు అలసిపోవటం.

www.Quranpdf.blogspot.in

(ఫలితానికి) వారు సంతోషపడుతూ ఉంటారు.

10. అత్యున్నతమైన స్వర్గవనంలో. فِي جَنَّةٍ عَالِيَةٍ ١٠

11. అందులో వారు ఎలాంటి వృథామాటలు వినరు. لَّا تَسْمَعُ فِيهَا لَاغِيَةً ١١

12. అందులో ప్రవహించే సెలయేళ్ళు ఉంటాయి; فِيهَا عَيْنٌ جَارِيَةٌ ١٢

13. అందులో ఎత్తైన ఆసనాలు ఉంటాయి;[1] فِيهَا سُرُرٌ مَّرْفُوعَةٌ ١٣

14. మరియు పేర్చబడిన (మధు) పాత్రలు; وَأَكْوَابٌ مَّوْضُوعَةٌ ١٤

15. మరియు వరుసలుగా వేయబడిన, దిండ్లు; وَنَمَارِقُ مَصْفُوفَةٌ ١٥

16. మరియు పరచబడిన నాణ్యమైన తివాచీలు. وَزَرَابِيُّ مَبْثُوثَةٌ ١٦

17. ఏమిటీ? వారు ఒంటెల వైపు చూడరా? అవి ఎలా సృష్టించబడ్డాయో? أَفَلَا يَنظُرُونَ إِلَى الْإِبِلِ كَيْفَ خُلِقَتْ ١٧

18. మరియు ఆకాశంవైపుకు (చూడరా)? అది ఎలా పైకి ఎత్తబడి ఉందో? وَإِلَى السَّمَاءِ كَيْفَ رُفِعَتْ ١٨

19. మరియు కొండలవైపుకు చూడరా? అవి ఎలా గట్టిగా నాటబడి ఉన్నాయో? وَإِلَى الْجِبَالِ كَيْفَ نُصِبَتْ ١٩

20. మరియు భూమివైపుకు (చూడరా)? అది ఎలా విశాలంగా పరచబడిఉందో? وَإِلَى الْأَرْضِ كَيْفَ سُطِحَتْ ٢٠

21. కావున (ఓ ము'హమ్మద్!) నీవు హితోపదేశం చేస్తూవుండు, వాస్తవానికి నీవు కేవలం హితోపదేశం చేసేవాడవు మాత్రమే! فَذَكِّرْ إِنَّمَا أَنتَ مُذَكِّرٌ ٢١

22. నీవు వారిని (విశ్వసించమని) బలవంతం చేసేవాడవు కావు. لَّسْتَ عَلَيْهِم بِمُصَيْطِرٍ ٢٢

23. ఇక, ఎవడైతే, వెనుదిరుగు తాడో మరియు సత్యాన్ని తిరస్కరిస్తాడో! إِلَّا مَن تَوَلَّىٰ وَكَفَرَ ٢٣

---

1. చూడండి, 15:47.

www.Quranpdf.blogspot.in

24. అప్పుడు అతనికి అల్లాహ్ ఘోరశిక్ష విధిస్తాడు.

فَيُعَذِّبُهُ اللّٰهُ الْعَذَابَ الْاَكْبَرَ ﴿٢٤﴾

25. నిశ్చయంగా, మా వైపునకే వారి మరలింపు ఉంది,

اِنَّ اِلَيْنَآ اِيَابَهُمْ ﴿٢٥﴾

26. ఆ తర్వాత నిశ్చయంగా, వారి లెక్కతీసుకునేదీ మేమే!

ثُمَّ اِنَّ عَلَيْنَا حِسَابَهُمْ ﴿٢٦﴾

89. సూరహ్ అల్-ఫజ్ర్

سُوْرَةُ الْفَجْرِ

అల్-ఫజ్ర్: The Dawn, The Day Break, ప్రాతఃకాలం, వేకువజాము. అవతరణా క్రమంలో ఇది 10వది. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో 30 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. ప్రాతఃకాలం సాక్షిగా![1]

وَالْفَجْرِ ﴿١﴾

2. పది రాత్రుల సాక్షిగా![2]

وَلَيَالٍ عَشْرٍ ﴿٢﴾

3. సరి బేసీల సాక్షిగా!

وَّالشَّفْعِ وَالْوَتْرِ ﴿٣﴾

4. గడచిపోయే రాత్రి సాక్షిగా!

وَالَّيْلِ اِذَا يَسْرِ ﴿٤﴾

5. వీటిలో బుద్ధిగల వాని కొరకు ఏ ప్రమాణమూ లేదా ఏమిటి?[3]

هَلْ فِيْ ذٰلِكَ قَسَمٌ لِّذِيْ حِجْرٍ ﴿٥﴾

6. నీ ప్రభువు 'ఆద్ (జాతి) వారిపట్ల ఎలా వ్యవహరించాడో నీకు తెలియదా?[4]

اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِعَادٍ ﴿٦﴾

---

1. అంటే ప్రతి ఉదయం. ఒక ప్రత్యేక ఉదయం కాదు.

2. అంటే జు'ల్-'హజ్జ్ యొక్క మొదటి పదిరాత్రులని చాలా మంది వ్యాఖ్యాతల అభిప్రాయం. వీటి ఘనత 'హాదీసు'లలో ఉంది. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ''జు'ల్-'హజ్జ్ మొదటి పది రోజులలో చేసే సత్కార్యాలు అల్లాహ్(సు.తా.)కు ఎంతో ఇష్టమైనవి - జిహాద్ కంటే కూడా - మానవుడు అమరగతి నొందిన జిహాద్ తప్ప! ('స'హీ'హ్ బు'ఖారీ).

3. అంటే వీటన్నిటి ప్రమాణం చేయటం, అల్లాహ్ (సు.తా.)ను విశ్వసించటానికి చాలదా! 'హిజ్‌రున్: ఆపటం, కాదనటం, బుద్ధికూడా మానవుడిని చెడు కర్మలనుండి ఆపుతుంది.

4. వారి ప్రవక్త హూద్ ('అ.స.). చూడండి, 69:7-10 మరియు 7:65-72.

www.Quranpdf.blogspot.in

إِرَمَ ذَاتِ الْعِمَادِ ۝٧

7. ఎత్తైన స్తంభాల (భవనాలు గల) ఇరమ ప్రజల పట్ల?[1]

الَّتِي لَمْ يُخْلَقْ مِثْلُهَا فِي الْبِلَادِ ۝٨

8. వారిలాంటి జాతి భూమిలో ఎన్నడూ సృష్టించబడలేదు.[2]

وَثَمُودَ الَّذِينَ جَابُوا الصَّخْرَ بِالْوَادِ ۝٩

9. మరియు లోయలలోని కొండ రాళ్ళలో (భవనాలను) తొలిచిన సమూద్ జాతి పట్ల?[3]

وَفِرْعَوْنَ ذِي الْأَوْتَادِ ۝١٠

10. మరియు మేకులవాడైన ఫిర్'ఔన్ పట్ల?[4]

الَّذِينَ طَغَوْا فِي الْبِلَادِ ۝١١

11. వారంతా ఆయా దేశాలలో తలబిరుసు తనంతో ప్రవర్తించారు;

فَأَكْثَرُوا فِيهَا الْفَسَادَ ۝١٢

12. మరియు వాటిలో దౌర్జన్యాన్ని రేకెత్తించారు.

فَصَبَّ عَلَيْهِمْ رَبُّكَ سَوْطَ عَذَابٍ ۝١٣

13. కాబట్టి నీ ప్రభువు వారిపైకి అనేక రకాల బాధాకరమైన శిక్షలను పంపాడు.

إِنَّ رَبَّكَ لَبِالْمِرْصَادِ ۝١٤

14. వాస్తవానికి, నీ ప్రభువు మాటువేసి ఉన్నాడు (అంతా కనిపెడ్తూ ఉంటాడు)!

فَأَمَّا الْإِنسَانُ إِذَا مَا ابْتَلَاهُ رَبُّهُ فَأَكْرَمَهُ وَنَعَّمَهُ فَيَقُولُ رَبِّي أَكْرَمَنِ ۝١٥

15. అయితే మానవుడు ఎలాంటి వాడంటే: అతని ప్రభువు అతన్ని పరీక్షించటానికి, అతనికి గౌరవప్రతిష్ఠలనిచ్చి అనుగ్రహించినప్పుడు: "నా ప్రభువు నన్ను గౌరవించాడు." అని అంటాడు;[5]

وَأَمَّا إِذَا مَا ابْتَلَاهُ فَقَدَرَ عَلَيْهِ رِزْقَهُ فَيَقُولُ رَبِّي أَهَانَنِ ۝١٦

16. కాని, అతన్ని పరీక్షించటానికి, అతని ఉపాధిని తగ్గించినప్పుడు: "నా ప్రభువు నన్ను అవమానించాడు." అని అంటాడు.[6]

---

1. ఇరమ: ఒక తెగ పేరు. దాని పూర్వోత్తరాలు ఇలా ఉన్నాయి: 'ఆద్ బిన్-'ఔస్ బిన్-ఇరమ బిన్ -సామ్ బిన్-నూ'హ్. (ఫ'త్హ్ అల్-ఖదీర్) వీరిని 'ఆద్ ఊలా, అని కూడా అంటారు. వీరిని ఎత్తైన స్తంభాల (భవనాల) వారని కూడా అంటారు.

2. 'ఆద్ జాతివారికి తమ బలసామర్థ్యాల మీద ఎంతో గర్వం ఉండేది. చూడండి, 41:15.

3. వీరి ప్రవక్త 'సాలి'హ్ ('అ.స.). చూడండి, 26:149.

4. అంటే పెద్దసైన్యం గలవాడు, లేక ప్రజలను మేకులతో నాటి శిక్షించేవాడు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

5. అల్లాహ్ (సు.తా.) ధనధాన్యాలు, సౌభాగ్యాలు ఇచ్చినా, పరీక్షించటానికే! మరియు పేదరికానికి గురిచేసినా, అదీ పరీక్షించటానికే!

6. అల్లాహ్ (సు.తా.) తన సద్వర్తనులైన దాసులకు భోగభాగ్యాలు, ధనధాన్యాలు ప్రసాదించవచ్చు!

www.Quranpdf.blogspot.in

كَلَّا بَل لَّا تُكْرِمُونَ الْيَتِيمَ ﴿١٧﴾

17. అలా కాదు, వాస్తవానికి మీరు అనాథులను ఆదరించరు;[1]

وَلَا تَحَاضُّونَ عَلَىٰ طَعَامِ الْمِسْكِينِ ﴿١٨﴾

18. మరియు మీరు పేదలకు అన్నం పెట్టే విషయంలో ఒకరినొకరు ప్రోత్సహించుకోరు;[2]

وَتَأْكُلُونَ التُّرَاثَ أَكْلًا لَّمًّا ﴿١٩﴾

19. మరియు వారసత్వపు ఆస్తిని పేరాశతో అంతా మీరే తినేస్తారు.

وَتُحِبُّونَ الْمَالَ حُبًّا جَمًّا ﴿٢٠﴾

20. మరియు మీరు ధన వ్యామోహంలో దారుణంగా చిక్కుకు పోయారు![3]

كَلَّا إِذَا دُكَّتِ الْأَرْضُ دَكًّا دَكًّا ﴿٢١﴾

21. అలా కాదు, భూమి, దంచి పిండి పిండిగా చేయబడినపుడు;

وَجَاءَ رَبُّكَ وَالْمَلَكُ صَفًّا صَفًّا ﴿٢٢﴾

22. మరియు నీ ప్రభువు (స్వయంగా) వస్తాడు మరియు దేవదూతలు వరుసలలో వస్తారు.[4]

وَجِيءَ يَوْمَئِذٍ بِجَهَنَّمَ ۚ يَوْمَئِذٍ يَتَذَكَّرُ الْإِنسَانُ وَأَنَّىٰ لَهُ الذِّكْرَىٰ ﴿٢٣﴾

23. ఆ రోజు నరకం (ముందుకు) తీసుకు రాబడుతుంది. ఆ రోజు మానవుడు (తన కర్మలన్నీ) జ్ఞప్తికి తెచ్చుకుంటాడు; కాని ఆ రోజు జ్ఞప్తికితెచ్చుకోవడం వల్ల అతనికి కలిగే ప్రయోజనమేమిటీ?

يَقُولُ يَا لَيْتَنِي قَدَّمْتُ لِحَيَاتِي ﴿٢٤﴾

24. అతడు: "అయ్యో! నా పాడుగాను! నా ఈ జీవితం కొరకు నేను (సత్కార్యాలు) చేసి పంపుకొని ఉంటే ఎంతబాగుండేది!" అని వాపోతాడు.

లేక పేదరికానికీ గురిచేసి పరీక్షించవచ్చు. అదే విధంగా సత్యతిరస్కారులకు కూడా ఐశ్వర్యా లివ్వ వచ్చు లేక పేదరికంతో పరీక్షించవచ్చు! సద్వర్తనులైన విశ్వాసులు ఐశ్వర్యవంతులుగా ఉంటే అల్లాహ్ (సు.తా.)కు కృతజ్ఞులుగా ఉంటారు. పేదరికానికి గురిఅయితే సహనం వహిస్తారు.

1. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'అనాథులతో మంచిగా వ్యవహరించేవారు స్వర్గంలో నాతోపాటు - రెండు వ్రేళ్ళు తోడుగా ఉన్నట్లు - ఉంటారు.' (అబూ-దావూద్) కావున అనాథులను పోషించడం, వారితో మంచిగా వ్యవహరించడం ఎంతో పుణ్యకార్యం.

2. చూడండి, 107:3.

3. జమ్మన్: కసీ'రన్, చాలా.

4. ఏడు ఆకాశాల దైవదూతలు ఏడు వరుసలలో నిలబడతారు.

www.Quranpdf.blogspot.in

25. అయితే ఆ రోజు, ఆయన (అల్లాహ్) శిక్షించినట్లు, మరెవ్వడూ శిక్షించలేడు!	فَيَوْمَئِذٍ لَّا يُعَذِّبُ عَذَابَهُ أَحَدٌ ﴿٢٥﴾
26. మరియు ఆయన (అల్లాహ్) బంధించినట్లు, మరెవ్వడూ బంధించలేడు.[1]	وَلَا يُوثِقُ وَثَاقَهُ أَحَدٌ ﴿٢٦﴾
27. (సన్మార్గునితో ఇలా అనబడుతుంది): "ఓ తృప్తిపొందిన ఆత్మా!	يَا أَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ﴿٢٧﴾
28. "నీ ప్రభువు సన్నిధికి మరలి రా! (నీకు లభించే సత్ఫలితానికి) ఆనందిస్తూ మరియు (నీ ప్రభువునకు) ప్రియమైన దానివై!	ارْجِعِي إِلَىٰ رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً ﴿٢٨﴾
29. "నీవు (పుణ్యాత్ములైన) నా దాసులలో చేరిపో!	فَادْخُلِي فِي عِبَادِي ﴿٢٩﴾
30. "మరియు నీవు నా స్వర్గంలో ప్రవేశించు!" (5/8)	وَادْخُلِي جَنَّتِي ﴿٣٠﴾

90. సూరహ్ అల్-బలద్

سُورَةُ الْبَلَدِ

అల్-బలద్: నగరం, పురం, పట్నం, The City, The Land. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. ఇందులో **20** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో	بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
1. * కాదు, నేను ఈ నగరం (మక్కా) సాక్షిగా (అంటున్నాను)!	لَا أُقْسِمُ بِهَٰذَا الْبَلَدِ ﴿١﴾
2. మరియు నీకు ఈ నగరం (మక్కా)లో స్వేచ్ఛ ఉంది.	وَأَنتَ حِلٌّ بِهَٰذَا الْبَلَدِ ﴿٢﴾
3. మరియు తండ్రి (మూల పురుషుడు) మరియు అతని సంతానం సాక్షిగా![2]	وَوَالِدٍ وَمَا وَلَدَ ﴿٣﴾

1. చూడండి, 73:12-13.

2. కొందరు: 'తండ్రి (మూల పురుషుడు) అంటే ఆదమ్ ('అ.స.) మరియు అతని సంతానం అంటే మానవజాతి.' అన్నారు.

www.Quranpdf.blogspot.in

لَقَدْ خَلَقْنَا الْإِنسَانَ فِي كَبَدٍ ﴿٤﴾

4. వాస్తవానికి, మేము మానవుణ్ణి శ్రమజీవిగా పుట్టించాము.

أَيَحْسَبُ أَن لَّن يَقْدِرَ عَلَيْهِ أَحَدٌ ﴿٥﴾

5. ఏమిటి? తనను ఎవ్వడూ వశపరచు కోలేడని అతడు భావిస్తున్నాడా?

يَقُولُ أَهْلَكْتُ مَالًا لُّبَدًا ﴿٦﴾

6. అతడు: "నేను విపరీత ధనాన్ని ఖర్చు పెట్టాను!" అని అంటాడు.[1]

أَيَحْسَبُ أَن لَّمْ يَرَهُ أَحَدٌ ﴿٧﴾

7. ఏమిటి? తనను ఎవ్వడూ చూడటం లేదని అతడు భావిస్తున్నాడా?[2]

أَلَمْ نَجْعَل لَّهُ عَيْنَيْنِ ﴿٨﴾

8. ఏమిటి? మేము అతనికి రెండు కళ్ళు ఇవ్వలేదా?

وَلِسَانًا وَشَفَتَيْنِ ﴿٩﴾

9. మరియు నాలుకను మరియు రెండు పెదవులను.

وَهَدَيْنَاهُ النَّجْدَيْنِ ﴿١٠﴾

10. మరియు అతనికి (మంచీ-చెడూ) అనే స్పష్టమైన రెండు మార్గాలను చూపాము.[3]

فَلَا اقْتَحَمَ الْعَقَبَةَ ﴿١١﴾

11. కాని అతడు కష్టతరమైన ఊర్ధ్వ గమనానికి సాహసించలేదు![4]

وَمَا أَدْرَاكَ مَا الْعَقَبَةُ ﴿١٢﴾

12. మరియు ఆ ఊర్ధ్వ గమనం అంటే ఏమిటో నీకు తెలుసా?

فَكُّ رَقَبَةٍ ﴿١٣﴾

13. అది ఒకని మెడను (బానిసత్వం నుండి) విడిపించడం.[5]

أَوْ إِطْعَامٌ فِي يَوْمٍ ذِي مَسْغَبَةٍ ﴿١٤﴾

14. లేదా! (స్వయంగా) ఆకలిగొని[6] ఉన్న

---

1. లుబదన్: కసీ'రన్, చాలా.
2. అంటే అతడు చేసే వృథా ఖర్చును ఎవ్వరూ చూడటం లేదని భావిస్తున్నాడా? అల్లాహ్ (సు.తా.) అంతా చూస్తున్నాడు.
3. చూడండి, 76:3. అన్-నజ్దు: అంటే ఎత్తైన స్థలం. అన్ నజ్దైన్: అంటే రెండు మార్గాలు.
4. అల్-'అఖబహ్: కొండ శిఖరం (పైకి ఎక్కడం). కొందరు దీనికి కనుమ అనే అర్థం ఇచ్చారు. అంటే రెండు కొండల నడిమి తోవ, సందు. కఠినమైన కనుమ అంటే ఒక బానిసను బంధం నుండి విముక్తి చేయించడం, లేక తాను ఆకలితో ఉండి కూడా ఒక అనాథునికి అన్నం పెట్టడం.
5. చూడండి, 2:177.
6. మస్'గబతున్: ఆకలి.

www.Quranpdf.blogspot.in

రోజు కూడా (ఇతరులకు) అన్నం పెట్టడం.

يَتِيمًا ذَا مَقْرَبَةٍ ۝١٥

15. సమీప అనాథునికి గానీ;

أَوْ مِسْكِينًا ذَا مَتْرَبَةٍ ۝١٦

16. లేక, దిక్కులేని నిరుపేదకు గానీ![1]

ثُمَّ كَانَ مِنَ الَّذِينَ آمَنُوا وَتَوَاصَوْا بِالصَّبْرِ وَتَوَاصَوْا بِالْمَرْحَمَةِ ۝١٧

17. మరియు విశ్వసించి, సహనాన్ని బోధించే వారిలో![2] మరియు కరుణను ఒకరి కొకరు బోధించుకునే వారిలో చేరిపోవడం.

أُولَٰئِكَ أَصْحَابُ الْمَيْمَنَةِ ۝١٨

18. ఇలాంటి వారే కుడిపక్షం వారు.[3]

وَالَّذِينَ كَفَرُوا بِآيَاتِنَا هُمْ أَصْحَابُ الْمَشْأَمَةِ ۝١٩

19. ఇక మా సందేశాలను తిరస్కరించిన వారు, ఎడమ పక్షానికి చెందిన వారు.

عَلَيْهِمْ نَارٌ مُؤْصَدَةٌ ۝٢٠

20. వారిని నరకాగ్ని చుట్టుకుంటుంది.[4]

91. సూరహ్ అష్-షమ్స్

سُورَةُ الشَّمْسِ

అష్-షమ్స్: The Sun, సూర్యుడు. ఈ పదం మొదటి ఆయత్‌లో ఉంది. ఇది సూరహ్ అల్-ఖద్ర్ (97) తరువాత అవతరింపజేయబడింది. మొదటి మక్కా కాలపు సూరహ్. పరలోక జీవితానికి భయపడనివారికి భయంకరమైన పర్యవసానం ఉంటుందని ఈ సూరహ్ తెలుపుతుంది. ఇందులో 15 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالشَّمْسِ وَضُحَاهَا ۝١

1. సూర్యుని మరియు దాని ఎండ సాక్షిగా![5]

وَالْقَمَرِ إِذَا تَلَاهَا ۝٢

2. దాని వెనుక వచ్చే చంద్రుని సాక్షిగా!

وَالنَّهَارِ إِذَا جَلَّاهَا ۝٣

3. ప్రకాశించే పగటి సాక్షిగా!

وَاللَّيْلِ إِذَا يَغْشَاهَا ۝٤

4. దానిని క్రమ్ముకొనే, రాత్రి సాక్షిగా!

---

1. జా'-మత్‌రబతున్: మట్టిపై పడిఉండే పేదవాడు. ఎవడికైతే ఇల్లుఉండదో!
2. అతడు విశ్వాసి అయిఉంటేనే, చేసిన పుణ్యాల ఫలితం దొరుకుతుంది లేకపోతే పరలోకంలో అవి వృథా అయిపోతాయి.
3. చూడండి, 74:39 మరియు 56:8, 9, 27, 41.
4. ము'సదతున్: ము'గ్లఖతున్, అంటే చుట్టుకుంటుంది. చూడండి, 104:6-8.
5. 'దు'హా'హా: సూర్యుని ప్రకాశవంతమైన వెలుగు.

www.Quranpdf.blogspot.in

وَالسَّمَآءِ وَمَا بَنٰهَا ۝٥

5. ఆకాశం మరియు దానిని నిర్మించిన ఆయన (అల్లాహ్) సాక్షిగా!

وَالْاَرْضِ وَمَا طَحٰهَا ۝٦

6. భూమి మరియు దానిని విస్తరింపజేసిన ఆయన సాక్షిగా!

وَنَفْسٍ وَّمَا سَوّٰىهَا ۝٧

7. మానవ ఆత్మ మరియు దానిని తీర్చిదిద్దిన ఆయన సాక్షిగా![1]

فَاَلْهَمَهَا فُجُوْرَهَا وَتَقْوٰىهَا ۝٨

8. ఆ తరువాత ఆయనే దానికి దుష్టతనాన్ని మరియు దైవభీతిని తెలియజేశాడు.[2]

قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا ۝٩

9. వాస్తవానికి తన ఆత్మను శుద్ధపరచుకున్న వాడే సఫలుడవుతాడు.

وَقَدْ خَابَ مَنْ دَسّٰىهَا ۝١٠

10. మరియు వాస్తవానికి దానిని అణగ ద్రొక్కిన వాడే విఫలుడవుతాడు.[3]

كَذَّبَتْ ثَمُوْدُ بِطَغْوٰىهَا ۝١١

11. స'మూద్ జాతి తలబిరుసుతనంతో (ప్రవక్తను) అసత్యవాదుడని తిరస్కరించింది;[4]

اِذِ انْۢبَعَثَ اَشْقٰىهَا ۝١٢

12. తమలోని పరమదుష్టుడు (ఆ దుష్కార్యం చేయటానికి) లేచినప్పుడు.

فَقَالَ لَهُمْ رَسُوْلُ اللّٰهِ نَاقَةَ اللّٰهِ وَسُقْيٰهَا ۝١٣

13. అల్లాహ్ సందేశహరుడు ('సాలి'హ్) వారితో: "ఈ ఆడఒంటె అల్లాహ్‌కు చెందింది. కాబట్టి దీనిని (నీళ్ళు) త్రాగనివ్వండి!" అని అన్నాడు.

فَكَذَّبُوْهُ فَعَقَرُوْهَا ۙ۬ فَدَمْدَمَ عَلَيْهِمْ رَبُّهُمْ بِذَنْۢبِهِمْ فَسَوّٰىهَا ۝١٤

14. అయినా వారు అతని ('సాలి'హ్) మాటను అబద్ధమని తిరస్కరించారు. మరియు దాని (ఆ ఒంటె) వెనకమోకాలినరాన్నికోసి, కుంటిదాన్నిచేసి చంపారు.[5] కాబట్టి వారి ప్రభువు వారి పాపానికి

1. చూడండి, 87:2.

2. ఫుజూరహా వ తఖ్వాహా: అంటే మంచిచెడులు, అనే అర్థం కూడా వస్తుంది, చూడండి, ఇబ్నె-కసీ'ర్.

3. దస్సా: దాచిపెట్టడం, అణగద్రొక్కటం ఎవడైతే తన ఆత్మను అణగద్రొక్కాడో!

4. 'తు'గ్‌యానన్: తలబిరుసుతనం. తలబిరుసుతనంలో వారు తమ ప్రవక్త అబద్ధీకుడని తిరస్కరించారు. స'మూద్ జాతి వారి గాథ కోసం చూడండి, 7:73-79.

5. దీని తాత్పర్యం ఏమిటంటే ఒక సమాజంలో ఏ ఒక్కడు గానీ, లేక కొందరు గానీ దుష్టపనులు చేస్తున్నప్పుడు ఇతరులు వారిని ఆపకుండా, దానిని సమ్మతిస్తే, ఆ సమాజం వారంతా దోషులే.

www.Quranpdf.blogspot.in

పర్యవసానంగా వారి మీద మహా విపత్తును పంపి వారందరినీ నాశనంచేశాడు.

وَلَا يَخَافُ عُقْبٰهَا ﴿١٥﴾

15. మరియు ఆయన (అల్లాహ్)కు దాని పర్యవసానాన్ని గురించి భయం లేదు![1]

92. సూరహ్ అల్-లైల్

سُورَةُ اللَّيْلِ

అల్-లైల్: The Night, రాత్రి, దీనిపేరు మొదటి ఆయత్‌నుండి తీసుకోబడింది. అవతరణాక్రమంలో బహుశా ఇది తొమ్మిదవ మక్కా సూరహ్. ఇందులో **21** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالَّيْلِ اِذَا يَغْشٰى ﴿١﴾

1. క్రమ్ముకొనే రాత్రి సాక్షిగా!

وَالنَّهَارِ اِذَا تَجَلّٰى ﴿٢﴾

2. ప్రకాశించే పగటి సాక్షిగా!

وَمَا خَلَقَ الذَّكَرَ وَالْاُنْثٰٓى ﴿٣﴾

3. మరియు మగ మరియు ఆడ (జాతులను) సృష్టించిన ఆయన (అల్లాహ్) సాక్షిగా!

اِنَّ سَعْيَكُمْ لَشَتّٰى ﴿٤﴾

4. వాస్తవానికి, మీ ప్రయత్నాలు నానా విధాలుగా ఉన్నాయి;[2]

فَاَمَّا مَنْ اَعْطٰى وَاتَّقٰى ﴿٥﴾

5. కాని ఎవడైతే (దాన ధర్మాలు) చేస్తూ దైవభీతి కలిగిఉంటాడో!

وَصَدَّقَ بِالْحُسْنٰى ﴿٦﴾

6. మరియు మంచిని నమ్ముతాడో![3]

فَسَنُيَسِّرُهٗ لِلْيُسْرٰى ﴿٧﴾

7. అతనికి మేము మేలుకొరకు దారిని సులభం చేస్తాము.[4]

వారందరూ శిక్షార్హులే! కాబట్టి వారందరూ నాశనం చేయబడ్డారు.

1. ఏదైన ఇతర గొప్ప శక్తి ప్రతీకారం తీసుకుంటుందేమోనన్న భయం అల్లాహ్ (సు.తా.)కు లేదు. ఆయన (సు.తా.)కు సరిసమానమైన, లేక ఆయన (సు.తా.) కంటే పెద్దశక్తి అనేది ఏదీ లేదు. ఆయన (సు.తా.) మీద ఎవ్వరూ ప్రతికారం తీర్చుకోలేరు.

2. చూడండి, 91:8.

3. వ్యాఖ్యాతల అభిప్రాయంలో ఈ ఆయత్ అబూబక్ర్ 'సిద్దీఖ్ (ర'ది.'అ.)ను గురించి అవతరింపజేయబడింది. అతను ఆరుమంది బానిసలకు స్వాతంత్ర్యం ఇప్పించారు. వారు తమ ముష్రిక్ నాయకుల విపరీత బాధలకు గురిఅయి ఉండిరి. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

4. చూడండి, 87:8.

www.Quranpdf.blogspot.in

وَاَمَّا مَنْۢ بَخِلَ وَاسْتَغْنٰى ۙ

8. కాని ఎవడైతే పిసినారితనం చేస్తూ, నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తాడో![1]

وَكَذَّبَ بِالْحُسْنٰى ۙ

9. మరియు మంచిని అబద్ధమని తిరస్కరిస్తాడో!

فَسَنُيَسِّرُهٗ لِلْعُسْرٰى ؕ

10. అతనికి మేము చెడుకొరకు దారిని సులభం చేస్తాము.

وَمَا يُغْنِيْ عَنْهُ مَالُهٗۤ اِذَا تَرَدّٰى ؕ

11. మరియు అతడు నశించిపోయినప్పుడు, అతని ధనం అతనికి ఏవిధంగ ఉపయోగపడుతుంది?

اِنَّ عَلَيْنَا لَلْهُدٰى ۖ

12. నిశ్చయంగా, సన్మార్గం చూపడం మా పని!

وَاِنَّ لَنَا لَلْاٰخِرَةَ وَالْاُوْلٰى

13. మరియు నిశ్చయంగా, ఇహపరలోకాల (అధిపత్యం) మాకే చెందినది.

فَاَنْذَرْتُكُمْ نَارًا تَلَظّٰى ۚ

14. కాబట్టి నేను మిమ్మల్ని ప్రజ్వలించే అగ్నిని గురించి హెచ్చరించాను.

لَا يَصْلٰىهَاۤ اِلَّا الْاَشْقَى ۙ

15. పరమ దౌర్భాగ్యుడు తప్ప, మరెవ్వడూ అందులో కాలడు!

الَّذِيْ كَذَّبَ وَتَوَلّٰى ؕ

16. ఎవడైతే (సత్యాన్ని) తిరస్కరించి (దాని నుండి) విముఖుడవుతాడో!

وَسَيُجَنَّبُهَا الْاَتْقَى ۙ

17. కాని దైవభీతి గలవాడు దాని నుండి (ఆ అగ్ని నుండి) దూరంగా ఉంచబడతాడు!

الَّذِيْ يُؤْتِيْ مَالَهٗ يَتَزَكّٰى ۚ

18. అతడే! ఎవడైతే, పవిత్రుడవటానికి తన ధనం నుండి (ఇతరులకు) ఇస్తాడో!

وَمَا لِاَحَدٍ عِنْدَهٗ مِنْ نِّعْمَةٍ تُجْزٰۤى ۙ

19. కాని అది, వారు అతనికి చేసిన ఏ ఉపకారానికి బదులుగా గాక;

اِلَّا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِ الْاَعْلٰى ۚ

20. కేవలం మహోన్నతుడైన తన ప్రభువు ప్రసన్నతను పొందడానికి మాత్రమే అయితే!

وَلَسَوْفَ يَرْضٰى

21. మరియు అలాంటివాడే తప్పక సంతోషిస్తాడు.[2]

---

1. చూడండి, 96:6-7.

2. మరొక తాత్పర్యం: "మరియు త్వరలోనే అల్లాహ్ (సు.తా.) కూడా (అతనితో) సంతుష్టుడౌతాడు."

www.Quranpdf.blogspot.in

93. సూరహ్ అ'ద్-'దు'హా

سُورَةُ الضُّحَى

అ'ద్-'దు'హా: ఎండ, పగలు, పగటి కాంతి, పూర్వాహ్ణం, The Forenoon, సూర్యోదయం తరువాత మధ్యాహ్నం వరకు ఉండే కాలం. సూరహ్ అల్-ఫజ్ర్ (89) తరువాత ఈ సూరహ్ అవతరింపజేయబడిందని వ్యాఖ్యాతలు అంటారు. దీని పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. మొదటి మక్కా కాలపు సూరహ్. ఇందులో 11 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. ప్రకాశవంతమైన ప్రొద్దుటి పూట (పూర్వాహ్ణం) సాక్షిగా!

وَالضُّحَىٰ ①

2. మరియు చీకటి పడ్డ రాత్రి సాక్షిగా![1]

وَاللَّيْلِ إِذَا سَجَىٰ ②

3. (ఓ ము'హమ్మద్!) నీ ప్రభువు, నిన్ను త్యజించనూ లేదు మరియు నిన్ను ఉపేక్షించనూ లేదు.

مَا وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلَىٰ ③

4. మరియు రాబోయే కాలం (జీవితం) నీ కొరకు మొదటి కాలం (జీవితం) కంటే ఎంతో మేలైనది![2]

وَلَلْآخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْأُولَىٰ ④

5. మరియు త్వరలోనే నీ ప్రభువు నీకు (నీవు కోరేది) ప్రసాదిస్తాడు. దానితో నీవు సంతోష పడతావు.

وَلَسَوْفَ يُعْطِيكَ رَبُّكَ فَتَرْضَىٰ ⑤

6. (ఓ ము'హమ్మద్!) ఏమీ? నిన్ను అనాథునిగా[3] చూసి, ఆయన (అల్లాహ్) నీకు ఆశ్రయం కల్పించలేదా?

أَلَمْ يَجِدْكَ يَتِيمًا فَآوَىٰ ⑥

---

1. సజా: సకన, అంటే శాంతి నెలకొలిసప్పుడు, అంటే పూర్తిగా చీకటి పడినప్పుడు. అప్పుడు నిశ్శబ్దం మరియు నెమ్మది ఉంటుంది.
2. అంటే పరలోక జీవితం, ఇహలోక జీవితం కంటే ఉత్తమమైనది.
3. దైవప్రవక్త ('స'అస) అనాథునిగా ఉంటే అల్లాహ్ (సు.తా.) అతనికి ఆశ్రయం కల్పించాడు. అతని తండ్రి అతని పుట్టుకకు కొన్ని మాసాల ముందు చనిపోయారు. తల్లి అతను 6 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు చనిపోయింది.

www.Quranpdf.blogspot.in

وَوَجَدَكَ ضَآلًّا فَهَدٰى ﴿٧﴾

7. మరియు నీకు మార్గం తోచనప్పుడు, ఆయన నీకు మార్గదర్శకత్వం చేయలేదా?[1]

وَوَجَدَكَ عَآئِلًا فَأَغْنٰى ﴿٨﴾

8. మరియు ఆయన, పేదవానిగా చూసి, నిన్ను సంపన్నుడిగా చేయలేదా?

فَأَمَّا الْيَتِيمَ فَلَا تَقْهَرْ ﴿٩﴾

9. కాబట్టి నీవు అనాథుల పట్ల కఠినంగా ప్రవర్తించకు;

وَأَمَّا السَّآئِلَ فَلَا تَنْهَرْ ﴿١٠﴾

10. మరియు యాచకుణ్ణి కసరుకోకు;

وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ﴿١١﴾

11. మరియు నీ ప్రభువు అనుగ్రహాలను బహిరంగంగా ప్రకటిస్తూ ఉండు.[2] (3/4)

94. సూరహ్ అలమ్ నష్రహ్

سُورَةُ الشَّرْحِ

అష్-షర్హ్: The Opening Forth, విప్పటం, తెరవటం. సూరహ్ అద్-దుహా (93) తరువాతనే ఇది కూడా అవతరింపజేయబడింది. దీని ఇతర పేర్లు సూరహ్ అల్-ఇన్షిరాహ్ మరియు సూరహ్ అలమ్ నష్రహ్. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో 8 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

أَلَمْ نَشْرَحْ لَكَ صَدْرَكَ ﴿١﴾

1. * (ఓ ముహమ్మద్!) ఏమీ? మేము నీ కొరకు నీ హృదయాన్ని తెరువలేదా?[3]

---

1. ముహమ్మద్ (స'అస)ను ప్రవక్తగా ఎన్నుకొని అతనికి ఖుర్ఆన్ ప్రసాదించి, మార్గదర్శకత్వం చేశాడు.

2. అంటే అల్లాహ్ (సు.తా.) చేసిన అనుగ్రహాలను, ఇతరులతో చెప్పుకో - అది అల్లాహ్ (సు.తా.)కు ఇష్టమైనది - గర్వంతో కాక నమ్రతతో!

3. గడచిన సూరహ్‌లో 3 కానుకలు పేర్కొనబడ్డాయి. ఈ సూరహ్‌లో 3 అనుగ్రహాలు పేర్కొన బడ్డాయి. ఎదను తెరవటం - అంటే సత్యాన్ని గ్రహించటం, జ్ఞాన జ్యోతి పొందడం. చూడండి, 6:125. అంటే మార్గదర్శకత్వాన్ని అర్థం చేసుకొని గ్రహించటం. రెండు సార్లు దైవప్రవక్త (స'అస) ఎద చీల్చబడిందని స. హదీసుల ద్వారా తెలుస్తుంది. ఒకసారి బాల్యంలో అప్పుడు అతని వయస్సు 4 సంవత్సరాలుంటుంది. అప్పుడు జిబ్రీల్ ('అ.స.) వచ్చి, అతని ఎదను చీల్చి అతని హృదయంలో నున్న షైతానుకు చోటిచ్చే భాగాన్ని తీసి వేస్తారు, (స. ముస్లిం). రెండవసారి మేరాజ్‌కు ముందు జిబ్రీల్ ('అ.స.) అతని ఎదను చీల్చి హృదయాన్ని బయటికి తీసి, జమ్ జమ్‌తో దానిని కడిగి పెట్టారు. దానిని విశ్వాసం (ఈమాన్) మరియు వివేకంతో నింపుతారు. (స'హీ'హైన్).

www.Quranpdf.blogspot.in

وَوَضَعۡنَا عَنكَ وِزۡرَكَ ۝٢

2. మరియు మేము నీ భారాన్ని నీ పై నుండి దించివేయలేదా?

ٱلَّذِيٓ أَنقَضَ ظَهۡرَكَ ۝٣

3. ఏదైతే నీ వెన్నును విరుస్తూ ఉండిందో?

وَرَفَعۡنَا لَكَ ذِكۡرَكَ ۝٤

4. మరియు నీ పేరు ప్రతిష్ఠలను పైకెత్తలేదా?[1]

فَإِنَّ مَعَ ٱلۡعُسۡرِ يُسۡرًا ۝٥

5. నిశ్చయంగా, ఎల్లప్పుడు కష్టంతో పాటు సుఖం కూడా ఉంటుంది;

إِنَّ مَعَ ٱلۡعُسۡرِ يُسۡرٗا ۝٦

6. నిశ్చయంగా కష్టంతో పాటు సుఖం కూడా ఉంటుంది.[2]

فَإِذَا فَرَغۡتَ فَٱنصَبۡ ۝٧

7. కావున నీకు తీరిక లభించినప్పుడు ఆరాధనలో నిమగ్నుడవైపో!

وَإِلَىٰ رَبِّكَ فَٱرۡغَب ۝٨

8. మరియు నీ ప్రభువునందే ధ్యానం నిలుపు.

95. సూరహ్ అత్-తీన్

سُورَةُ التِّين

అత్-తీన్: The Fig, అత్తి, అంజూరం, ఇది సూరహ్ అల్-బురూజ్ (85) తరువాత అవతరింపజేయబడింది. మొదటి ఆయత్ నుండి దీని పేరు తీసుకోబడింది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్, ఇది సూరహ్ అల్-'అ'స్ర్(103)ను పోలిఉంది. అత్తి మరియు 'జైతూన్ చెట్లు ఫలస్తీన్ మరియు సీరియాలలో చాలా ఉన్నాయి. ఇందులో **8 ఆయతులు** ఉన్నాయి.

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَٱلتِّينِ وَٱلزَّيۡتُونِ ۝١

1. అంజూరం (అత్తి) మరియు జైతూన్ సాక్షిగా!

وَطُورِ سِينِينَ ۝٢

2. సీనాయ్ (తూర్) కొండ సాక్షిగా![3]

---

1. అంటే అల్లాహ్ (సు.తా.) పేరు వచ్చినప్పుడల్లా దైవప్రవక్త ('స'అస) పేరు వస్తుంది. ఉదా: అజా'న్‌లో, నమా'జ్‌లో వగైరా.
2. కష్టాల తరువాత దైవప్రవక్త ('స'అస) మరియు 'స'హాబీలు (ర'ది.'అన్హుమ్)లకు సుఖసంతోషాలు ప్రాప్తమయ్యాయి.
3. ఈ 'తూర్ పర్వతం మీదనే అల్లాహ్ (సు.తా.) మూసా ('అ.స.)తో సంభాషించాడు.

www.Quranpdf.blogspot.in

وَهٰذَا الْبَلَدِ الْاَمِيْنِ ۝

3. ఈ శాంతి నగరం (మక్కా) సాక్షిగా![1]

لَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ فِيْٓ اَحْسَنِ تَقْوِيْمٍ ۝

4. వాస్తవంగా! మేము మానవుడిని సర్వశ్రేష్ఠమైన ఆకారంలో సృష్టించాము.[2]

ثُمَّ رَدَدْنٰهُ اَسْفَلَ سٰفِلِيْنَ ۝

5. తరువాత మేము అతన్ని దిగజార్చి అధమాతి అధమమైన స్థితికి మార్చాము.

اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَلَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ۝

6. కాని విశ్వసించి, సత్కార్యాలు చేసేవారు తప్ప! ఎందుకంటే అలాంటి వారికి అంతులేని ప్రతిఫలం ఉంది.

فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِالدِّيْنِ ۝

7. అయితే, (ఓ మానవుడా!) దీని తరువాత గూడా నీవు ఎందుకు ప్రతిఫలదినాన్ని తిరస్కరిస్తున్నావు?

اَلَيْسَ اللّٰهُ بِاَحْكَمِ الْحٰكِمِيْنَ ۝

8. ఏమీ? అల్లాహ్ న్యాయాధిపతులలో కెల్లా సర్వోత్తమ న్యాయాధిపతి కాడా?

96. సూరహ్ అల్-'అలఖ్

سُوْرَةُ الْعَلَقِ

అల్-'అలఖ్: The Germ Cell, The Clot, పిండం, జీవకణం, రక్తముద్ద, జలగ, దీని మరొక పేరు సూరహ్ **అల్-ఇఖ్రఅ**', **చదువు**, పఠించు, దీని మొదటి ఐదు ఆయత్‌లతో దివ్యజ్ఞాన (ఖుర్ఆన్) అవతరణ ప్రారంభమయ్యింది. ఇవి రమ'దాన్ నెల చివరి పది రోజులలో ప్రస్థానానికి (హిజ్రత్‌కు) 13 సంవత్సరాలకు ముందు, (610వ క్రీస్తు శకం)లో దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) 40 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, నూర్ పర్వతం మీద, 'హిరా గుహలో అవతరింపజేయబడ్డాయి. మిగతా ఆయత్‌లు (6-19), ఈ మొదటి వ'హీ అవతరింపజేయబడిన కొంత కాలం (ఫత్‌రతుల్ వ'హీ) తరువాత అవతరింపజేయబడ్డాయి. **19** ఆయతుల ఈ సూరహ్ మక్కాలో అవతరింపజేయబడింది.

---

1. ఈ శాంతి నగరం అంటే మక్కా ముకర్రమా చూడండి, 2:126. ఇందులో యుద్ధం చేయటం నిషేధించబడింది. ఇందులో ప్రవేశించిన వానికి శాంతి, భద్రతలు లభిస్తాయి. కొందరి అభిప్రాయం ప్రకారం ఇది మూడు చోట్లను సూచిస్తుంది. (1) 'తూర్ పర్వతం- మూసా ('అ.స.)ను ప్రవక్తగా ఎన్నుకోబడ్డ స్థలం, (2) బైతుల్ ముఖద్దస్-'ఈసా ('అ.స.) పుట్టి ప్రవక్తగా ఎన్నుకోబడ్డ స్థలం, (3) మక్కా ముకర్రమా - ము'హమ్మద్ ('స'అస) పుట్టి ప్రవక్తగా ఎన్నుకోబడ్డ స్థలం. (ఇబ్నె-కసీ'ర్). మక్కా ప్రస్తావనకు ఇంకా చూడండి, 48:24.

2. చూడండి, 91:7, 87:2 మరియు 75:38.

www.Quranpdf.blogspot.in

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత
అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. చదువు! నీ ప్రభువు పేరుతో, ఆయనే (సర్వాన్ని) సృష్టించాడు![1]

اِقْرَاْ بِاسْمِ رَبِّكَ الَّذِيْ خَلَقَ ①

2. ఆయనే మానవుణ్ణి రక్తముద్ద (జీవకణం)తో సృష్టించాడు.[2]

خَلَقَ الْاِنْسَانَ مِنْ عَلَقٍ ②

3. చదువు! మరియు నీ ప్రభువు పరమదాత.

اِقْرَاْ وَرَبُّكَ الْاَكْرَمُ ③

4. ఆయన కలం ద్వారా నేర్పాడు.[3]

الَّذِيْ عَلَّمَ بِالْقَلَمِ ④

5. మానవుడు ఎరుగని జ్ఞానాన్ని అతనికి బోధించాడు.

عَلَّمَ الْاِنْسَانَ مَا لَمْ يَعْلَمْ ⑤

6. అలాకాదు! వాస్తవానికి, మానవుడు తలబిరుసుతనంతో ప్రవర్తిస్తాడు.

كَلَّآ اِنَّ الْاِنْسَانَ لَيَطْغٰٓى ⑥

7. ఎందుకంటే, అతడు తనను తాను నిరపేక్షాపరుడిగా భావిస్తాడు.

اَنْ رَّاٰهُ اسْتَغْنٰى ⑦

8. నిశ్చయంగా నీ ప్రభువు వైపునకే (అందరికీ) మరలి పోవలసి ఉంది.

اِنَّ اِلٰى رَبِّكَ الرُّجْعٰى ⑧

9. నీవు నిరోధించే వ్యక్తిని చూశావా?[4]

اَرَءَيْتَ الَّذِيْ يَنْهٰى ⑨

---

1. దైవదూత జిబ్రీల్ ('అ.స.) దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస) 'హిరా గుహలో దైవారాధనలో నిమగ్నులై ఉన్నప్పుడు వచ్చి అన్నారు: "చదువు!" అతను అన్నారు: "నాకు చదువురాదు!" అప్పుడు జిబ్రీలు ('అ.స.) అతనిని పట్టుకుని గట్టిగా అదిమి అన్నారు: "చదువు!" దైవప్రవక్త ('స'అస) తిరిగి అదే జవాబిచ్చారు. ఈ విధంగా అతను దైవప్రవక్త ('స'అస)ను మూడుసార్లు అదిమారు. వివరాలకు చూడండి, బద'అల్-వ'హీ, 'స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం, తిర్మిజీ', నసాయి'. ఆ తరువాత ఈ మొదటి ఐదు ఆయతులు చదివి వినిపించారు.
2. అల్-'అలఖు: అంటే, The Clot of Blood, Leech like Substance, రక్తముద్ద, షిలగ, జలగ, పిండం, జీవకణం అనే అర్థాలున్నాయి.
3. ఖలమున్: కలం. అంటే చెక్కటం. మొదట కలమును చెక్కి తయారు చేసేవారు. మానవుని జ్ఞానంలో ఉన్నది - అతని వెంట వెళ్ళిపోతుంది. నోటితో పలికింది కూడా - దాచి పెట్టటానికి పనికి రాదు. కాని కలంతో వ్రాసి పెట్టింది చెడి పోకుండా భద్రంగా ఉంచితే చాలా కాలం వరకు ఉంటుంది. కలం వల్లనే ప్రాచీన జ్ఞానం భద్రపరచబడింది. కావున అల్లాహ్ (సు.తా.) మొట్టమొదట కలాన్ని సృష్టించి దానితో పునరుత్థానదినం వరకు సర్వసృష్టి యొక్క విధిని వ్రాయించాడు.
4. ఈ నిరోధించే వ్యక్తి అబూ-జహల్ అని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం.

www.Quranpdf.blogspot.in

عَبۡدًا إِذَا صَلَّىٰٓ ١٠

10. నమా'జ్ చేసే (అల్లాహ్) దాసుణ్ణి?[1]

أَرَءَيۡتَ إِن كَانَ عَلَى ٱلۡهُدَىٰٓ ١١

11. ఒకవేళ అతను (ము'హమ్మద్!) సన్మార్గంపై ఉంటే నీ అభిప్రాయమేమిటి?

أَوۡ أَمَرَ بِٱلتَّقۡوَىٰٓ ١٢

12. ఇంకా, దైవభీతిని గురించి ఆదేశిస్తూ ఉంటే?[2]

أَرَءَيۡتَ إِن كَذَّبَ وَتَوَلَّىٰٓ ١٣

13. ఒకవేళ (ఆ నిరోధించే) వాడు[3] సత్యాన్ని తిరస్కరించేవాడు మరియు సన్మార్గం నుండి విముఖుడయ్యే వాడైతే?

أَلَمۡ يَعۡلَم بِأَنَّ ٱللَّهَ يَرَىٰ ١٤

14. వాస్తవానికి, అల్లాహ్ అంతా చూస్తున్నాడని అతనికి తెలియదా?

كَلَّا لَئِن لَّمۡ يَنتَهِ لَنَسۡفَعَۢا بِٱلنَّاصِيَةِ ١٥

15. అలా కాదు! ఒకవేళ అతడు మానుకోక పోతే, మేము అతడిని, నుదుటి జుట్టు వెంట్రుకలను పట్టి ఈడుస్తాము.[4]

نَاصِيَةٖ كَٰذِبَةٍ خَاطِئَةٖ ١٦

16. అది అబద్ధాలలో, అపరాధాలలో మునిగి వున్న నుదురు!

فَلۡيَدۡعُ نَادِيَهُۥ ١٧

17. అయితే, అతన్ని తన అనుచరులను పిలుచుకోమను!

سَنَدۡعُ ٱلزَّبَانِيَةَ ١٨

18. మేము కూడా నరక దూతలను పిలుస్తాము!

كَلَّا لَا تُطِعۡهُ وَٱسۡجُدۡ وَٱقۡتَرِب ۩ ١٩

19. అలాకాదు! నీవు అతని మాట వినకు మరియు ఆయన (అల్లాహ్)కే సాష్టాంగం (సజ్దా) చెయ్యి మరియు ఆయన (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందటానికి ప్రయత్నించు! ۩

---

1. దాసుడు - ఇక్కడ దైవప్రవక్త ('స'అస).

2. తఖ్వా: దైవభీతి, భయభక్తి, ఖుర్ఆన్ అవతరణలో ఇక్కడ మొదటిసారి వచ్చింది. ఏక దైవత్వాన్ని దృఢంగా విశ్వసించటం, భక్తిని, ఆరాధనను కేవలం అల్లాహ్ (సు.తా.) కొరకే ప్రత్యేకించుకోవటం మరియు సత్కార్యాలు చేయటం.

3. ఈ నిరోధించే వ్యక్తి అబూ-జహల్ అని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం.

4. చూడండి, 11:56.

www.Quranpdf.blogspot.in

97. సూరహ్ అల్-ఖద్ర్

سُوْرَةُ الْقَدْرِ

అల్-ఖద్ర్: ఘనత, The Decree, Destiny, ఆదేశం, శాసనం, తీర్పు, భగవత్సంకల్పం, విధి, అదృష్టం, పర్యవసానం. ఈ సూరహ్ మొదటి మక్కా సూరహ్‌లలోనిది. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో **5** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

إِنَّآ أَنزَلْنَٰهُ فِى لَيْلَةِ ٱلْقَدْرِ ۝١

1. నిశ్చయంగా, మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) ఘనతగల ఆ రాత్రి[1] (అల్-ఖద్ర్)లో అవతరింపజేశాము.[2]

وَمَآ أَدْرَىٰكَ مَا لَيْلَةُ ٱلْقَدْرِ ۝٢

2. మరియు ఆ ఘనతగల రాత్రి అంటే ఏమిటో నీకేంతెలుసు?

لَيْلَةُ ٱلْقَدْرِ خَيْرٌ مِّنْ أَلْفِ شَهْرٍ ۝٣

3. ఆ ఘనతగల రాత్రి వేయినెలల కంటే శ్రేష్ఠమైనది.[3]

تَنَزَّلُ ٱلْمَلَٰٓئِكَةُ وَٱلرُّوحُ فِيهَا بِإِذْنِ رَبِّهِم مِّن كُلِّ أَمْرٍ ۝٤

4. ఆ రాత్రిలో దేవదూతలు మరియు ఆత్మ(జిబ్రీల్),[4] తమ ప్రభువు అనుమతితో, ప్రతి (వ్యవహారానికి సంబంధించిన) ఆజ్ఞలు తీసుకుని దిగివస్తారు.

سَلَٰمٌ هِىَ حَتَّىٰ مَطْلَعِ ٱلْفَجْرِ ۝٥

5. ఆ రాత్రిలో తెల్లవారే వరకు శాంతి వర్ధిల్లుతుంది.

---

1. ఈ రాత్రి రమ'దాన్ నెలలోని చివరి 10 రోజుల బేసీ రాత్రులలో ఒకటని, చాలా 'హదీస్'లు ఉన్నాయి. ఈ రాత్రిలో పూర్తి సంవత్సరపు తీర్మానాలు తీసుకోబడతాయి. ఈ రాత్రిలో చాలా మంది దైవదూత('అలైహిమ్ స.)లు దిగుతారు. చూడండి, 2:185.

2. ఏడవ ఆకాశంపైన ఉండే లౌ'హె-మ'హ్ఫూ'జ్ నుండి మొదటి ఆకాశంలో ఉండే బైతుల్ 'ఇ'జ్జహ్‌లో దివ్యఖుర్ఆన్ ఈ ఖద్ర్ రాత్రిలో అవతరింపజేయబడింది. (ఇబ్నె-కసీ'ర్).

3. ఈ రాత్రిలో చేసే ఆరాధన విలువ, వేయి నెలల ఆరాధన కంటే ఎక్కువ. అంటే 83 సంవత్సరాలు మరియు 4 నెలలు.

4. అర్-రూ'హు: ఖుర్ఆన్ అవతరణా క్రమంలో ఇక్కడ మొదటి సారి వచ్చింది. చూడండి, 19:17, మరియు 78:38. అర్-రూ'హు ఈ మూడు చోట్లలో జిబ్రీల్ ('అ.స.) కొరకు వాడబడింది. ఇంకా చూడండి, 19:17 వ్యాఖ్యానం 3.

www.Quranpdf.blogspot.in

98. సూరహ్ అల్-బయ్యినహ్

سُوْرَةُ الْبَيِّنَةِ

అల్-బయ్యినహ్: The Clear Evidence, స్పష్టమయిన సూచన, స్పష్టమైన ప్రమాణం, నిదర్శనం. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది బహుశా మొదటి హి(జ్రీలో అవతరింపజేయబడింది. దీని మరొక పేరు సూరహ్ లమ్‌యకున్. మదీనాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **8** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. ఎంతవరకైతే స్పష్టమైన నిదర్శనం రాదో! అంతవరకు సత్యతిరస్కారులైన పూర్వ గ్రంథ ప్రజలు మరియు బహుదైవారాధకులు (తమ సత్యతిరస్కారాన్ని) మానుకునే వారు కారు![1]

لَمْ يَكُنِ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ وَالْمُشْرِكِيْنَ مُنْفَكِّيْنَ حَتّٰى تَاْتِيَهُمُ الْبَيِّنَةُ ①

2. అల్లాహ్ తరఫునుండి వచ్చిన సందేశ హరుడు,[2] వారికి పవిత్ర గ్రంథ పుటలను వినిపిస్తున్నాడు.[3]

رَسُوْلٌ مِّنَ اللّٰهِ يَتْلُوْا صُحُفًا مُّطَهَّرَةً ②

3. అందులో సమంజసమైన వ్రాతలు (సత్యోపదేశాలు) ఉన్నాయి.[4]

فِيْهَا كُتُبٌ قَيِّمَةٌ ③

4. మరియు స్పష్టమైన సూచన వచ్చిన తర్వాతనే గ్రంథ ప్రజలు భేదాభిప్రాయాలలో పడ్డారు.[5]

وَمَا تَفَرَّقَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ اِلَّا مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُمُ الْبَيِّنَةُ ④

5. మరియు వారికి ఇచ్చిన ఆదేశం: వారు అల్లాహ్‌నే ఆరాధించాలని, పూర్తి ఏకాగ్రచిత్తంతో[6]

وَمَآ اُمِرُوْٓا اِلَّا لِيَعْبُدُوا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ

---

1. అంటే అల్లాహ్ (సు.తా.) తరఫు నుండి ఒక సందేశహరుడు వచ్చి సరయిన, సమంజసమైన విషయాలు వ్రాయబడిన పరిశుద్ధ పుటలు చదివి వినిపించనంతవరకు వారు మానుకోరు.

2. ముహమ్మద్ ('స'అస).

3. ఖుర్ఆన్.

4. ధర్మశాసనాలు.

5. దైవప్రవక్త ('స'అస) రానున్నాడని వారి గ్రంథాలలో వ్రాయబడి ఉంది. ఆ ప్రవక్త ('స'అస) అరబ్బులలో వచ్చాడని గ్రంథప్రజలు అసూయపడి అతనిని తిరస్కరించారు. చూడండి, 3:19.

6. 'హనీఫన్: వాలు, వంగు, మొగ్గు, ఒక వైపునకు మొగ్గటం ఏకాగ్రచిత్తం, ఏకదైవ సిద్ధాంతం. అంటే షిర్క్ నుండి తౌహీద్‌కు, బహుదైవారాధన నుండి ఏక దైవారాధన వైపునకు మరలటం. ఉదా: ఇబ్రాహీమ్ ('అ.స.) చేసినట్లు ఏకదైవారాధన మరియు సత్యధర్మాన్ని అనుసరించటం.

www.Quranpdf.blogspot.in

تమ ధర్మాన్ని (భక్తిని) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించు కోవాలని, నమా'జ్‌ను స్థాపించాలని మరియు 'జకాత్ ఇవ్వాలని. ఇదే సరైన ధర్మము.

الدِّينَ حُنَفَآءَ وَيُقِيمُوا الصَّلَوٰةَ وَيُؤْتُوا الزَّكَوٰةَ وَذَٰلِكَ دِينُ الْقَيِّمَةِ ۝

6. నిశ్చయంగా, సత్యతిరస్కారులైన గ్రంథప్రజలు మరియు బహుదైవారాధకులు, నరకాగ్నిలోకి పోతారు. వారందులో శాశ్వతంగా ఉంటారు. ఇలాంటివారే, సృష్టిలో అత్యంత నికృష్ట జీవులు.[1]

إِنَّ الَّذِينَ كَفَرُوا مِنْ أَهْلِ الْكِتَٰبِ وَالْمُشْرِكِينَ فِي نَارِ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَآ ۚ أُولَٰٓئِكَ هُمْ شَرُّ الْبَرِيَّةِ ۝

7. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసేవారు, వారే సృష్టిలో అందరికంటే ఉత్కృష్టజీవులు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّٰلِحَٰتِ أُولَٰٓئِكَ هُمْ خَيْرُ الْبَرِيَّةِ ۝

8. వారికి తమ ప్రభువు నుండి లభించే ప్రతిఫలం శాశ్వతమైన స్వర్గవనాలు. వాటిలో క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. వారు, వాటిలో శాశ్వతంగా కలకాలముంటారు. అల్లాహ్ వారితో ప్రసన్నుడవుతాడు[2] మరియు వారు ఆయనతో సంతుష్టులవుతారు. ఇదే తన ప్రభువుకు భయపడే వ్యక్తికి లభించే ప్రతిఫలం.

جَزَآؤُهُمْ عِندَ رَبِّهِمْ جَنَّٰتُ عَدْنٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۖ رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ۚ ذَٰلِكَ لِمَنْ خَشِيَ رَبَّهُۥ ۝

99. సూరహ్ అ'జ్-'జిల్ జాల్

سُورَةُ الزِّلْزَالِ

అ'జ్-'జల్‌జలహ్: The Earthquake, భూకంపం, ఇది సూరహ్ అ'జ్-'జిల్‌జాల్ అని కూడా అనబడుతుంది. ఇది మొదటి మదీనా కాలంలో అవతరింపజేయబడింది. ఇందులో **8** ఆయతులున్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ۝

1. భూమి తన అతి తీవ్రమైన (అంతిమ) భూకంపంతో కంపింపజేయబడినప్పుడు![3]

إِذَا زُلْزِلَتِ الْأَرْضُ زِلْزَالَهَا ۝

---

1. ఇది అల్లాహ్ (సు.తా.) ప్రవక్త ('అలైహిమ్ స.)లను మరియు ఆయన గ్రంథాలను తిరస్కరించే వారి గతి. వారు అతి అధమమైన జీవులుగా పేర్కొనబడ్డారు.

2. చూడండి 9:72.

3. ఇది మొదటి సారి బాకా ఊదబడినప్పుడు సంభవిస్తుంది.

www.Quranpdf.blogspot.in

وَاَخۡرَجَتِ الۡاَرۡضُ اَثۡقَالَهَا ۙ

2. మరియు భూమి తన భారాన్నంతా తీసి బయట పడవేసినప్పుడు![1]

وَقَالَ الۡاِنۡسَانُ مَا لَهَا ۚ

3. మరియు మానవుడు: "దీనికి ఏమయింది?" అని అంటాడు.

يَوۡمَئِذٍ تُحَدِّثُ اَخۡبَارَهَا ۙ

4. ఆ రోజు అది తన సమాచారాలను వివరిస్తుంది.[2]

بِاَنَّ رَبَّكَ اَوۡحٰى لَهَا ؕ

5. ఎందుకంటే, నీ ప్రభువు దానిని ఆదేశించి ఉంటాడు.

يَوۡمَئِذٍ يَّصۡدُرُ النَّاسُ اَشۡتَاتًا ۙ لِّيُرَوۡا اَعۡمَالَهُمۡ ؕ

6. ఆరోజు ప్రజలు తమతమ కర్మలు చూపించబడటానికి వేర్వేరు గుంపులలో వెళ్తారు.

فَمَنۡ يَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ خَيۡرًا يَّرَهٗ ؕ

7. అప్పుడు, ప్రతివాడు తాను రవ్వంత (పరమాణువంత) మంచిని చేసిఉన్నా దానిని చూసుకుంటాడు.[3]

وَمَنۡ يَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ شَرًّا يَّرَهٗ

8. మరియు అలాగే, ప్రతివాడు తాను రవ్వంత (పరమాణువంత) చెడును చేసి ఉన్నా దానిని చూసుకుంటాడు.

100. సూరహ్ అల్-'ఆదియాత్

سُوۡرَةُ العَادِيَات

అల్-'ఆదియాత్: యుద్ధాశ్వాలు, The Chargers, Those That Run, వడిగా పరిగెత్తే గుర్రాలు. ఇది సూరహ్ అల్-'అస్ర్ (103) తరువాత అవతరింపజేయబడింది, మొదటి మక్కా కాలంలో. ఇందులో **11 ఆయతులున్నాయి.**

---

1. ఇది రెండవసారి బాకా ఊదబడినప్పుడు జరుగుతుంది. ఆ రోజు భూమి తనలో పాతబడిన వారినంతా బయటవేస్తుంది. వారంతా సజీవులై లేచి బయటికి వస్తారు.

2. దాని సమాచారాలు ఇలా ఉంటాయి, దైవప్రవక్త ('స'అస) అన్నారు: "ప్రతివ్యక్తి భూమిపై చేసిన కర్మలన్నింటికీ, అది సాక్ష్య మిస్తుంది: 'ఈ ఈ వ్యక్తి ఈ ఈ కర్మలు, ఈ ఈ రోజులలో చేశాడని, తెలుపుతుంది.' " (తిర్మిజీ', ముస్నద్ అ'హ్మద్-2/374).

3. జ'ర్రతున్: దీనికి వేర్వేరు వ్యాఖ్యానాలు ఇవ్వబడ్డాయి. 1) చీమకంటే చిన్న వస్తువు - షొకానీ. 2) మానవుడు భూమిపై చెయ్యికొట్టి పైకి లేపిన తరువాత దానికి అంటుకునే దుమ్ము. 3) ఒక రంధ్రం నుండి వచ్చే సూర్యకిరణాలలో తేలియాడుతూ కనిపించే ధూళి. 4) పరమాణువు.

www.Quranpdf.blogspot.in

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالْعٰدِيٰتِ ضَبْحًا ۙ﴿١﴾

1. వగర్చుతూ పరిగెత్తే గుర్రాల సాక్షిగా![1]

فَالْمُوْرِيٰتِ قَدْحًا ۙ﴿٢﴾

2. తమ ఖురాల తట్టులతో అగ్నికణాలు లేపేవాటి;[2]

فَالْمُغِيْرٰتِ صُبْحًا ۙ﴿٣﴾

3. తెల్లవారుఝామున దాడిచేసేవాటి;[3]

فَاَثَرْنَ بِهٖ نَقْعًا ۙ﴿٤﴾

4. (మేఘాలవంటి) దుమ్ము లేపుతూ,[4]

فَوَسَطْنَ بِهٖ جَمْعًا ۙ﴿٥﴾

5. (శత్రువుల) సమూహంలోకి దూరిపోయే వాటి.

اِنَّ الْاِنْسَانَ لِرَبِّهٖ لَكَنُوْدٌ ۚ﴿٦﴾

6. నిశ్చయంగా, మానవుడు తన ప్రభువు పట్ల ఎంతో కృతఘ్నుడు.[5]

وَاِنَّهٗ عَلٰى ذٰلِكَ لَشَهِيْدٌ ۚ﴿٧﴾

7. మరియు నిశ్చయంగా, దీనికి స్వయంగా అతడే సాక్షి.

وَاِنَّهٗ لِحُبِّ الْخَيْرِ لَشَدِيْدٌ ۗ﴿٨﴾

8. మరియు నిశ్చయంగా, అతడు సిరిసంపదల వ్యామోహంలో పూర్తిగా మునిగి ఉన్నాడు. (7/8)

اَفَلَا يَعْلَمُ اِذَا بُعْثِرَ مَا فِى الْقُبُوْرِ ۙ﴿٩﴾

9. * ఏమిటి? అతనికి తెలియదా? గోరీలలో ఉన్నదంతా పెళ్ళగించి బయటికి తీయబడినప్పుడు;[6]

وَحُصِّلَ مَا فِى الصُّدُوْرِ ۙ﴿١٠﴾

10. మరియు (మానవుల) హృదయాలలోని విషయాలన్నీ వెల్లడిచేయబడినప్పుడు;

اِنَّ رَبَّهُمْ بِهِمْ يَوْمَئِذٍ لَّخَبِيْرٌ ﴿١١﴾

11. నిశ్చయంగా, ఆ రోజున వారి ప్రభువు వారి గురించి అంతా ఎరిగి ఉంటాడని!

---

1. 'దబ్'హన్: వగర్చుతూ.

2. అల్-మూరియాతు: అగ్నికణాలు లేపే! ఖద్'హున్: ఖురాల తట్టులు.

3. అల్-ము'గీరాతు: దాడి చేసేవాటి.

4. అసా'ర: లేపుట, నఖ్'అన్: దుమ్ము.

5. కనూదున్: అంటే కఫ్ఫూరున్, కృతఘ్నుడు.

6. అంటే గోరీలలో ఉన్న శవాలను సజీవులుగా చేసి లేపి సమావేశపరచబడినప్పుడు.

www.Quranpdf.blogspot.in

101. సూరహ్ అల్-ఖారి'అహ్

سُوْرَةُ الْقَارِعَةِ

అల్-ఖారి'అహ్: ఉపద్రవం, The Sudden Calamity, The Striking Hour, దుర్ఘటన, విపత్తు. మొదటి మక్కా కాలపు ఈ సూరహ్. బహుశా సూరహ్ అత్-తీన్ (95) తరువాత అవతరింపజేయబడింది. ఇందులో **11** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. ఆ! అదరగొట్టే మహా ఉపద్రవం![1]

اَلْقَارِعَةُ ۝١

2. ఏమిటా అదరగొట్టే మహా ఉపద్రవం?

مَا الْقَارِعَةُ ۝٢

3. మరియు ఆ అదరగొట్టే మహా ఉపద్రవం, అంటేఏమిటో నీకేం తెలుసు?

وَمَآ اَدْرٰىكَ مَا الْقَارِعَةُ ۝٣

4. ఆ రోజు మానవులు చెల్లాచెదురైన చిమ్మెటలవలే అయిపోతారు.[2]

يَوْمَ يَكُوْنُ النَّاسُ كَالْفَرَاشِ الْمَبْثُوْثِ ۝٤

5. మరియు పర్వతాలు రంగురంగుల ఏకిన దూదివలే అయిపోతాయి.[3]

وَتَكُوْنُ الْجِبَالُ كَالْعِهْنِ الْمَنْفُوْشِ ۝٥

6. అప్పుడు ఎవడి త్రాసుపళ్ళాలు (సత్కార్యాలతో) బరువుగా ఉంటాయో![4]

فَاَمَّا مَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ ۝٦

7. అతడు (స్వర్గంలో) సుఖవంతమైన జీవితం గడుపుతాడు.

فَهُوَ فِيْ عِيْشَةٍ رَّاضِيَةٍ ۝٧

8. మరియు ఎవడి (సత్కార్యాల) త్రాసుపళ్ళాలు తేలికగా ఉంటాయో![5]

وَاَمَّا مَنْ خَفَّتْ مَوَازِيْنُهٗ ۝٨

9. అతని నివాసం అధఃపాతాళమే.[6]

فَاُمُّهٗ هَاوِيَةٌ ۝٩

---

1. అల్-ఖారి'అతు: అంటే హృదయాలను అదరగొట్టేది, పునరుత్థాన దినపు పేర్లలో ఒకటి. చూడండి. 14:48, 20:105-107. దాని ఇతర పేర్లు *(1)* అల్-'హాఖ్ఖతు, *(2)* అత్తామ్మతు, *(3)* అస్సాఖ్ఖతు, *(4)* అల్-'గాషియతు, *(5)* అస్సా'అతు, *(6)* అల్-వాఖి'అతు, *(7)* అల్-ఖారి'అతు.

2. అల్-ఫరాషు: Moth, *Lepidoptira,* రాత్రులలో తిరిగే చిన్న పురుగు, చిమ్మెట, దీపపు పురుగు.

3. అల్-'ఇహ్నున్: రంగురంగుల. అల్ మన్ఫూష్: ఏకిన దూది.

4. చూడండి, 7:8, 18:105, 21:47 సత్కార్యాల త్రాసుపళ్ళెం బరువైనదిగా ఉంటుంది.

5. ఎవరి సత్కార్యాల పళ్ళెం తేలికగా మరియు పాపాల పళ్ళెం బరువుగా ఉంటుందో!

6. అల్-హావియహ్: నరకపు ఒకపేరు. ఉమ్మున్: తల్లి, శరణమిచ్చేది.

www.Quranpdf.blogspot.in

10. మరియు అది ఏమిటో నీకేం తెలుసు? وَمَآ أَدْرَىٰكَ مَا هِيَهْ ۝١٠

11. అదొక భగభగమండే అగ్ని (గుండం).[1] نَارٌ حَامِيَةٌۢ ۝١١

102. సూరహ్ అత్-తకాసు'ర్

سُورَةُ التَّكَاثُرِ

అత్-తకాసు'ర్: పేరాస, Greed for more, The Piling up. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. ఇది మానవుని ఎడతెగని పేరాసను ఖండిస్తోంది. ఇందులో **8** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. (ఇహలోక) పేరాస మిమ్మల్ని ఏమరుపాటులో పడవేసింది;[2] أَلْهَىٰكُمُ التَّكَاثُرُ ۝١

2. మీరు గోరీలలోకి చేరేవరకు.[3] حَتَّىٰ زُرْتُمُ الْمَقَابِرَ ۝٢

3. అలాకాదు! త్వరలోనే మీరు తెలుసు కుంటారు. كَلَّا سَوْفَ تَعْلَمُونَ ۝٣

4. మరొక సారి (వినండి)! వాస్తవంగా, మీరు అతిత్వరలోనే తెలుసుకుంటారు.[4] ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُونَ ۝٤

5. ఎంతమాత్రము కాదు! ఒక వేళ మీరు నిశ్చితజ్ఞానంతో తెలుసుకొనిఉంటే (మీ వైఖరి ఇలా ఉండేది కాదు). كَلَّا لَوْ تَعْلَمُونَ عِلْمَ الْيَقِينِ ۝٥

6. నిశ్చయంగా మీరు భగభగ మండే నరకాగ్నిని చూడగలరు! لَتَرَوُنَّ الْجَحِيمَ ۝٦

7. మళ్ళీ అంటున్నాను! మీరు తప్పక దానిని (నరకాగ్నిని) నిస్సంకోచమైన దృష్టితో చూడ గలరు! ثُمَّ لَتَرَوُنَّهَا عَيْنَ الْيَقِينِ ۝٧

---

1. 'హామియతున్: నరకాగ్ని. మానవులు రగిల్చే అగ్నికంటే నరకాగ్ని డెబ్భైరెట్లు అధికంగా మండుతూ ఉంటుంది, ('స. బు'ఖారీ, 'స. ముస్లిం).

2. అల్హా (యుల్హీ): ఏమరుపాటులో వేసింది. తకాసు'రున్: ఎక్కువ పొందాలనే పేరాస అంటే ధనధాన్యాల కొరకు, పిల్లల కొరకు, బలం, ప్రభుత్వం పేరు ప్రతిష్ఠల కొరకు చేసే పేరాస.

3. ఆ పేరాస కోసం ప్రయత్నిస్తూనే మీరు గోరీలలోకి చేరిపోతారు.

4. ఈ పేరాస మంచిది కాదని.

www.Quranpdf.blogspot.in

8. అప్పుడు, ఆ రోజు మీరు, (ఈ జీవితంలో అనుభవించిన) సౌఖ్యాలను గురించి తప్పక ప్రశ్నించబడతారు![1]

ثُمَّ لَتُسْـَٔلُنَّ يَوْمَئِذٍ عَنِ النَّعِيمِ ۝

103. సూరహ్ అల్-'అ'స్ర్

سُورَةُ العَصْرِ

అల్-'అ'స్ర్: The Time, కాలం. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. చెడుకు పర్యవసానం చెడు. గడిచిపోయిన కాలం మళ్ళీ చేజిక్కదు. కావున విశ్వసించి, సత్కార్యాలు చేస్తూ, సత్యాన్ని మరియు సహనాన్ని పాటిస్తూ ఒకరికొకరు బోధించుకునే వారే సాఫల్యం పొందుతారు. ఇది 3 ఆయతులు ఉన్న 3 సూరహ్‌లలో ఒకటి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ۝

1. కాలం ('అ'స్ర్) సాక్షిగా![2]

وَالْعَصْرِ ۝

2. నిశ్చయంగా మానవుడు నష్టంలో ఉన్నాడు![3]

إِنَّ الْإِنسَانَ لَفِي خُسْرٍ ۝

3. కాని విశ్వసించి, సత్కార్యాలు చేసేవారు మరియు ఒకరికొకరు సత్యాన్ని బోధించుకునే వారు మరియు ఒకరికొకరు సహనాన్ని (స్థైర్యాన్ని) బోధించుకునే వారు తప్ప![4]

إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَتَوَاصَوْا بِالْحَقِّ وَتَوَاصَوْا بِالصَّبْرِ ۝

---

1. అప్పుడు అల్లాహ్ (సు.తా.) అనుగ్రహాలను ధనసంపత్తులను మంచికొరకు ఉపయోగించిన వారు స్వర్గవాసులవుతారు. వాటిని దుష్టప్రయోజనాలకు వినియోగించిన వారు నరకాగ్ని పాలవుతారు.
2. అల్లాహ్ (సు.తా.) తాను కోరిన దాని సాక్ష్యము తీసుకుంటాడు. కాని మానవుడు అల్లాహ్ (సు.తా.) తప్ప మరెవ్వరి సాక్ష్యం తీసుకోరాదు.
3. ఆ మానవుడు, ఎవడైతే విశ్వసించడో మరియు సత్కార్యాలు చేయడో. తన కాలాన్ని వృథా కాలక్షేపంలో, నిషేధించిన పనులు చేయటంలో పేరాసతో గడుపుతాడో! అలాంటి వాడు పరలోకంలో నరకాగ్నికి ఇంధనం అవుతాడు.
4. ఇలాంటి నష్టం నుండి తప్పించుకోగల వారు ఎవరంటే: ఒకే ఒక్క ఆరాధ్యుడైన అల్లాహ్ (సు.తా.)ను విశ్వసించి సత్కార్యాలు చేసేవారు మరియు అల్లాహ్ (సు.తా.) ఆదేశాలను పాటించేవారు, అల్లాహ్ (సు.తా.) నిషేధించిన వాటినుండి దూరంగా ఉండేవారు, కష్టకాలంలో సహనం వహించి, సత్యధర్మ ప్రచారం చేస్తూ ఉండేవారు.

www.Quranpdf.blogspot.in

104. సూరహ్ అల్-హుమ'జహ్

سُوْرَةُ الْهُمَزَةِ

అల్-హుమ'జహ్: **అపనిందలు, అపవాదాలు** మోపేవాడు, The Slanderer. ఇది దైవప్రవక్త ('స'అస) ప్రవక్తగా ఎన్నుకోబడిన దాదాపు మూడు సంవత్సరాల తరువాత, సూరహ్ అల్-ఖియామహ్ (75) తరువాత మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో **9 ఆయతులు** ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. అపనిందలు మోపే, చాడీలు చెప్పే ప్రతి ఒక్కడికీ వినాశం తప్పదు.[1]

وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةٍ ۝

2. ఎవడైతే ధనాన్ని కూడబెట్టి, మాటి మాటికి దాన్ని లెక్కబెడుతూ ఉంటాడో![2]

الَّذِي جَمَعَ مَالًا وَعَدَّدَهُ ۝

3. తన ధనం, తనను శాశ్వతంగా ఉంచుతుందని అతడు భావిస్తున్నాడు![3]

يَحْسَبُ أَنَّ مَالَهُ أَخْلَدَهُ ۝

4. ఎంతమాత్రం కాదు! అతడు (రాబోయే జీవితంలో) తప్పకుండా అణగద్రొక్కబడే నరకాగ్నిలో వేయబడతాడు.[4]

كَلَّا لَيُنْبَذَنَّ فِي الْحُطَمَةِ ۝

5. ఆ (అణగద్రొక్కబడే) నరకాగ్ని అంటే ఏమిటో నీకు తెలుసా?[5]

وَمَا أَدْرَاكَ مَا الْحُطَمَةُ ۝

6. అల్లాహ్, తీవ్రంగా ప్రజ్వలింపజేసిన అగ్ని;

نَارُ اللّٰهِ الْمُوقَدَةُ ۝

7. అది గుండెలదాకా చేరుకుంటుంది.

الَّتِي تَطَّلِعُ عَلَى الْأَفْئِدَةِ ۝

---

1. హుమ'జహ్ మరియు లుమ'జహ్: కొందరి అభిప్రాయంలో ఒకే అర్థం గలవి. మరి కొందరు వాటి మధ్య భేదం చూపుతారు. హుమ'జహ్-అంటే ముఖం మీద అపనిందలు చేసేవారు. లుమ'జహ్ - అంటే వీపు వెనుక చాడీలు చెప్పేవారు. మరికొందరు హుమ'జహ్ - అంటే కండ్ల సైగలతో, చేతి సైగలతో దూషించటం మరియు లుమ'జహ్ - అంటే నోటి మాటలతో దూషించటం, అని అంటారు.

2. అంటే 'జకాత్ మరియు 'సదఖాత్ ఇవ్వకుండా ఉంటాడో!

3. అ'ఖ్లదహ్: అంటే అది అతనిని మరణించకుండా చేస్తుందని భావిస్తాడు.

4. అల్-'హు'తమతు: నరకాగ్ని పేర్లలో ఒకటి. చూడండి, 15:43-44. ముక్కలు ముక్కలుగా చేసేది.

5. ఆ అగ్ని ఎంతో భయంకరమైనది. దాని తీవ్రతను మీ బుద్ధి అర్థంచేసుకోజాలదు.

www.Quranpdf.blogspot.in

إِنَّهَا عَلَيْهِم مُّؤْصَدَةٌ ۝٨

8. నిశ్చయంగా, అది వారి మీద క్రమ్ముకొంటుంది;[1]

فِي عَمَدٍ مُّمَدَّدَةٍ ۝٩

9. పొడుగాటి (అగ్ని) స్తంభాలవలె!

105. సూరహ్ అల్-ఫీల్

سُورَةُ الفِيلِ

అల్-ఫీల్: The Elephant, ఏనుగు, దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. యమన్ యొక్క అబిసీనియా రాజప్రతినిధి (Abyssinias' Viceroy of Yaman) అబ్రాహా (Abraha), క్రైస్తవమతస్థుడు. అతడు 570 క్రీస్తుశకంలో మక్కాలోని క'అబహ్‌ను పడగొట్టే ఉద్దేశ్యంతో పెద్ద సైన్యంతీసుకొని, ఒక ఏనుగుపై ఎక్కివస్తాడు. మక్కా కొంత దూరంలోఉండగా అతని ఏనుగు మక్కా వైపు పోకుండా ఆగి పోతుంది. ఆ తరువాత ఒక పక్షుల దండు వచ్చి, చిన్నచిన్న మట్టితో చేసి కాల్చిన కంకర రాళ్ళను వారిపై కురిపిస్తుంది. దానితో చాలా మంది సైనికులు మరణిస్తారు. సైన్యమంతా చెల్లాచెదరై పోతుంది. అబ్రాహా వెనుదిరిగి పోతూ మధ్య మార్గంలోనే మరణిస్తాడు. ఆ కాలంలో అబ్దుల్ ముత్తలిబ్ దైవప్రవక్త ('స'అస) తాత, మక్కా ఖురైషుల నాయకులుగా ఉంటారు. అదే సంవత్సరంలో దైవప్రవక్త ('స'అస) జన్మిస్తారు. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. ఇందులో **5 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

أَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِأَصْحَابِ الْفِيلِ ۝١

1. ఏమీ? ఏనుగు వారి (సైన్యంతో) నీ ప్రభువు ఎలా వ్యవహరించాడో నీకు తెలియదా?

أَلَمْ يَجْعَلْ كَيْدَهُمْ فِي تَضْلِيلٍ ۝٢

2. ఏమీ? ఆయన వారి కుట్రను భంగం చేయలేదా?[2]

وَأَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا أَبَابِيلَ ۝٣

3. మరియు ఆయన వారిపైకి పక్షుల గుంపులను పంపాడు;

تَرْمِيهِم بِحِجَارَةٍ مِّن سِجِّيلٍ ۝٤

4. అవి (ఆ పక్షులు) వారి మీద మట్టితో చేసి కాల్చిన కంకర రాళ్ళను (సిజ్జీల్) విసిరాయి;[3]

---

1. ముఅ్'సదతున్: క్రమ్ముకొను. ఆ నరకపు ద్వారాలు మూయబడి ఉంటాయి. ఎవ్వరూ దాని నుండి బయటపడలేరు.
2. అంటే క'అబహ్‌ను పడగొట్టాలనే వారి కుట్రను భంగం చేయలేదా? అని.
3. చూడండి, 11:82.

www.Quranpdf.blogspot.in

فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّأْكُولٍ ۝٥

5. ఆ విధంగా ఆయన వారిని (పశువులు) తినివేసిన పొట్టుగా మార్చివేశాడు.

106. సూరహ్ ఖురైష్

سُورَةُ قُرَيْشٍ

ఖురైష్: మక్కాలోని ఒక పెద్ద తెగ పేరు. దైవప్రవక్త ('స'అస) ఈ తెగకే చెందినవారు. ఈ సూరహ్ మరొక పేరు సూరహ్ **అల్-ఈలాఫ్**. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. దీని పేరు మొదటి **ఆయత్**నుండి తీసుకోబడింది. సూరహ్ అల్-ఫీల్ మరియు సూరహ్ ఖురైష్ ఒకే సూరహ్ అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇందులో **4 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

لِإِيلَافِ قُرَيْشٍ ۝١

1. (అల్లాహ్ రక్షణ మరియు ఆయన కరుణతో) **ఖురైషులు** (ప్రయాణాలకు) అలవాటు పడ్డారు.

إِيلَافِهِمْ رِحْلَةَ الشِّتَاءِ وَالصَّيْفِ ۝٢

2. (అల్లాహ్ కరుణ మరియు ఆయన రక్షణతో) వారు శీతకాలపు మరియు వేసవికాలపు ప్రయాణాలు చేయగలుగుతున్నారు.[1]

فَلْيَعْبُدُوا رَبَّ هَٰذَا الْبَيْتِ ۝٣

3. కావున వారు ఈ ఆలయ (క'అబహ్) ప్రభువు (అల్లాహ్)ను మాత్రమే ఆరాధించాలి![2]

الَّذِي أَطْعَمَهُم مِّن جُوعٍ وَآمَنَهُم مِّنْ خَوْفٍ ۝٤

4. వారు ఆకలితో ఉన్నప్పుడు ఆయనే వారికి ఆహారం ఇచ్చాడు మరియు ఆయనే వారిని భయం (ప్రమాదం) నుండి కాపాడాడు.[3]

---

1. ఈలాఫున్: అలవాటుపడటం. ఖురైషుల ముఖ్య వృత్తి వ్యాపారం. వారు సీతాకాలంలో యమన్‌కు మరియు వేసవి కాలంలో సిరియాకు వ్యాపారానికి పోయేవారు. వారు క'అబహ్ నిర్వాహకులు కావటంవల్ల వారి వాణిజ్య బృందాలు ఎలాంటి ఆటంకం, అపాయం లేకుండా ప్రయాణం చేయగలిగేవి.

2. చూడండి, 2:125. అంటే ఒకే ఒక్క ఆరాధ్యుడు అయిన అల్లాహ్ (సు.తా.) వారిని సురక్షితంగా వ్యాపారం చేయనిచ్చినందుకు వారు ఆయన (సు.తా.) ను మాత్రమే ఆరాధించాలి, బహుదైవారాధనను త్యజించాలి.

3. వారిని ప్రమాదం నుండి కాపాడేవాడు మరియు వారిని పోషించేవాడు కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే కానీ - వారు పూజించే నిస్సహాయులైన - విగ్రహాలు గానీ, ఇతర కల్పిత దైవాలు గానీ కావు. కనుక వారు వాటి ఆరాధనను మానుకోవాలి. ఇంకా చూడండి, 2:126.

www.Quranpdf.blogspot.in

107. సూరహ్ అల్-మా'ఊన్

سُورَةُ المَاعُون

అల్-మా'ఊన్ : ఉపకారం, సహాయం, తోడ్పాటు, Assistance, మొదటి మక్కా కాలపు ఈ సూరహ్ పేరు 7వ ఆయత్ నుండి తీసుకోబడింది. దీని ఇతర పేర్లు సూరహ్ అద్-దీన్, అరఅ'య్‌త లేక అల్-యతీమ్ (ఫ'త్హ్ అల్-ఖదీర్). బహుశా ఇది సూరహ్ అత్-తకాసు'ర్(102) తరువాత అవతరింపజేయబడింది. ఇందులో7 ఆయతులున్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

1. తీర్పు దినాన్ని తిరస్కరించే వ్యక్తిని నీవు చూశావా?[1]

أَرَءَيْتَ الَّذِي يُكَذِّبُ بِالدِّينِ ۝١

2. అతడే అనాథులను కసరికొట్టే వాడు;[2]

فَذَٰلِكَ الَّذِي يَدُعُّ الْيَتِيمَ ۝٢

3. మరియు పేదవాళ్ళకు అన్నం పెట్టమని ప్రోత్సహించనివాడు.

وَلَا يَحُضُّ عَلَىٰ طَعَامِ الْمِسْكِينِ ۝٣

4. కావున, నమా'జ్ చేసినా, (ఇటువంటి) వారికి వినాశం తప్పదు![3]

فَوَيْلٌ لِّلْمُصَلِّينَ ۝٤

5. ఎవరైతే తమ నమా'జ్‌లపట్ల అశ్రద్ధ వహిస్తారో![4]

الَّذِينَ هُمْ عَن صَلَاتِهِمْ سَاهُونَ ۝٥

6. ఎవరైతే ప్రదర్శనాబుద్ధితో వ్యవహరిస్తారో (నమా'జ్ సలుపుతారో)![5]

الَّذِينَ هُمْ يُرَاءُونَ ۝٦

---

1. ఈ ఆయత్ దైవప్రవక్త ('స'అస)ను సంబోధిస్తోంది. దీన్ - అంటే పునరుత్థాన (తీర్పు) దినం. చూడండి, 109:6.

2. ఎందు కంటే అతడు పిసినారి, తీర్పుదినాన్ని విశ్వసించనివాడు మరియు ఇహలోకంలో చేసిన పుణ్యాలకు పరలోకంలో లభించే ప్రతి ఫలాన్ని విశ్వసించనివాడు.

3. అనాథులను కసరి కొట్టేవారికి, ఆకలిగొన్న పేదలకు అన్నం పెట్టనివారికి, నమా'జ్ చేయని వారికి 'వైల్' అనే నరకమే నివాసస్థలమవుతుంది. ఎందుకంటే వారు కపట విశ్వాసులు, హృదయపూర్వకంగా కాక ఇతరులకు చూపటానికే నమా'జ్ చేసేవారు.

4. ఇలాంటి వారు అసలు నమా'జ్ చేయరు. ఒకవేళ చేసినా అశ్రద్ధతో చేస్తారు, నిర్ణీత సమయంలో చేయరు. భయభక్తులతో నమా'జ్ చేయరు. చూడండి, 4:142.

5. అంటే ఇతరులతో ఉన్నప్పుడు వారి మెప్పు పొందటానికి నమా'జ్ చేస్తారు. ఏకాంతంలో ఉంటే నమా'జ్‌ను వదలిపెడతారు.

www.Quranpdf.blogspot.in

وَيَمْنَعُونَ الْمَاعُونَ ۝٧

7. మరియు ఎవరైతే (ప్రజలకు) సామాన్య ఉపకారం చేయటానికి కూడా నిరాకరిస్తారో![1]

108. సూరహ్ అల్-కౌస'ర్

سُورَةُ الْكَوْثَرِ

అల్-కౌస'ర్: అంటే అధికం, Good in Abundance, పుష్కలత్వం, సమృద్ధి. ఈ సూరహ్ మరొక పేరు సూరహ్ అన్-నహ్ర్. చాలామంది ఇది మొదటి మక్కా కాలపు సూరహ్ అని అంటారు. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో 3 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَرَ ۝١

1. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, మేము నీకు కౌస'ర్[2] ప్రసాదించాము.

فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ ۝٢

2. కనుక, నీవు నీ ప్రభువు కొరకే నమా'జ్ చెయ్యి మరియు బలి (ఖుర్బానీ) కూడా (ఆయన కొరకే) ఇవ్వు![3]

إِنَّ شَانِئَكَ هُوَ الْأَبْتَرُ ۝٣

3. నిశ్చయంగా నీ శత్రువు, వాడే! వేరు తెగినవాడిగా (వారసుడూ, పేరూ లేకుండా) అయిపోతాడు.[4]

---

1. మ'అనున్: అంటే కొద్దిపాటి సామాన్య చిన్న చిన్న సహాయాలు. ఇంట్లోవాడే వస్తువులను ఒకరి కొకరు ఇచ్చుకోవటం. చిన్న చిన్న సహాయాలు చేసుకోవటం.
2. కౌస'రున్: అంటే అధికం. ఇబ్నె-కసీ'ర్ ఇక్కడ: 'ఖైరున్ కసీ'రున్ - అత్యధికమైన మేలు - అనే అర్థానికి ప్రాధాన్యత నిచ్చారు. 'స'హీ'హ్ 'హదీస్'లో - కౌస'ర్ - అనేది స్వర్గంలో దైవప్రవక్తకు ప్రసాదించబడే ఒక సెలయేరు, అని చెప్పబడింది. మరి కొందరు అదొక సరోవరం అన్నారు. 'ఖైరున్ కసీ'రున్ అనేపదం వీటన్నిటినీ సూచిస్తుందని ఇబ్నె- కసీ'ర్ అంటారు.
3. నమా'జ్ మరియు బలి (ఖుర్బానీ) ఆ ఒకేఒక్క ఆరాధ్యుడు అల్లాహ్ (సు.తా.) కొరకే చేయాలి. నహ్ర్ - అంటే ఒంటె మెడలో కత్తి పొడిచి దాని రక్తనాళం కోయటం. వేరే పశువులను భూమి మీద పడవేసి వాటి మెడ రక్తనాళాలను కోస్తారు. దీనిని - జిబహ్ - అంటారు. ఇక్కడ నహ్ర్, బలి (ఖుర్బాని) అంటే 'హజ్జ్ లేక 'ఈద్-అజ్హా సందర్భంగా లేక సదఖ - దానం - కొరకు చేసే జిబహ్‌లు కూడా.
4. అబ్‌తరు: అంటే, వారసుడు లేకుండా మరియు పేరు ప్రతిష్ఠలు లేకుండా అయిపోవటం. అతని వెంటనే అతని వంశం అంతమవటం లేక అతని పేరు తీసుకొనేవాడు ఎవ్వడూ లేకపోవటం. దైవప్రవక్త ('స'అస)కు మగ సంతానం బ్రతికి లేనందుకు అతని ('స'అస) విరోధులు అతనిని ('స'అసను) అబ్‌తర్ అని ఎత్తి పొడిచేవారు. అప్పుడు అల్లాహ్ (సు.తా.) ఈ ఆయత్ అవతరింపజేశాడు. మరియు అది నిజమని నిరూపించాడు.

www.Quranpdf.blogspot.in

109. సూరహ్ అల్-కాఫిరూన్

سُورَةُ الكَافِرُون

అల్-కాఫిరూన్: సత్యతిరస్కారులు. Deniers of the Truth, The Disbelievers. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది, సూరహ్ అల్-మా'ఊన్ (107) తరువాత, మొదటి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. సత్యధర్మ విషయంలో సమాధానపడటం / రాజీపడటం విశ్వాసులకు తగనిపని. ధర్మ విషయంలో కొంతవరకు రాజీపడమని, మక్కా ముష్రికులు దైవప్రవక్త('స'అస)తో అన్నప్పుడు ఈ సూరహ్ అవతరింపజేయబడింది. 'స'హీ'హ్ 'హదీస్'ల ప్రకారం క'అబహ్'తవాఫ్ తరువాత చేసే రెండు రక'అత్‌లలో, ఫజ్ర్ మరియు మ'గ్'రిబ్ సున్నత్‌లలో దైవప్రవక్త ('స'అస) ఈ సూరహ్ (109), మరియు సూరహ్ అల్-ఇ'ఖ్లా'స్ (112) పఠించే వారు. అంతేకాదు అతను ('స'అస) తమ అనుచరులకు: "మీరు రాత్రి నిద్రపోయే ముందు ఈ సూరహ్ చదివితే షిర్క్‌నుండి దూరమవుతారు." అని, కూడా ప్రబోధించారు. (ముస్నద్ అ'హ్మద్-5/456, తిర్మిజీ'-3403, అబూ-దావూద్-5055 మొదలైనవి). ఇందులో **6 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

قُلْ يٰٓاَيُّهَا الْكٰفِرُوْنَ ۝١

1. ఇలా అను: "ఓ సత్యతిరస్కారులారా!

لَآ اَعْبُدُ مَا تَعْبُدُوْنَ ۝٢

2. "మీరు ఆరాధిస్తున్న వాటిని నేను ఆరాధించను,

وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ۝٣

3. "మరియు నేను ఆరాధిస్తున్న ఆయన (అల్లాహ్)ను మీరు ఆరాధించే వారు కారు.

وَلَآ اَنَا عَابِدٌ مَّا عَبَدْتُّمْ ۝٤

4. "మరియు మీరు ఆరాధిస్తున్న వాటిని నేను ఆరాధించేవాణ్ణి కాను,

وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ۝٥

5. "మరియు నేను ఆరాధిస్తున్న ఆయనను మీరు ఆరాధించే వారు కారు.

لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ۝٦

6. "మీ ధర్మం మీకూ మరియు నా ధర్మం నాకు!"[1]

---

1. మీరు మీ ధర్మాన్ని వదలటానికి సిద్ధంగా లేనప్పుడు! నేను నా సత్యధర్మాన్ని ఎందుకు వదలాలి? చూడండి, 28:55.

www.Quranpdf.blogspot.in

110. సూరహ్ అన్-న'స్ర్

سُورَةُ النَّصۡرِ

అన్-న'స్ర్: Help, Succour, సహాయం, విజయం, తోడ్పాటు. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది దైవప్రవక్త ('స'అస) నిర్యాణానికి కొన్ని వారాలముందు, చిట్టచివర అవతరింపజేయబడిన మదీనా సూరహ్. ఇది పదవహి'జ్రీలో అవతరింపజేయబడింది. ('స'హీ'హ్ ముస్లిం). ఇందులో **3** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝

1. (ఓ ము'హమ్మద్!) ఎప్పుడైతే అల్లాహ్ సహాయం వస్తుందో మరియు విజయం (లభిస్తుందో)!

إِذَا جَآءَ نَصۡرُ اللّٰهِ وَالۡفَتۡحُ ۝١

2. మరియు నీవు ప్రజలను గుంపులు గుంపులుగా అల్లాహ్ ధర్మం (ఇస్లాం)లో ప్రవేశించడం చూస్తావో![1]

وَرَاَيۡتَ النَّاسَ يَدۡخُلُوۡنَ فِىۡ دِيۡنِ اللّٰهِ اَفۡوَاجًا ۝٢

3. అప్పుడు నీవు నీ ప్రభువు స్తోత్రంతోపాటు ఆయన పవిత్రతను కొనియాడు మరియు ఆయన క్షమాభిక్షను అర్థించు. నిశ్చయంగా, ఆయనే పశ్చాత్తాపాన్ని అంగీకరించే వాడు.[2]

فَسَبِّحۡ بِحَمۡدِ رَبِّكَ وَاسۡتَغۡفِرۡهُ ؕ اِنَّهٗ كَانَ تَوَّابًا ۝٣

111. సూరహ్ తబ్బత్

سُورَةُ تَبَّتۡ

అల్-మసద్: The Palm Fibre, ఖర్జూరపు నార, **5** ఆయతులు గల ఈ సూరహ్ మొదటి మక్కా కాలానికి చెందింది. బహుశా అవతరణలో ఆరవది. దీనిపేరు **5**వ ఆయత్ నుండి తీసుకోబడింది. దీని ఇతర పేర్లు సూరహ్ **అల్-లహబ్** (అగ్ని జ్వాలలు) మరియు సూరహ్ **తబ్బత్** (నాశనమగుట). దీని అవతరణ గురించి ఈ 'హదీస్' ఉంది: దైవప్రవక్త ('స'అస)కు తన దగ్గరి వారికి ఇస్లాం ధర్మప్రచారం చేయటానికి ఆజ్ఞ దొరికిన తరువాత, అతను 'సఫా గుట్టపైకి ఎక్కి: "యా 'సబా'హా!" అంటారు. ఆ కాలంలో ఏదైన ఆపద వస్తే

1. చూడండి, 3:19.

2. అంటే నీ ధర్మ ప్రచారం ముగిసే సమయం వచ్చిందనుకో! కాబట్టి నీవు నీ ప్రభువు పవిత్రతను కొనియాడటంలో మరియు ఆయన స్తోత్రంచేయటంలో మునిగి ఉండు. ప్రతివాడు తన జీవితపు ఆఖరి దినాలలో, వృద్ధాప్యంలో వీలైనంత వరకు ప్రభువు ధ్యానంలో మునిగి ఉండటం ఉత్తమమని, దీని సందేశము.

www.Quranpdf.blogspot.in

ఇలా అరిచేవారు. అప్పుడు అందరూ అక్కడ సమావేశమవుతారు. అప్పుడతను అంటారు: "ఓ మక్కా వాసులారా: 'ఈ గుట్ట వెనుక ఒక గుర్రాల సైన్యం మీపై దాడి చేయటానికి సిద్ధంగా ఉంది.' అని, నేను అంటే మీరు నమ్ముతారా?" దానికి వారంటారు: "ఎందుకు నమ్మము. నీవు సదా సత్యమే పలికావు!" అతను అంటారు: "అయితే వినండి! ఒకవేళ మీరు షిర్క్ మరియు కుఫ్ర్ విడువకుంటే మీపై ఘోరశిక్ష పడనున్నదని మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను." అది విని అబూ-లహబ్ అంటాడు: "నీవు నాశనమైపో (తబ్బన్‌లక)! దీనికేనా నీవు మమ్మల్ని ఇక్కడ జమచేసింది?" అప్పుడు ఈ సూరహ్ అవతరింప జేయబడుతుంది, ('స'హీ'హ్ బు'ఖారీ). అబూ-లహబ్ అసలు పేరు అబ్దుల్-'ఉ'జ్జా! తన ఎర్రని రంగురూపుల వల్ల అబూ-లహబ్ అనే మారు పేరుతో పిలవబడ్డాడు. ఇతడు దైవప్రవక్త ('స'అస) పిన్నాన్న. అతని భార్య పేరు ఉమ్మె-జమీల్ బిన్తె 'హర్బ్. వీరిద్దరు అతని ('స'అస) యొక్క క్రూరమైన విరోధులు.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. అబూ-లహబ్ రెండు చేతులూ నశించు గాక మరియు అతడు కూడా నశించిపోవుగాక![1]

تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ وَّتَبَّ ۝١

2. అతని ధనం మరియు అతని సంపాదన (సంతానం) అతనికి ఏ మాత్రం పనికిరావు!

مَآ اَغْنٰى عَنْهُ مَالُهٗ وَمَا كَسَبَ ۝٢

3. అతడు ప్రజ్వలించే నరకాగ్నిలో కాల్చ బడతాడు!

سَيَصْلٰى نَارًا ذَاتَ لَهَبٍ ۝٣

4. మరియు అతని భార్య కూడా! కట్టెలు మోసే (చాడీలు చెప్పి కలహాలు రేకెత్తించే) స్త్రీ![2]

وَّامْرَاَتُهٗ ۭ حَمَّالَةَ الْحَطَبِ ۝٤

5. ఆమె మెడలో బాగా పేనిన ఖర్జూరపు నార త్రాడు (మసద్) ఉంటుంది.[3]

فِيْ جِيْدِهَا حَبْلٌ مِّنْ مَّسَدٍ ۝٥

---

1. యదా: రెండు చేతులు. అంటే అతడు స్వయంగా! దైవప్రవక్త ('స'అస)ను దూషించినందుకు, అతడు ఈ శాపానికి గురి అవుతాడు. ఫలితంగా అతడు బద్ర్ యుద్ధం జరిగిన కొన్నాళ్ళకే భయంకరమైన వ్యాధికి గురిఅయ్యి చనిపోతాడు. అతని కుమారులు మూడు రోజుల తరువాత అతని శవాన్ని దూరం నుండియే మన్నుపోసి పాతుతారు.
2. ఆమె దైవప్రవక్త ('స'అస) బాటలో ముండ్లువేసేది. అతనికి విరుద్ధంగా చాడీలు చెప్పేది.
3. జీదున్: మెడ. మసదున్: బాగాపేనిన గట్టిత్రాడు.

www.Quranpdf.blogspot.in

112. సూరహ్ అల్- ఇ'ఖ్లా'స్

سُورَةُ الإخْلَاصِ

అల్-ఇ'ఖ్లా'స్: The Purity, దృఢ విశ్వాసం. దీని మరో పేరు సూరహ్ అత్-తౌ'హీద్ - Unity, ఏక దైవత్వం. దీనిపేరు దీని తాత్పర్యం నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ ఖుర్ఆన్ యొక్క సారం అనబడుతుంది. దైవప్రవక్త ('స'అస) దీనిని 1/3 ఖుర్ఆన్ అన్నారు. ఈ సూరహ్‌ను రాత్రిపూట చదవమని ప్రోత్సహించారు. ('స'హీ'హ్ బు'ఖారీ). ముష్రికులు దైవప్రవక్త ('స'అస)ను నీ ప్రభువు లక్షణాలు చెప్పమని ప్రశ్నించినప్పుడు ఈ సూరహ్ అవతరింపజేయబడింది (ముస్నద్ అ'హ్మద్ 5/133-134). ఈ సూరహ్ మొదటి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. కొందరు 'స'హాబీలు ప్రతి రక'అత్‌లో ఇతర సూరాహ్‌ల తరువాత ఈ సూరహ్‌ను చదివేవారు. దానికి దైవప్రవక్త ('స'అస) అన్నారు: "ఈ సూరహ్ పట్ల మీ ప్రేమ మిమ్మల్ని స్వర్గంలో ప్రవేశింప జేస్తుంది." (బు'ఖారీ, ముస్లిం). ఇందులో **4 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

قُلْ هُوَ اللَّهُ أَحَدٌ ①

1. ఇలా అను: "ఆయనే అల్లాహ్! ఏకైకుడు.[1]

اللَّهُ الصَّمَدُ ②

2. "అల్లాహ్! ఎవరి అక్కరా లేనివాడు.[2]

لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ ③

3. "ఆయనకు సంతానంలేదు (బిడ్డలను కనడు) మరియు ఆయన కూడా ఎవరి సంతానమూ (ఎవరికీ జన్మించిన వాడునూ) కాడు.

وَلَمْ يَكُن لَّهُ كُفُوًا أَحَدٌ ④

4. "మరియు (సర్వ లోకాలలో) ఆయనతో పోల్చదగినది ఏదీ లేదు."[3]

---

1. అ'హదున్: The One and Alone, ఏకైకుడు.

2. అ'స్సమదు: Absolute, Eternal, Besought of All, to Whom obedience is rendered. Without whom no affair is accomplished. సమస్త వ్యవహారాలు తన మీదనే ఆధారపడి ఉన్నవాడు, నిత్యుడు, శాశ్వితుడు, నిరంతరుడు. అందరూ ఆయనపై ఆధారపడి ఉన్నారు. ఆయనకు ఎవ్వరి అక్కర లేదు. ఆయన నిరపేక్షాపరుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

3. లైస క మిస్'లిహీ షయ్'ఉన్' 42:11. ఒక 'హదీస్'ఖుద్సీ: "మానవుడు నన్ను దూషిస్తాడు, అంటే నాకు సంతానాన్నిఅంటగడతాడు. వాస్తవానికి నేను, ఒక్కడను, అద్వితీయుడను. ఎవరి అక్కరలేనివాడను, నేనెవ్వరినీ కనలేదు మరియు నేను కూడా ఎవ్వరికీ పుట్టలేదు. నాకు సరిసమానమైనవాడుగానీ నాతో పోల్చదగినవాడుగానీ ఎవ్వడూలేడు," ('స. బు'ఖారీ).

www.Quranpdf.blogspot.in

113. సూరహ్ అల్-ఫలఖ్

سُوْرَةُ الْفَلَقِ

అల్-ఫలఖ్: The Day Break, 'సుబ్'హున్, ఉదయం, ప్రభాతం, వేకువజాము, తెల్ల వారుజాము **అరుణోదయం**. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. ఈ సూరహ్(113) మరియు దీని తరువాత సూరహ్ అన్-నాస్(114)ల యొక్క ఘనతలు ఎన్నో 'హదీస్'లలో పేర్కొనబడ్డాయి. దైవప్రవక్త ('స'అస) అన్నారు: ''ఈ రాత్రి నాపై కొన్ని ఆయతులు అవతరింపజేయబడ్డాయి. ఇటువంటి వాటిని నేను ఎన్నడూ చూడలేదు.'' ఆ తరువాత అతను ఈ రెండు సూరాహ్‌లు పఠించారు ('స. ముస్లిం, తిర్మిజీ'). దైవప్రవక్త ('స'అస) మానవుల మరియు జిన్నాతుల దిష్టినుండి శరణుకోరేవారు. ఈ రెండు సూరాహ్‌లు అవతరింపజేయబడిన తరువాత అతను వీటిని నిత్యం చదివేవారు, (తిర్మిజీ', అల్బానీ - ప్రమాణీకం నం.2150). 'ఆయి'షహ్ (ర. 'అన్హా) కథనం: అతనికి ఏదైనా కష్టం కలిగితే, ము'ఔజ'తేన్ (అల్-ఫలఖ్, అన్-నాస్) సూరాహ్‌లు చదివి తమ దేహంపై ఊదుకునే వారు. అతని కష్టం అధికమైతే నేను ఈ సూరాహ్‌లు చదివి నా చేతులను అతని శరీరం మీద పోనిచ్చే దానిని. (బు'ఖారీ, ముస్లిం). ఇందులో **5 ఆయతులు** ఉన్నాయి.

దైవప్రవక్త ('స'అస)కు చేతబడి చేసినప్పుడు జిబ్రీల్ ('అ.స.) వచ్చి అతనితో ఈ రెండు సూరాహ్‌లు చదవమన్నారు. దానితో, ఆ చేతబడి ప్రభావం దూరమయ్యింది ('స.బు'ఖారీ, ముస్లిం). దైవప్రవక్త ('స'అస) ప్రతి రోజూ రాత్రి నిద్రపోక ముందు సూ. అల్-ఇ'ఖ్లా'స్ (112) మరియు ఈ రెండు సూరాహ్‌లు చదివి తమ అరచేతులపై ఊది, వాటితో పూర్తి శరీరం మీద పూసుకునేవారు. మొదట నెత్తి, తరువాత ముఖం, ఆ తరువాత శరీరమంతా. ('స'హీ'హ్ బు'ఖారీ).

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. ఇలా అను: ''నేను ఉదయకాలపు ప్రభువు అయిన (అల్లాహ్) శరణు వేడుకుంటున్నాను.

قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ ①

2. ''ఆయన సృష్టించిన ప్రతిదాని కీడు నుండి;[1]

مِنْ شَرِّ مَا خَلَقَ ②

3. ''మరియు చిమ్మచీకటి కీడునుండి, ఎప్పుడైతే అది క్రమ్ముకుంటుందో![2]

وَمِنْ شَرِّ غَاسِقٍ اِذَا وَقَبَ ③

---

1. ఇక్కడ ప్రతి రకపు కీడునుండి శరణు కోరబడుతోంది. షైతానులనుండి, నరకం నుండి మరియు మానవునికి హాని కలిగించే ప్రతిదాని నుండి.

2. ఎందుకంటే చీకటిలోనే హానికరమైన జంతువులు, పాములు, తేళ్ళు బయటికి వస్తాయి. నేరస్థులు రాత్రిలోనే నేరాలుచేస్తారు. ఇక్కడఈ విధమైన అన్ని కీడులనుండి శరణు కోరబడుతోంది.

www.Quranpdf.blogspot.in

وَمِنْ شَرِّ النَّفّٰثٰتِ فِی الْعُقَدِ ۝٤

4. "మరియు ముడుల మీద మంత్రించి ఊదే వారి కీడు నుండి;[1]

وَمِنْ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ۝٥

5. "మరియు అసూయాపరుడి కీడునుండి, ఎప్పుడైతే అతడు అసూయపడతాడో!"[2]

114. సూరహ్ అన్-నాస్

سُورَةُ النَّاسِ

అన్-నాస్: Mankind, మానవులు, జనులు. సూరహ్ అల్-ఫలఖ్ (113)తో పాటు, ఈ సూరహ్ మక్కాలో అవతరింపజేయబడింది. మానవుని హృదయంలో ఉండే కీడునుండి మరియు ఇతరుల హృదయాలలో ఉండే కీడునుండి శరణుకోరుకోమని ప్రబోధించబడింది. దీని ఘనత ఇంతకు ముందు సూరహ్‌లో పేర్కొనబడింది. ఒకసారి దైవప్రవక్త ('స'అస) నమా'జ్ చేస్తూ ఉండగా అతనికి తేలు కుట్టింది. నమా'జ్ పూర్తి చేసిన తరువాత అతను నీటిలో ఉప్పు కలిపి గాయం మీద పూస్తూ అల్-కాఫిరూన్ (109), అల్-ఇ'ఖ్లా'స్ (112) మరియు అన్-నాస్ (114) సూరాహ్‌లు చదివారు. (ముజమ్మ'అ అ'జ్జవాయి'ద్, 5/111). ఇందులో **6 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ۝١

1. ఇలా అను: "నేను మానవుల ప్రభువు (అల్లాహ్)ను శరణుకై వేడుకుంటున్నాను![3]

مَلِكِ النَّاسِ ۝٢

2. "మానవుల సార్వభౌముడు![4]

اِلٰهِ النَّاسِ ۝٣

3. "మానవుల ఆరాధ్య దైవం (అయిన అల్లాహ్ యొక్క శరణు)!

مِنْ شَرِّ الْوَسْوَاسِ ۙ الْخَنَّاسِ ۝٤

4. "కలతలు రేకెత్తించి తొలగిపోయేవాని కీడు నుండి;

1. అన్-నఫ్ఫాసా'తి: అంటే ముడుల మీద మంత్రించి ఊదేవారి కీడు నుండి.
2. 'హాసిదిన్: అసూయపడే వాడి కీడునుండి కూడా శరణుకోరబడుతోంది.
3. రబ్బున్: పర్వర్దిగార్ (ఉర్దూలో), పోషకుడు, చాలా మట్టుకు తెలుగు అనువాదాలలో ఈ పదానికి ప్రభువు అని అనువాదం చేశారు. మానవుడు తన తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి వానిని సరిదిద్ది పోషిస్తాడు. మరియు అతని అంతిమ ఘడియ వరకు పోషిస్తాడు. కేవలం మానవుడే కాక సమస్త సృష్టికి కూడా పోషకుడు ఆయనే!
4. ఇటువంటి పోషకుడే వారి సార్వభౌముడు.

www.Quranpdf.blogspot.in

الَّذِیْ یُوَسْوِسُ فِیْ صُدُوْرِ النَّاسِ ۝۵

5. "ఎవడైతే మానవుల హృదయాలలో కలతలు రేకెత్తిస్తాడో![1]

مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ۝۶

6. "వాడు జిన్నాతులలోని వాడూ కావచ్చు లేదా మానవులలోని వాడూ కావచ్చు!"[2]

---

1. అల్-వస్వాసు: అంటే మెల్లని ధ్వనితో మాట్లాడటం, గుసగుసలాడటం. షైతాన్ కూడా మానవునికి తెలియకుండానే అతని హృదయంలో చెడ్డ ఆలోచనలు రేకెత్తిస్తాడు, ఇదే వస్వస.
అల్-'ఖన్నాస్: నెమ్మదిగా జారుకునే వాడు, అంటే షైతాన్.

2. ఈ వస్వస - చేసేవారు రెండు రకాల వారు. ఒకరు జిన్నాతులలోని షైతానులు. అల్లాహ్ (సు.తా.) వాటికి మానవులను, మార్గభ్రష్టత్వంవైపుకు ఆకర్షించే యుక్తిని ఇచ్చాడు. ప్రతి మానవుని వెంట ఒక షైతాన్ ఉంటాడు. వాడు అతన్ని మార్గభ్రష్టత్వంవైపుకు ఆకర్షిస్తూ ఉంటాడు. ఈ మాట విని ఒక 'స'హబీ (ర'ది.'అ.) ఇలా అడిగారు: "ఓ ప్రవక్తా ('స'అస) ఏమీ? మీతో పాటు కూడా ఒక షైతాన్ ఉన్నాడా?" అతను జవాబిచ్చారు: "అవును! ఉన్నాడు కాని, అల్లాహ్ (సు.తా.) నాకు వాడిపై ఆధిక్యతనిచ్చాడు అందుకని వాడు నాకు విధేయుడిగా ఉంటాడు. వాడు, నాకు మేలు తప్ప మరొక విషయాన్ని ప్రోత్సహించడు." ('స'హీ'హ్ ముస్లిం).
రెండవ రకమైన షైతాన్‌లు మానవులలో ఉన్నారు. వారు, తాము మంచి ఉపదేశం ఇస్తున్నామని చెబుతూ మానవులను మార్గభ్రష్టత్వం వైపుకు ఆకర్షిస్తూ ఉంటారు.
షైతాన్ మానవులనే కాక జిన్నాతులను కూడా మార్గభ్రష్టత్వం వైపుకు ఆకర్షిస్తూ ఉంటాడని మరి కొందరి అభిప్రాయం.

www.Quranpdf.blogspot.in

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

رِوَايَةُ هَذَا الْمُصْحَفِ

అరబ్బీలో అవతరింపజేయబడిన ఈ ఖుర్ఆన్ విశేషాలు

ఈ ఖుర్ఆన్ లిపి 'హఫ్'స్ బిన్ సులైమాన్ ఇబ్నె అల్-ముగైరహ్ అల్-అసది అల్-కూఫీ రివాయత్ ప్రకారం - 'ఆ'సిమ్ బిన్ అబీ అన్-నజూద్ అల్-కూఫీ అత్-తాబ'ఈ గారు అనుసరించిన, అబీ అబ్దుర్ర'హ్మాన్ 'అబ్దుల్లాహ్ బిన్ 'హబీబ్ అస్సులమీ గారి పారాయణాధారంగా - అంటే అతడు (అబీ 'అబ్దుర్ర'హ్మాన్ 'అబ్దుల్లాహ్ బిన్ 'హబీబ్ అస్సులమీ) అనుసరించిన; 'ఉస్మాన్ బిన్ 'అఫ్ఫాన్, 'అలీ బిన్ అబీ 'తాలిబ్, 'జైద్ బిన్ సా'బిత్ మరియు ఉబై బిన్ క'అబ్ (ర'ది.'అన్హుమ్)లు, దైవ ప్రవక్త ('స'అస) నుండి నేర్చుకున్న - పారాయణాన్ని బట్టి ఉంది.

ఈ ఖుర్ఆన్ అక్షరాల సముదాయం (హిజాఅ'హ్) 'ఖలీఫతుర్రాషిద్ 'ఉస్మాన్ బిన్ 'అఫ్ఫాన్ (ర'ది.'అ.) - బ'సరహ్, కూఫా, షామ్ మరియు మక్కాలకు పంపిన, మదీనాలోఉంచిన మరియు తనదగ్గర ఉంచుకున్న - ఖుర్ఆన్‌లలో ఉన్నట్లే ఉంది. అంటే వాటిలోని ఒక ఖుర్ఆన్ నుండి అబూ-'అమ్రూ అద్దానీ మరియు అబూ-దావూద్ సులైమాన్ బిన్ నజా'హ్ కాపీ చేసిన ఖుర్ఆన్‌లను అనుసరించి ఉంది. వారిద్దరి కాపీల మధ్య భేదాలుంటే అబూ-దావూద్ సులైమాన్ బిన్ నజా'హ్ గారి కాపీకే, ప్రాధాన్యత ఇవ్వబడింది.

ఈ విధంగా ఈ ఖుర్ఆన్‌లో ఉన్న అక్షరాలన్నీ 'ఉస్మానీయ 6 ఖుర్ఆన్‌లలో ఉన్నట్లే ఉన్నాయి.

ఈ ఖుర్ఆన్‌లోని వత్తుల ('తరీఖయే 'ద'బ్త్ అంటే 'జేర్, 'జబర్, పేష్ మొదలైన సంకేతాల) విధానం, 'ఉలెమాయే 'ద'బ్త్, ఖరారుచేసిన సంకేతాలు, అంటే ఇమామ్ అత్తనస్సీ యొక్క అ'త్తరా'జ్ 'అలా 'ద'బ్త్ అల్-'ఖరా'జ్‌లో వ్రాయబడిన విధానాన్ని అనుసరించి ఉంది. ఇందులోని సంకేతాలు ('అలామాత్), అల్-'ఖలీల్ బిన్ అ'హ్మద్ మరియు అతనిని అనుసరించిన తూర్పుదిశ 'ఉలమాలు ఉపయోగించిన విధానాన్ని అనుసరించి ఉన్నాయి.

ఈ ఖుర్ఆన్‌లోని ఆయతుల సంఖ్య కూఫీ 'ఉలమాలు అనుసరించిన

www.Quranpdf.blogspot.in

ఇమామ్ అష్షా'తబీ యొక్క నా''జిమతు'జ్జుహర్‌లో వ్రాసినట్లు ఉంది. అంటే అబీ అబ్దుర్ర'హ్మాన్ 'అబ్దుల్లాహ్ బిన్ 'హబీబ్ అస్సులమీ అనుసరించిన, 'అలీ బిన్ అబీ 'తాలిబ్, (ర'ది.'అ.) విధానము. దీని ప్రకారం ఈ ఖుర్ఆన్‌లోని ఆయతుల సంఖ్య 6236.

ఈ ఖుర్ఆన్‌లోని 30 భాగాలు (అజ్'జా'), 60 విభాగాలు (అ'హ్'జాబ్), మరియు ప్రతి విభాగపు నాలుగవ (1/4) భాగపు ఆయత్ ప్రారంభమయ్యేచోట్ల విభజన గైస్' అన్నఫ'అ లిల్'అలామతుస్సఫాఖుసియ్యి మరియు ఇమామ్ అష్షా'తబీ యొక్క నా''జిమతు'జ్జుహర్ మరియు షే'ఖ్ ము'హమ్మద్ ముతవల్లీ యొక్క త'హ్ఖీఖ్ అల్-బయాన్ మరియు అబీ 'ఈద్ రి'ద్వాన్ అల్-ము'ఖల్లలాతీ యొక్క ఇర్‌షాద్ అల్-ఖరాఅ' వల్ కాతిబీన్‌లను అనుసరించి ఉన్నాయి.

అవతరణ కాలం ''మక్కీ'' లేక ''మదనీ'' అనే నిర్ణయం, అబీ అల్-ఖాసిమ్ 'ఉమర్ బిన్ ము'హమ్మద్ బిన్ 'అబ్దుల్ కాఫీ మరియు భిన్నాభిప్రాయాలు ఉన్నచోట్లలో, ఇతర ఖరాఆ'త్ వత్తఫ్సీర్ గ్రంథాల నుండి తీసుకోబడింది.

విరామ (వఖూఫ్) స్థలాలు మరియు వాటి చిహ్నాలను, 'ఉలమాఅ' అల్-ముఫస్సిరీన్ మరియు 'ఉలమాఅ' అల్-వఖ్ఫ్ వల్ ఇబ్తిదాఅ'ల ఒక ప్రత్యేక సభ (కమిటీ), నిర్ణయానుసారంగా ఇవ్వబడ్డాయి.

సజ్దా స్థలాల నిర్ధారణ ఫిఖ్హ మరియు 'హదీస్' గ్రంథాలను అనుసరించి చేయబడింది. ఐదు చోట్లలో భేదాభిప్రాయాలున్నాయి, అవి: 1) సూరహ్ అల్-'హజ్జ్ యొక్క రెండవ సజ్దా, 2) సూరహ్ 'సాద్, 3) సూరహ్ అన్నజ్మ్, 4) సూరహ్ అల్-ఇన్షిఖాఖ్ మరియు 5) సూరహ్ అల్-'అలఖ్ యొక్క సజ్దాలు.

{*} ఈ విధమైన చిహ్నాలు, భాగ విభాగాలు మరియు వాటి 1/4 విభాగాల మొదటి ఆయత్ ప్రారంభంలో ఇవ్వబడ్డాయి.

{۩} ఈ విధమైన చిహ్నాలు, సజ్దా చేయవలసిన పదం వచ్చిన, వాక్యపు చివరలో ఇవ్వబడ్డాయి.

*****

www.Quranpdf.blogspot.in

విరామ చిహ్నాలు عَلَامَاتُ الوَقْفِ

(O) وقف تام : ఈ చిహ్నం ప్రతి ఆయత్ చివరలో ఉంటుంది. ఇక్కడ ఆగాలి.

(ە) وقف عند غیرالکوفیین : ఈ చిహ్నం ఉన్నచోట కూఫియేతరులవద్ద ఆయత్ పూర్తి అవుతుంది.

(م) وقف لازم: ఈ చిహ్నం ఉన్నచోట తప్పనిసరిగా ఆగాలి. ఆగకుంటే అర్థంలో భేదం రావచ్చు.

(ط) وقف مطلق : ఈ చిహ్నం ఉన్నచోట ఆగాలి కాని మాట ఇంకా పూర్తికాదు.

(ج) وقف جائز : ఈ చిహ్నం ఉన్నచోట ఆగటం ఉచితం కాని ఆగకుంటే ఫర్వాలేదు.

(ز) وقف مجوز : ఈ చిహ్నం ఉన్నచోట ఆగకుండా చదవటం ఉచితం.

(ص) وقف مرخص : ఈ చిహ్నం ఉన్నచోట కలిపి చదవాలి, కాని అలిసిపోతే ఆగవచ్చు. కలిపి చదవటమే మేలు.

(صلے) الوصل اولی: ఈ చిహ్నం ఉన్నచోట కలిపి చదువుట ఉత్తమం.

(ق) قیل علیه الوقف : ఇలాంటి చిహ్నం ఉన్నచోట ఆగరాదు.

(صل) قد یوصل : ఈ చిహ్నం ఉన్నచోట ఆగవచ్చు, కలిపి కూడా చదవవచ్చు. అవసరముంటే ఆగవచ్చు.

(قف) : ఈ చిహ్నం ఉన్నచోట తప్పక ఆగాలి. అనుకోకుండా కలిపి చదువబడే చోట ఇలాంటి చిహ్నం ఉంటుంది.

(سکتة) : ఈ చిహ్నం ఉన్నచోట కొంత ఆగాలి, కాని ఊపిరి తెగరాదు.

(وقفة) : ఇది దీర్ఘ సక్తహ్ (سکتہ)ను సూచిస్తుంది. అంటే కొంత ఎక్కువ కాలం ఆగవచ్చు కాని ఊపిరి తెగరాదు.

(لا) : ఇలాంటి చిహ్నం ఆయత్ చివరలో ఉంటే ఆగవచ్చు, కాని ఆయత్ మధ్యలో ఉంటే ఆగరాదు.

(∴ ∴) : ఇలాంటి చిహ్నాలు ఉన్నచోట, రెండింటిలోనుండి ఒకదానిపై ఆగితే రెండవదానిపై ఆగరాదు.

*****

www.Quranpdf.blogspot.in

TELUGU TRANSLITERATION OF ARABIC ALPHABETS

అరబ్బీ అక్షరాల తెలుగు అక్షరాలలో ప్రతిలేఖనం

'ఖ	خ	'హ	ح	జ	ج	స'	ث	త	ت	బ	ب	అ	ا
'స	ص	ష	ش	స	س	'జ	ز	ర	ر	జ'	ذ	ద	د
ఖ	ق	ఫ	ف	'గ	غ	'అ	ع	''జ	ظ	'త	ط	'ద	ض
య	ي	వ	و	హ	هـ	న	ن	మ	م	ల	ل	క	ك

ద	د	'ఖ	خ	'హ	ح	జ	ج	స'	ث	త	ت	అ	ا
'ద	ض	ఖ	ق	హ	هـ	జ'	ذ	స	س	'త	ط	'అ	ع
				హ̃	ة	'జ	ز	'స	ص			అ'	ء
						''జ	ظ						

www.Quranpdf.blogspot.in

فِهرسُ بأسماءِ السُّوَر

సూరహ్ సూచిక

www.Quranpdf.blogspot.in

సూరహ్ సూచిక فِهرِسٌ بِأسْمَاءِ السُّورِ

నం	సూరహ్	అవతరణ	పుట	భాగం	السُّورَة
1	అల్-ఫాతి'హా	మక్కా	1	1	سورة الفاتحة
2	అల్-బఖరహ్	మదీనా	4	1-3	سورة البقرَة
3	ఆల-'ఇమ్రాన్	మదీనా	95	3-4	سورة آل عمرَان
4	అన్-నిసా'	మదీనా	146	4-6	سورة النساء
5	అల్-మాఇ'దహ్	మదీనా	199	6-7	سورة المائدَة
6	అల్-అన్'ఆమ్	మక్కా	238	7-8	سورة الأنعام
7	అల్-అ'అరాఫ్	మక్కా	283	8-9	سورة الأعرَاف
8	అల్-అన్ఫాల్	మదీనా	331	9-10	سورة الأنفال
9	అత్-తౌబహ్	మదీనా	350	10-11	سورة التوبة
10	యూనుస్	మక్కా	387	11	سورة يونس
11	హూద్	మక్కా	412	11-12	سورة هود
12	యూసుఫ్	మక్కా	440	12-13	سورة يوسف
13	అర్-ర'అద్	మదీనా	465	13	سورة الرَّعد
14	ఇబ్రాహీమ్	మక్కా	479	13	سورة إبرَاهيم
15	అల్-'హిజ్ర్	మక్కా	491	14	سورة الحجر
16	అన్-న'హ్ల్	మక్కా	505	14	سورة النحل
17	సూరహ్ బనీ ఇస్రాయీ'ల్	మక్కా	533	15	سورة بني إسرائيل
18	అల్-కహ్ఫ్	మక్కా	559	15-16	سورة الكهْف
19	మర్యమ్	మక్కా	582	16	سورة مَرْيم
20	'తా-హా	మక్కా	598	16	سورة طه
21	అల్-అంబియా'	మక్కా	621	17	سورة الأنبياء
22	అల్-'హజ్జ్	మదీనా	641	17	سورة الحج
23	అల్-ము'మినూన్	మక్కా	660	18	سورة المؤمنون
24	అన్-నూర్	మదీనా	678	18	سورة النور
25	అల్-ఫుర్ఖాన్	మక్కా	697	18-19	سورة الفرقان
26	అష్-షు'అరా'	మక్కా	713	19	سورة الشعرَاء
27	అన్-నమ్ల్	మక్కా	739	19-20	سورة النمْل

www.Quranpdf.blogspot.in

నం	సూరహ్	అవతఘణ	పుట	భాగం	السُّورَة
28	అల్-ఖ'స'స్	మక్కా	757	20	سورة القصص
29	అల్-'అన్‌కబూత్	మక్కా	779	20-21	سورة العنكَبوت
30	అర్-రూమ్	మక్కా	795	21	سورة الرُّوم
31	లుఖ్మాన్	మక్కా	808	21	سورة لقْمان
32	అస్-సజ్‌దహ్	మక్కా	816	21	سورة السَّجدَة
33	అల్-అ'హ్'జాబ్	మదీనా	823	21-22	سورة الأحْزَاب
34	సబా'	మక్కా	845	22	سورة سبا
35	ఫా'తిర్	మక్కా	858	22	سورة فاطر
36	యా-సీన్	మక్కా	870	22-23	سورة يٰسٓ
37	అ'స్-'సాఫ్ఫాత్	మక్కా	883	23	سورة الصافات
38	'సాద్	మక్కా	903	23	سورة صٓ
39	అ'జ్-'జుమర్	మక్కా	917	23-24	سورة الزُّمر
40	'గాఫిర్	మక్కా	935	24	سورة المؤمن
41	ఫు'స్సిలత్	మక్కా	954	24-25	سورة حٰمٓ السجدة
42	అష్-షూరా	మక్కా	967	25	سورة الشُّورٰى
43	అ'జ్- 'జు'ఖ్‌రుఫ్	మక్కా	981	25	سورة الزُّخرُف
44	అద్-దు'ఖాన్	మక్కా	996	25	سورة الدُّخان
45	అల్-జాసి'యహ్	మక్కా	1003	25	سورة الجاثية
46	అల్-అ'హ్ఖాఫ్	మక్కా	1010	26	سورة الأحقاف
47	ము'హమ్మద్	మదీనా	1020	26	سورة مُحمَّد
48	అల్- ఫత్'హ్	మదీనా	1029	26	سورة الفتح
49	అల్-'హుజురాత్	మదీనా	1039	26	سورة الحجرات
50	ఖాఫ్	మక్కా	1045	26	سورة قٓ
51	అజ్-జా'రియాత్	మక్కా	1052	26-27	سورة الذّاريات
52	అ'త్-'తూర్	మక్కా	1060	27	سورة الطور
53	అన్-నజ్మ్	మక్కా	1066	27	سورة النَّجم
54	అల్-ఖమర్	మక్కా	1075	27	سورة القَمر
55	అర్-ర'హ్మాన్	మదీనా	1083	27	سورة الرَّحمٰن
56	అల్-వాఖి'అహ్	మక్కా	1092	27	سورة الوَاقعة

www.Quranpdf.blogspot.in

నం	సూరహ్	అవతఘణ	పుట	భాగం	السُّوَرَة
57	అల్-'హదీద్	మదీనా	1101	27	سورة الحديد
58	అల్-ముజాదలహ్	మదీనా	1111	28	سورة المجادلة
59	అల్-'హ[్రష్	మదీనా	1118	28	سورة الحشر
60	అల్-ముమ్‌త'హినహ్	మదీనా	1126	28	سورة الممتحنة
61	అ'స్-'సఫ్ఫ్	మదీనా	1132	28	سورة الصف
62	అల్-జుము'అహ్	మదీనా	1136	28	سورة الجمعة
63	అల్-మునాఫిఖూన్	మదీనా	1139	28	سورة المنافقون
64	అత్-త'గాబున్	మదీనా	1142	28	سورة التغابن
65	అ'త్-'తలాఖ్	మదీనా	1146	28	سورة الطلاق
66	అత్-త'[్రీమ్	మదీనా	1151	28	سورة التحريم
67	అల్‌ముల్క్	మక్కా	1156	29	سورة الملك
68	అల్-ఖలమ్	మక్కా	1162	29	سورة القلم
69	అల్-'హాఖ్ఖహ్	మక్కా	1169	29	سورة الحاقة
70	అల్-మ'ఆరిజ్	మక్కా	1175	29	سورة المعارج
71	నూ'హ్	మక్కా	1180	29	سورة نوح
72	అల్-జిన్న్	మక్కా	1184	29	سورة الجنّ
73	అల్-ము'జ్జమ్మిల్	మక్కా	1190	29	سورة المزمل
74	అల్-ముద్దస్సి'ర్	మక్కా	1194	29	سورة المدّثر
75	అల్-ఖియామహ్	మక్కా	1200	29	سورة القيامة
76	అల్-ఇన్సాన్	మదీనా	1204	29	سورة الدهر
77	అల్-ముర్సలాత్	మక్కా	1209	29	سورة المرسَلات
78	అన్-నబా'	మక్కా	1214	30	سورة النّبإ
79	అన్-నా'జి'ఆత్	మక్కా	1218	30	سورة النازعات
80	'అబస	మక్కా	1222	30	سورة عبسَ
81	అత్-తక్వీర్	మక్కా	1226	30	سورة التكوير
82	అల్-ఇన్‌ఫితార్	మక్కా	1229	30	سورة الإنفطار
83	అల్-ము'తఫ్ఫిఫీన్	మక్కా	1231	30	سورة المطففين
84	అల్-ఇన్‌షిఖాఖ్	మక్కా	1235	30	سورة الانشقاق
85	అల్-బురూజ్	మక్కా	1237	30	سورة البرُوج

www.Quranpdf.blogspot.in

నం	సూరహ్	అవతరణ	పుట	భాగం	السُّوَرة
86	అ'త్-'తారిఖ్	మక్కా	1240	30	سورة الطارق
87	అల్-అ'అలా	మక్కా	1242	30	سورة الأعلىٰ
88	అల్-'గాషియహ్	మక్కా	1244	30	سورة الغاشية
89	అల్-ఫజ్ర్	మక్కా	1246	30	سورة الفجر
90	అల్-బలద్	మక్కా	1249	30	سورة البلد
91	అష్-షమ్స్	మక్కా	1251	30	سورة الشّمس
92	అల్-లైల్	మక్కా	1253	30	سورة الليل
93	అ'ద్-'దు'హా	మక్కా	1255	30	سورة الضحٰى
94	అష్-షర్'హ్	మక్కా	1256	30	سورة ألم نشرح
95	అత్-తీన్	మక్కా	1257	30	سورة التين
96	అల్-'అలఖ్	మక్కా	1258	30	سورة العلق
97	అల్-ఖద్ర్	మక్కా	1261	30	سورة القدْر
98	అల్-బయ్యినహ్	మదీనా	1262	30	سورة البينة
99	అ'జ్-'జల్'జలహ్	మదీనా	1263	30	سورة الزّلزال
100	అల్-'ఆదియాత్	మక్కా	1264	30	سورة العاديات
101	అల్-ఖారి'అహ్	మక్కా	1266	30	سورة القارعة
102	అత్-తకాసు'ర్	మక్కా	1267	30	سورة التّكاثر
103	అల్-'అస్ర్	మక్కా	1268	30	سورة العصر
104	అల్-హుమ'జహ్	మక్కా	1269	30	سورة الهمزَة
105	అల్-ఫీల్	మక్కా	1270	30	سورة الفيل
106	ఖురైష్	మక్కా	1271	30	سورة قرَيش
107	అల్-మా'ఊన్	మక్కా	1272	30	سورة الماعون
108	అల్-కౌస'ర్	మక్కా	1273	30	سورة الكوْثر
109	అల్-కాఫిరూన్	మక్కా	1274	30	سورة الكافرون
110	అన్-న'స్ర్	మదీనా	1275	30	سورة النصر
111	అల్-మసద్	మక్కా	1275	30	سورة تبّت
112	అల్-ఇ'ఖ్లా'స్	మక్కా	1277	30	سورة الإخلاص
113	అల్-ఫలఖ్	మక్కా	1278	30	سورة الفلَق
114	అన్-నాస్	మక్కా	1279	30	سورة النّاس

www.Quranpdf.blogspot.in

إنّ وزارة الشؤون الإسلامية والأوقاف والدعوة والإرشاد

في المملكة العربية السعودية

المشرفة على مجمع الملك فهد

لطباعة المصحف الشريف في المدينة المنورة

إذ يسرّها أن يصدر المجمع هذه الطبعة من القرآن الكريم

وترجمة معانيه إلى لغة التلغو

تسأل الله تعالى أن ينفع به الناس

وأن يجزي

خادم الحرمين الشريفين الملك عبد الله بن عبد العزيز آل سعود

أحسن الجزاء على جهوده العظيمة في نشر كتاب الله الكريم

والله ولي التوفيق

www.Quranpdf.blogspot.in

మదీనా మునవ్వరాలోని "మహారాజు ఫహద్ దివ్యఖుర్ఆన్
ప్రచురణా కేంద్రంపు" పర్యవేక్షకులైన, సఊదీ అరేబియా
రాజ్యపు, ఇస్లామీయ వ్యవహారాలు, అవ్ఖాఫ్, దఅవహ్ మరియు
మార్గదర్శకపు మంత్రి మండలానికి, దివ్యఖుర్ఆన్ భావాన్ని
తెలుగులో, "దివ్యఖుర్ఆన్ సందేశం" పేరుతో ప్రచురించడం
ఎంతో సంతోషకరమైన విషయం. అల్లాహుతాఆలా దీనిని
మానవాళికి లాభదాయకమైనదిగా చేసి, ఖాదిముల్ హరమైన్
అష్షరీఫైన్, మహారాజు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అజీజ్ ఆల సఊద్
గారి అల్లాహుతాఆలా గ్రంథాన్ని (దివ్యఖుర్ఆన్‌ను)
వీలైనంతవరకు ప్రజలకు అందజేయటానికి చేస్తున్న ఎడతెగని
కృషికి అత్యోత్తమ ప్రతిఫలం ప్రసాదించుగాక! లక్ష్యసిద్ధి
పూర్తిచేయగలవాడు కేవలం అల్లాహుతాఆలా మాత్రమే.

www.Quranpdf.blogspot.in

بعون الله وتوفيقه
تم طبع هذا المصحف الشريف
وترجمة معانيه في مجمع الملك فهد
لطباعة المصحف الشريف بالمدينة المنورة
بإشراف وزارة الشؤون الإسلامية
والأوقاف والدعوة والإرشاد في
المملكة العربية السعودية
عام ١٤٣١هـ

حقوق الطبع محفوظة
لمجمع الملك فهد لطباعة المصحف الشريف

ص.ب ٦٢٦٢ - المدينة المنورة
www.qurancomplex.org
kfcphq@qurancomplex.org

www.Quranpdf.blogspot.in

అల్లాహ్ తా'ఆలా
మార్గదర్శకత్వంతో, స'ఊదీ
'అరేబియా రాజ్యపు, ఇస్లామీయ
వ్యవహారాలు, అవ్ ఖాఫ్, ద'అవహ్
మరియు మార్గదర్శకపు మంత్రి మండల
పర్యవేక్షణలో, మహారాజు ఫహద్ దివ్యఖుర్ఆన్
ప్రచురణా కేంద్రంలో, దివ్యఖుర్ఆన్ యొక్క
భావాన్ని తెలుగులో అందజేయటానికి, ఈ
'దివ్య ఖుర్ఆన్ సందేశం' ప్రచురణ,
1431 హిజ్రీలో పూర్తిఅయ్యింది.

ప్రచురణా హక్కులు కేవలం
మలిక్ ఫహద్ ఖుర్ ఆన్ ప్రచురణా కేంద్రానికి మాత్రమే

పోస్ట్ బాక్స 6262, మదీనహ్ మునవ్వరహ్
www.qurancomplex.org
kfcphq@qurancomplex.org

www.Quranpdf.blogspot.in

ح مجمع الملك فهد لطباعة المصحف الشريف، ١٤٣٠هـ

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

مجمع الملك فهد لطباعة المصحف الشريف
القرآن الكريم وترجمة معانيه إلى لغة التلغو. / مجمع الملك فهد
لطباعة المصحف الشريف - المدينة المنورة، ١٤٣٠هـ
١٣٠٤ ص ؛ ١٤×٢١ سم

ردمك: ٣-٦-١٠-٨٠١٠-٩٩٦٠-٩٧٨

١- القرآن — ترجمة - لغة التلغو أ. العنوان

ديوي ٢٢١,٤٩٩٢١ ١٤٣٠/٧٦٣٨

رقم الإيداع: ١٤٣٠/٧٦٣٨

ردمك: ٣-٦-١٠-٨٠١٠-٩٩٦٠-٩٧٨

(٤٠٠٠/د ٤١) (٨) (٠١) ردمك: ٣-٦-١٠-٨٠١٠-٩٩٦٠-٩٧٨